కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ ఆరణ్యకము

వేదార్థ దీపికా సహితము

అష్టమ సంపుంటం

అనువాదకర్త, వ్యాఖ్యానకర్త, సంపాదకుడు
శిరోమణి, భాషా ప్రవీణ, పూర్వోత్తర మీమాంసావిశారద
శ్రీ రామవరపు కృష్ణమూర్తి శాస్త్రి

ప్రచురణ
తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి
2013

కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ ఆరణ్యకము

వేదార్థదీపికా సహితము

అష్టమ సంపుటం

అనువాదకర్త, వ్యాఖ్యానకర్త, సంపాదకుడు

శిరోమణి, భాషాప్రవీణ, పూర్వోత్తర మీమాంసా విశారద

శ్రీ రామవరపు కృష్ణమూర్తి శాస్త్రి

ప్రచురణ

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి.

2013

Krsna Yajurvedīya Taittirīya Āranyakamu

With Telugu Commentary, Vedārthadīpikā

Eighth Volume

Translated, Commented and Edited by :
Sri Ramavarapu Krishnamoorthy Sastry

T.T.D. Religious Publications Series No : 918

All Rights Reserved :

First Edition : 2013

Copies : 1000

Price : Rs.240

Published by :
M.G.Gopal,I.A.S.,
Executive Officer,
Tirumala Tirupati Devasthanams,
Tirupati - 517 501.

Printed at :
Chennai Micro Print (Pvt.) Ltd.

ముందుమాట

ఎల్.వి. సుబ్రహ్మణ్యం, ఐ.ఏ.ఎస్.,
కార్యనిర్వహణాధికారి,
తిరుమల తిరుపతి దేవస్థానములు.

వేదాలు సకల విజ్ఞాన భాండాగారాలు. అవి భారతీయ సంస్కృతికి మూలాధారాలు. వేదపురుషునికి యజుర్వేదం శిరస్సు. ఇది శుక్ల, కృష్ణ భేదాలతో రెండు విధాలు. ఉత్తర భారత దేశంలో శుక్ల యజుర్వేదం, దక్షిణ భారత దేశంలో కృష్ణ యజుర్వేదం బహుళ ప్రచారంలో ఉన్నాయి.

ప్రస్తుతం కృష్ణ యజుర్వేదానికి నాలుగు శాఖలు లభిస్తున్నాయి. అవి-- 1. తైత్తిరీయ శాఖ, 2. మైత్రాయణీయ శాఖ, 3. కఠ శాఖ, 4. కాపిష్ఠల కఠశాఖ. తైత్తిరీయ సంహితలో 7 కాండలున్నాయి. దీనిలో వాజపేయం, రాజసూయం మొదలైన యాగాలు వర్ణించబడినాయి.

తిరుమల తిరుపతి దేవస్థానం వేద వాఙ్మయాన్ని తెలుగువారికి అందించే బృహత్తర ప్రణాళికలో భాగంగా కృష్ణ యజుర్వేదాన్ని తెలుగులో అనువదించే కార్యక్రమాన్ని చేపట్టింది. సుప్రసిద్ధ పండితులు, పూర్వోత్తర మీమాంసాశాస్త్రవిశారదులు, రాజాలక్ష్మీ ఫౌండేషన్ అవార్డు గ్రహీత కీ.శే. బ్రహ్మశ్రీ రామవరపు కృష్ణమూర్తిశాస్త్రిగారు దీనికి తెలుగులో ప్రతిపదార్థ, తాత్పర్య, మంత్ర వినియోగ, విశేషాంశాలతో విపులమైన వేదార్థ దీపికా వ్యాఖ్యానాన్ని సమకూర్చారు. వారికి మా హృదయ పూర్వక కృతజ్ఞతాభివందనములు.

తి.తి. దేవస్థానం కృష్ణ యజుర్వేదాన్ని స్వరసహితంగా, సవ్యాఖ్యానంగా ప్రచురిస్తున్నది. ఇప్పటికి ఏడు సంపుటాలు వెలువడినాయి. ఇది ఎనిమిదవ సంపుటం, తైత్తిరీయ అరణ్యకం. దీనిలో పది ప్రపాఠకాలున్నాయి. మొదటి ప్రపాఠకంలో అరుణం, రెండవ ప్రపాఠకంలో స్వాధ్యాయ బ్రాహ్మణం, మూడవ ప్రపాఠకంలో బ్రహ్మాగ్ని - బ్రహ్మమేధ మంత్రాలు, నాలుగవ ప్రపాఠకంలో ప్రవర్గ్య మంత్రాలు, ఐదవ ప్రపాఠకంలో ప్రవర్గ్య బ్రాహ్మణం, ఆరవ ప్రపాఠకంలో పితృమేధ మంత్రాలు వివరించబడినాయి. ఏడు, ఎనిమిది, తొమ్మిది ప్రపాఠకాలు తైత్తిరీయోపనిషత్తు. అందులో ఏడవ ప్రపాఠకం శిక్షావల్లి, ఎనిమిదవ ప్రపాఠకం ఆనందవల్లి, తొమ్మిదవ ప్రపాఠకం భృగువల్లి, పదవ ప్రపాఠకం నారాయణీయోపనిషత్తు. ఈ విధంగా ఈ సంపుటంలో తైత్తిరీయారణ్యకం, తైత్తిరీయోపనిషత్తు, నారాయణీయోపనిషత్తు వ్యాఖ్యానించబడినాయి.

ఈ సంపుటం ప్రచురణను వేగవంతం చేసిన తి.తి. దేవస్థానం ఎడిటర్-ఇన్-చీఫ్ ఆచార్య రవ్వా శ్రీహరిగారిని అభినందిస్తున్నాను. ఈ సంపుటానికి సంబంధించిన ప్రూఫులను సరిదిద్ది, విషయసూచిక మొదలైనవాటిని రూపొందించిన తి.తి. దేవస్థానం కో-ఆర్డినేటర్ పబ్లికేషన్స్ కార్యాలయంలోని పరిశోధక సహాయకులు డా॥ దిట్టకవి భారతి, డా॥ తులసి సావిత్రి, డా॥ విష్ణుభట్ల గోపాలకృష్ణమూర్తులకు నా శుభాకాంక్షలు. దీనిని అందంగా ముద్రింపజేసిన తి.తి.దేవస్థానం ముద్రణాలయాధికారి శ్రీ వి. సాంబశివరావుగారిని, వారి సిబ్బందిని అభినందిస్తున్నాను. త్వరలోనే మిగిలిన సంపుటాలు కూడా ప్రచురించబడతాయి. పాఠకులు ముందు సంపుటాలవలె దీనిని కూడా ఆదరిస్తారని ఆశిస్తున్నాను.

తిరుపతి

శ్రీనివాసుని సేవలో.....

విజయ ఉగాది

ఎల్.వి. సుబ్రహ్మణ్యం

అంకితం

యో దేవానాం ప్రథమం పురస్తాద్విశ్వాధికో రుద్రో మహర్షిః

హిరణ్యగర్భం పశ్యత జాయమానగ్ం స నో దేవః శుభయా స్మృత్యా సంయునక్తు.

చిదంశం విభుం నిర్మలం నిర్వికల్పం
నిరీహం నిరాకారమోంకారగమ్యమ్
గుణాతీతమవ్యక్తమేకం తురీయం
పరం బ్రహ్మ యం వేద తస్మై నమస్తే.

వేదార్థజ్ఞానసులభో యోగిమానసగోచరః
వేదార్థదీపికామేతాం స్వీకరోతు శ్రియఃపతిః।

సీ. అఖిలలోకాధార! ఆశ్రిత మందార!
నిగమాంతగోచర! నీరజాక్ష!
ఇందిరాసుందరీమందిరాయిత వక్ష!
కారుణ్యసాగర! కనకవసన!
కల్యాణ గుణగణౌఘ మహార్ణవా! నత్య
సంకల్ప! గోవింద! సత్యకామ!
పురుషోత్తమ! మహాప్రభూ! పరబ్రహ్మ భూ
తా! విపన్నశరణ్య! దైత్యదమన!

గీ. జ్ఞాన తేజో బలైశ్వర్య శక్తివీర్య
నిలయ! నారాయణా! వృషాచలవిహార!
అజముఖామరనుత! అతృప్త్యమృతరూప!
వేయి మ్రొక్కులు నీ కివే వేంకటేశ!

శ్రీదయితుఁడు శ్రితసులభుడు
వేదమయుఁడు వేదవేత్త వేంకటపతికీ
వేదార్థదీపికాకృతి
మోదమ్మున నొసఁగి శ్రేయమును గడియింతున్.

---రామవరపు కృష్ణమూర్తి శాస్త్రి

విషయసూచిక

			పుట
ప్రథమ ప్రపాఠకము	–	అరుణము	9
ద్వితీయ ప్రపాఠకము	–	స్వాధ్యాయ బ్రాహ్మణము	196
తృతీయ ప్రపాఠకము	–	బ్రహ్మాగ్ని బ్రహ్మమేధ మంత్రములు	278
ప్రథమానువాకము	–	దశహోతృ మంత్రములు	278
ద్వితీయానువాకము	–	చాతుర్హోతృ మంత్రములు	281
తృతీయానువాకము	–	పంచహోతృ మంత్రములు	283
చతుర్థానువాకము	–	ప్రథమషడ్ధోతృ మంత్రములు	284
పంచమానువాకము	–	సప్తహోతృ మంత్రము	286
షష్ఠానువాకము	–	ద్వితీయ షడ్ధోతృ మంత్రము	288
సప్తమానువాకము	–	చాతుర్మాస్య మంత్రములు	289
అష్టమానువాకము	–	సంభార యజుస్సులు	294
నవమానువాకము	–	దేవపత్నీ నామక మంత్రములు	296
దశమానువాకము	–	ప్రతిగ్రహ మంత్రములు	298
ఏకాదశానువాకము	–	హోతృహృదయ మంత్రములు	302
ద్వాదశానువాకము	–	పురుషసూక్తము	322
త్రయోదశానువాకము	–	పురుషసూక్తము	332
చతుర్దశానువాకము	–	భర్తృసూక్తము	336
పంచదశానువాకము	–	మృత్యుసూక్తము	342
షోడశానువాకము	–	సూర్యోపస్థాన మంత్రము	346
సప్తదశానువాకము	–	సోమదేవతాక ఋక్కు	347
అష్టాదశానువాకము	–	ఉషోదేవతాక ఋక్కు	348
ఏకోనవింశానువాకము	–	ఉపోషణ మంత్రము	349
వింశానువాకము	–	స్రువాహుతి మంత్రము	350
ఏకవింశానువాకము	–	రాజగవీ హవిర్హోమ మంత్రము	351
చతుర్థ ప్రపాఠకము	–	ప్రవర్గ్య మంత్రములు	353
ప్రథమానువాకము	–	శాంతి పాఠము	353
ద్వితీయానువాకము	–	మహావీర నిర్మాణ మంత్రములు	358

తృతీయానువాకము	–	మహావీర సంస్కారములు	394
చతుర్థానువాకము	–	ప్రైషమంత్రములు	405
పంచమానువాకము	–	మహావీర స్థాపనము	407
షష్ఠానువాకము	–	అభిమంత్రణము	430
సప్తమానువాకము	–	మహావీరావేక్షణము	437
అష్టమానువాకము	–	పయః ప్రక్షేపణము	458
నవమానువాకము	–	ప్రవర్గ్య ద్రవ్యహోమము	475
దశమానువాకము	–	అగ్నిహోత్ర హోమము	488
ఏకాదశానువాకము నుండి ద్విచత్వారింశానువాకము వరకు		ప్రవర్గ్యోద్వాసనము	505
పంచమ ప్రపాఠకము	–	ప్రవర్గ్య బ్రాహ్మణము	599
షష్ఠ ప్రపాఠకము	–	పితృమేధ మంత్రములు	646
సప్తమ ప్రపాఠకము	–	శిక్షావల్లి – ఉపనిషత్తు	1
అష్టమ ప్రపాఠకము	–	ఆనందవల్లి – ఉపనిషత్తు	49
నవమ ప్రపాఠకము	–	భృగువల్లి – ఉపనిషత్తు	110
దశమ ప్రపాఠకము	–	నారాయణోపనిషత్తు	146

* * *

కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకమ్

ప్రథమ ప్రపాఠకే ప్రథమోఽనువాకః ॥

హరిః ఓమ్

1. ఋక్కు. ఓం భద్రం కర్ణేభిః శృణుయామ దేవాః । భద్రం పశ్యేమాక్షభి ర్యజత్రాః ।

స్థిరైరఙ్గై స్తుష్టువాగ్ంసస్తనూభిః । వ్యశేమ దేవహితం యదాయుః ఇతి ।

అర్థము: హే దేవాఃI = ఓ యింద్రాది దేవతలారా!, స్థిరైః = స్థిరములైన (వికలములు కానివియగు), అఙ్గైః = చక్షురాదులైన యింద్రియములతోను, హస్తాద్యవయవములతోను, తనూభిః = అవికలములైన శరీరములతోను, యుక్తాః = కూడినటువంటి, వయమ్ = మేము, తుష్టువాంసః = మీ యొక్క స్తుతిని చేయుచున్నవారమై, దేవహితమ్ = ప్రజాపతి దేవునిచే సమర్పించఁబడిన, ఆయుః = సమస్తమైన ఆయువును, వ్యశేమ యత్ = విశేషముగ పొందుదుము కావున, భద్రమ్ = శ్రుతి స్మృతి వాక్యరూపమైన కల్యాణమును (మంగళమును), కర్ణేభిః (కర్ణైః) = చెవులతో, శృణుయామ = వినుము. శ్రుత్వా చ = వినియు, యజత్రాః = యాగక్షములైన మేము, భద్రమ్ = మంగళకరమైన యజ్ఞాదికమును, అక్షభిః = చక్షురింద్రియముచే, పశ్యేమ = సాక్షాత్తుగఁ జూచెదము.

తాత్పర్యము: ఓ యింద్రాది దేవతలారా! వికలములు కాని చక్షురాదులైన యింద్రియములతోను, అటువంటి హస్తాద్యవయవములతోను కూడిన మేము మిమ్ము స్తుతించుచున్నవార మగుచు, ప్రజాపతి దేవునిచే నొనఁగఁబడిన సమస్తమైన ఆయువును విశేషముగ పొందుదుము కావున, శ్రుతి స్మృతి వాక్యరూపమైన మంగళమును, ఆచార్యరూపులును, అంతేవాసి రూపులును, ఋత్విగ్యజమాన రూపులునగు మే మందఱము మీ యనుగ్రహమువలన సర్వదా వినుటకు సమర్థుల మగుదుము. వినియు, యాగ సమర్థులమైన మేము కల్యాణకరమైన యాగాది కర్మను చక్షురింద్రియములచే సాక్షాత్తుగఁ జూతుము. ఇది శాంత్యర్థమైన ప్రథమ ఋక్కు. కర్ణేభిఃఁ- ఇది ఛాందసము. కర్ణైఃఁ- ఇది లౌకికము.

2. ఋక్కు. స్వస్తి న ఇన్ద్రో వృద్ధశ్రవాః । స్వస్తి నః పూషా విశ్వవేదాః ।

స్వస్తి న స్తార్క్ష్యో అరిష్టనేమిః । స్వస్తి నో బృహస్పతి ర్దధాతు । ఇతి ।

అర్థము: వృద్ధశ్రవాఃవృద్ధులైన మహాత్ములచే సదా పురాణాదులందు వినఁ బడుచున్నటువంటి, ఇన్ద్రఃఇంద్రుఁడు, నః = మాకు, స్వస్తి = అధ్యయన శ్రవణానుష్ఠానము కొఱకు క్షేమమును, దధాతు = సంపాదించుఁగాక. విశ్వవేదాః = విశ్వమును తెలిసికొనుచున్నటువంటి, పూషా = పూష (సూర్య) దేవుఁడు, నః = మాకు, స్వస్తి

= క్షేమమును, దధాతు = సంపాదించుఁగాక. అరిష్టనేమిః = అహింసకు నేమి స్థానీయుఁడైన, తార్ష్యః = గరుత్మంతుఁడు, నః = మాకు, స్వస్తి, దధాతు. బృహస్పతిశ్చ = బృహస్పతియు, నః = మాకు, స్వస్తి = (బ్రహ్మ వర్చసమును పాలించి) క్షేమమును, దధాతు = సంపాదించుఁగాక.

తాత్పర్యము: ఇంద్రుఁడు పురాణాదులందు మహాత్ములచే వినఁబడుచుండువాఁడు. అట్టి యింద్రుఁడు అధ్యయన శ్రవణానుష్ఠానమునకై మాకు క్షేమమును సంపాదించుఁగాక. విశ్వవేత్తయైన పూష (సూర్య) దేవుఁడు మాకు క్షేమమును సంపాదించుఁగాక. కొయ్యతోఁజేయఁబడిన బండి చక్రమునకు లోహమయమైన నేమి (బండికంటి/కడకంటి) రక్షకమైనవిధముగ గరుత్మంతుఁడు సర్పాది కృతమైన హింసను నివారించి మాకు క్షేమమును సంపాదించుఁగాక. బృహస్పతియు బ్రహ్మవర్చసమును పరిపాలించి మాకు క్షేమమును సంపాదించుఁగాక. ఈ 1, 2 ఋక్కులను శాంతి కొఱకు ప్రథమమున పఠించి ఈ మంత్ర ద్వయముచే రెండు అబిష్టకల నుపధానము చేయవలెను. అబిష్టకలను గుఱించి అవతారికలో చూడుఁడు.

3. ఋక్కు. ఆప॑ మాపా మ॒పః సర్వా॑ః అ॒స్మాద॒స్మాది॒తోఽముతః॑ ।

అ॒గ్నిర్వా॒యుశ్చ॒ సూర్య॑శ్చ । స॒హ సం॑చస్క॒రర్ధి॑యా । ఇతి ।

అర్థము: అహమ్ = నేను, ఇతః = ఈ భూ లోకమునుండి, అముతః = స్వర్గ లోకమునుండియు, అస్మాత్ అస్మాత్ = ఈ యీ గంగా గోదావరీ సరస్వత్యాది జలస్థానమునుండి, సర్వాః అపః = సర్వ జలములను, ఆపమ్ ఆపామ్ (ఆపమ్/ఆపమ్) = మాటిమాటికి పొందితిని. అగ్నిః = అగ్ని, వాయుశ్చ = వాయువును, సూర్యశ్చ = సూర్యుఁడును, తామ్ = ఆ సర్వ జల ప్రాప్తిని, సంపాదయన్తు = సంపాదింతురు గాక. అహమ్ = నేను, తైః సహ = ఆ దేవతలతో గూడ, ఋద్ధియా (ఋద్ధ్యై) = సమృద్ధినిమిత్తము, తాః సంచస్కర = ఆ యుదకములను సంస్కరించుచున్నాను.

తాత్పర్యము: నేను ఈ భూ లోకమునందు, స్వర్గ లోకమునందును గల ఈ యీ గంగా సరస్వతీ యమునా గోదావరీ కావేర్యాది నదులనుండి సర్వజలములను పొందితిని. ఆ సర్వ జలప్రాప్తిని అగ్ని వాయు సూర్య దేవతలు సంపాదింతురు గాక. నేను ఆ దేవతలతోఁ గూడ సమృద్ధి నిమిత్తము ఆ యుదకములను సంస్కరించుచున్నాను "ఆపామ్ ఆపమ్"అను వీప్సచే పౌనఃపున్యార్థము లభించుచున్నది. 'అపామ్' అను చోటఁగల దీర్ఘము ఛాందసము. 'ఆపమ్' అనియే శబ్దము. 'అస్మాత్ అస్మాత్' అను వీప్సతో కూడిన సర్వనామమైన ఇదం శబ్దముచే జల లాభము కొఱకు స్థాన విశేషములు నిర్దేశించఁబడుచున్నవి. "ఆపమాపా మిత్యాదులైన అయిదు మహానామ్నీ ఋక్కులను పఠించుచు ఉష్ణోదకము నుపధానము చేయవలెను (ఉంచవలెను).

4. ఋక్కు. వా॒య్వశ్వా॑ రశ్మిపత॑యః । మరీ॑చ్యాత్మానో॒ అద్రు॑హః ।

దే॒వీ ర్భు॑వన॒ సూవ॑రీః । పు॒త్ర॒వ॒త్త్వాయ॑ మే సుత । ఇతి ।

అర్థము: వాయ్వశ్వాః = వాయువులే అశ్వములుగాఁ గలవియు, రశ్మిపతయః = ఆదిత్య కిరణములే త్రాగునట్టివిగాఁ గలవియు, మరీచ్యాత్మానః = కిరణములే శరీరముగాఁ గలవియు, అద్రుహః = ద్రోహము చేయనివియు, దేవీః = స్వచ్ఛముగ ప్రకాశించునవియు, భువన సూవరీః = భూత సముదాయమునకు ప్రేరకములునగు ఓ యుదకములారా!, మే = నా యొక్క, పుత్రావత్త్వాయ = బహుపుత్రవత్త్వము కొఱకు, సుత = అనుజ్ఞనొసఁగుఁడు.

తాత్పర్యము: ఓ యుదకములారా! నేను బహుపుత్రవంతుఁడనై యుండుట కొఱకు మీరనుజ్ఞ నొసఁగుఁడు (నా యొక్క బహుపుత్రవత్త్వమును గుర్తింపుఁడు). వాయువులే మిమ్ము వహించునట్టి యశ్వములు. ఆదిత్య కిరణములే మిమ్ము పానము చేయునవి. కిరణములే మీకు ఆధారములు (శరీరము). మీరు ఎవ్వరికిని ద్రోహమును చేయనివారు. స్వచ్ఛముగ దీపించువారు. భూతజాతమును ప్రేరణ చేయువారు కూడ. మహానామ్నీ ఋక్కులలో నిది రెండవది. దీనిని పఠించుచు ఉష్ణోదకము నుపధానము చేయవలెను.

5. ఋక్కు. మహానామ్నీ ర్మ॑హామా॒నాః । మ॒హ॒సో మ॑హసః॒ స్వః॑ ।

దే॒వీః పర్జ॑న్య॒ సూవ॑రీః । పు॒త్ర॒వ॒త్త్వాయ॑ మే సుత (౨), ఇతి ।

అర్థము: మహానామ్నీః = అధికమైన నామము కలవియు, మహామానాః = అధిక పూజతో కూడినవియు, మహసో మహసః స్వః = ఆ యా దేవతల పూజలను ప్రవర్తింపఁ జేయునవియు, దేవీః = స్వచ్ఛముగ ప్రకాశించునవియు, పర్జన్య సూవరీః = మేఘముచే ప్రేరించఁబడినవియునగు ఓ యుదకములారా! మే = నా యొక్క, పుత్రవత్త్వాయ = బహుపుత్ర సంపత్తి కొఱకు, సుత = ప్రేరణ చేయుఁడు.

తాత్పర్యము: ఓ యుదకములారా! నాకు బహుపుత్ర సంపత్తికై ప్రేరణ చేయుఁడు. "ఆప్ల్ = వ్యాప్తౌ" అను ధాతువునుండి ఉత్పన్నమైన 'అప్' శబ్దము సర్వఫల ప్రాప్తి వాచకమగుటచే మీరు మహానామము కలవారు. మీరు సర్వకర్మలందు శుద్ధిహేతువు లగుటచే అధిక పూజాయుక్తులు. మీరు (ఉదకములు) ఉన్నప్పుడే అర్ఘ్య పాద్యాదులచే దేవతలు పూజింపఁబడుచుందురు కనుక ఆ యా దేవతల పూజలను ప్రవర్తింపఁ జేయువారగుచున్నారు. స్వచ్ఛముగ ప్రకాశించువారు. మఱియు మీరు మేఘముచే ప్రేరింపఁబడువారు. మహానామ్నీ ఋక్కులలో మూఁడవదియైన యీ ఋక్కును పఠించుచు ఉష్ణోదకము నుపధానము చేయవలెను.

6. ఋక్కు. అ॒పాశ్ఖ్యు॑ష్ణి మ॒పా రక్షః॑ । అ॒పాశ్ఖ్యు॑ష్ణి మ॒పా రఘమ్ ।

అపా॑ఘ్నా మప॑ చా॒వర్తి॑మ్ । అప॑ దే॒వీరి॒తో హి॑త । ఇతి ।

అర్థము: దేవీః = స్వచ్ఛముగ ప్రకాశించునట్టి ఓ యుదకములారా!, అశ్ఖ్యుష్ణిమ్ = భోక్తృదాహకమైన అగ్నిని, ఇతః = ఈ ప్రదేశమునుండి, అపహిత (అపహినుత) = పోఁగొట్టుఁడు. రక్షః = బాధించునట్టి రాక్షసుని, అపహిత.

అశ్న్యష్టిమ్ = భోక్తల శరీర దాహకమైన జ్వరాది రూపమైన అగ్నిని, అపహిత. రఘమ్ (రఘుః) = జ్వరదాహ కృతమైన శరీర శోషణమునకు హేతువైన పాపమును అపహిత. అఘ్నామ్ = ప్రాణాది జ్ఞాన శక్త్యభావమును, అపహిత. చ = మఱియు, అవర్తిమ్ = దారిద్ర్యమును, అపహిత = తొలఁగింపుఁడు.

తాత్పర్యము: స్వచ్ఛముగ ప్రకాశించునట్టి యుదకములారా! మీరు భోక్తృదాహకమైన అగ్నిని ఈ ప్రదేశమునుండి పోఁగొట్టుఁడు. అనఁగాఁ:- గృహములను దగ్ధము చేయునగ్ని భోగ్యవస్తు దాహకమగుటచేత ఆ యగ్ని భోక్తృదాహకముగాఁ జెప్పఁబడినది. (భోక్తా = భుజించువాఁడు.) ఆ విధముగనే భోక్తల శరీరములను జ్వరాది రూపమున దహింపఁజేయునట్టి అగ్నిని ఈ ప్రదేశమునుండి పోఁగొట్టుఁడు. జ్వరదాహ కృతమైన శరీర శోషణమునకు హేతువైన పాపమును కూడ పోఁగొట్టుఁడు. ప్రాణాది జ్ఞానశక్త్యభావమును పోఁగొట్టుఁడు. ఇంకను దారిద్ర్యమును కూడ తొలఁగింపుఁడు. అశ్నాతి = భుఙ్క్తే ఇతి అశ్నిః = భోక్తా. ఓషతి = దహతీతి ఉష్ణిః = దాహకః అగ్నిః. అశ్నీనామ్=భోక్తౄణామ్, ఉష్ణిః = దాహకః అగ్నిః, అశ్న్యుష్ణిః = భోక్తృ దాహకోఽగ్నిః. వృత్తిః = జీవనమ్. తద్విరోధి అవర్తి = దారిద్ర్యమ్. మహానామ్ని ఋక్కులలో వాల్గవదైన ఈ ఋక్కును పఠించుచు ఉష్ణోదకము నుపధానము చేయవలెను.

7. ఋక్కు వజ్రం దేవీ రజీతాగ్ంశ్చ । భువనం దేవసూవరీః ।

ఆదిత్యా నదీతిం దేవీమ్ । యోనినోర్ధ్వ ముదీషత । ఇతి ।

అర్థము: హే ఆపః! = ఓ యుదకములారా!, యూయమ్ = మీరు, దేవీః = ప్రకాశించు స్వరూపముకలవారగుచు, వజ్రమ్ = ఇంద్రుని యొక్క వజ్రాయుధమును, అజీతాన్ చ = శత్రువులచే జయింపఁబడని మమ్ము, భువనమ్ = గవాదికమైన భూత జాతమును, ఊర్ధ్వమ్ = ఉపరిదేశమునందు, ఉదీషత=ఎత్తియుంచుఁడు. దేవసూరీః = దేవతలను గూడ ప్రేరించునట్టి, యూయమ్ = మీరు, ఆదిత్యాన్ = అదితి పుత్రులైన దేవతలను, అదితిం దేవీం చ = అదితి దేవిని, యోనినా = కారణముగా, ఉదీషత = ఎత్తి యుంచుఁడు.

తాత్పర్యము: ఓ యుదకములారా! మీరు ప్రకాశించు స్వభావము కలవారగుచు ఇంద్రుని యొక్క వజ్రాయుధము నూర్ధ్వదేశమైన ద్యులోకమునందు మా రక్షణమునకై ఎత్తి యుంచుఁడు. ఉపరిభాగమున వజ్రాయుధము కనఁబడుచుండఁగా శత్రువులు భయపడుదురు కనుక మాకు రక్షణము కలుగునని యర్థము. శత్రువులచే జయించఁబడని మమ్ముఁ గూడ ఊర్ధ్వమున నుంచుఁడు. గవాది భూతజాతమును ఊర్ధ్వమున నుంచుఁడు. దేవతలకుఁగూడ ప్రేరణ కలుగఁజేయునట్టి మీరు అదితి కుమారులైన దేవతలను, అదితి దేవిని గూడ కారణముగ ఊర్ధ్వమున నుంచుఁడు. సర్వ దేవతలును మా రక్షణమునకు హేతువు లగుదురు గాక యని యర్థము. మహానామ్ని నామకములైన ఋక్కులలో అయిదవదైన యీ ఋక్కును పఠించుచు ఉష్ణోదకము నుపధానము చేయవలెను.

8. ఋక్కు శివా నఃశంతమా భవన్తు । దివ్యా ఆప ఓషధయఃI ఇతి ।

అర్థము: దివ్యాః = దివియందు పుట్టిన, ఆపః = ఉదకములు, ఓషధయః = ఓషధులును, నఃI = మాకు, శివాః = సుఖ హేతువులు, శంతమాః = దుఃఖ శాంతి హేతువులును, భవన్తు = అగుఁగాక.

తాత్పర్యము: దివియందు పుట్టిన ఉదకములు, ఓషధులును మాకు సుఖ హేతువులు, దుఃఖ శాంతి హేతువులు నగుఁ గాక. యజమానుఁడు ఈ మంత్రమును పఠించుచు ఓషధులఁగూడిన ఉదకములను అధ్వర్యున కొసఁగవలెను. ఆ యధ్వర్యుఁడు వానిని గ్రహించి యీ మంత్రమును పఠించుచు ఉపధానము చేయవలెను.

ఇది ఋక్కులోని పూర్వభాగము.

9. ఋక్కు సుమృడీకా సరస్వతి । మా తే వ్యోమ సందృశి । ఇతి ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ప్రథమ ప్రపాఠకే ప్రథమోఽనువాకః ॥ ౧ ॥

అర్థము: హే సరస్వతి! = సరోయుక్త భూమి రూపమైన ఓ యిష్టకా!, త్వమ్ = నీవు, సుమృడీకా = సుమ్మగ సుఖ హేతువగుము. తే = నీ యొక్క, వ్యోమ = ఛిద్ర రూపమైన ఆకాశము, మా సందృశి = కనఁబడకుండుఁగాక.

తాత్పర్యము: సరోయుక్త భూమిరూపమైన ఓ యిష్టకా! నీవు సుమ్మగ సుఖ హేతువగుము. నీ యొక్క ఛిద్ర రూపమైన ఆకాశము ఓషధులచే ఆచ్ఛాదిత మగుటవలన కనఁబడకుండుఁగాక. ఋక్కులోని యీ ద్వితీయ భాగమును పఠించుచు భూమివతి యనెడి ఇష్టకను పూర్వోక్తములైన ఇష్టకలకు పురోభాగమున ఉపధానము చేయవలెను.

కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకము నందలి ప్రథమ ప్రపాఠకమున ప్రథమానువాకము సమాప్తము.

*****

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ప్రథమ ప్రపాఠకే ద్వితీయోఽనువాకః ।

1. ఋక్కు స్మృతిః॑ ప్రత్యక్ష॑ మైతిహ్య॒మ్ । అను॑మాన శ్చ॑తుష్టయ॒మ్ ।

ఏ॒తై రాది॑త్యమణ్డలమ్ । సర్వై॑రేవ॒ విధా॑స్యతే । ఇతి ।

అర్థము: స్మృతిః = అనుమేయ శ్రుతిమూలమైన మన్వాది శాస్త్రము. ప్రత్యక్షమ్ = సర్వ జనులు శ్రోత్రేంద్రియముచే గ్రహింపఁదగిన వేదవాక్యము. ఐతిహ్యమ్ = ఇతిహాస పురాణ మహాభారత బ్రాహ్మణాదికము. అనుమానః = శిష్టాచారము. చతుష్టయమ్ = ఈ స్మృత్యాది చతుష్టయము, అవగతి కారణభూతం ప్రమాణమ్. ఆ యా విషయములను తెలిసికొనుటకు కారణమైన ప్రమాణము. సర్వైః ఏతైరేవ = ఈ స్మృత్యాది సర్వ ప్రమాణములచేతనే, ఆదిత్య మణ్డలమ్ = సూర్యమండలము, విధాస్యతే = బాగుగ నిశ్చయించఁబడుచున్నది. హే ఇష్టకే! త్వమ్, తథావిధ మణ్డల స్వరూపా, అసి = ఓ యిష్టకా! నీవు అటువంటి మండల స్వరూప వగుచున్నావు.

తాత్పర్యము: మన్వాది శాస్త్రములు వేదోక్తమైన అర్థమునే స్మరించినవి కనుక మన్వాది శాస్త్రము స్మృతి యనఁబడుచున్నది. శ్రోత్రేంద్రియముచే గ్రహింపఁదగిన వేదవాక్యము ప్రత్యక్ష మనఁబడుచున్నది. ప్రాచీన చరిత్ర బోధకము ఐతిహ్య మనఁబడును. అది ఇతిహాస పురాణ మహాభారతాదికము. అనుమాన మనఁగా శిష్టాచారము. ఏదేని అప్రత్యక్షమైన విషయమును తెలిసికొనుటకు ఈ స్మృత్యాది చతుష్టయము ప్రమాణ (సాధన) మగును. ఆదిత్యమండలము ఎటువంటిది? ఎట్లు ప్రవర్తించుచున్నది? మన్వంతరాదుల భేదముచే భిన్నమైన కాలము నేవిధముగ ప్రవర్తింపఁజేయుచున్నది? ఉదకసృష్టి మొదలగువానిచే విశ్వము నేవిధముగ మత్పాదింపఁ జేయు చున్నది? ఈ విషయమంతయు స్మృత్యాది ప్రమాణ చతుష్టయముచే సిద్ధించుచున్నది. ఓ యిష్టకా! నీవు అటువంటి యాదిత్య మండల స్వరూప మగుచున్నావు. ఇచట ఇష్టక స్తుతించఁబడినది. "స్మృతిః ప్రత్యక్ష" మిత్యాదులైన ఎనిమిది ఋక్కులను, వీని మధ్యమున వక్ష్యమాణమైన "శుక్రం తే అన్యత్" అను ఋక్కును పఠించుచు ఇష్టక నుపధానము చేయవలెను. ఇది ప్రథమ ఋక్కు.

2. ఋక్కు సూర్యో॒ మరీ॑చి॒ మాద॑త్తే । సర్వస్మా॑ ద్భువ॑నా ద॒ధి ।

తస్యాః పాకవిశే॑షేణ॒ । స్మృ॒తం కా॑లవి॒శేష॑ణమ్ । ఇతి ।

అర్థము: (అయమ్ = ఈ,) సూర్యః = సూర్యుఁడు, సర్వస్మాత్ భువనాత్ అధి = సమస్త భూతజాతము యొక్క ఉపరిభాగమున, మరీచిమ్ = ఒకానొక రశ్మిని, ఆదత్తే = తీసికొనుచున్నాఁడు. తస్యాః = ఆ రశ్మి యొక్క, పాకవిశేషేణ = తత్కృత పదార్థ పరిపాక తారతమ్యముచేత, కాలవిశేషణమ్ = కాలవిశేషము, స్మృతం భవతి = మనచే స్మరించఁబడినదగుచున్నది. హే ఇష్టకే! త్వమ్ = ఓ యిష్టకా! నీవు, ఈదృశ కాలవిశేష రూపా = ఇటువంటి కాల విశేష స్వరూపము, అసి = అగుచున్నావు.

తాత్పర్యము: ఈ సూర్యుఁడు జగదాదియందు రస వీర్య వికారాదులచే సర్వ భూత జాతము ననుగ్రహించుటకై సర్వభూతజాతమున కుపరి భాగమున ఒకానొక రశ్మిని గ్రహించుచున్నాఁడు. తన్మరీచి కృతమైన యొకానొక పాక విశేషము చేత మనము కాలవిశేషమును స్మరించుచున్నాము. ఎట్లనఁగా:- ప్రథమము బీజము రశ్మికృతమైన ఒకానొక పాకముచే అంకుర మగుచున్నది. ఆ యంకురము పాకాంతరముచే కాండ మగుచున్నది. ఆ కాండము పాకాంతరముచే పత్ర పుష్పాదుల నుత్పాదింపఁజేయుచున్నది. ఆ పుష్పము పాకాంతరముచే ఫలముగా నగుచున్నది. ఈ విధముగ కాలకృతమైన తత్తత్పదార్థావస్థ కనఁబడుచున్నది. కనుక క్షణ ముహూర్త దివస పక్ష మాసాది రూపములైన కాలవిశేషములు మనచే నిశ్చయింపఁబడుచున్నవి. ఓ యిష్టకా! నీవు ఇటువంటి కాలవిశేష స్వరూప వగుచున్నావని యిష్టక స్తుతింపఁబడుచున్నది. ఇది ద్వితీయ ఋక్కు.

3. ఋక్కు న॒దీవ॒ ప్రభ॑వా త్కాచిత్ । అ॒క్షయ్యా॑ త్స్యన్ద॒తే య॑థా । (౧)

తాం నద్యోఽభిస॑మాయ॒న్తి । సో॒రుః సతీ॑ న ని॒వర్త॑తే । ఇతి ।

అర్థము: అక్షయ్యాత్ = క్షయము (నాశము) లేనట్టి, ప్రభవాత్ = ఉత్పత్తి ప్రదేశమునుండి, కాచిత్ = ఒక మహానది స్యన్దతే = ప్రవహించుచున్నది. అయమ్ = ఈ కాలము, నదీవ = ఆ నదివలె, స్యన్దతే = ప్రవర్తించుచున్నది. యథా = ఏ విధముగ, తామ్ = ఆ మహానదిని, నద్యః = ఇతరములైన అల్పనదులు, అభి సమాయన్తి = అభిముఖముగ కలయుచున్నవో, సా = ఆ మహానది, ఉరుః = విస్తీర్ణమై, న నివర్తతే = నివర్తించుట లేదు (శుష్కించుటలేదు).

తాత్పర్యము: రెండవ ఋక్కునందు చెప్పఁబడిన కాలమునకు ఈ ఋక్కునందు దృష్టాంతము చూపఁబడినది. ప్రభవతి = ఉత్పద్యతే జలమ్ అస్మాదితి ప్రభవః = గోదావర్యాద్యుత్పత్తి ప్రదేశః. గోదావర్యాది నదులు పుట్టిన ప్రదేశము నిరంతరము జలోత్పత్తి కలిగియుండును కనుక అక్షయ్య మగును. ఆ ప్రదేశమునుండి ఒక మహానది ప్రవహించుచుండఁగా అనేకములైన చిన్న చిన్న నదులు అభిముఖముగా వచ్చి ఆ మహానదిలో కలయుచుండుటచే ఆ మహానది విస్తీర్ణ మగుచు ఒకప్పుడును శుష్కించదు. అనఁగా నిరంతరము ప్రవహించుచునే యుండును. కాలము ఆ మహానదివలె సర్వదా ప్రవర్తించుచునే యుండి ఒకప్పుడును నశించదు. ఓ యిష్టకా! నీవు ఇటువంటి కాలస్వరూప వగుచున్నావని యర్థము. ఇచ్చట కూడ ఇష్టకా స్తుతి చేయఁబడినది.

4. ఋక్కు ఏ॒వం నా॒నాస॑ముత్థా॒నాః । కా॒లాః సం॑వత్స॒రగ్ం శ్రి॒తాః ।

అణుశశ్చ మ॑హశ॒శ్చ । సర్వే॑ సమప॒యన్తి॑ తమ్ । ఇతి ।

అర్థము: ఏవమ్ = ఈ విధముగ, నానాసముత్థానాః = అనేక సమాకారములైన, అణుశ్చ = అల్పములైన క్షణ ముహూర్తాది రూపములును, మహాశ్చ = పెద్దవియైన దివస పక్షాది రూపములుమైన, కాలాః = కాలములు, సంవత్సరమ్ = సంవత్సరమును, శ్రితాః = ఆశ్రయించినవై, సర్వే = అన్నియు, తమ్ = ఆ సంవత్సరమును, సమవయన్తి (న్తి) = పొందుచున్నవి. ఇచట రేఫము ఛాందసము.

తాత్పర్యము: మూఁడవ ఋక్కునందు కాలమునకు నది దృష్టాంతముగఁ జూపఁబడినది. ఇచ్చట దార్ష్టాంతికమైన కాలము సమన్వయము చేయఁబడుచున్నది. పూర్వోక్త నదికివలెనే క్షణ ముహూర్తాది రూపములైన అల్పకాలములును, దివస పక్షాది రూపములైన మహాకాలములును సంవత్సరము నాశ్రయించి ఆ సంవత్సరమును పొందుచున్నవి. ఓ యిష్టకా! నీవు ఇట్టి కాలస్వరూపవగుచున్నావు.

5. ఋక్కు. స తైః సర్వైః సమావిష్టః। ఉరుః సన్న వివర్తతే।

అధిసంవత్సరం విద్యాత్। తదేవ లక్షణే (ఽ)। ఇతి।

అర్థము: సః = ఆ సంవత్సరము, తైః సర్వైః = అణురూపములు, మహద్రూపములునైన సమస్త కాలావయవములతో, సమావిష్టః = బాగుగ కూడినదై, ఉరుః సన్ = విస్తీర్ణ మగుచు, న వివర్తతే = విచ్ఛిన్నమగుట లేదు. (తస్మాత్ = ఆ కారణము వలన,) అధి సంవత్సరమ్ = సంవత్సరము పైని, విద్యాత్ = సమస్త కాలాధీన జగత్తు ఆశ్రిత మైనదని తెలిసికొనవలెను. లక్షణే (నిరూప్యమాణే సతి)=కాల లక్షణము నిరూపించఁబడుచుండఁగా, తదేవ = సంవత్సర రూపమే వ్యావహారిక కాలము యొక్క తత్త్వముగా, అవగమ్యతే = తెలిసికొనఁబడుచున్నది).

తాత్పర్యము: ఆ సంవత్సరము అణురూపములు, మహారూపములునైన సర్వ కాలావయవములతో కూడినదగుచు ఒకప్పుడును విచ్ఛిన్న మగుటలేదు. ప్రభవ విభవాది రూపమున అనుసరించి వర్తించుచునే యుండును. కావున సంవత్సరముపైని సమస్తమైన కాలాధీన జగత్తు ఆశ్రయించఁబడి యున్నదని తెలిసికొనవలెను. కాలలక్షణము నిరూపించఁబడుచుండఁగా సంవత్సర రూపమే వ్యావహారిక కాలము యొక్క తత్త్వముగా తెలియఁబడుచున్నది.

6. ఋక్కు. అణుభిశ్చ మహద్భిశ్చ। సమారూఢః ప్రదృశ్యతే।

సంవత్సరః ప్రత్యక్షేణ। నాధిసత్త్వః ప్రదృశ్యతే। ఇతి।

అర్థము: అణుభిశ్చ = స్వల్పములైన క్షణ ముహూర్తాదులైన యవయవముల చేతను, మహద్భిశ్చ = మహత్తులైన దివస పక్షాదులైన అవయవముల చేతను, సమారూఢః = బాగుగ పొందఁబడిన, సంవత్సరః = సంవత్సరము, ప్రత్యక్షేణ = ప్రత్యక్షముగా, ప్రదృశ్యతే = బాగుగ చూడఁబడుచున్నది. అధిసత్త్వః = నిత్యము, నిరవయవము, పరమాత్మ రూపమునైన కాలాత్మ, న ప్రదృశ్యతే = శాస్త్రదృష్టి లేకుండ కనఁబడుట (చూడఁబడుట) లేదు.

తాత్పర్యము: క్షణ ముహూర్తాదులైన అల్పావయవములచేతను, దివస పక్షాదులైన మహావయవములచేతను బాగుగ పొందఁబడిన సంవత్సరము ఆ బాల గోపాలము సర్వజనులచే వ్యవహరించఁబడుచున్నది. కాలాత్మ నిత్యము, నిరవయవమునైన, పరమాత్మరూపము. వ్యావహారిక కాలమునకుఁ గూడ ఉత్పాదకము. అట్టి కాలాత్మ శాస్త్రదృష్టి లేకుండఁ గనఁబడదు.

7. ఋక్కు. పటరో విక్లిధః పిఙ్గః। ఏతద్వరుణ లక్షణమ్।

యత్రైతదుపదృశ్యతే। సహస్రం తత్ర నీయతే, ఇతి।

అర్థము: సః = ఆ చైతన్యాత్మక కాలము (కాలాత్మ), పటరః = వస్త్ర సదృశమైన చర్మ విశేషము కలది. విక్లిధః = వివిధములైన క్లేదనములతో కూడినది. పిఙ్గః = పింగళాది వర్ణము కలది. ఏతత్ = అక్షిగోళకము, వరుణ లక్షణమ్ = పారమార్థిక కాలతత్త్వమునకు ఆవరక లక్షణము. యత్ర = ఏ అక్షిగోళకమునందు, ఏతత్ = ఈ జగత్తు, ఉపదృశ్యతే = ప్రతీయమాన మగుచున్నదో, తత్ర = ఆ అక్షిగోళకమునందు, సహస్రమ్ = కాలభేదముల సహస్రము, నీయతే = అవగమ్యమాన మగుచున్నది.

తాత్పర్యము: అధిసత్త్వ నామకము, వ్యావహారిక కాలమునకుఁ గూడ ఉత్పాదకము, పరమాత్మ రూపమునైన చైతన్యాత్మక కాలము శాస్త్రదృష్టి లేనివారికి గోచరము కాదని పూర్వ ఋక్కునందు చెప్పఁబడినది. ఆ కనఁబడకుండుటకుఁ గల కారణము ఈ ఋక్కునందు చెప్పఁబడుచున్నది. చక్షురింద్రియ స్థానమైన అక్షిగోళకము మాంసమయముగానే మన కవగత మగుచున్నది. ఆ మాంసమయమైన అక్షిగోళకము వస్త్ర సదృశమైన చర్మవిశేషము కలిగియున్నది. శుక్ల కృష్ణ పింగళ వర్ణములు కలది. అప్పుడప్పుడు ఆ గోళకమునందు నీరు స్రవించుచుండును కనుక అది వివిధములైన క్లేదనములతో కూడియున్నది. ఇటువంటి విశేషములు కలిగియున్న అక్షిగోళకమే పారమార్థిక కాలతత్త్వమునకు ఆవరకమగుచున్నది. అక్షిగోళకము నందలి మాంసదృష్టియే తత్త్వవిషయమైన శాస్త్రదృష్టి నావరించుచున్నదని భావము. ఏ మాంసదృష్టియందు ఈ జగత్తు గోచరించుచున్నదో, ఆ మాంసదృష్టియందు క్షణము, ముహూర్తము, దివసము ఇత్యాది విధముగ కాలభేదములు సహస్ర సంఖ్యాకముగ కనఁబడుచున్నవి.

8. ఋక్కు. ఏకగ్ం హి శిరో నానా ముఖే। కృత్స్నం తద్ఋతు లక్షణమ్ (ఽ)।

ఉభయతః సప్తేన్ద్రియాణి। జల్పితం శ్వేవ దిహ్యతే, ఇతి।

అర్థము: (అస్య = ఈ వ్యావహారిక కాలమునకు,) ఏకం హి = ఒక్కటియే (ఒక్క సంవత్సరమే), శిరః = శిరస్సువలె ఉత్తమావయవ స్థానీయము. ముఖే = ముఖస్థానీయములు, నానా = దక్షిణోత్తరాయణ రూపములు ద్వివిధములు. తత్ కృత్స్నమ్ = ఆ సమస్తము, ఋతులక్షణమ్ = ఋతువులకు జ్ఞాపనము. ఉభయతః = ముఖ స్థానీయములైన యా రెండు అయనములందు, సప్త ఇన్ద్రియాణి = సప్త సంఖ్యాకములైన

ఇంద్రియములకు ఆధారములైన అచ్ఛిద్ర యుక్త శరీరములు, ఉత్పద్యన్తే = పుట్టుచున్నవి. తు = కాని, బల్పిత మేవ = ఇదియంతయు వాగాడంబరముగానే, దిహ్యతే = ఉపచరించఁబడుచున్నది.

తాత్పర్యము: ఈ వ్యావహారిక కాలమునకు సంవత్సరము ఒక్కటియే శిరస్సువలె ఉత్తమావయవ స్థానీయ మైనది. ముఖ స్థానీయము లయినచో దక్షిణోత్తరాయణములు ద్వివిధములై యున్నవి. శిరస్థానీయమైన సంవత్సరము యొక్క ఏకత్వము, ముఖ స్థానీయములైన దక్షిణోత్తరాయణములయొక్క ద్విత్వము అనునట్టి ఆ సర్వము ఋతువులకు జ్ఞాపకమగుచున్నది. సంవత్సరము, తదంశములైన దక్షిణోత్తరాయణములును ఉండఁగా అనంతరము ఋతువులు తదంశములుగా తెలిసికొనుటకు సాధ్యమగుచున్నదని యర్థము. ఆ ఉభయములైన దక్షిణోత్తరాయణములందు సప్తేంద్రియముల కాధారములైన శరీరములు పుట్టుచున్నవి. ఈ విధముగ శాస్త్రదృష్టి లేనివారికి ఒక సంవత్సరము, రెండు అయనములు, తదవయవములైన ఋతువులు అను ఆ సర్వకాలములందు ప్రాణిశరీరములు పుట్టుచున్న వనెడి ఈ భ్రాంతమైన వ్యవహారము ప్రవర్తించుచున్నది. పారమార్థికముగ శాస్త్రదృష్టితో పర్యాలోచనము చేసినచో సంవత్సరాయవాది నామమాత్రము ఉపచరించబడుచున్నది. అభిధేయమైన ఒక అర్థమైనను లేదు. కనుకనే ఉపనిషత్తులందు "వాచారమ్భణం వికారో నామధేయమ్", "నేహ నానాఽస్తి కించన", "మాయామాత్రమిదం జ్ఞేయమ్" అనీ వ్యవహారమునకు మిథ్యాత్వము అనేక స్థలములందు ఆమ్నాతమైనది. ఈ విధముగ ఎనిమిది మంత్రము లభిహితములైనవి.

అనంతరము బ్రాహ్మణము చెప్పఁబడుచున్నది.

బ్రాహ్మణము. శుక్లకృష్ణే సంవత్సరస్య । దక్షిణవామయోః పార్శ్వయోః ।
తస్యైషా భవతి, ఇతి ।

అర్థము: సంవత్సరస్య = సంవత్సర రూప వ్యావహారిక ముఖ్య కాలమునకు, దక్షిణ వామయోః పార్శ్వయోః = దక్షిణ వామ పార్శ్వ స్థానీయములైన ఉభయములందు, శుక్లకృష్ణే = శుక్ల కృష్ణ వర్ణయుక్తములైన అహోరాత్రములు, విద్యేతే = ఉంటున్నవి. తస్య = ఆ అర్థమునకు, (ప్రతిపాదకమైన) ఏషా = ఈ ఋక్కు, భవతి = ఉంటున్నది.

తాత్పర్యము: సంవత్సర రూపమైన వ్యావహారిక ముఖ్యకాలమునకు దక్షిణ వామ పార్శ్వ స్థానీయములైన రెండింటియందు శుక్ల వర్ణ యుక్తములైన అహోరాత్రము లుంటున్నవి. ఈ విషయమును ప్రతిపాదించునట్టి ఋక్కు ఒకటి కలదు.

ఋక్కు. శుక్లం తే అన్యద్యజతం తే అన్యత్ । విషురూపే అహనీ ద్యౌరివాసి ।
విశ్వా హి మాయా అవసి స్వధావః । భద్రా తే పూషన్నిహ రాతిరస్తి, ఇతి ॥

అర్థము: హే పూషన్! = జగత్తునకు పోషకమైన ఓ సంవత్సరమా!, తే = నీ యొక్క, శుక్లమ్ = అంశరూపమైన శ్వేతవర్ణముకల, అన్యత్ = అహర్నామకమైన వస్తువు వేఱుగానే, అస్తి = కలదు. (తథా = ఆ విధముగ,) తవ = నీ యొక్క, యజతమ్ = యాగోపలక్షితమైన రాత్రిరూపము, అన్యత్ = వేఱుగానే, అస్తి = కలదు. విషురూపే = పరస్పర విలక్షణ రూపములైన, అహనీ = అహోరాత్రములు, (వర్తేతే = ఉంటున్నవి. తయోః మధ్యే = ఆ రెండింటి యొక్క మధ్యమందు, త్వమ్ = నీవు,) ద్యౌరివ = దివివలె ప్రవర్తయితవుగా, అసి = ఉంటున్నావు. హే స్వధావః! = అన్నము కలిగియున్న ఓ సంవత్సరమా!, విశ్వాః మాయాః = సమస్తములైన షట్ మాసాది కల్పిత కాలావయవములైన ఆకృతులను, అవసి = పాలించుచున్నావు. హే పూషన్!, ఇహ = ఈ కర్మయందు, తే = నీ యొక్క, రాతిః = ఫలప్రదానము, భద్రా = సమీచీనము, అస్తు = అగుఁగాక, ఇతి = ఈ మంత్రముచేత, (పూర్వమంత్రమునందు వలె ఉదకము నుపధానము చేయవలెనని కల్పమునందే ఉదాహరించఁబడినది).

తాత్పర్యము: ఓ సంవత్సరమా! నీవు జగత్తును పోషించుదానవు. అటువంటి నీకు శ్వేతవర్ణమైన అహస్సు, "నిశితాయాం నిర్వపేత్" ఇత్యాది యాగోపలక్షితమైన రాత్రి రూపమును వేఱు వేఱుగానే కలవు. ఈ అహోరాత్రములు పరస్పరము విలక్షణ రూపములు కలవి. ఆ రెండింటిని నీవు ప్రవర్తింపఁజేయుదానవు. అన్నవంతమైన ఓ సంవత్సరమా! షట్ మాసాది కల్పిత కాలావయవ రూపములను నీవు పాలించుచున్నావు. ఓ సంవత్సరమా! ఈ కర్మయందు నీ ఫలప్రదానము సమీచీన మగుఁగాక. ఈ మంత్రముచే పూర్వమంత్రము నందువలె ఉదకోపధానము కల్పమునందే ఉదాహరించఁబడినది.

బ్రాహ్మణము. నాత్ర భువనమ్ । న పూషా । న పశవః । నాకఽదిత్యః సంవత్సర
ఏవ ప్రత్యక్షేణ ప్రియతమం విద్యాత్ । ఏతద్వై సంవత్సరస్య ప్రియ
తమరూపమ్ । యోఽస్య మహానర్థ ఉత్పత్స్యమానో భవతి । ఇదం
పుణ్యం కురుష్వేతి । తమాహరణం దద్యాత్ (౪), ఇతి ॥
యథా లక్షణ ఋతులక్షణం భువనగ్ం సప్త చ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ప్రథమ ప్రపాఠకే ద్వితీయోఽనువాకః ॥౨॥

అర్థము: అత్ర = ఈ పారమార్థిక తత్త్వమునందు, భువనమ్ = భూతజాతము, న (అస్తి) = లేదు. పూషా = పూష నామకుఁడైన దేవుఁడు, న=లేఁడు. పశవః=పశువులు, న (సన్తి)=లేవు. ఆదిత్యః=ఆదిత్య నామక దేవుఁడు, న = లేఁడు. సంవత్సరః ఏవ = నిరస్త సమస్త ముహూర్తాద్యవయవమును, అఖండాకార రూపమునగు కాలతత్త్వమే, (విద్యతే = ఉంటున్నది). ప్రత్యక్షేణ = ప్రత్యక్షముగ లోకసిద్ధమైన, ప్రియతమమ్ = అత్యంత ప్రియమైన వ్యావహారిక కాలమునే, విద్యాత్ = సర్వప్రాణియు తెలిసికొనుఁగాక. సంవత్సరస్య = సంవత్సరము

యొక్క, ఏతత్ వై = క్షణ ముహూర్త దివస పక్షాద్యాత్మకమైన కాల్పనిక రూపమే, ప్రియతమమ్ = శాస్త్రదృష్టి రహితులకు అత్యంత ప్రియమైనది. అస్య = ఈ యజమానుని యొక్క, యః = ఏ ఇష్టకోపధాన పూర్వకమైన క్రతువు, ఉత్పత్స్యమానః = ఉత్పన్నము కానున్నదియో, సః = అది, మహాన్ అర్థః = ఫలహేతువుగా గొప్ప పురుషార్థము, భవతి = అగుచున్నది. ఇదం పుణ్యమ్ = ఈ పుణ్యకర్మను, కురుష్వేతి = చేయుమని, ఆహరణమ్ = అనుష్ఠేయమైన, తమ్ = ఆ క్రతువును, దద్యాత్ = శిష్యులకొఱకు ఒనఁగవలెను (ఉపదేశించవలెను).

తాత్పర్యము: ఈ బ్రాహ్మణమునందు పారమార్థిక తత్త్వము, వ్యావహారిక కాలము అను ఈ యుభయము వేఱుచేసి చూపఁబడుచున్నది. ఈ పారమార్థిక తత్త్వమువందు భూతజాతము లేదు. కనుక "సర్వస్మాద్భూతాదధి" అను వాక్యముచేఁ జెప్పఁబడినది యుక్తము కాదు. పూష నామక దేవుఁడు లేఁడు. కనుక "భద్రా తే పూషన్" అని చెప్పఁబడినది యుక్తము కాదు. ద్విపాదులు కాని, చతుష్పాదులు కాని అయిన పశువులు లేవు. కనుక "ఉభయతః సప్తేన్ద్రియాణి" అని చెప్పఁబడినది అయుక్తము. ఆదిత్యుఁడను దేవుఁడు లేఁడు. కనుక "ఏతై రాదిత్యమణ్డలమ్" అని చెప్పఁబడినది అయుక్తము. ఇఁక ఏమి ఉన్నది? అనినచో, నిరస్త సమస్త క్షణ ముహూర్తాద్యవయవ విశేషమును, అఖండమైన ఏకాకారమును అగు సంవత్సర రూప కాలతత్త్వమే కలదు. అటులైనచో, నిత్యము, నిరవయవమునైన అటువంటి పరమార్థ భూత సంవత్సరమే ప్రాణులచే తెలిసికొనఁబడుఁగాక అని చెప్పరాదు. సర్వప్రాణియు ప్రత్యక్షముగ లోకసిద్ధమైన సంవత్సరము యొక్క ప్రియతమ రూపమునే తెలిసికొనవలెను కాని, వస్తుతత్త్వమును కాదు.

ప్రియతమమైన సంవత్సరము యొక్క వస్తుతత్త్వ మేది? అనఁగా, క్షణ ముహూర్త దివస పక్షాద్యాత్మకము, కాల్పనికమునైన సంవత్సరము యొక్క రూపమే శాస్త్రదృష్టి లేనివారికి అత్యంత ప్రియమైనది. ఈ యజమానుఁడు అనుష్ఠించఁబోవునట్టి ఇష్టకోపధాన పూర్వక క్రతువు ఫలహేతువుగా గొప్ప పురుషార్థ మగుచున్నది. 'పుణ్యప్రదమైన ఈ క్రతువు ననుష్ఠించు' మని అనుష్ఠేయమైన యా క్రతువును శిష్యుల కుపదేశించవలెను. కాని "నాత్ర భువనమ్" ఇత్యాది పరమార్థ తత్త్వమును ఉపదేశించరాదు. తత్త్వమే ఉత్తమమైనను వివేక హీనుఁడు ఉపదేశార్హుఁడు కాఁడని అభిప్రాయము.

కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకము వందలి ప్రథమ ప్రపాఠకమువందు ద్వితీయానువాకము సమాప్తము.

*****

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ప్రథమ ప్రపాఠకే తృతీయోఽనువాకః ।

1. ఋక్కు సాకంజానాగ్ం సప్తథమాహు రేకజమ్ । షడుద్యమా ఋషయో దేవజా ఇతి ।
తేషామిష్టాని విహితాని ధామశః । స్థాత్రే రేజన్తే విక్రుతాని రూపశః, ఇతి ॥

అవతారిక: "సాకంజానా మిత్యేకాదశ పురస్తాత్" అను కల్పసూత్రము చెప్పినవిధముగ యజమానుఁడు చేయునట్టి ఇష్టకోపధాన పూర్వక క్రతువునందు "సాకంజానామ్" ఇత్యాదులైన పదునొకండు ఋక్కులను పఠించుచు పదునొకండు ఇష్టకలను తూర్పు దిక్కునందు ఉపధానము చేయవలెను.

అర్థము: సాకంజానామ్ = సహోత్పన్నములైన ఆదిత్య రశ్ములలో, సప్తథమ్ = "సూర్యో మరీచి మాదత్తే" (ద్వి. అ. ఋక్కు.2) అని పూర్వము చెప్పఁబడిన సప్తమ రశ్మిని, ఏకజమ్ = ఇతర రశ్ములకంటె పూర్వము ఒక్క దానినే పుట్టినదానినిగా, ఆహుః = అభిజ్ఞులు చెప్పుచున్నారు. ఋషయః = ఋషి సమానములును, దేవజాః = ఆదిత్య దేవునినుండి పుట్టినవియునైన, షట్ = సప్తమ రశ్మికంటె ఇతరములైన ఆఱు రశ్ములు, ఉద్యమాః = సప్తమ రశ్మికి ఉపసర్జన భూతములు, ఇతి = అనియు, ఆహుః = చెప్పుచున్నారు. తేషామ్ = ఆ ఆఱు రశ్ములకు, ఇష్టాని = అభిమతములైన, ధామశః = స్థానములు, విహితాని = ప్రజాపతిచే నిర్మితములైనవి. (తే ఋత్వాత్మకాః = ఋతుస్వరూపములైన యా రశ్ములు,) స్థాత్రే = జగత్తు యొక్క స్థితి కొఱకు విక్రుతాని = శీతోష్ణాది రూపముచే విలక్షణములైన, రూపశః = స్వరూపములుగా, రేజన్తే = ప్రవర్తించుచున్నవి. (దీపించుచున్నవి).

తాత్పర్యము: సహోత్పన్నములైన ఆదిత్యుని రశ్ములలో సప్తమ రశ్మి మిగిలిన ఆఱు రశ్ముల కంటె పూర్వము పుట్టినదని, ఆదిత్యుని నుండి పుట్టిన మిగిలిన ఆఱు రశ్ములు ఆ సప్తమ రశ్మికి శిక్యమునకు ఉద్యమములవలె ఉపసర్జన భూతము లనియు అభిజ్ఞులు చెప్పుచున్నారు. ఆ రశ్ములు ప్రకాశవంతములు కనుక ఋషి నమములు. ఆ యాఱు రశ్ములకు అభిమతములైన స్థానములు ప్రజాపతిచే నిర్మితము లైనవి. అవి క్రతు స్వరూపములు. కనుకనే ఒకదానికి వనంత మగుటచే ప్రాథమ్యము, ఇంకొకదానికి తదనంతర భావిత్వము, మఱియొకదానికి అంతకంటెను ఊర్ధ్వభావిత్వమునని యీ విధముగ స్థానవికల్పితములైన స్వరూపములుగా ప్రవర్తించుచున్నవి (దీపించుచున్నవి). అవి జగత్తు యొక్క స్థితి కొఱకు శీతోష్ణాది రూపమున విలక్షణములైనవి.

2. ఋక్కు కో ను మర్యా అమీమితః । సఖా సఖాయ మబ్రవీత్ ।
జహాకో అస్మదీషతే, ఇతి ॥

అర్థము: హే మర్యాః! = ఓ మరణ శీలురైన మనుష్యులారా!, ఇదమ్ ఏకం వచనం బ్రూత = ఈ ఒక్క మాటను చెప్పుఁడు. కో మ = మీలో ఎవఁడైనను, అమిథితః = ఇతరునిచే బాధించఁబడని వాఁడైన, సఖా = మిత్రుఁడు, 'జహాకః = పరిత్యాగ శీలుఁడైన, (అయమ్ = ఇతఁడు), అస్మత్ = మా సమీపమునుండి, ఈషతే = (భయపడినవాఁడై) పారిపోవుచున్నాఁడు', ఇతి = అని, సఖాయమ్ = బాధించని మిత్రుని గూర్చి, అబ్రవీత్ = పలికెనా? సఖులలో ఇట్లు పలుకుట యుక్తము కాదు. కావున మీలో ఒక సఖుఁడు మఱియొక సఖునిఁ గూర్చి ఈ విధముగ పలుకఁడని యర్థము).

తాత్పర్యము: మరణ శీలురైన ఓ మనుష్యులారా! మీలో ఎవఁడైనను ఇతరునిచే బాధించఁబడని మిత్రుఁడు 'ఇతఁడు పరిత్యాగ శీలుఁడు. కావున మా వలన భయపడినవాఁడై పారిపోవుచున్నా'ఁడని బాధించని సఖునిఁ గూర్చి పలికెనా? ఈ ఒక్క మాటను చెప్పుఁడు.

3. ఋక్కు. యస్తిత్యాజ॑ సఖి॒విద॒గ్ం సఖా॑యమ్ । న తస్య॑ వా॒చ్యపి॑భా॒గో
అ॑స్తి । యదీగ్ం॑ శృ॒ణోత్య॒లకగ్ం॑ శృణోతి । (౧) న హి ప్ర॒వేద॑
సుకృ॒తస్య॒ పన్థా॒మితి॑, ఇతి ॥

అర్థము: యః = ఏ పురుషుఁడు, సఖివిదమ్ = తనను మిత్రునిగాఁ దెలిసికొనిన, సఖాయమ్ = ఇతర సఖుని, తిత్యాజ = పరిత్యజించుచున్నాఁడో, తస్య = ఆ సఖిద్రోహికి, వాచ్యపి = వేద శాస్త్రాధ్యయనమునందు కూడ, భాగః = భాగ్యము, నాస్తి = లేదు. (అయమ్ = ఈ సఖిద్రోహి,) ఈమ్ = ఈ వేదవాక్యమును, శృణోతి యది = వినుచున్నను, అలకమ్ = మిథ్యగానే, శృణోతి = వినుచున్నాఁడు. (తస్మాత్ = ఆ కారణము వలన, అయమ్ = ఈ వేదద్రోహి, సుకృతస్య = పుణ్యము యొక్క, పన్థామ్ = మార్గమును, న హి ప్రవేద = సర్వథా తెలిసికొనుట లేదు. 'ఇతి' అను శబ్దము శాఖాంతర ప్రదర్శనార్థము.

తాత్పర్యము: ఇద్దఱు సఖులలో సాత్త్వికుఁడైన ఒక పురుషుఁడు తన సఖుఁడైన రెండవవానిని ఆప్త సఖునిగా విశ్వసించుచుండఁగా, ఆ రెండవవాఁడు దురాత్ముఁడై తన సఖుఁడైన మొదటివానిని పరిత్యజించుచున్నచో ఆ దురాత్ముఁడైన సఖుఁడు సఖిద్రోహి యగుచున్నాఁడు. అట్టి సఖిద్రోహి ఎందును విశ్వాసము లేనివాఁడు కనుక అతనికి వేద శాస్త్రాధ్యయనము నందు కూడ అదృష్టము (భాగ్యము) లేదు. అట్టి సఖిద్రోహికి వేదార్థమును తెలిసికొనుట యందును, వేదోక్తార్థమును అనుష్ఠించుట యందును భాగ్యము లేదని వేఱుగ చెప్పవలెనా? ఈ సఖిద్రోహి ఈ వేదవాక్యమును వినుచున్నను ఆ వినుట మిథ్యయే. సఖిద్రోహి అయిన అతనికి వేదమునందు కూడ ప్రామాణ్య బుద్ధి లేదు కనుక, ఈ వేదద్రోహి పుణ్యమార్గమును ఏ విధముగనైనను తెలిసికొనలేక పోవుచున్నాఁడు. కావున బుద్ధిమంతుఁడైన పురుషుఁడు తనకు మిత్రమైన వేదమునందు విశ్వాసాభావ రూపమైన ద్రోహమును పరిత్యజించి ఆస్తికుఁడగుచు ఆరుణకేతుక చయనమును అనుష్ఠించవలెను. ఋక్కునందలి ఇతి శబ్దము

శాఖాంతరమునందు పఠించఁబడుచున్నది. కనుక సఖిద్రోహము అన్యాయ్యమగుట వలన ఒక సఖుఁడు ఇతర సఖునియందు ఉపలంభమును చెప్పుటకు అర్హుఁడు కాఁడని పూర్వ (2 వ ఋక్కు) మంత్రము యొక్క అభిప్రాయము.

4. ఋక్కు. ఋ॒తుర్ఋ॑తునా ను॒ద్యమా॑నః । విన॑నాదా॒భిధా॑వః । షష్టిశ్చ
త్రిగ్ంశ॑కా వ॒ల్గాః । శు॒క్లకృ॑ష్ణౌ చ॒ షాష్టి॑కౌ, ఇతి ॥

అర్థము: ఋతునా = ఒక ఋతువుచే, ఋతుః = మఱియొక ఋతువు, నుద్యమానః = ప్రేరించఁబడినదై, అభిధావః = అభిముఖముగ పరుగిడుచున్న దగుచు, విననాద = విశిష్ట శబ్దమును చేసెను. త్రింశకాః = ముప్పది ముహూర్తములు కల అహోరాత్రములు, వల్గాః (వర్గాః) = సమూహ రూపములై, షష్టిః చ = అరువది అహోరాత్రముల రూపమైన ఋతువుగాను, (సమ్పద్యన్తే = సంపన్నము లగుచున్నవి). శుక్లకృష్ణౌ చ = శుక్ల కృష్ణాత్మకములైన రెండు పక్షములును, షాష్టికౌ = షష్టి నామక ఋతువునకు సంబంధించినవి.

తాత్పర్యము: ఇఁక సంవత్సరములో అంతర్భూతములైన ఋతువుల స్వభావము ఇచట చెప్పఁబడుచున్నది. ఒక ఋతువు మఱియొక ఋతువుచే ప్రేరణ చేయఁబడినదై అభిముఖముగ పరుగిడుచు విశిష్టమైన శబ్దమును చేయుచున్నది. అనఁగా:- వసంత ఋతువునకు అనంతరమే కొంచెమైనను వ్యవధానము లేకుండ గ్రీష్మ ఋతువు ప్రవర్తించుచున్నది. ఇదియే పూర్వర్తువుచే ఉత్తరర్తువునకు ప్రేర్యమాణత్వము. ఆ ఋతువు అవిచ్ఛిన్నములైన తిథులచే అభినిష్పన్న మగుచున్నది. ఇదియే అభిధావనమని చెప్పఁబడుచున్నది. అనంతరము ఆ యా ఋతువులకు అనుగుణముగ మనుష్యులు మాటలాడుకొనుచుందురు. ఇదియే ఋతువుల యొక్క విశిష్ట శబ్దము (నాదము).

ఒక అహోరాత్రమునందు ముప్పది ముహూర్తము లుండును. అట్టి అహోరాత్రములు అనేకములు కలసి ఒక ఋతు వగుచున్నది. అనఁగా షష్టి సంఖ్యాకాహోరాత్రాత్మకము ఋతు వని యర్థము. ఆ షష్టి సంఖ్యకు (ఋతువునకు) రెండు భాగములు కలవు. అవి శుక్ల, కృష్ణాత్మకములు. అనఁగా:- ఒక్కొక్క మాసమునందు శుక్ల తిథులు పదునైదు, కృష్ణ తిథులు పదునైదు కలసి ముప్పది తిథులగుచున్నవి. అవి షాష్టికములు. మంత్రమునందలి చకార ద్వయము పూర్వోక్త నుద్యమానత్వాది (ప్రేర్యమాణత్వాది) స్వభావముచే సముచ్చయార్థము. ఇది ఋతువుల స్వభావము.

5. ఋక్కు. సా॒రా॒గ॒వస్త్రై॒ర్జర॑దక్షః । వ॒స॒న్తో వసు॑భిః స॒హ ।
స॒ంవ॒త్స॒రస్య॑ సవి॒తుః । ప్రై॒షకృ॑త్ప్రథ॒మః స్మృ॑తః, ఇతి ॥

అర్థము: సారాగ వస్త్రైః = అంతటను హారిద్రాది వర్ణములతోఁ గూడిన వస్త్రములు కల, వసుభిః = ప్రజల నివాసములకు హేతువులైన దేవతా విశేషములతో, సహ = కూడ, వసన్తః = వసంత ఋతువు, జరదక్షః = జలమునందు

కుశల మగుచు, సవితుః = ప్రేరకుఁడైన, సంవత్సరస్య = సంవత్సరాత్మక దేవునియొక్క, ప్రైషకృత్ = ఆజ్ఞను చేయుచున్నదై, ప్రథమః = ఋతువులలో ముఖ్య మైనదిగా, స్మృతః = అభిజ్ఞులచే స్మరించఁ బడినది.

తాత్పర్యము: అంతటను హారిద్రాది వర్ణములతోఁ గూడిన వస్త్రములు కల దేవతా విశేషములతో కూడ ఈ వసంత ఋతువు ప్రేరకుఁడైన సంవత్సర రూప స్వామియొక్క ఆజ్ఞను చేయుచున్నదై ఋతువులలో ముఖ్యమైనదిగా అభిజ్ఞులచే స్మరించఁబడినది. వసంత ఋతువునందు జలము నిర్మలముగ నుండును కనుక అది జరదక్షము. అనఁగా జలమునందు కుశలమని చెప్పఁబడినది. దేవతలు ప్రజల నివాసములకు హేతువులు. ఋతువులకు సంవత్సరము స్వామి. కనుక దేవుఁడుగా చెప్పఁబడెను. వృష్టి కాలమునందు వలె కాలుష్యము లేనందువలన వసంతర్తువునందు జలము నిర్మలముగా నుండును. దేవతల వస్త్రములును శృంగారార్థము హారిద్రాది ద్రవ్య రంజితములై యుండును. ఇది వసంత ఋతువు యొక్క విశేష స్వభావమని యర్థము.

6. ఋక్కు. అ॒మూనా॒దయతేత్య॒న్యాన్ (౨) అ॒మూగ్ంశ్చ॑ పరి॒రక్షతః ।

ఏ॒తా వా॒చః । ప్ర॑యుజ్య॒న్తే । యత్రై॒తదుప॒దృశ్య॑తే, ఇతి ॥

అర్థము: అమూన్ = ఈ బంధువులను, ఆదయత = భుజింపఁజేయుఁడు. అమూన్ చ = ఈ వైదేశికులైన బ్రాహ్మణులను కూడ, పరిరక్షతః = ధనాది దానముచే అంతటను రక్షించుఁడు. ఇతి = అని, అన్యాన్ = గృహమునందు ఉన్నటువంటి ఇతరులను గూర్చి, (యజ్ఞోపనయనాది కర్తారః = యజ్ఞము, ఉపనయ[illegible] మున్నగు వానిని చేయువారు, వదన్తి = చెప్పుచున్నారు). ఏతాః వాచః = ఈ వాక్కులు, (వసన్తే = వసంతర్తువునందు), ప్రయుజ్యన్తే = ప్రయోగించఁబడును. యత్ర = ఏ ఋతువునందు, ఏతత్ = ఈ వచన జాతము, ఉపదృశ్యతే = కనఁ (వినఁ) బడుచుండునో, (సః = అది, వసన్తః = వసంత ఋతువు).

తాత్పర్యము: వసంత ఋతువు ప్రారంభము కాఁగానే బ్రాహ్మణులు యజ్ఞము ఉపనయనము మొదలగు కర్మలను చేయుటకు ప్రవృత్తు లగుచుందురు. అప్పుడు యజ్ఞోపనయనాది కర్తలు తమ గృహమునందు వసించునట్టి ఇతరులతో "మీరు ఈ బంధువులను భుజింపఁజేయుఁడు. విదేశముల నుండి వచ్చిన బ్రాహ్మణులను ధనాది దానముచే రక్షించుఁడు (ఆదరించుఁడు)" అనునట్టి యీ మాటలు పలుకుచుందురు. ఏ ఋతువు నందు ఈ మాటల సందడి వినఁబడుచుండునో, అది వసంత ఋతువని యర్థము.

7. ఋక్కు. ఏ॒తదే॒వ వి॑జానీ॒యాత్ । ప్ర॒మాణ॑ం కాల॒పర్య॑యే ।

వి॒శే॒ష॒ణం తు వక్ష్యా॒మః । ఋ॒తూనాం తన్ని॒బోధ॑త, ఇతి ॥

అర్థము: ఏతదేవ = షష్ఠ సప్తమ మంత్రములచేఁ జెప్పఁబడిన వసంత ఋతువు యొక్క ఈ యసాధారణ స్వరూపమునే, కాలపర్యయే = గ్రీష్మాది ఋతువుల భేదమునందు, ప్రమాణమ్ = ప్రమాణమునుగా, విజానీయాత్ = తెలిసికొనవలెను. ఋతూనామ్ = గ్రీష్మాది ఋతువుల యొక్క, విశేషణం తు = తత్తత్స్వభావ విశేషమును మాత్రము, వక్ష్యామః = ఉత్తర మంత్రములందు, చెప్పఁగలము. (హే ఋభుత్సవః! = తెలిసికొనవలె ననెడి ఇచ్ఛ గల పురుషులారా!,) తత్ = దానిని, నిబోధత = బాగుగ తెలిసికొనుఁడు.

తాత్పర్యము: "సారాగవస్త్రైః" "అమూనాదయత" అను మంత్రద్వయముచే వసంతర్తువు యొక్క అసాధారణ స్వరూపము ప్రతిపాదించఁబడినది. ఈ దృష్టాంతముచే అనుమానించుటకు (ఊహించుటకు) సాధ్యమగుట వలన ఈ పూర్వోక్త మంత్రద్వయ ప్రతిపాదితమైన దానినే గ్రీష్మాది ఋతువుల భేదమునందు ప్రమాణమునుగా తెలిసికొనవలెను. విమతాః గ్రీష్మాద్యృతవః అసాధారణ స్వభావోపేతాః. ఋతుత్వాత్. వసన్తాదివత్. అని అనుమానము. వసంతముకంటె విభిన్నములైన గ్రీష్మాదులు ఋతువులగుట వలన వసంతర్తువువలె అసాధారణ స్వభావముతో కూడియున్నవని అర్థము. కనుక గ్రీష్మాదులకు ఒకానొక అసాధారణ స్వభావము కలదని సామాన్యాకారముగ అవగత మగుచున్నది. గ్రీష్మాది ఋతువుల యొక్క తత్తత్స్వభావ విశేషమును మాత్రము ఉత్తర మంత్రములందు చెప్పఁగలము. ఓ తెలిసికొనవలెననెడి కోరిక కలిగిన పురుషులారా! దీనిని బాగుగ తెలిసికొనుఁడు.

8. ఋక్కు. శు॒క్లవాసా॑ రుద్ర॒గణః । గ్రీ॒ష్మేణా॑ऽऽవర్త॒తే స॑హ ।

ని॒జహ॑న్పృథి॒వీగ్ం స॒ర్వామ్ (౩) । జ్యో॒తిషా॑ऽప్రతి॒ఖ్యేన॑ సః, ఇతి ॥

అర్థము: రుద్రగణః = ఏకాదశ రుద్రుల గణము, శుక్లవాసాః = తెల్లని వస్త్రములతో కూడిన దగుచు, గ్రీష్మేణ సహ = గ్రీష్మ ఋతువుతోఁ గూడ, ఆవర్తతే = అంతటను ఉంటున్నది. సః = ఆ గ్రీష్మర్తువు, అప్రతిఖ్యేన = నిరుపమానమైన ఆధిక్యము కల, జ్యోతిషా = తాపముచే, సర్వాం పృథివీమ్ = సమస్తమైన భూమిని, నిజహన్ = మిక్కిలి దహించుచు, వర్తతే = ఉంటున్నది. యత్ర = ఏ ఋతువునందు, ఏతత్ లక్షణమ్ = ఈ లక్షణము, దృశ్యతే = కనఁబడుచున్నదో, తమ్ = ఆ ఋతువును, గ్రీష్మమ్ = గ్రీష్మమునుగా, విద్యాత్ = తెలిసికొనవలెను.

తాత్పర్యము: ఏకాదశ రుద్రుల గణము శ్వేతవస్త్రోపేత మగుచు గ్రీష్మర్తువుతోఁ గూడ నుంటున్నది. ఆ గ్రీష్మర్తువు నిరుపమానముగ అత్యధికమైన తాపముచే సమస్తమైన పృథివిని దహించుచు నుంటున్నది. ఈ లక్షణము కల ఋతువును గ్రీష్మర్తువునుగా తెలిసికొనవలెను.

9. ఋక్కు. వి॒శ్వరూ॒పాణీ॑ వాసా॒గ్ంసి । ఆ॒ది॒త్యానా॑ం ని॒బోధ॑త ।

సంవత్సరీణ॑ం కర్మ॒ఫలమ్ । వర్షాభి ర్ద॑దతా॒గ్ం సహ, ఇతి ॥

అర్థము: సంవత్సరీణమ్ = ఒక సంవత్సర మంతయు భోగయోగ్యమైన, కర్మఫలమ్ = వ్రీహ్యాది రూపమైన కృష్యాది ఫలమును, వర్షాభిః సహ = వర్షర్తువుతోఁ గూడ, దదతామ్ = ఒసఁగునట్టి, ఆదిత్యానామ్ = ఆదిత్యుల యొక్క, వాసాంసి = వస్త్రములు, విశ్వరూపాణి = విచిత్ర వర్ణోపేతములనుగా, నిబోధత = తెలిసికొనుఁడు.

తాత్పర్యము: ఇట నుండి వర్షర్తువు యొక్క అసాధారణ స్వభావము చెప్పఁబడుచున్నది. వర్షర్తువునందు చేయఁబడుచున్న కృష్యాది కర్మ యొక్క ఫలము రాఁబోవు వర్షర్తువు వఱకు ప్రాణు లనుభవించుటకు సరిపోవునదియై యుండును. ఆ ఫలము వర్షర్తు స్వాములైన యాదిత్యులచే ఈయఁబడుచుండును. ఆ వర్షర్తు స్వాముల (ఆదిత్యుల) వస్త్రములు విచిత్ర వర్ణోపేతములై యుండును. ఇచట వర్షర్తువు యొక్క అసాధారణ స్వభావము చెప్పఁబడినది.

10. ఋక్కు అదుఃఖో దుఃఖచక్షురివ। తద్మా పీత ఇవ దృశ్యతే।

శీతేనావ్యథయన్నివ। రురుదక్ష ఇవ దృశ్యతే, ఇతి॥

అర్థము: (అయమ్ = ఈ వర్షర్తువు,) అదుఃఖః = స్వయముగ దుఃఖము లేనిదైనను, దుఃఖ చక్షురివ = చక్షువులందు దుఃఖము కలదివలెను, తద్మా (తథా) = ఆ విధముగ, పీతః ఇవ = (కామిల రోగవంతులైన ప్రాణులద్వారా) పచ్చనిదివలెను, దృశ్యతే = కనఁబడుచున్నది. శీతేన = శీత వాయువుచే, అవ్యథయన్నివ = బాధము పొందనిదివలెను, రురుదక్షః ఇవ = మృగవిశేషములచే సమృద్ధమువలెను, దృశ్యతే = కనఁబడుచున్నది.

తాత్పర్యము: వర్షర్తువు స్వయముగ దుఃఖము లేనిదైనను, ఆ కాలమున ప్రాణులకు నేత్రవ్యాధి కలుగుచుండుట వలన నేత్రములందు దుఃఖము కలదివలె కనఁబడుచుండును. ఆ విధముగనే ఆ కాలమున ప్రాణులకు కామిల రోగము కలుగుచుండుట వలనను, కామిల రోగులకు సర్వము పచ్చఁగా కనుపించుట వలనను ఈ వర్షర్తువు పచ్చఁగా కనఁబడుచున్నది. ఆ కాలమున గాలి చల్లగా వీచుచుండును. ఆ శీత వాయువుచే వర్షర్తువు బాధను పొందనిదివలె కనఁబడుచుండును. వర్షర్తువునందు శీతబాధ ఉన్నను, వస్త్రమును ఆచ్ఛాదించుకొనుటచేతను, అగ్నిని దగ్గఱ ఉంచుకొనుటచేతను మనుష్యులు ఆ శీతబాధను తొలఁగించుకొందురు కనుక ఆ కాలమున శీతబాధ ఉండదని భావము. రురువు లనఁగా మృగవిశేషములు. వర్షాకాలమున అరణ్యమునందు తృణసమృద్ధి యుండును. తృణములను సమృద్ధముగ తినుటచే మృగముల గుంపులు పుష్టి నొందినవియై వర్షర్తువునందు అధికముగ కనఁబడుచుండును. ఇచటఁ గూడ వర్షర్తువు యొక్క అసాధారణ స్వభావము వర్ణించఁబడినది.

11. ఋక్కు హ్లాదయతే జ్వలతశ్చైవ। శామ్యతశ్చాస్య చక్షుషీ।

యా వై ప్రజా భ్రక్ష్యన్తి। సంవత్సరాత్తా భ్రక్ష్యన్తి, ఇతి॥

అర్థము: (అయమ్ = ఈ వర్షర్తువు,) హ్లాదయతే = సర్వ ప్రాణులను సంతోషపఱచుచున్నది. అస్య = ఈ వర్షర్తువు యొక్క, చక్షుషీ = చక్షువులు, జ్వలతః చ ఏవ = సర్వ పదార్థములను ఉజ్వలింపఁజేయుచునే ఉన్నవి. చ = మఱియు, శామ్యతః = సర్వ పదార్థములను ఉపశమింపఁజేయుచున్నవి. యాః ప్రజాః వై = ఏ ప్రజలైతే,

భ్రక్ష్యన్తి = వర్షర్తువునందు బీజావాపము చేయక భ్రష్టులగుచున్నారో, తాః = ఆ ప్రజలు, సంవత్సరాత్ = సంవత్సరము నుండియు, భ్రక్ష్యన్తి = భ్రష్టులగుచున్నారు.

తాత్పర్యము: వర్షర్తువునందు జనులు 'అహో! దేవుఁడు బాగుగ వర్షమును వర్షింపఁజేసెను. మన పైరులు బాగుగ ఫలించుచున్నవి!' అని పరితోషము నొందుచుందురు. కనుక వర్షర్తువు సర్వ ప్రాణులను ఆహ్లాదపఱచుచుండును. వర్షర్తువునందు బీజావాపము చేయని (భూములందు విత్తనములు విత్తని) ప్రజలు (పంటలు లేకుండుటచే) భ్రష్ట లగుచుందురు. అట్టి ప్రజలు వర్షర్తువునందే కాక సంవత్సర మంతయు భ్రష్ట లగుచుందురు. ఆ ప్రజలకు అన్నము లభించకుండుటయే అందుకు కారణము. వర్షర్తువునందు బీజావాపము చేసిన ప్రజలకు అన్నము సంవత్సర పర్యంతము సమృద్ధముగ నుండును కనుక వారు వర్షర్తువునందే కాక సంవత్సరాంతము వఱకు సమృద్ధులై యుందురు.

ఈ వర్షర్తువుచే చూడఁబడిన పదార్థములు శక్తి విశేషముతోఁ గూడి యుండుటచే ఔజ్వల్యమును పొందుచుండును. కనుక ఆ వర్షర్తువు యొక్క చక్షువులు సర్వ పదార్థములను ఉజ్జ్వలింపఁజేయుచుండును. ఆ విధముగ ఆ ఋతువునందు సర్వ పదార్థములు ఉపద్రవ రహితములై యుండును. కనుక ఆ ఋతువు యొక్క చక్షువులు సర్వ పదార్థములను ఉపశమింపఁజేయుచుండును. ఇటువంటి లక్షణముచే వర్షర్తువు అవగత మగుచున్నది. ఈ వదునొకండు మంత్రములచే ఇష్టకల నుపధానము చేయవలెను. ఇచటఁ గూడ వర్షర్తువు యొక్క అసాధారణ స్వభావము చెప్పఁబడినది.

బ్రాహ్మణము. యాఃప్రతీతిష్ఠన్తి। సంవత్సరే తాఃప్రతీతిష్ఠన్తి।

వర్షాభ్య ఇత్యర్థః (౪), ఇతి॥

కృణోత్యన్యాన్సర్వామేవ షట్చ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ప్రథమ ప్రపాఠకే తృతీయోఽనువాకః॥ ౩॥

అర్థము: యాః = ఏ ప్రజలు, (వర్షర్తౌ = వర్షర్తువునందు, బీజావాపం = విత్తులను విత్తుటను, కృత్వా = చేసి,) ప్రతితిష్ఠన్తి = ప్రతిష్ఠితు లగుచున్నారో, తాః = ఆ ప్రజలు, సంవత్సరే = సంవత్సరమునందు (సంవత్సరాంతము వఱకు), ప్రతితిష్ఠన్తి = ప్రతిష్ఠితు లగుచున్నారు. వర్షాభ్యః ఇత్యర్థః = వర్షర్తువునందు బీజావాపము చేయనివారు వర్షర్తువునుండి భ్రష్ట లగుచున్నారని యర్థము.

తాత్పర్యము: పూర్వమంత్రమునకు ఈ బ్రాహ్మణము వివరణాత్మకము. తాత్పర్యము పూర్వమంత్రము నందు వివరించఁబడినది. పూర్వమంత్రమునందు 'భ్రక్ష్యన్తి' అని ప్రయుక్తమైనది. దేనినుండి భ్రష్టులగుచున్నారు? అను

ప్రశ్నము కలుగుచున్నది. భ్రంశమునకు అపాదాన వాచకమైన పంచమ్యంతము పూర్వమంత్రమున ప్రయోగించఁబడలేదు. అయినను వర్షర్తు ప్రకరణ బలముచే 'వర్షాభ్యః' అను పంచమ్యంతమును సమన్వయించుకొని 'వర్షాభ్యః భ్రశ్యన్తే' = వర్షర్తువునుండి భ్రష్ట లగుచున్నారని వాక్యార్థమును చెప్పుకొనవలెను. 'వర్షా' శబ్దము ఆకారాంత స్త్రీలింగము, నిత్యబహువచనాంతము కూడ.

తృతీయానువాకము సమాప్తము.

*****

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ప్రథమ ప్రపాఠకే చతుర్థోఽనువాకః ।

హరిః ఓమ్

1. ఋక్కు. అక్షిదుఃభోత్థితస్యైవ । విప్రసన్నే కనీనికే ।
ఆజ్యే చోద్గణం నాస్తి । ఋభూణాం తన్నిబోధత, ఇతి ॥

అర్థము: అక్షిదుఃభోత్థితస్య = నేత్రరోగమునుండి లేచినవానియొక్క, కనీనికే = తారకలు (నల్లగుడ్లు), విప్రసన్నే ఏవ = విశేషముగ ప్రసన్నములైన విధముగ, (శరది = శరదృతువునందు, సర్వం జగత్ = సర్వ జగత్తు, ప్రసన్నం భవతి = నిర్మల మగుచున్నది). చ = మఱియు, సర్వః జనః = సమస్త జనము, ఆజ్యే = అంజనముచే చక్షువులను సంస్కరించుకొనుచున్నది. (అస్మిన్ ఋతౌ = ఈ శరదృతువునందు,) గణమ్ ఉత్ = దృష్టి విరోధియైన నీహారాది గ్రహణము కూడ, నాస్తి = లేదు. తత్ = అది యంతయు, ఋభూణామ్ = ఋతు దేవతలయొక్క, (సామర్థ్యమితి = సామర్థ్యమని,) నిబోధత = తెలిసికొనుఁడు.

తాత్పర్యము: ఇక శరదృతువు వర్ణించఁబడుచున్నది. శరదృతువునందు నేత్ర రోగమునుండి బైటపడిన వానియొక్క తారకలు (నల్లగుడ్లు) నేత్ర మలము పోవుటవలన విశేషముగ ప్రసన్నములై యున్నవిధముగ సమస్త జగత్తు మేఘ పంకాది మాలిన్యము లేకుండుటవలన ప్రసన్నమై యుండును. మఱియు నేత్రరోగము లేకుండుటచే సర్వజనుఁడు అంజనముచే తన చక్షువులను సంస్కరించుకొనుచుండును. ఆ శరదృతువునందు అక్షివిరోధియైన నీహారాదికమగు గ్రహణము ఉండదు. అది యంతయు ఋతు దేవతల సామర్థ్యమని తెలిసికొనుఁడు.

2. ఋక్కు. కనకాభానీ వాసాగ్ంసి । అహతాని నిబోధత ।
అన్నమశ్నీత మృజ్నీత । అహం వో జీవనప్రదః, ఇతి ॥

అర్థము: వాసాంసి = ఋతు దేవతలయొక్క, వస్త్రములను, కనకాభాని = సువర్ణ సదృశములను గాను, అహతాని = ఛిద్ర రహితములను గాను, నిబోధత = తెలిసికొనుఁడు. (హే జనాః! = ఓ జనులారా!,) అన్నమ్ అశ్నీత = ఈ శరదృతువునందు శరీరపుష్టి హేతు వగుటవలన భక్ష్య భోజ్య రూపమైన పుష్కలాన్నమును భుజించుఁడు. మృజ్నీత = లేవములను శోధించుఁడు. అహమ్ = శరదృతువునైన నేను, వః = మీకు, జీవనప్రదః = సుఖభోజనముతో కూడిన జీవనము నొసఁగుదానను.

తాత్పర్యము: శరదృతువు యొక్క స్వభావమును తెలిసికొనఁగోరెడి జనులారా! శరత్కాలమందు ఋతుదేవతల వస్త్రములు సువర్ణ సదృశములు, ఛిద్ర రహితములునై యుండునని తెలిసికొనుఁడు. మఱియు శరత్కాలమునందు,

"ఓ జనులారా! ఈ శరదృతువునందు శరీర పుష్టి హేతు వగుటవలన భక్ష్యము, భోజ్యమునైన అన్నమును పుష్కలముగ భుజించుఁడు. అందువలన లేవములను శోధించుఁడు" అను మాటలు వినఁబడుచుండును. శరదృతువునైన నేను మీకు సుఖ భోజనముతో కూడిన యన్నము నొసఁగుచున్నాము.

3. ఋక్కు. ఏతా వాచః ప్రయుజ్యన్తే । శరద్యృతోపదృశ్యతే (౧) ।
అభిధూన్వన్తోఽభిఘ్నన్త ఇవ । వాతవన్తో మరుద్గణాः, ఇతి ॥

అర్థము: యత్ర = ఎప్పుడు, శరత్ = శరన్నామక ఋతువు, ఉపదృశ్యతే = కనఁబడుచున్నదో, తదానీమ్ = అప్పుడు, ఏతాः వాచः = "అన్నమశ్నీత" (అన్నమును భుజించుఁడు) అను ఈ వాక్కులు, ప్రయుజ్యన్తే = ప్రయోగించఁబడుచున్నవి. (హేమన్తర్తౌ = హేమంత ఋతువునందు,) మరుద్గణాः = మరున్నామక దేవవిశేష సంఘములు, అభిధూన్వన్తः = అంతటను కంపింపఁజేయుచున్నవియు, అభిఘ్నన్తः ఇవ = అభిముఖముగ హననము చేయుచున్నవి వలె, వాతవన్తः = తీవ్ర వాయువుతో కూడినవియు, భవన్తి = అగుచున్నవి.

తాత్పర్యము: శరత్కాలమునందు 'మీరు అన్నమును పుష్కలముగ భుజించుఁడు' అనునట్టి మాటలు వినఁబడుచుండును. ఈ లక్షణముచే శరదృతువును తెలిసికొనవలెనని యర్థము. ఇక హేమంత ఋతువు వర్ణించఁబడుచున్నది. హేమంత ఋతువునందు మరుద్దేవతా గణములు అంతటను కంపింపఁజేయుచున్నవియు, అభిముఖముగ హనన క్రియ చేయుచున్నవి వలె, తీవ్రమైన వాయువుతోఁ గూడినవియు నగుచుండును.

4. ఋక్కు. అముతో జేతుమిషుమఖమివ । సంనద్ధాः సహ దధృశే హ ।
అవధ్వస్తై ర్వస్తివర్ణైరివ । విశిఖాసः కపర్దినः, ఇతి ॥

అర్థము: అముతः = వాయులోకమునుండి, (ఆగతాः వాయవः = వచ్చిన వాయువులు,) ఇషుముఖమ్ = యోద్ధలైన శత్రువులచే ప్రేరితమైన బాణాగ్రమును, జేతుమివ = జయించుటకువలె, సంనద్ధాः = కవచాదులను ధరించినవై, సహ దధృశే హ = సంఘీభూతములుగా నిశ్చయముగ కనఁబడుచున్నవి. అపధ్వస్తైः = తిరస్కరించఁబడిన మలినములు కల, వస్తివర్ణైः ఇవ = వస్త్యాకారములైన కవచములచేత వలె, (యుక్తాः = కూడినవారును,) విశిఖాసः = వివిధ శిఖా యుక్తులును, కపర్దినः = కేశబంధ యుక్తులునగు జనులు, దృశ్యన్తే = కనఁబడుచున్నారు.

తాత్పర్యము: హేమంత ఋతువునందు వాయులోకము నుండి వచ్చిన వాయువులు యోద్ధలైన శత్రువులు ప్రయోగించిన బాణాగ్రమును జయించుటకువలె కవచాదులను ధరించి సంఘీభూతములుగా కనఁబడుచున్నవిగానే యుండును. కనుకనే జనులు కూడ యుద్ధార్థుల వలె శీతవాతోపద్రవమును పోఁగొట్టుకొనుటకై కంచుకాదులను ఆచ్ఛాదించుకొనిన వారుగా కనఁబడుచుందురు. మఱియు ఆ జనులు మలినములైన వానిని విడిచి వస్త్యాకారములైన కవచముల వంటివానితో కూడిన వారును, వివిధ శిఖలతో కూడినవారును,

కేశబంధములతో కూడినవారునై కనఁబడుచుందురు. రజకులు ఉతికి తెల్లఁగాఁ జేసిన సన్నని వస్త్రములను విడిచి జనులు మందముగా మన్నవియు మలినములునైన ముతక వస్త్రములను రెండు మూఁడు మడతలుగాఁ జేసి కప్పుకొనుచుందురు. శిరస్సులందు తలపాగాలను ధరించుచుందురని యర్థము.

5. ఋక్కు. అకృద్ధస్య యోత్స్యమానస్య । కృద్ధస్యేవ లోహినీ ।
హేమత శ్చక్షుషీ విద్యాత్ । అక్ష్ణయోः క్షిపణోరివ (౨), ఇతి ॥

అర్థము: అకృద్ధస్య = క్రోధము లేనిదియే అయిన, హేమతः = హేమంత ఋతువు యొక్క చక్షుషీ = చక్షువులను, యోత్స్యమానస్య = యుద్ధము చేయఁబోవునట్టి, క్రుద్ధస్య ఇవ = క్రోధావిష్టునకువలె, క్షిపణోः = ఇతరులను చంపుటకై పురుషుని పంపునటువంటి, అక్ష్ణయోరివ = నేత్రములకు వలె, లోహినీ = రక్తాకారము కలవానినిగా, విద్యాత్ = తెలిసికొనవలెను.

తాత్పర్యము: క్రోధమే లేనటువంటి హేమంత ఋతువు యొక్క నేత్రములు, యుద్ధము చేయఁబోవునట్టి క్రుద్ధుఁడు ఇతరులను చంపుటకై ఒకానొక పురుషుని ప్రేరణ చేయునపుడు అతని కన్నులు ఎంత ఎఱ్ఱగా నుండునో అట్టి రక్తవర్ణములుగా నుండునని తెలిసికొనవలెను. ఈ మంత్రమున రెండు ఇవ శబ్దములు కలవు. అందు ఒకటి హేమంత ఋతువునకు క్రోధావిష్టునితో సాదృశ్యమును తెలుపునది. రెండవ ఇవ శబ్దము హేమంత చక్షువులకు క్రోధావిష్టుని చక్షువులతో సాదృశ్యమును తెలుపునది. 'యోత్స్యమానస్య క్రుద్ధస్య' అను చోట పునరుక్తి కలదని యనరాదు. ఆ ఉభయములకు ఏకవాక్యత్వము కలదు కనుక పునరుక్తి లేదు.

6. ఋక్కు. దుర్భిక్షం దేవలోకేషు । మనూనా ముదకం గృహే ।
ఏతా వాచః ప్రవదన్తీः । వైద్యుతో యాన్తి శైశిరీः, ఇతి ॥

అర్థము: దేవలోకేషు = అంతరిక్షభాగములందు, ఉదకమ్ = జలము, దుర్భిక్షమ్ = యాచించుటకు కూడ దుర్లభమగును. మనూనామ్ = మనుష్యుల యొక్క, గృహే = గృహమునందు, (అల్పం విద్యతే = స్వల్పముగా ఉంటున్నది). ఏతాः వాచः = ఈ మాటలను, ప్రవదన్తీः = ఎక్కువగా పలుకునట్టి ప్రజలు, శైశిరీः = శిశిర ఋతువునందు ఉంటున్నవారును, వైద్యుతः = విద్యుదుపలక్షిత సంతాప యుక్తులునై, యాన్తి = మార్గమునందు వెళ్లుచున్నారు. ఇదం శిశిర లక్షణమ్ = ఇది శిశిర ఋతు యొక్క లక్షణము.

తాత్పర్యము: అంతరిక్ష భాగములందు శిశిర ఋతువు నందు వర్షము ఉండదు కనుక అచట యాచించుటకే ఉదకము దుర్లభ మగును. మనుష్యుల గృహములందు కూపాదు లుండుటవలన అచట ఉదకము అల్పముగ నుండును. ఏతాः వాచः = ఇటువంటి మాటలను ఎక్కువగా పలుకునట్టి ప్రజలు శిశిర ఋతువునందు కనఁబడుచుందురు. మఱియు వారు సమ్యగ్భముగ నీరు లేనందువలన సంతాప యుక్తులై మార్గమునందు పోవుచుందురు. ఇది శిశిర ఋతువు యొక్క లక్షణము. ఈ యాఱు మంత్రములను పఠించుచు ఇష్టకల నుపధానము చేయవలెను.

బ్రాహ్మణము. తా అగ్నిః పవమానా అన్వైక్షత। ఇహ జీవికా మపరిపశ్యన్।

తస్యైషా భవతి, ఇతి ॥

అర్థము: అగ్నిః = అగ్ని దేవుఁడు, ఇహ = ఈ భూలోకమునందు, జీవికామ్ = ప్రాణుల జీవనమునకు హేతువైన ఉదకమును, అపరిపశ్యన్ = అంతటను కనుఁగొనని వాఁడై, పవమానాః = శోధించుచున్న (ఉదకాభావమును తెలియఁజేయుచున్నవారై మార్గమునందు వెళ్ళుచున్న), తాః = ఆ ప్రజలను, అన్వైక్షత = అనుసరించి "ఈ ప్రజలు ఈ విధముగ చెప్పుచున్నారు. ఇచటను ఉదకము కనఁబడుట లేదు. ఈ ప్రజలకు ఏమి కానున్నదో కదా!" అని యీ విధముగ విచారించెను. తస్య = ఆ అగ్నివిచారమునకు, ఏషా = ప్రతిపాదకమైన ఈ ఋక్కు, భవతి = ఉంటున్నది.

తాత్పర్యము: అగ్ని దేవుఁడు ఈ భూలోకమునందు ప్రాణుల జీవనమునకు హేతువైన యుదకమును కనుఁగొననివాఁడై ఉదకము యొక్క లేమిని శోధించుచు మార్గమునందు వెళ్లుచున్న ప్రజలను అనుసరించుచు "ఈ ప్రజలు ఈ విధముగ చెప్పుచున్నారు. ఇచటను ఉదకము కనఁబడుట లేదు. వీరికి ఏమి కానున్నదో కదా!" అని విచారించెను. ఈ అగ్నివిచారమును తెలుపునట్టి ఈ ఋక్కు ఒకటి కలదు.

ఋక్కు. ఇహేహ వ ఃస్వతపసః। మరుతః సూర్యత్వచః।

శర్మ స్వప్రథా అవృణే (౩) ఇతి ॥

దృశ్యత ఇవాఽవృణే ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ప్రథమ ప్రపాఠకే చతుర్థోఽనువాకః ॥ ౪ ॥

అర్థము: స్వతపసః = స్వాధీన తపస్సు కలవారును, సూర్యత్వచః = సూర్య సమాన దీప్తి కలవారునగు, హే మరుతః! = ఓ మరుద్దేవతలారా!, వః = మీ (సకాశము) నుండి, స్వప్రథా = విస్తృతముగా, శర్మ = సుఖ కారణమైన ఉదకమును, ఇహేహ = జల రహిత సర్వ ప్రదేశములందు, ఆవృణే = ప్రాణుల జీవనమునకై అగ్నినైన నేను అంతటను ప్రార్థించుచున్నాను.

తాత్పర్యము: ఇది అగ్నివిచార ప్రతిపాదిక ఋక్కు:- ఓ మరుద్దేవతలారా! మీరు స్వాయత్త తపసులు. అనఁగా సంతాపమునందు, ఉదకమునందును స్వతంత్రులు. సూర్యునితో సమానమైన దీప్తి కలవారు. అటువంటి మీనుండి విస్తృతముగ సుఖకారణమైన ఉదకమును జల రహితములైన సర్వ ప్రదేశములందు ప్రాణుల జీవనమునకై అంతటను ప్రార్థించుచున్నాను.

చతుర్థానువాకము సమాప్తము

*****

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ప్రథమ ప్రపాఠకే పఞ్చమోఽనువాకః।

1. ఋక్కు. అతితామ్రాణి వాసాగ్ంసి। అష్టివఙ్గి శతఘ్ని చ।

విశ్వే దేవా విప్రహరన్తి। అగ్నిజిహ్వో అపశ్చత, ఇతి ॥

అవతారిక: ప్రవర్గ్య మనెడి కర్మకు ఆదియంఁదు "నమో వాచే" ఇత్యాది శాంతి పాఠమును, అంతమునందు "శం నో వాతః" ఇత్యాది శాంతి పాఠమును పఠించు విధముగ "అతి తామ్రాణి" ఇత్యాదులైన నాలుగు ఋక్కులను పఠించుచు నాలుగు ఇష్టకలను ఉపధానము చేయునపుడు ఆద్యంతములందు ఆ శాంతి పాఠములను పఠించవలెను. పూర్వానువాకములందు చెప్పఁబడిన ఇష్టకలవలె ఇచటఁ గూడ తప్తములైన మదంతికా సంజ్ఞకములైన ఉదకేష్టకల నుపధానము చేయవలెను. ఆ నాలుగు ఋక్కులలో ఇది ప్రథమ ఋక్కు.

అర్థము: (విశ్వేషాం దేవానామ్ = విశ్వేదేవ దేవతల యొక్క,) వాసాంసి = వస్త్రములు, అతి తామ్రాణి = మిక్కిలి ఎఱ్ఱని రంగు కలవి. ఆయుధాని = ఆయుధములు, అష్టివఙ్గి శతఘ్ని చ = అష్టివఙ్గి, శతఘ్ని, నామకములు విశ్వే దేవాః = విశ్వేదేవ దేవతలు, (తైః = ఆ అష్టివఙ్గి, శతఘ్ని నామకములైన ఆయుధముల చేత,) విప్రహరన్తి = అనేక విధములుగ శత్రువులను కొట్టుదురు. (తతః = అందువలన), అగ్నిజిహ్వాః = ఆరుణ కేతుకాగ్ని రూప జిహ్వా యుక్తులై, అపశ్చత = మిక్కిలి పెద్దదియైన శబ్దమును చేసిరి.

తాత్పర్యము: విశ్వేదేవ దేవతలు అతిరక్త వర్ణములైన వస్త్రములను ధరించుచుందురు. వారి ఆయుధములు అష్టివఙ్గి, శతఘ్ని నామకములు. వారు ఆ అష్టివఙ్గి, శతఘ్ని నామకములైన ఆయుధములచే ననేక విధములుగ శత్రువులను కొట్టుదురు. అందువలన ఆ విశ్వేదేవ దేవతలు ఆరుణ కేతుకమైన అగ్ని యొక్క రూపము గల జిహ్వాలమ కలిగినవారై జయనిమిత్తమైన ఉత్సాహముతో మిక్కిలి పెద్ద ధ్వనిని చేయుదురు.

2. ఋక్కు. నైవ దేవో న మర్త్యః। న రాజా వరుణో విభుః।

నాగ్నిర్నేన్ద్రో న పవమానః। మాతృక్కశ్చన విద్యతే, ఇతి ॥

అర్థము: మాతృక్ (మాదృక్) = మావంటి, కశ్చన (కశ్చన) దేవః = ఒకానొక దేవుఁడు కూడ, నైవ విద్యతే = లేనేలేఁడు. మర్త్యః = మానవుఁడు, న విద్యతే = లేఁడు. విభుః = సర్వవ్యాపకుఁడైన, వరుణః రాజా = వరుణ రాజు, మాతృక్ = మావంటివాఁడు, న = కాఁడు. అగ్నిః = అగ్ని, మాతృక్, న. ఇన్ద్రః = ఇంద్రుఁడు, మాతృక్, న. పవమానః = వాయువు, మాతృక్, న.

తాత్పర్యము: "మావంటి దేవుఁడు కాని, మానవుఁడు కాని ఒక్కఁడు కూడ లేఁడు. సర్వవ్యాపకుఁడైన వరుణ రాజు మావంటివాఁడు కాఁడు. అగ్ని, ఇంద్రుఁడు, వాయువు మావంటివారు కారు" అని విశ్వేదేవ దేవతలు

శత్రువులను ప్రహరించునపుడు పెద్దగా శబ్దము చేయుచుందురు (అఱచుచుందురు). విశ్వేదేవ దేవతలు పెద్దగా ఆస్ఫోటనము (శబ్దము) చేయుచుందురని పూర్వమంత్రమున చెప్పఁబడినది. ఆ యాస్ఫోటన మిచట స్పష్టీకరించఁబడినది. మదంతికా సంజ్ఞకములైన ఉదకేష్టకల యొక్క ఉపధాన ఋక్కులలో ఇది ద్వితీయ ఋక్కు.

3. ఋక్కు. దివ్యస్యైకా ధనురార్ష్నిః । పృథివ్యామపరా శ్రితా (ం) ।

తస్యేన్ద్రో వమ్రిరూపేణ । ధనుర్జ్యామ్ అచ్ఛినత్ స్వయమ్, ఇతి ॥

అర్థము: అస్య = ఈ విశ్వేదేవ జిహ్వారూపుఁడైన అరుణ కేతుకాగ్ని యొక్క, ఏకా = ఒక, ధనురార్ష్నిః = ధనువు యొక్క ఊర్ధ్వపుటైన అంచు, దివి = దివియందు, ఆశ్రితా = ఆశ్రయించఁబడినదై యున్నది. అపరా = మఱియొకటియైన క్రింది అంచు, పృథివ్యామ్ = భూమి యందు, ఆశ్రితా = ఆశ్రితమైనది. ఇన్ద్రః = ఇంద్రుఁడు, తస్య = ఆ అరుణ కేతుకాగ్ని యొక్క, ధనుర్జ్యామ్ = ధనువునందలి అల్లె త్రాటిని, వమ్రిరూపేణ = వమ్రిరూపముచే, స్వయమ్ = స్వయముగ, అచ్ఛినత్ = ఛేదించెను.

తాత్పర్యము: విశ్వేదేవ దేవతల జిహ్వారూపుఁడైన అరుణ కేతుకాగ్ని యొక్క ధనువు యొక్క ఊర్ధ్వపుటంచు దివియందుఁ, క్రింది యంచు పృథివియందును ఆశ్రయించి ఉన్నవి. వమ్రి యనునది చీమవంటి అల్పజంతువు. ఆ వమ్రి యొక్క వమనము వలన మృత్తిక ద్రవమగును. ఇంద్రుఁడు ఆ ధనువును చూచుటచే భయపడి వమ్రి రూపమున ధనుష్కోటి సమీప స్థానమునందుండి యా అరుణ కేతుకాగ్ని యొక్క ధనువునందలి అల్లెత్రాటిని స్వయముగనే ఛేదించెను. (కోటి = అంచు). ఇది తృతీయ ఋక్కు.

4. ఋక్కు. తదిన్ద్రధనుః రిత్యజ్యమ్ । అభ్రవర్ష్మేషు చక్షతే ।

ఏతదేవ శంయోర్బార్హస్పత్యస్య । ఏతద్రుద్రస్య ధనుః, ఇతి ॥

అర్థము: అభ్రవర్ష్మేషు = మేఘ కాంతులందలి, తత్ = ఆధనువును, అజ్యమ్ = అల్లెత్రాడు లేనట్టి, ఇన్ద్రధనుః ఇతి = ఇంద్రధనువని, (అభిజ్ఞాః = తెలిసినవారు,) చక్షతే = చెప్పుచున్నారు. బార్హస్పత్యస్య = బృహస్పతి కుమారుఁడైన, శంయోః = శంయువునకు, ఏతదేవ = ఈ ధనువే, (అస్తి = కలదు). ఏతత్ = ఇది, రుద్రస్య = ఆరుణ కేతుకాగ్ని రూపుఁడైన రుద్రుని యొక్క, ధనుః = ధనువు.

తాత్పర్యము: పూర్వోక్త ధనువు నందలి అల్లెత్రాటిని ఇంద్రుఁడు ఛేదించుట వలన మేఘకాంతులందు కనఁబడుచున్న ధనువును చూచి అభిజ్ఞులు ఆ ధనువు జ్యారహితమైన ఇంద్రధనువని చెప్పుచున్నారు. బృహస్పతి కుమారుఁడైన శంయువున కిదియే ధనువు. శంయువు ఈ ధనువుచే స్వకార్యమును సాధించుకొనుచున్నాఁడు. ఇది రుద్రుని యొక్క ధనువు. ఇచట రుద్రుఁడనఁగా ఆరుణ కేతుకాగ్ని. "రుద్రో వా ఏష యదగ్నిః" అను శ్రుతి ఈ యర్థమునే చెప్పుచున్నది. అందువలన ఇది ఉత్కృష్ట ధనువు. ఇది చతుర్థ ఋక్కు. ఈ నాలుగు ఋక్కుల చేతము ఉష్ణోదక రూపములైన నాలుగు ఇష్టకల నుపధానము చేయవలెను.

బ్రాహ్మణము. రుద్రస్య త్వేవ ధనురార్ష్నిః । శిర ఉత్పేష । స ప్రవర్త్యోఽ
భవత్ । తస్మాద్యః సప్రవర్త్యేణ యజ్ఞేన యజతే । రుద్రస్య స
శిరః ప్రతిదధాతి । నైనగ్ం రుద్ర ఆరుకో భవతి । య ఏవం వేద, ఇతి ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ప్రథమ ప్రపాఠకే పంచమోఽనువాకః ॥ ౫ ॥

అర్థము: ధనురార్ష్నిః త్వేవ = పూర్వోక్తమైన ధనువు యొక్క ఊర్ధ్వపుటంచే, (ధనుష్కోటియే), రుద్రస్య = రుద్రుని యొక్క, శిరః = శిరస్సును, ఉత్పేష = పైకి తీసికొనిపోయి క్రిందఁ బడనైచుచుఁ జూర్ణముగాఁ జేసెను. సః = చూర్ణమైన ఆ అర్ధ శిరోభాగము, ప్రవర్త్యః = ప్రవర్త్యముగా, అభవత్ = అయెను. తస్మాత్ = ఆ కారణము వలన, యః = ఏ యజమానుఁడు, సప్రవర్త్యేణ యజ్ఞేన యజతే = ప్రవర్త్య సహితమైన యజ్ఞమును చేయునో, సః = ఆ యజమానుఁడు, రుద్రస్య = రుద్రుని యొక్క, (తత్) శిరః = ఆ శిరస్సును, ప్రతిదధాతి = మఱల సంధానము చేసినవాఁ డగును. ఏనమ్ = ఈ యజ్ఞకర్తను గూర్చి, రుద్రః = రుద్రుఁడు, ఆరుకః = హింసకుఁడు, న భవతి = అగుట లేదు. యః = ఏ పురుషుఁడు, ఏవమ్ = ఈ శిరస్సమాధానము జరిగిన విధముగ, వేద = తెలిసికొనునో, ఏనమ్ = ఈ శిరస్సమాధాన ప్రకారమును తెలిసికొనిన వానిని గూర్చి, రుద్రః, ఆరుకః, న భవతి.

తాత్పర్యము: మేఘ కాంతులందు కనఁబడుచున్న ధనువు జ్యారహితమైన ఇంద్ర ధనువు మాత్రమే కాదు. ఇంద్రుఁడు వమ్రి రూపమున ఆరుణ కేతుకాగ్ని యొక్క (రుద్రుని యొక్క) ధనువునందలి అల్లెత్రాటిని ఛేదించఁగానే ఆ ధనువు యొక్క ఊర్ధ్వపుటంచు ఆ రుద్రుని శిరస్సును పైభాగమునకుఁ గొనిపోయి క్రిందఁ బడనైచి చూర్ణముగాఁ జేసెను. చూర్ణమైన ఆ అర్ధ శిరోభాగము ప్రవర్త్యముగా నావిర్భవించినది. కనుక ప్రవర్త్య సహిత యజ్ఞము ననుష్ఠించవలెనను విధి ఈ బ్రాహ్మణము వలన వ్యక్తమగుచున్నది. ప్రవర్త్య సహిత యజ్ఞము ననుష్ఠించిన యజమానుఁడు రుద్రుని శిరస్సును మఱల సంధానము చేసినవాఁ డగును. రుద్రుఁడు ఇతనిని హింసించఁడు. ఈ శిరస్సంధాన ప్రకారమును తెలిసికొనినవానిని కూడ రుద్రుఁడు హింసింపఁడు.

పంచమానువాకము సమాప్తము.

*****

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ప్రథమ ప్రపాఠకే షష్ఠోఽనువాకః ।

1. ఋక్కు. అత్యూర్ధ్వాక్షోఽతిరశ్చాత్ । శిశిరః ప్రదృశ్యతే ।

నైవ రూపం న వాసాగ్ంసి । న చక్షుః ప్రతిదృశ్యతే, ఇతి ॥

అర్థము: శిశిరః = శిశిర ఋతువు, అత్యూర్ధ్వాక్షః = మిక్కిలి ఊర్ధ్వములైన అక్షులు కలదిగాను, అతిరశ్చాత్ = తిరశ్చీన దృష్టి లేనిదిగాను, ప్రదృశ్యతే = ప్రాణులందు ప్రకర్షముగ చూడఁబడుచున్నది. (శరీరస్య = శరీరము యొక్క,) రూపమ్ = రూపము, న ప్రతిదృశ్యతే ఏవ = శీతవేళయందు ప్రాణులచే చూడఁబడుటయే లేదు. వాసాంసి = వస్త్రములు, న దృశ్యన్తే = చూడఁబడుట లేదు. చక్షుః = దర్పణాదికమునందు చక్షువు కూడ, న ప్రతిదృశ్యతే = చూడఁబడుట లేదు.

తాత్పర్యము: శిశిర ఋతు ప్రభావము ప్రాణులందధికముగ కనఁబడుచుండును. శిశిర ఋతువునందు శీతము బహుళముగా నుండును కనుక ప్రాణులు కంపించుచున్నవారై హస్తములచే ఉరోభాగమును ఆచ్ఛాదించుకొనుచు, ముఖముచే సీత్కారమును చేయుచును, రెండు కనుబొమలను పైకి ఎత్తుచుందురు. ఇదియే శిశిరమునకుఁ గల ఊర్ధ్వాక్షత్వము. ఆ శిశిర ఋతువునందు ప్రాణులు శీత బాధితు లగుట వలనే కుడి యెడమ పైపులందు అడ్డముగ చూడరు. కనుక అతిరశ్చాత్ అని చెప్పఁబడినది. ఆ శిశిర కాలము నందు ప్రాణులందఱు శీత పరిహారము కొఱకే ప్రయత్నించుచుందురు కనుక, తమ శరీర రూపమును గాని, వస్త్రములను గాని, అద్దము మొదలగు వానియందు తమ చక్షువులను గాని చూచుట యందు ఆదరమును కనఁబఱుచరు. ఋతుమండల నామకములైన ఈ మూఁడు ఋక్కులచే మూఁడు ఇష్టకలను ఉపధానము చేయవలెను. ఇది ప్రథమ ఋక్కు.

2. ఋక్కు. అన్యోన్యం తు న హిగ్ంస్రాతః । సత స్తద్దేవలక్షణమ్ ।

లోహితోక్ష్ణి శార శీర్ష్ణిః । సూర్యస్యోదయనం ప్రతి, ఇతి ॥

అర్థము: అన్యోన్యం తు = పరస్పరము యుద్ధమునకై ఉద్యుక్తులైన విరోధులు ఉభయులు కూడ, న హింస్రాతః = హింసించుకొనరు. సతః = వర్తమాన శిశిర ఋతువునకు, తత్ = అది, దేవ లక్షణమ్ = సూర్య దేవునిచే సంపాదించఁబడిన చిహ్నము. అక్ష్ణి = శిశిర ఋత్వభిమాని దేవతాఽవిగ్రహమునందలి చక్షువునందు, లోహితః = లోహిత (ఎఱుపు) వర్ణము, భవతి = ఉంటున్నది. శీర్ష్ణిః (శీర్ష్ణి) = శిరస్సునందు, శారః = శుక్లస్త్రీయైన సారిక సంబంధమైన వర్ణము, సూర్యోదయనం ప్రతి = సూర్యోదయ కాలమునందు, భవతి = ఉంటున్నది.

తాత్పర్యము: పరస్పరము అత్యంత ద్వేషము కలిగియున్న యిద్దఱు శత్రువులు యుద్ధమునకై ఉద్యుక్తులై యుండియు శిశిర ఋతువునందు శీత నివారణమునకై శరీరమును కవచాదులచే ఆచ్ఛాదించుకొనుటయందే

ప్రయత్నించుచుందురు కావి, వరస్పరము హింసను కూడ చేసికొనరు. ప్రాణులు ఈ విధముగ ఉండుట వర్తమాన శిశిర ఋతువునకు సూర్య దేవుఁడు సంపాదించిన చిహ్నము. ఈ చిహ్నము (లక్షణము)చే శిశిరత్వమును తెలిసికొనవలెను. మఱియు ఆ శిశిర ఋత్వభిమాని దేవతా విగ్రహమునందలి చక్షువునందు సూర్యోదయ కాలమున లోహిత వర్ణ ముండును. శిరస్సునందు శుక్లస్త్రీయైన సారిక (గోరింక) యొక్క వర్ణ ముండును. ఇంతవఱకు చెప్పఁబడిన కాల లక్షణము లందు ఏ యే లక్షణము ప్రజలయందు ఉండునో, ఆ లక్షణము ప్రజాద్వారమున కాలమును వ్యక్తము చేయుచున్నది. ప్రజలయందు సంభవించని లక్షణము సాక్షాత్తుగా కాలాభిమాని దేవతయందే చూడఁదగినది. ఇది ద్వితీయ ఋక్కు.

3. ఋక్కు. త్వం కరోషి న్యఞ్జలికామ్ । త్వం కరోషి ని జానుకామ్ ।

ని జానుకా మే న్యఞ్జలికా । అమీ వాచ ముపాసతామితి, ఇతి ॥

అర్థము: (హే శిశిరర్తో! = ఓ శిశిర ఋతూ!,) త్వమ్ = నీవు, అఞ్జలికామ్ = అంజలిని (దోసిలిని), నికరోషి = అడ్డముగా చేయుచున్నావు. త్వమ్ = నీవు, జానుకామ్ = మోఁకాలి ప్రదేశమును, ని కరోషి = అడ్డముగా చేయుచున్నావు. (హే బాలాఃఽ = ఓ బాలులారా!,) అమీ (భవన్తః) = ఈ మీరు, "మే = నా యొక్క, జానుకా = మోఁకాలి ప్రదేశము, ని (న్యగ్భూతా) భవతు = అడ్డముగా అగుఁగాక. అఞ్జలికా (అపి) = హస్తాగ్రముల అంజలి కూడ, ని (న్యగ్భూతా) భవతు = అడ్డముగా అగుఁగాక". ఇతి = అనునట్టి, వాచమ్ = ఈ వాక్కును, ఉపాసతామ్ = సేవించుఁడు.

తాత్పర్యము: ప్రాణులందఱు శిశిర ఋతువునందు అధికమైన శీత బాధవలన అగ్నిని సేవించుచు హస్తాగ్రములను అడ్డముగా పెట్టుకొందురు. ఆ విధముగనే ఉదరాది దేహావయవములను వెచ్చఁబెట్టుకొనునప్పుడు అగ్నికి కొంచెము సమీపమున మోఁకాళ్లను నేలకు ఆనునట్లుగా అడ్డముగా పెట్టుకొందురు. ఇది శిశిరర్తువు ప్రాణులచే చేయించునట్టి పని. ఈ విధముగ చేయుచున్న కొందఱు బుద్ధిమంతులు శిశిర కాలమున నిద్రనుండి మేల్కొనిన బాలురను కూడ ఈ విధముగ చేయుఁడని బోధించుచుందురు. ఋక్కునందలి ఇతి శబ్దము ఏవంవిధ లక్షణ ప్రదర్శనార్థము. చెప్పఁబడనిదైనను ఇటువంటి లోక వ్యవహారమును చూచి ఆ శిశిరర్తువును తెలిసికొనవలెను. ఇది తృతీయ ఋక్కు. ఋతు మండల నామకములైన ఈ మూఁడు మంత్రములచే మూఁడు ఇష్టకలను ఉపధానము చేయవలెను.

బ్రాహ్మణము. తస్మై సర్వ ఋతవో నమన్తే । మర్యాదాకరత్వాత్ప్ర పురోధామ్

బ్రాహ్మణ ఆప్నోతి । య ఏవం వేద । న ఖలు సంవత్సర ఏతైః సనో

నీభిః ప్రహా । ఇన్ద్రాయ సర్వాన్మామా నభివహతి । న ద్రప్సః । తస్యై

ష భవతి (౨), ఇతి ॥

అర్థము: యః = ఏ పురుషుఁడు, ఏవమ్ = ఈ విధముగ పూర్వానువాకములచే ప్రతిపాదించఁబడిన ఋతుస్వభావమును, వేద = తెలిసికొనుచున్నాఁడో, తస్మై = ఆ పురుషుని కొఱకు, సర్వే ఋతవః = అన్ని ఋతువులు, నమన్తే = స్వాధీనము లగుచున్నవి. (సః) బ్రాహ్మణః = ఆ బ్రాహ్మణుఁడు, మర్యాదా కరత్వాత్ = ఋతువులకు మర్యాదను చేయుటవలన, పురోధామ్ = బ్రాహ్మణులలో పురోఽవస్థితిని (ప్రాధాన్యమును), ప్రాప్నోతి=ప్రకర్షముగ పొందుచున్నాఁడు. సః ఖలు=ఆ విద్వాంసుఁడైన బ్రాహ్మణుఁడే కదా!, సంవత్సరః (భూత్వా) = దేహ త్యాగానంతరము సంవత్సర రూపుఁడుగా అయి, ఏతైః = ఈ, సనోనీభిః సహ = వసంతాది దేవతలతో కూడ ఉంటున్న వస్వాది సేనాధిపతులతో కూడ, (వర్తమానః సన్ = ఉంటున్న వాఁడగుచు,) ఇన్ద్రాయ = కర్మస్వామియగు యజమానుని కొఱకు, సర్వాన్ కామాన్ = సమస్తములైన కోరికలను, అభివహతి = అభిముఖముగ సంపాదించుచున్నాఁడు. సః = ఆ ఆరుణకేతుకాగ్ని, ద్రప్సః = ఉదక స్వరూపుఁడు. తస్య = ఆ ద్రప్సరూపుఁడైన ఆరుణకేతుకాగ్నికి, ఏషా = ప్రతిపాదకమైన ఈ (చెప్పఁబడఁబోవు) ఋక్కు, భవతి = ఉంటున్నది.

తాత్పర్యము: పూర్వానువాకములచే ప్రతిపాదితమైన ఋతు స్వభావమును తెలిసికొనిన పురుషునకు సర్వ ఋతువులు స్వాధీనములగును. దుఃఖమును కలుగఁజేయకుండుటయే స్వాధీనత్వ మని యర్థము. అన్ని ఋతువులందును అతనికి దుఃఖము కలుగదని భావము. మఱియు ఆ యా ఋతువులందలి ధర్మములను ప్రవర్తింపఁజేయువాఁడు కనుక ఆ విద్వాంసుఁడైన బ్రాహ్మణుఁడు సర్వ బ్రాహ్మణులలో పురోవర్తిత్వమును అనఁగా- ప్రాధాన్యమును పొందును. ఆ మర్యాదా కరత్వము ఎట్లనఁగా- ఆ విద్వాంసుఁడైన బ్రాహ్మణుఁడే దేహ త్యాగానంతరము సంవత్సర రూపుఁడై (సంవత్సర నిష్పాదక స్వరూపియై) ఆరుణ కేతుకాగ్ని తాదాత్మ్యమును పొంది "వసన్తో వసుభిః సహ", "శుక్లవాసా రుద్రగణః" ఇత్యాది వాక్యములందు ప్రతిపాదించఁబడిన వసంతాది దేవతలతో కూడ ఉండునట్టి వస్వాది సేనాధిపతులతో కూడ ఉంటున్నవాఁ డగుచు కర్మస్వామియైన యజమానునకు సమస్తములైన అభీష్టములను కలుగఁజేయుచున్నాఁడు కదా! కావున ఆరుణ కేతుకాగ్ని ప్రాప్తి యోగ్యుఁ డగుటవలన ఈ విద్వాంసుఁడు నిశ్చయముగ మర్యాదాకరుఁడగును. విద్వాంసునిచే పొందఁబడిన ఆరుణ కేతుకాగ్ని పుష్టిహేతు వగుటచే ఉదక స్వరూపుఁడు. ద్రప్స రూపుఁడైన ఆరుణ కేతుకాగ్నిని ప్రతిపాదించునట్టి ఋక్కు ఒకటి కలదు.

ఋక్కు. అప॑ ద్ర॒ప్సో అగ్ం॑శు॒మతీ॑ మతిష్ఠత్ । ఇ॒యా॒నః కృ॒ష్ణో దశభిః॑ స॒హస్రైః॑ ।

ఆవ॒ర్త॒మిన్ద్రః॑ శచ్యా॒ ధమ॑న్త॒మ్ । అప॑ స్నుహి తం నృమణా మథ॑ద్రామి॒తి, ఇతి ॥

అర్థము: దశభిః సహస్రైః = అనేక సహస్ర సంఖ్యాకములైన ఆదిత్య రశ్ములతో ఇయానః = సంచరించుచు, కృష్ణః = కృషిహేతువైన, ద్రప్సః = ఉదకాత్మకుఁడైన యీ ఆరుణ కేతుకాగ్ని, అంశుమతీమ్ = ఓషధిమతియైన పృథివిని, అవాతిష్ఠత్ = పొందియుండెను. (హే ఆదిత్య రూప! = ఆదిత్య రూపుఁడవైన ఓ ఆరుణ కేతుకాగ్నీ!)

ఇన్ద్రః = వృష్టికి సమర్థుఁడవైన నీవు, ఆవర్తమ్ = మాటి మాటికి ఇక్కడకు వచ్చి, శచ్యా = స్వీయ శక్తిచే, ధమన్తమ్ = గర్జనాదికముచే ధ్వనిచేయుచున్నదియు, నృమణామ్ = మనుష్యులచే ప్రార్థించఁదగినదియు, అథద్రామ్ = అధోభాగమున ద్రవించు స్వభావము కలదియు నగు, తమ్ = ఆ ఉదక విశేషమును, ఉపస్నుహి = భూమియందు స్రవింపఁజేయుము.

తాత్పర్యము: ఉదకాత్మకుఁడైన ఆరుణ కేతుకాగ్ని అనేక సహస్ర సంఖ్యాకములైన ఆదిత్య రశ్ములతో సంచరించుచు ననేకములైన ఓషధులు కలిగియున్న పృథివిని పొందియుండెను. ఉదకము ఉన్నచో భూమిని దున్నుదురు కనుక ఈ ఉదకాత్మకుఁడైన అగ్ని, కృషిహేతు వగుచున్నాఁడు. ఆదిత్య రశ్ములతో సంచరించుచుండును కనుక "ఆదిత్యాజ్జాయతే వృష్టిః" అను స్మృతి ననుసరించి ఈ ఆదిత్యరూపాగ్నివలన వర్షము కురియుచున్నదని స్పష్ట మగుచున్నది. అట్టి ఆదిత్యరూపుఁడవైన ఓ ఆరుణ కేతుకాగ్నీ! వృష్టికి సమర్థుడవైన నీవు అపేక్షితమైన కాలమునందు స్వశక్తిచే మాటి మాటికి వచ్చి ఉదక విశేషమును భూమి యందు స్రవింపఁజేయుము. ఆ యుదక విశేషము గర్జనాదికముచే ధ్వని చేయునట్టిది. సర్వకాలములందు మానవులచే కోరఁబడునది. మఱియు అధోభాగమున ద్రవించు స్వభావము కలది. ఈ మంత్రముచే ద్రప్సవతియైన యిష్టకను ఉపధానము చేయవలెను.

బ్రాహ్మణము. ఏతయై॒వేన్ద్రః॑ సలావృ॑క్యా స॒హ । అసురా న్ప॑రివృ॒శ్చతి । పృథి॑వ్య॒గ్ం

శుమ॑తీ । తామ॒న్వవ॑స్థితః సంవత్స॒రో ది॒వం చ॑ । నైవంవిదుషాఽఽచా

ర్యా॑న్తే॒వాసినౌ । అన్యోన్యస్మై॑ ద్రుహ్యా॒తామ్॑ । యో ద్రు॒హ్యతి । భ్రశ్యతే

స్వ॑ర్గాల్లో॒కాత్ । ఇత్యృతుమ॑ణ్డలా॒ని । సూర్యమణ్డలా॑న్యాఖ్యా॒యికాః ।

అత ఊర్ధ్వగ్ం స॑నిర్వ॒చనాః (3), ఇతి ॥

ని॒ జాను॑కా॒ం భవ॑తి ద్రుహ్యా॒తాం పఞ్చ॑ చ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ప్రథమ ప్రపాఠకే షష్ఠోఽనువాకః ॥ ౬ ॥

అర్థము: ఇన్ద్రః = వృష్టి స్వామియైన ఆరుణ కేతుకాగ్ని, ఏతయా సలావృక్యైవ సహ = ఈ భూమితోడనే, సహ = కూడ, (భూమి నిమిత్తము) అసురాన్ = మేఘములను, పరివృశ్చతి = అంతటను ఛేదించుచున్నాఁడు. పృథివీ = భూమి, అంశుమతీ = సర్వౌషధులు కలది. తామ్ = ఆ పృథివిని, దివం చ = దివిని, అను = అనుసరించి, సంవత్సరః = సంవత్సరాత్మకుఁడైన ఆరుణ కేతుక దేవుఁడు, అవస్థితః = (ఆదిత్య రూపమునఁగాని, వహ్నిరూపమునఁగాని) ఉన్నవాఁడు. ఏవం విదుషా = ఈ విధముగ ఆరుణ కేతుకాగ్ని యొక్క మహిమను తెలిసికొనిన వానితో, ఆచార్యాన్తేవాసినౌ = అధ్వర్యు యజమానులు, అన్యోన్యస్మై = ఒండొరుల కొఱకు, న దృహ్యాతామ్ = ద్రోహయోగ్యులు కారాదు. యః = ఎవఁడు, ద్రుహ్యతి = ద్రోహము చేయునో,

(నః = అతఁడు,) స్వర్గాత్ లోకాత్ = స్వర్గ లోకము నుండి, భ్రశ్యతే = భ్రష్టుఁడగును. ఇతి = ఇంతవరకు అయివ గ్రంథమునందు, ఋతుమణ్డలాని = "ఋతుర్ఋతునా నుద్యమానః" ఇత్యాదులచే ఋతుమండల ప్రతిపాదక వాక్యములు, సూర్యమణ్డలాని = ఏతై రాదిత్యమణ్డలమ్" ఇత్యాదులచే సూర్యమండల ప్రతిపాదక వాక్యములును, ఉక్తాని = చెప్పఁబడినవి. ఆఖ్యాయికాః = ఈ పూర్వోక్తార్థమును చెప్పునట్టి "శుక్రం తే అన్యత్" ఇత్యాది ఋక్కులు కూడ, ఉక్తాః = చెప్పఁబడినవి. అతః ఊర్ధ్వమ్ = దీని యనంతరము (ఉపరితనములైన అనువాకములందు), సనిర్వచనాః = బ్రాహ్మణముతోఁ గూడిన ఆఖ్యాయికలు (ఋక్కులు), ఉదాహ్రియన్తే = ఉదాహరించఁబడుచున్నవి.

తాత్పర్యము: వర్షాధిపతి యైన ఆరుణ కేతుకాగ్ని సకలౌషధివతియైన పృథివి నిమిత్తము మేఘములను భేదించి వర్షమును కురియించుచున్నాఁడు. సంవత్సరాత్మకుఁడైన ఈ ఆరుణ కేతుక దేవుఁడు ఓషధివతియైన ఆ పృథివిని, దివిని అనుసరించి ఉండెను. అరుణ కేతుకాగ్ని యొక్క మహిమను తెలిసికొనిన విద్వాంసునితో అధ్వర్యు యజమానులు పరస్పరము ద్రోహబుద్ధి కలవారై యుండరాదు. అనఁగా వారు తమలో తాము ఒకరితో ఒకరు గాని, ఆ విద్వాంసునితోఁగాని ద్రోహబుద్ధి కలవారుగా మండరాదు. ద్రోహబుద్ధి కలిగియున్న మూఢుఁడు మాత్రము స్వర్గలోకము నుండి భ్రష్టుఁడగును. కావున ద్రోహము చేయరాదు.

"స్మృతిః ప్రత్యక్షమ్" అను గ్రంథభాగము నుండి ఇంతవరకుఁ జరిగిన గ్రంథమునందు "ఋతుర్ఋతునా" ఇత్యాదులచే ఋతుమండల ప్రతిపాదకములైన వాక్యములు, "ఏతై రాదిత్య మణ్డలమ్" ఇత్యాదులచే సూర్య మండల ప్రతిపాదకములైన వాక్యములును చెప్పఁబడినవి. ఈ యర్థమునే ప్రతిపాదించునట్టి "శుక్రం తే అన్యత్" ఇత్యాది ఋక్కులు కూడఁ జెప్పఁబడినవి. ఇఁక ఉపరితనములైన అనువాకములందు బ్రాహ్మణ సహితములైన ఋక్కులు చెప్పఁబడును. అనఁగా- పూర్వానువాకములందు మంత్ర ప్రతిపాదితమైన అర్థమునందు సంవాదము కొఱకు ఋక్కులు ఉదాహరించఁబడినవి. ఇఁక ఉపరితనములైన అనువాకము లందు బ్రాహ్మణ ప్రతిపాదితమైన అర్థమునందు సంవాదము కొఱకు ఋక్కులు ఉదాహరించఁబడునని యర్థము.

శేషాంశములు: సలావృక్యా. సలః = సలిలమ్ (జలమ్), సలస్య అవృకః = అదానమ్, సలావృకః. తద్యుక్తా భూమిః, సలావృకీ. తయా సలావృక్యా. జలమును గ్రహించునట్టి భూమి యని సమాసార్థము. ఈ ఆరుణ కేతుక దేవుఁడు జలార్థియై పృథివి నిమిత్తము మేఘమును భేదించి ఉదకమును కురియించు నని భావము. యజ్ఞే ధర్మాన్ ఆచరతీతి ఆచార్యః = 'యజ్ఞము నందలి ధర్మములను ఆచరించువాఁడు' అను వ్యుత్పత్తి ననుసరించి ఇచట ఆచార్య శబ్దమునకు అధ్వర్యుఁడని అర్థము. యజమానుడు అధ్వర్యు సమీపమున ఉండును కనుక 'అన్తేవాసిన్' శబ్దమునకు ఇచట యజమానుఁడని యర్థము. అసవః = ప్రాణాః, రమన్తే = క్రీడన్తే యేమ మేఘేమ సత్సు. తే మేఘాః అసురాః. అసువులనఁగా ప్రాణములు. మేఘములు ఉండఁగా అసువులు క్రీడించును కనుక అసుర శబ్దము ఇచట మేఘవాచక మైనది. సనిర్వచనాః. నిశ్శేషేణ వచనం నిర్వచనమ్ = బ్రాహ్మణమ్. నిశ్శేషముగ వచించునది బ్రాహ్మణము. నిర్వచనేన సహితాః ఆఖ్యాయికాః సనిర్వచనాః. నిర్వచనముతోఁ గూడినవి సనిర్వచనము = ఋక్కులు.

షష్ఠ అనువాకము సమాప్తము.

*****

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ప్రథమ ప్రపాఠకే సప్తమోఽనువాకః ।

1. ఋక్కు. ఆరోగో భ్రాజః పటరః పతఙ్గః । స్వర్ణరో జ్యోతిషీమా । న్విభాసః ।
తే అస్మై సర్వే దివ మాతపన్తి । ఊర్జం దుహానా అనపస్ఫురన్త ఇతి, ఇతి ॥

అర్థము: ఆరోగః, భ్రాజః, పటరః, పతఙ్గః, స్వర్ణరః, జ్యోతిషీమాన్, విభాసః = ఆరోగ, భ్రాజ, పటర, పతంగ, స్వర్ణర, జ్యోతిషీమత్, విభాస నామకులైన, తే సర్వే = ఆ సూర్యులందఱు, అస్మై = ఈ లోకము కొఱకు, ఊర్జమ్ = క్షీరాది రసమును, దుహానాః = సంపాదించుచు, అనపస్ఫురన్తః = ప్రాణులకు ప్రతికూలముగ ప్రకాశనమును చేయనివారగుచును, దివమ్ = ఆకాశమును, ఆతపన్తి = అంతటను ప్రకాశింపఁజేయుచున్నారు.

తాత్పర్యము: ఆరోగేత్యాది పదములు ఏడును సూర్యనామములు. సప్తసంఖ్యాకులైన ఆ సూర్య లందఱు ఈ లోకము కొఱకు వృష్టిమూలమున క్షీరాది రసము నొసఁగుచును, ప్రాణులకు ప్రతికూలముగ ప్రకాశనమును చేయనివా రగుచును ఆకాశమును ప్రకాశింపఁజేయుచున్నారు. శ్రుతియందలి ఇతి శబ్దము ఇష్టకోపధాన ప్రదర్శనమునకై ఆమ్నాత మైనది. ఈ ఋక్కునందు చెప్పఁబడిన ఆరోగాది సప్త నామములచే ఇష్టకల నుపధానము చేయవలెనని యర్థము. "ఆరోగ స్తయా దేవతయాఽఙ్గిరస్వ ద్ధ్రువాఽసీద" ఇత్యాది విధముగ ఉపధాన మంత్రముల నూహించుకొనవలెను. ఆరోగుఁడు, భ్రాజుఁడు, పటరుఁడు, పతంగుఁడు, స్వర్ణరుఁడు, జ్యోతిషీమంతుఁడు, విభాసుఁడు అనునవి ఏడుగురు సూర్యుల పేర్లు.

2. ఋక్కు. కశ్యపోఽష్టమః । న మహామేరుం । న జహాతి । తస్యైషా భవతి, ఇతి ॥

అర్థము: అష్టమః = ఎనిమిదవ సూర్యుఁడు, కశ్యపః = కశ్యప నామధేయుఁడు. (ఆ పేరుతో ఇష్టకల నుపధానము చేయవలెను.) సః = ఆ కశ్యప నామకుఁడైన సూర్యుఁడు, మహామేరుమ్ = గొప్పదియైన మేరుపర్వతమును, న జహాతి = విడుచుట లేదు. తస్య = ఆ కశ్యప నామక సూర్యునకు, ఏషా = ప్రతిపాదకమగు. ఈ (వక్ష్యమాణ) ఋక్కు, భవతి = ఉంటున్నది.

తాత్పర్యము: కశ్యపుఁ డనునది ఎనిమిదవ సూర్యుని నామధేయము. ఆ నామముతో ఇష్టకల నుపధానము చేయవలెను. ఆ కశ్యపుఁడు ఒకప్పుడును గొప్పదియైన మేరు పర్వతమును పరిత్యజించఁడు. మేరుపర్వత స్థానమునే పర్వదా ప్రకాశింపఁజేయుచున్నాఁడు. ఆ కశ్యపుని ప్రతిపాదించునట్టి ఈ వక్ష్యమాణ ఋక్కు ఒకటి కలదు. "కశ్యప స్తయా దేవతయాఽఙ్గిరస్వ ద్ధ్రువాఽసీద" అను ఈ మంత్రమును పఠించుచు ఇష్టకల నుపధానము చేయవలెనని యర్థము.

3. ఋక్కు. యత్తే శిల్పం కశ్యప రోచనావత్ । ఇన్ద్రియావ త్పుష్కలం చిత్ర

భాను । యస్మిన్సూర్యా అర్పితాः సప్త సాకమ్ । (౦) తస్మిన్మాజ్ఞ మధి

విశ్రయేమమితి, ఇతి ॥

అర్థము: హే కశ్యప! = కశ్యప నామకుఁడవైన ఓ అష్టమ సూర్యా!, రోచనావత్ = ప్రకాశముతో గూడినదియు, ఇన్ద్రియావత్ = ఇంద్రియ సామర్థ్యముతోఁ గూడినదియు, పుష్కలమ్ = సంపూర్ణ మైనదియు, చిత్రభాను = వివిధ రశ్మియుక్తమునగు, యత్ శిల్పమ్ = జగత్ప్రకాశ లక్షణమైన ఏ చిత్రకర్మ, తే = నీకు, అస్తి = కలదో, యస్మిన్ = స్వకీయమైన ప్రకాశరూప చిత్రకర్మయందు, సాకమ్ = నీతోఁ గూడ, సప్త సూర్యాः = ఆరోగాదులైన ఏడుగురు సూర్యులు, అర్పితాः = స్థాపించఁబడిరో, తస్మిన్ = ప్రకాశ లక్షణమైన ఆ శిల్పమునందు (చిత్రకర్మయందు), ఇమమ్ = ఈ యజమానుని, రాజానమ్ = దీప్తియుక్తునిగా, (కృత్వా = చేసి,) అధివిశ్రయ = అందఱిలోను విశిష్టునిగా స్థాపించుము. ఇతి = ఇది కశ్యప ప్రతిపాదక ఋక్కు.

తాత్పర్యము: కశ్యప నామకుఁడవైన ఓ అష్టమ సూర్యా! జగత్ప్రకాశ లక్షణమైన నీ చిత్రకర్మయందు నీతోఁ గూడ ఆరోగాది సప్త సూర్యులు స్థాపించఁ బడినారు. ఆ నీ చిత్రకర్మయందు ఈ యజమానుని దీప్తియుక్తునిగాఁ జేసి అందఱిలో విశిష్టునిగా స్థాపించుము. జగత్ప్రకాశ లక్షణమైన నీ చిత్రకర్మ (శిల్పము) ప్రకాశ యుక్తము, ఇంద్రియ సామర్థ్య యుక్తము, సంపూర్ణము, వివిధ రశ్మియుక్తము నైనది. ఇది కశ్యప ప్రతిపాదక ఋక్కు.

4. ఋక్కు. తే అస్మై సర్వే కశ్యపా జ్యోతి ర్లభన్తే । తాన్సోమः కశ్యపాదధి

నిర్ధమతి । భ్రస్తాకర్మకృదివైవమ్, ఇతి ॥

అర్థము: తే సర్వే = ఆ సప్త సూర్యులు, అస్మై = ఈ జగత్ప్రకాశనము కొఱకు, కశ్యపాత్ = కశ్యప సమీపమునుండి జ్యోతిः = జ్యోతిస్సును (అధిక ప్రకాశమును), లభన్తే = పొందుచున్నారు. సోమः = సోముఁడు, తాన్ = ఆ సూర్యులను, భ్రస్తా కర్మకృదివ = సువర్ణ కారునివలె, ఏవమ్ = ఈ విధముగ, కశ్యపాత్ = కశ్యప సకాశము నుండి, అధి నిర్ధమతి = అధికముగ తమోరహితులనుగఁ జేయుచున్నాఁడు.

తాత్పర్యము: ఆ ఆరోగాదులైన ఏడుగురు సూర్యులు ఈ జగత్ప్రకాశనము కొఱకు కశ్యప నామక సూర్యుని నుండి అధిక జ్యోతిస్సును పొందుచున్నారు. సూర్యులు పూర్వమే జ్యోతిష్మంతులు. అయినను స్వర్ణ కారుఁడు తోలుతిత్తిచే గాలిని ప్రసరింపఁజేయుటచే అగ్నిని జ్వలింపఁజేసి బంగారమును ఆ అగ్ని యందుంచి ఆ బంగారములోని మాలిన్యమును తొలఁగించి దానిని ఎట్లు శోధించి స్వచ్ఛమైన

బంగారమును కనఁబఱచునో, ఆ విధముగనే సోముఁడు ఆ సూర్యుల నాహ్వానించి కశ్యపుని అనుగ్రహము వలన వారిని అధిక ప్రకాశము కలవారినిగా శోధించుచున్నాఁడు. ఇచట భ్రస్తేత్యాదికము దృష్టాంతము. భ్రస్తా శబ్దములోని రేఫమును వ్యత్యయము చేయఁగా భస్త్రా శబ్దమగును. అది ధమన సాధన వాచక మగును. భస్త్రా కర్మకృత్ = శోధన కర్మకారుఁడగు స్వర్ణకారుఁడు. ఇచట కశ్యప సంబంధకారియైన సోముఁడు ఆ సూర్యులను శోధించెనని యర్థము.

5. ఋక్కు. ప్రాణో జీవానీన్ద్రియం జీవాని । సప్త శీర్షణ్యాः ప్రాణాः ।

సూర్యా ఇత్యాచార్యాः, ఇతి ॥

అర్థము: ప్రాణः = ముఖమునందు, నాసికయందును సంచరించునట్టి ప్రాణము, సప్త సూర్యాः ఇతి = సప్త సంఖ్యాకములైన వృత్తి భేదములచే సప్త సూర్యులని, ఆచార్యాः = కొందఱాచార్యులు, ఆహుः = చెప్పిరి. జీవాని = జీవన నిమిత్తములైన మహదహంకార పంచ తన్మాత్రరూప తత్త్వములు, సప్త సూర్యాः ఇతి = సప్త సూర్యులని, ఆచార్యాः = ఆహుः = కొందఱాచార్యులు చెప్పిరి. ఇన్ద్రియ జీవాని = జీవన నిమిత్తములైన మనో బుద్ధి సహిత చక్షురాది పంచేంద్రియములు, సప్త సూర్యాः ఇతి = సప్త సూర్యులని, ఆచార్యాः ఆహుः = మఱికొందఱు చెప్పిరి. శీర్షణ్యాः ప్రాణాः = శిరస్సునందలి సప్త ఛిద్రములందు సంచరించుచున్న ప్రాణములు, సప్త సూర్యాः ఇతి = సప్త సూర్యులని, ఆచార్యాः = ఆహుः = కొందఱాచార్యులు చెప్పిరి.

తాత్పర్యము: పూర్వోక్త సప్త సూర్య స్వరూప విషయమున మతభేదము ఈ ఋక్కునందు చూపఁబడుచున్నది. ముఖనాసికలందు సంచరించుచున్న ప్రాణమే సప్త వృత్తి భేదములచే సప్త సూర్యులని కొందఱాచార్యులు చెప్పిరి. జీవన నిమిత్త భూత మహదహంకార పంచ తన్మాత్ర రూప తత్త్వములు సప్త సూర్యులని మఱికొందఱు చెప్పిరి. జీవన నిమిత్తములైన మనో బుద్ధి సహిత చక్షురాది పంచేంద్రియములు సప్త సూర్యులని కొందఱాచార్యులు చెప్పిరి. శిరస్సునందలి సప్త ఛిద్రములందు సంచరించు ప్రాణములు సప్త సూర్యులని ఇంక కొందఱాచార్యులు చెప్పిరి. ఈ యాచార్యులందఱు సప్త సూర్య బుద్ధితో తమచే ఉపాసించఁబడు తత్త్వములను చెప్పిరి కనుక, వీరు ముఖ్యులైన సప్త సూర్యులు కారు.

6. ఋక్కు. అపశ్యమహ మేతాన్సప్త సూర్యానితి । పఞ్చకర్ణో వాత్స్యాయనः ।

సప్తకర్ణశ్చ ప్లాక్షిः (౨) । అనుశ్రవిక ఏవ నౌ కశ్యప ఇతి । ఉభౌ

వేదయితే । న హి శేకుమివ మహామేరుం గన్తుమ్, ఇతి ॥

అర్థము: వాత్స్యాయనః = వత్సుని కుమారుఁడైన, వఞ్చకర్ణః = పంచకర్ణ నామక మహర్షి, "అహమ్ = నేను, ఏతాన్ సప్త సూర్యాన్ = ఈ ఆరోగాది సప్త సంఖ్యాక సూర్యులను, అపశ్యమ్ = చూచితిని" ఇతి = అని, (ఉవాచ = పలికెను. ఏవమ్ = ఈ విధముగ,) ప్లాక్షిః = ప్లక్షుని కుమారుఁడైన, సప్తకర్ణః చ = సప్తకర్ణ నామక మహర్షియు, "అహమ్, సప్త సూర్యాన్, అపశ్యమ్" ఇతి, ఉవాచ. (కిం చ = మఱియు,) ఉభౌ = ఆ యుభయులు, "కశ్యపః = కశ్యప నామకుఁడైన అష్టమ సూర్యుఁడు, నౌ = మా యుభయులకు (పంచకర్ణ సప్తకర్ణులకు), అనుశ్రవికః ఏవ = గురూపదేశము ననుసరించి వినఁబడుచున్నవాఁడే మహామేరుమ్ = కశ్యప స్థానమైన మహామేరు పర్వతమును, గన్తుమ్ = పొందుటకు, వ శేకుమివ హి = సమర్థులమే కాము". ఇతి = అని, వేదయితే = సర్వ ప్రాణులకు బోధించుచున్నారు.

తాత్పర్యము: వత్సుని కుమారుఁడైన పంచకర్ణ మహర్షియు, ప్లక్షుని కుమారుఁడైన సప్తకర్ణ మహర్షియు తాము ఆరోగాదులైన సప్త సూర్యులను చూచితిమి కాని, కశ్యపుఁడను అష్టమ సూర్యుని గురూపదేశము వలననే (శ్రుతివలన) వినుచున్నాము. ఆ కశ్యపుని స్థానమైన మహామేరువును పొందుటకు మేము సమర్థులమే కాము" అని ప్రాణులకందఱకు బోధించుచున్నారు. ఈ ఋక్కు ముఖ్యులైన సప్త సూర్యులను చూచిన మహర్షులను ఉదాహరించినది.

7. ఋక్కు. అపశ్యమహ మేతత్సూర్యమణ్డలం । పరివర్తమానమ్ । గార్గ్యః ।

ప్రాణత్రాతః । గచ్ఛన్త మహామేరుమ్ । ఏకం చాజహతమ్, ఇతి ॥

అర్థము: గార్గ్యః = గర్గుని కుమారుఁడైన, ప్రాణత్రాతః = ప్రాణత్రాత నామక మహర్షి (తౌ = ఆ పంచకర్ణ సప్తకర్ణులను గూర్చి, ఏవమ్ = ఈ విధముగ, ఉవాచ = పలికెను). పరివర్తమానమ్ = మహామేరువునందే అంతటను ఉంటున్న, ఏతత్ సూర్యమణ్డలమ్ = ఈ కశ్యప నామకమైన సూర్యమండలమును, అహమ్ = నేను, అపశ్యమ్ = ప్రత్యక్షముగానే చూచితిని. (అతః = ఈ కారణము వలన, హే మునీ! = ఓ పంచకర్ణ సప్తకర్ణ మునులారా! యువామపి = మీరు కూడ,) మహామేరుమ్ = మహామేరువును గూర్చి, గచ్ఛన్త (గచ్ఛతమ్) = వెళ్లుఁడు. అజహతమ్ = ఒకప్పుడును మేరువును పరిత్యజించనట్టి, ఏకం చ = కశ్యపాఖ్యుఁడైన సూర్యునిఁ గూడ, గచ్ఛతమ్ = పొందుఁడు.

తాత్పర్యము: 'ఓ పంచకర్ణ సప్తకర్ణ మునులారా! మహామేరువునందే ఉంటున్న ఈ కశ్యప నామకమైన సూర్యమండలమును నేను ప్రత్యక్షముగ చూచినాను. కావున మీరు కూడ మహామేరువును గూర్చి యోగ్యమైన మార్గమున వెళ్లుడు. ఒకప్పుడును మేరువును పరిత్యజించనట్టి కశ్యపాఖ్యుఁడైన సూర్యుని పొందుఁడు'. అని గర్గుని కుమారుఁడైన ప్రాణత్రాత నామక మహర్షి ఆ పంచకర్ణ సప్తకర్ణ ముమలతో పలికెను. కశ్యప సూర్యుని చూచిన మహర్షి ఇచట ఉదాహరించఁబడెను.

8. ఋక్కు. భ్రాజ పటర పతఙ్గా నిహవే । తిష్ఠన్తోతపన్తి । తస్మాదిహ తప్తితపాః (౩)

అముత్రేతరే । తస్మాదిహాతప్తితపాః, ఇతి ॥

అర్థము: భ్రాజ పటర పతఙ్గాః = భ్రాజ పటర పతంగ నామకులైన సూర్యులు, నిహనే = మేరు మార్గము యొక్క అధోభాగము నందు, తిష్ఠన్తోతపన్తి = ఉంటున్నవా రగుచు మేరుమార్గమున కధోవర్తులైన ప్రాణులను అంతటను రశ్ములచే ప్రకాశింపఁజేయుచున్నారు. తస్మాత్ = ఆ కారణము వలన, ఇహ = అధోలోకమునందు, తప్తితపాః = ఈ సూర్యులు తపన శీల రశ్మియుక్తులు. ఇతరే = భ్రాజ పటర పతంగేతరులైన స్వర్ణర జ్యోతిష్మత్ విభాన నామక సూర్యులు, అముత్ర = మేరు మార్గమునకు ఉపరిభాగమునందు, వర్తన్తే = ఉంటున్నారు. తస్మాత్ = ఊర్ధ్వముఖ రశ్ములు కలవారగుట వలన (ఆ స్వర్ణరాది సూర్యులు), ఇహ = అధోలోకము నందు, అతప్తితపాః = తపన శీల రశ్మియుక్తులు కానివారు, భవన్తి = అగుచున్నారు.

తాత్పర్యము: పూర్వము చెప్పఁబడిన సప్త సూర్యులలో ఆరోగ నామక సూర్యుని మనము ప్రత్యక్షముగ చూచుచున్నాము కనుక ఆ సూర్యుని గతి ప్రసిద్ధమే. తదనంతర భావులైన భ్రాజాది సూర్యులు మువ్వురు మేరుమార్గము యొక్క నిహత ప్రదేశము నందు (అధోభాగము నందు) ఉన్నవారై మేరు మార్గమునకు అధోభాగమునఁగల ప్రాణులను అంతటను తమ రశ్ములచే ప్రకాశింపఁజేయుచున్నారు. వీరు అధో భాగమున ప్రకాశింపఁజేయు రశ్ములు కలవారు కనుక అధోముఖ రశ్ములు కలవారగుచున్నారు. భ్రాజాది సూర్యులకంటె ఇతరులైన స్వర్ణర జ్యోతిష్మత్ విభాన నామక సూర్యులు ముగ్గురు మేరు మార్గమునకు ఉపరి భాగమున ఉంటున్నారు. వీరు ఊర్ధ్వముఖ రశ్ములు కలవారు కనుక అధో లోకమున ప్రకాశింపఁజేయు రశ్ములు కలవారు కారు. భ్రాజాది సూర్యులు ముగ్గురు అధోముఖ రశ్ములగుట వలనను, స్వర్ణరాది సూర్యులు ముగ్గురు ఊర్ధ్వముఖ రశ్మి లగుటవలనను ఈ వర్గద్వయము యొక్క మధ్యమందు తాపము లేదు కనుక శీతల మార్గమున మేరువును పొందుటకు శక్య మగుచున్నదని యర్థము. ఇచట మేరుగమనమునందు మార్గము చూపఁబడినది.

9. ఋక్కు. తేషామేషా భవతి, ఇతి ॥

అర్థము: తేషామ్ = ఆ సప్త సూర్యుల సంబంధినియైన, ఏషా = మేరు మార్గ ప్రతిపాదకమైన ఈ వక్ష్యమాణ ఋక్కు, భవతి = కలదు.

తాత్పర్యము: పూర్వోక్త సప్త సూర్యులకు సంబంధించిన మేరుమార్గమును ప్రతిపాదించునట్టి ఋక్కు ఒకటి కలదు. సూర్యుల యొక్క మధ్యమార్గమును ప్రతిపాదించునట్టి ఋక్కునకు ఇది అవతారిక.

10. ఋక్కు. సప్త సూర్యా దివమను ప్రవిష్టాః । తానన్వేతి పథిభి ర్దక్షిణావాన్ ।

తే అస్మై సర్వే ఘృత మాతపన్తి । ఊర్జం దుహానా అనపస్ఫురన్త ఇతి, ఇతి ॥

అర్థము: సప్త సూర్యాః = ఆరోగాది సప్త సూర్యులు, దివమ్ = అంతరిక్షమును, అనుప్రవిష్టాః = అనుక్రమమున వ్యాపించిరి. దక్షిణావాన్ = శాస్త్రోక్తమైన ఉదకేష్టకలు దక్షిణగాఁగల యజమానుఁడు (ఆరుణ కేతుకాగ్నిని అనుష్ఠించినవాఁడై), తాన్ అను = పూర్వోక్తులైన ఆ సప్త సూర్యుల ననుసరించి, పథిభిః = సూర్యవర్గ ద్వయ వర్తులైన శీతల మార్గములచే, ఏతి = మేరువును పొందుచున్నాఁడు. తే సర్వే = ఆ సూర్యులందఱు, అస్మై = ఈ యజమానుని కొఱకు, ఊర్జం దుహానాః = భోగ్యమైన క్షీరాదికమును సంపాదించుచున్నవా రగుచు, అనపస్ఫురన్తః = సంతాపమును చేయనివారగుచును, ఘృతమ్ = మేరు మార్గ రూపమైన ఆకాశమును ఘృతాది భోగ్యవస్తు సంపూర్ణమునుగా, ఆతపన్తి = ప్రకాశింపఁ జేయుచున్నారు. ఇతి = ఇది సప్త సూర్య ప్రతిపాదకమైన ఋక్కు.

తాత్పర్యము: ఆరోగాదులగు సప్త సూర్యులు అంతరిక్షము ననుక్రమముగ వ్యాపించిరి. ఆరుణ కేతుకాగ్ని కర్మ ననుష్ఠించిన యజమానుఁడు శాస్త్రోక్తమైన ఉదకేష్టకను దక్షిణగాఁ గలవాఁడై ఆ సప్త సూర్యుల ననుసరించి సూర్య వర్గ ద్వయ వర్తి శీతల మార్గములచే మేరువును పొందుచున్నాఁడు. ఆ సూర్యు లందఱు ఈ యజమానుని కొఱకు భోగ్యమైన క్షీరాదికమును సంపాదించుచు, సంతాపము కలుగఁజేయని వారై మేరుమార్గ రూపమైన ఆకాశమును ఘృతాది భోగ్యవస్తు సంపూర్ణ మగునట్లుగా ప్రకాశింపఁ జేయు చున్నారు. ఓ యజమానుఁడా! 'ఇచట భుజింపుము' అని ప్రియోక్తిని పలుకుచున్నారు. ఈ యర్థమునే "ఏహ్యేహీతి తమాహూతయః సువర్చసః సూర్యరశ్మిభి ర్యజమానం వహన్తి ప్రియాం వాచ మభివదన్త్యోర్చయన్తే" అను శ్రుతి చెప్పుచున్నది. "సప్తసూర్యాః" అను ఈ ఋక్కు సప్త సూర్యమార్గ ప్రతిపాదకము. ఈ ఋక్కుచే ఇష్టక నుపధానము చేయవలెను. "సప్త సూర్యాః", "సప్త దిశో నానాసూర్యాః", "యద్వావ ఇన్ద్ర తే", "చిత్రం దేవానామ్", అను ఈ నాలుగు సూర్య దేవతాక ఋక్కులచే తూర్పుదిక్కున ఉదకేష్టకలను ఉపధానము చేయవలెనని బౌధాయనులు చెప్పినారు.

11. ఋక్కు. సప్తర్త్విజః సూర్యా ఇత్యాచార్యాః, ఇతి ॥

అర్థము: సప్త ఋత్విజః = హోత మొదలగు ఏడుగురు ఋత్విజులు, సూర్యాః ఇతి = సప్త సూర్యులని, ఆచార్యాః = కొందఱాచార్యులు, ప్రచక్షతే = ప్రకర్షముగ చెప్పుచున్నారు.

తాత్పర్యము: హోత మొదలగు ఏడుగురు ఋత్విజులే సప్త సూర్యులని కొందఱు ప్రకర్షముగ చెప్పుచున్నారు. ఇచట సూర్య స్వరూప విషయమున షష్ఠాంతరము చెప్పఁబడినది.

12. ఋక్కు. తేషామేషా భవతి, ఇతి ॥

అర్థము: తేషామ్ = ఋత్విక్స్వరూపులైన సప్త సూర్యులకు, ఏషా = ప్రతిపాదకమైన ఈ వక్ష్యమాణ ఋక్కు, భవతి = ఉంటున్నది.

తాత్పర్యము: ఆ ఋత్విక్స్వరూపులైన సప్త సూర్యులను ప్రతిపాదించునట్టి ఋక్కు ఒకటి కలదు. ఋత్విక్స్వరూప సప్తసూర్యులను ప్రతిపాదించునట్టి ఋక్కునకు ఇది అవతారిక.

13. ఋక్కు. సప్త దిశో నానాసూర్యాః (స్య) । సప్త హోతార ఋత్విజః ।
దేవా ఆదిత్యా యే సప్త । తేభిః సోమాభిరక్ష ణ ఇతి, ఇతి ॥

అర్థము: సప్త దిశః = ప్రాచీ దిక్కుకంటె ఇతరములైన ఆగ్నేయాది దిక్కులు ఏడు, నానాసూర్యాః = నానావిధ సూర్యోపేతములు. యే సప్త హోతారః ఋత్విజః = ఏ హోత్రాది సప్త ఋత్విజులు, దేవాః (భూత్వా) = దేవతలుగా అయి, ఆదిత్యాః = ఆదిత్యులుగా, (ఉచ్యన్తే = చెప్పఁబడుచున్నారో,) హే సోమ! = ఓ సోమదేవా!, తేభిః (తైః) = ఆ హోతృరూపులైన యాదిత్యులచే, నః = మమ్ము, అభిరక్ష = అంతటను రక్షించుము.

తాత్పర్యము: ఎనిమిది దిక్కులలో తూర్పు దిక్కు సూర్యుఁడు కలదియని సర్వ ప్రాణులకు తెలిసిన విషయమే. మిగిలిన ఆగ్నేయాది సప్త దిక్కులు నానావిధ సూర్యోపేతములు. ఆ సూర్యులు ఆ దిక్కులందు ఉండిరని అర్థము. ఆ దిక్కులకు స్వాములైన సూర్యులు ఈ కర్మయందు హోత్రాది ఋత్విజులుగా సంచరించుచున్నారు. హోత, ప్రశస్త, బ్రాహ్మణాచ్ఛంసి, పోత, నేష్ట, అచ్ఛావాకుఁడు, ఆగ్నీధ్రుఁడు అను ఈ ఏడుగురు హోత్రాది ఋత్విజులు. ఈ హోత్రాది సప్త ఋత్విజులు దేవతలుగా అయి ఆదిత్యులుగా చెప్పఁబడుచున్నారు. యాగాధిపతివైన ఓ సోమదేవా! ఆ హోత్రాది రూపులైన యాదిత్యులచే మమ్ము అంతటను రక్షించుము. ఈ ఋక్కు చేతఁ గూడ ఇష్టక నుపధానము చేయవలెను. ఇది ఋత్విగ్రూపులైన ఆదిత్యులను ప్రతిపాదించునట్టి ఋక్కు.

14. ఋక్కు. తదప్యామ్నాయః । దిగ్భ్యోజ ఋతూన్కరోతి, ఇతి ॥

అర్థము: తదపి = ఆ యాగ్నేయాది సప్త దిక్కులు నానావిధ సూర్యోపేతము లనుదానిని కూడ, ఆమ్నాయః = శాఖాంతరమునందలి ఒకానొక మంత్రము (బ్రూతే = చెప్పుచున్నది). దిగ్భ్యోజః = ఆ యా దిక్కులను పొంది యున్నటువంటి సూర్యులు, ఋతూన్ = వసంతాది సూచితములైన ఋతు ధర్మములను, కరోతి = ఆ యా దిక్కులందు చేయుచున్నారు.

తాత్పర్యము: 'ఆగ్నేయాది సప్తదిక్కులు నానావిధ సూర్యోపేతములు' అను విషయమును శాఖాంతరము నందలి మంత్రము చెప్పుచున్నది. వేదాంతర సిద్ధ మగుటవలన ఆగ్నేయాది దిక్కులు నానావిధ సూర్యోపేతములను విషయము కూడ ఇచట చెప్పవలసినదియే కాని అప్రస్తుతము కాదు. మఱియు ఆ యర్థమునందు యుక్తి కూడ కలదు. ఆ యా దిక్కును పొందియున్న సూర్యులు వసంతాది ఋతు సూచితములైన ఋతు ధర్మములను ఆ యా దిక్కులందు చేయుచున్నారు. ఋతునిష్పాదకుఁడైన సూర్యుఁడు లేకుండ ఆ యా ఋతు ధర్మములు సంభవించవు కదా! కావున ఆగ్నేయాది దిక్కులందు కూడ విభిన్నులైన సూర్యులు కలరనుట సమంజసము. 'దిశో నానా సూర్యాః' అనునది అప్రస్తుతము కాదని యిచట నిశ్చితమైనది.

15. ఋక్కు. ఏత॑యై॒వా॒ऽऽవృతాऽऽసహస్ర సూర్యతాయా ఇతి వై॑శమ్పా॒యనః, ఇతి ॥

అర్థము: ఏతయా ఆవృతైవ = ఈ ప్రకారముగానే, ఆ సహస్ర సూర్యతాయాః = సహస్ర సంఖ్యాక సూర్యోపేతత్వ పర్యంతము, (దిక్షు = దిక్కులందు, సూర్య భేదాః = సూర్య భేదములు, కల్పనీయాః = కల్పించఁ దగినవి తత్ర సప్త సూర్యత్వే కిమాశ్చర్యమ్? = ఆ విషయమున సప్త సూర్యులు ఉండుటయందు ఆశ్యర్చము ఏమి ఉన్నది? అని) ఇతి = అని, వైశమ్పాయనః = వైశంపాయనాచార్యుఁడు, మన్యతే = తలఁచుచున్నాఁడు.

తాత్పర్యము: 'ఋతుధర్మాః యత్ర సన్తి, తత్ర తత్సంపాదకః సూర్యోఽస్తీతి' 'ఋతు ధర్మములు ఉన్నచోట తత్సంపాదకుఁడైన సూర్యుఁడు ఉండును' అనెడి ఈ న్యాయముచేతనే సహస్ర సంఖ్యాక సూర్య భేదములు దిక్కులందు కల్పించఁదగినవి. సప్త సూర్యులు ఉండుటలో ఏమి ఆశ్చర్యము? అని వైశంపాయనాచార్యుఁడు తలఁచుచున్నాఁడు. ఇచట సహస్ర పదము ఉపలక్షణము. అనంత సూర్యులని యర్థము. ఇచట కైముతిక న్యాయముచే దిక్కుల యొక్క బహుసూర్యత్వము దృఢీకరించఁబడినది.

16. ఋక్కు. తస్యై॒షా భవ॑తి, ఇతి ॥

అర్థము: తస్య = ఆ బహు సూర్యవత్త్వమునకు, ఏషా = ప్రతిపాదకమైన ఈ వక్ష్యమాణ ఋక్కు, భవతి = ఉంటున్నది.

తాత్పర్యము: ఆ బహు సూర్యవత్త్వమును ప్రతిపాదించునట్టి ఋక్కు ఒకటి కలదు.

17. ఋక్కు. యద్యావ॑ ఇన్ద్ర తే శ॒తగ్ం శ॒తం భూమీ॑ః । ఉ॒త స్యుః ।

న త్వా॑ వజ్రిన్స॒హస్ర॒గ్ం సూర్యాః॑ (౫) । అను న జాతమష్ట రోద॑సీ,

ఇ॒తి, ఇతి ॥

అర్థము: హే ఇన్ద్ర! = ఓ యింద్రుఁడా!, తే = నీకు, శతం ద్యావః = శత సంఖ్యాకములైన ద్యులోకములు, ఉత = మఱియు, శతం భూమీః = శత సంఖ్యాకములైన భూములును, యత్ (యది) స్యుః = సంభవించుచో, హే వజ్రిన్! = వజ్రాయుధము కలిగిన ఓ యింద్రా!, రోదసీ = ద్యావాభూముల మధ్యమున, జాతమ్ = పుట్టిన, త్వామ్ అను = నిన్ను అనుసరించి, సహస్రం సూర్యాః = సహస్రోపలక్షితులైన అనంత సూర్యులు, న (న+ అష్ట) నాష్ట = వ్యాపించుటయే లేదు.

తాత్పర్యము: ఓ ఇంద్రా! నీకు శత సంఖ్యాకములైన ద్యులోకములు, ఇంకను శత సంఖ్యాకములైన భూములును సంభవించుచో, ఓ వజ్రీ! ద్యావా భూముల మధ్యమున సముత్పన్నుఁడవైన నిన్ను అనుసరించి అనంత సూర్యులు వ్యాపించనే లేరు. ఇన్ని ద్యు లోకములు, భూ లోకములును ఉన్నను, అక్కడక్కడ ఉన్నటువంటి నిన్ను అనుసరించి అనంత సూర్యులు వ్యాపించుటకు ఆ దేశములు పర్యాప్తములు

కావు. సూర్యులు అనంతులు కనుక ఆ యనంత సూర్యవ్యాప్తికి శతసంఖ్యాకములైన ద్యులోక, భూలోకములు చాలవని భావము. ఈ ఋక్కు సహస్ర సూర్యవత్త్వమును ప్రతిపాదించినది. ఈ ఋక్కుచేతఁ గూడ ఇష్టకను ఉపధానము చేయవలెను. ఇచట సహస్ర పదము ఉపలక్షణచే అనంత వాచకము.

18. ఋక్కు. నానాలిఙ్గత్వా దృతూనాం నానా॑సూర్యత్వమ్, ఇతి ॥

అర్థము: ఋతూనామ్ = వసంతాది ఋతువులు, నానాలిఙ్గత్వాత్ = అనేక లింగములు కల వగుటవలన, నానాసూర్యత్వమ్ = అనేక సూర్యుల స్థితి, సమ్పద్యతే = సంపన్న మగుచున్నది.

తాత్పర్యము: సూర్యుఁడు ఒక్కఁడే ఉన్నచో, వసంతాది ఋతువులకు నానాలింగత్వము కలుగదు. కారణ భేదము లేకుండ కార్యభేదము ఉండదు కదా! కనుక ఋతు ధర్మ వైలక్షణ్యము సిద్ధించుటకై బహు సూర్యత్వమును అంగీకరించవలెను. పూర్వ మంత్రోక్తమైన అనంత సూర్యత్వము ఇచట యుక్తిచే (సాధించబడినది) ఉపపాదించఁబడినది.

19. ఋక్కు. అష్టౌ తు వ్యవసి॑తా ఇ॒తి, ఇతి ॥

అర్థము: తు = కాని, వ్యవసితాః = నిశ్చితులైన సూర్యులు, అష్టౌ ఇతి = ఎనమండుగురు అని (కశ్చిత్ విశేషః అస్తి = ఒకానొక విశేషము కలదు).

తాత్పర్యము: పూర్వ ఋక్కులందు కశ్యపుఁడు అష్టమ సూర్యుఁడని చెప్పుటవలన సూర్యులు అష్ట సంఖ్యాకులు (ఎనమండుగురు) అని అంగీకరించఁబడినది. పిమ్మట నానాసూర్యత్వము చెప్పఁబడినది. ఈ రెండును పరస్పర విరుద్ధములుగా మన్నవి కదా! అను ప్రశ్నకు ఇచట సమాధానము చెప్పఁబడుచున్నది. ఈ ప్రశ్న సరియైనదే కాని ఒక విశేషము కలదు. ఆ యా లింగములచే కల్పించఁబడిన సూర్యులు అనంతులు కలరు. పంచకర్ణ సప్తకర్ణ మహర్షులు ప్రత్యక్షముగఁ జూచిన సూర్యులు సప్త సంఖ్యాకులు, ప్రాణత్రాత మహర్షి చూచిన కశ్యప సూర్యుఁడు అష్టమ సంఖ్యాకుఁడు అను విషయము నిశ్చితము. అనఁగా వీరు ప్రత్యక్షముగాఁ జూచిన సూర్యులు ఎనమండుగురే కాని తత్తల్లింగములచే కల్పించఁబడిన సూర్యులు అనంతులని యర్థము.

20. ఋక్కు. సూర్యమణ్డలాన్యష్టా॑త ఊ॒ర్ధ్వమ్, ఇతి ॥

అర్థము: అతః = మహర్షులచేఁ జూడఁబడిన సూర్యులు ఎనమండుగురు కనుక, ఊర్ధ్వమ్ = ఆకాశమునందు, సూర్యమణ్డలాని = మనచేఁ జూడఁబడని సూర్యమండలములు, అష్ట = ఎనిమిది, విద్యన్తే = ఉంటున్నవి.

తాత్పర్యము: మహర్షులచేఁ జూడఁబడుట వలన అష్ట సంఖ్యాక సూర్యులు నిశ్చయించఁబడిరి కనుక మనకు కనఁబడకున్నను ఆకాశమునందు ఎనిమిది సూర్యమండము లున్నవని యంగీకరించవలెను. ఆ సూర్యమండలములలో ఒక్కటి మాత్రము సన్నిహిత మగుటచే మనకు కనఁబడుచున్నది. సూర్యుల యొక్క అష్ట సంఖ్య యిచట గుర్తింపఁజేయఁబడినది.

21. ఋక్కు. తేషామేషా భవతి, ఇతి ॥

అర్థము: తేషామ్ = ఆ యనేక సూర్యమండలములకు, ఏషా = ప్రతిపాదకమైన ఈ వక్ష్యమాణ ఋక్కు, భవతి = ఉంటున్నది.

తాత్పర్యము: తాత్పర్యము స్పష్టము.

22. ఋక్కు. చిత్రం దేవానా ముదగాదనీకమ్ । చక్షుర్మిత్రస్య వరుణస్యాగ్నేః ।

ఆప్రా ద్యావాపృథివీ అన్తరిక్షమ్ । సూర్య ఆత్మా జగత స్తస్థుషశ్చేతి (ఓ), ఇతి ॥

సాకం సాక్షిస్తప్రితపా నామసూర్యాః సూర్యా నవ చ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ప్రథమ ప్రపాఠకే సప్తమోఽనువాకః ॥ ౭ ॥

అర్థము: చిత్రమ్ = బహుమండల రూప మగుటచే విచిత్రమును, మిత్రస్య = మిత్రదేవునకు, వరుణస్య = వరుణ దేవునకు, అగ్నేః = అగ్ని దేవునకును, చక్షుః = చక్షుస్స్వరూపమునైన, దేవానామ్ అనీకమ్ = దేవతల యొక్క సైన్య రూపమైన ఆదిత్య మండలము, ఉదగాత్ = తూర్పుదిక్కునందు ఉదయించుచున్నది. తచ్చ = ఆ మండల సమూహము, ద్యావాపృథివీ = ద్యులోక, భూలోకములను, అన్తరిక్షమ్ = అంతరిక్ష లోకమును, ఆప్రా = అంతటను నిండి ఉంటున్నది. సూర్యః = అటువంటి మండల సమూహ స్వామియైన సూర్యుడు, జగతః తస్థుషః చ = జంగమాత్మకము, స్థావరాత్మకమునైన ప్రపంచమునకు, ఆత్మా = స్వరూపము.

తాత్పర్యము: ఆదిత్య మండలము అంధకార రూప వృత్ర శరీరాత్మక శత్రువునకు వినాశక మగుటచే దేవసైన్య మైనది. అది బహుమండల రూప మగుటచే విచిత్ర మైనది. మఱియు అంధకార నివారణముచే చక్షువు ననుగ్రహించుటచే మిత్ర వరుణాగ్ని దేవులకు చక్షుస్స్వరూప మైనది. ఆ యాదిత్యమండలము తూర్పు దిక్కునందు ఉదయించుచున్నది. అటువంటి దేవసైన్యము ద్యావా భూములను, అంతరిక్షమును నిండి ఉంటున్నది. అట్టి మండల సమూహ స్వామియైన సూర్యుడు జంగమము స్థావరమునైన జగత్తునకు స్వరూపము. ఈ ఋక్కుచేత ఇష్టక నుపధానము చేయవలెను. అగాత్ = గచ్ఛతి ఉదగాత్ = ఉద్గచ్ఛతి, ఉదేతీత్యర్థః. ఇది అనేక సూర్యమండల ప్రతిపాదకమైన ఋక్కు.

సప్తమానువాకము సమాప్తము.

* * * * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ప్రథమ ప్రపాఠకేఽష్టమోఽనువాకః ।

1. ఋక్కు. క్వేదమభ్రం నివిశతే । క్వాయగ్ం సంవత్సరో మిథః ।

క్వాహః క్వేయం దేవ రాత్రీ । క్వ మాసా ఋతవః శ్రితాః ఇతి ॥

అర్థము: హే దేవ! = ఓ జగత్కర్తా!, ఇదమ్ అభ్రమ్ = ఈ మేఘ స్వరూపము, క్వ = ఎచ్చట, నివిశతే = నివసించుచున్నది? అయం సంవత్సరః = ఈ సంవత్సరము, మిథః = బహ్వావయవములతో వరస్పరము, క్వ, నివిశతే?, అహాః = అహస్సు (పగలు), క్వ, నివిశతే? ఇయం రాత్రీ = ఈ రాత్రి, క్వ, నివిశతే? మాసాః = మాసములు, ఋతవః = ఋతువులు, క్వ = ఎచ్చట, శ్రితాః = ఆశ్రయించబడినవి?

తాత్పర్యము: అపః బిభర్తీతి అభ్రమ్ = నీటిని ధరించుచున్నది మేఘస్వరూపమని వ్యుత్పత్త్యర్థము. జగత్కర్తయైన ఓ దేవా? ఉదకమును ధరించుచున్న మేఘ స్వరూపము ఆకాశమునందు నిరాలంబముగా (ఆధార రహితముగా) ఉన్నట్లు మాకు కనఁబడుచున్నది. ఆలంబనము లేకుండ ఉండుట అశక్యము. కనుక ఆ మేఘ స్వరూపము ఏ ఆధారము నందు ఉంటున్నది? ఆ విధముగనే సంవత్సరము, అహోరాత్రములు, మాసములు, ఋతువులు ఏ యాశ్రయమునందు ఉంటున్నవి? వానికి కారణము ఏది? చెప్పుము. సంవత్సరము బహ్వావయవ సమష్టి స్వరూపమని తెలియఁజేయుటకై 'మిథః' అను పదము ప్రయుక్త మైనది. బహవః కాలావయవాః సంభూయ యత్ర వసన్తి సోఽయం సంవత్సరః. అనేకములైన కాలావయవములు కలసి సంవత్సరమునందు ఉంటున్నవని వ్యుత్పత్త్యర్థము. ఈ ఋక్కుచే ఒక యిష్టకను తూర్పున ఉపధానము చేయవలెను.

2. ఋక్కు. అర్ధమాసా ముహూర్తాః । నిమేషా స్తృటిభిః సహ ।

క్వేమా అపో నివిశన్తే । యదీతో యాన్తి సంప్రతి, ఇతి ॥

అర్థము: అర్ధమాసాః = అర్ధమాసములు, ముహూర్తాః = ముహూర్తములు, నిమేషాః = నిమేషములు, తృటిభిః సహ = పరమాణు ద్వ్యాత్మకములైన త్రుటులతోఁ గూడ, (కుత్ర ఆధారే = ఏ యాధారమునందు, స్థితాః = ఉన్నవి? కుతశ్చ = ఎచట నుండియు, ఉత్పన్నాః = పుట్టినవి? భూమౌ వర్తమానాః ఆపః = భూమియందు ఉంటున్న ఉదకములు, ఘర్మకాలే = గ్రీష్మకాలము నందు,) ఇతః = ఈ భూమి సమీపమునుండి, యాన్తి యది = వెళ్లుచున్నచో, సంప్రతి = అప్పుడు, ఇమాః = ఆపః = ఈ వెళ్లిన ఉదకములు, క్వ = ఎచ్చట, నివిశన్తే = ఉంటున్నవి? (ముహూర్తములు, నిమేషములు = కాలవిశేషములు).

తాత్పర్యము: కాలవరమాణు ద్వ్యాత్మకము కాలద్వ్యణుక మనఁబడును. ఆ కాలద్వ్యణుకమే త్రుటి యనఁబడును. అర్ధమాస ముహూర్త నిమేషములు త్రుటులతోఁ గూడ ఏ యాధారమునందు ఉంటున్నవి? ఎచటనుండి పుట్టినవి? గ్రీష్మకాలము నందు జలము శోషించుట కనఁబడుచున్నది. గ్రీష్మ కాలమునందు భూమియందలి ఉదకములు భూమి సమీపము నుండి పోవుచున్నచో, అవి అప్పుడు ఎక్కడకు పోవుచున్నవి? ఈ యుదకముల కాధారమేది? ఓ జగత్కర్తా! చెప్పుము. ఈ ఋక్కు నుచ్చరించుచు పూర్వము ఉపహితమైన ఇష్టక కుపరిభాగమున ఒక యిష్టక నుపధానము చేయవలెను.

3. ఋక్కు. కాలా అప్సు నివిశన్తే। ఆపః సూర్యే సమాహితాః (ం)।

అభ్రాణ్యపః ప్రపద్యన్తే। విద్యుత్సూర్యే సమాహితా, ఇతి ॥

అర్థము: కాలాః = సంవత్సరాదులు, త్రుట్యంతములునైన కాలములు, అప్సు = ఉదకములందు, నివిశన్తే = ఉంటున్నవి. ఆపః = ఉదకములు, సూర్యే = సూర్యునియందు, సమాహితాః = సమాహితములు, భవన్తి = అగుచున్నవి. అభ్రాణి = మేఘములు, అపః = ఉదకములను, ప్రపద్యన్తే = పొందుచున్నవి. విద్యుత్ = మేఘములందలి మెఱుపు, సూర్యే = సూర్యునియందు, సమాహితా = సమాహితమగుచున్నది.

తాత్పర్యము: పూర్వ మంత్ర ద్వయోక్తములైన ప్రశ్నముల కీ-మంత్రమున సమాధానము చెప్పఁబడినది సంవత్సరాదులు, త్రుట్యంతములునైన కాలములు ఉదకములందు నివసించుచున్నవి. "ఆపో వా ఇదమగ్రే సలిల మాసీత్" అను ఉదకములు జగత్కారణములని చెప్పినది. కమక కాలములయొక్క అవస్థానము, ఉత్పత్తియు ఆ యుదకములందే కలదు. మనుస్మృతి యందు ఈ విధముగ చెప్పఁబడినది.

"అప ఏవ ససర్జాదౌ తాసు వీర్య మవాసృజత్।
తదణ్ణ మభవద్హైమం సూర్యకోటి సమప్రభమ్" ఇతి ॥

పరమేశ్వరునిచే ప్రథమమున సృజించఁబడిన ఉదకములందు ఘనీభావ సామర్థ్యము ప్రక్షేపించఁబడఁగా బ్రహ్మాండము నిష్పన్న మైనది. ఆ బ్రహ్మాండము అభిన్నముగ ఎంతకాలము ఉండెనో, ఆ కాలమునకు సంవత్సరమనెడి నామము కలిగినది. ఈ విషయమే బృహదారణ్యకోపనిషత్తునందు "తద్యద్దేత ఆసీత్సంవత్సరో ఽభవన్న హ పురా తతః సంవత్సర ఆస" = 'పరమేశ్వరునిచే ప్రక్షిప్తమైన రేతస్సు ఉన్నకాలము సంవత్సర మైనది. అంతకు పూర్వము సంవత్సరము లేదఁట!' అని చెప్పఁబడినది. ఈ విధముగ బ్రహ్మాండముతోఁ గూడ సంవత్సరము ఉదకములందు సముత్పన్నము కాఁగా తదవయవములైన కాలవిశేషము లన్నియు ఉదకములమండియే పుట్టినవై ఉదకములందే యుంటున్నవి. ఇది కాల ప్రశ్నమునకు సమాధానము.

భూమియందు శుష్కించిపోయిన యుదకములు రశ్మిద్వారా సూర్యునియందు సమాహితములై (కూడినవై) ఉంటున్నవి. గ్రీష్మకాలమునందు తీక్ష్ణములైన సూర్యరశ్ములచే జలము శుష్కించుచున్న విధము సర్వప్రాణులచే చూడఁబడుచున్నది కదా! కనుకనే "సహస్రగుణ ముత్సృష్ట మాదత్తే హి రసం రవిః" = సహస్రగుణముగ విడుచుటకు సూర్యుఁడు జలమును తీసికొనుచున్నాఁడు కదా! అని బుద్ధిమంతులు నుడువుచున్నారు. ఉదకము లెచట నివసించుచున్నవి? అను ప్రశ్నమున కిది సమాధానము.

ఆ సూర్యరశ్ముల సమీపమునుండి మేఘములు జలమును పొందుచున్నవి. రశ్ములు తమ యందలి జలమును ధూమ జ్యోతి ర్మరుత్తుల యొక్క మేళనము (కలయక) చేత అభ్రాకారమును (మేఘాకారమును) కల్పించుచున్నవి. కనుక రశ్మిగతములైన యుదకములే మేఘముల యుత్పత్తికి కారణము, ఆధారము కూడ. ఈ మేఘము ఎక్కడ? అను ప్రశ్నమున కిది సమాధానము. సూర్యరశ్మియే విద్యుదాకారమున పరిణమించుట వలన మేఘములందు కనఁబడుచున్న విద్యుత్తు సూర్యునియందు సమాహితమై యున్నది. ఈ సమాధానము వలన విద్యుత్తు ఎక్కడ ఉంటున్నది? అను ప్రశ్న మిచట ఉత్పన్నమై యున్నదని తెలిసికొనవలెను. "కాలా అప్సు నివిశన్తే" ఇత్యాదులైన రెండు ఋక్కులచే ఇష్టకల నుపధానము చేయవలెను. ఇది ప్రథమ ఋక్కు.

4. ఋక్కు. అనవర్ణే ఇమే భూమీ। ఇయం చాసౌ చ రోదసీ, ఇతి ॥

అర్థము: ఇమే భూమీ = ఈ ద్యావా భూములు, అనవర్ణే = కురూపత్వము లేనివి (సురూపము కలవి). ఇయం చ = ఈ భూమియు, అసౌ చ = దివియు, (ఏతే) రోదసీ = ఈ ద్యావాభూములు, (భూమిశబ్దేన వివక్షితే = శ్రుతియందలి భూమి శబ్దముచే వివక్ష చేయఁబడినవి).

తాత్పర్యము: ఈ ద్యావాభూములు సురూపము కలవి. సురూపత్వ మనఁగా బహు విధ దేవ పరివూర్ణత్వము. ఇది ద్వితీయ ఋక్కు.

5. ఋక్కు. కిగ్ంస్విదత్రాన్తరాభూతమ్। యేనేమే విధృతే ఉభే ॥

విష్ణునా విధృతే భూమీ। ఇతి వత్సస్య వేదనా ॥

అర్థము: యేన = ఏ వస్తువుచే, ఇమే ఉభే = ఈ ద్యావా భూములు రెండు, విధృతే = విశేషముగ జగదాధారముగ ధరించఁబడినవో, అత్రాన్తరా = ఈ ద్యావాభూముల మధ్యమందు, కింస్విత్ భూతమ్? = ఏ వస్తువు అటువంటి జగదాధారక మైనది? (ఇది ప్రశ్నము) విష్ణునా = సర్వవ్యాపియైన పరమేశ్వరునిచే, భూమీ = ద్యావా భూములు, విధృతే ఇతి = విశేషముగ ధరించఁబడినవని, వత్సస్య = వత్స నామక మహర్షి యొక్క, వేదనా = విజ్ఞానము. (ఇది సమాధానము).

తాత్పర్యము: ఏ వస్తువుచే ఈ ద్యావా భూములు రెండు విశేషముగ జగదాధారముగ ధరించఁబడినవో, ద్యావా భూముల మధ్యమున ఆ జగదాధారకమైన వస్తువు ఏది? ఇది ప్రశ్నము. ఈ ద్యావా భూములు సర్వవ్యాపియైన పరమేశ్వరునిచే ధరించఁబడినవని వత్స మహర్షి స్మరించుచున్నాఁడు (భావించుచున్నాఁడు). వత్సుఁడను మహర్షి స్మృతికర్తగా ప్రసిద్ధుఁడు. అతఁడు విష్ణువునే ద్యావాభూములకు ధారకునిగా స్మరించుచున్నాఁడు. ఇది 'కింస్విదత్ర' అను ప్రశ్నమునకు సమాధానము. ఈ ఋక్కునుండి ఐదు ఋక్కులు వైష్ణవి ఋక్కులు (విష్ణు శబ్దోపేతములు లేదా- విష్ణు ప్రతిపాదకములు. ఈ ఐదు ఋక్కులచే ఇష్టకల నుపధానము చేయవలెను. ఇది ప్రథమ ఋక్కు).

6. ఋక్కు. ఇరా॑వతీ ధేను॒మతీ॒ హి భూ॒తమ్ । సూ॒య॒వ॒సినీ॒ మను॑షే దశ॒స్యే॑ (౨) ।

వ్య॑ష్టభ్నా॒ద్రోద॑సీ॒ విష్ణ॑వే॒తే । దా॒ధర్థ॑ పృథి॒వీ మ॒భితో॑ మ॒యూఖైః॑, ఇతి ॥

అర్థము: మనుషే = మనుష్యుల నిమిత్తము, ఏతే = ఈ ద్యావాభూములు, ఇరావతీ = అన్నము కలవిగాను, ధేనుమతీ = ధేనువులు కలవిగాను, సూయవసినీ = శోభన భక్ష్యములతోఁ గూడినవిగాను, దశస్యే = దానము చేయుటకు తగినవిగాను, భూతం హి = అయినవి కదా! రోదసీ = ద్యావా భూములను, ఏతాదృశౌ = ఇటువంటివిగా, వ్యష్టభ్నాత్ = విష్ణువు విశేషముగ ధరించెను. హే విష్ణో! = ఓ విష్ణూ!, త్వమ్ = నీవు, పృథివీమ్ = ద్యులోక సహితమైన యీ భూమిని, అభితః = అంతటను (ఊర్ధ్వాధోభాగములందు), మయూఖైః = రశ్ములచే, దాధర్థ = ధరించితివి.

తాత్పర్యము: మనుష్యుల కొఱకు ఈ ద్యావాభూములు బహ్వన్న యుక్తములుగాను, ధేనువులు కలవిగాను, శోభన భక్ష్య యుక్తములుగాను, దానము చేయుటకు తగినవిగాను అయినవి. విష్ణువు ద్యావాభూముల నిటువంటివిగా విశేషముగ ధరించెను. ఓ విష్ణూ! నీవు ద్యులోక సహితమైన యీ భూమిని అధోభాగమునను, ఊర్ధ్వభాగమునను రశ్ములచే ధరించితివి. ఇది ద్వితీయ ఋక్కు.

7. ఋక్కు. కిం తద్విష్ణో॑ ర్బల॒మా॒హుః । కా॒ దీప్తిః॑ కిం ప॒రాయ॑ణమ్ ।

ఏకో॑ య॒ద్ధార॑యద్దే॒వః । రే॒జతీ॑ రోద॒సీ ఉ॑భే, ఇతి ॥

అర్థము: యద్దేవః = ఏ విష్ణువు, ఏకః = ఒక్కఁడే, రేజతీ = ప్రకాశించుచున్న, రోదసీ ఉభే = ద్యావా భూములను రెండింటిని, ధారయత్ = ధరించెనో, తస్య విష్ణోః = ఆ విష్ణువునకు, తత్ బలమ్ = అటువంటి శక్తి, కిమ్? = ఏది (ఎక్కడనుండి వచ్చినది)? దీప్తిః = (ఏ మయూఖములచే ధరించెనో,) ఆ దీప్తి యేది? (ఎక్కడిది)? కిం చ = మఱియు, పరాయణమ్ = ఆ విష్ణువునకు సహాయ భూత వస్తువు ఏది? (ఇతి = అని, ప్రష్టారః = పృచ్ఛకులు, ఆహుః = పలికిరి).

తాత్పర్యము: విష్ణువు ఒక్కఁడే ప్రకాశించుచున్న ద్యావా భూములను రెండింటిని ధరించెను. ఆ విష్ణువునకు అటువంటి శక్తి ఎక్కడనుండి వచ్చినది? అతఁడు ఏ రశ్ములచే ధరించెనో, ఆ దీప్తి ఎక్కడిది? ఆ విష్ణువునకు సహాయ భూతమైన వస్తువు ఏది? అని పృచ్ఛకు లడుగుచున్నారు. ఇది తృతీయ ఋక్కు.

8. ఋక్కు. వాతా ద్విష్ణో॑ర్బల మా॒హుః । అక్ష॑రా ద్దీప్తి॒రుచ్య॑తే ।

త్రి॒పదా॒ ద్ధార॑యద్దే॒వః । యద్విష్ణో॑ రేక॒ ముత్త॑మమ్ (౩), ఇతి ॥

అర్థము: వాతాత్ = వాయు రూపమైన సూత్రాత్మ నుండి, విష్ణోః = విష్ణువునకు, బలమ్ = ధారణ సామర్థ్య రూప బలము, (ఆగతమ్ ఇతి = వచ్చినదని,) ఆహుః = అభిజ్ఞులు చెప్పుచున్నారు. దీప్తిః = జగదవభాసకమైన జ్యోతిస్సు, అక్షరాత్ = వినాశ రహితమైన స్వకీయ పరమ పదమునుండి, (భవతీతి = కలుగుచున్నదని,) ఉచ్యతే = అభిజ్ఞులచే చెప్పఁబడుచున్నది. విష్ణోః = విష్ణువునకు, యత్ ఏకమ్ ఉత్తమమ్ = ఏ త్రిపాద్వస్తువు ఒక్కటే ఉత్తమమైన స్వరూపమో, త్రిపదాత్ = ఆ త్రిపాద్వస్తువు వలన, దేవః = విష్ణువు, ధారయత్ = సర్వ జగత్తును ధరించుచున్నాఁడు.

తాత్పర్యము: విష్ణువు వాయురూపమైన సూత్రాత్మను సృజించి, ఆ సూత్రాత్మచే సర్వ జగత్తును ధరింపఁజేయుచున్నాఁడని ఉపనిషత్తులు చెప్పుచున్నవి. "వాయుర్వై గౌతమ తత్సూత్రం వాయునా వై గౌతమ సూత్రేణాయం చ లోకః పరశ్చ లోకః సర్వాణి చ భూతాని సందృబ్ధాని భవన్తి" అను శ్రుతి కూడ ఈ యర్థమునే చెప్పుచున్నది. ఆ కారణమువలన వాత రూప సూత్రాత్మనుండి ధారణ సామర్థ్య రూప బలము విష్ణువునకు లభించుచున్నదని అభిజ్ఞులు సమాధానము చెప్పుచున్నారు. దీప్తి యనఁగా జగదవభాసకమైన జ్యోతిస్సు. అది విష్ణువునకు వినాశ రహితమైన స్వకీయ పరమ పదమునుండి సంభవించుచున్నదని అభిజ్ఞులచే చెప్పఁబడుచున్నది. ఇది తృతీయ ఋక్కు.

విష్ణువునకు జగత్సృష్ట్యాది నిర్వాహకమును, ఉపాసకులచే ఉపాసించఁబడు చున్నదియు, జ్ఞానులచే తెలిసికొనఁబడునదియునగు పరమ పదము మఱియొకటి కలదు. కనుకనే "తద్విష్ణోః పరమం పదం సదా పశ్యన్తి సూరయః" = 'జ్ఞానులు విష్ణువు యొక్క ఆ పరమ పదమును సర్వదా చూచుచున్నారు' అను శ్రుతియందు ఈ యర్థము ఆమ్నాత మైనది. పరవిద్యా (బ్రహ్మవిద్యా) గమ్యమైన స్వరూపము వినాశ రహితము కనుక అక్షర మనఁబడినది. ఆ యక్షర స్వరూపమునుండి చైతన్య రూపమైన దీప్తి లభించుచున్నది. ఈ యర్థమునే "తమేవ భాన్త మనుభాతి సర్వం తస్య భాసా సర్వమిదం విభాతి" = 'దీపించుచున్న ఆ యక్షర రూపము ననుసరించి సర్వము భాసించుచున్నది. దాని దీప్తిచే ఈ సర్వము విశేషముగ భాసించుచున్నది' అను శ్రుతి చెప్పుచున్నది. ఇది 'కా దీప్తిః' అను ప్రశ్నమునకు సమాధానము.

"పాదోఽస్య విశ్వా భూతాని త్రిపాదస్యామృతం దివి" సర్వ భూతాత్మకమైన జగత్తు ఈ పరమేశ్వరుని యొక్క నాల్గవ పాదము (చతుర్థాంశము). అవశిష్టమైన పాదత్రయము (అంశత్రయము) వ్యవహారాతీత మగుటవలన అమృతమును అవినశ్వరము నగుచు ద్యోతనాత్మకమైన స్వ స్వ రూపమునందు సర్వదా ఉంటున్నది' అని పురుష సూక్తమునందు ఆమ్నాతమైనది. ఇది విష్ణువు యొక్క ఒక్కటియేయైన ఉత్తమమైన స్వరూపము. ఆ త్రిపాత్స్వరూపమైన బ్రహ్మమునుండి సామర్థ్యము నొందిన విష్ణుదేవుఁడు సర్వ జగత్తును ధరించుచున్నాఁడు. "ఏకో యద్ధారయద్దేవః" అను వాక్యమునందు విష్ణు దేవుఁడొక్కఁడు జగత్తును ధరించెనని చెప్పఁబడినది. ఒక్కదేవుఁడు సర్వ జగత్తును ఎట్లు ధరించెను? అను ప్రశ్నము "త్రిపదా ద్ధారయద్దేవః । యద్విష్ణో రేక ముత్తమమ్" అను సమాధానము వలన ఉన్నేయ మగుచున్నది. ఇది చతుర్థ ఋక్కు.

9. ఋక్కు. అగ్నయో వాయవశ్చైవ । ఏతదస్య పరాయణమ్, ఇతి ॥

అర్థము: అగ్నయః = అగ్నులు, వాయవః = వాయువులు, చ ఏవ = ఆదిత్యులును, ఏతత్ = ఈ సమస్త దేవ జాతము, అస్య = ఈ విష్ణువునకు, పరాయణమ్ = సహకారిభూతము.

తాత్పర్యము: సావిత్రాదులు, అరుణ కేతుకాంతులునైన అగ్నులు, తత్సఖులైన వాయువులు, ఆదిత్యులునైన ఈ దేవత లందఱు ఈ విష్ణువునకు సహకారులు. 'కిం పరాయణమ్?' అను ప్రశ్నమున కిది సమాధానము. ఋక్కునందు చకారము వలన ఆదిత్యులు చెప్పఁబడినారు. ఇది పంచమ ఋక్కు.

10. ఋక్కు. పృచ్ఛామి త్వా పరం మృత్యుమ్ । అవమం మధ్యమం చతుమ్ ।
లోకం చ పుణ్యపాపానామ్ । ఏతత్పృచ్ఛామి సంప్రతి, ఇతి ॥

అర్థము: (హే అభిజ్ఞ మునే! = అభిజ్ఞుఁడనైన ఓ మునీ!,) త్వా = నిన్ను, (చతుర్విధాన్ = నాలుగు విధములైన మృత్యువులను గూర్చి,) పృచ్ఛామి = అడుగుచున్నాను. పరమ్ = పరము, మధ్యమమ్ = మధ్యమము అవమమ్ = అధమము, చతుమ్ = చతుర్థమునైన, మృత్యుమ్ = మృత్యువును గూర్చి, బ్రూహి = చెప్పుము. చ = మఱియు, పుణ్యపాపానామ్ = పుణ్యము చేసినవారి యొక్కయు, పాపము చేసిన వారియొక్కయు, లోకమ్ = లోకమును గూర్చి, బ్రూహి = చెప్పుము. ఏతత్ = ఈ సర్వమును, సంప్రతి = ఇప్పుడు, పృచ్ఛామి = అడుగుచున్నాను.

తాత్పర్యము: ఇచట జిజ్ఞాసువైన ఒక ముని అభిజ్ఞుఁడైన మఱియొక మునిని ఈ విధముగ అడుగుచున్నాఁడు. అభిజ్ఞుఁడనైన ఓ మునీ! చతుర్విధ మృత్యువులను గూర్చి అడుగుచున్నాను. పరము, మధ్యమము, అధమము, చతుర్థమునైన మృత్యువును గూర్చి చెప్పుము. మఱియు పుణ్యకృత్తుల యొక్కయు, పాపుల యొక్కయు లోకమును గూర్చి తెలుపుము. ఈ సర్వమును ఇప్పుడు అడుగుచున్నాను. ఈ

ఋక్కుతోఁ గూడ నాలుగు ఋక్కులచే మృత్యుమతి నామకములైన ఇష్టకల నుపధానము చేయవలెను. ఇది ప్రథమ ఋక్కు.

11. ఋక్కు. అముమాహుః పరం మృత్యుమ్ । పవమానం తు మధ్యమమ్ ।
అగ్నిరేవావమో మృత్యుః । చన్ద్రమా శ్చతురుచ్యతే (౪), ఇతి ॥

అర్థము: అముమ్ = ఆదిత్యుని, పరం మృత్యుమ్ = పర మృత్యువునుగాను, పవమానం తు = వాయువునైతే, మధ్యమమ్ = మధ్యమ మృత్యువుగాను, ఆహుః = చెప్పుచున్నారు. అగ్నిః ఏవ = అగ్నియే, అవమః మృత్యుః = అధమ మృత్యువుగా, ఉచ్యతే = చెప్పఁబడుచున్నాఁడు. చన్ద్రమాః = చంద్రుఁడు, చతుః = చతుర్థ మృత్యువుగా, ఉచ్యతే = చెప్పఁబడుచున్నాఁడు.

తాత్పర్యము: ఆదిత్యుని యొక్క పరిస్పందన బాహుళ్యముచే ఆయువు క్షీణించుటచే మృత్యువు నతిక్రమింప సాధ్యము కాదు కనుక ఆదిత్యుఁడు పర (ఉత్తమ) మృత్యువు. సూర్య గమనములచే దివారాత్ర రూప కాలము గడచుచుండఁగా ప్రాణి క్షీణించుటచే మృత్యువు సంభవించునని యర్థము. ఈ మృత్యువు నతిక్రమించుటకు సాధ్యము కాదు. ప్రాణవాయువు నాడులందు అన్యధా సంచరించునపుడు ఆ క్లేశముచే మృత్యువు ప్రాప్తించును. ఆ మృత్యువును ప్రాణాయామ కుశలులైన యోగులు అతిక్లేశముతో సమాధాన పఱుచుకొనఁగలరు. కనుక ఆ మృత్యువు మధ్యమ మగును. జఠరాగ్ని మందగించినపుడు మృత్యువు సంభవించును. ఆ మృత్యువును చికిత్సకులచే (వైద్యులచే) సమాధాన పఱుచుకొనుటకు (తొలఁగించుకొనుటకు) సాధ్య మగును. కనుక ఆ మృత్యువు అధమ మైనది. చంద్రుఁడు ఓషధుల కధిపతి. ఆ చంద్రుని యనుగ్రహము లేనిచో అన్నము లభించదు కనుక మృత్యువు ప్రాప్తించును. ఇది చతుర్థ మృత్యు వని పూర్వమహర్షులు చెప్పిరి. ఇది ద్వితీయ ఋక్కు.

12. ఋక్కు. అనాభోగాః పరం మృత్యుమ్ । పాపాః సంయన్తి సర్వదా ।
అభోగాస్త్వేవ సంయన్తి । యత్ర పుణ్యకృతో జనాః, ఇతి ॥

అర్థము: పాపాః = వేద శాస్త్రముల నుల్లంఘించి పాపమునే చేయునట్టి పురుషులు, అనాభోగాః = పుణ్యలేశము కూడ లేనివారై (కృమి కీటాదులగుచు), సర్వదా = ఎల్లప్పుడు, పరం మృత్యుమ్ = పర మృత్యువును, సంయన్తి = పొందుచున్నారు. యత్ర = ఏ స్వర్గమునందు, పుణ్యకృతాః జనాః = పుణ్యము నాచరించిన జనులు, (వర్తన్తే = దేవతలుగా ఉంటున్నారో,) (శ్రుతి స్మృతి మార్గవర్తినః = వేద శాస్త్రమార్గములందు వర్తించువారు,) అభోగాః తు = సంపూర్ణ సర్వభోగ యుక్తులైనచో, ఏవ = ఆ స్వర్గ స్థానమునే, సంయన్తి = పొందుచున్నారు.

తాత్పర్యము: శ్రుతి స్మృతి మార్గముల నతిక్రమించి పాపకర్మల నాచరించువారు సుఖలేశమును గూడ ననుభవించక కృమి కీటాదు లగుచు ఎల్లప్పుడు అల్పకాలములోనే అల్పాయుపులై మఱల మఱల జనన మరణములను పొందుచుందురు. ఇది సర్వదా పరమృత్యు ప్రాప్తి. శ్రుతి స్మృతి మార్గములందు సంచరించుచున్నవారు (పుణ్యకర్ములు), సంపూర్ణముగ భోగముల ననుభవించినవారై, పుణ్యకృత్తులైన జనులు దేవతలై యుండునట్టి స్వర్గస్థానమును పొందుదురు. "లోకం చ పుణ్యపాపానామ్" అను ప్రశ్నమున కిది సమాధానము. ఇది తృతీయ ఋక్కు.

13. ఋక్కు. తతో మధ్యమ మాయన్తి। చతుర్థమగ్నిం చ సంప్రతి, ఇతి ॥

అర్థము: తతః = అత్యంత పుణ్యకృత్తుల కంటెను, అత్యంత పాపకృత్తులకంటెను, (అన్యే = మిశ్రమములైన పుణ్య పాప కర్మల నాచరించునట్టి యితరులు,) సంప్రతి = ఇప్పుడు (మనుష్య జన్మమందు), మధ్యమమ్ అగ్నిం చతుం చ = మధ్యమాధమ చతుర్థ మృత్యువును కూడ, ఆయన్తి = పొందుచున్నారు.

తాత్పర్యము: అత్యంత పుణ్యకృత్తులకంటెను, అత్యంత పాపకృత్తుల కంటెను మిశ్రమములైన పుణ్య పాప కర్మల నాచరించునట్టి యితరులు ఈ మనుష్య జన్మమందు మధ్యమ మృత్యువును, అధమ మృత్యువును, చతుర్థ మృత్యువును కూడ పొంది ప్రతిక్రియలచే ఆ మృత్యువును సమాధాన పఱచు కొనుచుందురు. ఇది కూడ పుణ్యపాప లోక ప్రశ్నమునకు సమాధానమే. ఇది చతుర్థ ఋక్కు.

14. ఋక్కు. పృచ్ఛామి త్వా పాపకృతః। యత్ర యాతయతే యమః।

త్వం న స్తద్బ్రహ్మన్బ్రూహి। యది వేత్థాసతో గృహాన్ (ఽ), ఇతి ॥

అర్థము: హే బ్రహ్మన్! = ఓ బ్రహ్మా!, త్వా = నిన్ను, పృచ్ఛామి = ఈ విషయమును గూర్చి అడుగుచున్నాను. పాపకృతః = పాపకర్మలను చేసిన ప్రాణులను, యమః = యముఁడు, యత్ర = ఏ స్థానమునందు యాతయతే = కష్టపెట్టుచున్నాఁడో, తత్ = ఆ స్థానమును, నః = మాకు, బ్రూహి = చెప్పుము. అసతః = పాపియొక్క. గృహాన్ = గృహములను (స్థానములను), వేత్థ యది = తెలిసికొనినచో, బ్రూహి = చెప్పుము.

తాత్పర్యము: ఓ బ్రహ్మా! నిన్ను ఈ విషయమును గూర్చి అడుగుచున్నాను. పాపకర్మల నాచరించిన ప్రాణులను యముఁడు ఎచట బాధించుచున్నాఁడో, ఆ స్థానమును మాకు చెప్పుము. పాపియైన ప్రాణి యొక్క స్థానములను తెలిసికొనినచో శుశ్రూష చేయుచున్న నాకు తెలియఁజేయుము. ఈ ఋక్కుతోఁ గూడ నాలుగు ఋక్కులచే నిరయవతి నామకములైన ఇష్టకల నుపధానము చేయవలెను. ఇది ప్రథమ ఋక్కు.

15. ఋక్కు. కశ్యపా దుదితాః సూర్యాః। పాపా న్నిర్ణున్తి సర్వదా।

రోదస్యో రన్తర్దేశేషు। తత్ర న్యస్యన్తే వాసవైః, ఇతి ॥

అర్థము: కశ్యపాత్ = కశ్యప నామకుఁడైన అష్టమ సూర్యుని నుండి, ఉదితాః = పుట్టిన, సూర్యాః = ఆరోగాది సప్త సూర్యులు, రోదస్యోః = ద్యావాభూముల యొక్క, అన్తః దేశేషు = మధ్య ప్రదేశములైన రౌరవాది నరక ప్రదేశములందు, పాపాన్ = పాపులైన ప్రాణులను, సర్వదా = ఎల్లప్పుడు, నిర్ణున్తి = నిశ్శేషముగ హింసించుచున్నారు (చంపుచున్నారు). (తే = మారితులైన యా ప్రాణులు,) వాసవైః = నివాస హేతువులైన సూర్యరశ్మి రూప దేవతలచే, తత్ర = ఆ నరక ప్రదేశములందు, న్యస్యన్తే = ఉంచఁబడుచున్నారు.

తాత్పర్యము: కశ్యపుఁడను అష్టమ సూర్యుఁడు మహామేరువునందు నిత్యము నివసించుచుండునని పూర్వము చెప్పఁబడినది. ఆ కశ్యపుని నుండి పుట్టిన ఆరోగాది సప్త సూర్యులు, సహస్ర సంఖ్యాకులైన తదీయ మూర్తులు, వారందఱును ద్యావా భూముల మధ్యప్రదేశములైన రౌరవాది నరక ప్రదేశములందు పాపులైన ప్రాణులను సర్వదా నిశ్శేషముగ హింసించుచుందురు. హింసించఁబడిన ఆ పాపులను నివాస హేతువులు, సూర్యరశ్మి రూపులునగు దేవతలు మఱల మఱల బాధించుచు ఆ నరక ప్రదేశములందే ఉంచుచుందురు. ఇది ద్వితీయ ఋక్కు.

16. ఋక్కు. తేఽశరీరాః ప్రపద్యన్తే। యథాఽపుణ్యస్య కర్మణః।

అపాణ్యపాదకేశాసః। తత్ర తేఽయోనిజా జనాః, ఇతి ॥

అర్థము: తే = ఆ పాపులు, (తేషు = ఆ నరక ప్రదేశములందు,) అపుణ్యస్య కర్మణః యథా = పాప కర్మకు తగునట్లుగా, అశరీరాః = శరీరము లేనివారుగాను, అపాణ్యపాద కేశాసః = హస్తములు, పాదములు, కేశములు లేనివారుగాను ప్రపద్యన్తే = జన్మమును పొందుచున్నారు (కించ = మఱియు,) తత్ర = ఆ నరక స్థానములందు, తే జనాః = పాపులైన జనులు, అయోనిజాః = అయోనిజులుగా, ప్రపద్యన్తే = జన్మమును పొందుచున్నారు.

తాత్పర్యము: పూర్వము చెప్పఁబడిన పాపులు నరక స్థానములందు సంపూర్ణావయవములు లేనివారుగాను, సమీచీనములైన అవయవములు లేనివారుగాను, వారిలో కొందఱు హస్త శూన్యులుగాను, కొందఱు పాద రహితులుగాను, కొందఱు కేశ హీనులుగాను జన్మమును పొందుచున్నారు. మఱియు వారిలో కొందఱు అయోనిజులుగా జన్మమును పొందుచున్నారు. స్వేదజములు (కృమి దంశాదులు), ఉద్భిదములు (తరు గుల్మాదులు) అయోనిజములు. హస్త శూన్యుఁడు = కుణిః. పాద రహితుఁడు = పఙ్గుః. కేశ హీనుఁడు = ఖలతిః. పంచాగ్ని విద్యయందు దక్షిణోత్తర మార్గ రహితులైన పాపులకు

ఇటువంటి జన్మమే లభించునని చెప్పఁబడినది. ఉదా:- "అథ య ఏతౌ పన్థానౌ న విదుస్తే కీటాः పతఙ్గా యదిదం దన్దశూకమ్". ఛాందోగ్యోపనిషత్తు వందుఁ గూడ "తానీమాని క్షుద్రాణ్యసకృ దావర్తీని భూతాని భవన్తి" ఈ విధముగనే చెప్పఁబడినది. పాపులు వికృత శరీరులుగాను, కృమి దంశాదులుగాను, తరు గుల్మాదులుగాను జన్మమును పొందుచున్నారని యర్థము. ఇది తృతీయ ఋక్కు.

17. ఋక్కు. మృత్వా పునర్మృత్యు మాపద్యన్తే । అద్యమానాः స్వకర్మభిः (౬) ।

ఆశాతికాः క్రిమయ ఇవ తతः పూయన్తే వాసవైः, ఇతి ॥

అర్థము: (తే = నరక స్థానములందు పుట్టిన ఆ ప్రాణులు,) స్వ కర్మభిः = తమ పాపకర్మలచే, అద్యమానాः = భక్షింపఁబడుచున్నవారై (కర్మపరవశులై), మృత్వా = ఒకమారు మరణించి, పునः = మఱల, మృత్యుమ్ = మృత్యువును, ఆపద్యన్తే = పొందుచున్నారు. ఆశాతికాः = వచ్చి (మనచే) బాధించఁబడుచున్న, క్రిమయः ఇవ = యూకా మత్కుణాదులైన పురుగువలె, తతः = ఆ పాపుల కంటె అన్యే = ఇతరులైన పాపులు, వాసవైः = దేవతలచే, పూయన్తే = హింసింపఁబడుచున్నారు.

తాత్పర్యము: ఆ నరక స్థానములందు పుట్టిన ప్రాణులు తమ పాపకర్మలచే భక్షింపఁబడినవారై (కర్మపరవశులై) ఒకమాఱు పుట్టి, మరణించి, మఱల మఱల పుట్టుచు, మరణించుచున్నారు. ఆ పాపులలో కొందఱు మనచేతనే బాధింపఁబడినవై శిరో వస్త్ర ఖట్వాదులందు ఉంటున్న యూకా మత్కుణాదులవలె దేవతలచే హింసింపఁబడుచున్నారు. యూకాదులైన పాపులు మనచే ప్రతిక్షణము చంపఁబడుచున్న విధముగ ఇతర పాపులు దేవతలచే చంపఁబడుచున్నారని యర్థము. యూకము = పేను. మత్కుణము = నల్లి. ఖట్వ = మంచము. ఇది చతుర్థ ఋక్కు.

18. బ్రాహ్మణము. అథైతం మృత్యుం జయతి । య ఏవం వేద । స ఖల్వేవంవి

ద్బ్రాహ్మణः । దీర్ఘశ్రుత్తమో భవతి । కశ్యపస్యాతిథిः సిద్ధగమనः

సిద్ధాగమనः, ఇతి ॥

అర్థము: యः = ఏ పురుషుఁడు, ఏవమ్ = ఈ పూర్వోక్త విధముగ, వేద = తెలిసికొనుచున్నాఁడో, (అసౌ = ఈ పురుషుఁడు,) ఏతమ్ = ఈ క్రిమి కీటాదులందు చెప్పఁబడిన, అపమృత్యుమ్ = అపకృష్ట మృత్యువును, జయతి = జయించుచున్నాఁడు. (కిం చ = మఱియు,) సः బ్రాహ్మణः ఖలు = ఆ బ్రాహ్మణుఁడు కదా!, ఏవంవిత్ = ఈ విధముగ కశ్యప మహిమను తెలిసికొనినవాఁడగుచు, దీర్ఘశ్రుత్తమः = దీర్ఘశ్రుత్తముఁడు, కశ్యపస్య అతిథిः = వరలోకమునందు కశ్యపునకు అతిథివలె పూజ్యుఁడు, సిద్ధగమనः=సిద్ధగమనుఁడు, సిద్ధాగమనः=సిద్ధాగమనుఁడును. భవతి=అగుచున్నాఁడు.

తాత్పర్యము: "కశ్యపా దుదితాः సర్వాः" = 'కశ్యపుని నుండి ఆరోగాది సప్త సూర్యులు, తదనుయాయులైన ఇతర సహస్ర సంఖ్యాక సూర్యులును పుట్టిరి' ఇత్యాదికముచే చెప్పఁబడిన విధముగ కశ్యపుని మహిమను తెలిసికొనిన పురుషుఁడు క్రిమి కీటాదులందు చెప్పఁబడిన అపకృష్ట మృత్యువును జయించును. విద్వాంసుఁడు పాపములందు ప్రవర్తించఁడు కనుక అతనికి మృత్యుజయము యుక్తము మఱియు అట్టి బ్రాహ్మణుఁడు కదా! ఈ విధముగ కశ్యప మహిమను తెలిసినవాఁ డగుచు దీర్ఘశ్రుత్తముఁడు, పరలోకమునందు కశ్యపునకు అతిథివలె పూజ్యుఁడు, సిద్ధగమనుఁడు, సిద్ధాగమనుఁడును అగును. దీర్ఘశ్రుత్తముఁడు = 'ఇతఁడు బాగుగ అనుష్ఠానము చేసినవాఁడు' అని చిరకాలము కశ్యపునిచే వినఁబడువాఁడు దీర్ఘశ్రుతుఁడు. అంతకంటెను అతిశయముగ బహుదేవతలు కశ్యపుని సమీపమునకు వెళ్ళి 'ఈ బ్రాహ్మణుఁడు ఆరుణ కేతుక కర్మను బాగుగ ననుష్ఠించిన వాఁడని యనేక పర్యాయములు ఏ పురుషుని గూర్చి చెప్పుదురో అతఁడు దీర్ఘశ్రుత్తముఁడు. సిద్ధగమనుఁడు = కశ్యప సమీపమునకు స్వేచ్ఛగా పోవుటకు సమర్థుఁడు. సిద్ధాగమనుఁడు = కశ్యప సమీపమునుండి స్వేచ్ఛగా వచ్చుటకు సమర్థుఁడు.

19. ఋక్కు. తస్యైషా భవతి, ఇతి ॥

అర్థము: తస్య = ఆ బ్రాహ్మణము చెప్పిన అర్థమునకు, ఏషా = ప్రతిపాదకమైన ఈ వక్ష్యమాణ ఋక్కు, భవతి = ఉంటున్నది.

తాత్పర్యము: ఆ బ్రాహ్మణము చెప్పిన అర్థమును ప్రతిపాదించునట్టి ఈ వక్ష్యమాణ ఋక్కు ఒకటి కలదు.

20. ఋక్కు. అ యస్మిన్నస్వ వాసవాः । రోహన్తి పూర్వ్యా రుహः (౭) ।

ఋషిర్ధీర్ఘశ్రుత్తమः । ఇష్టస్య ఘర్మో అతిథిరితి, ఇతి ॥

అర్థము: యస్మిన్ = ఏ కశ్యపుని యందు, వాసవాः = జగన్నివాస హేతువులును, పూర్వ్యాः రుహः = ప్రథమాంకుర భూతులునగు, సప్త = ఆరోగాది సప్త సూర్యులు, ఆరోహన్తి = స్థితిని పొందుచున్నారో, తస్య ఇష్టస్య = పరమైశ్వర్య యుక్తుఁడైన ఆ కశ్యపునకు, దీర్ఘశ్రుత్తమः ఇతి = దీర్ఘశ్రుత్తముఁడను పేరు గల, ఋషిः = ఋషి, ఘర్మः సన్ = దీప్యమానుఁ డగుచు, అతిథిः హ = అతిథిగా ఆయెనఁట!

తాత్పర్యము: ఆరోగాది సప్త సంఖ్యాక సూర్యులు కశ్యపుని నుండి పుట్టి ఆ కశ్యపుని యందే ఉంటున్నారు. ఆ సప్త సూర్యులు జగన్నివాస హేతువులు. సృష్ట్యాది యందు పుట్టుటచే ప్రథమాంకుర భూతులు. పరమైశ్వర్య సంపన్నుఁడైన యా కశ్యపునకు దీర్ఘశ్రుత్తముఁడను ఋషి ప్రకాశించుచు అతిథిగా నుండెనట! దీర్ఘశ్రుత్తమ పదార్థమును పూర్వ బ్రాహ్మణ వ్యాఖ్యానమునందు చూడుఁడు. ఇది ఆ బ్రాహ్మణము చెప్పిన అర్థమును ప్రతిపాదించు ఋక్కు. ఈ ఋక్కును పఠించుచు ఇష్టకను ఉపధానము చేయవలెను.

21. బ్రాహ్మణము. కశ్యపఃపశ్యకో భవతి। యత్సర్వం పరిపశ్యతీతి సౌక్ష్మ్యాత్, ఇతి ॥

అర్థము: కశ్యపఃపశ్యకో భవతి = రూఢిచే 'కశ్యపః' అను పదముచే అభిధీయమానుఁ డగుచున్న అష్టమ సూర్యుఁడు సౌక్ష్మ్యాత్ = అత్యంత సూక్ష్మముగ (దివ్యదృష్టిచే), సర్వమ్ = అతీతానాగతాదికమును సర్వమును, పరిపశ్యతి యత్ = అంతటను చూచుచున్నాఁడు కనుక, పశ్యకఃభవతి = 'కశ్యప' పదములోని ఆద్యంతాక్షరముల వ్యత్యాసముచే పశ్యకుఁడు అగుచున్నాఁడు.

తాత్పర్యము: కశ్యపుఁడనెడి అష్టమ సూర్యుఁడు రూఢిచే కశ్యప శబ్దముచేఁ జెప్పఁబడుచున్నాఁడు. ఆ కశ్యపుఁడు సూక్ష్మ (దివ్య) దృష్టిచే అతీతానాగతాదికమును సర్వమును అంతటను చూచుచున్నాఁడు కనుక, 'కశ్యప' శబ్దములోని ఆద్యంతాక్షరముల వ్యత్యాసముచే పశ్యకుఁ డగుచున్నాఁడు.

22. ఋక్కు. అథాగ్నే రష్టపురుషస్య। తస్యైషా భవతి, ఇతి ॥

అర్థము: అథ = కశ్యప మహిమ కథనానంతరము, అష్ట పురుషస్య = అష్ట సంఖ్యాక మూర్తి యుక్తుఁడైన అగ్ని యొక్క, (మహిమా = మహిమ, కథ్యతే = చెప్పఁబడుచున్నది. తస్య = ఆ అగ్నియొక్క, ఏషా = మహిమను ప్రతిపాదించునట్టి ఈ వక్ష్యమాణ ఋక్కు, భవతి = ఉంటున్నది.

తాత్పర్యము: కశ్యప మహిమ కథనానంతరము అష్ట మూర్తి యుక్తుఁడైన అగ్ని యొక్క మహిమను ప్రతిపాదించునట్టి ఈ వక్ష్యమాణ ఋక్కు ఒకటి కలదు.

23. ఋక్కు. అగ్నే నయ సుపథా రాయో అస్మాన్। విశ్వాని దేవ వయునాని
విద్వాన్। యుయోధ్యస్మ జ్జుహురాణ మేనఃభూయిష్ఠాం తే నమఉ
క్తిం విధేమేతి (ఴ), ఇతి ॥
సమాహితా దశస్యే ఉత్తమ ముచ్యతే గృహోన్వ్యకర్మభిః పూర్వ్యా
రుహే ఇతి।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ప్రథమ ప్రపాఠకే అష్టమోఽనువాకః ॥ ఴ ॥

అర్థము: హే అగ్నే! = ఓ యగ్నీ!, రాయే = ధనము కొఱకు, అస్మాన్ = మమ్ము, సుపథా = మంచి మార్గముచే, నయ = పొందించుము. హే దేవ! = ఓ అగ్ని దేవా!, (త్వమ్ = నీవు,) విశ్వాని వయునాని = సర్వ మార్గములను, విద్వాన్ = తెలిసికొనినవాఁడ వగుచు, (వర్తసే = ఉంటున్నావు), జుహురాణమ్

= కుటిలమైన, ఏనః = పాపమును, అస్మత్ = మానుండి, యుయోధి = వేఱుచేయుము. తే = నీ కొఱకు, భూయిష్ఠామ్ = అత్యధికమైన, నమ ఉక్తిమ్ = నమస్కార ప్రతిపాదక వాక్యమును, విధేమ = చేయుదుము. ఇతి = ఈ ఋక్కుచే, (ఇష్టకామ్ = ఇష్టకను, ఉపదధ్యాత్ = ఉపధానము చేయవలెను).

తాత్పర్యము: ఓ యగ్నీ! ధనప్రాప్తికై మమ్ము మంచి మార్గమున నడిపించుము. ఓ అగ్ని దేవా! నీవు సర్వ మార్గములను తెలిసికొని ఉంటున్నావు. కుటిలమైన పాపమును మానుండి వేఱుచేయుము. నీకు అత్యధికమైన నమస్కార ప్రతిపాదక వాక్యమును పలుకుదుము. అనేక నమస్కారములు చేయుదుమని యర్థము. ఈ ఋక్కుచే ఇష్టక నుపధానము చేయవలెను.

అష్టమానువాకము సమాప్తము.

* * * * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ప్రథమ ప్రపాఠకే నవమోఽనువాకః ।

1. ఋక్కు. అగ్నిశ్చ జాతవేదాశ్చ । సహోజా అజిరాప్రభుః । వైశ్వానరో

నర్యాపాశ్చ । పఙ్క్తిరాధాశ్చ సప్తమః । విసర్పేవాక్టమోఽగ్నీనామ్ ।

ఏతేకష్టౌ వసవః । క్షితా ఇతి, ఇతి ॥

అర్థము: అగ్నిః చ = అగ్నియు, జాతవేదాః చ = జాతవేదుఁడును, సహోజాః = సహోజుఁడును, అజిరాప్రభుః = అజిరాప్రభువును, వైశ్వానరః = వైశ్వానరుఁడును, నర్యాపాః చ = నర్యాపుఁడును, అగ్నిమూర్తయః = అగ్నిమూర్తులు. చ = మఱియు, అగ్నీనామ్ = అగ్నులలో, పఙ్క్తిరాధాః = పంక్తిరాధుఁడు, నవ్తమః = ఏడవవాఁడు. విసర్పేవా = విసర్పి యను నతఁడు, అష్టమః = ఎనిమిదవ వాఁడు. ఏతే అష్టౌ = ఈ ఎనిమిది మూర్తులు, వసవః = ప్రాణి నివాస హేతువులు, క్షితాః = స్వయముగ సుఖ నివాసమును పొందినవారును, భవన్తి = అగుచున్నారు. ఇతి = ఈ ఋక్కుచే ఇష్టకను ఉపధానము చేయవలెను.

తాత్పర్యము: అగ్నీత్యాది వదములు ఎనిమిది అగ్నిమూర్తి విశేషవాచకములు. ఆ యగ్నిమూర్తులలో పంక్తిరాధుఁడు ఏడవవాఁడు. విసర్పి యను నతఁడు ఎనిమిదవవాఁడు. ఇతి శబ్దము ఉపధాన ప్రదర్శనార్థకము. ఈ ఋక్కునందు అభిహితములైన నామములే ఉపధాన మంత్రములు. "అగ్నిః తయా దేవతయా కఙ్గిరస్వద్ధువా సీద". అని యీ మంత్రము మచ్చరించి యిష్టక నుపధానము చేయవలెను. ఈ విధముగనే "జాతవేదాః తయా దేవతయాఽఙ్గిరస్వద్ధువా సీద" ఈ విధముగ మిగిలిన ఆఱు అగ్నినామధేయములతో మంత్రములచే ఇష్టకల నుపధానము చేయవలెను. విసర్పేవ శబ్దముచే 'విసర్పి' అను నామ మిచట వివక్ష చేయఁబడినది.

2. బ్రాహ్మణము. యథర్త్వాగ్నే ర్చి ర్వర్ణవిశేషాః । నీలార్చిశ్చ పీతకార్చిశ్చేతి, ఇతి ॥

అర్థము: యథర్తు = ఋతువుల నతిక్రమించక, అగ్నేరేవ = అగ్నికిఁ గూడ, నీలార్చిః చ = నల్లని వెలుగును, పీతకార్చిః చ = పచ్చని వెలుగునని, అర్చిర్వర్ణ విశేషాః = వెలుగు రంగులలోని విశేషములు, భవన్తి = ఉంటున్నవి.

తాత్పర్యము: ఏ యే ఋతువునందు ఎటువంటి వెలుగు రంగులు ఉండునో, అగ్నికి కూడ ఆ యా ఋతువులందు ఆ వెలుగు రంగులలోని విశేషము లుండును. ఒకప్పుడు ఒక ఋతువునందు నల్లని వెలుగు ఉండును. ఒకప్పుడు పచ్చని వెలుగు ఉండును. అగ్నికి కూడ ఆ విధముగనే నీలార్చి, పీతార్చి మొదలగు విశేషము లుండును.

3. ఋక్కు. అథ వాయో రేకాదశ పురుషస్యైకాదశ స్త్రీకస్య, ఇతి ॥

అర్థము: అథ = అష్టవిధాగ్నిమూర్తి కథనానంతరము, ఏకాదశ పురుషస్య = పదునొకండు పురుష మూర్తులతోఁ గూడినట్టియు, ఏకాదశ స్త్రీకస్య = పదునొకండు స్త్రీ మూర్తులతోఁ గూడినట్టియు, వాయోః = వాయువు యొక్క, (ఇష్టకాః ఉపధేయాః = ఇష్టక లుపధానము చేయఁదగినవి).

తాత్పర్యము: అష్టవిధమూర్తి యుక్తుఁడైన యగ్నిని చెప్పిన పిమ్మట పదునొకండు పురుషమూర్తులతోను, పదునొకండు స్త్రీ మూర్తులతోను కూడిన వాయువు యొక్క ఇష్టక లుపధానము చేయఁదగినవి.

4. ఋక్కు. ప్రభ్రాజమానా వ్యవదాతాః (ఁ) । యాశ్చ వాసుకివైద్యుతాః । రజ

తాః పరూషాః శ్యామాః । కపిలా అతిలోహితాః । ఊర్ధ్వా అవపతన్తాశ్చ ।

వైద్యుత ఇత్యేకాదశ, ఇతి ॥

అర్థము: ప్రభ్రాజమానాః = ప్రభ్రాజమాన నామకములు, వ్యవదాతాః = వ్యవదాత నామకములు, వాసుకివైద్యుతాః = వాసుకివైద్యుత నామకములు, రజతాః = రజతనామకములు, పరూషాః = పరూష నామకములు, శ్యామాః = శ్యామ నామకములు, కపిలాః = కపిల నామకములు, అతిలోహితాః = అతి లోహిత నామకములు, ఊర్ధ్వాః = ఊర్ధ్వ నామకములు, అవపతన్తాః = అవపతంత నామకములు, వైద్యుతాః చ = వైద్యుత నామకములునైన, యాః చ = ఏ వాయుగణములు, (సన్తి = కలవో,) ఇతి ఏకాదశ = ఇవి పదునొకండు వాయుసంబంధి పురుషగణములు.

తాత్పర్యము: ప్రభ్రాజమానాదులైన పదునొకండు గణములు వాయు సంబంధి పురుష గణములు. ఒక్కొక్క గణమునందు పురుష బాహుళ్యము ఉండుట వలన 'ప్రభ్రాజమానాః' ఇత్యాదికముగ బహువచన నిర్దేశము చేయఁబడినది. "ఏకాదశ స్త్రీకస్య" అని పూర్వ ఋక్కునందు విహిత మగుటవలన ఈ ఋక్కు నందు ఆ స్త్రీగణములు ఆమ్నాతములు కాకున్నను, "ప్రభ్రాజమాన్యః" ఇత్యాది విధముగ ఆ వాయు సంబంధి స్త్రీగణములను ఊహించుకొనవలెను. ఒకటవ ఋక్కునందు వలె ఇచటఁ గూడ "ప్రభ్రాజమానా స్తయా దేవతయాఽఙ్గిరస్వద్ధువా సీద" ఇత్యాది విధముగ వాయు సంబంధి ఇష్టకోపధాన మంత్రములను పఠించుచు ఇష్టకల నుపధానము చేయవలెను. ఇవి పురుషగణ విషయమున మంత్రములు. స్త్రీగణ విషయమున "ప్రభ్రాజమాన్య స్తయా దేవతయాఽఙ్గిరస్వద్ధువా సీద" ఇత్యాది విధముగ ఇష్టకోపధాన మంత్రములను పఠించుచు ఇష్టకల నుపధానము చేయవలెను.

5. ఋక్కు. వైనం వైద్యుతో హినస్తి । య ఏవం వేద, ఇతి ॥

అర్థము: యః = ఏ పురుషుఁడు, ఏవమ్ = ఈ వాయుగణ మాహాత్మ్యము చెప్పఁబడిన విధముగ, వేద = తెలిసికొనెనో, ఏవమ్ = ఈ తెలిసికొనినవానిని, వైద్యుతః = అశని రూపుఁడైన అగ్ని, న హినస్తి = హింసించఁడు. అశని = పిడుగు.

తాత్పర్యము: వాయుగణ మాహాత్మ్యమును తెలిసికొనినవానిని అశని రూపాగ్ని హింసించఁడు.

6. ఋక్కు. న హోవాచ వ్యాసః పారాశర్యః । విద్యుద్వధ మేవాహం మృత్యుమేచ్ఛమితి, ఇతి ॥

అర్థము: పారాశర్యః = పరాశర మహర్షి కుమారుఁడైన, వ్యాసః = వ్యాసమహర్షి (అస్తి = కలఁడు). విద్యుద్వధమేవ = అశని యొక్క వధనే, మృత్యుమ్ = ముఖ్యమైన మృత్యువునుగా, అహమ్ = నేను, ఐచ్ఛమ్ = ఇచ్ఛయించితిని (తలఁచితిని). ఇతి = అని, సః హ = ఆ వ్యాస మహర్షి కదా!, ఉవాచ = చెప్పెను.

తాత్పర్యము: పరాశర మహర్షి కుమారుఁడైన వ్యాస మహర్షి అశని యొక్క వధనే ముఖ్య మృత్యువునుగా ఇచ్ఛయించెనని చెప్పెనఁట! ఉత్తమ ఫలత్వమును తెలియఁజేయుటకై వైద్యుత వధ కష్టమని ఇచట చెప్పఁబడినది.

7. ఋక్కు. న త్వకామగ్ం హన్తి (ఽ) । య ఏవం వేద, ఇతి ॥

అర్థము: యః = ఏ పురుషుఁడు, ఏవమ్ = అశనివధ ముఖ్య మృత్యువనెడి విధముగ, వేద = తెలిసికొనెను, అకామమ్ = అశని వధయందు కోరికలేనట్టి ఆ తెలిసికొనినవానిని, న తు హన్తి = నిశ్చయముగ హింసించదు.

తాత్పర్యము: అశనివధ ముఖ్య మృత్యువను విధముగ తెలిసికొని ఆ అశని వధయందు కోరిక లేనిహానిని అశని హింసించనే హింసించదు. పూర్వ ఋక్కు నందు అశని వధకు అతికష్టత్వమును చూపించి యిచట ఆ విధమును తెలిసికొనిన వానికి తద్బాధా రాహిత్య లక్షణమైన ఫలము ఇచట చెప్పఁబడినది.

8. ఋక్కు. అథ గన్ధర్వ గణాః, ఇతి ॥

అర్థము: అథ = వాయుగణానంతరము, గన్ధర్వగణాః = గంధర్వగణములు, ఉపధేయాః = ఉపధానము చేయఁదగినవి.

తాత్పర్యము: వాయుగణానంతరము గంధర్వగణ మంత్రములతో ఇష్టకల నుపధానము చేయవలెను. ఇది ఇష్టకోపధాన విధాయక ఋక్కు.

9. ఋక్కు. స్వానభ్రాట్ । అజ్ఘారిర్భమ్భారిః । హస్తః సుహస్తః । కృశానుర్విశ్వవసుః । మూర్ధత్వా న్సూర్యవర్చాః । కృతిరిత్యేకాదశ గన్ధర్వ గణాః, ఇతి ॥

అర్థము: స్వాన్ = స్వాన్ నామకము, అభ్రాట్ = అభ్రాట్ నామకము, అజ్ఘారిః = అంఘారి నామకము, బమ్భారిః = బంభారి నామకము, హస్తః = హస్త నామకము, సుహస్త నామకము, కృశానుః = కృశాను నామకము, విశ్వావసుః = విశ్వావసు నామకము, మూర్ధన్వాన్ = మూర్ధన్వ నామకము, సూర్యవర్చాః = సూర్యవర్చో నామకము, కృతిః = కృతి నామకమునైన, ఇతి ఏకాదశ = ఈ పదునొకండు, గన్ధర్వ గణాః = గంధర్వ గణములు.

తాత్పర్యము: స్వానాదులు గణ నామధేయములు. ఈ గంధర్వ గణములు పదునొకండు "స్వానతయా దేవతయా కఙ్గిరస్వద్ధువా సీద" ఇత్యాది గంధర్వ గణ నామ మంత్రములచే ఇష్టకల నుపధానము చేయవలెను.

10. ఋక్కు. దేవాశ్చ మహాదేవాః । రశ్మయశ్చ దేవా గరగిరః, ఇతి ॥

అర్థము: (ఏతే = ఈ గంధర్వులు) దేవాః = స్వయముగ ప్రకాశించువారు. చ = మఱియు, మహాదేవాః = ఇతర దేవతలలో గుణములచే గొప్పవారు. రశ్మయః = దీప్తిమంతులు. దేవాః = ఇతరులను కూడ ప్రకాశింపఁజేయువారు. చ = మఱియు, గరగిరః = విషమును గూడ ప్రింగి జీర్ణించుకొనువారు.

11. ఋక్కు. నైనం గరో హినస్తి । య ఏవం వేద, ఇతి ॥

అర్థము: యః = ఏ పురుషుఁడు, ఏవమ్ = ఈ పూర్వోక్త విధముగ, వేద = తెలిసికొనెనో, ఏనమ్ = ఈ తెలిసికొనిన వానిని, గరః = విషము, న హినస్తి = హింసించదు.

తాత్పర్యము: పూర్వోక్త విధముగ తెలిసికొనిన వానిని విషము హింసించదు. ఇచట వేదన ప్రశంస చేయఁబడినది.

12. ఋక్కు. గౌరీ మిమాయ సలిలాని తక్షతీ । ఏకపదీ ద్విపదీ సా చతుష్పదీ ॥

అష్టాపదీ నవపదీ బభూవుషీ । సహస్రాక్షరా పరమే వ్యోమన్నితి, ఇతి ॥

అర్థము: గౌరీ = శుక్లవర్ణయైన, సరస్వతి, సలిలాని = ఉదక జన్యములైన సర్వ భూత జాతములను, తక్షతీ = స్వ వ్యాప్తిచే అనేకములుగాఁ జేయుచున్నదై మిమాయ = స్వకీయ శబ్దములచే అభిధేయమైన సర్వ జగత్తును, పరిచ్ఛేదము చేయుచున్నది (నిశ్చయించుచున్నది). సా = ఆ సరస్వతి, ఏకపదీ = ఛందోభేదముచే ఏకపదిగాను, ద్విపదీ = ద్విపదిగాను, చతుష్పదీ = చతుష్పదిగాను, అష్టాపదీ = అష్టాపదిగాను, నవపదీ = నవపదిగాను, సహస్రాక్షరా = అనంతాక్షరములు కలదిగాను, బభూవుషీ = అగుటకై ఇచ్ఛయించుచున్నదై, పరమే వ్యోమన్ = జగత్కారణమైన బ్రహ్మమందు, స్థితా = ఉన్నది. ఇతి = ఈ ఋక్కుచే, ఇష్టకామ్ ఉపదధ్యాత్ = ఇష్టక నుపధానము చేయవలెను.

తాత్పర్యము: శుక్లవర్ణయు, శబ్దబ్రహ్మాత్మికయునగు సరస్వతి ఉదక జన్యములైన సర్వ భూత జాతములను స్వ వ్యాప్తిచే అనేకములుగాఁ జేయుచు స్వకీయ శబ్దములచే అభిధేయమైన సర్వ జగత్తును పరిచ్ఛేదము చేయుచున్నది. భూత జాతములను స్వవ్యాప్తిచే అనేకములుగాఁ జేయుట అనఁగా వృక్షః, మహీరుహాః, శాఖీత్యాది విధముగ ఒక్కొక్క పదార్థమునకు అనేక నామధేయములు ఉండునట్లుగాఁ

జేయుట యని యర్థము. ఆ సరస్వతి ఛందోభేదముచే ఏకపది, ద్విపదీత్యాది విధముగ వృద్ధి నొందుచు అనంతాక్షరములు కలదిగా వగుట కిచ్ఛయించుచున్నదై వివిధ రక్షకమును, జగత్కారణమునగు బ్రహ్మమునందు ఉంటున్నది. ఈ ఋక్కును పఠించుచు ఇష్టక నుపధానము చేయవలెను. ద్విపద రెండు పాదములు కలది. ఉత్పలమాల మొదలగు వృత్తములు నాలుగు పాదములు కలది. మిగిలినవి కూడ ఈ విధముగానే ప్రసిద్ధములై యున్నవి.

13. ఋక్కు. వాచో విశేషణమ్, ఇతి ॥

అర్థము: వాచః = వాగ్దేవత యొక్క, విశేషణమ్ = స్తుతి, (అస్యామ్ = ఈ ఋక్కు నందు, క్రియతే = చేయఁబడుచున్నది).

తాత్పర్యము: వాగ్దేవత యొక్క స్తుతి ఈ ఋక్కునందు (11వ ఋక్కునందు) చేయఁబడుచున్నదని యర్థము. ఆ ఋక్కు యొక్క తాత్పర్యము ఇచటఁ జెప్పఁబడినది.

14. ఋక్కు. అథ నిగద వ్యాఖ్యాతాః । తా ననుక్రమిష్యామః, ఇతి ॥

అర్థము: అథ = సారస్వతేష్టకోపధానానంతరము, నిగద వ్యాఖ్యాతాః = నిగద వ్యాఖ్యాతేష్టకలు, (ఉపధేయాః = ఉపధానము చేయఁదగినవి). తాన్ = ఆ ఇష్టకోపధాన మంత్రములను, అనుక్రమిష్యామః = అనుక్రమముగ చెప్పఁబోవుచున్నాము. నిగద వ్యాఖ్యాతాః నిగద్యమానైవ = మంత్రపాఠమునైవ, తేషాం వాయూనాం మహిమా విస్పష్టమ్ ఆఖ్యాతో భవతి = మంత్రపాఠము చేతనే ఆ వాయువుల మహిమ విస్పష్టముగ చెప్పఁబడిన దగుచున్నదని నిగద వ్యాఖ్యాత పదమునకు అర్థము.

తాత్పర్యము: సారస్వతేష్టకేష్టకల ఉపధానమున కనంతరము నిగద వ్యాఖ్యాత నామకేష్టకలు ఉపధానము చేయఁదగినది. ఆ ఇష్టకల ఉపధాన మంత్రములను క్రమముగఁ జెప్పఁబోవుచున్నాము. ఇది నిగద వ్యాఖ్యాతేష్టకోపధాన విధాయకము.

15. ఋక్కు. వరాహవ్ః స్వతపసః (వ) । విద్యున్మహస్తో ధూపయః ।

శ్వాపయో గృహమేధాశ్చేత్యేతే । యే చేమేశిమివిద్విషః, ఇతి ॥

అర్థము: వరాహవః = శ్రేష్ఠమైన వర్షము నాహ్వానించునట్టి యే = ఏ వాయువులు, స్వతపసః = స్వయముగనే తపించునవియు, విద్యున్మహసః = విద్యుత్తుతో సమానమైన తేజస్సు కలవియు, ధూపయః = సర్వ పదార్థములను వాసనతోఁ గూడినవిగాఁ జేయునవియు, శ్వాపయః = శీఘ్రముగ వ్యాపించునవియు, గృహమేధాశ్చ = గృహములందు పూజార్హములును (భవన్తి = అగుచున్నవో,) చ = మఱియు, యే = ఏ వాయువులు, అశిమివిద్విషః = కృష్యాద్యనుకూల ప్రవృత్తి కలవియో, ఏతే ఇమే = ఆ యీ వాయువులు, పూర్వోక్త షడ్గుణవన్నిగదేనైవ = పూర్వము చెప్పఁబడిన షడ్గుణయుక్త పదజాలము చేతనే, (వ్యాఖ్యాత మహిమానః = వ్యాఖ్యానించఁబడిన మహిమ కలవి).

తాత్పర్యము: ఈ ఋక్కునందు చెప్పఁబడిన వాయువులు వరాహవః, స్వతపసః, ఇత్యాది పదములచేతనే మహిమ కలవిగా తెలియఁబడుచున్నవి. తాత్పర్యము అర్థమునందే వివరించఁబడినది. వరమ్ = శ్రేష్ఠం వర్షమ్ ఆహ్వాయతీతి వరాహుః. తే చ, వరాహవః. స్వయమేవ తపన్తీతి స్వతపసః. తాపమునకై అగ్నిని కాని, ఆదిత్యుని కాని అపేక్షించనివి. విద్యుత్సమానం మహః = తేజః యేషాం తే విద్యున్మహసః. ధూపయః = గుగ్గులు దశాంగాది ద్రవ్యాంతరముల అపేక్ష లేకుండ స్వ శరీర గత సుగంధము చేతనే సర్వ పదార్థములను వాసన కలవిగాఁ జేయునవి. శ్వాపయః. శు శబ్దః ఆశు శబ్దపర్యాయః. శు ఆపిః శ్వాపిః. తే శ్వాపయః. 'ఆప్ల = వ్యాప్తౌ ఇతి ధాతుః. శీఘ్రవ్యాపిన ఇత్యర్థః. శిమిః = కృష్యాదికం కర్మ. తస్య విఘాతకాః శిమివిద్విషః. తద్విపరీతాః అశిమి విద్విషః = కృష్యాద్యనుకూల ప్రవృత్తయః వాయవః ఇత్యర్థః. ఇచట ఒక్కొక్క వాయు నామధేయము ఒక్కొక్క మంత్రము. "వరాహవస్త్వయా దేవతయాఽఙ్గిరస్వద్ధువా పీద" ఇత్యాది విధముగ మంత్రములను పఠించుచు ఇష్టకల నుపధానము చేయవలెను.

16. ఋక్కు. పర్జన్యాః సప్త పృథివీ మభివర్షన్తి । వృష్టిభిరితి । ఏతయైవ

విభక్తి విపరీతాః । సప్తభి ర్వాతై రుదీరితాః । అమూల్లోకా నభివర్షన్తి ।

తేషామేషా భవతి, ఇతి ॥

అర్థము: సప్త పర్జన్యాః = పూర్వోక్తములైన సప్తవిధ వాయుగణములచే ప్రేరితములైన సప్తవిధ మేఘములు, వృష్టిభిః = మనము చూచుచున్న వర్షములచే, పృథివీమభి = పృథివి నభిలక్షించి, వర్షన్తి = వర్షించుచున్నవి. ఇతి = ఇది ఈ వాయువుల మహిమ- ఏతయైవ = ఈ భూమియందు వర్షించిన రీతిగనే, విభక్తి విపరీతాః = విభక్తి విపరీతములై, సప్తభిః వాతైః = పూర్వోక్త సప్తవిధ వాయుగణములచే, ఉదీరితాః = ఊర్ధ్వమునకు ప్రేరితములై, అమూన్ లోకాన్ అభి = ఉపరితన లోకముల నభిలక్షించి, వర్షన్తి = వర్షించుచున్నవి. తేషామ్ = ఆ పూర్వోక్త వాయువుల యొక్క, ఏషా = ఊర్ధ్వాధో వర్షణ సామర్థ్య ప్రతిపాదకమైన ఈ వక్ష్యమాణ ఋక్కు, భవతి = ఉంటున్నది.

తాత్పర్యము: భూమియందు మేఘములు కురియుచున్న వర్షమును మనము ప్రత్యక్షముగనే చూచుచున్నాము. పూర్వ ఋక్కునందు చెప్పఁబడిన సప్త వాయుగణములచే ప్రేరితములైన సప్త వివిధ మేఘములు ఆ వర్షమును కురియుచున్నవి. నిరాధారమైన అంతరిక్షమునందు మేఘములను సంపాదించి బహువిధ

జల సంగ్రహము ఏది కలదో, ఏ దేశమున ఎంత జలము కావలెనో, ఆ దేశమున అంత జలమును వర్షించుట యేది కలదో, అది యంతయు ఈ వాయువుల మహిమ యని ఋక్కువందలి ఇతి శబ్దము తెలియఁజేయుచున్నది. భూమియందు వర్షించిన విధముగనే ఊర్ధ్వలోకములందు కూడ మేఘములు వాయుప్రేరితములై వర్షించుచున్నవి. విభక్తి వైపరీత్య మనెడి విశేష మొకటి కలదు. విశిష్టం భజనం విభక్తిః. భూమిని గూర్చి మేఘములు అధోముఖములుగా నుండుట, ఊర్ధ్వ లోకములను గూర్చి వర్షించుటకై ఊర్ధ్వముఖములుగా నుండుట యనునది వైపరీత్యము. వాయువులకు అంతటను ప్రేరణచేయు సామర్థ్యము కలదు కనుక ఊర్ధ్వాభివర్షణము అయుక్తము కాదు. కనుక అధోవర్షణమువలె ఊర్ధ్వ వర్షణము కూడ సంభవమే యగును. వాయువులకు ఊర్ధ్వాధో వర్షణ సామర్థ్యము కలదని ప్రతిపాదించు ఋక్కు ఒకటి కలదు. వర్షణము = వర్షింపఁజేయుట.

17. ఋక్కు. సమాన మేతదుదకమ్ (౫) । ఉచ్చైత్యవ చాహభిः । భూమిం పర్జన్యా జిన్వన్తి । దివం జిన్వన్త్యగ్నయ ఇతి, ఇతి ॥

అర్థము: ఏతత్ ఉదకమ్ = భూమియందు, ఊర్ధ్వ లోకములందును వర్షించిన యీ వర్షము, సమానమ్ = సమానము (ద్రవ స్వభావము కలదియే). (తథాపి = అయినను, కైశ్చిత్) అహభిः (అహోభిः) = కొన్ని దినములచే, ఉదేతి చ = ఊర్ధ్వమునకు కూడ పోవుచున్నది. అవైతి చ = కొన్ని దినములచే అధో భాగమునకు కూడ పోవుచున్నది. (తత్ర ఆగతేన ఉదకేన = ఆ అధోభాగమునకు వచ్చిన యుదకముచే,) పర్జన్యాः = మేఘములు, భూమిమ్ = భూమిని జిన్వన్తి = సంతోష పఱుచుచున్నవి. అగ్నయः = ఊర్ధ్వ జ్వాలలు కల అగ్నులవలె ఊర్ధ్వాభిముఖములై, దివమ్ = దివిని, జిన్వన్తి = సంతోషపఱుచుచున్నవి. ఇతి = ఈ ఋక్కుచే ఇష్టక నుపధానము చేయవలెను.

తాత్పర్యము: భూమియందును, ఊర్ధ్వ లోకములందును వర్షము సమానమే. అనఁగా ద్రవస్వభావము కలదియే. అయినను ఈ యుదకము కొన్నిదినములు ఊర్ధ్వ భాగమునకు కూడ పోవుచున్నది. మఱల కొన్నిదినములు అధో భాగమునకు కూడ పోవుచున్నది. ఆ యధో భాగమునకు వచ్చిన యుదకముచే మేఘములు భూమిని సంతోష పఱుచుచున్నవి. ఊర్ధ్వ జ్వాలలు కల అగ్నులవలె ఆ మేఘములు ఊర్ధ్వాభివర్షణముచే దివిని సంతోష పఱుచుచున్నవి. పర్జన్యములు అగ్నులై అని విద్యారణ్యము వ్యాఖ్యానించినది. అగ్నులు ఊర్ధ్వ జ్వాలలు కలిగి యున్నవిధముగ పర్జన్యములు ఊర్ధ్వగతి సామాన్యము వలన అగ్నయः అని చెప్పఁబడినది. ఈ ఋక్కుచే ఇష్టక నుపధానము చేయవలెను. "సమాన మేతదితి వృష్టిమతీమ్" 'సమాన మేతత్' అను ఋక్కుచే వృష్టిమతి నామకమైన ఇష్టక నుపధానము చేయవలెనని బౌధాయన మహర్షి చెప్పియుండుటచే ఈ యిష్టక వృష్టిమతి నామకమని స్పష్ట మగుచున్నది.

18. ఋక్కు. యదక్షరం భూతకృతమ్ । విశ్వే దేవా ఉపాసతే ।
మహర్షిమస్య గోప్తారమ్ । జమదగ్నిం మకుర్వత, ఇతి ॥

అర్థము: యత్ అక్షరమ్ = నాశ రహితమైన యే పరబ్రహ్మము, భూతకృతమ్ = ఆకాశాది భూత రూపమున నిష్పన్న మైనదో, తాదృశమ్ = అటువంటి పరబ్రహ్మమును, విశ్వే దేవాः = సర్వదేవతలు, ఉపాసతే = ఉపాసించుచున్నారు. అస్య = ఈ పరబ్రహ్మమునకు, గోప్తారమ్ = రక్షకునిగా (ఉపదేష్టగా), జమదగ్నిం మహర్షిమ్ = జమదగ్ని ప్రభృతి మహర్షి సంఘమును, అకుర్వత = చేసిరి.

తాత్పర్యము: న క్షరతి = న వినశ్యతి కదాచిదపీతి అక్షరం పరం బ్రహ్మ వస్తు. ఒకప్పుడును నశించని పరబ్రహ్మ ఆకాశాది భూత రూపమున నిష్పన్నమైనది. కనుకనే "తదాత్మానం స్వయ మకురుత" అని శిక్షావల్లి అను ఉపనిషత్తునందు చెప్పఁబడినది. (7వ ప్రపాఠకమునఁ జూడుఁడు). ఆ పరబ్రహ్మమును దేవతలు అందఱు స్వయముగ స్వ పురుషార్థసిద్ధికై ఉపాసించుచు, మనుష్యులను అనుగ్రహించుటకై జమదగ్ని ప్రభృతి మహర్షి సంఘమును ఈ పరబ్రహ్మమును మనుష్యుల కుపదేశించునట్లుగాఁ జేసిరి. అనఁగా ఋషులు తత్తద్వేద ప్రవర్తనముచేత మనుష్యులకు అక్షర బ్రహ్మను ఉపదేశించి తత్సంప్రదాయమును పాలించుచున్నారని యర్థము. పూర్వ ఋక్కుచే వృష్టిమతి నామకేష్టక నుపధానము చేయవలెనని పూర్వము చెప్పఁబడినది. ఈ ఋక్కునుండి మూఁడు ఋక్కులచే వరుసగా లోక ఆప్యాయిత శంయు నామకములైన ఇష్టకల నుపధానము చేయవలెనని "యదక్షరమితి లోకో జమదగ్ని రిత్యాప్యాయిత స్తచ్ఛంయోరితి శంయుः" అను బౌధాయన కల్పసూత్రమునందు చెప్పఁబడినది. ఇది ప్రథమ ఋక్కు.

19. ఋక్కు. జమదగ్నిం రాప్యాయతే । ఛన్దోభి శ్చతురుత్తరైः । రాజ్ఞः సోమస్య తృప్తాసः (౬) । బ్రహ్మణా వీర్యావతా । శివా నः ప్రదిశో దిశः, ఇతి ॥

అర్థము: జమదగ్నిः = జమదగ్ని మహర్షి చతురుత్తరైः = నాలుగు అక్షరములకంటె ఎక్కువ అక్షరములు గల, ఛన్దోభిः = గాయత్ర్యాది ఛ్ఛందస్సులచే, ఆప్యాయతే = ప్రాణుల నభివృద్ధులుగాఁ జేయుచున్నాఁడు. తే చ = ఆ ప్రాణులును, వీర్యావతా = శక్తిమంతమైన, బ్రహ్మణా = మంత్రముచే, రాజ్ఞः = ప్రకాశించుచున్న, సోమస్య = లతాత్మక సోమమును, (ద్వితీయార్థే షష్ఠీ. పాతారः భూత్వా = త్రాగునట్టివారై) 'నः = మాకు, ప్రదిశः = ముఖ్యములైన ప్రాచ్యాది దిక్కులు, దిశः = ఆగ్నేయాద్యవాంతర దిక్కులును, శాన్తాः = శాంతము లైనవి' (ఇతి = అని,) తృప్తాసः = కృతకృత్యత్వ బుద్ధిచే తృప్తు లైరి.

తాత్పర్యము: జమదగ్ని మహర్షి గాయత్ర్యాది ఛందస్సులచేఁ గాని, లేదా తాను ఉపదేశించిన మంత్రములచేఁ గాని ప్రాణుల నభివృద్ధులుగాఁ జేయుచున్నాఁడు. ఆ ప్రాణులు కూడ శక్తిమంతమైన మంత్రముచే యజ్ఞములందు సోమరసపానము చేసి తమకు ప్రాచ్యాది ముఖ్య దిక్కులు, ఆగ్నేయాదులైన అవాంతర దిక్కులును శాంతము లైనవి. అనఁగా సర్వ దిక్కులందలి ప్రజల సుఖములకు హేతువులైనవని కృతజ్ఞతా భావముతో తృప్తులైరి. ఇది ద్వితీయ ఋక్కు. ఈ ఋక్కుచే ఆప్యాయితేష్టక నుపధానము చేయవలెను.

20. ఋక్కు. తచ్ఛంయో రావృణీమహే । గాతుం యజ్ఞాయ ॥

గాతుం యజ్ఞపతయే । దైవీ స్వస్తిరస్తు నః ॥

స్వస్తిర్మానుషేభ్యః । ఊర్ధ్వం జిగాతు భేషజమ్ ॥

శం నో అస్తు ద్విపదే । శం చతుష్పదే । ఇతి ॥

అర్థము: శమ్ = ప్రాప్తించిన రోగాదుల యుపశమనమునకు కారణమును, యోః = రాబోవు రోగాదుల యుపశమనమునకు కారణమునైన, తత్ = ఆరుణకేతుక నామకమైన కర్మను, ఆవృణీమహే = అభిముఖముగ ప్రార్థించుచున్నాము. యజ్ఞాయ = ఆ ఆరుణ కేతుకాగ్ని కర్మయందు అనుష్ఠించఁబడుచున్న ఉత్తర క్రతువు యొక్క, (షష్ఠ్యర్థే చతుర్థీ.) గాతుమ్ = గతిని, ఆవృణీమహే = ప్రార్థించుచున్నాము. యజ్ఞపతయే = యజమానుని యొక్క, గాతుమ్ = ఫలప్రాప్తి రూప గతిని, ఆవృణీమహే = ప్రార్థించుచున్నాము. నః = మాకు, దైవీ = దేవతలచే సంపాదించఁబడిన, స్వస్తిః = క్షేమము, అస్తు = అగుఁగాక. మానుషేభ్యః = అస్మత్పుత్రాదుల కొఱకు, స్వస్తిః = క్షేమము, అస్తు = అగుఁగాక. ఊర్ధ్వమ్ = ఇఁక మీఁద, భేషజమ్ = సర్వానిష్ట నివారణము, జిగాతు = లభించుఁగాక. నః = మా యొక్క, ద్విపదే = మనుష్యునికొఱకు, శమ్ = సుఖము, అస్తు = అగుఁగాక చతుష్పదే = పశువుకొఱకు (కూడ), శమ్, అస్తు.

తాత్పర్యము: ఇప్పుడు ప్రాప్తములైన రోగాదుల యుపశమనమునకు, ఇఁక రానున్న రోగాదుల యుపశమనమునకును హేతువైన ఆ ఆరుణ కేతుక కర్మను అభిముఖముగ ప్రార్థించుచున్నాము. ఆరుణ కేతుక కర్మయందు అనుష్ఠించఁబడుచున్న ఉత్తర క్రతువు యొక్క గతిని, యజమానుని యొక్క ఫలప్రాప్తి రూపమైన గతిని ప్రార్థించుచున్నాము. మాకు, మా పుత్రాదులకును క్షేమము కలుగుఁగాక. ఇఁక మీఁద సర్వదా సర్వానిష్ట నివారణము లభించుఁగాక. మా మనుష్యునకు, పశువునకును సుఖము కలుగుఁగాక. ఇది తృతీయ ఋక్కు. ఈ ఋక్కుచే శంయు నామకేష్టక నుపధానము చేయవలెను.

21. బ్రాహ్మణము. సోమపాః అసోమపాః ఇతి నిగదవ్యాఖ్యాతాః (ఽ); ఇతి ॥

వ్యవదాతా హన్తి గరగిరస్తతపస ఉదకం తృప్తాస శ్చతుష్పద ఏకం చ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ప్రథమ ప్రపాఠకే నవమోఽనువాకః ॥ ౯ ॥

అర్థము: సోమపాః = సోమపానము చేసిన దేవతలు, అసోమపాః = సోమపానము చేయని దేవతలును, ఇతి అభిహితాః = అని 'వరాహవః' ఇత్యాదికమునుండి 'శం చతుష్పదే' అను నంతవఱకు చెప్పఁబడినవారు, నిగదవ్యాఖ్యాతాః = మంత్ర పాఠము చేతనే తెలియఁబడిన మహిమ కలవారు.

తాత్పర్యము: "వరాహవః" అను ఋక్కునుండి 'శం చతుష్పదే' అను ఋగంతము వఱకుఁ గల ఋక్కులందు సోమపులుగాను, అసోమపులుగాను అభిహితులైన సర్వదేవతలును మంత్రపాఠము చేతనే వ్యక్తమైన మహిమ కలవారు. ఆ యా మంత్రములను పర్యాలోచించఁగా ఆ యా దేవతల మహిమ వ్యక్తమగుచున్నది. ప్రశ్నమందువలె నిశ్చితార్థమునఁ గూడ ప్లతము వచ్చునని "(అనన్త్యస్యాపి) ప్రశ్నాఖ్యానయోః" అను సూత్రము చెప్పినది. "అథ నిగద వ్యాఖ్యాతాః । తాననుక్రమిష్యామః" అను ఋక్కునందు ఉపక్రమించఁబడిన విషయము ఇచట ముగించఁబడినది.

నవమానువాకము సమాప్తము.

* * * * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ప్రథమ ప్రపాఠకే దశమోఽనువాకః ।

1. ఋక్కు. సహస్రవృదయం భూమిః । పరం వ్యోమ సహస్రవృత్ । అశ్వినా
భుజ్యా నాసత్యా । విశ్వస్య జగతస్పతీ, ఇతి ॥

అర్థము: ఇయం భూమిః = ఈ కనఁబడుచున్న భూమి, సహస్రవృత్ = సహస్ర సంఖ్యాక పురుషులచే ప్రార్థించఁబడినదై, భవతి = అగుచున్నది. పరం వ్యోమ = ఉత్కృష్టమైన స్వర్గస్థానము, సహస్రవృత్ = సహస్ర సంఖ్యాక దేవతలచే ప్రార్థించఁబడినదై, భవతి = అగుచున్నది. (తే = ఆ ద్యావాపృథువులు,) భుజ్యా = రోగ నివర్తనముచే భోగహేతువులును, నాసత్యా = అనత్య రహితులును, విశ్వస్య జగతః పతీ = సర్వ జగత్తును పాలించువారునగు, అశ్వినా = అశ్వినీ దేవతా సదృశములు.

తాత్పర్యము: ఈ కనఁబడుచున్న భూమి సహస్ర సంఖ్యాక మనుష్యులచే ప్రార్థించఁబడుచున్నది. ఆ విధముగ ఉత్కృష్టమైన స్వర్గ స్థానము కూడ సహస్ర సంఖ్యాక దేవతలచే ప్రార్థించఁబడుచున్నది. ఆ ద్యావాపృథువులు అశ్వినీ దేవతా సదృశములు. అశ్వినీ దేవతలందఱు కుపకారము చేయుచున్న విధముగనే ఈ ద్యావాభూములు కూడ అందఱు కుపకారకము లగుచున్న వని యర్థము. ఆ యశ్వినీ దేవతలు ప్రాణులకు రోగములను పోఁగొట్టుటచే భోగహేతువులు. ఒకప్పుడును అసత్యమును పలుకనివారు. కనుకనే సర్వ జగత్పాలకులు. ఈ ఋక్కుతోఁ గూడ ఎనిమిది ఋక్కులచే సంయానీ నామకేష్టకల నుపధానము చేయవలెను. ఇది ప్రథమ ఋక్కు.

2. ఋక్కు. జాయా భూమిః పతిర్ద్యౌమ । మిథునం తా అతుర్యథుః ।
పుత్రో బృహస్పతీ రుద్రః । పరమా ఇతి స్త్రీపుమమ్, ఇతి ॥

అర్థము: భూమిః = భూమి, జాయా = భార్య. వ్యోమ = స్వర్గ స్థానము, పతిః = భర్త. తే = ఆ ద్యావా పృథువులు, మిథునమ్ = మిథునముగా, అతుర్యథుః = నడచుచుచున్నవి (వ్యవహరించుచున్నవి). బృహస్పతిః=బృహస్పతి, పుత్రః=పుత్రుఁడు రుద్రః=అగ్ని. (అపరః) పుత్రః=మఱియొక పుత్రుఁడు. పరమా = వేది, (తయోః దుహితా = ఆ ద్యావా భూములకు కూఁతురు). ఇతి = ఈ విధముగ, స్త్రీపుమమ్ = ఒక కూఁతురు, ఇద్దఱు కుమారులు అని అపత్యత్రయము, (సంపన్నమ్ = సంపన్నమైనది). 'తురీ = గతౌ' అను ధాతువు నుండి అతుర్యథుః అను క్రియాపద మేర్పడినది.

తాత్పర్యము: పూర్వ మంత్రమునందు ద్యావా భూములు అశ్వినీ దేవతా రూపమున స్తుతించఁబడినవి. ఈ మంత్రమునందు మిథున రూపమున స్తుతించఁబడుచున్నవి. 'జాయతే అస్యాం ప్రాణిజాత మితి జాయా' అను వ్యుత్పత్తిచే భూమి జాయ అగుచున్నది. దేవానాం వివిధ రక్షకత్వేన 'పాలయతీతి పతిః' అను వ్యుత్పత్తిచే వ్యోమము పతి యగుచున్నది. ఆ రెండు మిథునముగా నడచుచున్నవి. ఆ విధముగ సంగతములైన ద్యావా భూముల ఉత్సంగమువందున్న బృహస్పతి ఒక కుమారుఁడు. అగ్ని మఱియొక కుమారుఁడు. "రుద్రో వా ఏష యదగ్నిః" అను శ్రుతి రుద్రుఁ డనగా అగ్ని యని చెప్పినది. వేది ఆ ద్యావాభూములకు కూఁతురు. ఈ విధముగ ఒక కూఁతురు, ఇద్దఱు కుమారులు అని అపత్య త్రయము సంపన్నమైనది. సరణమ్ = అనుష్ఠాన ప్రవృత్తిః. సా మీయతే = పరిచ్ఛిద్యతే అత్రేతి సరమా = వేదిః. ఇది ద్వితీయ ఋక్కు.

3. ఋక్కు. శుక్రం వా మన్యద్యజతం వా మన్యత్ । విషురూపే అహానీ ద్యౌరివ
క్షః (ఁ) । విశ్వా హి మాయా అవథః స్వధావన్ । భద్రా వాం పూషణ్విహ
రాతిరస్తు, ఇతి ॥

అర్థము: హే ద్యావా పృథివ్యౌ! = ఓ ద్యావా భూములారా!, వామ్ = మీ యుభయులలో, అన్యత్ = ఇతర రూపము, శుక్రమ్ = శుక్రవర్ణమైన అహస్సు. వామ్ = మీలో, అన్యత్ = మఱియొక రూపము, యజతమ్ = నిశియందు అనుష్ఠించఁబడిన యాగముచే ఉపలక్షితమైన కృష్ణవర్ణోపేతయగు రాత్రి. (ఇతి = ఈ విధముగ, యువామ్ = మీరు,) విషురూపే = విలక్షణ రూపముతో కూడిన, అహానీ = అహోరాత్రములుగా, స్థః = ఉంటున్నారు. ద్యౌరివ = స్వర్గమునందలి యాదిత్యునివలె, (ఉపకురుతే = ఉపకరించుచున్నారు). హే స్వధావన్స్! = అన్నవంతములైన ఓ ద్యావా భూములారా!, (యువామ్ = మీరు,) విశ్వాః మాయాః = సర్వ మతులను, అవథః హి = రక్షించుచున్నారు కనుక, (దేవౌ = దేవతలు). హే పూషణౌ! = పోషకులైన ఓ దేవతలారా!, వామ్ = మీకు, ఇహ = ఈ కర్మయందు, రాతిః = అన్నాది దానము, భద్రా = మంగళకరము, అస్తు = అగుఁగాక.

తాత్పర్యము: ద్యావా భూములు పూర్వ మంత్రమున దంపతి రూపమున స్తుతించఁబడినవి. ఈ మంత్రమునందు అహోరాత్ర రూపమున స్తుతించఁబడుచున్నవి. ఓ ద్యావా భూములారా! మీలో ఒక రూపము శుక్రవర్ణమై ప్రకాశించుచున్న అహస్సు. ఇంకొక రూపము కృష్ణవర్ణోపేతమైన రాత్రి. ఈ విధముగ మీరు విలక్షణ రూప యుక్తములైన అహోరాత్రములుగ ఉంటున్నారు. మఱియు మీరు ద్యులోకమునందలి యాదిత్యునివలె సర్వమునకు ఉపకరించుచున్నారు. అన్నము కలిగియుండునట్టి ఓ ద్యావా భూములారా! అన్నము కలిగియున్నప్పుడే బుద్ధి ప్రసన్న మగును కనుక మీరు సర్వ మతులను రక్షించుచుండుటచే దేవత లగుచున్నారు. కనుక పోషకులైన ఓ దేవతలారా! ఈ కర్మయందు మీ యొక్క అన్నాది దానము మంగళకర మగుఁగాక. ఇది తృతీయ ఋక్కు.

4. ఋక్కు. వాసాꣳస్యౌ చిత్రౌ జగꣳతో నిధానౌ । ద్యావాభూమీ చరథꣳ సగ్ం
సꣳయౌ । తావశ్వినా రాసభాశ్వా ఇవ మే । శుభస్పతీ ఆగతగ్ం
సూర్యయా సహ, ఇతి ॥

అర్థము: హే ద్యావాభూమీ! = ఓ ద్యావా భూములారా!, (యువామ్ = మీరు) వాసాꣳస్యౌ = వసతిని గూర్చి అర్హులను, చిత్రౌ = అనేక విధములు కలవారును, జగతః = జగత్తునకు (ప్రాణిజాతమునకు), నిధానౌ = నిధి స్థానీయులును, రాసభాశ్వా = గర్దభములే అశ్వ స్థానీయములుగాఁ గల, అశ్వినా = అశ్వినీ దేవతల సదృశులునైన, సభాయౌ ఇవ = సఖులవలె, సంచరథః = కలసి వర్తించుచున్నారు. తౌ = అటువంటి దేవతలైన మీరు, శుభస్పతీ = శోభనమైన కర్మకు పాలకులగుచు, సూర్యయా సహ = ఉషస్సుతోఁ గూడ, హవమ్ = నా యజ్ఞమును గూర్చి, ఆగతమ్ = రండు.

తాత్పర్యము: అహోరాత్ర రూపమున స్తుతించఁబడిన ద్యావాభూములు ఇచట సఖిద్వయ రూపమున స్తుతించఁబడుచున్నవి. ఓ ద్యావా భూములారా! మీరు సఖి ద్వయమువలె కలసి యుంటున్నారు. ఆ సఖులు దేవతలకు మనుష్యులకును నివాసము నొసఁగువారు కనుక వసతిని గూర్చి అర్హులు. విలక్షణమైన భోగముల నిచ్చుటచే నానా విధములైనవారు. సర్వప్రాణి జాతమునకు నిధి స్థానీయులు. అశ్వస్థానీయములైన గర్దభములు గల అశ్వినీ దేవతలతో సదృశులు. అటువంటి దేవతలైన మీరు శోభనమైన కర్మకు పాలకులగుచు ఉషస్సుతోఁ గూడ నా యజ్ఞమును గూర్చి రండు. ఇది చతుర్థ ఋక్కు.

5. ఋక్కు. త్యుగ్రో హ భుజ్యు మశ్వినోదమేఘే । రయిం న కశ్చిన్మమృవాꣳ
అవాహాꣳ । తమూహథు ర్నౌభి రాత్మన్వతీభిః । అన్తరిక్షప్రుద్భి రపోద
కాభిః (ఒ), ఇతి ॥

అర్థము: హే అశ్వినా! = ఓ అశ్వినీ దేవతలారా! (మీరు), ఉదమేఘే = ఉదక సహిత మేఘము నందు, అవస్థితమ్ = ఉన్నటువంటిదియు, భుజ్యుమ్ = పాలకమును, ఆత్మన్వతీభిః = దృఢ స్వరూప యుక్తములును, అన్తరిక్ష ప్రుద్భిః = అంతరిక్షమునందు ఎగురునట్టి స్వభావము కలవియు, అపోదకాభిః = ఉదక ప్రవేశ రహితములునగు (ఛిద్ర రహితములునగు), నౌభిః = నావలచే, (తరణీయమ్ = దాటఁదగినదియునగు), తమ్ = ఆ యుదక సంఘమును, ఊహథుః = సంపాదించుచున్నారు. త్యుగ్రః = అత్యుగ్రుఁడైన (మూర్ఖుఁడైన) కశ్చిత్ = ఒకానొక పురుషుఁడు, మమృవాన్ = మరణించినవాఁడైనను, రయిమ్ = ధనమును, న ప్రయచ్ఛతి = ఇచ్చుట లేదు. అవాహాꣳ హ = సంపాదించుచునే యున్నాఁడు.

తాత్పర్యము: ఓ అశ్వినీ దేవతలారా! మీరు ఉదకముతో నిండియున్న మేఘము నందలి ఉదక సంఘమును సంపాదించుచున్నారు. ఆ యుదక సంఘము పాలక మైనది. దృఢములును భూమి స్పర్శము లేకుండ జలముపైని ఆకాశమునం దెగురు నట్టివియు రంధ్రములు లేనివియునగు నావలచే దాఁటఁ దగినవియునగు నుదకములను మూర్ఖుఁడొకఁడు చచ్చినను ధనము నొసఁగక ఇంకను ధనమును సంపాదించుచునే ఉండు వానివలె ఉండు విధముగ సంపాదించుచున్నారు. లుబ్ధుఁడు అధికముగ ధనమును సంపాదించుచున్న విధముగ అశ్వినులు కూడ ఆదరముతో వృష్టిని సంపాదించుచున్నారని యర్థము. ఇది పంచమ ఋక్కు.

6. ఋక్కు. త్రిꣳః క్షేపస్త్రిరహాతివ్రజద్భిః । నాసత్యా భుజ్యు మూహథుః
పతత్భైః । సముద్రస్య ధన్వన్నార్ద్రస్య పారే । త్రిభీ రథైః శతపద్భిః
షడశ్వైꣳ, ఇతి ॥

అర్థము: హే నాసత్యా! = అసత్యము లేని ఓ యశ్వినులారా! (యువామ్ = మీరు) త్రిꣳః క్షేపః (క్షపాః) = మూఁడు రాత్రులు, త్రిరహాః = మూఁడు అహస్సులును, అతివ్రజద్భిః = అతిశయముగ పోవుచున్నవియు, త్రిభిః = త్రివిధములును, రథైః = రథ సదృశములును, శతపద్భిః = శతసంఖ్యాకములైన (అనేక) జలధారలు కలవియు, షడశ్వైꣳ = షట్ప్రకారములైన వ్యాప్తులు కలవియునగు, పతత్భైః = పక్షి సదృశ మేఘములచే, భుజ్యుమ్ = పాలకమైన జల సమూహమును, ఆర్ద్రస్య = జల పూర్ణమైన, సముద్రస్య = సముద్రము యొక్క, పారే = పరభాగమైన, ధన్వన్ = మరుదేశము నందు, ఊహథుః = వహించుచున్నారు.

తాత్పర్యము: అసత్యము లేని ఓ యశ్వినీ దేవతలారా! మీరు జలపూర్ణమైన సముద్రము యొక్క పరభాగమైన నిర్జల ప్రదేశమునందు (మరుదేశమునందు) మూఁడు రాత్రులు మూఁడు అహస్సులు నిరంతరము అతిశయముగ పోవుచున్న పక్షి సదృశ మేఘములచే పాలకమైన జలసమూహమును వహించుచున్నారు. ఆ మేఘములు ఆయా దేశము ననుసరించి ఉత్తమ మధ్యమాధమ భావముచే త్రివిధములైనవి. రథములు పైని భారమును వహించు విధముగ మేఘములు జలభారమును వహించునవి. అనన్త జలధారలు కలవి. ఉత్తమ మధ్యమాధమ దేశములందు మూఁడు మాఱులు పోవుటయు, మూఁడు మాఱులు వచ్చుటయు కల వగుటచే షడ్విధ వ్యాప్తులు కలవి.

7. ఋక్కు. సవితారం వితత్నస్తమ్ । అనుబధ్నాతి శామ్బరః ।
అపపూరు షమ్బరశ్చైవ (ఆపపూర్వమ్బరశ్చైవ) । సవితాకరేపసో భవత్, ఇతి ॥

అర్థము: శామ్బరః = మేఘము, వితత్నస్తమ్ = వృష్టికై రశ్మిలను విస్తరింపఁజేయుచున్న సవితారమ్ = ఆదిత్యుని, అనుబధ్నాతి = అనుగ్రహమువకై ఆశ్రయించుచున్నది. చ = మఱియు ఆపపూః = జలపూర్ణమైన,

శమ్బరః ఉ = పూర్వోక్త మేఘము, కూడ, అరేవసః = పాపరహితమైన వృష్టికి, సవితా = ఉత్పాదకము, భవత్యేవ = తప్పక యగుచున్నది.

తాత్పర్యము: ఉదక ధారకమైన మేఘము వృష్టికొఱకు రశ్ములను విస్తరింపఁజేయుచున్న యాదిత్యుని తనను అనుగ్రహించుటకై ఆశ్రయించుచున్నది. మఱియు జలపూర్ణమైన యా మేఘము కూడ, పాపరహితమైన సర్వానుగ్రాహకమగు వృష్టిని ఉత్పాదింపఁ జేయునది తప్పక యగుచున్నది. ఇది సప్తమ ఋక్కు.

8. ఋక్కు. తృగ్ం సుతృప్తం వీదిత్వైవ। బహుసోమగిరం వశే (౩)

అన్వేతి తుగ్రో వక్రియాం తమ్। అయసూయా స్తోమతృప్నుమ, ఇతి ॥

అర్థము: సుతృప్తమ్ = బాగుగ తృప్తితోఁ గూడినదియు, బహుసోమగిరమ్ = సౌమ్యములైన యనేక గర్జన శబ్దములు కలదియునగు, తృమ్ = ఆ పూర్వోక్త మేఘమును, విదిత్వా ఏవ = తెలిసికొనియే, వశీ = స్వాధీన మేఘుఁడైన, తుగ్రః = ఆదిత్యుఁడు, వక్రియామ్ = కుటిలమైన (వర్షనిముఖమైన), తమ్ = ఆ మేఘమును, సోమతృప్నుమ = సోమముచే తృప్తి లగుచున్న యజమానులు నిమిత్త భూతులగుచుండఁగా, అయసూయాన్ = వృష్ట్యాగమన ప్రేరణమును పొందుచు, అన్వేతి = వర్షింపఁ జేయుటకై అనుసరించుచున్నాఁడు.

తాత్పర్యము: స్వాధీన మేఘుఁడైన యాదిత్యుఁడు సోమముచే తృప్తి పడుచున్న యజమానుల నిమిత్తము వృష్టిని ప్రేరించుటకై ఉద్యమమును చేయుచు వర్ష నిముఖమైన ఆ మేఘము ననుసరించి పోవుచున్నాఁడు. ఆ మేఘము సుష్ఠుగా తృప్తి కలిగియున్నది. అనగా ఉదక పూర్ణమై యున్నది. సౌమ్యముగ బహువిధముగ గర్జించునట్టిది. తుగ్ర శబ్దము రశ్మినామము. తుగ్రము కలవాఁడు తుగ్రుఁడు = ఆదిత్యుఁడని యర్థము. ఇది అష్టమ ఋక్కు. ఈ యెనిమిది ఋక్కుల చేతను ఇష్టకల నుపధానము చేయవలెను.

9. ఋక్కు. స సగ్రామస్తమోద్యోఽత్యేతః। వాచోగాః

పిపాతితత్। పతద్గోభిస్తవాఽత్యన్యే ॥

ర్షస్వాఽనస్వితాశ్చయే। ఇతి ॥

అర్థము: సంగ్రామః = రశ్మిసంఘమును పొందిన వాఁడును, తమోద్యుః = చీఁకటిని పోఁగొట్టువాఁడును, అత్యేతః = అశ్వములచే రక్షించఁబడిన (ధరించఁబడిన) వాఁడును నగు, సః = ఆ యాదిత్యుఁడు, వాచః = హమ్భా రవమును చేయుచున్న, గాః = గవాది పశువులను, తత్ = ఆ ఉదకమును, పిపాతి = త్రాగించుచున్నాఁడు. సః = ఆ యాదిత్యుఁడు, తత్ = అప్పుడు, గోభిః = ప్రాణుల యొక్క వాక్కులచే, స్తవా = స్తుతించఁ బడుచున్నవాఁడగుచు, అన్యే = ఇతర దేవతలను, అత్యేతి = అతిక్రమించుచున్నాఁడు. చ = మఱియు యే = ఏ దివ్య జనులు, రక్షసా = రాక్షసజాతిచే, అనన్వితాః = సంబద్ధులు కారో (దేవపక్షపాతులో, తైః సర్వైః = ఆ యందఱిచేత, స్తూయతే = స్తుతింపఁబడుచున్నాఁడు).

తాత్పర్యము: ఆదిత్యుఁడు రశ్ములచే పూర్ణుఁడు. చీఁకటిని పోఁగొట్టువాఁడు. తన అశ్వములచే పూన్పఁబడిన రథమునందు ఉంటున్నవాఁడు. అట్టి యాదిత్యుఁడు పూర్వము ఉదకము లేని సమయమున దప్పికఁ గొన్న వగుచు నీరు త్రాగుటకై హమ్భారవము చేయుచున్న గవాది పశువులచే నుదకమును త్రాగింపఁ జేయు చున్నాఁడు. అప్పుడా యాదిత్యుఁడు వర్షముచే సంతోషించిన ప్రాణుల వాక్కులచే స్తుతించఁ బడుచు ఇతర దేవతలను అతిక్రమించుచున్నాఁడు. సర్వ దేవతల కంటే నధికుఁడుగా భాసించు చున్నాఁడని యర్థము. ఇంకను రాక్షస జాతికి సంబంధించని దివ్యజనులచే స్తుతించఁబడు చున్నాఁడు. దీనితోఁ గూడ రెండు ఋక్కులచే రెండు ఇష్టకల నుపధానము చేయవలెను. ఇది ప్రథమ ఋక్కు.

10. ఋక్కు. అన్వేతి పరీవృత్యాస్తః। ఏవమేతౌ స్థో అశ్వినా।

తే ఏతే ద్యుఃపృథివ్యోః। అహరహర్గర్భం దధాథే (౪), ఇతి ॥

అర్థము: అస్తః = ఆదిత్యునిచే ప్రేరితమైన మేఘము, పరివృత్య = వృష్టికొఱకు మఱల వచ్చి, అన్వేతి = అనుకూలముగ పోవుచున్నది (వర్షించుచున్నది). హే అశ్వినా! = ఓ యశ్వినీ దేవతలారా! తే ఏతే = పూర్వోక్త వర్ష యుక్తములైన ఆ యీ ద్యావాభూములు, (యే = ఏవి, విద్యేతే = ఉంటున్నవో, తయోః = ఆ ద్యావాభూములకు,) ఏవమ్ = ఈ చెప్పఁబడిన విధముగ, ఏతౌ = ఈ మీరు, స్థః = ఉపకారము చేయుచున్నవారై ఉంటున్నారు. ద్యుః పృథివ్యోః = ద్యావాపృథువులకు, అహరహః = ప్రతి దినము, గర్భమ్ = జలము ద్వారా తత్త్రాణ్యుత్పత్తి బీజమును దధాథే = సంపాదించుచున్నారు.

తాత్పర్యము: ఆదిత్యునిచే ప్రేరణ చేయఁబడిన మేఘము మఱల వచ్చి అనుకూలముగ పోవుచున్నది. వర్షించుచున్నదని యర్థము. ఓ యశ్వినీ దేవతలారా! మీరు వృష్టి యుక్తములైన యీ ద్యావాభూములకు ప్రతిదినము జలము ద్వారా తత్త్రాణ్యుత్పత్తి బీజమును సంపాదించుచు నుపకారకులగుచున్నారు. ఇది ద్వితీయ ఋక్కు. ఈ 9, 10 మంత్రములచే రెండు ఇష్టకల నుపధానము చేయవలెను.

11. బ్రాహ్మణము. తయోర్ ఏతౌ వత్సావహోరాత్రే। పృథివ్యా అహః। దివో రాత్రిః।

తా అవసృష్టా। దమ్పతీ ఏవ భవతః, ఇతి ॥

అర్థము: తయోః = ఆ ద్యావాపృథువులకు, ఏతౌ = ఈ అహోరాత్ర రూపములైన కాలములు, వత్సౌ = వత్స స్థానీయములు. పృథివ్యాః = పృథివికి, అహః = అహస్సు వత్స స్థానీయము. దివః = దివికి, రాత్రిః

= రాత్రి వత్స స్థానీయము. తౌ = ఆ అహోరాత్రములు, అవిసృష్టౌ = విడిపోనటువంటి, దమ్పతీ ఏవ = దంపతులుగానే, భవతః = అగుచున్నవి.

తాత్పర్యము: ఈ అహోరాత్ర రూప కాలములు ద్యావాభూములందు పుట్టుటవలన ఆ ద్యావాపృథువులకు వత్స స్థానీయములు. ఆ రెండింటిలో గో స్థానీయమైన పృథివికి అహస్సు వత్స స్థానీయము. దివికి రాత్రి వత్స స్థానీయము. ఇది ప్రశంసా రూప మగుటవలన ఈ విభాగమువందు కారణమును అన్వేషించరాదు. ఆ యహోరాత్ర రూపములైన వత్సములు పరస్పరము విడిపోని దంపతులే యగుచున్నవి. ఇట నుండి బ్రాహ్మణము చెప్పబడుచున్నది. ఈ బ్రాహ్మణ వాక్యములందు ద్యావాభూములు బహువిధములుగ ప్రశంసించబడుచున్నవి. ఆ ప్రశంసలలో ఇది ఒకటి.

12. బ్రాహ్మణము. తయోరేతౌ వత్సౌ। అగ్నిశ్చాఽఽదిత్యశ్చ। రాత్రేర్వత్సః।

శ్వేత ఆదిత్యః। అహ్నోఽగ్నిః। (ఽ) తామ్రో అరుణః। తా అవిసృష్టౌ।

దమ్పతీ ఏవ భవతః, ఇతి ॥

అర్థము: తయోః = ఆ యహోరాత్ర రూపములైన దంపతులకు, అగ్నిశ్చ ఆదిత్యశ్చ = అగ్నియు, ఆదిత్యుడును, ఏతౌ = ఈ యిద్దఱు, వత్సౌ = వత్స స్థానీయులు. శ్వేతః ఆదిత్యః = శ్వేత వర్ణుడైన ఆదిత్యుడు, రాత్రేః వత్సః = రాత్రికి వత్స స్థానీయుఁడు. తామ్రః = ఈషద్రక్తుడును, అరుణః = అత్యంత రక్తుడునగు, అగ్నిః = అగ్ని, అహ్నః = అహస్సునకు వత్సః = వత్స స్థానీయుఁడు. తౌ అవిసృష్టౌ, దమ్పతీ, ఏవ, భవతః. (అర్థము పూర్వోక్తమే).

తాత్పర్యము: పూర్వమంత్రమున ద్యావాపృథువులకు అహో రాత్రములు వత్స స్థానీయములుగాను, అనంతరము ఆ యహో రాత్రములు దంపతులుగాను ప్రశంస చేయబడినది. దంపతులుగా ప్రశంసించబడిన ఆ యహోరాత్రములకు అగ్న్యాదిత్యులు వత్స స్థానీయులు. రాత్రికి పరభాగమునందు ఆవిర్భవించుట వలన శ్వేతవర్ణుడైన ఆదిత్యుడు రాత్రికి వత్స స్థానీయుఁడు. అహస్సునందు పాకాది నిమిత్తము ప్రజ్వలింపఁ జేయబడుటచే కొంచెము రక్త వర్ణముతోను, ఎక్కువ రక్త వర్ణముతోను ఉండునట్టి యగ్ని అహస్సునకు వత్స స్థానీయుఁడు. ఆ యగ్న్యాదిత్యులు విడిపోని దంపతులే యగుచున్నారు. ఇది ద్వితీయ ప్రశంస.

13. బ్రాహ్మణము. తయోరేతౌ వత్సౌ। వృత్రశ్చ వైద్యుతశ్చ। అగ్నేర్వృత్రః।

వైద్యుత ఆదిత్యస్య। తా అవిసృష్టౌ। దమ్పతీ ఏవ భవతః, ఇతి ॥

అర్థము: తయోః = ఆ యగ్న్యాదిత్యులకు, వృత్రశ్చ = ఆవరకమైన ధూమమును, వైద్యుతశ్చ = ఆతపమును, ఏతౌ = ఈ రెండును, వత్సౌ = వత్స స్థానీయములు. అగ్నేః = అగ్నికి, వృత్రః = ఆవరకమైన

ధూమము వత్సః = వత్స స్థానీయము. ఆదిత్యస్య = ఆదిత్యునకు, వైద్యుతః = ఆతపము వత్సః = వత్స స్థానీయము. తౌ = ఆ ధూమాతపములు, అవిసృష్టౌ దమ్పతీ ఏవ, భవతః.

తాత్పర్యము: ఆవరకమైన ధూమము, ఆతపము అను రెండును ఆ యగ్న్యాదిత్యులకు వత్స స్థానీయములు. ఆ రెండింటిలో ధూమము అగ్నికి వత్స స్థానీయము. ఆతపము ఆదిత్యునకు వత్స స్థానీయము. ఆ ధూమాతపములు విడిపోని దంపతులుగానే యగుచున్నవి. ఇది తృతీయ ప్రశంస.

14. బ్రాహ్మణము. తయోరేతౌ వత్సౌ (ఽ)। ఉష్మా చ నీహారశ్చ। వృత్రస్యోష్మా।

వైద్యుతస్య నీహారః। తౌ తావేవ ప్రతిపద్యేతే, ఇతి ॥

అర్థము: ఉష్మా (ఊష్మా) చ = ఊష్మమును (ఉష్ణత్వము), నీహారశ్చ = హిమమును (మంచు), ఏతౌ = ఈ రెండును, తయోః = ఆ ధూమాతపములకు, వత్సౌ = వత్స స్థానీయములు. వృత్రస్య = ధూమమునకు, ఊష్మా = ఊష్మము, వత్సః = వత్స స్థానీయము. వైద్యుతస్య = ఆతపమునకు, నీహారః = హిమము, వత్సః = వత్స స్థానీయము. తౌ = ఆ ఊష్మ నీహారములు, తావేవ = స్వ కారణ భూత ధూమాతపములనే, ప్రతిపద్యేతే = పొందుచున్నవి.

తాత్పర్యము: ఊష్మ హిమములు అను రెండును ఆ ధూమాతపములకు వత్స స్థానీయములు. ధూమము ఉన్నప్పుడే ఊష్మము (ఉష్ణత్వము) ఉండును కనుక ఊష్మము ధూమమునకు వత్స స్థానీయము. హిమము ఆతపమునకు వత్స స్థానీయము. ఆ ఊష్మ నీహారములు స్వ కారణ భూత ధూమాతపములందే లీనము లగుచున్నవి. కాని, రూపాంతరమును పుట్టించుట లేదు. ఈ విధముగ ద్యావాపృథువులు స్వాత్మత్వముగాను, పరంపరగాను ప్రశంసించబడినవి.

15. బ్రాహ్మణము. సేయగ్ం రాత్రీ గర్భిణీ పుత్రేణ సంవసతి। తస్యా వా

ఏతదుల్బణమ్। యద్రాత్రా రశ్మయః। యథా గోర్గర్భిణ్యా ఉల్బ

ణమ్। ఏవ మేతస్యా ఉల్బణమ్, ఇతి ॥

అర్థము: సా ఇయం రాత్రీ = ఆదిత్య రూప వత్సమునకు తల్లిగా నిరూపించబడిన ఆ యీ రాత్రి, గర్భిణీ = గర్భ రూపుడైన ఆదిత్యుని ధరించుచున్నదై, పుత్రేణ = పుత్రుడైన ఆదిత్యునితో, సంవసతి = కూడ నివసించుచున్నది. రాత్రా = రాత్రియందలి, రశ్మయః యత్ = రశ్ములు ఏవి కలవో, ఏతత్ = ఇది, తస్యాః = ఆ రాత్రి యొక్క, ఉల్బణం వై = ఉల్బణమే (మావియే). గర్భిణ్యాః = గర్భమును ధరించినదైన, గోః = గోవునకు, ఉల్బణం యథా = ఉల్బము (మావి) ఎటులనో, ఏతస్యాః = ఈ రాత్రి యొక్క, ఉల్బణమ్ = ఉల్బము, ఏవమ్ = ఈ విధముగా, భవతి = ఉంటున్నది.

తాత్పర్యము: పూర్వము ఆదిత్య రూప వత్సమునకు తల్లిగా నిరూపించఁబడిన ఆ యీ రాత్రి గర్భరూపుఁడైన యాదిత్యుని ధరించుచు, పుత్రుఁడైన యాదిత్యునితోఁగూడ నివసించుచున్నది. కనుకనే రాత్రి యందు ఆదిత్యుఁడు మనకు కనఁబడుట లేదు. ఆదిత్యుని రశ్ములు ఉల్బ స్థానీయములు. లోకమునందు గర్భము ధరించిన గోవునకు (మావి) ఉల్బము గర్భముతోఁ గూడ లోపల ఉంటున్నదో, ఈ విధముగానే ఉల్బ స్థానీయములైన ఆదిత్యుని రశ్ములు గర్భ రూపుఁడైన ఆదిత్యునితోఁ గూడ రాత్రి లోపల ఉంటున్నవి. కనుకనే ఆ రశ్ములు కూడ రాత్రియందు మనకు కనఁబడుట లేదు. ఇచట రాత్రి యొక్కయు తద్వత్స స్థానీయుఁడైన యాదిత్యుని యొక్కయు ప్రశంస విశేషముగ చేయఁబడినది.

16. బ్రాహ్మణము. ప్రజయిష్ణుః ప్రజయా చ పశుభిశ్చ భవతి! య ఏవం వేద । ఏత

ముద్యన్త మపియన్తం చైతి । ఆదిత్యః పుణ్యస్య వత్సః, ఇతి ॥

అర్థము: యః = ఏ పురుషుఁడు, ఏవమ్ = ఈ విధముగ, వేద = రాత్రి మాహాత్మ్యమును, ఆదిత్య మాహాత్మ్యమును తెలిసికొనుచున్నాఁడో, సః = అతఁడు, ప్రజయా చ = ప్రజచేతను (ప్రజకును), పశుభిః చ=పశువులచేతను (పశువులకును), ప్రజయిష్ణుః=ఉత్పాదకుఁడు, భవతి=అగుచున్నాఁడు. ఉద్యన్తమ్ = ఉదయించుచున్న వాఁడును, అపియన్తం చ = అస్తమించుచున్న వాఁడునగు, ఏతమ్ = ఈ యాదిత్యుని, ఏతి = పొందుచున్నాఁడు. ఆదిత్యః = ఆదిత్యుని వలె, పుణ్యస్య వత్సః = ధర్మ దేవతకు పుత్రుఁడు, భవతి = అగుచున్నాఁడు.

తాత్పర్యము: ఈ పూర్వోక్త విధముగ రాత్రి మాహాత్మ్యమును తెలిసికొనిన పురుషుఁడు ప్రజోత్పాదకుఁడు, పశూత్పాదకుఁడు నగును. ఆదిత్య మాహాత్మ్యమును తెలిసికొనిన యతఁడు ఉదయాస్తమయ యుక్తుఁడైన ఆదిత్యుని పొందును. మఱియు ఆదిత్యునివలె ధర్మదేవతా పుత్రుఁడగును. పూర్వోక్త రాత్ర్యాదిత్యుల వేదనము ఇచట ప్రశంసించఁబడినది.

17. ఋక్కు. అథ పవిత్రాఙ్గిరసః (౭), ఇతి ॥

స్థోఽపోదకాభిర్వశీ దధాథే అగ్నిస్తయోరేతౌ వత్సౌ భవతి చత్వారి చ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ప్రథమ ప్రపాఠకే దశమోఽనువాకః ॥ ౧౦ ॥

అర్థము: అథ = సంయాన్యాదీష్టకా మంత్ర కథనానంతరము, పవిత్రాఙ్గిరసః = పవిత్రములును, అంగిరోనామాంకితములునగు ఇష్టకా మంత్రములు (వక్ష్యన్తే = చెప్పఁబడఁగలవు).

తాత్పర్యము: సంయాన్యాదులైన ఇష్టకల మంత్రముల కథనమునకు పిమ్మట పవిత్రములైన అంగిరో నామకములగు ఇష్టకల మంత్రములు చెప్పఁబడఁగలవు. ఇచట వక్ష్యమాణమైన అనువాక తాత్పర్యము సంగ్రహముగ చెప్పఁబడినది.

దశమానువాకము సమాప్తము.

* * * * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ప్రథమ ప్రపాఠకే ఏకాదశోఽనువాకః ।

1. ఋక్కు. పవిత్రవన్తః పరివాజ మాసతే । పితైషాం ప్రత్నో అభి

రక్షతి వ్రతమ్ । మహః సముద్రం వరుణ స్తిరోదధే । ధీరా

ఇచ్ఛేకు ర్ధరుణేష్వారభమ్, ఇతి ॥

అర్థము: పవిత్రవన్తః = దశాపవిత్ర యుక్తులైన ఋత్విగ్యజమానులు, వాజమ్ = అన్నమును, పర్యాసతే = అంతటను సేవించుచున్నారు. (అన్నము నుద్దేశించి సోమయాగమును చేయుచున్నారని యర్థము). ఏషామ్ = ఈ సోమయాజులకు, పితా = పాలకుఁడును, ప్రత్నః = పురాతనుఁడునైన బ్రహ్మ, వ్రతమ్ = ఈ కర్మను, అభిరక్షతి = అంతటను రక్షించుచున్నాఁడు. మహః = మహాప్రౌఢమును, సముద్రమ్ = సముద్ర సదృశమునైన అంతరిక్షమును, వరుణః = జలాధిపతియగు వరుణుఁడు, తిరోదధే = వర్షము నొసఁగుటకై మేఘములచే నాచ్ఛాదించుచున్నాఁడు. ధీరాః ఇత్ = బుద్ధిమంతులే, ధరుణేషు = అగ్ని ధారకములైన యాగగృహములందు, ఆరభమ్ = కర్మ నారంభించుటకై శేకుః = సమర్థులైరి.

తాత్పర్యము: యాగము ననుష్ఠించు సమయమున దశా పవిత్ర మనెడి పవిత్ర విశేషము ధరించిన ఋత్విగ్య జమానులు అన్నము నిమిత్తము సోమయాగమును చేయుచున్నారు. ఈ సోమయాజులను పాలించునట్టి పురాతనుఁడైన బ్రహ్మ ఈ కర్మ నంతట రక్షించుచున్నాఁడు. మిక్కిలి ప్రౌఢమును, సముద్ర సదృశమునైన అంతరిక్షమును జలాధిపతియగు వరుణ దేవుఁడు కర్మ ఫలముగా వర్షము నొసఁగుటకై మేఘములచే నాచ్ఛాదించుచున్నాఁడు బుద్ధిమంతులే యాగ గృహములందు కర్మ నారంభించుటకై సమర్థులు. యాగ గృహములు అగ్నిని కలిగియుండునవి. నాలుగు ఋక్కులచే పవిత్రవతీ నామకములైన ఇష్టకల నుపధానము చేయవలెను. ఇది ప్రథమ ఋక్కు.

2. ఋక్కు. పవిత్రం తే వితతం బ్రహ్మణస్పతే । ప్రభుర్గాత్రాణి పర్యేషి

విశ్వతః । అతప్తతనూర్న తదామో అశ్నుతే । శృతాస ఇద్వహన్త

స్తత్సమాశత, ఇతి ॥

అర్థము: హే బ్రహ్మణస్పతే! = మంత్రమునకు పాలకమైన ఓ సోమమా!, తే = నీ కొఱకు, పవిత్రమ్ = శోధకమైన ఈ దశాపవిత్రము, వితతమ్ = విస్తారిత మైనది. ప్రభుః సన్ = (ఆ పవిత్రముచే శోధిత

మగుటవలన నీవు కర్మ కొఱకు) సమర్థ మగుచు, విశ్వతః = అంతటను, గాత్రాణి = యజ్ఞాంగములను, పర్యేషి = వ్యాపించుచున్నావు. అతప్తతనూః = తప్తము కాని స్వరూపము కల పురోడాశము, ఆమః = అపక్వ మగుచు, తత్ = ఆ యజ్ఞాంగత్వమును, నాశ్నుతే = వ్యాపించుటలేదు (పొందుటలేదు). శృతాసః ఇత్ = పక్వములైన పురోడాశాదులే, వహన్తః = యజ్ఞమును నిర్వహించుచున్నవై, తత్ = ఆ యజ్ఞాంగత్వమును, సమాశత = బాగుగ పొందినవి.

తాత్పర్యము: మంత్రమును పాలించునట్టి ఓ సోమమా! (సోమ రసమా!), నీ కొఱకు శోధకమైన ఈ దశాపవిత్రము విస్తరింపఁ జేయఁబడి యున్నది. యజ్ఞమునందు దశాపవిత్రముచే సోమరసమును శుద్ధి చేసి ఉపయోగించుచుందురని యర్థము. ఆ దశాపవిత్రము శోధిత మగుటవలన నీవు కర్మ కొఱకు సమర్థ మగుచు అంతటను యజ్ఞాంగములను వ్యాపించుచున్నావు. పవిత్రముచే శోధితము కాని సోమమునకు ఈ యజ్ఞాంగత్వము లేదనియు, శోధితమైనప్పుడే సోమమునకు యజ్ఞాంగత్వము ఉండుననుటకు దృష్టాంతము:- తప్తము కాని పురోడాశము పక్వము కానందువలన యజ్ఞాంగత్వమును వ్యాపించుట లేదు. అనఁగా:- యజ్ఞాంగముగా యజ్ఞమునందు ఉపయోగించఁ బడుటలేదు. పక్వములైన పురోడాశాదులే యజ్ఞమును నిర్వహించుచు యజ్ఞాంగత్వమును బాగుగ పొందుచున్నవి. "యో విదగ్ధః స నైరృతో యోఽశృతః స రౌద్రః", 'యః శృతః స దేవః" = అధికముగ దగ్ధమైన పురోడాశాదికము రాక్షస మనియు, పక్వము కాని పురోడాశాదికము రౌద్ర మనియు, పక్వ పురోడాశాదికము దైవ మనియు ఈ శ్రుతులు చెప్పుచున్నవి. అనఁగా- పక్వము కాని పురోడాశాదికమునకు యజ్ఞాంగత్వము ఎట్లు లేదో, పక్వమునకు ఎట్లు కలదో, ఆ విధముగనే పవిత్రముచే శోధితము కాని సోమమునకు యజ్ఞాంగత్వము లేదు. శోధిత సోమమునకు యజ్ఞాంగత్వము కలదని భావము. ఇది ద్వితీయ ఋక్కు.

3. ఋక్కు. బ్రహ్మా దేవానామ్, ఇతి ॥

అర్థము: "బ్రహ్మా దేవానామ్" అను మంత్రభాగము "బ్రహ్మా దేవానాం పదవీః కవీనామ్" ఇత్యాది మంత్రమునకు ప్రతీకము. ఈ మంత్రము "త్వమగ్నే బృహద్వయః" అను అనువాకమునందు వ్యాఖ్యానించఁబడినది. ఇది తృతీయ ఋక్కు.

4. ఋక్కు. అస॑తః స॒ద్యే తత॑క్షుః (౧) । ఋష॑యః స॒ప్తాత్రి॑శ్చ॒ యత్ ।

సర్వేఽత్రయో అ॑గస్త్య॒శ్చ । నక్ష॑త్రైః॒ శంకృ॑తోఽవసన్, ఇతి ॥

అర్థము: యే సప్తర్షయః = మరీచి వసిష్ఠాది సప్తర్షులు ఎవరు, సన్తి = కలరో, అత్రిశ్చ యత్ = వారిలో ముఖ్యుఁడుగా ఏ అత్రి కలఁడో, తే = ఆ ఋషులందఱు, అసతః = జగత్కారణమైన అసత్తునుండి,

సత్ = వ్యక్త దశను పొందిన జగత్తును, తతక్షుః = పుట్టించిరి. సర్వే = ఆ సప్తర్షులవంటి వారందఱు, అత్రయః అగస్త్యశ్చ = అత్రివంటి వారును, అగస్త్యునివంటివారును, భవన్తి = అగుచున్నారు, (కించ = మఱియు, ఏతే = ఈ కర్మానుష్ఠాతలు,) నక్షత్రైః = ద్యులోకమున భాసించుచున్న నక్షత్రములతోఁ గూడ, శంకృతః = సుఖకారులై, అవసన్ = నివసించుచున్నారు. ద్యులోకము నందు నక్షత్ర రూపమున పుట్టుచున్నారని యర్థము.

తాత్పర్యము: అసత్తు అనఁగా అవ్యక్తావస్థను పొందియున్న జగత్కారణము సచ్ఛబ్దముచే వ్యక్త దశను పొందిన జగత్తు చెప్పఁబడుచున్నది. మరీచి వసిష్ఠాది సప్త మహర్షులలో అత్రి మహర్షి ముఖ్యుఁడుగా ఉంటున్నాఁడు. ఈ సప్త మహర్షులు పూర్వ కల్పమునందు సృష్ట్యధికారమునకై తప మొనరించి ప్రస్తుత వర్తమాన కల్పమునందు జగత్కారణమైన అవ్యక్తము నుండి స్వ స్వాధికారోచితమైన వ్యక్తమైన జగత్తును పుట్టించిరి. అవ్యక్తము నుండి వ్యక్తము ఉత్పన్న మైనదను నర్థము "అసద్వా ఇదమగ్ర ఆసీత్ । తతో వై సద జాయత" అను ఉపనిషత్తు నందు ఆమ్నాత మైనది. ఇట్లు కాఁగా, సప్తర్షులవలె ఏ పురుషులు ఈ జన్మమందు ఆరుణ కేతుకాగ్ని చయనము చేయుదురో, వారందఱును ఆగామి జన్మమందు అత్ర్యాగస్త్య సమాను లగుదురు. మఱియు ఈ ఆరుణ కేతుకాగ్ని చయన కర్మను అనుష్ఠించినవారు దివియందు భాసించుచున్న నక్షత్రములతోఁ గూడ ఉండి ప్రాణులకు సుఖమును కలుగఁజేయు చుందురు. ద్యులోకమునందు నక్షత్ర రూపమున పుట్టుదురని యర్థము. ఈ విషయమే ఈ విధముగ "యో వా ఇహ యజతే । అముం స లోకం నక్షతే (నక్షత్రే) । తన్నక్షత్రాణాం నక్షత్రత్వమ్" అను శ్రుతియందు ఆమ్నాత మైనది. ఇది చతుర్థ ఋక్కు. ఈ నాలుగు మంత్రముల చేతను పవిత్రవతి నామకములైన యిష్టకల నుపధానము చేయవలెను.

5. బ్రాహ్మణము. అథ॑ సవితుః॒ శ్యావాశ్వస్యావర్తి॑కామస్య, ఇతి ॥

అర్థము: అథ = అనంతరము, సవితుః = ప్రేరకుఁడును, అవర్తికామస్య = వైరాగ్యమును కోరుచున్న వాఁడునగు, శ్యావాశ్వస్య = శ్యావాశ్వ నామక మహర్షికి సంబంధించిన, (ఇష్టకా మన్త్రాః = ఇష్టకోపధాన మంత్రములు, ఉచ్యన్తే = చెప్పఁబడుచున్నవి).

తాత్పర్యము: పూర్వము " అథ పవిత్రాఙ్గిరసః" అని అంగిరో నామక మహర్షికి సంబంధించిన ఇష్టకా మంత్రములు అభిహితము లైనవి. ఆ మంత్రముల కనంతరము శ్యావాశ్వ నామకుఁడైన ఒకానొక మహర్షికి సంబంధించిన ఇష్టకోపధాన మంత్రములు ఇఁక చెప్పఁబడుచున్నవి. ఆ శ్యావాశ్వ మహర్షి మంత్ర సంప్రదాయ ప్రవర్తకుఁడు, వైరాగ్య కాముఁడు కూడ. వర్తిః = వర్తనం, లోకవ్యవహారే సాధనం ధనమ్. తద్రహితః అవర్తిః = దారిద్ర్యమ్. తేన వైరాగ్య ముపలక్ష్యతే. అతో వైరాగ్య కామస్యేత్యుక్తం భవతి. వర్తి యనఁగా వర్తనము. లోకవ్యవహారమునందు సాధనమైన ధనమని యర్థము. తద్రహితము అవర్తి = దారిద్ర్యము. ఆ దారిద్ర్యముచే వైరాగ్యము ఉపలక్షింపఁ బడుచున్నది. కనుక 'అవర్తికామస్య' అని చెప్పఁబడినది.

6. ఋక్కు. అమీ య ఋక్షా నిహితాస ఉచ్చా। నక్తం దదృశ్రే కుహచిద్దివేయుఃI అదబ్ధాని వరుణస్య వ్రతాని। విచాకశచ్చంద్రమా నక్షత్రమేతి, ఇతి II

అర్థము: అమీ ఋక్షాః = ఈ కనఁబడుచున్న నక్షత్ర విశేషములు, ఉచ్చా = ఉచ్చస్థానమైన దివియందు, నిహితాసః = ప్రజాపతిచే ఉంచఁబడినవి. నక్తమ్ = రాత్రియందు, దదృశ్రే = స్పష్టముగ కనఁబడుచున్నవి. దివా = పగటియందు, కుహచిత్ = ఎచ్చటకో, ఇయుః = పోయినవి. వరుణస్య = నక్షత్ర జ్యోతిస్సులకు ఆవరకమైన సూర్య తేజస్సు యొక్క, వ్రతాని = వ్యాపారములు, అదబ్ధాని = ఎవనిచేతను హింసింపఁబడనివి. చంద్రమాః = చంద్రుఁడు, విచాకశత్ = విశేషముగ ప్రకాశించుచున్న, నక్షత్రమ్ = నక్షత్రమును, ఏతి = పొందుచున్నాఁడు.

తాత్పర్యము: మనము చూచుచున్న యీ నక్షత్రములు ఉచ్చ స్థానమైన ద్యులోకమునందు ప్రజాపతిచే స్థాపించఁబడినవి. ఆ నక్షత్రములు రాత్రి యందు విస్పష్టముగ కనఁబడుచున్నవి. పగటియందు ఎక్కడికో పోవుటచే కనఁబడుట లేదు. సూర్యుని తేజస్సు నక్షత్ర తేజస్సులకు ఆవరకముగా నుండును. కాని ఆ సూర్య తేజస్సు యొక్క వ్యాపారములు దేని చేతను హింసించఁబడవు. ఇతర తేజస్సులే అభిభవించఁబడనివి సూర్య తేజస్సు యొక్క వ్యాపారములు కనుక ఆ సూర్య తేజస్సులే అభిభూతములైన నక్షత్రములు పగటియందు కనఁబడుట లేదు. చంద్రుఁ డైనచో విశేషముగ ప్రకాశించుచున్న నక్షత్రమును పొందును కాని, సూర్యునివలె నక్షత్రములను అభిభవించుట లేదు. కనుక నక్షత్రములు రాత్రి యందు కనఁబడుచున్నవి. ఈ ఋక్కుతో కలిసి ఏడు ఋక్కులచే పూర్వోక్తములైన ఇష్టకల మధ్యమందు ఇష్టకల నుపధానము చేయవలెను. ఇది ప్రథమ ఋక్కు.

7. ఋక్కు. తత్సవితుర్వరేణ్యమ్। భర్గో దేవస్య ధీమహి (౨)।

ధియో యో నః ప్రచోదయాత్ ఇతి II

అర్థము: యః =ఏ సూర్యుఁడు, నః = మా యొక్క, ధియః = బుద్ధులను, ప్రచోదయాత్ = ప్రకర్షముగ ప్రేరణ చేయుచున్నాఁడో, (తస్య) సవితుః దేవస్య = ప్రేరకుఁడైన ఆ సూర్యునియొక్క, వరేణ్యమ్ = వరణీయమైన (శ్రేష్ఠమైన), తత్ భర్గః = ప్రసిద్ధమైన తేజస్సును, ధీమహి = ధ్యానించుచున్నాము.

తాత్పర్యము: మా బుద్ధులను ప్రేరణ చేయునట్టి ప్రేరకుఁడైన సూర్య దేవుని యొక్క శ్రేష్ఠమును, ప్రసిద్ధమునైన తేజస్సును ధ్యానించుచున్నాము. ఇది ద్వితీయ ఋక్కు.

8. ఋక్కు. తత్సవితు ర్వరేణీమహే। వయం దేవస్య భోజనమ్।

శ్రేష్ఠగ్ం సర్వధాతమమ్। తురం భగస్య ధీమహి, ఇతి II

అర్థము: వయమ్ = యజమానులమైన మేము, సవితుః దేవస్య = ప్రేరకుఁడైన సూర్య దేవుని యొక్క, భోజనమ్ = భోగ సాధనమును, శ్రేష్ఠమ్ = మిక్కిలి ప్రశస్తమును, సర్వధాతమమ్ = సర్వ జగత్తును అతిశయముగ ధరింపఁజేయునదియునగు, తత్ = ఆ తేజస్సును, వృణీమహే = ప్రార్థించుచున్నాము. తురమ్ = శీఘ్రముగ, భగస్య = సౌభాగ్య యుక్తుఁడైన ఆదిత్యుని యొక్క, తత్ = ఆ తేజస్సును, ధీమహి = ధ్యానించుచున్నాము.

తాత్పర్యము: యజమానులమైన మేము ప్రేరకుఁడైన సూర్య దేవుని యొక్క ఆ తేజస్సును ప్రార్థించుచున్నాము. ఆ తేజస్సు భోగ సాధనమైనది. అత్యంత ప్రశస్త మైనది. సర్వ జగత్తును అతిశయముగ ధరింపఁ జేయునది. సౌభాగ్య యుక్తుఁడైన ఆదిత్యుని యొక్క ఆ తేజస్సును శీఘ్రముగ ధ్యానించుచున్నాము. ఇది తృతీయ ఋక్కు.

9. ఋక్కు. అపాగూహత సవితా తృభీన్। సర్వాన్దివో అన్ధసః।

నక్తం తాన్యభవద్దృశే। అస్థస్థా సంభవిష్యామః, ఇతి II

అర్థము: సవితా = సూర్యుఁడు, అన్ధసః = చీఁకటిని, తృభీన్ సర్వాన్ = అపాదింపఁ జేయునట్టి సర్వ రశ్ములను, దివః = అంతరిక్షము నుండి, అపాగూహత = గుప్తము చేసికొనెను. తతః = ఆ కారణము వలన, నక్తమ్ = రాత్రియందు, తాని = ఆ నక్షత్ర జ్యోతిస్సులు దృశే = చూచుటకై, అభవన్ = అయినవి. అస్థి = ఎముకను అస్థ్నా = రక్తముచే, సంభవిష్యామః = ఆవరింపఁజేయఁగలము.

తాత్పర్యము: పగటియందు సూర్యరశ్ములు ఆవిర్భవించఁగా నక్షత్ర జ్యోతిస్సులు ప్రకాశ రహితము లగుచున్నవి. రాత్రియందు సూర్యుఁడు నక్షత్ర ప్రకాశమునకు ఆవరణముచే అంధత్వము నాపాదింపఁజేయు నట్టి తన సర్వ రశ్ములను అంతరిక్షము నుండి ఉపసంహరించుకొనుచుండెను. అందువలన ఆచ్ఛాదకము లేకుండుటచే నక్షత్ర జ్యోతిస్సులు రాత్రియందు ప్రకాశించుచున్నవి. శరీరమునందలి ఎముకను రక్తముచే నావరింపఁజేయుట వంటిదియే ఇది. ఇది దృష్టాంతము. ఇది చతుర్థ ఋక్కు.

10. ఋక్కు. నామ నామైవ నామ మే (౩)। నపుగ్ంసకం పుమాగ్ంస్త్రీయస్మి।

స్థావరోఽస్మ్యథ జఙ్గమః। యజేఽయక్షి యస్మైహే చ, ఇతి II

అర్థము: మే = బ్రహ్మాత్మ భూతుఁడనైన నాకు, నామ = పూర్వ జన్మములందు ఏ యే నామధేయము, (వ్యవహ్రియతే = వ్యవహరించఁబడుచున్నదో, తత్ సర్వమ్ = అది యంతయు,) నామ నామైవ = నామ శబ్ద మాత్రమే కదా! నపుంసకమ్ = శరీరము, పుమాన్ = పురుషుఁడు, స్త్రీ = స్త్రీయు, (తత్సర్వమ్ = ఆదియంతయు, అహమేవ = నేనే,) అస్మి = అగుచున్నాను. అథ = మఱియు, స్థావరః = స్థావర రూపమైన వృక్షాదికము, జఙ్గమః = జంగమమైన మనుష్య పశ్వాదికము, అస్మి = నేనే అగుచున్నాను. (తథా = ఆ విధముగ, వర్తమాన యజమాన రూపేణ = ఇప్పుడు ఉంటున్న

యజమానునియొక్క రూపముతో,) యజే = యాగమును చేయుచున్నాను. (అతీత యజమాన రూపేణ = అతీత యజమాన రూపముతో,) అయక్షి = యాగమును చేసితిని. (భవిష్యద్యజమాన రూపేణ = రాబోవు యజమాన రూపముతో,) యక్ష్యాహై (యక్ష్యా) = యాగమును చేయగలను.

తాత్పర్యము: పూర్వ మంత్రములందు సూర్య నక్షత్రాది రూపమున ఇష్టకను స్తుతించుటకై ఆ యా సూర్య నక్షత్రాదుల మహిమ వర్ణించబడినది. ఆ విధముగనే ఇచట గూడ పరమాత్మ రూపమున ఇష్టకను స్తుతించుటకై పరమాత్మ యొక్క సర్వాత్మత్వము చెప్పబడుచున్నది. ఈ మంత్రమున చెప్పబడినది మంత్రద్రష్టయగు ఒక బ్రహ్మవేత్తయొక్క వచనము. ఈ మంత్రము నందలి మొదటి రెండు నామ శబ్దములు నకారాంతములు, నామధేయ వాచకములును. తృతీయ నామశబ్దము ప్రసిద్ధి వాచకమైన అవ్యయము.

బ్రహ్మాత్మకుడనైన నాకు పూర్వము అజ్ఞాన దశయందు 'దేవుడు, మనుష్యుడు, గోవు, అశ్వము' అని యీవిధముగ ఆ యా జన్మములందు వ్యవహరించబడిన నామములు నామ శబ్ద మాత్రములే కదా! అచట పరస్పర విలక్షణమైన అర్థము ఒకటియు లేదు. కనుకనే అథర్వణికులు ఉపనిషత్తు నందు "వాచారమ్భణం వికారో నామధేయమ్" అని అమ్నానము చేయుచున్నారు. శరీరాది వికారము ఏది కనబడుచున్నదో, అది యంతయు వాక్కు నుండి నిష్పన్నమైన నామ మాత్రమే. వాస్తవమైన వికారము ఒకటియు లేదని ఆ ఉపనిషద్వాక్యమున కర్థము. దేవ తిర్యఙ్మనుష్యాది శరీర భేదమునకు తత్తన్నామ భేదమే కాని, వాస్తవ భేదము లేనిచో, వాస్తవ స్వరూప మేది? అని యనినచో, సర్వ వస్తువులందు అనుగత మైనదియు సర్వాధిష్ఠాన కారణ రూపమునైన బ్రహ్మమే బ్రహ్మవేత్త యొక్క వాస్తవ రూపమని చెప్పబడుచున్నది.

"లోకమునందు నపుంసకమైన శరీరము, పురుషుడు, స్త్రీ అనునట్టి సర్వము నేనే. మఱియు స్థావరమైన వృక్షాదికము, జంగమమైన మనుష్య పశ్వాదికము కూడ నేనే. ఆ విధముగనే గడచిన (వెనుకటి) యజమాన రూపముతో నేనే యజ్ఞము ననుష్ఠించినాను. ఈ వర్తమాన యజమాన శరీరముతో యజ్ఞము నాచరించుచున్నాను. రాబోవు యజమాన శరీరముతో యజ్ఞము నాచరించగలను. సర్వ వస్తువులందు అనుగతమును, సచ్చిదానంద రూపమును, ఏకాకారమునైన బ్రహ్మ వస్తువు ఏది కలదో, అదియో నేను" అనునట్టి తన యనుభవము మంత్రద్రష్టచే ప్రకటించబడినది. ఇది పంచమ ఋక్కు.

11. ఋక్కు. మయా భూతాన్యయక్షత । పశవో మమ భూతాని ।
అనూబన్ధ్యోఽస్మ్యహం విభుః, ఇతి ॥

అర్థము: మయా = నా (రూపము) తోనే, భూతాని = సర్వ ప్రాణులు, అయక్షత = యాగము చేసిరి. మమ = నాయొక్క, భూతాని = పృథివ్యాది పంచభూతములు, పశవః = ద్విపాచ్చతుష్పాద్రూపములుగా,

(సంపన్నాః = ఏర్పడినవి). అహమ్ = నేను, విభుః = బ్రహ్మచైతన్య రూపమున వ్యాప్తుడనే అగుచు, అనూబన్ధ్యః = తత్తత్సంబంధము కలవాడను, అస్మి = అగుచున్నాను.

తాత్పర్యము: నా రూపముతోనే సర్వప్రాణులు యాగము చేసిరి. నేనే యజమానుల శరీరములందు జీవరూపమున ప్రవేశించి ఆ యా యాగము నాచరించితినని యర్థము. నేను సృష్టించిన వగుటచే నావియైన పృథివ్యాది పంచభూతములు ద్విపాత్తులుగాను, చతుష్పాత్తులుగాను సంపన్నము లైనవి. నేను బ్రహ్మచైతన్య రూపమున వ్యాప్తుడ నగుచునే ఆ యా శరీరములందు ప్రవేశించి తత్తదాత్మత్వాభిమానమును కలిగించుకొని సంబంధము కలవాడనగుచున్నాను. ఇదియు మంత్రద్రష్టయైన బ్రహ్మవిదుని స్వానుభవమును తెలియజేయు వచనము. ఇది షష్ఠ ఋక్కు.

12. ఋక్కు. స్త్రియః సతీః । తా ఉ మే పుంస ఆహుః । పశ్యదక్షణ్వాన్న
విచేతదన్ధః । కవిర్యః పుత్రః స ఇమా చికేత (ఴ) । యస్తా
విజానాత్స పితా సత్, ఇతి ॥

అర్థము: (యాః) స్త్రియః = ఏ స్త్రీలు, సతీః = సద్రూపులో, తాః ఉ = ఆ స్త్రీలను కూడ, మే = నా యొక్క మతమునందు, పుంసః = పురుషులనుగా, ఆహుః = బ్రహ్మవిదులు చెప్పుచున్నారు. అక్షణ్వాన్ = చక్షురింద్రియ యుక్తుడు, పశ్యత్ = నీల పీతాది రూపమును చూచుచున్నను, న విచేతత్ = వివేకముచే పదార్థము తత్త్వమును తెలిసికొనినచో, సః = అతడు, అన్ధః = అంధుడే. యః పుత్రః = ఏ పుత్రుడు, కవిః = వేద శాస్త్ర పారంగతుడో, సః = ఆ పుత్రుడు, ఇమా(ని) = ఈ దృశ్యమానములైన సర్వ భూతములను, చికేత = వివేకముచే స్వాత్మగా తెలిసికొనును. (తదానీమ్ = అప్పుడు,) యః = ఏ పుత్రుడు, తా (ని) = ఆ సర్వ భూతములను, విజానాత్ = స్వాత్మగా తెలిసికొనునో, సః = ఆ పుత్రుడు, సవితుః = జనకునకు (ఉత్పాదకునకు) కూడ, పితా సత్ = తండ్రియగును.

తాత్పర్యము: లోకమునందు ప్రసిద్ధులైన యీ స్త్రీలు గురుకటాక్షముచే "సదేవ సోమ్యేదమగ్ర ఆసీత్" ఇత్యాది శ్రుత్యుక్తమైన సదాత్మవును తెలిసికొని తదనుభవముచే సద్రూపులుగా ఉంటున్నారో, ఆ స్త్రీలను కూడ నా మతమందు పురుషులనుగా బ్రహ్మవిదులు చెప్పుచున్నారు. ఆ స్త్రీలయందు స్తన వృద్ధ్యాది రూపమైన స్త్రీ లక్షణము కనబడుచున్నను పురుషోచితమైన తత్త్వజ్ఞానము కలదు కనుక, పురుష లక్షణము వలన అభిజ్ఞులు వారికి పురుషత్వమును చెప్పుచున్నారు. ఏ పురుషులు మీసములు మొదలగు పురుష లక్షణములను కలిగియున్నను పురుషోచితమైన తత్త్వజ్ఞానమును కలిగి యుండరో, వారు స్త్రీలకు ఉచితమైన మోహము కలిగియుండుట వలన ఆ పురుషులు స్త్రీలే యని చెప్పుచున్నారు.

స్త్రీ పురుష విభాగము లోక విపరీతమైన విధముగానే అంధానంధ విభాగము కూడ లోక విపరీతముగా జూడదగినది. చక్షురింద్రియ యుక్తుడైన పురుషుడు నీల పీతాది రూపమును

చూచుచున్నను, వివేకముచే సద్వస్తు తత్త్వమును తెలిసికొనని చో అతఁడు అంధుఁడే. మాంస దృష్టి రహితుఁడు కూడ స్వరూప తత్త్వాభిజ్ఞుఁ డైనచో అతఁడు చక్షుష్మంతుఁడే యని గ్రహించవలెను. ఈ యలౌకికమైన అంధానంధ విభాగమువలెనే అలౌకికమైన పితృ పుత్ర విభాగము కూడ ఒకటి చూడఁదగినది. లోకమునందు ఎచట తండ్రి విజ్ఞానవంతుఁడు కాక, పుత్రుఁడు మాత్రము వేద శాస్త్ర పారంగతుఁడో, అచట ఆ పుత్రుఁడు ఈ దృశ్యమానములైన పంచ భూతములను వివేకముచే స్వాత్మగాఁ దెలిసి కొనుచున్నాఁడు. అప్పుడు ఏ పుత్రుఁడు ఆ సర్వ భూతములను స్వాత్మగా తెలిసికొనునో, ఆ పుత్రుఁడు తనకు జనకుఁడైన (ఉత్పాదకుఁడైన) తండ్రికి కూడ జ్ఞానోపదేశముచే పాలించుటకు సమర్థుఁడు కనుక తండ్రి యగుచున్నాఁడు. వేయేల! తత్త్వజ్ఞానమే ప్రశస్త మైనది. అజ్ఞానము నికృష్టమైనదని తాత్పర్యార్థము. ఇది సప్తమ ఋక్కు.

13. ఋక్కు. అన్ధో మణిమవిన్దత్ । తమనఙ్గులిరవయత్ ।
అగ్రీవః । ప్రత్యముఞ్చత్ । తమజిహ్వో అసశ్చత, ఇతి ॥

అర్థము: అన్ధః = అంధునివంటి చిద్రూపాత్మ, మణిమ్ = మణిని, అవిన్దత్ = పొందెను. తమ్ = ఆ మణిని, అనఙ్గులిః = వ్రేళ్ళు లేనివాఁడై, అవయత్ = గ్రహించెను. అగ్రీవః = కంఠము లేనివాఁడై, ప్రత్యముఞ్చత్ = శరీరావయవ కంఠమునందు ఉంచెను. తమ్ = ఆ మణిని, అజిహ్వో = నాలుక లేనివాఁడైనను అసశ్చత = శరీరావయవ జిహ్వాచే ప్రశంసించెను.

తాత్పర్యము: లోకమునందు పురుషుఁడు చక్షువుచే మణిని చూచి, దానిని కంఠమువందు ఉంచుకొని, జిహ్వాచే ప్రశంసించుచున్నాఁడు కదా! చిద్రూపాత్మ యైనచో చక్షు రంగుల గ్రీవా జిహ్వాలు లేనివాఁడే యగుచు అచింత్య శక్తిమంతుఁ డగుటవలన సర్వ వ్యాపారములను చేయుచున్నాఁడు "అపాణి పాదో జవనో గ్రహీతా పశ్యత్యచక్షుః స శృణోత్యకర్ణః" అను శ్వేతాశ్వతరోపనిషత్తు బాహ్యసాధన రహితుఁడైన చిద్రూపాత్మకు సర్వ వ్యాపార కర్తృత్వమును చెప్పుచున్నది.

ఆత్మ ఉపాధి భేదమువలన జీవుఁడు, ఈశ్వరుఁడు అని రెండు విధములు. "కార్యోపాధిరయం జీవః కారణోపాధి రీశ్వరః" అని సిద్ధాంత రహస్యాభిజ్ఞులు చెప్పుచున్నారు. దేహేంద్రియాది సంఘ రూపము కార్యము. అచింత్యశక్తి కారణము. కార్యోపాధికుఁడైన జీవుఁడు సహజముగ నిరుపాధి కుఁడగుటచే సర్వసాధన శూన్యుఁడే యగుచు అజ్ఞానముచే దేహేంద్రియ తాదాత్మ్యమును తనయం దారోపించుకొని భ్రాంతిచే సర్వమును తాను చేయుచున్నాఁడవి తలఁచుచున్నాఁడు. ఈశ్వరుఁడైనచో భ్రాంతి రహితుఁడైనను, అచింత్య శక్తి యుక్తుఁ డగుటవలన చక్షురాది సాధన హీనుఁడే యగుచు సంకల్పమాత్రముచే సర్వ వ్యాపారమును చేయుచున్నాఁడు. ఈ అభిప్రాయముతోనే ఈ మంత్రము ప్రవృత్తమైనది.

లేదా, యోగి యోగాభ్యాసముచే చక్షురాదికమైన యింద్రియ సంఘాతమును నిరోధించి నీల పీతాది రూపములందు అంధుఁ డగుచు మణివలె స్వయంప్రకాశమైన ఆత్మను సమాధిచే చూచు

చున్నాఁడు. ఆ చూడఁబడిన వస్తువును (ఆత్మను) స్వ స్వరూపముగా నిశ్చయించుట స్వీకారము. కనుక అంగులి వ్యాపార రహితుఁడైనను స్వీకరించుచున్నాఁడని చెప్పఁబడినది. ఆ ఆత్మవస్తువునందు ధైర్యము నుంచుట ప్రత్యముఞ్చత్ అను క్రియచే చెప్పఁబడుచున్నది. 'కృతకృత్యుఁడనైతిని' ఇత్యాది విధముగ పలుకుట ప్రశంస యని చెప్పఁబడుచున్నది. ఈ ఋక్కుతో కూడ అయిదు ఋక్కులచే వైశ్వదేవీ నామకములైన యిష్టకల నుపధానము చేయవలెను. ఇది ప్రథమ ఋక్కు.

14. ఋక్కు. ఊర్ధ్వమూల మవాక్శాఖమ్ । వృక్షం యో వేద సంప్రతి ।
స నః జాతు జనః శ్రద్దధ్యాత్ । మృత్యుర్మా మారయాదితి, ఇతి ॥

అర్థము: ఊర్ధ్వమూలమ్ = సర్వోత్కృష్టమైన బ్రహ్మ మూలముగాఁ గలదియు, అవాక్శాఖమ్ = అధమములైన దేహములు శాఖలుగాఁ గలదియునగు, వృక్షమ్ = ఛేదన యోగ్యమైన సంసార వృక్షమును, యః = ఏ పురుషుఁడు, వేద = గురు శాస్త్ర ముఖమున తెలిసి కొనుచున్నాఁడో, సః జనః = ఆ జనుఁడు, సంప్రతి = అప్పుడే 'జాతు = ఒకప్పుడు, మృత్యుః = మృత్యువు, మా = నన్ను, మారయాత్ ఇతి = చంపునని', న శ్రద్దధ్యాత్ = విశ్వసించరాదు.

తాత్పర్యము: లోకమునందు వృక్షమునకు అధోభాగమున మూలము (వేరు), ఊర్ధ్వ భాగమున శాఖలు (కొమ్మలు) ఉండును. సంసార వృక్షమునకు తద్విపరీత్యము కనఁబడుచున్నది. సంసార వృక్షమునకు బ్రహ్మ మూలము. ఆ బ్రహ్మ వస్తువు సర్వోత్కృష్ట మైనది. అధమములైన బ్రహ్మాది స్తంబాంతములగు దేహములు శాఖలు. ఆటువంటి యీ వృక్షమును గురు శాస్త్ర ముఖమున తెలిసికొనిన పురుషుఁడు 'మృత్యువు నన్ను ఒకప్పుడు చంపును' అని అప్పుడే విశ్వసించరాదు. "ఓ, వ్రశ్చ్ = ఛేదనే" అను ధాతువు నుండి వృక్ష శబ్దముత్పన్న మైనది. తత్త్వజ్ఞానముచేతనే అజ్ఞాన జన్యమైన యీ వృక్షము ఛేదింపనర్హమైనది. ప్రతి మానవుఁడు ఒకప్పుడు మృత్యువు తనను చంపునని విశ్వసించియే అజ్ఞానముతో వర్తించుచుండును. బ్రహ్మజ్ఞాని యైనచో బ్రహ్మరూపుఁడైన తనకు జనన మరణములు లేవని నిశ్చయించి యా క్షణమునందే తన మరణ విశ్వాసమును పరిత్యజించు చున్నాఁడు. ఆత్మకు మరణము లేదు కనుకను, దేహము ఆత్మవ్యతిరిక్తము కనుకను మృత్యువు వలన తాను భయపఁడఁడని యర్థము. ఇది ద్వితీయ ఋక్కు.

15. ఋక్కు. హసితగ్ం రుదితం గీతమ్ (గ్ం) । వీణా పణవ లాసితమ్ ।
మృతం జీవం చ యత్కించిత్ । అఙ్గాని స్నేవ విద్ధి తత్, ఇతి ॥

అర్థము: హసితమ్ = హాసము, రుదితమ్ = రోదనము, గీతమ్ = గానము, వీణా = వీణా వాదన రూప వినోదము, పణవ లాసితమ్ = మృదంగ వాదన రూప వినోదము, మృతమ్ = ఒకప్పుడు మృత శరీర దర్శనము, జీవమ్ = జీవనోపేత శరీర దర్శనము, చ = మఱియు, యత్కించిత్ = ఇటువంటి

మఱియొక వికార జాతము ఏది కలదో, తత్ = అది యంతయు, అఙ్గాని స్నేవ = శరీరగతములైన హస్త పాదాద్యంగముల వంటివి. నరముల వంటివి యనియే, హే వివేకిన్! = ఓ వివేకీ!, విద్ధి = తెలిసికొనుము.

తాత్పర్యము: శరీరము ఆత్మ యనెడి శంకను వారించుటకై శరీర గత వికారములు ఇచట చెప్పఁబడుచున్నవి. ఒకప్పుడు ముఖమునందు హాసము కనఁబడును. ఇంకొక సమయమున రోదనము కనఁబడును. మఱియొక సమయమున ఉత్సాహముతో గానము, ఒకప్పుడు హస్తమునందు వాద్యమానమైన వీణ, ఒకప్పుడు మృదంగ వాదన రూప వినోదము కనఁబడుచుండును. ఈ విధముగనే ఒకప్పుడు శరీరము మృతమైనది గాను, ఒకప్పుడు జీవనోపేతముగాఁ కనఁబడును. ఓ వివేకీ! హస్త పాదాద్యంగములు, నరములును శరీర గతములైన విధముగనే ఈ హసితాది వికారములు కూడ శరీర గతములే కాని, ఆత్మకు యోగ్యములు కావని తెలిసికొనుము. ఇది తృతీయ ఋక్కు.

16. ఋక్కు. అతృష్యగ్ం స్తృష్య ధ్యాయత్। అస్మాజ్జాతా మే మిథూ చరన్।

పుత్రో నిర్ఋత్యా వైదేహః। అచేతా యశ్చ చేతనః, ఇతి॥

అర్థము: (అయం చిదాత్మా = ఈ చిదాత్మ) అతృప్యన్ = దప్పిక లేనివాఁడే యగుచు, తృప్య(న్) = దప్పిక నొందుచున్నాఁడు. ధ్యాయత్ = ధ్యాన రహితుఁడైనను ధ్యానించుచున్నాఁడు. అస్మాత్ = ఈ జడదేహము నుండి, జాతాః = పుట్టిన హసితాది వికారములు, మే ఇతి = మదీయములు (నావి) అని, (ధ్యాయతి = ధ్యానించుచున్నాఁడు). యః = ఏ అహంకారము, అచేతాః = స్వయముగ అచేతన మగుచు, చేతనశ్చ = చైతన్య చ్ఛాయా సంబంధముచే చేతనము కూడ, (భవతి = అగుచున్నదో, తాదృశః = అటువంటి), నిర్ఋత్యాః పుత్రః = మాయకు పుత్ర స్థానీయమైన అహంకారము, వైదేహఃఁ = చైతన్య చ్ఛాయా యుక్తమై, మిథూ = చిజ్జడముల పరస్పర మేళనముచే, చరన్ = సంచరించు, అభిమన్యతే = నాది యని వ్యర్థముగ అభిమానింపఁ బడుచున్నది.

తాత్పర్యము: ఇచట పూర్వోక్త హసితాది గుణ యుక్తమైన శరీరాదికముతో కూడ చిదాత్మకు చైతన్యాధ్యాసము వర్ణించఁబడుచున్నది. ఈ చిదాత్మ జడ ధర్మమైన దప్పిక తనకు సహజముగ లేకున్నను జడ తాదాత్మ్య భ్రమచే దప్పికగొన్న వారివలె కనఁబడుచున్నాఁడు. ఆ విధముగనే ధ్యాన రహితుఁడైనను ధ్యానించుచున్నవాని వలె కనఁబడు చున్నాఁడు. ఈ జడదేహము నుండి పుట్టిన హసితాది వికారములు తనవి యని భ్రాంతిచే ఆలోచించుచున్నవాని వలె కనఁబడుచున్నాఁడు. మిథూ శబ్దము మిథశ్శబ్ద పర్యాయ మగుచు పరస్పర మేళన వాచకమగుచున్నది. ఆ చిజ్జడముల పరస్పర మేళనముచే నిర్ఋతివలె ప్రతికూలమైన మాయకు పుత్ర స్థానీయమైన అహంకారము సహజముగ నచేతన మగుచు చేతనము కూడ నగుచున్నది. ఆ యహంకారము వ్యర్థముగ నాది యని అభిమానించఁబడుచున్నది. ఇది చతుర్థ ఋక్కు.

17. ఋక్కు. స త్ం మణి మవిన్దత్। నోకనఙ్గులి రావయత్।

నోకగ్రీవః ప్రత్యముఞ్చత్ (ఽ)। నోకజిహ్వో అసశ్చత, ఇతి॥

అర్థము: సః = చేతనా చేతనముల అన్యోన్య తాదాత్మ్యాధ్యాసముచే నేర్పడిన ఆ సంసారియే, తం మణిమ్ "అన్వో మణి మవిన్దత్" ఇత్యాది మంత్రమునందు మణ్యాద్యుపలక్షితమైన ఆభరణమును, అవిన్దత్ = చక్షుస్సుచే చూచెను. సః = ఆ సంసారియే, అనఙ్గులిః = సహజముగ అంగుళి రహితుఁడైనను, ఆవయత్ = దేహ తాదాత్మ్యాధ్యాసముచే తదీయములైన అంగుళులు తన అవయవములని భావించి ఆ యంగుళులచే స్వీకరించెను. సః = ఆ శరీరియే, అగ్రీవః = గ్రీవా రహితుఁడైనను, ప్రత్యముఞ్చత్ = ఆ శరీరావయవమైన కంఠమునందు ఉంచెను. సః = ఆ సంసారియే, అజిహ్వాః = సహజముగ నాలుక లేనివాఁడైనను, అసశ్చత = శరీర గత జిహ్వాచే ప్రశంసించెను.

తాత్పర్యము:-చేతనా చేతనముల యొక్క అన్యోన్య తాదాత్మ్యాధ్యాసముచే నేర్పడిన యా పూర్వోక్త సంసారియే "అన్వో మణిమ్" ఇత్యాది మంత్రమునందు చెప్పఁబడిన మణ్యాద్యుపలక్షితమైన ఆభరణమును చక్షుస్సుచే చూచుచున్నాఁడు. సహజముగ అంగుళి రహితుఁడైనను, దేహ తాదాత్మ్యాధ్యాసముచే శరీరావయవములైన యంగుళులతో గ్రహించుచున్నాఁడు. ఆ విధముగనే గ్రీవా రహితుఁడైనను శరీరావయవమైన కంఠమునందుంచుచున్నాఁడు. అటులనే జిహ్వా రహితుఁడైనను శరీరావయవమైన జిహ్వాచే ప్రశంసించుచున్నాఁడు. ఇది పంచమ ఋక్కు.

18. బ్రాహ్మణము. నైతమృషిం విదిత్వా నగరం ప్రవిశేత్। యది ప్రవిశేత్।

మిథో చరిత్వా ప్రవిశేత్। తత్సంభవస్య వ్రతమ్, ఇతి॥

అర్థము: ఏతమ్ = పూర్వోక్తమైన వివేక ప్రతిపాదక మంత్ర సంఘమును, విదిత్వా = (మంత్ర ప్రతిపాద్యమైన పరమార్థ తత్త్వమును) తెలిసికొని, నగరమ్ = జన సమ్మర్ద యుక్తమైన నగరమును, లేదా- నగరోపలక్షితమైన దేహమును, న ప్రవిశేత్ = ప్రవేశించరాదు. ప్రవిశేత్ యది = ప్రవేశించునెడల, మిథో చరిత్వా = శాస్త్రార్థ పర్యాలోచనచే ఇది మిథ్యయని నిశ్చయించి, ప్రవిశేత్ = ప్రవేశించవలెను. తాదాత్మ్య భ్రమ రహితమైన దేహముచే ప్రారబ్ధ భోగమునకై లోకవ్యవహారమును చేయవలెనని యర్థము. తత్ = అది (ఇది), సంభవస్య = సంభవ నామక ఋషియొక్క, వ్రతమ్ = ఆచారము.

తాత్పర్యము: పూర్వోక్తమైన వివేక ప్రతిపాదకమైన మంత్ర సంఘమును అనఁగా మంత్ర ప్రతిపాద్యమైన పరమార్థ తత్త్వమును తెలిసికొని జన సమ్మర్దమైన నగరమును, లేదా- నగరోపలక్షితమైన దేహమును ప్రవేశించరాదు. దేహమునందు తాదాత్మ్య భ్రమను పొందరాదని యర్థము. ఒకవేళ పూర్వ వాసనా బలమువలన దేహమువందు తాదాత్మ్య బుద్ధిని చేయునెడల శాస్త్రార్థ పర్యాలోచనచే ఇది మిథ్యయని

నిశ్చయించి తాదాత్మ్య భ్రమ రహితమైన దేహముచే ప్రారబ్ధ భోగమునకై లోక వ్యవహారమును చేయవలెను. ఇది సంభవ నామక మహర్షి యొక్క ఆచారము.

19. ఋక్కు. అ॒ తమ॑గ్నే ర॒థం తి॑ష్ఠ । ఏకా॑శ్వ మేక॒యోజ॑నమ్ ।

ఏకచక్ర॑ మేక॒ధురమ్ । వా॒తధ్రా॑జిగ॒తిం వి॑భో, ।

అర్థము: హే విభో అగ్నే! = అచింత్య శక్తిమంతుఁడవైన ఓ ఆరుణ కేతుకాగ్నీ, ఏకాశ్వమ్ = ఒక్క అశ్వము కలదియు, ఏకయోజనమ్ = నిమిషమాత్రముచే ఒక యోజన దూరము పోవునదియు, ఏక చక్రమ్ = ఒక చక్రము కలదియు, ఏకధురమ్ = (అశ్వమును బండికి కట్టుటకై ఉపయోగించునట్టి) ఒక్క త్రాడు కలదియు, వాతధ్రాజి = వాయువు యొక్క గమనము వంటి గమనము కలదియునగు తం రథమ్ = అటువంటి రథమును, అతిష్ఠ = ఆరోహించుము.

తాత్పర్యము: అచింత్య శక్తిమంతుఁడవైన ఓ ఆరుణ కేతుకాగ్నీ! నీవు ఈ కర్మయందు వచ్చుటకై అటువంటి రథము నారోహించుము. ఆ రథము ప్రబలమైన ఒక్క అశ్వము కలది. నిమిష మాత్రమున యోజన దూరము పోవునది. అది లౌకిక రథమువలె చక్రద్వయము నపేక్షించక ఒక్క చక్రమునే కలిగి యున్నది. దానికిఁ గల అశ్వము ఒక్కటియే కనుక ఆ యశ్వమును రథమునకు కూర్చుటకై ఒక్క త్రాటిని కలిగియున్నది. మఱియు వాయు గమనము వంటి గమనము కలది. ఆ రథము అలౌకికము కనుక అట్టి రథముతో ప్రయాణము చేయుటకై అగ్నికి అచింత్య శక్తి కలదని సూచించుటకై 'విభో!' అని అగ్ని సంబోధించఁ బడినాఁడు. ఈ ఋక్కుతో కూడ మూఁడు ఋక్కులచే ఇష్టకలను ఉపధానము చేయవలెను. ఇది ప్రథమ ఋక్కు.

20. ఋక్కు. న॒ రి॒ష్యతి॑ న వ్య॒థతే (౬) । నా॒స్యాక్షో॑ యాతు॒ సజ్జ॑తి ।

యచ్ఛ్వే॑తా వ్రో॑హి॑తాగ్ంశ్చా॒గ్నేః । ర॒థే యు॑క్త్వా॒ధితి॑ష్ఠతి, ఇతి ।

అర్థము: ఆగ్నేః = ఈ యారుణ కేతుకాగ్ని (ప్రథమార్థే షష్ఠి), శ్వేతాన్ = ప్రసిద్ధములును, రోహితాన్ చ = ప్రబలములునగు, అశ్వాన్ = అశ్వములను, రథే = రథమునందు, యుక్త్వా = కూర్చి, అధితిష్ఠతి యత్ = ఆ రథమును అధిష్ఠించుచున్నాఁడు కనుక, అయమ్ = ఈ రథము, న రిష్యతి = నశించదు. న వ్యథతే = చలించదు. అస్య = ఈ రథము యొక్క, అక్షః = బండికన్ను, యాతు = ప్రయాణ సమయమున, న సజ్జతి = ఏ షాషాణ వృక్షాదులందును తగులుకొనదు (చిక్కుకొనదు).

తాత్పర్యము: ఈ యారుణ కేతుకాగ్ని ప్రసిద్ధములు, ప్రబలములునైన యశ్వములను పర్యాయముగ రథమునందు కూర్చి ఆ రథము నధిష్ఠించుచున్నాఁడు కనుక ఈ యేకచక్ర రథము నశించదు, చలించదు, ఎచ్చటను పాషాణ వృక్షాదులందు తగులుకొనదు కూడ. ఇది ద్వితీయ ఋక్కు.

21. ఋక్కు. ఏకయా చ దశభిశ్చ॑ స్వభూ॒తే । ద్వాభ్యా మిష్టయే విగ్ం॑శత్యా॒ ।

చ । తిసృభిశ్చ వహసే త్రిగ్ం॑శతా॒ చ । నియుద్భి ర్వాయవిహ తా॑ ।

విము॒ఞ్చ (౮), ఇతి ॥

తత॑శ్నుర్ధీమహి నా॒మ మే॑ చికేత గీ॒తం ప్రత్య॑ముఞ్చద్వ్యథతే స॒ప్త చ॑ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ప్రథమ ప్రపాఠకే ఏకాదశోఽనువాకః ॥ ౧౧ ॥

అర్థము: హే వాయో! = ఓ వాయూ!, ఇష్టయే = మా యాగము కొఱకు, స్వభూతే = స్వాధీనమైన రథమునందు, ఏకయా చ = ఏక సంఖ్యాకము కాని, దశభిః చ = దశ సంఖ్యాకములు కాని, ద్వాభ్యామ్ = ద్వి సంఖ్యాకములు కాని, వింశత్యా = వింశతి (ఇరువది) సంఖ్యాకములు కాని, తిసృభిః చ = త్రి సంఖ్యాకములు కాని, త్రింశతా చ = త్రింశత్ (ముప్పది) సంఖ్యాకములు కాని అయిన, నియుద్భిః = నీకు సంబంధించిన ఆఁడు గుఱ్ఱములతో, యుక్త్వా = కూర్చి, వహసే = మా సమీపమును పొందించుచున్నావు. హే వాయో! ఇహ = ఇచట, తాః = ఆ గుఱ్ఱములను, విముఞ్చ = విడువుము.

తాత్పర్యము: ఓ వాయూ! మా యాగము కొఱకు స్వాధీనమైన రథమును ఒకటి గాని, రెండు గాని, మూఁడు గాని, పది గాని, ఇరువది గాని, ముప్పది గాని నీ యాఁడ గుఱ్ఱములతో కూర్చి మా సమీపమునకు చేర్చుచున్నావు. ఓ వాయూ! ఇచ్చటకు వచ్చి ఆ యాఁడు గుఱ్ఱములను విడువుము. నియుతః = వాయు సంబంధిన్యః అశ్వయోషితః. ఇది తృతీయ ఋక్కు.

ఏకాదశానువాకము సమాప్తము.

* * * * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ప్రథమ ప్రపాఠకే ద్వాదశోఽనువాకః ।

1. ఋక్కు. అతనుష్వ ప్రతనుష్వ । ఉద్ధమాధమ సంధమ ।

ఆదిత్యే చన్ద్రవర్ణానామ్ । గర్భ మాధేహి యః పుమాన్, ఇతి ॥

అర్థము: (హే ఇన్ద్ర! = ఓ ఇంద్రుఁడా!, త్వమ్ = నీవు), అతనుష్వ = అంతటను ఆత్మను విస్తరింపఁజేయుము. ప్రతనుష్వ = ప్రకర్షముగా క్రతువులందు స్వాత్మను విస్తరింపఁజేయుము. ఉద్ధమ = ఉత్కర్షముగ శబ్దము చేయుము. ఆధమ = అభిముఖముగ శబ్దము చేయుము. సంధమ = బాగుగ అనుకూల్యముగ శబ్దము చేయుము. యః (త్వమ్) = ఏ నీవు, పుమాన్ = పుంస్త్వ శక్తి యుక్తుఁడవో, సః = ఆ నీవు చన్ద్రవర్ణానామ్ = హిరణ్య వర్ణములైన ఉదకముల యొక్క, గర్భమ్ = గర్భముమ, ఆదిత్యే = సూర్య రశ్ములందు, ఆధేహి = ఉంచుము. (ఆదిత్య రశ్ములందు జలమును సంగ్రహించుము).

తాత్పర్యము: ఓ ఇంద్రా! నీవు అంతటను ఆత్మను విస్తరింపఁజేయుము. స్వరూపమును ప్రదర్శించి అందఱిని అనుగ్రహించుము ప్రకర్షముగ క్రతువులందు స్వాత్మను విస్తరింపఁజేయుము. క్రతువులందు వచ్చి సన్నిహితుఁడవు కమ్ము. ప్రకర్షముగ శబ్దము చేయుము. 'నేను వచ్చితి'వని బిగ్గఱగా చెప్పుము. అభిముఖముగను, బాగుగ అనుకూల్యముతోను చెప్పుము. అనంతరము పుంస్త్వ శక్తి గల నీవు హిరణ్య వర్ణములైన ఉదకముల గర్భమును సూర్య రశ్ములందు ఉంచుము. ఆదిత్య రశ్ములందు జలమును సంగ్రహింపఁజుమని యర్థము. ఈ ఋక్కుతో కూడ నాలుగు ఋక్కులచే ఇష్టకల నుపధానము చేయవలెను. ఇది ప్రథమ ఋక్కు.

2. ఋక్కు. ఇతః సిక్తగ్ం సూర్యగతమ్ । చన్ద్రమస్తే రసం కృధి ।

వారాదం జనయాగ్రేకగ్నిమ్ । య ఏకో రుద్ర ఉచ్యతే, ఇతి ॥

అర్థము: ఇతః = ఈ కర్మనుండి, సిక్తమ్ = ఆజ్యాదికమైన ఆహుతి ద్రవ్యమును, సూర్యగతమ్ = సూర్య గతమునుగా, (కృత్వా = చేసి), చన్ద్రమసే = చంద్రుని యొక్క వృద్ధి కొఱకు, రసమ్ = జలముమగా, కృధి = చేయుము. యః = ఏ యగ్ని, ఏకః = ఒక్కఁడే, రుద్రః = రుద్రుఁడుగా, ఉచ్యతే = చెప్పఁబడుచున్నాఁడు. వారాదమ్ = కోరఁదగిన ఫలమును అంతట నొసఁగునట్టి, అగ్నిమ్ = ఆ అరుణ కేతుకాగ్నిని, అగ్రే = మా యెదుట, జనయ = పుట్టించుము.

తాత్పర్యము: ఓ ఇంద్రా! ఈ కర్మనుండి ఆజ్యాద్యాహుతి ద్రవ్యమును సూర్యుని యందు చేర్చి, ఆ ఆజ్యాదికమైన ఆహుతి ద్రవ్యమును చంద్రుని వృద్ధికై జలమునుగాఁ జేయుము. అగ్నియందు ప్రక్షిప్తమైన ఆజ్యాదికమైన ఆహుతి ద్రవ్యము ఆదిత్యుని పొంది జలముగా అయి దివియందు చంద్రుని, భూమియందు

ఓషధులను అభివృద్ధి చేయును. ఓ యింద్రా! అది యంతయు నీవు చేయుము. కోరిన ఫలము నంతట నొసఁగువాఁడును అగ్ని యొక్కఁడే రుద్రుఁడుగా చెప్పఁబడుచున్నవాఁడునగు ఆ అరుణ కేతుకాగ్నిని మా యెదుట పుట్టించుము. "రుద్రో వా ఏష యదగ్నిః" అను శ్రుతి అగ్నిని రుద్రునిగాఁ జెప్పుచున్నది. "ఏక ఏవ రుద్రో న ద్వితీయాయ తస్థే" అను శ్రుతియు ఈ యర్థమునే చెప్పుచున్నది. ఇది ద్వితీయ ఋక్కు.

3. ఋక్కు. అసంఖ్యాతాః సహస్రాణి । స్మర్యతే న చ దృశ్యతే (ఁ) ।

ఏవమేతం నిబోధత, ఇతి ॥

అర్థము: సహస్రాణి = ఒక్క రుద్రుని మూర్తుల యొక్క సహస్రములు, అసంఖ్యాతాః = లెక్కించుటకు సాధ్యములు కానివి. సః=ఆ రుద్రుఁడు, స్మర్యతే=శ్రుతివలన తెలిసికొని స్మరించఁబడుచున్నాఁడు. న దృశ్యతే చ = కనఁబడుటలేదు. ఏతమ్ = రుద్ర రూపుఁడైన ఈ యగ్నిని, ఏవమ్ = ఈ చెప్పఁబడిన విధముగ, నిబోధత = ఓ యజమానులారా! తెలిసికొనుఁడు.

తాత్పర్యము: ఒక్క రుద్రుని యొక్క మూర్తులు సహస్ర సంఖ్యాకములై లెక్కింప సాధ్యములు కానివిగా నున్నవి. ఆ రుద్రుని శ్రుతిముఖమున తెలిసికొని స్మరించుటకు వీలు కలుగుచున్నది. చూచుటకు మాత్రము సాధ్యమగుట లేదు. ఓ యజమానులారా! ఈ రుద్ర రూపాగ్నిని ఈ చెప్పఁబడిన ప్రకారముగ తెలిసికొనుఁడు. ఇది తృతీయ ఋక్కు.

4. ఋక్కు. ఆ మన్త్రైర్ హరిభిః । యాహి మయూరరోమభిః ।

మా త్వా కేచిన్నేమురిన్న పాశినః । దధన్వేవ తా ఇహి, ఇతి ॥

అర్థము: హే ఇన్ద్ర! = ఓ యింద్రా!, మన్త్రైః = హర్షహేతువులును, మయూర రోమభిః = నెమిలివంటి రంగు కల రోమములతోఁ గూడినవియునగు, హరిభిః = అశ్వములతో, ఆయాహి = ఈ కర్మయందు రమ్ము. కేచిత్ = కొందఱు జనులు కూడ, త్వా = నిన్ను, మా నేమ్యుః నిర్బంధింపకుందురు గాక. పాశినః ఇత్ = గుఱ్ఱముల కళ్లెములను పట్టుకొనునట్టి సారథులు కూడ, మా నేమ్యుః = విలంబ రూపమైన నియమనమును చేయకుందురు గాక. దధన్వేవ = సర్వాభిమతముల నొసఁగువాఁడవువలె, తాః = మాతోఁగూడిన ఆ భూములను గూర్చి, ఇహి = వెళ్లుము.

తాత్పర్యము: ఓ యింద్రుఁడా! నీవు అశ్వములతో ఈ కర్మయందు రమ్ము. వచ్చుచున్న నిన్ను ఏ కొందఱు జనులు కూడ అడ్డగింపకుందురు గాక. గుఱ్ఱముల కళ్లెములను పట్టుకొనునట్టి సారథులు కూడ ఆలస్య రూపమైన నియమనమును చేయకుందురు గాక. అందఱి యభిమతముల నొసఁగు చున్నవాఁడవుగానే మేము ఉన్నటువంటి ప్రదేశములకు వెళ్లుము. ఇది చతుర్థ ఋక్కు.

5. ఋక్కు. మా మ॒న్వై ర్ి॑ర్వ హరి॑భిః । య్ూమి మ॒యూర॑ రోమభిః ।

మా మా కేచిత్యేమురి॑న్న పా॒శినః । నిధ॒స్వేవ తాగ్ం॑ । ఇ॑మి, ఇతి ॥

అర్థము: హే ఇన్ద్ర! = ఓ యిం॒ద్రా!, మా = నేను కూడ, (త్వయా = నీతో), మ॒న్వై: = హర్ష హేతువులును, మయూర రోమభిః = నెమిలి రంగు కల రోమములతో కూడియున్నవియునగు, హరిభిః = అశ్వములతో, యామి = నీ లోకమునందు వెళ్లుచున్నాను. (త్వామివ = నిన్నువలె), మా = నన్నుఁ గూడ, కేచిత్ = కొందఱు జనులు, పాశినః ఇత్ = పాశధులును, మా న్యేముః = ప్రతిబంధించకుందురు గాక. నిధస్వేవ = లబ్ధమైన నిధి కలవానివలె తుష్ణుఁడ నగుచు, తాన్ = ఆ ఉత్తమ లోకములను, ఇమి = పొందుదును గాక. 'మా' అను శబ్దము ప్రథమైకవచనముమ ఉపలక్షింపఁ జేయుచున్నది. కనుక 'అహమ్' అని మా శబ్దమున కర్థము.

తాత్పర్యము: ఓ యిం॒ద్రా! నేను కూఁడ నీతో పూర్వోక్త మంద్రాది విశేషణ విశిష్టములైన యశ్వములతో నీ లోకమున వెళ్లుచున్నాను. నిన్నువలె నన్నుఁగూడ నీ కొందఱు జనులు, పారథులును ప్రతిబంధించకుందురు గాక. లబ్ధ నిధి కలవానివలె తుష్ణుఁడ నగుచు ఆ యుత్తమ లోకములను పొందుదును గాక. ఈ ఋక్కును పఠించుచు యజమానుఁడు ఒక యిష్టకను ఉపధానము చేయవలెను.

6. ఋక్కు. అణుభిశ్చ మ॑హద్భిశ్చ (ఎ) । నిభృ॑ద్భ్వే రన॒మాయ్య॑తైః ।

కాలైర్ధరిత్వ మాప॒న్నైః । ఇన్ద్రాఽ॒యాహి॒ సహ॑స్రయుక్, ఇతి ॥

అర్థము: హే ఇన్ద్ర! = ఓ యిం॒ద్రా!, సహ॑స్రయుక్ = అక్షి సహ॑స్రముతోఁ గూడిన నీవు, అణుభిశ్చ = క్షణ ముహూర్తాద్యాకారముచే సూక్ష్మరూపములును, మహద్భిశ్చ = సంవత్సర యుగాది రూపముచే ప్రౌఢములును, నిమ్నభ్యైః = మిక్కిలి దీపించుచున్నవియు, అసమాయుతైః = పరస్పరము కలసికొననివియు, హరిత్వమ్ = హరి నామక త్వదీయాశ్వత్వమును, ఆపన్నైః = పొందినవియునగు, కాలైః = కాలవిశేషములతో, ఆయాహి = రమ్ము.

తాత్పర్యము: ఓ యిం॒ద్రా! సహ॑స్రాక్షుఁడవైన నీవు కాలవిశేషములతో రమ్ము. ఆ కాల విశేషములు క్షణ ముహూర్తాది రూపమున సూక్ష్మములు. క్షణకాలము, ముహూర్తకాలము ఇత్యాదికములు కాల విశేషములని యర్థము. ఆ విధముగనే సంవత్సర యుగాది రూపమున ప్రౌఢములు. అత్యంతము దీపించునవి. కాలమునకు రూపము లేదు కదా! అవి దీపించుట యెట్లు? అనినచో, కాలాభిమాని దేవతలు దీపించుచున్నారని యర్థము. అవి పరస్పరము కలసికొననివి. అనఁగా- ఒక కాలము ప్రవర్తించుచుండఁగా మఱియొక కాలము ఆ జరుగుచున్న కాలముతో కూడ ఉండదని యర్థము. మఱియు హరి నామకములైన నీ యశ్వముల ధర్మమున (హరిత్వమును) పొందినవి. ఈ ఋక్కుతో కూడ రెండు ఋక్కులచే

ఇష్టకల నుపధానము చేయవలెను. ఇది ప్రథమ ఋక్కు.

7. ఋక్కు. అగ్నిర్విభ్రాష్ట్యవసనః । వాయుః శ్వేత॑సికద్రుకః ।

స॑ంవత్సరో వి॑భూవర్ణ్ై: । నిత్యాస్తేఽనుచ॑రా స్తవ, ఇతి ॥

అర్థము: హే ఇన్ద్ర! = ఓ యిం॒ద్రుఁడా!, విభ్రాష్ట్యవసనః = విశేషముగ ప్రకాశించుచున్న వస్త్రము కల, అగ్నిః = అగ్ని, శ్వేతసికద్రుకః = నానావిధమైన ధూళిని ఉత్పాదింపఁ జేయువాఁడగు, వాయుః = వాయువు, విమావర్ణైః = నానావిధ వర్ణములతో, (యుక్తః = కూడిన) సంవత్సరః = సంవత్సరము (సంవత్సరాభిమాని దేవత), తే = వారు, తవ = నీకు, నిత్యాః = అపాయము లేనట్టి, అనుచరాః = అనుచరులు.

తాత్పర్యము: ఓ యిం॒ద్రా! అగ్ని వాయు సంవత్సర దేవతలు ముగ్గురు నీకు అపాయము లేని యనుచరులు. ఆ ముప్పురిలో అగ్ని భాసించుచున్న వస్త్రము కలవాఁడు. వాయువు నానావిధ ధూళిని ఉత్పాదింపఁ జేయువాఁడు. సంవత్సరాభిమాని దేవుఁడు నానావిధ వర్ణ యుక్తుఁడు. శ్వేతానాం సికతానాం ద్రోగ్ధా, శ్వేతసికద్రుకః. ఇది నానావిధ ధూళికి ఉపలక్షణము. ఇది ద్వితీయ ఋక్కు.

8. ఋక్కు. సు॒బ్రహ్మ॑ణ్యోగ్ం సు॒బ్రహ్మ॑ణ్యోగ్ం సు॒బ్రహ్మ॑ణ్యోమ్ । ఇన్ద్రాऽऽగచ్ఛ ।

హరివ ఆగచ్ఛ మే॑ధాతిథేః । మేష వృషణశ్వస్య మేనే (ఒ) । గౌరావస్కన్ది

న్నహ॑ల్యాయై జార । కౌశికబ్రాహ్మణ గౌతమ॒బ్రువాణ, ఇతి ॥

అర్థము: సు॒బ్రహ్మ॑ణ్యోమ్! సు॒బ్రహ్మ॑ణ్యోమ్! సు॒బ్రహ్మ॑ణ్యోమ్! = శోభనమైన వేదము కొఱకు హితుఁడవైన, హే ఇన్ద్ర! = ఓ యిం॒ద్రా!, ఆగచ్ఛ = ఈ కర్మయందు రమ్ము. హే హరివ! = హరి నామకములైన అశ్వములు గల ఓ యిం॒ద్రా!, మేధాతిథేః = మేధాతిథి నామక కణ్వపుత్రునకు, సంబంధిన్! = సంబంధించిన, హే మేష! = ఓ మేష రూపుఁడవైన యిం॒ద్రా!, వృషణశ్వస్య మేనే! = వృషణాశ్వ నామకుఁడైన ముని యొక్క మేనక యను కుమార్తెను తలఁచు చున్నట్టి ఓ యిం॒ద్రా!, హే గౌరావస్కన్దిన్! = గౌరమృగమై యాగ మధ్య మందు వచ్చి సోమమును త్రాగి వినాశకుఁడవైన ఓ యిం॒ద్రా! హే అహల్యాయై జార! = అహల్య యనెడి గౌతమ భార్యకు జారుఁడవైన ఓ యిం॒ద్రా!, హే కౌశిక బ్రాహ్మణ! = కౌశిక మహర్షి యొద్దకు బ్రాహ్మణవేషమున వచ్చిన ఓ యిం॒ద్రా! హే గౌతమ బ్రువాణ! = గౌతమ మహర్షిని అనుగ్రహింపఁ జేసికొనుటకై స్తుతించిన ఓ యిం॒ద్రా!, ఆగచ్ఛ = ఈ కర్మయందు రమ్ము.

తాత్పర్యము: సు = శోభనం, బ్రహ్మ = వేదః సు॒బ్రహ్మ. తస్మై హితః సు॒బ్రహ్మ॑ణ్యః = ఇన్ద్రః. 'ఓమ్' అనునది

సంబోధనార్థకము. 'హే సుబ్రహ్మణ్య!' అని అర్థము. ఈ 'సుబ్రహ్మణ్యోమ్' అను పదము ఆదరార్థము మూఁడు మాఱు లభిహిత మైనది. ఇంద్రుని గుణములను చెప్పునట్టి 'ఇన్ద్ర హరివ' ఇత్యాది పదములు స్తుతించుటకై సంబుద్ధ్యంతములుగా ప్రయుక్తము లైనవి. పరమైశ్వర్య యుక్తుఁడని ఇంద్ర శబ్దమున కర్థము. శుక్ల కృష్ణ పక్ష దేవతలు ఇంద్రాశ్వత్వమును పొంది హరి శబ్దముచే చెప్పఁబడుచున్నారు. హరి నామకౌ అశ్వౌ అస్య విద్యేతే ఇతి హరివాన్. తస్య సంబోధనమ్ హరివ. మేధాతిథి నామకుఁడైన ఒక ఋషి కణ్వుని పుత్రుఁడు. తత్సంబంధిన్ హే మేష రూప!. అనఁగా. ఇంద్రుఁడు మేషమై మేధాతిథి యను కణ్వపుత్రుని హరించెనను గాథ 'మేధాతిథేః మేష' అను పదముల వలన తెలియుచున్నది.

వృషణశ్వస్య మేనే. ఇది సంబుద్ధ్యంతము. వృషణశ్వుఁడను ముని యొక్క కుమార్తెను ఆక్రమించిన యింద్రా! అని యర్థము. గౌరావస్కన్దిన్. ఇంద్రుఁడు గౌరమృగముగనై యజ్ఞమునందు వచ్చి సోమరసమును త్రాగి ఆ యజ్ఞమును నాశనము చేసినవాఁడని యర్థము. అహల్యాయై జార! ఇంద్రుఁడు గౌతమ భార్యయైన అహల్యకు జారుఁడను కథ పురాణ ప్రసిద్ధము (జారుఁడు = వ్యభిచరించునట్టి పురుషుఁడు). కౌశిక బ్రాహ్మణ! ఇంద్రుఁడు బ్రాహ్మణ వేషమున కౌశిక మహర్షి సమీపమునకు వచ్చెనను నర్థము దీని వలన తెలియుచున్నది. గౌతమ బ్రువాణ! ఇంద్రుఁడు గౌతమ మహర్షిని అనుగ్రహింపఁ జేసికొనుటకై స్తుతించెను (పలికెను). అటువంటి విశేషణములతో కూడియున్న ఇంద్రా! ఈ కర్మయందు రమ్ము. అని అన్వయము. ఈ ఋక్కు నుచ్చరించుచు ఒక యిష్టక నుపధానము చేయవలెను.

9. ఋక్కు. అరుణాశ్వా ఇహాऽऽగతాః । వసవః పృథివిక్షితః ।
అష్టౌ దిగ్వాససోऽగ్నయః । అగ్నిశ్చ జాతవేదాశ్చేత్యేతే, ఇతి ॥

అర్థము: అరుణాశ్వాః = అరుణ వర్ణ యుక్తములైన యశ్వములు కలిగినవారును, వసవః = నివాస హేతువులును, పృథివిక్షితాః = భూమియందు ఉన్నవారును, దిగ్వాససః = దిక్కులు వస్త్రములుగా గలవారును నగు, అగ్నిశ్చ జాతవేదాశ్చ ఇతి = అగ్నియు, జాతవేదుఁడు అనెడి, ఏతే అష్టౌ అగ్నయః = ఈ ఎనమండుగురు అగ్నులు, ఇహ = ఈ కర్మయందు, ఆగతాః = వచ్చిరి.

తాత్పర్యము: నవమానువాకమునందు "అగ్నిశ్చ జాతవేదాశ్చ" అను మంత్రము నందు చెప్పఁబడిన ఎనమండుగురు అగ్నులు ఈ కర్మయందు వచ్చిరి. 'అగ్ని' 'జాతవేదుఁడు' ఇత్యాదులు ఎవిమిది అగ్నిమూర్తుల యొక్క నామధేయములు. ఈ యగ్నులు నివాస హేతువులు. పృథివియందు ఉన్నవారు. దిక్కులు వీరికి వస్త్రములు. ఈ ఋక్కుతో కూడ నాలుగు ఋక్కులచే ఇష్టకల నుపధానము చేయవలెను. ఇది ప్రథమ ఋక్కు.

10. ఋక్కు. తామ్రాశ్వాస్తామ్రరథాः । తామ్రవర్ణాస్తథాऽసితాः ।
దణ్డహస్తాः ఖాదద్గతः । ఇతో రుద్రాः పరాం గతాः ।
ఉక్తగ్ం స్థానం ప్రమాణం చ పుర ఇత, ఇతి ॥

అర్థము: తామ్రాశ్వాः = తామ్ర వర్ణముతోఁ గూడిన అశ్వములు కలవారును, తామ్ర రథాः = తామ్ర వర్ణముతోఁ గూడిన రథములు కలవారును, తామ్రవర్ణాः = స్వయముగ తామ్ర వర్ణము కలవారును, అసితాः = కొంచెమైనను శ్వేతవర్ణము లేనివారును, దణ్డ హస్తాः = గదాపాణులును, ఖాదద్గతः = భక్షించునట్టి దంతములు కలవారునగు, రుద్రాः = రుద్రులు, ఇతः పరామ్ = ఈ పృథివీ రూప స్థానముకంటె ఉత్కృష్టమైన దివిని గూర్చి, గతాः = వెళ్లిరి. (ఏవం విధాः హే రుద్రాः = ఇటువంటి ఓ రుద్రులారా!) స్థానమ్ = మీ యొక్క స్థానము, ఉక్తమ్ = చెప్పఁబడినది. (శాస్త్రములందు ప్రసిద్ధ మైనది). ప్రమాణం చ = ఆ స్థానము యొక్క ప్రమాణమును (ఇయత్తా నిశ్చయము కూడ), ఉక్తమ్. తస్మాత్ = ఆ కారణము వలన, పురः = మీ యొక్క పట్టణములను గూర్చి, ఇత = వెళ్లుఁడు.

తాత్పర్యము: తామ్రము = ఎఱుపు. రుద్రులు ఈ పృథివి కంటె ఉత్కృష్టమైన దివికి వెళ్లినారు. (దివిని పొందినారు). వారి యశ్వములు, రథములును తామ్ర వర్ణము కలవి. స్వయముగ వారు కూడ తామ్ర వర్ణము కలవారు. గదా పాణులు. భక్షించుటకు సమర్థములైన దంతములు కలవారు. ఇటువంటి ఓ రుద్రులారా! మీ స్థానము శాస్త్రప్రసిద్ధ మైనది. ప్రమాణము (ఇయత్తా నిశ్చయము) కూడ శాస్త్ర ప్రసిద్ధము. కావున మీ పురములకు వెళ్లుఁడు. ఇది ద్వితీయ ఋక్కు.

11. ఋక్కు. బృహస్పతిశ్చ సవితా చ । విశ్వరూపై రిహాऽऽగతామ్ ।
రథేనోదకవర్త్మనా । అప్పుషా ఇతి తద్వయోః, ఇతి ॥

అర్థము: అప్పుషా = ఉదకములకు ప్రేరకులైన, బృహస్పతిశ్చ = బృహస్పతియు, సవితా చ = సవితృ దేవుఁడును, విశ్వరూపైः = నానావిధ రూపములు గల అశ్వములతో, ఉదక వర్త్మనా = ఉదకమునకు వలె మార్గము కల, రథేన = రథముచే, ఇహ = ఈ కర్మయందు, ఆగతామ్ (ఆగచ్ఛతామ్) = వత్తురు గాక. ఇతి ఈ చెప్పఁబడిన విధముగ, ద్వయోः = బృహస్పతి సవితృదేవతలయొక్క, తత్ = ఆ స్వరూపము, ఉక్తమ్ = శాస్త్రప్రసిద్ధమైనది.

తాత్పర్యము: ఉదక ప్రేరకులైన బృహస్పతి సవితృ దేవత లుభయులు నానా విధ రూపములు గల అశ్వములతో అంతరిక్ష మార్గము గల రథముచే ఈ కర్మయందు వత్తురు గాక. ఆ బృహస్పతి సవితృ దేవతల యొక్క స్వరూపము ఈ చెప్పఁబడిన విధముగ శాస్త్ర ప్రసిద్ధ మైనది. ఇది తృతీయ ఋక్కు. ఈ విధముగ మూఁడు మంత్రములు చెప్పఁబడినవి. నాల్గవ మంత్రము మున్ముందు చెప్పఁబడును.

12. బ్రాహ్మణము. ఉక్తో వేషో వాసాగ్ంసి చ। కాలావయవానా మితః ప్రతీచ్యా।

వాసాత్యా ఇత్యశ్వినోః। కోన్తరిక్షే శబ్దం కరోతీతి । వాసిష్ఠో

రౌహిణో మీమాగ్ంసాం చక్రే। తస్యైషా భవతి, ఇతి ॥

అర్థము: కాలావయవానామ్ = కాలావయవములైన వసంతాది ఋతువులకు, ఇతః ప్రతీచ్యా = ఈ అనువాకము కంటె పూర్వము అతీతములైన "సాకఞ్జానామ్" ఇత్యాద్యనువాకము లందు, వేషః = ఆకార విశేషము, ఉక్తః = చెప్పఁబడినది. వాసాంసి చ = వస్త్రములు కూడ, ఉక్తాని = చెప్పఁబడినవి. వాసాత్యా ఇతి = "వాసాత్యా చిత్రా" అను మంత్రము చేత, అశ్వినోః = అశ్వినీ దేవతల యొక్క, వేషః = ఆకార విశేషము, ఉక్తః = చెప్పఁబడినది. వాసిష్ఠః = వసిష్ఠ గోత్రోత్పన్నుఁడైన, రౌహిణః = రోహిణాశ్వ మునియొక్క కుమారుఁడు, 'అన్తరిక్షే = ఆకాశమునందు, కః = ఏ పురుషుఁడు, శబ్దం కరోతీతి = ధ్వని చేయుచున్నాఁడని', మీమాంసాం చక్రే = విచారణ చేసెను. తస్య = ఆ విచారమునకు, ఏషా = ఈ చెప్పఁబడఁబోవు ఋక్కు, భవతి = ఉంటున్నది.

తాత్పర్యము: కాలావయవములైన వసంతాది ఋతువుల యొక్క ఆకార విశేషము. ఈ అనువాకమునకు పూర్వము అతీతములైన "సాకఞ్జానామ్" ఇత్యాద్యనువాకములందు "ఋతుర్ఋతువా మద్యమావాః । వినవాదాభిధావః । షష్టిశ్చ త్రిశంకా వల్గాః" ఇత్యాది మంత్రములచే (తృతీయానువాకమునందు) చెప్పఁబడినది. "సారాగవస్త్రైర్వరదక్షః।వసన్తో వసుభిః సహ" ఇత్యాది మంత్రములచే (తృతీయానువాకమునందు) ఆ ఋతువుల యొక్క వస్త్రములు కూడ చెప్పఁబడినవి. అశ్వినీ దేవతలయొక్క ఆకార విశేషము "వాసాత్యా చిత్రా జగతో నిధానా" ఇత్యాది మంత్రములచే (దశమానువాకమునందు) చెప్పఁబడినది. (ఈ బ్రాహ్మణము సంనిహిత మంత్రోప యుక్తము కాదు కాని, "ఉక్తం స్థానమ్" ఇత్యాది వచనముచే బుద్ధిస్థమైన అర్థమును ప్రసంగ వశమున బ్రాహ్మణము చెప్పుచున్నది. ఇఁక ముందు చెప్పఁబడఁబోవు చతుర్థ మంత్రోదాహరణార్థము "వాసిష్ఠో రౌహిణః" ఇత్యాదికము చెప్పఁబడుచున్నది.)

వసిష్ఠ గోత్రోత్పన్నుఁడైన రోహిణాశ్వ నామక ముని యొక్క కుమారుఁడు ఆకాశమునందు ఒకానొక ధ్వనిని విని విస్మయము చెంది 'ఆకాశమున ఎవఁడు ధ్వని చేయుచున్నాఁడు? అంతరిక్షమునఁ జూడఁగా ఒక్క పురుషుఁడు కూడ కనఁబడుట లేదు. ఈ ధ్వని మాత్రము భేరీ నినాదము కంటెను అధిక మైనదిగా వినఁబడుచున్నది' అని విచారణ సలిపెను. ఆ విచారము యొక్క నిర్ణయమును తెలుపునట్టి ఋక్కు ఒకటి ఇచట చెప్పఁబడఁ బోవుచున్నది.

13. ఋక్కు. వాశ్రేవ విద్యుదితి, ఇతి ॥

అర్థము: వాశ్రేవ = వాసన శీలమైన గోవువలె, విద్యుత్ = సూర్య తేజో రూప మేఘవర్తినియైన విద్యుత్తు, మిమాతి = ఈ శబ్దమును నిర్మించుచున్నది. ఇతి = అను ఈ ఋక్కు, రౌహిణుని విచార నిర్ణయమును చేసినదని యర్థము.

తాత్పర్యము: "వాశ్రేవ విద్యున్మిమాతి" అను మంత్రము "అగ్నినా రయిమశ్నవత్" అను అనువాకమునందు వ్యాఖ్యానించఁబడినది. గోవులు వాసనచేత "గావః పశ్యన్తి గన్ధేన" అనిన విధముగ వస్తువును నిర్ణయించువట్టివి. కనుక వాసన శీలమైన గోవు తన వత్సమును గూర్చి శబ్దము చేయు విధముగ సూర్య తేజో రూప మేఘవర్తినియైన ఈ విద్యుత్తు శబ్దమును కలిగించుచున్నదని రౌహిణుఁడు నిర్ణయించెనని యర్థము. ఇది ఆ ఋక్కు యొక్క ప్రతీకము.

14. ఋక్కు. బ్రహ్మణ ఉదరణమసి। బ్రహ్మణ ఉదీరణమసి। బ్రహ్మణ

ఆస్తరణమసి। బ్రహ్మణ ఉపస్తరణమసి (గ), ఇతి ॥

ధృశ్యతే చ మైనే పరాం గతాశ్చక్రే షట్చ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ప్రథమ ప్రపాఠకే ద్వాదశోఽనువాకః ॥ ౧౨ ॥

అర్థము: (హే ఇష్టకే! = ఓ యిష్టకా!, త్వమ్ = నీవు), బ్రహ్మణః = హిరణ్యగర్భునకు, ఉదరణమ్ = లోభ రాహిత్య హేతువవు, అసి = అగుచున్నావు. బ్రహ్మణః, ఉదీరణమ్ = గుణాంతరములచే ఇతరముల కంటె ఆధిక్య హేతువువు, అసి. బ్రహ్మణః, ఆస్తరణమ్ = ఆసనము, అసి. బ్రహ్మణః, ఉపస్తరణమ్ = ఆచ్ఛాదనము, అసి.

తాత్పర్యము: ఓ యిష్టకా! నీవు హిరణ్యగర్భునకు ఉదీరణత్వ హేతువవు, ఉదీర్ణత్వ హేతువవు, ఆసనము, ఆచ్ఛాదనము కూడ నగుచున్నావు. ఉదీరణత్వము = లోభ రాహిత్యము. ఉదీర్ణత్వము = గుణాంతరములచే ఇతరముల కంటె ఆధిక్యము. ఇందు నాలుగు మంత్రములు కలవు. ఈ నాలుగు మంత్రములచే బ్రహ్మసదన నామకములైన నాలుగు ఇష్టకలను ఉపధానము చేయవలెను.

ద్వాదశానువాకము సమాప్తము.

* * * * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ప్రథమ ప్రపాఠకే త్రయోదశోఽనువాకః ।

1. ఋక్కు. అష్టయోనీ వసుష్టపుత్రామ్ । అష్టపత్నీ మిమాం మహీమ్ ।
అహం వేద న మే మృత్యుః । న చామృత్యురఘూకహరత్, ఇతి ॥

అర్థము: అష్టయోనిమ్ = మూల ప్రకృతి సహిత మహదహంకార పంచ తన్మాత్ర రూపములైన తత్త్వములు కారణములుగాఁ గలదియు, అష్టపుత్రామ్ = వక్ష్యమాణ మిత్రావరుణాద్యష్ట పుత్రులు కలదియు, అష్టపత్నీమ్ = ఇంద్రాద్యష్ట దిక్పాలకులు పాలకులుగాఁ గలదియునగు, ఇమాం మహీమ్ = ఈ పృథివిని, అహమ్ = మంత్రద్రష్టనైన నేను, వేద = తెలిసికొనుచున్నాను. అతః = ఈ కారణము వలన, మే = నాకు, మృత్యుః = మృత్యువు, న = లేదు. చ = మఱియు, అమృత్యుః = అపమృత్యువు, అఘూ(ని) = పాపములను (దుఃఖములను), న అహరత్ = సంపాదించదు.

తాత్పర్యము: ఈ పృథివికి మూల ప్రకృతి సహిత పంచ తన్మాత్ర రూపములైన తత్త్వములు కారణములు. వక్ష్యమాణ మిత్రావరుణాదులు ఎనమండుగురు ఈ పృథివికి పుత్రులు. అష్టదిక్కులందు ఉన్నటువంటి ఇంద్రాదులు ఎనమండుగురు ఈ పృథివికి పాలకులు. ఇటువంటి గుణములతో కూడియున్న పృథివిని మంత్రద్రష్టనైన నేను తెలిసికొనుచున్నాను. జ్ఞాన ప్రభావముచే నాకు మృత్యువు లేదు. కనుక ముక్తుఁడనే (అమృతుఁడనే) కాఁగలను. మఱియు ఈ జ్ఞాన ప్రభావము వలననే అపమృత్యువు నాకు పాపములను అవఁగా దుఃఖములను కలుగఁజేయదు. పరమ మృత్యువుకంటె అన్యమైనది అపమృత్యువని యర్థము. ఈ ఋక్కుతోఁ గూడ ఎనిమిది ఋక్కులచే దిశ్యా నామకములైన ఇష్టకల నుపధానము చేయవలెను. ఇది ప్రథమ ఋక్కు.

2,3. ఋక్కులు. అష్టయోన్యష్టపుత్రమ్ । అష్టపదిద మన్తరిక్షమ్ । అహం
వేద న మే మృత్యుః । న చామృత్యురఘూకహరత్ అష్టయోనీ । మష్ట
పుత్రామ్ । అష్టపత్నీ మమూం దివమ్ (ం) । అహం వేద న మే మృత్యుః ।
న చామృత్యురఘూకహరత్, ఇతి ॥

2. అర్థము: అష్టయోని, అష్టపుత్రమ్, అష్టవత్ (అష్టపతి) = ఎనమండుగురు ఇంద్రాదులు పాలకులుగాఁ గలదియునగు, ఇదమ్, అన్తరిక్షమ్, అహమ్, వేద. మే, మృత్యుః, న చ, అమృత్యుః, అఘూ (ని), న అహరత్. అర్థమును 1వ ఋక్కునందు వలెవే గ్రహించవలెను.

తాత్పర్యము: తాత్పర్యము పూర్వము వలెనే గ్రహించఁదగినది. 1వ ఋక్కునందు మహీమ్ అని యున్నది. ఆ స్థానమున ఇచట అన్తరిక్షమ్ అని యున్నది.

3. అర్థము: అష్టయోనీమ్, అష్టపుత్రామ్, అష్టపత్నీమ్, అమూం దివమ్ = దివిని, అహమ్, వేద. మే, మృత్యుః, న చ, అమృత్యుః, అఘూ(ని), న అహరత్. అర్థము పూర్వము వలెనే గ్రాహ్యము.

తాత్పర్యము: తాత్పర్యము పూర్వమువలె గ్రాహ్యము.

4,5. ఋక్కులు. సుత్రామాణం మహీమూషు, ఇతి ॥

అర్థ/తాత్పర్యము: "సుత్రామాణం పృథివీద్యామ్" ఇది యొక మంత్రము. "మహీమూషు మాతరమ్" ఇది మఱియొక మంత్రము. "సుత్రామాణమ్" అనునది మొదటి మంత్రమునకు, "మహీమూషు" అనునది రెండవ మంత్రమునకును ప్రతీకములు. ఈ రెండు మంత్రములు "వైశ్వానరో న ఊత్యా" అను అనువాకము నందు వ్యాఖ్యాతములు.

6. ఋక్కు. అదితిర్ద్యౌ రదితి రన్తరిక్షమ్ । అదితిర్మాతా స పితా
స పుత్రః । విశ్వే దేవా అదితిః పఞ్చ జనాః । అదితి ర్జాత
మదితి ర్జనిత్వమ్, ఇతి ॥

అర్థము: అదితిః = అదితి శబ్ద వాచ్యయైన దేవత, ద్యౌః = ద్యు లోక స్వరూపిణి. అదితిః, అన్తరిక్షమ్ = అంతరిక్ష లోక స్వరూపిణి. అదితిః, మాతా = పృథివీలోక స్వరూపిణి. సః = ఆ లోకత్రయ స్వరూప దేవతా విశేషము, పితా = సర్వ జగత్తునకు తండ్రి. సః, పుత్రః = పుత్రుఁడు కూడ. విశ్వే దేవాః = సర్వ దేవతలు పఞ్చజనాః = నిషాద జాతితోఁ గూడ పంచ సంఖ్యాక జాతులకు చెందిన బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రులును, అదితిః = అదితియే. జాతమ్ = పూర్వ ముత్పన్నమైన జగత్తు, అదితిః = అదితియే. జనిత్వమ్ = జనన రూప వ్యాపారము కూడ, అదితిః = అదితియే.

తాత్పర్యము: అదితి శబ్ద వాచ్య దేవత పృథివ్యంతరిక్ష ద్యులోక స్వరూపిణి. కనుక అదితి నామకమైన లోకత్రయాత్మికాంశ దేవతా విశేషము సర్వ జగత్తునకు తండ్రియు పుత్రుఁడు కూడ. సర్వ దేవతలు, నిషాద జాతితోఁ కూడ పంచ సంఖ్యాక జాతులకు చెందిన బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రులును అదితియే. పూర్వము ఉత్పన్నమైన జగత్తు, జనన రూప వ్యాపారము కూడ అదితియే. ఇచట అదితి శబ్ద వాచ్యయైన దేవత సర్వాత్మకముగ స్తుతించఁబడినది. ఇది షష్ఠ ఋక్కు.

7. ఋక్కు. అ॒ష్టౌ పు॒త్రాసో॒ అది॑తేః । యే జా॒తాస్త॒న్వః॑ పరి॑ ।

దే॒వాం౽ ఉప॑ప్రై॒ త్సప్త॒భిః (౨) । ప॒రా॒ మా॒ర్తా॒ణ్డ మాస్య॑త్, ఇతి ॥

అర్థము: అదితేః = అదితి దేవతకు, అష్టౌ పుత్రాసః = ఎనమండుగురు పుత్రులు, (విద్యన్తే = ఉంటున్నారు). యే = ఏ పుత్రులు, తన్వః = శరీరము యొక్క, పరి = ఉపరి భాగమున, జాతాః = పుట్టిరో, (ఔరసులని అర్థము). తేషామ్ = వారిలో, సప్తభిః = ఏడుగురు కుమారులతోఁ గూడ, దేవాన్ ఉపప్రైత్ = దేవతల సమీపమును పొందినది. మార్తాణ్డమ్ = అష్టమ పుత్రుఁడైన మార్తాండుని (ఆదిత్యుని), పరాస్యత్ = పరిత్యజించెను.

తాత్పర్యము: అదితి దేవతలకు ఔరసులైన ఎనమండుగురు కుమారులు కలరు. ఆమె ఆ పుత్రులలో ఎనిమిదవ పుత్రుఁడైన మార్తాండుని పరిత్యజించి మిగిలిన ఏడుగురు పుత్రులతోఁ గూడ దేవ లోకమునకు వెళ్లినది. ఇది సప్తమ ఋక్కు.

8. ఋక్కు. స॒ప్తభిః॑ పు॒త్రై రది॑తిః । ఉప॒ప్రైత్పూర్వ్య॑ం యుగ॑మ్ ।

ప్ర॒జాయై॑ మృ॒త్యవే॑ త॑త్ । ప॒రా॒ మా॒ర్తా॒ణ్డ మాభ॑ర॒దితి॑, ఇతి ॥

అర్థము: అదితిః = అదితి దైవత, సప్తభిః పుత్రైః = నిమిత్త మాత్రులైన ఏడుగురు పుత్రులచే తదుత్పాదనమునకై పూర్వ్యం యుగమ్ = వారి ఉత్పత్తికి పూర్వ కాలీనమైన పతి సంయోగమును, ప్రజాయై = ప్రజోత్పత్తి కొఱకు, ఉపప్రైత్ = ప్రీతి పూర్వకముగ పొందెను, మార్తాణ్డమ్ = మార్తాండ నామకుఁడైన అష్టమ పుత్రుని, పరాభరదితి యత్ = పరిత్యజించిన దనునది యేది కలదో, తత్ = అది, మృత్యవే = మృత్యువు కొఱకు (మృత్యువు నిమిత్తము), భవతి = అగుచున్నది.

తాత్పర్యము: ఈ ఋక్కునందు అదితి సప్త పుత్రులను స్వీకరించుట యందును, మార్తాండుని పరిత్యజించుట యందును గల కారణము చెప్పఁబడుచున్నది. ఈ యదితి దేవి సప్తపుత్రుల నిమిత్తమై వారి ఉత్పత్తికి పూర్వము ప్రజోత్పత్తి కొఱకు పతి సంయోగమును ప్రీతి పూర్వకముగ పొందినది. ఈ సప్త పుత్రులు పుట్టినయనంతరము తద్ద్వారా ప్రజావృద్ధి కలుగునని తలఁచి వారితోఁ గూడ దేవలోకమునకు వెళ్లినది. మార్తాండుఁ డనెడి అష్టమ పుత్రుని పరిత్యజించుట మృత్యువు నిమిత్తమే కాని ప్రజావృద్ధికి కాదు. మార్తాండుఁ డనఁగా ఆదిత్యుఁడు. ఆ యాదిత్యుఁడు అండభేదముచే పుట్టుచున్నాఁడు. మృతమ్ అణ్డం యదీయ జన్మనా స మార్తాణ్డః అని వ్యుత్పత్తి. "మృతేఽణ్డే జాయతే యస్మాత్మార్తాణ్డః స ఉదాహృతః" అని స్మృతి. కనుక ఈ మార్తాండుఁడు మృత్యుప్రీతి కొఱకే పుట్టుచున్నాఁడు కాని అభివృద్ధి కొఱకు కాదని తత్పరిత్యాగము యుక్తమే అగును. ఇది అష్టమ ఋక్కు. మంత్ర సమాప్తిని సూచించుటకై ఇతి శబ్దము ఆమ్నాత మైనది. ఇది యష్టమ ఋక్కు.

9. బ్రాహ్మణము. తా ననుక్ర॑మిష్యా॒మః, ఇతి ఇతి ॥

అర్థము: తాన్ = ఆ యష్టపుత్రులను, అనుక్రమిష్యామః = అనుక్రమముగ చెప్పఁ బోవుచున్నాము (చెప్పఁగలము).

తాత్పర్యము: 'అష్టపుత్రామ్' అని పూర్వము సూచించఁబడిన అష్ట పుత్రులను వెంటనే క్రమముగ చెప్పఁబోవు చున్నాము.

10. ఋక్కు. మిత్రశ్చ వరుణశ్చ । ధాతా చార్యమా చ ।

అగ్ంశశ్చ భగశ్చ । ఇన్ద్రశ్చ వివస్వాగ్ంశ్చేత్యేతే, ఇతి ॥

అర్థము: మిత్రః చ = మిత్ర నామకుఁడును, వరుణః చ = వరుణ నామకుఁడును, ధాతా చ = ధాత నామకుఁడును, అర్యమా చ = అర్యమ నామకుఁడును, అంశః చ = అంశ నామకుఁడును, భగః చ = భగ నామకుఁడును, ఇన్ద్రః చ = ఇంద్ర నామకుఁడును, వివస్వాన్ చ = వివస్వన్నామకుఁడును, ఇతి = అనెడి, ఏతే = వీరు, (అష్టౌ పుత్రాః = అష్ట పుత్రులుగా, ఉక్తాః = చెప్పఁబడిరి.)

తాత్పర్యము: మిత్ర వరుణాదులు ఎనమండుగురు అదితి దేవియొక్క పుత్రులు. మిత్రాది నామములే మంత్రములు. ఇవి యెనిమిది. ఈ యెనిమిది మంత్రములచేత ఇష్టకల నుపధానము చేయవలెను. ఉదా:- " మిత్ర స్తయా దేవతయాఽఙ్గిరస్వద్ధ్రువా సీద" అని యీ విధముగ ఎనిమిది ఉపధాన మంత్రములను చెప్పి ఎనిమిది యిష్టకల నుపధానము చేయవలెను.

11. ఋక్కు. హి॒ర॒ణ్య॒గ॒ర్భో హ॒గ్ం॒సః శు॑చి॒షత్ । బ్రహ్మ॑జజ్ఞానం తదిత్ప॒దమితి॑, ఇతి ॥

వివరణము: "హిరణ్యగర్భః" అను మంత్రము "ఊర్ధ్వా అస్య" అనెడి అనువాకమునందు వ్యాఖ్యానించఁబడినది. "హగ్ంసః శుచిషత్" అను మంత్రము "ఇన్ద్రస్య వజ్రోఽసి" అనెడి అనువాకమునందు వ్యాఖ్యానించఁ బడినది. "బ్రహ్మజజ్ఞానమ్" అను మంత్రము "అభ్యస్థాద్విశ్వా" అనెడి అనువాకమునందు వ్యాఖ్యానించఁ బడినది. "తదిత్పదమ్" అను మంత్రము "ఉదస్తాప్సీత్సవితా" అనెడి అనువాకము నందు వ్యాఖ్యానించఁ బడినది. వీనిలో "హిరణ్యగర్భః" అను మంత్రము హిరణ్మయ పురుషోపధానార్థము. "హగ్ంసః శుచిషత్" అను మంత్రము పుష్కర పర్ణోపధానార్థము. "బ్రహ్మ జజ్ఞానమ్" అను మంత్రము రుక్మోపధానార్థము. "తదిత్పదమ్" అను మంత్రము కూర్మోపధానార్థము. ఈ నాలుగు మంత్రములచేతను వరుసగా హిరణ్మయ పురుష, పుష్కరపర్ణ, రుక్మ, కూర్మములను ఉపధానము చేయవలెను. ఈ అభిప్రాయముతోనే కల్పసూత్రమునందు "పుష్కరపర్ణం రుక్మం హిరణ్మయం పురుషం కూర్మమ్" అని చెప్పఁబడినది. ఋక్కు నందలి ఇతి శబ్దము ప్రతీక సమాప్త్యర్థము ప్రయుక్తమైనది. "హిరణ్య గర్భః" ఇత్యాదులు ఆ యా మంత్రములకు ప్రతీకములు.

12. బ్రాహ్మణము. గర్భః ప్రాజాపత్యః । అథ పురుషః సప్తపురుషః (౩), ఇతి ॥

అమూం దివగ్ం సప్తభిరేతే చత్వారి చ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ప్రథమ ప్రపాఠకే త్రయోదశోఽనువాకః ॥ ౧౩ ॥

అర్థము: ప్రాజాపత్యః గర్భః = ప్రాజాపత్య రూప గర్భము, (ఉక్తః = 'హిరణ్యగర్భః' అను మంత్రమునందు చెప్పఁబడినది). అథ = అనంతరము, ఉత్తరానువాకముచేత, సప్తపురుషః = కింకర స్థానీయులైన నక్షత్ర, మాస, అర్ధమాస, ఋతు, సంవత్సర, అహో, రాత్రాఖ్యులైన సప్తపురుషులు గల, ఆదిత్యః = ఆదిత్యుఁడు, ప్రతిపాద్యతే = ప్రతిపాదింపఁబడుచున్నాఁడు.

తాత్పర్యము: ప్రజాపతేః అయం ప్రాజాపత్యః. ప్రాజాపత్య రూప గర్భము పూర్వము చెప్పఁబడినది. ఇఁక ఉత్తరానువాకముచే ఆదిత్యుఁడు ప్రతిపాదించఁ బడుచున్నాఁడు. ఆ యాదిత్యుఁడు కింకర స్థానీయులైన ఏడుగురు పురుషులు కలవాఁడు. ఆ యేడుగురు నక్షత్రాదులు. పస్త పురుషాః = కింకర స్థానీయాః నక్షత్ర మాసార్ధమాసర్తు సంవత్సరాహోరాత్రాఖ్యాః యస్యాసౌ సప్తపురుషః.

త్రయోదశానువాకము సమాప్తము.

* * * * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ప్రథమ ప్రపాఠకే చతుర్దశోఽనువాకః ।

1. మంత్రము. యోఽసౌ తపన్నుదేతి । స సర్వేషాం భూతానాం ప్రాణానాదా

యోదేతి । మా మే ప్రజాయా మా పశూనామ్ । మా మమ ప్రాణానా

దాయోదగాఃఇతి ॥

అర్థము: యఃఅసౌ = ఏ యీ యాదిత్యుఁడు, తపన్ = తపింపఁజేయుచు, ఉదేతి = ప్రాతఃకాలమునందు ఉదయించుచున్నాఁడో, సః = ఆ యాదిత్యుఁడు, సర్వేషాం భూతానామ్ = సర్వ ప్రాణులయొక్క, ప్రాణాన్ = ప్రాణములను ఆదాయ = తీసికొని, ఉదేతి = ఉదయించుచున్నాఁడు. హే ఆదిత్య = ఓ యాదిత్యుఁడా!, మే = నా యొక్క, ప్రజాయాఃప్రజ యొక్క, ప్రాణాన్ = ప్రాణములను, ఆదాయ = తీసికొని, మా ఉదగాఃఉదయించకుము. మే, పశూనామ్ = పశువుల యొక్క, ప్రాణాన్, ఆదాయ, మా ఉదగాఃమమ = నా యొక్క, ప్రాణాన్, ఆదాయ, మా ఉదగాఃమమ.

తాత్పర్యము: ఆదిత్యుఁడు ప్రాతఃకాలమునందు తూర్పు దిక్కున నుదయించు చున్నాఁడనఁగా ఆ సూర్యోదయ సమయమునకు పూర్వ దినము సమాప్త మగుటవలన ప్రాణులకు ఒక దినము మాత్రము ఆయువు క్షీణించుచున్నది. అందువలన ఓ ఆదిత్యా! నా ప్రజల యొక్కయు, పశువుల యొక్కయు, నా యొక్కయు ప్రాణములను తీసికొని ఉదయించ వలదని నిన్ను అర్థించుచున్నాను. అనఁగా ప్రాణాపహార హేతువైన ఆయుఃక్షయమును చేయకుమని యర్థము. ఈ యనువాకమునకు ఇష్టకోపధానము నందు వినియోగము లేకపోవుటవలన ఇందు కనఁబడుచున్న లింగము ననుసరించి ఆయుష్కాముఁడు ఈ అనువాక మంత్రములచే నాదిత్యుని ప్రార్థించవలెను. ఈ యనువాకమునందు ఇది ప్రథమ మంత్రము.

2. మంత్రము. అసౌ యోఽస్తమేతి । స సర్వేషాం భూతానాం ప్రాణా నాదాయా

స్త మేతి । మా మే ప్రజాయా మా పశూనామ్ । మా మమ ప్రాణా నా

దాయాస్తం గాఃఇతి ॥

అర్థము: యఃఅసౌ = ఏ ఈ ఆదిత్యుఁడు, అస్తమ్ ఏతి = సాయంకాలమున అస్తమయమును పొందుచున్నాఁడో, సః = ఆ యాదిత్యుఁడు, సర్వేషాం భూతానామ్ = సర్వ ప్రాణులయొక్క, ప్రాణాన్ = ప్రాణములను, ఆదాయ = తీసికొని, అస్తమ్ ఏతి = అస్తమించుచున్నాఁడు. హే ఆదిత్య! = ఓ యాదిత్యుఁడా!, మే = నా యొక్క, ప్రజాయాఃప్రజ యొక్క, ప్రాణాన్ = ప్రాణములను, ఆదాయ = తీసికొని, అస్తం మా గాఃఅస్తమయమును పొందకుము. మే, పశూనామ్, ప్రాణాన్, ఆదాయ, అస్తం మా గాఃమమ = నా యొక్క, ప్రాణాన్, ఆదాయ, అస్తం మా గాఃమమ.

తాత్పర్యము: సూర్యుడు సాయంకాలమున అస్తమించుచున్నాడనగా - ఒక అహస్సును సమాప్తము చేసి తావన్మాత్రము ఆయువును క్షీణింపఁజేయుచున్నాడు. అందువలన ఓ సూర్యదేవా! నా ప్రజ యొక్కయు, పశువుల యొక్కయు, నా యొక్కయు ప్రాణములను తీసికొని అస్తమించకుము. ప్రాణాపహార హేతువైన ఆయుఃక్షయమును చేయకుమని యర్థము. ఇది ద్వితీయ మంత్రము.

3. మంత్రము. అసౌ య ఆపూర్యతి । స సర్వేషాం భూతానాం ప్రాణై రాపూర్యతి (౮) ।
మా మే ప్రజాయా మా పశూనామ్ । మా మమ ప్రాణై రాపూరిష్మాఁ, ఇతి ॥

అర్థము: యఃఅసౌ = ఏ యీ సూర్యుడు, ఆపూర్యతి = రశ్ములచే పూరించఁబడుచున్నాడో, సఃఆ సూర్యుడు, సర్వేషాం భూతానామ్ = సర్వ ప్రాణుల యొక్క, ప్రాణైఃప్రాణములచే, ఆపూర్యతే = అంతటను పూరించఁబడుచున్నాడు. హే ఆదిత్య!, మే, ప్రజాయాఃప్రాణైఃమా ఆపూరిష్మాఃపూరించఁబడకుము. పశూనామ్, ప్రాణైఃమా ఆపూరిష్మాఃమమ, ప్రాణైఃమా ఆపూరిష్మాఃమమ, ప్రాణైఃమా ఆపూరిష్మాఃమమ

అర్థము: ఇమే, మాసాశ్చ, అర్ధమాసాశ్చ, ప్రవర్తన్తే తే సర్వే = ఆ మాసములు, అర్ధమాసములు, అన్నియు, సర్వేషాం భూతానామ్, ప్రాణైః, అప ప్రసర్పన్తి, చ, ఉత్సర్పన్తి చ. హే మాసాः!, హే అర్ధమాసాः!, మే, ప్రజాయాः, ప్రాణైः, మా అప ప్రసృపత. మా ఉత్సృపత. పశూనామ్, ప్రాణైः, మా అప ప్రసృపత. మా ఉత్సృపత. మమ, ప్రాణైः, మా అప ప్రసృపత. మా ఉత్సృపత. ఈ మంత్రమునకు అర్థమును నక్షత్ర మంత్రమువందువలె తెలిసికొన వలెను. ఇచట అన్వయ క్రమము మాత్రము చూపఁబడినది.

ఇమే, ఋతవః, ప్రవర్తన్తే, తే సర్వే = ఆ ఋతువులన్నియు, సర్వేషాం భూతానామ్, ప్రాణైः, అప ప్రసర్పన్తి, చ, ఉత్సర్పన్తి చ. హే ఋతవः!, మే, ప్రజాయాः, ప్రాణైः, మా అప ప్రసృపత. మా ఉత్సృపత. పశూనామ్, ప్రాణైः, మా అప ప్రసృపత. మా ఉత్సృపత. మమ, ప్రాణైः, మా అప ప్రసృపత. మా ఉత్సృపత. ప్రతిపదార్థము పూర్వవత్తు.

తాత్పర్యము: ఈ మాసార్ధమాస మంత్రమునకును, ఋతు మంత్రమునకును తాత్పర్యము నక్షత్ర మంత్ర తాత్పర్యము వలెనే గ్రహించఁదగినది. ఇవి షష్ఠ సప్తమ మంత్రములు.

8. మంత్రము. అయగ్ం సంవత్సరः। సర్వేషాం భూతానాం ప్రాణైరప ప్రస
ర్పతి చోత్సర్పతి చ (౭)। మా మే ప్రజాయా మా పశూనామ్।
మా మమ ప్రాణైరప ప్రసృప మోత్సృప, ఇతి ॥

అర్థ/తాత్పర్యములు: అర్థమును, తాత్పర్యమును కూడ పూర్వమంత్రమునందువలె గ్రహించవలెను. ఇచట సంవత్సర శబ్దము ఏకవచనాంతముగా నుండుటవలన ప్రసర్ప, ఉత్సర్ప అని ఏకవచనము ప్రయుక్త మైనది. ఇది అష్టమ మంత్రము.

9,10. మంత్రములు. ఇదమహः। సర్వేషాం భూతానాం ప్రాణైరప ప్రసర్పతి చోత్సర్ప
తి చ। మా మే ప్రజాయా మా పశూనామ్। మా మమ ప్రాణైరప ప్రసృప
మోత్సృప। ఇయగ్ం రాత్రిः। సర్వేషాం భూతానాం ప్రాణైరప ప్రసర్ప
తి చోత్సర్పతి చ। మా మే ప్రజాయా మా పశూనామ్। మా మమ
ప్రాణైరప ప్రసృప మోత్సృప, ఇతి ॥

అర్థ/తాత్పర్యములు: ఇదమ్ అహः = ఈ అహస్సు, సర్వేషాం భూతానామ్, ప్రాణైः, అప ప్రసర్పతి = అవగత తేజస్సు కలదై ప్రవర్తించుచున్నది. శేషము సంవత్సర వాక్యమువలె గ్రహించఁదగినది.

ఇయం రాత్రిः = ఈ రాత్రి, సర్వేషాం భూతానామ్, ప్రాణైः, అప ప్రసర్పతి = అపగత జ్యోతిస్సు కలదై ప్రవర్తించుచున్నది. శేషము పూర్వము వలె గ్రహించఁదగినది.

11. మంత్రము. ఓం భూర్భువः స్వः, ఇతి ॥

అర్థము: ఓమ్ = ఓమ్ అను ప్రణవముచే ప్రతిపాద్యుఁడైన పరమాత్మ, భూः భువः స్వः = భూలోక భువర్లోక సువర్లోక స్వరూపుఁడు.

తాత్పర్యము: ప్రణవ ప్రతిపాద్యుఁడైన పరమాత్మ లోకత్రయ స్వరూపుఁడని యర్థము.

12. మంత్రము. ఏతద్వో మిథునం మా/నో మిథునగ్ం రీధ్వమ్, (౮) ఇతి ॥

ప్రాణైరాపూర్యతి మోత్సృపత చోత్సర్పతి చ మోత్సృప ద్వే చ ॥
ఉదేత్యస్తమేత్యాపూర్యత్యపక్షీయత్యమూని నక్షత్రాణీమే మాసా ఇమ ఋత
వోకయగ్ం సంవత్సర ఇదమహరియగ్ం రాత్రిర్దశ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ప్రథమ ప్రపాఠకే చతుర్దశోనువాకः ॥ ౧౪ ॥

అర్థము: నక్షత్ర మాసార్ధమాసర్తు సంవత్సరాహోరాత్ర రూపాः హే సప్త పురుషాः! = నక్షత్ర మాస అర్ధమాస ఋతు సంవత్సర అహో రాత్ర రూపులైన ఓ సప్త పురుషులారా!, ఏతత్ = ప్రణవ ప్రతిపాద్య పరమాత్మ రూపుఁడైన ఈ యాదిత్యునితోఁ గూడ నుండుట, వः = మీ యొక్క, మిథునమ్ = ఉపకార్యోపకారక లక్షణమైన సంబంధము. (ఏతస్య ధ్యానేన = ఈ మిథునము యొక్క, ధ్యానముచే,) నः = మాయొక్కయు, మిథునమ్ = స్త్రీ పుంస లక్షణమైన సంబంధమును, మా రీధ్వమ్ = హింసితముగా చేయకుఁడు.

తాత్పర్యము: నక్షత్రములు, మాసములు, అర్ధమాసములు, ఋతువులు, సంవత్సరము, అహస్సు, రాత్రి అను ఈ సప్త సంఖ్యాకములు సప్త పురుషులుగా ఇచట చెప్పఁబడినవి. అటువంటి ఓ సప్త పురుషులారా! మీరు ప్రణవ ప్రతిపాద్య పరమాత్మ రూపుఁడైన యాదిత్యునితోఁ గూడ నుండుట యనునది మీ యొక్క ఉపకార్యోపకారక లక్షణమైన సంబంధము. ఈ మీ మిథునమును ధ్యానము చేయుటచేత మా యొక్క స్త్రీ పుంస లక్షణమైన సంబంధమును హింసింపకుఁడు. (ఈ యనువాకము నందలి 5, 6, 7, 8, 9, 10 మంత్రములలోని పదములన్నియు నొకవిధముగానే యున్నవి. కర్తృవాచకములైన నక్షత్రాణి, మాసార్ధమాసాः, ఋతవः, సంవత్సరः, అహः, రాత్రిः అను పదములు మాత్రము విభిన్నములుగా నున్నవి. అందువలన 6వ మంత్రము నుండి 10వ మంత్రము వరకుఁ గల మంత్రములకు మఱల ప్రతిపదార్థ తాత్పర్యములను వ్రాయలేదు. సర్వము సుగమము).

చతుర్దశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ప్రథమ ప్రపాఠకే పఞ్చదశోఽనువాకః ।

1. బ్రాహ్మణము. అథాకస్య దిత్యస్యాష్టపురుషస్య, ఇతి ॥

అర్థము: అథ = అనంతరము, అష్టపురుషస్య = అష్టవిధ పురుషుఁడుగా ఉన్నటువంటి, ఆదిత్యస్య = ఆదిత్యుని సంబంధములైన, (మన్త్రైః = మంత్రములచే, ఇష్టకాః = ఇష్టకలను, ఉపదధ్యాత్ = ఉపధానము చేయవలెను).

తాత్పర్యము: "అష్టయోనిమ్" అను అనువాకము నందలి మంత్రములచే ఇష్టకోపధానము చేసిన యనంతరము వస్వాద్యష్టపురుష రూపమున ఉన్నటువంటి ఆదిత్యునకు సంబంధించిన మంత్రములచే ఇష్టకల నుపధానము చేయవలెను. "వసూనాం రుద్రాణా మిత్యష్టావుత్తరతః" అను కల్ప సూత్రముచే సూచింపఁ బడిన విషయము సంగ్రహ రూపమైన ఈ బ్రాహ్మణ వాక్యముచే తెలియఁజేయఁబడినది. ఇది విధివాక్యము.

2. మంత్రము. వసూనా మాదిత్యానాగ్ం స్థానే స్వతేజసా భూని, ఇతి ॥

అర్థము: వసూనామ్ = అష్టవసువుల రూపమున అవతరించిన, ఆదిత్యానామ్ = ఆదిత్యమూర్తి విశేషముల యొక్క, స్థానే = స్థానమునందు, (తిష్ఠన్ = ఉండుచు, అహమ్ = నేను), స్వతేజసా = స్వకీయ తేజస్సుతో, భూని = భాసమానుఁడనై యుందును (భాసింతును).

తాత్పర్యము: పూర్వము ఋతుప్రకరణము నందు (తృతీయానువాకమునందు) "వసన్తో వసుభిః సహ", "శుక్లవాసా రుద్రగణః" ఇత్యాదికముచే నిర్దేశించఁబడిన రుద్రాదు లందలు ఆదిత్యుని యొక్క అవతార విశేషములే. వారు ఇచట క్రమముగ నిర్దేశించఁ బడుచున్నారు. అష్ట వసువుల రూపమున నవతరించిన ఆదిత్యమూర్తి విశేషముల స్థానమునందు నేను ఉండుచు వారి యనుగ్రహముచే లభ్యమైన స్వకీయ తేజస్సుతో భాసింతును (ప్రకాశింతును). ఇది ప్రథమ మంత్రము.

3. మంత్రము. రుద్రాణా మాదిత్యానాగ్ం స్థానే స్వతేజసా భూని, ఇతి ॥

అర్థము: రుద్రాణామ్ ఆదిత్యానామ్ = ఏకాదశ రుద్రుల రూపమున అవతరించిన ఆదిత్య మూర్తి విశేషముల యొక్క, స్థానే = స్థానమునందు, తిష్ఠన్ = ఉండుచు, అహమ్ = నేను, స్వతేజసా = స్వకీయ తేజస్సుచే, భూని = భాసించుచున్నవాఁడనై ఉందును.

తాత్పర్యము: ఏకాదశ రుద్రుల రూపమున నవతరించిన ఆదిత్య మూర్తి విశేషముల యొక్క స్థానమునందు నేను ఉండుచు వారి యనుగ్రహముచే లభ్యమైన స్వీయ తేజస్సుతో భాసించుచున్న వాఁడనై యుందును. ఇది ద్వితీయ మంత్రము.

4. మంత్రము. ఆదిత్యానా మాదిత్యానాగ్ం స్థానే స్వతేజసా భూని, ఇతి ॥

అర్థము: ఆదిత్యానామ్ = ద్వాదశాదిత్య రూపమున నవతరించిన, ఆదిత్యానామ్ = పరమాత్మ రూపుఁడైన ఆదిత్యుని యొక్క మూర్తి విశేషముల యొక్క, స్థానే = స్థానమునందు, తిష్ఠన్ = ఉండుచు, అహమ్ = నేను, స్వతేజసా = స్వకీయ తేజస్సుతో, భూని = భాసించుచుందును.

తాత్పర్యము: ద్వాదశాదిత్య రూపమున అవతీర్ణములైన పరమాత్మ రూపుఁడైన ఆదిత్యునియొక్క మూర్తి విశేషముల స్థానమునందు నేను ఉండుచు వారి ప్రసాదముచే లభ్యమైన స్వకీయ తేజస్సుతో భాసించుచుందును. ఇది తృతీయ మంత్రము.

5. మంత్రము. సతాగ్ం సత్యానామ్ । ఆదిత్యానాగ్ం స్థానే స్వతేజసా భూని, ఇతి ॥

అర్థము: సత్యానామ్ = సత్యవాదులైన, సతామ్ = సత్పురుషుల రూపమున అవతీర్ణములైన, ఆదిత్యానామ్ = ఆదిత్య మూర్తి విశేషముల యొక్క, స్థానే = స్థానమునందు, తిష్ఠన్ = ఉండుచు, అహమ్ = నేను, స్వతేజసా = స్వకీయ తేజస్సుతో, భూని = భాసించుచుందును.

తాత్పర్యము: సత్పురుషులు నిజావతారముచే సర్వలోకములందు మంచి ప్రతిపత్తి కలవారైన మహర్షులు. వారు సర్వదా సత్యవాదులుగా నుందురు. అట్టి సత్పురుషులైన మహర్షుల రూపమున అవతీర్ణములైన ఆదిత్య మూర్తి విశేషముల యొక్క స్థానమునందు నేను ఉండుచు తదనుగ్రహముచే లభ్యమైన స్వకీయ తేజస్సుతో భాసించుచుందును. ఇతి చతుర్థ మంత్రము.

6. మంత్రము. అభిధూన్వతా మభిష్ణతామ్ । వాతవతాం మరుతామ్ ।

ఆదిత్యానాగ్ం స్థానే స్వతేజసా భూని, ఇతి ॥

అర్థము: అభిధూన్వతామ్ = అంతటను వృష్టిబలమును చలింపఁజేయునవియు, అభిష్ణతామ్ = అభిముఖముగ బాటపారులమ కొట్టునవియు, వాతవతామ్ = తీవ్ర వాయు యుక్తములునగు, మరుతామ్ = మరుద్గణముల రూపమున అవతీర్ణములైన, ఆదిత్యానామ్ = ఆదిత్య మూర్తుల యొక్క, స్థానే = స్థానమునందు, తిష్ఠన్ = ఉండుచు, అహమ్ = నేను, స్వతేజసా = స్వకీయ తేజస్సుతే, భూని = భాసించుచుందును.

తాత్పర్యము: పెనుగాలులతో కూడియుండిన మరుద్గణములు వృష్టి జలమును ఇటునటు చలింపఁ జేయుచుండును. మఱియు మార్గమునఁ బోవుచున్న మనుష్యులను అభిముఖముగ కొట్టుచుండును. అట్టి మరుద్గణములు ఆదిత్య మూర్తి విశేషములే. అటువంటి ఆదిత్య మూర్తి విశేషముల స్థానమునందు నేను ఉండుచు తదనుగ్రహముచే లభ్యమైన స్వకీయ తేజస్సుతో ప్రకాశించుచుందును. ఇది పంచమ మంత్రము. "అభిధూన్వన్తోఽభిష్ణన్తః" ఇత్యాదికముచే మరుద్గణములు పూర్వము చెప్పఁబడినవి.

7. మంత్రము. ఋభూణా మాదిత్యానాగ్ం । స్థానే స్వతేజ॑సా భ్రాని, ఇతి ॥

అర్థము: ఋభూణామ్ = ఋభు నామక దేవతల రూపమున అవతీర్ణములైన, ఆదిత్యానామ్ = ఆదిత్య మూర్తి విశేషముల యొక్క, స్థానే = స్థానమునందు, తిష్ఠన్ = ఉండుచు, అహమ్ = నేను, స్వతేజసా = స్వకీయ తేజస్సుతో, భాని = భాసించుచుందును.

తాత్పర్యము: దేవతలలో ఋభువు లనెడి దేవతలు కలరు. "ఋభూణాం తన్నిబోధత" అను చోట చెప్పఁబడిన ఆ ఋభు దేవతలు ఆదిత్యావతార విశేషములే. నేను వారి యొక్క స్థానమునందు ఉండుచు తదనుగ్రహ లభ్యమైన స్వకీయ తేజస్సుతో భాసించుచుందును. ఇది షష్ఠ మంత్రము. ఋతేన = సత్యేన భవన్తీతి ఋభవః = సత్యముతో బుట్టినవారు దేవతలు అని వ్యుత్పత్యర్థము.

8. మంత్రము. విశ్వేషాం దేవానామ్ । ఆదిత్యానాగ్ం స్థానే స్వతేజ॑సా భ్రాని, ఇతి ॥

అర్థము: విశ్వేషాం దేవానామ్ = విశ్వేదేవ దేవతల రూపమున అవతరించిన, ఆదిత్యానామ్ = ఆదిత్య మూర్తి విశేషముల యొక్క, స్థానే = స్థానమునందు, తిష్ఠన్ = ఉండుచు, అహమ్ = నేను, స్వతేజసా = స్వకీయ తేజస్సుతో భాని = భాసించుచుందును.

తాత్పర్యము: దేవతలలో విశ్వేదేవ దేవతలు ఒక తెగకు చెందినవారు. ఆ విశ్వేదేవ దేవతలు ఆదిత్యావతార మూర్తులలోని వారే. అట్టి యాదిత్యావతార మూర్తి విశేషముల స్థానమునందు నేను ఉండుచు తదనుగ్రహముచే లభ్యమైన స్వకీయ తేజస్సుతో భాసించుచుందును. ఇది సప్తమ మంత్రము.

9. మంత్రము. సంవత్సర॑స్య సవితుః । ఆదిత్యస్య స్థానే స్వతేజ॑సా భ్రాని, ఇతి ॥

అర్థము: సంవత్సరస్య = సంవత్సరాభిమాని దేవతా రూపమున అవతరించిన, సవితుః = ప్రేరకుఁడైన, ఆదిత్యస్య = ఆదిత్యుని యొక్క, స్థానే = స్థానమువందు, తిష్ఠన్ = ఉండుచు, అహమ్ = నేను, స్వతేజసా = స్వకీయ తేజస్సుచే, భాని = భాసమానుఁడనగుచు నుందును.

తాత్పర్యము: సంవత్సరాభిమాని దేవత ప్రేరకుఁడైన ఆదిత్యుని యొక్క అవతార విశేషమే. అట్టి ఆదిత్యుని స్థానమువందు నేను ఉండుచు తదనుగ్రహముచే లభ్యమైన స్వకీయ తేజస్సుతో భాసించుచుందును. ఇది అష్టమ మంత్రము.

10. మంత్రము. ఓం భూర్భువ॒ స్వ॑ः । రశ్మయో॑ వో మిథు॑నం మా వో॑ ॥

మిథు॑నగ్ం రీధ్వమ్ (౦) ఇతి ॥ ఋభూణా మాదిత్యానాగ్ం స్వతేజ॑సా భ్రాని షట్ చ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ప్రథమ ప్రపాఠకే పఞ్చదశోఽనువాకः ॥ ౦౫ ॥

అర్థము: ఓమ్ = ప్రణవ ప్రతిపాద్యుఁడును, భుః భువః స్వః = భూరాది లోకత్రయ స్వరూపుఁడునగు ఆదిత్యునకు సంబంధించిన, హే రశ్మయః! = ఓ రశ్ములారా!, వః = మీకు, (స్వామినా ఆదిత్యేన సహ = స్వామియగు ఆదిత్యునితోఁ గూడ), మిథునమ్ = ఉపకార్యోపకారక భావము, అస్తి = కలదు. (అతః ఈ కారణము వలన, తాదృశాः = అటువంటి, యూయమ్ = మీరు), నः = మా యొక్క మిథునమ్ = స్త్రీ పురుష లక్షణమైన మిథునమును, మా రీధ్వమ్ = హింసితము చేయవలదు.

తాత్పర్యము: ఆదిత్యుఁడు 'ఓమ్' అను ప్రణవముచే ప్రతిపాదించఁబడుచున్నాఁడు భూలోక భువర్లోక సువర్లోకాత్మక లోకత్రయ స్వరూపుఁడు. రశ్ములు ఆదిత్య సంబంధులు. అట్టి రశ్ములారా! మీకు మీ స్వామియగు ఆదిత్యునితో ఉపకార్యోపకారక భావము కలదు. కనుక అటువంటి మీరు మా యొక్క స్త్రీ పురుష లక్షణమైన మిథునమును హింసింపకుఁడు. ఈ రెండు వాక్యములు సైని చెప్పఁబడిన సర్వమంత్రములందు అనుషంజనీయములు.

పంచదశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ప్రథమ ప్రపాఠకే షోడశోఽనువాకః ।

1. మంత్రము. (1) ఆరోగస్య స్థానే స్వతేజసా భాని । (2) భ్రాజస్య స్థానే స్వతేజసా భాని । (3) పటరస్య స్థానే స్వతేజసా భాని । (4) పతఙ్గస్య స్థానే స్వతేజసా భాని । (5) స్వర్ణరస్య స్థానే స్వతేజసా భాని । (6) జ్యోతిషీమతస్య స్థానే స్వతేజసా భాని । (7) విభాసస్య స్థానే స్వతేజసా భాని । (8) కశ్యపస్య స్థానే స్వతేజసా భాని । (9) ఓం భూర్భువః స్వః । (10) అపో వో మిథునం మా నో మిథునగ్ం రీధ్వమ్ (౧), ఇతి । ఆరోగస్య దశ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ప్రథమ ప్రపాఠకే షోడశోఽనువాకః ॥ ౧౬ ॥

అర్థము: ఆరోగస్య = ఆరోగ నామక ప్రథమ సూర్యుని యొక్క, స్థానే = స్థానము నందు, తిష్ఠన్ = ఉండుచు, అహమ్ = నేను, స్వతేజసా = స్వీయ తేజస్సుతో భాని = భాసమానుఁడగుచుందును. ఆదిత్యః = సూర్యుఁడు, ఓమ్ = ప్రణవ ప్రతిపాద్యుఁడు, భూః భువః స్వః = భూర్భువస్సువరాత్మక లోకత్రయ స్వరూపుఁడును, భవతి = అగుచున్నాఁడు. తేన సహ = ఆ సూర్యునితోఁ గూడ, హే ఆపః! = ఓ యుదకములారా!, వః = మీకు, మిథునమ్ = ఉపకార్యోపకారక భావము, అస్తి = కలదు. అతః = ఈ కారణము వలన, తథావిధాః యూయమ్ = అటువంటి మీరు, నః = మా యొక్క, మిథునమ్ = స్త్రీ పురుష లక్షణమైన మిథునమును, మా రీధ్వమ్ = నశింపఁజేయకుఁడు. శేషము ఈ విధముగానే గ్రహించఁదగినది. ఈ ఎనిమిది మంత్రములచే ఎనిమిది ఇష్టకల నుపధానము చేయవలెను.

తాత్పర్యము: "ఆరోగో భ్రాజః పటరః పతఙ్గః" ఇత్యాది బుక్కుచే సప్తమానువాకమునందు మంత్ర రూపములైన ఎనిమిది సూర్యనామములు ఆమ్నాతము లైనవి. ఆ క్రమముతోడనే ఎనిమిది మంత్రాంతరములు ఇచట ఆమ్నాతము లైనవి. ఆరోగ, భ్రాజ ఇత్యాదులైన ఎనిమిది సూర్యనామములు. ఒక్కొక్క నామముతో ఒక్కొక్క మంత్రము ఆమ్నాతమైనది. ప్రతి మంత్రమునకు అంతమున 9, 10 వాక్యములను చేర్చి అర్థము చెప్పవలెను. ఉదాహరణముగా ఒక్క మంత్రమునకు అర్థము వ్రాయఁబడినది. మిగిలిన వానికి కూడ ఆ విధముగనే యర్థమును చెప్పుకొనవలెను. తాత్పర్యము స్పష్టము.

షోడశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ప్రథమ ప్రపాఠకే సప్తదశోఽనువాకః ।

1. బ్రాహ్మణము. అథ వాయో రేకాదశ పురుషస్యైకాదశ స్త్రీకస్య, ఇతి ॥

అర్థము: అథ = అనంతరము, ఏకాదశ పురుషస్య = ఏకాదశ రుద్ర మూర్తి రూపుఁడును, ఏకాదశ స్త్రీ కస్య = ఏకాదశ స్త్రీ మూర్తి రూపుఁడునగు, వాయోః = వాయువు యొక్క, (మంత్రాః ఉచ్యన్తే = మంత్రములు చెప్పఁబడుచున్నవి.)

తాత్పర్యము: ఒక్క వాయువే ఏకాదశ రుద్రమూర్తి స్వరూపుఁడుగాను, ఏకాదశ స్త్రీమూర్తి స్వరూపుఁడుగాను అవతీర్ణుఁడాయెను. అట్టి వాయువునకు సంబంధించిన మంత్రములు చెప్పఁబడుచున్నవి.

2 మంత్రము. ప్రభ్రాజమానానాగ్ం రుద్రాణాగ్ం స్థానే స్వతేజసా భాని ।

2) వ్యవదాతానాగ్ం రుద్రాణాగ్ం స్థానే స్వతేజసా భాని ।

3) వాసుకివైద్యుతానాగ్ం రుద్రాణాగ్ం స్థానే స్వతేజసా భాని ।

4) రజతానాగ్ం రుద్రాణాగ్ం స్థానే స్వతేజసా భాని ।

5) వరుషాణాగ్ం రుద్రాణాగ్ం స్థానే స్వతేజసా భాని ।

6) శ్యామానాగ్ం రుద్రాణాగ్ం స్థానే స్వతేజసా భాని । (7) కపిలానాగ్ం రుద్రాణాగ్ం స్థానే స్వతేజసా భాని । (8) అతిలోహితానాగ్ం రుద్రాణాగ్ం స్థానే స్వతేజసా భాని । (9) ఊర్ధ్వానాగ్ం రుద్రాణాగ్ం స్థానే స్వతేజసా భాని (౧) (10 అవపతన్తానాగ్ం రుద్రాణాగ్ం స్థానే స్వతేజసా భాని । (11) వైద్యుతానాగ్ం రుద్రాణాగ్ం స్థానే స్వతేజసా భాని । (12) ప్రభ్రాజమానీనాగ్ం రుద్రాణీనాగ్ం స్థానే స్వతేజసా భాని । (13) వ్యవదాతీనాగ్ం రుద్రాణీనాగ్ం స్థానే స్వతేజసా భాని । (14) వాసుకివైద్యుతీనాగ్ం రుద్రాణీనాగ్ం స్థానే స్వతేజసా భాని (15) రజతా।

నాగ్ం రుద్రాణీనాగ్ం స్థానే స్వతేజ॑సా భూ॒ని । (16) పరుషాణాగ్ం రుద్రాణీనాగ్ం స్థానే స్వతేజ॑సా భూ॒ని । (17) శ్యామావాగ్ం రుద్రాణీనాగ్ం స్థానే స్వతేజ॑సా భూ॒ని । (18) కపిలానాగ్ం రుద్రాణీనాగ్ం స్థానే స్వతేజ॑సా భూ॒ని । (19) అతిలోహితీనాగ్ం రుద్రాణీనాగ్ం స్థానే స్వతేజ॑సా భూ॒ని । (20) ఊర్ధ్వా నాగ్ం రుద్రాణీనాగ్ం స్థానే స్వతేజ॑సా భూ॒ని । (21) అవపతన్తీనాగ్ం రుద్రాణీ నాగ్ం స్థానే స్వతేజ॑సా భూ॒ని । (22) వైద్యుతీనాగ్ం రుద్రాణీనాగ్ం స్థానే స్వతేజ॑సా భూ॒ని । (23) ఓం భూర్భువ॒ స్సు॑వ॒ః । (24) రూపాణి వో మిథునం మా నో మిథు॑నగ్ం రీధ్వమ్ (౨), ఇతి ॥

ఊర్ధ్వానాగ్ం రుద్రాణాగ్ం స్థానే స్వతేజ॑సా భూ॒న్యతిలోహితీనాగ్ం రుద్రాణీ నాగ్ం స్థానే స్వతేజ॑సా భూ॒ని పఞ్చ॑ చ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ప్రథమ ప్రపాఠకే సప్తదశోఽనువాకః ॥ ౧౭ ॥

అర్థము: ప్ర॒భ్రాజమానానామ్ = ప్ర॒భ్రాజ నామక వాయు సంబంధులైన, రు॒ద్రాణామ్ = రు॒ద్ర మూర్తి విశేషముల యొక్క, స్థానే = స్థానమునందు, తిష్ఠన్ = ఉండుచు, అహమ్ = నేను, స్వతేజసా = స్వకీయ తేజస్సుతో, భూని = భాసమానుఁడనై యుందును. (వాయుః = వాయువు) ఓమ్ = ప్ర॒ణవ ప్ర॒తిపాద్యుఁడు, భూ॒ భువ॒ స్సు॑వ॒ః = భూ ర్భువ స్సువరాత్మక లోక॒త్రయ స్వరూపుఁడు కూడ. హే రూపాణి! = ఓ స్త్రీ పురుష విశేషములారా!, నః = మీకు, మిథునమ్ = మిథునమ్ (యత్ = ఏది, అస్తి = కలదో, త॒త్ప్రసాదాత్ = ఆ మిథునము యొక్క, అను॒గ్రహము వలన), నః = మా యొక్క, మిథునమ్ = మిథునము, మా రీధ్వమ్ = హింసితము కాకుండుఁగాక.

తాత్పర్యము: ప్ర॒భ్రాజ నామక వాయు సంబంధియైన రు॒ద్రవిశేషమునకు అనేక మూర్తి విశేషములు కలవు. కనుక 'ప్ర॒భ్రాజమానానామ్' అని బహువచనము ప్ర॒యుక్త మైనది. అట్టి రు॒ద్ర మూర్తుల స్థానమునందు నేను ఉండుచు వారి యను॒గ్రహము వలన లభ్యమగు స్వకీయ తేజస్సుతో భాసమానుఁడనై యుందును. వాయువు ప్ర॒ణవ ప్ర॒తిపాద్యుఁడు. భూరాది లోక॒త్రయ రూపుఁడు కూడ. ఓ స్త్రీ పురుష విశేషములారా! మీ మిథునము యొక్క అను॒గ్రహమువలన మా మిథునము హింసింపఁబడకుండుఁగాక. ఇచట ఒకటవ మంత్రముతో

23, 24 వాక్యములను చేర్చి అర్థము చెప్పఁబడినది. ఈ విధముగానే "వ్యవదాతానామ్" ఇత్యాది మంత్రములకు కూడ 23, 24 వాక్యములను చేర్చి అర్థము చెప్పుకొనవలెను. ప్ర॒భ్రాజమాన వ్యవదాత ఇత్యాదికములు వాయు నామములు. ఆ వాయువులు రు॒ద్ర రూపులుగా వర్ణించఁబడినారు. ఇచట మొదటి పదునొకండు పురుష మూర్తులున్ను పిమ్మట పదునొకండు స్త్రీ మూర్తులును చెప్పఁబడినవి. కనుకనే "ప్ర॒భ్రాజమానీనామ్", "రు॒ద్రాణీనామ్" అని స్త్రీ లింగ నిర్దేశము చేయఁబడినది. ఈ యిరువది రెండు మంత్రములచే ఇష్టకోపధానము చేయవలెను.

సప్తదశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ప్రథమ ప్రపాఠకేఽష్టాదశోఽనువాకః ।

1. బ్రాహ్మణము. అథాగ్నే రష్టపురుషస్య, ఇతి ॥

అర్థము: అథ = పూర్వోక్త వాయు సంబంధి ద్వివిధైకాదశ రుద్ర మంత్రానంతరము, అష్టపురుషస్య = అష్ట మూర్తి విశేషములు గల అగ్నికి సంబంధించిన, (మన్త్రాః = మంత్రములు, ఉచ్యన్తే = చెప్పఁబడుచున్నవి).

తాత్పర్యము: అష్టౌ = అష్ట సంఖ్యాకాః పురుషాః = మూర్తి విశేషాః యస్యాగ్నేః సః అగ్నిః అష్టపురుషః = ఎనిమిది మూర్తులు కల అగ్నియని యర్థము. నవమానువాకము నందు "అగ్నిశ్చ జాతవేదాశ్చ" ఇత్యాది మంత్రముచే అగ్ని జాతవేదనుఁడు ఇత్యాదులైన ఎనిమిది అగ్ని నామములు చెప్పఁబడినవి. ఆ యెనిమిదియు అగ్ని యొక్క ఎనిమిది మూర్తి విశేషములు. పూర్వము వాయు సంబంధి ద్వివిధైకాదశ రుద్ర మంత్రములు చెప్పఁబడినవి. తదనంతరము అష్టపురుషుఁడైన అగ్నికి సంబంధించిన మంత్రములు ఇఁక చెప్పఁబడుచున్నవి.

2. మంత్రము. అగ్నేః పూర్వదిశ్యస్య స్థానే స్వతేజసా భూని । (2) జాతవేదస

ఉపదిశ్యస్య స్థానే స్వతేజసా భూని । (3) సహోజసో దక్షిణ దిశ్యస్య స్థానే స్వతేజసా భూని । (4) అజిరాప్రభవ ఉపదిశ్యస్య స్థానే స్వతేజసా భూని । (5) వైశ్వానరస్యాపరదిశ్యస్య స్థానే స్వతేజసా భూని । (6) వర్యాపన ఉప దిశ్యస్య స్థానే స్వతేజసా భూని । (7) పజ్రిరాధన ఉదగ్దిశ్యస్య స్థానే స్వతేజ సా భూని । (8) విసర్పిణ ఉపదిశ్యస్య స్థానే స్వతేజసా భూని । (9) ఓం భూ ర్భువః స్వః । దిశో వో మిథువం మా నో మిథునగ్ం రీధ్వమ్ (౧), ఇతి ॥ స్వరేకం చ ॥

ఏతద్రశ్మయ ఆపో రూపాణి దిశః పఞ్చ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ప్రథమ ప్రపాఠకేఽష్టాదశోఽనువాకః ॥ ౧౮ ॥

అర్థము: (1) పూర్వదిశ్యస్య = తూర్పుదిక్కున ఉన్నటువంటి, అగ్నేః = అగ్ని నామక మూర్తి విశేషము యొక్క, స్థానే = స్థానమునందు, తిష్ఠన్ = ఉండుచు, అహమ్ = నేను, స్వతేజసా = స్వకీయ తేజస్సుతో, భూని = భాసమానుఁడ నగుచుందును. (9) అగ్నిః = అగ్ని, ఓమ్ = ప్రణవ ప్రతిపాద్యుఁడు. భూః భువః స్వః = భూర్భువస్సువరాత్మక లోకత్రయ రూపుఁడు కూడ. (10) హే దిశః! = ఓ దిక్కులారా!, వః = మీకు, అగ్నినా స్వామినా సహ = స్వామియగు అగ్నితోఁ గూడ, మిథునమ్ = ఉపకార్యోపకారక భావము, అస్తి = కలదు. నః = మా యొక్క, మిథునమ్ = స్త్రీ పురుష లక్షణమైన మిథునము, మా రీధ్వమ్ = హింసింపఁబడని దగుఁగాక. పూర్వా దిక్ = ప్రాచీ దిక్. తస్యాం భవః = పూర్వ దిశ్యః. ఉపదిక్ = ఆగ్నేయీ దిక్. తస్యాం భవః = ఉపదిశ్యః.

తాత్పర్యము: (1) తూర్పు దిక్కున ఉన్న అగ్ని నామక మూర్తి యొక్క స్థానమునందు ఉండుచు నేను ఆ అగ్నిమూర్తి యొక్క అనుగ్రహముచే లబ్ధమైన స్వకీయ తేజస్సుతో భాసించుచుందును. అగ్ని ప్రణవ ప్రతిపాద్యుఁడు, భూరాది లోకత్రయ రూపుఁడు కూడ. ఓ దిక్కులారా! స్వామియగు అగ్నితో మీకు ఉపకార్యోపకారక భావము కలదు. కావున మీ యనుగ్రహము వలన మా స్త్రీ పురుష లక్షణమైన మిథునము హింసితము కాకుండుఁగాక.

(2) ఆగ్నేయి యైన ఉపదిక్కునందు ఉన్న జాతవేదో నామక మూర్తి యొక్క స్థానమునందు ఉండుచు నేను తదనుగ్రహము వలన లబ్ధమైన స్వకీయ తేజస్సుతో భాసించుచుందును. జాతవేదో నామకుఁడైన యగ్ని ప్రణవ ప్రతిపాద్యుఁడు, భూరాది లోకత్రయ రూపుఁడు కూడ. ఓ దిక్కులారా! స్వామియగు జాతవేదో నామక మూర్తితో మీకు ఉపకార్యోపకారక భావము కలదు. కావున మీ యనుగ్రహము వలన మా స్త్రీ పురుష లక్షణమైన మిథునము హింసితము కాకుండుఁగాక.

ఈ విధముగ ఇచట దక్షిణాది దిక్కులందు ఉన్నటువంటి సహోజసాది మూర్తుల విషయమునకు, నైర్ఋతాదులైన ఉపదిక్కులందు ఉన్నటువంటి అజిరాప్రభ్వాది మూర్తుల విషయమునను అర్థ తాత్పర్యములను గ్రహించవలెను. 9, 10 వాక్యములు ప్రతిమంత్రముతోడను అనుసంధానము చేసి సమన్వయించు కొనవలెను. 'అగ్ని' 'జాతవేద' ఇత్యాదు లెనిమిదియు అగ్ని మూర్తి విశేషములు. కనుకనే అగ్ని అష్ట పురుషుఁడని 'అథాగ్నే రష్టపురుషస్య' అను బ్రాహ్మణము చెప్పినది. "ఓం భూర్భువః స్వః" ఇత్యాదికము అంతటను యజమానాభి మంత్రణ మంత్రముగ గ్రహించవచ్చును గూడ.

అష్టాదశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ప్రథమ ప్రపాఠకే ఏకోనవింశోఽనువాకః ।

1. మంత్రము. దక్షిణ పూర్వస్యాం దిశి విసర్పీ నరకః । తస్మాన్నః పరిపాహి, ఇతి ॥

అర్థము: దక్షిణ పూర్వస్యాం దిశి = దక్షిణ దిక్కునకు, తూర్పు దిక్కునకు మధ్యమమునఁ గల ఆగ్నేయి దిక్కునందు, విసర్పీ నరకః = విసర్పి నామక నరకము, (విద్యతే = ఉంటున్నది. హే ఇష్టకే! = ఓ యిష్టకా!,) తస్మాత్ = ఆ నరకము నుండి, నః = మమ్ము, పరిపాహి = అంతటను పాలించుము. విదిధమ్ = వేదనాతిశయాత్ ఇతస్తతః సర్పతీతి (జన్తుర్యత్రేతి) విసర్పీ = బాధాతిశయము వలన ప్రాణి యిచట ఇటునటు కదలుచుండునని అర్థము.

తాత్పర్యము: ఓ యిష్టకా! ప్రాగ్దక్షిణ దిక్కుల నడిమిని విసర్పి యనెడి నరకము కలదు. ఆ నరకమునుండి మమ్ము అంతటను పాలించుము. ఈ మంత్రముతోఁ గూడ వాలుగు మంత్రములచే నిష్టకల నుపధానము చేయవలెను. ఈ యిష్టకలు నరకవతు లనఁబడును. ఇది ప్రథమ మంత్రము.

2. మంత్రము. దక్షిణాపరస్యాం దిశ్యవిసర్పీ నరకః । తస్మాన్నః పరిపాహి, ఇతి ॥

అర్థము: దక్షిణాపరస్యాం దిశి = నైర్ఋతి దిక్కునందు, అవిసర్పీ నరకః = అవిసర్పి యను నరకము, (అస్తి = కలదు. హే ఇష్టకే! = ఓ యిష్టకా!,) తస్మాత్ = ఆ నరకము నుండి, నః = మమ్ము, పరిపాహి = అంతటను పాలించుము.

తాత్పర్యము: ఓ యిష్టకా! నైర్ఋతి దిక్కునందు అవిసర్పి యను నరకము కలదు. ఆ దిక్కు నుండి మమ్ము అంతటను పాలించుము. విసర్పితుమపి న క్షమతే (జన్తుర్యత్రేతి) అవిసర్పీ. బాధ అధికముగ నుండుటచే ఈ నరకమునందు ప్రాణి ఇటునటు కదలుటకు సమర్థుఁడు కాఁడు కనుక ఈ నరకము అవిసర్పి యని వ్యుత్పత్త్యర్థము. ఇది ద్వితీయ మంత్రము.

3. మంత్రము. ఉత్తర పూర్వస్యాం దిశి విషాదీ నరకః । తస్మాన్నః పరిపాహి, ఇతి ॥

అర్థము: ఉత్తర పూర్వస్యాం దిశి = ఉత్తర ప్రాక్ దిక్కులకు మధ్యమమునఁ గల ఈశాన్య దిక్కునందు, విషాదీ నరకః = విషాది యను నరకము, (విద్యతే = ఉంటున్నది. హే ఇష్టకే! = ఓ యిష్టకా!), తస్మాత్ = ఆ నరకము నుండి, నః = మమ్ము, పరిపాహి = అంతటను పాలించుము.

తాత్పర్యము: పూర్వోత్తర దిక్కుల నడిమిని గల ఈశాన్య దిక్కునందు విషాది యను నరకము కలదు. ఓ యిష్టకా! ఆ నరకమునుండి మమ్ము పాలించుము. కిమర్థ మస్మాభిః పాపం కృతమ్? ఇతి జన్తవః అత్ర విషాదం కుర్వన్తి.

తస్మాదయం విషాదీ = ఈ నరకమునందు ప్రాణులు మేము ఎందుకై పాపమును చేసితిమి? అని దుఃఖించుచుందురు కనుక ఈ నరకము విషాది యనఁబడుచున్నది. ఇది తృతీయ మంత్రము.

4. మంత్రము. ఉత్తరాపరస్యాం దిశ్యవిషాదీ నరకః । తస్మాన్నః పరిపాహి, ఇతి ॥

అర్థము: ఉత్తరాపరస్యాం దిశి = పశ్చిమోత్తర దిక్కుల మధ్యమమునఁ గల వాయవ్య దిక్కునందు, అవిషాదీ = అవిషాది నామకమైన, నరకః = నరకము, (విద్యతే హే ఇష్టకే!,) తస్మాత్ = ఆ నరకము నుండి, నః = మమ్ము, పరిపాహి = అంతటను రక్షించుము.

తాత్పర్యము: వాయవ్య దిక్కునందు అవిషాది యను నరకము కలదు. ఓ యిష్టకా! ఆ నరకమునుండి మమ్ము అంతటను పాలించుము. దుఃఖాతిశయాత్ జన్తవః విషాదమపి కర్తుం న క్షమన్తే తస్మాదయమ్ అవిషాదీ = ఇచట దుఃఖమతిశయముగ నుండుట వలన ఆ (దుఃఖమును) విషాదమును గూడ చేయుటకు ప్రాణులు అసమర్థులు కనుక ఇది అవిషాది యనఁ బడుచున్నది. ఇది చతుర్థ మంత్రము.

5. మంత్రము. అయస్మిన్నస్త్ర వాసవా ఇన్ద్రియాణి శతక్రతవిత్యేతే (ఁ), ఇతి ॥

దక్షిణ పూర్వస్యాం నవ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ప్రథమ ప్రపాఠకే ఏకోనవింశోఽనువాకః ॥ ౧౯ ॥

అర్థము: "అయస్మిన్నస్త్ర వాసవాఃా", "ఇన్ద్రియాణి శతక్రతో" ఇతి ఏతే = ఈ రెండు ఋక్కులు యే స్తుః = ఏవి కలవో, తాభ్యామ్ = ఆ రెండు ఋక్కులచే, ఇష్టకే = రెండు ఇష్టకలను, ఉపదధ్యాత్ = ఉపధానము చేయవలెను.

తాత్పర్యము: ఇచట రెండు ఋక్కులయొక్క ప్రతీకములు ఆమ్నాతములైనవి. ఆ రెండు ఋక్కులచే రెండు ఇష్టకల నుపధానము చేయవలెను. ఈ రెండు ఋక్కులు "ఇన్ద్రం వో విశ్వతస్పరి" అను అనువాకము నందు వ్యాఖ్యానించఁబడినవి.

ఏకోనవింశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ప్రథమ ప్రపాఠకే వింశోఽనువాకః ।

1. మంత్రము. ఇన్ద్రఘోషా వో వసుభిః పురస్తా దుపదధతామ్ । మనో
జవసో వః పితృభి ర్దక్షిణత ఉపదధతామ్ । ప్రచేతా వో రుద్రైః
పశ్చా దుపదధతామ్ । విశ్వకర్మా వ ఆదిత్యై రుత్తరత ఉపదధతామ్ ।
త్వష్టా వో రూపై రుపరిష్టా దుపదధతామ్ । సంజ్ఞానం వః పశ్చాదితి, ఇతి ॥

అర్థము: (హే అబ్రూపాః ఇష్టకాః! = ఓ ఉదక రూపులైన ఇష్టకలారా!) వః = మిమ్ము పురస్తాత్ = పూర్వ (తూర్పు) దిక్కునందు, వసుభిః (సహితాః = (1) వసు దేవతలతోఁ గూడిన, ఇన్ద్రఘోషాః = ఇంద్ర ఘోష నామక దేవతలు, ఉపదధతామ్, (స్తామ్) (ఉపదధస్తామ్) = ఉపధానము చేయుదురు గాక. (2) పితృభిః (సహితాః) = పితృదేవతలతోఁ గూడిన, మనోజవసః = మనోజవో నామక దేవతలు, వః = మిమ్ము, దక్షిణతః = దక్షిణ దిక్కునందు, ఉపదధతామ్ = ఉపధానము చేయుదురు గాక. (3) ప్రచేతాః = వరుణ దేవుఁడు, రుద్రైః (సహితః) = రుద్రులతోఁ గూడినవాఁడై, వః = మిమ్ము, పశ్చాత్ = పశ్చిమ దిక్కునందు, ఉపదధతామ్ = ఉపధానము చేయుఁగాక. (4) ఆదిత్యైః (సహితః) = ఆదిత్యులతోఁ గూడిన, విశ్వకర్మా = విశ్వకర్మ, వః = మిమ్ము, ఉత్తరతః = ఉత్తర దిక్కునందు, ఉపదధతామ్ = ఉపధానము చేయుఁగాక. (5) రూపైః (సహితః) = రూపములతోఁ గూడిన, త్వష్టా = త్వష్ట (ప్రజాపతి), వః = మిమ్ము, ఉపరిష్టాత్ = ఊర్ధ్వ దిక్కునందు, ఉపదధతామ్ = ఉపధానము చేయుఁగాక. (6) సంజ్ఞానమ్ = సమీచీన జ్ఞానయుక్త దేవతాస్వరూపము, వః = మిమ్ము, పశ్చాత్ = పశ్చిమ దిక్కునందు, ఉపదధతామ్ = ఉపధానము చేయుఁగాక.

తాత్పర్యము: ఉదక రూపములైన ఓ యిష్టకలారా! వస్వాదులతోఁ గూడిన ఇంద్ర ఘోషాది దేవతలు మిమ్ము ప్రాగాది షడ్దిక్కులందు ఉపధానము చేయుదురు గాక. ఇవి ఆఱు మంత్రములు. వీనిచే ఉదక రూపములైన ఇష్టకల నుపధానము చేయవలెను. షష్ఠ మంత్రములోని ఇతి శబ్దము 'పశ్చాదుపదధతామ్' అని 'ఉపదధతామ్' అను క్రియాపదమును సూచించుటకై ప్రయుక్త మైనది. "త్వష్టా రూపాణి వి కురుతే" = త్వష్ట ప్రజాపతి గర్భస్థ పిండమునకు రూపమును చేయువాఁడు కనుక రూపములతోఁ గూడిన త్వష్ట యని చెప్పఁబడినది. ఈ యిష్టకలు దిక్కులందు ఉపధానము చేయఁబడునవి కావున ఇవి దిశ్య నామకములైనవి.

2. మంత్రము. ఆదిత్యః సర్వోఽగ్నిః పృథివ్యామ్ । వాయు రన్తరిక్షే । సూర్యో
దివి । చన్ద్రమా దిక్షు । నక్షత్రాణి స్వర్లోకే, ఇతి ॥

అర్థము: ఆదిత్యః = ఆదిత్య రూపుఁడైన, సర్వః అగ్నిః = సర్వాగ్నియు, పృథివ్యామ్ = పృథివియందు, (ఉపదధాతు = ఇష్టకను, ఉపధానము చేయుఁగాక). వాయుః = వాయు రూపుఁడైన సర్వాగ్నియు, అన్తరిక్షే = అంతరిక్షమునందు, ఉపదధాతు = ఇష్టక నుపధానము చేయుఁగాక. సూర్యః = సూర్య రూపుఁడైన సర్వాగ్నియు, దివి = ద్యులోకమునందు, ఉపదధాతు. చన్ద్రమాః = చంద్ర రూపుఁడైన సర్వాగ్నియు, దిక్షు = దిక్కులందు, ఉపదధాతు. నక్షత్రాణి = నక్షత్ర రూపుఁడైన సర్వాగ్నియు, స్వర్లోకే = స్వర్గలోకమునందు, ఉపదధాతు.

తాత్పర్యము: ఆదిత్యాది స్వరూపుఁడైన సర్వాగ్నియు పృథివ్యాదులందు ఇష్టకల నుపధానము చేయుఁగాక. ఇవి అయిదు మంత్రములు. ఈ ఐదు మంత్రములచేత ఉదక రూపములైన ఇష్టకల నుపధానము చేయవలెను. ఇవియు దిశ్య నామకములైన ఇష్టకలే.

3. మంత్రము. ఏవా హ్యేవ । ఏవా హ్యగ్నే । ఏవా హి వాయో । ఏవాహీన్ద్ర
ఏవా హి పూషన్ । ఏవా హి దేవాః (ఁ), ఇతి ॥
దిక్షు సప్త చ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ప్రథమ ప్రపాఠకే వింశోఽనువాకః ॥ ౨౦ ॥

అర్థము: హే ఏవ! = అయన శీలుఁడవైన ఓ ఆదిత్యా!, ఏవాః = పొందఁదగిన కోరిక లన్నియు, త్వమసి హి = నీవు అగుచున్నావు కదా!. హే అగ్నే! = ఓ అగ్నీ!, ఏవాః = పొందఁదగిన కోరిక లన్నియు, త్వమ్ అసి హి = నీవు అగుచున్నావు కదా! హే వాయో! = ఓ వాయూ!, ఏవాః, త్వమ్, అసి హి. హే ఇన్ద్ర! = ఓ యింద్రా!, ఏవాః, త్వమ్ అసి హి. హే పూషన్! = ఓ పూషదేవా!, ఏవాః, త్వమ్, అసి హి. హే దేవాః! = ఓ దేవతలారా!, ఏవాః = పొందఁదగిన కోరిక లన్నియు, యూయమ్ = మీరు, భవథ హి = అగుచున్నారు కదా!.

తాత్పర్యము: ఓ ఆదిత్యాది దేవతలారా! పొందఁదగిన కోరిక లన్నియు మీరు అగుచున్నారు కదా! హి శబ్దము ఆదిత్యాది దేవతలకుఁ గల సర్వకామ హేతుత్వ ప్రసిద్ధిని తెలియఁ జేయుచున్నది. "ఈ = గతౌ" అను ధాతువు నుండి ఏవ శబ్దము పుట్టినది. గతి యనఁగా పొందుట, గమనము అనియు నర్థము. ఏవః = గమన శీలుఁడు ఆదిత్యుఁడని యర్థము. ఏవాః = పొందదగినవి కోరికలు అని యర్థము. ఇవి ఆఱు మంత్రములు. ఈ యాఱు మంత్రములచే ఆఱు ఇష్టకల నుపధానము చేయవలెను. ఇవియు దిశ్య నామకములే.

వింశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ప్రథమ ప్రపాఠకే ఏకవింశోఽనువాకః ।

1. మంత్రము. ఆప॑ మాపా మ॒పః సర్వాః । అ॒స్మా ద॒స్మా ది॒తోఽముతః । అ॒గ్ని
ర్వా॒యుశ్చ॒ సూర్య॑శ్చ । స॒హ సం॑చస్క॒రద్ధి॑యా । (2) వా॒య్వశ్వా॑ రశ్మి॒పత
యః । మరీ॑చ్యాత్మా॒నో అదు॑హః । దే॒వీ ర్భు॑వన॒సూవ॑రీః । పు॒త్ర॒వ
త్త్వాయ॑ మే సుత । (3) మహా॑నామ్నీ ర్మ॑హామా॒నాః । మ॒హ॒సో మ॑హసః॒ స్వః (౧)
దే॒వీః ప॑ర్జన్య॒సూవ॑రీః । పు॒త్ర॒వ॒త్త్వాయ॑ మే సుత । అ॒పాశ్న॑ (శ్న్యు)ష్ణి
మ॒పా రక్షః॑ । (4) అ॒పాశ్న॑ (శ్న్యు)ష్ణిమ॒పారఘ॑మ్ । అపా॑ఘ్రా॒మప॑ చా॒వర్తి॑మ్ ॥
అప॑ దే॒వీరి॒తో హి॑త । (5) వజ్ర॑ం దే॒వీ రజీ॑తాగ్ంశ్చ । భువ॑నం దేవ॒సూవ
రీః । ఆ॒ది॒త్యా నది॑తిం దే॒వీమ్ । యోనీ॑నోర్ధ్వ ము॒దీష॑త (౨) । (6) భ॒ద్రం
కర్ణే॑భిః శృణు॒యామ॑ దేవాః । భ॒ద్రం ప॑శ్యేమా॒క్షభి॒ ర్యజ॑త్రాః । స్థి॒రై
రఙ్గై॑స్తుష్టు॒వాగ్ంస॑ స్త॒నూభిః । వ్యశే॑మ దే॒వహి॑త॒ం యదాయుః॑ । (7) స్వ॒స్తి న॒
ఇన్ద్రో॒ వృద్ధశ్ర॑వాః । స్వ॒స్తి నః॑ పూ॒షా వి॒శ్వవే॑దాః । స్వ॒స్తి న॒స్తార్క్ష్యో॒ అరిష్ట
నేమిః । స్వ॒స్తి నో॒ బృహ॒స్పతి॑ ర్దధాతు । (8) కే॒తవో॑ అరుణాసశ్చ । ఋ॒ష॒యో
వా॑తరశ॒నాః । ప్ర॒తి॒ష్ఠాగ్ం శ॒తధా॑ హి । స॒మాహి॑తాసో సహస్ర॒ధాయ॑
సమ్ । (9) శి॒వా నః॒ శంత॑మా భవన్తు । ది॒వ్యా ఆప॒ ఓష॑ధయః । సు॒మృ॒డీ॒కా
సర॑స్వతి । మా తే॒ వ్యో॑మ స॒ందృశి॑ (౩), ఇతి ॥
స్వ॑రు॒దీష॑త॒ వాత॑రశ॒నాః । షట్చ॑ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ప్రథమ ప్రపాఠకే ఏకవింశోఽనువాకః ॥ ౨౧ ॥

వేదార్థ దీపిక

అవతారిక: ఈ యనువాకమునందు తొమ్మిది మంత్రములు కలవు. వీనిలో 8వ మంత్రమును మినహాయించి మిగిలిన 8 మంత్రములు ప్రథమానువాకమునందు వ్యాఖ్యానించఁబడినవి. ఆ యెనిమిది మంత్రములు ఉపధానమునకై మఱల ఇచట ఆమ్నాతము లైనవి.

అర్థము: (8వ మంత్రము) కేతవః = కేతు నామకములును, అరుణాసః = అరుణ నామకములును, వాతరశనాశ్చ = వాతరశన నామకములునగు, ఋషయః = ఋషి సంఘములు, సమాహితాసః = అప్రమత్తము లగుచు, శతధా హి = శత సంఖ్యాక ప్రకారముచేత కూడ, ప్రతిష్ఠామ్ = స్థైర్యహేతువును, సహస్రధాయసమ్ =సహస్ర సంఖ్యాక ఫలమును ధరింపఁజేయునదియునగు, (ఇష్టకామ్ = ఇష్టకను, ఉపదధతు = ఉపధానము చేయుఁగాక).

తాత్పర్యము: కేతు, అరుణ, వాతరశన సంఘములకు చెందిన ఋషు లందఱు అప్రమత్తు లగుచు శతవిధములనైనను స్థైర్య హేతువును, సహస్ర ఫల దాయకమునగు నిష్టక నుపధానము చేయుదురు గాక. ఈ తొమ్మిది మంత్రములచే ఇష్టకల నుపధానము చేయవలెను.

ఏకవింశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ప్రథమ ప్రపాఠకే ద్వావింశోఽనువాకః ।

1. బ్రాహ్మణము. యోఽపాం పుష్పం వేద । పుష్పవా ఁ ప్రజావా ఁ పశుమా ఁ భవతి । చన్ద్రమా వా అపాం పుష్పమ్ । పుష్ప వా ఁ ప్రజావా ఁ పశుమా ఁ భవతి । య ఏవం వేద, ఇతి ॥

అవతారిక: ఈ పూర్వానువాకములందు ఉపధాన మంత్రములు తరుచుగా నభిహితము లైనవి. ఇక ముందు ఇష్టకలకు బ్రాహ్మణము చెప్పఁబడుచున్నది. అందు ప్రథమమున ఉదకములు బహువిధములుగ ప్రశంపించఁబడినవి.

అర్థము: యః = ఏ పురుషుఁడు, అపామ్ = ఉదకముల యొక్క, పుష్పమ్ = పుష్పమును, వేద = తెలిసికొను చున్నాఁడో, సః = అతఁడు, పుష్పవాన్ = చంపక వకులాది పుష్పవంతుఁడును, ప్రజావాన్ = పుత్రాది ప్రజావంతుఁడును, పశుమాన్ = గవాది పశుమంతుఁడును, భవతి = అగుచున్నాఁడు. చన్ద్రమాః వై = చంద్రుఁడే, అపామ్ = ఉదకముల యొక్క, పుష్పమ్ = పుష్పము. యః ఏవమ్, వేద. సః, పుష్పవాన్, ప్రజావాన్, పశుమాన్, భవతి.

తాత్పర్యము: చంద్రమండలము అమృత మయము. కావున అది జలకార్యమగు చున్నది. ఆ కారణము వలన చంద్రమండలము ఉదకములకు పుష్ప స్థానీయ మగుచున్నది. ఈ విధముగ చంద్రమండలము నుదకములకు పుష్పస్థానీయముగా తెలిసికొనిన పురుషుఁడు స్వయంభోగమునకై చంపక వకులాది పుష్పములతోడను, పుత్రాది ప్రజతోడను, గవాది పశువులతోడను సమృద్ధుఁడగును. తెలిసికొనుట ఫలన ఫలము కలదని తెలియఁ జేయుటకై అదియందు ఫలము చెప్పఁబడినది. ముగింపునకై అంతము నందు ఫలము చెప్పఁబడినది. ఇది ప్రథమ ప్రశంస.

2. బ్రాహ్మణము. యోఽపా మ్మాయతనం వేద । ఆయతనవా ఁ భవతి । అగ్నిర్వా అపా మ్మాయతనమ్ । ఆయతనవా ఁ భవతి । యోఽగ్నే ర్మాయతనం వేద (ం) । ఆయతనవా ఁ భవతి । అపో వా అగ్నే ర్మాయతనమ్ । ఆయతనవా ఁ భవతి । య ఏవం వేద, ఇతి ॥

అర్థము: యః = ఏ పురుషుఁడు, అపామ్ = ఉదకములకు, ఆయతనమ్ = ఆశ్రయమును (ఆధారమును), వేద = తెలిసికొను చున్నాఁడో, సః = ఆ పురుషుఁడు, ఆయతనవాన్ = ఆశ్రయము కలవాఁడు, భవతి = అగుచున్నాఁడు. అగ్నిః వై = అగ్నియే, అపామ్ = ఉదకములకు, ఆయతనమ్ = ఆశ్రయము. (యః = ఏ పురుషుఁడు, ఏవమ్ = ఈ విధముగ, వేద = తెలిసికొనుచున్నాఁడో, సః = ఆ పురుషుఁడు, ఆయతనవాన్ = ఆశ్రయము కలవాఁడు, భవతి = అగుచున్నాఁడు).

యః = ఏ పురుషుఁడు, అగ్నేః = అగ్నికి, ఆయతనమ్ = ఆశ్రయమును, వేద = తెలిసికొను చున్నాఁడో, సః = ఆ పురుషుఁడు, ఆయతనవాన్, భవతి. ఆపః వై = ఉదకములే, అగ్నేః = అగ్నికి, ఆయతనమ్ = ఆశ్రయములు. యః, ఏవమ్, వేద, సః, ఆయతనవాన్, భవతి.

తాత్పర్యము: "అగ్నేరాపః" 'అగ్నినుండి ఉదకములు పుట్టినవి' అను సృష్టి శ్రుతి అగ్నికి జల కారణత్వమును చెప్పుట వలన అగ్ని యుదకములకు ఆశ్రయమని తెలియుచున్నది. కనుక ఉదకముల కాశ్రయమును తెలిసికొనిన పురుషుడు ఆశ్రయము కలవాఁడగును. అగ్నికి ఆశ్రయమును తెలిసికొనినవాడును ఆశ్రయము కలవాడగును. మహాసృష్టియందు "అగ్నేరాపః" అను శ్రుతి ననుసరించి ఉదకముల కగ్ని ఆశ్రయమైనను, బ్రహ్మాండాద్యవాంతర సృష్టియందు "ఆపో వా ఇద మాసన్సలిలమేవ" 'ఈ బ్రహ్మాండ మంతయు ఆదియందు ఉదకము (జలము)గానే యుండెను' అని శ్రుతి చెప్పుటవలనను, మనము చూచుచున్న అగ్ని బ్రహ్మాండములోనిదే యగుట వలనను ఉదకము అగ్నికి ఆశ్రయమని స్పష్టమగుచున్నది. ఈ విధముగ అగ్నికి ఆశ్రయమును తెలిసికొనిన పురుషుఁడు ఆశ్రయము కలవాఁ డగును. పూర్వము వలెనే ఇచటఁ గూడ ప్రరోచనమునకై ఆదియందు ఫలము చెప్పఁబడినది. ఉపసంహారమునకై మఱల "ఆయతనవాన్భవతి"అని ఫలము చెప్పఁబడినది. ఇది ద్వితీయ ప్రశంస. ఇక ముందుఁ గూడ ఈ విధముగనే గ్రహించవలెను.

3. బ్రాహ్మణము. యోఽపా మ్మాయతనం వేద । ఆయతనవాన్భవతి । వాయుర్వా అపా మ్మాయతనమ్ । ఆయతనవాన్భవతి । యో వాయో ర్మాయతనం వేద । ఆయతనవా న్భవతి (ఒ) । అపో వై వాయో ర్మాయతనమ్ । ఆయతన వా న్భవతి । య ఏవం వేద, ఇతి ॥

అర్థము: యః, అపామ్, ఆయతనమ్ వేద. సః, ఆయతనవాన్, భవతి. (అర్థము పూర్వోక్తము). వాయుః వై = వాయువే, అపామ్, ఆయతనమ్ = ఆశ్రయము. (యః, ఏవమ్ వేద). సః, ఆయతనవాన్, భవతి. యః = ఏ పురుషుఁడు, వాయోః = వాయువు యొక్క, ఆయతనమ్ = ఆశ్రయమును (ఆధారమును), వేద = తెలిసికొనుచున్నాఁడో, సః, ఆయతనవాన్, భవతి. ఆపః వై = ఉదకములే, వాయోః = వాయువునకు, ఆయతనమ్ = ఆశ్రయములు. యః, ఏవమ్, వేద. సః, ఆయతనవాన్, భవతి.

తాత్పర్యము: మహాసృష్టియందు "వాయో రగ్నిః । అగ్నే రాపః ।" 'వాయువు నుండి అగ్నియు, అగ్ని నుండి ఉదకములును పుట్టెను' అని శ్రుతి చెప్పుట వలన అగ్ని ద్వారా వాయువు ఉదకముల కాధార మైనది. అవాంతర సృష్టి యందు "ఆపో వా ఇద మాసన్సలిలమేవ" 'ఆదియందు ఈ బ్రహ్మాండ మంతయు ఉదకము (సలిలము)గానే యుండెను' అని శ్రుతి చెప్పుట వలనను, మనకు గోచరించుచున్న వాయువు బ్రహ్మాండాంతర్భాగము

కనుకను వాయువునకు ఉదకము లాశ్రయము లగుచున్నవి. ఈ విధముగ తెలిసికొనిన పురుషుఁడు ఆశ్రయము కలవాఁడగును. శేషము పూర్వవత్తు. ఇది తృతీయ ప్రశంస.

4. బ్రాహ్మణము. యోఽపా మ్మాయతనం వేద । ఆయతనవా న్భవతి । అసౌ వై తపన్నపా మ్మాయతనమ్ । ఆయతనవా న్భవతి । యోఽముష్య తపత ఆయతనం వేద । ఆయతనవా న్భవతి । అపో వా అముష్య తపత ఆయతనమ్ (౩) । ఆయతనవా న్భవతి । య ఏవం వేద, ఇతి ॥

అర్థము: యః, అపామ్, ఆయతనమ్, వేద. సః, ఆయతనవాన్, భవతి. (అర్థము పూర్వోక్తము). అసౌ వై తపన్ = తపించుచున్న ఈ సూర్యుఁడే, అపామ్ = ఉదకములకు, ఆయతనమ్ = ఆశ్రయుఁడు. (యః, ఏవమ్, వేద). సః, ఆయతనవాన్, భవతి. యః = ఏ పురుషుఁడు, తపతః అముష్య = తపించుచున్న ఈ సూర్యునకు, ఆయతనమ్ = ఆశ్రయమును, వేద = తెలిసికొనుచున్నాఁడో, సః, ఆయతనవాన్, భవతి. అపః వై = ఉదకములే, తపతః అముష్య = తపించుచున్న ఈ సూర్యునకు, ఆయతనమ్ = ఆశ్రయములు. యః, ఏవమ్, వేద సః, ఆయతనవాన్, భవతి.

తాత్పర్యము: "ఆదిత్యాజ్జాయతే వృష్టిః" 'ఆదిత్యుని వలన వృష్టి పుట్టుచున్నది' అని స్మృతి చెప్పుటవలన ఉదకముల కాదిత్యుఁడా శ్రయుఁ డగుచున్నాఁడు. "ఆపో వా ఇద మాసన్సలిలమేవ' అను శ్రుతివలన ఆదియందు ఈ బ్రహ్మాండ మంతయు సలిలముగా నుండుటవలనను, ఆదిత్యుఁడు కూడ బ్రహ్మాండములోని వాఁడే కనుకను ఆదిత్యునకు ఉదకము లాశ్రయములగుచున్నది. ఈ విధముగఁ దెలిసికొనిన పురుషుఁడు ఆశ్రయము కలవాఁడగును. ఇది చతుర్థ ప్రశంస. శేషము పూర్వవత్తు.

5. బ్రాహ్మణము. యోఽపా మ్మాయతనం వేద । ఆయతనవా న్భవతి । చన్ద్రమా వా అపా మ్మాయతనమ్ । ఆయతనవా న్భవతి । యశ్చన్ద్రమస ఆయతనం వేద । ఆయతనవా న్భవతి । అపో వై చన్ద్రమస ఆయతనమ్ । ఆయతనవా న్భవతి (౪) । య ఏవం వేద, ఇతి ॥

అర్థము: యః, అపామ్, ఆయతనమ్, వేద । సః, ఆయతనవాన్, భవతి । (అర్థము పూర్వోక్తము). చన్ద్రమా వై = చంద్రుఁడే, అపామ్ = ఉదకములకు, ఆయతనమ్ = ఆశ్రయుఁడు. (యః, ఏవమ్, వేద). సః, ఆయతనవాన్, భవతి. ఆపః వై = ఉదకములే, చన్ద్రమసః = చంద్రునకు, ఆయతనమ్ = ఆశ్రయములు. యః, ఏవమ్, వేద. సః, ఆయతనవాన్, భవతి.

తాత్పర్యము: తుహిన (మంచు) రూపములైన కిరణములు చంద్రుని నుండి పుట్టుట వలన చంద్రుఁడు జలములకు ఆధారుఁ డగుచున్నాఁడు. "ఆపో వా ఇద మాసన్సలిలమేవ" అను పూర్వోక్త శ్రుతి వలన ఆదియందు ఈ బ్రహ్మాండ మంతయు సలిలముగానే యుండుట వలనను, చంద్రుఁడు కూడ బ్రహ్మాండాంతర్భూతుఁడే కనుకను చంద్రున కుదకములే ఆశ్రయములని స్పష్టమగుచున్నది. ఈ విధముగ తెలిసికొనిన పురుషుఁడు ఆశ్రయము కలవాఁడగును. శేషము పూర్వవత్తు. ఇది పంచమ ప్రశంస.

6. బ్రాహ్మణము. యోఽపా మ్మాయతనం వేద । ఆయతనవా న్భవతి । నక్షత్రాణి వా అపా మ్మాయతనమ్ । ఆయతనవా న్భవతి । యో నక్షత్రాణా మ్మాయతనం వేద । ఆయతనవా న్భవతి । అపో వై నక్షత్రాణా మ్మాయతనమ్ । ఆయతనవా న్భవతి । య ఏవం వేద (౫), ఇతి ॥

అర్థము: యః, అపామ్, ఆయతనమ్, వేద. సః, ఆయతనవాన్, భవతి. (అర్థము పూర్వోక్తము.) నక్షత్రాణి వై = నక్షత్రములే, అపామ్ = ఉదకములకు, ఆయతనమ్ = ఆశ్రయములు. (యః, ఏవమ్, వేద.) సః, ఆయతనవాన్, భవతి. యః = ఏ పురుషుఁడు, నక్షత్రాణామ్ = నక్షత్రములకు, ఆయతనమ్ = ఆశ్రయమును, వేద = తెలిసికొనుచున్నాఁడో, సః, ఆయతనవాన్, భవతి. ఆపః వై = ఉదకములే, నక్షత్రాణామ్ = నక్షత్రములకు, ఆయతనమ్ = ఆశ్రయములు. యః, ఏవమ్, వేద. సః, ఆయతనవాన్, భవతి.

తాత్పర్యము: పుష్యమి, ఆశ్లేష మొదలగు మహానక్షత్రములు ప్రవర్తించుచుండఁగా వృష్టి యధికముగ కురియును కనుక ఉదకములకు నక్షత్రము లాశ్రయము లగుచున్నవి. "ఆపో వా ఇద మాసన్సలిలమేవ" అను పూర్వోక్త శ్రుతివలన ఆదియందు ఈ బ్రహ్మాండ మంతయు సలిలముగానే ఉన్నదనియు, నక్షత్రములు కూడ బ్రహ్మాండాంతర్భూతములే కనుక నక్షత్రములకును ఉదకములే ఆశ్రయము లనియు స్పష్ట మగుచున్నది. ఈ విధముగ తెలిసికొనిన పురుషుఁ డాశ్రయము కలవాఁ డగును. శేషము పూర్వవత్తు. ఇది షష్ఠ ప్రశంస.

7. బ్రాహ్మణము. యోఽపా మ్మాయతనం వేద । ఆయతనవా న్భవతి । పర్జన్యో వా అపా మ్మాయతనమ్ । ఆయతనవా న్భవతి । యః పర్జన్యస్యాకూయతనం వేద । ఆయతనవా న్భవతి । అపో వై పర్జన్యస్యాకూయతనమ్ । ఆయతనవా న్భవతి । య ఏవం వేద, ఇతి ॥

అర్థము: యః, అపామ్ ఆయతనమ్, వేద. సః, ఆయతనవాన్, భవతి. పర్జన్యః వై = పర్జన్య మనఁబడునట్టి మేఘమే, అపామ్ = ఉదకములకు, ఆయతనమ్ = ఆశ్రయము. (యః, ఏవమ్, వేద.) సః, ఆయతనవాన్, భవతి.

యః = ఏ పురుషుఁడు, పర్జన్యస్య = పర్జన్య మనఁబడు మేఘమునకు, ఆయతనమ్ = ఆశ్రయమును వేద = తెలిసికొనుచున్నాఁడో, సః, ఆయతనవాన్, భవతి. ఆపః వై = ఉదకములే, పర్జన్యస్య = మేఘమునకు, ఆయతనమ్ = ఆశ్రయములు. యః, ఏవమ్, వేద. సః, ఆయతనవాన్, భవతి.

తాత్పర్యము: వృష్టి ద్వారా పర్జన్య మనఁబడు మేఘము ఉదకముల కాధారము. "ఆపో వా ఇద మాసన్సలిలమేవ" అను పూర్వోక్త శ్రుతివలన బ్రహ్మాండాంతర్భూతమైన మేఘమునకు కూడ ఉదకములే ఆశ్రయములని స్పష్ట మగుచున్నది. ఈ విధముగ తెలిసికొనిన పురుషుఁడు ఆశ్రయము కలవాఁడగును. శేషము పూర్వవత్తు. ఇది సప్తమ ప్రశంస.

8. బ్రాహ్మణము. యోఽపా మాయతనం వేద (౬)। ఆయతనవా భవతి।

సంవత్సరో వా అపా మాయతనమ్। ఆయతనవా భవతి। యః

సంవత్సరస్యాఽఽయతనం వేద। ఆయతనవా భవతి। ఆపో వై సంవ

త్సరస్యాఽఽయతనమ్। ఆయతనవా భవతి। య ఏవం వేద, ఇతి॥

అర్థము: యః, అపామ్, ఆయతనమ్, వేద. సః, ఆయతనవాన్, భవతి. సంవత్సరః వై = సంవత్సరమే, అపామ్ = ఉదకములకు, ఆయతనమ్ = ఆశ్రయము. (యః, ఏవమ్, వేద). సః, ఆయతనవాన్, భవతి. యః = ఏ పురుషుఁడు, సంవత్సరస్య = సంవత్సరమునకు, ఆయతనమ్ = ఆశ్రయమును, వేద = తెలిసికొనుచున్నాఁడో, సః ఆయతనవాన్, భవతి. ఆపః వై = ఉదకములే, సంవత్సరస్య = సంవత్సరమునకు, ఆయతనమ్ = ఆశ్రయములు. యః, ఏవమ్, వేద. సః, ఆయతనవాన్, భవతి.

తాత్పర్యము: వర్ష ఋతువు ద్వారా సంవత్సరము ఉదకముల కాధార మగుచున్నది. "ఆపో వా ఇద మాసన్సలిలమేవ" అను శ్రుతి ననుసరించి బ్రహ్మాండాంతర్భూతమైన సంవత్సరమునకు కూడ నుదకములే యాధారము లగుచున్నవి. ఈ విధముగ తెలిసికొనిన పురుషుఁ డాశ్రయము కలవాఁడగును. శేషము పూర్వవత్తు. ఇది అష్టమ ప్రశంస.

9. బ్రాహ్మణము. యోఽప్సు నావం ప్రతిష్ఠితాం వేద। ప్రత్యేవ తిష్ఠతి (౭)।

ఇమే వై లోకా అప్సు ప్రతిష్ఠితాః। తదేషాఽభ్యనూక్తా, ఇతి॥

అర్థము: యః = పురుషుఁడు, అప్సు = ఉదకములందు, ప్రతిష్ఠితామ్ = స్థిరముగ అవస్థితమైన, నావమ్ = నావను, వేద = తెలిసికొనుచున్నాఁడో, సః = అతఁడు, ప్రతితిష్ఠత్యేవ = తప్పక ప్రతిష్ఠా యుక్తుఁ డగుచున్నాఁడు. ఇమే లోకాః వై = ఈ కనఁబడుచున్న భూరాది లోకములే, అప్సు = ఉదకములందు, ప్రతిష్ఠితాః = స్థైర్యముతో అవస్థితములైన నౌకా స్థానీయములు. తత్ = ఉదకములు సకల జగదాధార భూతము లనెడి అర్థమునందు, ఏషా = ఈ వక్ష్యమాణ ఋక్కు, అభ్యనూక్తా = సమామ్నాత మైనది.

తాత్పర్యము: ఈ దృశ్యమానములైన భూరాది లోకములే ఉదకములందు స్థైర్యముతో అవస్థితములైన నౌ స్థానీయములు. అట్టి నౌ స్థానీయములైన భూరాది లోకములను తెలిసికొనిన పురుషుఁడు తాను స్వయముగ లోకమునందు ప్రతిష్ఠితుఁడగును. అనఁగా సర్వ లోకాధార భూతములు ఉదకములని తెలిసికొనుటచేత ప్రతిష్ఠా ప్రాప్తి కలుగును. నద్యాదులందు పర తీరమునకు పోవుటకై జనులచే సంపాదించఁ బడుచున్న నౌక గమనాగమనములచే చంచల/మగుట వలన జలమునందు ప్రతిష్ఠిత మగుటలేదు. సర్వ లోక సంఘ రూపమైన నౌక యైనచో ఉదకములందు స్థైర్యముతో ఉంటున్నది. ఒకప్పుడును చలించదు. ఆవరణ సహిత బ్రహ్మాండము ఘనోద మనెడి మహాజలమునందు ఉంటున్నదని పౌరాణిక ప్రసిద్ధి కదా! 'సర్వ జగదాధార భూతములు ఉదకములు' అను ఈ యర్థమును తెలియఁజేయునట్టి ఒకానొక ఋక్కు శాఖాంతరమందు ఆమ్నాతమైనది.

10. ఋక్కు. అపాగ్ం రస ముదయగ్ం సన్। సూర్యే శుక్రగ్ం సమాభృతమ్।

అపాగ్ం రసస్య యో రసః। తం వో గృహ్ణామ్యుత్తమ మిత్, ఇతి॥

అర్థము: సూర్యే = సూర్యమండలమునందు, సమాభృతమ్ = సంపాదించఁబడినదియు, శుక్రమ్ = నిర్మల మైనదియునగు, అపాం రసమ్ = ఉదకముల యొక్క సారమును, ఉదయన్సన్ = అభిలక్షించి సర్వ లోకములు ఉద్గతము లైనవి. (హే ఆపః! = ఓ ఉదకములారా!,) అపాం రసస్య = ఉదకముల సారము యొక్క, యః రసః = సోమరూపమైన ఏ రసము కలదో, తమ్ ఉత్తమమ్ = ఆ ఉత్తమ రసమును, గృహ్ణామి = (ఆ యా యజ్ఞములందు) గ్రహించుచున్నాను. ఇతి = ఈ మంత్రము సమాప్తమైనది.

తాత్పర్యము: పృష్టిని కలిగించుటకై సూర్యమండలమునందు సంపాదించఁబడిన నిర్మలమైన ఉదక సారము నభిలక్షించి సర్వ లోకములు ఉద్గతము లైనవి. సర్వ లోకములు ఆ యుదక రసమునుండియే పుట్టుచున్నవి. ఉదక రసమునందే యుంటున్నవని యర్థము. త్రైలోక్య రూపమైన ఉదక సారము యొక్క ఉత్తమ రసము సోమరూప మైనది. ఓ ఉదకములారా! మీదియైన ఆ యుత్తమ (సోమరూప) రసమును ఆ యా యజ్ఞములందు స్వీకరించుచున్నాను. ఇతి శబ్దము మంత్ర సమాప్త్యర్థకము. ఉదకములు సర్వ జగదాధార భూతము లనెడి అర్థమును చెప్పునట్టిది ఈ ఋక్కు. ఈ ఋక్కుచే ఒకానొక ఇష్టకను ఉపధానము చేయవలెను.

11. ఋక్కు. ఇమే వై లోకా అపాగ్ం రసః। తేఽముష్మిన్నాదిత్యే సమాభృతాః, ఇతి॥

అర్థము: ఇమే లోకాః = ఈ పృథివ్యాది లోకములు, అపామ్ = ఉదకములలో, రసః వై = సారభూతములే. తే = ఆ సారభూతములైన లోకములు, అముష్మిన్ ఆదిత్యే = ఈ దృశ్యమానమైన సూర్యమండలమునందు, సమాభృతాః = ఆశ్రితములైనవి.

తాత్పర్యము: ఈ పృథివ్యాది లోకములు ఉదకముల మధ్యమున సారము లైనవియే. బ్రహ్మాండ గోళక రూపమైన భూమి క్షీర మధ్యమున మీఁగడవలె ఘనీభూతమై యున్నది. ఈ విషయమునే వాజసనేయులు ఈ విధముగ చెప్పుచున్నారు. "యదపాం రప ఆసీత్తత్సమాహన్యత" = ఉదకముల మీది భాగము కొట్టఁబడఁగా అది పృథివి ఆయెను? ఆ యుదక సారములైన లోకములు ఈ కనఁబడుచున్న సూర్యమండలము నందు బాగుగ నాశ్రితము లైనవి. అదిత్యుఁడు వృష్టిద్వారా సర్వ లోక స్థితి హేతు వగుచున్నాఁడు కదా!.

12. బ్రాహ్మణము. జానుదఘ్నీ ముత్తరవేదీం భూత్వా। అపాం పూరయిత్వా
గుల్ఫదఘ్నమ్ (ఴ)। పుష్కరపర్ణైః పుష్కరదణ్డైః పుష్కరైశ్చ పగ్ం
స్తీర్య। తస్మిన్విహాయసే। అగ్నిం ప్రణీయోపసమాధాయ, ఇతి ॥

అర్థము: జానుదఘ్నీమ్ = మోకాటి లోతు కలదియైన, ఉత్తరవేదీమ్ = ఉత్తర వేదిని, భూత్వా = త్రవ్వి, గుల్ఫదఘ్నమ్ = చీలమండలోతుగ అపామ్ = ఉదకములను పూరయిత్వా = పూరింపఁజేసి, పుష్కరపర్ణైః = మెట్టతామరాకులచేతను, పుష్కర దణ్డైః = మెట్ట తామర కాడలచేతను, పుష్కరైశ్చ = మెట్టతామర పూలతో కూడను, సంస్తీర్య = బాగుగ పఱచి, తస్మిన్ విహాయసే = అచ్చటఁ గల మంచెపైని, అగ్నిమ్ = అగ్నిని, ప్రణీయ = తీసికొనివచ్చి, ఉపసమాధాయ = దగ్గఱగా చేర్చి, అభి = అంతటను, ఇష్టకాః = ఇటుకలను, ఉపదధాతి = ఉపధానము చేయవలెనని అనంతర బుక్కుతో సమన్వయము.

తాత్పర్యము: "యోఽపాం పుష్పం వేద" అను బ్రాహ్మణమునుండి "అముష్మిన్నాదిత్యే సమాభృతాః" అను బ్రాహ్మణము వఱకుఁ గల గ్రంథముచే ఉదక ప్రశంస బహువిధములఁ జేయఁబడినది. ఇచట ప్రయోగము విధించఁ బడుచున్నది. అచట సావిత్ర చయనమునకు వలె రథచక్రమును గీచి మోఁకాటి లోతు కలదిగ ఉత్తరవేదిని త్రవ్వి దానియందు చీలమండలోతుగ నీటిని నింపి ఆ నీటిపైని ప్రథమమున తామరాకులతోను, వానిపైని ఆకులు లేని తామరకాఁడలతోను, వాని పైని ఆకులతోను, కాఁడలతోను కూడియున్న తామర పువ్వులతోను ఆచ్ఛాదించి, అచట స్థాపించఁబడిన మంచెపైని అగ్నిని తెచ్చి యుంచి ఆ యగ్నికి అంతటను అబిష్టకల నుపధానము చేయవలెను. "తదభిత ఏతా అబీష్టకా ఉపదధాతి" అను వాక్యము ఉత్తర బుక్కునుండి ఇచటకు అపకర్షము చేయఁబడినది.

13. బుక్కు. బ్రహ్మవాదినో వదన్తి। కస్మాత్ప్రణీతేకయ మగ్నిశ్చీయతే।
సాప్రణీతేకయమప్సు హ్యయం చీయతే। అసౌ భువనేవ్యనాహితాగ్నౌ
తదభిత ఏతా అబిష్టకా ఉపదధాతి, ఇతి ॥

అర్థము: కస్మాత్ = ఏ కారణము వలన, ప్రణీతే = అగ్ని ప్రణయనము చేయఁబడినవాఁడగుచుండఁగా, అయమ్ అగ్నిః = ఈ ఆరుణ కేతుకాగ్ని చీయతే = చయనింపఁబడు చున్నాఁడు?, (ఇతి = అని), బ్రహ్మవాదినః = మంత్రజ్ఞులు, వదన్తి = పరస్పరము చెప్పుకొను (ప్రశ్నించుకొను) చున్నారు. సాప్ = ఉదకములతోఁ గూడిన, అయమ్ = ఇష్టకా చయన రూపుఁడైన ఈ యగ్ని, ప్రణీతే సతి = అంగార రూపుఁడైన వహ్ని ప్రణీతుఁ డగుచుండఁగా, (పశ్చాత్ = అనంతరము, చేతవ్యః = చయనింపఁదగిన వాఁడు). అయమ్ =ఈ యగ్ని, అప్సు = ఉదకములందు, చీయతే హి = చయనింపఁ బడుచున్నాఁడు కదా! అసౌ = ఉదకములందు చయనింపఁబడుచున్న ఈ యగ్ని, భువనే అపి = దేవయజనమునకు బహిర్భూతమైన లోకము నందు కూడ, అనాహితాగ్నిః సన్ = అనాహితాగ్ని యగుచు, ఏతా = వెళ్లఁగలఁడు. (అతః = ఈ కారణము వలన), ఏతాః అబిష్టకాః = ఈ ఉదకేష్టకలను, అభితః = అగ్నికి అంతటను, ఉపదధాతి = ఉపధానము చేయవలెను.

తాత్పర్యము: పూర్వోక్తమైన ప్రయోగము ఇచట ప్రశ్నోత్తరములచో సమర్థించఁ బడుచున్నది. ఇతరాగ్నులకంటె ఈ యగ్నికి వైలక్షణ్యము ఇచట చూపఁబడుచున్నది. ఇతర స్థలములందు చయనము సంపూర్ణమైన పిమ్మట అగ్ని ప్రణయనము చేయఁబడును. ఇచట ఏ కారణము వలన మంచెపైని వహ్ని ప్రణీతుఁడైన పిమ్మట ఇష్టకలచే ఈ ఆరుణ కేతుకాగ్ని చయనింపఁబడుచున్నాఁడు? అని మంత్రజ్ఞులు ప్రశ్నించుచున్నారు. పాడమైన కష్టములతో మంచెను చేసి దానిపైని మట్టిని పోయవలెనని బౌధాయన మహర్షి మంచె యొక్క తీరును చెప్పియుండిరి. కావున ఈ మంచెపైని అగ్ని ప్రణయనానంతరము మఱల ఇష్టకోపధానము ఇతర చయనముల కంటె వైలక్షణ్యము లేదు కావున అయుక్తమని బ్రహ్మవాదుల ఆక్షేపములోని అభిప్రాయము. దీనికి "సాప్రణీతే" ఇత్యాదికము సమాధానము చెప్పఁబడుచున్నది.

ఈ యిష్టకా చయన రూపుఁడైన యగ్ని జలసహితుఁడు కనుక అంగార రూప వహ్ని ప్రణీతుఁ డగుచుండఁగా అనంతరము చయనింపఁదగిన వాఁడు. "అప్సు హ్యయం చీయతే" = 'ఈ యగ్ని ఉదకములందు చయనింపఁబడుచున్నాఁడు కదా! అని చెప్పుటచే ఈ యగ్నికి జల సహితత్వము స్పష్టమగుచున్నది. ప్రథమమున ఉత్తర వేదియందు నీటిని నింపుట, అనంతరము పుష్కర పర్ణాదులచే ఆచ్ఛాదించుట, తదనంతరము మంచెపైని వహ్ని ప్రణయనము చేయఁబడుట చేత ఈ యగ్ని ఉదకములందే ప్రణీతుఁ డగుచున్నాఁడని స్పష్ట మగుచున్నది. ఇతర చయనములందు అగ్ని ఉదకములందు ప్రణీతుఁడగుట లేదు కనుక ఇచట వైలక్షణ్యము ఉండుటచే అగ్ని ప్రణయనానంతరము అబీష్టకోపధానము చేయవలెను.

చయనానంతరము ఇచట అగ్ని ప్రణయనము చేయఁబడినచో చుట్టు రక్షణము లేకుండుటచే ఈ యగ్ని దేవయజనము కంటె బహిర్భాగమైన లోకమునందు కూడ వెళ్ళి అనాహితాగ్నియై పోఁగలఁడు. ఇతరాగ్నులు జలమయులు కారు కనుక దేవయజనమునందే యుందురు. ఈ యగ్ని యైనచో జలము వలన భయపడినవాఁడై వెలుపలకు కూడ వెళ్ళఁగలఁడు. కావున అగ్ని వెలుపలకు వెళ్ళకుండుటకై

ప్రణీతుఁడైన యగ్నికి అంతటను అబీష్టకల నుపధానము చేయవలెను. ఈ విధముగ ఆక్షేప సమాధానములచే అగ్ని ప్రణయనము చేసి చేర్చి అంతటను ఈ అబీష్టకల నుపధానము చేయవలెననెడి అర్థము ఉపపాదించఁబడినది. ఏతా, "ఇణ్ = గతౌ" అను ధాతువునకు భవిష్యదర్థకమైన 'లుట్' ప్రత్యయము చేయఁగా 'ఏతా' అను రూపమేర్పడినది.

14. ఋక్కు. అగ్నిహోత్రే దర్శపూర్ణమాసయోః । పశుబన్ధే చాతుర్మాస్యేషు ।

(ఴ) అథో ఆహుః । సర్వేషు యజ్ఞక్రతుష్వితి, ఇతి ॥

అర్థము: అగ్నిహోత్రే = అగ్నిహోత్ర మనెడి క్రతువునందు, దర్శపూర్ణమాసయోః = దర్శపూర్ణమాస యాగములందు, పశుబన్ధే = పశుబంధ మనెడి కర్మయందు, చాతుర్మాస్యేషు = చాతుర్మాస్య నామక కర్మలందును, అథో = మఱియు, సర్వేషు యజ్ఞక్రతుషు = సమస్తములైన యజ్ఞక్రతువు లందును, అరుణ కేతుకోఽగ్నిః = అరుణ కేతుకాగ్ని, అఙ్గభూతః ఇతి = అంగ భూతుఁడని, ఆహుః = అభిజ్ఞులు చెప్పుచున్నారు.

తాత్పర్యము: ఈ పూర్వోక్తమైన అరుణ కేతుకాగ్ని యే కర్మయందు అంగము? అను ప్రశ్నకు అగ్నిహోత్రాది సర్వ యజ్ఞక్రతువులందు అంగమని యభిజ్ఞులు సమాధానము చెప్పిరి. ఈ అరుణకేతుకాగ్నికి అగ్నిహోత్రాది విషయముగ సంకోచము ఉండఁగూడదు. సోమయాగ విషయత్వము కూడ కలదను నభిప్రాయముతో 'అథో' అని పక్షాంతరోపన్యాసము చేయఁబడినది.

15. బ్రాహ్మణము. ఏతద్ధ స్మ వా ఆహుః శణ్డిలాః । కమగ్నిం చినుతే ।

సత్రియ మగ్నిం చిన్వానః । సంవత్సరం ప్రత్యక్షేణ, ఇతి ॥

అర్థము: శణ్డిలాః = శండిల మహర్షి వంశీయులు, ఏతత్ = ఈ అరుణ కేతుక ఫలమును, (నిశ్చేతుమ్ = నిశ్చయించుటకై), ఆహుః స్మ వై = పరస్పరము ఈ విధముగ చెప్పిరఁట! సత్రియమ్ అగ్నిం చిన్వానః = సత్రయాగమునందుఁ గల అగ్నిని చయనము చేయుచున్నవాఁడు, కమ్ అగ్నిం చినుతే? = ఏ ఫలము కల అగ్నిని చయనించుచున్నాఁడు? ఇతి పృచ్ఛతే = అని (వారిలో కొందఱిచే) ప్రశ్నించఁబడుచున్నది. ప్రత్యక్షేణ = ముఖ్య వృత్తిచే, సంవత్సరమ్ = సంవత్సర ప్రాప్తి ఫలము కల అగ్నిని, చినుతే ఇతి = చయనించు చున్నాఁడని, (ఉత్తరమ్ = సమాధానము).

తాత్పర్యము: శండిల మహర్షి వంశీయు లందఱు ఆరుణ కేతుక ఫలమును నిశ్చయించుటకై పరస్పరము ఈ విధముగ సంభాషించుకొనిరఁట! సత్ర యాగమునందలి అగ్నిని చయనము చేయుచున్న పురుషుఁడు ఏ ఫలము కల అగ్నిని చయనించుచున్నాఁడు? అని వారిలో కొందఱు ప్రశ్నించిరి. ముఖ్యవృత్తిచే సంవత్సర ప్రాప్తి ఫలకమైన అగ్నిని చయనించుచున్నాఁడని వారిలో మఱికొందఱు సమాధానము చెప్పిరి. "హ, స్మ, వై' అను మూఁడు

నిపాతములకు అర్థ మొక్కటియే. ఏడు ప్రశ్నోత్తర పర్యాయములచే ఆరుణ కేతుకాగ్నికి అధిక ఫలత్వమును చెప్పుటకై ఇచట ప్రథమ ప్రశ్నోత్తర పర్యాయము చూపఁబడినది.

16. బ్రాహ్మణము. కమగ్నిం చినుతే । సావిత్ర మగ్నిం చిన్వానః । అము మాది

త్యం ప్రత్యక్షేణ, ఇతి ॥

అర్థము: సావిత్రమ్ అగ్నిమ్ చిన్వానః = సావిత్ర యాగాగ్నిని చయనము చేయుచున్న పురుషుఁడు, కమ్ అగ్నిమ్ చినుతే? = ఏ ఫలము గల అగ్నిని చయనము చేయుచున్నాఁడు? ప్రత్యక్షేణ = ముఖ్యవృత్తిచే, అముమ్ ఆదిత్యమ్ = ఈ ఆదిత్య ప్రాప్తి ఫలకమైన అగ్నిని, చినుతే = చయనము చేయుచున్నాఁడు.

తాత్పర్యము: సావిత్ర యాగాగ్నిని చయనించు పురుషుఁడు ఏ ఫలము కల అగ్నిని చయనము చేయుచున్నాఁడు? అని ప్రశ్నము. ఈ యాదిత్య ప్రాప్తి ఫలముగాఁ గల అగ్నిని చయనము చేయుచున్నాఁడని సమాధానము. ఇది ద్వితీయ పర్యాయము, ముఖ్యవృత్తిచే సావిత్రాగ్ని ఆదిత్య ప్రాప్తి ఫలకము.

17. బ్రాహ్మణము. కమగ్నిం చినుతే । (ం) నాచికేత మగ్నిం చిన్వానః ।

ప్రాణాన్ప్రత్యక్షేణ, ఇతి ॥

అర్థము: నాచికేతమ్ అగ్నిం చిన్వానః = నాచికేతాగ్నిని చయనము చేయుచున్న పురుషుఁడు, కమ్ అగ్నిం చినుతే? = ఏ ఫలము కల అగ్నిని చయనము చేయుచున్నాఁడు? ప్రత్యక్షేణ = ముఖ్యవృత్తిచే, ప్రాణాన్ = వాయు రూప ప్రాణ ప్రాప్తి ఫలముగాఁ గల అగ్నిని, చినుతే = చయనము చేయుచున్నాఁడు.

తాత్పర్యము: నాచికేతాగ్నిని చేయుచున్న పురుషుఁడు ఏ ఫలము గల అగ్నిని చయనము చేయుచున్నాఁడని ప్రశ్నము. వాయురూప ప్రాణప్రాప్తి ఫలకమైన అగ్నిని చయనము చేయుచున్నాఁడని సమాధానము. "ఏష వావ సావిత్రో య ఏష తపతి" అను శ్రుతి సావిత్రాగ్నికి ఆదిత్య రూపత్వమును చెప్పినది. ఆ విధముగనే "అయం వావ యః పవతే సోఽగ్నిర్నాచికేతః" = 'పీచుచున్న వాయువే నాచికేతాగ్ని' అను శ్రుతిచే నాచికేతాగ్నికి వాయు రూపత్వమున్నదని తెలియుట వలన ఆ నాచికేతాగ్ని చయనముచే వాయురూప ప్రాణప్రాప్తి కలుగును. ఇది తృతీయ పర్యాయము.

18. బ్రాహ్మణము. కమగ్నిం చినుతే । చాతుర్హోత్రియ మగ్నిం చిన్వానః ।

బ్రహ్మ ప్రత్యక్షేణ, ఇతి ॥

అర్థము: చాతుర్హోత్రియమ్ అగ్నిమ్ = చతుర్హోతలకు సంబంధించిన అగ్నిని, చిన్వానః = చయనము చేయుచున్న పురుషుఁడు, కమ్ అగ్నిమ్ = ఏ ఫలము కల అగ్నిని, చినుతే = చయనము చేయుచున్నాఁడు? ప్రత్యక్షేణ = ముఖ్యవృత్తిచే, బ్రహ్మ = బ్రహ్మప్రాప్తి ఫలకమైన అగ్నిని, చినుతే = చయనము చేయుచున్నాఁడు

తాత్పర్యము: చతుర్హోత్రియాగ్నిని చయనము చేయుచున్న పురుషుఁడు ఏ ఫలము గల అగ్నిని చయనము చేయుచున్నాఁడు? అని ప్రశ్నము. "బ్రహ్మ వై చతుర్హోతారః" అని చెప్పుటవలన ముఖ్యవృత్తిచే వేద పురుష ప్రాప్తి ఫలముగాఁ గల అగ్నిని చయనము చేయుచున్నాఁడని సమాధానము. ఇచట బ్రహ్మ శబ్దముచే వేద పురుషుఁడు చెప్పఁబడుచున్నాఁడు. ఇది చతుర్థ పర్యాయము.

19. బ్రాహ్మణము. కమగ్నిం చినుతే। వైశ్వసృజ మగ్నిం చిన్వానః। శరీరం ప్రత్యక్షేణ, ఇతి ॥

అర్థము: వైశ్వసృజమ్ అగ్నిమ్ = వైశ్వసృజాగ్నిని, చిన్వానః = చయనము చేయుచున్న పురుషుఁడు, కమ్ అగ్నిమ్ = ఏ ఫలము గల అగ్నిని, చినుతే? = చయనము చేయుచున్నాఁడు? ప్రత్యక్షేణ = ముఖ్యవృత్తిచే, శరీరమ్ = హిరణ్యగర్భ దేహ ప్రాప్తి రూప ఫలము గల అగ్నిని, చినుతే = చయనము చేయుచున్నాఁడు.

తాత్పర్యము: వైశ్వసృజాగ్ని చయనము చేయు నతనికి ఏ ఫలము లభించును? అని ప్రశ్నము. ముఖ్యవృత్తిచే హిరణ్యగర్భ దేహ ప్రాప్తి ఆ వైశ్వ సృజాగ్ని చయనమునకు ఫలమని సమాధానము. ఇది పంచమ పర్యాయము.

20. బ్రాహ్మణము. కమగ్నిం చినుతే। ఉపానువాక్య మాతు మగ్నిం చిన్వానః। (౧౮)

ఇమాల్లోకా ప్రత్యక్షేణ, ఇతి ॥

అర్థము: ఉపానువాక్యమ్ = ఉపానువాక్య కాండమందు ప్రోక్త మైనదియు, ఆశుమ్ = గొప్పదియు నగు, అగ్నిమ్ = అగ్నిని, చిన్వానః = చయనము చేయుచున్న పురుషుఁడు, కమ్ అగ్నిః చినుతే? = ఏ ఫలము గల అగ్నిని చయనము చేయుచున్నాడు? ప్రత్యక్షేణ = ముఖ్యవృత్తిచే, ఇమాన్ లోకాన్ = ఈ భూరాది లోకములను, ప్రాప్నోతి = పొందుచున్నాఁడు.

తాత్పర్యము: "యదేకేన సగ్ంస్థాపయతి" ఇత్యాదికము ఉపానువాక్య కాండము. ఆ యుపానువాక్య కాండము నందు ప్రోక్తమైన మహాగ్నిని చయనము చేయు నతఁడు ఏమి ఫలమును పొందును? ఇది ప్రశ్నము. తదగ్ని చయనము చేసిన పురుషుఁడు సర్వలోకములను పొందును. ఇది సమాధానము. ఆ యగ్ని గొప్పవాఁడు కనుక తదగ్నిచయనముచే సర్వలోక ప్రాప్తి యని అర్థము. ఇది షష్ఠ పర్యాయము. ముఖ్యవృత్తి (అభిధావృత్తి), లక్షణావృత్తి (గౌణవృత్తి), వ్యంజనావృత్తి అను మూఁడు వృత్తులు గలవు. ఈ ఆఱింటి యందును చెప్పఁబడినది ముఖ్యవృత్తి. 'సింహో మాణవకః' అను చోట ముఖ్యవృత్తిచో 'మాణవకుఁడు సింహము' అను నర్థము లభించును. మాణవకుడు సింహము అగుట అసంభవము. కనుక పరాక్రమాది గుణములచే మాణవకుఁడు సింహము వంటివాఁడు అను అర్థమును గౌణవృత్తిచే చెప్పవలెను.

21. బ్రాహ్మణము. కమగ్నిం చినుతే। ఇమ మారుణ కేతుక మగ్నిం చిన్వాన ఇతి।

య ఏవాసౌ। ఇతశ్చాముతశ్చావ్యతీపాతీ। తమితి, ఇతి ॥

అర్థము: ఇమమ్ = ఈ పూర్వోక్తమైన ఆరుణకేతుకమ్ అగ్నిమ్ = ఆరుణ కేతుకాగ్నిని, చిన్వానః = చయనము చేయుచున్న పురుషుఁడు, కమ్ అగ్నిమ్ = ఏ ఫలము గల అగ్నిని, చినుతే? = చయనము చేయుచున్నాఁడు? ఇతి = ఈ ప్రశ్నము సమాప్తమైనది. యః అసౌ ఏవ = ఏ యీ సూర్యుఁడే, ఇతః చ = ఈ లోకము నుండియు, అముతః చ = ద్యులోకమునుండియు, అవ్యతీపాతీ = అతిక్రమించి వెళ్లుట లేదో, తమ్ = ఆ సూర్యుని, ప్రాప్నోతి = పొందుచున్నాఁడు. ఇతి = సమాధానము సమాప్తమైనది.

తాత్పర్యము: ఈ ప్రకరణము నందు చెప్పఁబడిన ఆరుణ కేతుకాగ్నిని చయనము చేయుచున్న యతఁడు ఏ ఫలమును పొందును? ఈ లోకమును ద్యులోకమును అతిక్రమించి వెళ్లనటువంటి యా సూర్యుని పొందును. మొదటి ఇతి శబ్దము ప్రశ్న సమాప్త్యర్థకము. రెండవ ఇతి శబ్దము సమాధాన సమాప్త్యర్థకము. "ఏతద్ధ స్మ వా ఆహుః శణ్డిలాః" ఇత్యాదికమునుండి "ఇమ మారుణకేతుక మగ్నిం చిన్వాన ఇతి" అనునంతవరకు ఆరుణ కేతుకాగ్ని యొక్క అధిక ఫలత్వము ప్రశ్నోత్తర రూపములైన ఏడు పర్యాయము లుపన్యసించఁబడినది.

22. బ్రాహ్మణము. యోఽగ్నేర్మిథూయా వేద। మిథునవా స్నవతి। ఆప్తో వా

అగ్నేర్మిథూయాః। మిథునవా స్నవతి। య ఏవం వేద (౧౯), ఇతి ॥

వేద భవత్యాయతన మాయతనవా స్నవతి వేద వేద తిష్ఠతి గుల్ఫద

ఘ్నం చాతుర్హోత్రీయము మాదిత్యం ప్రత్యక్షేణ కమగ్నిం చినుత

ఉపానువాక్య మాతు మగ్నిం చిన్వానో మిథూయా మిథునవా స్నవత్యేకం చ ॥

ఋషు మగ్ని ర్వాయు రసౌ వై తపన్, చన్ద్రమా నక్షత్రాణి పర్జన్యః
సంవత్సర స్తిష్ఠతి సత్రియగ్ం సంవత్సరగ్ం సావిత్ర మముం నాచికే
తం ప్రాణాగ్ంశ్చాతుర్హోత్రియం బ్రహ్మ వైశ్వసృజగ్ం శరీర ముపా
నువాక్య మాతు మిమాగ్ంల్లోకా నిమమారుణ కేతుకం య ఏవాసౌ ॥

(*ఈ భాగము కొన్ని గ్రంథములలో లేదు. ఇది పాఠాంతరము).

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ప్రథమ ప్రపాఠకే ద్వావింశోఽనువాకః ॥ ౨౨ ॥

అర్థము: యః = ఏ పురుషుఁడు, అగ్నేః = అరుణ కేతుకాగ్ని యొక్క మిథూయాఃమిథునీ భావమును పొందిన ఉదకములను, వేద = తెలిసికొనుచున్నాఁడో, సః = ఆ పురుషుఁడు, మిథునవాన్ = మిథున శక్తి కలవాఁడు, భవతి = అగుచున్నాఁడు. ఆపః వై = ఉదకములే, అగ్నేః = అగ్ని యొక్క, మిథూయాః = మిథునీ భావమును పొందినట్టివి. యఃఏవమ్, వేద. సఃమిథునవాన్, భవతి.

తాత్పర్యము: అరుణ కేతుకాగ్నికిఁ గల మిథునీ భావ రూప సంబంధమును తెలిసికొనినవానికిఁ గలుగు ఫలము ఇచట ప్రశంసించఁబడుచున్నది. అరుణ కేతుకాగ్నికి ఉదకములకుఁ గల మిథునీ భావ రూప సంబంధమును తెలిసికొనినవాఁడు మిథున శక్తి కలవాఁడగును. ఇచట వేదన ఫలము "మిథునవా నృవతి। య ఏవం వేద" అని పునరుక్తమైనది. ఈ పునర్వచనము ఉపసంహారము (ముగింపు) కొఱకని గ్రహించఁదగినది.

ద్వావింశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ప్రథమ ప్రపాఠకే త్రయోవింశోఽనువాకః।

1. మంత్రము. అపో॑ వా ఇద॑ మాసస్స॒లిలమే॒వ। స ప్ర॒జాప॑తి రేక॑ः పుష్కర॑ ప॒ర్ణే సమ॑భవత్। తస్యాన్తర్మన॑సి కామ॑ः సమ॑వర్తత। ఇద॑గ్ం సృ॑జే॒ యమి॑తి। తస్మాద్యత్పు॑రుషో మన॑సాకభిగచ్ఛతి। తద్వాచా వ॑దతి। తత్కర్మ॑ణా కరోతి। తదే॒షాకభ్యనూ॑క్తా, ఇతి॥

అవతారిక: ఈ యనువాకమునందు కూడ సృష్టి నుపన్యసించుట మూలమున అరుణ కేతుకాగ్నిని, తదంగములైన ఉదకములను శ్రుతి ప్రశంసించుచున్నది. ప్రథమమున సృష్ట్యాదియందు కామోత్పత్తిని శ్రుతి చూపించుచున్నది.

అర్థము: ఇదమ్ = ఈ పరిదృశ్యమానమైన జగత్తు, పూర్వమ్ = పుట్టుటకు పూర్వము, ఆపః వై = ఉదకములే, ఆసన్ = ఉన్నవి. సలిలమేవ = బలమే, ఆసత్ = ఉండెను. పుష్కర పర్ణే = ఆ జలమధ్యమందు ఒకానొక తామరాకు నందు, సఃప్రజాపతిః = ఆ జగదీశ్వరుఁడైన ప్రజాపతి, సమభవత్ = బాగుగ ఆవిర్భవించెను. తస్య = ఆ ప్రజాపతి యొక్క, అన్తఃమనసి = మనస్సు యొక్క మధ్యమందు, 'ఇదమ్ = ఈ సర్వ జగత్తును, సృజేయమ్ ఇతి = సృజించెదన'ని కామఃకోరిక (సంకల్పము), సమవర్తత = కలిగెను. తస్మాత్ = ఆ కారణమువలన, పురుషఃపురుషుఁడు, మనసా = మనస్సుచే, యత్ అభిగచ్ఛతి = దేనిని పొందుచున్నాఁడో (సంకల్పించుచున్నాడో), తత్ = దానిని, వాచా = వాగింద్రియముచే వదతి = చెప్పు చున్నాఁడు. తత్ = దానిని, కర్మణా = శరీర వ్యాపారముచే, కరోతి = చేయుచున్నాడు తత్ = ఆ కామము యొక్క ప్రథమోత్పత్తి లక్షణమైన అర్థమువందు, ఏషా = ఈ వక్ష్యమాణ ఋక్కు, అభి అనూక్తా = శాఖాంతరమందు చెప్పఁబడినది.

తాత్పర్యము: ఇప్పుడు మనము చూచుచున్న సర్వ జగత్తు పుట్టుటకు పూర్వము ఉదకములే ఉండెను. పృథివ్యాది పంచభూతాంతర్గతమైన ఉదకము కూడ లేదు. కేవలము సలిలమే యుండెను. ఆ యుదకముల మధ్యమున ఒకానొక తామరాకునందు జగదీశ్వరుఁడైన యా ప్రజాపతి ఆవిర్భవించి యుండెను. అప్పుడా ప్రజాపతి యొక్క మనస్సులో 'ఈ సర్వజగత్తును సృష్టించుతునని' సంకల్పము కలిగెను. వాక్కరీరాదులకంటె పూర్వము మనస్సునందు కోరిక కలిగెను కనుక ఆ ప్రజాపతి సంతతీయుఁడు దేనిని మనస్సుచే సంకల్పించునో, దానిని వాగింద్రియముచే చెప్పును. పిమ్మట దానిని శరీర వ్యాపారముచే చేయును. సృష్టికి పూర్వము(ప్రజాపతికి ప్రథమమున సృష్ట్యుత్పత్తి విషయకమైన సంకల్పము కలిగెనను నర్థమును తెలియజేయు ఋక్కు ఒకానొకటి శాఖాంతరము నందు ఆమ్నాత మైనది. అది యిచట చెప్పఁబడుచున్నది.

2. ముక్కు. కామస్తదగ్రే సమవర్తతాధి । మనసో రేతః ప్రథమం యదాసీత్ (౧)

సతో బన్ధుమసతి నిరవిన్దన్ । హృది ప్రతీష్యా కవయో మనీషేతి, ఇతి ॥

అర్థము: యత్ = ఎప్పుడు, మనసః = ప్రజాపతి యొక్క మనస్సు నుండి, ప్రథమమ్ = మొదటిదైన, రేతః = కార్యము, ఆసీత్ = ఆయెనో, తత్ = అప్పుడు (సృష్టి కాలమునందు), అగ్రే = ప్రథమమున, కామః = సర్వమును సృష్టింతు ననెడి అభిలాష, అధి సమవర్తత = అధికముగ బాగుగ కలిగెను. మనీషా (ః) = మనీషులైన, కవయః = విద్వాంసులు (ఆయా సృష్టులలోని ప్రజాపతులు) హృది = మనస్సునందు, ప్రతీష్యా (చ్య) = ప్రత్యేకముగ నిశ్చయించి, సతః = ఉంటున్న వ్యక్తమైన జగత్తునకు బంధకమైన (ఉత్పత్తి హేతువైన) కామమును, నిరవిన్దన్ = నిష్కర్షగా పొందిరి.

తాత్పర్యము: ప్రజాపతి మనస్సు నుండి ప్రథమ కార్యము అయినప్పుడు అనఁగా సృష్టికాలమునందు సర్వమును సృష్టించెద ననెడి అభిలాషము ప్రజాపతి మనస్సునందు అధికముగ కలిగెను. పూర్వ సృష్టి లీనము కాఁగా అవ్యక్తమైన జగత్కారణమందు సృజించఁబడఁబోవు ప్రాణి కర్మోద్భవము జరుగుచుండఁగా ప్రజాపతి మనస్సునుండి ప్రథమ కార్యము ఉత్పన్నమైన సమయమున ఆ కార్యము సృష్టి విషయేచ్ఛా రూపమున నిష్పన్న మైనదనిఁ యర్థము. మనీషులైన (మనస్సునకు ఈశులైన) ఆ యా సృష్టులలోని ప్రజాపతులు తమ మనస్సునందు ప్రత్యేకముగ నిశ్చయించి విద్యమాన వ్యక్త జగదుత్పత్తి హేతువైన కామమును అవ్యక్తమైన జగత్కారణము నందు నిష్కర్షించి పొందిరి. కేవలము ఈ సృష్టియందే కాక సర్వ సృష్టులందు కూడా ప్రవృత్తులైన ప్రజాపతులు కామమునే ప్రథమమున పొందుచున్నారు. ప్రజాపతికి ప్రథమమున కామము ఉత్పన్న మైనదను నర్థమున ఉక్తమైన ముక్కు. ఇదియే. ముక్కునందలి ఇతి శబ్దము మంత్ర సమాప్త్యర్థకము. ఈ మంత్రముచే ఒక యిష్టకను ఉపధానము చేయవలెను.

3. మంత్రము. ఉపైనం తదుపనమతి । యత్కామో భవతి । య ఏవం వేద, ఇతి ॥

అర్థము: యః = ఏ పురుషుఁడు, ఏవమ్ = ఈ విధముగ, వేద = కామ మాహాత్మ్యమును, తెలిసికొనుచున్నాఁడో, సః = ఆ పురుషుఁడు, యత్కామః భవతి = ఏ విషయమైన కామము కలవాఁడ గుచున్నాఁడో, తత్ = ఆ వస్తువు, ఏనమ్ = ఈ తెలిసికొనినవానిని, ఉపనమతి = పొందుచున్నది.

తాత్పర్యము: ఈ విధముగ కామ మాహాత్మ్యమును తెలిసికొనినవానిని తాను కోరిన వస్తువు తనను పొందును. "కామస్తదగ్రే" అను ముక్కుచే సంకల్పవతీ నామకమైన యిష్టక నుపధానము చేయవలెను.

4. మంత్రము. స తపోఽతప్యత । స తపస్తప్త్వా । శరీర మధూనుత । తస్య

యన్మాగ్ంస మాసీత్ । తతోఽరుణాः కేతవో వాతరశనా ఋషయ

ఉదతిష్ఠన్ (౨) । యో నఖాः । తే వైఖానసాः । యే వాలాः । తే వాలఖిల్యాः । యో రసः । సోఽపామ్, ఇతి ॥

అర్థము: సః = ఆ ప్రజాపతి, తపః అతప్యత = పర్యాలోచన రూప తపస్సును చేసెను. సః = అతఁడు, తపః తప్త్వా = పర్యాలోచన రూప తపస్సు నాచరించి, శరీరమ్ = తన శరీరమును, అధూనుత = కంపింపఁజేసెను. తస్య = ఆ కంపిత శరీరమునకు, యత్ మాంసమ్ ఆసీత్ = ఏ మాంసము కలదో, తతః = ఆ మాంసమునుండి, అరుణాः = అరుణ నామకులు, కేతవః = కేతు నామకులు, వాతరశనాः = వాతరశన నామకులునగు, ఋషయః = ఋషులు, ఉదతిష్ఠన్ = ఉద్భవించిరి. యే నఖాः = ఆ శరీరమునకు ఏ గోళ్లు, ఆసన్ = ఉండెనో, తే = అవి, వైఖానసాः = వైఖానస నామక మునులుగా అభవన్ = అయినవి. యే వాలాः = ఆ శరీరమునకు ఏ కేశములు, ఆసన్ = ఉండెనో, తే = అవి, వాలఖిల్యాः = వాలఖిల్య నామక మునులుగా, అభవన్ = అయినవి. యః రసః = ఆ శరీరము యొక్క ఏ సారాంశము, ఆసీత్ = ఉండెనో, సః = అది, అపామ్ = ఉదకములలో, (కశ్చిత్ కూర్మః = ఒకానొక కూర్మము, ఆభూత్ = ఆయెను).

తాత్పర్యము: ఇచట కామనానంతరము ఏర్పడిన సృష్టి చూపఁబడుచున్నది. ఆ ప్రజాపతి సృష్టిని కామన చేసి (కోరి) తపస్సు చేసెను. ఇచట తపస్సు అనఁగా ఉపవాసాది రూపము కాదు. మఱేమనఁగా- సృజింపఁదగిన వస్తువు ఎటువంటిది? అను పర్యాలోచన రూపమైన తపస్సు. ఆథర్వణికులు కూడ "యః సర్వజ్ఞః స సర్వవిద్యస్య జ్ఞానమయం తపః" = ఎవఁడు సర్వజ్ఞుఁడో, ఎవని తపస్సు జ్ఞానమయమో, అతఁడు సర్వవిదుఁడు" అని తపస్సు జ్ఞానమయమని చెప్పిరి. ఆ ప్రజాపతి పర్యాలోచన రూప తపస్సు చేసి స్రష్టవ్య విశేషమును నిశ్చయించి తన శరీరమును కంపింపఁజేసెను. ఆ కంపనము వలన స్వ శరీర మాంసము నుండి అరుణ, కేతు, వాతరశన నామకులైన ఋషులు ఉద్భవించిరి. గోళ్ల నుండి వైఖానస మునులు, కేశముల నుండి వాలఖిల్య ముములును ఉద్భవించిరి. ఆ శరీరము యొక్క సారాంశము ఉదకముల మధ్యమున ఒకానొక కూర్మమైనది.

5. మంత్రము. అన్తరతः కూర్మం భూతగ్ం సర్పన్తమ్ । తమబ్రవీత్ । మమ్మ వై

త్వఞ్జాగ్ంసా । సమభూత్ (౩) । నేత్యబ్రవీత్ । పూర్వమ్మేవాహ మిహాక

సమితీ । తత్పురుషస్య పురుషత్వమ్ । స సహస్రశీర్షా పురుషః । సహస్రా

క్షः సహస్రపాత్ । భూత్వోదతిష్ఠత్ । తమబ్రవీత్ । త్వం వై పూర్వగ్ం

సమభూः । త్వమిదం పూర్వः కురుష్వేతి, ఇతి ॥

అర్థము: అన్తరతः = జల మధ్యమందు, కూర్మం భూతమ్ = కూర్మాకారముతో నిష్పన్న మైనట్టియు, సర్పన్తమ్ = అచటనే సంచరించుచున్నట్టియు, తమ్ = ఆ పురుషుని గూర్చి, అబ్రవీత్ = ప్రజాపతి పలికెను. (హే

కూర్మ = ఓ కూర్మమా!,) మమ = నా యొక్క, త్వఙ్మాంసా(త్) వై = శరీరమునకు, మాంసమునకును సంబంధించిన సారము నుండియే, సమభూత్ = పుట్టితివి. (అని పలికెను). నేతి అబ్రవీత్ = అప్పుడా కూర్మము కాదని పలికెను. పూర్వమేవ = కూర్మశరీరోత్పత్తికి పూర్వమే, అహమ్ = నేను, ఇహ = ఈ స్థానమునందు, ఆసమ్ ఇతి = ఉంటినని (కూర్మము పలికెను). తత్ = పూర్వమే ఉన్నానని చెప్పుటవలన, పురుషస్య = పురుషుఁడైన పరమాత్మకు, పురుషత్వమ్ = పురుషుఁడను నామధేయము, (నిష్పన్నమ్ = ఏర్పడినది). సః పురుషః = కూర్మ శరీర వర్తియగు ఆ పరమాత్మ, సహస్రశీర్షా = సహస్ర సంఖ్యాకములైన శిరస్సులు కలవాఁడు గాను, సహస్రాక్షః = సహస్ర సంఖ్యాకములైన కన్నులు కలవాఁడు గాను, సహస్రపాత్ = సహస్ర సంఖ్యాకములైన పాదములు కలవాఁడు గాను, భూత్వా = అయి, ఉదతిష్ఠత్ = ప్రాదుర్భవించెను. (హే పరమాత్మన్! = ఓ పరమాత్మా!), పూర్వమ్ = నా శరీరము కంటె పూర్వము, త్వం వై = నీవే, సమభూః = ఉంటివి. పూర్వః = నాకంటె పూర్వమే ఉన్నటువంటి, త్వమ్ = నీవు, ఇదమ్ = ఈ జగత్తును, కురుష్వేతి = చేయుమని, (ప్రజాపతిః = ప్రజాపతి), తమ్ = ఆ పరమాత్మను గూర్చి, అబ్రవీత్ = పలికెను.

తాత్పర్యము: జల మధ్యమున కూర్మాకారముతో నిష్పన్నుఁడై ఆ స్థానము నందు సంచరించుచున్న పురుషునితో ప్రజాపతి యీ విధముగ పలికెను- 'ఓ కూర్మమా! మదీయ త్వక్ మాంసముల సంబంధమైన సారము నుండియే నీవు పుట్టితివి'. 'నేను త్వదీయ శరీర రసమునుండి పుట్టలేదు. కూర్మాకారమైన శరీరమే నీ శరీర రసమునుండి పుట్టినది. నేను అయినచో సర్వగత నిత్య చైతన్య రూపుఁడ నగుటవలన పూర్వమే ఈ స్థానమునందుంటిని' అని కూర్మము ప్రజాపతితో ననెను. పూర్వము ఉన్నానని చెప్పుట వలన పరమాత్మకు పురుష నామధేయ మేర్పడినది. కూర్మ శరీర వర్తియైన పరమాత్మ ఈ విధముగ పలికి తన సామర్థ్యమును తెలియఁజేయుటకై ఆ పరమాత్మ సహస్ర శిరస్సులతోడను, సహస్రాక్షులతోడను, సహస్ర పాదములతోడను కూడియుండినవాఁడై ప్రాదుర్భవించెను. అప్పుడు ప్రజాపతి ఆ విరాడ్రూపమును చూచి ఓ పరమాత్మా! నా శరీరము కంటె పూర్వము నీవే ఉన్నావు. కావున మత్పూర్వభావివైన నీవే ఈ సర్వ జగత్తును సృజించుమని అచటఁగల పరమాత్మతో పలికెను. కూర్మముతో ప్రజాపతికి జరిగిన సంవాదము ఇచట తెలియఁజేయఁబడినది.

8. మంత్రము. స ఇత ఆదాయాపః (ళ) । అఞ్జలినా పురస్తా దుపాదధాత్ । ఏవా హ్యేవేతి । తత ఆదిత్య ఉదతిష్ఠత్ । సా ప్రాచీ దిక్, ఇతి ॥

అర్థము: సః = ఆ పరమేశ్వరుఁడు (స్వయముగ ఆరుణ కేతుక రూపుఁడగుచు), ఇతః = ఈ సృష్టికంటె పూర్వమే సిద్ధమైయున్న మహాజలము నుండి, అపః = కొన్ని ఉదకములను, అఞ్జలినా = తన దోసిలితో, ఆదాయ = తీసికొని, పురస్తాత్ = పూర్వ దిక్కునందు, ఏవాహ్యేవేతి = "ఏవాహ్యేవ" అను మంత్రముతో, ఉపాదధాత్ = ఉపధానము చేసెను (ఉంచెను). తతః = ఆ సమంత్రకోపధానము వలన, ఆదిత్యః = ఆదిత్యుఁడు, ఉదతిష్ఠత్ = ఉద్భవించెను. సా దిక్ = ఆ దిక్కు, ప్రాచీ = ప్రాక్ దిక్కు, అభూత్ = అయినది.

తాత్పర్యము: ఆ పరమేశ్వరుఁడు స్వయముగ ఆరుణ కేతుక రూపుఁడగుచు ఈ సృష్టికంటెను పూర్వమే సిద్ధమై "ఆపో వా ఇద మాసన్సలిలమేవ" అని చెప్పఁబడియున్న మహాజలము నుండి కొంత జలమును తన దోసిలితో

తీసికొని ఆ అభిష్టకను పూర్వ దిక్కునందు "ఏవాహ్యేవ" = 'అయన శీలుఁడనైన ఓ యాదిత్యా! పొందఁదగిన కోరిక లన్నియు నీవే అగుచున్నావు'. అను మంత్రముతో నుపధానము చేసెను. ("ఏవాహ్యేవ" అను మంత్రము ఆదిత్య పరముగా 20వ అనువాకమున వ్యాఖ్యానించఁబడినది.) ఆ సమంత్రకోపధానము వలన ఆదిత్యుఁడు పుట్టెను. ఏ దిక్కునందు ఆదిత్యుఁడు పుట్టెనో, ఆ దిక్కు ప్రాగ్దిక్కు అయినది. పూర్వ మంత్రమందు ప్రజాపతిచే చెప్పఁబడిన పరమేశ్వరుని యొక్క సృష్టి ప్రకారము ఈ మంత్రమునందు చూపఁబడినది.

7. మంత్రము. అథాఽరుణఃకేతు ర్దక్షిణత ఉపాదధాత్ । ఏవాహ్యగ్న ఇతి ।

తతో వా అగ్ని రుదతిష్ఠత్ । సా దక్షిణా దిక్ । అథాఽరుణఃకేతుః పశ్చాదుపాదధాత్ । ఏవా హి వాయో ఇతి । (ఈ) తతో వాయురుదతిష్ఠత్ । సా ప్రతీచీ దిక్ । అథాఽరుణఃకేతుః దుత్తరత ఉపాదధాత్ । ఏవా హీన్ద్రేతి । తతో వా ఇన్ద్ర ఉదతిష్ఠత్ । సోదీచీ దిక్ । అథాఽరుణఃకేతుర్మధ్య ఉపాదధాత్ । ఏవా హి పూషన్నితి । తతో వై పూషోదతిష్ఠత్ । సేయం దిక్ । (ఒ) అథాఽరుణఃకేతుఃరుపరిష్టా దుపాదధాత్ । ఏవా హి దేవా ఇతి । తతో దేవ మనుష్యాఃపితరఃగన్ధర్వాప్సర స్స శ్చోదతిష్ఠన్ । సోర్ధ్వా దిక్, ఇతి ॥

అర్థము: అథ = పూర్వ దిక్కునందు అభీష్టకోపధానము చేసిన పిమ్మట, అరుణః కేతుః = అరుణ కేతు రూప పరమేశ్వరుఁడు, ఏవా హ్యగ్న ఇతి = 'ఏవా హ్యగ్నే' = ఓ యగ్నీ! పొందఁదగిన కోరిక లన్నియు నీవే యగుచున్నావు' అను మంత్రముచే, దక్షిణతః = దక్షిణ దిక్కునందు, ఉపాదధాత్ = అభీష్టకను (ఉదకములను) ఉపధానము చేసెను. తతః వై = ఆ సమంత్రకోపధానము వలననే, అగ్నిః = అగ్ని, ఉదతిష్ఠత్ = ఉద్భవించెను. సా దిక్ = ఆ దిక్కు, దక్షిణా = దక్షిణ దిక్కు, అభూత్ = అయినది. అథ = దక్షిణ దిక్కు నందు అభీష్ట కోపధానము చేసిన తరువాత, అరుణఃకేతుః, పశ్చాత్ = పశ్చిమ దిక్కునందు, "ఏవా హి వాయో ఇతి" = 'ఓ వాయూ! పొందఁదగిన కోరిక లన్నియు నీవే' అను మంత్రముచే, ఉపాదధాత్. తతః = ఆ సమంత్రకోపధానము వలన, వాయుః = వాయువు, ఉదతిష్ఠత్. సా దిక్ = ఆ దిక్కు, ప్రతీచీ = పశ్చిమ దిక్కు, అభూత్.

అథ, అరుణఃకేతుః, "ఏవా హీన్ద్రేతి" = 'ఓ యింద్రా! పొందఁదగిన కోరిక లన్నియు నీవే యగుచున్నావు కదా!' అను మంత్రముచేత, ఉత్తరతః = ఉత్తర దిక్కునందు, ఉపాదధాత్. తతః వై = ఆ శమంత్రకోష్ట

కోపధానము వలననే, ఇన్ద్రః, ఉదతిష్ఠత్. సా దిక్ = ఆ దిక్కు, ఉదీచీ = ఉత్తర దిక్కు, అభూత్. అథ, ఆరుణః కేతుః, "ఏవా హి పూషన్నితి" = 'ఓ పూష దేవా! పొందఁదగిన కోరికలన్నియు నీవే కదా!' అను మంత్రముచే, మధ్యే = మధ్య (అవాంతర) దిక్కునందు, ఉపాదధాత్. తతః వై, పూషా = పూష దేవుఁడు, ఉదతిష్ఠత్. సా దిక్ = ఆ దిక్కు, ఇయమ్ = ఈ అధో దిక్కు, అభూత్. అథ, ఆరుణః కేతుః, "ఏవా హి దేవాః ఇతి' = 'ఓ దేవతలారా! పొందఁదగిన కోరిక లన్నియు మీరే కదా!' అను మంత్రముచే, ఉపరిష్టాత్ = పై భాగమున, ఉపాదధాత్. తతః, దేవ మనుష్యాః పితరః = దేవతలు, మనుష్యులు, పితృదేవతలు, గన్ధర్వాప్సరసః చ = గంధర్వులు, అప్సరసలును, ఉదతిష్ఠన్ = పుట్టిరి. సా దిక్ = ఆ దిక్కు, ఊర్ధ్వా = ఊర్ధ్వ దిక్కు, అభూత్.

తాత్పర్యము: అరుణ కేతురూప పరమేశ్వరుఁడు ప్రాగ్దిక్కునందు ఉదకములను (అభీష్టకను) ఉపధానము చేసిన పిమ్మట దక్షిణ, పశ్చిమ, ఉత్తర, మధ్యమ, ఊర్ధ్వ దిక్కులందు వరుసగా "ఏవా హ్యగ్నే" "ఏవా హి వాయో", "ఏవా హీన్ద్ర" "ఏవా హి పూషన్", "ఏవా హి దేవాః" అను మంత్రములచే ఉదకములను (అభీష్టకలను) ఉపధానము చేయఁగా ఆ సమంత్రకోపధానము వలననే దక్షిణ, పశ్చిమ, ఉత్తర, మధ్యమ, ఊర్ధ్వ దిక్కులందు వరుసగా అగ్ని, వాయు, ఇంద్ర, పూష దేవతలు, సర్వ దేవతలు, మనుష్యులు, పితృదేవతలు, గంధర్వాప్సరసలు పుట్టిరి. హి శబ్దము ప్రసిద్ధార్థకము. సర్వ దేవతలు సర్వకామ ప్రదులు కనుక వారు 'కామరూపులు' అను విషయమును హి అను శబ్దము తెలియఁజేయుచున్నది. పూర్వ మంత్రము నందు చెప్పఁబడిన ప్రకారముగ ఇచట క్రమముగ సర్వ దిక్కుల యుత్పత్తి చెప్పఁబడినది. మఱియు నిచట దేవ మనుష్యాదుల సృష్టి కూడ చెప్పఁబడినది.

8. మంత్రము. యా విప్రుషో వి పరాపతన్ । తాభ్యోఽసురా రక్షాగ్ంసి
పిశాచా శ్చోదతిష్ఠన్ । తస్మాత్తే పరాభవన్ । విప్రుడ్భ్యో హి తే ॥
సమభవన్, ఇతి ॥

అర్థము: యాః విప్రుషః = దోసిలితో ఉపధానము చేయఁబడిన యే ఉదకముల యొక్క బిందువులు, వి పరాపతన్ = వివిధములుగా అయి అంతటను పడినవో, తాభ్యః = ఆ యుదక బిందువుల నుండి, అసురాః = అసురులు (రాక్షస జాతి విశేషములు), రక్షాంసి = రక్షస్సులు, పిశాచాః = పిశాచములు, ఉదతిష్ఠన్ = ఉద్భవించిరి. హి = ఏ కారణము వలన, తే = ఆ యసురాదులు, విప్రుడ్భ్యః = వివిధములుగా పడిన జల బిందువుల నుండి సమభవన్ = పుట్టిరో, తస్మాత్ = ఆ కారణమే వలన, తే = ఆ యసురాదులు, పరాభవన్ = పరాభూతు లైరి. (అధము లగుచు నశించిరి).

తాత్పర్యము: పూర్వము దేవ సృష్టి చెప్పఁబడినది. ఇచట అసుర సృష్టి చెప్పఁబడుచున్నది. అంజలిచే మపధానము చేయఁబడిన ఉదకముల యొక్క బిందువులు వివిధములై ఆ యుపధాన ప్రదేశము కంటె బహిఃప్రదేశము నందు పడినవి. ఆ పడిన ఉదక బిందువుల నుండి అసుర, రాక్షస, పిశాచములు అను రాక్షస జాతీయులు

పుట్టిరి. ఉదక బిందువులు పరాభూతములు (ఉపధాన ప్రదేశమునకు వెలుపల అంతటను పడినవి) కనుక వారు పరాభూతులైరి. అసురులు అసురులు, రక్షస్సులు, పిశాచములు అను భేదముచే మూఁడు విధములుగ నున్నారు.

9. మంత్రము. తదేషాఽభ్యనూక్తా (ఽ), ఇతి ॥

అర్థము: తత్ = 'ఉదకముల నుండి సర్వము ఉత్పన్నము' అను ఆ యర్థమునందు ఏషా = ఈ వక్ష్యమాణ ఋక్కు, అనూక్తా = శాఖాంతరమందు ఉక్తమైనది.

తాత్పర్యము: ఉదకముల నుండి ఈ సృష్టి విస్తరించఁబడినదను విషయమునకు సంగ్రహ రూపమైన ఋక్కును శ్రుతి అవతరింపఁ జేయుచున్నది. ఉదకముల నుండి సర్వము సముత్పన్న మను నర్థమునందు ఈ వక్ష్యమాణమైన ఒకానొక ఋక్కు శాఖాంతరము నందు ఆమ్నాత మైనది.

10. మంత్రము. ఆపో హ యద్బృహతీర్గర్భ మాయన్ । దక్షం దధానా జనయన్తీ
స్వయంభువమ్ । తతో హమేఽధ్యసృజ్యన్త సర్గాః । అద్భ్యో వా
ఇదగ్ం సమభూత్ । తస్మాదిదగ్ం సర్వం బ్రహ్మ స్వయమ్భ్వితి, ఇతి ॥

అర్థము: దక్షమ్ = వృద్ధిశీలమైన గర్భమును, దధానాః = ధరించుచున్నవియు, స్వయమ్భువమ్ = కూర్మ రూప పరమాత్మను, జనయన్తీః = పుట్టించ వలెనను కోరిక కలవియునగు, బృహతీః (బృహత్యః) = ప్రౌఢములైన, ఆపః = ఉదకములు, యత్ గర్భమ్ = జగద్రూపమైన యే గర్భమును, ఆయన్ = పొందినవో, తతః = విరాడ్రూపమైన ఆ యుదకముల గర్భము నుండి, ఇమే సర్గాః = ఈ సృజ్యమాన లోకములు, అధ్య సృజ్యన్త = సృజించఁబడినవి. (సృష్ట్యర్హములైన ఈ లోకములను సృష్టించెనని యర్థము.) అద్భ్యః = ఉదకముల నుండి, ఇదమ్ = ఈ జగత్తు, సమభూత్ వై = సముత్పన్నము. కనుక ఈ పాదత్రయముచే చెప్పఁబడిన అర్థము యుక్తమే. తస్మాత్ = కూర్మ రూప బ్రహ్మమే సర్వ జగత్తును సృష్టించినందువలన, ఇదం సర్వమ్ = ఈ సర్వ జగత్తు, స్వయమ్భు = స్వతస్సిద్ధమైన బ్రహ్మమే. ఇతి = ఈ మంత్రముచే, (ఇష్టకామ్ = ఇష్టకను, ఉపదధ్యాత్ = ఉపధానము చేయవలెను.)

తాత్పర్యము: ఉదకముల నుండి సర్వము సముత్పన్నమను నర్థమును సంగ్రహముగ ఈ ఋక్కు తెలియఁజేయు చున్నది- ప్రౌఢములైన యుదకములు జగద్రూపమైన గర్భమును పొందినవి. ఆ యుదకములు వృద్ధి నొందు శీలము గల గర్భమును ధరించినట్టివి. కూర్మ రూప పరమాత్మను పుట్టించవలె ననెడి కోరిక కలవియు, విరాడ్రూపమైన యా యుదకముల గర్భము నుండి ఈ లోకములు సృజింపఁబడినవి. కూర్మ రూప పరమాత్మ సృష్ట్యర్హములైన యీ లోకములను సృష్టించెనని యర్థము. కూర్మ రూప బ్రహ్మమే సర్వ జగత్తును సృష్టించినందు వలన ఈ సర్వ జగత్తు స్వతస్సిద్ధమైన బ్రహ్మమే. "అద్భ్యో వా ఇదగ్ం సమభూత్"

అను వాక్యము బ్రాహ్మణ రూపమైనను ఋక్కులోని మూడవ పాదము యొక్క తాత్పర్యమును ప్రదర్శించుటకై మంత్ర (ఋక్కు) మధ్యమందు సమామ్నాత మైనది. ఈ మంత్రముచే ఒక యిష్టక నుపధానము చేయవలెను.

11. మంత్రము. తస్మాదిదగ్ం సర్వగ్ం శిథిల మివాధ్రువ మివాభవత్, ఇతి ॥

అర్థము: తస్మాత్ = శిథిలములైన యుదకముల నుండి పుట్టుటవలన, ఇదం సర్వమ్ = ఈ సర్వ జగత్తు, శిథిలమివ = శిథిలము వలెను, అధ్రువమివ = అనిత్యమువలెను, అభవత్ = అయినది.

తాత్పర్యము: ఉదకములు శిథిలములే కాని, పాషాణమువలె దృఢములు కావు అట్టి శిథిలములైన యుదకముల నుండి పుట్టిన యీ సర్వ జగత్తు శిథిలముగాను, అనిత్యముగాను కనఁబడుచున్నది. ఇచట శిథిల పదమునకు వ్యాఖ్యానమే అధ్రువమను పదము. శిథిలము = సంధులు వదలినది, జీర్ణమైనది. ఇచట యుక్తిచే జగత్తునకు కార్యత్వము చూపఁబడినది.

12. మంత్రము. ప్రజాపతిర్వావ తత్ । ఆత్మనాఽకామయం విధాయ ।

తదేవానుప్రావిశత్, ఇతి ॥

అర్థము: తత్ = ఆ జగత్తు, ప్రజాపతిః వావ = ప్రజాపతి. (సః = ఆ ప్రజాపతి), ఆత్మనా = సాధనాంతర నిరపేక్షమైన స్వ సామర్థ్యముచే, ఆత్మానమ్ = స్వ స్వరూపమును, విధాయ = జగదాకారముగఁ జేసి, తదేవ = ఆ జగత్తునే, అనుప్రావిశత్ = అనుసరించి ప్రవేశించెను.

తాత్పర్యము: కేవలము కార్యముగ ఉత్పన్నమైనది శిథిల మగును. కాని, ఆ జగత్తు ప్రజాపతియే. ఘటమునందు మృదంశము, పృథు బుధ్నోదరా కారాంశము అను అంశద్వయము ఉన్నవిధముగ జగత్తునందు కూడ సచ్చిదానందరూప ప్రజాపత్యంశము, నామరూపాంశము అను అంశద్వయము కలదు. ఆ యంశద్వయములో నామరూపములే కార్యము లగుట వలన కార్యమైన ఆ నామరూపాంశము శిథిలమైనను సచ్చిదానంద రూప ప్రజాపత్యంశమునకు దార్ఢ్యము కలదు. ఆ ప్రజాపతి సాధనాంతర నిరపేక్షమైన స్వ సామర్థ్యముచే స్వ స్వరూపమును జగదాకారముగఁ జేసి ఆ జగత్తునే అనుసరించి శరీరములందు చిద్రూపమున ప్రవేశించెను. ఇచట ఈ జగత్తునకు దార్ఢ్యోపాయము చూపఁబడినది. ఈ యర్థమునందు శ్రుతి ఒక ఋక్కు నుదాహరించుచున్నది.

13. మంత్రము. తదేషాఽభ్యనూక్తా (ఴ), ఇతి ॥

అర్థము: తత్ = 'స్వయముగనే సృష్టించి అందు ప్రవేశించెను' అను ఆ యర్థమునందు, ఏషా = ఈ వక్ష్యమాణమైన ఒకానొక ఋక్కు, అభ్యనూక్తా = శాఖాంతరము నందు చెప్పఁబడినది.

14. మంత్రము. విధాయ లోకాన్విధాయ భూతాని । విధాయ సర్వాః

ప్రదిశో దిశశ్చ । ప్రజాపతిః ప్రథమజా ఋతస్య । ఆత్మనాఽఽత్మా

న మభిసంవివేశేతి, ఇతి ॥

అర్థము: ఋతస్య = సత్యమైన పర(బ్రహ్మము యొక్క, (సకాశాత్ = సమీపము నుండి,) ప్రథమజాః = ప్రథమమున పుట్టిన, ప్రజాపతిః = ప్రజాపతి, లోకాన్ = భూరాది లోకములను, విధాయ = చేసి (సృష్టించి), భూతాని = ప్రాణులను, విధాయ = చేసి, సర్వాః = సమస్తములైన, ప్రదిశః = ప్రాచ్యాది ముఖ్య దిక్కులను, చ = మఱియు, దిశః = ఆగ్నేయాదులైన విదిశలను, విధాయ = చేసి, ఆత్మనా = స్వకీయ చైతన్యముచే. ఆత్మానమ్ = స్వ శరీర రూప జగత్తును, అభి సంవివేశ = అంతటను బాగుగ ప్రవేశించెను. ఇతి = ఈ మంత్రముచే, (కాచిత్ ఒకానొక, ఇష్టకా = ఇష్టక, ఉపధేయా = ఉపధానము చేయఁదగినది).

తాత్పర్యము: పైని నిర్దిష్టమైన ఋక్కు ఇచట చెప్పఁబడినది. సత్య స్వరూపమైన పర(బ్రహ్మము సమీపము నుండి ప్రథమమున పుట్టిన ప్రజాపతి భూరాది లోకములను, ప్రాణులను, సమస్తములైన ప్రాచ్యాది ముఖ్య దిక్కులను, ఆగ్నేయాది విదిశలను చేసి (సృష్టించి) స్వకీయ చైతన్యముచే స్వ స్వరూపమైన జగత్తు నందంతటను బాగుగ ప్రవేశించెను. ఈ మంత్రముచే ఒకానొక యిష్టక నుపధానము చేయవలెను.

15. మంత్రము. సర్వ మేవేద మాప్త్వా । సర్వ మవరుధ్య । తదేవాను ప్రవిశతి ।

య ఏవం వేద (ఴ), ఇతి ॥

అసీదతిష్ఠన్నభూదహో వాయో ఇతి సేయం దిగభ్యనూక్తాఽభ్యనూక్తాఽహ్ని చ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ప్రథమ ప్రపాఠకే త్రయోవింశోఽనువాకః ॥౨౩॥

అర్థము: యః = ఏ పురుషుఁడు, ఏవమ్ = ఈ పూర్వోక్త ప్రకారముగ (ప్రజాపతి సృష్టి ప్రకారమును), వేద = తెలిసికొనుచున్నాఁడో, సః = ఆ పురుషుఁడు, సర్వమేవ = జగత్తునందు ఉంటున్నటువంటి, ఇదమ్ = ఈ ఫలమును, ఆప్త్వా = పొంది, సర్వమ్ = సమస్తమును అవరుధ్య = స్వాధీనము చేసికొని, తదేవ = ఆ జగత్తునే, అను ప్రవిశతి = అనుసరించి ప్రవేశించుచున్నాఁడు.

తాత్పర్యము: ఈ పూర్వోక్త ప్రజాపతి యొక్క సృష్టి ప్రకారమును తెలిసికొనిన పురుషుఁడు జగత్తునందుఁ గల ఫలమును పొంది దానిని వశము చేసికొని ఆ జగత్తునే ప్రవేశించును. సర్వాత్మకుఁ డగునని యర్థము. ఇచట యథోక్త సృష్టి వేదనము ప్రశంసించఁబడినది.

త్రయోవింశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ప్రథమ ప్రపాఠకే చతుర్వింశోఽనువాకః ।

1. మంత్రము. చతుష్టయ్య ఆపో గృహ్ణాతి । చత్వారి వా అపాగ్ం రూపాణి ।

మేఘో విద్యుత్ । స్తనయిత్ను ర్వృష్టిః । తాన్యేవావరున్ధే, ఇతి ॥

అర్థము: చతుష్టయ్యః ఆపః = ఉపధానమునకై నాలుగు విధములైన ఉదకములను, గృహ్ణాతి = గ్రహించవలెను. అపామ్ = ఉదకముల యొక్క, రూపాణి = రూపములు, (నిరూపకములు), చత్వారి వై = నాలుగే. మేఘః = మేఘము, విద్యుత్ = మెఱుపు, స్తనయిత్నుః = గర్జనము, వృష్టిః = వర్షము. తాన్యేవ = ఆ నాలుగింటినే, అవరున్ధే = స్వాధీనము చేసికొనుచున్నవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: వెనుకటి అనువాక ద్వయముచేత ఉదకముల ప్రశంసను చెప్పి ఈ శ్రుతి అనువాకము నందు అభీష్టకల యొక్క అనుస్థాన విశేషమును చెప్పుచున్నది. చయన కర్త నాలుగు విధములైన యుదకముల నుపధానమునకై గ్రహించవలెను. ఉదక నిరూపకములు నాలుగే కలవు. అవి మేఘము మెఱుపు, గర్జనము, వర్షము అనునవి. ఉదకములు చతుర్విధములు కనుక అభీష్టకోపధానము చేసిన చయన కర్త ఆ నాలుగింటిని స్వాధీనము చేసికొనును. ఇచట సామాన్యముగ నుదక గ్రహణము విధించఁబడినది.

2. మంత్రము. ఆతప్తి వర్ష్యా గృహ్ణాతి । తాః పురస్తా దుపదధాతి । ఏతా

వై బ్రహ్మవర్చస్యా ఆపః । ముఖత ఏవ బ్రహ్మవర్చస మవరున్ధే ।

తస్మాన్ముఖతో బ్రహ్మవర్చసితరః (ం), ఇతి ॥

అర్థము: ఆతపతి = ఆతపము కల ప్రదేశమునందు, వర్ష్యాః = వర్షముచే నేర్పడిన యుదకములను, గృహ్ణాతి = ఒకానొక పాత్రముచే గ్రహించవలెను. తాః = ఆ యుదకములను, పురస్తాత్ = చయన క్షేత్రమునందు తూర్పు దిక్కున, ఉపదధాతి = ఉపధానము చేయవలెను (ఉంచవలెను). ఏతాః ఆపః వై = ఆతప యుక్త ప్రదేశమునందు వర్షించిన యీ యుదకములే, బ్రహ్మవర్చసాం = బ్రహ్మవర్చస యోగ్యములు. ముఖతః ఏవ = అగ్ని యొక్క ముఖము నందే, బ్రహ్మవర్చసమ్ = బ్రహ్మవర్చసమును, అవరున్ధే = స్థాపించినవాఁ డగుచున్నాఁడు. తస్మాత్ = ఆ కారణము వలన, ముఖతః = ముఖమువందు, బ్రహ్మవర్చస తరః = అతిశయముగ బ్రహ్మవర్చసము కలవాఁడు, భవతి = అగుచున్నాఁడు. ఆతపము = ఎండ.

తాత్పర్యము: చయనకర్త ఆతప యుక్త ప్రదేశము నందు వర్షముచే నేర్పడిన యుదకములను ఒక పాత్రముచే తీసికొనవలెను. గ్రహించఁబడిన ఆ యుదకములను చయన క్షేత్రమునందు తూర్పు దిక్కున (ఉంచవలెను) ఉపధానము చేయవలెను. ఆతప యుక్త ప్రదేశమునందు వర్షించిన యీ యుదకములే ప్రకాశోపేతము

లగుటవలన బ్రహ్మవర్చస యోగ్యము లగుచున్నవి. ఆ యుదకములను చయనకర్త అగ్నికి తూర్పు దిక్కునందు ఉపధానము చేయుటవలన అగ్ని యొక్క ముఖము నందే బ్రహ్మవర్చసమును స్థాపించి నవాఁడగును. కావున లోకమునందు కూడ వేద శాస్త్ర పాఠ రూప బ్రహ్మవర్చసము జిహ్వాగ్రము నందు ఉండుట వలన వేదశాస్త్ర పారంగతుఁడు ముఖప్రదేశము నందే అతిశయముగ బ్రహ్మవర్చస యుక్తుఁ డగుచున్నాఁడు. పూర్వ మంత్రము నందు చెప్పఁబడిన చతుర్విధ జలములలో ప్రథమ జలవిశేష గ్రహణ మిచట విధించఁబడినది.

3. మంత్రము. కూప్యా గృహ్ణాతి । తా దక్షిణత ఉపదధాతి । ఏతా వై తేజస్వినీ

రాపః । తేజ ఏవాస్య దక్షిణతో దధాతి । తస్మా ద్దక్షిణోఽర్ధ స్తేజస్వితరః, ఇతి ॥

అర్థము: కూప్యాః = నూతి నీటిని, గృహ్ణాతి = గ్రహించవలెను. తాః = ఆ కూప్యోదకములను, దక్షిణతః = అగ్నికి దక్షిణ దిక్కునందు, ఉపదధాతి = ఉపధానము చేయవలెను. ఏతాః ఆపః వై = ఈ కూప్యోదకములే, తేజస్వినీః = తేజస్వంతములు. తేజః ఏవ = తేజస్సునే, అస్య = ఈ యగ్నికి, దక్షిణతః = దక్షిణ భాగమున, దధాతి = స్థాపించినవాఁ డగుచున్నాఁడు. తస్మాత్ = ఆ కారణము వలన, దక్షిణః అర్ధః = దక్షిణ భాగము, తేజస్వితరః = అతిశయముగ తేజస్సు కలది, భవతి = అగుచున్నది.

తాత్పర్యము: చయనకర్త నూతి నీటిని (లేదా- చెలమ నీటిని) పాత్రముచే గ్రహించి ఆ నీటిని అగ్నికి దక్షిణ దిక్కునందు ఉపధానము చేయవలెను. ఈ కూప్యోదకములు బహువిధ గృహకృత్యము లందు ఉపయోగింపఁబడుట వలన తేజస్వంతము లగుచున్నవి. ఆ కూప్యోదకములను అగ్నికి దక్షిణ దిక్కునందు ఉపధానము చేయఁగా ఆ యుపధానము చేసిన చయన కర్త అగ్నికి దక్షిణ భాగమున తేజస్సును స్థాపించినవాఁ డగును. ఆ కారణము వలన లోకమునందు కూడ శరీరములందు దక్షిణ భాగము అతిశయముగ శక్తి కలది యగుచున్నది. ఇచట ద్వితీయ జల విశేష గ్రహణము విధించఁబడినది.

4. మంత్రము. స్థావరా గృహ్ణాతి । తాః పశ్చా దుపదధాతి । ప్రతిష్ఠితా వై స్థావ

రాః । పశ్చాదేవ ప్రతితిష్ఠతి, ఇతి ॥

అర్థము: స్థావరాః = స్థావరములైన యుదకములను, గృహ్ణాతి = గ్రహించవలెను. తాః = ఆ గ్రహించఁబడిన స్థావరోదకములను, పశ్చాత్ = అగ్నికి పశ్చిమ దిక్కునందు, ఉపదధాతి = ఉపధానము చేయవలెను. స్థావరాః వై = స్థావరోదకములే, ప్రతిష్ఠితాః = ప్రతిష్ఠితములు, భవన్తి = అగుచున్నవి. పశ్చాదేవ = తనవా రందఱకు ప్రతిష్ఠను చేసిన యనంతరమే, ప్రతితిష్ఠతి = తనకు ప్రతిష్ఠను చేసికొనుచున్నాఁడు.

తాత్పర్యము: నదులందు ఒకానొక చోట అగాధమైన హ్రదము కనఁబడుచుండును. ఆ హ్రదమునందు నీరు ప్రవహించదు. స్థిరమైన అవస్థితి కలిగియుండును. ఆ యుదకములు స్థావరము లనఁబడుచున్నవి. చయన కర్త ఆ స్థావరోదకములను ఒకానొక పాత్రముచే గ్రహించి చిత్యాగ్నికి పశ్చిమ దిక్కునందు ఉపధానము చేయవలెను. ఆ యుదకములు ప్రతిష్ఠిత స్వభావము కలవి కనుక ఆ యుదకములను పశ్చిమమున (పశ్చాద్భాగమున)

ఉపధానము చేయుట వలన చయన కర్త తనవా రందఱకు ప్రతిష్ఠ చేసి యనంతరమే (పశ్చాత్తే) తనకు ప్రతిష్ఠను చేసికొనును. ఇచట తృతీయ జలవిశేష గ్రహణము విధించఁబడినది.

5. మంత్రము. వహన్తీ ర్గృహ్ణాతి (౨) । తా ఉత్తరత ఉపదధాతి । ఓజసా వా

ఏతా వహన్తీ రివోద్గతీరివ అకూజతీరివ ధావన్తీః । ఓజ ఏవాస్యో

త్తరతో దధాతి । తస్మా దుత్తరోఽర్ధ ఓజస్వితరః, ఇతి ॥

అర్థము: వహన్తీః = నదియందు ప్రవహించుచున్న యుదకములను, గృహ్ణాతి = గ్రహించవలెను. తాః = ఆ యుదకములను, ఉత్తరతః = అగ్నికి ఉత్తర దిక్కునందు, ఉపదధాతి = ఉపధానము చేయవలెను. ఏతాః = ఈ ప్రవహించుచున్న యుదకములు, ధావన్తీః = పరుగిడుచున్న వగుచు, ఓజసా వై = స్వీయ బలముచేతనే, వహన్తీరివ = ప్రవాహ మధ్య పతిత కాష్ఠాదులను ఆకర్షించుచున్నవి వలెను, ఉద్గతీరివ = పాషాణాదులందు లగ్నములై తమ బిందువులచే పైకి వెళ్లుచున్నవి వలెను, ఆకూజతీరివ = ధ్వని చేయుచున్నవి వలెను, భవన్తి = అగుచున్నవి. (సః = ఆ యుపధానము చేసిన చయన కర్త,) ఓజః ఏవ = బలమునే, అస్య = ఈ యగ్నికి, ఉత్తరతః = ఉత్తర భాగమునందు, దధాతి = స్థాపించుచున్నవాఁ డగుచున్నాఁడు. తస్మాత్ = ఆ కారణము వలన, ఉత్తరః అర్ధః = శరీరము యొక్క ఉత్తర (ఎడమ) భాగము, ఓజస్వితరః = అతిశయముగ బలము కలది.

తాత్పర్యము: చయన కర్త నదియందు ప్రవహించుచున్న యుదకములను ఒకానొక పాత్రముచే గ్రహించి అగ్నికి ఉత్తర దిక్కునందు ఉపధానము చేయవలెను. నదియందు ప్రవహించుచున్న ఈ యుదకములు పరుగిడుచు స్వ బలముచే ప్రవాహ మధ్యమున పడిన కాష్ఠాదులను ఆకర్షించు చున్నవి వలెను, పాషాణాదులందు లగ్నములై తమ బిందువులచే ఊర్ధ్వమున (పైకి) పోవుచున్నవి వలెను, ఎత్తు పల్లపు ప్రదేశములందు సంచరించుట వలన శబ్దము (ధ్వని) చేయు చున్నవి వలెను అగుచున్నవి. అగ్నికి ఉత్తర దిక్కున ఈ యుదకముల నుపధానము చేయుట వలన చయన కర్త అగ్నికి ఉత్తర భాగమున బలమును స్థాపించిన వాఁడగుచున్నాఁడు. ఆ కారణము వలన లోకమునందుఁ గూడ శరీరము యొక్క ఉత్తర (ఎడమ) భాగము అతిశయముగ బలము కలదియై యుంటున్నది. పూజా హోమాది కార్యములందు దక్షిణ హస్తమునకు (కుడి చేతికి) తేజస్విత్వము పూర్వ మంత్రమున చెప్పఁబడినది. పాద ప్రక్షాళనాదులందు వామ హస్తమునకు (ఎడమ చేతికి) ఓజస్విత్వము ఇచట చెప్పఁబడినది. ఓజస్సు = బలము, ఇచట చతుర్థ జల విశేష గ్రహణము విధించఁబడినది.

6. మంత్రము. సంభార్యా గృహ్ణాతి । తా మధ్య ఉపదధాతి । ఇయం వై

సంభార్యాః । అస్యామేవ ప్రతితిష్ఠతి, ఇతి ॥

అర్థము: సంభార్యాః = గృహమునందు ఘటాదులందు సంపాదించి యుంచిన యుదకములను, గృహ్ణాతి = గ్రహించవలెను. తాః = ఆ యుదకములను, మధ్యే = నాలుగు దిక్కుల మధ్యమందు, ఉపదధాతి = ఉపధానము చేయవలెను. ఇయం వై = ఈ భూమియే సంభార్యాః = గృహమునందు నిలవ చేయఁబడిన ఉదకములు. అస్యామేవ = ఈ భూమియందే ప్రతితిష్ఠతి = ఉపధాన కర్త ప్రతిష్ఠితుఁడగు చున్నాఁడు.

తాత్పర్యము: చయన కర్త సంభార్యములైన యుదకములను ఒకానొక పాత్రముచే గ్రహించి ఆ యుదకములను నాలుగు దిక్కుల మధ్యము నందు ఉపధానము చేయవలెను. సంభార్యోదకములు ఘటములందు ఉండుటచే భూమి సదృశము లగుటవలన ఆ యుదకముల నుపధానము చేసిన చయన కర్త ఈ భూమి యందే ప్రతిష్ఠితుఁడగును. ఈ యన్వాకమునందలి ప్రథమ మంత్రము నందుఁగల 'చతుష్టయ్యః' అను సంఖ్య ఉపలక్షణ మగుటవలన షడ్విధములైన యుదకములని గ్రహించవలెను. ఇచట పంచమ జల విశేష గ్రహణము విధించఁబడినది.

7. మంత్రము. పల్వల్యా గృహ్ణాతి । తా ఉపరిష్టా ద్ఉపదధాతి (౩) ।

అసౌ వై పల్వల్యాః । అముష్యామేవ ప్రతితిష్ఠతి, ఇతి ॥

అర్థము: పల్వల్యాః = పల్వలమునందు పుట్టిన యుదకములను, గృహ్ణాతి తాః = ఆ యుదకములను ఉపరిష్టాత్ = స్థాపితములైన యిష్టకలపైని, ఉపాదధాతి = ఉపధానము చేయవలెను. అసౌ వై = ద్యులోకమే, పల్వల్యాః = పల్వలోదకములు. అముష్యామేవ = దివియందే, ప్రతితిష్ఠతి = ఉపధానము చేసిన చయనకర్త ప్రతిష్ఠితుఁడగుచున్నాఁడు.

తాత్పర్యము: ఒకప్పుడును వీరు యెండక వీటి ఊట మాత్రము కలిగియుండునట్టి పల్లపు ప్రదేశము (గుంట) పల్వల మనఁబడును. ఆ పల్వలమునందు పుట్టిన ఉదకములు పల్వల్యములు. చయన కర్త పల్వలమునందు పుట్టిన ఉదకములను ఒకానొక పాత్రముచే గ్రహించి స్థాపితములైన ఇష్టకల పై భాగమున ఉపధానము చేయవలెను. ఈ పల్వలోదకములు కూపాదికమువలె ఖననము లేకుండ భూమికి ఉపరిభాగముననే యుండుట వలన ఆ పల్వలోదకముల ఉపధానముచే నుపధాన కర్త ద్యులోకమునందు ప్రతిష్ఠితుఁ డగును. ఇచట షష్ఠ జల విశేష గ్రహణము విధించఁబడినది.

8. మంత్రము. దిక్షూపదధాతి । దిక్షు వా ఆపః । అన్నం వా ఆపః । అద్భ్యో వా ।

అన్నం జాయతే । యదేవాద్భ్యోఽన్నం జాయతే । తదవరున్ధే, ఇతి ॥

అర్థము: దిక్షు = దిక్కులందు, ఉపదధాతి = ఉపధానము చేయవలెను. దిక్షు వై = దిక్కులందే, ఆపః = ఉదకములు, జాతాః = పుట్టినవి. అన్నం వై = అన్నమే, ఆపః = ఉదకములు. అద్భ్యః వై = ఉదకముల నుండియే, అన్నమ్ = అన్నము, జాయతే = పుట్టుచున్నది. అద్భ్యః = ఉదకముల నుండి, యత్ అన్నమేవ = ఏ అన్నమే, జాయతే = పుట్టుచున్నదో, తత్ అవరున్ధే = ఆ యన్నమును పొందుచున్నాఁడు.

తాత్పర్యము: చయన కర్త దిక్కులందు ఉదకముల నుపధానము చేయవలెను. (ఇది ఉపధాన విధి కాదు. 6వ మంత్రమున చెప్పఁబడిన ఉపధానమును ప్రశంసించుటకై అది మఱల చెప్పఁబడినది). ఉదకములు దిక్కులందు పుట్టుచున్నవి. ఉదకముల నుండి అన్నము పుట్టుచున్నది. కనుక ఉదకములు అన్న స్వరూపములుగ వర్ణించఁబడినవి. ఈ విధముగ ఉపధానము చేసిన చయన కర్త ఉదకముల నుండి పుట్టిన ఆ యన్నమునే పొందును. దిక్కులందు ఉపధానము ఇచట ప్రశంసించఁబడినది.

9. మంత్రము. తం వా ఏత మరుణాः కేతవో వాతరశనా ఋషయోఽ

చిన్వన్ । తస్మాదారుణకేతుకः, ఇతి ॥

అర్థము: తమ్ ఏతం వై = ఆ యీ అగ్నినే, అరుణాः = అరుణ నామకులును, కేతవः = కేతు నామకులును, వాతరశనాः = వాతరశన నామకులునగు, ఋషయः = మునులు, అచిన్వన్ = చయనము చేసిరి. తస్మాత్ = ఆ కారణము వలన, ఆరుణ కేతుకः = అరుణ కేతుక వ్యవహారము, అభవత్ = ఆయెను.

తాత్పర్యము: ఈ చయనింపఁ బడుచున్న యగ్నిని పూర్వము అరుణులు, కేతువులు, వాతరశనులు అను మునులు చయనించుట వలన ఆ యీ అగ్నికి ఆరుణ కేతుకాగ్ని యను వ్యవహారము కలిగినది. ఈ త్రివిధ మునులలో వాతరశనులు కూడ ఉన్నను, అరుణ కేతువులే ముఖ్యులు కనుక ఆ నామముతోనే వ్యవహార మేర్పడినది. ఈ చితమైన యగ్నికి ఇచట ఆరుణ కేతుక నామము నిర్వచింపఁబడినది.

10. మంత్రము. తదేషాఽభ్యనూక్తా, ఇతి ॥

అర్థము: తత్ = ఆరుణ కేతుక సంబంధము ఈ యగ్ని యను నర్థమునందు, ఏషా = ఈ వక్ష్యమాణ ఋక్కు ఒకానొకటి, అభ్యనూక్తా = శాఖాంతరమందు పఠిత మైనది.

తాత్పర్యము: పూర్వోక్తాగ్ని 'ఆరుణ కేతుక సంబంధము' అను నర్థమును ప్రతిపాదించునట్టి ఒకానొక ఋక్కు శాఖాంతర మందు పఠితమైనది. ఇది ఆ ఋక్కునకు అవతారిక.

11. మంత్రము. కేతవో అరుణాసశ్చ । ఋషయో వాతరశనాः । ప్రతి

ష్ఠాగ్ం శతధా హి । సమాహితాసో సహస్రధాయసమితి, ఇతి ॥

అర్థతాత్పర్యము: ఈ మంత్రము "ఆప మాపా నుపः సర్వాः" 21వ అనువాకము నందు వ్యాఖ్యానించఁబడినది. ఈ మంత్రముచే ఒకానొక యిష్టక నుపధానము చేయవలెను.

12. మంత్రము. శతశశ్చైవ సహస్రశశ్చ ప్రతిష్ఠతి । య ఏతమగ్నిం చినుతే ।

య ఉ చైనమేవం వేద, ఇతి ॥

బ్రహ్మవర్చసితరో వహన్తి ర్గృహ్ణాతి తా ఉపరిష్టా దుపాదధాత్యారు

ణకేతుకోఽస్మై చ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ప్రథమ ప్రపాఠకే చతుర్వింశోఽనువాకः ॥౨౪॥

అర్థము: యः = ఏ పురుషుఁడు, ఏతమ్ అగ్నిం చినుతే = ఈ ఆరుణ కేతుకాగ్ని చయనము చేయునో, చ = మఱియు, యः ఉ = ఏ పురుషుఁడును, ఏవమ్ = ఈ పూర్వోక్త విధముగ, వేద = తెలిసికొనునో, సः = ఆ పురుషుఁడు, శతశశ్చ = శత సంఖ్యాకముగను, సహస్రశశ్చ = సహస్ర సంఖ్యాకముగను, ప్రతితిష్ఠతి = ప్రతిష్ఠితుఁడగును.

తాత్పర్యము: ఈ ఆరుణ కేతుకాగ్ని చయనము చేసిన పురుషుఁడును, ఈ పూర్వోక్త విధముగ తెలిసికొనిన పురుషుఁడును, శత సంఖ్యాకముగను, సహస్ర సంఖ్యాకముగను ప్రతిష్ఠితుఁ డగును.

చతుర్వింశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ప్రథమ ప్రపాఠకే పఞ్చవింశోఽనువాకః ।

1. మంత్రము. జానుదఘ్నీ ముత్తరవేదీం ఖాత్వా । అపాం పూరయతి ।

అపాగ్ం సర్వత్వాయ, ఇతి ॥

అవతారిక: పూర్వానువాకము నందు అబీష్టక లభిహితము లైనవి. అందు పుష్కర పర్ణాదుల యుపధాన మిచట విధించఁ బడుచున్నది. అందు ప్రథమమున పూర్వమే విహితమైన ఉత్తరవేది ఖననము ప్రశంసించఁబడుచున్నది.

అర్థము: ఉత్తరవేదీమ్ = ఉత్తరవేదిని, జానుదఘ్నీమ్ = మోఁకాటి లోఁతు కలదిగా, ఖాత్వా = త్రవ్వి, అపామ్ = ఉదకముల యొక్క, సర్వత్వాయ = సర్వత్వము కొఱకు, అపాం పూరయతి = చిలమండ లోతుగా ఉదకమును (చే) పూరించవలెను.

తాత్పర్యము: ఉత్తరవేదిని మోఁకాటి లోఁతు వఱకు త్రవ్వి దానిలో చిలమండ లోఁతువరకు నీటిని నింపవలెనను విషయము పూర్వమే చెప్పఁబడినది. త్రవ్వఁబడిన ప్రదేశమునకే జలమయత్వ మపేక్షితమై యుండఁగా ఇతర వస్తువునకు జలమయత్వము అపేక్షితమై యుండునని చెప్పవలెనా? అని యభిప్రాయము. ఇచట ఉత్తరవేది ఖననముఁ ప్రశంసించఁబడినది.

2. మంత్రము. పుష్కరపర్ణగ్ం రుక్మం పురుష మిత్యుపదధాతి । తపో వై

పుష్కరపర్ణమ్ । సత్యగ్ం రుక్మః । అమృతం పురుషః । ఏతావద్వావాస్తి ।

యావదేతత్ । యావదేవాస్తి (౦) । తదవరున్ధే, ఇతి ।

అర్థము: పుష్కరపర్ణమ్ = తామరాకును, రుక్మమ్ = బంగారమును, పురుషమ్ = హిరణ్మయ పురుషుని, ఇతి = ఈ మంత్రముచే, ఉపదధాతి = ఉపధానము చేయవలెను. పుష్కర పర్ణమ్ = తామరాకు, తపః వై = తపోరూపమే. (పవిత్రమైనదని యర్థము). రుక్మః = హిరణ్యము, సత్యమ్ = సత్యమైనది (నాశము లేనిది). పురుషః = హిరణ్మయ పురుషుఁడు, అమృతమ్ = అమృత స్వరూపుఁడు (మరణ రహితుఁడు). ఏతత్ = ఇది, యావత్ = ఏ మాత్రమో, ఏతావత్ వావ = ఈ మాత్రము సారమే, అస్తి = కలదు. యావదేవ = ఎంత సారమైతే, అస్తి = కలదో, తత్ = ఆ సారమును, అవరున్ధే = ఉపధాన కర్త పొందును.

తాత్పర్యము: పుష్కర పర్ణము పవిత్ర మగుటచే తపోరూపముగాను, రుక్మము (హిరణ్యము) అగ్ని సంయోగము ఉన్నను నశింపదు గమక సత్యముగాను, కనుకనే హిరణ్మయ పురుషుఁడు అమృత రూపముగాను వర్ణన చేయఁబడినది. చయన కర్త అట్టి పుష్కర పర్ణ, రుక్మ, హిరణ్మయ పురుషులను ఉపధానము చేయవలెను. ఆ యుపధానముచే ఎంత సారము కలదో ఉపధానము చేసిన చయన కర్త ఆ సారము నంతటిని పొందును.

3. మంత్రము. కూర్మ ముపదధాతి । అపామేవ మేధ మవరున్ధే ।

అథో స్వర్గస్య లోకస్య సమష్ట్యై, ఇతి ॥

అర్థము: కూర్మమ్ = కూర్మమును (తాఁబేటిని). ఉపదధాతి = ఉపధానము చేయవలెను. అపామేవ = ఉదకముల యొక్కయే, మేధమ్ = సారమును, అవరున్ధే = పొందును. అథో = మఱియు, స్వర్గస్య లోకస్య = స్వర్గలోకము యొక్క, సమష్ట్యై = ప్రాప్తి కొఱకు, భవతి = అగుచున్నది.

తాత్పర్యము: చయనకర్త పూర్వ మంత్రోక్త త్రితయము నుపధానము చేసిన పిమ్మట కూర్మము నుపధానము చేయవలెను. కూర్మము ఉదక సంబంధియైన సారము కనుక తదుపధానముచే ఉదక సారమును పొందును. మఱియు నతనికి స్వర్గలోక ప్రాప్తి కలుగును.

4. మంత్రము. ఆప మాపా మపః సర్వాః । అస్మాదస్మా దితోకముతః ।

అగ్నిర్వాయుశ్చ సూర్యశ్చ । సహ సంచస్మరర్ధియా ఇతి । వాయ్వా

శ్వా రశ్మిపతయః, ఇతి ॥

అర్థతాత్పర్యము: ఈ మంత్రము ప్రథమానువాకము నందు వ్యాఖ్యానించఁబడినది. "ఆప మాపా మపః" అను మంత్రము నుండి "వాయ్వాశ్వా రశ్మిపతయః" అను మంత్రము వఱకుఁ గల మంత్రములచే అబీష్టకల నుపధానము చేయవలెనని తాత్పర్యార్థము.

5. మంత్రము. లోకం పృణ ఛిద్రం పృణ (౨) । యాస్తిస్రః పరమజ్ఞాః, ఇతి ॥

అర్థము: (హే ఇష్టకే! = ఓ యిష్టకా!), లోకమ్ = పూర్వము ఉపధాన రహితమైన స్థానమును, పృణ = పూరించుము. ఛిద్రమ్ = చిత్యాగ్ని యొక్క ఛిద్రమును, పృణ = పూరించుము. యాః తిస్రః = ఏ మూఁడు స్వయమాతృణ్ణ నామకములైనవి, పరమజ్ఞాః = ప్రథమ మధ్యమోత్తర చితులందు ఉపధేయములుగా ప్రకృష్టముగ ఉత్పన్నము లైనవో, తాః అపి = వానినిఁగూడ, పృణ = పూరించుము.

తాత్పర్యము: ఓ యిష్టకా! నీవు పూర్వము ఉపధానము లేని స్థానమును పూరించుము. తత్పూరణముచే చిత్యాగ్ని యొక్క ఛిద్రమును పూరించుము. ప్రథమ మధ్యమోత్తర చితులందు ఉపధేయములుగా ప్రకృష్టముగ ఉత్పన్నములైన మూఁడు స్వయమాతృణ్ణ నామకములైన యిష్టకలు కలవు. వానినిఁ గూడ పూరించుము. ఇది లోకంపృణేష్ట కోపధాన మంత్రము.

6. మంత్రము. ఇన్ద్రఘోషా వో వసుభి రేవా హ్యేవేతి, ఇతి ॥

అర్థతాత్పర్యము: "ఇన్ద్రమోషా వో వసుభిः", "ఏవా హ్యేవ" ఆమ మంత్రములచేతను, ఇతి = ఇతి శబ్దముచే ప్రదర్శితములైన ఇతర మంత్రములచేతను ఉపధానము చేయవలెనని యర్థము. ఈ మంత్రములు వింశానువాకమునందు వ్యాఖ్యానించఁబడినవి. ఈ మంత్రములు పూర్వము ఆమ్నాతము లైనను ఉపధాన విధ్యభిప్రాయముచే మఱల నిచట ప్రదర్శించఁబడినవి.

7. మంత్రము. పఞ్చ చితయ ఉపదధాతి । పాఙ్క్తో గ్నిः । యావానేవాగ్నిः ।

తం చినుతే, ఇతి ॥

అర్థము: పఞ్చ చితయः = మోఁకాటి లోతుగా త్రవ్వివ ప్రదేశమునందు ఐదు చితులను ఉపదధాతి = ఉంచవలెను. అగ్నిः = అగ్ని, పాఙ్క్తः = పంచ సంఖ్యాకము. అగ్నిः = అగ్ని, యావానేవ = ఏ మాత్రమైనదో, తమ్ = తావన్మాత్రకమైన అగ్నిని, చినుతే = చయనము చేసినవాఁడగును.

తాత్పర్యము: జాను ప్రమాణముగ త్రవ్వఁబడిన ప్రదేశము యొక్క మధ్యమున అయిదు చితుల నుంచవలెను. ఇచట చీయమానాగ్ని పంచ సంఖ్యాకము. ఎట్లనఁగా- చీలమండల లోఁతుగ ఆ త్రవ్వఁబడిన స్థానమునందు ఉదకమును నింపి, దానిని తామరాకులచేత అచ్ఛాదించి, దానిపైని ఆకులు లేని తామరకాడల చేత కప్పి, దాని పైని కాడలతోను, ఆకులతోను కూడి యున్న తామరపూలచేత నాచ్ఛాదించి దానిపైని ఒక మంచెను నిర్మించి ఆ మంచెపైని మట్టిని ఉంచి దానిపైని కర్మానుగుణముగ అగ్నిని ప్రతిష్ఠించవలెనని పూర్వము ద్వావింశానువాకమున వివరించఁబడినది.

త్రవ్వఁబడిన స్థానమునందు చీలమండల లోఁతున ఉదకమును నింపి దానిని తామరాకుల చేతను, తామరకాడల చేతను, తామర పూలచేతను ఆచ్ఛాదించి మృణ్మయ పాత్రములందు ఉదకములను పోసి ఆ అబీష్టకల నుపధానము చేయవలెను. మఱల దానిపైని తామరాకులతోను, తామర కాడలతోను, తామరపూలతోను పూర్వమువలెనే అచ్ఛాదనము చేసి ఆ పైని ఉదక సహిత మృణ్మయ పాత్రము లనెడి అబీష్టకల నుపధానము చేయవలెను. ఈ విధముగ ఉత్తర వేదియందు ఐదు వరుసల నేర్పఱచవలెను. ఈ విధముగ చేయుటచే ఐదు చితులు ఏర్పడును. అచట పొడవైన కట్టలచే మంచెను నిర్మించి దానిపైని మట్టిని పఱచి ఆ మట్టిపైని అగ్నిని ఉంచి ఆ యగ్నికి నాలుగు దిక్కులందు ఆ యా మంత్రములచే అబీష్టకల నుపధానము చేయవలెను. ఈ విధముగ చేయఁబడిన అగ్ని పంచ చితియుక్త మగును. ఆహవనీయ గార్హపత్య దక్షిణాగ్ని సభ్య అవసథ్య రూపమున పంచ సంఖ్యా యోగము వలన పాంక్తమైన అగ్ని యంతయు చిత మగుచున్నది. ఇచట చితి సంఖ్య విధించఁబడినది.

8. మంత్రము. లోకంపృణయా ద్వితీయా ముపదధాతి । పఙ్క్తిపదా వై
విరాట్ । తస్యా వా ఇయం పాదः । అన్తరిక్షం పాదः । ద్యౌः పాదः
దిశः పాదः । పరోరజాः పాదः, ఇతి ॥

అర్థము: లోకంపృణయా = లోకం పృణేష్టకచే, ద్వితీయామ్ = పైని చెప్పఁబడిన చితులలోని ద్వితీయ చితిని, ఉపదధాతి = ఉపధానము చేయవలెను. విరాట్ = విరాట్ మూర్తి, పఙ్క్తిపదా వై = అయిదు పాదములు కలవాఁడే. తస్యాः వై = ఆ విరాణ్మూర్తికే, ఇయమ్ = ఈ భూమి, పాదः = ఒక పాదము. అన్తరిక్షమ్ = ఆకాశము, పాదः = ఒక పాదము. ద్యౌः = దివి, పాదः = ఒక పాదము. దిశः = దిక్కులు, పాదः = ఒక పాదము. పరోరజాः = రజో గుణాత్మకమైన సంసారమునకు బాహ్యమునఁగల చిదాత్మ, పాదः = ఒక పాదము.

తాత్పర్యము: పైని చెప్పఁబడిన చితులలోని ద్వితీయ చితియందు లోకంపృణేష్టక నుపధానము చేయవలెను. విరాణ్మూర్తి అయిదు పాదములు కలవాఁడు. ఆ అయిదు పాదములలో భూరాది లోకములు మూఁడును మూఁడు పాదములు. దిక్కులు నాల్గవ పాదము. రజోగుణాత్మక దేహమునకు వెలుపలఁ గల చిదాత్మ పంచమ పాదము. లోకంపృణేష్టక సర్వపూరక మగుటచే విరాణ్మూర్తి రూపముగా వర్ణించఁబడినది.

9. మంత్రము. విరాజ్యేవ ప్రతితిష్ఠతి । య ఏత మగ్నిం చినుతే । య ఉ వైన
మేవం వేద (౩), ఇతి ॥ అస్తి పృణాన్తరిక్షం పాదः షట్చ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ప్రథమ ప్రపాఠకే పఞ్చవింశోఽనువాకः ॥౨౫॥

అర్థము: యः = ఏ పురుషుఁడు, ఏతమ్ అగ్నిమ్ = ఈ ఆరుణ కేతుకాగ్నిని, చినుతే = చయనము చేయు చున్నాఁడో, చ = మఱియు, యः ఉ = ఏ పురుషుఁడునూ ఏనమ్ = ఈ యగ్ని చయనమును, ఏనమ్ = ఈ పూర్వోక్త విధముగ, వేద = తెలిసికొనుచున్నాఁడో, సः = అతఁడు, విరాజ్యేవ = అన్నమునందే, లేదా, విరాడ్దేహమునందే, ప్రతితిష్ఠతి = ప్రతిష్ఠితుఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: ఈ ఆరుణ కేతుకాగ్ని చయనము చేసిన పురుషుఁడును, ఈ అగ్నిచయనమును పూర్వోక్త విధముగ తెలిసికొనిన పురుషుఁడును అన్నమునందే ప్రతిష్ఠితుఁడగును. అన్న సమృద్ధి కలవాఁడగునని యర్థము. లేదా- విరాడ్దేహమునందే ప్రతిష్ఠితుఁ డగును.

పంచవింశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ప్రథమ ప్రపాఠకే షడ్వింశోఽనువాకః ।

1. మంత్రము. అ॒గ్నిం ప్ర॒ణీయో॑పసమా॒ధాయ । తమ॒భిత॑ ఏతా అ॒బీష్ట॑

కా॒ ఉ॑పదధాతి । అ॒గ్నిహో॒త్రే దర్శపూర్ణమా॒సయోః । ప॒శు॒బన్ధే చా॑తు

ర్మా॒స్యేషు । అథో॑ అహుః । సర్వే॑షు యజ్ఞక్ర॒తుష్వితి॑, ఇతి ॥

విశేషాంశములు: పూర్వానువాకమునందు పుష్కర పర్ణాద్యుపధాన మభిహిత మైనది. ఈ యనువాకమునందు ఫల విశేషములు, వ్రత విశేషములు చెప్పఁబడుచున్నవి. పూర్వము అభిహితమైన అర్థమే మఱల విశేషముగ చెప్పుటకై యా మంత్ర మిచట ననువదించఁబడినది.

అర్థతాత్పర్యములు: ఈ మంత్రము సంపూర్ణముగ "యోఽపాం పుష్పం వేద" అను అనువాకమునందు (22 అనువాకము) వ్యాఖ్యానించఁబడినది.

2. మంత్రము. అథ॑ హ స్మాఽఽరు॒ణః స్వా॑య॒ంభువః॑ । సా॒వి॒త్రః

సర్వో॒ఽగ్ని రిత్యన॑నుషఙ్గం మన్యామహే । నానా॒ వా ఏ॒తేషా॑ం వీ॒ర్యా॑ణి, ఇతి ॥

అర్థము: స్వాయంభువః = స్వయంభు కుమారుఁడైన, అరుణః = అరుణ నామకుఁడైన ముని, సర్వః అగ్నిః = సావిత్రాదికమైన సర్వాగ్నియు, సావిత్రః ఇతి = సావిత్రాగ్నియని, ఆహ స్మ హ = చెప్పెనఁట కదా! అథ = ఇది పూర్వపక్షము. అననుషఙ్గమ్ = సావిత్రాగ్నిని ఉత్తరోత్తరోత్తరాగ్నులందు అనుషజ్యమానము కానిదానినిగా, మన్యామహే = తలఁచుచున్నాము. ఏతేషామ్ = ఈ సావిత్రాద్యగ్నుల యొక్క, వీర్యాణి = ఫలములు, నానా వై = వేఱు వేఱుగా చెప్పఁబడినవియే, ఇతి = అని, బ్రహ్మవాదినః = మంత్రజ్ఞులు, వదన్తి = చెప్పుచున్నారు.

తాత్పర్యము: కాఠకములందు విహితమైన 'సావిత్రాదికము ఆరుణ కేతుకాంతమునైన' యగ్ని యంతయు సావిత్రాగ్నియే యని స్వయంభు కుమారుఁడైన అరుణ నామక ముని చెప్పెనఁట కదా! అనఁగా- సావిత్రము, నాచికేతము, చాతుర్హోత్రియము, వైశ్వసృజము, ఆరుణ కేతుకము అని యీ వరుసలో ఈ సావిత్రాద్యగ్నులున్నవి. ఉత్తరోత్తరములందు పూర్వ పూర్వమునకు అనుషంగ ముండుటవలన నాచికేతాగ్ని సావిత్రాగ్ని పూర్వక మగుచున్నది. అటులనే చాతుర్హోత్రియము తదుభయ పూర్వకము, వైశ్వసృజము తత్త్రితయ పూర్వకము, ఆరుణ కేతుకము తచ్చతుష్టయ పూర్వకము నగుచున్నవి. ఈ విధముగ ననుషంగము ఉండఁగా ఆరుణ కేతుకాగ్నికి ఇతర సాపేక్ష ఉండుటవలన స్వాతంత్ర్యము లేదు. ప్రథమమైన సావిత్రాగ్ని ఉత్తరోత్తరాగ్నులందు అనుషక్త మగుట వలన సమస్తమైన అగ్నియు సావిత్ర మనియే వ్యవహరించఁదగినది. కనుక సావిత్రాగ్నికే

క్రత్వంగత్వము కలదు కాని, ఆరుణ కేతుకాగ్నికి క్రత్వంగత్వము లేదని అరుణ ముని మతము. ఇది పూర్వపక్షము. ఇది యీ విధముగ దూషించఁబడుచున్నది.

సావిత్రాగ్ని ఉత్తరాగ్నులందు అనుషక్త మగుట లేదు. ఈ యగ్నుల యొక్క ఫలములు వేఱు వేఱుగా చెప్పఁబడినవియే. ఆ ఫలములు "యోఽపాం పుష్పం వేద" అను అనువాకమునందు "సంవత్సరం ప్రత్యక్షేణాము మాదిత్యం ప్రత్యక్షేణ" ఇత్యాదికముచే నిరూపించఁబడినవి. ఇచట పూర్వోక్తమైన ఆరుణ కేతుకాగ్నికి స్వతంత్రముగ క్రత్వంగత్వమును ఆక్షేప సమాధానములచే ఉపపాదించుటకై మతద్వయము ఉపన్యసించఁబడినది.

3. మంత్రము. కమ॒గ్నిం చి॑నుతే (౧) । స॒త్రి॒య మ॒గ్నిం చి॑న్వా॒నః । కమ॒గ్నిం

చి॑నుతే । సా॒వి॒త్ర మ॒గ్నిం చి॑న్వా॒నః । కమ॒గ్నిం చి॑నుతే । నా॒చి॒కే॒త

మ॒గ్నిం చి॑న్వా॒నః । కమ॒గ్నిం చి॑నుతే । చా॒తుర్హో॒త్రి॒య మ॒గ్నిం చి॑న్వా॒నః ।

కమ॒గ్నిం చి॑నుతే । వై॒శ్వ॒సృ॒జ మ॒గ్నిం చి॑న్వా॒నః । కమ॒గ్నిం చి॑నుతే

(౨) । ఉ॒పా॒ను॒వా॒క్య మా॒శు మ॒గ్నిం చి॑న్వా॒నః । కమ॒గ్నిం చి॑నుతే ।

ఇ॒మ మా॑రుణ కేతుక మ॒గ్నిం చి॑న్వా॒న ఇతి॑, ఇతి ॥

అర్థము: సత్రియమ్ అగ్నిమ్ = ద్వాదశాహాది సత్రాంగముగా చీయమానమైన మహాగ్నిని, చిన్వానః = చయనము చేయుచున్న పురుషుఁడు, కమ్ అగ్నిం చినుతే? = ఏ ఫలము గల అగ్నిని చయనము చేయుచున్నాఁడు? భో అరుణాఖ్యమునే! త్వం విచారయ = ఓ అరుణ మునీ! నీవు ఆలోచించుము. సావిత్రమ్ అగ్నిమ్ = సావిత్రాగ్నిని, చిన్వానః = చయనము చేయుచున్న పురుషుఁడు, కమ్ అగ్నిమ్ = ఏ ఫలము గల అగ్నిని, చినుతే = చయనము చేయుచున్నాఁడు? భో అరుణ మునే! త్వమ్, విచారయ. నాచికేతమ్ అగ్నిం చిన్వానః = నాచికేతాగ్నిని చయనము చేయుచున్న పురుషుఁడు, కమ్ అగ్నిం చినుతే? = ఏ ఫలము గల అగ్నిని చయనము చేయుచున్నాఁడు? చతుర్హోత్రియమ్ అగ్నిం చిన్వానః = చతుర్హోత్రియాగ్ని చయనము చేయుచున్న పురుషుఁడు, కమ్ అగ్నిం చినుతే? = ఏ ఫలము గల అగ్నిని చయనము చేయుచున్నాఁడు? వైశ్వసృజమ్ అగ్నిం చిన్వానః, కమ్ అగ్నిం చినుతే? = వైశ్వసృజాగ్ని చయనము చేయుచున్న పురుషుఁడు ఏ ఫలము గల అగ్నిచయనము చేయుచున్నాఁడు? ఉపానువాక్యమ్ ఆశుమ్ అగ్నిం చిన్వానః కమ్ అగ్నిం చినుతే? = ఉపానువాక్య కాండమునందు ప్రోక్తమైన మహాగ్నిని చయనము చేయుచున్న పురుషుఁడు ఏ ఫలము గల అగ్నిచయనము చేయుచున్నాఁడు? ఇమమ్ ఆరుణ కేతుకమ్ అగ్నిం చిన్వానః కమ్ అగ్నిం

చినుతే? = ఈ ప్రకరణమునందు చెప్పఁబడిన ఆరుణ కేతుకాగ్ని చయనము చేయుచున్న పురుషుఁడు ఏ ఫలము గల అగ్ని చయనము చేయుచున్నాఁడు? భో అరుణ మునే! త్వం విచారయ = ఓ అరుణ మునీ! నీవు ఆలోచించుము.

తాత్పర్యము: ద్వాదశాహాది సత్రాంగత్వేన చీయమానః యో[illegible]యం మహాగ్నిః సో[illegible]యం సత్రియః. ద్వాదశాహాది సత్రాంగముగ చీయమానమైన మహాగ్ని సత్రియ మనఁబడును. ఓ అరుణ మునీ! సత్రియాగ్ని చయనము చేయుచున్న పురుషుఁడు ఏ ఫలము గల అగ్నిని చయనము చేయుచున్నాఁడో? నీవు ఆలోచించుము. ఈ విధముగనే సావిత్రాద్యగ్నులను చయనము చేయుచున్న పరుషుఁడు ఏ ఫలము గల అగ్నులను చయనము చేయుచున్నాఁడో? నీవు విచారించుము. వీనిలో సత్రియాగ్ని చయనమునకు సంవత్సర దేవతా ప్రాప్తి ఫలము. సావిత్రాగ్ని చయనమునకు ఆదిత్య ప్రాప్తి ఫలము. నాచికేతాగ్ని చయనమునకు వాయు రూప ప్రాణ ప్రాప్తి ఫలము. చాతుర్హోత్రియాగ్ని చయనమునకు బ్రహ్మప్రాప్తి ఫలము. వైశ్వసృజాగ్ని చయనమునకు హిరణ్యగర్భ దేహప్రాప్తి ఫలము. ఉపానువాక్యకాండ ప్రోక్త మహాగ్ని చయనమునకు సర్వలోకప్రాప్తి ఫలము. ఆరుణకేతుకాగ్ని చయనమునకు సూర్యప్రాప్తి ఫలము. (ఈ విషయ మంతయు ద్వావింశానువాకమునందు విపులముగ వివరించఁబడినది). దీనివలన తత్తదగ్నిచయనములకు ఫలములు వేఱు వేఱుగా నున్నవి. కాని అన్నియు ఒకే ఫలము కలవి కావు. ఈ విభిన్నాగ్నిచయనములకు ఫలనానాత్వము అతిస్పష్టమని బ్రహ్మవాదుల యభిప్రాయము. ఇచట ఫలనానాత్వము విస్తృతముగ చూపఁబడినది.

4. మంత్రము. వృషా॒ వా అ॒గ్నిః । వృషా॑ణౌ॒ సగ్ం॑స్ఫాలయేత్ । హ॒న్యేతా॑స్య య॒జ్ఞః ।
తస్మా॒న్నానుష॑జ్యః, ఇతి ॥

అర్థము: అగ్నిః = (అగ్ని చయన కర్త) అగ్నిచిత్తు, వృషా వై = సేక్తయే (రేతస్సేచనముచే ప్రజోత్పాదన సమర్థుఁడే). (తాదృశః = అటువంటి అగ్నిచిత్తు, యది అనుషఙ్గం కుర్యాత్ = సావిత్రాగ్నిని ఉత్తరాగ్నులందు అనుషంగము చేయుచో, కశ్చిత్ వైరీ = ఒకానొక విరోధి), వృషాణౌ = అగ్నిచిత్తు యొక్క వృషణములను, సంస్ఫాలయేత్ = పీడించును. అస్య = ఈ యగ్నిచిత్తు యొక్క, యజ్ఞః = యజ్ఞము, హన్యేత = నశించును. తస్మాత్ = ఆ కారణమువలన, న అనుషజ్యః = సావిత్రాగ్ని ఇతరాగ్నులందు అనుషంగము చేయరానిది.

తాత్పర్యము: ఇచట అగ్ని శబ్దము ఉపలక్షణచే అగ్నిచిద్వాచకము. అగ్నిచిత్ అనఁగా అగ్ని చయన కర్త. అగ్నిచిత్తు రేతస్సేచనముచే ప్రజోత్పాదన సమర్థుఁడు. అటువంటి అగ్నిచిత్తు సావిత్రాగ్నిని మఱియొక యగ్నియందు అనుషంగము చేయుచో విరోధి ఒకఁడు అతని వృషణములను పీడించును. ఇతని యజ్ఞము కూడ నశించును. కావున సావిత్రాగ్ని ఉత్తరోత్తరాగ్నులందు అనుషంగము చేయరాదు. ఇచట అనుషంగ పక్షమున బాధ చూపఁబడినది.

5. మంత్రము. సోత్త॑రవే॒దిషు॑ క్ర॒తుషు॑ చిన్వీత । ఉ॒త్త॒ర॒వేద్యాగ్ం హ్యగ్నిశ్చీ॒యతే॑, ఇతి ॥

అర్థము: సోత్తరవేదిషు = ఉత్తరవేది సహితములైన, క్రతుషు = పశుబంధాది క్రతువులందు, చిన్వీత = ఆరుణ కేతుకాగ్ని చయనము చేయవలెను. అగ్నిః = ఈ యారుణ కేతుకాగ్ని, ఉత్తరవేద్యామ్ = ఉత్తరవేది స్థానమునందు, చీయతే హి = చయనింపఁబడుచున్నాఁడు కదా!

తాత్పర్యము: ఉత్తరవేది సహితములైన పశుబంధాది క్రతువులందు అరుణ కేతుకాగ్నిని చయనించవలెను. ఈ యారుణ కేతుకాగ్ని ఉత్తరవేది స్థానమునందు చయనింపఁబడుచున్నాఁడు కనుక ఉత్తరవేది రహితమైన క్రతువునందు ఆరుణ కేతుకాగ్ని చయనము చేయుట యుక్తము కాదు. ఈ నిషేధము వలన, పూర్వోక్తమైన "అగ్నిహోత్రే దర్శపూర్ణమాసయోః" ఇత్యాది విధానము వలనను అగ్నిహోత్రాది క్రతువులందు ఆరుణ కేతుకాగ్నికి వికల్పమని గ్రహించఁదగినది.

6. మంత్రము. ప్ర॒జాకా॑మ శ్చిన్వీత (౩) । ప్రా॒జాప॒త్యో వా ఏ॒షోఽగ్నిః । ప్రా॒జా॒ప॒
త్యాః ప్ర॒జాః । ప్ర॒జావా॑ న్భవతి । య ఏ॒వం వేద॑, ఇతి ॥

అర్థము: ప్రజాకామః = సంతాన కాముఁడు, చిన్వీత = అగ్ని చయనము చేయవలెను. ఏషః అగ్నిః = ఈ యగ్ని, ప్రాజాపత్యః వై = ప్రజాపతిచే సృష్టింపఁబడినవాఁడే. ప్రజాః = ప్రజలు, ప్రాజాపత్యాః = ప్రజాపతిచే సృష్టించఁబడినవారు. యః = ఏ పురుషుఁడు, ఏవమ్ = ఈ పూర్వోక్త విధముగ, వేద = తెలిసికొనుచున్నాఁడో, సః = అతఁడు, ప్రజావాన్ = సంతానవంతుఁడు, భవతి = అగుచున్నాఁడు.

తాత్పర్యము: ఇఁక ఈ యారుణ కేతుకాగ్ని చయనమునకు కామ్యప్రయోగములు చూపఁబడుచున్నవి. వానిలో నిచట మొదటి కామ్యము చూపఁబడుచున్నది. సంతానేచ్ఛ కల పురుషుఁడు ఈ యారుణ కేతుకాగ్ని చయనము చేయవలెను. అగ్నియు, ప్రజలును ప్రజాపతిచే సృష్టించఁబడుటచే అగ్నియు ప్రాజాపత్యుఁడే, ప్రజలును ప్రాజాపత్యులే యగుచున్నారు. కావున ఆరుణ కేతుకాగ్ని చయన కర్త సంతానవంతుఁ డగును. ఈ విధముగ తెలిసికొనిన యతఁడు కూడ సంతానవంతుఁ డగును.

7. మంత్రము. ప॒శుకా॑మ శ్చిన్వీత । స॒ంజ్ఞాన॒ం వా ఏ॒తత్ప॑శూ॒నామ్ । యదాపః॑ ।
ప॒శూ॒నామే॒వ స॒ంజ్ఞానే॒ఽగ్నిం చి॑నుతే । ప॒శుమా న్భ॑వతి । య ఏ॒వం వే॑ద (౪), ఇతి ॥

అర్థము: పశుకామః = పశువులు కావలెనను కోరిక కల పురుషుఁడు, చిన్వీత = ఈ ఆరుణ కేతుకాగ్ని చయనము చేయవలెను. ఆపః యత్ = ఉదకములనుట యేది కలదో, ఏతత్ = ఈ యుదకము, పశూనామ్ = పశువులకు, సంజ్ఞానం వై = బాగుగ జ్ఞాన సాధనమే. (అతః = ఈ కారణము వలన, అప్సు చయనే సతి = ఉదకములందు చయనము జరుగఁగా), పశూనాం సంజ్ఞానే ఏవ = పశువుల యొక్క జ్ఞానసాధనమునందే, చినుతే = చయనము చేసినవాఁ డగుచున్నాఁడు. యః = ఏ పురుషుఁడు, ఏవమ్ = ఈ విధముగ, వేద = తెలిసికొనుచున్నాఁడో, సః = అతఁడు, పశుమాన్ = పశుమంతుఁడు, భవతి = అగుచున్నాఁడు.

తాత్పర్యము: పశుకాముఁడు ఈ యారుణ కేతుకాగ్ని చయనము చేయవలెను. పశువులు దప్పిక కలిగినపుడు ఏదియేని ఒక చోట ఉదకము నన్వేషించి తెలిసికొనును. కనుక ఉదకము పశువులకు సమ్యక్ జ్ఞాన సాధనమగుచున్నది. అందువలన నుదకమునందు చయనము చేసినచో అతఁడు పశువుల యొక్క సమ్యక్ జ్ఞాన సాధనము నందే చయనము చేసినవాఁ డగును. ఈ విధముగ తెలిసికొనిన యతఁడు కూడ పశుమంతుఁ డగును. ఇచట ద్వితీయ కామ్యము ప్రదర్శితమైనది.

8. మంత్రము. వృష్టికామ శ్చిన్వీత। ఆపో వై వృష్టిః। పర్జన్యో వర్షుకో భవతి।

య ఏవం వేద, ఇతి॥

అర్థము: వృష్టికామః = వర్షేచ్ఛ కల పురుషుఁడు, చిన్వీత = చయనము చేయవలెను. ఆపః వై = ఉదకములే, వృష్టిః = వృష్టి. యః, ఏవమ్, వేద. తస్య = అతనికి, పర్జన్యః = మేఘము, వర్షుకః = వర్షించునట్టిది, భవతి = అగుచున్నది.

తాత్పర్యము: వర్షము కావలెనని కోరునతఁడు ఈ యారుణ కేతుకాగ్ని చయనము చేయవలెను. ఉదకములే వృష్టి. ఈ విధముగ తెలిసికొనిన వానికి మేఘము వర్షించును. ఇచట తృతీయ కామ్యము ప్రదర్శితమైనది.

9. మంత్రము. అమయావీ చిన్వీత। ఆపో వై భేషజమ్। భేషజమేవాస్మై

కరోతి। సర్వ మాయురేతి, ఇతి॥

అర్థము: ఆమయావీ = వ్యాధి కలవాఁడు, చిన్వీత = ఈ చయనము చేయవలెను. ఆపః వై = ఉదకములే, భేషజమ్ = ఔషధము. అస్మై = ఆరోగ్యమును కోరి చయనము చేసిన యీ యజమానుని కొఱకు, భేషజమేవ = ఔషధమునే (ఆరోగ్యమునే) కరోతి = (చీయమానాగ్ని) చేయుచున్నాఁడు. (యజమానః = యజమానుఁడు), సర్వమ్ ఆయుః = సమస్తమైన ఆయువును, ఏతి = పొందుచున్నాఁడు.

తాత్పర్యము: వ్యాధిగ్రస్తుఁడీ యారుణ కేతుకాగ్ని చయనము చేయవలెను. ఉదకములు తాపమును పోఁగొట్టునవి కనుక ఉదకము ఔషధమే. ఈ చయనము చేయుచున్న యజమానునకు చీయమానాగ్ని ఔషధమునే (ఆరోగ్యమునే) చేయును. అప్పుడు యజమానుఁడు సంపూర్ణాయువును పొందును. ఇచట చతుర్థ కామ్యము ప్రదర్శితమైనది.

10. మంత్రము. అభిచరగ్ంశ్చిన్వీత। వజ్రో వా ఆపః (గ)। వజ్రమేవ భ్రాతృ

వ్యేభ్యః ప్రహరతి। స్నృణుత ఏనమ్, ఇతి॥

అర్థము: అభిచరన్ = శత్రు హింసను కోరుచు, చిన్వీత = ఈ చయనము చేయవలెను. ఆపః = ఉదకములు, వజ్రః వై = వజ్రమే. భ్రాతృవ్యేభ్యః = శత్రువుల కొఱకు, వజ్రమేవ ప్రహరతి = వజ్రప్రహారమునే చేయువాఁడగు చున్నాఁడు. ఏనమ్ = ఈ శత్రువును, స్నృణుతే = నశింపఁ జేయుచున్నాఁడు.

తాత్పర్యము: శత్రుహింపను కోరునతఁడు ఈ యారుణ కేతుకాగ్ని చయనము చేయవలెను. "తా ఆపో వజ్రీ భూత్వా" అని మున్ముందు చెప్పనుండుటచే ఉదకములు వజ్రమే యగుచున్నవి. ఈ యారుణ కేతుకాగ్ని చయన కర్త శత్రువులకై (శత్రువులపైని) వజ్రమునే ప్రయోగించినవాఁ డగును. అప్పుడీ శత్రువును సంహరించును. ఆరుణ కేతుకాగ్ని చయనమునందు అంతటను ఉదకములే ఇష్టకలుగా ఉపధేయము లగుటవలన అంతటను ఉదకములే ఫల సాధనములుగా ప్రశంసించఁబడినవి. ఇచట పంచమ కామ్యము ప్రదర్శితమైనది.

11. మంత్రము. తేజస్కామో యశస్కామః। బ్రహ్మవర్చసకామః స్వర్గకామ శ్చిన్వీ

త। ఏతావద్వావాస్తి। యావదేతత్। యావదేవాస్తి। తదవరున్ధే, ఇతి॥

అర్థము: తేజస్కామః = తేజస్సును కోరువాఁడును, యశస్కామః = యశస్సును కోరువాఁడును, బ్రహ్మవర్చసకామః = బ్రహ్మవర్చసమును కోరువాఁడును, స్వర్గకామః = స్వర్గమును కోరువాఁడును, చిన్వీత = ఈ యారుణ కేతుకాగ్ని చయనము చేయవలెను. ఏతత్ = ఈ చెప్పఁబడిన ఫలము, యావత్ = ఏ మాత్రమో, యావదేవ = ఇంకను ఎంత ఫలమైతే, అస్తి = కలదో, తత్ = ఆ సర్వ ఫలమును, అవరున్ధే = యజమానుఁడు ఈ చయనముచే పొందుచున్నాఁడు.

తాత్పర్యము: తేజస్సును, యశస్సును, బ్రహ్మవర్చసమును, స్వర్గమును కోరు నతఁడు ఈ యారుణ కేతుకాగ్ని చయనము చేయవలెను. ఏ ప్రజా పశ్వాదికము, స్వర్గాంతమునైన ఫలము చెప్పఁబడినదో, లోకమునందును ఈ మాత్రమే ఉంటున్న ఉత్తమ ఫలము. ఈ చయన కర్త తాననుష్ఠించిన చయనముచేత ఆ సర్వ ఫలమును పొందును. ఇచట షష్ఠ సప్తమాష్టమ నవమ కామ్యములు (ఫలములు) చూపఁబడినవి.

12 మంత్రము. తస్యైతద్వ్రతమ్। వర్షతి న ధావేత్ (ఒ) అమృతం వా ఆపః।

అమృతస్యానన్తరిత్యై, ఇతి॥

అర్థము: తస్య = ఆ యారుణ కేతుకాగ్నిచిత్తునకు, ఏతత్ = ఈ చెప్పఁబడఁబోవునది వ్రతమ్ = వ్రతము. వర్షతి = మేఘము వర్షించుచుండఁగా, న ధావేత్ = పరుగిడరాదు. ఆపః = ఉదకములు, అమృతం వై = అమృతమే. ఏతత్ = ఈ వ్రతము, అమృతస్య అనన్తరిత్యై = స్వర్గసుఖ రూపమైన యమృతము అంతరితము కాకుండుటకై, భవతి = అగుచున్నది.

తాత్పర్యము: ఆరుణ కేతుకాగ్ని చిత్తు మార్గమునందు నడచునపుడు వర్షము కురియుచున్నచో క్లేదన భీతిచే పరుగిడరాదు. ఉదకములు అమృతమే. అమృత రూపములైన ఉదకములను పరిత్యజించుటచే స్వర్గసుఖ రూపమైన

అమృతము అంతరిత మగుము. కావున వర్షము కురియుచుండఁగా వరుగిడరాదు. ఇది అతనికి వ్రతము (నియమము). ఇఁట ఆరుణ కేతుకాగ్ని చిత్తునకు నియమ విశేషము విధించఁబడినది.

13. మంత్రము. నాప్సు మూత్రపురీషం కుర్యాత్। న నిష్ఠీవేత్। న వివసనః

స్నాయాత్। గుహ్యో వా ఏషోఽగ్నిః। ఏతస్యాగ్నే రనతిదాహాయ, ఇతి ॥

అర్థము: (ఆరుణ కేతుకాగ్నిచిత్ = ఆరుణ కేతుకాగ్ని చయన కర్త,) అప్సు = ఉదకములందు, మూత్రపురీషం న కుర్యాత్ = మూత్ర పురీషములను చేయరాదు. వివసనః = వస్త్ర విహీనుఁడై, న స్నాయాత్ = స్నానము చేయరాదు. ఏషః అగ్నిః = ఈ యారుణ కేతుకాగ్ని, గుహ్యః వై = ఉదకములందు నిగూఢుఁడు కదా! (ఏషః = ఈ నియమము), అగ్నేః అనతిదాహాయ = అగ్ని యొక్క అతిదాహము లేకుండుటకై, (భవతి = అగుచున్నది).

తాత్పర్యము: ఆరుణ కేతుకాగ్ని చిత్తు ఉదకములందు మల మూత్రములను విసర్జించరాదు. ఈ యారుణ కేతుకాగ్ని అభీష్టకలచే నిప్పన్నుఁడు కనుక ఉదకములందు గూఢముగ నుండును. అటువంటి యగ్ని ఉదకములందు మూత్ర పురీషములను విసర్జించిన వానిని దహించును. కావున ఈ నియమము అగ్ని దహింపకుండుట కగును. ఇఁట మఱికొన్ని నియమములు విహితము లైనవి. (మూత్ర పురీష విసర్జన నిషేధము పురుషార్థముగ శాస్త్రములందు విహిత మైనను పునర్నిషేధము శ్రౌత ప్రాయశ్చిత్తార్థము.)

14. మంత్రము. న పుష్కరపర్ణాని హిరణ్యం వాఽధితిష్ఠేత్। ఏతస్యాగ్నే రనభ్యారోహాయ, ఇతి ॥

అర్థము: (ఆరుణ కేతుకాగ్నిచిత్ = ఆరుణ కేతుకాగ్నిచిత్తు), పుష్కరపర్ణాని = తామరాకులను, హిరణ్యం వా = హిరణ్యమును గాని, న అధితిష్ఠేత్ = అధిరోహించరాదు. (ఏషః = ఈ నియమము), ఏతస్య అగ్నేః = ఈ ఆరుణ కేతుకాగ్ని యొక్క, అనభ్యారోహాయ = అభ్యారోహము లేకుండుటకై, (భవతి = అగుచున్నది.)

తాత్పర్యము: పుష్కర పర్ణమును గాని, హిరణ్యమును గాని పాదముచే నతిక్రమించిన (దాఁటిన)చో ఆ యగ్నిని ఆరోహించిన వాఁడగును. కనుక ఆ యుభయము నారోహించరాదు. (అధిష్ఠించరాదు). ఇచట నియమాంతరము విధించఁబడినది.

15. మంత్రము. న కూర్మస్యాశ్నీయాత్। నోదకస్యాఘాతుకాస్యేన మోదకాని భవన్తి।

అఘాతుకా ఆపః। య ఏత మగ్నిం చినుతే। య ఉ చైనమేవం వేద(ఽ), ఇతి ॥

చినుతే చినుతే ప్రజాకామ శ్చినీత య ఏవం వేదాకామో ధావేదశ్నీయా చ్చత్వారి వ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ప్రథమ ప్రపాఠకే షడ్వింశోఽనువాకః ॥౨౬॥

అర్థము: ఆరుణ కేతుకాగ్నిచిత్, కూర్మస్య (అఙ్గమ్) = కూర్మము యొక్క అవయవమును, న అశ్నీయాత్ = భుజించరాదు. ఉదకస్య = మీనాదికము యొక్క, (అఙ్గమపి = అవయవమును గూడ), న అశ్నీయాత్ = భుజించరాదు. యః = ఏ పురుషుఁడు, ఏతమ్ అగ్నిం చినుతే = ఈ యారుణ కేతుకాగ్ని చయనము చేయుచున్నాఁడో చ = మఱియు, యః ఉ = ఏ పురుషుఁడును, ఏవమ్ = ఈ పూర్వోక్త విధముగ, వేద = తెలిసికొనుచున్నాఁడో, ఏనమ్ = అటువంటి యీ పురుషుని గూర్చి, ఓదకాని = ఉదకమునందు ఉండునట్టి మీనాదులు, అఘాతుకాని = హింసకములు కానివి, భవన్తి = అగుచున్నవి. ఆపః = ఉదకములు, అఘాతుకాః = హింసకములు కానివి, భవన్తి = అగుచున్నవి. ఉదక శబ్దమునకు ఉపలక్షణచే మీనాదిక మర్థము.

తాత్పర్యము: ఆరుణ కేతుకాగ్ని చిత్తు కూర్మావయవమును గాని మీనాదుల యవయవములను గాని కొంచెము కూడ భుజించరాదు. ఈ యారుణ కేతుకాగ్ని చయనము చేసినవానిని, ఈ విధముగ తెలిసికొనిన వానిని కూడ మీనాదులు, ఉదకములును హింసించవు. ఇతనికి ఉదక మరణము సంభవించదని యర్థము.

షడ్వింశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ప్రథమ ప్రపాఠకే సప్తవింశోఽనువాకః ।

1. మంత్రము. ఇమా నుకం భువనా సీషధేమ । ఇన్ద్రశ్చ విశ్వే చ దేవాః, ఇతి ॥

అర్థము: ఇన్ద్రశ్చ = ఇంద్రుఁడును, విశ్వే దేవాశ్చ = విశ్వేదేవతలును, వయం చ = మేమును, ఇమా(ని) భువనా(ని) = ఈ లోకములను, నుమమ్ = సుఖ మగువట్లుగా, సీషధేమ = సాధింతుము.

తాత్పర్యము: ఇంద్రుఁడు, విశ్వేదేవతలు, మేమును ఈ భువనములను సుఖముగ ఉండునట్లు సాధింతుము. సుఖ నామములందు నుక శబ్దము పఠితమగుటవలన నుక శబ్దమున కిచట సుఖమని యర్థము వ్రాయఁ బడినది. ఈ ఋక్కుతోఁ గూడ మూఁడు ఋక్కులచే అభీష్టకల నుపధానము చేయవలెను. ఇది ప్రథమ ఋక్కు.

2. మంత్రము. యజ్ఞం చ నః స్తన్వం చ ప్రజాం చ ।

ఆదిత్యై రిన్ద్రః సహ సీషధాతు, ఇతి ॥

అర్థము: ఇన్ద్రః = ఇంద్రుఁడు, ఆదిత్యైః సహ = ఆదిత్యులతోఁ గూడ, నః = మా యొక్క, యజ్ఞం చ = యజ్ఞమును, స్తన్వం చ = శరీరమును, ప్రజాం చ = ప్రజను, సీషధాతు = సాధించుఁగాక.

తాత్పర్యము: ఇంద్రుఁడు ఆదిత్యులతోఁ గూడ మా యజ్ఞమును, శరీరమును, సంతానమును సాధించుఁగాక (రక్షించుఁ గాక). ఇది ద్వితీయ ఋక్కు.

3. మంత్రము. ఆదిత్యై రిన్ద్రః సగణో మరుద్భిః ।

అస్మాకం భూత్వవితా తనూనామ్, ఇతి ॥

అర్థము: ఆదిత్యైః = ఆదిత్యుల చేతను, మరుద్భిః = మరుత్తుల చేతను, సగణః = గణసహితుఁడైన, ఇన్ద్రః = ఇంద్రుఁడు, అస్మాకమ్ = మా యొక్క, తనూనామ్ = శరీరములకు, అవితా = రక్షకుఁడు, భూతు = అగుఁగాక.

తాత్పర్యము: ఇంద్రుఁడు ఆదిత్యులతోను, మరుత్తులతోను కూడియుండుట వలన గణ సహితుఁ డగును. అట్టి గణ సహితుఁడైన యింద్రుఁడు మా శరీరములకు రక్షకుఁ డగుఁగాక. ఇది తృతీయ ఋక్కు.

4. మంత్రము. అప్లవస్వ ప్రప్లవస్వ । అగ్నే భవ జ మా ముహుః ।

సుఖాదీం దుఃఖనిధనామ్ । ప్రతీముఞ్చస్వ స్వాం పురమ్ (౧), ఇతి ॥

అర్థము: హే జ! = జన్మవంతుఁడవైన ఓ యజమానుఁడా! ముహుః = మఱల మఱల ఆప్లవస్వ = జన్మ లక్షణమైన ఆగమనమును, మా (కురు) = చేయకుము. ముహుః = మఱల మఱల, ప్రప్లవస్వ = మరణ లక్షణమైన గమనమును, మా = చేయకుము. ముహుః = మఱల మఱల, అగ్నే = బ్రహ్మాండ వర్తివి, మా = కావద్దు. సుఖాదీమ్ = సుఖమును నశింపఁ జేయునదియు, దుఃఖనిధనామ్ = దుఃఖమునకు స్థానమైనదియునగు, స్వాం పురమ్ = స్వీయ పురమును, ప్రతిముఞ్చస్వ = విడుపుము.

తాత్పర్యము: ఇచట జ శబ్దముచే జన్మవంతుఁడైన యజమానుఁడు చెప్పఁబడుచున్నాఁడు. జన్మవంతుఁడవైన ఓ యజమానుఁడా! మఱల మఱల జన్మము నొందకుము. ఆ విధముగనే మఱల మఱల మరణము నొందకుము. మఱల మఱల బ్రహ్మాండ వర్తివి కావద్దు. సుఖ నాశకమును, దుఃఖనిలయమునైన స్వీయ పురమును పరిత్యజించుము. దీనితోఁ గూడ సప్తదశ ఋక్కులచే అభీష్టకల నుపధానము చేయవలెను. ఇది ప్రథమ ఋక్కు.

5. మంత్రము. మరీచయః స్వాయంభువాః । యే శరీరాణ్యకల్పయన్ ।

తే తే దేహం కల్పయన్తు । మా చ తే భ్యా స్మ తీరిషత్, ఇతి ॥

అర్థము: స్వాయంభువాః = సవిత్ర మండలవర్తియగు పరమాత్మకు సంబంధించిన, యే మరీచయః = ఏ రశ్ములు, శరీరాణి = ఆత్మోపాసక దేహములను, అకల్పయన్ = కల్పించినవో (చేసినవో), తే = ఆ రశ్ములు, తే = నీ యొక్క, దేహమ్ = శరీరమును, కల్పయన్తు స్మ = అవశ్యము పుట్టించును గాక. తే = నీ యొక్క, భ్యా = ఖ్యాతి, మా తిరిషత్ = సంసారోత్తరణ విషయకము కాకుండుఁగాక.

తాత్పర్యము: ఓ యజమానుఁడా! సవిత్ర మండలవర్తియగు పరమాత్మయొక్క రశ్ములు ఆత్మోపాసక దేహములను చేయువట్టివి. ఆ రశ్ములు నీ దేహమును అవశ్యము కల్పించుఁగాక. నీ ఖ్యాతి సంసారోత్తరణ విషయకము కాకుండుఁగాక. ఇది ద్వితీయ ఋక్కు.

6. మంత్రము. ఉత్తిష్ఠత మా స్వప్త । అగ్నిం మీళ్ధ్వం భారతాః ।

రాజ్ఞః సోమస్య తృప్తాసః । సూర్యేణ సయుజోషసః, ఇతి ॥

అర్థము: రాజ్ఞః = ప్రకాశించుచున్న, సోమస్య = సోమము యొక్క, (పానేన = త్రాగుటచే), తృప్తాసః = తృప్తులును, సూర్యేణ = సూర్యునితో, సయుజోషసః = సమాన ప్రీతి కలవారునగు, (హే ఋత్విజః! = ఓ ఋత్విజులారా!,

యూయమ్ = మీరు), ఉత్తిష్ఠత = లెండు. మా స్వప్త = నిద్రించకుఁడు. భారతాः = హవిరాదికమును భరించు శీలము కలవారగుచు, అగ్నిమ్ = ఆరుణ కేతుకాగ్నిని, ఇచ్ఛధ్వమ్ = ఇచ్ఛయించుఁడు.

తాత్పర్యము: ఓ ఋత్విజులారా! మీరు ప్రకాశించుచున్న సోమమును త్రాగుటచే తృప్తి నొందినవారు. సూర్యునితో సమానమైన ప్రీతి కలవారు. అటువంటి మీరు లెండు. అనఁగా- ఉత్సాహమును చూపుఁడు. నిద్రించకుఁడు. అనఁగా- అలసులు కావలదు. హవిరాదికమును భరించు శీలము కలవారగుచు ఆరుణ కేతుకాగ్నిని ఇచ్ఛయించుఁడు. (ఇటువంటి మంత్రములు అనుష్ఠేయమైన ఇష్టకోపధానమును ప్రకాశింపఁ జేయునవి కావు కాని, ఈ మంత్రముల యర్థమును స్మరించుటచే ఒకానొక అదృష్టాతిశయము కలదని గ్రహించవలెను. ఇది తృతీయ ఋక్కు.

7. మంత్రము. యువా సువాసాः, ఇతి ॥

అర్థతాత్పర్యము: ఈ మంత్రభాగము ప్రతీకము మాత్రమే. ఈ మంత్రము "అగ్నన్తి త్వా మధ్వరే దేవయన్తः" అను అనువాకము నందు వ్యాఖ్యానించఁబడినది. ఇది చతుర్థ ఋక్కు.

8. మంత్రము. అష్టాచక్రా నవద్వారా (ఽ) । దేవానాం పూరయోధ్యా ।

తస్యాగ్ం హిరణ్మయः కోశः । స్వర్గో లోకో జ్యోతిషావృతः, ఇతి ॥

అర్థము: దేవానామ్ = ఇంద్రాది దేవతల యొక్క, పూः = శరీరము, అష్టా చక్రా = చక్రమువలె ఆవరణములైన త్వగస్థ్యాది రూపములైన అష్ట ధాతువులు కలది. నవద్వారా = శిరస్సునందలి సప్త ద్వారములతోను, అధో భాగమునందలి రెండు ద్వారములతోను కూడి యున్నది. తస్యామ్ = ఆ పురియందు, హిరణ్మయः = సువర్ణ నిర్మిత పదార్థ సదృశమైన అవకాశ రూపమగు, స్వర్గः లోకः = సుఖమయ స్థాన విశేషము, జ్యోతిషా = భాసకమైన జీవ చైతన్యముచే, ఆవృతः = ఆవరించఁబడినది.

తాత్పర్యము: దేవతల శరీరము చక్రమువలె ఆవరణ భూత త్వగస్థ్యాంస మేదోస్థి మజ్జా శుక్రౌజోరూపములైన అష్ట ధాతువులు కలది. మఱియు శిరోవర్తి సప్త ద్వారములతోను, అధోవర్తులైన రెండు ద్వారములతోను కూడి యున్నది. ఆ శరీరమునందు సువర్ణ నిర్మిత పదార్థ సదృశమైన అవకాశ రూప సుఖమయ స్థానవిశేషము ప్రకాశింపఁ జేయునట్టి జీవ చైతన్యముచే ఆవరించఁబడి యున్నది. ఇది పంచమ ఋక్కు.

9. మంత్రము. యో వై తాం బ్రహ్మణో వేద । అమృతేనావృతాం పురీమ్ ।

తస్మై బ్రహ్మ చ బ్రహ్మే చ । ఆయుः కీర్తిం ప్రజాం దదుः, ఇతి ॥

అర్థము: బ్రహ్మణः = పరబ్రహ్మ సంబంధినియైనదియు, అమృతేన = పరమానందముచే, ఆవృతామ్ = ఆవృతమైనదియునగు, తాం పురీమ్ = పూర్వోక్తమైన ఆ శరీరమును, యः వై = ఏ పురుషుఁడైనను, వేద =

తెలిసికొనుచున్నాఁడో, తస్మై = తెలిసికొనినవానికొఱకు, బ్రహ్మ చ = పరమాత్మయు, బ్రహ్మే చ = ప్రజాపతియు, ఇతర దేవతలును, ఆయుः = ఆయువును కీర్తిమ్ = యశస్సును, ప్రజామ్ = సంతానమును, దదుः = ఇచ్చుచున్నారు.

తాత్పర్యము: పూర్వ మంత్రమునందు చెప్పఁబడిన పురి "సత్యం జ్ఞాన మనన్తం బ్రహ్మ" ఇత్యాది శ్రుతి ప్రతిపాదిత పరబ్రహ్మకు సంబంధించినది. పరమానందముచే ఆవృతమైనది. అట్టి పురిని తెలిసికొనిన వానికి పరమాత్మ ప్రజాపతి, ఇతర సర్వ దేవతలు కూడ ఆయువును, కీర్తిని, సంతానము నొసఁగుదురు. మంత్రమునందలి చకార ద్వయముచే సర్వదేవతలు చెప్పఁబడినారు. ఇది షష్ఠ ఋక్కు.

10. మంత్రము. విభ్రాజమానాగ్ం హరిణీమ్ । యశసా సంపరీవృతామ్ ।

పురగ్ం హిరణ్మయీం బ్రహ్మా (ఽ) । వివేశాపరాజితా, ఇతి ॥

అర్థము: బ్రహ్మా = ప్రజాపతి, విభ్రాజమానామ్ = విశేషముగ ప్రకాశించుచున్నదియు, హరిణీమ్ = పాపమును పోఁగొట్టు నట్టిదియు, యశసా = జగత్సృష్టత్వ లక్షణమైన కీర్తిచే, సంపరీవృతామ్ = బాగుగ పరివేష్టిత మైనదియు, హిరణ్మయీమ్ = సువర్ణ నిర్మితమును, అపరాజితా(మ్) = ఒకప్పుడును పరాజయము లేనిదియునగు, పురమ్ = పూర్వోక్తమైన శరీరమును, వివేశ = ప్రవేశించెను.

తాత్పర్యము: ప్రజాపతి విభ్రాజమానాది విశేషణ విశిష్టమైన పూర్వోక్త శరీరమును ప్రవేశించెను. ఇది సప్తమ ఋక్కు.

11. మంత్రము. పరాజేత్యజ్యామయా । పరాజేత్యనాశకీ । ఇహ చాముత్ర

చాన్వేతి । విద్వాన్వేవాసురా నుభయాన్ ఇతి ॥

అర్థము: విద్వాన్ = పరబ్రహ్మ తత్త్వ వేత్త, అజ్యామయా = వయోహానియు, వ్యాధియు లేనివాఁడై, పరాఙ్ = పునరావృత్తి రహితుఁ డగుచు, ఏతి = బ్రహ్మతత్త్వమును పొందుచున్నాఁడు. విద్వాన్ = పరబ్రహ్మ తత్త్వవేత్త, అనాశకీ = నాశకమైన అపమృత్యువు లేనివాఁడై, లేదా- నాశకమైన ప్రతిబంధక కర్మ లేనివాఁడై, పరాఙ్ = పునరావృత్తి రహితుఁ డగుచు, ఏతి = బ్రహ్మతత్త్వమును పొందుచున్నాఁడు. ఇహ చ = ఈ లోకమునందును, అముత్ర చ = పరలోకమునందును, దేవాసురాన్ = దేవతలను, అసురులను, ఉభయాన్ = ఉభయులను, అన్వేతి = అనుసరించుచున్నాఁడు.

తాత్పర్యము: బ్రహ్మతత్త్వవేత్త వయోహాని, వ్యాధి, నాశకమైన అపమృత్యువు, బంధకమైన కర్మయు లేనివాఁడై పునరావృత్తి రహితుఁడగుచు బ్రహ్మతత్త్వమును పొందును. అతఁడు ఉభయ లోకములందు దేవాసురుల నుభయులను అనుసరించును. సర్వాత్మకుఁ డగుచున్నాఁడని యర్థము. ఇది అష్టమ ఋక్కు.

12. మంత్రము. యత్కుమారీ మ్రద్వయతే । యద్యోషి ద్యత్పతివ్రతా ।

అరిష్టం యత్కించ క్రియతే । అగ్ని స్తదనువేధతి, ఇతి ॥

అర్థము: కుమారీ = వివాహము కాని స్త్రీ, యత్ = పర పురుష సంభోగ రూపమైన ఏ పాపము నుద్దేశించి, మ్రద్వయతే = హర్షమును చేయునో, యోషిత్ = యువతి, యత్ = పర పురుష సంభోగ రూప పాపము నుద్దేశించి, మ్రద్వయతే; పతివ్రతా = పతివ్రతయు, యత్ = భర్త సంయోగాభావముచే కష్టపడినదియై దేహత్యాగ రూప పాపము నుద్దేశించి, మ్రద్వయతే; యత్ కించ అరిష్టమ్ = ఇతర మైనది కూడ దానాదికముచే నశింపఁ జేయుటకు అశక్యమైన మహాపాపము, క్రియతే = ఈ యజమానునకు ఏ ఒకరిచేతనైనను చేయఁ బడుచున్నదో; తత్ = ఆ సమస్త పాపమును, అగ్నిః = ఈ ఆరుణ కేతుకాగ్ని, అనువేధతి = అనుక్రమముగ నశింపఁజేయుచున్నాఁడు.

తాత్పర్యము: ఈ యజమానునకు కుమారీ యోషిత్ పతివ్రతల వలన నైని చెప్పఁబడిన యే పాపము సంభవించినను, దానాదులచేఁ గూడ నశింపఁజేయుటకు సాధ్యము కాని మహాపాపము ఈ యజమానునకు ఏ ఒకరిచేత చేయఁబడినను ఆ పాపమును సర్వమును ఈ ఆరుణ కేతుకాగ్ని అనుక్రమముగ నశింపఁజేయును. ఇది నవమ బుక్కు.

13. మంత్రము. అశృతాసః శృతాసశ్చ (చ) । యజ్వానో యేచ్యయజ్వనః ।

స్వర్యన్తో నాపేక్షన్తే । ఇన్ద్ర మగ్నిం చ యే విదుః, ఇతి ॥

అర్థము: అశృతాసః = అపక్వచిత్తులును, శృతాసశ్చ = పక్వచిత్తులును, యజ్వానః = శ్రుతి స్మృతి విహిత కర్మలను చేయువారును, యేపి అయజ్వ(జ్వా)నః = ఎవరు తద్విపరీతులును కూడ, (సన్తి = కలరో, తేషామ్ = వారిలో,) యే = ఏ పురుషులు, ఇన్ద్రమ్ = పరమైశ్వర్య యుక్తుఁడైన పరమాత్మను, అగ్నిమ్ = ఆరుణ కేతుకాగ్నిని, విదుః = తెలిసికొనుచున్నారో, తే = వారు, స్వర్యన్తః = స్వర్గమును గాని, మోక్షమును గాని పొందుచున్నవారై, నాపేక్షన్తే = జ్ఞాన వ్యతిరిక్తమైన సాధనాంతరమును అపేక్షించుట లేదు.

తాత్పర్యము: అపక్వచిత్తులు, పక్వచిత్తులును, శ్రుతి స్మృతి విహిత కర్మల ననుష్ఠించినవారును, తద్భిన్నులునైన వారిలో ఎవరు పరమైశ్వర్య యుక్త పరమాత్మను, ఆరుణ కేతుకాగ్నిని యథార్థ స్థితిలో తెలిసికొందురో, వారు స్వర్గమును గాని, మోక్షమును గాని పొందుచున్నవారై జ్ఞాన వ్యతిరిక్తమైన సాధనాంతరము నపేక్షించరు. ఇది దశమ బుక్కు.

14. మంత్రము. సికతా ఇవ సంయన్తి । రశ్మిభిః సముదీరితాః ।

అస్మాల్లోకా దముష్మాచ్చ । బుషిభి రదాత్పుత్రేభిః, ఇతి ॥

అర్థము: ఏతే = ఈ జీవులు, సికతాః ఇవ = ఇసుక రేణువులవలె, రశ్మిభిః = రజ్జు స్థానీయములైన కర్మలచే, సముదీరితాః = ప్రేరితులగుచు, అస్మాత్ లోకాత్ = కర్మార్జన స్థానమైన యీ లోకమునుండి, అముష్మాచ్చ = కర్మ ఫలభోగ రూపమైన పరలోకము నుండియు, (తదా తదా = అప్పుడప్పుడు, నిర్గత్య = బయలు వెడలి, క్వచిత్ క్వచిత్ = ఒక్కొక్క చోట,) సంయన్తి = కలసికొనుచున్నారు. (తేషాం సర్వేషామ్ అనుగ్రహాయ = ఆ యందఱను అనుగ్రహించుటకై, పరమేశ్వరః = పరమేశ్వరుఁడు,) పృశ్నిభిః = తత్త్వ ప్రకాశకములైన, బుషిభిః = మంత్రములచేత, అదాత్ = జ్ఞానము నొసఁగుచున్నాఁడు.

తాత్పర్యము: లోకమునందు వాయువుచే ప్రేరితములై ఇసుక రేణువులు ఒక్కొక్క చోట రాశిగా కలసికొనుచున్న విధముగ ఈ జీవులు రజ్జు స్థానీయములైన కర్మలచే ప్రేరితులగుచు కర్మలు చేయుటకు స్థానమైన ఈ లోకమునుండియు, కర్మఫలమునకు భోగ రూపమైన పరలోకము నుండియు అప్పుడప్పుడు బయలు వెడలి ఒక్కొక్క చోట కలసికొనుచున్నారు. వారందఱిని అనుగ్రహించుటకై పరమేశ్వరుఁడు తత్త్వ ప్రకాశకములైన మంత్రములచే జ్ఞానము నొసఁగుచున్నాఁడు. ఇది యేకాదశ బుక్కు.

15. మంత్రము. అపేత వీత వి చ సర్పతాతః । యేకత్ర స్థ పురాణా యే ।

చ నూతనాః । అహోభి రద్భి రక్తుభి ర్వ్యక్తమ్ (గ్ం) । యమో దదాత్వవ

సాన మస్మై, ఇతి ॥

అర్థము: (హే యమదూతాః! = ఓ యమదూతలారా!,) యే (యూయమ్) = ఏ మీరు, పురాణాః = ఈ అగ్నిక్షేత్రమునందు పూర్వము ఉన్నారో యే = ఏ మీరు, నూతనాః = నూతనముగ నున్నారో, యే చ అత్ర స్థ = ఇంక నెవరు ఇచట ఉన్నారో, (తే సర్వే యూయమ్ = ఆ మీరందఱు,) అపేత = ఈ స్థానమునుండి తొలఁగుఁడు. వీత = పరస్పరము విడిపోయి వెళ్లుఁడు. చ = మఱియు, అతః = ఈ స్థానమునుండి, విసర్పత = విశేష దూరమునకు వెళ్లుఁడు. అహోభిః = అహస్సులచేతను, అక్తుభిః = రాత్రులచేతను, అద్భిః = అబీష్టకలచేతను, వ్యక్తమ్ = సంబద్ధమైన, అవసానమ్ = ఈ స్థానమును, యమః = యముఁడు, అస్మై = ఈ యజమానుని కొఱకు, దదాతు ఒసఁగుఁగాక.

తాత్పర్యము: (యమునిచే నియుక్తులైన పురాతనులు, నూతనులునైన పురుషులు సర్వ భూమియందు వ్యాపించి యుంటున్నారు. ఆ యమదూతలు ఇచట సంబోధించఁబడుచున్నారు.) ఓ యమదూతలారా! మీలో ఎవరు ఈ అగ్నిక్షేత్రమునందు పూర్వము ఉన్నారో, నూతనముగ ఎవరు ఉన్నారో, ఇప్పుడు ఎవరు ఉంటున్నారో, ఆ మీరందఱు ఈ స్థానమునుండి తొలఁగుఁడు. పరస్పరము విడిపోయి వెళ్లుఁడు. మఱియు ఈ స్థానము నుండి విశేష దూరము వెళ్లుఁడు. అహస్సులచేతను, రాత్రులచేతను, అబీష్టకలచేతను విశేషముగ సంబద్ధమైన ఈ స్థానమును యముఁడీ యజమానుని కొఱకొసఁగుఁగాక. యముఁడీ స్థానము నీయఁగా కొన్ని యహోరాత్రములందు అబీష్టకోపధానము చేయుడుమని యర్థము. ఇది ద్వాదశ బుక్కు.

16. మంత్రము. నృ మణస్తు నృ పాత్వర్యః । అకృష్టా యే చ కృష్టజాః ।

కుమారీషు కనీనీషు । జారిణీషు చ యే హితాః, ఇతి ॥

అర్థము: నృ = మనుష్య జాతి మాత్రులు, మణస్తు = ఈ స్థానమునుండి తొలగుదురు గాక. నృ = మనుష్య జాతి మాత్రుల యొక్క, అర్యః = స్వామి, పాతు = ఈ స్థానమునుండి తొలగి మమ్ము రక్షించుగాక. అకృష్టాః = అకర్మ యోగ్యులు, చ = మఱియు, యే = ఎవరు, కృష్టజాః = విశుద్ధ వంశజులై యుండియు అకర్మ యోగ్యులో, తే సర్వేఽపి = వా రందఱును, (అస్మాత్ = ఈ స్థానమునుండి, అపయన్తు = తొలగి పోవుదురు గాక. కుమారీషు = వివాహము కాని స్త్రీలయందు, కనీనీషు = కుమారి యొక్క దుహితలందు, జారిణీషు చ = ఉపపతి యుక్తులైన స్త్రీలయందును, యే = ఎవరు, హితాః = గర్భముగా స్థాపించఁబడిరో, తే దుష్టక్షేత్రజాః సర్వేఽపి = దుష్టక్షేత్రమునందు పుట్టిన వా రందఱును, అస్మాత్ = ఈ స్థానము నుండి, అపయన్తు = తొలఁగి పోవుదురు గాక.

తాత్పర్యము: అవిభక్తికమైన నృ శబ్దము మనుష్య జాతి మాత్ర వాచకము. పరపీడాదులచేఁ గాని, పరభృత్యభావాదికము చేఁ గాని జీవించుచున్న గర్హితులైన పురుషులు జాతిమాత్రాన్వయవంతులగుచు నృ శబ్దముచే ఇచట వివక్ష చేయఁబడిరి. వారు ఈ స్థానము నుండి తొలఁగుదురు గాక. అట్టి మనుష్యులకు స్వామిగా మన్నటువంటి యతఁడు ఈ స్థానమునుండి తొలఁగి పోయి మమ్ము రక్షించుఁగాక. అకృష్టజా లవఁగా అకర్మ యోగ్యులు. దుష్కృతముచే పుట్టినవారని అర్థము. కృష్టజాలనఁగా విశుద్ధ వంశమునందు పుట్టినవారై యుండియు కర్మయోగ్యులు కాని అందాదులు కాని, పాతకులు కాని అని యర్థము. కుమారి = వివాహము కాని స్త్రీ. కనీన = వివాహము కాని స్త్రీ యందు పుట్టినది. జారిణి = వ్యభిచారిణి (ఉపపతితో కూడి యుండునది). ఇటువంటి స్త్రీలయందు గర్భములుగా స్థాపించఁబడినవారు (ఈ స్త్రీలయందు పుట్టిన వారని యర్థము) అందఱు ఈ యుపధాన స్థానము నుండి తొలఁగి పోవుదురు గాక. ఇది త్రయోదశ ఋక్కు.

17. మంత్రము. రేతఃపీతా అణ్డపీతాః । అఙ్గారేషు చ యే హుతాః ।

ఉభయా న్పుత్రపౌత్రకాన్ । యువేకహం యమరాజగాన్, ఇతి ॥

అర్థము: రేతఃపీతాః = రేతస్సును త్రాగువారును, అణ్డపీతాః = అండమును (వృషణమును) అంటియున్న నీటిని త్రాగినవారును, చ = మఱియు, యే = ఏ పశువులు, అఙ్గారేషు = నిప్పులందు అశాస్త్రీయ మార్గముచే హుతము లైనవో, లేదా- పిపీలికాదులు, లేదా- పిశాచాది భావముచే జగత్తునందు ఉంటున్నవియు ఏవి కలవో, తే సర్వేఽపి = వా రందఱును, ఆ పశు పిపీలికా పిశాచాదులును, అస్మాత్ = ఈ స్థానము నుండి, అపగచ్ఛన్తు = తొలఁగి పోవుదురు గాక. పుత్ర పౌత్రకాన్ ఉభయాన్ = శ్రుత వృత్త హీనతచే కుత్సితులైన పుత్రులను, పౌత్రులను, ఉభయులను, యమరాజగాన్ = యమునిచే దండింపఁబడుటకు యోగ్యులైన వారిని, అహమ్ = నేను, యువే = ఈ స్థానమునుండి వేఱుచేయుచున్నాను.

తాత్పర్యము: తాత్పర్యము స్పష్టము, ఇది చతుర్దశ ఋక్కు.

18. మంత్రము. శతమిన్న శరదః, ఇతి ॥

అర్థము: ఇది శాఖాంతరము నందలి ఋక్కునకు ప్రతీకము. "శతమిన్న శరదో అన్తి దేవా యత్రా న శ్చక్రా జరసం తనూనామ్ । పుత్రాసో యత్ర పితరో భవన్తి మా నో మధ్యా రీరిషతాయుర్గన్తోః", ఇతి ॥ ఇది ఆ ఋక్కు యొక్క పాఠము. అర్థము:

హే దేవాః! = ఓ దేవతలారా!, శతమ్ ఇత్ ను శరదః = నూఱు సంవత్సరములు కూడ, నః = మాకు, అన్తి = సమీపస్థములే. యత్రా (ఽత్ర) = ఈ శత సంవత్సరములందు, నః = మా యొక్క, తనూనాం జరసమ్ = శరీరముల వయోహాని లక్షణమైన శైథిల్యమును చక్రా = మీరు చేసిరి. కిం చ = మఱియు, యత్ర = ఏ మునులితనము నందు, పుత్రాసః = పుత్రులు (ఔరసులు) పితరః భవన్తి = (తల్లిదండ్రులకు) పాలకులగు చున్నారో, తాదృశమ్ ఆయుః = అటువంటి ఆయువు, కథం పర్యాప్తం భవేత్? = ఎట్లు పర్యాప్త మగును. అస్తాం తావత్ ఆయుషః పర్యాప్తిః = ఆయుః పర్యాప్తి అట్లు ఉండు గాక. హే దేవాః! = హే దేవతలారా! యూయమ్ = మీరు, ఆయుర్గన్తోః = అటువంటి ఆయువును సర్వమును కూడ పొందుటకై, ఇచ్ఛా విద్యతే = ఇచ్ఛ ఉంటున్నది. తస్మాత్ = ఆ కారణమువలన, మధ్యా (ధ్యే) = ఆయువు యొక్క మధ్యమందు, నః = మమ్ము, మా రీరిషత = హింసితులనుగా చేయకుఁడు. ఇది శాఖాంతరీయ మంత్రమున కర్థము.

తాత్పర్యము: ఓ దేవతలారా! "స్వల్పా ఏవ శతాయుః పురుషః" అను శ్రుతిచే నూఱు సంవత్సరములు అధికములని ప్రశంపించఁబడుచున్నవి. కాని మాకు ఆ శతాయువు పర్యాప్తము కాదు (చాలదు). కారణమేమనఁగా - ఓ దేవతలారా! మా శరీరములకు వయోహాని లక్షణమైన శైథిల్యమును మీరు చేసినారు. మఱియు తల్లిదండ్రులచే రక్షితులే అయిన కుమారులు ముసలితనము నందు తల్లిదండ్రులకు రక్షకులగుచున్నారు. అటువంటి ఆయువు మాకు ఎట్లు పర్యాప్త మగును? అది యట్లుండనిండు. ఓ దేవతలారా! మాకు అటువంటి ఆయువును కూడ పర్వమును పొందుట కిచ్ఛ కలదు కనుక ఆయుర్మధ్యమందు మీరు మమ్ము హింసింపకుఁడు. ఇది శాఖాంతరీయ మంత్ర తాత్పర్యము. ఇది పంచదశ ఋక్కు.

19. మంత్రము. అద్దో యద్బ్రహ్మ విలవమ్ । పితృణాం చ యమస్య చ ।

వరుణస్యాశ్వినో ర్అగ్నేః । మరుతాం చ విహాయసామ్, ఇతి ॥

అర్థము: యత్ బ్రహ్మ = పూర్వోక్తమైన జగత్కారణమైన బ్రహ్మము ఏది కలదో, అదః = ఈ బ్రహ్మము, పితృణాం చ = పితృదేవతలకును, యమస్య చ = యమునకును, వరుణస్య = వరుణునకును, అశ్వినోః = అశ్వినీ దేవతలకును, అగ్నేః = అగ్నికిని, మరుతాం చ = మరుద్గణములకును, విహాయసామ్ = ఆకాశవర్తులైన యక్ష గంధర్వాదులకును, విలవమ్ = విశేషముగ ఆలంబనము.

తాత్పర్యము: పూర్వోక్తమైన జగత్కారణమగు పరబ్రహ్మము పితృదుల కందఱకును విశేషముగ నాలంబనము (ఆధారము). ఇది షోడశ ఋక్కు.

20. మంత్రము. కామప్రయవణం మే అస్తు । స హ్యేవాస్మి సనాతనః ।

ఇతి నాకో బ్రహ్మశవో రాయో ధనమ్ । పుత్రా నాపో దేవీరిహాకహితా (౬), ఇతి ॥

వరం నవద్వారా బ్రహ్మ చ వ్యక్తగ్ం శరదోక ష్ట చ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ప్రథమ ప్రపాఠకే సప్తవింశోకనువాకః ॥౨౭॥

అర్థము: మే = నాకు, బ్రహ్మ = పరబ్రహ్మము, కామప్రయవణమ్ = ప్రకృష్టముగ కామములను పొందించునట్టిది, అస్తు = అగుఁగాక. హి = ఏ కారణము వలన, అహమ్ = నేను, సనాతనః = అనాది సిద్ధమైన, సః ఏవ = ఆ పరమాత్మయే, అస్మి = అగుచున్నానో, ఇతి = ఈ కారణమువలన, నాకః = దుఃఖ రహిత స్థాన విశేషము, బ్రహ్మశవః = బ్రహ్మవిషయ వాక్య శ్రవణము, రాయః = హిరణ్యాదికము, ధనమ్ = ప్రీతిసాధనమైన స్త్రీపుత్రాదికము, మే = నాకు, అస్తు = ఉండుఁగాక. హే దేవీః ఆపః! = ప్రకాశించువట్టి అబీష్టకలారా!, (యూయమ్ = మీరు,) ఇహ = ఈ కర్మయందు, పుత్రాన్ = పుత్రులను, ఆహిత = సంపాదించుఁడు.

తాత్పర్యము: పరబ్రహ్మము నాకు అధికముగ కామప్రాపక మగుఁగాక. నేను అనాది సిద్ధమైన యా పరమాత్మయే యగుచున్నాను. కనుక, దుఃఖ రహిత స్థాన విశేషము, బ్రహ్మవిషయ వాక్య శ్రవణము, హిరణ్యాదికము, ప్రీతి సాధనమైన స్త్రీపుత్రాదికము నాకు ఉండుఁగాక. ప్రకాశించునట్టి ఓ యబీష్టకలారా! మీరు ఈ కర్మయందు పుత్రులను సంపాదించుఁడు. ఇది సప్తదశ ఋక్కు.

సప్తవింశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ప్రథమ ప్రపాఠకేఽష్టావింశోఽనువాకః ।

1. మంత్రము. విశీర్ష్ణీం గృధ్రశీర్ష్ణీం చ । అపేతో నిర్ఋతిగ్ం హఁతః ।

పరిబాధగ్ం శ్వేతకుక్షమ్ । నిజఙ్ఘగ్ం శవలోదరమ్, ఇతి ॥

అర్థము: (హే అగ్నే! = ఓ యగ్నీ!,) విశీర్ష్ణీమ్ = శిరో రహితమును, గృధ్రశీర్ష్ణీం చ = గృధ్ర సమాన శిరోయుక్తమునగు, నిర్ఋతిమ్ = రాక్షసిని (అలక్ష్మిని), ఇతః = ఈ ప్రదేశము నుండి, అపహత = పోఁగొట్టుము. పరిబాధమ్ = అంతటను బాధించు పురుషుని, శ్వేతకుక్షమ్ = శ్వేత వర్ణ కుక్షి యుక్త పురుషుని, నిజఙ్ఘమ్ = అడ్డముగా నున్న పిక్క కల పురుషుని, శవలోదరమ్ = శుక్ల వర్ణముతో కూడిన ఉదరము కల పురుషుని, అపహత = పోఁగొట్టుము.

తాత్పర్యము: ఓ అగ్నీ! శిరో రహితమును, గృధ్ర సమాన శిరో యుక్తమునగు నిర్ఋతిని, ఆ నిర్ఋతి సంబంధులైన పరిబాధాది పురుషులను ఈ ప్రదేశము నుండి తొలఁగించుము. గృధ్రము = గద్ద. కుక్షి, ఉదరము = కడుపు. ఈ అనువాకమందలి రెండు ఋక్కులచే ఇష్టకల నుపధానము చేయవలెను. ఇది ప్రథమ ఋక్కు.

2. మంత్రము. వ తా న్వాచ్యాయయా సహ । అగ్నే నాశయ సందృశః । ఈర్ష్యూ ।

యే ఋభుక్షామ్ । మన్యుం కృత్యాం చ దీధిరే । రథేన కిగింశుకావతా ।

అగ్నే నాశయ సందృశః (౧), ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ప్రథమ ప్రపాఠకేఽష్టావింశోఽనువాకః ॥౨౮॥

అర్థము: హే అగ్నే! = ఓ అగ్నీ!, సః = పూర్వోక్త గుణవిశిష్టుఁడవైన నీవు, తాన్ సందృశః = మా ఉపద్రవోపాయమును బాగుగ చూచునట్టి ఆ పరిబాధాదులను (అంతటను బాధించు పురుషులను), వాచ్యాయయా సహ = ఆ పరిబాధాదులను తన అపత్యములనుగా చూచునట్టి అలక్ష్మితో (వారి తల్లితో) కూడ, చ = మరియు హే అగ్నే = ఓ యగ్నీ (యే = ఏ విద్వేషులు, అస్మాకమ్ = మాకు,) ఈర్ష్యూయే = ఈర్ష్యను, అసూయను, బుభుక్షామ్ = ఆఁకలిబాధను, మన్యుమ్ = క్రోధమును, కృత్యామ్ = అభిచారమును, దీధిరే = అభివృద్ధి చేయుచున్నారో, సందృశః = మాకు ఉపద్రవోపాయమును చూచునట్టి, తాన్ సర్వాన్ = వారి నందఱిని, కింశుకావతా = కుత్సితములును ప్రాణ్యుపద్రవకారకములను, పక్ష్యాకారములునగు రాజసవిశేషములు కలిగియున్న, రథేన = వారి రథముతో కూడ, నాశయ = నశింపఁ జేయుము. అభిచారము = హింసార్థమైన హోమకర్మము.

తాత్పర్యము: ఓ యగ్నీ! అంతటను బాధించునట్టి పురుషులను అట్టి పురుషులను తనకు సంతానములనుగా కోరునట్టి అలక్ష్మితో (వారి తల్లితో) కూడ నశింపఁజేయుము. ఓ యగ్నీ! మాకు ఈర్ష్యా సూయాదులను వృద్ధి చేయునట్టి ఆ విద్వేషుల నందఱిని వారి రథముతో కూడ నశింపఁజేయుము. ఈర్ష్యా = ఇతరుల గుణములను సహింప కుండుట. అసూయా = ఇతరులపైని దోషము నారోపించుట. బుభుక్షా = అన్నము లేకుండుటచే కలుగు బాధ. మన్యుః = క్రోధము. కింశుకాః = ప్రాణ్యుపద్రవకరములు, పక్ష్యాకారములునైన రాజస విశేషములు. ఇది ద్వితీయ ఋక్కు.

అష్టావింశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ప్రథమ ప్రపాఠకే ఏకోనత్రింశోఽనువాకః ।

1. మంత్రము. ప॒ర్జన్యా॑య॒ ప్రగా॑యత । ది॒వస్పు॒త్రాయ॑ మీ॒ఢుషే॑ । స నో॑ య॒వస॑

మిచ్ఛతు, ఇతి ॥

అర్థము: (హే ఋత్విగ్యజమానాః! = ఓ ఋత్విగ్యజమానులారా!,) దివస్పుత్రాయ = దివికి పుత్రుఁడును, మీఢషే = జలమును వర్షించువాఁడునగు, పర్జన్యాయ = వృష్ట్యభిమాని దేవునికొఱకు, ప్రగాయత = ప్రకర్షముగ, స్తుతిని చేయుఁడు. సః = ఆ పర్జన్య దేవుఁడు, నః = మాకు, యవసమ్ = అన్నాది రూపమైన భక్ష్యమును, ఇచ్ఛతు = సంపాదించుట కిచ్ఛయించుఁ గాక.

తాత్పర్యము: ఓ ఋత్విగ్యజమానులారా! మీరు పర్జన్య దేవు నతిశయముగ స్తుతించుఁడు. పర్జన్యుఁడు దివియందు పుట్టుటవలన దివస్పుత్రుఁడు, జల సేచకుఁడు (జలముతో తడుపువాఁడు). ఆ పర్జన్య దేవుఁడు మాకు అన్నాది రూపమైన భక్ష్యమును సంపాదించుటకై ఇచ్ఛయించుఁగాక. ఈ యనువాకము నందలి మూఁడు ఋక్కులచే ఇష్టకల నుపధానము చేయవలెను. ఇది ప్రథమ ఋక్కు.

2. మంత్రము. ఇ॒దం వచ॑ః ప॒ర్జన్యా॑య స్వ॒రాజే॑ । హృ॒దో అ॒స్త్వన్త॑ర॒ం తద్యు॑యో

త । మ॒యో॒భూర్వాతో॑ వి॒శ్వకృ॑ష్టయః సన్త్వ॒స్మే । సు॒పి॒ప్ప॒లా ఓష॑ధీ

ర్దే॒వగో॑పాః, ఇతి ॥

అర్థము: స్వరాజే = స్వయముగనే ప్రకాశించుచున్న, పర్జన్యాయ = పర్జన్య దేవుని కొఱకు, ఇదం వచః = ఈ స్తుతి రూప వాక్యము, హృదః అన్తరమ్ = తదీయ చిత్తమునందు ప్రవేశించినట్టిది, అస్తు = అగుఁగాక. తత్ = ఆ మా వాక్యమును, (హే ఋత్విజః! = ఓ ఋత్విజులారా!,) యుయోత = ఆ పర్జన్యుని చిత్తమునందు మిశ్రమము చేయుఁడు. వాతః = వాయువు, అస్మే = మాయందు, మయోభూః = సుఖమును భావన చేయువాఁడు, భవతు = అగుఁగాక. విప్రకృష్టయః = మనుష్య లందఱు, అస్మే = మాయందు, మయోభువః = సుఖమును భావన చేయువాడు, సన్తు = అగుదురు గాక. ఓషధీః (ఓషధయః) = వ్రీహి యవాదులగు ఓషధులు, సుపిప్పలాః = శోభన ఫలోపేతములు, దేవగోపాః = దేవతలను పాలించునవియు, సన్తు = అగుఁ గాక.

తాత్పర్యము: స్వయముగనే ప్రకాశించుచున్న పర్జన్య దేవుని కొఱకు మా యీ స్తుతి రూప వాక్యము ఆ పర్జన్య దేవుని చిత్తమునందు ప్రవేశించిన దగుఁగాక. ఓ ఋత్విజులారా! మా స్తుతి రూప వాక్యమును ఆ పర్జన్య దేవుని చిత్తమునందు లగ్నము చేయుఁడు. వాయువు మా విషయమున సుఖ భావన చేయుఁగాక. మనుష్యులందఱును మా యందు సుఖ భావన చేయుదురు గాక. వ్రీహి యవాదులగు ఓషధులు శోభన

ఫలపంతములు, హవిస్సు మూలమున దేవతలను పాలించునవియు నగుఁగాక. ఇది ద్వితీయ ఋక్కు.

3. మంత్రము. యో గర్భ మోషధీనామ్ । గవాం కృణోత్యర్వతామ్ । పర్జన్యః

పురుషీణామ్ (ం), ఇతి ॥

విశీర్ష్ణి పర్జన్యాయ దశ దశ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ప్రథమ ప్రపాఠకే ఏకోనత్రింశోఽనువాకః ॥ ౨౯ ॥

అర్థము: యః పర్జన్యః = ఏ పర్జన్య దేవుఁడు, ఓషధీనామ్ = వ్రీహి యవాద్యోషధులకు గవామ్ = గోవులకు, అర్వతామ్ = అశ్వములకు, పురుషీణామ్ = మనుష్య స్త్రీలకును, గర్భమ్ = గర్భమును, కృణోతి = చేయుచున్నాఁడో, (సః = ఆ పర్జన్య దేవుఁడు నః = మాకు, మయోభూః = సుఖభావన చేయువాఁడు).

తాత్పర్యము: ఓషధులకు, గోవులకు, అశ్వములకు, మనుష్య స్త్రీలకును గర్భమును చేయునట్టి పర్జన్య దేవుఁడు మాకు సుఖభావన చేయువాఁడు. ఇది తృతీయ ఋక్కు.

ఏకోనత్రింశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ప్రథమ ప్రపాఠకే త్రింశోఽనువాకః ।

1. మంత్రము. పునర్మామైత్విన్ద్రియమ్ । పునరాయుః పునర్భగః ।

పునర్బ్రాహ్మణ మైతు మా । పునర్ద్రవిణ మైతు మా, ఇతి ॥

అర్థము: ఇన్ద్రియమ్ = భోగముచే నష్టమైన యింద్రియము (వీర్యము), పునః = మఱల, మా = నన్నుఁగూర్చి, ఐతు (ఆ+ఏతు) = వచ్చుఁగాక. ఆయుః = ఆయువు, పునః, మా, ఐతు. భగః = ఐశ్వర్యము, పునః, మా, ఐతు. బ్రాహ్మణమ్ = బ్రహ్మవర్చసము, పునః, మా, ఐతు. ద్రవిణమ్ = ధనము కూడ, పునః, మా, ఐతు.

తాత్పర్యము: భోగము (అనుభవము)చే నష్టమైన ఇంద్రియము, ఆయువు, ఐశ్వర్యము, బ్రహ్మవర్చసము, ధనము కూడ మఱల మఱల నన్ను పొందుఁగాక. సర్వము నాకు మఱల మఱల వృద్ధి నొందుఁగాక యని యర్థము. ఈ యనువాకము నందలి మూఁడు ఋక్కులచేతను ఇష్టకల నుపధానము చేయవలెను. ఇది ప్రథమ ఋక్కు.

2. మంత్రము. యన్మేఽద్య రేతః పృథివీ మస్కాన్ । యదోషధీ రప్యసరద్య

దాపః । ఇదం తత్పున రాదదే । దీర్ఘాయుత్వాయ వర్చసే, ఇతి ॥

అర్థము: అద్య = ఈ దినమునందు, మే = నాయొక్క, యత్ రేతః = ఏ రేతస్సు, పృథివీమ్ = పృథివిని గూర్చి (పృథివియందు) అస్కాన్ = జారెనో, (పడెనో), యత్ = ఏ రేతస్సు, ఓషధీరపి = ఓషధులను కూడ, అసరత్ = పొందెనో (ఓషధులందు జారెనో), యత్, ఆపః (అప్సు) = ఉదకములందు, అసరత్. ఇదం తత్ = ఆ యీ రేతస్సును, పునః = మఱల, దీర్ఘాయుత్వాయ = ఆయుర్వృద్ధి కొఱకు, వర్చసే = బ్రహ్మవర్చసము కొఱకును, ఆదదే = తీసికొనుచున్నాను.

తాత్పర్యము: ఈ దినమున భూమి యందు, ఓషధులందు, ఉదకములందును జారిన (పడిన) నా రేతస్సును ఆయుర్వృద్ధి కొఱకు, బ్రహ్మవర్చసము కొఱకును మఱల తీసికొనుచున్నాను. ఇది ద్వితీయ ఋక్కు.

3. మంత్రము. యన్మే రేతః ప్రసిచ్యతే । యస్య ఆజాయతే పునః ।

తేన మా మమృతం కురు తేన సుప్రజసం కురు (ం), ఇతి ॥

పునర్వై చ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ప్రథమ ప్రపాఠకే త్రింశోఽనువాకః ॥ ౩౦ ॥

అర్థము: మే = నా యొక్క, యత్ రేతః = ఏ రేతస్సు, ప్రసిచ్యతే = గర్భాశయము నందు, ప్రసిచ్యతే = ప్రకర్షముగ సేచనము చేయఁబడుచున్నదో, మే, యత్ = నా యొక్క ఏ రేతస్సు, పునః = మఱల, అజాయతే = అపత్య రూపమున పుట్టుచున్నదో, తేన = ఆ అపత్యముచే, మామ్ = యజమానుఁడనైన నన్ను, అమృతమ్ = సుఖ యుక్తునిగా, కురు = చేయుము. తేన = ఆ యపత్య రూప రేతస్సుచే, మామ్ = నన్ను, సుప్రజసమ్ = శోభన పుత్ర పౌత్రాది ప్రజా యుక్తునిగా, కురు = చేయుము. అపత్యము = సంతానము.

తాత్పర్యము: నా యే రేతస్సు గర్భాశయమునందు సేచనము చేయఁబడుచున్నదో, నా యే రేతస్సు మఱల సంతాన రూపమున పుట్టుచున్నదో, ఓ యగ్నీ! ఆ సంతానముచే యజమానుఁడనైన నన్ను సుఖవంతునిగా చేయుము. అపత్య రూపమైన యా రేతస్సుచే నన్ను మంచి పుత్రులు, పౌత్రులును కలవానినిగా చేయుము. ఇది తృతీయ ఋక్కు.

త్రింశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ప్రథమ ప్రపాఠకే ఏకత్రింశోఽనువాకః ।

1. మంత్రము. అద్భ్య స్తిరోధాకాజాయత । తవ వైశ్రవణః సదా ।

తిరో ధేహి సపత్నాన్నః । యే అప్సోకశ్నన్తి కేచన, ఇతి ॥

అర్థము: (హే కుబేర!, = ఓ కుబేరుఁడా!,) వైశ్రవణః = విశ్రవసుని కుమారుఁడు, తవ = నీ యొక్క, అద్భ్యః = కర్మలకు, (షష్ఠ్యర్థే పంచమీ.) తిరోధాః అజాయత = తిరోధాయకుఁడుగా పుట్టెను (ఆయెను). నః = మా యొక్క, సపత్నాన్ = శత్రువులను, తిరోధేహి = నశింపఁజేయుము. యే కేచన = ఏ కొందఱు ఇతరులు కూడ, అపః = కర్మలను, అశ్నన్తి = నశింపఁజేయుచున్నారో, తానపి = వారినిఁ గూడ, తిరోధేహి = తిరోహితులను చేయుము.

తాత్పర్యము: (ఇచట అనాదిసిద్ధుఁడైన కుబేరుఁడు సంబోధింపఁబడుచున్నాఁడు). ఓ కుబేరా! నీచే గ్రహింపఁబడిన విశ్రవసుని కుమారుఁడైన వైశ్రవణుఁడు అనుపలక్షితములైన నీ కర్మలను తిరోహితములను (నాశనము) చేయుచున్నాఁడు. కనుక వైశ్రవణుని యొక్క కర్మ తిరోధాయకత్వమును నివారించి మా శత్రువులను తిరోహితులను చేయుము. ఇంకను ఇతరు లెవరు కర్మలను నశింపఁజేయువారు కలరో, వారినిఁ గూడ నశింపఁజేయుము. ఇఁక వైశ్రవణ యజ్ఞ మంత్రములు చెప్పఁబడుచున్నవి. వీనిలో మొదటి నాలుగు ఋక్కులచేత వైశ్రవణు నావాహనము చేయవలెను. ఇది ప్రథమ ఋక్కు.

2. మంత్రము. త్వాష్ట్రీం మాయాం వైశ్రవణః । రథగ్ం సహస్రవన్ధురమ్ ।

పురుశ్చక్రగ్ం సహస్రాశ్వమ్ । అస్థాయాఽఽయాహి నో బలిమ్, ఇతి ॥

అర్థము: (హే కుబేర!,) వైశ్రవణః = ఓ కుబేరా! వైశ్రవణునితోఁ గూడిన నీవు, సహస్రవన్ధురమ్ = సహస్ర సంఖ్యాకములైన బండికంటి యాకులు కల చక్రముతోఁ గూడిన భారము కలదియు, పురుశ్చక్రమ్ = బహు చక్రములతోఁ గూడినదియు, సహస్రాశ్వమ్ = సహస్ర సంఖ్యాకములైన యశ్వములతోఁ గూడినదియు, త్వాష్ట్రీం మాయాం యథా = త్వష్ట ప్రజాపతిచే నిర్మితమైన మాయవలె ఆశ్చర్యకరమునైన, రథమ్ = రథమును, అస్థాయ = నిలిపి, నః = మా యొక్క, బలిమ్ = పూజను గూర్చి, ఆయాహి = రమ్ము.

తాత్పర్యము: ఓ కుబేరా! వైశ్రవణునితోఁ గూడిన నీవు రథమును నిలిపి మా పూజ దగ్గరకు రమ్ము. నీ రథము వేయి బండికంటి యాకులు గల చక్రముతోఁ గూడిన భారము కలది. అనేక చక్రములు కలది. వేయి గుఱ్ఱములతోఁ గూడినది. మఱియు అది త్వష్టచే నిర్మితమైన మాయ ఆశ్చర్యకరమైన విధముగ ఆశ్చర్యకర మైనది. ఇది ద్వితీయ ఋక్కు.

3. మంత్రము. యస్మై భూతాని బలి మావహన్తి । ధనం గావో హస్తి హిరణ్య
మశ్వాన్ (౧) । అసామ సుమతౌ యజ్ఞియస్య । శ్రియం బిభ్రతోన్నముఖీం
విరాజమ్, ఇతి ॥

అర్థము: యస్మై = ఏ కుబేరుని కొఱకు, భూతాని = సర్వ ప్రాణులు, ధనమ్ = ధన రూపమును, గావః = గో రూపమును, హస్తి హిరణ్యమ్ = ఏనుగులతో గూడిన హిరణ్య రూపమును, అశ్వాన్ = అశ్వముల రూపమునైన, బలిమ్ = పూజను, ఆవహన్తి = సంపాదించుచున్నారో, అన్నముఖీమ్ = అన్నము ప్రధానముగా గలదియు, విరాజమ్ = అనేక విధములుగా ప్రకాశించుచున్నదియునగు, శ్రియమ్ = సంపదను, బిభ్రతః = ధరించుచున్నవాడును, యజ్ఞియస్య = పూజనీయుడునగు ఆ కుబేరుని యొక్క, సుమతౌ = అనుగ్రహ బుద్ధియందు, అసామ = ఉందుము గాక. (అసాని, అసావ, అసామ. "అస = భువి" ఇతి ధాతోః లోటి ఉత్తమ పురుష బహువచనమ్).

తాత్పర్యము: సర్వప్రాణులు కుబేరునికై మణి ముక్తాదులు, హస్తి హిరణ్య గవాశ్వాదుల రూపమైన పూజను సమర్పించుచుందురు. ఆ కుబేరుడు అన్నము ప్రధానముగా గలిగి వివిధముగ ప్రకాశించుచున్న సంపదను కలిగి యుండును. పూజనీయుడైన ఆ కుబేరుని అనుగ్రహ యుక్తమైన బుద్ధియందు మేము ఉందుము గాక. ఇది తృతీయ ఋక్కు.

4. మంత్రము. సుదర్శనే చ క్రౌఞ్చే చ । మైనాగే చ మహాగిరౌ ।
సతద్వాట్టార గమన్తా । సగ్ంహార్యం నగరం తవ, ఇతి ॥

అర్థము: హే కుబేర!, సుదర్శనే మహాగిరౌ చ = సుదర్శన నామక మహాగిరియందును, క్రౌఞ్చే మహాగిరౌ చ = క్రౌంచ నామక మహాగిరి యందును, మైనాగే మహాగిరౌ చ = మైనాక నామక మహా పర్వతమునందును, స్థితమ్ = ఉన్నటువంటిదియు, సత ద్వాట్టార గమన్తా = శత సంఖ్యాకములైన ద్వారములు, ఇంటి ముందటి వసారాలు, గమన యోగ్యములైన రాజమార్గములును కలదియునగు, తవ = నీ యొక్క, నగరమ్ = నగరమును, సంహార్యమ్ = పరిత్యజించి, అత్ర ఆగచ్ఛ = ఇచటకు రమ్ము.

తాత్పర్యము: ఓ కుబేరా! నీవు నీ నగరమును విడిచి యిచటకు రమ్ము. నీ నగరము సుదర్శనాది మహా పర్వతములందు ఉన్నట్టిది. ఆ నగరము నందు శత సంఖ్యాకములుగ ద్వారములు, ఇంటి ముందటి వసారాలు, గమన యోగ్యములైన రాజమార్గములును కలవు. సతమ్ = శతమ్, ద్వా = ద్వారాణి, అట్టారాః = కక్ష్యా విశేషాః, గమన్తా = గమన యోగ్యాః రథ్యా విశేషాః యస్మిన్ నగరే, తన్నగరం 'సత ద్వాట్టార గమన్తా' ఇతి సమాసార్థః. ఇది చతుర్థ ఋక్కు.

5. మంత్రము. ఇతి మన్త్రాః । కల్పోఽత ఊర్ధ్వమ్, ఇతి ॥

అర్థము: ఇతి = ఈ విధముగ చెప్పఁబడినవి మన్త్రాః = అద్భ్యస్తిరోధేత్యాదులు, నగరం తవేత్యంతములునైన మంత్రములుగా, (ద్రష్టవ్యాః = చూడఁదగినవి). అతః ఊర్ధ్వమ్ = ఇటు పిమ్మట, కల్పః = అనుష్ఠాన విధాయక బ్రాహ్మణ రూప కల్పము.

తాత్పర్యము: ఈ యనువాకమునందు ఇంతవఱకు చెప్పఁబడినవి మంత్రములుగా గ్రహించవలెను. ఇఁక చెప్పఁబోవునది అనుష్ఠాన విధాయక బ్రాహ్మణ రూప కల్పము.

6. మంత్రము. యది బలిగ్ం హరేత్ । హిరణ్య నాభయే వితుదయే కౌబేరా
యాయం బలిః (౨) । సర్వభూతాధిపతయే నమ ఇతి । అథ బలిగ్ం హృత్వో
పతిష్ఠేత, ఇతి ॥

అర్థము: బలిమ్ = పూజార్థమైన కానుకను, హరేత్ యది = ఒసఁగునెడల, హిరణ్య నాభయే = హిరణ్యము నాభియందు కలవాఁడును, వితుదయే = సర్వప్రాణులను విశేషముగ బాధించువాఁడును, కౌబేరాయ = కుబేర సంబంధియునగు వైశ్రవణుని కొఱకు, అయం బలిః = ఈ పూజార్థమైన కానుక, దత్తః = ఒసఁగఁబడినది. సర్వ భూతాధిపతయే = సర్వ ప్రాణులకు అధిపతియైన యా వైశ్రవణుని కొఱకు, నమః = నమస్కారము, అస్తు = అగుఁగాక. ఇతి = ఈ మంత్రముచే, బలిం హృత్వా = పూజ కొఱకైన కానుక నొసఁగి, అథ =అనంతరము, ఉపతిష్ఠేత = వక్ష్యమాణ మంత్రముచే ఉపస్థానము (ప్రార్థన) చేయవలెను.

తాత్పర్యము: ఈ మంత్రమునందలి యది శబ్ద ప్రయోగమువలన బలిహరణము వైకల్పిక మని తెలియుచున్నది. బలిహరణ పక్షమునందు "హిరణ్యనాభయే వితుదయే కౌబేరాయాయం బలిః" అను మంత్రముచే వైశ్రవణునకు పూజ నొసఁగి అనంతరము వక్ష్యమాణ మంత్రముచే ఉపస్థానము చేయవలెను. 'హిరణ్యము నాభియందుఁ గలవాఁడుమ, హిరణ్యమును దుర్లభముగాఁ జేయుచు సర్వ ప్రాణులను విశేషముగ బాధించువాఁడును, కుబేర సంబంధియునగు వైశ్రవణుని కొఱకు నాచే ఈ పూజార్థమైన కానుక యొసఁగఁబడినది'. ఇది బలిహరణ మంత్రము.

7. మంత్రము. క్షత్తం క్షత్తం వైశ్రవణః । బ్రాహ్మణా వయగ్ం స్మః । నమస్తే అస్తు మా
మా హిగ్ంసీః । అస్మాత్ప్రవిశ్యాన్న మద్ధీతి, ఇతి ॥

అర్థము: వైశ్రవణః = వైశ్రవణుఁడు, క్షత్తమ్ = పాలకుఁడు, క్షత్తమ్ = క్షత్రియ జాతీయుఁడును, (భవతి = అగుచున్నాఁడు). వయమ్ = యజమానులమైన మేము, బ్రాహ్మణాః = బ్రాహ్మణ జాతీయులము (అందుచే

పాలనీయులము), స్మః = అగుచున్నాము. అతః = ఈ కారణము వలన, తే = నీ కొఱకు, నమః = నమస్కారము, అస్తు = అగుఁగాక. మా = నన్ను, మా హింసీః = హింసింపకుము. అస్మాత్ = మేము బ్రాహ్మణుల మగుటచేతను, నమస్కర్తల మగుట చేతను, నీచే పాలింపఁబడు వారల మగుటవలన, (అత్ర = ఈ బలిస్థానమునందు), ప్రవిశ్య = ప్రవేశించి, అన్నమ్ = మేము పూజార్థమైన కానుకగా నొసఁగిన యన్నమును, అద్ధి = భక్షించుము. ఇతి = ఇది ఉపస్థాన మంత్రము.

తాత్పర్యము: ఈ వైశ్రవణుఁడు పాలకుఁడు, క్షత్రియ జాతీయుఁడును. యజమానులమైన మేము బ్రాహ్మణ జాతీయులము కనుక పాలింపఁబడు వారము. ఇందువలన నీకు నమస్కారము. మమ్ము హింసింపకుము. మేము బ్రాహ్మణుల మగుటచేతను, నమస్కర్తల మగుటచేతను పాలింపఁబడువార మగుట వలన ఈ బలిస్థానమునందు ప్రవేశించి మేము పూజార్థమైన కానుకగా నొసఁగిన యన్నమును భక్షించుము. ఇది ఉపస్థాన (ప్రార్థనా) మంత్రము.

8. మంత్రము. అథ తమగ్ని మాదధీత। యస్మిన్నేతత్కర్మ ప్రయుఞ్జీత, ఇతి ॥

అర్థము: యస్మిన్ = ఏ యగ్నియందు, ఏతత్ కర్మ = వైశ్రవణ బలి నామకమైన కర్మ, ప్రయుఞ్జీత (ప్రయుఙ్క్తే) = ప్రయోగించఁబడుచున్నదో, అథ = పూర్వోక్తమైన ఉపస్థానమున కనంతరము, తమ్ అగ్నిమ్ = ఆ యగ్నిని, ఆదధీత = స్థాపించవలెను.

తాత్పర్యము: వైశ్రవణ బలి నామకమైన కర్మను ప్రయోగించుట కాధారమైన అగ్నిని పూర్వోక్తమైన యుపస్థానమున కనంతరము స్థాపించవలెను. ఇది అగ్ని స్థాపన విధాయక మంత్రము.

9. మంత్రము. తిరోధా భూः। తిరోధా భువः (ఽ)। తిరోధా స్వः। తిరోధా

భూర్భువः స్వः। సర్వేషాం లోకానా మధిపత్యే సీదేతి, ఇతి ॥

అర్థము: (హే అగ్నే! = ఓ యగ్నీ!, త్వమ్ = నీవు), భూः = భూర్లోకమును, తిరోధా = ఆచ్ఛాదించుము (వ్యాపించుము). భువः = భువర్లోకమును, తిరోధా = ఆచ్ఛాదించుము. స్వः = స్వర్లోకమును, తిరోధా = ఆచ్ఛాదించుము. భూర్భువः స్వः = భూర్భువస్స్వర్లోకములను మూఁడింటిని సముదాయ రూపమునఁ గూడ, తిరోధా = వ్యాపించుము. (వ్యాప్య చ = వ్యాపించియు,) సర్వేషాం లోకానామ్ = సర్వ లోకములయొక్క, ఆధిపత్యే = అధిక పరిపాలనము నిమిత్తము, (అత్ర = ఇచట,) సీద = కూర్చుండుము. ఇతి = ఇది అగ్ని స్థాపన మంత్రము.

తాత్పర్యము: ఓ యగ్నీ! నీవు భూ ర్భువ స్సువర్లోకములను ప్రత్యేకముగను, సముదాయ రూపముగను వ్యాపించుము. వ్యాపించియు ఈ సర్వ లోకముల అధిక పరిపాలనము నిమిత్తము ఇచ్చట కూర్చుండుము. ఇది అగ్ని స్థాపన మంత్రము.

10. మంత్రము. అథ తమగ్ని మిన్ధీత। యస్మిన్నేతత్కర్మ ప్రయుఞ్జీత, ఇతి ॥

అర్థము: యస్మిన్ = ఏ యగ్ని యందు, ఏతత్ కర్మ = ఈ వైశ్రవణ బలి నామక కర్మ, ప్రయుఞ్జీత = ప్రయోగించఁబడు చున్నదో, అథ = అగ్ని స్థాపనానంతరము, తమ్ అగ్నిమ్ = ఆ యగ్నిని, ఇన్ధీత = ప్రజ్వలింపఁజేయవలెను.

తాత్పర్యము: వైశ్రవణ బలినామక కర్మ ప్రయోగమున కాధారమైన యగ్నిని స్థాపించిన యనంతరము ఆ యగ్నిని ప్రజ్వలింపఁ జేయవలెను. ఇది అగ్ని సమింధన విధాయక మంత్రము.

11. మంత్రము. తిరోధా భూः స్వాహా। తిరోధా భువः స్వాహా। తిరోధా

స్వः స్వాహా। తిరోధా భూర్భువः స్వः స్వాహా, ఇతి ॥

అర్థము: (హే అగ్నే!, త్వమ్), భూः = భూర్లోకమును, తిరోధా = నీ తేజముచే నాచ్ఛాదించుము (వ్యాపించుము). స్వాహా = ఈ సమిధ బాగుగ అంతటను హుత మగుఁగాక. శేషమును ఈ విధముగనే గ్రహించవలెను.

తాత్పర్యము: ఓ యగ్నీ! నీవు భూ ర్భువ స్సువర్లోకములను ప్రత్యేకముగను, సముదాయ రూపమునను వ్యాపించుము. ఈ సమిధ బాగుగ అంతటను హుత మగుఁగాక. ఇది అగ్ని సమింధన మంత్రము.

12. మంత్రము. యస్మిన్నస్య కాలే సర్వా ఆహుతీ ర్హుతా భవేయుः (ఴ)।

అపి బ్రాహ్మణముఖీనాः। తస్మిన్నహः కాలే ప్రయుఞ్జీత। పరः

సుప్తజనాద్వేపి, ఇతి ॥

అర్థము: అస్య = ఈ ఆరుణ కేతుకాగ్ని యొక్క, బ్రాహ్మణ ముఖీనాः = బ్రాహ్మణ ప్రతిపాదితములైన, సర్వాः ఆహుతీः (తయः) అపి = అన్ని ఆహుతులును, యస్మిన్ కాలే = ఏ కాలమందు, హుతాः భవేయుः = హుతము లగునో, అహः = అహస్సునకు సంబంధించిన, తస్మిన్ కాలే = ఆ కాలమందు, ప్రయుఞ్జీత = వైశ్రవణ యజ్ఞమును ప్రయోగించవలెను (అనుష్ఠించవలెను). వేపి = లేదా, సుప్తజనాత్ పరः = సర్వజనులు నిద్రించిన యనంతరము, ప్రయుఞ్జీత = ప్రయోగించవలెను.

తాత్పర్యము: "రుద్రో వా ఏష యదగ్నిः స ఏతర్హి జాతः" ఇత్యాది బ్రాహ్మణ ప్రతిపాదితములైన ఈ ఆరుణ కేతుకాగ్ని యొక్క ఆహుతులన్నియు సంపూర్ణముగ హుతములైన అహస్సమయమందు వైశ్రవణ యజ్ఞము ననుష్ఠించవలెను. లేదా, సర్వ జనులు నిద్రించిన యనంతరము వైశ్రవణ యజ్ఞము ననుష్ఠించవలెను. ఇచట వైశ్రవణ యజ్ఞానుష్ఠానమువకు కాలవిశేషము విధించఁబడినది.

13. మంత్రము. మా స్మ ప్రమాద్యన్తే మాధ్యాపయేత్। సర్వార్ధాः సిధ్యన్తే।

య ఏవం వేద। క్షుధ్యన్నిద మజానతామ్। సర్వార్థా వ సిధ్యన్తే, ఇతి ॥

అర్థము: ప్రమాద్యన్తమ్ = ప్రమాద యుక్తుఁడైన (దుర్వ్యత్తుఁడైన) పురుషుని, మా ఆధ్యాపయేత్ స్మ = ఈ గ్రంథమును చదివింపఁజేయరాదు. యః = ఏ పురుషుఁడు, ఏవమ్ = ఈ పూర్వోక్త విధముగ, వేద = తెలిసికొను చున్నాఁడో, (తస్య = అతనికి), సర్వార్థాః = అన్ని కోరికలు, సిధ్యన్తే = ఫలించుచున్నవి. ఇదమ్ = ఈ వైశ్రవణ బలికర్మను, అజానతామ్ = గురుముఖము నుండి తెలిసికొననట్టి, క్షుధ్యన్ (క్షుధ్యతామ్) = అన్నము లేకుండుటచే దరిద్రులైనవారికి, సర్వార్థాః = అన్ని కోరికలు, న సిధ్యన్తే = సిద్ధించుట లేదు.

తాత్పర్యము: ఈ వైశ్రవణ బలికర్మ గ్రంథమును చెడు నడత కల పురుషునకు బోధించరాదు. ఈ విధముగ తెలిసికొనిన వానికి సర్వ కామములు ఫలించును. ఈ వైశ్రవణ బలికర్మను గురుముఖము నుండి తెలిసికొనని దరిద్రుల యొక్క కోరికలు ఏవియు ఫలించవు. ఇచట ఈ వైశ్రవణ బలకర్మ ప్రతిపాదక గ్రంథాధ్యయనమునందు నియమము విధించఁబడినది.

14. మంత్రము. **యస్తే విఘాతుకో భ్రాతా । మమాన్తర్హృదయే శ్రితః (గ) ।**

తస్మా ఇమ మగ్రపిణ్డం జుహోమి । ప మేఽర్థాన్మా వివధీత్ । మయి స్వాహా, ఇతి ॥

అర్థము: (హే కుబేర! = ఓ కుబేరుఁడా!,) విఘాతుకః = హిరణ్యలాభ విఘ్నకారియైన, తే = నీ యొక్క, భ్రాతా = సోదరుఁడైన వైశ్రవణుఁడు, మమ = నా యొక్క, అన్తర్హృదయే = హృదయ మధ్యమున, శ్రితః = ధ్యేయుఁడుగా ఆశ్రితుఁడై యుండెను. తస్మై = ఆ వైశ్రవణుని కొఱకు, ఇమమ్ అగ్రపిణ్డమ్ = ఈ శ్రేష్ఠమైన పిండమును, జుహోమి = హోమము చేయుచున్నాను. సః = ఆ వైశ్రవణుఁడు, మే = నా యొక్క, అర్థాన్ = హిరణ్య లాభాదులైన పురుషార్థములను, మా వివధీత్ = నశింపఁజేయకుండుఁగాక. (కింతు = మఱేమనఁగా) మయి = నాయందు, (సంపాదయతు = సంపాదించుఁగాక). స్వాహా = ఇది బాగుగ అంతటను హుత మగుఁగాక.

తాత్పర్యము: ఓ కుబేరుఁడా! నీ సోదరుఁడైన వైశ్రవణుఁడు అందఱకు హిరణ్య లాభమును విఘ్నము చేయు స్వభావము కలవాఁడు. అట్టి వైశ్రవణుఁడు ధ్యేయుఁడుగా నా హృదయ మధ్యమున ఆశ్రితుఁడై యున్నాఁడు. ఆ వైశ్రవణునకు ఈ శ్రేష్ఠమైన పిండమును హోమము చేయుచున్నాను. అతఁడు మదీయ హిరణ్య లాభాది పురుషార్థములను నశింపఁజేయ కుండుఁగాక. మఱేమనఁగా- ఆ పురుషార్థములను నాయందు సంపాదించుఁ గాక. అందుకొఱకు ఈ హోమము చేయఁబడిన శ్రేష్ఠమైన పిండము బాగుగ అంతటను హుత మగుఁగాక. ఇది బలిహరణ మంత్రము.

15. మంత్రము. **రాజాధిరాజాయ ప్రసహ్యసాహినే । నమో వయం వైశ్రవణాయ**

కుర్మహే । స మే కామా న్కామకామాయ మహ్యమ్ । కామేశ్వరో వైశ్రవణో

దదాతు । కుబేరాయ వైశ్రవణాయ । మహారాజాయ నమః । కేతవో అరు

ణాసశ్చ । ఔషధయో వాతరశనాః । ప్రతిష్ఠాగ్ం శతధా హి । సమాహితాసో

నమస్కృధ్యమ్ । శివా నః శంతమా భవన్తు । దివ్యా ఆప ఓషధయః ।

సుమృడీకా సరస్వతి । మా తే వ్యోమ సందృశి (ఈ), ఇతి ॥

అశ్వావతీర్గోమతీర్మో భవేయుః శ్రితశ్చ సన్త చ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ప్రథమ ప్రపాఠకే ఏకత్రింశానువాకః ॥ ౩౧ ॥

అర్థము: రాజాధిరాజాయ = సర్వ రాజులలో అధికుఁడుగా రాజ్యస్వామియైన వాఁడును, ప్రసహ్య సాహినే = బలాత్కారముగ సర్వ లాభములను ప్రతిబంధించువాఁడునగు, వైశ్రవణాయ = వైశ్రవణుని కొఱకు, వయమ్ = మేము, నమః కుర్మహే = నమస్కారము చేయుచున్నాము. కామేశ్వరః = సర్వ కామములకు స్వామియైన, సః వైశ్రవణః = ఆ వైశ్రవణుఁడు, కామకామాయ = బలభోగార్థినైన, మహ్యమ్ = నా కొఱకు, కామాన్ = నేను అపేక్షించిన సర్వకామములను, దదాతు = ఒసఁగుఁగాక. కుబేరాయ = కుబేర రూపుఁడును, మహారాజాయ = మహారాజును అయిన, వైశ్రవణాయ = వైశ్రవణుని కొఱకు, నమః అస్తు = నమస్కారము అగుఁగాక. ("కేతవో అరుణాసశ్చ" ఇత్యాది శేష భాగము ఏకవింశానువాకము నందు వ్యాఖ్యానించఁబడినది.)

తాత్పర్యము: వైశ్రవణుఁడు సర్వరాజులలో అధికుఁడుగా రాజ్యస్వామి యగుటచే రాజాధిరాజు. సర్వలాభములను బలాత్కారముగ ప్రతిబంధించువాఁడు. అట్టి వైశ్రవణునకు యజమానులమైన మేము నమస్కరించుచున్నాము. సర్వ కామములకు స్వామియైన ఆ వైశ్రవణుఁడు బలభోగములను కోరుచున్న నాకు నే నపేక్షించిన సర్వ భోగముల నొసఁగుఁగాక. కుబేర రూపుఁడును, మహారాజునైన వైశ్రవణునకు నమస్కారము. ఈ వైశ్రవణ యజ్ఞమునకు ఆరుణ కేతుకాంతః ప్రయోగము, వెలుపలఁగూడ స్వతంత్ర ప్రయోగము అని ఉభయ ప్రకారము కలదు. అది సర్వాహుతి హోమాంతమందు బౌధాయనునిచే చూపఁ బడినది. "వైశ్రవణయజ్ఞో బ్రాహ్మణేన వ్యాఖ్యాతోఽన్నకామస్య సర్వకామస్య వా పర్వణి పర్వణి వైశ్రవణ యజ్ఞః । సోత్తరవేదిమ క్రతుమ చిన్వీతేతి యథాబ్రాహ్మణమ్" ఇత్యాది॥ వైశ్రవణయజ్ఞము బ్రాహ్మణముచే వ్యాఖ్యానించఁబడినది. ఆ వైశ్రవణ యజ్ఞమును అన్నకాముఁడు కాని, సర్వకాముఁడు కాని ప్రతి పర్వమునందును చేయవలెను. ఉత్తరవేదులు కల క్రతువులందు బ్రాహ్మణము నందు చెప్పఁబడిన విధముగ చయనము చేయవలెను.

ఏకత్రింశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ప్రథమ ప్రపాఠకే ద్వాత్రింశోఽనువాకః ।

1. మంత్రము. సంవత్సర మేతద్వ్రతం చరేత్ । ద్వౌ వా మాసౌ, ఇతి ॥

అర్థము: ఏతత్ వ్రతమ్ = ఈ వక్ష్యమాణ వ్రతమును, సంవత్సరం = సంవత్సరకాలము, వా = లేదా, ద్వౌ మాసౌ = రెండు మాసములు కాని, చరేత్ = అనుష్ఠించవలెను.

తాత్పర్యము: ఆరుణ కేతుకాగ్ని చయనము చేయవలెనను కోరిక కల పురుషుఁడు అధికారము సిద్ధించుటకై సంవత్సర కాలము కాని, రెండు మాసములు కాని ఈ చెప్పఁబడఁబోవు వ్రతము ననుష్ఠించవలెను. ఇచట ఆరుణ కేతుకాగ్ని చయనమునకు అంగమైన వ్రతము విధించఁబడినది.

2. మంత్రము. నియమః సమాసేన, ఇతి ॥

అర్థము: నియమః = నియమమును స్వీకరించుట, వ్రతమ్ = వ్రతము. (ఏతత్ = ఈ వ్రతము,) సమాసేన = సంగ్రహముగ, (దర్శితమ్ = చూపఁబడినది).

తాత్పర్యము: వ్రత మనఁగా నియమ స్వీకారమని సంగ్రహముగ వ్రత శబ్దార్థము చెప్పఁబడినది.

3. మంత్రము. తస్మిన్నియమా విశేషాః । త్రిషవణ ముదకోపస్పర్శీ । చతుర్థ కాల పాన భక్తః స్యాత్ । అహరహర్యా చైక్ష మశ్నీయాత్ । ఔదుమ్బరీభిః సమిద్భి రగ్నిం పరిచరేత్ । పునర్మా మైత్విన్ద్రియ మిత్యేతేనానువాకేన । ఉద్ధృత పరిభూతాభిరద్భిః కార్యం కుర్వీత (ం) । అసంచయవాన్ । అగ్నయే వాయవే సూర్యాయ । బ్రహ్మణే ప్రజాపతయే । చన్ద్రమసే నక్షత్రేభ్యః । ఋతుభ్యః సంవత్సరాయ । వరుణాయారుణాయేతి ప్రతహోమాః । ప్రవర్గ్యవదాదేశః । అరుణాः కాణ్డ ఋషయః, ఇతి ॥

అవతారిక: వ్రత మనఁగా నియమమని సామాన్య లక్షణము రెండవ మంత్రమున చెప్పఁబడినది. ఆ నియమ విశేషములు ఇచట క్రమముగ చెప్పఁబడుచున్నవి.

అర్థము: తస్మిన్ = ఆ వ్రతమునందు, నియమ విశేషాः = అనుష్ఠేయములైన నియమ విశేషములు, క్రమేణ ఉచ్యన్తే = క్రమముగఁ జెప్పఁబడుచున్నవి. త్రిషవణమ్ = ప్రాతస్సవన మధ్యందిన సాయంసవనము లనెడి

మూఁడు సవనములందు, ఉదకోపస్పర్శీ = ఉదకమును స్పృశించినవాఁడు స్యాత్ = కావలెను. యజమానుఁడు ముఁడు సవనములందు స్నానము చేయవలెనని అర్థము. చతుర్థ కాల పాన భక్తः స్యాత్ = చతుర్థకాలము నందు క్షీరాది పానము, అన్నము కలవాఁడు కావలెను. క్షీరమును, అన్నమును ఆహారముగా తీసికొనవలెనని యర్థము. వా = లేదా, అహరహः = ప్రతి దినము, భైక్షమ్ = భిక్షాటనము చేసి సంపాదించిన అన్నమును, అశ్నీయాత్ = భుజించవలెను. (ఇది అశక్తుని విషయము). ఔదుమ్బరీభిः = మేడి చెట్టునకు సంబంధించిన, సమిద్భిः = సమిధలచేత, అగ్నిమ్ = అగ్నిని, "పునర్మా మైత్విన్ద్రియమ్" ఇతి ఏతేన అనువాకేన = "పునర్మా మైత్విన్ద్రియమ్" అను అనువాకము నందలి మంత్రములచేత, (ఈ యనువాకము పూర్వము వ్యాఖ్యానించఁబడినది). పరిచరేత్ = సేవ (హోమము) చేయవలెను. ఉద్ధృత పరిభూతాభిः అద్భిः = నదీ తటాకాదులనుండి పాత్రముచే ఉదకములను తీసికొని, ఆ యుదకములను వస్త్రముచే వడిఁగట్టి ఆ యుదకములచే, కార్యమ్ = పాదప్రక్షాళనము, ఆచమనము ఇత్యాది కార్యమును, కుర్వీత = చేయవలెను. అసంచయవాన్ స్యాత్ = భిక్షాపాత్రము కంటె వేఱొకచోట భక్ష్యాది వస్తు సముదాయము నుంచినవాఁడు కాగూడదు.

(ప్రతిదినమ్ = ప్రతిదినము), అగ్నయే = అగ్ని దేవుని కొఱకు, వాయవే = వాయుదేవుని కొఱకు, సూర్యాయ = సూర్య దేవుని కొఱకు, బ్రహ్మణే = బ్రహ్మదేవుని కొఱకు, ప్రజాపతయే = ప్రజాపతి దేవుని కొఱకు, చన్ద్రమసే = చంద్ర దేవునికొఱకు, నక్షత్రేభ్యः = నక్షత్ర దేవతల కొఱకు, ఋతుభ్యः = ఋతు దేవతల కొఱకు, సంవత్సరాయ = సంవత్సర దేవుని కొఱకు, వరుణాయ = వరుణ దేవుని కొఱకు, అరుణాయ = అరుణ దేవుని కొఱకు, హోమం కుర్యాత్ = హోమమును చేయవలెను. ఇతి = ఇవి, వ్రత హోమాः = వ్రతమునకు సంబంధించిన హోమములు. (కనుక 'అగ్నయే' ఇత్యాది దేవతా వాచకములైన చతుర్థ్యంత పదములకు 'స్వాహా' అని చేర్చినచో 'అగ్నయే స్వాహా' ఇత్యాది మంత్రము లేర్పడును. అనఁగా 'అగ్నయే స్వాహా', 'వాయవే స్వాహా' ఇత్యాది విధముగ మంత్రముల నుచ్చరించుచు హోమము చేయవలెనని యర్థము.)

ప్రవర్గ్యవత్ = ప్రవర్గ్యము నధ్యయనము చేయుటయందువలె, ఆదేశः = ధర్మము అనుష్ఠేయము. ప్రవర్గ్యాధ్యయనము నందలి ధర్మములను ఇచట అనుష్ఠించవలెను. కాణ్డే = ఈ కాండమునందలి, అరుణాः ఋషయः = అరుణ నామకులైన ఋషులు, హోతవ్యాः = హోమము చేయఁబడఁదగినవారు. అనఁగా ఈ కాండమునందు చెప్పఁబడిన అరుణాఖ్యులైన ఋషుల నుద్దేశించి హోమము చేయవలెనని యర్థము.

విశేషములు:- సూయతే సోమः అత్రేతి సవనమ్. దీనియందు సోమలత అభిషవము చేయఁబడును. ప్రాతస్సవన, మధ్యందిన సవన, సాయం సవన భేదముచే ఆ సవనము మూఁడు విధములుగ నున్నది. చతుర్థకాల పాన భక్తः- "ద్విరహ్నో మనుష్యేభ్య ఉపహ్రియతే । ప్రాతశ్చ సాయం చ" 'క్షీరాది పానము, అన్నము ఈ ఉభయము ప్రతిదినము ప్రాతः కాలమందు సాయంకాలమందును స్వీకరించవలెనని ఈ శ్రుతి చెప్పుచున్నది. ఆ

విధముగ ప్రాతఃకాలమున భుజించిన యతనికి సాయంకాలము రెండవ కాలమగును. మఱునాడు ప్రాతఃకాలము తృతీయకాల మగును. ఆనాడు సాయంకాలము చతుర్థ కాలమగును. మధ్యమునఁగల ద్వితీయ తృతీయ కాలములను విడిచి ఆచతుర్థ కాలమునందు క్షీరాది పానమును అన్నమును తీసికొనవలెనని యర్థము. చతుర్థకాలే పానం, భక్తం చ యస్యాసౌ చతుర్థకాల పానభక్తః అని సమాసార్థము. తాత్పర్యము అర్థమునందు వివరించఁబడినది. ఇచట నియమములు ప్రతిజ్ఞా పూర్వకముగ విస్తృతముగ చూపఁబడినవి.

4. మంత్రము. అరణ్యేఽధీయేరన్ । భద్రం కర్ణేభిరితి ద్వే జపిత్వా (౨) । మహా

నామ్నీభి రుదకగ్ం సగ్ంస్పృశ్య । తమాచార్యో దద్యాత్ । శివా నః శంత

మేత్యోషధీ రాలభతే । సుమృడీకేతి భూమిమ్ । ఏవ మేవైవర్గే । ధేనుర్ద

క్షిణా । కగ్ంసం వాసశ్చ క్షౌమమ్ । అన్యద్వా శుక్లమ్ । యథాశక్తి వా । ఏవగ్ం

స్వాధ్యాయధర్మేణ । అరణేఽధీయాత । తపస్వీ పుణ్యో భవతి తపస్వీ

పుణ్యో భవతి (౩), ఇతి ॥

కుర్వీత జపిత్వా స్వాధ్యాయధర్మేణ ద్వే చ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ప్రథమ ప్రపాఠకే ద్వాత్రింశోఽనువాకః ॥ ౩౨ ॥

అర్థము: అరణ్యే = అరణ్యమునందు, అధీయేరన్ = ఈ గ్రంథమును అధ్యయనము చేయవలెను. (గ్రామమునందు అధ్యయనము చేయరాదని యర్థము). భద్రం కర్ణేభిరితి ద్వే జపిత్వా = "భద్రం కర్ణేభిః", "స్వస్తి న ఇన్ద్రో వృద్ధశ్రవాః" అను రెండు ఋక్కులను అధ్యయనోపక్రమమందు జపించి, మహానామ్నీభిః = మహానామ నామకములైన "ఆపమాపామ్" ఇత్యాది పంచ ఋక్కులచేత, ఉదకమ్ = ఉదకమును, సంస్పృశ్య = బాగుగ స్పృశించి (తాఁకి), తమ్ = ఆ మాణవకుని (విద్యార్థిని), ఆచార్యః = ఆచార్యుఁడు (గురువు), దద్యాత్ = వ్రతము కొఱకు నియమించవలెను. శివా నః శంతమేతి = "శివా నః శంతమా భవన్తు" అను ఋక్కుచే, ఓషధీన్ = ఓషధులను, ఆలభతే = స్పృశించవలెను. సుమృడీకేతి = "సుమృడీకా సరస్వతి" అను ఋక్కుచే, భూమిమ్ = భూమిని, స్పృశేత్ = స్పృశించవలెను. ఏవమ్ = ఈ అధ్యయనో పక్రమమునందు చెప్పిన విధముగ, అపవర్గే = అధ్యయనము యొక్క ముగింపునందును, అనుతిష్ఠేత్ = అనుష్ఠించవలెను.

ధేనుః దక్షిణా (దేయా) = సమస్తాధ్యయనము యొక్క సమాప్తియందు ఆచార్యునకు ధేనువు దక్షిణగా ఈయఁదగినది. కాంస్యమ్ = భోజనమునకై కంచు పాత్రము, (దేయమ్ = ఈయఁదగినది). చ = మఱియు, క్షౌమవాసః = తెల్ల పట్టువస్త్రము, (దేయమ్ = ఆవరణము కొఱకు ఈయఁదగినది). వా = లేదా, అన్యత్ శుక్లమ్ = ఇతరమైన తెల్లని వస్త్రము, దేయమ్. వా = లేదా, యథాశక్తి = శక్తి ననుసరించి, అత్యంత శక్తిహీనునిచే, కిమపి = ఏది యేని ఒకవస్త్రము, దేయమ్. ఏవమ్ = ఈ విధముగ, స్వాధ్యాయ ధర్మేణ (యుక్తః) = అధ్యయన ధర్మముతో కూడినవాఁడై, అరణ్యే అధీయీత = అరణ్యమునందు ఈ గ్రంథమును గురుముఖమున అధ్యయనము చేయవలెను. తపస్వీ = ఈ విధముగ అధ్యయనము చేయుచున్న పురుషుఁడు వ్రత నియమానుష్ఠానము వలన తపోయుక్తుఁడు, పుణ్యః = పుణ్యాత్ముఁడు (పవిత్రుఁడు)ను, భవతి = అగుచున్నాఁడు (అగును). తపస్వీ, పుణ్యః, భవతి. ఈ యభ్యాసము (ద్విరుక్తి) మంగళార్థము

తాత్పర్యము: ఇచట ఆరుణ కేతుక చయన శ్రుతిపాదక గ్రంథాధ్యయనమునందు నియమములు విధించఁబడినవి. తాత్పర్యము స్పష్టము. "భద్రం కర్ణేభిః", "స్వస్తి న ఇన్ద్రో వృద్ధశ్రవాః", "ఆప మాపా మపః సర్వాః" "శివా నః శంతమా భవన్తు", "సుమృడీకా సరస్వతి" ఈ ఋక్కులు ప్రథమానువాకమునందు కలవు. ఇవి అచటనే వ్యాఖ్యానించఁబడినవి.

ద్వాత్రింశానువాకము సమాప్తము.

* * *

అథ శాన్తిః ।

భద్రం కర్ణేభిః శృణుయామ దేవాః । భద్రం పశ్యేమాక్షభి ర్యజత్రాః ।

స్థిరై రఙ్గై స్తుష్టువాగ్ంస స్తనూభిః । వ్యశేమ దేవహితం యదాయుః ।

స్వస్తి న ఇన్ద్రో వృద్ధశ్రవాః । స్వస్తి నః పూషా విశ్వవేదాః । స్వస్తి న

స్తార్క్ష్యో అరిష్టనేమిః । స్వస్తి నో బృహస్పతి ర్దధాతు ॥

ఓం శాన్తిః శాన్తిః శాన్తిః ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ప్రథమ ప్రపాఠకః సమాప్తః ॥ ౧ ॥

ఈ శాంతిపాఠము ప్రథమానువాకమునందు వ్యాఖ్యానించఁబడినది. కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకమునందు ప్రథమ ప్రపాఠకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ద్వితీయ ప్రపాఠకే ప్రథమోఽనువాకః ।

హరిః ఓమ్ ।

నమో బ్రహ్మణే నమో అస్త్వగ్నయే నమః పృథివ్యై నమ ఓషధీభ్యః ।
నమో వాచే నమో వాచస్పతయే నమో విష్ణవే బృహతే కరోమి ॥

ఓం శాన్తిః శాన్తిః శాన్తిః । ఇతి శాన్తిః ॥

అర్థము: బ్రహ్మణే = ప్రజాపతి లేదా వేదము కొఱకు, నమః = నమస్కారము, అస్తు = అగుఁగాక. అగ్నయే = అగ్నికొఱకు, నమః, అస్తు పృథివ్యై = పృథివీ దేవత కొఱకు, నమః, అస్తు. ఓషధీభ్యః = ఓషధి దేవతల కొఱకు, నమః, అస్తు. వాచే = సరస్వతి కొఱకు, నమః, అస్తు. వాచస్పతయే = బృహస్పతి కొఱకు నమః, అస్తు. బృహతే = మహనీయుఁడగు, విష్ణవే = విష్ణువు కొఱకు, నమః, అస్తు.

తాత్పర్యము: ప్రజాపత్యాది దేవతలకు నమస్కారము.

అర్థము: ఓం శాన్తిః శాన్తిః శాన్తిః = 'ఓమ్' అను ప్రణవము నుచ్చరించుటచే, మూఁడు విధములైన విఘ్నములకు శాన్తి యగుఁగాక.

తాత్పర్యము: ఆధ్యాత్మికములు, ఆధిదైవికములు, ఆధి భౌతికములు అని విఘ్నములు మూఁడు విధములుగా నున్నవి. జ్వర శిరోవ్యథాదులు అధ్యాత్మికములు. దేవాద్యుపద్రవములు ఆధి దైవికములు. యక్ష రాక్ష సాద్యుపద్రవములు ఆధి భౌతికములు. ఈ ముఁడు విధములైన విఘ్నముల యొక్క ఉపశమనమునకై 'శాన్తి' శబ్దము మూఁడు మాఱులు పఠితమైనది. ప్రణవముచే ఈశ్వరానుస్మరణము చేయుటవలన విఘ్నోపశమనము కలుగు గాక యని అర్థము. ఈ యర్థమును పతంజలి మహర్షి నాలుగు సూత్రములచే వివరించి యుండిరి

i. "క్లేశకర్మ విపాకాశయై రపరామృష్టః పురుష విశేష ఈశ్వరః" । ii. తస్య వాచకః ప్రణవః". iii. "తజ్జప స్తదర్థభావనమ్" iv. "తతః ప్రత్యక్చేతనాధిగమోఽప్యన్తరాయాభావశ్చ". = క్లేశకర్మాదులచే స్పృశించఁబడని పురుష విశేషము ఈశ్వరుఁడు. ఆ యీశ్వరుని ప్రతిపాదించునది ప్రణవము. ఆ ప్రణవమును జపించుట ఆ ప్రణవార్థమును భావన చేయుట. దానివలన ప్రత్యక్చేతనుఁడైన పరమేశ్వరుని యొక్క ప్రాప్తి, విఘ్నాభావము కలుగునని ఆ సూత్రముల యర్థము. ఇది శాంతిపాఠము.

1. మంత్రము. సహ వై దేవానాం చాసురాణాం చ యజ్ఞే ప్రతతావాస్తాం
వయగ్ం స్వర్గం లోకమేష్యామో వయ మేష్యామ ఇతి తేఽసురాః సంవ

త్యా సహైవాచరన్ బ్రహ్మచర్యేణ తపసైవ దేవాస్తేఽసురా అ
ముహ్యగ్ంస్తే న ప్రాజానన్తే పరాభవన్తే న స్వర్గం లోక మాయన్ప్ర
కృతేన వై యజ్ఞేన దేవాః స్వర్గం లోక మాయన్న ప్రకృతే
నాసురా నపరాభావయన్, ఇతి ॥

అర్థము: వయమ్ = మేము, స్వర్గం లోకమ్ = స్వర్గ లోకమును ఏష్యామః = పొందుదుము. వయమ్ = మేము, స్వర్గం లోకమ్ = స్వర్గ లోకమును, ఏష్యామః = పొందుదుము, ఇతి = అని, దేవానాం చ = దేవతల యొక్కయు, అసురాణాం చ = రాక్షసుల యొక్కయు, యజ్ఞే = యజ్ఞములు, సహ వై = కూడనే (ఒక్కమాఱే) ప్రతతా ఆస్తామ్ = విస్తరించిన వైనవి. తే అసురాః = ఆ యసురులు, సంనహ్య = ప్రయత్నించి (సన్నాహము చేసి), సహసైవ = బలముతోనే, ఆచరన్ = యజ్ఞము నారంభించిరి. దేవాః = దేవతలు, బ్రహ్మచర్యేణ తపసైవ = బ్రహ్మచర్యాది నియమము చేతనే, ఆచరన్ = యజ్ఞము నారంభించిరి. తే అసురాః = ఆ యసురులు, అముహ్యన్ = (మౌఢ్యము వలన) మోహమును పొందిరి. చ = మఱియు, న ప్రాజానన్ = కర్తవ్యాకర్తవ్యమును (దేనిని కూడ) తెలిసికొనలేకపోయిరి. తే = ఆ యసురులు, పరాభవన్ = పరాభవమును పొందిరి. తే = వారు, స్వర్గం లోకమ్ = స్వర్గ లోకమును, న ఆయన్ = పొందలేకపోయిరి. దేవాః = దేవతలు, ప్రకృతేన యజ్ఞేన వై = శాస్త్రీయ పద్ధతితో కూడిన (ప్రకర్షముగ ప్రవృత్తమైన) యజ్ఞముచేతనే, స్వర్గం లోకమ్ = స్వర్గ లోకమును, ఆయన్ = పొందిరి. అప్రకృతేన = అశాస్త్రీయ పద్ధతో, (ప్రకర్షముగ ప్రవృత్తము కాని యజ్ఞముతో, యుక్తాన్ = కూడిన,) అసురాన్ = అసురులను, పరాభావయన్ = పరాభవింపఁ జేసిరి.

తాత్పర్యము: మేమే ఆధిపత్యము నిమిత్తము స్వర్గమును పొందుదుమని దేవతలు యజ్ఞమునందు ప్రవృత్తులైనప్పుడే రాక్షసులు కూడ ఆ విధముగనే తలఁచి యజ్ఞమునందు ప్రవృత్తులైరి. అప్పుడాయుభయుల యజ్ఞములు విస్తీర్ణములైనవి. అప్పుడు అటువంటి యసురులు ప్రయత్నించినవారై భుజబలముతోనే యజ్ఞము నారంభించిరి. కాని శాస్త్రముచేత కాదు. వారు మౌర్ఖ్యమువలన కర్తవ్యాకర్తవ్యమును తెలిసికొనలేక బ్రహ్మచర్యాది నియమము నాదరించరైరి. యథాశాస్త్రానుష్ఠానము లేకపోవుట వలన ఆ యసురులు స్వర్గ లోకమును పొందలేకపోయిరి. దేవతలైనచో యథాశాస్త్రముగనే యజ్ఞము ననుష్ఠించి స్వర్గ లోకమును పొందిరి. అశాస్త్రీయ యజ్ఞముతో కూడిన యసురులను పరాభవింపఁజేసిరి. ఈ యనువాకము నందు అధ్యయనాంగముగ యజ్ఞోపవీతమును విధించుటకై దానిని ప్రశంసించు నిమిత్తము ప్రథమమున ఇచట ఒక ఉపాఖ్యానము చెప్పఁబడినది.

2. మంత్రము. ప్రకృతో హ వై యజ్ఞోపవీతినో యజ్ఞోఽప్రకృతోఽనుపవీతినో
యత్కించ బ్రాహ్మణో యజ్ఞోపవీత్యధీతే యజత ఏవ తత్-, ఇతి ॥

అర్థము: యజ్ఞోపవీతినః = యజ్ఞోపవీతముతో కూడిన వానియొక్క, యజ్ఞః = యజ్ఞము, ప్రసృతః హ వై = ప్రకర్షముగ ప్రవృత్తమే యగుచున్నది. అనుపవీతినః = యజ్ఞోపవీత రహితుని యొక్క, యజ్ఞ = యజ్ఞము, అప్రసృతః = ప్రకర్షముగ ప్రవృత్తము కానట్టిది. కించ = మఱియు, బ్రాహ్మణః = బ్రాహ్మణుఁడు, యజ్ఞోపవీతీ = యజ్ఞోపవీత యుక్తుఁ డగుచు, యత్ = దేనిని, అధీతే = అధ్యయనము చేయుచున్నాఁడో, తత్ = దానిని, యజతే ఏవ = యజ్ఞమునుగానే చేయుచున్నవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: యజ్ఞోపవీత సహితుఁడైన వానియొక్క యజ్ఞము గుణాధిక్యము వలన ప్రకర్షముగ ప్రవృత్త మైనదగును. యజ్ఞోపవీత రహితుని యజ్ఞము గుణహీన మగుటవలన అప్రసృతము (ప్రకర్షముగ ప్రవృత్తము కావిది) అగును. మఱియు బ్రాహ్మణుఁడు యజ్ఞోపవీత యుక్తుఁ డగుచు దేనిని అధ్యయనము చేసినను అది యంతయు యాగానుష్ఠాన సమమగును. ఇచట ప్రసృతా ప్రసృతముల స్వరూపము విభజించి చూపఁ బడినది.

3. మంత్రము. తస్మాద్యజ్ఞోపవీత్యేవాధీయీత యాజయేద్యజేత వా యజ్ఞస్య ప్రసృత్యై ఇతి ॥

అర్థము: తస్మాత్ = ఆ కారణము వలన, యజ్ఞస్య = యజ్ఞము యొక్క, ప్రసృత్యై = ప్రకృష్ట గుణ యోగము కొఱకు, యజ్ఞోపవీతీ ఏవ = యజ్ఞోపవీత యుక్తుఁడే, అధీయీత = అధ్యయనము చేయవలెను. యాజయేత్ = యజ్ఞమును చేయించవలెను. వా = లేదా, యజేత = యజ్ఞమును చేయవలెను.

తాత్పర్యము: యజ్ఞోపవీతమువలన గుణాధిక్యము కలుగును కనుక యజ్ఞము ప్రకృష్ట గుణవంత మగుటకై యజ్ఞోపవీత యుక్తుఁడే అధ్యయనము చేయవలెను. యజ్ఞమును చేయించవలెను. లేదా- యజ్ఞమును చేయవలెను. పూర్వోక్త విధముగ యజ్ఞోపవీతమును ప్రశంసించి అధ్యయనోపయోగమును చెప్పుచు ఇచట ఆ యజ్ఞోపవీతమును యజ్ఞముల కంగముగా శ్రుతి విధించినది.

4. మంత్రము. అజినం వాసో వా దక్షిణత ఉపవీయ-, ఇతి ॥

అర్థము: అజినమ్ = కృష్ణాజినమును, వా = లేదా- వాసః = వస్త్రమును, దక్షిణతః ఉపవీయ = దక్షిణ భాగమునందు, వ్రేలాడు దానినిగాఁ జేసి, (అధీయీత = అధ్యయనము చేయవలెను).

తాత్పర్యము: అధ్యేత కృష్ణాజినమును గాని, లేదా- వస్త్రమును గాని దక్షిణ భాగమునందు వ్రేలాడుదానినిగాఁ జేసి యధ్యయనము చేయవలెను. ఈ విధముగ నిచట అధ్యయనాదులందు ఈ మంత్రము చేతనే యజ్ఞోపవీతము విహితమైనను దర్శపూర్ణమాస ప్రకరణమునందు "నివీతం మనుష్యాణామ్" అని మఱల విధించుట తదతిక్రమమువందు అచటఁగల విశేష ప్రాయశ్చితము కొఱకని గ్రహించఁ దగినది. యజ్ఞోపవీత సాధన ద్రవ్య మిచట విధించఁబడినది.

5. మంత్రము. దక్షిణం బాహూ ముద్ధరతేకపధత్తే సవ్యమితి యజ్ఞోపవీత మేత దేవ విపరీతం ప్రాచీనావీతగ్ం సంవీతం మానుషమ్ (ం), ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ద్వితీయ ప్రపాఠకే ప్రథమోఽనువాకః ॥ ం ॥

అర్థము: యజ్ఞోపవీతధారణే = యజ్ఞోపవీత ధారణ సమయమున, దక్షిణం బాహుమ్ = దక్షిణ (కుడి) బాహువును, ఉద్ధరతే = ఎత్తవలెను. సవ్యమ్ = సవ్య (ఎడమ) బాహువును, అవధత్తే = అధోభాగమునకు వంచవలెను, ఏతదేవ = ఇదియే, యజ్ఞోపవీతమ్ = యజ్ఞోపవీతము, ఇతి = అని, (ఉచ్యతే = చెప్పఁబడుచున్నది). విపరీతమ్ = దీనికి విపరీతమైనది. (సవ్య బాహువును ఎత్తి దక్షిణ బాహువును అధోభాగమున వంచుట), ప్రాచీనావీతమ్ = ప్రాచీనా వీతము. (ఉభయోః బాహ్వోః = రెండు బాహువులు, లమ్బమానయోః సత్యోః = క్రిందికి వ్రేలాడుచుండఁగా, అంసద్వయే = రెండు భుజములందు, వేష్టనమ్ = యజ్ఞోపవీతమును చుట్టుకొనుట), సంవీతమ్ = సంవీతము. ఏతత్ = ఇది, మానుషమ్ = మనుష్య (ఋషుల) కర్మలకు సంబంధించినది.

తాత్పర్యము: దక్షిణ బాహువును ఎత్తి సవ్యబాహువు వ్రేలాడు చుండఁగా ధరించఁబడిన యజ్ఞోపవీతము ఉపవీత మనఁబడును. దేవతలకై చేయు యజ్ఞ కర్మలందు యజ్ఞోపవీతము ఉపవీతముగ నుండవలెను. సవ్య బాహువును ఎత్తి దక్షిణ బాహువు వ్రేలాడుచుండఁగా ధరించఁబడిన యజ్ఞోపవీతము ప్రాచీనావీత మనఁబడును. ఈ ప్రాచీనావీతము పితృకర్మలందు (శ్రాద్ధాదులందు) ఆచరించఁబడును. రెండు బాహువులు వ్రేలాడుచుండఁగా రెండు భుజములందు చుట్టఁబడిన యజ్ఞోపవీతము సంవీత మనఁబడును. ఇది ఋషులకై చేయునట్టి తర్పణాది కర్మలందు ఆచరించఁబడును. ఉపవీతమునకు విపరీతము ప్రాచీనావీతము. ఉపవీత ప్రాచీనావీతములకు సమానముగా (మధ్యమముగా) నుండునది సంవీతమని భావము. యజ్ఞోపవీత ప్రసంగము వలన ఇచట ఉపవీత ప్రాచీనావీత సంవీతము లనెడి మూఁడింటి యొక్క లక్షణము చెప్పఁబడినది.

ప్రథమానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ద్వితీయ ప్రపాఠకే ద్వితీయోఽనువాకః ।

1. మంత్రము. రక్షాగ్ంసి హవా పురోనువాకే తపోగ్ర మతిష్ఠన్త తాన్ప్రజాపతి

ర్వరేణోపామన్త్రయత తాని వర మవృణీతాఽదిత్యో నో యోద్ధా ఇతి

తాన్ప్రజాపతి రబ్రవీ ద్యోధయధ్వమితి తస్మా దుత్తిష్ఠన్తగ్ం హవా తాని

రక్షాగ్ంస్యాదిత్యం యోధయన్తి యావదస్త మన్వగాత్తాని హవా ఏతాని

రక్షాగ్ంసి గాయత్రియాఽభిమన్త్రితేనామ్భసా శామ్యన్తి-, ఇతి ॥

అవతారిక: ప్రథమానువాకమునందు యజ్ఞోపవీత విధానము చెప్పఁబడినది. ఈ ద్వితీయానువాకమునందు సంధ్యోపాసన విధానము చెప్పఁబడుచున్నది. ఆ సంధ్యోపాసన ప్రశంసకై ప్రథమమున ఒక ఆఖ్యాయిక చెప్పఁబడుచున్నది.

అర్థము: పూరోనువాకే = పూర్వకాలమందు, రక్షాంసి = రాక్షసులు, తపోగ్రమ్ = తీవ్రమైన తపస్సును, అతిష్ఠన్త హవా = చేసిరఁట! తాన్ = ఆ రాక్షసులను, ప్రజాపతిః = ప్రజాపతి, ఉపామన్త్రయత = దగ్గఱకు ఆహ్వానించెను. ఆదిత్యః = ఆదిత్యుఁడు, నః = మాకు, యోద్ధా = యోద్ధ, (భవతు = అగుఁగాక). ఇతి = అని, తాని = ఆ రక్షస్సులు, వరమ్ = వరమును, అవృణీత = కోరిరి. యోధయధ్వమ్ ఇతి = యుద్ధము చేయుఁడని, ప్రజాపతిః = ప్రజాపతి, తాన్ = ఆ రాక్షసులను గూర్చి, అబ్రవీత్ = పలికెను. తస్మాత్ = ఆ కారణము వలన, తాని రక్షాంసి = ఆ రక్షస్సులు, ఉత్తిష్ఠన్తం హవా ఆదిత్యమ్ = ఉదయించుచునే యున్న యాదిత్యుని, యావత్ అస్తమ్ అన్వగాత్ = అస్తమించునంత వఱకు, యోధయన్తి = యుద్ధమునందు ప్రవర్తింపఁ జేయుచున్నారు. తాని ఏతాని రక్షాంసి = ఆ యీ రక్షస్సులు, గాయత్రి యా = గాయత్రి (మంత్రము)చే, అభిమన్త్రితేన = అభిమంత్రించఁబడిన, అమ్భసా హవా = జలముచేతనే, శామ్యన్తి = శాంతించుచున్నారు. హవా శబ్దము ప్రసిద్ధ్యర్థకము. పురోనువాకః. పుర ఇత్యేవ పూర్వే రమూహ్యతే. న త్విదానీం వా పశ్చాదితి వోహ్యతే. పూర్వకాల ఇత్యర్థః.

తాత్పర్యము: పూర్వకాలమున రాక్షసులు శ్రేష్ఠమును, తీవ్రమునైన తపస్సును చేసిరఁట కదా!. ఆ తపస్సుచే సంతుష్టుఁడైన ప్రజాపతి యా రాక్షసుల నాహ్వానించి వరమున కోరుకోనుఁడని వలికి వారివి సంతోషపుఁచి తపస్సునుండి విరమింపఁజేసెను. ఆదిత్యుఁడు మాతో యుద్ధము చేయువాఁడు కావలెనని యా రాక్షసులు వరమును కోరుకొనిరి. ఆదిత్యునితో యుద్ధము చేయుఁడని ప్రజాపతి వారికనుజ్ఞ నొసఁగెను. ఆ కారణము వలన రాక్షసులు ఉదయించుచుండఁగనే ఆదిత్యుని యుద్ధమునందు ప్రవర్తింపఁజేసిరి. ఉదయమునుండి అస్తమయము వఱకు రాక్షసులు ఆదిత్యునితో కూడ యుద్ధము చేయుచుండిరి. యుద్ధమునందు

ప్రవృత్తులైన రాక్షసులు గాయత్రి మంత్రముచేతనే అభిమంత్రించఁబడిన జలముచేతనే శాంతులగుచుండిరి. ఇతర మంత్రముచే శాంతులగుట లేదు.

2. మంత్రము. తదు హ వా ఏతే బ్రహ్మవాదినః పూర్వాభిముఖాః సన్ధ్యా

యాం గాయత్రియాఽభిమన్త్రితా అప ఊర్ధ్వం విక్షిపన్తి తా ఏతా అపో

వజ్రీభూత్వా తాని రక్షాగ్ంసి మన్దేహారుణే ద్వీపే ప్రక్షిపన్తి-, ఇతి ॥

అర్థము: తదు హ వై = ఆ కారణమువలననే, ఏతే బ్రహ్మవాదినః ఈ = ఈ లోకమునందు కనఁబడుచున్న వేదవక్తలు, సంధ్యాయామ్ = ప్రాతః సంధ్యాకాలమునందు, పూర్వాభిముఖాః = ప్రాఙ్ముఖులగుచు, గాయత్రియా = గాయత్రి మంత్రముచే, అభిమన్త్రితాః = అభిమంత్రించఁబడిన, ఆపః (అపః) = ఉదకములను, ఊర్ధ్వమ్ = ఊర్ధ్వభాగమునందు, విక్షిపన్తి = ఎగురవేయుచున్నారు. తాః ఏతాః అపః = ఎగురవేయఁబడిన ఆ యీ ఉదకములు, వజ్రీ భూత్వా = వజ్రరూపమును పొంది, తాని రక్షాంసి = ఆ రక్షసులను, మన్దేహారుణే = మందేహ నామకులైన రాక్షసులయొక్క, అరుణ నామక ద్వీపమునందు, ప్రక్షిపన్తి = చక్కఁగా విసరివేయుచున్నవి.

తాత్పర్యము: రాక్షసులు గాయత్రి మంత్రముచే నభిమంత్రితములైన జలములచే శాంతించుచున్నారు కనుకనే యీ లోకమునందు కనఁబడుచున్న వేదవక్తలు ప్రాతస్సంధ్యా కాలమునందు తూర్పు దిక్కునకు అభిముఖులగుచు గాయత్రి మంత్రముచే నభిమంత్రించిన యుదకమును పైకి ఎగురవేయుచున్నారు. పైకి ఎగురవేయఁబడిన ఆ యుదకములు వజ్ర రూపమును పొంది యా రాక్షసులను మందేహులనెడి రాక్షసులకు స్వకీయమైన అరుణ నామక ద్వీపమునందు విసరి వేయుచున్నవి. పూర్వోక్తమైన ఆఖ్యానముచే జలము ప్రశంసించఁదగిన అర్హ్యమని యీ మంత్రము చెప్పుచున్నది.

3. మంత్రము. యత్ప్రదక్షిణం ప్రక్రమన్తి తేన పాప్మాన మవధూన్వన్తి-, ఇతి ॥

అర్థము: ప్రదక్షిణం ప్రక్రమన్తి యత్ = ప్రదక్షిణమును చేయు నెడల (చేయవలెను.) తేన = దానిచే, పాప్మానమ్ = పాపమును, అవధూన్వన్తి = నశింపఁజేయుచున్నారు.

తాత్పర్యము: అర్హ్య ప్రదానానంతరము తనకుఁదాము ప్రదక్షిణముగ తిరుగవలెను. అట్లు చేయుటచే వారికి పాపము నశించును. ఇచట ప్రదక్షిణావృత్తి విధించఁబడినది.

4. మంత్రము. ఉద్యన్తమస్తం యన్తమాదిత్య మభిధ్యాయ న్కుర్వ న్బ్రాహ్మణో

విద్వాన్సకలం భద్రమశ్నుతేఽసావాదిత్యో బ్రహ్మేతి- ఇతి ॥

అర్థము: అసౌ ఆదిత్యః = ఈ కనఁబడుచున్న యాదిత్యుఁడు, బ్రహ్మ ఇతి = బ్రహ్మయని, విద్వాన్ = శాస్త్రము వలన తెలిసికొనిన ఏ పురుషుఁడు, ఉద్యన్తమ్ = ఉదయించుచున్నట్టి కాని, అస్తం యన్తమ్ = అస్తమించుచున్నట్టి కాని, ఆదిత్యమ్ = ఆదిత్యుని, అభిధ్యాయన్ = అభిముఖముగ ధ్యానము చేయుచు, ప్రదక్షిణం చ కుర్వన్ = ప్రదక్షిణము చేయుచును, వర్తతే = ఉంటున్నాఁడో, సః = ఆ పురుషుఁడు, సకలం భద్రమ్ = సమస్తమైన శ్రేయస్సును, అశ్నుతే = పొందుచున్నాఁడు.

తాత్పర్యము: ఈ కనఁబడుచున్న యాదిత్యుఁడు బ్రహ్మ యని శాస్త్రమువలన తెలిసికొనిన పురుషుఁడు ఉదయించుచున్న యాదిత్యుని, గాని అస్తమించుచున్న యాదిత్యుని గాని అభిముఖముగ ధ్యానించుచు ప్రదక్షిణము చేయవలెను. అట్టి పురుషుఁడు సమస్త శ్రేయస్సును పొందును. ఇచట ధ్యానము విధించఁబడినది.

5. మంత్రము. బ్రహ్మైవ సన్బ్రహ్మాప్యేతి య ఏవం వేద (౨), ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ద్వితీయ ప్రపాఠకే ద్వితీయోఽనువాకః ॥ ౨ ॥

అర్థము: యః = ఏ పురుషుఁడు, ఏవమ్ = ఆదిత్యుఁడు బ్రహ్మయని పూర్వము చెప్పఁబడిన విధముగ, వేద = తెలిసికొను చున్నాఁడో, (సః = ఆ పురుషుఁడు), బ్రహ్మైవ సన్ = స్వయముగ బ్రహ్మయే యగుచు, బ్రహ్మ = బ్రహ్మను, అప్యేతి = పొందుచున్నాఁడు.

తాత్పర్యము: పూర్వము చెప్పఁబడిన విధముగ ఆదిత్యుఁడు బ్రహ్మయని తెలిసికొనిన పురుషుఁడు తాను స్వయముగ వస్తుతః బ్రహ్మయే యగుచు, తెలిసికొనుట వలన అజ్ఞానము తొలఁగఁగానే స్వానుభవముచేతఁ గూడ బ్రహ్మను పొందును. ఆదిత్యుఁడు బ్రహ్మ యని తెలిసికొనుట ఇచట ప్రశంసించఁబడినది.

ద్వితీయానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ద్వితీయ ప్రపాఠకే తృతీయోఽనువాకః ।

హరిః ఓమ్ ।

1. మంత్రము. యద్దేవా దేవహేళనం దేవాస శ్చకృమా వయమ్ ।

ఆదిత్యా స్తస్మాన్మా ముఞ్చతరస్యర్తేన మామిత, ఇతి ॥

అవతారిక: ద్వితీయానువాకమునందు సంధ్యావందనము చెప్పఁబడినది. తృతీయానువాకమునుండి నాలుగు అనువాకములందు పాపక్షయమునకై కూష్మాండ హోమమున కంగములైన మంత్రములు చెప్పఁబడుచున్నవి. అందు తృతీయానువాకమునందలి ఋక్కులలో ప్రథమ ఋక్కు ఇది.

అర్థము: దేవాసః = ప్రకాశించునట్టి శీలము కలవారును, ఆదిత్యాః = అదితి పుత్రులునగు, హే దేవాః! = ఓ దేవతలారా!, దేవహేళనమ్ = దేవతల కోపమునకు కారణమైన, యత్ = ఏ కర్మను, వయమ్ = మేము, చకృమ = చేసితిమో, తస్మాత్ = ఆ యపరాధమునుండి, మామ్ = నన్ను, (యూయమ్ = మీరు), ముఞ్చత = విడువుఁడు. చ = మఱియు, ఋతస్య = యజ్ఞము యొక్క, ఋతేన = సత్యమైన హోమముచేత, మామ్ = నన్ను ఇత = పొందుఁడు.

తాత్పర్యము: అదితి పుత్రులైన ఓ దేవతలారా! మీరు ప్రకాశించునట్టి శీలము కలవారు. అటువంటి మీరు దేవతల కోపమువకు కారణమైన ఏ కర్మనైనను మేము చేసియున్నచో ఆ యపరాధమునుండి మీరు మమ్ము విడువుఁడు. యజ్ఞ సంబంధియైన హోమముచేత నన్ను పొందుఁడు. ఇది ప్రథమ ఋక్కు.

2. మంత్రము. దేవా జీవనకామ్యా యద్వాచానృత మూదిమ ।

తస్మాన్న ఇహ ముఞ్చత విశ్వే దేవాః సజోషసః, ఇతి ॥

అర్థము: హే దేవాః! = ఓ దేవతలారా!, (వయమ్ = మేము), జీవన కామ్యాః = మాకు జీవనమున కోరుచున్నవారమై, యత్ అనృతమ్ = ఏ అసత్యమును, వాచా = వాక్కుచే, ఊదిమ = పలికితిమో, సజోషసః = పరస్పరము మాతో సమాన ప్రీతికల, హే విశ్వే దేవాః! = ఓ సర్వ దేవతలారా!, ఇహ (అనుష్ఠితే సతి) = ఈ కర్మ అనుష్ఠించఁబడిన దగుచుండఁగా, తస్మాత్ = ఆ పాపమునుండి, నః = మమ్ము, ముఞ్చత = విడువుఁడు.

తాత్పర్యము: ఓ దేవతలారా! మేము మాకు జీవనమును కోరుచున్నవారమై రాజ సేవాదులందు వారి యొక్క ప్రీతికై ఏదేని అసత్యమును వాక్కుచే పలికినచో, పరస్పరము మాతో సమాన ప్రీతి కల ఓ సర్వ దేవతలారా! ఈ కర్మ అనుష్ఠించఁబడిన దగుచుండఁగా ఆ పాపమునుండి మమ్ము విడువుఁడు. ఇది ద్వితీయ ఋక్కు.

3. మంత్రము. ఋతేన ద్యావాపృథివీ ఋతేన త్వగ్ం సరస్వతి ।

కృతాన్నః పాహ్యేనసో యత్కించాన్మృత మూదిమ, ఇతి ॥

అర్థము: హే ద్యావాపృథివీ(వ్యౌ)! = ఓ ద్యావా పృథువులారా!, ఋతేన = యజ్ఞముచే, (యత్ ప్రాప్తమ్ = ఏ పాపము ప్రాప్తించినదో,) హే సరస్వతి! = ఓ సరస్వతి దేవీ!, ఋతేన = యజ్ఞముచే, (యత్ ప్రాప్తమ్ = ఏ పాపము ప్రాప్తమైనదో,) త్వమ్ = నీవు, (ద్యావాపృథివ్యౌ చ = ద్యావాభూములును,) కృతాత్ = చేయఁబడిన, ఏనసః = పాపమునుండి, నః = మమ్ము పాహి (పాత) = రక్షించుఁడు. యత్కించ = ఏ కొంచెమైనను, అనృతమ్ = అసత్యమును ఊదిమ = మేము చెప్పియుంటిమో, తస్మాత్ ఏనసః = ఆ పాపమునుండి, పాత = రక్షించుఁడు.

తాత్పర్యము: ఓ ద్యావాభూములారా! మేము చేసిన యజ్ఞము విగుణమైనచో ప్రాప్తించిన పాపము నుండి మమ్ము రక్షించుఁడు ఓ సరస్వతి! మేము చేసిన యజ్ఞముచే ప్రాప్తమైన పాపము నుండి మమ్ము రక్షించుము. మేము ఏది యేని అసత్యమును పలికినచో ఆ పాపమునుండి రక్షించుఁడు. ఇది తృతీయ ఋక్కు.

4. మంత్రము. ఇన్ద్రాగ్నీ మిత్రావరుణౌ సోమో ధాతా బృహస్పతిః ।

తే నో ముఞ్చన్త్వేనసో యదన్యకృత మారిమ, ఇతి ॥

అర్థము: అన్యకృతమ్ = యజ్ఞ వ్యతిరిక్తమైన యితర (నిమిత్త)ముచే చేయఁబడిన, యత్ = ఏ పాపమును, ఆరిమ = పొందితిమో, తస్మాత్ ఏనసః = ఆ పాపము నుండి, ఇన్ద్రాగ్నీ = ఇంద్రాగ్నులు, మిత్రావరుణౌ = మిత్రావరుణులు, సోమః = సోముఁడు, ధాతా = ధాత, బృహస్పతిః = బృహస్పతి రూపులైన తే = ఆ దేవతలు, నః = మమ్ము, ముఞ్చన్తు = విడుచుదురు గాక.

తాత్పర్యము: యజ్ఞ భిన్నమైన మఱియొక నిమిత్తముచే చేయఁబడిన యే పాపమును మేము పొందితిమో, ఇంద్రాది దేవతలు మమ్ము ఆ పాపము నుండి విడుచుదురు గాక. ఇది చతుర్థ ఋక్కు.

5. మంత్రము. సజాత శగ్ంసాదుత జామిశగ్ంసా జ్యాయసః శగ్ంసాదుత వా

కనీయసః । అనాధృష్టం దేవకృతం యదేన స్తస్మాత్వ మస్మాఞ్జాతవేదో ముముగ్ధి, ఇతి ॥

అర్థము: సజాత శంసాత్ = సజాతులయొక్క ప్రశంస వలన, ఉత = లేదా, జామి శంసాత్ = భార్య యొక్క స్తుతివలన, ఉత = లేదా, జ్యాయసః = జ్యేష్ఠ భ్రాతయొక్క, శంసాత్ = స్తుతివలన, ఉత వా = లేదా, కనీయసః = కనిష్ఠ భ్రాతయొక్క, శంసాత్ = స్తుతివలన, (ప్రమత్తేన మయా = ప్రమత్తుఁడనైన నాచేత,) అనాధృష్టమ్ = ఎటువంటి ప్రతీకారముచేతము పరిహార్యము కాని ప్రబలమైన, దేవకృతమ్ = దేవతల

విషయమున చేయఁబడిన, యత్ ఏనః అస్తి = ఏ పాపము కలదో, హే జాతవేదః! = ఓ యగ్నీ!, త్వమ్ = నీవు, తస్మాత్ అస్మాత్ = ఆ యీ పాపమునుండి, (మామ్ = నన్ను), ముముగ్ధి = ముక్తునిగాఁ జేయుము.

తాత్పర్యము: సమాన జన్మలైన జ్ఞాతులు కాని, సమాన వయస్కులైన సఖులుకాని సజాతులనఁబడుదురు. అట్టి సజాతులు, జాయాదులు నా విషయమై చేసిన ప్రశంసవలన ప్రమత్తుఁడనైన నేను దేవతల విషయమున ఏ ప్రతీకారముచేతను పరిహార్యము కానట్టిదిగా చేసిన పాపము నుండి ఓ యగ్నీ! నన్ను విముక్తునిఁ జేయుము. ఇది పంచమ ఋక్కు.

6. మంత్రము. యద్వాచా యన్మనసా బాహుభ్యా మూరుభ్యా మష్ఠీవద్భ్యాగ్ం

శిశ్నై ర్యదనృతం చకృమా వయమ్ । అగ్నిర్మా తస్మాదేనసో గార్హపత్యః

ప్రముఞ్చతు చకృమ యాని దుష్కృతా, ఇతి ॥

అర్థము: వాచా = వాక్కుచేతను, మనసా = మనస్సుచేతను బాహుభ్యామ్ = బాహువులచేతను, ఊరుభ్యామ్ = ఊరువులచేతను, అష్ఠీవద్భ్యామ్ = జానువులచేతను, శిశ్నైః = శిశ్నములచేతను, వయమ్ = మేము, యత్ యత్ అనృతమ్ = అయుక్త రూపమైన ఏ యే పాపమును, చకృమా (చకృమ) = చేసితిమో, తస్మాత్ ఏనసః = ఆ పాపమునుండి మా = నన్ను, గార్హపత్యః అగ్నిః = గార్హపత్యాగ్ని, ప్రముఞ్చతు = విముక్తునిఁ జేయుఁగాక. యాని దుష్కృతా(ని) = ఏ యితర పాపములను, చకృమ = చేసితిమో, (తేభ్యోఽపి = ఆ పాపములనుండి కూడ), ప్రముఞ్చతు = విముక్తునిఁ జేయుఁగాక.

తాత్పర్యము: మేము వాగాదులచే చేయరాని పాపమును చేసితిమో, గార్హపత్యాగ్ని ఆ పాపమునుండి నన్ను విముక్తునిఁ జేయుఁగాక. 'శిశ్నైః' అను బహువచనముచే చక్షురాదులైన ఇంద్రియములు గ్రహించఁబడుచున్నవి. చక్షు శ్శ్రోత్రాస్యములచేఁ చేసిన పాపమునుండియు ఇతర పాపములనుండియు గార్హపత్యాగ్ని నన్ను విముక్తునిఁ జేయుఁగాక. వాక్కుచేఁ జేయునట్టి పాపము అసత్యమును పలుకుట. మనస్సుచేఁ జేయునట్టి పాపము పరులకు అనిష్టమును తలఁబోయుట. బాహువులచేఁ జేయునట్టి పాపము బ్రాహ్మణ తాడనాదికము. ఊరువులచేఁ జేయునట్టి పాపము అగమ్యాలింగనాదికము. జానువులచేఁ జేయునట్టి పాపము అగంతవ్య దేశ గమనాదికము. శిశ్నముచేఁ (మగఁగుఱిచేఁ) జేయునట్టి పాపము అయోనియందు రేతస్సేచనాదికము. ఊరువు = తొడ. జానువు = మోఁకాలు. ఇది షష్ఠ ఋక్కు.

7. మంత్రము. యేవ త్రితో అర్ణవా న్నిర్బభూవ యేన సూర్యం తమసో నిర్మమో

చ । యేవేన్ద్రో విశ్వా అజహా దరాతీ । స్తేనాహం జ్యోతిషా జ్యోతి రాన

శావ తక్షి, ఇతి ॥

అర్థము: త్రితః = త్రిత నామక పురుషుఁడు, యేన = ఏ పరమేశ్వర జ్యోతిస్సుచేత, అర్ణవాత్ = సముద్ర సమానమైన పాపము నుండి, విర్బభూవ=విర్ముక్తుఁడయ్యెనో, యేన=ఏ జ్యోతిస్సుచే, (పరమేశ్వరః=పరమేశ్వరుఁడు,) తమసః = స్వర్భాను వనెడి అసురునిచే కల్పించఁబడిన తమస్సునుండి, సూర్యమ్ = సూర్యుని, నిర్ముమోచ = నిర్ముక్తునిగాఁ జేసెనో, ఇన్ద్రః = ఇంద్రుఁడు, యేన = ఏ పరమేశ్వర జ్యోతిస్సుచే, విశ్వాః అరాతీః = సర్వ శత్రువులను, అజహాత్ = నశింపఁజేసెనో, తేన జ్యోతిషా = ఆ జ్యోతిస్సుచే, అహమ్ = నేను, ఆనశానః = అంతటను వ్యాపించుచు, జ్యోతిః = పరమేశ్వర జ్యోతిస్సును, ఆక్షి = పొందితిని.

తాత్పర్యము: త్రితుఁడను నతఁడు పర్వత సమానమైన పాపమునుండి పరమేశ్వర జ్యోతిస్సుచే విముక్తుఁ డయ్యెను. పరమేశ్వరుఁడు స్వర్భాను వనెడి అసురుఁడు కల్పింపఁజేసిన అంధకారమునుండి తన జ్యోతిస్సుచే సూర్యుని విముక్తునిఁ జేసెను. ఇంద్రుఁడు సర్వ శత్రువులను పరమేశ్వర జ్యోతిస్సుచే క్షణకాలములో నశింపఁ జేసెను. నే ఆ జ్యోతిస్సుచే అంతటను వ్యాపించుచు ఆ పరమేశ్వర జ్యోతిస్సును పొందితిని. ఇది సప్తమ ఋక్కు.

8. మంత్రము. యత్కుసీద మప్రతీత్తం మయేహ యేన యమస్య నిధినా చరా

ఖ। ఏతత్తదగ్నే అనృణో భవామి జీవన్నేవ ప్రతి తత్తే దధామి, ఇతి ॥

అర్థము: ఇహ = ఈ జన్మమందు, మయా = నాచేత, (స్వీకృతమ్ = తీసికొనఁబడిన,) యత్ కుసీదమ్ = ఏ ఋణము, అప్రతీత్తం(తం) = ఉత్తమర్ణులకు తిరిగి ఈయఁబడలేదో, యమస్య = యముని యొక్క, నిధినా = నిధి స్థానీయమైన ఏ ప్రత్యర్పణీయ ఋణముతో, (యుక్తః అహమ్ = కూడిన నేను, చరామి = సంచరించుచున్నాను. ఏతత్ (ఏతేన) = ఈ హోమముచేత, తత్ = ఆ ఋణమునుండి, (ముక్తః అహమ్ = విడువఁబడిన నేను,) అనృణః = ఋణ విహీనుఁడను, భవామి = అగుచున్నాను (దును). హే అగ్నే!, జీవన్నేవ = జీవించుచునే, తే = నీ యొక్క, (ప్రసాదాత్ = అనుగ్రహము వలన,) తత్ = అటువంటి ఋణమును, ప్రతిదధామి = తిరిగి యిచ్చుచున్నాను.

తాత్పర్యము: ఈ జన్మమందు నేను తీసికొనిన ఋణమును ఏదియో ఆలస్యాది కారణముచే ఉత్తమర్ణులకు తిరిగి ఈయలేదు. దుష్ట శిక్షాధికారియైన యముని యొక్క నిధి స్థానీయమైన ప్రత్యర్పణీయ ఋణముతో కూడినవాఁడనై నేను సంచరించుచున్నాను. ఈ హోమముచే ఆ ఋణమునుండి విముక్తుఁడనైన నేను ఋణ విహీనుఁడ నగుదును. ఓ యగ్నీ! జీవించుచునే నీ యనుగ్రహము వలన అటువంటి ఋణమును ప్రత్యర్పణము చేయుదును. ఓ యగ్నీ! ఈ హోమముచే సంతుష్టుఁడవైన నీవు ఈ జన్మమునందే నన్ను ప్రత్యర్పణ సమర్థునిఁ జేయుమని యర్థము. ఇది అష్టమ ఋక్కు.

9. మంత్రము. యన్మయి మాతా యదా పితేష యదన్తరిక్షం యదాశసాతి

క్రామామి త్రితే దేవా దివి జాతా యదాప ఇమం మే వరుణ తత్త్వా

యామి త్వం నో అగ్నే స త్వం నో అగ్నే త్వమగ్నే అయాసి (౧), ఇతి ॥

మ్ముగ్ధి సప్త చ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ద్వితీయ ప్రపాఠకే తృతీయోఽనువాకః ॥ ౩ ॥

వివరణము: ఈ ఋక్కునందు తొమ్మిది నుండి ఇరువది ఒకటి వఱకుఁ గల పదుమూఁడు మంత్రముల ప్రతీకములు కలవు. ఈ మంత్రము లన్నియు ఈ అభిప్రాయముతోనే అచ్ఛిద్ర కాండమునందలి "యద్దేవా దేవహేడనమ్" అను అనువాకమునందు వ్యాఖ్యానించఁబడినవి.

తృతీయానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ద్వితీయ ప్రపాఠకే చతుర్థోఽనువాకః ।

1. మంత్రము. యదదీవ్యన్నృణమహం బభూవాదీత్సన్వా సంజగర జనేభ్యః ।

అగ్నిర్మా తస్మాదిద్భ్రష్చ సంవిదానౌ ప్రముఞ్చతామ్, ఇతి ॥

అర్థము: అహమ్ = నేను, అదీవ్యన్ = పుత్రాది రక్షణ రూప వ్యవహారమును చేయుట కసమర్థుడ నగుచు, యత్ ఋణమ్ = ఏ ఋణమును, బభూవ = పొందినవాడ నైతినో, వా = లేదా, తత్ = ఆ ఋణమును, జనేభ్యః = ఉత్తమర్ణులైన జనులకొఱకు, అదిత్సన్ = తిరిగి యిచ్చుటకు ఇచ్ఛయించనివాడ నగుచు, సంజగర = బాగుగ అనుభవించితినో, అగ్నిః = అగ్ని, ఇన్ద్రశ్చ = ఇంద్రుడును, సంవిదానౌ = పరస్పరము ఐకమత్యము పొందినవారై, మా = నన్ను తస్మాత్ = ఆ ఋణమునుండి, ప్రముఞ్చతామ్ = గట్టిగ విడుచుదురు గాక.

అవతారిక: తృతీయానువాకమునందు పాపక్షయార్థము కూష్మాండ హోమాంగములైన కొన్ని మంత్రములు చెప్పఁబడినవి. ఈ నాలుగవ అనువాకమునందు మఱికొన్ని మంత్రములు చెప్పఁబడుచున్నవి. ఇది ప్రథమ ఋక్కు.

తాత్పర్యము: ఓ అగ్నీంద్రులారా! నేను పుత్ర రక్షణాది వ్యవహారమును చేయుటకై అసమర్థుడనగుచు ఏ ఋణమును పొందితినో, లేదా, ఆ ఋణమును ఉత్తమర్ణులకు తిరిగి యిచ్చుటకు ఇచ్ఛయించనివాఁడనై బాగుగ అనుభవించితినో (భక్షించితనో), ఆ ఋణమునుండి నన్ను విడిపించుఁడు. ఇది ప్రథమ ఋక్కు.

2. మంత్రము. యద్ధస్తాభ్యాం చకర కిల్బిషాణ్యక్షాణాం వగ్నుముపజిఘ్నమానః ।

ఉగ్రపశ్యా చ రాష్ట్రభృచ్చ తాన్యప్సరస్సా వనదత్తా మృణామి, ఇతి ॥

అర్థము: యత్ కిల్బిషాణి = ద్రవ్యాపహరణాదులైన యే పాపములను, హస్తాభ్యామ్ = హస్తములచేత, చకర (చకార) = చేసితినో, అక్షాణామ్ = చక్షురాదులైన ఇంద్రియముల యొక్క, వగ్నుమ్ = రూపాది విషయమును, ఉపజిఘ్నమానః = ఉపహతముగ (అధర్మ హేతువుగ) చేయుచున్నవాఁడనై, యత్ = ఏ పాపమును చేసితినో, తాని ఋణాని = పాప రూపములైన ఆ ఋణములను, ఉగ్రంపశ్యా చ = ఉగ్రం పశ్యయు, రాష్ట్రభృత్ చ = రాష్ట్రభృత్తును అను, అప్సరసా = అప్సరసలు, అనుదత్తామ్ = అనుకూల్యముతో తిరిగి యిత్తురు గాక.

తాత్పర్యము: నేను హస్తములచే చేసిన ద్రవ్యాపహరణాది పాప రూపములైన ఋణములను, చక్షురాదులైన యింద్రియములచే చేసిన అధర్మ హేతువులైన రూపాది విషయరూప ఋణములను ఉగ్రంపశ్య, రాష్ట్రభృత్తు అను అప్సరసలు అనుకూల మగునట్లుగా తిరిగి యిత్తురు గాక. ఇది ద్వితీయ ఋక్కు.

3. మంత్రము. ఉగ్రంపశ్యే రాష్ట్రభృ త్కిల్బిషాణి యదక్షవృత్త మనుదత్త మేతత్ ।

నేన్న ఋణావృణవ ఇత్సమావో యమస్య లోకే అధిరజ్జురాయ, ఇతి ॥

అర్థము: హే ఉగ్రంపశ్యే! = ఓ ఉగ్రంపశ్యా!, హే రాష్ట్రభృత్! = ఓ రాష్ట్రభృత్తూ!, కిల్బిషాణి యాని కృతాని = ఋణ రూపములైన యే పాపములు చేయఁబడినవో, యత్ అక్షవృత్తమ్ = ద్యూతమునందు ఏది పణముగా ప్రతిజ్ఞ చేయఁబడి పణముగా నీయకపోవుట అను ఏ పాపము చేయఁబడినదో, ఏతత్ = ఇది యంతయు, అనుదత్తమ్ = అనుకూలుఁడై మీరే ఒసఁగిరి. ఋణాన్ = ఋణయుక్తులమైన, నః = మమ్ము, సమానః = సమానుఁడైన, ఉత్తమర్ణుఁడు, అధిరజ్జుః = బంధనమునకై అధిక రజ్జు యుక్తుఁడై, ఆయ ఇత్ = తీసికొనియే యమస్య లోకే = యమునియొక్క లోకమునందు, నేత్ ఋణవః (నైవ ఋణయాత్) = బంధించకుండుఁగాక.

తాత్పర్యము: ఓ ఉగ్రంపశ్యా రాష్ట్రభృ దప్సరసలారా! మేము చేసిన ఋణ రూపములైన పాపములను, జూదమునందు చేసిన ఋణమును మీరే అనుకూలులై తీర్చినారు. ఋణయుక్తులమైన మమ్ము ఉత్తమర్ణుఁడు బంధించుటకై అధిక రజ్జువుతో కూడినవాఁడై తీసికొనియే మరణానంతరము సంభవించు యమలోకమునందు బంధింపకుండుఁగాక. ఇది తృతీయ ఋక్కు.

4. మంత్రము. అవతే హేళ ఉదుత్తమ మిమం మే వరుణ తత్త్వా యామి త్వం నో
అగ్నే స త్వం నో అగ్నే, ఇతి ॥

అర్థము: ఈ మంత్రమునందు ఆఱు ఋక్కుల యొక్క ప్రతీకములు కలవు. వీనిలో "అవతే హేడ ఉదుత్తమమ్" అమ రెండును "నైశ్వానరో న ఊత్యై" అను చోట వ్యాఖ్యానించఁబడినవి. "ఇమం మే వరుణ తత్త్వా యామి" అను ఉభయము "ఇన్ద్రం వో విశ్వతస్పరి" అను చోట వ్యాఖ్యానించఁబడినది. "త్వం నో అగ్నే స త్వం నో అగ్నే" ఈ ద్వయము "అయుర్దా అగ్నే" అను అనువాకమునందు వ్యాఖ్యానించఁబడినది. ఇవి నాలుగు నుండి తొమ్మిది వఱకుఁగల ఋక్కుల ప్రతీకములు. అనఁగా ఇచట చతుర్థ, పంచమ, షష్ఠ, సప్తమ, అష్టమ, నవమ ఋక్కులు చెప్పఁబడినవి.

10. మంత్రము. సంకుసుకో వికుసుకో నిర్ఋథో యశ్చ నిస్వనః ।

తేక?స్మద్యక్ష్మ మనాగసో దూరాద్దూర మచీచతమ్, ఇతి ॥

అర్థము: సంకుసుకః = సంగ్రహముగ పరాపవాదన శీలుఁడును, వికుసుకః = పరాపవాదమును విస్తరింపఁజేయు వాఁడును, నిర్ఋథః = క్లేశమును పొందించువాఁడును, యశ్చ = ఎవఁడును, నిస్వనః = పిశునుఁడో,

(కొండెములు చెప్పువాఁడో), వయమ్ = మేము, తే = అటువంటివారము. అస్మత్తః = అటువంటి మానుండి, యక్ష్మమ్ = రోగనిమిత్తమైన పాపమును, అనాగసః = పాపరహితులైన దేవతలు, దూరాత్ దూరమ్ = ఎక్కువ దూరమగునట్లుగా, అచీచతమ్ = (చాతయన్తు) = నశింపఁజేయుదురుగాక.

తాత్పర్యము: పరులపైని కొంచెముగ అపవాదము వేయువాఁడు, పరులపైని ఎక్కువగ అపవాదములు వేయువాఁడు, ఇతరులకు కష్టములను కలిగించువాఁడు, కొండెములు చెప్పువాఁడును ఎవరు కలరో, అటువంటివారమైన మానుండి రోగ నిమిత్తమైన పాపమును పాపరహితులైన దేవతలు అత్యంత దూర మగునట్లుగా నశింపఁ జేయుదురు గాక. ఇది దశమ ఋక్కు.

11. మంత్రము. నిర్యక్ష్మ మచీచతే కృత్యాం నిర్ఋతిం చ। తేన యోఽస్మత్సమృచ్ఛాత్తై

తమస్మై ప్రసువామసి, ఇతి ॥

అర్థము: యక్ష్మమ్ = రోగ నిమిత్తమైన పాపమును, కృత్యాం నిర్ఋతిం చ = పాపరోగాదికమైన, అలక్ష్మిని కూడ, నిరచీచతే = నిశ్చయముగ నశింపఁ జేయుచున్నాను. యః = ఏ శత్రువు, అస్మత్ = మాయందు, తేన = ఆ కృత్యాదికముచే, సమృచ్ఛాత్తై = వినాశ మాచరించునో, అస్మై = ఈ శత్రువు కొఱకు, తమ్ = ఆ యక్ష్మాదికమును, ప్రసువామసి = ప్రేరణ చేయుచున్నాము.

తాత్పర్యము: రోగ నిమిత్తమైన పాపమును, పాపరోగాదికమైన అలక్ష్మిని నిశ్చయముగ నశింపఁజేయుచున్నాను. మాయందు కృత్యాదికముచే వినాశము నాచరించునట్టి శత్రువునందు ఆ యక్ష్మాదికమును ప్రేరణ చేయుచున్నాము. ఇది యేకాదశ ఋక్కు.

12. మంత్రము. దుఃశగ్ంసాసుశగ్ంసాభ్యాం ఘణేనానుఘణేన చ।

తేనాన్యోఽస్మత్సమృచ్ఛాత్తై తమస్మై ప్రసువామసి, ఇతి ॥

అర్థము: దుఃశంసాను శంసాభ్యామ్ = దుశ్శంసానుశంసులతోడను, ఘణేన = ఘణుని తోడను, అనుఘణేన చ = అనుఘణునితోడను, తేన(త్తైః) సహ = ఆదుశ్శంసాదులతో కూడ, అన్యః అపి = ఇతరుఁడు నైన, (యః = ఏ శత్రువు) అస్మత్ (అస్మాసు) = మాయందు, సమృచ్ఛాత్తై = వినాశ మాచరించునో, తస్మై = ఆ వినాశకుని కొఱకు, తమ్ = ఆ మారోగమును, ప్రసువామసి = ప్రేరణ చేయుచున్నాము. దుఃశంసః = (మా) దుష్కృతమును చెప్పునతఁడు. అనుశంసః = ఇతరుల యెదుట మా దుష్కృతమును చెప్పునతఁడు. ఘణః = హనన శీలుఁడు. అనుఘణః = ఆ హనన శీలుని అనుసరించి చేయునతఁడు.

తాత్పర్యము: దుశ్శంసాదులతో కలసి యే శత్రువు మా యందు వినాశము నాచరించునో ఆ శత్రువునకు మా రోగమును ప్రేరణ చేయుచున్నాము. ఇది ద్వాదశ ఋక్కు.

13. మంత్రము. నం వర్చస్తా వయస్తా సంతనూభి రగన్మహి మనస్తా సగ్ం శివేన।

త్వష్టా నో అత్ర విదధాతు రాయోఽనుమార్ష్టు తన్వో? యద్విలిష్టమ్ (ం), ఇతి ॥

కృత్యాం నిర్ఋతిం చ పఞ్చ చ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ద్వితీయ ప్రపాఠకే చతుర్థోఽనువాకః ॥ ౧౩ ॥

అర్థము: వయమ్ = మేము, బలేన = బలముతోను, సంవయసా = క్షీరాదికముతోను, సంతనూభిః = శోభన శరీరములతోను, శివేన మనసా = మంచి మనస్సుతోను, మగన్మహి = కూడినవారమగుదుము. అత్ర = ఈ కర్మయందు, త్వష్టా = త్వష్ట దేవుఁడు, నః = మాకు, రాయః = ధనములను, విదధాతు = సంపాదించుఁగాక. తన్వః = మా శరీరమునకు సంబంధించిన, యత్ విలిష్టమ్ = ఎ స్వల్ప పాపము, (విద్యతే = ఉంటున్నదో, తదపి = ఆ స్వల్ప పాపమును కూడ,) త్వష్టా = త్వష్ట దేవుఁడు, అనుమార్ష్టు = శోధించుఁగాక.

తాత్పర్యము: ఈ కర్మచే నిర్ధూత పాపులమైన మేము బల క్షీరాదులతో కూడినవార మగుదుము గాక. ఈ కర్మయందు త్వష్ట దేవుఁడు మాకు ధనములను సంపాదించుఁగాక. మఱియు మా శరీర సంబంధియైన స్వల్ప పాపమును గూడ త్వష్ట దేవుఁడు శోధించుఁగాక.

చతుర్థానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ద్వితీయ ప్రపాఠకే పఞ్చమోఽనువాకః ।

1. ఋక్కు. ఆయుష్టే విశ్వతో దధదయ మగ్నిర్వరేణ్యః । పునస్తే ప్రాణ

ఆయాతి పరా యక్ష్మగ్ం సువామి తే, ఇతి ॥

అవతారిక: పాపక్షయమునకై చేయునట్టి కూష్మాండ హోమమునకు అంగములైన మంత్రములు కొన్ని తృతీయ చతుర్థానువాకములందు చెప్పఁబడినవి. ఈ పంచమానువాకమునందు మఱికొన్ని మంత్రములు (ఋక్కులు) చెప్పఁబడుచున్నవి.

అర్థము: హే యజమాన! = ఓ యజమానుఁడా!, తే = నీ కొఱకు, వరేణ్యః = శ్రేష్ఠుఁడైన ఈ అగ్ని, విశ్వతః ఆయుః = సంపూర్ణమైన ఆయువును, దధత్ (దధాతు) = ఒసఁగుఁగాక. తే = నీ యొక్క, ప్రాణః = ప్రాణము, (అపమృత్యునా గృహీతోఽపి = అపమృత్యువుచే గ్రహించఁబడిన దైనను,) పునః = మఱల, ఆయాతి = వచ్చుఁగాక. తే = నీ యొక్క, యక్ష్మమ్ = వ్యాధిని, పరాసువామి = విశేషముగ నశింపఁజేయుచున్నాను.

తాత్పర్యము: ఓ యజమానుఁడా! శ్రేష్ఠుఁడైన ఈ యగ్ని దేవుఁడు నీకు సంపూర్ణమైన ఆయువు నొసఁగుఁగాక. నీ ప్రాణము అపమృత్యువుచే గ్రహించఁబడినను ఈ యగ్ని యొక్క అనుగ్రహము వలన మఱల నీ శరీరమునందు ప్రవేశించుఁగాక. నీ వ్యాధిని విశేషముగ నశింపఁ జేయుచున్నాను. పంచమానువాకమునందు చెప్పఁబడిన ఋక్కులలో ఇది ప్రథమ ఋక్కు.

2. ఋక్కు. ఆయుర్దా అగ్నే హవిషో జుషాణో ఘృతప్రతీకో ఘృతయోని

రేధి । ఘృతం పీత్వా మధు చారు గవ్యం పితేవ పుత్రమభి రక్షతాదిమమ్, ఇతి ॥

అర్థము: హే అగ్నే! = ఓ అగ్నీ! హవిషః జుషాణః = హవిస్సును సేవించుచున్నవాఁడవును, ఘృతప్రతీకః = ఉపక్రమమున ఘృతము కలవాఁడవును, ఘృతయోనిః = ఘృతమే జ్వాలోత్పత్తి కారణముగాఁ గలవాఁడవునగు, త్వమ్ = నీవు, ఆయుర్దాః = యజమానునకు ఆయువు నొసఁగువాఁడవు, ఏధి = కమ్ము. మధు = స్వాదుతమమును, చారు = నిర్మలమును, గవ్యమ్ = గో సంబంధియునగు, ఘృతమ్ = ఆజ్యమును, పీత్వా = త్రాగి, పితా పుత్రమివ = తండ్రి కుమారునివలె, ఇమమ్ = ఈ యజమానుని, అభి = అంతటను, రక్షతాత్ = రక్షించుము.

తాత్పర్యము: ఓ యగ్నీ! నీవు ఈ యజమానునకు ఆయువు నొసఁగుము. నీవు ఘృతమును సేవించుచున్నవాఁడవు. ఆహారాదులు ఘృతముచే హోమము చేయఁబడును కావున, హోమ కర్మ యొక్క ఆరంభమందు ఘృతము కలవాఁడవు. జ్వాలలు పుట్టుటకై ఘృతము నుపయోగింతురు కనుక, అవసానమువందును ఘృతము కలవాఁడవు. గో సంబంధియైన ఈ ఘృతమును త్రాగి తండ్రి పుత్రుని రక్షించు విధముగ ఈ

యజమానుని అంతటను రక్షించుము. ఈ నేయి స్వాదుతమమైనది. శోధింపఁబడుటచే నిర్మల మైనది. ఇది ద్వితీయ ఋక్కు.

3. ఋక్కు. ఇమ మగ్న ఆయుష్షే వర్చసే కృధి తిగ్మమోజో వరుణ సగ్ంశిశాధి ।

మాతేవాస్మా అదితే శర్మ యచ్ఛ విశ్వే దేవా జరదష్టి ర్యథాకసత్, ఇతి ॥

అర్థము: హే అగ్నే! = ఓ అగ్నీ!, ఇమమ్ = ఈ యజమానుని, ఆయుషే = ఆయువు కొఱకు, వర్చసే = బలము కొఱకు, కృధి = సమర్థునిగాఁ జేయుము. హే వరుణ! = ఓ వరుణ దేవా!, తిగ్మమ్ = తీక్ష్ణమైన, ఓజః = బలమును, (పునరపి = ఇంకను,) సంశిశాధి = నియమితము చేయుము. హే అదితే! = ఓ పృథివీ!, మాతేవ = తల్లివలె, అస్మై=ఈ యజమానుని కొఱకు, శర్మ=సుఖమును, యచ్ఛ = ఒసఁగుము. హే విశ్వే దేవాః! = ఓ విశ్వేదేవ దేవతలారా!, (అయమ్ = మా యీ యజమానుఁడు,) జరదష్టిః యథా అసత్ = ఆయుస్సంపూర్తి పర్యంతము వ్యాపించువానిగా, కృధి = చేయుము.

తాత్పర్యము: ఓ యగ్నీ! ఈ యజమానుని ఆయువునందును, బలమునందును సమర్థునిగాఁ జేయుము. ఓ వరుణ దేవా! తీక్ష్ణమైన బలమును ఇంకను నియమితము చేయుము. ఓ పృథివీ! తల్లివలె ఈ యజమానునకు సుఖము నొసఁగుము. ఓ విశ్వేదేవతలారా! మా యీ యజమానుఁడు జరాపర్యంతము (ఆయుస్సమాప్తి పర్యంతము) మరణము లేనివాడుగా ఉండునట్లు చేయుము. ఇది తృతీయ ఋక్కు.

4. ఋక్కు. అగ్న ఆయూగ్ంషి పవస ఆసువోర్జమిషం చ నః ।

ఆరే బాధస్వ దుచ్ఛునామ్, ఇతి ॥

అర్థము: హే అగ్నే! = ఓ అగ్నీ!, ఆయూంషి = (మా) జీవనములను, పవసే = వృద్ధినొందు విధముగ శోధించుము. ఊర్జమ్ = క్షీరాది రసమును, ఇషం చ = అన్నమును, ఆసువ = అభిముఖముగ ప్రేరణ చేయుము. దుచ్ఛునామ్ = ఉపద్రవమును, ఆరే = దూరమునందు, బాధస్వ = నశింపఁజేయుము.

తాత్పర్యము: ఓ యగ్నీ! మా జీవనములను వృద్ధి నొందువిధముగ శోధించుము. మాకు క్షీరాది రసమును, అన్నమును కల్పించుము. ఉపద్రవమును దూరమునందుఁ గొనిపోయి నశింపఁజేయుము. ఇది చతుర్థ ఋక్కు.

5. ఋక్కు. అగ్నే పవస్వ స్వపా అస్మే వర్చః సువీర్యమ్ । దధద్రయిం మయి

పోషమ్ (ం), ఇతి ॥

అర్థము: హే అగ్నే! = ఓ అగ్నీ!, స్వపాః = మంచి కర్మ గల, (త్వమ్ = నీవు,) అస్మే వర్చః = మా యొక్క బ్రహ్మవర్చసమును, సువీర్యమ్ = శోభన సామర్థ్యమును, పవస్వ = శోధించుము (వృద్ధి నొందించుము). రయిమ్ = ధనమును, పోషమ్ = పుష్టిని, మయి = నాయందు, దధత్ = స్థాపించుము.

తాత్పర్యము: ఓ యగ్నీ! మంచి కర్మ గల నీవు మా బ్రహ్మవర్చసమును, మంచి సామర్థ్యమును వృద్ధి నొందించుము. నా యందు ధనమును, పుష్టిని స్థాపించుము. నన్ను ధనవంతునిగాను, పుష్టి కలవానినిగాను చేయుమని అర్థము. ఇది పంచమ ఋక్కు.

6. ఋక్కు. అగ్నిర్ఋషిః పవమానః పాఞ్చజన్యః పురోహితః। తమీమహే
మహాగయమ్, ఇతి ॥

అర్థము: యః అగ్నిః = ఏ యగ్ని, ఋషిః = అతీంద్రియ జ్ఞానము కలవాఁడో, పవమానః = శోధన శీలుఁడో, పాఞ్చజన్యః = ఐదు వర్ణములందు పుట్టినవాడో పురోహితః = సర్వకర్మలందు పురోభాగమున ఉంచఁబడినవాఁడో, తమ్ = ఆ యగ్నిని, మహాగయమ్ = మహాగృహమునుగా, ఈమహే = పొందుచున్నాము.

తాత్పర్యము: ఈ అగ్ని అతీంద్రియ జ్ఞానవంతుఁడు. శోధన శీలుఁడు. (నిషాద వర్ణముతోఁ గూడ ఐదు అయిన) పంచవర్ణము లందును పుట్టినవాఁడు. సర్వకర్మలందు పురో భాగమునందు ఉంచఁబడినవాఁడు. ఇటువంటి గుణములు కల అగ్నిని మహాగృహమునుగా పొందుదుము. ఇది షష్ఠ ఋక్కు.

7. ఋక్కు. అగ్నే జాతాన్ప్రణుదా నః సపత్నా న్ప్రత్యజాతా ఞ్జాతవేదో
మదస్వ। అస్మే దీదిహి సుమనా అహేళఞ్ఛర్ధన్తే స్యామ త్రివరూథ ఉద్భౌ, ఇతి ॥

అర్థము: హే అగ్నే! = ఓ అగ్నీ!, నః = మాకు, జాతాన్ = పూర్వము ఉత్పన్నులైన, సపత్నాన్ = శత్రువులను, ప్రణుదా(ద) = ప్రకర్షముగ నశింపఁజేయుము. హే జాతవేదః! = ఓ అగ్నీ!, అజాతాన్ = ఇప్పటికి పుట్టనటువంటి, సపత్నాన్ = శత్రువులను, ప్రతినుదస్వ = పుట్టకుండునట్లు నిరాకరించుము. సుమనాః = మంచి (మమ్ము అనుగ్రహించునట్టి) మనస్సు కల నీవు, అహేళన్ = కోపించనివాఁడ వగుచు, త్రివరూపః = గ్రహ త్రయోపేతుఁడవును, ఉద్భౌ (ఉద్భిత్) = మేము అనుష్ఠింపఁదగిన కర్మకు ఉత్పాదకుఁడవు నగుచు, అస్మే (అస్మాన్) = మమ్ము, దీదిహి = ప్రకాశింపఁజేయుము.

తాత్పర్యము: ఓ అగ్నీ! మాకు ఇతః పూర్వము పుట్టిన శత్రువులను ప్రకర్షముగ నశింపఁజేయుము. ఇతః పూర్వము పుట్టని శత్రువులను ఇఁక పుట్టకుండునట్లు (ఉత్పత్తి ప్రతిబంధముచే) నిరాకరించుము. మమ్ము అనుగ్రహించు చిత్తము గల నీవు కోపించని వాఁడవగుచు, ప్రాగ్వంశము, సదస్సు, హవిర్ధానము అను మూఁడు గృహములు కలవాఁడవును, మేము అనుష్ఠింపఁదగిన కర్మలను ఉత్పత్తి చేయువాఁడ వగుచును మమ్ము ప్రకాశింపఁ జేయుము. ఇది సప్తమ ఋక్కు.

8. ఋక్కు. సహసా జాతాన్ప్రణుదా నః సపత్నా న్ప్రత్యజాతా ఞ్జాతవేదో
మదస్వ। అధి నో బ్రూహి సుమనస్యమానో వయగ్ం స్యామ ప్రణుదా
సః సపత్నాన్, ఇతి ॥

అర్థము: హే జాతవేదః! = ఓ అగ్నీ!, జాతాన్ = పూర్వము పుట్టిన, నః = మాయొక్క, సపత్నాన్ = శత్రువులను, సహసా = బలముచే, ప్రణుదా(ద) = ప్రకర్షముగ నశింపఁజేయుము. అజాతాన్ = ఇప్పటికి పుట్టనటువంటి, సపత్నాన్ = శత్రువులను, ప్రతినుదస్వ = పుట్టకుండునట్లు నిరాకరించుము. సుమనస్యమానః = సౌమనస్యమును పొందినవాఁడవై, నః = మమ్ము, అధి బ్రూహి = శత్రువులకంటె అధికులమగా చెప్పుము. వయమ్ = మేము, స్యామ = నీ యనుగ్రహము వలన అధికులము అగుదుము గాక. నః, సపత్నాన్, ప్రణుదా.

తాత్పర్యము: తాత్పర్యము పూర్వము వలెనే గ్రహించఁదగినది. ఇది అష్టమ ఋక్కు.

9. ఋక్కు. అగ్నే యో నోఽభిదాసతి సమానో యశ్చ నిష్ట్యః।
తాగ్ంస్త్వం పృత్సహజ్జహి వస్వస్మభ్యం మాభర, ఇతి ॥

అర్థము: హే అగ్నే!, యః జనః = ఏ శత్రుజనము, వృకః = తోఁడేలువంటిదియు, వారః = మా వ్యవహారములకు నివారకము నగుచు, నః = మమ్ము, అభి = అంతటను, జిఘాంసతి = చంపుటకు ఇచ్ఛయించఁగలదో, హే వృత్రహన్! = ఓ వైరిఘాతివైన అగ్నీ! తాన్ = ఆ శత్రుజనులను, త్వమ్ = నీవు, జహి = చంపుము. అస్మభ్యమ్ = మాకొఱకు, వసు = ధనమును, ఆభర = సంపాదించుము.

తాత్పర్యము: ఓ యగ్నీ! అరణ్య శ్వానము (తోఁడేలు) వలె మా వ్యవహారములకు ప్రతిబంధకు లగుచు మమ్ము హింసింపఁ బోవు శత్రువులను చంపుము. మాకు ధనమును సంపాదించుము. ఇది నవమ ఋక్కు.

10. ఋక్కు. అగ్నే యో నోఽభిదాసతి సమానో యశ్చ నిష్ట్యః।
తం వయగ్ం సమిధం కృత్వా తుభ్యమగ్నేఽపిదధ్మసి (ఽ), ఇతి ॥

అర్థము: హే అగ్నే! = ఓ అగ్నీ!, యః = ఏ ప్రబల శత్రువు, నః = మమ్ము, అభిధాసతి = హింసించుచున్నాఁడో, చ = మఱియు, యః సమానః = సమానుఁడైన ఏ శత్రువు, నిష్ట్యః = శత్రువుగా ఉంటున్నవాఁడై, అభిధాసతి = హింసించుచున్నాఁడో, వయమ్ = మేము, తమ్ = ఆ హింసకుని, సమిధమ్ = సమిధ సదృశునిగా, కృత్వా = చేసి, తుభ్యమ్ = నీ కొఱకు, అపిదధ్మసి = ఉంచుచున్నాము.

తాత్పర్యము: ఓ యగ్నీ! మమ్ము హింసించుచున్న మాకంటె ప్రబలుఁడైన శత్రువును, మాతో సమాన బలము కల శత్రువును కూడ సమిధ మాదిరిగాఁ జేసి నీ కొఱకు ఉంచుచున్నాను. ఇది దశమ ఋక్కు.

11. ఋక్కు. యో నః శపాద్ దశపతో యశ్చ నః శపతః శపాత్। ఉషాశ్చ తస్మై
నిమృక్చ సర్వం పాపగ్ం సమూహతామ్, ఇతి ॥

అర్థము: అశపతః = ఆక్షేపించవి (తిట్టని)వాఁడైన, యః = ఏ శత్రువు, నః = మమ్ము, శపాత్ = ఆక్షేపించు చున్నాఁడో, చ = మఱియు, శపతః = ఆక్షేపించుచున్న, యః = ఏ శత్రువు, నః = మమ్ము, శపాత్ = ప్రత్యధిక్షేపము చేయుచున్నాఁడో ఉషాశ్చ నిమ్రుక్చ = ఉదయాస్తమయ దేవతలు, లేదా- అహోరాత్ర దేవతలు, తస్మై = ఆ ఉభయవిధ శత్రువు కొరకు, సర్వం పాపమ్ = మా యొక్క సర్వ పాపమును, సమూహతామ్ = సంగత మగునట్లుగాఁ జేసి అతనియందే స్థాపించుఁగాక.

తాత్పర్యము: మమ్ము తిట్టనటువంటి శత్రువు మమ్ము తిట్టుచున్నను, తిట్టునట్టి శత్రువు ప్రత్యధిక్షేపము చేసినను ఉదయాస్తమయ దేవతలు కాని, అహోరాత్ర దేవతలు కాని మా పాపమును వానికి అంటునట్లుగాఁ జేసి వాని యందే స్థాపింతురు గాక. ఇది ఏకాదశ ఋక్కు.

12. ఋక్కు. యో నః సపత్నో యో రణో మర్తోఽభిదాసతి దేవాః।

ఇధ్మస్యేవ ప్రక్షాయతో మా తస్యోచ్ఛేషి కించన, ఇతి ॥

అర్థము: హే దేవాః! = ఓ దేవతలారా!, యః మర్తః = ఏ మనుష్యుఁడు, నః = మాకు, సపత్నః = శత్రువగుచు, (అనర్థం చిన్తయతి = అనర్థమును ఆలోచించుచున్నాఁడో,) యః = ఏ శత్రువు, రణః = మాతో యుద్ధము చేయు వాఁడగుచు, అభిదాసతి = సిగ్గు వఱచుచున్నాఁడో, తస్య = ఆ ఉభయ విధ శత్రువునకు సంబంధియైన, కించన = ధనాదికమును, ప్రక్షాయతః = ప్రకర్షముగ క్షీణించుచున్న (దహింపఁబడుచున్న), ఇధ్మస్యేవ = కాష్ఠమునకు వలె, మా ఉచ్ఛేషి = శేషించినదిగా చేయవద్దు. (సర్వమును నశింపఁజేయుఁడు.)

తాత్పర్యము: ఓ దేవతలారా! మాకు శత్రువగుచు అనర్థము నాలోచించు శత్రువుయొక్క ధనమును, మాతో యుద్ధము చేయువాఁడగుచు మాకు సిగ్గుకలిగించు వాని యొక్క ధనము కొంచెము కూడ శేషించకుండ తగులఁబెట్టఁ బడుచున్న కాష్ఠము యొక్క ఒక అంశము కూడ శేషించని విధముగ సర్వమును నశింపఁజేయుఁడు. ఇది ద్వాదశ ఋక్కు.

13. ఋక్కు. యో మాం ద్వేష్టి జాతవేదో యం చాహం ద్విష్మి యశ్చ మామ్।

సర్వాగ్ంస్తానగ్నే సందహ యాగ్ంశ్చాహం ద్విష్మి యే చ మామ్, ఇతి ॥

అర్థము: హే జాతవేదః! = ఓ అగ్నీ!, యః = ఏ శత్రువు, మామ్ = నన్ను, ద్వేష్టి = (ప్రత్యక్షముగ) ద్వేషించు చున్నాఁడో, చ = మఱియు, యమ్ = ఏ శత్రువును, అహమ్ = నేను, ద్విష్మి = (ప్రత్యక్షముగ) ద్వేషించుచున్నానో, చ = మఱియు, యః = ఏ శత్రువు, మామ్ = నన్ను, ద్వేష్టి = (పరోక్షముగ) ద్వేషించు చున్నాఁడో, (చ = మఱియు, యమ్ = ఏ శత్రువును, అహమ్ = నేను, ద్విష్మి = పరోక్షముగ ద్వేషించుచున్నానో, చ = మఱియు, అహమ్ = నేను, యాన్ = ఆ శత్రువుల మూలమున శత్రువులైన ఎవరిని, ద్విష్మి = ద్వేషించుచున్నానో, చ = మఱియు, యే = పరంపరచే శత్రువులైన ఏ శత్రువులు, మామ్ = నన్ను, ద్విషన్తి

= ద్వేషించుచున్నారో, హే అగ్నే! = ఓ అగ్నీ!, తాన్ సర్వాన్ = ఆ చతుర్విధ శత్రువులను, సందహ = బాగుగ భస్మము చేయుము.

తాత్పర్యము: ద్వేషము ప్రత్యక్షము పరోక్షము అను భేదముచే రెండు విధములుగా నున్నది. పరోక్ష ద్వేషమును సూచించుటకై "యశ్చ మామ్" అని పునరుక్తి చేయఁబడినది. ఈ విధముగ ప్రత్యక్షమైన ఉభయ కర్తృక ద్వేషము, పరోక్షమైన ఉభయ కర్తృక ద్వేషము ఉదాహృతము లైనవి. ఓ అగ్నీ! ఈ విధముగ ప్రత్యక్ష ద్వేష్య ద్వేష్టులైన ఉభయులను, పరోక్ష ద్వేష్య ద్వేష్టులైన ఉభయులను బాగుగ భస్మము చేయుము. ఓ యగ్నీ! మఱియు ఈ ముఖ్యులైన ద్వేష్య ద్వేష్టుల ద్వారా ద్వేష్య ద్వేష్టులైన ఇతర శత్రువులను కూడ బాగుగ భస్మము చేయుము. ఇది త్రయోదశ ఋక్కు.

14. ఋక్కు. యో అస్మభ్యమ రాతీయాద్యశ్చ నో ద్వేషతే జనః।

నిన్దాద్యో అస్మాన్దిప్సాచ్చ సర్వాగ్ంస్తా న్దహ్మషా కురు, ఇతి ॥

అర్థము: యః = ఎవఁడు, అస్మభ్యమ్ = మా కొఱకు, అరాతీయాత్ = అరాతిత్వము నిచ్ఛయించుచున్నాఁడో, చ = మఱియు, యః జనః = ఏ జనుఁడు, నః = మమ్ము, ద్వేషతే = ద్వేషించుచున్నాఁడో, యః = ఎవఁడు, అస్మాన్ = మమ్ము, నిన్దాత్ = నిందించుచున్నాఁడో, యశ్చ = ఓ ఇతరుఁడు కూడ, అస్మాన్ = మమ్ము, దిప్సాత్ = హింసించుట కిచ్ఛయించుచున్నాఁడో, తాన్ సర్వాన్ = వారి నందఱిని, మష్మషా కురు = చూర్ణముగాఁ జేసి భస్మము చేయుము.

తాత్పర్యము: శత్రువులు అరాతులు, ద్వేషులు, నిందకులు, హింసకులు అను భేదము నాలుగు విధములుగ ఉన్నారు. ఒకనికి ఈయఁదగినదిగా ప్రాప్తమైన ధనమును ఈయనివాఁడు అరాతి యనఁబడును. కార్య విఘాతమును చేయువాఁడు ద్వేషి యనఁబడును. వాగ్దౌర్జన్యమును మాత్రము చేయువాఁడు నిందకుఁ డనఁబడును. హంతుకాముఁడు (హింసకుఁడు), నాల్గవవాఁడు. ఓ యగ్నీ! మా విషయమున ఈ నాలుగు విధముల ప్రవర్తించు శత్రువుల నందఱిని చూర్ణముగాఁ జేసి భస్మము చేయుము. చూర్ణన భస్మీకరణము/ వలన శబ్దమునకు 'మష్మష' అనువది అనుకరణము. ఇది చతుర్దశ ఋక్కు.

15. ఋక్కు. సగ్ంశితం మే బ్రహ్మ సగ్ంశితం వీర్యం। బలమ్।

సగ్ంశితం క్షత్రం మే జిష్ణు యస్యాహమస్మి పురోహితః, ఇతి ॥

అర్థము: మే = నా యొక్క, బ్రహ్మ = బ్రాహ్మణ్యము, సంశితమ్ = బాగుగ తీక్ష్ణమైనదిగాఁ జేయఁబడినది. వీర్యమ్ = ఇంద్రియ శక్తి, బలమ్ = శరీర దర్పము (అను ఈ ఉభయము), సంశితమ్ = బాగుగ స్వకార్య

క్షమముగాఁ జేయఁబడినది. యస్య = ఏ రాజానకు, అహమ్ = నేను, పురోహితః = పురోహితుఁడనుగా, అస్మి = ఉంటున్నానో, మే = నాదియైన, క్షత్రమ్ = ఆ క్షాత్రము, జిష్ణు = జయించు శీలము కలదిగా, సంశితమ్ = బాగుగ తీక్ష్ణమైనది, (అస్తు = అగుఁగాక).

తాత్పర్యము: నా బ్రాహ్మణ్యము బాగుగ తీక్ష్ణముగఁ జేయఁబడినది (శాస్త్రీయ మార్గమునఁ జేయఁబడినది). ఆ విధముగ ఇంద్రియ శక్తి, శరీర దర్పము అను ఉభయము బాగుగ స్వకార్య క్షమముగఁ జేయఁబడినది. నేను పురోహితుఁడనుగా ఉంటున్న రాజు యొక్క క్షత్రియ ధర్మము జయించు శీలము కలదగుఁగాక. ఇది పంచదశ ఋక్కు.

16. ఋక్కు. ఉదేషాం బాహూ ఽతిరముద్వర్చో అథో బలమ్ ।

క్షిణోమి బ్రహ్మణామిత్రా నున్నయామి స్వాగ్ం? అహమ్, ఇతి ॥

ఆర్థము: ఏషామ్ = ఈ రాజబ్రాహ్మణాదులలో, బాహూ = ఒక్కొక్కనియొక్క బాహువులను, ఉదతిరమ్ = ఉత్కర్షముగ వృద్ధి నొందించితిని. వర్చః = కాంతిని, ఉదతిరమ్. అథో = మఱియు, బలమ్ = శరీర శక్తిని, ఉదతిరమ్. బ్రహ్మణా = మంత్ర సామర్థ్యము చేత, అమిత్రాన్ = శత్రువులను, క్షిణోమి = క్షీణులనుగాఁ జేయుచున్నాను. స్వాన్ = స్వకీయులను, అహమ్ = నేను, ఉన్నయామి = ఉత్కర్షమును పొందించుచున్నాను.

తాత్పర్యము: లోకమునందు జనులు ఇతరుని కంటె అధికునిగా ఉన్నవానినిఁ గూర్చి 'వీఁడుతన చేతిని అందఱికంటె పై చేతినిగా చేయుచున్నాఁడు' అని అనుచుందురు. ఆ విధముగనే ఈ రాజ బ్రాహ్మణాదులలో ఒక్కొక్కరి చేతులను పై చేతులనుగా చేసితిని. కాంతిని, శరీర శక్తినిఁ గూడ ఉత్కర్షముగ చేసినాను. మంత్ర సామర్థ్యముచే శత్రువులను క్షీణులనుగాఁ జేయుచున్నాను. ఆత్మీయులను నేను ఉత్కర్షవంతులనుగాఁ జేయుచున్నాను. ఇది షోడశ ఋక్కు.

17. ఋక్కు. పునర్మనః పునరాయుర్మ ఆగాత్పునశ్చక్షుః పునః శ్రోత్రం మ

ఆగాత్పునః ప్రాణః పునరాకూతం మ ఆగాత్పునశ్చిత్తం పునరాధీతం మ

ఆగాత్ । వైశ్వానరో మేఽదబ్ధ స్తనూపా అబాధతాం దురితాని విశ్వా (౩), ఇతి ॥

పోషం దధ్మసి పురోహిత శ్చత్వారి చ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ద్వితీయ ప్రపాఠకే పఞ్చమోఽనువాకః ॥ ౫ ॥

ఆర్థము: (అనేన = ఈ హోమ కర్మచే,) మే = నా యొక్క, మనః = మనస్సు, పునః = మఱల, అస్మిన్ ఆగాత్ = ఈ శరీరమునందు వచ్చుఁగాక. ఆయుః = ఆయువు, పునః, ఆగాత్. చక్షుః = చక్షుస్సు, పునః, ఆగాత్. శ్రోత్రమ్ = శ్రోత్రము, పునః, ఆగాత్. మే, ప్రాణః = ప్రాణము, పునః, ఆగాత్. మే, ఆకూతమ్ = సంకల్పితమైన కార్యము, పునః, ఆగాత్. మే, చిత్తమ్ = మనోజన్యమైన జ్ఞానము, పునః, ఆగాత్. మే, ఆధీతమ్ = సాకల్యముగ పఠించఁబడిన వేదము, పునః, ఆగాత్. అదబ్ధః = ఎవనిచేతను హింసితుఁడు కానివాఁడును, తనూపాః = నా శరీరమును పాలించువాఁడునగు, వైశ్వానరః = వైశ్వానరాగ్ని, మే = నా యొక్క, విశ్వా(ని) దురితాని = సర్వ పాపములను, అవబాధతామ్ = విశేషముగ నశింపఁజేయుఁగాక.

తాత్పర్యము: పాపముచేత మనః ప్రాణాదులకు అపక్షయము సంభవించును. ఈ హోమ కర్మచే పాపము నశించును కావున, ఆ మనః ప్రాణాదులు నా యీ శరీరమునందు మఱల ప్రవేశించుఁగాక. ఎవరి చేతను హింసింపఁబడనివాఁడును, మదీయ శరీర పాలకుఁడునగు వైశ్వానరాగ్ని నా సమస్త పాపములను విశేషముగ నశింపఁజేయుఁగాక. ఇది సప్తదశ ఋక్కు.

పంచమానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ద్వితీయప్రపాఠకే షష్ఠోఽనువాకః ।

1. ఋక్కు. వైశ్వానరాయ ప్రతివేదయామో యదీన్నఋణగ్ం సంగరో దేవతాసు ।

న ఏతాన్పాశా ప్రముచ ప్రముక్తం స నో ముఞ్చాతు దురితా దవద్యాత్, ఇతి ॥

అర్థము: యదీత్ ఋణమ్ = ప్రసిద్ధమైన యే ఋణము, దేవతాసు = ఋషి దేవ పితృదేవతలందు, సంగరః = ప్రతిజ్ఞా రూప స్తుతిచే సంపాదించఁబడినదో, తత్ = ఆ త్రివిధ ఋణమును, వైశ్వానరాయ = వైశ్వానరాగ్ని కొఱకు, ప్రతివేదయామః = విజ్ఞాపించుకొనుచున్నాము. సః = ఆ వైశ్వానరాగ్ని, ఏతాన్ పాశాన్ = ఈ ఋణత్రయ రూపములైన పాశములను, ప్రముచన్ (ప్రమోక్తుమ్) = విడుచుటకై, ప్రవేద = ప్రకర్షముగ తెలిసికొనుచున్నాఁడు. సః = ఆ అభిజ్ఞుఁడైన వైశ్వానరాగ్ని, నః = మమ్ము, దురితాత్ = పరలోక విరోధియైన పాపమునుండి, అవద్యాత్ = ఇహలోకమునందలి నిందనుండియు, ముఞ్చా(ఞ్చ)తు = ముక్తులనుగాఁ జేయుఁగాక.

తాత్పర్యము: మానవుఁడు "త్రిభిర్ఋణవా జాయతే బ్రహ్మచర్యేణ ఋషిభ్యో యజ్ఞేన దేవేభ్యః ప్రజయా పితృభ్యః" = 'మూఁడు ఋణములతో పుట్టుచున్నాఁడు. బ్రహ్మచర్యముచే ఋషుల ఋణమును, యజ్ఞముచే దేవతల ఋణమును, సంతానముచే పితృదేవతల ఋణమును తీర్చుకొనవలె'నని శ్రుతి చెప్పుచున్నది. ఈ ప్రతిజ్ఞాతమైన ఋణమును మాకు స్వామియైన వైశ్వానరాగ్నికి విన్నవించుకొనుచున్నాము. ఆ వైశ్వానరాగ్ని ఈ ఋణత్రయ రూపములైన పాశముల విడుపును ప్రకర్షముగ తెలిసికొనుచున్నాఁడు. ఆ వైశ్వానరాగ్ని మమ్ము పరలోక విరోధియైన పాపమునుండి, ఇహలోకమునందలి నిందనుండియు ముక్తులను చేయుఁగాక. ఈ షష్ఠానువాకమునందు చెప్పఁబడుచున్న కూష్మాండ హోమాంగములైన ఋక్కులలో ఇది ప్రథమ ఋక్కు.

దేవతా శబ్దము ఋషులకు పితృదేవతలకు ఉపలక్షకము. సంగర శబ్దము ప్రతిజ్ఞావాచకము.

2. ఋక్కు. వైశ్వానరః పవయాన్నః పవిత్రై ర్యత్సంగర మభిధావామ్యా

శామ్ । అనాజాన న్మనసా యాచమానో యదత్రైనో అవ తత్సువామి, ఇతి ॥

అర్థము: వైశ్వానరః = వైశ్వానర దేవుఁడు, నః = మమ్ము, పవిత్రైః = శుద్ధిహేతువులైన హోమాదులచే, పవయాత్ = శోధించుఁగాక. యత్ = ఏ శోధనముచే, సంగరమ్ = శ్రుత్యుక్తమైన ఋణత్రయ రూప ప్రతిజ్ఞను, ఆశామ్ = ప్రత్యర్పణీయముగ కోరఁదగిన దానివిగా, అభిధావామి = అభిముఖముగ పొందుచున్నాను. (అటువంటి శోధనము చేయుఁగాక యని అర్థము.) అనాజానన్ = ఋణ నిర్మోచనోపాయములను తెలియనివాఁడనై, మనసా = మనస్సుచేత, యాచమానః = ఋణ రహితుఁడ నగుదును గాక యని ప్రార్థించుచున్నవాఁడను,

(అస్మి = అగుచున్నాను). అత్ర = ఈ ఉపాయమును తెలియకపోవుటయందు, యత్ ఏనః = ఏ పాపము, (అస్తి = కలదో,) తత్ = ఆ పాపమును, అవసువామి = వైశ్వానర ప్రసాదముచే నశింపఁజేయుచున్నాను.

తాత్పర్యము: వైశ్వానర దేవుఁడు మమ్ము పవిత్రములైన (శుద్ధిహేతువులైన) హోమకర్మలచే శోధించుఁగాక. ఆ శోధనముచే శ్రుత్యుక్తమైన ఋణ త్రయ రూప ప్రతిజ్ఞను నేను గూడ తిరిగి అర్పించఁదగినదిగా శీఘ్రముగ అభిముఖముగ పొందుచున్నాను. ఋణ నిర్మోచనోపాయముల నన్నించిని గూడ తెలియనివాఁడనై మనస్సుచే ఋణ విహీనుఁడ నగుదును గాక యని ప్రార్థించుచున్నాను. ఈ ఉపాయములను తెలిసికొన లేకపోవుట యందుఁ గల పాపమును వైశ్వానరాగ్ని యొక్క అనుగ్రహముచే నశింపఁజేయుచున్నాను. ఇది ద్వితీయ ఋక్కు.

3. ఋక్కు. అమీ యే సుభగే దివి విచృతౌ నామ తారకే ।

ప్రేహామృతస్య యచ్ఛతా మేతద్బద్ధక మోచనమ్, ఇతి ॥

అర్థము: దివి = ఆకాశమునందు, విచృతౌ నామ = విచృత్ అను పేరు కల, తారకే = రెండు నక్షత్రములు, సుభగే = సౌభాగ్య యుక్తములై, అమీ (అమూ) = ప్రత్యక్షములై, యే = ఏవి, (విద్యేతే = ఉంటున్నవో,) తే = ఆ రెండు నక్షత్రములు, ఇహ = ఈ కర్మయందు, అమృతస్య (కర్మణి షష్ఠీ) = ఋణాపాకరణ రూప సుఖమును, ప్రయచ్ఛతామ్ = ఒసఁగుఁగాక. ఏతత్ = ఈ తారకలచే నొసఁగఁబడిన సుఖము, బద్ధక మోచనమ్ = ఋణత్రయ బద్ధుఁడనైన నాకు మోచన సాధనము.

తాత్పర్యము: ఆకాశమునందు విచృత్ అను పేరు గల రెండు తారకలు కలవు. ఇవి లోకమునందు మఘా శబ్దముచే వ్యవహరించఁబడుచు మనచే ప్రత్యక్షముగఁ జూడఁబడుచున్నవి. ఇవి సౌభాగ్యవంతములు. ఈ రెండు తారకలు ఈ కర్మయందు ఋణత్రయ బద్ధుఁడనైన నాకు ఋణాపాకరణ రూప సుఖము నొసఁగుఁ గాక. పితృదేవతాకలైన ఈ రెండు తారకలచే నామవృత్త్యాదులు ప్రకాశింపఁబడుటచే ఆ ఋణత్రయము నుండి విముక్తుఁడ నగుచున్నానని భావము. ఇది తృతీయ ఋక్కు.

4. ఋక్కు. విజిహీర్ష్వ లోకాన్కృధి బన్ధాన్మృక్షీష్ట బద్ధకమ్ ।

యోనేరివ ప్రచ్యుతో గర్భ: సర్వాన్పథో అనుష్వ, ఇతి ॥

అర్థము: (హే అధమర్ణ! = ఓ అధమర్ణుఁడా!,) విజిహీర్ష్వ = విహరింప నిచ్ఛయించుము. లోకాన్ కృధి = పుణ్యకర్మానుష్ఠానముచే ఉత్తమ లోకములను సంపాదించుము. బద్ధకమ్ = ఋణ బద్ధమైన ఆత్మను (నిన్ను), బన్ధాత్ = ఋణత్రయ బంధమునుండి, యోనేః = యోనినుండి, ప్రచ్యుతః = బహిః పతితమైన, గర్భః ఇవ = గర్భమువలె, ముక్షీష్ట = ముక్తునిగాఁ జేయుము. (తాదృశ: త్వమ్ = ఋణ త్రయమునుండి ముక్తుఁడవైన అటువంటి నీవు,) సర్వాన్ పథః = సర్వ పుణ్యలోక మార్గములను, అనుష్వ = సేవించుము. (విజిహీర్ష్వ విజిహీర్ష్మ అని పాఠాంతరము. అధమర్ణ: = ఋణమును తీసికొనినవాఁడు.)

తాత్పర్యము: మంత్రద్రష్టయైన ఒకానొక ఋషి అఘమర్షనితో ఈ విధముగ చెప్పుచున్నాఁడు. ఓ అఘమర్షా! విహరించుటకు ఇచ్ఛయించుము. పుణ్యకర్మామ్నానముచే ఉత్తమ లోకములను సంపాదించుము. కుత్సితమైన ఋణముచే బంధించఁబడిన ఆత్మను ఋణత్రయ రూప బంధమునుండి ఉదర మధ్యమందు సర్వావయవ సంకోచముచే నిర్బధ్యమైన గర్భము బహిఃప్రదేశమునందు వడిన విధముగ ముక్తునిఁ జేయుము. ఆ ఋణ త్రయము నుండి విముక్తుఁడవైన నీవు పుణ్యలోక మార్గముల నన్నింటిని సేవించుము. విహారము = పారతంత్ర్య రాహిత్యముచే సుఖ సంచారము. గర్భము = కడుపులోని బిడ్డ. ఇది చతుర్థ ఋక్కు.

5. ఋక్కు. స ప్రజాన ప్రతిగృభ్ణీత విద్వాన్ప్రజాపతిః ప్రథమజా ఋతస్య।

అస్మాభిర్దత్తం జరసః పరస్తాదచ్ఛిన్నం తన్తు మనుసంచరేమ (ం), ఇతి ॥

అర్థము: ఋతస్య = సత్య స్వరూప పరబ్రహ్మకు, ప్రథమజాః = ప్రథమ పుత్రుఁడును, విద్వాన్ = సర్వార్థ సాధనములను తెలిసినవాఁడునగు, సః ప్రజాపతిః = ఆ ప్రజాపతి, ప్రజానన్ = మా ప్రార్థనను ప్రకర్షముగ నిరూపించుచు, అస్మాభిః = మాచే, దత్తమ్ = ఈయఁబడిన హవిస్సును, ప్రతిగృభ్ణీత (గృహ్ణీత) = స్వీకరించుఁగాక. జరసః పరస్తాత్ = వయోహాని కనంతరము, అచ్ఛిన్నమ్ = విచ్ఛేద రహితమైన, తన్తుమ్ = పుత్ర పౌత్రాది సంతానమును, అనుసంచరేమ = అనుసరించి బాగుగ సంచరింతును.

తాత్పర్యము: ప్రజాపతి మా ప్రార్థనను నిరూపించుచు మే మొసఁగిన హవిస్సును స్వీకరించుఁగాక. అతఁడు పరబ్రహ్మకు ప్రథమ పుత్రుఁడు. సర్వార్థ సాధనములను తెలిసినవాఁడు. ఆ ప్రజాపతియొక్క అనుగ్రహముచే వయోహాని కనంతరము విచ్ఛిన్నము కాని పుత్ర పౌత్రాది సంతానమును అనుక్రమముగ ప్రవేశించి ఋణ విముక్తులమై స్వేచ్ఛగా సంచరింతుము. ఇది పంచమ ఋక్కు.

6. ఋక్కు. తతం తన్తుమన్వేకే అనుసంచరన్తి యేషాం దత్తం పిత్ర్య మాయన

వత్ । అబన్ధ్వేకే దదతః ప్రయచ్ఛాద్దాతుం చేచ్ఛక్నవాన్న స్వర్గ ఏషామ్, ఇతి ॥

అర్థము: యేషామ్ = ఏ పురుషులకు, ఆయనవత్ = యథాశాస్త్రముగ, పిత్ర్యమ్ = పితృసంబంధియైన ఋణము, దత్తమ్ = ఈయఁబడినదో, (తాదృశాః) ఏకే = అటువంటి కొందఱు, తతం తన్తుమ్ = పుత్ర పౌత్ర రూపమున విస్తీర్ణమైన సంతానమును, అనుసంచరన్తి = అనుసరించి పుణ్యలోకములను పొందుచున్నారు. ఏకే = కొందఱు పురుషులు, అబంధు = పుత్ర పౌత్రాది బంధు రహితు లగుచు, దదతః = ఋణము నొసఁగిన ఉత్తమర్ణునకు (ఋణదాతకు), ప్రయచ్ఛాత్ = తీసికొనిన ఋణమును (ధనమును) తిరిగి యిచ్చుచున్నారు. తే = వారు, దాతుమ్ = ఇచ్చుటకై, శక్నవాన్ (శక్తవన్తః) చేత్ = సమర్థులైనచో, ఏషామ్ = వీరికి, సః స్వర్గః = ఆ స్వర్గము, భవత్యేవ = తప్పక ఉంటున్నది.

తాత్పర్యము: ఋణత్రయము నొసఁగిన కొందఱు పురుషులు పుత్ర పౌత్రాది విస్తీర్ణమైన సంతానము ననుసరించి అనుక్రమముగ పుణ్యలోకములను పొందుచున్నారు. అనఁగా పుత్రరూపమున ఇహలోకమునందు పుణ్యకర్మలను చేయుచు ఉంటున్నారు. పితృరూపమున లోకాంతరములందు సంచరించుచున్నారని యర్థము. పుత పౌత్రాది బంధువులు లేని మఱికొందఱు పిత్ర్యమైన ఋణమును పోఁగొట్టుకొనుట కళక్తులైనను ఋణము నిచ్చిన ఉత్తమర్ణునకు ఆ ఋణ ధనమును తిరిగి యిచ్చుచున్నారు. అటువంటి పురుషులు ఆ ఋణధనమును తిరిగి యిచ్చుటకు సమర్థు లైనచో ఆ పురుషులకు ఆ స్వర్గము తప్పక ఉండును. పుత్రోత్పత్తి దైవాధీనమైనను తాము ఋణముగ తీసికొనిన ధనము ప్రత్యర్పణీయమని అర్థము. ఇది షష్ఠ ఋక్కు. ఆయనమ్ = ఆగమః శాస్త్రమ్. తదస్యాస్తీతి ఆయనవత్ = యథాశాస్త్రమ్.

7. ఋక్కు. ఆరభేథా మనుసగ్ంరభేథాగ్ం సమానం పన్థా మవథో ఘృతేన।

యద్వాం పూర్తం పరివిష్టం యదగ్నౌ తస్మై గోత్రాయేహ జాయాపతీ

సగ్ంరభేథామ్, ఇతి ॥

అర్థము: హే జాయాపతీ! = ఓ జాయాపతులారా!, ఇహ = ఈ జన్మమందు, ఘృతేన = ఆజ్యముతో, ఆరభేథామ్ = కర్మను ఆరంభించుఁడు. అనుసంరభేథామ్ = పరస్పరము అనుకూలురై వియోగము చెందనివారు కండు. సమానం పన్థామ్ = ఉభయులకు సాధారణమైన పుణ్యలోక మార్గమును అవథో = రక్షించుఁడు. వామ్ = మీ యొక్క, యత్ పూర్తమ్ = పితరుల కీయఁబడిన అన్నాదికము ఏది కలదో, యత్ = ఏ హవిస్సు అగ్నౌ = అగ్నియందు, పరివిష్టమ్ = అంతటను పొందించఁబడినదో, తస్మై = అది అవిచ్ఛేదనము చేయుటకై, సంరభేథామ్ = త్వరపడుఁడు. తచ్చ = ఆ అనుష్ఠానము గోత్రాయ = గోత్రోద్భవులైన అందఱి కొఱకు, ఉపయుజ్యతే = ఉపయోగపడుచున్నది.

తాత్పర్యము: కర్మాధికారులైన ఓ దంపతులారా! ఈ జన్మమందు ఆజ్యద్రవ్యముతో కర్మారంభమును చేయుఁడు. పరస్పర మనుకూలురై యుండుఁడు. ఒకప్పుడును వియోగమును చెందకుఁడు, ఉభయులకు సాధారణమైన పుణ్యలోక మార్గమును రక్షించుఁడు. మీరు పితృదేవతల కొసఁగిన అన్నాదికము, అగ్నియందు హోమము చేసిన హవిస్సు, ఈ సమస్తము విచ్ఛిన్నము కాకుండుటకై త్వరపడుఁడు. ఊరక ఉండవద్దు. ఈ అనుష్ఠానము గోత్రోద్భవుల కందఱికు ఉపయుక్త మైనది. ఇది సప్తమ ఋక్కు.

8. ఋక్కు. యదన్తరిక్షం పృథివీముత ద్యాం యన్మాతరం పితరం వా జిగ్ంహి

సిమ। అగ్నిర్మా తస్మాదేనసో గార్హపత్య ఉన్నే నేషద్దురితా యాని చకృమ, ఇతి ॥

అర్థము: (వయమ్ = మేము), అన్తరిక్షమ్ = అంతరిక్షమును, పృథివీమ్ = పృథివిని, ఉత = మఱియు, ద్యామ్ = దివిని, జిహింసిమ ఇతి యత్ = హింసించితిమనెడి ఏ పాపము కలదో, మాతరమ్ = తల్లిని, వా = లేదా,

పితరమ్ = తండ్రిని, జిహింసిమ ఇతి యత్ = హింసించితిమనెడి ఏ పాపము కలదో, తస్మాత్ ఏనసః = ఆ సమస్త పాపమునుండి, నః = మమ్ము, గార్హపత్యః అగ్నిః = గార్హపత్యాగ్ని, ఉన్నేషత్ = ఉద్ధరించుఁగాక. యాని దురితా(ని) = ఏ యితర పాపములను, చక్రమ = చేసితిమో, (తేభ్యోఽపి = ఆ పాపముల నుండియు) ఉన్నేషత్ = ఉద్ధరించుఁగాక.

తాత్పర్యము: మేము పృథివ్యంతరిక్ష ద్యులోకములను హింసించుటవలనఁ గలుగునట్టి పాపమునుండియు, తల్లిదండ్రులను హింసించుట వలనఁ గలుగునట్టి పాపము నుండియుగార్హపత్యాగ్ని మమ్ము ఉద్ధరించుఁగాక. ఇంకను మేము చేసిన ఇతర పాపముల నుండియు మమ్ము ఉద్ధరించుఁగాక. లోకత్రయమునం దుండునట్టి ప్రాణులకు చేసిన అపకారమే హింసయని అర్థము. ఇది అష్టమ ఋక్కు.

9. ఋక్కు. భూమిర్మాతాఽదితిర్నో జనిత్రం భ్రాతాఽన్తరిక్ష మభిశస్త ఏనః ।

ద్యౌర్నః పితా పితృయాచ్ఛం భవాసి జామి మిత్వా మా వివిత్సి లోకాత్, ఇతి ॥

అర్థము: భూమిః = భూమి, నః = మాకు, మాతా = సర్వ లోక నిర్మాత్రి. అదితిః = పృథివ్యభిమానియైన దేవి, నః = మాకు, జనిత్రమ్ = జనయిత్రి. అన్తరిక్షమ్ = అంతరిక్షము, నః = మాకు, భ్రాతా = భ్రాతృ స్థానీయము. ఏనః = మేము చేసిన పాపము, నః = మాకు, అభిశస్తః = శత్రు స్థానీయము. ద్యౌః = దివి, నః = మాకు, పితా = పితృ స్థానీయము. (హే యజమాన! = ఓ యజమానుఁడా!, త్వమ్ = నీవు,) పితృయాత్ = పితృత్వము నిచ్ఛయించుచు, శమ్ = సుఖమును, భవాసి = పొందుచున్నావు. జామి = అలస్యముగ, మిత్వా = (పుత్రోత్పత్తి రహితుఁడవే యగుచు) మరణించి, లోకాత్ (లోకమ్) = ఋణత్రయ రహితులకు యోగ్యమైన లోకమును, మా వివిత్సి = నిశ్చయముగ పొందలేవు.

తాత్పర్యము: అచేతనమైన భూమి నివాసాధికరణ యుండునది. తదభిమానినియగు దేవత అదితి మాకు జనయిత్రి. అంతరిక్షము మాకు భ్రాతృ స్థానీయము. మేము చేసిన పాపము మాకు శత్రు స్థానీయము. దివి మాకు పితృ స్థానీయము. ఈ సర్వసాధారణమైన ఈ బంధువర్గము పరమేశ్వరునిచే సంపాదించఁబడినది. ఓ యజమానుఁడా! ఆ విధముగ బంధువర్గ సంపాదనమునకై పితృత్వమును కోరుచు సుఖమును పొందుచున్నావు. ఐహికాముష్మిక సుఖము సిద్ధించుటకై పుత్రులను సంపాదించుమని యర్థము. ఆలస్యముగ పుత్రోత్పత్తి రహితుఁడవై మరణించి ఋణత్రయ రహితులకు యోగ్యమైన లోకమున నిశ్చయముగ పొందలేవు. ఇది నవమ ఋక్కు.

10. ఋక్కు. యత్ర సుహార్దః సుకృతో మదన్తే విహాయ రోగం తన్వాఽగ్ం స్వాం

యామ్ । అశ్లోణాఙ్గై రహ్లతాః స్వర్గే తత్ర పశ్యేమ పితరం చ పుత్రమ్, ఇతి ॥

అర్థము: యత్ర = ఏ పుణ్యలోకమునందు, (స్థితాః = ఉన్నవారు,) సుహార్దః = శోభన హృదయోపేతులును, సుకృతః = పుణ్యకర్ములునై, స్వాయాం తన్వామ్ = స్వీయ శరీరమునందు, రోగమ్ = రోగమును, విహాయ = పరిత్యజించి, మదన్తే = సంతోషించుచున్నారో, అశ్లోణాఙ్గైః = రోగ విశేష రహితములైన అంగములతో, (యుక్తాః = కూడినవారమును,) అహ్లతాః = కౌటిల్య రహితులమునైన, (సర్వే వయమ్ = మే మందఱము,) తత్ర = ఆ స్వర్గమునందు, (స్థిత్వా = ఉండి,) పితరమ్ = తండ్రిని, పుత్రం చ = పుత్రుని, పశ్యేమ = చూచెదము.

తాత్పర్యము: సహృదయులు, పుణ్యకర్ములునైన వారు తమ శరీరములను రోగ రహితములనుగాఁ జేసికొని ఏ పుణ్యలోకమునందు ఉండి సంతోషించుచున్నారో, మేము అందరము రోగ రహితములైన అంగములతోఁ గూడిన వారమును, ఎవనిచేతను వంచింపఁబడనివారమునై ఆ స్వర్గమునందు ఉండి తండ్రిని పుత్రుని చూచెదము. అటువంటి జన్మము కలుగుఁగాక యని యర్థము. ఇది దశమ ఋక్కు.

11. ఋక్కు. యదన్న మద్మ్యనృతేన దేవా దాస్య న్నదాస్యన్నుత వాఽకరిష్యన్ ।

యద్దేవానాం చక్షుష్యాగో అస్తి యదేవ కించ ప్రతిజగ్రాహ మగ్నిర్మా

తస్మాదనృణం కృణోతు, ఇతి ॥

అర్థము: హే దేవాః! = ఓ దేవతలారా!, అహమ్ = నేను, దాస్యన్ ఇతి వా = ఈయఁగలవాడను కాని, అదాస్యన్ ఇతి వా = ఈయలేని వాడను కాని, అనృతేన = తిరిగి ఈయఁగలనను తాత్కాలికమైన అసత్యవాక్యముచేత, (ధనమ్ ఆదాయ = ధనమును తీసికొని), యత్ అన్నమ్ = ఏ అన్నమును తినుచున్నానో, ఉత వా = లేదా, యదేవ కించ = పరికీయమైన కొంచెము కార్యమును దేనినైనను చేయుదునని, ఉక్త్వా = చెప్పి, అకరిష్యన్ = ఆ కార్యమును చేయనివాఁడనగుచు, (ధనమ్ ఆదాయ = ధనమును తీసికొని,) యదన్నమ్ = ఏ అన్నమును తినుచున్నానో, దేవానాం చక్షుషి = దేవతల దృష్టి విషయమున, ఆగః యత్ అస్తి = నేను చేసిన పాపము ఏది కలదో, యదేవ కించ ప్రతిజగ్రాహమ్ = ఏది యేని గ్రహించరాని ధనమును స్వీకరించితినో, తస్మాత్ = ఆ సమస్త పాపమునుండి, అగ్నిః = అగ్ని మా = నన్ను, అనృణమ్ = ఋణ రహితునిగా, కృణోతు = చేయుఁగాక.

తాత్పర్యము: ఓ దేవతలారా! ఋణముగా తీసికొనిన ధనమును తిరిగి ఈయఁగలనను ఇచ్ఛ కలవాఁడను కాని, ఇచ్ఛ లేనివాఁడను కాని, ఋణమును తిరిగి ఇత్తునని తాత్కాలికముగ అసత్యమును పలికి ధనమును తీసికొని దానివలన ఏ అన్నమును భుజించుచున్నానో, పరకీయ కార్యమును చేయుదునని అసత్యమును పలికి ధనమును తీసికొని ఆ పని చేయకయే ఆ ధనము వలన ఏ అన్నమును తినుచున్నానో, దేవతల దృష్టిలో నేను పాపము చేసితినో, "అనఁగా - ఆదిత్యాదుల కభిముఖముగ మూత్ర విసర్జనము చేయుటవంటి

పాపమును చేసితినో, ఎవరినుండి ప్రతిగ్రహించరాని ధనమును ప్రతిగ్రహించితినో, ఆ సమస్త పాపమునుండి అగ్ని నన్ను ఋణ రహితునిగాఁ జేయుఁగాక.

"ప్రత్యాదిత్యం ప్రత్యనిలం ప్రతి గాం చ ప్రతి ద్విజమ్ ।
మేహన్తి యే చ పాపిష్ఠాస్తే భవన్తి గతాయుషః" ॥

ఆదిత్యునకు, అగ్నికి, గోవునకు, బ్రాహ్మణునకు అభిముఖముగ మూత్ర విసర్జనము చేయు పాపాత్ములు ఆయువును పోఁగొట్టుకొందురని స్మృతి చెప్పుచున్నది. ఇది ఏకాదశ ఋక్కు.

12. ఋక్కు. యదన్నమద్మి బహుధా విరూపం వాసో హిరణ్యముత గామజామ
అవిమ్ । యద్దేవానాం చక్షుష్యాగో అస్తి యదేవ కించ ప్రతిజగ్రాహ మగ్నిర్మా
తస్మాదనృణం కృణోతు, ఇతి ॥

అర్థము: బహుధా = ద్రవ్యదోషాద్యనేక విధములుగ, విరూపమ్ = శాస్త్ర నిషిద్ధమైన, యత్ అన్నమ్ = ఏ అన్నమును, అద్మి = భక్షించుచున్నానో, వాసః = వస్త్రమును, హిరణ్యమ్ = బంగారమును, ఉత = మఱియు, గామ్ = గోవును, అజామ్ = మేఁకను, అవిమ్ = గొఱ్ఱెను, స్వీకరోమి = స్వీకరించుచున్నానో, దేవానామ్, చక్షుషి, యత్ ఆగః, అస్తి, యదేవ, కించ, ప్రతి జగ్రాహమ్, తస్మాత్, అగ్నిః, మా, అనృణమ్, కృణోతు. (ఈ పదముల అర్థ తాత్పర్యములు 11వ మంత్రవ్యాఖ్యానమున వ్రాయఁబడినవి. ఇది ద్వాదశ ఋక్కు.)

తాత్పర్యము: ద్రవ్య దోషము వలన, కర్తృ దోషము వలన, దేశ కాల దోషాదుల వలనను శాస్త్ర నిషిద్ధమైన అన్నమును భక్షించుట వలన ఏ పాపము కలిగినదో, శాస్త్ర నిషిద్ధములైన వస్త్ర హిరణ్యాదులను స్వీకరించుట వలన ఏ పాపము కలిగినదో, ఓ దేవతలారా! ఆ సమస్త పాపమునుండి అగ్ని నన్ను ఋణ రహితునిగాఁ జేయుఁగాక.

13. ఋక్కు. యన్మయా మనసా వాచా కృతమేనః కదాచన । సర్వస్మా త్తస్మా
న్మేతో మోగ్ధి త్వగ్ం హి వేత్థ యథాతథమ్ (౨), ఇతి ॥
చరేమ పుత్రగ్ం షట్చ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ద్వితీయ ప్రపాఠకే షష్ఠోనువాకః ॥ ౬ ॥

అర్థము: మయా = నాచేత, కదాచన = ఒకప్పుడైనను, మనసా = మనస్సుచేతను, వాచా = వాక్కుచేతను, యత్ ఏనః = ఏ పాపము, కృతమ్ = చేయఁబడినదో, హే అగ్నే! = ఓ అగ్నీ!, ఈళితః త్వమ్ = మాచే స్తుతించఁబడిన నీవు, (మామ్ = నన్ను,) తస్మాత్ సర్వస్మాత్ = ఆ సమస్త పాపము నుండి, మోగ్ధి = విడువుము. హి = ఏ కారణము వలన, హే అగ్నే! = ఓ అగ్నీ!, త్వమ్ = నీవు, యథాతథమ్ = యథార్థ విషయమును, వేత్థ = తెలిసికొనుచున్నావో.

తాత్పర్యము: ఓ అగ్నీ! నీవు ఏ పాపమునకు ఏది ప్రతీకారమో, అదియంతయు నీకు తెలియును కనుక, నేను ఈ జన్మమునందు కాని, జన్మాంతరమందు కాని ఎప్పుడైనను మనస్సుచేఁ గాని, వాక్కుచేఁ గాని చేసిన సమస్త పాపమునుండి నన్ను విముక్తునిఁ జేయుము. ఇది త్రయోదశ ఋక్కు.

షష్ఠానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ద్వితీయప్రపాఠకే సప్తమోఽనువాకః।

1. మంత్రము. వాతరశనా హ వా ఋషయః శ్రమణా ఊర్ధ్వమన్థినో

బభూవు స్తాన్ఋషయోఽర్థమాయన్తే నిలాయం మచరన్తేమే

ప్రవిశుః కూశ్మాణ్డాని తాగ్ంస్తేష్వన్వవిన్ద ఖ్రుద్ధయా చ తపసా చ, ఇతి ॥

అవతారిక: తృతీయానువాకమునందు ప్రారంభించఁబడిన కూష్మాండ హోమాంగములైన మంత్రములు షష్ఠానువాకమునందు సమాప్తము లైనవి. ఈ సప్తమానువాకమునందు ఆ కూష్మాండ హోమము విధించఁ బడుచున్నది. అందుకొఱకు ప్రథమమున ఒక ఆఖ్యాయిక చెప్పఁబడుచున్నది.

అర్థము: వాతరశనాః = వాతరశన నామకులైన, ఋషయః = ఋషులు, శ్రమణాః = తపస్వులుగాను, ఊర్ధ్వమన్థినః = ఊర్ధ్వ రేతస్కులుగాను, బభూవుః హ వా = ఉండిరఁట. తాన్ = ఆ వాతరశన నామక ఋషులను గూర్చి ఋషయః = ఇతర ఋషులు, అర్థమాయన్ = అర్థించుటకు వచ్చిరి. తే = ఆ వాతరశన ఋషులు నిలాయమ్ అచరన్ = ఒకానొక చోట అంతర్హితులైరి. తే = ఆ వాతరశనులు, కూశ్మాణ్డాని = కూశ్మాండ నామకములైన మంత్రవాక్యములను, అనుప్రవిశుః = అనుసరించి ప్రవేశించిరి. (ఇతరే ఋషయః = ఇతర ఋషులు,) శ్రద్ధయా చ తపసా చ = శ్రద్ధచేతను, తపస్సు చేతను, తాన్ = ఆ వాతరశన ఋషులను, తేషు = ఆ కూశ్మాండ మంత్రవాక్యములందు, అన్వవిన్దన్ = ప్రత్యక్షముగఁ జూచిరి.

తాత్పర్యము: ప్రథమ ప్రపాఠకమునందు "తతోకరుణాః కేతవో వాతరశనా ఋషయ ఉదతిష్ఠన్" అని ఋషులు మూఁడు విధములుగా నున్నారని చెప్పఁబడినారు. వారిలో వాతరశన నామకులైన ఋషులు తపస్వులుగాను, ఊర్ధ్వరేతస్కులుగాను ఉన్నారఁట! ఆ వాతరశన ఋషులు తమ్ము అర్థించుటకై కొందఱు ఇతర ఋషులు వచ్చినారని తెలిసికొని 'వీరు ఏమి అసాధ్యమును చేయుదురో' అని నిశ్చయ రహితులై వాతరశన ఋషులు ఒకానొక చోట అంతర్హితులై అంతర్ధాన స్థానమును ఆలోచించి యోగ సామర్థ్యము వలన సూక్ష్మ శరీరులుగా అయి కూశ్మాండములనెడి మంత్రవాక్యములందు ప్రవేశించిరి. ఆ వచ్చిన యితర ఋషులు శ్రద్ధాపూర్వక తపస్సుచేత శుద్ధ చిత్తులగుచు ధ్యానముచే అన్వేషించి కూష్మాండ మంత్రములందు ఉన్నటువంటి వాతరశన ఋషులను ప్రత్యక్షముగఁ జూచిరి. ఇది ఆఖ్యాయిక.

2. మంత్రము. తాన్ఋషయోఽబ్రువన్కథా నిలాయం చరథేతి త ఋషీ నబ్రువన్న

మో వోఽస్తు భగవన్తోఽస్మిన్థ్సమ్మి కేన వ: సపర్యామేతి తాన్ఋషయోఽబ్రువ

న్పవిత్రం నో బ్రూత యేనారేవనః స్యామేతి త ఏతావ్ సూక్తాన్యపశ్యన్-, ఇతి ॥

అర్థము: హే వాతరశనాఃǃ = ఓ వాతరశన ఋషులారాǃ, కథా? = ఏ హేతువుచే?, నిలాయమ్ = అంతర్ధానమును పొంది, చరథ = సంచరించుచున్నారు?, ఇతి = అని, ఋషయః = వచ్చిన ఇతర ఋషులు, తాన్ = ఆ వాతరశన ఋషులను గూర్చి అబ్రువన్ = పలికిరి. హే భగవన్తఃǃ = ఓ షడ్గుణైశ్వర్య సంపన్నులారాǃ, వః = మీ కొఱకు, నమః అస్తు = నమస్కార మగుఁగాక. మహాత్మానః యూయమ్ = మహాత్ములైన మీరు, అస్మిన్ ధామ్ని = ఈ స్థానమునందు, (సమాగతాః = వచ్చిరి. అతః = ఈ కారణము వలన,) కేన = ఏ సాధనముచే, సపర్యామ = సేవింతుము? ఇతి = అని, తే = ఆ వాతరశన ఋషులు, ఋషీన్ = ఆ వచ్చిన ఋషులను గూర్చి, అబ్రువన్ = పలికిరి. యేన = ఏ సాధనముచే, (వయమ్ = మేము,) అరేపసః = పాపరహితులము, స్యామ = అగుదుమో, (తాదృశమ్ = అటువంటి,) పవిత్రమ్ = శుద్ధికారణమును, బ్రూత = చెప్పుఁడు, ఇతి = అని, తాన్ = ఆ వాతరశన ఋషులను గూర్చి, అబ్రువన్ = వచ్చిన యితర ఋషులు అడిగిరి. తే = ఆ వాతరశన ఋషులు, ఏతాని సూక్తాని = ఈ వక్ష్యమాణ సూక్తములను, అపశ్యన్ = వారికి చెప్పఁదగినవిగా నిశ్చయించిరి.

తాత్పర్యము: ఓ వాతరశన ఋషులారాǃ మీరు ఏ కారణముచే అంతర్హితులై సంచరించుచున్నారు? అని అర్థించుటకై వచ్చిన యితర ఋషులు వాతరశన ఋషులతో పలికిరి. షడ్గుణైశ్వర్య సంపన్నులైన ఓ ఋషులారాǃ మీకు నమస్కారము. మహాత్ములైన మీరు ఈ స్థానమునకు వచ్చితిరి కనుక, మీకు ఏ విధముగ సేవ చేయుదుము? అని వాతరశనులు ఆ ఋషులతో అనిరి. ఏ సాధనముచే మేము పాప రహితుల మగుదుమో, ఆ శుద్ధి సాధనమును తెలియఁజేయుఁడని ఆ ఋషు లర్థించిరి. అప్పుడా వాతరశన ఋషులు ప్రయాసము లేకయే శీఘ్రముగ శుద్ధి ప్రదమైన సాధనమును ఆలోచించి ఈ వక్ష్యమాణ సూక్తములను వారికి చెప్పఁ దగినవిగా నిశ్చయించిరి. ఇచట ఉభయవిధ ఋషులకు జరిగిన పరస్పర సంవాదము చూపఁబడినది.

3. మంత్రము. యద్దేవా దేవహేళనం యదదీవ్యన్నృణమహం బభూవాఽయుష్టే

విశ్వతో దధదిత్తైరాజ్యం జుహుత వైశ్వానరాయ ప్రతివేదయామ

ఇత్యుపతిష్ఠత యదర్వాచీన మేనో బ్రూణహత్యాయా స్తస్మాన్మోక్ష్య ॥

ధ్వ ఇతి-, ఇతి ॥

అర్థము: 1. "యద్దేవా దేవహేళనమ్, 2. "యదదీవ్యన్నృణమహం బభూవ", 3. "ఆయుష్టే విశ్వతో దధత్" ఇతి ఏతైః = "యద్దేవా దేవహేళనమ్" ఇత్యాదులైన మూఁడు అనువాకములచేత, ఆజ్యమ్ = ఆజ్యమును, జుహుత = హోమము చేయుఁడు. "వైశ్వానరాయ ప్రతివేదయామః" ఇతి = ఈ అనువాకముచేత, ఉపతిష్ఠత = ఉపస్థానము (ప్రార్థన) చేయుఁడు. బ్రూణహత్యాయాః = బ్రూణహత్యకంటె, అర్వాచీనమ్ = తరువాతదైన, యత్ ఏనః = ఏ పాపము, అస్తి = కలదో, తస్మాత్ = ఆ సర్వ పాపమునుండి, మోక్ష్యధ్వ(మ్) = ముక్తులు కండు, ఇతి = అని వాతరశన ఋషులు శుద్ధి సాధన సూక్తములను ప్రయోగము చెప్పిరి.

తాత్పర్యము: "యద్దేవా దేవహేళనమ్" ఇత్యాదనువాక త్రయముచే ఆజ్యముతో హోమము చేయుఁడు. "వైశ్వానరాయ" ఇత్యాది సూక్తముచే ప్రార్థన చేయుఁడు. భ్రూణహత్యకంటె అనంతరమైన సర్వ పాపమునుండి విముక్తులు కండు. వేదత్రయ విద్వాంసుఁడైన బ్రాహ్మణుఁడు భ్రూణ శబ్దవాచ్యుఁడు. తదీయ హత్య భ్రూణహత్య అని అర్థము. ఇచట వాతరశన ఋషులు చెప్పిన ప్రయోగ క్రమము చూపఁబడినది.

4. మంత్రము. త ఏతై రజుహువుసేకరేపసోఽభవన్-, ఇతి॥

అర్థము: తే = ఆ ఋషులు, ఏతైః = ఈ పూర్వోక్త సూక్తములచే, అజుహువుః = హోమము చేసిరి. తే = వారు, అరేపసః = పాపరహితులు, అభవన్ = అయిరి.

తాత్పర్యము: ఆ ఋషులు ఈ పూర్వోక్త సూక్తములచే హోమము చేసి, ఆ హోమముచే పాపరహితులైరి. తదనంతర మహర్షి వృత్తాంత మిచట చెప్పఁబడినది.

5. మంత్రము. కర్మాదిష్వేతై ర్జుహుయాత్పూతో దేవలోకా వ్గమశ్నుతే (౧), ఇతి॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ద్వితీయ ప్రపాఠకే సప్తమోఽనువాకః ॥ ౭ ॥

అర్థము: కర్మాదిమ = కర్మల ప్రారంభమునందు, ఏతైః = ఈ పూర్వోక్త సూక్తములచే, జుహుయాత్ = హోమము చేయవలెను. పూతః = హోమముచే పవిత్రుఁడై, పుణ్యలోకాన్ = పుణ్యలోకములను, సమశ్నుతే = బాగుగ పొందును.

తాత్పర్యము: ఆ యా కర్మలను చేయు యజమానుఁడు కర్మల ప్రారంభమున ఈ పూర్వోక్త సూక్తములచే హోమము చేయవలెను. అతఁడు ఈ హోమముచే పవిత్రుఁడై పుణ్యలోకములను పొందును. ఇచట హోమము విధించఁబడినది.

సప్తమానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ద్వితీయ ప్రపాఠకేఽష్టమోఽనువాకః।

1. మంత్రము. కూష్మాణ్డై ర్జుహుయాద్యోకపూత ఇవ మన్యేత-, ఇతి ॥

అవతారిక: సప్తమానువాకమునందు కూష్మాండ హోమము కర్మాదులందు విధించఁబడినది. ఈ అష్టమానువాకము నందు దీక్షాదికము విధించఁబడుచున్నది. ప్రథమమున కర్మాది వ్యతిరిక్త స్థలమందు హోమము విధించఁబడుచున్నది.

అర్థము: యః = ఏ పురుషుఁడు, అపూతః ఇవ = తనను అపవిత్రునివలె, మన్యేత = తలఁచునో, సః = అతఁడు, కూష్మాణ్డైః జుహుయాత్ = కూష్మాండ హోమములు చేయవలెను.

తాత్పర్యము: సందిగ్ధమైన పాపముచే తనకు పవిత్రత లేదని మనస్సునందు తలఁచుచున్న పురుషుఁడు కూష్మాండ హోమము చేయవలెను. అతఁడు ఆ హోమముచే పవిత్రుఁడగును.

2. మంత్రము. యథా స్తేనో యథా భ్రూణహైవ మేష భవతి మోకయోనౌ ॥

రేతః సిఞ్చతి-, ఇతి ॥

అర్థము: యః = ఏ పురుషుఁడు, అయోనౌ = ప్రతిషిద్ధమైన యోనియందు, రేతః = రేతస్సును, సిఞ్చతి = తడుపు (ఉంచి) చున్నాఁడో, ఏషః = ఇతఁడు, స్తేనః = సువర్ణమును దొంగిలించినవాఁడు ఏ విధముగనో, భ్రూణహా యథా = భ్రూణహత్యను చేసినవాఁడు ఏ విధముగనో, ఏవమ్ = ఈ విధముగ, భవతి = అగుచున్నాఁడు. (సోకపి = అతఁడు కూడ, కూష్మాణ్డైః జుహుయాత్ = కూష్మాండ హోమములు చేయవలెను).

తాత్పర్యము: నిషిద్ధమైన యోనియందు వీర్య సేచనము చేసినవాఁడు సువర్ణమును దొంగిలించినవానితోను, భ్రూణ హత్య చేసినవానితోను సమానుడగును. అతఁడు కూడ కూష్మాండ హోమములు చేయవలెను. మహాపాతక సమానమైన పాపము పోవుటకై ఇచట హోమము విధించఁబడినది.

3. మంత్రము. యదర్వాచీన మేనో భ్రూణహత్యాయా స్తస్మాన్ముచ్యతే-, ఇతి ॥

అర్థము: భ్రూణహత్యాయాః = భ్రూణహత్యకంటె, యత్ అర్వాచీనమ్ = అనంతరమైన పాపము, (అస్తి = కలదో, సః = ఆ కూష్మాండ హోమకర్త) తస్మాత్ = ఆ సర్వ పాపము నుండి, ముచ్యతే = విడువఁబడుచున్నాఁడు.

తాత్పర్యము: భ్రూణహత్యా సమమైన పాపము భ్రూణహత్యకంటె అర్వాచీనము కనుక ఆ భ్రూణహత్యాసమ పాపము కూష్మాండ హోమముచే నివృత్త మగును. పూర్వమంత్రమునందు చెప్పఁబడిన భ్రూణహత్యా సమమైన పాపము కూష్మాండ హోమముచే నివృత్త మగునని ఈ మంత్రము చెప్పినది.

4. మంత్రము. యావదేనో దీక్షా ముపైతి దీక్షిత ఏతైః సంతతి జుహోతి-, ఇతి ॥

అర్థము: యావత్ ఏనః = పాప పరిమాణము ననుసరించి, దీక్షామ్ = దీక్షను, ఉపైతి = పొందవలెను. దీక్షితః = దీక్షను పొందిన యతఁడు, సంతతి = ప్రతిదినము, ఏతైః జుహోతి = ఈ కూష్మాండ హోమములు చేయవలెను.

తాత్పర్యము: భ్రూణహత్యా సమమైన పాపము కూడ అల్పత్వానత్వ భేదముచే తారతమ్యముతోఁ గూడి యున్నది. అటువంటి పాపము ఒక్క హోమముచే ఎట్లు నివృత్త మగును? అను ప్రశ్నకు ఇచట దీక్షా తారతమ్యముచేత అని సమాధానము చెప్పఁబడుచున్నది. పాపముయొక్క తారతమ్యము ననుసరించి దీక్షను వహించవలెను. అట్టి దీక్షితుఁడు ఈ కూష్మాండ హోమములు చేయవలెను. తారతమ్యముచే దీక్ష ఆఱు విధములుగా నున్నది.

5. మంత్రము. సంవత్సరం దీక్షితో భవతి సంవత్సరాదేవాఽఽత్మానం పునీతే-, ఇతి ॥

అర్థము: సంవత్సరమ్ = సంవత్సర కాలము, దీక్షితః భవతి = దీక్షా యుక్తుఁడు కావలెను. సంవత్సరాదేవ = సంవత్సర దీక్షవలననే, పునీతే = తనను పవిత్రుని (శుద్ధుని)గాఁ జేసికొనుచున్నాఁడు.

తాత్పర్యము: "న మాంస మశ్నీయాత్" = 'మాంసమును భుజించరాదు' ఇత్యాది నియమము నాచరించుట దీక్ష యనఁ బడును. పాపము అధికమైనచో ఆ దీక్షను సంవత్సర కాలము వహించవలెను. ఆ సంవత్సర దీక్షచే దీక్షితుఁడు తనను పునీతునిగాఁ జేసికొనును. దీక్షా భేదములలో ఇది మొదటిది.

6. మంత్రము. మాసం దీక్షితో భవతి యో మాసః స సంవత్సరః సంవత్సరాఽఽదేవాఽఽత్మానం పునీతే చతుర్విగ్ంశతిగ్ం రాత్రీర్దీక్షితో భవతి చతుర్విగ్ంశతి ర్ధమాసాః సంవత్సరః సంవత్సరాదేవాఽఽత్మానం పునీతే ద్వాదశరాత్రీ ర్దీక్షితో భవతి ద్వాదశ మాసాః సంవత్సరః సంవత్సరాదేవాఽఽత్మానం పునీతే షడ్రాత్రీ ర్దీక్షితో భవతి షడ్వా ఋతవః సంవత్సరః సంవత్సరాదేవాఽఽత్మానం పునీతే త్రిరో రాత్రీ ర్దీక్షితో భవతి త్రిపదా గాయత్రీ గాయత్రియా ఏవాఽఽత్మానం పునీతే-, ఇతి ॥

అర్థము: మాసమ్ = మాస కాలము, దీక్షితః = దీక్షను వహించినవాఁడు, భవతి = కావలెను, యః మాసః = ఏది మాసమో, సః = అది, సంవత్సరః = సంవత్సరము. సంవత్సరాదేవ = సంవత్సరము వలననే, ఆత్మానమ్ = తనను, పునీతే = పవిత్రముగాఁ జేసికొనుచున్నాఁడు. చతుర్వింశతిః రాత్రీః = ఇరువది నాలుగు రాత్రుల కాలము, దీక్షితః, భవతి. చతుర్వింశతిః అర్ధమాసాః = ఇరువది నాలుగు అర్ధమాసములు, సంవత్సరః = సంవత్సరము. సంవత్సరాదేవ, ఆత్మానమ్, పునీతే. ద్వాదశరాత్రీః = పండ్రెండు రాత్రుల కాలము, దీక్షితః, భవతి. ద్వాదశ మాసాః = పండ్రెండు మాసములు, సంవత్సరః. సంవత్సరాదేవ, ఆత్మానమ్, పునీతే. షట్ రాత్రీః = ఆఱు రాత్రుల కాలము, దీక్షితః, భవతి. షట్ వై ఋతవః = ఆఱు ఋతువులే సంవత్సరః. సంవత్సరాదేవ, ఆత్మానమ్, పునీతే. త్రిస్రః రాత్రీః = మూఁడు రాత్రుల కాలము, దీక్షితః, భవతి. గాయత్రీ = గాయత్రి (మంత్రము), త్రిపదా = మూఁడు పాదములు కలది. గాయత్రియాః ఏవ = గాయత్రి (మంత్రము) వలననే, ఆత్మానమ్, పునీతే.

తాత్పర్యము: పాపము ననుసరించి దీక్షా భేదములు ఇచట చెప్పఁబడినవి. పాపము అల్పమైనచో మాసము దీక్షను వహించవలెను. మాసము సంవత్సరాంతర్భాగమే కనుక మాస కాల దీక్షితుఁడు సంవత్సరము వలననే తనను పవిత్రునిగాఁ జేసికొనును. ఈ విధముగ చతుర్వింశతి అర్ధమాసాదుల దీక్షలను పాపానుసారముగ వహించవలెను. చతుర్వింశతి అర్ధమాసాదులు సంవత్సర రూపములు. అట్టి దీక్షితుఁడు సంవత్సరము వలననే తనను పవిత్రునిగాఁ జేసికొనును. గాయత్రీ మంత్రము మూఁడు పాదములు కలది కనుక త్రిత్వ సామ్యముచే త్రిరాత్రులు దీక్ష వహించిన యజమానుఁడు గాయత్రి వలననే తనను పవిత్రునిఁ జేసికొనును.

7. మంత్రము. న మాగ్ంస మశ్నీయాన్న స్త్రియ ముపేయా న్నోపర్యాసీత

జుగుప్సేతానృతాత్-, ఇతి ॥

అర్థము: మాంసమ్ = మాంసమును, నాశ్నీయాత్ = భుజించరాదు. స్త్రియమ్ = స్త్రీని, నోపేయాత్ = పొందరాదు. ఉపరి = మంచముపైని, నాసీత = కూర్చుండరాదు. అనృతాత్ = అసత్యమునుండి, జుగుప్సేత = వీవగించవలెను.

తాత్పర్యము: పూర్వము చెప్పఁబడిన విధముగ దీక్ష వహించిన యజమానుఁడు మాంసమును భుజించరాదు. స్త్రీ సంగమము జేయరాదు. మంచముపైని కూర్చుండరాదు. అసత్యమును వీవగించవలెను. (అసత్యమును చెప్పరాదు). ఇచట దీక్షా నియమములు చెప్పఁబడినవి.

8. మంత్రము. పయో బ్రాహ్మణస్య వ్రతం యవాగూ రాజన్యస్యాఽఽమిక్షా వైశ్యస్య-, ఇతి ॥

అర్థము: బ్రాహ్మణస్య = బ్రాహ్మణునకు, పయః = పాలు, వ్రతమ్ = భోజనము. రాజన్యస్య = రాజునకు, యవాగూ = జావ, లేదా- గంజి, వ్రతమ్. వైశ్యస్య = వైశ్యునకు, ఆమిక్షా = పాలవిఱుగుడు, వ్రతమ్.

తాత్పర్యము: వర్ణభేదముచే దీక్షాదినములందు భోజనద్రవ్య విశేషమిచట విధించఁబడుచున్నది. -దీక్షాసమయమున బ్రాహ్మణుఁడు క్షీరము నాహారముగ గ్రహించవలెను. రాజు జావను గాని, గంజిని గాని ఆహారముగఁ గైకొనవలెను. వైశ్యుఁడు పాలవిఱుగుడును ఆహారముగాఁ దీసికొనవలెను.

9. మంత్రము. అథో సౌమ్యేఽప్యధ్వర ఏతద్వ్రతం బ్రూయాత్-, ఇతి ॥

అర్థము: అథో = మఱియు, సౌమ్యే అధ్వరే అపి = సోమయాగమువందుఁ గూడ, ఏతత్ వ్రతమ్ = ఈ దీక్షావ్రతమే, (కర్తవ్యమితి = చేయఁదగినదవి,) బ్రూయాత్ = చెప్పవలెను.

తాత్పర్యము: కేవలము కూష్మాండ హోమకర్మయందే కాక సోమయాగమునందు గూడ ఈ దీక్షావ్రతము ఆచరించదగినది. మహాయజ్ఞమునందుఁ గూడ ఈ దీక్షావ్రత మపేక్షితమై యున్నది. కావున ఈ వ్రతము వ్రశస్త మైనది. పూర్వోక్తమైన వ్రతము ఇచట ప్రశంసించఁబడినది.

10. మంత్రము. యది మన్యేతోపదస్యామీత్యోదనం ధానాः సక్తూన్పృత
మిత్యనువ్రతయే ద్దాత్మనోఽనుపదాసాయ (ం), ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ద్వితీయ ప్రపాఠకేఽష్టమోఽనువాకः ॥ ౮ ॥

అర్థము: (దీక్షితः = దీక్షితుఁడు), ఉపదస్యామీతి = క్షీణించుచున్నానని, మన్యేత యది = తలఁచునెడల, ఆత్మనः అనుపదాసాయ = శరీరమునకు ఉపక్షయము లేకుండుటకై, ధానాः = వేఁపుడు బియ్యమును సక్తూన్ = ఆ వేఁపుడు బియ్యపు పిండిని, ఘృతమ్ = ఆజ్యమును ఇతి = ఇటువంటి దానిని, అనువ్రతయేత్ = ఏదియో ఒక పదార్థమును భుజించవలెను.

తాత్పర్యము: దీక్షితుఁడు పూర్వోక్త వ్రతముచే తాను క్షీణించుచున్నానని తలఁచు నెడల వేఁపుడు బియ్యమును గాని, ఆ వేఁపుడు బియ్యపు పిండిని కాని, నేతిని గాని, లేదా- ఇటువంటి మఱియొక పదార్థమును గాని భుజించవలెను. ఇతి శబ్దముచే ఇటువంటి మఱియొకటి కూడ వివక్షింపఁబడినది.

అష్టమానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ద్వితీయప్రపాఠకే నవమోఽనువాకः ।

1. మంత్రము. అజాన్హ వై పృశ్నిగ్ం స్తపస్యమానా న్బ్రహ్మ స్వయంభ్వభ్యానర్షత్త
ఋషయోఽభవ న్తద్ఋషీణా మృషిత్వం తాం దేవతా ముపాతిష్ఠన్త యజ్ఞ
కామాస్త ఏతం బ్రహ్మయజ్ఞ మపశ్య న్తమాహర న్తేనాయజన్త-, ఇతి ॥

అవతారిక: ఈ ప్రపాఠకమునకు స్వాధ్యాయ బ్రాహ్మణమని వ్యవహార మేర్పడినది కనుక ప్రధానముగ స్వాధ్యాయమే ఇచట విధేయము. ఆ స్వాధ్యాయమునందు శుద్ధుఁడైన పురుషుఁడు అధికారి. అందువలన శుద్ధి హేతువులైన యజ్ఞోపవీత సంధ్యావందన కూష్మాండ హోమమును చెప్పి స్వాధ్యాయమును విధించుటకై ఉపాఖ్యానము చెప్పఁబడుచున్నది.

అర్థము: అజాన్ = కల్పమధ్యమందు పుట్టనివారును, (కల్పాదియందు పుట్టినవారని అర్థము). శుక్లాన్ = నిర్మలురును, తపస్యమానాన్ = తపస్సు చేయువారునగు బ్రాహ్మణులను, (అనుగ్రహీతుమ్ = అనుగ్రహించుటకై), స్వయంభు = జగత్కారణముగ స్వతస్సిద్ధమైన బ్రహ్మ = పరబ్రహ్మము, (కాంచిత్ మూర్తిం ధృత్వా = ఒకానొక మూర్తిని ధరించి,) అభ్యానర్షత్ = అభిముఖముగ ప్రత్యక్షముగ వచ్చెను. తే = ఆ మునులు, ఋషయः అభవన్ = ఋషి ధాత్వర్థ విషయులైరి. తత్ = ఆ కారణమువలన, ఋషీణామ్ = ఇతర ఋషులకుఁ గూడ, ఋషిత్వమ్ = ఋషిత్వము, (సంపన్నమ్ = సంపన్నమైనది). తే = ఆ మునులు, యజ్ఞకామాः = సర్వకామప్రదమైన యజ్ఞమును కోరుచున్నవారై, తాం దేవతామ్ = ఆ స్వయంభు రూప దేవతను, ఉపాతిష్ఠన్త = ఉపాసన చేసిరి. (తతः = అనంతరము,) ఏతం బ్రహ్మ యజ్ఞమ్ = ఈ వక్ష్యమాణ బ్రహ్మ యజ్ఞమును, అపశ్యన్ = సర్వకామ హేతువునుగా చూచిరి. తమ్ = ఆ యజ్ఞమును, ఆహరన్ = అనుష్ఠించిరి. తేన = ఆ యజ్ఞముచే, అయజన్త = దేవతలను పూజించిరి.

తాత్పర్యము: కల్పాదియందే బ్రాహ్మణులు సృష్టించఁబడిరి. కాని అస్మదాదులవలె కల్పమధ్యమందు మాటి మాటికి పుట్టుటలేదు. కనుకనే వారు అజులైరి. వారు స్వరూపముచేతనే నిర్మలు రైనను మఱల తపస్సు నాచరించిరి. వారి తపస్సుచే సంతుష్టి నొందిన జగత్కారణ పరబ్రహ్మము ఒకానొక మూర్తిని (ఆకారమును) ధరించి తపస్సు చేయుచున్న ఆ మునుల ననుగ్రహించుటకై అభిముఖముగ ప్రత్యక్షముగ వచ్చెను. అనంతరము ఆ మునులు "ఋషీ = గతౌ" అను ఋషి ధాత్వర్థ విషయులైరి. ఈ వ్యుత్పత్తి చేతనే ఇతర ఋషులకు కూడ ఋషిత్వము సంపన్నమైనది. (ఋషతి = జ్ఞానస్య పారం గచ్ఛతీతి ఋషిः = 'జ్ఞానము యొక్క పారమును పొందినవాఁడు ఋషియని వ్యుత్పత్త్యర్థము.) అనంతర మా మునులు సర్వకామ ప్రదమైన ఒక యజ్ఞమును కోరుచున్నవారై స్వయంభు బ్రహ్మ రూపిణియైన ఆ దేవత నుపాసించిరి. ఆ దేవత యొక్క అనుగ్రహము వలన వారు ఈ వక్ష్యమాణ బ్రహ్మయజ్ఞమును సర్వకామ హేతువునుగాఁ జూచి ఆ యజ్ఞము సమష్ఠించి ఆ యజ్ఞముచే దేవతలను పూజించిరి

2. మంత్రము. యద్ఋచోఽధ్యగీషత తాః పయ ఆహుతయో దేవానా మభ

వ న్యద్యజూగ్ంషి ఘృతాహుతయో యత్సామాని సోమాహుతయో

యదథర్వాఙ్గిరసో మధ్వాహుతయో యద్బ్రాహ్మణానీతిహాసా న్పురా

ణాని కల్పా న్గాథా నారాశగ్ంసీ ర్మేదాహుతయో దేవానా మభవన్తాభిః

క్షుధం పాప్మాన మపాఘ్న న్నపహతపాప్మానో దేవాః స్వర్గం లోక

మాయ న్బ్రహ్మణః సాయుజ్య మృషయోఽగచ్ఛన్ (౧), ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ద్వితీయ ప్రపాఠకే నవమోఽనువాకః ॥ ౯ ॥

అర్థము: (తే = ఆ ఋషులు,) ఋచః = ఋక్కులను, అధ్యగీషత యత్ = అధ్యయనము చేయుట యేది కలదో, తాః = ఆ అధ్యయన క్రియలు, దేవానామ్ = దేవతలకు, పయ ఆహుతయః = క్షీరద్రవ్యాహుతులు, అభవన్ = అయినవి. క్షీరాహుతులచేఁ గలుగునట్టి తుష్టి అదేవతలకు ఋగధ్యయనముచేఁ గలిగినదని యర్థము. యజూగ్ంషి = యజుస్సులను, అధ్యగీషత యత్, తాః, దేవానామ్, ఘృతాహుతయః = ఆజ్య ద్రవ్యాహుతులుగా, అభవన్. సామాని = సామములను, అధ్యగీషత యత్, తాః, దేవానామ్, సోమాహుతయః = సోమరసాహుతులుగా, అభవన్. అథర్వాఙ్గిరసః = అథర్వులచేతను, అంగిరసుల చేతను దృష్టములైన మంత్రములను (అథర్వ వేద మంత్రములను), అధ్యగీషత యత్, తాః, దేవానామ్, మధ్వాహుతయః = మధ్వాహుతులుగా (ఆహుతులుగా తేనెను అర్పించుట), అభవన్. బ్రాహ్మణాని = "వాయవ్యగ్ం శ్వేత మాలభేత" ఇత్యాది బ్రాహ్మణములను, ఇతిహాసాన్ = భారతాదులైన ఇతిహాసములను, పురాణాని = బ్రహ్మాండాది పురాణములను, కల్పాన్ = ప్రయోగ ప్రతిపాదకములైన కల్పసూత్రములను, గాథాః = గాయతి చోదితములైన "యోకస్య కొష్టభ్ఛ" ఇత్యాది మంత్ర విశేషములను, నారాశంసీః = నరాశంస పదోపేతములైన "హోతా యక్షన్నరాశంసమ్" ఇత్యాది మంత్ర విశేషములను, అధ్యగీషత యత్ = అధ్యయనము చేయుట యేది కలదో, తాః = ఆ అధ్యయన క్రియలు, దేవానామ్ = దేవతలకు, మేదాహుతయః = మాంసాహుతులుగా, అభవన్ = అయినవి.

తాభిః = ఆ ఆహుతులచే, దేవాః = దేవతలు, క్షుధం పాప్మానమ్ = క్షుద్రూపమైన (ఆఁకలి/అనెడి) పాపమును, అపాఘ్నన్ = నశింపఁజేసిరి. (స్వాధ్యాయముచేఁ గలిగిన తృప్తిచే ఆఁకలివి విస్మరించిరి). తతః = అనంతరము, అపహత పాప్మానః = క్షుద్రూప పాప రహితులైన, దేవతలు, స్వర్గం లోకమ్ ఆయన్ = సుఖము ననుభవించుటకై స్వర్గ లోకమును గూర్చి వెళ్లిరి. ఋషయః = ఋషులు, (పూర్వోక్తాధ్యయనేన

బ్రహ్మయజ్ఞేన = పైని చెప్పఁబడిన అధ్యయన రూపమైన బ్రహ్మయజ్ఞముచే) బ్రహ్మణః = జగత్కారణమైన పరబ్రహ్మము యొక్క, సాయుజ్యమ్ = సాయుజ్యమును, అగచ్ఛన్ = పొందిరి. బ్రహ్మజ్ఞానోత్పాదనముచే బ్రహ్మయజ్ఞము ముక్తి హేతువైనది. బ్రహ్మ సాయుజ్యమనఁగా మోక్షము. బ్రహ్మ యనఁగా వేదము. ఆ వేదాధ్యయనమే సంపాదితమైనది కాని, యజ్ఞత్వము కానేరదను బుద్ధిని నివారించుటకై యిచట ఆహుతులు సంపాదితములైనవి. కనుక ఈ స్వాధ్యాయాధ్యయనము బ్రహ్మయజ్ఞమనియు, ఈ బ్రహ్మ యజ్ఞముచే బ్రహ్మజ్ఞానము కలిగి దానిచే మోక్షము లభించుననియు భావము. తాత్పర్యము అర్థమునందే వివరించఁబడినది. ఋచః = పాద బద్ధములైన మంత్రములు. యజూంషి = పాద నియమ రహితములైన మంత్రములు. సామాని = గానము చేయుట కర్హములైన సామవేదములోని మంత్రములు.

నవమానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ద్వితీయప్రపాఠకే దశమోఽనువాకః ।

1. మంత్రము. పఞ్చ వా ఏతే మహాయజ్ఞాः సతతి ప్రతాయన్తే సతతి

సంతిష్ఠన్తే దేవయజ్ఞः పితృయజ్ఞో భూతయజ్ఞో మనుష్యయజ్ఞో

బ్రహ్మయజ్ఞ ఇతి-, ఇతి ॥

అవతారిక: నవమానువాకమునందు బ్రహ్మయజ్ఞ విధి ప్రస్తావమునకై ఉపాఖ్యానము చెప్పఁబడినది. ఈ యనువాకము నందు బ్రహ్మయజ్ఞ విధి ప్రసంగముచే పంచ మహాయజ్ఞములు విధించఁబడుచున్నవి. ఈ పాఠము వలన యజ్ఞములకు పంచత్వము ఏర్పడినది కాని మొత్తము యజ్ఞముల సంఖ్య అయిదు కాదు.

అర్థము: దేవయజ్ఞः = దేవయజ్ఞము, పితృయజ్ఞः = పితృయజ్ఞము, భూతయజ్ఞः = భూతయజ్ఞము, మనుష్యయజ్ఞः = మనుష్యయజ్ఞము, బ్రహ్మయజ్ఞः = బ్రహ్మయజ్ఞము, ఇతి = అను, ఏతే పఞ్చ మహాయజ్ఞాः = ఈ అయిదు మహాయజ్ఞములు, సతతి = అనుదినము, ప్రతాయన్తే = అనుష్ఠించఁబడుచున్నవి. సతతి = ప్రతిదినము, సంతిష్ఠన్తే = సమాప్తి చేయఁబడుచున్నవి.

తాత్పర్యము: దేవయజ్ఞాది పదములు ఆయా యజ్ఞములకు నామధేయములు. దేవయజ్ఞాదులైన ఈ అయిదు మహాయజ్ఞములను ప్రతిదినము అనుష్ఠించవలెను. ఈ యజ్ఞముల నారంభించిన దినమునందే సమాప్తములు చేయవలెను. వీనికి ఇతర యజ్ఞములకు వలె దినాంత రాపేక్ష లేదు.

2. మంత్రము. యదగ్నౌ జుహోత్యపి సమిధం తద్దేవయజ్ఞः సంతిష్ఠతే-, ఇతి ॥

అర్థము: అగ్నౌ = అగ్నియందు, (పురోడాశాదికం ముఖ్యం హవిः యత్ = పురోడాశాది రూపమైన ముఖ్యమైన హవిస్సును దేనిని,) జుహోతి = హోమము చేయుచున్నాఁడో, సమిధమపి = సమిధనైనను, జుహోతి = హోమము చేయుచున్నాఁడో, తద్దేవయజ్ఞः = అది దేవయజ్ఞము. సः = ఆ దేవయజ్ఞము, (సకృద్ధోమమాత్రేణ = ఒక్కమారు హోమము చేయుట మాత్రముచేత,) సంతిష్ఠతే = సమాప్తి చేయఁబడుచున్నది.

తాత్పర్యము: ముఖ్యమైన పురోడాశాది హవిస్సును కాని, అది లేనిచో సమిధను కాని హోమము చేసినచో అది దేవయజ్ఞ మగును. ఒక్కమారు హోమము చేయుటచేతనే ఆ దేవయజ్ఞము సమాప్త మగును. ఇది దేవయజ్ఞ లక్షణము.

3. మంత్రము. యత్పితృభ్యः స్వధాకరోత్యప్యప స్తత్పితృయజ్ఞः సంతిష్ఠతే-, ఇతి ॥

అర్థము: పితృభ్యः = పితృదేవతల కొఱకు, యత్ = పిండాదికము ఏది, స్వధాకరోతి = స్వధా శబ్దోచ్చారణ పూర్వకముగ అర్పించుచున్నాఁడో, అపः అపి = ఉదకముల నైనను, స్వధాకరోతి, తత్పితృయజ్ఞः = అది పితృయజ్ఞము. సः = అది, సంతిష్ఠతే = తావన్మాత్రముచే సమాప్తి చేయఁబడుచున్నది.

తాత్పర్యము: పితృదేవతలకు పిండాదికమును గాని, తదభావమునందు ఉదకములను గాని, స్వధా శబ్దము నుచ్చరించుచు అర్పించవలెను. అది పితృయజ్ఞమగును. తావన్మాత్రముచే ఆ పితృయజ్ఞము సమాప్తమగును. ఇది పితృయజ్ఞ లక్షణము.

4. మంత్రము. యద్భూతేభ్యో బలిగ్ం హరతి తద్భూతయజ్ఞः సంతిష్ఠతే-, ఇతి ॥

అర్థము: భూతేభ్యः = వాయసాది ప్రాణులకొఱకు, బలిం హరతి యత్ = బలి ప్రదానము చేయుచో, తద్భూతయజ్ఞः = అది భూతయజ్ఞము. సः = అది, సంతిష్ఠతే = తావన్మాత్రముచే సమాప్త మగుచున్నది.

తాత్పర్యము: వైశ్వదేవానుష్ఠానానంతరము బహిఃప్రదేశమునందు వాయసాది ప్రాణులకు చేయు బలిదానము భూతయజ్ఞ మనఁబడును. తావన్మాత్రముచే అది సమాప్త మగును. వాయసము = కాకి. ఇది భూతయజ్ఞ లక్షణము.

5. మంత్రము. యద్బ్రాహ్మణేభ్యోఽన్నం దదాతి తన్మనుష్యయజ్ఞः సంతిష్ఠతే-, ఇతి ॥

అర్థము: బ్రాహ్మణేభ్యः = బ్రాహ్మణుల కొఱకు, అన్నం దదాతి యత్ = అన్నము నొసఁగుచున్నచో, తన్మనుష్య యజ్ఞः = అది మనుష్య యజ్ఞము. సः = ఆ యజ్ఞము, సంతిష్ఠతే = తావన్మాత్రముచే సమాప్త మగుచున్నది.

తాత్పర్యము: వైశ్వదేవానంతరము బ్రాహ్మణులకు అన్నదానము చేయుట మనుష్య యజ్ఞమగును. ఆ యజ్ఞము ఆ మాత్రముచే సమాప్తమగును. ఇది మనుష్య యజ్ఞ లక్షణము.

6. మంత్రము. యత్స్వాధ్యాయ మధీయీతైకామప్యృచం యజుः సామ వా

తద్బ్రహ్మయజ్ఞः సంతిష్ఠతే-, ఇతి ॥

అర్థము: స్వాధ్యాయమ్ = తనకు అసాధారణముగ పితృ పితామహాది పరంపరచే ప్రాప్తమైన వేదశాఖాంతర్భూతమైన, ఏకాం ఋచమపి = ఒక ఋక్కునైనను, యజుः వా = యజుస్సును కాని, సామ వా = సామమును కాని, యత్ అధీయీత = అధ్యయనము చేయుచో, తద్బ్రహ్మయజ్ఞः = అది బ్రహ్మయజ్ఞము. సः = ఆ బ్రహ్మయజ్ఞము, సంతిష్ఠతే = తావన్మాత్రముచే సమాప్తమగుచున్నది.

తాత్పర్యము: స్వస్య అసాధారణత్వేన పితృ పితామహాది పరమ్పరయా ప్రాప్తా వేదశాఖా స్వాధ్యాయः = తనకు అసాధారణముగ (ప్రత్యేకముగ/తనకే) పితృ పితామహాది పరంపరచే ప్రాప్తమైన వేదశాఖ స్వాధ్యాయ మనఁబడుచున్నది. అది ఋక్శాఖ కాని, యజుర్వేదీయ తైత్తిరీయ శాఖ కాని, సామవేద శాఖకాని ఏది యైనను కావచ్చును. ఆ శాఖయందలి ఒక్క ఋక్కునైనను, ఒక యజుస్సునైనను, ఒక సామము నైనను అనుదినము అధ్యయనము చేయుట బ్రహ్మయజ్ఞ మనఁబడును. ఆ బ్రహ్మ యజ్ఞము తావన్మాత్రముచే సమాప్త మగును. ఇది బ్రహ్మయజ్ఞ లక్షణము.

7. మంత్రము. యద్ఋచోఽధీతే పయసః కూల్యా అస్య పితౄన్స్వధా అభివహన్తి
యద్యజూగ్ంషి ఘృతస్య కూల్యా యత్సామాని సోమ ఏభ్యః పవతే
యదథర్వాఙ్గిరసో మధోః కూల్యా యద్బ్రాహ్మణానీతిహాసా పురాణాని కల్పాన్గాథా నారాశగ్ంసీ
ర్మేదసః కూల్యా అస్య పితౄన్స్వధా అభివహన్తి-, ఇతి ॥

అర్థము: ఋచః అధీతే యత్ = ఋక్కుల నధ్యయనము చేయుచున్నచో, (తేన = ఆ అధ్యయనముచే,) పయసః కూల్యాః = క్షీరము యొక్క (క్షీరపూర్ణములైన) మహానదులు, స్వధా = స్వధాకారముచే దత్తమైన హవిస్సుగా అయి, అస్య = ఈ అధ్యయన కర్త యొక్క, పితౄన్ అభివహన్తి = పితృదేవతల కభిముఖముగ ప్రవహించును. యజూంషి = యజుస్సులను (యజుర్వేదీయ మంత్రములను), అధీతే యత్ = అధ్యయనము చేయుచున్నచో, తేన = ఆ అధ్యయనముచే, ఘృతస్య కూల్యాః = ఘృతము యొక్క మహానదులు, స్వధా = స్వధాకారముచే దత్తమైన హవిస్సుగా అయి, అస్య పితౄన్ అభివహన్తి = ఈ అధ్యయన కర్త యొక్క పితృదేవతల కభిముఖముగ ప్రవహించును. సామాని = సామములను, అధీతే యత్ = అధ్యయనము చేయుచున్నచో, తస్మాత్ = ఆ సామాధ్యయనము వలన, ఏభ్యః పితృభ్యః = వీరి పితృదేవతల కొఱకు, సోమః = సోమము (ధారతో కూడినదై,) పవతే = ప్రవహించును. అథర్వాఙ్గిరసః = అథర్వ వేద మంత్రములను, అధీతే యత్ = అధ్యయనము చేయుచున్నచో, తేన = ఆ అథర్వ మంత్రాధ్యయనముచే, మధోః కూల్యాః = మధుపూర్ణ (తేనెతో నిండిన) నదులు, స్వధా, అస్య, పితౄన్ అభివహన్తి. బ్రాహ్మణాని, ఇతిహాసాన్, పురాణాని, కల్పాన్, గాథాః, నారాశంసీః, అధీతే యత్, తేన, మేదసః కూల్యాః = మాంస పూర్ణములైన మహానదులు, స్వధా, అస్య పితౄన్ అభివహన్తి. (అర్థము పూర్వోక్తము. బ్రాహ్మణాదులు నవమానువాకము నందు వివరించఁబడినవి.

తాత్పర్యము: ఋక్కుల నధ్యయనము చేయుచో ఆ అధ్యయనముచేత క్షీర పూర్ణములైన మహానదులు స్వధాకారముచే దత్తమైన హవిస్సుగా అయి ఈ అధ్యయనము చేసిన పురుషుని యొక్క పితృ దేవతల కభిముఖముగ ప్రవహించును. యజురాద్యధ్యయన విషయమువఁ గూడ ఈ విధముగనే తాత్పర్యమును గ్రహించవలెను. బ్రాహ్మణేతిహాసాది పదములు నవమానువాకము నందు వ్యాఖ్యానించఁబడినవి. కూలతీతి కూలమ్. "కూల = ఆవరణే" నదిని ఆవరించి యుండునది. దరి యని అర్థము. కూలమ్ అర్వస్తీతి కూల్యాః = దరివి గూర్చి అర్వములై యున్నని మహానదులు. ఇచట విశేషాకారముగ అధ్యయనము వేఱు వేఱుగా ప్రశంపించఁ బడినది.

8. మంత్రము. యద్ఋచోఽధీతే పయ ఆహుతిభిరేవ తద్దేవాగ్ంస్తర్పయతి యద్య
జూగ్ంషి ఘృతాహుతిభి ర్యత్సామాని సోమాహుతిభి ర్యదథర్వాఙ్గిరసో
మధ్వాహుతిభి ర్యద్బ్రాహ్మణానీతిహాసా పురాణాని కల్పాన్గాథా నారాశగ్ంసీ
ర్మేదాహుతిభిరేవ తద్దేవాగ్ం స్తర్పయతి త ఏనం తృప్తా ఆయుషా తేజ
సా వర్చసా శ్రియా యశసా బ్రహ్మవర్చసేనాన్నాద్యేన చ తర్పయన్తి (ం)-, ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ద్వితీయ ప్రపాఠకే దశమోఽనువాకః ॥ ం ॥

అర్థము: యః = ఏ పురుషుఁడు, ఋచః = ఋక్కులను, అధీతే యత్ = అధ్యయనము చేయుచున్నాఁడో తత్ = అప్పుడు, సః = అతఁడు, పయ ఆహుతిభిరేవ = క్షీరాహుతుల చేతనే, దేవాన్ = దేవతలను, తర్పయతి = తృప్తిపఱుచుచున్నాఁడు. యః, యజూంషి, అధీతే యత్, తత్, సః, ఘృతాహుతిభిః, దేవాన్, తర్పయతి. యః, సామాని, అధీతే యత్, తత్, సః, సోమాహుతిభిః, దేవాన్, తర్పయతి. యః అథర్వాఙ్గిరసః, అధీతే యత్, తత్, సః, మధ్వాహుతిభిః, దేవాన్, తర్పయతి. యః, బ్రాహ్మణాని, ఇతిహాసాన్, పురాణానిని, కల్పాన్, గాథాః, నారాశంసీః, అధీతే యత్, తత్, సః, మేదాహుతిభిరేవ, దేవాన్, తర్పయతి. (అర్థము స్పష్టము). తే = ఆ దేవతలు, తృప్తాః = సంతుష్ట లగుచు, ఏనమ్ = ఈ యజమానుని, ఆయుషా = ఆయువుచేతను, తేజసా = శరీర కాంతిచేతను, వర్చసా = బలము చేతను, శ్రియా = సంపదచేతను, యశసా = కీర్తిచేతను, బ్రహ్మవర్చసేన = బ్రహ్మవర్చసము చేతను, అన్నాద్యేన చ = శ్రేష్ఠమైన అన్నముచేతను, (లేదా - అన్నసమృద్ధిచేతను), తర్పయన్తి = తృప్తిపఱుచున్నారు.

తాత్పర్యము: శ్రుతి పూర్వ మంత్రమున పితృదేవతల తృప్తిచే బ్రహ్మ యజ్ఞము ప్రశంసించి ఇచట దేవ తృప్తిచేఁ గూడ బ్రహ్మ యజ్ఞమును ప్రశంసించుచున్నది. ఋగధ్యయనము చేత దేవతలకు క్షీరాహుతి సమానమైన తృప్తి కలుగును. యజురధ్యయనముచే దేవతలకు ఘృతాహుతి సమానమైన తృప్తి కలుగును. సామాధ్యయనముచే దేవతలకు సోమాహుతి సమానమైన తృప్తి కలుగును. అథర్వ మంత్రాధ్యయనముచే దేవతలకు మధ్వాహుతి సమానమైన తృప్తి కలుగును. బ్రాహ్మణాదుల అధ్యయనముచే దేవతలకు మాంసాహుతి సమానమైన తృప్తి కలుగును. ఈ బ్రహ్మయజ్ఞముచే దేవతలు తృప్తులై ఈ యజమానుని ఆయురాదులచే తృప్తిపఱుచుదురు.

దశమానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ద్వితీయప్రపాఠకే ఏకాదశోఽనువాకః ।

1. మంత్రము. బ్రహ్మయజ్ఞేన యక్ష్యమాణః ప్రాచ్యాం దిశి గ్రామా దచ్ఛది

ర్దర్భం ఉదీచ్యాం ప్రాగుదీచ్యాం వోదిత ఆదిత్యే దక్షిణత ఉపవీయో

పవిశ్య హస్తౌ వవనిజ్య త్రిరాచామే ద్విః పరిమృజ్య సకృదుపస్పృ

శ్య శిరశ్చక్షుషీ నాసికే శ్రోత్రే హృదయ మాలభ్య-, ఇతి ॥

అవతారిక: దశమానువాకమునందు బ్రహ్మయజ్ఞ మభిహితమైనది. ఈ ఏకాదశానువాకమునందు బ్రహ్మయజ్ఞ ప్రయోగము చెప్పఁబడుచున్నది.

అర్థము: బ్రహ్మయజ్ఞేన యక్ష్యమాణః = బ్రహ్మయజ్ఞము ననుష్ఠించఁబోవు యజమానుఁడు, గ్రామాత్ = గ్రామమునుండి, అచ్ఛదిర్దర్భమ్ = గృహములపైని అచ్ఛాదించఁబడిన తృణ కటాదులు కనిపించనంత దూరము, ప్రాచ్యాం దిశి = తూర్పు దిక్కునందు, వా = లేదా, ఉదీచ్యామ్ = ఉత్తర దిక్కునందు, వా = లేదా, ప్రాగుదీచ్యామ్ = ఈశాన్య దిక్కునందు, (గత్వా = వెళ్లి) ఆదిత్యే ఉదితే సతి = సూర్యుఁడు ఉదయించినవాఁడు కాఁగా, దక్షిణతః ఉపవీయ = (ప్రథమానువాకోక్త ప్రకారముగ) దక్షిణ భాగమున యజ్ఞోపవీతము (వేలాడునట్లు) ధరించి, ఉపవిశ్య = పరిశుద్ధ ప్రదేశమున కూర్చుండి, హస్తౌ = రెండు చేతులను అవనిజ్య = ప్రక్షాళనము చేసి, త్రిః = మూఁడు మారులు, ఆచామేత్ = ఆచమనము చేయవలెను. ద్విః పరిమృజ్య = హస్తములను శుద్ధికై రెండు మారులు ప్రక్షాళనము జేసి, (ఓష్ఠౌ = పెదవులను,) సకృత్ = ఒకమారు, ఉపస్పృశ్య = సమీపమున స్పృశించి, (క్రమేణ = క్రమముగ), శిరః = శిరస్సును, చక్షుషీ = నేత్రములను, నాసికే = నాసికా రంధ్రములను, శ్రోత్రే = శ్రోత్రములను, హృదయమ్ = హృదయమును, ఆలభ్య = తాఁకి, ("దర్భాణాం మహదుపస్తీర్యోపస్థమ్" అను మూఁడవ మంత్రముతో కూడ అన్వయము).

తాత్పర్యము: బ్రహ్మయజ్ఞమును చేయఁబోవు పురుషుఁడు గ్రామము నుండి ఆ గ్రామములోని గృహముల పైభాగములు కనిపించనంత దూరముగ తూర్పుగఁ గాని, ఉత్తరముగఁ గాని, ఈశాన్యముగఁ గాని వెళ్లి సూర్యోదయము కాఁగానే ప్రథమానువాకోక్త ప్రకారముగ ఉపవీతుఁడై పరిశుద్ధ ప్రదేశమునందు కూర్చుండి పూర్వము పరిశుద్ధమైనను హస్త ద్వయమును బ్రహ్మయజ్ఞాంగముగ మఱల ప్రక్షాళనము చేసి మూఁడు మారులు ఉదకమును ఆచమించవలెను (త్రాగవలెను). పిమ్మట హస్తములను రెండు మారులు తుడుచుకొని రెండు పెదవులను దగ్గఱ ఒక మారు తాఁకి పిమ్మట వరుసగా శిరస్సును, నేత్రములను, నాసికా రంధ్రములను, శ్రోత్రములను, హృదయమును తాఁకవలెను. (అనంతర కర్తవ్యము మూఁడవ మంత్రమునందు చెప్పఁబడును.)

2. మంత్రము. యత్త్రిరాచామతి తేన ఋచః ప్రీణాతి యద్ద్విః పరిమృజతి

తేన యజూగ్ంషి యత్సకృదుపస్పృశతి తేన సామాని యత్సవ్యం

పాణిం పాదౌ ప్రోక్షతి యచ్ఛిర శ్చక్షుషీ నాసికే శ్రోత్రే హృద

య మాలభతే తేనాథర్వాఙ్గిరసో బ్రాహ్మణీతిహాసా న్పురాణాని

కల్పాన్గాథా నారాశగ్ంసీః ప్రీణాతి-, ఇతి ॥

అర్థము: త్రిరాచామతి యత్ = మూఁడు మారులు ఆచమనము చేయుచో, తేన = ఆ ఆచమనముచే, ఋచః = ఋక్కులను, ప్రీణాతి = సంతోష పెట్టుచున్నాఁడు. ద్విః పరిమృజతి యత్ = రెండు మారులు హస్తముల ప్రక్షాళనము చేయుచో, తేన = ఆ హస్త ప్రక్షాళనముచే, యజూంషి = యజుస్సులను (యజుర్వేదీయ మంత్రములను), ప్రీణాతి. సకృత్ ఉపస్పృశతి యత్ = ఓష్ఠములను ఒకమారు స్పృశించినచో, తేన = ఆ ఉపస్పర్శనముచే, సామాని = సామములను (సామవేదీయ మంత్రములను), ప్రీణాతి. సవ్యం పాణిమ్ = ఎడమ చేతిని, పాదౌ = పాదములను, ప్రోక్షతి యత్ = ఉదకములతో ప్రోక్షించుచో, శిరః = శిరస్సులు, చక్షుషీ = నేత్రములను, శ్రోత్రే = శ్రోత్రములను, హృదయమ్ = హృదయమును, ఆలభతే యత్ = తాఁకినచో, తేన = ఆ తాఁకుడుచే, అథర్వాఙ్గిరసః = అథర్వ వేద మంత్రములను, బ్రాహ్మణాని = బ్రాహ్మణములను, ఇతిహాసాన్ = ఇతిహాసములను, పురాణాని = పురాణములను, కల్పాన్ = కల్పసూత్రములను, గాథాః = గాథలను, నారాశంసీః = మంత్రవిశేషములను, ప్రీణాతి = సంతోషపఱుచుచున్నాఁడు.

తాత్పర్యము: పూర్వ మంత్రమున సవ్య పాణిపాదములయందు ప్రోక్షణము విధించఁ బడకపోయినను ఇచట ఆ ప్రోక్షణము అనువదించఁబడుటచే ఆ ప్రోక్షణ విధి ఉన్నేయము. ఇచట ఆచమనాదులు ప్రశంసించఁబడినవి. తాత్పర్యము స్పష్టము.

3. మంత్రము. దర్భాణాం మహదుపస్తీర్యోపస్థం కృత్వా ప్రాఙాసీనః స్వాధ్యా

య మధీయాతాపాం వా ఏష ఓషధీనాగ్ం రసో యద్దర్భాః సరసమేవ

బ్రహ్మ కురుతే-, ఇతి ॥

అర్థము: దర్భాణామ్ = దర్భల సంబంధియైన, మహత్ = గొప్ప ఆసనమును, ఉపస్తీర్య = పఱచి, ఉపస్థమ్ = దానిపైని ఉపస్థనామకమైన ఆసన విశేషమును, కృత్వా = చేసి, ప్రాఙ్ = తూర్పుముఖముగ, ఆసీనః = కూర్చున్నవాఁడై, స్వాధ్యాయమ్ = స్వకీయ శాఖకు సంబంధించిన వేదమును, అధీయీత = అధ్యయనము

చేయవలెను. దర్భాః యత్ = దర్భలు అనునది ఏది కలదో, ఏషః = ఇది, ఓషధీనామ్ = ఓషధుల యొక్క, రసః వై = సారమే. బ్రహ్మ = దర్భాసనవంతుడిచే అధీయమానమైన వేదము. సరసమేవ = సరసమే, భవతి = అగుచున్నది.

తాత్పర్యము: ఇచట ఉపస్థ శబ్దము ఆసన విశేషమును చెప్పుచున్నది. ముడిచిన ఎడమ మోఁకాలిపైని దక్షిణ పాదము నుంచఁగా కలిగిన సుఖావస్థానమే ఆసన విశేషము. విశాలమైన దర్భాసనము పైని ఈ సుఖాసనముతో తూర్పు ముఖముగ కూర్చుండి స్వాధ్యాయము నధ్యయనము చేయవలెను. దర్భలు ఓషధుల సారము కనుక పవిత్రము లైనవి. అట్టి పవిత్రమైన దర్భాసనముపైని పూర్వోక్తాసన విశిష్టుఁడై కూర్చుండి అధ్యయనము చేసిన వేదము సరసమగును. "తాసాం యన్మేధ్యం యజ్ఞియగ్ం సదేవ మాపీత్తదపాదఁక్రామత్తే దర్భా అభవన్" = ఉదకములోని పవిత్రము, యజ్ఞార్హము, దేవతాంశ సహితమునైన భాగము దర్భలుగా అయిన దనెడి శ్రుతి దర్భలు ఉదకముల సారమని చెప్పుచున్నది. రెండవ మంత్రమున విహితమైన హృదయ స్పర్శనమున కనంతర కర్తవ్య మిచట విహితమైనది.

4. మంత్రము. పాణీ పాదౌ పాణీ పాదౌ కృత్వా సపవిత్రావోమితి ప్రతిపద్యత

ఏతద్వై యజుస్త్రయాం విద్యాం ప్రత్యేషా వాగేత త్పరమ మక్షరమ్-, ఇతి ॥

అర్థము: పాణీ పాదౌ దక్షిణోత్తరౌ = ఎడమ చేతిని కుడి మోఁకాలి పైని ఉత్తానముగాఁ జేసి దానిపైని కుడి చేతిని అవాంచముగాను, సపవిత్రౌ = పవిత్ర సహితములుగాను, కృత్వా = చేసి, 'ఓమ్' ఇతి = 'ఓమ్' అని, ప్రతిపద్యతే = స్వాధ్యాయము నుపక్రమించవలెను. ఏతత్ యజుః వై = 'ఓమ్' అను ఈ మంత్రమే, త్రయీం విద్యాం ప్రతి = వేదత్రయమునకు ప్రతినిధి రూపము. ఏషా = ఈ ప్రణవ రూపమైనది, వాక్ = సర్వవాక్కు. ఏతత్ = ఈ ప్రణవరూపము, పరమమ్ = ఉత్కృష్టమైన, అక్షరమ్ = నశించని సర్వవేదాంత వేద్యమైన పరబ్రహ్మ వస్తువు.

తాత్పర్యము: ఎడమ చేతిని కుడి మోఁకాలిపైని ఉత్తానముగాఁ జేసి ఉంచి, దానిపైని పవిత్ర సహితమైన కుడి చేతిని అవాంచముగఁ జేసి ఉంచి, 'ఓమ్' అమ ప్రణవమును ఉచ్చరించి పిమ్మట స్వాధ్యాయము నధ్యయనము చేయవలెను. ఈ 'ఓమ్' అను ప్రణవ మంత్రము ఋగ్యజుస్సామ వేదములకు మూఁడింటికి ప్రతినిధి రూపము. అకార, ఉకార, మకార రూపమైన ప్రణవము సర్వ వాక్కు అగుచున్నది.

ప్రణవ రూపమైన ఓంకారములోని అకార, ఉకార, మకారములు వేదత్రయ రూపములుగ ఆథర్వణుకులు "తస్య హ వై ప్రణవస్య పూర్వా మాత్రా పృథివ్యకారః స ఋగ్భి ర్ఋగ్వేధోకథ ద్వితీయాకస్తరిక్షం స ఉకారః స యజుర్భి ర్యజుర్వేద స్తృతీయా ద్యౌ స మకారః స సామభిః సామవేదః" ఇతి. ప్రణవము యొక్క పూర్వ మాత్రయైన అకారము పృథివి. అది ఋక్కులచే ఋగ్వేద మగుచున్నది. ద్వితీయ మాత్రయైన ఉకారము అంతరిక్షము. అది యజుస్సులచే యజుర్వేద మగుచున్నది. తృతీయ మాత్రయైన మకారము దివి. అది సామములచే సామవేద మగుచున్నది అని చెప్పుచున్నారు. అకారాదులకు ప్రత్యేకముగ ఒక్కొక్క మాత్ర యని వ్యవహారము. రావియాకులోని దారముల వంటి ఈనెలతో రావియాకు అంతయు వ్యాపించి

యుండు విధముగ ప్రణవము సర్వ వాక్కులను వ్యాపించి యున్నది. "తద్యథా శఙ్కునా సర్వాణి పర్ణాని సంతృణ్ణా న్యేవ మోంకారేణ సర్వా వాక్సంతృణ్ణా" అను ఛాందోగ్యోపనిషత్తు ఈ యర్థమునే చెప్పుచున్నది. "అకారో వై సర్వా వాక్సైషా స్పర్శోష్మభి ర్వ్యజ్యమానా బహ్వీ నానారూపా భవతి" 'ప్రణవాదియైన అకారమే సర్వవాక్కు. అది స్పర్శోష్మములచే అభివ్యక్తమై అనంతముగను, నానా రూపములు కలదిగను అగుచున్నదని' ఐతరేయోపనిషత్తునందు ప్రణవాదియైన అకారమునకే సర్వ వాగ్వ్యాప్తిత్వము ఆమ్నాతమైనది. అకారాది మకారాంతములైన వర్ణములు స్పర్శములు. శ, ష, స, హ లు ఊష్మములు. కనుకనే మాతృకా మంత్రమునందు కకారాది వర్ణముల నన్నింటిని అకార శిరస్కములుగానే పఠించుచున్నారు. కావున ప్రణవమునకు సర్వాత్మకత్వము యుక్తము.

"ఏతద్వై సత్యకామ పరం చాపరం బ్రహ్మ యదోంకారః" 'ఓ సత్యకాముఁడా! ఓంకార మనునది ఉత్కృష్టమైన పరబ్రహ్మమని పిప్పలాద శాఖయందు అభిహిత మైనది. "ఏతదేవాక్షరం బ్రహ్మ ఏతదేవాక్షరం పరమ్" 'ఈ ప్రణవమే అవినశ్వరమైన బ్రహ్మము. ఈ ప్రణవమే అవినశ్వరమైన పరబ్రహ్మము' అని కఠోపనిషత్తునందు ప్రణవము అక్షర పరబ్రహ్మముగా ఆమ్నాతమైనది. కావున ప్రణవముతోనే స్వాధ్యాయ ప్రారంభము చేయుట యుక్తము. స్వాధ్యాయోపక్రమము నందు ఒకానొక విశేష మిచ్చట చెప్పఁబడినది.

5. మంత్రము. తదేతదృచాభ్యుక్తమ్-, ఇతి ॥

అర్థము: తత్ ఏతత్ = ఆ పరబ్రహ్మ స్వరూపమైన యీ ప్రణవాక్షరము, ఋచా = ఒకానొక ఋక్కుచే, అభ్యుక్తమ్ = స్పష్టముగాఁ జెప్పఁబడినది.

తాత్పర్యము: ఆ పరబ్రహ్మ స్వరూపమైన ఈ ప్రణవాక్షరము ఒక ఋక్కుచే స్పష్టముగాఁ జెప్పఁబడినది.

6. మంత్రము. ఋచో అక్షరే పరమే వ్యోమన్ యస్మిన్నేవా అధి విశ్వే నిషేదుః

ర్యస్తన్న వేద కిమృచా కరిష్యతి ఇత్తద్విదుస్త ఇమే సమాసత ఇతి-, ఇతి ॥

అర్థము: ఋచః = సర్వ ఋక్కులు, విశ్వే దేవాః = సర్వదేవతలును, వ్యోమన్ = విశేషముగ రక్షకమైన, యస్మిన్ పరమే అక్షరే = ఉత్కృష్ట ప్రణవాక్షరమువందు, అధినిషేదుః = అధికముగ ఆశ్రయించి ఉన్నారో, తత్ = ఆ ప్రణవాక్షరమును, యః = ఏ పురుషుఁడు, న వేద = తెలిసికొనలేదో, సః = ఆ పురుషుఁడు, ఋచా = ఋక్కుచేత, కిం కరిష్యతి? = ఏమి చేయఁగలఁడు? యే ఇత్ = ఎవరైతే, తత్ = ఆ ప్రణవాక్షరమును, విదుః = తెలిసికొనిరో, తే = ఆ మహర్షులు, ఇమే = ఈ కనఁబడుచున్న పరమహంసలు, సమాసతే = బాగుగ ఉంటున్నారు. ఇతి = కనుక, (ప్రణవః = ప్రణవము, వేదత్రయ ప్రతినిధిః = వేదత్రయమునకు ప్రతినిధి.)

తాత్పర్యము: సర్వ ఋక్కులకు, సర్వదేవతలకును అధికముగ ఆశ్రయమును, ఉత్కృష్టమును, విశేషముగ రక్షకమునైన ప్రణవాక్షరమును తెలిసికొనని పురుషుఁడు అధ్యయనము చేయుచున్నను ఋక్కుచే ఏమి చేయఁగలడు? ఫల రహితమైన కేవల కృషిని ఎవ్వరును కోరరు కదా!

"సర్వే వేదా యత్పద మామనన్తి తపాంసి సర్వాణి చ యద్వదన్తి ।
యదిచ్ఛన్తో బ్రహ్మచర్యం చరన్తి తత్తే పదం సంగ్రహేణ బ్రవీమ్యోమిత్యేతత్" ఇతి ॥

అర్థము: 'ఓ నచికేతుఁడా! సర్వవేదములు ఏ పదమును చెప్పుచున్నవో, సర్వతపస్సులు దేనిని చెప్పుచున్నవో, దేనిని కోరి బ్రహ్మచర్యము నాచరించుచున్నారో, ఆ పదమును నీకు సంగ్రహముఁగ జెప్పుచున్నాను. అది 'ఓమ్' అను ప్రణవాక్షరము' అని కఠోపనిషత్తునందు ఆమ్నాతమైనది. దీనివలన సర్వ ఋక్కులు ప్రణవాక్షరము నాశ్రయించి యున్నవని స్పష్టమగుచున్నది. "ఆత్మాన మనుష్టభాకన్విష్య ప్రణవేనైవ తస్మిన్నవస్థితాः" అని ఉత్తర తాపనీయమునందు దేవతలకు పరమాత్మ ధ్యానమునకై ప్రణవ పర్యవసాన ముక్తమైనది. ఆ ప్రణవాక్షరమును తెలిసికొనిన మహర్షులు ఈ కనఁబడుచున్న పరమహంసలే. వీరు ఐహికాముష్మిక విషయ క్లేశ రహితులై సుఖవంతులుగా ఉంటున్నారు. ఆ పరమహంసలు "తత్ర పరమహంసా నామ సంవర్తకారుణి శ్వేతకేతు దుర్వాస ఋభు నిదాఘ జడభరత దత్తాత్రేయ రైవతక ప్రభృతయః" అని జాబాల శాఖాధ్యాయులు చెప్పుచున్నారు. ఈ మంత్రముచే ప్రశంసించఁబడుట వలన ప్రణవము వేదత్రయమునకు ప్రతినిధి యనుట యుక్తము.

7. మంత్రము. త్రీనేవ ప్రాయుఙ్క్ష్వ భూర్భువः స్వరిత్యాహైతద్వై వాచः

సత్యం యదేవ వాచः సత్యం తత్ప్రాయుఙ్క్ష్వ-, ఇతి ॥

అర్థము: భూः భువः స్వः ఇతి = భూరిత్యాది వ్యాహృతి త్రయము తల్లోక త్రయాత్మక బ్రహ్మ ప్రతిపాదకము. ఇతి = ఈ వ్యాహృతి త్రయమును, ఆహ = పఠించవలెను, తేన = ఆ వ్యాహృతి త్రయ పఠనముచే, త్రీనేవ = మూఁడు వేదములనే, ప్రాయుఙ్క్ష్వ = ప్రయోగించినవాఁ డగుచున్నాఁడు. ఏతత్ వై = ఈ వ్యాహృతి త్రయమే, వాచः = వాక్కు యొక్క, సత్యమ్ = సత్య స్వరూపము. యదేవ = ఏది యైతే, వాచः సత్యమ్ = వాక్సంబంధియైన సత్య స్వరూపమో, తత్ = ఆ సత్య స్వరూపమును, ప్రాయుఙ్క్ష్వ = ప్రయోగించిన వాఁడగుచున్నాఁడు.

తాత్పర్యము: "భూः భువः సువः" అను వ్యాహృతి త్రయము భూర్లోక భువర్లోక సువర్లోకాత్మక బ్రహ్మ ప్రతిపాదకము. అధ్యయనోపక్రమమునందు ఆ వ్యాహృతి త్రయమును పఠించవలెను. ఆ వ్యాహృతి త్రయ పఠనముచే వేదత్రయమును ప్రయోగించినవాఁ డగును. ఈ వ్యాహృతి త్రయమే వాక్కు యొక్క సత్య స్వరూపము. కనుక వ్యాహృతి త్రయమును పఠించినచో వాక్సంబంధి సత్య స్వరూపమునే ప్రయోగించినవాఁ డగును. ప్రణవముతో ప్రారంభించి అనంతరము పఠించఁదగిన మంత్రములు ఇచట చూపఁబడినవి. అనఁగా స్వాధ్యాయ పఠనారంభమున 'ఓమ్' అను ప్రణవము నుచ్చరించి అనంతరము 'భూः, భువः, స్వः' అను మూఁడు వ్యాహృతులను పఠించవలెనని భావము.

8. మంత్రము. అథ సావిత్రీం గాయత్రీం త్రిరన్వాహ పచ్ఛోఽర్ధర్చశోఽనవానగ్ం
సవితా శ్రియः ప్రసవితా శ్రియమేవాऽऽప్నోత్యథో ప్రజ్ఞాతయైవ
ప్రతిపదా ఛన్దాగ్ంసి ప్రతిపద్యతే (౮), ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ద్వితీయ ప్రపాఠకే ఏకాదశోఽనువాకः ॥ ౧౧ ॥

అర్థము: అథ = వ్యాహృత్యనంతరము, సావిత్రీమ్ = సవితృ దేవతాకమైన, గాయత్రీమ్ = గాయత్రీ ఛందస్కమైన "తత్సవితుः" ఇత్యాది ఋక్కును, పచ్ఛः (పత్+శः) = పాద పాదమునందును, అర్ధర్చశः = ఒక్కొక్క అర్ధ భాగమునందును, (విరమ్య = విరమించి (ఆపి), తతः = అనంతరము,) అనవానమ్ = విరామ రహితముగను త్రిः = మూఁడు మారులు, అన్వాహ = వరుసగా పఠించవలెను. సవితా =ఆ ఋక్కునందు ప్రతిపాదించఁబడిన సవితృ దేవుఁడు, శ్రియः = సంపదకు, ప్రసవితా = ప్రేరకుఁడు. (అతः = ఈ కారణమువలన, బ్రహ్మ యజ్ఞానుష్ఠాయీ = బ్రహ్మయజ్ఞము ననుష్ఠించు వతఁడు), శ్రియమ్ = సంపదను, ప్రాప్నోత్యేవ = తప్పక పొందుచున్నాఁడు. (ఏవమ్ = ఈ విధముగ, ఏకస్మిన్ అహని = ఒక అహస్సునందు, విధానమ్ = విధానము, ఉక్తమ్ = చెప్పఁబడినది.) అథో = అనంతరము, (ప్రజ్ఞాతయా ప్రతిపదైవ = పూర్వ దినమునందు ఆపివేయఁబడిన పాఠముతోనే, ఛన్దాంసి = వేదావయవములు, పరేద్యుः = మఱునాడు, ప్రతిపద్యతే = ప్రారంభించఁబడవలెను.

తాత్పర్యము: వ్యాహృతి త్రయ పఠనానంతరము సవితృ దేవతాకమును, గాయత్రీ ఛందస్కమునైన "తత్సవితు" రిత్యాది ఋక్కును మూఁడు మారులు అనుక్రమముగ పఠించవలెను. అనఁగా- ప్రథమ పర్యాయము ప్రతిపాదమునందును విరామము నీయవలెను. ద్వితీయ పర్యాయము ప్రతిపాదము యొక్క అర్ధభాగమునందు విరామము నీయవలెను. తృతీయ పర్యాయము విరామము లేకుండ ఋక్కును పఠించవలెను. ఇది పఠన ప్రకారము. ఇది ఒక అహస్సునందు చేయఁదగిన విధానము. మొదటి దినమున స్వాధ్యాయము ఎంతవఱకు అధ్యయనము చేయఁబడినదో, ఆ విషయమును బుద్ధియందు గుర్తుంచుకొని, మఱునాడు అచ్చట నుండియే ప్రారంభించవలెను. మధ్యమున కొంత వేద భాగమును విడువరాదు. వ్యాహృతి త్రయానంతరము పఠనీయము ఇచట చూపఁబడినది.

ఏకాదశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ద్వితీయ ప్రపాఠకే ద్వాదశోఽనువాకః ।

1. మంత్రము. గ్రామే మనసా స్వాధ్యాయ మధీయత దివా వక్తం వా-, ఇతి ॥

అవతారిక: గ్రామమునకు బహిః ప్రదేశమున సూర్యోదయము కాఁగానే బ్రహ్మయజ్ఞము చేయవలెనని ఏకాదశాను వాకారంభమున చెప్పఁబడినది. గ్రామ బహిః ప్రదేశమునకు వెళ్లుటకును, సూర్యోదయము కాఁగానే చేయుటకును అశక్తుఁడైన వానికి పక్షాంతరము ఇచట చెప్పఁబడుచున్నది.

అర్థము: గ్రామే = గ్రామమునందు, దివా = పగలు, వా = లేదా, నక్తమ్ = రాత్రియందు, మనసా = మనస్సుచే, స్వాధ్యాయమ్ = స్వాధ్యాయమును, అధీయాత = అధ్యయనము చేయవలెను.

తాత్పర్యము: బ్రహ్మయజ్ఞము చేయునతఁడు గ్రామ బహిర్భాగమునకు వెళ్లుటకు అశక్తుఁడైనచో గ్రామమునందు మనస్సుచే స్వాధ్యాయనము చేయవలెను. సూర్యోదయము కాఁగానే చేయుట కశక్తుఁ డైనచో పగలు కావి, రాత్రియందు అధ్యయనము చేయవలెను. 'ప్రాచ్యాం దిశి గ్రామాద్బహి' రిత్యాదికముచేఁ జెప్పఁబడిన విషయమున, అశక్తుఁడైన వానికి ఇచట అనుకల్పము విధించఁబడినది.

2. మంత్రము. ఇతి హ స్మాకహ శౌచ అహ్నేయః-, ఇతి ॥

అర్థము: శౌచః = శుచి నామక మహర్షి యొక్క కుమారుఁడును, ఆహ్నేయః = అహ్ని సంజ్ఞితయైన స్త్రీ యొక్క పుత్రుఁడునైన ఒక మహర్షి, ఇతి హ స్మ ఆహ = ఈ పైని చెప్పిన పక్షము కూడ ముఖ్య పక్షమే యని చెప్పెను.

తాత్పర్యము: అహ్ని శుచి నామకులైన దంపతుల పుత్రుఁడైన ఒక మహర్షి "గ్రామే మనసా స్వాధ్యాయమ్" ఇత్యాదికము కూడ ముఖ్య పక్షమే యని చెప్పెను. ఒకానొక మహర్షి యొక్క మతమునందు ఈ పక్షము కూడ ముఖ్యమే యని తెలియఁజేయుటకు ఈ ఋక్కు ఉదాహరించఁబడినది.

3. మంత్రము. ఉతారణ్యేఽబల ఉత వాచోత తిష్ఠన్నుత వ్రజన్నుతాసీన-, ॥

ఉత శయానోఽధీయాతైవ స్వాధ్యాయం తపస్వీ పుణ్యో భవతి య

ఏవం విద్వాన్స్వాధ్యాయ మధీతే-, ఇతి ॥

అర్థము: అరణ్యే (అపి) = అరణ్యమునందు కూడ, అబలః = బలహీనుఁడు, (ఉచ్చైః అధ్యేతుమ్ అశక్తః చేత్ = బిగ్గఱగా ఉచ్చరించుటకు అశక్తుఁడైనచో, మనసా = మనస్సు చేత,) ఉత = లేదా, వాచా = వాక్కు చేత (జిహ్వా స్పందన మాత్రముచేత), ఉత = లేదా, వ్రజన్ = నడచుచు, ఉత = లేదా, ఆసీనః = కూర్చుండిన

వాఁడై, ఉత = లేదా, శయానః ఏవ = పరుండినవాఁడే అయి, అధీయాత = అధ్యయనము చేయవలెను. తాదృశ స్వాధ్యాయ యుక్తోఽపి = అటువంటి స్వాధ్యాయముతో కూడినవాఁడు కూడ, తపస్వీ = తపస్వంతుఁడు (అధ్యయన ఫలవంతుఁడు), పుణ్య = పంక్తి పావనుఁడును, భవతి = అగుచున్నాఁడు. యః = ఏ పురుషుఁడు, ఏవమ్ = ఈ విధముగ, విద్వాన్ = తెలిసికొనినవాఁడై, స్వాధ్యాయమ్ అధీతే = స్వాధ్యాయము నధ్యయనము చేయుచున్నాఁడో, సః = అతఁడు, తపస్వీ, పుణ్యః, భవతి.

తాత్పర్యము: పూర్వము గ్రామమునందు మనస్సుచే అధ్యయనము చేయవలెనని చెప్పఁబడినది. అరణ్యమునందు కూడ అబలుఁడై యుండి ఉచ్చైర్ధ్వనితో అధ్యయనము చేయుట కశక్తుఁ డైనచో మనస్సుచేతనే స్వాధ్యాయము నధ్యయనము చేయవలెను. మనస్సుచే అధ్యయనము చేయునపుడు నిద్రాలస్యాది చింతాదికము కలుగుచో వాక్కుచే (జిహ్వా స్పందన మాత్రముచే) అధ్యయనము చేయవలెను. దర్భాసనమునందు కూర్చుండుట కశక్తుఁడైనచో నడచుచు అధ్యయనము చేయవలెను. లేదా- నిలుచుండి కాని, పరుండి కాని తప్పక అధ్యయనము చేయవలెను. అంగలోపము ననుసరించి ప్రధానమైన అధ్యయనమునకు లోపము రాఁ గూడదు. ఏ నియమము లేకుండ స్వేచ్ఛగానే అధ్యయనము చేయవలెను. ఈ విధముగ అధ్యయనము చేసిన యతఁడు కూడ అధ్యయన ఫలమును పొందును. పంక్తి పావనుఁడు నగును. ఈ విధముగ తెలిసికొని అధ్యయనము చేసినవాఁడు అధ్యయన ఫలము నొందును. పంక్తి పావనుఁడు నగును. నియమాంతరము లందు కూడ అశక్తునకు అనుకల్పములు ఇచట విధించఁబడినవి.

4. మంత్రము. నమో బ్రహ్మణే నమో అస్త్వగ్నయే నమః పృథివ్యై నమ ఓష

ధీభ్యః । నమో వాచే నమో వాచస్పతయే నమో విష్ణవే బృహతే కరోమి (౧), ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ద్వితీయ ప్రపాఠకే ద్వాదశోఽనువాకః ॥ ౧౨ ॥

అర్థ/తాత్పర్యములు: ఇది బ్రహ్మయజ్ఞమునకు అంగమైన ఒక మంత్రము. ఈ మంత్రము ఈ ద్వితీయ ప్రపాఠకారంభమున వ్యాఖ్యానించఁబడినది. ఈ మంత్రముయొక్క వినియోగము ముమ్మొందు చూపఁబడును.

ద్వాదశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ద్వితీయప్రపాఠకే త్రయోదశోఽనువాకః।

1. మంత్రము. మధ్యందినే ప్రబల మధీయాతాసౌ ఖలు వావైష ఆదిత్యో యద్బ్రా

హ్మణ స్తస్మాత్తర్హి తేక్షిష్ఠం తపతి తదేషాఽభ్యుక్తా-, ఇతి ॥

అర్థము: మధ్యందినే = మధ్యాహ్న కాలమునందు, ప్రబలమ్ = ఉచ్చతరముగ, అధీయీత = స్వాధ్యాయము నధ్యయనము చేయవలెను. యద్బ్రాహ్మణః = బ్రహ్మయజ్ఞానుష్ఠాతయైన యే బ్రాహ్మణుఁడు, (అస్తి = కలఁడో), ఏషః = ఇతఁడు, అసౌ ఆదిత్యః వావ = ఈ దివియందు కనఁబడుచున్న ఆదిత్యుఁడే. తస్మాత్ = ఆదిత్య రూప బ్రాహ్మణుఁడు మధ్యందిన కాలమందు ప్రబలముగ అధ్యయనము చేయుటవలన, తదాత్మకః ఆదిత్యోఽపి = ఆ బ్రాహ్మణ రూపుఁడైన ఆదిత్యుఁడు కూడ, తర్హి = ఆ మధ్యాహ్న సమయమందు, తేక్షిష్ఠమ్ = తీక్ష్ణముగ, తపతి = ప్రకాశించు చున్నాఁడు (ఎండ కాయుచున్నాఁడు). తత్ = ఆ ఆదిత్య మాహాత్మ్యమును గూర్చి, ఏషా = ఈ వక్ష్యమాణ ఋక్కు, బ్రాహ్మణుఁడు అభ్యుక్తా = స్పష్టముగ చెప్పఁ బడినది.

తాత్పర్యము: బ్రహ్మయజ్ఞము ననుష్ఠించు ఆదిత్యుని పొందుటకు యోగ్యుడు కనుక ఈ కనఁబడుచున్న ఆదిత్యుఁడే యగుచున్నాఁడు. అందువలన అతఁడు మధ్యాహ్న సమయమునందు ఉచ్చైర్ధ్వనితో స్వాధ్యాయాధ్యయనము చేయవలెను. ఆదిత్య రూపుఁడైన బ్రాహ్మణుఁడు మధ్యాహ్న కాలమునందు ప్రబలముగ (ఉచ్చైర్ధ్వనితో) అధ్యయనము చేయుట వలన తదాత్మకుఁడైన ఆదిత్యుఁడు మధ్యాహ్నమున తీక్ష్ణముగ ప్రకాశించుచున్నాఁడు. (ఇచట బ్రహ్మయజ్ఞమునందు ఒకానొక విశేషము విధించఁబడినది.) ఆ ఆదిత్య మాహాత్మ్యమును గూర్చి ఒకానొక ఋక్కు చెప్పఁబడినది.

2. మంత్రము. చిత్రం దేవానా ముదగా దనీకం చక్షుర్మిత్రస్య వరుణస్యాగ్నేః।

ఆప్రా ద్యావాపృథివీ అన్తరిక్షగ్ం సూర్య ఆత్మా జగత స్తస్థుషశ్చేతి-, ఇతి ॥

అర్థము: దేవానామ్ = దీపించుచున్న రశ్ములయొక్క, అనీకమ్ = సమూహ రూపమైన ఆదిత్య మండలము, చిత్రమ్ = చిత్రవర్ణోపేతమై, ఉదగాత్ = తూర్పు దిక్కునందు ఉదయమ్మును పొందెను. తత్ = ఆ ఆదిత్య మండలము, మిత్రస్య = మిత్ర దేవునకును, వరుణస్య = వరుణ దేవునకును, చక్షుః = చక్షుస్థానీయమై ద్యావాపృథివీ = ద్యావాభూములను, అన్తరిక్షమ్ = అంతరిక్షమును, ఆప్రాః = అంతటను విండియుంటున్నది. సూర్యః = ఆ మండలమునందుఁ గల సూర్య రూపుఁడైన పరమాత్మ, జగతః తస్థుషః చ = జంగమము, స్థావరమునైన ప్రపంచమునకు, ఆత్మా = జీవరూపమున శరీరములందు ఉన్నవాఁడు. ఇతి = ఈ మంత్రముచే

(ఆదిత్య మహాత్మ్యమ్ అవగన్తవ్యమ్ = ఆదిత్య మహాత్మ్యము తెలిసికొనఁదగినది).

తాత్పర్యము: దీపించుచున్న రశ్ముల సమూహ రూపమైన ఆదిత్య మండలము కాలభేదముచే అరుణ శుక్లాది వర్ణోపేతమై తూర్పు దిక్కునందు ఉదయించెను. ఆ ఆదిత్య మండలము అంధకార నివారణమున ఉపయుక్త మగుటవలన మిత్రాది దేవతలకు చక్షుస్థానీయమై అందుకొఱకే పృథివ్యంతరిక్ష ద్యులోకములను మూఁడింటిని రశ్ములచే అంతటను నిండి ఉంటున్నది. ఆ మండలమునందుఁ గల సూర్య రూప పరమాత్మ స్థావర జంగమాత్మకమైన సర్వ ప్రపంచము యొక్క శరీరములందు జీవరూపమున ఉంటున్నాఁడు. ఈ మంత్రముచే ఆదిత్య మాహాత్మ్యము తెలిసికొనఁదగినది. ఇది ఆదిత్య మహాత్మ్యమును తెలియఁజేయు ఋక్కు.

3. మంత్రము. స వా ఏష యజ్ఞః సద్యః ప్రతాయతే సద్యః సంతిష్ఠతే

తస్మ ప్రాక్సాయ మవభృథః-, ఇతి ॥

అర్థము: సః ఏషః యజ్ఞః = పూర్వోక్తమైన ఈ బ్రహ్మయజ్ఞము, సద్యః = ఆ దినమున, ప్రతాయతే = అనుష్ఠించఁబడుచున్నది. సద్యః వై = ఆ నాడే, సంతిష్ఠతే = సమాప్త మగుచున్నది. ప్రాక్ = ప్రాతఃకాలమునందు, ప్రారబ్ధస్య = ప్రారంభించబడిన,) తస్య = ఆ బ్రహ్మయజ్ఞమునకు, సాయమ్ = సాయంకాలము, అవభృథః = సమాప్తి.

తాత్పర్యము: పూర్వోక్తమైన ఈ బ్రహ్మయజ్ఞము ఏ దినమున ప్రారంభించఁబడునో, ఆ దినముననే సమాప్తి చేయఁబడుచున్నది. ఇతర యజ్ఞములవలె ఇతర దినములందు అనువర్తించదు. ఆ కారణమువలన ప్రాతఃకాలమున ప్రారంభించఁ బడిన ఆ బ్రహ్మ యజ్ఞమునకు సాయంకాలమున సమాప్తి యగును. ఇచట బ్రహ్మయజ్ఞమునకు ఇతర యజ్ఞ వైలక్షణ్యము చూపఁబడినది.

4. మంత్రము. నమో బ్రహ్మణ ఇతి పరిధానీయాం త్రిరన్వాహ-, ఇతి ॥

అర్థము: 'నమో బ్రహ్మణే' ఇతి = 'నమో బ్రహ్మణే' అనెడి, పరిధానీయామ్ = సమాప్తి ఋక్కును, త్రిః అన్వాహ = బ్రహ్మయజ్ఞానుష్ఠానంతరము మూఁడు మారులు పఠించవలెను.

తాత్పర్యము: "నమో బ్రహ్మణే నమో అస్త్వగ్నయే" అను ఋక్కు పూర్వానువాకమునందు ఆమ్నాతమైనది. ఆ ఋక్కును బ్రహ్మయజ్ఞానుష్ఠానాంతరము వెంటనే మూఁడు మారులు పఠించవలెను. పరిధీయతే = సమాప్యతే యయా సా, పరిధానీయా. ఈ ఋక్కుచే బ్రహ్మయజ్ఞము సమాప్తి చేయఁబడుచున్నదని వ్యుత్పత్త్యర్థము. ఇచట సమాప్తి కాలమునందు పఠించవలసిన మంత్రవిశేషము విధించఁబడినది.

5. మంత్రము. అప ఉపస్పృశ్య గృహానేతి తతో యత్కించ దదాతి సా దక్షిణా (ం), ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ద్వితీయ ప్రపాఠకే త్రయోదశోఽనువాకః ॥ ం౩ ॥

అర్థము: అపః = ఉదకములను, ఉపస్పృశ్య = స్పృశించి, గృహాన్ = గృహములను ఏతి = పొందవలెను. యత్కించ = ఏ కొంచెమునైనను, దదాతి = దానము చేయవలెను. సా దక్షిణా = ఆ దక్షిణ, (గృహే ఏవ = గృహమునందే, దేయా = ఈ యఁదగినది. న చ అరణ్యే = అరణ్యమునందు ఈయరాదు).

తాత్పర్యము: గ్రామ బహిర్భాగమునఁగాని, అరణ్యమునందుఁగాని బ్రహ్మయజ్ఞము చేసిన బ్రాహ్మణుఁడు బ్రహ్మయజ్ఞాను ష్ఠానానంతరము "నమో బ్రహ్మణే" ఋక్కును మూఁడు మారులు పఠించి పిమ్మట గృహమునకు వచ్చి అచట ఏ కొంచెమునైనను దక్షిణగా నీయవలెను. అరణ్యమునందు దక్షిణను ఈయరాదు. సమాప్తి ఋక్పఠనానంతర కర్తవ్యము ఇచట చూపఁబడినది.

త్రయోదశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ద్వితీయ ప్రపాఠకే చతుర్దశోఽనువాకః ।

1. మంత్రము. తస్య॒ వా ఏ॒తస్య॑ య॒జ్ఞస్య॒ మేఘో॑ హవి॒ర్ధానం॑ వి॒ద్యుద॒గ్ని ర్వ॒ర్షగ్ం

హ॒వి స్త॒నయి॒త్ను ర్వ॑షట్కా॒రో యద॑వ॒స్ఫూర్జ॑తి॒ సోఽను॑వషట్కా॒రో

వా॒యురా॒త్మాఽమా॑వా॒స్యా॑ స్విష్ట॒కృత్-, ఇతి ॥

అర్థము: తస్య ఏతస్య యజ్ఞస్య = ఆ యీ బ్రహ్మయజ్ఞమునకు మేఘః = మేఘము, హవిర్ధానం వై = హవిస్సును వహించునట్టి శకటమే. విద్యుత్ = మెఱుపు, అగ్నిః = అగ్ని, వర్షమ్ = వర్షము, హవిస్సు. స్తనయిత్నుః = మేఘ గర్జనము, వషట్కారః = వషట్కారము. అవస్ఫూర్జతి యత్ = గర్జించుచున్న దనునది ఏది కలదో, సః = అది అనువషట్కారః = అనుక్రమముగ వషట్కారము. వాయుః = వాయువు, ఆత్మా = యజమానుఁడు. అమావాస్యా = అమావాస్య, స్విష్టకృత్ = స్విష్టకృదగ్ని.

తాత్పర్యము: గ్రహణాధ్యయనమునందు అనధ్యయన కారణము లైనవి బ్రహ్మయజ్ఞాధ్యయనమునందు స్వాధ్యాయమును నివారింపఁ జాలవని చెప్పుటకై ఆ అనధ్యయన కారణములకు యజ్ఞాంగత్వము ఇచట ఉపచరింపఁ బడుచున్నది. అకాలమునందు సంభవించునట్టి మెఱుపు, ఉఱుము, వృష్టులను అనధ్యయన హేతువులనుగా ఆపస్తంబ మహర్షి చెప్పియుండెను. ఆ అకాల మేఘము గ్రహణాధ్యయనమునందు నిషిద్ధ మైనను, బ్రహ్మయజ్ఞాధ్యయనమునందు గ్రహింపఁదగినదియే. సోమయాగమునందు హవిర్వాహకమైన శకటము (హవిర్ధానము) నిషిద్ధము కాని విధముగ మేఘము కూడ నిషిద్ధము కాదు. విద్యుదాదుల విషయమునఁ గూడ ఈ విధముగనే చూడఁదగినది.

ఈ బ్రహ్మయజ్ఞమునకు మేఘము హవిర్ధానమే. అనఁగా హవిర్ధాన స్థానీయము. విద్యుత్తు గ్రామ గృహాది దాహకమైన అగ్ని స్థానీయము. వర్షము హవిస్స్థానీయము. ఉఱుము వషట్కార స్థానీయము. అవస్ఫూర్జనము అనువషట్కార స్థానీయము. (వషట్కారానంతర స్థితి వంటిది). అకాలమున మహోత్పాత రూపమైన వాయువు యజమాన స్థానీయము. అమావాస్య స్విష్టకృదగ్ని స్థానీయము.

2. మంత్రము. య ఏ॒వం వి॒ద్వాన్మే॒ఘే వ॒ర్షతి॑ వి॒ద్యోత॑మానే స్త॒నయ॑త్య

వ॒స్ఫూర్జ॑తి॒ పవ॑మానే వా॒యా వ॑మావా॒స్యా॑యాగ్ం స్వాధ్యా॒య మధీ॑తే॒

తప॑ ప॒వ తత్త॑ప్యతే॒ తపో॑ హి స్వాధ్యా॒య ఇతి-, ఇతి ॥

అర్థము: యః = ఏ పురుషుఁడు, ఏవమ్ = ఈ విధముగ, విద్వాన్ = తెలిసికొనినవాఁడై, మేఘే వర్షతి సతి = మేఘము వర్షించుచుండఁగా, విద్యోతమానే = మెఱుపు ప్రకాశించుచుండఁగా, స్తనయతి అవస్ఫూర్జతి =

ఉఱుము ఉఱుము చుండఁగా, వాయౌ = వాయువు, పవమానే సతి = వీచుచుండఁగా, అమావాస్యాయామ్ = అమావాస్యయందును, స్వాధ్యాయమ్ = స్వాధ్యాయమును, అధీతే = అధ్యయనము చేయుచున్నాఁడో, తపః ఏవ = తపస్సే అయి, తత్ తప్యతే = అది చేయఁబడుచున్నది. స్వాధ్యాయః = బ్రహ్మయజ్ఞ స్వాధ్యాయము, తపః హి = తపో రూపము కదా!

తాత్పర్యము: శ్రుతి పూర్వ మంత్రమున అనధ్యాయ హేతువులను నివారించి, యిచట ఆ అనధ్యాయ హేతువులైన అకాల మేఘాదులు ఉపాదేయములే (గ్రహింపఁదగినవే) యని తెలియఁజేయుచున్నది. మేఘాదులు విరోధులు కావని తెలిసికొనిన యతఁడు మేఘాది నిమిత్తములు ఉన్నను స్వాధ్యాయము నధ్యయనము చేసినచో ఆ స్వాధ్యాయాధ్యయనము కృచ్ఛ్ర చాంద్రాయణాదికమువలె తపస్సుగానే చేయఁబడినదగును. చాంద్రాయణాది తపస్సు మేఘాదులు సంభవించినపుడు వర్జించఁబడుట లేదు కదా!

3. మంత్రము. ఉత్తమం నాకగ్ం రోహత్యుత్తమః సమానానాం భవతి యావన్తగ్ం
హ వా ఇమాం విత్తస్య పూర్ణాం దదత్స్వర్గం లోకం జయతి తావన్తం
లోకం జయతి భూయాగ్ంసం చాక్షయ్యం చాప పునర్మృత్యుం జయ
తి బ్రహ్మణః సాయుజ్యం గచ్ఛతి (౧), ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ద్వితీయ ప్రపాఠకే చతుర్దశోఽనువాకః ॥ ౧౪ ॥

అర్థము: (అయమ్ = ఈ బ్రహ్మయజ్ఞానుష్ఠాత, అనేన = ఈ బ్రహ్మయజ్ఞముచే, మరణాత్ ఊర్ధ్వమ్ = మరణానంతరము,) ఉత్తమం నాకమ్ = ఉత్తమమైన స్వర్గమును, ఆరోహతి = అధిష్ఠించుచున్నాఁడు. (జీవన సమయే = జీవించుచున్న సమయమునందు), సమానానామ్ = సమానులలో (సజాతీయులలో) ఉత్తమః = ఉత్తముఁడు, భవతి = అగుచున్నాఁడు. (అనఁగా-) విత్తస్య (విత్తేన) పూర్ణామ్ = ధనముతో నిండిన, ఇమామ్ = ఈ భూమిని, దదత్ = బ్రాహ్మణులకు దానము చేయునట్టి పురుషుఁడు, యావన్తం హ వై స్వర్గమ్ = అనేక భోగములతో నిండిన ఎంత స్వర్గమునైతే, జయతి = జయించుచున్నాఁడో (పొందుచున్నాఁడో), తావన్తం లోకం జయతి = అంత స్వర్గమును (ఇతఁడు) పొందుచున్నాఁడు. భూయాంసమ్ = అధికమును గూడ, జయతి = పొందుచున్నాఁడు. అక్షయ్యం చ = పునరావృత్తి రహిత లోకమును గూడ, జయతి = పొందుచున్నాఁడు. పునః = మఱల, మృత్యుమ్ = మృత్యువును, అపజయతి = నివారించుచున్నాఁడు. బ్రహ్మణః = బ్రహ్మము యొక్క, సాయుజ్యమ్ = సాయుజ్యమును (మోక్షమును), జయతి = పొందుచున్నాఁడు.

తాత్పర్యము: ఒకప్పుడును విడువక చేయఁబడిన బ్రహ్మయజ్ఞమునకు ఫలము ఇచట చూపఁబడుచున్నది- బ్రహ్మయజ్ఞము చేసిన బ్రాహ్మణుఁడు మరణానంతరము ఉత్తమమైన స్వర్గమును పొందును. జీవించుచున్న కాలమున

సమానులలో ఉత్తముఁడగును. ఉత్తమ స్వర్గమే వివరించఁబడుచున్నది. ధన సమృద్ధమైన భూమిని బ్రాహ్మణులకు దానము చేసిన పురుషుఁడు అనేక భోగములతో కూడిన ఎంత స్వర్గమును పొందునో ఇతఁడును అంత స్వర్గమును పొందును. అంతకంటె అధికముగఁ గూడ పొందును. పునరావృత్తి రహిత లోకమును కూడ పొందును. దానిని పొందిన యనంతరము మఱల మృత్యువును పొందఁడు. మఱేమనఁగా పరబ్రహ్మము యొక్క సాయుజ్యమును (మోక్షమును) పొందును.

చతుర్దశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ద్వితీయ ప్రపాఠకే పఞ్చదశోఽనువాకః ।

1. మంత్రము. తస్య వా ఏతస్య యజ్ఞస్య ద్వావనధ్యాయౌ యదాత్మాఽశుచి

ర్యద్దేశః-, ఇతి ॥

అవతారిక: గ్రహణాధ్యయనమునందుఁ గల అనధ్యాయ కారణములను తొలఁగించి అనధ్యాయమునకు కారణాంతరము ఇచట చూపఁబడుచున్నది.

అర్థము: తస్య ఏతస్య యజ్ఞస్య = పూర్వోక్తమైన ఈ బ్రహ్మయజ్ఞమునకు, ద్వౌ అనధ్యాయౌ వై = రెండు అనధ్యాయములే, (విద్యేతే = ఉంటున్నవి). యత్ = ఎప్పుడు, ఆత్మా = యజమానుఁడు, అశుచిః = శుచి లేనివాఁడు, భవతి = అగుచున్నాఁడో, తదానీమ్ = అప్పుడు, ఏకః అనధ్యాయః = ఒక అనధ్యాయము. యత్ దేశః అశుచిః = ప్రదేశము మూత్ర పురీషాదులచే అశుచి యైనచో, సః = అది, ద్వితీయః అనధ్యాయః = రెండవ అనధ్యాయము.

తాత్పర్యము: పూర్వోక్తమైన ఈ బ్రహ్మయజ్ఞమునకు రెండు అనధ్యాయములే కలవు. యజమానుఁడు అశుచిగా ఉన్ననాడు ఒక అనధ్యాయము. ప్రదేశము మూత్ర పురీషాదులచే అశుచిగా ఉన్ననాడు రెండవ అనధ్యాయము. ఇఁక మూఁడవ అనధ్యాయ హేతువు లేదు.

2. మంత్రము. సమృద్ధిర్దైవతాని-, ఇతి ॥

అర్థము: సమృద్ధిః = బ్రహ్మయజ్ఞ సామగ్రి, దైవతాని = దేవతలే.

తాత్పర్యము: ఇతర యజ్ఞములందు ద్రవ్యార్జనాదికముచే సామగ్రి సంపాదించఁ బడుచున్నది. ఈ బ్రహ్మయజ్ఞము నందు దేవతలే సామగ్రి. బాహ్య సాధనము కొంచెము కూడ అపేక్షించఁబడుట లేదు. కనుక బ్రహ్మయజ్ఞము సులభము. ఇచట బ్రహ్మయజ్ఞమునకు సులభత్వము చూపఁబడినది.

3. మంత్రము. య ఏవం విద్వాన్మహారాత్ర ఉషస్యుదితే వ్రజగ్ం స్తిష్ఠన్నాసీనః

శయానోఽరణ్యే గ్రామే వా యావత్తరసగ్ం స్వాధ్యాయ మధీతే సర్వాం

ల్లోకా ఞ్జయతి సర్వాంల్లోకా నన్నృణోఽనుసంచరతి తదేషాఽభ్యుక్తా-, ఇతి ॥

అర్థము: యః = ఏ పురుషుఁడు, ఏవమ్ = ఈ పూర్వోక్త విధముగ, విద్వాన్ = తెలిసికొనినవాఁడై, మహారాత్రే = మహారాత్రి యందుఁగాని, ఉషసి ఉదితే = ఉషోదయము కాఁగానే కాని, వ్రజన్ = నడచుచు, తిష్ఠన్ = నిలుచుండుచు, ఆసీనః = కూర్చుండినవాఁ డగుచు, శయానః = పరుండినవాఁ డగుచును కాని, అరణ్యే

= అరణ్యమునందుఁ గాని, గ్రామే వా = గ్రామమునందుఁ గాని, యావత్ తరసమ్ = యథాశక్తి, స్వాధ్యాయమ్ = స్వాధ్యాయమును, అధీతే = అధ్యయనము చేయుచున్నాఁడో, సః = ఆ పురుషుఁడు, సర్వాన్ లోకాన్ = అపేక్షితములైన సర్వ లోకములను, జయతి = పొందుచున్నాఁడు. అనృణః = ఋణ విహీనుఁడై, సర్వాన్ లోకాన్ అనుసంచరతి = సర్వలోకములను అనుక్రమముగ సంచరించుచుండును. తత్ = ఆ యర్థమునందు, ఏషా = ఈ వక్ష్యమాణ ఋక్కు, అభ్యుక్తా = స్పష్టముగఁ జెప్పఁబడినది.

తాత్పర్యము: బ్రహ్మయజ్ఞముచే దేవతలు సంతుష్టులు కాఁగా ఫలము తప్పక కలుగును. కావున ఇటువంటి బ్రహ్మయజ్ఞము విషయమున కాలాది వైకల్య శంకను పరిత్యజించి యజ్ఞానుష్ఠానమునందు ఫలసిద్ధిని శ్రుతి చూపుచున్నది.

'ఈ బ్రహ్మయజ్ఞమునకు పైని చెప్పిన అనధ్యయన హేతువులు గాక ఇతర హేతువులు లేదు. యజ్ఞ సామగ్రియు ప్రయాస సాధ్యము కాదు, అని యీ విధముగ తెలిసికొనిన పురుషుఁడు కాలవిషయమునను, ఆసనాది విషయమునను, దేశవిషయమునను శ్రద్ధామాంద్యమును పరిత్యజించి యథాశక్తి స్వాధ్యాయము నధ్యయనము చేయుచున్న పురుషుఁడు తా నపేక్షించిన సర్వ లోకములను పొందును. ఆ యా లోకములందు ఇతర పురుషునివలె ఋణ యుక్తుఁడు కాఁడు. మఱేమనఁగా- ఋణ విహీనుఁడే అయి ఆ యా లోకముల ననుసరించి తిరుగుచుండును. ఆ ఋణ రహితుని అనుసంచారము నందు ఒకానొక ఋక్కు కలదు.

4. మంత్రము. అనృణా అస్మిన్నృణాః పరస్మిగ్ంస్తృతీయే లోకే అనృణాః

స్యామ । యే దేవయానా ఉత పితృయాణాః సర్వాన్పథో అనృణా

అక్షీయేమేతి-, ఇతి ॥

అర్థము: అస్మిన్ లోకే = ఈ భూ లోకమునందు, పరస్మిన్ లోకే = అంతరిక్ష లోకమునందు, తృతీయే లోకే = మూఁడవదియైన ద్యు లోకమునందును, అనృణాః = ఋణ రహితులము, స్యామ = అగుదుము. యే = ఏవి, దేవయానాః = ఉత్తరమార్గ విశేషములో, ఉత = మఱియు, యే = ఏవి, పితృయాణాః = దక్షిణమార్గ విశేషములో, సర్వాన్ పథః = ఆ సర్వ మార్గములను, అనృణాః = ఋణ రహితులమై, అక్షీయేమ = అంతటను పొందుదుము. ఇతి = అని, (సర్వేషాం మతమ్ = అందఱియొక్క మతము).

తాత్పర్యము: ఈ పృథివ్యంతరిక్ష ద్యులోకములందును బ్రహ్మయజ్ఞ బలము వలన మేము ఋణ రహితుల మగుదుము గాక. ఋణము లేకుండుటచే ప్రతిబంధము ఉండదు కనుక దేవయాన పితృయాణ మార్గముల నన్నింటిని అంతటను పొందుదుము. ఋషుల ఋణము బ్రహ్మయజ్ఞముచే తొలఁగి పోవుననునది అందఱి మతము. ఇది ఋణ రహితుని అనుసంచారమును తెలియఁజేయు ఋక్కు.

5. మంత్రము. అగ్నిం వై జాతం పాప్మా జగ్రాహ తం దేవా ఆహుతీభిః

పాప్మాన మపాఘ్న న్నాహుతీనాం యజ్ఞేన యజ్ఞస్య దక్షిణాభి

ర్దక్షిణాభి ర్దక్షిణానాం బ్రాహ్మణేన బ్రాహ్మణస్య ఛన్దోభి శ్ఛన్ద

సాగ్ం స్వాధ్యాయేనాపహతపాప్మా స్వాధ్యాయో దేవపవిత్రం వా

ఏతత్తం యోఽనూత్సృజత్యభాగో వాచి భవత్యభాగో నాకే

తదేషోఽభ్యుక్తా-, ఇతి ॥

అర్థము: జాతం వై అగ్నిమ్ = సృష్ట్యాదియందు పుట్టిన మాత్రుడేయైన అగ్నిని, పాప్మా = పాపము, జగ్రాహ = గ్రహించెను. తం పాప్మానమ్ = ఆ అగ్నిగతమైన పాపమును, దేవాః = దేవతలు, ఆహుతీభిః = ఆహుతులచే, అపాఘ్నన్ = నశింపఁజేసిన వారైరి. ఆహుతీనామ్ = ఆహుతుల సంబంధియైన, పాప్మానమ్ = పాపమును, యజ్ఞేన = యజ్ఞముచే, అపాఘ్నన్. యజ్ఞస్య = యజ్ఞ సంబంధియైన, పాప్మానమ్ = పాపమును, దక్షిణాభిః = దక్షిణలచే, అపాఘ్నన్. దక్షిణానామ్ = దక్షిణల సంబంధియైన, పాప్మానమ్ = పాపమును, బ్రాహ్మణేన = బ్రాహ్మణునిచే, అపాఘ్నన్. బ్రాహ్మణస్య = బ్రాహ్మణుని సంబంధియైన, పాప్మానమ్ = పాపమును, ఛన్దోభిః = గాయత్ర్యాది ఛ్ఛందస్సులచే, అపాఘ్నన్. ఛన్దసామ్ = ఛందస్సంబంధియైన, పాప్మానమ్ = పాపమును, స్వాధ్యాయేన = స్వాధ్యాయముచే, అపాఘ్నన్ = నశింపఁజేసిరి. స్వాధ్యాయః = స్వాధ్యాయము, అపహత పాప్మా = పోఁగొట్టఁబడిన పాపము కలది.

ఏతత్ = ఈ స్వాధ్యాయము, దేవపవిత్రం వై = దేవతలకును శోధకమే. ('దేవపవిత్రమ్' అమ విధేయమునకు విశేషణమైన ఏతచ్ఛబ్దము విధేయ ప్రాధాన్యముచే నపుంసకముగా ప్రయుక్త మైనది. పవిత్ర శబ్దము నపుంసకము.) యః = ఏ పురుషుఁడు, తమ్ = ఆ స్వాధ్యాయమును, అనూత్సృజతి = వెంటనే పరిత్యజించు చున్నాఁడో, సః = అతఁడు, వాచి = వాక్కునందు, అభాగః = భాగ్య రహితుఁడు, భవతి = అగుచున్నాఁడు. నాకే = స్వర్గ విషయమునఁ గూడ, అభాగః = భాగ్య విహీనుఁడు, భవతి = అగుచున్నాఁడు. తత్ = ఆ అర్థమునందు, ఏషా = ఈ వక్ష్యమాణమైన ఋక్కు, అభ్యుక్తా = చెప్పఁబడినది.

తాత్పర్యము: అగ్ని సృష్ట్యాదియందు పాపులయొక్క పాపమును శోధించుటకై పుట్టుటచే పుట్టిన వెంటనే ఆ యగ్నిని పాపము సంక్రమించెను. కనుకనే భాండాదులను శోధించుటకై మఱొకమారు అగ్నిచే వెచ్చఁ జేయవలెనని స్మృతికారులు చెప్పుచున్నారు. లోకమునందు అత్యంత మలినమైన వస్త్రమును అల్పజలముచే ప్రక్షాళనము చేసినప్పుడు వస్త్రమాలిన్య మంతయు జలమునందు ప్రవేశించు విధముగ శోధింపఁదగిన వస్తువునందలి పాపము శోధకుఁడైన అగ్నియందు ప్రవేశించెను. ఆ అగ్నియందు ప్రవేశించిన పాపమును దేవతలు ఆహుతులచే పోఁగొట్టిరి. ఆహుతి గతమైన పాపము నంతటిని యజ్ఞము చేతను, యజ్ఞగత పాపమును దక్షిణలచేతను, దక్షిణా గత పాపమును దక్షిణలను ప్రతిగ్రహించునట్టి బ్రాహ్మణుని చేతను, బ్రాహ్మణ గత పాపమును ఆ యా మంత్రగతములైన గాయత్ర్యాది ఛ్ఛందస్సులచేతను, ఛందో గత పాపమును

స్వకీయ శాఖాధ్యయన రూప స్వాధ్యాయము చేతను నశింపఁజేసిరి. స్వాధ్యాయ గత పాపమును నశింపఁ జేయునది ఏది? అని ప్రశ్నించరాదు. స్వాధ్యాయము పావ రహితమైనది. ఏ కొంచెము పాపము కూడ స్వాధ్యాయమును స్పృశింపఁజాలదు. కనుకనే స్వాధ్యాయము దేవతలకుఁ గూడ శోధకమగుచున్నది.

దేవతలు పూర్వజన్మమందు మనుష్యులుగా నుండి స్వాధ్యాయము నధ్యయనము చేసి తదర్థమును గూడ అనుష్ఠించి శుద్ధులై దేవత్వమును పొందిరి. అందువలన అటువంటి యీ స్వాధ్యాయమును మొదట ప్రారంభించి అనంతరము పరిత్యజించిన పురుషుఁడు వాక్కునందు భాగ్య రహితుఁడగును. స్వాధ్యాయాధ్యయనము వాఙ్మాత్ర నిష్పాద్య మగుటవలన అప్రయాస సాధ్యమైనది. ప్రయాస రహితమును, మహాఫల హేతుభూతమునగు అటువంటి వాక్కునందుఁ గూడ భాగ్యము ఆ పరిత్యజించిన పురుషునకు లేదు. మహాప్రయాస నిష్పాద్యమును, జ్యోతిష్టోమాది సాధ్యమునైన స్వర్గమునందు భాగ్యము ఆ స్వాధ్యాయ పరిత్యక్తకు లేదని ప్రత్యేకముగ చెప్పవలెనా? తన చేతియందలి చింతామణిని అగ్నియందు పడవేసినవాఁడు భాగ్యహీనుఁడని చెప్పుటయందు ఎవ్వనికి సందేహము ఉండదు. కావున ఈ స్వాధ్యాయ పరిత్యాగము చింతామణి పరిత్యాగ సదృశ మనెడి అర్థమునందు ఒకానొక ఋక్కు కలదు.

6. మంత్రము. యస్తిత్యాజ సఖివిదగ్ం సహాయ్యం న తస్య వాచ్యపి భాగో అస్తి ।

యదీగ్ం శృణోత్యలకగ్ం శృణోతి న హి ప్రవేద సుకృతస్య పన్థామితి-, ఇతి ॥

అర్థము: యః = ఏ పురుషుఁడు, సఖివిదమ్ = మిత్రుని తెలిసికొనినదియు, సహాయమ్ = స్వయముగ మిత్రమునైన, స్వాధ్యాయమును, తిత్యాజ = పరిత్యజించెనో, తస్య = వానికి, వాచ్యపి = వాక్కునందుఁ గూడ, భాగః = భాగ్యము, నాస్తి = లేదు. శృణోతి యదీమ్ = శాస్త్రములను వినుచున్నవాఁడైనను, అలకమ్ = అనృతమునే, శృణోతి = వినుచున్నాఁడు. సః = అతఁడు, సుకృతస్య = పుణ్యము యొక్క, పన్థామ్ = మార్గమును, న ప్రవేద హి = తెలిసికొనుట లేదు. కదా! ఇతి = అనెడి ఈ ఋక్కు. (ఆమ్నాతా = ఆమ్నాతమైనది).

తాత్పర్యము: వాఙ్మాత్ర నిష్పాద్యమైన వేదాధ్యయనమును చేయుచున్న పురుషుని వేదము సమస్త పాపములను పోఁగొట్టి తద్ద్వారా మోక్ష పర్యంతమైన ఉత్తమగతి నొనఁగుటచే ప్రియ సఖునివలె అతిస్నేహముతో పాలించుచున్నది. ఆ కారణము వలన అధ్యయనము చేయువానిని సఖునిగాఁ దెలిసికొనుచుండుటచే వేదము 'సఖివిత్' అయినది. (అధ్యేతారం సఖాయం వేత్తీతి, సఖివిత్ స్వాధ్యాయః). స్వాధ్యాయాధ్యయనము వలన ఒకప్పుడును అపాయము కలుగదు కనుక ఆ స్వాధ్యాయాధ్యేతకు స్వాధ్యాయము స్వయముగ మిత్రము కూడ నగుచున్నది. నిరంతరము అధ్యయనము చేయుచున్న పురుషుని స్వాధ్యాయము ఒకప్పుడును పరిత్యజించదు. ఇంకను అనుదినము అతిశయముగ అతనికి అధీన మగును. అటువంటి సఖివిత్తు, స్వయముగఁ గూడ మిత్రమైన స్వాధ్యాయమును పరిత్యజించిన వానికి వాక్కునందుఁ గూడ భాగ్యము లేదు. ఆయాస రహితమును, మహాఫలవంతమునైన పాఠమునందుఁ గూడ భాగ్యము లేదని అర్థము. ఇఁక మహాప్రయాస సాధ్యమైన అనుష్ఠానము నందుఁగాని, ఫలమునందుఁ గాని భాగ్యము లేదని ఏమి చెప్పవలెను?

స్వాధ్యాయ త్యాగి ఒకానొకప్పుడు విద్వత్సభయందు కూర్చుండి బహు శాస్త్రములను వినినను, అది పురుషార్థ పర్యవసానము కాదు కనుక అప్పుడతఁడు అనృతమునే (అలీకమునే) వినినవాఁడగును. కావ్య నాటకాలంకారాది శ్రవణముచే వృధా ఆయుఃక్షయమే అగును కాని, పురుషార్థము కలుగదు. "నానుధ్యాయా ద్బహూఞ్ఛబ్దాన్వాచో విగ్లాపనం హి తత్" = 'వేదవ్యతిరిక్త శబ్దజాలము కంఠశోష మాత్ర పర్యవసాయి' యగునని వాజసనేయులు చెప్పుచున్నారు. ఈ వేదత్యాగి పుణ్యానుష్ఠాన మార్గమును తెలిసికొనుట లేదు కనుక అతనికి కంఠశోషము మాత్రము మిగులును.

పురుషుఁడు రెండు విధములుగ కోరుచుండును. ఐహిక జీవనము ఒక విధము. ఆముష్మికములైన భోగమోక్షలు రెండవ విధము. వానిలో జీవనమునకై కృషివాణిజ్యాదికమువలె కావ్యాదులందు సాధనము చేయవలెను. ఆముష్మిక మార్గము నైనచో వేదము లేకుండ అంతటను తెలిసికొనలేఁడు. అందువలన శాస్త్రాంతరములను వినువానికి కంఠశోషమే మిగులును. కేవలము సుకృత జ్ఞానాభావమే కాదు, అతనికి మహాదురితము కూడ సంభవించును. కనుకనే "యోఽనధీత్య ద్విజో వేదా నన్యత్ర కురుతే మతిమ్ । స జీవన్నేవ శూద్రత్వమాశు గచ్ఛతి సాన్వయః"॥ వేదముల నధ్యయనము చేయక ఇతర విద్యలందు బుద్ధిని ప్రవేశపెట్టిన బ్రాహ్మణుఁడు (ద్విజుఁడు) జీవించియుండఁగనే అన్వయ సహితముగ శూద్రత్వమును పొందు'నని మనుస్మృతి చెప్పుచున్నది. ఈ ఋక్కు స్వాధ్యాయ పరిత్యాగము హస్తగత చింతామణి పరిత్యాగము వంటిదని చెప్పునట్టిది.

7. మంత్రము. తస్మాత్స్వాధ్యాయోఽధ్యేతవ్యో యం యం క్రతు మధీతే తేన తేనా

స్యేష్టం భవత్యగ్నే ర్వాయో రాదిత్యస్య సాయుజ్యం గచ్ఛతి తదేషాఽభ్యుక్తా-, ఇతి ॥

అర్థము: తస్మాత్ = స్వాధ్యాయము లేకుండ సుకృత మార్గము తెలియనందువలన, స్వాధ్యాయః = స్వాధ్యాయము, అధ్యేతవ్యః = అధ్యయనము చేయఁదగినది. యం యం క్రతుమ్ = ఏ యే క్రతువును, అధీతే = సాంగముగ అధ్యయనము చేయుచున్నాఁడో, తేన తేన = ఆ యా క్రతువు చేత, అస్య = ఈ అధ్యేతకు, ఇష్టమ్ = ఇష్టము, భవతి = అగుచున్నది. సః = అతఁడు, అగ్నేః = అగ్నియొక్క, వాయోః = వాయువు యొక్క, ఆదిత్యస్య = ఆదిత్యుని యొక్క, సాయుజ్యమ్ = సాయుజ్యమును, గచ్ఛతి = పొందుచున్నాఁడు. తత్ = ఆ వేదవిదుని మాహాత్మ్యమునందు, ఏషా = ఈ వక్ష్యమాణ ఋక్కు, అభ్యుక్తా = చెప్పఁబడినది.

తాత్పర్యము: స్వాధ్యాయము లేకుండ సుకృత మార్గము తెలియదు కావున స్వాధ్యాయము అధ్యయనము చేయవలెను. గ్రహణమునందును, బ్రహ్మయజ్ఞము నందును, స్వాధ్యాయాధ్యయనము చేయవలెనని అర్థము. ఆ గ్రహణాధ్యయనము, బ్రహ్మయజ్ఞాధ్యయనము అను ఉభయము పరమ పురుషార్థ సాధనమని తైత్తిరీయోపనిషత్తు నందు బహు ఋషుల మతభేద ప్రసంగోపన్యాసము చేత విస్పష్టముగ ఆమ్నాతమైనది.

"స్వాధ్యాయ ప్రవచనే ఏవేతి నాకో మౌద్గల్యః తద్ధి తపస్తద్ధి తపః" ఇతి ॥ (శిక్షావల్లి) సత్యవదనమే పరమ పురుషార్థ సాధనమని రాథీతరుని మతము. కృచ్ఛ్ర చాంద్రాయణాది రూప తపస్సే పరమ పురుషార్థ సాధనమని పౌరిశిష్టి యొక్క మతము. అత్యంత రహస్య దర్శియైన మౌద్గల్యుఁడు మాత్రము రహస్యార్థ

మగుటవలన ఆ ఉభయమును చెప్పి యుండెను. అందు గ్రహణమునకై అధ్యయనము (స్వాధ్యాయము), గృహీతమైన వేదమును ప్రకర్షముగ బ్రహ్మయజ్ఞ రూపమున వచించుట ప్రవచనము. సత్యము తపస్సు అను ఉభయము స్వాధ్యాయార్థ సిద్ధ మగుటవలన ఆ స్వాధ్యాయ ప్రవచనములు రెండే పరమ పురుషార్థ సాధనములు. నిరంతరము స్వాధ్యాయము నధ్యయనము చేయువానికి అనృతమును పలుకుట యందు ప్రసక్తి ఉండదు. నిషిద్ధ విషయములం దాసక్తములైన ఇంద్రియముల ఔద్ధత్యమును బలక్షయము ద్వారా వారించుటకై కృచ్ఛ్ర చాంద్రాయణాదికముచే శరీర శోష రూపమైన తపస్సు చేయఁబడుచున్నది. స్వాధ్యాయ పరునకు విషయ మాత్ర చింతనమే ఉండదు. ఇఁక దుష్ట విషయములందు ప్రవృత్తి ఎట్లు కలుగును? ఈ సర్వమును గ్రహించియే మౌద్గల్యుఁడు "తద్ధి తప స్తద్ధి తపః" అని ప్రసిద్ధి వాచకమైన 'హి' శబ్దముచే, వీప్సచేతను స్వాధ్యాయ ప్రవచనములందు ఆదరమును చూపెను.

స్వాధ్యాయ పాఠ మాత్రముచే యాగానుష్ఠానము సిద్ధము కాదు కనుక పురుషార్థము లేదని శంకించ నవసరము లేదు. ఈ అధ్యేత అగ్నిష్టోమ వాజపేయ రాజసూయాశ్వమేధాదులలో ఏ యే క్రతువును సాంగముగ అధ్యయనము చేయునో, అధ్యేతకు ఆ యా క్రతువుచే ఇష్టము కలుగును. యాగము కాయికము, వాచికము, మానసము నను భేదములచే మూఁడు విధములుగా నున్నది. వానిలో స్వాధ్యాయాధ్యేతకు వాచిక యాగము నిష్పన్న మగుచున్న దనుటలో వివాదము లేదు. అధ్యేత అర్థమును గూడ తెలిసికొను చున్నచో అధ్యయన కాలమందు తదనుసంధానము ఉండుట వలన మానసమైన యాగము కూడ నిష్పన్న మగుచున్నది. ద్రవ్యార్జన రహితునకు అధికారము లేదు కనుక కాయిక యాగము అధ్యేతకు కాయిక యాగము చేయుట కధికారము కల అధ్యేత కాయికమును గూడ చేయును. కాయిక యాగము చేయని అధ్యేతకు వాచిక యాగముచేతనే ఆ ఫలము లభించును. కనుక ఈ స్వాధ్యాయాధ్యేత అగ్ని వాయ్వాదిత్యుల సాయుజ్యమును పొందును. ఆ వేదవిదుని మాహాత్మ్యమును తెలియఁజేయునట్టి ఋక్కు ఒకటి కలదు. పూర్వ మంత్రమున స్వాధ్యాయ పరిత్యాగమున బాధను జూపి శ్రుతి యిచట స్వాధ్యాయానుష్ఠానమున శ్రేయస్సును జూపినది.

8. మంత్రము. యే అర్వాఙుత వా పురాణే వేదం విద్వాగ్ంస మభితో

వదన్త్యాదిత్యమేవ తే పరివదన్తి సర్వే అగ్నిం ద్వితీయం తృతీయం

చ హగ్ంస మితి-, ఇతి ॥

అర్థము: అర్వాఙ్ = అధ్యేతృ రూపుఁడైన ఇదానీంతన మనుష్యుని, వా = లేదా, పురాణే = పురాతనకాలమందలి వ్యాస వసిష్ఠాది రూపుని గాని, వేదం విద్వాంసమ్ = పాఠము వలన, అర్థము వలనను వేదతత్త్వమును తెలిసికొనిన మహాత్ముని, యే = ఏ మూర్ఖులు, అభితః వదన్తి = అచ్చటచ్చట నిందించుచున్నారో, తే = ఆ మూర్ఖులు, సర్వే = అందఱు, ఆదిత్యమేవ = ఆదిత్యునే, పరివదన్తి = నిందించుచున్నవా రగుచున్నారు. తతః = పిమ్మట, ద్వితీయమ్ = ద్వితీయుఁడైన, అగ్నిమ్ = అగ్నిని, తతః = అనంతరము, తృతీయమ్ =

తృతీయుఁడైన, హంసమ్ = గమన శీలుఁడైన వాయువును, పరివదన్తి = నిందించుచున్నవా రగుచున్నారు. ఇతి = ఈ మంత్రముచే, (అగ్న్యాది రూపత్వ లక్షణమ్ = అగ్న్యాది రూపత్వ లక్షణమైన వేదవిన్మాహాత్మ్యమ్ = వేదవిదుని మహత్వము, దర్శితమ్ = చూపఁబడినది.)

తాత్పర్యము: అధ్యేతృ రూపుఁడైన ఈనాటి మనుష్యుని గాని, వ్యాస వసిష్ఠాది రూపుఁడైన పురాతనుని గాని, వేదతత్త్వము తెలిసిన మహాత్ముని నిందించిన మూర్ఖులందఱు ఆదిత్యునే నిందించినవారగుదురు. తరువాత ద్వితీయుఁడైన అగ్నిని, తృతీయుఁడైన గమనశీలుఁడగు వాయువుని నిందించినవా రగుదురు. ఈ వేదవిదుఁడు అగ్ని వాయ్వాదిత్య సాయుజ్యమునకు యోగ్యుఁ డగుటవలన ఇతనిని నిందించినచో అగ్న్యాదులను నిందించినట్లే యగును. ఈ మంత్రముచే అగ్న్యాది రూపత్వ లక్షణమైన వేదవిదుని మాహాత్మ్యము చూపఁబడినది. ఇది వేదవిదుని మాహాత్మ్యమును తెలియఁజేయు ఋక్కు.

9. మంత్రము. యావతీర్వై దేవతాస్తాः సర్వా వేదవిది బ్రాహ్మణే వసన్తి

తస్మాద్బ్రాహ్మణేభ్యో వేదవిద్భ్యో దివే దివే నమస్కుర్యా న్నాశ్లీలం

కీర్తయేద్దేతా ఏవ దేవతాः ప్రీణాతి (౯), ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ద్వితీయ ప్రపాఠకే పఞ్చదశోఽనువాకः ॥ ౧౫ ॥

అర్థము: యావతీः దేవతాः వై = ఎంతమంది దేవతలైతే, (సన్తి = కలరో), తాः సర్వాः = ఆ సర్వ దేవతలు, వేదవిది = వేదవిదుఁడైన, బ్రాహ్మణే = బ్రాహ్మణునియందు, వసన్తి = ఉంటున్నారు. తస్మాత్ = ఆ కారణము వలన, వేదవిద్భ్యः = వేదవిదులైన, బ్రాహ్మణేభ్యः = బ్రాహ్మణుల కొఱకు, నమः కుర్యాత్ = నమస్కారము చేయవలెను. అశ్లీలమ్ = అశుభమును, న కీర్తయేత్ = కీర్తించరాదు. (ఏతేన = ఈ వేదవిదుని సత్కరించుటచేత), ఏతాः దేవతాः ఏవ = ఈ దేవతల నందఱిని, ప్రీణాతి = సంతోషపఱిచినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: పైని ప్రదర్శితమైన ఋక్కు యొక్క తాత్పర్యము ఈ మంత్రముచే చెప్పఁబడుచున్నది. "అగ్ని రవమో దేవతానాం విష్ణుः పరమः" అని చెప్పఁబడుటవలన అగ్ని నుండి విష్ణువు వఱకుఁ గల దేవతలందఱు పాఠమువలనను, అర్థమువలనను వేదవిదుఁడైన బ్రాహ్మణునియందు నివసించుచున్నారు. ఒక్కొక్క మంత్రమునందు ఒక్కొక్క దేవత ప్రతిపాదించఁబడుచున్నాఁడు. ఆ మంత్రము లన్నియు అధ్యేతయొక్క వాక్కునందు, వేత్త యొక్క మనస్సునందును ఉంటున్నవి. అందువలన వేదవిదులైన బ్రాహ్మణులు సర్వదేవతా స్వరూపులు కనుక ప్రతిదినము వారిని నమస్కరించవలెను. వారిని గుఱించి ఏదియైన అశుభము ఉన్నదైనను, లేనిదైనను కీర్తించరాదు. ఈ వేదవిదుని సత్కారముచే సర్వదేవతలను గూడ సత్కరించినవాఁడగును.

పంచదశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ద్వితీయ ప్రపాఠకే షోడశోఽనువాకः ।

1. మంత్రము. రిచ్యత ఇవ వా ఏష ప్రైవ రిచ్యతే యో యాజయతి ప్రతి వా

గృహ్ణాతి యాజయిత్వా ప్రతిగృహ్య వానశ్నన్త్రిः స్వాధ్యాయం వేద మధీయీత-, ఇతి ॥

అర్థము: యः = ఏ పురుషుఁడు, యాజయతి = యజింపఁదగనివానిని యజింపఁ జేయుచున్నాఁడో, వా = లేదా, ప్రతి గృహ్ణాతి = నిషిద్ధ ద్రవ్యమును ప్రతి గ్రహించుచున్నాఁడో, (సः = ఆ పురుషుఁడు), రిచ్యతే ఇవ వై = కీర్తిశూన్యుని వలెనే, (భవతి = అగుచున్నాఁడు). ప్రరిచ్యతే ఇవ = పరలోకము నందును రిక్తుని వలె, (భవతి = అగుచున్నాఁడు). యాజయిత్వా = యజింపఁజేసి, వా = లేదా, ప్రతిగృహ్య = ప్రతిగ్రహించి, అనశ్నన్ = భుజించనివాఁ డగుచు, త్రిः = మూఁడు మారులు, స్వాధ్యాయం వేదమ్ = స్వ శాఖాధ్యయన రూపమైన వేదమును, అధీయీత = అధ్యయనము చేయవలెను.

తాత్పర్యము: స్వయముగ ఆపద లేనివాఁడైనను ద్రవ్యలోభమువలన యజ్ఞము చేయుట కర్హుఁడు కానివానిచేత యజ్ఞము చేయించువాఁడును, నిషిద్ధ ద్రవ్యమును ప్రతిగ్రహించినవాఁడునగు పురుషుఁడు ఇహలోకమునందు కీర్తి శూన్యునివలె నగును. అహో! ఈ దురాత్ముఁడు ధనికుఁడైనను ద్రవ్యలోభము వలన అన్యాయమును చేయుచున్నాఁడని సర్వ జనులు అతనిని నిందింతురు. ఇది ఈ లోకమునందు రిక్తత్వము. ఆ విధముగ పరలోకము నందుఁ గూడ ప్రకర్షముగ రిక్తుఁడే యగును. పుణ్యలోకము లేకుండుటయే ఆ రిక్తత్వము. (జీవనమునకై యాజన ప్రతిగ్రహములు శాస్త్రోక్తములైనను, నిషిద్ధ యాజన ప్రతిగ్రహ విషయము ఇచట చెప్పఁబడినదని గ్రహించవలెను.) కావున ద్రవ్యలోభము వలన అనర్హునిచే యజ్ఞము చేయించి కాని, నిషిద్ధ ద్రవ్యమును ప్రతిగ్రహించి కాని భోజన రహితుఁడై మూఁడు మారులు స్వ శాఖాధ్యయన రూపమైన వేదమును అధ్యయనము చేయవలెను. యజ్ఞమున కనర్హుఁడైన వానిచే యజ్ఞము చేయించినవానికిని, అయోగ్య పురుషుని యొక్క ద్రవ్యమును ప్రతిగ్రహించినవానికిని, ప్రాయశ్చిత్తముగ ఇచట స్వాధ్యాయము విధించఁబడినది.

2. మంత్రము. త్రిరాత్రం వా సావిత్రీం గాయత్రీ మన్వాతిరేచయతి-, ఇతి ॥

అర్థము: వా = లేదా, త్రిరాత్రమ్ = మూఁడు దినములు, సావిత్రీమ్ = సవిత్ర దేవతాకమైన, గాయత్రీమ్ = "తత్సవితు ర్వరేణ్యమ్" అను ఋక్కును, అన్వాతిరేచయతి = అనుష్ఠించి రిక్తమైన ఆత్మను అతిరిక్తము నుగాఁ జేసికొనవలెను.

తాత్పర్యము: పూర్వ మంత్రమునఁ జెప్పఁబడిన ప్రాయశ్చిత్తమును అనుష్ఠించుటకు అశక్తుఁడైన వానికి ప్రాయశ్చిత్తమున పక్షాంతరము ఇచట చెప్పఁబడుచున్నది. పూర్వోక్త ప్రాయశ్చిత్తము నాచరించలేని పురుషుఁడు సవిత్ర దేవతాకమైన "తత్సవితు ర్వరేణ్యమ్" అను ఋక్కును మూఁడు దినములు అనుష్ఠించి పూర్వము

చెప్పఁబడిన విధముగ రిక్తమైన తన యాత్మను అతిరిక్తముగాఁ జేసికొనవలెను. అపకీర్తిని, పుణ్యక్షయమును తొలఁగించుకొనవలెనని యర్థము.

3. మంత్రము. వర్షో దక్షిణా వరేణైవ వరగ్ం స్పృణోత్యాత్మా హి వరః (౧), ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ద్వితీయః ప్రపాఠకే షోడశోఽనువాకః ॥ ౧౬ ॥

అర్థము: వరః = శ్రేష్ఠమైన గోవు, దక్షిణా = దక్షిణ. వరేణైవ = శ్రేష్ఠమైన గో ద్రవ్యముచేత, వరమ్ = శ్రేష్ఠుఁడైన బ్రాహ్మణుని, స్పృణోతి = సంతోషపఱచినవాఁ డగుచున్నాఁడు. వరః = గోవు, ఆత్మా హి = ఆత్మ కదా!

తాత్పర్యము: పూర్వోక్త పక్షద్వయమునందును ఇచట దక్షిణ విధించఁబడుచున్నది. "గౌర్వై వరః" అని సూత్రకారుఁడు చెప్పియుండుట వలన పూర్వోక్త విధముగ ప్రాయశ్చిత్తము ననుష్ఠించిన పిమ్మట గోవును బ్రాహ్మణునకు దక్షిణగా నీయవలెను. ఈ విధముగ దక్షిణ నిచ్చిన పురుషుఁడు శ్రేష్ఠమైన గో ద్రవ్యముచే శ్రేష్ఠుఁడైన బ్రాహ్మణుని సంతోష పఱచినవాఁడగును. గోవు ఆత్మయే కావున తనతో సమాన మగుటవలన ఆ దక్షిణచే తననే దక్షిణగా నొసఁగినవాఁడగుటచే తత్పాప నివృత్తి యుక్తమగును.

షోడశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ద్వితీయ ప్రపాఠకే సప్తదశోఽనువాకః ।

1. మంత్రము. దుహే హ్వా ఏష ఛన్దాగ్ంసి యో యాజయతి స యేన యజ్ఞక్రతునా

యాజయేత్సోఽరణ్యం పరేత్య శుచౌ దేశే స్వాధ్యాయ మేవైన మధీయ న్నాసీత-, ఇతి ॥

అర్థము: యః = ఏ పురుషుఁడు, (ధన హీనుఁడైనప్పుడు) యాజయతి = అనర్హుని యజింపఁజేయుచున్నాఁడో, ఏషః = ఇతఁడు, ఛన్దాంసి = మంత్రములను, దుహే = రిక్తములనుగాఁ జేయుచున్నాఁడు. (తత్పరిహారాయ = ఆ దోషమును పరిహరించుటకై) సఃనః = అతఁడు, యేన యజ్ఞక్రతునా యాజయేత్ = ఏ యజ్ఞక్రతువును చేయించునో, సః = అతఁడు, అరణ్యమ్ = అరణ్యమును, పరేత్య = పొంది, శుచౌ దేశే = పరిశుద్ధమైన ప్రదేశమునందు, ఏనమేవ స్వాధ్యాయమ్ = ఈ క్రతుభాగము కలదియేయైన స్వాధ్యాయమును, అధీయన్ = అధ్యయనము చేయుచు, ఆసీత = కూర్చుండవలెను.

తాత్పర్యము: పూర్వము ఆపద లేని సమయమున అనర్హునిచే యజ్ఞము చేయించిన దుష్టయజమానునకు ప్రాయశ్చిత్తము చెప్పఁబడినది. ఇప్పుడు ఆపదయందు అనర్హునిచే యజ్ఞము చేయించిన యజమానునకు పూర్వ ప్రాయశ్చిత్తము కంటె అల్పమైన ప్రాయశ్చిత్తము విధించఁబడుచున్నది.

"ప్రాణస్య వై సమ్రాట్కామాయా యాజ్యం యాజయత్యప్రతిగృహ్యస్య ప్రతిగృహ్ణాతి" = 'ప్రాణ రక్షణమునకే యాగానర్హుని యజింపఁ జేయవచ్చును. ప్రతిగ్రహింపరాని ద్రవ్యమును ప్రతిగ్రహింప వచ్చున'ని వాజసనేయకమునందు చెప్పఁబడినది. కనుక ధనహీనుఁడైన పురుషుఁడు ప్రాణరక్షణమునకై యజ్ఞానర్హునిచే యజ్ఞము చేయించినచో, అతఁడు తన మంత్రములను ఫలరహితములనుగాఁ జేసినవాఁ డగును. ఆ దోషము పోవుటకై అతఁడు అరణ్యమునకు వెళ్లి పరిశుద్ధ ప్రదేశమునందు తాను చేయించిన యజ్ఞక్రతు భాగము గల స్వాధ్యాయము నధ్యయనము చేయుచు కూర్చుండవలెను. దానివలన ప్రాయశ్చిత్తము సంపన్న మగును.

2. మంత్రము. తస్యానశనం దీక్షా స్థాన ముపసద్య ఆసనగ్ం స్తుత్యా వాగ్జుహూ

ర్మన ఉపభృ ద్ధృతి ర్ధ్రువా ప్రాణో హవిః సామాధ్వర్యుః స వా ఏష

ప్రాణదక్షిణోఽనన్తదక్షిణః సమృద్ధతరః (౧), ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ద్వితీయ ప్రపాఠకే సప్తదశోఽనువాకః ॥ ౧౭ ॥

అర్థము: తస్య = యజ్ఞ క్రతు భాగము కల స్వాధ్యాయము నధ్యయనము చేయుచున్న ఆ పురుషునకు, అనశనమ్ = ఆ సమయమున భుజింపకుండుట, దీక్షా = దీక్ష, (భవతి = అగుచున్నది). స్థానమ్ = శుద్ధ ప్రదేశ

రూపమైన స్థానము, ఉపసదః = ఉపసత్తులు. ఆసనమ్ = అచట కూర్చుండుట, సుత్యా = సోమాభిషవము. వాక్ = ఆతని వాక్కు, జుహూః = జుహువు. మనః = మనస్సు, ఉపభృత్ = ఉపభృత్తు. ధృతిః = అనుష్ఠేయార్థమును ధారణ చేయుట, ధ్రువా = ధ్రువ. ప్రాణాః = ప్రాణము, హవిః = హవిస్సు. సామ = గానము చేయఁబడు సామము, అధ్వర్యుఁడు. సః ఏషః యజ్ఞః వై = ఆ యీ భావనా రూప యజ్ఞమే, ప్రాణ దక్షిణాః = దేహాంతమందు ప్రాణ పరిత్యాగమే దక్షిణగాఁ గలది. (అతః = ఇందువలన), అనన్త దక్షిణాః = అనంత దక్షిణ కలదియై, సమృద్ధతరః = అతిశయముగ సమృద్ధమైనది.

తాత్పర్యము: యజ్ఞసంభావనకై కాని, ధ్యానమునకై కాని, శ్రుతి అచట యజ్ఞావయవములను సంపాదించుచున్నది. దీక్ష, ఉపనత్తులు, సోమాభిషవము, జుహువు, ధ్రువ, హవిస్సు, అధ్వర్యుఁడు, యజ్ఞావయవములు. ప్రాయశ్చిత్తమునకై వేదభాగము నధ్యయనము చేయుచున్న పురుషుఁడు అనుష్ఠించవలసిన అనశనాదులు దీక్షాది యజ్ఞావయవములుగాఁ వర్ణించఁబడినవి. ఇది భావనా రూపమైన యజ్ఞము. ఈ యజ్ఞమునకు దేహాంతము నందు చేయు ప్రాణ పరిత్యాగము దక్షిణా స్థానీయము. ఇది అనంత దక్షిణ యగుటవలన ఈ యజ్ఞము అధికముగ సమృద్ధ మగును. ఈ యజ్ఞముయొక్క సమాప్తియందు అధికముగ అన్నదానము చేయవలెనని తాత్పర్యార్థము.

సప్తదశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ద్వితీయ ప్రపాఠకేఽ ష్టాదశోఽనువాకః ।

1. మంత్రము. కతిధావకీర్ణీ ప్రవిశతి చతుర్ధేత్యాహ బ్రహ్మవాదినో
మరుతః ప్రాణై ర్విష్ణం బలేన బృహస్పతిం బ్రహ్మవర్చసేనాగ్నిమేవేత
రేణ సర్వేణ తస్యైతాం ప్రాయశ్చిత్తిం విదాంచకార సుదేవః కాశ్యపః-, ఇతి ॥

అవతారిక: ప్రాయశ్చిత్తార్థ స్వాధ్యాయ ప్రసంగమువలన అవకీర్ణి ప్రాయశ్చిత్తము చెప్పఁబడుచున్నది. తద్విధానమునకై ప్రథమమున ప్రస్తుతి చేయఁబడుచున్నది. అవకీర్ణ మనఁగా బ్రహ్మచారి యొక్క రేతస్కందనాది రూపమైన భగ్నవ్రతము. అట్టి అవకీర్ణము కలవాఁడు అవకీర్ణి యనఁబడును.

అర్థము: అవకీర్ణీ = భగ్నవ్రతుఁడైన బ్రహ్మచారి, కతిధా = ఎనివిధములుగ, ప్రవిశతి? = దేవతలను ప్రవేశించుచున్నాఁడు. (దేవతలు అతని అవయవములను నశింపఁజేయుచున్నారని అర్థము. ఇది అనభిజ్ఞుని ప్రశ్న). ప్రాణైః = ప్రాణములచే, మరుతః = మరుత్తులను, బలేన = బలముచే, ఇన్ద్రమ్ = ఇంద్రుని, బ్రహ్మవర్చసేన = బ్రహ్మవర్చసముచే, బృహస్పతిమ్ = బృహస్పతిని, ఇతరేణ సర్వేణ = ఇతరమైన వాగాది సమస్తముచే, అగ్నిమేవ = అగ్నినే, ఇతి = అని, చతుర్ధా = నాలుగు విధములచే, ప్రవిశతీతి = ప్రవేశించుచున్నాఁడని, బ్రహ్మవాదినః = అభిజ్ఞులైన మంత్రజ్ఞులు, ఆహుః = చెప్పుచున్నారు. తస్య = ఆ దోషమునకు, కాశ్యపః = కశ్యపుని కుమారుఁడైన, సుదేవః = సుదేవుఁడను ఒకానొక ఋషి, ప్రాయశ్చిత్తిమ్ = ప్రాయశ్చిత్తమును, విదాంచకార = (నిశ్చయించెను) తెలిసికొనెను.

తాత్పర్యము: రేతస్కందనాది రూపమైన భగ్నవ్రతము గల బ్రహ్మచారి ఎన్నివిధములుగ దేవతలను ప్రవేశించుచున్నాఁడు? అనఁగా దేవతలు అతని అవయవములను నశింపఁజేయుచున్నారు అను అనభిజ్ఞుని ప్రశ్నకు అభిజ్ఞులైన బ్రహ్మవాదులు నాలుగు విధములుగ దేవతలు అతని అవయవములను నశింపఁజేయుచున్నారని సమాధానము చెప్పిరి. మరుత్తులు ఆ అవకీర్ణియొక్క ప్రాణములను, ఇంద్రుఁడు బలమును, బృహస్పతి బ్రహ్మవర్చసమును ఇతరమైన వాగాది సమస్తమును అగ్నియు నశింపఁజేయుచున్నారు. కశ్యపుని కుమారుఁడైన సుదేవుఁడను ఒకానొక ఋషి ఆ దోషమునకు ప్రాయశ్చిత్తమును నిశ్చయించెను.

2. మంత్రము. యో బ్రహ్మచార్యవకీర్ణే దమావాస్యాయాగ్ం రాత్ర్యా మగ్నిం ప్రణీ
యోపసమాధాయ ద్విరాజ్యస్యోపఘాతం జుహోతి కామావకీర్ణోఽస్మ్యవ
కీర్ణోఽస్మి కామకామాయ స్వాహా కామాభిద్రుగ్ధోఽస్యభిద్రుగ్ధోఽస్మి కామ
కామాయ స్వాహేత్యమృతం వా ఆజ్య మమృతమేవాఽఽత్మన్ధత్తే-, ఇతి ॥

అర్థము: యః బ్రహ్మచారీ = ఏ బ్రహ్మచారి, అవకిరేత్ = వ్రత భ్రంశ లక్షణమైన అవకరమును పొందునో, సః = ఆ బ్రహ్మచారి, అమావాస్యాయాం రాత్ర్యామ్ = అమావాస్య రాత్రియందు, అగ్నిమ్ = అగ్నిని, ప్రణీయ = ప్రకర్షముగ తెచ్చి, ఉపసమాధాయ = దగ్గఱ బాగుగ ఆధానము చేసి (జ్వలింపఁజేసి), హే కామ! = ఓ కామదేవా!, అవకీర్ణః అస్మి = వ్రత భ్రంశ లక్షణమైన అవకరమును పొందినవాఁడ నైతిని. అవకీర్ణః, అస్మి. హే కామ! = ఓ కామదేవా!, కామాయ = కామదేవుఁడనైన నీ కొఱకు, స్వాహా = ఈ ఆహుతి స్వాహుత మగుఁగాక. హే కామ! = ఓ కామదేవా!, అభిద్రుగ్ధః అస్మి = వ్రత భ్రంశ లక్షణమైన అభిద్రోహమును చేసినవాఁడ నైతిని. అభిద్రుగ్ధః అస్మి. హే కామ!, కామాయ, స్వాహా, ఇతి = అని, ఆజ్యస్య ద్విః ఉపఘాతమ్ = ఆజ్యమును రెండు మారులు తీసికొని, జుహోతి = హోమము చేయవలెను. ఆజ్యమ్ = నేయి, అమృతం నై = అమృత స్వరూపమే. అమృతమేవ = అమృతమునే, ఆత్మన్ = తనయందు, ధత్తే = సంపాదించు చున్నాఁడు.

తాత్పర్యము: ఇచట బ్రహ్మచారి యొక్క, వ్రత భ్రంశ దోషమునకు ప్రాయశ్చిత్తము విధించఁబడుచున్నది. - వ్రత భ్రంశ రూపమైన అవకరమును చేసిన బ్రహ్మచారి అమావాస్య రాత్రియందు అగ్నిని తెచ్చి బాగుగ జ్వలింపఁజేసి 'ఓ కామదేవా! నీ ప్రేరణచే వ్రత భ్రంశ లక్షణమైన అవకరమును పొందితిని. అవకర పరిహారమునకై ఈ ఆహుతి నీకు స్వాహుత మగుఁగాక. ఓ కామదేవా! వ్రత భ్రంశ లక్షణమైన అభిద్రోహమును చేసితిని. ఈ ఆహుతి నీకు స్వాహుత మగుఁగాక అని ఆజ్యమును రెండు మారులు తీసికొని హోమము చేయవలెను. (అనుతాప ప్రకటనార్థము పునరుక్తి చేయఁబడినది). ఆజ్యము దేవప్రియమగుటచే అమృత స్వరూప మగుట వలన ఆ ఆజ్యహోమముచే అవకర పరిహార రూపమైన అమృతమును హోమకర్తయైన బ్రహ్మచారి తనయందు సంపాదించుచున్నాఁడు.

3. మంత్రము. హుత్వా ప్రయతాఞ్జలిః కవాతిర్యఞ్చమగ్నిమభిమన్త్రయేత-, ఇతి ॥

అర్థము: హుత్వా = హోమము చేసి, ప్రయతాఞ్జలిః = ఛిద్ర రహితమైన దోసిలి కలవాఁడును, కవాతిర్యఞ్చ్ = కొంచెము తిరశ్చీన శరీరుఁడునై, అగ్నిమ్ = అగ్నిని, అభిమన్త్రయేత = అభిమంత్రించవలెను.

తాత్పర్యము: ఇచట హోమానంతర కర్తవ్యము విధించఁబడుచున్నది. హస్తముల సంపుటీకరణము అంజలి. ఆ అంజలిని ఛిద్ర రహితముగా నుంచుట ప్రయతాంజలిత్వము. అవకీర్ణుఁడైన బ్రహ్మచారి పూర్వవిధముగ హోమము చేసిన అనంతరము ప్రయతాంజలియు, కొంచెము తిరశ్చీన శరీరము కలవాఁడునై అగ్ని నభిమంత్రించవలెను. కవాతిర్యఙ్ఞ్చము = అత్యంతము అభిముఖుఁడును, అత్యంతము పరాఙ్ముఖుఁడును కాకుండ పార్శ్వము నందు ఉండుట.

4. మంత్రము. సం మాఽసిఞ్చన్తు మరుతః సమిన్ద్రః సం బృహస్పతిః । సం

మాఽయమగ్నిః పిఞ్చత్వాయుషా చ బలేన చాఽయుష్మన్తం కరోత మేతి-, ఇతి ॥

అర్థము: మరుతః = మరుద్దేవతలు, మా = నన్ను, సమాసిఞ్చన్తు = మఱల ప్రాణములతో కలసి అభివృద్ధినిగాఁ జేయుదురు గాక. ఇన్ద్రః = ఇంద్రుఁడు, మా, సమాసిఞ్చతు. బృహస్పతిః = బృహస్పతి, మా, సమాసిఞ్చతు. అయమగ్నిః = ఈ యగ్ని, మా, సమాసిఞ్చతు. కించ = మఱియు, మా = నన్ను, ఆయుషా = ఆయువుతోను, బలేన = బలముతోను, సంయోజ్య = కలిపి, ఆయుష్మన్తమ్ = సంపూర్ణాయుర్యుక్తునిగా, కరోత (కుర్వన్తు) = చేయుదురు గాక. ఇతి = ఈ మంత్రముచే అగ్నిమ్ అభిమన్త్రయేత = అగ్నిని అభిమంత్రించవలెను. ("అగ్నిమ్ అభిమన్త్రయేత" ఈ పదములు పూర్వమంత్రము నుండి అనువృత్తము లైనవి.)

తాత్పర్యము: మరుదాదులు ప్రాణములచే విశీర్ణుఁడనైన నన్ను అంతటను బాగుగ అభివృద్ధినిగాఁ జేయుదురు గాక. మఱియు నన్ను ఆయువుతోను, బలముతోను కలిపి సంపూర్ణాయుష్మంతునిగాఁ జేయుదురు గాక. ఈ మంత్రముచే అగ్నిని అభిమంత్రించవలెను. ఇది అభిమంత్రణ మంత్రము.

5. మంత్రము. ప్రతి మా మరుతః ప్రాణాన్దధతి ప్రతీన్ద్రో బలం ప్రతి బృహస్పతి ర్బ్రహ్మా

వర్చసం ప్రత్యగ్ని రితరః సర్వగ్ం సర్వతనూ ర్భూత్వా సర్వ మాయురేతి-, ఇతి ॥

అర్థము: అస్మై = ఈ యజమానుని కొఱకు, మరుతః = దేవతలు, ప్రాణాన్ = ప్రాణములను, ప్రతి దధతి హ = ప్రతిష్ఠింపఁ జేయుచున్నారు కదా! ఇన్ద్రః = ఇంద్రుఁడు, బలమ్ = బలమును, బృహస్పతిః = బృహస్పతి, బ్రహ్మవర్చసమ్ = బ్రహ్మవర్చసమును, అగ్నిః = అగ్ని, ఇతరః (రతి) సర్వమ్ = ఇతరమైన వాగాది సమస్తమును, ప్రతి దధతి హ. (తతః = అట్లు చేయుటవలన, అయమ్ = ఈ యజమానుఁడు), సర్వతనూః భూత్వా = సర్వావయవములు కలవాఁడై, సర్వమ్ ఆయుః = సంపూర్ణమైన ఆయువును, ఏతి = పొందు చున్నాఁడు.

తాత్పర్యము: ఈ ఉపస్థానముచే (ప్రార్థనచే) పూర్వోక్త దోష సమాధానము చూపఁబడుచున్నది. ఈ యజమానునికై దేవతలు ప్రాణములను, ఇంద్రుఁడు బలమును, బృహస్పతి బ్రహ్మవర్చసమును, అగ్ని ఇతరమైన వాగాది సమస్తమును ప్రతిష్ఠింపఁజేయుచున్నారు కదా! అట్లు చేయుటవలన ఈ యజమానుఁడు సంపూర్ణావయవుఁడై సంపూర్ణమైన ఆయువును పొందుచున్నాఁడు.

6. మంత్రము. త్రిరభిమన్త్రయేత త్రిష్ట్యా హి దేవాః-, ఇతి ॥

అర్థము: త్రిః = మూఁడు మారులు, అభిమన్త్రయేత = అగ్నిని అభిమంత్రించవలెను. దేవాః = దేవతలు, త్రిష్ట్యాః హి = త్రిరనుష్ఠానము నందు విశ్వాసము కలవారు కదా!

తాత్పర్యము: పూర్వోక్తమైన అభిమంత్రణమునకు ఇచట ఆవృత్తి విధించఁబడుచున్నది. త్రివారమ్ అనుష్ఠానే సత్యమిదం న కపటరూపమితి విశ్వాసః యేషాం దేవానాం తే త్రిష్ట్యాః. మూఁడు మారులు అనుష్ఠానము చేయఁగా, 'ఇది సత్యము. కపట రూపము కాదు' అను విశ్వాసము కలవారు త్రిషట్యులు = దేవతలు అని వ్యుత్పత్త్యర్థము. దేవతలు త్రిషట్యులు కనుక పూర్వము విహితమైన అభిమంత్రణము చేయవలెను.

7. మంత్రము. యోఽపూత ఇవ మన్యేత స ఇత్థం జుహుయా ద్యత్థ మభిమన్త్రయేత

పునీత ఏవాఽఽత్మాన మాయురేవాఽఽత్మన్ధత్తే-, ఇతి ॥

అర్థము: యః = ఏ పురుషుఁడు, అపూతః ఇవ = తనను అపవిత్రునివలె, మన్యేత = తలఁచునో, సః = ఆ పురుషుఁడు, ఇత్థమ్ = ఈ పూర్వోక్త విధముగ, జుహుయాత్ = హోమము చేయవలెను. ఇత్థమ్ = ఈ పూర్వోక్త విధముగ, అభిమన్త్రయేత = అగ్నిని అభిమంత్రించవలెను. (తదా = అప్పుడు), సః = అతఁడు, ఆత్మానమ్ = తనను, పునీతే ఏవ = పునీతుని (శోధితుని)గానే చేసికొనుచున్నవాఁ డగుచున్నాఁడు. ఆత్మన్ = తనయందు, ఆయుః = ఆయువును, ధత్తే ఏవ = సంపాదించుకొనుచునే యున్నాఁడు.

తాత్పర్యము: పూర్వోక్త ప్రాయశ్చిత్తము పాపాంతరమందు కూడ అతిదేశించఁబడు చున్నది. నిశ్చితమైన అవకరము లేనప్పుడు ఏదియో ఒక పాపము తనకు ఉన్నదని ఊహించుకొను పురుషుఁడు పూర్వోక్తమైన హోమమును, అభిమంత్రణమును చేయవలెను. అప్పుడతఁడు తన యాత్మను శోధించుకొని తనయందు సంపూర్ణమైన ఆయువును సంపాదించుకొనును.

8. మంత్రము. వర్తో దక్షిణా వరేణైవ వరఙ్గం స్పృణోత్యాత్మా హి వరః (౧), ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ద్వితీయ ప్రపాఠకేఽష్టాదశోఽనువాకః ॥ ౧౮ ॥

వివరణము: ఈ మంత్రము షోడశానువాకాంతమున వ్యాఖ్యానించఁబడినది. ఆ అర్థ తాత్పర్యములనే గ్రహించవలెను.

అష్టాదశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ద్వితీయ ప్రపాఠకే ఏకోనవింశోఽనువాకః ।

1. మంత్రము. భూః ప్రపద్యే భువః ప్రపద్యే స్వః ప్రపద్యే భూర్భువః స్వః

ప్రపద్యే బ్రహ్మా ప్రపద్యే బ్రహ్మకోశం ప్రపద్యేఽమృతం ప్రపద్యేఽమృత

కోశం ప్రపద్యే చతుర్వాలం బ్రహ్మకోశం యం మృత్యుర్నావపశ్యతి

తం ప్రపద్యే దేవాన్ప్రపద్యే దేవపురం ప్రపద్యే పరీవృతో పరీవృతో

బ్రహ్మణా వర్మణాఽహం తేజసా కశ్యపస్య-, ఇతి ॥

అవతారిక: ఇప్పుడు సర్వయాగముల ప్రారంభములందు ఆయుష్కరమైన బ్రహ్మోపస్థానమును విధించఁబోవుచు శ్రుతి ఆ మంత్రమును ఇచట చెప్పుచున్నది. లేదా సాయంకాలీన సంధ్యావందనానంతరము ధ్రువమండలము నందు పరబ్రహ్మోపాసనార్థము మంత్రమును చెప్పుచున్నది.

అర్థము: అహమ్ = నేను, భూః = భూలోకమును, ప్రపద్యే = పొందుచున్నాను. భువః = భువర్లోకమును, ప్రపద్యే. స్వః = సువర్లోకమును, ప్రపద్యే. భూర్భువః స్వః = భూర్భువస్సువర్లోకముల సంఘమును, ప్రపద్యే. బ్రహ్మా = చతుర్ముఖ బ్రహ్మయొక్క శరీరమును, ప్రపద్యే. బ్రహ్మకోశమ్ = కోశ స్థానీయమైన బ్రహ్మలోకమును, ప్రపద్యే. అమృతమ్ = విరాట్కారణభూత సూత్రాత్మను, ప్రపద్యే. అమృతకోశమ్ = సూత్రాత్మకు కోశ స్థానీయమైన అవ్యక్తమును, ప్రపద్యే. చతుర్వాలమ్ = చతుర్విధములైన అన్నమయ ప్రాణమయ మనోమయ విజ్ఞానమయ కోశములు ఆవరకములుగాఁ గలదియగు, పంచమ కోశమైనదియు, బ్రహ్మకోశమ్ = పరబ్రహ్మకు కోశమునైన, యమ్ = ఏ ఆనందమయమును, మృత్యుః = మృత్యువు, నావపశ్యతి = చూచుటలేదో, (కార్యమునకు వలె కారణరూపమైన పరబ్రహ్మమునకు నాశము లేదు కదా!) తమ్ = అటువంటి కోశమును, ప్రపద్యే. దేవాన్ = ఇంద్రాది దేవతలను, ప్రపద్యే. దేవపురమ్ = దేవతల పురమును, ప్రపద్యే. అహమ్ = నేను. వర్మణా = కవచ రూపమైన, బ్రహ్మణా = ఆ పరబ్రహ్మముచే, పరీవృతః = అంతటను చుట్టుకొనఁబడినవాఁడను, పరీవృతః = మాటి మాటికి చుట్టుకొనఁబడిన వాఁడనునై, కశ్యపస్య = సర్వ సాక్షియైన ఈశ్వరుని యొక్క, తేజసా = తేజస్సుచే, పరివృతః = చుట్టఁబడినవాఁడను, భవామి = అగుచున్నాను.

తాత్పర్యము: నేను పృథివ్యాది లోకములను, ఆ లోకముల సంఘమును చతుర్ముఖ బ్రహ్మ శరీరమును, బ్రహ్మలోకమును, విరాట్కారణ భూత సూత్రాత్మను, ఆ సూత్రాత్మకు కోశ స్థానీయమైన అవ్యక్తమును, అన్నమయాది చతుర్విధ కోశములు ఆవరకములుగాఁ గల పంచమ కోశమైన పరబ్రహ్మముయొక్క ఆనందమయ కోశమును పొందుచున్నాను. ఆ పరబ్రహ్మము సర్వ కార్య జగత్తునకు కారణమగుటచే ఆ ఆనందమయమునకు

కార్యమునకు వలె నాశము లేదు. నేను కవచ రూపమైన పర(బ్రహ్మముచే మాటి మాటికి అంతటను చుట్టుకొనఁ బడితిని. 'కశ్యపః పశ్యకో భవతి' అను న్యాయముచే కశ్యప శబ్దము పశ్యకము అగుచున్నది. పశ్యకుఁడనఁగా (ప్రేక్షకుఁడు. అనఁగా సర్వ సాక్షియైన ఈశ్వరుఁడు. నేను ఆ యీశ్వరుని యొక్క తేజస్సుచే చుట్టఁబడి యుంటిని. కనుక నేను ఇటువంటి వాఁడను. ఈ (బహ్మ రక్షకుఁడు. ఆ (బహ్మ యొక్క ఉపస్థానముచే ((బహ్మను (ప్రార్థించుటచే) మృత్యువును తరించు (దాఁటు) చున్నాను. ఇది (బహ్మోపస్థాన మంత్రము.

2. మంత్రము. యస్మై నమస్తచ్ఛిరో ధర్మో మూర్ధానం బ్రహ్మోత్తరా హనుర్యజ్ఞో ఽధరా విష్ణుర్హృదయగ్ం సంవత్సరః ప్రజననమశ్వినౌ పూర్వ పాదావృతి ర్మధ్యం మిత్రావరుణా పరపాదా వగ్నిః పుచ్ఛస్య ప్రథమం కాణ్డం తత ఇన్ద్రస్తతీయం ప్రజాపతి ర్తృతీయం చతుర్థగ్ం-, ఇతి ॥

అర్థము: యస్మై = ఏ పర(బహ్మకొఱకు, నమః = నమస్కారము, ((క్రియతే = చేయఁబడుచున్నదో), తత్ = ఆ పర(బహ్మ, శిరః = ధ్యానింపఁదగిన శిశుమార మనెడి జల(గ్రాహముయొక్క శిరము. ధర్మః = అనుష్ఠేయమైన ధర్మము, మూర్ధానమ్ = ఆ జల(గ్రాహమునకు మూర్ధ స్థానీయము. (శిరస్సు) మూర్ధము అను పదములు ఇచట ఊర్ధ్వాధోభాగ భేదముచే వేఱు వేఱుగా చెప్పఁబడినవి. అనఁగా - శిరము = తలయొక్క ఊర్ధ్వ భాగము. మూర్ధము = తలయొక్క అధోభాగము అని (గహించవలెను). (బహ్మా = చతుర్ముఖ (బహ్మ, ఉత్తరా హనుః = ఆ (గాహముయొక్క ఉత్తర హనువు. యజ్ఞః = యజ్ఞము, అధరా = (గాహముయొక్క హనువు యొక్క అధోభాగము. విష్ణుః = విష్ణువు, హృదయమ్ = హృదయ స్థానీయుఁడు. సంవత్సరః = సంవత్సరము, (ప్రజననమ్ = జనేంద్రియ స్థానీయము.

తాత్పర్యము: అశ్వినౌ = అశ్వినీ దేవతలు, పూర్వపాదౌ = (గాహము యొక్క పూర్వపాద స్థానీయులు. అతిః = అతి ముని, మధ్యమ్ = మధ్య శరీర స్థానీయుఁడు. మిత్రావరుణౌ = మిత్రా వరుణ దేవతలు, అపర పాదౌ = అపర పాద స్థానీయులు. అగ్నిః = అగ్ని దేవుఁడు, పుచ్ఛస్య = (గాహముయొక్క తోఁక యొక్క, (ప్రథమం కాణ్డమ్ = (ప్రథమ భాగము. తతః = దానికి ఊర్ధ్వమున, ఇన్ద్రః = ఇంద్రుఁడు, ద్వితీయం కాణ్డమ్ = ద్వితీయ భాగము. తతః = దానికి ఊర్ధ్వమున, (ప్రజాపతిః = (ప్రజాపతి, తృతీయం కాణ్డమ్ = తృతీయ భాగము. తతోఽపి = దానికంటెను ఊర్ధ్వమున, అభయమ్ = భయ రహితమైన పర(బహ్మము, చతుర్థం కాణ్డమ్ = చతుర్థ భాగము. (హనువు = కంటి (కిందినుండి చెక్కిలి మీఁది భాగము. పూర్వపాదములు = ముందుఁగల పాదములు. అపర పాదములు = వెనుకఁగల పాదములు).

(బహ్మోపస్థాన కాలమునందు ధ్యానమునకై సర్వాత్మకుఁడైన పరమేశ్వరునియొక్క శిశుమార మనెడి జల(గాహ రూపము ఇచట (ప్రదర్శించఁబడినది. (జల(గాహము = నీటియందలి మొసలి). పర(బహ్మమును సేవించునపుడు శిశుమార మనెడి జల(గాహముయొక్క శిరో మూర్ధాదులను వరుసగ పర(బహ్మాదులనుగా భావన చేసి ధ్యానించవలెను. ఇచట ధ్యానింపఁదగిన అవయవములు (ప్రదర్శించఁబడినవి. ధ్యానింపఁదగిన అవయవి ఏతదుత్తర మంత్రమున (ప్రదర్శించఁబడును. శేషము అర్థమునందు వివరించఁబడినది.

3. మంత్రము. స వా ఏష దివ్యః శాక్వరః శిశుమార స్తగ్ం హ్న, ఇతి ॥

అర్థము: సః = ఆ 'యస్మై నమస్తచ్ఛిరో' ఇత్యాదికమును, 'అభయం చతుర్థమ్' ఇత్యంతమునైన వాక్యముచే నిరూపించఁబడిన స్వరూపము ఏషః = ఈ, దివ్యః = దివియందు ఉన్నట్టియు, శాక్వరః = శక్తిమంతమునైన, శిశుమారః వై = శిశుమారాఖ్య జల(గాహ విశేషమే. తం హ = ఆ (ప్రసిద్ధ జల(గాహమును ధ్యాయేత్ = ధ్యానించవలెను.

తాత్పర్యము: పూర్వ మంత్రమునందు ధ్యానించఁదగిన జల(గాహముయొక్క అవయవములు (బహ్మాది రూపములుగా ఆరోపించఁబడినవి. ఈ మంత్రమున ఆ అవయవములు గల అవయివియైన జల(గాహము ధ్యానించఁదగినదిగా చూపఁబడినది. ఆ జల(గాహము దివ్యము. శక్తిమంతము. శిశూన్ మారయతి = ముఖేన నిగరతీతి శిశుమారః = జల(గాహ విశేషః. ఆ మొసలి వివృతమైన ముఖముచే మనుష్యులను (గహించునది యని యర్థము.

4. మంత్రము. య ఏవం వేదాప పునర్మృత్యుం జయతి జయతి స్వర్గం లోకం వాధ్వని (ప్రమీయతే నాగ్నౌ (ప్రమీయతే నాప్సు (ప్రమీయతే నానపత్యః (ప్రమీయతే లధ్వాన్నో భవతి-, ఇతి ॥

అర్థము: యః = ఏ పురుషుఁడు, ఏవమ్ = ఈ పూర్వోక్త విధముగ శిశుమారమును, వేద = మనస్సుచే ధ్యానించునో, స పునః = అతఁడైతే, అపమృత్యుమ్ = మార్గాదులందు సంభవించునట్టి అపమృత్యువును, జయతి = జయించును. స్వర్గం లోకమ్ = స్వర్గ లోకమును, జయతి = పొందును. అధ్వని = మార్గమునందు, న (ప్రమీయతే = మరణించఁడు. అగ్నౌ = అగ్నియందు, న (ప్రమీయతే. అప్సు = ఉదకములందు, న (ప్రమీయతే. అనపత్యః = సంతానము లేనివాఁడై, న (ప్రమీయతే. లధ్వా(బ్ధా)న్నః = సులభాన్నుఁడు, భవతి = అగును.

తాత్పర్యము: ధ్యానించఁదగిన జల(గాహ విశేషము పూర్వమంత్రమున నిరూపించఁబడినది. ఆ జల(గాహ ధ్యానము, తద్ధ్యాన ఫలమును ఇచ్చట చూపఁబడుచున్నవి. పూర్వోక్త విధముగ జల(గాహమును మనస్సుచే ధ్యానించిన పురుషుఁడు మార్గాదులలో సంభవించెడి మరణ రూపమైన అపమృత్యువును జయించును. స్వర్గ లోకమును పొందును. అతనికి మార్గమునందుఁగాని, అగ్నియందుఁగాని, ఉదకము లందుఁగాని మరణము కలుగదు.

అతఁడు సంతాన హీనుఁడై మరణించఁడు. దుర్మరణము కలుగదని యర్థము. అతనికి సులభముగ అన్న సమృద్ధి కలుగును.

5. మంత్రము. ధ్రువస్త్వమసి ధ్రువస్య క్షితమసి త్వం భూతానా మధిపతిరసి త్వం

భూతానాగ్ం శ్రేష్ఠోఽసి త్వాం భూతాన్యుప పర్యావర్తన్తే నమస్తే నమః

సర్వం తే నమో నమః శిశుకుమారాయ నమః (౧), ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ద్వితీయ ప్రపాఠకే ఏకోనవింశోఽనువాకః ॥ ౧౯ ॥

అర్థము: హే శిశుమార! = ఓ శిశుమార గ్రాహ విశేషమా!, త్వమ్ = నీవు, ధ్రువః = నాశము లేనిదానవు, అసి = అగుచున్నావు. ధ్రువస్య = ఆకాశాది జగత్తునకు, క్షితమ్ = నివాస స్థానము, అసి. త్వమ్ = నీవు, భూతానామ్ = సర్వప్రాణులకు, అధిపతిః = అధిపతివి, అసి. (అతః ఏవ = కనుకనే), భూతానామ్ = ప్రాణులలో, శ్రేష్ఠః = శ్రేష్ఠము, అసి. భూతాని = సర్వప్రాణులు, త్వామ్ ఉప = నిన్ను పొంది, పర్యావర్తన్తే = అంతటను సేవించుచున్నారు. (తస్మాత్ = ఆ కారణమువలన), తే = నీకొఱకు, నమః = నమస్కారము, అస్తు = అగుఁగాక. నమః సర్వమ్ = నమస్కార మంతయు, తే = నీదియైన సర్వస్వము కొఱకు, అస్తు = అగుఁ గాక. తే = సర్వస్వామివైన నీకొఱకు, నమః, అస్తు. కిం బహునా? = వేయేల? శిశుకుమారాయ = శిశుమార గ్రాహము యొక్క కుమార (బాలక) రూపుఁడైన ధ్రువుని కొఱకు, నమః = నమస్కారము, అస్తు = అగుఁ గాక. నమః, అస్తు. నమస్కార ద్వయము ఆదరార్థము.

తాత్పర్యము: ధ్యానానంతరము ఇచట అనుమంత్రణము చెప్పఁబడినది. ఈ మంత్రముచేత యజమానుఁడు ఉత్తరాభిముఖుఁడై ధ్రువమండలమును చూచుచు ఆ ధ్రువమండలమును శిశుమార రూపమున ధ్యానించవలెను. ఓ శిశుమార గ్రాహవిశేషమా! నీవు వినాశ రహితమ వగుచున్నావు. ఆకాశాది జగత్తునకు నివాస స్థానమగుచున్నావు. సర్వ ప్రాణులకు అధిపతి వగుచున్నావు. కనుకనే నీవు సర్వప్రాణులలో శ్రేష్ఠ మగుచున్నావు. సర్వ ప్రాణులు నిన్ను పొంది అంతటను సేవించుచున్నావు. ఆ కారణము వలన నీకు నమస్కారము. సర్వ జగత్తు నీయధీనమైనది కనుక నీదియైన సర్వస్వమునకు నమస్కారము. సర్వమునకు స్వామివైన నీకు నమస్కారము. వేయేల? శిశుమార కుమారాకారుఁడైన ధ్రువుని కొఱకు నమస్కారము. ఈ మంత్రము ఉభయతో నమస్కారాత్మకము. ఆ నమస్కార ద్వయము ఆదరార్థమని గ్రహించవలెను.

ఏకోనవింశామవాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ద్వితీయ ప్రపాఠకే వింశోఽనువాకః ।

1. మంత్రము. నమః ప్రాచ్యై దిశే యాశ్చ దేవతా ఏతస్యాం ప్రతీవసన్త్యై

తాభ్యశ్చ నమః, ఇతి ॥

అర్థము: ప్రాచ్యై దిశే = తూర్పుదిక్కునకు అధిష్ఠాతియగు దేవతకొఱకు, నమః = నమస్కారము, అస్తు = అగుఁ గాక. చ = మఱియు, ఏతస్యామ్ = ఈ తూర్పు దిక్కునందు, యాః దేవతాః = ఏ దేవతలు, ప్రతివసన్తి = నివసించుచున్నారో, ఏతాభ్యశ్చ = ఈ దేవతలకొఱకును, నమః అస్తు.

తాత్పర్యము: పూర్వము సంధ్యావందనాంగముగ శిశుమారోపస్థానము చెప్పఁబడినది. అనంతరము ఇచట దిగుపస్థానము చెప్పఁబడుచున్నది. ప్రాగ్దిక్కు నధిష్ఠించియుండునట్టి దేవతకు నమస్కారము. ఆ ప్రాగ్దిక్కునందు నివసించుచున్న యితర దేవతలకును నమస్కారము. ఇది ప్రథమ మంత్రము.

2. మంత్రము. నమో దక్షిణాయై దిశే యాశ్చ దేవతా ఏతస్యాం ప్రతీవసన్త్యై

తాభ్యశ్చ నమో నమః ప్రతీచ్యై దిశే యాశ్చ దేవతా ఏతస్యాం ప్రతీవస

న్త్యైతాభ్యశ్చ నమో నమ ఉదీచ్యై దిశే యాశ్చ దేవతా ఏతస్యాం ప్రతీ

వసన్త్యైతాభ్యశ్చ నమో నమ ఊర్ధ్వాయై దిశే యాశ్చ దేవతా ఏతస్యాం

ప్రతీవసన్త్యైతాభ్యశ్చ నమో నమోఽధరాయై దిశే యాశ్చ దేవతా ఏత

స్యాం ప్రతీవసన్త్యైతాభ్యశ్చ నమో నమోఽవాన్తరాయై దిశే యాశ్చ దేవతా

ఏతస్యాం ప్రతీవసన్త్యైతాభ్యశ్చ నమః-, ఇతి ॥

అర్థము: దక్షిణాయై దిశే = దక్షిణ దిగధిష్ఠాతియగు దేవత కొఱకు, నమః = నమస్కారము, అస్తు = అగుఁగాక. ఈ విధముగనే ప్రతీచ్యుదీచ్యూర్ధ్వాధరావాంతరదిక్కుల విషయమునఁగూడ ప్రతిపదార్థమును గ్రహించవలెను.

తాత్పర్యము: దక్షిణ పశ్చిమ ఉత్తర ఊర్ధ్వ అధర అవాంతర దిక్కుల నధిష్ఠించియుండు దేవతలకును, ఆ దక్షిణాది దిక్కులందుఁ గల ఇతర దేవతలకును నమస్కారము. "నమో దక్షిణాయై... ప్రతివసన్త్యైతాభ్యశ్చ నమః" ఇది ఒక మంత్రము. ఈ విధముగ ఇందు ఆరు మంత్రములు కలవు. ఈ మంత్రము లన్నియు ఉభయతో నమస్కారములు.

3. మంత్రము. నమో గఙ్గాయమునయోర్మధ్యే యే వసన్తి తే యే ప్రసన్నాత్మా

నశ్చిరం జీవితం వర్ధయన్తి నమో గఙ్గాయమునయో ర్మునిభ్యశ్చ నమో

నమో గఙ్గాయమునయో ర్మునిభ్యశ్చ నమః (౦), ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ద్వితీయః ప్రపాఠకే వింశోఽనువాకః ॥ ౨౦ ॥

అర్థము: గఙ్గాయమునయోః మధ్యే = గంగాయమునా నదుల మధ్య ప్రదేశమునందు, యే = ఏ మునులు, వసన్తి = ఉంటున్నారో, తే = వారు, ప్రసన్నాత్మానః = ప్రసన్నచిత్తులై, మే = నాకు, చిరం జీవితం వర్ధయన్తి = ఆయుర్వృద్ధిని, చేయుదురు గాక. తేభ్యః = వారి కొఱకు, నమః అస్తు. గఙ్గాయమునయోః = గంగాయమునల మధ్య ప్రదేశమునందలి, మునిభ్యః = మునులకొఱకు, నమః, అస్తు, గఙ్గాయమునయోః, మునిభ్యః, నమః, అస్తు.

తాత్పర్యము: గంగా యమునా నదుల మధ్యమములైన పుణ్య ప్రదేశములందు నివసించుచున్న తపోధికులైన మునులకొఱకు నమస్కార మగుఁగాక. మిగిలిన రెండు మంత్రములు భక్ష్యతిశయమును తెలుపుటకై ఆమ్నాతములైనవి. ఇందు ఒక మంత్రము నమస్కారాదికము. రెండు మంత్రములు ఉభయతో నమస్కారములు. నమశ్శబ్ద ద్వయోపేతత్వము ఆదరార్థము. ఈ విధముగ ఈ ప్రపాఠకమునందు ప్రధానముగ స్వాధ్యాయ విధి ప్రతిపాదితమైనది. తత్ప్రసంగము వలన శుద్ధికారణమైన సంధ్యావందనాదికము సర్వము ప్రతిపాదించఁ బడినది.

వింశానువాకము సమాప్తము.

* * *

సహ రక్షాగ్ంసి యద్దేవాః సప్తదశ యదదీవ్య న్పఞ్చదశాకయ

ష్టే చతుస్త్రిగ్ంశ ద్వైశ్వానరాయ షడ్వింశతి ర్వాతరశనా హ కూశ్మాణ్డై

ర్జాన్త పఞ్చ బ్రహ్మయజ్ఞేన గ్రామే మధ్యందివే తస్య వై మేఘస్తస్య వై

ద్వా రిచ్యతే దుహే హ కతిధాకవకీర్షీ భూర్నమః ప్రాచ్యై విగ్ంశతిః సహ

వాతరశనా హ దుహే హ చతుర్విగ్ంశతిః (సహ బ్రహ్మయజ్ఞేన విగ్ంశతిః) అథ శాన్తిః ।

నమో బ్రహ్మణే నమో అస్త్వగ్నయే నమః పృథివ్యై నమ ఓషధీభ్యః ।

నమో వాచే నమో వాచస్పతయే నమో విష్ణవే బృహతే కరోమి ॥

ఓగ్ం శాన్తిః శాన్తిః శాన్తిః ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే ద్వితీయః ప్రపాఠకః ॥ ౨ ॥

అర్థము: శాంతిపాఠము ప్రపాఠకారంభమున వ్యాఖ్యానించఁబడినది.

కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకమువందు ద్వితీయ ప్రపాఠకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే తృతీయః ప్రపాఠకే ప్రథమోఽనువాకః ।

హరిః ఓమ్ ।

తచ్ఛం యోరావృణీమహే । గాతుం యజ్ఞాయ । గాతుం యజ్ఞపతయే ।

దైవీ స్వస్తిరస్తు నః । స్వస్తిర్మానుషేభ్యః । ఊర్ధ్వం జిగాతు భేషజమ్ ।

శం నో అస్తు ద్విపదే । శం చతుష్పదే ॥

ఓగ్ం శాన్తిః శాన్తిః శాన్తిః ॥ ఇతి శాన్తిః ॥

అవతారిక: బ్రాహ్మణ గ్రంథముయొక్క తృతీయ కాండమునఁగల ద్వాదశ ప్రపాఠకమునందలి "బ్రహ్మ వై చతుర్హోతారః" అను అనువాకమునందు చతుర్హోత చితికి బ్రాహ్మణము చెప్పఁబడినది. కావి ఆ మంత్రములు ఆరణ్యమునందు అధ్యయనము చేయఁదగినవి కావున అచ్చట చెప్పఁబడలేదు. ఆ మంత్రములు ఇచట చెప్పఁబడుచున్నవి.

అర్థము: శమ్ = ప్రాప్తములయిన రోగాదులకు ఉపశమన కారణమును, యోః = రాఁబోవు రోగాదులకు వియోగ కారణమునైన, తత్ = ఆ ఆరుణకేతుక కర్మను, ఆవృణీమహే = అభిముఖముగ ప్రార్థించుచున్నాము. యజ్ఞాయ (యజ్ఞస్య) = ఆ ఆరుణ కేతుక కర్మయందలి ఉత్తర క్రతువుయొక్క, గాతుమ్ = గతిని, ఆవృణీమహే. యజ్ఞపతయే (యజ్ఞపతేః) = యజమానునియొక్క, గాతుమ్ = గతిని (ఫలప్రాప్తిని), ఆవృణీమహే. నః = మాకు, దైవీ స్వస్తిః = దేవతలచే సంపాదించఁబడిన క్షేమము, అస్తు = కలుగుఁగాక. మానుషేభ్యః = పుత్ర పౌత్రాది మనుష్యుల కొఱకు, స్వస్తిః = క్షేమము, అస్తు = కలుగుఁగాక. ఊర్ధ్వమ్ = ఇక అనంతరము (భవిష్యత్తునందు), భేషజమ్ = సర్వానిష్ట నివారణము, జిగాతు = ప్రాప్తించుఁగాక. నః = మాయొక్క, ద్విపదే = మనుష్యునికొఱకు, శమ్ = సుఖము, అస్తు = అగుఁగాక. చతుష్పదే = పశువుకొఱకు, శమ్, అస్తు.

తాత్పర్యము: మేము ఆరుణ కేతుక నామక కర్మను అభిముఖముగ ప్రార్థించున్నాము. ఆ కర్మ ప్రాప్తము లయిన రోగాదుల ఉపశమనమునకును, రాఁబోవు రోగాదులు రాకుండుటకును కారణమైవది. ఆరుణ కేతుక కర్మయందలి ఉత్తర క్రతువుయొక్క గతిని, యజమానునియొక్క ఫలప్రాప్తి రూపమైన గతిని అభిముఖముగ ప్రార్థించుచున్నాము. మాకు, మా పుత్ర పౌత్రాదులకును దేవతలచే సంపాదించఁబడిన క్షేమము కలుగుఁగాక. ఇఁక ముందు సర్వదా మాకు సర్వానిష్ట నివారణము ప్రాప్తించుఁగాక. మా ప్రజకు మా పశువునకు సుఖమగుఁగాక.

ఓం శాన్తిః శాన్తిః శాన్తిః = జ్వర శిరోవ్యథాదులైన ఆధ్యాత్మికములు, దేవాద్యుపద్రవములైన ఆధిదైవికములు, యక్ష రాక్షసాద్యుపద్రవములైన ఆధిభౌతికములునగు మూఁడు రకములైన విఘ్నములకు

శాంతి యగుఁగాక. 'ఓమ్' అను ప్రణవముచే ఈశ్వరానుస్మరణము చేయఁబడుచున్నది. ఆ ఈశ్వరానుస్మరణము విఘ్నోపశమనార్థము అమ్నాతమైనది. పైని చెప్పఁబడిన మూఁడు రకములైన విఘ్నముల శాంతికై 'శాన్తి' మూఁడు మారులు ఆవృత్త మైనది.

1. మంత్రము. ఓమ్ । చిత్తిః స్రుక్ । చిత్తమాజ్యమ్ । వాగ్వేదిః । ఆధీతం బర్హిః ।

కేతో అగ్నిః । విజ్ఞాతమగ్నిః । వాక్పతిర్హోతా । మన ఉపవక్తా । ప్రాణో

హవిః । సామాధ్వర్యుః, ఇతి ॥

అర్థము: చిత్తిః = నిర్వికల్పకమైన అంతఃకరణ వృత్తి, స్రుక్ = స్రుక్కు. చిత్తమ్ = సవికల్పకమైన అంతఃకరణ వృత్తి, ఆజ్యమ్ = ఆజ్యము. వాక్ = వాక్కు, వేదిః = యజ్ఞమునందలి వేది. ఆధీతమ్ = ఉచ్చరించఁబడునది, బర్హిః = బర్హిస్సు. కేతః = నిర్వికల్పక జ్ఞాన విషయము, అగ్నిః = ఆహవనీయాగ్ని. విజ్ఞాతమ్ = సవికల్పక జ్ఞానవిషయము, అగ్నిః = గార్హపత్యాగ్ని. వాక్పతిః = వాక్ప్రవర్తకమైన కంఠ తాల్వాది స్థానములందు సంయుజ్యమానమైన వాయువు, హోతా = హోత, యను ఋత్విజుఁడు. మనః = మనస్సు, ఉపవక్తా = అనువచన కర్తయైన హోతకు ఎదుట ప్రైషవక్తయైన మైత్రావరుణుఁడు. ప్రాణః = ప్రాణము, హవిః = హవిస్సు. సామ = అధ్యేతయొక్క వర్ణోచ్చారణ శక్తి, అధ్వర్యుః = అధ్వర్యుఁడు.

తాత్పర్యము: సృష్ట్యాదియందు జగత్తును సృజించవలెనని తలఁచిన ప్రజాపతి సృష్టి నిమిత్తము ఒకానొక ఆధ్యాత్మిక యాగమును చేసెను. ఆ యాగమునందలి స్రుగాదులు ఈ మంత్రములందు ప్రతిపాదించఁబడినవి. చిత్తి చిత్త శబ్దములచే నిర్వికల్పక సవికల్పక భేదజనకములైన అంతఃకరణ వృత్తిభేదములు వివక్షించఁబడినవి. కేత విజ్ఞాత శబ్దములచే నిర్వికల్పక సవికల్పక జ్ఞాన విషయములు అభిధీయమానములగుచున్నవి. వాక్కు ప్రసిద్ధమైనది. వాక్పతి శబ్దముచే వాక్కునకు ప్రవర్తకమైన కంఠతాల్వాది స్థానములందు కలయుచున్న వాయువు చెప్పఁబడుచున్నది. మనఃప్రాణములు ప్రసిద్ధములు. సామ శబ్దముచే అధ్యేతయొక్క వర్ణోచ్చారణ శక్తి చెప్పఁబడుచున్నది. ఈ విధముగ చిత్యాదులు పది శరీర గత పదార్థ విశేషములు. స్రుగాదులైన పది పదార్థములు హోమనిష్పాదకములు. అగ్ని శబ్దద్వయముచే వరుసగా ఆహవనీయ గార్హపత్యములు వివక్ష చేయఁబడినవి. ఉపవక్తృ శబ్దముచే అనువచన కర్తయైన హోతకు ఎదుట ప్రైషవక్తయగు మైత్రావరుణుఁడు వివక్షింపఁబడెను. లేదా- ప్రోక్షణాదులందు అనుజ్ఞ అడుగఁబడఁగా, సమీపమున ఉన్నట్టి బ్రహ్మ "ఓం ప్రోక్ష" ఇత్యాదికముచే తదనుజ్ఞను చెప్పును. కనుక ఈ బ్రహ్మ ఉపవక్తయగును. శరీర గత పదార్థములైన చిత్యాదులు స్రుగాది రూపములని వాక్యార్థము.

ఈ మంత్రమునందు హోమసాధనములైన స్రుగాదులు పది అభిహితము లగుటవలన ఈ మంత్రము 'దశహోత' అని చెప్పఁబడుచున్నది. ఇది మంత్రముయొక్క పూర్వభాగము. ఈ దశహోతయొక్క అవయవములు వేఱు వేఱు ఇష్టకామంత్రములు. ఆ పది మంత్రములలో 'చిత్తిః స్రుక్తయా దేవతయాక ఙ్గిరస్వద్ధువా పీద' అను మంత్రముచే ఇష్టకను ఉపధానము చేయవలెను. ఇది ప్రథమ ఉపధాన మంత్రము.

ఈ విధముగనే "చిత్తమాజ్యం తయా దేవతయాకజ్గిరస్వద్ధువా సీద" ఇత్యాదులైన మిగిలిన రెండు మంత్రములను గ్రహించి ఆ మంత్రములచే ఇష్టకల నుపధానము చేయవలెను. ఈ విధముగ ఈ మంత్రముల వినియోగము బ్రాహ్మణమునందు "పురస్తా ద్దశహోతార ముదఞ్చ ముపదధాతి యావత్వదమితి" అని చెప్పబడినది.

2. మంత్రము. వాచస్పతే విధే నామన్ । విధేమ తే నామ । విధేస్త్వ మస్మాకం నామ ।

వాచస్పతిः సోమం పిబతు । అస్మాసు వృష్ణం ధాత్స్వాహా (౧), ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే తృతీయ ప్రపాఠకే ప్రథమోనువాకः ॥ ౧ ॥

అర్థము: హే వాచస్పతే! = ఓ వాక్పాలకా!, హే విధే! = ఓ జగద్విధాతా!, హే నామన్! = ఓ వశీకర్తా!, తే = నీయొక్క, నామ = ప్రసిద్ధిని, విధేమ = చేయుదుము. త్వమ్ = నీవు, అస్మాకమ్ = మాయొక్క, నామ = ప్రసిద్ధిని, విధేः = చేయుము. వాచస్పతిः = ఈ వాచస్పతి, సోమమ్ = సోమ సదృశమైన ఆజ్యమును, పిబతు = త్రాగుగాక. అస్మాసు = హోమ కర్తలమైన మాయందు, వృష్ణమ్ = అపేక్షితమైన ధనమును, ధాత్ = సంపాదించుగాక. స్వాహా = ఈ వృత్తాంతము నుద్దేశించి హోమము చేయుమని స్వకీయ వాక్కు పలికినది.

తాత్పర్యము: గ్రహ నామకమైన యీ మంత్రము పూర్వమంత్రముయొక్క ఉత్తర భాగము. ఈ గ్రహాఖ్య మంత్రముచే గ్రహేష్టకను ఉపధానము చేయవలెనని "యథావకాశం గ్రహానితి" అను బ్రాహ్మణము చెప్పుచున్నది. ఓ వాక్పాలకా! ఓ జగద్విధాతా!, ఓ వశీకర్తా! 'ఈ దేవుడు మాయందు అనుగ్రహము కలవాడని' నీకు ప్రసిద్ధిని చేయుదుము. నీవు కూడ ఈ యజమానుడు దేవతల మధ్యమున యథాశాస్త్రము హోమము చేసినవాడని ప్రసిద్ధిని చేయుము. ఈ వాచస్పతి మా యాగములందు సోమ సదృశమైన ఆజ్యమును త్రాగును గాక. హోమ కర్తలమైన మా యందు ధనమును సంపాదించుగాక. ఈ వృత్తాంతము నుద్దేశించి హోమము చేయుమని స్వకీయ వాక్కు పలికినది. ఇచట "వాచస్పతే" ఇత్యాదికమును, "ధాత్" ఇత్యంతమునైన మంత్ర భాగము గ్రహభాగము. ఈ మంత్రముల వినియోగము ప్రకరణ సిద్ధమైనది. చాతుర్హోత్ర బ్రాహ్మణమునందు స్పష్టముగ చెప్పబడినది కూడ. ఇతర మంత్రముల వినియోగములు అచ్చటచ్చట స్పష్టముగ చెప్పబడినవి. అవి బ్రాహ్మణ గ్రంథమునందు ద్వితీయ కాండమున ద్వితీయ తృతీయ ప్రపాఠకములందు విస్తరించబడినవి. ఆ మంత్రములయందు హోమాహోమ విషయ భేదముచే ఒక విషయము ఆపస్తంబమహర్షిచే చూపబడినది. "యత్ర హోమార్థాः సగ్రహాः పస్వాహాకారాः, యత్రాహోమార్థా అగ్రహా అస్వాహాకారాः" ఇతిः 'స్వాహా' శబ్దముతో కూడినవియు, గ్రహ భాగముతో కూడినవియునగు మంత్రములు హోమార్థములు. 'స్వాహా' శబ్దము లేనివియు, గ్రహ భాగము లేనివియునగు మంత్రములు. హోమార్థములు కానివని అర్థము. ఈ సూత్రము ఉత్తర మంత్రములందు కూడ వర్తించును. ఈ విధముగ ఈ అనువాకమునందు దశహోతృ మంత్ర మభిహితమైనది.

ప్రథమానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే తృతీయ ప్రపాఠకే ద్వితీయోనువాకः ।

1. మంత్రము. పృథివీ హోతా । ద్యౌరధ్వర్యుः । రుద్రోగ్నీత్ । బృహస్పతి

రుపవక్తా, ఇతి ॥

అర్థము: పృథివీ = పృథివి, హోతా = హోత, ద్యౌः = దివి, అధ్వర్యుः = అధ్వర్యుడు. రుద్రः = రుద్రుడు, అగ్నీత్ = ఆగ్నీధ్రుడు. బృహస్పతిः = బృహస్పతి, ఉపవక్తా = బ్రహ్మ.

తాత్పర్యము: పూర్వానువాకమునందు దశహోతృ మంత్రము అభిహితమైనది. ఈ యనువాకమున చతుర్హోతృ మంత్రము చెప్పబడినది. అందు ఇది పూర్వభాగము. పృథివి, దివి, రుద్రుడు, బృహస్పతి ఈ నలుగురు వరుసగా హోతృ, అధ్వర్యు, ఆగ్నీధ్ర, ఉపవక్తల రూపులుగా వర్ణించబడిరి. ఉపవక్త యనగా సమీపమున ఉండి ఆ యా కర్మలను పరిశీలించుచున్న బ్రహ్మయను ఋత్విజుడు. పృథివ్యాదులు హోత్రాది రూపులని వాక్యార్థము. "పృథివీ హోతా తయా దేవతయాకజ్గిరస్వద్ధువా సీద" అను మంత్రముచే ఇష్టకను ఉపధానము చేయవలెను. ఈ విధముగ మిగిలిన మూడు మంత్రముల చేతను ఇష్టకలను ఉపధానము చేయవలెను. ఇది హోతృభాగము.

2. మంత్రము. వాచస్పతే వాచో వీర్యేణ । సంభృతమేనాకరయక్ష్యసే ।

యజమానాయ వార్యమ్ । అ సువస్కరస్మై । వాచస్పతిः సోమం

పిబతి । ఇజనదిన్ద్ర మిన్ద్రియాయ స్వాహా (౧), ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే తృతీయ ప్రపాఠకే ద్వితీయోనువాకः ॥ ౨ ॥

అర్థము: హే వాచస్పతే! = ఓ వాచస్పతీ!, వాచः = మంత్రాత్మికయైన వాక్కు యొక్క, సంభృతమేన = అత్యంతము సంపాదించబడిన, వీర్యేణ = సామర్థ్యముచే, (త్వమ్ = నీవు), అయక్ష్యసే = అంతటను యజింపబడుచున్నావు. అస్మై యజమానాయ = ఈ యజమానుని కొఱకు, వార్యమ్ = వరణీయమైన (కోరదగిన), సువः = స్వర్గమును, అకः = అంతటను చేయుము. వాచస్పతిः = ఈ వాచస్పతి, సోమమ్ = సోమ సదృశమైన ఆజ్యమును, పిబతి = మా యాగములందు త్రాగుచున్నాడు. ఇన్ద్రమ్ = ఇంద్ర దేవుని, ఇన్ద్రియాయ = ఇంద్రియ సమృద్ధికొరకు, జజనత్ = ప్రేరణ చేయుగాక. స్వాహా = ఈ వృత్తాంతము నుద్దేశించి హోమము చేయుగాక యని స్వకీయ వాక్కు పలికెను.

తాత్పర్యము: ఇది గ్రహభాగము. ఇది హోతృభాగ మంత్రముయొక్క ఉత్తరభాగము. ఓ వాచస్పతీ! అత్యంతము సంపాదించబడిన మంత్ర రూప వాక్కుయొక్క సామర్థ్యముచేత నీవు అంతటను యజింపబడుచున్నావు.

ఈ యజమానునకు కోరఁదగిన స్వర్గమును కల్పించుము. ఈ వాచస్పతి మా యాగములందు సోమ సదృశమైన ఆజ్యమును త్రాగుచున్నాఁడు. ఈ వాచస్పతి ఇంద్రియ సామర్థ్యమునకై ఇంద్ర దేవుని ప్రేరణ చేయుఁగాక. ఈ వృత్తాంతము నుద్దేశించి హోమము చేయుఁగాక యని స్వకీయ వాక్కు పలికెను. గ్రహభాగముతోను, స్వాహా శబ్దముతోను కూడిన మంత్రములు హోమార్థములని ఆపస్తంబ మహర్షి సూత్రీకరించియుండుటచే ఇవి హోమ మంత్రములుగా గ్రహించవలెను.

ద్వితీయానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే తృతీయ ప్రపాఠకే తృతీయోఽనువాకః ।

1. మంత్రము. అగ్నిర్హోతా । అశ్వినాఽధ్వర్యూ । త్వష్టాఽగ్నేత్ । మిత్ర ఉపవక్తా, ఇతి ॥

అవతారిక: ఇచట పంచహోతృ మంత్రము అభిహితమైనది. తద్వినియోగము బ్రాహ్మణమునందు "పశ్చాదుదక్చం పశ్చాహోతారమితి" పశ్చిమ దిక్కునందు ఉత్తరాభిముఖముగ పంచహోతృ నామకమైన ఇష్టకను ఈ పంచహోతృ మంత్రముచే ఉపధానము చేయవలెను. ఈ మంత్రమునందు అయిదు భాగములు కలవు. ఒక్కొక్కటి ఒక్కొక్క మంత్రము. "అగ్నిర్హోతా తయా దేవతయాఽఙ్గిరస్వద్ధువా సీద" ఈ విధముగ మిగిలిన మంత్రములను గ్రహించవలెను.

అర్థము: అగ్నిః = అగ్ని, హోతా = హోత. అశ్వినౌ = అశ్వినీ దేవతలు, అధ్వర్యూ = అధ్వర్యు ప్రతిప్రస్థాతలు. త్వష్టా = త్వష్ట అగ్నేత్ = ఆగ్నీధ్రుఁడు. మిత్రః = మిత్ర దేవుఁడు, ఉపవక్తా = ఉపవక్త.

తాత్పర్యము: అగ్న్యాది దేవతలు, హోత్రాది ఋత్విజులు ప్రసిద్ధులే. అశ్వినీ దేవతలు ఇద్దఱు. 'అధ్వర్యూ' అని ద్వివచన ముండుటచే ప్రతిప్రస్థాతను కూడ గ్రహించుటవలన హోతృపంచక మగుచున్నది. కనుక ఇది పంచహోతృ మంత్రమైనది. ఇది హోతృభాగము.

2. మంత్రము. సోమః సోమస్య పురోగాః । శుక్రః శుక్రస్య పురోగాః । శ్రాతాస్తే

ఇన్ద్ర సోమాః । వాతాపే ర్ధవనశ్రుతః స్వాహా (౧), ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే తృతీయ ప్రపాఠకే తృతీయోఽనువాకః ॥ 3 ॥

అర్థము: సోమః = దేవతాత్మకమైన సోమము, సోమస్య = లతాత్మక సోమమునకు, పురోగాః = పురోభాగమున వెళ్లుచున్నది. శుక్రః = దేవతాది ప్రకాశకమైన మంత్రము, శుక్రస్య = గ్రహింపఁబడుటచే ప్రకాశించుచున్న సోమమునకు, పురోగాః = పూరోభాగమున వెళ్లుచున్నది. హే ఇన్ద్ర! = ఓ యింద్రుఁడా!, వాతాపేః = వాయువువలె శీఘ్రముగ వెళ్లువాఁడవును, హవన శ్రుతః = ఆహ్వానమును వినువాఁడవునగు, తే = నీయొక్క, సోమాః = సోమములు, శ్రాతాః = పక్వములైనవి (లేదా, ఆశ్రితములైనవి). స్వాహా = ఈ వృత్తాంతము నుద్దేశించి హోమము చేయుమని స్వకీయ వాక్కు పలికెను.

తాత్పర్యము: యజ్ఞమునందు ఉపయోగింపఁబడు సోమలతయందు దేవతాంశము కలదు. మంత్రమునందును దేవతాంశము కలదు. సోమలతయొక్క దేవతాంశము పురోభాగమునందు పోవుచున్నది. మంత్రముయొక్క దేవతాంశము పురోభాగమునందు పోవుచున్నది. అనఁగా ప్రథమమున మంత్రమును పఠించిన అనంతరము సోమము గహించఁబడుచున్నది. ఓ యింద్రా! నీయొక్క సోమములు పక్వములైనవి. లేదా ఆశ్రితములైనవి. ఇందుకై హోమము చేయుమని స్వీయ వాక్కువలికెను. ఇది గ్రహభాగాత్మక మంత్రము. ఇందు స్వాహా శబ్దము కలదు కనుక ఈ మంత్రము హోమార్థము.

తృతీయానువాకము సమాప్తము.

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే తృతీయః ప్రపాఠకే చతుర్థోఽనువాకః ।

1. మంత్రము. సూర్యం తే చక్షుః । వాతం ప్రాణః । ద్యాం పృష్ఠమ్ । అన్తరిక్ష

మాత్మా । అఙ్గైర్యజ్ఞమ్ । పృథివీగ్ం శరీరైః, ఇతి ॥

అవతారిక: ఇది షడ్హోతృ మంత్రము. ఈ మంత్రము రెండు భాగములుగా నున్నది. ఈ చతుర్థానువాకమునందు చెప్పఁబడిన "సూర్యం తే చక్షుః" ఇత్యాదికము ఒక భాగము. షష్ఠానువాకమున ప్రోక్తమైన "వాగ్హోతా । దీక్షా పత్నీ" ఇత్యాదికము ఇంకొక భాగము. "వాగ్హోతా షడ్హోతృణామ్" అని బ్రాహ్మణమునందు నిర్దేశించుట వలన ఈ రెండవ భాగమే చతుర్హోత్ర చయనమునందు ప్రయోక్తవ్యము. "సూర్యం తే చక్షుః" అను మంత్రమునకు పశుబంధాది కర్మయందు వినియోగము. అది హోతృబ్రాహ్మణమునందు పఠించఁబడుచున్నది. పశుబంధ యాగము చేయఁబోవు యజమానుఁడు షడ్హోతృ మంత్రమును మనస్సుచే స్మరించుచు ఆహవనీయమునందు హోమము చేయవలెను.

అర్థము: హే పశో! = ఓ యజ్ఞ పశూ!, సూర్యః = సూర్యుఁడు, తే = నీయొక్క, చక్షుః = చక్షువు. వాతమ్ = వాయువు, తే = నీయొక్క, ప్రాణః = ప్రాణము. ద్యామ్ (ద్యౌః) = దివి, తే, పృష్ఠమ్ = పృష్ఠభాగము. అన్తరిక్షమ్ = అంతరిక్షము, తే, ఆత్మా = జీవాత్మ. అఙ్గైః = హృదయాద్యంగములచే, యజ్ఞమ్ = యజ్ఞమును, (సంపాదయ = సంపాదించుము). శరీరైః = శరీర గతములైన అస్థ్యాదులచే, పృథివీమ్ = పృథివిని, ప్రాప్నుహి = పొందుము.

తాత్పర్యము: ఓ యజ్ఞపశూ! సూర్య వాయ్వాదులు నీ యొక్క చక్షురాదులు. పశువిషయమైన అధ్రిగుప్రైషమందు "సూర్యం చక్షుర్గమయతాత్ । వాతం ప్రాణమన్వవ సృజతాత్"। అని సూర్యాదులు యజ్ఞపశువు యొక్క చక్షురాదులుగా చెప్పఁబడినారు. లేదా- ఓ యజ్ఞపశూ! నీ చక్షువు సూర్యుని పొందుఁగాక. వాయ్వాదులను పొందుఁగాక. లేదా- ఓ వాచస్పతీ! నీ చక్షువు సూర్య రూపమును తెలిసికొనుఁగాక. నీ ప్రాణాదులు వాయ్వాది రూపములను తెలిసికొనుఁగాక అని వాచస్పతి పరముగ మంత్రమునందు యోజన చేయఁదగినది. హోమ నిష్పాదకమైన పశువుయొక్క చక్షురాదులైన ఆఱు అంగములు ఈ మంత్రమునందు చెప్పఁబడినవి కనుక ఈ మంత్రము షడ్హోతృక మగుచున్నది.

2. మంత్రము. వాచస్పతేఽచ్ఛిద్రయా వాచా । అచ్ఛిద్రయా జుహ్వా । దివి

దేవావృధగ్ం హోత్రా మేరయస్వ స్వాహా (౧), ఇతి ॥

సూర్యం తే నవ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే తృతీయ ప్రపాఠకే చతుర్థోఽనువాకః ॥ ౪ ॥

అర్థము: హే వాచస్పతే! = ఓ వాచస్పతీ!, అచ్ఛిద్రయా వాచా = స్వరాక్షర సంపూర్ణమైన మంత్రముచేత, అచ్ఛిద్రయా జుహ్వా = ఘృత సంపూర్ణమైన వాక్కు చేతను, దేవావృధమ్ = దేవతలను వృద్ధి పొందించునట్టి, హోత్రామ్ = హోమక్రియను, దివి = ద్యులోకమునందు, ఏరయ = ప్రేరణ చేయుము. స్వాహా = ఈ యర్థము నుద్దేశించి హోమము చేయుమని స్వకీయ వాక్కు పలికెను.

తాత్పర్యము: ఓ వాచస్పతీ! స్వరాక్షర సంపూర్ణమైన మంత్రముచేత, ఘృత సంపూర్ణమైన స్రుక్కుచేతను దేవతలను వృద్ధి చేయునట్టి హోమక్రియను ద్యులోకమునందు అంతటను ప్రేరణ చేయుము. ఈ యర్థము నుద్దేశించి హోమము చేయుమని స్వకీయ వాక్కు పలికెను. ఇది గ్రహ భాగము.

చతుర్థానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే తృతీయ ప్రపాఠకే పఞ్చమోఽనువాకః ।

1. మంత్రము. మహాహవి ర్హోతా । సత్యహవి రధ్వర్యుః । అచ్యుతపాజా

అగ్నీత్ । అచ్యుతమనా ఉపవక్తా । అనాధృష్యశ్చాప్రతిధృష్యశ్చ

యజ్ఞస్యాభిగరౌ । అయాస్య ఉద్గాతా, ఇతి ॥

అర్థము: మహాహవిః = మహాహవి నామక మహర్షి హోతా = హోత. సత్యహవిః = సత్యహవి నామక మహర్షి అధ్వర్యుః = అధ్వర్యుఁడు. అచ్యుతపాజాః = అచ్యుతపాజ నామక మహర్షి అగ్నీత్ = అగ్నీధ్రుఁడు. అచ్యుతమనాః = అచ్యుతమనో నామక మహర్షి ఉపవక్తా = ఉపవక్త. యజ్ఞస్య = సోమయాగమునకు, అనాధృష్యశ్చ = అనాధృష్య నామక మహర్షియు, అప్రతిధృష్యశ్చ = అప్రతిధృష్య నామక మహర్షియు, అభిగరౌ = ప్రస్తోతృ ప్రతిహర్తలు. అయాస్యః = అయాస్య నామక మహర్షి ఉద్గాతా = ఉద్గాత.

తాత్పర్యము: 'మహాహవిః' 'సత్యహవిః' ఇత్యాది పదములు ఆ యా మహర్షుల నామధేయములు. మహాహవి రిత్యాది సప్తసంఖ్యాక మహర్షులు సోమయాగమునకు హోత్రాది సప్తసంఖ్యాకులైన ఋత్విజులు. ఉపవక్త యనఁగా- అనువచన కర్తయగు హోతకు ఎదుట ప్రైషను చెప్పునట్టి మైత్రావరుణుఁడు. లేదా- ప్రోక్షణాదులందు అనుజ్ఞ అడుగఁబడినప్పుడు బ్రహ్మ సమీపమున ఉన్నవాఁడై 'ఓం ప్రోక్ష' ఇత్యాదికముచే అనుజ్ఞను చెప్పును. అందువలన ఆ బ్రహ్మ ఉపవక్త యగును. ఉద్గాతకు పురోభాగముననును, పశ్చాద్భాగముననును ప్రస్తార ప్రతీహార భాగములను గానము చేయువట్టి ప్రస్తోతృ ప్రతిహర్తలు 'అభిగరౌ' అను పదముచే చెప్పఁబడుచున్నారు. హోత, అధ్వర్యుఁడు, ఆగ్నీధ్రుఁడు, బ్రహ్మ, ప్రస్తోత, ప్రతిహర్త, ఉద్గాత అను సప్తసంఖ్యాకులును, హోమనిష్పాదకులునైన ఋత్విజులు ఈ మంత్రమునందు చెప్పఁబడిరి కనుక, ఈ మంత్రము సప్తహోతృ మంత్రమని చెప్పఁబడుచున్నది. దీని వినియోగము "ఉపరిష్టాత్ప్రాఞ్చగ్ం సప్తహోతారమ్" అని చాతుర్హోత్ర బ్రాహ్మణమునందు ఆమ్నాతమైనది. అనఁగా ఈ మంత్రమును పఠించుచు ఇష్టకను చితియొక్క పైభాగమున ఉపధానము చేయవలెనని యర్థము.

2. మంత్రము. వాచస్పతే హృద్విధే నామన్ । విధేమ తే నామ । విధేస్య మస్మాకం

నామ । వాచస్పతిః సోమ మపాత్ । మా దైవ్యస్తన్తుశ్ఛేది । మా మనుష్యః ।

నమో ద్యావే । నమః పృథివ్యై స్వాహా (ం), ఇతి ॥ అపాత్రీణి చ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే తృతీయ ప్రపాఠకే పఞ్చమోఽనువాకః ॥ ౫ ॥

అర్థము: హే వాచస్పతే! = ఓ వాచస్పతీ!, హే హృద్విధే! = చిత్త ప్రేరకుఁడవైన ఓ విధాతా!, హే నామన్! = సర్వ జగత్సంబంధియైన ప్రణామముతో కూడిన ఓ దేవా!, తే = నీకొఱకు, నామ = ప్రణతిని, విధేమ = చేయుచున్నాము. (వర్తమానార్థమున లిఙ్ ప్రయోగము ఛాందసము.) త్వమ్ = నీవు, అస్మాకమ్ = మాకు, నామ = ప్రసిద్ధిని, విధేః = చేయుము. వాచస్పతిః = (ఈ) వాచస్పతి, సోమమ్ = సోమమును, అపాత్ = త్రాగెను. దైవ్యః తన్తుః = దేవసంబంధియైన సంతానము, మా చ్ఛేది = విచ్ఛిన్నము కాకుండుఁగాక. మనుష్యః తన్తుః = ఋత్విక్ప్రవాహము, మా చ్ఛేది = విచ్ఛిన్నము కాకుండుఁగాక. ద్యావే = దివికొఱకు, నమః = నమస్కారము, అస్తు = అగుఁగాక. పృథివ్యై = పృథివి కొఱకు, నమః, అస్తు. స్వాహా = ఆ యర్థమును గూర్చి హోమము చేయుమని స్వకీయ వాక్కు పలికెను.

తాత్పర్యము: ఓ వాచస్పతీ!, చిత్తప్రేరకుఁడవైన ఓ హృదయ విధాతా!, సర్వ జగత్సంబంధి ప్రణామ యుక్తుఁడవైన ఓ దేవా! నీకు ప్రణతిని చేయుచున్నాము. ఈ యజమానుఁడు బాగుగ యజ్ఞము ననుష్ఠించిన వాఁడని నీవు కూడ దేవతలలో నా నామధేయమును ప్రసిద్ధము చేయుము. ఈ వాచస్పతి సోమమును త్రాగెను. నా గృహమునందు హవిస్సును స్వీకరించుటకై వచ్చిన దేవ సంబంధియైన సంతానము (దేవతల పరంపర) విచ్ఛిన్నము కాకుండుఁగాక. ఋత్విక్ప్రవాహము కూడ విచ్ఛిన్నము కాకుండుఁగాక. ద్యావాభూములకు నమస్కారము. ఈ యర్థము నుద్దేశించి హోమము చేయుమని స్వకీయ వాక్కు పలికెను. ఇది గ్రహభాగము.

పంచమానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే తృతీయ ప్రపాఠకే షష్ఠోఽనువాకః ।

1. మంత్రము. వాగ్హోతా । దీక్షా పత్నీ । వాతోఽధ్వర్యుః । అపోఽభిగరః ।

మనో హవిః । తపసి జుహోమి, ఇతి ॥

అవతారిక: చతుర్థానువాకమున ప్రథమ షడ్ధోతృ మంత్ర మామ్నాతమైనది. ఈ షష్ఠానువాకమునందు ద్వితీయ షడ్ధోతృ మంత్రము చెప్పఁబడుచున్నది. "ఉత్తరతః ప్రాఞ్చగ్ం షడ్ధోతారమ్" చితికి ఉత్తర భాగమున షడ్ధోతృకమైన ఇష్టకనుపధానము చేయవలెనని వినియోగము చాతుర్హోతృ బ్రాహ్మణమునందు సమామ్నాతమైనది. షడ్ధోతృ మంత్రము నుచ్చరించుచు ఉపధానము చేయఁదగిన యిష్టక యగుటవలన షడ్ధోతృకేష్టక యని చెప్పఁ బడుచున్నది.

అర్థము: వాక్ = యజమానుని వాక్కు, హోతా = హోతృ స్థానీయము. దీక్షా = యజమానునియొక్క యజ్ఞ దీక్ష, పత్నీ = పత్నీ స్థానీయము. వాతః = యజమానుని ప్రాణరూప వాయువు, అధ్వర్యుః = అధ్వర్యు స్థానీయము. అపః = ప్రోక్షణాదులకై ఉపయోగించఁబడునట్టి ఉదకములు, అభిగరః = బ్రహ్మ స్థానీయములు. మనః = యజమానుని మనస్సు, హవిః = హవి స్థానీయము. తపసి = అగ్ని స్థానీయమైన తపస్సు నందు, జుహోమి = మనోహవిని స్థాపించుచున్నాను.

తాత్పర్యము: హోమ నిష్పాదకములైన వాగాదులు ఆఱును హోత్రాది రూపమున చెప్పఁబడుట వలన ఈ మంత్రమునకు షడ్ధోతృత్వము సిద్ధించినది. తాత్పర్యము స్పష్టము. అభితో గిరతి = కర్తవ్య మనుజానాతీతి అభిగరః = అంతటను కర్తవ్యమును వెంటనే తెలిసికొనుచున్నాఁడు కనుక బ్రహ్మ వ్యుత్పత్త్యర్థము.

2. మంత్రము. భూర్భువ: సువ: । బ్రహ్మ స్వయంభు । బ్రహ్మణే స్వయంభువే

స్వాహా (౮), ఇతి ॥ వాగ్హోతా నవ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే తృతీయ ప్రపాఠకే షష్ఠోఽనువాకః ॥ ౬ ॥

అర్థము: భూః భువః సువః = భూర్భువస్సువర్లోకములకు, (షష్ఠ్యర్థే ప్రథమా). స్వయంభు = స్వతస్సిద్ధమైన, బ్రహ్మ = పరబ్రహ్మము, (కారణమ్ = కారణము). స్వయంభువే = స్వతస్సిద్ధమైన, బ్రహ్మణే = పరబ్రహ్మము కొఱకు, (జుహుధీతి = హోమము చేయుమని,) స్వాహా = స్వకీయ వాక్కు పలికెను.

తాత్పర్యము: స్పష్టము.

షష్ఠానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే తృతీయ ప్రపాఠకే సప్తమోఽనువాకః ।

1. మంత్రము. బ్రాహ్మణ ఏకహోతా । స యజ్ఞః । స మే దదాతు ప్రజాం

పశూన్పుష్టిం యశః । యజ్ఞశ్చ మే భూయాత్, ఇతి ॥

అవతారిక: కేశనివర్తనములైన చాతుర్మాస్యములందు "తదృతం తత్సత్యమ్" అని జపించి అనంతరము "బ్రాహ్మణ ఏక హోతేతి చానువాకమ్" = "బ్రాహ్మణ ఏక హోతా" అను అనువాకమును జపించవలెనని ఆపస్తంబ మహర్షి సూత్రీకరించిరి. ఆ విధముగ బ్రహ్మమేధమునందు ప్రోక్షణమును "బ్రాహ్మణ ఏకహోతేతి చేతి" 'బ్రాహ్మణ ఏక హోతా' అని అనుమంత్రించవలెనని భరద్వాజ మహర్షి చెప్పియుండెను. ఈ సప్తమానువాకమునందు పది ఋక్కులు కలవు. చాతుర్మాస్యములందు ఈ పది ఋక్కులను జపించవలెను. బ్రహ్మమేధమునందు ఈ యనువాకమునఁ గల ఒక్కొక్క ఋక్కుచే ఒక్కొక్క పర్యాయము ప్రోక్షణము ననుమంత్రించవలెను.

అర్థము: బ్రాహ్మణః = వేదవేత్తయైన బ్రాహ్మణుఁడు, ఏకహోతా = ఒక్క తన తపస్సుచే సర్వజగత్తునకు ఉపకరించువాఁడు. సః = అతఁడు, యజ్ఞః = జ్యోతిష్టోమాది యాగ నిష్పాదకుఁడగుటచే యజ్ఞ స్వరూపుఁడు. సః = అటువంటి బ్రాహ్మణుఁడు, మే = నాకొఱకు, ప్రజామ్ = సంతానమును, పశూన్ = పశువులను, పుష్టిమ్ = పుష్టిని, యశః = కీర్తిని, దదాతు = ఒసఁగుఁగాక. (తత్ప్రసాదాత్ = ఆ బ్రాహ్మణుని యనుగ్రహము వలన), మే = నాకు, యజ్ఞః = యజ్ఞము, భూయాత్ = ఉండుఁగాక.

తాత్పర్యము: వేదవేత్తయైన బ్రాహ్మణుఁడు ఒక్క తన తపస్సుచే సర్వ జగత్తునకు ఉపకారము చేయుచున్నాఁడు. అతఁడు జ్యోతిష్టోమాది యాగ నిష్పాదకుఁ డగుటచే యజ్ఞస్వరూపుఁడు. అటువంటి బ్రాహ్మణుఁడు నాకు సంతానమును, పశువులను, పుష్టిని, కీర్తిని ఒసఁగుఁగాక. అతని యనుగ్రహము వలన యజ్ఞము కూడ నాకు సర్వదా ఉండుఁగాక. పది పర్యాయములలో ఇది ప్రథమ పర్యాయము. (ఏకేన = స్వకీయేన తపసా, జుహోతి = సర్వస్య జగతః ఉపకరోతీతి ఏకహోతా).

2. మంత్రము. అగ్నిర్ద్విర్హోతా । స భర్తా । స మే దదాతు ప్రజాం పశూన్పుష్టిం

యశః । భర్తా చ మే భూయాత్, ఇతి ॥

అర్థము: అగ్నిః = అగ్ని, ద్విర్హోతా = పాకము, హవిర్వహనము అను రెండింటిచే ఉపకరించుచున్నవాఁడు. సః = అటువంటి అగ్ని, భర్తా = పోషకుఁడగుటచే భర్త. సః = ఆ అగ్ని, మే, ప్రజామ్, పశూన్, పుష్టిమ్, యశః, దదాతు. ('మే' ఇత్యాది పదములకు అర్థము 1వ మంత్రవ్యాఖ్యానమున వ్రాయఁబడినది). భర్తా చ = భర్తయు, మే = నాకు, భూయాత్ = సర్వదా ఉండుఁగాక.

తాత్పర్యము: అగ్ని పాక హవిర్వహనముల రెండింటిచే సర్వ జగత్తునకు ఉపకరించుచున్నవాఁడు. కనుకనే సాపకుఁడగుటచే భర్త యగుచున్నాఁడు. ఆ యగ్ని నాకు ప్రజాది చతుష్టయము నొసఁగుఁగాక. ఆ యగ్ని యనుగ్రహము వలన నాకు సర్వదా భర్త ఉండుఁగాక. ఇది రెండవ పర్యాయము.

3. మంత్రము. పృథివీ త్రిహోతా । స ప్రతిష్ఠా (ం) । స మే దదాతు ప్రజాం

పశూన్పుష్టిం యశః । ప్రతిష్ఠా చ మే భూయాత్, ఇతి ॥

అర్థము: పృథివీ = భూమి, త్రిహోతా = అగ్న్యన్న యాగముల మూఁడింటిచే సర్వ జగత్తునకు ఉపకరించునది. సః (సా) = ఆ భూమి, ప్రతిష్ఠా = సర్వ ప్రాణ్యాధార మగుటచే ప్రతిష్ఠ. (భవతి = అగుచున్నది.) సః, మే, ప్రజామ్, పశూన్, పుష్టిమ్, యశః, దదాతు. (తత్ప్రసాదాత్ = ఆ పృథివి యనుగ్రహము వలన), ప్రతిష్ఠా చ = ప్రతిష్ఠయు, మే = నాకు, భూయాత్ = ఉండుఁగాక.

తాత్పర్యము: పృథివి అగ్ని అన్నము, యాగము అను మూఁడింటిచే ఉపకరించుచుండునది. సర్వ ప్రాణులకు ఆధారమగుటచే ప్రతిష్ఠ యగుచున్నది. ఆటువంటి పృథివి నాకు ప్రజాది చతుష్టయము నొసఁగుఁగాక. ఆ పృథివియొక్క అనుగ్రహము వలన ప్రతిష్ఠయు నాకు సర్వదా ఉండుఁగాక. ఇది మూఁడవ పర్యాయము.

4. మంత్రము. అన్తరిక్షం చతుర్హోతా । వ ష్టాః । స మే దదాతు ప్రజాం

పశూన్పుష్టిం యశః । ష్టాశ్చ మే భూయాత్, ఇతి ॥

అర్థము: అన్తరిక్షమ్ = అంతరిక్షము, చతుర్హోతా = వాగ్వ్యష్ట్యవకాశ స్థానములు అను నాలుగింటిచే ఉపకరించుచునట్టిది. సః = ఆ అంతరిక్షము, ష్టాః = యక్ష గంధర్వాదుల కాశ్రయమగుటచే వివిధ స్థితి హేతువు. సః = ఆ అంతరిక్షము, మే, ప్రజామ్, పశూన్, పుష్టిమ్, యశః, దదాతు. మే = నాకు, ష్టాశ్చ = వివిధ స్థితి హేతువు, భూయాత్ = ఉండుఁగాక.

తాత్పర్యము: అంతరిక్షము వాక్కు, వృష్టి అవకాశము, స్థితి అను నాలుగింటిచే సర్వజగత్తునకు ఉపకరించుచున్నది. ఆ అంతరిక్షము యక్ష గంధర్వాదుల కాశ్రయ మగుటచే వివిధ స్థితి హేతువగుచున్నది. అట్టి అంతరిక్షము నాకు ప్రజాది చతుష్టయము నొసఁగుఁ గాక. ఆ అంతరిక్ష ప్రసాదము వలన నాకు వివిధ స్థితి హేతువు సర్వదా ఉండుఁగాక. ఇది నాల్గవ పర్యాయము.

5. మంత్రము. వాయుః పఞ్చహోతా । స ప్రాణః । స మే దదాతు ప్రజాం

పశూన్పుష్టిం యశః । ప్రాణశ్చ మే భూయాత్ (ం), ఇతి ॥

అర్థము: వాయుః = వాయువు, పఞ్చహోతా = అయిదు ప్రాణవృత్తులచే ఉపకరించునట్టిది. సః = ఆ వాయువు, ప్రాణః = ప్రాణరూపము. సః = అటువంటి వాయువు, మే, ప్రజామ్, పశూన్, పుష్టిమ్, యశః, దదాతు. ప్రాణశ్చ = ప్రాణము కూడ, మే = నాకు, భూయాత్ = సర్వదా ఉండుఁగాక.

తాత్పర్యము: వాయువు ప్రాణాపాన వ్యానోదాన సమానములనెడి అయిదు ప్రాణవృత్తులచే సర్వ జగత్తునకు ఉపకరించునట్టిది. కనుకనే ఆ వాయువు ప్రాణరూపము. అట్టి వాయువు నాకు ప్రజాది చతుష్టయము నొసఁగుఁ గాక. ఆ వాయ్వనుగ్రహము వలన ప్రాణము కూడ నాకు సర్వదా ఉండుఁగాక. ఇది ఐదవ పర్యాయము.

6. మంత్రము. చన్ద్రమాః షడ్ఢోతా । స ఋతూన్కల్పయాతి । స మే

దదాతు ప్రజాం పశూన్పుష్టిం యశః । ఋతవశ్చ మే కల్పన్తామ్, ఇతి ॥

అర్థము: చన్ద్రమాః = చంద్రుఁడు, షడ్ఢోతా = ఆఱు ఋతువులకు నిష్పాదకుఁ డగుటవలన సర్వజగత్తునకు ఉపకరించుచున్నవాఁడు. సః = ఆ చంద్రుఁడు, ఋతూన్ = ఋతువులను, కల్పయా(య)తి = ఫలవంతములను చేయుచున్నవాఁడు. సః = అట్టి చంద్రుఁడు, మే, ప్రజామ్, పశూన్, పుష్టిమ్, యశః, దదాతు. ఋతవశ్చ = ఋతువులు కూడ, మే = నాకు, కల్పన్తామ్ = ఫలవంతములగుఁగాక.

తాత్పర్యము: చంద్రుఁడు ఆఱు ఋతువులకు నిష్పాదకుఁ డగుటవలన సర్వ జగత్తునకు ఉపకారకుఁ డగుచున్నాఁడు. ఆ చంద్రుఁడు ఋతువులను ఫలవంతములను చేయుచున్నాఁడు. అట్టి చంద్రుఁడు నాకు ప్రజాది చతుష్టయము నొసఁగుఁగాక. ఆ చంద్రుని యనుగ్రహము వలన ఋతువులును నాకు ఫలవంతము లగుఁగాక. ఇది ఆఱవ పర్యాయము.

7. మంత్రము. అన్నగ్ం సప్తహోతా । స ప్రాణస్య ప్రాణః । స మే దదాతు ప్రజాం

పశూన్పుష్టిం యశః । ప్రాణస్య చ మే ప్రాణో భూయాత్, ఇతి ॥

అర్థము: అన్నమ్ = అన్నము, సప్తహోతా = శీర్షణ్యములైన సప్త ప్రాణవృత్తులకు పోషకమగుటచే సర్వ జగత్తునకు ఉపకరించుచున్నట్టిది. సః (తత్) = ఆ అన్నము, ప్రాణస్య = ప్రాణమునకు, ప్రాణః = ప్రాణము. సః (తత్) = ఆ అన్నము, మే, ప్రజామ్, పశూన్, పుష్టిమ్, యశః, దదాతు. మే = నాయొక్క, ప్రాణస్య చ = ప్రాణమునకును, ప్రాణః = ప్రాణము, భూయాత్ = ఉండుఁగాక.

తాత్పర్యము: అన్నము శిరస్సునందలి సప్త ప్రాణవృత్తులకులకు పోషక మగుటచే సర్వ జగత్తునకు ఉపకరించుచున్నది. ఆ అన్నము ప్రాణ పోషకమగుటచే ప్రాణమునకు ప్రాణము. అట్టి అన్నము నాకు ప్రజాది చతుష్టయము నొసఁగుఁగాక. తదనుగ్రహము వలన నా ప్రాణమునకును ప్రాణము ఉండుఁగాక. ఇది ఏడవ పర్యాయము.

8. మంత్రము. ద్యౌరష్టహోతా । సోఽనాధృష్యః (౩) । స మే దదాతు ప్రజాం
పశూన్పుష్టిం యశః । అనాధృష్యశ్చ భూయాసమ్, ఇతి ॥

అర్థము: ద్యౌ: = దివి, అష్టహోతా = ఆరోగాదులు, కశ్యపాంతులునగు అష్ట సూర్యులచే సర్వ జగత్తునకు ఉపకరించు చున్నది. సః = ఆ దివి, అనాధృష్యః = ఎవ్వనిచేతను నిరాకరింప శక్యముకానిది. సః = అట్టి దివి, మే, ప్రజామ్, పశూన్, పుష్టిమ్, యశః, దదాతు. అహం చ = నేను కూడ, అనాధృష్యః = అనాధృష్యుఁడను, భూయాసమ్ = అగుదును గాక.

తాత్పర్యము: ఆరోగాద్యష్ట సూర్యుల నామధేయములు ప్రథమ ప్రపాఠక గత సప్తమానువాకమునందు ప్రతిపాదితము లైనవి. దివి ఆ అష్ట సూర్యులచే సర్వ జగత్తునకు ఉపకరించుచున్నది. ఆ దివి ఎవ్వనిచేతను నిరాకరింప శక్యము కానిది. అట్టి దివి నాకు ప్రజాది చతుష్టయము నొసఁగుఁగాక. ఆ దివియొక్క అనుగ్రహము వలన నేనును ఎవ్వని చేతను నిరాకరింప నశక్యుఁడ నగుదును గాక. ఇది అష్టమ పర్యాయము.

9. మంత్రము. ఆదిత్యో నవహోతా । స తేజస్వీ । స మే దదాతు ప్రజాం
పశూన్పుష్టిం యశః । తేజస్వీ చ భూయాసమ్, ఇతి ॥

అర్థము: ఆదిత్యః = ఆదిత్యుఁడు, నవహోతా = నవ విధముల సర్వజగత్తునకు ఉపకరించుచుండువాఁడు. సః = ఆ ఆదిత్యుఁడు, తేజస్వీ=తేజస్వంతుఁడు. సః=అట్టి ఆదిత్యుఁడు, మే, ప్రజామ్, పశూన్, పుష్టిమ్, యశః, దదాతు. అహం చ = నేనును, తేజస్వీ = తేజస్వంతుఁడను, భూయాసమ్ = అగుదును గాక.

తాత్పర్యము: ఆదిత్యుఁడు పూర్వోక్తములైన అష్టమూర్తులచేతను, ఆ అష్టమూర్తులందు అనుగతమైన సామాన్య రూపముచేతను నవ విధముల సర్వ జగత్తునకు ఉపకరించు చున్నవాఁడు. ఆ ఆదిత్యుఁడు తేజస్వంతుఁడు. అట్టి ఆదిత్యుఁడు నాకు ప్రజాది చతుష్టయము నొసఁగుఁగాక. ఆ ఆదిత్యుని అనుగ్రహము వలన నేనును తేజస్వంతుఁడ నగుదును గాక. ఇది తొమ్మిదవ పర్యాయము.

10. మంత్రము. ప్రజాపతి ర్దశహోతా । స ఇదగ్ం సర్వమ్ । స మే దదాతు
ప్రజాం పశూన్పుష్టిం యశః । సర్వం చ మే భూయాత్ (౪), ఇతి ॥

ప్రతిష్ఠా ప్రాణశ్చ మే భూయాదనాధృష్యః । సర్వం చ మే భూయాత్ ॥

బ్రాహ్మణో యజ్ఞోఽగ్నిర్భర్తా పృథివీ ప్రతిష్ఠాఽన్తరిక్షం విష్ఠా

వాయుః ప్రాణశ్చర్ద్ధమా స ద్యుతా నన్నగ్ం స ప్రాణస్య ప్రాణో
ద్యౌ రనాధృష్య ఆదిత్యః స తేజస్వీ ప్రజాపతిః స ఇదగ్ం
సర్వం చ మే భూయాత్ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే తృతీయ ప్రపాఠకే సప్తమోఽనువాకః ॥ ౭ ॥

అర్థము: ప్రజాపతిః = ప్రజాపతి, దశహోతా = శరీర గత దశచ్ఛిద్రములకు ఉపకరించుచున్నవాఁడు. సః = ఆ ప్రజాపతి, ఇదం సర్వమ్ = సర్వ జగత్కారణుఁడగుటచే సర్వాత్మకుఁడు. సః = అట్టి ప్రజాపతి, మే, ప్రజామ్, పశూన్, పుష్టిమ్, యశః, దదాతు, మే = నాకు, సర్వం చ = సర్వమును, భూయాత్ = కలుగుఁ గాక.

తాత్పర్యము: "నవ వై పురుషే ప్రాణా నాభి ర్దశమీతి" = 'పురుషునియందు ప్రాణములు తొమ్మిది యనియు, నాభి పదవ' దనియు శ్రుతియందు చెప్పఁబడినది. అనఁగా శరీరమునందు దశచ్ఛిద్రములను ఉత్పాదింపఁజేసి సర్వ జగత్తునకు ఉపకారియగుట వలన ప్రజాపతి దశహోత యగుచున్నాఁడు. ఆ ప్రజాపతి సర్వ జగత్కారణుఁ డగుటవలన సర్వాత్మకుఁ డగుచున్నాఁడు. అటువంటి ప్రజాపతి నాకు ప్రజాది చతుష్టయము నొసఁగుఁ గాక. ఆ ప్రజాపతి యనుగ్రహము వలన నాకు సర్వము ఉండుఁగాక. ఇది పదవ పర్యాయము.

సప్తమానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే తృతీయ ప్రపాఠకే అష్టమోఽనువాకః ।

1. మంత్రము. అగ్నిర్యజుర్భిః । సవితా స్తోమైః । ఇన్ద్ర ఉక్థామదైః
మిత్రావరుణా వాశిషా । అఙ్గిరసో ధిష్ణియై ర్అగ్నిభిః । మరుతః సదో
హవిర్ధానాభ్యామ్ । అపః ప్రోక్షణీభిః । ఓషధయో బర్హిషా । అదితిర్వేద్యా ।
సోమో దీక్షయా (౧) । త్వష్టేధ్మేన । విష్ణుర్యజ్ఞేన । వసవ ఆజ్యే
న । అదిత్యా దక్షిణాభిః । విశ్వే దేవా ఊర్జా । పూషా స్వగాకారేణ ।
బృహస్పతిః పురోధయా । ప్రజాపతి రుద్గీథేన । అన్తరిక్షం
పవిత్రేణ । వాయుః పాత్రైః । అహగ్ం శ్రద్ధయా (౨), ఇతి ॥ దీక్షయా పాత్రై రేకం చ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే తృతీయ ప్రపాఠకేఽష్టమోఽనువాకః ॥ ౮ ॥

వేదార్థ దీపిక

అవతారిక: ఈ యనువాకమునందు సంభార యజుస్సు లభిహితము లైనవి. ఈ యజుస్సులకు ఇష్టకోపధానమువందు వినియోగమని "హృదయం యజూగ్ంషి పత్న్యశ్చ" అవి చాతుర్హోతీయ బ్రాహ్మణమునం దభిహితమైనది. ఆ ఏకవింశతి యజుస్సుల పాఠము ఇది.

అర్థము: అస్మిన్ కర్మణి = ఈ కర్మయందు, అగ్నిః = అగ్ని దేవుఁడు యజుర్భిః = యజుస్సులతో, ఆగచ్ఛతు = వచ్చుఁగాక. సవితా = సవిత్ర దేవుఁడు, స్తోమైః = స్తోమములతో, ఆగచ్ఛతు. ఇన్ద్రః = ఇంద్రుఁడు, ఉక్థామదైః = శస్త్రములతో (స్తోత్రములతో), ఆగచ్ఛతు. మిత్రావరుణౌ = మిత్రావరుణ దేవతలు, ఆగచ్ఛతామ్. అఙ్గిరసః = అంగిరోమునులు, ధిష్ణియైః అగ్నిభిః = అగ్నుల స్థానములతో, ఆగచ్ఛన్తు. మరుతః = మరుత్తులు, సదో హవిర్ధానాభ్యామ్ = సదస్సుతోను, హవిర్ధానముతోను, ఆగచ్ఛన్తు. ఆపః = ఉదకములు, ప్రోక్షణీభిః = ప్రోక్షణములతో, ఆగచ్ఛన్తు. ఓషధయః = ఓషధులు, బర్హిస్సుతో, ఆగచ్ఛన్తు. అదితిః = అదితి దేవి, వేద్యా = వేదితో, ఆగచ్ఛతు. సోమః = సోమదేవుఁడు దీక్షయా = దీక్షతో, ఆగచ్ఛతు.

త్వష్టా = త్వష్ట దేవుఁడు, ఇధ్మేన = ఇధ్మము (సమిధ)తో, ఆగచ్ఛతు. విష్ణుః = విష్ణువు, యజ్ఞేన = హవిఃప్రక్షేపముతో, ఆగచ్ఛతు. వసవః = వసువులు, ఆజ్యేన = ఆజ్యముతో, ఆగచ్ఛన్తు. ఆదిత్యాః = ఆదిత్యులు, దక్షిణాభిః = దక్షిణలతో, ఆగచ్ఛన్తు. విశ్వే దేవాః = విశ్వేదేవతలు, ఊర్జా = దేవతలకు బలప్రదమైన

రసముతో, ఆగచ్ఛన్తు. పూషా = పూష దేవుఁడు, స్వగాకారేణ = శంయువాక మంత్రముతో, ఆగచ్ఛతు. బృహస్పతిః = బృహస్పతి, పురోధయా = గ్రహణ కాలమున పఠించఁదగిన ఋక్కుతో, ఆగచ్ఛతు. ప్రజాపతిః = ప్రజాపతి, ఉద్గీథేన = సామ విశేషముతో, ఆగచ్ఛతు. అన్తరిక్షమ్ = అంతరిక్షాధిదేవత, పవిత్రేణ = దశా పవిత్రముతో, ఆగచ్ఛతు. వాయుః = వాయువు, పాత్రైః = సోమరసాదులను నింపుటకు సాధనములైన పాత్రములతో, ఆగచ్ఛతు. అహమ్ = యజమానుఁడనైన నేను, శ్రద్ధయా = శ్రద్ధతో, ఆగచ్ఛామి = వచ్చుచున్నాను.

తాత్పర్యము: ఇచట అగ్ని సవిత్రాదులు దేవతలు. యజుస్తోమాదులు యజ్ఞమునందు సమకూర్చఁదగిన అంగములు. ఈ అగ్న్యాది దేవతలు ఆ సంభరణీయములైన యజుస్తోమాద్యంగములతోఁ గూడ వత్తురు గాక అని వాక్యార్థము. ఆగచ్ఛతు, ఆగచ్ఛతామ్, ఆగచ్ఛన్తు, ఆగచ్ఛామి అను క్రియా పదములు అధ్యాహృతములు. శేషము స్పష్టము.

అష్టమానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే తృతీయ ప్రపాఠకే నవమోఽనువాకః ।

1. మంత్రము. సేనేన్ద్రస్య । ధేనా బృహస్పతేః । పథ్యా పూష్ణః । వాగ్వాయోః ।

దీక్షా సోమస్య । పృథివ్యగ్నేః । వసూనాం గాయత్రీ । రుద్రాణాం

త్రిష్టుక్ । ఆదిత్యానాం జగతీ । విష్ణోరనుష్టుక్ (౧) । వరుణస్య

విరాట్ । యజ్ఞస్య పఙ్క్తిః । ప్రజాపతే రనుమతిః । మిత్రస్య శ్రద్ధా ।

సవితుః ప్రసూతిః । సూర్యస్య మరీచిః । చన్ద్రమసో రోహిణీ ।

ఋషీణా మరున్ధతీ । పర్జన్యస్య విద్యుత్ । చతస్రో దిశః । చత

స్రోఽవాన్తరదిశాః । అహశ్చ రాత్రిశ్చ । కృషిశ్చ వృష్టిశ్చ । త్విషిశ్చ

పచితిశ్చ । అపశ్చౌషధయశ్చ । ఊర్క్ చ సూనృతా చ దేవానాం

పత్నయః (౨), ఇతి

అనుష్టుగ్ దిశః షట్ చ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే తృతీయ ప్రపాఠకే నవమోఽనువాకః ॥ ౯ ॥

వేదార్థ దీపిక

అవతారిక: ఈ అనువాకమునందు దేవపత్నీ నామకములైన మంత్రములు చెప్పఁబడుచున్నవి. "హృదయం యజూగ్ంషి పత్న్యశ్చ" అని చాతుర్హోత్రీయ బ్రాహ్మణమునందు వీని వినియోగ మభిహితమైనది. పూర్వానువాకము నందు ఏకవింశతి సంఖ్యాకములైన సంభార యజుస్సు లామ్నాతము లైనవి. ఆ యజుస్సులచే అచట ఇష్టకల నుపధానము చేయవలెను. ఈ యనువాకమునఁ గల ఇరువదియాఱు వాక్యములచేతను ఇరువది యాఱు పత్నీష్టకల నుపధానము చేయవలెను. హృదయం యజూగ్ంషి పత్న్యశ్చ" అను బ్రాహ్మణమునందు "పత్న్యశ్చ" అని పత్నీష్టకలు చెప్పఁబడుటచే ఈ యర్థము స్పష్టమగుచున్నది.

అర్థము: ఇన్ద్రస్య = ఇంద్రునకు, సేనా = సేన, పత్నీ = పత్ని. బృహస్పతేః = బృహస్పతికి, ధేనా = ధేన, పత్నీ. పూష్ణః = పూష దేవునకు, పథ్యా = పథ్య, పత్నీ. వాయోః = వాయువునకు, వాక్ = వాక్కు, పత్నీ. సోమస్య = సోమునకు, దీక్షా = దీక్ష, పత్నీ = పత్ని. అగ్నేః = అగ్నికి, పృథివీ = పృథివి, పత్నీ. వసూనామ్ = వసువులకు, గాయత్రీ = గాయత్రి, పత్నీ.. రుద్రాణామ్ = రుద్రులకు, త్రిష్టుక్ = త్రిష్టుక్కు, పత్నీ. ఆదిత్యానామ్ = ఆదిత్యులకు, జగతీ = జగతి, పత్నీ. విష్ణోః = విష్ణువునకు, అనుష్టుక్ = అనుష్టుక్కు, పత్నీ.

వరుణస్య = వరుణునకు, విరాట్ = విరాట్‌దేవత, పత్నీ. యజ్ఞస్య = యజ్ఞ పురుషునకు (దేవునకు), పఙ్క్తిః = పంక్తి చ్ఛందో దేవత, పత్నీ. ప్రజాపతేః = ప్రజాపతికి, అనుమతిః = అనుమతి దేవత, పత్నీ. మిత్రస్య = మిత్ర దేవునకు, శ్రద్ధా = శ్రద్ధాదేవి, పత్నీ. సవితుః = సవిత్రుదేవునకు, ప్రసూతిః = ప్రసూతి, పత్నీ. సూర్యస్య = సూర్యునకు, మరీచిః = మరీచి దేవత పత్నీ. చన్ద్రమసః = చంద్రునకు, రోహిణీ = రోహిణి, పత్నీ. ఋషీణామ్ = ఋషులకు, అరున్ధతీ = అరుంధతి, పత్నీ. పర్జన్యస్య = పర్జన్య దేవునకు, విద్యుత్ = విద్యుత్తు, పత్నీ. చతస్రః దిశః = ప్రాచ్యాదులైన నాలుగు దిక్కులు, చతస్రః అవాన్తర దిశః = ఆగ్నేయాదులైన నాలుగు అవాంతర దిక్కులు, అహశ్చ = అహోదేవతయు, రాత్రిశ్చ = రాత్రిదేవతయు, కృషిశ్చ = కృషిదేవతయు వృష్టిశ్చ = వృష్టిదేవతయు, త్విషిశ్చ = త్విషిదేవతయు, అపచితిశ్చ = అపచితి దేవతయు, అపశ్చ = ఆప్‌దేవతయు, ఓషధయశ్చ = ఓషధి దేవతయు, ఊర్క్చ = ఊర్క్ దేవతయు, సూనృతా చ = సూనృత దేవతయు, దేవానామ్ = కొందఱు దేవతలకు, పత్నయః = పత్నులు. (ఏతాః సర్వాః = ఈ సర్వదేవతలు, ఆగత్య = వచ్చి, యజ్ఞమ్ = యజ్ఞమును, అవికలమ్ = వికలము కానిదిగా కుర్వన్తు = చేయుదురు గాక).

తాత్పర్యము: దేవతలలో ఇంద్రాదులు పతులు. సేనాదులు పత్నులు. దిగ్విదిగాదులు కొందఱు దేవతలకు పత్నులు. ఈ దేవత లందఱు వచ్చి యజ్ఞమును వికలము కానిదిగా చేయుదురు గాక. ఇచట ఆమ్నాతములైన ఇరువది మంత్ర వాక్యములచేతను ఇరువదియాఱు పత్నీష్టకల నుపధానము చేయవలెను. తాత్పర్యము స్పష్టము.

నవమానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే తృతీయ ప్రపాఠకే దశమోఽనువాకః ।

1. మంత్రము. దేవస్య త్వా సవితుః ప్రసవే । అశ్వినోర్బాహుభ్యామ్ । పూష్ణో
హస్తాభ్యాం ప్రతిగృహ్ణామి । రాజా త్వా వరుణో వనతు । దేవి దక్షిణే
కగ్నయే హిరణ్యమ్ । తేనామృతత్వ మశ్యామ్ । వయో దాత్రే ।
మయో మహ్యమస్తు ప్రతిగ్రహీత్రే । క ఇదం కస్మా అదాత్ । కామః
కామాయ । కామో దాతా (౦) । కామః ప్రతిగ్రహీతా । కామగ్ం సముద్ర
మావిశ । కామేన త్వా ప్రతిగృహ్ణామి । కామైతత్తే । ఏషా తే కామ
దక్షిణా । ఉత్తానస్త్వాఽఞ్జీరసః । ప్రతిగృహ్ణాతు, ఇతి ॥

అవతారిక: ఇఁక ప్రతిగ్రహ మంత్రములు చెప్పఁబడుచున్నవి. "యథావకాశం ప్రతిగ్రహాల్లోకం పృణాశ్చ" అని చాతుర్హోత్రీయ బ్రాహ్మణమునందు ఆ ప్రతిగ్రహ మంత్రములచే ప్రతిగ్రహీష్టకల నుపధానము చేయవలెనని చెప్పఁబడినది. ఆ మంత్రములలో ఇది ప్రథమ మంత్రము.

అర్థము: (హే ప్రతిగృహ్యమాణ ద్రవ్య! = ఓ ప్రతిగ్రహింపఁబడుచున్న ద్రవ్యమా!), సవితుః = సవిత్ర దేవునియొక్క, ప్రసవే (సతి) = ప్రేరణము కలుగుచుండఁగా, అశ్వినోః = అశ్వినీ దేవతల సంబంధములైన, బాహుభ్యామ్ = బాహువుల చేతను, పూష్ణః = పూష దేవుని సంబంధములైన, హస్తాభ్యామ్ = హస్తములచేతను, త్వా = నిన్ను, ప్రతిగృహ్ణామి = ప్రతిగ్రహించు చున్నాను (స్వీకరించుచున్నాము). హే దక్షిణే దేవి! = ఓ దక్షిణా దేవీ, హిరణ్యమ్ = హిరణ్యరూపమైన త్వా = నిన్ను, వరుణః రాజా = వరుణరాజు, అగ్నయే = అగ్నికొఱకు, నయతు = పొందించుఁగాక. తేన = ఆ అగ్ని ప్రాపణముచేత, అహమ్ = నేను, అమృతత్వమ్ = నరకాభావ రూపమైన అమృతత్వమును, అశ్యామ్ = పొందుదును. (ఇయమ్ = ఈ దక్షిణ), దాత్రే = దాతకొఱకు, వయః = పక్షిరూపిణి, అస్తు = అగుఁగాక. ప్రతిగ్రహీత్రే = ప్రతిగ్రహీతయగు, మహ్యమ్ = నాకొఱకు, మయః = సుఖము, అస్తు = అగుఁగాక.

ఇదమ్ = ఈ ద్రవ్యమును, కః = ప్రజాపతి, కస్మై = ప్రజాపతికొఱకు, అదాత్ = ఇచ్చెను. (ప్రజాపతి అంతర్యామి రూపమున దాతృ ప్రతిగ్రహీతలను ప్రేరేపించెనని యర్థము.) కామః = కామము (కోరిక), కామాయ = కామము కొఱకు, అదాత్ = ఇచ్చెను (ప్రజాపతి అదృష్ట ప్రేరకుఁడైన విధముగ కామము దృష్ట ప్రేరకమయ్యెనని యర్థము. కామః = కామము, దాతా = దాత. కామః = కామము, ప్రతిగ్రహీతా =

ప్రతిగ్రహీత. (అనఁగా- ద్రవ్యమును దానము చేయవలెనని కోరిక కలుగఁగా స్వీకరించవలెనని ప్రతిగ్రహీతకు కోరిక కలిగినదని యర్థము. అందువలన కామనే దాత, కామమే ప్రతిగ్రహీతయు నయ్యెను. స్వర్గాది ఫల విషయమైన కామము దాత. ఐహిక ముఖ విషయమైన కామము ప్రతిగ్రహీత యని గ్రహించవలెను.)

(తతః = అందువలన, హే దక్షిణే! = ఓ దక్షిణా!), సముద్రమ్ = సముద్ర సమమైన, కామమ్ = కామమును, ఆవిశ = ప్రవేశించుము. కామేన = కామము నిమిత్తముగ, త్వా = నిన్ను, ప్రతిగృహ్ణామి = స్వీకరించుచున్నాను. (హే మద్ధృదయ వర్తి) కామ! = నా హృదయమునందు ఉండునట్టి ఓ కామమా!, ఏతత్ = ఈ ద్రవ్యము, తే = నీకొఱకు, భవతి = అగుచున్నది. హే కామ! = ఓ కామమా!, తే = నీ ప్రీతికొఱకే, ఏషా దక్షిణా = ఈ దక్షిణ, (ప్రవృత్తా = ప్రవృత్తమైనది). ఆఙ్గీరసః = అంగిరోగోత్రమునందు సముత్పన్నుఁడైన, ఉత్తానః = ఉత్తాన నామక మహర్షి, త్వా = నిన్ను, ప్రతిగృహ్ణాతు = స్వీకరించుఁగాక.

తాత్పర్యము: ఇచట దక్షిణగా ఈయఁబడు ద్రవ్యము సంబోధించఁబడినది. అది హిరణ్యము. ఆ హిరణ్య రూపమైన దక్షిణను వరుణ దేవుఁడు అగ్నికి చెందునట్లు చేయుటచే ప్రతిగ్రహీతకు ప్రతిగ్రహ దోషము ఉండదు కనుక ఆ ప్రతిగ్రహీత నరకాభావ రూపమైన అమృతత్వమును పొందుననుట సమంజసమే. సవిత్ర దేవుని ప్రేరణమువలన అశ్వినీ దేవతల బాహువుల చేతను, పూష దేవుని హస్తముల చేతను స్వీకరించుచున్నానని యనుట చేతను గూడ ప్రతిగ్రహీతకు ప్రతిగ్రహ దోషము ఉండదని గ్రహించవచ్చును. ప్రజాపతి దాతృ ప్రతిగ్రహీతలకు అంతర్యామి రూపమున (అదృష్ట రూపమున) ప్రేరకుఁడైన విధముగ కామము దాతృ ప్రతిగ్రహీతలకు దృష్ట రూపమున ప్రేరకమయ్యెను. తాత్పర్యము అర్థమునందే వివరించఁబడినది. ప్రతిగ్రహ మంత్రములలో ఇది ప్రథమము.

2. మంత్రము. సోమాయ వాసః । రుద్రాయ గామ్ । పరుణాయాశ్వమ్ । ప్రజా
పతయే పురుషమ్ (౮) । మనవే తల్పమ్ । త్వష్ట్రేఽజామ్ । పూష్ణేఽవిమ్ ।
నిర్ఋత్యా అశ్వతర గర్దభౌ । హిమవతో హస్తినమ్ । గన్ధర్వా
ప్సరాభ్యః ప్రమలంకరణే । విశ్వేభ్యో దేవేభ్యో ధాన్యమ్ । వాచేక
న్నమ్ । బ్రహ్మణ ఓదనమ్ । సముద్రాయాపః (౩) । ఉత్తానాయాఽఞ్జీ
రసాయానః । వైశ్వానరాయ రథమ్, ఇతి ॥

అర్థము: హే ప్రతిగృహ్యమాణ ద్రవ్య!, సవితుః ప్రసవే, అశ్వినోః బాహుబాహుభ్యామ్, పూష్ణః హస్తాభ్యామ్, త్వా, ప్రతిగృహ్ణామి. హే దక్షిణే దేవి! = ఓ దక్షిణా దేవీ!, వరుణః రాజా = వరుణ రాజు, వాసః = వస్త్ర రూపమైన,

త్వా = నిన్ను, సోమాయ = సోమదేవుని కొఱకు, నయతు = పొందించుఁగాక రుద్రాయ = రుద్ర దేవుని కొఱకు గామ్ = గోరూపమైన నిన్ను, నయతు వరుణాయ = వరుణుని కొఱకు, అశ్వమ్ = అశ్వ రూపమైన నిన్ను, నయతు. ప్రజాపతయే = ప్రజాపతి కొఱకు, పురుష రూపమైన నిన్ను, నయతు. మనవే = మనువు కొఱకు, తల్పమ్ = శయ్యా రూపమైన నిన్ను, నయతు. త్వష్ట్రే = త్వష్ట దేవునికొఱకు, అజామ్ = ఆఁడు మేఁకను, నయతు. పూష్ణే = పూష దేవుని కొఱకు, అవిమ్ = గొఱ్ఱెను, నయతు. నిర్ఋత్యై = నిర్ఋతి దేవత కొఱకు, అశ్వతర గర్దభౌ = అశ్వతర గర్దభములను, నయతు. హిమవతః (హిమవతే) = హిమవంతుని కొఱకు, హస్తినమ్ = గజమును, నయతు.

గన్ధర్వాప్సరాభ్యః = గంధర్వులకొఱకు, అప్సరసల కొఱకును, స్రమ్ = పూలమాలా రూపమైన నిన్ను, అలంకరణే = అలంకరించు కొనుటకై, నయతు. విశ్వేభ్యః దేవేభ్యః = విశ్వేదేవతల కొఱకు, ధాన్యమ్ = ధాన్య రూపమైన నిన్ను, నయతు. వాచే = వాగ్దేవతకొఱకు, అన్నమ్ = అన్నరూపమైన నిన్ను, నయతు బ్రహ్మణే = బ్రహ్మ కొఱకు, ఓదన రూపమైన నిన్ను, నయతు. సముద్రాయ = సముద్రుని కొఱకు, అపః = అబ్రూపమైన నిన్ను, నయతు. ఆఙ్గిరసాయ = అంగిరో గోత్రోద్భవుఁడైన, ఉత్తానాయ = ఉత్తాన నామక మహర్షి కొఱకు, అనః = శకటమును, నయతు. వైశ్వానరాయ = వైశ్వానరాగ్ని కొఱకు, రథమ్ = రథ రూపమైన నిన్ను, నయతు. తేన = తత్తద్దేవతా ప్రాపణముచే, అహమ్ = ప్రతిగ్రహీతనైన నేను, అమృత త్వమ్ = నరకాభావ రూపమైన అమృతత్వమును, అశ్యామ్ = పొందుదును.

తాత్పర్యము: ఇందు వస్త్రాది ద్రవ్య విషయములైన పదునాఱు మంత్రములు కలవు. ఈ పదునాఱింటిచేత ఆ యా దేవతలకు ఆ యా ద్రవ్యములను దక్షిణలుగా నీయవలెనని చెప్పఁబడినది. అనఁగా ప్రతిగ్రహీతలము సోమాది దేవతలనుగా భావన చేసి వారికి వస్త్రాది ద్రవ్యములను దక్షిణలుగా నీయవలెను. సవితృ దేవుని యొక్క ప్రేరణమువలన అశ్వినీ దేవతల బాహువుల చేతను, పూషదేవుని హస్తములచేతను వరుణ రాజ వస్త్రాది దక్షిణా ద్రవ్యములను సోమాది దేవతలకు పొందించుటచే ప్రతిగ్రహీతకు ప్రతిగ్రహ దోషము ఉండదు కనుక ప్రతిగ్రహీతనైన నేను నరకాభావ రూపమైన అమృతత్వమును పొందుదునని తాత్పర్యార్థము.

3. మంత్రము. వైశ్వానరః ప్రత్నథా నాక మారుహత్ । దివః పృష్ఠం భన్దమానః

సుమన్మభిః । స పూర్వవ జ్జనయ జ్జన్తవే ధనమ్ । సమావ మజ్మా

పరియాతి జాగృవిః, ఇతి ॥

అర్థము: వైశ్వానరః = వైశ్వానర నామక దేవుఁడు, ప్రత్నథా = పురాతన శరీరమును ధరించినవాఁడై, నాకమ్ = స్వర్గమును, ఆరుహత్ = ఆరోహించెను. సః = ఆ వైశ్వానర దేవుఁడు, దివః పృష్ఠమ్ = ద్యులోకము యొక్క ఉపరిభాగము నందు, (సప్తమ్యర్థే ద్వితీయా). సుమన్మభిః = మనన విశేషములచే, భన్దమానః = కల్యాణమును (మంగళమును) చేయుచు, (వర్తతే = ఉంటున్నాఁడు). సః = ఆ వైశ్వానరుఁడు జన్తవే = ప్రాణి రూపుఁడైన

యజమానుని కొఱకు, ధనమ్ = ధనమును, జనయత్ = కల్పించుచున్నాఁడు. సః = ఆ వైశ్వానరుఁడు, జాగృవిః = సావధానుఁడగుచు, అజ్మా = స్వర్గ గమన శీలుఁడై, సమానమ్ = దక్షిణగా నీయఁబడిన ద్రవ్యముతో సమానమైన ఫలమును, పరియాతి = అంతటను పొందించుచున్నాఁడు.

తాత్పర్యము: వైశ్వానరుఁడను దేవుఁడు పురాతన శరీరమును ధరించినవాఁ డగుచు స్వర్గము నధిష్ఠించెను. ఆ వైశ్వానర దేవుఁడు ద్యులోకము యొక్క ఉపరిభాగమునందు మనన విశేషములచే మంగళమును (శుభమును చేయుచు ఉంటున్నాఁడు. అనఁగా 'ఈ యజమానుఁడు ఈ దక్షిణ నొసఁగెను' అని చెప్పుచు దేవతల యెదుట స్మరింపఁజేయుచున్నాఁడని యర్థము. ఆ వైశ్వానరుఁడు పూర్వము యజమానుఁడిచ్చిన దక్షిణ కమరూపమైన ఫలమును కల్పించుచున్నాఁడు. అతఁడు సావధానుఁడగుచు, స్వర్గగమన శీలుఁడై దక్షిణగా ఇచ్చిన ద్రవ్యముతో సదృశమైన ఫలమును సంపూర్ణముగ దక్షిణ నొసఁగిన యతనికి పొందించుచున్నాఁడు. పూర్వోక్తమైన రథ ప్రతిగ్రహ మంత్రమునకు శేషమైన ఒకానొక ఋక్కు. ఇచట ఆమ్నాతమైనది.

4. మంత్రము. రాజా త్వా వరుణో నయతు దేవి దక్షిణే వైశ్వానరాయ రథమ్ ।

తేనామృతత్వ మశ్యామ్ । వయో ధాత్రే । మయో మహ్యమస్తు ప్రతిగ్ర

హీత్రే (ఴ) । క ఇదం కస్మా అదాత్ । కామః కామాయ । కామో దాతా ।

కామః ప్రతిగ్రహీతా । కామగ్ం సముద్ర మావిశ । కామేన త్వా ప్రతిగృహ్ణామి ఇతి ॥

కామైతత్తే । ఏషా శే కామ దక్షిణా । ఉత్తానస్త్వాఽఙ్గీరసః ప్రతిగృ

హ్ణాతు (గ), ఇతి ॥ ధాతా పురుషమాపః ప్రతిగ్రహీత్రే నవ చ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే తృతీయ ప్రపాఠకే దశమోఽనువాకః ॥ ౧౦ ॥

అర్థ/తాత్పర్యము: ఈ మంత్రమునకు ఈ యనువాకమునందలి ప్రథమ మంత్రముయొక్క అర్థ తాత్పర్యములనే గ్రహించవలెను. "దేవస్య త్వా" ఇత్యాదికమును గూడ దీనికి సమన్వయించవలెను. ఆ మంత్రమునఁ గల "అగ్నయే హిరణ్యమ్" అను పదముల స్థానమున "వరుణాయ రథమ్" అను పదముల కర్థ తాత్పర్యములను చెప్పుకొనవలెను. "తేనామృతత్వమశ్యామ్" ఇత్యాదికమైన ఉత్తరానుషంగము సర్వ మంత్ర సాధారణమని తెలియఁజేయుటకై ప్రథమ మంత్రమున పఠితమైనను ఇచట మఱల ఆమ్నాతమైన "రాజా త్వా... వైశ్వానరాయ రథమ్" అను మంత్ర భాగము పూర్వోక్త ఋక్కునకు ఉపరితన రథమంత్రమునందు పఠించఁదగినది. ఈ మాత్రమే విశేషము. ఈ మంత్రములచే ప్రతిగ్రహీష్టకల నుపధానము చేయవలెను.

దశమానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే తృతీయ ప్రపాఠకే ఏకాదశోఽనువాకః ।

1. మంత్రము. సువర్ణం ఘర్మం పరివేద వేనమ్ । ఇన్ద్రస్యాఽఽత్మానం దశధా చరన్తమ్ । అన్తఃసముద్రే మనసా చరన్తమ్ । బ్రహ్మాఽన్వవిన్ద ద్దశహోతార మర్ణే । అన్తఃప్రవిష్టఃశాస్తా జనానామ్ । ఏకఃసన్బహుధా విచారః । శతగ్ం శుక్రాణి యత్రైకం భవన్తి । సర్వే వేదా యత్రైకం భవన్తి । సర్వే హోతారో యత్రైకం భవన్తి । స మానసేన ఆత్మా జనానామ్ (౧) । అన్తఃప్రవిష్టఃశాస్తా జనానాగ్ం సర్వాత్మా । సర్వాఃప్రజాఃయత్రైకం భవన్తి । చతుర్హోతారో యత్ర సంపదం గచ్ఛన్తి దేవైః । స మానసేన ఆత్మా జనానామ్, ఇతి ॥

అవతారిక: ఈ ఏకాదశానువాకమునందు హోతృ హృదయాఖ్య మంత్రములు అభిహితములైనవి. ఈ మంత్రములచే ఇష్టకల నుపధానము చేయవలెనని "హృదయం యజాగ్ంషి పత్న్యశ్చ" అను చాతుర్హోతీయ బ్రాహ్మణము చెప్పుచున్నది. "చిత్తిఃస్రుక్" ఇత్యాది హోతృ మంత్రముల యొక్క హృదయమైన (తత్త్వమైన లేదా- రహస్యమైన) పరమాత్మ తత్త్వమును ప్రతిపాదించుచుండుటచే ఈ యనువాకము హృదయమని చెప్పబడుచున్నది.

అర్థము: అహమ్ = మంత్రద్రష్టనైన నేను, సువర్ణమ్ = సువర్ణ సదృశమును (స్వయం ప్రకాశమును), ఘర్మమ్ = అన్య వస్తు ప్రకాశకమును, వేనమ్ = కమనీయమును, దశధా = "చిత్తిఃస్రుక్" ఇత్యాది దశహోతృ ప్రతిపాదితములైన ఆకారములచే, చరన్తమ్ = లోకమునందు వ్యవహరించుచున్నదియు, అన్తఃసముద్రే = సముద్ర మధ్యమందు, మనసా = మనోవృత్తి విశేషముతోఁ గూడ, చరన్తమ్ = ప్రవర్తించుచున్నదియునగు, ఇన్ద్రస్య = పరమేశ్వరుని యొక్క, ఆత్మానమ్ = నిజస్వరూపమును, పరివేద = అంతటను ఉన్నదానినిగాఁ దెలిసికొనుచున్నాను.

బ్రహ్మా = చతుర్ముఖుఁడైన ప్రజాపతి, అర్ణే = సముద్రమువందు, దశహోతారమ్ = దశహోతృ మంత్రమును (తన్మంత్ర ప్రతిపాద్య స్వరూపముతో ఆవిర్భవించిన పరమాత్మను), అన్వవిన్దత్ = తెలిసికొనెను (సృష్టి సాధనముగ అన్వేషించి పొందెను). (సఃఅయమ్ = ఇటువంటి ఆ పరమాత్మ), జనానామ్ = సర్వ జనులకు, శాస్తా = అంతర్యామి రూపమున నియామకుఁడగుచు, అన్తఃప్రవిష్టఃసన్ = హృదయమందు ప్రవేశించి ఉన్నవాఁడు. ఏకఃసన్ = ఆ అంతర్యామి స్వకీయమైన ఈశ్వర రూపముచే ఒక్కఁడే యగుచు, బహుధా = మఱల జీవరూపముచే అనేక విధములుగ, విచారః = వివిధ చరణములు కలవాఁడుగా, భవతి = అగుచున్నాఁడు.

శతం శుక్రాణి = శత సంఖ్యోపలక్షితములైన అనంత సూర్యచంద్ర నక్షత్ర రూప జ్యోతిస్సులు, యత్ర = ఏ పరమాత్మయందు, ఏకం భవన్తి = ఏకత్వమును పొందుచున్నవో, సర్వే వేదాఃసర్వే = ఋగ్వేదాది చతుర్వేదములు, యత్ర = ఏ పరమాత్మయందు, ఏకం భవన్తి = ఏకమగుచున్నవో, హోతారఃసర్వే = హోమకర్తలైన, సర్వే = సర్వ యజమానులు, (దశహోత్రాది మంత్రములు కాని), యత్ర = ఏ పరమాత్మయందు, ఏకం భవన్తి = ఏకత్వమును పొందుచున్నారో, (పొందుచున్నవో), సఃసమానసేన = అటువంటి ఈశ్వరుఁడు, జనానామ్ = జనుల కందఱకు, ఆత్మా = స్వరూప భూతుఁడగుచు, మానసీనఃభవతి = యోగయుక్త మనస్సుచే ఉపలభ్యుఁడు, భవతి = అగుచున్నాఁడు.

అన్తఃప్రవిష్టఃశాస్తా జనానామ్ = సర్వ జనులకు అంతర్యామి రూపమున నియామకుఁడగుచు హృదయమందు ప్రవేశించి ఉన్నట్టి పరమాత్మ, సర్వాత్మా = సర్వ ప్రాణులకు స్వరూపభూతుఁడు. సర్వాఃప్రజాఃసర్వే = దేవ మనుష్యాదులైన సర్వ ప్రజలు, యత్ర = యోగి ప్రత్యక్ష గమ్యమైతన్నైకరసనమైన ఏ పరమాత్మయందు, ఏకం భవన్తి = ఏకీభూతులగుచున్నారో, చతుర్హోతారఃసర్వే = చతుర్హోతృ మంత్రములు, యత్ర = ఏ బ్రహ్మయందు, దేవైఃసంపదం గచ్ఛన్తి = స్వ ప్రతిపాద్య దేవతలతోఁ గూడ, సంపదం గచ్ఛన్తి = బాగుగ ఏకీభావమును పొందుచున్నవో, సఃసమానసేన = అటువంటి బ్రహ్మస్వరూపము, మానసీనఃమానస ప్రత్యక్షమైన, జనానామ్ ఆత్మా = జనులకందఱకు స్వరూప భూతుఁడు.

తాత్పర్యము: ఈ మంత్రముచే దశహోతృ హృదయమైన పరమాత్మ తత్త్వము చెప్పఁబడుచున్నది. మంత్రద్రష్టనైన నేను పరమేశ్వరుని నిజ స్వరూపమును అంతటను ఉన్నదానినిగా తెలిసికొనుచున్నాను. ఆ పరమేశ్వరుని నిజ స్వరూపము సువర్ణము వలె స్వయంప్రకాశము. మఱియు అన్యవస్తు ప్రకాశకము కూడ. "తస్య భాసా సర్వమిదం విభాతి" అను శ్రుతి ఈ యర్థముచే చెప్పుచున్నది. సర్వదుఃఖ రాహిత్యముచే కమనీయమైనది. "చిత్తిఃస్రుక్" ఇత్యాది దశహోతృ మంత్రమునందు ప్రతిపాదితములైన ఆకారములచే లోకమునందు వ్యవహరించుచున్నది. బ్రహ్మాండ సృష్టికి పూర్వము అంతటను వ్యాపించి ఉన్నటువంటి జలసంఘ రూపమైన సముద్ర మధ్యమందు 'ఈ సర్వ జగత్తును సృజింతును' అనునట్టి మనోవృత్తి విశేషముతోఁ గూడ ప్రవర్తించుచున్నది. "ఆపో వా ఇద మాసన్సలిలమేవ । స ప్రజాపతిరేకఃపుష్కరపర్ణే సమవత్ । తస్యాన్తర్మనసి కామఃసమవర్తత । ఇదగ్ం సృజేయమితి" అను శ్రుతి ఈ యర్థమునే చెప్పుచున్నది.

చతుర్ముఖుఁడైన ప్రజాపతి పూర్వోక్త జలసంఘ రూపమైన సముద్రమందు దశహోతృ మంత్ర ప్రతిపాద్యమైన రూపముతో ఆవిర్భవించిన పరమాత్మను తెలిసికొనెను. సృష్టి సాధనముగ తెలిసికొనెనని యర్థము. "ప్రజాపతి రకామయత ప్రజాఃసృజేయేతి । స ఏతం దశహోతార మపశ్యత్" అను శ్రుతి ఈ యర్థమునకు ప్రమాణము. అటువంటి యీ పరమాత్మ సర్వ జనులకు అంతర్యామి రూపమున నియామకుఁడగుచు హృదయమందు ప్రవేశించి యుండెను. ఈ విషయమునే గీతాస్మృతి యీ విధముగ చెప్పుచున్నది- "ఈశ్వరఃసర్వభూతానాం హృద్దేశేఽర్జున తిష్ఠతి । భ్రామయన్సర్వ భూతాని యన్త్రారూఢాని మాయయా" ॥ ఆ అంతర్యామియు తన యీశ్వర రూపముచే ఒక్కఁడే యగుచు మఱల జీవ రూపమున అనేకముగ అయి వివిధ చరణములు కలవాఁడగుచున్నాఁడు.

"ఏక ఏవ హి భూతాత్మా భూతే భూతే వ్యవస్థితః ।

ఏకధా బహుధా చైవ దృశ్యతే జలచన్ద్రవత్ ॥" --'ఒక్క భూతాత్మయే సర్వ ప్రాణియందు ఉన్నదియై జలమునందలి చంద్రునివలె (చంద్ర బింబమువలె) ఒకటిగాను, అనేకముగాను చూడఁబడుచున్నది' అను శ్రుతియు పై యర్థమునే చెప్పుచున్నది.

అనంతములైన సూర్య చంద్ర నక్షత్ర రూపములైన జ్యోతిస్సులు ఏ పరమాత్మయందు ఏకమగుచున్నవో, నానావిధ శాఖోపేతములైన ఋగ్వేదాది చతుర్వేదములు లీనమై ఏ పరమాత్మయందు ఏకమగుచున్నవో, హోమ కర్తలైన సర్వ యజమానులు ఏ పరమాత్మయందు ఏకత్వమును పొందుచున్నారో, (బుద్బుదములు (బుడగలు) జలమధ్య మందుపుట్టి అచటనే కొంచెము కాలము ఉండి విలీనములై ఏకత్వమును పొందుచున్న విధముగ సర్వ భావములు పర(బ్రహ్మము నుండి ఉత్పన్నములై అచటనే ఉండి విలీనములై ఏకత్వమును పొందుచున్నవి. "యతో వా ఇమాని భూతాని జాయన్తే। యేన జాతాని జీవన్తి । యత్ప్రయన్త్యభి సంవిశన్తి । తద్విజిజ్ఞాసస్వ। తద్బ్రహ్మేతి" అను ఉపనిషత్తు ఈ యర్థమునే స్పష్టీకరించినది). అటువంటి యీశ్వరుఁడు సర్వ జనులకు స్వరూపభూతుఁ డగుచు యోగయుక్తమైన మనస్సుచే ఉపలభ్యుఁడగుచున్నాఁడు. "మనసైవేద మాప్తవ్యం నేహ నానాకిస్తి కించన" అను కఠోపనిషత్తు ననుసరించి పరమాత్మ యోగి మానస ప్రత్యక్షుఁ డగుచున్నాఁడనుట ఉపపన్న మగుచున్నది.

'అన్తః ప్రవిష్టః శాస్తా జనానామ్' అను మంత్ర వాక్యముచే చెప్పఁబడిన పరమాత్మ సర్వ ప్రాణులకు స్వరూప భూతుఁడు. జగదీశ్వరుఁడైన ఆ పరమాత్మను జనులు యోగముచే చిత్తమును నిరోధించిన వారగుచు స్వ స్వరూపముగా సాక్షాత్కరించుకొనుచున్నారు కాని, భేద భావముచే చూచుట లేదు. కావున పూర్వోక్తమైన సర్వ విషయము కూడ ఉపపన్నమేయని ముగించఁబడుచున్నది.

దేవ మనుష్యాదులైన సర్వ ప్రజలు యోగి ప్రత్యక్ష గమ్యము, చైతన్యైకరసమునైన ఏ పరమాత్మయందు ఏకీభూతులగుచున్నారో, చతుర్హోతృ మంత్రములన్నియు స్వ ప్రతిపాద్యులైన దేవతలతోఁ గూడ ఏ పరబ్రహ్మమందు బాగుగ ఏకీభావమును పొందుచున్నవో, అటువంటి బ్రహ్మ స్వరూపము మానస ప్రత్యక్షము సర్వజనులకు ఆత్మయు నగుచున్నది. ఇచట ఋక్కులు భిన్నములుగా నుండుటవలన పునరుక్తి లేదని గ్రహించవలెను. ఇచట చతుర్హోతృ శబ్దముచే దశహోత్రాది సర్వ మంత్రములు వివక్ష చేయఁబడుచున్నవి. ఇది దశహోతృ హృదయాఖ్య మంత్రము. ఇఁక చతుర్హోతృ హృదయాఖ్య మంత్రము చెప్పఁబడుచున్నది.

2. మంత్రము. బ్రహ్మేన్ద్రమగ్నిం జగతః ప్రతిష్ఠామ్ । దివ ఆత్మానగ్ం సవితారం

బృహస్పతిమ్ । చతుర్హోతారం ప్రదిశోనుకక్షమ్ । వాచో వీర్యం

తపసాకన్వవిన్దత్, ఇది ॥

అర్థము: బ్రహ్మా = చతుర్ముఖ బ్రహ్మ, జగతః = జగత్తునకు, ప్రతిష్ఠామ్ = ప్రతిష్ఠా రూపుఁడును, అగ్నిమ్ = సర్వ జగత్తునకు ఆధారభూత చతుర్థ్యాతియ చితిరూపుఁడైన అగ్నియొక్క స్వరూపుఁడును, దివఃఆత్మానం సవితారమ్ = ద్యులోకమునకు ప్రకాశకమగుటచే ఆత్మవలె ఉన్నవాఁడును, బృహస్పతిమ్ = దేవగురువైన బృహస్పతియొక్క రూపముతో ఉన్నవాఁడును, ప్రదిశఃఅనుకక్షమ్ = సర్వ ప్రదేశములందు ఉన్నవాఁడును, చతుర్హోతారమ్ = "పృథివీ హోతా" ఇత్యాది మంత్ర స్వరూపుఁడును, వాచఃవీర్యమ్ = వేద రూప వాక్కు యొక్క సారభూతుఁడునగు, ఇన్ద్రమ్ = పరమైశ్వర్య యుక్తుఁడైన పరమాత్మను, తపసా = తపస్సుచే, అన్వవిన్దత్ = అన్వేషించి పొందెను.

తాత్పర్యము: చతుర్ముఖ బ్రహ్మ అగ్నీత్యాది విశేషణ విశిష్టుఁడైన పరమాత్మను తపస్సుచే అన్వేషించి పొందెను. దర్శపూర్ణమాస సృష్టి సాధనము ఏది? అని విచారించి చతుర్హోతృ మంత్ర రూపమున ఉన్న వానినిగా పరమాత్మను నిశ్చయించెనని యర్థము. అగ్నీత్యాది విశేషణములు అర్థమునందు వివరించఁబడినవి. చతుర్హోతియ మంత్రమునందు మూఁడు ఋక్కులు కలవు. వానిలో ఇది ప్రథమ ఋక్కు.

3. మంత్రము. అన్తః ప్రవిష్టం కర్తార మీతమ్ । త్వష్టారగ్ం రూపాణి వికు

ర్వన్తం విపశ్చిమ్ (ం) । అమృతస్య ప్రాణం యజ్ఞమీతమ్ । చతుర్హో

తృణా మాత్మానం కవయో నిచిక్యుః, ఇతి ॥

అర్థము: కవయః = వేద శాస్త్ర పారంగతులైన విద్వాంసులు, అన్తఃప్రవిష్టమ్ = జీవరూపమున శరీరములందు ప్రవేశించి ఉన్నట్టియు, ఏతమ్ = మానస ప్రత్యక్షముచే ప్రతీయమానమును, కర్తారమ్ = లౌకిక వైదిక క్రియా నిష్పాదకమును, రూపాణి = దేవ తిర్యఙ్మనుష్యాది రూపములను, వికుర్వన్తమ్ = వివిధముగ చేయునట్టి, త్వష్టారమ్ = త్వష్టదేవ రూపమును, విపశ్చి (త)మ్ = తత్తద్రూప నిర్మాణ ప్రకారమును తెలిసినట్టియు, అమృతస్య = మరణ రహిత పరమాత్మకు, ప్రాణమ్ = వ్యవహార హేతుభూత ప్రాణోపాధి స్వరూపమును, ఏతం యజ్ఞమ్ = అందఱిచే అనుష్ఠించఁబడుచున్నదిగా కనఁబడుచున్న దర్శపూర్ణమాస యజ్ఞ స్వరూపమునగు, చతుర్హోతృణామ్ = సర్వ హోతృ మంత్రములకు స్వరూప భూతుఁడునగు పరమాత్మను, నిచిక్యుః = నిశ్చయించిరి.

తాత్పర్యము: వేద శాస్త్ర పారంగతులైన విద్వాంసులు సమస్తములైన హోతృ మంత్రములకు స్వరూప భూతుఁడైన పరమాత్మను నిశ్చయించిరి. "అనేన జీవేనాకకత్మానాకమనుప్రవిశ్య" అను శ్రుతి చెప్పిన విధముగ ఆ పరమాత్మ శరీరములందు జీవరూపమున ప్రవేశించి ఉంటున్నవాఁడు. లౌకిక వైదిక సర్వ క్రియా నిష్పాదకుఁడు. మానస ప్రత్యక్ష గమ్యుఁడు. దేవతిర్యఙ్మనుష్యాది రూపములను వివిధముగఁ జేయునట్టి త్వష్ట దేవస్వరూపుఁడు. తత్తద్రూప నిర్మాణ ప్రకారమును తెలిసినవాఁడు. "కస్మిన్వహ ముత్క్రాన్త ఉత్క్రాన్తో భవిష్యామి కస్మిన్వా ప్రతిష్ఠితే ప్రతిష్ఠాస్యామీతి స ప్రాణ మసృజత" = 'ఏది వెడలిపోఁగా నేను వెడలి

పోవుదును? ఏది ఉండఁగా నేను ఉందును? అని ఆ పరమాత్మ ప్రాణమును సృజించెను' అను శ్రుతి చెప్పిన విధముగ ప్రాణమువకు ఉపాధి స్వరూపుఁడు. అందఱిచే అనుష్ఠించఁబడుచున్నదిగా కవఁబడుచున్న దర్శపూర్ణమాస యజ్ఞముయొక్క స్వరూపుఁడు. చతుర్హోతృ మంత్ర స్వరూప భూతుఁడైన పరమాత్మ తత్తద్యజ్ఞ సృష్టి సాధన మగుటవలన తద్యజ్ఞ స్వరూపుఁడనుట యుక్తము. ఇది చతుర్హోతృహృదయాఖ్య మంత్రమునందలి ద్వితీయ ఋక్కు.

4. మంత్రము. అన్తఃప్రవిష్టం కర్తారమీతమ్। దేవానాం బన్ధువిహితం గుహాసు।
అమృతేన క్లృప్తం యజ్ఞమేతమ్। చతుర్హోతృణా మాత్మానం కవయో
నిచిక్యుఃఇతి॥

అర్థము: కవయః = వేదశాస్త్ర పారంగతులైన విద్వాంసులు, అన్తః ప్రవిష్టమ్ = జీవ రూపమున శరీరములందు ప్రవేశించి ఉన్నవాఁడును, దేవానామ్ = దేవతలకు, బన్ధు (బన్ధుమ్) = బంధువువలె ప్రియుఁడును, గుహాసు = బుద్ధులందు, నిహితమ్ = సాక్షిగా ఉన్నవాఁడును, అమృతేన = స్వర్గఫల నిమిత్తముగ, క్లృప్తమ్ = సంపాదించఁబడిన వాఁడును, ఏతం యజ్ఞమ్ = అందఱిచే అనుష్ఠించఁబడుచున్న దర్శపూర్ణమాస యజ్ఞము యొక్క స్వరూపుఁడును, చతుర్హోతృణామ్ = సర్వ హోతృ మంత్రములకు, ఆత్మానమ్ = స్వరూప భూతుఁడునగు పరమాత్మను, నిచిక్యుఃఁ = నిశ్చయించిరి.

తాత్పర్యము: వేద శాస్త్ర పారంగతులైన విద్వాంసులు సమస్తములైన హోతృ మంత్రములకు స్వరూప భూతుఁడైన పరమాత్మను నిశ్చయించిరి. ఆ పరమాత్మ 'అన్తఃప్రవిష్టమ్, యజ్ఞమేతమ్' ఇత్యాది విశేషణ విశిష్టుఁడు. మఱియు దేవతలకు బంధువువలె ఇష్టుఁడు. కనుకనే దేవతలందు పక్షపాతిగా నుండుటచే వారి విజయమునకు హేతువుగా "బ్రహ్మ హి దేవేభ్యో విజిగ్యే" అను శ్రుతి వర్ణించెను. బుద్ధులందు సాక్షిగా ఉన్నవాఁడు. "యో వేద నిహితం గుహాయామ్" అను శ్రుతి ఈ యర్థమునే చెప్పుచున్నది. స్వర్గ ఫల సాధనముగా సంపాదించఁబడినవాఁడు. ఇది చతుర్హోతృ హృదయాఖ్య మంత్రమునందలి తృతీయ ఋక్కు.

5. మంత్రము. శతం నియుతఃపరివేద విశ్వా విశ్వవారః। విశ్వమిదం వృణాతి।
ఇన్ద్రస్యాకృత్మా నిహితఃపఞ్చహోతా। అమృతం దేవాసామాయుఃప్రజానామ్, ఇతి॥

అవతారిక: ఇంతవఱకు ఋక్త్రయ రూపమైన చతుర్హోతృ హృదయము చెప్పఁబడినది. ఇఁక పంచహోతృ హృదయాఖ్య మంత్రము చెప్పఁబడుచున్నది. ఆ మంత్రమునందు మూఁడు ఋక్కులు కలవు. అందు ప్రథమ ఋక్కు ఇది.

అర్థము: పఞ్చహోతా = పంచహోతృ మంత్రరూపుఁడైన పరమాత్మ విశ్వవారః = సర్వులచే వరింపఁదగిన వాయు రూపుఁడగుచు, శతం నియుతఃశతసంఖ్యాకులైన స్వకీయులను, పరివేద = అంతటను సంచరించు చున్నవారినిగా తెలిసికొనుచున్నాఁడు. (అతఃఏవ = కనుకనే). ఇదం విశ్వమ్ = ఈ జగత్తును, వృణాతి = వ్యాపించుచున్నాఁడు. సఃఅయమ్ = అటువంటి ఈ పరమాత్మ, ఇన్ద్రస్య = పరమేశ్వరునకు ఆత్మా = స్వరూప భూతుఁడగుచు, నిహితఃఁ = అంతటను ఉన్నవాఁడు. (కించ = మఱియు), దేవానామ్ = దేవతలకు, అమృతమ్ = అమృతమును, ప్రజానామ్ = ప్రజలకు, ఆయుఃఁ = ఆయువును, (ప్రయచ్ఛతి = ఇచ్చుచున్నాఁడు).

తాత్పర్యము: "అగ్నిర్హోతా" ఇత్యాది పంచహోతృ మంత్ర రూపుఁడైన పరమాత్మ అందఱిచే కోరఁదగిన వాయువుయొక్క స్వరూపుఁడగుచు శతసంఖ్యాకులైన స్వకీయులను అంతటను సంచరించుచున్నవారినిగా తెలిసికొను చున్నాఁడు. కనుకనే ఈ విశ్వమును వ్యాపించుచున్నాఁడు. అటువంటి ఈ పరమాత్మ పరమేశ్వర స్వరూపుఁడగుచు అంతట నుంటున్నాఁడు. మఱియు దేవతలకు అమృతమును, ప్రజలకు (మనుష్యులకు) ఆయువును ఒసఁగుచున్నాఁడు. ఇది పంచహోతృ హృదయ మంత్రమునందలి ప్రథమ ఋక్కు.

6. మంత్రము. ఇన్ద్రగ్ం రాజానగ్ం సవితారమీతమ్। వాయో రాత్మానం కవయో
నిచిక్యుఃరశ్మిగ్ం రశ్మీనాం మధ్యే తపన్తమ్। ఋతస్య పదే కవయో
నిపాన్తి, ఇతి॥

అర్థము: కవయః = వేద శాస్త్ర పారంగతులైన విద్వాంసులు, ఏతమ్ = ఈ పంచహోతృ దేవుని, ఇన్ద్రమ్ = పరమైశ్వర్య యుక్తునిగాను, రాజానమ్ = ప్రకాశించుచున్నవానినిగాను, సవితారమ్ = పేరకునిగాను, వాయోఃఆత్మానమ్ = వాయువునకు స్వరూప భూతునిగాను, నిచిక్యుఃఁ = నిశ్చయించిరి. తే కవయః = ఆ విద్వాంసులు, రశ్మీనామ్ = కిరణములయొక్క, మధ్యే = మధ్యమందు, (స్థిత్వా = ఉండి), తపన్తమ్ = జగత్తునకు తాపమును చేయుచున్నటువంటి, రశ్మిమ్ = ప్రౌఢ రశ్మి (ఆదిత్య) రూపుఁడైన, ఏతమ్ = ఈ పంచహోతృ దేవుని, ఋతస్య = పర(బ్రహ్మముయొక్క, పదే = స్థానమునందు, నిపాన్తి = మిక్కిలి పాలించుచున్నారు (తద్రూపునిగాఁ జూచుచున్నారు).

తాత్పర్యము: వేద శాస్త్ర పారంగతులైన విద్వాంసులు ఈ పంచహోతృ దేవుని పరమైశ్వర్య యుక్తునిగాను, దీపించు చున్నవానినిగాను, ప్రేరకునిగాను వాయు స్వరూపునిగాను నిశ్చయించిరి. ఆ విద్వాంసులు కనఁబడుచున్న కిరణముల మధ్యమందు ఉండి జగత్తును తపింపఁజేయుచున్న ప్రౌఢ రశ్మి (ఆదిత్య) రూపుఁడైన ఈ పంచహోతృ దేవుని పర(బ్రహ్మము యొక్క స్థానమునందు అత్యంతము పాలించుచున్నారు. అనఁగా పర(బ్రహ్మ స్వరూపునిగాఁ జూచుచున్నారని యర్థము. ఇది పంచహోతృ హృదయ మంత్రమునందలి ద్వితీయ ఋక్కు.

7. మంత్రము. య ఆణ్డకోశే భువనం బిభర్తి । అనిర్భిణ్ణః సన్భ లోకాన్వి
చష్టే । యస్యాణ్డకోశగం శుష్మ మాహుః ప్రాణ ముల్బమ్ । తేన
క్లప్తోకమృతేనాహ మస్మి, ఇతి ॥

అర్థము: యః = ఏ పంచహోత్ర దేవుఁడు, ఆణ్డకోశే = బ్రహ్మాండ మధ్యమందు, అనిర్భిణ్ణః = అభేదముగ ఉన్నవాఁడగుచు, భువనమ్ = భూతజాతమును బిభర్తి = ధరింపఁజేయుచున్నాఁడో, అథ = బ్రహ్మాండ భేదానంతరము, లోకాన్ = ఆ బ్రహ్మాండమునందలి భూరాది లోకములను, విచష్టే = విశేషముగ ప్రఖ్యాపనము చేయుచున్నాఁడో, యస్య = ఏ పంచహోత్ర రూప పరమాత్మ యొక్క, శుష్మమ్ = ప్రబలమైన, ఆణ్డకోశమ్ = బ్రహ్మాండాశమునందుఁ గల, ప్రాణమ్ = వాయువిశేషమును, ఉల్బమ్ = గర్భవేష్టన స్థానీయమునుగా, ఆహుః = చెప్పుచున్నారో, తేన అమృతేన = ఆ పంచహోత్ర రూపపరమాత్మచే, అహమ్ = నేను, క్లప్తః = వ్యవహార సమర్థుఁడనుగా ఉత్పాదింపఁజేయఁ బడినవాఁడను, అస్మి = అగుచున్నాను. ఉల్బము = మావి.

తాత్పర్యము: పంచహోత్ర దేవుఁడు బ్రహ్మాండ మధ్యమందు అభేదముతో ఉన్న వాఁడగుచు భూత జాతమును (ప్రాణి సముదాయమును) ధరింపఁజేయుచున్నాఁడు. బ్రహ్మాండ భేదానంతరము ఆ బ్రహ్మాండమునందలి భూరాది లోకములను విశేషముగ ప్రఖ్యాపనము చేయుచున్నాఁడు. పంచహోత్ర రూప పరమాత్మకు ప్రబలమైనదియు, బ్రహ్మాండాకాశమునందు ఉన్నదియునగు వాయు విశేషమును గర్భ వేష్టన స్థానీయమునుగాఁ జెప్పుచున్నారు. లోకమునందు గర్భము ఉల్బముచే చుట్టుకొనఁబడియుండు విధముగ సూత్రాత్మ శరీరము బ్రహ్మాండ స్థితమైన ప్రాణవాయువుచే వేష్టితమై యుండునని యర్థము. అట్టి పంచహోత్ర రూప పరమాత్మచే నేను వ్యవహార సమర్థుఁడనుగా ఉత్పాదితుఁడ నైతిని. ఇది పంచహోత్ర హృదయ మంత్రమందలి తృతీయ ఋక్కు.

8. మంత్రము. సువర్ణం కోశగం రజసా పరీవృతమ్ । దేవానాం వసుధానీం
విరాజమ్ (౪) । అమృతస్య పూర్ణాం తామ కలాం విచక్షతే । పాదగ్ం
షడ్ధోతుర్న కిలావివిత్సే, ఇతి ॥

అవతారిక: ఇక షడ్ధోత్ర హృదయ మంత్రము చెప్పఁబడుచున్నది. ఇందు మూఁడు ఋక్కులు కలవు. ఆ ఋక్కులలో ఇది మొదటిది.

అర్థము: కవయః = అభిజ్ఞులు, షడ్ధోత్ర దేవమ్ = షడ్ధోత్ర మంత్ర రూపుఁడైన దేవుని, కోశమ్ = బ్రహ్మాండ కోశ మధ్య స్థితుఁడును, సువర్ణమ్ = శోభన వర్ణోపేతుఁడును (హిరణ్య వర్ణోపేతుఁడును, రజసా = రంజనాత్మకమైన అమృతముచే, పరీవృతమ్ = అంతటను చుట్టుకొనఁబడిన వాఁడునగు చంద్రునిగాను, దేవానామ్ = వహ్ని

రవ్యాది దేవతలయొక్క, వసుధానీమ్ = అమృత రూపమైన వసువును ధరించినదియు, విరాజమ్ = విశేషముగ ప్రకాశించుచున్నదియు, అమృతస్య పూర్ణామ్ = అమృతముతో నిండినదియునగు, తాము కలామ్ = ఆ చంద్రకళమగానను, విచక్షతే = విశేషముగ చెప్పుచున్నారు. ప్రాకృతస్తు జనః = పామర జనుఁడైతే, షడ్ధోతుః పాదమ్ = షడ్ధోత్ర దేవుని యొక్క అంశమైన చంద్రుని, న అవివిత్సే కిల = తెలిసికొనుటయే లేదు.

తాత్పర్యము: చంద్రమండలము శోభన వర్ణముతో (హిరణ్య వర్ణముతో) కూడియుండును. ఆ చంద్ర మండలము బ్రహ్మాండ కోశ మధ్యమునందు ఉండునట్టిది. రంజనాత్మకమైన అమృతముచే అంతటను ఆవరించఁబడి యుండునది. అభిజ్ఞులు షడ్ధోత్ర దేవుని అటువంటి చంద్రునిగాఁ జెప్పుచున్నారు. ఆ చంద్రకళయే అగ్ని రవ్యాది దేవతలయొక్క అమృత రూప వసువును ధరించునట్టిది. ప్రథమాం పిబతే వహ్నిర్ద్వితీయాం పిబతే రవిః" = 'చంద్రుని ప్రథమ కళను వహ్ని, ద్వితీయ కళను రవియు త్రాగుచుందురని స్మృతి చెప్పుచున్నది. ఆ కళ విశేషముగ ప్రకాశించునట్టిది. మరియు అమృతముతో నిండియుండునట్టిది. అభిజ్ఞులు షడ్ధోత్ర దేవుని ఇట్టివానినిగా చెప్పుచున్నారు. పామర జనుఁడు మాత్రము షడ్ధోత్ర దేవునియొక్క అంశమైన చంద్రుని తెలిసికొనుటయే లేదు. ఇది షడ్ధోత్ర హృదయ మంత్రమునందలి ప్రథమ ఋక్కు.

9. మంత్రము. యేనర్తవః పఞ్చధోత క్లప్తాః । ఉత వా షడ్ధా మనసో
త క్లప్తాః । తగ్ం షడ్ధోతార మృతుభిః కల్పమానమ్ । ఋతస్య పదే
కవయో నిపాన్తి, ఇతి ॥

అర్థము: యేన = ఏ చంద్ర రూపుఁడైన షడ్ధోత్ర దేవునిచే, ఋతవః = వసంతాది ఋతువులు, పఞ్చధా = అయిదు విధములుగ, క్లప్తాః = సంపాదించఁబడినవో, ఉతవా = లేదా, షడ్ధా = ఆఱు విధములుగ, క్లప్తాః = సంపాదించఁబడినవో, ఉత = మఱియు, మనసా = సంకల్ప మాత్రముచే, క్లప్తాః = సంపాదించఁబడినవో, ఋతుభిః కల్పమానమ్ = అయిదు విధములచేఁగాని, ఆఱు విధములచేఁగాని భిన్నములైన వసంతాది ఋతువులచే సర్వ వ్యవహార సమర్థుఁడైన, తం షడ్ధోతారమ్ = ఆ చంద్ర రూప షడ్ధోత్ర దేవుని, కవయః = వేద రహస్యాభిజ్ఞులు, ఋతస్య పదే = పరబ్రహ్మమయొక్క స్థానమునందు, నిపాన్తి = నిశ్చయముగ పాలించుచున్నారు.

తాత్పర్యము: హేమంత శిశిర ఋతువులను ఒకటిగా నిర్ణయించుటచే ఋతువులు అయిదు అగుచున్నవి. హేమంత శిశిర ఋతువులు విభిన్నములుగా నిర్ణయించుటచే ఋతువులు ఆఱు అగుచున్నవి. ఇందు మొదటి పక్షము వేదమున పలుతావులందు పేర్కొనఁబడినది. రెండవ పక్షము లోకవ్యవహార సిద్ధము. చంద్ర రూపుఁడైన షడ్ధోత్ర దేవునిచే అయిదు కాని, ఆఱు కాని అయిన వసంతాది ఋతువులు సంపాదించఁ బడినవి. మఱియు నవి ఆ చంద్రరూప షడ్ధోత్ర దేవుని సంకల్ప మాత్రముచే నిష్పన్నములైనవి. వసంతాది

ఋతువులచే సర్వ వ్యవహార సమర్థుడైన ఆ చంద్ర రూప షడ్ధోతృదేవుని వేద రహస్యాభిజ్ఞులు పరబ్రహ్మము యొక్క స్థానమునందు విశ్వయముగ పాలించుచున్నారు. ఈ చంద్ర రూపుడైన షడ్ధోత దేవుడు పరబ్రహ్మమే అని వేద రహస్యాభిజ్ఞులు ఉపాసించుచున్నారని అర్థము. ఇది ద్వితీయ ఋక్కు.

10. మంత్రము. **అన్తः ప్రవిష్టం కర్తారమీతమ్। అన్తశ్చన్ద్రమసి మనసా చరన్తమ్**

స్వైవ సన్తం న విజానన్తి దేవాः। ఇన్ద్రస్యాత్మానగ్ం శతధా

చరన్తమ్ (ఋ), ఇతి॥

అర్థము: దేవాः = దేవతలు, అన్తः ప్రవిష్టమ్ = అంతర్యామి రూపమున పృథివ్యాది సర్వ పదార్థముల మధ్యమందు ఉంటున్నవాడును, కర్తారమ్ = నియామకుడుగా సర్వమును నిష్పత్తి చేయువాడును, అన్తశ్చన్ద్రమసి = చంద్ర మండల మధ్యమందు, మనసా = సంకల్ప మాత్రముచే, చరన్తమ్ = సంచరించుచున్నవాడును, శతధా చరన్తమ్ = అనేక విధములుగ సంచరించుచున్నవాడును, ఇన్ద్రస్య = పరమైశ్వర్య యుక్త దేవాదికమునకు, ఆత్మానమ్ = స్వరూప భూతుడును, స్వైవ సన్తమ్ = స్వకీయ హృదయమందు స్వీయ జీవాత్మతో కూడనే ఉంటున్నవాడునగు షడ్ధోత దేవుని, ఏతమ్ = ఈ పరమాత్మనుగా, న విజానన్తి = తెలిసికొనుట లేదు.

తాత్పర్యము: దేవతలందఱు తమ హృదయమందు స్వీయ జీవాత్మతో కూడనే ఉంటున్న షడ్ధోత దేవుని పరమాత్మనుగా తెలిసికొనుట లేదు. వేదాంతాభ్యాసము లేకుండ హృదయమునందు ఉంటున్న యీ షడ్ధోత దేవుడు పరమాత్మయే యని విశేషముగ తెలిసికొనుట లేదని యర్థము. ఆ పరమాత్మ 'అన్తः ప్రవిష్టమ్' ఇత్యాది విశేషణ విశిష్టుడు. ఆ విశేషణములు అర్థమునందే వివరించబడినవి. ఇది షడ్ధోత హృదయ మంత్రము నందలి తృతీయ ఋక్కు.

11. మంత్రము. **ఇన్ద్రో రాజా జగతో య ఈశే।**

సప్తహోతా సప్తధా విక్లృప్తः, ఇతి॥

అవతారిక: ఇక సప్తహోతృ హృదయాఖ్యమైన మంత్రము "మహాహవిర్హోతా" అనునదియే సప్తహోతృ మంత్రము. ఆ మంత్రమునందు ఇరువది ఋక్కులు కలవు. వానిలో ఇది ప్రథమ ఋక్కు.

అర్థము: సప్తహోతా = "మహాహవిర్హోతా" అను సప్తహోతృ మంత్రము, సప్తధా = హోత్రధ్వర్యు ప్రముఖములైన ఏడు విధములుగా, విక్లృప్తः = పంపొందించబడినది. ఇన్ద్రः = పరమైశ్వర్య యుక్తము. రాజా = ప్రకాశించునట్టిది. యः = ఏ పరమాత్మ, జగతः = జగత్తునకు, ఈశే = స్వామి యగుచున్నాడో, (सः ఏవ అయమ్ = ఆ పరమాత్మయే ఈ సప్తహోతృ రూపుడని అర్థము).

తాత్పర్యము: "మహాహవిర్హోతా" అను సప్తహోతృ మంత్రము 'హోత, అధ్వర్యుడు' ఇత్యాది విధముగ ఏడు ప్రకారములచే సంపాదించబడినది. అది పరమైశ్వర్య యుక్తము. ప్రకాశించునట్టిది. జగత్తునకు స్వామియైన పరమాత్మయే ఈ సప్తహోతృ రూపుడు. సప్తహోతృ మంత్రమునందలి ఇరువది నాలుగు ఋక్కులలో ఇది ప్రథమ ఋక్కు.

12. మంత్రము. **పరేణ తన్తం పరిషిచ్యమానమ్। అన్తరాదిత్యే మనసా**

చరన్తమ్। దేవానాగ్ం హృదయం బ్రహ్మోన్వవిన్దత్, ఇతి॥

అర్థము: బ్రహ్మా = ప్రజాపతి, తన్తం పరేణ = అవిచ్ఛిన్నమైన యజ్ఞముయొక్క ఫల దశయందు, పరిషిచ్యమానమ్ = వృష్టి రూపమున అంతటను సిచ్యమానుడును, అన్తరాదిత్యే = ఆదిత్య మండల మధ్యమందు, మనసా = సంకల్ప మాత్రముచే, చరన్తమ్ = సంచరించుచున్నవాడునగు, దేవానామ్ = దేవతలయొక్క, హృదయమ్ = హృదయ స్థితుడైన పరమాత్మను, అన్వవిన్దత్ = అన్వేషించి పొందెను.

తాత్పర్యము: ప్రజాపతి దేవతల హృదయ స్థితుడైన పరమాత్మను అన్వేషించి పొందెను. ఆ పరమాత్మ విచ్ఛిన్నము కాని యజ్ఞముయొక్క ఫలదశమందు వృష్టి రూపమున అంతటను వ్యాపించియుండువాడు. విచ్ఛిన్నము కాని యజ్ఞమునకు ఫలముగా అంతటను వర్షరూపమున ఉండువాడని యర్థము. ఆదిత్య మండల మధ్యమందు సంకల్ప మాత్రముచే సంచరించుచున్నవాడు. ఇది సప్తహోతృ మంత్రమునందలి ఇరువది నాలుగు ఋక్కులలో ద్వితీయ ఋక్కు.

13. మంత్రము. **బ్రహ్మైతద్బ్రహ్మణ ఉజ్జభార। అర్కగ్ం శ్వేతన్తగ్ం సరిరస్య మధ్యే, ఇతి॥**

అర్థము: బ్రహ్మా = చతుర్ముఖుడైన ప్రజాపతి, అర్కమ్ = సూర్య రూపమున ఉన్నదియు, సరిరస్య మధ్యే = మేఘస్థ జల మధ్యమందు, (ప్రవిశ్య = రశ్మి ద్వారమున ప్రవేశించి), శ్వేతన్తమ్ = వర్షించుచున్నదియునగు, ఏతత్ = ఈ సప్తహోతృ స్వరూపమును, బ్రహ్మణः = వేదమునుండి, ఉజ్జభార = ఉద్ధరించెను.

తాత్పర్యము: చతుర్ముఖుడైన ప్రజాపతి వేదమునుండి ఈ సప్తహోతృ స్వరూపము నుద్ధరించెను. ఈ సప్తహోతృ స్వరూపము సూర్య రూపమున్న ఉన్నటువంటిది. మేఘజల మధ్యమందు రశ్మిద్వారా ప్రవేశించి వర్షించునట్టిది. ఇది సప్తహృదయ మంత్రమందలి తృతీయ ఋక్కు.

14. మంత్రము. **అ యస్మిన్నప్త పేరవः। మేహన్తి బహులాగ్ం శ్రియమ్।**

బహ్వ్యా మిన్ద్ర గోమతీమ్ (ఒ), ఇతి॥

అర్థము: యస్మిన్ = సప్తహోతృ రూపుడైన ఏ ఆదిత్యునియందు, సప్త పేరవः = జగత్తునకు రక్షకములైన సప్త సంఖ్యాక రశ్మిలు, (ఆశితాः = ఆశ్రితములైనవో, తే = ఆ సప్త రశ్మిలు), బహులాం శ్రియమ్ =

ప్రభూతమైన సస్యాది సంపదను, మేహన్ని = వృష్టి సేచనము మూలమున సంపాదించుచున్నవి. హే ఇన్ద్ర! = సప్తహోతృ దేవ రూపుఁడవైన ఓ పరమేశ్వరా!, బహ్వశ్వామ్ = అనేకాశ్వములతో కూడినదియు, గోమతిమ్ = బహు గోవులతో కూడినదియునగు, తాం శ్రియమ్ = ఆ సంపదను, (ప్రయచ్ఛ = ఇమ్ము).

తాత్పర్యము: వృష్టి ప్రదానముచే సర్వ జగత్తునకు రక్షకులైన సప్త సంఖ్యక రశ్ములు సప్తహోతృ రూపుఁడైన ఆదిత్యుని యందు ఆశ్రితములై యున్నవి. ఆ సప్త రశ్ములు వృష్టి సేచనము మూలమున బహుళమైన సస్యాది సంపదను సంపాదించుచున్నవి. సప్తహోతృ రూపుఁడవైన ఓ పరమేశ్వరా! బహ్వశ్వములతోను, బహు గోవులతోఁ కూడిన ఆ సంపద నొసఁగుము. రశ్మి సప్తకమును గూర్చి "సాకంజానాం సప్తథ మాహురేకజమ్" (ప్ర.1, అను. 3.) అను ఋక్కునందు వివరించఁబడినది. ఇది చతుర్థ ఋక్కు.

15. మంత్రము. అచ్యుతాం బహులాగ్ం శ్రియమ్ । న హరిర్వసువిత్తమః ।

పేరు రిన్ద్రాయ పిన్వతే, ఇతి ॥

అర్థము: హరిః = పాపమును పోఁగొట్టు స్వభావము కలవాఁడును, వసువిత్తమః = అతిశయముగ ధనమును పొందిన వాఁడును, పేరుః = పాలకుఁడునగు, సః = ఆ సప్తహోత్రాఖ్య దేవుఁడు, అచ్యుతామ్ = వినాశ రహితమును, బహులామ్ = గవాశ్వాదులచే ప్రభూతమునగు, శ్రియమ్ = సంపదను, ఇన్ద్రాయ = కర్మస్వామియగు యజమానుని కొఱకు, పిన్వతే = తడుపుచున్నాఁడు (ఇచ్ఛుచున్నాఁడు).

తాత్పర్యము: ఆ సప్తహోతృ దేవుఁడు కర్మస్వామియగు యజమానునకు వినాశ రహితమును, గవాశ్వాదులచే గొప్పదియునగు సంపద నొసఁగుచున్నాఁడు. ఆ సప్తహోత్రాఖ్యుఁడైన దేవుఁడు పాపహరణ శీలుఁడు. అతిశయముగ ధనమును పొందినవాఁడు. పాలకుఁడును. ఇది సప్తహోతృ మంత్రమునందలి పంచమ ఋక్కు.

16. మంత్రము. బహ్వశ్వామిన్ద్ర గోమతీమ్ । అచ్యుతాం బహులాగ్ం

శ్రియమ్ । మహ్యమిన్ద్రో నియచ్ఛతు, ఇతి ॥

అర్థము: హే ఇన్ద్ర!, ఇన్ద్రః = పరమైశ్వర్య యుక్తుఁడైన సప్తహోతృ దేవుఁడు, బహ్వశ్వామ్ = అనేకాశ్వములు కలదియు, గోమతీమ్ = అనేక గోవులు కలదియు, అచ్యుతామ్ = వినాశము లేనిదియు, బహులామ్ = గొప్పదియునగు, శ్రియమ్ = సంపదను, మహ్యమ్ = యజమానుఁడనైన నా కొఱకు, నియచ్ఛతు = తప్పక ఇచ్ఛుఁగాక.

తాత్పర్యము: స్పష్టము. ఇది సప్తహోతృ మంత్రమునందలి షష్ఠ ఋక్కు.

17. మంత్రము. శతగ్ం శతా అస్య యుక్తా హరీణామ్ । అర్వాఞ్చయాతు వసుభీ

రశ్మిరిన్ద్రః । ప్రమగ్ంహమాణో బహులాగ్ం శ్రియమ్ । రశ్మిరిన్ద్రః సవితా

మే నియచ్ఛతు (ఽ), ఇతి ॥

అర్థము: అస్య = ఈ ఆదిత్య రూపుఁడగు సప్తహోతృ దేవునకు, హరీణామ్ = అంధకారమును పోఁగొట్టునట్టి రశ్ములయొక్క, శతం శతా(ని) = శతసంఖ్యాకములైన శతములు (అయుత సంఖ్యాకములు), యుక్తా(ని) = సంపాదితములైన ఉన్నవి. ఇన్ద్రః = పరమైశ్వర్య యుక్తుఁడును, రశ్మిః = బహువిధ రశ్మి యుక్తుఁడునగు ఆదిత్యుఁడు, వసుభిః = ధనములతోఁ గూడ, అర్వాఙ్ = అభిముఖముగ, ఆయాతు = వచ్చుఁగాక. ప్రమంహమాణః = మా స్తుతులచే ప్రకర్షముగ వృద్ధి నొందుచున్న వాఁడును, రశ్మిః = బహువిధ రశ్మియుక్తుఁడును, ఇన్ద్రః = పరమైశ్వర్య యుక్తుఁడునగు, సవితా = వచ్చిన ఆ ఆదిత్యుఁడు, బహులామ్ = ప్రభూతమైన, శ్రియమ్ = ధనాది సంపదను, మే = నాకొఱకు, నియచ్ఛతు = తప్పక ఇచ్ఛుఁగాక.

తాత్పర్యము: ఈ ఆదిత్య రూప సప్తహోతృ దేవునకు చీఁకటిని పోఁగొట్టునట్టి కిరణములు అయుత సంఖ్యాకములుగ సంపాదితములై యున్నవి. వరమైశ్వర్య యుక్తుఁడును, బహువిధ రశ్మియుక్తుఁడునగు ఆదిత్యుఁడు ధనములతోఁ గూడ అభిముఖముగ వచ్చుఁగాక. వచ్చిన ఆ ఆదిత్యుఁడు ప్రభూతమైన ధనాది సంపదను నాకు తప్పక ఒనఁగుఁగాక. ఆ ఆదిత్యుఁడు రశ్మి రిత్యాది విశేషణ విశిష్టుఁడు. ఇది సప్తహోతృ హృదయ మంత్రమునందలి సప్తమ ఋక్కు.

18. మంత్రము. ఘృతం తేజో మధుమదిన్ద్రియమ్ । మయ్యయ మగ్ని ర్దధాతు, ఇతి ॥

అర్థము: అయమ్ = ఈ సప్తహోతృ దేవుఁడు, అగ్నిః = అగ్న్యాత్మకుఁ డగుచు, మయి = యజమానుఁడనైన నాయందు, మధుమత్ = మధుర రసోపేతమైన, ఘృతమ్ = ఘృతాది ద్రవ్యమును, తేజః = కాంతిని, ఇన్ద్రియమ్ = చక్షురాది సామర్థ్యమును, దధాతు = సంపాదించుఁగాక.

తాత్పర్యము: ఈ సప్తహోతృ దేవుఁడు అగ్ని స్వరూపుఁడగుచు యజమానుఁడనైన నాయందు మధుర రసోపేతమైన ఘృతాది ద్రవ్యమును, కాంతిని, చక్షురాది సామర్థ్యమును సంపాదించుఁగాక. ఇది సప్తహోతృ హృదయ మంత్రమునందలి అష్టమ ఋక్కు.

19. మంత్రము. హరిః పతఙ్గః పటరీ సుపర్ణః । దివిక్షయో నభసా యా ఏతి ।

స న ఇన్ద్రః కామవరం దదాతు, ఇతి ॥

అర్థము: హరిః = అంధకార హరణ శీలుఁడును, పతఙ్గః = సూర్య రూపుఁడును, పటరీ = తేజఃపటలము కలవాఁడును, సుపర్ణః = పక్షి సదృశుఁడును, దివిక్షయః = స్వర్గ నివాసియునగు, యః = ఏ సప్తహోతృ దేవుఁడు, నభసా = ఆకాశ మార్గముచే, ఏతి = పోవుచున్నాఁడో, సః ఇన్ద్రః = ఆ సప్తహోతృ దేవుఁడు, నః = మా కొఱకు, కామవరమ్ = కామములలో (కోరికలలో) శ్రేష్ఠమైన దానిని, దదాతు = ఇచ్ఛుఁగాక.

తాత్పర్యము: చీఁకటిని పోఁగొట్టు స్వభావము కలవాఁడును, సూర్య రూపుఁడును, తేజఃపటలము (సముదాయము) కల వాఁడును, పక్షి సదృశుఁడును, స్వర్గ నివాసియునగు సప్తహోతృ దేవుఁడు ఆకాశ మార్గమున పోవుచుండును. అట్టి సప్తహోతృ దేవుఁడు మాకు కోరికలలో శ్రేష్ఠమైన కోరిక నొసఁగుఁగాక. ఇది సప్తహోతృ హృదయ మంత్రమునందలి నవమ ఋక్కు.

20. మంత్రము. పఞ్చారం చక్రం పరివర్తతే పృథు। హిరణ్య జ్యోతిః సరిరస్య

మధ్యే। అజస్రం జ్యోతి ర్నభసా సర్పదేతి। స న ఇన్ద్రః కామవరం దదాతు, ఇతి ॥

అర్థము: పఞ్చారమ్ = ఋతు పంచకాత్మకములైన అరములు (బండికంటి యాకులు) కల, పృథు = విస్తృతమైన, చక్రమ్ = కాల చక్రము, పరివర్తతే = అంతటను ప్రవర్తించుచున్నది. సరిరస్య = మేఘమునందలి జలము యొక్క, మధ్యే = మధ్యమందు, హిరణ్య జ్యోతిః = సువర్ణ సమానమైన జ్యోతిస్సుకల, జ్యోతిః = ఆదిత్య మండలము, అజస్రమ్ = నిరంతరము, నభసా = ఆకాశ మార్గముచే, సర్పత్ = మెల్లగా సంచరించుచు, ఏతి = పోవుచున్నది. సః ఇన్ద్రః = జ్యోతిర్మండలాత్ముడైన ఆ సప్తహోత్ర దేవుడు, నః = మా కొఱకు, కామవరమ్ = కోరికలలో శ్రేష్ఠమైనవానిని, దదాతు = ఒసఁగుఁగాక.

తాత్పర్యము: కాలమనెడి చక్రమునకు అయిదు ఋతువులు అరముల (బండికంటి యాకుల) వంటివి. విస్తృతమైన ఆ కాలచక్రము అంతటను ప్రవర్తించుచున్నది. మేఘములోని జలమునందు రశ్మి సంచారముచే విద్యుద్రూప పరిణామము కలుగుచుండఁగా ఆదిత్య మండలము సువర్ణ సమాన తేజస్సు కలిగి యుండును. అటువంటి ఆదిత్య మండలము సంవత్సర చక్ర నిష్పాదకమగుచు నిరంతరము ఆకాశ మార్గమున మెల్లగా సంచరించుచుఁ బోవుచుండును. అట్టి జ్యోతిర్మండల స్వరూపుడైన సప్తహోత్ర దేవుడు మాకు శ్రేష్ఠమైన కామము నొసఁగుఁగాక. ఇది సప్తహోత్ర హృదయ మంత్రమునందలి దశమ ఋక్కు.

21. మంత్రము. సప్త యుఞ్జన్తి రథ మేకచక్రమ్ (ఴ)। ఏకో అశ్వో వహతి సప్త

నామా। త్రినాభిం చక్ర మజర మనర్వమ్। యేనేమా విశ్వా భువనాని తస్థుః, ఇతి ॥

అర్థము: సప్త = సప్త సంఖ్యాకములైన ముఖ్య రశ్మి విశేషములు, ఏకచక్రమ్ = ఒకే విధమైన పరివృత్తి కల చక్ర రూపమైన, రథమ్ = రథమును, యుఞ్జన్తి = ప్రవర్తింపఁజేయుచున్నవి. సప్తనామా = సప్త సంఖ్యాకములైన వశ్యములైన నామములు కలవాఁడును, అశ్వః = వ్యాపకుఁడునగు, ఏకః = ఒక సూర్యుఁడు, త్రినాభి = సత్త్వ రజ స్తమో గుణ రూపములైన, లేదా, భూత భవిష్య ద్వర్తమాన రూపములైన మూఁడు నాభులు కలదియు, అజరమ్ = వినాశ రహితమును, అనర్వమ్ = శత్రు రహితమునైన, చక్రమ్ = ఆ కాలచక్రమును, వహతి = వహించుచున్నాఁడు. యేన = ఏ కాలచక్రముచే, ఇమా(ని) = ఈ, విశ్వా(ని) భువనాని = కనఁబడుచున్న సర్వ భూత జాతములు, తస్థుః = సుఖముగ వర్తించుచున్నవో, తస్య = ఆ కాలచక్రమునకు, అయమ్ = ఈ సప్తహోత్ర దేవ రూపుడైన ఆదిత్యుఁడు, నిర్వాహకః = నిర్వాహకుఁడు.

తాత్పర్యము: 'సాకంజానామ్' (ప్ర.1, అను. 3) అను ఋక్కునందు చెప్పఁబడిన అశ్వ సదృశములైన ముఖ్య రశ్మి విశేషములు ఒకే విధమైన పరివృత్తి కల కాలచక్ర రూప రథమును ప్రవర్తింపఁజేయుచున్నవి. ఇదియే ఇచట స్పష్టీకరించఁబడుచున్నది. సూర్యుఁడొక్కఁడు ఆ కాలచక్రమును వహించుచున్నాఁడు. ఆ సూర్యుఁడు సప్త

సంఖ్యాకము లును, వశ్యములును, రశ్మిరూపములునైన నామములు కలవాఁడు. వ్యాపకుఁడు. ఆ కాలచక్రము సత్త్వ రజస్తమో గుణ రూపములైన మూఁడు నాభులు కలది. లేదా- భూత భవిష్య ద్వర్తమాన రూపములైన మూఁడు నాభులు కలది. వినాశము లేనిది. కాలము సంసార మధ్యమందు ఒకప్పుడును నశించదు కదా! విరోధి కాని, వినాశకుఁడు కాని, శత్రువు కాని లేనిది. కాలచక్రమునకు వినాశకుఁడు ఒక్కఁడును లేఁడు కదా! ఆ కాలచక్రముచేత కనఁబడుచున్న ఈ భూత జాతము లన్నియు సుఖముగ ఉంటున్నవి. అట్టి కాలచక్రమునకు ఈ సప్తహోత్ర దేవ రూపుఁడైన ఆదిత్యుఁడు నిర్వాహకుఁడు. ఇది సప్తహోత్ర హృదయ మంత్రమునందలి ఏకాదశ ఋక్కు.

22. మంత్రము. భద్రం పశ్యన్త ఉపసేదురగ్రే। తపో దీక్షా మృషయః సువర్విదః

తతః క్షత్రం బల మోజశ్చ జాతమ్। తదస్మై దేవా అభిసంనమన్తు, ఇతి ॥

అర్థము: అగ్రే = పూర్వము, సువర్విదః = స్వర్గమార్గాభిజ్ఞులైన, ఋషయః = ఋషులు, భద్రమ్ = కల్యాణ రూపుఁడైన సప్తహోత్రాత్మకుఁడగు ఆదిత్యుని, పశ్యన్తః = పొందఁదగిన వానినిగా నిశ్చయించినవారై, తపః = అనశనాది రూప తపస్సును, దీక్షామ్ = నియమ విశేషమును, ఉపసేదుః = అనుష్ఠించిరి. తతః = ఆ ఆదిత్యుని నుండి, క్షత్రమ్ = అనిష్ట నివారణము (క్షతమునుండి రక్షించునది), బలమ్ = శరీర శక్తి, ఓజశ్చ = కాంతియు ననెడి పర్వము, జాతమ్ = సంపన్న మైనది. తత్ = ఆ క్షత్రాది త్రయమును, అస్మై = ఈ యజమానుని కొఱకు, దేవాః = దేవతలు, అభిసంనమన్తు = అంతటను సంపాదింతురు గాక.

తాత్పర్యము: పూర్వము స్వర్గ మార్గమును తెలిసిన ఋషులు కల్యాణ రూపుఁడైన సప్తహోత్రాత్మక సూర్యుని పొందఁదగిన వానినిగా నిశ్చయించి అనశనాది రూపమైన తపస్సును, దీక్షను (నియమ విశేషమును) అనుష్ఠించిరి. ఆ ఆదిత్యుని నుండి అనిష్ట నివారణము, శరీర శక్తి, కాంతి యనునట్టి ఈ సమస్తము సంపన్నమైనది. దేవతలు ఈ యజమానుని కొఱకు ఆ క్షత్రాది త్రయమును సంపాదింతురు గాక. ఇది సప్తహోత్ర హృదయ మంత్రమునందలి ద్వాదశ ఋక్కు.

23. మంత్రము. శ్వేతగ్ం రశ్మిం భోభుజ్యమానమ్। అపాం నేతారం భువనస్య

గోపామ్। ఇన్ద్రం నిచిక్యుః పరమే వ్యోమన్ (ఴ), ఇతి ॥

అర్థము: (ఋషయః = ఋషులు), శ్వేతమ్ = ప్రకాశ రూపుఁడగుటచే శ్వేత వర్ణుఁడును, రశ్మిమ్ = రశ్మి యుక్తుఁడును, భోభుజ్యమానమ్ = సర్వ ప్రాణులచే మఱల మఱల పృష్టి ద్వారమున అనుభవించఁబడుచున్నవాఁడును, అపాం నేతారమ్ = జలములకు నేతయు, భువనస్య గోపామ్ = భువనమునకు పాలకుఁడునగు, ఇన్ద్రమ్ = పరమైశ్వర్య యుక్తుఁడైన సప్తహోత్ర దేవాత్మక సూర్యుని, పరమే వ్యోమన్ = ఉత్కృష్టమైన హృదయాకాశమందు, నిచిక్యుః = నిశ్చయించిరి (ధ్యానించిరి).

తాత్పర్యము: ఋషులు పరమైశ్వర్య యుక్తుఁడును, సప్తహోత్ర దేవాత్మకుఁడుఁనగు ఆదిత్యుని ఉత్కృష్టమైన హృదయాకాశమందు ధ్యానించిరి. ఆ సప్తహోత్ర దేవాత్మకుఁడైన ఆదిత్యుఁడు ప్రకాశ రూపుఁడగుటచే శ్వేత వర్ణుఁడు. రశ్మియుక్తుఁడు. సర్వ ప్రాణులచే సర్వ ప్రాణులచే వృష్టి ద్వారమున మాటి మాటికి అనుభవించఁబడుచున్నాఁడు. ఈ విషయమే సృష్టీకరించఁబడుచున్నది- "ఆదిత్యా జ్జాయతే వృష్టిః" ఆదిత్యుని నుండి వృష్టి కలుగుచున్నదని స్మృతి చెప్పియుండుటచే అతఁడు జలములకు నేత. భువనమునకు పాలకుఁడును. ఇది సప్తహోత్ర మంత్రమందలి త్రయోదశ ఋక్కు.

24. మంత్రము. రోహిణీః పిఙ్గలా ఏకరూపాः। క్షరన్తీः పిఙ్గలా ఏకరూపాः।
శతగ్ం సహస్రాణి ప్రయుతాని నావ్యానామ్, ఇతి ॥

అర్థము: రోహిణీः = రోహిత వర్ణము కలవియు, పిఙ్గలాः = పింగళ వర్ణము కలవియునగు ఉదకములు, ఏకరూపాः = మేఘములందు ఏక రూపము కలవి, భవన్తి = అగుచున్నవి. క్షరన్తీः = భూమియందు వృష్టి రూపమున పడుచున్నవియై, పిఙ్గలాः = పింగళ వర్ణము కలిగియున్న ఉదకములు, ఏకరూపాः = ఏక రూపము కలవి, భవన్తి = అగుచున్నవి. నావ్యానామ్ = వృష్టిబాహుల్యముచే భూమియందు నావచే దాటఁదగిన ఉదకములకు, శతమ్ = శత సంఖ్యయు సహస్రాణి = బహువిధ సహస్ర సంఖ్యయు, ప్రయుతాని = బహువిధ లక్ష సంఖ్యయు, (సంపద్యతే = సంపన్నమగుచున్నది. వృష్టికాలే = వృష్టి సమయమున, తత్ర తత్ర = అచ్చటచ్చట, అనేక ప్రవాహాः = అనేక ప్రవాహములు, భవన్తి = ఏర్పడుచున్నవి. తత్ ఏతత్ సర్వమ్ = ఆ యీ సమస్తము, సప్తహోత్ర మహత్మ్యమ్ = సప్తహోత్ర దేవుని మహాత్మ్యము).

తాత్పర్యము: భూమియందు భూమిసంబంధముచే రోహిత వర్ణము, పింగళ వర్ణము మొదలగు బహువిధ వర్ణములు కలవిగా కనఁబడుచున్న ఉదకములు సప్తహోత్ర రూపుఁడైన ఆదిత్యుని రశ్మి సంబంధము కలుగఁగానే మేఘములందు నానారూపములను పరిత్యజించి ఏక రూపములగుచున్నవి. ఆవిధముగా ఉదకములు ఏకరూపము అగుచున్నవి. వృష్టి బాహుళ్యముచే భూమియందు నావలచే దాటఁదగిన ఉదక ప్రవాహములు శత సంఖ్యాకములుగాను, బహువిధ సహస్ర సంఖ్యాకములుగాను, బహువిధ లక్ష సంఖ్యాకములుగాను ఏర్పడుచున్నవి. ఇది యంతయు సప్తహోత్ర దేవుని మాహాత్మ్యము. పింగళ వర్ణము = గోరోచనము వంటి వర్ణము. రోహితము = ఎఱుపు. ఇది సప్తహోత్ర హృదయ మంత్రమునందలి చతుర్దశ ఋక్కు.

25. మంత్రము. అయం యఃశ్వేతో రశ్మిः। పరి సర్వమిదం జగత్।
ప్రజాం పశూన్ధనాని। అస్మాకం దదాతు, ఇతి ॥

అర్థము: యఃశ్వేతः = శ్వేత వర్ణుఁడుగాను, రశ్మిः = రశ్మి యుక్తుఁడునుగాను, అస్తి = కలఁడో, సः అయమ్ = ఆ యీ ఆదిత్యుఁడు, ఇదం సర్వం జగత్ = ఈ సర్వ జగత్తును, పరి(వ్యాప్య) = అంతటను వ్యాపించి, (వర్తమానः = ఉంటున్నవాఁడై,) అస్మాకమ్ = మాకు, ప్రజామ్ = ప్రజను, పశూన్ = పశువులను, దదాతు = ఒసఁగుఁగాక.

తాత్పర్యము: శ్వేత వర్ణుఁడును, రశ్మియుక్తుఁడునై యున్న ఈ ఆదిత్యుఁడు ఈ సర్వజగత్తును అంతటను వ్యాపించి యున్నవాఁడై మాకు ప్రజను (సంతానమును) పశువులను ఒసఁగుఁగాక. ఇది సప్తహోత్ర హృదయ మంత్రమునందలి పంచదశ ఋక్కు.

26. మంత్రము. శ్వేతో రశ్మిः పరి పర్వం బభూవ। సువన్మహ్యం పశూన్విశ్వరూపాన్, ఇతి ॥

అర్థము: శ్వేతः = శుక్ల వర్ణుఁడును, రశ్మిः = రశ్మి యుక్తుఁడునగు ఆదిత్యుఁడు, సర్వమ్ = సర్వజగత్తును, పరిబభూవ = అంతటను వ్యాపించెను. తాదృశः = అటువంటి ఆదిత్యుఁడు, మహ్యమ్ = నా కొఱకు, విశ్వరూపాన్ = గోమహిష్యాది రూపమున బహువిధములైన, పశూన్ = పశువులను, సువత్ = ప్రేరణ చేయుఁగాక.

తాత్పర్యము: శుక్ల వర్ణుఁడును, రశ్మి యుక్తుఁడునగు ఆదిత్యుఁడు సర్వ జగత్తును అంతటను వ్యాపించెను. అటువంటి ఆదిత్యుఁడు గో మహిష్యాది రూపమున బహువిధములైన పశువులను నా కొఱకు ప్రేరణ చేయుఁగాక. ఇది సప్తహోత్ర హృదయ మంత్రమునందలి షోడశ ఋక్కు.

27. మంత్రము. పతఙ్గ మక్త మసురస్య మాయయా (ఀం)। హృదా పశ్యన్తి
మనసా మనీషిణः। సముద్రే అన్తः కవయో విచక్షతే। మరీచీనాం
పదమిచ్ఛన్తి వేధసः, ఇతి ॥

అర్థము: అసురస్య = పరమాత్మయొక్క, మాయయా = అచింత్య శక్తిచే, అక్తమ్ = అభివ్యక్తుఁడైన, పతఙ్గమ్ = ఆదిత్యుని, హృదా = మనస్సుచేత, మనీషిణः = వేద శాస్త్రాభిజ్ఞులైన మహర్షులు, పశ్యన్తి = ధ్యానించి సాక్షాత్కరించుకొనుచున్నారు. కవయः = లౌకిక వార్తాభిజ్ఞులైన పురుషులు, సముద్రే అన్తः = సముద్ర సమానమైన అంతరిక్షముయొక్క మధ్యమందు, విచక్షతే = విశేషముగ చెప్పుచున్నారు. వేధసः = అనుష్ఠాన కుశలురైన కొందఱు యజమానులు, మరీచీనామ్ = రశ్ములకు, పదమ్ = స్థానమైన ఆదిత్యుని, ఇచ్ఛన్తి = కోరుచున్నారు (ఆదిత్య సాయుజ్య ప్రాప్తికై అనుష్ఠించుచున్నారు).

తాత్పర్యము: పరమాత్మయొక్క అచింత్య శక్తిచే అభివ్యక్తుఁడైన ఆదిత్యుని హృత్పుండరీక గతమును, నియమితమునగు అంతఃకరణముచే వేద శాస్త్రాభిజ్ఞులైన మహర్షులు ధ్యానించి సాక్షాత్కరించుకొనుచున్నారు. లౌకిక వార్తాభిజ్ఞ లైన పురుషులు సముద్ర సమానమైన అంతరిక్షముయొక్క మధ్యమందు విశేషముగ చెప్పుచున్నారు. అనఁగా- 'ఈ ఆదిత్యుఁడు ఉదితుఁడై మధ్యాహ్నమునందు వచ్చినాఁడు' అని వ్యవహరించుచున్నారని అర్థము. విధాతలు అనఁగా- అనుష్ఠాన కుశలురైన కొందఱు యజమానులు రశ్ములకు స్థానమైన ఆదిత్యుని ఇచ్ఛయించుచున్నారు. ఆదిత్య సాయుజ్య ప్రాప్తికై అనుష్ఠించుచున్నారని అర్థము. అసూన్ = ప్రాణాన్, రాతి = దదాతీతి అసురः = పరమాత్మ. అసువులను (ప్రాణములను) ఒసఁగువాఁడు పరమాత్మ యని వ్యుత్పత్త్యర్థము. ఇది సప్తహోత్ర హృదయ మంత్రమునందలి సప్తదశ ఋక్కు.

28. మంత్రము. పతఙ్గో వాచం మనసా బిభర్తి । తాం గన్ధర్వోఽవదద్గర్భే
అన్తః । తాం ద్యోతమానాగ్ం స్వర్యం మనీషామ్ । ఋతస్య పదే
కవయో నిపాన్తి, ఇతి ॥

అర్థము: పతఙ్గః = ఆదిత్యుఁడు, మనసా = స్వీయ మనస్సుచే, వాచమ్ = ప్రాణులయొక్క వాక్కును, బిభర్తి = ధరించుచున్నాఁడు. (అంతర్యామి రూపమున వాక్కును ప్రేరణ చేయుచున్నాఁడని యర్థము). తామ్ = ఆ ఆదిత్య ప్రేరితమైన వాక్కును, గర్భే అన్తః = శరీర మధ్యమందు, గన్ధర్వః = గంధర్వ నామక వాయువు, అవదత్ = ఉచ్చరింపఁజేయు చున్నాఁడు. ('వద' ధాతువునకు వర్తమానార్థమున లఙ్ ప్రయోగము ఛాందసము). తామ్ = ఆ (వాయువుచే ఉచ్చరింపఁజేయఁబడిన), ద్యోతమానామ్ = ప్రకాశించుచున్నదియు, స్వర్యమ్ = స్వర్గమునకు హేతు భూతమును, మనీషామ్ = ఆహ్లాదకరియునగు వాక్కును, కవయః = శాస్త్రాభిజ్ఞులు, ఋతస్య = సత్యమైన వర(బ్రహ్మముయొక్క, పదే = స్థానమునందు, నిపాన్తి = దృఢముగ పాలించుచున్నారు.

తాత్పర్యము: ఆదిత్యుఁడు తన మనస్సుచే ప్రాణుల వాక్కును ధరించుచున్నాఁడు. అంతర్యామి రూపమున వాక్కును ప్రేరణ చేయుచున్నాఁడని యర్థము. ఈ విషయమునే పౌరాణికులు 'యోఽన్తః ప్రవిశ్య మమ వాచ మిమాం ప్రసుప్తాం సంజీవయత్యఖిల శక్తిధరః స్వధామ్నా" అని చెప్పుచున్నారు. ఆ ఆదిత్య ప్రేరితమైన వాక్కును శరీర మధ్యమందు గంధర్వ నామక వాయువు ఉచ్చరింపఁజేయుచున్నాఁడు. వాయువు తాల్వాది స్థాన నంయుక్తమై వాక్కు మచ్చరింపఁజేయును కదా! ఆ వాయువుచే ఉచ్చరింపఁజేయఁబడిన వాక్కు ప్రకాశమానము. స్వర్గమునకు హేతు భూతము. అహ్లాదకరి. అటువంటి వాక్కును శాస్త్రాభిజ్ఞులు సత్యమైన పర(బ్రహ్మముయొక్క స్థానమునందు దృఢముగ పాలించుచున్నారు. పర(బ్రహ్మ విషయములైన వేద వాక్యములను సర్వదా పఠించుచుందురని యర్థము. ఇది యంతయు ప్రేరకుఁడైన ఆదిత్యునియొక్క మాహాత్మ్యము. గంధాన్ వహతీతి గంధర్వః = 'వాసనలను వహించునది' అను వ్యుత్పత్తిచే గంధర్వ శబ్దము వాక్కునకు వాచకమగుచున్నది. ఇది సప్తహోతృ హృదయ మంత్రమునందలి అష్టాదశ ఋక్కు.

29. మంత్రము. యే గ్రామ్యాః పశవో విశ్వరూపాః । విరూపాః సన్తో బహ్వీర్
ఏకరూపాః । అగ్నిస్తాగ్ం అగ్రే ప్రముమోక్తు దేవః (౨౦) । ప్రజాపతిః
ప్రజయా సంవిదానః, ఇతి ॥

అర్థము: యే పశవః = ఏ గవాశ్వాది పశువులు, విశ్వరూపాః = జాతిభేదముచే బహువిధములును, విరూపాః = వర్ణాది భేదముచే వివిధాకారములునై, బహుధా సన్తః (అపి) = అనేక విధములుగా కనఁబడుచున్నవైనను, ఏకరూపాః = పశుత్వాకారముచే ఏకరూపములే. తాన్ = ఆ పశువులను, అగ్నిః దేవః = అగ్ని రూపుఁడైన సప్తహోతృ దేవుఁడు, అగ్రే = ప్రథమమున, ప్రముమోక్తు = ఆ యా స్థానమునుండి విడిపించుఁగాక. (విడిపించి మా కొసఁగుఁగాక అని యర్థము). ప్రజాపతిః = ప్రజాపతి, ప్రజయా సంవిదానః = స్వకీయ ప్రజతో ఐకమత్యము నొందినవాఁడై, (అస్మభ్యమ్ = మాకొఱకు, పశూన్ = పశువులను, దదాతు = ఇచ్చుఁగాక).

తాత్పర్యము: గ్రామునందు ఉండునటువంటి గవాశ్వాది పశువులు జాతి భేదముచే బహువిధములుగాను, వర్ణాది భేదముచే వివిధాకారములుగాను, అనేకవిధములుగా కనఁబడుచున్నను, పశుత్వాకారముచే ఏకరూపములే. ఆ సర్వ పశువులను అగ్ని రూపుఁడైన సప్తహోతృ దేవుఁడు ప్రథమమున ఆ యా స్థానమునుండి విడిపించి మా కొసఁగుఁగాక. ప్రజాపతి స్వీయ ప్రజతో ఐకమత్యము నొందినవాఁడై మాకు పశువుల నిచ్చుఁగాక. ఇది సప్తహోతృ హృదయ మంత్రమునందలి ఏకోనవింశ ఋక్కు.

30. మంత్రము. వీతగ్ం స్తుకే స్తుకే । యువ మస్మాస్ను నియచ్ఛతమ్ ।
ప్ర ప్ర యజ్ఞపతిం తిర, ఇతి ॥

అర్థము: (హే అగ్ని ప్రజాపతీ! = ఓ అగ్ని ప్రజాపతులారా!), యువమ్ = మీరు ఉభయులు, స్తుకే స్తుకే = ఆ యా గవాద్యపత్యమునందు, వీతమ్ = ఉత్పత్తిని, అస్మాసు = మాయందు, నియచ్ఛతమ్ = నియమముగ సంపాదించుఁడు. యజ్ఞపతిమ్ = యజమానుని, ప్ర ప్రతిర = అత్యంతము ప్రకర్షముగ వృద్ధి నొందించుఁడు.

తాత్పర్యము: ఓ అగ్ని ప్రజాపతులారా! మీ రుభయులు మాకై గవాద్యపత్యమునందు ఉత్పత్తిని సంపాదించుఁడు (కలుగఁ జేయుఁడు). యజమానుని అత్యంత ప్రకర్షముగ వృద్ధి నొందించుఁడు. ఇది సప్తహోతృ మంత్రమునందలి వింశ ఋక్కు.

31. మంత్రము. యే గ్రామ్యాః పశవో విశ్వరూపాః । విరూపాః సన్తో బహ్వీర్ఏకరూపాః ।
తేషాగ్ం సప్తానామిహ రన్తిరస్తు । రాయస్పోషాయ సుప్రజాస్త్వాయ సువీర్యాయ, ఇతి ॥

అర్థము: యే, గ్రామ్యాః పశవః, విశ్వరూపాః, విరూపాః, బహుధా సన్తః (అపి), ఏకరూపాః. (29 వ మంత్రమున వీని యర్థ తాత్పర్యములు వ్రాయఁబడినవి). తేషాం సప్తానామ్ = సప్త సంఖ్యాకములైన ఆ పశువులకు, ఇహ = మా గృహమునందు, రన్తిః = క్రీడ (విహారము), అస్తు = ఉండుఁగాక. సః = ఆ విహారము, రాయస్పోషాయ = ధనపుష్టి కొఱకును, సుప్రజాస్త్వాయ = మంచి సంతానము కొఱకు, సువీర్యాయ = మంచి సామర్థ్యము కొఱకును, (సంపద్యతే = సంపన్నమగుచున్నది.)

తాత్పర్యము: గోశ్వాజావి పురుష గర్దభోష్ట్ర భేదములచే గ్రామ్య పశువులు సప్త సంఖ్యాకములుగనున్నవి. ఆ సప్త సంఖ్యాక గ్రామ్య పశువులు మా గృహమునందు విహరించుఁగాక. ఆ గ్రామ్య పశువులు మా గృహమునందు విహరించు

టవలన ధనపుష్టి, శోభనాపత్యము, మంచి వీర్యము సంపన్నములగును. ఇది సప్తహోతృ హృదయ మంత్రమునందలి ఏకవింశ ఋక్కు.

32. మంత్రము. యే ఆరణ్యాः పశవో విశ్వరూపాः । విరూపాः సప్తో బహుధైక రూపాः । వాయు స్తాగ్ం అగ్రే ప్రముమోక్తు దేవः । ప్రజాపతిः ప్రజయా సంవిదానः, ఇతి ॥

అర్థము: యే = ఏ, ఆరణ్యాः పశవः = అరణ్యమునందు ఉండునట్టి శ్వాపదాది పశువులు, విశ్వరూపాः, విరూపాः, బహుధా సప్తః (అపి), ఏకరూపాः, తాన్, వాయుः దేవः = వాయు రూప సప్తహోతృ దేవుఁడు, అగ్రే, ప్రముమోక్తు, ప్రజాపతిः, ప్రజయా, సంవిదానः, (అస్మభ్యమ్, పశూన్, దదాతు).

తాత్పర్యము: ప్రతిపదార్థ తాత్పర్యములకు 29వ మంత్ర వ్యాఖ్యానమును చూడుఁడు. ఇది సప్తహోతృ హృదయ మంత్రమునందలి ద్వావింశ ఋక్కు.

33. మంత్రము. ఇడాయై సృప్తం ఘృతవచ్చరాచరమ్ । దేవా అన్వవిన్ద న్గుహాహితమ్, ఇతి ॥

అర్థము: ఇడాయై = గో సంపాదనమునకై, సృప్తమ్ = ప్రాప్తమైనదియు, ఘృతవత్ = ఘృతయుక్తమునగు, చరాచరమ్ = స్థావర జంగమ రూప జగత్తును, (అనుగ్రహీతుమ్ = అనుగ్రహించుటకై), గుహాహితమ్ = బుద్ధియందు ఉన్నటువంటి సప్తహోతృ దేవుని, దేవాः = దేవతలు, అన్వవిన్దన్ = అన్వేషించి పొందిరి.

తాత్పర్యము: గో సంపాదనార్థము ప్రాప్తమైన ఘృతాకార స్థావర జంగమ జగత్తును అనుగ్రహించుటకై ప్రాణుల బుద్ధియందు ఉన్నటువంటి సప్తహోతృ దేవుని దేవతలు అన్వేషించి పొందిరి. ఇది సప్తహోతృ హృదయ మంత్రమునందలి త్రయోవింశ ఋక్కు.

34. మంత్రము. యే ఆరణ్యాः పశవో విశ్వరూపాः । విరూపాः సప్తో బహుధైక రూపాः । తేషాగ్ం సప్తానామిహ రన్తిరస్తు । రాయస్పోషాయ సుప్రజాస్త్వాయ సువీర్యాయ (౦౨), ఇతి ॥

ఆత్మా జనానాం వికుర్వన్తం విపశ్చిం ప్రజానాం వసుధానీం

విరాజం చరన్తం గోపతీం మే నియచ్ఛత్వేకచక్రం వ్యోమన్నాయయా

దేవ ఏకరూపా అష్టౌ చ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే తృతీయ ప్రపాఠకే ఏకాదశోఽనువాకः ॥ ౧౧ ॥

అర్థతాత్పర్యములు: ద్విఖుర శ్వాపద పక్షి సరీసృప హస్తి మర్కట నాదేయములనెడి పశువులు సప్త సంఖ్యాకములు. ఇవి అరణ్యమునందు ఉండునట్టివి కనుక అరణ్యము లనఁబడుచున్నవి. అర్థ తాత్పర్యములకు 31 వ మంత్ర వ్యాఖ్యానమును చూడుఁడు. ఇది సప్తహోతృ హృదయ మంత్రమునందలి చతుర్వింశ ఋక్కు.

ఏకాదశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే తృతీయ ప్రపాఠకే ద్వాదశోఽనువాకః ।

1. మంత్రము. సహస్రశీర్షా పురుషః । సహస్రాక్షః సహస్రపాత్ ।

స భూమిం విశ్వతో వృత్వా । అత్యతిష్ఠ ద్దశాఙ్గులమ్, ఇతి ॥

అవతారిక: ఈ ఏకాదశానువాకములచే చాతుర్హోత్రీయ చయన మంత్రము లభిహితములైనవి. అనంతరము నారాయణ నామముచేతను, పురుష సూక్త నామముచేతను వ్యవహరింపఁబడుచున్న అనువాకము చెప్పఁబడుచున్నది. ఈ అనువాకమునకు వినియోగమును మహాగ్నియందు ఆపస్తంబ మహర్షులు ఈ విధముగ చెప్పినారు. "పురస్తాత్పతీచీం పురుషాకృతిం చినోతి పురుషశిరోకస్యాః శిరో భవతి, సహస్రశీర్షా పురుష ఇత్యుపహితాం పురుషేణ నారాయణేన యజమాన ఉపతిష్ఠతే" 'తూర్పునుండి పశ్చిమము వఱకు పురుషాకృతి గల అగ్నిని చయనము చేయవలయును. ఈ చితికి పురుష శిరస్సు శిరస్సు అగును. చయన కర్తయైన యజమానుఁడు "సహస్రశీర్షా పురుషః" ఇత్యాది మంత్రములతో ఉపస్థానము (ప్రార్థన) చేయవలెను. బ్రహ్మమేధమునందు కూడ ప్రేత దాహోపస్థానమునందు వినియోగమును భరద్వాజ మహర్షులు ఈ విధముగ చెప్పియుండిరి. "నారాయణాభ్యా ముపస్థానమ్" = 'నారాయణ సంజ్ఞకములైన ఈ ద్వాదశ త్రయోదశానువాకములచే ఉపస్థానము చేయవలెను'. నారాయణ నామకుఁడైన ఒక మహర్షిచే దర్భలు లగుటచేతను, జగత్కారణుఁడైన నారాయణాఖ్య పురుషుఁడు ప్రతిపాదింపఁబడుట చేతను ఈ రెండు అనువాకములకు నారాయణ నామము ఏర్పడినది. వానిలో ద్వాదశానువాకమునందలి ప్రథమ ఋక్కు ఇది.

అర్థము: సహస్ర శీర్షా = అనంత శిరస్సులతో కూడినవాఁడును, సహస్రాక్షః = అనంత నేత్రములతో కూడిన వాఁడును, సహస్రపాత్ = అనంత పాదయుక్తుఁడునగు, సః పురుషః = ఆ నారాయణాఖ్య పురుషుఁడు, భూమిమ్ = బ్రహ్మాండ గోళక రూపమైన భూమిని, విశ్వతః = అంతటను, వృత్వా = పరివేష్టించి, దశాఙ్గులమ్ = దశాంగుళ పరిమిత దేశమును, అత్యతిష్ఠత్ = అతిక్రమించి ఉండెను.

తాత్పర్యము: సర్వప్రాణి సమష్టి రూపుఁడును, బ్రహ్మాండదేహుఁడునగు విరాట్పురుషుఁడు సర్వప్రాణుల శిరస్సులు తన దేహమునందు అంతర్భూతము లగుటచే అనంత శిరోయుక్తుఁ డగుచున్నాఁడు. ఇచట సహస్ర శబ్దము అనంతార్థోప లక్షకము. కనుకనే అతఁడు అనంతాక్షుఁడు, అనంతపాదుఁడు నగుచున్నాఁడు. అటువంటి విరాట్పురుషుఁడు బ్రహ్మాండ గోళక రూప భూమిని అంతటను పరివేష్టించి దశాంగుళ పరిమిత దేశము నతిక్రమించి యుండెను. దశాంగుళ పదము ఉపలక్షణము. అనఁగా- బ్రహ్మాండమునకు బహిర్భాగమునఁ గూడ అంతటను వ్యాపించియుండెనని యర్థము. ఈ అనువాకమునకు సర్వమునకు వినియోగము అవతారికయందు చెప్పఁబడినది.

2. మంత్రము. పురుష ఏవేదగ్ం సర్వమ్ । యద్భూతం యచ్చ భవ్యమ్ ।

ఉతామృతత్వస్యేశానః । యదన్నేనాతిరోహతి, ఇతి ॥

అర్థము: యత్ భూతమ్ = ఏది అతీత జగత్తో, యత్ భవ్యమ్ = ఏది భవిష్యజ్జగత్తో, యత్ ఇదమ్ = ఏది ఈ వర్తమాన జగతో, తత్ సర్వమ్ = అది యంతయు, పురుషః ఏవ = విరాట్పురుషుఁడే. ఉత = మఱియు అమృతత్వస్య = దేవత్వమునకు, అయమ్ = ఈ విరాట్పురుషుఁడు, ఈశానః = స్వామి. యత్ = ఏ కారణమువలన, అన్నేన = ప్రాణులకు భోగ్యమైన అన్నముచే, అతిరోహతి = తన కారణావస్థ నతిక్రమించి కనఁబడుచున్న జగదవస్థను పొందుచున్నాఁడో.

తాత్పర్యము: అతీతము, ఆగామి, వర్తమానమునైన జగత్తు విరాట్పురుషుఁడే. ఈ కల్పమునందు ఉంటున్న ప్రాణుల దేహము లన్నియు విరాట్పురుషుని దేహావయవములైన విధముగానే, భూత భవిష్యత్కల్పము లందలి ప్రాణుల దేహము లన్నియుఁ గూడ విరాట్పురుషుని దేహావయవములే. మఱియు దేవత్వమునకు ఈ విరాట్పురుషుఁడు స్వామి. నిమిత్త భూతమైన ప్రాణుల భోగ్యాన్నముచే తన జగత్కారణావస్థ నతిక్రమించి ఈ కనఁబడుచున్న జగదవస్థను పొందుచున్నాఁడు కనుక, ప్రాణుల కర్మఫల భోగమునకై జగదవస్థను స్వీకరించుటవలన ఇది ఆ విరాట్పురుషునకు వస్తుతత్త్వము కాదని యర్థము. ఇది ద్వితీయ ఋక్కు.

3. మంత్రము. ఏతావానస్య మహిమా । అతో జ్యాయాగ్ంశ్చ పూరుషః (ఁ) ।

పాదోకస్య విశ్వా భూతాని । త్రిపాదస్యామృతం దివి, ఇతి ॥

అర్థము: ఏతావాన్ = అతీతానాగత వర్తమాన రూపమైన ఈ మాత్రము జగత్తంతయు, అస్య = ఈ విరాట్పురుషుని యొక్క, మహిమా = స్వకీయ సామర్థ్య విశేషము. పూరుషశ్చ = వాస్తవ పురుషుఁడైనచో, అతః = ఈ మహిమకంటె జ్యాయాన్ = అతిశయముగ అధికుఁడు. (ఇదియే సృష్టికరించఁబడుచున్నది). విశ్వా(ని) భూతాని=కాలత్రయ వర్తులైన ప్రాణిజాతములు, అస్య = ఈ విరాట్పురుషుని యొక్క, పాదఃచతుర్థాంశము. అస్య = ఈ పురుషునియొక్క, త్రిపాత్ = అవశిష్టమైన అంశత్రయ రూప స్వరూపము, అమృతమ్ = వినాశ రహిత మగుచు, దివి = ద్యోతనాత్మకమైన స్వ ప్రకాశరూపమునందు, (అవతిష్ఠతే = ఉంటున్నది).

తాత్పర్యము: అతీతానాగత వర్తమాన రూపమైన ఈ మాత్రము జగత్తంతయు ఈ విరాట్పురుషుని యొక్క స్వకీయ సామర్థ్య విశేషమే కాని, వాస్తవ స్వరూపము కాదు. వాస్తవ పురుషుఁడైనచో ఈ మహిమకంటె అత్యంతాధికుఁడు. ఎట్లనఁగా- కాలత్రయమునందుఁ గల ప్రాణి జాతములు ఈ విరాట్పురుషునియొక్క చతుర్థాంశము. ఇతని యొక్క అవశిష్టమైన అంశత్రయ రూప స్వరూపము వినాశము లేనిదగుచు ద్యోతనాత్మకమైన స్వప్రకాశ రూపమునందు ఉంటున్నది. "సత్యం జ్ఞాన మనన్తం బ్రహ్మ" అని ఆమ్నాతమైన పరబ్రహ్మమునకు ఇయత్త (పరిమితి) లేవందువలన అంశ చతుష్టయమును నిరూపించుట శక్యము కాదు కాని, ఈ జగత్తు

బ్రహ్మ స్వరూపాపేక్షచే అత్యల్పమని వివక్ష చేసి పాదత్వోపన్యాసము చేయఁబడినది. (ఈ జగత్తంతయు చతుర్థాంశమని చెప్పఁబడినది.). ఇది తృతీయ ఋక్కు.

4. మంత్రము. త్రిపాదూర్ధ్వ ఉదైత్పురుషః । పాదోఽస్యేహాఽభవాత్పునః ।

తతో విష్వఙ్వ్యక్రామత్ । సాశనానశనే అభి, ఇతి ॥

అర్థము: త్రిపాత్ పురుషః = సంసార స్పర్శ రహిత బ్రహ్మ స్వరూపుఁడైన పురుషుఁడు (అంశత్రయ రూప పురుషుఁడు), ఊర్ధ్వ ఉదైత్ = ఈ అజ్ఞాన కార్యమైన సంసారము కంటె బహిర్భూతుఁ డగుచు ఇచటఁ గల గుణదోషములచే స్పృశించఁబడనివాఁడై ఉత్కర్షముగ మండెను. అస్య = ఈ విరాట్పురుషుని యొక్క, పాదః = లేశము (చతుర్థాంశము), ఇహ = మాయయందు, పునః ఆభవా(వ)త్ = సృష్టి సంహారములచే మాటి మాటికి వచ్చుచున్నది. తతః = అనంతరము, విష్వఙ్ = దేవ తిర్యగాది రూపమున వివిధమగుచు, సాశనానశనే అభి = చేతనాచేతన రూపములుగా, వ్యక్రామత్ = వ్యాపించెను.

తాత్పర్యము: సంసార స్పర్శ రహిత బ్రహ్మ స్వరూపుఁడైన (అంశత్రయ) పురుషుఁడు అజ్ఞాన కార్యమైన సంసారముకంటె బహిర్భూతుఁడగుచు ఇచటఁగల గుణ దోషములచే స్పృశించఁబడనివాఁడై ఉత్కర్షముగ నుండెను. ఆ పరుషుని యొక్క చతుర్థాంశము (లేశము) మాయయందు సృష్టి సంహారములచే మాటి మాటికి వచ్చుచున్నది. ఈ సర్వజగత్తు పరమాత్మాంశమే "విష్టభ్యాహ మిదం కృత్స్న మేకాంశేన స్థితో జగత్" అని భగవంతునిచే చెప్పఁబడినది. మాయయందు వచ్చి యనంతరము దేవ తిర్యగాది రూపమున చేతనాచేతనముల నభిలక్షించి వ్యాపించెను. సాశనమ్ = భోజనాది వ్యవహారముతో కూడిన చేతనమైన ప్రాణిజాతము. అనశనమ్ = భోజనాది వ్యవహార రహితమైన అచేతనమైన గిరి నద్యాదికము. ఇది చతుర్థ ఋక్కు.

5. మంత్రము. తస్మాద్విరా డజాయత । విరాజో అధి పూరుషః ।

స జాతో అత్యరిచ్యత । పశ్చాద్భూమిమథో పురః (ఽ), ఇతి ॥

అర్థము: తస్మాత్ = ఆదిపురుషుని నుండి, విరాట్ = బ్రహ్మాండ దేహము, అజాయత = పుట్టెను. విరాజః అధి = విరాడ్దేహము యొక్క ఉపరి భాగమున, పూ (పు)రుషః = తద్దేహాభిమానియైన పురుషుఁడు, అజాయత = పుట్టెను. జాతః సః = పుట్టిన ఆ పురుషుఁడు, అత్యరిచ్యత = విరాడ్వ్యతిరిక్త దేవ తిర్యఙ్మనుష్యాది రూపుఁ డాయెను. పశ్చాత్ = దేవాది జీవభావానంతరము, భూమిమ్ = భూమిని, అథో = తదనంతరము, పురః = జీవుల శరీరములను, (ససర్జ = సృజించెను). పూర్యన్తే సప్తభిః ధాతుభిరితి పురః = శరీరాణి. సప్త ధాతువులచే పూరించఁబడునవి శరీరములని వ్యుత్పత్త్యర్థము.

తాత్పర్యము: పూర్వ మంత్రమున "విష్వఙ్వ్యక్రామత్" అని చెప్పఁబడిన విషయము ఇచట విస్తరించఁబడినది:- ఆదిపురుషుని నుండి విరాట్టని వ్యవహరించఁబడుచున్న బ్రహ్మాండ దేహము ఉత్పన్నమైనది. వివిధం రాజన్తే వస్తూని

అత్రేతి విరాట్. ఈ బ్రహ్మాండ దేహమునందు వస్తువులు వివిధముగ ప్రకాశించుచున్నవని విరాట్శబ్ద వ్యుత్పత్త్యర్థము. విరాడ్దేహము యొక్క ఉపరిభాగమునందు ఉన్నటువంటి దేహమునే అధికరణముగాఁ జేసికొని తద్దేహాభిమానియైన ఒకానొక పురుషుఁడు పుట్టెను. సర్వ వేదాంత వేద్యుఁడైన పరమాత్మయే తన మాయచే విరాడ్దేహమైన బ్రహ్మాండమును సృజించి దానియందు జీవ రూపమున ప్రవేశించి బ్రహ్మాండాభిమానియు, దేవతాత్మయునైన జీవాత్మగా ఆయెను. ఈ ఆథర్వణికులు ఉత్తరతాపనీయోపనిషత్తునందు "స వా ఏష భూతానీన్ద్రియాణి విరాజం దేవతా కోశాంశ్చ సృష్ట్వా ప్రవిశ్యామూఢో మూఢ ఇవ వ్యవహారన్నాస్తే మాయయైవ" అని స్మరించుచున్నారు. పుట్టిన ఆ విరాట్పురుషుఁడు విరాడ్వ్యతిరిక్త దేవ ఆర్య మ్లేచ్ఛ మనుష్య రూపుఁడాయెను. దేవాది జీవభావమునకు పిమ్మట భూమిని సృజించి, తదనంతరము జీవులయొక్క శరీరములను సృజించెను. ఇది పంచమ ఋక్కు.

6. మంత్రము. యత్పురుషేణ హవిషా । దేవా యజ్ఞమతన్వత ।

వసన్తో అస్యాసీదాజ్యమ్ । గ్రీష్మ ఇధ్మః శరద్ధవిః, ఇతి ॥

అర్థము: దేవాః = దేవతలు, పురుషేణ హవిషా = పురుష రూపమైన హవిస్సుచే, యత్ = ఎప్పుడు, యజ్ఞమ్ = మానస యజ్ఞమును, అతన్వత = అనుష్ఠించిరో, (తదానీమే = అప్పుడు), అస్య = ఈ యజ్ఞమునకు, వసన్తః = వసర్తువు, ఆజ్యమ్ = ఆజ్యముగా, ఆసీత్ = ఆయెను. (ఏవమే = ఈ విధముగా,) గ్రీష్మః = గ్రీష్మముగ, ఇధ్మః = ఇధ్మము (సమిధ)గా, ఆసీత్. శరత్ = శరదృతువు, హవిః = హవిస్సామాన్య రూపముగ, ఆసీత్. వసంతర్తువును ఆజ్యముగాను, గ్రీష్మర్తువును ఇధ్మముగాను, శరత్తును హవిస్సామాన్యముగాను దేవతలు సంకల్పించిరని యర్థము.

తాత్పర్యము: పూర్వోక్త క్రమమున దేవ శరీరములు ఉత్పన్నములు కాఁగానే ఆ దేవతలు అనంతర సృష్టి నిమిత్తము ఆ సృష్టికి సాధనముగ ఒకానొక యజ్ఞము ననుష్ఠించిరి. అప్పటికి బాహ్య ద్రవ్యము కలుగకుండుటచే మఱియొక హవిస్సు లేనందువలన పురుష స్వరూపమునే మనస్సుచే హవిస్సుగా సంకల్పించి ఆ పురుషాఖ్యమైన హవిస్సుచే మానస యజ్ఞమును చేసినప్పుడు ఆ యజ్ఞమునకు వసంతర్తువు ఆజ్యముగా అయినది. అనఁగా వారు ఆ వసంతర్తువునే ఆజ్యమునుగా సంకల్పించిరి. ఈ విధముగనే గ్రీష్మర్తువును ఇధ్మముగాను, శరదృతువును హవిస్సామాన్యముగాను సంకల్పించిరి. ప్రథమమున పురుషుని హవిస్సామాన్య రూపముగాను, వసంతాదులను ఆజ్యాది విశేష హవిరూపములుగాను సంకల్పించిరని గ్రహింపఁదగినది. ఇది షష్ఠ ఋక్కు.

7. మంత్రము. సప్తాస్యాసన్పరిధయః । త్రిఃసప్త సమిధః కృతాః ।

దేవా యద్యజ్ఞం తన్వానాః । అబధ్నన్పురుషం పశుమ్, ఇతి ॥

అర్థము: అస్య = ఈ సాంకల్పిక యజ్ఞమునకు, సప్త = సప్త సంఖ్యాకములైన గాయత్ర్యాది ఛందస్సులు, పరిధయః = పరిధులుగా, ఆసన్ = అయినవి. (తథా = ఆ విధముగ,) సమిధః = సమిధలు, త్రిఃసప్త = త్రిగుణీకృత

సప్త సంఖ్యాకములు (ఏకవింశతి) కృతాః = చేయఁబడినవి. యత్ = ఏ వైరాజ పురుషుఁడు, (అప్తి = కలఁడో, తమ్ = ఆ పురుషుని), దేవాః = ప్రజాపతి ప్రాణేంద్రియ రూప దేవతలు, యజ్ఞమ్ = మానస యజ్ఞమును, తన్వానాః = చేయుచున్నవారై, పురుషమ్ = విరాట్పురుషునే, పశుమ్ = పశువుగా, అబధ్నన్ = భావించిరి.

తాత్పర్యము: సంకల్ప రూపమైన ఈ యజ్ఞమునకు గాయత్ర్యాది సప్త ఛ్ఛందస్సులు పరిధులుగా అయినవి. అనఁగా-ఐష్టికమైన ఆహవనీయమునకు మూఁడు పరిధులు. ఉత్తర వేదికి సంబంధించిన పరిధులు మూఁడు. ఆదిత్యుఁడు సప్తమ పరిధి ప్రతినిధి రూపుఁడు. కనుకనే "న పురస్తా త్పరిదధాత్యాదిత్యో హ్యేవోద్య న్పురస్తా ద్రక్షాగ్ం స్యపహన్తి" అని శ్రుతి చెప్పుచున్నది. ఆ ఆదిత్య సహిత సప్త పరిధులే ఇచట సప్త ఛ్ఛందో రూపులు. ఆ విధముగ సమిధలు త్రిగుణీకృత సప్తసంఖ్యాకములు ఏకవింశతిగా చేయఁబడినవి. "ద్వాదశ మాసాఃపఞ్చర్తవ ఇమే లోకా అసావాదిత్య ఏకవిగ్ంశః" = 'పండ్రెండు మాసములు, అయిదు ఋతువులు, (హేమంత శిశిరములు ఒకటియని వేదమునందు చెప్పఁబడినది). మూఁడు లోకములు, ఈ కనఁబడుచున్న ఆదిత్యుఁడు' అని శ్రుతములైన పదార్థములు ఏకవింశతి దారుయుక్తేధ్మములుగా భావించఁబడినవి. ప్రజాపతి యొక్క ప్రాణేంద్రియ రూపులైన దేవతలు మానస యజ్ఞమును చేయుచున్నవారై విరాట్పురుషునే పశువునుగా భావించిరి. ఈ అభిప్రాయముతోనే "పురుషేణ హవిషా" అని షష్ఠ ఋక్కునందు చెప్పఁబడినది. ఇది సప్తమ ఋక్కు.

8. మంత్రము. తం యజ్ఞం బర్హిషి ప్రౌక్షన్ పురుషం జాతమగ్రతః (౩)।
తేన దేవా అయజన్త సాధ్యా ఋషయశ్చ యే, ఇతి ॥

అర్థము: యజ్ఞమ్ = యజ్ఞమునకు సాధన భూతుఁడును, అగ్రతః = సర్వసృష్టికి పూర్వము, పురుషం జాతమ్ = పురుషునిగా పుట్టినవాఁడునగు, తమ్ = పశుత్వ భావనచే యూపమునందు బద్ధుఁడైన ఆ విరాట్పురుషుని, బర్హిషి = మానస యజ్ఞమునందు, ప్రౌక్షన్ = ప్రోక్షించిరి. సాధ్యాః = సృష్టి సాధన యోగ్యులైన, దేవాః = ప్రజాపతి ప్రాణ రూపులైన దేవతలును, ఋషయశ్చ = మంత్రద్రష్టలును, యే = ఏవరు, (సన్తి = కలరో, తే సర్వేఽపి = వా రందఱును), తేన అయజన్త = ఆ పురుష రూప పశువుచే మానస యజ్ఞమును నిష్పన్నము చేసిరి.

తాత్పర్యము: "తస్మాద్విరాడజాయత" అని చెప్పఁబడిన విధముగ నర్వ సృష్టికి పూర్వము పురుషుఁడుగా ఉత్పన్నుఁడును, యజ్ఞ సాధన భూతుఁడును, పశుత్వ భావనచే యూపమునందు బద్ధుఁడునైన ఆ విరాట్పురుషుని మానస యజ్ఞమునందు ప్రోక్షించిరి. సృష్టి సాధన యోగ్యులైన ప్రజాపతి ప్రాణేంద్రియ రూప దేవతలు, మంత్ర ద్రష్టలును ఎవరు కలరో, వారందఱు పురుష రూప పశువుచే మానస యజ్ఞమును నిష్పన్నము చేసిరి. ఇది అష్టమ ఋక్కు.

9. మంత్రము. తస్మాద్యజ్ఞా త్సర్వహుతః। సంభృతం పృషదాజ్యమ్।
పశూగ్ం స్తాగ్ంశ్చక్రే వాయవ్యాన్। ఆరణ్యా గ్రామ్యాశ్చ యే, ఇతి ॥

అర్థము: సర్వహుతః=హోమము చేయఁబడిన సర్వాత్మక పురుషుఁడు కల, (పంచమ్యర్థే ప్రథమా. సర్వహుతాదిత్యర్థ). తస్మాత్ యజ్ఞాత్ = ఆ మానస యజ్ఞము వలన పృషదాజ్యమ్ = పృషదాజ్యమనెడి హోమద్రవ్యము (దధి, ఆజ్యము ఇత్యాది భోగ్యజాతము), సంభృతమ్ = సంపాదించఁబడినది. వాయవ్యాన్ = వాయు దేవతాకములును, ఆరణ్యాన్ = ఆరణ్యకములునైన, పశూన్ = పశువులను, యే గ్రామ్యాశ్చ = గ్రామ్యములునైన ఏవి, (సన్తి = కలవో), తాన్ = ఆ పశువులను, చక్రే = ఉత్పాదింపఁజేసెను.

తాత్పర్యము: హోమము చేయఁబడిన సర్వాత్మక పురుషుఁడు గల ఆ మానస యజ్ఞము వలన దధి, ఆజ్యము ఇత్యాది భోగ్యజాతము సంపాదించఁబడినది. సర్వవేదాంత వేద్యుఁడైన పరమాత్మ వాయు దేవతాత్మకములైన ద్విఖురాదులగు ఆరణ్యక పశువులను, గవాశ్వాదులైన గ్రామ్య పశువులను ఉత్పాదింపఁజేసెను. "వాయవస్థేత్యాహ వాయుర్వా అన్తరిక్షస్యాధ్యక్షః। అన్తరిక్ష దేవత్యా ఖలు వై పశవః। వాయవ ఏవైనాన్పరిదదాతి" అను బ్రాహ్మణమునందు పశువులకు అంతరిక్షము ద్వారా వాయు దేవత్యత్వము చెప్పఁబడినది. కనుక పశువులు వాయు దేవతాకములుగా చెప్పఁబడినవి. ఇది నవమ ఋక్కు.

10. మంత్రము. తస్మాద్యజ్ఞా త్సర్వహుతః। ఋచః సామాని జజ్ఞిరే।
ఛన్దాగ్ంసి జజ్ఞిరే తస్మాత్। యజుస్తస్మాదజాయత (౪), ఇతి ॥

అర్థము: సర్వహుతః = హోమము చేయఁబడిన సర్వాత్మక పురుషుఁడు కల, తస్మాత్ యజ్ఞాత్ = ఆ మానస యజ్ఞమునుండి, ఋచః = ఋక్కులు, సామాని = సామములు, జజ్ఞిరే = పుట్టినవి. తస్మాత్ = ఆ మానస యజ్ఞమునుండి, ఛన్దాంసి = గాయత్ర్యాది ఛందస్సులు, జజ్ఞిరే = పుట్టినవి. తస్మాత్ = ఆ మానస యజ్ఞమునుండి, యజుః = యజుస్సు, అజాయత = పుట్టెను.

తాత్పర్యము: సర్వాత్మక పురుషుఁడు హవిస్సుగాఁగల ఆ మానస యజ్ఞమునుండి ఋగ్యజుస్సామ వేదములు, గాయత్ర్యాది ఛ్ఛందస్సులును పుట్టినవి. ఇది దశమ ఋక్కు.

11. మంత్రము. తస్మా దశ్వా అజాయన్త। యే కే చోభయాదతః।
గావో హ జజ్ఞిరే తస్మాత్। తస్మాజ్జాతా అజావయః, ఇతి ॥

అర్థము: తస్మాత్ = ఆ మానస యజ్ఞమునుండి, అశ్వాః = గుఱ్ఱములు చ = మఱియు, యే కే ఉభయాదతః = అశ్వ వ్యతిరిక్తములును, ఊర్ధ్వాధో భాగముల రెండింటియందును దంతములు కలవియునగు ఏ అశ్వతరములు

(కంచరగాడిదలు) ఏవి కలవో, (తే హ = అవియు), అజాయన్త = పుట్టినవి. తస్మాత్, గావః = గోవులు, జజ్ఞిరే = పుట్టినవి. తస్మాత్, అజావయః = మేఁకలు, గొఱ్ఱెలు, జాతాః = పుట్టినవి.

తాత్పర్యము: పూర్వోక్తమైన మానస యజ్ఞమునుండి అశ్వములు, అశ్వ వ్యతిరిక్తములైన ఊర్ధ్వాధోభాగముల రెండింటి యందుమ దంతములతో కూడియున్న కంచరగాడిదలును, గోవులును, మేఁకలు గొఱ్ఱెలును పుట్టినవి. ఇది ఏకాదశ ఋక్కు.

12. మంత్రము. యత్పురుషం వ్యదధుః । కతిధా వ్యకల్పయన్ ।

ముఖం కిమస్య కౌ బాహూ । కా వూరూ పాదావుచ్యేతే, ఇతి ॥

అర్థము: యత్ = ఎప్పుడు, (దేవాః = ప్రజాపతి యొక్క ప్రాణ రూప దేవతలు ప్రజాపతేః = ప్రజాపతినుండి), పురుషమ్ = విరాడ్రూప పురుషుని, వ్యదధుః = సంకల్పముచే పుట్టించిరో, (తదానీమ్ = అప్పుడు), కతిధా = ఎన్ని ప్రకారములచే, వ్యకల్పయన్? = వివిధముగ కల్పించిరి? అస్య = ఈ ప్రజాపతియొక్క, ముఖమ్ = ముఖము, కిమ్ = ఏది? బాహూ = బాహువులు, కౌ = ఏవి? ఊరూ = తొడలు, పాదౌ = పాదములు, కౌ = ఏవిగా, ఉచ్యేతే = చెప్పఁబడుచున్నవి?

తాత్పర్యము: ప్రశ్నోత్తర రూపమున బ్రాహ్మణాది సృష్టిని చెప్పుటకై ఇచట బ్రహ్మవాదుల ప్రశ్న చెప్పఁబడుచున్నది- ప్రజాపతి యొక్క ప్రాణ రూప దేవతలు ప్రజాపతిమండి విరూడ్రూప పురుషుని సంకల్ప మాత్రముచే పుట్టించిన సమయమున ఎన్ని ప్రకారములచే వివిధముగ కల్పించిరి? ఇది సామాన్య ప్రశ్న. ఈ ప్రజాపతియొక్క ముఖము ఏది? బాహువులు ఏవి? ఊరువులు, పాదములును ఏ విధముగా చెప్పఁబడుచున్నవి? ఇవి విశేష ప్రశ్నలు. ఇది ద్వాదశ ఋక్కు.

13. మంత్రము. బ్రాహ్మణోఽస్య ముఖ మాసీత్ । బాహూ రాజన్యః కృతః (౫) ।

ఊరూ తదస్య యద్వైశ్యః । పద్భ్యాగ్ం శూద్రో అజాయత, ఇతి ॥

అర్థము: బ్రాహ్మణః = బ్రాహ్మణత్వ జాతి విశిష్టుఁడైన పురుషుఁడు, అస్య = ఈ ప్రజాపతియొక్క, ముఖమ్ = ముఖము, ఆసీత్ = ఆయెను. ముఖమునుండి పుట్టెనని యర్థము. రాజన్యః = క్షత్రియ జాతి, బాహూ = బాహువులుగా, కృతః = నిష్పాదితము. బాహువులనుండి నిష్పాదితమని యర్థము. తత్ = అప్పుడు, అస్య = ఈ ప్రజాపతికి, యత్ ఊరూ = ఏవి ఊరువులో, తత్ వైశ్యః = తద్రూపుఁడుగా వైశ్యుఁడు, సంపన్నః = ఏర్పడినవాఁడు. ఊరువులనుండి పుట్టెనవి యర్థము. పద్భ్యామ్ = పాదములనుండి, శూద్రః = శూద్రుఁడు, అజాయత = పుట్టెను.

తాత్పర్యము: పూర్వోక్త ప్రశ్నలకు ఇచట సమాధానము చెప్పఁబడినది. ఈ ప్రజాపతియొక్క ముఖమునుండి బ్రాహ్మణుఁడును, బాహువుల నుండి క్షత్త్రియుఁడును, ఊరువుల నుండి వైశ్యుఁడును, పాదములనుండి

శూద్రుఁడును పుట్టిరి. ముఖాదులనుండి ఈ బ్రాహ్మణాదుల ఉత్పత్తి సప్తమ కాండమునందు "స ముఖత స్త్రివృతం నిరమిమీత" ఇత్యాది మంత్రమునందు స్పష్టముగ ఆమ్నాతమైనది. ఇది త్రయోదశ ఋక్కు.

14. మంత్రము. చన్ద్రమా మనసో జాతః । చక్షోః సూర్యో అజాయత ।

ముఖా దిన్ద్రశ్చాగ్నిశ్చ । ప్రాణా ద్వాయు రజాయత, ఇతి ॥

అర్థము: మనసః = మనస్సునుండి, చన్ద్రమాః = చంద్రుఁడు, జాతః ఆసీత్ = పుట్టినవాఁడాయెను. చక్షోః (చక్షుషః) = చక్షువునుండి, సూర్యః = సూర్యుఁడు అజాయత = పుట్టెను. ముఖాత్ = ముఖమునుండి, ఇన్ద్రశ్చ = ఇంద్రుఁడును, అగ్నిశ్చ = అగ్నియు, అజాయేతామ్ = పుట్టిరి. ప్రాణాత్ = ప్రాణమునుండి, వాయుః = వాయువు, అజాయత = పుట్టెను.

తాత్పర్యము: ప్రజాపతి యొక్క మనస్సునుండి చంద్రుఁడు, చక్షువునుండి సూర్యుఁడును, ముఖమునుండి ఇంద్రాగ్నులును, ప్రాణమునుండి వాయువును పుట్టిరి. దధ్యాజ్యాది ద్రవ్యములును, గవాది పశువులును, ఋగాది వేదములును, బ్రాహ్మణాది మనుష్యులును ఆ ప్రజాపతినుండి పుట్టిన విధముగనే చంద్రాది దేవతలు కూడ ఆ ప్రజాపతి నుండియే పుట్టిరని యర్థము. ఇది చతుర్దశ ఋక్కు.

15. మంత్రము. నాభ్యా ఆసీదన్తరిక్షమ్ । శీర్ష్ణో ద్యౌః సమవర్తత ।

పద్భ్యాం భూమిర్దిశః శ్రోత్రాత్ । తథా లోకాగ్ం అకల్పయన్ (౬), ఇతి ॥

అర్థము: నాభ్యాః = నాభినుండి, అన్తరిక్షమ్ = అంతరిక్షము, ఆసీత్ = ఆయెను. శీర్ష్ణః = తలనుండి, ద్యౌః = దివి, సమవర్తత = ఏర్పడెను. పద్భ్యామ్ = పాదములనుండి, భూమిః = భూమి, సమవర్తత. శ్రోత్రాత్ = చెవినుండి, దిశః = దిక్కులు సమవర్తన్త = ఏర్పడినవి. తథా = ప్రజాపతినుండి దేవాదులు ఉత్పన్నులైన విధముగ, (దేవాః = దేవతలు), లోకాన్ = అంతరిక్షాది లోకములను, అకల్పయమ్ = ప్రజాపతియొక్క నాభ్యాద్యవయవములనుండి, అకల్పయన్ = పుట్టింపఁజేసిరి.

తాత్పర్యము: స్పష్టము. ఇది పంచదశ ఋక్కు.

16. మంత్రము. వేదాహమేతం పురుషం మహాన్తమ్ । ఆదిత్యవర్ణం తమసస్తు పారే ।

సర్వాణి రూపాణి విచిత్య ధీరః । నామాని కృత్వాఽభివదన్యదాస్తే, ఇతి ॥

అర్థము: యత్ (యః) ధీరః = ఏ ధీరుఁడైన పురుషుఁడు, సర్వాణి రూపాణి = దేవ మనుష్యాది శరీరములనన్నింటిని, విచిత్య = నిష్పన్నములుగాఁ జేసి, నామాని = 'ఇతఁడు దేవుఁడు, ఇతఁడు మనుష్యుఁడు, ఇది పశువు' ఇత్యాది నామములను కృత్వా = చేసి, అభివదన్ = ఆ నామములచే అంతటను వ్యవహరించుచు, ఆస్తే =

ఉంటున్నాఁడో, మహాన్తమ్ = సర్వగుణములచే అధికుఁడును, అదిత్య వర్ణమ్ = ఆదిత్యునివలె ప్రకాశమానుఁడునగు, ఏతం పురుషమ్ = ఈ విరాట్పురుషుని, అహమ్ = నేను, వేద = తెలిసికొనుచున్నాను. ధ్యానముచే సర్వదా అనుభవించుచున్నానని యర్థము. సః తు = ఆ పురుషుఁడైనచో తమసః = అజ్ఞానముకంటె, పారే = వెలుపల, వర్తతే = ఉంటున్నాఁడు.

తాత్పర్యము: యథోక్త విరాట్పురుష ధ్యానము ఇచట ప్రతిపాదించఁబడుచున్నది. ఆ ధ్యానమునందు ఒక మంత్రద్రష్ట తన యనుభవమును తెలియఁ జేయుచున్నాఁడు- విరాట్పురుషుఁడు దేవ మనుష్యాది శరీరములను విశేషముగ నిష్పన్నములుఁజేసి 'ఇతఁడు దేవుఁడు, ఇతఁడు మనుష్యుఁడు, ఇది పశువు' ఇత్యాది నామములను చేసి ఆ నామముచే అంతటను వ్యవహరించుచున్నాఁడు. అతఁడు సర్వగుణములచే అధికుఁడు. ఆదిత్యునివలె ప్రకాశమానుఁడు. అట్టి పురుషుని నేను తెలిసికొనుచున్నాను. అనఁగా- ధ్యానముచే పదా అనుభవించుచున్నానని యర్థము. ఆ పురుషుఁడైనచో అజ్ఞానమునకు వెలుపల ఉంటున్నాఁడు. కనుక గురుశాస్త్రోపదేశ రహితులైన మూఢులచే అనుభవించఁబడుట కశక్యుఁడు. ఇది షోడశ ఋక్కు.

17. మంత్రము. ధాతా పురస్తా ద్యముదాజహార। శక్రః ప్రవిద్వా న్ప్రదిశ శ్చతస్రః।

తమేవం విద్వా నమృత ఇహ భవతి। నాన్యః పన్థా అయనాయ విద్యతే, ఇతి॥

అర్థము: ధాతా = ప్రజాపతి, పురస్తాత్ = ప్రథమమున, యమ్ = ఏ విరాట్పురుషుని, ఉదాజహార = ధ్యానించువారి ఉపకారమునకై తెలియఁబఱచెనో, చతసః ప్రదిశః = నాలుగు దిక్కులందు ఉంటున్న సర్వ ప్రాణులను, ప్రవిద్వాన్ = ప్రకర్షముగ తెలిసికొనుచు, శక్రః = ఇంద్రుఁడు, (తదనుగ్రహార్థమ్ = ఆ ప్రజల ననుగ్రహించుటకై), ఉదాజహార = ఆ విరాట్పురుషుని తెలియఁజేసెను. తమ్ = ఆ విరాట్పురుషుని, ఏవమ్ = ఈ చెప్పఁబడినవిధముగ, విద్వాన్ = సాక్షాత్కరించుకొనుచున్న యతఁడు, ఇహ = ఈ జన్మమునందే, అమృతః = మరణ రహితుఁడు, భవతి = అగుచున్నాఁడు. అయనాయ = అమృతత్వ ప్రాప్తికై, అన్యః పన్థాః = యథోక్త విరాట్పురుష సాక్షాత్కారము కంటె ఇతర మార్గము, న విద్యతే = లేదు.

తాత్పర్యము: ప్రజాపతి ధ్యానించువారి ఉపకారమునకై ప్రథమమున విరాట్పురుషుని తెలియఁజేసెను. (ప్రఖ్యాపించెను). నాలుగు దిక్కులందలి సర్వప్రాణులను గ్రహించుటకై ఆ విరాట్పురుషుని వెల్లడించెను. ప్రజాపతియొక్కయు, ఇంద్రుని యొక్కయు ఉపదేశమువలన ఆ విరాట్పురుషుని చెప్పఁబడిన విధముగ సాక్షాత్కరించుకొనిన యతఁడు ఈ జన్మమునందే మరణ రహితుఁడగుచున్నాఁడు. 'నేను విరాట్పురుషుఁడను' అని సాక్షాత్కారము పొందినప్పుడు వర్తమాన దేహమునకు తత్స్వరూపత్వము ఉండకపోవుట వలన ఆ శరీరము మరణించుటచే ఉపాసకుఁడు మరణించుట లేదు. అమృతత్వ ప్రాప్తికై యథోక్త విరాట్పురుష సాక్షాత్కారముకంటె మఱియొక మార్గము లేదు. కర్మ సహస్రములచేతఁ గూడ అమృతత్వమును సంపాదించుటకు సాధ్యము కాదు కదా! కనుకనే "న కర్మణా న ప్రజయా ధనేన" అని శ్రుతి చెప్పినది. ఇది సప్తదశ ఋక్కు.

18. మంత్రము. యజ్ఞేన యజ్ఞ మయజన్త దేవాః। తాని ధర్మాణి ప్రథమా

న్యాసన్। తే హ నాకం మహిమానః సచన్తే। యత్ర పూర్వే సాధ్యాః

సన్తి దేవాః (ఙ), ఇతి॥

పూరుషః పురోఽగ్రతోఽజాయత కుతోఽకల్పయ న్నాసన్వై చ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే తృతీయ ప్రపాఠకే ద్వాదశోఽనువాకః॥ ౧౨॥

అర్థము: దేవాః = ప్రజాపతి ప్రాణ రూప దేవతలు, యజ్ఞేన = యథోక్త మానస సంకల్పముచే, యజ్ఞమ్ = యథోక్త యజ్ఞ స్వరూపుఁడైన ప్రజాపతిని, అయజన్త = పూజించిరి (తస్మాత్ = ఆ పూజనమువలన), తాని = ప్రసిద్ధములైన, ధర్మాణి = జగద్రూప వికారములను ధరించిన, ప్రథమాని = ముఖ్య భూతములు, ఆసన్ = ఏర్పడినవి. యత్ర = ఏ విరాట్ ప్రాప్తి రూపమైన, నాకే = నాకము నందు, (స్వర్గమునందు) పూర్వే = పురాతనులైన, సాధ్యాః = ఉపాస్తి సాధకులైన, దేవాః = దేవతలు, సన్తి = కలరో, తం నాకమ్ = విరాట్ప్రాప్తి రూపమైన స్వర్గమును, తే మహిమానః = తదుపాసకులైన మహాత్ములు, సచన్తే = పొందుచున్నారు.

తాత్పర్యము: ఈ మొత్తము అనువాక తాత్పర్యము సంగ్రహించి యిచట చెప్పఁబడుచున్నది. ప్రజాపతి ప్రాణ రూప దేవతలు యథోక్తమైన మానస సంకల్పముచే యథోక్త యజ్ఞ స్వరూపుఁడైన ప్రజాపతిని పూజించిరి. ఆ పూజనమువలన ప్రసిద్ధములును, జగద్రూప వికారములను ధరించునట్టి ముఖ్య భూతములు ఏర్పడినవి. ఇంతవఱకు సృష్టి ప్రతిపాదకమైన అనువాక భాగార్థము సంగ్రహించఁబడినది. ఇఁక ఉపాసన, తత్ఫల రూపమైన అనువాక భాగార్థము సంగ్రహించి చెప్పఁబడుచున్నది. విరాట్ప్రాప్తి రూపస్వర్గమునందు పురాతనులును, విరాడుపాసన పాధకులునగు దేవతలు ఉంటున్నారు. విరాట్ప్రాప్తి రూపమైన ఆ స్వర్గమును తదుపాసకులైన మహాత్ములు పొందుచున్నారు. ఇది అష్టాదశ ఋక్కు.

ద్వాదశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే తృతీయ ప్రపాఠకే త్రయోదశోఽనువాకః ।

1. మంత్రము. అద్భ్యః సంభూతః పృథివ్యై రసాచ్చ । విశ్వకర్మణ: సమ

వర్తతాధి । తస్య త్వష్టా విదధద్రూపమేతి । తత్పురుషస్య విశ్వ మాజానమగ్రే, ఇతి ॥

అవతారిక: ఇది ఉత్తర నారాయణాఖ్యమైన ఒక అనువాకము. "ఉత్తర నారాయణేనాదిత్య ముపస్థాయ" = 'ఉత్తర నారాయణాఖ్యమైన అనువాకముచే ఆదిత్యుని ఉపస్థానము (ప్రార్థన) చేయవలెనని' ఈ యనువాకము యొక్క వినియోగమును ఆపస్తంబ మహర్షి పితృమేధమువందు చెప్పియున్నారు.

అర్థము: (పురుషః = విరాడ్రూప నారాయణాఖ్య పురుషుఁడు), అద్భ్యః = ఉదకములనుండి, సంభూతః = పుట్టెను. చ = మఱియు, పృథివ్యై (వ్యాః) = పృథివి సంబంధియైన, రసాత్ = సారమునుండి, సంభూతః = పుట్టెను. విశ్వకర్మణః = జగత్కర్తయగు పరమేశ్వరునినుండి, అధిసమవర్తత = ఆధిక్యముతో నిప్పన్నుఁడాయెను. తస్య = ఆ విరాట్పురుషునియొక్క, రూపమ్ = చతుర్దశ లోక రూపమైన అవయవ సంస్థానమును, విదధత్ = నిప్పన్నము చేయుచు, త్వష్టా = విశ్వకర్మయగు జగదీశ్వరుఁడు ఏతి = ప్రవర్తించుచున్నాఁడు. పురుషస్య = విరాట్పురుష సంబంధియైన, తత్ విశ్వమ్ = ప్రసిద్ధమైన దేవమనుష్యాది రూప జగత్తు, అగ్రే = సృష్ట్యాదియందు, ఆజానమ్ = అంతటను ఉత్పన్నమైనది.

తాత్పర్యము: నారాయణుఁడనెడి విరాడ్రూప పురుషుఁడు ఉదకములనుండి పుట్టెను. అనఁగా అంతటను వ్యాపించి యున్న జలములందు క్షీరమునందు మీగడవలె బ్రహ్మాండ గోళక ముత్పన్నమైనది. కేవలము ఉదకముల నుండియే కాదు. భూమి సంబంధియైన సారమునుండి కూడ పుట్టెను. "మణ్డస్య యోకయం ఘనీభావ: స పార్థివ:, యే చ తన్మధ్యే ద్రవాంశాస్త ఆప్యా: । యత్కఠినం సా పృథివీ, యద్రవం తదాప:" = 'మీఁగడలోని ఘనీభావ రూపమైన అంశము పార్థివము. అందలి ద్రవాంశములు ఆప్యములు (ఉదక సంబంధులు). అందు కఠినమైనది పృథివి. ద్రవము ఉదకము' అను శ్రుతి ఈ యర్థమునే చెప్పుచున్నది.

బ్రహ్మాండాభిమానియగు చేతనాత్మక పురుషుఁడు జగత్కర్తయైన పరమేశ్వరునినుండి అధిక్యముతో నిప్పన్నుఁ డయ్యెను. ఈశ్వరాంశమైన ఆ విరాట్పురుషుని రూపమైన చతుర్దశ లోక రూపావయవ సంస్థానమును నిప్పన్నము చేయుచు విశ్వకర్మయైన జగదీశ్వరుఁడు ప్రవర్తించుచున్నాఁడు. విరాట్పురుష సంబంధియగు ప్రసిద్ధమైన దేవ మనుష్యాది రూప సర్వ జగత్తు సృష్ట్యాదియం దంతటను ఉత్పన్నమై యుండెను. ఇది ఉత్తర నారాయణాఖ్యమైన అనువాకము నందు ప్రథమ ఋక్కు.

2. మంత్రము. వేదాహమేతం పురుషం మహాన్తమ్ । ఆదిత్యవర్ణం తమసః పర

స్తాత్ । తమేవం విద్వా నమృత ఇహ భవతి । నాన్యః పన్థా విద్యతేఽయనాయ, ఇతి ॥

అర్థము: అహమ్, ఆదిత్యవర్ణమ్। ఏతం పురుషమ్, జానామి. సః, పురుషః, తమసః, పరస్తాత్, వర్తతే । (ఇంతవఱకు అర్థ తాత్పర్యములను ద్వాదశానువాకము నందలి షోడశ ఋక్కు యొక్క వ్యాఖ్యానమునఁ జూడుఁడు). తమ్, ఏవమ్, విద్వాన్, ఇహ, అమృతః, భవతి. అయనాయ, అన్యః పన్థాః, న విద్యతే. (ఈ భాగమునకు అర్థ తాత్పర్యములను ఆ అనువాకమందలి సప్తదశ ఋక్కు వ్యాఖ్యానమునందు చూడుఁడు). ఇది ఉత్తర నారాయణాఖ్యమైన అనువాకమువందు ద్వితీయ ఋక్కు.

3. మంత్రము. ప్రజాపతి శ్చరతి గర్భే అన్తః । అజాయమానో బహుధా విజాయతే (ఁ) ।

తస్య ధీరాః పరి జానన్తి యోనిమ్ । మరీచీనాం పద మిచ్ఛన్తి వేధసః, ఇతి ॥

అర్థము: గర్భే = బ్రహ్మాండ రూపమైన గర్భమునందు, అన్తః = మధ్యమందు, ప్రజాపతిః = ప్రజాపతి, (ఆకారము కలవాఁడై) చరతి = సంచరించుచున్నాఁడు. అజాయమానః ఏవ = పుట్టనివాఁడే అయినను, బహుధా = స్థావర జంగమాది బహు ప్రకారములుగ, విజాయతే = విశేషముగ పుట్టుచున్నాఁడు. తస్య = ఆ ప్రజాపతి యొక్క, యోనిమ్ = జగత్కారణ రూప వాస్తవ స్వరూపమును, ధీరాః = ధైర్యవంతులు (యోగముచే నిరుద్దేంద్రియులైన మహాత్ములు), పరిజానన్తి = అంతటను తెలిసికొనుచున్నారు. వేధసః = విధాతలు (సృష్టికర్తలు), (తమేవ ఉపాస్య = ఆ ప్రజాపతియొక్క వాస్తవ స్వరూపమునే ఉపాసించి), మరీచీనామ్ = మరీచ్యాది ప్రముఖులైన మహర్షులయొక్క, పదమ్ = జగదుత్పాదకత్వ లక్షణమైన పదమును, ఇచ్ఛన్తి = కోరుచున్నారు.

తాత్పర్యము: బ్రహ్మాండ మధ్యమున ప్రజాపతి సాకారుఁడై సంచరించుచున్నాఁడు. సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మ" ఇత్యాది శ్రుతిచే బ్రహ్మము సత్యాది స్వరూపమని చెప్పఁబడుటచే అతఁడు వాస్తవమున పుట్టుకయే లేనివాఁడు. అయినను మాయికమైన రూపముచే స్థావర జంగమాది బహు ప్రకారములుగ విశేషముగ పుట్టుచున్నాఁడు. ఆ ప్రజాపతియొక్క జగత్కారణమైన వాస్తవ స్వరూపమును యోగముచే నిరుద్దేంద్రియులైన మహాత్ములు అంతటను తెలిసికొనుచున్నారు. విధాతలు (సృష్టికర్తలు) ప్రజాపతియొక్క ఆ వాస్తవ స్వరూపమునే ఉపాసించి మరీచ్యాది ప్రముఖులైన మహర్షులయొక్క జగదుత్పాదకత్వ లక్షణమైన పదమును కోరుచున్నారు. ఇది తృతీయ ఋక్కు.

4. మంత్రము. యో దేవేభ్య ఆతపతి । యో దేవానాం పురోహితః । పూర్వో

యో దేవేభ్యో జాతః । నమో రుచాయ బ్రాహ్మయే, ఇతి ॥

అర్థము: యః = ఏ పరమేశ్వరుఁడు, దేవేభ్యః = దేవతలకొఱకు, ఆతపతి = అంతటను ప్రకాశించుచున్నాఁడో, యః = ఏ పరమేశ్వరుఁడు, దేవానామ్ = దేవతలకు, పురోహితః = పురోహితుఁడు (బృహస్పతి)గా, బభూవ = ఆయెనో, యః = ఏ పరమేశ్వరుఁడు, దేవేభ్యః = దేవతలకంటె, పూర్వః జాతః = పూర్వభావియై హిరణ్యగర్భ

రూపమున పుట్టినో, (తాదృశాయ = అటువంటి), రుచాయ = స్వయం[ప్రకాశమైన, బ్రాహ్మయే = పర[బ్రహ్మ స్వరూపము కొఱకు, నమః = నమస్కారము, అస్తు = అగుఁగాక.

తాత్పర్యము: పరమేశ్వరుఁడు దేవతలకొఱకు ప్రకాశించుచున్నాఁడు. దేవతలకు దేవత్వము సిద్ధించుటకై ఆ యా దేవతల హృదయములందు చైతన్య రూపమున ప్రవేశించి ఆవిర్భవించుచున్నాఁడు. "బృహస్పతి ర్దేవానాం పురోహితః" అను శ్రుతి చెప్పిన విధముగ పరమేశ్వరుఁడు దేవతలకు బృహస్పతిగా పురోహితుఁడాయెను. "హిరణ్యగర్భః సమవర్తతాగ్రే" అను శ్రుతివలన పరమేశ్వరుఁడు దేవతలకంటె పూర్వము హిరణ్యగర్భుఁడుగా పుట్టెనని విదితమగుచున్నది. స్వయం[ప్రకాశము, వేద ప్రతిపాద్యమునైన అటువంటి పర[బ్రహ్మ స్వరూపమునకు నమస్కార మగుఁగాక. ఇది ఉత్తర నారాయణాఖ్యమైన అనువాకమునందు చతుర్థ ఋక్కు.

5. మంత్రము. రుచం బ్రాహ్మం జనయన్తః । దేవా అగ్రే తమబ్రువన్ ।

యస్త్వైవం బ్రాహ్మణో విద్యాత్ । తస్య దేవా అసన్వశే, ఇతి ॥

అర్థము: దేవాః = దేవతలు, అగ్రే = సృష్ట్యాదియందు, బ్రాహ్మం రుచమ్ = పర[బ్రహ్మ సంబంధియైన చైతన్యమును, జనయన్తః = ప్రాదుర్భవింపఁజేయుచున్నవారై, తత్ = ఆ బ్రహ్మతత్త్వమును, అబ్రువన్ = సంబోధించి ఈ వక్ష్యమాణ ప్రకారముగ పలికిరి- (హే పరమాత్మన్! = ఓ పరమాత్మా!,) యస్తు బ్రాహ్మణః = ఏ యొకఁడైనను బ్రాహ్మణుఁడు, ఏవమ్ = యథోక్త ప్రకారముగ, విద్యాత్ = తెలిసికొనునో, తస్య = ఆ బ్రహ్మవిదునకు, దేవాః = దేవతలు, వశే అసన్ = అధీనులగుచున్నారు.

తాత్పర్యము: దేవతలు సృష్ట్యాదియందు బ్రహ్మవిద్యా సంప్రదాయ ప్రవర్తన కాలమున పర[బ్రహ్మ సంబంధియగు చైతన్యమును విద్యచే ప్రాదుర్భవింపఁజేయుచున్నవారై ఆ బ్రహ్మతత్త్వమును సంబోధించి యీ విధముగ పలికిరి- "ఓ పరమాత్మా! ఏ యొక బ్రాహ్మణుఁడైనను ఈ పూర్వోక్త విధముగ నిన్ను తెలిసికొనునో, ఆ బ్రహ్మవిదునకు దేవతలందఱు అధీనులగుదురు. పరమాత్మ స్వయముగ దేవతలకు అంతర్యామి అగుచున్నాఁడు. అందువలన దేవతలు ఇతని కధీనులగుదురు. ఇతనికి దేవతలు ఈశ్వరులు కారని యర్థము. ఈ విషయమునే వాజసనేయులు స్పష్టముగ చెప్పుచున్నారు- "య ఏవం వేదాహం బ్రహ్మాస్మీతి స ఇదగ్ం సర్వం భవతి తస్య దేవాశ్చ నాభూత్యా ఈశతే, ఆత్మా హ్యేషాగ్ం స భవతి" = "నేను బ్రహ్మనగుచున్నానని తెలిసికొనిన యతఁడు సర్వమగుచున్నాఁడు. అతనికి దేవతలు ఈశులు కారు. అతఁడు వీరికి ఆత్మయగుచున్నాఁడు కదా!" ఇది ఉత్తర నారాయణాఖ్యమైన అనువాకమునందు పంచమ ఋక్కు.

6. మంత్రము. హ్రీశ్చ తే లక్ష్మీశ్చ పత్న్యౌ । అహోరాత్రే పార్శ్వే । నక్షత్రాణి

రూపమ్ । అశ్వినౌ వ్యాత్తమ్ । ఇష్టం మనిషాణ । అముం మనిషాణ ।

సర్వం మనిషాణ (ఒ), ఇతి ॥ జ్యాయస్తే వశే పస్త చ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే తృతీయ ప్రపాఠకే త్రయోదశోఽనువాకః ॥ ౧౩ ॥

అర్థము: (హే పరమాత్మన్! = ఓ పరమాత్మా!), హ్రీశ్చ = లజ్జాభిమానియగు దేవతయు, లక్ష్మీశ్చ = ఐశ్వర్యాభిమానియగు దేవతయు, తే = నీకు, పత్న్యౌ = భార్యా స్థానీయులు. అహోరాత్రే = అహోరాత్ర దేవతలు, పార్శ్వే = పార్శ్వ స్థానీయులు. నక్షత్రాణి = ఆకాశమున దృశ్యమానములైన నక్షత్రములు, రూపమ్ = శరీర స్థానీయములు. అశ్వినౌ = అశ్వినీ దేవతలు, వ్యాత్తమ్ = వివృత (తెఱవఁబడిన) ముఖ స్థానీయులు. (తథావిధ హే విరాట్పురుష! = అటువంటి ఓ విరాట్పురుషా!, త్వమ్ = నీవు,) ఇష్టమ్ = మే మపేక్షించిన ఆత్మ బోధమును, మనిషాణ = అనుమతించుము (ఒసఁగుము). అముమ్ = లోకమునందు దృశ్యమానమైన గవాశ్వాదికమును, మనిషాణ = ఇమ్ము. (కింబహునా? = వేయేల?) సర్వమ్ = ఐహికమును, ఆముష్మికమునైన, ఇష్టమును సర్వమును, మనిషాణ = ఒసఁగుము.

తాత్పర్యము: ఓ పరమాత్మా! లజ్జాభిమాని దేవతయు, ఐశ్వర్యాభిమాని దేవతయు నీకు భార్యా స్థానీయులు. అహోరాత్రాభిమాని దేవతలు నీకు పార్శ్వ స్థానీయులు. ఆకాశమునందు కనఁబడుచున్న నక్షత్రాభిమాని దేవత నీకు శరీర స్థానీయము. అశ్వినీ దేవతలు వివృత ముఖ స్థానీయులు. అటువంటి ఓ విరాట్పురుషా! మే మపేక్షించిన ఆత్మబోధ మనుమతించుము. ఈ లోకమునందు కనఁబడుచున్న గవాశ్వాదికము నొసఁగుము. వేయేల? ఐహికమును, ఆముష్మికమునైన సర్వమును ఇమ్ము. ఇది ఉత్తర నారాయణాఖ్యమైన అనువాకమునందు షష్ఠ ఋక్కు.

త్రయోదశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే తృతీయప్రపాఠకే చతుర్దశోఽనువాకః ।

1. మంత్రము. భర్తా సన్భ్రియమాణో బిభర్తి । ఏకో దేవో బహుధా
నివిష్టః । యదా భారం తన్దియతే స భర్తుమ్ । నిధాయ భారం
పునరస్తం మేతి, ఇతి ॥

అవతారిక: పురుషసూక్త నామకములు, నారాయణాఖ్యములునగు ద్వాదశ త్రయోదశానువాకములు చెప్పఁబడిన యనంతరము భర్తృసూక్త నామకమైన అనువాకము చెప్పఁబడుచున్నది. ఈ భర్తృసూక్తానువాకమునకు 'మృత్యవే వేహతమ్' అను పశుకర్మయందు నారిష్ట హోమానంతరము ఉపహోమమునకై వినియోగము చెప్పఁబడినది. "మృత్యవే వేహతం తత్ర భర్తార ముపజిఘ్రాయాత్" అని ఆపస్తంబ మహర్షి కూడ చెప్పియుండెను. ఆ అనువాకమునందు పది ఋక్కులు కలవు.

అర్థము: (ప్రాణాభిమాని దేవః = ప్రాణాభిమానియగు దేవుఁడు), భర్తా సన్ = పోషకుఁడగుచు, భ్రియమాణః = అంతర్యామియైన పరమేశ్వరునిచే స్వయముగ ధరింపఁబడుచు, బిభర్తి = దేహములను ధరింపఁజేయుచున్నాఁడు. సః = అతఁడు, ఏకః దేవః = ఒక దేవుఁడే, బహుధా = ఆ యా శరీరములందు శరీరానుసారముగ బహుప్రకారుఁడై, నివిష్టః = ఉండెను. సః = ఆ ప్రాణాభిమాని దేవుఁడు, యదా = ఎప్పుడు, భారమ్ = దేహరూప భారమును, భర్తుమ్ = భరించుటకై, తన్ద్రియతే = అలసత్వమును పొందుచున్నదో, (తదానీమ్ = అప్పుడు), భారమ్ = దేహ రూప భారమును, నిధాయ = ఒకచోట ఉంచి, పునః = మఱల, అస్తమ్ ఏతి = అదర్శనమును పొందుచున్నది.

తాత్పర్యము: ప్రాణాభిమానియగు దేవుఁడు పోషకుఁడగుచు అంతర్యామియైన పరమేశ్వరునిచే స్వయముగ తాను ధరింపఁబడుచు, దేహములను ధరింపఁజేయుచున్నాఁడు. అతఁడు సూత్రాత్మ రూపమున స్వయముగ ఒక్క దేవుఁడే అయి ఆ యా శరీరములందు శరీరానుసారముగ బహుప్రకారుఁడై ఉండెను. కనుకనే ప్రాణవిద్యా ప్రకరణమునందు తత్తచ్ఛరీరానుసారమున ప్రాణము యొక్క అవస్థితిని కాణ్వులు ఈ విధముగ చెప్పుచున్నారు. "సమః ప్లుషిణా సమో మశకేన సమో నాగేన సమ ఏభిస్త్రిభిర్లోకైః" ప్రాణ దేవుఁడు ప్లుషి మశకాది శరీరములందు ఉన్నప్పుడు ఆ ప్లుషి మశకాదులతో సమానుఁడై యుండునని యర్థము. ఆ ప్రాణ దేవుఁడు దేహ రూప భారమును వహించుట కలసుఁడగునప్పుడు ఆ దేహ రూప భారమున ఒకచోట ఉంచి (విడిచి) మఱల అదృష్ట మగును. దేహోత్పత్తికి పూర్వము అదర్శనమును పొందిన విధముగనే దేహ పాతానంతరము కూడ అదర్శనమును పొందుననెడి అభిప్రాయముతో 'పునః' అని ప్రయుక్తమైనది. ఇది ప్రథమ ఋక్కు.

2. మంత్రము. తమేవ మృత్యు మమృతం తమాహుః । తం భర్తారం తము గోప్తార
మాహుః । స భృతో భ్రియమాణో బిభర్తి । య ఏనం వేద స సత్యేన భర్తుమ్, ఇతి ॥

అర్థము: తమేవ = ఆ ప్రాణమునే, మృత్యుమ్ = మృత్యువనుగాను, తమ్ = ఆ ప్రాణమును, అమృతమ్ = అమృతమనుగాను, ఆహుః = వేదరహస్యాభిజ్ఞులు చెప్పుచున్నారు. తమ్ = ఆ ప్రాణమును, భర్తారమ్ = దేహమును ధరింపఁజేయు దానినిగాను, తము = ఆ ప్రాణమునే, గోప్తారమ్ = పోషకునిగాను, ఆహుః. యః = ఏ పురుషుఁడు, ఏనమ్ = ఈ ప్రాణమును, సత్యేన = శ్రుతి స్మృత్యుదితమైన సమ్యఙ్మార్గముచేత, భర్తుమ్ = ధ్యానకాలమున చిత్తమునందు ధరింపఁజేయుట కొఱకు, వేద = తెలిసికొనుచున్నాఁడో, సః = ఉపాసకుఁడైన ఆ పురుషుఁడు, భృతః = ఆదియందు పరమేశ్వరునిచే పోషితుఁడై, భ్రియమాణః = ఈ ప్రాణవాయువుచే ధరింపఁజేయఁ బడినవాఁడగుచు, బిభర్తి = స్వయముగ ఇతర ప్రాణులను కూడ పోషించుటకు సమర్థుఁడగుచున్నాఁడు.

తాత్పర్యము: వేద రహస్యాభిజ్ఞులైన పురుషులు ఆ ప్రాణమునే దేహమునుండి నిర్గమించునపుడు దేహము మరణించుటచే మృత్యు హేతువగుటవలన మృత్యువనుగాఁ జెప్పుచున్నారు. ప్రాణము దేహము నందు ఉన్నప్పుడు దేహము మరణించుట లేదు కనుక అమృతత్వ హేతు వగుటవలన ఆ ప్రాణమునే అమృతమనుగాఁ జెప్పుచున్నారు. శరీర స్థాపన హేతువగుట వలన ఆ ప్రాణమును దేహమునకు భర్తగాఁ (ధారయితగాఁ) జెప్పుచున్నారు. అన్నపానాది స్వీకార హేతువగుట వలన ఆ ప్రాణమునే పోషకమునుగాఁ జెప్పుచున్నారు. "యదశ్నాతి యత్పిబతి తేనేతరా న్ప్రాణా నవతి" అను ఛాందోగ్యోపనిషత్తునందు ప్రాణమునకు అన్న పాన స్వీకార సాధనత్వము చెప్పఁబడినది. శ్రుతి స్మృత్యుదిత సమ్యఙ్మార్గముచే ప్రాణమును ధ్యానకాలమున చిత్తమునందు ధరింపఁజేయుటకై తెలిసికొనిన ఉపాసకుఁడు ఆదియందు పరమేశ్వరునిచే పోషితుఁడై ఈ ప్రాణ వాయువుచే ధరింపఁజేయఁబడినవాఁడగుచు స్వయముగ ఇతర ప్రాణులను కూడ పోషించుటకు సమర్థుఁ డగుచున్నాఁడు. ఇది ద్వితీయ ఋక్కు.

3. మంత్రము. సద్యోజాతముత జహాత్యేషః । ఉతో జరన్తం న జహాత్యేకమ్ ।
(ం) ఉతో బహూనేక మహార్జహార । అతన్ద్రో దేవః సదమేవ ప్రార్థ్యః, ఇతి ॥

అర్థము: ఏషః = ఈ ప్రాణ దేవుఁడు, సద్యోజాతముత = అప్పుడే పుట్టిన పురుషునిఁ గూడ (అల్పాయుష్మంతుని), జహాతి = పరిత్యజించుచున్నాఁడు. ఏకమ్ = ఒకానొక పురుషుని, ఉతో జరన్తమ్ = దీర్ఘాయువుచే జరను పొందిన వానివిఁ గూడ, న జహాతి = పరిత్యజించుట లేదు. ఏకమ్ అహః = ఒక్క దినమునందే, ఉతో బహూన్ = అనేక పురుషులను గూడ, జహార = సంహరించుచున్నాఁడు. సః అయం దేవః = అటువంటి యీ ప్రాణ దేవుఁడు, సదమేవ = ఎల్లప్పుడును, అతన్ద్రః = అలసత్వము లేనివాఁడు. (అతః = ఇందువలన, అయమ్ = ఈ ప్రాణ దేవుఁడు), ప్రార్థ్యః = మాచే ప్రార్థింపఁదగినవాఁడు ఉపాస్యుఁడని యర్థము.

తాత్పర్యము: ఈ ప్రాణదేవుఁడు స్వతంత్రుఁడగుచు అప్పుడే పుట్టిన వానినిఁ (అల్పాయుష్మంతుని) కూడ పరిత్యజించుచున్నాఁడు. ఒకానొక పురుషుని దీర్ఘకాలము ముదిమిచే బాధపడుచున్నను పరిత్యజించుట లేదు. ఒక్క దినమునందే అనేక పురుషులను గూడ సంహరించుచున్నాఁడు. అటువంటి యీ ప్రాణ దేవుఁడు ఎల్లప్పుడును ఉచ్ఛ్వాస నిశ్వాస మరణామరణ బహుమరణ విషయ వ్యాపారములందు అలసత్వము లేనివాఁడు. ఇందువలన ఈ ప్రాణ దేవుఁడు మాచే ప్రార్థించఁదగినవాఁడు. అనఁగా ఉపాస్యుఁడని యర్థము. ఇది తృతీయ ఋక్కు.

4. మంత్రము. యస్తద్వేద యత ఆబభూవ । సంధాం చ యాగ్ం సందధే బ్రహ్మణైషః ।

రమతే తస్మిన్నుత జీర్ణే శయానే । నైనం జహాత్యహస్సు పూర్వ్యేషు, ఇతి ॥

అర్థము: యః = ఏ కారణమువలన, అయమ్ = ఈ ప్రాణము, ఆ బభూవ = ఆవిర్భవించినదో, తత్ = ఆ కారణమును, యః = ఏ పురుషుఁడు, వేద = తెలిసికొనుచున్నాఁడో, ఏషః = ఈ ప్రాణము, బ్రహ్మణా = ఆత్మతో, యాం సంధామ్ = ఏ సంబంధమును, సందధే = పొందుచున్నదో, తామ్ = ఆ సంబంధమును, యః = ఏ పురుషుఁడు, వేద = తెలిసికొనుచున్నాఁడో, తస్మిన్ = ఆ పురుషుఁడు, ఉత జీర్ణే శయానే = ముదిమిని పొంది పరుండినవాఁడైనను, తత్ర = అచ్చట, అయమ్ = ఈ ప్రాణము, రమతే = క్రీడించుచున్నది. పూర్వ్యేషు = పూర్వ కృత కర్మలచే సంపాదించఁబడిన, అహస్సు = బహు దినములందుఁ గూడ, ఏనమ్ = ఈ జీర్ణ పురుషుని, న జహాతి = పరిత్యజించుట లేదు.

తాత్పర్యము: ప్రాణము ఆవిర్భవించుటయందుఁ గల కారణమును, 'ఈ దేహమునందు ఈ విధముగ ఉండఁదగినది. ఇంతకాలము ఉండఁదగినది' అనునట్టి ఆత్మతోఁ గూడిన సంబంధమును తెలిసికొనిన పురుషుఁడు జరను పొంది శయనించి యుండినను అచట ఈ ప్రాణము క్రీడించుచున్నది (వర్తించుచున్నది). పూర్వ జన్మ కృత కర్మలచే సంపాదితములైన బహు దినములందును ఈ జీర్ణ పురుషుని ఆ ప్రాణము పరిత్యజించుట లేదు. ఇది చతుర్థ ఋక్కు.

5. మంత్రము. త్వామాపో అను సర్వాశ్చరన్తి జానతీః । వత్సం పయసా

పునానాః । త్వమగ్నిగ్ం హవ్యవాహగ్ం సమిన్త్సే త్వం భర్తా మాతరి

శ్వా ప్రజానామ్ (౨), ఇతి ॥

అర్థము: హే ప్రాణ! = ఓ ప్రాణమా!, (యథా = ఏ విధముగ), జానతీః = తమ తమ దూడలను గుర్తెఱిఁగిన, గావః = గోవులు, పయసా పునానాః = క్షీరముచే పోషించుచున్నవై (క్షీరమును స్రవించుచున్నవై), వత్సమ్ = దూడను, అను సంచరన్తి = అనుసరించుచున్నవో, (తథా = ఆ విధముగ), త్వామ్ = వాయురూపమైన నిన్ను, సర్వాః ఆపః = ఉదకములన్నియు, అను సంచరన్తి = అనుసరించుచున్నవి. హే ప్రాణ! = ఓ

ప్రాణమా!, త్వమ్ = నీవు, హవ్యవాహమ్ = హవిస్సును వహించునట్టి, అగ్నిమ్ = అగ్నిని సమిన్త్సే = బాగుగ దీపింపఁజేయుచున్నావు. త్వమ్ = నీవు, మాతరి శ్వా = వాయురూపమగుచు, ప్రజానామ్ = ప్రజలకు, భర్తా = ధారకుఁడవు, అసి = అగుచున్నావు.

తాత్పర్యము: ఓ ప్రాణమా! తమ తమ దూడలను గుర్తెఱిఁగిన గోవులు క్షీరము స్రవించుచున్నవై దూడను అనుసరించుచున్న విధముగ వాయు రూపమైన నిన్ను ఉదకములన్నియు అనుసరించుచున్నవి. వాయువు ప్రబలముగ వీఁచుచున్న స్థలమున వృష్టి జలము అధికముగ ప్రవర్తించుచుండునని అర్థము. ఓ ప్రాణమా! నీవు హవిస్సును వహించుచున్న అగ్నిని బాగుగ దీపింపఁజేయుచున్నావు. వాయువుచే అగ్ని ప్రజ్వలింపఁబడును గదా! ఆ విధముగ నీవే వాయు రూపమగుచు ప్రజలకు ధారకుఁడ వగుచున్నావు. ఇది పంచమ ఋక్కు.

6. మంత్రము. త్వం యజ్ఞ స్త్వము వేవాసి సోమః । తవ దేవా హవ మాయన్తి సర్వే ।

త్వమేకోఽసి బహూ ననుప్రవిష్టః । నమస్తే అస్తు సుహహో మ ఏధి, ఇతి ॥

అర్థము: హే ప్రాణ! = ఓ ప్రాణమా!, త్వమ్ = నీవు, యజ్ఞః = యజ్ఞ రూపము, అసి = అగుచున్నావు. సోమః ఉ = సోమ యాగము కూడ, త్వమేవ = నీవే. సర్వే దేవాః = సర్వ దేవతలు, తవ = నీయొక్క, హవమ్ = ఆహ్వానమును గూర్చి, ఆయన్తి = వచ్చుచున్నారు. త్వమ్ = నీవు, ఏకః అసి = దేవతా రూపముచే ఒక్కఁడ వగుచున్నావు. (తథాపి = అయినను), బహూన్ = బహు దేహములను, అనుప్రవిష్టః = అనుసరించి ప్రవేశించినవాఁడవు. హే ప్రాణ! = ఓ ప్రాణమా!, తే = నీకొఱకు, నమః = నమస్కారము, అస్తు = అగుఁగాక. మే = నాకు, సుహవః = సులభమైన ఆహ్వానము కలవాఁడవు, ఏధి = అగుము.

తాత్పర్యము: ఓ ప్రాణమా! యజ్ఞప్రవర్తక మగుటవలన యజ్ఞ స్వరూపమగుచున్నావు. సర్వక్రియలు వాయు ప్రేరితములగుటవలన సోమ యాగము కూడ నీవే. నీ యాహ్వానము ననుసరించి సర్వదేవతలు హవిస్సు కొఱకు వచ్చుచున్నారు. మఱియు దేవతా రూపముచే నీవు ఒక్కఁడవే అయినను బహు దేహములందు ప్రవేశించి యున్నావు. తత్తదానుకూల్యముచే వేఱు వేఱు రూపములను ధరించి అచ్చటచ్చట ఉంటివి. ఓ ప్రాణమా! నీకు నమస్కారము. మా ఆహ్వానమునందు సులభుఁడవు కమ్ము. ఇది షష్ఠ ఋక్కు.

7. మంత్రము. నమో వామస్తు శృణుతగ్ం హవం మే । ప్రాణాపానా వజిరగ్ం ।

సంచరన్తౌ । హ్వయామి వాం బ్రహ్మణా తూర్తమేతమ్ । యో మాం

ద్వేష్టి తం । జహితం యువానా, ఇతి ॥

అర్థము: అజిరమ్ = గమన శీలమైన శరీరమును సంచరన్తౌ = బాగుగ ప్రవర్తింపఁజేయుచున్న, హే ప్రాణాపానౌ! = ఓ ప్రాణాపానములారా!, వామ్ = మీ కొఱకు, నమః = నమస్కారము, అస్తు = అగుఁగాక. మే =

నాయొక్క, హవమ్ = ఆహ్వానమును, శ్రుణుతమ్ = వినుఁడు. బ్రహ్మణా = మంత్రముచే, వామ్ = మిమ్ము హ్వయామి = ఆహ్వానించుచున్నాను. తూర్తమ్ = శీఘ్రముగ, ఏతమ్ = రండు. యః = ఏ శత్రువు, మామ్ = నన్ను, ద్వేష్టి = ద్వేషించుచున్నాఁడో, యువానా = యువకులైన మీరు, తమ్ = ఆ శత్రువును, జహితమ్ = నశింపఁజేయుఁడు.

తాత్పర్యము: ఓ ప్రాణాపానములారా! మీరు గమనశీలమైన శరీరమును ప్రవర్తింపఁజేయుచున్నారు. అటువంటి మీకు నమస్కారము. నా యాహ్వానమును వినుఁడు. మంత్రముచే మిమ్ము ఆహ్వానించుచున్నాను. శీఘ్రముగ రండు. నన్ను ద్వేషించుచున్న శత్రువును నశింపఁజేయుఁడు. ఇది పష్ఠమ ఋక్కు.

8. మంత్రము. ప్రాణాపానౌ సంవిదానౌ జహితమ్ । అముష్యాసునా మా సంగ

సాథామ్(౩) । తం మే దేవా బ్రహ్మణా సంవిదానౌ । వధాయ దత్తం

తమహగ్ం హనామి, ఇతి ॥

అర్థము: హే ప్రాణాపానౌ! = ఓ ప్రాణాపాన వాయువులారా!, సంవిదానౌ = పరస్పరము ఐకమత్యమును పొందినవారై, జహితమ్ = మా శత్రువును విడువుడు. అముష్య = నా శత్రువుయొక్క, అసునా = ప్రాణముతో, మా సంగసాథామ్ = కలసి యుండకుఁడు. బ్రహ్మణా = నా మంత్రముతో, సంవిదానౌ = ఐకమత్యమును పొందిన, దేవాః (దేవౌ) = ప్రాణాపాన దేవతలైన మీరు, తమ్ = ఆ నా శత్రువును, వధాయ = వధకొఱకు, దత్తమ్ = నా కొసఁగుఁడు. తమ్ = ఆ శత్రువును, అహమ్ = నేను, హనామి = వశింపఁజేయుదును.

తాత్పర్యము: ఓ ప్రాణాపాన వాయువులారా! మీరు పరస్పరము ఐకమత్యమును పొందినవారై నా శత్రువును విడువుఁడు. నా శత్రువుతో కలసి యుండకుఁడు. నా మంత్రముతో ఐకమత్యము నొందిన ప్రాణాపాన దేవతలగు మీరు ఆ నా శత్రువును వధకై నాకు ఒసఁగుఁడు. ఆ శత్రువును నేను నశింపఁజేయుదును. ఇది అష్టమ ఋక్కు.

9. మంత్రము. అసజ్జజాన సత ఆబభూవ । యం యం జజాన స ఉ గోపో

ఽస్య । యదా భారం తర్ద్రయతే స భర్తుమ్ । పరాస్య భారం పునరస్త మేతి, ఇతి ॥

అర్థము: అసత్ = అవ్యక్తమైన జగత్కారణము, జజాన = ప్రథమమున అవ్యక్త రూపమున ఆకాశాత్మగా, జజాన = ఉత్పన్నమైనది. సతః = అవ్యక్తముగ సద్రూపమైన ఆకాశమునుండి, (అయం ప్రాణః వాయురూపః = వాయు రూపమైన ఈ ప్రాణము,) ఆ బభూవ = అభిముఖముగ పుట్టెను. సః = ఆ వాయు రూప ప్రాణము, యం యమ్ = ఏ యే దేవ మనుష్యాది దేహమును, జజాన = ఉత్పాదింపఁ జేసెనో, సః ఉ = ఆ దేహము సమస్తము, అస్య = ఈ ప్రాణమునకు, గోపః = రక్షకము, అభవత్ = ఆయెను, సః = ఆ ప్రాణము, యదా = ఎప్పుడు, భారమ్ = దేహ రూప భారమును, భర్తుమ్ = భరించుటకై, తర్ద్రయతే = అలసము (అశక్తము) అగునో, (తదావీమేవ = అప్పుడే), భారమ్ = ఆ దేహ రూప భారమును, పరాస్య = పరిత్యజించి, పునః = మఱల, అస్తమ్ = అదర్శనమును, ఏతి = పొందుచున్నది.

తాత్పర్యము: అవ్యక్తమైన జగత్కారణము ప్రథమమున అవ్యక్త రూపమున ఆకాశాత్మగా ఉత్పన్న మాయెను. అవ్యక్తముగా సద్రూపమైన ఆకాశమునుండి ఈ వాయు రూప ప్రాణము పుట్టెను. ఆ వాయు రూప ప్రాణము ఏ యే దేవ మనుష్యాది దేహమును ఉత్పాదింపఁజేసెనో, ఆ దేహము సమస్తము ఈ ప్రాణమునకు రక్షకమైనది. ప్రాణము శరీరమునందు ప్రవేశించి గుప్తముగ ఉంటున్నది కదా! ఆయువు ఉన్నంత కాలము ప్రాణము అచట ఉండి దేహ రూప భారమును భరించుటకు అశక్త మగునపుడు ఆ దేహ రూప భారమును పరిత్యజించి మఱలఁ గూడ దేహోత్పత్తికి పూర్వము కల అవస్థను (అదర్శనమును) పొందుచున్నది. ఇది నవమ ఋక్కు.

10. మంత్రము. తద్వై త్వం ప్రాణో ఽభవః । మహాన్భోగః ప్రజాపతేః ।

భుజః కరిష్యమాణః । యద్దేవా వ్రాణయో నవ (౯), ఇతి ॥

ఏకం ప్రజానాం గసాథా నవ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే తృతీయ ప్రపాఠకే చతుర్దశోఽనువాకః ॥ ౧౪ ॥

అర్థము: యత్ = ఎప్పుడు, ప్రజాపతేః = ప్రజాపతికి, మహాన్ భోగః = అత్యంత భోగ హేతువైన, త్వమ్ = నీవు, భుజః = భోగములను, కరిష్యమాణః = చేయఁబోవుదానవగుచు, నవ దేవాన్ = నవచ్ఛిద్ర వర్తులైన చక్షురాది దీప్యమాన పదార్థములను, ప్రాణయః = ప్రకర్షముగ చేష్టలు కలవానినిగాఁజేయుదాన వైతివో, తద్వై = అప్పుడే, త్వమ్ = నీవు, ప్రాణః = ప్రాణ నామకమవు, అభవః = అయితివి.

తాత్పర్యము: ఓ ప్రాణమా! నీవు భోగములను చేయఁబోవు దానవగుచు నవచ్ఛిద్రములందు ఉండునట్టి దీప్యమాన చక్షురాది ద్రవ్యములను చేష్టలు కలవానినిగాఁ జేసినప్పుడే ప్రకర్షేణ నయతి = చేష్టయతీతి ప్రాణః అను వ్యుత్పత్తిచే ప్రాణ నామము కలదాన వైతివి. నీవు ప్రజాపతి యొక్క భోగములకు హేతువవు. ఇది దశమ ఋక్కు.

చతుర్దశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే తృతీయ ప్రపాఠకే పఞ్చదశోఽనువాకః ।

1. మంత్రము. హరిగ్ం హరన్త మనుయన్తి దేవాః । విశ్వస్యేశానం వృషభం

మతీనామ్ । బ్రహ్మ సరూపమను మేదమాగాత్ । అయనం మా వివధీర్విక్రమస్య ఇతి ॥

అవతారిక: ఇక మృత్యుసూక్త నామకమైన అనువాకము చెప్పఁబడుచున్నది. ఈ అనువాకమునుండి ఏడు అనువాకముల వఱకు బ్రహ్మమేధమునందు వినియోగమని భరద్వాజ మహర్షి చెప్పియుండెను. "మృత్యుసూక్తే నానుశాసనం సౌర్యేణాకకదిత్యోపస్థానం సౌమ్యసంగహన మీయుష్ట ఇత్యవగాహనం జ్యోతిష్మతీభి రూపోషణం చిత్తగ్ం సంతానేనేతి హవిరాహుతీః ప్రయాసాయ స్వాహేతి స్రువాహుతీః" ఇతి । బ్రహ్మమేధమునందు మృత్యుసూక్తమును పఠించుచు అనుశాసనము చేయవలయును. ఈ మృత్యుసూక్తమునందు ఆఱు ఋక్కులు కలవు. సౌర్యాది సూక్తములచే సూర్యోపస్థానాదులను చేయవలెను.

అర్థము: హరన్తమ్ = ప్రాణముల నపహరించువాఁడును, విశ్వస్య = సర్వ జగత్తునకు, ఈశానమ్ = స్వామియు; మతీనామ్ = మననీయులైన దేవతలలో, వృషభమ్ = శ్రేష్ఠుఁడునగు, హరిమ్ = ప్రాణాపహర్తయగు మృత్యుదేవుని, దేవాః = దేవతలు, అనుయన్తి = అనుసరించి పోవుచుందురు. (అస్మిన్ కర్మణి తు = ఈ కర్మయందైనచో,) సరూపమ్ = సమాన రూపమైన (అనుకూలమైన) ఇదం బ్రహ్మ = ఈ మంత్ర జాతము, మా అను = యజమానుఁడనైన నన్ను ఉద్దేశించి, ఆగాత్ = పొందుఁగాక. (హే మృత్యో! = ఓ మృత్యుదేవా!, బ్రహ్మణా తుష్టః సన్ = మంత్ర జాతముచే సంతుష్టుఁడవగుచు), అయనమ్ = నా మార్గమును, మా వివధీః = నశింపఁజేయకుము. విక్రమస్య = నా శత్రువుయొక్క వినాశమునకై పరాక్రమించుము.

తాత్పర్యము: మృత్యు దేవుడు ఆయువుయొక్క అవసానమునందు ప్రాణముల నపహరించువాఁడు. కనుకనే సర్వ జగత్తునకు స్వామి. మననీయులైన దేవతలలో శ్రేష్ఠుఁడు. ప్రాణాపహర్తయైన అట్టి మృత్యుదేవుని సర్వ దేవతలు అనుసరించి వర్తించుచుందురు. ఏ ఒక్క దేవుఁడును మృత్యువు నతిక్రమించుటకు శక్యుఁడు కాఁడు. ఈ కర్మయందు అనుకూలమైన మంత్ర జాతము యజమానుఁడనైన నన్ను అభిముఖముగ పొందుఁగాక. కావున ఓ మృత్యు దేవా! మంత్రజాతముచే సంతుష్టుఁడ వగుచు నా మార్గమును నశింపఁ జేయకుము. మఱేమనఁగా- నా శత్రువుయొక్క వినాశమునకై పరాక్రమించుము. మృత్యు సూక్తమునందు ఇది ప్రథమ ఋక్కు.

2. మంత్రము. మా ఛ్ఛిదో మృత్యో మా వధీః । మా మే బలం విహ్వరో మా ప్రమోషీః ।

ప్రజాం మా మే రీరిష ఆయురుగ్ర । నృచక్షసం త్వా హవిషా విధేమ, ఇతి ॥

అర్థము: హే మృత్యో! = ఓ మృత్యు దేవా!, మా ఛ్ఛిదః = నా అవయవమును ఛేదించకుము. మా వధీః = నన్ను వధించకుము. మే = నాయొక్క, బలమ్ = బలమును, మా విహ్వరోః = నశింపఁజేయకుము. మా ప్రమోషీః = నాకు సంబంధించిన ఏ వస్తువును చౌర్యముచే అపహరించకుము. మే = నాయొక్క, ప్రజామ్ = పుత్ర పౌత్రాది ప్రజను, మా రీరిషః = హింసింపఁజేయకుము. హే ఉగ్ర! = ఓ ఉగ్రదేవా!, ఆయుః = నా ఆయువును, మా రీరిషః = నశింపఁజేయకుము. నృచక్షసమ్ = మనుష్యులలో ప్రఖ్యాతుఁడవైన, త్వా = నిన్ను, హవిషా = హవిస్సుచే, విధేమ = పరిచరింతుము.

తాత్పర్యము: ఓ మృత్యు దేవా! నా అవయవమును ఒక్కదానిని కూడ ఛేదించకుము. నాకు వధను కూడ చేయకుము. నా బలమును నశింపఁజేయకుము. నా వస్తువును ఇతరమును కూడ చౌర్యముచే అపహరించకుము. నా పుత్ర పౌత్రాది ప్రజను హింసింపఁజేయకుము. ఓ ఉగ్రదేవా! నా ఆయువును నశింపఁజేయకుము. మనుష్యులలో ప్రఖ్యాతుఁడవైన నిన్ను హవిస్సుచే సేవింతుము. ఇది ద్వితీయ ఋక్కు.

3. మంత్రము. సద్యశ్చకమానాయ । ప్రవేపానాయ మృత్యవే (ఽ) ।

ప్రాస్మై ఆశా అశృణ్వన్ । కామేనాజనయన్పునః, ఇతి ॥

అర్థము: సద్యః = ఆ క్షణమందే, చకమానాయ = భయహేతువును, ప్రవేపమానాయ = ఆ భయముచే ప్రాణులకు కంపమును కలిగించువాఁడునగు, అస్మై = ఇటువంటి, మృత్యవే = మృత్యువు కొఱకు, ఆశాః = సర్వ దిక్కులు, ప్రాశృణ్వన్ = ప్రకర్షముగ వినుచున్నవి. (వర్తమానార్థమున లఙన్త ప్రయోగః). కామేన = మృత్యువుయొక్క ఇచ్ఛచే, పునః అజనయన్ = మాటి మాటికి సంతానములను పుట్టించుచున్నారు.

తాత్పర్యము: మృత్యువు ఆ క్షణమునందే భయమును కలిగించువాఁడు. ఆ భయముచే ప్రాణులకు కంపమును కలిగించువాఁడు. మృత్యువు అను పేరు వినఁగానే ప్రాణులు భయముచే కంపించుచుందురని అర్థము. ఇటువంటి మృత్యు దేవుని మహిమను సర్వ దిక్కులందలి ప్రాణులు శాస్త్రముల వలన వినుచుందురు. మృత్యు దేవుని యిచ్ఛచేతనే ప్రాణులు మాటి మాటికి సంతానములను పుట్టించుచుందురు. అనఁగా- మృత్యువు ప్రతికూలుఁడై యున్నప్పుడు ఉత్పాదితములైన సంతానములు వెంటనే మరణించుచున్నవి. కనుక మృత్యువు నారాధించి తదిచ్ఛానువర్తులై ప్రాణులు అపత్యముల నుత్పాదింపఁజేయుచున్నారని అర్థము. ఇది తృతీయ ఋక్కు.

4. మంత్రము. కామేన మే కామ ఆగాత్ । హృదయా ద్ధృదయం మృత్యోః ।

యదమీషామదః ప్రియమ్ । తదైతూప మామభి, ఇతి ॥

అర్థము: కామేన = మృత్యువుయొక్క ఇచ్ఛచే, మే కామః = నాకు అభీష్టమైన వస్తువు, ఆగాత్ = వచ్చుఁగాక. హృదయమ్ = నా హృదయము, మృత్యోః = మృత్యువుయొక్క, హృదయాత్ = హృదయము వలన (చిత్తానుకూల్యముతో, వర్తతామ్ = వర్తించుఁగాక). అమీషామ్ = ఈ నా ఇంద్రియములకు, యత్ అదః

ప్రియమ్ = ఏ యీ వస్తువు ప్రియమైనదో, తత్ = ఆ వస్తువు, మామ్ అభి = నన్ను అభిలక్షించి, ఉప = సమీపమున, ఐతు (ఆ+ఏతు) = వచ్చుఁగాక.

తాత్పర్యము: మృత్యు దేవుని యిచ్ఛచే నా కభీష్టమైన వస్తువు వచ్చుఁగాక. నా హృదయము మృత్యు చిత్తమున కనుకూలముగ ప్రవర్తించుఁగాక. కావున మృత్యువుయొక్క అనుగ్రహము ఉండఁగా నా యీ యింద్రియముల కభీష్టమైన వస్తువు నన్ను ఉద్దేశించి నా సమీపమునకు వచ్చుఁగాక. ఇది చతుర్థ ఋక్కు.

5. మంత్రము. పరం మృత్యో అనుపరేహి పన్థాం। యస్తే స్వ ఇతరో దేవయానాత్।

చక్షుష్మతే శృణ్వతే తే బ్రవీమి। మా నః ప్రజాగ్ం రీరిషో మోత వీరాన్, ఇతి॥

అర్థము: హే మృత్యో! = ఓ మృత్యు దేవా!, దేవయానాత్ = దేవయానముకంటె ఇతరః = ఇతరమైన, యః = ఏ మార్గము, తే = నీకు, స్వః = స్వీయమైనదో, తం పరం పన్థామ్ = దేవయానము కంటె ఇతరమైన ఆ యితర మార్గమును, అనుపరేహి = అనుక్రమమున పొందుము. చక్షుష్మతే = సాధు దర్శివియు, శృణ్వతే = మా విజ్ఞప్తిని వినువాఁడవునగు, తే = నీకొఱకు, బ్రవీమి = ఒక్క మాటను చెప్పుచున్నాను. నః = మాయొక్క, ప్రజామ్ = పుత్రాది రూప ప్రజను, ఉత = మఱియు, వీరాన్ = శూరులైన భటులను, మా రీరిషః = నశింపఁజేయకుము. దేవయానము = దేవతలు పయనించు మార్గము.

తాత్పర్యము: ఓ మృత్యుదేవా! దేవయానముకంటె ఇతరమైన మార్గము నీకుఁగలదు. నీవు ఆ యితర మార్గమును అనుక్రమముగ పొందుము. నీవు సాధుదర్శివి. మా విజ్ఞప్తిని వినువాఁడవు. అటువంటి నీకు ఒక మాటను చెప్పుచున్నాను. మా పుత్రాది ప్రజను, శూరులైన భటులను గూడ నశింపఁజేయకుము. ఇది పంచమ ఋక్కు.

6. మంత్రము. ప్ర పూర్వ్యం మనసా వన్దమానః। నాధమానో వృషభం చర్షణీనామ్।

యః ప్రజానా మేకరాణ్మానుషీణామ్। మృత్యుం యజే ప్రథమజా మృతస్య (ఎ), ఇతి॥

మృత్యవే వీరాగ్ంశ్చత్వారి చ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే తృతీయ ప్రపాఠకే పఞ్చదశోఽనువాకః॥ ౧౫॥

అర్థము: మనసా = మనస్సుచే, వన్దమానః = నమస్కరించుచున్నవాఁడను, నాధమానః = అపేక్షిత ఫలమును యాచించుచున్నవాఁడనునగు, (అహమ్ = నేను,) యః = ఏ మృత్యువు, మానుషీణామ్ = మనుష్య జాతి యుక్తులైన, ప్రజానామ్ = ప్రజలకు, ఏకరాట్ = ఒక్కఁడే రాజో, తాదృశమ్ = అటువంటివాఁడును, ప్రపూర్వ్యమ్ = ప్రాణులకొఱకు పూర్వ కల్పమునందు పుట్టినవాఁడును, చర్షణీనామ్ = మనుష్యులకు,

వృషభమ్ = కామాదులను వర్షించుటయందు సమర్థుఁడును ఋతస్య = సత్య (స్వరూప) మైన పరబ్రహ్మము యొక్క, ప్రథమజామ్ = ప్రథమోత్పన్న కార్యమునైన, మృత్యుమ్ = మృత్యువును, యజే = పూజించుచున్నాను.

తాత్పర్యము: మృత్యువు మనుష్యజాతీయులైన ప్రజలకు ఒకే రాజుగా ఉన్నవాఁడు. ప్రాణులకొఱకు పూర్వ కల్పమునందు పుట్టినవాఁడు. మనుష్యుల కోరికలు మొదలగువాని నొసఁగుట యందు సమర్థుఁడు. సత్యమైన పరబ్రహ్మ యొక్క ప్రథమోత్పన్న కార్యభూతుఁడు. అట్టి మృత్యు దేవుని నేను పూజించుచున్నాను. నేను మనస్సుచే ప్రకర్షముగ నమస్కరించుచున్నవాఁడను. అపేక్షిత ఫలమును యాచించుచున్నవాఁడను. ఇది షష్ఠ ఋక్కు.

పంచదశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే తృతీయ ప్రపాఠకే షోడశోఽనువాకః ।

1. మంత్రము. తరణీ ర్విశ్వదర్శతో జ్యోతిష్కృదసి సూర్య । విశ్వమాభాసి

రోచనమ్ । ఉపయామ గృహీతోఽసి సూర్యాయ త్వా భ్రాజస్వత

ఏష తే యోనిః సూర్యాయ త్వా భ్రాజస్వతే, ఇతి ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే తృతీయ ప్రపాఠకే షోడశోఽనువాకః ॥ ౧౬ ॥

అర్థము: హే సూర్య! = ఓ సూర్య దేవా!, త్వమ్ = నీవు, తరణిః = అంధకారమును పోఁగొట్టుటయందు హేతువవు, విశ్వదర్శతః = సర్వ ప్రాణులచే చూడఁదగినవాఁడవు, జ్యోతిష్కృత్ = సర్వ లోకమునందు ప్రకాశమును చేయువాఁడవును, అసి = అగుచున్నావు. విశ్వమ్ = సర్వ జగత్తును, రోచనమ్ = దీప్యమాన మగునట్లుగా, ఆభాసి = అంతటను ప్రకాశింపఁజేయుచున్నావు. హే అతిగ్రాహ్య గ్రహ! = అగ్నిష్టోమమునందు గ్రహించఁబడునట్టి ఓ అతిగ్రాహ్య గ్రహమా!, భ్రాజస్వతే = దీప్తిమంతుఁడైన, సూర్యాయ = సూర్యునికొఱకు, త్వా = నిన్ను, గృహ్ణామి = గ్రహించుచున్నాను. (అతః = ఈ కారణము వలన, త్వమ్ = నీవు, తదర్థమ్ = ఆ సూర్యుని కొఱకు), ఉపయామ గృహీతః = పృథివీ వికారమైన పాత్రముచే గ్రహించఁబడినదావవు, అసి = అగుచున్నావు. ఏషః = హవిర్ధాన మండపమునందలి ఈ ఖర ప్రదేశము, తే = నీకు, యోనిః = స్థానము. (అతః = ఈ కారణమువలన,) భ్రాజస్వతే, సూర్యాయ, త్వా = నిన్ను తత్ర = ఆ ప్రదేశమునందు, సాదయామి = ఉంచుచున్నాను.

తాత్పర్యము: ఓ సూర్య దేవా! నీవు అంధకారోత్తరణ హేతువవు, సర్వ ప్రాణులచే చూడఁదగినవాఁడవు, సర్వ లోకమునందు ప్రకాశమును చేయువాఁడవు నగుచున్నావు. సర్వ జగత్తును దీప్యమాన మగునట్లుగా అంతటను ప్రకాశింపఁ జేయుచున్నావు. అగ్ని ష్టోమమునందు గ్రహించఁబడునట్టి ఓ అతిగ్రాహ్య గ్రహమా! దీప్తిమంతుఁడైన సూర్యుని కొఱకు నిన్ను గ్రహించుచున్నాను. అందువలన నీవు ఆ సూర్యుని కొఱకు పార్థివ పాత్రముచే గ్రహించఁ బడినదాన వగుచున్నావు. హవిర్ధాన మండపమునందలి ఈ ఖర ప్రదేశము నీకు స్థానము. ఇందువలన భ్రాజస్వంతుఁడైన సూర్యుని కొఱకు నిన్ను ఈ ఖర ప్రదేశమునందు ఉంచుచున్నాను. ఇటువంటి అతిగ్రాహ్య గ్రహము ఏ సూర్యునికొఱకు గ్రహించఁబడుచున్నదో, ఆ సూర్యుని మాహాత్మ్యమును గుఱించి ఏమి చెప్పవలెను. అని యీ విధముగ ఉపస్థాన కాలమునందు స్తుత్యర్థము ఈ మహోపన్యాసము చేయఁబడినది. లింగ బలమువలన అతిగ్రాహ్య గ్రహణమునందు కూడ ఈ మంత్రము వినియోగించఁబడుచున్నది.

షోడశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే తృతీయప్రపాఠకే సప్తదశోఽనువాకః ।

1. మంత్రము. అప్యాయస్వ మదిన్తమ సోమ విశ్వాభి ర్ఊతిభిః । భవా నః సప్రథస్తమః, ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే తృతీయ ప్రపాఠకే సప్తదశోఽనువాకః ॥ ౧౭ ॥

అవతారిక: ప్రేత దాహ స్థాన సమీపమువందు అవటమును (గోతిని) త్రవ్వి అచట జలమును పోసి ఆ జలముచే ఈ మంత్రమును చదువుచు సోమదేవునికి స్నానమాచరింపఁజేయవలెను. ఇది సంగాహన (స్నాన) మంత్రము.

అర్థము: మదిన్తమ! = అత్యంత హర్ష యుక్తుఁడనైన, హే సోమ! = ఓ సోమ దేవా!, విశ్వాభిః ఊతిభిః = అన్నివిధములైన మా రక్షణములచే, ఆప్యాయస్వ = అంతటను వృద్ధి నొందుము. నః = మమ్ముఁగూర్చి, సప్రథస్తమః = అతిశయముగ ప్రఖ్యాతి యుక్తుఁడవు, భవా(వ) = కమ్ము.

తాత్పర్యము: అత్యంత హర్ష యుక్తుఁడవైన ఓ సోమ దేవా! అన్ని విధములైన మా రక్షణములచే వృద్ధి నొందుము. మాకు ప్రఖ్యాతిని కలుగఁజేయుము.

సప్తదశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే తృతీయ ప్రపాఠకే ఉష్టాదశోఽనువాకః ।

1. మంత్రము. ఈయుష్టే యే పూర్వతరా మపశ్య న్వ్యచ్ఛన్తీ ముషసం మర్త్యాసః ।
అస్మాభీరూ ను ప్రతిచక్ష్యాభూదో తే యన్తి యే అపరీషు పశ్యాన్, ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే తృతీయ ప్రపాఠకే ఉష్టాదశోఽనువాకః ॥ ౧౮ ॥

అర్థము: యే మర్త్యాసః = ఏ మనుష్యులు వ్యుచ్ఛన్తీమ్ = ప్రభాతమును చేయుచున్న, ఉషసమ్ = ఉషఃకాల దేవతను పూర్వతరామ్ = ఇతరులకంటె అత్యంతము పూర్వము, అపశ్యన్ = చూచుచున్నారో, తే = ఆ మనుష్యులు, ఈయుః = ఆ దేవతను పొందుచున్నారు. అస్మాభిః ఊ = మాచేతను గూడ, ను = శీఘ్రముగ, ప్రతిచక్ష్యా = ప్రత్యక్షముగ చూడఁదగినది, అభూత్ = అయినది. యే = ఏ ఇతరులు కూడ, అపరీషు = అపర రాత్రులందు (రాత్రుల అవసాన సమయములందు), పశ్యాన్ = చూచుచున్నది. తే ఓ = వారు కూడ, తాం దేవతామ్ = ఆ ఉషోదేవతను, యన్తి = పొందుచున్నారు. 'అపశ్యన్' 'ఈయుః' ఇవి వర్తమానార్థమున లఙంత ప్రయోగములు.

తాత్పర్యము: ప్రభాత కాలమును చేయుచున్నట్టి ఉషఃకాల దేవతలను ఇతరము కంటె అత్యంతము పూర్వము చూచుచున్న మనుష్యులు ఆ ఉషోదేవతను పొందుదురు. ఆ ఉషోదేవత గూడ ప్రత్యక్షముగ చూడఁదగిన దాయెను. ఇతరులు కూడ ఎవరు ఆ దేవతను అపర రాత్రులందు చూచుదురో, వారు కూడ ఆ ఉషోదేవతను పొందుదురు. ఈ ఋక్కునకు అవగాహనమునందు వినియోగము.

అష్టాదశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే తృతీయ ప్రపాఠకే ఏకోనవింశోఽనువాకః ।

1. మంత్రము. జ్యోతిష్మతీం త్వా సాదయామి జ్యోతిష్కృతం త్వా సాదయామి
జ్యోతిర్విదం త్వా సాదయామి భాస్వతీం త్వా సాదయామి జ్వలన్తీం
త్వా సాదయామి మల్మలా భవన్తీం త్వా సాదయామి దీప్యమానాం
త్వా సాదయామి రోచమానాం త్వా సాదయామ్యజస్రాం త్వా
సాదయామి బృహజ్జ్యోతిషం త్వా సాదయామి బోధయన్తీం త్వా
సాదయామి జాగ్రతీం త్వా సాదయామి, ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే తృతీయ ప్రపాఠకే ఏకోనవింశోఽనువాకః ॥ ౧౯ ॥

అర్థము: హే సమిధే! = అగ్నియందు వేల్చఁబడు ఓ కాష్ఠ విశేషమా!, జ్యోతిష్మతీమ్ = అతిస్వల్ప కాంతితో కూడిన, త్వామ్ = నిన్ను, సాదయామి = ప్రేతను దహనము చేయుటకై ఉంచుచున్నాను. జ్యోతిష్కృతమ్ = కొంచె మధికమైన ప్రకాశము కల, త్వా = నిన్ను, సాదయామి. జ్యోతిర్విదమ్ = అధిక ప్రకాశము కల, త్వా, సాదయామి. భాస్వతీమ్ = కొంచెము కాంతి గల, త్వా, సాదయామి. జ్వలన్తీమ్ = కొంచెమధికమైన కాంతి గల, త్వా, సాదయామి. మల్మలా భవన్తీమ్ = (తగులఁబడుచున్న కాష్ఠముయొక్క ధ్వన్యనుకరణమైన) 'మల్మల' అను శబ్దము కల, త్వా, సాదయామి. దీప్యమానామ్ = అతి స్వల్ప కాంతి గల, త్వా, సాదయామి. రోచమానామ్ = కొంచెమధికమైన కాంతి గల, త్వా, సాదయామి. అజస్రామ్ = ఎక్కువ అధికమైన కాంతి గల, త్వా, సాదయామి. బృహజ్జ్యోతిషమ్ = వృద్ధినొందు కాంతి గల, త్వా, సాదయామి. బోధయన్తీమ్ = వ్యాపించుచున్న కాంతి గల, త్వా, సాదయామి. జాగ్రతీమ్ = స్వభావముచేతనే ప్రకాశము కల, త్వా, సాదయామి.

తాత్పర్యము: ప్రేతను దహనము చేయుటకై ఉపయోగించునట్టి సమిధ ఇచట సంబోధించఁబడినది. జ్యోతిష్మతీత్యాది శబ్దములు అత్యల్పత్వం అల్పత్వ అధికత్వాది తారతమ్యముచే కాంతి విశేష వాచకములు. ఓ సమిధా జ్యోతిష్మతీత్యాది విశేషణ విశిష్టమైన నిన్ను ప్రేత దహనమునకై ఇచట ఉంచుచున్నాను. ఈ మంత్రమునకు పితృమేధమునందు వినియోగము. లింగ బలమువలన ఇష్టకోపధానమునందు కూడ వినియోగించఁదగినది.

ఏకోనవింశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే తృతీయ ప్రపాఠకే వింశోఽనువాకః ।

1. మంత్రము. ప్రయాసాయ స్వాహాఽఽయాసాయ స్వాహా వియాసాయ స్వాహా
సంయాసాయ స్వాహోద్యాసాయ స్వాహాఽవయాసాయ స్వాహా
శుచే స్వాహా శోకాయ స్వాహా తప్యత్వై స్వాహా తపతే స్వాహా
బ్రహ్మహత్యాయై స్వాహా సర్వస్మై స్వాహా, ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే తృతీయ ప్రపాఠకే వింశోఽనువాకః ॥ ౨౦ ॥

అవతారిక: ఈ అనువాకమునందు పండ్రెండు స్రువాహుతి మంత్రములు చెప్పఁచున్నవి. ఒక్కొక్క మంత్రమును పఠించుచు స్రువముతో ఆజ్యమును తీసికొని ప్రయాసాది దేవతలనుద్దేశించి హోమము చేయవలెను. యమలోకమునందు ప్రేతను బాధించునట్టి దేవతా విశేషములు ప్రయాసాది శబ్ద వాచ్యములు.

అర్థము: ప్రయాసాయ = 'ప్రయాస' అను దేవతకొఱకు, (స్రువేణ గృహీత మిద మాజ్యమ్ = స్రువముచే గ్రహించఁబడిన యీ ఆజ్యము), స్వాహా = బాగుగ హుత మగుఁగాక. ఈ విధముగనే 'అయాస', 'వియాస' ఇత్యాది నామధేయములు గల దేవతలకొఱకు, ఈ యాజ్యము హుత మగుఁగాక యని మిగిలిన అయాసాది మంత్రములకు సమన్వయము చేయవలెను.

తాత్పర్యము: స్రువముచే గ్రహించఁబడిన యీ ఆజ్యము హుత మగుఁగాక. ప్రయాసాది పదములు యమలోకమునందు ప్రేతను బాధించునట్టి ఆ యా దేవతల పేర్లను తెలుపునవి.

వింశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే తృతీయప్రపాఠకే ఏకవింశోఽనువాకః ।

1. మంత్రము. చిత్తగ్ం సంతానేన భవం యక్నా రుద్రం తనిమ్నా పశుపతిగ్ం
స్థూలహృదయేనాగ్నిగ్ం హృదయేన రుద్రం లోహితేన శర్వం మత
స్నాభ్యాం మహాదేవ మన్తఃపార్శ్వేనౌషిష్ఠిహనగ్ం శిఙ్గీనికో
శ్యాభ్యామ్ (౧), ఇతి ॥ చిత్తమేకమ్ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే తృతీయ ప్రపాఠకే ఏకవింశోఽనువాకః ॥ ౨౧ ॥

అవతారిక: ఇఁక రాజగవీ హవిస్సు యొక్క హోమమునకై ఈ యనువాకము చెప్పఁబడుచున్నది. ఇందు తొమ్మిది మంత్రములు గలవు. ఆ మంత్రములలో ద్వితీయాంతములైన చిత్తాది శబ్దములు దేవతా విశేష వాచకములు. తృతీయాంతములైన సంతానాది శబ్దములు పశు మాంస విశేష వాచకములు.

అర్థము: చిత్తమ్ = 'చిత్త' అను దేవతను, సంతానేన = సంతానమనెడి పశు మాంసముచే, (సంతోషయామః = సంతోషపఱచుచున్నాము). ఈ విధముగ మిగిలిన యెనిమిది వాక్యములకు (మంత్రములకు) అర్థము సమన్వయము చేసికొనవలెను.

తాత్పర్యము: సంతానాది పశుమాంస విశేషములచే చిత్తాది దేవతా విశేషములను సంతోషపఱచుచున్నామని తాత్పర్యము. ఈ విధముగ ఈ ప్రపాఠకమునందు బ్రహ్మచిద్బ్రహ్మమేధములకు అంగములైన మంత్రములు చెప్పఁబడినవి. చాతుర్హోత్రియ చితిబ్రహ్మచితి. "బ్రహ్మ వై చతుర్హోతారః" అను శ్రుతి వలన ఈ యర్థము స్పష్టమగుచున్నది. ఆ బ్రహ్మచితియందు "చిత్తిః స్రుక్" అను మంత్రమునుండి "సువర్ణం ఘర్మమ్" అను మంత్రము వఱకుఁగల మంత్రములు వినియుక్తములు. బ్రహ్మమేధమునందు ఈ ప్రపాఠకము సర్వము వినియుక్తము. ఆహితాగ్నికి చేయు దహనాది సంస్కారము పీతృమేధ మనఁబడును. ఆహితాగ్నియు, (బ్రహ్మ తత్త్వమును తెలిసిన) బ్రహ్మవేత్తయునైన వానికి చేయు దహనాది సంస్కారము బ్రహ్మమేధ మనఁబడును.

ఏకవింశానువాకము సమాప్తము.

* * *

చిత్తిః పృథివ్యగ్నిః సూర్యం తే చక్షు ర్మహావి ర్హోతా
వాగ్హోతా బ్రాహ్మణ ఏకహోతాక గ్నిర్ఋఙ్ఋషిః సేవేన్ద్రస్య దేవస్య
సువర్దం ఘర్మగ్ం సహప్రశీర్షా ద్యౌ ర్భర్తా హరం తరది రాప్యా
స్వేయుష్టే యే జ్యోతిష్మతీం ప్రయాసాయ చిత్త మేకవిగ్ంశతిః ॥ ౨౦ ॥
చిత్తిరగ్నిర్ఋఙ్ఋషి రన్తఃప్రవిష్టః ప్రజాపతిః ప్రజయా
సంవిదానస్తస్య జ్యోతిష్మతీం త్రిపఞ్చాశత్ ॥ ౫౩ ॥

॥ అథ శాన్తిః ॥ తచ్ఛంయో రావృణీమహే । గాతుం యజ్ఞాయ । గాతుం
యజ్ఞపతయే । దైవీ స్వస్తి రస్తు నః । స్వస్తి ర్మానుషేభ్యః । ఊ
ర్ధ్వం జిగాతు భేషజమ్ । శం నో అస్తు ద్విపదే । శం చతుష్పదే ॥

ఓగ్ం శాన్తిః శాన్తిః శాన్తిః ॥ ॥ ఇతి శాన్తిః ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే తృతీయః ప్రపాఠకః సమాప్తః ॥ 3 ॥

వివరణము: శాంతిపాఠము ప్రపాఠకారంభమున వ్యాఖ్యానించఁబడినది. కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకమునందు తృతీయ ప్రపాఠకము పరిసమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థః ప్రపాఠకే ప్రథమోఽనువాకః ।

హరిః ఓమ్

1. మంత్రము. నమో వాచే యా చోదితా యా చానుదితా తస్యై వాచే నమో
నమో వాచే నమో వాచస్పతయే నమ ఋషిభ్యో మన్త్రకృద్భ్యో
మన్త్రపతిభ్యో మా మా మృషయో మన్త్రకృతో మన్త్రపతయః ।
పరాదుర్మాకమ మృషీర్మన్త్రకృతో మన్త్రపతీ న్పరాదామ్, ఇతి ॥

అవతారిక: తృతీయ ప్రపాఠకమునందు బ్రహ్మాగ్ని బ్రహ్మమేధ మంత్రము లామ్నాతములైనవి. ఈ చతుర్థ ప్రపాఠకము నందు ప్రవర్గ్య మంత్రములు చెప్పఁబడుచున్నవి. ఈ మంత్రములకు బ్రాహ్మణము పంచమ ప్రపాఠకము నందు చెప్పఁబడును. ఈ రెండు ప్రపాఠకములు (మంత్ర బ్రాహ్మణములు) అన్యోన్యాభికాంక్ష కలవగుటచే ఆంతటను కలసి వ్యాఖ్యానించఁబడుచున్నవి. అందు చతుర్థ ప్రపాఠకము యొక్క ప్రథమానువాకము నందు శాంతి పాఠార్థమైన మంత్రము చెప్పఁబడుచున్నది.

ఆ శాంతిపాఠము ప్రవర్గ్య కర్మాదియందు మహావీర నిష్పత్తికి పూర్వము ఉండవలెనని బౌధాయనులు చెప్పియుండిరి. "అమావాస్యే న వా హవిష్మాన్ నక్షత్రే వా పూర్వాం శాన్తి ముపయన్తి నమో వాచే" ఇతి ॥ అమావాస్య నాడు హవిస్సును హోమముచేసి మహావీర నిష్పత్తికి పూర్వము 'నమో వాచే' ఇత్యాది శాంతి పాఠము నాచరించవలెనని భావము. ఆపస్తంబులు మాత్రము ప్రవర్గ్య కర్మారంభమున మహావీర నిష్పత్తి కనంతరము శాంతి పాఠము నాచరించవలెనని చెప్పి యుండిరి. "ప్రవర్గ్యేణ ప్రచరిష్యన్తః సంవృణ్వన్తి ద్వారాణి పరిశ్రయన్తి పత్న్యాః పశ్చాద్ధోపవిశతి పురస్తా దధ్వర్యు ర్దక్షిణతో బ్రహ్మా యజమానః ప్రస్తోతా చోత్తరతః ప్రతిప్రస్థాతాఽఽగ్నీధ్రశ్చ మదన్తీ రుపస్పృశ్య ప్రథమేనానువాకేన శాన్తిం కృత్వా" ఇతి ॥ యజమానుఁడు ఋత్విజులు ప్రవర్గ్య మనెడి కర్మను ప్రారంభింపఁబోవుచు యజ్ఞశాల యొక్క ద్వారములను మూసి సమావిష్టులు కావలెను. ఆ సమావేశమున యజమాన పత్నికి వెనుకవైపున హోత కూర్చుండవలెను. ముందు వైపున అధ్వర్యుఁడు, దక్షిణ భాగమున బ్రహ్మ, యజమానుఁడు, ప్రస్తోతయు, ఉత్తర భాగమున ప్రతిప్రస్థాత, ఆగ్నీధ్రుఁడును కూర్చుండవలెను. ఆ విధముగ కూర్చుండి వారు మదంతి నామకములైన ఉదకములను స్పృశించి ప్రథమానువాకముచే శాంతిని జరుపవలెనని యర్థము.

ఆ ప్రథమానువాకము ఎనిమిది భాగములుగా నున్నది. అందు ప్రథమ భాగమునందు స్వాభీష్టులైన దేవతలకును, ఋషులకును నమస్కారము చెప్పఁబడినది.

అర్థము: యా చ = ఏ వాక్కు అయితే, ఉదితా = పూర్వము చెప్పఁబడినదో, తస్యై వాచే = ఆ వాక్కు కొఱకు, నమః = నమస్కారము, అస్తు = అగుఁగాక. యా చ = ఏ వాక్కు అయితే, అనుదితా = పూర్వము

చెప్పఁబడలేదో, తస్మై వాచే = ఆ వాక్కుకొఱకు, నమః, అస్తు. వాచే = ఉదితానుదిత రూపమైన సామాన్య వాక్కుకొఱకు, నమః, అస్తు. వాచస్పతయే = వాక్పాలకుఁడైన బృహస్పతి కొఱకు, నమః, అస్తు. మన్త్రకృద్భ్యః = మంత్రద్రష్టలును, మన్త్రపతిభ్యః = మంత్రపాలకులునగు, ఋషిభ్యః = ఋషుల కొఱకు, నమః, అస్తు. మన్త్రకృతః = మంత్రద్రష్టలును, మన్త్రపతయః = మంత్రపాలకులునగు, ఋషయః = ఋషులు, మామ్ = యజమానుఁడనైన నన్నుఁ గూర్చి, మా పరాదుః = అవహేళనము చేయకుందురు గాక. అహమ్ = నేను, మన్త్రకృతః = మంత్రద్రష్టలును, మన్త్రపతీన్ = మంత్రపాలకులునగు, ఋషీన్ = ఋషులను గూర్చి, మా పరాదామ్ = అవహేళనము చేయను.

తాత్పర్యము: అనుష్ఠించఁదగిన కర్మ మంత్రాధీన మగుటవలనను, ఆ మంత్రములు వాగ్దేవతా శరీర స్వరూప మగుటవలనను ఆ వాగ్దేవతకు ప్రథమమున నమస్కారము చేయఁబడుచున్నది. వాక్కు రెండు విధములుగ నున్నది. ఒకానొక వాక్కు పూర్వము పలుకఁబడినది (వ్యవహరించఁబడినది). ఒకానొక వాక్కు పూర్వము పలుకఁబడనిది (వ్యవహరించఁ బడఁబోవునది). ఆ ఉదిత వాక్కునకు, అనుదిత వాక్కునకును, నమస్కార మగుఁగాక. ఈ విధముగ విభజించి నమస్కారము చేయఁబడినది. ఈ భాగ ద్వయమునందును అనుగతయై యుండునట్టి వాగ్దేవత కొఱకును నమస్కారము అగుఁగాక.

దేవతా నమస్కారమువలె ఋషులకు కూడ నమస్కార మగుఁగాక. వారు మంత్రకర్తలు. మన్త్రం కుర్వన్తీతి మన్త్రకృతః అను సమాసార్థము ననుసరించి మంత్రకర్తలవి అర్థము వీర్పడుచున్నది. అపౌరుషేయమైన వేదమునకు కర్తలు లేరు. అయినను కల్పాదియందు ఈశ్వరానుగ్రహముచే మంత్రములను పొందుటవలన వారు మంత్రకృత్తులని వ్యవహరించఁబడుచున్నారు. మంత్రద్రష్టలని యర్థము. ఈ యర్థమే స్మృతి యందు-

"యుగాన్తేఽన్తర్హితా న్వేదా న్సేతిహాసా న్మహర్షయః ।

లేభిరే తపసా పూర్వ మనుజ్ఞాతాః స్వయమ్భువా"

'యుగాంతమందు అంతర్హితములైన ఇతిహాస సహిత వేదములను మహర్షులు బ్రహ్మచే అనుజ్ఞాతులై తపస్సుచే పొంది'రని సృష్టీకరించఁబడినది. ఆ మహర్షులు సంప్రదాయ ప్రవృత్తిచే మంత్రములను పాలించుటవలన మంత్రపతులని వ్యవహరించఁబడుచున్నారు. అట్టి మహర్షులు యజమానుఁడనైన నాకు అవజ్ఞ చేయకుందురు గాక. నేనుమ అట్టి మహర్షులను అవహేళనము చేయను. ఆదరముతో వారిని పూజింతును. ఇక ద్వితీయ భాగముచే నమస్కార ప్రయోజనము చూపఁబడుచున్నది.

2. మంత్రము. వైశ్వదేవీం వాచ ముద్యాసగ్ం శివామదస్తాం జుష్టాం దేవేభ్యః, ఇతి ॥

అర్థము: అహమ్ = నేను, వైశ్వదేవీమ్ = సర్వ దేవ విషయమును, శివామ్ = స్తుతి రూపమున దేవతలకు సుఖప్రదమును, అదస్తామ్ = క్షీణించనిదియు (సంపూర్ణమైనదియు), దేవేభ్యః = దేవతల కొఱకు, జుష్టామ్ = ప్రియమైనదియు నగు, వాచమ్ = తత్త్వ రూప వాక్కును, ఉద్యాసమ్ = పలుకుదును (భాషించువాఁడ నగుదును).

తాత్పర్యము: నేను తత్త్వ రూప వాక్కు నభిభాషింతును. ఆ వాక్కు సర్వ దేవతలకు సంబంధించినది. స్తుతి రూపమున ఉండుటచే దేవతలకు సుఖమును కలుగఁజేయునది. సంపూర్ణమైనది. దేవతలకు ఇష్టమైనది. ఇచట నమస్కార ప్రయోజనము చూపఁబడినది. ఇక తృతీయభాగమున దేవతానుగ్రహ ప్రార్థనా రూపమైన ఋక్కు చూపఁబడుచున్నది.

3. మంత్రము. శర్మ మే ద్యౌ: శర్మ పృథివీ శర్మ విశ్వమిదం జగత్ ।

శర్మ చన్ద్రశ్చ సూర్యశ్చ శర్మ బ్రహ్మప్రజాపతీ, ఇతి ॥

అర్థము: ద్యౌ: = ద్యు లోకాత్మక దేవుఁడు, మే = నాకు, శర్మ = సుఖ రూపుఁడు, భవతు = అగుఁగాక. పృథివీ = పృథివీ లోకాత్మక దేవత, మే = నాకు, శర్మ = సుఖరూపిణి, భవతు. ఇదం విశ్వం జగత్ = ఈ సర్వ జగత్తు, మే = నాకు, శర్మ = సుఖ రూపము, భవతు. చన్ద్రశ్చ = చంద్రుఁడును, సూర్యశ్చ = సూర్యుఁడును, మే = నాకు, శర్మ = సుఖరూపులు, భవతామ్ = అగుదురు గాక. బ్రహ్మ ప్రజాపతీ = జగత్కారణమైన పరబ్రహ్మము, చతుర్ముఖ ప్రజాపతియు, శర్మ = సుఖరూపులు, భవతామ్ = అగుదురు గాక.

తాత్పర్యము: ద్యులోకాద్యాత్మకులైన దేవత లందఱు నాకు సుఖరూపు లగుదురు గాక. అనుష్ఠేయమైన కర్మయందు విఘ్న పరిహారముచే అనుగ్రహింతురు గాక యని అర్థము. బ్రహ్మ = జగత్కారణమైన పరబ్రహ్మము. ప్రజాపతిః = చతుర్ముఖ బ్రహ్మ. ఇక "వైశ్వదేవీం వాచ ముద్యాసమ్" అని పూర్వము చెప్పఁబడిన విషయములైన అర్థములు చతుర్థ భాగముచేఁ జూపఁబడుచున్నవి.

4. మంత్రము. భూతం వదిష్యే భువనం వదిష్యే తేజో వదిష్యే యశో వదిష్యే

తపో వదిష్యే బ్రహ్మ వదిష్యే సత్యం వదిష్యే, ఇతి ॥

అర్థము: భూతమ్ = ఆకాశాది పంచ మహాభూత సముదాయము, వదిష్యే = నా కనుకూల మగుఁగాక యని ప్రార్థించుచున్నాను. భువనమ్ = పృథివ్యాది లోకత్రయ స్వరూపము, వదిష్యే. తేజః = శరీర కాంతి, వదిష్యే. యశః = కీర్తి, వదిష్యే. తపః = వ్రతాది నియమ విశేషము, వదిష్యే. బ్రహ్మ = స్వాధ్యాయము, వదిష్యే. సత్యమ్ = యథార్థ కథనము, వదిష్యే.

తాత్పర్యము: ఆకాశాది పంచ మహాభూత సముదాయము, పృథివ్యాది లోకత్రయ స్వరూపము, శరీర కాంతి, కీర్తి, వ్రతాది నియమ విశేషము, స్వాధ్యాయము, యథార్థ కథనము అను ఈ సర్వము నా కనుకూల మగుఁగాక యని ప్రార్థించుచున్నాను. యథోక్త మంత్రాభివదన సిద్ధికై తదాధార భూత కర్మ పంచమ భాగమునందు ప్రార్థించఁబడుచున్నది.

5. మంత్రము. తస్మా అహమిద ముపస్తరణ ముపస్కృణ ఉపస్తరణం మే

ప్రజాయై పశూనాం భూయా దుపస్తరణ మహం ప్రజాయై పశూనాం

భూయాసమ్, ఇతి ॥

అర్థము: తస్మై = పూర్వోక్త భూతాది వదన సిద్ధి కొఱకు, అహమ్ = నేను, ఇదమ్ = ఈ ప్రవర్గ్య మనెడి కర్మను, ఉపస్తరణమ్ = నా కాధారమునుగా, ఉపస్కృణే = సంపాదించుచున్నాను. మే = నా యొక్క, ప్రజాయై (యాః) = ప్రజకు, పశూనామ్ = పశువులకు, ఉపస్తరణమ్ = ఆధార భూత వస్తువు, భూయాత్ = ఉండుఁ గాక. (అన్యాధార సంభవేఽపి = ఇతరమైన ఆధారము ఉన్నను,) అహమ్ (ఏవ) = నేనే, ప్రజాయై (యాః) = ప్రజకు, పశూనామ్ = పశువులకు, ఉపస్తరణమ్ = ఆధారముగా భూయాసమ్ = ఉందును గాక.

తాత్పర్యము: పూర్వోక్త భూతాది వదన సిద్ధికై నేను ప్రవర్గ్యాఖ్య కర్మను నా కాధారమునుగా సంపాదించుచున్నాను. నా ప్రజలకు పశువులకును ఆధారమైన వస్తువు ఉండుఁగాక. ఇతరమైన ఆధారము ఉన్నను నేనే ప్రజలకు, పశువులకును ఆధారముగా నుందును గాక. ఇక యథోక్త ప్రవర్గ్య కర్మ సిద్ధించుటకై విఘ్నరూప మృత్యువు నుండి పరిపాలనము షష్ఠభాగమునందు ప్రార్థించఁబడుచున్నది.

6. మంత్రము. ప్రాణాపానౌ మృత్యోర్మా పాతం ప్రాణాపానౌ మా మా హాసిష్టమ్, ఇతి ॥

అర్థము: హే ప్రాణాపానౌ! = ఓ ప్రాణాపాన వాయువులారా!, మృత్యోః = మృత్యువు సమీపముమండి, మా = నన్ను, పాతమ్ = పాలించుఁడు. హే ప్రాణాపానౌ! = ఓ ప్రాణాపాన వాయువులారా!, మామ్ = యజమానుఁడనైన నన్ను, మా హాసిష్టమ్ = పరిత్యజింపకుఁడు.

తాత్పర్యము: ఓ ప్రాణాపాన వాయువులారా! మీ రుభయులు మృత్యు సమీపమునుండి నన్ను పాలించుఁడు. ఆ పాలనమునందు ఉపాయ మేమనఁగా- ఓ ప్రాణాపాన వాయువులారా! మీ రుభయులు నన్ను పరిత్యజింపకుఁడు. అపమృత్యు పరిహారము వలన కలుగునట్టి ప్రయోజనము సప్తమ భాగమునందు చూపఁబడుచున్నది.

7. మంత్రము. మధు మనిష్యే మధు జనిష్యే మధు వక్ష్యామి మధు వది

ష్యామి మధుమతీం దేవేభ్యో వాచ ముద్యాసగ్ం శుశ్రూషేణ్యాం

మనుష్యేభ్యస్తం మా దేవా అవన్తు శోభాయై పితరోనుమదన్తు, ఇతి ॥

అర్థము: (అహమ్ = నేను), మధు = మధురమైన (సమీచీన ఫల సాధనమైన) ప్రవర్గ్యాఖ్య కర్మను, మనిష్యే = మనస్సునందు సంకల్పించఁగలను. మధు = (అనంతము) ఆ మధుర కర్మను, జనిష్యే = అనుష్ఠించుటకై ప్రారంభము చేయఁగలను. మధు వక్ష్యామి = (ప్రారంభానంతరము సమాప్తి పర్యంతము) ఆ కర్మను

నిర్వహించఁగలను. మధు వదిష్యామి = (అది సిద్ధించుటకై) మధురమైన మంత్ర జాతమును చెప్పఁగలను. దేవేభ్యః = దేవతలకొఱకు, మధుమతీమ్ = అతి ప్రియమైనదియు, మనుష్యేభ్యః = మనుష్యోపలక్షితులైన పితృ దేవతల కొఱకు, శుశ్రూషేణ్యామ్ = వినుట కత్యంత మధురమైనదియునగు, వాచమ్ = ఉద్దేశ త్యాగ రూప వాక్కును, ఉద్యాసమ్ = పరిభాషింతును. తం మా = అటువంటి యజమానుఁడనైన నన్ను, శోభాయై = శోభన ఫలప్రాప్తికై, దేవాః = దేవతలు, అవన్తు = రక్షింతురు గాక. పితరః = పితృ దేవతలు, అను మదన్తు = గుర్తింతురు గాక.

తాత్పర్యము: అపమృత్యు పరిహారముచే ఆయువును పొందిన యజమానుఁడనైన నేను సమీచీన ఫల సాధనమైన (మధురమైన) ప్రవర్గ్య మనెడి కర్మను సంకల్పించెదను. సంకల్పానంతరము ఆ మధుర కర్మను ప్రారంభించెదను. ప్రారంభానంతరము ఆ మధుర కర్మను సమాప్తి పర్యంతము నిర్వహించెదను. ఆ కర్మ సిద్ధించుటకై మంత్రజాతమును చెప్పెదను. కేవలము మంత్ర జాతమునే గాక ఉద్దేశ త్యాగ రూప వాక్కును కూడ వలుకుదును. ఆ వాక్కు దేవతల కత్యంత ప్రియమైనది. పితరులు వినుటకు అత్యంత మధురమైనది. ఇటువంటి యజమానుఁడనైన నన్ను శోభనమైన ఫలమును పొందుటకై దేవతలందఱు రక్షింతురు గాక. పితరులు కూడ గుర్తింతురు గాక. అనంతరము అష్టమ భాగమునందు స్వాభీష్ట హేతువైన పరమాత్మను స్మరించి విఘ్నత్రయ పరిహారమునకై మూఁడు మారులు శాంతి పఠించఁబడుచున్నది.

ఓం శాన్తిః శాన్తిః శాన్తిః ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థః ప్రపాఠకే ప్రథమోఽనువాకః ॥ ౧ ॥

అర్థము: శాన్తిః అస్తు = ఆధ్యాత్మికములైన జ్వరాది రూప విఘ్నములకు శాంతి అగుఁగాక. శాన్తిః అస్తు = ఆధి భౌతికములైన రోగోపద్రవ రూప విఘ్నములకు శాంతి అగుఁగాక. శాన్తిః అస్తు = ఆధిదైవికములైన యక్ష రాక్షసోపద్రవ రూప విఘ్నములకు శాంతి అగుఁగాక.

తాత్పర్యము: ఆధ్యాత్మికములు, ఆధి భౌతికములు, ఆధిదైవికములునైన విఘ్నములు శమించుఁగాక.

ప్రథమానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థః ప్రపాఠకే ద్వితీయోఽనువాకః ।

1. మంత్రము. యుఞ్జతే మన ఉత యుఞ్జతే ధియః । విప్రా విప్రస్య
బృహతో విపశ్చితః । వి హోత్రా దధే వయునా విదేక ఇత్ । మహీ
దేవస్య సవితుః పరిష్టుతిః, ఇతి ॥

అవతారిక: ప్రథమానువాకము నందు శాంతినిమిత్తము శాంతిపాఠము (మంత్రము) చెప్పఁబడినది. ఈ ద్వితీయానువాకమున మహావీర నిర్మాణార్థములైన మంత్రములు చెప్పఁబడుచున్నవి. ఈ మంత్రములకు బ్రాహ్మణము పంచమ ప్రపాఠకము నందు ఆమ్నాతమైనది. ఆ బ్రాహ్మణము కూడ ఈ మంత్రములతో కూడ వ్యాఖ్యానించఁబడుచున్నవి.

అర్థము: విపశ్చితః = ప్రయోగాభిజ్ఞుఁడును, బృహతః = గొప్పదియైన అగ్నిచయనోద్యోగము చేతను, ప్రవృద్ధ ప్రవర్గ్య కర్మోద్యోగము చేతను అభివృద్ధుఁడైన, విప్రస్య = బ్రాహ్మణ యజమానుని యొక్క, హోత్రాః = హోమ శీలురైన, విప్రాః = ఋత్విజులు, మనః యుఞ్జతే = తమ మనస్సును విషయముల నుండి నివర్తింపఁజేసి సమాహితము చేసికొనుచున్నారు. వయునావిత్ = ఋత్విగ్యజమానుల అభిప్రాయమును తెలిసికొనిన, ఏకః ఇత్ = ఒక్క సవితయే, వివిధే = ఈ సమస్తమును నిర్మించెను. సవితుః దేవస్య = సవితృ దేవుని యొక్క, పరిష్టుతిః = సర్వదేవతలందు ప్రస్తూయమానమైన స్తుతి, మహీ = గొప్పది.

తాత్పర్యము: బ్రాహ్మణుఁడైన యజమానునకు సంబంధించిన హోమశీలురై ఋత్విజులు ప్రథమమున తమ మనస్సులను విషయము నుండి నివర్తింపజేసికొని సావధానపఱుచుకొనవలెను. యజమానుఁడు ప్రభూతమైన అగ్నిచయనమందలి ప్రయత్నముచేతను, ప్రవృద్ధమైన ప్రవర్గ్య కర్మయందలి ప్రయత్నము చేతను అభివృద్ధుఁడైనవాఁడు. ఋత్విగ్యజమానుల అభిప్రాయములను తెలిసికొనిన సవితృ దేవుఁడొక్కఁడే ఈ సర్వమును నిర్మించెను. ఒక్కఁడే ఈ సర్వము నెట్లు చేసెనని విస్మయము చెందవలదు. సవితృ దేవుని సర్వదేవతలు గొప్పగా స్తుతించుచున్నారు కదా! కనుక అట్టి గొప్ప సవితృ దేవుఁడొక్కఁడే ఈ సర్వమును చేయుటలో ఆశ్చర్యము లేదని యర్థము. ఈ మంత్రమును పంచమమైన బ్రాహ్మణ ప్రపాఠకమునందలి ద్వితీయానువాకమునందు (సావిత్రహోమము నందు) వినియోగించవలెను. ఆ బ్రాహ్మణ ప్రపాఠకము యొక్క ప్రథమానువాకము నందు ప్రవర్గ్య నిష్పత్తి నిరూపించఁబడును.

ఓం దేవా వై సత్ర మాసత । ఋద్ధిపరిమితం యశస్కామాః । తేఽబ్రువన్ । యన్నః
ప్రథమం యశ ఋచ్ఛాత్ । సర్వేషాం నస్తతోసదితి । తేషాం కురుక్షేత్రం వేది

రాసీత్ । తస్యై ఖాణ్డవో దక్షిణార్ధ ఆసీత్ । తూర్ష్ణ ముత్తరార్ధః । పరీ
ణద్ధనార్ధః । మరవ ఉత్కరః (౦) తేషాం మఖం వైష్ణవం యశ అర్ఛత్ ।

((ప్ర.౫, అను.౧, వి. ౧)

అర్థము: (పురా = పూర్వము), దేవాః = దేవతలు, యశస్కామాః = కీర్తిని కోరినవారై, ఋద్ధి పరిమితమ్ = సాధన సమృద్ధితో పరిమితమైన, సత్రమ్ = యాగమును, ఆసత = అనుష్ఠించిరి. తే = అనుష్ఠించుటకు ప్రవృత్తులైన ఆ దేవతలు, "ప్రథమమ్ = యజ్ఞఫలము యొక్క ఉపక్రమమున, యత్ యశః = ఏ కీర్తి, నః = మమ్ము, ఋచ్ఛాత్ = పొందునో, తత్ = ఆ కీర్తి, నః సర్వేషామ్ = మన కందఱకు, సహాసత్ ఇతి = సాధారణ మగుఁగాక" అని, అబ్రువన్ = శపథ (ప్రతిజ్ఞ) రూప వాక్యమును పలికిరి. తేషామ్ = ఆ విధముగ ప్రతిజ్ఞ చేసి యజ్ఞ ప్రవృత్తులైన ఆ దేవతలకు, కురుక్షేత్రమ్ = పురాణ ప్రసిద్ధమైన కురుక్షేత్ర మనెడి ప్రదేశము, వేదిః = యజ్ఞ వేది, ఆసీత్ = ఆయెను. తస్యై = ఆ కురుక్షేత్ర రూప వేదికి, (షష్ఠ్యర్థే చతుర్థీ). ఖాణ్డవః = ఖాండవ మనెడి ప్రదేశము, దక్షణార్ధః = దక్షిణ దిగ్భాగము, ఆసీత్ = ఆయెను. తూర్ష్ణమ్ = తూర్ష్ణ మనెడి ప్రదేశము, ఉత్తరార్ధః = ఉత్తర దిగ్భాగము, ఆసీత్. పరీణత్ = పరీణ చ్ఛబ్ద వాచ్యమైన ప్రదేశము, జఘనార్ధః = పశ్చిమ దిగ్భాగము, ఆసీత్. మరవః = జల రహిత భూప్రదేశములు, ఉత్కరః = ఉత్కర రూపములు, ఆసన్ = అయినవి. తేషామ్ = ఆ దేవతలలో, వైష్ణవం మఖమ్ = విష్ణు స్వామికమైన సత్రము, యశః = కీర్తిని, అర్ఛత్ = పొందెను.

తాత్పర్యము: చతుర్థ ప్రపాఠకము నందలి మంత్రములకు పంచమ ప్రపాఠకము నందలి బ్రాహ్మణము వివరణాత్మకము. "యుఞ్జతే మనః" ఇత్యాది మంత్రమునకు బ్రాహ్మణము నందలి ద్వితీయానువాకము నందు వినియోగము. దానికి ఉపోద్ఘాతముగ ఈ బ్రాహ్మణాత్మక పంచమ ప్రపాఠక ప్రథమానువాకము నందు ప్రవర్గ్య నిష్పత్తి నిరూపించఁబడుచున్నది. ((ప్ర = ప్రపాఠకము. అ = అనువాకము. వి = విభాగము. ఇది భాష్యకారులు చేసిన అనువాక విభాగము.)

పూర్వము ఒకప్పుడు దేవతలు యశస్కాములై సాధన ద్రవ్య సమృద్ధి పరిమితమైన ఒక ప్రౌఢ యాగమును (సత్రమును) అనుష్ఠించిరి. యాగము ననుష్ఠించుటకు ప్రవృత్తులైన ఆ దేవతలు 'యజ్ఞఫలము యొక్క ఉపక్రమమున లభించు కీర్తి మన కందఱకు సాధారణమై యుండవలెను. ఏ ఒక్కరికో మాత్రము పరిమితము కారాదు' అని పరస్పరము ప్రతిజ్ఞ చేసికొనిరి. ఆ విధముగ యాగానుష్ఠానమునకు ప్రవృత్తులైన వారు పురాణ ప్రసిద్ధమైన కురుక్షేత్ర ప్రదేశమును యజ్ఞవేదికగాఁ జేసికొనిరి. ఆ యజ్ఞవేదికకు ఖాండవ మనెడి ప్రదేశము దక్షిణ దిగ్భాగముగాను, తూర్ష్ణ మనెడి ప్రదేశము ఉత్తర దిగ్భాగముగాను, పరీణత్ అను ప్రదేశము పశ్చిమ దిగ్భాగముగాను అయినవి. యజ్ఞవేదికకు అవసరమైన ఉత్కరముగా మరుదేశము (జలము లేని దేశము) అయినది. ఆ సత్ర యాగమునందు వారిలో విష్ణు శబ్దవాచ్యుఁడును, యజ్ఞాభిమానియునగు దేవుఁడు గృహపతిగా దీక్షను వహించెను. ఈ యజ్ఞమును విష్ణువు చేసెనను కారణముచే విష్ణునామముతో కీర్తి వ్యాపించెను.

తస్యకామయత । తేనాపాక్రామత్ । తం దేవా అన్వాయన్ । య

శోవరురుత్సమానాః । తస్యాన్వాగతస్య । సవ్యాద్ధనుః రజాయత । దక్షి

ణా దిషవః । తస్మాదిమధన్వం పుణ్యజన్మ । యజ్ఞజన్మా హి (౨) । త

మేకగ్ం సన్తమ్ । బహవో నాభ్యధృష్ణువన్ । తస్మా దేక మిషుధన్వి

నమ్ । బహవోఽనిషుధన్వా వాభిధృష్ణువన్తి (౩) । (ప్ర.౫, అను.౧, వి. ౨)

అర్థము: తత్ = విష్ణువు సత్ర యాగమును చేసె ననునట్టి ఆ కీర్తిని, న్యకామయత = తనకే చెందవలెని విష్ణువు మిక్కిలి కోరెను. తేన = ఆ కీర్తితోఁ గూడ, అపాక్రామత్ = విష్ణువు ఆ ప్రదేశమునుండి తొలఁగిపోయెను. దేవాః = ఇతర దేవతలు, యశః = విష్ణు యశస్సును నిరోధింప నిచ్ఛయించివవారై, తమ్ = ఆ విష్ణువును, అన్వాయన్ = అనుసరించి వచ్చిరి. అన్వాగతస్య = ఆ దేవతలతో అనుసరించి వచ్చిన, తస్య = ఆ విష్ణువు యొక్క, సవ్యాత్ = ఎడమ చేతినుండి, ధనుః = ధనువు, అజాయత = పుట్టెను. దక్షిణాత్ = కుడి చేతినుండి, ఇషవః = బాణములు అజాయన్త = పుట్టినవి. హి = ఏ కారణమువలన, యజ్ఞజన్మా = యజ్ఞమునందు పుట్టుకయో, తస్మాత్ = ఆ కారణమువలన, ఇమధన్వమ్ = ఇషు ధనువుల సమూహము, పుణ్యజన్మ = పవిత్ర జన్మము కలది.

ఏకం సన్తం తమ్ = ఒక్కఁడుగానే ఉంటున్న ఆ విష్ణువును, బహవః = బహు సంఖ్యాకులైన దేవతలు, నాభ్యధృష్ణువన్ = అభిభవించుటకు సమర్థులు కాలేక పోయిరి. తస్మాత్ = ఆ కారణమువలన, ఇమ ధన్వినమ్ = ఇషువులు ధనువులును కలిగియుండిన, ఏకమ్ = ఒకనిని, బహవః అనిషుధన్వాః = ఇషు ధనువులు లేని అనేకులు, న అభిధృష్ణువన్తి = అభిభవింప శక్తులగుటలేదు.

తాత్పర్యము: విష్ణువు సత్ర యాగము చేసె ననునట్టి కీర్తి తనకే చెందవలెననియు, ఇతరులకు చెందరాదనియు విష్ణువు గట్టిగా కోరెను. కోరి ఆ కీర్తితోఁ గూడ అతఁడు ఆ ప్రదేశమునుండి తొలఁగిపోయెను. అప్పుడు ఇతర దేవతలు విష్ణు యశస్సును నిరోధింపఁదలఁచినవారై ఆ విష్ణువు ననుసరించి వచ్చిరి. ఆ దేవతలతో అనుసరించి వచ్చిన విష్ణువు యొక్క ఎడమ చేతినుండి ఒక ధనువు, కుడి చేతినుండి అనేక బాణములును పుట్టినవి. "యజ్ఞో వై విష్ణుః" అను శ్రుతి ననుసరించి యజ్ఞమే విష్ణు స్వరూప మగుటవలన విష్ణువునుండి పుట్టినది యజ్ఞమునుండి పుట్టినదే యగును. యజ్ఞము పుణ్యరూప మగుటవలన ఇషుధన్వ స్వరూపము పుణ్యజన్మమని చెప్పఁబడుచున్నది. ఎడమ చేతియందు ధనువును కుడిచేతియందు బాణములను కలిగియున్న విష్ణువు ఒక్కఁడేయైన నను ఇషుధన్వ రహితులైన దేవతలు బహు సంఖ్యాకులైనను ఆ విష్ణువును దేవతలు పరిభవించఁ జాలరైరి. కావున లోకమువందుఁ గూడ బాణముతోడను, ధనువుతోడను కూడియున్న ఒక్క పురుషుని ఇషుధన్వ రహితులైన అనేక పురుషులు పరిభవింప సమర్థులగుట లేదు. ఆ సత్రయాగమునందు విష్ణు నామక పురుషునకు ఇతర దేవతలతోఁ గూడ యశోనిమిత్తమైన కలహము చూపఁబడినది.

సోకామయత । ఏకం మా సన్తం బహవో నాభ్యధర్షిషురి

తి । తస్య సిష్మియాణస్య తేజోఽపాక్రామత్ । తద్దేవా ఓషధీషు న్య

మృజుః । తే శ్యామాకా అభవన్ । శ్యామాకా వై నామైతే (౩) । తత్స్మ

యాకానాగ్ం స్మయాకత్వమ్ । తస్మాద్దీక్షితేనాపిగృహ్య స్మేతవ్యమ్ ।

తేజసో ధృత్యై । (ప్ర.౫, అ.౧, వి. ౩)

అర్థము: ఏకం మా సన్తమ్ = ఒక్కఁడనుగానే ఉంటున్న నన్ను, బహవః = అనేక సంఖ్యాకులు, నాభ్యధర్షిషుః ఇతి = పరిభవింపఁ జాలరైరని, సః = ఆ యజ్ఞపురుషుఁడు, అస్మయత = హాస్యము చేసెను. సిష్మియాణస్య తస్య = హాస్యము చేయుచున్న ఆ యజ్ఞపురుషుని యొక్క, (సకాశాత్ = సమీపము నుండి,) తేజః = అతని తేజస్సు, అపాక్రామత్ = తొలఁగిపోయెను. దేవాః = దేవతలు, తత్ = ఆ తేజస్సును, ఓషధీషు = ఓషధులందు, న్యమృజుః = చల్లిరి (ప్రోక్షించిరి). తే = యజ్ఞ సంబంధియైన తేజస్సుతోఁ గూడిన ఆ ఓషధి విశేషములు, శ్యామాకాః = శ్యామక నామకములు (తృణధాన్య విశేషములు), అభవన్ = అయినవి. ఏతే = ఈ ధాన్య విశేషములు, స్మయాకాః నామ వై = స్మయాక నామమునకు అర్హములైనవి. తత్ = స్మయము (హాస్యము వలన పుట్టుటవలన, స్మయాకానామ్ = స్మయాక నామమునకు అర్హములైన ఆ ధాన్య విశేషములకు, స్మయాకత్వమ్ = స్మయాక మనెడి పేరు అభిజ్ఞ వ్యవహారమందు ప్రసిద్ధమైనది. తస్మాత్ = ఆ కారణమువలన, తేజసః ధృత్యై = తేజస్సును (తనయందే) ధరించుటకై, దీక్షితేన = యజ్ఞ దీక్షను వహించిన యజమానునిచే, అపిగృహ్య = ముఖమును మఱుగు పఱచుకొని, స్మేతవ్యమ్ = హాసము చేయఁదగినది.

తాత్పర్యము: ఒక్కఁడనైన నన్ను బహు సంఖ్యాకులైనను ఆ దేవతలు పరిభవింపలేక పోయిరని ధన్వియైన యజ్ఞపురుషుఁడు నవ్వెను. గర్వముచే నవ్విన ఆ యజ్ఞపురుషుని తేజస్సు అతని నుండి తొలఁగిపోయెను. గర్వముచే ప్రయత్నము విఫలము కాఁగా సామర్థ్యము పోయినదని యర్థము. మఱల ఆ తేజస్సును స్వీకరించునేమో యని దేవతలు ఆ తేజస్సును మఱియొక చోటుకు తీసికొనిపోయి యజ్ఞపురుషునకు తెలియని విధముగ గూఢముగఁ జేయుటకై ఒక విధములైన ఓషధులందు చల్లిరి. యజ్ఞ సంబంధియైన తేజస్సుతోఁ గూడిన ఆ ధాన్య విశేషములు శ్యామాకములయ్యెను. స్మయము (హాసము) వలన ఏర్పడిన ఆ శ్యామక నామక ధాన్యములు స్మయాక నామమును ధరించుట కర్హములైనవి. కనుక ఆ ధాన్యములకు అభిజ్ఞల వ్యవహారమందు స్మయాక మనెడి నామము ప్రసిద్ధమైనది. హాసము చేయుచున్న యజ్ఞపురుషుని నుండి తేజస్సు తొలఁగి పోవుటవలన తేజస్సు యొక్క ధృతికై యజ్ఞ దీక్షితుఁడైన యజమానుఁడు ముఖమును మఱుగు పఱచుకొని హాసము చేయవలెను. దీక్షా ప్రకరణమునందు 'యజ్ఞ దీక్షితుఁడు కృష్ణవిషాణముచే కండూతిని పోఁగొట్టుకొనవలెను. ముఖముమ మఱుగుపఱచుకొని హాసము చేయవలెనని విధి ఉన్నను, ప్రసంగ వశమున ఆ విధి యిచట మఱల చెప్పఁబడినది. యజ్ఞ పురుషుని యొక్క గర్వప్రసంగముచే ఇచట దీక్షిత నియమము విధించఁబడినది.

స ధనుః ప్రతిష్క్రమ్యాభ్య తిష్ఠత్। తా ఉపదీకా అబ్రువన్వరం
వృణామహై। అథ వ ఇమగ్ం రన్ధయామ। యత్ర క్వ చ ఖనామ।
తదపోఽభితృణదామేతి। తస్మా దుపదీకా యత్ర క్వ చ ఖనన్తి।
తదపోఽభితృన్దన్తి (౪)। వారే వృతగ్ం హ్యాసామ్। తస్య జ్యామప్యా
దన్। తస్య ధనుర్విస్రవమాణగ్ం శిర ఉదవర్తయత్। తద్ద్యావాపృథివీ అను
ప్రావర్తత। యత్ప్రావర్తత। తత్ప్రవర్ష్యస్య ప్రవర్ష్యత్వమ్। యద్ధగ్ం ౩ ఇ
త్యవతత్। తద్ఘర్ష్యస్య ఘర్మత్వమ్। మహతో వీర్య మపహన్తేతి। తస్మాహ
వీరస్య మహావీరత్వమ్ (౫)। యదస్యాఃసమభరన్। తత్సమ్రాజ్ఞః
సమ్రాట్త్వమ్॥ (ప్ర.౫, అను.౧, వి.౪)

అర్థము: సః = ఆ యజ్ఞపురుషుఁడు, ధనుః = ధనువును, ప్రతిష్క్రమ్య = వంచి, అభ్యతిష్ఠత్ = అభిముఖముగ నుండెను. తాఃఉపదీకాఃఅబ్రువన్ = పుట్టను నిష్పన్నము చేయునట్టి ప్రసిద్ధములైన చీఁమలవంటి క్షుద్రజంతువులు, = దేవతలతో పలికినవి. (హే దేవాఃఇ = ఓ దేవతలారా!, ప్రథమమ్ = ప్రథమమున), వరమ్ = వరమును, వృణామహై = కోరుకొందుము. అథ = అనంతరము, వఃమీ కొఱకు, ఇమమ్ = ఈ యజ్ఞపురుషుని, రన్ధయామ = సాధింతుము. యత్ర క్వ చ = భూమియందెచ్చటనైనను, ఖనామ = త్రవ్వుదుము. తత్ = అచట, అపఃఅభి (ప్రాప్య) = అంతటను పొంది, తృణదామ ఇతి = ద్రవీకరింతుమని, వరం వృణామహై = వరమును కోరుదుము. తస్మాత్ = ఆ కారణమువలన, ఉపదీకాఃపుట్టను నిర్మించు జీవములు, యత్ర క్వ చ = ఏ ప్రదేశమునందైనను, ఖనన్తి = త్రవ్వుచున్నవి. తత్ = ఆ క్షేత్రమును, అపఃఅభి = ఉదకములను పొంది, తృన్దన్తి = ద్రవీకరించుచున్నవి. హి = ఏ కారణమువలన, ఆసామ్ = ఈ ఉపదీకములను, తత్ = ఆ ద్రవీకరణ సామర్థ్యము, వారేవృతమ్ = వరముచే సంపాదితమో, (తస్మాత్ = ఆ కారణము వలన, తత్ యుక్తమ్ = అది యుక్తమైనది.)

తస్య = ఆ ధనువుయొక్క, జ్యామపి = అల్లె తాటినిఁగూడ, ఆదన్ = భక్షించినవి. విస్రవమాణమ్ = విస్తృతముగ ఊర్ధ్వ భాగమున ప్రవర్తించిన, ధనుః = ధనువు, తస్య = ఆ యజ్ఞపురుషుని యొక్క, శిరః = శిరమును, ఉదవర్తయత్ = పైకి పడవైచెను, ప్రావర్తత యత్ = ఆ శిరస్సు ఊర్ధ్వ లోక పర్యంతము పోయి భూమిపైని పడుటవలన, తత్ = ఆ శిరస్సు, ద్యావా పృథివీ = ద్యావాభూములను, అనుప్రావర్తత = అనుక్రమముగ అంతట నుండెను. తత్ = ఆ కారణము వలన, ప్రవర్ష్యస్య = యజ్ఞ శిరస్సునకు, ప్రవర్ష్యత్వమ్ = ప్రవర్ష్యనామము సంపన్నమైనది. 'ఘ్నమ్' ఇతి అపతత్ యత్ తత్ = 'ఘ్నమ్' అను ధ్వనిచేయుచు

పడుటవలన, ఘర్మస్య = అటువంటి ధ్వనితోఁ గూడిన శిరస్సునకు, ఘర్మత్వమ్ = ఘర్మ నామము ఏర్పడినది. మహతఃవీర్యమ్ అపతత్ ఇతి = గొప్ప యజ్ఞపురుషుని యొక్క సారమైన శిరస్సు పడుటవలన, తస్మాహవీరస్య = ఆ గొప్ప యజ్ఞపురుషుని సారమైన శిరస్సునకు, మహావీరత్వమ్ = మహావీర నామము సిద్ధించినది. యత్ = ఏ కారణమువలన, అస్యాఃపృథివ్యాఃఈ పృథివి నుండి, సమభరన్ = దేవతలు బాగుగ భరించిరో, తత్ = ఆ కారణమువలన, సమ్రాజ్ఞఃబాగుగ రాజమానమైన యజ్ఞశిరస్సునకు, సమ్రాట్త్వమ్ = 'సమ్రాట్' అను పేరు ఏర్పడినది.

తాత్పర్యము: ఆ యజ్ఞపురుషుఁడు యుద్ధము చేయవలెనని యిచ్ఛయించుచున్న దేవతలను ఇటునటు నిరీక్షించుచున్నవాఁడై తన ధనువు యొక్క ఊర్ధ్వపు టంచు క్రింది భాగమున గట్టిగా లాగి అట్లే యుండెను. అప్పుడే ఆ యజ్ఞ పురుషునకు ప్రతీకారము నన్వేషించుచున్న దేవతలతో వల్మీకమును (పుట్టను) నిర్మాణము చేయునట్టి చీఁమ వంటి నన్నని జీవములు ఇట్లనెను. 'ఓ దేవతలారా! మేము ప్రథమమున ఒక వరమును కోరుచున్నాము. అనంతరము మీ కొఱకు ఈ యజ్ఞ పురుషుని సాధింతుము. వరము ఎటువంటి దనఁగా? 'భూమి యందెచ్చటనైనను మేము ముఖముతో త్రవ్వుదుము. అచట ఉదకములను పొంది ఆ క్షేత్రమును ద్రవీకరింతుము (అనునది వరము). ఆ కారణమువలన ఉపదీకములు (వల్మీకమును నిర్మించు జీవములు) ఎచ్చటనో భూమిని త్రవ్వుచున్నవి. అచట ఉదకములను పొంది ఆ ప్రదేశమును ద్రవీకరించుచున్నవి. ఉపదీకములకు ఆ ద్రవీకరణ సామర్థ్యము వరమువలన లబ్ధమైనది కనుక అది యుక్తమే.

ఆ విధముగ వరమును పొందిన ఉపదీకములు మెల్లఁగా భూమియందు ధనువు సమీపమునకు వచ్చి ధనువునకు అధో భాగమున ఎచ్చటనో లగ్నమైయున్న వింటినారిని భక్షించినవి. అనంతరము ఆ ధనువు విస్తృతముగ పైకి పోవుచు ఆ యజ్ఞ పురుషుని శిరమును ఛేదించి పైకి పోవునట్లు చేసెను. ఆ శిరము ఊర్ధ్వమున ద్యులోక పర్యంతము పోయి భారముచే అఁటనుండి భూమిపైని పడెను. అందువలన ఈ శిరము ద్యావా భూముల ననుక్రమముగ ఆవరించి యుండెను. ఈ వ్యుత్పత్తిచే ఈ శిరమునకు ప్రవర్ష్యమనెడి నామము ఏర్పడినది. పడునప్పుడు 'ఘ్నమ్' అను ధ్వని చేయుటవలన ఘర్మ నామము సిద్ధించినది. గొప్ప యజ్ఞపురుషుని సారమైన శిరము పడుటవలన మహావీర నామము కలిగెను. దేవతలు ఆ శిరమును పృథివి సమీపము నుండి తీసికొనివచ్చి ఉంచుటచే బాగుగ ప్రకాశించుటవలన సమ్రాట్ నామము సిద్ధించినది. ప్రశంసించఁబడఁబోవు హవిస్సు యొక్క ప్రశంసకై యిచట ప్రవర్ష్య ఘర్మ మహావీర సమ్రాట్ఛబ్దముల నిర్వచనము చూపఁబడినది.

తగ్ం స్తృతం దేవతా స్త్రేధా వ్యగృహ్ణత। అగ్నిః ప్రాతఃసవ
నమ్। ఇన్ద్రో మాధ్యన్దినగ్ం సవనమ్। విశ్వే దేవా స్తృతీయగ్ం సవనమ్।
తేనాపశీర్షా యజ్ఞేన యజమానాఃనాకఃశిష్టోఽవారున్ధత। నఃసువ
ర్గం లోక మభ్యజయన్॥ (ప్ర.౫, అను.౧, వి.౫)

అర్థము: తం స్రుతమ్ = శిరోరహితముగా హింసించఁబడిన ఆ యజ్ఞపురుషుని, దేవాఃదేవతలు, త్రేధా = మూఁడు విధములుగా, వ్యగృహ్ణత = తీసికొనిరి. అగ్నిఃఅగ్ని, ప్రాతఃసవనమ్ = ప్రాతఃసవనమును, ఇన్ద్రఃఇంద్రుఁడు, మాధ్యందినం సవనమ్ = మాధ్యందిన సవనమును, విశ్వే దేవాఃవిశ్వే దేవతలు, తృతీయ సవనమ్ = తృతీయ సవనమును (సాయం సవనమును), జగృహుఃతీసికొనిరి. అపశీర్ష్ణాతేన యజ్ఞేన = ప్రవర్గ్యాఖ్య శిరో రహితమైన ఆ యజ్ఞముచే, యజమానాఃయజమానులైన అగ్న్యాది దేవతలు, ఆశిషఃతామపేక్షించిన కర్మ ఫలములను, న ఆవారున్ధత = పొందలేకపోయిరి. సువర్గం లోకమ్ = స్వర్గలోకమును గూడ, న అభ్యజయన్ = జయించ (పొంద) లేకపోయిరి.

తాత్పర్యము: శిరోరహితముగా హింసించఁబడిన ఆ యజ్ఞ పురుషుని దేవతలు మూఁడు భాగములుగా తీసికొనిరి. అగ్ని ప్రాతఃసవనమును, ఇంద్రుఁడు మాధ్యందిన సవనమును, విశ్వేదేవతలు తృతీయ సవనమును తీసికొనిరి. ప్రవర్గ్య నామక శిరో రహితమును, పూర్వోక్త సవన త్రయ యుక్తమునైన ఆ యజ్ఞముచేత యజమానులైన అగ్న్యాది దేవతలు తా మపేక్షించిన కర్మఫలములను, స్వర్గమును గూడ పొందలేకపోయిరి. పూర్వము యజ్ఞ శిరస్సునకు నామ చతుష్టయ నిర్వచనమును చెప్పి అవశిష్టమైన యజ్ఞ శరీరము యొక్క ఫలమును గూర్చి అప్రయోజకత్వ కథనముచే ఆ శిరస్సు ఇచట ప్రశంసించఁబడినది.

తే దేవా అశ్వినా వబ్రువన్ (౬)। భిషజౌ వై స్థ్ఃI ఇదం యజ్ఞస్య శిరః ప్రతిధత్తమితిI తావబ్రూతాం వరం వృణామహైI గ్రహ ఏవ నావత్రాపి గృహ్యతామితిI తాభ్యా మేత మశ్విన మగృహ్ణన్I తా వేతద్యజ్ఞస్య శిరః ప్రత్యధత్తామ్I యత్ప్రవర్గ్యఃI తేన పశీర్ష్ణా యజ్ఞేన యజమానాఃI అవాకశిషోకరున్ధతI అభి సువర్గం లోక మజయన్ II (ప్ర.౫, అ.౧, వి.౬)

అర్థము: తే దేవాఃఆ అగ్న్యాది దేవతలు, అశ్వినౌఅశ్వినీ దేవతలను గూర్చి, అబ్రువన్ = పలికిరి. ("హే అశ్వినౌ! = ఓ, అశ్వినులారా!, అస్మాకం మధ్యే = మనలో, యువామ్ = మీరు), భిషజౌ = చికిత్సకులుగా, స్థఃఉంటున్నారు. అతఃఇందువలన, ఇదమ్ = ఈ, యజ్ఞస్య శిరఃయజ్ఞము యొక్క శిరస్సును, ప్రతిధత్తమ్ ఇతి = యజ్ఞ శరీరమునందు మఱల సంధానము చేయుఁడని". వరమ్ = ఉత్కృష్ట (లంచము) రూపమైన లాభమును, వృణామహైకోరుదుము. ఇతి = అని, తౌ = ఆ అశ్వినులు, అబ్రూతామ్ = పలికిరి. అత్ర = ఈ సోమయాగమునందు, నావపి = చికిత్సకులమైన మాకుఁ గూడ, గ్రహఃఏవ = గ్రహమే, గృహ్యతామ్ ఇతి = గ్రహించఁబడుఁగాక అని, వరం వృణామహైతాభ్యామ్ = ఆ అశ్వినులకొఱకు

ఆశ్వినం గ్రహమ్ = (అశ్వినీ దేవతాకమైన) ఆశ్విన గ్రహమును, అగృహ్ణన్ = గ్రహించిరి. యత్ ప్రవర్గ్యఃప్రవర్గ్య నామకమేది కలదో, తౌ = ఆ అశ్వినులు, (చికిత్స్యాఃచికిత్సచే), ఏతత్ యజ్ఞస్య శిరఃఈ యజ్ఞ శిరస్సును, ప్రత్యధత్తామ్ = శరీరమునందు మఱల సంధానము చేసిరి. సశీర్ష్ణాతేన యజ్ఞేన = శిరో యుక్తమైన ఆ యజ్ఞముచే, యజమానాఃయజమానులైన దేవతలు, ఆశిషఃతా మపేక్షించిన ఇతర యజ్ఞ ఫలములను, అవారున్ధతపొందిరి. సువర్గం లోకమ్ = స్వర్గ లోకమును గూడ, అభ్యజయన్ = పొందిరి.

తాత్పర్యము: ప్రవర్గ్య రహితమైన యజ్ఞముచే ఫలమును పొందలేనివారై దేవతలు 'ఓ అశ్వినులారా! మనలో మీరు చికిత్సకులుగా నుంటున్నారు కనుక ఈ యజ్ఞ శిరస్సును మఱల యజ్ఞ శరీరమునందు సంధించుఁడ'ని అశ్వినీ దేవతలతో పలికిరి. ఆ అశ్వినులు శిరస్సంధానమునకై లంచముగ (ఉత్కోచ రూపమున) లాభ విశేషమును కోరిరి. ఈ సోమయాగము నందు చికిత్సకులమైన మాకుఁ గూడ గ్రహమునే గ్రహించవలయును కాని, అల్పమైనది ఏదియు వద్దు. ఇదియే వారు కోరిన లాభ విశేషము. అనంతరము ఆ అశ్వినుల కొఱకు దేవతలు ఆశ్విన మనెడి గ్రహమును గ్రహించిరి. వారును ప్రవర్గ్య నామకమైన యజ్ఞ శిరస్సును యజ్ఞ శరీరమునందు సంధానము చేసిరి. ప్రవర్గ్య నామకమైన కర్మయే యజ్ఞ శరీరమునందు ప్రతిహితమైన శిరస్సు. అటువంటి ప్రవర్గ్య శిరో యుక్తమైన యజ్ఞముచే యజమానులైన దేవతలు స్వాపేక్షితములైన ఇతర ఫలములను, స్వర్గ లోకమును గూడ పొందిరి. ఇచట ప్రవర్గ్య సహిత యజ్ఞమునకు ఫలహేతుత్వము చూపఁబడినది.

యత్ప్రవర్గ్యం ప్రవృణక్తి। యజ్ఞస్యైవ తచ్ఛిరః ప్రతిదధాతి।
తేన పశీర్ష్ణా యజ్ఞేన యజమానఃI అవాకశిషో రున్ధేI అభి సువ
ర్గం లోకం జయతి। తస్మాదేష ఆశ్వినప్రవయా ఇవ। యత్ప్రవర్గ్యఃI (౭)
(ప్ర.౫, అ.౧, వి.౭) ఉత్కరో హ్యేతే తృన్దన్తి మహావీరత్వ మబ్రువ న్నుజయ న్స్తుత్త చ II

అర్థము: ప్రవర్గ్యమ్ = ప్రవర్గ్య రూప కర్మను, ప్రవృణక్తి యత్ = అనుష్ఠించుచో, తత్ = అప్పుడు, యజ్ఞస్య = యజ్ఞము యొక్క, శిరఃఏవ = శిరస్సునే, ప్రతిదధాతి = మఱల సంధానము చేసినవాఁడగుచున్నాఁడు. తేన పశీర్ష్ణా యజ్ఞేన = ఆ శిరస్సహిత యజ్ఞముచే, యజమానఃయజమానుఁడు, ఆశిషఃకోరఁదగిన ఫలములను, అవరున్ధే = పొందుచున్నాఁడు. సువర్గం లోకమ్ = స్వర్గ లోకమును, అభిజయతి = పొందుచున్నాఁడు. తస్మాత్ = ఆ కారణము వలన, ప్రవర్గ్యఃయత్ = ప్రవర్గ్యాఖ్య కర్మ విశేష మేది కలదో, ఏషఃఈ ప్రవర్గ్య నామక కర్మవిశేషము, ఆశ్విన ప్రవయాఃఇవ (ఏవ) = ప్రవృద్ధములైన ఆశ్విన మంత్రములు కలదియే.

తాత్పర్యము: ప్రవర్గ్య రూప కర్మ ననుష్ఠించిన యజమానుఁడు యజ్ఞ శిరస్సునే ప్రతిసంధానము చేసినవాఁ డగును. కనుక ప్రవర్గ్య కర్మ ననుష్ఠించవలెనను విధి ఇచట ఉన్నేయ మగుచున్నది. అందువలన యజమానుఁడు శిరస్సహిత యజ్ఞముచే అశాసనీయములైన (కోరఁదగిన) ఇతర ఫలములను, స్వర్గమును గూడ పొందును. ప్రవర్గ్యాఖ్య యజ్ఞ శిరస్సు అశ్వినులచే ప్రతి సంధానము చేయఁబడెను కనుక, ఈ ప్రవర్గ్యము అశ్విన మంత్రములు కలదియే యగుచున్నది. ఇవ శబ్దము ఏవకారార్థము.

సావిత్రం జుహోతి ప్రసూత్యై, ఇతి ॥ (ప్ర.౫, అ.౨, వి.౧)

అర్థము: సావిత్రం జుహోతి = సవిత్ర దేవతాక హవిస్సును హోమము చేయవలెను. అయమ్ = ఈ హోమము, ప్రసూత్యై = సవిత్ర దేవానుగ్రహ ప్రాప్తి కొఱకు, భవతి = అగుచున్నది.

తాత్పర్యము: బ్రాహ్మణరూపమైన పంచమ ప్రపాఠకములోని ప్రథమానువాకము నందు ఈ ప్రవర్గ్య కర్మనే విధించి, ద్వితీయానువాకాదియందు "యుఞ్జతే మనః" ఇత్యాది మంత్ర సాధ్యమైన సావిత్ర హోమము ఇచట విధించఁబడుచున్నది. "యుఞ్జతే మనః" ఇత్యాది మంత్రమును పఠించుచు ప్రవర్గ్య కర్మయందు హోమము చేయవలెను. ఈ బ్రాహ్మణ భాగము సావిత్ర హోమ విధాయకము. "యుఞ్జతే మనః" అను మంత్రమునందు "దేవస్య సవితుః పరిష్టుతిః" అని యుండుట వలన ఈ మంత్రము సావిత్ర మనఁబడుచున్నది. సావిత్ర మంత్రముచే చేయఁబడు హోమము కూడ సావిత్ర మగును. ఈ హోమవలన సవిత్ర దేవానుగ్రహము లభించును.

చతుర్గృహీతేన జుహోతి । చతుష్పాదः పశవः । పశూనేవా
వరున్ధే । చతస్రో దిశः । దిక్ష్వేవ ప్రతితిష్ఠతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౨, వి.౨)

అర్థము: చతుర్గృహీతేన = స్రువముచే జుహువునందు నాలుగు మారులు గ్రహించఁబడిన ఆజ్యముచే, జుహోతి = హోమము చేయవలెను. పశవः = పశువులు, చతుష్పాదः = నాలుగు పాదములు కలవి (తతः = అందు వలన, అయమ్ = ఈ యజమానుఁడు), పశూన్ = పశువులను, అవరున్ధే ఏవ = తప్పక పొందుచున్నాఁడు. దిశः = దిక్కులు, చతస్రः = నాలుగు, దిక్షు = దిక్కులందు, ప్రతితిష్ఠతి ఏవ = తప్పక ప్రతిష్ఠితుఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: పూర్వ విహితమైన సావిత్ర హోమము స్రువముచే జుహువునందు నాలుగు మారులు గ్రహించఁబడిన ఆజ్యముచేఁ జేయవలెను. పశువులు నాలుగు కాళ్ల కలిగియుండును. ఇచట హోమద్రవ్యమైన ఆజ్యము జుహువు లోనికి నాలుగు మారులు గ్రహించఁబడుచున్నది. కనుక చతుష్ట సంఖ్యా సామ్యముచే ఈ విధముగ హోమము చేసిన యజమానుఁడు పశువులను తప్పక పొందును. ఇట్లే ప్రధానములైన ప్రాచ్యాది

దిక్కులు నాలుగు కావున ఈ యజమానుఁడు నాలుగు దిక్కులందు తప్పక ప్రతిష్ఠావంతుఁ డగును. ఇచట హోమద్రవ్యమును విధించఁబడినది.

ఛన్దాగ్ంసి దేవేభ్యోఽపాక్రామన్ । న వో భాగాని హవ్యం వక్ష్యా
మ ఇతి । తేభ్య ఏతచ్చతుర్గృహీత మధారయన్ । పురోనువాక్యాయై
యాజ్యాయై (౧) । దేవతాయై వషట్కారాయ । యచ్చతుర్గృహీతం
జుహోతి । ఛన్దాగ్ంస్యేవ తత్ప్రీణాతి । తాన్యస్య ప్రీతాని దేవేభ్యో
హవ్యం వహన్తి ॥ (ప్ర.౫, అ.౨, వి.౩)

అర్థము: "హే దేవాः! = ఓ హవిర్భాగదేవతలారా!, వయమ్ = భాగ రహితులమైన మేము, వः = మీ యొక్క, భాగాని = హవిర్భాగములను, న వక్ష్యామः = చెప్పము (హవిర్వహనము చేయము)". ఇతి = అని, ఛన్దాంసి = నానావిధ ఛందోయుక్త పురోనువాక్యాద్యభిమాని దేవతలు, దేవేభ్యः = హవిర్భాక్కులైన దేవతలనుండి, అపాక్రామన్ = తొలఁగిపోయిరి. తేభ్యः = ఆ ఛందోభిమాని దేవతల కొఱకు, ఏతత్ చతుర్గృహీతమ్ = హోమకాలమునందలి హవిస్సు యొక్క చతుర్గ్రహణమును, అధారయన్ = భాగముగా కల్పించిరి. పురోనువాక్యాయై = పురోనువాక్యాఖ్య గాయత్రీ దేవత కొఱకును, యాజ్యాయై = యాజ్యాఖ్య త్రిష్టుబ్దేవత కొఱకును, దేవతాయై = దేవతాఖ్య జగతీ దేవత కొఱకును, వషట్కారాయ = వషట్కారాఖ్య యైన అనుష్టుబ్దేవత కొఱకును, చతుర్గృహీతమ్ = నాలుగు మారులు గ్రహించఁబడిన హవిస్సును, జుహోతి యత్ = హోమము చేయుచో, తత్ = ఆ హవిర్హోమముచే (యజమానः = యజమానుఁడు), ఛన్దాంస్యేవ = ఛందో దేవతలనే, ప్రీణాతి = సంతోష పఱచినవాఁడగుచున్నాఁడు. తాని = ఆ ఛందస్సులు, అస్య = ఈ యజమానునకు, ప్రీతాని = సంతుష్టములై, దేవేభ్యः = దేవతల కొఱకు, హవ్యమ్ = హవిస్సును, వహన్తి = వహించును.

తాత్పర్యము: 'ఓ దేవతలారా! భాగ రహితులమైన మేము మీ(కు) హవిస్సును వహించమని' నానావిధ ఛందోయుక్త పురోనువాక్యాద్యభిమాని దేవతలు హవిర్భాక్కులైన దేవతల నుండి తొలఁగిపోయిరి. అప్పుడు దేవతలు ఆలోచించి హోమకాలమందు చతుర్గ్రహణము ఛందస్సులకు ప్రీతికర మగునని, ఆ ఛందో దేవతలకు భాగములమ కల్పించిరి. అందు ప్రథమ గ్రహణము పురోనువాక్యాఖ్య గాయత్రీ దేవతకు తుష్టకరము. ద్వితీయ గ్రహణము యాజ్యాఖ్య త్రిష్టుబ్దేవతకు తుష్టికరము. తృతీయ గ్రహణము దేవతాఖ్య జగతీ దేవతకు తుష్టికరము. చతుర్థ గ్రహణము వషట్కారాఖ్యయైన అనుష్టుబ్దేవతకు తుష్టికరము. కనుక చతుర్గృహీతమైన హవిస్సుచే హోమము జరుగుచుండఁగా ఛందో దేవతలు సంతోషించుచున్నారు. సంతోషించిన ఆ ఛందోదేవతలు దేవతలకై హవిస్సును వహించుచున్నారు. పూర్వోక్తమైన చతుస్సంఖ్య ఇచట ప్రకారాంతరమున ప్రశంసించఁబడినది.

బ్రహ్మవాదినో వదన్తి । హోతవ్యం దీక్షితస్య గృహాఽఇ న
హోతవ్యాఽమితి । హవిర్వై దీక్షితః । యజ్జుహుయాత్ । హవిష్కృతం
యజమాన మగ్నౌ ప్రదధ్యాత్ । యన్న జుహుయాత్ (౨) ॥ (ప్ర.౫, అ.౨, వి.౪)

అర్థము: హోతవ్యం దీక్షితస్య గృహాఽ? = యజ్ఞ దీక్షితుఁడు ప్రవర్గ్యానుష్ఠాన కాలమునందు హోమము చేయఁదగునా? న హోతవ్యమ్? = హోమము చేయఁదగదా? ఇతి = అని, బ్రహ్మవాదినః = మంత్రజ్ఞులు, వదన్తి = పరస్పరము సంవాదము చేయుచున్నారు. దీక్షితః = దీక్షితుఁడైన యజమానుఁడు, హవిర్వై = హవిస్స్వరూపుఁడే. జుహుయాత్ = హోమము చేయుచో, హవిష్కృతమ్ = హవిస్సంపాదకుఁడైన, యజమానుని, అగ్నౌ = అగ్నియందు, ప్రదధ్యాత్ = ప్రక్షేపించినవాఁ డగును. న జుహుయాత్ = హోమము చేయనిచో-

తాత్పర్యము: ఇచట రెండు పక్షములు కలవు. సోమయాగ సంకల్పాదికము చేసి దీక్షణీయేష్టికి పూర్వమే ప్రవర్గ్య సాధనమైన మహావీరాదికము సంపాదనీయమను నట్టిది ఒక పక్షము. దీక్ష సమాప్తము కాఁగా ప్రవర్గ్యానుష్ఠాన కాలమందే సంపాదనీయ మనునది రెండవ పక్షము. అందు ప్రథమ పక్షమునందు సావిత్ర హోమము విహితమైనది. ద్వితీయ పక్షమునందు మీమాంసచే హోమమును నివారించి కేవలము మంత్రపాఠమును శ్రుతి విధించుచున్నది.

ఈ రెండింటిలో హోమ పక్షము యుక్త మగుటలేదు. యజ్ఞదీక్షితుఁడు హవిస్సంపాదకుఁడు కనుక, హవిస్స్వరూపుఁడే యగుచున్నాఁడు. అట్లు కాఁగా హవిస్సును హోమము చేయుచో, హవిస్సంపాదకుఁడైన యజమానునే అగ్నియందు ప్రక్షేపించిన (ఉంచిన) వాఁడగును. ఇచట హోమ పక్షము నివారించఁబడినది.

యజ్ఞపరు రన్తరియాత్ । యజురేవ వదేత్ । న హవిష్కృతం
యజమాన మగ్నౌ ప్రదధాతి । న యజ్ఞపరు రన్తరేతి ॥ (ప్ర.౫, అ.౨, వి.౫)

అర్థము: యజ్ఞపరుః = యజ్ఞమునకు హోమ లక్షణమైన అంగము, అన్తరియాత్ = అంతరితము (లుప్తము) అగును. యజురేవ వదేత్ = యజుస్సునే (మంత్రమునే) పఠించవలెను. (తదా = అప్పుడు), హవిష్కృతమ్ = హవిస్సంపాదకుఁడైన, యజమానమ్ = యజమానుని, అగ్నౌ = అగ్నియందు, న ప్రదధాతి = ప్రక్షేపించిన వాఁడగుట లేదు. యజ్ఞపరుః = హోమ లక్షణమైన యజ్ఞాంగమును, న అన్తరేతి = లుప్త మగుటలేదు.

తాత్పర్యము: అహోమ పక్షమున యజ్ఞమునకు హోమలక్షణమైన అంగము అంతరితమగును (అనుష్ఠించఁబడని దగును). అందువలన దోష ద్వయ పరిహారమునకై ఆహుతి ప్రక్షేపమును పరిత్యజించి యజుస్సునే పఠించవలెను. "యుఞ్జతే మనః" ఇత్యాదికము ఋక్కే గాని, యజుస్సు కాదు కదా! అనవచ్చును. అది యజుర్వేదమునందు పఠిత మగుటవలన దానిని యజుస్సుగానే భావించవచ్చును. 'యజ్యతే అనుష్ఠానే' అను వ్యుత్పత్తిచేతఁగాని యజుస్సుగా చెప్పఁబడుచున్నది. ఈ సిద్ధాంత పక్షమున హోమము లేదు. కనుక అగ్నియందు యజమాన ప్రక్షేపము లేదు. మంత్రము పఠిత మగుటవలన యజ్ఞాంగమును అంతరితము కాదు.

2. మంత్రము. దేవస్య త్వా సవితుః ప్రసవే । అశ్వినో ర్బాహుభ్యామ్ । పూష్ణో
హస్తాభ్యా మాదదే, ఇతి ॥

అర్థము: (హే అభ్రే! = ఓ అభ్రీ!,) సవితుః = ప్రేరకుఁడైన, దేవస్య = దేవుని యొక్క, ప్రసవే సతి = ప్రేరణము కలుగుచుండఁగా, అశ్వినోః = అశ్వినీ దేవతలయొక్క, బాహుభ్యామ్ = బాహు దండములచేతను, పూష్ణః = పూష దేవునియొక్క, హస్తాభ్యామ్ = హస్తములచేతను, త్వా = నిన్ను, ఆదదే = స్వీకరించున్నాను.

తాత్పర్యము: ఓ అభ్రీ! అంతర్యామియైన (ప్రేరకుఁడైన) దేవుని ప్రేరణమువలన అశ్వినీ దేవతల బాహుదండముల చేతను, పూష దేవుని హస్తములచేతను నిన్ను తీసికొనుచున్నాను. యజమానుఁడు ఈ మంత్రమును చదువుచు అభ్రిని తీసికొనవలెను. అభ్రి = భూమిని త్రవ్వుటకు సాధనమైనదియు, అగ్రభాగము పదునుగాఁ గలదియు, మోదుకఱ్ఱతోఁ జేయఁబడినదియు నగు త్రవ్వుకోలవంటి ఒక వస్తువు. అభ్రికి ఖాదిరత్వమును ఈ క్రింది బ్రాహ్మణము విధించుచున్నది.

గాయత్రీ ఛన్దాగ్ంసత్యమన్యత । తస్యై వషట్కారోఽభ్యయ్య
శిరోఽచ్ఛినత్ । తస్యై ద్వేధా రసః పరాపతత్ । పృథివీమర్ధః ప్రావిశత్ ।
పశూనర్ధః । యః పృథివీం ప్రావిశత్ (౩) । స ఖాదిరోఽభవత్ । యః
పశూన్ । సోఽజామ్ । యత్ఖాది ర్యభ్రి ర్భవతి । ఛన్దసామేవ రసేన యజ్ఞస్య
శిరః సంభరతి ॥ (ప్ర.౫, అ.౨, వి.౬)

అర్థము: గాయత్రీ = గాయత్రీ దేవత, ఛన్దాంసి = త్రిష్టుబాదులైన ఇతర చ్ఛందస్సులను, అత్యమన్యత = అతిక్రమించితినని తలఁచెను. వషట్కారః = వషట్కారాభిమానియైన దేవుఁడు, అభ్యయ్య = అభిముఖముగ వెళ్లి, తస్యై(స్యాః) = ఆ గాయత్రియొక్క, శిరః = శిరస్సును, అచ్ఛినత్ = ఛేదించెను. తస్యై = ఆ ఛిన్న ప్రదేశమునుండి, రసః = రసము, ద్వేధా = రెండు విధములుగా, పరాపతత్ = పడెను. పృథివీమ్ = భూమిని, అర్ధః = అర్ధ భాగము, ప్రావిశత్ = ప్రవేశించెను. అర్ధః = అర్ధ భాగము, పశూన్ = పశువులను, ప్రావిశత్ = ప్రవేశించెను. యః = ఏ అర్ధ భాగము, పృథివీమ్ = భూమిని, ప్రావిశత్ = ప్రవేశించెనో, సః = అది, ఖదిరః = చంద్రచెట్టు, అభవత్ = ఆయెను. యః = ఏ అర్ధ భాగము, పశూన్ = పశువులను, ప్రావిశత్ = ప్రవేశించెనో, సః = అది, అజామ్ = ఆఁడు మేఁకను, ప్రావిశత్ = ప్రవేశించెను. అభ్రిః = అభ్రి, ఖాదిః భవతి యత్ = చంద్రకఱ్ఱతోఁ జేయఁబడిన దైనచో, ఛన్దసాం రసేనైవ = ఛందస్సుల రసముచేతనే, యజ్ఞస్య = యజ్ఞముయొక్క, శిరః = ప్రవర్గ్య రూప శిరస్సు, సంభరతి = సంపాదిత మగుచున్నది.

తాత్పర్యము: పూర్వము గాయత్రీ ఛందో దేవత దివినుండి భూలోకమునకు సోమలతను తెచ్చియుండెను. ఆ సోమాహరణ గర్వముచే తాను త్రిష్టుబాదులైన ఇతర చ్ఛందో దేవతల నతిక్రమించితినని గాయత్రి తలఁచెను. అప్పుడు

వషట్కారాభిమాని దేవుఁడు క్రుద్ధుఁడై గాయత్రి కభిముఖముగ వచ్చి ఆ గాయత్రి శిరస్సును ఛేదించెను. ఆ చిన్న ప్రదేశమునుండి ప్రవించిన రసము రెండు భాగములుగా అయి పృథివి యందు, పశువులందును. ప్రవేశించినది. భూమియందు ప్రవిష్టమైన రసము చండ్రచెట్టుగా అయినది. పశువులందు ప్రవేశించిన రసము ఆఁడు మేకలోఁ జేరినది. "దేవస్య త్వా" అను మంత్రమునందు చెప్పఁబడిన అభి చండ్ర చెట్టు కట్టతో చేసినదై యుండవలెను. అట్లు చేసినచో యజ్ఞముయొక్క ప్రవర్గ్య రూప శిరస్సు ఛందస్సంబంధియైన రసముచేతనే సంపాదిత మగును. గాయత్రియందు త్రిష్టుజ్జగతీ ఛందస్సుల అక్షర ద్వయము అంతర్భూతమని 'కద్రూశ్చ' అను మంత్రమున ప్రతిపాదించఁబడినది. అందువలన గాయత్రి రసము సర్వ ఛందస్సుల రస మగుచున్నది. మహావీర నామక పాత్రమును నిర్మించుటకై మృత్తనార్థమైన అభి రెండు వైపులందు పదును కలదిగాను, వ్యామమాత్ర పరిమాణము కలదిగాను, కాష్ఠకుద్దాల రూపము కలదిగాను ఉండవలెను. వ్యామ మాత్రత్వాది లక్షణములు పంచమ కాండమందు ఉభా సంభరణ ప్రస్తావమున వివరించఁబడినవి. భాదిరముతో కూడ వికల్పము కొఱకు పక్ష త్రయమును ఈ బ్రాహ్మణము విధించు చున్నది.

యదౌదుమ్బరీ । ఊర్ష్మా ఉదుమ్బరః । ఊర్జైవ యజ్ఞస్య

శిరః సంభరతి । యద్వైణవీ । తేజో వై వేణుః (౪) । తేజసైవ

యజ్ఞస్య శిరః సంభరతి । యద్వైకఙ్కతీ । భా ఏవావరున్ధే ॥ (ప్ర.౫, అ.౨, వి.౩)

అర్థము: ఔదుమ్బరీ యత్ = అభి ఉదుంబర సంబంధియైనచో, ఉదుమ్బరః = మేడి చెట్టు, ఊర్ష్మ వా = రస రూపమే. యజ్ఞస్య = యజ్ఞముయొక్క, శిరః = ప్రవర్గ్య రూప శిరస్సు, ఊర్జైవ = రసముచేతనే, సంభరతి = సంపాదిత మగుచున్నది. వైణవీ యత్ = వెదురు సంబంధియైనచో, వేణుః = వెదురు చెట్టు, తేజః వా = తేజస్స్వరూపమే. యజ్ఞస్య శిరః = యజ్ఞముయొక్క ప్రవర్గ్య రూప శిరస్సు, తేజసైవ = తేజస్సుచేతనే, సంభరతి = సంపన్నమగుచున్నది. వైకఙ్కతీ యత్ = పుల్లవెలఁగ చెట్టునకు సంబంధించినదైనచో, భాః = దీప్తి, అవరున్ధే = పుల్లనెలఁగ చెట్టును పొందుచున్నది.

తాత్పర్యము: అభిని మేడి కట్టతోఁగాని, వెదురు కట్టతోఁగాని, పుల్లవెలఁగ చెట్టుతోఁగాని చేయఁబడినదై యుండవచ్చును. మేడి చెట్టునకు సంబంధించినదైనచో మేడిపండు ఉపదంశ (ఊరుఁగాయ) రూపమున భక్ష్యమగుటచే రసరూపమగును. అప్పుడు యజ్ఞముయొక్క ప్రవర్గ్య రూప శిరస్సు రసముచేతనే సంపాదిత మగును. వెదురుదైనచో "అగ్నిర్దేవేభ్యో నిలాయత స వేణుం ప్రావిశత్" = 'అగ్ని దేవతలనుండి వెడలి పోయి వేణువునందు ప్రవేశించె"నని శ్రుతి చెప్పుటచే అభి తేజోరూప మగును. అప్పుడు యజ్ఞ శిరస్సు తేజస్సుచేతనే సంపాదిత మగును. అభి పుల్లవెలఁగ చెట్టు దైనచో "అగ్నేః సృష్టస్య యతః । వికఙ్కతం భా ఆర్ఛత్" 'పుల్లవెలఁగ చెట్టును దీప్తి పొందెవని శ్రుతి చెప్పుటచే యజ్ఞ శిరస్సు దీప్తిచేతనే సంపాదిత మగును. ఇట్లు అభి నిర్మాణమున పక్ష త్రయము వికల్పముగఁ జెప్పఁబడినది.

దేవస్య త్వా సవితుః ప్రసవ ఇత్యభి మాదత్తే ప్రసూత్యై ।

అశ్వినోర్బాహుభ్యా మిత్యాహ । అశ్వినౌ హి దేవానా మధ్వర్యూ ఆస్తామ్ ।

పూష్ణో హస్తాభ్యా మిత్యాహ యత్యై, ఇతి ॥ (ప్ర.౫, అ.౨, వి.౮)

అర్థము: 'దేవస్య త్వా సవితుః ప్రసవే' ఇతి = "దేవస్య త్వా" అను మంత్రముచే, అభిమ్ = అభిని, ఆదత్తే = గ్రహించవలెను. ఏతత్ = ఈ గ్రహణము, ప్రసూత్యై = సవిత్ర దేవుని ప్రేరణము కొఱకు, భవతి = అగుచున్నది. అశ్వినోః బాహుభ్యామ్ ఇతి ఆహ = అశ్వినీ దేవతల బాహువులచే అభిని గ్రహించవలెనని "దేవస్య త్వా" ఇత్యాది మంత్రము చెప్పినది. అశ్వినౌ = అశ్వినీ దేవతలు, దేవానామ్ = దేవతలకు, అధ్వర్యూ = అధ్వర్యులుగా, ఆస్తాం హి = ఉండిరి కదా! 'పూష్ణో హస్తాభ్యామ్' ఇతి ఆహ = పూష దేవతల యొక్క హస్తములచేత అభిని గ్రహించవలెనని పై మంత్రము చెప్పినది. ఏతత్ = ఈ హస్తములచే గ్రహించుట, యత్యై = నియమముకొఱకు, భవతి = అగుచున్నది.

తాత్పర్యము: ఈ బ్రాహ్మణ భాగము "దేవస్య త్వా" ఇత్యాది మంత్రమును వ్యాఖ్యానించినది. తాత్పర్యము స్పష్టము.

3. మంత్రము. **అభ్రిరసి నారిరసి । ఆధ్వర్యవకృద్భ్యేవేభ్యః ।**

అర్థము: (హే ఖనన హేతో! = ఓ ఖనన హేతువా!, త్వమ్ = నీవు,) అభ్రిః = ఎవనిచే తను భంగము చేయఁబడని దానవు, అసి = అగుచున్నావు. నారిః = మహావీర పాత్రమును కోరునట్టి నరులకు, ఉపకారివి, అసి = అగుచున్నావు. దేవేభ్యః = దేవతలకొఱకు, ఆధ్వర్యవకృత్ = యాగ నిష్పాదికవు, అసి = అగుచున్నావు.

తాత్పర్యము: ఖనన హేతువైన ఓ అభ్రి! నీవు ఎవరిచేతను భంజింపఁబడనిదానవు, మహావీర పాత్రమును కోరు నరులకు ఉపకారివి, దేవతలకై యాగనిష్పాదికవు నగుచున్నావు. ప్రవర్గ్య కర్మయందు ఉపయోగించఁబడు మహావీర పాత్రము మృత్తుతో చేయఁదగినది. ఆ మృత్తును అభిచే భూమిని త్రవ్వి తీయవలెను. ఈ విధముగ అభి ఉపకారి యగుచున్నది. ఈ బ్రాహ్మణము ఆభ్యుదానమునందు మంత్ర వినియోగమును చెప్పి, ఆ మంత్రమును వివరించినది.

వజ్ర ఇవ వా ఏషా । యదభ్రిః । అభ్రిరసి నారిరసీత్యాహ । శాన్త్యై । (ప్ర.౫, అ.౨, వి.౯)

అర్థము: అభ్రిః యత్ = అభ్రి యనునది ఏది కలదో, ఏషా = ఇది, వజ్రః ఇవ వా = వజ్రమువంటిదే. "అభ్రిరసి నారిరసి" ఇతి ఆహ = "అభ్రిరసి నారిరసి" అని శ్రుతి చెప్పినది. ఏతత్ = ఈ చెప్పుట, శాన్త్యై = శాంతికొఱకు, భవతి = అగుచున్నది.

తాత్పర్యము: ఖనన సాధనమైన అభ్రి తీక్ష్ణాగ్రము కనుక వజ్ర సమానము. ఇది నరులకు ఉపకారిణి యగుటవలన శాంతి కలుగును. 'అభ్రిరసీత్యాది' మంత్రము నందలి పూర్వభాగమునకు ఈ బ్రాహ్మణము తాత్పర్యమును తెలియఁజేసినది.

అధ్వరకృద్దేవేభ్య ఇత్యాహ । యజ్ఞో వా అధ్వరః ।

యజ్ఞకృద్దేవేభ్య ఇతి వావదైతదాహ, ఇతి ॥ (ప్ర.౫, అ.౨, వి.౧౦)

అర్థము: "అధ్వరకృద్దేవేభ్యః" ఇతి ఆహ = 'అధ్వరకృద్దేవేభ్యః' అని శ్రుతి చెప్పినది. అధ్వరః = అధ్వరము, యజ్ఞః వా = యజ్ఞమే. అధ్వరకృద్దేవేభ్యః ఇతి వావ ఏతత్ ఆహ = అభి దేవతలకై యజ్ఞనిష్పాదకమనియే చెప్పినది.

తాత్పర్యము: స్పష్టము. ఈ బ్రాహ్మణము అభిరసేత్యాది మంత్రమునందలి ఉత్తరభాగమునకు తాత్పర్యమును తెలియఁ జేసినది.

4. మంత్రము. ఉత్తిష్ఠ బ్రహ్మణస్పతే (౧) । దేవయన్తస్త్వేమహే । ఉపప్రయన్తు

మరుతః సుదానవః । ఇన్ద్ర ప్రాశూర్భవా సచా, ఇతి ॥

అర్థము: హే బ్రహ్మణస్పతే! = మంత్రపాలకుఁడవైన ఓ బ్రహ్మా!, ఉత్తిష్ఠ = లెమ్ము. దేవయన్తః = దేవతలను కోరుచున్న మేము. త్వా = బ్రహ్మవైన నిన్ను, ఈమహే = ప్రార్థించుచున్నాము. సుదానవః = శోభనమైన ఫలము నొసఁగునట్టి, మరుతః = దేవతలు, ఉపప్రయన్తు = సమీపమున ప్రకర్షముగ వెళ్లుదురు గాక. హే ఇన్ద్ర! = ఓ యింద్రా!, సచా = మాతోఁగూడ, ప్రాశూః = శీఘ్రగామివి, భవా(వ) = అగుము.

తాత్పర్యము: మంత్రపాలకుఁడవైన ఓ బ్రహ్మా! మృత్తనన ప్రదేశమునకు పోవుటకై ఈ స్థానమునుండి లెమ్ము. దేవతలను కోరుచున్న మేము బ్రహ్మవైన నిన్ను ప్రార్థించుచున్నాము. (ఈ మంత్ర భాగమును పఠించుచు యజమానుఁడు బుత్విజులలో నొకఁడైన బ్రహ్మ నాహ్వానించవలెను). శోభనమైన యజ్ఞఫలము నొసఁగునట్టి దేవతలు సమీపమున పోవుదురు గాక. ఓ యింద్రా! మాతోఁగూడ శీఘ్రగామివి కమ్ము. (ఈ మంత్ర భాగము బ్రహ్మ యజమానుఁడు ఉభయులును పఠించవలెను).

ఉత్తిష్ఠ బ్రహ్మణస్పత ఇత్యాహ । బ్రహ్మాణైవ యజ్ఞస్య

శిరోక్షేతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౨, వి.౧౦)

అర్థము: 'ఉత్తిష్ఠ బ్రహ్మణస్పతే' ఇతి ఆహ = 'ఉత్తిష్ఠ బ్రహ్మణస్పతే' అని శ్రుతి చెప్పుటచే, బ్రహ్మాణైవ = బుత్విజుఁడైన బ్రహ్మతోడనే, (యజమానః = యజమానుఁడు), యజ్ఞస్య శిరః = యజ్ఞముయొక్క శిరో రూపమైన ప్రవర్గ్య పాత్రమును, అచ్ఛ = పొందుటకై, ఏతి = వెళ్లుచున్నాఁడు, ఇతి = అని, అర్థము.

తాత్పర్యము: 'ఉత్తిష్ఠ బ్రహ్మణస్పతే' అని మంత్రము చెప్పుటచే యజ్ఞము యొక్క శిరో రూపమైన ప్రవర్గ్య పాత్రమును పొందుటకై యజమానుఁడు బుత్విజుఁడైన బ్రహ్మతోఁ గూడ వెళ్లుచున్నాఁడని యర్థము. ఈ బ్రాహ్మణము మంత్ర తాత్పర్యమును తెలియజేసినది.

5. మంత్రము. ప్రైతు బ్రహ్మణస్పతిః । ప్র দেవ্যেতু সূনৃতা । অচ্ছা వీరం నర్యం పఙ్క్తిరాధసమ్ ।

దేవా యజ్ఞం నయన్తు నః, ఇతి ॥

అర్థము: నర్యమ్ = యజమానులకు హితమైనదియు, పఙ్క్తిరాధసమ్ = యజ్ఞ సాధకమునైన, వీరమ్ = మహావీర నామక పాత్రమును, అచ్ఛా(చ్ఛ) = పొందుటకై, బ్రహ్మణస్పతిః = మంత్ర పాలకుఁడగు బుత్విగ్బ్రహ్మ, ప్రైతు = ప్రథమమున వెళ్లుగాక. సూనృతా దేవీ = మంత్రమునందలి ప్రియ వాక్య రూపయైన దేవి, ప్రైతు = ప్రకర్షముగ వెళ్లుగాక. దేవాః = దేవతలు, నః = మాయొక్క, యజ్ఞమ్ = యజ్ఞమును, నయన్తు = పొందింతురు (నిర్వహింతురు) గాక.

తాత్పర్యము: (మహావీర మనెడి పాత్రము ప్రవర్గ్యాఖ్య కర్మకు అంగము. ఆ పాత్రమును నిర్మించుటకై ఒక విధమైన మట్టి కావలెను. ఆ మట్టి ఉన్న ప్రదేశమునకు ఖనన సాధనమైన అభిని, కృష్ణాజినమును తీసికొని మేకను, అశ్వమును ముందు భాగమున నడిపించుచు ప్రథమమున బ్రహ్మయను బుత్విజుఁడు, పిమ్మట యజమానుఁడును ఈ మంత్రమును పఠించుచు మృత్తనన ప్రదేశమునకు పోవలెను). మంత్ర పాలకుఁడైన బుత్విగ్బ్రహ్మ, మంత్ర గత ప్రియవాక్య రూప దేవియు మహావీర పాత్రమును పొందుటకై పోవుదురు గాక. దేవతలు మా యజ్ఞమును నిర్వహింతురు గాక. మహావీర పాత్రము యజమానులకు హితమైనది. యజ్ఞసాధక మైనది కూడ.

ప్రైతు బ్రహ్మణస్పతి రిత్యాహ । ప్రేత్యైవ యజ్ఞస్య శిరోక్షేతి,

ఇతి ॥ (ప్ర.౫, అ.౨, వి.౧౨)

అర్థము: 'ప్రైతు బ్రహ్మణస్పతిః' ఇతి ఆహ = మంత్ర పాలకుఁడైన బుత్విగ్బ్రహ్మ ప్రథమమున వెళ్లుగాక అని మంత్రము చెప్పినది. ప్రేత్యైవ = ప్రథమమున వెళ్లియే, యజ్ఞస్య = యజ్ఞముయొక్క, శిరః = శిరో రూపమైన మహావీర పాత్రమును, అచ్ఛ = పొందుటకై, ఏతి = వెళ్లవలెను, ఇతి = అని, అర్థము.

తాత్పర్యము: మంత్రపాలకుఁడైన బుత్విగ్బ్రహ్మ ప్రథమమున వెళ్లుగాక అని మంత్రము చెప్పినది. బుత్విగ్బ్రహ్మ ప్రథమమున వెళ్లియే యజ్ఞ శిరో రూపమైన మహావీర పాత్రమును పొందవలెనని యర్థము. ఈ బ్రాహ్మణము మంత్రము యొక్క ప్రథమ పాదమునందలి 'ప్రైతు' శబ్దము యొక్క తాత్పర్యమును తెలియఁజేసినది.

ప্র দেవ্যేతు సూనృతేత్యాహ । యజ్ఞో వై సూనృతా, ఇతి ॥ (ప్ర.౫, అ.౨, వి.౧౩)

అర్థము: ప্র দেవ্যేతు సూనృతా ఇతి ఆహ = 'ప్రియవాక్య రూప దేవి ప్రకృష్టముగ వెళ్లుగాక' అని మంత్రము చెప్పినది. యజ్ఞః వై = యజ్ఞమే, సూనృతా = ప్రియ వాక్య యుక్తము.

తాత్పర్యము: స్పష్టము. ఈ బ్రాహ్మణము ద్వితీయ పాదమునందలి సూనృతా శబ్దమునకు ప్రియవాక్య యజ్ఞమని వివక్ష చేసినది.

అచ్ఛా వీరం నర్యం పఙ్క్తిరాధస మిత్యాహ । పాఙ్క్తో వై యజ్ఞः, ఇతి ॥ (ప్ర.౫, అ.౨, వి.౦౪)

అర్థము: 'అచ్ఛా వీరం నర్యం పఙ్క్తిరాధసమ్' ఇతి ఆహ = యజమానులకు హితమైనదియు, యజ్ఞ సాధకము నగు మహావీర పాత్రమును పొందుటకు' అని పై మంత్రమునందలి తృతీయ పాదము చెప్పినది. పాఙ్క్తः వై = ధానా కరంభాది పంచ హవిర్యుక్తమైనదియే, యజ్ఞः = యజ్ఞము.

తాత్పర్యము: తృతీయ పాదమునందు 'పఙ్క్తిరాధసమ్' అను పదమునకు యజ్ఞసాధక మని అర్థము చెప్పఁబడినది. పాఙ్క్తమనఁగా ధానా కరంబాది పంచ హవిస్సులతోఁ గూడి యుండుటచే యజ్ఞము పాంక్త మనఁబడుచున్నదని యర్థమును ఈ బ్రాహ్మణము వివరించినది.

దేవా యజ్ఞం నయన్తు న ఇత్యాహ । దేవానేవ యజ్ఞనియాः కురుతే, ఇతి ॥ (ప్ర.౫, అ.౨, వి.౦౫)

అర్థము: దేవాः యజ్ఞం నయన్తు నः ఇతి ఆహ = 'దేవతలు మా యజ్ఞమును నిర్వహింతురు (ప్రవర్తింపఁజేయుదురు) గాక' అని పై మంత్రములోని చతుర్థ పాదము చెప్పినది. దేవానేవ = దేవతలనే, యజ్ఞనియాः = యజ్ఞ ప్రవర్తకులనుగా, కురుతే = యజమానుఁడు చేయుచున్నాఁడు.

తాత్పర్యము: దేవతలు మా యజ్ఞమును నిర్వహింతురు గాక యని యజమానుఁడు కోరుటచే దేవతలనే యజ్ఞ ప్రవర్తకులనుగా (నేతలనుగా) చేయుచున్నాఁడని యర్థము. ఈ బ్రాహ్మణము 'దేవా యజ్ఞమ్' ఇత్యాది మంత్ర చతుర్థ పాదము యొక్క తాత్పర్యమును తెలియఁజేసినది.

6. మంత్రము. దేవీ ద్యావాపృథివీ అను మేకమగ్ంసాథామ్ ।

అర్థము: హే ద్యావాపృథివీ దేవీ! = ఓ ద్యావా పృథివీ దేవతలారా!, మే = నా (వ్యాపారమును), అస్యమంసాథామ్ = అనుమతముగాఁ జేయుఁడు.

తాత్పర్యము: ఓ ద్యావా పృథివీ దేవతలారా! నా వ్యాపారమును అనుమతముగాఁ జేయుఁడు. (మృత్తనన ప్రదేశమునకు ఉత్తర భాగమున కృష్ణాజినమును ప్రాచీన గ్రీవముగాను, ఉత్తర లోమముగాను పఱచి ఈ మంత్రమును పఠించుచు మృత్తనన ప్రదేశము నభిమంత్రించవలెను.)

దేవీ ద్యావాపృథివీ అను మేకమగ్ంసాయా మిత్యాహ ।
అభ్యామేవానుమతో యజ్ఞస్య శిరः సంభరతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౨, వి.౦౬)

అర్థము: 'దేవీ ద్యావాపృథివీ అను మేకమగ్ంసాథామ్' ఇతి ఆహ = 'ఓ ద్యావా పృథివీ దేవతలారా! మీరు నా వ్యాపారమును అనుమతించుఁడు' అని మంత్రము చెప్పినది. ఆభ్యామేవ = ఈ ద్యావా పృథివీ దేవతలచేతనే, అనుమతः = యజమానుఁడు అనుమతించఁబడినవాఁడై, యజ్ఞస్య = యజ్ఞముయొక్క, శిరः = శిరో రూప మహావీర పాత్రమును, సంభరతి = సంపాదించుచున్నాఁడు.

తాత్పర్యము: యజమానుఁడు ద్యావా పృథివీ దేవతల అనుమతిని పొందినవాఁడై యజ్ఞ శిరో రూపమైన మహావీర పాత్రమును సంపాదించుచున్నాఁడని మంత్రము చెప్పినది. ఈ బ్రాహ్మణము మంత్రమునకు దేవతల అభ్యనుజ్ఞ యందు తాత్పర్యమని తెలియఁజేసినది.

7. మంత్రము. బ్రుధ్యాసమద్య । ముఖస్య శిరः (౭) ॥

అర్థము: అద్య = ఈ యజ్ఞమునందు, బ్రుధ్యాసమ్ = కర్మచే సమృద్ధుఁడ నగుదును. (ఇదమ్ = ఈ మృ(రూపము) ముఖస్య = యజ్ఞమునకు, శిరः = శిరస్థానీయమైన ప్రవర్గ్య పాత్ర రూపము.

తాత్పర్యము: ఈ యజ్ఞమునందు కర్మ సమృద్ధుఁడ నగుదును. ఈ మృత్తు యజ్ఞమునకు శిరస్థానీయమైన ప్రవర్గ్య పాత్ర రూపము. ('బ్రుధ్యాసమద్య' అను మంత్ర భాగమును పఠించుచు అభిచే మృత్తనన ప్రదేశమును త్రవ్వవలెను. 'ముఖస్య శిరः' అను మంత్రభాగమును పఠించుచు మట్టిని తీయవలెను.)

బ్రుధ్యాసమద్య ముఖస్య శిర ఇత్యాహ । యజ్ఞో వై ముఖः ।
బ్రుధ్యాసమద్య యజ్ఞస్య శిర ఇతి వావైతదాహ ॥ (ప్ర.౫, అ.౨, వి.౦౭)

అర్థము: బ్రుధ్యాసమద్య ముఖస్య శిరः ఇతి ఆహ = 'ఈ యజ్ఞమునందు కర్మ సమృద్ధుఁడ నగుదును. ఈ మృత్తు యజ్ఞమునకు శిరస్థానీయమైన ప్రవర్గ్య రూపము' అని మంత్రము చెప్పినది. యజ్ఞः వై ముఖः = ముఖ శబ్దార్థము యజ్ఞమే. బ్రుధ్యాసమద్య యజ్ఞస్య శిర ఇతి వావ ఏతత్ ఆహ = ముఖ శబ్దార్థము యజ్ఞము కనుకనే 'ముఖస్య శిరः' అని మంత్రము చెప్పినది.

తాత్పర్యము: స్పష్టము. ఈ బ్రాహ్మణము "బ్రుధ్యాసమద్య", "ముఖస్య శిరः" అను రెండు మంత్రములను కలిపియే వ్యాఖ్యానించినది.

8. మంత్రము. ముఖాయ త్వా । ముఖస్య త్వా శీర్ష్ణే ।

అర్థము: (హే మృత్తికే! = ఓ మృత్తికా!), త్వా = నిన్ను, ముఖాయ = యజ్ఞము కొఱకు, (హరామి = తీయుచున్నాను). త్వా = నిన్ను, ముఖస్య = యజ్ఞము యొక్క, శీర్ష్ణే = శిరో రూప ప్రవర్గ్యము కొఱకు, (నిర్వపామి = నిర్వాపము చేయుచున్నాను (ఉంచుచున్నాను).

తాత్పర్యము: ఓ మృత్తికా! యజ్ఞము కొఱకు నిన్ను తీయుచున్నాను. ఆ విధముగ యజ్ఞమునకు శిరోరూపమైన ప్రవర్గ్యమునకై కృష్ణాజినమందు నిన్ను ఉంచుచున్నాను. ("మఖస్య త్వా" అను మంత్ర భాగమును పఠించుచు మట్టిని తీయవలెను. "మఖస్య త్వా శీర్ష్ణే" అను మంత్ర భాగముమ పఠించుచు ఆ మట్టిని కృష్ణాజినము నందు ఉంచవలెను.

మ్రఖాయ॑ త్వా మ్రఖస్య॑ త్వా శీర్ష్ణ ఇత్యా॑హ ।

నిర్ది॑శ్యైవైనద్ధరతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౨, వి.౧౮)

అర్థము: మఖాయ త్వా మఖస్య త్వా శీర్ష్ణే ఇతి అహ = 'ఓ మృత్తికా! యజ్ఞముకొఱకు నిన్ను తీయుచున్నాను. యజ్ఞమునకు శిరో రూపమైన ప్రవర్గ్యమునకై నిన్ను కృష్ణాజినమం దుంచుచున్నాను' అని మంత్రము చెప్పినది. నిర్దిశ్యైవ = యజ్ఞము కొఱకు ఇచట హరణ నిర్వచనములను చెప్పియే, ఏతత్ = ఈ మృత్స్వరూపమును తీయవలెను. మఱియు కృష్ణాజినమునందు ఉంచవలెను.

తాత్పర్యము: స్పష్టము. బ్రాహ్మణము మృద్గ్రయమును ఒక్కసారిగానే వ్యాఖ్యానించినది.

త్రి॑ర్హరతి । త్రయ॑ ఇమే॑ లో॑కాః । ఏ॑భ్య ఏ॑వ లో॑కే॑భ్యో

య॒జ్ఞస్య॒ శిర॒ః సం॑భరతి । తూ॒ష్ణీం॒ చతు॒ర్థగ్ం॑ హర॑తి । అప॑రిమితా॒దేవ

య॒జ్ఞస్య॒ శిర॒ః సం॑భరతి ॥ (ప్ర.౫, అ.౨, వి.౧౯)

అర్థము: త్రిః హరతి = మూడు సార్లు చెప్పఁబడిన మట్టిని మూఁడు మారులు మంత్రోచ్చారణ పూర్వకముగ తీయవలెను. ఇమే లోకాః = ఈ భూరాది లోకములు, త్రయః = త్రిసంఖ్యాకములు. ఏభ్యః లోకేభ్యః ఏవ = ఈ ముల్లోకముల నుండియే, యజ్ఞస్య శిరః సంభరతి = యజ్ఞమునకు శిరో రూపమైన ప్రవర్గ్యమును సంపాదించినవాఁ డగుచున్నాఁడు. తూష్ణీమ్ = మంత్రోచ్చారణ రహితముగ చతుర్థమ్ = నాల్గవ మారు, హరతి = మట్టిని తీయవలెను. అపరిమితాదేవ = పరిమితము కాని మృత్స్వరూపమునుండియే, యజ్ఞస్య శిరః సంభరతి = యజ్ఞ శిరో రూప ప్రవర్గ్యమును సంపాదించినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: పూర్వోక్తమైన మంత్రమును పఠించుచు మూఁడు మారులు మట్టిని తీయవలెను. ఈ భూరాది లోకములు త్రిసంఖ్యాకములు కనుక ఈ ముల్లోకముల నుండియే యజ్ఞ శిరో రూప ప్రవర్గ్యము సంపాదించఁబడిన దగును. నాల్గవ మారు మంత్రోచ్చారణ రహితముగ మట్టిని తీయవలెను. ఇట్లు తీయుటవలన అపరిమిత మృత్స్వరూపము నుండియే యజ్ఞ శిరో రూప ప్రవర్గ్యము సంపాదించఁబడిన దగును. మృత్తును తీయుటయందు నియమములను ఈ బ్రాహ్మణము విధించినది.

మృ॒త్స్నాదగ్రే॑ హరతి । తస్మా॑న్మృ॒త్స్నాః క॑రు॒ణ్యత॑మః ॥ (ప్ర.౫, అ.౨, వి.౨౦)

అర్థము: అగ్రే = వక్ష్యమాణ వరాహవిహితాది సంభారములకంటె ప్రథమమున, మృత్స్నాత్ = మట్టిని త్రవ్విన గర్త (గుంట) నుండి, హరతి = మట్టిని తీయవలెను. తస్మాత్ = ఆ కారణమువలన, మృత్స్నాః = మట్టిని త్రవ్విన గర్తము, కరుణ్యతమః = అత్యంత కృపాళువు.

తాత్పర్యము: ప్రవర్గ్యమునకు ఇతర సంభారములైన వరాహ విహితాదులకంటె ముందుగానే మట్టిని త్రవ్వి ఆ త్రవ్విన ప్రదేశము (గర్తము) నుండి మట్టిని తీయవలెను. మృత్స్ననము (గర్తము) తనవేదనను లెక్కచేయక యజమానోపకారమునకై మృత్తు నొసఁగుచున్నది. కనుక, ఈ మృత్స్ననము అత్యంత కృపాళువు. కనుక మృత్స్ననము నుండియే మృత్తును తీయవలెను. కాని, ఇతరమునుండి తీయరాదని వక్ష్యమాణ సంభారముల కంటె మృత్తువకు ప్రాథమ్యమును ఈ బ్రాహ్మణము విధించుచున్నది.

9. మంత్రము. **ఇయ॑త్యగ్రే॑ ఆసీః ।**

అర్థము: (హే వరాహ విహిత! = వరాహము తన దంష్ట్రచే తీసిన ఓ మృత్స్వరూపమా!,) ఇయతి అగ్రే = ఈ మాత్రము పురోదేశమువందు, (త్వమ్ = నీవు), ఆసీః = ఉంటివి.

తాత్పర్యము: వరాహము తన దంష్ట్రచే భూమినుండి తీసిన మట్టి వరాహ విహిత మనఁబడును. అది యిచట సంబోధించఁ బడుచున్నది. ఓ వరాహ విహితమా! నీవు ఈ మాత్రము పురోదేశమున (ఎదుట) ఉంటివని యర్థము. అచట ఎదుట ఉన్న వరాహ విహితమనెడి మృత్తు యజమానుఁడు అభిచే త్రవ్వి తీసిన మృత్తుకంటె ముందే ఉన్నది. ఆ వరాహ విహిత మృత్తును "ఇయత్యగ్ర ఆసీః" అను మంత్రముచే అభిమంత్రించవలెను. అనఁగా- అభిచే త్రవ్వఁబడు ప్రదేశమును, ఇంకను ప్రవర్గ్యమున కవసరములైన ఇతర సంభారములను గూడ "దేవీ ద్యావా పృథివీ" ఇత్యాది మంత్రముచే అభిమంత్రించవలెననియు, వరాహ విహిత మృత్తును మాత్రము "ఇయత్యగ్ర ఆసీః" అను మంత్రముచే అభిమంత్రించవలెననియు తాత్పర్యము.

10. మంత్రము. **ఋధ్యా॑స॒మద్య । మ్రఖ॑స్య॒ శిర॑ః । మ్రఖా॑య॒ త్వా । మ్రఖ॑స్య॒ త్వా॒ శీర్ష్ణే, ఇతి ॥**

వివరణము: ఈ మంత్రములకు 7,8 మంత్రముల వ్యాఖ్యానములను చూడుఁడు. వరాహ విహిత మృత్తును తీసికొనునప్పుడు పఠించవలసిన వగుటచే ఈ మంత్రములు మఱల ఇచట ఆమ్నాతము లైనవి.

ఇయ॑త్యగ్ర॑ ఆసీరిత్యా॑హ । అస్యామే॒వాఽఽత్మన్భ॑ర॒మ్ భ॑ర్తారం॒ య॒జ్ఞస్య॒

శిర॒ః సం॑భరతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౨, వి.౨౧)

అర్థము: ఇయతి అగ్రే ఆసీః ఇతి ఆహ = 'ఓ వరాహ విహితమా! నీవు ఈ మాత్రము పురోదేశమున ఉన్నావు' అని మంత్రము చెప్పినది. అస్యామేవ = ఈ సమస్త భూమి యందును, అచ్ఛమ్బట్కారమ్ = ఒక్క రేణువు కూడ వ్యర్థము కాని విధముగ, (అనేవ = ఈ వరాహ విహిత రూప సంభారముచేత,) యజ్ఞస్య శిరః = యజ్ఞము యొక్క శిరో రూప ప్రవర్గ్యము, సంభరతి = సంపాదిత మగుచున్నది.

తాత్పర్యము: వరాహ విహితము ఏ మాత్రము కలదో, వరాహముచే ఉద్ధృతమగుటచే ఇది యంతయు భూమి. కనుక వరాహ విహిత సంభారముచే ఈ సమస్త భూమియందును ఒక్క మృదంశము కూడ వ్యర్థము కాని విధముగ యజ్ఞ శిరో రూప ప్రవర్గ్యము సంపాదిత మగుచున్నది. ఈ బ్రాహ్మణము "ఋధ్యాసమద్య" ఇత్యాది వరాహ విహిత సంభార మంత్రముల తాత్పర్యమును తెలియఁజేసినది.

11. మంత్రము. దేవీర్వఫ్మీరస్య భూతస్య ప్రథమజా ఋతావరీః, ఇతి ॥

అర్థము: హే వఫ్మీః (వఫ్మ్యః) దేవీః (దేవ్యః)। = ఓ వల్మీక నిష్పాదక క్షుద్ర జంతు స్వరూప దేవతలారా!, (యూయమ్ = మీరు), అస్య భూతస్య = ఈ ప్రాణి జాతమునకు, ప్రథమజాః = ప్రథమమున పుట్టినవారు. (తాదృశ్యః = అటువంటి మీరు,) ఋతావరీః = యజ్ఞవతులు, భవథ = అగుఁడు.

తాత్పర్యము: వల్మీకమును (పుట్టను) నిర్మించునట్టి అల్ప జంతువులు వఫ్ము లనఁబడును. ఆ వఫ్ముల నధిష్ఠించి యుండు దేవతలు ఇచట సంబోధించఁబడుచున్నారు. ఆ వఫ్మి దేవతలు ఈ భూతజాతమునకు ప్రథమమున పుట్టిరి. అటువంటి వఫ్మి దేవతలారా! మీరు సంభార రూపమున యజ్ఞమును నిష్పన్నము చేయుచున్నారు. కనుక యజ్ఞవతులు కండు. అభిచే త్రవ్వి తీసిన మట్టి, వరాహ విహిత మృత్తు మొదలగునవి యజ్ఞమునందు ఉపయోగింపఁబడు ద్రవ్యములు కనుక ఇవియన్నియు యజ్ఞ సంభారము లనఁబడును. ఈ మంత్రమును చదువుచు పుట్టమట్టిని అభిమంత్రించవలెను.

12. మంత్రము. ఋధ్యాసమద్య। ముఖస్య శిరః (౩)। ముఖాయ త్వా। ముఖస్య

త్వా శీర్ష్ణే, ఇతి ॥

వివరణము: "దేవీర్వఫ్మీరస్య" అను మంత్రముచే అభిమంత్రితమైన వల్మీకి వపకు (పుట్టమట్టికి) ఈ "ఋధ్యాసమద్య" ఇత్యాదులు సంభరణ మంత్రములు. ఈ మంత్రములకు 7, 8 మంత్రములు వ్యాఖ్యానములను చూడుఁడు.

ఊర్జం వా ఏతగ్ం రసం పృథివ్యా ఉపదీకా ఉద్దిహన్తి। (౬)

యద్వల్మీకమ్। యద్వల్మీక వపా సంభారో భవతి। ఊర్జమేవ

రసం పృథివ్యా అవరున్ధే। అథో శ్రోత్రమేవ। శ్రోత్రగ్ం హ్యేత

త్పృథివ్యాః। యద్వల్మీకః। (ప్ర.౫, అ.౩, వి.౨౨)

అర్థము: వల్మీకం యత్ = వల్మీక మనునది ఏది కలదో, (ఏతత్ = దీనిని), ఉపదీకాః = ఉపదీకములు (క్షుద్ర జంతువులు), పృథివ్యాః = భూమినుండి, ఊర్జమ్ = అన్నహేతువైన, ఏతం రసం వై = ఈ సారమైన మట్టిని, ఉద్ధరించి (పైకి తీసి), దిహన్తి = పుట్టను చేయుచున్నవి. వల్మీక వపా సంభారః భవతి యది = ప్రవర్గ్యమునకు వల్మీక వప అనెడి సంభారము ఉన్నచో, (యజమానః = యజమానుఁడు) పృథివ్యాః రసమ్ ఊర్జమేవ = భూమియొక్క సారమైన అన్నమునే, అవరున్ధే = పొందుచున్నాఁడు. వల్మీకః యత్ = వల్మీకము ఏది కలదో, ఏతత్ = ఇది, పృథివ్యాః = భూమికి, శ్రోత్రం హి = శ్రోత్రమే.

తాత్పర్యము: ఉపదీకములు భూమినుండి అన్నహేతువైన సారమైన మట్టిని పైకి తీసి పుట్టనుగా (వల్మీకమునుగా) చేయుచున్నవి. కనుక వల్మీక వపా సంభరణముచే యజమానుఁడు భూమి సారమైన అన్నమునే పొందును. మఱియు కర్ణ శష్కుల్యాకార సామ్యముచే వల్మీకము భూమికి శ్రోత్రమే యగుచున్నది. ఈ బ్రాహ్మణము వల్మీక వపా సంభరణమును విధించినది. అందువలన వల్మీక వప (పుట్టమట్టి) ప్రశస్తమైనది.

అబధిరో భవతి। య ఏవం వేద, ఇతి ॥ (ప్ర.౫, అ.౩, వి.౨౩)

అర్థము: యః = ఏ పురుషుఁడు, ఏవమ్ = వల్మీకము భూమికి శ్రోత్రమే యను విధముగ, వేద = తెలిసికొనుచున్నాఁడో, సః = అతఁడు, అబధిరః = బాధిర్యము (చెవుడు) లేనివాఁడు, భవతి = అగుచున్నాఁడు.

తాత్పర్యము: వల్మీకము కర్ణ శష్కుల్యాకార సామ్యముచే భూమికి శ్రోత్రమే యగుచున్నదని పై మంత్రమున చెప్పఁబడిన విధముగ తెలిసికొనిన పురుషుఁడు బాధిర్యము లేనివాఁడగును. ఈ బ్రాహ్మణము శ్రోత్రవేదనమును ప్రశంసించినది.

13. మంత్రము. ఇన్ద్రస్యౌజోఽసి।

అర్థము: (హే పూతీక సమూహ! = ఓ పూతిక సమూహమా!, త్వమ్ = నీవు, ఇన్ద్రస్య = ఇంద్రునియొక్క, ఓజః = బలము, అసి = అగుచున్నావు.

తాత్పర్యము: ఓ పూతీక సమూహమా! నీవు ఇంద్రుని బలమ వగుచున్నావు. (పూతికము = వెదురు చెట్టు. ఈ మంత్రముచే పూతీక సమూహమును వెదురు స్తంబముల సమూహమును అభిమంత్రించవలెను.)

14. మంత్రము. ఋధ్యాసమద్య। ముఖస్య శిరః। ముఖాయ త్వా। ముఖస్య

త్వా శీర్ష్ణే, ఇతి ॥

వివరణము: పూర్వ మంత్రముచే అభిమంత్రితమైన వెదురు కట్టల సమూహమునకు సంభరణ మంత్రములైన వీనికి 7,8 మంత్రముల వ్యాఖ్యానములను చూడుఁడు.

ఇన్ద్రో వృత్రాయ వజ్ర ముదయచ్ఛత్। స యత్ర యత్ర

పరాక్రమత। తన్నాధ్రియత। స పూతీకస్తస్మై పరాక్రమత। సోఽక్రి

యత । సోఽబ్రవీత్ । ఊతిం వై మే ధా ఇతి । తదూతీకానా మూతీ

కత్వమ్ । యదూతీకా భవన్తి । యజ్ఞాయైవోతిం దధతి ॥ (ప్ర.౫, అ.౨, వి.౨౪)

అర్థము: ఇన్ద్రః = ఇంద్రుఁడు, వృత్రాయ = వృత్రునికై, వజ్రమ్ = వజ్రాయుధమును ఉదయచ్ఛత్ = ఉద్యమించి ప్రేరణ చేసెను. సః = ఆ యింద్రుఁడు, యత్ర యత్ర = ఏ యే ప్రదేశమందు, పరాక్రమత = వజ్ర ప్రక్షేప లక్షణమైన పరాక్రమమును చేసెనో, తత్ = ఆ వజ్రాయుధముచేత, నాధ్రియత = ఆ వృత్రుఁడు ప్రహరింపఁ బడలేదు. సః = ఆ ఇంద్రుఁడు, పూతీక స్తమ్బే = వెదురు స్తంబమునందు, పరాక్రమత = పరాక్రమించెను. సః = ఆ వృత్రుఁడు, అధ్రియత = ప్రహరించఁబడెను. ("హే పూతీక స్తమ్బ! = ఓ పూతిక స్తంబమా!, త్వమ్ = నీవు), మే = నా యొక్క, ఊతిమ్ = పరాక్రమ రక్షను, ధాః = చేసితివి", ఇతి = అని, సః = ఆ ఇంద్రుఁడు, అబ్రవీత్ = పూతీక స్తంబముతో పలికెను. తత్ = ఆ కారణమువలన, పూతీకానామ్ = వెదురు చెట్లకు, ఊతీకత్వమ్ = ఊతీక నామము, అభవత్ = సంపన్న మాయెను. ఊతీకాః = ఊతీకములు (వెదురు స్తంబములు), భవన్తి యత్ = యజ్ఞ సంభారము లైనచో, తే = ఆ పూతీకములు, యజ్ఞాయైవ = యజ్ఞము కొఱకే, ఊతిమ్ = రక్షను, దధతి = వహించుచున్నవి.

తాత్పర్యము: పూర్వము ఒకప్పుడు ఇంద్రుఁడు వృత్రుని వధించుటకై వజ్రాయుధమును ప్రయోగించెను. అతఁడు ఎచ్చటెచ్చట వజ్రాయుధ ప్రయోగ లక్షణమైన పరాక్రమమును చేసెనో, ఆ ప్రదేశ మంతటను వృత్రుఁడు పలాయితుఁడై వజ్రాయుధముచే ప్రహతుఁడు కాలేదు. అప్పుడా యింద్రుఁడు ఆలోచించి వెదురు స్తంబ సమీపమున ఒక చోట దాఁగియున్న వృత్రునిఁ జూచి వజ్రాయుధమును ప్రయోగించెను. ఆ సమయమున వెదురు స్తంబముచే మార్గ మవరుద్ధమై యుండుటచే ఆ వజ్రాయుధముచే నతఁడు ప్రహతుఁడయ్యెను. వెంటనే ఇంద్రుఁడు సంతుష్టుఁడై ఓ పూతీక స్తంబమా! నా పరాక్రమము వ్యర్థము కానివిధముగ రక్షించితివని, వెదురు స్తంబముతో పలికెను. ఊతి ధారణము చేయుటవలన వెదురునకు పూతీకమను పేరు సిద్ధించినది. అట్టి పూతీకములను యజ్ఞ సంభారములుగా తీసికొన్నచో ఆ పూతీక స్తంబములు యజ్ఞరక్షను చేయును. ఊతి అనఁగా రక్షణము. వెదురులు ఊతివి చేయుటచే పూతీకములని వ్యవహరించఁబడుచున్నవి. ఈ బ్రాహ్మణము యజ్ఞమునందు పూతీక సంభరణమును విధించినది.

15. మంత్రము. **అగ్నిజా అసి ప్రజాపతే రేతః ।**

అర్థము: (హే ద్వివిధ లోమ సంఘ! = ఓ ద్వివిధ లోమ సంఘమా!, త్వమ్ = నీవు), అగ్నిజా = అగ్నినుండి పుట్టినదానవు, ప్రజాపతేః = ప్రజాపతి యొక్క, రేతః = సారమును, అసి = అగుచున్నావు.

తాత్పర్యము: అజ లోమములు, కృష్ణాజిన లోమములును యజ్ఞ శిరోరూపమైన ప్రవర్గ్యము నందు సంభారములుగా గ్రహింపఁబడుచున్నవి. అట్టి ఉభయవిధ లోమముల సముదాయము ఇచట సంబోధించఁబడుచున్నది. "అగ్నేయీ వా ఏషా యదజా" అను శ్రుతివలన అజ అగ్నేయి యని స్పష్టమగుచున్నది. "అగ్నిర్దేవేభ్యో

నిలాయత కృష్ణో రూపం కృత్వా" అను శ్రుతివలన కృష్ణమృగము ఆగ్నేయమని విశదమగుచున్నది. ఈ కారణములచే అజా కృష్ణ మృగములకు అగ్నిత్వమును నిశ్చయించి వాని లోమములకు అగ్నిజత్వము చెప్పఁబడినది. మహావీర పాత్ర దార్ఢ్య హేతు వగుటవలన ప్రాజాపత్య సృష్టియందు లోమముల సారత్వము వ్యక్త మగుచున్నది. ఈ విధముగ అజ లోమములు, కృష్ణాజిన లోమములును యజ్ఞ సంభారములైనవి. ఈ మంత్రముచే ఆ ఉభయవిధ లోమ సముదాయము నభిమంత్రించవలెను.

16. మంత్రము. **ఋధ్యాస్మద్య । ముఖస్య శిరః (౪) । ముఖాయ త్వా ।**

ముఖస్య త్వా శీర్ష్ణే ఇతి ॥

వివరణము: పూర్వ మంత్రముచే అభిమంత్రితమైన ఉభయవిధ లోమ సంఘమునకు ఇవి సంభరణ మంత్రములు. ఈ మంత్రములకు 7,8 మంత్రముల వ్యాఖ్యానమును చూడుఁడు.

బ్రాహ్మణము. అగ్నిజా అపి ప్రజాపతే రేత ఇత్యాహ । య ఏవ రసః
పశూన్ప్రావిశత్ । తమేవావరున్ద్ధే, ఇతి ॥ (ప్ర.౫, అ.౨, వి.౨౫)

అర్థము: అగ్నిజా అసి ప్రజాపతేః రేతః ఇతి ఆహ = ఓ ఉభయవిధ లోమసంఘమా! నీవు అగ్నిజవు, ప్రజాపతియొక్క, సారము వగుచున్నావని మంత్రము చెప్పినది. యః రసః ఏవ = ఏ రసమైతే, పశూన్ = పశువులను, ప్రావిశత్ = ప్రవేశించెనో, తమేవ = ఆ రసమునే, అవరున్ద్ధే = యజమానుఁడు పొందుచున్నాఁడు.

తాత్పర్యము: "ప్రజాపతే రేతః" అనుటచే ప్రజాపతిచే సృజించఁబడిన గాయత్రి యొక్క రసము అజను (మేఁకను) ప్రవేశించెనని అర్థమగుచున్నది. ఆ రసమే ఇచట వివక్ష చేయఁబడినదని ఈ బ్రాహ్మణము తెలియఁ జేయుచున్నది.

బ్రాహ్మణము. పఞ్చైతే సంభారా భవన్తి । పాఙ్క్తో యజ్ఞః ।
యావానేవ యజ్ఞః । తస్య శిరః సంభరతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౨, వి.౨౬)

అర్థము: ఏతే సంభారాః = ఈ మృత్తికా, వరాహవిహత, వల్మీకవపా, పూతీకా, కృష్ణాజినలోమము లనెడి ద్రవ్యములు, పఞ్చ = పంచ సంఖ్యాకములు. యజ్ఞః = యజ్ఞము, పాఙ్క్తః = ధానా కరంభాది హవిస్సుల నైదింటిచే పంచ సంఖ్యోపేతమైనది. యజ్ఞః = యజ్ఞము, యావానేవ = ఏమాత్రము హవిర్ద్రవ్యముల సంఖ్యచే పరిమితమో, తస్య = ఆ సర్వయజ్ఞము యొక్క, శిరః = శిరో రూప ప్రవర్గ్యము, సంభరతి = సంభార గత పంచసంఖ్యచే సంపాదిత మగుచున్నది.

తాత్పర్యము: యజ్ఞశిరో రూప ప్రవర్గ్యమునందు మృత్తికాది సంభారములు అయిదు కలవు. యజ్ఞమునందు ధానా కరంభాది హవి - ర్ద్రవ్యములు అయిదు కలవు. కావున పంచ సంఖ్యాక హవిర్ద్రవ్యములతో కూడియున్న యజ్ఞమునకు పర్వము యొక్క శిరోరూపమైన ప్రవర్గ్యము మృత్తికాది సంభార గత పంచసంఖ్యచే సంపాదిత మైనది. ఈ బ్రాహ్మణము పూర్వోక్తములైన మృత్తికా వరాహవిహత వల్మీకవపాది రూపములైన సంభారముల పంచ సంఖ్యను ప్రశంసించుచున్నది.

బ్రాహ్మణము. యద్గ్రామ్యాణాం పశూనాం చర్మణా సంభరేత్। గ్రామ్యాన్ప
శూఞ్ఛుచార్పయేత్। కృష్ణాజినేన సంభరతి। అరణ్యానేవ పశూ
ఞ్ఛుచార్పయతి। తస్మాత్సమావత్పశూనాం ప్రజాయమానానామ్।
ఆరణ్యాః పశవః కనీయాగ్ంసః। శుచా హ్యేతాః॥ (ప్ర.౫, అ.౨, వి.౨౩)

అర్థము: గ్రామ్యాణాం పశూనామ్ = గ్రామ్యములైన గవాది పశువులయొక్క, చర్మణా = చర్మముతో, సంభరేత్ యత్ = మృత్తికాది సంభారములను బాగుగ భరింపఁజేయుచో, గ్రామ్యాన్ పశూన్ = గ్రామ్యములైన గవాది పశువులను, శుచా అర్పయేత్ = దుఃఖముతో కూర్చినవాఁడగును. కృష్ణాజినేన = కృష్ణాజినముతో (నల్ల యిట్టి చర్మముతో), సంభరతి = భరింపఁజేయవలెను. (తదా = అప్పుడు, సః = ఆ యజమానుఁడు), ఆరణ్యానేవ పశూన్ = ఆరణ్య పశువులనే, శుచా అర్పయతి = దుఃఖముతో కూర్చినవాఁడగును. తస్మాత్ = ఆ కారణము వలన, సమావత్పశూనాం ప్రజాయమానానామ్ = సామ్యముతో పుట్టుచున్న ద్వివిధ పశువులలో, ఆరణ్యాః పశవః = ఆరణ్య పశువులు, కనీయాంసః = కనిష్ఠములు (నీచములు). శుచా ఋతాః హి = దుఃఖముతో కూడినవి కదా!

తాత్పర్యము: గ్రామ్యములైన గవాది పశువుల చర్మము నందు మృత్తికాది సంభార ద్రవ్యముల నుంచినచో ఆ గ్రామ్య పశువులకు దుఃఖమును కలుగఁజేసినవాఁడగును. కనుక ఆరణ్య పశువుల చర్మమునందు ఉంచవలెను. అప్పుడు ఆరణ్య పశువులనే దుఃఖభాక్కులనుగాఁ జేసినవాఁడగును. ఆరణ్య పశు చర్మమందు ఉంచుటచే ఆరణ్య పశువులనే దుఃఖవంతములనుగాఁ జేయుటవలన సామ్యముతోఁ బుట్టుచున్న ద్వివిధములైన పశువులలో ఆరణ్య పశువులు కనిష్ఠము (నీచము)లగుచున్నవి. అవి దుఃఖభాక్కు లగుటయే అందుకు కారణము. (ఈ బ్రాహ్మణము ఈ మృత్తికాది సంభార ద్రవ్యములకు కృష్ణాజినమునందు సంభరణమును విధించినది.)

బ్రాహ్మణము. లోమతః సంభరతి। అతో హ్యస్య మేధ్యమ్, ఇతి॥ (ప్ర.౫, అ.౨, వి.౨౮)

అర్థము: లోమతః = లోమములు గల ప్రదేశమునందు, సంభరతి = సంభార ద్రవ్యముల నుంచవలెను. అతః = ఈ లోమవంతమైన ప్రదేశమువలన, అస్య = ఈ కృష్ణాజినమునకు, మేధ్యమ్ = యాగ యోగ్యమైన సంభారము, సంపద్యతే = సంపన్న మగుచున్నది.

తాత్పర్యము: కృష్ణాజినమునందు లోమములు గల ప్రదేశము, లోమములు లేని ప్రదేశమును గలవు. ఈ మృత్తికాది సంభార ద్రవ్యములను లోమవంతమైన ప్రదేశమునందు ఉంచవలెను. ఈ లోమవంత ప్రదేశమువలన కృష్ణాజినమునకు యాగ యోగ్య సంభారము సంపన్న మగుచున్నది. ఈ బ్రాహ్మణము కృష్ణాజినము యొక్క లోమ సహిత భాగమువందు సంభరణమును విధించినది.

17. మంత్రము. అయుర్ధేహి ప్రాణం ధేహి। అపానం ధేహి వ్యానం ధేహి। చక్షుర్ధేహి
శ్రోత్రం ధేహి। మనో ధేహి వాచం ధేహి। ఆత్మానం ధేహి ప్రతిష్ఠాం ధేహి।
మాం ధేహి మయి ధేహి, ఇతి॥

అర్థము: (హే అశ్వ! = ఓ గుఱ్ఱమా!, త్వమ్ = నీవు, మృదమ్ = మట్టిని, ఆఘ్రాయ = వాసన చూచి, యజమానస్య = యజమానునకు,) ప్రాణమ్ = ప్రాణమును, ధేహి = సంపాదించుము. అపానమ్, ధేహి. వ్యానమ్, ధేహి. చక్షుః, ధేహి. శ్రోత్రమ్, ధేహి. మనః, ధేహి. వాచమ్, ధేహి. ఆత్మానమ్, ధేహి. ప్రతిష్ఠామ్, ధేహి. మామ్ = యజమానుఁడనైన నన్ను, ధేహి = పోషించుము. మయి = నా యందు, ధేహి = అపేక్షితమైన ధనాదికమును స్థాపించుము. (ఇచట అపానాది పదముల అర్థము ప్రసిద్ధమే.)

తాత్పర్యము: ఓ అశ్వమా! మృత్తును ఆఘ్రాణించి యజమానుఁడనైన నాకు ప్రాణాపానాదులను సంపాదించుము. నన్ను పోషించుము. నాకు అపేక్షితమైన ధనాదికమును కలుగఁజేయుము. (ఈ మంత్రమును పఠించుచు అశ్వముచే మృత్తు నాఘ్రాణింపఁజేయవలెను).

బ్రాహ్మణము. పరిగృహ్యాకయన్తి। రక్షసా మపహత్యై। బహవో హరన్తి।
అపచిత మేవాస్మిన్దధతి। ఉద్ధతే సికతోపోప్తే పరిశ్రితే నిదధతి
శాన్త్యై॥ (ప్ర.౫, అ.౨, వి.౨౯)

అర్థము: (ఆర్యాః = ఆర్యులు), పరిగృహ్య = మృత్తికాది సంభారముల నుంచిన కృష్ణాజినమును పట్టుకొని, ఆయన్తి = (ఆగచ్ఛేయుః) రావలెను. (ఏతత్ = ఈ ఆర్యులు పట్టుకొనుట), రక్షసామ్ = రాక్షసులయొక్క, శాన్త్యై = నాశముకొఱకు, భవతి = అగుచున్నది. బహవః = బహు సంఖ్యాకులైన ఆర్యులు, హరన్తి = సంభార సహితమైన కృష్ణాజినమును గ్రహించవలెను. (తేషాం బహుత్వేన = వారు బహుసంఖ్యాకు లగుటచేత), అస్మిన్ = ఈ సంభార ద్రవ్యమునందు, అపచితిమ్ = పూజను, దధతి = చేసినవా రగుచున్నారు. ఉద్ధతే = త్రవ్వి మట్టిని పైకి తీయఁబడినదియు, సికతోపోప్తే = ఇసుకచే పూరించబడినదియు, పరిశ్రితే = అంతటను తిరోధానము చేయఁబడినదియునగు ప్రదేశమందు, నిదధతి = ఆ సంభారములతో కూడియున్న కృష్ణాజినమును ఉంచవలెను. ఏతత్ = ఈ స్థాపనము, శాన్త్యై = ఉపద్రవ పరిహార రూప శాంతి కొఱకు, (భవతి = అగుచున్నది).

తాత్పర్యము: ఆర్యు లనేకులు మృత్తికాది సంభార ద్రవ్యములతోఁ గూడియున్న కృష్ణాజినమును తీసికొని రావలెను. ఆర్యులు పరిగ్రహించుటచే రాక్షస నాశమగును. ఆర్యు లనేకు లగుటచే సంభార ద్రవ్యము పూజింపఁబడిన దగును. భూమిని త్రవ్వి మట్టిని తీసిన ప్రదేశమును (గర్తమును) ఇసుకను పోసి అంతటను మూసిన

పిమ్మట ఆ ప్రదేశమునందు సంభార ద్రవ్యముతో నిండియున్న కృష్ణాజినము నుంచవలెను. ఇట్లు చేయుటచే అచట స్థాపితమైన ద్రవ్యమునకు ఉపద్రవ పరిహార రూపమైన శాంతి కలుగును. ఈ బ్రాహ్మణము సంభార ద్రవ్య సహిత కృష్ణాజినమును ఆర్యులు తీసికొని వచ్చుటను, ఆర్యుల బహుత్వమును, స్థాపన దేశ విశేషమును వరుసగా విధించినది.

18. మంత్రము. మధు॑ త్వా మధు॒లా క॑రోతు ।

అర్థము: (హే సంభార సమూహ రూప ద్రవ్య! = ఓ సంభార సమూహ రూప ద్రవ్యమా!,) మధు త్వా = పూర్వము కూడ మహావీర నిష్పాదన యోగ్య మృదు రూపమైన నిన్ను, (అయమ్ = ఈ మదంతీ జలముల సంసర్గము), మృదులా = మఱల మాధుర్య యుక్తముగా, కరోతు = చేయుఁగాక.

తాత్పర్యము: ఓ సంభార సమూహ రూప ద్రవ్యమా! పూర్వము కూడ మహావీర నిష్పాదన యోగ్య మృదురూపమైన నిన్ను ఈ మదంత్యుదకముల సంసర్గము ఇంకను మాధుర్య (సౌకుమార్య) యుక్తముగాఁ జేయుఁగాక. మదంతీ నామకములైన ఉదకములతో సంభార ద్రవ్య సమూహమును ఈ మంత్రమును పఠించుచు కలుపవలెను.

బ్రాహ్మణము. మద॑న్తీభి॒ రుప॑సృజతి । తేజ॑ ఏవా॒స్మి॑ న్దధాతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౨, వి.౩౦)

అర్థము: మదన్తీభిః = మదంత్యుదకములతో, ఉపసృజతి = సంభార ద్రవ్య సమూహమును కలుపవలెను. (తేన = ఆ మేళనముచే,) తేజః ఏవ = తేజస్సునే, అస్మిన్ = ఈ సంభార ద్రవ్య సమూహమందు, దధాతి = స్థాపించినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: తప్తములైన ఉదకములు మదంతు లనఁబడును. అట్టి మదంత్యుదకములతో సంభార ద్రవ్య సమూహమును కలుపవలెను. ఆ మేళనముచే ఈ ద్రవ్యమునందు తేజస్సు సంపాదిత మగును. పై మంత్రముచే సాధ్యమైన మదంతీ మేళనమును ఈ బ్రాహ్మణము విధించుచున్నది.

బ్రాహ్మణము. మధు॑ త్వా మధు॒లా క॑రో॒త్విత్యా॑హ । బ్రహ్మ॑ణై॒వాస్మి॒ న్తేజో॑ దధాతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౨, వి.౩౧)

అర్థము: మధు త్వా మధులా కరోతు ఇతి ఆహ = 'ఓ సంభార సమూహ రూప ద్రవ్యమా! మహావీర నిష్పాదన యోగ్య మృదురూపమైన నిన్ను ఈ మదంత జల సంసర్గము మాధుర్య (సౌకుమార్య) యుక్తముగాఁ జేయుఁగాక' అని మంత్రము చెప్పినది. బ్రహ్మణైవ = మంత్రముచేతనే, అస్మిన్ = ఈ సంభార ద్రవ్య సమూహమునందు, తేజః = సామర్థ్యాతిశయ రూప తేజస్సును, దధాతి = స్థాపించుచున్నాఁడు.

తాత్పర్యము: మదంత జల మేళనమువలననే మహావీర నిష్పాదన సామర్థ్య రూప తేజస్సు సంపన్న మగుచున్నది. అయినను సామర్థ్యాతిశయము కొఱకు మంత్రపాఠమని ఈ బ్రాహ్మణము తెలియఁజేయుచున్నది.

బ్రాహ్మణము. యద్గ్రా॒మ్యాణా॒ం పాత్రా॑ణాం క॒పాలైః॑ సగ్ంసృ॒జేత్ । గ్రా॒మ్యాణి॒ పాత్రా॑ణి శు॒చాఽర్ప॑యేత్ । అ॒ర్మ॒క॒పా॒లైః సగ్ంసృ॑జతి । ఏ॒తాని॒ వా అ॑నుపజీవనీ॒యాని॑ । తాన్యే॒వ శు॒చాఽర్ప॑యతి ॥ (ప్ర.౫, అ.౨, వి.౩౨)

అర్థము: గ్రామ్యాణాం పాత్రాణామ్ = గృహములందు పాకాదులకై ఉపయోగించబడు పాత్రముల (భాండముల) యొక్క, కపాలైః = కపాలములతో, సంసృజేత్ యత్ = సంసర్గము చేయుచో, గ్రామ్యాణి పాత్రాణి = ఆ గ్రామ్య పాత్రములను, శుచా = భంగరూప శోకముతో, అర్పయేత్ = కూడినవానినిగాఁ జేసినవాఁడగును. (అతః = ఇందువలన), అర్మకపాలైః = అర్మకపాలములతో, సంసృజతి = సంసర్గము చేయవలెను. ఏతాని = ఈ అర్మకపాలములు, అనుపజీవనీయాని వై = ప్రాణులు ఉపయోగించుటకు యోగ్యములు కానివియే. తాన్యేవ = ఆ అనుపజీవనీయములైన అర్మకపాలములనే, శుచా = భంగ రూప శోకముతో, అర్పయతి = కూర్చినవాఁడగును.

తాత్పర్యము: గృహములందు పాకాదులకై ఉపయోగించఁబడు భాండముల కపాలములతో సంభార ద్రవ్యమును మేళవించినచో ఆ భాండముల కపాలములను భగ్నములుగాఁ జేసినవాఁడగును. అట్లు కాకుండుటకై అర్మకపాలములందు సంభార ద్రవ్యమును మదంతి జలముతో కలుపవలెను. అర్మకపాలములు నిత్యము ప్రాణులచే ఉపయోగింపఁబడునవి కావు కనుక ఆ అర్మకపాలములనే భగ్నములుగాఁ జేసినవాఁడగును. అర్మకపాలములు = పురాతనమైన శిథిల గ్రామదేశమునందు ఉండునట్టి భాండాంశములు. కపాలములు = భాండాంశములు. ఈ బ్రాహ్మణము సంభార ద్రవ్యమునందు మేళవింపఁజేయఁదగిన ద్రవ్యాంతరమును విధించినది.

బ్రాహ్మణము. శర్క॑రాభిః॒ సగ్ంసృ॑జతి ధృత్యై॒ । అథో॑ శ॒ంత్వాయ॑, ఇతి ॥ (ప్ర.౫, అ.౨, వి.౩౩)

అర్థము: శర్కరాభిః = సన్నని ఱాలతో, సంసృజతి = సంభార ద్రవ్యమును మేళనము చేయవలెను. ఏతత్ = ఈ శర్కరా మేళనము, ధృత్యై = దార్ఢ్యము కొఱకు, భవతి = అగుచున్నది. అథో = మఱియు, శంత్వాయ = సుఖసిద్ధి కొఱకు, భవతి.

తాత్పర్యము: మహావీర పాత్రము దృఢముగ ఏర్పడుటకై సంభార ద్రవ్యమును సన్నని ఱాలతో మేళనము చేయవలెను. మఱియు దీనివలన సుఖము సిద్ధించును. శమ్ = సుఖమ్, కుర్వన్తీతి శర్కరాః = సుఖమును చేయునవి = సన్నని ఱాలు అని వ్యుత్పత్త్యర్థము. ఈ బ్రాహ్మణము ద్రవ్యాంతరమును విధించినది.

బ్రాహ్మణము. అ॒జ॒లో॒మైః సగ్ంసృ॑జతి । ఏ॒షా వా అ॒గ్నేః ప్రి॒యా త॒నూః ।
యద॒జా । ప్రి॒యయై॒వైనం త॒నువా॒ సగ్ంసృజతి । అథో॒ తేజ॑సా, ఇతి ॥ (ప్ర.౫, అ.౨, వి.౩౪)

అర్థము: అజలోమైః = మేఁకవెంట్రుకలతో, సంసృజతి = సంభార ద్రవ్యమును మేళనము చేయవలెను. అజా యత్ = మేఁక యేది కలదో, ఏషా వై = ఇదియే, అగ్నేః = అగ్నికి, ప్రియా తనూః = ప్రియమైన శరీరము.

ప్రియయైవ తనువా = అగ్నికి ప్రియమైన శరీరముతోనే, సంసృజతి = సంభార ద్రవ్యమును మేళనము చేసిన వాఁడగుచున్నాఁడు. అథో = మఱియు, తేజసా = తేజస్సుతో, సంసృజతి = ద్రవ్యమును మేళనము చేసినవాఁడగుచున్నాఁడు.

తాత్పర్యము: అజాగ్నులు ప్రజాపతి ముఖమునుండి పుట్టుటచే అగ్నికి అజ సోదర మగును. సోదర మగుటవలన అజ అగ్నికి ప్రియ తనువు. అట్టి అజ(మేఁక) యొక్క లోమములతో సంభార ద్రవ్యమును మేళనము చేయవలెను. అప్పుడు ఈ ద్రవ్యము ప్రియమైన తనువుతోనే సంసృష్టమగును. మఱియు అగ్ని స్వయముగ తేజోరూప మగుటచే తేజస్సుతో ద్రవ్యము సంసృష్ట మగును. ఈ బ్రాహ్మణము ద్రవ్యాంతరమును విధించినది.

బ్రాహ్మణము. కృష్ణాజినస్య లోమభిః సగ్ంసృజతి । యజ్ఞో వై కృష్ణాజినమ్ ।
యజ్ఞేనైవ యజ్ఞగ్ం సగ్ంసృజతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౨, వి.౩౫)

అర్థము: కృష్ణాజినస్య = కృష్ణాజినము యొక్క, లోమభిః = లోమములతో, సంసృజతి = సంభార ద్రవ్యమును మేళనము చేయవలెను. కృష్ణాజినమ్ = కృష్ణాజినము, యజ్ఞః వై = యజ్ఞ స్వరూపమే. యజ్ఞేనైవ = యజ్ఞముతోనే, యజ్ఞమ్ = యజ్ఞమును, సంసృజతి = మేళనము చేసినవాఁడగుచున్నాఁడు.

తాత్పర్యము: అవహూత ప్రస్తావమునందు "యజ్ఞో దేవేభ్యో నిలాయత కృష్ణో రూపం కృత్వా" యజ్ఞము కృష్ణముగ రూపమును ధరించి దేవతలనుండి వెడలిపోయెను అని చెప్పఁబడుటచే కృష్ణాజినము యజ్ఞ స్వరూపమగుచున్నది. అట్టి కృష్ణాజిన లోమములతో సంభార ద్రవ్యమును మేళనము చేయవలెను. అట్లు చేయుటవలన కృష్ణాజిన లోమ రూప యజ్ఞముతోనే మహావీర ద్రవ్య రూప యజ్ఞము సంసృష్టమగును. ఈ బ్రాహ్మణము ద్రవ్యాంతరమును విధించినది.

బ్రాహ్మణము. పరిశ్రితే కరోతి । బ్రహ్మవర్చసస్య పరిగృహీత్యై, ఇతి ॥ (ప్ర.౫, అ.౩, వి.౧)

అర్థము: పరిశ్రితే = కటాదులచే ఆవృతమైన ప్రదేశమునందు, కరోతి = మహావీరమును చేయవలెను. (ఏతత్ = ఇది), బ్రహ్మవర్చసస్య = బ్రహ్మవర్చసము యొక్క, పరిగృహీత్యై = పరిగ్రహము కొఱకు, భవతి = అగుచున్నది. కటాదులు = కొయ్యచెక్క మొదలగువవి. పరిగ్రహము = గ్రహించుట.

తాత్పర్యము: మహావీరమును కటాది పరివృతమైన ప్రదేశమునందు చేయవలెను. దీనివలన యజమానుఁడు బ్రహ్మవర్చసమును పొందును. ఈ బ్రాహ్మణము మహావీర నిర్మాణమునకై దేశవిశేషమును విధించినది.

బ్రాహ్మణము. న కుర్వన్నభిప్రాణ్యాత్ । యత్కుర్వన్నభిప్రాణ్యాత్ । ప్రాణా
ఋచ్ఛేచ్ఛకర్షయేత్ । అపహాయ ప్రాణితి । ప్రాణానాం గోపీథాయ, ఇతి ॥ (ప్ర.౫, అ.౩, వి.౨)

అర్థము: కుర్వన్ = మహావీరమును చేయుచు, న అభిప్రాణ్యాత్ = అభిముఖముగ శ్వాసమును చేయరాదు (ఊపిరి పీల్చరాదు. విడువరాదు). కుర్వన్ = చేయుచు, అభిప్రాణ్యాత్ యత్ = అభిముఖముగ శ్వాసమును

చేయుచో, ప్రాణాన్ = ప్రాణములను, ఋచా = దుఃఖముతో, అర్పయేత్ = కలిపిన వాఁడగును. అపహాయ = ఆ ప్రదేశమునుండి ముఖమును తొలఁగించి, ప్రాణితి = శ్వాసమును చేయవలెను. (ఏతత్ = ఈ చేయుట), ప్రాణానామ్ = ప్రాణముల యొక్క, గోపీథాయ = రక్షణము కొఱకు, భవతి = అగుచున్నది.

తాత్పర్యము: మహావీరమును చేయుచు మహావీరమున కభిముఖముగ శ్వాసమును చేయరాదు. అభిముఖముగ శ్వాసమును చేయుచో ప్రాణములకు దుఃఖము కలుగఁజేపిన వాఁడగును. శ్వాసకరణము అవసరమైనచో ఆ ప్రదేశమునుండి మఱియొక వైపునకు ముఖమును త్రిప్పి శ్వాసమును చేయవలెను. ఇట్లు చేయుటవలన ప్రాణ రక్షణము కలుగును. ఇచట ఒకానొక నియమము విధించఁబడినది.

బ్రాహ్మణము. న ప్రవర్గ్యం చాऽऽదిత్యం చాన్తర్దేయాత్ । యదన్తర్దేయాత్ ।
దుశ్చర్మా స్యాత్ । తస్మాన్నాన్తరాయ్యమ్ । ఆత్మనో గోపీథాయ, ఇతి ॥ (ప్ర.౫, అ.౩, వి.౩)

అర్థము: ప్రవర్గ్యం చ ఆదిత్యం చ వ అన్తరేయాత్ = ప్రవర్గ్యమునకు, ఆదిత్యునకు మధ్యమున అంతరాయమును కల్పించరాదు. అన్తరేయాత్ యత్ = అంతరాయమును కల్పించుచో, దుశ్చర్మా స్యాత్ = ఆ యజమానుఁడు కుష్ఠరోగి యగును. తస్మాత్ = ఆ కారణమువలన, న అన్తరాయ్యమ్ = అంతరాయమును కల్పించరాదు. ఏతత్ = ఇది, ఆత్మనః = తన శరీరము యొక్క, గోపీథాయ = రక్షణము కొఱకు, భవతి = అగుచున్నది.

తాత్పర్యము: ప్రవర్గ్య పాత్రములు ఉన్నటువంటి తూర్పు దిక్కునందు సూర్యుఁడు ఉన్నచో, యజమానుఁడు పశ్చిమ దిక్కునందు ఉండవలెను. ప్రవర్గ్య పాత్రములు ఉన్నటువంటి పశ్చిమ దిక్కునందు సూర్యుఁడు ఉన్నచో యజమానుఁడు తూర్పు దిక్కునందు ఉండవలెను. ఇట్లు చేసినచో ప్రవర్గ్య పాత్రములకు ఆదిత్యునకు మధ్యమున అంతరాయము ఉండదు. అంతరాయమును కల్పించినచో ఆ యజమానుఁడు కుష్ఠరోగి యగుము. కావున యజమానుఁడు తన శరీరమును రక్షించుకొనుటకై అంతరాయమును చేయరాదు. ఇచట మఱియొక నియమము విధించఁబడినది.

బ్రాహ్మణము. వేణునా కరోతి । తేజో వై వేణుః । తేజః ప్రవర్గ్యః ।
తేజసైవ తేజః సమర్ధయతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౩, వి.౪)

అర్థము: వేణునా = వెదురుతో, కరోతి = ప్రవర్గ్యమును చేయవలెను. వేణుః = వెదురు, తేజః వై = తేజస్స్వరూపమే. ప్రవర్గ్యః = ప్రవర్గ్య పాత్రము, తేజః = తేజస్స్వరూపము. తేజసైవ = వేణు రూప తేజస్సుచేతనే, తేజః = ప్రవర్గ్య రూప తేజస్సును, సమర్ధయతి = సమృద్ధమునుగాఁ జేసినవాఁడగుచున్నాఁడు.

తాత్పర్యము: కుండను చేయుటకై కుమ్మరులు కాష్ఠముచేఁ జేయు వ్యాపారమును ఇచట యజమానుఁడు ప్రర్వమును చేయుటకై వేణువుచేఁ జేయవలెను. "అగ్నిర్దేవేభ్యో నిలాయత స వేణుం ప్రావిశత్" = 'అగ్ని దేవతలనుండి తొలఁగి పోయి వేణువునందు ప్రవేశించె'నని శ్రుతి చెప్పుటవలన వేణువు తేజస్స్వరూప మగుచున్నది. ప్రవర్గ్య పాత్రము కాఁచిన నేతికి ఆధారమగుటచే ప్రవర్గ్యము తేజస్స్వరూప మగుచున్నది. కనుక వేణువుచే

ప్రవర్గ్యమును చేయుచో వేణు రూప తేజస్సుచే ప్రవర్గ్య రూప తేజస్సు సమృద్ధ మగును. ఇచట ఇంకొక నియమము విధించఁబడినది.

19. మంత్రము. ముఖస్య శిరోఽసి (ఽ) ।

అర్థము: (హే మృత్పిణ్డ! = ఓ మృత్పిండమా!, త్వమ్ = నీవు), ముఖస్య = యజ్ఞమునకు, శిరః = శిరస్థానీయము, అసి = అగుచున్నావు.

తాత్పర్యము: మదంతి జలముతో కలిపిన సంభార ద్రవ్య రూప మృత్తును బాగుగ మర్దించి ముద్దగాఁజేయవలెను. ఆ మట్టిముద్ద ఇచట సంబోధించఁబడినది. అది యజ్ఞమునకు శిరస్థానీయము.

బ్రాహ్మణము. ముఖస్య శిరోఽసీత్యాహ । యజ్ఞో వై ముఖః । తస్యైతచ్ఛిరః ।
యత్ప్రవర్గ్యః । తస్మాదేవ మాహ, ఇతి ॥ (ప్ర.ఽ, అ.౩, వి.ఽ)

అర్థము: ముఖస్య శిరః అసి ఇతి ఆహ = ఓ మృత్పిండమా! నీవు యజ్ఞమునకు శిరస్థానీయ మగుచున్నావని మంత్రము చెప్పినది. యజ్ఞః వై = యజ్ఞమే, ముఖః = ముఖ శబ్దార్థము. ప్రవర్గ్యః యత్ = ప్రవర్గ్య మేదికలదో, ఏతత్ = ఈ ప్రవర్గ్యము, తస్య = ఆ యజ్ఞమునకు, శిరః = శిరస్థానీయము. తస్మాత్ = అందువలన, ఏవమ్ = ఈ విధముగ, ఆహ = మంత్రము (యజుస్సు) చెప్పినది.

తాత్పర్యము: ప్రథమానువాకమునందు ధనుష్కోటిచే ఉచ్ఛిన్నమైన (ఎగురఁగొట్టఁబడిన) యజ్ఞపురుషుని శిరస్సు ద్యావా పృథువులను అనువర్తించుటవలన ప్రవర్గ్య నామము సంపన్నమైనదని చెప్పఁబడినది. కనుక 'ముఖస్య శిరోఽసి' అను యజుస్సుచేఁ జెప్పఁబడినది ఉపపన్నమే. పై మంత్రమున ప్రవర్గ్యనామక ద్రవ్యమునకు చెప్పబడిన శిరస్థానీయము ఇచట విశదీకరించఁబడినది.

20. మంత్రము. యజ్ఞస్య పదే స్థః ।

అర్థము: (అంగుష్ఠ ద్వయాకారే హే లాఞ్ఛనే! = రెండు బొటన వ్రేళ్లయొక్క ఆకారములు గల ఓ గుఱుతులారా!, యువామ్ = మీరు,) యజ్ఞస్య = యజ్ఞమునకు, పదే = పాదములు, స్థః = అగుచున్నారు.

తాత్పర్యము: అంగుష్ఠ ద్వయాకారములు గల ఓ గుఱుతులారా! మీరు యజ్ఞమునకు పాదము లగుచున్నారు. ఈ మంత్రమును పఠించుచు ఆర్ద్రమైన మృత్పిండమునకు పైని రెండు బొటన వ్రేళ్లతో నొక్కవలెను. ఆ గుఱుతులు యజ్ఞమునకు పాదములుగా నేర్పడును.

బ్రాహ్మణము. యజ్ఞస్య పదే స్థ ఇత్యాహ । యజ్ఞస్య హ్యేతే పదే । అథో
ప్రతిష్ఠిత్యై, ఇతి ॥ (ప్ర.ఽ, అ.౩, వి.౬)

అర్థము: అంగుష్ఠ ద్వయముచే నొక్కఁబడిన (గ్రహించఁబడిన) ఓ గుఱుతులారా! మీరు యజ్ఞమునకు పాదము లగుచున్నారని మంత్రము చెప్పినది. ఏతే = ఈ గుఱుతులు, యజ్ఞస్య = యజ్ఞమునకు పదే హి = పాదములు కదా! అథో = మఱియు, ప్రతిష్ఠిత్యై = ప్రతిష్ఠకొఱకు, భవతః = అగుచున్నవి.

తాత్పర్యము: సమాన రూపము లగుటచేతను, రెండుగా మండుటచేతను పాదసాదృశ్యము వలన ఈ విధముగఁ జేయవలెను. మఱియు ఇది పాదద్వయ సాదృశ్యముచే ప్రతిష్ఠ కొఱకు అగుచున్నది. ప్రతిష్ఠ = నిలుపుట. మంత్రమునఁ జెప్పఁబడిన అంగుష్ఠ ద్వయము యొక్క లాంఛనములు యజ్ఞపాదము లనుటలో శాస్త్రప్రసిద్ధి యిచటఁ జూపఁబడినది.

21. మంత్రము. గాయత్రేణ త్వా ఛన్దసా కరోమి । త్రైష్టుభేన త్వా ఛన్దసా
కరోమి । జాగతేన త్వా ఛన్దసా కరోమి, ఇతి ॥

అర్థము: (హే ప్రథమ మహావీర! = ఓ మొదటి మహావీరమా!), త్వా = నిన్ను, గాయత్రేణ ఛన్దసా = గాయత్ర ఛందో దేవతా సామర్థ్యముచే, కరోమి = చేయుచున్నాను. (హే ద్వితీయ మహావీర! = ఓ రెండవ మహావీరమా!), త్వా = నిన్ను, త్రైష్టుభేన ఛన్దసా = త్రైష్టుప్ఛందో దేవతా సామర్థ్యముచే, కరోమి. (హే తృతీయ మహావీర! = ఓ మూఁడవ మహావీరమా!), త్వా = నిన్ను జాగతేన ఛన్దసా = జాగత ఛందో దేవతా సామర్థ్యముచే, కరోమి.

తాత్పర్యము: పూర్వోక్తమైన ఆర్ద్ర మృత్పిండమును మూఁడు మహావీర పాత్రములనుగాఁ జేయుచు, ఒక్కొక్క పాత్రమును చేయునప్పుడు ఒక్కొక్క మంత్రము చొప్పున వరుసగా మూఁడు పాత్రములను మూఁడు మంత్రములను పఠించుచుఁజేయవలెను. తాత్పర్యము స్పష్టము.

బ్రాహ్మణము. గాయత్రేణ త్వా ఛన్దసా కరోమీత్యాహ । భన్త్సోభి రేవైనం కరోతి,
ఇతి ॥ (ప్ర.ఽ, అ.౩, వి.౭)

అర్థము: ఓ ప్రథమ మహావీరమా! నిన్ను గాయత్ర ఛందో దేవతా సామర్థ్యముచేఁ జేయుచున్నానని మంత్రము చెప్పినది. ఛందోభిః ఏవ = ఛందో దేవతలచేతనే, కరోతి = చేయుచున్నవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: ఈ మంత్రముల పాఠముచే ఛందో దేవతలచే మహావీర నిష్పాదన మగుచున్నది. ఇచట 'గాయత్రేణ' ఇత్యాది మంత్రములందలి గాయత్రాది పదముల ఉపయోగము చూపఁబడినది.

బ్రాహ్మణము. త్ర్యద్ధిం కరోతి । త్రయ ఇమే లోకాః । ఏషాం లోకానా మాప్త్యై, ఇతి ॥ (ప్ర.ఽ, అ.౩, వి.౮)

అర్థము: త్ర్యద్ధిమ్ = మహావీర పాత్రమును మూఁడు విధములైన ఉద్ధులు (ఆకార విశేషములు) కలదానినిగా, కరోతి = చేయవలెను. ఇమే లోకాః = ఈ భూరాది లోకములు, త్రయః = త్రిసంఖ్యాకములు. (ఏవం

కరణమ్ = ఈ విధముగఁ జేయుట), ఏషాం లోకానామ్ = ఈ ముల్లోకముల యొక్క, ఆప్త్యై = ప్రాప్తి కొఱకు, భవతి = అగుచున్నది.

తాత్పర్యము: ఒక కుండపైని మఱియొక కుండను పెట్టినచో ఏ ఆకార మేర్పడునో, అటువంటి ఆకారము ఉద్ది యనఁబడును. ఊర్ధ్వాధోభావముచే అవస్థితమైన భాండ త్రయముపలె మూఁడు విధములైన ఉద్దులు కల మహావీరము త్రృద్ది యనఁబడును. మహావీరమున అట్టి త్రృద్ధినిగాఁ జేయవలెను. ఈ భూరాది లోకములు త్రి సంఖ్యాకములు. కనుక ఈ విధముగఁ జేయుట ముల్లోకముల ప్రాప్తికి అగును. ఇచట ఒక్కొక్క మహావీర పాత్రమునందు కక్ష్యాత్రయము విధించఁబడినది.

బ్రాహ్మణము. ఛన్దోభిః కరోతి । వీర్యం వై ఛన్దాగ్ంసి । వీర్యేణైవైనం కరోతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౩, వి.౯)

అర్థము: ఛన్దోభిః = గాయత్ర్యాది ఛందస్సులచే, కరోతి = మహావీర పాత్రమును చేయవలెను. ఛన్దాంసి = ఛందస్సులు, వీర్యం వై = సామర్థ్య రూపములే. (తత్ = ఆ కారణమువలన), వీర్యేణైవ = సామర్థ్యముచేతనే, ఏనమ్ = ఈ మహావీరమును, కరోతి = చేయుచున్నవాఁడగుచున్నాఁడు.

తాత్పర్యము: గాయత్ర్యాది ఛందః ప్రతిపాదకములైన "గాయత్రేణ త్వా ఛన్దసా" ఇత్యాది మంత్రములను పఠించుచు మహావీర పాత్రమును చేయవలెను. ఆ గాయత్ర్యాది ఛందస్సులు వీర్య ప్రదములు కావున వీర్య రూపములు. ఈ విధముగ చేయుటవలన యజమానుఁడు సామర్థ్యము చేతనే ఈ మహావీరమును చేసిన వాఁడగును. ఇచట ఛందః ప్రతిపాదక మంత్రములచే మహావీర నిష్పాదనము కావలెనని విధించఁబడినది.

22. మంత్రము. ముఖస్య రాస్నాకసి ।

అర్థము: (బిలస్య సమీపే వర్తమాన హే వలయాకార! = బిలమునకు సమీపమున ఉంటున్న ఓ వలయాకారమా!, త్వమ్ = నీవు), రాస్నా = రశనవు (మొలనూలు, లేదా- ఒడ్డాణము) అగుచున్నావు.

తాత్పర్యము: బిల సమీపమునఁ గల ఓ వలయాకారమా! నీవు మహావీరమునకు రశన వగుచున్నావు. ఈ మంత్రము చదువుచు మహావీర పాత్రమునందు రంధ్రమునకు సమీపమున వలయాకారముగ గీతను గీయవలెను. అది యిచట రశనగా వర్ణించఁబడినది.

23. మంత్రము. అదితిస్తే బిలం గృహ్ణాతు । పాఙ్క్తేన ఛన్దసా ।

అర్థము: (హే మహావీర! = ఓ మహావీరమా!,) పాఙ్క్తేన ఛన్దసా = పంక్తి ఛందో దేవతతోఁ గూడ, అదితిః = భూదేవి, తే = నీయొక్క, బిలమ్ = బిలమును రంధ్రమును), గృహ్ణాతు = స్వీకరించుఁగాక.

తాత్పర్యము: ఓ మహావీరమా! పంక్తి ఛందో దేవతతోఁ గూడ భూదేవి నీ బిలమును గ్రహించుఁగాక. ఈ మంత్రమును పఠించుచు మహావీర పాత్రము వందు వెదురు గమపుతో బిలమును (రంధ్రమును) చేయవలెను.

బ్రాహ్మణము. యజుషా బిలం కరోతి వ్యావృత్త్యై, ఇతి ॥ (ప్ర.౫, అ.౩, వి.౧౦)

అర్థము: యజుషా = మంత్రముచే, బిలమ్ = బిలమును, కరోతి = చేయవలెను. (ఏతత్ = ఇది) వ్యావృత్త్యై = లౌకిక మృత్పాత్రాది కరణ వ్యావృత్తి కొఱకు, భవతి = అగుచున్నది.

తాత్పర్యము: 'అదితిస్తే' ఇత్యాది మంత్రమును పఠించుచు మహావీర పాత్రము నందు రంధ్రమును చేయవలెను. లౌకికములైన మృత్పాత్రములందు కుంభకారులు (కుమ్మరులు) మంత్రోచ్చారణము లేకుండ రంధ్రమును చేయుచున్నారు. తద్వ్యావృత్తికై ఇచట మంత్రముచేఁ జేయవలెనని చెప్పఁబడినది. 'అదితిస్తే' అను మంత్రము యొక్క వినియోగము ఇచట చెప్పఁబడినది.

బ్రాహ్మణము. ఇయత్తం కరోతి । ప్రజాపతినా యజ్ఞముఖేన సంమితమ్, ఇతి ॥ (ప్ర.౫, అ.౩, వి.౧౧)

అర్థము: ప్రజాపతినా = ప్రజాపతితోను, యజ్ఞముఖేన = యజ్ఞముఖముతోను, సంమితమ్ = సదృశముగా, ఇయత్తమ్ = ఈ మాత్రము (ప్రాదేశ మాత్రము) పరిమాణము కలదానినిగా, కరోతి = చేయవలెను.

తాత్పర్యము: మహావీరమును ప్రాదేశ పరిమాణము కలదానినిగాఁ జేయవలెను. ఆ పరిమాణము ప్రజాపతికి, యజ్ఞముఖమునకు సదృశమైనదిగా వర్ణించఁబడుటచే ఇచట 'ఇయత్తమ్' అని హస్తాభినయముచే ప్రాదేశమని వ్యక్తమగుచున్నది. యజ్ఞపురుషుని యొక్క శిరఃపుకుముల మధ్యమునఁ గల పరిమాణము ప్రాదేశ మాత్రము. ప్రజాపతి ప్రాదేశ మాత్రముగా ఉపాస్యుఁడని వైశ్వానర విద్యయం దామ్నాతమైనది. కనుక మహావీరమును ప్రాదేశ మాత్ర పరిమాణము కలదానినిగాఁ జేయవలెనని స్పష్టమగుచున్నది. ఇచట మహావీరము యొక్క ప్రాదేశ పరిమాణమును 'ఇయత్తమ్' అను హస్తాభినయముచే శ్రుతి విధించినది. ప్రాదేశము = చూపుడు వ్రేలిని బొట్టన వ్రేలిని చాచి పట్టిన కొలఁత.

బ్రాహ్మణము. ఇయత్తం కరోతి । యజ్ఞపరుషా సంమితమ్, ఇతి ॥ (ప్ర.౫, అ.౩, వి.౧౨)

అర్థము: ఇయత్తమ్ = మహావీరమును ఈ ప్రాదేశ పరిమాణము కలదానినిగా, కరోతి = చేయవలెను. (తత్ = ఆ పరిమాణము), యజ్ఞపరుషా = యజ్ఞాంగమైన ఐంద్ర వాయవాది గ్రహ పాత్రముతో, సంమితమ్ = సమాన పరిమితి కలది, భవతి = అగుచున్నది.

తాత్పర్యము: పైని చెప్పఁబడిన ప్రాదేశ పరిమాణమునే అనువదించి శ్రుతి యిచట ప్రశంసించుచున్నది. ఆ ప్రాదేశ పరిమాణము యజ్ఞమునకు అంగమైన ఐంద్ర వాయవాది గ్రహ పాత్రముతో సమానమైనది. కనుక ప్రశస్తమైనదని యర్థము.

బ్రాహ్మణము. ఇయత్తం కరోతి । ఏతావద్వై పురుషే వీర్యమ్ । వీర్యసంమితమ్, ఇతి ॥ (ప్ర.౫, అ.౩, వి.౧౩)

అర్థము: ఇయత్తమ్, కరోతి. పురుషే = పురుషుని యందు, వీర్యమ్ = సామర్థ్యము, ఏతావత్ వై = ఈ మాత్రమే. (తత్ = అందువలన, ఏతత్ = ఈ పరిమాణము), వీర్య సంమితమ్ = వీర్య సదృశము, భవతి = అగుచున్నది.

తాత్పర్యము: పురుష శరీరమునందలి దర్శన శ్రవణాది సామర్థ్యము ప్రాదేశ పరిమితమైన ముఖమునందు ఉంటున్నది. కనుక ఈ ప్రాదేశ పరిమిత మహావీరమునకు వీర్య సాదృశ్యము సిద్ధించుచున్నది. ఇచటఁ గూడ పూర్వమువలెనే ప్రాదేశ పరిమాణము మఱల ప్రశంసించఁబడినది.

బ్రాహ్మణము. అపరిమితం కరోతి । అపరిమితస్యావరుద్ధ్యై, ఇతి ॥ (ప్ర.౫, అ.౩, వి.౧౪)

అర్థము: అపరిమితమ్ = పరిమాణ నియమ రహితముగా, కరోతి = మహావీర పాత్రమును చేయవలెను. (ఏవం కరణమ్ = ఈ విధముగఁ జేయుట) అపరిమితస్య = బహుళ ఫలముయొక్క, అవరుద్ధ్యై = ప్రాప్తికొఱకు, భవతి = అగుచున్నది.

తాత్పర్యము: పరిమాణ నియమము లేకుండ మహావీరమును చేయవలెను. ఇట్లు చేయుటవలన అపరిమిత ఫలము లభించును. ఇచట పరిమాణాభావ రూప పక్షాంతరము విధించఁబడినది.

బ్రాహ్మణము. పరిగ్రీవం కరోతి ధృత్యై, ఇతి ॥ (ప్ర.౫, అ.౩, వి.౧౫)

అర్థము: పరిగ్రీవమ్ = మహావీరము యొక్క కంఠమున కంఠటను, కరోతి = వలయాకారముగఁ జేయవలెను. (ఏషః = ఈ వలయాకారము) ధృత్యై = ధారణము కొఱకు, (ఉపయుజ్యతి = ఉపయోగింపఁబడుచున్నది).

తాత్పర్యము: బిల సమీపమున మహావీర కంఠమునకు అంతటను వలయాకారమును చేయవలెను. ఈ వలయాకారము ధారణము కొఱకు ఉపయోగింపఁబడును. ఇచట మహావీర గ్రీవమున వలయాకారము విధించఁబడినది.

24. మంత్రము. సూర్యస్య హరసా శ్రాయ ।

అర్థము: (హే మహావీర! = ఓ మహావీర పాత్రమా!, త్వమ్ = నీవు), సూర్యస్య = సూర్యునియొక్క, హరసా = ఆతపముచే, శ్రాయ = పక్వ మగుము (శుష్కించుము).

తాత్పర్యము: ఓ మహావీర పాత్రమా! నీవు సూర్యుని ఆతపముచే పక్వ మగుము. (శుష్కించుము). ఆర్ద్రముగా నున్న మహావీర పాత్రమును తడి యాఱుటకై ఉత్తర దిక్కున ఇసుక యందు మహావీర పాత్రము నుంచవలెను.

బ్రాహ్మణము. సూర్యస్య హరసా శ్రాయేత్యాహ । యథా యజు రేవైతత్, ఇతి ॥ (ప్ర.౫, అ.౩, వి.౧౬)

అర్థము: ఓ మహావీరమా! నీవు సూర్యుని ఆతపముచే పక్వమగుమని మంత్రము చెప్పినది. మంత్రోక్తమైన ఈ యర్థము స్పష్టమే. ఇచట మంత్రార్థము స్పష్టముగా నున్నదని చెప్పఁబడినది. తాత్పర్యము స్పష్టము.

25. మంత్రము. మఖోఽసి (౬) ।

అర్థము: (హే మహావీర! = ఓ మహావీరమా! త్వమ్ = నీవు), మఖః = యజ్ఞస్వరూపము, అసి = అగుచున్నావు.

తాత్పర్యము: ఓ మహావీరమా! నీవు యజ్ఞసాధన మగుటవలన యజ్ఞస్వరూప మగుచున్నావు. ఈ మంత్రమును పఠించుచు మహావీరమును చూడవలెను.

పతే శిరో ఋతావరీ కృధ్యాసమద్య ముఖస్య శిరః శిరః శిరోఽసి నష చ

ఇయతి దేవీ రిన్ద్రస్యాజోఽస్యగ్నిజా అస్యాయుర్ధేహి ప్రాణం పఞ్చ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థః ప్రపాఠకే ద్వితీయోఽనువాకః ॥ ౨ ॥

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థః ప్రపాఠకే తృతీయోఽనువాకః ।

1. మంత్రము. వృష్టో అశ్వస్య నిష్పదసి । వరుణస్త్వా ధృతవ్రత అధూపయతు ।

మిత్రావరుణయో ర్ధ్రువేణ ధర్మణా, ఇతి ॥

అవతారిక: ద్వితీయానువాకమునందు మహావీర నిర్మాణము చెప్పబడినది. ఈ తృతీయానువాకము నందు మహావీర సంస్కారములు చెప్పఁబడుచున్నవి.

అర్థము: (హే మహావీర! = ఓ మహావీరమా!, త్వమ్ = నీవు), వృష్టః = సేచన సమర్థమైన, అశ్వస్య = అశ్వముయొక్క, నిష్పత్ = మల రూపము, అసి = అగుచున్నావు. త్వా = అటువంటి నిన్ను, ధృతవ్రతః = నియమము నవలంబించిన వరుణః = వరుణ దేవుఁడు, మిత్రావరుణయోః = మిత్రావరుణుల యొక్క, ధ్రువేణ ధర్మణా = పుణ్యవిశేష రూపమైన ద్రవ్యముచే, అధూపయతు = అంతటను ధూపింపఁజేయుఁగాక.

తాత్పర్యము: ఓ మహావీరమా! నీవు సేచన సమర్థమైన అశ్వము యొక్క మల రూప మగుచున్నావు. అటువంటి నిన్ను నియమవంతుఁడైన వరుణ దేవుఁడు మిత్రావరుణుల సంబంధియైన పుణ్య విశేష రూప ద్రవ్యముచే అంతటను ధూపింపఁజేయుఁ గాక. ప్రథమము చేయఁబడిన మహావీరమును ఈ మంత్రమును పఠించుచు ఒక్కమారు గార్హపత్యాగ్ని యందు వెచ్చఁజేసి గుఱ్ఱపు గొరిసెలచే తీసికొని మఱల ఈ మంత్రమును పఠించుచు ధూపము వేయవలెను.

బ్రాహ్మణము. అశ్వశకేన ధూపయతి । ప్రాజాపత్యో వా అశ్వః సయోనిత్వాయ, ఇతి ॥ (ప్ర.౫, అ.౩, వి.౧౭)

అర్థము: అశ్వశకేన = అశ్వమలముచే, ధూపయతి = మహావీరమునకు ధూపము వేయవలెను. అశ్వః = అశ్వము, ప్రాజాపత్యః వై = ప్రజాపతి సంబంధియే. (ఏవం కరణమ్ = ఈ విధముగఁ జేయుట), సయోనిత్వాయ = సమాన సంబంధ సిద్ధి కొఱకు, భవతి = అగుచున్నది. ఇచట శక శబ్దమునకు శకృత్తు అని అర్థము.

తాత్పర్యము: మహావీర పాత్రమునకు అశ్వమలముచే ధూపము వేయవలెను. అశ్వము ప్రజాపతి యొక్క కన్నుల నుండి పుట్టుటచే ప్రజాపతి సంబంధి యగుచున్నది. అశ్వ సంబంధి ధూపముచే సర్వకారణ భూత ప్రజాపతి సంబంధము సిద్ధించుట వలన సయోనిత్వ మేర్పడుచున్నది. ఈ బ్రాహ్మణము మహావీరమునకు ధూపనమును విధించినది. ఇది ధూపన విధి. పూర్వ మంత్రము ధూపము వేయునపుడు పఠింపవలసినది.

బ్రాహ్మణము. వృష్టో అశ్వస్య నిష్పదసీత్యాహ । అసౌ వా ఆదిత్యో వృషాశ్వః ।

తస్య ఛన్దాగ్ంసి నిష్పత్ । ఛన్దోభిరేవైనం ధూపయతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౩, వి.౧౮)

అర్థము: వృష్టో అశ్వస్య నిష్పదసి ఇతి ఆహ = ఓ మహావీరమా! నీవు సేచన సమర్థమైన అశ్వము యొక్క మల రూపమగుచున్నావని మంత్రము చెప్పినది. వృషా అశ్వః = సేచన సమర్థమైన అశ్వము, అసౌ ఆదిత్యః వై = ఈ ఆదిత్య రూపమే. తస్య = ఆ అశ్వముయొక్క శకృత్ = మలము, ఛన్దాంసి = ఛందస్స్వరూపము. (తత్ = ఆ కారణము వలన), ఏనమ్ = ఈ మహావీరమును, ఛన్దోభిః ఏవ = ఛందస్సులచేతనే, ధూపయతి = ధూపింపఁజేసినవాఁడగుచున్నాఁడు.

తాత్పర్యము: ఓ మహావీరమా! నీవు సేచన సమర్థమైన అశ్వము యొక్క మల రూప మగుచున్నావని మంత్రము చెప్పినది. అశ్వము ఆదిత్య రూపమే. అశ్వ శకృత్తు ఛందస్స్వరూపము. కనుక యజమానుఁడు ఈ మహావీరమును ఛందస్సులచేతనే ధూపింపఁ జేసినవాఁ డగుచున్నాఁడు. ఇచట మంత్రోక్తమైన అశ్వమును ఆదిత్య రూపముగాను, శకృత్తును ఛందో రూపముగా శ్రుతి ప్రశంసించినది.

2. మంత్రము. అర్చిషే త్వా । శోచిషే త్వా ।

జ్యోతిషే త్వా । తపసే త్వా, ఇతి ॥

అర్థము: (హే మహావీర! = ఓ మహావీరమా!), త్వా = నిన్ను, అర్చిషే = అర్చిస్సు కొఱకు, (సమర్పయామి = సమర్పించుచున్నాను). శోచిషే = శోచిస్సు కొఱకు, సమర్పయామి. జ్యోతిషే = జ్యోతిస్సుకొఱకు, సమర్పయామి. తపసే = తపస్సు కొఱకు, సమర్పయామి.

తాత్పర్యము: ఓ మహావీరమా! నిన్ను అర్చిరాదుల కొఱకు సమర్పించుచున్నాను. అర్చిరాది శబ్దములు జ్వాలా విశేష వాచకములు. గార్హపత్యాగ్నికి పురో భాగమున అవటమును (గుంటను) త్రవ్వి అందు ఎఱ్ఱగా కాల్చఁబడిన ద్రవ్యమును పఱచి వానిపైని మహావీర పాత్రములను ఉంచి ఆ మహావీర పాత్రములపైని మఱికొన్ని ఎఱ్ఱగా కాల్చఁబడిన పదార్థముల నాచ్ఛాదించి గార్హపత్యాగ్ని యందు ముంజగడ్డిని వెలిగించి "అర్చిషే త్వా" ఇత్యాది మంత్ర చతుష్టయములోని ప్రతి మంత్రము చేతను, ప్రతి దిక్కునందును ఆ వెలిగించిన ముంజగడ్డిచే దీపింపఁజేయవలెను.

బ్రాహ్మణము. అర్చిషే త్వా శోచిషే త్వేత్యాహ । తేజ ఏవాస్మ ఏతద్ధాతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౩, వి.౧౯)

అర్థము: అర్చిషే త్వా శోచిషే త్వా ఇతి ఆహ = ఓ మహావీరమా! నిన్ను అర్చిరాదులకొఱకు సమర్పించుచున్నానని మంత్రము చెప్పినది. (ఏవం సమర్పణేన = ఈ విధముగ సమర్పించుటచే), తేజః ఏవ = తేజస్సునే, అస్మిన్ = ఈ యజమానుని యందు, దధాతి = స్థాపించినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: మహావీర పాత్రమును అర్చిరాది జ్వాలా విశేషములకై సమర్పించుటచే అధ్వర్యుఁడు ఈ యజమానుని యందు శరీర కాంతిని స్థాపించినవాఁ డగుచున్నాఁడు. ఈ "అర్చిషే త్వా" ఇత్యాది మంత్రములచే యజమానుని యందు శరీర కాంతి సంపన్న మగునని ఈ బ్రాహ్మణము చెప్పినది.

3. మంత్రము. అభీమం మహినా దివమ్ । మిత్రో భూవ సప్రథాః । ఉతశ్రవసా

పృథివీమ్ (౧) । మిత్రస్య చర్షణీధృతః । శ్రవో దేవస్య సానసిమ్ ।

ద్యుమ్నం చిత్రశ్రవస్తమమ్, ఇతి ॥

అర్థము: దివమ్ = దీపించుచున్న, ఇమమ్ = ఈ మహావీరమును, అభి = అభిలక్షించి, మిత్రః = మిత్ర దేవుఁడు, మహినా = మహిమచే, సప్రథాః = విస్తార యుక్తుఁడు, బభూవ = ఆయెను. ఉత = మఱియు, పృథివీ మభి = పృథివి నభిలక్షించి, శ్రవసా = కీర్తిచే, సప్రథాః, బభూవ. చర్షణీధృతః = మనుష్యులను మైత్రిచే ధరింపఁ జేయునట్టి, మిత్రస్య దేవస్య = మిత్ర దేవుని యొక్క, సాసహిమ్ = దానశీలమైన, శ్రవణమ్ = కీర్తి రూప శ్రవణమును, (సర్వే = అందఱు, వదన్తి = చెప్పుచున్నారు.) చిత్ర శ్రవస్తమమ్ = అతిశయముగ విచిత్ర కీర్తి యుక్తమైన, ద్యుమ్నమ్ = మిత్ర దేవునిచే నొసఁగఁబడిన ధనము, వర్తతే = ఉంటున్నది.

తాత్పర్యము: మిత్ర దేవుఁడు ప్రకాశించుచున్న ఈ మహావీరము నభిలక్షించి మహిమచే మైత్రిని విస్తరింపఁజేసెను. లేదా- ద్యులోకమునందు విస్తరింపఁజేసెను. మహావీరము యొక్క కీర్తిని విస్తరింపఁజేసెనని యర్థము. మఱియు భూలోకము నందు కీర్తిచే మైత్రిని విస్తరింపఁజేసెను. మనుష్యులను మైత్రీ యుక్తులమగాఁ జేయునట్టి మిత్ర దేవుని యొక్క దానశీలమైన కీర్తిరూప శ్రవణమును (వినికిడిని) అందఱు చెప్పుచున్నారు. అతిశయముగ విచిత్ర కీర్తి యుక్తమైనదియు, మిత్ర దేవునిచే నొసఁగఁ బడినదియునగు ధనము కలదు. వెచ్చఁజేయఁబడుచున్న మహావీర పాత్రములను ఈ బుక్కులచే మైత్రితో ఉపచరింపవలెను.

బ్రాహ్మణము. వారుణోఽభీద్ధః । మైత్రియోపైతి శాన్త్యై, ఇతి ॥ (ప్ర.౫, అ.౩, వి.౨౦)

అర్థము: వారుణః = వరుణ దేవునిచే ధూపితమైన మహావీరము, అభీద్ధః = అంతటను ప్రజ్వలించినది, భవతి = అగుచున్నది. శాన్త్యై = మహావీర జ్వాల శాంతించుటకై, మైత్రియా = మైత్రిచే, ఉపైతి = మహావీరమును పొందవలెను.

తాత్పర్యము: వరుణ దేవుఁడు ధూపింపఁజేసిన మహావీరము అంతటను ప్రజ్వలించుచున్నది. మహావీరము శాంతించుటకై యజమానుఁడు మైత్రితో మహావీరమును పొందవలెను. "అభీమం మహినా దివమ్" ఇత్యాదులైన మంత్రముల ఫలము ఇచటఁ జూపఁబడినది.

4. మంత్రము. సిద్ధ్యై త్వా ।

అర్థము: (హే మహావీర! = ఓ మహావీరమా!), సిద్ధ్యై = సమీచీన స్వరూపము సిద్ధించుటకై, త్వా = నిన్ను, (స్వీకరోమి = తీసికొనుచున్నాను).

తాత్పర్యము: ఓ మహావీరమా! నీ సమీచీన రూపము సిద్ధించుటకై నిన్ను తీసికొనుచున్నాను. తప్తములైన మహావీర పాత్రముల పైని గల భస్మమును పోఁగొట్టుటకై ఆ మహావీరములను తీసికొనవలయును.

బ్రాహ్మణము. సిద్ధ్యై త్వేత్యాహ । యథా యజురేవైతత్, ఇతి ॥ (ప్ర.౫, అ.౩, వి.౨౦)

అర్థము: సిద్ధ్యై త్వా ఇతి ఆహ = ఓ మహావీరమా! సమీచీన రూప సిద్ధికై నిన్ను స్వీకరించుచున్నానని మంత్రము చెప్పినది. ఏతత్ = ఇది, యథా యజురేవ = మంత్రోక్తమైనదియే.

తాత్పర్యము: "సిద్ధ్యై త్వా" అను మంత్రముయొక్క అర్థము స్పష్టమే యని యర్థము. ఇచట మంత్రమునకు స్పష్టార్థత్వము చూపఁబడినది.

5. మంత్రము. దేవస్త్వా సవితోద్వపతు । సుపాణిః స్వఙ్గురిః ।

సుబాహురుత శక్త్యా, ఇతి ॥

అర్థము: (హే మహావీర! = ఓ మహావీరమా!), త్వా = నిన్ను, సుపాణిః = మంచి (ఉద్యమన కుశలములైన) హస్తములు కలవాఁడును, స్వఙ్గురిః = మంచి (ఉద్యమన కుశములైన) వ్రేళ్లు కలవాఁడును, సుబాహుః = శోభన బాహువులు కలవాఁడునగు, సవితా దేవః = సవితృ దేవుఁడు, శక్త్యా = స్వ శక్తిచే, ఉద్వపతు = అవటమునుండి పైకి తీయుఁగాక.

తాత్పర్యము: ఓ మహావీరమా! నిన్ను సవితృ దేవుఁడు తన శక్తితో అవటమునుండి పైకి తీయుఁగాక. సవితృ దేవుఁడు పైకి ఎత్తుటకు నిపుణములైన చేతులు, వ్రేళ్లును కలవాఁడు. మఱియు శోభనములైన బాహువులు కలవాఁడు. మణికట్టునకు ఊర్ధ్వమున వ్రేళ్లకు ఆధారమైన భాగము పాణి యనఁబడును. మణికట్టునకు అధోభాగము బాహువని యర్థము. ఈ మంత్రమును పఠించుచు అవటములోని ప్రథమ మహావీరమును రెండు గుట్టపు గొఱిసెలతో పట్టుకొని పైకి తీయవలెను.

బ్రాహ్మణము. దేవస్త్వా సవితోద్వపత్విత్యాహ । సవిత్ర ప్రసూత ఏవైనం బ్రహ్మణా

దేవతాభి రుద్వపతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౩, వి.౨౨)

అర్థము: దేవస్త్వా సవితోద్వపతు ఇతి ఆహ = ఓ మహావీరమా! సవితృ దేవుఁడు నిన్ను ఈ అవటమునుండి ఉద్ధరించుఁగాక అని మంత్రము చెప్పెను. సవిత్ర ప్రసూతః ఏవ = సవిత్ర దేవునిచే ప్రేరితుఁడే అగుచు, ఏనమ్ = ఈ మహావీరమును, బ్రహ్మణా = మంత్రముచేతను, దేవతాభిః = దేవతలచేతను, ఉద్వపతి = ఉద్వపనము చేపినవాఁడగుచున్నాఁడు.

తాత్పర్యము: యజమానుఁడు దేవతచే ప్రేరితుఁడే అగుచు ఈ మహావీరమును మంత్రముచేతను, దేవతలచేతను ఉద్వపనము చేసినవాఁ డగుచున్నాఁడు. ఈ బ్రాహ్మణము "దేవస్త్వా సవితోద్వపతి" అను మంత్రము నందలి సవితృ శబ్ద తాత్పర్యమును తెలియఁజేసినది.

6. మంత్రము. అపద్యమానః పృథివ్యామ్ । ఆశా దిశ ఆపృణ ।

ఉత్తిష్ఠ బృహన్భవ (ఽ) । ఊర్ధ్వస్తిష్ఠ ధ్రువస్త్వమ్, ఇతి ॥

అర్థము: హే మహావీర! = ఓ మహావీరమా!, త్వమ్ = నీవు, పృథివ్యామ్ = భూమియందు, అపద్యమానః = భంగమును పొందనిదానవై, ఆశాః = ప్రాచ్యాది ముఖ్యదిక్కులను, దిశః = ఆగ్నేయాదులైన అముఖ్య దిక్కులను, ఆపృణ = అంతటను పూరించుము. ఉత్తిష్ఠ = ఉత్సహించుము. బృహన్ భవ = స్వ వ్యాపారముచే ప్రఖ్యాతము కమ్ము. ఊర్ధ్వః = ఈ యిసుకయందు ఊర్ధ్వముఖముగాను, ధ్రువః = స్థిరముగాను, త్వమ్ = నీవు, తిష్ఠ = ఉండుము.

తాత్పర్యము: ఓ మహావీరమా! నీవు భూమియందు భంగము (చెఱుపు)ను పొందనిదానవగుచు ప్రాచ్యాది ముఖ్య దిక్కులందు, ఆగ్నేయాదులైన అముఖ్య దిక్కులందును ప్రసిద్ధ మగుము. ఉత్సహించుము. స్వ వ్యాపారముచే ప్రఖ్యాతము కమ్ము. ఈ యిసుకయందు నీవు ఊర్ధ్వ ముఖముగాను, స్థిరముగాను ఉండుము. ఉద్వాసనము చేసిన పిమ్మట ఈ మంత్రమును పఠించుచు మహావీరమును ఇసుక యందు ఉత్తర భాగమున ప్రతిష్ఠించవలెను.

బ్రాహ్మణము. అపద్యమానః పృథివ్యా మాశా దిశ ఆప్రణేత్యాహ । తస్మాదగ్నిః

సర్వా దిశోఽనువిభాతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౩, వి.౨౩)

అర్థము: అపద్యమానః పృథివ్యామ్ ఆశా దిశ ఆప్రణ ఇతి ఆహ = ఓ మహావీరమా! నీవు భూమియందు భంగపాటును పొందనిదాన వగుచు సర్వ దిక్కులను అంతటను పూరించుమని మంత్రము చెప్పెను. తస్మాత్ = ఆ కారణమువలన, అగ్నిః = అగ్ని, సర్వాః దిశః = సర్వ దిక్కులమ, అనువిభాతి = ప్రకాశింపఁజేయుచున్నాఁడు.

తాత్పర్యము: మహావీరము యొక్క సర్వ దిజ్మార్తి ప్రార్థించఁబడుట వలన, మహావీరముతో అభిన్నుఁడైన సర్వ దిక్కులను తన తేజస్సుచేఁ బ్రకాశింపఁ జేయుచున్నాఁడు. "అపద్యమానః" ఇత్యాది మంత్రమునందలి "దిశ ఆప్రణ" అను భాగము యొక్క తాత్పర్య మిచటఁ జూపఁబడినది.

బ్రాహ్మణము. ఉత్తిష్ఠ బృహన్భవోర్ధ్వస్తిష్ఠ ధ్రువస్త్వ మిత్యాహ ప్రతిష్ఠిత్యై, ఇతి ॥ (ప్ర.౫, అ.౩, వి.౨౪)

అర్థము: ఉత్తిష్ఠ బృహన్భవ ఊర్ధ్వస్తిష్ఠ ధ్రువస్త్వమ్ ఇతి ఆహ = ఓ మహావీరమా! నీవు ఉత్సహించుము. స్వ వ్యాపారముచే ప్రఖ్యాతము కమ్ము. ఈ యిసుకయందు నీవు ఊర్ధ్వముఖముగాను, స్థిరముగాను ఉండుము అని మంత్రము చెప్పెను. ఏతత్ = ఈ కథనము, ప్రతిష్ఠిత్యై = ప్రతిష్ఠ కొఱకు, భవతి = అగుచున్నది.

తాత్పర్యము: ప్రతిష్ఠ = ప్రకర్షముగ నుండుట. తాత్పర్యము స్పష్టము. ఇచట "ఊర్ధ్వస్తిష్ఠ" అను మంత్రభాగము యొక్క తాత్పర్యము చూపఁబడినది.

7. మంత్రము. సూర్యస్య త్వా చక్షుషావీక్షే । ఋజవే త్వా ।

సాధవే త్వా । సుక్షిత్యై త్వా భూత్యై త్వా, ఇతి ॥

అర్థము: హే మహావీర! = ఓ మహావీరమా!, త్వా = నిన్ను, సూర్యస్య = సూర్యునియొక్క, చక్షుషా = చక్షువు (నేత్రము)తో, అవీక్షే = అనుక్రమమున చూచుచున్నాను. ఋజవే = ఋజుభావముతో కూడియున్న భూమి కొఱకు, త్వా, సూర్యస్య, చక్షుషా, వీక్షే. సాధవే = సమీచినమైన అంతరిక్షము కొఱకు, త్వా, సూర్యస్య, చక్షుషా, వీక్షే. సుక్షిత్యై = శోభన నివాసమైన ద్యులోకము కొఱకు, త్వా, సూర్యస్య, చక్షుషా, వీక్షే. భూత్యై = ఐశ్వర్య యుక్త దిక్కుల కొఱకు, త్వా, సూర్యస్య, చక్షుషా, వీక్షే.

తాత్పర్యము: ఓ మహావీరమా! నిమ్ను సూర్యుని కంటితో చక్కనైన భూమి కొఱకును, సమీచీనమైన అంతరిక్షము కొఱకును, శోభన నివాసమైన ద్యులోకము కొఱకును, ఐశ్వర్య యుక్తములైన దిక్కుల కొఱకును అనుక్రమముగఁ జూచుచున్నాను. ఈ మంత్రము చదువుచు ఇసుకయందు ప్రతిష్ఠితమైన మహావీరమును చూడవలెను.

బ్రాహ్మణము. ఈశ్వరో వా ఏషోఽన్ధో భవితోః । యః ప్రవర్గ్య మవీక్షతే ।

సూర్యస్య త్వా చక్షుషావీక్ష ఇత్యాహ । చక్షుషో గోపీథాయ, ఇతి ॥ (ప్ర.౫, అ.౩, వి.౨౫)

అర్థము: యః = ఏ యజమానుఁడు, ప్రవర్గ్యమ్ = ప్రవర్గ్యమును (మహావీరమును) అవీక్షతే = (తనకంటితో) అనుక్రమముగ చూచుచున్నాఁడో, ఏషః = ఇతఁడు, అన్ధః భవితోః = అంధుఁడుగా అగుటకు, ఈశ్వరః వై = సమర్థుఁడే, భవతి = అగుచున్నాఁడు. చక్షుషః = తనకంటి యొక్క, గోపీథాయ = రక్షణము కొఱకు, సూర్యస్య త్వా చక్షుషా అవీక్షే ఇతి ఆహ = ఓ మహావీరమా! నిన్ను సూర్యుని కంటితో అనుక్రమముగ చూచుచున్నానని మంత్రము చెప్పినది.

తాత్పర్యము: యజమానుఁడు తనకంటితో మహావీరమును చూచినచో తప్పక గ్రుడ్డివాఁడగును. అందువలన తన కంటియొక్క రక్షణము కొఱకు సూర్యుని నేత్రముతో మహావీరమును అనుక్రమముగఁ జూచుచున్నానని మంత్రము చెప్పినది. మంత్రమునందలి "సూర్యస్య చక్షుషా" అను భాగము యొక్క తాత్పర్య మిచటఁ జూపఁబడినది.

బ్రాహ్మణము. ఋజవే త్వా సాధవే త్వా సుక్షిత్యై త్వా భూత్యై త్వేత్యాహ ।

ఇయం వా ఋజుః । అన్తరిక్షగ్ం సాధు । అసౌ సుక్షితిః । దిశో భూతిః ।

ఇమానేవాస్మై లోకాన్కల్పయతి । అథో ప్రతిష్ఠిత్యై, ఇతి ॥ (ప్ర.౫, అ.౩, వి.౨౬)

అర్థము: ఋజవే త్వా సాధవే త్వా సుక్షిత్యై త్వా భూత్యై త్వా ఇతి ఆహ = ఓ మహావీరమా! నిన్ను ఋజు శబ్దార్థమైన భూమి కొఱకును, సాధు శబ్దార్థమైన అంతరిక్షము కొఱకును, సుక్షితి శబ్దార్థమైన దివికొఱకును, భూతి శబ్దార్థములైన దిక్కుల కొఱకును సూర్యుని నేత్రముతో జూచుచున్నానని మంత్రము చెప్పినది. ఇయం వై = ఈ భూమియే, ఋజుః = ఋజు శబ్దార్థము. అన్తరిక్షమ్ = అంతరిక్షము, సాధు = సాధు శబ్దార్థము. అసౌ = ద్యులోకము, సుక్షితిః = సుక్షితి శబ్దార్థము. దిశః = దిక్కులు, భూతిః = భూతి శబ్దార్థములు. (అనేన = ఈ చెప్పుటచే, అధ్వర్యుః = అధ్వర్యుఁడు), ఇమానేవ లోకాన్ = ఈ భూరాది లోకములనే, అస్మై = ఈ యజమానుని కొఱకు, కల్పయతి = కలుగఁజేయుచున్నాఁడు. అథో = మఱియు, ప్రతిష్ఠిత్యై = ప్రకృష్టమైన స్థితికొఱకు, భవతి = అగుచున్నది.

తాత్పర్యము: మంత్రమునందలి బుజా, సాధు, సుక్షితి, భూతి శబ్దములకు వరుసగా భూమి, అంతరిక్షము, దివి, దిక్కులు అర్థములని యర్థము. ఇట్లు చెప్పుటచే అధ్వర్యుఁడు యజమానునకు భూరాది లోకములను కల్పించిన వాఁడగును. మఱియు యజమానుఁడు ప్రతిష్ఠితుఁడగును. మంత్రమునందలి బుజ్వాది శబ్దములచే పృథివ్యాదులు చెప్పఁబడుచున్నవని ఈ బ్రాహ్మణము తెలియఁజేసినది.

8. మంత్రము. ఇద మహ మము మాముష్యాయణం విశా పశుభి ర్బ్రహ్మవర్చసేన పర్యూహామి।

అర్థము: ఇదమ్ = ఇదిగో! అహమ్ = అధ్వర్యుఁడనైన నేను, అముష్యాయణమ్ = దేవదత్త పుత్రుఁడైన, అముమ్ = మహావీర రూపమున ఉన్నటువంటి ఈ యజ్ఞదత్తుని, విశా = ప్రజచేత, పశుభిః = పశువులచేత, బ్రహ్మ వర్చసేన = సదాచారాధ్యయన సమృద్ధిచేత, పర్యూహామి = అంతటను స్థిరమునుగాఁ జేయుచున్నాను.

తాత్పర్యము: ఇదిగో! అధ్వర్యుఁడనైన నేను ప్రజా పశు బ్రహ్మవర్చస రూపమైన ఇసుకచేత మహావీర రూపమున ఉన్నట్టి యజ్ఞదత్త నామకుఁడైన దేవదత్త పుత్రుని అంతటను స్థిరముగాఁ జేయుచున్నాను. అధ్వర్యుఁడు ఈ మంత్రమును పఠించుచు ఈ మహావీర పాత్రములకు చుట్టు ఇసుకను పోయవలెను.

బ్రాహ్మణము. ఇద మహ మము మాముష్యాయణం విశా పశుభి ర్బ్రహ్మవర్చసేన పర్యూ।

హామీత్యాహ। విశైవైనం పశుభి ర్బ్రహ్మవర్చసేన పర్యూహతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౩, వి.౨౭)

అర్థము: ఇదమ్ అహమ్ అముమ్ అముష్యాయణం విశా పశుభిః బ్రహ్మవర్చసేన పర్యూహామి ఇతి ఆహ = ఇదిగో, అధ్వర్యుఁడనైన నేను ఈ మహావీర రూపమున ఉన్నటువంటి యజ్ఞదత్త నామకుఁడైన దేవదత్త పుత్రుని ప్రజా పశు బ్రహ్మవర్చస రూపములైన ఇసుక రేణువులచే అంతటను స్థిరముగఁ జేయుచున్నానని మంత్రము చెప్పినది. విశా పశుభిః బ్రహ్మవర్చసేనైవ = ప్రజా పశు బ్రహ్మవర్చసములచేతనే, ఏనమ్ = ఈ మహావీరమును, పర్యూహతి = అంతటను స్థిరముగాఁ జేయుచున్నవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: మహావీర పాత్రమునకు చుట్టు పోయునట్టి ఇసుకను ప్రజాపశు బహ్మవర్చసముల మూఁడింటి రూపమున భావన చేయవలెను. శేషము స్పష్టము. మంత్రపాఠముచేత దాని యర్థము ఆ విధముగనే ఫలించుచున్నదని ఈ బ్రాహ్మణము తెలియఁజేయుచున్నది.

బ్రాహ్మణము. విశేతి రాజన్యస్య బ్రూయాత్। విశైవైనం పర్యూహతి। పశుభి

రితి వైశ్యస్య। పశుభి రేవైనం పర్యూహతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౩, వి.౨౮)

అర్థము: విశా ఇతి = మంత్రమునందు 'విశా' అని, రాజన్యస్య = యజమానుఁడుగా ఉన్న రాజునకు, బ్రూయాత్ = పలుకవలెను. విశైవ = ప్రజచేతనే, ఏనమ్ = ఈ మహావీరమును, పర్యూహతి = అంతటను స్థిరముగఁ

జేసినవాఁడగుచున్నాఁడు. పశుభిః ఇతి = మంత్రమునందు 'పశుభిః' అని, వైశ్యస్య = యజమానుఁడుగా ఉన్న వైశ్యునకు, బ్రూయాత్ = పలుకవలెను. పశుభిః ఏవ = పశువులచేతనే, ఏనమ్ = ఈ మహావీరమును, పర్యూహతి = అంతటను స్థిరముగాఁ జేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: యజ్ఞకర్త రాజైనచో మంత్రమునందలి 'పశుభిః బ్రహ్మవర్చసేన' అను పదములను విడిచి శేష మంత్రమును పఠించవలెను. అప్పుడు అధ్వర్యుఁడు ప్రజచేతనే ఈ మహావీరమును అంతటను స్థిరముగఁ జేసిన వాఁడగును. యజ్ఞకర్త వైశ్యుఁడైనచో మంత్రమునందలి 'విశా, బ్రహ్మవర్చసేన' అను పదములను విడిచి శేష మంత్రమును పఠించవలెను. అప్పుడు అధ్వర్యుఁడు పశువులచేతనే ఈ మహావీరమును స్థిరముగఁ జేసినవాఁ డగును. మహావీరమును అనఁగా మహావీర రూపమున ఉన్న పుత్ర విశేషమునని యర్థము. క్షత్రియ వైశ్యులకు మంత్రమును ప్రయోగించుట యందు విశేషము ఇచటఁ జూపఁబడినది.

9. మంత్రము. గాయత్రేణ త్వా ఛన్దసాఽచ్ఛ్యణద్మి। త్రైష్టుభేన త్వా ఛన్ద

సాఽచ్ఛ్యణద్మి। జాగతేన త్వా ఛన్దసాఽచ్ఛ్యణద్మి। ఛ్యణత్తు త్వా

వాక్। ఛ్యణత్తు త్వోర్క్। ఛ్యణత్తు త్వా హవిః। ఛ్యన్ధి వాచమ్।

ఛ్యన్ధ్వూర్జమ్। ఛ్యన్ధి హవిః, ఇతి ॥

అర్థము: హే మహావీర! = ఓ మహావీరమా!, త్వా = నిన్ను, గాయత్రేణ ఛన్దసా = గాయత్ర ఛందో దేవతా రూపమైన అజా క్షీరముచే, ఆచ్ఛ్యణామి = అంతటను తడుపుచున్నాను. త్వా, త్రైష్టుభేన ఛన్దసా = త్రిష్టుప్ ఛందో రూపమైన అజా క్షీరముచే, ఆచ్ఛ్యణామి. త్వా, జాగతేన ఛన్దసా = జగతీ ఛందో దేవతా రూపమైన అజా క్షీరముచే, ఆచ్ఛ్యణామి. వాక్ = వాగభిమాని దేవత, త్వా = నిన్ను, ఛ్యణత్తు = తడుపుఁగాక. ఊర్క్ = అన్నాభిమాని దేవత, త్వా, ఛ్యణత్తు. హవిః = హవిరభిమాని దేవత, త్వా, ఛ్యణత్తు. (త్వమపి = నీవు కూడ), వాచమ్ = వాగభిమాని దేవతను, ఛ్యన్ధి = తడుపుము. ఊర్జమ్ = అన్నాభిమాని దేవతను, ఛ్యన్ధి. హవిః హవిరభిమాని దేవతను, ఛ్యన్ధి. అజా క్షీరము = మేఁకపాలు.

తాత్పర్యము: ఓ మహావీరమా! నిన్ను గాయత్ర ఛందో దేవతా రూపమైన అజా క్షీరముచేతను, త్రిష్టుప్ ఛందో దేవతా రూపమైన అజా క్షీరముచేతము, జగతీ ఛందో దేవతా రూపమైన అజా క్షీరముచేతను తడుపుచున్నాను. ఆ విధముగ వాక్ అన్న, హవి రభిమాని దేవతలు నిన్ను తడుపుఁగాక. ఆ విధముగనే నీవు కూడ వాక్ అన్న హవి రభిమాని దేవతలను తడుపుము. ఈ మంత్ర సమూహము నందలి ఒక్కొక్క మంత్రమును పఠించుచు ఒక్కొక్క మహావీర పాత్రమునుగాని, సర్వ మంత్రములను పఠించుచు ఒక్కొక్క మహావీర పాత్రమును గాని ఎక్కువ మేఁకపాలతో తడుపవలెను.

బ్రాహ్మణము. అసూర్యం పాత్రమనాచ్ఛృణమ్ । ఆచ్ఛృణత్తి । దేవత్రాకః, ఇతి ॥ (ప్ర.౫, అ.౩, వి.౨౯)

అర్థము: అనాచ్ఛృణం పాత్రమ్ = క్షీర సేచన రహితమైన పాత్రము, అసూర్యమ్ = అసురులకు హితమైనది. (అతః = ఈ కారణమువలన, దేవార్థమ్ = దేవతల నిమిత్తము), ఆచ్ఛృణత్తి = క్షీరముచే పాత్రమును అంతటను తడుపవలెను. (తేన = ఆ సేచనముచేత,) దేవత్ర = దేవతలందు, అకః = శీతలముగాఁ జేసినవాఁడగును.

తాత్పర్యము: క్షీర సేచన రహిత పాత్రము అత్యుగ్రముగా నుండుటచే అసురులకు హిత మగును. కాని దేవతలకు హితము కాదు. కావున దేవతల కొఱకు క్షీరముచే పాత్రమును తడుపవలెను. ఆ క్షీర సేచనముచే శాంతమై శీతలమైన పాత్రమును దేవతలందు చేసిన వాఁడగును. సై మంత్రముచే సాధ్యమైన సేచనమును ఈ బ్రాహ్మణము విధించినది.

బ్రాహ్మణము. అజక్షీరేణాకచ్ఛృణత్తి । వరమం వా ఏతత్పయః । యదజక్షీ

రమ్ । వరమేణైవైనం పయసాకచ్ఛృణత్తి, ఇతి ॥ (ప్ర.౫, అ.౩, వి.౩౦)

అర్థము: అజక్షీరేణ = మేఁకపాలచే, ఆచ్ఛృణత్తి = మహావీర పాత్రమును అంతటను తడుపవలెను. అజక్షీరం యత్ = అజక్షీర మేది కలదో, ఏతత్ పయః సై = ఈ అజక్షీరమే, వరమం = శ్రేష్ఠమైనది. (తత్ = ఆ కారణమువలన), వరమేణైవ పయసా = శ్రేష్ఠమే అయిన క్షీరముచేత, ఏనమ్ = ఈ మహావీరమును, ఆచ్ఛృణత్తి = అంతటను తడిపినవాఁడగుచున్నాఁడు.

తాత్పర్యము: మేఁకపాలచే మహావీర పాత్రమును తడుపవలెను. అజక్షీరము సర్వ వ్యాధి హర మగుటవలన శ్రేష్ఠమైనది. కావున శ్రేష్ఠమే అయిన క్షీరముచే ఈ పాత్రమును తడిపినవాఁ డగుచున్నాఁడు. ఇచట క్షీర మనెడి ద్రవ్యము విధించఁబడినది.

బ్రాహ్మణము. యజుషా వ్యావృత్త్యై, ఇతి ॥ (ప్ర.౫, అ.౩, వి.౩౧)

అర్థము: వ్యావృత్త్యై = లౌకిక సేచన వ్యావృత్తి సిద్ధికై, యజుషా = మంత్రముచే (మంత్రమును పఠించుచు), సిఞ్చేత్ = సేచనము చేయవలెను.

తాత్పర్యము: ఉష్ణ శాంత్యర్థమైన లౌకిక సేచనమునందు మంత్రము లేదు. తద్వ్యావృత్తికై "దేవస్యా" ఇత్యాది మంత్రమును పఠించుచు సేచనము చేయవలెను. ఇచట సేచనమునందు "దేవస్యా" ఇత్యాది యజుస్సు (మంత్రము) విధించఁబడినది.

బ్రాహ్మణము. ఛన్దోభి రాచ్ఛృణత్తి । ఛన్దోభిర్వా ఏష క్రీయతే ।

ఛన్దోభిరేవ ఛన్దాగ్ంస్యాచ్ఛృణత్తి, ఇతి ॥ (ప్ర.౫, అ.౩, వి.౩౨)

అర్థము: ఛన్దోభిః = గాయత్ర్యాది ఛందస్సులచే, ఆచ్ఛృణత్తి = తడిపినవాఁ డగుచున్నాఁడు. ఏషః = ఈ మహావీరము, ఛన్దోభిః వై = ఛందో యుక్త మంత్రములచే, క్రియతే = చేయఁబడుచున్నది. (అతః = ఈ కారణము వలన,) ఛన్దోభిరేవ = ఛందస్సులచేతనే, ఛన్దాంసి = ఛందస్సులను, ఆచ్ఛృణత్తి = అంతటను తడిపిన వాఁడగుచున్నాఁడు.

తాత్పర్యము: "గాయత్రేణ త్వా ఛన్దసా కరోమి" (ప్ర.౪., అ. ౨) అను మంత్రమునందు ఛందో యుక్తములైన మంత్రములచే మహావీరము చేయఁబడినదని చెప్పఁబడినది. అందువలన ఈ మహావీరమే ఛందస్సులు. ఇచటఁ గూడ ఛందో వాచక శబ్ద యుక్తములైన మంత్రములచే సేచనము కలుగుచుండఁగా, ఇచటఁ గల ఛందస్సులచే పూర్వోక్త ఛందస్సులు సిక్తము లగుచున్నవి. ఇచట మంత్రగత ఛందో వాచక శబ్దములు ప్రశంసించఁ బడినవి.

బ్రాహ్మణము. ఛన్ది వాచమిత్యాహ । వాచ మేవావరున్ధే । ఛన్ద్సూర్జ

మిత్యాహ । ఊర్జ మేవావరున్ధే । ఛన్ది హవి రిత్యాహ । హవిరేవాకః, ఇతి ॥ (ప్ర.౫, అ.౩, వి.౩౩)

అర్థము: ఛన్ది వాచమ్ ఇతి ఆహ = ఓ మహావీరమా! నీవు కూడ వాగభిమాని దేవతను పాలతో తడుపుమని మంత్రము చెప్పినది. (అనేన = దీనిచే), వాచమ్ = వాక్కును, అవరున్ధే ఏవ = తప్పక పొందుచున్నాఁడు. ఛన్ది ఊర్జమ్ ఇతి ఆహ = ఓ మహావీరమా! నీవు అన్నాభిమాని దేవతను పాలచే తడుపుమని మంత్రము చెప్పినది. (అనేన = దీనిచే), అన్నమ్ = అన్నమును, అవరున్ధే ఏవ = తప్పక పొందుచున్నాఁడు. ఛన్ది హవిః ఇతి ఆహ = ఓ మహావీరమా! నీవు హవిరభిమాని దేవతను పాలచే తడుపుమని మంత్రము చెప్పినది. (అనేన = దీనిచే,) హవిః = హవిస్సును, అకః ఏవ = తప్పక చేసినవాఁడగుచున్నాఁడు.

తాత్పర్యము: వాగాది దేవతలు మహావీరమును తడుపుచున్నవని చెప్పఁబడినది. అది యుక్తమే. అనంతరము మహావీరము వాగాది దేవతలను తడుపవలెనని చెప్పఁబడినది. ఆ విషయమున ఇచట ప్రయోజనము చూపఁబడినది. మహావీరము వాగాది దేవతలను పాలచే తడుపుట వలన యజమానుఁడు వాగాదులను పొందును. ఈ మంత్రములచే వాగన్న ప్రాప్తి హవిష్య సిద్ధియు కలుగునని భావము.

10. మంత్రము. దేవ వురశ్చర సధ్యాగ్ం త్వా (౩) ।

పృథివీ భవ వాక్ షట్ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థః ప్రపాఠకే తృతీయోఽనువాకః ॥ ౩ ॥

అర్థము: దేవ = ద్యోతనాత్మకమైన, హే పురశ్చర! = ఎదుట ఉన్నటువంటి మహావీరమా!, త్వా = నిన్ను, సధ్యాసమ్ = కృష్ణాజినమునందు కట్టి ఒకానొక ఊర్ధ్వ దేశమునందు సక్త మగునట్లు చేయుదును.

తాత్పర్యము: ప్రకాశించుచున్నట్టియు, పురోభాగమున ఉన్నటువంటియు ఓ మహావీరమా! నిన్ను కృష్ణాజినమునందు కట్టి ఒకానొక ఊర్ధ్వ దేశమునందు సక్త మగునట్లు చేయుదును. ఈ మంత్రమున పఠించుచు మహావీర పాత్రములను కృష్ణాజినమునందు మూట కట్టి ఏది యొక ఊర్ధ్వ ప్రదేశము నందు ఉంచవలెను.

బ్రాహ్మణము. దేవ పురశ్చర సధ్యాసం త్వేత్యాహ । యథా యజురేవైతత్, ఇతి ॥ (ప్ర.౫, అ.౩, వి.౩౪)

వివరణము: 'దేవ పురశ్చర' అను మంత్రార్థము మంత్రము ననుసరించియే ఉన్నది.

తృతీయానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థః ప్రపాఠకే చతుర్థోఽనువాకః ।

1. మంత్రము. బ్రహ్మన్ప్రవర్గ్యేణ ప్రచరిష్యామః । హోతా ధర్మ మభిష్టుహి ।

అగ్నేద్రౌహిణౌ పురోడాశా వధిశ్రయ । ప్రతిప్రస్థాత ర్విహర ॥

ప్రస్తోతः సామాని గాయ, ఇతి ॥

అవతారిక: తృతీయానువాకము నందు మహావీర సంస్కారములు చెప్పఁబడినవి. ఈ చతుర్థానువాకము నందు ప్రైష మంత్రములు చెప్పఁబడుచున్నవి.

అర్థము: హే బ్రహ్మన్! = ఓ బ్రహ్మా!, (సర్వే వయమ్ = మన మందఱము), ప్రవర్గ్యేణ = ప్రవర్గ్య నామక కర్మచే, ప్రచరిష్యామః = అనుష్ఠానమును సంపాదించుదము. హే హోతः! = ఓ హోతా!, (త్వమ్ = నీవు), ధర్మమ్ = ప్రవర్గ్యమును, అభిష్టుహి = 'బ్రహ్మజజ్ఞానమ్' ఇత్యాది మంత్రములచే అంతటను స్తుతముగాఁ జేయుము. హే అగ్నేత్! = ఓ అగ్నీధ్రుఁడా!, రౌహిణౌ పురోడాశౌ = రౌహిణాఖ్య పురోడాశములను, అధిశ్రయ = వండుటకై కపాలముపైని ఉంచుము. హే ప్రతిప్రస్థాతः! = ఓ ప్రతిప్రస్థాతా!, విహర = గుమ్మడు చెట్టునకు సంబంధించిన పరిధులను ఆహవనీయమందు అంతటను ఉంచుము. హే ప్రస్తోతः! = ఓ ప్రస్తోతా!, సామాని = ప్రవర్గ్యము కొఱకైన సామములను, గాయ = గానము చేయుము.

తాత్పర్యము: ప్రవర్గ్య కర్మ నారంభింపఁబోవు సమయమున అధ్వర్యుఁడు మిగిలిన బ్రహ్మాది ఋత్విజులతో నిట్లనును. ఓ బ్రహ్మా! మన మందఱము ప్రవర్గ్య కర్మ ననుష్ఠించుదము. ఓ హోతా! నీవు ప్రవర్గ్య కర్మను "బ్రహ్మ జజ్ఞానమ్" ఇత్యాది మంత్రములచే అంతటను స్తుతింపఁబడినదిగాఁ జేయుము. ఓ అగ్నీధ్రా! రౌహిణము లనెడి రెండు పురోడాశములను వండుటకై కపాలముపైని ఉంచుము. ఓ ప్రతిప్రస్థాతా! నీవు గుమ్మడు చెట్టునకు సంబంధించిన పరిధులను (పుల్లలను) ఆహవనీయమునందు అంతటను ఉంచుము. ఓ ప్రస్తోతా! నీవు ప్రవర్గ్యమునకైన సామములను గానము చేయుము. అధ్వర్యుఁడు ప్రోక్షణీ మంత్రముల నావృత్తి చేయుచు ప్రోక్షణీయములను సంస్కరించి ఈ మంత్రముచే ఋత్విజులలో నొకఁడైన బ్రహ్మను ఆహ్వానించవలెను (పిలువవలెను.)

2. మంత్రము. యజుర్యుక్తగ్ం సామభి రాక్తꣳ త్వా । విశ్వైర్దేవై రనుమతం

మరుద్భిः । దక్షిణాభిः ప్రతతం పారయిష్ణుమ్ । స్తుతో వహన్తు సుమ

న॒స్యమా॑నమ్ । స నో॒ రుచం॑ ధే॒హ్యహ్రు॑తీయమానః । భూర్భువ॒ः సువ॒ः

ఓమి॒న్ద్రవన్తः ప్ర॑చరత (౧), ఇతి ॥ అహ్రు॑తీయమానో॒ ద్వే చ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థः ప్రపాఠకే చతుర్థోఽనువాకः ॥ ౪ ॥

అర్థము: హే ప్రవర్గ్య! = ఓ ప్రవర్గ్యమా!, యజుర్యుక్తమ్ = యజుస్సులతో (మంత్రములతో) కూడినట్టియు, సామభిः = సామములచే, ఆక్తఖమ్ = ఆప్యాయితములైన అవయవములు కలిగినట్టియు, విశ్వైः దేవైः = సమస్త దేవతలచేతను, మరుద్భిः = మరుద్గణములచేతను, అనుమతమ్ = అంగీకరించఁబడినట్టియు, దక్షిణాభిः = దక్షిణలతో, ప్రతతమ్ = విస్తీర్ణమును పారయిష్ణుమ్ = నిర్విఘ్నముగ సమాప్తి నొందుటకు శక్యమును, సుమనస్యమానమ్ = యజమానునందు స్నేహాతిశయముచే సౌమనస్య యుక్తమునగు, త్వా = నిన్ను స్తుభः = (సామములందు ప్రకృములైనవి) స్తోభములు, వహన్తు = విఘ్న పరిహారముచే సమాప్తి పర్యంతము నిర్వహించుఁగాక. హే ప్రవర్గ్య! = ఓ ప్రవర్గ్యమా!, సः = అటువంటి నీవు, అహ్రుతీయమానः = ఎవని చేతను హింసింపఁబడని దానవై, నः = మాకొఱకు, రుచమ్ = గొప్ప జ్వాలను, ధేహి = ధరించుము. భూः భువः సువः = భూ ర్భువస్సువ ర్లోకములు, (అనుగృహ్ణన్తు = అనుగ్రహించుఁగాక). ఓమ్ = ప్రణవ శబ్ద వాచ్యుడైన పరమాత్మ కూడ అనుగృహ్ణాతు = అనుగ్రహించుఁగాక. హే ఋత్విజः! = ఓ ఋత్విజులారా! యూయమ్ = మీరు, ఇన్ద్రవన్తः = ఇంద్రదేవతా స్వామికు లగుచు, ప్రచరత = ప్రవర్గ్య కర్మ ననుష్ఠించుఁడు.

తాత్పర్యము: ఓ ప్రవర్గ్యమా! నిన్ను స్తోభములు (సామములందు ప్రయుజ్య మానములు) విఘ్నములను పోఁగొట్టి సమాప్తి పర్యంతము నిర్వహించుఁగాక. నీవు 'యజుర్యుక్తమ్' ఇత్యాది విశేషణార్థములు కలదానవు. అటువంటి నీవు ఎవనిచేతను హింసింపఁబడని దానవై మాకై మహా జ్వాలను వహించుము. భూరాదులైన మూఁడు లోకములు నిన్ను అనుగ్రహించుఁగాక. ప్రణవ శబ్ద వాచ్యుఁడగు పరమాత్మ కూడ నిన్ను అనుగ్రహించుఁగాక. ఓ ఋత్విజులారా! మీరు ఇంద్రదేవతా స్వామికులగుచు ప్రవర్గ్యము ననుష్ఠించుఁడు. "యజుర్యుక్తగ్ం సామభి రాక్తఖం త్వా" అను మంత్రమును 'ఓమ్' అను నంతవఱకు ఉపాంశువుగాను "ఇన్ద్రవతः ప్రచరత" అను మంత్ర భాగమును ఉచ్చైస్స్వరముతోను పఠించి అధ్వర్యుఁడు అనుజ్ఞ నీయవలెను. స్పష్టార్థమగుటవలన ఈ అనువాకమును బ్రాహ్మణము వ్యాఖ్యానించలేదు.

చతుర్థానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థఃప్రపాఠకే పఞ్చమోఽనువాకः ।

1. మంత్రము. బ్రహ్మన్ప్రచరిష్యామः । హోతర్ధర్మ మభిబ్రూహి, ఇతి ॥

అవతారిక: చతుర్థానువాకము నందు ప్రైష మంత్రములు చెప్పఁబడినవి. ఈ పంచమానువాకము నందు ఖరమునందలి అంగారములందు (నిప్పునందు) మహావీర స్థాపనము చెప్పఁబడుచున్నది. అందు ప్రథమమున పూర్వోక్త ప్రైష మంత్రమునందు పాఠాంతరము చూపఁబడుచున్నది.

అర్థము: హే బ్రహ్మన్! = ఓ బ్రహ్మా! ప్రచరిష్యామः = ప్రవర్గ్య కర్మ ననుష్ఠించుదము. హే హోతः! = ఓ హోతా!, ధర్మమ్ = ప్రవర్గ్యమును గుర్చి, అభిబ్రూహి = అంతటను పలుకుము.

తాత్పర్యము: ఓ బ్రహ్మా! మన మందఱము ప్రవర్గ్య కర్మ ననుష్ఠించుదుము. ఓ హోతా! ప్రవర్గ్యమును గూర్చి అంతటను పలుకుము. శేష పాఠము పూర్వోక్తమే. పూర్వము ఆమ్నాతమైన మంత్రమునందు "ప్రవర్గ్యేణ" అను శబ్దము కలదు. ఇచట ఆ శబ్దము లేదు. అచట "అభిష్టుహి" అని యున్నది. ఇచట 'అభిబ్రుహి' అని యున్నది. ఈ మాత్రమే పాఠ విశేషము.

బ్రాహ్మణము. బ్రహ్మన్ప్రచరిష్యామో హోతర్ధర్మ మభిష్టుహీత్యాహ । ఏష వా ఏతర్హి బృహస్పతిः । యద్బ్రహ్మా । తస్మా ఏవ ప్రతిప్రోచ్య ప్రచరతి । ఆత్మనోఽనార్త్యై ఇతి ॥ (ప్ర.౫, అ.౪, వి.౧)

అర్థము: బ్రహ్మన్ ప్రచరిష్యామः హోతः ధర్మమభిష్టుహి ఇతి ఆహ = ఓ బ్రహ్మా! ప్రవర్గ్యము ననుష్ఠించుదము. ఓ హోతా! నీవు ప్రవర్గ్యమున "బ్రహ్మజజ్ఞానమ్" ఇత్యాది మంత్రములచే నంతటను స్తుతముగాఁ జేయుమని మంత్రము చెప్పినది. బ్రహ్మా యత్ = బ్రహ్మ యను నతఁడు ఏ వ్యక్తి కలఁడో, ఏషः వై = ఈ బ్రహ్మయే, ఏతర్హి = కర్మ సమయము నందు, బృహస్పతిः = బృహస్పతి స్థానీయుఁడు. ఆత్మనः = తనకు, అనార్త్యై = ఆర్తి వైకల్య నిమిత్తమైన అపరాధము లేకుండుటకై, తస్మై ఏవ = బృహస్పతి స్థానీయుఁడైన ఆ బ్రహ్మకొఱకు, ప్రతిప్రోచ్య = చెప్పి, ప్రచరతి = ప్రవర్గ్యమును అనుష్ఠించవలెను.

తాత్పర్యము: ఓ బ్రహ్మా! ప్రవర్గ్యము ననుష్ఠించుదము. ఓ హోతా! ప్రవర్గ్యమును "బ్రహ్మ జజ్ఞానమ్" ఇత్యాది మంత్రములచే స్తుతించుమని మంత్రము చెప్పినది. ఈ బ్రహ్మయే కర్మకాలమునందు బృహస్పతి స్థానీయుఁడు. కనుక ఆ బృహస్పతికే చెప్పి ప్రవర్గ్యము ననుష్ఠించినచో యజమానునకు ఆర్తి వైకల్య నిమిత్తమైన అపరాధము ఉండదు. అనఁగా- యజ్ఞానుష్ఠానము నందు ఏదియేని అపరాధము జరిగినచో, అపరాధము వలన యజమానునకు ఆర్తి (దుఃఖము) కలుగును. ఆ ఆర్తికి అపరాధము నిమిత్తమగునని యర్థము. మంత్రమునందలి "బ్రహ్మన్" అను సంబోధనము యొక్క తాత్పర్యము ఇచట వివరించఁబడినది.

2. మంత్రము. యమా॑య త్వా మ॒ఖాయ॑ త్వా। సూర్య॑స్య హర॑సే త్వా, ఇతి ॥

అర్థము: హే ఘర్మ! = ఓ పాత్ర సమూహమా!, యమాయ = నియమము కొఱకు, త్వా = నిన్ను (ప్రోక్షామి = ప్రోక్షించుచున్నాను). మఖాయ = యజ్ఞము కొఱకు, త్వా = నిన్ను, ప్రోక్షామి. సూర్యస్య = సూర్యుని యొక్క, హరసే = తేజస్సు కొఱకు, త్వా = నిన్ను, ప్రోక్షామి.

తాత్పర్యము: ఓ పాత్ర సమూహమా! నియమము కొఱకు, యజ్ఞము నిమిత్తము నిన్ను ప్రోక్షించుచున్నాను. మఱియు సూర్య సంబంధి తేజస్సు కొఱకు, అనఁగా సూర్య మండల పర్యంతము జ్వాల ఎగయుటకై నిన్ను ప్రోక్షించుచున్నాను. ఈ మంత్రమును పఠించుచు సమస్త పాత్ర సమూహమును అభిపూర్వముగ మూఁడు మారులు ప్రోక్షించవలెను. అభిపూర్వము = ప్రథమము నుండి వరుసగా అని యర్థము.

బ్రాహ్మణము. యమా॑య త్వా మ॒ఖాయ॒ త్వేత్యా॑హ। ఏ॒తా వా ఏ॒తస్య॑ దేవ॒తాः।
తాభి॑రే॒వైన॒గ్ం సమ॑ర్ధయతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౪, వి.౨)

అర్థము: యమాయ త్వా మఖాయ త్వా ఇతి ఆహ = ఓ పాత్ర సమూహమా! నిన్ను నియమము కొఱకు, యజ్ఞము కొఱకును ప్రోక్షించుచున్నానని మంత్రము చెప్పినది. ఏతస్య = ఈ ప్రవర్గ్యమునకు, ఏతాः వై దేవతాः = వీరే యమ మఖ సూర్య శబ్ద సూచిత దేవతలు. తాభిः ఏవ = ఆ ప్రవర్గ్య దేవతలచేతనే, ఏనమ్ = ఈ ప్రవర్గ్యమును, సమర్ధయతి = సమృద్ధముగాఁ జేయుచున్నాఁడు. ఇచట మంత్రమునందలి యమ మఖ సూర్య శబ్దములచే సూచింపఁబడిన సర్వ ప్రవర్గ్య దేవతలచేతను సంపాదించఁబడిన ప్రవర్గ్య సమృద్ధి ప్రదర్శించఁబడినది. తాత్పర్యము స్పష్టము.

బ్రాహ్మణము. మద॑న్తీభిः ప్రో॑క్షతి। తేజ॑ ఏ॒వాస్మి॑న్ ద॒ధాతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౪, వి.౩)

అర్థము: మదన్తీభిः = మదంతి జలములచే, ప్రోక్షతి = ప్రోక్షించవలెను. తేజः = కాంతిని, అస్మిన్ = ఈ యజమానుని యందు, దధాత్యేవ = నిశ్చయముగ స్థాపించినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: తప్తములైన ఉదకములు మదంతు లనఁబడును. అట్టి మదంతి జలములచే అధ్వర్యుఁడు ప్రవర్గ్యము నందలి పాత్ర సమూహమును ప్రోక్షించవలెను. ఆ ప్రోక్షణముచే యజమానుని యందు సంపన్నమగును. ఇచట ప్రోక్షణ ద్రవ్యము విధించఁబడినది.

బ్రాహ్మణము. అభి॑పూర్వం ప్రో॑క్షతి। అభి॑పూర్వ మే॒వాస్మి॒ న్తేజో॑ దధాతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౪, వి.౪)

అర్థము: అభిపూర్వమ్ = ప్రథమమైన మహావీరము నభిలక్షించి, ప్రోక్షతి = తదాదికమును ప్రోక్షించవలెను. ఏవం కృతే సతి = ఇట్లు చేయఁబడఁగా, అభిపూర్వమేవ = పితృ పుత్రాది క్రమముగానే, అస్మిన్ = ఈ యజమానుని యందు, తేజः = కాంతిని, దధాతి = స్థాపించినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: ప్రథమమైన మహావీరము నభిలక్షించి తదాదికమును ప్రోక్షించవలెను. ఇట్లు ప్రోక్షించుటచే ఈ యజమానుని యందు పితృ పుత్రాది క్రమముగానే కాంతిని స్థాపించినవాఁడగును. ఆ ప్రోక్షణమున అనుక్రమము ఇచట విధించఁబడినది.

బ్రాహ్మణము. త్రిः ప్రో॑క్షతి। త్ర్యా॑వృద్ధి॒ యజ్ఞः। అథో॑ మే॒ధ్యత్వా॑య, ఇతి ॥ (ప్ర.౫, అ.౪, వి.౫)

అర్థము: త్రిः = మూఁడు మారులు, ప్రోక్షతి = ప్రోక్షించవలెను. యజ్ఞः = యజ్ఞము, త్ర్యావృత్ హి = అగ్నిత్రయ సాధ్యమగుటచేతను గాని, సవనత్రయ రూపమువఁ గాని ఆ వృత్తి త్రయము కలది కదా!, అథో = మఱియు, మేధ్యత్వాయ = యజ్ఞయోగ్యత కొఱకు, భవతి = అగుచున్నది.

తాత్పర్యము: పూర్వము చెప్పఁబడిన ప్రోక్షణము మూఁడు మారులు చేయవలెను. యజ్ఞము గార్హపత్యాగ్ని, ఆహవనీయాగ్ని, దాక్షిణాగ్ని అను మూఁడు అగ్నులచే సాధ్యమగును. లేదా- ప్రాతः సవనము, మాధ్యందిన సవనము, సాయంసవనము అను సవన త్రయముతోఁ గూడినది. కనుక మూఁడు మారులు ప్రోక్షించవలెను. మఱియు ప్రోక్షణముచే అతిశయము కలుగును కనుక పాత్ర సమూహమునకు యజ్ఞ యోగ్యత సిద్ధించును. ఇచట ప్రోక్షణమునకు ఆవృత్తి విధించఁబడినది.

బ్రాహ్మణము. హోతా॑ఽన్వా॑హ। ర॒క్షసా॒ మప॑హత్యై, ఇతి ॥ (ప్ర.౫, అ.౪, వి.౬)

అర్థము: హోతా = హోత, అన్వాహ = అనువచనమును చేయవలెను. (ఏతత్ = ఈ అనువచనము), రక్షసామ్ = రాక్షసుల యొక్క, అపహత్యై = నాశము కొఱకు, (భవతి = అగుచున్నది.)

తాత్పర్యము: "హోతర్భర్మ మభిబ్రూహి" అను ప్రైషము చెప్పఁబడుట వలన హోత అనువచనము చేయవలెను. హోతయొక్క అనువచనము యజ్ఞ విఘాతము చేయు రాక్షసుల నాశమునకై యగును. ఇచట హోతృ కృత్యమైన అనువచనము విధించఁబడినది. అనువచనము = "బ్రహ్మజజ్ఞానమ్" అను మంత్రమును అనుక్రమమున పఠించుట.

బ్రాహ్మణము. అన॑వానమ్। ప్రా॒ణానా॒గ్ం సంత॑త్యై, ఇతి ॥ (ప్ర.౫, అ.౪, వి.౭)

అర్థము: అనవానమ్ = శ్వాస రహితముగ పఠించవలెను. (ఏతత్ = ఈ శ్వాస రహితముగ ఋక్కును పఠించుట), ప్రాణానామ్ = యజమానుని ప్రాణములకు, సంతత్యై = సంతతి కొఱకు (విచ్ఛిత్తి లేకుండుటకై), భవతి = అగుచున్నది.

తాత్పర్యము: అవాన మనఁగా శ్వాస. తద్రహితం యథా భవతి తథా పఠేత్ = నిట్టూర్పు విడువకుండ ఋక్కును పఠించవలెను. ఈ పఠనము వలన యజమానుని ప్రాణములకు సంతతి యేర్పడును. అనఁగా విచ్ఛేదము కలుగదు. ఇచట శ్వాస రాహిత్యము విధించఁబడినది.

బ్రాహ్మణము. త్రిష్టు॑భः ప॒తీ ర్గా॑య॒త్రీ రి॒వాన్వా॑హ। గా॒య॒త్రో హి ప్రా॒ణः।
ప్రా॒ణమే॒వ య॑జ॒మానే॑ దధాతి। (ప్ర.౫, అ.౪, వి.౮)

అర్థము: త్రిష్టుభः పతీः = త్రిష్టుప్పులుగా ఉంటున్న "బ్రహ్మజజ్ఞానమ్" ఇత్యాది మంత్రములను, గాయత్రీः ఇవ = గాయత్రీ ఛందస్కములవలె, అన్వాహ = పఠించవలెను. ప్రాణः = ప్రాణము, గాయత్రः హి = గాయత్రము కదా! తతः = అందువలన, ప్రాణమేవ = ప్రాణమునే, యజమానే = యజమానుని యందు, దధాతి = స్థాపించుచున్నాఁడు.

తాత్పర్యము: "బ్రహ్మజజ్ఞానమ్" ఇత్యాది మంత్రములైనను గాయత్రివలె అనువచనము చేయవలెను. గాయత్రీ రూపమును ధ్యానించుచు పఠించవలెనని యర్థము. ప్రాణము గాయత్రము కనుక గాయత్రీ సమానానువచనము చేత హోత యజమానుని యందు ప్రాణమును స్థైర్యముతో స్థాపించినవాఁ డగును. ప్రాణము గాయత్రిచే రక్షింపఁబడుట వలన గాయత్ర మగుచున్నది. ప్రాణము గాయత్రీ రక్ష్య మగుటను వాజసనేయులు ఈ విధముగ చెప్పుచున్నారు- "ప్రాణా వై గయాస్త త్రాణాంస్తత్రే తద్యద్గయాంస్తత్రే తస్మాద్గాయత్రీ నామ" ఇతి = గయ శబ్ద వాచ్యములే ప్రాణములు. ఆ ప్రాణములను తత్రే = రక్షించినది కనుక గాయత్రీ నామమేర్పడినది. గయాన్ తత్రే = ప్రాణములను రక్షించినదని గాయత్రీ శబ్దమునకు వ్యుత్పత్త్యర్థము. ఇచట "బ్రహ్మజజ్ఞానమ్" ఇత్యాది ఋక్కులందు గాయత్రీ ధర్మము అతిదేశించఁబడినది.

బ్రాహ్మణము. సంతత మన్వాహ । ప్రాణానా మన్నాద్యస్య సంతత్యై । అథో రక్షసా మపహత్యై, ఇతి ॥ (ప్ర.౫, అ.౪, వి.౯)

అర్థము: సంతతమ్ = వ్యవధాన రహితముగ, అన్వాహ = ఋక్కుల అనువచనము చేయవలెను. ఏతత్ = ఈ సంతతానువచనము, ప్రాణానామ్ = ప్రాణముల యొక్కయు, అన్నాద్యస్య = శ్రేష్ఠమైన అన్నము యొక్కయు, సంతత్యై = అవిచ్ఛేదము కొఱకును, అథో = మఱియు, రక్షసామ్ = రాక్షసుల యొక్క, అపహత్యై = నాశము కొఱకును, భవతి = అగుచున్నది.

తాత్పర్యము: ఒక ఋక్కును పఠించి మఱియొక వ్యాపారము లేకుండ వెంటనే తదనంతర ఋక్కును పఠించవలెను. ఇదియే సాంతత్యము (సంతతానువచనము). ఈ సంతతానువచనముచేత యజమానుని ప్రాణములు, అన్నమును విచ్ఛిన్నములు కావు. మఱియు రాక్షస నాశము కలుగును. ఇచట అనువచన కాలమునందు వ్యాపారాంతరముచే వ్యవధానము నివారించఁబడినది.

బ్రాహ్మణము. యత్పరిమితా అనుబ్రూయాత్ । పరిమిత మవరున్ధీత । అపరిమితా అన్వాహ । అపరిమితస్యావరుద్ధ్యై, ఇతి ॥ (ప్ర.౫, అ.౪, వి.౧౦)

అర్థము: పరిమితాః = అల్ప ఋక్కులను, అనుబ్రూయాత్ యత్ = పఠించుచో, పరిమితమ్ = అల్ప ఫలమును, అవరున్ధీత = పొందును. అపరిమితాః అన్వాహ = బహు ఋక్కులను పఠించవలెను. ఏతత్ = ఈ బహు ఋక్పఠనము అపరిమితస్య అవరుద్ధ్యై = అధిక ఫల ప్రాప్తికై, భవతి = అగుచున్నది.

తాత్పర్యము: ఋక్కులను అల్పముగ పఠించుచో ఫలము అల్పముగ లభించును. కనుక అధిక ఫల ప్రాప్తికై బహు ఋక్కులను పఠించవలెను. ఇచట ఋక్కుల బహుత్వము విధించఁబడినది.

బ్రాహ్మణము. శిరో వా ఏతద్యజ్ఞస్య । యత్ప్రవర్గ్యః । ఊర్ఙ్మాజ్ఞాః । యన్మౌఞ్జో వేదో భవతి । ఊర్జైవ యజ్ఞస్య శిరః సమర్ధయతి ॥ (ప్ర.౫, అ.౪, వి.౧౧)

అర్థము: ప్రవర్గ్యః యత్ = ప్రవర్గ్య మేది కలదో, ఏతత్ = ఈ ప్రవర్గ్యము, యజ్ఞమునకు, శిరః వై = శిరస్సే. ఋఙ్మాజ్ఞాః = ముంజ (గడ్డి) అను తృణ విశేషములు, ఊర్క్ = రస రూపములు. వేదః = దర్భల కట్ట, మౌఞ్జః భవతి యత్ = ముంజగడ్డిది అగుచున్నచో, ఊర్జైవ = రసముచేతనే, యజ్ఞస్య = యజ్ఞము యొక్క, శిరః = ప్రవర్గ్య (మహావీర) రూప శిరస్సును, సమర్ధయతి = సమృద్ధముగాఁ జేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: అశ్వ శఫలములతో తీసి పట్టుకొనిన మహావీర పాత్రము పైన అవిచ్ఛిన్నాగ్రమైన వేదముచే సమ్మార్జనము చేయవలెనని కల్పసూత్రము చెప్పినది. దర్భ, బర్హిస్సు కుశము ఇత్యాది విశేషములచే దర్భలు పలు రకములుగా నున్నవి. అందులో కొనలు కలిగిన ముంజగడ్డి యనెడి దర్భలను కట్టగాఁ గట్టి దానితో మహావీరముపైని సమ్మార్జనము చేయవలెనని సూత్రకారుని అభిప్రాయము. కనుక ఈ ప్రవర్గ్యము విషయమున ఉపయోగింపఁబడు వేదము ముంజగడ్డిదియై ఉండవలెను. ప్రవర్గ్యము యజ్ఞశిర మను విషయము ప్రథమానువాకమున వివరించఁబడినది. ముంజగడ్డిని పశువులు భక్షించును కనుక అది రస రూప మగుచున్నది. వేదము మౌంజమైనచో ప్రవర్గ్య రూపమైన యజ్ఞ శిరము సమృద్ధ మగును. ఇచట వేదమునకు దర్భమయత్వమును వారించుటకై మౌంజత్వము విధించఁబడినది.

3. మంత్రము. ప్రాణాయ స్వాహా వ్యానాయ స్వాహాఽపానాయ స్వాహా । చక్షుషే స్వాహా శ్రోత్రాయ స్వాహా । మనసే స్వాహా వాచే సరస్వత్యై స్వాహా ।

దక్షాయ స్వాహా క్రతవే స్వాహా । ఓజసే స్వాహా బలాయ స్వాహా, ఇతి ॥

అర్థము: ప్రాణాయ = ప్రాణ దేవతకొఱకు, స్వాహా = ఈ హవిస్సు హుత మగుఁగాక. మిగిలిన వాక్యమును గూడ ఈ విధముగనే సమన్వయించవలెను. వ్యానాయ = వ్యాన దేవత కొఱకు, అపానాయ = అపాన దేవత కొఱకు. చక్షుషే = చక్షుర్దేవత కొఱకు. శ్రోత్రాయ = శ్రోత్ర దేవత కొఱకు. మనసే = మనో దేవత కొఱకు. వాచే = శబ్దాత్మికయైన, సరస్వత్యై = సరస్వతీ దేవత కొఱకు. దక్షాయ = ఉత్సాహ దేవత కొఱకు. క్రతవే = సంకల్ప దేవత కొఱకు. ఓజసే = అష్టమ ధాతు దేవతకొఱకు. బలాయ = (ఉత్సాహ కార్యము బలము). బల దేవత కొఱకు, స్వాహా.

తాత్పర్యము: ప్రాణ వ్యానాది దేవతల కొఱకు ఈ హవిస్సు బాగుగ హుతమగుఁగాక. ఈ మంత్రమును పఠించుచు స్రువముచే ఆహవనీయాగ్నియందు ఏడు మారులు కాని, పదునొకండు మారులు కాని ప్రాణాహుతులను హోమము చేయవలెను.

బ్రాహ్మణము. ప్రాణాహుతీ র్జుహోతి । ప్రాణానేవ యజమానే దధాతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౪, వి.౧౨)

అర్థము: ప్రాణాహుతీః = ప్రాణాహుతులను, జుహోతి = హోమము చేయవలెను. (ఏతేన = ఈ ప్రాణాహుతి హోమముచేత), యజమానే = యజమానియందు, ప్రాణానేవ = ప్రాణములనే, దధాతి = స్థాపించుచున్నాఁడు.

తాత్పర్యము: "ప్రాణాయ స్వాహా" ఇత్యాది మంత్రములచే అధ్వర్యుడు ప్రాణాహుతులను హోమము చేయవలెను. ఈ ప్రాణాహుతి హోమముచేత అధ్వర్యుడు యజమానుని యందు ప్రాణములనే స్థాపించినవాఁ డగును. "ప్రాణాయ స్వాహా" ఇత్యాది మంత్రములచే సాధ్యములైన హోమములను ఈ బ్రాహ్మణము విధించినది.

బ్రాహ్మణము. సప్త జుహోతి । సప్త వై శీర్షణ్యాः ప్రాణాः । ప్రాణానేవాస్మిన్ దధాతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౪, వి.౦౩)

అర్థము: సప్త జుహోతి = ఏడు ఆహుతులను హోమము చేయవలెను. శీర్షణ్యాः ప్రాణాः = శిరోగతములైన ప్రాణములు, సప్త వై = సప్త సంఖ్యాకములే. ప్రాణానేవ = ప్రాణములనే, అస్మిన్ = ఈ యజమానుని యందు, దధాతి = స్థాపించుచున్నాఁడు.

తాత్పర్యము: శిరో గత సప్త ఛ్ఛిద్ర వర్తులైన ప్రాణములు ఏడు కనుక ఏడు ఆహుతులను హోమము చేయవలెను. శిరో గత సప్త ఛ్ఛిద్ర వర్తి ప్రాణములు సప్త సంఖ్యాకములు కనుక ఆ సప్త సంఖ్యచే యజమానునకు ప్రాణ ప్రాప్తి కలుగుచున్నది. ఇచట సప్త సంఖ్యా పక్షము విధించఁబడినది.

4. **మంత్రము. దేవస్యా సవితా మధ్వానక్తు (౦) ।**

అర్థము: హే మహావీర! = ఓ మహావీరమా!, త్వా = నిన్ను, సవితా దేవः = సవితృ దేవుఁడు, మధ్వా = ఘృతము చేత, అనక్తు = తడుపుఁగాక (పూయుఁగాక).

తాత్పర్యము: ఓ మహావీరమా! నిన్ను సవితృ దేవుఁడు మధురమైన ఘృతముచేత తడుపుఁగాక. ఈ మంత్రమును పఠించుచు స్రువముచే ఆహవనీయమందు మహావీరమును నేతిని పూయవలెను (తాకించవలెను).

బ్రాహ్మణము. దేవస్యా సవితా మధ్వానక్త్విత్యాహ । తేజసైవైన మనక్తి, ఇతి ॥ (ప్ర.౫, అ.౪, వి.౦౪)

అర్థము: ఓ మహావీరమా! నిన్ను సవితృ దేవుఁడు నేతితోఁ పూయుఁగాక అని మంత్రము చెప్పినది. తేజసైవ = తేజస్సుచేతనే, ఏనమ్ = ఈ యజమానుని, అనక్తి = పూయుచున్నాఁడు.

తాత్పర్యము: మహావీరమును సవితృ దేవుఁడు నేతితో పూయుఁగాక అని మంత్రము చెప్పుటచే ఆ విధముగఁ జేసిన అధ్వర్యుఁడు తేజస్సుతోనే ఈ యజమానుని పూయుచున్నాఁడని యర్థము. మంత్రమునందు 'మధ్వా' అను ప్రయోగము వలన యజమానునకు ఇచట తేజోవ్యాప్తి చూపఁబడినది.

5. **మంత్రము. పృథివీం తపస స్త్రాయస్వ ।**

అర్థము: (హే రుక్మ! = ఓ హిరణ్యమా!), పృథివీమ్ = ఈ భూమిని, తపసः = అగ్నితాపము నుండి, త్రాయస్వ = రక్షించుము.

తాత్పర్యము: ఓ హిరణ్యమా! ఈ భూమిని అగ్ని తాపమునుండి రక్షించుము. ఈ మంత్రమును పఠించుచు ఇంకొక ఖరమునందు ప్రకాశించుచున్న హిరణ్యమును ఉంచవలెను.

బ్రాహ్మణము. పృథివీం తపస స్త్రాయస్వేతి । హిరణ్య ముపాస్యతి । అస్యా అనతిదాహాయ, ఇతి ॥ (ప్ర.౫, అ.౪, వి.౦౫)

అర్థము: అస్యాः = ఈ పృథివికి, అనతిదాహాయ = అతి తాపము లేకుండుటకై, 'పృథివీం తపస స్త్రాయస్వ' ఇతి = ఈ పృథివిని అగ్నితాపమునుండి రక్షించు మని, (మంత్రముచేత) హిరణ్యమ్ = బంగారమును, ఉపాస్యతి = మతియొక ఖరమందు ఉంచవలెను.

తాత్పర్యము: స్పష్టము. సై మంత్రము యొక్క తాత్పర్యము ఇచట చూపఁబడినది.

బ్రాహ్మణము. శిరో వా ఏతద్యజ్ఞస్య । యత్ప్రవర్గ్యः । అగ్నిः సర్వా దేవతాः । ప్రలవా నాదీప్యోపాస్యతి । దేవతాస్వేవ యజ్ఞస్య శిరः ప్రతిదధాతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౪, వి.౦౬)

అర్థము: ప్రవర్గ్యः యత్ = ప్రవర్గ్య మేది కలదో, ఏతత్ = ఇది, యజ్ఞస్య = యజ్ఞమునకు, శిరः వై = శిరస్సే. అగ్నిः = అగ్ని, సర్వాः దేవతాः = సర్వ దేవతా స్వరూపుఁడు. ప్రలవాన్ = బాగుగ కోయఁబడిన ముంజగడ్డి పిడికిళ్లను, ఆదీప్య = అంతటను జ్వలింపఁజేసి, ఉపాస్యతి = పూర్వోక్తమైన రుక్మముపైని ఉంచవలెను. దేవతాస్వేవ = దేవతలందే, యజ్ఞస్య శిరः = యజ్ఞ శిరస్సును, ప్రతిదధాతి = స్థాపించినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: "శే దేవా అగ్నౌ తనూः సన్యదధత" అను శ్రుతి వలన అగ్నికి సర్వదేవతాత్వము విదిత మగుచున్నది. ప్రవర్గ్యము యజ్ఞమునకు శిరస్సు. అగ్ని సర్వదేవతా స్వరూపుఁడు. బాగుగ కోసిన ముంజగడ్డిని రెండేసి పిడికిళ్లతోఁ దీసికొని బాగుగ జ్వలింపఁ (దీపింపఁ) జేసి పూర్వోక్తమైన రుక్మముపైని ఉంచవలెను. ఇట్లు చేయుటవలన అగ్నిరూప దేవతలందే ప్రవర్గ్య రూప యజ్ఞ శిరస్థాపనము అగుచున్నది. ప్రదీపన ప్రకారము కల్పసూత్రము నందు వివరించఁబడినది. ఇచట రుక్మముపైని ప్రదీప్తములైన ముంజ తృణముల ప్రక్షేపము విధించఁబడినది.

బ్రాహ్మణము. అప్రతిశీర్ణాగ్రం భవతి । ఏతద్బర్హిర్హ్యేషः, ఇతి ॥ (ప్ర.౫, అ.౪, వి.౦౭)

అర్థము: అప్రతిశీర్ణాగ్రమ్ = మండుచున్న ముంజగడ్డి యొక్క అగ్రము, ఇటునటు చలించనిదిగా, భవతి = ఉండవలెను. ఏషः = ఈ ప్రవర్గ్యము, ఏతద్బర్హిः హి = ఈ ముంజ రూప బర్హిర్యుక్తము కదా!

తాత్పర్యము: ఈ ప్రవర్గ్యము ముంజ రూప బర్హిస్సుతోఁ గూడినది కనుక, జ్వలింపఁజేయుటకు ముందుగా ముంజగడ్డిని పిడికిలితో కొనలను దగ్గఱగాఁ జేర్చి ఇటు నటు కదలని విధముగ పట్టుకొని జ్వలింపఁజేయవలెను. అందువలన వేదిపైని పఱుచఁబడిన బర్హిస్సువలె అప్రతిశీర్ణత్వము యుక్తము. ప్రదీప్త ముంజ స్థాపనము నందు ఒకానొక విశేష మిచట విధించఁబడినది.

6. **మంత్రము. అర్చిరసి శోచిరసి జ్యోతిరసి తపోసి ।**

అర్థము: హే దక్షిణ ముష్ట్యగ్ర భాగ! = ఓ దక్షిణ ముంజాగ్ర భాగమా!, త్వమ్ = నీవు, అర్చిః అసి = జ్వాలా రూపమగుచున్నావు. హే ఉత్తర ముష్ట మూల భాగ! = ఓ ఉత్తర ముంజ మూల భాగమా!, త్వమ్ = నీవు, శోచిః అసి = శోచి రూప మగుచున్నావు. హే దక్షిణ ముష్ట మూల భాగ! = ఓ దక్షిణ ముంజ మూల భాగమా!, త్వమ్ = నీవు, జ్యోతిః అసి = ప్రకాశ రూప మగుచున్నావు. హే ఉత్తర ముష్ట్యగ్ర భాగ! = ఓ ఉత్తర ముంజాగ్ర భాగమా!, త్వమ్ = నీవు, తపః అసి = సంతాప రూపమగు చున్నావు.

తాత్పర్యము: స్పష్టము. పూర్వోక్తములైన దీప్త ముంజ రూప బర్హిస్సులను వ్యత్యస్తముగా, అనగా- కొన్ని ముంజ మూలములను ఉత్తర దిశగాను, కొన్నింటిని దక్షిణ దిశగాను కొన్ని అగ్రములను ఉత్తరముగాను, కొన్ని అగ్రములను దక్షిణముగాను ఏర్పడునట్లు చేసి రుక్కుపైని ఉంచుచు ఈ మంత్రమును పఠించవలెను. ఇచట దక్షిణ ముష్ట్యగ్ర భాగేత్యాది పదములు అధ్యాహృతములు.

బ్రాహ్మణము. అర్చిరసి శోచిరసీత్యాహ । తేజ ఏవాస్మి బ్రహ్మవర్చసం దధాతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౪, వి.౦౮)

అర్థము: అర్చిరసి శోచిరసి ఇత్యాహ = అర్చిరసీత్యాదికముచే, అస్మిన్ = ఈ యజమానుని యందు, తేజః బ్రహ్మవర్చసమ్ ఏవ = శరీర కాంతి, శ్రుతాధ్యయన సంపత్తి అనునట్టి ఉభయవిధ ప్రకాశమునే, దధాతి = స్థాపించినవాడగుచున్నాడు.

తాత్పర్యము: అర్చిరసీత్యాది మంత్రముచే శరీర కాంతి, శ్రుతాధ్యయన సంపత్తి అనెడి ఉభయవిధ ప్రకాశము యజమానుని యందు సంపన్న మగుచున్నది. ఇచట అర్చిరసీత్యాది మంత్ర తాత్పర్యము ప్రదర్శితమైనది.

7. మంత్రము. సగ్ంసీదస్వ మహాగ్ం అసి । శోచస్వ దేవవీతమః ।

విధూమ మగ్నే అరుషం మియేధ్య । సృజ ప్రశస్త దర్శతమ్, ఇతి ॥

అర్థము: (హే మహావీర! = ఓ మహావీరమా!, త్వమ్ = నీవు, ఏతేషు = ప్రదీప్తములైన ముంజములందు), సంసీదస్వ = బాగుగ కూర్చుండుము. మహాన్ = గుణములచే నధికుడవు, అసి = అగుచున్నావు. (అతః = ఈ కారణము వలన), దేవవీతమః = దేవతలచే కోరబడినవాడవై, శోచస్వ = దీపించుము. హే మియేధ్య! = ఓ యజ్ఞార్హుడా! హే ప్రశస్యాగ్నే! = ఉత్కృష్టుడైన ఓ యగ్నీ!, అరుషమ్ = ఉగ్రము కానిదియు, దర్శతమ్ = చూచుటకు శక్యమైనదియునగు, ధూమమ్ = ధూమమును, విసృజ = విశేషముగ సృష్టించుము.

తాత్పర్యము: ఓ మహావీరమా! నీవు ఈ మండుచున్న ముంజములందు బాగుగ కూర్చుండుము. నీవు గుణములచే నధికుడవు. కనుక దేవతలచే కోరబడిన వాడవై దీపించుము. యజ్ఞమున కర్తవును, ప్రశస్తుడవునగు ఓ యగ్నీ! ఉగ్రము కానిదియు, శాంత మైనదియునగు ధూమమును విశేషముగ సృజించుము. ఈ మంత్రమును పఠించుచు మండుచున్న ముంజగడ్డి యందు మహావీరము నుంచవలెను.

బ్రాహ్మణము. సగ్ంసీదస్వ మహాగ్ం అసీత్యాహ । మహాన్హ్యేషః, ఇతి ॥ (ప్ర.౫, అ.౪, వి.౦౯)

అర్థము: ఏషః మహాన్ హి = ఈ యగ్ని గుణములచే నధికుడు కనుక, సంసీదస్వ మహాన్ అసి ఇతి ఆహ = ఓ మహావీరమా! నీవు ఈ మండుచున్న ముంజగడ్డి యందు కూర్చుండుము. నీవు మహచ్ఛబ్ద వాచ్యుడ వగుచున్నావని మంత్రము చెప్పినది.

తాత్పర్యము: స్పష్టము. మహావీరము ప్రౌఢ కర్మకు హేతు వగుటవలన మహచ్ఛబ్దార్థము ప్రసిద్ధమని ఈ బ్రాహ్మణము తెలియజేయుచున్నది.

8. మంత్రము. అక్షన్తి యం ప్రథయన్తో న విప్రాః । వపావన్తం నాగ్నినా తపన్తః ।

పితుర్న పుత్ర ఉపసి ప్రేష్ఠః । అఘుర్మో అగ్ని మృతయన్నసాదీత్ (౨), ఇతి ॥

అర్థము: అగ్నినా న తపన్తః = జ్వాలచే అత్యంతము దాహమును కలుగజేయని వారగు, విప్రాః = బ్రాహ్మణులు (ఋత్విజులు), వపావన్తమ్ = మధ్యమున రంధ్రము కలిగినదియగు, యమ్ = ఏ మహావీరమును, ప్రథయన్తః న = ప్రఖ్యాపనము చేయుచున్నవారివలె, అక్షన్తి = నేతితో పూయుచున్నారో (నేతిని అంటించుచున్నారో), సః ఘుర్మః = విప్రులచే అక్తమైన ఆ మహావీరము, ఋతయన్ = యజ్ఞము నిష్పాదనము చేయుచు, పితుః ఉపసి = తండ్రియొక్క సమీపమునందు, ప్రేష్ఠః పుత్రః న = ప్రియతముడైన పుత్రునివలె, అగ్నిమ్ = ఈ అగ్నిని, అసాదీత్ = పొందెను.

తాత్పర్యము: ఋత్విజులైన బ్రాహ్మణులు రంధ్రము కలిగియున్న మహావీరమును ఎక్కువ దాహము (కాలుట) కలుగనీయక ప్రఖ్యాపనము చేయుచున్నవారివలె నేతితో(ని) పూయుచున్నారు. (మహావీరమునకు నేతిని పూయనిచో ఎక్కువగా కాలినప్పుడది పగిలిపోవును). ఆ మహావీరము యజ్ఞమును నిష్పన్నము చేయుచు ప్రియతముడైన పుత్రుడు తండ్రి దగ్గఱ ఉన్నవిధముగ ఈ అగ్నిని పొందెను (అగ్ని దగ్గఱ ఉండెను). ఈ మంత్రమును పఠించుచు స్రువముతో మహావీరమునకు నేతిని పూయవలెను.

9. మంత్రము. అన్నాద్యస్యా పురస్తాత్ । అగ్నేరాధిపత్యే । ఆయుర్మే దాః । పుత్రవతీ

దక్షిణతః । ఇన్ద్రస్యాకాధిపత్యే । ప్రజాం మే దాః । సుపదా పశ్చాత్ ।

దైవస్య సవితు రాధిపత్యే । ప్రాణం మే దాః । ఆశ్రుతి రుత్తరతః (౩) ।

మిత్రావరుణయో రాధిపత్యే । శ్రోత్రం మే దాః । విధృతి రుపరిష్టాత్ ।

బృహస్పతే రాధిపత్యే । బ్రహ్మ మే దాః క్షత్రం మే దాః । తేజో మే ధా

వర్చో మే ధాః । యశో మే ధాస్తపో మే ధాః । మనో మే ధాః, ఇతి ॥

అర్థము: పురస్తాత్ = తూర్పుదిక్కునందు, (వర్తమానే హే దేవతే! = ఉంటున్న ఓ దేవతా!), అనాధృష్యా = ఎవరిచేతను తిరస్కరించఁబడని నీవు, అగ్నేః ఆధిపత్యే = అగ్ని యొక్క ఆధిపత్యమునందు, (వర్తమానా సతీ = ఉంటున్నదాన వగుచు), మే = నా కొఱకు, ఆయుః = ఆయువును, దాః = ఒసఁగుము. దక్షిణతః = దక్షిణ దిక్కునందు ఉంటున్న ఓ దేవతా!, పుత్రవతీ = పుత్రవతివైన నీవు, ఇన్ద్రస్య = ఇంద్రుని యొక్క, ఆధిపత్యే = ఆధిపత్యమునందు, మే = నా కొఱకు, ప్రజామ్ = సంతానమును, దాః = ఇమ్ము. పశ్చాత్ = పశ్చిమ దిక్కునందు ఉంటున్న ఓ దేవతా!, సుపదా = సుఖముగ కూర్చుండిన నీవు, సవితుః దేవస్య = సవితృ దేవుని యొక్క, ఆధిపత్యే = ఆధిపత్యము నందు, మే = నాకొఱకు, ప్రాణమ్ = ప్రాణమును, దాః = ఒసఁగుము. ఉత్తరతః = ఉత్తర దిక్కునందు ఉంటున్న ఓ దేవతా!, ఆశ్రుతిః = అంతటను ప్రఖ్యాతి నొందిన నీవు, మిత్రావరుణయోః = మిత్రావరుణుల యొక్క, ఆధిపత్యే = ఆధిపత్యమునందు, మే, శ్రోత్రమ్, దాః.

ఉపరిష్టాత్ = ఊర్ధ్వ దిక్కునందు ఉంటున్న ఓ దేవతా!, విధృతిః = సర్వమును ధరింపఁజేయుచున్న నీవు, బృహస్పతేః = బృహస్పతి యొక్క, ఆధిపత్యే = ఆధిపత్యము నందు, మే = నాకు, బ్రహ్మ = మంత్ర జాతమును, దాః. మే, క్షత్రమ్ = బలమును, దాః. మే, తేజః = శరీర కాంతిని, ధాః = సంపాదించుము. మే, వర్చః = దీప్తిని, ధాః. మే, యశః = ఖ్యాతిని, ధాః. మే, తపః = నియమ విశేషమును, ధాః. మే, మనః = చిత్త దార్ఢ్యమును, ధాః = సంపాదించుము.

తాత్పర్యము: ప్రాచ్యాది దిశలందు ఉంటున్న దేవతలారా! అనాధృష్యేత్యాది విశేషణ విశిష్టలైన మీరు అగ్న్యాదుల ఆధిపత్యము నందు నాకు ఆయురాదికము నొసఁగుఁడు. యజమానుఁడు మహావీరమును స్పృశించకుండ పై పైని ప్రాదేశ ప్రదేశమును తాఁకి ఈ మంత్రమును జపించవలెను.

బ్రాహ్మణము. బ్రహ్మవాదినో వదన్తి ఏతే వావ త ఋత్విజః । యే దర్శపూర్ణమాసయోః ।
అథ కథా హోతా యజమానాయాశిషో నాశాస్త ఇతి । పుర
స్తాదాశీః ఖలు వా అన్యో యజ్ఞః । ఉపరిష్టాదాశీరన్యః, ఇతి ॥ (ప్ర.౫, అ.౪, వి.౨౦)

అర్థము: దర్శ పూర్ణమాసయోః = దర్శపూర్ణమాస యాగములందు, యే ఋత్విజః = ఏ ఋత్విజులు, సన్తి = కలరో, ఏతే వావ = వీరు కూడ, తే = ఆ ఋత్విజులే. అథ = అట్లు కాఁగా, కథా = ఎందుకు, హోతా = హోత, యజమానాయ = యజమానుని కొఱకు, ఆశిషః = ఆశిస్సులను, న ఆశాస్తే = కోరుట లేదు? ఇతి = అని, బ్రహ్మవాదినః = మంత్రజ్ఞులు, వదన్తి = పలుకు (ప్రశ్నించు) చున్నారు. అన్యః యజ్ఞః = ఇతరమైన ఒక యజ్ఞము = పురస్తా దాశీః ఖలు వై = ప్రథమమున ఆశీస్సు కలది కదా! అన్యః యజ్ఞః = మఱియొక యజ్ఞము, ఉపరిష్టాదాశీః = అనంతరము ఆశీస్సు కలది.

తాత్పర్యము: దర్శపూర్ణమాస యాగములందు ఉన్నటువంటి బ్రహ్మ, హోత, అధ్వర్యుఁడు, ఆగ్నీధ్రుఁడు అనెడి ఋత్విజులే ఈ ప్రవర్గ్య కర్మయందుఁ గూడ కలరు. ఇట్లుండఁగా ఆ దర్శపూర్ణమాస యాగములందు హోత "సూక్తవాక

మాశాస్తేకయం యజమానోఽసా" అను మంత్రపాఠము ననుసరించి యజమానునకై ఆశీస్సులను కోరెను. ఈ ప్రవర్గ్య కర్మయందు హోత యజమానునకై ఆశీస్సులను కోరుట లేదు. ఎందు వలన? అని మంత్రజ్ఞులు ప్రశ్నించుచున్నారు. సమాధానము- యజ్ఞము రెండు విధములుగా నున్నది. పురస్తాదాశీస్సు కలది ఒకటి. ఉపరిష్టాదాశీస్సు కలది ఇంకొకటి. అనఁగా ఒక యజ్ఞమునందు ప్రధాన కర్మమే ప్రారంభమున యజమానునకు ఆశీస్సు కోరఁబడును. ఇంకొక యజ్ఞము నందు ప్రధాన కర్మానంతరము యజమానునకు ఆశీస్సు కోరఁబడును. ప్రధాన కర్మానంతరము ఆశీస్సు అశాసనీయమైన యజ్ఞమునందు హోత యజమానునకై కోరును. ఆ యజ్ఞము ఉపరిష్టాదాశీస్సు కలది. ఈ ప్రవర్గ్య కర్మ కల యజ్ఞము పురస్తాదాశీస్సు కలది కనుక ఇచట హోత యజమానునకై ఆశీస్సును కోరలేదని సిద్ధాంతము. బ్రహ్మవాదులలోనే కొందఱు ప్రశ్నించఁగా మఱికొందఱు సమాధానము చెప్పినారని గ్రహించవలెను. "అనాధృష్యా" ఇత్యాది మంత్ర తాత్పర్యమును తెలియఁజేయుటకై ముందుగా బ్రహ్మవాదుల ప్రశ్నోత్తరములు ఇచట చెప్పఁబడినవి.

బ్రాహ్మణము. అనాధృష్యా పురస్తాదితి యదేతాని యజూగ్ంష్యాహ ।
శీర్షత ఏవ యజ్ఞస్య యజమాన ఆశిషోకవరున్ధే, ఇతి ॥ (ప్ర.౫, అ.౪, వి.౨౧)

అర్థము: అనాధృష్యా పురస్తాత్ ఇతి = 'అనాధృష్యా పురస్తాత్' అని, ఏతాని యజూంషి ఆహ = ఈ యజుస్సులను (మంత్రములను), ఆహ యత్ = యజమానుఁడు పఠించుటవలన, యజమానః = యజమానుఁడు, యజ్ఞస్య శీర్షతః ఏవ = యజ్ఞమునకు శిరో రూపమైన మహావీరము (సమీపము) నుండియే, ఆశిషః = ఆశీస్సులను, అవరున్ధే = పొందుచున్నాఁడు.

తాత్పర్యము: మహావీరమునకు పైని ప్రాదేశ ధారణముచేత యజమానునిచే 'అనాధృష్యా' ఇత్యాది యజుస్సులు పఠించఁబడఁగా యజ్ఞ శిరో రూపమైన మహావీర సమీపమునుండియే యజమానుఁడు సమస్తములైన ఆశీస్సులను పొందుచున్నాఁడు. ఇచట 'అనాధృష్యా' ఇత్యాది మంత్ర తాత్పర్యము ప్రదర్శితమైనది.

బ్రాహ్మణము. అయుఃష పురస్తాదాహ । ప్రజాం దక్షిణతః । ప్రాణం పశ్చాత్ ।
శ్రోత్ర ముత్తరతః । విధృతి ముపరిష్టాత్ । ప్రాణానేవాస్మై సమీచో దధాతి,
ఇతి ॥ (ప్ర.౫, అ.౪, వి.౨౨)

అర్థము: పురస్తాత్ = తూర్పు దిక్కునందు అయుః = ఆయువును, ఆహ = యజమానుఁడు ఇమ్మని పలికెను. దక్షిణతః = దక్షిణ దిక్కునందు, ప్రజామ్ = సంతానమును, పశ్చాత్ = పశ్చిమ దిక్కునందు, ప్రాణమ్ = ప్రాణమును, ఉత్తరతః = ఉత్తర దిక్కునందు, శ్రోత్రమ్ = శ్రోత్రమును, ఉపరిష్టాత్ = ఊర్ధ్వ దిక్కునందు, విధృమ్ = విధేయమైన మంత్రజాతాదికమును, ఆహ = ఇమ్మని పలికెను. (యజమానః = యజమానుఁడు), అస్మై = తన దేహమునకై, సమీచః ప్రాణానేవ = ప్రాణములను, అనుకూలములనుగానే, దధాతి = స్థాపించుచున్నాఁడు.

తాత్పర్యము: మంత్రోక్తములైన ఆశీస్సులు ఏవి? అను ప్రశ్నకు సమాధానముగ ఆ యాశీస్సులు దిగ్భేదముచే వ్యవస్థితము లైనవని యీ బ్రాహ్మణము తెలియఁజేసినది. తాత్పర్యము స్పష్టము.

10. మంత్రము. మనో॒రశ్వా॑ఽసి భూరిపుత్రా । విశ్వా॑భ్యో మా నా॒ష్ట్రాభ్యః॑

పాహి (౪) । సూ॒ప॒సదా॑ మే భూయా॒ మా మా॑ హిగ్ంసీః, ఇతి ॥

అర్థము: (హే భూమీ! = ఓ భూమీ!, త్వమ్ = నీవు), మనోః = మనుష్య జాతికి, అశ్వా = వ్యాపిక వగుచు, భూరిపుత్రా = బహు పుత్రులతోఁ గూడినదానవు, అసి = అగుచున్నావు. (తాదృశీ త్వమ్ = అటువంటి నీవు), విశ్వాభ్యః నాష్ట్రాభ్యః = సమస్త వినాశ కారణములనుండి, మా = నన్ను, పాహి = రక్షించుము. మే = నాకు, సూపసదా = సుఖముగ సేవించుటకు యోగ్యురాలవు, భూయాః = అగుము. మా = నన్ను, మా హింసీః = హింసింపకుము.

తాత్పర్యము: ఓ భూమీ! నీవు మనుష్య జాతిని విస్తరింపఁ జేయుదానవగుచు బహు పుత్రులతోఁ గూడినదాన వగుచున్నావు. అటువంటి నీవు సర్వ వినాశ కారణములనుండి నన్ను రక్షించుము. నేను నిన్ను సుఖముగ సేవించుటకు యోగ్యురాల వగుము. నన్ను హింసింపకుము. ఈ మంత్రమును పఠించుచు యజమానుఁడు ఉత్తర భాగమునఁ గల భూమిని స్పృశించవలెను.

బ్రాహ్మణము. ఈ॒శ్వరో॑ వా ఏ॒ష దిశోఽనూ॑న్మదితోః । యం దిశోఽను॑వ్యాస్థా

పయ॑న్తి । మనో॒రశ్వా॑ఽసి॒ భూరి॑పు॒త్రేతీ॒మా మ॒భిస్పృ॑శతి । ఇ॒యం వై

మనో॒రశ్వా॒ భూరి॑పుత్రా । అ॒స్యామే॒వ ప్రతి॑తిష్ఠత్యను॑న్మాదాయ, ఇతి ॥ (ప్ర.౫, అ.౪, వి.౨౩)

అర్థము: యమ్ = ఏ పురుషుని, దిశః = దిక్కులను గూర్చి, అనువ్యాస్థాపయన్తి = అనుక్రమముగ వివిధముగ సంచరింపఁజేయు చున్నారో (త్రిప్పుచున్నారో), ఏషః = ఈ సంచరించునట్టి పురుషుఁడు, దిశః అను = దిక్కుల ననుసరించి, ఉన్మదితోః = ఉన్మత్తుఁ డగుటకు, ఈశ్వరః వై = సమర్థుఁడే, భవతి = అగుచున్నాఁడు. "మనోరశ్వాఽసి భూరిపుత్రా" ఇతి = మనోరశ్వాఽసీత్యాది మంత్రముచేత, ఇమామ్ = ఈ భూమిని, అభిస్పృశతి = స్పృశించవలెను. ఇయం = ఈ భూమియే, మనోరః అశ్వా = మానవ జాతిని విస్తరింపఁ జేయునది, భూరిపుత్రా = బహు పుత్రులతోఁ గూడినదియు, భవతి = అగుచున్నది. అనున్మాదాయ = ఉన్మాదము లేకుండుటకై, అస్యామేవ = ఈ భూమియందే, ప్రతితిష్ఠతి = ప్రతిష్ఠితుఁ డగుచున్నాఁడు. 'మనోరశ్వాఽసీత్యాది మంత్ర సాధ్యమైన భూమి స్పర్శ ఇచట విధించఁబడినది.

బ్రాహ్మణము. సూ॒ప॒సదా॑ మే భూయా॒ మా మా॑ హిగ్ంసీ॒ రిత్యా॒హాహి॑గ్ంసాయై, ఇతి । (ప్ర.౫, అ.౪, వి.౨౪)

అర్థము: సూపసదా మే భూయాః మా మా హింసీః ఇతి ఆహ = ఓ భూమీ! నాకు సుఖముగ సేవించుటకు యోగ్యురాల వగుము. నన్ను హింసింపకుము అని మంత్రము చెప్పినది. ఏతత్ = ఈ కథనము, అహింసాయై = అహింసకొఱకు, భవతి = అగుచున్నది.

తాత్పర్యము: స్పష్టము. ఇచట "మా హింసీః" అనువాక్యము యొక్క తాత్పర్యము చూపఁబడినది.

11. మంత్రము. తపో॒ ష్వగ్నే॒ అన్త॑రాగ్ం అ॒మిత్రా॑న్ । తపా॒ శగ్ంస॑ మర॒రుషః॒ పర॑స్య ।

తపా॑ వసో చికితా॒నో అ॒చిత్తా॑న్ । వి తే॑ తిష్ఠన్తా మ॒జరా అ॒యాసః॑, ఇతి ॥

అర్థము: హే అగ్నే! = ఓ అగ్నీ!, అన్తరాన్ = దేవయజన మధ్యమందుఁ గల, అమిత్రాన్ = రక్షో రూప శత్రువులను, సుతపో (సుతపః) = బాగుగ తప్పులనుగాఁ జేయుము. అరరుషః = అరరు నామకుఁడైన ఇతర శత్రువు యొక్క, శంసమ్ = సంస్తవమును (మంచి స్తుతిని, తపా (ప) = నశింపఁజేయుము. హే వసో! = వాస హేతువైన ఓ యగ్నీ!, చికితానః = అభిజ్ఞుఁడవైన నీవు, అచిత్తాన్ = మా యందు చిత్తము లేని విరోధులను, తప = నశింపఁజేయుము. తే = ఆ అమిత్రు లందఱు, వి తిష్ఠన్తామ్ = పరస్పరము ఐకమత్యము లేని విధముగ ఉందురు గాక. (వయమ్ = మేము), అజరాః = వయో హాని రహితులము, అయాసః = ఆయాస రహితులమును, (భూయాస్మ = అగుదుము గాక).

తాత్పర్యము: ఓ అగ్నీ! దేవయజన మధ్యమున గూడముగ ఉంటున్న రక్షో రూప శత్రువులను బాగుగ తపింపఁజేయుము. 'అరరుర్వై నామాసుర ఆసీత్' అని వినఁబడుచున్న అరరు నామకుఁడైన పరశత్రువు యొక్క సంస్తవమును విశేషముగ నశింపఁజేయుము. వాస హేతువైన ఓ అగ్నీ! అభిజ్ఞుఁడవైన నీవు మాయందు మనస్సు లేని విరోధులను తపింపఁజేయుము. ఆ అమిత్రులందఱు ఒకరి నొకరు కలిసికొనుటను మానివైచి వివిధముగ ఉందురు గాక. అందువలన మేము వయో హాని రహితులము, ఆయాస రహితులము నగుదుము గాక. ఈ మంత్రము చదువుచు గార్హపత్యము నుండి ఉత్తర భాగమునఁ గల అగ్నికణములను తీయవలెను.

12. మంత్రము. చిత॑ః స్థ పరి॒ చిత॑ః । స్వాహా॑ మ॒రుద్భిః॒ పరి॑శ్రయస్వ ।

అర్థము: (హే అఙ్గారాః! = ఓ అంగారములారా!, యూయమ్ = మీరు,) చితః = మహావీర సమీపమునందు సంచితములై, పరిచితః స్థ = అంతటను సమూహ రూపములు కండు. (హే మహావీర! = ఓ మహావీరమా!), మరుద్భిః = అంగార రూప దేవతలతో, స్వాహా పరిశ్రయస్వ = బాగుగ అంతటను వ్యాప్తము కమ్ము. అఙ్గారములు = మండుచున్న బొగ్గులు (అగ్నిలేశములు).

తాత్పర్యము: ఓ అంగారములారా! మీరు గార్హపత్యమునుండి వేఱు చేయఁబడిన వారై మహావీర సమీపమునందు కూడఁ బెట్టఁబడినవారై సమూహ రూపములు కండు. ఓ మహావీరమా! అంగార రూప దేవతలతో సుష్ఠుగ అంతటను వ్యాపించి యుండుము. ఈ మంత్రము చదువుచు ప్రదక్షిణ పూర్వకముగ అంగారములను ప్రోగుచేయవలెను.

బ్రాహ్మణము. చిత॑ః స్థ పరి॒చిత॒ ఇత్యా॑హ । అప॑చితి మే॒వాస్మి॑ న్దధాతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౪, వి.౨౫)

అర్థము: చితః స్థ పరి చితః ఇతి ఆహ = 'ఓ అంగారములారా! మీరు మహావీర సమీపమునందు సంచితములై అంతటను సమూహ రూపములు కండు' అని మంత్రము చెప్పినది. అస్మిన్ = ఈ మహావీరము నందు, అపచితిమేవ = పూజనే, దధాతి = స్థాపించినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: సేవకులవలె అంతటను ఉన్నటువంటి అంగారముల మధ్యమున ఉన్న మహావీరమునకు రాజానకువలె పూజ సంపన్న మగుచున్నది. మంత్రమువందలి పూర్వభాగము యొక్క తాత్పర్యము ఇచట ప్రదర్శింపఁబడినది.

బ్రాహ్మణము. శిరో వా ఏతద్యజ్ఞస్య । యత్ప్రవర్ష్యః అసౌ ఖలు వా ఆదిత్యః ప్రవర్ష్యః । తస్య మరుతో రశ్మయః । స్వాహా మరుద్భిః పరిశ్రయస్వేత్యాహ । అముమేవాऽऽదిత్యగ్ం రశ్మిభిః పర్యూహతి । తస్మా దసా హా దిత్యోऽముష్మింల్లోకే రశ్మిభిః పర్యూఢః । తస్మాద్రాజా విశా పర్యూఢః । తస్మాద్గ్రామణీః సజాతైః పర్యూఢః, ఇతి ॥ (ప్ర.౫, అ.౪, వి.౨౬)

అర్థము: ప్రవర్ష్యః యత్ = ప్రవర్ష్యము ఏది కలదో, ఏతత్ = ఇది, యజ్ఞస్య = యజ్ఞమునకు, శిరః వై = శిరస్సు, అసౌ ప్రవర్ష్యః = ఈ ప్రవర్ష్యము, ఆదిత్యః ఖలు వై = ఆదిత్య స్థానీయమే కదా! తస్య = ఆ ఆదిత్య స్థానీయ ప్రవర్ష్యమునకు, మరుతః = దేవతలుగా భావించఁబడిన అంగారములు, రశ్మయః = రశ్మి స్థానీయములు. స్వాహా మరుద్భిః పరిశ్రయస్వ ఇతి ఆహ = ఓ మహావీరమా అంగార రూప దేవతలతో బాగుగ అంతటను వ్యాపించి యుండమని మంత్రము చెప్పుటచే, అముమ్ ఆదిత్యమేవ = ఈ ఆదిత్యునే, రశ్మిభిః = రశ్ములతో, పర్యూహతి = అంతటను వ్యాపింపఁజేసినవాఁ డగుచున్నాఁడు, తస్మాత్ = ఆ కారణమువలన, అసౌ ఆదిత్యః = ఈ ఆదిత్యుఁడు, అముష్మిన్ లోకే = స్వర్గ లోకమునందు, రశ్మిభిః = రశ్ములతో, పర్యూఢః = వ్యాపించినవాఁడై (దృశ్యతే = కనఁబడుచున్నాఁడు). తస్మాత్ = ఆ కారణమువలన, (లోకేపి = లోకమునందుఁ గూడ), రాజా = రాజు, విశా = ప్రజతో, పర్యూఢః = పరివృతుఁడై ఉంటున్నాఁడు. తస్మాత్ = ఆ కారణమువలన, గ్రామణీః = గ్రామమునందు ముఖ్య పురుషుఁడు, సజాతైః = సహోత్పన్నులైన పురుషులతో, పర్యూఢః = అంతటను వ్యాప్తుఁడై యుంటున్నాఁడు.

తాత్పర్యము: యజ్ఞ శిరో రూప ప్రవర్ష్యము ఆదిత్య స్థానీయము. దేవతలుగా భావించఁబడిన అంగారములు రశ్మి స్థానీయములు. ఇందువలన మహావీరమునకు అంగారములతో పర్యూహముచే యజమానుఁడు. ఆదిత్యునే రశ్ములతో అంతటను వ్యాపింపజేసిన వాడగుచున్నాఁడు. ఈ విధముగ అగుటవలన స్వర్గ లోకమునందుఁ గూడ ఆదిత్యుఁడు రశ్ములచే వ్యాప్తుఁడై కనఁబడుచున్నాఁడు. ఆ విధముగ భూలోకమునందుఁ గూడ మహావీరమువలె ముఖ్యుఁడైన రాజు అంగారములవలె అప్రధానులైన ప్రజలతో వ్యాప్తుఁడగుచున్నాఁడు. ఒక గ్రామమునందు ముఖ్య పురుషుఁడు సహోత్పన్నులైన పురుషులతో అంతటను వ్యాపించఁబడి ఉంటున్నాఁడు. మంత్రముయొక్క ఉత్తర భాగమందలి మరుచ్ఛబ్దముచే వివక్షితమైన అర్థము ఇచటఁ జూపఁబడినది.

13. మంత్రము. మా ఽసి । ప్రమా ఽసి । ప్రతిమా ఽసి (౫) । సంమా ఽసి । విమా ఽసి । ఉన్మా ఽసి । అన్తరిక్షస్యాన్తర్ధిరసి, ఇతి ॥

అర్థము: హే పరిధే! = ఓ పరిధీ!, ప్రాగ్గముగ దక్షిణ దిక్కునందుఁ గాని, ఉత్తర దిక్కునందుఁ గాని ఉంటున్న, త్వమ్ = నీవు, మా అసి = మహావీర స్థానమును కొలుచుటకు సమర్థ మగుచున్నావు. హే పరిధే!, ఉత్తర దిగ్గముగ తూర్పు దిక్కునందుఁ గాని, దక్షిణ దిక్కునందుఁ గాని ఉంటున్న నీవు, ప్రమా అసి = మహావీర స్థానమును కొలుచుటకు సమర్థ మగుచున్నావు. హే పరిధే!, ప్రాగ్గముగ దక్షిణ దిక్కునందుఁ గాని, ఉత్తర దిక్కునందుఁ గాని ఉంటున్న త్వమ్ = నీవు, సంమా అసి = మహావీర స్థానమును బాగుగ కొలుచుటకు సమర్థ మగుచున్నావు. హే పరిధే, ఉత్తర దిగ్గముగ తూర్పు దిక్కునందుఁ గాని, దక్షిణ దిక్కునందుఁ గాని ఉంటున్న, త్వమ్ = నీవు, ప్రతిమా అసి = మహావీర స్థానమును కొలుచుటకు సమర్థ మగుచున్నావు. హే పరిధే, ప్రాగ్గముగ దక్షిణ దిక్కునందుఁ గాని, ఉత్తర దిక్కునందుఁ గాని ఉంటున్న, త్వమ్ = నీవు, విమా అసి = మహావీర స్థానమును విశేషముగ కొలుచుటకు సమర్థ మగుచున్నావు. హే పరిధే!, ఉదగ్గముగ ప్రాగ్దిశయందుఁ గాని, దక్షిణ దిక్కునందుఁగాని ఉంటున్న త్వమ్ = నీవు, ఉన్మా అసి = మహావీర స్థానమును ఊర్ధ్వముగ కొలుచుటకు సమర్థ మగుచున్నావు. హే త్రయోదశ పరిధే! = ఓ పదమూఁడవ పరిధీ! త్వమ్ = నీవు, అన్తరిక్షస్య = అంతరిక్ష లోకమునకు, అన్తర్ధిః = మహావీరమునుండి వ్యవధానము చేయుదానవు, అసి = అగుచున్నావు.

తాత్పర్యము: పరిధి అవఁగా యజ్ఞార్హములైన మేడి, పుల్లవెలఁగ మొదలగు చెట్లకు సంబంధించిన పుల్ల. ఇది హోమాగ్నికి రక్షణముగా వాల్గు వైపులందు పఱుచఁబడి యుండును. అట్టి పరిధి ఇచట సంబోధించఁ బడినది. ఓ పరిధీ! ప్రాగ్గముగ దక్షిణోత్తర దిక్కులందు ఉంటున్న నీవు మహావీర స్థానము యొక్క పరిమితిని (ఇయత్తను) కొలచుటకు సమర్థమగుచున్నావు. ఆ విధముగనే ఉదగ్గముగ ప్రాగ్దక్షిణ దిక్కులందు ఉంటున్న ఓ పరిధీ నీవు మహావీర స్థాన పరిమితిని కొలుచుటకు సమర్థమగు చున్నావు. ఓ త్రయోదశ పరిధీ! నీవు అంతరిక్ష లోకమునకు మహావీరము నుండి వ్యవధానము చేయుదాన వగుచున్నావు.

ఇందు ఏడు మంత్రములు కలవు. వీనిలో ప్రథమ తృతీయ పంచమ మంత్రములను పఠించుచు అధ్వర్యుఁడు దిగ్వ్యయమందు మూఁడేసి పరిధులను పఱుచవలెను. ఆ విధముగనే ప్రతిప్రస్థాత ద్వితీయ చతుర్థ షష్ఠ మంత్రములను చదువుచు దిగ్వ్యయమునందు మూఁడేసి పరిధులను పఱుచవలెను. ఈ విధముగ అధ్వర్యుఁడు ఱెఁడు పరిధులను, ప్రతిప్రస్థాత ఱెఁడు పరిధులను నాలుగు దిక్కులందును పఱుచఁగా మిగిలిన చదుమూఁడవ పరిధివి వీడవ మంత్రమును చదువుచు ఊర్ధ్వలోక వ్యవధాన బుద్ధితో దక్షిణ దిక్కునందు పఱుచవలెను. ఈ వినియోగము "వైకఙ్కతైః పరిధిభిః పరిధత్తో మా అసీతి" ఇత్యాది కల్ప సూత్రము నందు వివరించఁబడినది.

బ్రాహ్మణము. అగ్నేః సృష్టస్య యతః । వికఙ్కతం భా ఆర్ఛత్ । యద్వైకఙ్క

తాః పరిధయో భవన్తి । భా ఏవావరున్ధే, ఇతి ॥ (ప్ర.౫, అ.౪, వి.౨౭)

అర్థము: యతః = ఏ ప్రజాపతి వలన, సృష్టస్య = సృజింపఁబడిన, అగ్నేః = అగ్ని యొక్క, భాః = దీప్తి, వికఙ్కతమ్ = పుల్లవెలఁగ చెట్టును, ఆర్ఛత్ = పొందెనో. పరిధయః = పరిధులు, వైకఙ్కతాః భవన్తి యత్ = పుల్లవెలఁగ చెట్టునకు సంబంధించినవైనచో, (యజమానః = యజమానుఁడు), భాః = ప్రకాశమును, అవరున్ధే ఏవ = తప్పక పొందుచున్నాఁడు.

తాత్పర్యము: ప్రజాపతిచే సృజించఁబడిన అగ్ని పలాయమానుఁడై పుల్లవెలఁగ చెట్టును ప్రవేశించుటవలన ఆ అగ్ని తేజస్సు చెట్టులోఁ ప్రవేశించెను. యజమానుఁడు పుల్లవెలఁగ చెట్టుయొక్క పరిధులను పఱచవలెను. ఆ పరిధులను పఱచినచో అతఁడు తేజస్వంతుఁడగును. పూర్వోక్త మంత్రములచే పరిధేయములైన (పఱచఁదగిన) పరిధులకు ఇచట వృక్ష విశేషము విధించఁబడినది.

బ్రాహ్మణము. ద్వాదశ భవన్తి । ద్వాదశ మాసాः సంవత్సరः । సంవత్సర మేవా

వరున్ధే, ఇతి ॥ (ప్ర.౫, అ.౪, వి.౨౮)

అర్థము: ద్వాదశ భవన్తి = పూర్వము చెప్పఁబడిన పరిధులు పంద్రెండు అయి ఉండవలెను. ద్వాదశ మాసాः = పంద్రెండు మాసములు, సంవత్సరः = సంవత్సరము, భవతి = అగుచున్నది. సంవత్సరమ్ = సంవత్సరాభిమాని దేవతను, అవరున్ధే ఏవ = నిశ్చయముగ పొందుచున్నాఁడు.

తాత్పర్యము: పూర్వము చెప్పఁబడిన పరిధులు కావలెను. పంద్రెండు మాసములు సంవత్సర మగుచున్నది. కనుక పంద్రెండు పరిధులను ఉపయోగించిన యజమానునకు నిశ్చయముగ సంవత్సరాభిమాని దేవతా ప్రాప్తి కలుగును. ఇచట పరిధుల సంఖ్య విధించఁబడినది.

బ్రాహ్మణము. అస్తి త్రయోదశో మాస ఇత్యాహుः । యత్త్రయోదశः పరిధి

ర్భవతి । తేనైవ త్రయోదశం మాస మవరున్ధే, ఇతి ॥ (ప్ర.౫, అ.౪, వి.౨౯)

అర్థము: త్రయోదశः మాసः = పదమూఁడవ మాసము, అస్తీతి = కలదని, ఆహుः = జ్యోతిశ్శాస్త్ర విదులు చెప్పుచున్నారు. తేనైవ = ఆ త్రయోదశ పరిధిచేతనే, త్రయోదశం మాసమ్ = త్రయోదశ మాసమును, అవరున్ధే = పొందుచున్నాఁడు.

తాత్పర్యము: అప్పుడప్పుడు సంక్రాంతి రహితమైన అధిక మాసము త్రయోదశ మాసముగాఁ గలదని జ్యోతిశ్శాస్త్రవిదులు చెప్పుచున్నారు. కనుక అధ్వర్యుఁడు ఏడవ మంత్రమును చదువుచు వినియోగించిన త్రయోదశ పరిధిచే యజమానునకు త్రయోదశ మాస ప్రాప్తి కలుగును. ఇచట ఒక పరిధి అధికముగ విధించఁబడినది.

బ్రాహ్మణము. అన్తరిక్షస్యాన్తర్ధిరసీత్యాహ వ్యావృత్త్యై, ఇతి ॥ (ప్ర.౫, అ.౪, వి.౩౦)

అర్థము: అన్తరిక్షస్య అన్తర్ధిः అసి ఇతి ఆహ = ఓ త్రయోదశ పరిధీ! నీవు అంతరిక్ష లోకమునకు మహావీరమునుండి వ్యవధానము చేయుదాన వగుచున్నావని మంత్రము చెప్పినది. ఏతత్ = ఇది, వ్యావృత్త్యై భవతి = వ్యావృత్తి కొఱకు అగుచున్నావు.

తాత్పర్యము: ఈ త్రయోదశ పరిధి అంతరిక్ష లోకమునకు మహావీరమునుండి వ్యవధానము చేయుచున్నదనుట వలన వ్యావృత్తి ఏర్పడుచున్నది. ఇచట వ్యావృత్తి అనఁగా- మహావీరము యొక్క సీమ (ఎల్ల) ఇంతవఱకే. ఆ పైని అంతరిక్ష లోకమనెడి విభాగము. మంత్రము నందలి అంతర్ధియొక్క తాత్పర్య మిచటఁ జూపఁబడినది.

14. మంత్రము. దివం తపస స్త్రాయస్వ ।

అర్థము: హే రుక్మ! = ఓ రుక్మమా!, దివమ్ = ద్యులోకమును, తపసः = వహ్ని తాపమునుండి, త్రాయస్వ = రక్షించుము.

తాత్పర్యము: ఓ రుక్మమా! నీవు ద్యులోకమును అగ్నితాపమునుండి పాలించుము. ఈ మంత్రమును పఠించుచు మహావీరముపైని బంగారము నాచ్ఛాదించవలెను. మహావీరముపైని ఆచ్ఛాదింపఁబడు రుక్మము ఇచట సంబోధించఁబడినది.

బ్రాహ్మణము. దివం తపస స్త్రాయస్వేత్యుపరిష్టా ద్ధిరణ్య మధి నిదధాతి ।

అముష్యా అనతిదాహాయ । అథో అభ్యామేవైన ముభయతः ।

పరిగృహ్ణాతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౪, వి.౩౧)

అర్థము: 'దివం తపస స్త్రాయస్వ' ఇతి = 'దివం తపస స్త్రాయస్వ' అను మంత్రముచేత, ఉపరిష్టాత్ = మహావీరమునుపైని, హిరణ్యమ్ = బంగారమును, అధి నిదధాతి = ఉంచవలెను. ఏతత్ = ఈ రుక్మము నుంచుట, అముష్యై (స్యాः) = దివికి, అనతిదాహాయ = అతి తాపము లేకుండుటకై, భవతి = అగుచున్నది. అథో = మఱియు, అభ్యామేవ = ఈ ఊర్ధ్వాధో గతములైన బంగారములచేతనే, ఉభయతः = రెండువైపుల నుండి పరిగృహ్ణాతి = మహావీరమును దృఢముగ పరిగ్రహించినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: "దివం తపస స్త్రాయస్వ" అను మంత్రముచే మహావీరముపైని హిరణ్యము నుంచవలెను. ఇట్లు చేయుట వలన ఉపరితన రుక్మ వ్యవధానముచే ద్యులోకమునకు అగ్నితాపము అధికముగ కలుగదు. మహావీరమునకు అధో భాగమున హిరణ్యము ఉంచఁబడినట్లు పూర్వము చెప్పఁబడినది. ఊర్ధ్వాధో గత రుక్మములచే ఈ మహావీరమునుఁ రెండు వైపులనుండి దృఢముగ పరిగ్రహించినట్లగును. "దివం తపస స్త్రాయస్వ" అను మంత్రముచే సాధ్యమైన రుక్మ స్థాపన మిచట విధించఁబడినది.

15. మంత్రము. అభిర్గీర్భి ర్యదతో న ఊనమ్ । ఆప్యాయయ హరివో వర్ధమానః ।
యదా స్తోతృభ్యో మహి గోత్రా రుజాసి । భూయిష్ఠభాజో అధ తే
స్యామ, ఇతి ॥

అర్థము: హే హరివః! = అశ్వ యుక్తుఁడైన ఇంద్రునిగా స్తుతింపఁబడుచున్న ఓ మహావీరమా!, అభిః గీర్భిః = మా స్తుతులచే, వర్ధమానః = వృద్ధి నొందుచున్న నీవు, అతః = ఈ కర్మనుండి, యత్ ఊనమ్ = ఏ అంగము, నః = మా కొఱకు, అస్తి = కలదో, తత్ = ఆ యంగమును, ఆప్యాయయ = అంతటను వృద్ధి నొందించుము. యదా = ఏ సమయమునందు, స్తోతృభ్యః = స్తోతల కొఱకు, మహిగోత్రా = గొప్ప మేఘములను, రుజాసి = భగ్నములనుగాఁ జేయుచున్నావో, అధ = అప్పుడు, వయమ్ = మేము, తే = నీ యొక్క, (అనుగ్రహాత్ = అనుగ్రహము వలన), భూయిష్ఠభాజః = ప్రభూత ధనములను పొందువారము, స్యామ = అగుదుము.

తాత్పర్యము: అశ్వ యుక్తుఁడైన ఇంద్రునిగా స్తూయమానమైన ఓ మహావీరమా! ఈ మా స్తుతులచే వృద్ధి నొందుచున్న నీవు ఈ కర్మ నుండి మాకుఁ గల అంగము వంతటను వృద్ధి నొందించుము. స్తోతల ననుగ్రహించుటకై మహా మేఘములను భగ్నములనుగాఁ జేయు సమయమున మేము నీ యనుగ్రహము వలన ప్రభూత (అధిక) ధనములను పొందువార మగుదుము. "అభిర్గీర్భి" రిత్యాదులైన మూఁడు ఋక్కులచే మహావీరము నభిమంత్రించవలెను. ఇది ప్రథమ ఋక్కు.

16. మంత్రము. శుక్రం తే అన్యద్యజతం తే అన్యత్ (ఓ) । విషురూపే అహనీ
ద్యౌరివాసి । విశ్వా హి మాయా అవసి స్వధావః । భద్రా తే పూషన్నిహ
రాతిరస్తు, ఇతి ॥

అర్థము: హే పూషన్! = పోషకమును, ఆదిత్యునిగా స్తూయమానమునైన ఓ మహావీరమా!, తే = నీకు, శుక్రమ్ = శుద్ధమైన స్వరూపము, అన్యత్ = అనేక విధమైనది. తే = నీకు, యజతమ్ = పూజనము కూడ, అన్యత్ = అనేక విధమైనది. అహనీ = అహోరాత్రములు, విషురూపే = నానా రూపము లైనవి. ద్యౌరివ = ఆకాశమువలె, అసి = అగుచున్నావు. హే స్వధావః = అన్నవంతమైన ఓ మహావీరమా!, విశ్వాః హి మాయాః = సమస్తములైన మా చిత్తవృత్తులను కూడ, అవసి = రక్షించుచున్నావు. హే పూషన్! = ఓ పోషక దేవా!, ఇహ = ఈ కర్మయందు, తే = నీ యొక్క, రాతిః = ఫల ప్రదానము, భద్రా అస్తు = సమీచీన మగుఁగాక.

తాత్పర్యము: పోషకమైన ఓ మహావీరమా! ఆదిత్యునిగా స్తుతింపఁబడుచున్న నీకు శుద్ధమైన స్వరూపము అనేక ప్రకారమైనది. అనఁగా- ఉదయ కాలమందు రక్తవర్ణమైన రూప మొక విధము. మధ్యాహ్న కాలమున శ్వేత వర్ణమైన రూప మొక విధము. ఈ విధముగ నీ రూపమనేక విధమైనది. ప్రాతఃకాలమున "మిత్రస్య చర్షణీ ధృతః" ఇత్యాది మంత్రములచే బూజింపఁబడుచున్నావు. మధ్యాహ్న కాలమున "ఆదిత్యేన రజసా" ఇత్యాది మంత్రములచేఁ బూజింపఁబడుచున్నావు. ఈ విధముగ నిన్నుఁ బూజించుట కూడ అనేక విధములుగా నున్నది. అటువంటి

పూజచే నిష్పాదితములైన అహోరాత్రములు నానా రూపములు. అనఁగా అహస్సు ప్రకాశోపేతము. రాత్రి తమోయుక్తము. కనుక నానారూపత్వము. ఈ విధముగ విచిత్ర కార్యకారివైనను నీవు మాత్రము పక్షపాతము లేకుండుట వలన ఆకాశమువలె ఏక రూపము కలదాన వగుచున్నావు.

అన్నవంతమైన ఓ మహావీరమా! సమస్తములైన మా చిత్తవృత్తులను రక్షించుచున్నావు. ఓ పూష దేవా! ఈ కర్మయందు నీ ఫల ప్రదానము సమీచీన మగుఁగాక. అహశ్శబ్దము ఛత్రి న్యాయముచే రాత్రిని గూడ ఉపలక్షింపఁ జేయుచున్నది కనుక, అహనీ అను పదమునకు అహోరాత్రములని అర్థము. మీయన్తే = ప్రమీయన్తే పదార్థాః ఆభిః చిత్తవృత్తిభిరితి, మాయాః = చిత్తవృత్తయ ఇతి వ్యుత్పత్త్యర్థః. కవ్యదాన వాచియైన స్వధా శబ్దము ఉపలక్షణచే సర్వ విధమైన అన్నమును చెప్పుచున్నది. ఇది ద్వితీయ ఋక్కు.

17. మంత్రము. అర్వాఞ్చిభర్షి సాయకాని ధన్వ । అర్వాఞ్చిష్కం యజతం విశ్వరూ
పమ్ । అర్వాఞ్చిదం దయసే విశ్వ మభ్వమ్ । న వా ఓజీయో రుద్ర త్వదస్తి, ఇతి ॥

అర్థము: హే రుద్ర! రుద్రునిగా స్తూయమానమైన ఓ మహావీరమా!, అర్వాన్ = యోగ్యమగుచు, సాయకాని = బాణములను, ధన్వ = ధనువును, బిభర్షి = హస్తములందు ధరింపఁజేయు చున్నావు. అర్వాన్ = యోగ్య మగుచు, యజతమ్ = పూజా సాధనమును, విశ్వరూపమ్ = నానావిధమునైన, నిష్కమ్ = ఆభరణమును, బిభర్షి = కర్ణ కంఠ హస్తాదికమునందు ధరింపఁ జేయుచున్నావు. అర్వాన్ = యోగ్యమగుచు, అభ్వమ్ = అబాధి పంచ భూతములనుండి పుట్టిన, ఇదం విశ్వమ్ = ఈ జగత్తును, దయసే = పాలించుచున్నావు. అతః = ఇందువలన, హే రుద్ర! = రుద్ర రూపమున స్తుతింపఁబడుచున్న ఓ మహా వీరమా!, త్వత్ = నీకంటె, ఓజీయః = బలవంతమైన వస్తువు, నాస్తి వై = నిశ్చయముగ లేదు.

తాత్పర్యము: రుద్రునిగా స్తుతింపఁబడుచున్న ఓ మహావీరమా! నీవు యోగ్య మగుచు బాణములను ధనువును హస్తములందు ధరించుచున్నావు. ఆ విధముగ యోగ్య మగుచు పూజా సాధనమును, నానా విధమునైన ఆభరణమును కర్ణ కంఠ హస్తాదులందు ధరించుచున్నావు. ఆ విధముగనే అర్వ మగుచు అబాధి పంచభూతముల నుండి పుట్టిన ఈ జగత్తును పాలించుచున్నావు. ఇందువలన రుద్ర రూపమున స్తుతింపఁబడుచున్న ఓ మహావీరమా! నీకంటే బలవత్తరమైన వస్తువు మఱియొకటి లేనే లేదు. ఇది తృతీయ ఋక్కు.

బ్రాహ్మణము. అర్వాఞ్చిభర్షి సాయకాని ధన్వేత్యాహ । స్తౌత్యేవైన మేతత్, ఇతి ॥ (ప్ర.౫, అ.౪, వి.౩.౨)

అర్థము: అర్వాన్ బిభర్షి సాయకాని ధన్వ ఇతి ఆహ = రుద్రునిగా స్తుతింపఁబడుచున్న ఓ మహావీరమా! అర్వా మగుచు నీవు బాణములను, ధనువును ధరించుచున్నావని మంత్రము చెప్పినది. ఏతత్ = ఈ విధముగ, ఏనమ్ = ఈ మహావీరమును, స్తౌతి ఏవ = స్తుతినే చేయుచున్నాఁడు.

తాత్పర్యము: రుద్ర రూపమున స్తుతింపఁబడుచున్న ఓ మహావీరమా! నీవు అర్వామగుచు బాణములను, ధనువును ధరించుచున్నావని మంత్రము చెప్పినది. మహావీరమునకు సాయకాది ధారణము అసంభవమను శంకకు

సమాధానముగా- ఈ విధముగ ఈ మహావీరమును స్తుతియే చేయుచున్నాఁడని ఈ బ్రాహ్మణము చెప్పినది. ఈ న్యాయముచేతనే పూర్వోక్త మంత్రద్వయార్థ సంభవ శంక కూడ పరిహరింపఁదగినది.

18. మంత్రము. గాయత్రమసి । త్రైష్టుభమసి । జాగతమసి ।

అర్థము: హే ప్రథమ ధవిత్ర! = ఓ ప్రథమ వ్యజనమా!, త్వమ్ = నీవు, గాయత్రమ్ = గాయత్రీ చ్ఛందో దేవతా రూపము, అసి = అగుచున్నావు. హే ద్వితీయ ధవిత్ర! = ఓ ద్వితీయ వ్యజనమా!, త్వమ్ = నీవు, త్రైష్టుభమ్ = త్రిష్టుప్ఛందో దేవతా రూపము, అసి = అగుచున్నావు. హే తృతీయ ధవిత్ర! = ఓ తృతీయ వ్యజనమా! త్వమ్ = నీవు, జాగతమ్ = జగతీ చ్ఛందో దేవతా రూపము, అసి = అగుచున్నావు.

తాత్పర్యము: ఓ ధవిత్రములారా! మీరు గాయత్ర్యాది ఛందో దేవతా రూపము లగుచున్నారు. ఇచట ధవిత్రాది పదములు అధ్యాహృతములు. వాయువుచే జ్వాలను పుట్టించునట్టి వినునకట్ల ధవిత్ర మనఁబడుచున్నది. వ్యజన పదమునకు కూడ వినునకట్ల అనియే అర్థము. ఈ మంత్రములలోని ఒక్కొక్క భాగమును పఠించుచు వరుసగా మూఁడు వినర కట్లలను తీసికొనవలెను.

బ్రాహ్మణము. గాయత్రమసి త్రైష్టుభమసి జాగతమసీతి ధవిత్రాణ్యాదత్తే ।
ఛన్దోభి రేవైనాన్యాదత్తే, ఇతి ॥ (ప్ర.౫, అ.౪, వి.౩౩)

అర్థము: గాయత్రమసి త్రైష్టుభమసి జాగతమసి ఇతి = గాయత్రమసీత్యాది మంత్ర త్రయముచే, ధవిత్రాణి = వినునకట్లలను మూఁడింటిని, ఆదత్తే = గ్రహించవలెను. ఏవం సతి = ఇట్లు కాఁగా, ఛన్దోభిః ఏవ = ఛందో దేవతలచేతనే, ఏనాని = ఈ వినునకట్లలను, ఆదత్తే = గ్రహించినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: స్పష్టము. గాయత్రమసీత్యాది మంత్ర సాధ్యమైన ఆదానము ఇచట విధించఁబడినది. గాయత్రాది శబ్దములచే మహావీరము యొక్క వ్యవహారము ఛందో దేవతలచే ఆదాన సిద్ధ్యర్థమని గ్రహించవలెను.

19. మంత్రము. మధు మధు మధు (౭) ।

అనక్త్వసాదీదుత్తరతః పాహి ప్రతిమా ఽసి యజతం తే అన్యజ్జాగత మప్యేకం చ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థః ప్రపాఠకే పఞ్చమోఽనువాకః ॥ ౫ ॥

అర్థము: హే ధవిత్ర త్రయ! = ఓ ధవిత్ర త్రయమా! మధు మధు మధు కురు = సమీచీనమైన జ్వాలోత్పాదన మగునట్లుగా వాయువును చేయుము.

తాత్పర్యము: ఓ ధవిత్ర త్రయమా! సమీచీనమైన జ్వాలను పుట్టించునట్టి గాలిని కలుగఁజేయుము.

చతుర్థ ప్రపాఠకము నందు పంచమానువాకము సమాప్తము.

బ్రాహ్మణము. మధు మధ్వీతి ధూనోతి । ప్రాణో వై మధు । ప్రాణమేవ యజమానే
దధాతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౪, వి.౩౪)

అర్థము: మధు మధ్వితి ధూనోతి = మధు మధు అని వినునకట్లలచే వీచవలెను. ప్రాణః = ప్రాణము, మధు వై = సమీచీన వాయురూపమే. అతః = ఈ వీచుట వలన, ప్రాణమేవ = ప్రాణమునే, అస్మిన్ = ఈ యజమానునందు, దధాతి = స్థాపించిన వాఁడగుచున్నాఁడు.

తాత్పర్యము: అధ్వర్యుఁడు మధు మధు అని వినునకట్లలచే వీచవలెను. సమీచీన వాయు రూప మగుటవలన ప్రాణమునకు మధుత్వము ఏర్పడినది. ఈ విధముగ వీచుటవలన అధ్వర్యుఁడు యజమానునందు ప్రాణమునే స్థాపించిన వాఁడగును. 'మధు మధు మధు' అను మంత్రముచే సాధ్యమైన క్రియ ఇచట విధించఁబడినది.

బ్రాహ్మణము. త్రిః పరీయన్తి । త్రివృద్ధి ప్రాణః, ఇతి ॥ (ప్ర.౫, అ.౪, వి.౩౫)

అర్థము: త్రిః = మూఁడు మారులు, పరియన్తి = ప్రతిప్రస్థాతాదులు ముగ్గురు ఋత్విజులు మహావీరమునకు ప్రదక్షిణముగ తిరుగవలెను. ప్రాణః = ప్రాణము, త్రివృత్ హి = ప్రాణాపాన వ్యానాఖ్య వృత్తి త్రయము కలది కదా!

తాత్పర్యము: పూర్వోక్తములైన వినునకట్లలలో ఒక దానిని ప్రతిప్రస్థాతకు, ఒక దానిని ఆగ్నీధ్రునకు ఇచ్చి ఒకదానిని అధ్వర్యుఁడు తీసికొని ప్రతిప్రస్థాత, ఆగ్నీధ్రుఁడు, అధ్వర్యుఁడు అను ఈ క్రమముగ ప్రతిప్రస్థాతాది ఋత్విక్త్రయము మూఁడు మారులు ప్రదక్షిణముగ వినునకట్లలతో పైకి వీచుచు మహావీరమునకు చుట్టు తిరుగవలెనని కల్పసూత్రోక్త వినియోగమును ఈ బ్రాహ్మణము విధించినది.

బ్రాహ్మణము. త్రిః పరీయన్తి । త్ర్యావృద్ధి యజ్ఞః । అథో రక్షసా మపహత్యై, ఇతి ॥ (ప్ర.౫, అ.౩, వి.౩౬)

అర్థము: త్రిః = మూఁడు మారులు, పరియన్తి = మహావీరమునకు చుట్టూ ప్రదక్షిణముగ తిరుగవలెను. యజ్ఞః = యజ్ఞము, త్ర్యావృత్ హి = నవన త్రయానుస్థానముచే ఆవృత్తి త్రయము కలది కదా! అథో = మఱియు, రక్షసామ్ = రాక్షసుల యొక్క, అపహత్యై = నాశము కొఱకు, భవతి = అగుచున్నది.

తాత్పర్యము: యజ్ఞము నవన త్రయానుస్థానముచేత ఆవృత్తి త్రయము కలది కనుక మహావీరమునకు చుట్టు మూఁడు మారులు ప్రదక్షిణము చేయవలెను. మఱియు ఈ ప్రదక్షిణ త్రయముచే రాక్షస వినాశము అగును. పైని చెప్పిన విధియే ఇచట ప్రశంసించఁబడినది.

బ్రాహ్మణము. త్రిః పునః పరీయన్తి । షట్సంపద్యన్తే । షడ్వా ఋతవః ।
ఋతుష్వేవ ప్రతితిష్ఠన్తి, ఇతి ॥ (ప్ర.౫, అ.౩, వి.౩౭)

అర్థము: పునః = మఱల, త్రిః = మూఁడు మారులు, పరియన్తి = మహావీరమునకు చుట్టు ప్రదక్షిణముగ తిరుగవలెను. షట్ సంపద్యన్తే = మొత్తము ఆఱు ప్రదక్షిణములు ఏర్పడుచున్నవి. ఋతవః = వసంతాది ఋతువులు, షట్ వై = షట్సంఖ్యాకములే. ఋతుష్వేవ = ఋతువులందే, ప్రతితిష్ఠన్తి = ప్రతిష్ఠితు లగుచున్నారు.

తాత్పర్యము: ఆగ్నీధ్ర ప్రథములుగా ఆగ్నీధ్రాదులు ముగ్గురు ఋత్విజులు విసనకఱ్ఱలతో ఊర్ధ్వమునకు వీచుచు మూఁడు మారులు ప్రదక్షిణము చేయవలెనని పూర్వము సూత్రోక్త విధముగ చెప్పఁబడినది. అధ్వర్యు ప్రథములుగా ముగ్గురు ఋత్విజులు వీచకుండ మూఁడు మారులు ప్రదక్షిణము చేయవలెనని ఇంకొక సూత్రమున చెప్పఁబడిన విధము ఇచట విధించఁబడినది. పూర్వోక్త ప్రదక్షిణావృత్తులు మూఁడు. తద్విపరీత ప్రదక్షిణావృత్తులు మూఁడు. మొత్తము ఆఱు ప్రదక్షిణావృత్తు లగుచున్నవి. వసంతాది ఋతువులు ఆఱు ప్రదక్షిణముల వలన ఆఱు ఋతువులందు ప్రతిష్ఠితు లగుదురు. ఆ యా ఋతువులందు ఆ యా కర్మల ననుష్ఠించుటకు ఆఱు ఋతువులు అనుకూలము లగునని యర్థము.

బ్రాహ్మణము. యో వై ఘర్మస్య ప్రియాం తనువ మాక్రామతి । దుశ్చర్మా వై స భవతి । ఏష హ వా అస్య ప్రియాం తనువ మాక్రామతి । యస్త్రిః పరీత్య చతుర్థం పర్యేతి । ఏతాగ్ం హ వా అస్యోగ్రదేవో రాజని రాచక్రామ । తతో వై స దుశ్చర్మాఽభవత్ । తస్మాత్త్రిః పరీత్య న చతుర్థం పరీయాత్ । ఆత్మనో గోపీథాయ, ఇతి ॥ (ప్ర.౫, అ.౩, వి.౩౮)

అర్థము: యః వై = ఏ పురుషుఁడైతే, ఘర్మస్య = మహావీరము యొక్క, ప్రియాం తనువమ్ = ప్రియమైన శరీరమును, ఆక్రామతి = ఆక్రమించుచున్నాఁడో, సః = అతఁడు, దుశ్చర్మా వై = కుష్ఠరోగియే, భవతి = అగుచున్నాఁడు. యః = ఏ పురుషుఁడు, త్రిః పరీత్య = మూఁడు మారులు ప్రదక్షిణము చేసి, చతుర్థమ్ = నాల్గవ పర్యాయము, పర్యేతి = ప్రదక్షిణము చేయుచున్నాఁడో, ఏషః హ వై = ఇతఁడే, అస్య = ఈ మహావీరము యొక్క, ప్రియాం తనువమ్ = ప్రియమైన శరీరమును, ఆక్రామతి = ఆక్రమించినవాఁ డగుచున్నాఁడు. ఉగ్రదేవః = ఉగ్రులైన (శాస్త్రార్థము నుల్లంఘించిన) ఋత్విజులకు స్వామియైన, రాజనిః = రాజని నామకుఁడైన ఒకానొక పురుషుఁడు, అస్య = ఈ మహావీరము యొక్క, ఏతాంవై = ఈ ప్రియ తనువునే, ఆచక్రామ హ = అతిక్రమించెనఁట! తతః వై = ఆ అతిక్రమణము వలననే, సః = ఆ రాజని నామకుఁడు, దుశ్చర్మా = కుష్ఠరోగి, అభవత్ = ఆయెను. తస్మాత్ = ఆ కారణమువలన, ఆత్మనః గోపీథాయ = శరీరము యొక్క రక్షణమునకై, త్రిః పరీత్య = మూఁడు మారులు ప్రదక్షిణము చేసి, చతుర్థమ్ = నాల్గవ పర్యాయము, న పరీయాత్ = ప్రదక్షిణము చేయరాదు.

తాత్పర్యము: మహావీరము యొక్క ప్రియ తనువును ఆక్రమించిన పురుషుఁడు కుష్ఠరోగి యగును. అపేక్షితమైన ప్రదక్షిణ త్రయము చేసి అపేక్షితము కాని నాల్గవ ప్రదక్షిణము కూడ చేసిన పురుషుఁడు మహావీర ప్రియ తనువు నాక్రమించినవాఁ డగును. అతఁడు కుష్ఠరోగి యగును. ఇది వార్తా మాత్రమే కాదు. రాజనియను ఒకానొక పురుషుఁడు శాస్త్రార్థము నతిక్రమించుచున్న ఋత్విజులకు స్వామి యగుచు ఒకప్పుడు మహావీరము యొక్క యీ ప్రియ శరీరము నాక్రమించెను. ఆ యపరాధము వలన అతఁడు కుష్ఠ రోగమును పొందెను. కావున స్వ దేహ రక్షణమునకై చతుర్థావృత్తిని చేయరాదు. ఇచట చతుర్థావృత్తి నిషేధించఁబడినది.

బ్రాహ్మణము. ప్రాణా వై ధవిత్రాణి, ఇతి ॥ (ప్ర.౫, అ.౪, వి.౩౯)

అర్థము: ధవిత్రాణి = విసనకఱ్ఱలు, ప్రాణాః వై = ప్రాణములే.

తాత్పర్యము: ఇచట విసన కఱ్ఱలు ప్రాణములుగా నారోపించఁబడుటచే ధవిత్ర ప్రశంస చేయఁబడినది.

బ్రాహ్మణము. అవ్యతిషఙ్గం ధూన్వన్తి । ప్రాణానా మవ్యతిషఙ్గాయ క్లప్త్యై, ఇతి ॥ (ప్ర.౫, అ.౪, వి.౪౦)

అర్థము: అవ్యతిషఙ్గమ్ = ధవిత్ర దండములకు సంశ్లేషము లేని విధముగ, ధూన్వన్తి = వీచవలెను. ఏతత్ = ఇది, ప్రాణానామ్ = ప్రాణవృత్తులకు అవ్యతిషఙ్గాయ క్లప్త్యై = సాంకర్యాభావ మేర్పడుటకై, భవతి = అగుచున్నది.

తాత్పర్యము: ధవిత్రములు ప్రాణములుగా నారోపించఁబడుట వలన ఆ ప్రాణ వృత్తులకు సాంకర్యము కలుగకుండుటకై ధవిత్ర దండములకు సంశ్లేషము లేనివిధముగ వీచవలెను. మహావీరమునకు తూర్పు దిక్కున అధ్వర్యుఁడును, దక్షిణ భాగమున ప్రతిప్రస్థాతయు, ఉత్తరమున ఆగ్నీధ్రుఁడును అభిముఖముగ కూర్చుండి ధవిత్ర దండములకు పరస్పరము సంశ్లేషము కలుగని విధముగ వీచవలెనని కల్పసూత్రము చెప్పినది. ఇచట ధవిత్ర దండముల పరస్పర సంశ్లేషాభావము విధించఁబడినది.

బ్రాహ్మణము. వినిషద్య ధూన్వన్తి । దిక్ష్వేవ ప్రతితిష్ఠన్తి, ఇతి ॥ (ప్ర.౫, అ.౪, వి.౪౧)

అర్థము: వినిషద్య = వేఱు వేఱుగా కూర్చుండి, ధూన్వన్తి = వీచవలెను. ఏవం సతి = ఇట్లు కాఁగా, దిక్ష్వేవ = దిక్కులందే, ప్రతితిష్ఠన్తి = ప్రతిష్ఠితు లగుచున్నారు.

తాత్పర్యము: అధ్వర్యాది ఋత్విజులు వేఱు వేఱు దిక్కులందు ఆ మహావీరమున కభిముఖముగ కూర్చుండి వీచవలెను. ఇట్లు చేయుటవలన దిక్కులందు ప్రతిష్ఠ సిద్ధించును. "తమభిముఖాః పర్యుపవిశన్తి" అని సూత్రమునందు చెప్పఁబడిన విషయము ఇచట విధించఁబడినది.

బ్రాహ్మణము. ఊర్ధ్వం ధూన్వన్తి । సువర్గస్య లోకస్య సమష్ట్యై, ఇతి ॥ (ప్ర.౫, అ.౪, వి.౪౨)

అర్థము: ఊర్ధ్వమ్ = పైకి, ధూన్వన్తి = వీచవలెను. ఏతత్ = ఈ ఊర్ధ్వ ధూననము సువర్గస్య లోకస్య సమష్ట్యై = స్వర్గ లోకము యొక్క ప్రాప్తి కొఱకు, భవతి = అగుచున్నది.

తాత్పర్యము: ఊర్ధ్వముఖముగ వీచవలెను. ఈ ఊర్ధ్వ ధూననము వలన యజమానునకు స్వర్గ లోక ప్రాప్తి కలుగును. ఇచట ఊర్ధ్వ ముఖముగ వాయూత్పాదనము విధించఁబడినది. స్వర్గము ఊర్ధ్వమున నుండుటవలన ఊర్ధ్వ ధూననముచే స్వర్గప్రాప్తి.

బ్రాహ్మణము. సర్వతో ధూన్వన్తి । తస్మాదయగ్ం సర్వతః పవతే, ఇతి ॥ (ప్ర.౫, అ.౪, వి.౪౩)

అర్థము: సర్వతః = సర్వ దిక్కులందు, ధూన్వన్తి = వీచవలెను, తస్మాత్ = ఆ కారణమువలన, అయమ్ = ఈ వాయువు, సర్వతః = సర్వ దిక్కులందు, పవతే = వీచుచున్నాఁడు.

తాత్పర్యము: అధ్వర్యాది ఋత్విజులు సర్వ దిక్కులందు వీచవలెను. మహావీరమునకు సర్వ దిక్కులందు వాయువు నుత్పాదింపఁజేయుట వలన లోకమునందుఁ గూడ ఈ వాయువు సర్వ దిక్కులందు వీచుచున్నది. ఇచట సర్వ దిక్కులందు ధూననము విధించఁబడినది. ధూననము = కదలించుట.

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థః ప్రపాఠకే పంచమోఽనువాకః ।

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థః ప్రపాఠకే షష్ఠోఽనువాకః ।

1. మంత్రము. దశ ప్రాచీర్దశ భాసి దక్షిణా । దశ ప్రతీచీర్దశ భాస్యుదీచీః ।

దశోర్ధ్వా భాసి సుమనస్యమానః । స నో రుచం ధేహ్యభ్యభీయమానః, ఇతి ॥

అవతారిక: పంచమానువాకము నందు మహావీర స్థాపనము చెప్పఁబడినది. ఈ షష్ఠానువాకమున ఆ మహావీరమునకు అభిమంత్రణము చెప్పఁబడుచున్నది. అందు ప్రథమమున ఒక ఋక్కు చెప్పఁబడుచున్నది.

అర్థము: (హే మహావీర! = ఓ మహావీరమా!,) ప్రాచీః దశ = ప్రాగ్దిక్కునందలి దశ సంఖ్యాకములైన జ్వాలలవలె, భాసి = దీపించుచున్నావు. దక్షిణా దశ = దక్షిణ దిక్కునందలి దశ సంఖ్యాక జ్వాలలవలె, భాసి = దీపించుచున్నావు. ప్రతీచీః దశ = పశ్చిమ దిక్కునందలి దశ సంఖ్యాక జ్వాలలవలె, భాసి. ఉదీచీః దశ = ఉత్తర దిక్కునందలి దశ సంఖ్యాక జ్వాలలవలె, భాసి. ఊర్ధ్వా దశ = ఊర్ధ్వ దిక్కునందలి దశ సంఖ్యాక జ్వాలలవలె, భాసి. సుమనస్యమానః = ఆ సర్వ జ్వాలలచే సౌమనస్యమును పొందిన, సః = అటువంటి నీవు, అభ్యభీయమానః = ఎవ్వనిచేతను హింసించఁబడని దానవగుచు, నః = మాకొఱకు, రుచమ్ = తేజస్సును, ధేహి = ధరింపఁజేయుము.

తాత్పర్యము: ఓ మహావీరమా! ప్రాగ్దక్షిణాది దిక్కులందు దశ సంఖ్యాకములైన జ్వాలలు ఉన్నవిధముగ దీపించుచున్నావు. ఆ సర్వ జ్వాలలచే సౌమనస్యమును పొందిన నీవు ఎవ్వని చేతను హింసింపఁబడని దానవగుచు మాయందు తేజస్సును స్థాపించుము. అధ్వర్యుఁడు ఈ షష్ఠానువాకము నందలి ఋక్కుచేతను, యజుస్సుల చేతను మహావీరము నభిమంత్రించవలెను. ఇది ఋక్కు.

2. మంత్రము. అగ్నిష్ట్వా వసుభిః పురస్తాద్రోచయతు గాయత్రేణ ఛన్దసా ।

స మా రుచితో రోచయ, ఇతి ॥

అర్థము: (హే మహావీర! = ఓ మహావీరమా!,) త్వా = నిన్ను, పురస్తాత్ = తూర్పు దిక్కునందు, వసుభిః = వసు దేవతలచే, గాయత్రేణ ఛన్దసా = గాయత్రీ ఛందో దేవతతోఁ గూడ, అగ్నిః = అగ్ని దేవుఁడు, రోచయతు = దీపింపఁజేయుఁగాక. రుచితః = పూర్వ దిక్కునందు దీపింపఁజేయఁబడిన, సః = ఆ నీవు, మా = నన్ను, రోచయ = ప్రకాశింపఁజేయుము.

తాత్పర్యము: ఓ మహావీరమా! నిన్ను తూర్పు దిక్కునందు వసు దేవతలచే గాయత్రీ ఛందో దేవతతోఁ గూడ అగ్ని దేవుఁడు దీపింపఁజేయుఁగాక. తూర్పు దిక్కునందు దీపింపఁజేయఁబడిన నీవు నన్ను ప్రకాశింపఁ జేయుము. దిగ్దేవతాచే దేవతా విశేష ప్రతిపాదకములైన అయిదు యజుస్సులలో ఇది ప్రథమ యజుస్సు. ఈ యజుస్సుచే మహావీరము నభిమంత్రించవలెను.

బ్రాహ్మణము. అగ్నిష్ట్వా వసుభిః పురస్తాద్రోచయతు గాయత్రేణ ఛన్ద

సేత్యాహ । అగ్నిర్వైనం వసుభిః పురస్తాద్రోచయతి గాయత్రేణ ఛన్దసా, ఇతి ॥
(ప్ర.4, అ.6, వి.1)

అర్థము: అగ్నిష్ట్వా వసుభిః పురస్తాద్రోచయతు ఛన్దసా ఇతి ఆహ = 'ఓ మహావీరమా! నిన్ను తూర్పున వసుదేవతలచేత గాయత్రీ ఛందో దేవతతోఁ గూడ అగ్ని దీపింపఁజేయుఁగాక అని మంత్రము చెప్పినది. అగ్నిరేవ = అగ్ని దేవుఁడే ఏనమ్ = ఈ మహావీరమును, వసుభిః = వసుదేవతలచే, పురస్తాత్ = తూర్పు దిక్కునందు, గాయత్రేణ ఛన్దసా = గాయత్రీ ఛందో దేవతతోఁ గూడ, రోచయతి = దీపింపఁజేయుచున్నాఁడు (దీపింపఁజేయుఁగాక.)

తాత్పర్యము: స్పష్టము. పై యజుస్సునందు అగ్నికి చెప్పఁబడిన దీపకత్వము ముఖ్యమే కాని, ఉపచరితము కాదను విషయమును ఏవకారముచే తెలియఁజేయఁబడుచున్నదని ఈ బ్రాహ్మణము చెప్పినది.

బ్రాహ్మణము. స మా రుచితో రోచయేత్యాహ । ఆశిష మేవైతా మాశాస్తే, ఇతి ॥ (ప్ర.4, అ.6, వి.2)

అర్థము: స మా రుచితో రోచయ ఇతి ఆహ = 'ఓ మహావీరమా తూర్పు దిక్కున దీపింపఁజేయఁ బడిన నీవు నన్ను ప్రకాశింపఁజేయుము' అని మంత్రము చెప్పినది. ఏతామ్ = దీనిని, ఆశిషమేవ = ఆశీస్సునుగానే, ఆశాస్తే = యజమానుఁడు కోరుచున్నాఁడు.

తాత్పర్యము: స్పష్టము. 'రోచయ' అను లోట్ ప్రత్యయము విధ్యర్థకము కాదు. ఆశీరర్థకమని ఈ బ్రాహ్మణము తెలియఁ జేయుచున్నది.

3. మంత్రము. ఇన్ద్రస్ట్వా రుద్రైర్దక్షిణతో రోచయతు త్రైష్టుభేన ఛన్దసా । స

మా రుచితో రోచయ । వరుణస్ట్వాదిత్యైః పశ్చాద్రోచయతు జాగ

తేన ఛన్దసా । స మా రుచితో రోచయ (ం) । ద్యుతానస్ట్వా మారుతో

మరుద్భి రుత్తరతో రోచయత్వానుష్టుభేన ఛన్దసా । స మా రుచితో రోచయ ।

బృహస్పతిస్ట్వా విశ్వేదేవై రుపరిష్టా ద్రోచయతు పాఙ్క్తేన ఛన్దసా ।

స మా రుచితో రోచయ, ఇతి ॥

అర్థము: 'హే మహావీర!, త్వా, దక్షిణతః = దక్షిణ దిక్కునందు, రుద్రైః = రుద్ర దేవతలచే, త్రైష్టుభేన ఛన్దసా = త్రిష్టుప్ ఛందో దేవతతోఁ గూడ, ఇన్ద్ర = ఇంద్ర దేవుఁడు, రోచయతు దీపింపఁజేయుఁగాక. రుచితః సః =

దక్షిణ దిక్కునందు దీపితమైన ఆ నీవు, మా = నన్ను, రోచయ = ప్రకాశింపఁ జేయుము. 2. మహావీర! త్వా, పశ్చాత్ = పశ్చిమ దిక్కునందు, ఆదిత్యైః = ఆదిత్య దేవతలచే, జాగతేన ఛన్దసా = జగతీ ఛందో దేవతతోఁ గూడ, వరుణః = వరుణ దేవుఁడు, రోచయతు. రుచితః సః, పశ్చిమ దిక్కునందు దీపితమైన ఆ నీవు, మా, రోచయ. 3. హే మహావీర!, త్వా, ఉత్తరతః = ఉత్తర దిక్కునందు, మరుద్భిః = మరుద్దేవతలచే (మరుద్గణములచే), అనుష్టుభేన ఛన్దసా = అనుష్టుప్ఛందస్సుతోఁ గూడ, ద్యుతానః మారుతః = ద్యుతాన నామక వాయువు, రోచయతు. రుచితః సః = ఉత్తర దిక్కునందు దీపితమైన ఆ నీవు, మా, రోచయ. 4. హే మహావీర!, త్వా, ఉపరిష్టాత్ = ఊర్ధ్వ దిక్కునందు, విశ్వైః దేవైః = విశ్వేదేవ దేవతలచే, పాఙ్క్తేన ఛన్దసా = పంక్తి ఛందో దేవతతోఁ గూడ, బృహస్పతిః = బృహస్పతి, రోచయతు. రుచితః సః = ఊర్ధ్వ దిక్కునందు దీపితమైన ఆ నీవు, మా, రోచయ.

తాత్పర్యము: ఓ మహావీరమా! నిన్ను దక్షిణ పశ్చిమోత్తరోర్ధ్వ దిక్కులందు రుద్రాదిత్య మరుద్విశ్వేదేవ దేవతలచే త్రిష్టు జ్జగత్యనుష్టుప్పంక్తి ఛందస్సులతోఁ గూడ వరునగా ఇంద్ర వరుణ ద్యుతానవాయు బృహస్పతి దేవతలు దీపింపఁజేయుదురు గాక. దక్షిణాది దిక్కులందు దీపితమైన నీవు నన్ను ప్రకాశింపఁజేయుము. పూర్వోక్తమైన అగ్ని విషయ యజుస్సువలె ఇచట ఇంద్రాది విషయములైన నాలుగు యజుస్సులు కలవు. ఈ యజుస్సులచే, మహావీరము అభిమంత్రించవలెను.

బ్రాహ్మణము. ఇన్ద్రస్త్వా రుద్రై ర్దక్షిణతో రోచయతు త్రైష్టుభేన ఛన్దసేత్యాహ। ఇన్ద్ర ఏవైనగ్ం రుద్రై ర్దక్షిణతో రోచయతి త్రైష్టుభేన ఛన్దసా। స మా రుచితో రోచయేత్యాహ। ఆశిష మేవైతా మాశాస్తే। వరుణస్త్వాదిత్యైః పశ్చాద్రోచయతు జాగతేన ఛన్దసేత్యాహ। వరుణ ఏవైన మాదిత్యైః పశ్చాద్రోచయతి జాగతేన ఛన్దసా। స మా రుచితో రోచయేత్యాహ। ఆశిష మేవైతా మాశాస్తే। ద్యుతానస్త్వా మారుతో మరుద్భి రుత్తరతో రోచయత్వానుష్టుభేన ఛన్దసేత్యాహ। ద్యుతాన ఏవైనం మారుతో మరుద్భి రుత్తరతో రోచయత్వానుష్టుభేన ఛన్దసా। స మా రుచితో రోచయేత్యాహ। ఆశిష మేవైతా మాశాస్తే। బృహస్పతిస్త్వా విశ్వైర్దేవై రుపరిష్టా ద్రోచయతు పాఙ్క్తేన ఛన్దసేత్యాహ। బృహస్పతి రేవైనం విశ్వైర్దేవై

రుపరిష్టా ద్రోచయతి పాఙ్క్తేన ఛన్దసా। స మా రుచితో రోచయేత్యా

హ। ఆశిష మేవైతా మాశాస్తే, ఇతి ॥ (ప్ర.౫, అ.౫, వి.౩)

వివరణము: పైని చెప్పఁబడిన నాలుగు యజుస్సులందు 'ఇన్ద్ర ఏవ', 'వరుణ ఏవ' 'ద్యుతాన ఏవ', 'బృహస్పతిరేవ' అను ప్రదేశములఁ గల ఏవ శబ్దములు ఇంద్ర వరుణ ద్యుతాన బృహస్పతులకుఁ గల దీపకత్వము ముఖ్యమే కాని, ఔపచారికము కాదని తెలియఁజేయుచున్నవనియు, ఆ విధముగనే నాలుగు యజుస్సులందలి 'రోచయతు' అను లోట్ ప్రత్యయము ఆశీరర్థకమే కాని, విధ్యర్థకము కాదనియు ఈ బ్రాహ్మణము వ్యాఖ్యానించినది. అర్థ తాత్పర్యములను 'అగ్నిష్ట్వా వసుభి' (వి.౧) అను బ్రాహ్మణ వ్యాఖ్యానమునందువలె చూచుకొనవలెను. ఇందలి యజుస్సులన్నియు వ్యాఖ్యాతములే.

4. మంత్రము. రోచితస్త్వం దేవ ఘర్మ దేవేష్వసీ। రోచిష్ఠీయాహం మనుష్యేషు, ఇతి ॥

అర్థము: హే దేవ! ఘర్మ! = ప్రకాశించుచున్న ఓ మహావీరమా!, త్వమ్ = నీవు, దేవేషు = దేవతలందు, రోచితః = ప్రకాశితము, అసి = అగుచున్నావు. (అతః = ఇందువలన), అహమ్ = నేను, త్వత్ప్రసాదాత్ = నీ యనుగ్రహము వలన, మనుష్యేషు = మనుష్యులందు, రోచిష్ఠీయ = ప్రకాశింతును గాక.

తాత్పర్యము: ప్రకాశించుచున్న ఓ మహావీరమా! నీవు దేవతలలో ప్రకాశిత మగుచున్నావు. కనుక నీ యనుగ్రహము వలన నేను మనుష్యులలో ప్రకాశితుఁడ నగుదును గాక. అభిమంత్రణమునకై ఇది మఱియొక యజుస్సు.

బ్రాహ్మణము. రోచితస్త్వం దేవ ఘర్మ దేవేష్వసీత్యాహ। రోచితో హ్యేష ॥

దేవేషు। రోచిష్ఠీయాహం మనుష్యేష్విత్యాహ। రోచత ఏవైష

మనుష్యేషు, ఇతి ॥ (ప్ర.౫, అ.౫, వి.౪)

వివరణము: అర్థ తాత్పర్యములు స్పష్టము. "రోచితస్త్వమ్" ఇత్యాది మంత్రము నందలి రెండు భాగముల అర్థములు ప్రసిద్ధము లనియు, అవశ్యము జరుగునవి యనియు ఈ బ్రాహ్మణము హి శబ్దముచేత, ఏవ కారముచేతను తెలియఁజేయుచున్నది.

5. మంత్రము. సమ్రాడ్ఘర్మ రుచితస్త్వం దేవేష్వాయుష్మాగ్ం స్తేజస్వీ బ్రహ్మవ

ర్చస్యహ। రుచితోఽహం మనుష్యేష్వాయుష్మాగ్ం స్తేజస్వీ బ్రహ్మవర్చ

సీ భూయాసమ్, ఇతి ॥

అర్థము: హే ఘర్మ! = ఓ మహావీరమా!, త్వమ్ = నీవు, దేవేషు = దేవతలందు, సమ్రాట్ = సామ్రాజ్య యుక్తము, రుచితః = ప్రకాశితము, ఆయుష్మాన్ = దీర్ఘాయుష్మంతము, తేజస్వీ = మహా కాంతి యుక్తము, బ్రహ్మవర్చసీ = శ్రుతాధ్యయన సంపన్నమును, అపి = అగుచున్నావు. (త్వత్ప్రసాదాత్ = నీ యనుగ్రహము వలన), అహమ్ = నేను, మనుష్యేషు = మనుష్యులందు, రుచితః = ప్రకాశితుఁడను, ఆయుష్మాన్ = దీర్ఘాయుష్మంతుఁడను, తేజస్వీ = మహా కాంతి యుక్తుఁడను, బ్రహ్మవర్చసీ = శ్రుతాధ్యయన సంపన్నుఁడను, భూయాసమ్ = అగుదును గాక.

తాత్పర్యము: ఓ మహావీరమా! నీవు దేవతలలో సామ్రాజ్య యుక్తత్వాది బహుగుణ యుక్త మగుచున్నావు. నేను గూడ నీ యనుగ్రహము వలన రుచితత్వాది బహు గుణ యుక్తుఁడ నగుదును గాక. ఇది అభిమంత్రణార్థమైన మఱియొక యజుస్సు.

బ్రాహ్మణము. సమ్రాడ్ ఘర్మ రుచితస్త్వం దేవేష్వాయుష్మాగ్ం స్తేజస్వీ
బ్రహ్మవర్చస్యసీత్యాహ । రుచితో హ్యేష దేవేష్వాయుష్మాగ్ం స్తేజ
స్వీ బ్రహ్మవర్చసీ । రుచితోఽహం మనుష్యేష్వాయుష్మాగ్ం స్తేజస్వీ
బ్రహ్మవర్చసీ భూయాస మిత్యాహ । రుచిత ఏవైష మనుష్యేష్వాయు
ష్మాగ్ం స్తేజస్వీ బ్రహ్మవర్చసీ భవతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౫, వి.౫)

వివరణము: అర్థ తాత్పర్యములు స్పష్టము"సమ్రాడ్ ఘర్మ రుచితస్త్వమ్" అను మంత్రమునందలి రెండు భాగముల అర్థములు ప్రసిద్ధము లనియు, అవశ్యము జరుగునవి యనియు ఈ బ్రాహ్మణము 'హి' శబ్దముచేత, ఏవ కారము చేతను తెలియఁజేయుచున్నది.

6. మంత్రము. రుగ్గసి । రుచం మయి ధేహి (౨) । మయి రుక్, ఇతి ॥

అర్థము: (హే మహావీర! = ఓ మహావీరమా! త్వమేవ = నీవే), రుక్ అసి = దీప్తి రూప మగుచున్నావు. (అతః = ఇందువలన), మయి = నాయందు, రుచమ్ = దీప్తిని, ధేహి = సంపాదించుము. (త్వదనుగ్రహాత్ = నీ యనుగ్రహము వలన), మయి = నాయందు, రుక్ = దీప్తి, మయి = నాయందు, తిష్ఠతు = ఉండుఁగాక.

తాత్పర్యము: ఓ మహావీరమా! నీవే దీప్తి రూప మగుచున్నావు. కావున నాయందు దీప్తిని కలుగఁజేయుము. నీ యనుగ్రహము వలన నా యందు దీప్తి ఉండుఁగాక. ఇది మఱియొక యజుస్సు.

బ్రాహ్మణము. రుగ్గసి రుచం మయి ధేహి మయి రుగిత్యాహ । ఆశిష మేవైతా
మాశాస్తే, ఇతి ॥ (ప్ర.౫, అ.౫, వి.౬)

వివరణము: రుక్, అసి. మయి, రుచమ్, ధేహి. మయి, రుక్, తిష్ఠతు. (అర్థ తాత్పర్యములు స్పష్టము ఏతామ్ = దీనిని, ఆశిషమేవ = ఆశీస్సునుగానే, ఆశాస్తే = యజమానుఁడు కోరుచున్నాడు. 'ధేహి' అను లోట్ప్రత్యయము ఆశీరర్థకమవి యీ బ్రాహ్మణము తెలియఁ జేయుచున్నది.

7. మంత్రము. దశ పురస్తా ద్రోచసే । దశ దక్షిణా । దశ ప్రత్యఙ్ । దశోదఙ్ । దశోర్ధ్వా
భాసి సుమనస్యమానః । స నః సమ్రాడిష మూర్జం ధేహి । వాజీ వాజినే పవస్వ ।
రోచితో ఘర్మో రుచీయ (౨), ఇతి ॥ రోచయ ధేహి నవ చ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థః ప్రపాఠకే షష్ఠోఽనువాకః ॥ ౬ ॥

అర్థము: హే మహావీర! = ఓ మహావీరమా!, పురస్తాత్ = తూర్పు దిక్కునందు, దశ = దశ సంఖ్యాక దీప్తులవలె, రోచసే = దీపించుచున్నావు. దక్షిణా = దక్షిణ దిక్కునందు, దశ = దశ సంఖ్యాక దీప్తులవలె, రోచసే. ప్రత్యఙ్ = పశ్చిమ దిక్కునందు, దశ, రోచసే. ఉదఙ్ = ఉత్తర దిక్కునందు, దశ, రోచసే. ఊర్ధ్వః = ఊర్ధ్వ దిక్కునందు, దశ, భాసి = ప్రకాశించుచున్నావు. సుమనస్యమానః = సౌమనస్యమును పొందినట్టియు, సమ్రాట్ = సామ్రాజ్య యుక్తమునగు, సః = ఆ నీవు, నః = మాకు, ఇషమ్ = అన్నమును, ఊర్జమ్ = రసమును ధేహి = సంపాదించుము. వాజీ = సమృద్ధాన్నము గల నీవు, వాజినే = సమృద్ధాన్నము గల నాకొఱకు, పవస్వ = సర్వ భోగ్యమును శోధించుము. (ఏవమ్ = ఈ ప్రకారముగ,) ఘర్మః = మహావీరము, రోచితః = మాచే ప్రకాశింపఁజేయఁబడినది. (అతః = ఇందువలన, త్వత్ప్రసాదాత్ = నీయనుగ్రహము వలన, అహమపి = నేను గూడ), రుచీయ = ప్రకాశవంతుఁడ నగుదును గాక.

తాత్పర్యము: అనువాకారంభమునందు చెప్పఁబడిన అర్థము ఇచట ముగించఁబడుచున్నది. ఓ మహావీరమా! ప్రాచ్యాది దిక్కులందు పదేపి దీప్తులు ఉన్నవిధముగ నీవు ప్రాచ్యాది దిక్కులందు దీపించుచున్నావు. కావున నీవు సౌమనస్యమును పొందినవానవు. సామ్రాజ్య యుక్తమువు కూడ. అటువంటి నీవు మాకు అన్నమును, రసమును సంపాదించుము. సమృద్ధాన్నము గల నీవు సమృద్ధాన్నము గల నా కొఱకు సర్వ భోగ్యమును శోధించుము. ఈ ప్రకారముగ మహావీరము మాచే ప్రకాశితమైనది. కావున నీ యనుగ్రహము వలన నేను గూడ ప్రకాశవంతుఁడ నగుదును గాక. ఇది మఱియొక యజుస్సు.

చతుర్థ ప్రపాఠకము నందు షష్ఠానువాకము సమాప్తము.

బ్రాహ్మణము. తం యదేతై ర్యజుర్భి రరోచయిత్వా । రుచితో ఘర్మ ఇతి ప్రబ్రూ
యాత్ । అరోచకోఽధ్వర్యుః స్యాత్ । అరోచకో యజమానః । అథ యదే

న మేతై ర్యజుర్భీ రోచయిత్వా । రుచితో ఘర్మ ఇతి ప్రాహ । రోచకోఽ

ధ్వర్యు ర్భవతి । రోచకో యజమానః, ఇతి ॥ (ప్ర.౫, అ.౫, వి.౭)

అర్థము: ఏతైః యజుర్భిః = ఈ యనువాకమునం దామ్నాతములైన యజుస్సులచే (మంత్రములచే), తమ్ = ఆ మహావీరమును, అరోచయిత్వా = ప్రకాశితముగ చేయక, (ప్రథమతః ఏవ = ప్రథమముగానే), "రుచితో ఘర్మః" ఇతి = మహావీరము మాచే ప్రకాశితమైనదని, ప్రబ్రూయాత్ యత్ = అధ్వర్యుడు పలుకుచో, అధ్వర్యుః = అధ్వర్యుడు, అరోచుకః = దీప్తిరహితుడు స్యాత్ = అగును. యజమానః = యజమానుడు, అరోచుకః, స్యాత్. అథ = అందువలన, ఏతైః యజుర్భిః = ఈ పూర్వోక్తములైన యజుస్సులచే, రోచయిత్వా = దీపింపఁజేసి, 'రుచితః ఘర్మః' ఇతి = మహావీరము మాచే ప్రకాశితమని, ప్రాహ యత్ = పలికినచో, అధ్వర్యుః = అధ్వర్యుడు, రోచుకః = దీప్తిమంతుడు, భవతి = అగుచున్నాడు (ను). యజమానః, రోచుకః, భవతి.

తాత్పర్యము: 'రుచితో ఘర్మః' అను వాక్యము ఏడవ మంత్రములోని అంతిమ భాగము. ఈ అనువాకమునందు ఆమ్నాతములైన యజుస్సులచే మహావీరమును దీపింపఁజేయక, ప్రథమమునే 'రుచితో ఘర్మః' అని అధ్వర్యుడు పలుకుచో అధ్వర్యు యజమానులు దీప్తి రహితులగుదురు. యజుస్ప్రాశానంతర మైనచో ఈ దోషము కలుగదు. కనుక ప్రథమమున యజుస్సులచే మహావీరమును ప్రకాశితముగఁ జేసి అనంతరము అధ్వర్యుడు 'రుచితో ఘర్మః' అని పలుకవలెను. అప్పుడు అధ్వర్యు యజమానులు దీప్తిమంతు లగుదురు.

బ్రాహ్మణమువందు షష్ఠానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థః ప్రపాఠకే సప్తమోఽనువాకః ।

1. మంత్రము. అపశ్యం గోపా మనిపద్యమానమ్ । ఆ చ పరా చ పథిభి

శ్చరన్తమ్ । స సధ్రీచీః స విషూచీ ర్వసానః । ఆవరీవర్తి భువనేష్వన్తఃు, ఇతి ॥

అవతారిక: షష్ఠానువాకమునందు మహావీరాభిమంత్రణము చెప్పఁబడినది. ఇక సప్తమానువాకమునందు మహావీరావేక్షణము చెప్పఁబడుచున్నది. ఋత్విజాలందఱు, యజమానుఁడును మహావీరము కనఁబడునట్లుగా ఉండి 'అపశ్యం గోపామ్' అను ఈ ఋక్కును పఠించుచు మహావీరమును చూడవలెను.

అర్థము: (అహమ్ = నేను), గోపామ్ = రక్షకమును, అనివద్యమానమ్ = వినాశ రహితమును, పథిభిః = నానా మార్గములచే, ఆచరన్తం చ = అభిముఖముగ వచ్చుచున్నదియు, పరాచరన్తం చ = పరాఙ్ముఖముగ వెళ్లుచున్నదియునగు మహావీరమును, అపశ్యమ్ = చూచితిని. సః = ఆదిత్య రూపమైన ఆ మహావీరము, సధ్రీచీః అపి = సహావస్థితులైనను, విషూచీః అపి = నానా దేశములందు విడివడి వెళ్ళుచున్నవారైనను సర్వ ప్రజలను, వసానః = తన రశ్ములచే ఆచ్ఛాదించుచున్నదివలె, (వర్తతే = ఉంటున్నది). సః = ఆదిత్య రూపమైన ఆ మహావీరము, భువనేషు అన్తఃు = సర్వ లోకములందు మధ్యమున, ఆవరీవర్తి = మాటి మాటికి ఆవృత్త మగుచున్నది.

తాత్పర్యము: నేను ఆదిత్య రూపమైన మహావీరమును చూచితిని. ఆ మహావీరము కర్మ నిష్పాదక మగుటచే రక్షకము. లేదా- ఆదిత్య రూపమున పతన రహితము. ఆదిత్య రూపమగుచు ఆ విధముగ నానా మార్గములచే ప్రాతఃకాలమున అభిముఖముగ వచ్చుచున్నది. సాయంకాలమున పరాఙ్ముఖముగ వెళ్లుచున్నది. ఆ మహావీరము ఆదిత్య రూప మగుచు సహావస్థితు లైనను, నానా దేశములందు వేఱుపడి పోవుచున్నవా రైనను సర్వ ప్రజలను తన కిరణములచే నాచ్ఛాదించుచున్నవలె ఉంటున్నది. లేదా- ఒకచోట ఉన్నవియు, అచ్చటచ్చట ఉన్నవియునగు కిరణములను తనయం దాచ్ఛాదించుచు ఉంటున్నది. మరియు ఆ మహావీరము సర్వ లోకముల మధ్యమున మాటి మాటికి ఆవృత్త మగుచున్నది. ఈ మంత్రము బ్రాహ్మణముచే తరువాత వ్యాఖ్యానించఁబడును. అందు ప్రథమమున ఈ బ్రాహ్మణము ప్రవర్గ్యమునకు కాలమును విధించుచువ్నది.

బ్రాహ్మణము. శిరో వా ఏతద్యజ్ఞస్య । యత్ప్రవర్గ్యః । గ్రీవా ఉపసదః । పుర

స్తా దుపసదాం ప్రవర్గ్యం ప్రవృణక్తి । గ్రీవాస్వేవ శిరః ప్రతిదధాతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౬, వి.౧)

అర్థము: ప్రవర్గ్యః యత్ = ప్రవర్గ్య మేది కలదో, ఏతత్ = ఈ ప్రవర్గ్యము, యజ్ఞస్య = యజ్ఞమునకు, శిరః వై = శిరస్సే. ఉపసదః = ఉపసత్తులు, గ్రీవా = మెడ. ఉపసదామ్ = ఉపసత్తులకు, పురస్తాత్ = పూర్వము, ప్రవర్గ్యమ్ = ప్రవర్గ్య కర్మను, ప్రవృణక్తి = అనుష్ఠించవలెను. (తథా సతి = అట్లు కాఁగా), గ్రీవాస్వేవ (గ్రీవాయామేవ) = మెడయందే, శిరః = శిరస్సును, ప్రతిదధాతి = ప్రతిష్ఠింపఁజేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: ప్రవర్గ్యము యజ్ఞమునకు శిరస్సు అగుటవలనను, ఉపసత్తులు మెడ యగుటవలనను ఆ రెండింటి యొక్క సామీప్యమునకై ఉపసత్తులకు ముందే ప్రవర్గ్య కర్మ ననుష్ఠించవలెను. అప్పుడు మెడయందే యజ్ఞము యొక్క శిరో రూపమైన ప్రవర్గ్యమును స్థాపించినవాఁ డగును. ఉపసత్తులు = హోమ విశేషములు. ఇచట ప్రవర్గ్య కర్మానుష్ఠానమునకు కాలము విధించఁబడినది. తప్తమైన ఘృతమునందు పయస్సును ఉంచుట ప్రవృంజన మనఁబడును. ఆ ప్రవృంజనము కల కర్మ విశేషము ప్రవర్గ్యము. (ప్రథమ సంపుటములోని 91-93 పుటలలో ఉపసత్తులు వివరించఁబడినవి.)

బ్రాహ్మణము. త్రిః ప్రవృణక్తి। త్రయ ఇమే లోకాః। ఏభ్య ఏవ లోకేభ్యో యజ్ఞస్య శిరోఽవరున్ధే, ఇతి ॥ (ప్ర.౫, అ.౬, వి.౨)

అర్థము: త్రిః = మూఁడు మారులు (దినములందు), ప్రవృణక్తి = ప్రవర్గ్యము ననుష్ఠించవలెను. ఇమే లోకాః = ఈ భూరాది లోకములు, త్రయః = త్రి సంఖ్యాకములు. ఏభ్యః లోకేభ్యః ఏవ = ఈ మూఁడు లోకముల కొఱకే, యజ్ఞస్య శిరః = యజ్ఞము యొక్క శిరో రూపమైన ప్రవర్గ్యమును, అవరున్ధే = పొందిన వాఁడగుచున్నాఁడు (స్థాపించినవాఁ డగుచున్నాఁడు).

తాత్పర్యము: ఉపసత్తులు దినత్రయమందు అనుష్ఠేయము లగుటవలన తత్సమీప వర్తియైన ప్రవర్గ్యము ననుష్ఠించవలెను. ఈ భూరాది లోకములు మూఁడు. దినత్రయమందు ప్రవర్గ్యము ననుష్ఠించుట వలన త్రిత్వ సంఖ్యా సామ్యము ననుసరించి ముల్లోకముల కొఱకే యజ్ఞ శిరో రూపమైన ప్రవర్గ్యమును ఉపసత్తు లనెడి యజ్ఞము యొక్క మెడయందు స్థాపించిన వాఁడగును. ఇచట ప్రవర్గ్యమునకు ఆవృత్తి విధించఁబడినది.

బ్రాహ్మణము. షట్సంపద్యన్తే। షడ్వా ఋతవః। ఋతుభ్య ఏవ యజ్ఞస్య శిరోఽవరున్ధే, ఇతి ॥ (ప్ర.౫, అ.౬, వి.౩)

అర్థము: షట్ సంపద్యన్తే = ప్రవర్గ్యము దినత్రయమునందు ఒక్కొక్క దినమున (సాయం ప్రాతః) కాలభేదముచే ద్విరనుష్ఠానముచే ఆఱు అనుష్ఠానములు సంపన్నము లగుచున్నవి. ఋతవః = వసంతాది ఋతువులు, షట్ వై = షట్సంఖ్యాకములే. ఋతుభ్యః ఏవ = ఋతువులకొఱకే, యజ్ఞస్య శిరః = యజ్ఞ శిరో రూప ప్రవర్గ్యమును, అవరున్ధే = పొందిన (స్థాపించి) వాఁడగుచున్నాఁడు.

తాత్పర్యము: ప్రవర్గ్యమును దినత్రయమందు ఒక్కొక్క దినమున సాయంకాలమునను, ప్రాతఃకాలము నందును అనుష్ఠించుటచే షట్ సంఖ్య సంపన్న మగుచున్నది. వసంతాది ఋతువులు ఆఱు. కనుక సంఖ్యా సామ్యముచే ఋతువుల కొఱకే యజమానుఁడు యజ్ఞ శిరో రూప ప్రవర్గ్యమును స్థాపించినవాఁ డగుచున్నాఁడు. ఇచట సాయం ప్రాతశ్చేతి కాలద్వయానుష్ఠానము ప్రశంసించఁబడినది.

బ్రాహ్మణము. ద్వాదశకృత్వ ప్రవృణక్తి। ద్వాదశ మాసాః సంవత్సరః। సంవత్సరాదేవ యజ్ఞస్య శిరోఽవరున్ధే, ఇతి ॥ (ప్ర.౫, అ.౬, వి.౪)

అర్థము: ద్వాదశకృత్వ = పండ్రెండు మారులు, సంపద్యన్తే = ప్రవర్గ్య కర్మానుష్ఠానములు, సంపద్యన్తే = సంపన్నము లగుచున్నవి. ద్వాదశ మాసాః = పండ్రెండు మాసములు, సంవత్సరః భవతి = సంవత్సర మగుచున్నది. సంవత్సరాదేవ = సంవత్సరము వలననే, యజ్ఞస్య శిరః = యజ్ఞము యొక్క శిరో రూపమైన ప్రవర్గ్యమును, అవరున్ధే = పొందినవాఁడ గుచున్నాఁడు.

తాత్పర్యము: ప్రవర్గ్యమును ఆఱు దినములందు సాయం ప్రాతః కాలములందు అనుష్ఠించవలెనని ఒక పక్షము కలదు. ఆ పక్షమున ఆఱు దినములందు కాల ద్వయానుష్ఠానముచే ద్వాదశత్వము ఏర్పడుచున్నది. పండ్రెండు మాసములు సంవత్సర మగును. కనుక యజమానుఁడు సంవత్సరము వలననే యజ్ఞ శిరో రూప ప్రవర్గ్యమును పొందిన (స్థాపించిన) వాఁడగును. ఇచట దినషట్క పక్షము విధించఁబడినది.

బ్రాహ్మణము. చతుర్విగ్ంశతిః సంపద్యన్తే। చతుర్విగ్ంశతి రర్ధమాసాః। అర్ధమాసేభ్య ఏవ యజ్ఞస్య శిరోఽవరున్ధే, ఇతి ॥ (ప్ర.౫, అ.౬, వి.౫)

అర్థము: చతుర్వింశతిః = ఇరువది నాలుగు ప్రవర్గ్యానుష్ఠానములు, సంపద్యన్తే = సంపన్నము లగుచున్నవి. చతుర్వింశతిః అర్ధమాసాః = ఇరువది నాలుగు అర్ధమాసములు, సంవత్సరః = సంవత్సరము. అర్ధమాసేభ్యః ఏవ = అర్ధమాసముల కొఱకే, యజ్ఞస్య, శిరః, అవరున్ధే.

తాత్పర్యము: పండ్రెండు దినములందు కాల ద్వయానుష్ఠానముచేత చతుర్వింశతి సంపత్తి కలుగుచున్నది. అగ్నిష్టోమమునందు మూఁడు దినములందే ఉపసత్తులు అనుష్ఠించఁబడును. ప్రవర్గ్యము నావృత్తి చేయుటవలన ప్రవర్గ్య కర్మానుష్ఠాన సంఖ్య ఆఱు అగుచున్నది. అగ్నిచయనము నందు ఉపసత్తులు ఆఱు దినములందు అనుష్ఠించఁబడుటచే ప్రవర్గ్యము నావృత్తి చేయుటచే ప్రవర్గ్య సంఖ్య ద్వాదశ మగును. అహీన సత్ర (యాగ) మునందు పండ్రెండు దినములందు ఉపసత్తు లనుష్ఠించఁబడుటచే ప్రవర్గ్యమున కావృత్తిచే చతుర్వింశతి సంఖ్య ఏర్పడుచున్నది. ఈ విషయము సూత్రకారునిచే "త్ర్యుపసత్కే షట్కృత్వ షడుపసత్కే ద్వాదశకృత్వో ద్వాదశోపత్కే చతుర్వింశతి కృత్వ:" అని సంగ్రహముగ చెప్పఁబడినది. అగ్నిష్టోమము త్ర్యుపసత్కము (మూఁడు ఉపసత్తులు కలది). 'షట్కృత్వ' అనఁగా అగ్నిష్టోమమునందు ప్రవర్గ్యము నాఱు మారులను స్థించవలెను. అగ్నిచయనము షడుపసత్కము. అందు ప్రవర్గ్యమును ద్వాదశకృత్వ = పండ్రెండు మారులు అనుష్ఠించవలెను. అహీన యాగము ద్వాదశోపసత్కము. అందు ప్రవర్గ్యమును ఇరువది నాలుగు మారులు అనుష్ఠించవలెనని పారాంశము. ఇచట ద్వాదశ దినములందలి అనుష్ఠాన విధి ప్రశంసించఁబడినది.

బ్రాహ్మణము. అథో ఖలు సకృదేవ ప్రవర్గ్యః। ఏకగ్ం హి శిరః, ఇతి ॥ (ప్ర.౫, అ.౬, వి.౬)

అర్థము: అథో = కొందఱి పక్షమున, ప్రవర్గ్యః = ప్రవర్గ్య కర్మానుష్ఠానము, సకృదేవ ఖలు = ఒక్కమారే కదా! శిరః = శిరస్సు, ఏకం హి = ఒక్కటి కదా!

తాత్పర్యము: అథో అను అవ్యయము పక్షాంతరమును తెలుపునది. శిరస్సు ఒక్కటే కనుక శిరస్థానీయమైన ప్రవర్గ్యము ఒక్కమారే అనుష్ఠేయ మని కొందఱి పక్షము. "సుత్యాయాం ప్రవృంజనమేకే సమామనన్తి" అని సూత్రకారునిచే ఈ విషయము స్పష్టముగాఁ జెప్పఁబడినది.

బ్రాహ్మణము. అగ్నిష్టోమే ప్రవృణక్తి । ఏతావాన్వై యజ్ఞః । యావానగ్నిష్టోమః ।

యావానేవ యజ్ఞః । తస్య శిరః ప్రతిదధాతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౬, వి.౭)

అర్థము: అగ్నిష్టోమే = అగ్నిష్టోమమునందు, ప్రవృణక్తి = ప్రవర్గ్యము ననుష్ఠించవలెను. అగ్నిష్టోమః = అగ్నిష్టోమము, యావాన్ = ఎంతమాత్రము వ్యాప్తి కలదో, యజ్ఞః = యజ్ఞము, ఏతావాన్ వై = ఇంతమాత్రము కలదియే. యజ్ఞః = యజ్ఞము, యావానేవ = ఎంతమాత్రమో, తస్య = ఆ సర్వ యజ్ఞముయొక్క, శిరః = శిరో రూప ప్రవర్గ్యమును, ప్రతిదధాతి = ప్రతిష్ఠింపఁ జేసినవాఁడగుచున్నాఁడు.

తాత్పర్యము: సోమయాగములు ఎన్ని కలవో, ఆ సర్వ సోమయాగములందును, అగ్నిష్టోమము సంచరించుటవలన అగ్నిష్టోమము సర్వ యాగాత్మక మగుచున్నది. ఆ అగ్నిష్టోమమందు ప్రవర్గ్యము ననుష్ఠించినచో సమస్త యజ్ఞము నందును శిరో రూప ప్రవర్గ్యము ప్రతిష్ఠితమగును. కనుక అగ్నిష్టోమమునందు ప్రవర్గ్యము ననుష్ఠించవలెను. ఇచట ప్రవర్గ్యమునకు అగ్నిష్టోమ సంబంధము విధించఁబడినది.

"పురస్తాదుపసదామ్" అను వాక్యముచేతనే ప్రకృతియైన అగ్నిష్టోమము యొక్క సంబంధము ప్రవర్గ్యమునకు ప్రాప్తమైనది కాని, "న ప్రథమయజ్ఞే ప్రవృఞ్జ్యాత్" అను శాఖాంతర గత నిషేధమును తొలఁగించి ప్రతిప్రసవమునకై మఱల ఇచట విధించఁబడినది. వికల్పిత ప్రథమ యజ్ఞ మగుటవలన అతిరాత్రమునందుఁ గూడ నిషేధము చరితార్థ మగుచున్నది. ఈ విషయమునే ఆపస్తంబ మహర్షి యీ విధముగ సూత్రీకరించిరి- "అగ్నిష్టోమః ప్రథమ యజ్ఞోఽతిరాత్రమేకే పూర్వం సమామనన్తి". అగ్నిష్టోమము ప్రథమ యజ్ఞమని అతిరాత్రమును కొందఱు మాత్రము ప్రథమ యజ్ఞమునుగాఁ జెప్పుచున్నారని సూత్రార్థము.

బ్రాహ్మణము. నోక్థ్యే ప్రవృఞ్జ్యాత్ । ప్రజా వై పశవ ఉక్థాని । యదుక్థ్యే

ప్రవృఞ్జ్యాత్ । ప్రజాం పశూనస్య నిర్దహేత్, ఇతి ॥ (ప్ర.౫, అ.౬, వి.౮)

అర్థము: ఉక్థ్యే = ఉక్థ్య క్రతువునందు, న ప్రవృఞ్జ్యాత్ = ప్రవర్గ్యము ననుష్ఠించరాదు. ఉక్థాని = ఉక్థములు, ప్రజా పశవః వై = ప్రజ, పశువులే. ఉక్థ్యే = ఉక్థ్య క్రతువునందు, ప్రవృఞ్జ్యాత్ యత్ = ప్రవర్గ్యము ననుష్ఠించుచో, అస్య = ఈ యజమానుని యొక్క, ప్రజామ్ = ప్రజను, పశూన్ = పశువులను, నిర్దహేత్ = ప్రవర్గ్య కర్మానుష్ఠానము నిశ్శేషముగ దహించును.

తాత్పర్యము: ఏహి, ఊ, షు, బ్రవాణి ఇత్యాది శస్త్రములు ఉక్థ శబ్దముచే చెప్పఁబడుచున్నవి. ఉక్థాని అర్హతీతి ఉక్థ్యః క్రతు = ఉక్థములను గూర్చి అర్హమైనది కనుక ఉక్థ్య క్రతు వనఁబడుచున్నది. ఆ ఉక్థ్య క్రతువునందు ప్రవర్గ్యము ననుష్ఠించుచో ఉక్థ శస్త్ర సాధ్యములైన ప్రజా పశువులు దహింపఁబడును. కనుక ఉక్థ్య క్రతువునందు ప్రవర్గ్యము ననుష్ఠించరాదు. 'పురస్తా దుపసదామ్' అను వాక్యముచే ఉక్థ్య క్రతువునందుఁగూడ ఉపసత్తులు ఉండుటవలన ఆ ఉక్థ్య క్రతువునందుఁ గూడ ప్రవర్గ్యము ప్రాప్తమగుచుండఁగా ఇచట తన్నిషేధము విధించఁబడినది.

బ్రాహ్మణము. విశ్వజితి సర్వపృష్ఠే ప్రవృణక్తి । పృష్ఠాని వా అచ్యుతం

చ్యావయన్తి । పృష్ఠైరేవాస్మా అచ్యుతం చ్యావయిత్వాఽవరున్ధే, ఇతి ॥ (ప్ర.౫, అ.౬, వి.౯)

అర్థము: సర్వ పృష్ఠే = సర్వ పృష్ఠ స్తోత్రములు గల, విశ్వజితి = విశ్వజిద్యాగము నందు, ప్రవృణక్తి = ప్రవర్గ్యము ననుష్ఠించవలెను. పృష్ఠాని = పృష్ఠ స్తోత్రములు, అచ్యుతం వై = ప్రబల దోషమును గూడ, చ్యావయన్తి = నశింపఁజేయుచున్నవి. పృష్ఠైరేవ = పృష్ఠ స్తోత్రములచేతనే, అస్మై = ఈ యజమానుని కొఱకు, అచ్యుతమ్ = ప్రబల దోషమును, చ్యావయిత్వా = నశింపఁ జేసి, అవరున్ధే = ప్రవర్గ్య ఫలమును పొందుచున్నాఁడు.

తాత్పర్యము: రథంత బృహ ధ్వైరూప వైరాజ శాక్వర రైవత సామ సాధ్యములైన పృష్ఠ స్తోత్రము లన్నియుఁ గలది విశ్వజిద్యాగము. అది ఉక్థ్య విశేషము. 'నోక్థ్యే ప్రవృఞ్జ్యాత్' అను నిషేధమువలన ఆ ఉక్థ్య విశేషమైన విశ్వజిద్యాగము నందు ప్రవర్గ్య నిషేధము ప్రాప్తించుచుండఁగా ఆ నిషేధమును వారించుట కిచట ప్రవర్గ్యమునకు పునర్విధి చేయఁబడినది. సర్వ పృష్ఠ స్తోత్రములు గల విశ్వజిద్యాగమునందు ప్రవర్గ్యము ననుష్ఠించవలెను. పృష్ఠ స్తోత్రములు ప్రబల దోషమును గూడ నశింపఁజేయును. కనుక అధ్వర్యుఁడు విశ్వజిత్తునందు ప్రవర్గ్య కర్మ నాచరింపఁజేసి అందలి పృష్ఠ స్తోత్రములచేతనే ప్రబల దోషమును గూడ నశింపఁజేసి ఈ యజమానునకు ప్రవర్గ్య ఫలము నందింపఁజేయును. ఇచట ఉక్థ్య విశేషమైన విశ్వజిద్యాగమునందు ప్రవర్గ్యము యొక్క ప్రతిప్రసవము విధించఁబడినది.

బ్రాహ్మణము. అపశ్యం గోపా మిత్యాహ । ప్రాణో వై గోపాః । ప్రాణమేవ

ప్రజాసు వియాతయతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౬, వి.౧౦)

అర్థము: అపశ్యం గోపామ్ ఇతి అహ = స్వ శరీర రక్షకమైన మహావీరమును చూచితినని 'అపశ్యం గోపామ్' అను మంత్రము చెప్పినది. గోపాః = స్వ శరీర రక్షకమైన మహావీరము, ప్రాణః వై = ప్రాణ స్వరూపమే. (అతః = ఈ కారణమువలన), ప్రజాసు = ప్రజలయందు, ప్రాణమేవ = ప్రాణమునే, వియాతయతి = ప్రసరింపఁ జేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: ప్రాణము తాను ఉండుటచే శరీరములను రక్షించుచున్నది కనుక మంత్రమునందు ప్రాణముగా స్తుతింపఁబడిన మహావీరము గోపా శబ్ద వాచ్య మగుచున్నది. కావున 'గోపా మపశ్యమ్' అని చెప్పుట వలన యజమానుఁడు సర్వ ప్రజలందు ప్రాణమునే ప్రసరింపఁజేసినవాఁ డగుచున్నాఁడు. ఈ విధముగ బుద్ధిస్థమైన ప్రవర్గ్య విధి విచారమును సమాప్తి చేసి ప్రకృతమైన 'అపశ్యం గోపామ్' ఇత్యాది మంత్రము యొక్క ప్రథమ పాదమునందలి పూర్వభాగమును ఈ బ్రాహ్మణము వ్యాఖ్యానించినది.

బ్రాహ్మణము. అపశ్యం గోపామిత్యాహ । అసౌ వా ఆదిత్యో గోపాః । న హీమాః

ప్రజాః గోపాయతి । తమేవ ప్రజానాం గోప్తారం కురుతే, ఇతి ॥ (ప్ర.౫, అ.౬, వి.౧౧)

అర్థము: అపశ్యం గోపామ్ ఇతి ఆహ, అసౌ ఆదిత్యః వై = ఈ ఆదిత్యుఁడే గోపా శబ్ద వాచ్యుఁడు (రక్షకుఁడు). సః = ఆ ఆదిత్యుఁడు, ఇమాః ప్రజాః = ఈ ప్రజలను, గోపాయతి హి = స్వ ప్రకాశముచే రక్షించుచున్నాఁడు కదా! (తద్రూపమున స్తుతింపఁబడుటచే మహావీరము గోపా శబ్ద వాచ్య మగుచున్నది.) ఏతత్ఫలేన = ఈ పాఠముచే, అధ్వర్యుః = అధ్వర్యుఁడు), తమేవ = ఆ యజమానునే, ప్రజానామ్ = ప్రజలకు, గోప్తారమ్ = రక్షకునిగా, కురుతే = చేయుచున్నాఁడు.

తాత్పర్యము: 'అపశ్యం గోపామ్' అను మంత్రమునందు మహావీరము ఆదిత్య రూపమున స్తుతింపఁబడిన దను సభిప్రాయముతో ఈ బ్రాహ్మణము ఆ మంత్రమును మఱలఁ గూడ వ్యాఖ్యానించుచున్నది- ఆదిత్యుఁడు ఉదయముచే ప్రకాశమును జేసి సర్వ ప్రజలను (గోపాయతీతి గోపాఃr) రక్షించు చున్నాఁడు కనుక గోపా శబ్ద వాచ్యుఁడగుచున్నాఁడు. మహావీరము ఆదిత్య రూపమున స్తుతింపఁబడుట వలన గోపా శబ్ద వాచ్యమగు చున్నది. అధ్వర్యుఁడు 'అపశ్యం గోపామ్' అను పాఠముచే యజమానునే ప్రజలకు రక్షకునిగాఁ జేయుచున్నవాఁ డగుచున్నాఁడు.

బ్రాహ్మణము. అనిపద్యమాన మిత్యాహ। న హ్యేష నిపద్యతే, ఇతి ॥ (ప్ర.౫, అ.౬, వి.౦౨)

అర్థము: అనిపద్యమానమ్ ఇతి ఆహ = ఆదిత్య రూపమున మహావీరము పతన రహిత మని మంత్రము చెప్పినది. ఏషః = ఆదిత్య రూపమైన ఈ మహావీరము, న నిపద్యతే హి = భూమియందు పడదు కదా!.

తాత్పర్యము: 'అపశ్యం గోపామ్' అను మంత్రము యొక్క ప్రథమ పాదోత్తర భాగమునందు చెప్పఁబడిన ఆదిత్య రూపమున అవస్థితమైన మహావీరమునకు భూమియందు పతనాభావము ప్రసిద్ధమని ఈ బ్రాహ్మణము తెలియఁ జేసినది.

బ్రాహ్మణము. ఆ చ పరా చ పథిభి శ్చరన్త మిత్యాహ। ఆ చ హ్యేష పరా చ పథిభి శ్చరతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౬, వి.౦౩)

అర్థము: పథిభిః ఆచరన్తం చ పరాచరన్తం చ ఇతి ఆహ = ఆదిత్య రూపమున ఉన్న మహావీరము నానా మార్గములచేత ఉదయమున అభిముఖముగ వచ్చుచున్నదియు, సాయంకాలమున పరాఙ్ముఖముగ పోవుచున్నదియు నని మంత్రము చెప్పినది. ఏషః = ఈ ఆదిత్యుఁడు పథిభిః = నానా మార్గములచే, ఆచరతి చ = ఉదయ కాలమున అభిముఖముగ వచ్చుచున్నాఁడు. పరా చరతి చ హి = సాయంకాలమున పరాఙ్ముఖముగను పోవుచున్నాఁడు కదా!.

తాత్పర్యము: ద్వితీయ పాదమునందు నానా మార్గములచే ఆదిత్యుని ఆగమనము, పరాగమనము చెప్పఁబడినవి. ఆ ఆదిత్యుని ఆగమన పరాగమనములు ప్రసిద్ధములని ఈ బ్రాహ్మణము తెలియఁజేసినది.

బ్రాహ్మణము. స సద్రీచీ: స విషూచీర్వసాన ఇత్యాహ। సద్రీచీశ్చ హ్యేష విషూచీశ్చ వసాన: ప్రజా అభివిపశ్యతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౬, వి.౦౪)

అర్థము: స సద్రీచీ: స విషూచీ: వసాన: ఇతి ఆహ = ఆ ఆదిత్య రూపమైన మహావీరము ఒక చోట ఉన్నవారినైనను, విడివడి నానా దేశములందు వెళ్లుచున్నవారినైనను సర్వ ప్రజలను తన రశ్ములచే ఆచ్ఛాదించుచున్నది వలె నున్నదని మంత్రము చెప్పినది. ఏషః = ఈ ఉదయాదిత్యుఁడు, సద్రీచీ: ప్రజాః చ = ఒక చోట ఉన్న ప్రజలను, విష్వూచీ: ప్రజాః చ = విడివడి నానా దేశములందు వెళ్లుచున్న ప్రజలను గూడ, వసానః = తన కిరణములచే ఆచ్ఛాదించుచున్న వాఁడువలె, అభివిపశ్యతి హి = అంతటను విశేషముగఁ జూచుచున్నాఁడు కదా!

తాత్పర్యము: ఉదయించిన సూర్యుఁడు సర్వ ప్రజలను అంతటను విశేషముగఁ జూచుచున్న సమయమున తనతోఁ గూడ ఉన్నవియు, దూరమునందు వివిధముగ వ్యాపించినవియు నగు కిరణములచే వస్త్రమువలె ఆచ్ఛాదించుచు ఉంటున్నాఁడను విషయము ప్రసిద్ధమే యని యీ బ్రాహ్మణము తెలియఁజేసినది.

బ్రాహ్మణము. ఆ పరీవర్తి భువనేష్వన్త రిత్యాహ। ఆ హ్యేష పరీవర్తి భువనేష్వన్తఃr, ఇతి ॥ (ప్ర.౫, అ.౬, వి.౦౫)

అర్థము: ఆ వరీవర్తి భువనేషు అన్తః ఇతి ఆహ = ఆదిత్య రూపమైన మహావీరము లోకముల మధ్యమున మాటి మాటికి ఆవృత్త మగుచున్నదని మంత్రము చెప్పినది. ఏషః = ఈ సూర్యుఁడు, భువనేషు అన్తః = లోకముల మధ్యమున, ఆ వరీవర్తి హి = అంతటను మాటి మాటికి తిరుగుచున్నాఁడు కదా!

తాత్పర్యము: భువన మధ్యమున సూర్యుని ఆవృత్తి మంత్రము యొక్క చతుర్థ పాదమందు చెప్పఁబడినది. ఆ ఆవృత్తి ప్రసిద్ధమే యని ఈ బ్రాహ్మణము తెలియఁజేయుచున్నది.

2. మంత్రము. అత్ర ప్రావీ: । మధు మాధ్వీభ్యాం మధు మాధూచీభ్యామ్ । అను వాం దేవవీతయే, ఇతి ॥

అర్థము: (హే మహావీర! = ఓ మహావీరమా!), అత్ర = ఈ కర్మయందు, మధు మాధ్వీభ్యామ్ = చైత్ర మాసాభిమాని దేవునితోను, తత్పత్నితోను, మధు మాధూచీభ్యామ్ = వైశాఖ మాసాభిమాని దేవునితోను, తత్పత్నితోను, (సహితః త్వమ్ = కూడుకొనిన వీవు), ప్రావీ: = ప్రకర్షముగ మమ్ము రక్షించిన దానవగుచున్నావు. వామ్ = వసంత దేవతలైన మిమ్ము, అను = అనుసరించి, దేవవీతయే = దేవ ప్రాప్తికై, మహావీరమ్ (అవేక్షే = మహావీరమును = చూచుచున్నాను).

తాత్పర్యము: ఓ మహావీరమా! ఈ కర్మయందు చైత్ర వైశాఖ మాసాభిమానులతోను వారి పత్నులతోను కూడిన నీవు మమ్ము రక్షించిన దాన వగుచున్నావు. వసంత దేవులైన మిమ్ము ననుసరించి దేవ ప్రాప్తికై మహావీరమును చూచుచున్నాను. మధు శబ్దములు వరుసగా వసంతావయవ చైత్ర వైశాఖ మాసాభిమానులైన దేవతలను, మాధ్వీ మాధూచీ శబ్దములు వరుసగా తత్పత్నులను చెప్పుచున్నది. ఈ మంత్రము మహావీరమును వసంతర్తు రూపమున స్తుతించునట్టిది.

బ్రాహ్మణము. అత్ర ప్రావీ ర్మధుమాద్వీభ్యాం మధు మాధూచీభ్యా మిత్యాహ।
వాసన్తికావేవాస్మా ఋతూ కల్పయతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౬, వి.౧౬)

అర్థము: అత్ర ప్రావీ ర్మధు మాద్వీభ్యాం మధు మాధూచీభ్యామ్ ఇతి ఆహ = ఓ మహావీరమా! ఈ కర్మయందు మధు మాద్వీలతోను, మధు మాధూచీలతోను సహితమైన నీవు మమ్ము రక్షించిన దాన వగుచున్నావని మంత్రము చెప్పినది. అస్మై = ఈ యజమానుని కొఱకు, వాసన్తికా = వసంత సంబంధులైన, ఋతూ = ఋత్వవయవములగు చైత్ర వైశాఖ మాసములను, కల్పయతి. ఏవ = స్వోచిత భోగ ప్రదాన సమర్థములనుగానే చేయుచున్నవాఁ డగుచున్నాడు.

తాత్పర్యము: 'అత్ర ప్రావీః' అను మంత్ర పాఠముచే అధ్వర్యుఁడు ఈ యజమానుని కొఱకు వసంత ఋతు సంబంధులైన చైత్ర వైశాఖ మాసములను స్వోచిత ఫలప్రదాన సమర్థములనుగా చేయుచున్నవాఁ డగుచున్నాఁడని ఈ బ్రాహ్మణము వ్యాఖ్యానించినది.

3. మంత్రము. సమగ్ని ర్గ్నినా గత। సం దేవేన సవిత్రా। సగ్ం సూర్యేణ రోచతే (౧), ఇతి ॥

అర్థము: అగ్నిః = జ్యేష్ఠ మాస రూపాగ్ని, అగ్నినా = ఆషాఢ మాస రూపాగ్నితో, సంగతః అభూత్ = సంగత మాయెను, (అయమ్ = ఈ మహావీరాఖ్య దేవుఁడు జ్యేష్ఠమాసే = జ్యేష్ఠమాసమునందు) సవిత్రా దేవేన = సవిత్ర దేవునితో, సంగత్య = కలిసికొని, రోచతే = ప్రకాశించుచున్నాఁడు. (ఆషాఢమాసే = ఆషాఢ మాసమందు), సూర్యేణ = సూర్యునితో, సంగత్య = కలిసికొని, రోచతే = ప్రకాశించుచున్నాఁడు.

తాత్పర్యము: మహావీరమును గ్రీష్మర్తు రూపమున స్తోతము చేయునట్టి మంత్రమిది. ఇచ్చట అగ్ని శబ్దములచే ఉష్ణములును, గ్రీష్మ వయవములునైన జ్యేష్ఠాషాఢ మాసములు వివక్షితము లైనవి. అందు ఒక అగ్ని శబ్దము జ్యేష్ఠ మాస రూపము. రెండవ అగ్ని శబ్దము ఆషాఢ మాస రూపము. అందు జ్యేష్ఠ మాస రూపాగ్ని ఆషాఢ మాస రూపాగ్నితో కలిసి యుండెను. అనఁగా జ్యేష్ఠాషాఢ మాసాత్మకమైన గ్రీష్మర్తువు ఉష్ణముగా మున్నదని యర్థము. ఆ రెండు మాసములందు ఉండునట్టి ఆదిత్యులు సవిత్ర సూర్య శబ్దములచే వివక్షించఁబడినారు. ఈ మహావీరాఖ్య దేవుఁడు జ్యేష్ఠ మాసమునందు సవిత్ర దేవునితోను, ఆషాఢ మాసమునందు సూర్య దేవునితోను సంగతుఁడై ప్రకాశించుచున్నాఁడు. అనఁగా గ్రీష్మర్తు రూపమైన మహావీర మనెడి అగ్ని దేవుఁడు జ్యేష్ఠ మాసమందు సవిత్ర దేవునితోను, ఆషాఢ మాసమునందు సూర్య దేవునితోను సంగతుఁడై ప్రకాశించుచున్నాఁడని యర్థము.

బ్రాహ్మణము. సమగ్ని ర్గ్నినా గతేత్యాహ। గ్రైష్మావేవాస్మా ఋతూ కల్పయతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౬, వి.౧౭)

వివరణము: 'సమగ్ని ర్గ్నినా' ఇత్యాది మంత్రము గ్రీష్మర్తు వరమని ఈ బ్రాహ్మణము తెలియఁజేయుచున్నది. అర్థ తాత్పర్యములు పూర్వోక్తములే.

బ్రాహ్మణము. సమగ్ని ర్గ్నినా గతేత్యాహ। అగ్నిర్హ్యేవైషోఽగ్నినా సంగచ్ఛతే, ఇతి ॥ (ప్ర.౫, అ.౬, వి.౧౮)

అర్థము: సమగ్ని ర్గ్నినా గత ఇతి ఆహ = జ్యేష్ఠ మాసరూపాగ్ని, ఆషాఢ మాస రూపాగ్నితో, సంగతుఁడాయెనని మంత్రము చెప్పినది. ఏషః = ఈ మహావీర రూపాగ్ని, అగ్నినా = ఆదిత్య రూపాగ్నితో, సంగచ్ఛతే హి = కలిసికొనుచున్నాఁడు కదా!

తాత్పర్యము: ఈ మహావీర రూపాగ్ని ఆదిత్య రూపాగ్నితో కలసికొనుచున్నాఁ డను నర్థము ప్రసిద్ధమైనదని యీ బ్రాహ్మణము తెలియఁజేసినది. ఏ మంత్రమునకే యిచట అర్థాంతరము చూపఁబడినది.

4. మంత్రము. స్వాహా సమగ్ని స్తపసా గత। సం దేవేన సవిత్రా। సగ్ం
సూర్యేణారోచిష్ట, ఇతి ॥

అర్థము: అగ్నిః = ఉష్ణ రూపమైన జ్యేష్ఠ మాసము, తపసా = తాప యుక్తమైన ఆషాఢమాసముతో, స్వాహా = సుష్ఠుగా, సంగతః అభూత్ = సంగత మాయెను. అయమ్ = ఈ మహావీరాఖ్య దేవుఁడు, జ్యేష్ఠమాసే = జ్యేష్ఠ మాసమందు, సవిత్రా దేవేన = సవిత్ర దేవునితో సంగత్య = కలసికొని, ఆషాఢ మాసే = ఆషాఢ మాసమునందు, సూర్యేణ దేవేన = సూర్య దేవునితో, సంగత్య = కలిసికొని, అరోచిష్ట = ప్రకాశించెను.

తాత్పర్యము: మహావీరమును మఱల గ్రీష్మర్తు రూపమున స్తుతించునట్టి మంత్రాంతర మిది. స్వాహా శబ్దము నిపాత మగుటవలన అనేకార్థకము. కనుక ఇచట సుష్ఠు అను నర్థమున ప్రయుక్తమైనది. తాత్పర్యము మూఁడవ మంత్రమునకు వలె గ్రాహ్యము.

బ్రాహ్మణము. స్వాహా సమగ్ని స్తపసా గతేత్యాహ। పూర్వమేవోదితమ్।
ఉత్తరేణాభిగృణాతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౬, వి.౧౯)

అర్థము: స్వాహా సమగ్ని స్తపసా గత ఇతి ఆహ = ఉష్ణ రూపమైన జ్యేష్ఠ మాసము తాపయుక్తమైన ఆషాఢ మాసముతో సుష్ఠుగా సంగీత మాయెనని మంత్రము చెప్పెను. పూర్వమ్ = పూర్వ మంత్రమున, ఉదితమేవ = చెప్పఁబడిన గ్రీష్మమునే, ఉత్తరేణ = ఉత్తర మంత్రముచే, అభిగృణాతి = శ్రుతి చెప్పుచున్నది.

తాత్పర్యము: పూర్వ మంత్రమునందు చెప్పఁబడిన గ్రీష్మమునే ఉత్తర మంత్రముచే శ్రుతి చెప్పుచున్నది. "స్వాహా సమగ్ని స్తపసా" అను మంత్రమునకు "సమగ్ని ర్గ్నినా" అను మంత్రముతో సమానార్థత్వమును ఈ బ్రాహ్మణము చూపినది.

5. మంత్రము. ధర్త్రా దివో విభాసి రజసః। పృథివ్యా ధర్త్రా। ఉరో ర్ధర్తరిక్షస్య ధర్త్రా।
ధర్త్రా దేవో దేవానామ్। అమర్త్యస్తపోజాఃా, ఇతి ॥

అర్థము: (హే మహావీర! = ఓ మహావీరమా! త్వమ్ = నీవు, వర్షర్తు రూపేణ = వర్షర్తు రూపముచే), రజసః = మేఘాది రంజనోపేతమైన, దివః = ద్యులోకమువకు, ధర్తా = ధారకముగాను, పృథివ్యాః = భూమికి, ధర్తా = ఓషధీ జననముచే ధారకముగాను, ఉరోః = స్వకీయ వృష్టి ప్రసారముచే విస్తీర్ణమైన, అన్తరిక్షస్య = అంతరిక్షమునకును, ధర్తా = ధారకముగాను, దేవానామ్ హవిర్ధారమున ఉపకారక మగుటవలన, దేవతలకుఁ గూడ, ధర్తా దేవః = ధారకమైన దేవుఁడవుగాను, అమర్త్యః = మరణ రహితమై, తపోజాః = దీక్షాది రూప తపస్సుచే సిద్ధించుదానవుగాను, విభాసి = ప్రకాశించుచున్నావు.

తాత్పర్యము: ఓ మహావీరమా! నీవు వర్షర్తు రూపమున మేఘాది రంజనోపేతమైన ద్యులోకమునకు ధారకమై ప్రకాశించుచున్నావు. ఆ విధము ఓషధీ జననముచే పృథివికిఁ గూడ ధారకమై ప్రకాశించుచున్నావు. స్వకీయ వృష్టి ప్రసారముచే విస్తీర్ణమైన అంతరిక్షమునకును ధారకమై ప్రకాశించుచున్నావు. హవిర్ధారమున ఉపకారక మగుటవలన దేవతలకుఁ గూడ పోషక దేవుఁడుగా ప్రకాశించుచున్నావు. కనుకనే మరణ రహితమై దీక్షాది రూప తపస్సుచే సిద్ధించుదానవుగా ప్రకాశించుచున్నావు. ఇది వర్షర్తు రూపమున స్తావకమైన మంత్రము.

బ్రాహ్మణము. ధర్తా దివో విభాసి రజసః పృథివ్యా ఇత్యాహ। వార్షికావేవాస్మా ఋతూ కల్పయతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౬, వి.౨౦)

అర్థము: ధర్తా దివో విభాసి రజసః పృథివ్యాః ఇతి ఆహ = 'ధర్తా దివః' ఇత్యాది మంత్ర పాఠముచే, (అధ్వర్యుః = అధ్వర్యుఁడు), అస్మై = ఈ యజమానుని కొఱకు, వార్షికౌ ఋతూ ఏవ = వర్షర్తవయవములైన శ్రావణ భాద్రపద మాసములనే, కల్పయతి = స్వోచిత భోగ ప్రదాన సమర్థములనుగాఁ జేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: వసంత మంత్రమువలె తెలిసికొనఁదగినది. 'ధర్తా దివః' అను మంత్రమునకు వర్ష పరత్వము ఇచటఁ జూపఁబడినది.

6. **మంత్రము. హృదే త్వా మనసే త్వా। దివే త్వా సూర్యాయ త్వా (౨)।**

ఊర్ధ్వ మిమ మధ్వరం కృధి। దివి దేవేషు హోత్రా యచ్ఛ, ఇతి ॥

అర్థము: (హే మహావీర! = ఓ మహావీరమా!) త్వా = నిన్ను, హృదే = హృదయము కొఱకు, (అవేక్షే = చూచుచున్నాను). మనసే = మనస్సు కొఱకు, త్వా, అవేక్షే. దివే = ద్యులోకము కొఱకు, త్వా, అవేక్ష. సూర్యాయ = సూర్యునికొఱకు, త్వా, అవేక్షే. ఇమమ్ అధ్వరమ్ = ఈ మా యాగమును, ఊర్ధ్వమ్ = ఉన్నతమునుగా, కృధి = చేయుము. హోత్రాః = ఈ హోమక్రియలను, దివి = దేవలోకమునందు, దేవేషు = దేవతలలో, యచ్ఛ = ఇమ్ము (చెప్పుము).

తాత్పర్యము: ఇచట హృన్మనశ్శబ్దములచే అనుకూల భోగార్థములుగా చింత్య మానములైన ఆశ్వయుజ కార్తిక మాసములు ఉపలక్షింపఁబడుచున్నవి. కమక ఓ మహావీరమా! నిన్ను ఆశ్వయుజ కార్తిక మాసద్వయోచిత భోగ సిద్ధికై

చూచుచున్నాను. ఆ విధముగ ద్యులోక ప్రాప్తి కొఱకు, సూర్య ప్రాప్తికొఱకును చూచుచున్నాను. ఈ మా యాగమును ఉన్నతమునుగాఁ జేయుము. ఈ హోమ క్రియలను ద్యులోకమున దేవతల మధ్యమునందు చెప్పుము. ఇది శరద్ఋతు రూపమున స్తావక మైన మంత్రము.

బ్రాహ్మణము. హృదే త్వా మనసే త్వేత్యాహ। శారదా వేవాస్మా ఋతూ కల్పయతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౬, వి.౨౦)

అర్థము: "హృదే త్వా" ఇత్యాది మంత్రపాఠముచే అధ్వర్యుఁడు ఈ యజమానునకు శరద్ఋత్వవయవములైన ఆశ్వయుజ కార్తిక మాసములను స్వోచిత భోగ ప్రదాన సమర్థములనుగానే చేయుచున్నవాఁ డగుచున్నాఁడు. ప్రతి పదార్థమును వసంత వాక్యమునకు గ్రహించవలెను. ఈ బ్రాహ్మణము మంత్రముయొక్క శరద్ఋతు పరత్వమును తెలియఁజేసినది.

బ్రాహ్మణము. దివి దేవేషు హోత్రా గచ్ఛేత్యాహ। హోత్రాభి రేవేమాంల్లోకాన్సం ధధాతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౬, వి.౨౨)

అర్థము: "దివి దేవేషు" ఇత్యాది మంత్ర చరమ భాగ పాఠముచే అధ్వర్యుఁడు హోమక్రియలతో ఈ లోకములను సంధానము చేసినవాఁ డగుచున్నాఁడు. అర్థము స్పష్టము. ఈ బ్రాహ్మణము సర్వ లోకములకు గల హోమక్రియాభి సంబంధమును తెలియఁజేయుచున్నది.

7. **మంత్రము. విశ్వాసాం భువాం పతే। విశ్వస్య భువనస్పతే। విశ్వస్య మన సస్పతే। విశ్వస్య వచనస్పతే। విశ్వస్య తపసస్పతే। విశ్వస్య బ్రహ్మణస్పతే, ఇతి ॥**

అర్థము: విశ్వాసాం భువాం పతే! = జంబూద్వీపాది సర్వ స్థాన విశేషములకు, పతే! = పాలకమైన హేమంతర్తు రూప మహావీరమా!, (త్వా = నిన్ను, అవేక్షే = చూచుచున్నాను). విశ్వస్య భువనఃపతే! = సమస్త లోక జాతమునకు పాలకమైన మహావీరమా!, త్వా, అవేక్షే. విశ్వస్య మనసఃపతే! = సమస్తమైన అంతఃకరణ జాతమునకు పాలకమైన ఓ మహావీరమా!, త్వా, అవేక్షే. విశ్వస్య వచసఃపతే! = సమస్త వాక్య జాతమునకు పాలకమైన ఓ మహావీరమా!, త్వా, అవేక్షే. విశ్వస్య తపసఃపతే! = సమస్త తపో జాతమునకు పాలకమైన ఓ మహావీరమా, త్వా, అవేక్షే. విశ్వస్య బ్రహ్మణః పతే! = సమస్తమైన వేద జాతమునకు పాలకమైన ఓ మహావీరమా!, త్వా, అవేక్షే.

తాత్పర్యము: తాత్పర్యము స్పష్టము. ఇది హేమంత ఋతు రూపమున మహావీరమును స్తుతించు మంత్రము.

బ్రాహ్మణము. విశ్వాసాం భువాం పత ఇత్యాహ। హైమన్తికా వేవాస్మా ఋతూ కల్పయతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౬, వి.౨౩)

అర్థము: 'విశ్వాసాం భువాం పతే' అను మంత్ర పాఠముచే అధ్వర్యుఁడు హేమంత ఋత్వవయవములైన మార్గశీర్ష పుష్య మాసములను ఈ యజమానునికై స్వోచిత భోగ ప్రదాన సమర్థములనుగాఁ జేసినవాఁ డగుచున్నాఁడు. ఈ బ్రాహ్మణము 'విశ్వాసాం భువామ్' ఇత్యాది మంత్రము హేమంతర్తు పరమని తెలియఁ జేయుచున్నది. ప్రతిపదార్థము స్పష్టము.

8. మంత్రము. దేవహూస్త్వం దేవ ఘర్మ దేవాన్పాహి, ఇతి ॥

అర్థము: హే ఘర్మ! దేవ! = శిశిరర్తు రూపమైన ఓ ప్రవర్గ్యమా!, దేవహూః = దేవతలలో వినఁబడుచున్న త్వమ్ = నీవు, దేవాన్ = దేవతలను, పాహి = హవిఃప్రదానముచే రక్షించుము.

తాత్పర్యము: శిశిరర్తు రూపమైన ఓ ప్రవర్గ్యమా! దేవతలలో వినఁబడుచున్న నీవు దేవతలను హవిఃప్రదానముచే రక్షించుము. ఇది మహావీరమును (ప్రవర్గ్యమును) శిశిర ఋతువునుగా స్తుతించు మంత్రము.

బ్రాహ్మణము. దేవహూస్త్వం దేవ ఘర్మ దేవాన్పాహీత్యాహ । శైశిరా వై దేవాస్తా

ఋతూ కల్పయతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౬, వి.౨౪)

తాత్పర్యము: "దేవభూస్త్వమ్" ఇత్యాది మంత్ర పాఠముచే అధ్వర్యుఁడు శిశిర ఋత్వవయవములైన మాఘ ఫాల్గున మాసములను ఈ యజమానునికై స్వోచిత భోగ ప్రదాన సమర్థములనుగా కల్పించినవాఁ డగుచున్నాఁడు. ఈ బ్రాహ్మణము 'దేవభూస్త్వమ్' ఇత్యాది మంత్రము శిశిర ఋతు పరమని తెలియఁ జేయుచున్నది.

9. మంత్రము. తపోజాం వాచమస్మే నియచ్ఛ దేవాయువమ్ (౩), ఇతి ॥

అర్థము: (హే మహావీర! = ఓ మహావీరమా!, త్వమ్ = నీవు), అస్మే = మాకొఱకు, తపోజామ్ = తపస్సునుండి పుట్టినదియు, దేవాయువమ్ = దేవతలను కోరుచున్నదియు నగు, వాచమ్ = మంత్ర రూప వాక్కును, నియచ్ఛ = అధికముగ నొసఁగుము.

తాత్పర్యము: ఓ మహావీరమా! నీవు మాకు మంత్ర రూప వాక్కు నధికముగ నొసఁగుము. ఆ మంత్రవాక్కు తపోజన్యము దేవతలను కోరుచున్నట్టిది కూడ. ఇక నానావిధ గుణములచే మహావీరమును స్తుతించునట్టి బహు వాక్యములు చెప్పఁబడుచున్నవి. వానిలో ఇది ఒక వాక్యము.

బ్రాహ్మణము. తపోజాం వాచమస్మే నియచ్ఛ దేవాయువ మిత్యాహ । యా

వై మేధ్యా వాక్ । సా తపోజాః । తామేవావరున్ధే, ఇతి ॥ (ప్ర.౫, అ.౬, వి.౨౫)

అర్థము: తపోజాం వాచమస్మే నియచ్ఛ దేవాయువమ్ ఇతి ఆహ = 'ఓ మహావీరమా! నీవు మాకు తపస్సువలన పుట్టినదియు, దేవతలను కోరుచున్నదియు నగు మంత్ర రూపవాక్కు నధికముగ నిమ్ము' అని మంత్రము

చెప్పినది. యా వాక్ = ఏ వాక్కు, మేధ్యా = యజ్ఞయోగ్యమో, సా = అది, తపోజాః = తపస్సు నుండి పుట్టినది. తామేవ = ఆ వాక్కునే, అవరున్ధే = యజమానుఁడు పొందుచున్నాఁడు.

తాత్పర్యము: మంత్రము 'తపోజాం వాచమ్' = తపస్సుమండి పుట్టిన వాక్కు నొసఁగుమని చెప్పినది. యజ్ఞయోగ్యమైన వాక్కు తపోజ వాక్కు. కనుక యజమానుఁడు తపోజ వాక్కును కోరుటచే ఆ వాక్కునే పొందును. 'తపోజామ్' అను పదముచే యజ్ఞయోగ్యమైన తపో రూప వాక్కు వివక్షింపఁబడినది. అట్టి వాక్కు తపస్వియగు పురుషునకు లభ్యమగునని యీ బ్రాహ్మణము తెలియఁజేయుచున్నది.

10. మంత్రము. గర్భో దేవానామ్, ఇతి ॥

అర్థము: (అయం మహావీరః = ఈ మహావీరము), దేవానామ్ = దేవతల సంబంధియగు, గర్భః = గర్భరూపము.

తాత్పర్యము: దేవత లపేక్షించిన హవిస్సు ఈ మహావీరమందు గర్భరూపమున ఉండుటవలన ఈ మహావీరము దేవతల సంబంధి గర్భ రూపమగుచున్నది. ఇది మహావీర గుణ వర్ణనము చేయు మరియొక వాక్యము.

బ్రాహ్మణము. గర్భో దేవానా మిత్యాహ । గర్భో హ్యేష దేవానామ్, ఇతి ॥ (ప్ర.౫, అ.౬, వి.౨౬)

అర్థము: గర్భో దేవానామ్ ఇతి ఆహ = ఈ మహావీరము దేవతల సంబంధి గర్భ రూపమని మంత్రము చెప్పినది. ఏషః = ఈ మహావీరము, దేవానాం గర్భః హి = దేవతల సంబంధి గర్భ రూప మను విషయము ప్రసిద్ధము.

తాత్పర్యము: స్పష్టము. మంత్రార్థము ప్రసిద్ధమని ఈ బ్రాహ్మణము తెలియఁ జేయుచున్నది.

11. మంత్రము. పితా మతీనామ్, ఇతి ॥

అర్థము: అయమ్ = ఈ మహావీరము, మతీనామ్ = ప్రజలకు, పితా = పిత.

తాత్పర్యము: మన్యన్తే ఇతి, మతయః ప్రజాః = దేవతలచే హవిఃప్రదానమునకై అప్పుడప్పుడు తలఁచఁబడుచున్నారు ప్రజలని వ్యుత్పత్త్యర్థము. ఫల దానముచే పాలక మగుటచే ఈ మహావీరము ప్రజలకు పిత యగుచున్నది. ఇది మహావీర గుణ వర్ణనము చేయునట్టి మఱియొక వాక్యము.

బ్రాహ్మణము. పితా మతీనా మిత్యాహ । ప్రజా వై మతయః । తాసామేవ

ఏష పితా । యత్ప్రవర్గ్యః । తస్మాదేవ మాహ, ఇతి ॥ (ప్ర.౫, అ.౬, వి.౨౭)

అర్థము: పితా మతీనామ్ ఇతి ఆహ = ఈ మహావీరము ప్రజలకు పిత యని మంత్రము చెప్పినది. ప్రజాః = ప్రజలు, మతయః వై = మతి శబ్దార్థములే. ప్రవర్గ్యః యత్ = ప్రవర్గ్య మేదియో, ఏషః = ఈ ప్రవర్గ్యము, తాసామేవ = ఆ ప్రజలకే, పితా = పిత (తండ్రి). తస్మాత్ = ఆ కారణమువలన, ఏవమ్ = మహావీరము ప్రజలకు పితయని, ఆహ = శ్రుతి చెప్పినది.

తాత్పర్యము: మహావీరము ప్రజలకు పితయని శ్రుతి చెప్పినది. ప్రజలు మతి శబ్ద వాచ్యులే. ప్రవర్గ్యము ఆ ప్రజలకు పిత కనుక శ్రుతి యీ విధముగ చెప్పినది. ఇచట మతి శబ్దముచే ప్రజా వివక్ష చూపఁబడినది.

12. మంత్రము. **పతిః ప్రజానామ్, ఇతి ॥**

అర్థము: అయమ్ = ఈ మహావీరము, ప్రజానామ్ = ప్రజలకు, పతిః = స్వామి.

తాత్పర్యము: ఈ మహావీరము పూర్వోక్త విధముగ పాలక మగుటవలన ప్రజలకు స్వామి యగుచున్నది. ఇది మహావీర గుణ వర్ణనము చేయు మఱియొక వాక్యము.

బ్రాహ్మణము. **పతిః ప్రజానా మిత్యాహ । పతిర్వ్యేష ప్రజానామ్, ఇతి ॥** (ప్ర.౫, అ.౬, వి.౨౮)

అర్థము: పతిః ప్రజానామ్ ఇతి అహ = ఈ మహావీరము ప్రజలకు స్వామియని మంత్రము చెప్పినది. ఏషః = ఈ మహావీరము, ప్రజానామ్ = ప్రజలకు, పతిః హి = స్వామి యను విషయము ప్రసిద్ధము.

తాత్పర్యము: స్పష్టము. ఇచట ఈ వాక్యార్థ ప్రసిద్ధి చూపఁబడినది.

13. మంత్రము. **మతిః కవీనామ్, ఇతి ॥**

అర్థము: అయమ్ = ఈ మహావీరము, కవీనామ్ = శాస్త్రార్థాభిజ్ఞులకు, మతిః = అభిజ్ఞాన సాధన బుద్ధి రూపము.

తాత్పర్యము: ఈ మంత్రముచే కర్మ ననుష్ఠించుట వలన కలిగిన సుకృతముచే ప్రజ్ఞ ఉదయించును కనుక ఈ మహావీరము శాస్త్రార్థాభిజ్ఞులకు అభిజ్ఞాన సాధన బుద్ధి రూపమగుచున్నది. ఇది మహావీర గుణ వర్ణనము చేయు మఱియొక వాక్యము.

బ్రాహ్మణము. **మతిః కవీనా మిత్యాహ । మతిర్వ్యేష కవీనామ్, ఇతి ॥** (ప్ర.౫, అ.౬, వి.౨౯)

అర్థ/తాత్పర్యము:స్పష్టము. ఇచట ఉక్తార్థమందు ప్రసిద్ధి చూపఁబడినది.

14. మంత్రము. **సం దేవో దేవేన సవిత్రాకయతిష్ట । సగ్ం సూర్యేణారుక్త, ఇతి ॥**

అర్థము: అయం దేవః = దేవ రూపమైన ఈ మహావీరము, సవిత్రా దేవేన = సవిత్ర దేవునితో, సంయుజ్య = కలసి, అయతిష్ట = ప్రయత్నము చేసెను. సూర్యేణ = సూర్యునితో, సంయుజ్య = కలసి, అరుక్త = దీపించెను.

తాత్పర్యము: దేవ రూపమైన ఈ మహావీరము సవిత్ర దేవునితో కలసి ప్రయత్నించినది. సూర్యునితో కలసి ప్రకాశించినది. ఇది మహావీర గుణ వర్ణనము చేయు మఱియొక వాక్యము.

బ్రాహ్మణము. **సం దేవో దేవేన సవిత్రాకయతిష్ట సగ్ం సూర్యేణారుక్తేత్యాహ । అముం చైవాకదిత్యం ప్రవర్గ్యం చ సగ్ం శాస్తి, ఇతి ॥** (ప్ర.౫, అ.౬, వి.౩౦)

అర్థము: సం దేవో దేవేన సవిత్రాకయతిష్ట సగ్ం సూర్యేణారుక్త ఇతి ఆహ = 'దేవ రూపమైన యీ మహావీరము సవిత్ర దేవునితో కలసి ప్రయత్నము చేసెను. సూర్యునితో కలసి ప్రకాశించెను' అని మంత్రము చెప్పినది.

(ఏతత్ = ఈ దేవశబ్ద ద్వయము), అముమ్ ఆదిత్యం చ = ఈ ఆదిత్యుని, ప్రవర్గ్యం చైవ = ప్రవర్గ్యమును, సంశాస్తి = బాగుగ చెప్పుచున్నది.

తాత్పర్యము: మంత్రమువందలి దేవ శబ్ద ద్వయము ఆదిత్యుని, ప్రవర్గ్యమును బాగుగ చెప్పుచున్నది. దేవ శబ్ద ద్వయమునకు ఆదిత్యుఁడు, మహావీరము వివక్ష చేయఁబడిన అర్థమని ఈ బ్రాహ్మణము తెలియఁ జేసినది.

15. మంత్రము. **ఆయుర్దాస్త్వ మస్మభ్యం ఘర్మ వర్చోదా అసి, ఇతి ॥**

అర్థము: హే ఘర్మ! = ఓ మహావీరమా!, త్వమ్ = నీవు, అస్మభ్యమ్ = మా కొఱకు, ఆయుర్దాః = ఆయువు నొసఁగుదానవు, వర్చోదాః = తేజస్సు నొసఁగుదానవును, అసి = అగుచున్నావు.

తాత్పర్యము: ఓ మహావీరమా! నీవు మాకు ఆయుస్తేజస్సుల నొసఁగుదాన వగుచున్నావు. ఇది మహావీర గుణ వర్ణనము చేయు మఱియొక వాక్యము.

బ్రాహ్మణము. **ఆయుర్దాస్త్వ మస్మభ్యం ఘర్మ వర్చోదా అసీత్యాహ । ఆశిషమేవైతా మాశాస్తే, ఇతి ॥** (ప్ర.౫, అ.౬, వి.౩౦)

తాత్పర్యము: 'ఆయుర్దాస్త్వమ్' ఇత్యాది మంత్రార్థమును యజమానుఁడు ఆశీస్సునుగానే కోరుచున్నాఁడు. అర్థము స్పష్టము. ఇచట మంత్రము ఆయుష్పరమని చూపఁబడినది.

16. మంత్రము. **పితా నోఽసి పితా నో బోధ, ఇతి ॥**

అర్థము: హే మహావీర! = ఓ మహావీరమా!, త్వమ్ = నీవు, నః = మాకు, పితా = తండ్రివి, అసి = అగుచున్నావు. పితా (ఏవ భూత్వా) = తండ్రివే అయి, నః = మాకు, బోధ = సన్మార్గమును బోధించుము.

తాత్పర్యము: ఓ మహావీరమా! నీవు పాలక మగుటచే మాకు తండ్రి వగుచున్నావు. కావున తండ్రివే అయి మమ్ము 'ఈ పనిని చేయు'మని సన్మార్గమును బోధించుము. ఇది మహావీర గుణ వర్ణనము చేయు మఱియొక వాక్యము.

బ్రాహ్మణము. **పితా నోఽసి పితా నో బోధేత్యాహ । బోధయత్యేవైనమ్, ఇతి ॥** (ప్ర.౫, అ.౬, వి.౩౨)

అర్థము: పితా నోఽసి పితా నో బోధ ఇతి ఆహ = ఓ మహావీరమా! నీవు మాకు పిత వగుచున్నావు. కనుక మాకు సన్మార్గమున బోధించుమని మంత్రము చెప్పినది. ఏనమ్ = ఈ యజమానుని, బోధయత్యేవ = బోధించవలసినదియే.

తాత్పర్యము: మహావీర కర్మయందు ప్రవృత్తుఁడైన యజమానునకు ఉత్తర కర్తవ్యము బోధించవలసిన ఆవశ్యకత కలదని ఈ బ్రాహ్మణము తెలియఁజేయుచున్నది.

17. మంత్రము. ఆయుర్ధా స్తనూధాఃపయోధాః। వర్చోదా వరివోదా ద్రవి।

ణోదాః (౪)। అన్తరిక్షప్ర ఉరోర్వరీయాన్। అశీమహి త్వా మా

మా హిగ్ంసీ, ఇతి ॥

అర్థము: (అయమ్ = ఈ మహావీరము), ఆయుర్ధాః = దీర్ఘమైన ఆయువును సంపాదించునట్టిది. తనూధాః = శరీర పాటవమును సంపాదించునట్టిది. పయోధాః = క్షీర సమృద్ధిని సంపాదించునట్టిది. వయోదాః = కాంతి నొసఁగునట్టిది. వరివోదాః = పూజ నొసఁగునట్టిది. ద్రవిణోదాః = ధనము నొసఁగునట్టిది. అన్తరిక్షప్రాః = తన నుండి పుట్టిన జ్వాలచే అంతరిక్షమును పూరించునట్టిది. ఉరోః = విశాలమైన వస్తువుకంటెను, వరీయాన్ = వివృతమైనది. తాదృశ హే మహావీర! = అటువంటి ఓ మహావీరమా!, త్వామ్ = నిన్ను, అశీమహి = వ్యాపింతుము. మా = వ్యాపించుచున్న నన్ను, మా హింసీః = హింసింపకుము.

తాత్పర్యము: ఓ మహావీరమా! నీవు దీర్ఘాయువును, శరీర పాటవమును, క్షీరసమృద్ధిని సంపాదించుదానవు. ఆ విధముగ కాంతిని, పూజను, ధనమును ఇచ్చుదానవు. నీ నుండి పుట్టిన జ్వాలచే అంతరిక్షమును పూరించు చున్నదానవు. విశాల వస్తువుకంటె ఇంకను వివృతమైన దానవు. అటువంటి మహావీరమా! నిన్ను పొందుదుము. పొందు చున్న నన్ను హింసింపకుము. ఇది మహావీర గుణ వర్ణనము చేయు మఱియొక వాక్యము.

18. మంత్రము. త్వమగ్నే గృహపతి ర్వినామసి। విశ్వాసాం మానుషీణామ్।

శతం పూర్భిర్యవిష్ఠ పాహ్యగ్ంహసః। సమేద్ధారగ్ం శతగ్ం హిమాఃl

తన్వావిణగ్ం హార్దివానమ్। ఇహైవ రాతయఃసన్తు, ఇతి ॥

అర్థము: హే అగ్నే! = ఓ అగ్నీ! త్వమ్ = నీవు, మానుషీణామ్ = మనుష్య జాతీయులైన, విశ్వాసాం విశామ్ = సర్వ ప్రజలకు, గృహపతిః = గృహస్వామివి, అసి = అగుచున్నావు. హే యవిష్ఠ! = ఓ యువతమా!, పూర్భిః = ధనాదులయొక్క పూరణములచే, శతమ్ = శత సంవత్సరాయువును, పాహి = రక్షించుము. శతం హిమాః = శత సంవత్సరములు సమేద్ధారమ్ = బాగుగ అభివృద్ధి యుక్తుఁడను, తన్వావిణమ్ = నీ పాలనమునకు పూర్వము కర్మయందు అలసుఁడను, హార్దివానమ్ = నీ పాలనమున కనంతరము హృదయ గత కర్మోత్సాహ వంతుఁడను నగు, మామ్ = నన్ను, అంహసః = పాపమునుండి, పాహి = రక్షించుము. రాతయః = నీవు చేయు ఫలదానములు, ఇహైవ = ఈ కర్మయందు, సన్తు = ఉండుఁగాక.

తాత్పర్యము: ఓ అగ్నీ! నీవు మనుష్య జాతీయులైన సర్వ ప్రజలకు గృహస్వామి వగుచున్నావు. యువతముఁడవైన ఓ అగ్నీ! ధనాదుల పూరణములచే శత సంవత్సరముల ఆయువును రక్షించుము. ఆ విధముగ శత సంవత్సరములు అభివృద్ధి యుక్తుఁడను, నీ పాలనమునకు పూర్వము కర్మయందు అలసుఁడను, నీ

పాలనమున కనంతరము హృదయమందు కర్మోత్సాహము కలవాఁడను నగు నన్ను పాపమునుండి రక్షించుము. నీ సంబంధములైన ఫల దానములు ఈ కర్మయందే ఉండుఁగాక. అగ్నిరూపమున స్తుతించుటకై ఆమ్నాతమైన ఋక్కు ఇది.

19. మంత్రము. త్వష్టీమతీ తే సపేయ। సురేతా రేతో దధానా। వీరం విదేయ

తవ సన్దృశి। మాకహాగ్ం రాయస్పోషేణ వియోషమ్ (౫), ఇతి ॥

రోచతే సూర్యాయ త్వా దేవాయువం ద్రవిణోదా దధాన్తా ద్యౌ చ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థః ప్రపాఠకే సప్తమోఽనువాకః ॥ ౭ ॥

అర్థము: హే మహావీర! = ఓ మహావీరమా! తే = నీయొక్క, (ప్రసాదాత్ = అనుగ్రహము వలన), త్వష్టీమతీ = (యోనియందు ఉంచఁబడిన రేతస్సునందు రూపములను విశేషముగఁ జేయునట్టి) త్వష్ట్ర శబ్దముతోఁ గూడినదాన నగుచు, సపేయ = పతితో కలసికొందును. (తతః = ఆ సంగమనమున కనంతరము), సురేతాః = శోభన పుత్రోత్పాదక రేతస్సుతోఁ గూడినదాన నగుచు, రేతః దధానా = పతి సంబద్ధమైన రేతస్సును ధరించుచున్నదానన్నై, తవ = నీయొక్క, సందృశి సతి = కటాక్షము ఉండఁగా, వీరమ్ = కర్మయందు శూరుఁడైన పుత్రుని, విదేయ = పొందుదును. అహమ్ = నేను, (త్వత్ప్రసాదాత్ = నీ యనుగ్రహమువలన), రాయస్పోషేణ = ధనపుష్టిచేత, మా వియోషమ్ = వియుక్తురాలను కాను.

తాత్పర్యము: ఓ మహావీరమా! నీ యనుగ్రహమువలన యజమాన పత్నినైన నేను సిక్తమైన రేతస్సునందు విశేషాకారముగ రూపములను చేయునట్టి త్వష్ట్ర(ప్రజాపతి వాచకమైన త్వష్ట) శబ్దముతో కూడినదాన నగుచు పతితో కలసికొందును. సంగమనానంతరము శోభన పుత్రోత్పాదక రేతస్సుతో కూడినదాన నగుచు ఆ పతి సంబద్ధమేయైన రేతస్సును ధరించుచున్నదానవై నీ కటాక్షము కలుగుచుండఁగా కర్మశూరుఁడైన పుత్రుని పొందుదును. నేను నీ యనుగ్రహము వలన ధనపుష్టిచే వియుక్తురాలను కాను. ప్రతిప్రస్థాత యజమాన పత్నిచేత ఈ మంత్రమును పఠింపఁజేయవలెను.

చతుర్థ ప్రపాఠకము నందు సప్తమానువాకము సమాప్తము.

బ్రాహ్మణము. సప్తైతేఽవకాశా భవన్తి। పఙ్క్తియై దశమఃl సప్త వై పురుషే ప్రాణాఃl

నాభీ ర్దశమీ। ప్రాణానేవ యజమానే దధాతి। అథో దశాక్షరా

విరాట్। అన్నం విరాట్। విరాజైవాన్నాద్య మవరున్ధే, ఇతి ॥ (ప్ర.౫, అ.౬, వి.33)

అర్థము: ఏతే అవకాశాః = ఈ మంత్రములు, నవ = నవ సంఖ్యాకములు, భవన్తి = అగుచున్నవి. దశమః = దశమ మంత్రము, పత్న్యై = యజమాన పత్నికి సంబంధించినది. పురుషే = పురుషునియందు, ప్రాణాః = ప్రాణములు, నవ వై = నవ సంఖ్యాకములే. నాభిః = నాభి, దశమీ = పదవది. అథో = మఱియు, విరాట్ = విరాట్పురుషుఁడు, దశాక్షరా = పది అక్షరములు కలవాఁడు. విరాట్ = విరాట్పురుషుఁడు, అన్నమ్ = అన్న స్వరూపుఁడు. విరాజైవ = విరాట్టుచేతనే, అన్నాద్యమ్ = శ్రేష్ఠమైన అన్నమును, అవరున్ధే = పొందుచున్నాఁడు.

తాత్పర్యము: అవకాశయన్తే = అర్థం ప్రకాశయన్తే ఇతి అవకాశాః = మంత్రాః. అర్థమును ప్రకాశింపఁజేయునవి అవకాశములు = మంత్రములు. ఆ మంత్రములు ఈ యనువాకమునందు తొమ్మిది ఉన్నవి. వానిలో "అపశ్యం గోపామ్" అనునది ఒక మంత్రము. "అత్ర ప్రాహీః" ఇత్యాదులైన ఋతు విషయ మంత్రములు ఆఱు. 'తపోజామ్' ఇత్యాదికము, 'మా మా హిగ్ంసీః' ఇత్యంతమునైన వాక్య జాతము ఒక మంత్రము. 'త్వమగ్నే' ఇత్యాదికము, 'రాతయః సన్తు' ఇత్యంతమునైనది ఒక మంత్రము. ఈ విధముగ తొమ్మిది మంత్రములు ఆమ్నాతము లైనవి. 'త్వష్టిమతి తే సపేయ' ఇత్యాదికము యజమాన పత్ని మంత్రము దశమము. పురుష శరీరమునందు ఛిద్రగతములైన ప్రాణములు తొమ్మిది ఉన్నవి. నాభి దశమము. కనుక మంత్ర గత సంఖ్యా సామ్యమువలన అధ్వర్యుఁడు యజమానుని యందు ప్రాణములనే సుస్థితములనుగాఁ జేసినవాఁ డగుచున్నాఁడు. మఱియు విరాట్టు దశాక్షరములు కలవాఁడు. అన్నము విరాట్స్వరూపము. కనుక యజమానుఁడు విరాట్టు ద్వారా శ్రేష్ఠమైన అన్నమును పొందును. ఈ బ్రాహ్మణము ఈ యనువాకము నందలి మంత్ర సంఖ్యను తెలియఁ జేసినది.

బ్రాహ్మణము. యజ్ఞస్య శిరోఽచ్ఛిద్యత । తద్దేవా హోత్రాభిః ప్రత్యదధుః ।
బుత్విజోఽవేక్షన్తే । ఏతా వై హోత్రాః । హోత్రాభిరేవ యజ్ఞస్య శిరః
ప్రతిదధాతి, ఇతి ॥ (ప్ర.గ, అ.ఒ, వి.౩౪)

అర్థము: యజ్ఞస్య = యజ్ఞపురుషుని యొక్క, శిరః = శిరము, అచ్ఛిద్యత = ధనుష్కోటిచే ఛేదించఁబడెను. తత్ = ఆ శిరమును, దేవాః = దేవతలు, హోత్రాభిః = ప్రత్యవేక్షణాది క్రియలచే, ప్రత్యదధుః = యజ్ఞ శరీరమునందు తిరిగి స్థాపించిరి. బుత్విజః = ఋత్విజులు, అవేక్షన్తే = మహావీరమును చూడవలెను. ఏతాః వై = ఈ అవేక్షణ క్రియలే, హోత్రాః = హోత్ర శబ్ద వాచ్యములు. హోత్రాభిరేవ = ప్రత్యవేక్షణ క్రియలచేతనే, యజ్ఞస్య = యజ్ఞము యొక్క, శిరః = శిరమును, ప్రతిదధాతి = యజమానుఁడు స్థాపించినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: ధనుష్కోటిచే యజ్ఞ పురుషుని శిరము ఛిన్నమైనప్పుడు దేవతలు ఆ శిరమును అవేక్షణ క్రియలచే యజ్ఞ శరీరమునందు తిరిగి స్థాపించిరి. హోమ నిష్పాదికలైన ఋత్విజుల యొక్క ప్రత్యవేక్షణ క్రియలే హోత్ర శబ్ద వాచ్యములు. కావున ఋత్విజులు మహావీర రూపమైన యజ్ఞశిరమును చూడవలెను. ఋత్విజుల యొక్క ఈ ప్రత్యవేక్షణ క్రియలచేతనే యజ్ఞశిరము ప్రతిహిత (స్థాపిత) మగుచున్నది. పూర్వోక్తములైన మంత్రములచే సాధ్యమైన మహావీరావేక్షణ మిచట విధించఁబడినది.

బ్రాహ్మణము. రుచిత మవేక్షన్తే । రుచితాద్వై ప్రజాపతిః ప్రజా అసృజత ।
ప్రజానాగ్ం సృష్ట్యై, ఇతి ॥ (ప్ర.గ, అ.ఒ, వి.౩౫)

అర్థము: రుచితమ్ = రుచి ధాత్వర్థ ప్రతిపాదకములైన 'అగ్నిష్ట్వా' ఇత్యాది మంత్రములచే అభిమంత్రితమైన మహావీరమును, అవేక్షన్తే = ఋత్విజులు చూడవలెను. రుచితాత్ వై = అభిమంత్రితమైన మహావీరము వలననే, ప్రజాపతిః = ప్రజాపతి, ప్రజాః = ప్రజలను, అసృజత = సృజించెను. (ఏతత్ = అభిమంత్రణానంతర కాలీనమైన ఈ అవేక్షణము), ప్రజానామ్ = ప్రజల యొక్క, సృష్ట్యై = సృష్టికొఱకు, భవతి = అగుచున్నది.

తాత్పర్యము: షష్ఠానువాకమునందు "అగ్నిష్ట్వా వసుభిః పురస్తా ద్రోచయతు" ఇత్యాది మంత్రములు మహావీరమునభిమంత్రించుటకై ఆమ్నాతము లైనవి. ఆ అభిమంత్రణ మంత్రములందు అన్నిటియందును రుచి ధాతువు ప్రయుక్తమైనది. కనుక రుచిధాత్వర్థ ప్రతిపాదకములైన "అగ్నిష్ట్వా" ఇత్యాది మంత్రములచే అభిమంత్రితమైన మహావీరము రుచిత మనఁబడుచున్నది. ఆ అభిమంత్రితమైన మహావీరమును ఋత్విజులు చూడవలెను. అనఁగా అభిమంత్రణానంతరము మహావీరమును చూడవలెనని యర్థము. అభిమంత్రితమైన మహావీరము వలనే ప్రజాపతి ప్రజలను సృజించెను. కనుక ఇచటఁ గూడ ఇట్టి అవేక్షణము ప్రజా సృష్టికగును. మహావీరమువకు అభిమంత్రణానంతర కాలీనమైన అవేక్షణ విధించఁబడినది.

బ్రాహ్మణము. రుచిత మవేక్షన్తే । రుచితం వై బ్రహ్మవర్చసమ్ । బ్రహ్మవర్చసినో
భవన్తి, ఇతి ॥ (ప్ర.గ, అ.ఒ, వి.౩౬)

అర్థము: రుచితమ్ = అభిమంత్రితమైన మహావీరమును, అవేక్షన్తే = ఋత్విజులు చూడవలెను. రుచితాత్ వై = అభిమంత్రితమైన మహావీరము (ప్రవర్గ్యము) వలననే, పర్జన్యః = మేఘము, వర్షతి = వర్షించుచున్నది. (అతః = ఇందువలన, అత్రాపి = ఇచటఁ గూడ, రుచితావేక్షణే సతి = అభిమంత్రితము నవేక్షించుట కలుగఁగా), పర్జన్యః = మేఘము, వర్షుకః = వర్షణ శీలము, భవతి = అగుచున్నది. ప్రజాః = ప్రజలు, సమేధన్తే = బాగుగ వృద్ధి నొందుదురు.

తాత్పర్యము: అభిమంత్రిత మహావీరమును ఋత్విజులు చూడవలెను. అభిమంత్రిత మహావీరమువలననే కర్మానుష్ఠాన ద్వారా ఆదిత్య ప్రాప్తిచే మేఘము వర్షించుచున్నది. కనుక ఇచట రుచితము నవేక్షించినచో మేఘము వర్షించునది యగుము. ప్రజలును బాగుగా వృద్ధి నొందుదురు. శ్రుతి యిచట పూర్వోక్త వీక్షణ విధిని అనువదించి ప్రశంసించినది.

అర్థము: రుచితమ్, అవేక్షన్తే బ్రహ్మవర్చసమ్ = శ్రుతాధ్యయన సంపత్తి, రుచితం భవతి వై = తప్పక విద్వత్సభయందు ప్రకాశిత మగుచున్నది. అతః = ఈ కారణమువలన, బ్రహ్మవర్చసినః భవన్తి = రుచితావేక్షణముచే ఋత్విజులు బ్రహ్మవర్చస యుక్తులగుచున్నారు.

తాత్పర్యము: ఋత్విజులు రుచితము నవేక్షించవలెను. శ్రుతాధ్యయన సంపత్తి విద్వత్సభయందు తప్పక ప్రకాశిత మగుచున్నది. కనుక రుచితావేక్షణముచే ఋత్విజులు బ్రహ్మవర్చస యుక్తు లగుదురు. ఇచట రుచితావేక్షణ ప్రకారాంతరమున మఱల ప్రశంసించఁబడినది.

బ్రాహ్మణము. అధీయన్తోఽవేక్షన్తే । సర్వ మాయు ర్యన్తి, ఇతి ॥ (ప్ర.గ, అ.౬, వి.౩౮)

అర్థము: అధీయన్తః = 'అపశ్యం గోపామ్' ఇత్యాది మంత్రములను పఠించుచున్నవారై, అవేక్షన్తే = మహావీరమును చూడవలెను. సర్వమ్ ఆయుః యన్తి = సంపూర్ణమైన ఆయువును పొందుదురు.

తాత్పర్యము: ఋత్విజులు ఈ సప్తమానువాకమునం దామ్నాతములైన 'అపశ్యం గోపామ్' ఇత్యాది మంత్రములను పఠించుచు మహావీరము నవేక్షించవలెను. అప్పుడు వారు మంత్ర సామర్థ్యము వలన సంపూర్ణమైన ఆయువును పొందుదురు. ఇచట అవేక్షణమునందు పూర్వోక్త మంత్రములు విధించఁబడినవి.

బ్రాహ్మణము. న పత్న్యవేక్షేత । యత్పత్న్యవేక్షేత । ప్రజాయేత । ప్రజాం

త్వష్ట్రే నిర్దహేత్ । యన్నావేక్షేత । న ప్రజాయేత । నాస్యై ప్రజాం

నిర్దహేత్ । తిరస్కృత్య యజ్ఞర్వాపయతి । ప్రజాయతే । నాస్యై

ప్రజాం నిర్దహతి, ఇతి ॥ (ప్ర.గ, అ.౬, వి.౩౯)

అర్థము: పత్నీ = యజమాన పత్ని, నావేక్షేత = మహావీరమును చూడరాదు. పత్నీ = పత్ని, అవేక్షేత యత్ = చూచుచో, ప్రజాయేత = సంతానమును ప్రసవించును. అస్యై (స్యాః) = ఈ పత్ని యొక్క, ప్రజాంతు = సంతానమునైతే, నిర్దహేత్ = మహావీరము దహించును. నావేక్షేత యత్ = మహావీరమును చూడనిచో, న ప్రజాయేత = సంతానమును ప్రసవించదు. అస్యై (స్యాః) = ఈమెయొక్క, ప్రజామ్ = సంతానమును, న నిర్దహేత్ = మహావీరము దహించదు. (అతః = ఇందువలన), తిరస్కృత్య = కొంత కాలమును గడపి, యజ్ఞాః = 'త్వష్ట్రిమతీ' ఇత్యాది మంత్రమును వాచయతి = పఠింపఁజేయవలెను. ఏవం కృతే సతి = ఇట్లు చేయఁగా, ప్రజాయతే = సంతానమును ప్రసవించును. అస్యై = ఈమెయొక్క, ప్రజామ్ = సంతానమును, న నిర్దహతి = మహావీరము దహించదు.

తాత్పర్యము: మహావీరమును యజమాన పత్ని చూడవలెనా? చూడరాదా? అను ప్రశ్న యేర్పడుచున్నది. చూచినచో యజమాన పత్ని ప్రజోత్పత్తి లక్షణమైన గుణము ఉన్నను సంతానమును మహావీరము దహించును. ఇది యొక దోషము. కావున చూడరాదని ఒక పక్షము. చూడరాదను పక్షమున నిర్దాహము లేకున్నను, ప్రజోత్పత్తి

కలుగదనెడి మఱియొక దోషము ఏర్పడుచున్నది. కనుక దోష ద్వయము లేకుండుటకై కొంత వ్యవధానతో పత్నిచే 'త్వష్ట్రిమతీ' ఇత్యాది మంత్రమును ప్రతిప్రస్థాత పఠింపఁ జేయవలెను. ఈ పక్షమున ఆమెకు ప్రజోత్పత్తి కలుగును. మహావీరము ఆ సంతానమును దహించదు. ఇచట యజమాన పత్నికి కొంచెము విశేషము విధించఁబడినది.

బ్రాహ్మణము. త్వష్ట్రిమతీ తే సపేయేత్యాహ । సహైద్ధి ప్రజాః ప్రజాయన్తై, ఇతి ॥ (ప్ర.గ, అ.౬, వి.౪౦)

అర్థము: త్వష్ట్రిమతీ తే సపేయ ఇతి ఆహ = ఓ మహావీరమా! నీ యనుగ్రహము వలన యోనియందు సిక్తమైన రేతస్సునందు విశేషాకారమున రూపములను చేయునట్టి త్వష్టకు వాచకమైన త్వష్ట్ర శబ్దముతో కూడినదాన నగుచు పతితో కలసికొందునని మంత్రము చెప్పినది. సపాత్ = స్త్రీ పురుషుల కలయిక వలన, ప్రజాః = ప్రజలు, ప్రజాయన్తై హి = ప్రకర్షముగ పుట్టుచున్నారు కదా!

తాత్పర్యము: స్త్రీ పురుషుల సమవాయమువలన ప్రజోత్పత్తి కలుగుట ప్రసిద్ధము కనుక మంత్రమునందు 'సపేయ' అని ఆమ్నాతమైనది. మంత్రమునందలి 'సపేయ' అను వదము యొక్క తాత్పర్య మిచట ప్రదర్శితమైనది.

బ్రాహ్మణమునందు షష్ఠానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థః ప్రపాఠకేఽష్టమోఽనువాకః ।

1. మంత్రము. దేవస్య త్వా సవితుః ప్రసవే । అశ్వినో ర్బాహుభ్యామ్ ।

పూష్ణో హస్తాభ్యా మాదదే, ఇతి ॥

అవతారిక: సప్తమానువాకమునందు మహావీరావేక్షణము చెప్పఁబడినది. ఈ అష్టమానువాకము నందు ఆజ్యయుక్త మహావీరమునందు పయఃప్రక్షేపణ మనెడి ప్రపంచనము చెప్పఁబడుచున్నది.

వివరణము: హే రశనే!, అని సంబోధించవలెను. ద్వితీయానువాకము నందు ఈ మంత్రము వ్యాఖ్యానించఁబడినది. ఈ మంత్రమును పఠించుచు రశనను గ్రహించవలెను. "సావిత్రేణ రశనా మాదాయ" అని సూత్రము.

బ్రాహ్మణము. దేవస్య త్వా సవితుః ప్రసవ ఇతి రశనా మాదత్తే ప్రసూత్యై ।

అశ్వినో ర్బాహుభ్యా మిత్యాహ । అశ్వినౌ హి దేవానా మధ్వర్యూ ।

అస్తామ్ । పూష్ణో హస్తాభ్యా మిత్యాహ యత్యై, ఇతి ॥ (ప్ర.౫, అ.౬, వి.౦)

వివరణము: ఈ బ్రాహ్మణము పూర్వము వ్యాఖ్యానించఁబడినది.

2. మంత్రము. అదిత్యై రాస్నాసి ।

అర్థము: హే రశనే!, త్వమ్, అదిత్యై = భూమి రూప ధేనువుకొఱకు, రాస్నా = బంధనార్థమైన రశనవు, అసి = అగుచున్నావు.

తాత్పర్యము: స్పష్టము. ఈ మంత్రమును పఠించుచు రశనను అభిమంత్రించవలెను.

బ్రాహ్మణము. అదదేఽదిత్యై రాస్నాసీత్యాహ యజుష్కృత్యై, ఇతి ॥ (ప్ర.౫, అ.౬, వి.౨)

అర్థము: 'ఆదదే' అనునది పూర్వ మంత్ర శేషము. యజుష్కృత్యై = మంత్రముచే నిష్పాదనము కొఱకు, ఆదదేఽదిత్యై రాస్నాసి ఇతి ఆహ = ఆదదే అదిత్యై రాస్నా అసి అని శ్రుతి చెప్పెను.

తాత్పర్యము: మంత్రము స్పష్టార్థ మగుటవలన పాఠమే దానికి వ్యాఖ్యానమని ఈ బ్రాహ్మణము వివరించినది. యజుషా = మంత్రేణ, కృతిః = నిష్పాదనమ్, యజుష్కృతిః తత్ప్రతిపిద్దికై దీనిచే అభిమంత్రణమని భావము.

3. మంత్రము. ఇడ ఏహి । అదిత ఏహి । సరస్వత్యేహి ।

అర్థము: హే ఇడే! = ఓ ఇడా నామక ధేనూ, ఏహి = రమ్ము. హే అదితే? = ఓ అదితి నామక ధేనూ!, ఏహి = రమ్ము. హే సరస్వతి! = ఓ సరస్వతీ నామక ధేనూ!, ఏహి = రమ్ము. (ఇతి = అని, ఘర్మదుఘామ్ = క్షీరమును స్రవించు గోవును, ఆహ్వాయతి = ఆహ్వానించవలెను).

తాత్పర్యము: 'ఇడ, అదితి సరస్వతి' అను నామములు గల ఓ ధేనూ! రమ్ము. ఇడాదులు గో నామధేయములు. ఆ పేర్లతో ధేనువుమ సంబోధించి మెల్లగా ఆహ్వానించవలెను.

బ్రాహ్మణము. ఇడ ఏహ్యదిత ఏహి సరస్వత్యేహీత్యాహ । ఏతాని వా అస్యై దేవనామాని । దేవనామై రేవైనా మాహ్వాయతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౬, వి.౩)

అర్థము: ఇడే ఏహి అదితే ఏహి సరస్వతి ఏహి ఇతి ఆహ = ఓ ఇడా రమ్ము. ఓ అదితీ రమ్ము. ఓ సరస్వతీ! రమ్ము అని మంత్రము చెప్పినది. ఏతాని = ఇవి, అస్యై(స్యాః) = ఈ గోవునకు, దేవనామాని వై = దేవలోకమునందు ఏర్పడిన పేర్లు. దేవనామైరేవ = దేవనామముల చేతనే, ఏనామ్ = ఈ ధేనువును, ఆహ్వాయతి = ఆహ్వానించిన వాఁడగుచున్నాఁడు.

తాత్పర్యము: అధ్వర్యుఁడు 'ఇడ ఏహి' అదితి ఏహి సరస్వతి ఏహి అని ధేనువు నాహ్వానించుటచే ఇడాదులు ఈ గోవునకు దేవలోకము నందు ఏర్పడుట వలన దేవనామముల చేతనే ఈ ధేనువు నాహ్వానించినవాఁ డగుచున్నాఁడు. ఇట మంత్ర తాత్పర్యము చూపఁబడినది. వక్ష్యమాణాహ్వానముచే పునరుక్తిని నివారించుటకై 'ఏతాని వా అస్యై దేవనామాని' అని దేవనామాని అను పదము విశేషించఁబడినది.

4. మంత్రము. అసావేహి । అసావేహి । అసావేహి (౧) ।

అర్థము: అసౌ = అసౌ అను శబ్దముచే నిర్దేశించఁబడిన ఓ గంగా!, ఏహి = రమ్ము. అసౌ, ఏహి. అసౌ, ఏహి (ఇతి = అని, ఘర్మదుఘామ్ = క్షీరమును స్రవించునట్టి గోవును ఆహ్వానించవలెను).

తాత్పర్యము: లోకమునందు యజమానులు తమ గోవులను గంగ, కావేరి, ఇత్యాది నామములతో పిలుచుకొనుచుందురు. అట్టి నామములను సూచించునది మంత్రమునందలి 'అసౌ' శబ్దము. ఓ గంగా! ఇచటకు రమ్ము అని ధేనువుమ అధ్వర్యుఁడు ఆహ్వానించవలెను. గంగ ఇత్యాది నామధేయములు మనుష్యులు వ్యవహరించునట్టివి.

బ్రాహ్మణము. అసావేహ్యసావేహ్యసావేహీత్యాహ । ఏతాని వా అస్యై మనుష్య నామాని । మనుష్యనామై రేవైనా మాహ్వాయతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౬, వి.౪)

అర్థము: అసౌ ఏహి అసౌ ఏహి అసౌ ఏహి ఇతి ఆహ = అసౌ అను శబ్దముచే నిర్దేశించఁబడిన ఓ ధేమా! రమ్ము అని యీ విధముగ మంత్రము చెప్పినది. ఏతాని = ఇవి, ఆస్యై (స్యాఃఁ) = ఈ ధేనువునకు, మనుష్య నామానియై = మనుష్యులచే వ్యవహరించఁబడునట్టి నామధేయములే. మనుష్య నామైరేవ = మనుష్య నామములచేతనే, ఏనామ్ = ఈ ధేనువును, ఆహ్వయతి = ఆహ్వానించినవాఁ డగుచున్నాఁడు

తాత్పర్యము: లోకమునందు మనుష్యులు తమ ధేనువులను గంగ ఇత్యాది నామధేయములచే వ్యవహరించుచుందురు. ఆ మనుష్య వ్యవహారములోని నామములను అసౌ అను శబ్దము నిర్దేశించుచున్నది. ఈ నామములచే ఆహ్వానించుటవలన అధ్వర్యుఁడు మనుష్య నామములచేతనే ఆహ్వానించినవాఁ డగుచున్నాఁడు.

బ్రాహ్మణము. షట్సంపదస్త్రై । షడ్వా ఋతవఃఁ । ఋతుభి రేవైనా మాహ్వా

యతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౭, వి.౫)

అర్థము: షట్ సంవద్యన్త్రై = దేవ నామములు, మనుష్య నామములు కలసి ఆఱు ఏర్పడుచున్నవి. ఋతవఃఁ = ఋతువులు, షట్ వై = షట్సంఖ్యాకములే. ఋతుభిఃఁ ఏవ = ఋతువులచేతనే, ఏనామ్ = ఈ ధేనువును, ఆహ్వయతి = ఆహ్వానించినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: ద్విధాహ్వాన సంఖ్య ఆఱు అయినది. వసంతాది ఋతువులు ఆఱు. కనుక సంఖ్యా సామ్యమువలన అధ్వర్యుఁడు ఋతువుల చేతనే ఈ ధేనువు నాహ్వానించినవాఁ డగుచున్నాఁడు. మూఁడు దేవ నామములు, మూఁడు మనుష్య నామములు అగుటచే షట్సంఖ్య సంపన్న మగుచున్నది.

5. మంత్రము. అదిత్యా ఉష్ణీషమసి ।

అర్థము: (హే రశనే! = ఓ రశనా!, త్వమ్ = నీవు), అదిత్యాఃఁ = భూమి రూప ధేనువునకు, ఉష్ణీషమ్ = ఉష్ణీష స్థానీయము అసి = అగుచున్నావు. రశన = అవు పలుపు. ఉష్ణీషము = కిరీటము.

తాత్పర్యము: ఓ రశనా! నీవు భూమిరూప ధేనువునకు కిరీట స్థానీయ మగుచున్నావు. ఈ మంత్రము చదువుచు అవుపలుపును అవునై ఉంచవలెను.

బ్రాహ్మణము. అదిత్యా ఉష్ణీష మసీత్యాహ । యథా యజురేవైతత్, ఇతి ॥ (ప్ర.౫, అ.౭, వి.౬)

వివరణము: 'అదిత్యా ఉష్ణీషమసి' అను మంత్రముయొక్క అర్థము స్పష్టమే. విశేషముగ వ్యాఖ్యానింప వలసినది ఏదియు లేదని అర్థము.

6. మంత్రము. వాయుర స్యైడఃఁ ।

అర్థము: హే ఐడఃఁ! = ఇడయొక్క అపత్యమైన ఓ వత్సమా! త్వమ్ = నీవు, వాయుఃఁ = వాయు స్వరూపము, అసి = అగుచున్నావు.

తాత్పర్యము: ఇడ యనునది ధేనువుయొక్క నామధేయముగా పూర్వము పేర్కొనఁబడినది. అట్టి ఇడయొక్క సంతానమైన దూడ వాయుస్వరూపమని అర్థము. ఈ మంత్రము చదువుచు ఒక రశనను ఆవుదూడపైని ఉంచవలెను.

బ్రాహ్మణము. వాయుర స్యైడ ఇత్యాహ । వాయుదేవత్యో వై వత్సఃఁ, ఇతి ॥ (ప్ర.౫, అ.౭, వి.౭)

అర్థము: వాయురసి ఐడఃఁ ఇతి ఆహ = గో వత్సము వాయు స్వరూపమని మంత్రము చెప్పినది. వత్సఃఁ = గో వత్సము, వాయుదేవత్యఃఁ వై = వాయుదేవతాకమే.

తాత్పర్యము: గోవత్సము వాయుదేవతాకము కనుక వాయు స్వరూపమని మంత్రము చెప్పినది. వత్సాపకరణ ప్రకరణమందు 'వాయవఃఁ స్థ' అని ఆమ్నాత మగుటవలన గో వత్సమునకు వాయు దేవత్యత్వము సిద్ధించినది. మఱియొక బ్రాహ్మణమునందు "వాయుర్వత్సఃఁ" అని చెప్పఁబడినది.

7. మంత్రము. పూషా త్వోపావసృజతు । అశ్విభ్యాం ప్రదాపయ ।

అర్థము: (హే వత్స! = ఓ వత్సమా!), త్వా = నిన్ను, పూషా = పూష నామక దేవుఁడు, ఉపావసృజతు = స్తనపానమునకై ధేను సమీపమున విడుచుఁగాక. (త్వం చ = నీవును), అశ్విభ్యామ్ = అశ్వినీ దేవతల కొఱకు, ప్రదాపయ = పయస్సును ప్రకృష్టముగ ఇప్పించుము.

తాత్పర్యము: ఓ గోవత్సమా! పూష దేవుఁడు స్తనపానము కొఱకు నిన్ను ధేనువు దగ్గఱ విడుచుఁగాక. నీవును అశ్వినీ దేవతల కొఱకు క్షీరమును ప్రకర్షముగ ఇప్పించుము. ఈ మంత్రము చదువుచు స్తనపానమునకై వత్సమును ధేనువు సమీపమున విడువవలెను. 'అశ్విభ్యాం ప్రదాపయ' అనునది మంత్రశేషము.

బ్రాహ్మణము. పూషా త్వోపావసృజత్విత్యాహ । పౌష్ణా వై దేవతయా పశవఃఁ ।

స్వయైవైనం దేవతయోపావసృజతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౭, వి.౮)

అర్థము: పూషా త్వా ఉపావసృజతు ఇతి ఆహ = 'ఓ వత్సమా! నిన్ను పూష దేవుఁడు అవుదగ్గఱ విడుచుఁగాక' అని మంత్రము చెప్పినది. పశవఃఁ = పశువులు, దేవతయా = దేవతచే, పౌష్ణాఃఁ వై = పూష దేవ సంబంధులే. (ఏవం కృతే సతి = ఈ విధముగ చేయఁబడఁగా), స్వయా దేవతయైవ = స్వదేవతచేతనే, ఏనమ్ = ఈ వత్సమును, ఉపావసృజతి = అవు దగ్గఱ విడిచిన వాఁడగుచున్నాఁడు.

తాత్పర్యము: దేవతా విషయమున పశువులు పూష దేవ సంబంధులే కనుక పూష దేవుఁడు వత్సమును అవు దగ్గఱకు విడుచుఁగాక యని మంత్రము చెప్పినది. పూష దేవుఁడు పోషకుఁ డగుటవలన పశువులకు దేవుఁడు. ఆ పూష దేవుఁడు వత్సమును విడుచుటవలన పశువుల దేవతచేతనే ఈ వత్సమును యజమానుఁడు విడిచినవాఁ డగుచున్నాఁడు. మంత్రముయొక్క పూర్వ భాగమునందలి పూష శబ్దము యొక్క తాత్పర్యము ఇచట చూపఁబడినది.

బ్రాహ్మణము. అశ్విభ్యాం ప్రదాపయేత్యాహ। అశ్వినౌ వై దేవానాం భిషజౌ।
తాభ్యామేవాస్మై భేషజం కరోతి, ఇతి ॥ (ప్ర.గ, అ.౭, వి.౯)

అర్థము: అశ్విభ్యాం ప్రదాపయ ఇతి ఆహ = అశ్వినీ దేవతల కొఱకు క్షీరమును ఇప్పించుమని మంత్రము చెప్పినది. అశ్వినౌ వై = అశ్వినీ దేవతలే, దేవానామ్ = దేవతలకు, భిషజౌ = వైద్యులు. (అతః = ఈ కారణమువలన, అయమ్ ఈ యజమానుఁడు), తాభ్యామేవ = ఆ అశ్వినీ దేవతలచేతనే, అస్మై = ఈ వత్సము కొఱకు, భేషజమ్ = ఔషధమును, కరోతి = చేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: అశ్వినీ దేవతలే దేవతలకు వైద్యులగుటవలన అశ్వినీ దేవతల కొఱకు క్షీరము నిప్పించుమని మంత్రము చెప్పినది. దీనివలన యజమానుఁడు ఆ అశ్వినీ దేవతలచేతనే ఈ వత్సము కొఱకు ఔషధమును చేసిన వాఁడగుచున్నాఁడు. వత్సమునకు క్షీరము ఔషధ మగుట ప్రత్యక్షము. అశ్వినీ దేవతలకైనచో హవిఃప్రదానము ద్వారా క్షీరము ఔషధ మగును. ఇచట మంత్రముయొక్క ఉత్తర భాగమునందలి అశ్వి శబ్ద తాత్పర్యము చూపఁబడినది.

8. మంత్రము. యస్తే స్తనఃశశయో యో మయోభూఃయేన విశ్వా పుష్యసి
వార్యాణియో రత్నధా వసువిద్యఃసుదత్రఃసరస్వతి తమిహ
ధాతవేకఃఇతి।

అర్థము: (హే ధేనో! = ఓ ధేనూ!,) తే = నీయొక్క, యఃస్తనఃశశయుఃస్థైర్యముతో ఉన్నదియో, యఃమయోభూఃసుఖమును కలుగఁ జేయునదియో, యేన = ఏ స్తనముచేత, విశ్వా (ని) = సమస్తములైన, వార్యాణి = వరణీయములైన వత్సాది శరీరములను, పుష్యసి = పుష్టి కలవానినిగాఁ జేయుచున్నావో, యఃస్తనము, రత్నధాఃరత్నమువంటి మహార్హమైన క్షీరమును ధరించునదియో, (అతఃఏవ = కనుకనే), వసువిత్ = ఉత్తమ వస్తువును పొందుచున్నదో, యఃస్తనము, సుదత్రఃశోభన దాన శీలమో, హే సరస్వతి! = సరస్వతి అను పేరు కల ఓ ధేనూ!, తమ్ = ఆ స్తనమును, ఇహ = ఈ కర్మయందు, ధాతవే = దేవతలు క్షీరమును త్రాగుటకై, అకఃయోగ్యముగాఁ జేయుము.

తాత్పర్యము: సరస్వతి అను పేరు గల ఓ ధేనూ! నీ స్తనమును ఈ కర్మయందు దేవతలు క్షీరమును త్రాగుటకై యోగ్యముగాఁ జేయుము. నీ స్తనము స్థైర్యముతో ఉన్నది. సుఖమును కలుగఁజేయునది. సమస్త వత్స శరీరములను పుష్టి కలవానినిగాఁ జేయునది. రత్నమువంటి మహార్హమైన క్షీరమును ధరించునట్టిది. ఉత్తమ వస్తువును పొందునట్టిది. బాగుగ బహుక్షీరము నొసఁగునట్టిది. ఈ మంత్రము చదువుచు ధేనువు నభిమంత్రించవలెను.

బ్రాహ్మణము. యస్తే స్తనఃశశయ ఇత్యాహ। స్తోత్యైనామ్, ఇతి ॥ (ప్ర.గ, అ.౭, వి.౧౦)

వివరణము: "యస్తే స్తన శశయఃఅను మంత్రముచే యజమానుఁడు ఈ ధేనువును స్తోత్రము చేయుచున్నాఁడని యర్థము.

9. మంత్రము. ఉప్ర ఘర్మగ్ం శిగ్ంష। ఉప్ర ఘర్మ పాహి (౨)। ఘర్మాయ
శిగ్ంష।

అర్థము: హే ఉప్ర! = ఓ వత్సమా!, ఘర్మమ్ = క్షరణ యోగ్యమైన క్షీరమును, శింష = మిగుల్చుము. హే ఉప్ర! = ఓ వత్సమా!, ఘర్మమ్ = క్షీరాఖ్యమైన ఘర్మమును, పాహి = రక్షించుము. ఘర్మాయ = ప్రవర్గ్యము కొఱకు, శింష = క్షీరమును మిగుల్చుము.

తాత్పర్యము: ఓ వత్సమా! క్షీరమును మిగుల్చుము. క్షీరమనెడి ఘర్మమును సురక్షితముగఁ జేయుము. ప్రవర్గ్యము కొఱకు క్షీరమును మిగుల్చుము. ప్రవర్గ్యము కొఱకు క్షీరమును సురక్షితముగఁ జేయుమని యర్థము. ఈ మంత్రమును చదువుచు దూడను కట్టివేయవలెను.

బ్రాహ్మణము. ఉప్ర ఘర్మగ్ం శిగ్ంషోప్ర ఘర్మం పాహి ఘర్మాయ శిగ్ంషేత్యాహ।
యథా బ్రూయా దముష్మై దేహీతి। తాదృగేవ తత్, ఇతి। (ప్ర.గ, అ.౭, వి.౧౧)

అర్థము: ఉప్ర ఘర్మగ్ం శిగ్ంష ఉప్ర ఘర్మం పాహి ఘర్మాయ శిగ్ంష ఇతి ఆహ = 'ఓ వత్సమా! క్షీరమును మిగుల్చుము. ఆ క్షీరమును సురక్షితము చేయుము. ప్రవర్గ్యము కొఱకు మిగుల్చుము' అని మంత్రము చెప్పినది. అముష్మై = ఈ బాలుని కొఱకు, దేహీతి = ఒసఁగుమని, యథా బ్రూయాత్ = బాలుని తల్లి గృహస్వామికి ఏ విధముగ చెప్పునో, తత్ = అది, తాదృగేవ = అటువంటిదే

తాత్పర్యము: 'ఈ బాలునికొఱకు క్షీరము నిమ్ము' అని బాలుని తల్లి గృహస్వామికి చెప్పు విధముగనే, ఓ వత్సమా! క్షీరమును మిగుల్చుము. ప్రవర్గ్యము కొఱకు మిగిల్చి దానిని సురక్షితముగఁ జేయుమని మంత్రము చెప్పినది. మంత్రమునందలి 'ఘర్మాయ' అను చతుర్థ్యంతము యొక్క తాత్పర్య మిచట తెలియఁజేయఁబడినది.

10. మంత్రము. బృహస్పతి స్త్వోపసీదతు।

అర్థము: (హే ధేనో! = ఓ ధేనూ), త్వా = నిన్ను, బృహస్పతిఃదోగ్ధ రూపుఁడైన బృహస్పతి, ఉపసీదతు = సమీపమున పొందుఁగాక (సమీపించుఁగాక).

తాత్పర్యము: ఓ ధేనూ! దోగ్ధయైన బృహస్పతి నీదగ్గఱకు వచ్చుఁగాక. దోగ్ధ = పాలుపితుకువాఁడు.

బ్రాహ్మణము. బృహస్పతి స్త్వోపసీదత్విత్యాహ (౩)। బ్రహ్మ వై దేవానాం
బృహస్పతిః। బ్రహ్మణైవైనా ముపసీదతి, ఇతి। (ప్ర.౫, అ.౭, వి.౦౨)

అర్థము: బృహస్పతిః త్వా ఉపసీదతు ఇతి ఆహ = ఓ ధేనూ! నిన్ను బృహస్పతి సమీపమున పొందుఁగాక యని మంత్రము చెప్పినది. బృహస్పతిః = బృహస్పతి, దేవానామ్ = దేవతలకు, బ్రహ్మ వై = బ్రహ్మయే. (అతః = ఇందువలన, అయమ్ = ఈ యజమానుఁడు), బ్రహ్మణైవ = బ్రహ్మతోనే, ఏనామ్ = ఈ ధేనువును, ఉపసీదతి = సమీపమున పొందుచున్నవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: బృహస్పతి దేవతలకు బ్రహ్మయే, కనుక ఓ ధేనూ! బృహస్పతి నిన్ను సమీపించుచున్నాఁ డని మంత్రము చెప్పుటవలన యజమానుఁడు బ్రహ్మతోనే యీ ధేనువు సమీపమును పొందుచున్నవాఁ డగుచున్నాఁడు. దేవతలలో బృహస్పతి పరబ్రహ్మ రూపుఁడగుటవలన ఆ బ్రహ్మయే ధేనువు సమీపమును పొందినట్లగునని యర్థము. ఇచట బృహస్పతి శబ్ద తాత్పర్యము తెలియఁ జేయఁబడినది.

11. మంత్రము. దానవః స్థ పేరవః। విష్వగ్వ్రతో లోహితేన।

అర్థము: (హే స్తనాః! = ఓ స్తనములారా! యూయమ్ = మీరు), దానవః = క్షీర దాన కుశలములు. పేరవః = వత్సము త్రాగుటకు యోగ్యములు. లోహితేన=రక్తముతో, విష్వగ్వ్రతః = వేఱుపడినవారై, స్థ = ఉండుఁడు.

తాత్పర్యము: ఓ స్తనములారా! మీరు క్షీరము నొసఁగుటయందు నైపుణ్యము కలవారు. మఱియు వత్సము త్రాగుటకు యోగ్యములు. అటువంటి మీరు రక్తముతో వేర్పడి యుండుఁడు. (స్తన దోహనమందు రక్తము రాదు కదా!) ఈ మంత్రము పఠించుచు ధేను స్తనములను కడుగవలెను.

బ్రాహ్మణము. దానవః స్థ పేరవ ఇత్యాహ। మేధ్యానేవైనా న్కరోతి, ఇతి॥ (ప్ర.౫, అ.౭, వి.౦౩)

అర్థము: దానవః స్థ పేరవః ఇతి ఆహ = ఓ స్తనములారా! మీరు క్షీర దాన కుశలములు, దూడ త్రాగుటకు యోగ్యములు నని మంత్రము చెప్పినది. (అనేన = దీనిచే, అయమ్ = ఈ యజమానుఁడు), ఏనాన్ = ఈ స్తనములను, మేధ్యానేవ = పరిశుద్ధములనుగానే, కరోతి = చేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: స్పష్టము. పాన యోగ్యత్వ కథనముచే శుద్ధి సూచితమైనదని ఇచట తెలియఁజేయఁబడినది.

బ్రాహ్మణము. విష్వగ్వ్రతో లోహితేనేత్యాహ వ్యావృత్త్యై, ఇతి॥ (ప్ర.౫, అ.౭, వి.౦౪)

వివరణము: 'విష్వగ్వ్రతః' అను పదముచే క్షీరమునకు రక్తమునుండి వేర్పాటు వివక్ష చేయఁబడినదని యీ బ్రాహ్మణము తెలియఁ జేయుచున్నది.

12. మంత్రము. అశ్విభ్యాం పిన్వస్వ। సరస్వత్యై పిన్వస్వ। పూష్ణే పిన్వస్వ।
బృహస్పతయే పిన్వస్వ। ఇన్ద్రాయ పిన్వస్వ। ఇన్ద్రాయ పిన్వస్వ (౩)।

అర్థము: (హే ధేనో! = ఓ ధేనూ!, త్వమ్ = నీవు), అశ్విభ్యామ్ = అశ్వినీ దేవతల కొఱకు, పిన్వస్వ = హవిస్సును ప్రభూతముగ నొసఁగుము. సరస్వత్యై = సరస్వతీ దేవి కొఱకు, పిన్వస్వ. పూష్ణే = పూష దేవునికొఱకు, పిన్వస్వ. బృహస్పతయే = బృహస్పతి కొఱకు పిన్వస్వ. ఇన్ద్రాయ = ఇంద్రునికొఱకు, పిన్వస్వ. ఇన్ద్రాయ, పిన్వస్వ.

తాత్పర్యము: ఓ ధేనూ! అశ్వి సరస్వత్యాది దేవతలకొఱకు హవిస్సును ప్రభూతముగ నిమ్ము.

బ్రాహ్మణము. అశ్విభ్యాం పిన్వస్వ సరస్వత్యై పిన్వస్వ పూష్ణే పిన్వస్వ
బృహస్పతయే పిన్వస్వేత్యాహ। ఏతాభ్యో హ్యేషా దేవతాభ్యః పిన్వతే హి,
ఇతి॥ (ప్ర.౫, అ.౭, వి.౦౫)

అర్థము: అశ్విభ్యాం పిన్వస్వ సరస్వత్యై పిన్వస్వ పూష్ణే పిన్వస్వ బృహస్పతయే పిన్వస్వ ఇతి ఆహ = ఓ ధేనూ! అశ్వి సరస్వత్యాది దేవతల కొఱకు హవిస్సును ప్రభూతముగ నొసఁగుమని మంత్రము చెప్పినది. ఏషా = ఈ ధేనువు, ఏతాభ్యః దేవతాభ్యః = ఈ అశ్వి సరస్వత్యాది దేవతలకొఱకు, పిన్వతే హి = ప్రభూతముగ హవిస్సు నొసఁగుచున్నది కదా!

తాత్పర్యము: ధేనువు ఈ అశ్వి సరస్వత్యాది దేవతలకు ప్రభూతముగ హవిస్సు నొసఁగుట ప్రసిద్ధము కనుక ఈ దేవతలకు ప్రభూతముగ హవిస్సు నొసఁగుమని యజమానుఁడు ధేనువును ప్రార్థించినట్లు శ్రుతి చెప్పినది. ధేనువునకుఁ గల ప్రభూత దాతృత్వము ప్రసిద్ధమని యీ బ్రాహ్మణము తెలియఁజేసినది.

బ్రాహ్మణము. ఇన్ద్రాయ పిన్వస్వేన్ద్రాయ పిన్వస్వేత్యాహ। ఇన్ద్రమేవ భాగధేయేన
సమర్ధయతి, ఇతి॥ (ప్ర.౫, అ.౭, వి.౦౬)

అర్థము: ఇన్ద్రాయ పిన్వస్వ ఇన్ద్రాయ పిన్వస్వ ఇతి ఆహ = 'ఇంద్రుని కొఱకు హవిస్సును ప్రభూతముగ నొసఁగుము' అను నర్థము గల మంత్రమును ఆవృత్తము చేయుటచే, ఇన్ద్రమ్ = ఇంద్రుని, భాగధేయేనైవ = హవిర్భాగము చేతనే, సమర్ధయతి = శ్రుతి సమృద్ధునిగాఁ జేయుచున్నది.

తాత్పర్యము: బృహస్పత్యాదులవలె ఇంద్రునకు సంబంధ మాత్రముచేత పరితోషము లేదు. మఱేమనఁగా ఇంద్రునకు హవిర్భాగము కలదని ఈ బ్రాహ్మణము వ్యాఖ్యానించినది.

బ్రాహ్మణము. ద్విరివ్రాయేత్యాహ। తస్మాదివ్రో దేవతానాం భూయిష్ఠభాక్తమః, ఇతి॥ (ప్ర.౫, అ.౭, వి.౦౭)

అర్థము: ఇన్ద్రాయ ఇతి ద్విః ఆహ = 'ఇన్ద్రాయ' అని శ్రుతి రెండు మారులు చెప్పినది. తస్మాత్ = ఆ కారణమువలన, ఇన్ద్రః = ఇంద్రుఁడు, దేవతానామ్ = దేవతలలో, భూయిష్ఠభాక్తమః = అధిక హవిర్భాగము కలవాఁడు.

తాత్పర్యము: మంత్రమునందు 'ఇన్ద్రాయ' అని ద్విరావృత్త మగుటవలన అధిక హవిర్భాగము కల దేవతలలో అధికుఁడని స్పష్ట మగుచున్నది. ఇచట హవిర్భాగాధిక్యముచే ఇంద్ర మంత్రావృత్తి చూపఁబడినది.

13. మంత్రము. గాయత్రోకసి । త్రైష్టుభోకసి । జాగతమసి ।

అర్థము: హే ప్రథమ శఫ! = ఓ ప్రథమ శఫమా! త్వమ్ = నీవు, గాయత్రః = గాయత్రీ ఛంద స్సంబంధివి, అసి = అగుచున్నావు. హే ద్వితీయ శఫ = ఓ ద్వితీయ శఫమా!, త్వమ్ = నీవు, త్రైష్టుభః = త్రిష్టుప్ఛంద స్సంబంధివి, అసి = అగుచున్నావు. హే ఉపయమ! = ఓ ఉపయమమా!, త్వమ్ = నీవు, జాగతమ్ = జగతీఛంద స్సంబంధివి, అసి = అగుచున్నావు.

తాత్పర్యము: తప్తమైన మహావీరమును చేతులతో గ్రహించుట అసాధ్యము కనుక పటుకాఱుతో గ్రహించువిధముగ ఆ మహావీరమును రెండు కట్టలతో రెండు పార్శ్వములందును, అధోభాగమును మఱియొక్క కట్టతోను పట్టుకొని అధ్వర్యు ప్రతిప్రస్థాతలు తీసికొని వత్తురు. పట్టుకాఱు వంటి ఆ రెండు కట్టలకు శఫములని పేరు. మహావీరమున కధోభాగమున ఉన్న కాష్ఠపాత్రము ఉపయమ మనఁబడును. వానిలో ప్రథమ శఫము గాయత్రీ ఛంద స్సంబంధిగాను, ద్వితీయ శఫము త్రిష్టుప్ఛంద స్సంబంధిగాను, ఉపయమము జగతీ ఛంద స్సంబంధిగాను ఇచట వర్ణించఁబడినవి. అధ్వర్యు ప్రతిప్రస్థాత లుభయులు ఈ మంత్రమును పఠించుచు రెండు శఫములను, ఉపయమమును గ్రహించవలెను.

బ్రాహ్మణము. గాయత్రోకసి త్రైష్టుభోకసి జాగతమసీతి శఫోపయన్

మా నాదత్తే । ఛన్దోభి రేవైనా నాదత్తే, ఇతి ॥ (ప్ర.౫, అ.౭, వి.౧౮)

అర్థము: గాయత్రోకసి త్రైష్టుభోకసి జాగతమసీతి = 'గాయత్రోకసి' ఇత్యాది మంత్రముచేత, శఫోపయమాన్ = శఫోపయమములను, ఆదత్తే = తీసికొనవలెను. ఛన్దోభిరేవ = ఛందస్సులచేతనే, ఏనాన్ = ఈ శఫోపయమములను, ఆదత్తే = తీసికొనినట్లగుచున్నది.

తాత్పర్యము: గాయత్రాది శబ్ద ప్రయోగముచే ఛందస్సులచే ఆదానము పిద్దించుచున్నది. 'గాయత్రోకసీ' త్యాది మంత్ర సాధ్యమైన ఆదానము ఇచట విధించఁబడినది.

14. మంత్రము. సహోర్జో భాగేనోప మేహి ।

అర్థము: అగ్నీధ్రేణ ఆనీయమాన హే వయః! = అగ్నీధ్రునిచే తీసికొని రాఁబడుచున్న ఓ క్షీరమా! ఊర్జః = రసముయొక్క, భాగేన సహ = భాగముతో కూడ, మా = నన్ను, ఉపేహి = సమీపించుము.

తాత్పర్యము: అగ్నీధ్రునిచే తీసికొని రాఁబడుచున్న ఓ క్షీరమా! రసము యొక్క భాగముతో కూడ నా సమీపమునకు రమ్ము. యజమానుఁడు అగ్నీధ్రునిచే తీసికొని రాఁబడుచున్న పయస్సును నిరీక్షించవలెను.

బ్రాహ్మణము. సహోర్జో భాగేనోపమేహీత్యాహ । ఊర్జ ఏవైనం భాగమకః,

ఇతి ॥ (ప్ర.౫, అ.౭, వి.౧౯)

అర్థము: ఊర్జః భాగేన సహ మా ఉపేహి ఇతి ఆహ = అగ్నీధ్రునిచే తీసికొని రాఁబడుచున్న ఓ క్షీరమా! నా సమీపమునకు రమ్మని మంత్రము చెప్పినది. ఊర్జః = రసముయొక్క, ఏనం భాగమేవ = ఈ భాగమునే, అకః = చేసినట్లగుచున్నది.

తాత్పర్యము: ఈ మంత్ర బలముచే రసముయొక్క భాగము సంపాదిత మగుచున్నదని యీ బ్రాహ్మణము తెలియఁ బేసినది.

15. మంత్రము. ఇన్ద్రాశ్వినా మధునః సారఘస్య । ఘర్మం పాత వసవో యజతా వట్ ।

అర్థము: హే ఇన్ద్రాశ్వినా! = ఓ ఇంద్రాశ్వినీ దేవతలారా!, యూయమ్ = మీరు, సారఘస్య = తేనెటీఁగలచే నిష్పాదితమైన, మధునః = మధువునకు సంబంధించిన, ఘర్మమ్ = ఘృత సహిత క్షీరమును, పాత = త్రాగుఁడు. హే వసవః! = ఓ వసుదేవతలారా!, యజత = యాగమును చేయుఁడు. వట్ = ఈ హవిస్సు దత్త మగుఁగాక.

తాత్పర్యము: ఓ ఇంద్రాశ్వినులారా! మీరు ముగ్గురును తేనెటీఁగలచే నిష్పాదితమైన మధువునకు సంబంధించిన ఘృత సహిత క్షీరమును త్రాగుఁడు. ఓ వసుదేవతలారా! యాగము చేయుఁడు. ఈ హవిస్సు దత్త మగుఁగాక. ఈ మంత్రమును చదువుచు గోక్షీరమును మహావీరమునందు పోయవలెను.

బ్రాహ్మణము. అశ్వినౌ వా ఏతద్యజ్ఞస్య శిరః ప్రతిదధతా వబ్రూతామ్ । ఆవా
భ్యామేవ పూర్వాభ్యాం వషట్క్రియాతా ఇతి । ఇన్ద్రాశ్వినా మధునః
సారఘస్యేత్యాహ । అశ్వాభ్యామేవ పూర్వాభ్యాం వషట్కరోతి । అథో
అశ్వినావేవ భాగధేయేన సమర్ధయతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౭, వి.౨౦)

అర్థము: అశ్వినౌ వై = అశ్వినీ దేవతలే ఏతద్యజ్ఞస్య శిరః = ఈ యజ్ఞపురుషుని యొక్క శిరమును, ప్రతిదధతా = ప్రతిదానము చేయుచున్నవారై, 'ఆవాభ్యామేవ పూర్వాభ్యాం వషట్ క్రియాతా ఇతి = ప్రథమమున మాకే హవిస్సు ఈయవలసినదని' అబ్రూతామ్ = పలికిరి. మధునః సారఘస్య ఇతి ఆహ = తేనెటీఁగలచే నిష్పాదితమైన మధువునకు సంబంధించినదని మంత్రము చెప్పినది. ఆభ్యామేవ పూర్వాభ్యాం వషట్ కరోతి = ప్రథమ భూతులైన ఈ అశ్వినీ దేవతల కొఱకే హవిస్సు నొసఁగినవాఁ డగుచున్నాఁడు. అథో = మఱియు, అశ్వాభ్యామేవ = అశ్వినీ దేవతలకొఱకే, భాగధేయేన = హవిర్భాగముచేత, సమర్ధయతి = సమృద్ధిని చేయుచున్నవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: ధనువు యొక్క ఊర్ధ్వ కోటిచే ఛిన్నమైన యజ్ఞము యొక్క యీ శిరస్సును అశ్వినీ దేవతలే మఱల యజ్ఞపురుషుని శిరమువందు సంధించిరి. ఆ సమయమున తమకే ప్రథమమున హవిస్సు నీయవలెనని

పలికిరి. వారిచే ప్రార్థించఁబడుట వలన మంత్రమునందు 'అశ్వినౌ' అని చెప్పఁబడినది. ఆ విధముగ చెప్పఁబడుటచే ఈ అశ్వినీ దేవతకే ప్రథమమున హవిస్సు దత్త మగుచున్నది. మఱియు యజమానుఁడు పూర్వము హవిర్భాగ రహితులైన అశ్వినీ సుతులను ఇప్పుడు హవిర్భాగముచే సమృద్ధులనుగాఁ జేసినవాఁ డగుచున్నాఁడు. మంత్రమునందు ఇంద్ర శబ్దముతోఁ గూడ అశ్వి శబ్ద ప్రయోగాభిప్రాయ మిచటఁ దెలియఁజేయఁబడివది.

బ్రాహ్మణము. ఘర్మం పాత వసవో యజతా వడిత్యాహ । వసూనేవ భాగ
ధేయేన సమర్ధయతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౬, వి.౨౦)

అర్థము: ఘర్మం పాత వసవో యజతా వట్ ఇతి ఆహ = ఓ ఇంద్రాశ్వినులారా! పయస్సును త్రాగుఁడు. ఓ వసువులారా! యజ్ఞము చేయుఁడు. హవిస్సుదత్తమైనదని మంత్రము చెప్పినది. వసూనేవ = వసు దేవతలనే, భాగధేయేన = హవిర్భాగముచేత, సమర్ధయతి = సమృద్ధులనుగాఁ జేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: 'ఓ వసువులారా! యాగము చేయుఁడు. హవిస్సు ఈయఁబడినది' అని మంత్రము చెప్పుటవలన యజమానుఁడు వసువులనే హవిర్భాగముచే సమృద్ధులనుగాఁ జేసినవాఁ డగుచున్నాఁడు. మంత్రము యొక్క ఉత్తర భాగమునందలి వసు శబ్దముచే వసువులకుఁ గూడ హవిర్భాగము సిద్ధించినదని ఈ బ్రాహ్మణము వ్యాఖ్యానించినది.

బ్రాహ్మణము. యద్వషట్కుర్యాత్ । యాతయామాఽస్య వషట్కారః
స్యాత్ । యన్న వషట్కుర్యాత్ । రక్షాగ్ంసి యజ్ఞగ్ం హన్యుః
వడిత్యాహ । పరోక్షమేవ వషట్కరోతి । నాస్య యాతయామా
వషట్కారో భవతి । న యజ్ఞగ్ం రక్షాగ్ంసి ఘ్నన్తి, ఇతి ॥ (ప్ర.౫, అ.౬, వి.౨౬)

అర్థము: వషట్ = వషట్కారము, కుర్యాత్ యత్ = చేయుచో, అస్య = ఈ యాగము యొక్క, వషట్కారః = వషట్కారము, యాతయామా = సార రహితము (గతసారము), స్యాత్ = అగును. వషట్ న కుర్యాత్ యత్ = వషట్కారము చేయనిచో, రక్షాంసి = రాక్షసులు, యజ్ఞమ్ = యజ్ఞమును, హన్యుః = నశింపఁ జేయుదురు. (అతః = ఈ కారణమువలన,) వట్ ఇతి ఆహ = యజమానుఁడు 'వట్' అని పలికెను; పరోక్షమేవ = పరోక్షముగానే, వషట్ కరోతి = వషట్కారము చేసినవాఁ డగుచున్నాఁడు. అస్య = ఈ యాగము యొక్క వషట్కారము, యాతయామా న భవతి = గతసార మగుట లేదు. రక్షాంసి = రాక్షసులు, యజ్ఞమ్ = యజ్ఞమును, న ఘ్నన్తి = హింసించుట లేదు.

తాత్పర్యము: ఇచట మీమాంసచే వషట్ శబ్దము ప్రశంసించఁబడుచున్నది. వషట్ శబ్దమును ప్రయోగించవలెనా? లేదా? అని యిచట విచారించఁ బడుచున్నది. వషట్ శబ్దమును ప్రయోగించినచో అది యిచటనే గతసార మగును కనుక భావి సోమయాగమునందు నిస్సార మగుచున్నది. వషట్ అని ప్రయోగించనిచో 'వజ్రో వై వషట్కారః' అని వజ్రముగా శ్రుతమైన వజ్ర రూపమైన వషట్కారము లేనందువలన రాక్షసులు యజ్ఞమును నశింపఁ జేయుదురు. అందువలన ఉభయ దోష పరిహారమునకై 'వషట్' శబ్దములోని ద్వితీయాక్షరమును పరిత్యజించి 'వట్' అనియే ప్రయోగించవలసినది. అప్పుడు 'వషట్' అని సంపూర్ణముగా లేనందువలన ప్రత్యక్షమైన వషట్కారము ఉండుట లేదు. అంశముగానే ఉండుటవలన పరోక్ష తిరోహిత వషట్కార మగుచున్నది. అందువలన సంపూర్ణమువలె వషట్కారము గతసారము కాదు. వట్ అని ఏకదేశమైనను ఉన్నది కనుక వజ్రము ఉన్నట్లే యగును. వజ్ర ముండుటవలన రాక్షసులు యజ్ఞమును నశింపఁజేయలేరు.

16. మంత్రము. స్వాహా త్వా సూర్యస్య రశ్మయే వృష్టివనయే జుహోమి ।

అర్థము: హే ఊష్మన్! = ఓ ఊష్మమా!, వృష్టి వనయే = వృష్టి నొసఁగుటకై, సూర్యస్య రశ్మయే = సూర్యుని యొక్క రశ్మికొఅకు, త్వా = నిన్ను, స్వాహా = స్వాహాకార యోగ్యమైన ఆహుతి ద్రవ్యముగాఁ జేసి, జుహోమి = హోమము చేయుచున్నాను.

తాత్పర్యము: తప్తమైన మహావీరము పైని గో క్షీరమును పోయవలెనని పూర్వము చెప్పఁబడినది. వేడిగా ఉన్న మహావీరముపైని క్షీరమును పోయఁగానే దానినుండి ఆవిరి పైకి లేచును. ఆ ఆవిరి ఇచట సంబోధించఁ బడుచున్నది. ఓ ఊష్మమా! వర్షము నొసఁగుటకై, సూర్యరశ్మికొఅకు నిన్ను స్వాహాకార యోగ్యమైన ఆహుతి ద్రవ్యమునుగాఁ జేసి హోమము చేయుచున్నాను. ఈ మంత్రము చదువుచు తప్త మహావీరమునుండి ఉద్యత మగుచున్న ఊష్మమును అభిమంత్రించవలెను.

బ్రాహ్మణము. స్వాహా త్వా సూర్యస్య రశ్మయే వృష్టివనయే జుహోమీత్యాహ ।
యో వా అస్య పుణ్యో రశ్మిః । స వృష్టివనిః । తస్మా ఏవైనం జుహోతి
ఇతి ॥ (ప్ర.౫, అ.౬, వి.౨౩)

అర్థము: స్వాహా త్వా సూర్యస్య రశ్మయే వృష్టివనయే ఇతి ఆహ = 'ఓ ఊష్మమా! వర్షము నొసఁగునట్టి సూర్య రశ్మికొఅకు నిన్ను స్వాహాకార యోగ్యమైన ఆహుతినిగాఁ జేసి' అని మంత్రము చెప్పినది. అస్య = ఈ సూర్యునకు, యః పుణ్యరశ్మిః వై = ఏ పుణ్యరశ్మియైతే, అస్తి = కలదో, సః = ఆ రశ్మి, వృష్టివనిః = వర్షము నొసఁగునట్టిది. తస్మై ఏవ = ఆ రశ్మికొఅకే, ఏనమ్ = ఈ ఊష్మ రూపమైన ఆహుతి ద్రవ్యమును జుహోమి = హోమము చేయుచున్నాను.

తాత్పర్యము: మంత్రమునందు 'సూర్యాయ' అని చెప్పకుండ, సూర్యస్య రశ్మయే అని చెప్పుటవలన ప్రయోజనమును ఈ బ్రాహ్మణము తెలియఁజేయుచున్నది. సూర్యుఁడు సాక్షాత్తుగా వృష్టి నొసఁగఁడు. పుణ్యరశ్మి ద్వారా వృష్టి నొసఁగుచున్నాఁడు. కనుక సాక్షాద్రశ్మి కొఱకే వృష్టి నొసఁగుటకై ఆహుతిని హోమము చేయుచున్నానుమట యుక్తముగా నున్నది.

17. మంత్రము. మధు॑ హ॒విర॑సి ।

అర్థము: (హే అజాక్షీర! = ఓ అజా క్షీరమా!, త్వమ్ = నీవు), మధు = మధురమైన, హవిః అసి = హవిస్సు వగుచున్నావు. అజాక్షీరము = మేఁకపాలు.

తాత్పర్యము: ఓ అజాక్షీరమా! నీవు మధుర హవిస్సు వగుచున్నావు. ఈ మంత్రము చదువుచు మహావీరముపైని మేఁక పాలను పోయవలెను.

బ్రాహ్మణము. మధు॑ హ॒విర॑సీ॒త్యా॑హ । స్వద॑యత్యే॒వైన॑మ్, ఇతి ॥ (ప్ర.౫, అ.౭, వి.౨౪)

అర్థము: మధు హవిః అసి ఇతి ఆహ = ఓ అజాక్షీరమా! నీవు మధుర హవిస్సు వగుచున్నావని మంత్రము చెప్పినది. (అనేన = దీనిచే) ఏనమ్ = ఈ అజాక్షీరమును, స్వదయత్యేవ = స్వాదువుగానే చేయుచున్నవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: అజాక్షీరమును మధుర హవిస్సునుగాఁ జెప్పుటచే యజమానుఁడు ఈ మేఁకపాలను స్వాదువుగానే చేయుచున్నవాఁ డగుచున్నాఁడు. అజాక్షీరమును స్వాదువుగాఁ జేయుటకై మంత్రమునందు మధు శబ్దము ప్రయుక్తమైనదని ఈ బ్రాహ్మణము తెలియఁజేయుచున్నది.

18. మంత్రము. సూ॒ర్యస్య॑ తప॒స్తప॑ ।

అర్థము: (హే ఊష్మన్! = ఓ ఊష్మమా!, త్వమ్ = నీవు), సూర్యస్య = సూర్యునియొక్క, తపః = తాపమును, తప = అతిశయముగ తప్తమునుగాఁ జేయుము.

తాత్పర్యము: ఓ ఊష్మమా! నీవు సూర్యుని తాపమును గూడ అతిశయముగ తప్తముగఁ జేయుము. ఈ మంత్రము చదువుచు మహావీరమునుండి ఉద్యమించుచున్న ఊష్మమును అను మంత్రించవలెను. మహావీరమునందు గో క్షీరమును పోసిన యనంతరము ఆ మహావీరము నుండి పైకి లేచుచున్న ఊష్మమును 16వ మంత్రముచే అభిమంత్రించవలెనని అచట అభిమంత్రణము చెప్పఁబడినది. ఇది ఆ యభిమంత్రణానంతరము చేయు మంత్రణము కనుక అనుమంత్రణ మనఁబడుచున్నది.

బ్రాహ్మణము. సూ॒ర్యస్య॑ తప॒స్తప॑తే॒త్యా॑హ । య॒థా య॒జురే॒వైతత్, ఇతి ॥ (ప్ర.౫, అ.౭, వి.౨౫)

అర్థము: సూర్యస్య తపః తప ఇతి ఆహ = ఓ ఊష్మమా! నీవు సూర్యుని తాపమును గూడ అతిశయముగ తపింపఁ జేయుమని మంత్రము చెప్పినది. ఏతత్ యథా యజురేవ = ఇది స్పష్టార్థముగనే యున్నది.

తాత్పర్యము: స్పష్టము. ఇచట మంత్రము స్పష్టార్థముగా మన్నదని చెప్పఁబడినది.

19. మంత్రము. ద్యా॒వాపృ॑థి॒వీభ్యాం॑ త్వా పరి॑గృహ్ణామి ।

అర్థము: హే మహావీర! = ఓ మహావీరమా!, త్వా = నిన్ను, ద్యావాపృథివీభ్యామ్ = ద్యావా పృథివీ దేవతా రూపములైన శఫములచే, పరిగృహ్ణామి = పట్టుకొనుచున్నాను.

తాత్పర్యము: ఓ మహావీరమా! నిన్ను ద్యావా పృథివీ దేవతా రూప శఫములచే తీసికొనుచున్నాను. ఈ మంత్రము చదువుచు శఫములతో మహావీరమును పట్టుకొనవలెను.

బ్రాహ్మణము. ద్యా॒వాపృ॑థి॒వీభ్యాం॑ త్వా పరి॑గృహ్ణామీ॒త్యా॑హ । ద్యా॒వాపృ॑థి॒వీభ్యా॑మే॒వైనం॑ పరి॑గృహ్ణాతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౭, వి.౨౬)

అర్థము: ద్యావాపృథివీభ్యాం త్వా పరిగృహ్ణామి ఇతి ఆహ = 'ఓ మహావీరమా! నిన్ను ద్యావా పృథివీ దేవతా రూప శఫములచే నిన్ను పట్టుకొను చున్నాను' అని మంత్రము చెప్పినది. ద్యావాపృథివీభ్యామేవ = ద్యావా పృథివీ దేవతలచేతనే ఏనమ్ = ఈ మహావీరమును, పరిగృహ్ణాతి = పట్టుకొనిన వాఁడగుచున్నాఁడు.

తాత్పర్యము: స్పష్టము. మంత్ర బలమువలన ద్యావా పృథివీ పరిగ్రహము సిద్ధించుచున్నదని యీ బ్రాహ్మణము వ్యాఖ్యానించినది.

20. మంత్రము. అ॒న్తరి॑క్షేణ త్వోప॑యచ్ఛామి ।

అర్థము: హే మహావీర! = ఓ మహావీరమా!, త్వా = నిన్ను, అన్తరిక్షేణ = అంతరిక్ష దేవతా రూపమైన ఉపయమనాఖ్య కాష్ఠ పాత్రముచే ఉపయచ్ఛామి = పైకి ఎత్తుచున్నాను.

తాత్పర్యము: ఓ మహావీరమా! శఫనామక శఫములచే పట్టుకొనిన నిన్ను ఆ శఫములకు సహాయరూపమైన ఈ ఉపయమనాఖ్య కాష్ఠపాత్రముచే పైకి ఎత్తుచున్నాను. ప్రచ్ఛిన్నాగ్రమైన దర్భకట్టచే మహావీరముపైని గల భస్మమును తుడిచి ఈ ప్రతిప్రస్థాత ఈ మంత్రము చదువుచు శఫోపయనములచే మహావీరమును పైకి ఎత్తవలెను.

బ్రాహ్మణము. అ॒న్తరి॑క్షేణ త్వోప॑యచ్ఛామీ॒త్యా॑హ । అ॒న్తరి॑క్షేణై॒వైన॒ముప॑యచ్ఛతి ।

న వా ఏ॒తం మ॑నుష్యో॒ భర్తు॑ మర్హతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౭, వి.౨౭)

అర్థము: అన్తరిక్షేణ త్వా ఉపయచ్ఛామి ఇతి ఆహ = ఓ మహావీరమా! నిన్ను అంతరిక్ష దేవతా రూపమైన ఉపయమనము చేత పైకి ఎత్తుచున్నానని మంత్రము చెప్పినది. అన్తరిక్షేణైవ = అంతరిక్ష దేవతచేతనే, ప్రతిప్రస్థాతా = ప్రతిప్రస్థాత, ఏనమ్ = ఈ మహావీరమును, ఉపయచ్ఛతి = పైకి ఎత్తినవాఁ డగుచున్నాఁడు. మనుష్యః =

మనుష్యుఁడు, ఏతమ్ = ఈ మహావీరమును, భర్తుమ్ = భరించుటకు, నార్హతి వై = నిశ్చయముగ అర్హుఁడు కాఁడు. ఉపయమమునకు ఉపయమనము రూపాంతరము.

తాత్పర్యము: ఓ మహావీరమా! నిన్ను అంతరిక్ష దేవతా రూపమైన ఉపయమనాఖ్య కాష్ఠ పాత్రముచే వైకి ఎత్తుచున్నానని మంత్రము చెప్పినది. ఈ మహావీరమును మనుష్యుఁడు భరించుటకు సమర్థుఁడు కాఁడు కనుక ఉపయమముచే ఎత్తుచున్నానని మంత్రమున చెప్పఁబడినది. మంత్రబలము వలన అంతరిక్ష దేవతా సాహాయ్యము సిద్ధించుచున్నదని ఈ బ్రాహ్మణము వ్యాఖ్యానించినది.

21. మంత్రము. దేవానాం త్వా పిత్రణా మనుమతో భర్తుగ్ం శకేయమ్ ।

అర్థము: హే మహావీర! = ఓ మహావీరమా! దేవానామ్ = దేవతలకు, పిత్రణామ్ = పితృదేవతలకును, అనుమతః = అనుమతుఁడనైన నేను, త్వా = నిన్ను, భర్తుమ్ = పట్టుకొనుటకై, శకేయమ్ = శక్తుఁడ నగుదును గాక.

తాత్పర్యము: ఓ మహావీరమా! దేవతల యొక్కయు పితృదేవతల యొక్కయు అనుమతిని పొందిన నేను నిన్ను పట్టుకొనుటకు సమర్థుఁడ నగుదును గాక. ఈ మంత్రము చదువుచు ప్రతిప్రస్థాత మహావీరమును తీసికొని లేవవలెను.

బ్రాహ్మణము. దేవానాం త్వా పిత్రణా మనుమతో భర్తుగ్ం శకేయ మిత్యాహ ।
దేవై రేవైనం పితృభి రనుమత ఆదత్తే, ఇతి ॥ (ప్ర.౫, అ.౭, వి.౨౮)

అర్థము: దేవానాం త్వా పిత్రణా మనుమతో భర్తుగ్ం శకేయమ్ ఇతి ఆహ = ఓ మహావీరమా! దేవతల యొక్కయు, పితృదేవతల యొక్కయు అనుమతిని పొందిన నేను నిన్ను భరించుటకై సమర్థుఁడ నగుదునని మంత్రము చెప్పినది. దేవైః = దేవతలచేతను, పితృభిః = పితృదేవతలచేతను, అనుమతః ఏవ = అనుమతించఁబడినవాఁడే అయి, ఏనమ్ = ఈ మహావీరమును, ఆదత్తే = తీసికొనుచున్నవాఁడగుచున్నాఁడు.

తాత్పర్యము: స్పష్టము. మంత్ర పాఠముచేత ఉభయ దేవతానుమతి సిద్ధించుచున్నదని ఈ బ్రాహ్మణము వ్యాఖ్యానించినది.

22. మంత్రము. తేజోఽసి । తేజోఽనుప్రేహి । దివిస్పృజ్మా మా హిగ్ంసీః ।
అన్తరిక్షస్పృజ్మా మా హిగ్ంసీః । పృథివిస్పృజ్మా మా హిగ్ంసీః । సువ
స్సువర్మే యచ్ఛ । దివం యచ్ఛ దివో మా పాహి (౫), ఇతి ॥
ఏహి పాహి పిన్వస్వ గృహ్ణామి నవ చ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థః ప్రపాఠకేఽష్టమోఽనువాకః ॥ ౮ ॥

అర్థము: (హే ప్రవర్గ్య! = ఓ ప్రవర్గ్యమా!, త్వమ్ = నీవు), త్వమ్ = నీవు, తేజః అసి = తేజో రూప మగుచున్నావు. (అతః = ఇందువలన), తేజః అను ప్రేహి = తేజో రూపమైన ఆహవనీయము నమలక్షించి ప్రకర్షముగ పొమ్ము. దివిస్పృక్ = ద్యులోకాదులను స్పృశించుచున్నదానవైనను, మా = నన్ను, మా హింసీః = హింసింపకుము (తాపమును చేయవద్దు). సువః అసి = స్వర్గ రూపమగు చున్నావు. సువః = స్వర్గ సుఖమును, మే = నాకు, యచ్ఛ = ఇమ్ము. దివమ్ = స్వర్గ సుఖాధారమైన ద్యులోకమును, మే = నాకు, యచ్ఛ = ఒసఁగుము. దివః = ద్యులోకమునుండి, మా = నన్ను పాహి = పాలించుము.

తాత్పర్యము: ఓ మహావీరమా! నీవు తేజో రూపమగుచున్నావు. కావున తేజోరూపమైన ఆహవనీయమును గూర్చి ప్రకర్షముగ వెళ్ళుము. అత్యుష్ణమైన నీవు ద్యులోకాదులను స్పృశించుచున్నను నన్ను హింసించకుము. తాపమును చేయకుమని యర్థము. నీవే స్వర్గ రూప మగుచున్నావు. కావున నాకు స్వర్గ సుఖము నిమ్ము. ఆ సుఖమున కాధారమైన ద్యులోకమును నా కొసఁగుము. ద్యులోకమునుండి నన్ను పాలించుము. అనఁగా ఆ ద్యులోకమునందు రాక్షస ప్రవేశమును నివారించి పాలించుమని యర్థము. ఈ మంత్రమును చదువుచు మహావీరమును ఆహవనీయమునకు తీసికొని పోవలెను.

చతుర్థ ప్రపాఠకమునందు అష్టమానువాకము సమాప్తము.

బ్రాహ్మణము. వి వా ఏన మేతదర్ధయన్తి । యత్పశ్చా త్ప్రవృజ్య పురో జుహ్వాతి ।
తేజోఽసి తేజోఽనుప్రేహీత్యాహ । తేజ ఏవాస్మి న్దధాతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౭, వి.౨౯)

అర్థము: పశ్చాత్ = ఆహవనీయమునకు పశ్చిమ భాగమునందు, ప్రవృజ్య = ప్రవర్గ్యమును చేసి, పురః = పూర్వ దిక్కునందు, జుహ్వాతి యత్ = హోమము చేయుచున్నచో, ఏతత్ = దీనిచే, ఏనమ్ = ఈ మహావీరమును, వ్యర్ధయన్తి వై = సమృద్ధి రహితమునుగానే చేసినవారగుచున్నారు. అతః = ఇందువలన, తేజః అసి తేజో అనుప్రేహి ఇతి ఆహ = 'ఓ మహావీరమా! నీవు తేజో రూప మగుచున్నావు. కనుక తేజో రూపమైన ఆహవనీయమున కభిముఖముగ వెళ్లుము' అని మంత్రము చెప్పినది. అతః = ఇందువలన, అస్మిన్ = ఈ మహావీరమునందు, తేజః ఏవ = తేజస్సునే, దధాతి = స్థాపించిన వాఁడగుచున్నాఁడు.

తాత్పర్యము: ఆహవనీయమునకు పశ్చిమ భాగమునను, గార్హపత్యమునకు ఉత్తర ప్రదేశమునందును ప్రవర్గ్యమును చేసి పూర్వ దిక్కునందు' హోమము చేయుచో ప్రవృంజనముచేతనే తేజస్సు గత మగుటవలన ఈ ప్రవర్గ్యమును సమృద్ధి రహితముగఁ జేసినవారగుదురు. కనుక తేజో రూపమైన ఆహవనీయము ననులక్షించి పొమ్మని చెప్పుటచే ఈ ప్రవర్గ్యమునందు తేజస్సును సంపాదించినవా రగుదురు. మంత్ర పూర్వ భాగమునందలి 'తేజోఽనుప్రేహి' అను వాక్యము యొక్క తాత్పర్యము ఇచట తెలియఁజేయఁబడినది

బ్రాహ్మణము. దివిస్పృజ్మా మా హిగ్ంసీ రన్తరిక్షస్పృజ్మా మా హిగ్ంసీః పృథి
విస్పృజ్మా మా హిగ్ంసీ రిత్యాహాహిగ్ంసాయై, ఇతి ॥ (ప్ర.౫, అ.౭, వి.౩౦)

వివరణము: ఓ ప్రవర్గ్యమా! నీవు ద్యులోకాదులను స్పృశించుచున్నను నన్ను హింసింపకుమని చెప్పుట అహింసకొఱకుచున్నది. మంత్ర మధ్యభాగము అహింసాపరమని యిచట చెప్పఁబడినది. మంత్రము పూర్వము వ్యాఖ్యాతము.

బ్రాహ్మణము. సువరసి సువర్మే యచ్ఛ దివం యచ్ఛ దివో మా పాహీత్యాహ। ఆశిష మేవైతా మాశాస్తే, ఇతి ॥ (ప్ర.౫, అ.౭, వి.౩౧)

అర్థము: సువరసి సువర్మే యచ్ఛ దివం యచ్ఛ దివో మా పాహి ఇతి ఆహ = ఓ ప్రవర్గ్యమా! నీవు స్వర్గ రూపమగుచున్నావు. కనుక నాకు స్వర్గ సుఖము విమ్ము. ఆ సుఖమున కాధారమైన ద్యులోకమును నా కొసఁగుము. అచట రాక్షస ప్రవేశమున నివారించి నన్ను పాలించుమని మంత్రము చెప్పినది. ఏతామ్ = ఈ మంత్రార్థమును, (యజమానః = యజమానుఁడు), ఆశిషమేవ = ఆశిస్సునుగానే, ఆశాస్తే = కోరుచున్నాఁడు.

తాత్పర్యము: స్పష్టము. మంత్ర తృతీయ భాగము ఆశీఃపరమని యీ బ్రాహ్మణము వ్యాఖ్యానించినది.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థః ప్రపాఠకే నవమోఽనువాకః।

1. మంత్రము. సముద్రాయ త్వా వాతాయ స్వాహా। సలిలాయ త్వా వాతాయ స్వాహా। అనాధృష్యాయ త్వా వాతాయ స్వాహా। అప్రతిధృష్యాయ త్వా వాతాయ స్వాహా। అవస్యవే త్వా వాతాయ స్వాహా। దువస్వతే త్వా వాతాయ స్వాహా। శిమిద్వతే త్వా వాతాయ స్వాహా। అగ్నయే త్వా వసుమతే స్వాహా। సోమాయ త్వా రుద్రవతే స్వాహా। వరుణాయ త్వాఽఽదిత్యవతే స్వాహా (౮)। బృహస్పతయే త్వా విశ్వదేవ్యావతే స్వాహా। సవిత్రే త్వర్భుమతే విభుమతే ప్రభుమతే వాజవతే స్వాహా। యమాయ త్వాఽఙ్గిరస్వతే పితృమతే స్వాహా, ఇతి ॥

అవతారిక: ఘృతయుక్త మహావీరమునందు క్షీర ప్రక్షేపణ లక్షణమైన ప్రవృంజనము అష్టమానువాకము నందభిహితమైనది. ఆ ప్రవర్గ్య ద్రవ్యమునకు ఆహవనీయమందు యాగము ఈ నవమానువాకము నందు చెప్పఁబడుచున్నది.

అర్థము: (హే ప్రవర్గ్య! = ఓ ప్రవర్గ్యమా!), త్వా = నిన్ను, సముద్రాయ = సముద్ర నామకుఁడైన, వాతాయ = వాయువు కొఱకు, స్వాహా = చెప్పుచున్నాను. త్వా. సలిలాయ = సలిల నామకుఁడైన, వాతాయ, స్వాహా. త్వా, అనాధృష్యాయ = అనాధృష్య నామకుఁడైన, వాతాయ, స్వాహా. త్వా, అప్రతిధృష్యాయ = అప్రతిధృష్య నామకుఁడైన, వాతాయ, స్వాహా. త్వా, అవస్యవే = అవస్యు నామకుఁడైన, వాతాయ, స్వాహా. త్వా, దువస్వతే = దువో నామకుఁడైన, వాతాయ, స్వాహా. త్వా, శిమిద్వతే = శిమిన్నామకుఁడైన, వాతాయ, స్వాహా. త్వా, వసుమతే = వసుమంతుఁడైన, అగ్నయే = అగ్ని నామక వాయువు కొఱకు, స్వాహా. త్వా, రుద్రవతే = రుద్రవంతుఁడైన, సోమాయ = సోమ నామక వాయువు కొఱకు, స్వాహా. త్వా, ఆదిత్యవతే = ఆదిత్యవంతుఁడైన, వరుణాయ = వరుణ నామక వాయువు కొఱకు, స్వాహా. త్వా, విశ్వదేవ్యావతే = విశ్వదేవవంతుఁడైన, బృహస్పతయే = బృహస్పతి నామకుఁడైన వాయువు కొఱకు, స్వాహా. త్వా బుభుమతే = బుభుమంతుఁడును, విభుమతే = విభుమంతుఁడును, ప్రభుమతే = ప్రభుమంతుఁడును, వాజవతే = అన్నవంతుఁడువగు, సవిత్రే = సవిత్రునామక వాయువు కొఱకు, స్వాహా. త్వా, అఙ్గిరస్వతే = అంగిరో నామక ముని యుక్తుఁడును, పితృమతే = పితృదేవతలతో కూడినవాఁడునగు, యమాయ = యమ నామక వాయువు కొఱకు, స్వాహా.

తాత్పర్యము: ఈ మంత్ర సమూహమునందు పదమూఁడు మంత్రములు కలవు. ప్రతి మంత్రము 'స్వాహా' అను పదముతో సమాప్త మగుచున్నది. 'వాతాయ' అను పదము విశేష్యము. సముద్రాది శబ్దములు విశేషణములు. నిపాతములు అనేకార్థములు కలవి కనుక ఇచట స్వాహా అను నిపాతమునకు (కథయామి) చెప్పుచున్నానని యర్థము. ఓ ప్రవర్గ్యమా! నిన్ను సముద్రాది నామములు కల వాయువుల కొఱకు చెప్పుచున్నానని వాక్యార్థము. ఈ మంత్రములలో పూర్వభాగమున అయిదు మంత్రములు, ఉత్తర భాగమున అయిదు మంత్రములును ముఖ్యములు. పూర్వ భాగమున షష్ఠ సప్తమ మంత్రములు, ఉత్తర భాగమున షష్ఠ మంత్రము వికల్పముగ ఆమ్నాతము లైనవి.

బ్రాహ్మణము. శిరో వా ఏతద్యజ్ఞస్య । యత్ప్రవర్గ్యః । ఆత్మా వాయుః । ఉద్యత్య వాతనామాన్యాహ । ఆత్మన్నేవ యజ్ఞస్య శిరః ప్రతిదధాతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౭, వి.౩౨)

అర్థము: ప్రవర్గ్యః యత్ = ప్రవర్గ్య మేది కలదో, ఏతత్ = ఇది, యజ్ఞస్య = యజ్ఞమునకు, శిరః వై = శిరస్సే, వాయుః = వాయువు, ఆత్మా = యజ్ఞమునకు దేహము. ఉద్యత్య = మహావీరమును ఎత్తి, వాతనామాని = 'సముద్రాయ' ఇత్యాది మంత్రోక్తములైన వాయునామములను, ఆహ = చెప్పవలెను. తదా = అప్పుడు, యజమానః = యజమానుఁడు, ఆత్మన్నేవ = దేహమునందే, యజ్ఞస్య శిరః = యజ్ఞముయొక్క శిరస్సును, ప్రతిదధాతి = స్థాపించినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: ప్రవర్గ్యము యజ్ఞమునకు శిరస్సు. వాయువు దేహము. ప్రవర్గ్యమును ఆహవనీయమునకు తీసికొని పోవుటకై పైకి ఎత్తినపుడు పూర్వమునందు ఆమ్నాతములైన వాయు నామములను చెప్పవలెను. ఆ విధముగ చెప్పుటవలన యజ్ఞ శిరస్సు యజ్ఞ దేహమునందే స్థాపిత (ప్రతిహిత)మగును. సముద్రాయే త్యాది మంత్ర సాధ్యమైన వాత నామకథన మిచట విధించఁబడినది.

బ్రాహ్మణము. అనవానమ్ । ప్రాణానాగ్ం సంతత్యై, ఇతి ॥ (ప్ర.౫, అ.౭, వి.౩౩)

అర్థము: అనవానమ్ = శ్వాస రహితముగ, (పఠేత్ = వాత నామములను పఠించవలెను. తత్ = ఆ పఠనము), ప్రాణానామ్ = ప్రాణముల యొక్క, సంతత్యై = అవిచ్ఛిత్తి కొఱకు, భవతి = అగుచున్నది.

తాత్పర్యము: 'సముద్రాయ త్వా' ఇత్యాది వాత నామములను పఠించునప్పుడు శ్వాసము విడువరాదు. శ్వాసను విడువకుండ పఠించుట వలన ప్రాణములకు విచ్ఛిత్తి కలుగదు. ఇచట వాత నామ కథన మధ్యమున శ్వాస వారించఁబడినది.

బ్రాహ్మణము. పఞ్చాహ । పాఙ్క్తో యజ్ఞః । యావానేవ యజ్ఞః । తస్య శిరః ప్రతిదధాతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౭, వి.౩౪)

అర్థము: పఞ్చ ఆహ = ఐదు మంత్రములను, పఠించవలెను. యజ్ఞః = యజ్ఞము, పాఙ్క్తః = ధానా కరంభాది హవిష్పంచక యుక్తము. యజ్ఞః = యజ్ఞము, యావానేవ = ఎంతటిదో, తస్య = అంతటి యజ్ఞము యొక్క, శిరః = శిరస్సును, ప్రతిదధాతి = ప్రతిధానము చేసినవాఁడగుచున్నాఁడు.

తాత్పర్యము: పైని ఆమ్నాతములైన మంత్రములలో అయిదు మంత్రములను పఠించవలెను. యజ్ఞము ధానా కరంభాది హవిష్పంచక యుక్తము. మంత్ర పంచకమును పఠించుటవలన హవిష్పంచక యుక్తమైన యజ్ఞము యొక్క శిరస్సు ప్రతిహిత మగును. ఇచట మంత్ర సంఖ్య విధించఁబడినది.

బ్రాహ్మణము. అగ్నయే త్వా వసుమతే స్వాహేత్యాహ । అసౌ వా ఆదిత్యోఽగ్నిర్వసుమాన్ । తస్మా ఏవైనం జుహోతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౭, వి.౩౫)

అర్థము: అగ్నయే త్వా వసుమతే స్వాహా ఇతి ఆహ = ఓ ప్రవర్గ్యమా! వసుమంతుఁడైన అగ్ని నామక వాయువు కొఱకు నిన్ను చెప్పుచున్నానని మంత్రము చెప్పినది. వసుమాన్ అగ్నిః = వసుమంతుఁడైన అగ్ని, అసౌ ఆదిత్యః వై = ఈ ఆదిత్యుఁడే. తస్మై ఏవ = ఆ ఆదిత్యుని కొఱకే, ఏనమ్ = ఈ మహా వీరమును, జుహోతి = హోమము చేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: ఉత్తర పంచకము యొక్క ప్రథమ మంత్రమునందలి వసుమంతుఁడైన అగ్ని ఈ యాదిత్యుఁడే. కనుక ఆ ఆదిత్యుని కొఱకే ఈ ప్రవర్గ్యమును హోమము చేసిన ట్లగును. మంత్రమునందు హవిష్ప్రక్షేపము లేకున్నను, 'స్వాహా' శబ్ద ప్రయోగ మాత్రముచే బ్రాహ్మణమునందు జుహోతి అని చెప్పఁబడినది. ఉత్తర పంచకము యొక్క ప్రథమ మంత్రమునందలి అగ్ని శబ్దముచేత ఆదిత్యుఁడు వివక్షింపఁబడెనని యీ బ్రాహ్మణమునందు చెప్పఁబడినది.

బ్రాహ్మణము. సోమాయ త్వా రుద్రవతే స్వాహేత్యాహ । చన్ద్రమా వై సోమో రుద్రవాన్ । తస్మా ఏవైనం జుహోతి । వరుణాయ త్వాఽఽదిత్యవతే స్వాహేత్యాహ । అప్సు వై వరుణ ఆదిత్యవాన్ । తస్మా ఏవైనం జుహోతి । బృహస్పతయే త్వా విశ్వదేవ్యావతే స్వాహేత్యాహ । బ్రహ్మా వై దేవానాం బృహస్పతిః । బ్రహ్మణ ఏవైనం జుహోతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౭, వి.౩౬)

అర్థము: సోమాయ త్వా రుద్రవతే స్వాహా ఇతి ఆహ = ఓ ప్రవర్గ్యమా! నిన్ను రుద్రవంతుఁడైన సోమునికొఱకు చెప్పుచున్నానని మంత్రము చెప్పినది. రుద్రవాన్ సోమః = రుద్రవంతుఁడైన సోముఁడు, చన్ద్రమాః వై = చంద్రుఁడే. తస్మై ఏవ = ఆ చంద్రుని కొఱకే, ఏనమ్ = ఈ ప్రవర్గ్యమును, జుహోతి = హోమము చేసినవాఁడగుచున్నాఁడు. వరుణాయ త్వాఽఽదిత్యవతే స్వాహా ఇతి ఆహ = నిన్ను ఆదిత్యవంతుఁడైన వరుణుని కొఱకు చెప్పుచున్నానని మంత్రము చెప్పినది. అప్సు = ఉదకములందు, వరుణః = వరుణుఁడు. ఆదిత్యవాన్ వై = ఆదిత్యవంతుఁడే. తస్మై ఏవ = ఆ వరుణునికొఱకే, ఏనమ్ = ఈ ప్రవర్గ్యమును, జుహోతి = హోమము చేయుచున్నవాఁ డగుచున్నాఁడు. బృహస్పతయే త్వా విశ్వదేవ్యావతే స్వాహా ఇతి ఆహ

= విశ్వదేవ వంతుఁడైన బృహస్పతి కొఱకు నిన్ను హోమము చేయుచున్నానని మంత్రము చెప్పినది. బృహస్పతిః = బృహస్పతి, దేవానామ్ = దేవతలలో, బ్రహ్మ వై = బ్రహ్మయే. బ్రహ్మణే ఏవ = బ్రహ్మకొఱకే, ఏనమ్ = ఈ ప్రవర్గ్యమును, జుహోతి = హోమము చేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: స్పష్టము. ద్వితీయ మంత్రాదియందలి సోమాది శబ్దములకు ప్రసిద్ధార్థములే వివక్షితములని ఈ బ్రాహ్మణము వ్యాఖ్యానించినది.

బ్రాహ్మణము. సవిత్రే త్వర్భుమతే విభుమతే ప్రభుమతే వాజవతే స్వాహేత్వాహ ।
సంవత్సరో వై సవితర్భుమా న్విభుమా ప్రభుమా న్వాజవాన్ ।
తస్మా ఏవైనం జుహోతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౭, వి.౩౭)

అర్థము: సవిత్రే త్వా ఋభుమతే విభుమతే ప్రభుమతే వాజవతే స్వాహా ఇతి ఆహ = ఓ ప్రవర్గ్యమా! నిన్ను ఋభ్వాదిమంతుఁడైన సవిత కొఱకు చెప్పుచున్నానని మంత్రము చెప్పినది. ఋభుమాన్ = ఋభుమంతుఁడు, విభుమాన్ = విభుమంతుఁడు, ప్రభుమాన్ = ప్రభుమంతుఁడు, వాజవాన్ = అన్న వంతుఁడునైన, సవితుః = సవిత, సంవత్సరుః వై = సంవత్సరాత్మక దేవుఁడే. తస్మై ఏవ = ఆ సంవత్సర దేవుని కొఱకే, ఏనమ్ = ఈ ప్రవర్గ్యమును, జుహోతి = హోమము చేసినవాఁ డగుచున్నాఁడు

తాత్పర్యము: స్పష్టము. అనంతర మంత్రమునందలి సవితృ శబ్దముచే సంవత్సర దేవుఁడు వివక్షితుఁడని యీ బ్రాహ్మణము వ్యాఖ్యానించినది.

బ్రాహ్మణము. యమాయ త్వాంగిరస్వతే పితృమతే స్వాహేత్యాహ । ప్రాణో వై
యమోంగిరస్వా న్పితృమాన్ । తస్మా ఏవైనం జుహోతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౭, వి.౩౮)

అర్థము: యమాయ త్వాంగిరస్వతే పితృమతే స్వాహా ఇతి ఆహ = ఓ ప్రవర్గ్యమా! నిన్ను అంగిరోమములు కలవాఁడును, పితృదేవతలు కలవాఁడునగు యముని కొఱకు చెప్పుచున్నానని మంత్రము చెప్పినది. అఙ్గిరస్వాన్ = అంగిరస్వంతుఁడు, పితృమాన్ = పితృదేవతావంతుఁడునైన, యమః = యముఁడు, ప్రాణః వై = ప్రాణ స్వరూపుఁడే. తస్మై ఏవ = ఆ ప్రాణము కొఱకే, ఏనమ్ = ఈ ప్రవర్గ్యమును, జుహోతి = హోమము చేసినవాఁడగుచున్నాఁడు.

తాత్పర్యము: స్పష్టము. అనంతర మంత్రమందలి యమ శబ్దముచేత ప్రాణము వివక్ష చేయఁబడినదని యీ బ్రాహ్మణము వ్యాఖ్యానించినది.

బ్రాహ్మణము. ఏతాభ్య ఏవైనం దేవతాభ్యో జుహోతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౭, వి.౩౯)

అర్థము: ఏతాభ్యః దేవతాభ్యః ఏవ = సముద్రాదికములు, యమాంతములునైన త్రయోదశ మంత్రములందు చెప్పఁబడిన ఈ దేవతల కొఱకే, ఏనమ్ = ఈ ప్రవర్గ్యమును, యజమానః = యజమానుఁడు, జుహోతి = హోమము చేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: స్పష్టము. వాత మంత్రముల అర్థము ఇచట ముగింపు చేయఁబడినది.

బ్రాహ్మణము. దశ సంపద్యన్తే । దశాక్షరా విరాట్ । అన్నం విరాట్ । విరాజైవాన్నాద్య
మవరున్ధే, ఇతి ॥ (ప్ర.౫, అ.౭, వి.౪౦)

అర్థము: దశ సంపద్యన్తే = పూర్వోక్త త్రయోదశ మంత్రములలో అనుష్టేయ మంత్రములు పది సంపన్నము లగుచున్నవి. విరాట్ = విరాట్ఛందో దేవత, దశాక్షరా = పది యక్షరములు కలది. అన్నమ్ = అన్నము, విరాట్ = విరాట్స్వరూపము. విరాజైవ = విరాట్టుచేతనే, అన్నాద్యమ్ = శ్రేష్ఠమైన అన్నమును, అవరున్ధే = యజమానుఁడు పొందుచున్నాఁడు.

తాత్పర్యము: 'సముద్రాయ త్వా' ఇత్యాదులైన త్రయోదశ మంత్రములలో మూఁడు మంత్రములు వికల్పార్థములు కనుక మిగిలిన పది మంత్రములు అనుష్టేయములు. విరాట్ఛందో దేవత పది అక్షరములు కలది. అన్నము విరాట్స్వరూపము. దశ సంఖ్యా సామ్యముచే దశ మంత్రముల ననుష్ఠించిన యజమానుఁడు విరాట్టుచేతనే శ్రేష్ఠమైన అన్నమును పొందును. ఇచట అనుష్టేయ మంత్ర సంఖ్య ప్రశంసించఁబడినది.

బ్రాహ్మణము. రౌహిణాభ్యాం వై దేవాః సువర్గం లోక మాయన్ । తద్రౌహి
ణయో రౌహిణత్వమ్ । యద్రౌహిణౌ భవతః । రౌహిణాభ్యామేవ
తద్యజమానః సువర్గం లోకమేతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౭, వి.౪౧)

అర్థము: రౌహిణాభ్యాం వై = రౌహిణ పురోడాశములచేతనే, దేవాః =దేవతలు, సువర్గం లోకమ్ = స్వర్గ లోకమును, ఆయన్ = పొందిరి. తత్ = అందువలన, రౌహిణయుః = రౌహిణ పురోడాశమునకు, రౌహిణత్వమ్ = రౌహిణ మనుపేరు సిద్ధించినది. రౌహిణౌ భవతః యత్ = రౌహిణ పురోడాశములు యజ్ఞమునందు ఉన్నచో (ఉండవలెనని విధి), తత్ = అప్పుడు, యజమానః = యజమానుఁడు, రౌహిణాభ్యామేవ = రౌహిణ పురోడాశములచేతనే, సువర్గం లోకమ్ = స్వర్గ లోకమును, ఏతి = పొందుచున్నాఁడు.

తాత్పర్యము: పూర్వము రౌహిణ పురోడాశములచే దేవతలు స్వర్గము నొందిరి. స్వర్గము నారోహింపఁజేయునవి కనుక ఈ పురోడాశములకు రౌహిణములని పేరు సిద్ధించినది. ఈ యాగమునందు రౌహిణ పురోడాశము లుండవలెను. ఆ పురోడాశములచేతనే యజమానుఁడు స్వర్గమును పొందును. ఇచట రౌహిణ పురోడాశములు విధించఁబడినవి.

బ్రాహ్మణము. అహర్జ్యోతిః కేతునా జుషతాగ్ం సుజ్యోతి ర్జ్యోతిష్టోగ్ం
స్వాహా రాత్రి ర్జ్యోతిః కేతునా జుషతాగ్ం సుజ్యోతి ర్జ్యోతిష్టోగ్ం
స్వాహేత్యాహ । ఆదిత్యమేవ తదముష్మిల్లోకేఽహ్నా పరస్తా ద్దాధార ।
రాత్రియా అవస్తాత్ । తస్మాదసా వాదిత్యోఽముష్మిల్లోకేఽహోరాత్రా
భ్యాం ధృతః, ఇతి ॥ (ప్ర.౫, అ.౭, వి.౪౨)

అర్థము: అహః = అహర్దేవత, కేతునా = అధ్యక్ష రూపమైన ఆదిత్య మండలముతోఁ గూడ, జ్యోతిః = ప్రకాశమును, జుషతామ్ = సేవించుఁగాక. జ్యోతిషామ్ = జ్యోతిస్సులలో, సుజ్యోతిః = శోభన జ్యోతి రూపమైన అహస్సు నుద్దేశించి, స్వాహా = ఈ హవిస్సు బాగుగ హుత మగుఁగాక. రాత్రిః = రాత్రి దేవత, కేతునా = అధ్యక్ష రూపమైన ఆదిత్య మండలముతోఁ గూడ, జ్యోతిః = ప్రకాశమును, జుషతామ్ = సేవించుఁగాక. జ్యోతిషామ్ = జ్యోతిస్సులలో, సుజ్యోతిః = శోభన జ్యోతి రూపమైన రాత్రి నుద్దేశించి, స్వాహా = ఈ హవిస్సు బాగుగ హుత మగుఁగాక. ఇతి = అని, అహ = 'అహర్జ్యోతి' రిత్యాది మంత్రము చెప్పినది. తత్ = ఆ మంత్రద్వయముచేత, ఆదిత్యమేవ = ఆదిత్యునే, అముష్మిన్ లోకే = స్వర్గలోకమునందు, పరస్తాత్ = ఉపరిభాగమునందు, అహ్నా = అహర్దేవతతోఁ గూడ, దాధార = ధరింపఁజేసెను. అవస్తాత్ = అధో భాగమునందు, రాత్రియా = రాత్రి దేవతతోఁ గూడ, ఆదిత్యమేవ = ఆదిత్యునే, దాధార = ధరించెను. తస్మాత్ = ఆ కారణమువలన, అసౌ ఆదిత్యః = ఈ ఆదిత్యుఁడు, అముష్మిన్ లోకే = స్వర్గ లోకమునందు, అహోరాత్రాభ్యామ్ = అహో రాత్ర దేవతలచే, ధృతః = ధరించఁబడినవాఁడు, ఆసీత్ = అయెను.

తాత్పర్యము: దక్షిణోత్తరోత్తరములైన పురోడాశములకుఁ గూడ మంత్రములు ఉత్తరా (దశమా)నువాకము నందు చెప్పఁబడినవి. అయినను పురోడాశ విధి ప్రసంగమువలన ఆ మంత్రములను బ్రాహ్మణము వ్యాఖ్యానించుచున్నది. "అహర్జ్యోతిః..... స్వాహేత్యాహ" = అహర్దేవత అధ్యక్ష రూపమైన ఆదిత్య మండలముతోఁ గూడ జ్యోతిస్సును (ప్రకాశమును) సేవించుఁగాక. జ్యోతిస్సులలో శోభన జ్యోతీ రూపమైన అహస్సునుద్దేశించి ఈ హవిస్సు బాగుగ హుత మగుఁగాక. రాత్రి దేవత అధ్యక్ష రూపమైన ఆదిత్య మండలముతోఁ గూడ జ్యోతిస్సును (ప్రకాశమును) సేవించుఁగాక. జ్యోతిస్సులలో శోభన జ్యోతీ రూపమైన రాత్రి నుద్దేశించి ఈ హవిస్సు బాగుగ హుత మగుఁగాక యని 'అహర్జ్యోతిః' ఇత్యాది మంత్రము చెప్పినది. ఆ మంత్ర ద్వయముచేత స్వర్గ లోకమున కుపరిభాగమునందు అహర్దేవతతోఁ గూడ ఆదిత్యుని ధరింపఁజేసినవాఁ డగుచున్నాఁడు. స్వర్గ లోకమున కధోభాగమున రాత్రి దేవతతోఁ గూడ ఆదిత్యుని ధరింపఁజేసినవాఁ డగుచున్నాఁడు. అందువలన స్వర్గమునందు ఈ ఆదిత్యుఁడు దేవతా ద్వయముచే ధరింపఁబడినవాఁ డాయెను.

2. మంత్రము. విశ్వా అశా దక్షిణసత్ ।

అర్థము: దక్షిణసత్ = ఆహవనీయమునకు దక్షిణ దేశమువందు కూర్చునియున్న బ్రహ్మ, విశ్వాః ఆశాః = సర్వ దిక్కులందుఁ గల దేవతలను, (ప్రీణాతు = సంతోషపఱుచుఁగాక).

తాత్పర్యము: ఆహవనీయమునకు దక్షిణ దిశయందు ఉన్న బ్రహ్మ సర్వదిక్కులందుఁగల దేవతలను సంతోష పఱుచుఁ గాక. యజమానుఁడు ఈ మంత్రమును చదువుచు బ్రహ్మను చూడవలెను.

బ్రాహ్మణము. విశ్వా ఆశా దక్షిణసదిత్యాహ । విశ్వానేవ దేవా ప్రీణాతి ।
అథో దురిష్ట్యై ఏవైనం పాతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౮, వి.౧)

అర్థము: విశ్వా ఆశా దక్షిణసత్ ఇతి ఆహ = ఆహవనీయమునకు దక్షిణ దిక్కునందు ఉంటున్న బ్రహ్మ సర్వదిక్కులందలి దేవతలను సంతోషపఱుచుఁగాక అని మంత్రము చెప్పినది. అనేన = ఈ మంత్రముచే విశ్వాన్ దేవాన్ = సర్వ దేవతలను, ప్రీణాత్యేవ = నిశ్చయముగ సంతోషపఱుచున్నాఁడు. అథో = మఱియు, దురిష్ట్యై ఏవ = దురిష్టి మండియే, ఏనమ్ = ఈ యజమానుని, పాతి = రక్షించుచున్నాఁడు.

తాత్పర్యము: ఆహవనీయమునకు దక్షిన దిగ్భాగమున ఉంటున్న బ్రహ్మ సర్వదిక్కులందలి దేవతలను సంతోష పఱుచుఁ గాక యని యజమానుఁడు పలుకుటచే సర్వదేవతా ప్రీతి కలుగుచున్నది. మఱియు బ్రహ్మ ఈ యజమానుని యజ్ఞమునందు సంభవించునట్టి దోషమునుండి రక్షించుచున్నవాఁ డగును. పూర్వోక్తమైన అర్థమునే ఈ బ్రాహ్మణము చెప్పినది.

3. మంత్రము. విశ్వాన్దేవా వయాడిహ ।

అర్థము: ఇహ = ఈ కర్మయందు, విశ్వాన్ దేవాన్ = సర్వ దేవతలను (హోతా = హోత), అయాట్ = యజించెను.

తాత్పర్యము: ఈ కర్మయందు హోత సర్వ దేవతలను హవిర్భాగముచే యజించెను (పూజించెను). ఈ మంత్రము చదువుచు యజమానుఁడు హోతను చూడవలెను.

బ్రాహ్మణము. విశ్వాన్దేవా వయా డిహేత్యాహ । విశ్వానేవ దేవా న్భాగధేయేన
సమర్ధయతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౮, వి.౨)

అర్థము: విశ్వాన్ దేవాన్ అయాట్ ఇహ ఇతి ఆహ = హోత ఈ కర్మయందు సర్వ దేవతలను యజించెనని మంత్రము చెప్పినది. విశ్వానేవ దేవాన్ = సర్వ దేవతలనే, భాగధేయేన = హవిర్భాగముచేత, సమర్ధయతి = సమృద్ధులనుగాఁ జేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: హోత ఈ కర్మయందు సర్వ దేవతలను యజించెనని మంత్రము చెప్పుటచే హవిర్భాగముచే సర్వ దేవతలనే సమృద్ధులనుగాఁ జేసినవాఁ డగుచున్నాఁడని యర్థము. మంత్రమునందలి 'అయాట్' అను శబ్దముచే సర్వదేవతలకు భాగ సమృద్ధిని ఈ బ్రాహ్మణం తెలియఁజేయుచున్నది.

4. మంత్రము. స్వాహాకృతస్య ఘర్మస్య । మధోः పిబత మశ్వినా ।

స్వాహాకగ్నయే యజ్ఞియాయ । శం యజుర్భిः, ఇతి ॥

అర్థము: హే అశ్వినా(నౌ)! = ఓ అశ్వినీ దేవతలారా!, స్వాహాకృతస్య = స్వాహాకారముతో సమర్పించఁబడినదియు, మధోः = మధురమైనదియునగు, ఘర్మస్య = ప్రవర్గ్య ద్రవ్యము యొక్క, (రసమ్ = రసమును), పిబత్ = త్రాగుఁడు. యజుర్భిः = యజుర్వేదతలతోఁ గూడిన వాఁడును, యజ్ఞియాయ = యజ్ఞార్హుఁడునైన, అగ్నయే = అగ్ని కొఱకు, శమ్ = సుఖమగునట్లుగా, స్వాహా = ఈ ఆహుతి బాగుగ హుత మగుఁ గాక.

తాత్పర్యము: ఓ అశ్వినీ దేవతలారా! 'స్వాహా' అని సమర్పించఁబడిన మధురమైన ప్రవర్గ్యము యొక్క రసమును త్రాగుఁడు. అగ్నికి సుఖమగు విధముగ ఈ ఆహుతి బాగుగ హుత మగుఁగాక. అగ్ని యజుర్వేదతలతో కూడినవాఁడు, యజ్ఞార్హుఁడును. యజమానుఁడు ఈ మంత్రమును పఠించుచు ప్రవర్గ్యము నభిమంత్రించవలెను.

బ్రాహ్మణము. స్వాహాకృతస్య ఘర్మస్య మధోः పిబత మశ్వినేత్యాహ । అశ్వి

నావేవ భాగధేయేన సమర్ధయతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౮, వి.౩)

అర్థము: స్వాహాకృతస్య ఘర్మస్య మధోः పిబతమ్ అశ్వినా ఇతి ఆహ = ఓ అశ్వినులారా! స్వాహాకృతమును, మధురమునైన ప్రవర్గ్యము యొక్క రసమును త్రాగుఁడని మంత్రము చెప్పినది. అశ్వినావేవ = అశ్వినీ దేవతలనే, భాగధేయేన = హవిర్భాగముచే, సమర్ధయతి = సమృద్ధులనుగాఁ జేయుచున్నవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: 'ఓ అశ్వినులారా! స్వాహాకారముతో సమర్పితమును, మధురమునైన ప్రవర్గ్యము యొక్క రసమును త్రాగుఁడు' అని మంత్రము చెప్పుటచే యజమానుఁడు హవిర్భాగముచేత అశ్వినులను సమృద్ధులనుగాఁ జేసిన వాఁడగుచున్నాఁడు. ఇచట మంత్ర పూర్వభాగముచే అశ్వినీ దేవతలకు హవిర్భాగ సిద్ధి చూపఁబడినది.

బ్రాహ్మణము. స్వాహాకగ్నయే యజ్ఞియాయ శం యజుర్భి రిత్యాహ । అభ్యే

నైనం ఘారయతి । అథో హవి రేవాకः, ఇతి ॥ (ప్ర.౫, అ.౮, వి.౪)

అర్థము: స్వాహాకగ్నయే యజ్ఞియాయ శం యజుర్భిः ఇతి ఆహ = 'యజుర్వేదతలతో కూడినవాఁడును, యజ్ఞార్హుఁడునగు అగ్ని కొఱకు సుఖకరముగ ఈ ఆహుతి హుత మగుఁగాక' అని మంత్రము చెప్పినది. (స్వాహా ఇత్యుచ్చారేణ = 'స్వాహా' అని ఉచ్చరించుటచే, యజమానः = యజమానుఁడు), ఏనమ్ = ఈ ప్రవర్గ్యమును, అభిఘారయత్యేవ = నిశ్చయముగ అభిఘరింపఁ జేయుచున్నాఁడు. అథో = మఱియు, హవిः ఏవ = హవిస్సుగానే, అకः = చేసెను.

తాత్పర్యము: స్పష్టము. మంత్రముయొక్క ఉత్తర భాగమునందు 'స్వాహా' అని ఉచ్చరించుటచే ప్రవర్గ్యమునందు అభిఘారణము, హవిష్యమును సంపన్నము లగుచున్నవని ఈ బ్రాహ్మణము వ్యాఖ్యానించినది.

5. మంత్రము. అశ్వినా ఘర్మం పాతగ్ం హార్దివానమ్ (ం) । అహర్దివాభి ర్రూతిభిः

అను వాం ద్యావాపృథివీ మగ్ంసాతామ్ । స్వాహేన్ద్రాయ, ఇతి

అర్థము: హే అశ్వినౌ! = ఓ అశ్వినీ దేవతలారా! హార్దివానమ్ = అతిశయముగ హృదయ ప్రియమైన, ఘర్మమ్ = ప్రవర్గ్య హవిస్సును, అహः = ఈ అహస్సు (దివము) నందు, దివాభిः = ద్యోతమానములైన, ఊతిభిः = నిమిత్తములైన అస్మద్విషయ రక్షణ క్రియలచే, పాతమ్ = త్రాగుఁడు. హే అశ్వినా!, వామ్ = మిమ్ము, ద్యావాపృథివీ! = ద్యావా పృథివీ దేవతలు, అనుమంసాతామ్ = అనుమతించు గాక. ఇన్ద్రాయ = ఇంద్రుని కొఱకు, స్వాహా = ఈ ఆహుతి బాగుగ హుత మగుఁగాక.

తాత్పర్యము: ఓ అశ్వినీ దేవతలారా! అత్యంత హృదయ ప్రియమైన ప్రవర్గ్య హవిస్సును ఈ దినమునందు నిమిత్తభూతములు, ద్యోతమానములు నైన అస్మ ద్విషయ రక్షణ క్రియలచే త్రాగుఁడు. ఓ అశ్వినులారా! మిమ్ము ద్యావా పృథివీ దేవతలు అనుమతించుఁగాక. ఇంద్రునకు ఈ హవిస్సు బాగుగ హుత మగుఁగాక. ఈ మంత్రము చదువుచు ప్రవర్గ్యమును హోమము చేయవలెను. ఇది ఇంద్రునికొఱకు చేయు హోమము.

6. మంత్రము. స్వాహేన్ద్రా వట్ ।

అర్థము: హే ఇన్ద్రా(న్ద్ర)! = పరమైశ్వర్య యుక్తుఁడైన ఓ స్విష్టకృదగ్నీ! స్వాహా = ఆహుతి యోగ్యుఁడనైన నీ కొఱకు, వట్ = ఈ హవిస్సు సమర్పితము.

తాత్పర్యము: 'ఇదీ = పరమైశ్వర్యయోగే' అను ధాతువు నుండి పుట్టిన ఇంద్ర శబ్దము స్విష్టకృదగ్నిని తెలుపుచున్నది. స్వాహా శబ్దము ఆహుతి యోగ్యతను చెప్పుచున్నది. పరమైశ్వర్య యుక్తుఁడనైన ఓ స్విష్టకృదగ్నీ! ఆహుతికి యోగ్యుఁడనైన నీ కొఱకు ఈ హవిస్సు సమర్పించఁబడినది. ఇదియు హోమ మంత్రమే. ఇది స్విష్టకృదగ్ని కొఱకు చేయు హోమము.

బ్రాహ్మణము. అశ్వినా ఘర్మం పాతగ్ం హార్దివాన మహర్దివాభి ర్రూతిభి రిత్యాహ ।

అశ్వినావేవ భాగధేయేన సమర్ధయతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౮, వి.౫)

అర్థము: అశ్వినా ఘర్మం పాతగ్ం హార్దివాన మహర్దివాభి రూతిభిः ఇతి ఆహ = ఓ అశ్వినులారా! అత్యంత హృదయ ప్రియమైన ప్రవర్గ్య హవిస్సున ఈ దినమున నిమిత్త భూతములును, ప్రకాశించుచున్నవియునగు అస్మద్విషయ రక్షణ క్రియలచే త్రాగుఁడు అని మంత్రము చెప్పినది. అశ్వినా ఘర్మం పాతమ్ ఇత్యుక్త్వా = ఓ అశ్వినులారా! ప్రవర్గ్య హవిస్సును త్రాగుఁడని అనుటచే, (యజమానः = యజమానుఁడు), అశ్వినావేవ = అశ్వినీ దేవతలనే, భాగధేయేన = హవిర్భాగముచే, సమర్ధయతి = సమృద్ధులనుగాఁ జేయుచున్నవాఁ డగుచున్నాఁడు

తాత్పర్యము: స్పష్టము. 'అశ్వినా ఘర్మం పాతమ్' అనుటచే ఆ అశ్వినులకు హవిర్భాగసిద్ధి కలుగుచున్నదని ఈ బ్రాహ్మణము వ్యాఖ్యానించుచున్నది.

బ్రాహ్మణము. అను వాం ద్యావాపృథివీ మగ్ంసాతా మిత్యాహానుమత్యై, ఇతి ॥ (ప్ర.౫, అ.౮, వి.౬)

వివరణము: అర్థ తాత్పర్యములు స్పష్టములు. మంత్రమునందు 'అనుమంసాతామ్' అని యుండుటచే ద్యావాపృథువుల అనుమతి ప్రార్థించఁబడుచున్నదని ఇచ్చట చెప్పఁబడినది.

బ్రాహ్మణము. స్వాహేన్ద్రాయ స్వాహేన్ద్ర వడిత్యాహ । ఇన్ద్రాయ హి పురో హూయతే, ఇతి ॥ (ప్ర.౫, అ.౮, వి.౭)

అర్థము: స్వాహేన్ద్రాయ స్వాహేన్ద్ర వట్ ఇతి ఆహ = 'ఇంద్రుని కొఱకు ఈ హవిస్సు సమర్పితము. వరమైశ్వర్య యుక్తుఁడైన ఓ స్విష్టకృదగ్నీ! ఆహుతి యోగ్యుఁడైన నీకొఱకు ఈ హవిస్సు సమర్పితము' అని మంత్రము చెప్పినది. ఇన్ద్రాయ = ఇంద్రునికొఱకు, పురః = ప్రథమమున, హూయతే హి = హోమము చేయఁబడుచున్నది కదా.

తాత్పర్యము: ప్రధాన దేవతా రూపుఁడైన ఇంద్రునకు ప్రథమమున ఆహుతి. అనంతరము స్విష్టకృద్దేవతకు ఆహుతి యుక్తమైనది కనుక, 'ఇన్ద్రాయ' అని ముఖ్యదేవతా వివక్షచే ప్రథమ ప్రయోగము చేయఁబడినది. మంత్రము నందలి చతుర్థ్యంతమైన ఇంద్ర శబ్దమును ప్రథమమున ప్రయోగించుటకుఁ గల కారణము ఇచట తెలియఁ జేయఁబడినది.

బ్రాహ్మణము. ఆశ్రావ్యాహ ఘర్మస్య యజేతి । వషట్కృతే జుహోతి ।
రక్షసా మపహత్యై । అనుయజతి స్వగాకృత్యై, ఇతి ॥ (ప్ర.౫, అ.౮, వి.౮)

అర్థము: ఆశ్రావ్య = ఆశ్రావణము చేసి, (తతః = అనంతరము), 'ఘర్మస్య యజ' ఇతి ఆహ = ఓ హోతా! ప్రవర్గ్యము యొక్క అనుష్ఠానము కొఱకు యాజ్యను పఠించుమని పలుకవలెను. వషట్కృతే సతి = ఈ విధముగ ప్రైషమును పలికి హోత యాజ్యా పాఠముచే వషట్కారము చేయఁగా. జుహోతి = 'అశ్వినా ఘర్మం పాతమ్' అను మంత్రముచే హోమము చేయవలెను. (ఏతత్ = ఇది), రక్షసామ్ = రాక్షసులయొక్క అపహత్యై = అపహాతము కొఱకు, భవతి = అగుచున్నది. (తతః = అనంతరము), అను యజతి = హోతచే అనువషట్కారము ప్రయోగింపఁబడుచుండఁగా 'స్వాహేన్ద్ర వట్' అను మంత్రముచే యజించవలెను. తత్ = అది, స్వగాకృత్యై = సాధ్వీన కరణమునకై (ఉపయుజ్యతే = ఉపయోగించఁబడుచున్నది.)

తాత్పర్యము: ఇచట అనుష్ఠాన క్రమము విధించఁబడినది. ప్రథమమున ఆశ్రావణము చేసి అనంతరము "హే హోతః! ఘర్మస్య యజ" అని పలుకవలెను. ఈ విధముగ ప్రైషమును పలికి హోత యాజ్యా పాఠముచే వషట్కారము చేయఁగా 'అశ్వినా ఘర్మం పాతమ్' అను మంత్రముచే హోమము చేయవలెను. ఈ హోమము వలన రాక్షస వినాశము కలుగును. అనంతరము హోత అనువషట్కారమును ప్రయోగించఁగా 'స్వాహేన్ద్ర వట్' అను మంత్రముచే యజించవలెను. అది స్వాధీన కరణమునకు ఉపయోగించుచున్నది.

7. మంత్రము. ఘర్మ మపాత మశ్వినా హార్దివానమ్ । అహర్దివాభ్ ఊతిభిః ।
అను వాం ద్యావాపృథివీ అమగ్ంసాతామ్ । తం ప్రైవ్యం యథావత్
వమో దివే । నమః పృథివ్యై (౩) । దివి ధా ఇమం యజ్ఞమ్ । యజ్ఞ
మిమం దివి ధాః । దివం గచ్ఛ । అన్తరిక్షం గచ్ఛ । పృథివీం గచ్ఛ । పశ్చ
ప్రదిశో గచ్ఛ । దేవాన్వర్ష్మపాన్గచ్ఛ । పితౄన్వర్ష్మపాన్గచ్ఛ (౪) , ఇతి ॥
ఆదిత్యవతే స్వాహా హార్దివానం పృథివ్యా అధ్ధి చ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థః ప్రపాఠకే నవమోఽనువాకః ॥ ౯ ॥

అర్థము: హే అశ్వినా! = ఓ అశ్వినీ దేవతలారా!, అహః = ఈ దినమందు, దివాభిః ఊతిభిః = ద్యోతమాన రక్షణ క్రియానిమిత్తమును, హార్దివానమ్ = హృదయ ప్రియాతిశయ యుక్తమునగు, ఘర్మమ్ = ప్రవర్గ్య ద్రవ్యమును, అపాతమ్ = మీరు త్రాగితిరి. ద్యావాపృథివీ = ద్యావా పృథివీ దేవతలు, వామ్ = మిమ్ము, అమంసాతామ్ = అనుమతించినవి. ప్రైవ్యమ్ = ప్రకృష్ట రక్షా హేతువైన, తమ్ = ఆ ప్రవర్గ్యమును, యథావత్ = స్విష్టకృద్దేవతకై, యథావిధిగ నొసఁగితిని. దివే = దివికొఱకు, నమః = నమస్కారము, అస్తు = అగుఁగాక. పృథివ్యై = పృథివికొఱకు, వమః, అస్తు. (హే అశ్వీంద్ర రూప! ప్రవర్గ్య దేవ! = అశ్వీంద్రుల రూపుఁడైన ఓ ప్రవర్గ్య దేవా!), ఇమం యజ్ఞమ్ = ఈ మా యజ్ఞమును, దివి = ద్యులోకమునందు, ధాః = స్థాపించుము. ఇమం యజ్ఞమ్, దివి, ధాః. (ఆదరార్థమున ద్విరుక్తి). హే ప్రవర్గ్య! = ఓ ప్రవర్గ్యమా!, దివమ్ = ద్యులోకమును, గచ్ఛ = పొందుము. అన్తరిక్షమ్ = అంతరిక్షలోకమును, గచ్ఛ. పృథివీమ్ = పృథివీ లోకమును, గచ్ఛ. పశ్చ ప్రదిశః = ఊర్ధ్వ దిక్సహిత ప్రాచ్యాది పంచ దిగ్దేవతలను, గచ్ఛ. ఘర్మపాన్ = ప్రవర్గ్యమును పాలించునట్టి, దేవాన్ = దేవతలను, గచ్ఛ. ఘర్మపాన్, పితౄన్ = ప్రవర్గ్యమును పాలించునట్టి పితృదేవతలను, గచ్ఛ = పొందుము.

తాత్పర్యము: ఓ అశ్వినీ దేవతలారా! ద్యోతమాన రక్షణ క్రియా నిమిత్తమును, హృదయ ప్రియాతిశయ యుక్తమునగు ప్రవర్గ్య ద్రవ్యమును మీరు త్రాగిరి. ద్యావాపృథివీ దేవతలును మీకు అనుమతి నొసఁగిరి. ప్రకృష్ట రక్షాహేతువైన ఆ ప్రవర్గ్య ద్రవ్యమును స్విష్టకృద్దేవత కొఱకు యథావిధిగ నిచ్చితిని. ద్యావాపృథువుల అనుగ్రహము వలన ఈ కర్మ నిష్పన్న మగుటవలన ఆ ద్యావా పృథివీ దేవతలకు నమస్కారము. ఓ అశ్వీంద్ర రూప ప్రవర్గ్య దేవా! మా యీ యజ్ఞమును ద్యులోకమునందు స్థాపించుము. ఓ ప్రవర్గ్యమా! ద్యు ప్రభృతి లోక త్రయమును

పొందుము. ఆ విధముగ ఊర్ధ్వ దిక్సహిత పంచ దిగ్దేవతలను పొందుము. ప్రవర్గ్యమును పాలించునట్టి దేవతలను, ప్రవర్గ్యమును పాలించునట్టి పితృ దేవతలను పొందుము. అనువాక శేషమైన ఈ మంత్రమును పఠించుచు యజమానుఁడు ప్రార్థన చేయవలెను.

చతుర్థప్రపాఠకమున నవమానువాకము సమాప్తము.

బ్రాహ్మణము. అను॑ వా॒ం ద్యావా॑పృథి॒వీ అ॑మగ్ంసాతా॒ మిత్యా॒హాను॑మత్యై, ఇతి ॥ (ప్ర.౫, అ.౮, వి.౧౦)

వివరణము: ఈ బ్రాహ్మణము పూర్వము వ్యాఖ్యానించఁబడినది.

బ్రాహ్మణము. తం ప్రా॒చ్యం యథా॒వణ్ణమో॑ ది॒వే నమః॑ పృథి॒వ్యా ఇత్యా॑హ ।

య॒థా య॒జురే॒వైతత్, ఇతి ॥ (ప్ర.౫, అ.౮, వి.౧౧)

అర్థము: తం ప్రాచ్యం యథావట్ నమో దివే నమః పృథివ్యై ఇతి ఆహ = ప్రకృష్ట రక్షా హేతువైన ఆ ప్రవర్గ్య ద్రవ్యమును స్విష్టకృద్దేవతకై యథావిధిగ నొసఁగితిని. ద్యులోక దేవత కొఱకు నమస్కారము. పృథివీ దేవతకొఱకు నమస్కారము అని మంత్రము చెప్పినది. ఏతత్ = ఇది, యథా యజురేవ = యజుస్సు ననుసరించినదియే అయి యున్నది.

తాత్పర్యము: స్పష్టము. అనంతర మంత్రభాగము స్పష్టార్థముగ నున్నదని యీ బ్రాహ్మణము వ్యాఖ్యానించినది.

బ్రాహ్మణము. ది॒వి ధా॑ ఇ॒మం య॒జ్ఞం య॒జ్ఞమి॒మం ది॒వి ధా॒ ఇత్యా॑హ । సు॒వ॒ర్గ మే॒

వైన॑ం లో॒కం గ॑మయతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౮, వి.౧౨)

అర్థము: దివి ధా ఇమం యజ్ఞం యజ్ఞమిమం దివి ధాః ఇతి ఆహ = ఓ అశ్వీంద్ర రూప ప్రవర్గ్య దేవా! ఈ యజ్ఞమును ద్యులోకమునందు స్థాపించుము అని మంత్రము చెప్పినది. అనేన = దీనిచే, ఏనమ్ = ఈ యజమానుని, సువర్గం లోకమేవ = స్వర్గ లోకమునే గమయతి = ప్రవర్గ్యము పొందించుచున్నది.

తాత్పర్యము: స్పష్టము. మంత్రమునందలి ఉత్తర భాగము స్వర్గప్రాప్తి పరమను ఈ బ్రాహ్మణము వ్యాఖ్యానించినది.

బ్రాహ్మణము. దివ॑ం గచ్ఛా॒న్తరి॑క్షం గచ్ఛ పృథి॒వీం గ॒చ్ఛేత్యా॑హ । ఏ॒ష్వే॒వైన॑ం

లో॒కేషు॒ ప్రతి॑ష్ఠాపయతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౮, వి.౧౩)

అర్థము: దివం గచ్ఛ అన్తరిక్షం గచ్ఛ పృథివీం గచ్ఛ ఇతి ఆహ = ఓ ప్రవర్గ్యమా! ద్యుప్రభృతి లోకత్రయమును పొందుమని మంత్రము చెప్పినది. (అనయా = ఈ ప్రార్థనచే, ప్రవర్గ్యః = ప్రవర్గ్యము), ఏషు లోకేషు ఏవ = ఈ మూఁడు లోకములందే, ఏనమ్ = ఈ యజమానుని, ప్రతిష్ఠాపయతి = ప్రతిష్ఠింపఁ జేయుచున్నది.

తాత్పర్యము: స్పష్టము. 'దివం గచ్ఛ' అను ప్రార్థనచే హవిస్సునకు లోకత్రయ ప్రతిష్ఠాపనార్థత్వమును ఈ బ్రాహ్మణము తెలియఁజేసినది.

బ్రాహ్మణము. పఞ్చ ప్ర॒దిశో॑ గ॒చ్ఛేత్యా॑హ । ది॒క్ష్వే॒వైన॒ం ప్రతి॑ష్ఠాపయతి ।

దే॒వా న్ఘ॒ర్మపా న్గ॑చ్ఛ । పి॒తౄ న్ఘ॒ర్మపా న్గ॒చ్ఛేత్యా॑హ । ఉ॒భయే॑ష్వే॒వైన॒ం

ప్రతి॑ష్ఠాపయతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౮, వి.౧౪)

అర్థము: పఞ్చ ప్రదిశః గచ్ఛ ఇతి ఆహ = ఓ ప్రవర్గ్యమా! నీవు ఊర్ధ్వ దిక్సహిత పంచ దిగ్దేవతలను పొందుమని మంత్రము చెప్పినది. (అనేన = ఈ చెప్పుటచే, ప్రవర్గ్యః = ప్రవర్గ్యము), ఏనమ్ = ఈ యజమానుని, దిక్ష్వేవ = దిక్కులందే, ప్రతిష్ఠాపయతి = ప్రతిష్ఠింపఁ జేయుచున్నది. దేవాన్ ఘర్మపాన్ గచ్ఛ = ప్రవర్గ్యమును పాలించునట్టి దేవతలను, పొందుము. పితౄన్ ఘర్మపాన్ గచ్ఛ ఇతి ఆహ = ప్రవర్గ్యమును పాలించునట్టి పితృదేవతలను పొందుమని మంత్రము చెప్పినది. (అనేన = దీనిచే, ప్రవర్గ్యః = ప్రవర్గ్యము), ఉభయేషు ఏవ = ఉభయులయందే (దేవతలందు, పితృదేవతలందును), ఏనమ్ = ఈ యజమానుని, ప్రతిష్ఠాపయతి = ప్రతిష్ఠింపఁ జేయుచున్నది.

తాత్పర్యము: స్పష్టము. ఈ బ్రాహ్మణము మంత్రమునందలి ఉత్తర వాక్యములకు సర్వ దిక్కులందు దేవతలందు పితృదేవతలందును హవిస్సునకు ప్రతిష్ఠాపనార్థత్వమును చూపినది.

వేదార్థ దీపికయందు చతుర్థ ప్రపాఠకమున నవమానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థః ప్రపాఠకే దశమోఽనువాకః ।

1. మంత్రము. ఇషే పీపిహి । ఊర్జే పీపిహి । బ్రహ్మణే పీపిహి । క్షత్రాయ
పీపిహి । అద్భ్యః పీపిహి । ఓషధీభ్యః పీపిహి । వనస్పతిభ్యః పీపిహి ।
ద్యావాపృథివీభ్యాం పీపిహి । సుభూతాయ పీపిహి । బ్రహ్మవర్చసాయ
పీపిహి (౧) । యజమానాయ పీపిహి । మహ్యం జ్యైష్ఠ్యాయ పీపిహి, ఇతి ॥

అవతారిక: ఆహవనీయమందు ప్రవర్గ్య ద్రవ్యముచే హోమము నవమానువాకము నందభిహిత మైనది. ఆ ద్రవ్యము యొక్క శేషముచే అగ్నిహోత్ర హోమము ఈ దశమానువాకము నందు చెప్పఁబడుచున్నది. ప్రథమమున ఈ మంత్రముచే కొంచెము అనుమంత్రణము చెప్పఁబడుచున్నది.

అర్థము: హే ప్రవర్గ్య! = ఓ ప్రవర్గ్యమా! త్వమ్ = నీవు, ఇషే = అన్నము కొఱకు, పీపిహి = ప్రకర్షముగ వృద్ధమగుము. ఊర్జే = రసము కొఱకు, పీపిహి. బ్రహ్మణే = బ్రాహ్మణుని కొఱకు, పీపిహి. క్షత్రాయ = క్షత్రియుని కొఱకు, పీపిహి. అద్భ్యః = ఉదకముల కొఱకు, పీపిహి. ఓషధీభ్యః = ఓషధుల కొఱకు, పీపిహి. వనస్పతిభ్యః = చెట్ల కొఱకు, పీపిహి. ద్యావా పృథివీభ్యామ్ = ద్యావా భూములకొఱకు, పీపిహి. సుభూతాయ = శోభన ప్రాణి జాతము కొఱకు, పీపిహి. బ్రహ్మవర్చసాయ = సదాచారాధ్యయన సమృద్ధికొఱకు, పీపిహి. యజమానాయ = యజమానుని (యాగకర్త) కొఱకు, పీపిహి. మహ్యమ్ = అధ్వర్యుఁడనైన నాయొక్క. (సప్తమ్యర్థే చతుర్థీ). జ్యైష్ఠ్యాయ = ప్రశంసత్వము కొఱకు, పీపిహి.

తాత్పర్యము: ఆహవనీయమునకు పైని మహావీరమును ఉంచి ఆ మహావీర పాత్రమునందలి తప్తమైన నేతి యందు తప్తమైన దధిని పోయఁగా ప్రవర్గ్యము యొక్క ఊర్ధ్వభాగము పైకి కారిపోవును. అప్పుడు పైకి పోవుచున్న హవిస్సు కల ప్రవర్గ్యము ఇచట సంబోధించఁబడుచున్నది. ఓ ప్రవర్గ్యమా! నీవు అన్న రసముల కొఱకు బ్రాహ్మణాదుల కొఱకు బాగుగ వృద్ధి నొందుము. ప్రవర్గ్యము యొక్క అభివృద్ధిచే సర్వము అభివృద్ధ మగునని యర్థము. అధ్వర్యుఁడు ఈ మంత్రము పఠించుచు పైని చెప్పిన ప్రవర్గ్యమును అనుమంత్రించవలెను.

బ్రాహ్మణము. యత్పిన్వతే । వర్షుకః పర్జన్యో భవతి । తస్మాత్పిన్వమానః ।
పుణ్యః, ఇతి ॥ (ప్ర.౫, అ.౮, వి.౧౫)

అర్థము: పిన్వతే యత్ = ప్రవర్గ్యము అభివృద్ధ మగుచున్నచో, పర్జన్యః = మేఘము, వర్షుకః = వర్షించువట్టిది, భవతి = అగుచున్నది. తస్మాత్ = ఆ కారణమువలన, పిన్వమానః = అభివృద్ధ మగుచున్న ప్రవర్గ్యము, పుణ్యః = పవిత్రమైనది.

తాత్పర్యము: స్పష్టము. మంత్రమునందు చెప్పఁబడిన ప్రవర్గ్యము యొక్క అభివృద్ధి వృష్టికి హేతు వగునని యీ బ్రాహ్మణము వ్యాఖ్యానించినది.

బ్రాహ్మణము. యత్ప్రాచీన్వతే । తద్దేవానామ్ । యద్దక్షిణా । తత్పితృణామ్ ।
యత్ప్రత్యక్ । తన్మనుష్యాణామ్ । యదుదఙ్ । తద్రుద్రాణామ్, ఇతి ॥ (ప్ర.౫, అ.౮, వి.౧౬)

అర్థము: ప్రాఙ్ = తూర్పు దిక్కున, యత్ = ఏ హవిస్సు, పిన్వతే = వృద్ధి నొందుచున్నదో, తత్ = ఆ హవిస్సు, దేవానామ్ = దేవతలకు, భవతి = అగుచున్నది. దక్షిణా = దక్షిణ దిక్కునందు, యత్ = ఏ హవిస్సు, పిన్వతే, తత్, పితృణామ్ = పితృ దేవతలకు, భవతి. ప్రత్యక్ = పశ్చిమ దిక్కున, యత్ = ఏ హవిస్సు పిన్వతే, తత్, మనుష్యాణామ్ = మనుష్యులకు, భవతి. ఉదఙ్ = ఉత్తర దిక్కునందు, యత్ = ఏ హవిస్సు, పిన్వతే, తత్, రుద్రాణామ్ = రుద్రులకు, భవతి = అగుచున్నది.

తాత్పర్యము: ప్రవర్గ్యము పైనిఁ గల దధ్యాజ్య మిశ్రమ రూప హవిస్సు తూర్పు దిక్కునందు పైకి స్రవించుచున్నచో, అది దేవతల కగును. దక్షిణ దిక్కున స్రవించుచున్నచో, అది పితృ దేవతల కగును. పశ్చిమ దిక్కున స్రవించునది మనుష్యులకు, ఉత్తర దిక్కున స్రవించునది రుద్రులకును అగును. ఇచట హవిస్సు యొక్క ప్రాచ్యాది దిగ్విశేషముచే ప్రశంసించఁబడినది.

బ్రాహ్మణము. ప్రాఙ్చ ముదఙ్చం పిన్వయతి । దేవత్రాకః, ఇతి ॥ (ప్ర.౫, అ.౮, వి.౧౭)

అర్థము: ప్రాఙ్చమ్ ఉదఙ్చమ్ = తూర్పు ఉత్తర దిక్కుల దిక్కుల సంధియందు, పిన్వయతి = దధ్యాజ్య మిశ్రమ రూప హవిస్సును స్రవింపఁ జేయవలెను. తథా సతి = అట్లు కాఁగా, దేవత్రా = దేవతలందు, అకః = ఈ ప్రవర్గ్యమును చేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: తూర్పు ఉత్తర దిక్కుల మధ్యమున ఉన్న ఈ ప్రవర్గ్యమును అభివృద్ధము చేయవలెను. అనఁగా మహావీర మధ్యమందలి ఆ ప్రదేశమందు దధిని ప్రక్షేపము చేసి అభివృద్ధము చేయవలెను. అట్లు చేయుటచే దేవతలందు ఈ ప్రవర్గ్యమును చేసినవాఁ డగును. పైని చెప్పిన విధముగ అభివృద్ధిని ప్రశంసించి ప్రాగుదగ్దిశల సంధియందు క్షరణమును ఇచట శ్రుతి విధించినది.

బ్రాహ్మణము. అథో ఖలు । సర్వా అను దిశః పిన్వయతి । సర్వా దిశః సమేధన్తే,
ఇతి ॥ (ప్ర.౫, అ.౮, వి.౧౮)

అర్థము: అథో ఖలు = పక్షాంతరమున, సర్వాః దిశః అను = సర్వ దిక్కులను అనులక్షించి, పిన్వయతి = హవిస్సును స్రవింపఁజేయవలెను. సర్వాః దిశః = అన్ని దిక్కులు, సమేధన్తే = బాగుగ వృద్ధి నొందును.

తాత్పర్యము: 'అథో ఖలు' అనునది పక్షాంతర సూచకము. మహావీర మధ్యమున సర్వ దిక్కుల నభిలక్షించి తప్తాజ్యమందు తప్త దధిని ప్రక్షేపము చేసి ఆ హవిస్సును పైని స్రవింపఁజేయవలెను. దానిచే సర్వ దిక్కులు బాగుగ వృద్ధి నొందును. ఇచట పక్షాంతరము విధించఁబడినది.

బ్రాహ్మణము. అన్తఃపరిధి పీన్వయతి । తేజసోఽస్క్నాయ, ఇతి ॥ (ప్ర.౫, అ.౮, వి.౧౯)

అర్థము: అన్తఃపరిధి = పరిధుల మధ్యమున, పిన్వయతి = హవిస్సును వృద్ధి నొందింపవలెను. ఏతత్ = ఇది, తేజసః = తేజస్సుయొక్క, అస్క్నాయ = అవినాశము కొఱకు, భవతి = అగుచున్నది.

తాత్పర్యము: పరిధుల మధ్యమున పడువిధముగనే మహావీరమునందలి తప్తాజ్యమునందు తప్త దధిని పోయవలెను. అట్లు చేయుటవలన తేజస్సు నష్టము కాదు. మహావీర పాత్రమునుండి పైకి (పొంగివ) వెడలిన హవిస్సు పరిధులకు వెలుపల పడకుండునట్లు వారించుటకై యీ విధి చెప్పఁబడినది.

బ్రాహ్మణము. ఇషే పీపిహ్యూర్జే పీపిహీత్యాహ । ఇషమేవోర్జం యజమానే దధాతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౮, వి.౨౦)

అర్థము: ఇషే పీపిహి ఊర్జే పీపిహి ఇతి ఆహ = 'ఓ ప్రవర్గ్యమా! నీవు అన్నము కొఱకు, రసముకొఱకు ప్రవృద్ధ మగుము' అని మంత్రము చెప్పినది. (అనేన = ఈ చెప్పుటచే, అధ్వర్యుః = అధ్వర్యుఁడు), యజమానే = యజమానుని యందు, ఇషమ్ = అన్నమును, ఊర్జమ్ = రసమును, దధాత్యేవ = తప్పక స్థాపించిన వాఁడగుచున్నాఁడు.

తాత్పర్యము: ఓ ప్రవర్గ్యమా! నీవు అన్న రసాదుల కొఱకు ప్రవృద్ధ మగుమని అధ్వర్యుఁడు చెప్పుటచే యజమానుని యందు అన్నమును రసమును కలుగఁజేసినవాఁ డగును. మంత్రముయొక్క ఉత్తర భాగములందుఁ గూడ ఈ విధముగనే అనుసంధానము చేసికొనవలెను. మంత్రమునందలి చతుర్థీవిభక్తి యొక్క తాత్పర్యము ఇచటఁ జూపఁబడినది.

బ్రాహ్మణము. యజమానాయ పీపిహీత్యాహ । యజమానాయైవైతా మాశిష మాశాస్తే, ఇతి ॥ (ప్ర.౫, అ.౮, వి.౨౧)

అర్థము: యజమానాయ పీపిహి ఇతి ఆహ = ఓ ప్రవర్గ్యమా! నీవు యజమానుని కొఱకు ప్రవృద్ధ మగుమని మంత్రము చెప్పినది. యజమానాయైవ = యజమానుని కొఱకే, ఏతామ్ = దీనిని, ఆశిషమ్ = ఆశీస్సునుగా, ఆశాస్తే = అధ్వర్యుఁడు కోరుచున్నాఁడు.

తాత్పర్యము: మంత్రమునందు చెప్పఁబడిన సర్వము యజమానునకే అయినప్పుడు 'యజమానాయ పీపిహి' అని ఎందుకు ఆమ్నాతమైనది? అను ప్రశ్నకు ఈ బ్రాహ్మణము ఈ విధముగ సమాధానము చెప్పుచున్నది. దీనిని యజమానునకే ఆశీస్సునుగా అధ్వర్యుఁడు కోరుచున్నాఁడు. అనఁగా యజమానునకు ఫలాంతరము ననుశాసించుటకై 'యజమానాయ పీపిహి' అని ప్రయుక్తమైనదని యర్థము.

బ్రాహ్మణము. మహ్యం జ్యైష్ఠ్యాయ పీపిహీత్యాహ । ఆత్మన ఏవైతా మాశిష మాశాస్తే, ఇతి ॥ (ప్ర.౫, అ.౮, వి.౨౨)

అర్థము: మహ్యం జ్యైష్ఠ్యాయ పీపిహి ఇతి ఆహ = ఓ ప్రవర్గ్యమా! అధ్వర్యుఁడనైన నాయొక్క ప్రశస్తత్వము కొఱకు నీవు ప్రవృద్ధ మగుమని మంత్రము చెప్పినది. ఆత్మనే ఏవ = అధ్వర్యుఁడు తనకొఱకే, ఏతామ్ = దీనిని, ఆశిషమ్ = ఆశీస్సునుగా, ఆశాస్తే = కోరుచున్నాఁడు.

తాత్పర్యము: ఓ ప్రవర్గ్యమా! నీవు అధ్వర్యుఁడనైన నాయొక్క ప్రాశస్త్యము కొఱకు ప్రవృద్ధ మగుమనుటను అధ్వర్యుఁడు తనకే ఆశీస్సునుగా ఆశించుచున్నాఁడు. మంత్రమందలి 'మహ్యమ్' అను ఉక్తి అధ్వర్యునియొక్క స్వార్థము కొఱకని యీ బ్రాహ్మణము వ్యాఖ్యానించినది.

2. మంత్రము. త్విష్యై త్వా । ద్యుమ్నాయ త్వా । ఇన్ద్రియాయ త్వా భూత్యై త్వా ।

అర్థము: హే ప్రవర్గ్య! = ఓ ప్రవర్గ్యమా!, త్విష్యై = దీప్తికొఱకు, త్వా = నిన్ను, ప్రాచ్యాం దిశి = తూర్పు దిక్కునందు, హుతం కరోమి = హుతముగాఁ జేయుచున్నాను. ద్యుమ్నాయ = ధనమునకై, త్వా, దక్షిణస్యాం దిశి = దక్షిణ దిక్కునందు, హుతం కరోమి. ఇన్ద్రియాయ = ఇంద్రియాభివృద్ధికై, త్వా, ప్రతీచ్యాం దిశి = పశ్చిమ దిక్కునందు, హుతం కరోమి. భూత్యై = ఐశ్వర్యమునకై, త్వా, ఉదీచ్యామ్ = ఉత్తర దిక్కునందు, హుతం కరోమి.

తాత్పర్యము: ఓ ప్రవర్గ్యమా! నిన్ను దీప్త్యాదులు సిద్ధించుటకై వరుసగా ప్రాగ్దక్షిణ ప్రతీచ్యుదీచీ దిశలందు హుతమైనదానినిగాఁ జేయుచున్నాను.

బ్రాహ్మణము. త్విష్యై త్వా ద్యుమ్నాయ త్వేన్ద్రియాయత్వా భూత్యై త్వేత్యాహ । యథా యజుర్వైతత్, ఇతి ॥ (ప్ర.౫, అ.౮, వి.౨౩)

తాత్పర్యము: అర్థము స్పష్టము. ఈ యజురర్థము ప్రసిద్ధమైనదని యీ బ్రాహ్మణము వ్యాఖ్యానించినది.

3. మంత్రము. ధర్మాసి సుధర్మా మే న్యస్మే । బ్రహ్మాణి ధారయ । క్షత్రాణి ధారయ । విశం ధారయ । నేత్వా వాతః స్క్నవ్దయాత్ (౩) ।

అర్థము: హే ప్రవర్గ్య! = ఓ ప్రవర్గ్యమా!, త్వమ్ = నీవు, ధర్మా అసి = ధారణ శక్తి కలదానవగుచున్నావు. మే = నాకు, సుధర్మా = సుష్ఠగ ధారకము, (భవ = అగుము). అస్మే = మాయందు, బ్రహ్మాణి = బ్రాహ్మణ జాత్యుచిత కర్మలను, విధారయ = అతిశయముగ సంపాదించుము. క్షత్రాణి = క్షత్రియ జాత్యుచిత కర్మలను, విధారయ. విశమ్ = వైశ్య జాత్యుచిత కర్మలను, నిధారయ. వాతః = వాయువు, త్వా = నిన్ను, నేత్ స్క్నవ్దయాత్ = శోషింపఁజేయకుండుఁగాక.

తాత్పర్యము: ఓ ప్రవర్గ్యమా! నీవు ధారణ శక్తి కలదానవు, నాకు సుష్ఠగ ధారక మగుము. నాయందు బ్రాహ్మణ జాత్యాద్యుచిత కర్మలను అతిశయముగ సంపాదించుము. యాగకర్త బ్రాహ్మణుఁడైనచో బ్రహ్మాణి అనియు,

క్షత్రియుఁడైనచో క్షత్త్రాణి అనియు, వైశ్యుఁడైనచో విశమ్ అనియు చెప్పవలెను. ఈ మంత్రమును చదువుచు మిగిలిన తప్త దధ్యాజ్య మిశ్రమ రూపమైన మహావీరము నందలి శేషించిన హవిస్సును ఉపయమనము లోనికి గ్రహించి ఆ ఉపయమనమును వేది మధ్యమందు ఉంచి పూర్వపు ఖరమువందు వెండిని, బంగారమును ఉంచి దానిపైని మహావీరమును ప్రతిష్ఠించుచు ఈ మంత్రమును చదువవలెను.

బ్రాహ్మణము. ధర్మ॑కసి సుధర్మా మే న్యస్మే బ్రహ్మ॑ణి ధారయే॒త్యా॑హ । బ్రహ్మ॑

న్నే॒వైనం ప్రతి॑ష్ఠాపయతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౮, వి.౨౪)

అర్థము: ధర్మ॑కసి..... ధారయ ఇతి ఆహ = 'ధర్మ॑కసి' ఇత్యాది మంత్రపాఠముచే, బ్రహ్మన్నేవ = బ్రాహ్మణ జాత్యుచిత కర్మయందే, ఏనమ్ = ఈ యజమానుని, ప్రతిష్ఠాపయతి = ప్రతిష్ఠింపఁజేయుచున్నాఁడు.

తాత్పర్యము: అధ్వర్యుఁడు 'ధర్మ॑కసీ'త్యాది మంత్రపాఠముచే ఈ యజమానుని బ్రాహ్మణ జాత్యుచిత కర్మయందు ప్రతిష్ఠింపఁజేయుచున్నాఁడు.

బ్రాహ్మణము. నేత్యా వా॑తః స్కన్దయా॒దితి, నిరన్తరమ్, ఇతి ॥ (ప్ర.౫, అ.౮, వి.౨౫)

వివరణము: నేత్యా వాతః స్కన్దయాత్' మంత్ర శేషమును నిరంతరము ప్రతిమంత్రమునకు శేషముగా పఠించవలెను. అనఁగా "ధర్మ॑కసి సుధర్మా మే న్యస్మే బ్రహ్మ॑ణి ధారయ । నేత్యా వా॑తః స్కన్దయా॒త్" అని యీ విధముగ 'క్షత్త్రాణి', 'విశమ్' అను మంత్రములను గూడ పఠించవలెనని యర్థము.

4. మంత్రము. అము॑ష్య త్వా ప్రా॒ణే సా॑దయామి । అము॑నా స॒హ నిర్ర్థం గ॑చ్ఛ ।

యో॑ఽస్మాన్ద్వే॒ష్టి । యం చ॒ వ॒యం ద్విష్మ॑ঃ, ఇతి ॥

అర్థము: హే మహావీర! = ఓ మహావీరమా!, అముష్య = ద్వేష్ట, ద్వేష్యుఁడు అనెడి ఈ ఉభయవిధ శత్రువుయొక్క, ప్రాణే = ప్రాణమునందు, త్వా = నిన్ను, సాదయామి. అమునా సహ = ఈ శత్రువుతోఁ గూడ, నిరర్థమ్ = ప్రయోజనాభావమును, గచ్ఛ = పొందుము. యఃఽ = ఏ పురుషుఁడు అస్మాన్ = మమ్ము, ద్వేష్టి = ద్వేషించుచున్నాఁడో, చ = మఱియు, యమ్ = ఏ పురుషుని, వయమ్ = మేము, ద్విష్మః = ద్వేషించుచున్నామో,

తాత్పర్యము: ఓ మహావీరమా! మమ్ము ద్వేషించువాఁడును, మేము ద్వేషించువాఁడునగు ఈ ఉభయవిధ శత్రువుయొక్క ప్రాణమునందు నిన్ను ఉంచుచున్నాను. ఈ ఉభయవిధ శత్రువుతోఁ గూడ ప్రయోజనాభావమును పొందుము. ఆ శత్రువు యొక్క ప్రయోజనమును చేయకుమని యర్థము. యజమానుఁడు తన శత్రువును హింపింపఁదలఁచి యాగము చేయుచున్నచో అప్పుడు ఈ మంత్రమును చదువుచు మహావీరమును పూర్వము చెప్పఁబడిన విధముగ ఖరమునందు ఉంచవలెను.

బ్రాహ్మణము. యద్య॑భిచరే॒త్ । అము॑ష్య త్వా ప్రా॒ణే సా॑దయామ్యము॑నా

స॒హ నిర్ర్థం గ॑చ్ఛే॒తి బ్రూ॑యాద్యం ద్వి॒ష్యాత్ । యమే॒వ ద్వే॑ష్టి । తే॑నై

వగ్ం స॒హ నిర్ర్థం గ॑మయతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౮, వి.౨౬)

అర్థము: యజమానఃఽ = యజమానుఁడు, అభిచరేత్ యది = హింసార్థమైన హోమ కర్మము చేయుచో, "అముష్య త్వా ప్రాణే..... గచ్ఛేతి" 'అముష్య త్వా' ఇత్యాది మంత్రమును, బ్రూయాత్ = ఉచ్చరించవలెను. (సఃఽ = ఆ యజమానుఁడు), యమ్ = ఎవనిని, ద్విష్యాత్ = ద్వేషించునో, యమేవ = ఏ యజమానునే, ద్వేష్టి = శత్రువు ద్వేషించుచున్నాఁడో, ఏనమ్ = ద్వేష్యుఁడు, ద్వేష్టయునైన ఈ ఉభయవిధ శత్రువును, తేన సహ = ఆ మహావీరముతోఁ గూడ, నిరర్థమ్ = పురుషార్థాభావమును, గమయతి = పొందించుచున్నాఁడు.

తాత్పర్యము: యజమానుఁడు హింసార్థ హోమకర్మము చేయుచో "అముష్య త్వా" ఇత్యాది మంత్రమును మహావీరమును ఖరమునందు ఉంచునప్పుడు పఠించవలెను. యజమానుఁడు తాను ద్వేషించువానిని, తనను ద్వేషించువానిని ఆ మహావీరముతోఁ గూడ పురుషార్థాభావమును పొందించును. అనఁగా శత్రువునకు ప్రయోజనము కలుగకుండునట్లు చేయునని అర్థము. ఈ బ్రాహ్మణము (మంత్రము)చే అభిచార ప్రయోగము విధించఁబడినది.

5. మంత్రము. పూ॒ష్ణే శర॑సే స్వా॒హా । గ్రా॒వభ్యः స్వా॒హా । ప్ర॒తిర॑ద్భ్యः స్వా॒హా ।

ద్యావా॑పృథి॒వీభ్యా॒గ్ం స్వా॒హా । పి॒తృభ్యో ఘ॒ర్మవే॑భ్యः స్వా॒హా, ఇతి ॥

అర్థము: శరసే = శత్రు హింసక శర రూపుఁడగు, పూష్ణే = పోషక దేవుని కొఱకు, స్వాహా = ఇది బాగుగ హుత మగుఁగాక. గ్రావభ్యః = పాషాణ జన్య ధ్వనిరూప వాగ్దేవతలకొఱకు, స్వాహా. ప్రతిరేభ్యః = అభివృద్ధి హేతువులైన ప్రాణదేవతల కొఱకు స్వాహా. ద్యావాపృథివీభ్యామ్ = ద్యావా పృథివీ దేవతలకొఱకు, స్వాహా. ఘర్మవేభ్యః = ప్రవర్గ్య పాలకులైన, పితృభ్యః = పితృ దేవతలకొఱకు, స్వాహా.

తాత్పర్యము: శత్రువును హింసించునట్టి శర రూపుఁడైన పోషక దేవునికొఱకు, పాషాణమునుండి పుట్టిన ధ్వని రూపులైన వాగ్దేవతల కొఱకును, అభివృద్ధి హేతువులైన ప్రాణ దేవతల కొఱకును, ద్యావాపృథివీ దేవతల కొఱకును, మహావీర పాలకులైన పితృదేవతల కొఱకును ఈ హవిస్సు బాగుగ హుత మగుఁగాక. ఈ మంత్రము చదువుచు ఉపయమనము నందు శకలములను హోమము చేయవలెను.

బ్రాహ్మణము. పూ॒ష్ణే శర॑సే స్వాహే॒త్యా॑హ । యా ఏ॒వ దే॒వతా॑ హుతభా॒గాः ।

తా॑భ్య ఏ॒వైనం॑ జుహోతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౮, వి.౨౭)

అర్థము: పూష్ణే శరసే స్వాహా ఇతి ఆహ = శర రూప పోషక దేవునికొఱకు స్వాహా అని మంత్రము చెప్పినది. యాఃఽ ఏవ దేవతాఃఽ = ఏ దేవతలే హుతభాగలో, తాభ్యఃఽ ఏవ = ఆ హుతభాగ దేవతలకొఱకే, ఏనమ్ = ఈ శకలమును, జుహోతి = హోమము చేయుచున్నాఁడు.

తాత్పర్యము: దేవతలు హుతభాగులు, అహుతభాగులు అను భేదముచే రెండు విధములుగ నున్నారు. "హుతాదో వా అన్యే దేవా అహుతాదోఽన్యే" కొందఱు దేవతలు హుతాదులు (హుతమును భక్షించువారు), మఱికొందఱు అహుతాదులు (హుతమును భక్షించనివారు) అని శ్రుతి చెప్పినది. హుతమైన హవిస్సును పొందువారు హుతభాగులు (హుతాదులు అని యర్థము.) మంత్రము "పూష్ణే శరసే స్వాహా" అని చెప్పుటచే ఆ హుతభాగులైన దేవతల కొఱకే ఈ శకలమును హోమము చేయుచున్నాఁడని యర్థము. మంత్ర ప్రథమ భాగమునందలి పూషన్ శబ్దముచే బహుదేవతా వివక్ష చేయఁబడినదని యీ బ్రాహ్మణము వ్యాఖ్యానించినది.

బ్రాహ్మణము. గ్రావభ్యః స్వాహేత్యాహ। యా ఏవాన్తరిక్షే వాచః। తాభ్య ఏవైనం జుహోతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౮, వి.౨౮)

అర్థము: గ్రావభ్యః స్వాహా ఇతి ఆహ = పాషాణ జన్య ధ్వని రూప వాగ్దేవతల కొఱకు స్వాహా అని మంత్రము చెప్పినది. యాః వాచః ఏవ = ఏ వాక్కులే, అన్తరిక్షే = అంతరిక్షమునందు, సన్తి = కలవో, తాభ్యః ఏవ = ఆ వాగ్రూప దేవతలకొఱకే, ఏనమ్ = ఈ శకలమును, జుహోతి = చేయుచున్నాఁడు.

తాత్పర్యము: గ్రావ శబ్దమునకు పాషాణమని యర్థము. కనుక పాషాణ జన్య ధ్వని రూప వాగ్దేవతల కొఱకు స్వాహా అని మంత్రము చెప్పినది. అంతరిక్షమునఁ గల వాక్కులే వాగ్దేవతలు. అట్టి వాగ్దేవతల కొఱకే ఈ శకలమును హోమము చేయుచున్నాఁడని యర్థము. మంత్రమునందలి గ్రావ శబ్దముచే తజ్జన్య ధ్వని వివక్ష చేయఁబడినదని యీ బ్రాహ్మణము వ్యాఖ్యానించినది.

బ్రాహ్మణము. ప్రతిరేభ్యః స్వాహేత్యాహ। ప్రాణా వై దేవాః ప్రతిరాः। తేభ్య ఏవైనం జుహోతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౮, వి.౨౯)

అర్థము: ప్రతిరేభ్యః స్వాహా ఇతి ఆహ = అభివృద్ధి హేతువులైన ప్రాణ దేవతల కొఱకు స్వాహా అని మంత్రము చెప్పినది. ప్రాణాः దేవాः వై = ప్రాణ దేవతలే, ప్రతిరాः = ప్రతిర శబ్ద వాచ్యులు. తేభ్యः ఏవ = ఆ ప్రాణ దేవతల కొఱకే, ఏనమ్ = ఈ శకలమును, జుహోతి = హోమము చేయుచున్నాఁడు.

తాత్పర్యము: మంత్రమునందలి ప్రతిర శబ్దమునకు ప్రాణ దేవతలని యర్థము. కనుక యజమానుఁడు ఆ ప్రాణ దేవతల కొఱకే ఈ శకలమును హోమము చేయుచున్నాఁడు. మంత్రమునందలి ప్రతిర శబ్దముచే ప్రాణ వివక్ష చేయఁబడినదని యీ బ్రాహ్మణము వ్యాఖ్యానించినది.

బ్రాహ్మణము. ద్యావాపృథివీభ్యాగ్ం స్వాహేత్యాహ। ద్యావాపృథివీభ్యా మేవైనం జుహోతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౮, వి.౩౦)

వివరణము: 'ద్యావాపృథివీభ్యాగ్ం స్వాహా' అని మంత్రము చెప్పుటచే యజమానుఁడు ద్యావా పృథివీ దేవతల కొఱకే యీ శకలమును హోమము చేయుచున్నాఁడని యర్థము. ఇచట ద్యావాపృథివీ శబ్దముచే ముఖ్యార్థ వివక్ష చేయఁబడినది.

బ్రాహ్మణము. పితృభ్యో ఘర్మవేభ్యः స్వాహేత్యాహ। యే వై యజ్వానः। తే పితరో ఘర్మపాः। తేభ్య ఏవైనం జుహోతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౮, వి.౩౧)

అర్థము: పితృభ్యో ఘర్మవేభ్యः స్వాహా ఇతి ఆహ = ప్రవర్గ్య పాలకులైన పితృ దేవతల కొఱకు స్వాహా అని మంత్రము చెప్పినది. యే వై = ఎవరైతే, యజ్వానः = పూర్వము సోమయాగము చేసి యజ్వలైరో, తే పితరः = ఆ పితృ దేవతలు, ఘర్మపాः = ప్రవర్గ్యమును పాలించినవారు. తేభ్యः ఏవ = ఆ పితృదేవతల కొఱకే, ఏనమ్ = ఈ శకలమును, జుహోతి = యజమానుఁడు హోమము చేయుచున్నాఁడు.

తాత్పర్యము: ఘర్మ మనఁగా ప్రవర్గ్యము. ప్రవర్గ్యమును పాలించు పితృ దేవతల కొఱకు స్వాహా అని మంత్రము చెప్పినది. ఇహలోకమున సోమయాగము చేసి యజ్వలైనవారు పితృలోకమును పొంది పితృదేవతలుగా వ్యవహరింపఁ బడుచున్నారు. యజ్వలకు తమ సోమయాగ కాలము నందు ప్రవర్గ్య పానము కలదు కనుక వారు ఘర్మపు లగుదురు. కనుక ఆ ఘర్మపులైన పితృదేవతల కొఱకే ఈ శకలమును హోమము చేయుచున్నాఁడు.

6. మంత్రము. రుద్రాయ రుద్రహోత్రే స్వాహా (౩)।

అర్థము: రుద్రహోత్రే = ఆహ్వాతలైన సహస్ర సంఖ్యాక రుద్రులు గల, రుద్రాయ = ముఖ్య రుద్రుని కొఱకు, స్వాహా = ఈ షష్ఠ శకల రూపమైన ఆహుతి బాగుగ హుత మగుఁగాక.

తాత్పర్యము: ఆహ్వాతలైన సహస్ర సంఖ్యాక రుద్రులు గల ముఖ్య రుద్రుని కొఱకు ఈ షష్ఠ శకల రూప ఆహుతి బాగుగ హుత మగుఁగాక. ఈ మంత్రమును చదువుచు షష్ఠ శకలమును ఆజ్య పయः పిష్టములందు అద్ది దానిని చూడకుండ ఉత్తరమున విడువవలెను.

బ్రాహ్మణము. రుద్రాయ రుద్రహోత్రే స్వాహేత్యాహ। రుద్రమేవ భాగధేయేన సమర్ధయతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౮, వి.౩౨)

అర్థము: రుద్రాయ రుద్రహోత్రే స్వాహా ఇతి ఆహ = ఆహ్వాతలైన సహస్ర సంఖ్యాక రుద్రులు గల ముఖ్య రుద్రుని కొఱకు ఈ షష్ఠ శకల రూపమైన ఆహుతి హుత మగుఁగాక అని శ్రుతి చెప్పుటచే, (యజమానः = యజమానుఁడు), రుద్రమేవ = రుద్రునే, భాగధేయేన = హవిర్భాగముచే, సమర్ధయతి = సమృద్ధునిగాఁ జేసినవాఁడగుచున్నాఁడు.

తాత్పర్యము: 'రుద్రాయ రుద్రహోత్రే స్వాహా' అని మంత్రము చెప్పుటచే యజమానుఁడు రుద్రునే హవిర్భాగముచే సమృద్ధునిగాఁ జేసినవాఁ డగుచున్నాఁడు. ఇచట ముఖ్య రుద్రునకు భాగ సమృద్ధి చూపఁబడినది.

బ్రాహ్మణము. సర్వతः సమనక్తి। సర్వత ఏవ రుద్రం నిరవదయతే, ఇతి ॥ (ప్ర.౫, అ.౮, వి.౩౩)

అర్థము: సర్వతః = ఆజ్య పయః పిష్టములందు, సమనక్తి = షష్ఠ శకలమును అద్దవలెను. సర్వతః ఏవ = సమస్తము నుండియే, రుద్రమ్ = క్రూర రుద్ర దేవుని, నిరవదయతే = తొలఁగించిన వాఁడగుచున్నాఁడు.

తాత్పర్యము: షష్ఠ శకలమును ఆజ్యపయః పిష్టములందు అద్దవలెను. సర్వములందు శకలము నద్దుటచే యజమానుఁడు సర్వము నుండియే క్రూర రుద్ర దేవుని తొలఁగించినవాఁడగును. ఇచట శకలమునకు ఆజ్య పయఃపిష్టములందు అంజనము విధించఁబడినది. అనఁగా సర్వాంజనముచే క్రూర దేవుఁడైన రుద్రునకు సమస్తము నుండి అపసరణము చేయబడిన దగుచున్నదని యర్థము.

బ్రాహ్మణము. ఉదఞ్చం నిరస్యతి। ఏషా వై రుద్రస్య దిక్। స్వాయామేవ దిశి రుద్రం నిరవదయతే, ఇతి ॥ (ప్ర.౫, అ.౮, వి.౩౪)

అర్థము: ఉదఞ్చమ్ నిరస్యతి = ఆజ్యాదులందు అద్దిన షష్ఠ శకలమును ఉత్తరముగా విడువవలెను. ఏషా వై = ఇదియే, రుద్రస్య = రుద్రుని యొక్క, దిక్ = దిక్కు. స్వాయాం దిశ్యేవ = స్వీయ దిక్కునందే, రుద్రమ్ = రుద్రుని, నిరవదయతే = తొలఁగించినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: ఆజ్య పయః పిష్టములందు అద్దిన షష్ఠ శకలమును ఉత్తర దిక్కు నందు పడవేయవలెను. ఇదియే రుద్రుని యొక్క దిక్కు. కనుక రుద్రునకు స్వీయమైన దిక్కునందే రుద్రుని అపసరింపఁజేసినవాఁ డగును. ఇచట శకల పరిత్యాగమునకు దిగ్విశేషము విధించఁబడినది.

బ్రాహ్మణము. అప ఉపస్పృశతి మేధ్యత్వాయ, ఇతి ॥ (ప్ర.౫, అ.౮, వి.౩౫)

అర్థము: అపః = ఉదకములను, ఉపస్పృశతి = హస్తముతో స్పృశించ (తాఁక)వలెను. (ఏతత్ = ఈ జల స్పర్శనము) మేధ్యత్వాయ = పవిత్రత కొఱకు, (భవతి = అగుచున్నది.)

తాత్పర్యము: షష్ఠ శకల విసర్జనానంతరము హస్తముతో జలమును తాఁకవలెను. ఈ జలస్పర్శనమువలన పవిత్రత కలుగును. ఇచట జలస్పర్శనము విధించఁబడినది.

బ్రాహ్మణము. నాన్వీక్షేత। యదన్వీక్షేత। చక్షురస్య ప్రమాయుకగ్ం స్యాత్। తస్మాన్నాన్వీక్ష్యః, ఇతి ॥ (ప్ర.౫, అ.౮, వి.౩౬)

అర్థము: న అన్వీక్షేత = విసర్జన సమయమున శకలమును చూడరాదు. అన్వీక్షేత యత్ = చూచునెడల, అస్య = ఈ యజమానుని యొక్క, చక్షుః = చక్షువు, ప్రమాయుకమ్ = నశించునట్టిది, స్యాత్ = అగును. తస్మాత్ = ఆ కారణమువలన, న అన్వీక్షః = శకలము చూడరానిది.

తాత్పర్యము: శకలమును విసర్జించునపుడు దానిని చూడరాదు. చూచినచో యజమానిని చక్షువు వినశ్వర మగును. కావున శకలము చూడరానిది. ఇచట శకల పరిత్యాగ కాలమునందు శకల దర్శనము నిషేధించఁబడినది.

7. మంత్రము. అహర్జ్యోతిః కేతునా జుషతామ్। సుజ్యోతి ర్జ్యోతిషాగ్ం స్వాహా। రాత్రి ర్జ్యోతిః కేతునా జుషతామ్। సుజ్యోతి ర్జ్యోతిషాగ్ం స్వాహా।

వివరణము: ఇవి రెండు మంత్రములు. ఈ రెండు మంత్రములు నవమానువాకమునందు బ్రాహ్మణోదాహరణ ప్రసంగముచే వ్యాఖ్యానించఁబడినవి.

8. మంత్రము. అపీపరో మాఽహ్నో రాత్రియై మా పాహి। ఏషా తే అగ్నే సమిత్। తయా సమిధ్యస్వ। ఆయుర్మే దాః। వర్చసా మాఽజ్జీః। అపీపరో మా రాత్రియా అహ్నో మా పాహి (౪)। ఏషా తే అగ్నే సమిత్। తయా సమిధ్యస్వ। ఆయుర్మే దాః। వర్చసా మాఽజ్జీః।

అర్థము: [1] హే అగ్నే! = ఓ అగ్నీ!, మా = యజమానుఁడనైన నన్ను, అపీపరః = పారమును (అవలి దరిని) పొందించితివి. (తత్ = ఆ కారణమువలన), అహ్నః = అహస్సు యొక్కయు, రాత్రియై (త్ర్యాః) = రాత్రి యొక్కయు, (సకాశాత్ = సమీపమునుండి) మా = నన్ను, పాహి = రక్షించుము. హే అగ్నే, తే = నీకు, ఏషా సమిత్ = ఈ సమిధ. తయా = ఆ సమిధచే, సమిధ్యస్వ = బాగుగ దీపించుము. మే = నా కొఱకు, ఆయుః = ఆయువును, దాః = ఒసఁగుము. వర్చసా = తేజస్సుతో, మా = యజమానుఁడనైన నన్ను, ఆజ్జీః = కలుపుము. [2] హే అగ్నే!, మా, అపీపరః. తత్, అహ్నాః, రాత్రియై, సకాశాత్, మా, పాహి. హే అగ్నే!, తే, ఏషా, సమిత్. తయా, సమిధ్యస్వ. మే, ఆయుః, దాః. వర్చసా, మా, ఆజ్జీః. (ఈ రెండవ మంత్రమునకు 1వ మంత్రమునకు వలెనే అర్థమును చూచుకొనవలెను.

తాత్పర్యము: ఓ అగ్నీ! నీవు యజమానుఁడనైన నన్ను పారమును (అవలి దరిని) పొందించితివి. అందువలన అహోరాత్రముల సమీపమునుండి నన్ను రక్షించుము. ఓ అగ్నీ! ఈ సమిధ నీకు. ఈ సమిధచే ప్రజ్వలించుము. నాకు ఆయువు నొసఁగుము. యజమానుఁడనైన నన్ను తేజస్సుతో సంయుక్తునిఁ జేయుము. (అహశ్శబ్దమునకు రాత్రి శబ్దమునకు పాఠమునందు పౌర్వాపర్యయము మాత్రము విశేషము. ప్రథమ మంత్రమున 'అహ్నాః' అనునది ప్రథమమున ప్రయుక్తమైనది. ద్వితీయ మంత్రమున 'రాత్రియై' అనునది ప్రథమమున ప్రయుక్తమైనదని యర్థము. ఈ మంత్రములను పఠించుచు అగ్నియందు సమిధ నుంచవలెను.

బ్రాహ్మణము. అపీపరో మాఽహ్నో రాత్రియై మా పాహ్యేషా తే అగ్నే సమిత్తయా సమిధ్యస్వాఽయుర్మే ధా వర్చసా మాఽజ్జీ రిత్యాహ। ఆయు

రేవాస్మి స్వర్చే దధాతి । అపీపరో మా రాత్రియా అహ్నో మా పాహ్యేషా తే
అగ్నే సమిత్తయా సమిధ్యస్వాకయుర్మే ధా వర్చసా మాకష్టే రిత్యా
హ । ఆయురేవాస్మి స్వర్చే దధాతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౮, వి.౩౭)

అర్థము: [1]అపీపరో మాకహ్నో..... మాకష్టేరిత్యాహ = అని మంత్రము చెప్పుటవలన, అస్మిన్ = ఈ యజమానునందు, ఆయుః = ఆయువును, వర్చః = తేజస్సును, అగ్నిః = అగ్ని, దధాత్యేవ = నిశ్చయముగ స్థాపించుచున్నాఁడు. [2]అపీపరో మా రాత్రియా అహ్నో..... మాకష్టేరిత్యాహ. అస్మిన్, ఆయుః, వర్చః, దధాత్యేవ. అర్థము 1వ మంత్రమునకు వలెనే అర్థమును గ్రహించవలెను.

తాత్పర్యము: యజమానుఁడు "అపీపరో మాకహ్నో రాత్రియై" ఇత్యాది మంత్రములచే అగ్నిని ప్రార్థించుటవలన అగ్ని ఈ యజమానుని నిశ్చయముగ ఆయుష్మంతునిగాను, తేజస్వంతునిగాను చేయునని భావము. ఇచట మంత్ర ద్వయము నందును యజమానునకు ఆయుర్వర్చః ప్రాప్తి చూపఁబడినది.

9. మంత్రము. అగ్నిర్జ్యోతి ర్జ్యోతిరగ్నిః స్వాహా । సూర్యో జ్యోతిర్జ్యోతిః సూర్యః స్వాహా ।

అర్థము: అగ్నిః = అగ్ని, జ్యోతిః = జ్యోతిస్స్వరూపుఁడు. జ్యోతిః = జ్యోతిస్సు (తేజస్సు), అగ్నిః = అగ్ని స్వరూపము (తస్మాత్ = ఆ కారణమువలన, అగ్నయే = అగ్నికొఱకు), స్వాహా = ఈ హవిస్సు బాగుగ హుత మగుఁగాక. సూర్యః = సూర్యుఁడు, జ్యోతిః = తేజస్స్వరూపుఁడు. జ్యోతిః = తేజస్సు, సూర్యః = సూర్య స్వరూపము. (తస్మాత్ = ఆ కారణమువలన, సూర్యాయ = సూర్యుని కొఱకు), స్వాహా = ఈ హవిస్సు బాగుగ హుతమగుఁగాక.

తాత్పర్యము: స్పష్టము. అగ్నికి తేజస్సునకు, సూర్యునకు తేజస్సునకు అత్యంతము అభేదమును తెలియఁజేయుటకు వ్యతిహారముచే ద్విరుపన్యాసము. "అగ్నిర్జ్యోతి" రిత్యాది మంత్రముచే సాయంకాలమున "సూర్యోజ్యోతి" రిత్యాది మంత్రముచే ప్రాతఃకాలము అగ్నిహోత్ర హోమము చేయవలెను.

బ్రాహ్మణము. అగ్నిర్జ్యోతి ర్జ్యోతిరగ్ని స్వాహా సూర్యో జ్యోతి ర్జ్యోతిః
సూర్యః స్వాహేత్యాహ । యథా యజురేవైతత్, ఇతి ॥ (ప్ర.౫, అ.౮, వి.౩౮)

వివరణము: అర్థ తాత్పర్యములు స్పష్టము. "అగ్నిర్జ్యోతి" రిత్యాది మంత్రద్వయము స్పష్టార్థమని యీ బ్రాహ్మణము చెప్పినది.

10. మంత్రము. భూః స్వాహా ।

అర్థము: భూః = సత్తాస్వభావుఁడైన అగ్నికొఱకు (చతుర్థ్యర్థే ప్రథమా). స్వాహా = ఈ ఆహుతి బాగుగ హుత మగుఁగాక.

తాత్పర్యము: "సదేవ సోమ్యేద మగ్ర ఆసీత్" ఇత్యాది శాస్త్ర ప్రతిపాద్య పరమాత్మ యొక్క స్వరూప భూతుఁడు, కనుకనే సత్తా స్వభావుఁడు నగు అగ్నికొఱకు ఈ ఆహుతి బాగుగ హుత మగుఁగాక. ఈ మంత్రము చదువుచు వెదురు సమిధను హోమము చేయవలెను.

బ్రాహ్మణము. బ్రహ్మవాదినో వదన్తి । హోతవ్య మగ్నిహోత్రాం౩ న హోతవ్యా౩
మితి । యద్యజుషా జుహుయాత్ । అయథాపూర్వ మాహుతీ
జుహుయాత్ । యన్న జుహుయాత్ । అగ్నిః పరాభవేత్ । భూః
స్వాహేత్యేవ హోతవ్యమ్ । యథాపూర్వ మాహుతీ జుహోతి । నాగ్నిః
పరాభవతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౮, వి.౩౯)

అర్థము: అగ్నిహోత్రమ్ = అగ్నిహోత్రము, హోతవ్యా౩మ్? = హోమము చేయఁదగినదియా? అథవా = లేక, న హోతవ్యా౩మ్? = హోమము చేయఁదగినదియా? ఇతి = అని బ్రహ్మవాదినః = మంత్రజ్ఞులు, వదన్తి = పలుకుచున్నారు. (హోమపక్షే = హోమపక్షమందు), యజుషా జుహుయత్ యత్ = ప్రథమమున ఆమ్నాతమైన "అగ్నిర్జ్యోతి ర్జ్యోతిరగ్నిః" అను మంత్రముచే హోమము చేయుచో, అయథాపూర్వమ్ = పూర్వానుక్రమ రహితముగ, ఆహుతీః = ఆహుతులను, జుహుయాత్ = హోమము చేయువాఁడగును. యత్ న జుహుయాత్ = హోమము చేయనిచో, అగ్నిః పరాభవేత్ = ఆహుతి లేనందువలన అగ్ని పరాభూతుఁ డగును. (అతః = ఈ కారణమువలన), భూః స్వాహా ఇత్యేవ హోతవ్యమ్ = "భూః స్వాహా" అను మంత్రముచేతనే, హోమము చేయఁదగినది. (ఇదానీమ్ = ఇప్పుడు) యథా పూర్వమ్ = పూర్వానుక్రమమున, ఆహుతీః = ఆహుతులను, జుహోతి = హోమము చేసివాఁ డగుచున్నాఁడు. అగ్నిః = అగ్ని, న పరాభవతి = పరాభూతుఁ డగుటలేదు.

తాత్పర్యము: ఈ బ్రాహ్మణము నందలి హోతవ్యా౩మ్ అను ప్లుతము ప్రశ్నార్థకము. ఇచట ప్రాతః కాలీనమైన ప్రథమ ప్రవర్గ్యమునందు తదీయ ద్రవ్యముచే అగ్నిహోత్ర హోమము చేయవలెనా? లేదా? అను ప్రశ్న కలుగుచున్నది. హోమ పక్షమున ప్రథమము ఆమ్నాతమైన 'అగ్నిర్జ్యోతిః' అను మంత్రముచే హోమము చేయవలసియున్నది. ఆ మంత్రము నిత్యాగ్ని హోత్రమునందు సాయంకాలీన మైనది. కనుక యథాక్రమముగ అనుష్ఠానము కలుగదు. హోమము చేయరాదనుపక్షమున ఆహుతి ఉండదు కనుక ఆఁకలిచే అగ్ని పరాభూతుఁ డగును. కనుక దోషద్వయ పరిహారమునకై "భూః స్వాహా" అను మంత్రముచేతనే ప్రథమ ప్రవర్గ్య కాలమునందు హోమము చేయవలెను. అవంతరము సాయంకాలము 'అగ్నిర్జ్యోతిః' అను మంత్రముచే హోమము చేయవలెను. మఱునాడు ప్రాతఃకాలమున "సూర్యో జ్యోతిః" అను మంత్రముచే హోమము చేయవలెను. ఈ విధముగ పూర్వానుక్రమమున నిత్యాగ్నిహోత్రమువలెనే యజమానుఁడు ఈ ఆహుతులను హోమము చేసినవాఁడగును. ఆహుతి యుండుటవలన అగ్నియు పరాభూతుఁడు కాఁడు. ఇచట మీమాంసచే 'భూః స్వాహా' అను మంత్రము ప్రథమ ప్రవర్గ్య కాలీనాగ్నిహోత్ర విషయముగా వ్యవస్థీకృతమైనది.

11. మంత్రము. హుతగ్ం హవిః । మధు హవిః । ఇన్ద్రతమేకగ్ని । పితా నోకసి
మా మా హిగ్ంసీః । అశ్యామ తే దేవ ఘర్మ । మధుమతో వాజవతః
పితుమతః । అఙ్గిరస్వతః స్వధావినః । అశీమహి త్వా మా మా
హిగ్ంసీః, ఇతి ॥

అర్థము: ఇదం హవిః = ఈ ప్రవర్గ్య రూపమైన హవిస్సు, ఇన్ద్రతమే అగ్నౌ = అతిశయముగ పరమైశ్వర్య యుక్తమును, ప్రాణరూపమునైన జఠరాగ్నియందు, హుతమ్ = హుతమైనది. హవిః = ఈ హవిస్సు, మధు = స్వాదుభూతము, హే ఘర్మ దేవ! = ఓ ప్రవర్గ్య దేవా! త్వమ్ = నీవు, నః = మాకు, పితా = పాలకుఁడవు, అసి = అగుచున్నావు. అతః = ఇందువలన, మా = నన్ను, మా హింసీః = హింసింపకుము. హే ఘర్మ దేవ! = ఓ ప్రవర్గ్య దేవా!, మధుమతః = మాధుర్య యుక్తమును, వాజవతః = శరీర వ్యాపియగుటచే గతియుక్తమును, పితుమతః = అన్నసాధన మగుటచే అన్నయుక్తమును, అఙ్గిరస్వతః = అంగ సౌష్ఠవ హేతువును, స్వధావినః = అమృత యుక్తమునగు, తే = నీ యొక్క, సారమ్ = సారమును, అశ్యామ = భక్షింతుము. త్వా = నిన్ను, అశీమహి యత్ = భక్షింతుము కనుక, మా = నన్ను, మా హింసీః = హింసింపకుము.

తాత్పర్యము: ఈ ప్రవర్గ్య మనెడి హవిస్సు అతిశయముగ పరమైశ్వర్య యుక్త ప్రాణ రూప జఠరాగ్నియందు హుతమైనది. ఈ హవిస్సు మాధుర్యము కలది. ఓ ప్రవర్గ్య దేవా! నీవు మాకు పాలకుఁడవు. కనుక నన్ను హింసింపకుము. నీవు మాధుర్యము కలదానవు. శరీరమునందు వ్యాపించుటచే గతి కలదానవు. అన్న సాధన మగుటచే అన్నముతో కూడినదానవు. అంగ సౌష్ఠవ హేతువవు, అమృతముతో కూడినావు కూడ. అటువంటి నీయొక్క సారమును భక్షింతుము. నిన్ను భక్షింతుము కనుక నన్ను హింసింపకుము. లేదా అమృతమును కోరునట్టి మేము నిన్ను భక్షింతుము కనుక నన్ను హింసింపకు మనియు అన్వయము చేయవచ్చును. ఈ మంత్రమును పఠించుచు హవిస్సును భక్షించవలెను.

బ్రాహ్మణము. హుతగ్ం హవిర్మధు హవి రిత్యాహ । స్వదయత్యేవైనమ్, ఇతి ॥ (ప్ర.౫, అ.౮, వి.౪౦)

అర్థము: హుతగ్ం హవిర్మధు హవిః ఇతి ఆహ = మాధుర్య యుక్తమైన ఈ హవిస్సు హుతమని మంత్రము చెప్పినది కనుక, ఏనమ్ = ఈ ప్రవర్గ్యమును, స్వదయత్యేవ = స్వాదుపుగానే చేసినవాఁడగుచున్నాఁడు.

తాత్పర్యము: స్పష్టము. మంత్రమునందలి మధు శబ్దముచే స్వాదుత్వము వివక్షితమని యిచట తెలియఁజేయఁ బడినది.

బ్రాహ్మణము. ఇన్ద్రతమేకగ్ని విత్యాహ । ప్రాణో వా ఇన్ద్రతమోకగ్నిః । ప్రాణ ఏ
వైన మిన్ద్రతమేకగ్ని జుహోతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౮, వి.౪౦)

అర్థము: ఇన్ద్రతమేకగ్ని ఇతి ఆహ = పరమైశ్వర్య యుక్తమైన అగ్ని యందు అని మంత్రము చెప్పినది. ఇన్ద్రతమః అగ్నిః = అతిశయముగ పరమైశ్వర్య యుక్తమైన అగ్ని, ప్రాణః ఏవ = ప్రాణ స్వరూపమే. (అతః = ఈ కారణమువలన,) ప్రాణే ఏవ ఇన్ద్రతమే అగ్ని = ప్రాణ రూపమైన ఇంద్రతమాగ్నియందే, ఏనమ్ = ఈ హవిస్సును, జుహోతి = హోమము చేయుచున్నవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: స్పష్టము. ఇచట మంత్రము నందలి అగ్నిశబ్దముచే ప్రాణ వివక్ష చేయఁబడినదని చెప్పఁబడినది.

బ్రాహ్మణము. పితా నోకసి మా మా హిగ్ంసీ రిత్యాహాహిగ్ంసాయై, ఇతి ॥ (ప్ర.౫, అ.౮, వి.౪౨)

వివరణము: 'పితా నోకసి మా మా హిగ్ంసీః' అను మంత్రభాగము అహింసను తెలియఁజేయుట కగుచున్నది. 'మా మా హింసీః' అను ప్రార్థన క్షరణాది హింసా పరిహారార్థకమని యర్థము.

బ్రాహ్మణము. అశ్యామ తే దేవ ఘర్మ మధుమతో వాజవతః పితుమత ఇత్యాహ ।
ఆశిష మేవైతా మాశాస్తే, ఇతి ॥ (ప్ర.౫, అ.౮, వి.౪౩)

వివరణము: "అశ్యామ తే దేవ" ఇత్యాది మంత్రభాగము యొక్క అర్థమును ఆశీస్సునుగానే యజమానుఁడు ఆశించుచున్నాఁడని యర్థము. (మంత్రార్థము పూర్వము చెప్పఁబడినది).

బ్రాహ్మణము. స్వధావినోకశీమహి త్వా మా మా హిగ్ంసీ రిత్యాహాహిగ్ంసాయై,
ఇతి ॥ (ప్ర.౫, అ.౮, వి.౪౪)

అర్థము: స్వధావినోకశీమహి త్వా మా మా హిగ్ంసీః ఇతి ఆహ = అమృతమును కోరుచున్న మేము నిన్ను భక్షింతుము కనుక, నన్ను హింసింపకుమని మంత్రము చెప్పినది. ఏతత్ = ఇది, అహింసాయై = అహింసకొఱకు, భవతి = అగుచున్నది.

తాత్పర్యము: స్పష్టము. మంత్రమునందలి 'మా హిగ్ంసీః' అను భాగముచే దేవతా శరీర భక్షణ ప్రయుక్త హింసా నివారణ వివక్ష చేయఁబడినదని యర్థము.

బ్రాహ్మణము. తేజస్తా వా ఏతే వ్యృధ్యన్తే । యే ప్రవర్త్యేణ చరన్తి । ప్రాశ్నన్తి ।
తేజ ఏవాఽఽత్మన్ధధతే, ఇతి ॥ (ప్ర.౫, అ.౮, వి.౪౫)

అర్థము: యే = ఎవరు, ప్రవర్త్యేణ = ప్రవర్గ్యముతో, చరన్తి = చరించుచున్నారో, ఏతే = వీరు, తేజసా వై = తేజస్సుతోనే, వ్యృధ్యన్తే = విశేషముగ సమృద్ధు లగుచున్నారు. ప్రాశ్నన్తి = హవిర్భక్షణము చేయవలెను. తేజః ఏవ = తేజస్సునే, ఆత్మన్ = తమయందు, దధతే = ధరించుచున్నారు.

తాత్పర్యము: ప్రవర్గ్యము నాచరించువారు తేజస్వంతు లగుదురు. కనుక ఋత్విగ్యజమానులు హవిర్భక్షణము చేయవలెను. అప్పుడు ప్రవర్గ్య ప్రచరణ ప్రయాసముచే క్షీణమైన వారి శక్తి సమాహిత మగును. ఇచట "హుతగ్ం హవిః" అను మంత్ర పఠనముచే సాధ్యమైన హవిర్భక్షణము విధించఁబడినది.

బ్రాహ్మణము. సంవత్సరం వ వ్రాగ్ంస మశ్నీయాత్। వ రామా ముపేయాత్।
న మృన్మయేన పిబేత్। నాస్య రామ ఉచ్ఛిష్టం పిబేత్। తేజ ఏవ
తత్సగ్ంస్యతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౮, వి.౬౬)

అర్థము: (ప్రవర్గ్యానుష్ఠాయీ = ప్రవర్గ్యము ననుష్ఠించు యజమానుఁడు), సంవత్సరమ్ = సంవత్సర కాలము, మాంసమ్ = మాంసమును, నాశ్నీయాత్ = భక్షించరాదు. రామామ్ = స్త్రీని, నోపేయాత్ = పొందరాదు. మృన్మయేన = మట్టిచెంబుతో, న పిబేత్ = నీటిని త్రాగరాదు. రామః = రమణీయుఁడైన పుత్రుఁడు. అస్య = ఈతనియొక్క, ఉచ్ఛిష్టమ్ = ఉచ్ఛిష్టమును (తినఁగా మిగిలిన దానిని, ఎంగిలిని), న పిబేత్ = త్రాగరాదు. తత్ = ఆ నియమముచే, (అయమ్ = ఈ ప్రవర్గ్యానుష్ఠాత), తేజః ఏవ = తన తేజస్సునే, సంస్యతి = బాగుగ తీక్ష్ణముగా చేసికొనినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: ప్రవర్గ్య కర్మము నాచరించు యజమానుఁడు సంవత్సర కాలము మాత్రము మాంసమును భక్షించరాదు. స్త్రీని పొందరాదు. మట్టిచెంబుతో నీటిని త్రాగరాదు. ఇతని ఉచ్ఛిష్టమును కుమారుఁడు త్రాగరాదు. ఆ నియమముచే ఆ యజమానుఁడు తన తేజస్సును బాగుగ తీక్ష్ణముగ చేసికొనినవాఁ డగును. ఇచట నియమములు విధించఁబడినవి.

బ్రాహ్మణము. దేవాసురాః సంయత్తా ఆసన్। తే దేవా విజయ ముపయన్తః।
విభ్రాజ్ సౌర్యే బ్రహ్మ సంస్యదధత। యత్కించ దివాకీర్త్యమ్।
తదేతేనైవ వ్రతేనాగోపాయత్। తస్మా దేతద్వ్రతం చార్యమ్। తేజసో
గోపీథాయ। తస్మా దేతాని యజూగ్ంషి విభ్రాజ్ఞ సౌర్యస్యేత్యా
హుః, ఇతి ॥ (ప్ర.౫, అ.౮, వి.౭౭)

అర్థము: దేవాసురాః = దేవతలు, అసురులును, సంయత్తాః ఆసన్ = యుద్ధము చేయుటకై సన్నద్ధులైరి. తే దేవాః = ఆ దేవతలు, విజయమ్ = విజయమును, ఉపయన్తః = పొందుట కిచ్ఛయించినవారై, విభ్రాజి = విభ్రాట్ అను పేరు గల, సౌర్యే = సూర్య కుమారునియందు, బ్రహ్మ = వేద జాతమును, సంన్యదధత = బాగుగా నుంచిరి. (సః = ఆ విభ్రాడ్దేవుఁడు, వేదే = వేదమునందు), దివాకీర్త్యం యత్ కించ = అహస్సునందే పఠనీయమైన ఏ అనువాక జాతము కలదో, తత్ = ఆ సమస్తమును, అనేన వ్రతేనైవ = ఈ పూర్వోక్త నియమముతోనే కూడినవాఁడై, అగోపాయత్ = రక్షించెను. తస్మాత్ = ఆ కారణమువలన, తేజసః = తేజస్సుయొక్క, గోపీథాయ = రక్షణమునకై, ఏతత్ వ్రతమ్ = ఈ నియమ రూపమైన వ్రతము, చార్యమ్ = ఆచరించఁదగినది. తస్మాత్ = ఆ కారణమువలన, ఏతాని యజూంషి = దీనికీర్త్యములైన ఈ "నమో వాచే యా చోదితా" ఇత్యాది యజుస్సులు, విభ్రాజః సౌర్యస్య = సూర్యపుత్రుఁడైన విభ్రాణ్ణామక దేవునకు సంబంధించినవి, ఇతి = అని, ఆహుః = అభిజ్ఞులు చెప్పుచున్నారు.

తాత్పర్యము: పూర్వము దేవతలు రాక్షసులును యుద్ధ సన్నద్ధులై యుండఁగా దేవతలు విజయము నభిలషించినవారై విభ్రాణ్ణామకుఁడైన సూర్య కుమారునియందు వేద జాతమును బాగుగ నుంచిరి. ఆ వేద జాతమునందు అహస్సునందే పఠింపఁదగిన అనువాక సముదాయమును సర్వమును పూర్వోక్త వ్రతముతోఁ గూడినవాఁడై ఆ విభ్రాడ్దేవుఁడు రక్షించెను. ఆ కారణమువలన దివాకీర్త్యమైన ప్రవర్గ్యాధ్యాయముచే అనుష్ఠానము చేయుచున్న పురుషునిచే ఈ నియమ రూపమైన వ్రత మాచరింపఁదగినది. విభ్రాణ్ణామక దేవుఁడు దివాకీర్త్యములైన "నమో వాచే యా చోదితా" ఇత్యాది యజుస్సులను రక్షించెను కావున, ఆ యజుస్సులు విభ్రాణ్ణామకుఁడైన సూర్య పుత్రునకు సంబంధించినవని అభిజ్ఞులు చెప్పుచున్నారు. ఇచట పూర్వోక్తమైన సంవత్సర మాంస వర్జనాది వ్రతము ప్రశంసించఁబడినది.

12. మంత్రము. స్వాహా త్వా సూర్యస్య రశ్మిభ్యః। స్వాహా త్వా నక్షత్రేభ్యః (౫)।
బ్రహ్మవర్చసాయం పీవిహి స్యన్దయా ద్రుద్రాయ రుద్రహోత్రే స్వాహా
హ్నో మా పాహ్యగ్నే సప్త చ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థః ప్రపాఠకే దశమోఽనువాకః ॥ ౧౦ ॥

అర్థము: (హే ఘర్మ పాత్ర సమూహ! = ఓ ప్రవర్గ్య పాత్ర సమూహమా!), త్వా = నిన్ను, సూర్యస్య రశ్మిభ్యః = సూర్యుని యొక్క రశ్ములకొఱకు, స్వాహా = సమర్పించుచున్నాను. (తతః = అనంతరము), త్వా = నిన్ను, నక్షత్రేభ్యః = నక్షత్రములకొఱకు, స్వాహా = సమర్పించుచున్నాను.

తాత్పర్యము: ఓ ప్రవర్గ్య పాత్ర సమూహమా! నిన్ను సూర్య కిరణములకొఱకు అనంతరము నక్షత్రముల కొఱకు సమర్పించుచున్నాను. ఈ మంత్రమును పఠించుచు ప్రవర్గ్య పాత్ర సమూహమును ఆహవనీయమున కెదుట అసందియందు ఉంచవలెను.

బ్రాహ్మణము. స్వాహా త్వా సూర్యస్య రశ్మిభ్య ఇతి ప్రాతః సగ్ంసాదయతి।
స్వాహా త్వా నక్షత్రేభ్య ఇతి సాయమ్। ఏతా వా ఏతస్య దేవతాః।
తాభి రేవైనగ్ం సమర్ధయతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౮, వి.౪౮)

అర్థము: 'స్వాహా త్వా సూర్యస్య రశ్మిభ్యః' ఇతి = 'స్వాహా త్వా సూర్యస్య రశ్మిభ్యః' అను మంత్రముచే, ప్రాతః = ప్రాతఃకాలమున, సంసాదయతి = ప్రవర్గ్య పాత్ర సమూహమును ఆసందియందు ఉంచవలెను. 'స్వాహా త్వా నక్షత్రేభ్యః' ఇతి = 'స్వాహా త్వా నక్షత్రేభ్యః' అను మంత్రముచే, సాయమ్ = సాయంకాలమున, సంసాదయతి. ఏతాః వై = ఈ సూర్య, నక్షత్ర దేవతలే, ఏతస్య = ఈ ప్రవర్గ్య పాత్ర సమూహమునకు, దేవతాః = స్వామిభూతులు. ఏతాభిరేవ = ఈ దేవతలచేతనే, ఏనమ్ = ఈ ప్రవర్గ్య పాత్ర సమూహమును, సమర్ధయతి = సమృద్ధమునుగాఁ జేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: 'స్వాహా త్వా సూర్యస్య' అను మంత్రముచే ప్రాతఃకాలమునను, 'స్వాహా త్వా నక్షత్రేభ్యః' అను మంత్రముచే సాయంకాలమునను ప్రవర్గ్య పాత్ర సమూహమును ఆహవనీయమునకు పురోభాగమునందు ఆసంది యందు ఉంచవలెను. ఇట్లు చేయుటవలన ఈ పాత్ర సమూహమునకు ఈ సూర్య నక్షత్రములే దేవతలు కనుక ఆ దేవతలచేతనే ఈ ప్రవర్గ్య పాత్ర సమూహమును యజమానుఁడు సమృద్ధముగాఁ జేసినవాఁడగును. ఇచట 'స్వాహా త్వా' ఇత్యాది మంత్ర ద్వయ సాధ్యమైన ఘర్మపాత్ర సాదనము విధించఁబడినది.

చతుర్థ ప్రపాఠకనునందు దశమానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థః ప్రపాఠకే ఏకాదశోఽనువాకః ।

1. మంత్రము. ఘర్మ యా తే దివి శుక్ । యా గాయత్రే ఛన్దసి । యా బ్రాహ్మణే । యా హవిర్ధానే । తాం త ఏతేనావయజే స్వాహా, ఇతి ॥

అవతారిక: దశమానువాకము నందు ప్రవర్గ్య శేషముచే అగ్నిహోత్ర హోమము చెప్పఁబడినది. ఈ ఏకాదశాను వాకమునందు ప్రవర్గ్యోద్వాసనము చెప్పఁబడుచున్నది.

అర్థము: హే ఘర్మ! = ఓ ప్రవర్గ్యమా!, తే = నీకు, యా శుక్ = ఏ సంతాపము, దివి = ద్యులోకమునందు, అస్తి = కలదో యా శుక్ = ఏ సంతాపము, గాయత్రే ఛన్దసి = గాయత్రి ఛందస్సునందు, అస్తి = కలదో, బ్రాహ్మణే = బ్రాహ్మణునియందు, యా శుక్, అస్తి, హవిర్ధానే = హవిర్ధాన మండపమునందు, యా శుక్, అస్తి, తే = నీయొక్క, తాం శుచమ్ = ఆ సంతాపమును సర్వమును, ఏతేన = ఈ హోమముచేత, అవయజే = నాశము చేయుచున్నాను. స్వాహా = ఈ ఆహుతి బాగుగ హుత మగుఁగాక.

తాత్పర్యము: ఓ ప్రవర్గ్యమా! నీకు ద్యులోకాదులందుఁ గల సంతాపమును సర్వమును ఈ హోమముచే నశింపఁజేయు చున్నాను. ఈ ఆహుతి బాగుగ హుత మగుఁగాక. యజమానుఁడు ప్రవర్గ్యమునకు ఉద్వాసనము చెప్పఁ బోవుచు ఆఁడు మేఁకను ఆగ్నీధ్రునకు, పశ్చాహని బ్రహ్మకును, ధేనువును హోతకును, బంగారమును అధ్వర్యునకును ఇచ్చి ఆహవనీయమునకు ఉత్తర భాగమున ఆసందిని ప్రతిష్ఠించి అందు ప్రవర్గ్య సమూహము మండి ఔదుంబరి (మేడి) స్రుక్కునందు నాలుగు మారులు ఆజ్యమును గ్రహించి ఈ మంత్రమును పఠించుచు హోమము చేయవలెను. మఱియు ప్రతిప్రస్థాత మూఁడు శలాక ముష్టులను తీసికొని వానిలో నొకదానిని ఆహవనీయాగ్నియందు ప్రజ్వలింపఁజేసి ముఖమువఱకు పట్టుకొనవలెను. దానిని తీసికొని అధ్వర్యుఁడు ఈ మంత్రమును పఠించుచు హోమము చేయవలెను.

2. మంత్రము. ఘర్మ యా తేఽన్తరిక్షే శుక్ । యా త్రైష్టుభే ఛన్దసి । యా రాజన్యే । యాఽగ్నీధ్రే । తాం త ఏతేనావయజే స్వాహా (౧) । ఘర్మ యా తే పృథివ్యాగ్ం శుక్ । యా జాగతే ఛన్దసి । యా వైశ్యే । యా సదసి । తాం త ఏతేనావయజే స్వాహా, ఇతి ॥

అర్థము: [1] హే ఘర్మ, తే, అన్తరిక్షే = అంతరిక్ష లోకమునందు, యా శుక్, అస్తి, త్రైష్టుభే ఛన్దసి = త్రిష్టుప్ ఛందస్సునందు, యా శుక్, అస్తి, రాజన్యే = క్షత్రియువియందు, యా శుక్, అస్తి, ఆగ్నీధ్రే = ఆగ్నీధ్రునియందు, యా శుక్, అస్తి, తే, తాం శుచమ్, ఏతేన, అవయజే, స్వాహా. [2]హే ఘర్మ!, తే, పృథివ్యామ్ = భూ

లోకమునందు, యా శుక్, అస్తి. జాగతే ఛన్దసి = జగతీచ్ఛందస్సునందు, యా శుక్, అస్తి. సదసి = సదో నామక మండపము నందు, యా శుక్, అస్తి. తే, తాం శుచమ్, ఏతేన, అవయజే. స్వాహా. (ఈ 2, 3 మంత్రములకు అర్థమును 1వ మంత్రమునకు వలెనే తెలిపికొనవలెను.

తాత్పర్యము: స్పష్టము. ప్రతిప్రస్థాత మిగిలిన రెండు శలాక ముష్టులలో ఒక దానిని ఆహవనీయాగ్ని యందు ప్రజ్వలింపఁ జేసి దానిని నాభివఱకు పట్టుకొనవలెను. దానిని అధ్వర్యుఁడు తీసికొని రెండవ మంత్రమును పఠించుచు హోమము చేయవలెను. ఆ విధముగనే ప్రతిప్రస్థాత మిగిలిన శలాకముష్టిని ఆహవనీయమునందు ప్రజ్వలింపఁ జేసి మోఁకాలు వఱకు పట్టుకొని యుండవలెను. దానిని అధ్వర్యుఁడు మూఁడవ మంత్రమును పఠించుచు హోమము చేయవలెను.

బ్రాహ్మణము. ఘర్మ యా తే దివి శుగితం తిస్ర ఆహుతీ ర్జుహోతి । ఛన్దోభి

రేవాస్మైభ్యో లోకేభ్యః శుచ మవయజతే, ఇతి ॥ (ప్ర.౫, అ.౯, వి.౦)

అర్థము: ఘర్మ యా తే దివి శుక్ ఇతి = 'ఘర్మ యా తే దివి శుక్, అను మంత్రముచే, తిస్రః ఆహుతీః = మూఁడు ఆహుతులను, జుహోతి = హోమము చేయవలెను. ఛన్దోభిరేవ = ఛందో దేవతలచేతనే, అస్య = ఈ ప్రవర్గ్యము యొక్క, శుచమ్ = సంతాపమును, ఏభ్యః లోకేభ్యః = ఈ మూఁడు లోకములనుండి, అవయజతే = నశింపఁజేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: ఘర్మ యా తే దివి శుక్' ఇత్యాదులైన మూఁడు మంత్రములచే అధ్వర్యుఁడు ప్రజ్వలించుచున్న మూఁడు శలాక ముష్టులనెడి ఆహుతులను హోమము చేయవలెను. ఈ హోమముచే గాయత్ర్యాది ఛందో దేవతలచేతనే ఈ లోక త్రయమునుండి ప్రవర్గ్యము యొక్క సంతాపమును నశింపఁజేసినవాఁ డగును. పూర్వోక్త మంత్ర సాధ్యమైన హోమము ఇచట విధించఁబడినది.

బ్రాహ్మణము. ఇయత్యగ్రే జుహోతి । అథేయత్యథేయతి । త్రయ ఇమే లోకాః ।

ఏభ్య ఏవ లోకేభ్యః శుచ మవయజతే, ఇతి ॥ (ప్ర.౫, అ.౯, వి.౨)

అర్థము: అగ్రే = ప్రథమమున, ఇయతి = ఇంత ప్రమాణము గల ప్రదేశమునందు (ముఖమువఱకు) ప్రదీప్త శలాక ముష్టిని పట్టుకొని, జుహోతి = హోమము చేయవలెను. అథ = అనంతరము, ఇయతి = ఇంత ప్రమాణము గల ప్రదేశమునందు (నాభివఱకు) రెండవ ప్రదీప్త శలాక ముష్టిని హోమము చేయవలెను. అథ = అనంతరము, ఇయతి = ఇంత ప్రమాణము గల ప్రదేశమువందు (మోఁకాలు వఱకు) పట్టుకొని మూఁడవ ప్రదీప్త శలాక ముష్టిని హోమము చేయవలెను. ఇమే లోకాః = ఈ భూరాది లోకములు, త్రయః = త్రిసంఖ్యాకములు, ఏభ్యః లోకేభ్యః ఏవ = ఈ ముల్లోకములనుండియే, శుచమ్ = సంతాపమును, అవయజతే = నశింపఁజేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: హస్త నిర్దేశ సూచకములైన 'ఇయతి' అను మూఁడు శబ్దములచే వరుసగా ముఖ నాభి జాను ప్రమాణములు చెప్పఁబడుచున్నవి. ప్రతిప్రస్థాత ప్రదీప్యమాన శలాకా ముష్టులలో నొకదాని ముఖప్రమాణమున పట్టుకొని యుండఁగా దానిని అధ్వర్యుఁడు ప్రథమ మంత్రమును పఠించుచు హోమము చేయవలెను. ఈ విధముగనే ద్వితీయ ప్రదీప్యమాన శలాకముష్టిని నాభి ప్రమాణమునను, తృతీయ ప్రదీప్యమాన శలాక ముష్టిని జాను (మోఁకాలు) ప్రమాణమునను పట్టుకొని యుండఁగా అధ్వర్యుఁడు వరుసగా ద్వితీయ తృతీయ మంత్రములను పఠించుచు హోమము చేయవలెను. ఇవి మూఁడు ఆహుతులు. ఈ భూరాది లోకములును మూఁడు. కనుక ఈ విధముగ హోమము చేసిన అధ్వర్యుఁడు ముల్లోకముల నుండియే ప్రవర్గ్య సంతాపమును నశింపఁజేసిన వాఁడగును. ఇచట హస్తాభినయ సూచకములైన ఇయతి శబ్దములచే క్రమముగా ముఖ నాభి జాను ప్రమాణములు విధించఁబడినవి.

3. **మంత్రము. అను నోకద్యానుమతిః । అన్విదనుమతే త్వమ్ ।**

వివరణము: 'అను నోకద్యానుమతిః' అనునది ఒక ఋక్కునకు ప్రతీకము. 'అన్విదనుమతే త్వమ్' అనునది మఱియొక ఋక్కునకు ప్రతీకము. ఈ రెండు ఋక్కులు 'ఇదం వామాస్యే హవిః' అను అనువాకమునందు వ్యాఖ్యానించఁబడును.

బ్రాహ్మణము. అను నోకద్యానుమతి రిత్యాహానుమత్యై, ఇతి ॥ (ప్ర.౫, అ.౯, వి.౩)

వివరణము: ఈ బ్రాహ్మణము మంత్రమునందలి అనుమతి శబ్దమునకు దేవతానురూపత్వమును తెలియఁజేయుచున్నది.

4. **మంత్రము. దివస్త్వా పరస్పాయాః । అన్తరిక్షస్య తనువః పాహి । పృథివ్యాస్త్వా**

ధర్మణా (ఎ) । వయ మనుక్రామామ సువితాయ నవ్యసే, ఇతి ॥

అర్థము: హే ప్రవర్గ్య! = ఓ ప్రవర్గ్యమా!, దివః = ద్యులోకము యొక్క, పరస్పాయాః = అతిశయ పాలన నిమిత్తము, త్వా = నిన్ను, వయమ్ = మేము, అనుక్రామామ = అనుసరించి నడుచుదుము. త్వం చ = నీవును, అన్తరిక్షస్య = అంతరిక్షమునకు సంబంధించిన, తనువః = ప్రాణి శరీరములను, పాహి = రక్షించుము. తథా = ఆ విధముగ, పృథివ్యాః = పృథివి యొక్క, ధర్మణా = ధారణ నిమిత్తము, త్వా, వయమ్, అనుక్రామామ. ఏతత్ = ఈ అనుక్రమమును గ్రహించుట, నవ్యసే = నూతనమైన, సువితాయ = శోభన గమనమునకై, సంపద్యతామ్ = సంపన్న మగుఁగాక.

తాత్పర్యము: ఋత్విగ్యజమాను లందఱు ప్రవర్గ్యోద్వాసన ప్రదేశమునకు వెళ్లునపుడు మార్గమును మూఁడు భాగములుగ విభజించి ప్రథమ భాగమున ఈ మంత్రమును పఠించుచు నడువవలెను. ఓ ప్రవర్గ్యమా! ద్యులోకమును అతిశయముగ పాలించు నిమిత్తము మేము నిన్ననుసరించి నడుచుదుము. నీవును అంతరిక్షమునకు

సంబంధించిన ప్రాణి శరీరములను రక్షించుము. ఆ విధముగ పృథివీ ధారణ నిమిత్తము నిన్ననుసరించి మేము నడుచుదుము. ఈ అనుక్రమించుట నూతనమైన శోభన గమనమునకై సంపన్న మగుఁగాక.

బ్రాహ్మణము. దివస్త్వా పరస్పాయా ఇత్యాహ । దివ ఏవేమాల్లోకా న్ధార, ఇతి ॥ (ప్ర.౫, అ.౯, వి.౪)

అర్థము: దివస్త్వా పరస్పాయా ఇతి ఆహ = ఓ ప్రవర్గ్యమా! ద్యులోకమును అతిశయముగ పాలించు నిమిత్తము మేము నిన్ననుసరించి నడుచుదుమని మంత్రము చెప్పినది. దివః ఏవ = ద్యులోక దేవతయొక్క, ఏవ = రక్షణముచేతనే, ఇమాన్ లోకాన్ = ఈ లోకములను, దాధార = ధరించిన దగును.

తాత్పర్యము: 'దివస్త్వా' ఇత్యాది మంత్రము చెప్పిన యర్థము ననుసరించి ద్యులోక దేవతయొక్క రక్షణముచేతనే ప్రవర్గ్యము ఈ లోకములను ధరించిన దగును. పై మంత్రమునకు లోక త్రయధారణము నందు తాత్పర్యమని యీ బ్రాహ్మణము తెలియఁజేసినది.

5. మంత్రము. బ్రహ్మణస్త్వా పరస్పాయాఃఽ । క్షత్రస్య తనువఃఽ పాహి । విశస్త్వా

ధర్మణా । వయ మనుక్రామామ సువితాయ నవ్యసే, ఇతి ॥

అర్థము: హే ప్రవర్గ్య! = ఓ ప్రవర్గ్యమా! బ్రహ్మణఃఽ = బ్రాహ్మణజాతి యొక్క, పరస్పాయాఃఽ = అతిశయముగ రక్షణము నిమిత్తము, త్వా = నిన్ను, వయమ్ = మేము, అనుక్రామామ = అనుసరించి నడుచుదుము క్షత్రస్య = క్షత్రియ జాతి యొక్క, తనువఃఽ = శరీరములను, పాహి = రక్షించుము. విశః = ప్రజలయొక్క, ధర్మణా = ధారణము నిమిత్తము, త్వా = నిన్ను, వయమ్, అనుక్రామామ. ఏతత్ = ఈ అనుక్రమణము, నవ్యసే, సువితాయ, సంపద్యతామ్. (ఈ పదములకు అర్థము పూర్వమువలెనే గ్రాహ్యము.)

తాత్పర్యము: ఓ ప్రవర్గ్యమా! బ్రాహ్మణజాతిని అతిశయముగ రక్షించు నిమిత్తము నిన్ను మేము అనుసరించి నడుచుదుము. క్షత్రియ జాతి శరీరములను రక్షించుము. ప్రజలను ధరించుట నిమిత్తము నిన్ను మేము అనుసరించి నడుచుదుము. ఈ అనుక్రమణము నూతనమైన శోభన గమనమునకై సంపన్న మగుఁగాక. ఋత్విగ్యజమానులందఱు ఈ మంత్రమును పఠించుచు మార్గము యొక్క రెండవ భాగమున నడువవలెను.

బ్రాహ్మణము. బ్రహ్మణస్త్వా పరస్పాయా ఇత్యాహ । ఏష్వేవ లోకేషు ప్రజా

దాధార, ఇతి ॥ (ప్ర.౫, అ.౯, వి.౫)

అర్థము: బ్రహ్మణ స్త్వా పరస్పాయా ఇతి ఆహ = 'ఓ ప్రవర్గ్యమా! బ్రాహ్మణ జాతిని అతిశయముగ రక్షించునిమిత్తము మేము నిన్ననుసరించి నడుచుదుము' అని మంత్రము చెప్పినది. ఏషు లోకేష్వేవ = ఈ లోకములందే ప్రజాః = ప్రజలను, దాధార = ప్రవర్గ్యము ధరించిన దైనది.

తాత్పర్యము: స్పష్టము. లోక విషయ మంత్రానంతరము బ్రాహ్మణాది జాతి విషయ మంత్రముచే లోకములందు ప్రజల యొక్క ధారణము సిద్ధించుచున్నదని యిచట చెప్పఁబడినది.

6. మంత్రము. ప్రాణస్య త్వా పరస్పాయై । చక్షుష స్తనువఃఽ పాహి । శ్రోత్రస్య

త్వా ధర్మణా । వయ మనుక్రామామ సువితాయ నవ్యసే, ఇతి ॥

అర్థము: హే ప్రవర్గ్య! = ఓ ప్రవర్గ్యమా! ప్రాణస్య = ప్రాణము యొక్క, పరస్పాయై = అతిశయ పాలన నిమిత్తము, త్వా = నిన్ను, వయమ్ = మేము, అనుక్రామామ = అనుసరించి నడుచుదుము. చక్షుషః = చక్షుష్మంతములైన, తనువఃఽ = శరీరములను, పాహి = రక్షించుము. శ్రోత్రస్య = శ్రోత్రముయొక్క, ధర్మణా = ధారణము నిమిత్తము, త్వా = నిన్ను, వయమ్ = మేము, అనుక్రామామ = అనుసరించి నడుచుదుము. ఏతత్ = ఈ అనుక్రమణము, నవ్యసే = నవీనమైన, సువితాయ = శోభన గమనమునకై, భవతి = అగుచున్నది.

తాత్పర్యము: ఓ ప్రవర్గ్యమా! ప్రాణమును అతిశయముగ పాలించు నిమిత్తము మేము ని న్ననుసరించి నడుచుదుము. చక్షుష్మంతములైన శరీరములను రక్షించుము. శ్రోత్రముయొక్క ధారణము నిమిత్తము మేము ని న్ననుసరించి నడుచుదుము. ఈ అనుక్రమణము నూతనమైన శోభన గమనమునకై అగును. ఋత్విగ్యజమానులు ఈ మంత్రమును పఠించుచు మార్గము యొక్క తృతీయ భాగమున నడువవలెను.

బ్రాహ్మణము. ప్రాణస్య త్వా పరస్పాయా ఇత్యాహ । ప్రజాస్వేవ ప్రాణా న్ధార,

ఇతి ॥ (ప్ర.౫, అ.౯, వి.౬)

వివరణము: ఓ ప్రవర్గ్యమా! ప్రాణమును అతిశయముగ పాలించు నిమిత్తము ని న్ననుసరించి నడుచుదుమని మంత్రము చెప్పుటచే ప్రవర్గ్యము ప్రజల యందే ప్రాణముల ధారణము సిద్ధించుచున్నదని బ్రహ్మ క్షత్రాది ప్రజా విషయ మంత్రానంతరము ప్రాణ చక్షురాది మంత్రముచేత ప్రజలయందు ప్రాణ ధారణ సిద్ధి యేర్పడుచున్నదని యీ బ్రాహ్మణము వ్యాఖ్యానించినది.

బ్రాహ్మణము. శిరో వా ఏతద్యజ్ఞస్య । యత్ప్రవర్గ్యఃఽ । అసౌ ఖలు వా ఆదిత్యః

ప్రవర్గ్యఃఽ । తం యద్దక్షిణా ప్రత్యఞ్చ ముదఞ్చ ముద్వాసయేత్ । జిహ్మా

యజ్ఞస్య శిరో హరేత్ । ప్రాఞ్చ ముద్వాసయతి । పురస్తాదేవ యజ్ఞస్య

శిరఃఽ ప్రతిదధాతి । ప్రాఞ్చ ముద్వాసయతి । తస్మాదసా వాదిత్యః పురస్తా

దుదేతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౯, వి.౭)

అర్థము: ప్రవర్గ్యఃఽ యత్ = ప్రవర్గ్య మేది కలదో, ఏతత్ = ఇది, యజ్ఞస్య = యజ్ఞమునకు, శిరఃఽ వై = శిరస్సే, ప్రవర్గ్యఃఽ = ప్రవర్గ్యము, అసౌ ఆదిత్యఃఽ ఖలు వై = ఈ ఆదిత్యుఁడే కదా! తమ్ = ఆ ప్రవర్గ్యమును, దక్షిణా = దక్షిణ దిక్కునందుఁగాని, ప్రత్యఞ్చమ్ = పశ్చిమ దిక్కునఁగాని, ఉదఞ్చమ్ = ఉత్తర దిక్కునఁగాని, ఉద్వాసయేత్

యత్ = ఉద్వాసనము చేయుచో, యజ్ఞస్య = యజ్ఞము యొక్క, శిరః = శిరము, జిహ్మా = కుటిల మగునట్లుగా, హరేత్ = హృత మగును. ప్రాఞ్చమ్ = తూర్పు దిక్కునందు, ఉద్వాసయతి = ఉద్వాసనము చేయవలెను. పురస్తాదేవ = తూర్పు దిక్కునందే, యజ్ఞస్య శిరః = యజ్ఞముయొక్క శిరమును, ప్రతిదధాతి = ప్రతిధానము చేసినవాఁ డగును. (తతః = అందువలన), ప్రాఞ్చమ్ = తూర్పు దిక్కునందు, ఉద్వాసయతి = ఉద్వాసనము చేయవలెను. తస్మాత్ = ఆ కారణమువలన, అసౌ ఆదిత్యః = ఈ ఆదిత్యుఁడు, పురస్తాత్ = తూర్పు దిక్కునందు, ఉదేతి = ఉదయించుచున్నాఁడు.

తాత్పర్యము: యజ్ఞ శిరో రూపమైన ప్రవర్గ్యమున దక్షిణా పశ్చిమోత్తర దిక్కులందు ఉద్వాసనము చేయుచో యజ్ఞ శిరము కుటిల మగునట్లుగా హరింపఁబడిన దగును. కావున తూర్పు దిక్కునందే ఋజువుగ (కుటిలము కానివిధముగ) యజ్ఞ శిరః ప్రతిధానమునకై ప్రవర్గ్యమున తూర్పు దిక్కునందే ఉద్వాసనము చేయవలెను. మఱియు ప్రవర్గ్యము ఆదిత్య రూప మగుటవలన, ఆదిత్యుఁడు తూర్పు దిక్కునందే ఉదయించుటవలనను, ప్రాగుద్వాసనము యుక్తము. ఇచట ప్రవర్గ్యమునకు పూర్వ దిక్కునందు ఉద్వాసనము విధించఁబడినది.

బ్రాహ్మణము. శఫోపయమా న్ధవిత్రాణి ధృష్టీ ఇత్యన్వవహరన్తి । సాత్మాన

మేవైనగ్ం సతనుం కరోతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౯, వి.౮)

అర్థము: శఫోపయమాన్ = శఫోపయమములను, ధవిత్రాణి = ధవిత్రములను, ధృష్టీ = ధృష్టులను, ఇతి = ఇత్యాదులను, అన్వవహరన్తి = మహావీరము వసరించి ప్రవర్గ్యోద్వాసన ప్రదేశమునకు తీసికొని పోవలెను. (తథా సతి = అట్లు కాఁగా), ఏనమ్ = ఈ ప్రవర్గ్యమును, సాత్మానమేవ = ఆత్మ సహితముగానే, సతనుమ్ = శరీర సహితముగానే, కరోతి = చేయుచున్నవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: మహావీరముతోఁ గూడ ప్రవర్గ్యోద్వాసన ప్రదేశమునకు శఫోపయమాదులను యజమానుఁడు తీసికొని పోవలెను. అట్లు చేయుటవలన యజమానుఁడు ఈ ప్రవర్గ్యమును ఆత్మ సహితముగాను, శరీర సహితముగాను చేసినవాఁ డగుచున్నాఁడు. శఫములు = తప్తమైన మహావీరమును హస్తముతో పట్టుకొనుటకు సాధ్యము కాదు కనుక దానిని పట్టుకొనుటకు సాధనములైన కాష్ఠ విశేషములు. ఉపయమము = తప్త మహావీరమును ఉంచుట కాధారమైన పాత్ర విశేషము. ధవిత్రములు = యజ్ఞమునందు అగ్నిని విసరుటకై కృష్ణాజినముతోఁ జేయఁబడిన విసనకఱ్ఱలు. ధృష్టీ = అంగార నిర్వరణార్థములైన సాధనవిశేషములు. అంగారము = నిప్పు. నిర్వరణము = నిశ్శేషముగ హరించుట. సాధనాంతరములను తెలియఁజేయుటకై ఇతి శబ్దము ప్రయుక్తమైనది. ఇచట ప్రవర్గ్యోద్వాసన ప్రదేశమునందు శఫాది నయనము విధించఁబడినది.

బ్రాహ్మణము. సాత్మానముష్మిల్లోకే భవతి । య ఏవం వేద, ఇతి ॥ (ప్ర.౫, అ.౯, వి.౯)

అర్థము: యః = ఏ పురుషుఁడు, ఏవమ్ = ఈ పూర్వోక్త విధముగ, వేద = తెలిపికొనుచున్నాఁడో, సః = అతఁడు, అముష్మిన్ లోకే = స్వర్గలోకమునందు, సాత్మా = శరీర సహితుఁడు, భవతి = అగుచున్నాఁడు.

తాత్పర్యము: ఈ పూర్వోక్త విధముగఁ దెలిపికొనిన పురుషుఁడు స్వర్గ లోకమునందు శరీర సహితుఁడై యుండును. ఇచట తద్భేదనము ప్రశంసించఁబడినది.

బ్రాహ్మణము. ఔదుమ్బరాణి భవన్తి । ఊర్వా ఉదుమ్బరః । ఊర్జ మేవావ

రున్ధే, ఇతి ॥ (ప్ర.౫, అ.౯, వి.౧౦)

అర్థము: ఔదుమ్బరాణి భవన్తి = శఫోపయమాది కాష్ఠ విశేష సాధనములు మేడి చెట్టునకు సంబంధించినవై యుండవలెను. ఉదుమ్బరః = ఉదుంబరము, ఊర్క్ వై = రస రూపమే. ఊర్జమేవ = రసమునే, అవరున్ధే = పొందు చున్నాఁడు.

తాత్పర్యము: ఉదుంబర మనఁగా మేడి చెట్టు. శఫాది కాష్ఠ విశేష సాధనములు మేడి చెట్టునకు సంబంధించినవై యుండవలెను. మేడిపండు భక్ష్యమగుటచే రస రూపమగుటవలన ఔదుంబర కాష్ఠ విశేష సాధనముల నుపయోగించిన యజమానుఁడు రసమును పొందును. ఇచట శఫాది సాధనములకు కారణమైన వృక్ష విశేషము విధించఁబడినది.

బ్రాహ్మణము. వర్త్మనా వా అన్విత్య । యజ్ఞగ్ం రక్షాగ్ంసి జిఘాగ్ంసన్తి । సామ్నా

ప్రస్తోతాన్వైతి । సామ వై రక్షోఘా । రక్షస మపహత్యై, ఇతి ॥ (ప్ర.౫, అ.౯, వి.౧౧)

అర్థము: రక్షాంసి = రాక్షసులు, వర్త్మనా వై = మార్గముతోనే, అన్విత్య = అనుసరించి వెళ్లి, యజ్ఞమ్ = యజ్ఞమును, జిఘాంసన్తి = హింసించుచున్నారు. ప్రస్తోతా = ప్రస్తోత యను ఋత్విజుఁడు, సామ్నా = సామగానముతో, (సహితః = కూడినవాఁడై), అన్వైతి = అధ్వర్యు యజమానాదులను అనుసరించి వెళ్లవలెను. సామ = సామము, రక్షోఘా వై = రాక్షసులను సంహరించు నట్టిదియే. తత్ = ఆ గానము, రక్షసామ్ అపహత్యై = రాక్షస నాశము కొఱకు, భవతి = అగుచున్నది.

తాత్పర్యము: రాక్షసులు ఋత్విగ్యజమానుల మార్గము ననుసరించి వెళ్లి వారి యజ్ఞమును నశింపఁజేయుదురు. కావున ప్రస్తోత సామగానము చేయుచు ఇతర ఋత్విగ్యజమానుల ననుసరించుచు ఆ మార్గమున నడువవలెను. సామగానము రాక్షసులను నశింపఁజేయునట్టిది. కనుక ఆ సామగానము రాక్షస వినాశము కొఱకగును. గమన కాలమున సాధనమైన సామగాన మిచట విధించఁబడినది.

బ్రాహ్మణము. త్రిర్నిధన ముపైతి । త్రయ ఇమే లోకాః । ఏభ్య ఏవ లోకేభ్యో

రక్షాగ్ంస్యపహన్తి, ఇతి ॥ (ప్ర.౫, అ.౯, వి.౧౨)

అర్థము: నిధనమ్ = సామముయొక్క చరమ భాగమును, త్రిః = మూఁడు మారులు, ఉపైతి = పొందవలెను (పఠించవలెను). ఇమే లోకాః = ఈ లోకములు, త్రయః = త్రి సంఖ్యాకములు. ఏభ్యః లోకేభ్యః ఏవ = ఈ లోకముల నుండియే, రక్షాంసి = రాక్షసులను, అపహన్తి = నశింపఁజేసినవాఁ డగును.

తాత్పర్యము: ఐదు భాగములు గల సామమునొక్క చరమ భాగము నిధన మనఁబడును. ప్రస్తోత నిధనమును మూఁడు మారులు పఠించవలెను. ఈ భూరాది లోకములు త్రిసంఖ్యాకములు. కనుక సంఖ్యా సాదృశ్యముచే నిధనమును మూఁడు మారులు పఠించిన ప్రస్తోత ఈ ముల్లోకముల నుండియే రాక్షసులను నశింపఁ జేసినవాఁడగును. ఇచట నిధనావృత్తి విధించఁబడినది.

బ్రాహ్మణము. పురుషః పురుషో నిధన మైతి । పురుషః పురుషో హి రక్షస్వీ ।
రక్షసా మపహత్యై, ఇతి ॥ (ప్ర.౫, అ.౯, వి.౦౩)

అర్థము: పురుషః పురుషః = ప్రవర్గ్యోద్వాసనమునకై పోవుచున్న ఋత్విగ్యజమానులలో ప్రతి పురుషుఁడు, నిధనమ్ = నిధనమును, ఉపైతి = పొందవలెను (పఠించవలెను). పురుషః పురుషః = ఆ వెళ్లనట్టివారిలో ప్రతిపురుషుఁడు, రక్షస్వీ హి = రాక్షసుఁడు కలవాఁడు కదా! తత్ = ఆ నిధన పాఠము, రక్షసామ్ = రాక్షసుల యొక్క, అపహత్యై = నాశము కొఱకు, భవతి = అగుచున్నది.

తాత్పర్యము: పయనించుచున్న పురుషులలో ప్రతి యొక్కనిని రాక్షసులు అనుసరించి వెళ్లుచుందురు కనుక ప్రతి పురుషుఁడు బాధకుఁడైన రాక్షసుఁడు కలవాఁడు. కనుక అందఱును ప్రస్తోతతో కూడ నిధన భాగోచ్చారణము చేయవలెను. ఆ నిధన పాఠముచేత ఆ రాక్షసులు నిహతులగుదురు. ఇచట అందఱకు ప్రస్తోత నిధన భాగోచ్చారణము విధించఁబడినది.

బ్రాహ్మణము. యత్పృథివ్యా ముద్వాసయేత్ । పృథివీగ్ం శుచార్పయేత్ । యద
ప్సు, అపః శుచార్పయేత్ । యదోషధీషు । ఓషధీః శుచార్పయేత్ ।
యద్వనస్పతీషు । వనస్పతీ ఇ్ఛచార్పయేత్ । హిరణ్యం నిధాయో
ద్వాసయతి । అమృతం వై హిరణ్యమ్ । అమృత ఏవైనం ప్రతిష్ఠాపయతి,
ఇతి ॥ (ప్ర.౫, అ.౯, వి.౦౪)

అర్థము: పృథివ్యామ్ = భూమియందు, ఉద్వాసయేత్ యత్ = ప్రవర్గ్యమును ఉద్వాసనము చేయుచో, పృథివీమ్ = భూమిని, శుచా = తాపముతో, అర్పయేత్ = సమకూర్చినవాఁ డగును. అప్సు ఉద్వాసయేత్ యత్ = ఉదకములందు ఉద్వాసనము చేయుచో, అపః = ఉదకములను, శుచా, అర్పయేత్. ఓషధీషు ఉద్వాసయేత్ యత్ = ఓషధులందు ఉద్వాసనము చేయుచో, ఓషధీః = ఓషధులను, శుచా, అర్పయేత్. వనస్పతిషు = వనస్పతులందు, ఉద్వాసయేత్ యత్ = ఉద్వాసనము చేయుచో, వనస్పతీన్ = వనస్పతులను, శుచా, అర్పయేత్. (అతః = ఈ కారణము వలన), హిరణ్యమ్ = బంగారమును, నిధాయ భూమియందు ఉంచి, ఉద్వాసయేత్ = ఆ హిరణ్యముపైని ఉద్వాసనము చేయవలెను. (తదా = అప్పుడు), అమృతే ఏవ = అమృతమునందే, ఏనమ్ = ఈ ప్రవర్గ్యమును, ప్రతిష్ఠాపయతి = ప్రతిష్ఠింపఁజేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: ప్రవర్గ్యము దాహక మగుటవలన, పృథివ్యాదులకు దాహము కలుగఁదని హిరణ్యమునందు ప్రవర్గ్యోద్వాసనము విధించఁబడినది. అగ్ని సంయోగమునందు కూడ హిరణ్యమునకు నాశము లేదు కనుక హిరణ్య మమృత మగును. కనుక ఆ హిరణ్యమునందే ప్రవర్గ్యమును ప్రతిష్ఠింపఁ జేసినవాఁ డగును. ఇచట ఉద్వాసన ప్రదేశమునందు హిరణ్య స్థాపనము విధించఁబడినది.

7. మంత్రము. వల్గురసి శంయుధ్యాయాఃై (౩) । శిశుర్జనధ్యాయాఃై, ఇతి ॥

అర్థము: (హే పరిషేక! = ఓ పరిషేకమా!, త్వమ్ = నీవు), శంయుధ్యాయాఃై = సుఖప్రాప్తికి, దుఃఖ వియోగమునకు ధారకమైన, వల్గుఃై = సుందరము, జనధ్యాయాఃై = జనమునకు ధారకుఁడైన, శిశుఃై = బాలునివలె ఉపలాలనీయమును, అసి = అగుచున్నావు.

తాత్పర్యము: ఓ పరిషేకమా! సుఖ ప్రాప్తికి, దుఃఖ వియోగమునకు ధారకము, సుందరము అగుచున్నావు. ఆ విధముగనే జనమునకు ధారకుఁడైన బాలునివలె ఉపలాలనీయ మగుచున్నావు. అధ్వర్యుఁడు ఉదకుంభమును తీసికొని ఈ మంత్రమును పఠించుచు ఉత్తరవేదిని ప్రదక్షిణ పూర్వకముగ చుట్టు తిరుగుచు పరిషేచనము చేయవలెను. ఆ పరిషేచనమే పరిషేకము.

బ్రాహ్మణము. వల్గురసి శంయుధ్యాయా ఇతి త్రిఃై పరిషిఞ్చ న్పర్యేతి । త్రివృద్వా
అగ్నిఃై । యావానేవాగ్నిఃై । తస్య శుచగ్ం శమయతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౯, వి.౦౫)

అర్థము: వల్గురసి శంయుధ్యాయాఃై ఇతి = 'వల్గురసి' అను మంత్రముచే, త్రిఃై = మూఁడు మారులు, పరిషిఞ్చన్ = ఉత్తరవేదికి పరిషేచనము చేయుచు, పర్యేతి = చుట్టు తిరుగవలెను. అగ్నిఃై = అగ్ని, త్రివృత్ వై = ఆహవనీయాది రూపమున త్రిగుణమైనదే. అగ్నిఃై = అగ్ని, యావానేవ = ఎంతటిదియో, తస్య = ఆ సర్వాగ్నియొక్క, శుచమ్ = శోకమును, శమయతి = శమింపఁజేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: అధ్వర్యుఁడు వల్గురసీత్యాది మంత్రమును పఠించుచు ఉత్తర వేదికి మూఁడు మారులు పరిషేచనము చేయుచు చుట్టు తిరుగవలెను. అగ్ని ఆహవనీయాది రూపమున త్రిగుణమైనది కనుక త్రిత్వ సంఖ్యా సామ్యముచే సంపూర్ణాగ్ని యొక్క శోకమును శమింపఁజేసిన వాఁడగును. ఇచట వల్గురసీత్యాది మంత్ర సాధ్యమైన పరిషేచనము విధించఁబడినది.

8. మంత్రము. శం చ వక్షి పరి చ వక్షిఃై ।

అర్థము: (హే ఉత్తరవేదీ! = ఓ ఉత్తరవేదీ!, త్వమ్ = నీవు), శం చ = సుఖమును గూడ, వక్షి = వహించుచున్నావు. పరి చ = దుఃఖ పరిహారమును గూడ, వక్షిఃై = వహించుచున్నాను.

తాత్పర్యము: స్పష్టము. ఈ మంత్రము చదువుచు ఉదకుంభమును ఉంచి ఉత్తర వేదిని మూఁడు మారులు ప్రదక్షిణించవలెను.

బ్రాహ్మణము. త్రిః పునః పర్యేతి । షట్సంపద్యన్తే । షడ్వా ఋతవః । ఋతుభి రేవాస్య

శుచగ్ం శమయతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౯, వి.౧౬)

అర్థము: పునః = మఱల, త్రిః = మూఁడు మారులు, పర్యేతి = ప్రదక్షిణము చేయవలెను. షట్ సంపద్యన్తే = ఆఱు ప్రదక్షిణములు సంపన్నము లగుచున్నవి. ఋతవః = ఋతువులు, షట్ వై = ఆఱే. ఋతుభిరేవ = ఋతువులచేతనే, అస్య = ఈ యగ్నియొక్క, శుచమ్ = శోకమును, శమయతి = శమింపఁజేసినవాఁ డగుచున్నాడు.

తాత్పర్యము: అధ్వర్యుఁడు మఱల ఉత్తరవేదికి మూఁడు మారులు ప్రదక్షిణము చేయవలెను. ఉదకుంభమును అధ్వర్యుఁడు ఉత్తరవేదికి ప్రదక్షిణముగ మూఁడు పరిషేచనము చేయుచు చుట్టు తిరుగవలెనని పూర్వము చెప్పఁబడినది. ఇచట మఱల మూఁడు మారులు ప్రదక్షిణము చేయవలెనని చెప్పఁబడుటచే మొత్తము ఆఱు ప్రదక్షిణము లేర్పడుచున్నవి. వసంతాది ఋతువులు ఆఱు. కనుక షట్సంఖ్యా సామ్యముచే అధ్వర్యుఁడు ఋతువులచేతనే ఈ యగ్నియొక్క శోకమును శమింపఁజేసినవాఁ డగుచున్నాఁడు. ఇచట 'శం చ వక్షీ' త్యాది మంత్ర సాధ్యమైన ప్రదక్షిణావృత్తి విధించఁబడినది.

9. మంత్రము. చతుఃస్రక్తి ర్నాభిర్ఋతస్య ।

అర్థము: చతుఃస్రక్తిః = కోణ చతుష్టయోపేతమైన ఉత్తరవేది, ఋతస్య = యజ్ఞమునకు, (లేక - సత్య స్వరూపమైన భూమికి), నాభిః = నాభి స్థానీయమైనది.

తాత్పర్యము: నాలుగు కోణములు కలిగి యుండిన ఉత్తరవేది యజ్ఞమునకు నాభిస్థానీయము. లేదా - సత్యస్వరూపమైన భూమికి నాభి స్థానీయమైనది. ఈ మంత్రమును చదువుచు ఉత్తరవేది వంతటను తుడువవలెను.

బ్రాహ్మణము. చతుస్రక్తి ర్నాభిర్ఋతస్యేత్యాహ । ఇయం వా ఋతమ్ । తస్యా

ఏవ నాభిః । యత్ప్రవర్గ్యః । తస్మా దేవమాహ, ఇతి ॥ (ప్ర.౫, అ.౯, వి.౧౭)

అర్థము: చతుఃస్రక్తి ర్నాభిర్ఋతస్య ఇతి ఆహ = కోణ చతుష్టయోపేతమైన ఉత్తరవేది ఋతమునకు నాభి స్థానీయమని మంత్రము చెప్పినది. ఇయం వై = ఈ భూమియే, ఋతమ్ = ఋత శబ్ద వాచ్యము. తస్యాః ఏవ = ఆ భూమికే, నాభిః = నాభి స్థానీయము. ప్రవర్గ్యః యత్ = ప్రవర్గ్యము ఏది కలదో, తస్మాత్ = ఆ ప్రవర్గ్య హోమమునకు ప్రవర్గ్య మాధారమగుట వలన, ఏవమ్ = ఈ విధముగ, ఆహ = చెప్పెను.

తాత్పర్యము: ఉత్తరవేది ఋతమునకు నాభి స్థానీయమని మంత్రము చెప్పినది. ఈ భూమియే ఋతము (సత్యము). ఆ భూమికే ఉత్తరవేది నాభి స్థానీయము. ప్రవర్గ్య హోమమున కాధార మగుటచే ఉత్తర వేది ప్రవర్గ్యమని చెప్పఁబడుచున్నది. ఈ బ్రాహ్మణము మంత్రమును భూమినాభి పరముగా వ్యాఖ్యానించినది.

10. మంత్రము. సదో విశ్వాయుః శర్మ సప్రథాః ।

అర్థము: సదః = ఉత్తర వేద్యుత్తర దేశ రూపమైన భూ ప్రదేశ విశేషము, విశ్వాయుః = సర్వాయుర్హేతువు. శర్మ = సుఖహేతువు. సప్రథాః = ఖ్యాతి యుక్తము.

తాత్పర్యము: ఉత్తర వేదికి ఉత్తర దేశ రూపమైన భూ ప్రదేశ విశేషము, సర్వాయుర్హేతువు. కనుకనే ఖ్యాతి యుక్తము. సుఖహేతువు. ఈ మంత్రము చదువుచు అధ్వర్యుఁడు ఉత్తరవేదికి ఉత్తరమైన భూప్రదేశ విశేషము నందలి ఖరమందు ప్రవర్గ్యము నుంచి చుట్టు మట్టిని ప్రోగుచేయవలెను.

బ్రాహ్మణము. సదో విశ్వాయు రిత్యాహ । సదో హీయమ్, ఇతి ॥ (ప్ర.౫, అ.౯, వి.౧౮)

అర్థము: సదో విశ్వాయుః ఇతి ఆహ = సదస్సు విశ్వాయుర్హేతువని మంత్రము చెప్పినది. సదః = సదస్సు, ఇయం హి = ఈ భూమియే. ఇచట సద శ్శబ్దముచే భూమి వివక్ష చేయఁబడినది. తాత్పర్యము స్పష్టము.

11. మంత్రము. అప ద్వేషో అప హ్వరః । అన్యద్వ్రతస్య సశ్చిమ ।

అర్థము: ద్వేషః = శత్రువు, అప(నీతః) = తొలగించఁ బడినవాఁడు, ఆసీత్ = ఆయెను. హ్వరః = కౌటిల్య కారియు, అప(నీతః) = తొలఁగించఁబడిన వాఁడు, ఆసీత్. వ్రతస్య = అనుష్ఠించఁబడుచున్న కర్మకు, అన్యత్ = ద్వేష కౌటిల్యులకంటె అతిరిక్తమైన క్షేమముతోడి అనుష్ఠానమును, సశ్చిమ = సంపాదించితిమి.

తాత్పర్యము: ద్వేషించునట్టి శత్రువు, కౌటిల్య కారియు తొలఁగించఁబడిరి. అనుష్ఠించఁబడుచున్న కర్మకు పూర్వోక్త ద్వేష కౌటిల్యులకంటె అతిరిక్తమైన క్షేమముతోడి అనుష్ఠానమును మేము సంపాదించితిమి.

బ్రాహ్మణము. అప ద్వేషో అప హ్వర ఇత్యాహ భ్రాతృవ్యాపనుత్యై, ఇతి ॥ (ప్ర.౫, అ.౯, వి.౧౯)

అర్థము: అప ద్వేషో అప హ్వరః ఇతి ఆహ = శత్రువు కౌటిల్య కారియు తొలఁగించఁబడిరని మంత్రము చెప్పినది. ఏతత్ = ఇది, భ్రాతృవ్యాపనుత్యై = శత్రునిరాకరణము కొఱకు, భవతి = అగుచున్నది.

తాత్పర్యము: స్పష్టము. 'అప ద్వేషో అప' అను మంత్రముచేత శత్రునిరాకరణము చూపఁబడినది.

12. మంత్రము. ఘర్మైతత్తేఽన్న మేతత్పురీషమ్ । తేన వర్ధస్వ చాఽఽచ

ప్యాయస్వ । వర్ధిషీమహి చ వయమ్ । ఆ చ ప్యాసిషీమహి (౪), ఇతి ॥

అర్థము: హే ఘర్మ! = ఓ ప్రవర్గ్యమా!, ఏతత్ = ఈ మధు మిశ్రితమైన దధి, తే = నీకు, అన్నమ్ = అన్నము. ఏతత్ పురీషమ్ = ఈ పురీషము, సంపూర్ణమ్ = సంపూర్ణమైనది. తేన = ఆ మధు మిశ్రిత దధిచే, త్వమ్ = నీవు, వర్ధస్వ = వృద్ధి నొందుము. చ = మఱియు, ఆప్యాయస్వ = పరితోషించుము. వయం చ = మేమును, వర్ధిషీమహి = వృద్ధి నొందుదుము. చ = మఱియు, ఆప్యాసిషీమహి = పరితోషమును పొందుదుము.

తాత్పర్యము: ఓ ప్రవర్గ్యమా! ఈ మధు మిశ్రిత దధి నీకు అన్నము. ఈ పురీషము సంపూర్ణమైనది. ఆ మధు మిశ్రిత దధిచే నీవు అభివృద్ధి నొందుము. పరితోషమును కూడ పొందుము. నీ యనుగ్రహము వలన మేము కూడ అభివృద్ధి నొందుదుము. మతియు పరితోషము నొందుదుము. ఈ మంత్రమును పఠించుచు ఉత్తరవేదికి ఉత్తర ప్రదేశము నందలి ఖరమందు ప్రవర్గ్యము నుంచి చుట్టు మట్టిని ప్రోగుచేయవలెనని 10 వ మంత్ర వ్యాఖ్యానమునఁ చెప్పఁబడిన ఆ ప్రవర్గ్యముపైని మధు మిశ్రిత దధిచే పూరించవలెను.

బ్రాహ్మణము. ఘర్మైతత్తేకన్న మేత త్పురీషమితి దధ్నా మధుమిశ్రేణ పూరయతి।

ఊర్జా వా అన్నాద్యం దధి। ఊర్జైవైన మన్నాద్యేన సమర్ధయతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౯, వి.౨౦)

అర్థము: ఘర్మైతత్తేకన్న మేతత్ పురీషమ్ ఇతి = 'ఘర్మైతత్తే' అను మంత్రముచేత, మధుమిశ్రేణ = తేనెతో మిశ్రితమైన, దధ్నా = దధిచే, పూరయతి = పూరించవలెను. అన్నాద్యమ్ = ఉదర పూర్తి హేతువైన, దధి = పెఱుగు, ఊర్క్ వై = స్వాదువైనదే. ఏనమ్ = ఈ ప్రవర్గ్యమును, ఊర్జైవ = స్వాదువే అయిన, అన్నాద్యేన = ఉదర పూర్తి హేతువైన దధిచేత, సమర్ధయతి = సమృద్ధముఁగాఁ జేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: స్పష్టము. 'ఘర్మైతత్తే' ఇత్యాది మంత్ర సాధ్యమైన పూరణ మిచట విధించఁబడినది.

బ్రాహ్మణము. అనశనాయుకో భవతి। య ఏవం వేద, ఇతి ॥ (ప్ర.౫, అ.౯, వి.౨౦)

అర్థము: యః = ఏ పురుషుఁడు, ఏవమ్ = ఈ పూర్వోక్తవిధముగ, వేద = తెలిసికొనుచున్నాఁడో, సః = ఆ పురుషుఁడు, అనశనాయుకః = తృప్తుఁడు, భవతి = అగుచున్నాఁడు. అశనేచ్ఛాశీలః అశనాయుకః = దరిద్రుఁడు. అనశనాయుకః = తృప్తుఁడు. ఇతి విద్యారణ్యమ్

తాత్పర్యము: ఈ విధముగ తెలిసికొనిన పురుషుఁడు తృప్తుఁ డగును. ఇచట వేదనము ప్రశంసించఁబడినది.

13. **మంత్రము. రన్తిర్నామాసి దివ్యో గన్ధర్వః। తస్య తే పద్వద్ధవిర్ధానమ్। అగ్నిరధ్యక్షో। రుద్రోఽధిపతిః, ఇతి ॥**

అర్థము: (హే ప్రవర్గ్య! = ఓ ప్రవర్గ్యమా! త్వమ్ = నీవు), రన్తిర్నామా = రన్తి యను పేరు కల, దివ్యః గన్ధర్వః = ద్యులోకవర్తియగు గంధర్వుని రూపము. అసి = అగుచున్నావు. తస్య తే = అటువంటి గంధర్వ రూపమైన నీకు, హవిర్ధానమ్ = హవిర్ధాన మనెడి మండపము, పద్వత్ = పాదము వంటిది. అగ్నిః = అగ్ని, అధ్యక్షః = స్వామి. రుద్రః = రుద్రుఁడను క్రూరదేవుఁడు, అధిపతిః = అధిక పాలకుఁడు.

తాత్పర్యము: ఓ ప్రవర్గ్యమా! నీవు ద్యులోకమునందుఁ గల రంతి యను గంధర్వుని రూప మగుచున్నావు. ఉత్తరవేదియందు ప్రాక్శిరముగా మన్నట్టి నీకు హవిర్ధాన మండపము అధోభాగమున, నుండుటచే పాదము వంటిది. ఉత్తర వేదియందుఁ గల అగ్ని నీకు స్వామి. రుద్రుఁడను క్రూర దేవుఁడు నీకు అధిక పాలకుఁడు. 'రన్తిర్నామాసి' ఇత్యాదులైన ఎనిమిది మంత్రములను పఠించుచు ప్రవర్గ్యమును ప్రార్థించవలెను. ఇది ప్రథమ మంత్రము.

బ్రాహ్మణము. రన్తిర్నామాసి దివ్యో గన్ధర్వ ఇత్యాహ। రూప మేవాస్యైత న్మహి మానగ్ం రన్తి ర్బన్ధతాం వ్యాచష్టే, ఇతి ॥ (ప్ర.౫, అ.౯, వి.౨౨)

అర్థము: రన్తిర్నామాసి దివ్యో గన్ధర్వః ఇతి ఆహ = ఓ ప్రవర్గ్యమా! నీవు రంతి నామకుఁడు, ద్యులోకవర్తియునగు గంధర్వుని రూపమగుచున్నావని మంత్రము చెప్పినది. అస్య = ఈ మంత్రము యొక్క, ఏతత్ = ఈ, రన్తి = రంత్యాది శబ్దోపేతమైన స్వరూపమే, బన్ధతామ్ = బంధుత్వ లక్షణమైన, మహిమానమ్ = ప్రవర్గ్య మహిమను, వ్యాచష్టే = ప్రకాశింపఁ జేయుచున్నది.

తాత్పర్యము: స్పష్టము. మంత్రాక్షరములచే ప్రవర్గ్య మహిమ స్పష్టమగుచున్నదని యీ బ్రాహ్మణము తెలియఁజేసినది. రమణ హేతు వగుటచే రంతిర్బంధుత్వమని భావము.

14. **మంత్రము. సమహా మాయుషా। సం ప్రాణేన। సం వర్చసా। సం పయసా। సం గోపత్యేన। సగ్ంరాయస్పోషేణ।**

అర్థము: అహమ్ = నేను, (అస్య = ఈ ప్రవర్గ్యము యొక్క అనుగ్రహము వలన,) ఆయుషా = ఆయువుతో, సంగతః భూయాసమ్ = సంగతుఁడ నగుదును గాక. ప్రాణేన = ప్రాణముతో, సంగతః భూయాసమ్. వర్చసా = తేజస్సుతో, సంగతః భూయాసమ్. పయసా = క్షీరముతో, సంగతః భూయాసమ్. గోపత్యేన = గోస్వామిత్వముతో, సంగతః భూయాసమ్। రాయస్పోషేణ = ధనసమృద్ధితో, సంగతః భూయాసమ్.

తాత్పర్యము: నేను ఈ ప్రవర్గ్యము యొక్క అనుగ్రహము వలన ఆయువును, ప్రాణమును, తేజస్సును, పయస్సును, గోస్వామిత్వమును, ధన పుష్టిని పొందుదును గాక. ఇది ద్వితీయ మంత్రము.

బ్రాహ్మణము. సమహా మాయుషా సం ప్రాణేనేత్యాహ। ఆశిష మేవైతా మాశాస్తే, ఇతి ॥ (ప్ర.౫, అ.౯, వి.౨౩)

అర్థము: సమహా మాయుషా సంప్రాణేన ఇతి ఆహ. అర్థము పూర్వోక్తమే. ఏతామ్ = ఈ మంత్రార్థమును, ఆశిషమేవ = ఆశీస్సుగానే, ఆశాస్తే = యజమానుఁడు కోరుచున్నాఁడు.

తాత్పర్యము: 'సమహా మాయుషా' ఇత్యాది మంత్రార్థమును యజమానుఁడు ఆశీస్సుగానే కోరుచున్నాఁడని ఇచట వివరించఁబడినది.

15. **మంత్రము. వ్యసౌ। యోఽస్మాన్ద్వేష్టి। యం చ వయం ద్విష్మః, ఇతి।**

అర్థము: యః = ఏ పురుషుఁడు, అస్మాన్ = మమ్ము, ద్వేష్టి = ద్వేషించుచున్నాఁడో, చ = మఱియు, యమ్ = ఏ పురుషుని, వయమ్ = మేము, ద్విష్మః = ద్వేషించుచున్నామో, అసౌ = ఈ ఉభయ విధ శత్రువు, (ప్రవర్గ్యేణ = ప్రవర్గ్యముచే), వినాశితః = విశేషముగ నశింపఁ జేయఁబడినవాఁడు, అభవతు = అగుఁగాక.

తాత్పర్యము: మమ్ము ద్వేషించువాఁడును, మాచే ద్వేషింపఁబడువాడును అగు ఉభయ విధ శత్రువు ప్రవర్గ్యముచే వినష్టుఁడగుఁగాక.

బ్రాహ్మణము. వ్యసౌ యోఽస్మాన్ద్వేష్టి యం చ వయం ద్విష్మ ఇత్యాహ । అభిచార ఏవాస్యైషః, ఇతి ॥ (ప్ర.౫, అ.౯, వి.౨౪)

అర్థము: వ్యసౌ యోఽస్మాన్ ద్వేష్టి యం చ వయం ద్విష్మః ఇతి ఆహ = మమ్ము ద్వేషించు శత్రువును, మేము ద్వేషించు శత్రువును ప్రవర్గ్యము నశింపఁజేయుఁగాక యని మంత్రము చెప్పినది. ఏషః = ఈ మంత్రపాఠము, అస్య = ఈ ఉభయవిధ శత్రువునకు, అభిచారః ఏవ = యజమాన కృతమైన అభిచారమే హింసయే. దానిచే ఈ శత్రువు నశించునని యర్థము.

తాత్పర్యము: స్పష్టము. మంత్రము పరవినాశ పరమగుటచే అభిచార రూపమని యీ బ్రాహ్మణము వ్యాఖ్యానించినది.

16. మంత్రము. **అచిక్రదద్వృషా హరిః । మహాన్మిత్రో న దర్శతః । సగ్ం సూర్యే ణ రోచతే, ఇతి ॥**

అర్థము: అయమ్ = ఈ ప్రవర్గ్యము, వృషా = కోరికల నొసఁగునది, హరిః = పాపమును పోఁగొట్టునదియు నగుచు, అచిక్రదత్ = ఉత్సాహముచే ఆక్రందనము చేసెను. (సః ఆ ప్రవర్గ్యము), మహాన్ = గుణములచే గొప్పది. మిత్రః న = మిత్రమువలె, దర్శతః = దర్శనీయము. తాదృశః = అటువంటి ప్రవర్గ్యము, సూర్యేణ = సూర్యునితో, సంభూయ = కలసి, రోచతే = ప్రకాశింపఁ జేయుచున్నది.

తాత్పర్యము: ఈ ప్రవర్గ్యము కామములను వర్షించునది, పాపమును పోఁగొట్టునదియు నగుచు ఉత్సాహముతో ఆక్రందనము చేసినది. ఆ ప్రవర్గ్యము గుణములచే గొప్పది. మిత్రమువలె దర్శనీయము. అట్టి ప్రవర్గ్యము సూర్యునితో కలసి సర్వమును ప్రకాశింపఁ జేయుచున్నది. ఇది చతుర్థ మంత్రము.

బ్రాహ్మణము. అచిక్రదద్వృషా హరి రిత్యాహ । వృషా హ్యేషః । వృషా హరిః, ఇతి ॥ (ప్ర.౫, అ.౯, వి.౨౫)

అర్థము: అచిక్రదద్వృషా హరిః ఇతి ఆహ = ఈ ప్రవర్గ్యము కామములను వర్షించుచున్నది, పాపమును పోఁగొట్టునదియు నగుచు ఉత్సాహముతో ఆక్రందనము చేసెనని మంత్రము చెప్పినది. ఏషః = ఈ ప్రవర్గ్యము, వృషా హి = కోరికల నొసఁగుట ప్రసిద్ధము. వృషా హరిః = వృషత్వము ప్రసిద్ధమైన విధముగానే, హరిత్వము కూడ ప్రసిద్ధము. ఈ ప్రసిద్ధిని తెలియఁజేయుటకే 'వృషా' అని పునరుక్తి చేయఁబడినది.

తాత్పర్యము: స్పష్టము. ఇచట మంత్రము యొక్క ప్రథమ పాదము నందలి విశేషణములకు ప్రసిద్ధి చూపఁబడినది.

బ్రాహ్మణము. మహాన్మిత్రో న దర్శత ఇత్యాహ । స్తౌత్యేవైనం మైతత్, ఇతి ॥ (ప్ర.౫, అ.౯, వి.౨౬)

అర్థము: మహాన్మిత్రో న దర్శతః ఇతి ఆహ = ప్రవర్గ్యము గుణములచే గొప్పది. అట్టి ప్రవర్గ్యము మిత్రమువలెఁ జూడఁదగినది యని మంత్రము చెప్పినది. ఏతత్ = ఇది, ఏనమ్ = ఈ ప్రవర్గ్యమును, స్తౌత్యేవ = నిశ్చయముగ స్తుతించుచున్నది.

తాత్పర్యము: స్పష్టము. మంత్రము యొక్క ద్వితీయ పాదము స్తుతి పరమని యీ బ్రాహ్మణము వ్యాఖ్యానించినది.

17. మంత్రము. **చిదసి సముద్రయోనిః । ఇన్దుర్దక్షః శ్యేన ఋతావా । హిరణ్య పక్షః శకునో భురణ్యుః । మహాన్త్సధస్థే ధ్రువ ఆనిషత్తః (౬) । నమస్తే అస్తు మా మా హిగ్ంసీః, ఇతి ॥**

అర్థము: (హే ప్రవర్గ్య! = ఓ ప్రవర్గ్యమా!, త్వమ్ = నీవు), చిత్ = అంతయుఁ దెలిసినదానవు, సముద్రయోనిః = యాగము ద్వారా సముద్రమునకుఁ గూడ కారణమవు, ఇన్దుః = చంద్రునివలె ఆహ్లాదకారివి, దక్షః = ఉత్సాహము కలదానవు, శ్యేనః = డేగవలె వేగము కలదానవు, ఋతావా = కర్మఫలముతో కూడినదానవు, హిరణ్యపక్షః = చిత్యాగ్నియందు అనుష్ఠీయాన మగుచు సువర్ణ సమాన పక్షములు (ఱెక్కలు) కలదానవు, శకునః = పక్ష్యాకారము కలదానవు, భురణ్యుః = జగత్తును భరించుటకై సమర్థమైనదానవు, మహాన్ = గుణములచే గొప్పదానవు, సధస్థే = కర్మకర్తలతోఁ గూడ అవస్థాన ప్రదేశము నందు, ధ్రువః = స్థిరమైనదానవు, ఆనిషత్తః = అభిముఖముగ కూర్చున్న దానవు, అసి = అగుచున్నావు. తే = నీకొఱకు, నమః = నమస్కారము, అస్తు = అగుఁగాక. మా = నన్ను, మా హింసీః = హింసింపకుము.

తాత్పర్యము: ఓ ప్రవర్గ్యమా! చిదాది విశేషణ విశిష్టమవు. ఆటువంటి నీకు నమస్కారము. నన్ను హింసింపకుము. ఇది పంచమ మంత్రము.

బ్రాహ్మణము. చిదసి సముద్రయోని రిత్యాహ । స్వామేవైనం యోనిం గమయతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౯, వి.౨౭)

అర్థము: చిదసి సముద్రయోనిః ఇతి ఆహ = ఓ ప్రవర్గ్యమా! నీవు అంతయుఁ దెలిసినదానవు, సముద్రమునకు కారణమవు అని మంత్రము చెప్పినది. (సముద్రాదికమ్ = సముద్రాదికము) ఏనమ్ = ఈ ప్రవర్గ్యమును, స్వాం యోనిమేవ = జగత్కర్మరూపమైన స్వకీయ యోనినే, గమయతి = పొందించుచున్నది.

తాత్పర్యము: 'చిదసి సముద్రయోనిః' అని మంత్రము చెప్పుటచే సముద్రాదికము ఈ ప్రవర్గ్యమును స్వకీయ యోనినే పొందించుచున్నదని యర్థము. లేదా- సముద్రః = సముద్ర పదృశః పరమాత్మా యస్య ప్రవర్గ్యస్య సః సముద్రయోనిః = సముద్ర సదృశుఁడైన పరమాత్మ ఆ ప్రవర్గ్యమునకు కారణము. అందువలన మంత్రపాఠముచే ప్రవర్గ్యమునకు కారణమైన పరమాత్మయొక్క ప్రాప్తియని అర్థము. మంత్రమునందలి సముద్రయోని శబ్దము యొక్క తాత్పర్య మిచటఁ దెలియఁజేయఁబడినది.

బ్రాహ్మణము. నమస్తే అస్తు మా మా హిగ్ంసీ రిత్యాహాహిగ్ంసాయై, ఇతి ॥ (ప్ర.౫, అ.౯, వి.౨౮)

అర్థము: నమస్తే అస్తు మా మా హిగ్ంసీః ఇతి ఆహ = ఓ ప్రవర్గ్యమా! నీకు నమస్కారమగుఁగాక. నన్ను హింసింపకుము అని మంత్రము చెప్పినది. ఏతత్ = ఇది, అహింసాయై = హింసాభావము కొఱకు, భవతి = అగుచున్నది.

తాత్పర్యము: స్పష్టము. ఇచట హింస యనఁగా యజ్ఞ వైకల్య రూపము. అట్టి హింస కలుగకుండుటకై నమస్కారమని యీ బ్రాహ్మణము తెలియఁజేసినది.

18. మంత్రము. విశ్వావ॑సుగ్ం సోమగన్ధర్వమ్ । అపో॑ దదృశుషీః । తదృతేనా॒

వ్యా॑యన్ । తద॒న్వవై॑త్ । ఇన్ద్రో॑ రారహా॒ణ ఆ॑సామ్ । పరి॒సూర్య॑స్య పరి॒

ధీగ్ం ర॑పశ్యత్ ఇతి ॥

అర్థము: విశ్వావసుమ్ = విశ్వావసు నామకుఁడైన, సోమగన్ధర్వమ్ = సోమాపహర్తయైన గంధర్వుని, ఆపః = అబ్దేవతలు, దదృశుషీః = చూచిరి. తాశ్చ = ఆ అబ్దేవతలును, ఋతేన = యజ్ఞ నిమిత్తమున, తత్ = అప్పుడు, వ్యాయన్ = విశేషముగ గంధర్వ సమీపమునకు వచ్చిరి. ఇన్ద్రః = ఇన్ద్ర దేవుఁడు, తత్ = ఆ యుదక దేవతల గమనమును, అన్వవైత్ = అనుక్రమముగ తెలిసికొనెను. సః చ = ఆ యింద్రుఁడును, ఆసామ్ = ఈ ఉదక దేవతల యొక్క, (సమీపే = సమీపమునందు), రారహాణః = అధికముగ వెళ్లుచు, సూర్యస్య = సూర్యుని యొక్క, పరిధీన్ = పరిధి సదృశులును, రశ్మ్యభిమానులునైన దేవతలను, అపశ్యత్ = చూచెను.

తాత్పర్యము: "తగ్ం సోమ మాహ్రియమాణం గన్ధర్వో విశ్వావసుః పర్యముష్ణాత్" = 'తీసికొని రాఁబడుచున్న ఆ సోమమును విశ్వావసు నామక గంధర్వుఁడు అపహరించెను' అను శ్రుతి సోమప్రకరణమునందు వినఁబడుచున్నది. సోమము నపహరించుచున్న విశ్వావసు గంధర్వుని చూచి అబ్దేవతలు అచ్చటకు వెళ్లిరి. ఇంద్రుఁడు ఆ అబ్దేవతల గమనమును క్రమముగఁ దెలిసికొని ఆ దేవతల సమీపమునకు అత్యాసక్తితో వెళ్లి అచట పరిధి సదృశులును, సూర్య రశ్మ్యభిమానులునైన దేవతలను చూచెను. అనఁగా- గంధర్వుఁడు సోమము నపహరించు సమయమున అబ్దేవతలు చూచి అచటకు వెళ్లిరి. ఇంద్రుఁడును అది తెలిసికొని అబ్దేవతల సహాయమునకై గంధర్వుని నిరోధించు నిమిత్తము సూర్య రశ్ములను పంపించెనని యర్థము. ఇది పంచమ మంత్రము.

బ్రాహ్మణము. విశ్వావ॑సుగ్ం సోమగన్ధర్వ మిత్యా॑హ । యదే॒వాస్య॑ క్రి॒యమా॑ణస్యాన్త॒

ర్యన్తి॑ । తదే॒వాస్యై॒తేనాऽऽప్యా॑యయతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౯, వి.౨౯)

అర్థము: విశ్వావసుం సోమగన్ధర్వమ్ ఇతి ఆహ = విశ్వావసు నామకుఁడైన సోమాపహర్తయగు గంధర్వుని మంత్రము పేర్కొనినది. క్రియమాణస్య = అనుష్ఠించఁబడుచున్న, అస్య = ఈ ప్రవర్గ్యము యొక్క, యదేవ = ఏ యంగమునైతే, అన్తర్యన్తి = ఋత్విజులు అంతర్హితము చేయుచున్నారో, అస్య = ఈ ప్రవర్గ్యముయొక్క, తదేవ = ఆ యంగమునే, ఏతేన = ఈ వృత్తాంత స్మరణముచేత, ఆప్యాయయతి = సమృద్ధముగాఁ జేసినవాఁడగుచున్నాఁడు.

తాత్పర్యము: అనుష్ఠించఁబడుచున్న ప్రవర్గ్యముయొక్క యే అంగమును ఋత్విజులు అంతర్హితము చేయుచున్నారో, ఆ అంగమును ఈ వృత్తాంతమును స్మరించుటచే యజమానుఁడు సమృద్ధముగాఁ జేసినవాఁ డగుచున్నాఁడు.

విశ్వావసు వృత్తాంత స్మరణము వికలాంగ సమాధానపరమని యీ బ్రాహ్మణము వ్యాఖ్యానించినది. గంధర్వునిచే ఆపాదితమైన వైకల్యము అబ్దేవతల చేతను, ఇంద్రునిచేతను సమాహిత మగుటవలన తదనుస్మరణమునకు, సమాధానార్థత్వము యుక్తము.

19. మంత్రము. విశ్వావ॑సు ర॒భి తన్నో॑ గృణాతు । దివ్యో॑ గ॑న్ధర్వో రజ॑సో

వి॒మాన॑ః । యద్వా॑ ఘా స॒త్యము॒త యన్న వి॒ద్మ (౨) । ధియో॑

హిన్వా॒నో ధియ॒ ఇన్నో॑ అవ్యాత్, ఇతి ॥

అర్థము: (అస్మిన్ కర్మణి = ఈ కర్మయందు), యద్వా ఘా = ఏదియేని ఒక అంగము, సత్యమ్ = యథాశాస్త్రము అనుష్ఠించఁబడినదియో, ఉత = మఱియు, యత్ = ఏ యంగమును, న విద్మ = మేము విస్మరించితిమో, తత్ = ఆ సర్వమును, విశ్వావసుః = విశ్వావసు నామకుఁడైన, దివ్యః గన్ధర్వః = ద్యులోకవర్తి యగు గంధర్వ జాతీయుఁడు, నః = మాకొఱకు, అభిగృణాతు = చెప్పుఁగాక. రజసః విమానః = రంజకమైన గీతమును నిర్మించినవాఁడును, ధియః హిన్వానః = బుద్ధిని సంతోషపఱచువాఁడు నగు, సః = ఆ గంధర్వుఁడు, నః = మాయొక్క, ధియః ఇత్ = బుద్ధుల నన్నింటిని గూడ, అవ్యాత్ = రక్షించుఁగాక.

తాత్పర్యము: ఈ ప్రవర్గ్య కర్మయందు మేము యథాశాస్త్రము అనుష్ఠించిన అంగమును, మఱియు, మేము విస్మరించిన అంగమును సర్వమును విశ్వావసు నామకుఁడును, ద్యులోకవర్తియునగు (సర్వజ్ఞుఁడు) గంధర్వుఁడు మాకు చెప్పుఁగాక. ఆ గంధర్వుఁడు సంగీత నిర్మాత. బుద్ధిని సంతోషపఱచువాఁడు. అట్టి ఆ గంధర్వుఁడు మా బుద్ధులను రక్షించుఁగాక. ఇది సప్తమ మంత్రము.

బ్రాహ్మణము. విశ్వావ॑సు ర॒భి తన్నో॑ గృణా॒త్విత్యా॑హ । పూర్వ మే॒వోది॒తమ్ ।

ఉత్త॒రేణాభిగృణాతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౯, వి.౩౦)

అర్థము: విశ్వావసు రభి తన్నో గృణాతు ఇతి ఆహ = విశ్వావసువు ఆ ప్రవర్గ్య కర్మాంగమును మాకు చెప్పుఁగాక అని మంత్రము చెప్పినది. పూర్వమ్ ఉదితమ్ ఏవ = పూర్వము చెప్పఁబడినదానినే, ఉత్తరేణ = ఉత్తర మంత్రముచేత, అభిగృణాతి = చెప్పినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: "విశ్వావసుగ్ం సోమగన్ధర్వమ్" అను మంత్రము కర్మాంగ వైకల్య సమాధాన హేతువైన విధముగనే, "విశ్వావసు రభి తన్నో గృణాతు" అను మంత్రము కూడ కర్మాంగ వైకల్య సమాధాన హేతువని యిచట తెలియఁ జేయఁబడినది.

బ్రాహ్మణము. ధియో॑ హిన్వా॒నో ధియ॒ ఇన్నో॑ అవ్యా॒దిత్యా॑హ । ఋతూనే॒వాస్మై॑

కల్పయతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౯, వి.౩౧)

అర్థము: ధియో హిన్వానో ధియ ఇన్నో అవ్యాత్ ఇతి ఆహ = బుద్ధిని సంతోషపఱచునట్టి గంధర్వుఁడు మా బుద్ధుల నన్నింటిని రక్షించుఁగాక అని మంత్రము యొక్క చతుర్థ పాదము చెప్పినది. అస్మై = ఈ యజమానుని కొఱకు, ఋతూనేవ = ఋతువులనే, కల్పయతి = గంధర్వుఁడు సమృద్ధములనుగాఁ జేయుచున్న వాఁడగుచున్నాఁడు.

తాత్పర్యము: ఋతువులు తమ తమ కార్యముల నిర్వహణమునందు ఆసక్తములైనప్పుడు ప్రాణుల బుద్ధులు స్వస్థము లగును. కనుక ధీ రక్షణము ఋతువులందు ప్రవాహ రూపమున ప్రవర్తించుచున్నది. ఇచట ధీ రక్షణముచేత ఋతు సమృద్ధి వివక్షింపఁబడినదని తెలియఁజేయఁబడినది.

20. మంత్రము. సప్రిం మవిన్దచ్చరణే నదీనామ్ । అపావృణోదుర్వో అశ్మ

వ్రజానామ్ । ప్రైకసాం గన్ధర్వో అమృతానివోచత్ । ఇన్ద్రో దక్షం

పరిజానాదహీనమ్, ఇతి ॥

అర్థము: గన్ధర్వః = పూర్వోక్తుఁడైన గంధర్వుఁడు, నదీనామ్ = నదులయొక్క, చరణే = ప్రవాహ రూపమున ప్రవర్తించునట్టి చరణమునందు, సప్రిమ్ = శుద్ధిని, అవిన్దత్ = పొందెను (చూచెను). అశ్మవ్రజానామ్ = పాషాణములందు ప్రవహించునట్టి నదులయొక్క, దురః = ద్వారములను, అపావృణోత్ = తొలఁగించెను. తతః = అందువలన, ఆసామ్ = ఈ నదులయొక్క, అమృతాని = శుద్ధి కారణములైన జలములను, సః = ఆ గంధర్వుఁడు, ప్రవోచత్ = ప్రాణుల యెదుట చెప్పెను. తతః = అందువలన, ఇన్ద్రః = ఇంద్రుఁడు, దక్షమ్ = కుశలుఁడైన గంధర్వుని, అహీనమ్ = వైకల్య రహితునిగా, పరిజానాత్ = అంతటను తెలిసికొనెను.

తాత్పర్యము: పూర్వోక్తుఁడైన గంధర్వుఁడు గంగా యమునాది నదుల ప్రవాహ రూపమైన చరణమునందు శుద్ధిని చూచెను. నదీ ప్రవాహముచే పంకాదుల ప్రక్షాళనము వలన శుద్ధిని చూచెనని యర్థము. పాషాణములందు ప్రవహించు నదుల ద్వారములను తొలఁగించెను. నదుల యందు ప్రవేశించుటకై ద్వార స్థానీయములైన తీర్థ భూత మార్గములు ఱాలచే అవరుద్ధములై యుండఁగా ఆ పాషాణములను తొలఁగించి నదులను సేవించుటకై యోగ్యములనుగాఁ జేసెను. అందువలన ఈ నదులయొక్క శుద్ధికారణములైన జలములను ఆ గంధర్వుఁడు ప్రాణుల యెదుట చెప్పెను. అనంతరము ఇంద్రుఁడు కుశలుఁడైన గంధర్వుని ఎచ్చటను వైకల్యము లేని వానినిగా అంతటను తెలిసికొనెను. ఇది అష్టమ మంత్రము.

బ్రాహ్మణము. ప్రైకసాం గన్ధర్వో అమృతాని వోచదిత్యాహ । ప్రాణా వా

అమృతాః । ప్రాణానేవాస్మై కల్పయతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౯, వి.౩.౨)

అర్థము: ప్రైకసాం గన్ధర్వో అమృతాని వోచత్ ఇతి ఆహ = గంధర్వుఁడు నదులయొక్క శుద్ధి హేతువులైన జలములను ప్రాణుల యెదుట చెప్పెనని మంత్రము చెప్పినది. ప్రాణాః = ప్రాణములు, అమృతాః వై = మరణ రహితములే. అస్మై = ఈ యజమానుని కొఱకు, ప్రాణానేవ = ప్రాణములనే, కల్పయతి = సమృద్ధములనుగాఁ జేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: గంధర్వుఁడు శుద్ధి హేతువులైన నదుల జలములను ప్రాణుల యెదుట చెప్పెను. ప్రాణములు మరణ రహితములే కనుక, గంధర్వుఁడు ఈ యజమానునికై ప్రాణములనే సమృద్ధములనుగాఁ జేసినవాఁడగును. జలవాచియైన అమృత శబ్దముచే మరణ రహితములైన ప్రాణములకు కూడ అర్థము వివక్షితమైనదని యిచట తెలియఁజేయఁబడినది. అమృత శబ్ద పాఠముచే యజమానుని ప్రాణములను సుస్థితములనుగాఁ జేసినవాఁడగుచున్నాఁడు.

21. మంత్రము. ఏతత్త్వం దేవ ఘర్మ దేవో దేవా నుపాగాఃఇతి ॥

అర్థము: హే ఘర్మ దేవ = ఓ ప్రవర్గ్య దేవా!, త్వమ్ = నీవు, దేవః = దేవతా రూపుఁడ వగుచు, ఏతత్ = ప్రత్యక్షముగానే, దేవాన్ = దేవతలను, ఉపాగాఃఃః

బ్రాహ్మణము. ఇదమహం మనుష్యో మనుష్యా నిత్యాహ । మనుష్యో
హి । ఏష సన్మనుష్యా నుపైతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౯, వి.౩౪)

అర్థము: ఇదమహం మనుష్యో మనుష్యాన్ ఇతి ఆహ = యజమానుఁడనైన నేను మనుష్యుఁడ నగుచు ప్రత్యక్షముగా మనుష్యులను పొందుచున్నానని మంత్రము చెప్పినది. ఏషః = ఈ యజమానుఁడు, మనుష్యః సన్ = మనుష్యుఁడగుచు, మనుష్యాన్ = మనుష్యులను, ఉపైతి హి = పొందుచున్నాఁడు కదా.

తాత్పర్యము: యజమానునకు మనుష్యత్వము, మనుష్య ప్రాప్తియు ప్రసిద్ధములని యిచట తెలియఁజేయఁబడినది.

బ్రాహ్మణము. ఈశ్వరో వై ప్రవర్గ్య ముద్వాసయన్ । ప్రజాం పశూ న్హ్వో
మపీథ మనూద్వాసః సోమపీథానుమేహి । సహ ప్రజయా సహ రాయ
స్పోషేణేత్యాహ । ప్రజామేవ పశూ న్హ్వోమపీథ మాత్మన్ధత్తే, ఇతి ॥ (ప్ర.౫, అ.౯, వి.౩౫)

అర్థము: ప్రవర్గ్యమ్ = ప్రవర్గ్యమును, ఉద్వాసయన్ = ఉద్వాసము చేయుచు అను = ఆ ప్రవర్గ్యము ననుసరించి, ప్రజామ్ = పుత్రాది ప్రజను, పశూన్ = గవాది పశువులను, సోమపీథమ్ = చేయఁబోవు సోమపానమును, ఉద్వాసః(సి) = ఉద్వాసనము చేయుటయందు, ఈశ్వరః వై = సమర్థుఁడే, భవతి = అగుచున్నాఁడు, సోమపీథాను మేహి । సహ ప్రజయా సహ రాయస్పోషేణ ఇతి ఆహ = సోమపీథేత్యాది మంత్రపాఠముచేత, (యజమానః = యజమానుఁడు), ప్రజామ్ = పుత్రాది ప్రజను, పశూన్ = గవాది పశువులను, సోమపీథమ్ = సోమపానమును, ఆత్మన్ = తన ఆత్మయందు, ధత్తే = సంపాదించుచున్నాఁడు.

తాత్పర్యము: ప్రవర్గ్యము నుద్వాసము చేయుచున్న యజమానుఁడు అప్పుడు ఆ ప్రవర్గ్యము ననుసరించి పుత్రాది ప్రజను, గవాది పశువులను, సోమపానమును ఉద్వాసనము చేయుటకు సమర్థుఁడగును. ప్రవర్గ్యోద్వాసనము ననుసరించి ప్రజా పశ్వాదికము సర్వము నశించునని యర్థము. కావున సోమపీథేత్యాది మంత్ర పాఠముచేత యజమానుఁడు ప్రజాదికమును తన యాత్మయందు సంపాదించును. ఇచట సోమపాన ప్రార్థనయందు కారణము చూపఁబడినది.

23. మంత్రము. సుమిత్రా న ఆప ఓషధయః సన్తు । దుర్మిత్రాస్తస్మై
భూయాసుః । యోఽస్మాన్ద్వేష్టి । యం చ వయం ద్విష్మః, ఇతి ।

అర్థము: ఆపః = ఉదకములు, ఓషధయః = ఉదక కార్యములైన ఓషధులును, నః = మాకు, సుమిత్రాః = మంచి మిత్రములు (సుస్నిగ్ధములు), భూయాసుః = అగుఁగాక. యః = ఏ పురుషుఁడు, అస్మాన్ = మమ్ము, ద్వేష్టి = ద్వేషించుచున్నాఁడో, చ = మఱియు, యమ్ = ఎవనిని, వయమ్ = మేము, ద్విష్మః = ద్వేషించుచున్నామో, తస్మై = ఆ ఉభయవిధ శత్రువు కొఱకు, దుర్మిత్రాః = దుష్ట మిత్రులు, భూయాసుః = అగుఁగాక.

తాత్పర్యము: ఉదకములు, ఉదక కార్యములైన ఓషధులును మాకు సుమిత్రములగుఁగాక. మమ్ము ద్వేషించు శత్రువునకు, మేము ద్వేషించు శత్రువునకును ఆ ఉదకములు, ఓషధులును దుష్ట మిత్రములగుఁగాక. ఈ మంత్రము పఠించుచు మార్జాలీయదేశమునందలి ఉచ్ఛిష్ట ఖరమునందు మార్జనము చేయవలెను.

బ్రాహ్మణము. సుమిత్రా న ఆప ఓషధయః సన్త్విత్యాహ । ఆశిష మేవైతా మాశాస్తే,
ఇతి ॥ (ప్ర.౫, అ.౯, వి.౩౬)

అర్థము: సుమిత్రా న ఆప ఓషధయః సన్తు ఇతి ఆహ = ఉదకములు, ఓషధులును మాకు సుమిత్రము లగుఁగాకయని మంత్రము చెప్పినది. ఏతామ్ = దీనిని, ఆశిషమేవ = ఆశీస్సునుగానే, ఆశాస్తే = యజమానుఁడు కోరుచున్నాఁడు.

తాత్పర్యము: మంత్రము యొక్క ప్రథమ పాదార్థమును యజమానుఁడు ఆశీస్సునుగానే కోరుచున్నాఁడని యిచట తెలియఁజేయఁబడినది.

బ్రాహ్మణము. దుర్మిత్రా స్తస్మై భూయాస్ము ర్యోఽస్మా న్ద్వేష్టి యం చ వయం ద్విష్మ
ఇత్యాహ । అభిచార ఏవాస్యైషః, ఇతి ॥ (ప్ర.౫, అ.౯, వి.౩౭)

అర్థము: దుర్మిత్రాస్తస్మై..... ద్విష్మః ఇతి ఆహ = మమ్ము ద్వేషించువానికి, మేము ద్వేషించువానికిని ఆ ఉదకములు, ఓషధులుమ దుష్ట మిత్రము లగుఁగాక యని మంత్రముయొక్క ఉత్తర భాగము చెప్పినది. అస్య = ఈ ఉభయవిధ శత్రువునకు, ఏషః = ఈ మంత్రార్థము, అభిచారః ఏవ = హింసయే, (భవతి = అగుచున్నది).

తాత్పర్యము: మంత్రముయొక్క ఉత్తర భాగార్థము ఉభయవిధ శత్రువునకు హింసయే అగుచున్నదని యిచట తెలియఁజేయఁబడినది.

24. మంత్రము. ఉద్వయం తమసస్పరి । ఉదు త్యం చిత్రమ్ ।

వివరణము: "ఉద్వయం తమసస్పరి" అను మంత్రము "సమాస్త్వా గ్నే" అను అనువాకమునందు వ్యాఖ్యానించఁబడినది. "ఉదు త్యం జాతవేదసమ్", "చిత్రం దేవానామ్" అను మంత్రద్వయము "ఉదుత్యమ్" అను అనువాకమునందు వ్యాఖ్యానించఁబడినది. ఇందు 'ఉద్వయం తమసస్పరి' అను మంత్రముచే ఆదిత్యుని ప్రార్థించవలెను. 'ఉదు త్యం చిత్రమ్' అను మంత్ర ద్వయముచే గార్హపత్యాగ్నియందు హోమము చేయవలెను. ప్రార్థన చేయవలెనని పక్షాంతరము కలదు.

బ్రాహ్మణము. ప్ర వా ఏషోఽస్మా ల్లోకాచ్చ్యవతే । యః ప్రవర్గ్య ముద్వాసయతి ।
ఉదు త్యం చిత్రమితి సౌర్యా మృగ్యాం పునరేత్య గార్హపత్యే జుహోతి ।

అయం వై లోకో గార్హపత్యః । అస్మిన్నేవ లోకే ప్రతితిష్ఠతి । అసౌ ఖలు వా
ఆదిత్యః సువర్గో లోకః । యత్సౌరీ భవతః । తేనైవ సువర్గా ల్లోకాన్నైతి,

ఇతి ॥ (ప్ర.౫, అ.౯, వి.౩౮)

అర్థము: యః = ఏ యజమానుఁడు, ప్రవర్గ్యమ్ = ప్రవర్గ్యమును, ఉద్వాసయతి = ఉద్వాసనము చేయుచున్నాఁడో, ఏషః = ఇతఁడు, అస్మాత్ లోకాత్ = ఈ భూలోకమునుండి, ప్రచ్యవతే = భ్రష్టుఁ డగుచున్నాఁడు. (తతః = అందువలన), ఉదుత్యం చిత్రమితి సౌరభ్యామ్ ఋగ్భ్యామ్ = 'ఉదుత్యం జాతవేదసమ్', 'చిత్రం దేవానామ్' అను సూర్య దేవతాకములైన రెండు ఋక్కులచేత, పునః ఏత్య = మఱల వచ్చి, గార్హపత్యే = గార్హపత్యాగ్నియందు, జుహోతి = హోమము చేయవలెను. గార్హపత్యః = గార్హపత్యము, అయం లోకః వై = ఈ భూలోక రూపమే. అస్మిన్నేవ లోకే = ఈ భూలోకమునందే, ప్రతితిష్ఠతి = ప్రతిష్ఠితుఁ డగుచున్నాఁడు. అసౌ ఆదిత్యః =ఈ ఆదిత్యుఁడు, సువర్గః లోకః ఖలు వై = స్వర్గలోక స్వరూపుఁడే కదా! సౌరీ భవతః యత్ = హోమమున సూర్య దేవతాకములైన ఋక్కులు ఉన్నచో, తేనైవ = ఆ సౌర మంత్రముచేతనే, సువర్గాత్ లోకాత్ = స్వర్గ లోకమునుండి, న ఏతి = భ్రష్టుఁడ గుట లేదు.

తాత్పర్యము: ప్రవర్గ్యము నుద్వాసనము చేయుటచే యజమానుఁడు స్వయముగనే ఈ భూలోకమునుండి భ్రష్టుఁ డగును. అందువలన యజమానుఁడు గార్హపత్యమునందు హోమము చేయవలెను. గార్హపత్యము భూలోక స్వరూపమే కావున అందు హోమము చేయుటవలన భూలోకమునందు ప్రతిష్ఠితుఁ డగును. ఆదిత్యుఁడు స్వర్గ లోక స్వరూపుఁడే కనుక హోమము సౌర ఋక్కులచే చేయుటవలన యజమానుఁడు స్వర్గ లోకమునుండి కూడ భ్రష్టుఁడు కాఁడు. ఇచట మంత్ర ద్వయ సాధ్యమైన హోమము విధించఁబడినది.

25. మంత్రము. ఇమమ్మా షు త్వమస్మభ్యం సనిమ్ । గాయత్రం నవీయాగ్ంసమ్ ।

అగ్నే దేవేషు ప్రవోచః (౮), ఇతి ।

యాఽకగ్నేధ్రే తాం త ఏతేనావయజే స్వాహా ధర్మణా శంయుధాయాః

ప్యాసిష్మహి పోషేణ నిషత్తో విద్మ సన్త్వష్టా చ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థః ప్రపాఠకే ఏకాదశోఽనువాకః ॥ ౧౧ ॥

అర్థము: హే అగ్నే! = ఓ అగ్నీ!, దేవేషు = దేవతలలో, అస్మభ్యమ్ = మాకొఱకు, సనిమ్ = ఫలదానమును, త్వమ్ ఇమమ్ ఊ = (ఆ) శాస్త్ర ప్రసిద్ధమైనదియు, ఇప్పుడు మాచే అనుష్ఠించఁబడినదియు, గాయత్రమ్ = గాయత్ర్యాది ఛందో యుక్తమును, నవీయాంసమ్ = మిక్కిలి నూతన మైనదియునగు ప్రవర్గ్యమును, సు = సుష్ఠుగా, ప్రవోచః = చెప్పుము.

తాత్పర్యము: ఓ అగ్నీ! ఇప్పుడు మేము అనుష్ఠించుచున్న ప్రవర్గ్యమును, మా కొఱకు ఫలదానమును గూడ దేవతలలో (దేవతలకు) సుష్ఠుగాఁ జెప్పుము. ఈ ప్రవర్గ్యము శాస్త్ర ప్రసిద్ధము. గాయత్ర్యాది ఛందో యుక్తము. కనుకనే "ఛన్దోభిర్వా ఏష క్రియతే" అని శ్రుతి చెప్పినది. మిక్కిలి నవీనమైనది. సర్వాంగ సంపూర్ణమని యర్థము. ఈ మంత్రమును పఠించుచు ఆహవనీయమునందు హోమము చేయవలెను. ప్రార్థన చేయవలెనని కొందఱి పక్షము.

చతుర్థ ప్రపాఠకమువందు ఏకాదశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థః ప్రపాఠకే ఏకాదశోఽనువాకః ।

బ్రాహ్మణము. ప్రజాపతిం వై దేవాః శుక్రం పయోఽదుహ్రన్ । తదేభ్యో న వ్యభవత్ తదగ్ని ర్వ్యకరోత్ । తాని శుక్రియాణి సామాన్యభవన్ । తేషాం యో రసోఽత్య క్షరత్ । తానీ శుక్ర యజూగ్ంష్యభవన్ । శుక్రియాణాం వా ఏతాని శుక్రి యాణి । సామ్నపయసం వా ఏతయో రన్యత్ । దేవానా మన్నత్పయః । యద్గోః పయః । తత్సామ్నః పయః । యదజాయై పయః । తద్దేవానాం పయః । తస్మా ద్యత్రైతై ర్యజుర్భి శ్చరన్తి । తత్పయసా చరన్తి । ప్రజాపతిమేవ తద్దేవా నపయ స్కాన్నాద్యేన సమర్ధయన్తి, ఇతి ॥ (ప్ర.౫, అ.౧౦, వి.౧)

అర్థము: పురా = పూర్వము, దేవాః = దేవతలు, ప్రజాపతిమ్ = ప్రజాపతి యను కామధేనువునుండి, శుక్రం పయః = ప్రవర్గ్య సంబంధియైన క్షీరమును, అదుహ్రన్ = పితికిరి. తత్ = ఆ క్షీరము, న వ్యభవత్ = వివిధము కాలేదు. తత్ = ఆ క్షీరమును, అగ్నిః = అగ్ని, వ్యకరోత్ = వివిధముగఁ జేసెను. తాని = ఆ వివిధ పయస్సులు, శుక్రియాణి సామాని = ప్రవర్గ్య సంబంధులైన సామములు, అభవన్ = అయినవి. తేషామ్ = ఆ పయో రూపములైన సామముల యొక్క, యః రసః = ఏ రసము, అస్రవత్ = స్రవించెనో, తాని = ఆ సామములనుండి స్రవించిన సారములు, శుక్ర యజాంషి = ప్రవర్గ్య సంబంధులైన మంత్రములు, అభవన్ = అయినవి. ఏతాని శుక్రియాణి = ప్రవర్గ్య యోగ్యములైన ఈ యజుస్సులు (మంత్రములు), శుక్రియాణాం వై = ప్రవర్గ్య సంబంధులైన సామములకు సంబంధించినవియే.

ఏతయోః = ఈ వక్ష్యమాణ పయస్సులలో, అన్యత్ = ఒకటి, సామ పయసం వై = సామములకు ప్రియమైన క్షీరమే. అన్యత్ పయః = ఇంకొక పయస్సు, దేవానామ్ = దేవతలకు, ప్రియమ్ = ప్రియమైనది. గోః పయః యత్ = గో క్షీర మేది కలదో, తత్ = అది, సామ్నః పయః = సామ దేవతకు ప్రియమైన క్షీరము. అజాయై పయః యత్ = మేకయొక్క పయస్సు ఏది కలదో, తత్ = అది, దేవానాం పయః = దేవతలకు ప్రియమైన పయస్సు. తస్మాత్ = ఆ కారణమువలన, యత్ర = ఏ కర్మయందు, ఏతైః యజుర్భిః = ఈ ప్రవర్గ్య మంత్రములచే, చరన్తి = అనుష్ఠానము చేయుచున్నారో, తత్ = ఆ కర్మయందు, పయసా = ద్విధ పయస్సుచేత, చరన్తి = అనుష్ఠించుచున్నవా రగుచున్నారు. తత్ = ఆ కర్మచేత, ప్రజాపతిమ్ = ప్రజాపతిని, దేవాన్ = దేవతలను, పయసా = పయో రూపమైన, అన్నాద్యేన = అన్నముచేత, సమర్ధయన్తి = సమృద్ధులనుగాఁ జేయుచున్నవా రగుచున్నారు. శుక్రియ మన్త్రైః క్షీరద్వయం జుహుయాత్ = ప్రవర్గ్య మంత్రములచే క్షీరద్వయమును హోమము చేయవలెను. ఇది మంత్ర ద్రవ్య విశిష్ట కర్మవిధి.

తాత్పర్యము: పూర్వము దేవతలు ప్రజాపతిని కామధేనువుగాఁ జేసి ప్రవర్గ్య రూపమైన క్షీరమును పితికిరి. ఆ క్షీరము

ఒకటిగానే ఉండి బహుదేవతల నిమిత్తము వివిధము కాలేదు. అందువలన అది సర్వ దేవతల భోగమునకై సమర్థము (పర్యాప్తము) కాలేదు. అప్పుడు అగ్ని ఆ ఒక్కటిగా ఉన్న క్షీరమును వివిధముగాఁ జేసెను. ఆ వివిధ పయస్సులు ప్రవర్గ్య సంబంధులైన సామములుగా అయినవి. పయో రూపములైన సామముల యొక్క రసము సామములనుండి స్రవించినది. ఆ సామముల నుండి స్రవించిన సారములు ప్రవర్గ్య సంబంధులైన మంత్రములైనవి. ఈ యజుస్సులు (మంత్రములు) ప్రవర్గ్యమునకు సంబంధించిన సామములకు చెందినవి. ఈ విధముగ ప్రవర్గ్యాంగ మంత్రోత్పత్తి చెప్పఁబడినది.

ఇఁక ద్రవ్యము చెప్పఁబడుచున్నది- వక్ష్యమాణములైన రెండు పయస్సులలో (క్షీరములలో) ఒకటి సామపయస్సు. అనఁగా సామములకు ప్రియమైనది. ఇంకొక పయస్సు దేవతలకు ప్రియమైనది. అందు గో క్షీరము సామదేవతకు ప్రియమైనది. రెండవదియైన అజాక్షీరము దేవతలకు ప్రియమైనది. మంత్రోత్పత్తియు, క్షీర ద్వయముమ ఇటువంటిది కనుక ఏ కర్మయందు ఈ ప్రవర్గ్య మంత్రములచే అనుష్ఠానము చేయుచున్నారో, ఆ కర్మయందు ద్విధమైన పయస్సుచేతను అనుష్ఠానము చేయవలెను. ఫలితముగ 'శుక్రియ మన్త్రైః క్షీరద్వయం జుహుయాత్' = ప్రవర్గ్య మంత్రములచే క్షీర ద్వయమును హోమము చేయవలెను. అను మంత్ర ద్రవ్యవిశిష్ట కర్మవిధి ఇది యని గ్రహించఁదగినది. ఆ కర్మచే ప్రజాపతిని, దేవతలను గూడ అన్న సమృద్ధులనుగాఁ జేసినవా రగుచున్నారు. శాఖాంతరమందుఁ గల ప్రవర్గ్య సామములకు ఆధారములైన మంత్రములు ఇచట విధించఁబడినవి.

బ్రాహ్మణము. ఏష హ వై స్సాక్షా త్ప్రవర్గ్యం భక్షయతి । యస్యైవం విదుషః ప్రవర్గ్యః ప్రవృజ్యతే, ఇతి ॥ (ప్ర.౫, అ.౧౦, వి.౨)

అర్థము: ఏవం విదుషః = ఈ విధముగ ప్రవర్గ్య మాహాత్మ్యమును తెలిసికొనిన, యస్య = ఎవనికి, ప్రవర్గ్యః = ప్రవర్గ్య కర్మము, ప్రవృజ్యతే = అనుష్ఠించఁబడుచున్నదో, ఏషః హ వై = ఇతఁడే, సాక్షాత్ ప్రవర్గ్యమ్ = ముఖ్యమైన ప్రవర్గ్య ఫలమును, భక్షయతి = అనుభవించుచున్నాఁడు.

తాత్పర్యము: ఈ విధముగ ప్రవర్గ్య మాహాత్మ్యమును తెలిసికొని ప్రవర్గ్య కర్మ ననుష్ఠించిన పురుషుఁడే ముఖ్యమైన ప్రవర్గ్య ఫలము ననుభవించును. ఇచట ప్రవర్గ్య కర్మ వేదనము ప్రశంసించఁబడినది.

బ్రాహ్మణము. ఉత్తరవేద్యా ముద్వాసయే త్తేజస్కామస్య । తేజో వా ఉత్తరవేదిః । తేజః ప్రవర్గ్యః । తేజసైవ తేజః సమర్ధయతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౧౦, వి.౩)

అర్థము: తేజస్కామస్య = తేజస్సును కోరుచున్న యజమానుని ప్రవర్గ్యమును, ఉత్తర వేద్యామ్ = ఉత్తర వేదియందు, ఉద్వాసయేత్ = ఉద్వాసనము చేయవలెను. ఉత్తర వేదిః = ఉత్తర వేది, తేజః వై = తేజో రూపమే. ప్రవర్గ్యః = ప్రవర్గ్యము, తేజః = తేజో రూపము. తేజసైవ = తేజో రూపమైన ఉత్తర వేదిచేతనే, తేజః = తేజో రూప

ప్రవర్గ్యమును, సమర్ధయతి = సమృద్ధమునుగాఁ జేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: తేజస్కాముఁడైన యజమానుని ప్రవర్గ్యమును ఉత్తరవేదియందు ఉద్వాసనము చేయవలెను. ఉత్తర వేది అగ్నికి ఆధారమగుటచే తేజో రూప మగుచున్నది. ప్రవర్గ్య హవిస్సు కూడ తత్స్వరూప మగుటచే తేజోరూప మగుచున్నది. కనుక తేజస్సుచేతనే తేజస్సును సమృద్ధముగాఁ జేసినవాఁ డగును. ఇచట ప్రవర్గ్యమునకు కామ్యమైన ఉద్వాసన దేశము విధించఁబడినది.

బ్రాహ్మణము. **ఉత్తరవేద్యా ముద్వాసయే దన్నకామస్య। శిరో వా ఏతద్యజ్ఞస్య।**

యత్ప్రవర్గ్యః। ముఖ ముత్తరవేదిః। శీర్ష్ణైవ ముఖగ్ం సందధాత్యన్నాద్యా

య। అన్నాద ఏవ భవతి, ఇతి॥ (ప్ర.౫, అ.౧౦, వి.౪)

అర్థము: అన్నకామస్య = అన్నకాముని యొక్క, (ప్రవర్గ్యమ్ = ప్రవర్గ్యమును), ఉత్తరవేద్యామ్ = ఉత్తర వేదియందు, ఉద్వాసయేత్ = ఉద్వాసనము చేయవలెను. ప్రవర్గ్యః యత్ = ప్రవర్గ్యమేదియో, ఏతత్ = ఈ ప్రవర్గ్యము, యజ్ఞస్య = యజ్ఞమునకు, శిరః వై = శిరస్సే, ఉత్తరవేదిః = ఉత్తర వేది, ముఖమ్ = యజ్ఞమువకు ముఖము, అన్నాద్యాయ = అన్న భక్షణమునకై, శీర్ష్ణైవ = శిరస్సుతోనే, ముఖమ్ = ముఖమును, సందధాతి = సంధానము చేసినవాఁ డగుచున్నాఁడు. (సః = ఆ యజమానుఁడు) అన్నాదః = అన్న భక్షకుఁడు, భవత్యేవ = తప్పక అగుచున్నాఁడు.

తాత్పర్యము: అన్నమును కోరునట్టి యజమానుని ప్రవర్గ్యమును ఉత్తర వేదియందు ఉద్వాసనము చేయవలెను. ప్రవర్గ్యము యజ్ఞమునకు శిరో రూపము. ఉత్తర వేది ముఖ రూపము. ఉత్తరవేదియందు ప్రవర్గ్యము నుద్వాసవము చేయుచో అన్నమును తినుటకై శిరస్సుతో ముఖమును సంధానము చేసినవాఁ డగును. ఆ యజమానుఁడు అన్నభక్షకుఁడు (అన్న సమృద్ధుఁడు) అగును. ఆ ఉత్తరవేదియే ఇచట ఫలాంతరమునకై విధించఁబడినది.

బ్రాహ్మణము. **యత్ర ఖలు వా ఏత ముద్వాసితం వయాగ్ంసి పర్యాసతే। పరి వై**

తాగ్ం సమాం ప్రజా వయాగ్ంస్యాసతే। తస్మా దుత్తరవేద్యా మేవోద్వా

సయేత్। ప్రజానాం గోపీథాయ, ఇతి॥ (ప్ర.౫, అ.౧౦, వి.౫)

అర్థము: యత్ర ఖలు వై = ఏ సంవత్సరమునందైతే, ఉద్వాసితమ్ = ఒకానొక ప్రదేశమునందు ఉద్వాసనము చేయఁబడిన, ఏతమ్ = ఈ ప్రవర్గ్యమును, పర్యాసతే = అంతటను చుట్టి ఉంటున్నవో, తాం సమామ్ = ఆ సంవత్సర మంతయు, ప్రజాః = పుత్రులను, వయాంసి = పక్షులు, పర్యాసతే వై = తప్పక పరివేష్టించి యుండును. తస్మాత్ = ఆ కారణము వలన, ప్రజానామ్ = ప్రజలయొక్క, గోపీథాయ = రక్షణమునకై, ఉత్తరవేద్యామేవ = ఉత్తరవేదియందే, ఉద్వాసయేత్ = ప్రవర్గ్యము నుద్వాసనము చేయవలెను.

తాత్పర్యము: ఏ సంవత్సరమునందు ఉత్తర వేదియందుఁగాక ఇతర ప్రదేశమునందు ఉద్వాసనము చేయఁబడిన

ప్రవర్గ్యమును పరివేష్టించి పక్షులు ఉండునో, ఆ సంవత్సర మంతయు పుత్రాది ప్రజా శవముల దేహములందు పక్షులు పరివేష్టించి యుండును. అనఁగా పుత్రాది ప్రజలు మరణింతురని యర్థము. కనుక యజమానుఁడు తేజస్కాముఁడు కాకున్నను, అన్నకాముఁడు కాకున్నను పుత్రాది ప్రజా రక్షణము నిమిత్తము ఉత్తర వేదియందే ప్రవర్గ్యము నుద్వాసనము చేయవలెను. ఉత్తరవేదియందు ఉద్వాసన మిచట ప్రశంసించఁబడినది.

బ్రాహ్మణము. **పురో వా పశ్చాద్వా సయేత్। పురస్తాద్వా ఏతజ్జ్యోతి**

రుదేతి। తత్పశ్చా న్నిమ్రోచతి। స్వామేవైనం యోని మనూద్వాసయ

తి, ఇతి॥ (ప్ర.౫, అ.౧౦, వి.౬)

అర్థము: పురః వా = ఉత్తర వేదికి పూర్వ (తూర్పు) భాగమునఁగాని, పశ్చాత్ వా = పశ్చిమ భాగమునఁగాని, ఉద్వాసయేత్ = ప్రవర్గ్యము నుద్వాసనము చేయవలెను. ఏతత్ జ్యోతిః = ఈ ప్రవర్గ్య స్వరూపమైన ఆదిత్య జ్యోతి, పురస్తాత్ వై = ప్రాగ్దిశయందే, ఉదేతి = ఉదయించుచున్నది. తత్ = ఆ ప్రవర్గ్య స్వరూపమైన ఆదిత్య జ్యోతి, పశ్చాత్ = పశ్చిమ దిక్కునందు, నిమ్రోచతి = అస్తమించుచున్నది. (అతః = ఇందువలన) ఏనమ్ = ఈ ప్రవర్గ్యమును, స్వాం యోనిమేవ అను = స్వీయ స్థానము ననుసరించియే, ఉద్వాసయతి = ఉద్వాసనము చేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: ఉత్తర వేదికి పూర్వభాగమునందుఁ గాని, పశ్చిమ భాగమునందుఁ గాని ప్రవర్గ్యము నుద్వాసనము చేయవలెను. ప్రవర్గ్య స్వరూపమైన ఆదిత్య జ్యోతి తూర్పు దిక్కునే ఉదయించుచున్నది. పశ్చిమ దిక్కునందు అస్తమించుచున్నది కనుక, ఈ విధముగ ఉద్వాసనము చేయుట వలన ఆప్రాక్పశ్చిమ భాగములు ప్రవర్గ్య స్వరూపమైన ఆదిత్య జ్యోతి స్థానము లగుటవలనను తదీయ స్థానము ననుసరించియే ఉద్వాసనము చేసినవాఁడగును. ఉత్తరవేదియందుఁ గూడ వికల్పితమైన దేశవిశేషము ఇచట విధించఁబడినది.

బ్రాహ్మణము. **అపాం మధ్య ఉద్వాసయేత్। అపాం వా ఏతన్మధ్యా జ్జ్యోతి రజా**

యత। జ్యోతిః ప్రవర్గ్యః। స్వ ఏవైనం యోనౌ ప్రతిష్ఠాపయతి, ఇతి॥ (ప్ర.౫, అ.౧౦, వి.౭)

అర్థము: అపాం మధ్యే = ఉదకముల మధ్యమున, ఉద్వాసయేత్ = ప్రవర్గ్యము నుద్వాసనము చేయవలెను. ఏతత్ = ఔర్వ విద్యుత్స్వరూప జ్యోతి, అపాం మధ్యాత్ వై = ఉదకముల నుండియే, అజాయత = పుట్టినది. ప్రవర్గ్యః = ప్రవర్గ్యము, జ్యోతిః = జ్యోతిస్స్వరూపము. స్వే యోనావేవ = స్వీయ స్థానమునందే, ఏనమ్ = ఈ ప్రవర్గ్యమును, ప్రతిష్ఠాపయతి = ప్రతిష్ఠింపఁజేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: ఉదకములందు ప్రవర్గ్యము నుద్వాసనము చేయవలెను. ఈ ఔర్వ విద్యుత్స్వరూపమైన జ్యోతి ఉదకముల మధ్యమునుండియే పుట్టినది కనుక, ఈ ప్రవర్గ్యమును తదీయ స్థానమునందే ప్రతిష్ఠింపఁ జేసిన వాఁడగును. ఇచట మఱియొక దేశ విశేషము విధించఁబడినది.

బ్రాహ్మణము. యం ద్విష్యాత్ । యత్ర స స్యాత్ । తస్యాం దిశ్యుద్వాసయేత్ ।
ఏష వా అగ్ని ర్వైశ్వానరః । యత్ప్రవర్గ్యః । అగ్నినైవైనం వైశ్వానరేణాభి
ప్రవర్తయతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౧౦, వి.౮)

అర్థము: (యజమానః = యజమానుఁడు), యమ్ = ఏ పురుషుని, ద్విష్యాత్ = ద్వేషించునో, సః = ఆ ద్వేష్యుడు, యత్ర = ఏ దిక్కునందు, స్యాత్ = ఉండునో, తస్యాం దిశి = ఆ దిక్కునందు, ఉద్వాసయేత్ = ప్రవర్గ్యము నుద్వాసనము చేయవలెను. ప్రవర్గ్యః యత్ = ప్రవర్గ్య మేదియో, ఏషః = ఈ ప్రవర్గ్యము, వైశ్వానరః అగ్నిః వై = వైశ్వానరాగ్ని స్వరూపమే. (అతః = ఈ కారణము వలన,) ఏనమభి = ఈ ద్వేష్య నభిలక్షించి, వైశ్వానరేణ అగ్నినైవ = వైశ్వానరాగ్నిచేతనే, ప్రవర్తయతి = ప్రవర్తింపఁ జేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: యజమానుఁడు ద్వేషించిన శత్రువు ఉన్న దిక్కునందు ప్రవర్గ్యము నుద్వాసనము చేయవలెను. ఈ ప్రవర్గ్యము వైశ్వానరాగ్ని రూపమే కనుక యజమానుఁడు తన శత్రువుని వైశ్వానరాగ్నిచేతనే దహింపఁజేసినవాఁ డగును. ఇచట ప్రవర్గ్యోద్వాసనమునకై దేశాంతరము విధించఁబడినది.

బ్రాహ్మణము. ఔదుమ్బర్యాగ్ం శాఖాయా ముద్వాసయేత్ । ఊర్వా ఉదు
మ్బరః । అన్నం ప్రాణః । ఘర్మః । శుగ్ఘర్మః । ఇదమహ మముష్యాఽఽముష్యాయణస్య శుచా
ప్రాణమపి దహామీత్యాహ । శుచైవాస్య ప్రాణమపి దహతి । తాజగార్తి
మార్ఛతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౧౦, వి.౯)

అర్థము: ఔదుమ్బర్యాం శాఖాయామ్ = మేడిచెట్టు యొక్క కొమ్మయందు, ఉద్వాసయేత్ = ప్రవర్గ్యము నుద్వాసనము చేయవలెను. ఉదుమ్బరః = మేడిచెట్టు, ఊర్క్ వా = రస (అన్న) రూపమే. ప్రాణః = ప్రాణము, అన్నమ్ = అన్న రూపము. ఘర్మః = ప్రవర్గ్యము, శుక్ = సంతాప రూపము. (తదనుసారేణ = తదనుపారముగ, ఉద్వాసన కాలే = ఉద్వాసన కాలమునందు), అహమ్ = నేను, అముష్యాయణస్య = దేవదత్త పుత్రుఁడైన, అముష్య = యజ్ఞ దత్తునియొక్క, ప్రాణమ్ = ప్రాణమును, ఇదమ్ = ప్రత్యక్షముగ, శుచా = సంతాపముచే, అపి దహామి = అంతటను దగ్ధము చేయుచున్నాను, ఇతి ఆహ = ఈ మంత్రమును పఠించవలెను. తాజక్ = అప్పుడే, (అసౌ = ఈ ద్వేష్యుఁడు), ఆర్తిమ్ = బాధను (మరణమును), ఆర్ఛతి = పొందుచున్నాఁడు.

తాత్పర్యము: ఉదుంబర వృక్షము యొక్క శాఖయందు ప్రవర్గ్యము నుద్వాసనము చేయవలెను. ఉదుంబరము అన్న రూప మగుటవలనను, అన్నము ప్రాణస్థితి హేతు వగుటవలనను, ప్రవర్గ్యము సంతాప రూప మగుటవలనను, యజమానుఁడు 'ఇదమహ మముష్యాకకముష్యాయణస్య శుచా ప్రాణ మపి దహామి' = 'నేను దేవ త్తుని కుమారుఁడైన యజ్ఞదత్తుని ప్రాణమును ప్రత్యక్షముగ అంతటను దగ్ధము చేయుచున్నాను' అను మంత్రమున

ఉద్వాసన కాలమందు యజమానుఁడు పఠించవలెను. వెంటనే శత్రువు మరణమును పొందును. ఇచట ఒకానొక విశేషము విధించఁబడినది.

బ్రాహ్మణము. యత్ర దర్భా ఉపదీక సంతతాః స్యుః । తదుద్వాసయే ద్వృష్టికా
మస్య । ఏతా వా అపా మూర్జ్వావర్త్యో నామ । యద్దర్భాః ।
అసౌ ఖలు వా ఆదిత్య ఇతో వృష్టి ముదీరయతి । అసావేవాస్మా ఆదిత్యో
వృష్టిం నియచ్ఛతి । తా అపో నియతా ధన్వనా యన్తి, ఇతి ॥ (ప్ర.౫, అ.౧౦, వి.౧౦)

అర్థము: యత్ర = ఎచట, దర్భాః = దర్భలు, ఉపదీక సంతతాః = స్తంబములతో అవిచ్ఛిన్నములై, స్యుః = ఉండునో, వృష్టికామస్య = వర్షమును కోరునట్టి యజమానుని నిమిత్తము, తత్ = అచట, ఉద్వాసయేత్ = ప్రవర్గ్యము నుద్వాసనము చేయవలెను. దర్భాః యత్ = దర్భ లేవియో, ఏతాః వై = ఈ దర్భలే, ఆపామ్ = ఉదకములకు, ఊర్జ్వావర్త్యః = అనుక్రమ గత ప్రవాహ యుక్తములైన నదులు అను నామములు, భవన్తి = అగుచున్నవి. అసౌ ఆదిత్యః వై = ఈ ప్రవర్గ్య రూపుఁడైన ఆదిత్యుఁడే, ఇతః = ద్యులోకమునుండి, వృష్టిమ్ = వర్షమును, ఉదీరయతి ఖలు = ప్రేరణ జేయుచున్నాఁడు కదా! అసౌ ఆదిత్యః ఏవ = ఈ ఆదిత్యుఁడే, వృష్టిమ్ = వర్షమును, నియచ్ఛతి = ఒసఁగుచున్నాఁడు. తాః ఆపః = ఆ ఉదకములు, ధన్వనా = మరుప్రదేశముతోఁ గూడ, నియతాః = నియతములై, యన్తి = ప్రవర్తించుచున్నవి.

తాత్పర్యము: దర్భలు స్తంబ సమేతములై యున్న ప్రదేశమునందు వృష్టికాముని నిమిత్తము ప్రవర్గ్యము నుద్వాసనము చేయవలెను. ఈ దర్భలే ఉదకముల యొక్క అనుక్రమ గత ప్రవాహ యుక్త నదులు కలవి యను నర్థము కల అనూజ్వావర్య నామము కలవి. "ఆపో వై దర్భాః" అను శ్రుత్యంతము ననుసరించి దర్భలు అవిచ్ఛిన్న ప్రవాహోపేత నదీరూపములని స్పష్టమగుచున్నది. ప్రవర్గ్యము ఆదిత్య రూప మగుటచే ఆదిత్యునివలె వృష్టిప్రదము. కనుక దర్భలయందు ప్రవర్గ్యము నుద్వాసనము చేయఁగా ఆదిత్యుఁడు ద్యులోకమునుండి వర్షమును ప్రేరణ చేయుచున్నాఁడు. ఆ ఉదకములును మరుదేశముతోఁ గూడ నియతములై ప్రవర్తించుచున్నవి. ఇచటఁ గూడ దేశాంతరము విధించబడినది.

చతుర్థకాండ గత మంత్రములకు సంబంధించిన బ్రాహ్మణము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థః ప్రపాఠకే ద్వాదశోఽనువాకః ।

1. మంత్రము. మహీనాం పయోఽసి విహితం దేవత్రా ।

అవతారిక: ఏకాదశానువాకము నందు ప్రవర్గ్యోద్వాసనము చెప్పఁబడినది. అచట మహావీరము నందు ద్రవ్య పూరణావసరమున "ఘర్మై తత్తేఽన్నమ్" అను మంత్రమునకు పూర్వము మూఁడు మంత్రము లపేక్షితములై యున్నవి. ఆ మూఁడు మంత్రములు ఈ ద్వాదశానువాకమున అభిహితము లగుచున్నవి.

అర్థము: (హే ద్రవ్య! = ఓ ద్రవ్యమా!, త్వమ్ = నీవు), దేవత్రా = దేవతల నిమిత్తము, విహితమ్ = సంపాదించఁబడిన, మహీనామ్ = గోవుల యొక్క, పయః = క్షీరము, అసి = అగుచున్నావు.

తాత్పర్యము: ఓ గో క్షీరమా! నీవు దేవతల నిమిత్తము సంపాదించఁబడిన ద్రవ్యమగుచున్నావు. యజమానుఁడు ఈ మంత్రమును పఠించుచు గో క్షీరమును మహావీరమువం దుంచవలెను.

2. మంత్రము. జ్యోతిర్వా అసి వనస్పతీనా మోషధీనాగ్ం రసః ।

అర్థము: (హే మధు ద్రవ్య! = ఓ మధు ద్రవ్యమా! త్వమ్ = నీవు), వనస్పతీనామ్ = వనస్పతులయొక్కయు, ఓషధీనామ్ = ఓషధులయొక్కయు, రసః = రసము, అసి = అగుచున్నావు.

తాత్పర్యము: ఓ మధు ద్రవ్యమా! నీవు వనస్పతులయొక్కయు, ఓషధులయొక్కయు రస మగుచున్నావు. ఈ మంత్రము చదువుచు తేనెను మహావీరము నందు ఉంచవలెను.

3. మంత్రము. వాజినం త్వా వాజినోఽవనయామః । ఊర్ధ్వం మనః సువర్గమ్ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థః ప్రపాఠకే ద్వాదశోఽనువాకః ॥ ౧౨ ॥

అర్థము: (హే దధి ద్రవ్య! = ఓ దధి ద్రవ్యమా!) ఊర్ధ్వమ్ = ఉపరితలమున, (వర్తమానమ్ = ఉంటున్నదియు), మనః = మననీయమునగు, స్వర్గమ్ = స్వర్గమును, (ప్రాప్తుమ్ = పొందుటకై,) వాజినమ్ = అన్నవంతమైన, త్వా = నిన్ను, వాజినః = అన్నవంతులమైన మేము, అవనయామః = మహావీరమునందు ప్రక్షేపించుచున్నాము.

తాత్పర్యము: ఓ దధి ద్రవ్యమా! ఊర్ధ్వభాగమున ఉన్నదియు, మననీయమ్మునగు స్వర్గము నొందుటకై అన్నవంతమైన నిన్ను అన్నవంతులమైన మేము మహావీరమునందు ఉంచుచున్నాము. ఈ మంత్రము చదువుచు మహావీరము నందు దధిని ఉంచవలెను.

చతురప్రపాఠకమందు ద్వాదశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థః ప్రపాఠకే త్రయోదశోఽనువాకః ।

1. మంత్రము. అస్కాన్ద్యౌః పృథివీమ్ । అస్కాన్వృషభో యువా గాః ।

స్కన్నేమా విశ్వా భువనా । స్కన్నో యజ్ఞః ప్రజనయతు, ఇతి ॥

అవతారిక: ఈ త్రయోదశానువాకము నుండి తఱుచుగా ఘర్మ ప్రాయశ్చిత్తములు చెప్పఁబడుచున్నవి. మహావీరము జారి పడినచో ఈ యనువాకము నందలి రెండు ఋక్కుల చేతను మహావీరమును అభిమంత్రించవలెను.

అర్థము: ద్యౌః = ద్యులోక నామక దేవుఁడు, పృథివీమ్ = పృథివీ దేవతను గూర్చి, అస్కాన్ = తన వీర్యమును జారవిడిచెను. యువా = యౌవనోపేతమైన, ఋషభః = వృషభము, గాః = అనేకములైన ఆవును గూర్చి, అస్కాన్ = తన వీర్యమును జారవిడిచెను. ఇమా (ని) విశ్వా (ని) భువనా (ని) = ఈ సమస్త భూత జాతములు, స్కన్నా (ని) = జారవిడిచిన వీర్య రూపములు. (అతః = ఈ కారణము వలన అత్రాపి = ఇచటఁ గూడ), స్కన్నః యజ్ఞః = ద్రవ్య స్కందన యుక్త యజ్ఞము, ప్రజనయతు = ప్రజను ఉత్పాదింపఁ జేయుఁగాక.

తాత్పర్యము: ద్యులోకాఖ్య దేవుఁడు పృథివీ దేవతను గూర్చి తన వీర్యమును కార్చెను. యౌవనవంతమైన వృషభము బహుసంఖ్యాకములైన ఆవులను గూర్చి తన వీర్యమును కార్చెను. ఈ సమస్త భూత జాతములు స్కన్న వీర్య రూపములు. కావున ఇచటఁ గూడ ద్రవ్య స్కందన యుక్తమైన యజ్ఞము ప్రజను పుట్టింపఁజేయుఁగాక. ఇది ప్రథమ ఋక్కు.

2. మంత్రము. అస్కానజని ప్రాజని । ఆ స్కన్నాజ్జాయతే వృషా ।

స్కన్నాత్ప్రజనిషీమహి, ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థః ప్రపాఠకే త్రయోదశోఽనువాకః ॥ ౧౩ ॥

అర్థము: అస్కాన్ = ద్రవ్యము స్కన్న మయినది. ప్రాజని = దానిచే కొంత సంతానము ప్రకర్షముగ పుట్టెను. స్కన్నాత్ = స్కన్నమైన ద్రవ్యమునుండి, వృషా = సేచన సమర్థుడైన పుత్రుఁడు, ఆజాయతే = అంతటను పుట్టుచున్నాఁడు. (అతః = ఇందువలన, వయమ్ = మేము), స్కన్నాత్ = స్కన్నమైన ద్రవ్యము నుండి, ప్రజనిషీమహి = ప్రకర్షముగ అపత్యమును పుట్టించుచున్నాము. స్కన్నము = జారినది.

తాత్పర్యము: లోకమునందు స్కన్నమైన రేతో రూప ద్రవ్యమునుండి సంతానము పుట్టుచుండును. ఆ విధముగనే స్కన్నమైన రేతో రూప ద్రవ్యము నుండి సేచన సమర్థుడైన పుత్రుఁడు పుట్టుచున్నాఁడు. ఇచట మేమును స్కన్నమైన ద్రవ్యమునుండి సంతానమును పుట్టించుదుము. ఇది ద్వితీయ ఋక్కు.

చతుర్థప్రపాఠకమునందు త్రయోదశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థః ప్రపాఠకే చతుర్దశోఽనువాకః ।

1. మంత్రము. యా పురస్తా ద్విద్యు దాపతత్ । తాం త ఏతేనావయజే
స్వాహా । యా దక్షిణతః । యా పశ్చాత్ । యోత్తరతః । యోపరిష్టా
ద్విద్యు దాపతత్ । తాం త ఏతేనావయజే స్వాహా, ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థః ప్రపాఠకే చతుర్దశోనువాకః ॥ ౧౪ ॥

అవతారిక: ప్రవర్గ్య కర్మ ననుష్ఠించుచుండఁగా అశని (పిడుగు) పడినచో 'యా పురస్తాత్' ఇత్యాది మంత్రములను పఠించుచు హోమము చేయవలెను.

అర్థము: యా విద్యుత్ = ఏ అశని రూప విద్యుత్తు, పురస్తాత్ = తూర్పు దిక్కునందు, ఆపతత్ = పడెనో, తామ్ = ఆ విద్యుత్తును, హే ఘర్మ! = ఓ మహావీరమా!, తే = నీయొక్క, ఏతేన = ఈ హోమముచే, అవయజే = నశింపఁజేయుచున్నాను. యా = ఏ అశని విద్యుత్తు, దక్షిణతః = దక్షిణ దిక్కునందు, ఆపతత్, తామ్, తే, ఏతేన, అవయజే. యా, పశ్చాత్ = పశ్చిమ దిక్కునందు, ఆపతత్, తామ్, తే, ఏతేన, అవయజే. యా = ఏ అశని రూప విద్యుత్తు, ఉత్తరతః = ఉత్తర దిక్కునందు, ఆపతత్, తామ్, తే, ఏతేన, అవయజే. యా విద్యుత్, ఉపరిష్టాత్ = ఊర్ధ్వ దిక్కునందు, ఆపతత్, తామ్, తే, ఏతేన, అవయజే. స్వాహా = ఈ హవిస్సు బాగుగ హుత మగుఁగాక.

తాత్పర్యము: ఓ మహావీరమా! ప్రాచ్యాది దిక్కులందు పడిన అశని (పిడుగు) రూపమైన విద్యుత్తును ఈ నీ యొక్క హోమముచే నశింపఁజేయుచున్నాను. 'యా దక్షిణతః' ఇత్యాదులైన మూఁడు మంత్రములందు 'విద్యుత్' ఇత్యాది పదములు అనుషంగము చేయఁబడినవి. ఈ అర్థమును సూచించుటకై అంతిమ మంత్రమునందు విద్యుదాది పదములు మఱల ఆమ్నాతము లైనవి. ఇచట 'తే' అని యుండుటవలన ఘర్మము సంబోధించఁబడినది.

చతుర్దశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థః ప్రపాఠకే పఞ్చదశోఽనువాకః ।

1. మంత్రము. ప్రాణాయ స్వాహా వ్యానాయ స్వాహోకపానాయ స్వాహా । చక్షుషే స్వాహా
శ్రోత్రాయ స్వాహా । మనసే స్వాహా వాచే సరస్వత్యై స్వాహా, ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థః ప్రపాఠకే పఞ్చదశోనువాకః ॥ ౧౫ ॥

అవతారిక: పంచదశ షోడశానువాకములు రెండును ఘర్మ ప్రాయశ్చిత్తములు. ఘర్మ విషయమున ఏదియేని వైకల్య మేర్పడినచో ఆ వైకల్యమును నివారించుటకై ఈ పంచదశ షోడశానువాక ద్వయముచే హోమము చేయవలెను.

అర్థము: ప్రాణాయ = ప్రాణ దేవత కొఱకు, స్వాహా = ఈ హవిస్సు బాగుగ హుత మగుఁగాక. వ్యానాయ = వ్యాన దేవత కొఱకు, స్వాహా. అపానాయ = అపాన దేవతకొఱకు, స్వాహా. చక్షుషే = చక్షుర్దేవత కొఱకు, స్వాహా. శ్రోత్రాయ = శ్రోత్ర దేవత కొఱకు, స్వాహా. మనసే = మనో దేవతకొఱకు, స్వాహా. వాచే సరస్వత్యై = వాగ్రూపిణి యైన సరస్వతీ దేవత కొఱకు, స్వాహా.

తాత్పర్యము: ప్రాణ వ్యానాది దేవతల కొఱకు ఈ హవిస్సు బాగుగ హుత మగుగాక!

చతుర్థ ప్రపాఠకమునందు పంచదశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థఃప్రపాఠకే షోడశోఽనువాకః ।

1. మంత్రము. పూష్ణే స్వాహా పూష్ణే శరసే స్వాహా । పూష్ణే ప్రపథ్యాయ
స్వాహా పూష్ణే నరంధిపాయ స్వాహా । పూష్ణేఽఞ్జ్యణయే స్వాహా పూష్ణే
నరుణాయ స్వాహా । పూష్ణే సాంకేతాయ స్వాహా, ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థఃప్రపాఠకే షోడశోఽనువాకః ॥ ౧౬ ॥

అర్థము: పూష్ణే = పోషకుఁడైన దేవుని కొఱకు, స్వాహా = ఈ హవిస్సు బాగుగ హుత మగుఁగాక. శరసే = శత్రు హింసకుఁడైన, పూష్ణే = పోషక దేవుని కొఱకు, స్వాహా. ప్రపథ్యాయ = ప్రకృష్ట స్వర్గ మార్గమునకు హితుఁడైన, పూష్ణే స్వాహా. నరంధిపాయ = మనుష్యులను సంతోష పఱచునట్టి, పూష్ణే స్వాహా. అఞ్జ్యణయే = అంజనముచే దీపించునట్టి, పూష్ణే స్వాహా. నరుణాయ = ప్రాణులను తమ తమ మార్గములందు తీసికొని పోవునట్టి, పూష్ణే స్వాహా. సాంకేతాయ = అంతటను జ్ఞానముతోఁ గూడ నుండునట్టి, పూష్ణే స్వాహా.

తాత్పర్యము: పోషక దేవాదుల కొఱకు ఈ హవిస్సు బాగుగ హుత మగుఁగాక. పోషకుఁడైన దేవుఁడు పూష దేవుఁడు. ఆ పోషక దేవుఁడే 'శరసే' ఇత్యాది విశేషణములచే భిన్నుఁడుగా చెప్పఁబడుచున్నాఁడు. "న్య = నయే" అను ధాతువునుండి నరుణ శబ్దము ఉత్పన్నమైనది. ప్రాణులకు నేత యని యర్థము. ఆ = సమన్తాత్, జ్ఞానమ్ = ఆకేతః. ఆకేతేన సహ వర్తతే ఇతి సాకేతః. అంతటను జ్ఞానముతో కూడ నుండు దేవుఁడని వ్యుత్పత్త్యర్థము.

చతుర్థ ప్రపాఠకమునందు షోడశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థఃప్రపాఠకే సప్తదశోఽనువాకః ।

1. మంత్రము. ఉదస్య శుష్మాద్భానుర్న కర్త బిభర్తి । భారం పృథివీ న భూమ ।
ప్ర శుక్రైతు దేవీ మనీషా । అస్మత్సుతష్టో రథో న వాజీ । అర్చన్త ఏకే
మహి సామ మన్వత । తేన సూర్య మధారయన్ । తేన సూర్య మరోచ
యన్ । ఘర్మ శిరస్తదయ మగ్నిః । పురీషమసి నం ప్రియం ప్రజయా
పశుభి ర్భువత్ । ప్రజాపతిస్త్వా సాదయతు । తయా దేవతయాఽఙ్గిరస్వ
ద్ధ్రువా సీద, ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థఃప్రపాఠకే సప్తదశోఽనువాకః ॥ ౧౭ ॥

అవతారిక: ఈ అనువాకముచేత ఘర్మేష్టక నుపధానము చేయవలెను. దీనిని మహాగ్నిచయనమునందు చూడవలెను.

అర్థము: భానుః = సూర్యుఁడు, అస్య = ఈ అగ్నియొక్క, శుష్మాత్ = బలమువలన, ఉదేతి = ఉదయించుచున్నాఁడు. న ఆర్త = బాధను పొందలేదు. పృథివీ న = భూమివలె, భూమ = గొప్పదైన, భారమ్ = రశ్మి భారమును, బిభర్తి = వహించుచున్నాఁడు. శుక్రా = నిర్మలమైన, మనీషా = కర్మయందు మనస్సును ప్రేరణ చేయుచున్న, దేవీ = దేవత, అస్మత్ = మా నిమిత్తము, సుతష్టః = బాగుగ తక్షణముచే నిష్పాదితమైన, వాజీ = వేగవంతమైన, రథః న = రథమువలె, ప్రైతు = ప్రకర్షముగ పొందుఁగాక. ఏకే = కొందఱు మహాత్ములు, తమ్ = ఆ అగ్నిని అర్చన్త = పూజించుచున్నవారై, మహి = పూజార్హునిగాను, సామ = అందఱియందు సమానునిగాను, మన్వత = మనస్సునందు విశ్వయించిరి. తేన = ఆ అగ్నితేజస్సుచే, సూర్యమ్ = సూర్యుని, అధారయన్ = పోషించిరి. తేన = ఆ అగ్నితేజస్సుచే, సూర్యమ్ = సూర్యుని. అరోచయన్ = దీప్తి యుక్తునిగఁ జేసిరి. ఘర్మ శిరః యత్ = ప్రవర్గ్య రూపమైన యజ్ఞ శిరస్సు ఏది కలదో, తత్ = అది, అయమ్ అగ్నిః = ఈ చీయమానాగ్నియే. (అతః = ఈ కారణమువలన, హే అగ్నే! = ఓ అగ్నీ!, త్వమ్ = నీవు), పురీషమ్ అసి = ఇష్టకోపాదాన మృత్స్వరూప మగుచున్నావు. తత్ = ఆ మృత్స్వరూపము, ప్రజయా = ప్రజతోను, పశుభిః = పశువులతోను, సమేత్య = కలసి, ప్రియం భువత్ = యజమానులకు ప్రియ మగుచున్నది. హే అగ్నిరూపే ఇష్టకే! = అటువంటి అగ్నిరూపమైన ఓ ఇష్టకా!, ప్రజాపతిః = ప్రజాపతి, త్వా = నిన్ను, సాదయతు = ఈ క్షేత్రమందు స్థాపించుఁగాక. అఙ్గిరస్వత్ = అంగిరో మునులచేతవలె, తయా దేవతయా = ఆ ప్రజాపతి దేవతచే స్థాపించఁబడినదానవై, ధ్రువా సీద = స్థిరమై యుండుము.

తాత్పర్యము: సూర్యుఁడు ఈ యగ్నియొక్క బలమువలన ఉదయించుచున్నాఁడు. మఱల మఱల ఉదయించుచున్నను అగ్నిబల సాహాయ్యము వలన ఆ సూర్యునకు బాధ కలుగుట లేదు. భూమి ప్రాణుల భారమును సహించుచున్న విధముగ ఈ సూర్యుడు రశ్మిభారమును సహించుచున్నాఁడు. ఆ అగ్ని యొక్క అనుగ్రహము వలన నిర్మలయు, కర్మయందు మనస్సును ప్రేరణ చేయుచున్నదియునగు దేవత మమ్ము అనుగ్రహించుటకై బాగుగ చెక్కుటచే ఏర్పడిన వేగవంతమైన రథమువలె ప్రకర్షముగ పొందుఁగాక. ఈ కర్మయందు వచ్చుఁగాక యని యర్థము. కొందఱు మహనీయులు ఆ అగ్నిని పూజించుచున్నవారై పూజార్హునిగాను, సర్వసమునిగాను మనస్సునందు నిశ్చయించిరి. వారు ఆ అగ్నితేజస్సుచే సూర్యుని పోషించిరి. ఆ అగ్నితేజస్సుచే దీప్తిమంతునిగాఁ గూడఁ జేసిరి. ప్రవర్గ్య రూపమైన యజ్ఞ శిరస్సు ఈ చీయమానాగ్నియే. కావున ఓ అగ్నీ! నీవు ఇష్టకకు ఉపాదాన కారణమైన మృత్తుయొక్క స్వరూప మగుచున్నావు. ఆ స్వరూపము ప్రజా పశువులతో కలసి యజమానులకు ప్రియమగుచున్నది. అటువంటి అగ్ని రూపమైన ఓ ఘర్మేష్టకా! ప్రజాపతి నిన్ను ఈ క్షేత్రమందు స్థాపించుఁగాక. అంగిరో ముసులచేతవలె ఆ ప్రజాపతిచే స్థాపించఁబడినదానవై స్థిరమై యుండుము. ఇచట 'ఉత్' అను శబ్దముచే ఆకాంక్షిత మగుటవలన 'సీత' అను పదము అధ్యాహృతమైనది.

సప్తదశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థః ప్రపాఠకేఽష్టాదశోఽనువాకః।

1. మంత్రము. యాస్తే అగ్న ఆర్ద్రా యోనయో యాః కులాయినీః। యే తే అగ్న
ఇన్దవో యా ఉ నాభయః। యాస్తే అగ్నే తనువ ఊర్జో నామ। తాభి
స్త్వ ముభయీభిః సంవిదానః। ప్రజాభిరగ్నే ద్రవిణేహ సీద। ప్రజాప
తిస్త్వా సాదయతు। తయా దేవతయాఙ్గిరస్వద్ధ్రువా సీద, ఇతి॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థః ప్రపాఠకేఽష్టాదశోఽనువాకః॥ ౧౮॥

అర్థము: హే అగ్నే! = ఓ అగ్నీ!, తే = నీకు సంబంధించిన, ఆర్ద్రాః యోనయః యాః = అశ్వత్థ వృక్షాది రూపములైన యే కారణ విశేషములు, సన్తి = కలవో, యాః కులాయినీః = ఆహవనీయాది స్థాన విశేషము లేవి, సన్తి = కలవో, హే అగ్నే!, తే, ఇన్దవః = చంద్ర ప్రభృతి స్థానవిశేషములు, యే సన్తి = ఏవి కలవో, యాః ఉ నాభయః సన్తి = ఉర్ష్ణ నాభ్యాది స్థాన విశేషములు కలవో, హే అగ్నే!, తే, యాః ఊర్జః నామ తనువః = ఊర్క్ నామము కల శరీరము లేవి, సన్తి = కలవో, తాభిః = ఆ సర్వ శరీరములతో, యుక్తః = కూడిన, త్వమ్ = నీవు, ఉభయీభిః = దైవములు, మానుషములునైన, ప్రజాభిః = ప్రజలతో, సంవిదానః = ఐకమత్యము కలిగిన వాఁడవై, త్వమ్ నీవు, ఇహ = ఈ క్షేత్రమువందు, ద్రవిణ = మాకు ధన నిమిత్తము, సీద = ఉండుము. ప్రజాపతిః, త్వా, సాదయతు. అఙ్గిరస్వత్, తయా దేవతయా, ధ్రువా, సీద. (ఈ పదములు సప్తదశానువాకమున వ్యాఖ్యానించఁబడినవి.

తాత్పర్యము: ఓ యగ్నీ! నీకు సంబంధించిన అశ్వత్థా వృక్షాదులైన కారణ విశేషములు, చంద్రప్రభృతి స్థాన విశేషములు, ఆహవనీయాది స్థాన విశేషములు, ఉర్ష్ణ నాభ్యాది స్థాన విశేషములు, ఊర్క్ నామకములైన ఇతర శరీరములును వీవికలవో, ఆ యన్నిటితోఁ గూడిన నీవు దైవములు, మానుషములునైన ప్రజలతో నైకమత్యము కలిగిన వాఁడవై ఈ క్షేత్రమునందు మాకు ధనము నిమిత్తము ఈ క్షేత్రమునందు ఉండుము. 'ప్రజాపతిస్తా' ఇత్యాదికము పూర్వమువలె గ్రాహ్యము. ఈ మంత్రము పఠించుచు ఘర్మేష్టకమున ఆహవనీయ సమీపమున ఉంచవలెను.

చతుర్థ ప్రపాఠకమున అష్టాదశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థః ప్రపాఠకే ఏకోనవింశోఽనువాకః ।

1. మంత్రము. అగ్నిరసి వైశ్వానరోఽసి । సంవత్సరోఽసి । పరివత్సరోఽసి । ఇదావత్స
రోఽసీదువత్సరోఽసి । ఇద్వత్సరోఽసి వత్సరోఽసి । తస్య తే వసన్తః శిరః ।
గ్రీష్మో దక్షిణః పక్షః । వర్షాః పుచ్ఛమ్ । శరదుత్తరః పక్షః । హేమన్తో
మధ్యమ్ । పూర్వపక్షా శ్చితయః । అపరపక్షాః పురీషమ్ । అహోరాత్రాణీష్టకాః ।
తస్య తే మాసాశ్చార్ధమాసాశ్చ కల్పన్తామ్ । ఋతవస్తే కల్పన్తామ్ ।
సంవత్సరస్తే కల్పతామ్ । అహోరాత్రాణి తే కల్పన్తామ్ । ఏతి ప్రేతి వీతి
సమిత్యుదితి । ప్రజాపతిస్త్వా సాదయతు । తయా దేవతయాఽఙ్గిరస్వ
ధ్రువః సీద, ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థః ప్రపాఠకే ఏకోనవింశోఽనువాకః ॥ ౧౯ ॥

అర్థము: (ఇష్టకాభిః నిష్పన్న! హే దేవ! = అంగారములు లేకుండ ఇష్టకా శరీర మాత్రమే కలిగిన ఓ దేవా!, త్వమ్ = నీవు), అగ్నిః అసి = అగ్ని వగుచున్నావు. వైశ్వానరః = సర్వ నరులకు ఉపకారకుఁడవు, అసి. సంవత్సరః అసి = ప్రభవాదులలో ప్రథమ పంచక స్వరూపుఁడ వగుచున్నావు. పరివత్సరః = ద్వితీయ పంచక స్వరూపుఁడవు, అసి. ఇదావత్సరః = తృతీయ పంచక స్వరూపుఁడవు, అసి. ఇదువత్సరః = చతుర్థ పంచక స్వరూపుఁడవు, అసి. ఇద్వత్సరః = పంచమ పంచక స్వరూపుఁడవు, అసి. వత్సరః = ప్రభవాదులం దన్నిటియందు అనుగతమై యున్న వత్సర స్వరూపుఁడవు, అసి అనఁగా నీవు ఈ విధముగ షడ్విధ స్వరూపుఁడ వగుచున్నావు. తస్య తే = అటువంటి నీకు, వసన్త = వసంత ఋతువు, శిరః = శిరము. గ్రీష్మః = గ్రీష్మర్తువు, దక్షిణః పక్షః = దక్షిణ భాగము. వర్షాః = వర్షర్తువు, పుచ్ఛమ్ = తోఁక. శరత్ = శరదృతువు, ఉత్తరః పక్షః = ఉత్తర భాగము. హేమన్తః = హేమంతర్తువు, మధ్యమ్ = శరీర మధ్య భాగము.

పూర్వపక్షాః చైత్రాది మాసములందలి శుక్ల పక్షములు, చితయః = చితి రూపములు. అపర పక్షాః = కృష్ణ పక్షములు, పురీషమ్ = పురీష రూపములు. అహోరాత్రాణి = అహోరాత్రములు, ఇష్టకాః = ఇష్టకా

రూపములు. తస్య తే = అటువంటి నీకు, మాసాః చ = మాసములును, అర్ధమాసాః చ = అర్ధమాసములును, కల్పన్తామ్ = స్వ స్వ కార్య క్షమము లగుఁగాక. తే, ఋతవః = వసంతాది ఋతువులు, కల్పన్తామ్. తే, సంవత్సరః = సంవత్సరము, కల్పతామ్ = స్వకార్య క్షమ మగుఁగాక. తే, అహోరాత్రాణి = అహోరాత్రములు, కల్పన్తామ్. ఆ ఇతి = ఆ అను ఉపసర్గముతోను, ప్ర ఇతి = ప్ర అను ఉపసర్గముతోను, వి ఇతి = వి అను ఉపసర్గముతోను, సమ్ ఇతి = సమ్ అను ఉపసర్గముతోను, ఉత్ = ఉత్ అను ఉపసర్గముతోను, (ఉచిత క్రియామ్ = తగిన క్రియను, సంయోజ్య = యోజన చేసి, అగ్నిః స్తోతవ్యః = అగ్ని స్తుతించఁదగినవాఁడు. ఉచిత క్రియలు అనేకములు కలవు కనుక మహాస్తుతి సంపన్నమగును). ప్రజాపతిః, త్వా, సాదయతు. అఙ్గిరస్వత్, తయా దేవతయా, ధ్రువః, సీద. (ప్రజాపతి రిత్యాదికము పూర్వమువలె గ్రాహ్యము. 'ధ్రువః' అనునది అగ్నికి విశేషణము కనుక పుంలింగముగ ప్రయుక్తమైనది.

తాత్పర్యము: ఇష్టకలు కాలినప్పుడు అందు అగ్ని ఉండును. అట్టి అగ్ని యిచట సంబోధించఁబడినాఁడు. ఈ యగ్నికి అంగారములు (బొగ్గులు) ఆశ్రయములు కావు. శేషము అర్థమునందే వివరించఁబడినది.

చతుర్థ ప్రపాఠకమునందు ఏకోనవింశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థః ప్రపాఠకే వింశోఽనువాకః ।

1. మంత్రము. భూర్భువః సువః ।

అర్థము: భూః = భూలోకము, భువః = భువర్లోకము, సువః = సువర్లోకము, (సుఖప్రదాః = సుఖము నొసఁగువవి, భవన్తు అగుఁగాక).

తాత్పర్యము: భూ ర్భువ స్సువ ర్లోకములు సుఖప్రదము లగుఁగాక. ఈ మంత్రముచే సర్వ ప్రాయశ్చిత్తములను చేయవలెను.

2. మంత్రము. ఊర్ధ్వ ఊ షు ణ ఊతయే । ఊర్ధ్వో నః పాహ్యగ్ంహసః, ఇతి ।

వివరణము: ఇవి రెండు మంత్రముల యొక్క ప్రతీకములు. ఆ మంత్రములు రెండును "అఞ్జన్తి త్వా మధ్వరే దేవయన్తః" అను అనువాకము నందు వ్యాఖ్యాతములు. మహావీరము పడినచో ఈ మంత్రములను పఠించుచు పైకి ఎత్తవలెను.

3. మంత్రము. విధుం దద్రాణగ్ం సమనే బహూనామ్ । యువానగ్ం సన్తం పలితో

జగార । దేవస్య పశ్య కావ్యం మహిత్వాఽద్యా మమార । స హ్యః సమాన, ఇతి ॥

అర్థము: బహూనామ్ = బహు కర్మలయొక్క, సమనే = సమీచీన రూపమైన అనుష్ఠానము నందు, దద్రాణమ్ = అధికముగ ప్రవర్తించుచున్నదియు, విధుమ్ = అనుష్ఠానమునకు విధాతయు, యువానం సన్తమ్ = యౌవనోపేత పురుషునివలె దృఢముగానే ఉంటున్న మహావీరమును, పలితః = వయోహీన సదృశమైన శైథిల్య విశేషము, జగార = కప్పివైచెను. (హే జనసమూహ! = ఓ జన సమూహమా!) దేవస్య = జగద్విధాతయగు పరమేశ్వరునియొక్క, కావ్యమ్ = అభిజ్ఞాన రూపమైన, మహిత్వా = మహిమను, పశ్య = చూడుము. సః = ఆ మహావీరము, హ్యః = నిన్నటి దినమున, సమాన = బాగుగ చేష్టలు కలిగియుండెను. అద్య = ఈ దినమున, మమార = భగ్నమాయెను.

తాత్పర్యము: మహావీరమును వయోహీన సదృశమైన శైథిల్య విశేషము కప్పియుండెను. ఆ మహావీరము బహుకర్మల యొక్క చేష్టా రూపమైన అనుష్ఠానము నందధికముగ ప్రవర్తించుచున్నది. అనుష్ఠానమునకు విధాత. యౌవనోపేత పురుషునివలె దృఢముగనే యున్నది. ఓ జనసమూహమా! జగద్విధాతయగు పరమేశ్వరుని యొక్క అభిజ్ఞాన రూపమైన మహిమను చూడుము. ఆ మహావీరము నిన్నటి దినమున బాగుగ చేష్టలు కలిగియున్నది. ఈ దినమున భగ్నమైనది. ఈశ్వర మాహాత్మ్యము ఇటువంటిది కదా! మహావీరము పగిలినచో ఈ మంత్రమును చదువుచు పగిలిన మహావీరమును సంధానము చేయవలెను.

4. మంత్రము. యదృతే చిదభిశ్రిషః । పురా జర్తృభ్య ఆతృదః । సంధాతా

సంధిం మఘవా పురోవసుః (౧) । నిష్కర్తా విహ్రుతం పునః, ఇతి ॥

అర్థము: యత్ = ఏ మహావీర స్వరూపము, జర్తృభ్యః పురా = కపాలముల చూర్ణీ భావములకంటె పూర్వము, అభిశ్రిషః ఋతే = సంశ్లేషణ సాధనములు లేకుండ, ఆతృదః = భంగమును పొందెనో, తస్య = ఆ మహావీరమునకు, పురోవసుః = ఎదుట ఉన్న సంశ్లేషణ సాధనములైన ద్రవ్యములు గల, మఘవా = ఇంద్రుఁడు, విహ్రుతమ్ = విశేషముగ భగ్నమైన మహావీరమును, పునః = మఱల సంపాదించఁగలఁడు.

తాత్పర్యము: కపాలములను చూర్ణముగాఁ జేయునట్టి కణములకంటె పూర్వము అంతటను సంశ్లేషణ సాధనములైన ద్రవ్యములు లేకుండ విశేషముగ భగ్నమైన మహావీరమును సంశ్లేషణ సాధనములైన ద్రవ్యములు ఎదుటఁ గల ఇంద్రుఁడు మఱల సంపాదించఁగలఁడు. భగ్నమైన మహావీరమును సంశ్లేషణ సాధన ద్రవ్యములచే "విధుం దద్రాణమ్" అను మంత్రమును చదువుచు సంధానము చేసి (అతికించి) "యదృతే చిదభిశ్రిషః" అను మంత్రము చదువుచు సంశ్లేషణ సాధనములచే ఉపలింపము చేయవలెను.

5. మంత్రము. పునరూర్జా సహ రయ్యా ।

వివరణము: 'పునరూర్జా' అనునది ఒక మంత్రమునకు ప్రతీకము. 'సహ రయ్యా' అనునది ఇంకొక మంత్రమునకు ప్రతీకము. ఆ రెండు మంత్రములు "భూమిర్భూమ్నా" అను చోట వ్యాఖ్యానించఁబడినవి. ఈ మంత్రములను పఠించుచు మహావీరమును ప్రదక్షిణించవలెను.

6. మంత్రము. మా నో ఘర్మ వ్యథితో వివ్యథో నః । మా నః పరమధరం

మా రజోనైః । మోణ్వస్మాగ్ం స్తమస్యన్తరాధాః । మా రుద్రియాసో

అభిగు ర్వృధానః, ఇతి ॥

అర్థము: నః = మాయొక్క, హే ఘర్మ! = ఓ హవిర్ద్రవ్యమా!, (త్వమ్ = నీవు), వ్యథితః = చలించినదానవై, నః = మమ్ము, మా వివ్యథః = స్వస్థానమునుండి కదలించకుము. నః = మా యొక్క, పరమ్ = ఉత్కృష్టమైన కర్మను, అధరమ్ = నికృష్టముగ, మా (కురు) = చేయకుము. నః = మమ్ము, రజః = రజోగుణమును, మాఽనైః = పొందించకుము. తమసి అన్తః = తమోగుణ మధ్యమందు, అస్మాన్ = మమ్ము, ఉణు = సుష్ఠుగా, మాఽఽధాః = స్థాపించకుము. వృధానః = వృద్ధి నొందుచున్న (ఉద్దాంతులైన), రుద్రియాః = రుద్ర సంబంధులగు క్రూర దేవులు, మాఽభిగుః = ఈ కర్మయందు అభిముఖముగ రాకుందురు గాక.

తాత్పర్యము: ఓ హవిర్ద్రవ్యమా! నీవు చలించినదానవై మమ్ము చలింపఁజేయకుము. మా ఉత్కృష్టమైన కర్మను నికృష్టముగఁ జేయకుము. మాకు రజోగుణమును కల్పింపకుము. ఆ విధముగ తమోగుణ మధ్యమందు మమ్ము

స్థాపించకుము. ఉద్దాంతులును, రుద్ర సంబంధులునగు క్రూరదేవులు మా కభిముఖముగ రాకుందురు గాక. ఇచట ఘర్మ శబ్దము ఆజ్య పయో రూప హవిర్ద్రవ్య వాచకము. "మా నో ఘర్మ" ఇత్యాదులైన ఎనిమిది ఋక్కులచే ప్రాయశ్చిత్తము చేయవలెను. ఇది ప్రథమ ఋక్కు.

7. మంత్రము. మా నః క్రతుభి ర్హీడితేభీ రస్మాన్ । ద్విషా సునీతే మా పరాదాః ।

మా నో రుద్రో నిరృతిర్మా నో అస్తా । మా ద్యావాపృథివీ హీడిషాతామ్ (౨), ఇతి ॥

అర్థము: హే ఘర్మ! = ఓ హవిర్ద్రవ్యమా!, హీడితేభిః = అపరాధ యుక్తములైన, నః = మా యొక్క, క్రతుభిః = క్రతువులచే, (కుపితః = కోపించినవాఁడవై, త్వమ్ = నీవు), అస్మాన్ = మమ్ము, ద్విషా = ద్వేషముచేత, సునీతే = సుష్ఠుగ సంపాదించఁబడిన ఫలమునందు, మా పరాదాః = నిరాకరణము చేయకుము. రుద్రః = క్రూర దేవుఁడు, నః = మమ్ము, మా అస్తా = నిరాకరింపకుండుఁగాక. నివృతి = రాక్షస దేవత, నః = మమ్ము, మా అస్తా. ద్యావాపృథివీ = ద్యావాభూమి దేవతలు మా హీడిషాతామ్ = మా విషయమున క్రోధమును చేయకుందురు గాక.

తాత్పర్యము: ఓ హవిర్ద్రవ్యమా! అపరాధ యుక్తములైన మా క్రతువులచే కోపించినవాఁడవై నీవు యజమానులమైన మమ్ము బాగుగ సంపాదించఁబడిన ఫలమునందు నిరాకరణము చేయకుము. ఇంతకాలము గొప్పదియైన స్వక్లేశముతో సంపాదించిన కర్మఫలమును కొంచె మపరాధముచే నశింపఁజేయకుమని యర్థము. ఆ విధముగ క్రూర దేవుఁడు, రాక్షస దేవతయు మమ్ము నిరాకరింపకుందురు గాక. ద్యావా పృథివీ దేవతలు మా విషయమున క్రోధమును చేయకుందురు గాక. ఇది ద్వితీయ ఋక్కు.

8. మంత్రము. ఉప నో మిత్రావరుణా విహావతమ్ । అన్వాదీధ్యాథామిహ నః

సఖాయా । ఆదిత్యానాం ప్రసితిర్హేతిః । ఉగ్రా శతాపాష్ఠా ఘ విషా పరి

ణో వృణక్తు, ఇతి ॥

అర్థము: హే మిత్రావరుణౌ! = ఓ మిత్రావరుణ దేవతలారా!, నః = ఘర్మాపరాధ రహితులమైన మమ్ము, ఇహ = ఈ కర్మయందు, ఉపావతమ్ = వచ్చి రక్షించుఁడు. హే సఖాయా(యౌ) = సఖులవలె అత్యంత స్నిగ్ధులైన మీరు, ఇహ = ఈ కర్మ యందు, నః = మమ్ము, అన్వాదీధ్యాథామ్ = అనుక్రమమున అంతటను దీప్తులను చేయుము. ప్రసితిః = ప్రకృష్ట బంధము కలదియు, ఉగ్రా = తీక్ష్ణమైన ఆఘాతము కలదియు, శతాపాష్ఠా = బహు స్పర్శ కలదియు, ఘ = మఱియు, విషా = వ్యాపించునదియునగు, ఆదిత్యానామ్ = ఆదిత్యుల యొక్క, హేతిః = ఆయుధము, నః = మమ్ము, పరివృణక్తు = అంతటను విడుచుఁగాక.

తాత్పర్యము: ఓ మిత్రావరుణ దేవతలారా! మీరీ కర్మయందు వచ్చి మమ్ము రక్షించుఁడు. మేము ఘర్మాపరాధ రహితులము. సఖులవలె అత్యంత స్నిగ్ధులైన ఓ మిత్రావరుణులారా! మీరీ కర్మయందు మమ్ము

అనుక్రమమున అంతటను దీప్తులనుగాఁ జేయుఁడు. పాపులను హింసించునట్టి ఆదిత్యుల ఆయుధము మమ్ము విడుచుఁగాక. ఆ ఆయుధము ప్రసితీత్యాది విశేషణ విశిష్టము. ఇది తృతీయ ఋక్కు.

9. మంత్రము. ఇమం మే వరుణ తత్త్వా యామి । త్వం నో అగ్నే స త్వం నో

అగ్నే । త్వమగ్నే అయాసి, ఇతి ॥

వివరణము: "ఇమం మే వరుణ', 'తత్త్వా యామి' అను రెండు మంత్రములు 'ఇన్ద్రం వో విశ్వతస్పరి' అను చోట వ్యాఖ్యానించఁబడినవి. 'త్వం నో అగ్నే', 'స త్వం నో అగ్నే' అను రెండు మంత్రములు 'ఆయుష్ట ఆయుర్దా అగ్నే' అను చోట వ్యాఖ్యానించఁబడినవి. 'త్వమగ్నే అయాసి' అను మంత్రము 'జుష్టో దమూనా' అను చోట వ్యాఖ్యానించఁబడినది. ఇచట అయిదు మంత్రముల ప్రతీకములు చూపఁబడినవి. వీనితో ఎనిమిది ఋక్కులు సమాప్తములైనవి.

10. మంత్రము. ఉద్వయం తమసస్పరి । ఉదుత్యం చిత్రమ్ । వయః సుపర్ణాః (౩) ।

పురోవసు ర్హీడిషాతాగ్ం సుపర్ణాః ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థః ప్రపాఠకే వింశోఽనువాకః ॥ ౨౦ ॥

వివరణము: 'ఉద్వయమ్' అను మంత్రము 'సమాస్త్వాఽగ్నే' అను అనువాకమునందు వ్యాఖ్యాతము. 'ఉదు త్యమ్' అను మంత్రము 'ఉదుత్యం జాతవేదసమ్' అను అనువాకమునందు వ్యాఖ్యాతము. 'వయః సుపర్ణాః' అను మంత్రము ఇఁకముందు వ్యాఖ్యానించఁబడును. ఘర్మానుష్ఠానము జరుగుచుండఁగా సూర్యుఁడ స్తమించినచో అపర ద్వారమందు దర్భతో హిరణ్యమును కట్టి 'ఉద్వయమ్' ఇత్యాది మంత్రమును పఠించుచు ఆదిత్యుని ప్రార్థించి, 'ఉదు త్యం చిత్రమ్' అను రెండు గార్హపత్యమునందు హోమము చేసి, మఱునాఁడు 'వయః సుపర్ణాః' అను మంత్రముచే ఆదిత్యుని ప్రార్థించవలెను.

చతుర్థ ప్రపాఠకమునందు వింశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థః ప్రపాఠకే ఏకవింశోఽనువాకః ।

1. మంత్రము. భూర్భువః సువః । మయి త్యదింద్రియం మహత్ । మయి దక్షో
మయి క్రతుః । మయి ధాయి సువీర్యమ్ । త్రిశుగ్ఘర్మో విభాతు మే । అ
కూత్యా మనసా సహ । విరాజా జ్యోతిషా సహ । యజ్ఞేన పయసా
సహ । బ్రహ్మణా తేజసా సహ । క్షత్రేణ యశసా సహ । సత్యేన తప
సా సహ । తస్య దోహ మశీమహి । తస్య సుమ్న మశీమహి । తస్య భక్ష
మశీమహి । తస్య త ఇన్ద్రేణ ప్రీతస్య మధుమతః । ఉపహూతస్యోపహూ
తో భక్షయామి (౧), ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థః ప్రపాఠకే ఏకవింశోఽనువాకః ॥ ౨౧ ॥

అర్థము: భూః భువః సువః = భూ ర్భువ స్సువర్లోక దేవతలు, (అనుగృహ్ణన్తు = అనుగ్రహింతురు గాక). త్యత్ = ప్రసిద్ధమైన, మహత్ ఇన్ద్రియమ్ = గొప్ప ఇంద్రియ సామర్థ్యము, మయి = నాయందు, ధాయి = స్థాపించబడుఁగాక. దక్షః = ఉత్సాహము, మయి, ధాయి. క్రతుః = అనుష్ఠానము, మయి, ధాయి. సువీర్యమ్ = సర్వ కార్యములందు శోభనమైన సామర్థ్యము, మయి, ధాయి. త్రిశుక్ = అగ్ని విద్యుదాదికముచే మూఁడు విధములుగ భిన్నమైన, ఘర్మః = ఘర్మము, మే = నాకొఱకు, ఆకూత్యా = సంకల్పముతోను, మనసా సహ = సంకల్ప సాధనముతో కూడను, విరాజా = అన్నముతోను, జ్యోతిషా సహ = తేజస్సుతో కూడను, యజ్ఞేన = క్రతువుతోను, పయసా సహ = క్షీరముతో కూడను, బ్రహ్మణా = బ్రాహ్మణ జాతితోను, తేజసా సహ = శరీర కాంతితో కూడను, క్షత్రేణ = క్షత్రియ జాతితోను, యశసా సహ = కీర్తితో కూడను, సత్యేన = అనృత వర్జిత రూప సత్యముతోను, తపసా సహ = కృచ్ఛ్ర చాంద్రాయణాదికముతో కూడను, విభాతు = వివిధముగ దీపించుఁగాక.

తస్య = ఆ ఆకూత్యాదులతో యుక్తమైన ఘర్మమునకు, దోహమ్ = వృష్ట్యాది సమృద్ధిని, వయమ్ = మేము, వ్యాపింపఁజేయుదుము. తస్య = ఆ ఘర్మము నిమిత్తము, సుమ్నమ్ = సుఖమును, అశీమహి = తస్య = ఆ ప్రవర్గ్యము యొక్క, ప్రసాదాత్ = అనుగ్రహమువలన, భక్షమ్ = భక్షమును, అశీమహి = ఘర్మ! = ఓ ప్రవర్గ్యమా! మధుమతః = మాధుర్య యుక్తమును, ఇన్ద్రేణ = ఇంద్రునిచే, పీతస్య = ప్రథమమున

త్రాగఁబడినదియు నగు, తస్య తే = అటువంటి నీ యొక్క, రసమ్ = రసమును, ఉపహూతః = అనుజ్ఞాతుఁడనై, అహమ్ = నేను, భక్షయామి = భక్షించుచున్నాను.

తాత్పర్యము: భూరాది లోక దేవతలు నన్ను అనుగ్రహింతురు గాక. ప్రసిద్ధమైన గొప్ప ఇంద్రియ సామర్థ్యము, ఉత్సాహాదులు నా యందు స్థాపించఁబడుఁ గాక. అగ్ని విద్యుదాది రూపమున మూఁడు విధములుగ భిన్నమైన దీప్తి కల ఘర్మము నా కొఱకు ఆకూత్యాదులతో కూడ వివిధముగ దీపించుఁగాక. ఆ ఆకూత్యాదులతో కూడిన ఘర్మమునకు వృష్ట్యాది సమృద్ధిని, తన్నిమిత్తము సుఖమును, ఆ ప్రవర్గ్యము యొక్క అనుగ్రహము వలన భక్షమును వ్యాపింపఁజేయుదుము. ఓ ఘర్మమా! ఇంద్రునిచే ప్రథమమున త్రాగఁబడినదియు, మాధుర్య యుక్తమును నగు నీ రసమును అనుజ్ఞాతుఁడనై భక్షించుచున్నాను. ఈ మంత్రమును పఠించుచు దధిహవిస్సును భక్షించవలెను.

చతుర్థ ప్రపాఠకమందు ఏకవింశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థః ప్రపాఠకే ద్వావింశోఽనువాకః ।

1. మంత్రము. యాస్తే అగ్నే ఘోరా స్తనువః । క్షుచ్చ తృష్ణా చ । అస్నక్చానాహు
తిశ్చ । అశనయా చ పిపాసా చ । సేదిశ్చామతిశ్చ । ఏతాస్తే అగ్నే ఘో
రాస్తనువః । తాభిరముం గచ్ఛ । యోఽస్మాన్ద్వేష్టి । యం చ వయం ద్విష్మః ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థః ప్రపాఠకే ద్వావింశోఽనువాకః ॥ ౨౨ ॥

అర్థము: హే అగ్నే! = ఓ యగ్నీ!, తే = నీకు సంబంధించిన, ఘోరాః = అత్యుగ్రములైన, తనువః = శరీరములు, యాః సన్తి = ఏవి కలవో, క్షుత్ చ = క్షుత్ అను పేరు కలదియు, తృష్ణా చ = తృష్ణ నామకమును, అస్నక్ చ = అస్నక్ నామకమును, అనాహుతిః చ = అనాహుతి నామకమును, అశనయా చ = అశనయ నామకమును, పిపాసా చ = పిపాస అను పేరు కలదియు, సేదిః చ = సేది నామకమును, అమతిః చ = అమతి నామకమునగు, ఏతాః = ఇవి, హే అగ్నే! = ఓ అగ్నీ!, తే = నీకు సంబంధించిన, తనువః = శరీరములు. యః = ఏ పురుషుడు, అస్మాన్ = మమ్ము, ద్వేష్టి = ద్వేషించుచున్నాడో, చ = మఱియు, యమ్ = ఏ పురుషుని, వయమ్ = మేము, ద్విష్మః = ద్వేషించుచున్నామో, తాభిః = ఆ శరీరములతో, అముమ్ = ఈ ద్వివిధ పురుషుని, గచ్ఛ = పొందుము.

తాత్పర్యము: ఓ యగ్నీ! నీకు సంబంధించిన క్షుదాది ఘోర శరీరములతో మమ్ము ద్వేషించువాఁడును, మేము ద్వేషించువాఁడునునగు ద్వివిధ పురుషుని పొందుము. ఇది ఘోర తను ప్రతిపాదకమైన ప్రథమానువాకము.

చతుర్థ ప్రపాఠకమునందు ద్వావింశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థః ప్రపాఠకే త్రయోవింశోఽనువాకః ।

1. మంత్రము. స్నిక్చ స్నీహితిశ్చ స్నిహితిశ్చ । ఉష్ణా చ శీతా చ । ఉగ్రా చ
భీమా చ । సదాస్నీ సేదిరనిరా । ఏతాస్తే అగ్నే ఘోరాస్తనువః ।
తాభి రముం గచ్ఛ । యోఽస్మాన్ద్వేష్టి । యం చ వయం ద్విష్మః ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థః ప్రపాఠకే త్రయోవింశోఽనువాకః ॥ ౨౩ ॥

అర్థము: హే అగ్నే! = ఓ అగ్నీ!, స్నిక్ చ = స్నిక్ అను పేరు గలదియు, స్నీహితిః = స్నీహితి నామకమును, స్నిహితిః చ = స్నిహితి నామకమును, ఉష్ణా చ = ఉష్ణ నామకమును, శీతా చ = శీత నామకమును, ఉగ్రా చ = ఉగ్ర నామకమును, భీమా చ = భీమ నామకమును, సదాస్నీ = సదాస్ని నామకమును, సేదిః = సేది నామకమును, అనిరా = అనిర నామకమును నగు, ఏతాః = ఇవి, తే = నీకు సంబంధించిన, ఘోరాః = అత్యుగ్రములైన, తనువః = శరీరములు. యః, అస్మాన్, ద్వేష్టి, చ, వయమ్, యమ్, ద్విష్మః, తాభిః, అముమ్, గచ్ఛ. తాభిరిత్యాదికమునకు అర్థము పూర్వమువలె గ్రాహ్యము.

తాత్పర్యము: ఓ అగ్నీ! నీవు నీకు సంబంధించిన అత్యుగ్రములైన స్నిగాది శరీరములతో మమ్ము ద్వేషించువాఁడు, మేము ద్వేషించువాఁడు నగు ఉభయవిధ శత్రువును పొందుము. ఇది ఘోర తను ప్రతిపాదకమైన ద్వితీయానువాకము.

చతుర్థ ప్రపాఠకమునందు త్రయోవింశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థః ప్రపాఠకే చతుర్వింశోఽనువాకః ।

1. మంత్రము. ధునీశ్చ ధ్వాన్తశ్చ ధ్వనశ్చ ధ్వనయగ్ంశ్చ ।

నిలిమ్పశ్చ విలిమ్పశ్చ విక్షిపః, ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థః ప్రపాఠకే చతుర్వింశోఽనువాకః ॥ ౨౪ ॥

అర్థము: ధునిః చ = ధునియు, ధ్వాన్తః చ =ధ్వాంతమును, ధ్వనః చ = ధ్వనమును, ధ్వనయన్ చ = ధ్వనయంతమును, నిలిమ్పః చ = నిలింపమును, విలిమ్పః చ = విలింపమును, విక్షిపః = విక్షిపము, అనునవి, (గణగతావామ్ = గణమునందు గల, మరుద్విశేషాణామ్ = మరుద్విశేషముల యొక్క, నామధేయాని = నామధేయములు).

తాత్పర్యము: ధుని ధ్వాంతాదులైన ఏడు పదములు మరుద్గణములోని ఆ యా మరుత్తుల నామధేయములు. ఈ మరుద్గణముల వినియోగము రాజసూయ ప్రకరణమునందుండును. ఇది మరుద్గణ ప్రతిపాదకమైన ప్రథమానువాకము.

చతుర్థ ప్రపాఠకము నందు చతుర్వింశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థః ప్రపాఠకే పఞ్చవింశోఽనువాకః ।

1. మంత్రము. ఉగ్రశ్చ ధునీశ్చ ధ్వాన్తశ్చ ధ్వనశ్చ ధ్వనయగ్ంశ్చ । సహసహాగ్ం శ్చ సహమానశ్చ సహస్వాగ్ంశ్చ సహీయాగ్ంశ్చ । ఏత్య ప్రేత్య విక్షిపః, ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థః ప్రపాఠకే పఞ్చవింశోఽనువాకః ॥ ౨౫ ॥

వివరణము: ఉగ్రః, ధునిః, ధ్వాన్తః, ధ్వనః, ధ్వనయన్, సహసహాన్, సహమానః ఈ ఏడు పదములు మరుద్గణము నందలి ఆయా మరుత్తుల నామధేయములు. సహస్వాన్, సహీయాన్, ఏత్య, ప్రేత్య, విక్షిపః ఈ యాఱు పదములు మరుద్విశేషములకు వైకల్పిక నామధేయములు. ఇది మరుద్గణ ప్రతిపాదకమైన ద్వితీయానువాకము. అనువాక ద్వయోక్తమైన గణద్వయము రాజసూయ ప్రకరణమున కపాలోపధానము నందు వికల్పితము.

చతుర్థ ప్రపాఠకమునందు పంచవింశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థః ప్రపాఠకే షడ్వింశోఽనువాకః ।

1. మంత్రము. అహోరాత్రే త్వోదీరయతామ్ । అర్ధమాసా స్త్వోదీజయన్తు ।

మాసాస్త్వా శ్రపయన్తు । ఋతవస్త్వా పచన్తు । సంవత్సరస్త్వా హన్త్వసౌ, ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థః ప్రపాఠకే షడ్వింశోఽనువాకః ॥౨౬॥

అర్థము: (హే దేవదత్త నామక చోర! = దేవదత్త నామకుఁడవైన ఓ చోరుఁడా!,) త్వా = నిన్ను, అహోరాత్రే = అహోరాత్ర దేవతలు, ఉదీరయతామ్ = వెళ్ళఁగొట్టుదురు గాక. త్వా, అర్ధమాసాః = అర్ధమాస దేవతలు, ఉదీజయన్తు = ఉత్కర్షముగనే జయింతురు గాక. త్వా, మాసాః = మాస దేవతలు, శ్రపయన్తు = వహ్నియందు పచనము చేయుటకై ప్రవర్తింతురు గాక. త్వా, ఋతవః = ఋతు దేవతలు, పచన్తు = బాగుగ వక్వము చేయుదురు గాక. త్వా, సంవత్సరః = సంవత్సర దేవుఁడు, హన్తు = చంపుఁగాక. చోరుని నామ నిర్దేశమునకై మంత్రమునందు 'అసౌ' అని శబ్దము నిర్దిష్టమైనది.

తాత్పర్యము: స్పష్టము. హవిర్ద్రవ్యమును గాని, మహావీరమును గాని చోరుఁ డపహరించుచో, ఈ మంత్రమును పఠించుచు గార్హపత్యమునందు స్రువముచే ఆహుతిని హోమము చేయవలెను.

చతుర్థ ప్రపాఠకమునందు షడ్వింశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థః ప్రపాఠకే సప్తవింశోఽనువాకః ।

1. మంత్రము. ఖట్ ఘట్ జిహి । ఛిన్ధీ భిన్ధీ హన్ధీ కట్ । ఇతి వాచః

క్రూరాణి, ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థః ప్రపాఠకే సప్తవింశోఽనువాకః ॥ ౨౭ ॥

అర్థము: ఖట్ ఘట్ జిహి = ఖట్ ఇత్యాదులు మూఁడును, అనుకరణ శబ్దములు. ఛిన్ధీ భిన్ధీ హన్ధీ కట్ = ఛిన్ధీత్యాదులు మూఁడును, ఛేదన భేదన హనన వాచకములు క్రియాపదములు. ఇతి వాచః = ఈ షడ్విధములైన వాక్కులు, క్రూరాణి = క్రూరములైనవి.

తాత్పర్యము: స్పష్టము. అభిచార ప్రకరణమునందు బ్రాహ్మణమున "యద్వాచః క్రూరం తేన వషట్కరోతి" అని చెప్పఁబడిన క్రూర రూపము ఇచట చెప్పఁబడినది.

చతుర్థ ప్రపాఠకమున సప్తవింశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థః ప్రపాఠకే అష్టావింశోఽనువాకః ।

1. మంత్రము. విగా ఇన్ద్ర విచర న్స్పాశయస్వ । స్వపన్త మిన్ద్ర పశు

మన్త మిచ్ఛ । వజ్రేణాముం బోధయ దుర్విదత్రమ్ । స్వపతోఽస్య

ప్రహర భోజనేభ్యః, ఇతి ॥

అర్థము: హే ఇన్ద్ర! = ఓ ఇంద్రా!, విగా = వత్సములను ఏకవృకమును వేఱుచేసి, విచరన్ = తద్రక్షణమునకై విశేషముగ సంచరించుచు, స్పాశయస్వ. ఏకవృకమును బాధితముగఁ జేయుము. హే ఇన్ద్ర!, పశుమన్తమ్ = వత్సములను భక్షించుటకై వచ్చుచున్న పశువులతో కూడియున్నదియు, స్వపన్తమ్ = నిద్రించుచున్నదియునగు ఏకవృకమును, ఇచ్ఛ = పొందుము. (ఆ వృకమును గూర్చివెళ్లుము). దుర్విదత్రమ్ = దుర్బుద్ధి శీలమైన, అముమ్ = ఈ ఏకవృకమును, వజ్రేణ = వజ్రాయుధముచే, బోధయ = మేల్కొలుపుము, స్వపతః అస్య = నిద్రించుచున్న యీ యేకవృకమును, (ద్వితీయార్థే షష్ఠీ). భోజనేభ్యః = వత్స భక్షణములనుండి (నివారయితుమ్ = నివారించుటకై), ప్రహర = కొట్టుము.

తాత్పర్యము: అరణ్యమునందు ఏకాకిగా (ఒంటరిగా) తిరుగుచు వత్సములను చంపుచుండెడి (అడవి కుక్క) తోఁడేలు ఏకవృకమని యర్థము. ఓ యింద్రా! ఆ ఏకవృకమును వత్సములనుండి వేఱుచేసి బాధించుము. ఆ ఏకవృకము వత్సములను తినుటకై వచ్చుచున్న పశువులతో కూడియున్నది. నిద్రించుచున్నది. ఓ యింద్రా! దుర్బుద్ధి శీలమైన దానిని సమీపించి వజ్ర ప్రహారముచే మేల్కొలుపుము. నిద్రించుచున్న ఈ ఏకవృకమును వత్సభక్షణములనుండి నివారించుటకై కొట్టుము (చంపుము). ప్రవర్గ్య కర్మ ననుష్ఠించుచుండఁగా ఏకవృకము వచ్చినచో, ఈ మంత్రమును పఠించుచు ప్రవర్గ్యము నభిమంత్రించవలెను.

2. మంత్రము. అగ్నే అగ్నినా సంవదస్వ । మృత్యో మృత్యునా సంవదస్వ ।

నమస్తే అస్తు భగవః, ఇతి ॥

అర్థము: హే అగ్నే! = ఉల్ముకము యొక్క మూలభాగ వర్తివైన ఓ యగ్నీ!, అగ్నినా = ఉల్ముకాగ్రభాగ వర్తియైన అగ్నితోఁ గూడ, సంవదస్వ = ఐకమత్యమును పొందుము. హే మృత్యో! = ఉల్ముక మూలభాగ వర్తియైన అగ్నిచే ప్రేరితుఁడవైన ఓ మృత్యువా!, మృత్యునా = అగ్రభాగ స్థితుఁడైన అగ్నిచే ప్రేరితుఁడైన మృత్యువుతో కూడ, సంవదస్వ = ఏకవృకమును చంపుటకై అనుమతిని చేయుము. హే భగవః! = ఐశ్వర్యాది గుణ యుక్తుఁడవైన ఓ యగ్నీ!, తే=నీ కొఱకు, నమః =నమస్కారము, అస్తు = అగుఁగాక. ఉల్ముకము = కొరవి

తాత్పర్యము: ఉల్ముకము యొక్క మూల భాగమును, అగ్రభాగమును కాల్చి ఏకవృకమునకై విడువవలెను. ఉల్ముకము

యొక్క మూల భాగమునఁగల ఓ అగ్నీ! అగ్రభాగమునఁగల అగ్నితో ఐకమత్యమును పొందుము. ఉల్ముక మూల భాగమునఁగల అగ్నిచే ప్రేరితుఁడవైన ఓ మృత్యువా! అగ్ర భాగవర్త్యగ్నిచే ప్రేరితుఁడైన అగ్నితో ఏకవృకమును చంపుటకై అనుమతిని చేయుము. ఐశ్వర్యాది గుణ యుక్తుఁడవైన ఓ అగ్నీ! నీకు నమస్కారము.

3. మంత్రము. సకృత్తే అగ్నే నమః । ద్విస్తే నమః । త్రిస్తే నమః । చతుస్తే నమః ।

పఞ్చకృత్వస్తే నమః । దశకృత్వస్తే నమః । శతకృత్వస్తే నమః । ఆసహస్ర

కృత్వస్తే నమః । అపరిమితకృత్వస్తే నమః । నమస్తే అస్తు మా మా

హిగ్ంసీః, ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థః ప్రపాఠకేఽ ష్టావింశోఽనువాకః ॥ ౨౮ ॥

అర్థము: హే అగ్నే! = ఓ అగ్నీ!, తే = నీకొఱకు, సకృత్ = ఒకమారు, నమః = నమస్కారము, అస్తు = అగుఁగాక. తే, ద్విః = రెండు మారులు, నమః, అస్తు. తే, త్రిః = మూఁడు మారులు, నమః, అస్తు. తే, చతుః = నాలుగు మారులు, నమః, అస్తు. పఞ్చకృత్వ = ఐదు మారులు, తే, నమః, అస్తు. దశకృత్వః = పది మారులు, తే, నమః, అస్తు. శతకృత్వః = నూఱు మారులు, తే, నమః, అస్తు. సహస్రకృత్వః = వేయి మారులు, తే, నమః, అస్తు. ఆసహస్రకృత్వః = వేయికంటె ఎక్కువ మారులు, తే, నమః, అస్తు. అపరిమిత కృత్వః = పరిమితి లేనన్ని మారులు, తే, నమః, అస్తు.

తాత్పర్యము: స్పష్టము. వృకదర్శనము ఎన్నిమారులు చేయఁబడునో ఆ వృకదర్శనావృత్తి ననుసరించి నమస్కారావృత్తి వాక్యములమ యోజన చేయవలెను. లేదా, ఒకమారు వృకదర్శనమునందుఁగూడ సర్వ మంత్రము ప్రయోగించఁదగినది. ఈ విధముగ మంత్రమును పఠించుచు అగ్ని కభిముఖముగ నిలుచుండవలెను.

చతుర్థ ప్రపాఠకమందు అష్టావింశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థః ప్రపాఠకే ఏకోనత్రింశోఽనువాకః ।

1. మంత్రము. అస్నృఙ్ముఖో రుధిరేణావ్యక్తః । యమస్య దూతః శ్వపాద్విధావసి ।
గృధ్రః సుపర్ణః కుణపం నిషేవసే । యమస్య దూతః ప్రహితో భవస్య చో
భయోః, ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థః ప్రపాఠకే ఏకోనత్రింశోఽనువాకః ॥ ౨౯ ॥

అర్థము: (హే గృధ్ర! = ఓ గృధ్రమా!, త్వమ్ = నీవు), అస్నృఙ్ముఖః = రక్తము ముఖము నందు కలదానవును, రుధిరేణ = రక్తముచే, అవ్యక్తః = వ్యక్తము కావిదానవును, యమస్య = యమునకు, దూతవును, శ్వపాత్ = కుక్కవలె శవమును గూర్చి పరుగిడుదానవునై, విధావసి = వివిధముగ పరుగిడుచున్నావు. గృధ్రః = రక్త మాంసముల వాసనచే దప్పికతో కూడినదానవును, సుపర్ణః = శీఘ్ర పతన క్షమములైన (శోభనములైన) తెక్కలు కలదానవునై, కుణపమ్ = శవమును, నిషేవసే = ఎక్కువగా సేవించుచున్నావు. యమస్య = ప్రేతాధిపతి దేవునకు, భవస్య = పరమేశ్వరునకు (అంతర్యామికి), ఉభయోశ్చ = ఉభయులకును, దూతః = దూతగా, ప్రహితః = ఇటకు పంపఁబడినదానవు.

తాత్పర్యము: గృధ్ర మనఁగా గ్రద్ద యను పక్షి విశేషము. ఓ గృధ్రమా! నీవు శవము కావలెనని కోరుచు వివిధముగ పరుగిడుచుందువు. నీవు ముఖమునందు నెత్తురు కలదానవు. ప్రాగుటకై తిసికొనిన రక్తము ముఖమునందంతటను అంటుకొని యుండుటచే ఇటువంటి జాతి కలదానవని గుర్తించుటకు పాధ్యము కాని దానవు. చంపుటకై యముఁడు నిన్ను దూతగా పంపుచుండును. కుక్కవలె శవమును గూర్చి వెళ్లుదానవు. రక్తమాంసముల వాసనచే దప్పిక కలిగి యుండుదానవు కనుక గృధ్ర మనఁబడుచున్నావు. శీఘ్రపతన క్షమములైన తెక్కలు గలదానవు. అటువంటి నీవు ఎక్కువగా శవమును సేవించుచుందువు. ఆ యీ గృధ్రము ప్రేతాధిపతి దేవునకు, పరమేశ్వరునకు (అంతర్యామికి) ఉభయులకును దూతగా ఇటకు పంపఁబడెను. ఈశ్వరుఁడు యముని పంపును. యముఁడు గృధ్రమును పంపునని యర్థము. గృధ్రము అఱచినచో ఈ మంత్రమును చదువుచు ప్రవర్గ్యము నభిమంత్రించవలెను.

చతుర్థ ప్రపాఠకమునందు ఏకోనత్రింశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థఃప్రపాఠకే త్రింశోఽనువాకః ।

1. మంత్రము. యదేతద్వృకసో భూత్వా । వాగ్దేవ్యభిరాయసి । ద్విషన్తం మేఽభి
రాయ । తం మృత్యో మృత్యవే నయ । స ఆర్త్యాఽఽర్తిం మార్ఛతు, ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థః ప్రపాఠకే త్రింశోఽనువాకః ॥ ౩౦ ॥

అర్థము: హే వాగ్దేవి! = ఓ ధ్వనిదేవతా!, వృకసః భూత్వా = వృకమునుండి పుట్టి, అభిరాయసి యత్ = అభిముఖముగ శబ్దము చేయుచున్నాననుట యేది కలదో, ఏతత్ = ఇది, మే = నాయొక్క, ద్విషన్తమ్ అభి = శత్రువు నభిలక్షించి, రాయ = శబ్దము చేయుము. హే మృత్యో! = ఓ మృత్యువా!, తమ్ = వృక రూపమైన ఆ శత్రువును, మృత్యవే = మారకుఁడైన దేవుని కొఱకు, నయ = పొందించుము. సః = ఆ శత్రువు, ఆర్త్యా = రోగముచే, ఆర్తిమ్ = దుఃఖమును, ఆర్ఛతు = పొందుఁగాక. వృకము = తోఁడేలు.

తాత్పర్యము: ఓ ధ్వనిదేవతా! నీవు వృకమునుండి పుట్టి మా కభిముఖముగ అఱచుచున్నా వనుట యేది కలదో, ఈ అఱపును (శబ్దమును) నా శత్రువున కభిముఖముగఁ జేయుము. ఓ మృత్యువా! వృక రూపమైన ఆ శత్రువును మారకుఁడైన దేవుని కొఱకు పంపుము. ఆ శత్రువు రోగముచే దుఃఖమును పొందుఁగాక. సాలావృకము (తోఁడేలు) అఱచినచో ఈ మంత్రము చదువుచు ప్రవర్గ్యము నభిమంత్రించవలెను.

చతుర్థ ప్రపాఠకమునందు త్రింశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థః ప్రపాఠకే ఏకత్రింశోఽనువాకః ।

1. మంత్రము. యదీషితో యదీ వా స్వకామీ । భయేడకో వదతి వాచ మేతామ్ ।
తామింద్రాగ్నీ బ్రహ్మణా సంవిదానౌ । శివా మస్మభ్యం కృణుతం గృహేభ్యః, ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థః ప్రపాఠకే ఏకత్రింశోఽనువాకః ॥ ౩౧ ॥

అర్థము: భయేడకః = యుద్ధ వ్యసన యుక్తమైన మేషము (పొటేలు), యది ఈషితః = ఒకానొకనిచే ప్రవర్తింపఁ
జేయఁబడినదియై కాని, వా = లేదా, యది స్వకామీ = స్వేచ్ఛావర్తి యగుచుకాని ఏతామ్ = ఈ విన
బడుచున్న, వాచమ్ = శబ్దమును (ధ్వనిని) వదతి = పలుకుచున్నది (చేయుచున్నది). హే ఇన్ద్రాగ్నీ! =
ఇంద్రాగ్నులారా!, బ్రహ్మణా = పరమేశ్వరునితో కూడ, సంవిదానౌ = ఐకమత్యమును పొందినవారై, అస్మభ్యమ్
= మా కొఱకు, గృహేభ్యః = మా గృహములందు, తామ్ = ఆ వాక్కును, శివామ్ = సుఖకరిగా, కృణుతమ్
= చేయుఁడు.

తాత్పర్యము: ఓ యింద్రాగ్నులారా! భయేడకము ఒకానొకనిచే ప్రవర్తింపఁజేయఁబడినదియై కాని, స్వేచ్ఛావర్తి యగుచు
గాని, ఈ వినఁబడుచున్న శబ్దమును చేయుచున్నది. మీరు పరమేశ్వరునితో ఐకమత్యముమ పొందినవారై
మా కొఱకు మా గృహములందు ఆ శబ్దమును సుఖకరమునుగాఁ జేయుఁడు. భయేడకము ధ్వని చేసినప్పుడు
(అఱచినప్పుడు) ఈ మంత్రము చదువుచు ప్రవర్గ్యము నభిమంత్రించవలెను. యుద్ధము చేయవలెనని
కోరికతో ఉన్నట్టి పొటేలును చూచి మనుష్యులు భీతిచే పారిపోవుచుందురు కనుక, దానికి భయేడక మను
పేరు వచ్చినది.

చతుర్థ ప్రపాఠకమునందు ఏకత్రింశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థః ప్రపాఠకే ద్వాత్రింశోఽనువాకః ।

1. మంత్రము. దీర్ఘముఖి దుర్ష్ణుఖి । మా స్మ దక్షిణతో వదః । యది దక్షిణ
తో వదాద్విషన్తం మేఽవబాధాసై, ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థః ప్రపాఠకే ద్వాత్రింశోఽనువాకః ॥ ౩౨ ॥

అర్థము: హే దుర్ష్ణుఖి! = ఓ దుష్ట హనువులు (దవడలు) కలదానా!, హే దీర్ఘముఖి! = ఓ దీర్ఘముఖీ!, దక్షిణతః =
దక్షిణ భాగమందు, మా స్మ వదః = శబ్దమును చేయవైతివి. దక్షిణతః. వదాత్ యది = దక్షిణ భాగమున
శబ్దమును చేయుచో, మే = నా యొక్క, ద్విషన్తమ్ = శత్రువును, అవబాధాసై = నశింపఁజేయుము.
దీర్ఘముఖి = ఆఁడు గాడిద. లేదా - ఆఁడు కాకి.

తాత్పర్యము: ఓ దీర్ఘముఖీ! నీవు దక్షిణ భాగమున శబ్దము చేయలేదు (అఱవలేదు). దక్షిణ భాగమున అఱచినచో మా
శత్రువును నశింపఁజేయుము. దీర్ఘముఖి అఱచినపుడు ఈ మంత్రమును చదువుచు ప్రవర్గ్యము
నభిమంత్రించవలెను.

చతుర్థ ప్రపాఠకమునందు ద్వాత్రింశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థః ప్రపాఠకే త్రయస్త్రింశోఽనువాకః ।

1. మంత్రము. ఇత్థాదులూక అపప్తత్ । హిరణ్యాక్షో అయోముఖః । రక్షసాం

దూత ఆగతః । తమితో నాశయాగ్నే, ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థః ప్రపాఠకే త్రయస్త్రింశోఽనువాకః ॥ 33 ॥

అర్థము: హిరణ్యాక్షః = హిరణ్యమువలె ఎఱ్ఱని కన్నులు కలదియు, అయోముఖః = అయస్సు (ఇనుము)వలె నల్లని ముఖము కలదియునగు, ఉలూకః = ఘూకము (గుడ్లగూబ), ఇత్థాత్ = ఈ ప్రకారముగ, అపప్తత్ = ప్రాప్తించెను. సః = ఆ ఘూకము, రక్షసామ్ = రాక్షసుల యొక్క, దూతః = దూతగా, ఆగతః = వచ్చినది. హే అగ్నే! = ఓ అగ్నీ!, తమ్ = ఆ గుడ్లగూబను, ఇతః = ఈ స్థానమునుండి, నాశయ = నశింపఁజేయుము.

తాత్పర్యము: గుడ్లగూబ హిరణ్యమువలె ఎఱ్ఱని కన్నులు కలది. ఇనుమువలె నల్లని ముఖము కలది. అది యిచటకు ప్రాప్తించినది. అది రాక్షసుల దూతగా ఇక్కడకు వచ్చినది. ఓ అగ్నీ! ఆ గుడ్లగూబను ఇటనుండి నశింపఁజేయుము. గుడ్లగూబ అఱచినప్పుడు ఈ మంత్రము చదువుచు ప్రవర్గ్యము నభిమంత్రించవలెను.

చతుర్థ ప్రపాఠకమునందు త్రయస్త్రింశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థఃప్రపాఠకే చతుస్త్రింశోఽనువాకః ।

1. మంత్రము. యదేతద్భూతాన్యన్వావిశ్య । దైవీం వాచం వదసి । ద్విషతో

నః పరావద । తాన్మృత్యో మృత్యవే నయ । త ఆర్త్యామర్తిమార్ఛన్తు ।

అగ్నినాఽగ్నిః సంవదతామ్, ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థః ప్రపాఠకే చతుస్త్రింశోఽనువాకః ॥ 34 ॥

అర్థము: హే భూతోపస్పష్ట! = ఓ భూతావిష్టమైన మనుష్యా!, భూతాని = యక్షాది భూతములను (ప్రాణులను) అన్వావిశ్య = అనుసరించి ప్రవేశించి, దైవీం వాచమ్ = మనుష్యులకు అయోగ్యమైన ఒకానొక వాక్కును, వదసీతి యత్ = మాటలాడుచున్నా వనుట యేది కలదో, ఏతత్ = ఈ వచనముచేత, నః = మాయొక్క, ద్విషతః = శత్రువులను, పరావద = పరాభూతు లగునట్లు చెప్పుము. హే మృత్యో! = ఓ యక్షాది రూప మృత్యువా!, మృత్యవే = పరమృత్యు రూప దేవుని కొఱకు, తాన్ = ఆ శత్రువులను, నయ = పొందించుము. తే = ఆ శత్రువులు, ఆర్త్యా = రోగముచే, ఆర్తిమ్ = దుఃఖమును, ఆర్ఛన్తు = పొందుదురు గాక. (అస్మిన్నర్థే = ఈ విషయము నందు), అగ్నినా = ఉల్మక మూల భాగ వర్తియగు అగ్నితో, అగ్నిః = ఉల్మకాగ్రవర్తియగు అగ్ని, సంవదతామ్ = చేయుఁగాక.

తాత్పర్యము: ఓ భూతావిష్ట ప్రాణీ! యక్షాదులను, మనుష్యులను ఆవేశించి మనుష్యులకు యోగ్యము కాని వాక్కును పలికితి వనుట యేది కలదో, ఈ వచనముచే మా శత్రువులు పరాభూతు లగునట్లుగా పలుకుము. ఓ యక్షాది రూప మృత్యువా! పరమృత్యు రూప దేవతకొఱకు ఆ శత్రువుల నర్పించుము. ఆ శత్రువులు రోగముచే దుఃఖమును పొందుదురు గాక. ఈ విషయమున ఉల్మక మూలభాగవర్తియగు అగ్నితో ఉల్మకాగ్రవర్తియగు అగ్నితో అనుమతిని చేయుఁగాక. యక్ష రాక్షసాది గ్రహావిష్టుఁడైన మనుష్యుఁడు మాట్లాడినప్పుడు ఈ మంత్రము చదువుచు ప్రవర్గ్యము నభిమంత్రించవలెను. ఈ యనువాకము భూతోపస్పష్ట విషయము.

చతుర్థ ప్రపాఠకమునందు చతుస్త్రింశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థఃప్రపాఠకే పఞ్చత్రింశోఽనువాకః ।

1. మంత్రము. ప్రపార్య స్తక్ష్వో పతసి । సవ్యమక్షి నిపేపి చ । మేహ కస్యచ
నామమత్, ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థఃప్రపాఠకే పఞ్చత్రింశోఽనువాకః ॥ ౩౫ ॥

అర్థము: (హే శకునే! = శుభాశుభ సూచకమైన ఓ పక్షి విశేషమా!, త్వమ్ = నీవు) సక్ష్వో = తొక్కలను, ప్రసార్య = పెద్దవిగాఁ జేసి, పతసి = పడుచున్నావు (భూమిపైని వాలుచున్నావు). చ = మఱియు, సవ్యమ్ అక్షి = ఎడమ కంటిని, నిపేపి = మాటిమాటికి, నిమీలనము చేయుచున్నావు. తేన = ఆ దోషముచేత, ఇహ = ఈ దేశమునందు, కస్యచన = ఒక్క పురుషునకుఁ గూడ, మాకమమత్ = రోగము కలుగకుండుఁగాక.

తాత్పర్యము: గ్రామ గమనాదులందు శుభాశుభ సూచకమైన పక్షి శకుని యని యర్థము. ఓ శకునీ! నీవు తొక్కలను పెద్దవిగాఁ జేసి నేలపైని వాలుచున్నావు. మఱియు ఎడమ కంటిని మాటిమాటికి నిమీలనము చేయుచున్నావు. ఆ దోషముచే ఈ దేశమందు ఒక్క పురుషునకుఁ గూడ రోగము కలుగ కుండుఁగాక. శకున పక్షి అఱచినప్పుడు ఈ మంత్రము చదువుచు ప్రవర్గ్యము నభిమంత్రించవలెను.

చతుర్థ ప్రపాఠకమువందు పంచత్రింశామవాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థః ప్రపాఠకే షట్త్రింశోఽనువాకః ।

1. మంత్రము. అత్రిణా త్వా క్రిమే హన్మి । కణ్వేన జమదగ్నినా । విశ్వావసోర్బ్రహ్మణా
హతః । క్రిమీణాగ్ం రాజా । అప్యేషాగ్ం స్థపతి ర్హతః । అథో
మాతాఽథో పితా । అథో స్థూరా అథో క్షుద్రాః । అథో కృష్ణా అథో
శ్వేతాః । అథో ఆశాతికా హతాః । శ్వేతాభిః సహ సర్వే హతాః, ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థః ప్రపాఠకే షట్త్రింశోఽనువాకః ॥ ౩౬ ॥

అర్థము: హే క్రిమే! = ఓ క్రిమీ!, కణ్వేన = కణ్వ మహర్షిచేతను, జమదగ్నినా = జమదగ్ని మహర్షిచేతను, (అనుగృహీతః అహమ్ = అనుగ్రహించఁబడిన నేను), త్వా = నిన్ను, హన్మి = చంపుచున్నాను. విశ్వావసోః = విశ్వావసు నామకుఁడైన గంధర్వుని యొక్క, బ్రహ్మణా = మంత్రముచే, క్రిమీణాం రాజా = క్రిములయొక్క స్వామి, హతః = చంపఁబడెను. అపి చ = మఱియు, ఏషామ్ = ఈ క్రిములయొక్క, స్థపతిః = రాజవ్యతిరిక్త ప్రభువు, హతః = చంపఁబడెను. అథో = మఱియు, మాతా = నీ తల్లి, హతా = చంపఁబడినది. అథో = మఱియు, పితా = నీ తండ్రి, హతః. అథో = మఱియు, స్థూరాః = స్థూలములు, అథో, క్షుద్రాః = అల్పములు, అథో, కృష్ణాః = నల్లనివియు, అథో, శ్వేతాః = తెల్లనివియు నగు క్రిములు అథో, ఆశాతికాః = వచ్చి మాచేతనే బాధించఁబడినవై, హతాః = చంపఁబడినవి. సర్వే = గవాశ్వాదుల శరీరములం దుండునట్టి దంశ యూకాదులు, సర్వే = అన్నియు, శ్వేతాభిః సహ = క్రిమిజాతులతోఁ గూడ, హతాః = చంపఁబడినవి. క్రిమిః = పురుగు.

తాత్పర్యము: ఓ క్రిమీ! కణ్వ జమదగ్ని మహర్షులచే అనుగ్రహించఁబడిన వాఁడనై నేను నిన్ను చంపుచున్నాను. క్రిముల స్వామి, స్వామి వ్యతిరిక్త ప్రభువు చంపఁబడెను. నీ తల్లి తండ్రులు చంపఁబడిరి. స్థూలములు సూక్ష్మములు, నల్లనివి, తెల్లనివి యువగు నావావిధ క్రిములు చంపఁబడినవి. మఱియు మా దగ్గఱకు వచ్చి మాచేతనే బాధించఁబడినవై గవాశ్వాదుల శరీరములందు ఉంటున్న దంశ యూకాదు లన్నియుఁ జంపఁబడినవి. ఘర్మము క్రిమి దగ్గ మైనచో ఈ మంత్రము పఠించుచు క్రిములను చంపవలెను. లేదా - దీనిని సార్వత్రిక ప్రాయశ్చిత్తమునుగాఁ జేయవలెను.

చతుర్థ ప్రపాఠకమువందు షట్త్రింశామవాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థః ప్రపాఠకే సప్తత్రింశోఽనువాకః ।

1. మంత్రము. ఆహారావద్య । శృతస్య హవిషో యథా । తత్సత్యం యదముం
యమస్య జమ్భయోః । అదధామి తథా హి తత్ । ఖణ్ఖణ్మసి, ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థః ప్రపాఠకే సప్తత్రింశోఽనువాకః ॥ ౩౭ ॥

అర్థము: యథా = ఏ విధముగ, శృతస్య హవిషః = పక్వమైన హవిస్సును, అవద్య = అవదానము చేసి (జుహువులో తీసికొని, జుహుయామ్ = హోమము చేయుదునో, తథా = ఆ విధముగ, హే శత్రో! = ఓ శత్రువా! లోహితం ద్వితీయమ్ = రెండవ లోహిత హవిస్సును) అహర = తీసికొనిరమ్ము. అముమ్ = ఈ శత్రువును యమస్య = యమునియొక్క, జమ్భయోః = దంతములందు, అదధామితి యత్ = స్థాపించుచున్నానను యేది కలదో, తత్ = అది, సత్యమ్ = యథార్థము. తత్ = అది, తథా హి = అట్లే అగుగాక. ఖణ్ ఖణ్ మసి = ఓ శత్రువా! ఖణ్, ఖణ్ అను శబ్దములు అగునట్లుగా చంపఁబడినవాఁడ వగుచున్నావు.

తాత్పర్యము: యాగ కాలమందు పక్వమైన హవిస్సు నవదానము చేసి హోమము చేయుము. హోమము చేయుచుఁ అనువిధముగ, ఓ శత్రువా! లోహిత హవిస్సును ద్వితీయమును తెమ్ము. ఈ శత్రువును యముని యొక్క దంతముల మధ్యమందు స్థాపించుచున్నాననుట సత్యమే. అది అట్లే యగుఁగాక. ఓ శత్రువా! ఖణ్ ఖణ్ అను శబ్దములు కలుగునట్లుగాఁ చంపఁబడినవాఁడ వగుచున్నావు. ఖణ్ ఖణ్ అనునవి దంశన ధ్వని కనుకరించు రూపములు. యజమానుఁడు తాను హింసింప నుద్దేశించిన శత్రువు నుద్దేశించి లోహిత హవిస్సును జుహువులోనికి తీసికొని ఈ మంత్రము చదువుచు హోమము చేయవలెను.

చతుర్థ ప్రపాఠకమువందు సప్తత్రింశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థః ప్రపాఠకేఽష్టాత్రింశోఽనువాకః ।

1. మంత్రము. బ్రహ్మణా త్వా శపామి । బ్రహ్మణస్త్వా శపథేన శపామి । ఘోరేణ
త్వా భృగూణాం చక్షుషా ప్రేక్షే । రౌద్రేణ త్వాఽఙ్గిరసాం మనసా ధ్యాయామి ।
అఘస్య త్వా ధారయా విధ్యామి । అధరో మత్పద్యస్వాసౌ, ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థః ప్రపాఠకేఽష్టాత్రింశోఽనువాకః ॥ ౩౮ ॥

అర్థము: (హే శత్రో! = ఓ శత్రువా!,) త్వా = నిన్ను, బ్రహ్మణా = మంత్రముచే, శపామి = శాపయుక్తునిగాఁ జేయుచున్నాను. బ్రహ్మణః = పరమాత్మ వస్తువు యొక్క, శపథేన = సామర్థ్యముచేత, త్వా, శపామి. భృగూణామ్ = భృగు మహర్షుల యొక్క, ఘోరేణ ఉగ్రమైన, చక్షుషా = చక్షువుచే, త్వా = నిన్ను, ప్రేక్షే = చూచుచున్నాను. అఙ్గిరసామ్ = అంగిరో నామక మహర్షుల సంబంధియగు, రౌద్రేణ = ఉగ్రమైన, మనసా = మనస్సుచే, త్వా = నిన్ను, ధ్యాయామి = ధ్యానించుచున్నాను. అఘస్య = పాపరూప క్రూరాయుధము యొక్క, ధారయా = అంచుచే, త్వా = నిన్ను, విధ్యామి = గుచ్చుచున్నాను. అసౌ = ఓ దేవదత్త రూప శత్రువా!, త్వమ్ = నీవు, మత్పద్యస్వ = నా యభిచరితుఁడైన పురుషుని కంటె అర్వాచీనుఁడవుగా పతితుఁడ వగుము

తాత్పర్యము: ఓ శత్రువా! దేవదత్త నామకుఁడైన నిన్ను మంత్రముచే శపించుచున్నాను. పరమాత్మ వస్తువు యొక్క సామర్థ్యముచే నిన్ను శపించుచున్నాను. భృగు మహర్షుల సంబంధియగు ఉగ్ర చక్షువుతో నిన్ను చూచుచున్నాను. అంగిరో మహర్షుల సంబంధియగు ఉగ్ర మనస్సుచే నిన్ను ధ్యానించుచున్నాను. పాప రూప క్రూరాయుధము యొక్క అంచుచే నిన్ను గుచ్చుచున్నాను. ఓ శత్రువా! నీవు మదభిచరితుఁడైన పురుషుని కంటె అర్వాచీనుఁడవుగా పతితుఁడవు కమ్ము. యజమానుఁడు తన శత్రువును చంపవలెనని యనుకొనినప్పుడు మూఁడు రాత్రులు బ్రహ్మచర్యము నవలంబించి వెళ్లి ఈ మంత్రము చదువుచు శత్రువును చంపవలెను.

చతుర్థ ప్రపాఠకమువందు అష్టాత్రింశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థః ప్రపాఠకే ఏకోనచత్వారింశోఽనువాకః ।

1. మంత్రము. ఉత్తుద శిమిజావరి । తల్పేజే తల్ప ఉత్తుద । గిరీగ్ంరనుప్ర

వేశయ । మరీచీరుప సంనుద । యావదితః పురస్తా దుదయాతి సూర్యః ।

తావదితోకముం నాశయ । యోకస్మాన్ద్వేష్టి । యం చ వయం ద్విష్మః, ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థః ప్రపాఠకే ఏకోనచత్వారింశోనువాకః ॥ ౩౯ ॥

అర్థము: హే శిమిజావరి! = స్వయముగనే పుట్టిన ఓ ఓషధీ!, ఉత్తుద = శత్రువును, పెళ్ళగించి వ్యథితునిగా జేయుము. హే తల్పేజే! = అతని శయన స్థానము నందు పుట్టిన ఓ ఓషధీ!, తల్పే = అతని తల్పమునందు, (ప్రవిశ్య = ప్రవేశించి, తమ్ = ఆ శత్రువును), ఉత్తుద. గిరీన్ = కొండలను, అనుప్రవేశయ = అనుసరించి ప్రవేశింపఁజేయుము. మరీచీః = దావాగ్ని రశ్మిలను, ఉప = పొందించి, సంనుద = బాగుగ నిరాకరించుము. సూర్యః = సూర్యుఁడు యావత్ = ఎంతకాలముచే, ఇతః = ఈ దేశమునుండి, పురస్తాత్ = తూర్పు దిక్కునందు, ఉదయాతి = ఉదయించుచున్నాఁడో, తావత్ = అంత కాలముచే, ఇతః = ఈ ప్రదేశమునుండి, యః = ఏ పురుషుఁడు, అస్మాన్ = మమ్ము, ద్వేష్టి = ద్వేషించుచున్నాఁడో, చ = మఱియు, యమ్ = ఏ పురుషుని, వయమ్ = మేము, ద్విష్మః = ద్వేషించుచున్నామో, అముమ్ = ఈ శత్రువును, నాశయ = నశింపఁజేయుము.

తాత్పర్యము: శిమిజావరీ = కృషి లేకుండ స్వయముగనే పుట్టిన ఓషధి. ఓ శిమిజావరీ! నీవు శత్రువును పెళ్లగించి (లేవనెత్తి) బాధితునిగా జేయుము. శత్రువుయొక్క శయన స్థానమునందు ఉత్పన్నమైన ఓషధీ! శత్రు తల్పమునందు ప్రవేశించి ఆ శత్రువును లేవనెత్తి బాధితునిగా జేయుము. అనంతర మతనిని గృహమునుండి భ్రష్టునిగా జేసి పర్వతములందు ప్రవేశింపఁజేయుము. అనంతరము దావాగ్ని రశ్మిలను వ్యాపింపఁజేసి బాగుగ నిరాకరించుము. ఎంతకాలములో ఇట నుండి సూర్యుఁ డుదయించుచున్నాఁడో, అంతకాలములో మమ్ము ద్వేషించు శత్రువును, మేము ద్వేషించు శత్రువును ఈ దేశము నుండి నశింపఁజేయుము. యజమానుఁడు తాను ద్వేషించు శత్రువు యొక్క గోశాలయందు ఓషధిని నాటుచు ఈ మంత్రమును పఠించవలెను.

చతుర్థ ప్రపాఠకమునందు ఏకోనచత్వారింశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థః ప్రపాఠకే చత్వారింశోఽనువాకః ।

1. మంత్రము. భూర్భువఃసువో భూర్భువఃసువో భూర్భువఃసువఃఁ । భువోకద్ధా

య్యి భువోకద్ధాయ్యి భువోకద్ధాయ్యి । నృమ్ణాపి నృమ్ణం నృమ్ణాపి నృమ్ణం

నృమ్ణాపి నృమ్ణమ్ । నిధాయ్యోకవాయి నిధాయ్యోకవాయి నిధాయ్యోకవాయి ।

ఏ అస్మే అస్మే । సువర్నజ్యోతీ, ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థః ప్రపాఠకే చత్వారింశోకనువాకః ॥ ౪౦ ॥

అర్థము: భూర్భువఃసువో భూర్భువఃసువో భూర్భువఃసువఃఁ = భూర్భువస్సువర్లోకములు, ఇష్టార్థ ప్రదాఃసన్తు = ఇష్టార్థముల నొసఁగునవి అగుఁగాక. భువఃఅధాయి భువఃఅధాయి భువఃఅధాయి = విశేషముగ భువర్లోకము నుండి సమస్తమైన ఇష్టము సంపాదించఁబడినది. నృమ్ణాపి నృమ్ణం నృమ్ణాపి నృమ్ణం నృమ్ణాపి నృమ్ణమ్ = సుఖముతోఁగూడ సుఖము, అస్తు = అగుఁగాక. నిధాయ్యోకవాయి నిధాయ్యోకవాయి నిధాయ్యోకవాయి = మిక్కిలి సంపాదించఁదగిన భాగము ప్రాప్తమైనది. ఏ! = ఓ దేవతా!, అస్మే అస్మే = మాయందు, సువర్నజ్యోతిః = సువర్ణ సమానమైన జ్యోతిస్సు, సంపద్యతామ్ = సంపన్న మగుఁగాక.

తాత్పర్యము: భూరాదులైన మూఁడు లోకములు ఇష్టార్థ ప్రదము లగుఁగాక. విశేషముగ భువర్లోకమునుండి సమస్తమైన ఇష్టము సంపాదించఁబడినది. సుఖమున్నను ఇంకను సుఖము కలుగుఁగాక. మిక్కిలి సంపాదించఁదగిన భాగము ప్రాప్తమైనది. ఓ దేవతా! మాయందు సువర్ణ సమానమైన జ్యోతిస్సు సంపన్న మగుఁగాక. 'భూర్భువఃసువఃఁ' ఇత్యాదులన్నియు స్తోమవిశేషములు. బుక్కు లేకుండ స్వర విశిష్టములైన స్తోమములతోడనే సామము గానము చేయవలెను. గానము నిమిత్తము అచ్చటచ్చట ఆవృత్తి చేయఁబడినది. నృభిః = మనుష్యైఃమన్యతే = అభీష్టత్వేన స్మర్యతే ఇతి నృమ్ణమ్ = సుఖమ్. మనుష్యులచే అభీష్టముగ స్మరించఁబడుచున్నది కనుక నృమ్ణ మనఁగా సుఖమని వ్యుత్పత్త్యర్థము. అవాయి = ప్రాప్తిః. 'వా = గతి గన్ధన యోఃఅను ధాతువు నుండి 'అవాయి' అను క్రియ ఏర్పడినది. ఏ అనునది దేవతా సంబోధనార్థకము. ఉద్గాత సామమును గానము చేయునిచో అధ్వర్యుఁడే ఈ సామముచే ఉచ్చైస్స్వరముతో గానము చేయవలెను.

చతుర్థ ప్రపాఠకమునందు చత్వారింశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థః ప్రపాఠకే ఏకచత్వారింశోఽనువాకః ।

1. మంత్రము. పృథివీ సమిత్ । తామగ్నిః సమిన్ధే । సాఽగ్నిగ్ం సమిన్ధే ।

తామహగ్ం సమిన్ధే । సా మా సమిద్ధా । ఆయుషా తేజసా । వర్చసా శ్రియా ।

యశసా బ్రహ్మవర్చసేన । అన్నాద్యేన సమిన్తాగ్ం స్వాహా, ఇతి ॥

అవతారిక: అనాంతర దీక్షారంభమున యజమానుఁడు నేతితో తడిపిన నాలుగు ఔదుంబర సమిధలను అగ్నియందు ఉంచుచు 'పృథివీ సమిత్', 'అన్తరిక్షగ్ం సమిత్' 'ద్యౌ: సమిత్', 'ప్రాజాపత్యా మే సమిదసి' అను నాలుగు మంత్రములను పఠించవలెను.

అర్థము: పృథివీ = పృథివీ దేవత, సమిత్ = బాగుగ దీపించుచుండుట వలన సమిత్తనఁబడుచున్నది. తామ్ = ఆ పృథివ్యాఖ్య సమిధము, అగ్నిః = అగ్ని దేవుఁడు, సమిన్ధే = బాగుగ దీపింపఁజేసెను. సా = ఆ పృథివ్యాఖ్య సమిధ, అగ్నిమ్ = అగ్ని దేవుని, సమిన్ధే = బాగుగ దీపింపఁజేయుచున్నది. తామ్ = ఆ పృథివ్యాఖ్య సమిధను, అహమ్ = నేను, సమిన్ధే = బాగుగ ప్రకాశింపఁజేయుచున్నాను. సా = ఆ పృథివ్యాఖ్య దేవత, సమిద్ధా = నాచే బాగుగ దీపింపఁజేయఁబడినదై, మా = నన్ను, ఆయుషా = ఆయువుచేతను, తేజసా = శరీర కాంతిచేతను, వర్చసా = బాహ్య దీప్తిచేతను, శ్రియా = సంపద చేతను, యశసా = కీర్తిచేతను, బ్రహ్మవర్చసేన = బ్రహ్మవర్చసముచేతను, అన్నాద్యేన = శ్రేష్ఠమైన అన్నముచేతను, సమిన్తామ్ = బాగుగ ప్రకాశింపఁజేయుఁగాక. స్వాహా = ఈ సమిద్రూపమైన హవిస్సు బాగుగ హుత మగుఁగాక.

తాత్పర్యము: పృథివీ దేవత బాగుగ దీపించుచుండుటవలన సమిత్ అనఁబడుచున్నది. పృథివ్యాఖ్యయైన ఆ సమిధను అగ్నిదేవుఁడు బాగుగ దీపింపఁజేసెను. ఆ పృథివ్యాఖ్య సమిధ అగ్ని దేవుని బాగుగ ప్రకాశింపఁజేయుచున్నాఁడు. ఆ పృథివీ రూప సమిధను నేను బాగుగ ప్రకాశింపఁజేయుచున్నాను. ఆ దేవత నాచే బాగుగ దీపింపఁజేయఁబడిన దగుచు నన్ను ఆయురాదికముచే బాగుగ ప్రకాశింపఁజేయుఁగాక. ఇది ప్రథమ మంత్రము.

2,3. మంత్రము. 1.అన్తరిక్షగ్ం సమిత్ (ం) । తాం వాయుః సమిన్ధే । సా వాయుగ్ం

సమిన్ధే । తామహగ్ం సమిన్ధే । సా మా సమిద్ధా । ఆయుషా తేజసా । వర్చ

సా శ్రియా । యశసా బ్రహ్మవర్చసేన । అన్నాద్యేన సమిన్తాగ్ం స్వాహా ।

2. ద్యౌ: సమిత్ । తా మాదిత్యః సమిన్ధే (ం) । సాఽఽదిత్యగ్ం సమిన్ధే ।

తామహగ్ం సమిన్ధే । సా మా సమిద్ధా । ఆయుషా తేజసా । వర్చసా శ్రియా ।

యశసా బ్రహ్మవర్చసేన । అన్నాద్యేన సమిన్తాగ్ం స్వాహా, ఇతి ॥

అవతారిక: "పృథివీ సమిత్" ఇత్యాది ప్రథమ మంత్రమువలెనే 'అన్తరిక్షగ్ం సమిత్' ఇత్యాది ద్వితీయ మంత్రమునకు 'ద్యౌ: సమిత్' ఇత్యాది తృతీయ మంత్రమునకును అర్థతాత్పర్యములను గ్రహించవలెను. వాయుమ్ = వాయు దేవుని. ఆదిత్యమ్ = ఆదిత్య దేవుని. ఇవి వరుసగ ద్వితీయ తృతీయ సమిధలను హోమము చేయుచు పఠింపవలసిన మంత్రములు.

4. మంత్రము. ప్రాజాపత్యా మే సమిదసి సపత్న క్షయణీ । భ్రాతృవ్యహా

మేఽసి స్వాహా, ఇతి ॥

అర్థము: హే సమిత్! = ఓ సమిధా!, త్వమ్ = నీవు, ప్రాజాపత్యా = ప్రజాపతి సంబంధినివి, సపత్న క్షయణీ = వైరి వినాశనివి మే = నాకు, సమిత్ = బాగుగ దీపికవును, అసి = అగుచున్నావు. (తత్ = ఆ కారణమువలన), మే = నాకు, భ్రాతృవ్యహా = శత్రుఘాతినివి, అసి = అగుచున్నావు. స్వాహా = ఈ సమిద్రూప హవిస్సు బాగుగ హుత మగుఁగాక.

తాత్పర్యము: ఓ సమిధా! నీవు ప్రజాపతి సంబంధినివి వైరి వినాశనివి నాకు దీపికవు నగుచున్నావు. ఆ కారణము వలన నాకు శత్రు ఘాతిని వగుచున్నావు. ఈ సమిద్రూప హవిస్సు బాగుగ హుత మగుఁగాక. ఇది చతుర్థ మంత్రము.

5. మంత్రము. అగ్నే వ్రతపతే వ్రతం చరిష్యామి (ం) । తచ్ఛకేయం తన్మే రాధ్య

తామ్ । వాయో వ్రతపత ఆదిత్య వ్రతపతే । వ్రతానాం వ్రతపతే వ్రతం

చరిష్యామి । తచ్ఛకేయం తన్మే రాధ్యతామ్, ఇతి ॥

అర్థము: వ్రతపతే! = అనాంతర దీక్షారూప వ్రత పాలకుఁడవైన, హే అగ్నే! = ఓ యగ్నీ!, వ్రతమ్ = ఈ వ్రతమును, చరిష్యామి = ఆచరించఁగలను. (త్వత్ప్రసాదాత్ = నీ యనుగ్రహము వలన), తత్ = ఆ వ్రతమును, (కర్తుమ్ = చేయుటకై,) శకేయమ్ = శక్తుఁడ నగుదును గాక. మే = నాయొక్క, తత్ = ఆ వ్రతము, రాధ్యతామ్ = సమృద్ధిని పొందుఁగాక. వ్రతపతే హే వాయో! = వ్రత పాలకుఁడవైన ఓ వాయూ, వ్రతమ్, చరిష్యామి. త్వత్ప్రసాదాత్, తత్, కర్తుమ్, శకేయమ్. మే, తత్, రాధ్యతామ్. (అర్థము పూర్వోక్తమే).

వ్రతపతే! హే ఆదిత్య! = వ్రతపాలకుఁడవైన ఓ ఆదిత్యుఁడా!, వ్రతమ్, చరిష్యామి. త్వత్ప్రసాదాత్, తత్, కర్తుమ్, శకేయమ్. మే, తత్, రాధ్యతామ్. వ్రతానాం వ్రతపతే! = సర్వ వ్రతములకు పాలకుఁడవైన ఓ దేవా!, వ్రతమ్, చరిష్యామి. త్వత్ప్రసాదాత్, తత్, కర్తుమ్, శకేయమ్. మే, తత్, రాధ్యతామ్.

తాత్పర్యము: అవాంతర దీక్షా రూప వ్రతపాలకులైన ఓ అగ్ని వాయ్వాదిత్యులారా! ఈ వ్రతము నాచరించఁగలను. మీ యనుగ్రహము వలన ఆ వ్రతమును చేయుటకై సమర్థుఁడ నగుదును గాక. నా వ్రతము సమృద్ధిని పొందుఁగాక. 'వాయో వ్రతపతే' 'ఆదిత్య వ్రతపతే!' అను ఈ మంత్రములందు 'వ్రతం చరిష్యామి' ఇత్యాదికము అనువృత్తమగునని సూచించుటకై మఱల 'వ్రతానాం వ్రతపతే వ్రతం చరిష్యామి' ఇత్యాదికము మఱల ఆమ్నాతమైనది. 'వ్రతపతే' అని యుండఁగా 'వ్రతానామ్' అని చెప్పుట సర్వ వ్రతముల స్వీకారము కొఱకని యర్థము. ఈ మంత్రములను చదువుచు అగ్న్యాది దేవతలను ప్రార్థించవలెను.

6. మంత్రము. [1]ద్యౌः సమిత్। తామాదిత్యः సమింధే। సాకమాదిత్యగ్ం సమింధే। తా

మహగ్ం సమింధే। సా మా సమిద్ధా। ఆయుషా తేజసా (౪)। వర్చసా శ్రియా

యశసా బ్రహ్మవర్చసేన। అన్నాద్యేన సమింధ్తాగ్ం స్వాహా। [2]అన్తరిక్షగ్ం సమిత్।

తాం వాయుः సమింధే। సా వాయుగ్ం సమింధే। తామహగ్ం సమింధే। సా మా

సమిద్ధా। ఆయుషా తేజసా। వర్చసా శ్రియా (౫)। యశసా బ్రహ్మవర్చ

సేన। అన్నాద్యేన సమింధ్తాగ్ం స్వాహా। [3]పృథివీ సమిత్। తామగ్నిः సమింధే।

సాకగ్నిగ్ం సమింధే। తామహగ్ం సమింధే। సా మా సమిద్ధా।

ఆయుషా తేజసా। వర్చసా శ్రియా। యశసా బ్రహ్మవర్చసేన (౬)। అన్నాద్యేన

సమింధ్తాగ్ం స్వాహా। [4]ప్రాజాపత్యా మే సమిదసి సపత్నక్షయణీ। భ్రాతృవ్య

హా మేకసి స్వాహా। [5]ఆదిత్య వ్రతపతే వ్రత మచారిషమ్। తదశకం తన్మేరా

ధి। వాయో వ్రతపతేకగ్నే వ్రతపతే। వ్రతానాం వ్రతపతే వ్రత మచారిషమ్।

తదశకం తన్మేరాధి (౭), ఇతి ॥

సమిత్సమింధే వ్రతం చరిష్యామి తేజసా శ్రియా యశసా బ్రహ్మవర్చసేనాష్టౌ చ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థः ప్రపాఠకే ఏకచత్వారింశోకనువాకः ॥ ౪౧ ॥

వివరణము: ఈ అనువాకమునందు ప్రథమమున ఆమ్నాతములైన అయిదు ఇచట పునరావృత్తము లైనవి. ఈ మంత్రములను వ్రతామస్థానాంతమున పఠించుచు పూర్వమువలెనే సమిధలను అగ్నియందు ఉంచవలెను. ఐదవ మంత్రమును పఠించుచు అగ్న్యాది దేవతలను ప్రార్థించవలెను. వ్రతానుస్థానము ముగిసినది కనుక మంత్రమునందు 'వ్రతమ్ అచారిషమ్' అని ప్రయుక్తమైనది. వ్రతమ్ అచారిషమ్ = వ్రతము నాచరించితి నని యర్థము. 'అచారిషమ్' ఇది భూతకాలిక ప్రయోగము. ఇది ప్రవర్గ్య కర్మాంగము కానిదైనను శుక్రియ కాండోక్త మంత్ర సాపేక్ష ఉండుటవలన ఇచట ఆమ్నాతమైనది.

చతుర్థ ప్రపాఠక ఏకచత్వారింశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థః ప్రపాఠకే ద్విచత్వారింశోఽనువాకః ।

1. మంత్రము. శం నో వాతః పవతాం మాతరిశ్వా శం నస్తపతు సూర్యః । అహాని

శం భవన్తు నః శగ్ం రాత్రిః ప్రతిధీయతామ్, ఇతి ॥

అవతారిక: "గామవస్పృజ్య మదన్తీ రుపస్పృశ్యోత్తమే నానువాకేన శాన్తిం కుర్వన్తి" = గోవును అవసర్జనము చేసి మదంతీ నామకములైన ఉదకములను తాఁకి చతుర్థ ప్రపాఠకమునందలి అంతిమానువాకముచే శాంతి చేయవలెనని కల్పసూత్రము చెప్పుచున్నది. ఆ అనువాకమునందు ఇది ప్రథమ మంత్రము.

అర్థము: మాతరిశ్వా = అంతరిక్ష నివాసియైన, వాతః = వాయువు, నః = మాకు, శమ్ = సుఖ మగునట్లుగ, పవతామ్ = వీచుఁగాక. సూర్యః = సూర్యుఁడు, శమ్ = సుఖ మగునట్లుగ, తపతు = తపించుఁగాక. అహాని = అహస్సులు, నః = మాకు, శమ్ = సుఖకరములు, భవన్తు = అగును గాక. రాత్రిః = రాత్రి, శమ్ = సుఖమును, ప్రతిధీయతామ్ = కలుగఁజేయుఁగాక.

తాత్పర్యము: అంతరిక్షనివాసియైన వాయువు మాకు సుఖము కలుగునట్లుగ వీచుఁగాక. సూర్యుఁడు సుఖమగు విధముగ తపించుఁగాక. అహోరాత్రములు కూడ మాకు సుఖకరము లగుఁగాక.

2. మంత్రము. శమూషా నో వ్యుచ్ఛతు శమాదిత్య ఉదేతు నః । శివా నః శంత

మా భవ సుమృడీకా సరస్వతి । మా తే వ్యోమ సన్దృశి, ఇతి ॥

అర్థము: ఉషా = ఉషా దేవి, నః = మాకు, శమ్ = సుఖకరియై, వ్యుచ్ఛతు = ప్రభాతమును చేయుఁగాక. ఆదిత్యః = ఆదిత్యుఁడు, నః = మాకు, శమ్ = సుఖకరుఁడై, ఉదేతు = ఉదయించుఁగాక. హే సరస్వతి! = ఓ సరస్వతీ దేవీ!, త్వమ్ = నీవు, నః = మమ్ముఁగూర్చి, శివా = అనుకూలవు, శంతమా = అతిశయముగ సర్వోపద్రవ శమనివి, సుమృడీకా = సుష్ఠుగ సుఖకరివియు, భవ = అగుము. తే = నీ యొక్క, సందృశి సతి = కటాక్షము ఉన్నదగుచుండఁగా, వ్యోమ = సుఖ శూన్యత్వము, మా భూత్ = కలుగకుండుఁగాక.

తాత్పర్యము: ఉషా దేవి మాకు సుఖము చేయునదై ప్రభాతము చేయుఁగాక. ఆదిత్యుఁడు మాకు సుఖకరుఁడై ఉదయించుఁగాక. ఓ సరస్వతీ దేవీ! నీవు మాకు అనుకూలవు, అతిశయముగ సర్వోపద్రవములను శమింపఁజేయు దానవు, సుష్ఠుగ సుఖకరివియు నగుము. నీ కటాక్ష ముండఁగా సుఖ శూన్యత్వము ఉండదు గాక. ఇది ద్వితీయ మంత్రము.

3. మంత్రము. ఇడాయై వాస్త్వసి వాస్తుమద్వాస్తుమస్తో భూయాస్మ మా వాస్తో

శ్చిత్స్మ వ్యావాస్తుః స భూయాద్యోకస్మా ద్వేష్టి యం చ వయం ద్విష్మః, ఇతి ॥

అర్థము: (హే భూమే! = ఓ భూమీ!, త్వమ్ = నీవు), ఇడాయై = ధేనురూపయైన ఇడాదేవి కొఱకు, వాస్తు = నివాస స్థానము, అపి = అగుచున్నావు. (సర్వం జగత్ = సర్వ జగత్తు, త్వత్ప్రసాదాత్ = నీ యనుగ్రహము వలన), వాస్తుమత్ = నివాస స్థానము, భవతు = అగుఁగాక. (వయమపి = మేము కూడ, త్వత్ప్రసాదాత్ = నీ యనుగ్రహము వలన), వాస్తుమన్తః = నివాస స్థాన యుక్తులము, భూయాస్మ = అగుదుము గాక. వాస్తోః = నివాస స్థానమునుండి, మా చిత్స్మ = విచ్ఛిన్నులము కాకుందుము గాక. హి = మేము ఇటువంటి వారమగుట వలన, యః = ఏ పురుషుఁడు, అస్మాన్ = మమ్ము, ద్వేష్టి = ద్వేషించుచున్నాఁడో, చ = మఱియు, వయమ్ = మేము, యమ్ = ఎవనిని, ద్విష్మః = ద్వేషించుచున్నామో, సః = ఆ ఉభయవిధ శత్రువు, అవాస్తుః = నివాస స్థాన రహితుఁడు, భూయాత్ = అగుఁగాక.

తాత్పర్యము: ఓ భూమి! నీవు గోరూపయైన ఇడాదేవికి నివాస స్థాన మగుచున్నావు. సర్వ జగత్తు నీ యనుగ్రహము వలన నివాస స్థాన యుక్త మగుఁగాక. మేము కూడ నీ యనుగ్రహము వలన నివాస స్థాన యుక్తుల మగుదుము గాక. నివాస స్థానము నుండి విచ్ఛిన్నులము కాకుందుము గాక. మేము ఇటువంటి వారల మగుటవలన మాకు విపరీతుఁడైన మమ్ము ద్వేషించువాఁడును, మేము ద్వేషించువాఁడునగు ఉభయవిధ శత్రువు నివాస స్థాన రహితుఁడగుఁగాక. ఇది తృతీయ మంత్రము.

4. మంత్రము. ప్రతిష్ఠాసి ప్రతిష్ఠావన్తో భూయాస్మ మా ప్రతిష్ఠాయా శ్చిత్స్మ

హ్యప్రతిష్ఠః స భూయాద్యోకస్మా ద్వేష్టి యం చ వయం ద్విష్మః, ఇతి ॥

అర్థము: హే భూమే!, త్వమ్, ప్రతిష్ఠా = ఆధారము, అసి = అగుచున్నావు. వయమ్ అపి = మేము కూడ, త్వదనుగ్రహాత్ = నీ యనుగ్రహమువలన, ప్రతిష్ఠావన్తః = ఆధారము కలవారము, భూయాస్మ = అగుదుము గాక. ప్రతిష్ఠాయాః = ఆధారము మండి, మా చిత్స్మ = విచ్ఛిన్నులము కాకుందుము గాక. హి = మేము ఇటువంటివార మగుటవలన, యః, అస్మాన్, ద్వేష్టి, చ, వయమ్, యమ్, ద్విష్మః, సః, అప్రతిష్ఠః = ప్రతిష్ఠా రహితుఁడు, భూయాత్ = అగుఁగాక. 'యోకస్మాన్' ఇత్యాదికము 3వ మంత్రమున వ్యాఖ్యాతము.

తాత్పర్యము: స్పష్టము. ఇది చతుర్థ మంత్రము.

5. మంత్రము. అవతవాహి భేషజం వివాతవాహి యద్రపః ।

త్వగ్ం హి విశ్వభేషజో దేవానాం దూత ఈయసే, ఇతి ॥

అర్థము: హే వాత! = ఓ వాయూ!, మే = నాకు, భేషజమ్ = చికిత్స యగునట్లుగా, ఆవాహి = అంతటను వెళ్లుము (వీచుము). హే వాత!, యత్ రపః = ఏ పాపము, అస్తి = కలదో, తత్ = దానిని, వివాహి = విశ్లేషించి పొమ్ము. హి = ఏ కారణము వలన, త్వమ్ = నీవు, విశ్వభేషజః = విశ్వమునకు చికిత్సకుఁడవు, దేవానామ్ = దేవతలకు, దూతః సన్ = దూతవుగాను అగుచు, ఈయసే = వెళ్లుచున్నావో!

తాత్పర్యము: ఓ వాయూ! నీవు విశ్వమునకు చికిత్సకుఁడవుగాను, దేవతలకు దూతవుగాను అగుచు వెళ్లుచున్నావు కనుక, నాకు చికిత్స యగువిధముగ అంతటను వెళ్లుము. మమ్ముఁగూర్చి అంతటమ గాలిని కలుగఁజేయుమని యర్థము. పాపమును విశ్లేషించి వెళ్లుము. ఇది పంచమ మంత్రము.

6. మంత్రము. **ద్వావిమౌ వాతౌ వాత ఆసింధో రాపరావతః (౮)।**

దక్షం మే అన్య ఆవాతు పరాన్యో వాతు యద్రపః ఇతి ॥

అర్థము: ఇమౌ = ఈ కనఁబడుచున్న, ద్వౌ వాతౌ = రెండు విధములైన వాయువులు, ఆసింధోః = సముద్ర పర్యంతము గల ప్రదేశము నుండు, ఆపరావతః = దూరవర్తి లోక యుక్తమైన దేశమునందు, వాతః = వీచుచున్నవి, అన్యః = (శాంతమైన) ఒక వాయువు, మే = నాకు, దక్షమ్ = సుఖమును, ఆవాతు = సంపాదించుఁగాక, అన్యః = తీవ్రమైన ఇంకొక వాయువు, యత్ రపః = నాయొక్క పాపము ఏది కలదో, తత్ = ఆ పాపమును, పరావాతు = నశింపఁజేయుఁగాక.

తాత్పర్యము: లోకమునందు పరిదృశ్యమానములైన రెండు విధములైన వాయువులు సముద్ర సహిత ప్రదేశమునందు, దూరవర్తి లోకయుక్త దేశమునందు సంచరించుచున్నవి. ఆ వాయువులలో ఒకటి శాంతము. ఇంకొకటి తీవ్రము. ఆ రెండింటిలో శాంత వాయువు నాకు సుఖమును సంపాదించుఁగాక. తీవ్ర వాయువు నా పాపమును నశింపఁ జేయుఁగాక. ఇది షష్ఠ మంత్రము.

7. మంత్రము. **యదదో వాత తే గృహేఽమృతస్య నిధిర్హితః। తతో నో దేహి**

జీవసే తతో నో ధేహి భేషజమ్। తతో నో మహ ఆవహ, ఇతి ॥

అర్థము: హే వాత! = ఓ వాయూ!, తే = నీయొక్క, గృహే = గృహమందు, యత్ అదః అమృతస్య నిధిః = ఏ యీ అమృతముయొక్క నిధి, హితః = స్థాపితమైనదో, తతః = ఆ అమృత నిధినుండి, నః = మాయొక్క, జీవసే = జీవనమునకై దేహి = ఎంతయేని అమృతము నొసఁగుము. తతః = ఆ అమృతమునుండి, నః = మాకు, భేషజమ్ = ఔషధమును, ధేహి = సంపాదించుము. తతః = దానివలన, నః = మాకు, మహః = తేజస్సును, ఆవహ = సంపాదించుము.

తాత్పర్యము: ఓ వాయూ! నీ గృహమునందు స్థాపితమైన అమృత నిధినుండి మా జీవనమునకై ఎంతయేని అమృతము నొసఁగుము. ఆ యమృతమునుండి మాకు ఔషధమును సంపాదించుము. దాని వలన మాకు తేజస్సును సంపాదించుము. ఇది సప్తమ మంత్రము.

8. మంత్రము. **వాత ఆవాతు భేషజగ్ం శంభూ ర్మయోభూర్నో హృదే।**

ప్ర ణ ఆయూగ్ంషి తారిషత్, ఇతి ॥

అర్థము: వాతః = ఈ వాయువు, భేషజమ్ = ఆరోగ్య మగువిధముగ, ఆవాతు = అంతటను వీచుఁగాక. నః = మాయొక్క, హృదే = మనస్సుకొఱకు, శంభూః = అనిష్ట శాంతిని కలుగఁజేయుచు, మయోభూః = సుఖమును కలుగఁజేయుచును, (పర్తతామ్ = వర్తించుఁగాక). నః = మా యొక్క, ఆయూంషి = చిరకాల జీవనములను, తారిషత్ = ప్రకర్షముగ వృద్ధి నొందించుఁగాక.

తాత్పర్యము: ఈ వాయువు ఆరోగ్య మగువిధముగ అంతటను వీచుఁగాక. మా మనస్సు కొఱకు అనిష్ట శాంతిని, సుఖమును కలుగఁజేయుచు నుండుఁగాక. మా చిరకాల జీవనములను ప్రకర్షముగ వృద్ధి నొందించుఁగాక. ఇది అష్టమ మంత్రము.

9. మంత్రము. **ఇన్ద్రస్య గృహోఽసి తం త్వా ప్రపద్యే సగుః సాశ్వః। సహ**

యన్మే అస్తి తేన, ఇతి ॥

అర్థము: (హే ఆదిత్య మణ్డల! = ఓ ఆదిత్య మండలమా!, త్వమ్ = నీవు), ఇన్ద్రస్య = ఆదిత్యునకు, గృహాః = నివాస స్థానము, అసి = అగుచున్నావు. తమ్ = అటువంటి ఆదిత్య గృహమైన, త్వా = నిన్ను, సగుః = గో సహితుఁడను, సాశ్వః = అశ్వ సహితుఁడనైన, (అహమ్ = నేను), ప్రపద్యే = పొందుచున్నాను. యత్ అస్తి = ఇతర వస్తువు కూడ ఏది కలదో, తేన సహ = దానితోఁ గూడ, త్వామ్ = నిన్ను, ప్రపద్యే = పొందుచున్నాను. ఇది నవమ మంత్రము.

10. మంత్రము. **భూః ప్రపద్యే భువః ప్రపద్యే సువః ప్రపద్యే భూర్భువః సువః**

ప్రపద్యే వాయుం ప్రపద్యేఽనార్తాం దేవతాం ప్రపద్యేఽశ్మాన మాఖణం

ప్రపద్యే ప్రజాపతే ర్బ్రహ్మకోశం బ్రహ్మ ప్రపద్య ఓం ప్రపద్యే, ఇతి ॥

అర్థము: భూః = భూర్లోక దేవతను, ప్రపద్యే = పొందుచున్నాను. భువః = భువర్లోక దేవతను, ప్రపద్యే. సువః = సువర్లోక దేవతను, ప్రపద్యే. భూర్భువః సువః = సమష్టి రూపిణియైన భూర్భువ స్సువర్లోక దేవతను, ప్రపద్యే. వాయుమ్ = వాయువును, ప్రపద్యే. అనార్తామ్ = ఆరోగ్యకరియైన, దేవతామ్ = దేవతను, ప్రపద్యే. ఆఖణమ్ = త్రవ్వుట కశక్యమైన, పాషాణమ్ = పాషాణమును, ప్రపద్యే. (పాషాణమువలె దార్ఢ్యము నాకు ఉండుఁగాక యని యర్థము). ప్రజాపతేః = ప్రజాపతి సంబంధియు, బ్రహ్మకోశమ్ = సర్వ మంత్రముల కాధారమునగు, బ్రహ్మ = వేదమును, ప్రపద్యే. ఓమ్ = పరమాత్మను, ప్రపద్యే = పొందుచున్నాను.

తాత్పర్యము: నేను ప్రత్యేకముగ భూరాది లోక దేవతలను, సమష్టి రూపముగ నున్న భూర్భువ స్సువర్లోక దేవతను, వాయ్వాదులను, పరమాత్మను గూడ పొందుచున్నాను. ఇది దశమ మంత్రము.

11. మంత్రము. అన్తరిక్షం మ ఉర్వన్తరం బృహదగ్నయః పర్వతాశ్చ యయా

వాతః స్వస్త్యా స్వస్తి మాం తయా స్వస్త్యా స్వస్తి మాసపాని, ఇతి ॥

అర్థము: అన్తరిక్షమ్ = అంతరిక్షము, మే = నాకొఱకు, ఉర్వన్తరమ్ = విస్తీర్ణావకాశము కలది, భూయాత్ = అగుఁ గాక. అగ్నయః = గార్హపత్యాదులైన అగ్నులు, పర్వతాశ్చ = మేర్వాది పర్వతములును, బృహత్ = అధిక సుఖ మగునట్లుగా, (వర్తతామ్ = వర్తించుఁగాక). వాతః = వాయువు, యయా స్వస్త్యా = ఏ క్షేమహేతువైన క్రియచే, మామ్ = నన్నుఁగూర్చి, స్వస్తి = క్షేమమును, (కరోతి = చేయుచున్నాఁడో (దో)), తయా స్వస్త్యా = ఆ క్షేమ హేతు భూత క్రియచే, మాసపాని = నా యంతఃకరణములను స్వస్తి = క్షేమమును, ప్రాపయతు = పొందించుఁగాక.

తాత్పర్యము: అంతరిక్షము నాకొఱకు విస్తీర్ణావకాశము కలదగుఁగాక. ఆ అంతరిక్షమందు గార్హపత్యాదగ్నులు, మేర్వాది పర్వతములు సుఖ మగునట్లుగ నుండుఁగాక. ఈ యంతరిక్షమునందు సంచరించుచున్న వాయువు నాకు క్షేమమును కలుగఁ జేయుచున్న క్షేమ హేతు భూత క్రియచే నా యంతఃకరణములకు క్షేమమును కలుగఁ జేయుఁగాక. ఇది ఏకాదశ మంత్రము.

12. మంత్రము. ప్రాణాపానౌ మృత్యోర్మా పాతం ప్రాణాపానౌ మా మా హాసిష్టమ్, ఇతి ॥

అర్థము: హే ప్రాణాపానౌ! = ఓ ప్రాణాపాన దేవతలారా!, మృత్యోః = మృత్యువునుండి, మా = నన్ను, పాతమ్ = రక్షించుఁడు. హే ప్రాణాపానౌ!, (యువామ్ = మీరు,) మా = నన్ను, మా హాసిష్టమ్ = వరిత్యజింపకుఁడు.

తాత్పర్యము: ఓ ప్రాణాపాన దేవతలారా! మీరు మృత్యువునుండి నన్ను రక్షించుఁడు. ఒకానొకప్పుడును నన్ను హింసింపకుఁడు. ఇది ద్వాదశ మంత్రము.

13. మంత్రము. మయి మేధాం మయి ప్రజాం మయ్యగ్నిస్తేజో దధాతు మయి

మేధాం మయి ప్రజాం మయీన్ద్రో ఇన్ద్రియం దధాతు మయి మేధాం మయి ప్రజాం

మయి సూర్యో భ్రాజో దధాతు (ఒ), ఇతి ॥

అర్థము: మయి = నాయందు, మేధామ్ = గ్రంథ తదర్థ ధారణ శక్తిని, మయి = నాయందు, ప్రజామ్ = పుత్రాది ప్రజను, మయి = నాయందు, తేజః = శరీర కాంతిని, అగ్నిః = అగ్ని, దధాతు = స్థాపించుఁగాక. మయి, మేధామ్, మయి, ప్రజామ్, మయి, ఇన్ద్రియమ్ = చక్షురాది పాటవమును, ఇన్ద్రః = ఇంద్రుఁడు, దధాతు, మయి, మేధామ్, మయి, ప్రజామ్, మయి, భ్రాజః = దీప్తి జాతమును, సూర్యః = సూర్యుఁడు, దధాతు,

తాత్పర్యము: అగ్ని వాయందు మేధను, ప్రజను, శరీర కాంతిని స్థాపించుఁగాక. ఇంద్రుఁడు నాయందు మేధను, ప్రజను, చక్షురాది పాటవమును స్థాపించుఁగాక. సూర్యుఁడు నాయందు మేధను, ప్రజను, దీప్తి సమూహమును స్థాపించుఁగాక. ఇది త్రయోదశ మంత్రము.

14. మంత్రము. ద్యుభిరక్తుభిః పరిపాత మస్మా నరిష్టేభి రశ్వినా సౌభగేభిః । తన్నో

మిత్రో వరుణో మామహన్తా మదితిః సిన్ధుః పృథివీ ఉత ద్యౌః, ఇతి ॥

అర్థము: హే అశ్వినా (నౌ) = ఓ అశ్వినీ దేవతలారా!, (యువామ్ = మీరు), అస్మాన్ = మమ్ము, ద్యుభిః = ప్రకాశించుచున్నవియు, అక్తుభిః = అంజన హేతు ఘృతాది ద్రవ్యములతోఁ గూడినవియు, అరిష్టేభిః = వినాశ రహితములునగు, సౌభగేభిః = సౌభాగ్యములచేత పరిపాతమ్ = అంతటను రక్షించుఁడు. నః = మాయొక్క, తత్ = ఆ అశ్వినుల పాలనమును, మిత్రః = మిత్ర దేవుఁడు (సూర్యుఁడు) వరుణః = వరుణ దేవుఁడు, అదితిః = అదితి దేవి, సిన్ధుః = సముద్రుఁడు, పృథివీ = భూమి, ఉత = మఱియు, ద్యౌః = దివియు, మామహన్తామ్ = అతిశయముగ పూజింతురు గాక.

తాత్పర్యము: ఓ అశ్వినీ దేవతలారా! మీరు సౌభాగ్యములచేత (సౌభాగ్యోపాదక సూక్తముల చేత) మమ్ము అంతటను రక్షించుఁడు. ఆ సౌభాగ్యములు ప్రకాశించునవి, అంజన హేతు ఘృతాది ద్రవ్య యుక్తములు, వినాశ రహితములు నైనవి. మాయొక్క ఆ అశ్వినుల పాలనమును మిత్ర వరుణాదులు అతిశయముగ పూజింతురు గాక. అరిష్టేభిః, సౌభగేభిః, అను ప్రయోగములు ఛాందసములు. లౌకిక సంస్కృతమున ఇవి అరిష్టైః, సౌభగైః అని యుండును. ఇది చతుర్దశ మంత్రము.

15. మంత్రము. కయా వశ్చిత్ర ఆభువదూతీ సదావృధః సఖా । కయా శచిష్ఠయా

వృతా, ఇతి ॥

అర్థము: కయా = ప్రజాపతి సంబంధియైన, ఊత్యా = రక్షణముచేత, సదావృధః = సర్వదా వృద్ధి నొందుచున్నదియు, సఖా = సఖునివలె ప్రియతమమునగు, చిత్రః (ఈః) యజ్ఞము, నః ఆభువత్ = మమ్ము (గూర్చి) వచ్చినది. (సః = ఆ యజ్ఞము) కయా = ప్రజాపతి సంబంధినియైన, శచిష్ఠయా = అతిశయితమైన శక్తితో, వృతా (వర్తతే) = ఉంటున్నది.

తాత్పర్యము: ప్రజాపతి సంబంధియైన రక్షణముచే ఈ యజ్ఞము మమ్ముఁగూర్చి వచ్చినది. ఈ యజ్ఞము సర్వదా వృద్ధి నొందునట్టిది. సఖునివలె ప్రియతమ మైనది. ఆ యజ్ఞము ప్రజాపతి సంబంధినియైన అతిశయిత శక్తితో ఉంటున్నది. (కస్య ప్రజాపతేః సంబన్ధినీత్యర్థే కేతి శబ్దః స్త్రీలిఙ్గో వర్తతే. ఊతీ శబ్దో రక్షా వాచీ.) ఇది పంచదశ మంత్రము.

16. మంత్రము. కస్త్వా సత్యో మదానాం మగ్ంహిష్ఠో మత్సదన్ధసః । దృఢాచిదా

రుజేవసు, ఇతి ॥

అర్థము: హే ప్రవర్గ్య! = ఓ ప్రవర్గ్యమా! త్వా = నిన్ను సత్యః = పరమార్థ భూతుఁడును, మదానామ్ = హర్ష కారణములైన ఆయురాదులకు, అన్ధసః = అన్నమునకును, మంహిష్ఠః = అతిశయముగ వర్ధకుఁడునగు, కః = ప్రజాపతి, మత్సత్ (మదయతు) = సంతోష పఱుచుఁగాక. ఆరుజే = అంతటను అనిష్టము పోవుటకై వసు = అపేక్షిత ధనమును, దృఢాచిత్ = దృఢముగనే, (కరోతు = చేయుఁగాక).

తాత్పర్యము: ఓ ప్రవర్గ్యమా! నిన్ను ప్రజాపతి సంతోష పఱుచుఁగాక. అనిష్ట భంగమునకై అపేక్షిత ధనమును దృఢముగనే చేయుఁగాక. ఆ ప్రజాపతి పరమార్థ భూతుఁడు. హర్షకారణములైన ఆయురాదులను, అన్నమును వృద్ధిచేయువాఁడు. ఇది షోడశ మంత్రము.

17. మంత్రము. అభీ షు ణః సఖీనా మవితా జరితౄణామ్ । శతం భవాస్యూతిభిః, ఇతి ॥

అర్థము: (హే ప్రజాపతే! = ఓ ప్రజాపతీ!), జరితౄణామ్ = జరణ శీలులమును, సఖీనామ్ = సఖులవలె ఇష్టులమునగు, నః = మాకు, శతమ్ ఊతిభిః = శత సంఖ్యాకములైన రక్షణములచేత, అభీ = అంతటను, షు = సుష్ఠుగ, అవితా = రక్షకుఁడవు, భవాసి (భవ) = కమ్ము.

తాత్పర్యము: ఓ ప్రజాపతీ! జరణ శీలులమును, సఖులవలె ప్రియులమునగు మాకు శత సంఖ్యాకములైన రక్షణములచే అంతటను సుష్ఠుగ రక్షకుఁడవు కమ్ము. ఇది సప్తదశ మంత్రము.

18. మంత్రము. వయఃసుపర్ణా ఉపసేదురిన్ద్రం ప్రియమేధా ఋషయో నాధమానాః ।

అప ధ్వాన్తమూర్ణుహి పూర్ధి చక్షు ర్ముముగ్ధ్యస్మా న్నిధయేవ బద్ధాన్ (ఽ), ఇతి ॥

అర్థము: వయః = పక్షిమూర్తి ధారులును, సుపర్ణాః = శోభన పక్షములు (తెక్కలు) కలవారును, ప్రియమేధాః = ప్రియమైన మేధ కలవారును, నాధమానాః = కొంచెము కార్యమును యాచించువారును నగు, ఋషయః = (కొందఱు) ఋషులు, ఇన్ద్రమ్ = ఇంద్రుని, ఉపసేదుః = పొందిరి. (కార్యార్థము ప్రాప్తి ఉపనత్తి యనఁ బడును). హే ఇన్ద్ర! = ఓ యింద్రా!, ధ్వాన్తమ్ = అజ్ఞాన లక్షణమైన అంధకారమును, అపోర్ణుహి = తొలఁగించుము. చక్షుః = జ్ఞాన లక్షణమైన దృష్టిని, పూర్ధి = పూరించుము. నిధయేవ = (శృంఖలముచేతవలె) అజ్ఞానముచే, బద్ధాన్ = బద్ధులమైన, అస్మాన్ = మమ్ము, ముముగ్ధి = ఆ అజ్ఞాన బంధమునుండి విముక్తులను చేయుము.

తాత్పర్యము: కొందఱు ఋషులు కార్యార్థమై ఇంద్రుని పొందిరి. (ఇంద్రుని యొద్దకు వెళ్లిరి). ఆ ఋషులు పక్ష్యాకారమును ధరించినవారు. కనుకనే మంచి తెక్కలు కలిగియుండిరి. మేధయందు ప్రీతి కలవారు. ఏదియేని ఒక

కార్యమును యాచించువారు. ఆ యాచ్ఞా ప్రకారము ఓ యింద్రా! అజ్ఞాన లక్షణమైన అంధకారమును పోఁగొట్టుము. జ్ఞాన లక్షణమైన దృష్టిని పూరించుము. శృంఖలముచేతవలె అజ్ఞానముచే బద్ధులమైన మమ్ము ఆ అజ్ఞాన బంధనము నుండి విముక్తులను జేయుము. ఇది అష్టాదశ మంత్రము.

19. మంత్రము. శం నో దేవీ రభిష్టయ ఆపో భవన్తు పీతయే । శం యోరభిస్రవన్తు

నః, ఇతి ॥

అర్థము: అపః దేవీః (దేవ్యః) = ఉదక దేవతలు, నః = మాకు, అభిష్టయే = అభీష్టమైన, పీతయే = పానము (త్రాగుట కొఱకు, శమ్ = సుఖ హేతువులు, భవన్తు = అగుదురు గాక. నః = మాకు, శమ్ = సుఖమగునట్లుగాను, యోః = దుఃఖ వియోగ మగునట్లుగాను, అభిస్రవన్తు = అంతటను ప్రవహించుఁగాక.

తాత్పర్యము: ఉదక దేవతలు మాకు త్రాగుటకై సుఖ హేతువు లగుఁగాక. మఱియు సుఖ మగువిధముగను, దుఃఖ వియోగ మగునట్లుగను అంతటను ప్రవహించుఁగాక. ఇది ఏకోనవింశ మంత్రము.

20. మంత్రము. ఈశానా వార్యాణాం క్షయన్తీ శ్చర్షణీనామ్ । అపో యాచామి

భేషజమ్, ఇతి ॥

అర్థము: (అహమ్ = నేను), వార్యాణామ్ = వరణీయములైన కామములను, ఈశానాః = ఇచ్చుటకు సమర్థములును, చర్షణీనామ్ = మనుష్యులకు, క్షయన్తీః = నివాస హేతువులునైన, అపః = ఉదక దేవతలను గూర్చి, భేషజమ్ = పాప వినాశ కారణమైన ఔషధమును, యాచామి = యాచించుచున్నాను.

తాత్పర్యము: నేను ఉదక దేవతలను పాప వినాశ కారణమైన ఔషధమును యాచించుచున్నాను. ఉదక దేవతలు కోరఁదగిన ఫలముల నొసఁగువారు. మనుష్యులకు నివాస హేతువులు. ఇది వింశమంత్రము.

21. మంత్రము. సుమిత్రా న ఆప ఓషధయః సన్తు దుర్మిత్రాస్తస్మై భూయా

సుర్యోఽస్మా న్ద్వేష్టి యం చ వయం ద్విష్మః, ఇతి ॥

అర్థము: ఆపః = ఉదక దేవతలు, ఓషధయః = ఓషధి దేవతలు, నః = మమ్ముఁ గూర్చి, సుమిత్రాః = సుష్ఠు మిత్రములు, సన్తు = అగుఁగాక. యః = ఏ పురుషుఁడు, అస్మాన్ = మమ్ముఁగూర్చి, ద్వేష్టి = ద్వేషించుచున్నాఁడో, చ = మఱియు, యమ్ = ఏ శత్రువును, వయమ్ = మేము, ద్విష్మః = ద్వేషించుచున్నామో, తస్మై = ఆ ఉభయవిధ శత్రువు కొఱకు, దుర్మిత్రాః = విధ్వంసినులు, భూయాసుః = అగుదురు గాక.

తాత్పర్యము: ఉదక దేవతలు, ఓషధి దేవతలును మాకు సుమిత్రములును, మమ్ము ద్వేషించువాఁడును, మేము ద్వేషించు వాఁడునగు ఉభయవిధ శత్రువునకు విధ్వంసినులు నగుదురు గాక. ఇది ఏకవింశ మంత్రము.

22. మంత్రము. ఆపో॑ హి ష్ఠా మ॑యో॒భువ॑స్తా న॑ ఊర్జే॑ ద॑ధాతన । మ॒హే
రణా॑య॒ చక్ష॑సే, ఇతి ॥

అర్థము: హే ఆపః = ఓ ఉదక దేవతలారా!, యూయం హి = మీరే, మయోభువః స్థా (స్థ) = సుఖమును కలుగఁ జేయువా రగుచున్నారు. తాః = అటువంటి మీరు, నః = మమ్ము, ఊర్జే = భవదీయ రసానుభవము కొఱకు, మహే రణాయ = గొప్ప రమణీయమైన, చక్షసే = దర్శనీయము కొఱకును, దధాతన = స్థాపించుఁడు.

తాత్పర్యము: ఓ ఉదక దేవతలారా! మీరే సుఖమును కలుగఁజేయుచున్నవా రగుచున్నారు. (ఉదకములు స్నాన పానాది హేతువు లగుటచే ఉదకములకు సుఖోత్పాదకత్వము ప్రసిద్ధము). అటువంటి మీరు మమ్ము భవదీయ రసానుభవము కొఱకు, గొప్పదియు, రమణీయమునగు దర్శనీయము కొఱకును స్థాపించుఁడు. మమ్ము పరతత్త్వ సాక్షాత్కార యోగ్యులనుగాఁ జేయుఁడని అర్థము. ఇది ద్వావింశ మంత్రము.

23. మంత్రము. యో వ॑ శి॒వత॑మో ర॒సస్తస్య॑ భాజయతే॒హ వ॑ः ।
ఉ॒శతీ॑రివ మా॒తరః॑, ఇతి ॥

అర్థము: వః = మీకు, శివతమః = శాంతతమమైన (సుఖైకహేతువైన), యః రసః = ఏ రసము, అస్తి = కలదో, ఇహ = ఈ కర్మయందు, నః = మమ్ము, ఉశతీరివ మాతరః = ప్రీతియుక్తులైన తల్లులవలె, తస్య = ఆ రసమునకు, భాజయత = పొందించుఁడు.

తాత్పర్యము: మీకు శాంతతమమైన (సుఖైక హేతువైన) రస మేది కలదో, ప్రేమతోఁ గూడిన తల్లులు తమ స్తన్యరసమును పొందించు విధముగ మాకు ఆ ఉదక రసము నొసఁగుఁడు. ఇది త్రయోవింశమంత్రము.

24. మంత్రము. తస్మా॒ అర॑ం గమామ వో॒ యస్య॒ క్షయా॑య॒ జిన్వ॑థ (ళ) ।
ఆపో॑ జనయ॑థా చ నः, ఇతి ॥

అర్థము: యస్య = ఏ రసముయొక్క, క్షయాయ (క్షయేణ) = నివాసముచేత, యూయమ్ = మీరు, జిన్వథ = సంతుష్టులగుదురో, తస్మై = ఆ రసము కొఱకు, వः = మిమ్మ్ము అరం గమామ = మిక్కిలి పొందుదుము (కించ = మఱియు), హే ఆపः! = ఓ ఉదక దేవతలారా!, యూయమ్ = మీరు, నः = మమ్ము, జనయథా(థ) = ప్రజోత్పాదకులమగాఁ జేయుఁడు.

తాత్పర్యము: ఓ ఉదక దేవతలారా! రస ముండుటచే మీరు సంతృప్తులగుచున్నారు. ఆ రసము కొఱకు మిమ్ము అవశ్యము పొందుదుము. మఱియు మమ్ము ప్రజోత్పాదకులమగాఁ జేయుఁడు. ఇది చతుర్వింశమంత్రము.

25. మంత్రము. పృథివీ శాన్తా సా॒ఽగ్నినా॑ శాన్తా సా మే॑ శాన్తా శుచగ్ం॑ శమయతు, ఇతి ॥

అర్థము: పృథివీ = పృథివీ దేవత, శాన్తా = సర్వోపద్రవ శమనముతోఁ గూడినది. సా = ఆ పృథివీ దేవత, అగ్నినా = అగ్ని దేవునితోఁ గూడ, శాన్తా = శాంతయైనది. సా = అటువంటి పృథివీ దేవత, మే = నాయొక్క, శుచమ్ = శోకమును, శమయతు = శాంతము చేయుఁగాక.

తాత్పర్యము: పృథివీ దేవత సర్వోపద్రవములను శమింపఁజేయునది. కేవలము తానే కాదు. అగ్ని దేవునితోఁ గూడ శాంతయైనది. అటువంటి పృథివీ దేవత నా శోకమును శమింపఁజేయుఁగాక. ఇది పంచవింశ మంత్రము.

26,27. మంత్రము. అన్తరి॑క్షగ్ం శాన్తం తద్వా॒యునా॑ శాన్తం తన్మే॑ శాన్తగ్ం శుచగ్ం॑
శమయతు । ద్యౌः శాన్తా సా॒ఽదిత్యే॑న శాన్తా సా మే॑ శాన్తా
శుచగ్ం॑ శమయతు, ఇతి ॥

అర్థము: [1]అన్తరిక్షమ్ = అంతరిక్షము, శాన్తమ్. తత్ = ఆ యంతరిక్షము, వాయునా = వాయు దేవునితోఁ గూడ, శాన్తమ్. శాన్తమ్ = శాంతమైన, తత్ = ఆ అంతరిక్షము, మే = నాయొక్క, శుచమ్ = శోకమును, శమయతు. [2]ద్యౌः = ద్యు దేవత, శాన్తా. సా = ఆ ద్యు దేవత, ఆదిత్యేన = ఆదిత్యునితోఁ గూడ, శాన్తా. శాన్తా = శాంతమైన, సా = ఆ ద్యు దేవత, మే, శుచమ్, శమయతు.

తాత్పర్యము: స్పష్టము. ఇవి షడ్వింశ సప్తవింశ మంత్రములు.

28. మంత్రము. పృథివీ శాన్తి॑ ర॒న్తరి॑క్షగ్ం శాన్తి॒ ర్ద్యౌः శాన్తి॒ ర్ధిశः॑ శాన్తి॑ ర॒వాన్త॑
ర॒దిశः॑ శాన్తి॑ర॒గ్నిः శాన్తి॑ర్వా॒యుः శాన్తి॑రా॒దిత్యः శాన్తి॑శ్చ॒న్ద్రమాः॑ శాన్తి॑ర్న॒క్ష
త్రాణి॑ శాన్తి॑రా॒పः శాన్తి॑రోష॒ధయः॑ శాన్తి॑ర్వన॒స్పత॑యः॑ శాన్తి॑ర్దే॒వాः
శాన్తి॑ర॒జా శాన్తి॑ర॒శ్వः శాన్తిः॑ పురు॑షः॑ శాన్తి॑ర్బ్ర॒హ్మ శాన్తి॑ర్బ్రాహ్మణాः
శాన్తిः॑ శాన్తి॑రే॒వ శాన్తిः॑ శాన్తి॑ర్మే అస్తు శాన్తి॑ः, ఇతి ।

అర్థము: పృథివీ = పృథివి, శాన్తిः = శాంతి దేవతా రూప. అన్తరిక్షమ్ = అంతరిక్ష దేవత, శాన్తిः = శాంతి స్వరూప. ద్యౌः = ద్యు దేవత, శాన్తిः = శాంతి రూప. దిశः = ప్రాచ్యాది దిగ్దేవతలు, శాన్తిः = శాంతి రూపలు. అవాన్తర దిశ = ఆగ్నేయాద్యన్తర దిగ్దేవతలు, శాన్తిः = శాంతిరూపలు. అగ్నిः = అగ్ని దేవుఁడు, శాన్తిः = శాంతి దేవతా రూపుఁడు. వాయుः = వాయు దేవుఁడు, శాన్తిः = శాంతి దేవతా రూపుఁడు. ఆదిత్యः = ఆదిత్యుఁడు, శాన్తిः

చన్ద్రమాः = చంద్రుడు, శాన్తిः. నక్షత్రాణి = నక్షత్రములు, శాన్తిः. ఆపః = ఉదకములు, శాన్తిः. ఓషధయః = ఓషధులు, శాన్తిः. వనస్పతయः = వనస్పతులు (పూవక కాయలు కాయునట్టి చెట్లు), శాన్తిः. గౌः = గోవు, శాన్తిः. అజా = మేక, శాన్తిः. అశ్వః = అశ్వము, శాన్తిः. పురుషః = పురుషుడు, శాన్తిः. బ్రహ్మ = వేదము, శాన్తిः. బ్రాహ్మణః = బ్రాహ్మణుడు, శాన్తిः. శాన్తిరేవ = శాంత్యభిమానియగు దేవతయే, శాన్తిः = ముఖ్య శాంతి దేవతా రూప. (అతః = ఈ కారణమువలన), శాన్తిः = ఆ ముఖ్య శాంతి దేవత, మే = నాకు, శాన్తిः = అనిష్ట శమన హేతువు, అస్తు = అగుఁగాక.

తాత్పర్యము: పృథివ్యాదులైన సర్వదేవతలు అస్మదనిష్ట హేతువు లగుట వలన శాంతిదేవతా రూపలు. పృథివ్యాదులకుఁ గల శాంతి దేవతా రూపత్వము ఉపచరితమైనది. శాంత్యభిమానియగు దేవత ముఖ్య శాంతి దేవత. శేషము స్పష్టము. ఇది అష్టావింశ మంత్రము.

29. మంత్రము. తథా॒ఽహగ్ం శాన్త్యా సర్వశాన్త్యా మహ్యం ద్విపదే చతుష్ప

దే వ శాన్తిం కరోమి శాన్తిర్మే అస్తు శాన్తిः, ఇతి ॥

అర్థము: అహమ్ = యజమానుఁడనైన నేను, తథా = పూర్వోక్త విధముగ, సర్వశాన్త్యా = సర్వానిష్ట శమన హేతువైన, శాన్త్యా = శాంతి దేవతచే, మహ్యమ్ = నా శరీరము కొఱకు, ద్విపదే = మదీయ మమమ్యని కొఱకు, చతుష్పదే = నా పశువు కొఱకును, శాన్తిమ్ = సర్వానిష్ట శమనమును, కరోమి = చేయుచున్నాను. అతః = ఈ కారణము వలన, శాన్తిः = శాంతి దేవత, మే = నాకొఱకు, శాన్తిः = సర్వానిష్ట శమన హేతువు, అస్తు = అగుఁగాక.

తాత్పర్యము: యజమానుఁడనైన నేను పూర్వోక్త విధముగ సర్వానిష్ట శమన హేతువైన శాంతి దేవతచే నా శరీరము కొఱకు, మదీయ మనుష్యుని కొఱకు, నా పశువుకొఱకును సర్వానిష్ట శమనమును చేయుచున్నాను. అందువలన శాంతి దేవత నాకు సర్వానిష్ట శమన హేతువగుఁగాక. ఇది ఏకోనత్రింశ మంత్రము.

30. మంత్రము. ఏహ శ్రీశ్చ హ్రీశ్చ ధృతిశ్చ తపో మేధా ప్రతిష్ఠా శ్రద్ధా సత్యం

ధర్మశ్చేతాని మోత్తిష్ఠన్తు మనూత్తిష్ఠన్తు మా మాగ్ం శ్రీశ్చ హ్రీశ్చ ధృతిశ్చ తపో

మేధా ప్రతిష్ఠా శ్రద్ధా సత్యం ధర్మశ్చేతాని మా మా హాసిషుः, ఇతి ॥

అర్థము: శ్రీశ్చ = శ్రీ దేవతయు, హ్రీశ్చ = హ్రీ దేవతయు, ధృతిశ్చ = ధృతి దేవతయు, తపः = తపో దేవతయు, మేధా = మేధా దేవతయు, ప్రతిష్ఠా = ప్రతిష్ఠా దేవతయు, శ్రద్ధా = శ్రద్ధా దేవతయు, సత్యమ్ = సత్య దేవతయు, ధర్మశ్చ = ధర్మదేవతయు, (యాः సన్తి = ఎవరు కలరో), ఏతాని = ఈ దేవతల శరీరములు, ఇహ = ఈ కర్మ సమాప్తియందు, ఉత్తిష్ఠన్తమ్ = లేచుచున్నట్టి, మా అను = నన్ను అనుసరించి, ఆ = అంతటను, ఉత్తిష్ఠన్తు = లేచుఁగాక. శ్రీశ్చ, హ్రీశ్చ, ధృతిశ్చ, తపः, మేధా, ప్రతిష్ఠా, శ్రద్ధా, సత్యమ్, ధర్మశ్చ, శ్రీ దేవతాదులు, (యాः సన్తి = ఎవరు కలరో), ఏతాని = ఈ దేవతల శరీరములు, మా = నన్ను, మా హాసిషుः = విడువకుందురు గాక.

తాత్పర్యము: శ్రీ ప్రభృతి ధర్మాంత దేవత లెవరు కలరో, ఈ దేవ శరీరములు ఈ కర్మ సమాప్తియందు లేచుచున్న నన్నుసరించి అంతటను లేచుఁగాక. ఆ శ్రీ ప్రభృతి దేవతలు నన్ను విడువకుందురు గాక. ఇది త్రింశ మంత్రము.

31. మంత్రము. ఉదాయుషా స్వాయుషోదోషధీనాగ్ం రసేనోల్పర్జన్యస్య

శుష్మేణోదస్థా మమృతాగ్ం అను, ఇతి ॥

అర్థము: అహమ్ = నేను, అమృతాన్ అను = దేవతలను అనులక్షించి, ఆయుషా = ఆయుస్స్వరూపమును, స్వాయుషా = స్వాయుస్స్వరూపమును, ఓషధీనామ్ = ఓషధుల యొక్క, రసేన = సారమును, పర్జన్యస్య = పర్జన్యుని యొక్క, శుష్మేణ = సారమునగు సోమముతోఁ గూడ, ఉదస్థామ్ = లేచుచున్నాను. ఆయుः = చిరజీవనము. స్వాయుः = రోగాద్యుపద్రవ రహితము. తదుభయ ప్రద మగుటవలన రసమునకు తద్రూపత్వము. 'ఆయుషా' ఇత్యాది విశేషణ చతుష్టయముతో ప్రత్యేకముగ క్రియాపదము నన్వయింపఁ జేయుటకై నాల్గుగు 'ఉత్' పదములు ప్రయుక్తము లైనవి.

తాత్పర్యము: యజమానుఁడనైన నేను ఆయురాది విశేషణ విశిష్టమైన సోమముతోఁ గూడ లేచుచున్నాను. ఇది ఏక త్రింశ మంత్రము.

32. మంత్రము. తచ్చక్షు ర్దేవహితం పురస్తా చ్ఛుక్ర ముచ్చరత్। పశ్యేమ శరదः

శతమ్ జీవేమ శరదः శతం నన్దామ శరదः శతం మోదాయ శరదः

శతం భవామ శరదः శతగ్ం శృణవామ శరదः శతం ప్రబ్రవామ

శరదः శత మజీతాः స్యామ శరదः శతం జ్యోక్చ సూర్యం దృశే, ఇతి ॥

అర్థము: పురస్తాత్ = తూర్పు దిక్కునందు, ఉచ్చరత్ = ఉదయించుచున్నదియు, శుక్రమ్ = జ్యోతిస్స్వరూపమును, దేవహితమ్ = దేవతలకు హితకారియు, చక్షుः = దృష్టి ననుగ్రహింపఁజేయునదియునగు, తత్ = ఆ ఆదిత్య మండలమును, శరదः శతమ్ = శత సంఖ్యాకములైన సంవత్సరములు, పశ్యేమ = చూతుము. శరదः శతమ్ = శత సంఖ్యాక సంవత్సరములు, జీవేమ = జీవనాది వ్యాపారములను పొందుదుము. శరదः శతమ్, నన్దామ = ద్రవ్యములచే సమృద్ధుల మగుదుము. శరదः శతమ్, మోదామ = తద్భోగముచే

హృష్టులమగుదుము. శరదః శతమ్, భవామ = స్వస్థానమునందు నివసింతుము. శరదః శతమ్, శృణవామ = వేద శాస్త్ర రహస్యమును గురు ముఖము వలన తెలిసికొందుము. శరదః శతమ్, ప్రబ్రవామ = శిష్యులకొఱకు ప్రకర్షముగ చెప్పుదుము. శరదః శతమ్, అజీతాః = ఏ శత్రువుచేతను జయింపఁబడని వారము, స్యామ = అగుదుము. చ = మఱియు, జ్యోక్ = దీర్ఘకాలము, సూర్యమ్ = సూర్యుని, దృశే = చూచుటకై, సమర్థాః భూయాస్మ = సమర్థుల మగుదుము.

తాత్పర్యము: తూర్పు దిక్కునందు ఉదయించుచున్న సూర్యమండలమును శత సంవత్సరములు సర్వదా చూతుము గాక. ఆ సూర్య మండలము జ్యోతి స్స్వరూపమైనది. సర్వ దేవతలకు హితమును చేయునది. దృష్టిని కలుగఁజేయునది. 'జీవేమ శరదః శతమ్' ఇత్యాదుల తాత్పర్యము స్పష్టము. ఇది ద్వావింశ మంత్రము.

33. మంత్రము. య ఉదగా న్మహతోఽర్ణవా ద్విభ్రాజమానః సరిరస్య మధ్యాత్స

మా వృషభో లోహితాక్షః సూర్యో విపశ్చి న్మనసా పునాతు, ఇతి ॥

అర్థము: యః ఏ సూర్యుఁడు, మహతః అర్ణవాత్ = ప్రౌఢమైన (పూర్వ) సముద్రమునుండి, సరిరస్య = జలము యొక్క, మధ్యాత్ = మధ్యము నుండి, విభ్రాజమానః = విశేషముగ దీపించుచున్నవాఁడై, ఉదగాత్ = ఉదయించు చున్నాఁడో, వృషభః = కోరికలను వర్షించువాఁడును (ఇచ్చువాఁడును), లోహితాక్షః = రక్త నేత్రములు కలవాఁడును, విపశ్చిత్ = సర్వజ్ఞుఁడునగు, సః సూర్యః = ఆ సూర్యుఁడు, మనసా = మనస్సుచే, మా = నన్ను, పునాతు = శోధించుఁగాక.

తాత్పర్యము: తూర్పు సముద్రమునుండి విశేషముగ జల మధ్యము నుండి ప్రకాశమానుఁడై ఉదయించుచున్న సూర్యుఁడు మనస్సుచే నన్ను శోధించుఁగాక. ఆ సూర్యుఁడు కోరికల నొసఁగువాఁడు. రక్తాక్షుఁడు. సర్వజ్ఞుఁడు. ఇది త్రయస్త్రింశ మంత్రము.

34. మంత్రము. బ్రహ్మణ శ్చేతన్యసి బ్రహ్మణ ఆణీ స్థో బ్రహ్మణ ఆవపనమసి ధారి

తేయం పృథివీ బ్రహ్మణా మహీ ధారిత మేనేన మహదన్తరిక్షం దివం దాధా

ర పృథివీగ్ం సదైవాం యదహం వేద తదహం ధారయాణి మా మద్వేదోక

ధి విస్రసత్, ఇతి ॥

అర్థము: (హే శ్రుతే! = ఓ వేదమా!, త్వమ్ = నీవు), బ్రహ్మణః = పరమాత్మ వస్తువునకు, శ్చోతనీ (శ్చోతనీ) శ్రవణ హేతు భూతవు, అసి = అగుచున్నావు. బ్రహ్మతత్త్వమును బోధించుచున్నావని యర్థము. హే మదీయే శ్రోత్రే! = ఓ శ్రోత్రములారా!, యువామ్ = మీరు, బ్రహ్మణః = వేదమునకు, ఆణీ = నేతలు, స్థః

అగుచున్నారు. హే మనః! = ఓ మనస్సా!, బ్రహ్మణః = వేదమునకు, ఆవపనమ్ = ధారణ స్థానము, అసి = అగుచున్నావు. ఇయం మహీ పృథివీ = ఈ గొప్ప భూమి, బ్రహ్మణా = వేద ప్రతిపాద్య పరమాత్మచే, ధారితా = ధరింపఁజేయఁబడినది. మహత్ = ప్రౌఢమైన, అన్తరిక్షమ్ = అంతరిక్షము, ఏనేన = ఈ పరమాత్మచే, ధారితమ్ = ధరింపఁజేయఁబడినది. పృథివీమ్ = విస్తీర్ణమును, సదేవామ్ = దేవతలతోఁ గూడినదియు నగు, దివమ్ = దివిని, దాధార = పరమాత్మ ధరించెను. యత్ = ఏ పరమాత్మ తత్త్వమును గాని, తత్ప్రతిపాదక వాక్యమును గాని, అహమ్ = నేను, వేద = తెలిసికొంటినో, తత్ = ఆ ఉభయమును, అహమ్ = నేను, ధారయాణి = మనస్సునందు ధరింతును. సః = ఆ వేదము, మత్ = నానుండి, అధి = ఆధిక్యముతో, మా విస్రసత్ = జారిపోకుండుఁగాక.

తాత్పర్యము: ఓ వేదమా! నీవు పరమాత్మ తత్త్వమును బోధించుచున్నావు. నా శ్రోత్రములారా! మీరు వేదమును వినుచున్నారు. ఓ మానసమా! నీవు వేదము యొక్క ధారణమునకు స్థాన మగుచున్నావు. గొప్పదియైన ఈ పృథివి వేద ప్రతిపాద్య పరమాత్మచే ధరించఁబడినది. ప్రౌఢమైన యీ అంతరిక్ష మీ పరమాత్మచే ధరించఁబడినది. నేను తెలిసికొనుచున్న పరమాత్మ తత్త్వమును, తత్ప్రతిపాదక వాక్యమును నేను సర్వదా మనస్సునందు ధారణము చేయుదును. ఆ వేదము నానుండి ఆధిక్యముతో జారిపోకుండుఁగాక. ఇది చతుస్త్రింశ మంత్రము.

35. మంత్రము. మేధామనీషే మాకవిశతాగ్ం సమీచీ భూతస్య భవ్యస్యావ

రుద్ధ్యై। సర్వమాయు రయాణి, ఇతి ॥

అర్థము: మేధామనీషే = ధారణ శక్తి గ్రహణ శక్తులు రెండును, సమీచి = అనుకూలము లగుచు, భూతస్య = పూర్వము అధ్యయనము చేయఁబడిన దాని యొక్కయు, భవ్యస్య = ఇక ముందు అధ్యయనము చేయఁబడఁబోవు దాని యొక్కయు, అవరుద్ధ్యై = స్వీకారమునకై, మా = నన్ను, ఆవిశతామ్ = అంతటను ప్రవేశించుఁగాక. సర్వమ్ అయుః = సమస్తమైన (సంపూర్ణమైన) ఆయువును, అయాని = పొందుదును. ద్విరుక్తి ఆదరార్థము.

తాత్పర్యము: మేధా = ధారణ శక్తి, మనీషా = గ్రహణ శక్తి. ఈ ధారణ గ్రహణ శక్తులు రెండును అనుకూలము లగుచు పూర్వ మధ్యయనము చేసినదానిని, ఇకముందు అధ్యయనము చేయఁబడఁబోవు దానిని స్వీకరించుటకై యజమానుఁడనైన నన్ను అంతటను ప్రవేశించుఁగాక. ఇది సిద్ధించుటకై సంపూర్ణమైన ఆయువును పొందుదును. ఇది పంచత్రింశ మంత్రము.

36. మంత్రము. ఆభి ర్గీర్భి ర్యదహో న ఊన మాప్యాయయ హరివో వర్ధమానః। యదా

స్తోతృభ్యో మహి గోత్రా రుజాసి భూయిష్ఠభాజో అధ తే స్యామ, ఇతి ॥

అర్థము: హే హరివః! = అశ్వయుక్తుఁడవైన ఓ యిం(ద్రా!, అభిః గీర్భిః = ఈ మా స్తుతులచే, వర్ధమానః = వృద్ధి నొందుచున్న నీవు, అతః = ఈ మా కర్మనుండి ఊనమ్ = తక్కువైన అంగమును, నః = మాకొఱకు, ఆప్యాయయ = వృద్ధి నొందించుము. యదా = ఏ కాలమందు, స్తోతృభ్యః = స్తోతలకొఱకు, మహి గోత్రా = గొప్ప మేఘములను, రుజాసి = భగ్నములుగాఁ జేయుచున్నావో, అధ = అప్పుడు, వయమ్ = మేము, తే = నీయొక్క, అను(గహాత్ = అను(గహము వలన, భూయిష్ఠభాజః = (ప్రభూత ధనములను పొందువారము స్యామ = అగుదుము గాక.

తాత్పర్యము: అశ్వ యుక్తుఁడవైన ఓ యిం(ద్రా! ఈ మా స్తుతులచే వృద్ధి నొందుచున్న నీవు మా కర్మనుండి లోపించిన అంగమును వృద్ధి నొందించుము. స్తోతల ననుగ్రహించుటకై గొప్ప గొప్ప మేఘములను నీవు భగ్నములనుగాఁ జేయుచున్న సమయమున నీ యనుగ్రహము వలన మేము (ప్రభూత ధనములను పొందు వారమగుదుము గాక. ఇది షట్త్రింశ మం(త్రము.

37. మంత్రము. బ్రహ్మ ప్రావాదిష్మ తన్నో మా హాసీత్। ఓం శాన్తిః శాన్తిః శాన్తిః,

పర్వతో దధాతు బృద్ధాశ్చన్వథ దృశే సప్త చ ॥ (౫), ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థః (ప్రపాఠకే ద్వాచత్వారింశోఽనువాకః ॥ ౪౨ ॥

అర్థము: (ఏవమ్ = పూర్వోక్త (ప్రకారముగ, వయమ్ = మేము), బ్రహ్మ = పరమాత్మ (ప్రతిపాదక మం(త్ర జాతమును ప్రావాదిష్మ = (ప్రకర్షముగ చెప్పితిమి. తత్ = ఆ బ్రహ్మ తత్త్వము, తత్(ప్రతిపాదక వాక్యము కూడ, నః = మమ్ము, మా హాసీత్ = పరిత్యజింపకుండుఁగాక. ఓమ్! = ఓ (ప్రణవ (ప్రతిపాద్య పరమాత్మా!, శాన్తిః = ఆధ్యాత్మికములైన జ్వర శిరో వ్యథాది కృతములైన విఘ్నములకు శాంతి, అస్తు = అగుఁగాక. శాన్తిః = ఆధిభౌతికములైన చోర వ్యా(ఘాది కృతములైన విఘ్నములకు శాన్తి, అస్తు. శాన్తిః = ఆధిదైవికములైన యక్ష రాక్షసాది కృతములైన విఘ్నములకు శాన్తి, అస్తు.

తాత్పర్యము: పూర్వోక్త విధముగ పరమాత్మ (ప్రతిపాదక మం(త్ర జాతమును (ప్రకర్షముగ చెప్పితిమి. ఆ బ్రహ్మతత్త్వము, తత్(ప్రతిపాదక వాక్యము కూడ మమ్ము విడువకుండుఁగాక. ఓ (ప్రణవ (ప్రతిపాద్య పరమాత్మా! త్రివిధములైన శాంతులు అగుఁగాక. ఇది సప్తత్రింశ మం(త్రము.

బ్రాహ్మణము. (ప్రజాపతిః సంభ్రియమాణః। సమ్రాట్సంభృతః। ఘర్మః (ప్రవృక్తః। మహావీర ఉద్వాసితః। అసౌ ఖలు వావైష ఆదిత్యః। యత్(ప్రవర్గ్యః। స ఏతాని నామాన్యకురుత, ఇతి ॥ ((ప.౫, అ.౦౧, వి.౦)

అర్థము: సం(భియమాణః = మృత్ వరాహవిహత వల్మీకపాది సంభారములచే నిప్పన్న మగుచున్న దశను పొందిన (ప్రవర్గ్యము, (ప్రజాపతిః = (ప్రజాపతి నామకము, భవతి = అగుచున్నది. సంభృతః = మృత్ వరాహవిహత వల్మీకపాది సర్వాత్మగా నిప్పన్న దశము పొందిన (ప్రవర్గ్యము, స(మ్రాట్ = స(మ్రాట్ నామకము, భవతి. (ప్రవృక్తః = (ప్రవృంజన దశాపన్నమైన (ప్రవర్గ్యము, ఘర్మః = ఘర్మ నామకము, భవతి. ఉద్వాసితః = ఉద్వాసన దశను పొందిన (ప్రవర్గ్యము, మహావీరః = మహావీర నామకము, భవతి. (ప్రవర్గ్యః యత్ = ఈ దశలతోఁ గూడిన (ప్రవర్గ్య మేది కలదో, అసౌ వావ = ఈ (ప్రవర్గ్యమే, ఏషః ఆదిత్యః ఖలు = ఈ ఆదిత్య నామకము. సః = ఆ (ప్రవర్గ్యము, ఏతాని నామాని = ఈ నామములను, అకురుత = సంపాదించెను.

తాత్పర్యము: స్పష్టము. "నమో వాచే" అను (ప్రథమానువాకము నుండి "శంనో వాతః పవతామ్" అను అనువాకముతోఁ గూడిన నలుబది రెండు అనువాకములచేతను సంపాద్యమైన (ప్రవర్గ్యమును స్తుతించుటకై ఆ (ప్రవర్గ్యము యొక్క నామములు ఇచట వివరించఁబడినవి.

బ్రాహ్మణము. య ఏవం వేద। విదురేనం నామ్నా, ఇతి ॥ ((ప.౫, అ.౦౧, వి.౨)

అర్థము: యః = ఏ పురుషుఁడు, ఏవమ్ = (ప్రవర్గ్య నామములను ఈ పూర్వోక్త విధముగ, వేద = తెలిసికొనునో, ఏనమ్ = ఈ పురుషుని, నామ్నా = తదీయ నామముచే, విదుః = తెలిసికొందురు.

తాత్పర్యము: (ప్రవర్గ్య నామములను పూర్వోక్త విధముగ తెలిసికొనిన పురుషుని నామము సర్వ విఖ్యాత (విజ్ఞాత) మగును. ఇచట నామ వేదనము (ప్రశంసించఁబడినది.

బ్రాహ్మణము. బ్రహ్మవాదినో వదన్తి। యో వై వసీయాగ్ంసం యథానామ

ముపచరతి। పుణ్యార్తిం వై స తస్మై కామయతే। పుణ్యార్తి మస్మై

కామయన్తే। య ఏవం వేద। తస్మాదేవం విద్వాన్। ఘర్మ ఇతి దివాఽఽ

చక్షీత। సమ్రాడితి నక్తమ్। ఏతే వా ఏతస్య (ప్రియే తనువౌ ఏతే అస్య (ప్రియే నామనీ।

(ప్రియయైవైనం తనువా। (ప్రియేణ నామ్నా సమర్ధయతి। కీర్తి రస్య

పూర్వా గచ్ఛతి జనతా మాయతః, ఇతి ॥ ((ప.౫, అ.౦౧, వి.౩)

అర్థము: యః వై = ఏ పురుషుఁడైనను, వసీయాంసమ్ = అత్యంత ధనవంతుఁడైన పురుషుని, యథానామమ్ = (అతని నామము వ(క్రమింపక), నామకరణ కాలమందు నిర్దిష్టమైన నామము ననుసరించి, ఉపచరతి = సేవించుచున్నచో, సః = ఆ పురుషుఁడు, తస్మై = ఆ ధనవంతుని కొఱకు, పుణ్యార్తిం వై = భాగ్య హానినే, కామయతే = కోరుచున్నవాఁ డగుచున్నాఁడు. యః = ఏ మూఁడుఁడైన పురుషుఁడు, ఏవం వేద =

స్వాభావిక నామముచేతనే వ్యవహారమును చేయుచున్నాఁడో, అస్మై = ఈ మూఁఢుని కొఱకు, (సర్వే = రాజాది ప్రభు పరిసర ప్రభృతులైన పరుషు లందఱు), పుణ్యార్తిమ్ = తాడన ధనహాన్యాదికమును, కామయన్తే = కోరుచున్నారు. బ్రహ్మవాదినః = మంత్రజ్ఞులు, వదన్తి = ఈ విధముగఁ జెప్పుచున్నారు. తస్మాత్ = ఆ కారణమువలన, ఏవం విద్వాన్ = నామాంతరముచేతనే ప్రభువు వ్యవహరించఁదగినవాఁడని తెలిసికొనిన పురుషుఁడు, (ప్రవర్గ్యం ప్రతి = ప్రవర్గ్యమును గూర్చి) దివా = అహస్సునందు, ఘర్మః ఇతి = ఘర్మమని, నక్తమ్ = రాత్రియందు, సమ్రాట్ ఇతి = సమ్రాట్టని, ఆచక్షీత = వ్యవహరించవలెను. ఏతే వై = ఇవియే, ఏతస్య = ఈ ప్రవర్గ్యమునకు, ప్రియే = ప్రియములైన శరీరములు. నామనీ = ప్రియములైన నామములు. అయమ్ = ఈ విధముగ వ్యవహరించిన పురుషుఁడు, ఏనమ్ = ఈ ప్రవర్గ్యమును, ప్రియమైన తనువా = ప్రియమే అయిన శరీరముచేతను ప్రియేణ నామ్నా = ప్రియమైన నామముచేతను, సమర్ధయతి = సమృద్ధముగాఁ జేసినవాఁ డగుచున్నాఁడు. జనతామ్ = జనసమూహమును (సభను) గూర్చి, ఆయతః = వచ్చుచున్న, అస్య = ఇతనియొక్క, కీర్తిః = కీర్తి, పూర్వా గచ్ఛతి = ఇతనికంటెను పూర్వభావినియై పోవుచున్నది.

తాత్పర్యము: ఏ పురుషుఁడైనను (భృత్యుఁడైనను) అత్యంత ధనవంతుఁడైన రాజును గాని, అమాత్యునిగాని నామకరణ కాలమునందు నిర్దిష్టమైన పేరుతోనే (ఓ ధనపతీ!, ఓ స్వామీ! అని కాకుండ) పిలుచునో, ఆ భృత్యుఁడు ఆ ధనవంతుఁడైన రాజుకొఱకు, గాని అమాత్యుని కొఱకు గాని భాగ్యహానినే కోరుచున్నవాఁ డగును. లేదా ఆ ధనికుఁడైన రాజు గాని, అమాత్యుఁడు గాని స్వాభావిక నామముతో వ్యవహరించిన ఆ భృత్యుని కొఱకు ధనాది హానిని కోరును. అనఁగా దండింప నిచ్ఛయించును. కేవలము రాజాదులే కాదు. ఏ మూఁఢుఁడైనను స్వాభావిక నామముతోనే వ్యవహరించుటకై నిశ్చయించుచో ఆ మూఢుఁని రాజాది ప్రభు పరిసర వర్తులగు పురుషులందఱు తాడన ధనహాన్యాదికమును కోరుదురు. కావున నామాంతరము చేతనే ప్రభువు వ్యవహరింపఁ దగిన వాఁడని తెలిసికొనిన పురుషుఁడు ప్రవర్గ్యమును గుఱించి అహస్సునందు ఘర్మమని, రాత్రియందు సమ్రాట్ అనియు వ్యవహరించవలెను.

అందు ఘర్మ శబ్దముచేఁ జెప్పఁబడుచున్న దీప్యమానమైన తనువు, సమ్రాట్ శబ్దముచే చెప్పఁబడుచున్న రాజిల్లుచున్న తనువును ఏవి కలవో, ఈ ఉభయ తనువులు కూడ ఈ ప్రవర్గ్యమునకు ప్రియములైన శరీరములు. ఈ విధముగ ఘర్మము, సమ్రాట్టు అను శబ్ద స్వరూపములు ఈ ప్రవర్గ్యమునకు ప్రియములైన నామములు. అందువలన ఈ ఘర్మ, సమ్రాట్ శబ్దములచే వ్యవహరించుచున్న పురుషుఁడు ప్రియమే అయిన శరీరము చేతను, ఆ శరీరమునకు ఉచితమైన నామముచేతను ప్రవర్గ్యమును సమృద్ధమునుగాఁ జేసినవాఁడగును. అట్లు కాఁగా జనసమూహమును (సభను) గూర్చి వచ్చుచున్నవాఁడును, ఘర్మాది నామములను వ్యవహరించినవాఁడునగు పురుషుని యొక్క కీర్తి అతనికంటె పూర్వమే సభను ప్రవేశించును. అనఁగా అతఁడు సభలో ప్రవేశించుటకంటె పూర్వమే సభయందుఁ గల పురుషులందఱు 'ఇతఁడు నియత చిత్తుఁడు, అభిజ్ఞుఁడు, గొప్పవాఁడు' అని అతనిని ప్రశంసించుదురు. ఇచట నామ విశేష వ్యవహార దర్శనముచే ప్రవర్గ్యము ప్రశంసించఁబడినది.

బ్రాహ్మణము. గా॒య॒త్రీ దే॒వేభ్యోఽపా॑క్రామత్ । తాం దే॒వాః ప్ర॒వర్గ్యే॑ణై॒వాను॒వ్యభ
వన్ । ప్ర॒వర్గ్యే॑ణాప్నువన్ । యచ్చ॑తుర్విగ్ంశతిః॒కృత్వః॑ ప్ర॒వర్గ్యం ప్ర॒వృ
ణక్తి॑ । గా॒య॒త్రీమే॒వ తదను॒ విభ॑వతి । గా॒య॒త్రీ మా॑ప్నోతి । పూర్వా॑ఽస్య
జన॑ం య॒తః కీ॒ర్తిర్గ॑చ్ఛతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౧౧, వి.౪)

అర్థము: (పురా = పూర్వము), గాయత్రీ = గాయత్రీ దేవి, దేవేభ్యః = దేవతలనుండి, అపాక్రామత్ = తొలఁగిపోయెను. తామ్ = ఆ గాయత్రీ దేవిని, దేవాః = దేవతలు, ప్రవర్గ్యేణైవ = ప్రవర్గ్యానుష్ఠానముచేతనే, అనువ్యభవన్ = అన్వేషించుటకై సమర్థులైరి. (అన్విష్య చ = అన్వేషించియు), ప్రవర్గ్యేణ = ప్రవర్గ్యముచేత, ఆప్నువన్ = ఆ గాయత్రిని పొందిరి. చతుర్వింశతిః కృత్వః = ఇరువది నాలుగు పర్యాయములు, ప్రవర్గ్యమ్ = ప్రవర్గ్యమును, ప్రవృణక్తి యత్ = అనుష్ఠించుచున్నచో, తత్ = అప్పుడు, గాయత్రీమేవ = గాయత్రీ దేవినే, అనువిభవతి = అనుసరించుటకై సమర్థుఁ డగుచున్నాఁడు. (అతః = ఇందువలన,) గాయత్రీమ్ = గాయత్రీ దేవిని, ఆప్నోతి = పొందుచున్నాఁడు. జనం యతః = జన సమూహమును (సభను) పొందుచున్న, అస్య = ఇతని యొక్క, కీర్తిః = కీర్తి, పూర్వా గచ్ఛతి = ఇతనికంటె పూర్వమే సభను ప్రవేశించుచున్నది.

తాత్పర్యము: పూర్వ మొకప్పుడు గాయత్రీ దేవి దేవతల విషయమున అపరక్తయై వారి సమీపమునుండి తొలఁగిపోయెను. అప్పుడు దేవతలు ప్రవర్గ్య కర్మము ననుష్ఠించి ఆ ప్రవర్గ్యముచేతనే గాయత్రి నన్వేషింప సమర్థులైరి. అన్వేషించి ఆ ప్రవర్గ్యముచే గాయత్రిని పొందిరి. కనుక పండ్రెండు దినములందు ఒక్కొక్క దినమున రెండు రెండు మారుల చొప్పున మొత్తము ఇరువది నాలుగు మారులు ప్రవర్గ్యము ననుష్ఠించినచో అప్పుడా యనుష్ఠాత గాయత్రీ మంత్రాక్షరములందు చతుర్వింశతి సంఖ్య ఉండుటవలన సంఖ్యా సాముచే గాయత్రి ననుగమించుటకు సమర్థుఁడై గాయత్రిని పొందును. జన సభను ప్రవేశించుచున్న ఇతని యొక్క కీర్తి ఇతనికంటె పూర్వమే ఆ సభను పొందును. ఇంతకు ముందు ఘర్మాది నామ విశేషముల ద్వారా ప్రవర్గ్యమును ప్రశంసించి యిచట గాయత్రీ చ్ఛందోగత సంఖ్యా సామ్యముచేతఁ గూడ శ్రుతి ప్రశంసించినది.

బ్రాహ్మణము. వై॒శ్వదే॒వః సగ్ంస॑న్నః । వస॑వః ప్ర॒వృక్తః । సోమో॑ఽభి॒కీర్య
మా॑ణః । అ॒శ్వినః పయ॑స్యానీ॒యమా॑నే । మా॒రు॒తః క్వథ॑న్ । పౌ॒ష్ణ
ఉద॑న్తః । సా॒ర॒స్వతో వి॒ష్యన్ద॑మానః । మై॒త్రః శరో॑ గృహీతః । తేజ॒
ఉద్య॑తో వా॒యుః । హ్రి॒యమా॑ణః ప్ర॒జాప॑తిః । హూ॒యమానో॒
వాగ్ఘు॑తః । అ॒సౌ ఖలు॒ వావై॒ష ఆ॑ది॒త్యః । యత్ప్ర॑వ॒ర్గ్యః । స ఏ॒తాని॒
నామా॑న్యకురుత, ఇతి ॥ (ప్ర.౫, అ.౧౧, వి.౫)

అర్థము: సంసన్నః = బాగుగ ఆసాదన దశను పొందిన ప్రవర్గ్యము, వైశ్వదేవః = వైశ్వదేవ నామకము, భవతి = అగుచున్నది. ప్రవృక్తః = ప్రవృంజన దశను పొందిన ప్రవర్గ్యము, వసవః = వసవ సంజ్ఞకము, భవతి. అభికీర్యమాణః = పాత్ర మధ్యమందు ఇటు నటు చలనమును పొందు దశ కలిగియున్న ప్రవర్గ్యము, సోమః = సోమ సంజ్ఞకము, భవతి. (ఇందు వైశ్వదేవ నామముచే విశ్వేదేవ దేవతలు తృప్తి వడుదురు. వసవ నామము వసువులకు ప్రీతి హేతువు. సోమ నామము సోమునకు ప్రీతి హేతువు.) పయసి ఆనీయమానే = క్షీరము తీసికొని రాఁబడుచుండఁగా, (ఆనీయమాన క్షీరత్వ దశాపన్నమైన ప్రవర్గ్యము అశ్వినీ దేవతా ప్రీతి హేతువగుటవలన), ఆశ్వినః = ఆశ్విన నామకము, భవతి. క్వథన్ = క్షీరముతోఁ గూడ క్వథన దశను పొందిన ప్రవర్గ్యము, మారుతః = మారుత నామకము, భవతి. (క్వథనము = కాఁచుట). ఉదస్తః = పాత్రాంతమువఱకు ఉద్గమించు దశను పొందిన ప్రవర్గ్యము, పౌష్ణః = పౌష్ణ సంజ్ఞకము, భవతి.

విష్యన్దమానః = పాత్రముకంటెను ఉన్నత మగువట్టి దశను పొందిన ప్రవర్గ్యము, సారస్వతః = సారస్వత నామకము, భవతి. శరః = శరాకార గ్రహణ దశను పొందిన ప్రవర్గ్యము, మైత్రః = మైత్ర సంజ్ఞకము, భవతి. అధిక పచనము వలన ఘనీభావమై కనఁబడునది శర మనఁబడును. గృహీతః = శఫములచే ఖరమునుండి పైకి తీయఁబడువట్టి దశను పొందిన ప్రవర్గ్యము, తేజః = తేజస్సంజ్ఞకము, భవతి. హ్రియమాణః = ఆహవనీయమును గూర్చి తీసికొని రాఁబడుచున్న దశను పొందిన ప్రవర్గ్యము, వాయుః = వాయు నామకము, భవతి. హూయమానః = ఆహవనీయమునందు హోమము చేయఁబడుచున్న దశను పొందిన ప్రవర్గ్యము, ప్రజాపతిః = ప్రజాపతి నామకము, భవతి. హుతః = హుతమైన దశను పొందిన ప్రవర్గ్యము, వాక్ = 'వాక్' అను సంజ్ఞ కలదగును. ప్రవర్గ్యః యత్ = ఈ పూర్వోక్త దశలతో కూడిన ప్రవర్గ్యమేది కలదో, అసౌ వావ ఖలు = ఈ ప్రవర్గ్యమే, ఏషః ఆదిత్యః = ఈ ఆదిత్య నామకము కలది. సః = ఆ ప్రవర్గ్యము, ఏతాని నామాని = తత్తద్దేవతా ప్రీతి హేతు వగుటవలన ఈ వైశ్వదేవాది నామములను, అకురుత = సంపాదించెను.

తాత్పర్యము: ప్రవర్గ్యము ఆ యా దశలలో ఉన్నప్పుడు ఆ యా దేవతల ప్రీతికి హేతు వగుటవలన నై చెప్పఁబడిన ఆ యా నామమును సంపాదించినది. మఱల కూడ ప్రకారాంతరమున అవస్థా విశేష గతములైన నామములచే ప్రవర్గ్యము ప్రశంసించఁబడినది.

బ్రాహ్మణము. య ఏవం వేద। విదురేనం నామ్నా, ఇతి ॥ (ప్ర.౫, అ.౧౧, వి.౬)

ఈ బ్రాహ్మణము రెండవ బ్రాహ్మణ వ్యాఖ్యానమున గతార్థమైనది.

బ్రాహ్మణము. బ్రహ్మవాదినో వదన్తి। యన్మృన్మయ మాహన్తిం నాశ్నుతేకథ।
కస్మాదేషోకశ్నుత ఇతి। వాగేష ఇతి బ్రూయాత్। వాచ్యేవ వాచం దధాతి। తస్మాదశ్నుతే, ఇతి ॥ (ప్ర.౫, అ.౧౧, వి.౭)

అర్థము: యత్ = ఏ కారణమువలన, మృన్మయమ్ = మృన్మయము (మట్టితోఁ జేయబడినది), ఆహుతిమ్ = ఆహుతిని, నాశ్నుతే = పొందలేదో, అథ = అప్పుడు, కస్మాత్ = ఏ కారణమువలన, ఏషః = ఈ మృన్మయమైన ప్రవర్గ్యము, అశ్నుతే? = ఆహుతిని పొందుచున్నది?, ఇతి = అని, బ్రహ్మవాదినః = మంత్రజ్ఞులు, వదన్తి = మాటలాడుచున్నారు (ప్రశ్నించుచున్నారు). ఏషః = ఈ మహావీరము, వాక్ ఏవేతి = మంత్ర నిష్పన్న మగుటవలన వాగాత్మకమేయని, బ్రూయాత్ = బుద్ధిమంతుఁడు సమాధానము చెప్పవలెను. వాచ్యేవ = మంత్ర నిష్పన్న వాక్కునందే, వాచమ్ = మంత్ర నిష్పాదితమైన ఆహుతిని, దధాతి = మహావీరము సంపాదించిన దగుచున్నది. తస్మాత్ = ఆ కారణమువలన, అశ్నుతే = మహావీరము ఆహుతిని పొందుచున్నది.

తాత్పర్యము: దారుమయమునకు హోమ సాధనత్వము అంతటను కనఁబడుచున్నది. కాని మృన్మయమునకు ఒకచోటఁ గూడ హోమ సాధనత్వము కనఁబడుట లేదు. కనుకనే "దారుపాత్రేణ జుహోతి నహి మృన్మయ మాహుతిమానశే" = 'దారుపాత్రముచే హోమము చేయవలెను. మృన్మయ పాత్రము ఆహుతిని పొందలేదు' అని సాకం ప్రస్థానీయ ప్రకరణము నందు ఆమ్నాతమైనది. కనుక మృన్మయమైన మహావీరము ఏవిధముగ ఆహుతి సాధనత్వమును పొందుచున్నదని మంత్రజ్ఞులు ప్రశ్నించుచున్నారు. వారిలో అభిజ్ఞుఁడైన పురుషుఁడు 'వాక్కే' యని సమాధానమును చెప్పవలెను. ఈ మహావీరము మంత్రములచే నిష్పాదిత మగుటవలన వాగాత్మకము. కనుక ఈ మహావీరముచే హోమము జరుగఁగా మంత్ర నిష్పన్నమైన వాక్కునందు మహావీరమే మంత్ర నిష్పాదితమైన ఆహుతిని సంపాదించుచున్నది. ఆ కారణమువలన మృన్మయమైనను ఈ మహావీరము ఆహుతి కర్త మగుచున్నది. ఇచట ప్రశ్నోత్తరములచే మృన్మయమైన మహావీరమునకు హోమ సాధనత్వము ఉపపాదించఁబడినది.

బ్రాహ్మణము. ప్రజాపతిర్వా ఏష ద్వాదశధా విహితః। యత్ప్రవర్గ్యః। యత్ప్రా
గవకాశేభ్యః। తేన ప్రజా అసృజత। అవకాశై ర్దేవాసురా నసృజత।
యదూర్ధ్వ మవకాశేభ్యః। తేనాన్న మసృజత। అన్నం ప్రజాపతిః।
ప్రజాపతి ర్వావైషః, ఇతి ॥ (ప్ర.౫, అ.౧౧, వి.౮)

అర్థము: ప్రవర్గ్యః యత్ = ప్రవర్గ్యము ఏది కలదో, ద్వాదశధా = పండ్రెండు విధములుగ, విహితః = విభక్తమైన, ఏషః = ఇది, ప్రజాపతిః వై = ప్రజాపతియే. ప్రాక్ అవకాశేభ్యః యత్ = అవకాశ మంత్రములకంటె ప్రాచీనమైన యే భాగము కలదో, తేన = ఆ మంత్ర భాగముచే, ప్రజాః = ప్రజలను, అసృజత = సృష్టించెను. అవకాశై = అవకాశ మంత్రములచే, దేవాసురాన్ = దేవతలను, అసురులను, అసృజత = సృజించెను. అవకాశేభ్యః = అవకాశ మంత్రముకంటె, ఊర్ధ్వం యత్ = ఊర్ధ్వ భాగము ఏది కలదో, తేన = ఆ మంత్ర భాగముచేత, అన్నమ్ = అన్నమును, అసృజత = సృజించెను. అన్నమ్ = అన్నము, ప్రజాపతిః = ప్రజాపతి స్వరూపము. ప్రజాపతిః వావ = అటువంటి ప్రజాపతియే, ఏషః = ఈ ప్రవర్గ్యము.

తాత్పర్యము: పండ్రెండు విధములుగ విభక్తమైన ప్రవర్గ్యము ప్రజాపతియే. అది యెట్లనఁగా- ఈ చతుర్థ ప్రపాఠకమునందలి సప్తమానువాకము నందు "అపశ్యం గోపామ్" ఇత్యాది మంత్రములు పది ఆమ్నాతము లైనవి. ఈ పది మంత్రములు అవకాశ నామకములు. ఈ విషయము "నవైతేకవకాశా భవన్తి, పత్నియై దశమః" అని తద్బ్రాహ్మణము నందు (ప్ర.౫, అ.౬, వి.౩౩) వివరించఁబడినది. "నమో వాచే", "యుఞ్జతే మనః" ఇత్యాదులైన ఆఱు అనువాకములచే చెప్పఁబడిన మంత్ర సమూహము అవకాశ మంత్రముల కంటె ప్రాచీనమైన భాగము. "దేవస్య త్వా సవితుః ప్రసవే" ఇత్యాదికమైన అష్టమానువాకోక్త మంత్ర సమూహము అవకాశ మంత్రములకంటె ఊర్ధ్వ భాగము.

ప్రజాపతి అవకాశ మంత్రముల కంటె ప్రాచీనమైన మంత్ర భాగముచే ప్రజలను సృజించెను. దశ సంఖ్యాకములైన అవకాశ నామక మంత్రములచే దేవాసురులను సృజించెను. "దేవస్య త్వా సవితుః" ఇత్యాదికమైన ఊర్ధ్వ భాగముచే అన్నమును సృజించెను. ఈ విధముగ పూర్వోత్తర భాగములు రెండును మధ్యమునఁగల పది అవకాశ మంత్రములను కలిసి ద్వాదశ ప్రకారమైన మంత్ర సమూహము ప్రజాపతి స్వరూపము. అన్నము ప్రజాపతి సృష్టము కనుక ప్రజాపతి స్వరూపము. అటువంటి ప్రజాపతియే ప్రవర్గ్య రూపుఁడు. ఇచట ప్రకారాంతరమున పండ్రెండు విధములుగ ఉపజీవింపఁజేసి ప్రవర్గ్యము ప్రశంసించఁబడినది.

బ్రాహ్మణము. సవితా భూత్వా ప్రథమేకహన్ప్రవృఞ్జతే। తేన కామాగ్ం ఏతి।

యద్ద్వితీయేకహ ప్రవృఞ్జతే। అగ్నిర్భూత్వా దేవానేతి। యత్తృతీయేకహ ప్రవృఞ్జతే। వాయుర్భూత్వా ప్రాణానేతి। యచ్చతుర్థేకహ ప్రవృఞ్జతే। ఆదిత్యో భూత్వా రశ్మీనేతి। యత్పఞ్చమేకహ ప్రవృఞ్జతే। చన్ద్రమా భూత్వా నక్షత్రాణ్యేతి। యత్షష్ఠేకహ ప్రవృఞ్జతే। ఋతుర్భూత్వా సంవత్సర మేతి। యత్సప్తమేకహ ప్రవృఞ్జతే। ధాతా భూత్వా శక్వరీ మేతి। యదష్టమేకహ ప్రవృఞ్జతే। బృహస్పతి ర్భూత్వా గాయత్రీ మేతి। యన్నవమేకహ ప్రవృఞ్జతే। మిత్రో భూత్వా త్రివృతః ఇమాం ల్లోకా నేతి। యద్దశమేకహ ప్రవృఞ్జతే। వరుణో భూత్వా విరాజ మేతి। యదేకాదశేకహ ప్రవృఞ్జతే। ఇన్ద్రో భూత్వా త్రిష్టుభ మేతి। యద్ద్వాదశేకహ ప్రవృఞ్జతే। సోమో భూత్వా సుత్యా మేతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౦౨, వి.౦)

అర్థము: ప్రథమే అహన్ (అహని) = ద్వాదశానుష్ఠాన దినములలో ప్రథమాహస్సునందు, ప్రవృఞ్జతే యత్ = ప్రవర్గ్యము అనుష్ఠింపఁబడుచుండుట యేది కలదో, తేన = ఆ అనుష్ఠానముచే, అయమ్ = ఈ అనుష్ఠించిన యజమానుఁడు, సవితా భూత్వా = సవిత్రు దేవుఁడై, తేన = ఆ యనుష్ఠానముచే, కామాన్ = కోరికలను (కోరిన ఫలములను), ఏతి = పొందుచున్నాఁడు. ద్వితీయే అహన్ = రెండవ అహస్సునందు, ప్రవృఞ్జతే యత్ = ప్రవర్గ్య మనుష్ఠించఁబడుట యేది కలదో తేన, అయమ్, అగ్నిః భూత్వా = అగ్నియై, దేవాన్ = దేవతలను, ఏతి. తృతీయే అహన్, ప్రవృఞ్జతే యత్, తేన, అయమ్, వాయుః భూత్వా = వాయువు అయి, ప్రాణాన్ = ప్రాణములను, ఏతి. చతుర్థే అహన్, ప్రవృఞ్జతే యత్, తేన, అయమ్, ఆదిత్యః భూత్వా = ఆదిత్యుఁడై రశ్మీన్ = కిరణములను, ఏతి. పఞ్చమే అహన్, ప్రవృఞ్జతే యత్, తేన, అయమ్, చన్ద్రమాః భూత్వా = చంద్రుఁడై, నక్షత్రాణి = నక్షత్రములను, ఏతి. షష్ఠే అహన్, ప్రవృఞ్జతే యత్, తేన, అయమ్, ఋతుః భూత్వా = ఋతువు అయి, సంవత్సరమ్ = సంవత్సర రూప దేవుని, ఏతి.

సప్తమే అహన్, ప్రవృఞ్జతే యత్, తేన, అయమ్, ధాతా భూత్వా = బ్రహ్మ అయి, శక్వరీమ్ = శక్వరీచ్ఛందో దేవతను, ఏతి. అష్టమే అహన్, ప్రవృఞ్జతే యత్, తేన, అయమ్, బృహస్పతిః భూత్వా = బృహస్పతి అయి, గాయత్రీమ్ = గాయత్రీ చ్ఛందో దేవతను, ఏతి. నవమే అహన్, ప్రవృఞ్జతే యత్, తేన, అయమ్, మిత్రః భూత్వా = మిత్ర (సూర్య) దేవుఁడై, త్రివృతః = త్రివృత్త్రోమములను, ఇమాన్ లోకాన్ = ఈ భూరాది లోకములను, ఏతి. దశమే అహన్, ప్రవృఞ్జతే యత్, తేన, అయమ్, వరుణః భూత్వా = వరుణ దేవుఁడై, విరాజమ్ = విరాట్ఛందో దేవతను, ఏతి. ఏకాదశే అహన్, ప్రవృఞ్జతే యత్, తేన, అయమ్, ఇన్ద్రః భూత్వా = ఇంద్రుఁడై, త్రిష్టుభమ్ = త్రిష్టుప్ఛందో దేవతను, ఏతి. ద్వాదశే అహన్, ప్రవృఞ్జతే యత్, తేన, అయమ్, సోమః భూత్వా = సోముఁడై, సుత్యామ్ = సోమపానమును, ఏతి = పొందుచున్నాఁడు.

తాత్పర్యము: ద్వాదశ దినములందు ప్రవర్గ్య కర్మము ననుష్ఠించవలెనని పూర్వము చెప్పఁబడినది. ఆ ద్వాదశ దినములందు ప్రవర్గ్యము ననుష్ఠించుటచేత యజమానుఁడు ఆ యా దిన విశేషమునందలి అనుష్ఠానము వలన, ఆ యా ఫల విశేషమును పొందుచున్నాఁడని తాత్పర్యార్థము. ఇచట దినవిశేషములందు ఫల విశేష కథనముచేత ప్రవర్గ్యము ప్రశంసించఁబడినది.

బ్రాహ్మణము. యత్పురస్తా దుపసదాం ప్రవృఞ్జతే। తస్మాదితః పరాఞ్చ మూం ల్లోకాగ్ం స్తపన్నేతి। యదుపరిష్టా దుపసదాం ప్రవృఞ్జతే। తస్మా దముతోర్వాఞ్చిమాం ల్లోకాగ్ం స్తపన్నేతి, ఇతి ॥ (ప్ర.౫, అ.౦౨, వి.౨)

అర్థము: ఉపసదామ్ = ఉపసత్తులకు, పురస్తాత్ = ముందుగా, ప్రవృఞ్జతే యత్ = ప్రవర్గ్యము అనుష్ఠించఁబడుచున్నచో, తస్మాత్ = ఆ పూర్వానుష్ఠానమువలన, ఆదిత్యః = ఆదిత్యుఁడు, పరాఞ్చ్ = ఊర్ధ్వాభిముఖుఁడై, ఇతః అమూన్ లోకాన్ = ఈ భూలోకముకంటె ఉపరితనములైన స్వర్గాది లోకములను, తపన్ = ప్రకాశింపఁజేయుచు, ఏతి = సంచరించుచున్నాఁడు. ఉపసదామ్ = ఉపసత్తులకు, ఉపరిష్టాత్ = అనంతరము, ప్రవృఞ్జతే

యత్ = ప్రవర్గ్యము అనుష్ఠించఁబడుచున్నచో, తస్మాత్ = ఆ అనంతరానుష్ఠానము వలన, అసౌ = ఈ ఆదిత్యుఁడు, అర్వాఙ్ = అధోముఖుఁడై, ఇమాన్ లోకాన్ = ఈ భూరాది లోకములను, తపన్ = ప్రకాశింపఁ జేయుచు, ఏతి = సంచరించుచున్నాఁడు.

తాత్పర్యము: ప్రవర్గ్యము ఆదిత్య స్వరూపము. ఉపసత్తులు లోక స్వరూపములు. ప్రతిదినము ప్రవర్గ్యానుష్ఠానానంతరము ఉపసత్తుల ననుష్ఠించుట వలన ఆదిత్యుఁడు అధోభాగ వర్తియై ఊర్ధ్వాభిముఖుఁడగుచు ఈ భూరాది లోకముల కంటె ఉపరితనములైన స్వర్గాది లోకములను ప్రకాశింపఁ జేయుచు సంచరించుచున్నాఁడు. ఆ విధముగ పూర్వ దినములందలి ఉపసత్తుల కంటె ఉత్తరోత్తర దినములందలి ప్రవర్గ్యము ఉపరిభాగమున ఉంటున్నది. అందువలన ఈ ఆదిత్యుఁడు ఊర్ధ్వ లోకవర్తియగుచు స్వర్గలోకము కంటె అధోముఖుఁడై ఈ భూరాది లోకములను ప్రకాశింపఁ జేయుచు సంచరించుచున్నాఁడు. పూర్వము ద్వాదశ దినానుష్ఠానమును ప్రశంసించి శ్రుతి యిచట ఉపసత్తులకు ప్రాచీన ప్రతీచీన కాలానుష్ఠానములను ప్రశంసించుచున్నది.

బ్రాహ్మణము. య ఏవం వేద । ఏవ తపతి, ఇతి ॥ (ప్ర.౫, అను.౧౨, వి.3)

అర్థము: యః = ఏ పురుషుఁడు, ఏవమ్ = ఈ పూర్వోక్త ప్రకారముగ, వేద = తెలిసికొనుచున్నాఁడో, (సః = అతఁడు, సర్వతః = అంతటను, ప్రకాశితః) ఏవ = ప్రకాశితుఁడే, భవతి = అగుచున్నాఁడు.

తాత్పర్యము: ఏ పురుషుఁడు పూర్వోక్త విధముగ అనఁగా అధోభాగమున, ఉపరిభాగమునను ప్రవర్గ్యము యొక్క అవస్థానమును తెలిసికొనునో, అతఁడు అంతటను ప్రకాశితుఁడే యగును. ఈ విధముగ బ్రాహ్మణము నందలి యేకాదశ ద్వాదశానువాకములచేత, ద్విచత్వారింశానువాకోక్తమంత్రములచేతను అనుష్ఠేయమైన ప్రవర్గ్యము ప్రశస్తమైనది. ఇచట వేదనము ప్రశంసించఁబడినది.

చతుర్థ ప్రపాఠకమునందు ద్విచత్వారింశానువాకము సమాప్తము.

* * *

నమో యుఞ్జతే వృష్ణో అశ్వస్య బ్రహ్మన్ప్రవర్గ్యేణ బ్రహ్మన్ప్ర
చరిష్యామో దశ ప్రాచీరపశ్యం గోపాం దేవస్య సముద్రాయేషే పీపిహి
ఘర్మ యా తే మహీనాం చత్వార్యస్కాన్యా పురస్తాత్సప్త సప్త ప్రాణా
య త్రీణీ పూష్ణే చత్వార్యుదస్యైకాదశ యాస్తే సప్తాగ్నిర్ధ్రువః సీదై
కానవిగ్ంశతి ర్భూరూర్ధ్వ స్త్రిగ్ంశద్భూర్మయి షో దశ యాస్తే ఘో
రా నవ స్నిక్చాష్టౌ ధునిశ్చ ద్వే ఉగ్రశ్చ త్రీణ్యహోరాత్రే పఞ్చ ఖట్రీణి
విగాః సప్తదశాసృఙ్ముఖశ్చత్వారి యదేతద్వృకసః పఞ్చ యదీ
షిత శ్చత్వారి దీర్ఘముఖి త్రీణీత్థా చత్వారి యదేతద్భూతాని షట్ప్ర
సార్య త్రీణ్యత్రిణా దశాఽఽహరావద్య బ్రహ్మణా షట్షడుత్తుదాష్టౌ భూః
షట్పృథివ్యష్టషష్టిః శః నః సప్తపఞ్చాశ ద్ద్విచత్వారిగ్ంశత్ ।
నమే యుఞ్జతే బ్రహ్మన్ప్రవర్గ్యేణ మయి రుగన్తరిక్షేణ ఘర్మ
యా తే ప్రాణాయ స్నిక్చేత్థా దక్షం మే పఞ్చాశీతిః ॥ ౮౫ ॥

నమో వాచే యా చోదితా యా చానుదితా తస్యై వాచే
నమో నమో వాచే నమో వాచస్పతయే నమ ఋషిభ్యో మన్త్రకృద్భ్యో
మన్త్రపతిభ్యో మా మా మృషయో మన్త్రకృతో మన్త్రపతయః పరాదు
ర్మాఽహ మృషీన్మన్త్రకృతో మన్త్రపతీ న్పరాదాం వైశ్వదేవీం వాచ ముద్యా
సగ్ం శివామదస్తాం జుష్టాం దేవేభ్యః శర్మ మే ద్యౌః శర్మ పృథివీ శర్మ
శ్వమిదం జగత్ । శర్మ చన్ద్రశ్చ సూర్యశ్చ శర్మ బ్రహ్మప్రజాపతీ ।

భూతం వదిష్యే భువనం వదిష్యే తేజో వదిష్యే యశో వదిష్యే
తపో వదిష్యే బ్రహ్మ వదిష్యే సత్యం వదిష్యే తన్మా ఽవతామిద
ముపస్తరణ ముపస్తృణ ఉపస్తరణం మే ప్రజాయై పశూనాం భూయా
దుపస్తరణ మహం ప్రజాయై పశూనాం భూయాసం ప్రాణాపానౌ మృత్యో
ర్మా పాతం ప్రాణాపానౌ మా మా హాసిష్టం మధు మనిష్యే మధు జనిష్యే
మధు వక్ష్యామి మధు వదిష్యామి మధుమతీం దేవేభ్యో వాచ ముద్యా
సగ్ం శుశ్రూషేణ్యాం మనుష్యేభ్యస్తం మా దేవా అవన్తు శోభాయై
పితరోఽనుమదన్తు ।

ఓం శాన్తిః శాన్తిః శాన్తిః ।

హరిః ఓమ్ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే చతుర్థః ప్రపాఠకః సమాప్తః.

చతుర్థ ప్రపాఠకేన సహ పఞ్చమ ప్రపాఠకోఽపి సమాప్తః ।

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే పఞ్చమ ప్రపాఠకే ప్రథమోఽనువాకః ।

* శం నః తన్నో మా హాసీత్ । ఓం శాన్తిః శాన్తిః శాన్తిః ।

ఓం దేవా వై సత్ర మాసత । ఋద్ధిపరిమితం యశస్కామాః ।
తేఽబ్రువన్ । యన్నః ప్రథమం యశ ఋచ్ఛాత్ । సర్వేషాం నస్త
త్సహాసదితి । తేషాం కురుక్షేత్రం వేదీ రాసీత్ । తస్యై ఖాణ్డవో దక్షిణార్ధ
ఆసీత్ । తూర్ష్ణ ముత్తరార్ధః । పరీణ ఋఘునార్ధః । మరవ ఉత్కరః (౧) ।
తేషాం ముఖం వైష్ణవం యశ అర్ఛత్ । (౧./౧)
తస్యకామయత । తేనాపాక్రామత్ । తం దేవా అన్వాయన్ ।
యశోక వరురుత్సమానాః । తస్యాన్వాగతస్య । సవ్యార్ధను రజాయత
దక్షిణా దిషవః । తస్మా దిషుధన్వం పుణ్యజన్మ । యజ్ఞజన్మా హి (౨) ।
తమేకగ్ం సన్తమ్ । బహవో నాభ్యధృష్ణువన్ । తస్మా దేక మిషు
ధన్వినమ్ । బహవోఽనిషుధన్వా నాభిధృష్ణువన్తి । (౧./౨)
సోఽ స్మయత । ఏకం మా సన్తం బహవో నాభ్యధర్షిషురితి ।
తస్య సిమ్మియాణస్య తేజోఽపాక్రామత్ । తద్దేవా ఓషధీషు న్యమృజుః ।
తే శ్యామాకా అభవన్ । స్మయాకా వై నామైతే (౩) । తత్స్మయా

* గమనిక: చతుర్థ ప్రపాఠకము యొక్క అంతిమానువాకము ఈ పంచమ ప్రపాఠకమునకు శాంతి పాఠము. ఆ శాంతి పాఠము అచట సంపూర్ణముగ చెప్పఁబడుట వలన ఇచట ఆద్యంతములు మాత్రము లిఖితము లైనవి. పంచమ ప్రపాఠకము చతుర్థ ప్రపాఠకముతో కూడ వ్యాఖ్యానించఁబడుట వలన ఇచట మూలము మాత్రమే స్వర సహితముగ ముద్రింపఁబడినది.

కానాగ్ం స్మయాకత్వమ్ । తస్మాద్దీక్షితేనాపిగృహ్య స్మేతవ్యమ్ । తేజ
సో ధృత్యై । (వి./౩)

స ధనుః ప్రతిష్క్రమ్యాతిష్ఠత్ । తా ఉపదీకా అబ్రువ న్వరం
వృణామహై । అథ వ ఇమగ్ం రన్ధయామ । యత్ర క్వ చ ఖనామ ।
తదపోఽభితృణదామేతి । తస్మా దుపదీకా యత్ర క్వ చ ఖనన్తి ।
తదపోఽ భితృన్దన్తి (౪) । వారే వృతగ్ం హ్యాసామ్ । తస్య జ్యామ
ప్యాదన్ । తస్య ధను ర్విప్రవమాణగ్ం శిర ఉదవర్తయత్ । తద్వ్యావా
పృథివీ అనుప్రావర్తత । యత్ప్రావర్తత । తత్ప్రవర్గ్యస్య ప్రవర్గ్యత్వమ్
యద్ఘ్రాగ్ం౩ ఇత్యపతత్ । తద్ఘర్మస్య ఘర్మత్వమ్ । మహతో వీర్య
మపప్తదితి తన్మహావీరస్య మహావీరత్వమ్ (౫) । యదస్యాః సమ
భరన్ । తత్సమ్రాజ్ఞః సమ్రాట్త్వమ్ । (వి./౪)

తగ్ం స్తృతం దేవతా స్త్రేధా వ్యగృహ్ణత । అగ్నిః ప్రాతః సవ
నమ్ । ఇన్ద్రో మాధ్యందినగ్ం సవనమ్ । విశ్వే దేవా స్తృతీయగ్ం సవ
నమ్ । తేనాపశీర్ణా యజ్ఞేన యజమానాః । నాఽఽశిషోఽవారున్ధత ।
న సువర్గం లోక మభ్యజయన్ । (వి./౫)

తే దేవా అశ్వినా వబ్రువన్ (౬) । భిషజౌ వై స్థః । ఇదం
యజ్ఞస్య శిరః ప్రతిధత్తమితి । తావబ్రూతాం వరం వృణావహై ।

గ్రహ ఏవ నావత్రాపి గృహ్యతామితి । తాభ్యా మేత మాశ్వివ మగృహ్ణన్ ।
తావేతద్యజ్ఞస్య శిరః ప్రత్యధత్తామ్ । యత్ప్రవర్గ్యః । తేన సశీర్ణా
యజ్ఞేన యజమానాః । అవాఽఽశిషోఽరున్ధత । అభి సువర్గం లోక
మజయన్ । (వి./౬)

యత్ప్రవర్గ్యం ప్రవృణక్తి । యజ్ఞస్యైవ తచ్ఛిరః ప్రతిదధాతి ।
తేన సశీర్ణా యజ్ఞేన యజమానః । అవాఽఽశిషో రున్ధే । అభి
సువర్గం లోకం జయతి । తస్మాదేష ఆశ్వినప్రవయా ఇవ ।
యత్ప్రవర్గ్యః (౭) । (వి./౭)

ఉత్కరో హ్యేతే తృన్దన్తి మహావీరత్వ మబ్రువ న్నజయ న్నృప్త చ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే పఞ్చమ ప్రపాఠకే ప్రథమోఽనువాకః ॥ ౧ ॥

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే పంచమ ప్రపాఠకే ద్వితీయోఽనువాకః ।

సావిత్రం జుహోతి ప్రసూత్యై । (వి./౧)

చతుర్గృహీతేన జుహోతి । చతుష్పాదః పశవః । పశూనేవా

వరున్ధే । చతస్రో దిశః । దిక్ష్వేవ ప్రతితిష్ఠతి । (వి./౨)

చన్దాగ్ంసి దేవేభ్యోఽపాక్రామన్ । న వో భాగాని హవ్యం వక్ష్యామ ఇతి ।

తేభ్య ఏతచ్చతుర్గృహీత మధారయన్ । పురోనువాక్యాయై యాజ్యాయై (౧) ।

దేవతాయై వషట్కారాయ । యచ్చతుర్గృహీతం జుహోతి । ఛన్దాగ్ంస్యే వ

తత్ప్రీణాతి । తాన్యస్య ప్రీతాని దేవేభ్యో హవ్యం వహన్తి । (వి./౩)

బ్రహ్మవాదినో వదన్తి । హోతవ్యం దీక్షితస్య గృహాఽ ఇ న

హోతవ్యాఽ మితి । హవిర్వై దీక్షితః । యజ్జుహుయాత్ । హవిష్కృ

తం యజమాన మగ్నౌ ప్రదధ్యాత్ । యన్న జుహుయాత్ (౨) । (వి./౪)

యజ్ఞపరు రన్తరీయాత్ । యజురేవ వదేత్ । న హవిష్కృతం

యజమాన మగ్నౌ ప్రదధాతి । న యజ్ఞపరు రన్తరేతి । (వి./౫)

గాయత్రీ ఛన్దాగ్ంస్యత్యమన్యత । తస్యై వషట్కారోఽభ్య

య్యశిరోఽచ్ఛినత్ । తస్యై ద్వేధా రసః వరాపతత్ । పృథివీమర్ధః

ప్రావిశత్ । పశూనర్ధః యః పృథివీం ప్రావిశత్ (౩) । స ఖాదిరోఽభవత్ ।

యః పశూన్ । సోఽజామ్ । యత్ఖాదిర్యభ్రి ర్భవతి ।

ఛన్దసామేవ రసేన యజ్ఞస్య శిరః సంభరతి । (వి./౬)

యదౌదుమ్బరీ । ఊర్గ్వా ఉదుమ్బరః । ఊర్జైవ యజ్ఞస్య

శిరః సంభరతి । యద్వైణవీ । తేజో వై వేణుః (౪) । తేజసైవ

యజ్ఞస్య శిరః సంభరతి । యద్వైకఙ్కతీ । భా ఏవావరున్ధే । (వి./౭)

దేవస్య త్వా సవితుః ప్రసవ ఇత్యభ్రి మాదత్తే ప్రసూత్యై ।

అశ్వినో ర్బాహుభ్యా మిత్యాహ । అశ్వినౌ హి దేవానా మధ్వర్యూ ఆస్తామ్ ।

పూష్ణో హస్తాభ్యా మిత్యాహ యత్త్యై । (వి./౮)

వజ్ర ఇవ వా ఏషా । యదభ్రిః । అభ్రిరసి నారిరసీత్యాహ శాన్త్యై (౫) । (వి./౯)

అధ్వరకృద్దేవేభ్య ఇత్యాహ । యజ్రో వా అధ్వరః । యజ్ఞకృ

ద్దేవేభ్య ఇతి వావైతదాహ । (వి./౧౦)

ఉత్తిష్ఠ బ్రహ్మణస్పత ఇత్యాహ । బ్రహ్మణైవ యజ్ఞస్య శిరోఽచ్ఛైతి । (వి./౧౧)

ప్రైతు బ్రహ్మణస్పతి రిత్యాహ । ప్రేత్యైవ యజ్ఞస్య శిరోఽ చ్ఛైతి । (వి./౧౨)

ప్రదేవ్యేతు సూనృతేత్యాహ । యజ్ఞో వై సూనృతా । (వి./౧౩)

అచ్ఛా వీరం నర్యం పఙ్క్తిరాధస మిత్యాహ (౩) । పాఙ్క్తో హి యజ్ఞః । (వి./౧౪)

దేవా యజ్ఞం నయన్తు న ఇత్యాహ । దేవానేవ యజ్ఞనియః కురుతే । (వి./౧౫)

దేవీ ద్యావాపృథివీ అను మేఽమగ్ంసాయా మిత్యాహ ।

ఆభ్యా మేవానుమతో యజ్ఞస్య శిరః సంభరతి । (వి./౧౬)

ఋధ్యాసమద్య మఖస్య శిర ఇత్యాహ । యజ్ఞో వై మఖః । ఋధ్యాసమద్య యజ్ఞస్య శిర ఇతి వావైతదాహ । (వి./౧౭)

మఖాయ త్వా మఖస్య త్వా శీర్ష్ణ ఇత్యాహ । నిర్దిశ్యైవైన ద్ధరతి । (వి./౧౮)

త్రిర్హరతి । త్రయ ఇమే లోకాః । ఏభ్య ఏవ లోకేభ్యో యజ్ఞస్య శిరః సంభరతి । తూష్ణీం చతుర్థగ్ం హరతి । అపరిమితాదేవ యజ్ఞస్య శిరః సంభరతి । (వి./౧౯)

మృత్ఖనాదగ్రే హరతి । తస్మాన్మృత్ఖనః కరుణ్యతమః । (వి./౨౦)

ఇయత్యగ్ర ఆసీరిత్యాహ । అస్యామేవాచ్ఛమ్బట్కారం యజ్ఞస్య శిరః సంభరతి । (వి./౨౧)

ఊర్జం వా ఏతగ్ం రసం పృథివ్యా ఉపదీకా ఉద్దీహన్తి (౮) । యద్వల్మీకమ్ । యద్వల్మీక వపా సంభారో భవతి । ఊర్జమేవ రసం పృథివ్యా అవరున్ధే । అథో శ్రోత్రమేవ । శ్రోత్రగ్ం హ్యేతత్పృథివ్యాః । యద్వల్మీకః । (వి./౨౨)

అబధిరో భవతి । య ఏవం వేద । (వి./౨౩)

ఇన్ద్రో వృత్రాయ వజ్ర ముదయచ్ఛత్ । స యత్ర యత్ర పరాక్ర మత (౯) । తన్నాధ్రియత । స పూతీకస్తమ్బే పరాక్రమత । సోఽధ్రియత ।

సోఽబ్రవీత్ । ఊతిం వై మే ధా ఇతి । తదూతీకానా మూతీకత్వమ్ । యదూతీకా భవన్తి । యజ్ఞాయైవోతిం దధతి । (వి./౨౪)

అగ్నిజా అసి ప్రజాపతే రేత ఇత్యాహ । య ఏవ రసః పశూన్ప్రా వీశత్ (౧౦) । తమేవావరున్ధే । (వి./౨౫)

పఞ్చైతే సంభారా భవన్తి । పాఙ్క్తో యజ్ఞః । యావానేవ యజ్ఞః । తస్య శిరః సంభరతి । (వి./౨౬)

యద్గ్రామ్యాణాం పశూనాం చర్మణా సంభరేత్ । గ్రామ్యాన్పశూ ఞ్ఛచాఽర్పయేత్ । కృష్ణాజినేన సంభరతి । ఆరణ్యానేవ పశూ ఞ్ఛచాఽ ర్పయతి । తస్మాత్సమావత్పశూనాం ప్రజాయమానానామ్ (౧౧) । ఆరణ్యాః పశవః కనీయాగ్ంసః । శుచా హ్యృతాః । (వి./౨౭)

లోమతః సంభరతి । అతో హ్యస్య మేధ్యమ్ । (వి./౨౮)

పరిగృహ్యాఽఽయన్తి । రక్షసా మపహత్యై । బహవో హరన్తి । అపచిత మేవాస్మిన్దధతి । ఉద్ధతే సికతోపోప్తే పరిశ్రితే నిదధతి శాన్త్యై । (వి./౨౯)

మదన్తీభి రుపసృజతి (౧౨) । తేజ ఏవాస్మి న్దధాతి । (వి./౩౦)

మధు త్వా మధులా కరోత్విత్యాహ । బ్రహ్మణైవాస్మి న్తేజో దధాతి । (వి./౩౧)

యద్గ్రామ్యాణాం పాత్రాణాం కపాలైః సగ్ంసృజేత్ । గ్రామ్యాణి పాత్రాణి శుచాకర్పయేత్ । అర్మకపాలైః సగ్ంసృజతి । ఏతాని వా అమవ జీవనీయాని । తాన్యేవ శుచాకర్పయతి । (వి./౩౨)

శర్కరాభిః సగ్ంసృజతి ధృత్యై । అథో శంత్వాయ । (వి./౩౩)

అజలోమైః సగ్ంసృజతి । ఏషా వా అగ్నేః ప్రియా తనూః । యదజా । ప్రియయైవైనం తనువా సగ్ంసృజతి । అథో తేజసా । (వి./౩౪)

కృష్ణాజినస్య లోమభిః సగ్ంసృజతి । యజ్ఞో వై కృష్ణాజినమ్ యజ్ఞేనైవ యజ్ఞగ్ం సగ్ంసృజతి (౧౩) । (వి./౩౫)

యాజ్యాయై న జుహోయా దవిశద్వేణుః । శాన్త్యై పత్న్యైరాధస మిత్యాహ హరతి దిహన్తి పరాక్రమతాకవిశత్పణాయమానానాగ్ం సృజతి శంత్వాయాష్టా చ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే పఞ్చమ ప్రపాఠకే ద్వితీయోఽనువాకః ॥ ౨ ॥

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే పఞ్చమ ప్రపాఠకే తృతీయోఽనువాకః ।

పరిశ్రితే కరోతి । బ్రహ్మవర్చసస్య పరిగృహీత్యై । (వి./౧)

న కుర్వ న్నభిప్రాణ్యాత్ । యత్కుర్వ న్నభిప్రాణ్యాత్ । ప్రాణాఞ్ఛు చాకర్పయేత్ । అపహాయ ప్రాణితి । ప్రాణానాం గోపీథాయ । (వి./౨)

న ప్రపర్వ్యం చాకదిత్యం చాన్తరేయాత్ । యదన్తరేయాత్ । దుశ్చర్మా స్యాత్ (౧) । తస్మాన్నాన్తరాయ్యమ్ । ఆత్మనో గోపీథాయ । (వి./౩)

వేణునా కరోతి । తేజో వై వేణుః । తేజః ప్రపర్వ్యః । తేజసైవ తేజః సమర్ధయతి । (వి./౪)

ముఖస్య శిరోకసీత్యాహ । యజ్ఞో వై ముఖః । తస్యైతచ్ఛిరః । యత్ప్రపర్వ్యః (౨) । తస్మాదేవ మాహ । (వి./౫)

యజ్ఞస్య పదే స్థ ఇత్యాహ । యజ్ఞస్య హ్యేతే పదే । అథో ప్రతిష్ఠిత్యై । (వి./౬)

గాయత్రేణ త్వా ఛన్దసా కరోమీత్యాహ । ఛన్దోభి రేవైనం కరోతి । (వి./౭)

తృ్యద్ధిం కరోతి । త్రయ ఇమే లోకాః । ఏషాం లోకానా మాప్త్యై । (వి./౮)

ఛన్దోభిః కరోతి (౩) । వీర్యం వై ఛన్దాగ్ంసి । వీర్యేణైవైనం కరోతి । (వి./౯)

యజుషా బిలం కరోతి వ్యావృత్త్యై । (వి./౧౦)

ఇయన్తం కరోతి । ప్రజాపతినా యజ్ఞముఖేన సంమితమ్ । (వి./౧౧)

ఇయ॑న్తం కరోతి । య॒జ్ఞప॒రుషా॒ సంమి॑తమ్ । (వి./౧౨)

ఇయ॑న్తం కరోతి । ఏ॒తావ॒ద్వై పురు॑షే వీ॒ర్యమ్ । వీ॒ర్యసంమితమ్ । (వి./౧౩)

అప॑రిమితం కరోతి । అప॑రిమిత॒స్యావ॑రుద్ధ్యై । (వి./౧౪)

ప॒రి॒గ్రీ॒వం క॑రోతి॒ ధృత్యై॑ । (వి./౧౫)

సూర్య॑స్య హర॑సా శ్రా॒యేత్యా॑హ । య॒థా॒య॒జు రే॒వైతత్ । (వి./౧౬)

అ॒శ్వ॒శ॒కేన॑ ధూపయతి । ప్రా॒జా॒ప॒త్యో వా అశ్వః॑ సయోని॒త్వాయ॑ । (వి./౧౭)

వృష్ణో॑ అశ్వ॑స్య నిష్పదసీ॒త్యా॑హ । అ॒సౌ వా ఆ॑దిత్యో వృషాశ్వః॑ ।

తస్య ఛన్దాగ్ంసి నిష్పత్ (౫) । ఛన్దో॑భిరే॒వైన॑ం ధూపయతి । (వి./౧౮)

అ॒ర్చిషే॑ త్వా శో॒చిషే॒ త్వేత్యా॑హ । తేజ॑ ఏ॒వాస్మి॑ న్దధాతి । (వి./౧౯)

వా॒రు॒ణోఽభీద్ధః । మై॒త్రియోపై॑తి॒ శాన్త్యై॑ । (వి./౨౦)

సిద్ధ్యై॒ త్వేత్యా॑హ । య॒థా॒య॒జు రే॒వైతత్ । (వి./౨౧)

దే॒వస్త్వా॒ సవి॒తోద్వ॑ప॒త్విత్యా॑హ । స॒వి॒తృప్ర॑సూత ఏ॒వైన॑ం

బ్రహ్మ॑ణా దే॒వతా॑భి॒ రుద్వ॑పతి । (వి./౨౨)

అప॑ద్యమానః పృథి॒వ్యా మాశా॒ దిశ॒ ఆపృ॑ణేత్యా॑హ (౬) ।

తస్మా॑ద॒గ్నిః సర్వా॒ దిశోఽను॒విభా॑తి । (వి./౨౩)

ఉత్తి॑ష్ఠ బృ॒హన్భ॑వో॒ర్ధ్వస్తి॑ష్ఠ ధ్రు॒వస్త్వ మిత్యా॑హ॒ ప్రతి॑ష్ఠిత్యై॒ । (వి./౨౪)

ఈశ్వ॒రో వా ఏ॒షోఽన్ధో భవి॑తోః । యః ప్ర॒వర్గ్య॑ మ॒న్వీక్ష॑తే ।

సూర్య॑స్య త్వా॒ చక్షు॒షాఽన్వీ॑క్ష॒ ఇత్యా॑హ । చక్షు॑షో గోపీ॒థాయ॑ । (వి./౨౫)

ఋ॒జవే॑ త్వా సా॒ధవే॑ త్వా సుక్షి॒త్యై త్వా॒ భూత్యై॒ త్వేత్యా॑హ ।

ఇ॒యం । వా ఋ॒జుః । అ॒న్తరి॑క్షగ్ం సా॒ధు । అ॒సౌ సు॑క్షి॒తిః (౭) । దిశో॒ భూతిః॑ ।

ఇ॒మానే॒వాస్మై॒ లో॒కా న్క॑ల్పయతి । అథో॒ ప్రతి॑ష్ఠిత్యై॑ । (వి./౨౬)

ఇ॒ద మ॒హ మ॒ము మా॑ముష్యాయ॒ణం వి॒శా ప॒శుభి॑ ర్బ్రహ్మవర్చ॒సేన॒

పర్యూ॑ హా॒మీత్యా॑హ । వి॒శై॒వైన॑ం ప॒శుభి॑ ర్బ్రహ్మవర్చ॒సేన॒ పర్యూ॑హతి । (వి./౨౭)

వి॒శేతి॑ రాజ॒న్యస్య బ్రూ॒యాత్ । వి॒శై॒వైన॒ం పర్యూ॑హతి । ప॒శుభి॒రితి॒

వైశ్య॑స్య । ప॒శుభి॑రే॒వైన॒ం పర్యూ॑హతి । (వి./౨౮)

అ॒సూ॒ర్యం॑ పాత్ర॒మనా॑చ్ఛృణ్ణమ్ (౮) । ఆచ్ఛృ॑ణత్తి । దే॒వ॒త్రాఽకః॑ । (వి./౨౯)

అ॒జ॒క్షీ॒రేణాఽఽచ్ఛృ॑ణత్తి । ప॒ర॒మం వా ఏ॒తత్పయః॑ । యద॑జక్షీ॒రమ్ ।

ప॒ర॒మేణై॒వైన॒ం పయ॒సాఽఽచ్ఛృ॑ణత్తి । (వి./౩౦)

యజు॑షా॒ వ్యావృ॑త్త్యై । (వి./౩౧)

ఛన్దో॑భి॒ రాచ్ఛృ॑ణత్తి । ఛన్దో॑భి॒ర్వా ఏ॒ష క్రి॑యతే । ఛన్దో॑భిరే॒వ

ఛన్దాగ్ంస్యాచ్ఛృ॑ణత్తి । (వి./౩౨)

ఛృ॒న్ధి వాచ॒మిత్యా॑హ । వాచ॑ మే॒వావ॑రున్ధే । ఛృ॒న్ధ్యూర్జ॒ మిత్యా॑హ

ఊర్జ॑మే॒వావ॑రున్ధే । ఛృ॒న్ధి హ॒వి రిత్యా॑హ । హ॒విరే॒వాకః॑ । (వి./౩౩)

దేవ పురశ్చర స్పధ్యాసం త్వేత్యాహ । యథాయజురేవైతత్ (౯) । (వి./౩౪)

స్యాద్యత్ప్రవర్త్య ఛన్దోభిః కరోతి వీర్యసంమితం ఛన్దాగంసి నిష్పత్ప్ర

ణేత్యాహ సుక్షితి రనాచ్ఛున్ధం ఛన్దాగ్ంస్యాచ్ఛున్ధత్యశ్వౌ చ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే పఞ్చమ ప్రపాఠకే తృతీయోఽనువాకః ॥ ౩ ॥

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే పఞ్చమ ప్రపాఠకే చతుర్థోఽనువాకః ।

బ్రహ్మప్రచరిష్యామో హోతర్బర్హ మభిష్టుహీత్యాహ । ఏష వా

ఏతర్హి బృహస్పతిః । యద్బ్రహ్మా । తస్మా ఏవ ప్రతిప్రోచ్య ప్రచరతి । ఆత్మ

నోకనార్త్యై । (వి./౦)

యమాయ త్వా మఖాయ త్వేత్యాహ । ఏతా వా ఏతస్య దేవతాః ।

తాభిరేవైనగ్ం సమర్ధయతి । (వి./౨)

మదన్తీభిః ప్రోక్షతి । తేజ ఏవాస్మి న్ధధాతి । (వి./౩)

అభిపూర్వం ప్రోక్షతి । అభిపూర్వ మేవాస్మి న్తేజో దధాతి । (వి./౪)

త్రిః ప్రోక్షతి । త్ర్యావృద్ధి యజ్ఞః । అథో మేధ్యత్వాయ । (వి./౫)

హోతారన్వాహ । రక్షస్తా మవహత్యై । (వి./౬)

అనవానమే । ప్రాణానాగ్ం సంతత్యై । (వి./౭)

త్రిష్టుభః సతీ ర్గాయత్రీ రివాన్వాహ (౮) । గాయత్రో హి ప్రాణః ।

ప్రాణమేవ యజమానే దధాతి । (వి./౮)

సంతత మన్వాహ । ప్రాణాన్ మున్నాద్యస్య సంతత్యై । అథో

రక్షస్తా మవహత్యై । (వి./౯)

యత్పరిమితా అనుబ్రూయాత్ । పరిమిత మవరున్ధీత । అపరిమి

తా అన్వాహ । అపరిమితస్యావరుద్ధ్యై । (వి./౧౦)

నా55శాస్త ఇతి । పురస్తాదాశీ: ఖలు వా అన్యో యజ్ఞ: । ఉపరిష్టా
దాశీరన్యః (౬) । (వి./౨౦)

అనాధృష్యా పురస్తాదితి యదేతాని యజూగ్ంష్యాహ । శీర్ష
త ఏవ యజ్ఞస్య యజమాన ఆశిషోఽవరుద్ధే । (వి./౨౧)

అయుః పురస్తాదాహ । ప్రజాం దక్షిణతః । ప్రాణం పశ్చాత్ ।
శ్రోత్ర ముత్తరతః । విధృతి ముపరిష్టాత్ । ప్రాణానేవాస్మై సమీచో
దధాతి । (వి./౨౨)

ఈశ్వరో వా ఏష దిశోఽనూన్మదితోః । యం దిశోఽనువ్యా
స్థాపయన్తి (౭) । మనోరశ్వాకసి భూరిపుత్రేతీమా మభిమృశతి ।
ఇయం వై మనోరశ్వా భూరిపుత్రా । అస్యామేవ ప్రతితిష్ఠత్యనున్మా
దాయ । (వి./౨౩)

స్రూపసదా మే భూయా మా మా హిగ్ంసీ రిత్యాహాహిగ్ంసాయై । (వి./౨౪)

చితః స్థ పరిచిత ఇత్యాహ । అపచితి మేవాస్మి న్దధాతి । (వి./౨౫)

శిరో వా ఏతద్యజ్ఞస్య । యత్ప్రవర్గ్యః । అసౌ ఖలు వా ఆదిత్యః
ప్రవర్గ్యః । తస్య మరుతో రశ్మయః (౮) । స్వాహా మరుద్భ్యో పరిశ్రయస్వే
త్యాహ । అము మేవాఽఽదిత్యగ్ం రశ్మిభిః పర్యూహతి । తస్మా దసా వాది
త్యోఽముష్మింల్లోకే । రశ్మిభిః పర్యూఢః । తస్మాద్రాజా విశా పర్యూఢః ।

శిరో వా ఏతద్యజ్ఞస్య (౩) । యత్ప్రవర్గ్యః । ఊర్ముంజ్ఞాః
యన్మోఖ్జో వేదో భవతి । ఊర్జైవ యజ్ఞస్య శిరః సమర్ధయతి । (వి./౧౦)

ప్రాణాహుతీ ర్జుహోతి । ప్రాణానేవ యజమానే దధాతి । (వి./౧౨)

సప్త జుహోతి । సప్త వై శీర్షణ్యాః ప్రాణాః । ప్రాణానేవాస్మి
న్దధాతి । (వి./౧౩)

దేవస్త్వా సవితా మధ్వానక్త్వింత్యాహ (౪) । తేజసైవైన
మనక్తి । (వి./౧౪)

పృథివీ తపస ప్రాయస్వేతి హిరణ్య ముపాస్యతి । అస్యా
అనతిదాహాయ । (వి./౧౫)

శిరో వా ఏతద్యజ్ఞస్య । యత్ప్రవర్గ్యః । అగ్నిః సర్వా దేవ తాః ।
ప్రలవా న్వాదీప్యోపాస్యతి । దేవతాస్వేవ యజ్ఞస్య శిరః
ప్రతిదధాతి । (వి./౧౬)

అప్రతిశీర్షాగ్రం భవతి । ఏతద్ఋర్ధ్వ్యో వ్యేషః । (వి./౧౭)

అర్చిరసి శోచిరసీత్యాహ । తేజ ఏవాస్మి న్బ్రహ్మవర్చసం దధాతి । (వి./౧౮)

సగ్ంసీదస్వ మహాగ్ం అసీత్యాహ । మహాన్వ్యేషః । (వి./౧౯)

బ్రహ్మవాదినో వదన్తి । ఏతే వావ త ఋత్విజః । యే దర్శ
పూర్ణమాసయోః । అథ కథా హోతా యజమానాయాఽఽశిషో

తస్మాద్గ్రామణీః సజాతైః పర్యూఢః । (వి./౨౬)

అగ్నేః సృష్టస్య యతః । వికఙ్కతం భా ఆర్ఛత్ । యద్వైకఙ్కతాః పరిధయో భవన్తి । భా ఏవావరున్ధే । (వి./౨౭)

ద్వాదశ భవన్తి (౯) । ద్వాదశ మాసాః సంవత్సరః । సంవత్సర మేవావరున్ధే । (వి./౨౮)

అస్తీ త్రయోదశో మాస ఇత్యాహుః । యత్త్రయోదశః పరిధి ర్భవతి । తేనైవ త్రయోదశం మాస మవరున్ధే । (వి./౨౯)

అన్తరిక్షస్యాన్తర్ధిరసీత్యాహ వ్యావృత్త్యై । (వి./౩౦)

దివం తపస స్త్రాయస్వేత్యుపరిష్టా ద్ధిరణ్య మధి నిదధాతి । అముష్యా అనతిదాహాయ । అథో ఆభ్యామేవైన ముభయతః పరిగృహ్ణాతి । (వి./౩౧)

అర్హన్బిభర్షి సాయకాని ధన్వేత్యాహ (౧౦) । స్తౌత్యేవైన మేతత్ । (వి./౩౨)

గాయత్రమసి త్రైష్టుభమసి జాగతమసీతి । ధవిత్రాణ్యాదత్తే । ఛన్దోభి రేవైనాన్యాదత్తే । (వి./౩౩)

మధు మధ్వితి ధూనోతి । ప్రాణో వై మధు । ప్రాణమేవ యజమానే దధాతి । (వి./౩౪)

త్రిః పరియన్తి । త్రివృద్ధి ప్రాణః । (వి./౩౫)

త్రిః పరియన్తి । త్ర్యావృద్ధి యజ్ఞః (౧౧) । అథో రక్షసా మపహత్యై । (వి./౩౬)

త్రిః పునః పరియన్తి । షట్సంపద్యన్తే । షడ్వా ఋతవః । ఋతుష్వేవ

ప్రతితిష్ఠన్తి । (వి./౩౭)

యో వై ఘర్మస్య ప్రియాం తనువ మాక్రామతి । దుశ్చర్మా వై స భవతి । ఏష హ వా అస్య ప్రియాం తనువ మాక్రామతి । యస్త్రిః పరీత్య చతుర్థం పర్యేతి । ఏతాగ్ం హ వా అస్యోగ్రదేవో రాజని రాచక్రామ (౧౨) । తతో వై స దుశ్చర్మాఽభవత్ । తస్మాత్త్రిః పరీత్య న చతుర్థం పరీయాత్ । ఆత్మనో గోపీథాయ । (వి./౩౮)

ప్రాణా వై ధవిత్రాణి । (వి./౩౯)

అవ్యతిషఙ్గం ధూన్వన్తి । ప్రాణానా మవ్యతిషఙ్గాయ క్లృప్త్యై । (వి./౪౦)

వినిషద్య ధూన్వన్తి । దిక్ష్వేవ ప్రతితిష్ఠన్తి । (వి./౪౧)

ఊర్ధ్వం ధూన్వన్తి । సువర్గస్య లోకస్య సమష్ట్యై । (వి./౪౨)

సర్వతో ధూన్వన్తి । తస్మాదయగ్ం సర్వతః పవతే (౧౩) । (వి./౪౩)

దధాతీవాన్వాహ యజ్ఞస్యాఽఽహైష ఉపరిష్టా దాశీ రన్యో వ్యాస్థాపయన్తి రశ్మయో భవన్తి ధన్వేత్యాహ యజ్ఞశ్చక్రామ సమష్ట్యై ద్వే చ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే సఞ్చమ ప్రపాఠకే చతుర్థోఽనువాకః ॥ ౪ ॥

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే పఞ్చమ ప్రపాఠకే పఞ్చమోఽనువాకః ।

అగ్నిష్ట్వా వసుభిః పురస్తా ద్రోచయతు గాయత్రేణ ఛన్దసేత్యాహ ।
అగ్నిరేవైనం వసుభిః పురస్తా ద్రోచయతి గాయత్రేణ ఛన్దసా । (వి./౧)

స మా రుచితో రోచయేత్యాహ । ఆశిష మేవైతా మాశాస్తే । (వి./౨)

ఇన్ద్రస్త్వా రుద్రై ర్దక్షిణతో రోచయతు త్రైష్టుభేన ఛన్దసేత్యాహ ।
ఇన్ద్ర ఏవైనగ్ం రుద్రై ర్దక్షిణతో రోచయతి త్రైష్టుభేన ఛన్దసా । స మా
రుచితో రోచయేత్యాహ । ఆశిష మేవైతా మాశాస్తే । వరుణ స్త్వాదిత్యైః
పశ్చాద్రోచయతు జాగతేన ఛన్దసేత్యాహ । వరుణ ఏవైన మాదిత్యైః
పశ్చాద్రోచయతి జాగతేన ఛన్దసా (౧) । స మా రుచితో రోచయేత్యాహ ।
ఆశిష మేవైతా మాశాస్తే । ద్యుతానస్త్వా మారుతో మరుద్భి రుత్తరతో
రోచయత్వానుష్టుభేన ఛన్దసేత్యాహ ।
ద్యుతాన ఏవైనం మారుతో మరుద్భి రుత్తరతో రోచయ త్వానుష్టుభేన చన్దసా
స మా రుచితో రోచయేత్యాహ ।
ఆశిష మేవైతా మాశాస్తే । బృహస్పతిస్త్వా విశ్వైర్దేవై రుపరిష్టా ద్రోచయతు
పాఙ్క్తేన ఛన్దసేత్యాహ । బృహస్పతి రేవైనం విశ్వైర్దేవై రుపరిష్టా ద్రో
చయతి పాఙ్క్తేన ఛన్దసా । స మా రుచితో రోచయేత్యాహ । ఆశిష
మేవైతా మాశాస్తే । (వి./౩)

రోచితస్త్వం దేవ ఘర్మ దేవేష్వసీత్యాహ । రోచితో హ్యేష
దేవేషు । రోచిషీయాహం మనుష్యేష్విత్యాహ । రోచత ఏవైష మనుష్యేషు । (వి./౪)

సమ్రాడ్ ఘర్మ రుచితస్త్వం దేవేష్వాయుష్మాగ్ం స్తేజస్వీ బ్రహ్మ
వర్చస్యసీత్యాహ । రుచితో హ్యేష దేవేష్వాయుష్మాగ్ం స్తేజస్వీ బ్రహ్మ
వర్చసీ । రుచితోఽహం మనుష్యేష్వాయుష్మాగ్ం స్తేజస్వీ బ్రహ్మవర్చసీ
భూయాస మిత్యాహ । రుచిత ఏవైష మనుష్యేష్వాయుష్మాగ్ం స్తేజస్వీ బ్రహ్మవర్చసీ
భవతి । (వి./౫)

రుగసి రుచం మయి ధేహి మయి రుగిత్యాహ । ఆశిష మేవైతా
మాశాస్తే । (వి./౬)

తం యదేతై ర్యజుర్భి రరోచయిత్వా । రుచితో ఘర్మ ఇతి ప్రబ్రూ
యాత్ । అరోచుకోఽధ్వర్యుః స్యాత్ । అరోచుకో యజమానః । అథ
యదేన మేతై ర్యజుర్భీ రోచయిత్వా । రుచితో ఘర్మ ఇతి ప్రాహ ।
రోచుకోఽధ్వర్యు ర్భవతి । రోచుకో యజమానః (౩) । (వి./౭)
పశ్చాద్రోచయతి జాగతేన ఛన్దసా స మా రుచితో రోచయేత్యాహాఽఽ శిష
మేవైతా మాశాస్తే శాస్తేఽ ష్టౌ చ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే పఞ్చమ ప్రపాఠకే పఞ్చమోఽనువాకః ॥ ౫ ॥

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే పఞ్చమ ప్రపాఠకే షష్ఠోఽనువాకః ।

శిరో వా ఏతద్యజ్ఞస్య । యత్ప్రవర్గ్యః । గ్రీవా ఉపసదః । పురస్తా దుప

సదాం ప్రవర్గ్యం ప్రవృణక్తి । గ్రీవాస్వేవ యజ్ఞస్య శిరః ప్రతిదధాతి । (వి./౦)

త్రిః ప్రవృణక్తి । త్రయ ఇమే లోకాః । ఏభ్య ఏవ లోకేభ్యో యజ్ఞస్య

శిరోకవరున్ధే । (వి./౨)

షట్కృంపద్యన్తే । షడ్వా ఋతవః (౦) । ఋతుభ్య ఏవ యజ్ఞస్య

శిరోకవరున్ధే । (వి./౩)

ద్వాదశకృత్వః ప్రవృణక్తి । ద్వాదశ మాసాః సంవత్సరః । సంవత్సరాదేవ

యజ్ఞస్య శిరోకవరున్ధే । (వి./౪)

చతుర్విగ్ంశతిః సంపద్యన్తే । చతుర్విగ్ంశతి ర్ధమాసాః । అర్ధ

మాసేభ్య ఏవ యజ్ఞస్య శిరోకవరున్ధే । (వి./౫)

అథో ఖలు । సకృదేవ ప్రవృజ్యః । ఏకగ్ం హి శిరః (౨) । (వి./౬)

అగ్నిష్టోమే ప్రవృణక్తి । ఏతావాన్వై యజ్ఞః । యావానగ్నిష్టోమః

యావానేవ యజ్ఞః । తస్య శిరః ప్రతిదధాతి । (వి./౭)

నోక్థ్యే ప్రవృఞ్జ్యాత్ । ప్రజా వై పశవ ఉక్థ్యాని । యదుక్థ్యే

ప్రవృఞ్జ్యాత్ । ప్రజాం పశూనస్య నిర్దహేత్ । (వి./౮)

విశ్వజితి సర్వపృష్ఠే ప్రవృణక్తి (౩) । పృష్ఠాని వా అచ్యుతం చ్యావ

యన్తి । పృష్ఠైరేవాస్మా అచ్యుతం చ్యావయిత్వాఽవరున్ధే । (వి./౯)

అపశ్యం గోపా మిత్యాహ । ప్రాణో వై గోపాః । ప్రాణమేవ ప్రజాసు

వియాతయతి । (వి./౧౦)

అపశ్యం గోపామిత్యాహ । అసౌ వా ఆదిత్యో గోపాః । స హీమాః

ప్రజా గోపాయతి । తమేవ ప్రజానాం గోప్తారం కురుతే । (వి./౧౧)

అనిపద్యమాన మిత్యాహ (౪) । న హ్యేష నిపద్యతే । (వి./౧౨)

ఆ చ పరా చ పథిభి శ్చరన్త మిత్యాహ । ఆ చ హ్యేష పరా

చ పథిభి శ్చరతి । (వి./౧౩)

ప సప్తీభిః ప విషూచీ ర్వసాన ఇత్యాహ । సప్తీచీశ్చ హ్యేష విషూ

చీశ్చ వసానః ప్రజా అభివిపశ్యతి । (వి./౧౪)

ఉపరీవర్తి భువనేష్వన్త రిత్యాహ । ఉ హ్యేష వరీవర్తి భువనేష్వన్తః । (వి./౧౫)

అత్ర ప్రావీ ర్మధుమాద్భ్యాం మధుమాధూచీభ్యా మిత్యాహ ।

వానన్తికాదేవాస్మా ఋతూ కల్పయతి । (వి./౧౬)

సమగ్ని ర్గ్నినా గతేత్యాహ (౫) । గ్రైష్మాదేవాస్మా ఋతూ కల్పయతి । (వి./౧౭)

సమగ్ని ర్గ్నినా గతేత్యాహ । అగ్నిర్హ్యేవైషోకగ్నినా సంగచ్ఛతే । (వి./౧౮)

స్వాహా సమగ్ని స్తపసా గతేత్యాహ । పూర్వమేవోదితమ్ । ఉత్తరేణా

భిగృణాతి । (వి./౦౯)

ధర్తా దివో విభాసి రజసా పృథివ్యా ఇత్యాహ । వార్షికావేవాస్మా

ఋతూ కల్పయతి । (వి./౨౦)

హృదే త్వా మనసే త్వేత్యాహ । శారదా వేవాస్మా ఋతూ కల్పయతి (౬) । (వి./౨౧)

దివి దేవేషు హోత్రా గచ్ఛేత్యాహ । హోత్రాభి రేవేమాల్లోకాన్సం

దధాతి । (వి./౨౨)

విశ్వాసాం భువాం పత ఇత్యాహ । హైమన్తికా వేవాస్మా ఋతూ

కల్పయతి । (వి./౨౩)

దేవహూస్త్వం దేవ ఘర్మ దేవాన్వాహేత్యాహ శైశిరా వేవాస్మా । ఋతూ కల్పయతి । (వి./౨౪)

తపోజాం వాచమస్మే నియచ్ఛ దేవాయవ మిత్యాహ । యా వై

మేధ్యా వాక్ । సా తపోజాః । తామేవావరున్ధే (౭) । (వి./౨౫)

గర్భో దేవానా మిత్యాహ । గర్భో హ్యేష దేవానామ్ । (వి./౨౬)

పితా మతీనా మిత్యాహ । ప్రజా వై మతయః । తానేవైష

ఏవ పితా । యత్ప్రవర్గ్యః । తస్మాదేవమాహ । (వి./౨౭)

పతిః ప్రజానా మిత్యాహ । పతిర్హ్యేష ప్రజానామ్ । (వి./౨౮)

మతిః కవీనా మిత్యాహ (౮) । మతిర్హ్యేష కవీనామ్ । (వి./౨౯)

సం దేవో దేవేన సవిత్రాకయతిష్ఠ సగ్ంసూర్యేణారుక్తేత్యాహ

అముం చైవానుదిత్యం ప్రవర్గ్యం చ సగ్ం శాస్తి । (వి./౩౦)

ఆయుర్దాస్వ మస్మభ్యం ఘర్మ వర్చోదా అసీత్యాహ । ఆశిష

మేవైతా మాశాస్తే । (వి./౩౦)

పితా నోఽసి పితా నో బోధేత్యాహ । బోధయత్యేవైనమ్ । (వి./౩౨)

నవైతేఽవకాశా భవన్తి । పత్నియై దశమః । నవ వై పురుషే ప్రాణాః (౯) ।

నాభి ర్దశమీ ప్రాణానేవ యజమానే దధాతి । అథో దశాక్షరా

విరాట్ । అన్నం విరాట్ । విరాజైవాన్నాద్య మవరున్ధే । (వి./౩౩)

యజ్ఞస్య శిరోఽచ్ఛిద్యత । తద్దేవా హోత్రాభిః ప్రత్యదధుః ।

ఋత్విజోఽవేక్షన్తే । ఏతా వై హోత్రాః । హోత్రాభిరేవ యజ్ఞస్య శిరః

ప్రతిదధాతి (౧౦) । (వి./౩౪)

రుచిత మవేక్షన్తే । రుచితాద్వై ప్రజాపతిః ప్రజా అసృజత ।

ప్రజానాగ్ం సృష్ట్యై । (వి./౩౫)

రుచిత మవేక్షన్తే । రుచితాద్వై పర్జన్యో వర్షతి । వర్షుకః పర్జన్యో

భవతి । సం ప్రజా వీధన్తే । (వి./౩౬)

రుచిత మవేక్షన్తే । రుచితం వై బ్రహ్మవర్చసమ్ । బ్రహ్మవర్చసినో

భవన్తి (౧౧) । (వి./౩౭)

అధీయన్తోఽవేక్షన్తే । సర్వ మాయు ర్యన్తి । (వి./౩౮)

న వత్స్యవేక్షేత । యత్పత్స్యవేక్షేత । ప్రజాయేత । ప్రజాం త్వష్ట్రై
నిర్దహేత్ । యన్నావేక్షేత । న ప్రజాయేత । నాస్మై ప్రజాం నిర్దహేత్ ।
తిరస్కృత్య యజుర్వాచయతి । ప్రజాయతే । నాస్మై ప్రజాం నిర్దహతి । (వి./౩౯)
త్వష్టేమతీ తే సపేయేత్యాహ । సప్తాధి ప్రజాః ప్రజాయన్తే (౧౨) । (వి./౪౦)
ఋతవో హి శిరః సర్వపృష్ఠే ప్రపృణక్త్యనిపద్యమాన మిత్యాహ గతేత్యాహ
శారదా వేవాస్మా ఋతూ కల్పయతి రున్ధే కవీనా మిత్యాహ ప్రాణాః ప్రతీ
దధాతి భవన్తి వాచయతి చత్వారి చ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే పఞ్చమ ప్రపాఠకే షష్ఠోఽనువాకః ॥ ౬ ॥

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే పఞ్చమ ప్రపాఠకే సప్తమోఽనువాకః ।

దేవస్య త్వా సవితుః ప్రసవ ఇతి రశనా మాదత్తే ప్రసూత్యై । అశ్వినో
ర్బాహుభ్యా మిత్యాహ । అశ్వినౌ హి దేవానా మధ్వర్యూ అస్తామ్ । పూష్ణో
హస్తాభ్యా మిత్యాహ యత్యై । (వి./౧)

అదదేకదిత్యై రాస్నాకసీత్యాహ యజుష్కృత్యై । (వి./౨)

ఇద మేహ్యదీత ఏహి సరస్వత్యేహీత్యాహ । ఏతాని వా అస్యై
దేవనామాని । దేవనామ్నై రేవైనా మాహ్వయతి । (వి./౩)

అసావేహ్యసావేహ్యసావేహీత్యాహ । ఏతాని వా అస్యై మనుష్య
నామాని (౧) । మనుష్యనామ్నై రేవైనా మాహ్వయతి । (వి./౪)

షట్సంపద్యన్తే । షడ్వా ఋతవః । ఋతుభి రేవైనా మాహ్వయతి । (వి./౫)

అదిత్యా ఉష్ట్రీష మసీత్యాహ । యథా యజురేవైతత్ । (వి./౬)

వాయుర్వస్త్రేద ఇత్యాహ । వాయుదేవత్యో వై వత్సః । (వి./౭)

పూషా త్వోపావసృజత్విత్యాహ । పౌష్ణో వై దేవతయా పశవః (౭) ।
స్వయైవైనం దేవతయోపావసృజతి । (వి./౮)

అశ్విభ్యాం ప్రదాపయేత్యాహ । అశ్వినౌ వై దేవానాం భిషజౌ ।
తాభ్యామేవాస్మై భేషజం కరోతి । (వి./౯)

యస్తే స్తనః శశయ ఇత్యాహ । స్తౌత్యేవైనామ్ । (వి./౧౦)

ఉప్ర ఘుర్మగ్ం శిగ్ంషోప్ర ఘుర్మం పాహి ఘుర్మాయ శిగ్ంషే
త్యాహ। యథా బ్రూయా దమున్మై దేహీతి। తాదృగేవ తత్। (వి./౦౦)

బృహస్పతి స్త్వోపసీదత్విత్యాహ (౩)। బ్రహ్మ వై దేవానాం
బృహస్పతిః। బ్రహ్మణైవైనా ముపసీదతి। (వి./౦౨)

దానమ: స్థ పేరవ ఇత్యాహ। మేధ్యానేవైనా స్కరోతి। (వి./౦౩)

విష్వగ్వ్యతో లోహితేనేత్యాహ వ్యావృత్యై। (వి./౦౪)

అశ్విభ్యాం పిన్వస్వ సరస్వత్యై పిన్వస్వ పూష్ణే పిన్వస్వ బృహ
స్పతయే పిన్వస్వేత్యాహ।

ఏతాభ్యో హ్యేష దేవతాభ్యః పిన్వతే। (వి./౦౫)

ఇన్ద్రాయ పిన్వస్వేన్ద్రాయ పిన్వస్వేత్యాహ। ఇన్ద్రమేవ
భాగధేయేన సమర్ధయతి। (వి./౦౬)

ద్విరిన్ద్రాయేత్యాహ (౪)। తస్మాదిన్ద్రో దేవతానాం భూయిష్ఠ
భాక్తతమః। (వి./౦౭)

గాయత్రోసి త్రైష్టుభోసి జాగతమసీతి శఫోపయమా
నాదత్తే। ఛన్దోభి రేవైనా నాదత్తే। (వి./౦౮)

పహోర్జో భాగేనోపమేహీత్యాహ। ఊర్జ ఏవైనం భాగమకః। (వి./౦౯)

అశ్వినౌ వా ఏతద్యజ్ఞస్య శిరః ప్రతిదధతా వబ్రూతామ్।

ఆవాభ్యామేవ పూర్వాభ్యాం వషట్క్రియాతా ఇతి। ఇన్ద్రాశ్వినా మధునః
సారఘస్యేత్యాహ। అశ్విభ్యామేవ పూర్వాభ్యాం వషట్కరోతి। అథో
అశ్వినావేవ భాగధేయేన సమర్థయతి (౫)। (వి./౨౦)

ఘుర్మం పాత వసవో యజతా వడిత్యాహ। వసూనేవ భాగ
ధేయేన సమర్థయతి। (వి./౨౦)

యద్వషట్కుర్యాత్। యాతయామాకస్య వషట్కారః స్యాత్।
యన్న వషట్కుర్యాత్। రక్షాగ్ంసి యజ్ఞగ్ం హన్యుః। వడిత్యాహ।
పరోక్షమేవ వషట్కరోతి। నాస్య యాతయామా వషట్కారో
భవతి। న యజ్ఞగ్ం రక్షాగ్ంసి ఘ్నన్తి (౬)। (వి./౨౨)

స్వాహా త్వా సూర్యస్య రశ్మయే వృష్టివనయే జుహోమీత్యాహ।
యో వా అస్య పుణ్యో రశ్మిః। స వృష్టివనిః। తస్మా ఏవైనం
జుహోతి। (వి./౨౩)

మధు హ్వవిరసీత్యాహ। స్వదయత్యేవైనమ్। (వి./౨౪)

సూర్యస్య తపస్తపేత్యాహ। యథా యజుర్వేవైతత్। (వి./౨౫)

ద్యావాపృథివీభ్యాం త్వా పరిగృహ్ణామీత్యాహ। ద్యావాపృథివీభ్యా
మేవైనం పరిగృహ్ణాతి। (వి./౨౬)

అన్తరిక్షేణ త్వోపయచ్ఛామీత్యాహ। అన్తరిక్షేణైవైన ముపయచ్ఛతి।

న వా ఏతం మనుష్యో భర్తు మర్హతి। (వి./౨౭)

దేవానాం త్వా పితృణా మనుమతో భర్తుగ్ం శకేయ మిత్యాహ।
దేవై రేవైనం పితృభి రనుమత అదత్తే। (వి./౨౮)

వి వా ఏన మేతదర్ధయన్తి। యత్పశ్చా త్ప్రవృజ్య పురో జుహ్వతి।
తేజోసి తేజోనుప్రేహీత్యాహ। తేజ ఏవాస్మి న్దధాతి। (వి./౨౯)

దివిస్పృజ్యా మా హిగ్ంసీ రన్తరిక్షస్పృజ్యా మా హిగ్ంసీః పృథివి
స్పృజ్యా మా హిగ్ంసీ రిత్యాహాహిగ్ంసాయై (౮)। (వి./౩౦)

సువరసి సువర్మే యచ్ఛ దివం యచ్ఛ దివో మా పాహీత్యాహ।
ఆశిష మేవైతా మాశాస్తే। (వి./౩౧)

శిరో వా ఏతద్యజ్ఞస్య। యత్ప్రవర్గ్యః। ఆత్మా వాయుః। ఉద్యత్య
వాతనామాన్యాహ। ఆత్మన్నేవ యజ్ఞస్య శిరః ప్రతిదధాతి। (వి./౩౨)

అనవానమ్। ప్రాణానాగ్ం సంతత్యై। (వి./౩౩)

పఞ్చాహ। పాఙ్క్తో యజ్ఞః। యావానేవ యజ్ఞః। తస్య
శిరః ప్రతిదధాతి। (వి./౩౪)

అగ్నయే త్వా వసుమతే స్వాహేత్యాహ। అసౌ వా అదిత్యోఽగ్ని
ర్వసుమాన్। తస్మా ఏవైనం జుహోతి। (వి./౩౫)

సోమాయ త్వా రుద్రవతే స్వాహేత్యాహ। చన్ద్రమా వై సోమో

రుద్రవాన్। తస్మా ఏవైనం జుహోతి। వరుణాయ త్వాఽఽదిత్యవతే స్వాహే
త్యాహ (౧౦)। అప్సు వై వరుణ ఆదిత్యవాన్। తస్మా ఏవైనం జుహోతి।
బృహస్పతయే త్వా విశ్వదేవ్యావతే స్వాహేత్యాహ। బ్రహ్మ వై దేవానాం
బృహస్పతిః। బ్రహ్మణ ఏవైనం జుహోతి। (వి./౩౬)

సవిత్రే త్వర్కవతే విభుమతే ప్రభుమతే వాజవతే స్వాహేత్యాహ।
సంవత్సరో వై సవితర్కుమా న్విభుమా న్ప్రభుమా న్వాజవాన్।
తస్మా ఏవైనం జుహోతి। (వి./౩౭)

యమాయ త్వాఽఙ్గిరస్వతే పితృమతే స్వాహేత్యాహ। ప్రాణో వై
యమోఽఙ్గిరస్వా న్పితృమాన్ (౧౧)। తస్మా ఏవైనం జుహోతి। (వి./౩౮).

ఏతాభ్య ఏవైనం దేవతాభ్యో జుహోతి। (వి./౩౯)

దశ సంపద్యన్తే। దశాక్షరా విరాట్। అన్నం విరాట్।
విరాజైవాన్నాద్య మవరున్ధే। (వి./౪౦)

రౌహిణాభ్యాం వై దేవాః సువర్గం లోక మాయన్। తద్రౌహిణయో
రౌహిణత్వమ్। యద్రౌహిణౌ భవతః। రౌహిణాభ్యామేవ తద్యజ
మానః సువర్గం లోకమేతి। (వి./౪౦)

అహర్జ్యోతిః కేతునా జుషతాగ్ం సుజ్యోతి ర్జ్యోతిష్టోగ్ం
స్వాహా రాత్రి ర్జ్యోతిః కేతునా జుషతాగ్ం సుజ్యోతి ర్జ్యోతిష్టోగ్ం

స్వాహేత్యాహ । ఆదిత్యమేవ తదముష్మిల్లోకేఽహ్నా పరస్తా ద్దాధార ।
రాత్రియా అవస్తాత్ । తస్మాదసా వాదిత్యోఽముష్మిల్లోకేఽహోరాత్రాభ్యాం
ధృతః (౧౨) । (వి./౪౨)

మనుష్య నామాని పశవః సీదత్విత్యాహేన్ద్రాయేత్యాహార్ధయతి ఘ్నన్తి గృహ్ణాత్య
హిగ్ంసాయై పఞ్చాఽఽహాఽదిత్యవతే స్వాహేత్యాహ పితృమానేతి చత్వారి చ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే పఞ్చమ ప్రపాఠకే సప్తమోఽనువాకః ॥ ౭ ॥

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే పఞ్చమ ప్రపాఠకేఽష్టమోఽనువాకః ।

విశ్వా ఆశా దక్షిణసదిత్యాహ । విశ్వానేవ దేవా న్ప్రీణాతి । అథో
దురిష్ట్యా ఏవైనం పాతి । (వి./౧)

విశ్వా న్దేవా నయా డిహేత్యాహ । విశ్వానేవ దేవా న్భాగధేయేన
సమర్ధయతి । (వి./౨)

స్వాహాకృతస్య ఘర్మస్య మధోః పిబత మశ్వినేత్యాహ । అశ్వినా
వేవ భాగధేయేన సమర్ధయతి । (వి./౩)

స్వాహాఽగ్నయే యజ్ఞియాయ శం యజుర్భి రిత్యాహ । అభ్యేవైనం
ఘారయతి । అథో హవి రేవాకః (౧) । (వి./౪)

అశ్వినా ఘర్మం పాతగ్ం హార్దివాన మహర్దివాభి రూతిభి రిత్యాహ ।
అశ్వినావేవ భాగధేయేన సమర్ధయతి । (వి./౫)

అను వాం ద్యావాపృథివీ మగ్ంసాతా మిత్యాహానుమత్యై । (వి./౬)

స్వాహేన్ద్రాయ స్వాహేన్ద్రావడిత్యాహ । ఇన్ద్రాయ హి పురో హూయతే । (వి./౭)

ఆశ్రావ్యాఽఽహ ఘర్మస్య యజేతి । వషట్కృతే జుహోతి ।
రక్షసా మపహత్యై అనుయజతి స్వగాకృత్యై । (వి./౮)

ఘర్మ మపాత మశ్వినేత్యాహ (౨) । పూర్వమేవోదితమ్ ।

ఉత్తరేణాభిగృణాతి । (వి./౯)

అను వాం ద్యావాపృథివీ అమగ్ంసాతామిత్యాహానుమత్యై । (వి./౧౦)

తం ప్రాచ్యం యథావణ్ణమో దివే నమః పృథివ్యా ఇత్యాహ ।

యథా యజురేవైతత్ । (వి./౧౧)

దివి ధా ఇమం యజ్ఞం యజ్ఞమిమం దివి ధా ఇత్యాహ । సువర్గ

మేవైనం లోకం గమయతి । (వి./౧౨)

దివం గచ్ఛాన్తరిక్షం గచ్ఛ పృథివీం గచ్ఛేత్యాహ । ప్రిష్వేవైనం

లోకేషు ప్రతిష్ఠాపయతి । (వి./౧౩)

పఞ్చ ప్రదిశో గచ్ఛేత్యాహ (౩) । దిక్ష్వేవైనం ప్రతిష్ఠాపయతి ।

దేవా స్వర్గపా స్గచ్ఛ పితృ స్వర్గపా స్గచ్ఛేత్యాహ । ఉభయేష్వేవైనం

ప్రతిష్ఠాపయతి । (వి./౧౪)

యత్పిన్వతే । వర్షుకః పర్జన్యో భవతి । తస్మాత్పిన్వమానః పుణ్యః । (వి./౧౫)

యత్రాప్పిన్వతే । తద్దేవానామ్ । యద్దక్షిణా । తత్పితౄణామ్ (౪) ।

యత్ప్రత్యక్ । తన్మనుష్యాణామ్ । యదుదఙ్ । తద్రుద్రాణామ్ । (వి./౧౬)

ప్రాఞ్చ ముదఞ్చం పిన్వయతి । దేవత్రాకః । (వి./౧౭)

అథో ఖలు । సర్వా అను దిశః పిన్వయతి । సర్వా దిశః సమేధన్తే । (వి./౧౮)

అన్తఃపరిధి పిన్వయతి (౫) । తేజసోఽస్మ్యాయ । (వి./౧౯)

ఇషే పీపిహ్యూర్జే పీపిహీత్యాహ । ఇషమేవోర్జం యజమానే

దధాతి । (వి./౨౦)

యజమానాయ పీపిహీత్యాహ । యజమానాయైవైతా మ్రాశిష

మాశాస్తే । (వి./౨౧)

మహ్యం ద్యావాపృథివీభ్యాం పీపిహీత్యాహ । ఆత్మన ఏవైతా

మ్రాశిష మాశాస్తే । (వి./౨౨)

ద్విషే త్వా ద్యుమ్నాయ త్వేన్ద్రియాయ త్వా భూత్యై త్వేత్యాహ ।

యథా యజురేవైతత్ । (వి./౨౩)

ధర్మాసి సుధర్మా మే న్యఙ్మే బ్రహ్మాణి ధారయేత్యాహ (౬) ।

బ్రహ్మన్నేవైనం ప్రతిష్ఠాపయతి । (వి./౨౪)

నేత్వా వాతః స్కన్దయాదితి । (వి./౨౫)

యద్యభిచరేత్ । అముష్య త్వా ప్రాణే సాదయామ్యమునా సహ

నీర్థం గచ్ఛేతి బ్రూయాద్యం ద్విష్యాత్ । యమేవ ద్వేష్టి । తేనైనగ్ం సహ

నీర్థం గమయతి । (వి./౨౬)

వూష్టే శరసే స్వాహేత్యాహ । యా ఏవ దేవతా హుతభాగాః ।

తాభ్య ఏవైనం జుహోతి । (వి./౨౭)

గావభ్యః స్వాహేత్యాహ । యా ఏవాన్తరిక్షే వాచః (౭) ।

తాభ్య ఏవైనం జుహోతి । (వి./౨౮)

ప్రతిరేభ్యః స్వాహేత్యాహ । ప్రాణా వై దేవాః ప్రతిరాః । తేభ్య ఏవైనం జుహోతి । (వి./౨౯)

ద్యావాపృథివీభ్యాగ్ం స్వాహేత్యాహ । ద్యావాపృథివీభ్య ఏవైనం జుహోతి । (వి./౩౦)

పితృభ్యో ఘర్మేభ్యః స్వాహేత్యాహ । యే వై యజ్వానః । తే పితరో ఘర్మాపాః । తేభ్య ఏవైనం జుహోతి (౯) । (వి./౩౧)

రుద్రాయ రుద్రహోత్రే స్వాహేత్యాహ । రుద్రమేవ భాగధేయేన సమర్ధయతి । (వి./౩౨)

సమర్ధయతి । (వి./౩౨)

సర్వతః సమేనక్తి । సర్వత ఏవ రుద్రం నిరవదయతే । (వి./౩౩)

ఉదఞ్చం నిరస్యతి । ఏషా వై రుద్రస్య దిక్ । స్యామేవ దిశి రుద్రం నిరవదయతే । (వి./౩౪)

అప ఉపస్పృశతి మేధ్యత్వాయ । (వి./౩౫)

నాన్వీక్షేత । యదన్వీక్షేత (౯) । చక్షురస్య ప్రమాయు కగ్ం స్యాత్ । తస్మా న్నాన్వీక్ష్యః । (వి./౩౬)

అపేపరా మాకాహ్నో రాత్రియై మా పాపయ్యేషా తే అగ్నే సమిత్తయా సమిధ్యస్వాకాయుర్మే దా వర్చసా మాకాక్షీ రిత్యాహ ।

ఆయురేవాస్మి న్వర్చో దధాతి । అపేపరో మా రాత్రియా అహ్నో మా పాపయ్యేషా తే అగ్నే సమిత్తయా సమిధ్యస్వాకాయుర్మే దా వర్చసా మాకాక్షీ రిత్యాహ । ఆయురేవాస్మి న్వర్చో దధాతి । (వి./౩౭)

అగ్నిర్జ్యోతి ర్జ్యోతిరగ్నిః స్వాహా సూర్యో జ్యోతి ర్జ్యోతిః సూర్యః స్వాహేత్యాహ । యథా యజురేవైతత్ । (వి./౩౮)

బ్రహ్మవాదినో వదన్తి । హోతవ్య మగ్నిహోత్రాం న హోత వ్యామితి (౧౦) । యద్యజుషా జుహుయాత్ । అయథాపూర్వ మాహుతీ జుహుయాత్ । యన్న జుహుయాత్ । అగ్నిః పరాభవేత్ । భూః స్వాహేత్యేవ హోతవ్యమ్ । యథాపూర్వ మాహుతీ జుహోతి । నాగ్నిః పరాభవతి । (వి./౩౯)

హుతగ్ం హవిర్మధు హవి రిత్యాహ । స్వదయత్యేవైనమ్ । (వి./౪౦)

ఇష్టతమేకగ్నౌ విత్యాహ (౧౧) । ప్రాణో వా ఇష్టతమోకగ్నిః । ప్రాణ మేవైన మిష్టతమేకగ్నౌ జుహోతి । (వి./౪౧)

పితా నోసి మా మా హిగ్ంసీ రిత్యాహాహిగ్ంసాయై । (వి./౪౨)

అశ్యామ తే దేవ ఘర్మ మధుమతో వాజవతః పితుమత ఇత్యాహ । ఆశిష మేవైతా మాశాస్తే । (వి./౪౩)

స్వధావినోశేమహా త్వా మా మా హిగ్ంసీ రిత్యాహాహిగ్ంసాయై । (వి./౪౪)

తేజ॑సా॒ వా ఏ॒తే వ్యృ॑ధ్యన్తే॒। యే ప్ర॑వ॒ర్గ్యే॑ణ॒ చర॑న్తి॒। ప్రాశ్న॑న్తి॒।
తేజ॑ ఏ॒వాఽఽత్మ న్ద॑ధతే (౧౨)। (వి./౪౫)

సం॒వ॒త్స॒రం న మా॒గ్ంస మ॑శ్నీయాత్। న రా॒మా ముపే॑యాత్।
న మృ॒న్మయే॑న పిబేత్। నాస్య॑ రా॒మ ఉచ్ఛి॑ష్ఠం పిబేత్। తేజ॑ ఏ॒వ
తత్సగ్ంస్య॑తి। (వి./౪౬)

దే॒వా॒సురాః సంయ॑త్తా ఆసన్। తే దే॒వా వి॑జ॒య ముప॒యన్తః॑।
వి॒భ్రాజ॑ సౌ॒ర్యే బ్రహ్మ॒ సన్య॑దధత। యత్కించ॑ దివాకీ॒ర్త్య॑మ్।
తదే॒తేనై॒వ వ్ర॒తేనా॑గోపాయత్। తస్మా॑ దే॒తద్వ్ర॒తం చా॒ర్యమ్।
తేజ॑సో గోపీ॒థాయ॑। తస్మా॑ దే॒తాని॒ యజూ॑గ్ంషి వి॒భ్రాజః॑ సౌ॒ర్య
స్యేత్యా॑హుః। (వి./౪౭)

స్వాహా॑ త్వా॒ సూర్య॑స్య ర॒శ్మిభ్య॒ ఇతి॑ ప్రా॒తః సగ్ంసా॑దయతి।
స్వాహా॑ త్వా॒ నక్ష॑త్రే॒భ్య ఇతి॑ సా॒యమ్। ఏ॒తా వా ఏ॒తస్య॑ దే॒వతాః॑।
తాభి॑ రే॒వైన॒గ్ం సమ॑ర్ధయతి (౧౩)। (వి./౪౮)

అ॒క॒ ర॒శ్వినే॑త్యాహ ప్ర॒దిశో॑ గ॒చ్ఛేత్యా॑హ పితృ॒ణా మన్తః॒పరి॑ధి పిన్వ
యతి ధార॒యేత్యా॑హ వాచో॑ ఘర్మ॒పా స్తే॒భ్య ఏ॒వైనం॑ జుహోత్య॒న్వీ
క్షే॒త హోత॒వ్యా॑ఽ మిత్య॒గ్నా విత్యా॑హ దధతేఽగోపాయ త్స॒ప్త చ॑॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే పఞ్చమ ప్రపాఠకేఽష్టమోఽనువాకః॥ ౮॥

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే పఞ్చమ ప్రపాఠకే నవమోఽనువాకః।

ఘర్మ॒ యా తే॑ ది॒వి శుగితి॑ తి॒స్ర ఆహు॑తీ ర్జుహోతి। ఛన్దో॑భి
రే॒వాస్యై॒భ్యో లో॒కేభ్యః॒ శుచ॒ మవ॑యజతే। (వి./౧)

ఇయ॒త్యగ్రే॑ జుహోతి। అథే॑య॒త్యథే॑యతి। త్రయ॑ ఇ॒మే లో॒కాః।
ఏ॒భ్య ఏ॒వ లో॒కేభ్యః॒ శుచ॒ మవ॑యజతే। (వి./౨)

అను॑ నో॒కద్యాను॑మతి॒ రిత్యా॒హాను॑మత్యై। (వి./౩)

దివస్త్వా॑ పర॒స్పాయా॒ ఇత్యా॑హ దివ ఏ॒వేమాల్లో॒కా న్దా॑ధార। (వి./౪)

బ్రహ్మ॑ణస్త్వా॒ పర॒స్పాయా॒ ఇత్యా॑హ (౧)। ఏ॒ష్వేవ లో॒కేషు॑
ప్ర॒జా దా॑ధార। (వి./౫)

ప్రా॒ణస్య॑ త్వా పర॒స్పాయా॒ ఇత్యా॑హ। ప్ర॒జాస్వే॒వ ప్రా॒ణా న్దా॑ధార। (వి./౬)

శిరో॒ వా ఏ॒తద్య॒జ్ఞస్య॑ యత్ప్ర॒వర్గ్యః॑। అ॒సౌ ఖలు॒ వా ఆ॑దిత్యః
ప్ర॒వర్గ్యః॑। తం యద్ద॑క్షి॒ణా ప్ర॒త్యఞ్చ॒ ముద॑ఞ్చ ముద్వా॒సయే॑త్।
జిహ్మం॑ య॒జ్ఞస్య॒ శిరో॑ హరేత్। ప్రాఞ్చ॒ ముద్వా॑సయతి। పు॒రస్తా॒దే॒వ
య॒జ్ఞస్య॒ శిరః॒ ప్రతి॑దధాతి (౨)। ప్రాఞ్చ॒ ముద్వా॑సయతి। తస్మా॑ద॒సా
వా॑దిత్యః పు॒రస్తా॒ దుదే॑తి। (వి./౭)

శ॒ఫో॒ప॒యమా న్ధ॒విత్రా॑ణి ధృష్టీ॒ ఇత్యన్వ॑వహరన్తి। సాత్మా॑న

మేవైనగ్ం పతనుం కరోతి । (వి./౯)

సాత్మాకముష్మిల్లోకే భవతి । య ఏవం వేద । (వి./౯)

ఔదుమ్బరాణి భవన్తి । ఊర్వా ఉదుమ్బరః । ఊర్జ మేవావరున్ధే । (వి./౧౦)

వర్ష్మనా వా అన్విత్య (౩) । యజ్ఞగ్ం రక్షాగ్ంసి జిఘాగ్ంసన్తి ।

సామ్నా ప్రస్తోతాకన్వైతి । సామ వై రక్షోహా । రక్షస మవహత్యై । (వి./౧౧)

త్రిర్నిధన ముపైతి । త్రయ ఇమే లోకాః । ఏభ్య ఏవ లోకేభ్యో

రక్షాగ్ంస్యపహన్తి । (వి./౧౨)

పురుషః పురుషో నిధన ముపైతి । పురుషః పురుషో హి రక్షస్వీ ।

రక్షస మవహత్యై (౪) । (వి./౧౩)

యత్పృథివ్యా ముద్వాసయేత్ । పృథివీగ్ం శుచాకర్పయేత్ ।

యదప్సు । అపః శుచాకర్పయేత్ । యదోషధీషు । ఓషధీః శుచాకర్పయేత్ । యద్వనస్పతీషు ।

వనస్పతీ ఇళ్ళచాకర్పయేత్ । హిరణ్యం నిధాయోద్వాసయతి ।

అమృతం వై హిరణ్యం (౫) । అమృత ఏవైనం ప్రతిష్ఠాపయతి । (వి./౧౪)

వల్గురసి శంయుధాయా ఇతి త్రిః పరిషిఞ్చ పర్యేతి । త్రివృద్వా

అగ్నిః । యావానేవాగ్నిః । తస్య శుచగ్ం శమయతి । (వి./౧౫)

త్రిః పునః పర్యేతి । షట్సంపద్యన్తే । షడ్వా ఋతవః । ఋతుభి

రేవాస్య శుచగ్ం శమయతి । (వి./౧౬)

చతుఃప్రక్తి ర్నాభిర్భవతస్యేత్యాహ (౬) । ఇయం వా ఋతమ్ ।

తస్యా ఏష ఏవ నాభిః । యత్ప్రవర్గ్యః । తస్మా దేవమాహ । (వి./౧౭)

సదో విశ్వాయు రిత్యాహ । సదో హీయమ్ । (వి./౧౮)

అప ద్వేషో అప హ్వర ఇత్యాహ క్రూతృవ్యాపనుత్త్యై । (వి./౧౯)

ఘుర్మైతత్తేకన్న మేతత్పరీషమితి దధ్నా మధుమిశ్రేణ పూరయతి ।

ఊర్వా అన్నాద్యం దధిః । ఊర్జైవైన మన్నాద్యేన సమర్ధయతి (౭) । (వి./౨౦)

అనశనాయుకో భవతి । య ఏవం వేద । (వి./౨౧)

రన్తిర్నామాసి దివ్యో గన్ధర్వ ఇత్యాహ । రూప మేవాస్యైత న్మహి

మానగ్ం రన్తిం బన్ధతాం వ్యాచష్టే । (వి./౨౨)

సమహ మాయుషా సం ప్రాణేనేత్యాహ । ఆశిష మేవైతా మాశాస్తే । (వి./౨౩)

వ్యసౌ యోఽస్మా న్ద్వేష్టి యం చ వయం ద్విష్మ ఇత్యాహ ।

అభిచార ఏవాస్యైషః । (వి./౨౪)

అచిక్రదద్వృషా హరిరిత్యాహ । వృషా హ్యేషః (౮) । వృషా హరిః । (వి./౨౫)

మహాన్మిత్రో వ దర్శత ఇత్యాహ । స్తోత్యైవైన మేతత్ । (వి./౨౬)

చిదసి సముద్రయోని రిత్యాహ । స్వామేవైనం యోని ం గమయతి । । (వి./౨౭)

నమస్తే అస్తు మా మా హిగ్ంసీ రిత్యాహాహిగ్ంసాయై । (వి./౨౮)

విశ్వావసుగ్ం సోమగన్ధర్వ మిత్యాహ । యదేవాస్య క్రియమాణ

స్యాన్వ ర్యస్తే । తదేవాస్మైతేనాऽऽప్యాయయతి । (వి./౨౯)

విశ్వావసు రభి తన్నో గృణాత్విత్యాహ (౯) । పూర్వ మేవోదితమ్ । (వి./౩౦)

ధియో హిన్వానో ధియ ఇన్నో అవ్యాదిత్యాహ । భూతానేవాస్మై కల్పయతి । (వి./౩౧)

ప్రైకసాం గన్ధర్వో అమృతాని వోచదిత్యాహ । ప్రాణా వా అమృతాః ।

ప్రాణానేవాస్మై కల్పయతి । (వి./౩౨)

ఏతత్త్వం దేవ ఘర్మ దేవో దేవానుపాగా ఇత్యాహ । దేవో హ్యేష

సన్నేవా నుపైతి । (వి./౩౩)

ఇదమహం మనుష్యో మనుష్యా నిత్యాహ (౧౦) । మనుష్యో హి ।

ఏష సమ్మనుష్యా నుపైతి । (వి./౩౪)

ఈశ్వరో వై ప్రవర్గ్య ముద్వాసయన్ । ప్రజాం పశూ న్త్సోమపీథ

మన్వుద్వాసః సోమపీథానుమేహి । సహ ప్రజయా సహ రాయస్పోషే

ణేత్యాహ । ప్రజామేవ పశూ న్త్సోమపీథ మాత్మన్ధత్తే । (వి./౩౫)

సుమిత్రా న ఆప ఓషధయః సన్త్విత్యాహ । అశిష మేవైతా మాశాస్తే । (వి./౩౬)

దుర్మిత్రా స్తస్మై భూయాసు ర్యోऽస్మా న్ద్వేష్టి యం చ వయం ద్విష్మ

ఇత్యాహ । అభిచార ఏవాస్యైషః । (వి./౩౭)

ప్ర వా ఏషోऽస్మా ల్లోకాచ్చ్యవతే । యః ప్రవర్గ్య ముద్వాసయతి ।

ఉదు త్యం చిత్రమితి సౌరిభ్యా మృగ్భ్యాం పునరేత్య గార్హపత్యే

జుహోతి । అయం వై లోకో గార్హపత్యః । అస్మిన్నేవ లోకే ప్రతితిష్ఠతి ।

అసౌ ఖలు వా ఆదిత్యః సువర్గో లోకః । యత్సౌరీ భవతః । తేనైవ సువర్గ

ల్లోకాన్నైతి (౧౧) । (వి./౩౮)

బ్రహ్మణస్పా పరస్పాయా ఇత్యాహ దధాత్యన్విత్య రక్షస్వీ రక్షసా మపహత్యై వై హిరణ్య

మాహార్ధయతి హ్యేష గృణాత్విత్యాహ మనుష్యా నిత్యాహాస్యైషోకష్టి చ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే పఞ్చమ ప్రపాఠకే నవమోऽనువాకః ॥ ౯ ॥

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే పఞ్చమ ప్రపాఠకే దశమోఽనువాకః ।

ప్రజాపతిం వై దేవాः శుక్రం పయోఽదుహ్రన్ । తదేభ్యో న వ్యభవత్ ।
తదగ్ని ర్వ్యకరోత్ । తాని శుక్రియాణి సామాన్యభవన్ । తేషాం యో రసోఽత్య
క్షరత్ । తాని శుక్రయజూగ్ంష్యభవన్ । శుక్రియాణాం వా ఏతాని శుక్రియాణి ।
సామపయసం వా ఏతయో రన్యత్ । దేవా వా మన్యత్పయః । యద్గోः
పయः (౧) । తత్సామ్నः పయः । యదజాయై పయः । తద్దేవానాం పయः ।
తస్మా ద్యత్తై ర్యజుర్భి శ్చరన్తి । తత్పయసా చరన్తి । ప్రజాపతిమేవ తద్దేవా
వ్పయసాఽన్నాద్యేన సమర్ధయన్తి । (వి./౧)

ఏష హ వై సాక్షా త్ప్రవర్గ్యం భక్షయతి । యస్యైవం విదుషः
ప్రవర్గ్యः ప్రవృజ్యతే । (వి./౨)

ఉత్తరవేద్యా ముద్వాసయే త్తేజస్కామస్య । తేజో వా ఉత్తరవేదిः (౨) ।
తేజः ప్రవర్గ్యः । తేజసైవ తేజः సమర్ధయతి । (వి./౩)

ఉత్తరవేద్యా ముద్వాసయే దన్నకామస్య । శిరో వా ఏతద్యజ్ఞస్య ।
యత్ప్రవర్గ్యः । ముఖ ముత్తరవేదిः । శీర్ష్ణైవ ముఖగ్ం సందధాత్య
న్నాద్యాయ । అన్నాద ఏవ భవతి । (వి./౪)

యత్ర ఖలు వా ఏత ముద్వాసితం వయాగ్ంసి పర్యాసతే । పరి
వై తాగ్ం సమాం ప్రజా వయాగ్ంస్యాసతే (౩) । తస్మా దుత్తరవేద్యా మే

వోద్వాసయేత్ । ప్రజానాం గోపీథాయ । (వి./౫)

పురో వా పశ్చాద్వోద్వాసయేత్ । పురస్తాద్వా ఏతజ్జ్యోతి రుదేతి ।
తత్పశ్చా న్నిమ్రోచతి । స్వామేవైనం యోని మనూద్వాసయతి । (వి./౬)

అపాం మధ్య ఉద్వాసయేత్ । అపాం వా ఏతన్మధ్యా జ్యోతి రజాయత ।
జ్యోతిः ప్రవర్గ్యः । స్వ ఏవైనం యోనౌ ప్రతిష్ఠాపయతి (౪) । (వి./౭)

యం ద్విష్యాత్ । యత్ర న స్యాత్ । తస్యాం దిశ్యుద్వాసయేత్ ।
ఏష వా అగ్ని ర్వైశ్వానరः । యత్ప్రవర్గ్యः । అగ్నినైవైనం
వైశ్వానరేణాభిప్రవర్తయతి । (వి./౮)

ఔదుమ్బర్యాగ్ం శాఖయా ముద్వాసయేత్ । ఊర్వా ఉదుమ్బరः ।
అన్నం ప్రాణः । తుగ్వర్గः (౫) । ఇదమహ మముష్యాఽముష్యాయణస్య
తుచా ప్రాణమపి దహామీత్యాహ । తుచైవాస్య ప్రాణమపి దహతి ।
తాజగార్తి మార్ఛతి । (వి./౯)

యత్ర దర్భా ఉపదీక సంతతాः స్యుः । తదుద్వాసయే ద్వృష్టికామస్య ।
ఏతా వా అపా మనూజ్జ్వార్ద్యో నామ । యద్దర్భాः । అసౌ ఖలు
వా ఆదిత్య ఇతో వృష్టి ముదీరయతి । అసావేవాస్మా ఆదిత్యో వృష్టిం
నియచ్ఛతి । తా అపో నియతా ధన్వనా యన్తి (౬) । (వి./౧౦)

గోः పయ ఉత్తరవేది రాసతే స్థాపయతి ఘర్మో యన్తి ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే పఞ్చమ ప్రపాఠకే దశమోఽనువాకః ॥ ౧౦ ॥

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే పఞ్చమ ప్రపాఠకే ఏకాదశోఽనువాకః ।

ప్రజాపతిః సంభ్రియమాణః । సమ్రాట్సంభృతః । ఘర్మః ప్రవృక్తః ।

మహావీర ఉద్వాసితః । అసౌ ఖలు వావైష ఆదిత్యః । యత్ప్రవర్గ్యః

స ఏతాని నామాన్యకురుత । (౫./౧)

య ఏవం వేద । విదురేనం నామ్నా । (౫./౨)

బ్రహ్మవాదినో వదన్తి (౧) । యో వై వసీయాగ్ంసం యథానామ

ముపచరతి । పుణ్యర్తిం వై స తస్మై కామయతే । పుణ్యర్తి మస్మై

కామయన్తే । య ఏవం వేద । తస్మాదేవం విద్వాన్ । ఘర్మ ఇతి దివాకచక్షీత ।

సమ్రాడితి నక్తమ్ । ఏతే వా ఏతస్య ప్రియే తనువౌ । ఏతే అస్య

ప్రియే నామనీ । ప్రియయైవైనం తనువా (౨) । ప్రియేణ నామ్నా సమర్ధయతి ।

కీర్తి ర్యస్య పూర్వా గచ్ఛతి జనతా మాయతః । (౫./౩)

గాయత్రీ దేవేభ్యోఽపాక్రామత్ । తాం దేవాః ప్రవర్గ్యేణైవాను

వ్యభవన్ । ప్రవర్గ్యేణాకకల్పువన్ । యచ్ఛతుర్విగ్ంశతిఃకృత్వః ప్రవర్గ్యం

ప్రవృణక్తి । గాయత్రీమేవ తదనువిభవతి । గాయత్రీ మాప్నోతి ।

పూర్వాకస్య జనం యతః కీర్తిర్గచ్ఛతి । (౫./౪)

వైశ్వదేవాః సగ్ంసన్నాః (౩) । వసవః ప్రవృక్తాః । సోమోఽభి

క్రీయమాణః । అశ్వినాః పయస్యానీయమానే । మారుతాః క్వథన్ । పౌష్ణ

ఉదన్తాః । సారస్వతో విష్యన్దమానః । మైత్రాః శరో గృహీతాః ।

తేజ ఉద్యతో వాయుః । హ్రియమాణాః ప్రజాపతిః । హూయమానో

వాగ్యతాః (౪) । అసౌ ఖలు వావైష ఆదిత్యః । యత్ప్రవర్గ్యః ।

స ఏతాని నామాన్యకురుత । (౫./౫)

య ఏవం వేద । విదురేనం నామ్నా । (౫./౬)

బ్రహ్మవాదినో వదన్తి । యన్మృన్మయ మాహుతిం నాశ్నుతేకథ ।

కస్మాదేషోకశ్నుత ఇతి । వాగేష ఇతి బ్రూయాత్ । వాచ్యేవ వాచం

దధాతి (౫) । తస్మాదశ్నుతే । (౫./౭)

ప్రజాపతిర్వా ఏష ద్వాదశధా విహితః । యత్ప్రవర్గ్యః ।

యత్ప్రాగవకాశేభ్యః । తేన ప్రజా అసృజత । అవకాశై ర్వేవాసురా నసృజత ।

యదూర్ధ్వ మవకాశేభ్యః । తేనాన్న మసృజత । అన్నం ప్రజాపతిః ।

ప్రజాపతి ర్వావైషః (౬) । (౫./౮)

వదన్తి తనువా సగ్ంసన్నో హూయమానో వాగ్యతో దధాత్యేషః ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే పఞ్చమ ప్రపాఠకే ఏకాదశోనువాకః ॥ ౧౧ ॥

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే పఞ్చమ ప్రపాఠకే ద్వాదశోఽనువాకః ।

పవిత్రా భూత్వా ప్రథమేఽహ ప్రవృజ్యతే । తేన కామగ్ం ఏతి ।
యద్ద్వితీయేఽహ ప్రవృజ్యతే । అగ్నిర్భూత్వా దేవానేతి । యత్తృతీయేఽహ
ప్రవృజ్యతే । వాయుర్భూత్వా ప్రాణానేతి । యచ్చతుర్థేఽహ ప్రవృజ్యతే ।
ఆదిత్యో భూత్వా రశ్మీనేతి । యత్పఞ్చమేఽహ ప్రవృజ్యతే ।
చన్ద్రమా భూత్వా నక్షత్రాణ్యేతి (౧) । యత్షష్ఠేఽహ ప్రవృజ్యతే ।
ఋతుర్భూత్వా సంవత్సర మేతి । యత్సప్తమేఽహ ప్రవృజ్యతే । ధాతా
భూత్వా శక్వరీ మేతి । యదష్టమేఽహ ప్రవృజ్యతే । బృహస్పతి ర్భూత్వా
గాయత్రీ మేతి । యన్నవమేఽహ ప్రవృజ్యతే । మిత్రో భూత్వా త్రివృత
మిమా ల్లోకా నేతి । యద్దశమేఽహ ప్రవృజ్యతే । వరుణో భూత్వా
విరాజ మేతి (౨) । యదేకాదశేఽహ ప్రవృజ్యతే । ఇన్ద్రో భూత్వా త్రిష్టుభ
మేతి । యద్ద్వాదశేఽహ ప్రవృజ్యతే । సోమో భూత్వా సుత్యా మేతి । (వి./౧)

యత్పురస్తా దుపసదాం ప్రవృజ్యతే । తస్మాదితః పరాఙమా
ల్లోకాగ్ం స్తపన్తేతి । యదుపరిష్టా దుపసదాం ప్రవృజ్యతే ।
తస్మా దముతోఽర్వాఙిమా ల్లోకాగ్ం స్తపన్తేతి । (వి./౨)

య ఏవం వేద । ఏవ తపతి (౩) । (వి./౩)

నక్షత్రాణ్యేతి విరాజమేతి తపతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే పఞ్చమ ప్రపాఠకే ద్వాదశోఽనువాకః ॥ ౨౬ ॥

* * *

దేవా వై సత్రగ్ం సావిత్రం పరిశ్రితే బ్రహ్మన్పరిష్యామోఽగ్నిష్ట్వా
శిరో గ్రీవా దేవస్య రశనాం విశ్వా ఆశా ఘుర్మ యా తే ప్రజాపతిగ్ం
శుక్రం ప్రజాపతిః సంభ్రియమాణః సవితా ద్వాదశ ॥౧౨॥

దేవా వై సత్రగ్ం స ఖదిరః పరిశ్రితేఽభిపూర్వ మథో రక్షస్తాం
గ్రైష్మావేవ బ్రహ్మ వై దేవానా మశ్వినా ఘుర్మ ప్రాణో వా ఋష్టతమోఽగ్ని
ర్వషా హరిర్యో వై వసీయాగ్ంసం యథానామ పుష్టోత్తర శతమే ॥ ౧౦౮ ॥

శం నః । తన్నో మా హాసీత్ ॥

ఓం శాన్తిః । శాన్తిః । శాన్తిః ।

హరిః ఓమ్ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే పఞ్చమ ప్రపాఠకః సమాప్తః ॥ ౫ ॥

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే షష్ఠ ప్రపాఠకే ప్రథమోఽనువాకః ।

హరిః ఓమ్ ।

సం త్వా సిఞ్చామి యజుషా ప్రజా మాయు ర్ధనం చ

ఓం శాన్తిః శాన్తిః శాన్తిః ఓమ్ ॥

1. మంత్రము. హరే యువాగ్ంసం ప్రవతో మహీరమ బహుభ్యః పన్థా

మనపస్పశానమ్ । వైవస్వతగ్ం సంగమనం జనానాం యమగ్ం

రాజానగ్ం హవిషా దువస్యత, ఇతి ॥

అవతారిక: పంచమ ప్రపాఠకమునందు ప్రవర్గ్య బ్రాహ్మణ మభిహితమైనది. ఈ షష్ఠ ప్రపాఠకమునందు పితృమేధ మంత్రములు ప్రదర్శించఁబడుచున్నవి. ఈ మంత్రముల వినియోగమునకు భారద్వాజ సూత్రములను గాని, బౌధాయన సూత్రములను గాని చూడుఁడు.

అర్థము: హే పితృమేధ కర్తారః! = పితృమేధ కర్మము వాచరించునట్టి ఓ యజమానులారా!, ప్రవతః = ప్రకృ కర్మవంతులను, మహీః అను = ఆ యా భోగముల కుచితములైన భూ ప్రదేశ విశేషములను గూర్చి, యువాంసమ్ = క్రమముగ మరణానంతరము పొందించువాఁడును, బహుభ్యః = అనేకులైన పుణ్యపంతుల కొఱకు, పన్థామ్ = స్వర్గోచిత మార్గమును, అనపస్పశానమ్ = బాధించనివాఁడును, వైవస్వతమ్ = సూర్యు కుమారుఁడును, జనానాం సంగమనమ్ = పాపులకు గంతవ్య స్థాన రూపుఁడును, పితృణాం రాజానమ్ పితృ దేవతలకు రాజుననగు, యమమ్ = యముని, హవిషా = హవిస్సుచేత, దువస్యత =సంతోషపఱుచుఁడు

తాత్పర్యము: ఓ పితృమేధ కర్తలారా! మీరు పితృ దేవతలకు రాజైన యముని హవిస్సుచే సంతోషపఱుచుఁడు. యముఁడు భూలోకములందలి భోగములకు సాధనమైన పుణ్య కర్మము నమష్ఠించిన పురుషులను యా భోగముల కుచితములైన భూ ప్రదేశ విశేషములకు క్రమముగ మరణానంతరము పంపువాఁడు. స్వర్గము నర్థించి పుణ్య కర్మముల నాచరించు వారి కొఱకు స్వర్గోచితమైన మార్గమును బాధించనివాఁడు. పాపులను మాత్రమే స్వర్గ మార్గావరోధముచే నరకమునకు పంపునట్టివాఁడే కాని, పుణ్యము నాచరించువారిని నరకమునకు పంపఁడని యర్థము. మఱియు నతఁడు వివస్వతుని (సూర్యుని) కుమారుఁడు. పాపులు చేరఁదగిన స్థాన స్వరూపుఁడు.

2. మంత్రము. ఇదం త్వా వస్త్రం ప్రథమం న్వాగన్, ఇతి ॥

అర్థము: హే ప్రేత! = ఓ ప్రేతమా!, త్వా = నిన్నుఁగూర్చి, ఇదం వస్త్రమ్ = ఈ వస్త్రము, ప్రథమం ను = ప్రథమముగనే, ఆగన్ (ఆగచ్ఛతు) = వచ్చుఁగాక.

తాత్పర్యము: ఓ ప్రేతమా! నీ యొద్దకు ఈ వస్త్రము ప్రథమముగనే వచ్చుఁగాక.

3. మంత్రము. అపైతమూహ యదిమాబిభఃపురా । ఇష్టాపూర్త మనుసంపశ్య ।

దక్షిణాం యథా తే దత్తం బన్ధూహా వి బన్ధుషు, ఇతి ॥

అర్థము: హే ప్రేత! = ఓ ప్రేతమా!, యత్ = ఏ వస్త్రమును, పురా = పూర్వము, త్వమ్ = నీవు, అబిభఃధరించితివో, ఏతత్ = ఈ వస్త్రమును, అపోహ = తొలఁగించుము. ఇష్టాపూర్తమ్ = నీ వనుష్ఠించిన శ్రౌతమును స్మార్తమునైన కర్మను, అను సంపశ్య = అనుక్రమముగ స్మరించుము. దక్షిణామ్ = బ్రాహ్మణులకై ఒసఁగఁబడిన దక్షిణను, అను సంపశ్య. బన్ధుషు = బంధువులందు. బహుధా యథా వి దత్తమ్ = ప్రీతిదాన రూపమున బహు విధములుగ నొసఁగఁబడిన ధనమును, అను సంపశ్య.

తాత్పర్యము: ఓ ప్రేతమా! నీవు పూర్వము ధరించిన వస్త్రములను తొలఁగించుము. పూర్వము నీ వనుష్ఠించిన స్మార్త కర్మమును, శ్రౌత కర్మమును క్రమముగ స్మరించుము. ఆ విధముగనే నీవు బ్రాహ్మణుల కొసఁగిన దక్షిణను, నీవు బంధువులందు ప్రీతి దాన రూపమున బహువిధ విశేషములతో ధనము నొసఁగిన ప్రకారమును అనుక్రమముగ స్మరించుము. అనఁగా తదనురూపమైన పుణ్యలోకమును పొందుమని యభిప్రాయము.

4. మంత్రము. ఇమౌ యునజ్మి తే వహ్నీ అసునీథాయ వోఢవే । యాభ్యాం

యమస్య సాదనగ్ం సుకృతాం చాపి గచ్ఛతాత్ ॥

అర్థము: హే ప్రేత! = ఓ ప్రేతమా!, యాభ్యామ్ = ఏ బలీవర్దములచే (ఎద్దులచే), యమస్య = యముని యొక్క, సాదనమ్ = స్థానమును, అపి చ = మఱియు, సుకృతామ్ = పుణ్యపురుషుల యొక్క, సాదనమ్ = స్థానమును గూర్చి, గచ్ఛతాత్ = వెళ్ళఁగలవో, తే = నీయొక్క, అసునీథాయ = ప్రాణసదృశమైన శరీరమును తీసికొనిపోవుటకై, వోఢవే = శకటమును వహించుట కొఱకు, వహ్నీ = వహించునట్టి, ఇమౌ = ఈ యెద్దులను, యునజ్మి = శకటమునకు కూర్చుచున్నాను.

తాత్పర్యము: ఓ ప్రేతమా! శకటమును వహించునట్టి ఈ యెద్దులను శకటమునకు కూర్చుచున్నాను. ఈ యెద్దులు ప్రాణ సదృశమైన శరీరమును తీసికొని పోవుటకై శకటమును వహించుట కొఱకు సమర్థము లైనవి. ఈ యెద్దులతో నీవు యముని స్థానమును, పుణ్యపురుషుల స్థానమును గూర్చి వెళ్ళఁగలవు.

5. మంత్రము. పూషా త్వేత శ్చ్యావయతు ప్ర విద్వా నన్నష్టపశు ర్భువనస్య

గోపాः । స త్వైతేభ్యः పరిదదా త్వితృభ్యోఽగ్నిర్దేవేభ్యः సువిదత్రేభ్యः ॥

అర్థము: హే ప్రేత! = ఓ ప్రేతమా!, విద్వాన్ = పోదగిన ప్రదేశమును తెలిసినవాడును, అనష్టపశుః = వాహకోపద్రవ రహితముగ తీసికొనిపోవుటకై సమర్థుడును, భువనస్య = సర్వ లోకమునకు రక్షకుడునగు, పూషా = పోషకుడైన దేవుడు, త్వా = నిన్ను, ఇతః = ఈ ప్రదేశము నుండి, ప్రచ్యావయతు = ప్రకర్షముగ కదలించుగాక. సः = ఆ పూష దేవుడు, నిన్ను ఈ పూర్వులైన పితరులకొఱకు ప్రకర్షముగ నొసగుగాక. నీకు దాహమును కలుగఁజేయునట్టి అగ్ని దేవుడు బాగుగ నీ వనుష్ఠించిన కర్మమును తెలిసికొనిన దేవతల కొఱకు నిన్ను ప్రకర్షముగ ఇచ్చుగాక.

తాత్పర్యము: ఓ ప్రేతమా! పోషకుడైన దేవుడు నిన్ను ఈ ప్రదేశమునుండి ప్రకర్షముగ కదలించుగాక. ఆ పూష దేవుడు నీవు పోదగిన మార్గమును తెలిసినవాడు. నిన్ను మోయువట్టి మనుష్యులు కాని, యెద్దులు కాని నష్టపడకుండునట్లు తీసికొనిపోవుటకై సమర్థుడు. భువన రక్షకుడు కూడ. అటువంటి పూష దేవుడు నిన్ను పూర్వసిద్ధులైన పితరులకై ప్రకర్షముగ ఒసగుగాక. నీకు దాహమును కలుగఁజేయునట్టి అగ్ని దేవుడు బాగుగ నీ వనుష్ఠించిన కర్మమును తెలిసికొనిన దేవతల కొఱకు నిన్ను ప్రకర్షముగ నొసగుగాక. (ప్రేతమును (శవమును) శ్మశానమునకై తీసికొని పోవు మార్గము నందలి మూఁడవ స్థానమునందు ప్రేతమును ఉంచి ఈ మంత్రముచే అభిమంత్రించవలెను).

6. మంత్రము. పూషేమా ఆశా అనువేద సర్వాः సో అస్మాగ్ం అభయతమేన

నేషత్ । స్వస్తిదా అఘృణిः సర్వవీరోఽప్రయుచ్ఛన్పుర ఏతు ప్రవిద్వాన్ (౧) ।

అర్థము: పూషా = పూషదేవుడు, ఇమాः సర్వాः ఆశాः = ఈ సర్వ దిక్కులను, అనువేద = అనుకూలములనుగా తెలిసికొనుచున్నాడు. స్వస్తిదాः = క్షేమము నొసగువాడును, అఘృణిः = దీపించనివాడును (మమ్ము అనుగ్రహించువాడును), సర్వవీరः = ప్రతికూలుల కందఱకు అత్యంత శూరుడునగు, సः = ఆ పూష దేవుడు, అప్రయుచ్ఛన్ = ప్రమాదమును చేయనివాడగుచు, ప్రవిద్వాన్ = మార్గమును బాగుగ తెలిసికొనుచు పురः ఏతు = మాకు ముందఱ పోవుగాక.

తాత్పర్యము: పూష దేవుడు ఇది అనుకూల దిక్కు అని తెలిసికొనుచున్నాడు. అతడు క్షేమప్రదుడు. మమ్ము అనుగ్రహించువాడు. ప్రతికూలుల కందఱకు అత్యంత శూరుడు. అటువంటి పూష దేవుడు ప్రమాదమును చేయనివాడగుచు మార్గమును బాగుగ తెలిసికొనుచు ముందఱ వెళ్ళుగాక. (శ్మశానమునకుఁ బోవు మార్గము యొక్క మధ్యమున ప్రేతము నుంచి ఈ మంత్రముచే అనుమంత్రించవలెను.)

7. మంత్రము. ఆయు ర్విశ్వాయుः పరిపాసతి త్వా పూషా త్వా పాతు ప్రపథే

పురస్తాత్ । యత్రాఽఽసతే సుకృతో యత్ర తే యయుస్తత్র త్వా దేవः సవితా దధాతు ।

అర్థము: విశ్వాయుः = సమస్త కర్మమందు వచ్చునటువంటి అగ్ని దేవుడు, ఆయుः = వచ్చుచున్న, త్వా = ప్రేతమైన నిన్ను, పరిపాసతి = పరిపాలించుటకై యిచ్ఛయించుచున్నాడు. పూషా = ఈ పూష దేవుడు, త్వా = నిన్ను, ప్రపథే = ప్రకృష్ట మార్గమునందు, పురస్తాత్ = పురోభాగమున, (గచ్ఛన్ = పోవుచు), పాతు = ప్రతిబంధకులైన రాక్షసులనుండి రక్షించుగాక. యత్ర = ఏ ఉత్తమ లోకమునందు, సుకృతः = పుణ్యకర్ములు, ఆసతే = ఉంటున్నారో, యత్ర = ఏ మార్గమునందు, తే = ఆ పుణ్యకర్ములు, యయుः = వెళ్లిరో, సవితా దేవः = సవితృ దేవుడు, తత్ర = అచట, త్వా = నిన్ను దధాతు = స్థాపించుగాక.

తాత్పర్యము: సర్వకర్మమునందు వచ్చునట్టి అగ్ని దేవుడు వచ్చుచున్న ప్రేతమైన నిన్ను పరిపాలించుటకై యిచ్ఛయించుచున్నాడు. దహనమునకై వచ్చుచున్న నిన్ను నిరీక్షించుచున్నాడని యర్థము. పూష దేవుడు ప్రకృష్ట మార్గమునందు నిన్ను పురోభాగమున వెళ్లుచు ప్రతిబంధకులైన రాక్షసులనుండి పాలించుగాక. పుణ్యకర్మముల నాచరించినవారు ఉంటున్న ఉత్తమ లోకమునందును, పుణ్యకృత్తులు పయనించు మార్గమునందును సవితృ దేవుడు నిన్ను స్థాపించుగాక. (-ఈ మంత్రముచేఁ గూడ ప్రేతము ననుమంత్రించవలెను.)

8. మంత్రము. భువనస్య పత ఇదగ్ం హవిः, ఇతి ॥

అర్థము: హే భువనస్య పతే! = ఓ భువన పాలకుడా! (తే = నీకొఱకు), ఇదం హవిः = ఈ రాజగవీ రూపమైన హవిస్సును, (ఉపాకరోమి = ఉపాకరణము చేయుచున్నాను).

తాత్పర్యము: భువన పాలకుడవైన ఓ దేవా! నీకు ఈ రాజగవీ రూప హవిస్సు నొసగుచున్నాను. (ఈ మంత్రమును చదువుచు కల్ప సూత్రము నందు చెప్పఁబడిన లక్షణములు గల శ్రేష్ఠమైన గోవును హవిస్సుగా నొసఁగవలెను. ఇచట హవిస్సునకు స్వకాలమందు ప్రాప్తమైన హోమము చేయవలెను. ప్రసంగ వశమున ఆ మంత్రము ఇచట ఆమ్నాతమైనది.

9. మంత్రము. అగ్నయే రయిమతే స్వాహా ।

అర్థము: రయిమతే = ధనవంతుడైన, అగ్నయే = అగ్ని కొఱకు, స్వాహా = ఈ హవిస్సు బాగుగ హుత మగుఁగాక.

తాత్పర్యము: స్పష్టము. (ఈ మంత్రముచే హవిస్సును హోమము చేయవలెను).

10. మంత్రము. పురుషస్య సయావర్యపేదహానీ మృజ్మహే । యథా నో అత్র

నాపరः పురా జరస ఆయతి, ఇతి ॥

అర్థము: హే పురుషస్య సయావరి! = మృతునకు సంబంధించిన ఓ రాజగవీ!, అఘాని = పాపములను, అపేత (అప +ఇత్) = తొలఁగించియే, నః = మాకు, జరసః పురా = వయోహానికి పూర్వము, అపరః = మఱియొక పాపము, యథా నాయతి = రాకుండు విధముగ, అత్ర = ఇచట, మృజ్మహే = మమ్ము శోధించుచున్నాము.

తాత్పర్యము: మృతునకు సంబంధించిన ఓ రాజగవీ! పాపములను తొలఁగించియే మాకు వయోహానికి (వార్ధక్యమునకు) పూర్వమే మఱియొక పాపమొక్కటియు రాకుండు విధముగ ఇచట మమ్ము శోధించుచున్నాము. సహగమ్యం శీలం యస్యాః రాజగవ్యాః సా సయావరీ = మృతునితో సహగమనము చేయునట్టి శీలము గల రాజగవి సయావరి యని యర్థము. (హవిస్సు) నిమిత్తము రాజగవిని విశసనము చేయవలెను లేదా దానిని విడువవలెను. విశసనము చేయుచో విశసనము చేయుచుండఁగా ఆ రాజగవి యొక్క దక్షిణ జానువులను ఛేదించుచుండఁగా ఈ మంత్రమును చదువుచు ఆ జానువుల నుండి ధూళిని తుడువవలెను.)

11. మంత్రము. పురుషస్య సయావరి వి తే ప్రాణ మసిస్రసమ్ । శరీరేణ మహీ

మిహా స్వధయేహా పితౄనుప ప్రజయాఽస్మానిహోకవహ ।

అర్థము: హే పురుషస్య సయావరి! = మృతునకు సంబంధించిన ఓ రాజగవీ!, తే = నీయొక్క, ప్రాణమ్ = ప్రాణమును, వ్యసిస్రసమ్ = విస్రస్తము (శిథిలము) చేసినవాఁడ నగుచున్నాను. త్వమ్ = నీవు, శరీరేణ = శరీరముచేత, మహీమ్ = భూమిని, ఇహా = పొందుము. స్వధయా = హవిస్స్వరూపమైన అన్నముచేత, లేదా = జీవరూపమైన అమృతముచే, (ఇచట స్వధా శబ్దము అమృత వాచకము). పితౄన్ = పితృదేవతలను, ఉపేహి = పొందుము. ఇహ = ఈ లోకమునందు, ప్రజయా = పుత్రాది రూప ప్రజతోఁ గూడ, అస్మాన్ = మమ్ముఁగూర్చి, ఆవహ = క్షేమమును పొందించుము.

తాత్పర్యము: మృతునకు సంబంధించిన ఓ రాజగవీ! నీ ప్రాణమును శిథిలము చేసినవాఁడ నగుచున్నాను. నీవు శరీరముచే భూమిని పొందుము. హవి స్స్వరూపమైన అన్నముచేత లేదా-- జీవరూపమైన అమృతముచేత పితృదేవతలను చేరుము. ఈ లోకమునందు పుత్రాది ప్రజతోఁ గూడ మాకు క్షేమముమ కలుగఁజేయుము. (ఈ మంత్రము చదువుచు విస్రంసమానములైన రాజగవి ప్రాణముల నమమంత్రించవలెను.).

12. మంత్రము. మైవం మాగ్ంస్తా ప్రియేఽహం దేవీ సతీ పితృలోకం యదైషి ।

విశ్వవారా నభసా సంవ్యయన్త్యుభౌ వాం లోకౌ పయసాభ్యావవృత్స్వ (ఎ) ।

అర్థము: హే ప్రియే! = ప్రియమైన ఓ రాజగవీ!, యత్ = ఏ కారణమువలన, త్వమ్ = నీవు, దేవీ = దేవతా స్వరూపిణి వగుచు, పితృలోకమ్ = పితృలోకమును గూర్చి, ఏషి = వచ్చుచున్నావో, (తత్ = ఆ కారణమువలన), "అహమ్ = నేను, ఏవమ్ = ఈ విధముగ, హతాస్మీతి = హతురాల నైతినని", మా మాంస్తా = మనస్సునందు మననము చేయకుము. హే రాజగవి! = ఓ రాజగవీ!, విశ్వవారా = అందఱిచే ప్రార్థనీయవు, నభసా =

ఆకాశ మార్గముచే, సంవ్యయన్తీ = ద్యులోకమును పొందుచుచున్నదానవునగు (బాగుగ వరించుచున్న దానవునగు) నీవు, నః = మాకు, ఉభౌ లోకౌ = ఇహలోక పరలోకములను రెండింటిని, పయసా = క్షీరముచే, అభ్యావవృత్స్వ = అంతటను ఆవృతములను (పరిపూర్ణములనుగాఁజేయుము).

తాత్పర్యము: ప్రియమైన ఓ రాజగవీ! నీవు దేవతాత్మ వగుచు పితృలోకమునకు వచ్చుచున్నావు కనుక 'నేను ఈ విధముగ హతురాలనైతిని కదా! అని' మనస్సునందు మననము చేయకుము. నీవు సర్వులచే ప్రార్థనీయవు. ఆకాశ మార్గముచే ద్యులోకమును పొందుదానవు. ఓ రాజగవీ! అటువంటి నీవు మాకు ఇహ పరలోకములను రెండింటిని క్షీరముచే అంతటను పరిపూర్ణములనుగాఁ జేయుము. (యజమానుఁడు లేచి రాజగవి మీఁదఁ గల ధూళిని తుడువవలెను).

13. మంత్రము. ఇయం నారీ పతిలోకం వృణానా నిపద్యత ఉప త్వా మర్త్య

ప్రేతమ్ । విశ్వం పురాణ మనుపాలయన్తీ తస్యై ప్రజాం ద్రవిణం చేహ ధేహి ।

అర్థము: హే మర్త్య! = మృతుఁడవైన ఓ మనుష్యుఁడా!, పురాణం విశ్వమ్ = అనాదికాల ప్రవృత్తమైన సమస్త స్త్రీధర్మమును అనుపాలయన్తీ = అనుక్రమమున పాలించుచున్న, ఇయం నారీ = ఈ స్త్రీ (మృతుఁడవైన నీయొక్క భార్య), పతిలోకం వృణానా = భర్త లోకమును కోరుచున్నదియై, ప్రేతం త్వా ఉప నిపద్యతే = మృతుఁడవైన నిన్ను అత్యంతము సమీపించుచున్నది. తస్యై = ఆ ధర్మపత్ని కొఱకు, త్వమ్ = నీవు, ఇహ = ఇహలోకమునందు, (నివాసార్థమ్ = నివాసమునకై, అనుజ్ఞాం దత్వా = అనుమతి నిచ్చి), ప్రజామ్ = పూర్వమున్న పుత్రాది ప్రజను, చ = మఱియు, ద్రవిణమ్ = ధనమును, ధేహి = సంపాదించుము (అనుగ్రహించుము).

తాత్పర్యము: ఓ మనుష్యుఁడా! నీ భార్యయైన ఈమె పతివ్రతలైన స్త్రీలకు భర్తతోనే సహవాసము పరమ ధర్మమనెడి అనాది కాల ప్రవృత్తమైన సమస్త స్త్రీ ధర్మముమ అనుక్రమమున పాలించుచు చున్నదియై మృతుఁడవైన నిన్ను అత్యంతము సమీపించుచున్నది. ఆ ధర్మపత్నికై ఇహలోకమునందు నివాసార్థము అనుజ్ఞ నొసఁగి పూర్వము ఉంటున్న పుత్రాది ప్రజను, ధనమును అనుగ్రహించుము. (ఈ మంత్రము పఠించుచు ప్రేత సమీపమున ఆ మృతుని భార్యను కూర్చుండజేయవలెను).

14. మంత్రము. ఉదీర్ష్వ నార్యభి జీవలోక మితాసు మేత ముపశేష ఏహి ।

హస్తగ్రాభస్య దిధిషోస్త్వ మేతత్పత్యు ర్జనిత్వ మభిసంబభూవ ।

అర్థము: హే నారి! = ఓ స్త్రీ!, త్వమ్ = నీవు, ఇతాసుమ్ = గతప్రాణుఁడైన, ఏతమ్ = ఈ పతిని, ఉపశేష = సమీపించి శయనము చేయుచున్నావు (సమీపమున పడి యున్నావు). ఉదీర్ష్వ = పతిసమీపము నుండి లెమ్ము. జీవలోకమభి = జీవించుచున్న ప్రాణి సమూహము నభిలక్షించి, ఏహి = రమ్ము. త్వమ్ = నీవు,

హస్త్రగాభస్య = పాణిగ్రాహ వంతుఁడును, దిధిషోః = పునర్వివాహేచ్ఛ కలవాఁడునగు, పత్యుః = పతికి, ఏతత్ జనిత్వమ్ = జాయాత్వమును అభిసంబభూవ = అభిముఖముగ బాగుగ పొందుము.

తాత్పర్యము: ఓ నారీ! గతప్రాణుఁడైన ఈ పతికి సమీపమున పడియున్నావు. ఈ పతి సమీపమునుండి లెమ్ము. జీవించియున్న ప్రాణి సమూహము నభిలక్షించి రమ్ము. నీవు ప్రాణిగ్రాహము కలవాఁడును (వివాహితుఁడును), పునర్వివాహేచ్ఛ కలవాఁడునునగు పతికి ఈ జాయాత్వమును అభిముఖ్యముతో బాగుగ పొందుము. (మృతుని సమీపమున పడియున్న ఆ మృతుని భార్యయొక్క చేతులను పట్టుకొని లేవదీయవలెను.)

15. మంత్రము. సువర్ణగ్ం హస్తా ద్రాదదానా మృతస్య శ్రియై బ్రహ్మణే తేజసే

బలాయ । అత్రైవ త్వమిహ వయగ్ం సుశేవా విశ్వా స్పృధో అభి

మాతీ ర్జయేమ ।

అర్థము: హే నారి! = ఓ స్త్రీ!, త్వమ్ = నీవు, శ్రియై = సంపద కొఱకును, బ్రహ్మణే = బ్రాహ్మణ జాతికొఱకును, తేజసే = శరీర కాంతికొఱకును, బలాయ = శరీర బలముకొఱకును, మృతస్య = మృతునియొక్క, హస్తాత్ = హస్తమునుండి, సువర్ణమ్ = బంగారమును, ఆదదానా = గ్రహించుచున్నదాన వగుచు, అత్రైవ = ఈ లోకమునందే, (తిష్ఠ = ఉండుము). వయమ్ (అపి) = మేము కూడ, ఇహ = ఈ లోకమునందు, సుశేవాః = సుఖముగ సేవించుచున్నవార మగుచు, స్పృధః = మాతో కూడ స్పర్ధ (పోటి) పడుచున్న, విశ్వా అభిమాతీః = సర్వ శత్రువులను, జయేమ = జయింతుము.

తాత్పర్యము: ఓ నారీ! నీవు సంపదాదులకొఱకు మృతుని చేతినుండి సువర్ణమును గ్రహించినదానవై యీ లోకమునందే ఉండుము. మేము కూడ ఈ లోకమునందు మాతో స్పర్ధపడుచున్న సర్వ శత్రువులను జయింతుము. (సువర్ణముతో హస్తములను తుడువవలెను).

16. మంత్రము. ధను ర్హస్తా ద్రాదదానా మృతస్య శ్రియై క్షత్రాయౌజసే బలాయ ।

అత్రైవ త్వమిహ వయగ్ం సుశేవా విశ్వా స్పృధో అభిమాతీ ర్జయేమ ।

మణిగ్ం హస్తా ద్రాదదానా మృతస్య శ్రియై విశే పుష్ట్యై బలాయ । అత్రైవ

త్వమిహ వయగ్ం సుశేవా విశ్వా స్పృధో అభిమాతీ ర్జయేమ (౪) ।

వివరణము: ఈ మంత్రమునందు క్షత్రియ సంబంధియైన భాగము ఒకటి, వైశ్యునకు సంబంధించిన భాగము ఒకటియు కలవు. క్షత్రియ భాగమునందు ధనుః క్షత్రస్య ఓజసే అను పదములు కలవు. వీని యర్థము స్పష్టము. వైశ్యునకు సంబంధించిన భాగమునందు మణిమ్, విశే, పుష్ట్యై అను పదములు కలవు. విశే = వైశ్య జాతికొఱకు

అని యర్థము. అన్వయ క్రమము, అర్థ తాత్పర్యములు 15వ మంత్రమునకు వలెనే చూడఁదగినవి. (క్షత్రియునకు ధనువును, వైశ్యునకు మణిని హస్తములకు స్పృశింపఁజేయవలెను.)

17. మంత్రము. ఇమం మగ్నే చమసం వా విజిహరః ప్రియో దేవానా ముత

సోమ్యానామ్ । ఏష యశ్చమసో దేవపాన స్తస్మిన్నేవా అమృతా మాదయన్తామ్ ।

అర్థము: హే అగ్నే! = ఓ అగ్నీ!, ఇమం చమసమ్ = ఈ చమస పాత్రమును, మా విజీహరః = కుటిలముగాఁ జేయకుము. ఏషః = ఈ చమసము, దేవానామ్ = దేవతలకు, ప్రియః = ఇష్టమైనది. ఉత = మఱియు, సోమ్యానామ్ = సోమయోగ్యులైన ఋత్విగ్యజమానులకు, ప్రియః = ఇష్టమైనది. యః చమసః = ఏ చమస పాత్రము, దేవపానః = దేవతలకు పానహేతువో, తస్మిన్ = ఆ చమసమునందు, అమృతాః = దేవతలు, మాదయన్తామ్ = యజమానుని సంతోషింపఁజేయుదురు గాక.

తాత్పర్యము: ఓ అగ్నీ ఈ చమస పాత్రమును నశింపఁజేయకుము. ఈ చమసము దేవతలకు, సోమ యోగ్యులైన ఋత్విగ్యజమానులకును ప్రియమైనది. దేవతలకు పానహేతువైన ఆ చమస పాత్రమునందు దేవతలు యజమానుని సంతోషపఱుచుదురు గాక. (చమసమును ఘృత మిశ్రితమైన దధితో పూరించి మృతుని శిరోభాగము మండి ముఖ నాసికాదులందు ఆ చమసము నుంచవలెను. వినియోగ వివరణమునకై కల్పసూత్రమును చూడవలెను).

18. మంత్రము. అగ్నే ర్వర్మ పరి గోభి ర్వ్యయస్వ సంప్రోర్ణుష్వ మేదసా

పీవసా చ । నేత్వా ధృష్ణు ర్హరసా జర్భృషాణో దధద్విధక్ష్య న్పర్యఙ్ఙయాతై ।

అర్థము: హే వర్మ! = కవచ స్థానీయమైన ఓ చర్మ విశేషమా!, అగ్నేః = అగ్నియొక్క, గోభిః = రశ్ములచే, పరి = అంతటను, వ్యయస్వ = ఈ ప్రేతమును క్రమ్ముము. పీవసా = స్థూలమైన, మేదసా చ = మేదో నామకమైన నీ అవయవముచేతను, ప్రోర్ణుష్వ = బాగుగ ఆచ్ఛాదించుము. ధృష్ణుః = దిట్టఁదనము కలవాఁడైన ఈ యగ్ని, త్వా = నిన్ను, దధత్ = ధరించుచును, హరసా = తన తేజస్సుచే, జర్భృషాణః = హరించుట కిచ్ఛయించుచును, విధక్ష్యన్ = విశేషముగ దహించుట కిచ్ఛయించుచును, నేత్ పర్యఙ్ఙయాతై = అంతటను చలింపఁజేయకుండుఁగాక.

తాత్పర్యము: (ఇచట శిరోభాగముతో కూడియున్న పులితోలు సంబోధించఁబడుచున్నది). కవచ స్థానీయమైన ఓ చర్మమా! అగ్ని రశ్ములచే నంతటను ఈ ప్రేతమును క్రమ్ముము. స్థూలమైన మేదస్సుచే ఆచ్ఛాదించుము. దిట్టమైన ఈ యగ్ని నిన్ను ధరించుచును, తేజస్సుచే హరింప నిచ్ఛయించుచును, విశేషముగ దహించుటకై ఉద్యుక్తుఁడగుచునై చలింపఁజేయకుండుఁగాక. (శిరోభాగ సహితమైన పులితోలు యొక్క లోమములు కల భాగముచే ప్రేతము నాచ్ఛాదించవలెను.)

19. మంత్రము. మైనం మగ్నే విదహో మాఽభిశోచో మాఽస్య త్వచం చిక్షి
ప్తో మా శరీరమ్। యదా శృతం కరవో జాతవేదోఽథేమేనం।
ప్రహిణుతా త్పితృభ్యః।

అర్థము: హే అగ్నే! = ఓ అగ్నీ!, ఏనమ్ = ఈ ప్రేతమును, మా విదహః = విశేషముగ మసిగా దగ్ధము చేయవలదు. మా అభిశోచః = అంతటను సంతాప యుక్తముగాఁ జేయకుము. అస్య = ఈ ప్రేతము యొక్క, త్వచమ్ = చర్మమును, మా చిక్షిపః = ఇటు నటు విక్షిప్తము చేయకుము. శరీరమ్ = శరీరమును కూడ, మా చిక్షిపః. హే జాతవేదః! = ఓ అగ్నీ!, యదా = ఎప్పుడు, శృతం కరవః = శరీరమును పక్వము చేయుదువో, అథేమేనమ్ = అనంతరమే, ఏనమ్ = ఈ ప్రేత పురుషుని, పితృభ్యః = పితృదేవతల కొఱకు (పితృదేవతల సమీపమున) ప్రహిణుయాత్ = ప్రేరణ చేయుము.

తాత్పర్యము: ఓ అగ్నీ! ఈ ప్రేతమును మసిగా దగ్ధము చేయకుము. అంతటను అధిక తాప యుక్తముగాఁ జేయవలదు. ఈ ప్రేతముయొక్క చర్మమును, శరీరమును కూడ ఇటు నటు విక్షిప్తము చేయకుము. ఓ అగ్నీ! శరీరము పక్వమైన యనంతరమే ఈ ప్రేత పురుషుని పితృదేవతల సమీపమునందు ప్రేరణచేయుము (పంపుము). (ఈ మంత్రము పఠించుచు ప్రేతమును దహింపఁజేయుచు అనుమంత్రించవలెను).

20. మంత్రము. శ్రుతం యదాకరసి జాతవేదోఽథేమేనం పరిదత్తా త్పితృ
భ్యః। యదా గచ్ఛాత్యసునీతి మేతా మథా దేవానాం వశనీ ర్భవాతి।

అర్థము: హే జాతవేదః! = ఓ అగ్నీ!, యదా = ఎప్పుడు, (తత్ = ఆ శరీరమును), శృతమ్ = పక్వముగా, అకః అసి = చేసినవాఁడ వగుచున్నావో, అథేమ్ = అనంతరమే, ఏనమ్ = ఈ ప్రేత పురుషుని, పితృభ్యః = పితృదేవతల కొఱకు, పరిదత్తాత్ = ఇమ్ము. యదా = ఎప్పుడు, (అయమ్ = ఈ ప్రేతము), ఏతామ్ అసునీతిమ్ = అగ్నిచే చేయఁబడిన ప్రాణ ప్రేరణమును, గచ్ఛతి = పొందుచున్నదో, అథా = అనంతరము, దేవానామ్ = దేవతలకు, వశనీః భవాతి (భవతి) = వశ మగుచున్నది.

తాత్పర్యము: ఓ అగ్నీ! నీవు ఆ ప్రేత శరీరమును పక్వముగాఁ జేసిన యనంతరమే ఆ ప్రేత పురుషుని పితృదేవతల కొఱకు గుము. ఈ ప్రేతము అగ్నిచే ప్రాణ ప్రేరణమును పొందిన యనంతరము దేవతలకు వశమగుము (దగ్ధమగుచున్న ప్రేత శరీరము ననుమంత్రించవలెను).

21. మంత్రము. సూర్యం తే చక్షు ర్గచ్ఛతు వాత మాత్మా ద్యాం చ గచ్ఛ
పృథివీం చ ధర్మణా। అపో వా గచ్ఛ యది తత్ర తే హిత
మోషధీషు ప్రతితిష్ఠా శరీరైః।

అర్థము: హే ప్రేత! = ఓ ప్రేతమా!, తే = నీయొక్క, చక్షుః = చక్షురింద్రియము, సూర్యమ్ = సూర్యుని, గచ్ఛతు = పొందుఁగాక. ఆత్మా = ప్రాణము, వాతమ్ = బాహ్య వాయువును, గచ్ఛతు. త్వమపి = నీవును, ధర్మణా = సుకృతముచే, (తత్ఫలం భోక్తుమ్ = ఆ పుణ్యఫలము ననుభవించుటకై) ద్యాం చ = ద్యు లోకమును, పృథివీం చ = భూలోకమును, అపః వా = ఉదకములను గాని, గచ్ఛ = పొందుము. యత్ర = ఏ లోకమందు, హితమ్ = సుఖము, అస్తి = కలదో, తత్ర = ఆ లోకమునందు, (గత్వా = వెళ్లి), ఓషధీషు = ఓషధులందు, (ప్రవిశ్య = ప్రవేశించి, తద్ద్వారా = ఆ ఓషధులమూలమున, పితృదేహ మాతృదేహౌ = పితృ దేహమును, మాతృ దేహమును, ప్రవిశ్య = ప్రవేశించి, తత్ర తత్ర = అచ్చటచ్చట, ఉచితాని శరీరాణి = తగిన శరీరములను, స్వీకృత్య = స్వీకరించి), శరీరైః = ఆ శరీరములచే, ప్రతితిష్ఠా (ష్ఠ) = ప్రతిష్ఠితుఁడవు కమ్ము.

తాత్పర్యము: ఓ ప్రేతమా! నీ చక్షురింద్రియము సూర్యుని, ప్రాణము బాహ్య వాయువును పొందుఁగాక. నీవు కూడ సుకృతముచే పుణ్యఫలము ననుభవించుటకై ద్యు లోకమును, భూ లోకమును, ఉదకములను గాని పొందుము. నీవు ద్యులోకాదులందు శరీరమును స్వీకరించిన యనంతరము ఆ చక్షురాదీంద్రియ సామర్థ్యము నిన్నే పొందఁగలదు. ఏ లోకమందు నీకు సుఖము కలదో, ఆ లోకము నందు వెళ్లి ఓషధులందు ప్రవేశించి ఓషధుల ద్వారా పితృదేహ మాతృదేహములందు ప్రవేశించి, అచ్చటచ్చట తగిన శరీరములను స్వీకరించి ఆ శరీరములచే ప్రతిష్ఠిత మగుము. ఈ "సూర్యం తే చక్షుః" ఇత్యాది మంత్రమునకు షడ్ధోత యని నామధేయము కలదు. ఆ షడ్ధోత్ర మంత్రము ఇచట వివరించఁబడినది.

22. మంత్రము. అజోఽభాగ స్తపసా తం తపస్వ తం తే శోచి స్తపతు తం తే
అర్చిః। యాస్తే శివా స్తనువో జాతవేద స్తాభి ర్వహేమగ్ం సుకృతాం యత్ర లోకాః।

అర్థము: హే జాతవేదః! = ఓ అగ్నీ!, అయమ్ అజః = ఈ మేఁక, అభాగః = భాగ రహితము. తమ్ = ఆ మేఁకను, తపసా = నీ తాపముచే, తపస్వ = తప్తము చేయుము. తే = నీయొక్క, శోచిః = శోకహేతువైన జ్వాలా విశేషము, తమ్ = ఆ మేఁకను, తపతు = తప్తము చేయుఁగాక. తే = నీయొక్క, అర్చిః = భాసకమైన జ్వాలా విశేషము, తమ్ = ఆ మేఁకను, తపతు = తప్తము చేయుఁగాక. హే జాతవేదః!, తే = నీయొక్క, యాః తనువః = ఏ శరీరములు, శివాః = సుఖ హేతువులో (తాప ప్రదములు కావో), తాభిః = ఆ శరీరములచే, ఇమమ్ = ఈ ప్రేతమును, యత్ర = ఏ లోకమునందు, సుకృతాం లోకాః = పుణ్యకృత్తుల యొక్క స్థానములు (సన్తి = కలవో, తత్ర = ఆ లోకములందు), వహ = పొందించుము.

తాత్పర్యము: ఓ అగ్నీ! ఈ మేఁక భాగ రహితము. ఆ మేఁకను నీ తాపముచే తప్తము చేయుము. శోక హేతువైన నీ జ్వాలా విశేషము, భాసకమైన జ్వాలా విశేషమును ఆ మేఁకను తప్తము చేయుఁగాక. ఓ అగ్నీ! సుఖ హేతువులైన (తాపప్రదములు కానట్టి) నీ శరీరములచే ఈ ప్రేతమును పుణ్యకృత్తుల స్థానములు కల లోకములందు చేర్చుము. (చితియొక్క అంత్య భాగమున గట్టితనము లేని శ్రాటితో మేఁకను ఈ మంత్రమును పఠించుచు బంధించవలెను).

23. మంత్రము. అయం వై త్వ మస్మాదధి త్వమేతదయం వై తదస్య యోనీ

రసి । వైశ్వానరః పుత్రః పిత్రే లోకకృజ్జాతవేదో వహేమగ్ం సుకృతాం

యత్ర లోకాః (౪) ।

విద్వా నభ్యావవృత్స్వాభిమాతీ ర్జయేమ శరీరై శ్చత్వారీ వ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే షష్ఠ ప్రపాఠకే ప్రథమోఽనువాకः ॥ ౦ ॥

అర్థము: హే జాతవేదః! = ఓ యగ్నీ! అయమేవ = ఈ ప్రేత పురుషుఁడే, త్వమ్ = నీవు. అస్మాదధి = ఈ ప్రేత పురుషుని శరీరోపరిభాగమున, త్వమ్ = అగ్నివైన నీవు, ఏతత్ = ప్రత్యక్షముగ, (వర్తసే = ఉంటున్నావు). తత్ = అత్యంతము భేదము లేని కారణము వలన, అస్య = ఈ ప్రేతమునకు, అయం వై వైశ్వానరः త్వమ్ = ఈ వైశ్వానరుఁడవైన నీవే, యోనిः అసి = స్థాన ప్రదుఁడ వగుచున్నావు. పుత్రः = పుత్రుఁడు, పిత్రే = తండ్రికొఱకు, లోకకృత్ = స్థానమును చేయువాఁడు (స్థాన ప్రదుఁడు), భవతి = అగుచున్నాఁడు. తతः = ఆ కారణమువలన, హే జాతవేదः!, యత్ర, సుకృతామ్, లోకాः, సన్తి, తత్ర, ఇమమ్ (ప్రేతం పురుషమ్), వహ. ఈ పదములకు అర్థము పూర్వోక్తము.

తాత్పర్యము: ఓ అగ్నీ! ఈ ప్రేత పురుషుఁడే నీవు. ఈ ప్రేత పురుషునకు నీకును భేదము లేదు. ఈ ప్రేత పురుషుని శరీరముయొక్క ఉపరిభాగమున అగ్నివైన నీవు ప్రత్యక్ష మగునట్లుగా ఉంటున్నావు. అత్యంత భేదాభావ కారణమువలన ఈ ప్రేతమునకు వైశ్వానరుఁడవైన ఈ నీవే స్థాన ప్రదుఁడ వగుచున్నావు. పుంనామ్నో నరకాత్ త్రాయతే ఇతి పుత్రः = 'పుమ్' అనెడి నరకమునుండి రక్షించువాఁడు పుత్రుఁడని వ్యుత్పత్త్యర్థము. అనఁగా పున్నామక నరకమునుండి రక్షించి పుణ్యలోకము (స్థానము) నొసఁగువాఁడని యర్థము. కనుక అంతటను పుత్రుఁడు పితకు స్థాన ప్రదుఁడగుచున్నాఁడు. ఇతఁడు పూర్వము యజమానుఁడుగ ఉన్నసమయమువ నానా విధములైన కర్మలచే అగ్నిని (నిన్ను) పాలించుట వలన నీకు తండ్రి యగును. అందువలన ఓ యగ్నీ! పుణ్యకృత్తుల స్థానములు గల లోకము లందు ఈ ప్రేత పురుషుని జేర్చుము. (ఉత్తరా (ద్వితీయా)నువాకమునందలి తొమ్మిది మంత్రములచేతను, తదన్యమైన ఈ మంత్రముచేతను అహుతులను హోమము చేయవలెను).

ప్రథమానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే షష్ఠ ప్రపాఠకే ద్వితీయోఽనువాకः ।

1. మంత్రము. య ఏతస్య పథో గోప్తార స్తేభ్యः స్వాహా య ఏతస్య

పథో రక్షితార స్తేభ్యः స్వాహా య ఏతస్య పథోఽభిరక్షితార స్తేభ్యः

స్వాహా ఖ్యాత్రే స్వాహాఽపఖ్యాత్రే స్వాహాఽభిలాలపతే స్వాహాఽపలాల

పతే స్వాహాఽగ్నయే కర్మకృతే స్వాహా యమత్ర నాధీమ స్తస్మై స్వాహా, ఇతి ॥

అర్థము: ఏతస్య పథः = ఈ మృతుఁడు వెళ్లఁదగిన స్వర్గమార్గ విషయమైన మార్గమునకు, గోప్తారः = గోప్త నామకులైన రక్షకులైన, యే సన్తి = ఏ దేవతలు కలరో, తేభ్యः = వారి కొఱకు, స్వాహా = ఈ ఆహుతి బాగుగ హుత మగుఁగాక. ఏతస్య పథः, రక్షితారः = రక్షిత్ నామకులైన, యే సన్తి, తేభ్యः, స్వాహా. ఏతస్య పథः, అభిరక్షితారः = అభిరక్షిత్ నామకులైన, యే సన్తి, తేభ్యः, స్వాహా. ఖ్యాత్రే = యజమాన కీర్తిని ప్రకటించు దేవతా విశేషము కొఱకు, స్వాహా. అపఖ్యాత్రే = అపకీర్తిని ప్రకటించు దేవతా విశేషము కొఱకు, స్వాహా. అభిలాలపతే = దేవతల యెదుర సుకృతమును సాకల్యముగ చెప్పునట్టి వానికొఱకు, స్వాహా. అపలాలపతే = అపలాపము (మాటను మఱుగు పఱచుట) చేయువాని కొఱకు, స్వాహా. కర్మకృతే = పూర్వానుష్ఠిత కర్మలకు, ఈ కర్మకుము నిష్పాదకుఁడైన, అగ్నయే = అగ్ని కొఱకు, స్వాహా. అత్ర = ఇచట, (ఉపయుక్తమ్ = ఉపయుక్తుఁడైన), యమ్ = ఏ ఇతర దేవుని, నాధీమः = మేము స్మరింపకున్నామో, తస్మై = ఆ దేవుని కొఱకు, స్వాహా.

తాత్పర్యము: మృతుఁడు వెళ్లఁదగిన స్వర్గమార్గ విషయమైన మార్గమునకు రక్షకులైన దేవతలు గోప్త, రక్షిత్, అభిరక్షిత్ నామములతో మూఁడు విధములుగ నున్నారు. ఆ మువ్వురికి ఈ ఆహుతి బాగుగ హుత మగుఁగాక. ఈ విధముగ ఖ్యాత్రాది దేవతలకు ఈ ఆహుతి బాగుగ హుత మగుఁగాక. యజమాన కీర్తిని ప్రకటించు నొకానొక దేవుఁడు ఖ్యాత యనఁబడును. అతఁడు ఈ ఆహుతిచే తుష్టుఁడై స్వర్గ లోకమునందు ఖ్యాతిని కలిగించును. అపకీర్తిని ప్రకటించు నతఁడు అపఖ్యాత యనఁబడును. అతఁడు ఈ ఆహుతిచే సంతుష్టుఁడై అపకీర్తిని వర్జించును. ఈ విధముగనే దేవతల యెదుర సుకృతమును సాకల్యముగ చెప్పునట్టి అభిలాపి ఈ ఆహుతిచే సంతృప్తి నొంది ఇష్టి ప్రాప్తిని కలుగఁజేయును. ఉన్నదానిని మఱుగుపఱచునట్టి అపలాపి ఈ ఆహుతిచే సంతుష్టుఁడై అనిష్ట పరిహారమును చేయును. శేషము సుగమము. ఇందు స్వాహాంతములైన తొమ్మిది మంత్రములు కలవు. ఈ తొమ్మిది మంత్రములచేతను పర్ణమయమైన స్రువముతో ఒక్కొక్కమారు ఆజ్యమును అవదానము చేసి హోమము చేయవలెను. "పర్ణమయేన స్రువేణోపహూతం జుహోతి" అని కల్ప సూత్రము. ఉపహూతమ్ = సకృత్సకృదవదాయ అని భాష్యకారులు వ్యాఖ్యానించినారు.

2. మంత్రము. యస్త ఇధ్మం జభర త్సిష్విదానో మూర్ధానం వా తతపతే

త్వాయా । దివో విశ్వస్మాత్స మహాయత ఉదుష్యः, ఇతి ॥

అర్థము: హే అగ్నే! = ఓ అగ్నీ!, యః = ఏ రాక్షసాదికము, తే = నీయొక్క, ఇధ్మమ్ = ఇధ్మమును, జభరత్ = అపహరించుచున్నదో, వా = లేదా, త్వాయా = నీకు సంబంధించిన దగ్ధవ్యమైన ప్రేతము యొక్క, మూర్ధానమ్ = శిరమును, సిష్విదానః = స్వయముగ స్వేదమును పొందినదై, తతపతే = అత్యంతము తాపమును చేయుచున్నదో, దివః = స్వర్గమునకు, అహాయతః = విఘ్నమును కోరుచున్న, విశ్వస్మాత్సీమ్ = సమస్త రాక్షసాదికమునుండియు, (అయమ్ = ఈ ప్రేతము), ఉరుష్యః = రక్షణీయము.

తాత్పర్యము: ఓ యగ్నీ! ఏ రాక్షసుఁడు నీయొక్క ఇధ్మము నపహరించుచున్నదో, లేదా- నీవు దగ్ధము చేయఁదగిన ప్రేతము యొక్క శిరమును ఏ రాక్షసాదికము ఆర్ద్రము చేసి అతిశయముగ తపింపఁజేయుచున్నదో, అనఁగా- శాస్త్రీయ దహన సాధనమైన ఇధ్మము నపహరించుట చేతఁగాని, తన స్వేదముచే (చెమటచే) ప్రేత శిరమును ఆర్ద్రముగాఁ జేయుచుఁగాని, శాస్త్రీయ దాహమును నశింపఁజేసి స్వర్గమునకు విఘాతము చేయుచున్నదో, స్వర్గమునకు విఘ్నము నభిలషించునట్టి ఆ సమస్త రాక్షసాదికము నుండియు ఈ ప్రేతము రక్షణీయము. (ఈ యనువాకము నందలి ద్వితీయ తృతీయ మంత్రముల వినియోగము భారద్వాజ బౌధాయనులచే చెప్పఁబడక పోవుట వలన గ్రంథాంతరమునందు చూడఁదగినది. ప్రకరణవశమున అయినచో హోమార్థత్వము ప్రతీయమాన మగుచున్నది).

3. మంత్రము. అస్మాత్త్వమధి జాతోఽస్మి త్వదయం జాయతాం పునః । అగ్నయే

వైశ్వానరాయ సువర్గాయ లోకాయ స్వాహా (౯), ఇతి ॥

య ఏతస్య త్వత్పఞ్చ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే షష్ఠ ప్రపాఠకే ద్వితీయోఽనువాకః ॥ ౨ ॥

అర్థము: హే అగ్నే! = ఓ అగ్నీ!, అస్మాత్ = యజమానుఁడైన ఈ ప్రేతము వలన, త్వమ్ = నీవు, అధి జాతః అసి = అధిజాతుఁడ వగుచున్నావు. (అతః = ఈ కారణమువలన), ఫలదశాయామ్ = ఫల దశయందు అయమ్ = ఈ ప్రేతము, త్వత్ = నీవలన, అధిజాయతామ్ = పుట్టుఁగాక. వైశ్వానరాయ = సర్వపురుష హితుఁడవైన, అగ్నయే = అగ్నివైన నీ కొఱకు, స్వాహా = ఈ హవిస్సు బాగుగ హుత మగుఁగాక.

తాత్పర్యము: ఓ యగ్నీ! ఈ ప్రేత రూప యజమానుఁడు కర్మానుష్ఠానముచేత నిన్ను స్వామిగా (యజమానునిగా) సంపాదించుకొనెను. కనుక ఫలదశయందు ఇతనికి మఱల నీవే స్వర్గమునందు యజమానుని సంపాదించుము. అది సిద్ధించుటకై సర్వ పురుష హితుఁడవైన అగ్నివగు నీకొఱకు ఈ హవిస్సు బాగుగ హుత మగుఁగాక. (పైన చెప్పఁబడిన హోమార్థ మంత్రములలో ఇది రెండవది.)

షష్ఠ ప్రపాఠకమునందు ద్వితీయానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే షష్ఠ ప్రపాఠకే తృతీయోఽనువాకః ।

1. మంత్రము. ప్ర కేతునా బృహతా భాత్యగ్ని రావిర్విశ్వాని వృషభో రోరవీతి ।

దివశ్చి దన్తాదుప మా ముదాన డపా ముపస్థే మహిషో వవర్ధ, ఇతి ॥

అర్థము: అగ్నిః = ఈ అగ్ని, బృహతా = ప్రౌఢమైన, కేతునా = ధ్వజ స్థానీయమైన జ్వాలా విశేషముచే, ప్రభాతి = ప్రకర్షముగ భాసించుచున్నాఁడు. సః = ఆ అగ్ని, ఆవిః = ఆవిర్భూతుఁడై, వృషభః = కోరికలను వర్షించు వాఁడగుచు, విశ్వాని = సమస్త ఫలముల నుద్దేశించి, రోరవీతి = అతిశయముగ ధ్వని చేయుచున్నాఁడు. దివః అన్తాత్ చిత్ = స్వర్గము యొక్క అంతిమ ప్రదేశము నుండియు, ఉప (ఉపేత్య) = వచ్చి, మామ్ = మదీయ యజమాన ప్రేతమును, ఉదానట్ = ఉత్కర్షముగ వ్యాపించెను. సః చ = ఆ అగ్నియు, అపామ్ = ప్రాప్తవ్యములైన ఫలముల యొక్క, ఉపస్థే = సమీపమునందు, మహిషః వవర్ధ = అధికుఁడుగా వృద్ధి నొందెను.

తాత్పర్యము: ఈ యగ్ని ప్రౌఢమైన ధ్వజ స్థానీయ జ్వాలా విశేషముచే ప్రకర్షముగ భాసించుచున్నాఁడు. ఆ యగ్ని ఆవిర్భూతుఁడై కోరికలను వర్షించువాఁడగుచు సమస్త ఫలముల నుద్దేశించి అతిశయముగ ధ్వని చేయుచున్నాఁడు. స్వర్గము యొక్క అంతిమ భాగమునుండియు వచ్చి మదీయ యజమాన ప్రేతమును ఉత్కర్షముగ వ్యాపించెను. స్వర్గముపైని ఉండియు స్వయముగ మదీయ ప్రేతము ననుగ్రహించుటకై ఇక్కడకు వచ్చినవాఁడని యర్థము. ఆ యగ్ని పొందఁదగినవైన ఫలముల యొక్క సమీపమునందు అధికుఁ డగునట్లుగా వృద్ధి నొందెను. తొమ్మిది ఋక్కులు గల యామ్యసూక్తముచే అగ్నిని ప్రార్థించవలెను. ఇది ప్రథమ ఋక్కు.

2. మంత్రము. ఇదం త ఏకం పర ఊ త ఏకం తృతీయేన జ్యోతిషా సంవిశస్వ ।

సంవేశన స్తనువై చారురోధి ప్రియో దేవానాం పరమే సధస్థే, ఇతి ॥

అర్థము: హే అగ్నే! = ఓ అగ్నీ!, తే = నీయొక్క, ఇదమ్ ఏకమ్ = స్వాభావికమైన ఒక జ్యోతిస్సును, ఊ = మఱియు, పరః = ప్రేత శరీరమునందుఁ గలదైన, తే = నీయొక్క, ఏకమ్ = ఒక జ్యోతిస్సును, తత్ = ఆ ఉభయమును, తృతీయేన జ్యోతిషా = మూఁడవదైన పరమాత్మ రూప జ్యోతిస్సుతో, సంవిశస్వ = కలుపుము. తనువై = స్వకీయ శరీరమునకు, సంవేశనః = పరమాత్మ జ్యోతిస్సుతో సంయోగము చేసిన, దేవానాం ప్రియః = దేవతల కిష్టుఁడవైన నీవు, పరమే సధస్థే = ఉత్కృష్టమైన సహోపవేశన స్థానమునందు, చారురోధి = రమణీయుఁడవగుము.

తాత్పర్యము: ఓ అగ్నీ! నీకు స్వాభావికమైన జ్యోతిస్సు ఒకటియు, ప్రేత శరీరము నందుఁగల తేజస్సు ఒకటియుఁ గలవు. ఆ ఉభయమును మూఁడవదైన పరమాత్మరూప జ్యోతిస్సుతో కలుపుము. నీ శరీరమునకు పరమాత్మ జ్యోతిస్సుతో సంయోగము చేసిన దేవ ప్రియుఁడవైన నీవు ఉత్కృష్టమైన సహోపవేశన స్థానమునందు రమణీయుఁడ వగుము. ఇది ద్వితీయ ఋక్కు.

3. మంత్రము. నాకే సువర్ణముప యత్పతన్తగ్ం హృదా వేనన్తో అభ్యచక్షత

త్వా । హిరణ్యపక్షం వరుణస్య దూతం యమస్య యోనా శకునం భురణ్యుమ్, ఇతి ॥

అర్థము: హే అగ్నే! = ఓ అగ్నీ!, నాకే = స్వర్గమునందు, ఉపపతన్తమ్ = సమీపమునందు తిరిగి వెళ్లుచున్నవాఁడవును, సుపర్ణమ్ = (కనుకనే) శోభన పక్షములు కలవాఁడవును, హిరణ్యపక్షమ్ = సువర్ణమయ పక్షములు కలవాఁడవును, వరుణస్య దూతమ్ = వరుణునకు దూతవును (వరుణునిచే ప్రేరించఁబడినవాఁడవును), యమస్య = యమునియొక్క, యోనౌ = స్థాన విశేషమునందు, భురణ్యుమ్ = భరణ శీలుఁడవును (భోగ సంపాదకుఁడవును), శకునమ్ = పక్ష్యాకారుఁడవునగు, త్వా = నిన్ను, హృదా = తమ మనస్సుచే, ఋత్విజః = ఋత్విజులు, వేనన్తః = కోరుచున్నవారై, యత్ = ఎప్పుడు, అభ్యచక్షత = అంతటమ స్థాపించిరో, (తదా = అప్పుడు, త్వమ్ = నీవు, తుష్టః భవ = సంతుష్టుఁడ వగుము).

తాత్పర్యము: ఓ అగ్నీ! 'నాకే ఉపపతన్తమ్' ఇత్యాది విశేషణ విశిష్టుఁడవైన నిన్ను ఋత్విజులు మనస్సుచే కోరుచున్నవారై అంతటను స్థాపించినప్పుడు నీవు సంతుష్టుఁడ వగుము. ఇది తృతీయ ఋక్కు.

4. మంత్రము. అతిద్రవ సారమేయౌ శ్వానౌ చతురక్షౌ శబలౌ సాధునా

పథా । అథా పితౄ న్సువిదత్రాగ్ం అపీహి యమేన యే సధమాదం మదన్తి, ఇతి ॥

అర్థము: హే అగ్నే! = ఓ అగ్నీ!, సారమేయౌ = సరమ యను శునియొక్క అపత్యములును, చతురక్షౌ = నాలుగు కన్నులు కలవియు, శబలౌ = చిత్రవర్ణము కలవియునగు, శ్వానౌ = రెండు కుక్కలను, సాధునా పథా = సమీచీన మార్గముచే, అతిద్రవ = అతిక్రమించి వెళ్లుము. అథ = శోభన మార్గముచే వెళ్లిన యనంతరము యే = ఏ పితరులు, యమేన = యమునితో సధమాదమ్ = సహహర్షమును మదన్తి = పొందుచున్నారో సువిదత్రాన్ = సుష్ఠుగా అభిజ్ఞులైన, తాన్ పితౄన్ = ఆ పితరులను, అపీహి = పొందుము.

తాత్పర్యము: ఓ అగ్నీ! సమీచీన మార్గమున శ్వానములను రెండింటి నతిక్రమించి వెళ్లుము. యమునకు సంబంధించిన రెండు కుక్కలు ప్రేతమునకు బాధకములుగా నుండును. ఆ శ్వానములను పరిత్యజించి సమీచీన మార్గమున ప్రేతమును గొనిపొమ్మని యర్థము. ఆ శ్వానములు సరమ యమ శునికి అపత్యములు. ఉపరిభాగమునందు గూడ రెండు కన్నులు కలవు కనుక ఆ శ్వానములు మొత్తము నాలుగు కన్నులు కలవి. చిత్ర వర్ణములు కలవి. శోభన మార్గమున వెళ్లిన పిమ్మట యమునితోఁ గూడ హర్షమును పొందుచున్న వారును, అభిజ్ఞులైన పితృదేవతలను పొందుము. ఇది చతుర్థ ఋక్కు.

5. మంత్రము. యౌ తే శ్వానౌ యమ రక్షితారౌ చతురక్షౌ పథిరక్షీ నృచక్షసౌ । తాభ్యాగ్ం రాజన్ వరిదేహ్యేనగ్ం స్వస్తి చాస్మా అనమీవం చ ధేహి (౦), ఇతి ॥

అర్థము: హే యమ! = ఓ యమధర్మరాజా!, తే = నీకు, రక్షితారౌ = గృహరక్షకములును, చతురక్షౌ = నాలుగు కన్నులు కలవియు, పథిరక్షీ = మార్గ రక్షకములును, నృచక్షసౌ = శ్రుతి స్మృతి పురాణాభిజ్ఞులైన పురుషులచే ప్రసిద్ధికెక్కఁజేయఁ బడినవియునగు, యౌ శ్వానౌ = ఏ శునకములు, విద్యేతే = ఉంటున్నవో, తాభ్యామ్ = ఆ శునకముల కొఱకు, హే రాజన్ = ఓ యమ ధర్మరాజా!, ఏనమ్ = ఈ ప్రేతమును, పరిదేహి = ఒసఁగుము. చ = మఱియు, అస్మై = ఈ ప్రేతము కొఱకు, స్వస్తి = క్షేమమును, అనమీవం చ = రోగాభావమును, ధేహి = సంపాదించుము.

తాత్పర్యము: ఓ యమ ధర్మరాజా! 'రక్షితారౌ' ఇత్యాది విశేషణ విశిష్టములైన నీ శ్వానములకు రెండింటికి ఈ ప్రేతము నొసఁగి ఈ ప్రేతమునకు క్షేమమును, రోగాభావమును సంపాదించుము. ఇది పంచమ ఋక్కు.

6. మంత్రము. ఉరుణసౌ వసుతృపా వులుబలౌ యమస్య దూతౌ చరతోకవత్సగ్ం అను । తా వస్మభ్యం దృశయే సూర్యాయ పునర్దత్తా వసుమద్యేహ భద్రమ్, ఇతి ॥

అర్థము: ఉరుణసౌ = దీర్ఘ నాసికా యుక్తులును, అసుతృపౌ = ప్రాణుల ప్రాణములను తీసికొని తృప్తిపొందువారును, ఉలుబలౌ = ప్రభూత బలయుక్తులునగు, హే యమస్య దూతౌ! = ఓ యమ దూతలారా!, అవశాన్ = ఆ ఉభయులు, అమ = అస్పాధీనులైన ప్రాణుల ననులక్షించి, చరతః = సంచరించుచున్నారు. సూర్యాయ దృశయే = సూర్య దర్శనమునకై, అద్య = ఈ దినమునందు, ఇహ = ఈ కర్మయందు, భద్రమ్ అసుమ్ = సమీచీనమైన ప్రాణమును, అస్మభ్యమ్ = మా కొఱకు, పునః = మఱల, దత్తౌ = ఒసఁగుఁ గాక.

తాత్పర్యము: 'ఉరుణసౌ' ఇత్యాది విశేషణ విశిష్టులైన ఓ యమ దూతలారా! మీరు అస్పాధీనులైన ప్రాణుల ననులక్షించి తిరుగుచున్నారు. అటువంటి మీరు సూర్య దర్శనమునకై ఈ దినమున ఈ కర్మయందు సమీచీనమైన ప్రాణమును మఱల మా కొసఁగుఁడు. ఇది షష్ఠ ఋక్కు.

7. మంత్రము. సోమ ఏకేభ్యః పవతే ఘృతమేక ఉపాసతే । యేభ్యో మధు ప్రధావతి తాగ్ంశ్చిదేవాపి గచ్ఛతాత్, ఇతి ॥

అర్థము: ఏకేభ్యః = కొందఱు యజమానుల కొఱకు, సోమః = సోమము, పవతే = వస్త్రముచే శోధితము (పూతము) అగుచున్నది. ఏకే = కొందఱు, ఘృతమ్ = ఘృతోపలక్షితమైన హవిర్యజ్ఞమును, ఉపాసతే = అనుష్ఠించు

చున్నారు. యేభ్యః = ఏ యజమానుల కొఱకు, మధు = మధువిద్య (బ్రహ్మయజ్ఞము), ప్రధావతి = ప్రవర్తిత మగుచున్నదో, తాంశ్చిత్ = వారి నందఱిని గూడ, అయమ్ = ఈ ప్రేతము, అపి గచ్ఛతాదేవ = అన్ని విధముల తప్పక పొందుఁగాక.

తాత్పర్యము: కొందఱు యజమానులు సోమయాగము నమస్థింతురు. మఱికొందఱు యజమానులు హవిర్యజ్ఞము నమస్థింతురు. కొందఱు యజమానులకొఱకు "అపో వా ఆదిత్యో దేవమధు" ఇత్యాదికమైన మధువిద్య ప్రవర్తిత మగును. ఇంక కొందఱు యజమానుల కొఱకు "యదథర్వాఙ్గిరసో మధోః కూల్యా" ఇత్యాది మధు ప్రాప్తి ఫలకమైన బ్రహ్మయజ్ఞము ప్రవర్తిత మగును. సోమయాజులకు, దర్శపూర్ణమాసాది యాజులకు, బ్రహ్మయజ్ఞ మధువిద్యాద్యనుష్ఠాతలకును లభించునట్టి పుణ్యలోకము ఈ ప్రేతమునకు కలుగుఁగాక. ఇది నవమ ఋక్కు.

8. మంత్రము. యే యుధ్యన్తే ప్రధనేషు శూరాసో యే తనుత్యజః। యే వా
సహస్రా దక్షిణా స్తాగ్ంశ్చిదేవాపి గచ్ఛతాత్, ఇతి ॥

అర్థము: యే = ఏ క్షత్రియులు, ప్రధనేషు = ప్రకృష్ట ధన నిమిత్తములైన సంగ్రామములందు, యుధ్యన్తే = యుద్ధము చేయుచున్నారో, యే శూరాసః = ఏ శూరులైన భటులు, తనుత్యజః = యుద్ధాభిముఖముగ శరీరమును త్యజించువారో, వా = లేదా, యే = ఏ పురుషులు, సహస్రదక్షిణాః = విశ్వజిదాది క్రతువులందు సహస్ర దక్షిణల నొసఁగువారో, తాంశ్చిత్ = వారి నందఱిని, అయమ్ = ఈ ప్రేతము, అపి గచ్ఛతాదేవ = అన్నివిధముల తప్పక పొందుఁగాక.

తాత్పర్యము: "ద్వావిమౌ పురుషౌ లోకే సూర్యమణ్డల భేదినౌ।
పరివ్రాడ్యోగ యుక్తశ్చ రణే చాభిముఖో హతః" ఇతి ॥
"ధర్మ్యాద్ధి యుద్ధా చ్ఛ్రేయోఽన్య త్క్షత్రియస్య న విద్యతే" ఇతి చ ॥

ఈ స్మృతి వాక్యములు యుద్ధాభిముఖముగ మృతులైన వారికి ఉత్తమ లోకము ప్రాప్తించునని చెప్పుచున్నవి. కనుక ఈ ప్రేతమునకుఁ గూడ యుద్ధము చేయుచు మరణించినవానికి లభించు నుత్తమ లోకము కాని, విశ్వజిదాది క్రతువుల నొనరించి అందు సహస్ర దక్షిణల నొసఁగిన వారికి లభించు నుత్తమ లోకము కాని తప్పక లభించుఁగాక. ఇది అష్టమ ఋక్కు.

9. మంత్రము. తపసా యే అనాధృష్యా స్తపసా యే సువర్గతాః। తపో యే
చక్రిరే మహత్తాగ్ంశ్చిదేవాపి గచ్ఛతాత్, ఇతి ॥

అర్థము: యే = ఏ పురుషులు, తపసా యుక్తాః = తపస్సుతో కూడిన వారగుచు, అనాధృష్యాః = ఎవరిచేతను తిరస్కరింపఁబడనివారై, వర్తన్తే = ఉంటున్నారో, యే = ఏ పురుషులు, తపసా = తా మమస్థించిన తపస్సుచే,

సువర్గతాః = స్వర్గమును పొందిరో, యే = ఏ పురుషులు, మహత్ తపః = గొప్ప తపస్సు చేసిరో, తాంశ్చిత్ = వారి నందఱిని, అయమ్ = ఈ ప్రేతము, అపి గచ్ఛతాదేవ = అన్నివిధముల తప్పక పొందుఁగాక.

తాత్పర్యము: కొందఱు పురుషులు ఈ లోకమున తపోయుక్తులై ఎవరిచేతను తిరస్కరింపఁబడనివారుగా నుందురు. మఱి కొందఱు తా మమస్థించిన తపస్సుచే స్వర్గమును పొందుదురు. కొందఱు మహాతపస్సు నమస్థింతురు. వారి కందఱికి లభించు పుణ్యలోకము ఈ ప్రేతమునకుఁ గూడ ప్రాప్తించుఁగాక. ఇచట తపస్వీత్వము మాత్రము చెప్పఁబడినది. "అనాధృష్యాః" అను పదముచే అణిమాది సిద్ధి పర్యంతమైన తపస్సు విక్షింపఁబడినది. (ఇది నవమ ఋక్కు. దీనితో నవర్చమైన యామ్య సూక్తము పూర్తి అయినది).

10. మంత్రము. అశ్వన్వతీ రేవతీః సగ్ంరభధ్వ ముత్తిష్ఠత ప్రతరతా సఖాయః।
అత్రా జహామ యే అసన్నశేవాః శివాన్వయమభి వాజా నుత్తరేమ (౨), ఇతి ॥

అర్థము: హే సఖాయః! = ఓ మిత్రములారా!, అశ్వవతీః = పాషాణ యుక్తములును, రేవతీః = ధన హేతు భూతములునైన (అపః = ఉదకములను), సంరభధ్వమ్ = ప్రవేశించుఁడు. ఉత్తిష్ఠత = ఉత్సాహవంతులగుచు ఉత్థిష్ఠులై తిరిగి వెళ్ళుఁడు. ప్రతరతా(త) = ఈ క్రమమున ప్రకర్షముగ కుల్యా త్రయమును తరించుఁడు. అత్రా(త్ర) = ఈ దహన దేశమునందు, అశేవాః = సేవింప శక్యములు కాని దుఃఖ విశేషములు, యే = ఏవి, అసన్ = పూర్వము ఉండెనో, తాన్ సర్వాన్ = వాని నన్నిటిని, జహామ = పరిత్యజింతుము. శివాన్ = సుఖ హేతువులైన, వాజాన్ = గతి విశేషములను, లేదా- అన్న విశేషములను గాని, అభి = అభిలక్షించి, వయమ్ = మనము, ఉత్తరేమ = ఉత్తీర్ణుల మగుదము.

తాత్పర్యము: దహన దేశమునఁగల కాలువలలోని ఉదకములందు స్నానము చేయుటకై జ్ఞాతులు పరస్పరము ఈ విధముగ సంబోధించఁబడుచున్నారు. ఓ మిత్రులారా! పాషాణములు (ఱాలు) కలవియు, ధన హేతువులునైన ఉదకములందు ప్రవేశించుఁడు. ఉత్సాహముగ పైకి లేచి తిరిగి వెళ్లుఁడు. ఈ క్రమమున మూఁడు కాలువలను ప్రకర్షముగ తరించుఁడు (దాఁటుఁడు). ఈ దహన దేశమునందు అనుభవింప నలవి కాని దుఃఖ విశేషములు ఏవి పూర్వ ముండెనో, వాని నన్నిటిని పరిత్యజింతుము. సుఖ హేతువులైన గతి విశేషములను లేదా- అన్న విశేషములను అభిలక్షించి మనము ఉత్తీర్ణుల మగుదము. (దహన దేశమునకు వెనుక ఉత్తర దిగభిముఖముగ మూఁడు కాలువలను (కుల్యలను) త్రవ్వి వానియందు ఱాలను, ఇసుకను చల్లి అయుగ్మములైన (బేసి సంఖ్యగల) నీటికడవలతో నీరు తోడి ఆ నీటితో జ్ఞాతులు ఈ మంత్రము చదువుచు స్నానము చేయవలెను).

11. మంత్రము. యద్వై దేవస్య సవితుః పవిత్రగ్ం సహస్రధారం విత్త మన్త
రిక్షే। యేనాపునా దిన్ద్ర మనార్త మార్త్యే తేనాహం మాగ్ం సర్వతనుం పునామి, ఇతి ॥

అర్థము: యత్ = ఏ త్రాడు, సవితుః దేవస్య = ప్రేరకుఁడైన సూర్య దేవునకు సంబంధియో, పవిత్రమ్ = శుద్ధికారణమునో, యత్ వై = ఏ శుల్బమే, సహస్రధారమ్ = అనేకములైన సందులు కలదియో, అన్తరిక్షే = అంతరిక్షమునందు,

వితతమ్ = వ్యాప్తమైనదో, యేవ = సూర్య రూపమైన శుల్బముచే, పురా = పూర్వము, ఆర్య్యే = దుఃఖమునుండి, ఇన్ద్రమ్ = ఇంద్రుని, అనార్తమ్ = దుఃఖ రహితునిగా, అపునాత్ = శోధించెనో, తేన = ఆ శుల్బముచే, అహమ్ = నేను, మామ్ = ప్రేతమునకు జ్ఞాతినైన నన్ను (మద్రూప శరీరమును), పునామి = శోధించుచున్నాను (పవిత్రముగాఁ జేయుచున్నాను).

తాత్పర్యము: ఈ ప్రేతమునకు జ్ఞాతినైన నేను నా శరీరమును ఈ శుల్బముచేత శోధించుచున్నాను. ఈ శుల్బము ప్రేరకుఁడైన సూర్యునకు సంబంధించినది. శుద్ధికారణము. అనేకములైన సందులు (సంధులు) కలది. అంతరిక్షమున వ్యాప్తమైనది. పూర్వము ఆర్యుఁడైన ఇంద్రుని అనార్తునిగాఁ జేసినది. (కాలువలకు వెనుక ఆకులు గల రెండు కొమ్మలను కొట్టి వానిని దుర్బలమైన త్రాటితో కట్టి దానితో జ్ఞాతులు పైని ఉంచుకొనవలెను).

12. మంత్రము. యా రాష్ట్రాత్పన్నా దపయన్తి శాఖా అభిమృతా నృపతే

మిచ్ఛమానాః । ధాతుస్తాః సర్వాః పవనేన పూతాః ప్రజయా స్మా

ప్రయ్యా వర్చసా సగ్ంసృజాథ ।

అర్థము: అభిమృతాః = అనుక్రమమున పూర్వము మృతులైన పురుషులు, నృపతిమ్ = మనుష్యులకు పాలకుఁడైన స్వామిని, ఇచ్ఛమానాః = కోరుచున్నవారై, పన్నాత్ = ప్రాప్తమైన రాష్ట్రాత్ = రాష్ట్రముమండి, యాః శాఖాః = ఏ శాఖలను, అపయన్తి = తొలఁగించుచున్నారో, తాః సర్వాః = ఆ శాఖలన్నియు, ధాతుః = ధాతృ సంబంధియైన, పవనేన = శుద్ధి హేతువైన వాయువుచే, పూతాః = శోధితములైనవి. తాదృశ్యః హే శాఖాః = అటువంటి ఓ శాఖలారా!, అస్మాన్ = మమ్ము, ప్రజయా = సంతానమునతోను, రయ్యా = ధనముతో, వర్చసా = తేజముతోను, సంసృజాథ = కలుపుఁడు.

తాత్పర్యము: పూర్వము అనుక్రమముగ మృతులైన పురుషులు మనుష్యులకు పాలకుఁడైన స్వామి కావలెనని కోరినవారై తమకు ప్రాప్తమైన రాష్ట్రమునుండి తొలఁగించిన శాఖ లన్నియు ధాతృ సంబంధియైన శుద్ధి హేతువగు వాయువుచే శోధితములైనవి. అటువంటి శాఖలారా! మమ్ము సంతానవంతులను, ధనవంతులను, తేజస్వంతులను చేయుఁడు. (శుల్బమున కధోభాగమున వెళ్లుచున్న జ్ఞాతులకు వెనుక పోవుచున్న దహనకర్తయైన పురుషుఁడు శాఖాద్వయముమ ఈ మంత్రముచే పైకి కదలించవలెను.)

13. మంత్రము. ఉద్వయం తమస్పరిపశ్యన్తో జ్యోతిరుత్తరమ్ । దేవం

దేవత్రా సూర్య మగన్మ జ్యోతిరుత్తమమ్, ఇతి ॥

అర్థము: వయమ్ = మేము, తమసః = తమస్సుకంటె, ఉత్తరమ్ = ఉత్కృష్టమైన, జ్యోతిః = సూర్య సంబద్ధమైన జ్యోతిస్సును, ఉత్పరిపశ్యన్తః = ఉత్కర్షముగ అంతటను చూచుచున్నవారమై, దేవత్ర = దేవతలలో, సూర్యమ్ = సూర్యుని, ఉత్తమం జ్యోతిః = ఉత్తమ జ్యోతీ రూపమునుగా, అగన్మ = పొందితిమి.

తాత్పర్యము: మేము తమో వినాశక మగుటచే ఉత్కృష్టమైన సూర్య తేజమును ఉత్కర్షముగ అంతటను చూచుచున్నవారమై దేవతల మధ్యమున సూర్య దేవుని ఉత్తమ జ్యోతీ రూపముగ పొందితిమి. (ఈ మంత్రమును పఠించుచు ఆదిత్యుని ప్రార్థించవలెను).

14. మంత్రము. ధాతా పునాతు సవితా పునాతు । అగ్నే స్తేజసా సూర్యస్య

వర్చసా (౩) ॥ ధేహ్యుత్తరేమాహ్మా వ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే షష్ఠ ప్రపాఠకే తృతీయోఽనువాకః ॥ ౩ ॥

అర్థము: ధాతా = జగత్సృష్టయగు ప్రజాపతి, అగ్నేః = అగ్ని సంబంధమైన, తేజసా = తేజస్సుచేత, పునాతు = నన్ను శోధించుఁగాక, సవితా = ప్రేరకుఁడైన దేవుఁడు, సూర్యస్య = సూర్య సంబంధమైన, వర్చసా = తేజస్సు చేత, పునాతు = నన్ను శోధించుఁగాక.

తాత్పర్యము: జగత్సృష్టయైన ప్రజాపతి అగ్ని సంబంధమైన తేజముచేతను, ప్రేరకుఁడైన దేవుఁడు సూర్య సంబంధమైన తేజముచేతను నన్ను శోధింతురు గాక. (జ్ఞాతులు ఈ మంత్రమును చదువుచు ఉదకములందు మునిగి స్నానము చేయవలెను).

షష్ఠ ప్రపాఠకమందు తృతీయానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే షష్ఠ ప్రపాఠకే చతుర్థోఽనువాకః ।

1. మంత్రము. యం తే అగ్ని మమన్థామ వృషభాయేవ వక్ష

వే । ఇమం తగ్ం శమయామసి క్షీరేణ చోదకేన చ, ఇతి ॥

అర్థము: హే ప్రేత శరీర! = ఓ ప్రేత శరీరమా!, తే = నీయొక్క, వక్షవే = పాకమునకై, వృషభాయేవ = పశువు కొఱకు వలె, యమ్ అగ్నిమ్ = ఏ యగ్నిని, అమన్థామ = మథించితిమో, తమ్ ఇమమ్ = ఆ యీ యగ్నిని, క్షీరేణ చ = క్షీరముచేతను, ఉదకేన చ = ఉదకముచేతను, శమయామసి = శాంతముగాఁ జేయుచున్నాము.

తాత్పర్యము: ఓ ప్రేత శరీరమా! నీవు పక్వమగుటకై పశువు కొఱకు మాదిరిగా మథించిన ఆ యీ అగ్నిని పయస్సుచేతను, ఉదకముచేతను శాంతముగాఁ జేయుచున్నాము. (మూఁడవ దినమునందుఁగాని, అయిదవ దినమునందుఁగాని, ఏడవ దినమునందుఁగాని అస్థులను సంచయనము చేయవలెను. అయిదు ఱుక్కులతో పాలతో కలసిన జలమును ఉదుంబర శాఖచే శరీరములందు అవోక్షణము చేయవలెను. ఇది ప్రథమ ఱుక్కు).

2. మంత్రము. యం త్వమగ్నే సమదహస్త్వము నిర్వాపయా పునః । క్ష్యామ్భా

రత్ర జాయతాం పాకదూర్వా వ్యల్కశా, ఇతి ॥

అర్థము: హే అగ్నే! = ఓ యగ్నీ!, త్వమ్ = నీవు, యమ్ = ఏ ప్రేతదేహమును సమదహః = బాగుగ దగ్ధము చేసితివో, త్వము = నీవే, పునః = మఱల, ఇహ = ఈ స్థానమునుండి తొలఁగించుము. అత్ర = ఈ దేశమునందు, క్ష్యామ్భాః = ఎంతయేని ఉదకముతోఁ గూడిన ఒకానొక ఓషధి, పాకదూర్వా = అల్పమైన గఱికతోఁ గూడినదియు, వ్యల్కశా = అనేకములైన కొమ్మలతోఁ గూడినదియునై, జాయతామ్ = పుట్టుఁగాక.

తాత్పర్యము: ఓ అగ్నీ! నీవు దగ్ధముచేసిన ప్రేతశరీరమును నీవే మఱల ఈ ప్రదేశమునుండి తొలఁగించుము. ఈ ప్రదేశమునందు కొంత ఉదకముతోఁ గూడినదియై ఒకానొక ఓషధి కొంచెము గఱికతోఁ గూడినదియు, వివిధ శాఖా యుక్తమునై పుట్టుఁగాక. ఇది ద్వితీయ ఱుక్కు.

3. మంత్రము. శీతికే శీతికావతి హ్లోదుకే హ్లోదుకావతి ।

మణ్డూక్యాసు సంగమయేమగ్ం స్వగ్నిగ్ం శమయ, ఇతి ॥

అర్థము: హే శీతికే! = చల్లని నీటితోఁ గూడిన ఓ భూమీ!, శీతికావతి = శీతల భూమి యుక్త స్థానమునందు, హే హ్లోదుకే! = అహ్లోద కారియైన క్షీరముతోఁ గూడిన ఓ భూమీ!, హ్లోదుకావతి = హ్లోదుకాయుక్త స్థాన విశేషమునందు, మణ్డూక్యాసు = మండూక ప్లవన యోగ్యములైన ఉదకములందు, ఇమం = ఈ ప్రేతదేహమును, సంగమయ = పొందించుము. అగ్నిమ్ = అగ్నిని, సుశమయ = బాగుగ శమింపఁజేయుము.

తాత్పర్యము: శీతికా = చల్లని నీటితోఁ గూడిన భూమి. హ్లోదుకా = ఆహ్లోదకారియైన క్షీరముతోఁ గూడిన భూమి. మణ్డూక్యాః = కప్పలు ఎగురుట కర్హములైన ఉదకములు. ఓ శీతిక భూమీ!, ఓ హ్లోదుక భూమీ! ఈ ప్రేతదేహమును శీతికా భూమియుక్త స్థాన విశేషము నందు, హ్లోదుకా భూమియుక్త స్థాన విశేషమునందును, మండూక ప్లవన యోగ్య జలములందును పొందించుము. అగ్నిని బాగుగ శమింపఁజేయుము (చల్లార్చుము). ఇది తృతీయ ఱుక్కు.

4. మంత్రము. శం తే ధన్వన్యా ఆపః శము తే సన్త్వనూక్యాః । శం తే

సముద్రియా ఆపః శము తే సన్తు వర్ష్యాః, ఇతి ॥

అర్థము: (హే ప్రేతదేహ! = ఓ ప్రేతదేహమా!), తే = నీకు, ధన్వన్యాః ఆపః = మరుదేశమున పుట్టిన ఉదకములు, శమ్ = సుఖహేతువు, సన్తు = అగుఁగాక. తే = నీకు, అనూక్యాః = జలసమృద్ధ దేశమున పుట్టిన ఉదకములు, శము = సుఖహేతువులే, సన్తు. తే, సముద్రియాః ఆపః = సముద్రమునఁ పుట్టిన ఉదకములు, శమ్ భవన్తు. తే, వర్ష్యాః = వర్షమునందు పుట్టిన ఉదకములు, శము, సన్తు.

తాత్పర్యము: ఓ ప్రేతదేహము నీకు ధన్వన్యాదులైన ఉదకములు సుఖ హేతువు లగుఁగాక. ఇది చతుర్థ ఱుక్కు.

5. మంత్రము. శం తే ప్రవత్వీ స్తనువే శము తే సన్తు కూప్యాః । శం తే

నీహారో వర్షతు శము పుష్వావశీయతామ్ (గ), ఇతి ॥

అర్థము: (హే ప్రేత! = ఓ ప్రేతమా!), ప్రవత్వీః = నదీగతములైన ఉదకములు, తే = నీయొక్క, తనువే = శరీరము కొఱకు, శమ్ = సుఖహేతువులు, సన్తు = అగుఁగాక. తే, తనువే, కూప్యాః = కూపోదకములు, శము = సుఖహేతువులే, సన్తు. తే, తనువే, నీహారః = మంచు, వర్షతు = వృష్టివలె స్రవించుఁగాక. తే, తనువే, పుష్వా = జలబిందువు, శము = సుఖము కొఱకే, అవశీయతామ్ = క్రిందపడుఁగాక. కూపము = నుయ్యి.

తాత్పర్యము: ఓ ప్రేతమా! నదీజలములు నీ శరీరమునకు సుఖహేతువు లగుఁగాక. కూపోదకములు సుఖహేతువు లగుఁగాక. హిమము వర్షమువలె స్రవించుఁగాక. జలబిందువు సుఖముకొఱకే క్రింద పడుఁగాక. ఇది పంచమ ఱుక్కు.

6. మంత్రము. అవసృజ పునరగ్నే పితృభ్యో యస్త ఆహుత శ్చరతి స్వధాభిః ।

ఆయు ర్వసావ ఉపయాతు శేషగ్ం సంగచ్ఛతాం తనువా జాతవేదః, ఇతి ॥

అర్థము: హే అగ్నే! = ఓ అగ్నీ!, యః = ఏ ప్రేత పురుషుఁడు, ఆహుతః = చితియందు మంత్రముచే సమర్పితుఁడగుచు, స్వధాభిః = స్వధాకార సమర్పిత జలాదులతోఁ గూడ, చరతి = సంచరించుచున్నాఁడో, తమ్ = ఆ ప్రేతమును, పితృభ్యః = పితృప్రాప్తికై, పునః = మఱల, అవసృజ = ప్రేరణ చేయుము. అయమ్ = ఈ ప్రేతము, ఆయుర్వసానః = ఆయువుతోఁ గూడినవాఁడై, శేషమ్ = శేషించిన భోగమును, ఉపయాతు = పొందుఁగాక. హే జాతవేదః! = ఓ యగ్నీ!, సోకయమ్ = ఆ యీ ప్రేత పురుషుఁడు, తనువా = శరీరముతో, సంగచ్ఛతామ్ = కలయుఁ గాక.

తాత్పర్యము: ఓ యగ్నీ! చితియందు మంత్రముచే సమర్పితుఁడై స్వధాకార సమర్పితములైన జలాదులతోఁ గూడ సంచరించుచున్న యీ ప్రేత పురుషుని పితృ ప్రాప్తికై మఱల ప్రేరణ చేయుము. ఈ ప్రేత పురుషుఁడు ఆయువుతోఁ గూడినవాఁడై శేష భోగమును పొందుఁగాక. ఓ యగ్నీ! అట్టి యీ ప్రేత పురుషుఁడు శరీరముతో సంగతుఁ డగుఁగాక. (ఈ మంత్రమును పఠించుచు దగ్ధమైన ప్రేత శరీరమునుండి అంగారములను దక్షిణ దిక్కున తీసివైచి స్రువముతో మూఁడు ఆహుతులను హోమము చేయవలెను. ఇది ప్రథమ ఋక్కు).

7. మంత్రము. సంగచ్ఛస్వ పితృభిః సగం స్వధాభిః సమిష్టాపూర్తేన పరమే

వ్యోమన్ । యత్ర భూమ్యై వృణసే తత్ర గచ్ఛ తత్ర త్వా దేవః సవితా దధాతు, ఇతి ॥

అర్థము: (హే ప్రేత! = ఓ ప్రేత పురుషా!, త్వమ్ = నీవు), పితృభిః = పితృ దేవతలతో, సంగచ్ఛస్వ = సంగతుఁడ వగుము. స్వధాభిః = స్వధాకార సమర్పితములైన ద్రవ్యములతో, సంగచ్ఛస్వ. పరమే వ్యోమన్ = ఉత్కృష్టమైన స్వర్గమునందు, ఇష్టాపూర్తేన = శ్రౌత స్మార్త కర్మ ఫలముతో, సంగచ్ఛస్వ. భూమ్యై = భూమియందు, యత్ర = ఏ స్థాన విశేషమునందు, వృణసే = జన్మమును కోరుచున్నావో, తత్ర = ఆ ప్రదేశమునందు, గచ్ఛ = పొమ్ము. సవితా దేవః = సవితృ దేవుఁడు, త్వా = నిన్ను, తత్ర = అచ్చట, దధాతు = స్థాపించుఁగాక.

తాత్పర్యము: ఓ ప్రేతపురుషా! నీవు పితృదేవతలతో కలయుము. 'స్వధా' అని ఉచ్చరించి సమర్పించిన ద్రవ్యములతో సంగతుఁడ వగుము. ఉత్కృష్టమైన స్వర్గమునందు నీవు పూర్వ మనుష్ఠించిన శ్రౌత స్మార్త కర్మల యొక్క ఫలమును అనుభవించుము. భూలోకమున ఏ ప్రదేశ విశేషమందు జన్మించవలెనని కోరుచున్నావో, ఆ స్థానమునందు సవితృ దేవుఁడు నిన్ను స్థాపించుఁగాక. ఇది ద్వితీయ ఋక్కు.

8. మంత్రము. యత్తే కృష్ణః శకునఆతుతోద పిపీలఃసర్ప ఉత వా శ్వాపదః ।

అగ్నిష్టద్విశ్వా దన్రణం కృణోతు సోమశ్చ యో బ్రాహ్మణ మావివేశ, ఇతి ॥

అర్థము: హే ప్రేత! = ఓ ప్రేతమా!, తే = నీయొక్క, (దేహే = శరీరమునందు), కృష్ణః శకునః = పక్షివిశేషము, యత్ = ఏ యంగమును, ఆతుతోద = కొంచెము బాధ కలదానినిగాఁ జేసెనో, పిపీలః వా = పిపీలిక (చీమ) కాని, సర్పః వా = సర్పము కాని, ఉత వా = లేదా, శ్వాదః = బాధాహేతువైన ఇతర జీవము కాని, ఆతుతోద, అగ్నిః = ఈ యగ్ని దేవుఁడు, తత్ = అంగమును, విశ్వాత్ = సర్వోపద్రవమునుండి, అనృణమ్ = ఋణ(ఉపద్రవ) రహితముగా, కృణోతు = చేయుఁగాక. యః సోమశ్చ = ఏ సోమ దేవుఁడును, బ్రాహ్మణమ్ = నీ బ్రాహ్మణ శరీరమును, ఆవివేశ = యాగకాలమందు ప్రవేశించెనో, (సోకపి = అతఁడు కూడ), అనృణమ్, కరోతు.

తాత్పర్యము: ఓ ప్రేతమా! నీ శరీరమునందు కృష్ణ శకునాదులు ఏ యంగమును కొంచెము బాధ కలదానినిగాఁ జేసినవో, ఈ యగ్ని ఆ యంగమును సర్వోపద్రవము నుండి ఉపద్రవ రహితముగాఁ జేయుఁగాక. యాగకాలమందు నీ బ్రాహ్మణ శరీరమువందు ప్రవేశించిన సోమ దేవుఁడు కూడ ఆ యంగమును ఉపద్రవ రహితముగాఁ జేయుఁగాక. ఇది తృతీయ ఋక్కు.

9. మంత్రము. ఉత్తిష్ఠతా స్తనువగ్ం సంభరస్వ మేహ గాత్ర మవహా మా

శరీరమ్ । యత్ర భూమ్యై వృణసే తత్ర గచ్ఛ తత్ర త్వా దేవః సవితా దధాతు ।

అర్థము: (హే ప్రేత! = ఓ ప్రేతమా!), అతః = ఈ దహన ప్రదేశమునుండి, ఉత్తిష్ఠ = లెమ్ము. తనువమ్ = శరీరమును, సంభరస్వ = సంపాదించుము. ఇహ = ఈ దహన దేశమందు, గాత్రమ్ = అంగమును, (ఏకమపి = ఒక దానిని కూడ), మావహా = పరిత్యజించకుము. శరీరమ్ అపి = శరీరమును కూడ, మావహ. భూమ్యై, యత్ర, వృణసే, తత్ర, గచ్ఛ, సవితా దేవః, త్వా, తత్ర, దధాతు. (ఈ పదములు 7వ మంత్ర వ్యాఖ్యానము నందు వ్యాఖ్యానించఁబడినవి).

తాత్పర్యము: ఓ ప్రేతమా! ఈ దహన దేశమునుండి లెమ్ము. శరీరమును సంపాదించుము. ఈ దహన దేశము నందు అంగమును, శరీరమును కూడ పరిత్యజించకుము. భూమియందలి యీ స్థానమునందు జన్మమును కోరుచున్నావో, ఆ స్థానమునందు పొమ్ము. సవితృ దేవుఁడు నిన్ను ఆ స్థానమందు స్థాపించుఁగాక.

10. మంత్రము. ఇదం తఏకం పర ఊ తఏకం తృతీయేన జ్యోతిషా సంవి

శస్వ । సంవేశన స్తనువై చారురోధి ప్రియో దేవానాం పరమే సధస్థే, ఇతి ॥

అర్థము: హే ప్రేత! = ఓ ప్రేతమా!, తే = నీకు సంబంధించిన, ఇదమ్ = ఇది, ఏకమ్ = ఒక అస్థి, ఉ = మఱియు, పరః = తరువాతదైన, తే = నీకు సంబంధించిన, ఏకమ్ = ఒక అస్థి, తృతీయేన జ్యోతిషా = పూర్వద్వయాపేక్షచే మూఁడవదైన అస్థి రూప ప్రకాశముతో, సంవిశస్వ = సంయుక్త మగుము. తనువై = శరీర సిద్ధికై, సంవేశనః = అన్ని అస్థులను కలుపువాఁడవై, చారురోధి = రమణీయుఁడ వగుము. పరమే సధస్థే = ఉత్కృష్టమైన సహోపవేశన స్థానమునందు, దేవానామ్ = దేవతలకు, ప్రియః = ప్రియుఁడవు, భవ = అగుము.

తాత్పర్యము: ఓ ప్రేతమా! ఇది నీకు సంబంధించిన ఒక అస్థి. తరువాతదైన ఇది ఒక అస్థి. ఈ రెండింటిని బట్టి మూఁడవదైన అస్థి రూప ప్రకాశముతో సంయుక్త మగుము. శరీర సిద్ధికై అన్ని అస్థులను కలుపువాఁడవై రమణీయుఁడ వగుము. ఉత్కృష్టమైన సహోపవేశన స్థానమునందు దేవతలకు ప్రియుఁడ వగుము. దేవతలతో కలసి ఒకచోట కూర్చున్న సమయమున వారికి ప్రియుఁడ వగుమని అర్థము. (ఈ మంత్రములోని 'ఇదం త ఏకమ్' అను భాగమును పఠించుచు రెండవ అస్థిని, 'పర ఊ త ఏకమ్' అని మూఁడవ అస్థిని, 'తృతీయేన జ్యోతిషా సంవిశస్వ' అని నాల్గవ అస్థిని', 'సంవేశన స్తనువై చారురోధి' అని అయిదవ అస్థిని, 'ప్రియో దేవానాం పరమే సధస్థే' అని ఆఱవ అస్థిని తీసికొనవలెను).

11. మంత్రము. ఉత్తిష్ఠ ప్రేహి ప్రద్రవేకః కృణుష్వ పరమే వ్యోమన్ ।

యమేన త్వం యమ్యా సంవిదానోత్తమం వాక మధిరోహేమమ్ ।

అర్థము: హే ప్రేత! = ఓ ప్రేతమా!, ఉత్తిష్ఠ = ఈ స్థానమునుండి లెమ్ము. ప్రేహి = ప్రకర్షముగ పొమ్ము. ప్రద్రవ = శీఘ్రముగ వెళ్లుము. పరమే వ్యోమన్ = ఉత్కృష్టమైన స్వర్గమునందు ఓకః = స్థానమును, కృణుష్వ = చేయుము. త్వమ్ = నీవు, యమేన = యమునితోను, యమ్యా = యముని భార్యతోను, సంవిదానా = ఐకమత్యమును పొందినదానవై, ఇమమ్ ఉత్తమం వాకమ్ = స్వర్గభోగమును, అధిరోహ = పొందుము.

తాత్పర్యము: ఓ ప్రేతమా! ఈ స్థానమునుండి లెమ్ము. లేచి ప్రకర్షముగ వెళ్లుము. గమన కాలమున శీఘ్రముగ పొమ్ము. వెళ్లి ఉత్కృష్టమైన స్వర్గమునందు స్థానమును కల్పించుకొనుము. పిమ్మట నీవు యమీ యము అనెడి స్త్రీ పురుషులతో ఉభయులతోను ఐకమత్యమును పొంది ఉత్తమమైన స్వర్గ భోగమును పొందుము. (నైని చెప్పిన విధముగ తీసిన ఆ అస్థులను ఉదకములచే ప్రక్షాళనము చేసి కుండలోనుంచుకొని లేపవలెను).

12. మంత్రము. అశ్మన్వతీ రేవతీ ర్యద్వ్రే దేవస్య సవితుః పవిత్రం యా

రాస్తాత్పన్నా దుద్వయం తమసస్పరి ధాతా పునాతు, ఇతి ॥

వివరణము: "అశ్మన్వతీ రేవతీః ।" ఇది తృతీయానువాకములోని దశమ మంత్రమునకు ప్రతీకము. 'యద్వ్రే దేవస్య సవితుః పవిత్రమ్ ।" ఇది ఏకాదశ మంత్రమునకు ప్రతీకము. 'యా రాస్తాత్పన్నాత్ ।' ఇది ద్వాదశ మంత్రమునకు ప్రతీకము. 'ఉద్వయం తమసస్పరి ।' ఇది త్రయోదశ మంత్రమునకు ప్రతీకము 'ధాతా పునాతు'. ఇది చతుర్దశ మంత్రమునకు ప్రతీకము. ఈ ప్రతీకములు గల మంత్రములు అచటనే వ్యాఖ్యానించఁబడినవి. (ఆ మంత్రములను పఠించుచు అస్థుల కుండను పలాశమునందు ఉంచి మృత్తికా స్నానము చేయువలెను).

13. మంత్రము. అస్మాత్త్వ మధిజాతోఽస్యయం త్వదధీజాయతామ్ ।

అగ్నయే వైశ్వానరాయ సువర్గాయ లోకాయ స్వాహా (౨), ఇతి ॥

అవశేయతాగ్ం సధస్థే పఞ్చ చ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే షష్ఠ ప్రపాఠకే చతుర్థోఽనువాకః ॥ ౪ ॥

వివరణము: మృతుఁడు సోమయాజి యైనచో ఈ మంత్రమును పఠించుచు పునర్దహనము చేయవలెనని "పునర్దహనాస్తం సోమయాజినః" అను కల్ప సూత్రమునందు చెప్పఁబడినది. పునర్దహన ప్రకారము ఆ కల్పమునందు "అథ యది పునః ధక్ష్యన్నః" ఇత్యాది సూత్రమునందు వివరించఁబడినది. ఈ "అస్మాత్త్వ మధిజాతోఽస్యయమ్" అను మంత్రము ద్వితీయానువాకము వందు వ్యాఖ్యానించఁబడినది.

షష్ఠ ప్రపాఠకమువందు చతుర్థానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే షష్ఠ ప్రపాఠకే పఞ్చమోఽనువాకః ।

1. మంత్రము. ఆయాతు దేవః సుమనాభి ర్ఊతిభి ర్యమో హ వేహ ప్రయతా
భిరక్తా । ఆసీదతాగ్ం సుప్రయతే హ బర్హిర్ఊర్జాయ జాత్యై మమ ॥
శత్రుహత్యై, ఇతి ॥

అవతారిక: ఈ పంచమానువాకమునందు యమయజ్ఞము అభిహిత మగుచున్నది. ఈ విషయము "యజ్ఞమయం స్వయం ప్రోక్తం ప్రవక్ష్యే బలి ముత్తమమ్ । మాసి మాసి తు కర్తవ్యోఽన్తకాయ తు బలిస్తథా" అను కల్ప సూత్రమునందు చెప్పఁబడినది.

అర్థము: దేవః యమః హ = ప్రసిద్ధుఁడైన యమ దేవుఁడు, సుమనాభిః = సౌమనస్యముతోఁ గూడిన, ఊతిభిః సహితః = మా రక్షణములతో కూడినవాఁడై, ఇహ = యమ యజ్ఞ మనెడి ఈ కర్మయందు, ఆయాతు = వచ్చుఁగాక. (తథా = ఆ విధముగ), ప్రయతాభిః = నియతములైన ఊతిభిః అక్తా = రక్షణములతో సంబద్ధయై, (యమీ వా = యముని భార్యయు), ఆయాతు = వచ్చుఁగాక. మమ = యజమానుఁడనైన వా యొక్క, ఊర్జాయ = అన్న సిద్ధికొఱకు, జాత్యై = ఉత్తమ జాతి సిద్ధి కొఱకు, శత్రుహత్యై = శత్రువధ కొఱకును, సుప్రయతే = సుష్ఠుగ నియతమైన, బర్హిషి హ = ప్రసిద్ధమైన ఈ యజ్ఞమునందు, ఏతౌ = ఈ దంపతులు, ఆసీదతామ్ = కూర్చుందురు గాక. (ఓమ్ = ఆవాహనము చేయుచున్నాను).

తాత్పర్యము: ప్రసిద్ధుఁడైన యమ దేవుఁడు సౌమనస్య యుక్తములైన మా రక్షణములతో కూడినవాఁడై ఈ యమ యజ్ఞమనెడి కర్మయందు వచ్చుఁగాక. ఆ విధముగ నియతములైన రక్షణములతో కూడినదియై యమియు (యముని భార్యయు) వచ్చుఁగాక. యజమానుఁడనైన వాకు అన్నము సిద్ధించుటకును, ఉత్తమ జాతి సిద్ధించుటకును, శత్రువధ కొఱకును ఈ దంపతులు సుష్ఠుగ నియతమైన ఈ యజ్ఞ కర్మయందు ఉపవసింతురు గాక. ఆ దంపతులను ఆవాహనము చేయుచున్నాను. మంత్రమునందలి 'హ' అనునది ప్రసిద్ధ్యర్థకము. 'వా' అనునది సముచ్చయార్థకము. ఆవాహనార్థమున 'ఓమ్' అను ప్రణవము అధ్యాహృతమైనది. ఈ మంత్రమును పఠించుచు యమయజ్ఞము నందు యమ దంపతుల నావాహనము చేయవలెను.

2. మంత్రము. యమే ఇవ యతమానే యదైతం ప్ర వాం భరన్మానుషా దేవ
యన్తః । ఆసీదతగ్ం స్వమ ు లోకం విదానే స్వాస్థే భవత మిద్దవే నః, ఇతి ॥

అర్థము: యత్ = ఎప్పుడు, యతమానే = ప్రయత్నము చేయుచున్న, యమే ఇవ = యమీ యములే అయిన మీరు, ఏతమ్ = వత్తురో, (తదానీమ్ = అప్పుడు), దేవయన్తః = తమ్ము దేవతలనుగా కోరుచున్న

మానుషాః = మానవులైన యజమానులు, వామ్ = మిమ్ము, ప్రభరన్ (ప్రభరన్తు) = ప్రకర్షముగ పోషింతురు గాక. స్వము లోకమ్ = స్వోచితమే అయిన స్థానమును, విదానే = తెలిసికొనుచున్నవారై, యువామ్ = మీరు, ఆసీదతమ్ = ఉపవసించుఁడు. నః = మాయొక్క, ఇన్దవే = ఆహ్లాదము కొఱకు, స్వాసస్థే = సుఖాసన స్థానమునందు, భవతమ్ = ఉండుఁడు.

తాత్పర్యము: ప్రయత్నము చేయుచున్న యమ దంపతులే అయిన మీరే ఈ కర్మయందు వచ్చినప్పుడు తమ్ము దేవతలనుగా కోరుచున్న మానవులైన యజమానులు మిమ్ము ప్రకర్షముగ పోషింతురు గాక. మీకు ఉచితమే అయిన స్థానమును తెలిసికొనుచున్నవారై మీరు కూర్చుండుఁడు. మా ఆహ్లాదమునకై సుఖకరమైన ఆసన స్థానము నందు ఉండుఁడు. (ఈ మంత్రమును చదువుచుఁ గూడ యమ దంపతుల నావాహనము చేయవలెను).

3. మంత్రము. యమాయ సోమగ్ం సునుత యమాయ జుహుతా హవిః ।
యమగ్ం హ యజ్ఞో గచ్ఛత్యగ్నిదూతో అరంకృతః ।

అర్థము: (హే ఋత్విజః! = ఓ ఋత్విజులారా!), యమాయ = యమదేవుని కొఱకు, సోమమ్ = లతాత్మకమైన సోమమును, సునుత = అభిషవము చేయుఁడు. (తథా = ఆ విధముగ), యమాయ = యమ దేవుని కొఱకు, హవిః = హవిస్సును, జుహోత = హోమము చేయుఁడు. అగ్నిదూతః = అగ్ని దూతగాఁ గలదియు, అరంకృతః = అనేకములైన అలంకార రూప ద్రవ్యములతో కూడినదియునగు, యజ్ఞః = ఈ యజ్ఞము, యమం హ = యమునే, గచ్ఛతి (గచ్ఛతు) = పొందుఁగాక.

తాత్పర్యము: ఓ ఋత్విజులారా! మీరు యమ దేవుని కొఱకు సోమలతను అభిషవము చేసి హోమము చేయుఁడు. ఈ యమ యజ్ఞము అగ్ని దూతగాఁ గలది. 'అగ్నిర్దేవానాం దూత ఆసీత్' అను శ్రుతియందు అగ్నికి దూతత్వ మామ్నాతమైనది. మఱియు అనేకములైన అలంకార రూప ద్రవ్యములతో కూడినది. అటువంటి ఈ యజ్ఞము యమ దేవునే పొందుఁగాక. (ఈ మంత్రము చదువుచు మధ్యమమైన ఉత్తరవేదియందు యమునకు హవిర్నివేదనము చేయవలెను).

4. మంత్రము. యమాయ ఘృతవద్ధవి ర్జుహోత ప్র চ তিষ্ঠত ।
স নో দেবেষ্বায়ম দ্দীর্ঘ মায়ুঃ প্রজীবসে ।

అర్థము: (హే ఋత్విజః! = ఓ ఋత్విజులారా!), యమాయ = యమునికొఱకు, ఘృతవత్ హవిః = ఘృత యుక్తమైన హవిస్సును, జుహోత = హోమము చేయుఁడు. చ = మీరును, ప్రతిష్ఠత = ప్రకర్షముగ నుండుఁడు. దేవేషు = దేవతలలో, సః = ఆ యముఁడు, నః = మాకు, ప్రజీవసే = ప్రకృష్టమైన జీవనము కొఱకు, దీర్ఘమ్ ఆయుః = దీర్ఘాయువును, ఆయమత్ = ప్రకర్షముగ నొసఁగుఁగాక.

తాత్పర్యము: ఓ ఋత్విజులారా! యమునికొఱకు నేతితో కూడిన హవిస్సును హోమము చేయుఁగాక. మీరును ప్రకర్షముగ నుండుఁడు. దేవతలలో ఆ యముఁడు ప్రకృష్ట జీవనముకొఱకు మాకు దీర్ఘాయువు నొసఁగుఁగాక. (పశ్చిమ దిక్కునందలి ఉత్తర వేదియందు యమునకు హవిర్నివేదనము చేయవలెను).

5. మంత్రము. యమాయ మధుమత్తమగ్ం రాజ్ఞే హవ్యం జుహోతన ।

ఇదం నమ ఋషిభ్యః పూర్వజేభ్యః పూర్వేభ్యః పథికృద్భ్యః (ం) ।

అర్థము: హే ఋత్విజః! = ఓ ఋత్విజులారా!, యమాయ రాజ్ఞే = యమ ధర్మరాజు కొఱకు, మధుమత్తమమ్ = మిక్కిలి మధురమైన, హవ్యమ్ = హవిస్సును, జుహోతన = హోమము చేయుఁడు. పూర్వజేభ్యః = సృష్ట్యాదియందు పుట్టినవారును, పూర్వేభ్యః = మాకంటె పూర్వులును, పథికృద్భ్యః = శోభనమైన మార్గమును చేయువారునగు, ఋషిభ్యః = ఋషులకొఱకు, ఇదమ్ = ప్రత్యక్షముగ, నమః = నమస్కారము, అస్తు = అగుఁగాక.

తాత్పర్యము: ఓ ఋత్విజులారా! మీరు యమ ధర్మరాజుకొఱకు అత్యంత మధురమైన హవిస్సును హోమము చేయుఁడు. ఋషులకు ప్రత్యక్షముగ ఈ నమస్కార మగుఁగాక. ఋషులు సృష్ట్యాదియందు పుట్టినవారు. కనుక మాకంటె పూర్వులు. శోభనమైన మార్గమును చేయువారు. (ఈ మంత్రము చదువుచు తూర్పు దిక్కునందలి ఉత్తరవేదియందు యమునకు హవిర్నివేదనము చేయవలెను).

6. మంత్రము. యోఽస్య కౌష్ఠ్య జగతః పార్థివస్యైక ఇద్వశీ । యమం

భఙ్గ్యశ్వో గాయ యో రాజాఽనపరోధ్యాఃఽ, ఇతి ॥

అర్థము: కౌష్ఠ్యః = ధనార్ష్టుడైన, యమః ఏకః ఇత్ = యముఁడొకఁడే, పార్థివస్య = పృథివీ సంబంధియైన, జగతః = జగత్తునకు, వశీ = వశముతోఁ గూడినవాఁడు. యః రాజా = ఏ యమరాజు, అనపరోధ్యః = ఎవనిచేతను నిషేధించుట కశక్యుఁడో, తమ్ = ఆ యమునిఁ గూర్చి, భఙ్గ్యశ్వః = భంగ్యశ్వ నామకమైన గీతమును, హే పురుష! = ఓ పురుషుఁడా!, గాయ = గానము చేయుము.

తాత్పర్యము: ధనార్ష్టుడైన యముఁ డొక్కఁడే సర్వ జగత్తును స్వాధీనము చేసికొనినవాఁడు. అతఁడు ఎవనిచేతను నిషేధింపఁబడనివాఁడు. ఓ పురుషుఁడా! అటువంటి యమునిఁ గూర్చి భంగ్యశ్వ నామకమైన గీతమును గానము చేయుము. భఙ్గీ = గీతిఃసంగీత శాస్త్రోక్తాం భఙ్గీమ్ అర్హతీతి భఙ్గ్యమ్. శ్రవణీయం శ్రవఃభఙ్గ్యం చ తత్ శ్రవఃభఙ్గ్యశ్వఃశాస్త్రీయ లక్షణోపేతత్వాత్ శ్రోత్ర సుఖకర మిత్యర్థఃసౌష్ఠ్య ఇత్యాదులైన మూఁడు యమగాథలచే మూఁడు మారులు ప్రదక్షిణము చేయుచు గానము చేయవలెను. ఇది ప్రథమ గాథ).

7. మంత్రము. యమం గాయ భఙ్గ్యశ్వో యో రాజాఽనపరోధ్యాఃఽ ।

యేనాఽఽపో నద్యో ధన్వాని యేన ద్యౌఃపృథివీ దృఢా, ఇతి ॥

అర్థము: యఃరాజా = ఏ యమ రాజు, అనపరోధ్యఃఽ = ఎవనిచేతను నిషేధింప నశక్యుఁడో, యేన = ఏ యమునిచే, ఆపఃఽ = ఉదకములు, (ధృతాఃఽ = ధరించఁబడినవో), యేన = ఏ యమునిచే, నద్యఃఽ = నదులు, ధృతాఃఽ, యేన, ధన్వాని = మరుస్థలములు (ధృతాని = ధరించఁబడినవో), యేన, ద్యౌఃఽ = దివి, ధృతా = ధరించఁబడినదో, యేన, దృఢా పృథివీ = దృఢమైన పృథివి, ధృతా = ధరించఁబడినదో, తమ్ = ఆ యమునిఁ గూర్చి, భఙ్గ్యశ్వఃఽ = భంగ్యశ్వ గీతమును, గాయ = గానము చేయుము.

తాత్పర్యము: అనపరోధ్యుఁడును, ఉదకాదులను ధరించినవాఁడునునగు యమరాజునుఁ గూర్చి శాస్త్రీయమును, శ్రవణీయమునగు భంగ్యశ్వ గీతమును గానము చేయుము. (ఇది ద్వితీయ యమగాథ).

8. మంత్రము. హిరణ్యకక్ష్యా న్స్థురా న్హిరణ్యాక్షా నయఃశఫాన్ ।

అశ్వా ననశ్వతో ధానం యమో రాజాఽభితిష్ఠతి, ఇతి ॥

అర్థము: అనశ్వతఃఽ = శత సంఖ్యాకములైన రథములు గల, యఃరాజా = ఏ యమరాజు, హిరణ్యకక్ష్యాన్ = బంగారపు ఆభరణములతోఁ గూడినవియు, సుధురాన్ = శోభనమైన రథ వహన స్థానము కలవియు, హిరణ్యాక్షాన్ = బంగారపు కన్నులు కలవియు, అయఃశఫాన్ = పాషాణ మార్గమందు రక్షణమునకై అయోమయములైన వలయములతోఁ గూడిన గొరిసెలు కలవియు అనశ్వతఃఽ = నశింపనివియునగు, అశ్వాన్ = గుఱ్ఱములను, అభితిష్ఠతి = రథములందు కూర్చుచున్నాఁడో, తాదృశఃయమఃరాజా = అటువంటి యమ రాజు, ధానమ్ = ఫలదానము నుద్దేశించి, (అత్ర = ఇచటకు, సమాగచ్ఛతు = బాగుగ వచ్చుఁగాక).

తాత్పర్యము: రథ శతము గల యమ ధర్మరాజు 'హిరణ్యకక్ష్యాన్' ఇత్యాది విశేషణ విశిష్టములైన అశ్వములను రథములందు కూర్చుచుండును. అట్టి యమ ధర్మరాజు ఫలదానము చేయుటకై యిచటకు బాగుగ వచ్చుఁగాక. (ఇది తృతీయ యమగాథ).

9. మంత్రము. యమో దాధార పృథివీం యమో విశ్వమిదం జగత్ ।

యమాయ సర్వమిత్తస్థే యత్ప్రాణ ద్వాయురక్షితమ్, ఇతి ॥

అర్థము: యమఃఽ = యముఁడు, పృథివీమ్ = సమస్త భూమిని, దాధార = ధరించెను. యమఃఽ = యముఁడు, ఇదం విశ్వం జగత్ = ఈ సర్వ జగత్తును, దాధార. యత్ = ఏది, ప్రాణత్ = ఈ జగత్తునందు శ్వాసయుక్తమో, యత్. వాయురక్షితమ్ అస్తి = ఏది వాయు రక్షితమైన వస్తువు కలదో, సర్వమిత్ = అదియంతము, యమాయ = యమునికొఱకు, తస్థే = అవస్థితమైనది.

తాత్పర్యము: యముఁడు పృథివిని, సర్వ జగత్తును ధరించెను. ఈ జగత్తునందు శ్వాస యుక్తమును, వాయు రక్షితమునైన సర్వమును యమునికొఱకే ఉన్నది. (ఈ మంత్రమునుండి అనువాకాంతము వఱకుఁగల సర్వమంత్రముల నుచ్చరించుచు హవి నుద్ధరించవలెను. ఇది ప్రథమ ఋక్కు).

10. మంత్రము. యథా॒ పఞ్చ॒ యథా॒ షడ్యథా॒ పఞ్చ॑ద॒శర్ష॑యః । య॒మం

యో వి॑ద్యా॒త్స బ్రూ॑యాద్య॒థైక ఋషి॑ ర్విజాన॒తే (౨), ఇతి ॥

అర్థము: పఞ్చ = పంచ భూతములు, యథా వర్తన్తే = ఏవిధముగ ఉంటున్నవో, షట్ = ఆఱు ఋతువులు, యథా, వర్తన్తే, పఞ్చదశ = పదునైదు తిథులు, యథా, వర్తన్తే. ఋషయః = వసిష్ఠాది ఋషులు, యథా = ఎట్లు, వర్తన్తే = ఉంటున్నారో, యః = ఏ పురుషుఁడు, యమమ్ = యముని, విద్యాత్ = తెలిసికొనునో సః = ఆ పురుషుఁడు, తమ్ = ఆ ప్రకారమును, బ్రూయాత్ = చెప్పుఁగాక (చెప్పుటకు శక్తుఁడు). యథా = ఏ ప్రకారముగ, ఏకః ఋషిః = సర్వజ్ఞుఁడైన ఒక్క పరమేశ్వరుఁడే, విజానతే = విశేషముగ జగత్తును తెలిసికొనుచున్నాఁడో, (తమ్ = ఆ ప్రకారాంతరమును, యమ మాహాత్మ్యాభిజ్ఞః ఏవ వక్తుమ్ = యమ మాహాత్మ్యమును తెలిసికొనినవాఁడే చెప్పుటకు, ఉత్సహతే = ఉత్సహించుచున్నాఁడు).

తాత్పర్యము: పంచ భూతములు, ఆఱు ఋతువులు, పదునైదు తిథులు ఏ ప్రకారముగ వర్తించుచున్నవో, వసిష్ఠాది మహర్షులు ఏ ప్రకారముగ వర్తించుచున్నారో, యముని తెలిసికొనిన పురుషుఁడే ఆ ప్రకారమును చెప్పుటకు సమర్థుఁడు. ఏ ప్రకారముగ సర్వజ్ఞుఁడైన పరమేశ్వరుఁ డొక్కఁడే విశేషముగ జగత్తును తెలిసికొనుచున్నాఁడో, ఆ ప్రకారాంతరమును యమ మాహాత్మ్యమును తెలిసికొనిన పురుషుఁడే చెప్పుట కుత్సహించును. యముఁడు నియంత యగుటవలన భూత ఋతు తిథ్యాదికమైన సర్వ జగత్తును యథా యథముగ ప్రవర్తింపఁ జేయుచున్నాఁడు కదా! ఇది ద్వితీయ ఋక్కు.

11. మంత్రము. త్రిక॑ద్రుకేభిః॒ పత॑తి॒ షడు॒ర్వీ రేక॒భి ద్బృ॒హత్ । గాయ॒త్రీ త్రి॒ష్టుప్ఛ

న్దాగ్ంసి॒ సర్వా॒ తా య॒మ ఆహి॑తా, ఇతి ॥

అర్థము: త్రికద్రుకేభిః = 'జ్యోతిః, గౌః, ఆయుః' అను మూఁడు యాగములచే, షట్ ఉర్వీః = 'ద్యౌశ్చ పృథివీ చ' ఇత్యాదులైన ఆఱు భూములను, పతతి = పొందుచున్నాఁడు. బృహత్ = పర బ్రహ్మము, ఏకమిత్ = ఒక్కటే. గాయత్రీ, త్రిష్టుప్ = గాయత్రీ త్రిష్టుబాదులు, ఛన్దాంసి = ఛందో రూపములుగ, వ్యవస్థితాని = వ్యవస్థితములు. సర్వా తా = ఆ సర్వజగత్తు, యమే = యమునియందు, ఆహితా = ప్రతిష్ఠితమైనది.

తాత్పర్యము: 'జ్యోతిర్గౌరాయురితి త్రికద్రుకాః' అని సూత్రకారుఁడు చెప్పియుండుట వలన జ్యోతిరాదులు మూఁడు యాగములు. "షణ్మోర్వీరగ్ం హసస్పాన్తు ద్యౌశ్చ పృథివీ చాఽఽప శ్చౌషధయశ్చోర్క్చ సూనృతా చ" = 'ద్యౌరాదులైన ఆఱు ఉర్వులు (భూములు) నన్ను పాపమునుండి రక్షించుఁగాక' అని శాఖాంతర

మంత్రమునందు ఆఱు భూములు ఆమ్నాతములైనవి. జ్యోతిరాది యాగ త్రయముచే ఆఱు ఉర్వులను పొందును. పరబ్రహ్మము ఒక్కటే. గాయత్ర్యాదులు ఛందో రూపమున వ్యవస్థితములు. ఈ విధముగ నానావిధ జగత్తు సర్వము యమునియందు ప్రతిష్ఠితమై యున్నది. (ఇది తృతీయ ఋక్కు).

12. మంత్రము. అహ॑రహ॒ ర్నయ॑మానో॒ గామశ్వ॒ం పురు॑ష॒ం జగ॑త్ । వైవ॑స్వతో॒

న తృ॑ప్యతి॒ పఞ్చ॑భి॒ ర్మాన॑వై ర్య॒మః, ఇతి ॥

అర్థము: వైవస్వతః = సూర్యుని కుమారుఁడైన, యమః = యముఁడు, పఞ్చభిః మానవైః = పంచ సంఖ్యాకులైన ముఖ్య దూతలతో, (సహితః సన్ = కూడినవాఁ డగుచు), అహరహః = ప్రతిదినము, గామ్ = గోవును, అశ్వమ్ = గుఱ్ఱమును, పురుషమ్ = పురుషుని, జగత్ = ఇత్యాది జగత్తును, నయమానః = యమలోకమునకుఁ గొనిపోవుచున్నవాఁడై, న తృప్యతి = తృప్తిని పొందుట లేదు.

తాత్పర్యము: సూర్యుని కుమారుఁడైన యముఁడు ఐదుగురు ముఖ్య దూతలతోఁ గూడినవాఁ డగుచు ప్రతిదినము గవాశ్వాది రూపమైన జగత్తును యమ లోకమునకు తీసికొనిపోవుచు తృప్తిని పొందుట లేదు. ప్రాణులను తీసికొనిపోవుటకై ఆలస్యము చేయఁడని అర్థము. (ఇది చతుర్థ ఋక్కు).

13. మంత్రము. వైవ॑స్వతే॒ వివి॑చ్యన్తే॒ యమే॒ రాజ॑ని తే జ॒నాః । యే చే॒హ

స॒త్యేనేచ్ఛ॑న్తే॒ య ఉ॒ చానృ॑తవాది॒నః, ఇతి ॥

అర్థము: ఇహ = ఈ లోకమునందు, యే చ = ఏ పురుషులును, సత్యేన ఇచ్ఛన్తే = సత్యముతో వర్తించుటకు ఇచ్ఛయించుచున్నారో, యే ఉ చ = ఏ జనులును కూడ, అనృతవాదినః = అసత్యమును చెప్పువారో, తే జనాః = ఆ ఉభయవిధ జనులు, వైవస్వతే యమే రాజని స్థితే సతి = సూర్యకుమారుఁడైన యమ ధర్మరాజు ఉండఁగా, (తద్భృత్యైః = ఆ యమ భటులచే), వివిచ్యన్తే = వేఱు చేయఁబడుచున్నారు.

తాత్పర్యము: ఈ లోకమునందు జనులు సత్యవాదులు, అసత్యవాదులు అని రెండు విధములుగ నున్నారు. ఆ ఉభయవిధ జనులును సూర్య కుమారుఁడైన యమ ధర్మరాజు ఉండఁగా యమ భటులు వేఱు చేయుచున్నారు. అనఁగా సత్యవాదులను స్వర్గమునకు, అసత్యవాదులను నరకమునకు తీసికొనిపోవుచున్నారని వివేకము. ఇది పంచమ ఋక్కు.

14. మంత్రము. తే రా॑జన్నిహ వివి॑చ్యన్తేఽథా య॑న్తి త్వా॒ముప॑ । దే॒వాగ్ంశ్చ॒

యే న॑మ॒స్యన్తి॒ బ్రాహ్మ॑ణాగ్ంశ్చాప॒చిత్య॑తి, ఇతి ॥

అర్థము: యే = ఏ పురుషులు, ఇహ = ఈ లోకమునందు, దేవాన్ = దేవతలను, నమస్యన్తి = పూజించుచున్నారో, యే = ఏ పురుషులు, బ్రాహ్మణాన్ = బ్రాహ్మణులను, అపచిత్యతి = సువర్ణ దానాదులచే పూజించుచున్నారో

తే = ఆ ఉభయవిధ జనులు కూడ, హే రాజన్! = ఓ యమధర్మరాజా!, ఇహ = నీ లోకమునందు, వివిధ్యన్తే = వేఱుచేయఁబడుచున్నారు. అథ = ఆ కారణమువలన, హే యమ! = ఓ యమ ధర్మరాజా!, సర్వేపి = అందఱును, త్వామ్ = నిన్ను, ఉపయన్తి = పొందుచున్నారు.

తాత్పర్యము: ఈ లోకమున కొందఱు జనులు దేవతలను ఉపాసించుచున్నారు. మఱికొందఱు జనులు బ్రాహ్మణులను సువర్ణ దానము, అన్నదానము మొదలగువానిచే పూజించుచున్నారు. ఆ ఉభయ విధ జనులు యమభటులచే వేఱుచేయఁ బడుచున్నారు. అనఁగా ఉపాసకులు బ్రహ్మలోకమునకు తీసికొనిపోఁబడుచున్నారని, దానాది కర్మ నిష్ఠులు స్వర్గ లోకమునకు తీసికొనిపోఁబడుచున్నారనియు అర్థము. అందువలన ఓ యమరాజా! అందఱును నిన్ను పొందుచున్నారు. ఇది షష్ఠ ఋక్కు.

15. మంత్రము. యస్మిన్వృక్షే సుపలాశే దేవైః సంపిబతే యమః ।

అత్రా నో విశ్పతిః పితా పురాణా అనువేనతి (౭), ఇతి ॥

పథికృద్భ్యో విజానతేఽనువేనతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే షష్ఠ ప్రపాఠకే పఞ్చమోఽనువాకః ॥ ౫ ॥

అర్థము: యమః = యమరాజు, దేవైః = ఇతర దేవతలతో కూడ, సుపలాశే = మంచి ఆకులతో కూడిన, యస్మిన్ వృక్షే = ఏ సోమసవన నామకమైన వృక్షమందు, సంపిబతే = కలసి సోమపానము చేయుచున్నాఁడో, అత్ర = ఈ వృక్షమందు, విశ్పతిః = ప్రజా స్వామియు, నః = మాకు, పితా = పితయునైన యముఁడు, పురాణాః = పురాతన దేవతలను, అనువేనతి = అనుసరించుచున్నాఁడు

తాత్పర్యము: యమ ధర్మరాజు శోభన పర్ణోపేతమైన సోమసవన నామక వృక్షమునందు సోమపానము చేయుచున్నాఁడు. "తదశ్వత్థః సోమసవనః" అను శ్రుత్యంతరము వలన సోమసవన మనఁగా అశ్వత్థమని యర్థము. ఈ సోమసవన వృక్షమందు ప్రజాస్వామియు, అస్మత్పితయునైన యముఁడు పురాతన దేవతల ననుసరించుచున్నాఁడు. ఇది సప్తమ ఋక్కు.

షష్ఠ ప్రపాఠకమునందు పంచమానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే షష్ఠ ప్రపాఠకే షష్ఠోఽనువాకః ।

1. మంత్రము. వైశ్వానరే హవిరిదం జుహోమి సాహస్రముత్సగ్ం శతధార మేతమ్

తస్మిన్నేష పితరం పితామహం ప్రపితామహం బిభరద్ధ్వమానే, ఇతి ॥

అవతారిక: పూర్వానువాకమునందు పితృమేధ గత యమ విశేష మంత్ర ప్రసంగమువలన బుద్ధిస్థమైన యమయజ్ఞ మభిహితమైన అది స్వతంత్రమైన పురుషార్థమే కాని పితృమేధాంగభూతము కాదు. ప్రాసంగికమైన యమయజ్ఞమును సమాప్తి చేసి ఇఁక పితృమేధ శేషమే చెప్పఁబడుచున్నది. "చయనాన్త మగ్నిచిత" ఇత్యాది సూత్రోక్త ప్రకారముగ అగ్నిచిద్విషయమైన లోష్టచయనము చెప్పఁబడుచున్నది.

అర్థము: వైశ్వానరే = అగ్నిసదృశమైన కుంభమునందు, సాహస్రమ్ = సహస్ర సంఖ్యోపేతమును, ఉత్సమ్ = ప్రవాహ రూపమును, శతధారమ్ = శతచ్ఛిద్రములందు పడుచున్న ధారలతో కూడినదియునగు, ఇదం హవిః = ఈ అన్నమిశ్ర దధి రూప హవిస్సును, జుహోమి = హోమము చేయుచున్నాను. ఏషః = ఈ వైశ్వానర (అగ్ని) దేవుఁడు, పిన్వమానే = వృద్ధినొందుచున్న (పూరింపఁబడుచున్న) కుంభమునందు, ఏతమ్ = అస్మదీయుఁడైన, పితరమ్ = తండ్రిని, పితామహమ్ = తాతను, (తండ్రియొక్క తండ్రిని), ప్రపితామహమ్ = ముత్తాతను (తండ్రియొక్క తాతను), బిభర్తు = భరించుఁగాక.

తాత్పర్యము: వైశ్వానర సదృశమైన కుంభమునందు సాహస్రాది విశేషణ విశిష్టమైన అన్నమిశ్ర దధి రూప హవిస్సును హోమము చేయుచున్నాను. ఈ వైశ్వానర దేవుఁడు హవిస్సుచే పూరింపఁబడుచున్న కుంభమునందు మా పితృ, పితామహ, ప్రపితామహులను భరించుఁగాక. (అగ్నిని జ్వలింపఁజేసి ఆ అగ్నికి వెనుక మూఁడు మోదుగు మండలను వఱచి వానిపైని అస్థికుంభము నుంచి దానిపైని శతాతృణ్ణను ఎత్తిపట్టుకొని మధుమిశ్రితమైన దధిని నింపుచు ఈ "వైశ్వానరే హవిరిదం జుహోమి" అను మంత్రమును పఠించవలెను).

2. మంత్రము. ద్రప్సశ్చస్కన్ద పృథివీమను ద్యామిమం చ యోనిమను

యశ్చ పూర్వః । తృతీయం యోనిమను సంచరన్తం ద్రప్సం జుహోమ్యను

సప్త హోత్రాః, ఇతి ॥

అర్థము: ద్రప్సః = బిందువు, పృథివీమను = పృథివి ననుసరించి, చస్కన్ద = పడెను, చ = మఱియు, ద్యామ్ = దివిని, ఇమం యోనిమ్ = ఈ అంతరిక్ష రూప స్థానమును, యశ్చ పూర్వః = 'పృథివీ మనుచస్కన్ద' అని పూర్వము చెప్పఁబడిన స్థాన విశేష మేది కలదో, తమ్ = ఆ స్థానమును, తృతీయం యోనిమ్ = ద్యులోక రూపమైన ఆదిత్య స్థానమును, అను చస్కన్ద = అనుసరించి పడెను, అను సప్త హోత్రాః = బిందువు పడిన

దిక్కుకంటె వ్యతిరిక్తములైన హోమయోగ్యములైన సప్తదిక్కులందు, సంచరన్తం ప్రవస్మ్ = పృథివ్యంతరిక్ష ద్యులోక స్థానములందు సంచరించుచున్న ఆ బిందువును, జుహోమి = హోమము చేయుచున్నాను.

తాత్పర్యము: 'వైశ్వానరో' అను మంత్రమునందు చెప్పఁబడిన విధముగ వైశ్వానరాగ్ని సదృశ కుంభమునందు హోమము చేయుచుండఁగా పృథివ్యాది స్థానత్రయమునందు పడి ఆ మూఁడు స్థానములందు సంచరించుచున్న హవిర్బిందువును అది పడిన దిక్కుకంటె వ్యతిరిక్తములైన హోమ యోగ్య సప్త దిక్కులందు హోమము చేయుచున్నాను. ఈ హవిర్బిందువు హుతమై ఆదిత్యాది స్థాన త్రయములందు సంచరించు ఉపకరించుచున్న విధముగ భావన చేయుచున్నానని అర్థము. ఈ యర్థమునే అగ్నౌ ప్రాస్తాకహుతి స్సమ్యగాదిత్య ముపతిష్ఠతే అను స్మృతి చెప్పుచున్నది. విక్షిప్తమైన హవిర్బిందువును రెండు ఋక్కులచే అభిమంత్రించవలెను. ఇది ప్రథమ ఋక్కు.

3. మంత్రము. ఇమగ్ం సముద్రగ్ం శతధార ముత్సం వ్యచ్యమానం

భువనస్య మధ్యే। ఘృతం దుహానా మదితిం జనాయాగ్నే మా

హిగ్ంసీః పరమే వ్యోమన్, ఇతి ॥

అర్థము: హే అగ్నే! = ఓ అగ్నీ!, సముద్రమ్ = సముద్రమువలె ప్రభూతమైనదియు, శతధారమ్ = శత సంఖ్యాకములైన ధారలతో కూడినదియు, ఉత్సమ్ = ప్రస్రవణ (సెలయూట) యుక్తమును, భువనస్య = భువనముయొక్క, మధ్యే = మధ్యమందు, వ్యచ్యమానమ్ = సేవించఁబడు చున్నదియు, ఘృతమ్ = ఘృతకారణమైన దధిని, దుహానామ్ = (నమ్) = వహించినదియు, అదితిమ్ = అఖండనీయమువగు, ఇమమ్ = ఈ కుంభమును, జనాయ = ప్రేత పురుషుని కొఱకు, మా హింసీః = హింసింపకుము. పరమే వ్యోమన్ = ఉత్తమమైన వివిధ రక్షణమునందు, (స్థితం కురు = ఉన్నదానిగాఁ జేయుము).

తాత్పర్యము: ఓ అగ్నీ! సముద్రాది విశేష విశిష్టమైన ఈ కుంభమును ప్రేత పురుషుని కొఱకు హింసింపకుము. ఉత్తమమైన వివిధ రక్షణమునందు ఉండునట్లుగఁ జేయుము. ఇది ద్వితీయ ఋక్కు.

4. మంత్రము. అపేత వీత వి చ సర్పతాతో యేఽత్র స్థ పురాణా యే చ

నూతనాः। అహోభి రద్భి రక్తుభి ర్వ్యక్తం యమో దదాత్వవసాన మస్మై, ఇతి ॥

అర్థము: హే యమదూతాः! = ఓ యమదూతలారా!, పురాణాः = ప్రాచీనులును, నూతనాः = నవీనులునైన యే యూయమ్ = ఏ మీరు, అత్র = ఈ అగ్నిక్షేత్రమునందు, స్థ = ఉండిరో, (తే సర్వే యూయమ్ = ఆ మీ రందఱు), అతः = ఈ అగ్ని క్షేత్రమునుండి, అపేత = తొలఁగి పొండు. వీత = పరస్పరము విడివడి వెళ్లుఁడు. విసర్పత = ఈ స్థానమునుండి విశేష దూరము వెళ్లుఁడు. అహోభిः = అహస్సులతోను, అక్తుభిः = రాత్రులతోను, అద్భిः = జలములతోను, వ్యక్తమ్ = విశేషముగ సంబద్ధమైన, ఇదమ్ = ఈ స్థానమును, యమः = యముఁడు, అస్మై = ఈ యజమానుని కొఱకు, దదాతు = ఇచ్చుఁగాక.

తాత్పర్యము: (యమునిచే నియుక్తులైన పురాతనులు, నవీనులునైన దూతలు ఇచట సంబోధించఁబడుచున్నారు). ఓ యమదూతలారా! అగ్ని క్షేత్రమునందు ఉంటున్న పురాతనులు, నవీనులునైన మీ రందఱు ఈ స్థానమునుండి తొలఁగి విడివిడిగా విశేష దూరము వెళ్లుఁడు. దివారాత్రములతోను, జలములతోను కూడియున్న యీ స్థానమును యముఁడు ఈ యజమానున కొసఁగుఁగాక. (ప్రేత దహనము జరిగిన స్మశాన భూమిని ఈ మంత్రము చదువుచు మోదుగు కొమ్మతోఁగాని, జమ్మి కొమ్మతోఁగాని తుడువవలెను).

5. మంత్రము. సవితైతాని శరీరాణి పృథివ్యై మాతు రుపస్థ ఆదధే।

తేభి ర్వ్యజ్యన్తా మఘ్న్యాయాः (ం), ఇతి ॥

అర్థము: సవితా = ప్రేరకుఁడైన పరమేశ్వరుఁడు, మాతుः = మాతృ స్థానీయమైన పృథివియొక్క, ఉపస్థే = ఉత్సంగమునందు, ఏతాని శరీరాణి = శరీరావయవ స్వరూపములైన అస్థులను, ఆదధే = స్థాపించెను. తేభిः (తైः) = నిమిత్త భూతములైన ఆ అస్థులచే, అఘ్న్యాయాः = గోజాతీయములైన బలీవర్దములు (ఎద్దులు), వ్యజ్యన్తామ్ = లాంగలము (వాగలి) చేత సంబంధింపఁబడిన వగుఁగాక.

తాత్పర్యము: ప్రేరకుఁడైన పరమేశ్వరుఁడు మాతృ స్థానీయమైన పృథివి యొక్క ఉత్సంగమునందు శరీరావయవ భూతములైన అస్థులను స్థాపించెను. నిమిత్త భూతములైన ఆ అస్థులచే ఎద్దులు నాఁగలిచే సంబంధింపఁబడుఁగాక. (ఈ మంత్రము చదువుచు ఆఁబు కాని, పంద్రెండు కాని, యిరువది నాలుగు కాని యెద్దులతో నాఁగలి కట్టవలెను).

6. మంత్రము. శునం వాహాः శునం నరాः శునం కృషతు లాఙ్గలమ్। శునం

వర్త్రా బధ్యన్తాగ్ం శున మష్ట్రా ముదిఙ్గ్ శునాశీరా శున మస్మాసు ధత్తమ్, ఇతి ॥

అర్థము: వాహాः = ఎద్దులు, శునమ్ = సుఖముగ, (వహన్తు = వహించుఁగాక). నరాः (నరాः) = మనుష్యులు, శునమ్ = సుఖముగ, (ప్రేరయన్తు = ప్రేరణ చేయుదురు గాక). లాఙ్గలమ్ = నాఁగలి, శునమ్ = సుఖముగ, కృషతు = దున్నుఁగాక. వర్త్రాः = చర్మమయములైన త్రాళ్లు, శునమ్ = సుఖముగ, బధ్యన్తామ్ = బంధింపఁబడుఁగాక. అష్ట్రామ్ = తీక్ష్ణాగ్ర లోహ యుక్తమును బలీవర్ద ప్రేరకమునైన దండమును, (హే కీనాశ! = ఓ యమా!) ఉదిఙ్గ్య = ఉద్యతము చేయుము. హే శునాసీరా (రౌ) = ఓ వాయ్వాదిత్యులారా!, శునమ్ = సుఖమును, అస్మాసు = మాయందు, ధత్తమ్ = సంపాదించుఁడు. లాఙ్గలం వహన్తీతి వాహాः = బలీవర్దాः = ఎద్దులు.

తాత్పర్యము: బలీవర్దములు సుఖముగ వహించుఁగాక. మనుష్యులు సుఖముగ ప్రేరణ చేయుదు గాక. నాఁగలి సుఖముగ దున్నుఁగాక. చర్మమయములైన త్రాళ్లు సుఖముగ బంధింపఁబడుఁ గాక. ఓ యమా! ప్రేరకమును, పదునైన లోహాగ్రము కలదియునగు దండమును ఉద్యతము చేయుము. ఓ వాయ్వాదిత్యులారా! మీరు మాయందు సుఖమును సంపాదించుఁడు. (రెండు ఋక్కులను చదువుచు పూర్వోక్తమైన స్మశాన భూమిని అక్కడ నాఁగటి చాలులు వీర్పడునట్లుగ దున్నవలెను. ఇది ప్రథమ ఋక్కు).

7. మంత్రము. శునాసీరా విమాం వాచం యద్దివి చక్రథుః పయః।

తేనేమా ముపసిఞ్చతమ్, ఇతి ॥

అర్థము: హే శునాసీరౌ! = ఓ వాయ్వాదిత్యులారా!, ఇమాం వాచమ్ = 'మాయందు సుఖమును సంపాదించుఁడు' అని పూర్వము చెప్పఁబడిన వాక్కును, (శ్రుత్వా = విని), దివి = అంతరిక్షమునందు, యత్ పయః = ఏ ఉదకమును, చక్రథుః = సంపాదించిరో, తేన = ఆ ఉదకముచే, ఇమామ్ = ఈ భూమిని, ఉపసిఞ్చతమ్ = తడుపుఁడు. శునః = వాయువు. సీరః = ఆదిత్యుఁడు.

తాత్పర్యము: ఓ వాయ్వాదిత్యులారా! 'మాయందు సుఖమును సంపాదించుఁడని' పూర్వము చెప్పఁబడిన వాక్కును విని అంతరిక్షమునందు మీరు సంపాదించిన ఉదకముచే ఈ భూమిని తడుపుఁడు. (ఇది ద్వితీయ ఋక్కు).

8. మంత్రము. సీతే వన్దామహే త్వార్వాచీం సుభగే భవ। యథా నః సుభగా

గా ససి యథా నః సుఫలా ససి, ఇతి ॥

అర్థము: హే సీతే! = ఓ నాఁగటి చాలా!, త్వా = నిన్ను, వన్దామహే = నమస్కరించు చున్నాము. హే సుభగే! = సౌభాగ్య యుక్తమైన ఓ లాంగలిపద్ధతీ!, యథా = ఏ ప్రకారముగ, నః = మమ్ముఁగూర్చి, సుభగా = సౌభాగ్య యుక్తవు, ససి = అగుచున్నావో, యథా = ఏ ప్రకారముగ, నః = మమ్ముఁగూర్చి, సుఫలా = శోభన ఫలోపేతవు, ససి = అగుచున్నావో, తథా = ఆ ప్రకారముగ, అర్వాచీ = అధోభాగమున ప్రసరించినదానవు, భవ = అగుము.

తాత్పర్యము: ఓ లాంగలిపద్ధతీ! నిన్ను నమస్కరించుచున్నాము సౌభాగ్య యుక్తమైన ఓ లాంగలపద్ధతీ! మమ్ముఁగూర్చి సౌభాగ్య యుక్తవు, శోభన ఫలోపేతవు నగుచున్న విధముగ అధఃప్రసృతవు కమ్ము. (ఈ మంత్రము చదువుచు నాఁగటి చాలులను చూడవలెను).

9. మంత్రము. సవితైతాని శరీరాణి పృథివ్యై మాతు రుపస్థ ఆదధే।

తేభి రదితే శం భవ, ఇతి ॥

అర్థము: సవితా, ఏతాని శరీరాణి, మాతుః, పృథివ్యై (పృథివ్యాః), ఉపస్థే, ఆదధే. (ఈ పదములు 5వ మంత్ర వ్యాఖ్యానమున వ్యాఖ్యానించఁబడినవి). హే అదితే! = ఓ భూమీ!, తేభిః = నిమిత్త భూతములైన ఆ అస్థులచే, శమ్ = సుఖహేతువు, భవ = అగుము.

తాత్పర్యము: ప్రేరకుఁడైన పరమేశ్వరుఁడు శరీరావయవ రూపములైన అస్థులను మాతృ స్థానీయమైన పృథివియందు స్థాపించెను. ఓ భూమీ! నిమిత్త భూతములైన ఆ అస్థులచే నీవు సుఖహేతువ వగుము. (ఈ మంత్రము చదువుచు దున్నిన భూమియొక్క మధ్యమందు అస్థి కుంభమును ఉంచవలెను).

10. మంత్రము. విముచ్యధ్వ మఘ్న్యియా దేవయానా అతారిష్మ తమసస్పా

ర మస్య। జ్యోతి రాపామ సువరగన్మ (ఎ), ఇతి ॥

అర్థము: హే అఘ్న్యియాః! = ఓ బలీవర్దములారా!, విముచ్యధ్వమ్ = విముక్తులు కండు. దేవయానాః = దేవతలను గూర్చి గమనము గల మేము, అస్య = ఈ మనుష్య జన్మ రూపమైన, తమసః = అంధకారము యొక్క, పారమ్ = పర భాగమును, అతారిష్మ = దాఁటితిమి. జ్యోతిః = స్వర్గమార్గ ప్రకాశకమైన సుకృత రూప సాధనమును, ఆపామ = పొందుదుము. సువః = స్వర్గమును, అగన్మ = పొందితిమి.

తాత్పర్యము: ఓ బలీవర్దములారా! విముక్తులు కండు. దేవతలను గూర్చి నడకను సాగించుచున్న మేము మనుష్య జన్మ రూపమైన అంధకారము యొక్క అవ్వలి దరిని దాఁటితిమి. స్వర్గ ప్రకాశకమైన సుకృత రూప సాధనమును పొందుదుము మేము స్వర్గము నొందితిమి. (ఈ మంత్రము చదువుచు దక్షిణ భాగమున ఎడ్లులను విడువవలెను).

11. మంత్రము. ప్ర వాతా వాన్తి పతయన్తి విద్యుత ఉదోషధీ ర్జిహతే

పిన్వతే సువః। ఇరా విశ్వస్మై భువనాయ జాయతే యత్పర్జన్యః

పృథివీగ్ం రేతసావతి, ఇతి ॥

అర్థము: యత్ = ఏ కారణమువలన, పర్జన్యః = మేఘము, పృథివీమ్ = భూమిని, రేతసా = తన యుదకముచేత, అవతి = రక్షించుచున్నాఁడో, తత్ = ఆ కారణము వలన, వాతాః = (ముందు భాగమున) గాలులు, ప్రవాన్తి = ప్రకర్షముగ పోవుచున్నవి. (తేన = ఆ గమనముచే), విద్యుతః = మెఱుపులను, పతయన్తి = పడవేయుచున్నవి. ఓషధీః (ఓషధయః) = ఓషధులు, ఉజ్జిహతే = ఉద్గమించుచున్నవి. సువః = స్వర్గ నిమిత్తమైన సుఖము, పిన్వతే = వృద్ధి నొందుచున్నది. విశ్వస్మై భువనాయ = సర్వలోకము కొఱకు, ఇరా = అన్నము, జాయతే = పుట్టుచున్నది.

తాత్పర్యము: మేఘము తన యుదకముచేత భూమిని రక్షించుట వలన పురోవాయువులు ప్రకర్షముగ పోవుచున్నవి (వీచుచున్నవి). దానిచే మెఱుపులను పడవేయుచున్నవి. ఓషధులు ఉద్గమించుచున్నవి. స్వర్గ నిమిత్తమైన సుఖము వృద్ధి నొందుచున్నది. సర్వ ప్రాణుల ఉపకారము కొఱకు అన్నము పుట్టుచున్నది. (ఈ మంత్రమును పఠించుచు ఉదక పాత్రముచే మేడికొమ్మతో ఉదకమును చల్లవలెను).

12. మంత్రము. యథా॑ య॒మాయ॑ హ॒ర్మ్య మవ॑ప॒న్పఞ్చ॑ మాన॒వాః । ఏ॒వం

వ॑పామి హ॒ర్మ్యం యథాఽసా॑మ జీవలో॒కే భూర॑యః, ఇతి ॥

అర్థము: యథా = ఏ విధముగ, (యమలోకే = యమ లోకమునందు), పఞ్చ = పంచ సంఖ్యాకులైన, మానవాః = మనుష్య రూప ముఖ్య యమదూతలు, హార్మ్యమ్ = హర్మ్యమునకు యోగ్యమైన గృహోపకరణ జాతమును, అవపన్ = సంపాదించిరో, ఏవమ్ = ఈ విధముగ, (అహమపి = నేను గూడ), హార్మ్యమ్ = గృహమునకు యోగ్యమైన గృహోపకరణ భూతమైన ఓషధి సమూహమును, వపామి = ప్రక్షేపించుచున్నాను. యథా = ఏ విధముగ, జీవలోకే = జనసమూహమునందు, భూరయః = ప్రభూతులముగా, వయమ్ = మేము, అసామ = అగుదుమో, తథా = ఆ విధముగ, (కుర్మః = చేయుచున్నాము).

తాత్పర్యము: యమలోకమునందు అయిదుగురు మనుష్య రూప ముఖ్య యమదూతలు గృహమునకు యోగ్యమైన గృహోపకరణ జాతమును సంపాదించిన విధముగ నేను గూడ గృహ యోగ్యమైన గృహోపకరణ భూతమైన ఓషధి సమూహమును చక్కఁగా విసరివేయుచున్నాను. జన సమూహమునందు మేము మహనీయులముగ నుండు విధముగ చేయుచున్నాము. (పాత్రమునందు సర్వౌషధులను కలిపి అంతటను చల్లవలెను).

13. మంత్రము. చిత॑ః స్థ పరి॒చిత॑ ఊర్ధ్వ॒చిత॑ః శ్రయధ్వం పి॒తరో॑

దే॒వతా॑ । ప్ర॒జాప॑తిర్వః సాదయతు॒ తయా॑ దే॒వత॑యా, ఇతి ॥

అర్థము: (హే శర్కరాః! = ఓ గండ్ర యిసుకలారా!, యూయమ్ = మీరు), చితః = సంపాదింపఁబడినవారు, స్థ = కండు. పరిచితః స్థ = అంతటను స్థాపించఁబడినవారు కండు. ఊర్ధ్వచితః శ్రయధ్వమ్ = అన్ని యిష్టకల కుపరిభాగమున సంపాదించఁబడినవారు కండు. (తాదృశీనాం యుష్మాకమ్ = అటువంటి మీకు), పితరః దేవతా = పితృదేవతలు దేవతలు. ప్రజాపతిః = ప్రజాపతి, వః = మిమ్ము, సాదయతు = ఇచట స్థాపించుఁ గాక. తయా = ఆ ప్రజాపతి రూప దేవతచే, (అఙ్గిరస్వత్ = అంగిరో మునులచే స్థాపించబడినవారు వలె, ధ్రువాః = స్థిరమైనవారలై, సీదత = ఉండుఁడు).

తాత్పర్యము: ఓ గండ్ర యిసుకలారా! మీరు సంపాదించఁబడినవారును, అంతటను స్థాపించఁబడినవారును, అన్ని యిష్టకలకు పైని స్థాపించఁబడిన వారును అగుఁడు. అటువంటి మీరు పితృదేవత్యలు. ప్రజాపతి మిమ్ము ఇచ్చట స్థాపించుఁగాక. అంగిరో మునులచో స్థాపించఁబడినవారై స్థిరముగ ఉన్న విధముగ ఆ ప్రజాపతి

దేవతచే స్థాపించఁబడినవారై స్థిరముగ నుండుఁడు. (ఈ మంత్రము చదువుచు అధికముగ గండ్రయిసుకను పఱచవలెను).

14. మంత్రము. ఆప్యా॑యస్వ॒, సం తే॑ (3), ఇతి ॥

వివరణము: "ఆపాయస్వ సమేతు తే" అను మంత్రమునకు, "ఆప్యాయస్వ" అనునది ప్రతీకము. "సం తే పయాగ్ంసి సముయన్తు వాజాః" అను మంత్రమునకు, "సం తే" అనునది ప్రతీకము. ఈ రెండు మంత్రములు "మా నో హిగ్ంసీ ర్జనితా" అను అనువాకమునందు వ్యాఖ్యానించఁబడినవి. ఈ మంత్రములు చదువుచు పూర్వోక్తమైన యిసుకను పోగు చేయవలెను.

షష్ఠానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే షష్ఠ ప్రపాఠకే పఞ్చమోఽనువాకః ।

1. మంత్రము. ఉత్తే తభ్నోమి పృథివీం త్వత్పరీమం లోకం నిదధన్మో అహగ్ం

రిషమ్ । ఏతాగ్ం స్థూణాం పితరో ధారయన్తు తేకత్రా యమః

సాదనాత్తే మినోతు, ఇతి ॥

అర్థము: (హే లోష్ట! = ఓ మట్టిగడ్డా!), తే = నీ కొఱకు, పృథివీమ్ = భూమిని, ఉత్తభ్నోమి = ఉత్కర్షముతో స్తబ్ధముగాఁ జేయుచున్నాను. (హే పృథివి! = ఓ భూమీ!), త్వత్పరి = నీపైని, ఇమం లోకమ్ = ఈ లోష్టమును, నిదధత్ = ఉంచుచు, అహమ్ = నేను, మో రిషమ్ = హింసను చేయుటలేదు. ఏతాం స్థూణామ్ = ఈ లోష్ట రూప స్తంబమును, తే = నీకు, (భారో యథా వ భవతి తథా = భారము కానివిధముగ), పితరః = పితృదేవతలు, ధారయన్తు = ధరింపఁజేయుదురు గాక. యమః = యముఁడు, హే లోష్ట! = ఓ లోష్టమా!, అత్ర = ఈ దేశమునందు, తే = నీయొక్క, సాదనాత్ = స్థాపన నిమిత్తము, మినోతు = స్థానము చేయుఁగాక.

తాత్పర్యము: ఓ లోష్టమా! నీకొఱకు పృథివిని ఉత్కర్షముతో స్తబ్ధముగ (దృఢముగ) చేయుచున్నాను. ఓ పృథివీ! నీపైని ఈ లోష్టమును స్థాపించుచు, నేను హింసను చేయుట లేదు. ఈ లోష్ట రూపమైన స్తంభమును నీకు భారము కానివిధముగ పితృ దేవతలు ధరింపఁజేయుదురు గాక. ఓ లోష్టమా! ఈ దేశమునందు నిన్ను స్థాపించుట నిమిత్తము యమ దేవుఁడు స్థానమును చేయుఁగాక. లోక్యతే = దృశ్యతే ఇతి, లోకః = లోష్టః. (యజమానుఁడు చూడకుండ ప్రతి దిక్కునందు ప్రతి మంత్రము చదువుచు మట్టిగడ్డలను ఉంచవలెను. ఇది ప్రథమ మంత్రము).

2. మంత్రము. ఉపసర్ప మాతరం భూమిం మేతా మురువ్యచసం పృథివీగ్ం సుశేవామ్ ।

ఊర్ణమ్రదా యువతి ర్దక్షిణావత్యేషా త్వా పాతు నిర్ఋత్యా ఉపస్థే, ఇతి ॥

అర్థము: హే లోష్ట! = ఓ లోష్టమా!, మాతరమ్ = మాతృస్థానీయమును, ఉరువ్యచసమ్ = బహువిస్తార మైనదియు, పృథివీమ్ = ప్రసిద్ధమును, సుశేవామ్ = సుష్ఠుగ సేవింపఁదగినదియునగు, ఏతాం భూమిమ్ = ఈ భూమిని, ఉపసర్ప = పొందుము. ఊర్ణమ్రదా = కంబళమువలె మృదు వైనదియు, యువతిః = నిత్య తరుణియు, దక్షిణావతీ = కౌశల యుక్తయునైన, ఏషా = ఈ పృథివి, ఉపస్థే = తన ఒడియందు, నిర్ఋత్యాః = పాపదేవతనుండి, త్వా = నిన్ను, పాతు = రక్షించుఁగాక.

తాత్పర్యము: ఓ లోష్టమా! 'మాతరమ్' ఇత్యాది విశేషణ విశిష్టమైన ఈ భూమిని పొందుము. ఊర్ణమదేత్యాది విశేషణ విశిష్టయైన యీ పృథివి తన ఒడియందు నిన్ను పాపదేవత సమీపమునుండి రక్షించుఁగాక. (ఇది ద్వితీయ మంత్రము).

3. మంత్రము. ఉచ్ఛ్రఞ్చస్వ పృథివి మా విబాధిథాః సూపాయనాస్మై

భవ సూపవఞ్చనా । మాతా పుత్రం యథా సిచాభ్యేనం భూమి వృణు, ఇతి ॥

అర్థము: హే పృథివి! = ఓ పృథివీ!, ఏనమ్ = ఈ లోష్టమును, ఉచ్ఛ్రఞ్చస్వ = ఉత్కర్షముచే సుఖయుక్తముగఁ జేయుము. మా విబాధిథాః = హింసింపకుము. అస్మై = ఈ లోష్టముకొఱకు, సూపాయనా = భోగద్రవ్యము, లేదా, నివాస స్థానము కలదానవుగాను, సూపవఞ్చనా = స్వేచ్ఛాగమనము కలదానవుగాను, భవ = అగుము. యథా = ఏ విధముగ, (లోకే = లోకమునందు), మాతా = తల్లి, పుత్రమ్ = పుత్రుని, సిచా = వస్త్రముచే ఆచ్ఛాదించుచున్నదో, తథా = ఆ విధముగ, ఏనమ్ = ఈ లోష్టమును, అభివృణు = అంతటను ప్రావరణమును (ఆచ్ఛాదనమును) చేయుము.

తాత్పర్యము: ఓ పృథివీ! ఈ లోష్టమును సుఖయుక్తముగఁ జేయుము. బాధించకుము. ఈ లోష్టమునకై నివాస స్థానము కలదానవుగాను, స్వేచ్ఛా గమనము కలదానవుగాను అగుము. లోకమునందు తల్లి పుత్రుని వస్త్రముచే ఆచ్ఛాదించుచున్న విధముగ ఈ లోష్టమునకు ప్రావరణమును చేయుము. (ఇది తృతీయ మంత్రము).

4. మంత్రము. ఉచ్ఛ్రఞ్చమానా పృథివీ హి తిష్ఠసి సహస్రం మిత ఉప హి

శ్రయన్తామ్ । తే గృహాసో మధుశ్చుతో విశ్వాహాస్మై శరణాः సన్త్వత్ర, ఇతి ॥

అర్థము: హే పృథివి! = ఓ పృథివీ!, హి = ఏ కారణమువలన, ఉచ్ఛ్రఞ్చమానా = ఉత్కర్షముగ సుఖమును చేయుచున్నదానవై, తిష్ఠసి = ఉంటున్నావో, తత్ = ఆ కారణమువలన, మితః = మీయమానములైన, సహస్రమ్ = సహస్ర లోష్టములు, ఉపశ్రయన్తామ్ = నిన్ను ఆశ్రయించుఁగాక. తే = ఆ సర్వ లోష్టములు, మధుశ్చుతః = మాధుర్య రసమును స్రవించునట్టి, గృహాసః = గృహములై, విశ్వాహా = అన్ని అహస్సులందు, అస్మై = ఈ స్థాపించఁబడుచున్న లోష్టమునకై, అత్ర = ఇచట, శరణాः = రక్షించునవి సన్తు = అగుఁగాక.

తాత్పర్యము: ఓ పృథివీ! నీవు ఉత్కర్షముగ సుఖమును కలుగఁజేయుచున్నావు కనుక మీయమానములైన ఆ సహస్ర లోష్టములు నిన్ను ఆశ్రయించుఁ గాక. లేదా, ముఖ్య లోష్టము నాశ్రయించుఁగాక. ఆ సర్వ లోష్టములు మాధుర్య రసమును స్రవించునట్టి గృహములై సర్వాహస్సులందు ఈ స్థాపించఁబడుచున్న లోష్టమునకై ఇచట రక్షించునవి అగుఁగాక. (ఇది చతుర్థ మంత్రము).

5. మంత్రము. ఏణీర్ధానా హరిణీ రర్జునీः సన్తు ధేనవः । తిలవత్సా ఊర్జమస్మై

దుహానా విశ్వాహా సన్త్వనపస్ఫురన్తీः (ం), ఇతి ॥

అర్థము: ధానాः = వేపుడుబియ్యము, లేదా, బొరుగులు, ఏణీः = మిశ్ర వర్ణములు కలవియు, హరిణీः = హరిత వర్ణములు కలవియు, అర్జునీः = శ్వేత వర్ణములు కలవియునగు, ధేనవः = ధేనువులుగా, సన్తు = అగుఁగాక. తిలవత్సాः = వత్స స్థానీయములైన తిలలు కల, ధానాः = ధానములు (బొరుగులు), అస్మై = ఈ

ప్రేతముకొఱకు, ఊర్జమ్ = అప్పరసమును, దుహానాః = కలిగించుచున్నవియు విశ్వాహా = సర్వాహస్సులందు, అనపస్ఫురన్తీః = ప్రాతికూల్య ప్రతిభాస రహితములునై, సన్తు = అగుఁగాక.

తాత్పర్యము: ధానములు మిశ్ర వర్ణములు, హరిత వర్ణములు, శ్వేత వర్ణములునైన ధేనువు లగుఁగాక. వత్స స్థానీయములైన తిలలు కల ధానములు ఈ ప్రేతము కొఱకు అన్న రసమును కలిగించుచున్నవియు, సర్వాహస్సులందు ప్రాతికూల్య ప్రతిభాస రహితములు నగుఁగాక. (ఈ మంత్రము చదువుచు నువ్వులు కలసిన ధానములను మూఁడు మారులు అపసవ్యముగ చల్లవలెను).

6. మంత్రము. ఏషా తే యమసాదనే స్వధా నిధీయతే గృహే।

అక్షితిర్నామ తే అసౌ, ఇతి ॥

అర్థము: (హే ప్రేత! = ఓ ప్రేతమా!), తే = నీకు, యమసాదనే = యమునకు స్థానమైన, గృహే = గృహమునందు, ఏషా స్వాధా = మంథ రూపమైన యీ స్వధ, నిధీయతే = స్థాపించఁబడుచున్నది. (హే దేవదత్త నామక ప్రేత! = ఓ దేవదత్త నామక ప్రేతమా!), తే = నీకు, అసౌ = భోజన రూపమైన యీ స్వధ, అక్షితిర్నామ = క్షయ రహితము కదా!

తాత్పర్యము: ఓ ప్రేతమా! నీకు యమునకు స్థానమైన గృహమునందు ఈ మంథ రూపమైన భోజనాత్మక స్వధ స్థాపించఁబడుచున్నది. దేవదత్త నామకమైన ఓ ప్రేతమా! ఈ స్వధ నీకు క్షయ రహితము కదా!. (మూఁకుడునందలి మంథమును దక్షిణ భాగమున నుంచవలెను. త్రచ్చిన మాత్రమున ఏర్పడునట్టి నీళ్ల కలియని మజ్జిగ మంథ మనఁబడును).

7. మంత్రము. ఇదం పితృభ్యః ప్రభరేమ బర్హి ర్దేవేభ్యో జీవన్త ఉత్తరం భరేమ।

తత్త్వమారోహన్నో మేధ్యో భవ యమేన త్వం యమ్యా సంవిదానా, ఇతి ॥

అర్థము: ఇదం బర్హిః = ఈ బర్హిస్సును, పితృభ్యః = పితరులకొఱకు, ప్రభరేమ = ప్రకర్షముగ ఆచ్ఛాదించుదుము, వయం తు = మేము మాత్రము, జీవన్తః = జీవించుచున్నవారమే అగుచు, దేవేభ్యః = దేవతలకొఱకు, అతిశయముగ ఉత్కృష్టతరమైన బర్హిస్సును, భరేమ = సంపాదింతుము. హే ప్రేత! = ఓ ప్రేతమా! త్వమ్ = నీవు, యమేన = యమునితోను, యమ్యా = యముని భార్యతోను, సంవిదానః = ఐకమత్యమును పొందినవాఁడనై, మేధ్యః = అమృత సేవన యోగ్యుఁడవు, భవ = అగుము.

తాత్పర్యము: ఈ బర్హిస్సును పితృదేవతల కొఱకు ప్రకర్షముగ ఆచ్ఛాదించుదుము. మేము పరమార్థ తత్త్వము నారోహింపనిచ్ఛ కలవారమై దేవతల కొఱకు మిక్కిలి ఉత్కృష్టమైన బర్హిస్సును సంపాదింతుము. ఓ ప్రేత పురుషా! నీవు యమునితోను, యమితోను ఐకమత్యమును పొందినవాఁడవై అమృత సేవన యోగ్యుఁడ వగుము. (ఈ మంత్రము చదువుచు మూల సహితముగ బర్హిస్సును దక్షిణ భాగమున ఆచ్ఛాదించవలెను).

8. మంత్రము. మా త్వా వృక్షౌ సంబాధిష్టాం మా మ్లాతా పృథివి త్వమ్ ॥

పితౄన్హ్యత్ర గచ్ఛాస్యేధాసం యమరాజ్యే, ఇతి ॥

అర్థము: హే ప్రేత! = ఓ ప్రేతమా!, త్వా = నిన్ను, వృక్షౌ = పూర్వాపర పరిధి రూపములైన యీ వృక్షములు, మా సంబాధిష్టామ్ = బాధించకుండుఁగాక. హే పృథివి! = ఓ పృథివీ!, త్వమ్ = నీవు, మాతా = మాతృ స్థానీయ వగుచు, మా బాధిష్ఠాః = బాధించకుము. హి = ప్రసిద్ధులైన, పితౄన్ = పితృ దేవతలను, అత్ర = ఇచట, హే ప్రేత! = ఓ ప్రేతమా!, గచ్ఛాసి = పొందుము. యమరాజ్యే = యముని రాజ్యమందు, ఏధాసమ్ (ఏధస్వ) = వృద్ధి నొందుము.

తాత్పర్యము: ఓ ప్రేతమా! నిన్ను పూర్వాపర పరిధి రూపములైన వృక్షములు బాధించకుండుఁగాక. ఓ పృథివీ! నీవు కూడ మాతృ స్థానీయ వగుచు బాధించకుము. ఓ ప్రేతమా! ప్రసిద్ధులైన పితృదేవతలను ఇచట పొందుము. యముని దేశమునందు వృద్ధి నొందుము. (రెండు ఋక్కులను పఠించుచు మోదుగు పుల్లలను పూర్వాపర భాగములందు, ఉత్తర దక్షిణ భాగములందును పరిధులుగా నుంచవలెను. ఇది ప్రథమ ఋక్కు).

9. మంత్రము. మా త్వా వృక్షౌ సంబాధేథాం మా మ్లాతా పృథివీ మహీ।

వైవస్వతగ్ం హి గచ్ఛాసి యమరాజ్యే విరాజసి, ఇతి ॥

అర్థము: (హే ప్రేత! = ఓ ప్రేతమా!), త్వా = నిన్ను, వృక్షౌ = దక్షిణోత్తర పరిధి రూపములైన వృక్షములు, మా సంబాధేథామ్ = బాధించకుండుఁగాక. మాతా = మాతృ స్థానీయము, మహీ = గొప్పదియునగు, పృథివీ = భూమి, మా బాధిష్ట = బాధించకుండుఁగాక. హి = ప్రసిద్ధుఁడైన, వైవస్వతమ్ = సూర్యపుత్రుఁడైన యముని, గచ్ఛాసి = పొందుము. యమరాజ్యే = యమునియొక్క దేశమునందు, విరాజసి = విశేషముగ ప్రకాశించుచున్నవాఁడ వగుము.

తాత్పర్యము: ఓ ప్రేతమా! నిన్ను దక్షిణోత్తర పరిధి రూపములైన వృక్షములు బాధించకుండుఁగాక. మాతృస్థానీయమును, గొప్పదియునగు పృథివి బాధించకుండుఁగాక. ప్రసిద్ధుఁడైన సూర్యపుత్రుఁడగు యముని పొందుము. యముని దేశమందు విశేషముగ రాజిల్లుము. (ఇది ద్వితీయ ఋక్కు).

10. మంత్రము. నళం ప్లవ మారోహైతం వనేన పథోకన్వహి। స త్వం

వనస్పతిర్భూత్వా సంతర ప్రతరోత్తర (ఽ), ఇతి ॥

అర్థము: (హే ప్రేత! = ఓ ప్రేతమా!) త్వమ్ = నీవు, నళమ్ = తృణ విశేష రూపమైన, ప్లవమ్ = ప్లవన హేతువైన, ఏతమ్ = దీనిని, ఆరోహ = అధిష్ఠించుము. తేన = ఆ ప్లవముచేత, పథః = మార్గమును, త్వమ్ = నీవు,

అన్విహి = అనుక్రమముగ పొందుము. సః త్వమ్ = అటువంటి నీవు, నళప్లవః = తృణ రూప ప్లవముతో కూడినవాఁడవు, భూత్వా = అయి, సంతర = పితృలోక మార్గ రూప సముద్రమును, బాగుఁగ దాఁటుము. ప్రతర = ప్రకర్షముగ దాఁటుము. ఉత్తర = ఉత్కర్షముగ దాఁటుము. నళము = జల మధ్యమున సముత్పన్నమైన తృణ విశేషము. ప్లవము = తెప్ప. ప్లవనము = ఈదుట. ఎగురుట.

తాత్పర్యము: ఓ ప్రేతమా! నీవు తృణ విశేష రూపమును, ప్లవన హేతువునగు ఈ తెప్ప నధిష్ఠించుము. ఆ తెప్పచేత మార్గములను అనుక్రమముగ పొందుము. అటువంటి నీవు తృణ విశేష రూపమైన తెప్పతో కూడినవాఁడవై పితృలోక మార్గ రూప సముద్రమును బాగుగ దాఁటుము. ప్రకర్షముగను, ఉత్కర్షముగను దాటుము. మార్గమునందు నానావిధోపద్రవ పరిహారాభిప్రాయముతో నానావిధ తరణము చెప్పఁబడినది. (ఈ మంత్రము చదువుచు తృణ విశేష రూపమైన తెల్లుబాణమును మధ్యమున ఉంచవలెను).

11. మంత్రము. స॒వి॒తైతాని॒ శరీ॑రాణి పృథి॒వ్యై మా॒తు రు॒పస్థ॒ ఆద॑ధే ।

తేభ్యః॑ పృథివి॒ శం భ॑వ, ఇతి ॥

అర్థము: ఏతాని శరీరాణి = శరీరావయవ రూపములైన యీ అస్థులను, మాతుః = మాతృ స్థానీయమైన పృథివి యొక్క, ఉపస్థే = ఒడియందు, సవితా = ప్రేరకుఁడైన దేవుఁడు, ఆదధే = అంతటను స్థాపించుచున్నాఁడు. హే పృథివి! = ఓ పృథివీ!, తేభ్యః = ఆ అస్థులకొఱకు, శం భవ = సుఖహేతు వగుము.

తాత్పర్యము: ప్రేరకుఁడైన దేవుఁడు శరీరావయవ రూపములైన యీ అస్థులను మాతృ స్థానీయమైన పృథివియొక్క ఒడియందు స్థాపించుచున్నాఁడు ఓ పృథివీ! ఆ అస్థులకొఱకు సుఖ హేతువగుము. (ఈ మంత్రమును చదువుచు అస్థులను పూర్వపు నేతితో తడిపి వేఱుగా కూర్చుండి చూడకుండ ఆ అస్థులను దర్భలందు ఉంచవలెను.)

12. మంత్రము. షడ్డో॑తా॒ సూర్య॑ం తే॒ చక్షు॑ర్గచ్ఛతు॒ వాత॑మా॒త్మా ద్యాం చ॒

గచ్ఛ॑ పృథి॒వీం చ॒ ధర్మ॑ణా । అ॒పో వా॑ గచ్ఛ॒ యది॒ తత్ర॑ తే హి॒త మోష॑

ధీషు ప్రతి॑తిష్ఠా॒ శరీ॑రైః, ఇతి ॥

అర్థము: షడ్డోతా = షడ్డోతృసంజ్ఞకుఁడు, మంత్రాభిమానియునగు దేవుఁడు, (అస్తి = కలఁడు. తదనుగ్రహేణ = ఆ షడ్డోతృ దేవానుగ్రహముచేత, హే ప్రేత! = ఓ ప్రేతమా!, తే = నీయొక్క, చక్షుః = చక్షురింద్రియము సూర్యమ్ = సూర్యుని, గచ్ఛతు = పొందుఁగాక. (ఈ మంత్రము ప్రథమానువాకమునందు వ్యాఖ్యానించఁబడినది. ప్రథమానువాకమున 21వ మంత్ర వ్యాఖ్యానమును చూఁడుఁడు).

13. మంత్రము. పర॑ం మృత్యో॒ అను॒పరే॑హి॒ పన్థా॒ం యస్తే॒ స్వ ఇత॑రో దేవ॒

యా॑నాత్ । చక్షు॑ష్మతే శృణ్వ॒తే తే॑ బ్రవీమి॒ మా నః॑ ప్ర॒జాగ్ం రీ॑రిషో॒

మోత వీ॒రాన్, ఇతి ॥

అర్థము: హే మృత్యో! = ఓ మృత్యు దేవా!, దేవయానాత్ = దేవమార్గముకంటె, ఇతరః = ఇతరమైన, యః = ఏ మార్గము, తే = నీకు, స్వః = స్వీయ మైనదో, తం పన్థామ్ = ఆ మార్గమును, అనుపరేహి = అనుక్రమమున పొందుము. చక్షుష్మతే = సాధుదర్శివియు, శృణ్వతే = మా విజ్ఞప్తులను వినువాఁడవునగు, తే = నీకొఱకు, బ్రవీమి = ఒక్క మాటను చెప్పుచున్నాను. నః = మాయొక్క, ప్రజామ్ = పుత్రాది రూప ప్రజను, మా రీరిషః = నశింపఁజేయకుము. ఉత = మఱియు, వీరాన్ = శూరులను, మా రీరిషః = నశింపఁజేయకుము.

తాత్పర్యము: ఓ మృత్యుదేవా! దేవమార్గముకంటె ఇతరమైన యే మార్గము నీకు స్వంతమైనది యేది కలదో, ఇతరమైన ఆ మార్గమును = అనుక్రమముగ పొందుము. నీవు సాధుదర్శివి. మా విన్నపములను వినువాఁడవు. అటువంటి నీకు ఒక మాట చెప్పుచున్నాను. మా పుత్రాది ప్రజను, శూరులను నశింపఁజేయకుము. (వస్త్రముచే అస్థి కుంభము నాచ్ఛాదించవలెను).

14. మంత్రము. శం వాత॒ః శగ్ం హి తే॒ ఘృణిః॒ శమ॑ తే స॒న్త్వోష॑ధీః ।

కల్ప॑న్తాం మే॒ దిశః॑ శ॒గ్మాః, ఇతి ॥

అర్థము: హే ప్రేత! = ఓ ప్రేతమా!, వాతః = వాయువు, తే = నీకు, శమ్ = సుఖమును, (కరోతు = చేయుఁగాక). ఘృణిః హి = ప్రసిద్ధుఁడును, దీప్యమానుఁడునగు నాదిత్యుఁడు, తే = నీకు, శమ్, కరోతు. ఓషధయః ఉ = ఓషధులు కూడ, తే = నీకు, శమ్ = సుఖహేతువులు, సన్తు = అగుఁగాక. దిశః = దిక్కులు, మే = నాకు, శగ్మాః = సుఖమును పొందించునవిగా, కల్పన్తామ్ = సమర్థము లగుఁగాక.

తాత్పర్యము: ఓ ప్రేతమా! వాయ్వాదిత్యులు నీకు సుఖమును చేయుదురుగాక. ఓషధులును నీకు సుఖహేతువు లగుఁగాక. దిక్కు లన్నియు నాకు సుఖమును కలిగించుటకై సమర్థము లగుఁగాక. (ఈ మంత్రము చదువుచు శరీరావయవ రూపములైన అస్థులను వస్త్రముచే నాచ్ఛాదించి ఉదకపాత్రముచే మేడికొమ్మచే అవోక్షణము చేయవలెను).

15. మంత్రము. పృథి॒వ్యాస్త్వా॑ లో॒కే సా॑దయామ్య॒ముష్య॒ శర్మ॑సి పి॒తరో॑

దే॒వతా॑ । ప్ర॒జాప॑తిస్త్వా సాదయతు॒ తయా॑ దే॒వత॑యా, ఇతి ॥

అర్థము: (హే ఇష్టకే! = ఓ యిష్టకా!), త్వా = నిన్ను, పృథివ్యాః = పృథివియొక్క, లోకే = స్థానమునందు, సాదయామి = స్థాపించుచున్నాను. అముష్య = ఈ ప్రేతమునకు, శర్మా = సుఖహేతువు, అసి = అగుచున్నావు. పితరః = పితృదేవతలు, తే = నీకు, దేవతాః = స్వామిభూతులు. ప్రజాపతిః = ప్రజాపతి దేవుఁడు, త్వా = నిన్ను, అత్ర = ఇచట, సాదయతు = స్థాపించుఁగాక. తయా దేవతయా = ఆ ప్రజాపతి దేవతచే, (స్థాపితా సతీ = స్థాపించఁబడిన దానవగుచు, అఙ్గిరస్వత్ = అంగిరో మునులచే స్థాపించఁబడి స్థిరమై ఉన్నవిధముగ, ధ్రువా = స్థిరమై, సీద = ఉండుము).

తాత్పర్యము: ఓ యిష్టకా! నిన్ను పృథివియొక్క స్థానమునందు స్థాపించుచున్నాను. ఈ ప్రేతమునకు నీవు సుఖహేతు వగుచున్నావు. పితృ దేవతలు నీకు స్వామిభూతులు. ప్రజాపతి దేవుఁడు నిన్ను ఇచట స్థాపించుఁగాక. నీవు ప్రజాపతి దేవతచే స్థాపించఁబడినదాన వగుచు అంగిరో మునులచే స్థాపించఁబడి స్థిరమై యున్నవిధముగ స్థిరమై యుండుము. (యజమానుఁడు ప్రతిదిక్కునందు చూడకుండ ఇష్టకలను ఈ మంత్రము చదువుచు ఉంచవలెను).

16. మంత్రము. అ॒న్తరి॑క్షస్య త్వా ది॒వస్త్వా॑ ది॒శాం త్వా॒ నాక॑స్య త్వా పృ॒ష్ఠే

బ్ర॒ధ్నస్య॑ త్వా వి॒ష్టపే॑ సాదయామ్య॒ముష్య॒ శర్మ॑సి పి॒తరో॑ దే॒వ

తా॑। ప్ర॒జాప॑తిస్త్వా సాదయతు॒ తయా॑ దే॒వత॑యా (౩), ఇతి ॥

అన॑పస్ఫురన్తీ॒ రుత్త॑ర దే॒వత॑యా॒ ద్వే చ॑ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే షష్ఠ ప్రపాఠకే సప్తమోఽనువాకః ॥ ౭ ॥

అర్థము: హే ద్వితీయేష్టకే! = ఓ రెండవ యిష్టకా!, త్వా = నిన్ను, అన్తరిక్షస్య = అంతరిక్షముయొక్క, లోకే = స్థానమందు, సాదయామి = స్థాపించుచున్నాను. హే తృతీయేష్టకే! = ఓ మూఁడవ యిష్టకా!, త్వా = నిన్ను, దివః లోకే = ద్యులోకము యొక్క స్థానమునందు, సాదయామి. హే చతుర్థేష్టకే!, త్వా, దిశామ్ = దిక్కులయొక్క, లోకే, సాదయామి. హే పఞ్చమేష్టకే!, త్వా, నాకస్య పృష్ఠే = స్వర్గముయొక్క ఉపరిభాగమునందు, సాదయామి. హే షష్ఠేష్టకే!, త్వా, బ్రధ్నస్య = ఆదిత్యునియొక్క, విష్టపే = స్థానమునందు సాదయామి. అముష్య = ఈ ప్రేతమునకు, శర్మా = సుఖ హేతువు, అసి = అగుచున్నావు. పితరః = పితృదేవతలు, తే = నీకు, దేవతా = స్వామిభూతులు. ప్రజాపతిః, త్వా, అత్ర, సాదయతు. తయా దేవతయా, స్థాపితా సతీ, అఙ్గిరస్వత్, ధ్రువా, సీద. (అముష్యేత్యాది పదములు 15వ మంత్ర వ్యాఖ్యానమున వ్యాఖ్యాతములైనవి).

తాత్పర్యము: ఓ ద్వితీయేష్టకాదులారా! మిమ్ము అంతరిక్షాదుల స్థానమునందు స్థాపించుచున్నాను. శేషము పూర్వవత్తు. ద్వితీయేష్టకే, లోకే, సాదయామి, ఇత్యాది పదములు అధ్యాహృతములు. సర్వత్ర అనుషంగ ద్యోతనార్థము 'సాదయామి' అని మఱల ఆమ్నాతమైనది. ("పృథివ్యాస్త్వా" అను 15వ మంత్రముచే తూర్పు దిక్కునందు ప్రథమేష్టకను ఉపధానము చేయవలెను. ఇచట అయిదు మంత్రములు కలవు. వీనితోఁ గూడ ఆఱు మంత్రములైనవి. ద్వితీయ, తృతీయ, చతుర్థ మంత్రములచే వరుసగా ద్వితీయ, తృతీయ, చతుర్థేష్టకలను ఉపధానము చేయవలెను. పంచమ మంత్రముచే పంచమేష్టకను మధ్య దిక్కునందు, షష్ఠ మంత్రముచే షష్ఠేష్టకను దక్షిణమునను ఉపధానము చేయవలెను.

సప్తమానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే షష్ఠ ప్రపాఠకేఽష్టమోఽనువాకః ।

1. మంత్రము. అపూపవాఁ ఘృతవాగ్ం శ్చరురేవ సీదతూత్తభ్నువ న్పృథివీం
ద్యాముతోపరి। యోనికృతఃఁ పథికృతఃఁ సపర్యత యే దేవానాం
ఘృతభాగా ఇహ స్థ। ఏషా తే యమసాదనే స్వధా నిధీయతే
గృహేకసౌ। దశాక్షరా తాగ్ం రక్షస్వ తాం గోపాయస్వ తాం తే పరి
దదామి తస్యాం త్వా మా దభన్నితరో దేవతా। ప్రజాపతిస్త్వా
సాదయతు తయా దేవతయా, ఇతి ॥

అర్థము: అపూపవాన్ = అపూపములు కలదియు, ఘృతవాన్ = అధిక ఘృతము కలదియునగు, చరుః = చరువనెడి పదార్థము, పృథివీమ్ = ఈ పృథివిని, ఉత్తభ్నువన్ = ఊర్ధ్వముగ స్తబ్ధముగాఁ జేయుచు, ఉత = మఱియు, ద్యామ్ = ద్యులోకమును, ఉపరి = ఊర్ధ్వభాగమున, ఉత్తభ్నువన్ = ఊర్ధ్వముగ స్తబ్ధముగాఁ జేయుచును, ఇహ = ఈ స్థానమందు (పూర్వ దిక్కునందు), సీదతు = కూర్చుండుఁగాక. దేవానామ్ = దేవతలలో, యే (యూయమ్) = ఏ దేవ విశేషములైన మీరు, ఇహ = ఈ ఉపధానమందు, ఘృతభాగాఃఁ = ఘృతమును సేవించువార్లై, స్థ = ఉంటున్నారో, తే = ఆ మీరు, యోనికృతఃఁ = స్థానమును కల్పించువారును, పథికృతఃఁ = మార్గమును చేయువారు నగుచు, సపర్యత = పరిచర్య చేయుఁడు.

అసౌ = ఈ దేవదత్త నామకుఁడవైన ఓ ప్రేతమా!, తే = నీకు, యమ సాదనే = యమునకు స్థానమైన, గృహే = గృహమువందు, ఏషా = ఈ స్వధ (చరురూపమైన అన్నము), నిధీయతే = మిక్కిలిగా ఉంచఁబడుచున్నది. దశాక్షరా = మంత్ర విశేష రూపమున దశ సంఖ్యాకములు గల, (యా = ఏ స్వధ, విద్యతే = ఉంటున్నదో), తామ్ = ఆ స్వధను, (హే ప్రేత! = ఓ ప్రేతమా!), రక్షస్వ = రక్షించుము. తామ్ = ఆ స్వధను, గోపాయస్వ = గోపనము చేయుము. తామ్ = ఆ స్వధను, తే = నీకొఱకు, పరిదదామి = అంతట నిచ్చుచున్నాను. అత్ర = ఇచట, దేవతా = దేవతా రూపులైన, యే పితరః = ఏ పితరులు, కలరో, (తే సర్వే = వా రందఱు, తస్యామ్ = ఆ స్వధయందు), త్వా = నిన్ను, మా దభన్ = హింసితునిగాఁ జేయకుందురు గాక. ప్రజాపతిఃఁ, త్వా, అత్ర, సాదయతు. తయా దేవతయా, అఙ్గిరస్వత్, ధ్రువా, సీద. ఈ ప్రజాపతి రిత్యాదికము పూర్వము వ్యాఖ్యాతము.

తాత్పర్యము: పిష్టవికారములైన పక్వ భక్ష్య విశేషములు అపూపములు. అన్న విశేషము చరువు. ఆ చరువు అపూపములు కలది, అధికముగ ఘృతముతో కూడియున్నది. అట్టి చరువు పృథివిని ఊర్ధ్వముగ స్తబ్ధముగఁ జేయుచుమ,

ద్యులోకమును ఊర్ధ్వభాగమున ఊర్ధ్వముగ స్తబ్ధముగఁ జేయుచును ఈ తూర్పు దిక్కునందు కూర్చుండుఁగాక. స్థానమును, మార్గమును కల్పించువారగుచు దేవతలు పరిచరింతురు గాక. దేవదత్త నామకుఁడవైన ఓ ప్రేతమా! యమునకు స్థానమైన గృహమునందు నీకై ఈ చరు రూప స్వధ మిక్కిలిగా స్థాపించఁబడుచున్నది.

ఓ ప్రేతమా! మంత్ర విశేష రూపమున పది అక్షరములు గల యీ స్వధను రక్షించుము. మఱియు గోపనము చేయుము. ఆ స్వధను నీ కొసఁగుచున్నాను. ఇచట దేవతా రూపమునఁ గల పితరు లందఱు స్వధయందు నిన్ను హింసింపకుందురు గాక. ఓ స్వధా! ప్రజాపతి నిన్ను ఇచట స్థాపించుఁగాక. శేషము పూర్వవత్తు. రక్షణము = స్వరూపమునకు ఉపద్రవము లేకుండుట. గోపనము = భోగ దశయందుఁ గూడ ఉపద్రవాభావము.

2. మంత్రము. అపూపవాఁ ఘృతవాఁ స్నీరవా న్దధివా న్మధుమాగ్ం శ్చరురేవ
సీదతూత్తభ్నువ న్పృథివీం ద్యాముతోపరి। యోనికృతఃఁ పథికృతఃఁ
సపర్యత తే దేవానాగ్ం శృతభాగాఃఁ క్షీరభాగ్తా దధిభాగ్తా మధు
భాగా ఇహ స్థ। ఏషా తే యమసాదనే స్వధా నిధీయతే గృహేకసౌ।
శతాక్షరా సహస్రాక్షరాఽయుతాక్షరాఽన్యతాక్షరా తాగ్ం రక్షస్వ
తాం గోపాయస్వ తాం తే పరిదదామి తస్యాం త్వా మా దభన్నిత
రో దేవతా। ప్రజాపతిస్త్వా సాదయతు తయా దేవతయా (౧), ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే షష్ఠ ప్రపాఠకే అష్టమోఽనువాకః ॥ ౮ ॥

వివరణము: అపూపవాన్, ఘృతవాన్ = పక్వమైన క్షీరము కలదియునగు, చరుఃఁ, పృథివీమ్, ఉత = మఱియు, ద్యామ్, ఉపరి, ఉత్తభ్నువన్, ఇహ = ఈ దక్షిణ దిక్కునందు, సీదతు. ఇది యొక మంత్రము. అపూపవాన్, క్షీరవాన్ = క్షీర మాత్రము కలదియునగు, చరుఃఁ, పృథివీమ్, ఉత, ద్యామ్, ఉపరి, ఉత్తభ్నువన్, ఇహ ఈ పశ్చిమ దిక్కునందు, సీదతు. ఇది యొక మంత్రము. అపూపవాన్, దధివాన్ = దధి కలదియునగు, చరుఃఁ, పృథివీమ్, ఉత, ద్యామ్, ఉపరి, ఉత్తభ్నువన్, ఇహ = ఈ ఉత్తర దిక్కునందు, సీదతు. ఇది యొక మంత్రము. అపూపవాన్, మధుమాన్ = మధువు(తేనె) కలదియునగు, చరుఃఁ, పృథివీమ్, ఉత, ద్యామ్, ఉపరి, ఉత్తభ్నువన్, ఇహ = ఈ మధ్య దిక్కునందు, సీదతు.

[1]దేవానామ్, యే యూయమ్, శృతభాగాః = పక్వక్షీరమును సేవించువారై, ఇహ, స్థ, తే యూయమ్, యోనికృతః, పథికృతః, సపర్యత. [2] దేవానామ్, యే యూయమ్, క్షీరభాగాః = క్షీర మాత్రమును సేవించువారై, ఇహ, స్థ, తే యూయమ్, యోనికృతః, పథికృతః, సపర్యత. [3]దేవానామ్, యే యూయమ్, దధిభాగాః = దధిని సేవించువారై ఇహ, స్థ, తే యూయమ్, యోనికృతః, పథికృతః, సపర్యత. [4] దేవానామ్, యే యూయమ్, మధుభాగాః =మధువును సేవించువారై, ఇహ, స్థ, తే యూయమ్, యోనికృతః, పథికృతః, సపర్యత.

అసౌ హే ప్రేత!, తే, యమసాదనే గృహే, ఏషా స్వధా, నిధీయతే. [1] శతాక్షరా = మంత్ర విశేష రూపమున శత సంఖ్యాకములైన అక్షరములు గల, యా స్వధా, విద్యతే, తామ్, రక్షస్వ. తామ్, గోపాయస్వ. తామ్, తే, పరిదదామి. [2] అసౌ హే ప్రేత!, తే, యమసాదనే గృహే, ఏషా స్వధా, నిధీయతే. సహస్రాక్షరా = మంత్ర విశేష రూపమున సహస్ర సంఖ్యాకములైన అక్షరములు గల, యా స్వధా, విద్యతే, తాం స్వధామ్, రక్షస్వ. తామ్, గోపాయస్వ. తామ్, తే, పరిదదామి. [3] అసౌ హే ప్రేత!, తే, యమసాదనే గృహే, ఏషా స్వధా, నిధీయతే. అయుతాక్షరా = మంత్ర విశేష రూపమున పదివేల అక్షరములు గల, యా స్వధా, విద్యతే, తామ్, రక్షస్వ. తామ్, గోపాయస్వ. తామ్, తే, పరిదదామి. [4] అసౌ హే ప్రేత!, తే, యమసాదనే గృహే, ఏషా స్వధా, నిధీయతే. అచ్యుతాక్షరా = నశ్వరము కాని అక్షరములు గల, యా స్వధా, విద్యతే, తామ్, రక్షస్వ. తామ్, గోపాయస్వ. తామ్, తే, పరిదదామి.

ప్రజాపతిః, త్వా, అత్ర, సాదయతు. తయా దేవతయా, అఙ్గిరస్వత్, ధ్రువా, సీద. ఇచట వ్యాఖ్యానించని పదము లన్నియు ఈ యనువాకమునందలి ప్రథమమంత్ర వ్యాఖ్యానమున వ్యాఖ్యానించఁబడినవి. ఈ మంత్రభాగము నాలుగు మంత్రములుగా విభజించఁబడినది. అనఁగా ప్రథమ మంత్రముతో కలసి మొత్తము అయిదు మంత్రములైనవి. యథాక్రమముగ ఒక్కొక్క మంత్రమును పఠించుచు ప్రాచ్యాది దిక్కులందు చరురూపమైన అన్నము నుంచవలెను. ఇచట మంత్రములకు సమన్వయము మాత్రము చూపఁబడినది. అర్థ తాత్పర్యములను ప్రథమ మంత్రమునకు వలెనే గ్రహించవలసినది. శృతమ్ = పక్వమైన క్షీరము. క్షీరమ్ = క్షీరమాత్రము. దధి = పెరుఁగు. మధు = తేనె.

అష్టమానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే షష్ఠ ప్రపాఠకే నవమోఽనువాకః ।

1. మంత్రము. ఏతాస్తే స్వధా అమృతాః కరోమి యాస్తే ధానాః పరికిరామ్యత్ర ।

తాస్తే యమః పితృభిః సంవిదానోఽత్ర ధేనూః కామదుఘాః కరోతు, ఇతి ॥

అర్థము: (హే ప్రేత! = ఓ ప్రేతమా!), తే = నీకొఱకు, అత్ర = ఈ చితియందు, యాః ధానాః = ఏ ధానములను (వేపుడు బియ్యము, లేక- బొరుగులు), పరికిరామి = అంతటను విసరివేసితినో, ఏతా ధానాః = ఈ ధానములను, తే = నీకొఱకు, అమృతాః = వినాశ రహితములైన, స్వధాః = అన్నరూపములనుగా, కరోమి = చేయుచున్నాను. యమః = యమదేవుఁడు, తే = నీకొఱకు, పితృభిః = పితృదేవతలతో, సంవిదానః = ఐకమత్యము నొందినవాఁడగుచు, తాః = ఆ ధానములను, అత్ర = ఈ స్థానమునందు, కామదుఘాః = కోరికలను పొందించునట్టి, ధేనూః = ధేను రూపములనుగా, కరోతు = చేయుఁగాక.

తాత్పర్యము: ఓ ప్రేతమా! నీకై యిచట విక్షిప్తములైన ధానములను నీకొఱకు వినాశ రహితములైన అన్నరూపములనుగాఁ జేయుచున్నాను. యమ దేవుఁడు నీకొఱకు పితృ దేవతలతో ఐకమత్యము నొందినవాఁడగుచు ఆ ధానములను కోరికల నొసఁగునట్టి ధేను రూపములనుగాఁ జేయుఁగాక. (ఈ మంత్రము చదువుచు నువ్వులతో కలసిన ధానములను అంతటను చల్లవలెను).

2. మంత్రము. త్వా మర్జున్యౌషధీనాం పయో బ్రహ్మాణ ఇద్విదుః ।

తాసాం త్వా మధ్యాదాదదే చరుభ్యో అపిధాతవే, ఇతి ॥

అర్థము: హే అర్జున! = అర్జున నామకమైన ఓ తృణ విశేషమా!, త్వామ్ = నిన్ను, బ్రహ్మాణః = అభిజ్ఞులైన బ్రాహ్మణులు, ఓషధీనాం పయః ఇత్ = సర్వౌషధుల యొక్క సారముగానే, విదుః = తెలిసికొనుచున్నారు. తాసామ్ = ఆ ఓషధులయొక్క, మధ్యాత్ = మధ్యమునుండి, త్వా = నిన్ను, చరుభ్యః అపిధాతవే = చరువుల (అన్నముల) ను మఱుగుపఱచుటకై, ఆదదే = తీసికొనుచున్నాను (తీసికొని స్థాపించుచున్నాను).

తాత్పర్యము: త్వామర్జునేత్యాది మంత్రములందు తృణ విశేష వాచకములైన అర్జున దూర్వా కాశ దర్భ శబ్దములు కలవు. అర్జున మనఁగా కసవు(గడ్డి) తృణవిశేషము. ఓ తృణవిశేషమా! నిన్ను అభిజ్ఞులైన బ్రాహ్మణులు ఓషధుల సారమునుగానే తెలిసికొనుచున్నారు. ఆ ఓషధుల మధ్యము నుండి నిన్ను తీసికొని చరువుల (అన్నముల)ను మఱుగుపఱచుటకై స్థాపించుచున్నాము. (యజమానుఁడు ఈ మంత్రము చదువుచు ఓషధులలోని అర్జున మనెడి తృణవిశేషమును తూర్పు దిక్కునందు చూడకుండ స్థాపించవలెను.

3. మంత్రము. దూర్వాణాగ్ం స్తమ్బ మాహరైతాం ప్రియతమాం మమ। ఇమాం

దిశం మనుష్యాణాం భూయిష్ఠామను విరోహతు, ఇతి ॥

అర్థము: (హే ప్రేత! = ఓ ప్రేతమా!), దూర్వాణామ్ = గఱికలయొక్క, స్తమ్బమ్ = స్తంబమును, ఆహర = స్వీకరించుము. ఏతామ్ = ఈ గఱికను, మమ = నాకు, ప్రియతమామ్ = అత్యంతము ప్రియమునుగా, (విద్ధి = తెలిసికొనుము), మనుష్యాణామ్ = మనుష్యులకు సంబంధించిన, ఇమాం దిశమ్ అను = ఈ దక్షిణ దిక్కు ననుసరించి, సా = ఆ దూర్వ, భూయిష్ఠా = అధికమైనదై, విరోహతు = మొలచుఁగాక.

తాత్పర్యము: ఓ ప్రేతమా! గఱికలయొక్క స్తంబమును స్వీకరించుము. ఈ గఱిక నాకు మిక్కిలి ప్రియమైనదని తెలిసికొనుము. మనుష్య సంబంధినియైన ఈ దక్షిణ దిక్కునందు ఆ గఱిక వివిధములైన అంకురములను పుట్టించుఁగాక. ఈ మంత్రము చదువుచు దక్షిణ దిక్కునందు గఱిక స్తంబమును స్థాపించవలెను.

4. మంత్రము. కాశానాగ్ం స్తమ్బ మాహర రక్షసా మపహత్యై। య ఏతస్యై

దిశః పరాభవన్నభూయవో యథా తే నాభవాన్పునః, ఇతి ॥

అర్థము: హే ప్రేత! = ఓ ప్రేతమా!, కాశానామ్ = కాశ అను తృణములయొక్క (తెల్లుయొక్క), స్తమ్బమ్ = స్తంబమును, రక్షసామ్ = రాక్షసులయొక్క, అపహత్యై = నాశము కొఱకు, ఆహర = స్వీకరించుము. ఏతస్యై (స్యాః) దిశః = ఈ పశ్చిమ దిక్కునకు, అభూయవః = పాపమును (ఉపద్రవమును) కోరుచున్నవారగు, యే = ఏ శత్రువులు, పరాభవన్ = పరాభవ కర్తలుగా ఉండిరో, తే = ఆ వైరులు, యథా పునః నాభవన్ = ఇఁక ముందు ఉండనివా రగునట్లుగ, కాశస్తమ్బం స్వీకురు = తెల్ల కట్టను స్వీకరించుము.

తాత్పర్యము: ఓ ప్రేతమా! ఈ పశ్చిమ దిక్కునకు ఉపద్రవమును కోరుచు పరాభవము చేయునట్టి శత్రువులు ఇఁక ముందు ఉండనట్లు రాక్షస నాశమునకై యీ కాశస్తంబమును స్వీకరించుము. (ఈ మంత్రము చదువుచు కాశ స్తంబమును పశ్చిమ దిక్కున స్థాపించవలెను. స్తంబము = వరి, తెల్ల లోనగువాని గంట).

5. మంత్రము. దర్భాణాగ్ం స్తమ్బ మాహర పితృణా మోషధీం ప్రియామ్। అస్యాస్యై

మూలం జీవాదను కాణ్డమథో ఫలమ్, ఇతి ॥

అర్థము: హే ప్రేత! = ఓ ప్రేతమా!, దర్భాణామ్ = దర్భలకు సంబంధించిన, స్తమ్బమ్ = స్తంబమును, ఆహర = స్వీకరించుము. ఇమామ్ ఓషధీమ్ = ఈ ఓషధిని, పితృణామ్ = పితృదేవతలకు, ప్రియామ్ = ఇష్టమైన దానినిగా, (విద్ధి = తెలిసికొనుము). అస్యై (స్యాః) = ఈ దర్భరూపమైన ఓషధియొక్క, మూలమ్ = మూలము, అను జీవాత్ = అనుక్రమమున జీవించుఁగాక. తథా = ఆవిధముగ, కాణ్డమ్ = కాఁడ, ఫలమ్ = ఫలము, జీవతు = వృద్ధి నొందుఁగాక.

తాత్పర్యము: ఓ ప్రేతమా! దర్భసంబంధియగు స్తంబమును స్వీకరించుము. దర్భయను ఈ ఓషధి పితృదేవతలకు ప్రియమని తెలిసికొనుము. ఈ ఓషధియొక్క మూలము అనుక్రమమున జీవించుఁగాక. ఆ విధముగ దీనియొక్క కాండము, ఫలము కూడ వృద్ధి నొందుఁగాక. (ఈ మంత్రము చదువుచు దర్భ సంబంధియగు స్తంబమును ఉత్తర దిక్కునందు స్థాపించవలెను).

6. మంత్రము. లోకం పృణ తా అస్య సూదదోహసః, ఇతి ॥

వివరణము: "లోకం పృణ" అనునది ఒక మంత్రమునకు ప్రతీకము. "తా అస్య" అనునది ఇంకొక మంత్రమునకు ప్రతీకము. ఈ రెండు మంత్రములు "ఉభావపేత వీత" అను అనువాకమునందు వ్యాఖ్యాతములు.

7. మంత్రము. శం వాతః శగ్ంహస్తే ఘృణిః శము తే సన్త్వోషధీః।

కల్పన్తాం తే దిశః సర్వాః, ఇతి ॥

వివరణము: ఈ మంత్రము సప్తమానువాకమునందు వ్యాఖ్యానించఁబడినది. 'తే సర్వాః' అనునది మాత్రము విశేషము. సర్వాః దిశః = సర్వ దిక్కులు, తే = నీకు (ప్రేతమునకు) కల్పన్తామ్ = సమర్థము లగుఁగాక. అని యర్థము.

8. మంత్రము. ఇదమేవ మేతోకపరా మార్తి మారామ కాంచన। తథా తదశ్వి

భ్యాం కృతం మిత్రేణ వరుణేన చ, ఇతి ॥

అర్థము: (ఇదానీమ్ = ఇప్పుడు), ఇదమ్ ఏవ = ఈ ఒక కష్టమే, (సంపన్నమ్ = సంపన్నమైనది). ఇతః = ఈ కష్టముకంటె, అపరామ్ ఆర్తిమ్ = మఱియొక ఆర్తిని, మా ఆరామ = పొందము. తత్ = మా అభీష్టము, అశ్విభ్యామ్ = అశ్వినీ దేవతలచేతను, మిత్రేణ = మిత్ర (సూర్య) దేవునిచేతను, వరుణేన = వరుణ దేవునిచేతను, తథా = ఆ విధముగ, కృతమ్ = సంపాదించఁబడినది.

తాత్పర్యము: వర్తమానమైన ఈ ఒక కష్టమే సంప్రాప్తమైనది. ఇంతకంటె ఒక్క ఆర్తిని (బాధను) కూడ పొందము. మా యభీష్టము అశ్వినీ దేవతలచేతను, మిత్ర వరుణ దేవతలచేతను ఆ విధముగ సంపాదించఁబడినది. (ఈ మంత్రము చదువుచు లేచి ప్రార్థన చేయవలెను).

9. మంత్రము. వరణో వారయాదిదం దేవో వనస్పతిః। ఆర్త్యై నిర్ఋత్యై

ద్వేషశ్చ వనస్పతిః, ఇతి ॥

అర్థము: వరణః = వరణ నామకుఁడైన, వనస్పతిః దేవః = వనస్పతి దేవుఁడు, ఇదమ్ = ఈ కష్టమును, వారయాత్ = నివారించుఁగాక. వనస్పతిః = ఆ వనస్పతి దేవుఁడు, అర్త్యై (ర్త్యాఃై) = ఇతర బాధమండియు, నిర్ఋత్యై (ర్త్యాఃై) = పాప దేవతనుండియు, ద్వేషోభ్య = వైరికృతమైన ద్వేషమునుండియు, పాలయతు = రక్షించుఁగాక.

తాత్పర్యము: వరణ నామకుఁడైన వనస్పతి దేవుఁడు ఈ కష్టమును నివారించుఁగాక. ఆ విధముగ ఆ వనస్పతి దేవుఁడు మఱియొక బాధనుండియు, పాప దేవతమండియు, వైరికృత ద్వేషమునుండియు రక్షించుఁగాక. (ఈ మంత్రము చదువుచు వనస్పతి శాఖను తూర్పు దిక్కునందు ఉంచవలెను. వనస్పతి = పూవక కాచెడు చెట్టు. లేక - చెట్టు).

10. మంత్రము. విధృతిరసి విధారయాస్మదఘా ద్వేషాగ్ంసి, ఇతి ॥

అర్థము: (హే లోష్ట! = ఓ లోష్టమా!, త్వమ్ = నీవు, విధృతిః = విధారకము, అసి = అగుచున్నావు. అతః = ఈ కారణమువలన, అస్మత్ = మానుండి, అఘాః = పాపములను, ద్వేషాంసి = వైరములను, విధారయ = వేఱుచేసి మఱియొక చోట స్థాపించుము.

తాత్పర్యము: ఓ లోష్టమా! నీవు విధారక మగుచున్నావు. కావున మా సమీపమునుండి పాపములను, వైరములను వేఱుచేసి మఱియొకచోట స్థాపించుము. (ఈ మంత్రము చదువుచు విధృతి లోష్టమును ఉత్తర భాగమున నుంచవలెను. లోష్టము = మట్టిగడ్డ).

11. మంత్రము. శమి శమయాస్మదఘా ద్వేషాగ్ంసి, ఇతి ॥

అర్థము: హే శమి! = ఓ శమీవృక్షమా! (జమ్మిచెట్టు), అస్మత్, అఘాః, ద్వేషాంసి, శమయ = శమింపఁజేయుము.

తాత్పర్యము: ఓ జమ్మిచెట్టూ! నీవు మా సమీపమునుండి పాపములను, వైరములను శమింపఁజేయుము. (ఈ మంత్రము చదువుచు జమ్మికొమ్మను పశ్చిమ దిక్కున నుంచవలెను).

12. మంత్రము. యువ యువయాస్మదఘా ద్వేషాగ్ంసి, ఇతి ॥

అర్థము: హే యవ! = ఓ యవ ధాన్యమా!, అస్మత్, అఘాః, ద్వేషాంసి, యవయ = వేఱుచేయుము.

తాత్పర్యము: ఓ యవ ధాన్యమా! మా సమీపమునుండి పాపములను, వైరములను వేఱుచేయుము. (ఈ మంత్రము చదువుచు యవ ధాన్యమును, లేదా- యవ ధాన్యపు మొక్కను దక్షిణ దిక్కున నుంచవలెను).

13. మంత్రము. పృథివీం గచ్ఛాన్తరిక్షం గచ్ఛ దివం గచ్ఛ దిశో గచ్ఛ సువ
ర్గచ్ఛ సువర్గచ్ఛ దిశో గచ్ఛ దివం గచ్ఛాన్తరిక్షం గచ్ఛ పృథివీం
గచ్ఛాపో వా గచ్ఛ యది తత్ర తే హిత మోషధీషు ప్రతితిష్ఠా శరీరైః, ఇతి ॥

అర్థము: హే ప్రేత! = ఓ ప్రేతమా!, త్వమ్ = నీవు, పృథివీమ్ = పృథివిని, గచ్ఛ = పొందుము. అన్తరిక్షమ్ = అంతరిక్షమును, గచ్ఛ. దివమ్ = ద్యులోకమును, గచ్ఛ. దిశః = దిక్కులను, గచ్ఛ. సువః = సువర్లోకమును, గచ్ఛ. (ఇచట పృథివి నుండి సువర్లోకమును క్రమముగ పొందుమని చెప్పుటచే ఇది ఆరోహ క్రమ మగుచున్నది. ఇక స్వర్లోకమునుండి పృథివిని క్రమముగ పొందుమని చెప్పఁబడుటచే అది అవరోహ క్రమ మగుచున్నది. చెప్పిన పదములే మఱల ఆవృత్తము లైనవి. కనుక సమన్వయము మాత్రము చూపఁబడుచున్నది). సువః, గచ్ఛ. దిశః, గచ్ఛ. దివమ్, గచ్ఛ. అన్తరిక్షమ్, గచ్ఛ. పృథివీమ్, గచ్ఛ. "అపో వా గచ్ఛ" ఇత్యాదికము ప్రథమానువాకమున 21వ మంత్ర వ్యాఖ్యానమున వివరించఁబడినది.

తాత్పర్యము: ఓ ప్రేతమా! నీవు పృథివ్యాదికమును పొందుము. ఏ లోకమునందు నీకు సుఖము కలదో, ఆ లోకమునకు వెళ్లి ఓషధులందు ప్రవేశించి ఓషధుల ద్వారా పితృ మాతృ దేహములందు ప్రవేశించి అచ్చటచ్చట తగిన శరీరములను స్వీకరించి ఆ శరీరములచే ప్రతిష్ఠిత మగుము. (ఈ మంత్రముచే ప్రేతమును ప్రార్థించవలెను).

14. మంత్రము. అశ్మన్వతీ రేవతీర్యద్వ్యై ద్రోవస్య సవితుః ప్రవిత్రం యా
రాస్త్రాత్పన్నా దుద్వయం తమసస్పరి ధాతా పునాతు (ఎ), ఇతి ॥

వివరణము: "అశ్మన్వతీ రేవతీః", "యద్వ్యై దేవస్య సవితుః సవిత్రమ్", "యా రాస్త్రాత్పన్నాతో", "ఉద్వయం తమసస్పరి", "ధాతా పునాతు" ఈ ప్రతీకములు గల అయిదు మంత్రములు తృతీయానువాకమునందు వ్యాఖ్యానించఁబడినవి. (ఈ మంత్రములు చదువుచు చితిని వెనుక భాగమున సమానముగఁ జేయవలెను).

నవమానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే షష్ఠ ప్రపాఠకే దశమోఽనువాకః ।

1. మంత్రము. ఆరోహతాశ్మానమశ్మా భవతు పరశుర్యో నామ్నా అనుపూర్వం యతమా

నా యతిష్ఠ । ఇహ త్వష్టా సుజనిమా సురత్నో దీర్ఘమాయుః

కరతు జీవసే వః, ఇతి ॥

అర్థము: హే జ్ఞాతయః! = ఓ జ్ఞాతులారా!, యూయమ్ = మీరు, జరసమ్ = జరావస్థను, గృణానాః = ప్రార్థించుచున్నవారై, ఆయుః = ఆయువునకు హేతువైన చర్మమును, ఆరోహత = అధిష్ఠించుఁడు, అనుపూర్వమ్ = (జ్యేష్ఠ ననుసరించి కనిష్ఠని వఱకు) అనుపూర్విగ, యతమానాః = ప్రయత్నించుచున్నవారై, యతిష్ఠ = ఆరోహణ ప్రయత్నమును చేయుఁడు. ఇహ = ఈ కర్మయందు, త్వష్టా = హవిస్సులకు, పాపములకును తనూకర్తయైన ఈ యగ్ని, సుజనిమా = శోభన జన్మము కలవాఁడును, సురత్నః = భక్తుం కీయఁదగిన శోభన రత్నములతోఁ గూడినవాఁడునై, వః = మీ కొఱకు, జీవసే = జీవనమునకై, దీర్ఘమ్ ఆయుః = దీర్ఘాయువును, కరతు (కరోతు) = చేయుఁగాక.

తాత్పర్యము: ఓ జ్ఞాతులారా! మీరు జరావస్థను ప్రార్థించుచున్నవారై అయుర్హేతువైన ఈ చర్మము నారోహించుఁడు. ప్రథమమున జ్యేష్ఠుఁడు, పిమ్మట కనిష్ఠుఁడు అను క్రమమున ప్రయత్నించుచు ఆరోహణ ప్రయత్నమును చేయుఁడు. ఈ కర్మయందు ఈ యగ్ని దేవుఁడు శోభన జన్మము కలవాఁడును, భక్తులకు ఈయఁదగిన రత్నములతోఁ గూడినవాఁడునై మీకు జీవనమునకై దీర్ఘాయువు నొసఁగుఁగాక. ఈ యగ్ని దేవుఁడు హవిస్సులకు, పాపములకును తనూకర్త. (ఈ మంత్రము చదువుచు యజమానుఁడు ఎద్దు చర్మమును పఱచి దానిపైని జ్ఞాతులను ఆరోహింపఁజేయవలెను.

2. మంత్రము. యథాఽహాన్యనుపూర్వం భవన్తి యథర్తవ ఋతుభిర్యన్తి

క్లప్తాః । యథా న పూర్వమపరో జహాత్యేవా ధాత రాయాగ్ంషి

కల్పయైషామ్, ఇతి ॥

అర్థము: యథా = ఏవిధముగ, (లోకే = లోకమునందు), అహాని = దినములు, అనుపూర్వమ్ = అనుపూర్విగ, భవన్తి = ప్రవర్తించుచున్నవో, ఋతవః = వసంతాది ఋతువులు, యథా = ఏ విధముగ, ఋతుభిః = ఉత్తరోత్తరములైన ఋతువులతో, క్లప్తాః = సంబద్ధములై, యన్తి = ప్రవర్తించుచున్నవో, యథా = ఏ విధముగ, పూర్వమ్ = తండ్రిని గాని, జ్యేష్ఠుని గాని, అపరః = పుత్రుఁడు కాని, కనిష్ఠుఁడు కాని, న జహాతి = పరిత్యజించుటలేదో, హే ధాతః! = ఓ ప్రజాపతీ!, ఏవా = ఈ ప్రకారముగ, ఏషామ్ = ఈ జ్ఞాతులయొక్క, ఆయూంషి = ఆయువులను, కల్పయ = సంపాదించుము.

తాత్పర్యము: లోకమునందు దినములు పాడ్యమి, విదియ, తదియ అనుక్రమమున ప్రవర్తించుచున్నవి. వసంతాది ఋతువులు గ్రీష్మ, వర్షాద్యుత్తరోత్తర ఋతువులతో క్రమబద్ధములై ప్రవర్తించుచున్నవి. తండ్రిని పుత్రుఁడు, జ్యేష్ఠుని కనిష్ఠుఁడు పరిత్యజించుట లేదు. ఓ ప్రజాపతీ! ఈ ప్రకారముగానే జ్ఞాతుల ఆయువులను సంపాదించుము. (ఈ మంత్రము చదువుచు యజమానుఁడు జ్ఞాతులను అనుపూర్వులనుగా సంపాదింపఁ జేయవలెను).

3. మంత్రము. న హి తే అగ్నే తనువై క్రూరం చకార మర్త్యః । కపి ర్బభస్తి

తేజనం పునర్ణవాయు గౌరివ । అప నః శోశుచ దఘమగ్నే

శుశుధ్యా రయిమ్ । అప నః శోశుచదఘం మృత్యవే స్వాహా ।

అర్థము: హే అగ్నే! = ఓ అగ్నీ!, తే = నీయొక్క, తనువై = శరీరముకొఱకు, మర్త్యః = మనుష్యుఁడు, క్రూరమ్ = ఉగ్రమైన వ్యాపారమును, న హి చకార = చేయనేలేదు కదా! కపిః = కపివలె చేష్టాకారియైన మనుష్యుఁడు, గౌః జరాయు ఇవ = స్వర్గము ఇతని జాగ్రత్తకొఱకు జరాయుపటమును సంపాదించు విధముగ, పునస్తేజనమ్ = ఉత్తేజనము కలుగునట్లు, బభస్తి = దీపింపఁజేయుచున్నాఁడు. నః = మాయొక్క, అఘమ్ = పాపమును, అపశోశుచత్ = నశించిపోవునట్లుగా దహించుఁగాక. హే అగ్నే! = ఓ అగ్నీ!, రయిమ్ = ధనమును, శుశుధి = అతిశయముగ శుద్ధి చేయుము. పునరపి = మఱల కూడ, నః, అఘమ్, అపశోశుచత్ = మా పాపమును అపగత మగునట్లుగ దహించుఁగాక. (తదర్థమ్ = అందుకై,) మృత్యవే = మృత్యు దేవునికొఱకు, స్వాహా = ఈ ఆహుతి బాగుగ ఆహుత మగుఁగాక.

తాత్పర్యము: ఓ అగ్నీ! నీ శరీరముకొఱకు మనుష్యుఁడు ఉగ్రమైన వ్యాపారమును చేయుట లేదు కదా! స్వర్గము ఇతని జాగ్రత్త కొఱకు జరాయుపటమును సంపాదించుచున్నది. కాని క్రూరముగఁ జేయుటలేదు. ఆ విధముగ కపివలె చేష్టలు చేయునట్టి మనుష్యుఁడు ఉత్తేజనము అగునట్లు దీపింపఁజేయుచున్నాఁడు. మా పాపమును అపగత మగునట్లు దహించుఁగాక. ఓ అగ్నీ! ధనమును అతిశయముగ శుద్ధి చేయుము. మఱల కూడ మా పాపమును అపగత మగునట్లు దహించుఁగాక. (ఈ మంత్రము చదువుచు స్రువముతో స్రుక్కులోనికి నాలుగు మారులు ఆజ్యమును గ్రహించి హోమము చేయవలెను).

4. మంత్రము. అవద్యావాహా మన్వారభామహే స్వస్తయే । న ఇన్ద్రే ఇవ

దేవేభ్యో హవ్యాః సంపారణో భవ (ం), ఇతి ॥

అర్థము: స్వస్తయే = క్షేమము కొఱకు, ఏతమ్ = ఈ అనడ్వాహమును (ఎద్దును), అన్వారభామహే = హస్తముతో స్పృశించుచున్నాము. హే అనడ్వన్! = ఓ అనడ్వాహమా!, సః = ఆ నీవు, దేవేభ్యః = దేవతలకొఱకు, ఇన్ద్రః ఇవ = ఇంద్రునివలె, నః = మాకొఱకు, వహ్నిః = వాహకుఁడవు, సంపారణః = బాగుగ పారమును పొందించుదానవు నగుము.

తాత్పర్యము: క్షేమముకొఱకు ఈ అనడ్వాహమును హస్తముతో తాఁకుచున్నాము. ఓ అనడ్వాహమా! అటువంటి నీవు దేవతలకొఱకు ఇంద్రునివలె మాకొఱకు నీవు వాహకము, బాగుగ పారమును పొందించుదానవు నగుము. (అగ్నికి ఉత్తర భాగమున రోహిత వర్ణముగల ఎద్దు ఉండవలెను. దానిని జ్ఞాతులు హస్తముతో స్పృశించవలెను).

5. మంత్రము. ఇమే జీవా ఏ మృతై రావవర్తి న్నభూదృద్రా దేవహూతిర్నో అద్య।

ప్రాఞ్చోఽగామా నృతయే హసాయ ద్రాఘీయ ఆయుః ప్రతరాం దధానాఃఇతి॥

అర్థము: ఇమే జీవాః = ఈ జ్ఞాతులు, మృతైః = మృతులతో, వ్యావవర్తిన్ = వియోగము చెంది ఆవృత్తులైరి. అద్య = ఈ దినమునందు, నః = మాకు, భద్రా = కల్యాణ రూపమైన, దేవహూతిః = దేవతల ఆహ్వాన క్రియ, అభూత్ (భవతి) = అగుచున్నది. (వర్తమానార్థమున లుఙ్ ఛాందసము). నృతయే = మనుష్య క్షయ నిమిత్తము, హసాయ = హాస్యము (హర్షము) కొఱకు, ప్రాఞ్చః (ప్రాఞ్చః) = పాఱ్ముఖులమై, ద్రాఘీయః ఆయుః = దీర్ఘాయువును, ప్రతరామ్ = అతిప్రకర్షముగ, దధానాః = ధరించుచున్న వయమ్ = మేము, అగామ (గచ్ఛామః) = వెళ్లుచున్నాము.

తాత్పర్యము: 'ఈ దినమున మాకు కల్యాణ రూపమైన దేవతాహ్వానము అగుచున్నది. దీర్ఘాయువును అతి ప్రకర్షముగ ధరించుచున్న మేము మనుష్య క్షయ నిమిత్తము హాస్యమునకై ప్రాఙ్ముఖుల మగుచు వెళ్లుచున్నాము' అను నభిప్రాయముతో ఈ జ్ఞాతులు మృతులతో వియోగము నొంది ఆవృత్తు లగుచున్నారు. (ఈ మంత్రము చదువుచు జ్ఞాతులు ప్రాఙ్ముఖులై వెళ్లవలెను).

6. మంత్రము. మృత్యోఃపదం యోపయన్తో యదైమ ద్రాఘీయ ఆయుః

ప్రతరాం దధానాఃఅప్యాయమానాఃప్రజయా ధనేన శుద్ధాఃపూతా

భవథ యజ్ఞియాసఃఇతి॥

అర్థము: హే జ్ఞాతయఃఃః

తాత్పర్యము: ఈ స్త్రీలు వైధవ్యము లేనివారును, శోభన పతి యుక్తులు నగుచు అంజన హేతువైన నేతితో చక్షువులను స్పృశింతురుగాక. కన్నీరు లేనివారును, రోగము లేనివారును, సుశేవ్యులునగు భార్యలు ఈ తరువాత స్వస్థానము నొందుదురు గాక. (ఈ జ్ఞాతుల భార్యలు నేత్రములను నేతితో తాకవలెను).

9. మంత్రము. యదాఞ్జనం త్రైకకుదం జాతగ్ం హిమవతస్పరి ।

తేనామృతస్య మూలేనారాతీ ర్జమ్భయామసి, ఇతి ॥

అర్థము: హిమవతస్పరి = హిమవత్పర్వతమున కుపరిభాగమున, జాతమ్ = పుట్టినదియు, త్రైకకుదమ్ = త్రికకుత్పర్వత సంబంధియునైన, యత్ ఆఞ్జనమ్ = ఏ అంజనము, విద్యతే = ఉంటున్నదో, అమృతస్య = సుఖమువకు, మూలేన = కారణమైన, తేన = ఆ అంజనముచే, అరాతీః = శత్రువులను, జమ్భయామసి = నశింపఁ జేయుచున్నాము.

తాత్పర్యము: హిమవత్పర్వతమున కుపరిభాగమునఁ గల అంజనము సుఖమునకు కారణమైనది. దానిచే శత్రువులను నశింపఁజేయుచున్నాము. (లేతవియైన కుశములచే త్రికకుత్పర్వత సంబంధియగు అంజనమును కంటికి పూసికొనవలెను).

10. మంత్రము. హే ఓషధే! = ఓ దర్భస్తంబమా!, త్వమ్ = నీవు, పృథివ్యాః అధి = పృథివియొక్క ఉపరిభాగమున, యథా = ఏ విధముగ, ఉద్భినత్సి = ఉత్పన్న మగుచున్నావో, ఏవమ్ = ఈ ప్రకారముగ, ఇమే = ఈ కుశలు, కీర్త్యా = కీర్తితోను, యశసా = యశస్సుతోను, బ్రహ్మవర్చసేన = బ్రహ్మవర్చసముతోను, ఉద్భిద్యన్తు = పుట్టుఁగాక.

తాత్పర్యము: ఓ దర్భస్తంబమా!, నీవు భూమి కుపరిభాగమున పుట్టుచున్న విధముగ ఈ కుశలు కీర్త్యాదులతో పుట్టుఁగాక. కీర్తి భూలోకమం దుండును. యశస్సు స్వర్గలోకమందు కూడ ఉండును. (అనంతరము పైని చెప్పఁబడిన లేఁత కుశలను దర్భస్తంబమునందు ఉంచవలెను).

11. మంత్రము. అజోకస్యజాస్మదఘా ద్వేషాగ్ంసి (౨), ఇతి ॥

అర్థము: హే పక్వద్రవ్య! = ఓ పక్వద్రవ్యమా!, త్వమ్ = నీవు, అజః అసి = అజ సంబంధి వగుచున్నావు. (అతః = ఈ కారణమునలన), అస్మత్ = మానుండి, అఘాః = పాపములను, ద్వేషాంసి = వైరములను, అజ = పోఁగొట్టుము.

తాత్పర్యము: ఓ పక్వద్రవ్యమా! నీవు అజసంబంధి వగుచున్నావు. కావున మా సమీపమునుండి పాపములను, వైరములను పోఁగొట్టుము. (ఈ దినమున అజమును, యవోదనమును పక్వము చేయవలెను. అజము = మగ మేక).

12. మంత్రము. యవోఽసి యవయాస్మదఘా ద్వేషాగ్ంసి (౨), ఇతి ॥

స్తంపారణో భవ జమ్భయామసి త్రీణి చ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే షష్ఠ ప్రపాఠకే దశమోఽనువాకః ॥ ౧౦ ॥

అర్థము: (హే ఓదన! = ఓ అన్నమా!, త్వమ్ = నీవు), యవః అసి = యవల సంబంధి వగుచున్నావు. (అతః = ఈ కారణమువలన), అస్మత్ = మానుండి అఘాః = పాపములను, ద్వేషాంసి = వైరములను, యవయ = వేఱుచేయుము.

తాత్పర్యము: ఓ ఓదనమా! నీవు యవల సంబంధి వగుచున్నావు. కావున మానుండి పాపములను, వైరములను వేఱుచేయుము. (ఈ మంత్రము చదువుచు యవోదనమును తినవలెను. యవలు = ధాన్యవిశేషము).

దశమానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే షష్ఠ ప్రపాఠకే ఏకాదశోఽనువాకః ।

1. మంత్రము. అప॑ నః॒ శోశు॑చదఘ॒ మగ్నే॑ శుశు॒ధ్యా ర॒యిమ్ ।

అప॑ నః॒ శోశు॑చదఘమ్, ఇతి ॥

అవతారిక: పూర్వానువాకమునందు (దశమానువాకము నందు) "మృత్యవే స్వాహా" అని హోమము చెప్పబడినది. తదనంతరమే ఈ అనువాకమునందలి పండ్రెండు మంత్రములచే ప్రసాహుతులను హోమము చేయవలెను. వానిలో "అప నః" అనునది ప్రథమ మంత్రము.

వివరణము: ఈ మంత్రము పూర్వానువాకమునందు వ్యాఖ్యానించబడినది.

2. మంత్రము. సు॒క్షే॒త్రి॒యా సు॑గాతు॒యా వ॑సూ॒యా చ॑ యజామహే ।

అప॑ నః॒ శోశు॑చదఘమ్, ఇతి ॥

అర్థము: సుక్షేత్రియా = శోభన క్షేత్ర యోగ్యమును, సుగాతుయా = శోభనగతి యోగ్యమును, వసూయా చ = ధన ప్రాప్తి యోగ్యమునగు, (ఆహుత్యా = ఆహుతిచే), యజామహే = పూజించుచున్నాము. హే అగ్నే! = ఓ అగ్నీ!, నః = మాయొక్క, అఘమ్ = పాపమును, అపశోశుచత్ = అపగత మగునట్లు దహించుము.

తాత్పర్యము: సుక్షేత్రియేత్యాది విశేషణ విశిష్టమైన ఆహుతిచే పూజించుచున్నాము. ఓ అగ్నీ! మా పాపమును అపగత మగునట్లుగా దహించుము. ఇది ద్వితీయ హోమ మంత్రము.

3. మంత్రము. ప్ర యద్భ॑న్దిష్ఠ ఏషాం ప్రాఽఽస్మాకా॑సశ్చ సూరయ॑: ।

అప॑ నః॒ శోశు॑చదఘమ్, ఇతి ॥

అర్థము: యత్ = ఎప్పుడు, ఏషామ్ = ఈ జ్ఞాతులకు, భన్దిష్ఠ: = అతిశయముగ భద్రమైన పురుషార్థము, ప్రాప్యతే = పొందఁబడుచున్నదో, తత్ = అప్పుడు, అస్మాకాసః = మాకు సంబంధించిన, సూరయశ్చ = పుత్రపౌత్రాదులైన విద్వాంసులు కూడ, ప్రాప్నున్తామ్ = పొందఁబడుదురు గాక. 'అప నః' ఇత్యాదికము పూర్వవత్తు.

తాత్పర్యము: ఈ జ్ఞాతులకు మిక్కిలి భద్రమైన పురుషార్థము ప్రాప్తించినప్పుఁడు అస్మత్సంబంధులైన పుత్ర పౌత్రాది విద్వాంసులు కూడ లభింతురు గాక. శేషము పూర్వవత్తు. ఇది తృతీయ హోమ మంత్రము.

4. మంత్రము. ప్ర యదగ్నే॑: సహ॑స్వతో వి॒శ్వతో॒ యన్తి॑ సూరయ॑: ।

అప॑ నః॒ శోశు॑చదఘమ్, ఇతి ॥

అర్థము: యత్ సూరయః = ప్రసిద్ధులైన విద్వాంసులు, సహస్వతః = బలవంతుఁడైన, అగ్నేః = అగ్నినుండి, విశ్వతః = అంతటను, ప్రయన్తి = ప్రకర్షముగ పొందుచున్నారు. 'అప నః' ఇత్యాదికము పూర్వవత్తు.

తాత్పర్యము: ప్రసిద్ధులైన విద్వాంసులు బలవంతుఁడైన అగ్నినుండి అంతటను, ప్రకర్షముగ పొందుచున్నారు. శేషము పూర్వవత్తు. ఇది చతుర్థ హోమ మంత్రము.

5. మంత్రము. ప్ర యత్తే॑ అగ్నే॒ సూర॑యో॒ జాయే॑మహి॒ ప్ర తే॑ వ॒యమ్ ।

అప॑ నః॒ శోశు॑చదఘమ్, ఇతి ॥

అర్థము: హే అగ్నే! = ఓ అగ్నీ!, యే వయమ్ = ఏ మేము, తే = నీకు, యత్ సూరయః = ప్రకర్షముగ స్తోతలమో, తే వయమ్ = ఆ మేము, తే = నీయొక్క, ప్రసాదేన = అనుగ్రహముచే, ప్రజాయేమహి = సంతానమును పొందుదుము. నీకు స్వీయుల మగుదుము. 'అప నః' ఇత్యాదికము పూర్వవత్తు.

తాత్పర్యము: ఓ అగ్నీ! నీకు ప్రకర్షముగ స్తోతలమైన మేము నీ యనుగ్రహమువలన సంతానమును పొందుదుము. నీకు స్వీయుల మగుదుము. శేషము పూర్వవత్తు. ఇది పంచమ హోమ మంత్రము.

6. మంత్రము. త్వగ్ం హి వి॑శ్వతోముఖ వి॒శ్వతః॑ పరిభూరసి॑ ।

అప॑ నః॒ శోశు॑చదఘమ్, ఇతి ॥

అర్థము: హే విశ్వతోముఖ! = అంతటను జ్వాలాయుక్తుఁడవైన ఓ యగ్నీ!, విశ్వతః = అంతటను, త్వమ్ = నీవు, పరిభూః అపి = శత్రువు నభిభవించువాఁడ వగుచున్నావు. 'అప నః' ఇత్యాదికము పూర్వవత్తు.

తాత్పర్యము: సర్వత్ర జ్వాలాయుక్తుఁడవైన ఓ యగ్నీ! నీవు అంతట శత్రువులను పరిభవించువాఁడ వగుచున్నావు. శేషము పూర్వోక్తము. ఇది షష్ఠ హోమ మంత్రము.

7. మంత్రము. ద్విషో॑ నో విశ్వతో ముఖాతి॑ నావే॑వ పారయ ।

అప॑ నః॒ శోశు॑చదఘమ్, ఇతి ॥

అర్థము: హే అగ్నే! = ఓ అగ్నీ!, నః = మాయొక్క, ద్విషః = శత్రువులయొక్క, (షష్ఠ్యర్థే ద్వితీయా). ముఖా(ని) = ముఖములను, నావేవ = నావచేతవలె, విశ్వతః = సర్వ ప్రదేశమునుండి, అతిపారయ = దూరముగ పారవేయుము. లేదా,- హే విశ్వతోముఖ! = అంతటను జ్వాలా యుక్తుఁడవైన ఓ యగ్నీ!, నః = మాయొక్క, ద్విషః = శత్రువులను, నావేవ = నావచేతవలె, అతిపారయ = అవ్వల పారవేయుము. శేషము పూర్వోక్తము.

తాత్పర్యము: ఓ యగ్నీ! మాయొక్క శత్రువుల ముఖములను, లేదా, మా శత్రువులను నావచేతవలె అవ్వల పారవేయుము. నావ అవ్వల ఏ విధముగ చేర్చునో, ఆ విధముగనని యర్థము. శేషము పూర్వవత్తు. ఇది సప్తమ హోమమంత్రము.

8. మంత్రము. స నః సిన్ధుమివ నావయాతిపర్షా స్వస్తయే ।

అప నః శోశుచదఘమ్, ఇతి ॥

అర్థము: హే అగ్నీ! = ఓ అగ్నీ! సః త్వమ్ = ఆ నీవు, నః = మాయొక్క, స్వస్తయే = క్షేమము కొఱకు, నావయా సిన్ధుమివ = నావచే సముద్రమునువలె, అతిపర్షా(ర్ష) = దుఃఖజాతమును అవ్వల పారవేయుము. శేషము పూర్వోక్తము.

తాత్పర్యము: ఓ అగ్నీ! పూర్వోక్త గుణ విశిష్టుడవైన నీవు మా దుఃఖ జాతమును నావచే సముద్రమును తరించు చందముగ తరింపఁ జేయుము. శేషము పూర్వోక్తము. ఇది అష్టమ హోమ మంత్రము.

9. మంత్రము. అపః ప్రవణాదివ యతీ రపాస్మ త్స్యన్దతా మఘమ్ ।

అప నః శోశుచ దఘమ్, ఇతి ॥

అర్థము: ప్రవణాత్ = నిమ్నదేశము నుండి, యతీః = వెడలుచున్న, అపః = ఉదకములవలె, అస్మత్ = మ ండి, అఘమ్ (అఘః) = పాపము, అపస్యన్దతామ్ = తొలఁగి ప్రవాహ రూపమున పోవుఁగాక. శేషము పూ ము.

తాత్పర్యము: పల్లపు నేలవైపు ప్రవహించు ఉదకములవలె మా సమీపమునుండి పాపము తొలఁగి ప్రవాహ రూ ునఁ బోవుఁ గాక. శేషము పూర్వవత్తు.

10. మంత్రము. ఉద్వనా దుదకానీవాపాస్మ త్స్యన్దతా మఘమ్ ।

అప నః శోశుచ దఘమ్, ఇతి ॥

అర్థము: ఉద్వనాత్ = ఉన్నత ప్రదేశమునందలి వన సమీపమునుండి, ఉదకానీవ = ఉదకములవలె, అస్మత్ = మా నుండి, అఘమ్ = పాపము, అపస్యన్దతామ్ = తొలఁగి ప్రవహించుఁగాక. శేషము పూర్వోక్తము.

తాత్పర్యము: ఉన్నత ప్రదేశమునందలి వన ప్రదేశమునుండి నిమ్న భూమికి కాలువగా ప్రవహించుచున్న జలమువలె మా సమీపమునుండి పాపము తొలఁగి ప్రవహించుఁగాక. శేషము పూర్వోక్తము. ఇది దశమ హోమమంత్రము.

11. మంత్రము. అనన్వాయ ప్రమోదాయ పునరాగాం స్వాన్గృహాన్ ।

అప నః శోశుచ దఘమ్, ఇతి ॥

అర్థము: అనన్వాయ = మరణాభావ నిమిత్త సంతోషము కొఱకును, ప్రమోదాయ = విషయ భోగ నిమిత్త ప్రకృష్ట హర్షము కొఱకును, పునః = మఱల, స్వాన్ గృహాన్ = స్వకీయ గృహములను గూర్చి, ఆగామ్ = వచ్చితిని. శేషము పూర్వవత్తు.

తాత్పర్యము: అన్ని విధములైన సంతోషములలోను, 'మరణము లేదు' అను భావము ఏర్పడినప్పుడు కలుగు సంతోషము ఉత్కృష్టమైనది. ఆ విధముగనే విషయ భోగము వలనఁ గలుగునట్టి హర్షము.అతిశయమైనది. అట్టి సంతోష హర్షముల కొఱకు మఱల స్వగృహములకు వచ్చితిని. శేషము పూర్వోక్తము. ఇది ఏకాదశ హోమ మంత్రము.

12. మంత్రము. న వై తత్ర ప్రమీయతే నౌరశ్వః పురుషః పశుః ।

యత్రేదం బ్రహ్మ క్రియతే పరిధి ర్జీవనాయ కమపే నః।

శోశుచ దఘమ్ (౨), ఇతి ॥ అఘమఘం చత్వారి చ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే షష్ఠ ప్రపాఠకే ఏకాదశోఽనువాకః ॥ ౧౧ ॥

అర్థము: యత్ర = ఏ దేశమునందు, ఇదం బ్రహ్మ = పూర్వోక్తమైన హోమ మంత్ర జాతము, జీవనాయ = జీవనము కొఱకు, కమ్ = సుఖమగునట్లుగా, పరిధిః క్రియతే = పరిధిగా చేయఁబడుచున్నదో, తత్ర = ఆ దేశమునందు, గౌః = గోవు కాని, అశ్వః = గుఱ్ఱము కాని, పురుషః = పురుషుఁడు కాని, పశుః = ఇతర పశువు కాని, న మ్రియతే వై = మరణించుటయే లేదు. (అతః = ఇందువలన, తదర్థమ్ = అందుకొఱకు), నః = మాయొక్క, అఘమ్ = పాపము, అపశోశుచత్ = తొలఁగి దగ్ధ మగుఁగాక.

తాత్పర్యము: పూర్వోక్తమైన హోమ మంత్రజాతము జీవనము కొఱకు సుఖ మగునట్లుగా పరిధిగా (చుట్టు కావలిగా) చేయఁబడిన దేశమునందు గవాది పశువులు కాని, మనుష్యుఁడు కాని మరణించఁడు. కనుక అందుకొఱకు మా పాపము తొలఁగిపోయి దగ్ధ మగుఁగాక. ఇది ద్వాదశ హోమ మంత్రము.

ఏకాదశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే షష్ఠ ప్రపాఠకే ద్వాదశోఽనువాకః ।

1. మంత్రము. అపశ్యామ యువతి మాచరన్తీ మృతాయ జీవాం

పరిణీయమానామ్ । అన్వేన యా తమసా ప్రావృతాఽసి ప్రాచీ

మహాచీ మవయ న్నరిష్యై , ఇతి ॥

అవతారిక: రాజగవికి హననము, ఉత్సర్గము అని రెండు పక్షములు కలవు. హనన పక్షమున మంత్రములు పూర్వమే చెప్పబడినవి. ఉత్సర్గ పక్షమున ఇచట మంత్రములు చెప్పబడుచున్నవి. ఉత్సర్గము = విడుచుట.

అర్థము: మృతాయ = మృతపురుషుని కొఱకు, పరిణీయమానామ్ = అంతటను తిరుగుచున్నదియు, జీవామ్ = జీవించుచున్నదియు, యువతిమ్ = యౌవనము కలిగి పుష్టమైన శరీరము కలదియు, ఆచరన్తీమ్ = వచ్చుచున్నదియునగు, (రాజగవీమ్ = రాజగవిని, వయమ్ = మేము), అపశ్యామ = చూచినాము. యా = ఏ రాజగవినైన, (త్వమ్ = నీవు), అన్ధేన తమసా = గాఢాంధకారముచే, ప్రావృతా = ఆవరించబడినదానవు, అసి = అగుచున్నావో, అరిష్యై = అహింస కొఱకు, ప్రాచీమ్ = పాఙ్ముఖియు, అవాచీమ్ = అవాఙ్ముఖియునైన, తామ్ = ఆ రాజగవినైన, త్వామ్ = నిన్ను అవయన్ = మేము తెలిసికొంటిమి.

తాత్పర్యము: మేము రాజగవిని చూచినాము. రాజగవి మృతపురుషునికై అంతటను తిరుగుచున్నట్టిది. జీవించుచున్నట్టిది. పుష్టమైన శరీరము కలది. ఆ రాజగవి జరాతిశయముచేఁ గాని, మరణ భీతిచేఁ గాని, దృష్టి ప్రసరించక పోవుటచే గాఢాంధకారముచే ఆవృతమైనది. హింస జరుగకుండుటకై ఆ రాజగవి ప్రాఙ్ముఖిగాను, అవాఙ్ముఖిగాను ఉన్నదని తెలిసికొంటిమి. ఇది ప్రథమ మంత్రము.

2. మంత్రము. మయైతాం మాగ్ంస్తాం క్రియమాణా ద్దేవీ స్తతీ పితృలోకం యదైషీ ।

విశ్వవారా వభసా సంవ్యయన్త్యౌ ద్యా లోకా వయసా వృణీహి, ఇతి ॥

అర్థము: మయా = నాచే, క్రియమాణా = పోషించబడుచున్న రాజగవి, ఏతామ్ = ఈ తనను రక్షించబడినదానినిగా, మాంస్తామ్ = తలంచుఁగాక హే రాజగవి! = ఓ రాజగవీ!, యత్ = ఏ కారణమువలన, (అనేన = ఈ ఉపాకరణము మాత్రముచేత), దేవీ = దేవతా స్వరూపిణి యగుచు, పితృలోకమ్ = పితృలోకమును గూర్చి, ఐషి(ఆ ఏషి) = వచ్చుచున్నావో, విశ్వవారా = సర్వులచే కోరఁదగినదానవును, వభసా = ఆకాశ మార్గముచే, సంవ్యయన్తీ = ద్యులోకమును బాగుగ ఆవరించుచున్నదానవునగు, హే రాజగవి! = ఓ రాజగవీ!, (తథా విదా త్వమ్ = అటువంటి నీవు, నః = మాకు, ఉభౌ లోకౌ = ఏతల్లోక పరలోకములను, వయసా = క్షీరముచే, ఆవృణీహి = ఆవరించఁబడినవిగాఁ జేయుము.

తాత్పర్యము: నాచే పోషించఁబడుచున్న రాజగవి తనను రక్షించఁబడినదానినిగా తలంచుఁగాక. (రాజగవినైన నేను ఈ యజమానునిచే రక్షించఁబడినామ కాని, మరణించను అని నిశ్చయించుకొనును గాక). ఓ రాజగవీ! నీవు ఈ ఉపాకరణముచే దేవతా స్వరూపిణి వగుచు పితృలోకమునకు వచ్చుచున్నావు కనుక, సర్వులచే ప్రార్థించఁ దగిన దానవును, ఆకాశమార్గముచే ద్యులోకమును బాగుగ ఆవరించుచున్న దానవునగు ఓ రాజగవీ! అటువంటి నీవు మాకు ఇహలోక పరలోకములను క్షీరముచే పరిపూర్ణములనుగాఁ జేయుము. ఇది ద్వితీయ మంత్రము.

3. మంత్రము. రయిష్మామగ్నిం మధుమన్త మూర్మిణ మూర్జః సన్తం త్వా

పయసోపసగ్ంసదేమ । సగ్ం రయ్యా సము వర్చసా సవసా నః సన్తుతయే, ఇతి ॥

అర్థము: (హే అగ్నే! = ఓ అగ్నీ!, వయమ్ = మేము), రయిష్మామ్ = ధనమునందు ఉన్నవాఁడవును, మధుమన్తమ్ = మధుర ద్రవ్య యుక్తుఁడవును, ఊర్మిణమ్ = గొప్ప కర్మతో కూడినవాఁడవును, ఊర్జఃసన్తమ్ (ఊర్జస్సన్తమ్) = బలవంతుఁడవునగు, త్వా అగ్నిమ్ = అగ్నివైన నిన్ను, పయసా = పయోముఖ్య భోగ్య ద్రవ్య నిమిత్తము, ఉపసంసదేమ = సమీపమున బాగుగ పొందుదుము. హే అగ్నే! = ఓ అగ్నీ!, సన్తుతయే = క్షేమముకొఱకు, నః = మమ్ము, రయ్యా = ధనముతోను, వర్చసా = కాంతితోను, సంసచస్వ = బాగుగ సమకూర్చుము.

తాత్పర్యము: ఓ అగ్నీ! మేము రయిష్మాది విశేషణ విశిష్టుఁడవైన నిన్ను పయోముఖ్యమైన భోగ్య ద్రవ్యము నిమిత్తము సమీపమున బాగుగ పొందుదుము. ఓ అగ్నీ! క్షేమముకొఱకు మమ్ము ధనవంతులముగను, కాంతి వంతులముగను చేయుము. ఇది తృతీయ మంత్రము.

4. మంత్రము. యే జీవా యే చ మృతా యే జాతా యే చ జన్త్యాః ।

తేభ్యో ఘృతస్య ధారయితుం మధుధారా వ్యున్దతీ, ఇతి ॥

అర్థము: యే జీవాః = మా కులమునందు జీవించుచున్న పురుషులు ఎవరు, సన్తి = కలరో, చ = మఱియు, యే మృతాః = మరణించినవారెవరు, సన్తి = కలరో, యే జాతాః = ఎవరు ఇప్పుడు పుట్టినవారు, సన్తి = కలరో, చ = మఱియు, యే జన్త్యాః = ఇక పుట్టఁబోవువారు ఎవరు, సన్తి = కలరో, తేభ్యః ధారయితుమ్ = వారి నందఱిని పోషించుటకై, మధుధారా = మధుర రసోపేతమైన ఈ రాజగవి, తయా = ఆ మధుర రసోపేత ధారచే, వ్యున్దతీ = విశేషముగ క్లేదన యుక్తమై, వర్తతే = ఉంటున్నది. (సన్తి, తయా, వర్తతే - ఇవి అధ్యాహృతములు).

తాత్పర్యము: మా కులమునందు ఇతః పూర్వము పుట్టినవారును, మరణించినవారును, ఇప్పుడు పుట్టినవారును, ఇక పుట్టఁబోవు వారును ఎవరు కలరో, వా రందఱిని పోషించుటకై మధుర రసోపేతమైన ఈ రాజగవి ఆ మధుర రసోపేత ధారచే క్లేదన యుక్తమై ఉంటున్నది. (క్లేదనము = తడి, ఆర్ద్రత) ఈ మంత్రము చదువుచు రాజగవి నభిమంత్రించవలెను.

5. మంత్రము. మాతా రుద్రాణాం దుహితా వసూనాగ్ం స్వసాఽఽదిత్యా

నా మమృతస్య నాభిః। ప్ర ను వోచం చికితుషే జనాయ మా

గా మనాగా మదితిం వధిష్ఠ, ఇతి ॥

అర్థము: ఇయమ్ = ఈ రాజగవి, రుద్రాణామ్ = ఏకాదశ రుద్రులకు, మాతా = మాతృ స్థానీయము. వసూనామ్ = అష్ట వసువులకు, దుహితా = పుత్రి స్థానీయము. ఆదిత్యానామ్ = ద్వాదశాదిత్యులకు, స్వసా = భగినీ స్థానీయము. అమృతస్య = ఐహికము, ఆముష్మికమునైన సుఖమునకు, నాభిః = నాభి స్థానీయము. (అతః = ఈ కారణము వలన), చికితుషే జనాయ = జ్ఞాన యుక్తమైన ఋత్విక్సమూహము కొఱకు, (హే జనాః! = ఓ జనులారా!), 'అనాగామ్ = అపరాధ రహితమైనదియు, అదితిమ్ = అఖండనీయమునగు, గామ్ = ఈ రాజగవిని, మా వధిష్ఠ = చంపవలదు', ఇతి = అని, ను = శీఘ్రముగ, ప్రవోచమ్ = ప్రకర్షముగ చెప్పుచున్నాను.

తాత్పర్యము: ఓ జ్ఞానవంతులైన ఋత్విజులారా! ఈ రాజగవి ఏకాదశ రుద్రులకు తల్లివంటిది. అష్ట వసువులకు కుమార్తె వంటిది. ద్వాదశాదిత్యులకు సోదరివంటిది. ఐహికాముష్మిక సుఖములకు నాభిస్థానీయము. కావున అపరాధము లేనిదియు, అఖండనీయమునైన ఈ రాజగవిని చంపవలదని శీఘ్రముగ ప్రకర్షముగ చెప్పుచున్నాను. రెండు ఋక్కులను పఠించుచు రాజగవిని విడువవలెను. ఇది ప్రథమ ఋక్కు.

6. మంత్రము. పిబతూదకం తృణాన్యత్తు ఓముత్సృజత (ం), ఇతి ॥

వధిష్ఠ ద్వే చ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే షష్ఠ ప్రపాఠకే ద్వాదశోఽనువాకః ॥ ం౨ ॥

అర్థము: (ఇయం రాజగవీ = ఈ రాజగవి), ఉదకం పిబతు = స్వేచ్ఛగ ఎచ్చటనైనను ఉదకమును త్రాగుఁగాక. తృణాని = తృణములను, అత్తు = భక్షించుఁగాక. ఓమ్ = మేమంగీకరించుచున్నాము. (హే జనాః! = ఓ జనులారా!, బద్ధామ్ ఇమాం రాజగవీమ్ = బంధించఁబడిన ఈ రాజగవిని), ఉత్సృజత = విడువుఁడు.

తాత్పర్యము: ఈ రాజగవి ఏచ్చటనైనను స్వేచ్ఛగ ఉదకమును త్రాగుఁగాక. తృణములను భక్షించుఁగాక. మే మంగీకరించుచున్నాము. ఓ జనులారా! బంధించఁబడిన యీ రాజగవిని విడువుఁడు.

ద్వాదశానువాకము సమాప్తము.

* * *

1. మంత్రము. పరే యువాగ్ంసం ప్రవిద్వా న్పునరనస్యాభ్యావృత్త్వాజోకభా

గోకయం వై చతుశ్చత్వారిగ్ంశద్య ఏతస్య త్వత్సఖ్ష ప్రకేతునేదం

తే నాకే సుపర్ణం యౌ తే యే యుధ్యన్తే తపసాకశ్మన్వతీ రేవతీః

సగ్ంరభధ్వ మష్టావిగ్ంశతిర్యం తే యత్త ఉత్తిష్ఠత ఇదం త ఉత్తి

ష్ఠ ప్రేహ్యశ్మన్యద్వా ఉద్వయమయం పఞ్చవిగ్ంశతి రాయాతు

త్రిగ్ంశద్వ్యశ్వానరే తస్మిన్వప్ర ఇమ మపేతావోభి ర్యుజ్యన్తా మష్ని

యా అదితే పారం ఘ అప్యాయస్వ సప్తవిగ్ంశతిరుత్తే తర్ప్నో

వ్యక్షితిస్తేభ్యః పృథివి షడ్ధోతా పరం మే శగ్మాః పృథివ్యా అన్తరి

క్షస్య ద్వాత్రిగ్ంశదహూపవానసౌ దశ శత దశైతాస్తే తే దిశః సర్వా

అశ్మన్విగ్ంశతి రారోహత తనువై క్రూరం చకార పునర్మృత్యవే

మా నోకమ్ను గాభ్గహా ఇమా నారీః పరి త్రయోవిగ్ంశతిరప

నః సుక్షేత్రియా ప్ర యద్భన్దిష్ఠః ప్రయదగ్నేః ప్ర యత్తే అగ్నే

త్వగ్ం హి ద్విషః స నః సిన్ధుమాపః ప్రవణా దుద్వనా దాన

న్తాయ వ వై తత్ర చతుర్విగ్ంశతి రపత్యామాకవృణీహా ద్వాద

శ ద్వాదశ పరే యువాగ్ంస మాయాత్వేతాస్తే సప్తవిగ్ంశతిః ॥

ఓం తత్సత్। సం త్వా సిఞ్చామి యజుషా ప్రజా మాయుర్ధనం చ ॥

ఓం శాన్తిః శాన్తిః శాన్తిః।

హరిః ఓమ్

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే షష్ఠ ప్రపాఠకః సమాప్తః ॥ ౬ ॥

శ్రీ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యక వ్యాఖ్యానంబైన వేదార్థ దీపికయందు షష్ఠ ప్రపాఠకము సమాప్తము.

* * *

ఉపనిషత్తులు

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే సప్తమ ప్రపాఠకేఽ ప్రథమోఽనువాకఃఽ

శిక్షావల్లీ - ఉపనిషత్

హరిఃఽ ఓమ్

మూలము. [1] శం నో మిత్రఃఽ శం వరుణఃఽ। శం నో భవత్వర్యమాఽ। శం న ఇన్ద్రోబృహస్పతిఃఽ। శం నో విష్ణు రురుక్రమఃఽ। [2] నమో బ్రహ్మణేఽ। నమస్తే వాయోఽ। త్వమేవ ప్రత్యక్షం బ్రహ్మాసిఽ। త్వమేవ ప్రత్యక్షం బ్రహ్మావదిష్యామిఽ। ఋతం వదిష్యామిఽ। సత్యం వదిష్యామిఽ। తన్మామవతుఽ। తద్వక్తారమవతుఽ। అవతు మామ్ఽ। అవతు వక్తారమ్ఽ। [3] ఓం శాన్తిఃఽ శాన్తిఃఽ శాన్తిఃఽ (౧), ఇతిఽ॥ సత్యం వదిష్యామి పఞ్చ చ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే సప్తమ ప్రపాఠకే ప్రథమోఽనువాకఃఽ॥ ౧ ॥

వేదార్థదీపిక

1. అర్థము: మిత్రఃఽ = అహస్సును, ప్రాణవృత్తిని అభిమానించి ఉండునట్టి మిత్రదేవుఁడు, నఃఽ = మాకు, శమ్ = సుఖహేతువు, భవతు = అగుఁగాక. వరుణఃఽ = రాత్రిని, అపానవృత్తిని అభిమానించునట్టి వరుణ దేవుఁడు, నఃఽ, శమ్, భవతు. అర్యమా = చక్షుస్సును, ఆదిత్య మండలమును అభిమానించి ఉండునట్టి అర్యమ దేవుఁడు, నఃఽ, శమ్, భవతు. ఇన్ద్రఃఽ = బాహువులను, బలమును అభిమానించి ఉండునట్టి ఇంద్రుఁడు, నఃఽ, శమ్, భవతు. బృహస్పతిఃఽ = వాక్కును, బుద్ధిని అభిమానించి ఉండునట్టి బృహస్పతి, నఃఽ, శమ్, భవతు. ఉరుక్రమఃఽ = విస్తీర్ణమైన ఆక్రమణము కలవాఁడును, లేదా, సర్వదేహమును అభిమానించి ఉండునట్టి విరాట్ పురుషుఁడగు, విష్ణుఃఽ = విష్ణువు, నఃఽ, శమ్ భవతు = మాకు సుఖహేతువు అగుఁగాక.

తాత్పర్యము: చిత్తము యొక్క ఏకాగ్రతకు హేతువైన ఉపాసనము యోగ మనఁబడును. ఆ యోగమునకు కలుగునట్టి విఘ్నములను ఉపశమింపఁ జేయుటకై ఈ మంత్రమును జపించవలెను.

మిత్రదేవుఁడు ద్వాదశాదిత్యులలో నొకఁడు. అతఁడు అహరభిమానియే కాక ప్రాణవృత్త్యభిమాని కూడ. వరుణుఁడు రాత్ర్యభిమానియు, అపానవృత్త్యభిమానియునగు దేవత. అర్యముఁడు చక్షురభిమానియు,

ఆదిత్య మండలాభిమానియునగు దేవత. ఇంద్రుఁడు బాహ్వభిమానియు, బలాభిమానియునగు దేవత. బృహస్పతి వాగభిమానియు, బుద్ధ్యభిమానియునగు దేవత. విష్ణువు త్రివిక్రమావతారమునందు విస్తీర్ణ పాదములు కలిగియుండుట వలన (మూఁడు అడుగులచే మూఁడు లోకములను ఆక్రమించుటచేత) పాదాభిమానియు, ఉరువిక్రముఁడు నగుచున్నాఁడు. లేదా, మిత్రాదులు ప్రాణాదులైన అవయవములం దభిమానులుగా చెప్పఁబడుటచే సర్వ దేహాభిమానియైన విరాట్పురుషుఁడే విష్ణువు. అతఁడు ఉరువిక్రముఁడు బ్రహ్మాండ దేహోపేతుఁ డగుటచే సర్వవ్యాపి యగును. సర్వవ్యాపిత్వమే ఉరువిక్రమత్వము. అట్టి మిత్రాది దేవతలందఱు మాకు విఘ్నములను పోఁదోలి సుఖమును కలుగఁజేయుదురు గాక.

2. అర్థము: బ్రహ్మణే = జ్ఞానక్రియా శక్త్యుపేత సూత్రాత్మచే వాయుమూర్తిని ధరించినట్టి సర్వప్రాణులకు, విశేషముగ ధారకమైన బ్రహ్మకొఱకు, నమః = నమస్కారము, అస్తు = అగుఁగాక. హే వాయో! = ఓ వాయురూప బ్రహ్మా!, తే = నీ కొఱకు, నమః, అస్తు. త్వమేవ = నీవే, ప్రత్యక్షం బ్రహ్మ = ప్రత్యక్షమైన బ్రహ్మవు, అసి = అగుచున్నావు. త్వమేవ = నీవే, ప్రత్యక్షం బ్రహ్మ (ఇతి) = ప్రత్యక్ష బ్రహ్మవని, వదిష్యామి = చెప్పఁగలను. ఋతమ్ = మనస్సుచే యథార్థమును, వదిష్యామి = చెప్పఁగలను. సత్యమ్ = వాక్కుచే యథార్థమును, వదిష్యామి తత్ = ఇకముందు వక్ష్యమాణమైన ప్రత్యక్ష బ్రహ్మ, మా = విద్యార్థినైన నన్ను, అవతు = రక్షించుఁగాక. తత్ = ఆ ప్రత్యక్ష బ్రహ్మ, వక్తారమ్ = ఆచార్యుని, అవతు. మామ్, అవతు. వక్తారమ్, అవతు.

తాత్పర్యము: జ్ఞానక్రియాశక్తితో కూడియున్న సూత్రాత్మ వాయు రూపమున సర్వప్రాణులందు ఉండును. అవఁగా వాయురూపమున సూత్రాత్మ సర్వప్రాణులను ధరించియుండును. అట్టి బ్రహ్మకు నమస్కారము. అటువంటి వాయూ! నీకు నమస్కారము. ఈ విషయమునే "వాయుర్వై తత్సూత్రం వాయునా వై గౌతమ సూత్రేణాయం చ లోకః పరశ్చ లోకః సర్వాణి చ భూతాని సందృబ్ధాని భవన్తి" అను శ్రుతి స్పష్టీకరించినది. అందువలన వాయువు కూడ ఇచట నమస్కరించఁబడుచున్నాఁడు. అంతర్యామియైన పరబ్రహ్మ శాస్త్రమూల ప్రమాణములచేతనే తెలియఁబడుచుండుట వలన పరోక్ష మగుటచే ఇచట అంతర్యామి పరబ్రహ్మ నంబోధించఁబడలేదు. వాయురూపమున సూత్రాత్మ స్పర్శనేంద్రియ గమ్యమాన మగుటవలన వాయురూపమున సంబోధించఁబడెను.

ఈ అభిప్రాయమే "త్వమేవ ప్రత్యక్షం బ్రహ్మాసి" అను వాక్యముచే స్పష్టీకరించఁబడినది. వాయూపాధికమైన పరబ్రహ్మము ప్రత్యక్ష యోగ్యము కనుక "హే వాయో! త్వమేవ ప్రత్యక్షం బ్రహ్మ వదిష్యామి" = ఓ వాయూ! నీవే సాక్షాత్కార యోగ్యమైన బ్రహ్మవని ఇక ముందు వ్యాఖ్యానించఁబడు ఉపాసన వాక్యములందు కూడ సాక్షాత్కార యోగ్యమైన బ్రహ్మను చెప్పఁగలను. సోపాధిక బ్రహ్మ ఏ యే ప్రకారముగ ఉపాసించఁబడునో, చిరకాలాభ్యాసముచే ఆ యా ప్రకారముగ సాక్షాత్కరింపఁజేసి కొనుటకు సాధ్యమగును. "దేవో భూత్వా దేవానప్యేతి" అని వాజసనేయులు చెప్పుచున్నారు. అవఁగా ఈ జన్మమందే

సాక్షాత్కారము దేవభావము. మరణానంతరము దేవత్వాపత్తి దేవ్యాప్యయమని వివేకము. కనుక వక్ష్యమాణ వాక్యములందు అనృతమును చెప్పను. 'ప్రత్యక్షం బ్రహ్మ' అనెడి విద్యమానార్థమునే చెప్పఁగలను. మనస్సుచేతను వాక్కుచేతను కూడ యథార్థమును చెప్పఁగలను. వక్ష్యమాణమైన ప్రత్యక్ష బ్రహ్మ విద్యార్థిని శిష్యుఁడను అయిన నన్ను, ఆచార్యుని కూడ పాలించుఁగాక. ఈ వివక్షచేతనే "అవతు మామ్ । అవతు వక్తారమ్" అని పునరుక్తమైనది. వివక్షితమైన విద్యమానార్థమును మనస్సుచే పర్యాలోచనము చేయుట ఋతువచన మనియు, అనంతరము ఆ యర్థమునే వాక్కుచే ఉచ్చరించుట సత్యవచన మనియు ఋత సత్య వచనముల యొక్క వివేకము. ఇచట విద్య యనఁగా జ్ఞానము. అట్టి విద్యను కోరు నతఁడు విద్యార్థి. విద్యోపదేష్ట ఆచార్యుఁడు. "ఓం శాన్తిః శాన్తిః శాన్తిః ।"

ఈ విధముగ వాయురూపమైన ప్రత్యక్ష బ్రహ్మను సంప్రార్థన చేసి అంతర్యామి రూపమైన పరోక్ష బ్రహ్మను తద్వాచకమైన 'ఓమ్' అనెడి ప్రణవముచే స్మరించి విఘ్నశాంతి కలుగుఁగాక యని ప్రార్థన చేయఁబడుచున్నది. విఘ్నములు మూఁడు విధములుగా నున్నవి. వానిలో జ్వర శిరోవ్యథాదులు ఆధ్యాత్మికములు. దేవాద్యుపద్రవములు ఆధిదైవికములు. యక్ష రాక్షసాద్యుపద్రవములు ఆధిభౌతికములు. ఆ మూఁడు విధములైన ఉపద్రవములు ఉపశమించుటకై ఇచట శాంతి శబ్దము మూఁడు మారులు పఠించఁబడినది.

ప్రథమానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే సప్తమ ప్రపాఠకే ద్వితీయోఽనువాకః ।

మూలము. ఓం శీక్షాం వ్యాఖ్యాస్యామః । వర్ణః స్వరః । మాత్రా బలమ్ ।

సామ సంతానః । ఇత్యుక్తః శీక్షాధ్యాయః (౧), ఇతి ॥

శీక్షాం పఞ్చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే సప్తమ ప్రపాఠకే ద్వితీయోఽనువాకః ॥ ౨ ॥

వేదార్థదీపిక

అవతారిక: ప్రథమానువాకోక్త మంత్రజపముచే విఘ్నోపశాంతిని పొందిన పురుషునకు ఉపాసనము కొఱకు బ్రహ్మావబోధము కొఱకును ఆ ఉపాసనమును, బ్రహ్మజ్ఞానమును ప్రతిపాదించునట్టి గ్రంథము చెప్పవలసియున్నది. ఆ గ్రంథము అర్థజ్ఞాన ప్రాధాన్యము కల దగుటచే పాఠమునందు ఔదాసీన్యము కలుగకుండుటకై ఈ ద్వితీయానువాకము నందు శిక్షాధ్యాయము చెప్పఁబడుచున్నది. పాఠమునం దౌదాసీన్యము ఏర్పడినచో అనర్థము వాటిల్లును. కనుకనే-- *"మన్త్రో హీనః స్వరతో వర్ణతో వా మిథ్యా ప్రయుక్తో న తదర్థ మాహ । స వాగ్వజ్రో యజమానం హినస్తి యథేన్ద్రశత్రుః స్వరతోఽపరాధాత్"* మంత్రోచ్చారణమునందు స్వరదోషము కాని, వర్ణదోషము కాని వాటిల్లినచో ఆ మంత్రము దానియొక్క సరియైన అర్థమును చెప్పఁజాలక పోవుటయే గాక అనఁగా తద్విపరీతార్థ ప్రతిపాదకమై స్వరదోష యుక్తముగ మంత్రోచ్చారణము చేసిన ఇంద్రశత్రువును నశింపఁజేసిన విధముగ యజమానుని హింసించును. ఇంద్రశత్రు వృత్తాంతము కర్మకాండమున "త్వష్టా హతపుత్రః" (కా.2, ప్ర.5) అను అనువాకమునందు విస్పష్టముగ చెప్పఁబడినది. అటులైనచో ఈ శిక్షాధ్యాయమును కర్మకాండమునందు కూడ చెప్పవచ్చును కదా! అన్నచో చెప్పవచ్చును. ఇది కర్మకాండ జ్ఞానకాండములకు శేష మగుటచేత దేహలీ దత్తదీప న్యాయము ననుసరించి రెండు కాండముల మధ్యమున అభిహితమైనది. వేదముయొక్క ఉపక్రమము నందే పఠించఁబడవచ్చుఁ కదా! అనవచ్చును. కాని ఇది కాండద్వయ శేషమైనను జ్ఞానకాండమునందు ప్రయోజనాధిక్యము కలదను విషయమును స్ఫురింపఁజేయుటకై ఈ శిక్షాధ్యాయము జ్ఞానకాండమునం దభిహితమైనది.

కర్మకాండమునందలి పాఠము ఒకానొక చోట స్వరవర్ణాదుల వ్యత్యయము (మార్పు)చే యథాశాస్త్రము అర్థావబోధకము కాకున్నను ప్రాయశ్చిత్తానుష్ఠానముచే ఆ దోషమును పరిహరించుటకు సాధ్యమగును కనుకనే ప్రాశ్చిత్తార్థకమైన *"అనాజ్ఞాతం యదాజ్ఞాతం యజ్ఞస్య క్రియతే మిథు । అగ్నే తదస్య కల్పయ త్వగ్ంహి వేత్థ యథాతథమ్"* అను ఆజ్యాహుతి మంత్రము ఆమ్నాతమైనది. జ్ఞానకాండమునందైనచో

శాస్త్రవిరుద్ధముగ అర్థావబోధము కలిగినప్పుడు ఆ దోషమును పరిహరించుటకు సాధ్యము కాదు. జ్ఞానకాండమునందు విపరీతముగ కలిగిన అర్థావబోధమును ప్రాయశ్చిత్తముచే పరిహృతము కాదు. రజ్జుసర్పాది భ్రాంతి గాయత్రీ జపాదులచే పరిహరింపఁ బడినట్లు ఎచ్చటను కానరాదు. కనుకనే కర్మలందు వలె జ్ఞానమునందు దోష పరిహారమునకై ప్రాయశ్చిత్త మేదియు అభిహితము కాలేదు.

యది స్యాత్పాతకం కించిద్యోగీ కుర్యాత్ప్రమాదతః ।
యోగమేవ విశేవేత నాన్యం మన్త్రం కదాచన ॥

'యోగి ప్రమాదవశమున ఏదియేని కొంచెము పాపము చేసినచో అతఁడు యోగమునే సేవించవలెను. కాని ఒకప్పుడును ఇతర మంత్రము నాశ్రయించరాదు' అని స్మృతి చెప్పుచున్నది. కావున విద్యయందు (జ్ఞానమునందు) వైకల్యము లేకుండుటకును, యథా శాస్త్రము బోధించుటకును ఉపనిషత్ప్రాతమునందు ప్రయత్నాతిశయమును విధించుటకై ఇచటనే శిక్షాధ్యాయము చెప్పఁబడుచున్నది.

1. అర్థము: శీక్షామ్ = శిక్షను, వ్యాఖ్యాస్యామః = అంతటను విస్పష్టముగ చెప్పఁబోవు చున్నాము. వర్ణః = అకారాదికము. స్వరః = ఉదాత్తాదికము. మాత్రా = హ్రస్వ దీర్ఘాదికము. బలమ్ = స్పష్టత్వాదిక ప్రయత్నము. సామ = అతిద్రుతత్వమును, అతివిలంబితత్వమును పరిహరించి ఏ వర్ణమును ఎంతకాలములో ఉచ్చరించవలెనో తావన్మాత్ర కాలమునందు ఆ వర్ణము నుచ్చరించుట అనెడి సామ్యము. సంతానః = పూర్వోత్తర వర్ణముల యొక్క సంహిత. ఇతి = ఈ ప్రకారముగ, శిక్షాధ్యాయః = శిక్షారూపమైన అధ్యాయము, ఉక్తః = చెప్పఁబడినది.

తాత్పర్యము: "శిక్ష = విద్యోపాదానే" అను ధాతువునుండి 'శిక్ష్యన్తే = వేదనీయత్వేన ఉపదిశ్యన్తే స్వరవర్ణాదయో యత్రాసౌ' అను వ్యుత్పత్తిచే శిక్షా శబ్దము ఉత్పన్నమైనది. శిక్షయే శీక్ష యనఁబడును. స్వర వర్ణాదులను తెలియఁ జేయునది శిక్ష యని వ్యుత్పత్త్యర్థము. అట్టి శిక్షను విస్పష్టముగ చెప్పఁబోవు చున్నామని భావము. వర్ణమనఁగా అకారాదికము. ఉదాత్తము అనుదాత్తము, స్వరితము మొదలగునది స్వరము. హ్రస్వము, దీర్ఘము, ప్లుతము అనునది మాత్ర. స్పష్టము, ఈషత్స్పష్టము, సంవృతము, వివృతము అనెడి ప్రయత్న విశేషము బలము. ఏ వర్ణమును అతిద్రుతముగఁ గాని, అతివిలంబముగఁ గాని, ఉచ్చరించక ఉచ్చారణమునకు ఎంత కాలము ఉచితమో అంతకాలమువందు ఉచ్చరించుట సామ్య మనఁబడును. ఆ సామ్యమే సామ శబ్దముచే చెప్పఁబడుచున్నది. పూర్వోత్తర వర్ణముల సంహితయే సంతానము. సంతానాంతములైన ఈ వర్ణాదులు అఱుసు తత్తల్లక్షణ యుక్తములుగ పఠించవలెను. ఈ వర్ణాదులు అఱే శిక్షణీయములు. ఇతరము ఏ ఒకటియు శిక్షణీయముగా లేదనెడి విషయమును స్ఫురింపఁజేయుటకై అధ్యాయోప సంహారము చేయఁబడినది. అధ్యేతవ్యః = పఠనీయః గ్రంథః అధ్యాయః. అధ్యాయమనఁగా పఠింపఁదగిన గ్రంథము.

ద్వితీయానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే సప్తమ ప్రపాఠకే తృతీయోఽనువాకః ।

మూలము. [1] నహ నౌ యశః । సహ నౌ బ్రహ్మవర్చసమ్ । [2] అథాతః సగ్ంహితాయా ఉపనిషదం వ్యాఖ్యాస్యామః । పఞ్చస్వధికరణేషు । అధిలోక మధిజ్యౌతిష మధివిద్య మధిప్రజ మధ్యాత్మమ్ । తా మహాసగ్ంహితా ఇత్యాచక్షతే । [3] అథాధిలోకమ్ । పృథివీ పూర్వరూపమ్ । ద్యౌరుత్తరరూపమ్ । ఆకాశః సన్ధిః (౧) । వాయుఃసంధానమ్ । ఇత్యధిలోకమ్ । [4] అథాధిజ్యౌతిషమ్ । అగ్నిఃపూర్వరూపమ్ । ఆదిత్య ఉత్తరరూపమ్ । ఆపఃసన్ధిః । వైద్యుతఃసంధానమ్ । ఇత్యధిజ్యౌతిషమ్ । [5] అథాధివిద్యమ్ । ఆచార్యఃపూర్వరూపమ్ (౨) । అన్తేవాస్యుత్తరరూపమ్ । విద్యా సన్ధిః । ప్రవచనగ్ం సంధానమ్ । ఇత్యధివిద్యమ్ । [6] అథాధిప్రజమ్ । మాతా పూర్వరూపమ్ । పితోత్తరరూపమ్ । ప్రజా సన్ధిః । ప్రజననగ్ం సంధానమ్ । ఇత్యధిప్రజమ్ (౩) । [7] అథాధ్యాత్మమ్ । అధరా హనుఃపూర్వరూపమ్ । ఉత్తరా హనుఃరుత్తరరూపమ్ । వాక్సన్ధిః । జిహ్వా సంధానమ్ । ఇత్యధ్యాత్మమ్ । [8] ఇతీమా మహాసగ్ంహితాః । [9] య ఏవమేతా మహాసగ్ంహితా వ్యాఖ్యాతా

సంధీయతే ప్రజయా పశుభిః । బ్రహ్మవర్చసేనాన్నాద్యేన సువర్గ్యేణ లోకేన । (౪) సన్ధి రాచార్యఃపూర్వరూప మిత్యధిప్రజం లోకేన ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే సప్తమ ప్రపాఠకే తృతీయోఽనువాకః ॥ 3 ॥

వేదార్థదీపిక

అవతారిక: ద్వితీయానువాకమునందు దృష్టాదృష్టోపకారియైన గ్రంథపాఠ నియమము చెప్పఁబడినది. ఈ తృతీయానువాకమునందు ఐహికాముష్మిక ఫలసిద్ధికై ఒకానొక ఉపాసన విధించఁబడుచున్నది. ప్రథమమున ఇచట మంగళాచరణార్థమైన మంత్రము ఆమ్నాతమైనది. పూర్వోక్త శాంతిమంత్రముచేత విఘ్నోపశమము ప్రార్థించఁబడినది. ఈ మంగళాచరణార్థ మంత్రముచేత విద్య (జ్ఞానము) యొక్కయు, తత్ఫలము యొక్కయు ఉత్కర్ష ప్రార్థించఁబడుచున్నది.

1. అర్థము: నౌ = మాకు (శిష్యాచార్యులకు), సహ = కూడ, యశః కీర్తి, అస్తు = కలుగుఁగాక. నౌ = మా ఉభయులకు, సహ = కూడ, బ్రహ్మ వర్చసమ్ = శ్రుతాధ్యయన లక్షణమైన తేజస్సు, అస్తు = కలుగఁగాక.

తాత్పర్యము: శిష్యుఁడు ఆచార్యుఁడు అను మా ఉభయులకు కూడ యశస్సు, శ్రుతాధ్యయన లక్షణమైన తేజస్సును కలుగుఁగాక. ఈ శిష్యునిచే ఉపాసనము బాగుగ అనుష్ఠించఁబడుచున్న దనెడి కీర్తి శిష్యునకు కలుగును. ఆచార్యునిచే బాగుగ జ్ఞానోపదేశము చేయఁబడిన దనెడి కీర్తి ఆచార్యునకు (గురువునకు) కలుగును. "సన్ధీయతే ప్రజయా పశుభి ర్బ్రహ్మవర్చసేనాన్నాద్యేన సువర్గ్యేణ లోకేన" అను శ్రుతి ననుసరించి ఇచటఁగల బ్రహ్మ వర్చసము స్వర్గమనెడి ఫలమునకు కూడ ఉపలక్షణము. ఈ బ్రహ్మవర్చసము శిష్యునకు ఆచార్యునకును కూడ కలుగుఁగాక. ఈ బ్రహ్మవర్చస మనెడి ఫలము ఉపాసనము చేయు శిష్యునకే కలుగుమ కాని శిష్యునకు కలుగు ఫలసంపత్తి వలన ఆచార్యునకు పరితోషము కలుగును కావున ఆచార్యునకు కూడ బ్రహ్మవర్చసము ఫలముగా చెప్పఁబడినది. ఈ మంగళాచరణార్థమైన మంత్రము శిష్యుఁడు మాత్రము పఠించఁదగినది.

2. అర్థము: అథ = పూర్వానువాకము నందు చెప్పఁబడిన వర్ణ స్వరాద్యుచ్చారణా భ్యాసమున కనంతరము, అతః = ఉపాసనయందు నిమగ్నుఁడైన పురుషుఁడు వేదపాఠ ప్రభావితుఁడై వేదపాఠ సంబంధ రహితములైన ఉపాసనము లందు మనస్సును శీఘ్రముగ లగ్నము చేయలేఁడు కనుక, సంహితాయాఃవేద సంహితయొక్క, ఉపనిషదమ్ = ఉపాసనను, వ్యాఖ్యాస్యామః = విస్పష్టముగ అంతటను చెప్పఁబోవుచున్నాము. పఞ్చసు అధికరణేషు = అయిదు ఆశ్రయములందు (సంహిత వ్యాఖ్యానించఁబడ నున్నది). అధిలోకమ్ = పృథివ్యాది లోకముల నాశ్రయించి, అధిజ్యౌతిషమ్ = జ్యోతిస్సు నాశ్రయించి, అధి విద్యమ్ = విద్య నాశ్రయించి, అధి ప్రజమ్ = ప్రజ నాశ్రయించి, అధ్యాత్మమ్ = ఆత్మ నాశ్రయించి, (ఉపాసనా విద్యతే = ఉపాసన ఉంటున్నది). తాఃలోకాది పంచవిధములైన ఆశ్రయ భేదములచే భిన్నములైన ఆ సంహితల నన్నింటిని, మహాసంహితాఃఇతి = మహాసంహితలని, ఆచక్షతే = అభిజ్ఞులు చెప్పుచున్నారు.

తాత్పర్యము: ఉపాసనయందు నిమగ్నుఁడై ఉన్న పురుషుఁడు చిరకాల మభ్యసించిన వేదపాఠముచే ప్రభావితుఁడై వేదపాఠ సంబంధ రహితములైన ఉపాసనములందు శీఘ్రముగ మనస్సును లగ్నము చేయలేఁడు కనుక పూర్వానువాకోక్తమైన వర్ణస్వరాద్యుచ్చారణాభ్యాసానంతరము వర్ణస్వరాదుల సంహిత యొక్క ఉపాసనను విస్పష్టముగ అంతటను చెప్పఁబోవుచున్నాము. "పరః సంనికర్షః సంహితా" అని పాణిని సూత్రించియుండెను. వర్ణముల యొక్క పరస్పరము అత్యంత సామీప్యము సంహిత యని అర్థము. ఉప = సామీప్యే నిషణ్ణం ప్రజా పశు బ్రహ్మవర్చసాది ఫలమ్ అస్యామితి ఉపనిషత్ = ఉపాసనా. ప్రజా పశు బ్రహ్మవర్చసాది ఫలము కలది ఉపాసన యని 'ఉపనిషత్' పదమున కర్థము.

ఉపాసనీయమైన ఈ సంహిత అయిదు అధికరణముల నాశ్రయించి యున్నది. ఆ అధికరణములు లోక జ్యోతి విద్యా ప్రజాత్మలు. అధిలోక మనఁగా పృథివ్యాది లోకముల నాశ్రయించి ఉండునదని అర్థము. అధిజ్యోతిష మిత్యాది పదములకు కూడ ఈ విధముగనే అర్థమును గ్రహింపవలెను. ఈ లోకాది పంచవిధాశ్రయ భేదములచే భిన్నములైన సంహితలు మహాసంహితలని అభిజ్ఞులు చెప్పుచున్నారు. ఇచట ఉపాసన తెలియఁజేయఁబడినది. ఈ ఉపాసన నిమిత్తమే ప్రథమమున మంగళా చరణార్థమైన "సహ నౌ యశః । సహ నౌ బ్రహ్మవర్చసమ్" అను మంత్రము జపించఁదగినదని చెప్పఁబడినది.

3. అర్థము: అథ = లోకాది పంచ విషయోపాసనా ప్రతిజ్ఞానంతరము, అధిలోకమ్ = లోక విషయమైన ఉపాస్యావయవము, (ఉచ్యతే చెప్పఁబడుచున్నది. పూర్వరూపమ్ = సంహిత యొక్క పూర్వోత్తర వర్ణములలోని పూర్వ వర్ణము యొక్క స్వరూపము, పృథివీ = పృథివీ దేవతా రూపము, (ఇతి = అని, చిన్తయేత్ = ధ్యానించవలెను.) ఉత్తరరూపమ్ = ఉత్తర వర్ణము యొక్క స్వరూపము, ద్యౌః = ద్యులోకాభిమాని దేవతా రూపము, ఇతి, ధ్యాయేత్. సన్ధిః = ఆ రెండు వర్ణముల యొక్క మధ్య దేశము, ఆకాశః = ద్యులోక పృథివీలోక మధ్యవర్తియైన ఆకాశము నభిమానించి యుండు దేవతారూపము, ఇతి, చిన్తయేత్. సంధానమ్ = ఆ పూర్వోత్తర వర్ణముల మధ్యదేశమున ఉంటున్న సంహితా రూపము, వాయుః = వాయుదేవతా రూపము, ఇతి, చిన్తయేత్. ఇతి అధిలోకమ్ = ఈ విధముగ లోక విషయ సంహితా ధ్యానము చెప్పఁబడినది.

తాత్పర్యము: పూర్వ వాక్యమున ప్రతిజ్ఞాతమైన ఉపాసనమందు ఉపాసనీయమైన ప్రథమావయవము ఇచట చెప్పఁబడుచున్నది. 'ఇషే త్వా' అను చోట షకారమునకు పైని పూర్వరూపమైన ఏకారము పృథివీ రూపము. దానికి ఉపరితనమైన ఉత్తర రూప తకారము ద్యులోకాత్మకము. ఆ రెండు వర్ణముల యొక్క మధ్య దేశము ఆకాశాత్మకము. ఆ చోటున సంహితా నిమిత్తముగ ద్విర్భావముచే ఆపాదితమైన మఱియొక తకారము వాయ్వాత్మకము అని ఈ విధముగ ధ్యానము చేయవలెను. ఇక ముందు కూడ నాల్గు ఉపాస్యావయవ ములందును గమనించఁదగినది. ఈ విధముగ ఇచట లోక విషయమైన సంహితాధ్యానము చెప్పఁబడినది.

4. అర్థము: అథ = లోకవిషయ సంహితాధ్యానానంతరము, అధి జ్యౌతిషమ్ = జ్యోతిర్విషయమైన ఉపాస్యావయవము, ఉచ్యతే = చెప్పఁబడుచున్నది. పూర్వరూపమ్ = జ్యోతిస్సులోని పూర్వరూపము, అగ్నిః = అగ్ని దేవతాత్మకము

ఇతి, ధ్యాయేత్. ఉత్తర రూపమ్ = జ్యోతిస్సులోని ఉత్తర రూపము, ఆదిత్యః = సూర్య దేవతాత్మకము ఇతి, ధ్యాయేత్. సంధిః = ఆ అగ్న్యాదిత్యుల మధ్యదేశము, అపః = అప్‌దేవతాత్మకము, ఇతి, ధ్యాయేత్. సంధానమ్ = ఆ ఉభయ దేవతల మధ్యమున ఉంటున్న సంధానము (సంహితా స్వరూపము), వైద్యుతః = విద్యుద్దేవతాత్మకము, ఇతి = అని, ధ్యాయేత్ = ధ్యానము చేయవలెను. అధిజ్యౌతిషమ్ = జ్యోతిర్విషయమైన ఉపాసయవము, ఇతి = ఈ విధముగ చెప్పఁబడినది.

తాత్పర్యము: జ్యోతిస్సులోని పూర్వరూపమును అగ్నిదేవతగాను, ఉత్తర రూపమును ఆదిత్య దేవతగాను, మధ్యదేశమును అప్‌దేవతగాను, మధ్యమున ఉంటున్న సంహితా రూపమును విద్యుత్ దేవతగాను ధ్యానించవలెను. ఇది జ్యోతిర్విషయమైన ఉపాస్యావయవ ధ్యానము.

5. అర్థము: అథ = జ్యోతిర్విషయమైన ఉపాస్యావయవ ధ్యానానంతరము, అధి విద్యమ్ = విద్యావిషయమైన ఉపాస్యావయవ ధ్యానము, ఉచ్యతే = చెప్పఁబడుచున్నది. పూర్వరూపమ్ = విద్యయొక్క పూర్వరూపము, ఆచార్యః = విద్యోపదేష్టయైన ఆచార్యుఁడు, ఇతి, ధ్యాయేత్. ఉత్తర రూపమ్ = విద్యయొక్క ఉత్తర రూపము, అన్తేవాసీ = శిష్యుఁడు (విద్యార్థి), ఇతి, ధ్యాయేత్. సంధిః = ఆ ఉభయుల మధ్య భాగము, విద్యా = విద్య, ఇతి, ధ్యాయేత్. సంధానమ్ = ఆ ఉభయుల మధ్యమునఁగల సంధానము, ప్రవచనమ్ = ప్రవచించుట (బోధించుట), ఇతి = అని, ధ్యాయేత్ = ధ్యానము చేయవలెను. ఇతి అధివిద్యమ్ = ఈ విధముగ విద్యా విషయమైన ఉపాస్యావయవము చెప్పఁబడినది.

తాత్పర్యము: విద్యా విషయమైన సంహితోపాసనము చేయునపుడు ఉపాసకుఁడు విద్య యొక్క పూర్వ రూపమును ఆచార్యునిగాను, ఉత్తర రూపమును శిష్యునిగాను, ఆ ఉభయుల మధ్య దేశమును విద్యగాను, ఆ ఉభయుల మధ్యమున ఉంటున్న సంధానమును (సంహితా రూపమును) ప్రవచనమును (బోధించుటను) గాను, ధ్యానించవలెను. ఇది విద్యావిషయమైన ఉపాస్యావయవము.

6. అర్థము: అథ = విద్యా విషయమైన ఉపాస్యావయ వానంతరము, అధి ప్రజమ్ = ప్రజా విషయమైన ఉపాస్యావయవమును గూర్చి ఉచ్యతే = చెప్పఁబడుచున్నది. పూర్వ రూపమ్ = ప్రజా విషయమైన ఉపాస్య సంహితయొక్క, పూర్వ రూపము, మాతా = తల్లి, ఇతి, ధ్యాయేత్. ఉత్తరరూపమ్ = ఉత్తర రూపము, పితా = తండ్రి, ఇతి, ధ్యాయేత్. సంధిః = మాతాపితరుల మధ్య దేశము, ప్రజా = పుత్ర పౌత్రాది రూప ప్రజ, సంధానమ్ = ఆ ఉభయుల మధ్యమునఁ గల సంధానము (సంహితా రూపము), ప్రజననమ్ = ఉత్పత్తి, ఇతి = అని, ధ్యాయేత్ = ధ్యానించవలెను. ఇతి అధి ప్రజమ్ = ఉపాస్యమైన ప్రజావిషయ సంహితావయవము ఈ విధముగ చెప్పఁబడినది.

తాత్పర్యము: ఉపాసకుఁడు ప్రజావిషయ సంహితావయవమును ఉపాసించునపుడు పూర్వ రూపమును తల్లిగాను, ఉత్తర రూపమును తండ్రిగాను, ఆ ఉభయుల మధ్య దేశమును పుత్ర పౌత్ర రూప ప్రజగాను, సంధానమును ఉత్పత్తిగాను ధ్యానము చేయవలెను. ఇది ఉపాస్య ప్రజావిషయ సంహితావయవము. ఇది నాల్గవ అవయవము.

7. అర్థము: అథ = ఉపాస్య ప్రజావిషయ సంహితావయవానంతరము, అధ్యాత్మమ్ = ఆత్మ విషయమైన ఉపాస్యావయవమును గూర్చి, ఉచ్యతే = చెప్పఁబడుచున్నది. పూర్వ రూపమ్ = ఆత్మ విషయమైన ఉపాస్య సంహిత యొక్క పూర్వ రూపము. అధరా హనుః = పూర్వపు కంటి క్రింది నుండి చెక్కిలి మీఁదిభాగము, ఇతి, ధ్యాయేత్. ఉత్తర రూపమ్ = ఆత్మ విషయమైన ఉపాస్య సంహిత యొక్క ఉత్తర రూపము, ఉత్తరా హనుః = ఉత్తరపు కంటి క్రింది నుండి చెక్కిలి మీఁది భాగము, ఇతి, ధ్యాయేత్. సంధిః = ఆ రెండింటి యొక్క మధ్యదేశము, వాక్ = కంఠ తాల్వాది స్థానగతమైన ఇంద్రియము, ఇతి, ధ్యాయేత్. సంధానమ్ = మధ్యమున ఉంటున్న సంహితా రూపము, జిహ్వా = నాలుక, ఇతి = అని, ధ్యాయేత్ = ధ్యానము చేయవలెను. ఇతి అధ్యాత్మమ్ = ఉపాస్యమైన ఆత్మ విషయ సంహితావయవమును ఈ విధముగ ధ్యానించవలెను.

తాత్పర్యము: ఇచట ఆత్మ శబ్దముచేత దేహేంద్రియాది సాక్షి చైతన్యాంతస్సంఘాతము వివక్ష చేయఁబడినది. ఉపాసకుఁడు ఇట్టి ఆత్మ విషయ సంహితావయవమును ఉపాసించునపుడు ఆత్మ విషయ సంహిత యొక్క పూర్వ రూపమును పూర్వపు కంటి క్రింది నుండి చెక్కిలి మీఁదిభాగమునుగాను, ఉత్తర రూపమును ఉత్తరపు కంటి క్రింది చెక్కిలి మీఁది భాగమునుగాను, ఆ రెండింటి యొక్క మధ్యదేశమును కంఠ తాల్వాది స్థానగతమైన ఇంద్రియమునుగాను, మధ్యమున ఉంటున్న సంహితా రూపమును నాలుకనుగాను ధ్యానము చేయవలెను. ఇది ఉపాస్యమైన ఆత్మ విషయ సంహితావయవము. ఇది ఐదవ అవయవము.

8. అర్థము: ఇమాః = ఈ పూర్వోక్తములైన పంచ విధములైన ఉపాస్య సంహితావయవములైన, మహాసంహితాః = అభిజ్ఞులు చెప్పిన మహాసంహితలు, ఇతి = సమాప్తములు.

తాత్పర్యము: పంచాధి కరణములైన ఉపాస్య సంహితలు మహా సంహితలని అభిజ్ఞులచే పూర్వము చెప్పఁబడి మహాసంహితలు ఈ విధముగ వివరించఁబడినవి. వ్యాఖ్యానించఁబడినవి. ఇచట ప్రతిపాదిత సంహితావయవముల ఉపసంహారము చెప్పఁబడినది.

9. అర్థము: యః = ఏ పురుషుఁడు, ఏవమ్ = ఈ పూర్వోక్త విధముగ, వ్యాఖ్యాతాః = విశేషముగ సృష్టీకరించఁబడిన ఏతాః మహాసంహితాః = ఈ మహాసంహితలను, వేద = ఉపాసించుచున్నాఁడో, (ఉపాసించవలెను). సః = ఆ పురుషుఁడు, ప్రజయా = పుత్ర పౌత్రాది సంతానముతోను, పశుభిః = గవాది పశువులతోను, బ్రహ్మవర్చసేన = శ్రుతాధ్యయన లక్షణ తేజస్సుతోను, అన్నాద్యేన = శ్రేష్ఠమైన అన్నముతోను, సువర్గ్యేణ (స్వర్గ్యేణ) లోకేన = స్వర్గలోకముతోను, సన్ధీయతే = సంబంధింపఁబడినవాఁడగుచున్నాఁడు.

తాత్పర్యము: పూర్వోక్త విధముగ విశేషముగ సృష్టీకరించఁబడిన మహాసంహితలను ఉపాసించవలెను. ఉపాసించిన పురుషుఁడు ప్రజా పశు బ్రహ్మవర్చసాది ఫలములను పొందును. ఇచట 'వేద'ఁనను విధి క్రియకు తెలిసికొనుట అను అర్థము గాక, 'ఉపాసించుట' అను అర్థము వివక్ష చేయఁబడినది. 'వేద' అనునది విధ్యర్థక పంచమ లకారమైన 'లేట్' ప్రత్యయాంత మైనది. ఈ లేట్ లకారము వేదమునందు మాత్రము ప్రయోగింపఁబడు చుండును. పురుషతంత్రమైన ఉపాసన క్రియ ప్రజా పశ్వాది ఫలసిద్ధికై 'వేద' అను పంచమలకారముచే విధించఁబడినది.

తృతీయానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే సప్తమ ప్రపాఠకే చతుర్థోఽనువాకః ।

మూలము. [1] యశ్ఛన్దసా మృషభో విశ్వరూపః । ఛన్దోభ్యోఽధ్యమృ

తా త్సంబభూవ । సమేన్ద్రో మేధయా స్పృణోతు । అమృతస్య దేవ

ధారణో భూయాసమ్ । [2] శరీరం మే విచర్షణమ్ । జిహ్వా మే మధు

మత్తమా । కర్ణాభ్యాం భూరి విశ్రువమ్ । బ్రహ్మణః కోశోఽసి మేధ

యా పిహితః । శ్రుతం మే గోపాయ । [3] ఆవహన్తీ వితన్వానా (ఎ) ।

కుర్వాణా చీరమాత్మనః । వాసాగ్ంసి మమ గావశ్చ । అన్నపానే

చ సర్వదా । తతో మే శ్రియ మావహ । లోమశాం పశుభిః సహ

స్వాహా । [4] ఆ మా యన్తు బ్రహ్మచారిణ్ః స్వాహా । వి మాయన్తు

బ్రహ్మచారిణ్ః స్వాహా । ప్ర మాయన్తు బ్రహ్మచారిణ్ః స్వాహా ।

దమాయన్తు బ్రహ్మచారిణ్ః స్వాహా । శమాయన్తు బ్రహ్మచారి

ణ్ః స్వాహా । (ఒ) [5] యత్తో జనేపాన్తి స్వాహా । శ్రేయాన్వ్యస్యోపా

న్తి స్వాహా । [6] తం త్వా భగ ప్రవిశాన్తి స్వాహా । స మా భగ ప్రవిశ

స్వాహా । తస్మిన్సహస్రశాఖే । నిభగాహం త్వయి మృజే స్వాహా ।

[7] యథాపః ప్రవతాయన్తి । యథా మాసా అహర్జరమ్ ।

ఏవం మాం బ్రహ్మచారిణ్ః । ధాతరాయన్తు సర్వతః స్వాహా ।

[8] ప్రతిచేశోఽసి ప్ర మా భాహి ప్ర మా పద్యస్వ (ఒ) ।

వితన్వానా శమాయన్తు బ్రహ్మచారిణః స్వాహా ధాతరాయన్తు

సర్వతః స్వాహైకం చ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే సప్తమ ప్రపాఠకే చతుర్థోనువాకః ॥ ౪ ॥

వేదార్థదీపిక

అవతారిక: తృతీయానువాకము నందు ప్రజాది ఫలములు సిద్ధించుటకై సంహితోపాసనము చెప్పఁబడినది. ఆ ఉపాసనము వలన బ్రహ్మజ్ఞాన సాధనమైన చిత్తైకాగ్రత కూడ సంపన్నమగును. అనంతరము మేధా రహితుఁడైన పురుషునకు తాను విన్న గ్రంథార్థము విస్మృతము కాఁగా బ్రహ్మజ్ఞానోదయము సంభవించదు కనుకను, రోగాదులచే శరీర పాటవమును కోల్పోయిన పురుషునకుఁ గాని, ఆహారము వస్త్రము మున్నగునవి లేనివానికిఁ గాని బ్రహ్మజ్ఞాన హేతువులైన శ్రవణ మననాదులందు ప్రవృత్తి సంభవించదు కనుకను ఆ మేధాదులు సిద్ధించుటకై జపించవలసిన కొన్ని మంత్రములు ఈ నాల్గవ అనువాకము నందు ఆమ్నాతము లైనవి. వానిలో ప్రథమమున మేధాకాముఁడు జపించవలసిన మంత్రము ఇచట చెప్పఁబడుచున్నది.

1. అర్థము: యః = ఏ ప్రణవము, ఛన్దసామ్ = గాయత్ర్యాది ఛందోయుక్తములైన వేదములలో, ఋషభః = శ్రేష్ఠమైనదో, సః = ఆ ప్రణవము, విశ్వరూపః = సర్వ జగదాత్మకము. తాదృశః = అటువంటి ప్రణవము, ఛన్దోభ్యః = వేదములకంటె, అధి = అధికమైనదిగా (సారమైనదిగా), అమృతాత్ = ప్రజాపతి నుండి, సంబభూవ = బాగుగా ప్రాదుర్భవించెను. సః ఇన్ద్రః = ప్రణవవాచ్యుఁడైన ఆ పరమేశ్వరుఁడు, మేధయా = గ్రంథ తదర్థ ధారణ శక్తిచే, మా = నన్ను (విద్యార్థిని), స్పృణోతు = సంతోషపెట్టుఁగాక. హే దేవ! = ఓ పరమేశ్వరా!, (త్వత్ప్రసాదాత్ = నీ యనుగ్రహము వలన), అమృతస్య = మోక్షోపలక్షితమును, ముక్తిహేతువునైన గ్రంథాదికము యొక్క, ధారణః = ధారణ శక్తి కలవాఁడను, భూయాసమ్ = అగుదును గాక.

తాత్పర్యము: ప్రణవము గాయత్ర్యాది ఛందోయుక్తములైన వేదములలో శ్రేష్ఠమైనది. ఈ విషయమే కఠవల్లి యందు "సర్వే వేదా యత్పద మామనన్తి" అని ఉపక్రమించి "తత్తే పదం సంగ్రహేణ బ్రవీమ్యోమ్" = "సర్వవేదములు ఏ పదమును చెప్పుచున్నవో, ఓమ్ అనెడి ఆ పదమును నీకు సంగ్రహముగ చెప్పుచున్నాను" అని ఆమ్నాతమైనది. ఆ ప్రణవము సర్వజగదాత్మకము. ఎట్లనఁగా- అర్థప్రపంచము శబ్దాత్మకమగు వాక్కునందు అంతర్భావము చెందియున్నది. 'ఓమ్' అనెడి ప్రణవమునందు "అకారము, ఉకారము, మకారము" అనెడి మూఁడు అవయవము లున్నవి. వానిలో ప్రథమావయవమైన అకారమునందు వాక్కు అంతర్భూతము. వణిజులు ఆపణముకుఁ గొనిపోవుటకై పాడవైన ఒకే త్రాడుయొక్క మధ్యభాగములం దక్కడక్కడ కూర్చఁబడిన పాశములచే అనేకములైన ఎద్దులను బంధింతురు. ఆ విధముగనే ప్రణవోపాధికుఁడైన పరమేశ్వరుఁడు వాక్కే పాడవైన త్రాడు. దేవదత్తాది నామములు పాశములు. ఆ పాశములచే సమస్తమైన అర్థప్రపంచము

బద్ధమై యున్నది. అనఁగా ప్రతియొక పురుషుఁడు తన పేరును విని పాశముచే బంధించి ఆకర్షించఁబడిన వానివలె వచ్చుచున్నాఁడని అర్థము. కనుక సర్వము నామమునందు కలదు. అనేకములైన మట్టి రావి మోదుగు మొదలైన ఆకులు ఒక శలాకముచే (సన్నని లోహపు కడ్డిచే) గ్రుచ్చఁబడి వ్యాపించి యుండువిధముగ ఓంకారముచేత సర్వవాక్కు వ్యాప్తమై యుండునని భావము.

"అకారో వై సర్వా వాక్సైషా స్పర్శోష్మభి ర్వ్యజ్యమానా బహ్వీ నానారూపా భవతి" = స్పర్శనామకములైన కవర్గాదులందు, ఊష్మనామకములైన శషసహలందును అకారము అనుగతమై మూలమంత్రము నందు పఠించఁబడుచుండునని ఐతరేయకమునందు చెప్పఁబడినది. అనఁగా- ఓంకారము యొక్క ప్రథమావయవమైన అకారమందు అర్థప్రపంచ మంతయు అంతర్భూతమై యున్నది. "అక్షరాణా మకారోస్మి" అక్షరములలో అకారముగ ఉన్నానని కృష్ణభగవానుఁడు అర్జునునకు చెప్పి యుండెను. కనుక అకారము సర్వవాక్స్వరూపము. ఈ విధముగ ప్రణవమునకు విశ్వరూపత్వము సిద్ధించినది.

అటువంటి ప్రణవము సర్వ వేదముల కంటెను సారమైనదిగా ప్రజాపతినుండి ప్రాదుర్భవించెను. "ప్రజాపతి ర్లోకా నభ్యతప త్తేభ్యోభితప్తేభ్య స్త్రయీ విద్యా సంప్రాస్రవ త్తా మభ్యతప త్తస్యా అభితప్తాయా ఏతాన్యక్షరాణి సంప్రాస్రవన్త భూర్భువః స్వరితి తాన్యభ్యతప త్తేభ్యోభితప్తేభ్య ఓంకారః సంప్రాస్రవత్" = "ప్రజాపతి సారమును గ్రహించవలెననెడి కోరికతో లోకములను పరిశీలించెను. పరిశీలించఁబడిన ఆ లోకముల నుండి ఋగ్యజుస్సామ వేదముల త్రయము మంచి సారముగ ప్రాదుర్భవించెను. ఆ వేదత్రయమును పరిశీలించఁగా దాని నుండి "భూః, భువః, సువః" అను అక్షరములు సారములుగ ఆవిర్భవించినవి. ఆ అక్షరములను పరిశీలించఁగా వాని నుండి ఓంకారము ప్రతిభాసించెను" అని ఛాందోగ్యోపనిషత్తు చెప్పుచున్నది. మోక్షరూపమును, మరణ రహితమునైన అమృతము ఆ ఓంకార ప్రాదుర్భావము నందు నిమిత్తమని గ్రహించవలెను.

ప్రణవవాచ్యుఁడైన పరమేశ్వరుఁడు గ్రంథ తదర్థ ధారణశక్తిచే విద్యార్థినైన నన్ను సంతోషపఱుచుఁగాక. ఓ దేవా! నీ యనుగ్రహము వలన నేను మోక్షోపలక్షితమును ముక్తిహేతువునైన గ్రంథాదికమును ధారణ చేయఁగలవాఁడ నగుదును గాక. మేధను కోరునట్టి పురుషుఁడు ఈ మంత్రమును జపించవలెను.

2. అర్థము: మే = విద్యాధికారినైన నాయొక్క, శరీరమ్ = శరీరము, విచర్షణమ్ = విచక్షణము (రోగాది భయ రాహిత్యముచే విద్యాభ్యాస యోగ్యము), భవతు = అగుఁగాక. జిహ్వా = నా నాలుక, మధుమత్తమా = అతిశయముగ మాధుర్యముతో కూడినది (గ్రంథాభ్యాసమునందు పటుత్వము కలది), అస్తు = అగుఁగాక. కర్ణాభ్యామ్ = చెవులచేత, భూరి = విద్యోత్పాదకమైన బహువిధ గ్రంథ జాతమును, విశ్రవమ్ = విందును గాక. హే ప్రణవ! = ఓ ప్రణవమా!, త్వమ్ = నీవు, బ్రహ్మణః = జగత్కారణమైన పరబ్రహ్మయొక్క, ధ్యానాయ = ధ్యానము కొఱకు, కోశః = ఆలంబనము, అసి = అగుచున్నావు. తాదృశః = అటువంటి ప్రణవము, మేధయా = ధారణ శక్తిచే, అపిహితః = వ్యాప్త మైనది. తథావిధ ప్రణవ ప్రతిపాద్య హే పరమేశ్వర! = అటువంటి ప్రణవ ప్రతిపాద్యుఁడైన ఓ పరమేశ్వరా!, మే = నాయొక్క, శ్రుతమ్ = కర్ణములచే అవగతమైన వేదార్థ రహస్యమును, పాలయ = విస్మృత్యాది దోష పరిహారముచే పాలించుము.

తాత్పర్యము: విద్య నభ్యసించుట కర్హుఁడనైన నా శరీరము రోగాదుల వలని భయము లేకుండ విద్యాభ్యాస యోగ్య మగుఁగాక. నా ఘ్రాణేంద్రియము కూడ అత్యంత మాధుర్యోపేతము (గ్రంథాభ్యాస పాటవము కలది) అగుఁగాక. నేను కర్ణేంద్రియములచే విద్యోత్పాదకమైన బహువిధ గ్రంథజాతమును విందును గాక. ఒకప్పుడు కూడ బాధిర్య దోషము కలుగకుండుఁగాక. ఓ ప్రణవమా! నీవు జగత్కారణమైన పరబ్రహ్మను ధ్యానించుటకై ఆలంబన మగుచున్నావు. చర్మమయమైన కోశము (కత్తియొఱ) ఖడ్గ రక్షణమునకై ఆలంబనమైన విధముగ బ్రహ్మధ్యాన రక్షణమునకు ప్రణవము ఆలంబన మగుచున్నదని భావము. కనుకనే కఠవల్లియందు "ఏతదాలమ్బనం శ్రేష్ఠ మేతదాలమ్బనం పరమ్" అని ప్రణవము బ్రహ్మధ్యానమునకు శ్రేష్ఠమైన ఆలంబనముగ అభిహితమైనది. అటువంటి ప్రణవము ధారణ శక్తిచే వ్యాపించియున్నది. అటువంటి ప్రణవ ప్రతిపాద్యుడవైన ఓ పరమేశ్వరా! నా కర్ణేంద్రియములచే అవగతమైన వేదార్థ రహస్యమును నేను విస్మరించకుండునట్లు కాపాడుము. ఇచట రోగాది రాహిత్యహేతువైన మంత్రము ఆమ్నాతమైనది. పూర్వము మేధా హేతు మంత్ర మభిహితమైనది.

3. అర్థము: యా = ఏ శ్రీ, వాసాంసి = వస్త్రములను, గావశ్చ (గాశ్చ) = గోవులను, అన్నపానే చ = అన్నపానములను, సర్వదా = ఎల్లప్పుడు, మమ = నాయొక్క భోగార్థమ్ = భోగముకొఱకు, ఆవహన్తీ = సంపాదించు చున్నదియో, వితన్వానా = సంపాదించిన దానిని విస్తరింపఁజేయు చున్నదియో, మమ = విద్యార్థినైన నాకు, చీరమ్ = చాలకాలము, కుర్వాణా = వినష్టము కాని విధముగ ఆ సర్వమును స్థాపించుచున్నదియో, తతః = ఆ కారణమువలన, హే ప్రణవాభిధేయ! పరమేశ్వర! = ప్రణవముచే అభిహితుఁడవైన ఓ పరమేశ్వరా!, పశుభిః సహ లోమశామ్ = అజాశ్వాది పశువులతో కూడ ఉండుటచే బహువిధ రోమ యుక్తమైన, శ్రియమ్ = ఆ శ్రీని, మే = నా కొఱకు, ఆవహ = సంపాదించుము. స్వాహా = అటువంటి శ్రీ నొసఁగునట్టి పరమేశ్వరుని కొఱకు ఆజ్యాది హోమద్రవ్యము హుత మగుఁగాక.

తాత్పర్యము: ప్రణవాభిధేయుఁడవైన ఓ పరమేశ్వరా! వస్త్రములను, గోవులను, అన్నపానములను ఒసఁగుచు, ఆ సర్వమును విస్తరింపఁజేయుచును, విద్యార్థినైన నాకు ఆ సమస్తమును వినష్టము కాని విధముగ స్థిరపఱచుచును, అజాశ్వాది పశు సమృద్ధితో కూడియున్న ఆ శ్రీని నాకొఱకు సంపాదించుము. పూర్వము ఆరోగ్యాదులు సిద్ధించుటకై జపించవలసిన మంత్ర మభిహితమైనది. అన్నపానాదులు సిద్ధించుటకై జపించవలసిన మంత్రములలో ఇచట ప్రథమ మంత్రము ఆమ్నాతమైనది.

4. అర్థము: బ్రహ్మచారిణః = నైదిక విద్యాభ్యాస పరులైన విద్యార్థులు, మా = సంప్రదాయ ప్రవర్తకుఁడనైన నన్ను (ఆచార్యుని) ఆయన్తు = పొందుదురు గాక. స్వాహా = పూర్వోక్తమైన శ్రీ నొసఁగునట్టి పరమేశ్వరుని కొఱకు ఈ ఆజ్యాది హవిస్సు హుత మగుఁగాక. మా, వియన్తు = పశ్వాది వివిధ కామములు గల శిష్యులు పొందుదురు గాక. స్వాహా. మా, ప్రయన్తు = ప్రకర్షగ పొందుదురు గాక. స్వాహా. మా, దమ్ ఆయన్తు = దాంతి యుక్తులైన శిష్యులు పొందుదురు గాక. స్వాహా. మా, శమ్ ఆయన్తు = శాంతి యుక్తులైన శిష్యులు పొందుదురు గాక. స్వాహా.

తాత్పర్యము: వస్త్రాన్నపానాది సమృద్ధి రూప శ్రీ యుక్తుఁడైన వానికి విద్యా సంప్రదాయ ప్రవృత్తికై శిష్యసంపాదక హోమార్థములైన ఐదు మంత్రము లిచట ఆమ్నాతములైనవి. వైదిక విద్యాభ్యాస పరులైన శిష్యులు సంప్రదాయ ప్రవర్తకుఁడను, ఆచార్యుఁడను అయిన నన్ను పొందుదురు గాక. ఇచట వి శబ్దము వివిధత్వ వాచకము. అనఁగా శిష్యులలో పశ్వాదులను కోరువారు, స్వర్గమును కోరువారు, బ్రహ్మలోకమును కోరువారు, మోక్షమును కోరువారును ఉందురు. ఆ వివిధ కామములు కల శిష్యులు నన్ను పొందుదురు గాక. విద్యను గ్రహించుటయందు ప్రజ్ఞాతిశయ రూప ప్రకర్ష కలవారు ఉందురు. అట్టి ప్రకర్ష కల శిష్యులు నన్ను పొందుదురు గాక. బాహ్యేంద్రియ చేష్టలైన బాల లీలలనుండి విరమించుట దాంతి. 'దమ్' అను అవ్యయము దాంతి వాచకము. క్రోధాది చిత్తదోష రాహిత్యము శాంతి. శమ్ అనునది శాంతి వాచకము. దాంతులు శాంతులును అయిన శిష్యులు నన్ను పొందుదురు గాక. పరమేశ్వరుని కొఱకు ఈ ఆజ్యాది హవిస్సు హుత మగుఁగాక. "వి మా యన్తు" ఇత్యాదులైన నాలుగు మంత్రములు శాఖాంతరీయము లనెడి అభిప్రాయముచే కొన్ని పుస్తకములందు అమ్నాతములు కాలేదు.

5. అర్థము: హే పరమేశ్వర! = ఓ పరమేశ్వరా!, జనే = సర్వ జనులయందు, అహమ్ = నేను, త్వత్ప్రసాదాత్ = నీ యనుగ్రహము వలన, యశః = యశస్వియి, అసాని = అగుదును గాక. స్వాహా. వస్యసః = అధిక ధనము కలవాని కంటెను, శ్రేయాన్ = మిక్కిలి ప్రశస్తుఁడను, అసాని = అగుదును గాక. స్వాహా = ఈ ఆజ్యాది హవిస్సు నీకొఱకు హుత మగుఁగాక.

తాత్పర్యము: ఓ పరమేశ్వరా! నీ యనుగ్రహము వలన సర్వజనులలో నేను ఆచార్యుఁడ ననెడి కీర్తి కలవాఁడ నగుదును గాక. ఈ ఆజ్యాది హవిస్సు నీ కొఱకు హుతమగుఁగాక. బహుళ ధనము కలవానికంటెను నేను మిక్కిలి ప్రశస్తుఁడ నగుదును గాక. ఈ హవిస్సు నీ కొఱకు హుతమగుఁగాక. ఇచట సంప్రదాయ ప్రవృత్తి జనిత కీర్తి ప్రదములైన రెండు మంత్రము లామ్నాతము లైనవి.

6. అర్థము: హే భగ! = ఓ పరమేశ్వరా!, తం త్వా = ఆ భగవంతుఁడవైన నిన్ను, ప్రవిశాని = తాదాత్మ్యముతో నీయందు ప్రవేశించువాఁడనువలె సేవింతును. స్వాహా. హే భగ!, సః = అటువంటి నీవు, మా ప్రవిశ = నాయందు ప్రవేశించుము. స్వాహా. సహప్రశాఖే = సహస్ర మూర్తి భేదయుక్తుఁడ వైన, తస్మిన్ త్వయి = ఆ నీయందు, అహమ్ = నేను, మామ్ = నన్ను, నిమృజే = మిక్కిలి శోధించుచున్నాను. స్వాహా = ఈ ఆజ్యాది హవిస్సు నీకొఱకు హుత మగుఁగాక.

తాత్పర్యము: "ఐశ్వర్యస్య సమగ్రస్య ధర్మస్య యశసః శ్రియః ।
జ్ఞానవైరాగ్యయోశ్చైవ షణ్ణాం భగ ఇతీఙ్గనా ॥ సంపూర్ణ ఐశ్వర్యము, ధర్మము, యశస్సు, శ్రీ, జ్ఞానము, వైరాగ్యము అను నీ యాఱింటికి భగమని అర్థము. భగ శబ్దము భగవంతునకు ఉపలక్షకము. సమగ్రైశ్వర్యాదులు కలిగిన ఓ పరమేశ్వరా! అట్టి భగవంతుఁడవైన నిన్ను నేను తాదాత్మ్యముతో నీయందు ప్రవేశించినవాఁడను వలె సదా సేవింతును. అటువంటి నీవు కూడ నాయందు ప్రవేశించినవాఁడవువలె ఆదరముతో నన్ను

అనుగ్రహించుము. సహస్ర మూర్తి భేదములతో కూడియున్న ఆటువంటి నీయందు నన్ను నేను మిక్కిలి శోధించుచున్నాను. నీ సేవయే శ్రేయోహేతువని అర్థము. స్వాహా = ఈ ఆజ్యాది హవిస్సు నీకొఱకు హుత మగుఁగాక. ఇచట యశశ్శ్రేయస్సులకు హేతుత్వ ప్రతిపాదకములైన మూఁడు మంత్రము లామ్నాతము లైనవి.

7. అర్థము: ఆపః = ఉదకములు, ప్రవతా = నిమ్న దేశగతమైన మార్గముచే, యథా = ఏ విధముగ, ఆయన్తి = శీఘ్రముగ వచ్చుచున్నవో, యథా = ఏ విధముగ, మాసాః = చైత్రాది మాసములు, అహర్జరమ్ సంవత్సరమును, ఆయన్తి = పొందుచున్నవో, హే ధాతః! = సర్వ జగద్విధాతవైన ఓ పరమేశ్వరా!, సర్వే బ్రహ్మచారిణః = వైదిక విద్యాభ్యాస పరులైన శిష్య లందఱు, సర్వతః = సర్వదేశముమండి, ఆయన్తు = నన్నుఁ గూర్చి వత్తురు గాక. స్వాహా. అహాని = షష్ట్యుత్తర శత త్రయ సంఖ్యాకాని జీర్ణాని = అన్తర్భవన్తి యస్మిన్ సంవత్సరే సోఽయమ్ అహర్జరః. మూఁడు వందల అఱువది అహస్సులు సంవత్సరము వందు అంతర్భావము చెందును కనుక సంవత్సరము అహర్జరము అని వ్యుత్పత్త్యర్థము.

తాత్పర్యము: ఉదకములు పల్లపు మార్గమున శీఘ్రముగ పోవుచున్న విధముగను, చైత్ర వైశాఖాది మాసములు సంవత్సరమునందు అంతర్భావము చెందు విధముగను (ఒక్క మాసము కూడ సంవత్సరము నతిక్రమించదు) వైదిక విద్యాభ్యాస పరులైన శిష్య లందఱును సమస్త దేశమునుండి వచ్చి నన్ను పొందుదురు గాక. మాస న్యాయముచే నన్ను అతిక్రమించని వారును, జల న్యాయముచే త్వరోపేతులునై శిష్యులందఱు సర్వదేశము నుండి వచ్చి ఆచార్యుఁడనైన నన్ను పొందుదురు గాక యని భావము. ఇచట దృష్టాంత పురస్సరముగ బహుశిష్య సంపాదకమైన మంత్ర మామ్నాతమైనది. ఈ హవిస్సు హుత మగుఁగాక.

8. అర్థము: హే ధాతః! = ఓ సర్వ జగద్విధాతా!, త్వమ్ = నీవు, మమ = నాకు, ప్రతివేశః = శమావనయన స్థానము, అసి = అగుచున్నావు. అతః = ఈ కారణమువలన, మా = నన్ను, ప్రభాహి = బ్రహ్మవిద్యాచార్యునిగా ప్రకాశింపఁజేయుము. తదర్థమ్ = అందుకొఱకు, మా = నన్ను, ప్రపద్యస్వ = పొందుము (అనుగ్రహించుము).

తాత్పర్యము: శమను పోఁగొట్టునట్టి స్థానము గృహమని యర్థము. ఓ సర్వ జగద్విధాతవైన పరమేశ్వరా! నీవు నాకు శమాపనయన స్థానము అగుచున్నావు. కనుక నన్ను బ్రహ్మ విద్యాచార్యునిగా ప్రఖ్యాపన చేయుము. అందుకై నన్ను అనుగ్రహించుము. హోమ మంత్రములను చెప్పిన యనంతరము ఇచట ఉపస్థాన మంత్రము చెప్పఁబడినది.

చతుర్థమవాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే సప్తమ ప్రపాఠకే పఞ్చమోఽనువాకః ।

మూలము. [1] భూర్భువః సువరితి వా ఏతాస్తిస్రో వ్యాహృతయః ।

[2] తాసాము హ స్మైతాం చతుర్థీమ్ । మాహాచమస్యః ప్రవేదయతే । మహ ఇతి [3] తద్బ్రహ్మ । స ఆత్మా । అఙ్గాన్యన్యా దేవతాః । [4] భూరితి వా అయం లోకః । భువ ఇత్యన్తరిక్షమ్ । సువరిత్యసౌ లోకః (౮) । మహ ఇత్యాదిత్యః । ఆదిత్యేన వావ సర్వే లోకా మహీయన్తే । [5] భూరితి వా అగ్నిః । భువ ఇతి వాయుః । సువరిత్యాదిత్యః । మహ ఇతి చన్ద్రమాః । చన్ద్రమసా వావ సర్వాణి జ్యోతీగంషి మహీయన్తే । [6] భూరితి వా ఋచః । భువ ఇతి సామాని । సువరితి యజూగంషి (౭) । మహ ఇతి బ్రహ్మ । బ్రహ్మణా వావ సర్వే వేదా మహీయన్తే । [7] భూరితి వై ప్రాణాః । భువ ఇత్యపానాః । సువరితి వ్యానాః । మహ ఇత్యన్నమ్ । అన్నేన వావ సర్వే ప్రాణా మహీయన్తే । [8] తా వా ఏతా శ్చతస్రః శ్చతుర్ధా । చతస్రః శ్చతస్రో వ్యాహృతయః । [9] తా యో వేద । స వేద బ్రహ్మ । సర్వేస్మై దేవా బలి మావహన్తి (౭) ॥

అసౌ లోకో యజూగంషి వేద ద్వే చ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే సప్తమ ప్రపాఠకే పఞ్చమోఽనువాకః ॥ ౫ ॥

వేదార్థదీపిక

అవతారిక: చతుర్థానువాకము నందు మేధాదులు సిద్ధించుటకై మంత్రము లామ్నాతము లైనవి. ఇక పంచమ షష్ఠానువాకము లందు బ్రహ్మోపాసనము చెప్పఁబడుచున్నది. అందునను అంగ దేవతోపాసనము పంచమానువాకమునందు, అంగియైన బ్రహ్మ యొక్క ఉపాసనము షష్ఠానువాకమునందును చెప్పఁ బడుచున్నది. ప్రథమమున అంగదేవతా ధ్యానమునకు ప్రతీకముగా వ్యాహృతి త్రయము చూపించఁ బడుచున్నది.

1. అర్థము: భూః భువః సువః ఇతి = 'భూః భువః సువః' అనెడి, ఏతాః తిస్రః = ఈ మూఁడు, వ్యాహృతయః వా = వ్యాహృతులు కదా!

తాత్పర్యము: 'భూః' అనునది ప్రథమము. 'భువః' అనునది ద్వితీయము. 'సువః' అనునది తృతీయము. ఈ మూఁడును వ్యాహృతు లనఁబడును. వ్యాహరణ మనఁగా ఉచ్చారణము. తద్విషయ మంత్రములు వ్యాహృతు లనఁ బడుచున్నవి. లేదా- వివిధే = వివిధమైన కర్మ యందు, ఆహ్రియన్తే = ప్రయుజ్యన్తే ఇతి వ్యాహృతయః. తత్ప్రయోగ ప్రసిద్ధిని స్ఫురింపఁజేయుటకై వై శబ్దము ప్రయుక్త మైనది. అగ్నిహోత్ర హవిస్సు యొక్క ఉపసాదనము నందు, దర్శపూర్ణమాస చాతుర్మాస్య హవిస్సుల యొక్క ఆసాదనము నందును ఈ వ్యాహృతుల ప్రయోగము "అగ్నిహోత్ర మేతాభి ర్వ్యాహృతిభి రుపసాదయేత్", "దర్శపూర్ణమాసౌ చాతుర్మాస్యా న్యాలభమాన ఏతాభి ర్వ్యాహృతిభి ర్హవిర్గృహ్ణీయాత్" అని ఈ విధముగ ఆమ్నాతమైనది.

2. అర్థము: మాహాచమస్యః = మహాచమస నామక ఋషియొక్క కుమారుఁడైన మాహాచమస్య నామక ఋషి, తాసామ్ = భూరాదులైన ఆ మూఁడు వ్యాహృతులకు, చతుర్థీమ్ = చతుస్సంఖ్యా పూరకమైన మహః ఇతి = మహః అనెడి, ఏతామ్ = ఈ వ్యాహృతిని, ప్రవేదయతే హ స్మ ఉ = ప్రధానమైనదిగ ఉపాసనము కొఱకు ఉపదేశించెను కదా!

తాత్పర్యము: మహాన్ సోమపానార్థ శ్చమసః = పాత్రవిశేషః యస్య మునేః సః మునిః మహాచమసః. బహుషు సోమయాగేషు వర్తమానత్వాత్ చమనస్య మహత్వమ్. మహాచమసస్య అపత్యం మాహాచమస్యః. సోమపానమునకైన చమస మనెడి పాత్రవిశేషము కల ముని మహాచమసుఁ డనఁబడును. అనేక సోమయాగములందు ఉంటున్న దగుటచే అది మహాచమసమైనది. ఆ ముని కుమారుఁడు మహాచమస్యుఁడును ముని వ్యుత్పత్త్యర్థము. ఆ ముని పూర్వోక్తములైన భూరాది వ్యాహృతుల మూఁడింటికి నాల్గవ దానినిగా 'మహః' అను వ్యాహృతిని ప్రధానమైనదిగా ఉపాసనము కొఱకు ఉపదేశించెను. 'ఉ, హ, స్మ' అను నిపాత త్రయ సముదాయము ప్రసిద్ధ్యర్థకము. ఉపాసనయందు అనుస్మరణమునకై ఋషి నామము గ్రహించఁబడినది. ఈ విధముగ ఆధానాదులందు ఉదాహరించఁదగినదియు, కర్మకాండము నందు ప్రసిద్ధమైనదియునగు భూరాది వ్యాహృతి త్రయమును పూర్వ మంత్రమున చూపి ఆ విధముగనే ప్రతీకముగా మఱియొక వ్యాహృతి నిచటశ్రుతి చూపించినది.

3. అర్థము: తత్ = ఆ 'మహః' అను నాల్గవ వ్యాహృతిని, బ్రహ్మ = బ్రహ్మనుగా, చిన్తయేత్ = ధ్యానించవలెను. సః = చతుర్థ వ్యాహృతి రూపమైన అది, ఆత్మా = శరీర మధ్యమందున్నటువంటి ఆత్మ, అన్యాః దేవతాః = భూరాదులైన ఇతర వ్యాహృతి దేవతలను, అఙ్గాని = హస్తపాదాది సదృశములైన అంగములనుగా, చిన్తయేత్ = ధ్యానించవలెను.

తాత్పర్యము: 'మహః' అనెడి చతుర్థ వ్యాహృతిని బ్రహ్మ వస్తువునుగా ధ్యానించవలెను. బ్రహ్మయగుట చేతనే ఆ చతుర్థ వ్యాహృతి అనునది శరీర మధ్యమందున్నట్టి ఆత్మ. భూరాదులైన ఇతర వ్యాహృతి దేవతలను హస్తపాదాది సదృశములైన అంగములనుగా ధ్యానించవలెను. లేదా ఇచట చతుర్థ వ్యాహృతి ప్రశంసించఁబడుచున్నదని చెప్పవచ్చును. మహశ్శబ్దము "మహ = పూజాయామ్" అను పూజావాచియైన ధాతువు నుండి పుట్టుటవలన పూజ్య బ్రహ్మవస్తురూపమున స్తుతి యుక్తమైనది. శరీర గతావయవములకంటె చేతనమైన ఆత్మ ఉత్కృష్ట మైనవిధముగ భూరాది వ్యాహృతులకంటె 'మహః' అను చతుర్థ వ్యాహృతి ఉత్కృష్ట మైనదని భావము.

4. అర్థము: భూః ఇతి = 'భూః' అను వ్యాహృతి, అయం లోకః వై = ఈ భూలోకమే. భువః ఇతి = 'భువః' అను వ్యాహృతి, అన్తరిక్షమ్ = అంతరిక్షలోకము. సువః ఇతి = 'సువ' అను వ్యాహృతి, అసౌ లోకః = ద్యులోకము. ఆదిత్యేన = సూర్యునిచే, సర్వే లోకాః = సర్వ లోకములు, మహీయన్తే వావ = పూజ్యము (వ్యవహార క్షమము) లగుచున్నవి కనుక, మహః ఇతి = 'మహః' అను వ్యాహృతి, ఆదిత్యః = ఆదిత్య రూపము.

తాత్పర్యము: "భూః భువః సువః" అను వ్యాహృతులను వరుసగా పృథివ్యంతరిక్ష ద్యులోక రూపములనుగాను, ఆదిత్యునిచే సర్వలోకములు ప్రకాశింపఁజేయఁబడుచున్నవై వ్యవహార క్షమము లగుచున్నవి. కనుక 'మహః' అను పూజ్యమైన చతుర్థ వ్యాహృతిని ఆదిత్య రూపమునుగాను చూడవలెను. ఇచట పూర్వోక్త వ్యాహృతులందు లోకదృష్టి విధించఁబడినది.

5. అర్థము: భూః ఇతి = భూః అను వ్యాహృతి, అగ్నిః వై = అగ్ని రూపమే. భువః ఇతి = 'భువః' అను వ్యాహృతి, వాయుః = వాయురూపము. సువః ఇతి = 'సువః' అను వ్యాహృతి, ఆదిత్యః = ఆదిత్య రూపము. చన్ద్రమసా = చంద్రునిచే, సర్వాణి జ్యోతీంషి = నక్షత్ర జ్యోతిస్సు లన్నియు, మహీయన్తే వావ = పూజ్యములై భాసించుచున్నవి కనుక, మహః ఇతి = 'మహః' అను వ్యాహృతి, చన్ద్రమాః = చంద్రరూపము.

తాత్పర్యము: ఆ పూర్వోక్త వ్యాహృతులందే దేవ విశేష దృష్టి ఇచట విధించఁబడుచున్నది. 'భూః భువః సువః' అను వ్యాహృతులను వరుసగా అగ్ని వాయ్వాదిత్య రూపములనుగాను, చంద్రమండలము నందంతటను గల నక్షత్ర జ్యోతిస్సు లన్నియు పూజ్యములై భాసించుచున్నవి కనుక, 'మహః' అను వ్యాహృతిని చంద్ర రూపముగాను చూడవలెను.

6. అర్థము: భూః ఇతి = 'భూః' అను వ్యాహృతి, ఋచః వై = ఋక్కుల (ఋగ్వేద) రూపమే. భువః ఇతి = "భువః" అను వ్యాహృతి, సామాని = సామముల (సామవేద) రూపము. సువః ఇతి = 'సువః' అను వ్యాహృతి, యజూంషి = యజుస్సుల (యజుర్వేద) రూపము. బ్రహ్మణా = 'ఓమ్' అను ప్రణవముచే, సర్వే వేదాః =

వేదము లన్నియు, మహీయన్తే వావ = పూజించఁబడుచున్నవి కనుక, మహః ఇతి = 'మహః' అను వ్యాహృతి బ్రహ్మ = ఓంకార రూపము.

తాత్పర్యము: ఇచట పూర్వోక్త వ్యాహృతులందు వేదదృష్టి విధించఁబడుచున్నది. 'భూః భువః సువః' అను మూఁడు వ్యాహృతులను వరుసగా ఋక్సామయజుర్వేద రూపములనుగా చూడవలెను. 'మహః' అను చతుర్థ వ్యాహృతిని ఓంకార రూపముగ చూడవలెను. వేదము లన్నియు ప్రణవ పూర్వకముగ పఠించఁబడుచుండుట వలన ఆ ప్రణవ రూపమైన ఓంకారముచే పూజించఁబడుచున్నవి కదా!

7. అర్థము: భూః ఇతి = 'భూః' అను వ్యాహృతి, ప్రాణః వై = ప్రాణ రూపమే భువః ఇతి = 'భువః' అను వ్యాహృతి అపానః = అపాన రూపము. సువః ఇతి = 'సువః' అను వ్యాహృతి, వ్యానః = వ్యాన రూపము. మహః ఇతి = 'మహః' అను వ్యాహృతి, అన్నమ్ = అన్న రూపము. అన్నేన వావ = అన్నముచేతనే, సర్వే ప్రాణాః = ప్రాణము లన్నియు, మహీయన్తే = తృప్తము లగుచున్నవి.

తాత్పర్యము: 'భూః భువః సువః' అను మూఁడు వ్యాహృతులను వరుసగా ప్రాణాపాన వ్యాన రూపములనుగాను, భుజింపఁబడిన అన్నముచేత సర్వప్రాణములు సంతృప్తి నొందుచున్నవి కనుక 'మహః' అను చతుర్థ వ్యాహృతిని అన్న రూపమునుగాను చూడవలెను. ఇచట పూర్వోక్తములైన భూరాది వ్యాహృతులందు ప్రాణదృష్టి విధించఁబడినది.

8. అర్థము: తాః ఏతాః చతస్రః వై = ఆ యీ నాలుగు వ్యాహృతులే, చతుర్ధా = లోక దేవ వేద ప్రాణ దృష్టిభేదముచే నాలుగు విధములుగా, విద్యన్తే = ఉంటున్నవి. చతస్రః వ్యాహృతయః = నాలుగు వ్యాహృతులు, చతస్రః భవన్తి = ప్రత్యేకముగ నాలుగేసి అగుచున్నవి.

తాత్పర్యము: పూర్వోక్తములైన ఆ నాలుగు వ్యాహృతులే లోక దేవ వేద ప్రాణ దృష్టి భేదముచే నాలుగు విధములుగా ఉంటున్నవి. అనఁగా 'భూః' అను వ్యాహృతి లోక దేవ వేద ప్రాణ రూప భేదములచే నాలుగు విధములుగ అగుచున్నది. ఈ విధముగ నాలుగు వ్యాహృతులును పూర్వోక్త విధముగ మొత్తము పదునాఱు అగుచున్నవి. ఇచట యథోక్త లోకాది దృష్టులచే చెప్పఁబడిన వ్యాహృతుల ఉపసంహారము (ముగింపు) చెప్పఁబడినది.

9. అర్థము: తాః = పృథివ్యాది దృష్టులతో కూడిన ఆ వ్యాహృతులను, యః = ఏ పురుషుఁడు, వేద = ఉపాసించుచున్నాఁడో సః = ఆ ఉపాసకుఁడు, బ్రహ్మ = బ్రహ్మను, వేద = పొందుచున్నాఁడు. అస్మై = ఈ ఉపాసకుని కొఱకు, సర్వే దేవాః = ఇంద్రాది దేవత లందఱు, బలమ్ = పూజను, ఆవహన్తి = సంపాదించుచున్నారు.

తాత్పర్యము: పృథివ్యాది దృష్టులతో కూడిన ఆ భూరాది వ్యాహృతులను ఉపాసించవలెను. ఆ ఉపాసకుఁడు బ్రహ్మను పొందును. ఇంద్రాది దేవతలందఱు ఆ ఉపాసకునకు పూజను సంపాదింతురు. ఆ ఉపాసకుని పూజింతురని భావము. "అప్రతీకాలమ్బనాన్నయతీతి బాదరాయణః" అను సూత్రమునందు ప్రతీక రహిత బ్రహ్మోపాసకునకే బ్రహ్మప్రాప్తి కలుగునని చెప్పుట వలన యథోక్త వ్యాహృతి రూప ప్రతీకోపాసకునకు

బ్రహ్మలోక ప్రాప్తి కలుగదు. కనుక బ్రహ్మప్రాప్తి లేని వానికి సర్వదేవ పూజ్యత్వము యుక్తము కాదు కదా అని అనవచ్చును. కాని యిది దోషము కాదు. వ్యాహృతిరూప ప్రతికోపాసకుఁడు వక్ష్యమాణామహాకోక్త బ్రహ్మోపాసనము చేయును. ఇచట బ్రహ్మోపాసనమే ప్రధానము. వ్యాహృత్యుపాసనము అంగము. ఆ బ్రహ్మోపాసనము వలన బ్రహ్మప్రాప్తి కలుగును కనుక అతనికి సర్వదేవ పూజ్యత్వము యుక్తమే. ఇచట వ్యాహృతుల ఉపాసనము విధించఁబడినది.

తైత్తిరీయారణ్యకము నందలి సప్తమ ప్రపాఠకమున పంచమానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే సప్తమ ప్రపాఠకే షష్ఠోఽనువాకః ।

మూలము. [1] స య ఏషోఽన్తర్హృదయ ఆకాశః । తస్మిన్నయం పురుషో ।
మనోమయః । అమృతో హిరణ్మయః । [2] అన్తరేణ తాలుకే ।
య ఏష స్తన ఇవావలమ్బతే । సేన్ద్రయోనిః । యత్రాసౌ
కేశాన్తో వివర్తతే । వ్యపోహ్య శీర్షకపాలే । [3] భూరిత్యగ్నౌ
ప్రతితిష్ఠతి । భువ ఇతి వాయౌ । (ం) సువరిత్యాదిత్యే । మహ
ఇతి బ్రహ్మణి । ఆప్నోతి స్వారాజ్యమ్ । ఆప్నోతి మనసస్పతిమ్ ।
వాక్పతి శ్చక్షుష్పతిః । శ్రోత్రపతి ర్విజ్ఞానపతిః । ఏతత్తతో
భవతి । ఆకాశశరీరం బ్రహ్మ । సత్యాత్మ ప్రాణారామం
మన ఆనన్దమ్ । శాన్తిసమృద్ధ మమృతమ్ । [4] ఇతి ప్రాచీనయో
గ్యోపాస్వ (ం) ॥ వాయావమృత మేకం చ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే సప్తమ ప్రపాఠకే షష్ఠోఽనువాకః ॥ ౬ ॥

అవతారిక: పంచమానువాకము నందు అంగోపాసనము చెప్పఁబడినది. ఈ షష్ఠానువాకమున అంగియైన బ్రహ్మ యొక్క ఉపాసనము చెప్పఁబడు చున్నది. ప్రథమమున ఉపాస్య స్వరూపము చూపఁబడుచున్నది.

1. అర్థము: హృదయే = హృదయమునందు, ఆకాశః = స్వాంగుష్ఠ పరిమితమైన ఆకాశము, విద్యతే = ఉంటున్నది. సః ఏషః యః అస్తి = ఆ యీ ఏ ఆకాశము కలదో, తస్మిన్ = ఆ ఆకాశమునందు, మనోమయః = మనఃప్రధానుఁడును, అమృతః = వినాశ రహితుఁడును, హిరణ్మయః = జ్యోతిర్మయుఁడును (స్వప్రకాశఁడును) అగు, అయం పురుషః = ఈ ఉపాస్యమాన పురుషుఁడు, ప్రసీదతి = ప్రకర్షగా ఉంటున్నాఁడు.

తాత్పర్యము: దూర వాచకమైన తచ్ఛబ్దముచే వ్యవహిత యోగశాస్త్ర ప్రసిద్ధుఁడును, సామీప్య వాచకమైన ఏతచ్ఛబ్దముచే సన్నిహిత శ్రుత్యంతర ప్రసిద్ధుఁడునైన పరమాత్మ చెప్పఁబడుచున్నాఁడు. హృదయ పుండరీక మధ్యమందు స్వాంగుష్ఠ పరిమితమైన ఆకాశము కలదు. ఆ హృదయాకాశమందు సమాధిచే నిరుద్ధమైనదియు, ఏకాగ్రమునైన మనస్సు పరమాత్మను సాక్షాత్కారము చేసికొనుటకు సమర్థమగుచున్నది. అపరోక్ష వాచకమైన 'అయమ్' అను శబ్దముచే సాక్షాత్కార యోగ్యత అభిహిత మగుచున్నది. అటువంటి పురుషుఁడు హృదయ మధ్యమందు ఉపాస్యమానుఁడై ఉంటున్నాఁడు. హృదయమందు ఉపాసితవ్యుఁడైన పురుషుఁడు (పరమాత్మ) మనఃప్రధానుఁడు. అనఁగా జిజ్ఞాసువులు ఆ పురుషుని మనస్సుచే సాక్షాత్కరింపఁ జేసికొనుచున్నారు. ఉపాసకులు మనస్సుచే అతనిని ధ్యానించుచున్నారు. కనుక ఆ పురుషుఁడు మనోమయుఁడుగా అభిహితుఁడగు చున్నాఁడు. అతఁడు వినాశ రహితుఁడు. జ్యోతిర్మయుఁడు. అనఁగా స్వప్రకాశుఁడు. ఇచట ఉపాస్య స్వరూపము చెప్పబడినది.

2. అర్థము: తాలుకే అన్తరేణ = తాలుకల మధ్యమందు, యః ఏషః = ఏ యీ మాంసఖండము, స్తనః ఇవ = స్తనమువలె అవలమ్బతే = వ్రేలాడుచుండెనో, సః = ఆ మాంసఖండము అనఁగా మాంసఖండముచే ఉపలక్షితమైన సుషుమ్ననాడి, ఇన్ద్రయోనిః = పరమేశ్వరునియొక్క స్థానము. యత్ర = ఏ మూర్ధప్రదేశమునందు, శీర్షకపాలే = శిరస్సుయొక్క వామ దక్షిణ కపాలములను, వ్యపోహ్య = భేదించి, కేశాన్తః = కేశముల మూలము, అస్తి = కలదో, తత్ర = అచట, అసౌ = ఈ సుషుమ్ననాడి, వివర్తతే = విశేషముగ ఉంటున్నది.

తాత్పర్యము: ఈ విధముగ ఉపాస్య స్వరూపమును చెప్పి శ్రుతి యిచట ఉపాసకునకు మార్గ విశేషమును చూపించుచున్నది. ముఖబిలములోని జిహ్వా మూలము యొక్క ఉపరిభాగమున ఉన్నటువంటి వామ దక్షిణ భాగములు తాలుకలుగా చెప్పఁబడుచున్నవి. ఆ తాలుకల మధ్యమందు అత్యంత స్వల్పమైన ఒకానొక మాంసఖండము వ్రేలాడుచుండును. ఆ మాంసఖండము శాఖాగ్ర చంద్రదర్శన న్యాయముచే స్వ సమీపవర్తియు, యోగశాస్త్ర ప్రసిద్ధమునైన సుషుమ్న నాడికి ఉపలక్షక మగుచున్నది.

"ఏకోత్తరం నాడిశతం తాసాం మధ్యే పరా స్మృతా ।
సుషుమ్నా తు పరే లీనా విరజా బ్రహ్మరూపిణీ ॥
ఇడా తిష్ఠతి వామేన పిఙ్గలా దక్షిణేన తు ।
తయోర్మధ్యే పరం స్థానం యస్తం వేద స వేదవిత్ ॥

ఏకోత్తర శతములైన (101) హృదయ నాడులు కలవు. వానిమధ్యమున సుషుమ్న యనెడి నాడి కలదు. దానికి వామభాగమున ఇడ యనెడి నాడి, దక్షిణ భాగమున పింగళ అనెడి నాడియు విరాజిల్లుచుండును. వాని మధ్యమునఁ గల సుషుమ్ననాడి పరమేశ్వరుని స్థానము. ఆ స్థానమును తెలిసికొనినవాఁడు వేదవిత్తనఁబడునని క్షురికోపనిషత్తు చెప్పుచున్నది. ఆ సుషుమ్ననాడి యందు ప్రవేశించిన చిత్తము ఏకాగ్రమై పరమేశ్వరుని సాక్షాత్కరింపఁ జేసికొనుటకు సమర్థ మగుచున్నది. శిరస్సు యొక్క వామ దక్షిణ కపాలములను భేదించి ఏ మూర్ధ ప్రదేశమందు కేశముల మూలము కలదో, ఆ కేశమూల ప్రదేశమందు ఆ సుషుమ్ననాడి విశేషముగ ఉండును. అనఁగా తాలుకల మధ్యమున వ్రేలాడుచున్న మాంసఖండము యోగ శాస్త్ర ప్రసిద్ధమే యను

విషయమును యచ్ఛబ్దము (యః) సూచించుచున్నది. అది ప్రత్యక్షమే యను విషయమును ఏతచ్ఛబ్దము సూచించుచున్నది. ఆ మాంసఖండము జిహ్వాగ్ర స్పర్శచేత ప్రత్యక్ష మగును. పరకీయ ముఖమునం దైనచో చక్షుస్సుచేతనే ప్రత్యక్ష మగును.

3. అర్థము: భూరితి = 'భూః' అను వ్యాహృతి ధ్యానముచే, అగ్నౌ = అగ్నియందు, ప్రతితిష్ఠతి = ప్రతిష్ఠితుఁ డగుచున్నాడు. భువః ఇతి = 'భువః' అను వ్యాహృతి ధ్యానముచే, వాయౌ = వాయువునందు, ప్రతితిష్ఠతి = ప్రతిష్ఠితుఁ డగుచున్నాఁడు. సువః ఇతి = 'సువః' అను వ్యాహృతి ధ్యానముచే, ఆదిత్యే = ఆదిత్యునియందు, ప్రతితిష్ఠతి = ప్రతిష్ఠితుఁ డగుచున్నాఁడు. మహః ఇతి = 'మహః' అను వ్యాహృతి ధ్యానముచే, బ్రహ్మణి = సత్యలోక వాసియైన బ్రహ్మయందు, ప్రతితిష్ఠతి = ప్రతిష్ఠితుఁ డగుచున్నాఁడు. స్వారాజ్యమ్ = అంగదేవతలైన అగ్న్యాదులకు స్వయముగనే రాజత్వమును (రాజు అగుటను), ఆప్నోతి = పొందుచున్నాఁడు. మనసస్పతిమ్ = సర్వప్రాణులకు పతిత్వమును (పతియగుటను), ఆప్నోతి = పొందుచున్నాఁడు. వాక్పతిః = సర్వ వాక్కులకు కధిపతి, భవతి = అగుచున్నాఁడు. చక్షుష్పతిః = సర్వ చక్షుస్సుల కధిపతి, భవతి. శ్రోత్రపతిః = సర్వశ్రోత్రముల కధిపతి, భవతి. విజ్ఞానపతిః = సర్వ విజ్ఞానముల కధిపతి, భవతి. తతః = అనంతరము, ఏతత్ = ఈ వక్ష్యమాణ బ్రహ్మస్వరూపము, భవతి.

బ్రహ్మ = పరబ్రహ్మ, ఆకాశ శరీరమ్ = ఆకాశమువలె మూర్తి రహిత శరీరము కలవాఁడు. సత్యాత్మ = అబాధ్యమైన సర్వజగత్కల్పనాధిష్ఠానము స్వరూపముగా కలవాఁడు. ప్రాణారామమ్ = ప్రాణము యొక్క క్రీడారూపమైన ఉత్పత్త్యాది వ్యాపారము కలవాఁడు. మన ఆనన్దమ్ = మనస్సునకు ఆనంద స్వరూపుఁడు. శాన్తి సమృద్ధమ్ = మనస్సుయొక్క విక్షేప రాహిత్య రూపమైన శాంతిచే సంపూర్ణుఁడు. అమృతమ్ = మరణ రహితుఁడు.

తాత్పర్యము: ఉపాసకునకు ఫలప్రాప్తికై నిర్గమన ద్వారమును చెప్పి శ్రుతి ఇచట ఫలమును చూపించుచున్నది. "భూః భువః సువః" అను వ్యాహృతులను వరుసగా అగ్ని వాయ్వాదిత్య బ్రహ్మలుగా ధ్యానించవలెనని పంచమానువాకము నందు చెప్పఁబడినది. ఆ వ్యాహృతి త్రయ ధ్యానముచేత ఉపాసకుఁడు అగ్ని వాయ్వాదిత్యులకుఁ గల ఐశ్వర్యమును పొందును. చతుర్థ వ్యాహృతి ధ్యానముచేత సత్యలోక నివాసియైన బ్రహ్మకుఁ గల ఐశ్వర్యమును పొందును. ఈ విషయమే "ఆప్నోతి స్వారాజ్య" మిత్యాది వాక్యములచే వివరించఁబడుచున్నది.

స్వారాజ్య మనఁగా స్వర్గరాజ్యము. భూరాది వ్యాహృతులను అంగదేవతలైన అగ్న్యాదులనుగా ఉపాసించిన ఉపాసకుఁడు అగ్న్యాది దేవతలకు స్వయముగనే రాజు అగును. రాజగుటచే సర్వ దేవతలందఱు ఈ ఉపాసకుని పూజింతురు. అతనికి కేవలము స్వారాజ్య ప్రాప్తియే కాదు. సర్వప్రాణుల మనస్సులకు కూడ అతఁడు పతి యగును. సర్వ ప్రాణ్యాత్మకుఁడై సర్వ వాక్కులకు, చక్షుస్సులకు, శ్రోత్రములకు విజ్ఞానములకు కూడ పతి యగును. ఒకే అంతఃకరణము శక్తి భేదముచే మనో విజ్ఞాన శబ్దములచే చెప్పఁబడుచున్నది. కరణ శక్తిచే మనస్సనియు, కర్తృశక్తిచే విజ్ఞాన మనియు చెప్పఁబడుచున్నది.

ఇంతకు పూర్వ మీ ఉపాసకుఁడు స్వదేహమాత్ర వర్తి మనో వాగాదుల కధిపతి అయ్యెను. ఇప్పుడు విద్యా సామర్థ్యముచే సర్వాత్మక విరాట్టునకు ఉపాధిమత్త్వమును పొంది సర్వదేహ వర్తి మనోవాగాదుల కధిపతి అగుచున్నాఁడు.

సమష్టిరూప విరాట్ప్రాప్త్యనంతరము బ్రహ్మతత్త్వావబోధము కలవాఁడగుచు అవిద్య నశించఁగా నిర్గుణ పరబ్రహ్మ స్వరూపుఁడగును. ఆ పరబ్రహ్మ ఆకాశమువలె మూర్తి రహిత స్వరూపుఁడు. లేదా, సర్వాత్మకుఁడగుటచే ఆకాశము కూడ బ్రహ్మస్వరూపమే. ఆకాశమునందు సచ్చిదానంద రూపమైన అధిష్ఠాన భాగము, నామరూపాత్మకమైన ఆరోప్య భాగము ఆనెడి ఉభయము కనుపించుచున్నది. అచట నామరూపములు మిథ్యారూపములు కనుక బ్రహ్మత్వము లేకున్నను, అధిష్ఠానము సత్యము కనుక బ్రహ్మత్వము యుక్తము. ఈ అభిప్రాయముతోనే బ్రహ్మ సత్యాత్మ అని చెప్పఁబడి యుండెను. సత్యమ్ = అబాధ్యం సర్వజగత్కల్పనాధిష్ఠానమ్ ఆత్మ స్వరూపం యస్య బ్రహ్మణః, తత్ సత్యాత్మ. అబాధ్యమైన సర్వజగత్కల్పనాధిష్ఠానమైన ఆత్మస్వరూపము కలవాఁడు పరబ్రహ్మ అని అర్థము.

పరబ్రహ్మనుండి ప్రాణము పుట్టుటచే ప్రాణము యొక్క క్రీడారూపమైన ఉత్పత్తి వ్యాపారము కలవాఁడు పరబ్రహ్మ. ప్రాణస్య ఆరామః = సర్వతః క్రీడారూపః ఉత్పత్త్యాది వ్యాపారః యస్మిన్ బ్రహ్మణి తత్ ప్రాణారామమ్ అని వ్యుత్పత్త్యర్థము. "ఏతస్మా జ్జాయతే ప్రాణో మనః సర్వేన్ద్రియాణి చ" అను శ్రుతివలనను, "భగవన్ కుత ఏష ప్రాణో జాయతే?" ఇతి ప్రశ్నః । ఆత్మన ఏష ప్రాణో జాయతే" ఇత్యుత్తరమ్ । అను ప్రశ్నోత్తరముల వలనను ప్రాణము పరబ్రహ్మనుండి పుట్టినదని స్పష్టమగుచున్నది. ఈ ప్రాణ క్రీడకాధారుఁ డగుటచే పరబ్రహ్మము ప్రాణాధారమని చెప్పఁబడును. విషయాభిముఖ్యమును పరిత్యజించి మవస్సు బ్రహ్మాభిముఖ మైనప్పుడు మనస్సునకు మహాసుఖము లభించును కనుక ఈ పరబ్రహ్మము మవ ఆనంద రూపము. మనసః ఆనన్దః యస్మిన్ బ్రహ్మణి తత్ మన ఆనన్దమ్ అని వ్యుత్పత్త్యర్థము.

"సమాధి నిర్ధూత మలస్య చేతసో నివేశితస్యాత్మని యత్సుఖం భవేత్।
న శక్యతే వర్ణయితుం గిరా తదా స్వయం తదన్తఃకరణేన గృహ్యతే"

అని మైత్రేయోపనిషత్తునం దామ్నాతమైనది. సమాధి నిర్ధూతమైన మాలిన్యము కల మనస్సు అత్మయందు ప్రవేశించినపుడు కలుగునట్టి సుఖము ఎటువంటిదో వర్ణించుటకు వాక్కునకు శక్యము కాదు. అది స్వయముగ మనస్సునకే తెలియునని ఈ మైత్రేయోపనిషత్తు చెప్పుచున్నది. "రసగ్ంహ్యేవాయం లబ్ధ్వానన్దీ భవతి" = ఈ తత్త్వవేత్త అయిన పురుషుఁడు ఆనందైక రస స్వరూపమైన బ్రహ్మమును సాక్షాత్కరింపఁ జేసికొని 'ధన్యుఁడ నైతినని' ఆనందము కలవాఁ డగుచున్నాఁడని ఆనందవల్లి యందు కూడ చెప్పఁబడినది.

మనస్సునకు విక్షేపము లేకుండుట శాంతి యనఁబడును. పరబ్రహ్మము అట్టి శాంతిచే సంపూర్ణమైనది. బ్రహ్మావబోధము కలిగినపుడు ఆనందైకరసమువందు నిమగ్నమైన మనస్సునకు ఒకప్పుడును విక్షేపము కలుగదు. లేదా, శాంతి బ్రహ్మగతమైనదియే యని చెప్పవచ్చును. మాయ జగదాకారముగ వికారము

చెందినను బ్రహ్మ కూటస్థ నిత్య మగుటచే ఒకప్పుడును వికారము చెందదు. ఈ విషయమునే "అయ ఆత్మా మహాన్ ధ్రువః" । అను శ్రుతి చెప్పుచున్నది. కనుక స్వనిష్ఠమైన శాంతిచే బ్రహ్మము సమృద్ధమని కాని, మనోగత శాంతిచే సమృద్ధమని కాని చెప్పవచ్చును.

ఈ బ్రహ్మము మరణ రహితమైనది. దేహమునుండి ప్రాణము నిష్క్రమించుటయే మరణమని యర్థము. "మృఙ్ = ప్రాణత్యాగే" అను ధాతువునుండి 'మృతము, మరణము' ఇత్యాది శబ్దములు పుట్టినవి. అట్టి మరణము ప్రాణధారియైన జీవునకు సంభవించును కాని, ప్రాణరహిత పరమాత్మకు సంభవించదు. "అప్రాణో హ్యమనాః శుభ్రః" అను శ్రుతి పరమాత్మకు ప్రాణరాహిత్యమును ఉద్ఘాటించినది.

4. అర్థము: ప్రాచీన యోగ్యః = పూర్వకాండోక్తములైన నిత్యనైమిత్తిక కర్మలచే పాపము హీనము కాఁగా, ఉపాసనయందు యోగ్యుఁడవై (అర్హుఁడవై), ఇతి = "స య ఏషోఽన్తర్హృదయ ఆకాశః" "ఆకాశ శరీరం బ్రహ్మ" ఇత్యాది శ్రుతులచే ప్రతిపాదించఁబడిన పర(బ్రహ్మమును, ఉపాస్వ = ఉపాసించుము.

తాత్పర్యము: ఇంతవఱకు ఉపాస్య స్వరూపమును, మార్గమును, ఫలమును చెప్పి శ్రుతి యిచట ఉపాసనమును విధించుచున్నది. పూర్వ కాండములందు విహితములైన నిత్య నైమిత్తిక కర్మలచే పాపము నశించఁగా ఉపాసనయందు యోగ్యుఁడవైన నీవు "స చ ఏషోఽన్తర్హృదయ ఆకాశః", "ఆకాశశరీరం బ్రహ్మ" ఇత్యాది శ్రుతివాక్యములచే ప్రతిపాద్యుఁడైన పరమాత్మను ఉపాసించుమని ఉపానవ యోగ్యుఁడైన శిష్యునకు మాహాచమస్య నామకుఁడైన ఆచార్యుఁడు (గురువు) ఈ విధముగ ఉపదేశించెను.

తైత్తిరీయారణ్యకము నందలి సప్తమ ప్రపాఠకమునందు షష్ఠానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే సప్తమ ప్రపాఠకే సప్తమోఽనువాకః ।

మూలము. [1] పృథివ్యన్తరిక్షం ద్యౌర్దిశోఽవాన్తరదిశాః । అగ్నిర్వాయు రాదిత్య శ్చన్ద్రమా నక్షత్రాణి । ఆప ఓషధయో వనస్పతయ ఆకాశ ఆత్మా । ఇత్యధిభూతమ్ । [2] అథాధ్యాత్మమ్ । ప్రాణో వ్యానోఽపాన ఉదానః సమానః । చక్షుః శ్రోత్రం మనో వాక్త్వక్ । చర్మ మాగ్ంసగ్ం స్నావాస్థి మజ్జా । [3] ఏతదధివిధాయ ఋషిరవోచత్ । పాఙ్క్తం వా ఇదగ్ం సర్వమ్ । పాఙ్క్తేనైవ పాఙ్క్తగ్ం స్పృణోతీతి (౧) ।

సర్వమేకం చ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే సప్తమ ప్రపాఠకే సప్తమోఽనువాకః ॥ ౭ ॥

వేదార్థదీపిక

అవతారిక: షష్ఠానువాకము నందు మనోమయత్వాది గుణ విశిష్ట బ్రహ్మోపాసన మభిహితమైనది. అట్టి బ్రహ్మకు చక్షుర్గమ్య గుణవిశేషములు లేకుండుటచే ఉత్తమాధికారి విషయుఁడగుటవలన, మందాధికారి నుద్దేశించి చక్షుర్గమ్య గుణోపేత బ్రహ్మోపాసనము ఈ సప్తమానువాకము నందు అభిహిత మగుచున్నది. ప్రథమమున ఆధిభౌతికమైన గుణ పంచక త్రయము చూపఁబడుచున్నది.

1. అర్థము: పృథివీ = భూమి, అన్తరిక్షమ్ = అంతరిక్షము, ద్యౌః = దివి, దిశః = ప్రాచ్యాది దిక్కులు, అవాన్తర దిశాః = ఆగ్నేయాదులైన అవాంతర దిక్కులు. (ఇవి పంచ సంఖ్యాకములు). అగ్నిః = అగ్ని. వాయుః = వాయువు. ఆదిత్యః = సూర్యుఁడు. చన్ద్రమాః = చంద్రుఁడు. నక్షత్రాణి = నక్షత్రములు. (ఇవి పంచ సంఖ్యాకములు). ఆపః = ఉదకములు. ఓషధయః = ఫలించిన తోడనే నశించెడి అరటి మొదలగు చెట్లు (మందు చెట్లు). వనస్పతయః = పూవక కాచెడి చెట్లు. ఆకాశః = ఆకాశము. ఆత్మా = సమష్టిరూప విరాట్పురుషుఁడు. (ఇవి పంచ సంఖ్యాకములు) ఇవి = ఈ విధముగ చెప్పఁబడిన, అధిభూతమ్ = ఇదంప్రత్యయ గ్రాహ్యములైన

పృథివ్యాది భూతముల నాశ్రయించి ఉంటున్న ఉపాసనము చెప్పబడినది.

తాత్పర్యము: పృథివ్యాదికము లోకపంచకము. అగ్న్యాదికము దేవతాపంచకము. 'ఆపః' ఇత్యాదికము ద్రవ్యపంచకము. ఈ పంచకత్రయము ఇదంప్రత్యయ గ్రాహ్యమైనది. (ప్రాణాదులు అహంప్రత్యయ గ్రాహ్యములు). ఈ ఇదంప్రత్యయ గ్రాహ్యములైన పృథివ్యాది భూతముల నాశ్రయించి యుంటున్న పంచక త్రయము ఆధిభౌతికము. అనగా భూత విషయమైన ఉపాసనము చెప్పబడినదని భావము.

2. అర్థము: అథ = భూత విషయ పంచక త్రయ కథనానంతరము, అధ్యాత్మమ్ = ఆత్మ విషయ పంచక త్రయము, అభిధీయతే = చెప్పబడుచున్నది. ప్రాణః = ప్రాణము (హృదయమునందు సంచరించు వాయు విశేషము), వ్యానః = వ్యానము (శరీరవాడు లన్నిటియందు వ్యాపించియుండు వాయు విశేషము). అపానః = అపానము (గుదస్థానమున సంచరించు వాయు విశేషము). ఉదానః = ఉదానము (కంఠదేశమున సంచరించు వాయు విశేషము). సమానః = నాభిదేశమున సంచరించు వాయు విశేషము). ఇది వాయు పంచకము. చక్షుః = చక్షురింద్రియము. శ్రోత్రమ్ = శ్రోత్రేంద్రియము. మనః = అంతరింద్రియము. వాక్ = వాగింద్రియము. త్వక్ = త్వగింద్రియము. ఇది ఇంద్రియ పంచకము. చర్మ = తోలు. మాంసమ్ = నంజుడు (పలలము). స్నావా = వస. అస్థి = ఎముక. మజ్జా = ఎముకలయందలి నేయి. ఇది ధాతు పంచకము.

తాత్పర్యము: శాస్త్ర సంస్కార రహితుడైన జనునకు దేహేంద్రియ సంఘాతము నందు కలిగెడి 'అహమ్' (నేను) అను బుద్ధి లోకప్రసిద్ధమైన ఆత్మ యనబడును. ఆ ఆత్మనుద్దేశించి ఉండునట్టి ఉపాసనము అధ్యాత్మము. పూర్వమంత్రమున భూత విషయ పంచకత్రయము చెప్పబడినది. తదనంతరము ఇచట ఆత్మ విషయ పంచక త్రయము చెప్పబడుచున్నది. దేహమధ్యవర్తియైన ఒకే వాయువు యొక్క వృత్తి భేదములే ప్రాణాపాన వ్యానోదాన సమానములు. ఇవి అయిదు. ఈ అయిదు వాయు పంచకము. చక్షురాదికము ఇంద్రియ పంచకము. చర్మాదికము ధాతుపంచకము. పూర్వోక్తమైన అధిభూత పంచకత్రయము, ఈ అధ్యాత్మ పంచకత్రయము అను ఈ ఉభయముచేత బ్రహ్మకు ఉపాధియైన సర్వ జగత్తు అభిహితమైనది. ఇట్టి జగదుపాధి విశిష్టమైన బ్రహ్మస్వరూపమును ఉపాసించవలెను.

3. అర్థము: ఇదం సర్వమ్ = ఈ ప్రతీయమాన విరాడ్రూప సర్వజగత్తు, పాఙ్క్తం వై = పంక్తిచ్ఛందస్సంబంధి కదా (ఉపాసకః = ఉపాసకుడు), పాఙ్క్తేనైవ = పాంక్తమైన పృథివ్యాద్యుపాసనముచేతనే, పాఙ్క్తమ్ = విరాడ్రూపమును, స్పృణోతి ఇతి = పొందుచున్నాడని, ఋషిః = ఒకానొక ముని, ఏతత్ = పృథివ్యంతరిక్షాదికమైన ఉపాస్య స్వరూపమును, అధివిధాయ = సాక్షాత్కార పర్యంతము ఉపాసించి స్వానుభవముచే సర్వాత్మక విరాడ్రూపమును పొంది, అవోచత్ = స్వానుభవ సిద్ధమైన అర్థమును శిష్యులకు చెప్పెను.

తాత్పర్యము: "పఞ్చాక్షరా పఙ్క్తిః" అను శ్రుతివలన పంక్తిచ్ఛందస్సు పంచసంఖ్యోపేతమని తెలియుచున్నది. పంచీకృత పంచ మహాభూతములు, తత్కార్యము, సర్వము విరాట్టుగా చెప్పబడుచున్నదని సంప్రదాయ విదుల సంప్రదాయము. ఈ విధముగ జగత్తునకు పంక్తి చ్ఛందస్సుతో సాదృశ్య లక్షణమైన సంబంధ ముండుట

వలన పాంక్తత్వము సిద్ధించుచున్నది. పృథివ్యాద్యుపాసనము కూడ పూర్వోక్త విధముగ పంచకములతో కూడియుండుటచే పాంక్త మగుచున్నది. కనుక పాంక్తమైన ఉపాసనముచేతనే ఉపాసకుడు పాంక్తమైన విరాడ్రూపమును పొందునని ఒకానొక ముని ఈ పృథివ్యంతరిక్షాదికమైన ఉపాస్య స్వరూపమును అధికముగ అనగా సాక్షాత్కార పర్యంతము ఉపాసించి తన యనుభవముచే సర్వాత్మకమైన విరాడ్రూపమును పొంది, స్వానుభవ సిద్ధమైన అర్థమును శిష్యులకు చెప్పెను. అతీంద్రియమైన శాస్త్రార్థమును దర్శించు నతడు ఋషి. ఇచట అర్థవాదము మూలమున ఉపాసన విధి ఉన్నేయమైనది.

తైత్తిరీయారణ్యకము నందలి సప్తమ ప్రపాఠకము నందు సప్తమానువాకము సమాప్తము.

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే సప్తమ ప్రపాఠకేఽష్టమోఽనువాకః ।

మూలము. [1] ఓమితి బ్రహ్మ । [2] ఓమితీదగ్ం సర్వమ్ । [3] ఓమిత్యేతదను

కృతి హ స్మ వా అప్యో శ్రావయేత్యాశ్రావయన్తి । ఓమితి

సామాని గాయన్తి । ఓగ్ం శోమితి శస్త్రాణి శగ్ంసన్తి । ఓమి

త్యధ్వర్యుః ప్రతిగరం ప్రతిగృణాతి । ఓమితి బ్రహ్మా ప్రసౌతి ।

ఓమిత్యగ్నిహోత్ర మనుజానాతి । ఓమితి బ్రాహ్మణః ప్రవక్ష్య

న్నాహ । [4] బ్రహ్మోపాప్నవానీతి । బ్రహ్మైవోపాప్నోతి (౮) । ఓం దశ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే సప్తమ ప్రపాఠకేష్టమోఽనువాకః ॥ ౮ ॥

వేదార్థదీపిక

అవతారిక: నిర్గుణ పరబ్రహ్మోపాసనము చేయుటకు అర్హత కలవారు మందులు, మధ్యములు, ఉత్తములు అని మూఁడు విధములుగ ఉన్నారు. వీరిలో మందులకు స్థూలరూప పృథివ్యాద్యుపాధిక బ్రహ్మోపాసనము సప్తమానువాకమునం దభిహితమైనది. వీరు స్థూలదర్శులు. కించిత్ సూక్ష్మదర్శులైన మధ్యములకు సూక్ష్మరూప మన ఆద్యుపాధిక బ్రహ్మోపాసనము షష్ఠానువాకమునందు చెప్పఁబడినది. ఇక సూక్ష్మ దర్శియైన ఉత్తమాధికారికి వేదాంత ప్రతిపాద్య ప్రణవాభిధేయ శుద్ధ బ్రహ్మోపాసనము ఈ అష్టమానువాకమునందు చెప్పఁబడుచున్నది.

1. అర్థము: 'ఓమ్' ఇతి = 'ఓమ్' అను శబ్దముచే ప్రతిపాద్యమైన, బ్రహ్మ = బ్రహ్మ ఉప్యాం వస్తు = ఉపాసించఁదగిన వస్తువు. ఇచట ఉపాస్య స్వరూపము చూపఁబడినది.

తాత్పర్యము: 'ఓమ్' అను శబ్దముచే ప్రతిపాదించఁబడుచున్న బ్రహ్మ పదార్థము ఉపాసించఁదగినది. ఇచట మన ఆద్యుపాధి కాని; పృథివ్యాద్యుపాధి కాని చింతనీయము కాదు. శుద్ధ బ్రహ్మ పదార్థ వాచక ఓంకారము నుచ్చరించుచు వాచ్యమైన బ్రహ్మను ఉపాసించవలెను.

2. అర్థము: 'ఓమ్' ఇతి = 'ఓమ్' అక్షరమునందు, ఇదం సర్వమ్ = శబ్దరూపము, అర్థరూపమునైన ఈ సర్వజగత్తు, అన్తర్భూతమ్ = అంతర్హితమై యున్నది.

తాత్పర్యము: 'ఓమ్' అను అక్షరమునందు శబ్దరూపము అర్థరూపమునైన ఈ సర్వ జగత్తు అంతర్భూతమై యున్నది. "తద్యథా శఙ్కునా సర్వాణి పర్ణాని సంతృణ్ణాన్యేవ మోంకారేణ సర్వా వాక్సంతృణ్ణా" = "శంకు శబ్దాభిధేయమైన స్వాంతర్గత శలాకా విశేషముచేత (ఆకులోని నరముచేత) మట్టి రావి మొదలైన ఆకులు వ్యాప్తములైన విధముగ ఓంకారముచేత సర్వ వాక్కు వ్యాప్తమై యున్నదని" ఛాందోగ్యోపనిషత్తు నందు వివరించఁబడినది. ఓంకారము నందు (ప్రణవము నందు) వాక్కు యొక్క అంతర్భావము అకారము ద్వారా ఉండునని గ్రహించవలెను. "యశ్ఛన్దసామృషభో విశ్వరూపః" అను పూర్వోక్త శ్రుతివాక్యము నందలి "విశ్వరూపః" అను పదమునకు కూడ ఈ యర్థమే చెప్పఁబడినది. ఈ విధముగ ప్రణవము సర్వాత్మక మగుటచే ఆ ప్రణవమునకు సర్వాత్మక బ్రహ్మ వాచకత్వ యోగ్యత సంభవించుచున్నది. ఇచట ఓంకారమునకు బ్రహ్మ వాచకత్వ యోగ్యత చూపఁబడినది.

3. అర్థము: "ఓ శ్రావయ ఇతి" ఆపి = ఓ ఆగ్నీధ్రుఁడా! దేవతలకు హవిఃప్రదానావసరమును వినిపించుము' అనియు ఆశ్రావయన్తి = "ఓ శ్రావయ" అను మంత్రమును పఠించుచున్నారు. 'ఓమ్' ఇతి ఏతత్ = ఆ మంత్రము నందలి ఓ కారమునకు 'ఓమ్' అను నిది, అనుకృతి హ స్మ వా = అనుకరణమే (సాదృశ్య సంపాదకమే) కదా! 'ఓమ్' ఇతి = 'ఓమ్' అని, సామాని = సామములను, గాయన్తి = గానము చేయుచున్నారు. 'ఓగ్ం శోమ్' ఇతి = 'ఓగ్ం శోమ్' అని, శస్త్రాణి = నిష్కేవల్య ప్ర ఉగాది నామకములైన శస్త్రములను, శంసన్తి = పఠించుచున్నారు. 'ఓమ్' ఇతి = 'ఓమ్' అని, అధ్వర్యుః = అధ్వర్యుఁడు, ప్రతిగరమ్ = ప్రతిగరమును (ప్రోత్సాహక శబ్దమును), ప్రతిగృణాతి = ఉచ్చరించుచున్నాఁడు. 'ఓమ్' ఇతి = 'ఓమ్' అని, బ్రహ్మా = వేదత్రయోక్త ప్రయోగాభిజ్ఞుఁడైన బ్రహ్మ అను ఋత్విజుఁడు, ప్రసౌతి = ప్రేరణ చేయుచున్నాఁడు. 'ఓమ్' ఇతి = 'ఓమ్' అని, అగ్నిహోత్రమ్ = అగ్నిహోత్ర కర్మ ననుసరించి, అనుజానాతి = అధ్వర్యుఁడు యజమానుని యొక్క అనుజ్ఞను యాచించుచున్నాఁడు. బ్రాహ్మణః ప్రవక్ష్యన్ = బ్రహ్మయజ్ఞ కర్మను చేయఁబోవుచు బ్రాహ్మణుఁడు, 'ఓమ్' ఇతి ఆహ = బ్రహ్మయజ్ఞ కర్మారంభమున 'ఓమ్' అని ప్రణవమును ప్రయోగించుచున్నాఁడు. కొన్ని వైదిక వ్యవహారము లందు ఓంకారమునకు సర్వ సంబంధము కలదనుటకు కొన్ని ఉదాహరణములు ఇచట చూపఁబడినవి.

తాత్పర్యము: దర్శపూర్ణమాసాది యాగములందు యజుర్వేదోక్త కర్మలను అనుష్ఠింపఁజేయునట్టి అధ్వర్యులు ఆగ్నీధ్రుని గూర్చి "ఆశ్రావయ" అను ప్రైషమంత్రమును ప్రయోగించునపుడు "ఓ శ్రావయ" అను మంత్రమును పఠించుచున్నారు. 'ఓ ఆగ్నీధ్రా! దేవతలకు హవిఃప్రదానావసరమును వినిపించుము' అని ఆ మంత్రమున కర్థము. "ఆ శ్రావయో శ్రావయోం శ్రావయేతి శ్రావయతి" అని ఆపస్తంబ మహర్షి చెప్పియుండెను. అనఁగా 'శ్రావయ' అను మంత్రమును ఆకారాదికముగను ('ఆ శ్రావయ'), ఓకారాదికముగను ('ఓ శ్రావయ'), ఓంకారాదికముగను ('ఓం శ్రావయ'), ప్రయోగించవచ్చునని యర్థము. (శ్రావయ+ఓ = శ్రావయో. శ్రావయ+ ఓమ్ = శ్రావయోమ్. ఇచట "ఓమాఙోశ్చ" అను సూత్రముచే పరరూప సంధి ఏర్పడినది.) 'ఓ శ్రావయ' అను మంత్రమునందలి ఓకారము ఆగ్నీధ్ర సంబోధనార్థకము. ఈ ఓకారము 'ఓమ్' అను ప్రణవమునకు అనుకరణము అనఁగా ఓంకార సాదృశ్య సంపాదకము. 'హ, స్మ, వా'. అను మూఁడు నిపాతములు ప్రసిద్ధి

ద్యోతకములు. అపి అను అవ్యయము వక్ష్యమాణములైన ఉదాహరణముల సముచ్చయార్థకము. అధ్వర్యులు కూడ ప్రణవభాగమైన ఓకారముతోనే మంత్రముల నుచ్చరించుచున్నారు.

ఆ విధముగనే సామగానము చేయునట్టి ఉద్గాతలు కూడ ప్రణవోచ్చారణ పురస్సరముగనే సామగానము చేయుచున్నారు. శస్త్ర శంసనమునకై అధ్వర్యుని యనుజ్ఞను యాచించునట్టి హోతలు "అధ్వర్యో శంసావోమ్" = 'ఓ అధ్వర్యూ! శంసనము చేయుదుమా?' అని ఈ మంత్రముచేత అనుజ్ఞను యాచించున్నారు. 'అధ్వర్యో శం శామ్ ఓమ్' అని పదవిభాగము. ఇచట ఆదియందు 'శోమ్' అనునది అంతమునందు 'ఓమ్' అను ప్రణవము, ఈ ఉభయము కనఁబడుచున్నది. ఈ అభిప్రాయముతోనే 'ఓగ్ం శోమితి శస్త్రాణి శగ్ంసన్తి' అని ఆమ్నాతమైనది.

హోత శస్త్రములను (స్తోత్ర మంత్రములను) పఠించునప్పుడు అధ్వర్యుఁడు ఆ హోతను గూర్చి ప్రోత్సాహన ద్యోతక శబ్దము నుచ్చరించును. ఆ ప్రోత్సాహన శబ్దమే ప్రతిగర మనఁబడును. అధ్వర్యుఁడు ఆ ప్రతిగరమును పలుకునపుడు 'ఓమ్' అను ప్రణవమును ప్రయోగించును. ఎట్లనఁగా. "ఋతుపాత్రం ధారయమాణః సదోబిలే ప్రత్యఙ్ఙిష్ఠ న్ప్రతిగృణాతి ప్రహ్వో వోఙ్ఖా మోద ఇవేత్యర్దర్చేష్వోఙ్ఖా మోద ఇవేత్యవసానేషు ప్రణవ ఏవాన్తే" = శస్త్రమధ్యము నందు ఒక ఋక్కుయొక్క పూర్వభాగము సంపూర్ణము కాఁగానే అధ్వర్యుఁడు 'ఓఙ్ఖా మోద ఇవ' అను ప్రతిగరమును ప్రయోగించవలెను. ఓకారముచే హోత సంబోధించఁ బడుచున్నాఁడు. ఓ హోతా! అర్దర్చ శంసనానంతరము మాకు సంతోషమే కలిగినదని అర్థము. ఋక్కు యొక్క అవసానము నందు ప్రతిగరాదియందు అధ్వర్యుఁడు ప్రణవమును ప్రయోగించవలెను. ఆ ప్రణవము శస్త్ర శంసనాంగీకారమును తెలియఁజేయును. కనుక ప్రతిగరము నందు కూడ ప్రణవము అనువర్తించును.

బ్రహ్మ యను ఋత్విజుఁడు వేదత్రయోక్తములైన ప్రయోగములను తెలిసినవాఁడై యుండును. అతఁడు ప్రోక్షణాది క్రియలందు ఇతరులైన ఋత్విజులను ప్రేరణ చేయునపుడు 'ఓం ప్రోక్ష' అని ప్రణవ పురస్సరముగనే ప్రేరణ చేయును. అగ్నిహోత్ర హోమమునందు అధ్వర్యుఁడు హోమద్రవ్యమైన క్షీరమును ఆ పాత్రమునుండి అగ్నిహోత్రహవణి నామకమైన పాత్రమునందు స్రువముచే పోయునపుడు 'ఓ మున్నేష్యామి హవ్యం దేవేభ్యః' ఇత్యాది మంత్రముచే యజమానుని యొక్క అనుజ్ఞను యాచించును. ఆ యజమానుఁడు 'ఓమ్' అని ఓంకారముతోనే అనుజ్ఞ నిచ్చును. ఇటులనే బ్రహ్మయజ్ఞ నామకమైన ప్రవచనమునకు ఆదియందు ప్రణవమును ప్రయోగింతురు. ఈ విషయము బ్రహ్మయజ్ఞ ప్రకరణము నందు "దక్షిణోత్తరౌ పాణీ పాదౌ కృత్వా సపవిత్రా వోమితి ప్రతిపద్యతే" = 'ఓమ్' అని బ్రహ్మయజ్ఞమును ప్రారంభించవలెనని చెప్పఁబడినది. ఈ విధముగ ఇచట కొన్ని వైదికోదాహరణముల చేత ఓంకార వ్యాప్తి వివరించఁబడినది.

4. అర్థము: బ్రహ్మ = బ్రహ్మను, ఉపాప్నవాని ఇతి = పొందుదునని, (యః = ఏ పురుషుఁడు, కామయతే = కోరుచున్నాఁడో, సః = ఆ పురుషుఁడు), 'ఓమ్' ఇత్యనేన శబ్దేన వాచ్యమ్ = 'ఓమ్' అను శబ్దముచే వాచ్యమైన), బ్రహ్మ = బ్రహ్మను, ఉపాసీత = ఉపాసనము చేయవలెను.

తాత్పర్యము: బ్రహ్మను పొందుదును గాక యని కోరుచున్న పురుషుఁడు 'ఓమ్' అను శబ్దముచే వాచ్యమైన పరబ్రహ్మమును ఉపాసించవలెను. ఇచట ఫలకథన వ్యాజముచే ఉపాసనవిధి ఉన్నేయమైనది.

తైత్తిరీయారణ్యకము నందలి సప్తమ ప్రపాఠకము నందు అష్టమానువాకము సమాప్తము

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే సప్తమ ప్రపాఠకే నవమోఽనువాకః ।

మూలము. [1] ఋతం చ స్వాధ్యాయప్రవచనే చ । సత్యం చ స్వాధ్యాయ ప్రవచనే చ । తపశ్చ స్వాధ్యాయప్రవచనే చ । దమశ్చ స్వాధ్యాయప్రవచనే చ । శమశ్చ స్వాధ్యాయప్రవచనే చ । అగ్నయశ్చ స్వాధ్యాయప్రవచనే చ । అగ్నిహోత్రం చ స్వాధ్యాయప్రవచనే చ । అతిథయశ్చ స్వాధ్యాయప్రవచనే చ । మానుషం చ స్వాధ్యాయప్రవచనే చ । ప్రజా చ స్వాధ్యాయప్రవచనే చ । ప్రజనశ్చ స్వాధ్యాయప్రవచనే చ । ప్రజాతిశ్చ స్వాధ్యాయప్రవచనే చ । [2] సత్యమితి సత్యవచా రాథీతరః । తప ఇతి తపోనిత్యః పౌరుశిష్టిః । స్వాధ్యాయప్రవచనే ఏవేతి నాకో మౌద్గల్యః । తద్ధి తపస్తద్ధి తపః (౧) । ప్రజా చ స్వాధ్యాయప్రవచనే చ షట్ చ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే సప్తమ ప్రపాఠకే నవమోఽనువాకః ॥ ౯ ॥

వేదార్థదీపిక

అవతారిక: అష్టమానువాకమునందు శుద్ధ బ్రహ్మతత్వ వాచకమైన ప్రణవముచే బ్రహ్మోపాసనము చేయవలెనని చెప్పఁబడినది. ఆ మాత్రముచేతనే క్రమముక్తి లక్షణమైన పురుషార్థము సిద్ధించుట వలన ఉపాసకునకు శ్రుతి స్మృత్యుదిత నిత్యకర్మ వైయర్థ్యము నాశంకించి శ్రుతి ఈ నవమానువాకమునందు నిత్యకర్మోపాసనముతో కూడ ప్రణవోపాసనమును విధించుచున్నది.

1. అర్థము: ఋతం చ = ఋతము కూడ, (అనుష్ఠేయమ్ = అనుష్ఠించఁదగినది). స్వాధ్యాయ ప్రవచనే చ = నిత్యము అధ్యయనము, అధ్యాపనము కూడ (అనుష్ఠేయే = అనుష్ఠించఁదగినవి). సత్యం చ = వాక్కుచే యథార్థమును పలుకుటయు, అనుష్ఠేయమ్. స్వాధ్యాయ ప్రవచనే చ, అనుష్ఠేయే. తపః చ = అశన పరిత్యాగ రూపమైన కృచ్ఛ్రచాంద్రాయణాది వ్రతము కూడ, అనుష్ఠేయమ్. స్వాధ్యాయ ప్రవచనే చ, అనుష్ఠేయే. దమః చ =

చక్షురాది బాహ్యేంద్రియములను నిషిద్ధ విషయముల నుండి మళ్లించుటయు, అనుష్ఠేయః. స్వాధ్యాయ ప్రవచనే చ, అనుష్ఠేయే. శమః చ = మనస్సును నిషిద్ధ విషయమును మననము చేయుటమండి మళ్లించుటయు, అనుష్ఠేయః అగ్నయః చ = ఆధానాది సంస్కారముచే నిష్పన్నములైన ఆహవనీయాద్యగ్నులు, అనుష్ఠేయాఃస్వాధ్యాయ ప్రవచనే చ, అనుష్ఠేయే. అగ్నిహోత్రం చ = ఆహితాగ్నియందు సాయం ప్రాత: కాలములందు అనుష్ఠించవలసిన హోమము, అనుష్ఠేయఃస్వాధ్యాయ ప్రవచనే చ, అనుష్ఠేయే.

అతిథయః = అమావాస్యాది తిథివిశేషము అపేక్షించక ఏ దినమందైనను యాచించుటకై వరగృహమునకు సమాగతులైనవారు, సేవితవ్యాః = సేవింపఁదగినవారు. స్వాధ్యాయ ప్రవచనే చ, అనుష్ఠేయే. మానుషం చ = వివాహాద్యుత్సవము లందు మనుష్యులచే చేయఁబడు వద్వాది పూజనము, అనుష్ఠేయమ్ స్వాధ్యాయ ప్రవచనే చ, అనుష్ఠేయే. ప్రజా చ = పుత్రోత్పత్తి విషయ గర్భాధానాది సంస్కారములు, అనుష్ఠేయాఃస్వాధ్యాయ ప్రవచనే చ, అనుష్ఠేయే. ప్రజనః చ = పుత్రోత్పత్తికై ఋతుకాలమున దారసంగమము అనుష్ఠేయః. స్వాధ్యాయ ప్రవచనే చ, అనుష్ఠేయే. ప్రజాతిః = శ్రుతి స్మృత్యుదితమైన సర్వకర్మయు, స్వ వర్ణాశ్రమాను సారముగ, అనుష్ఠేయఃస్వాధ్యాయ ప్రవచనే చ, అనుష్ఠేయే.

తాత్పర్యము: ఏదేని ఒక అర్థమును వివక్షించునట్టి పురుషుఁడు ఆ అర్థమును ఉన్నదానిని ఉన్నట్లుగా మనస్సుచే పర్యాలోచన చేసి తద్వాచక శబ్దమును అనుస్మరించుట ఋత మనఁబడును. ముక్తికాముఁడు కేవలము ఉపాసనము చేయుటయే గాక ఋతము, స్వాధ్యాయ ప్రవచనాదులను కూడ అనుష్ఠించవలెను. ఉపాసనముతో కూడ ఋతాదులును అనుష్ఠింప వలసినవను విషయమును సూచించుటకై ప్రతివాక్యము వందు సముచ్చయార్థక చకార ద్వయము ప్రయుక్తమైనది. ఉపాసకుఁడు స్వ వర్ణాశ్రమ ధర్మముల ననుసరించి శ్రుతి స్మృతి విహితమైన సర్వకర్మను అనుష్ఠించవలెనని చెప్పఁబడినది. శ్రుతి స్మృతి విహిత సర్వకర్మ ననుష్ఠించనిచో విహితాకరణ ప్రత్యవాయముచే ప్రతిబద్ధమైన ఉపాసనము ఫలపర్యవసాయి కాదు.

ఇట్లైనచో బ్రహ్మతత్త్వ జ్ఞానమునకు కూడ కర్మసముచ్చయము సంభవించును కదా! అని శంకించవచ్చును. తత్త్వవిదునకు ఉపాసకునకు అంతరము కలదు. తత్త్వవిదునకు స్వాత్మయందు కర్తృత్వ వర్ణాశ్రమాద్యధ్యాస నివృత్తమగును కావున అతనికి కర్మాధికారము లేదు. ఉపాసకునకు కర్తృత్వ వర్ణాశ్రమాద్యధ్యాస ఉండును కనుక, అతనికి కర్మాధికారము కలదు. నిరంతరము ఉపాసనము చేయునట్టి ఉపాసకునకు బహుళ ప్రయాస సాధ్యమును, చిత్తవిక్షేప హేతువునైన అగ్నిహోత్రాది కర్మయందు ప్రవృత్తి కలుగదనినచో, అట్టి ఉపాసకుఁడు శమదమాది లక్షణమైన అనుకూల కర్మను అనుష్ఠించవచ్చును. కనుక ఉపాసకు నుద్దేశించి యమనియమాది ప్రతిపాదకమైన యోగ శాస్త్రము ప్రవృత్తమైనది. అగ్నిహోత్రాది కర్మలు కాని, శమదమాది కర్మలు కాని ఆ యా ఉపాసకులకు చిత్త సమాధానానుసారముగ వైకల్పికమైనను స్వాధ్యాయ ప్రవచనములను మాత్రము ఉపాసకుఁడు కూడ అవశ్యము అనుష్ఠించవలె నెడి ఉద్దేశ్యముతోనే ఆ యా కర్మతో కూడ స్వాధ్యాయ ప్రవచన సముచ్చయమును విధించుటకు ప్రతివాక్యమునందును స్వాధ్యాయ ప్రవచనములు అభ్యస్తము లైనవి.

"యోఽధీత్య ద్విజో వేదానన్యత్ర కురుతే శ్రమమ్ ।
స జీవన్నేవ శూద్రత్వమాశు గచ్ఛతి సాన్వయః ॥

వేదముల నధ్యయనము చేయక ఇతర విషయములందు కృషి చేయు ద్విజుఁడు బ్రతికి యుండియే తనవంశముతో కూడ శూద్రత్వమును పొందునని స్మృతి చెప్పుచున్నది. "అపహతపాప్మా స్వాధ్యాయో దేవపవిత్రం వా ఏతత్తం యోఽమాత్స్యజత్యభాగో వాచి భవత్యభాగో నాకే" 'స్వాధ్యయము పాపమును పోఁగొట్టునట్టిది. అది దేవపవిత్రము. అట్టి స్వాధ్యాయమును పరిత్యజించినవాఁడు మాట్లాడుటకే అర్హుఁడు కాఁడు. మఱియు స్వర్గమునకు అనర్హుఁడు కూడ' అని బ్రహ్మయజ్ఞ ప్రకరణమున సమామ్నాతమైనది. కనుక స్వాధ్యాయ ప్రవచనముల పరిత్యాగము ఎవ్వనికిని యుక్తము కాదనెడి అభిప్రాయముతోనే ఆదరార్థమైన ఈ విధివాక్యాభ్యాసము చేయఁబడినది.

2. అర్థము: రాథీతరః = రథీతరముని కుమారుఁడైన, సత్యవచాః = సత్యవచసుఁడు, సత్యమ్ ఇతి బ్రూతే = సత్యమే ఉత్తమ కర్మయని చెప్పుచున్నాఁడు. పౌరుశిష్టిః = పురుశిష్ట ముని కుమారుఁడైన, తపోనిత్యః = తపోనిత్యుఁడు, తపః ఇతి బ్రూతే = అనశన ధనదాన రూపమైన తపస్సే ఉత్తమ కర్మయని చెప్పుచున్నాఁడు. మౌద్గల్యః = ముద్గలుని కుమారుఁడైన, నాకః = నాకుడు, స్వాధ్యాయ ప్రవచనే ఏవ ఇతి బ్రూతే = స్వాధ్యాయ ప్రవచనములే ఉత్తమ కర్మలని చెప్పుచున్నాఁడు. తత్ హి = ఆ స్వాధ్యాయ ప్రవచనము లనెడి తపస్సే తపః = ఉత్తమ తపస్సు. తత్ హి, తపః = ఆ స్వాధ్యాయ ప్రవచనాత్మక తపస్సే ఉత్తమ తపస్సు. స్వాధ్యాయ ప్రవచనములకు ఉత్తమ తపస్య సిద్ధికొఱకు 'తద్ధి తపః' అను వాక్యము అభ్యస్తమైనది (ద్విరుక్త మైనది).

తాత్పర్యము: రథీతరుఁడను మహర్షి యొక్క కుమారుడైన సత్యవచసుడు సర్వదా సత్యమునే పలుకుచుండుటచే అతనికి సత్యవచసుఁ డనెడి పేరు పార్థకమైనది. అతఁడు సత్యమే ఉత్తమ కర్మ అని చెప్పెను. పురుశిష్టి అను మునియొక్క కుమారుఁడొకఁడు నిత్యము తపస్సునందు నియతుఁడై యుండుటచే అతనికి తపో నిత్యుఁడనెడి పేరు పార్థకమైనది. తప్పస్సనఁగా అనశనము ధనదానము అనునవి. ఆ తపోనిత్యుఁడు అనశన ధనదాన రూపమైన తపస్సే ఉత్తమ కర్మయని చెప్పెను. ముద్గల మునియొక్క కుమారుఁడు మౌద్గల్యుఁడు. అతఁడు సదా స్వాధ్యాయ ప్రవచనములచే తుష్టుఁడగుచు దుఃఖరహితుఁడై యుండెను. అందువలన అతనికి నాకుఁడను పేరు ఏర్పడెను. కమ్ = సుఖము. తద్భిన్నము (సుఖముకానిది) అకము = దుఃఖము. న విద్యతే అకమ్ యస్య సః, నాకః = దుఃఖము లేనివాఁడని వ్యుత్పత్త్యర్థము. ఆ నాకుఁడు స్వాధ్యాయ ప్రవచనములే ఉత్తమ కర్మలని వక్కాణించెను.

"తపసా దేవా దేవతా మగ్ర ఆయన్ । తపనర్షయః సువ రన్వవిన్దన్" = 'పూర్వము దేవతలు తపస్సుచే దేవత్వమును పొందిరి. ఋషులు తపస్సుచే స్వర్గమును పొందిరి'. అను శ్రుతి ననుసరించి తపస్సు ఉత్తమమైనదని తెలియుచున్నది కదా! అన్నచో, యుక్తమే. ఆ వాదము యుక్తమనుట వలన మౌద్గల్యుని సిద్ధాంతమునకు హాని కలుగదు. స్వాధ్యాయ ప్రవచనానుష్ఠానము తపోరూపమే కదా! కనుక ఆ తపస్సే

ప్రశస్తమైనది. ఈ యర్థమును స్ఫురింపఁజేయుటకే 'తద్ధి తపః' అను వాక్యము ద్విరుక్తమైనది. ఈ స్వాధ్యాయ ప్రవచనానుష్ఠానము ముఖ్య తపోరూప మగుటవలననే అనధ్యాయములందు కూడ "బ్రహ్మయజ్ఞ స్వాధ్యాయోధ్యేతవ్యః" బ్రహ్మ యజ్ఞ స్వాధ్యాయ మధ్యయనము చేయవలెనని శ్రుతి చెప్పుచున్నది. ఆ విధముగనే

"య ఏవం విద్వాన్మేఘే వర్షతి విద్యోతమానే స్తనయత్యవస్ఫూర్జతి వవమానే వాయా వమావాస్యాయాగ్ం స్వాధ్యాయ మధీతే తప ఏవ తత్తప్యతే తపో హి స్వాధ్యాయః" = ఈ విధముగ తెలిసికొనిన యతఁడు వర్షము కురియుచున్నను, ఉఱుములు మెఱుపులు ఏర్పడినను, పెనుగాలి వీచుచున్నను వేదాధ్యయనము చేయవలెను. ఆ తపస్సునే అనుష్ఠించవలెను. స్వాధ్యాయము తపస్సు కదా! అను శ్రుతి వినఁబడుచున్నది. "ఉత తిష్ఠన్నుత వ్రజన్నుతాసీన ఉత శయానోభీయాత్రైవ స్వాధ్యాయం తపస్వీ పుణ్యో భవతి య ఏవం విద్వాన్స్వాధ్యాయ మధీతే" = 'నిలుచున్నను, వెళ్లుచున్నను (నడచుచున్నను), కూర్చున్నను, పరుండినను తప్పక స్వాధ్యాయము నధ్యయనము చేయవలెను. ఈ విధముగ తెలిసికొని స్వాధ్యాయము నధ్యయనము చేసిన యతఁడు తపస్వియు పుణ్యాత్ముకుఁడు నగుమ అను శ్రుతి వాక్యము కూడ ఈ యర్థమునే స్పష్టీకరించుచున్నది. కనుక అనశన రూపము గాని, ధనదాన రూపముగాని అయిన తపస్సుకంటె అధిక ఫల హేతువగుటచే ఈ స్వాధ్యాయానుష్ఠాన రూప తపస్సును ఉత్తమ తపస్సుగా శ్రుతి బహువిధములుగా ప్రశంసించుచున్నది.

తైత్తిరీయారణ్యకము నందలి సప్తమ ప్రపాఠకమునందు నవమానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే సప్తమ ప్రపాఠకే దశమోఽనువాకః ।

మూలము. [1] అహం వృక్షస్య రేరివా । కీర్తిః పృష్ఠం గిరేరివ । ఊర్ధ్వపవిత్రో
వాజినీవ స్వమృత మస్మి । ద్రవిణగ్ం సవర్చసమ్ । సుమేధా అమృతో
క్షితః । ఇతి త్రిశఙ్కోర్వేదానువచనమ్ । (౧) ఇతి ॥ అహగ్ం షట్ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే సప్తమ ప్రపాఠకే దశమోఽనువాకః ॥ ౧౦ ॥

వేదార్థదీపిక

అవతారిక: నవమానువాకము నందు బ్రహ్మోపాసనముతో సముచ్చయము చేసి శ్రౌత స్మార్త కర్మ అనుష్ఠించఁదగినదని చెప్పఁబడినది. ఒకానొకఁడు శ్రద్ధాళువైనను ప్రజ్ఞామాంద్యాది దోషముచేత వేదపాఠము లేనివాఁడగుట వలన బ్రహ్మయజ్ఞానుష్ఠానమున అసమర్థుఁడైనచో అట్టివానికి బ్రహ్మయజ్ఞ ఫలము సిద్ధించుటకై జపించవలసిన మంత్రము ఈ దశమానువాకము నందు చూపఁబడుచున్నది.

1. అర్థము: అహమ్ = ముముక్షువునైన నేను, వృక్షస్య = సంసార వృక్షమునకు, రేరివా = విషయ వైరాగ్య రూప శస్త్రముచే ఛేదకుఁడను, భూయాసమ్ = అగుదును గాక. కీర్తిః = నా కీర్తి, గిరేః = పర్వతము యొక్క, పృష్ఠమివ = ఊర్ధ్వభాగమువలె, అత్యంతమ్ = మిక్కిలి, ఉన్నతః = ఉన్నతమైనది. వాజిని = ఆదిత్యునియందలి, స్వమృతమివ = అత్యంత శుద్ధమైన అమృతమువలె, ఊర్ధ్వపవిత్రః = ఉత్కృష్టమైన శుద్ధి కలవాఁడను, భూయాసమ్ = అగుదును గాక. (తాదృశస్య మమ = అటువంటి నాకు), సవర్చసమ్ = సారవంతమైన, ద్రవిణమ్ = బ్రహ్మజ్ఞానాదికమైన దైవవిత్తము సిధ్యతు = సిద్ధించుఁగాక. సుమేధాః = (ఆ దైవవిత్తముచే సంపన్నుఁడైన నేను) మంచి మేధస్సు కలవాఁడను, అమృతోక్షితః = బ్రహ్మానంద రసముచే తడుపఁబడినవాఁడను, భూయాసమ్ = అగుదును గాక. ఇతి = ఈ "అహం వృక్షస్య రేరివా" ఇత్యాది మంత్రము, త్రిశఙ్కోః = త్రిశంకునామక మునికి, సమ్మతమైన, వేదానువచనమ్ = గురుపూర్వకమైన అధ్యయనానంతరము బ్రహ్మయజ్ఞ స్వాధ్యాయ తపస్సు.

తాత్పర్యము: పృశ్చ్యతే = తత్త్వజ్ఞానేన ఉచ్ఛిద్యతే ఇతి, వృక్షః = సంసారః. "ఓ వ్రశ్చూ = ఛేదనే" అను ధాతువు నుండి వృక్ష శబ్దము ఉత్పన్నమైనది. తత్త్వజ్ఞానముచే ఛేదించఁబడునది వృక్షము అనఁగా సంసారము. అట్టి సంసార వృక్షమును ముముక్షువునైన నేను విషయ వైరాగ్య మనెడి శస్త్రముచే ఛేదించువాఁడ నగుదును గాక. "ఊర్ధ్వమూల మవాక్శాఖం వృక్షం యో వేద సంప్రతి"=సర్వ జగత్తుకంటె ఉత్కృష్టమైన పరబ్రహ్మము కారణముగా కలది సంసార వృక్షము. అది అవాఙ్ముఖులైన సుర నర తిర్యగ్దేహములు శాఖలుగా కలది", అని ఆరుణ కేతుక

ప్రకరణమందలి ఈ మంత్రము చెప్పుచున్నది. "ఊర్ధ్వమూలోఽవాక్శాఖ ఏషోఽశ్వత్థః సనాతనః" ఇది సనాతనమైన అశ్వత్థ వృక్షమని కఠవల్లి చెప్పుచున్నది. అనిత్యతయా శ్వః న తిష్ఠతీతి అశ్వత్థః = అనిత్యమగుటచే రేపు ఉండదని అర్థము. అది సనాతనము. అనఁగా అవాది. శ్రీ కృష్ణభగవానుఁడు కూడ ఈ అశ్వత్థ వృక్షమునే "ఊర్ధ్వమూల మధఃశాఖ మశ్వత్థం ప్రాహు రవ్యయమ్ ।

ఛన్దాంసి యస్య పర్ణాని యస్తం వేద స వేదవిత్ ॥" అని వర్ణించి యుండెను. ఇచట ఈ వృక్షమునకు ఛందస్సులు (వేదములు పర్ణములుగా వర్ణించఁబడినవి. "రీ = హింసాయామ్" అను ధాతువు నుండి 'రేరివా' అను శబ్దము పుట్టినది.

సంసార వృక్షము విషయ వైరాగ్యమనెడి శస్త్రముచే ఛిన్నముకాఁగా నా కీర్తి పర్వతోపరిభాగము వలె ఉన్నతమై యుండును. మోక్ష విషయమైన ఈ కీర్తి అత్యంతము ఉన్నత మగుచు దేవలోకములందు కూడ వ్యాపించును. అప్పుడు దేవతలు కూడ మోక్షమనెడి నా యీ పురుషార్థమును పోఁగొట్టుటకు సమర్థులు కారని "తస్య హ దేవాశ్చనాభూత్యా ఈశతే" అను శ్రుతి చెప్పుచున్నది.

వాజః = గతిః. తద్వాన్ వాజీ వాజీ = ఆదిత్యః. ఆదిత్యుఁడు సర్వదా వేగముగనే పోవుచుండును కనుక వాజి యనఁగా ఆదిత్యుఁడని యర్థము. "యోజనానాం సహస్రే ద్వే ద్వే శతే ద్వే చ యోజనే । ఏకేన నిమిషార్ధేన క్రమమాణ నమోఽస్తుతే" ॥ ఒక అర్ధ నిమిషములో రెండు వేల, రెండు వందల రెండు యోజనముల దూరమును అతిక్రమించుచున్న ఓ సూర్యదేవా! నీకు నమస్కారమని చెప్పఁబడుటచే ఆదిత్యుఁడు వాజి యగును. ఆదిత్య మండలము మధురూప మనియు, ఆ మండలము యొక్క ప్రాగాది దిగ్భాములందు ఋగ్వేదాదులచే ప్రోక్తములైన కర్మఫల రూపములును, రోహిత శుక్లాది వర్ణయుక్తములునైన అమృతములున్నవని ఛాందోగ్యోపనిషత్తు నందలి మధువిద్యయందు ఆమ్నాతమైనది. ఆ ఆదిత్య మండలమునందలి అమృతము శోభనమైనది. అనఁగా అత్యంతము శుద్ధమైనది. ఆ అమృతమువలె ముముక్షువునైన నేను ఊర్ధ్వపవిత్రుఁడను అగుదును గాక. ఉత్కృష్ట శుద్ధి కలవాఁడ నగుదును గాక యని అర్థము.

అటువంటి నాకు సారవంతమైన బ్రహ్మజ్ఞానాదికమైన దైవ విత్తము సిద్ధించుఁగాక. మానుష దైవ భేదములచే ద్రవిణము (ధనము) రెండు విధములుగా ఉన్నది. చక్షుస్సుచే చూడఁబడుచున్న సువర్ణ రజతాదికము మానుషము. శ్రోత్రముచే వినఁబడుచున్నదియు, వేదమునందు ప్రతీయమానమునగు బ్రహ్మజ్ఞానాదికము దైవము. "చక్షు ర్మానుషం విత్తమ్ । చక్షుషా హి తద్విన్దతే । శ్రౌత్రం దైవమ్ । శ్రోత్రేణ హి తచ్ఛ్రుణోతి ।" అను శ్రుతి ఈ విషయమునే చెప్పుచున్నది. ఈ దైవ విత్తము నభిలషించియే ద్రవిణమునకు 'సవర్చసమ్' అనునది విశేషణముగా ప్రయుక్తమైనది. వర్చః = బలము. వర్చస్సుతో కూడినది సవర్చసము. సర్వ సంసార నివర్తక మగుటచే బ్రహ్మజ్ఞాన రూపమైన దైవవిత్తమునకు బలవత్త్వము ఉపపన్నమైనది.

బ్రహ్మజ్ఞాన రూపమైన దైవవిత్తముచే సంపన్నుఁడనైన నేను శోభన మేధస్సు కలవాఁడను, బ్రహ్మానంద రసముచే తడుపఁబడినవాఁడను అగుదును గాక. మ = శోభనా, మేధా = బ్రహ్మజ్ఞాన ప్రతిపాదక గ్రన్థ

తదర్థావధారణ శక్తిః, యస్య సోఽహం సుమేధాः. శోభనమైన మేధస్సు అనఁగా బ్రహ్మజ్ఞాన ప్రతిపాదకమైన గ్రంథమును, తదర్థమును ధారణ చేయఁగల శక్తి. నేను అట్టి మేధస్సు కలవాఁడ నగుదును గాక అని యర్థము. కనుకనే బ్రహ్మానందరస రూపమైన అమృతముచే తడుపఁబడిన వాఁడ నగుదును గాక యని ఉపాసకుఁడు కోరుచున్నాఁడు. "అహం వృక్షస్య రేరివా" అను మంత్రము త్రిశంకు నామక మునికి మతమైన వేదానువచనము. వేదమును గురుముఖమున అధ్యయనము చేసి అనంతరము బ్రహ్మయజ్ఞ స్వాధ్యాయ తపస్సు నాచరించవలెనని భావము.

నేను సంసారమనెడి అశ్వత్థ వృక్షమును ఛేదించువాఁడ నగుదును గాక. మోక్ష విషయమైన నా కీర్తి పర్వతోపరిభాగమువలె ఉన్నతమైనది. ఆదిత్య మండలమందలి అమృతమువలె నేను ఉత్కృష్టమైన శుద్ధి కలవాఁడ నగుదును గాక. అటువంటి నాకు సారవంతమైన బ్రహ్మ జ్ఞానరూప దైవవిత్తము సిద్ధించుఁగాక. అట్టి బ్రహ్మజ్ఞాన సంపన్నుఁడనైన నేను శోభన మేధస్సు కలవాఁడను, బ్రహ్మానందరసముచే తడుపఁబడిన వాఁడను అగుదును గాక. ఈ మంత్రము త్రిశంకు మునికి అభిమతమైన వేదానువచన మని సారాంశము.

తైత్తిరీయారణ్యక మందలి పఞ్చమ ప్రపాఠకమున దశమానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే సప్తమ ప్రపాఠకే ఏకాదశోఽనువాకః ।

మూలము. [1] వేదమనూచ్యాఽఽచార్యోఽన్తేవాసిన మనుశాస్తి । [2] సత్యం వద ।
ధర్మం చర । [3] స్వాధ్యాయాన్మా ప్రమదః । ఆచార్యాయ ప్రియం ధన
మాహృత్య ప్రజాతన్తుం మా వ్యవచ్ఛేత్సీః । సత్యాన్న ప్రమదితవ్యమ్ ।
ధర్మాన్న ప్రమదితవ్యమ్ । కుశలాన్న ప్రమదితవ్యమ్ । భూత్యై న
ప్రమదితవ్యమ్ । స్వాధ్యాయ ప్రవచనాభ్యాం న ప్రమదితవ్యమ్ (౧) ।
దేవపితృకార్యాభ్యాం న ప్రమదితవ్యమ్ । [4] మాతృదేవో భవ ।
పితృదేవో భవ । ఆచార్యదేవో భవ । అతిథిదేవో భవ । [5] యాన్యనవ
ద్యాని కర్మాణి । తాని సేవితవ్యాని । నో ఇతరాణి । [6] యాన్యస్మాకగ్ం
సుచరితాని । తాని త్వయోపాస్యాని (౨) । నో ఇతరాణి । [7] యే కే చాస్మచ్ఛ్రేయాగ్ం
సో బ్రాహ్మణాః । తేషాం త్వయాఽఽసనేన ప్రశ్వసితవ్యమ్ । [8] శ్రద్ధయా
దేయమ్ । అశ్రద్ధయాఽదేయమ్ । శ్రియా దేయమ్ । హ్రియా దేయమ్ ।
భియా దేయమ్ । సంవిదా దేయమ్ । [9] అథ యది తే కర్మవిచికిత్సా
వా వృత్తవిచికిత్సా వా స్యాత్ (౩) । యే తత్ర బ్రాహ్మణాః సంమర్శినః ।
యుక్తా అయుక్తాః । అలూక్షా ధర్మకామాః స్యుః । యథా తే తత్ర వర్తేరన్ ।
తథా తత్ర వర్తేథాః । [10] అథాభ్యాఖ్యాతేషు । యే తత్ర బ్రాహ్మణాః
సంమర్శినః । యుక్తా అ యుక్తాః । అలూక్షా ధర్మకామాః స్యుః । యథా

తే తేషు వర్తేరన్ । తథా తేషు వర్తేథాః । [11] ఏష ఆదేశః । ఏష ఉపదేశః ।
ఏషా వేదోపనిషత్ । ఏతదనుశాసనమ్ । ఏవ ముపాసితవ్యమ్ ।
ఏవము చైతదుపాస్యమ్ (౪) ।
స్వాధ్యాయ ప్రవచనాభ్యాం న ప్రమదితవ్యం తాని త్వయోపాస్యాని
స్యాత్తేషు వర్తేరన్నప్రవ చ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే సప్తమ ప్రపాఠకే ఏకాదశోఽనువాకః ॥ ౧౧ ॥

వేదార్థదీపిక

అవతారిక: దశమానువాకము నందు బ్రహ్మయజ్ఞ ప్రతినిధిగా జపించవలసిన మంత్రము చెప్పఁబడినది. దానివలన మందబుద్ధికి కూడ బ్రహ్మ యజ్ఞము సుకరమైనది. ఆ విధముగ ఆ బ్రహ్మయజ్ఞమునకు "ఋతం చ స్వాధ్యాయ ప్రవచనే చ" అని చెప్పఁబడిన ఉపాసనముతో కూడ క్రమముక్తి హేతువైన శ్రౌతస్మార్తకర్మ సముచ్చయము సుస్థిత మైనది. అనంతరము ఈ ఏకాదశానువాకమునందు కేవల కర్మలకు కూడ వివిదిషోత్పాదన ద్వారమున మోక్షహేతుత్వము కలదను భావముతో శ్రుతి తదను శాసనమును విధించు చున్నది. వివిదిషా = అధికముగ తెలిసికొనవలె ననెడి ఇచ్ఛ.

1. అర్థము: ఆచార్యః = గురువు (వేదవ్యాఖ్యానము చేయువాఁడు), అన్తేవాసినమ్ = గురుకుల వాసియైన శిష్యుని, వేదమ్ అనూచ్య = ఉపనయనమున కనంతరము అధ్యయనము చేయించి, అనుశాస్తి = గ్రంథ గ్రహణానంతరము అనుష్ఠించఁదగిన అర్థమును (విషయమును) గ్రహింపఁజేయవలెను.

తాత్పర్యము:

"ఉపనీయ తు యః శిష్యం వేద మధ్యాపయేద్ద్విజః ।
సకల్పం సరహస్యం చ తమాచార్యం ప్రచక్షతే ॥"

శిష్యునకు ఉపనయనము చేసి అనంతరము వేదమును కల్పసహితముగను, సరహస్యముగను అధ్యాపనము చేసిన ద్విజుఁడు ఆచార్యుఁడని మనుస్మృతి చెప్పుచున్నది. గురువును నీడవలె అనుసరించిన శిష్యుఁడు అంతేవాసి యని "ఛాయాభూతోఽపరిత్యాగీ నిత్యమేవ వసేద్గురౌ" అను స్మృతి చెప్పుచున్నది. ఇటువంటి శిష్యునకు ఆచార్యుఁడు ఉపనయనము చేసి అనంతరము వేదము నధ్యాపనము చేసి పిమ్మట అతఁడు అనుష్ఠించఁదగిన అర్థమును బోధించవలెను. దీనివలన వేదాధ్యయనము చేసి ధర్మజిజ్ఞాసను చేయకుండ శిష్యుఁడు గురుకులము నుండి రాకూడదని స్పష్టమగుచున్నది.

2. అర్థము: సత్యమ్ = సత్యమును, వద = చెప్పుము. ధర్మమ్ = ధర్మమును, చర = ఆచరించుము.

తాత్పర్యము: ఇచట అనుశాసన ప్రకారమును (ఆచార్యుఁడు శిష్యునకు ఆదేశించిన విధమును) శ్రుతి సంగ్రహముగ తెలుపుచున్నది. "అహింసా సత్యమస్తేయమ్" ఇత్యాది స్మృతి ప్రసిద్ధములైన అహింసాదు లన్నియు సత్య శబ్దముచే ఉపలక్షింపఁబడుచున్నవి. ధర్మ శబ్దముచేత ప్రత్యక్ష శ్రుతి విహితములైన అగ్నిహోత్రాది కర్మలు వివక్షింపఁబడినవి. "చోదనా లక్షణోర్థో ధర్మః" వేదోక్తమైన అర్థము ధర్మమని జైమిని మహర్షి ప్రవచించినారు. కనుక శ్రౌతమును, స్మార్తమునైన సమస్తమైన కర్మయు అనుష్ఠించవలెనని ఈ సంగ్రహ వాక్యముల తాత్పర్యార్థము.

3. అర్థము: స్వాధ్యాయాత్ = అధ్యయనముచే గ్రహించఁబడిన దాని నుండి, మా ప్రమదః = ప్రమాదమును (విస్మృతిని) చేయవలదు. ఆచార్యాయ = ఆచార్యుని కొఱకు, ప్రియమ్ = ఇష్టమైన, ధనమ్ = గో సువర్ణ వస్త్రాది రూప ధనమును, ఆహృత్య = సంపాదించి సమర్పించి, ప్రజాతన్తుమ్ = వివాహానంతరము పుత్ర పౌత్రాది రూప విస్తృతికి, మా వ్యవచ్ఛేత్సీః = విచ్ఛేదమును చేయవలదు. సత్యాత్ = సత్యమునుండి, న ప్రమదితవ్యమ్ = ప్రమాద పడవలదు (పూర్వోక్తములైన సత్యమును అనుష్ఠించకుండ ఉండవలదు). ధర్మాత్ = ధర్మము నుండి, న ప్రమదితవ్యమ్ = ప్రమాద పడవలదు. కుశలాత్ = క్షేమకరమైన కర్మనుండి, న ప్రమదితవ్యమ్. భూత్యై = ఐశ్వర్య కారణమైన కర్మనుండి, (పంచమ్యర్థే చతుర్థీ) న ప్రమదితవ్యమ్. స్వాధ్యాయ ప్రవచనముల నుండి, న ప్రమదితవ్యమ్. దేవ పితృ కార్యాభ్యామ్ = పౌరాణిక వినాయక వ్రతాది రూపమైన దేవకార్యము నుండి, ప్రతి సాంవత్సరాదిక రూపమైన పితృకార్యము నుండియు, న ప్రమదితవ్యమ్.

తాత్పర్యము: "సకృత్కృతే కృతాః శాస్త్రార్థాః" శ్రౌత స్మార్త కర్మలలో కొన్ని కర్మల ననుష్ఠించినచో వేదోక్త కర్మలను అన్నింటిని అనుష్ఠించినట్లే అగుననెడి న్యాయము ననుసరించి కొన్ని కర్మల అనుష్ఠానమును పరిత్యజించవచ్చు ననెడి ప్రమాదమును ఈ విధముగ శ్రుతి నిషేధించుచున్నది.

అధ్యయనముచే గ్రహించఁబడిన స్వాధ్యాయమును విస్మరించుట ప్రమాద మనఁబడును. ఆ ప్రమాదమును చేయరాదు. "బ్రహ్మహత్యాసమం జ్ఞేయ మధీతస్య చ నాశనమ్" = అధీతమైన వేదమును విస్మరించుట బ్రహ్మహత్యతో సమానమని స్మృతి చెప్పుచున్నది. గో సువర్ణ వస్త్రాది ధనములలో ఏ ధనము గురువునకు ప్రియమైనదో, ఆ ధనమును సంపాదించి తెచ్చి విద్యాదక్షిణగా గురువుకు కీయవలెను. అనంతరము వివాహము చేసికొని పుత్రపౌత్రాది రూప విస్తారమునకు విచ్ఛేపమును చేయకుము. పూర్వోక్తమైన సత్యాహింసాదికము ననుష్ఠించుటను ఒకప్పుడును మానరాదు. ప్రత్యక్ష శ్రుతి విహితములైన అగ్నిహోత్రాది కర్మలనెడి ధర్మముల ననుష్ఠించుటను విడువరాదు. కుశల మనఁగా క్షేమము. తత్కారణమైన కర్మ ఇచట కుశల శబ్దముచే వివక్షితమైనది. ఆ కర్మ వైదిక లౌకిక భేదములచే రెండు విధములుగా నున్నది. "యో జ్యోగామయావీ స్యాద్యో వా కామయేత సర్వ మాయురియామితి తస్మా ఏతామిష్టిం నిర్వపేత్" ఇత్యాదికమైన ఆయురారోగ్య ప్రదమైన కర్మ వైదికము. రోగాదులు సంభవించినప్పుడు చేయఁబడు చికిత్సాదికము లౌకిక కర్మ. ఆ ఉభయ విధమైన కర్మను విడువరాదు.

ఐశ్వర్యార్థకమైన భూతి శబ్దముచే ఐశ్వర్య కారణమైన కర్మ వివక్షించఁబడినది. ఇది కూడ వైదిక లౌకిక భేదముచే రెండు విధములుగా నున్నది. "వాయవ్యగ్ం శ్వేత మాలభేత భూతికామః" ఇత్యాదికము వైదికము. ప్రతిగ్రహాదికము లౌకికము. ఈ ఉభయమును పరిత్యజించరాదు. కుశల భూతులు లేనిచో ముక్తిహేతు కర్మానుష్ఠానము అసంభవము కనుక ఆ యుభయము యొక్క అప్రమాదము అనుశాసనీయము. "స్వాధ్యాయాన్మా ప్రమదః" అను వాక్యముచే గృహీత స్వాధ్యాయ విస్మృతి నివారించఁబడినది. "స్వాధ్యాయ ప్రవచనాన్న ప్రమదితవ్యమ్" అను వాక్యముచే అధ్యాపనీయములైన స్వాధ్యాయ బ్రహ్మ యజ్ఞముల యొక్క అనమనుష్ఠానము నివారించఁబడినది. పౌరాణికమైన వినాయక వ్రతాది రూప దేవకార్యమును, ప్రతి సాంవత్సరాదికమైన (శ్రాద్ధాదికమైన) పితృకార్యమును మానరాదు.

4. అర్థము: మాతృదేవః = తల్లియే పూజనీయ దేవతగా కలవాఁడవు, భవ = కమ్ము. పితృదేవః = తండ్రియే పూజనీయ దేవతవుగా కలవాఁడవు, భవ = అగుము. ఆచార్య దేవః = ఆచార్యుఁడే పూజనీయ దేవతగా కలవాఁడవు, భవ. అతిథిదేవః = అతిథియే పూజనీయ దేవతవుగా కలవాఁడవు, భవ.

తాత్పర్యము: మాతైవ = పూజనీయుఁ రుద్ర విష్ణు వినాయకాది రూప దేవుఁ, యస్య సుఁ, 'మాతృదేవుఁ' అని సమాసార్థము. తల్లినే రుద్ర విష్ణు వినాయకాది రూప దేవతగా భావించి పూజించుము. 'పితృదేవుఁ' ఇత్యాది సమస్త పదములకు కూడ ఈ విధముగనే సమాసార్థమును గ్రహించవలెను. 'ఆచార్య' 'అతిథి' పదములు పూర్వము వ్యాఖ్యాతములు. ఇట్లే తండ్రిని, ఆచార్యుని, అతిథిని రుద్ర విష్ణు వినాయకాది రూప దేవతలనుగా భావించి పూజించుమని తాత్పర్యము. మాతృ పితృాదులందు మనుష్యత్వ బుద్ధిని పరిత్యజించి దేవతా బుద్ధితో పూజించుట ఇచట విధించఁబడినది.

5. అర్థము: యాని = ఏవి, అనవద్యాని కర్మాణి = నింద్యములు కాని కర్మలో, తాని = ఆ కర్మలు, సేవితవ్యాని = ఆచరించఁదగినవి. ఇతరాణి = ఇతరములైన (నింద్య) కర్మలు, నో సేవితవ్యాని = ఆచరించఁదగినవి కావు. 'నో' అనునది నఞర్థకమైన అవ్యయము.

తాత్పర్యము: క్షేమైశ్వర్య కారణములైన కర్మలు విందాన్యనింద్య భేదముచే రెండు విధములుగా నున్నవి. వానిలో 3వ మంత్రమున చెప్పఁబడిన ఆయుష్కామేష్టి ప్రతిగ్రహ యాజనాదులైన కర్మలు అనింద్యములు. ఆ కర్మల ననుష్ఠించవలెను. అభిచార కర్మలు శత్రువధ ద్వారం క్షేమ హేతువులైనను, నరక ప్రదము లగుటచే నింద్యములు. ఆ నింద్య కర్మల ననుష్ఠించరాదు. 3వ మంత్రమున "కుశలాన్న ప్రమదితవ్యమ్ । భూత్యై న ప్రమదితవ్యమ్" అని చెప్పఁబడినది. అందలి విశేషము ఇచట చూపఁబడినది.

6. అర్థము: అస్మాకమ్ = మనకు, యాని = ఏ, సుచరితాని = శిష్టులయొక్క మంచి నడవడులు, నస్తి = కలవో, తాని = ఆ మంచి నడవడులు, త్వయా = నీచే, ఉపాస్యాని = సేవించఁదగినవి. ఇతరాణి = ఇతరములు, నో ఉపాస్యాని = సేవించఁదగినవి కావు.

తాత్పర్యము: శిష్టాచారము కూడ శ్రుతిస్మృతులవలె ప్రమాణమైనను, ఆ శిష్టుల యొక్క సర్వచరితములు ఆచరించఁదగినవిగా గ్రహించ నవసరము లేదు. అందును విశేషము కలదని ఈ మంత్రము చెప్పుచున్నది. శిష్టుల

చరితము (నడవడి) దైవాసుర భేదముచే రెండు విధములుగా నున్నది. ఆ ఉభయవిధ చరితము శ్రీ కృష్ణభగవానునిచే ఈ విధముగ చెప్పఁబడినది--

"అభయం సత్వసంశుద్ధి ర్జ్ఞానయోగ వ్యవస్థితిః ।
దానం దమశ్చ యజ్ఞశ్చ స్వాధ్యాయస్తప ఆర్జవమ్ ॥
అహింసా సత్య మక్రోధ స్త్యాగః శాన్తి రపై శునమ్ ।
భవన్తి సమ్పదం దైవీ మభిజాతస్య భారత ॥
దమ్భో దర్పోఽభిమానశ్చ క్రోధః పారుష్యమేవ చ।
అజ్ఞానం చాభిజాతస్య పార్థ సమ్పద మాసురీమ్ ॥
దైవీ సమ్పద్విమోక్షాయ నిబన్ధాయాఽఽసురీ మతా ।

అభయము సత్వము మొదలగునవి దైవ సంపదలని, దంభ దర్పాదులు ఆసుర సంపదలనియు, దైవసంపద భవమోక్షమునకు, ఆసర సంపద భవబంధమునకు కారణము లగుననియు ఈ గీతా వాక్యముల యర్థము. కనుక నీవు శిష్టుల దైవమైన సుచరితమునే ఆచరించుము. దంభాదికమైన ఆసుర చరితము నాచరించవలదు. జామదగ్న్యుఁడు (పరశురాముఁడు) పిత్రాజ్ఞచే తన తల్లిని సంహరించెను కదా! అందఱుము తమ తమ తండ్రుల ఆజ్ఞల ఉన్నచో మాతృవధ నాచరించవలెనా' అనినచో అచట వ్యక్తమైన పిత్రాజ్ఞ పాలన రూప సుచరితమునే ఆచరించవలెను గాని, మాతృవధ రూప దుశ్చరితము నాచరించరాదని గ్రహించవలెను.

7. అర్థము: యే కే చ = ఎవరేని, అస్మత్ శ్రేయాంసః బ్రాహ్మణాః = మనకంటెను (మీ ఆచార్యులకంటెను), అధికులైన ధర్మనిష్ఠ కలవారు, సన్తి = ఉంటున్నారో, తేషామ్ = వారికి, త్వయా = నీచేత, ఆసనేన = ఆసనదాన పాదప్రక్షాళనాది శుశ్రూషచే, ప్రశ్వసితవ్యమ్ = శ్రమాపనయనము చేయఁదగినది.

తాత్పర్యము: వయో విద్యాది గుణములచే మనకంటె (భవదాచార్యుల కంటె) అధికులైన ధర్మనిష్ఠులు ఉన్నచో నీవు వారిని ఆసనముపైని కూర్చుండఁజేసి పాదప్రక్షాళనాది శుశ్రూష చేసి వారి శ్రమను పోఁగొట్టవలెను. మహాపురుషుల సేవయందుఁగల విశేష మిచట ఉపదేశించఁబడినది.

8. అర్థము: శ్రద్దయా = శ్రద్దతో, దేయమ్ = దానము చేయఁదగినది. అశ్రద్దయా = అశ్రద్దతో, అదేయమ్ = దానము చేయఁదగినది కాదు. శ్రియా = విభవానుసారముగ, దేయమ్ = దానము చేయఁదగినది. హ్రియా = లజ్జతో, దేయమ్. భియా = శాస్త్రభీతిచే దేయమ్. సంవిదా = దేశకాల పాత్ర విశేష జ్ఞానముతో, దేయమ్.

తాత్పర్యము: బ్రాహ్మణునకు శ్రద్ధా యుక్తుఁడవై దానము చేయుము. అశ్రద్దతో దానము చేయరాదు. 'అశ్రద్దయా+అదేయమ్' అని పదవిభాగము చేసిన పక్షమున ఈ యర్థము చెప్పవలెను. 'అశ్రద్దయా+దేయమ్' అనియు వదవిభాగము

చేసి అశ్రద్దతో దానము చేయుమని అర్థము చెప్పవచ్చును. అశ్రద్దతో చేసిన దానము వలన రాజస తామస ఫలము కలుగును. శ్రద్ధాయుక్తుఁడై చేసిన దానము వలన సాత్విక దానము కలుగును. దానమునందలి త్రైవిధ్యము శ్రీకృష్ణభగవానునిచే గీతలయందు బాగుగ వివరించఁబడినది.

"శ్రియా దేయమ్" ఇత్యాది వాక్యములచే పూర్వోక్తమైన త్రివిధ దానము విస్తృతముగ వివరించఁ బడినది. ఎట్లనఁగా- ధనబాహుళ్యము వలన "నాకు సంపద ఉన్నది. దానిలో కొంతభాగమును దాస దాసీ జనులు అపహరించుచున్నారు. ఆ విధముగ బ్రాహ్మణులు కూడ అపహరింతురు గాక" అని తెలియని వాఁడై ధననిమిత్తముగ చేయునట్టి దానము తామస మగును. "నాతో సమానులైనవారు దానము చేయుచున్నారు. నేను దానము చేయనిచో సిగ్గు ఆగునను భావముతో లజ్జా నిమిత్తముగ చేయుదానము రాజస మగును. "ఋత్విగాదులకు దానము చేయవలెనని శాస్త్రము చెప్పినది. కనుక శాస్త్ర విహిత దానము చేయనిచో పాపము సంభవించును" అను భావముతో భీతి నిమిత్తముగ చేయుదానము సాత్విక మగును. "శాస్త్రోక్త దానమునందు యజ్ఞమున అధ్వర్యు ప్రముఖులైన నలుగురు ప్రధాన ఋత్విక్కులు సంపూర్ణ దక్షిణను పొందుట కర్హులు. ప్రతిప్రస్థాతాదులైన ఋత్విజులు ఆ సంపూర్ణ దక్షిణలో సగము పొందుట కర్హులు. నేష్టాదులైన ఋత్విజులు తృతీయాంశ దక్షిణ పొందుట కర్హులు. ఉన్నేతాదులైన ఋత్విజులు చతుర్థాంశ దక్షిణ కర్హులు" అనెడి వివేకజ్ఞానముతో చేయు దానము కూడ సాత్వికమే యగును. "విత్తశాఠ్యం న కారయేత్" ఇత్యాది శాస్త్రము వనుసరించి విభవానుసారముగ దానము చేయవలెను. ప్రభువునైన నేను అల్పముగ దానము చేసినచో చాలసిగ్గు అగుననెడి లజ్జతో కూడినవాఁడై అధికముగ దానము చేయవలెను.

9. అర్థము: తే = నీకు, కర్మవిచికిత్సా వా = శ్రౌత స్మార్త కర్మానుష్ఠాన విషయమైన సందేహము కాని, స్యాత్ యది = అగుచో, వా = లేదా, వృత్తవిచికిత్సా = కుల పరంపరాగతమైన లౌకికాచార విషయమైన సందేహము, స్యాత్ యది = అగుచో, అథ = అప్పుడు, సంమర్శినః = రాగద్వేషాదులు లేకుండుటచే సమ్యక్ శాస్త్రార్థ నిర్ణయ కుశలురును, యుక్తాః = నిత్య నైమిత్తిక కర్మానుష్ఠానము నందు స్వయముగ ప్రవృత్తులును, ఆయుక్తాః = వైకల్యము లేని విధముగ బాగుగ అనుష్ఠించఁ గల మనెడి నిర్ణయించుకొనినవారును, అలూక్షాః = క్రోధము కాని, ఆగ్రహము కాని లేని వారును, ధర్మకామాః = ధర్మమునే కోరువారునగు, యే బ్రాహ్మణాః = ఏ బ్రాహ్మణులు, తత్ర = ఆ దేశ కాల కుల విశేషములందు, స్యుః = ఉందురో, తే = వారు, తత్ర = ఆ సందిగ్ధ విషయమునందు, యథా = ఏ విధముగ, వర్తేరన్ = వర్తించుదురో, (త్వమ్ = నీవు), తథా = ఆ విధముగ, వర్తేథాః = వర్తించుము.

తాత్పర్యము: నీవు ఏ దేశమునందు, ఏ కాలమందు, ఏ కులవిశేషమునందు ఉన్నావో, అప్పుడు నీకు శ్రౌత స్మార్త కర్మానుష్ఠాన విషయమునఁగాని, కుల పరంపరాగతమైన లౌకికాచార విషయమునఁ గాని నీకు సందేహము కలిగినచో ఆ దేశ కాల కులవిశేషములందు ఉంటున్న సంమర్శాది విశేషణ విశిష్టులైన బ్రాహ్మణులు ఆ సందిగ్ధ విషయమున ఏ విధముగ వర్తించిరో నీవు కూడ ఆ విధముగ వర్తించుము. పూర్వమంత్రమున

అజ్ఞాతమైన అనుష్ఠేయ కర్మ ఉపదేశించఁబడినది. ఈ మంత్రమునందు అనుష్ఠేయ కర్మను అనుష్ఠించు విషయమున సందేహము కలుగునప్పుడు నిర్ణయోపాయము ఉపదేశించఁబడినది.

10. అర్థము: అథ = ఆనంతరము, అభ్యాఖ్యాతేషు = నిందితుల విషయమై, విచికిత్సా, స్యాద్యది, తత్ర = ఆ దేశ కాల కుల విశేషములందు, సంమర్శినః, యుక్తాః, ఆయుక్తాః, అలూక్షాః, ధర్మకామాః, యే బ్రాహ్మణాః, స్యుః, తే తేషు = ఆ నిందితుల విషయమై, తే, యథా, వర్తేరన్, త్వమపి, తథా, తేషు వర్తేథాః. 'సంమర్శినః' ఇత్యాది పదములు పూర్వ మంత్రమున వ్యాఖ్యాతములు.

తాత్పర్యము: ఈ విధముగ సందిగ్ధ ధర్మ నిర్ణయోపాయము నుపదేశించి అనంతర మిచట పాతకాది శంకచే నిందితులైనవారి విషయమున వ్యవహరించవలసినప్పుడు నిర్ణయోపాయమును శ్రుతి ఉపదేశించుచున్నది. ఎవరి విషయమున పాప శంక కలుగునో, వారి విషయమున ఆ దేశ కాల కుల విశేషములందు సంమర్శాది విశేషణ విశిష్టులైన యే బ్రాహ్మణు లుండిరో, వారు ఏ విధముగ వర్తించిరో, నీవును ఆ నిందితులందు ఆ విధముగనే వ్యవహరించుము.

11. అర్థము: ఏషః = ఇది, ఆదేశః = శ్రౌతవిధి. ఏషః = ఇది, ఉపదేశః = స్మార్తవిధి. ఏషా = 'సత్యమును చెప్పుము' ఇత్యాద్యుక్తి, వేదోపనిషత్ = వేద రహస్యము. ఏతత్ = ఈ 'సత్యం వద' ఇత్యాదికము, అనుశాసనమ్ = ఈశ్వరాజ్ఞ. ఏవమ్ = ఈ చెప్పిన విధముగ, ఉపాసితవ్యమ్ = అనుష్ఠించఁదగినది. ఏవమ్ ఉ చ = ఈవిధముగనే. ఏతత్ = ఈ 'సత్యం వద' ఇత్యాదికము, ఉపాస్యమ్ = అనుష్ఠించఁదగినది.

తాత్పర్యము: ఇంతవఱకు చెప్పఁబడిన అనుశాసనమును శ్రుతి ముగించుచున్నది. 'సత్యం వద' అని ఆరంభించి 'తథా తేషు వర్తేథాః' అనునంతవఱకుఁ గల గ్రంథ సందర్భము శ్రౌతవిధి. రాజు తన భృత్యుని ఆజ్ఞాపించు విధముగ వైదిక విధి అనుష్ఠాతను ఆదేశించుచున్నదని యర్థము. ఇది స్మార్త విధి. స్మృతులు వేదమూలములగుటచే వేద సమీప వర్తిత్వము. అప్రత్యక్ష శ్రుతి మూలములైన స్మృతులయందు కూడ 'సత్యం వద' ఇత్యాది వాక్యార్థము ఈ విధముగనే ఉపలభ్యమాన మగుచుండును. ఈ 'సత్యం వద' ఇత్యాద్యుక్త వేదరహస్యము. విధ్యర్థవాద మంత్రాత్మకమైన వేదమునందలి విధిరూప సారభాగమని యర్థము.

ఈ 'సత్యం వద' ఇత్యాదికము ఈశ్వరుని యొక్క ఆజ్ఞ. కనుకనే "శ్రుతి స్మృతీ మమైవాజ్ఞే" అని ఈశ్వరుఁడైన శ్రీకృష్ణ భగవానుఁడు చెప్పియుండెను. సత్యవదనాదికము శ్రౌత స్మార్త విధ్యుక్త మగుటచేతను వేద రహస్యము ఈశ్వరాజ్ఞా రూప మగుటచేతను ఈ చెప్పఁబడిన విధముగ అనుష్ఠించవలెను. "ఏవమువైతదుపాస్యమ్" అని ఆదరార్థము పునరుక్తమైనది.

తైత్తిరీయారణ్యకము నందలి సప్తమ ప్రపాఠకమున ఏకాదశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే సప్తమ ప్రపాఠకే ద్వాదశోఽనువాకః ।

మూలము. [1] శం నో మిత్రః శం వరుణః । శం నో భవత్వర్యమా
శం న ఇన్ద్రో బృహస్పతిః । శం నో విష్ణు రురుక్రమః । నమో
బ్రహ్మణే । నమస్తే వాయో । త్వమేవ ప్రత్యక్షం బ్రహ్మాసి । త్వా
మేవ ప్రత్యక్షం బ్రహ్మావాదిషమ్ । ఋత మవాదిషమ్ । సత్య మవా
దిషమ్ । తన్మామావీత్ । తద్వక్తార మావీత్ । ఆవీన్మామ్ ।
ఆవీద్వక్తారమ్ । ఓం శాన్తిః శాన్తిః శాన్తిః (౧) ।
సత్య మవాదిషం పఞ్చ చ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే సప్తమ ప్రపాఠకే ద్వాదశోఽనువాకః ॥ ౧౨ ॥

శం నః శీక్షాగ్ం నహ నౌ యశ్చన్దాగ్ం భూః స యః పృథి
వ్యామిత్పృతం చాహం వేదమనూచ్య శం నో ద్వాదశ ॥ (౧౨) ॥

శం నో మహ ఇత్యాదిత్యో నో ఇతరాణి త్రయోవిగ్ంశతిః ॥ (౧౩) ॥

వేదార్థదీపిక

అవతారిక: ఏకాదశానువాకము నందు శిష్యుని గూర్చి ఆచార్యుని యొక్క అనుశాసనము చెప్పఁబడినది. ఆ మాత్రముచే బ్రహ్మతత్త్వవిద్యకు బహిరంగ సాధనములైన ఉపాసనములు, కర్మలును కలవని తెలియఁబడినవి. అనంతరము తద్గ్రంథపాఠ తదర్థజ్ఞాన తదనుష్ఠానముల యొక్క అవసానమునందు జపించవలసిన శాంతి మంత్రము ఈ ద్వాదశానువాకమునందు చూపఁబడుచున్నది.

1. **అర్థవివరణము:** ఈ శాంతి మంత్రము ఈ సప్తమానువాక ప్రారంభమున వ్యాఖ్యానించఁబడినది. "శం నో మిత్రః..... త్వమేవ ప్రత్యక్షం బ్రహ్మాసి । ఈ మంత్రభాగమున ఉపక్రమము నందువలెనే అక్షరార్థమును గ్రహించవలెను. ఉపక్రమ కాలమునందు బ్రహ్మము పూర్వము అనుక్తము కావున "బ్రహ్మ వదిష్యామి" అని పఠించఁ

బడినది. ఆ విధముగ విఘ్నపరిహారము ప్రార్థనీయము కనుక "అవతు మామ్ అవతు వక్తారమ్" అని పఠించఁబడినది. అవసానమునందు బ్రహ్మము పూర్వము చెప్పఁబడి యుండుటవలనను, విఘ్నరాశి పరిహృత మగుట వలనను "అవాదిషమ్ । ఆవీత్ ।" అని పఠించఁబడినది. ఎట్లనఁగా! హే వాయో! = ఓ వాయూ! (వాయూపాధిక మైన బ్రహ్మము ఇచట వాయువుగా సంబోధించఁబడినదని పూర్వము కూడ చెప్పఁబడినది); త్వామేవ = నిన్నే, ప్రత్యక్షం బ్రహ్మ = ప్రత్యక్ష బ్రహ్మనుగా, అవాదిషమ్ = చెప్పితిని. ఋతమ్ అవాదిషమ్ = మానసిక యథార్థమును చెప్పితిని. సత్యమ్ అవాదిషమ్ = వాచిక యథార్థమును చెప్పితిని. తత్ = ఆ ప్రత్యక్ష బ్రహ్మము, మామ్ = శిష్యుఁడనైన నన్ను, ఆవీత్ = రక్షించెను. తత్, వక్తారమ్ = బ్రహ్మోపదేష్టయైన ఆచార్యుని, ఆవీత్ = రక్షించెను. విఘ్నోపశాంతిని కలుగఁజేసెనని యర్థము.

కృతఘ్నత్వ నివారణమునకై సిద్ధించిన విఘ్నపరిహారము ఇచట మఱల "ఆవీన్మామ్ । ఆవీద్వక్తారమ్" అని పరామర్శించఁబడినది. పరామర్శించఁబడనిచో మిత్రావరుణాది దేవ కృతమైన ఉపకారమును తెలిసికొనని ముముక్షువునకు కృతఘ్నత్వ దోషము సంభవించును. "బ్రహ్మహ్ణో నిష్కృతిర్దృష్టా కృతఘ్నో నాస్తి నిష్కృతిః" = 'బ్రహ్మహత్యా పాపము చేసిన వానికి ప్రాయశ్చిత్తము ఉన్నది కాని, కృతఘ్నునకు ప్రాయశ్చిత్తము లేదు' అను స్మృతి యుండుట వలన ముముక్షువునకు కృతఘ్నత్వ దోషము వాటిల్లుట సమంజసము కాదు. కనుక దేవకృతమైన ఉపకారము పరామర్శించఁబడినది.

తైత్తిరీయారణ్యకము నందలి సప్తమ ప్రపాఠకము నందు ద్వాదశానువాకము సమాప్తము.

* * *

ఓం శం నో మిత్రః శం వరుణః । శం నో భవత్వర్యమా । శం న ఇన్ద్రో బృహస్పతిః । శం నో విష్ణు రురుక్రమః । నమో బ్రహ్మణే । నమస్తే వాయో । త్వమేవ ప్రత్యక్షం బ్రహ్మాసి । త్వమేవ ప్రత్యక్షం బ్రహ్మ వదిష్యామి । ఋతం వదిష్యామి । సత్యం వదిష్యామి । తన్మా మవతు । తద్వక్తారం మవతు । అవతు మామ్ । అవతు వక్తారమ్ । ఓం శాన్తిః శాన్తిః శాన్తిః ॥

హరిః ఓమ్

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే సప్తమః ప్రపాఠకః సమాప్తా చ సాంహిత్యుపనిషత్ ।

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకేఽష్టమప్రపాఠకే శాన్తిపాఠః ।

హరిః ఓమ్ ।

సహ నావవతు । సహ నౌ భునక్తు । సహ వీర్యం కరవావహై ।

తేజస్వి నావధీత మస్తు మా విద్విషావహై ఓం శాన్తిః శాన్తిః శాన్తిః ।

వేదార్థదీపిక

అవతారిక: బ్రహ్మవిద్యకు సాధనము సాంహిత్యుపనిషత్తునందు (సప్తమానువాకము నందు) స్పష్టముగ వివరించఁబడినది. ఈ వారుణ్యుపనిషత్తునందు (అష్టమానువాకమునందు) బ్రహ్మతత్త్వము వివరించఁబడుచున్నది. ఆనందవల్లికి, భృగువల్లికిని వారుణ్యుపనిషత్తని వ్యవహారము. ప్రథమమున శిష్యాచార్యులకు పరస్పరామకూల్యము సిద్ధించుటకై తత్ప్రాతికూల్య శాంతికరమైన జపించవలసిన మంత్రము పఠించఁబడుచున్నది.

1. అర్థము: తత్ = ఆ బ్రహ్మ, నౌ = మా గురు శిష్యుల నుభయులను, సహ = కూడ (ఏక కాలమున), అవతు = రక్షించుఁగాక. నౌ = మా గురు శిష్యుల నుభయులను, సహ = కూడ, భునక్తు = పాలించుఁగాక. (ఆవామ్ ఉభౌ = మేము ఉభయులము), సహ = పరస్పరము, వీర్యమ్ = స్వ ప్రయోజన సామర్థ్యమును, కరవావహై = చేయుదుము గాక. నౌ = మా ఉభయుల యొక్క, అధీతమ్ = అధ్యయనము చేయఁబడిన గ్రంథ జాతము, తేజస్వి = స్వార్థ ప్రకాశకము, అస్తు = అగుఁగాక. (ఆవామ్ = మేము ఉభయులము,) మా విద్విషావహై = పరస్పరము ద్వేషించకుందుము గాక. ఓమ్, శాన్తిః శాన్తిః శాన్తిః = ఆధ్యాత్మికములు, ఆధిదైవికములు, ఆధిభౌతికములునైన మూఁడు విధములైన విఘ్నములు ఉపశమించుఁగాక.

తాత్పర్యము: ఆచార్యానుగ్రహానంతరము నేను తెలిసికొనఁబోవు బ్రహ్మ గురు శిష్యులమైన మా ఉభయులను ఏక కాలమునందు రక్షించుఁగాక. గురువు అలసత్వము లేనివాఁడై ఏ విధముగ ఉపదేశించునో, గురూపదిష్టమైన అర్థమును నేను అప్రతిపత్తి విప్రతిపత్తి రహితుఁడనై యే విధముగ గ్రహింతునో, ఆ విధముగ పరబ్రహ్మము మమ్ము రక్షించుఁగాక అని యర్థము. ఇచట ఉపదేశ కాలమునందు రక్షణము కోరఁబడుచున్నది. ఉపదిష్టమైన అర్థమును గ్రహించుటచే నా అవిద్య (అజ్ఞానము) ఏ విధముగ నివృత్త మగుచున్నదో, ఆ అవిద్యా నివృత్తిని చూచుచు ఆచార్యుఁడు ఏ విధముగ సంతుష్టి నొందునో, ఆ విధముగ పరబ్రహ్మము మమ్ము పాలించుఁగాక. ఇచట ఉత్తర కాలీనమైన పాలనము ప్రథమమున ప్రార్థించఁబడుచున్నది.

ఈ జన్మమందు కాని, అతీత జన్మములందు కాని అనుష్ఠించఁబడిన కర్మకాండోక్తములైన నిత్య నైమిత్తిక కర్మలచే కలిగిన వివిధ కలవాఁడును, సాంహిత్యుపనిషత్తు నందు ప్రోక్తములైన ఉపాసనములచే

అంతర్ముఖుఁడును, ఏకాగ్రచిత్తుఁడును, కామ్యకర్మాదులచే సంపాదించఁబడిన లోకముల అసారమును పరీక్షించి దానివలన నిర్విణ్ణుఁడునై కర్మచే మోక్షము కలుగదని నిశ్చయించి ముక్తి హేతు బ్రహ్మతత్త్వజ్ఞానము కొఱకు గురూపసత్తిని కోరువాఁడు ఇచట శిష్యుఁడుగా వివక్ష చేయఁబడినాఁడు. శ్రోత్రియుఁడును, వేదశాస్త్ర పారంగతుఁ డగుటచే బోధించుటకు కుశలుఁడును, బ్రహ్మనిష్ఠుఁ డగుటచే ఒకప్పుడును బహిర్ముఖుఁడు కానివాఁడునైన ఆచార్యుఁడు ఇచట గురువుగా వివక్ష చేయఁబడినాఁడు.

చెప్పఁబడిన ప్రయోజనము సిద్ధించుటకై మేము ఉభయులము పరస్పరము విద్యయందు స్వప్రయోజన సామర్థ్యమును చేసికొందుము గాక. సామర్థ్య కరణమందుఁ గల ఉపాయము ఇచట ప్రార్థించఁబడినది. గురు శిష్యులమైన మేము ఉభయులము అధ్యయనము చేసిన గ్రంథ జాతము స్వార్థ ప్రకాశక మగుఁగాక. మేము పరస్పరము ద్వేషించుకొన కుందుము గాక. గురువు బాగుగ బ్రహ్మ పదార్థమును సవివరముగ బోధించలేదని అసంతృప్తి రూపమైన ద్వేషము శిష్యునకును, శిష్యుఁడు శుశ్రూష బాగుగ చేయలే దనెడి అసంతృప్తి రూపమైన ద్వేషము గురువునకును కలుగకుండుఁగాక అని యర్థము. సాంహిత్యపనిషత్తునందు చెప్పఁబడిన ఆధ్యాత్మికాది విఘ్నములు మూఁడును ఉపశమించుఁ గాక యని ప్రణవ శాంతి శబ్దముల యర్థము.

కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకము నందలి అష్టమ ప్రపాఠకము నందు శాంతిపాఠము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకేఽష్టమప్రపాఠకే ప్రథమోఽనువాకః ।

మూలము. [1] ఓం బ్రహ్మవిదాప్నోతి పరమ్ । [2] తదేషాభ్యుక్తా సత్యం జ్ఞాన
మనన్తం బ్రహ్మ । యో వేద నిహితం గుహాయాం పరమే వ్యోమన్ ।
సోఽశ్నుతే సర్వాన్కామాన్సహ । బ్రహ్మణా విపశ్చితేతి ।
[3] తస్మాద్వా ఏతస్మా దాత్మన ఆకాశః సంభూతః । ఆకాశా
ద్వాయుః । వాయోరగ్నిః । అగ్నేరాపః । అద్భ్యః పృథివీ । పృథివ్యా
ఓషధయః । ఓషధీభ్యోన్నమ్ । అన్నాత్పురుషః । [4] స వా
ఏష పురుషోఽన్నరసమయః । [5] తస్యేదమేవ శిరః । అయం
దక్షిణః పక్షః । అయ ముత్తరః పక్షః । అయ మాత్మా । ఇదం
పుచ్ఛం ప్రతిష్ఠా । తదప్యేష శ్లోకో భవతి । [6] అన్నాద్వై ప్రజాః
ప్రజాయన్తే । యాః కాశ్చ పృథివీగ్ం శ్రితాః । అథో అన్నేనైవ
జీవన్తి । అథైన దపియన్త్యన్తతః । అన్నగ్ం హి భూతానాం
జ్యేష్ఠమ్ । తస్మాత్సర్వౌషధ ముచ్యతే । సర్వం వై తేఽన్న
మాప్నువన్తి । యేఽన్నం బ్రహ్మోపాసతే । అన్నగ్ం హి భూతానాం
జ్యేష్ఠమ్ । తస్మాత్సర్వౌషధ ముచ్యతే । అన్నా ద్భూతాని
జాయన్తే । జాతాన్యన్నేన వర్ధన్తే । అద్యతేత్తి చ భూతాని ।
తస్మాదన్నం తదుచ్యత ఇతి । [7] తస్మాద్వా ఏతస్మా దన్నరస

మయాత్ । అన్యోఽన్తర ఆత్మా ప్రాణమయః । తేనైష పూర్ణః ।

స వా ఏష పురుషవిధ ఏవ । తస్య పురుషవిధతామ్ । అన్వయం

పురుషవిధః । తస్య ప్రాణ ఏవ శిరః । వ్యానో దక్షిణః పక్షః ।

అపాన ఉత్తరః పక్షః । ఆకాశ ఆత్మా । పృథివీ పుచ్ఛం ప్రతిష్ఠా ।

తదప్యేష శ్లోకో భవతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకేఽష్టమప్రపాఠకే ప్రథమోఽనువాకః ॥ ౧ ॥

వేదార్థదీపిక

అవతారిక: ద్వేషాది రూపముచే సంభావితములైన విఘ్నముల పరిహారమునకై ప్రథమమున "సహనావవతు" ఇత్యాది శాంతిపాఠ మామ్నాతమైనది. అనంతరము సర్వోపనిషత్సారము సంగ్రహముగ సూత్రికరించఁబడినది.

"బ్రహ్మవిదాప్నోతి పరమ్" అను వాక్యము నుండి "ఉభే హ్యేవైష ఏతే ఆత్మానగ్ం స్పృణుతే । య ఏవం వేద । ఇత్యుపనిషత్" అనునంతవఱకు తొమ్మిది అనువాకములని కొన్ని ప్రాంతములందు ప్రసిద్ధి కలదు. ఆ ప్రసిద్ధి పాఠసౌకర్యమునకై అధ్యాపకులచే కల్పించఁబడినదియే కాని అర్థము ననుసరించినది కాదు. వారు "తదప్యేష శ్లోకో భవతి" అను ప్రతిజ్ఞలకు, "అన్నాద్యై ప్రజాః ప్రజాయన్తే" ఇత్యాది శ్లోకపాఠములకును మధ్యమున ఆ 'యా' అనువాకమును సమాప్తి చేయుచున్నారు. అది యుక్తము కాదు. ఆ "తదప్యేష శ్లోకో భవతి" అను భాగముతో ఏ ఒక అర్థము కూడ సమాప్తము కాదు. కనుక ఇతర దేశాధ్యాపక ప్రసిద్ధి ననుసరించి ఈ గ్రంథ మంతయు ఒక్కటే అనువాకము. ఈ అభిప్రాయముతోనే కాండానుక్రమణి కారుఁడు వారుణ్యుపనిషత్తునకు 'సహనావవతు' 'బ్రహ్మవిదాప్నోతి పరమ్'. 'భృగుర్వై వారుణిః' అను అనువాకములు మూఁడే యని చెప్పియుండెను. భారద్వాజ సూత్రము నందు "బ్రహ్మవిదాప్నోతి పరమ్" "భృగుర్వై వారుణిః" అను అనువాక ద్వయమును ముముక్షువు యొక్క చెవియందు జపించవలసిన మంత్రముగా ఉదాహరించఁబడినది. కనుక "సహనావతు" ఇత్యాది శాంతి పాఠము ప్రథమానువాక మనియు "బ్రహ్మవిదాప్నోతి పరమ్" అను వాక్యము నుండి 'భృగుర్వై వారుణిః" అను వాక్యమునకు పూర్వమునఁగల గ్రంథము ద్వితీయానువాక మనియు, "భృగుర్వై వారుణిః..... ఇత్యుపనిషత్" ఈ గ్రంథమంతయు తృతీయానువాక మనియు భాష్యకారులు సిద్ధాంతీకరించిరి. శాంతిపాఠముతో కూడ ఈ మూఁడు అనువాకములకు వారుణి ఉపనిషత్తనియు భాష్యకారుల నిర్ణయము. ఈ మూఁడు అనువాకములలో రెండవ అనువాకమునకు బ్రహ్మవల్లి యనియు, మూఁడవ అనువాకమునకు భృగువల్లి యనియు, నన్నను

ప్రపాఠకమునకు సాంహితికోపనిషత్తు శిక్షావల్లి యనియు ప్రత్యేక ప్రత్యేక సంజ్ఞలు కలవు. ఈ మూఁడు అనువాకములు అష్టమ ప్రపాఠకములోనివే యని గ్రహించవలెను.

1. అర్థము: బ్రహ్మవిత్ = బ్రహ్మవేత్త, పరమ్ = పర(బ్రహ్మను, ఆప్నోతి = పొందుచున్నాఁడు

తాత్పర్యము: బ్రహ్మవేదనముచేత (జ్ఞానముచేత) ముక్తి యని సకలోపనిషత్తాత్పర్యార్థము. "బృహ బృహి = వృద్ధౌ" అను ధాతువు నుండి పుట్టిన బ్రహ్మశబ్దము వృద్ధమైన వస్తువును చెప్పుచున్నది. బ్రహ్మ శబ్దమునకు ప్రకరణోపపదములు లేవు కనుక నిరతిశయ వృద్ధి వివక్షితమైనది. ఇచట ఆపేక్షిక వృద్ధియుక్త వస్తువు ప్రకృత మగుచో కించిద్వాకము కాని, ఉపపదము కాని, ప్రయోగించఁబడి యుండును. అప్పుడు సంకోచమగును. ఇచట ఆ ఉభయమును లేదు. నిరతిశయ వృద్ధి యనఁగా నిత్యశుద్ధత్వ రూపమైనది. ఈ అభిప్రాయముతోనే శ్రీమచ్ఛంకర భగవత్పాదాచార్యులు శ్రీమచ్ఛారీర మీమాంసా భాష్యమునందు "అస్తి తావద్బ్రహ్మ నిత్య శుద్ధ బుద్ధ ముక్త స్వభావం సర్వజ్ఞం సర్వశక్తి । బ్రహ్మశబ్దస్య హి వ్యుత్పాద్యమానస్య నిత్యశుద్ధత్వాదయోఽర్థాః ప్రతీయన్తే । బృహతే ర్ధాతో ర్ధర్మానుగమాత్" అని బ్రహ్మ శబ్దార్థమును వివరించియుండిరి. అనఁగా- 'బృహి' ధాతువు యొక్క అర్థానుసారము వలన బ్రహ్మ శబ్ద వ్యుత్పత్తి ననుసరించి నిత్యశుద్ధత్వాద్యర్థములు ప్రతీయమానము లగుచున్నవి. కనుక సర్వజ్ఞము, సర్వశక్తిరూపము, నిత్య శుద్ధ బుద్ధ ముక్త స్వభావమైన బ్రహ్మము కలదని యర్థము.

"సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మ" అను లక్షణ వాక్యముచే ఇటువంటి యర్థమే మున్ముందు సృష్టీకరించఁబడును. తథావిధం బ్రహ్మ వేత్తి = మనసా సాక్షాత్ కరోతీతి, బ్రహ్మవిత్. అటువంటి బ్రహ్మను మనస్సుచే సాక్షాత్కారము చేసికొనువాఁడు బ్రహ్మవిత్తు (బ్రహ్మవేత్త). "మనసైవాను ద్రష్టవ్యం నేహ నానాస్తి కించన" = బ్రహ్మప్రతిపాదకమైన శాస్త్రము ననుసరించి బ్రహ్మము కేవల మనస్సుచేతనే చూఁడఁదగినది. చక్షురాదీంద్రియ సహితమైన మనస్సు నామరూపాది విశిష్టమైన బ్రహ్మనే చూడఁగలుగును. కాని, శుద్ధ బ్రహ్మమును చూడలేదు. బ్రహ్మప్రతిపాదక శాస్త్రశ్రవణానంతరము కేవల మనస్సుచేతనే శుద్ధ బ్రహ్మము చూడఁదగినదని భావము.

2. అర్థము: తత్ = ఆ పూర్వ సూత్రార్థమునందు, (తదభిప్రాయ జ్ఞానార్థము) ఏషా = ఈ వక్ష్యమాణ ఋక్కు, అభ్యుక్తా = అంతటను చెప్పఁబడినది. బ్రహ్మ = పర(బ్రహ్మము, సత్యమ్ = సత్యమైనది (నిత్యమైనది). జ్ఞానమ్ = జ్ఞాన స్వరూపము (బుద్ధము). అనన్తమ్ = అపరిచ్ఛిన్నము. యః = ఏ పురుషుఁడు, గుహాయామ్ = అన్నమయాది పంచకోశములయందలి, పరమే వ్యోమన్ = అవ్యాకృతమైన ఆకాశము నందు, విహితమ్ = ఉన్నటువంటి బ్రహ్మమును, వేద = తెలిసికొనునో, సః = ఆ పురుషుఁడు, సర్వాన్ కామాన్ = సర్వ ప్రాణి గతములైన భోగములను, సహ = ఒక్కసారిగా, విపశ్చితా బ్రహ్మణా = సర్వజ్ఞ బ్రహ్మరూపముచే, అశ్నుతే = పొందు (చున్నాఁడు)ను.

తాత్పర్యము: పూర్వము సాధన ఫల రూపములైన జ్ఞాన మోక్షములు "బ్రహ్మవిదాప్నోతి పరమ్" అను వాక్యముచే (సూత్రముచే) సూత్రించఁబడినవి. ఆ సూత్రమునకు సంక్షిప్త వ్యాఖ్యాన రూపమైన ఒకానొక ఋక్కు. ఇచట ఉదాహరింపఁబడుచున్నది.

పూర్వ సూత్రార్థము నందలి అభిప్రాయమును తెలిసికొనుటకై "తదేషాఽభ్యుక్తా" ఇత్యాది ఋక్కు అంతటను స్పష్టముగ చెప్పఁబడినది. సూత్రాభిప్రాయ మంతయు ఆ ఋక్కునందు స్పష్టీకరించఁ బడినదని అర్థము. బ్రహ్మవిత్ అన్నప్పుడు ఎటువంటి బ్రహ్మము? అను బుభుత్స (జిజ్ఞాస) కలుగుచుండఁగా "సత్యం జ్ఞాన మనన్తం బ్రహ్మ" అను నాలుగు పదములచేత ఆ బ్రహ్మ స్వరూపము చెప్పఁబడుచున్నది. ఈ నాలుగు పదములు సమానాధికరణములు కనుక విశేషణ విశేష్య రూపములు. తెలిసికొనఁ దగినదిగా వివక్షిత మగుటచే ప్రధానమైన బ్రహ్మము ఇచట విశేష్యము. మిగిలిన సత్యాది పదములు విశేషణములు ఆ విశేషణములు స్వార్థ విపరీతములనుండి బ్రహ్మమును వ్యావర్తింపఁ జేయుచున్నవి. 'నీలమ్ ఉత్పలమ్' అనుచోట వివక్షితమైన ఉత్పలము కంటె విపరీతములైన ఉత్పలముల నుండి, అనఁగా- రక్తోత్పలము, స్వల్పోత్పలము, ఈషద్గంధియైన ఉత్పలము మొదలగు ఉత్పలములు కలవు కనుక అట్టి రక్తోత్పలాదుల నుండి 'నీలమ్' అను విశేషణము ఈ వివక్షితమైన ఉత్పలమును వ్యావర్తింపఁజేయుటకై 'నీలమ్' అను విశేషణము ప్రయోగించఁబడినది. కాని ఇచట అనృతం బ్రహ్మ, జడం బ్రహ్మ, పరిచ్ఛిన్నం బ్రహ్మ అని యీ విధముగ విపరీతములైన బ్రహ్మములు లేవు కదా! "అసావాదిత్య ఏక స్తద్వద్బ్రహ్మ" = ఈ ఆదిత్యుఁడు ఒకఁడు. బ్రహ్మము కూడ ఒక్కటియే. ఇట్టి బ్రహ్మమునకు వ్యావర్త్యములు లేవు కనుక సత్యాది విశేషణములు వ్యర్థములు కదా! అనుట సమంజసము కాదు.

విశేషణము కేవల విశేషణము, లక్షణ రూప విశేషణమని రెండు విధములుగా ఉన్నది. 'నీలమ్ ఉత్పలమ్' అను చోటఁ గల విశేషణము కేవల విశేషణము. అనఁగా స జాతీయ మాత్ర వ్యావర్తకము. 'సత్యం జ్ఞాన మనన్తం బ్రహ్మ' అను చోటఁగల సత్యాది విశేషణములు లక్షణ రూప విశేషణములు. అనఁగా స్వేతర కృత్స్న (సర్వ) వ్యావర్తకములు. "అవకాశరూపమ్ ఆకాశమ్" అను ఆకాశ లక్షణమునందు, వ్యావర్త్యమానము, సజాతీయమునైన ఆకాశాంతరము లేకున్నను, విజాతీయములైన మూర్తద్రవ్యములు వ్యావృత్తములైన విధముగ, 'సత్యం జ్ఞాన' మిత్యాది విశేషణములచే అసత్యాదులు వ్యావృత్తము లగుచున్నవి కనుక సత్యాది విశేషణములు సార్థకము లగుచున్నవి. సత్యం బ్రహ్మ. జ్ఞానం బ్రహ్మ. అనన్తం బ్రహ్మ. అని సమన్వయము.

వక్ష్యమాణములైన అన్నమయాది పంచకోశముల సముదాయము గుహ. "దేహాదభ్యన్తరః ప్రాణః ప్రాణాదభ్యన్తరం మనః। తతః కర్తా తతో భోక్తా గుహా సేయం పరమ్పరా" ॥ అని గుహా శబ్దము నిర్వచింపఁ బడినది. ఈ పంచ కోశముల సముదాయమునకు ఉపాదాన కారణమైన అవ్యాకృతము పరమ వ్యోమము. ఈ ఆకాశము లోకప్రసిద్ధములైన ఆకాశ వాయ్వాది పంచ భూతములకు కారణమగుటచే పరమమైనది. అట్టి పరమాకాశమునందు బ్రహ్మము అవస్థితమైనది. లేదా, "గుహాయాం పరమే వ్యోమన్" అను పదములు సమానాధికరణము (సమాన విభక్త్యంతము) లగుటచే పంచకోశ సముదాయాత్మక గుహా శబ్దముచే అవ్యాకృతమే చెప్పఁబడుచున్నది. సర్వ జగత్తు అచట నిగూఢమై యుండును. లేదా, హృదయ పుండరీక మధ్యమందుఁ గల స్వాంగుష్ఠ పరిమితాకాశమే పరమ వ్యోమము. హృదయాకాశము సర్వదుఃఖ రహితములైన సుషుప్తి

సమాధులకు స్థానమగుటచే అది ఉత్కృష్ట (పరమ)మైన ఆకాశము. ఆ ఆకాశమునందు బ్రహ్మము నిహితమైనది.

అట్టి పరమాకాశము నందు నిహితమైన బ్రహ్మమును తెలిసికొనిన పురుషుఁడు (బ్రహ్మవేత్త) సర్వప్రాణిగత భోగముల నొక్కసారిగా పొందును. అజ్ఞానియైన పురుషుఁడు క్రమముగ వివిధములైన స్వకర్మఫల భూత శరీరములను గ్రహించి ఉపాధికృతమును, జలమునందలి సూర్య ప్రతిబింబమువలె ప్రతిబింబభూతమునైన జీవరూపముచే ఆ యా భోగము ననుభవించును. జ్ఞానియైనచో సర్వజ్ఞబ్రహ్మ రూపముచే సర్వభోగముల నొక్కమారుగా (యుగపత్) అనుభవించును. విద్వాంసుఁడు "మదీయ వాస్తవ స్వరూప బ్రహ్మము సర్వ భోగ ప్రకాశము" అని తెలిసికొని సంతుష్టుఁడగును. మూడుఁడు ఆ విధముగ కానేరడు.

బ్రహ్మాది స్తంబాంతము వఱకుఁగల ప్రాణులందు ఉంటున్నవియు, సాత్త్విక వృత్తులతో కూడినవియు, బ్రహ్మానందము యొక్క లేశభూతములునైన విషయానందములే "సర్వాన్కామాన్" అను శ్రుతిచే వివక్షితము లైనవి. కామ్యన్తే ఇతి కామాః. ప్రాణులచే సుఖములే కోరఁబడును కాని, దుఃఖములు కోరఁబడవు. ఆ విషయానందములలో వృత్తికృతమైన పరిమితిని జ్ఞానముచే బాధించి (తొలఁగించి) తత్పరిమితి రహితమును, ఆనందైకరసము నైన వస్తువును బ్రహ్మరూపముచే తెలిసికొని "చేయఁదగినది చేయఁబడినది. పొందఁదగినది పొందఁబడినది" అని ఈ విధముగ బ్రహ్మవేత్త సర్వదా పరితుష్టుఁ డగుచుండును. ఆ యీ పరితోషము అజ్ఞానినుండి వేఱు చేయఁబడుచ్నుది. ఈ విధముగ "బ్రహ్మవిదాప్నోతి పరమ్" అను సూత్రమునకు వ్యాఖ్యానరూపమైన "సత్యం జ్ఞాన" మిత్యాది ఋక్కునందు బ్రహ్మము ఎట్టిది? ఆ బ్రహ్మమును తెలిసికొను రీతులు ఎట్టివి? అను ఆకాంక్షను నివర్తింపఁజేయుటకై సత్య మిత్యాది త్రయము నిరూపితమైనది. శ్రుతియందలి ఇతి శబ్దము ఋక్సమాప్తి సూచకము.

వేదము మంత్ర బ్రాహ్మణ భేదముచే ద్వివిధముగా నున్నది. అందు ఈ బ్రహ్మవల్లి (ఆనందవల్లి) బ్రాహ్మణ రూపమైనది. బ్రాహ్మణము ఇతిహాస పురాణాది భేదములచే ఎనిమిది విధములుగ నున్నది. 1. ఇతిహాసము 'భృగుర్వై వారుణిః' ఇత్యాదికము. 2. పురాణము 'యతో వా ఇమాని భూతాని జాయన్తే" ఇత్యాదికము సర్గ ప్రతిసర్గ ప్రతిపాదకము. 3. విద్య = 'య ఏవ మేతా మహా సగ్ం తా వ్యాఖ్యాతాః' ఇత్యాదులైన ఉపాసనలు. 4. ఉపనిషత్తులు = రహస్యార్థోపదేశములు. కనుకనే పూర్వము అనుశాసనానువాకము ఏషా వేదోపనిషత్' అని చెప్పఁబడినది. 5. శ్లోకములు- ఇవి అచ్చటచ్చట ఉదాహరించఁ బడును. 6. సూత్రము- 'బ్రహ్మవిదాప్నోతి పరమ్' ఇత్యాదికము. 7. అనువ్యాఖ్యానము- 'సత్యం జ్ఞాన మనన్తం బ్రహ్మ' ఇత్యాదికము. (అనుక్రమముగ సూత్రము నందలి పదము తాత్పర్యము ఈ అనువ్యాఖ్యానము నందు చెప్పఁబడినది). 8. వ్యాఖ్యానము- ఆ అనువ్యాఖ్యానము నందు బుభుత్సితమైన (తెలిసికొన నిచ్ఛయించఁబడిన) అర్థ విశేషమును విస్పష్టముగ అంతటను చెప్పుట. అది 'తస్మాద్వా ఏతస్మాత్' అను భాగమునుండి 'అన్నాత్పురుషః' అను భాగము వఱకుఁగల గ్రంథముచే చెప్పఁబడును. అనువ్యాఖ్యాన గతమైన అనంతత్వమును ఉపపాదించుటకై ఆ గ్రంథము నందు సృష్టి ప్రతిపాదించఁబడినది.

3. అర్థము: తస్మాత్ ఏతస్మాత్ ఆత్మనః వై = ఆ యీ పరమాత్మ నుండియే, ఆకాశః = ఆకాశము, సంభూతః = సంభవించినది. పరమాత్మయే ఆకాశ వాయ్వాద్యాకారమున ప్రతిభాసించు చుండునని భావము. ఆకాశాత్ = ఆకాశముతో కూడిన మాయా విశిష్ట బ్రహ్మమండి, వాయుః = వాయువు, సంభూతః. వాయోః = వాయువుతో కూడిన మాయా విశిష్ట బ్రహ్మమండి, అగ్నిః = అగ్ని, సంభూతః. అగ్నేః = అగ్నితో కూడిన మాయా విశిష్ట బ్రహ్మమండి, ఆపః = ఉదకములు, సంభూతాః = పుట్టినవి. అద్భ్యః = ఉదకములతో కూడిన మాయా విశిష్ట బ్రహ్మమండి, పృథివీ = భూమి, సంభూతా. (ఇది పంచభూతముల సృష్టి). పృథివ్యాః = పృథివితో కూడిన మాయా విశిష్ట బ్రహ్మమండి, ఓషధయః = ఓషధులు, సంభూతాః. ఓషధీభ్యః = ఓషధుల నుండి, అన్నమ్ = అన్నము, సంభూతమ్. అన్నాత్ = అన్నము నుండి, పురుషః = పురుషుడు, సంభూతః. (ఇది భౌతిక సృష్టి).

తాత్పర్యము: అనంతత్వము నుపపాదించుట కుపయుక్తమైన సృష్టి యిచట చూపఁబడు చున్నది. ఇంతకు ముందు సూత్రము, తద్వ్యాఖ్యాన రూపమైన ఋక్కును ఉదాహృతము లైనవి. ఈ మూఁడవ వాక్యమునకు వ్యవహితమైన సూత్రము ప్రతిపాదించిన బ్రహ్మము 'తస్మాత్' అను తచ్ఛబ్దముచేతము, సంనిహితమైన ఋక్కు ప్రతిపాదించిన ఆ బ్రహ్మమే 'ఏతస్మాత్' అను ఏతచ్ఛబ్దముచేతను పరామర్శించఁబడు చున్నవి. 'తస్మాత్' 'ఏతస్మాత్' అనుటచే సూత్రముచేతను, ఋక్కుచేతను ప్రతిపాదించఁబడిన బ్రహ్మ వస్తువు ఒక్కటియే అని స్పష్టమగుచున్నది. వై శబ్దము అవధారణాత్మకము. లేదా, పరోక్ష వాచియైన తచ్ఛబ్దముచే శాస్త్రగమ్యమైన బ్రహ్మత్వాకారము అభిహిత మగుచున్నది. ప్రత్యక్ష వాచియైన ఏతచ్ఛబ్దముచే అపరోక్షానుభవ గమ్యమైన ప్రత్యగాత్మ త్వాకారము అభిహిత మగుచున్నది. ఈ విషయమును స్పష్టపఱుచుటకే 'ఆత్మన' అని చెప్పఁబడినది. వై శబ్దము 'ఆ బ్రహ్మము సర్వవేదాంత ప్రసిద్ధము' అని తెలియఁ జేయుచున్నది. తస్మాత్ ఏతస్మాత్ అని పదద్వయ సామానాధికరణ్యముచే ప్రత్యక్ బ్రహ్మలకు తాదాత్మ్యము చెప్పఁబడుచున్నది.

ఈ విషయమే పూర్వ ఋక్కునందు 'బ్రహ్మణా విపశ్చితా' అని సామానాధికరణ్యముచే ఉదాహరించఁబడినది. సర్వ ప్రాణులకు ప్రత్యగాత్మభూతమైన వర బ్రహ్మము ఆకాశ వాయ్వాదికములైన జాయమాన పదార్థములకు ప్రకృతి యని ఆత్మన్ శబ్దము మీది పంచమీ విభక్తిచే నిర్దేశించఁబడినది. "జనికర్తుః ప్రకృతి" అను పాణినీయ సూత్రముచే పంచమీ విభక్తి 'ఆకాశః సంభూతః' అను వాక్యము నందలి ఉత్పద్యమానమైన ఆకాశము జనికర్త యగుటచే దానికి బ్రహ్మము ప్రకృతి (ఉపాదానోకారణము) అని ఆ పంచమీ విభక్తివలన స్పష్ట మగుచున్నది. ప్రకర్షేణ క్రియతే = ఉత్పాద్యతే కార్యమ్ అనయా ఇతి ప్రకృతిః = ఉపాదానము అని వ్యుత్పత్త్యర్థము. ఘటము కార్యము. దానికి ఉపాదాన కారణము మృత్తు. ఆ విధముగనే ఇచట ఆకాశాదులు కార్యములు. బ్రహ్మము ఉపాదాన కారణము అని బోధించుటకే పంచమీ విభక్తి ప్రయుక్తమైనది.

ఘటోత్పత్తి యందు నిమిత్త కారణమైన కులాలుని (కుమ్మరి) చేత కూడ ఘటము ఉత్పన్న మగుచున్నది కాని మృత్తికవలె కులాలుఁడు ఘటమునందు సర్వదా అనుసరించియుండుట లేదు కనుక ఘటోత్పాదనము

నందు కులాలుని యొక్క ప్రకర్ష లేదు. అందువలన ఘటమునకు కులాలుఁడు నిమిత్త కారణమే కాని ఉపాదాన కారణము కాదు.

'మాయాం తు ప్రకృతిం విద్యాన్మాయినం తు మహేశ్వరమ్ ।' అను శ్వేతాశ్వేతరోపనిషత్తు మాయను ప్రకృతినిగాను, మాయిని మహేశ్వరునిగాను చెప్పుచుండుటచే మాయమే ప్రకృతి కదా! అనవచ్చును. మాయ బ్రహ్మశక్తియే కాని స్వతంత్రమైనది కాదు. ఈ విషయము కూడ "న తస్య కార్యం కరణం చ విద్యతే" ఇత్యాదికముచే అచ్చటనే వివరించఁబడినది. శక్తి యెప్పుడును స్వాశ్రయము నతిక్రమించి స్వతంత్రముగ ఉండఁజాలదు. కనుక శక్తిరూపమైన మాయకుఁగల ప్రకృతిత్వమే శక్తిమంతమైన బ్రహ్మకుఁగల ప్రకృతి తత్వమని గ్రహించవలెను. ఏ మహేశ్వరుఁడు ప్రకృతిరూపుఁడని, మాయి యని ఇతర శ్రుతి వాక్యములందు తెలియఁబడుచున్నాఁడో, ఆ మహేశ్వరుఁడే. "ఆత్మన ఆకాశః సంభూతః" అను ఈ శ్రుతివాక్యము నందలి 'ఆత్మన్' శబ్దముమీఁది పంచమ్యంతముచే నిర్దేశించఁబడుచున్నాఁడు.

తాదృశ మాయా యుతుఁడైన పరమాత్మనుండి ఆకాశము పుట్టినది. ప్రాణి కర్మ పరిపాక వశమువలన పరమేశ్వరునకు సిసృక్ష, స్రష్టవ్య పదార్థ సృష్టి గోచర సంకల్పమును కలిగినవి. ఆ యిచ్ఛా సంకల్పముల ననుసరించి స్రష్టవ్య పదార్థము కూడ ఆ విధముగ పుట్టినది. "సత్యకామః సత్యసంకల్పః" అని పరమాత్మ ప్రకరణము నందు ఆమ్నాతమైనది. ఏవం సతి, ఉత్తరోత్తర పదార్థములను గూర్చి ఏ యే విధముగ సంకల్పించుచున్నాఁడో, ఆ యా విధముగనే ఆ సర్వ పదార్థములు పుట్టినవి. ప్రథమమున సృష్టమైన ఆకాశముతో కూడిన మాయా విశిష్ట బ్రహ్మము నుండి వాయువు సంభవించినది. మాయా బ్రహ్మములు సర్వ సాధారణ కారణములగుటచే తదుపాధి భూతమైన ఆకాశమునకు వాయువును గూర్చి అసాధారణ లక్షణమైన ప్రత్యాసత్తి నపేక్షించి 'ఆకాశాద్వాయుః' అని ఆమ్నాతమైనది. ఈ విధముగనే "వాయోరగ్నిః" ఇత్యాదికమునందు కూడ తాత్పర్యమును గ్రహించవలెను.

కారణ గుణములు కార్యమునందు సంక్రమించు చుండును. అట్లే ఇచట కార్యమైన ఆకాశము నందు ఉపాదాన కారణమైన మాయా విశిష్ట బ్రహ్మము నందలి బ్రహ్మాంశము, మాయాంశమును కలవు. అనఁగా బ్రహ్మము యొక్క అంశమైన సత్త్వము కలదని 'ఆకాశః అస్తి' అనుటంబట్టి స్పష్టమగుచున్నది. మాయాత్వ మనఁగా ఆశ్చర్య రూపత్వము. ఐంద్రజాలికుఁడు తన ఐంద్రజాలిక విద్యచే గృహ పర్వతాదులను కనఁబడకుండునట్లు చేయఁగా లోకులు ఆదియంతయు మాయమే అని అనుచుందురు. ఛిద్రము లేని అద్దమునందు భాసమాన మగుచున్న విశాలాకాశ ప్రతిబింబము ఆశ్చర్యరూపమైన విధముగనే ఛిద్ర రహితమైన సత్య జ్ఞానానంతానందైక రసమైన బ్రహ్మము నందు ఆసంభావితమైన ఆకాశము యొక్క ప్రతిభాసము ఆశ్చర్యరూపమైనది. గృహాదులను కనఁబడకుండునట్లు చేయుట ఐంద్రజాలికుని కంటె ఇతరులకు సాధ్యము కాకుండుటచే ఇతరులు అది ఆశ్చర్యమని చెప్పిన విధముగనే ఈశ్వర నిర్మితములైన ఆకాశ వాయ్వాదులు ఏ జీవుని చేతను నిర్మించఁబడుట అశక్యము కనుక అవి ఆశ్చర్యరూపములు.

శబ్దము ఆకాశము యొక్క గుణము. 'శబ్దగుణక ఆకాశ' గిరి గుహాదులందలి ప్రతిధ్వని ఆకాశముతో కూడియుండినదిగా ప్రతీయమాన మగుటచే ఆకాశ గుణమని చెప్పఁబడుచున్నది. మాయా విశిష్ట బ్రహ్మము యొక్క కామసంకల్పముల వలన యథోక్త శబ్దమాత్ర గుణకమైన అవకాశ ప్రదమైన ఆకాశము ఏర్పడినది. 'ఆకాశము సృష్టించఁగలను' అనెడి ఇచ్ఛ కామ మనఁబడును. 'ఇటువంటి ఆకాశము నిష్పన్న మగుఁగాక (ఏర్పడుఁగాక)' అనెడి భావన సంకల్ప మనఁబడును. మనోరహితమైన బ్రహ్మమునకు మనోవృత్తి రూపమైన భావన లేకున్నను, అచింత్యశక్తి రూప మాయయే కామ సంకల్పాఖ్య వృత్తి ద్వయాకారమున పరిణమించును. పరబ్రహ్మము ఇంద్రియ రహితమైన అచింత్య శక్తి బలమువలన సర్వ వ్యవహారము జరుగుచున్నదని "అపాణిపాదో జవనో గ్రహీతా పశ్యత్యచక్షుః స శృణోత్యకర్ణః" అను శ్రుతి చెప్పుచున్నది. పూర్వ సృష్టియందు అనుష్ఠితములై, పూర్వము పక్వము కానివియైన సర్వప్రాణి కర్మలు ప్రళయ కాలమున మాయా విశిష్ట బ్రహ్మమునందు ఉండి, క్రమముగ (మెల్లగా) పక్వము లగుచుండును. కర్మలు పక్వము లగుచుండఁగా తత్కర్మ ఫలభోగము నొసఁగుటకై పరమేశ్వరుఁడు జగత్తును సృష్టించుచున్నాఁడు.

అనుష్ణ శీతరూప స్పర్శము వాయుగుణము. 'అస్తి వాయుః' (వాయువు కలదు) అని చెప్పఁబడుచున్న సత్యము బ్రహ్మధర్మము. వస్త్వంతరము లందు అదృష్ట మగుటచే ఆశ్చర్య రూపమైన వాయువు నందలి స్వభావము మాయా ధర్మము. సముద్ర తీరాదులందు ప్రసరించుచున్న వాయువు యొక్క ఘోష రూపమైన శబ్దము ఆకాశ ధర్మము. అనుష్ణాశీత రూప స్పర్శము వాయుగుణము. ఆకాశము అవకాశము నొసఁగు విధముగ వహనము వాయుకృత్యము. కారణ గుణములు వాయువు నందు అనుసరించి యున్నవి. 'అస్తి వాయుః' = 'వాయువు కలదు' అని చెప్పఁబడుచున్న సత్యము బ్రహ్మధర్మము. వస్త్వంతరములందు అదృష్టమగుటచే వాయువు నందుఁగల ఆశ్చర్య రూపమైన స్వభావము మాయాధర్మము. సముద్ర తీరాదులందు ప్రసరించుచున్న వాయువు యొక్క ఘోష రూప శబ్దము ఆకాశధర్మము.

భాస్వర రూపము అగ్నియొక్క గుణము. ప్రకాశనము అగ్ని యొక్క కృత్యము. అగ్ని యొక్క సత్యము బ్రహ్మము యొక్క ధర్మము. ఇతర వస్తు విలక్షణముగ ఆశ్చర్యకరత్వము మాయాధర్మము. మండుచున్న అగ్నియొక్క 'భుక్ భుక్' అను ధ్వని రూప శబ్దము ఆకాశధర్మము. అగ్నియందలి ఉష్ణస్పర్శ వాయుధర్మము. అగ్నియందలి శబ్ద స్పర్శలకు ఆకాశ వాయు నిష్ఠ శబ్దాది వైలక్షణ్యము భాసమాన మగుచున్నది. అది ఆశ్చర్య హేతువగుటచే అదియు మాయాధర్మమే.

ఇటువంటి అగ్ని నుండి ఉదకములు పుట్టినవి. ఉదకములకు మధుర రసము విశేషగుణము. కారణ ధర్మములు కూడ ఉదకములందు కలవు. 'ఆపః సన్తి' = 'ఉదకములు కలవు' అని చెప్పఁబడుచున్న సత్యము బ్రహ్మధర్మము. ఆ ఉదకములు ఇతరముల కంటె ద్రవములుగా ఆశ్చర్య రూపము లైనవి. ఈ ఆశ్చర్య రూపత్వము మాయాధర్మము. పాషాణ బహుళ నదీప్రవాహాదులందు 'బులు బులు' అని వినఁబడు శబ్దము ఆకాశ ధర్మము. అందలి శీతల స్పర్శము వాయుధర్మము. రూపము శ్వేతము.

ఇటువంటి ఉదకముల నుండి పృథివి పుట్టినది. గంధము పృథివి యొక్క విశేషగుణము. 'అస్తి పృథివీ' 'పృథివి కలదు' అని చెప్పఁబడుచున్న సత్యము బ్రహ్మధర్మము. ఆ భూమి కాఠిన్యముచే ఇతరముల కంటె విలక్షణ మైనది. అది ఆశ్చర్యరూప మైనది. ఆ ఆశ్చర్యరూపత్వము మాయాధర్మము. భూమియందు మూర్తద్రవ్య సంయోగముచే కలుగునట్టి 'కట కట' అను శబ్దము ఉత్పన్న మగును. ఆ శబ్దము ఆకాశధర్మము. స్పర్శము కఠినము. అది వాయుధర్మము. రూపము నీల పీతాదులచే అనేక విధములుగా నుండును. రసము మధురామ్లాది లక్షణమైనది. ఈ విధముగ ఆకాశాది పృథివ్యంతములైన పంచభూతముల సృష్టియు, భౌతికములైన ఓషధ్యన్న పురుషుల సృష్టియు చెప్పఁబడినవి. ఈ ఓషధ్యన్న పురుష రూప భౌతిక సృష్టి కథనముచే గిరి నదీ సముద్రాది సమస్త భౌతిక సృష్టి ఉపలక్షిత మగుచున్నది. మిథున జన్యములైన పశ్వాది దేహము లన్నియు అన్నమయములే కాని, మనుష్య దేహము జ్ఞానకర్మాధికారి యగుటచే తత్ప్రాధాన్యము నపేక్షించి వానిలో పురుషసృష్టి అభిహితమైనది.

4. అర్థము: నః వా = శిరః పాణి పాదాదులు కలిగి సృష్ట్యాదియందు ఆకాశాది క్రమమున పుట్టిన ఆ ఆకృతి విశేషమే, అన్న రసమయః = మధురామ్లాద్యన్నరస వికారమైన, ఏషః పురుషః = ఇప్పుడు మనదేహముగా అనుభూతిని పొందుచున్న పురుషుఁడు.

తాత్పర్యము: ఏ పురుషుఁడు శిరః పాణి పాదాలు కలిగిన ఆకృతి విశేషమై సృష్ట్యాదియందు ఆకాశాది క్రమమున ఉత్పన్నుఁడయ్యెనో, ఆ పురుషుఁడే ఇప్పుడు మనదేహముగా అనుభూతిని పొందుచున్న ఈ పురుషుఁడు. ఈ పురుషుఁడు మధురామ్ల లవణ తిక్త కటు కషాయాత్మకమైన అన్నరసము యొక్క వికారభూతుఁడు. తల్లిదండ్రులచే భుజింపఁబడిన అన్నరసము ఆ ఉభయుల శరీరములందు త్వక్ అసృక్ మాంస మేదోస్థి మజ్జా శుక్రము లనెడి సప్తధాతువుల రూపమున క్రమమున పరిణత మగుచు గర్భాశయము నందు ప్రవేశించి మఱల దేహరూపమున మార్పు చెందును. ఈ విషయమే గర్భోపనిషత్తునందు- "షడ్విధో రసో రసాచ్ఛోణితం శోణితాన్మాంసం మాంసాన్మేదో మేదసోఽస్థీన్యస్థిభ్యో మజ్జా మజ్జాయాః శుక్రం శుక్రశోణిత సంయోగా దావర్తతే గర్భః" అని స్పష్టీకరించఁబడినది. ఈ అన్నరస మయమైన స్థూల దేహముచే తదంతర్వర్తియైన సూక్ష్మదేహము కూడ ఉపలక్షించఁ బడుచున్నది.

సూక్ష్మదేహము అపంచీకృత పంచభూత కార్యము, భుక్తమైన అన్నాదికముచే పోషింపఁబడు చున్నదియు నగుచున్నది. ఇదియే లింగదేహము. ఇది మనః ప్రాణ వాగాది రూపము. మార్గ శ్రమముచే శక్తి క్షీణించిన ప్రాణియొక్క ప్రాణము జలపానాదికముచే పుష్ట మగుచున్నది. ఘృత తైలాది తైజస ద్రవ్యములచే కంఠశుద్ధిని చేసికొని గాయకులు వాక్కును పోషించుకొనుచున్నారు. ఈ విధముగ మనః ప్రాణ వాగాది రూపమైన లింగ (సూక్ష్మ) దేహము భుక్తమైన అన్నాదికముచే పోషింపఁబడుచుండుట ప్రత్యక్షానుభవ సిద్ధము. ఇది ఆధ్యాత్మికము. దీనిచే ఆధిదైవికము, బ్రహ్మాండ రూపమునైన వైరాజ దేహము ఊహించఁదగినది. ఈ అన్నమయ కోశము శాఖాగ్ర చంద్ర దర్శన న్యాయముచే బ్రహ్మతత్త్వమును బోధించుటకు ఉపన్యసించఁ బడినది.

5. అర్థము: తైత్తిరీయ సంహితయందలి అగ్నిచయన ప్రకరణము నందు చిత్యాగ్ని పక్ష్యాకారమున వర్ణించఁబడినది. ఆ విధముగనే ఈ అన్నమయ కోశమున పక్ష్యాకారముగ ఉపాసనము చేయుటకై దాని పంచ అవయవములు ఇచట చెప్పఁబడుచున్నవి.

తస్య = ఉపాసితవ్యమైన ఆ అన్నమయకోశమునకు (పక్షికి), ఇదమేవ = కంఠమునకు ఉపరిభాగమున ప్రసిద్ధముగ కనఁబడుచున్నదియే, శిరః = శిరస్సు. అయం దక్షిణః పక్షః = (ఈ కనఁబడుచున్న హస్తములే పక్షములుగ ధ్యానించఁదగినవి.) వానిలో ఇది దక్షిణపు తెక్క. అయమ్ ఉత్తరః పక్షః = ఈ రెండవది ఎడమ తెక్క. అయమ్ ఆత్మా = కంఠమున కధోభాగమునను, నాభికి ఉపరిభాగమునను కనఁబడుచున్న శరీరభాగము ఆత్మ . ఇదం పుచ్ఛం ప్రతిష్ఠా = నాభికి అధోవర్తియైన భాగము పక్ష్యాకారమునకు పుచ్ఛస్థానీయము. అది శరీరాధారము.

తాత్పర్యము: ఈ అన్నమయ కోశమును పక్ష్యాకారముగ ఉపాసించవలెను. పక్షికి శిరస్సు, రెండు తెక్కలు పుచ్ఛము అను అయిదు అవయవములుండును. పక్షిగా భావించఁబడుచున్న ఈ అన్నమయ కోశమున కంఠోపరిభాగమునఁగల శిరస్సే శిరస్సు. రెండు హస్తములు, రెండు తెక్కలు. నాభి యొక్క క్రిందిభాగము పుచ్ఛము. అది శరీరాధారము. మనుష్యశరీరము నందు నాభి యొక్క అధోభాగము పై శరీరమున కాధారము. గవాది పశు శరీరమునందు మక్షికాది నివారణముచే పుచ్ఛము ఆధారమని గ్రహించవలెను. ప్రతితిష్ఠతి అస్యామితి ప్రతిష్ఠా అని ప్రతిష్ఠా శబ్దము యొక్క వ్యుత్పత్తి. ఉపాసనమునకై పుచ్ఛము ఆధారముగ చెప్పఁబడినది.

6. అర్థము: తత్ = ఆ యర్థమునందు ఏషః శ్లోకః అపి = ఈ చెప్పబడఁబోవు "అన్నాద్యై ప్రజాః ప్రజాయన్తే" ఇత్యాదికమైన పాదబద్ధ మంత్రము కూడ, భవతి = ఉంటున్నది.

తాత్పర్యము: పూర్వోక్తమైన అన్నమయ కోశ రూపమైన అర్థము నందు సంవాదరూపమైన "అన్నాద్యై ప్రజాః ప్రజాయన్తే" ఇత్యాది పాదబద్ధమైన ఒక మంత్రము కూడ కలదు. అది ఇఁక నుండు చెప్పఁబడుచున్నది. ఇచట శ్లోక మనఁగా మంత్రమని యర్థము.

గమనిక : వైదికమతమున శాంతిపాఠ ప్రారంభము నుండి ఇంతవఱకు ప్రథమానువాకము. "అన్నాద్యై ప్రజాః ప్రజాయన్తే" ఇత్యాది మంత్రము నుండి ద్వితీయానువాకము ప్రారంభమగును. భాష్యకారుల మతమున ఈ అష్టమ ప్రపాఠకమున రెండే అనువాకములు కలవు. శాంతిపాఠము మాత్రము ప్రథమానువాకము. "బ్రహ్మవిదాప్నోతి పరమ్" నుండి మిగిలిన భాగమంతయు ద్వితీయానువాకము. ఇచట వైదికమతానుసారముగ అనువాక విభాగము చేయఁబడినది.

ప్రథమానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకేఽష్టమప్రపాఠకే ద్వితీయోఽనువాకః ।

మూలము. [1] అన్నాద్యై ప్రజాః ప్రజాయన్తే । యాః కాశ్చ పృథివీగ్ం శ్రితాః ।
అథో అన్నేనైవ జీవన్తి । అథైనదపీయన్త్యన్తతః । అన్నగ్ం హి
భూతానాం జ్యేష్ఠమ్ । తస్మాత్సర్వౌషధ ముచ్యతే । సర్వం వై
తేఽన్న మాప్నువన్తి । యేఽన్నం బ్రహ్మోపాసతే । అన్నగ్ం హి
భూతానాం జ్యేష్ఠమ్ । తస్మాత్సర్వౌషధ ముచ్యతే । అన్నాద్భూతాని
జాయన్తే । జాతాన్యన్నేన వర్ధన్తే । అద్యతేఽత్తి చ భూతాని ।
తస్మాదన్నం తదుచ్యత ఇతి । [2] తస్మాద్వా ఏతస్మా దన్నరస
మయాత్ । అన్యో ఽన్తర ఆత్మా ప్రాణమయః । తేనైష పూర్ణః ।
[3] స వా ఏష పురుషవిధ ఏవ । తస్య పురుషవిధతామ్ । అన్వయం
పురుషవిధః । తస్య ప్రాణ ఏవ శిరః । వ్యానో దక్షిణః
పక్షః । అపాన ఉత్తరః పక్షః । ఆకాశ ఆత్మా । పృథివీ పుచ్ఛం
ప్రతిష్ఠా । [4] తదప్యేష శ్లోకో భవతి ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకేఽష్టమప్రపాఠకే ద్వితీయోఽనువాకః ॥ ౨ ॥

వేదార్థదీపిక

అవతారిక: ప్రథమానువాకమునందు ఉపాసనీయమైన అన్నమయ కోశము యొక్క ఆకారము ప్రతిపాదించఁబడినది. అన్నమయకోశము యొక్కయు, తదుపాసనము యొక్కయు దృఢత్వమునకై ఈ ద్వితీయానువాకము నందు పాదబద్ధమైన మంత్రము ఉదాహరించఁబడుచున్నది. ఈ పాదబద్ధమైన మంత్రము పదునాలుగు

పాదములు కలిగియుండు ఛందస్సు లోక ప్రసిద్ధము కాకున్నను వేదమునందు అతిచ్ఛందోనామముచే ప్రసిద్ధమై యున్నది. ఇది "అన్నాద్యై..... తస్మాదన్నం తదుచ్యత ఇతి" అనునది.

1. అర్థము: యాఃకాశ్చ = ఏ ప్రజలు కొందఱు, పృథివీమ్ = భూమిని, శ్రితాఃసా = ఆశ్రయించి యుండిరో, తాఃప్రజాఃసా = ఆ ప్రజలు, అన్నాత్ వై = అన్నమునుండియే, ప్రజాయన్తే = ప్రకర్షగా పుట్టుచున్నారు. అథో = మఱియు, అన్నేనైవ = అన్నముచేతనే, జీవన్తి = ప్రాణములను ధరించుచున్నారు. ("జీవ = ప్రాణధారణే" ఇతి ధాతుఃసా) అథ = జీవనానంతరము, అన్తతఃసా = ఆయువు యొక్క అంతమునందు, ఏనత్ = ఈ అన్నమును, ఆవిశన్తి = ప్రవేశించుచున్నారు. హి = ఏ కారణము వలన, భూతానామ్ = ప్రాణిదేహములకు, అన్నమ్ = అన్నము, జ్యేష్ఠం = కారణము కారణమో, తస్మాత్ = ఆ కారణము వలన, సర్వౌషధమ్ = సర్వ ప్రాణుల క్షుద్రోగ నివర్తకముగా, ఉచ్యతే = చెప్పఁబడుచున్నది,

యే = ఏ పురుషులు, అన్నమ్ = అన్నమును, బ్రహ్మ = బ్రహ్మనుగా, ఉపాసతే = ఉపాసించుచున్నారో తే = ఆ ఉపాసకు లందఱు, సర్వమ్ అన్నం వై = భక్ష్య భోజ్య లేహ్య చోష్య రూపమైన సర్వవిధమైన అన్నమును, ఆప్నువన్తి = పొందుచున్నారు. హి = ఏ కారణము వలన, భూతానామ్ = విరాట్పర్యంతములైన అస్మదాది దేహములకు, అన్నమ్ = అన్నము, జ్యేష్ఠమ్ = అతిశయముగ కారణమైనదో, తస్మాత్ = ఆ కారణము వలన, సర్వౌషధమ్ = సమస్తమైన సంసార మనెడి వ్యాధికి, నివర్తకము అన్నాత్ = అన్నమునుండి, భూతాని = ప్రాణులు, జాయన్తే = పుట్టుచున్నారు. జాతాని = పుట్టిన ప్రాణులు, అన్నేన = అన్నముచే, వర్ధన్తే = వృద్ధి నొందుచున్నారు. అన్నమ్ = అన్నము, అద్యతే = ప్రాణులచే భక్షించఁబడుచున్నది. చ = మఱియు, భూతాని = ప్రాణులను, అత్తి = భక్షించుచున్నది. తస్మాత్ = ఆ కారణము వలన, అన్నమ్ = అన్నము, తత్ = అట్టి ప్రశస్తమైనదిగా, ఉచ్యతే = చెప్పఁబడుచున్నది. ఇతి = శ్లోకము సమాప్తము. అన్నమయ కోశము సమాప్తము.

తాత్పర్యము: జరాయుజ అండజాది దేహ రూపులైన ప్రజలు ఏ కొందఱు భూమి నాశ్రయించి యుంటున్నారో వారందఱు అన్నమునుండియే పుట్టుచున్నారు. ఈ విషయము పూర్వమే వివరించఁబడినది. మఱియు ఆ ప్రజలు అన్నముచే ప్రాణములను నిలుపుకొనుచున్నారు. ఇది లోకప్రసిద్ధమే. జీవనానంతరము ఆయువు సమాప్తమైనప్పుడు వారు అన్నమునందు లీను లగుచున్నారు. మృగాది దేహములు వ్యాఘ్రాదులకు అన్నమగుటచే అన్నము నందు లయము చూడఁదగినది. ఈ చెప్పఁబడిన విధముగ అన్నము ప్రాణుల దేహములకు కారణ మగుటచే ఆ అన్నము సర్వ ప్రాణులకు క్షుద్రోగ (ఆఁకలి అనెడి రోగ) మునకు నివర్తకమని చెప్పఁబడుచున్నది. రోగము నివృత్తము కాఁగా జీవన రూప స్థితికి అన్నము కారణ మగుచున్నది. క్షున్నివర్తక మగుటచేతనే అన్నము ప్రాణుల దేహస్థితికి కారణ మగుట యుక్తము. ఈ అన్నమయ కోశము ఉత్పత్తి స్థితి లయములకు కారణముగా విస్తృతముగ ప్రతిపాదించఁబడినది. ఇఁక "సర్వం వై తేఽన్నమాప్నువన్తి ఇత్యాదికముచే సమస్తమైన ఉపాసనము విధించఁబడుచున్నది.

అన్నమును బ్రహ్మమునుగా, అనఁగా అన్నమును ప్రతీకముగా చేసికొని బ్రహ్మమును ధ్యానము చేయునట్టి ఉపాసకులు (బ్రహ్మదృష్టితో సంస్కృతమైన అన్నము దేహాకారమున పరిణతమై శిరఃప్రభృతి

పుచ్ఛాంతములైన అవయవములతో కూడినదని ధ్యానించునట్టి ఉపాసకులు) సర్వ విధమైన భక్ష్య భోజ్య లేహ్య చోష్య రూపమైన అన్నమును పొందుదురు. లేదా-

ఆకాశాది పరంపరచే బ్రహ్మ సకాశము నుండి నిష్పన్నమైన అన్నము ఆధ్యాత్మిక మానుష దేహ రూపముతోను, ఆధి దైవిక విరాడ్రూపముతోను కూడినది. అట్టి అన్నోపాధితో కూడిన బ్రహ్మము నుపాసించువారు సర్వాత్మకమైన విరాడ్రూపమును పొంది బ్రహ్మాది స్తంబాంతములైన సర్వప్రాణులు వారి వారికి ఉచితమైన సమస్త విధమైన అన్నమును పొందుదురు.

పూర్వము జ్ఞానేచ్ఛ కలవానిని (బుభుత్సువును) గూర్చి బోధన సాధన భూత కోశమును ప్రతిపాదించుటకై "అన్నగ్ం హి భూతానాం జ్యేష్ఠమ్" అని చెప్పఁబడినది. ఇచట ఉపాస్య వస్తు ప్రశంసకై మఱల "అన్నగ్ం హి భూతానాం జ్యేష్ఠమ్" అని చెప్పబడుచున్నది. విరాట్పర్యంతములైన అస్మదాదుల దేహములకు అతిశయముగ కారణమైనది కనుక సకలమైన సంసార మనెడి వ్యాధికి నివర్తకమైనది. ఈ విధముగ చెప్పఁబడిన ఉపాసనము విరాట్ప్రాప్తి ద్వారా క్రమముక్తి హేతు వగును. సర్వ ప్రాణుల దేహముల ఉత్పత్తికి అభివృద్ధికిని హేతు వగుటచే ఉపాస్యమైన అన్నము ప్రశస్తము. అన్న శబ్దము యొక్క నిర్వచనము ననుసరించి ఆలోచించినను అన్నము సర్వదేహ కారణముగా ప్రశస్తమని అవగత మగును.

'అద్యతే = సర్వైఃసా ప్రాణిభిఃసా జీవనార్థం భక్ష్యతే ఇతి, అన్నమ్'. = జీవనమునిమిత్తము సర్వప్రాణులచే భక్షించఁబడుచున్నది కనుక అన్నమని వ్యుత్పత్త్యర్థము. 'అద = భక్షణే' అను ధాతువునుండి అన్నశబ్దము ఉత్పన్నమైనది. లేదా, 'అత్తి = భక్షయతి సంహరతి ప్రాణినఃసా ఇతి, అన్నమ్'. = సర్వప్రాణులను భక్షించునది అవఁగా సంహరించునది కనుక అన్నమని వ్యుత్పత్త్యర్థము. సర్వదేహములు అన్నరస వైషమ్యము వలన కలిగిన రోగాదులచే మరణించు చుండుట లోకమునందు ప్రసిద్ధమే. శ్రుతియందలి ఇతి శబ్దము ఉదాహృత శ్లోక సమాప్త్యర్థకము. అన్నమయ కోశ సమాప్త్యర్థకము కూడ.

గుహాహితమైన బ్రహ్మతత్త్వమును తెలిసికొనఁగోరు వానినిఁ గూర్చి ద్వారభూతమైన ఈ అన్నమయ కోశము అభిహితమైనది. అన్నమయ కోశ ద్వారత్వము పురుషునకుఁగల పుత్ర మిత్ర కళత్ర గృహ క్షేత్రాదులైన బాహ్య విషయములందలి ఆసక్తిని తొలఁగించి, దేహమాత్ర పర్యవసాయిత్వ సంపాదనము వలన ఉపపన్న మగును. ప్రాణులకు సహజముగనే పుత్రాదులందు ఆత్మ వ్యవహారము కలుగుచుండును. ఈ విషయమునే "ఆత్మా వై పుత్రనామాసి" అను శ్రుతి చెప్పుచున్నది. ఐతరేయోపనిషత్తు నందు కూడ "సోఽస్యాయ మాత్మా పుణ్యేభ్య కర్మభ్యఃసా ప్రతిధీయతేఽథాస్యాయ మితర ఆత్మా కృతకృత్యో వయోగతఃసా ప్రైతి" అని చెప్పఁబడినది. అవఁగా- పుత్రవంతుఁడైన గృహస్థునకు రెండు ఆత్మలు కలవు. అందు ఒకటి పుత్రరూపము. ఇంకొకటి పితృరూపము. ఈ గృహస్థునకు సంబంధించిన పుత్రరూపమైన ఆత్మ శ్రౌత స్మార్త పుణ్యకర్మానుష్ఠానమునకై గృహమునందు ఉంచఁబడు చుండును. పితృరూపమైన ఆత్మ తాను చేయవలసిన వానిని అన్నిఁటిని చేసి ఆయువు సమాప్తము కాఁగానే మరణించును.

శ్రీ శంకర భగవత్పాదులు కూడ "పుత్ర భార్యాదిము వికలేము సకలేము వామామేవ వికలः సకలో వేతి బాహ్యధర్మా నాత్మన్యధ్యవస్యతి" అని పుత్రాదులందు ఇటువంటి ఆత్మత్వారోపమును ఉదాహరించినారు. 'సింహో దేవదత్తः' అను వ్యవహారము వంటిదే తనకంటె భిన్నులైన పుత్రాదులందు ఆత్మత్వ వ్యవహారము కూడ. ఈ ముఖ్యతాభావమును బోధించుటకే పుత్ర మిత్రాదికమైన బాహ్యమైన సర్వలోకము నుండి నివర్తింపఁ జేసి దేహమునందు ఆత్మతత్త్వబుద్ధిని సంకోచింపఁ జేయుటకై అన్నమయమైన ఆత్మ ఉపదేశించఁబడుచున్నది. ఈ అభిప్రాయమే మున్ముందు స య ఏవంవిత్ । అస్మాల్లోకాత్ప్రేత్య ఏతమన్నమయ మాత్మాన ముపసంక్రామతి" అను చోట స్పష్టీకరించఁబడును.

బాహ్య విషయాసక్తి వాసనా ప్రాబల్యము వలన సకృదుపదేశ మాత్రముచే అన్నమయాత్మ యందు మనస్సును లగ్నము చేయలేనివానికి అన్నమయాత్మయందు మనస్సును లగ్నము చేయుటకై తద్విషయోపాసనము ఉపదేశించఁబడినది. ఆ ఉపాసకుఁడు నిరంతరము అన్నమయాత్మను ఉపాసించుచున్నవాఁడగుచు క్రమముగ బాహ్య విషయముల నుండి వ్యావృత్తుఁడగును. అనఁగా అతఁడు అన్నమయాత్మయందు పర్యవసానము చెందును. ఒకానొక పురుషుఁడు అల్పాయు వగుచు మున్ముందు చెప్పఁబడఁబోవు ప్రాణమయాది వివేకము లేకుండుటచే బ్రహ్మతత్త్వ బోధము సంపూర్ణము కాకపోవుట వలన ఈ చెప్పఁబడిన ఉపాసనమును చేయుచునే మరణించినచో పూర్వోక్తవిధముగ అతనికి సర్వాన్నప్రాప్తి కలుగును. ఇటువంటి అభిప్రాయముతోనే కృష్ణభగవానుఁడు-

"ప్రాప్య పుణ్యకృతాం లోకానుషిత్వా శాశ్వతీः సమాः ।
శుచీనాం శ్రీమతాం గేహే యోగభ్రష్టోఽభిజాయతే ॥"

= 'యోగభ్రష్టుఁడు పుణ్యలోకములలో చాలాకాలము ఉండి అనంతరము శుచిమంతులైన శ్రీమంతుల గృహమందు పుట్టును' అని చెప్పినాఁడు. ఈ విధముగ విషయాభిముఖ్య నివృత్తికై అన్నమయ కోశమునుపదేశించి ప్రసంగవశమున తదుపాసనము, తత్ఫలమును చెప్పఁబడినవి.

2. అర్థము: తస్మాత్ వై = బ్రాహ్మణోక్తమే అయిన, ఏతస్మాత్ = ఈ శ్లోక (మంత్ర) ప్రతిపాదితమైన, అన్నరసమయాత్ = అన్నమయ కోశముకంటె, అన్యः = ఇతరమైన, అన్తరः = అభ్యంతర దేశవర్తియైన, ప్రాణమయः ఆత్మా = ప్రాణమయమైన ఆత్మ, (విద్యతే = ఉంటున్నది). తేన = ఆ ప్రాణమయ కోశముచే, ఏషः = ఈ అన్నమయ కోశము, పూర్ణः = పూర్ణమైనది.

తాత్పర్యము: అనంతరము విషయములనుండి నివృత్తుఁడైన వానికి అన్నమయ కోశము కంటెను అంతఃప్రవేశమున్న ప్రాణమయ కోశము ఇచట ఉపదేశించఁబడుచున్నది. పూర్వము బ్రాహ్మణముచే ప్రతిపాదితమైన అన్నమయ కోశమునే చతుర్దశ పాద బద్ధమైన మంత్రము (శ్లోకము) కూడ వివరించినది. ఆ అన్నమయ కోశముకంటె ఇతరమును, అభ్యంతర వర్తియునైన ప్రాణమయ కోశ రూపమైన ఆత్మ ఒకటి ఉంటున్నది. ఆ ప్రాణమయ కోశముచే ఈ అన్నమయ కోశము పూర్ణమై యున్నది. దేహము యొక్క అంతర్భాగమున ఆపాదమస్తకము ప్రాణమయ కోశము వ్యాప్తమై యుంటున్నది. లింగ శరీరమునందు జ్ఞానశక్తి, క్రియాశక్తి అనెడి శక్తిద్వయము

కలదు. వానిలో క్రియాశక్తి కార్యమైన ప్రాణ మనునది ఒక పదార్థము. ఆ ప్రాణము యొక్క వికారమైన పంచవృత్తి సమూహము ప్రాణమయ మనఁబడుము. పంచవృత్తులనఁగా- ప్రాణాపాన వ్యానోదాన సమానము లనెడి ఆ ప్రాణ పదార్థము యొక్క వ్యాపార విశేషములు. అవి హృదయాది ప్రదేశములందు నిష్పన్నము లగుచున్నవి. "హృది ప్రాణో గుదేఽపానः సమానో నాభిసంస్థితः ।

ఉదానः కణ్ఠదేశస్థో వ్యానः సర్వశరీరగः" హృదయము నందు సంచరించు వాయు విశేషము ప్రాణము. ఉచ్ఛ్వాస నిశ్వాసములు ప్రాణవ్యాపారము. మలమూత్రాదులను అధోభాగము నొందించునది అపానము. ఇది గుదమునందు (ముడ్డియందు) సంచరించు వాయు విశేషము. భుజించిన అన్నాది రసమును శరీరమునం దంతటను ప్రసరింపఁజేయుట సమాన వ్యాపారము. ఇది నాభియందు సంచరించుచుండును. భుజించిన అన్నాది రసమును ఉద్గరించుట (వెళ్లఁగక్కుట) ఉదాన వ్యాపారము. లేదా- శబ్దాలను ఊర్ధ్వభాగమునఁ దెచ్చుట ఉదాన వ్యాపారము. ఇది కంఠదేశమునందు సంచరించుచుండును. శరీరనాడు లన్నిటియందు వ్యాపించి ప్రాణాపాన వ్యాపార సంధి సమయమున బలము నిచ్చుట వ్యాన వ్యాపారము. ఇది శరీరమునం దంతటను సంచరించుచుండును.

ప్రాణమయమైన ఈ పంచవృత్తి సమూహమును ఆత్మయందు ఆరోపించుకొనుటవలన 'అహం ప్రాణిమి' = 'నేను ఉచ్ఛ్వాస నిశ్వాసములు చేయుచున్నాను' అని ఉచ్ఛ్వాసాదులకు కర్తగాను, అహంప్రత్యయ (నేను అను జ్ఞానము) గమ్య మగుటవలనను ప్రాణమయ కోశమున ఆత్మత్వ మారోపించఁబడినది. ఆత్మత్వ మనఁగా ప్రత్యక్స్వరూపము. పుత్రాపేక్షచే ప్రతీచియైన అన్నమయ దేహము ఆత్మగా ఉపదేశించఁబడినప్పుడు పరాగ్రూపమైన పుత్రాదికమువందు ముఖ్యాత్మత్వ బుద్ధి నివృత్తమగును. ఆ విధముగనే దేహముకంటెను అభ్యంతరము నందు ప్రాణమయాత్మను ఉపదేశించఁబడఁగా దేహము యొక్క ముఖ్యాత్మత్వము నివారించఁబడిన దగుచున్నది. పుత్రాదులందు దేహమువందు ముఖ్యాత్మత్వము లేకున్నను, అవాంతర వైషమ్యము వలన గౌణాత్మత్వము, మిథ్యాత్మత్వమును కలవు. దేహాత్మల భేదము తెలియని లౌకికులైన లోకాయతికులు చెప్పునట్టి దేహాత్మత్వము మిథ్యయని ఈ ప్రాణమయాత్మోపదేశముచే నిర్ధారిత మగుచున్నది.

3. అర్థము: సः వై = దేహముకంటెను అభ్యంతరముగ ఆ చెప్పఁబడినదియే అయిన, ఏషः = ఈ ప్రాణమయ కోశము, పురుషవిధः ఏవ = పురుషాకారమే, భవతి = అగుచున్నది. తస్య = ఆ అన్నమయ కోశముయొక్క, పురుషవిధతామ్ = పురుషాకారత్వమును, అమ = అనుసరించి, అయమ్ = ఈ ప్రాణమయ కోశము, పురుషవిధः = పురుషాకార మైనది. తస్య = ఆ ప్రాణమయ కోశమునెడి ఆత్మకు, ప్రాణः ఏవ = ప్రాణ మనెడి వృత్తి విశేషమే, శిరः = శిరస్థానీయము, వ్యానः = సర్వనాడులందు సంచరించునట్టి వ్యాన మనెడి వృత్తి విశేషము, దక్షిణः పక్షः = కుడి ఱెక్క. అపానः = అపాన మనెడి వృత్తి విశేషము, ఉత్తరः పక్షः = ఎడమ ఱెక్క. ఆకాశः = ఉదరమధ్య వర్తియు నాభి సమీపస్థమునైన దేశ విశేషము, ఆత్మా = ప్రాణమయ కోశ మధ్యమభాగము.

పృథివీ = అవశిష్టమైన ఉదాన వాయు విశేషము, పుచ్ఛం ప్రతిష్ఠా = పుచ్ఛమువలె ప్రాణాది వాయువుల ఆవస్థానమునకు (స్థితికి) హేతువు.

తాత్పర్యము: దేహము కంటెను అభ్యంతరముగ చెప్పఁబడియున్న ఈ ప్రాణమయ కోశమును పురుషాకారముగ ఉపాసించవలెను. ఈ ప్రాణమయ కోశము 'అహం ప్రాణిమి' 'నేను ఉచ్ఛ్వాస నిశ్వాసములను చేయుచున్నాను' అని ఈ విధముగ అనుభూయమాన మగుచున్నది. ఈ ప్రాణమయ కోశమునకు శిర ఆద్యవయవములు సహజముగ లేకున్నను పూర్వోక్తమైన అన్నమయ కోశము యొక్క పురుషాకారత్వము ననుసరించి ఆ అన్నమయకోశము యొక్క మధ్యమందు పూర్ణముగ ఉంటున్న ఈ ప్రాణమయ కోశమును కూడ పురుష ప్రకారముగ భావన చేయవలెను. మూసయందు (బంగారము మొదలగువానిని కరఁగెడి కరువునందు) ఉంచిన బంగారు ద్రవము ప్రతిమాకారమును పొందు విధముగ ప్రాణమయ కోశము కూడ పురుషాకారముగ సాధ్యమగును.

హృదయమునకు ఊర్ధ్వభాగమునఁగల ముఖనాసికలయందు సంచరించునట్టి ప్రాణమనెడి వృత్తివిశేషమును శిరస్సుగాను, వ్యానము, అపానము అనెడి వృత్తి విశేషములను పక్షద్వయ రూపముగాను, సమాన మనెడి వృత్తి విశేషమును శరీర మధ్యమ భాగముగాను, ఉదాన మనెడి వృత్తి విశేషమును ప్రతిష్ఠగాను (ప్రాణులకు అవస్థాన హేతువుగాను) భావన చేసి ధ్యానించవలెను. ఇచట ఆకాశ శబ్దముచే ఉదర మధ్యవర్తియు, నాభి సమీపస్థమునైన దేశ విశేషము చెప్పఁబడుచున్నది. దానిచే అచట ఉండునట్టి సమాన వాయువు ఉపలక్షింపఁబడు చున్నది. ఆ విధముగనే పృథివీ శబ్దముచే ఉదాన వాయువు ఉపలక్షించఁబడుచున్నది. ఆ ఉదాన వాయువు ప్రాణాది వాయువులు శరీరమునందు ఉండుటకు హేతు వగుచున్నది. కనుక అది ప్రతిష్ఠగా చెప్పఁబడినది. పృథివి ప్రాణులు ఉండుటకు హేతు వగుటవలన ప్రతిష్ఠ అయిన విధముగ ప్రాణాది వాయువులు దేహమునం దుండుటకు హేతు వగుటవలన ఉదానవాయువు ప్రతిష్ఠ యగుచున్నది. ఈ కారణము వలన ప్రతిష్ఠా హేతువైన ప్రాణపదార్థము యొక్క వృత్తి విశేషమైన ఉదానము పక్ష్యాకారమున ధ్యేయమైన ప్రాణమయ కోశమునకు పుచ్ఛస్థానీయ మగును.

పూర్వము ప్రజాపతి స్వయముగ ఏకాకి యగుటచే క్రీడారహితుఁడై యుండి, క్రీడాసిద్ధికై దేహములను సృజించి సృజించఁబడిన ఆ దేహముల వ్యవహార సిద్ధికై ప్రాణవాయువు ఉపాధిగాఁగల జీవాత్మ రూపమున లోపల ప్రవేశించి పంచవిధముల విభజించి వ్యవహరించుచున్నాఁడని "ప్రజాపతిర్వా ఏక ఏవాగ్రేఽతిష్ఠత్... స వాయురివాఽఽత్మానం కృత్వాఽభ్యన్తరం ప్రావిశత్" ఇత్యాది మైత్రేయోపనిషత్తు చెప్పుచున్నది.

4. అర్థము: తత్ = ఆ యర్థమునందు, ఏషః శ్లోకః అపి = ఈ మంత్రము కూడ, భవతి = ఉంటున్నది.

తాత్పర్యము: "ప్రాణం దేవా అనుప్రాణన్తి" అను చెప్పఁబోవు మంత్రము కూడ ఆ యర్థమునే చెప్పుచున్నది.

కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకము నందలి అష్టమ ప్రపాఠకమునందు ద్వితీయానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకేఽష్టమప్రపాఠకే తృతీయోఽనువాకః ।

మూలము. [1] ప్రాణం దేవా అనుప్రాణన్తి । మనుష్యాః పశవశ్చ యే । ప్రాణో
హి భూతానా మాయుః । తస్మాత్సర్వాయుష ముచ్యతే । సర్వ
మేవ త ఆయుర్యన్తి । యే ప్రాణం బ్రహ్మోపాసతే । ప్రాణో
హి భూతానా మాయుః । తస్మాత్సర్వాయుష ముచ్యత ఇతి ।
[2] తస్యైష ఏవ శారీర ఆత్మా । యః పూర్వస్య । [3] తస్మాద్వా
ఏతస్మా త్ప్రాణమయాత్ । అన్యోఽన్తర ఆత్మా మనోమయః ।
తేనైష పూర్ణః । [4] స వా ఏష పురుష విధ ఏవ । తస్య పురుష
విధతామ్ । అన్వయం పురుషవిధః । తస్య యజురేవ శిరః ।
ఋగ్దక్షిణః పక్షః । సామోత్తరః పక్షః । ఆదేశ ఆత్మా । అథ
ర్వాఙ్గిరసః పుచ్ఛం ప్రతిష్ఠా । [5] తదప్యేష శ్లోకో భవతి ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకేఽష్టమప్రపాఠకే తృతీయోఽనువాకః ॥ ౩ ॥

వేదార్థదీపిక

అవతారిక: పూర్వోక్తమైన అన్నమయ కోశమునందువలె ఈ ప్రాణమయ కోశమునందు కూడ శ్లోకము (మంత్రము) ఉదాహరించఁబడు చున్నది.

1. అర్థము: యే = సాత్త్వికులైన, దేవాః = అగ్నీంద్రాది దేవతలు, సన్తి = కలరో, యే మనుష్యాః = రాజసులైన బ్రాహ్మణ క్షత్రియాది మనుష్యులు, కలరో, చ = మఱియు, యే పశవః = తామసములైన ఏ గవాశ్వాది పశువులు, సన్తి = కలవో, తే = వా రందఱును, ప్రాణమ్ అను = తమ తమ దేహమధ్యమున చేష్టమానమైన ప్రాణవాయువు ననుసరించి, ప్రాణన్తి = చేష్టలు కలవారగుచున్నారు. ప్రాణః = ప్రాణవాయువు, భూతానామ్ = ప్రాణులకు, ఆయుః హి = జీవన హేతువు కదా! తస్మాత్ = జీవన హేతువు కనుక, సర్వాయుషమ్ = సర్వాయుషమని

(సర్వప్రాణులకు ఆయుర్హేతువని), ఉచ్యతే = చెప్పఁబడుచున్నది. యే = ఏ పురుషులు, ప్రాణం బ్రహ్మ = ప్రాణోపాధిక బ్రహ్మమును, ఉపాసతే = ఉపాసించుచున్నారో, తే = ఆ పురుషులు, సర్వమ్ ఆయుః = సమస్తమైన ఆయువును, యన్తి ఏవ = తప్పక పొందుచున్నారు. భూతానామ్, ప్రాణః, ఆయుః హి, తస్మాత్ సర్వాయుషమ్ ఉచ్యతే. ఇతి = ఈ ఉదాహృత శ్లోకము సమాప్తము.

తాత్పర్యము: అగ్నీంద్రాది దేవతలు సాత్త్వికులు. బ్రాహ్మణ క్షత్రియాది మనుష్యులు రాజసులు, గవాశ్వాది పశువులు తామసములు. వా రందఱు తమ తమ దేహముల మధ్యమున చేష్టలు కలిగియున్న ప్రాణము ననుసరించి స్వయముగ కూడ చేష్టలు కలిగియున్నారు (జీవించుచున్నారు). ప్రాణమే దేహమును చలింపఁజేయుచున్నది. "అథ ఖలు ప్రాణ ఏవ ప్రజ్ఞాత్మేదం శరీరం పరిగృహ్యో త్థాపయతి" = "ప్రజ్ఞాత్మయైన ప్రాణమే ఈ శరీరమును అంతటను గ్రహించి లేపుచున్నది' అని కౌషీతకోపనిషత్తు చెప్పుచున్నది. ప్రాణాభిమాని దేవతకు దేహధారణ విషయమున ఆకాశాది భూతాభిమాని దేవతలతోను, వాగాదీంద్రియాభిమాని దేవతలతోను సంవాదము జరుగు సమయమున "తాన్వరిష్ఠః ప్రాణ ఉవాచ మా మోహమాపద్యథాహ మేవైతత్పఞ్చ ధాఽఽత్మానం ప్రవిభజ్యైతద్బాణ మవష్టభ్య విధారయామి" = నేను మోహమును పొందలేదు. నేనే ఆత్మను పంచవిధములుగ విభజించి ఈ శరీరమును విశేషముగ ధరింపఁజేయుచున్నానని శ్రేష్ఠమైన ప్రాణము ఆ దేవతలతో చెప్పిన' దని అథర్వణికోపనిషత్తు నందు కూడ ఈ విధముగనే చెప్పఁబడినది.

దేవ మనుష్య పశ్వాది దేహములకు చేష్టను కలుగఁజేయునట్టి ప్రాణము సర్వప్రాణులకు ఆయుర్హేతువగుటచే సర్వాయుషమనెడి నామధేయము కలిగియున్నది. యథోక్త ప్రాణమయ కోశ జ్ఞాన మాత్రముచేత అన్నమయాత్మవాసనను విడువలేని యే పురుషులు ప్రాణోపాధిక బ్రహ్మము నుపాసింతురో, ఆధ్యాత్మిక ప్రాణోపాధిక బ్రహ్మోపాసనము వలన ఈ జన్మమునందు అపమృత్యువు తొలఁగుటచే సమస్తాయువును పొందుదురు. ఆధిదైవిక హిరణ్యగర్భాఖ్య ప్రాణోపాసనముచేతనైనచో జన్మాంతరమునందు స్వయముగనే హిరణ్యగర్భరూపు లగుచు మహాప్రళయ పర్యంతము సర్వాయువును పొందుదురు. ప్రాణమయ కోశ ప్రశంసకై "ప్రాణో హి భూతానామాయుః। తస్మాత్సర్వాయుష ముచ్యత ఇతి" అను వాక్యము పునరుక్తమైనది ఇందలి ఇతి శబ్దము ఉదాహృత శ్లోక సమాప్త్యర్థకము.

2. అర్థము: యః = ఇప్పుడు చెప్పఁబడిన ఏ ప్రాణమయము, అస్తి = కలదో, సః ఏషః ఏవ = ఆ యిదియే, తస్య పూర్వస్య = ఆ పూర్వోక్తమైన అన్నమయము యొక్క, శారీరః ఆత్మా = శరీరమునందలి ఆత్మ.

తాత్పర్యము: ఇప్పుడు చెప్పఁబడిన ప్రాణమయమే పూర్వోక్తమైన అన్నమయ కోశము యొక్క శరీరమువందు ఏర్పడిన ఆత్మ. ప్రాణమయ కోశమునకు ఆత్మత్వము దృఢముగ అనుభూతమైనప్పుడు అన్నమయ కోశమునందలి ఆత్మత్వ భ్రమ తొలఁగిపోవును. ఇక అన్నమయము శరీరము. ఆత్మ ద్వయ మసంభవము కనుక శరీరమైన స్వాత్మప్రాణమయము అను నిశ్చయ జ్ఞానము కలుగును.

3. అర్థము: తస్మాత్ వై = ఆ బ్రాహ్మణోక్తమే అయిన, ఏతస్మాత్ ప్రాణమయాత్ = ఈ ప్రాణమయ కోశముకంటె, అన్యః = ఇతరమైన, అన్తరః = అభ్యంతర దేశ వర్తియైన, మనోమయః ఆత్మా = మనోమయమైన ఆత్మ

విద్యతే = ఉంటున్నది. తేన = ఆ ప్రాణమయ కోశముచేత, ఏషః = ఈ మనోమయ కోశము, పూర్ణః = పూర్ణమైనది (వ్యాపించఁబడినది).

తాత్పర్యము: బ్రహ్మమునందు ఆశ్రితమై ఉన్నదియు, జగత్తునకు ఉపాదాన కారణమునైన మాయ త్రిగుణాత్మకము. అందు తమోగుణ భాగము అన్నమయ కారణ మగుటవలన ఆ అన్నమయ కోశమునందు అధికముగ జాడ్యమే ఉపలభ్యమాన మగుచున్నది. అచట క్రియాశక్తి కాని, జ్ఞానశక్తి కాని లేదు. మాయయందలి రజోగుణ భాగము ప్రాణమయ కారణ మగుటవలన ఆ ప్రాణమయము నందు క్రియాశక్తి ఉపలభ్యమాన మగుచున్నది. మాయయందలి సత్త్వగుణ భాగము మనోమయ విజ్ఞానమయానందమయ రూప కోశత్రయ కారణ మగుటవలన ఆ మూఁడు కోశములందు జ్ఞానశక్తి ఉపలభ్యమాన మగుచున్నది.

తమోమిశ్రమైన సత్త్వగుణము మనోమయ కారణమగుటచే మనోమయ కోశమునందు తామస భాగ ధర్మములైన రాగద్వేషాదులు ఉపలభ్యము లగుచున్నవి. రజోమిశ్రమైన సత్త్వగుణము విజ్ఞానమయ కోశ కారణమగుటచే విజ్ఞానమయ కోశము నందు యజ్ఞాదులైన వైదిక క్రియల యొక్కయు, కృష్యాదులైన లౌకిక క్రియలయొక్కయు కర్తృత్వ ముపలభ్యమగు చున్నది. శుద్ధ సత్త్వగుణము ఆనందమయ కోశ కారణమగుటచే ఆ ఆనందమయ కోశమునందు ప్రియాది శబ్ద వాచ్యములైన సుఖవిశేషములే ఉపలభ్యము లగుచున్నవి.

జ్ఞానశక్తి సహజముగ ఒక్కటే. అయినను తదవాంతర భేదముచే కరణశక్తి, కర్తృశక్తి, భోగశక్తి భేదముల వలన మూఁడు విధములుగా నున్నది. వానిలో కరణశక్తి జన్యము మనస్సు. తద్వికారమైన కామ సంకల్పాది వృత్తి సమూహము మనోమయము. కామము, సంకల్పము, విచికిత్స, శ్రద్ధ, అశ్రద్ధ, ధృతి, అధృతి, హ్రీ, ధీ, భీతి అను నివి వృత్తులు. ఈ వృత్తులన్నియు మనస్సే అని వాజసనేయమునందు ఆమ్నాతమైనది. ఆ విధముగ తృష్ణ స్నేహము, రాగము, లోభము ఇత్యాదులైన శ్రుత్యంతరములు కూడ ఉదాహరింపఁదగినవి.

అట్టి ఈ మనోమయ కోశము ప్రాణమయము కంటెను అభ్యంతరమైనది. కనుకనే మనస్సు మిక్కిలి సమీపస్థ మగుటవలన ఆత్మచైతన్యము సర్వాంతరమని అభివ్యక్త మగుచున్నది. తదభివ్యక్తి వశము వలన మనోమయ కోశమునకు ఆత్మత్వము సిద్ధించుచున్నది. ఆ అభ్యంతరమైన మనోమయ కోశముచే బాహ్యమైన ప్రాణమయ కోశము పూర్ణమై యున్నది. క్రియాశక్తి ఆపాదమస్తకము వ్యాప్తమై యున్న విధముగ జ్ఞానశక్తి కూడ వ్యాప్తమై యుంటున్నది. ఇచట అంతఃకరణమైన మనస్సుచే బాహ్యకరణములైన వాక్చక్షురాదులైన పదియు ఉపలక్షించఁబడుచున్నవి. కావున సమస్తములైన జ్ఞానేంద్రియములకు, కర్మేంద్రియములకు మనోమయ నామకమైన కోశమునందు అంతర్భావమని గ్రహింపఁదగినది. ఈ యింద్రియములు ఏకాదశ సంఖ్యాకములనియు, ఇవి పరమాత్మనుండి పుట్టినవనియు, వీనిలో మన ఇంద్రియము ముఖ్యమగుటచే ఆ పేరుతో మనోమయ కోశమని చెప్పఁబడు చున్నదనియు మీమాంసా శాస్త్రము నందు సిద్ధాంతీకరించఁబడినది.

4. అర్థము: సః వై = ప్రాణమయ కోశముకంటెను ఆభ్యంతరముగ ఆ ఉపదిష్టమే అయిన, ఏషః = ఈ మనోమయ కోశము, పురుషవిధః ఏవ = పంచావయవోపేతమైన పురుషాకారమే, భవతి = అగుచున్నది. తస్య = ఆ ప్రాణమయము యొక్క, పురుషవిధతామ్ = పురుషాకారత్వమును, అను = అనుసరించి, అయమ్ = ఈ మనోమయ కోశము, పురుషవిధః = పురుషాకారమైనది. తస్య = ఆ మనోమయ కోశమునెడి ఆత్మకు, యజుః ఏవ = యజుర్వేద గతమంత్రమే, శిరః = శిరస్థానీయము. ఋక్ = ఋగ్వేద గత ఋక్కు, దక్షిణః పక్షః = కుడి ఱెక్క. సామ = సామవేద గత సామము, ఉత్తరః పక్షః = ఎడమ ఱెక్క. అదేశః = విధాయకమైన బ్రాహ్మణవాక్యము, (ఆదిశ్యతే = విధీయతే అనేనేతి ఆదేశ ఇతి వ్యుత్పత్తిః) మనోమయ కోశ మధ్యభాగము. అథర్వాఙ్గిరసః = అథర్వ వేద గత మంత్రములు, పుచ్ఛం ప్రతిష్ఠా = పుచ్ఛమువలె ఐహికములైన ఇష్టప్రాప్త్యనిష్ట పరిహారములను గూర్చి సాధనము లగుటచే ప్రతిష్ఠా (స్థితి) హేతువులు. (అథర్వాఖ్యేన అఙ్గిరో నామకేన మహర్షిణా దృష్టాః చతుర్థవేదగతాః మన్త్రాః అథర్వాఙ్గిరసః).

తాత్పర్యము: ప్రాణమయ కోశముకంటె అభ్యంతరమున ఆత్మగా ఉపదిష్టమైన ఈ మనోమయ కోశము 'సంకల్పయామ్యహమ్' అని అనుభూయమాన మగుచున్నది. ఇది ఉపాపనమునకై పంచావయవోపేత పురుషాకారమై యున్నది. పూర్వమువలెనే మూసయందు ఉంచిన ద్రుతహిరణ్య న్యాయముచే ప్రాణమయము ననుసరించి ఈ మనోమయ కోశమునకు పురుషాకారత్వము సిద్ధ మగుచున్నది. దీని పంచావయవములలో యజుర్వేద మంత్రము శిరస్సు. ఋగ్వేదములోని ఋక్కు కుడి ఱెక్క. సామవేదములోని సామము ఎడమ ఱెక్క. బ్రాహ్మణ వాక్యము మనోమయ కోశ మధ్యభాగము. అథర్వ వేదములోని మంత్రములు ఐహికములైన ఇష్టప్రాప్తికి, అనిష్టపరిహారమునకు సాధనము లగుటచే పుచ్ఛమువలె ప్రతిష్ఠా (స్థితి) హేతువులు. యజురాదులు శబ్దరూపములే కాని, మనోరూపములు కావు. అయినను ఆ యజురాదులను ఆలోచించునట్టి మనోవృత్తి విశేషములు యజురాది శబ్దములచే ఉపలక్షింపఁబడుచున్నవి.

5. అర్థము: తత్ = ఆ యర్థమునందు, ఏషః శ్లోకః అపి = ఈ మంత్రము కూడ, భవతి = ఉంటున్నది.

తాత్పర్యము: "యతో వాచో నివర్తన్తే" అను ఈ చెప్పఁబడఁబోవు మంత్రము కూడ ఈ యర్థమునే చెప్పుచున్నది.

కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకము నందలి అష్టమ ప్రపాఠకమున తృతీయానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకేఽష్టమప్రపాఠకే చతుర్థోఽనువాకః ।

మూలము. [1] యతో వాచో నివర్తన్తే । అప్రాప్య మనసా సహ । ఆనన్దం బ్రహ్మణో విద్వాన్ । న బిభేతి కదాచనేతి । [2] తస్యైష ఏవ శారీర ఆత్మా । యఃపూర్వస్య । [3] తస్మాద్వా ఏతస్మా న్మనోమయాత్ । అన్యోఽన్తర ఆత్మా విజ్ఞానమయః । తేనైష పూర్ణః । [4] స వా ఏష పురుషవిధ ఏవ । తస్యపురుషవిధతామ్ । అన్వయం పురుషవిధః । తస్య శ్రద్ధైవ శిరః । ఋతందక్షిణః పక్షః । సత్యముత్తరః పక్షః । యోగ ఆత్మా । మహః పుచ్ఛంప్రతిష్ఠా । [5] తదప్యేష శ్లోకో భవతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకేఽష్టమ ప్రపాఠకే చతుర్థోఽనువాకః ॥ ౪ ॥

వేదార్థదీపిక

అవతారిక: తృతీయానువాకమున మనోమయ కోశము వివరించఁబడినది. ఆ మనోమయార్థము నందే ఒక మంత్రము ఈ చతుర్థానువాక ప్రారంభమున ఉదాహరించఁబడుచున్నది.

1. అర్థము: వాచః = వాచకములైన శబ్దములు, మనసా సహ = జ్ఞాపకమైన మనస్సుతో కూడ, అప్రాప్య = బ్రహ్మస్వరూపమైన ఆనందమును పొందక, యతః = ఏ బ్రహ్మానందము నుండి, నివర్తన్తే = నివృత్తము లగుచున్నవో, తస్య బ్రహ్మణః ఆనన్దమ్ = ఆ బ్రహ్మస్వరూపమైన ఆనందమును, విద్వాన్ = తెలిసికొనినవాఁడు అనఁగా- మనోమయోపాధి విశిష్ట బ్రహ్మానందమును ఉపాసించుచున్నవాఁడు, కదాచన = ఒకప్పుడును (ఇహలోక పరలోకము లందును), న బిభేతి = భయపడుట లేదు.

తాత్పర్యము: ఆ యా అర్థమునకు మనస్సు జ్ఞాపకము. శబ్దములు వాచకములు. అట్టి జ్ఞాపకమైన మనస్సుతో కూడ వాచకములైన శబ్దములు ఆనంద రూపమైన బ్రహ్మమును చెప్పలేక నివృత్తము లగుచుండును (మఱలుచుండును). అట్టి బ్రహ్మరూపమైన ఆనందమును మనోమయ కోశమును ఉపాధిగ చేసికొని ఉపాసించు వాఁడు ఒకప్పుడును భయపడడు. బ్రహ్మమందు జాతిగుణాదులు లేకుండుటచే వాచక శబ్దప్రవృత్తి ఉండదు. మనస్సు కూడ వస్తువులను సంకల్పించునప్పుడు "ఇది ఇటువంటిది. అది అటువంటిది" అని

సంకల్పించు చుండుమ. ఈ ఉభయము బ్రహ్మమందు లేదు కనుక మనస్సు కూడ బ్రహ్మనుండి నివృత్తమగును. పూర్వము అన్నమయోపాధి విశిష్టమును, ప్రాణమయోపాధి విశిష్టమునైన బ్రహ్మ యొక్క ఉపాసనము చెప్పఁబడిన విధముగనే ఇచట కూడ మనోమయోపాధి విశిష్ట బ్రహ్మోపాసనము వివక్షితమైనది. అట్లు కానిచో యజురాదులందు శిరః పక్షాది కల్పనా వైయర్థ్యము ప్రసక్తమగును.

'విద్వాన్' అను చోట 'విది' ధాతువు ఉపాసన వాచకము. విద్యుపాస్తి క్రియలు ఉపాస్తి ప్రకరణమునందు పర్యాయములుగా చూపఁబడినవి. ఈ విషయము అవృత్త్యధికరణము నందు భాష్యకారులచే ఉదాహరించఁబడినది. క్వచిద్విదినోపక్రమ్యోపాసినోపసంహరతి- "యస్తద్వేద యత్స వేద" ఇత్యత్ర "అను మ ఏతాం భగవో దేవతాం శాధి యాం దేవతా ముపాస్మే" ఇతి। క్వచిదుపాసినోపక్రమ్య విదినోపసంహరతి। యథా- "మనో బ్రహ్మేత్యుపాసీత।" ఇత్యత్ర "భాతి చ తపతి చ కీర్త్యా యశసా బ్రహ్మవర్చసేన య ఏవం వేద" ఇతి. ఇచట మొదటి ఉదాహరణము నందు విది ధాతువుతో ఉపక్రమించి ఉపాసితో ఉపసంహారము చేయఁబడినది. రెండవ ఉదాహరణమునందు ఉపాసి ధాతువుతో ఉపక్రమించి విది ధాతువుతో ఉపసంహారము చేయఁబడినది. కనుక ఇచట వేదన మనఁగా ఉపాసనము. బ్రహ్మోపాసనము చేత ఇహమునందు వరము నందును భీతి ఉండదు. నిరంతరము బ్రహ్మోపాసనము చేయువానికి రాగద్వేషాద్యవసరము లేదు కనుక బహిక భీతి ఉండదు. క్రమముక్తి కలుగును కనుక అముష్మిక భీతి ఉండదు. ఈ ఉభయమును వివక్షించియే 'కదాచన' అని చెప్పఁబడినది.

2. అర్థము: యః = ఇప్పుడు చెప్పఁబడిన ఏ మనోమయము, అస్తి = కలదో, సః ఏషః ఏవ = ఆ యిదియే, తస్య పూర్వస్య = ఆ పూర్వోక్తమైన ప్రాణమయము యొక్క, శారీరః ఆత్మా = శరీరమునందలి ఆత్మ.

తాత్పర్యము: ఇప్పుడు చెప్పఁబడిన మనోమయమే పూర్వోక్తమైన ప్రాణమయ శరీరమునందలి ఆత్మ. మనోమయ కోశమునకు ఆత్మత్వము దృఢముగ అనుభూత మైనప్పుడు ప్రాణమయ కోశమునందలి ఆత్మత్వ భ్రమతొలఁగి పోవును. ఇఁక ప్రాణమయము శరీరము. శరీరియైన స్వాత్మ మనోమయము అను నిశ్చయ జ్ఞానము కలుగును.

3. అర్థము: తస్మాత్ వై = ఆ బ్రాహ్మణోక్తమే అయిన, ఏతస్మాత్ మనోమయాత్ = ఈ మనోమయ కోశముకంటె, అన్యః = ఇతరమైన, అన్తరః = అభ్యంతర దేశవర్తియైన, విజ్ఞానమయః ఆత్మా = విజ్ఞానమయమైన ఆత్మ, విద్యతే = ఉంటున్నది. తేన = ఆ మనోమయ కోశముచేత, ఏషః = ఈ విజ్ఞానమయ కోశము, పూర్ణః = పూర్ణమైనది.

తాత్పర్యము: కామ సంకల్పాది వృత్తి సమూహ రూపమైన మనోమయ కోశము ప్రత్యగాత్మోపాధి యగుటవలన ఆత్మగా తృతీయానువాకమున ఉపదేశించఁబడినది. 'అహం కామయే' = 'నేను కోరుచున్నాను' 'అహం సంకల్పయామి' = 'నేను సంకల్పించుచున్నాను' అని యీ విధముగ అనుభూయమాన మగుచున్న అట్టి ఈ మనోమయ కోశము కంటె అభ్యంతరమును విజ్ఞానమయ నామకమునైన ఆత్మ ఇతరము ఒకటి కలదు. అంతర్భాగమున

ఉన్నట్టి ఆ విజ్ఞానమయ కోశముచే బహిస్థితమైన మనోమయ కోశము పూర్ణమై ఉంటున్నది. సత్త్వగుణ కార్యమైన జ్ఞానశక్తియందు తమోమిశ్ర భాగము రాగద్వేషాది తామస ధర్మోపేతమైన మనస్సు అయిన విధముగ రజోమిశ్ర భాగము రాజస కర్తృత్వ ధర్మోపేతమైన విజ్ఞాన మగుచున్నది. మనోవృత్తుల మధ్యమున 'అహం కర్తా' = 'నేను కర్తను' అనునట్టి ఈ విధమైన వృత్తిజ్ఞానము కర్తృత్వ ధర్మోపేతమైన ఏ వస్తువునకు గ్రాహక మగునో, ఆ వస్తువు విజ్ఞానము. విజ్ఞానము యొక్క వికారము విజ్ఞానమయము.

రజోమిశ్ర సత్త్వగుణ కార్యమైన విజ్ఞానము అహంప్రత్యయ విషయమైన అభిమంతగా విక్రియ మగును. ఆ యీ అభిమంతను సర్వజనులు అహంప్రత్యయ విషయముగా చేయుచున్నారు. ఇదంప్రత్యయము, అహంప్రత్యయము అని మనఃప్రత్యయము రెండు విధములుగా నున్నది. ఇదంప్రత్యయః = ఇది అను జ్ఞానము. అహంప్రత్యయః = నేను అను జ్ఞానము. ఇదం ప్రత్యయము బహిర్ముఖ మగుటచే ప్రమాతకు అన్యపదార్థమును విషయమునుగా చేయుచున్నది. అంతర్ముఖమైన అహం ప్రత్యయమైనచో ప్రమాతనే విషయమునుగా చేయుచున్నది. ఈ అహం ప్రత్యయ విషయుఁడైన అభిమంతయు, ప్రమాణ వ్యవహారములం దన్నిటియందు ప్రమాతయునైన యతఁడే ఇచట విజ్ఞానమయ శబ్దవాచ్యుఁడు. ఈ విషయము నుద్దేశించియే ఆథర్వణికులు "చక్షుశ్చ ద్రష్టవ్యం చ శ్రోత్రం చ శ్రోతవ్యం చ" అని యీ విధముగ ప్రమాణ ప్రమేయ సముదాయమును క్రమముగఁ జెప్పి సర్వ వ్యవహార కర్తను వేఱుగానే విస్పష్టముగ "ఏష హి హి ద్రష్టా స్పష్టా శ్రోతా ఘ్రాతా రసయితా మన్తా బోద్ధా కర్తా విజ్ఞానాత్మా పురుషః" అని చెప్పిరి. ఒక వస్తువును చూచుటయందు చక్షుస్సు ప్రమాణము. చూడఁబడు వస్తువు ప్రమేయము. శ్రోత్రము ప్రమాణము. శ్రోతవ్యము (వినఁదగినది) ప్రమేయము. ఈ విజ్ఞానమయాత్మయైన పురుషుఁడే ద్రష్ట స్పష్ట (స్పృశించువాఁడు. స్పృశించుటలో త్వక్కు సాధనము. స్పృశించఁబడు వస్తువు ప్రమేయము.) శ్రోత, ఘ్రాత, (ఆఘ్రాణించువాఁడు ఘ్రాణేంద్రియము సాధనము. ఆఘ్రాణించఁబడునది ప్రమేయము). రసయిత, (రుచిచూచువాఁడు). మంత, (మననము చేయువాఁడు). బోద్ధ, కర్తయు అగుచున్నాఁడని యర్థము.

వాజసనేయులు కూడ ఈ విధముగ చెప్పుచున్నారు- "యోఽయం విజ్ఞానమయః ప్రాణేషు హృద్యన్తర్జ్యోతిః పురుషః స సమానః సన్నుభావధిం సంచరన్నమను స్వయమపి లోకావుభౌ సంచరతి ధ్యాయతీవ లేలాయతీవ" = విజ్ఞానమయోపాధికుఁడును, చైతన్య జ్యోతి స్వరూపుఁడునైన పురుషుఁడు ఆ ఉపాధితో కూడినవాఁడై సంచరించుచున్న ఉపాధి వనుసరించి స్వయముగ కూడ రెండు లోకములను సంచరించుచుండును. తాను సంచరించకున్నను ఉపాధి సంచారముచేత కూడ సంచరించుచున్నవాని వలె గోచరించుచుండును. ఈ యర్థము 'ధ్యాయతీవ లేలాయతీవ' అను పదములందలి ఇవ శబ్దముచే స్పష్టీకరించఁబడుచున్నది. ఉపాధి ధ్యానించుచుండఁగా చిదాత్మ కూడ ధ్యానించుచున్నది వలె గోచరించుచుండును. ఉపాధి చలించు చుండఁగా చిదాత్మ కూడ చలించుచున్నదివలె ఉపలభ్యమాన మగుచుండును. ఈ విధముగనే ఉపాధి ప్రయుక్తమైన ఉత్క్రాంతి గమనాగమనాది సంసారమును వ్యాస భగవానులు "తద్గుణసారత్వాత్తు తద్వ్యపదేశః" అని సూత్రించిరి. ఫలితముగ విజ్ఞానమయోపాధి యందు ఉంటున్న కర్తృత్వము కూడ ఆత్మయందు ఆరోపించఁబడు చున్నదని గ్రహించఁదగినది.

అట్టి కర్తృత్వశక్తి యుక్తమైన విజ్ఞానమయ కోశము కరణత్వశక్తి యుక్తమైన మనోమయ కోశముకంటె అభ్యంతరమైనది. మనస్సుతో కూడిన ఏకాదశేంద్రియ తత్త్వములు, పంచవృత్తులతో కూడిన ప్రాణతత్త్వము అను నివియే లింగశరీరముగా మీమాంసా శాస్త్రమునందు విచారించఁబడినది కదా! విజ్ఞాన మనెడి మఱియొక తత్త్వము నంగీకరించుట యెందుకు? అను ప్రశ్న ఉదయించుచున్నది. ప్రాణపాదము నందు విచారించఁ బడకున్నను, తత్పూర్వ పాదమునందు "తద్గుణసారత్వాత్" ఇత్యాదికముచే విజ్ఞానము భిన్న తత్త్వముగా విచారించఁబడినది. విజ్ఞాన మనెడి బుద్ధితత్త్వము మఱియొకటి అంగీకరించఁబడినను లింగశరీరమునకు సప్త దశ సంఖ్య పూరించఁబడుచున్నది. "అపఞ్చీకృత పఞ్చ మహాభూతాని తత్కార్యం చ సప్తదశకం లిఙ్గమ్" అని భగవత్పాదులచే ఆ సప్తదశ సంఖ్య ఉదాహరించఁ బడినది.

"జ్ఞానేన్ద్రియాణి పఞ్చైవ తథా కర్మేన్ద్రియాణ్యపి । వాయవః పఞ్చ బుద్ధిశ్చ మనః సప్తదశం విదుః" ॥ అని ఆ సంఖ్య యొక్క సంఖ్యేయములైన తత్త్వములు విశ్వరూపాచార్యులచే చూపఁబడినవి. సంశయాత్మకము మనస్సు. నిశ్చయాత్మకము బుద్ధి. అభిమానాత్మకము అహంకారము. చేతనాత్మకము చిత్తము. ఇవి ఈ నాలుగు వృత్తుల లక్షణములు. వృత్తి మాత్ర స్వరూపములైన మనోమయ విజ్ఞానమయములు అన్నమయ ప్రాణమయముల వలె పృథక్ తత్త్వములు కాకుండుటచే ఆ యుభయమునకు అంతర్బహిర్భావము యుక్తము కాదను శంక ఒకటి కలుగవచ్చును. కరణ రూపముచేతను కర్తృ రూపముచేతను ఆ రెండింటికి తత్త్వభేదము నంగీకరించవలెను కనుక శంక పరిహృత మగును.

పూర్వోక్తములైన మనో బుద్ధ్యాదులు నాలుగును కరణము యొక్క వ్యాపార విశేషములే. కర్తృరూప తత్త్వము కరణము కంటె భిన్నమైనదియే. ఆ కర్తృరూప తత్త్వము బుద్ధి శబ్దముచేతను, విజ్ఞాన శబ్దము చేతను, అహం శబ్దముచేతను అచటచట వ్యవహరించఁ బడుచున్నది. "ఆత్మానం రథినం విద్ధి శరీరం రథమేవ తు । బుద్ధిం తు సారథిం విద్ధి మనః ప్రగ్రహమేవ చ । ఇన్ద్రియాణి హయానాహు ర్విషయాంస్తేషు గోచరాన్" = "చిదాత్మ రథస్వామి. బుద్ధి సారథి. ఆ బుద్ధి అచిద్రూపము. దర్పణ సదృశము. చైతన్య ప్రతిబింబమునకు కాని, కర్తృత్వ ధర్మమునకుఁ గాని ఆధారభూతము. అది చిచ్ఛాయతో కూడియుండుటచే చేతన అయి కర్తృత్వము చేతను సారథివలె స్వతంత్ర యగుచు ప్రగ్రహ రూపమైన మనోరూప కరణముచే హయసదృశములైన ఇంద్రియములను నియమనము చేయుచు రథసదృశమైన శరీరమున నడుపుచున్నది. (ప్రగ్రహములు = పగ్గములు. హయములు = గుఱ్ఱములు). ఈ విధముగ కఠోపనిషత్తునందు చెప్పఁ బడినది. కనుక ఇచట బుద్ధి మనస్సులకు తత్త్వ భేదము కలదు. "ఇన్ద్రియేభ్యః పరాహ్యర్థా అర్థేభ్యశ్చ పరం మనః । మనసస్తు పరా బుద్ధిః" అని ఆ కఠోపనిషత్తునందే బుద్ధికి అతిశయత్వ వివక్షచే ఉత్కర్ష ఆమ్నాతమైనది.

ఇతఁడే కర్తయు, భోక్తయు, నైయాయికు లంగీకరించిన జీవాత్మ. సాంఖ్యుల మతమున అంతఃకరణము త్రివిధము. వానిలో ఇంద్రియములకు ఏకాదశ సంఖ్యా పూరకమైన మనోనామకము ఒకటి. అహంకార తత్త్వము రెండవది. అభిమానము అహంకారమని దాని లక్షణముగా చెప్పుచున్నారు. మహత్తత్త్వము మూడవది. వీనిలో చిచ్ఛాయతో కూడిన అహంకారము ఇచట విజ్ఞానమయము. ఆ విజ్ఞానమయముచేత

మనోమయము పూర్ణమై యుండుటవలన, మనోమయ వ్యాప్త ప్రాణమయముచే పూర్ణమైన అన్నమయమందు కూడ ఆపాదమస్తకము 'అహం మనుష్యఃడను' = 'నేను మనుష్యుఁడను' అని అభిమానము ఉపలభ్యమగుచున్నది.

4. అర్థము: సః వై = మనోమయకోశము కంటెను ఆభ్యంతరముగ ఆ ఉపదిష్టమే అయిన, ఏషః = ఈ మనోమయ కోశము, పురుషవిధః ఏవ = పంచావయవోపేతమైన పురుషాకారమే, భవతి = అగుచున్నది. తస్య = ఆ మనోమయము యొక్క, పురుషవిధతామ్ = పురుషాకారత్వమును, అను = అనుసరించి, అయమ్ = ఈ విజ్ఞానమయ కోశము, పురుషవిధః = పురుషాకారమైనది. తస్య = ఆ విజ్ఞానమయ మనెడి ఆత్మకు, శ్రద్ధైవ = శ్రద్ధయే, శిరః = శిరస్సు. ఋతమ్ = మనస్సుచే యథార్థవస్తు చింతనము చేయుట, దక్షిణః పక్షః = కుడి ఱెక్క. సత్యమ్ = వాగింద్రియముచే యథార్థమును పలుకుట, ఉత్తరః పక్షః = ఉత్తర (ఎడమ) పక్షము. యోగః = చిత్తవృత్తి నిరోధము (సంప్రజ్ఞాతాసంప్రజ్ఞాత సమాధి ద్వయము), ఆత్మా = విజ్ఞానమయము యొక్క మధ్యభాగము. మహః = హిరణ్యాఖ్య రూపమైన (అవ్యాకృతము యొక్క ప్రథమకార్య రూపమైన) మహత్తత్త్వము, పుచ్ఛం ప్రతిష్ఠా = పుచ్ఛమువలె సమస్తములైన అహంప్రత్యయ గమ్యములైన కర్త్రాత్మలకు సమష్టి రూపమున స్థితిహేతువు. ఇచట ఋత సత్య శబ్దములచే తత్తత్కర్తృత్వాభిమాన రూపమైన వృత్తిద్వయము వివక్షితమైనది. శ్రద్ధా = గురువుచేతను, శాస్త్రముచేతను అభిహితమైన తత్త్వమునందు, తదవబోధోపాయము లందును పరమ విశ్వాసము.

తాత్పర్యము: పూర్వోక్త ప్రకారముగ శ్రుతులయందు, నైయాయికాది మతములందును, లోక వ్యవహారమునందును ప్రసిద్ధుఁడుగానున్న ఆ కర్తయే 'నేను కర్తను' అని అనుభూయమాన మగుచున్న ఈ విజ్ఞానమయము. అది శిరః పక్షాది కల్పనచే ఉపాసితమైన మనోమయము ననుసరించి స్వయముగ కూడ తాత్త్వికప్రతిమా న్యాయముచే శిరః పక్షాది కల్పనచే పురుషాకారమే అగుచున్నది. శ్రద్ధాదులు వృత్తిరూపము లగుటచే మనోమయము యొక్క కార్యము లగుచున్నవి. అయినను విజ్ఞానమయము కర్త కనుక కరణమైన మనస్సునకు, ఆ మనోవృత్తులకును స్వామి యగుటచే మనోవృత్తులు ఈ విజ్ఞానమయ కోశీయములు కూడ అగుచున్నవి. ఈ అభిప్రాయముతోనే విజ్ఞానమయమునకు శ్రద్ధ శిరస్సుగా చెప్పఁబడినది. మిగిలిన తాత్పర్యము అర్థమునందే వివరించఁబడినది. విజ్ఞానమయము నందు స్వాత్మత్వ బుద్ధిదార్ఢ్యముకొఱకు ఉపాసనమును విధింపఁబోవుచు శ్రుతి ఇచట ఉపాస్యరూపమును నిరూపించినది.

5. అర్థము: తత్ = ఆ యర్థమునందు, ఏషః శ్లోకః అపి = ఈ మంత్రము కూడ, భవతి = ఉంటున్నది.

తాత్పర్యము: "విజ్ఞానం యజ్ఞం తనుతే" అను ఈ చెప్పఁబడఁబోవు మంత్రము కూడ ఆ యర్థమునే చెప్పుచున్నది.

కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకమునందలి అష్టమ ప్రపాఠకము నందు చతుర్థానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకేఽష్టమప్రపాఠకే పఞ్చమోఽనువాకః ।

మూలము. [1] విజ్ఞానం యజ్ఞం తనుతే। కర్మాణి తనుతేఽపి చ। విజ్ఞానం దేవాః
సర్వే। బ్రహ్మ జ్యేష్ఠముపాసతే। విజ్ఞానం బ్రహ్మ చేద్వేద। తస్మాచ్చేన్న
ప్రమాద్యతి। శరీరే పాప్మనో హిత్వా। సర్వాన్కామాన్సమశ్నుత ఇతి।
[2] తస్యైష ఏవ శారీర ఆత్మా యః పూర్వస్య। [3] తస్మాద్వా ఏతస్మా
ద్విజ్ఞానమయాత్। అన్యోఽన్తర ఆత్మాఽఽనన్దమయః। తేనైష పూర్ణః।
[4] స వా ఏష పురుషవిధ ఏవ। తస్య పురుషవిధతామ్। అన్వయం పురుష
విధః। తస్య ప్రియమేవ శిరః। మోదో దక్షిణః పక్షః। ప్రమోద ఉత్తరః
పక్షః। ఆనన్ద ఆత్మా। బ్రహ్మ పుచ్ఛం ప్రతిష్ఠా। [5] తదప్యేష శ్లోకో భవతి॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకేఽష్టమప్రపాఠకే పఞ్చమోఽనువాకః॥ ౫॥

వేదార్థదీపిక

1. అర్థము: విజ్ఞానమ్ = కర్తృత్వ శక్తియుక్తమైన విజ్ఞానము, యజ్ఞమ్ = జ్యోతిష్టోమాదికమైన యజ్ఞమును, తనుతే = అనుష్ఠించుచున్నది. చ = మఱియు, కర్మాణ్యపి = కృషి వాణిజ్యాదులైన లౌకిక కర్మలను కూడ, తనుతే = చేయుచున్నది. సర్వే దేవాః = ఇంద్రాది సర్వ దేవతలు, విజ్ఞానమ్ = విజ్ఞానమును, జ్యేష్ఠం బ్రహ్మ = జ్యేష్ఠ బ్రహ్మ రూపమున, ఉపాసతే = ఉపాసించుచున్నారు. విజ్ఞానం బ్రహ్మ = విజ్ఞానోపాధిక బ్రహ్మను, వేద చేత్ = ఉపాసించినచో, తస్మాత్ = ఆ విజ్ఞానోపాధిక బ్రహ్మమండి, న ప్రమాద్యతి చేత్ = ప్రమాదము చెందనిచో, శరీరే = శరీరమునందు, (వర్తమానః ఏవ సన్ = ఉంటున్నవాఁడే యగుచు), పాప్మనః = పాపములను, హిత్వా = పరిత్యజించి, సర్వాన్ కామాన్ = సర్వభోగములను, సమశ్నుతే = బాగుగ అనుభవించును. ఇతి = ఈ మంత్రము, సమాప్తము.

తాత్పర్యము: పూర్వము చెప్పఁబడిన కర్తృత్వ శక్తియుక్తమైన విజ్ఞానము జ్యోతిష్టోమాది యజ్ఞములను విస్తరింపఁజేయుచున్నది. మఱియు ఆ విజ్ఞానము కృషి వాణిజ్యాది లౌకిక కర్మలను కూడ చేయుచున్నది. ఏతదీయమైన అనుష్ఠానము తత్సాక్షియైన చిదాత్మయందు భ్రాంతిచే కల్పించఁబడుచున్నది. అట్టి యీ లౌకిక వైదిక సర్వ క్రియా కర్తృరూపమైన ఆధ్యాత్మిక విజ్ఞానమును ఇంద్రాది దేవతలందఱు జ్యేష్ఠబ్రహ్మ రూపమున ఉపాసించుచున్నారు. జ్యేష్ఠ బ్రహ్మ మనఁగా- మహత్తత్త్వ రూపమును, హిరణ్యగర్భాఖ్యమునైన ప్రథమోత్పన్న

జ్యేష్ఠశరీరము. ఈ విషయమునే "స యో హైతన్మహః ప్రథమజం యక్షమ్" అను శ్రుతిచెప్పుచున్నది. (యక్షమ్ = పూజ్యము.) ఆ విధముగ 'హిరణ్యగర్భః సమవర్తతాగ్రే" అను శ్రుతి కూడ ప్రతిపాదించుచున్నది.

స వై శరీరీ ప్రథమః స వై పురుష ఉచ్యతే।
ఆదికర్తా స భూతానాం బ్రహ్మాగ్రే సమవర్తత॥" = అతఁడే ప్రథమ శరీరి. అతఁడే పురుషుఁడుగా చెప్పఁబడుచున్నాఁడు. అతఁడు ప్రాణులకు ఆదికర్త. ఆ బ్రహ్మ ప్రథమమున ఉండెను' అను స్మృతియు పూర్వోక్తార్థమునే చెప్పుచున్నది.

ఇంద్రాదులవలె ఏ పురుషుఁడు విజ్ఞానోపాధిక బ్రహ్మమును ఉపాసించునో, ఆ ఉపాసకుఁడు యావజ్జీవము ఆ విజ్ఞానోపాధిక బ్రహ్మము నుండి ప్రమాదమును చెందఁడో, అనఁగా ఉక్తవిధముగ "బ్రహ్మాఽహమస్మి" అను ప్రత్యయ (జ్ఞాన) ప్రవాహమును విడచి "నేను మనుష్యుఁడను, కర్తను, భోక్తను, సుఖిని, దుఃఖిని అను ప్రాకృతజన వ్యవహార రూపమైన ప్రమాదమును చేయనిచో, అప్పుడితఁడు శరీరమునందు ఉండుచునే భావిజన్మ రూప దుఃఖహేతువులైన సర్వపాపములను పరిత్యజించి బ్రహ్మలోకము నందు సంకల్ప మాత్రముననే సంపాదించఁబడిన సర్వ భోగముల ననుభవించి తత్త్వజ్ఞానము ఉదయించఁగా విముక్తుఁడగును.

2. అర్థము: యః = ఇప్పుడు చెప్పఁబడిన ఏ విజ్ఞానమయము, అస్తి = కలదో, సః ఏషః ఏవ = ఆ యిదియే, తస్య పూర్వస్య = ఆ పూర్వోక్తమైన మనోమయము యొక్క, శారీరః ఆత్మా = శరీరమునందలి ఆత్మ.

తాత్పర్యము: ఇప్పుడు చెప్పఁబడిన విజ్ఞానమయమే పూర్వోక్తమైన మనోమయ శరీరమందలి ఆత్మ. విజ్ఞానమయ కోశమును తెలిసికొని ఉపాసించిన వానికి మనోమయమందు శరీరత్వబుద్ధి దార్ఢ్యము పర్యవసన్న మగును. అనఁగా మనోమయమందలి ఆత్మత్వ భ్రమ తొలఁగిపోవును. ఇఁక మనోమయము శరీరము. శరీరియైన స్వాత్మ విజ్ఞానమయము అను నిశ్చయ జ్ఞానము కలుగును.

3. అర్థము: తస్మాత్ వై = ఆ బ్రాహ్మణోక్తమే అయిన, ఏతస్మాత్ విజ్ఞానమయాత్ = ఈ విజ్ఞానమయ కోశముకంటె, అన్యః = ఇతరమైన, అన్తరః = అభ్యంతర దేశవర్తియైన, ఆనన్దమయః ఆత్మా = ఆనందమయమైన ఆత్మ, విద్యతే = ఉంటున్నది. తేన = ఆ విజ్ఞానమయ కోశముచేత, ఏషః = ఈ ఆనందమయ కోశము, పూర్ణః = పూర్ణమైనది.

తాత్పర్యము: విజ్ఞానమయ కోశమునందు కూడ ఆత్మత్వ బుద్ధిని వారించుటకు ఇచట శ్రుతి ఆనందమయము నుపదేశించుచున్నది. ఆనందము పరబ్రహ్మము యొక్క స్వరూపము. "ఆనన్దో బ్రహ్మేతి వ్యజానాత్" = 'ఆనందము బ్రహ్మయని తెలిసికొనవలెను. ఇత్యాది శ్రుతి వాక్యములు ఈ విషయమునే చెప్పుచున్నవి. ఆ ఆనందము యొక్క వక్ష్యమాణ ప్రియ మోదాది సమూహ రూపమైన వికారము ఆనందమయము. ఆనందము నిర్వికారమే అయినను ఘటాద్యుపాధులచే ఆకాశమువలె సాత్త్వికాంతఃకరణ వృత్త్యుపాధులచే పరిచ్ఛేదము కల్పించఁబడఁగా ప్రియాది రూపముచే వికృతి మగును. ఆ ఈ ఆనందమయము కర్తృత్వాభిమాన యుక్తమైన

విజ్ఞానమయముకంటె అభ్యంతరమైన ఆత్మ అన్యమే. ఆ ఆనందమయముచే ఈ పూర్వోక్త విజ్ఞానమయము పూర్ణమైనది.

ప్రాణమయముచే వ్యాప్తమైన సర్వదేహమునందు ప్రాణమయ కార్యమైన చలనము ఉపలభ్య మగుచున్న విధముగను, మనోమయముచే వ్యాప్తమైన ప్రాణ విశిష్ట సర్వదేహమునందు మనః కార్యమైన చేతనత్వ లక్షణమైన జ్ఞానశక్తి ఉపలభ్య మగుచున్న విధముగను, విజ్ఞానమయముచే వ్యాప్తమైన మనః ప్రాణోభయ విశిష్టమైన సర్వదేహమునందు 'అహం కర్తా' = 'నేను కర్తను' అను కర్తృత్వము ఉపలభ్యమగుచున్న విధముగను ఆనందమయముచే వ్యాప్తమైన విజ్ఞాన మనః ప్రాణ విశిష్టమైన దేహము నందలి హస్త పాదాదులందు సుఖవిశేషములు ఉపలభ్యము లగుచున్నవి. ఇదియే ఆనందమయ పూర్ణత్వము. సుఖముపలె దుఃఖము కూడ ఉపలభ్యమగు చున్నది కదా! అన్నచో అగుఁగాక. దుఃఖాత్మ వృత్తికి హేతువైన మనోమయముచే దేహమునకు పూర్ణత్వము ఉండుటచే అది ఉపపన్న మగుచున్నది. దుఃఖము మనోమయ ధర్మమని, సుఖము ఆనందమయ ధర్మమని మున్ముందు సవిశేషముగ స్పష్టీకరించఁబడును.

ఈ ఆనందము దుఃఖనివృత్తి (దుఃఖాభావ) రూపమా? లేక భావ రూపమా? లోకమునందు క్షుత్పిపాసా రోగాదులవలన కలిగిన దుఃఖము నివృత్త మైనప్పుడు సుఖ బుద్ధి కలుగుచుండుటచే ఆనందము దుఃఖాభావ రూపమే యనుట సమర్థనీయము కాదు. హఠాత్తుగా వీణావాదమును వినఁగానే దుఃఖపరామర్శము లేకుండఁగనే ఆనందము భాసించుటచే ఆనందము భావరూపమే యని స్పష్ట మగుచున్నది. ఆనందము భావరూపమైనచో ఆ ఆనందము క్రియారూపమా? లేక, గుణరూపమా? లేక, ఒకానొక పదార్థమునకు ప్రతిబింబమా? లేక, ఒక పదార్థముతో కూడియుండునదియా? లేక, ఇతరముతో కలిసియుండని స్వతంత్ర పదార్థమా?

'టు నది = సమృద్ధౌ' అను ధాతువు నుండి ఆనంద శబ్దము పుట్టుటచే ఆనందము క్రియారూపమని శబ్దవ్యుత్పత్తినిఁబట్టి తెలియుచున్నది. కౌషీతకులు కర్మేంద్రియములలో ఉపస్థేంద్రియమునకు (గుహ్యేంద్రియమునకు) ఆనందము విషయమని చెప్పుచున్నారు. "ప్రజ్ఞయోపస్థం సమారుహ్యోపస్థేనా నవ్యం రతిం ప్రజాతి చాప్నోతి" అను శ్రుతి వాక్యము. ఉపస్థ వలన కలిగిన ఆనందక్రియయే వ్యాప్యమైన శరీరావయవ సంయోగము ఇచట ఆనంద శబ్దముచే చెప్పఁబడుచున్నది. సంయోగ కాలీనమైన క్రీడ రతి. సంయోగ ఫలభూత ప్రజోత్పత్తి ప్రజాతి. వాగాదీంద్రియ జన్యములైన అభివదనాదులు క్రియా విశేషములైన విధముగ ఉపస్థజన్యమైన ఆనందము కూడ క్రియావిశేషమని కౌషీతకుల సిద్ధాంతము. సాంఖ్యులు కూడ ఆ విధముగనే "వచనాదాన విహరణోత్సర్గానన్దాస్తు పఞ్చానామ్" = వాక్ పాణి పాద పాయూపస్థలైన అయిదు కర్మేంద్రియములకు వరుసగా వచనము (వచించుట), ఆదానము (తీసికొనుట) విహరణము (విహరించుట), ఉత్సర్గము (ఉత్సర్జించుట), ఆనందము (ఆనందించుట) అను క్రియలు విషయములని చెప్పుచున్నారు.

ఆథర్వణికులు కూడ ఇప్పుడు చెప్పఁబడిన క్రియా విశిష్టములైన కర్మేంద్రియ విషయములను "వాక్చ వక్తవ్యం చ హస్తౌ చాఽదాతవ్యం చోపస్థశ్చాఽనన్దయితవ్యం చ పాయుశ్చ విసర్జయితవ్యం చ పాదౌ చ గన్తవ్యం చ" అని యీ విధముగ చెప్పుచున్నారు. ఆ ఆనందము కర్తృత్వ భోక్తృత్వోపేతమైన ఆత్మకు మనస్సంయోగ జన్యమైన గుణమని వైశేషికుల మతము. విషయసుఖము దుఃఖమిశ్రితమై యుండును కనుక అది దుఃఖమే యగును. సుఖము యొక్క సాధన సంపాదన ప్రయాసము చేతను, తారతమ్యముచేతను, వినాశముచేతను దుఃఖము కలుగుచుండుటచే ఆ ఆనందము దుఃఖానుషంగమగును. మోక్షదశయందైతే ఆత్మగుణమైన నిత్యసుఖము ఆత్మగుణమైన జ్ఞానమునకు విషయమగును. కనుక మోక్షము పురుషార్థమని నైయాయికులలో కొందఱి మతము.

"ఏషోఽస్య పరమ ఆనన్దః । ఏతస్యైవాఽనన్దస్యాన్యాని భూతాని మాత్రాముపజీవన్తి" = 'ఆత్మస్వరూప భూతమును, స్వతంత్రద్రవ్యమునైన నిత్యానందము యొక్క లేశము విషయానందమని శ్రుతి చెప్పుచున్నది. ఒకానొక యోగి ఈ యర్థమునే తన వివేకముగా ప్రకటించుచు ఈ విధముగ చెప్పెను.

"ఆవన్దదుగ్ధోదధి మధ్యవర్తీ కణాంస్తదీయా న్విషయా నలోత్థాన్ ।
ఆస్వాదయ న్కామమియన్త మేవం వృథాక్యనైషం హి విమూఢచేతాః ॥" = 'నేను మూఢుఁడనై ఆనంద మనెడి క్షీరసముద్ర మధ్యమునందు ఉండి తదీయ లేశముల నాస్వాదించుచు ఇంతకాలమును వ్యర్థముగ గడపితిని'.

ప్రతిబింబము, అవచ్ఛిన్నము అను భేదములచే ఈ పూర్వోక్తమైన ఆనందలేశము రెండు విధములుగా మున్నది. పూర్వాచార్యులు ప్రతిబింబరూపమైన ఆనందలేశమును ఈ విధముగ ఉదాహరించిరి- 'విషయానందము బ్రహ్మానందలేశ రూపమైనది. అఖండైకరసాత్మకము దీని యొక్క పరమానందము. ఇతర భూతములు (ప్రాణులు) దీని యంశమును మాత్రమే అనుభవించుచున్నవి. శాంతములు, ఘోరములు, మూఢములు, అవి మనోవృత్తులు మూఁడు విధములుగా నున్నవి. వైరాగ్యము, క్షాంతి, ఔదార్యము మున్నగునవి శాంతవృత్తులు. తృష్ణ, స్నేహము, రాగము, లోభము మున్నగునవి ఘోరవృత్తులు. సంమోహము, భయము మొదలైనవి మూఢవృత్తులు. ఈ అన్నివృత్తులందు బ్రహ్మ యొక్క చిదంశము ప్రతిబింబించుచుండును. శాంతవృత్తులందు చిదంశము, సుఖము కూడ ప్రతిబింబించుచుండును.

ఒక్క భూతాత్మయే ప్రతిభూతమునందును ఉన్నదై జలచంద్రునివలె ఒక్కటిగాను, అనేకములుగాను కనఁబడుచుండును. కలుషితమైన జలమునందు ప్రతిఫలించిన చంద్రబింబము అస్పష్టముగ నుండును. నిర్మల జలమునందు విస్పష్టముగ నుండును. ఆ విధముగనే బ్రహ్మాంశము మనోవృత్తులందు రెండు విధములుగ నుండును. ఘోర మూఢ వృత్తులు మలినములు కనుక వానియందు సుఖము తిరోహితమై యుండును. కొంచెము నిర్మలత్వము ఉండుటవలన ఆ ఘోర మూఢవృత్తులందు చిదంశము ప్రతి బింబించుచుండును. అతి నిర్మలమైన జలమునందు వహ్నియొక్క ఉష్ణత్వము మాత్రము సంక్రమించును. వహ్నిప్రకాశము సంక్రమించదు. ఆ విధముగనే ఈ ఘోర మూఢ వృత్తులందు చిదంశము మాత్రము

ప్రతిబింబించును. సుఖము ఉద్భవించదు. కాష్ఠమునందు వహ్నియొక్క ఉష్ణత్వము, ప్రకాశము ఈ రెండును ఉద్భవించే విధముగ శాంతవృత్తులందు సుఖ చైతన్యములు రెండును ఉద్భూతము లగును. ఇది ప్రతిబింబ పక్షము.

అవచ్ఛిన్న పక్షము. దేహేంద్రియాద్యుపాధియందు స్వయముగనే భాసించుచున్న జీవాత్మ స్వరూపమైన ఆనందము అతిశయముగ ప్రీతి విషయమగుటచే అవచ్ఛిన్న చిదంశ మగును. అహం ప్రత్యయముచే అనుభూయమానమును, దేహేంద్రియాది సాక్షియునైన ఆత్మ మిక్కిలి అభ్యంతరమైన స్వరూపము. అదియే తారతమ్యముచే ప్రత్యానన్నులైన విత్త పుత్రాదులకంటె అత్యంత ప్రియమైనది. వార్తికకారుడు ఈ తారతమ్యము నివిధముగ చూపించుచున్నాడు.

"విత్తాత్పుత్రః ప్రియః పుత్రాత్పిణ్డః పిణ్డాత్తద్దేహ్యియమ్।
ఇన్ద్రియాచ్చ ప్రియః ప్రాణః ప్రాణాదాత్మా పరః ప్రియః॥"

ఆత్మ భిన్నములైన విత్తాదులందు ఆత్మ శేషత్వోపాధిగా ప్రీతి. ఆత్మయందైతే నిరుపాధిక ప్రీతియగుటచే ప్రీతికి పరత్వము చెప్పబడినది. ఇది యంతయు మైత్రేయీబ్రాహ్మణము నందు ఈ విధముగ వివరించబడినది- "న వా అరే పత్యుః కామాయ పతిః ప్రియో భవత్యాత్మనస్తు కామాయ పతిః ప్రియో భవతి" = "ఓయీ! భర్తయొక్క ఆనందము కొఱకు భర్త భార్యకు ఇష్టుడు అగుటలేదు. తన ఆనందముకొఱకు భర్త ప్రియుడు (ఇష్టుడు) అగుచున్నాడు". ఇట్లే పుత్రాదులు కూడ తన ఆనందముకొఱకే ఇష్ట లగుచున్నారు. పుత్రాదుల ఆనందము కొఱకు కాదు అనెడి అనేకోదాహరణములచే వివరించబడినది.

ఈ ఉదాహరణము లన్నియు కొందఱు "పతి జాయా పుత్ర విత్త పశు బ్రాహ్మణ భూమిపాః। లోకా దేవా వేదభూతే సర్వం చాత్మార్థతః ప్రియమ్" అని సంగ్రహముగ చెప్పినారు. ముఖ్యప్రీతి విషయ మగుటచే ఆత్మ ముఖ్యానంద స్వరూపభూతము. ఒక్కొక్క దేహమునందు ఉండుటచే అవచ్ఛిన్నము, స్వాభావికానంద మగుటచే బింబరూపము. తదీయ ప్రతిబింబము అనుకూల విత్త పుత్రాది గోచరములైన శాంత వృత్తులందు అవభాసించుచున్నది. దుఃఖమిశ్ర మగుటచే అవచ్ఛిన్నమును, జీవాత్మ స్వరూపభూతమునైన ఆనందము ముఖ్యము కాదు. ఆ విధముగనే ప్రతిబింబ రూపమైన వృత్త్యానందమును ముఖ్యము కాదు. అద్వైత బ్రహ్మానందము ముఖ్యము.

4. అర్థము: సః వై = విజ్ఞానమయము కంటెను అభ్యంతరముగ ఆ ఉపదిష్టమే అయిన, ఏషః = ఈ ఆనందమయము, పురుషవిధః ఏవ = పంచావయవోపేతమైన పురుషాకారమే, భవతి = అగుచున్నది. తస్య = ఆ విజ్ఞానమయము యొక్క, పురుష విధతామ్ అను = పురుషాకారత్వము ననుసరించి, అయమ్ = ఈ ఆనందమయము, పురుషవిధః = పురుషాకారమైనది. తస్య = ఆ ఆనందమయమనెడి ఆత్మకు, ప్రియమేవ = ప్రియమే,

శిరస్సు. మోదః = మోదము, దక్షిణః పక్షః = కుడి తెక్క. ప్రమోదః = ప్రమోదము, ఉత్తరః పక్షః = ఎడమ తెక్క. ఆనందః = ఆనందము, ఆత్మా = ఆనందమయము యొక్క మధ్యభాగము. బ్రహ్మ = అవచ్ఛిన్నము కాని ముఖ్యానంద స్వరూపమైన బ్రహ్మము, పుచ్ఛం ప్రతిష్ఠా = పుచ్ఛమువలె ఇతరముల కన్నింటికి ఆధారమైనది.

తాత్పర్యము: పూర్వోక్త ముఖ్యానందము యొక్క వికారమైన ప్రియ మోదాది రూపమైన ఆనందమయమందు స్వాత్మత్వ బుద్ధి దార్ఢ్యమునకై ఉపాసించదగిన స్వరూపము ఇచట చూపబడుచున్నది. విజ్ఞానమయము కంటెను అభ్యంతరముగ ఉపదిష్టమైన ఈ ఆనందమయమును పురుషాకారముగ భావన చేసి ఉపాసించవలెను. పురుషునకు శిరః పక్షాదులవలె ఈ ఆనందమయమునకు ఐదు అవయవములు కలవు. 'అహం సుఖీ, అహం భోక్తా' 'నేను సుఖిని, నేను భోక్తను' అని ఆనందమయము అనుభూయమాన మగుచున్నది. ప్రియము, మోదము, ప్రమోదము అనునవి సాత్త్విక వృత్తి ప్రతిబింబితములైన ఆనందములు. అందు అభీష్ట పుత్రాది దర్శనము వలన కలుగునట్టిది ప్రియము. ఆ పుత్రాదులను పొందుటవలన కలుగునది మోదము. ఆ పుత్రాదులు చేయు సుఖకారము వలన కలుగునది ప్రమోదము. పూర్వోక్తములైన వృత్తులకు ఉపాదానమైన అజ్ఞానము నందు ప్రతిబింబితమైనది ఆనందము. లేదా, వృత్తి ప్రతిబింబములకు ప్రతియోగి జీవాత్మ స్వరూపభూతమును, అవచ్ఛిన్నమును, బింబస్థానీయమునైనది ఆనందము. ఈ ప్రియమోద ప్రమోదానందములు వరుసగా శిరః పక్షద్వయ శరీరమధ్య భాగము లగుచున్నవి. శరీరమునకు నాభ్యధోభాగము ఆధారమైన విధముగ వీనికి అన్నింటికి ముఖ్యానంద రూపమైన పరబ్రహ్మము ఆధారము.

ఈ ఆనందమయమైన ఆత్మను ఉపాసించుచున్న యతడు భావనచేత ఎప్పుడు సాక్షాత్కరించు కొనునో అప్పుడు పుచ్ఛముగ ఉపచరితమైన బ్రహ్మమునందు ఏకాగ్రతను పొందియున్న మనోవృత్తి ప్రతిబింబము లేదు కనుక బ్రహ్మతత్త్వమును నిశ్చయముగ సాక్షాత్కరించు కొనును. మణిప్రభయందు మణి యనెడి భ్రాంతి కలిగివానికి యథార్థము అవగతము కాగానే మణితత్త్వము సాక్షాత్కారమైన విధముగనే ఇచట బ్రహ్మతత్త్వ సాక్షాత్కారమగును.

5. అర్థము: తత్ = ఆ అర్థమునందు, ఏషః శ్లోకః అపి = ఈ మంత్రము కూడ, భవతి = ఉంటున్నది.

తాత్పర్యము: అర్థాత్ సిద్ధమైన ఈ బ్రహ్మతత్త్వ సాక్షాత్కారమే ఉపాసన ఫల మనెడి అభిప్రాయముతో శ్రుతి ఫలాంతరమును ప్రతిపాదించక కేవలము "బ్రహ్మ పుచ్ఛం ప్రతిష్ఠా" అని ఈ విధముగ సర్వజగదాధార భూత బ్రహ్మ తత్త్వోపదేశము నందు పర్యవసన్నమైనది. అందువలన ఈ ఆనందమయ కోశమునందు ప్రధాన భూత బ్రహ్మమును ప్రతిపాదించునట్టి "అసన్నేవ స భవతి" ఇత్యాది మంత్రమును శ్రుతి ఉదాహరించుచున్నది.

కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకము వందలి అష్టమ ప్రపాఠకము వందు పంచమానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకేఽష్టమప్రపాఠకే షష్ఠోఽనువాకః ।

మూలము. [1] అసన్నేవ స భవతి । అసద్బ్రహ్మేతి వేద చేత్ । అస్తి బ్రహ్మేతి చేద్వే
ద । సన్తమేనం తతో విదురితి । [2] తస్యైష ఏవ శారీర ఆత్మా । యః పూర్వ
స్య । [3] అథాతోఽనుప్రశ్నాః । [4] ఉతావిద్వాన్ముం లోకం ప్రేత్య । కశ్చన
గచ్ఛతీ । ఆహో విద్వాన్ముం లోకం ప్రేత్య । కశ్చిత్సమశ్నుతా ఉ ।
[5] సోఽకామయత । బహు స్యాం ప్రజాయేయేతి । స తపోఽతప్యత । స
తపస్తప్త్వా । ఇదగ్ం సర్వమసృజత । [6] యదిదం కించ । తత్సృష్ట్వా ।
తదేవానుప్రావిశత్ । [7] తదనుప్రవిశ్య । సచ్చ త్యచ్చాభవత్ । నిరుక్తం చా
నిరుక్తం చ । నిలయనం చానిలయనం చ । విజ్ఞానం చావిజ్ఞానం చ ।
సత్యం చానృతం చ సత్యమభవత్ । [8] యదిదం కించ । తత్సత్యమిత్యా
చక్షతే । [9] తదప్యేషో శ్లోకో భవతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకేఽష్టమప్రపాఠకే షష్ఠోఽనువాకః ॥ ౬ ॥

వేదార్థదీపిక

1. అర్థము: యః = ఏ పురుషుఁడు, బ్రహ్మ = బ్రహ్మ, అసత్ ఇతి = అసత్తని, (లేఁడని), వేద చేత్ = తెలిసి కొనునో, సః = ఆ పురుషుఁడు, అసన్నేవ = లేనివాఁడే, భవతి = అగుచున్నాఁడు. యః = ఏ పురుషుఁడు, బ్రహ్మ = బ్రహ్మ అస్తీతి = కలఁడని, వేద చేత్ = తెలిసికొనునో, తతః = బ్రహ్మ ఉన్నాఁడని తెలిసికొనుట వలన, ఏనమ్ = ఇతనిని, సన్తమ్ = ఉంటున్నవానినిగా, విదుః = శాస్త్రపారంగతులు తెలిసికొనుచున్నారు. ఇతి = ఈ మంత్రము సమాప్తము.

తాత్పర్యము: లోకమునందు జలమును తెచ్చుటలోను, కంటితో చూచుటలోను విషయమైన ఘటము నుద్దేశించి అందఱు ఈ ఘటమున్న దని పలుకుచున్నారు. అది లేనప్పుడు ఘటము లేదని పలుకుచున్నారు. అందువలన

వ్యవహార వాసనాయుక్తుఁడైన పురుషుఁడు వ్యవహార విషయము కాని బ్రహ్మమునకు అసత్త్వమును తలఁచు చున్నాఁడు. వివేకియైన పురుషుఁడు వ్యవహార్యములైన భూతములకు, భౌతికములకును శ్రుతిచేతను, యుక్తిచేతను, అనుభవముచేతను మాయామయత్వమును నిశ్చయించుట వలన అసత్త్వమును తెలిసికొను చున్నాఁడు. వ్యవహారాతీతమైన బ్రహ్మమునకు శ్రుత్యాదులచే సత్యత్వమును నిశ్చయించుట వలన సత్త్వమునే తెలిసికొనుచున్నాఁడు. అన్నమయాది కోశములకు అనాత్మత్వమును ప్రతిపాదించుటవలనను, తదతిరిక్తమైన బ్రహ్మమును స్వయముగ అంగీకరించునందువలనను బ్రహ్మమునకు అసత్త్వమును చెప్పునట్టి పురుషుఁడు అసత్తే అగుచున్నాఁడు. పంచకోశాతీతమైన బ్రహ్మము కలదని తెలిసికొనిన పురుషునకు ఆ బ్రహ్మమే స్వరూపము. ఆ బ్రహ్మాస్తిత్వ వేదనము వలన ఈ వివేకిని ఆత్మ సహితునిగా శాస్త్రపారంగతులు చెప్పుచున్నారు.

లేదా, వర్ణాశ్రమాది వ్యవస్థా లక్షణమైన సమస్త సన్మార్గము బ్రహ్మ ప్రతిపత్తి (బ్రహ్మను పొందుట) కొఱ కగుటచే అట్టి బ్రహ్మ లేదని చెప్పువాఁడు బ్రహ్మోపలాపముచే సన్మార్గ దూషకుఁ డగుచున్నాఁడు. అనఁ గా నాస్తికుఁ డగుచున్నాఁడు. బ్రహ్మకు అస్తిత్వమును చెప్పువానిని (తద్విపర్యయముచే ఉంటున్నవానిని) సర్వ సన్మార్గ స్థాపకునిగా శాస్త్రపారంగతులు చెప్పుచున్నారు. ఈ అభిప్రాయముతోనే "అస్తీత్యేవోప లబ్ధవ్యః" = 'ఉన్నాఁడనియే బ్రహ్మ తెలిసికొనఁదగినవాఁడు' అని కఠోపనిషత్తు చెప్పుచున్నది.

2. అర్థము: యః = ఇప్పుడు చెప్పఁబడిన ఏ ఆనందమయము, అస్తి = కలదో, సః ఏషః ఏవ = ఆ యిదియే, తస్య పూర్వస్య = ఆ పూర్వోక్తమైన విజ్ఞానమయము యొక్క, శారీరః ఆత్మా = శరీరమునందలి ఆత్మ.

తాత్పర్యము: ఇప్పుడు చెప్పఁబడిన ఆనందమయమే పూర్వోక్తమైన విజ్ఞానమయ శరీరము నందలి ఆత్మ. ఆనందమయ కోశమును తెలిసికొని ఉపాసించిన వానికి విజ్ఞానమయమందు శరీరత్వ బుద్ధి దార్ఢ్యము పర్యవసన్న మగును. అనఁగా విజ్ఞానమయమందలి ఆత్మత్వ భ్రమ తొలఁగి పోవును. ఇఁక విజ్ఞానమయము శరీరము. శరీరియైన స్వాత్మ ఆనందమయము అను నిశ్చయ జ్ఞానము కలుగును. ఈ విధముగ ఉపాసకుఁడు ఉపాసించవలెను. ఇది ఉపాసకుని గూర్చి చేసిన సమన్వయము. ఇఁక బుభుత్సువును గూర్చి ఈ విధముగ సమన్వయము చేయవలెను. "బ్రహ్మ పుచ్ఛం ప్రతిష్ఠా" అని చెప్పఁబడిన బ్రహ్మపదార్థమే పూర్వోక్తమైన ఆ ప్రియ మోదాది చతుష్టయ రూపమైన శరీరమునందలి ఆత్మ. అనఁగా ప్రియ మోదాదికము శరీరము. ఆ శరీరమునందు ఉంటున్న బ్రహ్మయే ఆత్మ యని బుభుత్సువు తెలిసికొన వలెనని తాత్పర్యము.

3. అర్థము: అథ = శ్రవణ ప్రకరణ కథనానంతరము, అతః = ఉపదేశించఁబడిన అర్థమునందు శిష్యునకు బుద్ధి దోషముచే బహు సందేహములు కలుగుచుండుట వలన, అనుప్రశ్నాః = సంశయోపన్యాస రూపములైన ప్రశ్నలు, క్రియన్తే = చేయఁబడుచున్నవి.

తాత్పర్యము: ఇంతవఱకు బ్రహ్మోపదేశ రూపమైన శ్రవణ ప్రకరణమును సమాప్తి చేసి బహిర్ముఖులకు చెప్పవలసిన మనన ప్రకరణము యొక్క ప్రారంభమున శిష్యుని యొక్క ప్రశ్నలను శ్రుతి తెలియఁజేయు చున్నది. ఇచట అథ శబ్దము శ్రవణ మననముల పూర్వ పర భావమును తెలియఁజేయు చున్నది. "శ్రోతవ్యో మన్తవ్యః" అను శ్రుతి శ్రవణ మననముల పూర్వపర భావమును స్పష్టీకరించినది. "శ్రోతవ్యః శ్రుతివాక్యేభ్యో మన్తవ్యశ్చోపపత్తిభిః"

అను స్మృతి శ్రుతివాక్యముల వలన బ్రహ్మ తత్త్వమును శ్రవణము చేయవలెను. ఉపపత్తులచే మననము చేయవలెనని ఆ శ్రవణ మననముల స్వరూపమును తెలియవఅచినది. "భిద్యతే హృదయగ్రన్థిశ్ఛిద్యన్తేసర్వసంశయాఃు" = 'ఉపదేశముచే బ్రహ్మతత్త్వము తెలియఁబడఁగా ప్రత్యగాత్మకు అంతఃకరణముతో కూడ తాదాత్మ్యభ్రమ రూపమైన గ్రంథి (ముడి) తొలఁగిపోవును. ఉపపత్తి పర్యాలోచన రూపమైన మననముచే సంశయములు ఛిన్నములగును. బ్రహ్మతత్త్వ శ్రవణా నంతరము శిష్యునకు ఉపదేశించఁబడిన బ్రహ్మతత్త్వము విషయమున శిష్యునకు సంశయములు కలుగును కనుక చేత్తవ్యములైన ఆ సంశయరూప ప్రశ్నలను తెలియఁజేయుటకు శ్రుతి ప్రతిజ్ఞ చేయుచున్నది.

4. అర్థము: కశ్చన అవిద్వాన్ = ఏ ఒకానొక అవిద్వాంసుఁడైనను, ప్రేత్య = దేహమునుండి వెడలి, అముం లోకమ్ = పురోవర్తియైన పరమాత్మను, గచ్ఛతీ3 ఉత? = పొందుచున్నాఁడా? ఆహో = పొందుటలేదా? విద్వాన్ కశ్చన = విద్వాంసుఁడు ఏ ఒకఁడైనను, ప్రేత్య = దేహమునుండి వెడలి, అముం లోకమ్ = పురోవర్తియైన పరమాత్మను, సమశ్నుత3? = పొందుచున్నాఁడా?, ఉ = పొందుటలేదా?

తాత్పర్యము: పూర్వవాక్యమున శ్రుతిచే ప్రతిజ్ఞాతములైన ప్రశ్నలు ఇచ్చట ఉపన్యసించఁబడుచున్నవి. "బ్రహ్మవిదాప్నోతి పరమ్" = బ్రహ్మవేత్త పరమాత్మను పొందును' అను ఉపనిషద్వాక్యార్థముచేత బ్రహ్మవేత్త కాని అవిద్వాంసుని విషయమున రెండు ప్రశ్నలు చేయఁబడుచున్నవి. ఉత శబ్దము ప్రశ్న ద్యోతకము. కిమిత్యర్థకము. చన శబ్దము అపి శబ్దార్థ వాచకము. బ్రహ్మవేత్త కానట్టి అవిద్వాంసుఁడు ఒక్కఁడైనను ఈ దేహమును విడచి పురోవర్తియైన పరమాత్మను పొందుచున్నాఁడా? ఇది ఒక ప్రశ్న. పొందుట లేదా? అను ప్రశ్న అర్థాత్ సిద్ధించినది. ఇది రెండవ ప్రశ్న.

ఈ విధముగ విద్వాంసుని (బ్రహ్మవేత్త) విషయమున కూడ రెండు ప్రశ్నలు ఉదయించుచున్నవి. విద్వాంసుఁడు (బ్రహ్మవేత్త) ఈ దేహమును విడచి పురోవర్తియైన పరమాత్మను పొందుచున్నాఁడా? ఇది విద్వాంసుని విషయమున ప్రథమ ప్రశ్న. పొందుట లేదా? అని అర్థాత్ సిద్ధమైన ఈ ప్రశ్న విద్వాంసుని విషయమున రెండవది. సర్వ జగత్కారణుఁడును, జీవరూపమున దేహములందు ప్రవేశించినవాఁడునగు పరమాత్మ విద్వదవిద్వత్సాధారణుఁ డగుటచే విద్వాంసుఁడు పరమాత్మను పొందుచో అవిద్వాంసుఁడు కూడ పొందును. అవిద్వాంసుఁడు పొందనిచో విద్వాంసుఁడు కూడ పొందఁడని ఈ నాలుగు ప్రశ్నలయొక్క అభిప్రాయము. 'గచ్ఛతీ3' 'సమశ్నుతా3' అను క్రియాపరదముల మీఁది '3' అను అంకెలు ప్లుతమును తెలియఁజేయునవి. గచ్ఛతి. సమశ్నుత. అని క్రియాపదముల స్వరూపము. లేదా, ఇచట వాచ్యములుగ శ్రూయమాణములైన విద్వద విద్వద్విషయ ప్రశ్నలు రెండే అనవచ్చును. పూర్వవాక్య సూచితమైన ప్రశ్నతో కూడ సముచ్చిత మగుటచే బహువచన నిర్దేశము.

5. అర్థము: సః = "బ్రహ్మ పుచ్ఛం ప్రతిష్ఠా" అని నిర్దేశించఁబడిన ఆ బ్రహ్మ బహు స్యామ్ = ప్రభూతముగ అగుదును. ప్రజాయేయ = పూర్వము ఉన్నటువంటి స్వరూపము కంటె ఆధిక్యముతో పుట్టెదను. ఇతి = అని, అకామయత = కోరెను (సంకల్పించెను). సః = ఆ పరమాత్మ, తపః అతప్యత = జగద్రచనాలోచనమును చేసెను. సః

= అతఁడు, తపః తప్త్వా = జగద్రచనాపర్యాలోచనము చేసి, ఇదం సర్వమ్ = ఈ సర్వ జగత్తును, అసృజత = సృజించెను.

తాత్పర్యము: "అసద్బ్రహ్మేతి వేదచేత్ । అస్తి బ్రహ్మేతి చేద్వేద" అని పూర్వము బ్రహ్మ సత్త్వాసత్త్వ విషయకమైన పక్షద్వయోపన్యాసము చేత సూచితమైన బ్రహ్మ సద్భావ విషయ ప్రథమ ప్రశ్నకు సమాధానముగా గురువు బ్రహ్మసద్భావమును సాధించుటకు ఇచట సృష్టి నుపన్యసించుచున్నాఁడు. "బ్రహ్మ పుచ్ఛం ప్రతిష్ఠా" అను శ్రుతివాక్యముచే నిర్దిష్టమైన బ్రహ్మపదార్థమే అన్నమయాదులు, ఆనందమయాంతములునైన పంచ కోశముల యొక్క శారీరాత్మగా చెప్పఁబడినది. ఆ ఆత్మ సృష్టికి పూర్వము ద్వితీయ రహితమగుచు తాను ఒక్కటియే అయి స్వ శక్తి (మాయా) సంయోగమువలన ప్రభూత మగుదును. పూర్వము ఉన్నట్టి స్వరూపము కంటె ఆధిక్యతతో పుట్టుదును' అని సంకల్పించెను. ఆత్మ యం దాశ్రితమైయున్న మాయాశక్తి కామనాకారమున వికియను పొందుచున్నదని యర్థము. అవికియైన చిదేకరసమునకు మాయ లేకుండ కామము సంభవించదు. కనుకనే "సత్యకామః సత్యసంకల్పఃు" అని శ్రుతి చెప్పుచున్నది. "బహు స్యాం ప్రజాయేయేతి" అని కామనా ప్రకారము నిర్దేశించఁబడినది.

తండ్రి యను నతఁడు ఉండి కుమారుని పుట్టించుచున్నాఁడు. కాని తాను స్వయముగ పుట్టుటలేదు. జగదుత్పాదకుఁడైన పరమేశ్వరునకు స్వోత్పత్తి అసంభవము కదా! కనుక 'ప్రజాయేయ' అని అనుట అనుపపన్నమని శంకించుట సమంజసము కాదు. ఉత్పన్నము లగుచున్న నామరూపములకు బ్రహ్మకును అత్యంత భేదము లేదు. సముద్రమునందు ఆవిర్భవించుచున్న తరంగాదులు సముద్రము కంటె అత్యంతము భిన్నములు కాని విధముగనే బ్రహ్మశక్తియైన మాయ ఉండఁగా పూర్వము అభివ్యక్తములు కాని నామరూపములు అనంతరము అభివ్యక్తము లగుచు బ్రహ్మ యొక్క సద్రూపత్వమును పరిత్యజింపకయే స్వయముగ కూడ సద్రూపములుగ భాసించుచున్నవి. ఈ విషయమునే "తద్దేదం తర్హ్యవ్యాకృత మాసీత్తన్నామ రూపాభ్యామేవ వ్యాక్రియతే" = 'అటులైనచో ఆ యీ బ్రహ్మము అవ్యాకృతమైనది. అది నామరూపముల చేతనే వికియను పొందుచున్నది' అమ శ్రుతి చెప్పుచున్నది. కనుక బ్రహ్మయే మాయచే జగద్రూపమున భాసించుట వలన 'ప్రజాయేయ' అను మాట ఉపపన్నమగుచున్నది.

ఆ పరమాత్మ ఉక్తవిధముగ కోరుచున్నవాఁడై తపస్సు చేసెను. తపస్సనఁగా జ్ఞానము. "యస్య జ్ఞానమయం తపఃు" అను శ్రుతి తపస్సును జ్ఞాన స్వరూపముగా పేర్కొనినది. అనఁగా సృజ్యమాన జాగద్రచనాలోచనమును చేసెనని అర్థము. తపశ్శబ్దమునకు కృచ్ఛ్ర చాంద్రాయణాది వ్రతమని అర్థము కలదు. కాని ఆ తపస్సువలన పరమేశ్వరునకు ఏ కొంచెము ప్రయోజనము కూడ లేదు. ఆ పరమేశ్వరుఁడు సృష్టవ్య వస్తు పర్యాలోచనము చేసి ప్రాణి కర్మ నిమిత్తాను రూపమైన ఈ సర్వజగత్తును సృజించెను. కామయితృత్వ పర్యాలోచకత్వ జగత్సష్టృత్వ రూపములైన హేతువులచే బ్రహ్మకు సద్భావము ప్రతిపాదించఁబడుచున్నది. 1. పరమాత్మా సద్రూపఃు. కామయితృత్వాత్. స్వర్గాది కామయితృవత్. 2. పరమాత్మా సద్రూపఃు. పర్యాలోచకత్వాత్. రాజమన్త్రివత్. 3. పరమాత్మా సద్రూపఃు. సష్టృత్వాత్. కుమ్భకారాదివత్. ఈ విధముగ అసద్వాదిని గూర్చి

మూఁడు హేతువులచే సోదాహరణముగ పరమాత్మకు సద్రూపత్వము తర్కశాస్త్రరీతిచే కూడ సాధించఁ బడినది. సద్రూపమును, అధిష్ఠానమునైన బ్రహ్మయందు నామ రూపములు మాయచే కల్పితములు.

6. అర్థము: యత్ ఇదం కిం చ = హిరణ్యగర్భాది స్థావరాంతమైన శరీర జాతము ఏ కొంచెము కలదో, తత్ = ఆ సర్వమును, సృష్ట్వా = సృజించి, తదేవ = సృష్టమైన ఆ శరీర జాతమునే, అను = వెంటనే, ప్రావిశత్ = ప్రవేశించెను.

తాత్పర్యము: 'బ్రహ్మ సద్రూపమ్. ప్రవేష్ట్రత్వాత్. యథా గృహాదౌ ప్రవిష్టః పురుషః = గృహాదులందు ప్రవేశించు పురుషునివలె బ్రహ్మ ప్రవేశించువాఁడు కనుక సద్రూపుఁడు' అను నభిప్రాయముతో శ్రుతి యిచట ప్రవేశమును చూపించుచున్నది. పరమాత్మ హిరణ్యగర్భాది స్థావరాంతకమైన సర్వ శరీరజాతమును సృష్టించి వెంటనే ఆ శరీర జాతమును ప్రవేశించెను. 'తదేవాను ప్రావిశత్' = 'సృష్టమైన కార్యమునందు ప్రవేశించెను' అని చెప్పుటచే సృష్టమైన కార్యజాతమును మఱల జీవ లక్షణ కార్యంతరాకారమున పరిణమించెను. లేదా, అచింత్య రచనారూపమైన జగత్తును పరమేశ్వరుఁడు మాయాబలముచే సృష్టించిన విధముగనే మాయాబలముచేతనే సృష్టమైన జగత్తును ప్రవేశించె ననుట సమంజసము. ఒకానొక పురుషుఁడు గృహమును నిర్మించుకొని అందు ప్రవేశించి లోపల ఉన్నవాఁడుగా తెలియఁబడుచున్నాఁడు కదా! ఆ విధముగనే బ్రహ్మయు ఆకాశాది కార్యమును సృష్టించి దానిలోపల ప్రవేశించినట్లు వలె హృదయ పుండరీకమునందుఁ గల బుద్ధియందు ద్రష్ట, శ్రోత, విజ్ఞాత అని యీ విధముగ విశేషవంతునిగ ఉపలభ్యమానుఁ డగుచున్నాఁడు. ఇదియే ప్రవేశముగా ఉపచరించఁబడు చున్నది. ఈ విషయము వార్తికసారమునందు బహుధా ప్రపంచితమైనది.

7. అర్థము: సత్యమ్ = 'సత్యం జ్ఞాన మనన్తం బ్రహ్మ' అను శ్రుతిచే చెప్పఁబడిన సత్య స్వరూపమైన బ్రహ్మ. తత్ అను ప్రవిశ్య = సృష్టమైన దేహజాతమును భోక్తృరూపమున ప్రవేశించి అథ = అనంతరము, నత్ = ప్రత్యక్షగమ్యమైన పృథివ్యప్తేజోరూప భూతత్రయముగాను, చ = తదభావముగాను, త్యత్ = పరోక్షమైన వాయ్వాకాశ రూప భూతద్వయముగాను, చ = తదభావముగాను, అభవత్ = ఆయెను (పరిణమించెను). నిరుక్తమ్ = ఘటాదికమునువలె) నిశ్శేషముగ విశేషాకారమున చెప్పుటకు శక్యమైనదిగాను, చ = తద్విపరీతముగను, అనిరుక్తమ్ = సామాన్యాకారమున చెప్పుటకు శక్యమైనదిగాను, చ = తద్విపరీతముగాను, అభవత్ = ఆయెను. నిలయనమ్ = గంధ రసాదులకు పుష్పగుడాది రూపమున ఆధారముగను, చ = తద్విపరీతముగను, అభవత్. విజ్ఞానమ్ = చేతనమైన గవాశ్వాదికముగను, చ = తద్విపరీతముగను, అవిజ్ఞానమ్ = అచేతనమైన కాష్ఠ కుడ్య పాషాణాది రూపముగను, చ = తద్విపరీతముగను, అభవత్ సత్యమ్ = లోకవ్యవహారమున బాధరహితమైన శుక్తి రజ్జు స్థాణ్వాది రూపముగను, చ = తద్విపరీతముగను, అనృతమ్ = వ్యవహార దశయందు ఆరోపించఁబడిన రజత సర్ప స్థాణ్వాది రూపముగను, చ = తద్విపరీతముగను, అభవత్ = ఆయెను.

తాత్పర్యము: పరమాత్మ భోక్త జీవరూపమున దేహమునందు ప్రవేశించెనను విషయము నాధారముగఁ జేసికొని బ్రహ్మకు సద్భావమును సాధించి భోగ్య ద్రవ్యాకారమునఁ గూడ బ్రహ్మకు సద్భావమును సాధించుటకు ఆ భోక్త

పదార్థాకార పరిణామమును శ్రుతి యిచట చూపించుచున్నది. ఆ పరమాత్మ సృష్టమైన దేహజాతమును భోక్త రూపమున ప్రవేశించి బ్రహ్మ సదాది భోగ్యవస్త్వాకారమున పరిణమించెను. ఇచట సచ్ఛబ్దముచే ప్రత్యక్ష గమ్యమైన పృథివ్యప్తేజోరూప భూత త్రయము చెప్పఁబడుచున్నది. త్యచ్ఛబ్దముచే పరోక్షమైన వాయ్వాకాశరూప భూత ద్వయము చెప్పఁబడుచున్నది.

బృహదారణ్యకము నందలి మూర్తామూర్త బ్రాహ్మణమునందు శ్రుతి. "తదేతన్మూర్తం యదన్యద్వాయోశ్చాన్తరిక్షాచ్చ" అను వాక్యముచే వాయ్వాకాశ వ్యతిరిక్తమైన పృథివ్యప్తేజో రూప భూతత్రయమునకు మూర్తత్వమును చెప్పి, "ఏతత్సత్" అని దానికి సచ్ఛబ్దవాచ్యత్వమును ప్రతిపాదించినది. అనంతరము అమూర్తమునందు "వాయుశ్చాన్తరిక్షం చ" అను వాక్యముచే వాయువును, అంతరిక్షమును అభిధానము చేసి "ఏతత్త్యత్" అని ఆ రెండింటికి త్యచ్ఛబ్ద వాచ్యత్వమును చెప్పినది. కనుక చాక్షుషత్వ పరోక్షత్వములచే విభక్తమైన జగత్తు సర్వము ఇచట శబ్దద్వయముచే ఉపలక్షింపఁ బడుచున్నది. చకార ద్వయముచే ఆ రెండింటి యొక్క అభావములు సముచ్చితము లగుచున్నవి. సత్తు, సదభావము, త్యత్తు, త్యదభావము అను ఈ చతుష్టయ రూపమున బ్రహ్మము పరిణమించెనని యర్థము.

నిశ్శేషముగ వచించుటకు శక్యమైనది నిరుక్తము. ఈ ఎదుట ఉన్నట్టి ఘటమును గూర్చి ఇది స్థూలాకారము కలది, మృన్మయము, జలాధారక్షమము అని నిశ్శేషముగ చెప్పుటకు శక్యమైనది. తద్విపరీతము అనిరుక్తము. ఇక్షు క్షీరాది మాధుర్యాంతర భేదము, కేతకీ చంపకాది గంధాంతర భేదము ఇత్యాదికము సామాన్యాకారమున చెప్పబడుచున్నది. ఇది నిశ్శేషముగ చెప్పుటకు శక్యము కాదు. ఇచటఁ గల చకారము కూడ పూర్వమువలెనే తదభావ ద్యోతకము. నిలయమనఁగా నీడము. అనఁగా ఆధారము. పుష్పగుడాదికము. ఆధేయము గంధరసాదికము. చకారము పూర్వవత్తు. విజ్ఞాన మనఁగా చేతనమైన గవాశ్వాదికము. తద్విపరీతము అవిజ్ఞానము అనఁగా కాష్ఠ కుడ్య పాషాణాదికము. చకారము తదభావ ద్యోతకము.

శుక్తిని (ముత్యపుచిప్పను) చూచి రజతమని భ్రమ కలిగినప్పుడు సత్యమైనది శుక్తి. వ్యవహార దశయందు శుక్తి సత్యమైనదని యర్థము. వ్యవహారదశ యందు ఆరోపించఁబడినది రజతము. ఇది అనృత శబ్దవాచ్యము. ఈ విధముగనే రజ్జువు (తాడు) సత్యము. ఆరోపితమైన సర్పము అనృతము. స్థాణువును చూచి చోరుఁడని భ్రమ కలిగినప్పుడు స్థాణువు సత్యము. ఆరోపితమైన చోరుఁడు అనృతము. చకార ద్వయము సత్యానృతాభావ ద్యోతకము. ఈ చివరి వాక్యమునఁగల రెండవ సత్య శబ్దము బ్రహ్మ వాచకము. "సత్యం జ్ఞాన మనన్తం బ్రహ్మ" అను శ్రుతి వాక్యమువందు బ్రహ్మము సత్య పదార్థముగా చెప్పఁబడినది.

8. అర్థము: యత్ ఇదం కిం చ = భోక్త భోజ్య రూపమైన ఏ యీ కొంచెము జగత్తు కలదో, తత్ = అది, సత్యమ్ ఇతి = అబాధ్యమైన బ్రహ్మమని, ఆచక్షతే = అనుభవజ్ఞులు చెప్పుచున్నారు.

తాత్పర్యము: బ్రహ్మ యొక్క సద్భావమును యుక్తులచే సాధించి విద్వదనుభవము చేత కూడ శ్రుతి సాధించుచున్నది. భోక్తృ భోజ్య రూపమైన ఏ యీ జగత్తు కలదో అది యథార్థముగ జగత్తు కాదు. మఱేమనఁగా అది అబాధ్యమైన బ్రహ్మమని వివేకవంతులు చెప్పుచున్నారు.

9. అర్థము: తత్ = ఆ బ్రహ్మసద్భావ రూపమైన అర్థమునందు, ఏషఃశ్లోకఃఅపి = "అసద్వా ఇదమగ్ర ఆసీత్" అను ఈ వక్ష్యమాణ మంత్రము కూడ, భవతి = కలదు.

తాత్పర్యము: పూర్వోక్తమైన బ్రహ్మ సద్భావ రూపార్థమునందు ఈ వక్ష్యమాణ మంత్రము కూడ కలదు.

కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యక మందు అష్టమ ప్రపాఠకము నందలి షష్ఠానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకేఽష్టమప్రపాఠకే సప్తమోఽనువాకః ।

మూలము. [1] అసద్వా ఇదమగ్ర ఆసీత్ । తతో వై సదజాయత । తదాత్మానగ్ం
స్వయమకురుత । తస్మాత్తత్సుకృత ముచ్యత ఇతి । [2] యద్వై తత్సుకృతమ్ ।
రసో వై సః । రసగ్ం హ్యేవాయం లబ్ధ్వానన్దీ భవతి । [3] కో
హ్యేవాన్యాత్కః ప్రాణ్యాత్ । యదేష ఆకాశ ఆనన్దో న స్యాత్ । ఏష
హ్యేవానన్దయాతి । [4] యదా హ్యేవైష ఏతస్మిన్నదృశ్యేఽనాత్మ్యేఽనిరు
క్తేఽనిలయనేఽభయం ప్రతిష్ఠాం విన్దతే । అథ సోఽభయం గతో భవతి ॥
[5] యదా హ్యేవైష ఏతస్మిన్నుదర మన్తరం కురుతే । అథ తస్య భయం భవతి ।
[6] తత్త్వేవ భయం విదుషోఽమన్వానస్య । [7] తదప్యేష శ్లోకో భవతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకేఽష్టమప్రపాఠకే సప్తమోఽనువాకః ॥ ౭ ॥

వేదార్థదీపిక

1. అర్థము: ఇదమ్ = నామ రూపములచే అభివ్యక్తమైన ఈ జగత్తు, అగ్రే = ఉత్పత్తికి పూర్వము, అసత్ వై = అనభివ్యక్తముగానే, ఆసీత్ = ఉండెను. తతః వై = ఆ అనభివ్యక్త నామరూప బ్రహ్మము నుండియే, సత్ = అభివ్యక్త నామ రూప జగత్తు, అజాయత = పుట్టెను. తత్ = ఆ బ్రహ్మ, ఆత్మానమ్ = సచ్చిదానందైక రస స్వరూపమును, స్వయమ్ = (కర్తంతరాపేక్ష లేకుండ) స్వయముగ, అకురుత = జగదాకారమున చేసెను. తస్మాత్ = ఆ కారణము వలన, తత్ = ఆ బ్రహ్మము, సుకృతమ్ ఉచ్యతే = సుకృత శబ్దముచే చెప్పఁబడుచున్నది. ఇతి = ఈ మంత్రము సమాప్తము.

తాత్పర్యము: పూర్వోక్త బ్రహ్మ సద్భావ ప్రకాశ మంత్రము ఇచట ఉదాహరించఁబడు చున్నది. నామ రూపములచే అభివ్యక్తమైన ఈ జగత్తు ఉత్పత్తికి పూర్వము అనభివ్యక్తముగానే ఉండెను. ఆ అనభివ్యక్త నామరూప బ్రహ్మమునుండియే అభివ్యక్త నామరూప జగత్తు ఉత్పన్నమైనది. తండ్రి నుండి విభక్తుఁడైన పుత్రునివలె జగత్తు బ్రహ్మ నుండి విభక్తము కాదు మఱేమనఁగా- ఆ బ్రహ్మము సచ్చిదానందైకరస స్వరూపమును మఱియొక కర్తృపేక్ష లేకుండ స్వయముగ జగదాకారమున చేసెను. కార్యమైన ఘటమునకు ఉపాదాన

కారణమైన మృత్తువలెను, నిమిత్త కారణమైన కులాలునివలెను జగదాకారమున కృతమైన కార్యమునకు బ్రహ్మ వ్యతిరిక్తమైన ఉపాదాన కారణము కాని, నిమిత్త కారణముకాని మఱొకటి లేదు. బ్రహ్మమే ఉభయ స్థానీయము. ఆ కారణము వలన బ్రహ్మము సుకృత శబ్దముచే చెప్పఁబడు చున్నది. సుకృత శబ్దములోని సు శబ్దము స్వయం శబ్ద పర్యాయము. కృత శబ్దము కర్తృ శబ్ద పర్యాయము. సుకృతమ్ = స్వయం కర్త బ్రహ్మమని శాస్త్రవేత్తలచే చెప్పఁబడు చున్నది. జీవులు అంతర్యామి ప్రేరితులై చేయుచున్నారు. కాని స్వయముగ కర్తలు కారు.

ఈ విషయమునే "య ఆత్మాన మన్తరో యమయతి" "ఏష త ఆత్మాన్తర్యామ్యమృతః", "ఏష ఏవ సాధు కర్మ కారయతి", "కేనాపి దేవేన హృది స్థితేన యథా నియుక్తోస్మి తథా కరోమి" ఇత్యాది శ్రుతి స్మృతులు చెప్పుచున్నవి. వాక్యాంతమందలి ఇతి శబ్దము బ్రహ్మ సద్భావ ప్రకాశక మంత్ర సమాప్తి సూచకము.

2. అర్థము: యత్ ఏతత్ సుకృతం వా = ఏదియైతే పూర్వోక్తమైన సుకృత శబ్ద వాచ్య బ్రహ్మము కలదో, సః = అ బ్రహ్మపదార్థము, రసః వై = రస స్వరూపమే. అయమ్ = ఈ తత్త్వవేత్త అయిన పురుషుఁడు, రసమ్ = రస స్వరూప బ్రహ్మమును, లబ్ధ్వా = పొంది (సాక్షాత్కరింపఁ జేసికొని), ఆనన్దీ భవతి హి = 'ధన్యోస్మి' అని ఈ విధముగ ఆనందము కలవాఁడగుచున్నాఁడు.

తాత్పర్యము: స్వయంకర్తృత్వ ప్రసిద్ధి కూడ బ్రహ్మకు సద్భావమును సాధించుచున్నది. కనుక ప్రకారాంతముగ కూడ బ్రహ్మకు సద్భావమును సాధించుటకై ఇచట బ్రహ్మకు ఆనంద రూపత్వమును శ్రుతి చెప్పుచున్నది. సుకృత శబ్దవాచ్యమైన పూర్వోక్త బ్రహ్మ పదార్థము రస స్వరూపమే. లోకమునందు కూడ తృప్తి లక్షణమైన ఆనందమునకు మధురాది పదార్థమైన రసము హేతువుగా చెప్పఁబడుచున్నది. బ్రహ్మము కూడ కృత కృత్యాది లక్షణమైన తత్త్వవిదుల ఆనందమునకు హేతు వగుటచే రసస్వరూప మగుచున్నది. రసనీయ వేదాంతవాక్య జనితమైన మనోవృత్తి జ్ఞానముచే ఆస్వాదనీయము కనుక బ్రహ్మమునకు రసత్వము సిద్ధించు చున్నది. ప్రీతిపూర్వకముగ రసమును గ్రహించుట ఆస్వాదన మనబడును. బ్రహ్మము జిజ్ఞాసువులచే ప్రీతి పూర్వకముగనే గ్రహించఁబడుచున్నది. ప్రీతియు ఆనందము లేకుండ సంభవించదు, కావున రస శబ్దముచే బ్రహ్మయొక్క ఆనంద రూపత్వము చెప్పఁబడుచున్నది.

ఆ యీ ఆనందత్వము "రసగ్ంహ్యేవాయం" మిత్యాదికముచే ఉపపాదించఁ బడుచున్నది. తత్త్వవిదుఁడైన పురుషుఁడు రస స్వరూప బ్రహ్మను సాక్షాత్కరింపఁ జేసికొని 'ధన్యుఁడ నగుచున్నాను' అని యీ విధముగ ఆనందము కలవాఁ డగుచున్నాఁడు. తత్త్వవిదునకు లౌకికమును, పరితోష హేతువునగు స్రక్చందన వనితా లాభము ఉండదు. అతనికి ఆత్మలాభమే ఉండును. విరక్తునకు స్రక్చందనాదులు కావలెననెడి బుద్ధి యుండదు కదా! కనుకనే "ఆత్మలాభాన్న పరం విద్యతే" = 'ఆత్మ లాభముకంటె వేఱొకటి ఉండదు" అని శాస్త్రము చెప్పుచున్నది. అందువలన విద్వత్పరితోష హేతువైన ఆనందరూప మగుటవలనఁ గూడ బ్రహ్మసత్యము నంగీకరించవలెను. హి శబ్దముచే విద్వత్ప్రసిద్ధియే ప్రదర్శించఁబడినది.

3. అర్థము: ఆకాశః = స్వప్రకాశముగా అవభాసించుచున్నట్టి, ఏషః ఆనందః = ఈ రస స్వరూపముగ చెప్పఁబడిన ఆత్మ రూపమగు ఆనందము, న స్యాత్ యత్ = లేకుండునెడల, (తదానీమ్ = అప్పుడు) కః హి ఏవ = ఏ కర్త, అన్యాత్ = దేహములోపల వాగాదులైన ఇంద్రియములచే చేష్టలు చేయును? "(అన = చేష్టాయామ్" ఇతి ధాతుః). కః = ఎవఁడు, ప్రాణ్యాత్ = ప్రాణన కర్మయైన శ్వాసము చేయును? ఏషః ఏవ = చేష్టాహేతువైన ఈ ఆనందాత్మయే, ఆనన్దయాతి హి = పరితోషింపఁ జేయుచున్నాడు కదా! ఆ = సమన్తాత్, కాశతే = స్వప్రకాశత్వేన అవభాసతే ఇతి ఆకాశః స్వప్రకాశముగా అవభాసించు వాఁడని వ్యుత్పత్త్యర్థము. (కః హ్యేవ = కో నామ).

తాత్పర్యము: దేహాది చేష్టా హేషయికానంద హేతు వగుట వలనఁ గూడ బ్రహ్మసద్భావము సిద్ధించుచున్నదను నభిప్రాయముతో శ్రుతి యిచట తదుభయ హేతుత్వమును చూపుచున్నది. స్వప్రకాశముగా అవభాసించుచున్న రసస్వరూపముగ చెప్పఁబడిన ఆత్మ రూపానందము లేనిచో ఎవఁడు దేహము లోపల వాగాదులైన ఇంద్రియములచే చేష్టలు చేయును? ఎవఁడు ప్రాణన కర్మయైన శ్వాసము చేయును? (ఊపిరి పీల్చును?) ఈ చేష్టలకును, శ్వాసమునకును హేతువైన ఈ ఆనందాత్మయే సర్వ ప్రాణులను పరితోషింపఁ జేయుచున్నాఁడు. అసంగుఁడైన ఆనందాత్మకు స్వయముగ ఇంద్రియాది చేష్టాకర్తృత్వము సంభవించదు కాని, విజ్ఞానమయ కోశోపాధికుఁడైన ఆత్మకు ఆ కర్తృత్వము సంభవించును. ఇచట హి శబ్దము వివేకి జన ప్రసిద్ధిని స్ఫురింపఁ జేయుచున్నది. కావున ఇంద్రియాది చేష్టా హేతు వగుటవలనఁ గూడ బ్రహ్మసద్భావము నంగీకరించవలెను.

4. అర్థము: ఏషః = ఈ జిజ్ఞాసువు, అదృశ్యే = చక్షురాదీంద్రియములచే అగమ్యమును, అనాత్మ్యే = అనుమాన ప్రమాణముచేతఁ గూడ అగమ్యమును, అనిరుక్తే = నిశ్శేషముగ వచించుటకు శక్యము కానిదియు, అనిలయనే = ఆధారాంతర రహితమునగు, ఏతస్మిన్ = స్వానుభవ గమ్యమైన ఈ బ్రహ్మయందు, అభయమ్ = భయరహిత మగువిధముగ, ప్రతిష్ఠామ్ = స్వాత్మత్వ బుద్ధిదార్ఢ్యమును, యదా = ఎప్పుడు, విన్దతే = పొందుచున్నాఁడో, అథ = అప్పుడు, సః = ఆ విద్వాంసుఁడు, అభయమ్ = జన్మ మరణాది భయరహితమైన ముక్తిపదమును, గతః భవతి = పొందినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: ఈ విధముగ కామయిత్రృత్వాది హేతువులచే బ్రహ్మ సద్భావమును సాధించుట వలన బ్రహ్మపదార్థము ఉన్నదా? లేదా? అను సంశయము నిరాకృతమైనది. అనంతరము క్రమప్రాప్తమైన అవిద్వద్విషయ సంశయమును గూర్చి అధికముగ చెప్పవలసి యుండుటచే ఆ విషయము నటుల ఉంచి, ప్రథమమున శ్రుతి విద్వద్విషయ సంశయమును తొలఁగించుచున్నది. ఈ జిజ్ఞాసువు సద్భావ సాధనముచే ప్రకృతమును స్వానుభవ గమ్యమునైన బ్రహ్మమునందు స్వాత్మత్వ బుద్ధి దార్ఢ్యమును ఎప్పుడు పొందునో, అప్పుఁడా విద్వాంసుఁడు జన్మ మరణాది రహితమైన ముక్తిపదమును పొందును. ఆ బ్రహ్మము చక్షురాదులైన ఇంద్రియములచే గమ్యము కానిది. కనుకనే "నైవ వాచా న మనసా ప్రాప్తుం శక్యో న చక్షుషా" = 'పరమాత్మ

వాక్కుచేతను, మనస్సుచేతను, చక్షుస్సుచేతను పొందుటకు (తెలిసికొనుటకు) పాధ్యుఁడు కాఁడు అని కఠోపనిషత్తు చెప్పుచున్నది.

ఆత్మ్య మనఁగా ఆత్మీయ లింగము. తద్రహితము అనాత్మ్యము. బ్రహ్మ పదార్థము లింగము లేకుండుటచే అనుమాన ప్రమాణముచే కూడ తెలిసికొనుటకు సాధ్యము కానిది. శరీరత్రయము జీవాత్మ లింగముగాను, జగత్కర్తృత్వము ఈశ్వర లింగముగాను ఉన్నవికాని, నిష్ప్రపంచ బ్రహ్మాత్మతత్త్వ సాధనమున ఏ ఒక లింగమును లేదని భావము. ఆ బ్రహ్మము నిశ్శేషముగ వచించుటకు శక్యము కానిది. బ్రహ్మతత్త్వమును నిర్వచించునట్టి శబ్దము ఒక్కటియు లేదు కనుకనే "యతో వాచో నివర్తన్తే" అని శ్రుతి చెప్పుచున్నది. అదృశ్యము, అనాత్మ్యము, అనిరుక్తము అను ఈ మూఁడు విశేషణములచేత బ్రహ్మకు ప్రత్యక్షానుమాన గమ్యత్వము నిరాకృతమైనది. దానిచే బ్రహ్మకు కృత్స్న కార్య ప్రపంచ వైలక్షణ్యము సిద్ధించినది. "స భగవఃకస్మిన్నహంప్రతిష్ఠిత ఇతి స్వే మహిమ్ని" = 'ఆ బ్రహ్మ పదార్థము దేని యందు ప్రతిష్ఠించఁబడినదై యున్నది? స్వ మహిమయందు ప్రతిష్ఠితమై యున్నది' అని శ్రుతి చెప్పుటచే బ్రహ్మము ఆధారాంతర రహితమైనది.

అభయ మనఁగా ద్వైత రాహిత్యము. బిభేతి అస్మాదితి భయమ్ అను వ్యుత్పత్తిచే భయము బ్రహ్మేతరిక్తమైన వస్తువును చెప్పుచున్నది. "ద్వితీయాద్వై భయం భవతి" = 'రెండవ వస్తువు వలన భయము కలుగు చున్నది కదా!' అని శ్రుతి చెప్పుచున్నది. 'నేను ఇతరుఁడను. బ్రహ్మ ఇతరము' అనునట్టిది ద్వైతమైన భయము. తద్రహితము అభయము. భయము లేనివిధముగ ప్రతిష్ఠను పొందినవాఁడు జన్మ మరణాది భయ రహితమైన ముక్తిపదమును పొందునని భావము.

5. అర్థము: యదా. హి. ఏవ. ఏషఃఏతస్మిన్. ఉత్. అరమ్. అన్తరమ్. కురుతే. అథ. తస్య. భయమ్. భవతి. అని పదచ్ఛేదము. 'ఉత్' అను శబ్దము అపి శబ్దార్థకము. అర శబ్దము అల్పార్థకము. అంతర శబ్దము భేద వాచకము. ఏషఃఈ లౌకిక పురుషుఁడు (అవిద్వాంసుఁడు), ఏతస్మిన్ = ఈ పూర్వోక్త బ్రహ్మయందు, అరమ్ ఉత్ = అల్పమైనది కూడ, అన్తరమ్ = భేదమును, యదా = ఎప్పుడు, కురుతే = చేయుచున్నాఁడో, అథ = అప్పుడు, తస్య = ఆ లౌకిక పురుషునకు (అవిద్వాంసునకు), భయమ్ = జన్మ మరణాది సంసార భయము, భవతి = కలుగుచున్నది.

తాత్పర్యము: విద్వాంసునకు బ్రహ్మప్రాప్తి నిశ్చయముచే సంశయము నిరాకరించఁబడిన విధముగ శ్రుతి యిచట అవిద్వాంసునకు బ్రహ్మప్రాప్త్యభావ నిశ్చయముచే సంశయమును పోఁగొట్టుచున్నది. అవిద్వాంసుఁడైన పురుషుఁడు పూర్వోక్త బ్రహ్మయందు ఏ కొంచెము భేదమును కనఁబఱచినను, అనఁగా- బ్రహ్మను భేదభావముతో (తనకంటె బ్రహ్మ అన్యమని) చూచినచో అప్పుడు ఆ విద్వాంసునకు జన్మ మరణాది సంసార భయము కలుగును. జీవ బ్రహ్మ భేదము వాస్తవము కాదను నభిప్రాయముతో అరమ్ ఉత్ (అల్పమపి) అని చెప్పఁబడినది. జీవ బ్రహ్మ భేదమును చూచువానికి సంసారము ప్రాప్తించుటలో శ్రుతి 'హి' శబ్దముచే శ్రుత్యంతర ప్రసిద్ధిని చూపుచున్నది.

6. అర్థము: అమన్వానస్య = బ్రహ్మతత్త్వమును తెలిసికొనని (బ్రహ్మను భేదభావముతో చూచుటవలన), విదుషఃతు = విద్వాంసునకు కూడ, తత్ ఏవ భయమ్ = మూఢునకువలె ఆ జన్మమరణ సంసార భయము, భవతి = కలుగుచున్నది.

తాత్పర్యము: కర్మకాండము కొఱకు ఉపాస్య వస్తువును నగుణ బ్రహ్మనుగా తెలిసికొనువానికి విద్వాంశుఁ డగుటచే నిర్గుణ బ్రహ్మ జ్ఞానికిపలె ముక్తి కలుగును కదా! అని ఆశంకించి శ్రుతి ఆ శంకను ఇచట నిరాకరించు చున్నది. బ్రహ్మను భేదభావముతో చూచునట్టి బ్రహ్మతత్త్వమును తెలిసికొనని విద్వాంసునకు కూడ మూఢునకు వలె జన్మ మరణ సంసార భయము కలుగును. కనుక నిర్గుణ బ్రహ్మ జ్ఞానికి వలె జీవ బ్రహ్మ భేదము చూచునట్టియు బ్రహ్మతత్త్వమును తెలిసికొనని విద్వాంసునకు ముక్తి కలుగదు.

7. అర్థము: తత్ = ఆ అర్థమునందు, ఏషఃశ్లోకఃఈ మంత్రము, భవతి = కలదు.

తాత్పర్యము: బ్రహ్మతత్త్వ జ్ఞాన రహితుఁడైన విద్వాంతర యుక్తునకు కూడ జన్మ మరణ సంసార భయము కలుగు ననెడి ఆ అర్థమందు ఈ వక్ష్యమాణమైన "భీషాస్మాద్వాతఃపవతే" అను మంత్రము కలదు.

కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకమందలి అష్టమ ప్రపాఠకమందు సప్తమానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకేఽష్టమప్రపాఠకేఽష్టమోఽనువాకః ।

మూలము. [1] భీష్మాస్మాద్వాతః పవతే । భీషోదేతి సూర్యః । భీషాస్మా దగ్నిశ్చేంద్రశ్చ । మృత్యుర్ధావతి పంచమ ఇతి । [2] సైషాఽఽనందస్య మీమాగ్ంసా భవతి । [3] యువా స్యాత్సాధుయువాఽధ్యాయకః । ఆశిష్ఠో దృఢిష్ఠో బలిష్ఠః । తస్యేయం పృథివీ సర్వా విత్తస్య పూర్ణా స్యాత్ । స ఏకో మానుష ఆనందః । [4] తే యే శతం మానుషా ఆనందాః (౧) । స ఏకో మనుష్యగంధర్వాణా మానందః । శ్రోత్రియస్య చాకామహతస్య । [5] తే యే శతం మనుష్యగంధర్వాణా మానందాః । స ఏకో దేవగంధర్వాణా మానందః । శ్రోత్రియస్య చాకామహతస్య । [6] తే యే శతం దేవగంధర్వాణా మానందాః । స ఏకః । పితృణాం చిరలోకలోకానా మానందః । శ్రోత్రియస్య చాకామహతస్య । [7] తే యే శతం పితృణాం చిరలోకలోకానా మానందాః । స ఏక ఆజానజానాం దేవానా మానందః (౨) । శ్రోత్రియస్య చాకామహతస్య । [8] తే యే శత మాజానజానాం దేవానా మానందాః । స ఏకః కర్మదేవానాం దేవానా మానందః । యే కర్మణా దేవానపియంతి । శ్రోత్రియస్య చాకామహతస్య । [9] తే యే శతం కర్మదేవానాం దేవానా మానందాః । స ఏకో దేవానా మానందః । శ్రోత్రియస్య చాకామహతస్య । [10] తే యే శతం దేవానా మానందాః । స ఏక ఇంద్రస్యానందః (౩) । శ్రోత్రియస్య చాకామహతస్య ।

[11] తే యే శత మింద్రస్యానందాః । స ఏకో బృహస్పతే రానందః । శ్రోత్రియస్య చాకామహతస్య । [12] తే యే శతం బృహస్పతే రానందాః । స ఏకః ప్రజాపతే రానందః । శ్రోత్రియస్య చా కామహతస్య । [13] తే యే శతం ప్రజాపతే రానందాః । స ఏకో బ్రహ్మణ ఆనందః । శ్రోత్రియస్య చాకామహతస్య । (౪) [14] స యశ్చాయం పురుషే । యశ్చాసా వాదిత్యే । స ఏకః । [15] స య ఏవంవిత్ । అస్మాల్లోకాత్ప్రేత్య । ఏతమన్న మయ మాత్మాన ముపసంక్రామతి । ఏతం ప్రాణమయ మాత్మాన ముప సంక్రామతి । ఏతం మనోమయ మాత్మాన ముపసంక్రామతి । ఏతం విజ్ఞా నమయ మాత్మాన ముపసంక్రామతి । ఏత మానందమయ మాత్మాన ముపసంక్రామతి । [16] తదప్యేష శ్లోకో భవతి (౫) ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకేఽష్టమప్రపాఠకేఽష్టమోఽనువాకః ॥ ౮ ॥

వేదార్థదీపిక

1. అర్థము: వాతః = వాయుదేవుఁడు, అస్మాత్ = ఈ అంతర్యామి రూప బ్రహ్మవలన, భీషా = భయముచేత, పవతే = వీచుచున్నాఁడు. సూర్యః = సూర్యుఁడు, భీషా = భయముచేత, ఉదేతి = ఉదయించుచున్నాఁడు. అగ్నిః చ = అగ్నియు, ఇంద్రః చ = ఇంద్రుఁడును, అస్మాత్ = ఈ అంతర్యామి రూప బ్రహ్మవలన, భీషా = భయముచేత, స్వ వ్యాపారమ్ = తమ వ్యాపారమును, కురుతః = చేయుచున్నారు. పఞ్చమః = ఐదవవాఁడైన, మృత్యుః = మృత్యుదేవుఁడు (యముఁడు), ధావతి = క్షీణాయువులైన ప్రాణులను మరణింపఁ జేయుటకై అక్కడక్కడకు సదా పరుగిడుచున్నాఁడు. ఇతి = ఈ మంత్రము సమాప్తము.

తాత్పర్యము: బ్రహ్మతత్త్వజ్ఞాన రహితుఁడు విద్యాంతర యుక్తుఁడైనను అతనికి కూడ జన్మ మరణాది భయము కలదను నర్థమునందు మంత్రము ఇచట ఉదాహరించఁబడుచున్నది. పూర్వజన్మమందు ప్రకృష్టములైన జ్ఞాన కర్మలను అనుష్ఠించి ఈ జన్మమందు వాయుదేవుఁడుగా పుట్టిన యతఁడు అటువంటి మహిమ కలవాఁడైనను, దేవుఁడైనను ఈ అంతర్యామి రూప బ్రహ్మవలని భయముచేత అనలసుఁడై నిరంతరము సంచరించు చున్నాఁ

డు. ఆ విధముగనే సూర్యదేవుఁడుగా పుట్టిన యతఁడు కూడ ఈ బ్రహ్మవలని భయముచేత అవలసుఁడై సర్వకాలములందు ఉదయించుచున్నాఁడు. ఆ విధముగనే అగ్నియు, ఇంద్రుఁడును ఈ బ్రహ్మవలని భయముచేత నిరంతరము తమ వ్యాపారమును చేయుచున్నారు. ఆ విధముగనే ఐదవ వాఁడైన మృత్యు(యమ) దేవుఁడు కూడ ఆయువు క్షీణించిన ప్రాణులను మరణింపఁ జేయుటకై అక్కడక్కడకు సదా పరుగిడుచున్నాఁడు. ఇచట చెప్పఁబడిన వాయు సూర్యాగ్నీంద్రులకు పిమ్మట మృత్యుదేవుఁడు ఐదవవాఁడు అనునర్థమందు పంచమ శబ్దము ఆమ్నాతమైనది.

అసంగుఁడైన పరమాత్మకు భయహేతుత్వము లేదు. కాని, మాయోపాధికుఁడైన పరమాత్మ అంతర్యామిగా నుండుటచే అట్టి మాయోపాధికునకు భయహేతుత్వము సంభవించును. ఈ విషయమునే వార్తికకారులు "నియమ్యకార్య మాపేక్ష్య నియన్తైవ తమోవధిః" = 'నియమ్య కార్యమును పురస్కరించుకొని మాయోపాధికుఁడైన ఈ పరమాత్మ నియంత యగుచున్నాఁడు' అని వివరించినారు. ఇచట వాయు సూర్యాదులు నియమ్యులు. మాయోపాధికుఁడైన అంతర్యామి (పరమాత్మ) నియంత. ఈ విషయమే శ్రుత్యంతరమునందు కూడ "యో వాయుమన్తరో యమయత్యేష త ఆత్మాన్తర్యామ్యమృతః । ఏతస్య వా అక్షరస్య ప్రశాసనే గార్గి సూర్యాచన్ద్రమసౌ విధృతౌ తిష్ఠతః" = "ఓ గార్గీ! ఏ పరమాత్మ అంతర్యామియై వాయువును నియమించుచున్నాఁడో, ఈ ఆత్మ నీకు అంతర్యామి. అమృతుఁడు. నాశరహితుఁడైన ఈ అంతర్యామి యొక్క ప్రకృష్టమైన శాసనము ననుసరించి సూర్యుఁడు, చంద్రుఁడు విశిష్ట స్థితి కలవారై ఉంటున్నారు" ఈ విధముగ వివరించఁబడినది.

2. అర్థము: సా = ప్రసిద్ధమైన, ఏషా = ఈ చెప్పబడఁబోవు, ఆనన్దస్య మీమాంసా = ఆనంద సంబంధమైన మీమాంస, భవతి = ప్రవర్తించుచున్నది.

తాత్పర్యము: ఈ పూర్వోక్త విధముగ సర్వప్రశ్నలకు సమాధానము సంపన్నమైనది. పూర్వము "సోఽశ్నుతే సర్వాన్కామాన్సహ" అనియు, "రసో వై సః" అనియు ఆనందరూపత్వము సూత్రప్రాయముగ చెప్పఁబడినది. ఆ ఉభయమును నిర్ణయించుటకై శ్రుతి ఆ మీమాంసను "సైషాఽఽనన్దస్య" ఇత్యాదికముచే అవతరింపఁ జేయుచున్నది. 'సా' అను తచ్ఛబ్దముచే మీమాంసకు శ్రుత్యంతర ప్రసిద్ధి ప్రదర్శించఁబడుచున్నది. బృహదారణ్యకమునందు "స యో మనుష్యాణాం రాద్ధః సమృద్ధో భవత్యన్యేషా మధిపతిః సర్వైర్మానుష్యకైర్భోగైః సంపన్నతమః స మనుష్యాణాం పరమ ఆనన్దః" = 'ఎవఁడు మనుష్యులలో దేహేంద్రియాది పాటవ సమృద్ధుఁడును, విద్యాది గుణ సంపన్నుఁడును, ఇతరులకు అధిపతియు, మనుష్యులకు సంబంధించిన సర్వ భోగములతో సంపన్నుఁడు నగునో, అది మనుష్యుల యొక్క పరమానందమని ఆనంద నిర్ణయము వివరించఁబడినది. 'ఏషా' అను ఏతచ్ఛబ్దముచే అనంతర గ్రంథమునందు చెప్పఁబడఁబోవునది యను నర్థము చూపఁబడుచున్నది. ఈ బ్రహ్మానందము లౌకికానందమువలె విషయ విషయి సంబంధముచే కలుగుచున్నదా? లేక, స్వాభావికమా? అను మీమాంస ప్రవర్తించుచున్నది. వానిలో స్వాభావికమైన బ్రహ్మానందమును వివేకించుట కొఱకు ద్వారములైన విషయానందములు ఇక క్రమముగ ఉపన్యసించఁబడుచున్నవి. ఈ

విషయానందములు బ్రహ్మానంద లేశము లగుటచే బ్రహ్మానందమును వివేకించుటకై ద్వారము లగుట ఉపపన్నము. ఈ విషయానందములు బ్రహ్మానంద లేశము లగుట యెట్లనఁగా- అవిద్యచే వివేకము తిరస్కృత మగుచుండఁగా, అవిద్య అధికమైనప్పుడు హిరణ్యగర్భుని మొదలు మనుష్య పర్యంతములైన జీవులందలి బ్రహ్మానందము తత్తత్కర్మ వశమువలనను, విషయాది సాధన సంబంధ వశమువలనను, అపక్షీయమాణమును, చంచలమును, వ్యవస్థితము నైన లౌకికముగ సంపన్న మగును. అదియే అవిద్యాకామ కర్మ ప్రకర్షముచే మనుష్యగంధర్వాదులందు హిరణ్యగర్భ పర్యంతము ఉత్తరోత్తర స్థానములందు శతగుణముగ ఉత్కర్షయుక్తమై, అకామహత విద్వచ్ఛ్రోత్రియ ప్రత్యక్షమై విశేషముగ భావన చేయఁబడుచున్నది. విద్యచే అవిద్యాకృత విషయ విషయి విభాగము నివృత్త మగుచుండఁగా స్వాభావికమును, పరిపూర్ణమునైన ఆత్మానంద మొక్కటియే ఉండును. ఆ ఆత్మానందమునకు ద్వారములైన విషయానందములలో మనకు (మనుష్యులకు) ప్రసిద్ధమైన ఆనందమును ప్రథమమున శ్రుతి "యువాఽఽస్యాద్యువా ధ్యాయకః" ఇత్యాదికముచే చూపుచున్నది.

3. అర్థము: యువా = యౌవనవంతుఁడును, సాధుయువా = కురూపత్వాదులైన అవలక్షణములు లేని సాధు యువకుఁడును, అధ్యాయకః = సకల విద్యావంతుఁడును, ఆశిష్ఠః = సర్వకార్యములందు శీఘ్రముగ ప్రవర్తించువాఁడును, (లేదా, సర్వ భోజ్యద్రవ్యములందు రుచిబాహుల్యముచే శీఘ్రముగ ప్రవర్తించు వాఁడును,) దృఢిష్ఠః = మనోధైర్యము కలవాఁడును, బలిష్ఠః = శరీరబలవంతుఁడునగు అధిపతి, స్యాత్ యది = ఉన్నచో, తస్య = ఆ సార్వభౌమునకు, ఇయం సర్వా పృథివీ = నాలుగు దిక్కులందు సముద్రవేష్టితమైన ఈ పృథివి యంతయు, విత్తస్య పూర్ణా = భోగ్యద్రవ్య జాతముచే పూరితమై, స్యాత్ యది = ఉండునెడల, (తదానీమ్ = అప్పుడు, అయమ్ = ఇది,) ఏకః మానుషః ఆనన్దః = ఒక మనుష్య సంబంధమైన ఆనందము, భవతి = ఆగుచున్నది.

తాత్పర్యము: మనుష్యునకు బాల్యమునందు విషయ గుణములు తెలియవు కనుక స్రక్చందన వనితాది విషయానందము ఉండదు. వార్ధకమునందు ఆ విషయగుణములు తెలిసినను, వానిని అనుభవించుటకు సమర్థుఁడు కాఁడు కనుక వృద్ధునకు కూడ ఆ స్రక్చందన వనితాది విషయానందము ఉండదు. ఇక యౌవనము మొదలగు విశేషములు కలవానికి మాత్రము ఆ విషయానందము సంభవించును. ఇక్కడ ఉద్దిష్టమైన విషయానందము దుఃఖరహిత సుఖజన్యమైనది. అట్టి ఆనందము యౌవనము, సాధుయౌవనము, మొదలగు విశేషములు కలవానికే కలుగును.

మనుష్యునకు యౌవనమందు కురూపము, క్రోధము మున్నగునవి ఉన్నచో అతనికి దుఃఖమే అధికముగా నుండును. కావున ఆ యువకుఁడు సాధుయువకుఁడుగా ఉండవలెను. అనఁగా కురూపత్వాదులు లేనివాఁడు సాధుయువకుఁడని యర్థము. ఆ సాధు యువకునకు కూడ చతుష్షష్టి కళలయందును, చతుర్దశ విద్యలందును ఏ ఒకటి లేకున్నను దుఃఖము సంభవించును. కనుక ఆ సాధుయువకుఁడు చతుష్షష్టి కళలను, చతుర్దశ విద్యలను అధ్యయనము చేసినవాఁడై యుండవలెను. అట్టి విద్యావంతుఁడు కూడ కార్యము లందు

మంద(ప్రవృత్తుఁడైనను, అగ్నిమాంద్యాదికముచే భోజనాదికము నందు రుచి తెలియనిచో వానికి సుఖము కలుగదు. కావున విద్యావంతుఁడైన ఆ సాధు యువకుఁడు ఆశిష్ఠుఁడై యుండవలెను. అనఁగా సర్వకార్యములందు ఆశు (శీఘ్ర) ప్రవృత్తి కలవాఁడును, సర్వ భోజ్యద్రవ్యము లందు రుచిని గ్రహించఁ గలవాఁడునై ఉండవలెను.

సాధుయువకుఁడు, అధ్యాయకుఁడు, ఆశిష్ఠుఁడు నైనను మనోదార్ఢ్యము లేనిచో అతనికి యుద్ధాదులందు ధైర్యముండదు. అందువలన అతఁడు దృఢిష్ఠుఁడై (మనోధైర్యము కలవాఁడై) యుండవలెను. మనోదార్ఢ్యము ఉన్నను శారీర బలము లేనిచో అతఁడు అశ్వారోహణాదులందు అసమర్థుఁడగును. అట్టివానికి సుఖము ఉండదు. కావున అతఁడు బలిష్ఠుఁడై యుండవలెను. ఇన్ని విశేషములు కలిగియు అతఁడు సార్వభౌముఁడై యుండవలెను. ఈ విషయము "అన్యేషా మధిపతిః" అను శ్రుతివలన వ్యక్తమగుచున్నది. ఒకానొక సార్వభౌమునకు ఈ అంశము లన్నియు సంభవించుచో అప్పుడది మానుషానంద మగుచున్నది. ఇట్టి సార్వభౌముని కంటె అన్యుఁడు ఏ ఒక మనుష్యుఁడును అన్ని విషయములందు తృప్తికలవాఁడు ఉండఁడు. ఆనంద మనఁగా తృప్తి, ఆ తృప్తికి విషయాభిలాష విరోధి. ప్రతియొకనికి ఏదో ఒక సమయమున విషయము లభించనప్పుడు ఆ అభిలాష కలుగుచుండును. సార్వభౌమున కైనచో మనుష్య లోకమునందలి సర్వ విషయములు లభించుటచే విరోధియైన అంశము ఉండదు కనుక, అతనియందు నిర్విఘ్నమైన తృప్తి వ్యక్తమగుచుండును. అది మానుషానందము.

4. అర్థము: తే = ఆ పూర్వోక్తములైన, యే మానుషాః ఆనన్దాః శతం సన్తి = ఏ మానుషానందములు శతసంఖ్యాకములు కలవో, సః = ఆ ఆనంద సంఘము, మనుష్యగన్ధర్వాణామ్ = మనుష్యగంధర్వులకు, ఏకః ఆనన్దః = ఒక ఆనందము, భవతి = అగుచున్నది. అకామహతస్య = కోరికలచే బాధితుఁడు కానటువంటి, శ్రోత్రియస్య చ = వేదవిదునకు కూడ, సః = ఆ ఆనంద సంఘము, ఏకః ఆనన్దః భవతి = ఒక ఆనంద మగుచున్నది.

తాత్పర్యము: ఎంతకాలము అభిలాష నివృత్తి ఉత్కృష్ట మగుచుండునో, అంతకాలము ఆనందము కూడ ఉత్కృష్ట మగుచుండును. ఈ అభిప్రాయముతోనే శ్రుతి యిచట పూర్వోక్తానందము కంటె అధికమైన ఆనందము నుదాహరించుచున్నది. ఈ కల్పమునందు మనుష్యులుగా ఉండుచు విద్యా కర్మ విశేషానుష్ఠానము చేత గంధర్వత్వమును పొందినవారు మనుష్యగంధర్వు లనఁబడుదురు. ఆ మనుష్య గంధర్వులు అంతర్ధానాది శక్తియోగముచే మనుష్యులకంటె ఉత్కృష్టులు. శతసంఖ్యాకులైన సార్వభౌములలో ఎంత ఆనందము (తృప్తి) ఉండునో, అంతటి తృప్తి (ఆనందము) ఒక మనుష్యగంధర్వునకు ఉండును. ఆ ఉత్కర్ష వార్తికమునందు ఈ విధముగ చూపఁబడినది-

"సగన్ధినః కామరూపా అన్తర్ధానాది శక్తయః।

నృత్యగీతాది కుశలా గన్ధర్వాః స్యుర్న్నలౌకికాః॥" = 'గంధర్వులు, సుగంధులు, కామరూపులు, అంతర్ధానాది శక్తిమంతులు, నృత్యగీతాదులందు నిపుణులు నగుదురు. వారు మనుష్యలోకము నుండి

వచ్చినవారు'. అందువలన ఆ మనుష్యగంధర్వులకు మనుష్యులకు వలె ఆనంద ప్రతిఘాతము తఱుచుగ ఉండదు. ఒకప్పుడు ఆ ప్రతిఘాతము సంభవించినను దానిని పరిహరించుకొనుటకై సాధనసంపత్తి వారికి కలదు. అట్లు కాఁగా, చిత్తప్రసాద విశేషము వలన సుఖ విశేషాభివ్యక్తి ఉపపన్న మగుచున్నది.

మనుష్యగంధర్వులు అంతరిక్షలోక వాసులని "యక్ష గన్ధర్వాప్సరోగణ సేవిత మన్తరిక్షమ్" అను శ్రుతి చెప్పుచున్నది. కావున అట్టి మనుష్యగంధర్వుల ఆనందము ప్రసిద్ధ మగుటచే తత్ప్రసిద్ధిని మనుష్యలోకము నందు చూపుటకై ఇచట శ్రోత్రియానందము ఉదాహరించఁ బడినది. "శ్రోత్రియంశ్ఛన్దోధీతే" అను పాణినీయ సూత్రము వేదవిదుఁడు శ్రోత్రియుఁడని సూత్రించినది. అట్టి వేదవిదుఁడు సర్వలోకములందును గల ఆనంద హేతువైన విషయము ననుభవించుట ప్రయాస సాధ్యమనియు, అది అనిత్య మనియు అందలి దోషములను శాస్త్రముచేతను అనుభవముచేతను నిశ్చయించి ఆ విషయమున నిష్కాముఁడై యుండును. అట్లుకాఁగా మనుష్యగంధర్వలోక గతములైన విషయముల ననుభవించుచున్నవానికి ఎంతటి ఆనందము కలుగుచున్నదో అంతటి ఆనందము కామహతుఁడు కాని శ్రోత్రియునకు కూడ కలుగుచున్నది. అకామహతత్వ మనఁగా కోరికలచే బాధితుఁడు కాకుండుట. అట్టి అకామహతత్వము గంధర్వలోకమును తెలియని మూఢునకు ఇప్పుడు ఉన్నను, కాలాంతరమున శాస్త్రము వలన గంధర్వలోకమును తెలిసికొనిన అతనికి ఆ లోకమునందలి భోగేచ్ఛ కలుగునప్పుఁడు ఆ అకామహతత్వము తొలఁగి అతఁడు కామహతుఁ డగును. శ్రోత్రియుఁడు ఆ భోగము లందలి దోషములను తెలిసినవాఁడు కావున అతనికి కామము కలుగ కుండుటచే అకామహతత్వము సుస్థితమై యుండును. సార్వభౌముఁడు మనుష్యుఁ డగుటచే అతనికి కలుగునట్టి ఆనందమును మనము కూడ అపేక్షించుటకు సాధ్యమగుట వలన ఆ మానుషానందమున శ్రోత్రియుఁడు ఉదాహరించఁబడలేదు. తృప్తిరూపమైన ఆనందము అకామహతుఁడైన శ్రోత్రియునకు గంధర్వునితో సమానము.

5. అర్థము: తే = ఆ పూర్వోక్తములైన, మనుష్యగన్ధర్వాణామ్ = మనుష్యగంధర్వుల యొక్క, యే శతమ్ ఆనన్దాః = ఏ శతసంఖ్యాకములైన ఆనందములు కలవో, సః = ఆ ఆనంద సంఘము, దేవగన్ధర్వాణామ్ = దేవగంధర్వులకు, ఏకః ఆనన్దః = ఒక ఆనందము, భవతి = అగుచున్నది. అకామహతస్య = కామహతుఁడు కానట్టి, శ్రోత్రియస్య చ = శ్రోత్రియునకు కూడ, సః = ఆ ఆనందసంఘము, ఏకః ఆనన్దః = ఒక ఆనందము, భవతి = అగుచున్నది.

తాత్పర్యము: సృష్టికాలమునందే దేవలోకమునందు పుట్టిన గాయకులు దేవగంధర్వు లనఁబడుచున్నారు. దేవగంధర్వుల ఒక ఆనందము శతసంఖ్యాకులైన మనుష్య గంధర్వుల ఆనందములతో సమానము. ఇట్లే అకామహతుఁడైన శ్రోత్రియుని ఆనందము కూడ ఆ ఆనంద సంఘముతో సమానము. ఇచట కూడ చిత్త ప్రసాదాతిశయము ననుసరించి తృప్తి లక్షణమైన ఆనందము యొక్క ఆవిర్భావాతిశయము అభివ్యక్త మగుచున్నది. శ్రోత్రియోదాహరణము పూర్వమువలె ప్రదర్శించఁబడినదని గ్రహించవలెను.

6. అర్థము: తే = ఆ పూర్వోక్తములైన, దేవగన్ధర్వాణామ్ = దేవగంధర్వుల యొక్క, యే శతమ్ ఆనన్దాః = శతసంఖ్యాకములైన యే ఆనందములు కలవో, సః = ఆ ఆనంద సంఘము, చిరలోక లోకానామ్ = చిరస్థాయి అయిన లోకమును చూచునట్టి, పిత్రృణామ్ = పితృదేవతలకు, ఏకః ఆనన్దః = ఒక ఆనందము, భవతి = అగుచున్నది. అకామహతస్య = కామహతుఁడు కానటువంటి, శ్రోత్రియస్య చ = శ్రోత్రియునకు కూడ, సః = ఆ ఆనంద సంఘము ఏకః ఆనన్దః = ఒక ఆనందము, భవతి = అగుచున్నది.

తాత్పర్యము: పితృదేవతలు చిరకాల స్థాయియైన లోకమును చూచువారు. అట్టి పితృదేవతల ఒక ఆనందము శతసంఖ్యాలైన దేవగంధర్వుల ఆనందములతో సమానము. అట్లే అకామహత శ్రోత్రియానందము కూడ. మిగిలిన విశేషములు పూర్వమువలెనే గ్రహింపఁదగినవి.

7. అర్థము: తే = ఆ పూర్వోక్తములైన, పిత్రృణామ్ = పితృదేవతల యొక్క, యే శతమ్ ఆనన్దాః = శత సంఖ్యాకములైన ఆనందములు కలవో, సః = ఆ ఆనంద సంఘము, ఆజానజానామ్ = ఆజాన మనెడి దేవలోకమునందు పుట్టిన, దేవానామ్ = దేవతలకు, ఏకః ఆనన్దః = ఒక ఆనందము, భవతి = అగుచున్నది. అకామహతస్య శ్రోత్రియస్య చ, సః, ఏకః ఆనన్దః, భవతి. (ఈ వాక్యమున కర్థము పూర్వము వ్రాయఁబడినది.)

తాత్పర్యము: పితృలోకమున కంటె ఊర్ధ్వభాగమున ఆజాన మనెడి ఒకానొక దేవలోకము కలదు. ఆ ఆజాన దేవలోకమునందు పుట్టినవారు ఆజానజ లనెడి దేవతలు. ఆ ఆజానజ దేవతల యొక్క ఒక ఆనందము శతసంఖ్యాకులైన పితృదేవతల ఆనంద సంఘముతో సమానమైనది. ఇట్లే అకామహతుఁడైన శ్రోత్రియుని యొక్క ఒక ఆనందము ఆ శతసంఖ్యాక పితృదేవతల ఆనందములతో సమానమైనది.

8. అర్థము: తే = ఆ పూర్వోక్తములైన, ఆజాన జానాం దేవానామ్ = ఆజానజ దేవతల యొక్క, యే శతమ్ ఆనన్దాః = శత సంఖ్యాకములైన ఆనందములు కలవో, సః = ఆ ఆనంద సంఘము, యే = ఎవరు, కర్మణా = వైదిక కర్మ విశేషముచేత, దేవాన్ = దేవతలను, అపియన్తి = పొందుచున్నారో, తేషాం కర్మదేవానామ్ = ఆ కర్మదేవ సంజ్ఞకులైన, దేవానామ్ = దేవతలకు, ఏకః ఆనన్దః = ఒక ఆనందము, భవతి = అగుచున్నది. అకామహతస్య శ్రోత్రియస్య చ, సః, ఏకః ఆనన్దః, భవతి. (అర్థము పూర్వోక్తము).

తాత్పర్యము: ఆజానజ దేవ భోగము కంటెను ఉత్తమమైన భోగమును పొందుటకై ఎవరు వైదిక కర్మ విశేషము ననుష్ఠించి దేవతలను పొందిరో, వారు కర్మదేవత లనఁబడుచున్నారు. ఆ కర్మదేవతల యొక్క ఒక ఆనందము శత సంఖ్యాకులైన ఆజానజ దేవతల ఆనంద సంఘముతో సమానమైనది. ఇట్లే అకామహత శ్రోత్రియుని యొక్క ఒక ఆనందము ఆ ఆనంద సంఘముతో సమానమైనది.

9. అర్థము: తే = ఆ పూర్వోక్తములైన, కర్మదేవానాం దేవానామ్ = కర్మదేవతలనెడి దేవతల యొక్క, యే శతమ్ ఆనన్దాః = ఏ శతసంఖ్యాకములైన ఆనందములు కలవో, సః = ఆ ఆనంద సంఘము, దేవానామ్ = దేవతలకు, ఏకః ఆనన్దః = ఒక ఆనందము, భవతి = అగుచున్నది. అకామహతస్య శ్రోత్రియస్య చ, సః, ఏకః ఆనన్దః, భవతి. (అర్థము పూర్వోక్తమే).

తాత్పర్యము: శతసంఖ్యాకులైన కర్మదేవ నామక దేవతల యొక్క ఆనంద సంఘముతో దేవతల యొక్క ఒక ఆనందము సమానమైనది. అకామహత శ్రోత్రియుని యొక్క ఒక ఆనందము కూడ ఆ ఆనంద సంఘముతో సమానమైనది. ఇచట దేవ శబ్దముచే హవిర్భుక్కులైన త్రయస్త్రింశ ద్దేవతలు చెప్పఁబడుచున్నారు.

10. అర్థము: తే = ఆ పూర్వోక్తములైన, దేవానామ్ = హవిర్భుక్కులైన త్రయస్త్రింశద్దేవతల యొక్క, యే శతమ్ ఆనన్దాః = శతసంఖ్యాకములైన యే ఆనందములు కలవో, సః = ఆ ఆనంద సంఘము, ఇన్ద్రస్య = ఇంద్రునకు, ఏకః ఆనన్దః = ఒక ఆనందము, భవతి = అగుచున్నది. అకామహతస్య, శ్రోత్రియస్య చ, సః , ఏకః ఆనన్దః, భవతి. (అర్థము పూర్వోక్తమే).

తాత్పర్యము: ఇంద్రుఁడనఁగా హవిర్భుక్కులైన దేవతలకు స్వామి. శతసంఖ్యాకులైన హవిర్భుద్దేవతల యొక్క ఆనంద సంఘముతో ఇంద్రుని యొక్క ఒక ఆనందము సమానమైనది. అకామహత శ్రోత్రియుని యొక్క ఒక ఆనందము కూడ ఆ ఆనంద సంఘముతో సమానమైనది.

11. అర్థము: తే = ఆ పూర్వోక్తములైన, ఇన్ద్రస్య = ఇంద్రుని యొక్క, యే శతమ్ ఆనన్దాః = శతసంఖ్యాకములైన యే ఆనందములు కలవో, సః = ఆ ఆనంద సంఘము, బృహస్పతేః = ఇంద్రున కాచార్యుఁడైన బృహస్పతికి, ఏకః ఆనన్దః = ఒక ఆనందము, భవతి = అగుచున్నది. అకామహతస్య, శ్రోత్రియస్య చ, సః, ఏకః ఆనన్దః , భవతి. (అర్థము పూర్వవత్తు).

తాత్పర్యము: ఇంద్రాచార్యుఁడైన బృహస్పతి యొక్క ఒక ఆనందము శత సంఖ్యాకములైన ఇంద్రుని ఆనందములతో సమానమైనది. అకామహత శ్రోత్రియుని యొక్క ఒక ఆనందము కూడ ఆ శత సంఖ్యాకానందములతో సమానమైనది.

12. అర్థము: తే = ఆ పూర్వోక్తములైన, బృహస్పతేః = బృహస్పతియొక్క, యే శతమ్ ఆనన్దాః = శత సంఖ్యాకములైన ఆనందములు కలవో, సః = ఆ ఆనంద సంఘము, ప్రజాపతేః = విరాట్పురుషునకు, ఏకః ఆనన్దః = ఒక ఆనందము, భవతి = అగుచున్నది. అకామహతస్య, శ్రోత్రియస్య చ, సః, ఏకః ఆనన్దః, భవతి. (అర్థము పూర్వవత్తు.)

తాత్పర్యము: విరాట్పురుషుని యొక్క ఒక ఆనందము బృహస్పతి యొక్క శతానందములతో సమానమైనది. అకామహత శ్రోత్రియుని ఒక ఆనందము కూడ ఆ శతానందములతో సమానమైనది.

13. అర్థము: తే = ఆ పూర్వోక్తములైన, ప్రజాపతేః = విరాట్పురుషుని యొక్క, యే శతమ్ ఆనన్దాః = శత సంఖ్యాకములైన ఆనందములు కలవో, సః = ఆ ఆనంద సంఘము, బ్రహ్మణః = హిరణ్యగర్భునకు, ఏకః ఆనన్దః = ఒక ఆనందము, భవతి = అగుచున్నది. అకామహతస్య, శ్రోత్రియస్య చ, సః, ఏకః ఆనన్దః, భవతి. (అర్థము పూర్వవత్తు.)

తాత్పర్యము: హిరణ్యగర్భుని యొక్క ఒక ఆనందము విరాట్పురుషుని యొక్క శత సంఖ్యాకములైన ఆనందములతో సమానమైనది. అకామహత శ్రోత్రియుని ఒక ఆనందము కూడ ఆ శతసంఖ్యాకానందములతో

సమాన మైనది. ఇచట బ్రహ్మ యనఁగా హిరణ్యగర్భుఁడు. అతఁడు సర్వసంసార మండలవ్యాపి. సమష్టి వ్యష్టి రూపుఁడు, సూత్రాత్మయు. ఆ సూత్రాత్మ శరీరుల మధ్యమందు ప్రథముఁడు. "హిరణ్యగర్భః సమవర్తతాగ్రే" అను శ్రుతి యీ యర్థమునే చెప్పుచున్నది.

"స వై శరీరీ ప్రథమః స వై పురుష ఉచ్యతే।
ఆదికర్తా స భూతానాం బ్రహ్మాగ్రే సమవర్తతే॥" అను స్మృతియు యీ యర్థమునే చెప్పుచున్నది. సాంసారికానందోత్కర్షము ఆ హిరణ్యగర్భునియందు విశ్రాంత మగుచున్నది. పూర్వోక్త విధముగ శ్రోత్రియుని యందు సర్వానందములు ఉండుటచే "సోశ్నుతే సర్వాన్కామాన్సహ" = 'అతఁడు సర్వకామములను పొందుచున్నాఁడనెడి యర్థము ఉపపాదితమైనది. ఈ విధముగ పరమానంద ద్వారభూత సాంసారికానందోత్కర్షము ఆగమముచేతను, శ్రోత్రియ ప్రత్యక్షముచేతను ఉదాహరించఁ బడినది. ఇక బోధనీయమైన బ్రహ్మానందమును శ్రుతి "స యశ్చాయం పురుషే" ఇత్యాదికముచే చూపుచున్నది.

14. అర్థము: సః = ఆ యుక్తి సిద్ధమైనదియు, అయం చ = ఈ అనుభవ సిద్ధమైనదియు నగు, యః = ఏ ఆనందము, పురుషే = బుభుత్సువైన పురుషుని యందు, అస్తి = కలదో, అసౌ = పరోక్షమైన, యః = ఏ ఆనందము, ఆదిత్యే చ = ఆదిత్య దేహమునందును, అస్తి = కలదో, సః = ఆ సర్వవిధమైన ఆనందము, ఏకః = స్వరూపముచే ఒకటియే.

తాత్పర్యము: ఇచట 'సః అయమ్' అను పదములచే క్రమముగ యౌక్తిక ప్రసిద్ధి అనుభవ ప్రసిద్ధియు నిర్దేశించఁబడుచున్నవి. యౌక్తిక ప్రసిద్ధి శ్రుత్యంతరమునందు "ఆత్మనస్తు కామాయ సర్వం ప్రియం భవతి" = 'తన ఆనందముకొఱకే సర్వము ప్రియము (ప్రీతి విషయము) అగుచున్నది' అని ప్రతిజ్ఞ చేసి, పుత్ర విత్తాది రూపమైన సర్వభోగ్య జాతమునకు ఆత్మ శేష మగుటచే ప్రియత్వము కలుగఁగా, ఆత్మకు పరప్రీతి విషయమగుటచే ఆనంద రూపత్వము ఉపపాదితమైనది. ఆ విధముగ "సర్వదాహం భూయాసం కదాచిదపి మమానత్వం మా భూత్" = 'నేను ఎల్లప్పుడు ఉందును గాక. ఒకప్పుడును నేను లేకుండుట కలుగకుండుఁగాక' అని ఈ విధముగ ఆనంద రూపత్వము సర్వ ప్రాణులచే అనుభూయమాన మగుచున్నది. ఇచట ప్రథమ చకారము బుభుత్సు సజాతీయ ప్రాణ్యంతర్గతానంద సముచ్చయార్థకము. ద్వితీయ చకారము ఆదిత్య సజాతీయ దేవతాంతర్గతానంద సముచ్చయార్థకము.

సముచ్చయార్థకమైన ప్రథమ చకారముచే ఆధ్యాత్మికము, ఆధిభౌతికమునైన సమస్తమైన ఆనందము గ్రహించఁ బడిన దగుచున్నది. ద్వితీయ చకారముచే ఆధిదైవికమైన సర్వానందము గ్రహించఁబడిన దగుచున్నది. ఇట్లు కాఁగా సర్వోపాధులందు ఏ యీ ఆనందము కలదో, ఆ ఆనందము సర్వమును స్వరూపముచే ఒకటియే. భిన్నము కాదను నర్థము ఫలించుచున్నది. ఘటాకాశము, మఠాకాశము అని ఈ విధముగ ఉపాధిపరామర్శము వలననే తారతమ్య లక్షణమైన భేదము వ్యక్త మగుచున్న విధముగ సమస్తమైన అఖండైకరసాత్మక బ్రహ్మానందము హిరణ్యగర్భాది స్థావరాంతోపాధికృత భేదముచే భిన్నముగ స్ఫురించుచున్నది. అఖండైకరసాత్మకమును, సముద్ర స్థానీయమునైన యే ఆనందమునకు హిరణ్యగర్భా

ద్యానందములు బిందుస్థానీయములో, ఆ యీ ఒక ఆనందము బుభుత్సువులచే తెలిసికొనఁదగినదని యీ విధముగ మీమాంసచే నిర్ణయము సంపన్నమైనది.

15. అర్థము: యః = ఏ పురుషుఁడు, ఏవంవిత్ = ఈ చెప్పఁబడిన ప్రకారముగ నిజానందమును తెలిసికొనువాఁడో సః = ఆ పురుషుఁడు, అస్మాత్ లోకాత్ = ఇదంప్రత్యయముచే అవలోకింపఁబడుచున్న పుత్రాదికమునుండి, ప్రేత్య = మఱలి, ఏతమ్ అన్నమయమ్ ఆత్మానమ్ = ఈ అన్నమయకోశాత్మకమైన ఆత్మను, ఉపసంక్రామతి = పొందుచున్నాఁడు. ఏవమ్ = ఈ క్రమమున ఏతం ప్రాణమయమ్ ఆత్మానమ్ = ఈ ప్రాణమయ కోశాత్మకమైన ఆత్మను, ఉపసంక్రామతి = పొందుచున్నాఁడు. ఏవమ్ = ఈ క్రమమున, ఏతం మనోమయమ్ ఆత్మానమ్ = ఈ మనోమయ కోశాత్మకమైన ఆత్మను, ఉపసంక్రామతి = పొందుచున్నాఁడు. ఏవమ్ = ఈ క్రమమున, ఏతమ్ = ఈ, విజ్ఞానమయమ్ ఆత్మానమ్ = విజ్ఞానమయ కోశాత్మకమైన ఆత్మను, ఉపసంక్రామతి = పొందుచున్నాఁడు. ఏవమ్ = ఈ క్రమమున, ఏతమ్ ఆనన్దమయమ్ ఆత్మానమ్ = ఆనందమయ కోశాత్మకమైన ఆత్మను, ఉపసంక్రామతి = పొందుచున్నాఁడు.

తాత్పర్యము: సత్యజ్ఞానాది లక్షణమైన బ్రహ్మము స్వకీయ మాయాశక్తి వశమున ఆకాశాదికము అస్మద్దేహాంతమునైన జగత్తును సృష్టించి, దేహాది పంచకోశ రూపమైన గుహయందు ప్రవేశించినదివలె అభ్యంతరమున నిరుపాధిక రూపమున సాక్షాత్కార యోగ్య మగుచు ఉంటున్నది. ఆ బ్రహ్మమే అఖండైకరసమైన పరమానంద స్వరూపమని పూర్వము చెప్పఁబడినది. ఆ చెప్పఁబడిన ప్రకారముగ తెలిసికొనిన వానికి ఆనందప్రాప్తియందు క్రమము ఇచట చెప్పఁబడుచున్నది.

బ్రహ్మసృష్టమైన జగత్తు భోక్త భోగ్యము అని రెండు విధములుగ ఉన్నది. అందులో ప్రత్యక్చైతన్యరూపమైన ఆత్మ మొదలు దేహపర్యంతమైన అహం ప్రత్యయ గమ్యమైన జగద్భాగము భోక్త యగును. దేహము కంటె బహిర్భాగమున ఇదం ప్రత్యయముచే అవలోకించఁబడుచున్న పుత్ర భార్యాది రూప జగద్భాగము భోగ్యమైన జగత్తు. ఆ దారా పుత్రుల సుఖదుఃఖములందు నేను సుఖిని, నేను దుఃఖిని అని యీ విధముగ సర్వులచే అభిగమ్యమాన మగుటవలన ఆ పుత్రాదులందు ఆత్మత్వ వ్యవహారము ఏర్పడుచున్నది. అయినను ఆ పుత్రాదులందు తనకంటె భిన్నత్వము (భేదము) విస్పష్టముగ భాసించుచుండుట వలన అచటఁగల ఆత్మత్వము గౌణమే కాని, ముఖ్యముకాదు. ఈ అభిప్రాయముతోనే శ్రుతి అచట ఆత్మత్వబుద్ధిని నివారించుటకై అన్నమయ కోశాత్మకమైన ఆత్మను ఉపదేశించినది.

ఈ పూర్వోక్త ప్రకారముగ తెలిసికొనిన పురుషుఁడు (బుభుత్సువు కూడ) ఇదం ప్రత్యయముచే అవలోకించఁ బడుచున్న పుత్రాదికమునుండి మఱలి అచట నిరపేక్షుఁడై శ్రుతిబోధితమైన ఈ అన్నమయ కోశాత్మకమైన ఆత్మను పొందును. పుత్రాది సుఖదుఃఖము లందు స్వకీయత్వాభిమానమును పరిత్యజించి అన్నమయ కోశమునందు పర్యవసన్నుఁ డగును. ఈ విధముగ క్రమముగ ప్రాణమయ కోశ, మనోమయ కోశ, విజ్ఞానమయ కోశ రూపమైన ఆత్మను పొంది, అనంతరము ఆనందమయకోశ రూపమైన ఆత్మను పొంది అచటఁగూడ ప్రియ మోద ప్రమోదానంద చతుష్టయమును క్రమముగ పరిత్యజించి "బ్రహ్మ పుచ్ఛమ్"

అని చెప్పఁబడిన అఖండైకరసానందమునందు పర్యవసన్నుఁ డగును. ఇచట శ్రుతియందలి 'ఉపసంక్రామతి' అను క్రియా పదమునకు అర్థమైన ఉపసంక్రమణ మనఁగా దృఢసంయోగ రూపప్రాప్తి కాదు. విద్యా ఫలమైన భ్రాంతివినాశ రూపమైనది. "ఏతస్మిన్నవిద్యా విభ్రమ నాశే సంక్రమశబ్ద ఉపచర్యతే" = 'ఈ అవిద్యా విభ్రమ (భ్రాంతి) నాశమందు సంక్రమ శబ్దము ఉపచరించుచున్నది' అని భాష్యకారులు ఈ యర్థమందే సంక్రమణ శబ్దమును నిర్వచించినారు.

"అస్మాల్లోకాత్ప్రేత్య" అనువాక్యముచేతనే ప్రథమ పర్యాయమునందు బాహ్య పుత్రాది విషయ భ్రాంతినాశము అభిహితమైనది కదా! అన్నచో, అన్నమయ సంక్రమణోక్తిచే పుత్రాది భ్రమ మఱల ఉత్పన్నము కాదను నర్థమును వివక్ష చేయవలెను. ఈ విధముగనే ప్రాణమయాత్మ వేదనము కలుగుచుండఁగా అన్నమయాత్మత్వ భ్రమ నశించును. వినష్టమైన అన్నమయాత్మత్వ భ్రమ మఱల పుట్టకుండుట ప్రాణమయ సంక్రమణమని అర్థము. ఈ విధముగనే ప్రాణమయాత్మత్వ భ్రమ వినాశము మనోమయ సంక్రమణ మనియు, మనోమయాత్మత్వ భ్రమ వినాశము విజ్ఞానమయ సంక్రమణ మనియు, విజ్ఞానమయాత్మత్వ భ్రమ వినాశము ఆనందమయ సంక్రమణ మనియు గ్రహించవలెను. అనఁగా వినష్ట భ్రమ మఱల పుట్టకుండుట యని భావము. అన్నమయాది కోశములందు ముఖ్యాత్మత్వము లేకున్నను, అహంప్రత్యయ గమ్యత్వ లక్షణమును, భ్రాంతిప్రతీతమునైన ఆత్మత్వము నాశ్రయించి 'అన్నమయ మాత్మాన' మని ఆత్మ శబ్దము ప్రయుక్తమైనది.

16. అర్థము: తత్ = ముఖ్యానంద బ్రహ్మ అవాఙ్మానస గోచరమనెడి అర్థమందు, ఏషః శ్లోకః అపి = ఈ చెప్పఁబడఁ బోవు "యతో వాచో నివర్తన్తే" ఇత్యాది మంత్రము కూడ, భవతి = ఉంటున్నది.

తాత్పర్యము: ముఖ్యానంద బ్రహ్మ అవాఙ్మానస గోచరమనెడి అర్థమును వివరించునట్టి "యతో వాచో నివర్తన్తే" అను మంత్రము కూడ కలదు.

కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకమునందలి అష్టమ ప్రపాఠకము నందు అష్టమానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకేఽష్టమప్రపాఠకే నవమోఽనువాకః ।

మూలము. [1] యతో వాచో నివర్తన్తే । అప్రాప్య మనసా సహ । ఆనన్దం బ్రహ్మణో విద్వాన్ । న బిభేతి కుతశ్చనేతి । [2] ఏతగ్ం హ వావ న తపతి । కిమహగ్ం సాధు నాకరవమ్ । కిమహం పాపమకరవమితి । [3] స య ఏవం విద్వానేతే ఆత్మానగ్ం స్పృణుతే । [4] ఉభే హ్యేవైష ఏతే ఆత్మానగ్ం స్పృణుతే । య ఏవం వేద । [5] ఇత్యుపనిషత్ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకేష్టమప్రపాఠకే నవమోఽనువాకః సమాప్తః ॥ ౯ ॥

బ్రహ్మవిదిడ మేకవిగ్ంశతి రన్నా దన్నరసమయాత్ప్రాణో వ్యానోపాన ఆకాశః పృథివీ పుచ్ఛగ్ం షడ్విగ్ంశతిః ప్రాణం యజుర్ఋక్సామాదేశోఽథర్వాఙ్గిరసః పుచ్ఛం ద్వావిగ్ంశతిర్యతః శ్రద్ధర్తగ్ం సత్యం యోగో మహోస్త్రయోదశ విజ్ఞానం ప్రియం మోదః ప్రమోద ఆనన్దో బ్రహ్మ పుచ్ఛం ద్వావిగ్ంశతి రన్నేనాష్టావిగ్ంశతి రసత్పోడశ భీషాస్మా దేకపఞ్చాశద్యతః కుతశ్చైకాదశ ॥

సహ నావవతు । సహ నౌ భునక్తు । సహ వీర్యం కరవావహై । తేజస్వి నావధీతమస్తు మా విద్విషావహై ॥

ఓం శాన్తిః శాన్తిః శాన్తిః ।

హరిః ఓమ్ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకేఽష్టమోఽధ్యాయః సమాప్తః ॥ ౮ ॥

సమాప్తోయమష్టమః ప్రపాఠకః ।

వేదార్థదీపిక

1. అర్థము: మనోమయ ప్రస్తావ శ్లోకము (మంత్రము) నందు ఈ మంత్రము వ్యాఖ్యానించఁబడినది. ఇచటఁగూడ అ ఆర్థతాత్పర్యములనే గ్రహించవలెను.

విశేషాంశములు: వాక్కులనఁగా అభిధాయకములైన శబ్దములు. అవి సవికల్పములైన వస్తువులందు వ్యుత్పన్నములు. ప్రయోక్తలచే నైనచో వస్తుత్వ సామాన్యమువలన నిర్వికల్ప బ్రహ్మమునందు కూడ ప్రకాశనమునకై ప్రయోగించఁ బడియు ఆ బ్రహ్మమును నిర్వచించలేక నివృత్తము లగుచున్నవి. స్వకీయమైన అభిధాన సామర్థ్యము నుండి హీనము లగుచున్నవి. మనస్సు కూడ అతీంద్రియార్థమందు అంతటను శబ్దానుసారముగ ప్రవర్తించుచున్నది. కాని స్వతంత్రముగ ప్రవర్తించుట లేదు. ఈ కారణమువలన బ్రహ్మానందము హిరణ్యగర్భానందము కంటె అధికమగుటచే ఆ బ్రహ్మానందము ఇటువంటిదని చెప్పుటకు [illegible] తెలిసికొనుటకుఁగాని సాధ్యమగుట లేదు. అటువంటి బ్రహ్మకు స్వరూపమైన ఆనందమును లక్షణావృత్తిచే శబ్దములే బోధించుచుండఁగా ఆ విధముగనే మనస్సుచే ఏ పురుషుఁడు తెలిసికొనుచున్నాఁడో, ఆ పురుషుఁడు దేనినుండియు భయపడడు.

పూర్వము మనోమయ ప్రస్తావమునందు మనోమయోపాధి విశిష్టబ్రహ్మను ఉపాసించుచున్నవానికి ఈ జన్మమందుఁగాని, జన్మాంతరమందుఁగాని, ఒకప్పుడును (కదాచన) భీతి లేదని చెప్పఁబడినది. భీతి ప్రసక్తముకాఁగా దానికి ప్రతీకారము ఉన్నదనెడి అభిప్రాయముతో ఆ విధముగ చెప్పఁబడినది. ఇచ్చటనైనచో అద్వితీయ బ్రహ్మానందమును ప్రమాణముచే తెలిసికొనుచున్నవానికి భయకారణమే లేదనెడి అభిప్రాయముతో దేనినుండియు (కుతశ్చన) భయము లేదని చెప్పఁబడినది. "ద్వితీయాద్వై భయం భవతి = రెండవదాని నుండియే భయము కలుగును' అను శ్రుతిచే స్వాతిరిక్తమైన వస్తువు భయకారణమని స్పష్టమగుచ్చున్నది. భయకారణమైన ఆ ద్వితీయ వస్తువు అద్వితీయ బ్రహ్మము నందు లేదని భావము.

2. అర్థము: అహమ్ = నేను, సాధు = పుణ్యకర్మను, కిం న అకరవమ్ = ఎందుకు చేయనైతిని? అహమ్ = నేను, పాపమ్ = పాపకర్మను, కిమ్ అకరవమ్? = ఎందుకని చేసితిని?, ఇతి = అను చింత, ఏతం హ వావ = ఈ బ్రహ్మవిదువి మాత్రమే, న తపతి = బాధించదు.

తాత్పర్యము: భయహేతువైన ధర్మాధర్మ జనిత సంతాపము ఉండఁగా "న బిభేతి కుతశ్చన" = దేనినుండియు భయము లేదు' అని శ్రుతి చెప్పిన అర్థము సమంజసము కాదని ఆశంకించి శ్రుతి యీ విధముగ సమాధానము చెప్పుచున్నది- మరణకాలము అత్యంత సన్నిహితమైనప్పుడు "పూర్వము యౌవనమున దేహేంద్రియ పాటవము ఉండఁగా ద్రవ్యాది సాధన సంపత్తి యున్నను, నేను స్వర్గలోకాది సాధనమైన యాగదానాదికమగు పుణ్యకర్మను ఎందుకు చేయలేకపోతిని? నరక సాధనమైన పరద్రవ్యాపహారాదికమగు పాపకర్మను ఎందుకని చేసితిని? అను చింత సర్వప్రాణుల మనస్సులందును వీర్పడి సంతాపమును కలిగించు చుండును. ఈ చింత అందఱకు సంతాప హేతువైనను, ఈ బ్రహ్మవిదుని మాత్రము తపింపఁజేయదు.

3. అర్థము: యః = ఏ పురుషుఁడు, ఏతే = ఈ పుణ్యపాపకర్మలను, ఏవమ్ = ఈ విధముగ (సంతాప హేతువులుగ), విద్వాన్ = తెలిసి కొనినవాఁడు, భవతి = అగుచున్నాఁడో, సః = అతఁడు, ఆత్మానమ్ = ఆత్మను, స్పృణుతే = సంతోషపరచుచున్నాఁడు. బలముగాను చేయుచున్నాడు. "స్పృ = ప్రీతి బలయోః" అను ధాతువు నుండి 'స్పృణుతే' అను క్రియారూప మేర్పడినది.

తాత్పర్యము: ఇచట బ్రహ్మవిదునకు తాపము కలుగదను నర్థమునందు హేతువు చెప్పఁబడుచున్నది. ఈ పుణ్యపాప కర్మలు సంతాప హేతువులని శాస్త్రోపపత్తులచే తెలిసికొనిన పురుషుఁడు కర్మప్రయుక్త సంతాప నివారణమునకై ఆత్మను సంతోషపఱచును. మఱియు ప్రబలముగా చేయును. 'ఈ యాత్మ సాక్షి, ధర్మాధర్మములకు కర్త కాఁడు, అను నిశ్చయముచే సంతాప రహితుఁడై ప్రీతుఁడగును. "బ్రహ్మాహమ్" = నేను బ్రహ్మను' అను నిశ్చయముచే ధర్మాధర్మ తత్ఫలాది కృత్స్న సంసార హేతువైన అవిద్య కూడ నివృత్త మగుటచే ప్రబలుఁడగును. ఈ బ్రహ్మవిదునకు ధర్మాధర్మాది కృతమైన పరాజయము ఒకప్పుడును కలుగదని యర్థము.

4. అర్థము: యః = ఏ పురుషుఁడు, ఏవమ్ = పుణ్యపాప కర్మలు తాపహేతువులు, ఆత్మజ్ఞానము తాపనివారకము అని యీ విధముగ తెలిసికొనునో, ఏషః = ఈ పురుషుఁడు, ఏతే ఉభే = ఈ పుణ్య పాపకర్మలను రెండింటిని, ఆత్మానమేవ = ఆత్మనుగావే, స్పృణుతే హ = చూచుచున్నాఁడు కదా!

తాత్పర్యము: ఆత్మకు కర్తృత్వము లేకున్నను, బ్రహ్మత్వము అవగతమైనను, ప్రవర్తించుచున్న దేహేంద్రియములచే పుణ్యపాపములు అవశ్యము నిష్పన్నము లగుచునే యుండును, పూర్వము అనుష్ఠించఁబడినవి కూడ ఉండును కదా! అని ఆశంకించి శ్రుతి యిచట సమాధానము చెప్పుచున్నది. స్పృ = ప్రీతిబలయోః" అని పూర్వమంత్రమున స్పృధాతువు 'ప్రీతి' 'బలము' అను నర్థములందు వర్తించునని చెప్పియున్నను, 'ధాతూనామనేకార్థత్వమ్' అను వైయాకరణన్యాయము ననుసరించియే 'స్పృ' ధాతువునకు దర్శనమను అర్థము చెప్పఁబడినది. పుణ్యపాప కర్మలు తాపహేతువు లనియు, ఆత్మజ్ఞానము తాప నివారక మనియు తెలిసి కొనిన పురుషుఁడు ఆ పుణ్యపాప కర్మలను ఆత్మస్వరూపములనుగానే చూచుచుండును కనుక వానికి తచ్చింతాకృత తాపము ఉండదు.

బ్రహ్మవేత్త శాస్త్రదృష్టిచే ఆ పుణ్యపాప కర్మలందు ఆత్మ స్వరూపత్వమునే అనుసంధానము చేయుచుండును. కాని, మాయాకల్పిత పుణ్యపాప రూపత్వము ననుసంధానము చేయఁడు. ఈ యర్థమున

తత్త్వవిత్ప్రసిద్ధిని చూపుటకు 'హి' శబ్దము ప్రయుక్తమైనది. ఎప్పుడు బ్రహ్మవిదునకు పూర్వాసుష్ఠితములు కాని, ఇకముందు అనుష్ఠించఁబడునట్టివి కాని పుణ్యపాప కర్మలు స్వరూపము చేతనే లేవో, అప్పుడు తచ్చింతా కృతమైన తాపము ఉండదని వేఱుగ చెప్పవలయునా?

"నాభుక్తం క్షీయతే కర్మ కల్పకోటిశతైరపి" = 'కర్మను అనుభవించనిచో అది నశించదు' (భోగము లేకుండ పాపవినాశము కలుగదు) అని ధర్మశాస్త్రము చెప్పుచున్నది. కనుక బ్రహ్మజ్ఞానికి కూడ పాప లేపము (స్పర్శము) కలదని అనరాదు. 'నాకార్యం న కరోమి న కరిష్యామి' = 'అకార్యము లేదు, చేయుచుండుట లేదు, చేయఁబోను' అని కాలత్రయమునందును అకర్తృబ్రహ్మ స్వరూపముగ నిశ్చయించఁ బడుట వలన నిర్గుణ బ్రహ్మాత్మ తత్త్వవిదునకు పాప లేప శంక కూడ కలుగుట లేదు. అకర్తకు (కర్తకాని వానికి) పాప లేపమును మందబుద్ధులు కూడ శంకించరు. ఆ విధముగ సగుణ బ్రహ్మవిదునకును పాప లేపము లేదు. బ్రహ్మవిదునకు పాపము అంటదని, పాపము నశించునని శ్రుతి చెప్పుచున్నది.

బ్రహ్మసాక్షాత్కారానంతరము దేహేంద్రియ వ్యవహార వశమున సంభావితమైన పాపము బ్రహ్మవిదుని స్పృశించదని "తద్యథా పుష్కరపలాశ ఆపో న శ్లిష్యన్త ఏవమేవంవిది పాపం కర్మ న శ్లిష్యతే" = 'తామరాకుపైని ఉదకములు తామరాకును అంటని విధముగ బ్రహ్మవిదుని పాపకర్మ అంటదు' అను శ్రుతి చెప్పుచున్నది. ఇట్లే బ్రహ్మసాక్షాత్కారమునకు పూర్వమునందైనచో ఈ జన్మమందు, జన్మాంతరమందును చేసిన (సంచితమైన) పాపసంఘము అగ్నియందు ఉంచఁబడిన ఇషీకాతూలము (ఱెల్లుదూది) వలె దగ్ధ మగునని "తద్యథేషీకాతూల మగ్నౌ ప్రోతం చ ప్రదూయేతైవం హాస్య సర్వే పాప్మానః ప్రదూయన్తే" అను శ్రుతి చెప్పుచున్నది. "నాభుక్తం క్షీయతే కర్మ కల్పకోటిశతైరపి" = 'కర్మను అనుభవించనిచో అది కోటిజన్మలకైనను నశించదు' అను శాస్త్రమైనచో సగుణ నిర్గుణ బ్రహ్మసాక్షాత్కార రహితుని విషయమున చెప్పఁబడినది. కావున బ్రహ్మజ్ఞానికి పాపలేపము లేదు. (లేపము = పూఁత).

పుణ్యకర్మ శ్రుతివిహితము. బ్రహ్మజ్ఞానమును శ్రుతివిహితమే. కనుక ఆ రెండింటికి పరస్పరము విరోధము లేదు. కావున బ్రహ్మజ్ఞానికి పాపలేపము లేకున్నను, పుణ్యలేపము ఉండవచ్చును కదా! అన్నచో, అకర్త అయిన ఆత్మను వస్తుసామర్థ్యము వలన పాపమువలె పుణ్యము కూడ అంటదు. సగుణ జ్ఞానికైతే ఉపాసన వ్యతిరిక్తమైన కామ్య పుణ్యము పాపమువలె అధమ జన్మ హేతు వగుటవలన పాపసమమే అను అభిప్రాయముతో దహరవిద్యా వాక్య శేషమందు శ్రుతి "సర్వే పాప్మానోఽతో నివర్తన్తే" అని చెప్పినది. అనఁగా సుకృతము, దుష్కృతమునైన ఏయే కర్మ కలదో, ఆ కర్మలన్నియు ఈ ఉపాసకుని నుండి వివృత్తము లగుచున్నవని అర్థము. మఱియు "ఉభే హ్యేవైష తరతి" = ఈ ఉపాసకుఁడు పుణ్యపాపకర్మలను రెండింటిని తరించుచున్నాఁడని శ్రుతి చెప్పుటచే పాపమువలె పుణ్యము కూడ జ్ఞానిని అంటదు. ప్రారబ్ధములైన పుణ్య పాపకర్మలు మాత్రము అనుభవము వలననే నశించును. ధానుష్కుఁడు అమ్ముల పొదినుండి బాణమును తీయుటలోను, విడుచుటలోను స్వతంత్రుఁడు కాని, విడువఁబడిన బాణము లక్ష్యభేదనమునకు పూర్వము దాని వేగమును తగ్గించుటలో స్వతంత్రుఁడు కాఁడు. ఆ విధముగనే జ్ఞాని కూడ అనారబ్ధ కర్మ నాశకత్వమందు

స్వతంత్రుఁడు కాని, ఆరబ్ధకర్మ నాశకత్వమున స్వతంత్రుఁడు కాఁడు. కనుక జ్ఞానికైనను ప్రారబ్ధ కర్మానుభవము తప్పదు. అనుభవం వినా ఆరబ్ధకర్మలకు నాశము లేదని సిద్ధాంతము.

5. అర్థము: ఉపనిషత్ = ఉపనిషత్తు, ఇతి = సమాప్తము.

తాత్పర్యము: 'ఇత్యుపనిషత్' అను వాక్యముచే అనువాకోపసంహారము చేయఁబడినది. ఈ ఆనందవల్లి అను ఉపనిషత్తు సమాప్తమనియు అర్థము చెప్పవచ్చును. "బ్రహ్మవిదాప్నోతి పరమ్" అను వాక్యము మొదలుకొని "య ఏవం వేద" అను వాక్యమువఱకుఁ గల భాగమంతయు ఒక్క అనువాకమని భాష్యకారుల సిద్ధాంతము కనుక అనువాకము సమాప్తము అను నర్థము కూడ చెప్పవచ్చును.

"సహనావవతు" ఇత్యాది శాంతి పాఠము అనువాకారంభము నందు వ్యాఖ్యానించఁబడినది.

కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకమందలి అష్టమ ప్రపాఠకము నందు నవమానువాకము సమాప్తము.

కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకమునందు అష్టమ ప్రపాఠకము పరిసమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే నవమః ప్రపాఠకే ప్రథమోఽనువాకః ।

హరిః ఓమ్ ।

శాన్తిపాఠము. సహ నావవతు । సహ నౌ భునక్తు । సహ వీర్యం కరవావహై ।

తేజస్వి నావధీతమస్తు మా విద్విషావహై ॥ ఓం శాన్తిః శాన్తిః శాన్తిః ।

[1] భృగుర్వై వారుణిః । వరుణం పితరముపససార । అధీహి భగవో

బ్రహ్మేతి । [2] తస్మా ఏతత్ప్రోవాచ । అన్నం ప్రాణం చక్షుః శ్రోత్రం

మనో వాచమితి । [3] తగ్ం హోవాచ । యతో వా ఇమాని భూతాని

జాయన్తే । యేన జాతాని జీవన్తి । యత్ప్రయన్త్యభిసంవిశన్తి ।

తద్విజిజ్ఞాసస్వ । తద్బ్రహ్మేతి । స తపోఽతప్యత । స తపస్తప్త్వా ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే నవమ ప్రపాఠకే ప్రథమోఽనువాకః ॥ ౧ ॥

వేదార్థదీపిక

అవతారిక: ఆనందవల్లి, భృగువల్లి అను రెండు ఉపనిషత్తులకు కలిసి వారుణి ఉపనిషత్తని భాష్యకారుల వ్యవహారము. ఈ వారుణ్యుపనిషత్తునందు మూడు అనువాకములు మాత్రము కలవు. "సహ నావవతు" ఇత్యాది శాంతిపాఠము ప్రథమానువాకము. "బ్రహ్మవిదాప్నోతిపరమ్" అను భాగమునుండి "భృగుర్వై వారుణిః" అను భాగమునకు పూర్వమునఁ గల "ఇత్యుపనిషత్" అను భాగము వఱకుఁగల గ్రంథము ద్వితీయానువాకము. "భృగుర్వై వారుణిః" ఇత్యాదికము తృతీయానువాకము. ఈ వారుణ్యుపనిషత్తువకు బ్రహ్మవల్లి యనియు, సప్తమ ప్రపాఠాత్మకమైన శీక్షావల్లికి సాంహితికోపనిషత్తనియు భాష్యకారుల సిద్ధాంతమని పూర్వము చెప్పఁబడినది.

ద్వితీయానువాకము (అష్టమప్రపాఠకము) నందు బ్రహ్మవిద్య నిరూపించఁబడినది. ఈ తృతీయానువాకము (నవమప్రపాఠకము) నందు ఆ బ్రహ్మవిద్యా సాధనములు నిరూపించఁబడుచున్నవి. సాంహిత్యుపనిషత్తు నందు (సప్తమ ప్రపాఠకము నందు) బహిరంగ సాధనములైన కర్మలు, ఉపాసనములును

అభిహితములైనవి. అయినను విచార రూపమైన అంతరంగ సాధనము చెప్పఁబడలేదు కనుక, ఆ అంతరంగ సాధనము ఇచట చెప్పఁబడుచున్నది. ఆ విచార రూపమైన అంతరంగ సాధనము చెప్పఁబడినచో తదంగములైన మననాదులు కూడ అభిహితములు కాఁగలవు. అందు ప్రథమమున విద్యాస్తుతికై ఉపాఖ్యానము చెప్పఁబడుచున్నది. శాంతిపాఠమైన "సహ నావవతు" ఇత్యాదికము అష్టమ ప్రపాఠకారంభమున వ్యాఖ్యానించఁబడినది. ఈ తృతీయానువాకము (భృగువల్లి) వేదపాఠకుల సంప్రదాయము ననుసరించి ఇచట పది అనువాకములుగ విభక్తమైనది.

1. అర్థము: వారుణిః = వరుణుని కుమారుఁడైన, భృగుః వై = ప్రసిద్ధుఁడైన భృగువు, పితరమ్ = తండ్రియైన, వరుణమ్ = వరుణుని, ఉపససార = గురుభావనతో పొందెను. హే భగవః! = ఓ పూజ్య స్వరూపుఁడవైన గురూ!, బ్రహ్మ = పరబ్రహ్మమును, అధీహి = అధికముగ చిత్తముచే స్మరించి ఉపదేశించుము. ఇతి = అని, (ప్రార్థయామాస = ప్రార్థించెను).

తాత్పర్యము: భృగువు అను పేరు గల ప్రసిద్ధుఁడైన ఒక మహర్షి కలఁడు. అతఁడు గోత్రప్రవర్తకుఁడు. అతని తండ్రి వరుణుఁడు. ఆ భృగువు తన తండ్రియైన వరుణుని గురువుగా భావన చేసి పరబ్రహ్మమును ఉపదేశించుమని తండ్రిని చేరి యడిగెను. "భృగూణాం త్వాఙ్గిరసాం వ్రతపతే వ్రతేనాదధామి", "భృగ్వఙ్గిరసా మాదధ్యాత్" అని మంత్ర బ్రాహ్మణమునందు భృగు ప్రసిద్ధి కలదని సూచించుటకై 'వై' శబ్ద మామ్నాత మైనది. బ్రహ్మజ్ఞానము కొఱకు బుభుత్సువు గురువునొద్దకు వెళ్లవలెనని "తద్విజ్ఞానార్థం స గురుమేవాభిగచ్ఛేత్" అను శ్రుతి చెప్పుచున్నది. అధీహ్యాదికము గురూపసత్తి మంత్రము. ఉపసత్తి యనఁగా సమీపమును పొందుట అని అర్థము.

2. అర్థము: తస్మై = సమంత్రకముగ వచ్చిన ఆ భృగువు కొఱకు, ఏతత్ = ఈ, అన్నమ్ = అన్నమును, ప్రాణమ్ = ప్రాణమును, చక్షుః = చక్షుస్సును, శ్రోత్రమ్ = శ్రోత్రమును, మనః = మనస్సును, వాచమ్ = వాక్కును, ప్రోవాచ = బ్రహ్మబోధకు ద్వారముగా ప్రకృష్టముగ చెప్పెను.

తాత్పర్యము: వరుణుఁడు తనయొద్దకు సమంత్రకముగ సమీపించిన భృగువునకు అన్నమయ ప్రాణమయ మనోమయ కోశములకు ఉపాదాన కారణములైన అన్న ప్రాణ మనస్సులను, మనస్సువలె ద్వార భూతములైన చక్షు శ్శ్రోత్ర వాక్కులను బ్రహ్మబోధకు ద్వారములనుగా చెప్పెను. 'శాఖాగ్రే చన్ద్రః' = 'శాఖాగ్రమునం చంద్రుఁడుండెను' అను చోట చంద్రదర్శనము నందు సమీపవర్తియైన వృక్షశాఖ లక్షకముగ ద్వారమైన విధముగ గుహాహిత బ్రహ్మ దర్శనము నందు తదుప లక్షణములైన అన్న ప్రాణాదులు ద్వారము లగుచున్నవి. ప్రాణాది కల్పనకు అధిష్ఠాన మగుటచే ప్రాణాది రూపమైన బ్రహ్మము ప్రాణాది ద్వారమున తెలిసికొనుటకు సుకరమగును. అహం బుద్ధి గోచరములైన అన్నాదుల మధ్యమున బ్రహ్మపదార్థము అన్వేషింపఁదగినదని అభిప్రాయము. అనుక్తములైన త్వగాది జ్ఞానేంద్రియములను, పాణి పాదాది కర్మేంద్రియములను ప్రదర్శించుటకై ఇతి శబ్దము ఉపాత్తమైనది.

3. అర్థము: ఇమాని భూతాని = ఈ ఆకాశాది పంచ మహాభూతములు, భౌతిక దేహోపేతములైన హిరణ్యగర్భాది స్తంబ పర్యంతము గల సర్వ ప్రాణులును, యతః = ఏ (బ్రహ్మ) వస్తువునుండి, జాయన్తే వై = పుట్టుచున్నవో, జాతాని = ఉత్పన్నములైన భూతములు, యేన = ఏ (బ్రహ్మ) వస్తువుచే, జీవన్తి = స్థితిని పొందుచున్నవో, ప్రయన్తి = నాశమును పొందిన భూతములు, యత్ = ఏ (బ్రహ్మ) వస్తువును, అభిసంవిశన్తి = సంపూర్ణముగ ప్రవేశించుచున్నవో, తత్ = ఆ వస్తువు, బ్రహ్మ ఇతి = నీవు అడిగిన బ్రహ్మయని, తమ్ = ఆ భృగువును గూర్చి, ఉవాచ హ = చెప్పెను.

తాత్పర్యము: ఇచట శ్రుతి బ్రహ్మ లక్షణము యొక్క, బ్రహ్మబోధ హేతువైన విచారము యొక్కయు ఉపదేశమును చూపుచున్నది. బ్రహ్మబోధ ద్వారమును వివి బ్రహ్మబోధకై అత్యంతము ఉత్సుకుడైన ఆ భృగువును చూచి వరుణుఁడు ఆ భృగువు యొక్క ప్రశ్న లేకుండనే మఱల కూడ ఇట్లు చెప్పెను. హ శబ్దము ఔత్సుక్య ప్రసిద్ధి ద్యోతనార్థకము. "ఈ పంచ మహాభూతములు, భౌతిక దేహోపేతులైన హిరణ్యగర్భాది సర్వ ప్రాణులును ఏ వస్తువు నుండి పుట్టుచున్నారో, పుట్టిన భూతములు ఏ వస్తువుచే స్థితిని పొందుచున్నారో, నాశమును పొందిన భూతములు ఏ వస్తువునందు ప్రవేశించుచున్నారో, ఆ వస్తువును నీవు అడిగిన బ్రహ్మ" యని వరుణుఁడు ఆ భృగువునకు చెప్పెను. వై శబ్దము "స ఇమాంల్లోకాన సృజత" = 'ఆ బ్రహ్మ ఈ లోకములను సృజించెను, ఇత్యాది శ్రుత్యంతర ప్రసిద్ధిని తెలియచేయుచున్నది. సముద్రము నందు ఫేన (నుఱగ) తరంగ (అల) బుద్బుద (బుడగ)ములు ఉత్పత్తి స్థితి లయములను పొందుచున్న విధముగ పంచమహాభూతములు, పాంచభౌతిక దేహోపేతులైన హిరణ్యగర్భాది సర్వప్రాణులును బ్రహ్మయందు ఉత్పత్తి స్థితి లయములను పొందుచున్నవి. జగదుత్పత్తి స్థితి లయ కారణమైన వస్తువును విచారించుము. ఆ వస్తువే నీ వడిగిన బ్రహ్మయని వరుణుఁడు భృగువునకు చెప్పెనని యర్థము. ఇతి శబ్దము ఉత్తర (సమాధాన) సమాప్త్యర్థకము.

4. అర్థము: సః = ఆ భృగువు, తపః = యతిధర్మ రూపమైన తపస్సును, అతప్యత = తపించెను (చేసెను). సః = అతఁడు, తపః తప్త్వా = తపస్సు ననుష్ఠించి, అన్నం బ్రహ్మేతి = అన్నమును, బ్రహ్మయని, వ్యజానాత్ = విశేషముగ తెలిసికొనెను. (ఈ వాక్యము ద్వితీయానువాకములోనిది).

తాత్పర్యము: అన్నివిధముల చేతను శ్రూయమాణ మగుచున్న మాయావిశిష్ట బ్రహ్మ యొక్క జగత్కారణత్వ ముపపన్నమైనది. జగత్కారణత్వ రూపమైన తటస్థ లక్షణముచే ఉపలక్షితమైన బ్రహ్మను తెలిసికొనుటలో విచారము సాధనమని తెలిసికొనిన భృగువునకు ప్రథమ పర్యాయము ఏర్పడిన నిశ్చయమును శ్రుతి "స తపోతప్యత" ఇత్యాదికముచే చూపుచున్నది. ఇచట తపస్సనఁగా శ్రమ చతుష్టయ ధర్మము వివక్షించఁబడినది. అది బ్రహ్మజ్ఞాన హేతువు. అనాశ్రమి ధర్మమైన జపాదికము కూడ బ్రహ్మజ్ఞాన హేతువుగా నిర్ణయించఁబడిన దైనను ఆశ్రమి ధర్మము అతిప్రశస్త మైనది. బాదరాయణ మహర్షి "అతస్త్వితరజ్యాయో లిఙ్గాచ్చ" = 'అను సూత్రముచే ఆశ్రమ ధర్మరూపమైన తపస్సు గొప్పదని వ్యక్తపఱచెను. శ్రుతి స్మృతులయందు తపశ్శబ్దము ఆశ్రమ ధర్మమునందు కూడ ప్రయోగించఁబడినది. "తపో హి స్వాధ్యాయః" అను శ్రుతి

స్వాధ్యాయము తపస్సని చెప్పినది. "ఏతత్థలు వావ తప ఇత్యాహుర్యః స్వం దదాతి" అను శ్రుతి దానము తపస్సని చెప్పినది. "తపో నానశనాత్పరమ్" అను శ్రుతి అనశనము కంటె ఇతరమైన తపస్సు లేదనెను.

"మనసశ్చేన్ద్రియాణాం చ హ్యైకాగ్ర్యం పరమం తపః।
తజ్జ్యాయః సర్వధర్మేభ్యః స ధర్మః పర ఉచ్యతే॥" అను స్మృతి మనస్సు యొక్కయు, ఇంద్రియముల యొక్కయు ఏకాగ్రత పరమమైన తపస్సు. అది సర్వ ధర్మములకంటె అధికమైనది. అది పరమ ధర్మమని చెప్పఁబడు చున్నదనెను.

స్వాధ్యాయమనఁగా వేదాధ్యయనము ఇది బ్రహ్మచారి ధర్మము. దానము గృహస్థ ధర్మము. అనశనము (ఆహారమును భుజింపకుండుట) వనస్థ ధర్మము. మన ఆదులైన ఇంద్రియముల యేకాగ్రత యతి ధర్మము. వీనిలో స్వాధ్యాయముచే బ్రహ్మావబోధము కలుగుటలో ప్రమాణము సంపాదించఁబడినది. "వివిదిషన్తి యజ్ఞేన దానేన" అను శ్రుతి యజ్ఞానుష్ఠానము చేతను, దానము చేతను బ్రహ్మావబోధేచ్ఛ (వివిదిష) కలుగునని చెప్పుచున్నది. అనశన రూప తపస్సు ఇంద్రియ దర్పనివారక మను విషయము ప్రసిద్ధము. ఏకాగ్రత సాక్షాత్తుగానే బ్రహ్మజ్ఞాన హేతువని "దృశ్యతే త్వగ్ర్యయా బుద్ధ్యా" అను శ్రుతి యందామ్నాతమైనది. ఈ కారణములచే ఆ భృగువు స్వాధ్యాయ పూర్వకమైన ఏకాగ్ర్య రూప తపస్సును. చేసి అన్నమును బ్రహ్మనుగా నిశ్చయించెనని ద్వితీయానువాకమునందు సమన్వయము.

కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకము నందలి నవమ ప్రపాఠకము నందు ప్రథమానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే పంచమ ప్రపాఠకే ద్వితీయోఽనువాకః ।

మూలము. [1] అన్నం బ్రహ్మేతి వ్యజానాత్ । అన్నాద్ధ్యేవ ఖల్విమాని భూతాని
జాయన్తే । అన్నేన జాతాని జీవన్తి । అన్నం ప్రయన్త్యభిసంవిశన్తీతి
[2] తద్విజ్ఞాయ । పున రేవ వరుణం పితర ముపససార । అధీహి భగవో
బ్రహ్మేతి । తగ్ం హోవాచ । తపసా బ్రహ్మ విజిజ్ఞాసస్వ ।
తపో బ్రహ్మేతి । స తపోఽతప్యత । స తపస్తప్త్వా ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే పంచమ ప్రపాఠకే ద్వితీయోఽనువాకః ॥ ౨ ॥

వేదార్థదీపిక

1. అర్థము: సః = ఆ భృగువు, అన్నమ్ = అన్నమును, బ్రహ్మ ఇతి = బ్రహ్మయని, వ్యజానాత్ = విశేషముగ తెలిసికొనెను (నిశ్చయించెను). భూతాని = స్థూలదేహములు, అన్నాత్ ఏవ = అన్నమునుండియే, జాయన్తే ఖలు హి = పుట్టుచున్నవి కదా! జాతాని = పుట్టినవి, అన్నేన = అన్నముచేత, జీవన్తి = జీవించుచున్నవి. (స్థితిని పొందుచున్నవి). ప్రయన్తి = నశించిన దేహములు, అన్నమ్ = అన్నమును, అభిసంవిశన్తి = సంపూర్ణముగ పొందుచున్నవి.

తాత్పర్యము: ఇచట భూత శబ్దముచే స్థూల దేహములు వివక్షితము లైనవి. అవి అన్నము నుండి పుట్టుచుండుట లోక ప్రసిద్ధమని స్ఫురింపఁజేయుటకు హి శబ్దము ప్రయుక్తమైనది. గర్భాశయమునందలి అన్నరసము శుక్రశోణితములుగ పరిణమించి అది స్థూల దేహోత్పత్తికి కారణము. ఇతరము కారణము కాదని తెలియఁ జేయుటకై ఏవ శబ్దము ఆమ్నాతమైనది. ఆ భృగువు పూర్వోక్తమైన తపస్సుచేసి ఏకాగ్రతముతో కూడినవాఁడై విచారణ సలిపి జగజ్జన్మ స్థితి లయ హేతుత్వ లక్షణ యోజనచే అన్నమునకు బ్రహ్మత్వమును నిశ్చయించెను. "అన్నాత్పురుషః" ఇత్యాది శ్రౌత ప్రసిద్ధిని ఖలు శబ్దము స్ఫురింపఁజేయుచున్నది.

ఆకాశాది భూతములు పాక్షాత్తుగ (స్వరూపముచే) అన్నమునుండి పుట్టుట లేదు. అయినను దేహాకారముగ పరిణతములైన ఆ ఆకాశాదుల జన్మము అన్నాధీనము కనుక అన్నమునకు జగద్ధేతుత్వము అభిప్రేతమైనది.కావున అన్నమునుండియే స్థూల దేహములు పుట్టుచున్నవి కదా! పుట్టిన దేహములు అన్నముచేత స్థితిని పొందుచున్నవి. నశించిన దేహములు అన్నమును ప్రవేశించుచున్నవి కనుక అన్నమును బ్రహ్మనుగా నిశ్చయించెనని భావము.

2. అర్థము: తత్ = ఆ పూర్వోక్తమైన అన్నమునకు బ్రహ్మత్వమును, విజ్ఞాయ = విశేషముగ నిశ్చయించి, పునః ఏవ = మఱల కూడ, పితరమ్ = తండ్రియైన, వరుణమ్ = వరుణుని, ఉపససార = మంత్ర పురస్సరముగ సమీపించెను (పొందెను.) హే భగవః = ఓ గురుదేవా!, బ్రహ్మ = బ్రహ్మ పదార్థమును, అధీహి ఇతి = అధికముగ చిత్తముచే స్మరించి ఉపదేశించుమని, ప్రార్థయామాస = ప్రార్థించెను. 'తపసా = ఐకాగ్ర్యరూపమైన తపస్సుచే, బ్రహ్మ = బ్రహ్మవస్తువును, విజిజ్ఞాసస్వ = విశేషముగ తెలిసికొన నిచ్ఛయింపుము', బ్రహ్మ = నీ వడిగిన బ్రహ్మము, తపః ఇతి = ఐకాగ్ర్య రూప తపస్సని, తమ్ = ఆ వచ్చిన భృగువుని గూర్చి, ఉవాచ హ = చెప్పెను. సః = అతఁడు, తపః తప్త్వా = తపస్సు చేసి, ప్రాణః బ్రహ్మ ఇతి = ప్రాణము బ్రహ్మయని, వ్యజానాత్ = నిశ్చయించెను. ఈ చివరి వాక్యము తృతీయానువాకములోనిది.

తాత్పర్యము: శ్రుతి భృగువునకు ద్వితీయ పర్యాయము ఏర్పడిన నిశ్చయజ్ఞానమును "తద్విజ్ఞాయ" ఇత్యాదికముచే కనఁబఱచుచున్నది. భృగువు పూర్వోక్తమైన అన్నమునకు బ్రహ్మత్వమును విశేషముగ నిశ్చయించి ఆ నిశ్చయజ్ఞానమున సంతుష్టి నొందక బుభుత్సిత బ్రహ్మ విషయమున సంశయము కలుగుటచే మఱల వెంటనే తండ్రియైన వరుణుని యొద్దకు మంత్రపురస్సరముగ చేరి తనకు బ్రహ్మ పదార్థము నుపదేశించుమని గురుబ్రహ్మయైన తండ్రి నడిగెను. "అన్నం బ్రహ్మే త్యేవమాహుः తన్నతథా పూయతి వా అన్నమ్మయే ప్రాణాత్" = 'వాజసనేయులు అన్నము బ్రహ్మయని చెప్పినారు. అది సరియైనది కాదు. ప్రాణము లేనప్పుడు అన్నము యొక్క దుర్గంధము తత్కార్యమైన దేహమునందు స్పష్టముగ కనఁబడుచున్నది. కదా!' కనుక అన్నము దేహోత్పత్తి స్థితి లయ కారణమైనను ఆ అన్నము బ్రహ్మ యనుట కాదనెడి భావముతో భృగువు అసంతుష్టుఁడై బాగుగ నిశ్చయించి బ్రహ్మ పదార్థము నుపదేశించుమని వరుణు నడిగెను.

ఆ వచ్చిన భృగువునకు వరుణుఁడు పూర్వోక్తమైన ఐకాగ్ర్యరూప తపస్సు బ్రహ్మ సాక్షాత్కారమును గూర్చి అంతరంగ మగుటచే ఆ తపస్సునే బ్రహ్మజ్ఞానమునకు సాధనముగా ఉపదేశించెను. "సత్యం జ్ఞాన మనన్తం బ్రహ్మ" అను లక్షణ వాక్యముచే బ్రహ్మ ఉపదేశించఁబడఁగా ఆగమ ప్రమేయ మగుటచే ధర్మాధర్మముల వలె బ్రహ్మ పరోక్షముగానే తెలియఁబడును. ఐకాగ్ర్య బుద్ధిచే చూచుటకు శక్య మగుననెడి అభిప్రాయముతో బ్రహ్మస్వరూపమును చెప్పక వరుణుఁడు తపస్సునే చెప్పెను. భృగువు ఐకాగ్ర్య చిత్తముచే పూర్వోక్తమైన జగత్కారణత్వ లక్షణమును యోజన చేసి ప్రాణమునకు బ్రహ్మత్వమును నిశ్చయించెను.

ఒకానొక జీవుఁడు లింగదేహ యుక్తుఁడై స్వర్గమునుండి కాని, నరకమునుండి కాని వర్షద్వారమున వచ్చి అన్నముతో కూడ పురుషుని ప్రవేశించి రేతస్సుతో కూడ యోషిత్ (స్త్రీ) గర్భమును ప్రవేశించినప్పుడు ఆ రేతస్సు లోపల ప్రవేశించిన ప్రాణవాయువుచే ఆజ్య (తడితీసి) పిండాది క్రమమున దేహమును కలిగించును. ప్రాణము లేనిచో దేహము నుత్పాదింపఁ జేయలేదు. "యావదస్మిన్ శరీరే ప్రాణో వసతి తావదాయుः" = 'శరీరములో ప్రాణము ఉన్నంత వఱకు ఆయువు ఉండును' అని కౌషీతక్యుపనిషత్తు చెప్పుచున్నది. ప్రాణోత్క్రాంతి కలిగినప్పుడు దేహమునకు మరణము ప్రసిద్ధమే. కావున ప్రాణము ఉపాదాన కారణము కాకున్నను జన్మ స్థితి లయములకు నిమిత్త కారణమగుటచే ప్రాణము బ్రహ్మయని నిశ్చయించెను.

కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకమందలి పంచమ ప్రపాఠకము నందు ద్వితీయానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే నవమ ప్రపాఠకే తృతీయోఽనువాకః ।

మూలము: [1] ప్రాణో బ్రహ్మేతి వ్యజానాత్ । ప్రాణాద్ధ్యేవ ఖల్విమాని భూతాని
జాయన్తే । ప్రాణేన జాతాని జీవన్తి । ప్రాణం ప్రయన్త్యభిసంవిశన్తీతి ।
[2] తద్విజ్ఞాయ । పునరేవ వరుణం పితర ముపససార । అధీహి భగవో
బ్రహ్మేతి । తగ్ం హోవాచ । తపసా బ్రహ్మ విజిజ్ఞాసస్వ । తపో బ్రహ్మేతి ।
స తపోఽతప్యత । స తపస్తప్త్వా ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే నవమ ప్రపాఠకే తృతీయోఽనువాకః ॥ 3 ॥

వేదార్థదీపిక

1. అర్థము: సః = ఆ భృగువు, ప్రాణః = ప్రాణము, బ్రహ్మేతి = బ్రహ్మయని, వ్యజానాత్ = నిశ్చయించెను. ఇమాని భూతాని = ఈ స్థూల దేహములు, ప్రాణాత్ ఏవ = ప్రాణమునుండియే, జాయన్తే ఖలు హి = పుట్టుచున్నవి కదా! జాతాని = పుట్టిన దేహములు, ప్రాణేన = ప్రాణముచేత, జీవన్తి = స్థితిని పొందుచున్నవి. ప్రయన్తి = నశించిన దేహములు, ప్రాణమ్ = ప్రాణమును, అభిసంవిశన్తి = పాకల్యముగ ప్రవేశించుచున్నవి. ఇతి శబ్దము పూర్వమువలెనే ఉత్తర సమాప్త్యర్థకము. ఏవ, హి, ఖలు శబ్దముల అర్థమును ద్వితీయానువాకమునందు వలెనే గ్రహించవలెను.

తాత్పర్యము: తాత్పర్యము ద్వితీయానువాక వ్యాఖ్యానమున వివరించబడినది.

2. అర్థము: తత్ =ఆ ప్రాణమునకు బ్రహ్మత్వమును, విజ్ఞాయ = విశేషముగ నిశ్చయించి, పునః ఏవ = మఱల కూడ పితరమ్ = తండ్రియైన, వరుణమ్ = వరుణుని, 'హే భగవః! = ఓ గురుదేవా! బ్రహ్మ = బ్రహ్మవస్తువును అధీహి = చిత్తముచే అధికముగ స్మరించి ఉపదేశించుము', ఇతి = అని, ఉపససార = మంత్రపురస్సరముగ సమీపించెను. తపసా = ఏకాగ్ర్య రూపమైన తపస్సుచేత, బ్రహ్మ = బ్రహ్మవస్తువును, విజిజ్ఞాసస్వ = విశేషముగ తెలిసికొని నిశ్చయించుము. బ్రహ్మ = నీ వడిగిన బ్రహ్మము, తపః ఇతి = ఏకాగ్ర్యరూపమైన తపస్సని, తమ్ = ఆ భృగువును గూర్చి, ఉవాచ హ = పలికెను.

తాత్పర్యము: భృగువునకు మూఁడవ పర్యాయము సంపన్నమైన నిశ్చయముమ శ్రుతి "తద్విజ్ఞాయ" ఇత్యాదికముచే తెలియఁజేయుచున్నది. భృగువు పూర్వోక్తమైన ప్రాణమునకు బ్రహ్మత్వమును విశేషముగ నిశ్చయించి

తాను తెలిసికొనిన విషయమున అపంతుష్టుఁడై బుభుత్సిత బ్రహ్మవస్తువునందు సంశయము వలన మఱల తండ్రియైన వరుణుని యొద్దకు మంత్ర పురస్సరముగ సమీపించి ఓ గురుదేవా! బ్రహ్మ వస్తువును చిత్తముచే అధికముగ స్మరించి ఉపదేశించుమని ప్రార్థించెను. 'ఏకాగ్ర్య రూపమైన తపస్సుచే బ్రహ్మను విశేషముగ తెలిసికొని నిశ్చయించుము. నీ వడిగిన బ్రహ్మము ఏకాగ్ర్య తపస్సని' వరుణుఁడు ఆ వచ్చిన భృగువునకు చెప్పెను. ఆ భృగువు ఏకాగ్ర్య రూపమైన తపస్సు నాచరించెను. ఆచరించి మనస్సు బ్రహ్మయని నిశ్చయించెను అను చతుర్థానువాకములోని మొదటి వాక్యముతో సమన్వయము.

కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకమందలి నవమ ప్రపాఠకమునందు తృతీయానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే నవమ ప్రపాఠకే చతుర్థోఽనువాకః ।

మూలము. [1] మనో బ్రహ్మేతి వ్యజానాత్ । మనసో హ్యేవ ఖల్విమాని భూతాని
జాయన్తే । మనసా జాతాని జీవన్తి । మనః ప్రయన్త్యభిసంవిశన్తీతి ।
[2] తద్విజ్ఞాయ । పునరేవ వరుణం పితర ముపససార । అధీహి భగవో
బ్రహ్మేతి । తగ్ం హోవాచ । తపసా బ్రహ్మ విజిజ్ఞాసస్వ । తపో ।
బ్రహ్మేతి । స తపోఽతప్యత । స తపస్తప్త్వా ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే నవమ ప్రపాఠకే చతుర్థోఽనువాకః ॥ ౪ ॥

వేదార్థదీపిక

1. అర్థము: సః = ఆ భృగువు, మనః = మనస్సును, బ్రహ్మేతి = బ్రహ్మయని, వ్యజానాత్ = విశేషముగ నిశ్చయించెను. ఇమాని భూతాని = ఈ స్థూల దేహములు, మనసః ఏవ = మనస్సునుండియే, జాయన్తే ఖలు హి = పుట్టుచున్నవి. కదా! జాతాని = పుట్టిన దేహములు, మనసా = మనస్సుచే, జీవన్తి = స్థితిని పొందుచున్నవి. ప్రయన్తి = నశించిన దేహములు, మనః = మనస్సును, అభిసంవిశన్తి = సాకల్యముగ ప్రవేశించుచున్నవి. ఇతి అను అవ్యయము పూర్వమువలె సమాప్త్యర్థకము.

తాత్పర్యము: "ప్రజ్ఞానం బ్రహ్మ విజ్ఞాన మానన్దం బ్రహ్మ" = ఇత్యాది శ్రుతివాక్యములందు బ్రహ్మకు చేతనత్వము ప్రతీయమాన మగుచున్నది. ప్రాణము జడ మగుటవలన ఆ ప్రాణమునకు బ్రహ్మత్వము యుక్తము కాదు. మనస్సు జ్ఞాన శక్తి యగుట వలన మనస్సు చేతన మగుచున్నది. మనస్సునుండి స్థూలదేహములు పుట్టుచున్నవి. పుట్టిన దేహములు మనస్సుచే స్థితిని పొందుచున్నవి. నశించిన దేహములు మనస్సును సాకల్యముగ ప్రవేశించుచున్నవి. కనుక జన్మ స్థితి లయ కారణత్వ రూప లక్షణము మనస్సునందు కలదు. గర్భమునందు ప్రాణప్రవేశము దేహోత్పత్తికి నిమిత్తకారణ మని పూర్వము చెప్పఁబడినది. ఆ ప్రాణప్రవేశము మనోఽధీనమైనది. ఈ విషయమునే ఆథర్వణికులు ప్రశ్నోత్తర రూపమున ఈ విధముగ చెప్పుచున్నారు- "కథ మాయాత్యస్మిన్ శరీరే" = 'ప్రాణము ఈ శరీరమునందు ఏ విధముగ వచ్చుచున్నది?' అని గార్గ్యమునియొక్క ప్రశ్న. "మనోకృతేనాఽయాత్యస్మిన్ శరీరే" = "మనఃకృతమైన సంకల్పముచే ప్రాణము ఈ శరీరమునందు వచ్చుచున్నదని పిప్పలాద మునియొక్క సమాధానము. అనఁగా- మరణకాలమందు కర్మచే ప్రేరించఁ

బడిన మనస్సునందు 'ఇటువంటి శరీరమును పొందఁగలను' అను సంకల్పము కలుగును. పూర్వ దేహావసానము నందు కలిగిన ఆ సంకల్పము ప్రకారము ఆ పూర్వ దేహమునందలి ప్రాణము ఈ క్రొత్త శరీరమునందు ప్రవేశించును.

ఈ అర్థము ఆ శ్రుతియందే ఈ విధముగ విస్పష్టముగ ఆమ్నాతమైనది. "ఇన్ద్రియై ర్మనసి సంపద్యమానై ర్యచ్చిత్తస్తేనైష ప్రాణ మాయాతి ప్రాణస్తేజసా యుక్తః సహాఽత్మనా యథా సంకల్పితం లోకం నయతి" = 'మరణకాలమందు మనస్సునందు వృత్తిలయమును పొందుచున్న వాగాదులైన ఇంద్రియములతో కూడిన జీవుఁడు దేనియందు భావిదేహోచిత వృత్తియుక్తుఁ డగుచున్నాఁడో, ఆ భావిదేహ విషయ జ్ఞానముతో కూడ ఈ జీవుఁడు ప్రాణ ప్రధానుఁడగు చున్నాఁడు. ఆ ప్రాణము భావిదేహ ధ్యానలక్షణమైన తేజస్సుతో కూడినదై లింగదేహమును సర్వమును జీవాత్మతో కూడ సంకల్పానుసారియైన లోకమును పొందించుచున్నది.

ఆ విషయమున దృష్టాంతము బృహదారణ్యకోపనిషత్తు నందు ఈ విధముగ ఆమ్నాతమైనది. తద్యథా తృణజులూకా తృణస్యాన్తం గత్వాఽన్య మాక్రమ మాక్రమ్యాఽత్మాన ముపసంహరత్యేవ మేవాయ మాత్మేదం శరీరం నిహత్యావిద్యాం గమయిత్వాఽన్య మాక్రమ మాక్రమ్యాఽత్మాన ముపసంహరతి" = 'తృణములందు (గడ్డియందు) సంచరించుచున్న జలగ ఒక గడ్డికాఁడ యొక్క చివఱకు వెళ్లి మొదట ముఖముతో మఱియొక గడ్డికాఁడను పట్టుకొని పిమ్మట తన పృష్ఠభాగమును ఆ తృణము యొక్క చివఱకు తెచ్చును. ఆ విధముగనే జీవాత్మ మరణకాలమందు స్వకీయత్వాభిమానమును (నాది యను నభిమాను) పరిత్యజించి ఈ వర్తమాన దేహమును అవిద్యచే (మాయచే) చైతన్యరాహిత్యమును పొందించి మనస్సుచే దేహాంతరమును భావన చేసి లింగవిశిష్టమైన సర్వదేహమును స్వాత్మను దేహాంతరమును పొందించుచున్నాఁడు. ఆ కారణమువలన దేహ విశిష్ట ప్రాణులు మనస్సునుండి పుట్టుచున్నారు. జీవనోపాయమైన కృషి వాణిజ్యాదికము మనస్సుచే విచారించి సంపాదించఁ బడుటవలన మనస్సు జీవన హేతువగుచున్నది. ఈ చెప్పఁబడిన విధముగ మనస్సుచే అభిమానమును పరిత్యజించుట చేత మరణము కలుగుట వలన మనస్సు లయ హేతువు కూడ అగుచున్నది. ఈ విధముగ జన్మ స్థితి లయ హేతుత్వ రూప లక్షణము ఉండుట వలన మనస్సునకు బ్రహ్మత్వము నిశ్చితమైనది.

2. అర్థము: తత్ = ఆ మనోబ్రహ్మత్వమును, విజ్ఞాయ = విశేషముగ నిశ్చయించి, సః = ఆ భృగువు, పునరేవ = మఱల కూడ, పితరమ్ = తండ్రియైన, వరుణమ్ = వరుణుని, ఉపససార = మంత్ర పురస్సరముగ, సమీపించెను. హే భగవః! = ఓ గురుదేవా!, బ్రహ్మ = బ్రహ్మవస్తువును, అధీహి = అధికముగ స్మరించి ఉపదేశించుము. ఇతి = అని, ప్రార్థయామాస = ప్రార్థించెను. తపసా, బ్రహ్మ, విజిజ్ఞాసస్వ. తపః, బ్రహ్మ, ఇతి, తమ్, ఉవాచ హ. సః, తపః, అతప్యత. సః, తపః, తప్త్వా, (ఈ వాక్యములు పూర్వము వ్యాఖ్యానించఁబడినవి). విజ్ఞానమ్ = విజ్ఞానమును, బ్రహ్మ ఇతి = బ్రహ్మయని, వ్యజానాత్ = విశేషముగ నిశ్చయించెను.

తాత్పర్యము: చతుర్థ పర్యాయము సంపన్నమైన నిశ్చయమును శ్రుతి "తద్విజ్ఞాయ" ఇత్యాదికముచే చూపుచున్నది. భృగువు మనస్సును బ్రహ్మయని నిశ్చయించి అనంతరము ఆ నిశ్చయమునందు అసంతృప్తుడై బ్రహ్మ వస్తువును అధికముగ స్మరించి ఉపదేశించుమని తండ్రియొద్దకు వచ్చి మఱల అడిగెను. 'ఏకాగ్ర రూప తపస్సుచే బ్రహ్మవస్తువును విశేషముగ తెలిసికొని నిశ్చయించుము. నీ వడిగిన బ్రహ్మవస్తువు ఆ తపస్సే అని వరుణుడు భృగువునకు చెప్పెను. ఆ భృగువు వరుణుడు చెప్పినవిధముగ ఏకాగ్ర రూపమైన తపస్సు చేసెను. తపస్సు చేసి విజ్ఞానము బ్రహ్మయని విశేషముగ నిశ్చయించెను. (ఈ వాక్యము పంచమానువాకములోనిది)

కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకమునందలి నవమ ప్రపాఠకమునందు చతుర్థానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే నవమ ప్రపాఠకే పఞ్చమోఽనువాకః ।

మూలము. [1] విజ్ఞానం బ్రహ్మేతి వ్యజానాత్ । విజ్ఞానాద్ధ్యేవ ఖల్విమాని భూతాని జాయన్తే । విజ్ఞానేన జాతాని జీవన్తి । విజ్ఞానం ప్రయన్త్యభిసంవిశన్తీతి । [2] తద్విజ్ఞాయ । పునరేవ వరుణం పితర ముపససార । అధీహి భగవో బ్రహ్మేతి । తగ్ంహోవాచ । తపసా బ్రహ్మ విజిజ్ఞాసస్వ । తపో బ్రహ్మేతి । స తపోతప్యత । స తపస్తప్త్వా ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే నవమ ప్రపాఠకే పఞ్చమోఽనువాకః ॥ ౫ ॥

వేదార్థదీపిక

1. అర్థము: సః = ఆ భృగువు, విజ్ఞానమ్ = విజ్ఞానమును, బ్రహ్మేతి = బ్రహ్మయని, వ్యజానాత్ = విశేషముగ నిశ్చయించెను. ఇమాని భూతాని = ఈ స్థూలదేహములు, విజ్ఞానాత్ ఏవ హి = విజ్ఞానమునుండియే, జాయన్తే = పుట్టుచున్నవి. జాతాని = పుట్టిన స్థూల దేహములు, విజ్ఞానేన = విజ్ఞానముచేత, జీవన్తి = స్థితిని పొందుచున్నవి. ప్రయన్తి = నశించిన దేహములు, విజ్ఞానమ్ = విజ్ఞానమును, అభిసంవిశన్తి = సాకల్యముగ పొందుచున్నవి. ఇతి = ఈ హేతువుచే, విజ్ఞానమును బ్రహ్మగా నిశ్చయించెనని ప్రథమ వాక్యముతో అన్వయము.

తాత్పర్యము: మనస్సు చక్షురాదులవలె కరణ మగుటచే కర్తృపరతంత్ర (కర్తృధీన)మైనది. అందువలన మనస్సునకు బ్రహ్మత్వము యుక్తము కాదు. మనస్సు అంతఃకరణము. చక్షురాదులు బహిఃకరణము లనుట ప్రసిద్ధము. సత్త్వగుణ కార్యమైన జ్ఞానశక్తియందలి రజోమిశ్ర భాగము రాజసమైన కర్తృత్వ ధర్మముతో కూడిన విజ్ఞాన మగును. మనోవృత్తుల మధ్యమున 'నేను కర్తను' అనునట్టి విశిష్ట వృత్తిజ్ఞానము కర్తృత్వ ధర్మోపేతమైన ఏ వస్తువునకు గ్రాహకమో ఆ వస్తువు విజ్ఞాన మనఁబడును. "విజ్ఞానం యజ్ఞం తనుతే" అను శ్రుతియందు విజ్ఞానమునకు కర్తృత్వము స్పష్టముగనే ఆమ్నాతమైనది. కర్మద్వారా దేహోత్పత్తి కలుగును కనుక విజ్ఞానము దేహోత్పత్తికి హేతు వగుచున్నది. "యత్కర్మ కురుతే తదభి సంపద్యతే । పుణ్యో వై పుణ్యేన కర్మణా భవతి పాపః పాపేన" = 'ఏ కర్మను చేయునో, ఆ కర్మ ఫలమును పొందుచున్నాఁడు. పుణ్యకర్మచే పుణ్యాత్ముఁడు, పాపకర్మచే పాపాత్ముఁడు నగుచున్నాఁడు' అని యీ శ్రుతి చెప్పుచున్నది. లౌకిక కృష్యాదికి కర్తయగుటచే విజ్ఞానమునకు జీవన హేతుత్వము, మరణ కారణములైన యుద్ధాదులందు ప్రవర్తించుటచే లయ

హేతుత్వమును సిద్ధించుచున్నవి. ఈ విధముగ విజ్ఞానమునకు ఉత్పత్తి స్థితి లయ హేతుత్వ రూప లక్షణము సంభవించుటచే భృగువు ఐకాగ్ర్య తపస్సుచే విజ్ఞానమును బ్రహ్మయని విశేషముగ నిశ్చయించెను.

2. అర్థము: సః = ఆ భృగువు, తత్ = ఆ విజ్ఞాన బ్రహ్మత్వమును, విజ్ఞాయ = విశేషముగ నిశ్చయించి, పునరేవ = మఱల కూడ, పితరం వరుణమ్ = తండ్రియైన వరుణుని, ఉపససార = మంత్ర పురస్సరముగ సమీపించెను. హే భగవః! = ఓ గురుదేవా!, బ్రహ్మ = బ్రహ్మవస్తువును, అధీహి = అధికముగ స్మరించి ఉపదేశించుము. ఇతి = అని, ప్రార్థయామాస = ప్రార్థించెను. తపసా, బ్రహ్మ, విజిజ్ఞాసస్వ. బ్రహ్మ, తపః ఇతి, తమ్, ఉవాచ హ. సః, తపః, అతప్యత. సః, తపః, తప్త్వా, (ఈ వాక్యములు పూర్వము వ్యాఖ్యానించఁబడినవి). ఆనన్దః = ఆనందము, బ్రహ్మేతి = బ్రహ్మయని, వ్యజానాత్ = విశేషముగ నిశ్చయించెను.

తాత్పర్యము: పంచమ పర్యాయము సంపన్నమైన భృగువు యొక్క నిశ్చయమును శ్రుతి "తద్విజ్ఞాయ" ఇత్యాదికముచే కనఁబఱుచుచున్నది. కర్తృత్వము క్లేశాత్మక మగుటవలన విజ్ఞానమునకు బ్రహ్మత్వము యుక్తము కాదని ఐదవ పర్యాయము ఐకాగ్ర్య తపస్సుచే తెలిసికొని భృగువు తన నిశ్చయమునందు సంశయము నొందినవాఁడై బ్రహ్మవస్తువును అధికముగ స్మరించి ఉపదేశించుమని మఱల వరుణుని మంత్రపురస్సరముగ సమీపించి ప్రార్థించెను. "ఐకాగ్ర్య చిత్తముచే బ్రహ్మను విశేషముగ తెలిసికొని నిశ్చయించుము. నీ వడిగిన బ్రహ్మము ఆ తపస్సు" అని వరుణుఁడు భృగువును గూర్చి పలికెను. ఆ భృగువు మఱల ఐకాగ్ర్య రూప తపస్సు నాచరించెను. తపస్సు చేసి ఆనందము బ్రహ్మయని విశేషముగ నిశ్చయించెను. (ఈ వాక్యము షష్ఠానువాకము లోనిది.)

కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకమునందలి నవను ప్రపాఠకము నందు పంచమానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే నవమ ప్రపాఠకే షష్ఠోఽనువాకః ।

మూలము. [1] ఆనన్దో బ్రహ్మేతి వ్యజానాత్ । ఆనన్దాద్ధ్యేవ ఖల్విమాని భూతాని జాయన్తే । ఆనన్దేన జాతాని జీవన్తి । ఆనన్దం ప్రయన్త్యభిసంవిశన్తీతి ।

[2] సైషా భార్గవీ వారుణీ విద్యా । పరమే వ్యోమన్ప్రతిష్ఠితా ।

[3] స య ఏవం వేద ప్రతితిష్ఠతి । అన్నవాన్నాదో భవతి । మహాన్భవతి ।

ప్రజయా పశుభిర్బ్రహ్మవర్చసేన । మహాన్కీర్త్యా ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే నవమ ప్రపాఠకే షష్ఠోఽనువాకః ॥ ౬ ॥

వేదార్థదీపిక

1. అర్థము: ఆనన్దాత్ ఏవ హి = ఆనందము నుండియే, ఇమాని భూతాని = ఈ ఆకాశాది భూతములు, భౌతికములైన దేహములును, జాయన్తే ఖలు = పుట్టుచున్నవి కదా!. జాతాని = పుట్టినవి, ఆనన్దేన = ఆనందముచే, జీవన్తి = స్థితిని పొందుచున్నవి. ప్రయన్తి = నశించినవి, ఆనన్దమ్ = ఆనందమును, అభిసంవిశన్తి = సాకల్యముగ పొందుచున్నవి. ఇతి = ఈ కారణముచే, సః = ఆ భృగువు, ఆనన్దః = ఆనందము, బ్రహ్మేతి = బ్రహ్మయని, వ్యజానాత్ = విశేషముగ నిశ్చయించెను.

తాత్పర్యము: అన్నము, ప్రాణము, మనస్సు, విజ్ఞానము అను భౌతికములైన ఈ నాలుగింటివలన ఆకాశాది భూతములు పుట్టుట లేదు. కనుక అన్నాది విజ్ఞానాంతములైన ఆ నాలుగును సర్వ భూతోత్పత్తికి హేతువులు కావు. ఆనందమైనచో క్లేశ రహితమగుట వలన సహజముగ సర్వాభీష్ట మగుటచే పరమపురుషార్థ మగుటవలనను, ఆకాశాది సర్వభూత కారణ మగుటవలనను ఆనందమునకు ముఖ్య బ్రహ్మత్వము సంభవించుచున్నది. ఆనందము వలన ఈ సర్వ భూతముల ఉత్పత్తి స్థితి లయములు కలగుచున్నవని భృగువు ఐకాగ్ర్యతపస్సుచే తెలిసికొని ఆనందము బ్రహ్మ పదార్థమని విశేషముగ నిశ్చయించెను.

ఆనందము యొక్క స్వరూపము ఛాందోగ్యోపనిషత్తు నందు ఈ విధముగ ఆమ్నాతమైనది- "యో వై భూమా తత్సుఖం నాల్పే సుఖమస్తి భూమైవ సుఖమ్" = 'ఏది భూమయో అది సుఖము. అల్పమందు సుఖము లేదు. భూమయే సుఖము'. భూమ అల్పము అని పదార్థములు రెండే విధములుగా నున్నవి. భవోర్భావః భూమా = బాహుళ్యాత్మకము భూమ యని వ్యుత్పత్త్యర్థము. బాహుళ్యాత్మక పదార్థమే (భూమయే) సుఖము. అల్పపదార్థమందు సుఖము లేదు. ఆ భూమాల్పముల లక్షణ భేదము ఆ ఛాందోగ్యోపనిషత్తునందే

ఈ విధముగ ఆమ్నాతమైనది- "యత్ర నాన్యత్పశ్యతి న భూమా । అథ యత్రాన్యత్పశ్యతి తదల్పమ్" = "దేనియందు ఇతరమును చూచుట లేదో అది భూమ. ఇక దేనియందు ఇతరమును చూచుచున్నాఁడో అది అల్పము". 1. ఇతరుఁడు ద్రష్ట, 2. స్వాతిరిక్తమైన ఇతరము ద్రష్టవ్యము, 3. చూచుచున్నాఁడు అనెడి త్రిపుటులు ఏ అద్వైత పదార్థమునందు లేవో ఆ అద్వైత పదార్థము భూమ. త్రిపుటీ రూపమైన ద్వైతము కలిగి యుండునట్టి జగత్తు అల్పము. ఆ భూమాల్పముల నిత్యత్వానిత్యత్వములు కూడ ఆ శ్రుతియందే ఆమ్నాతము లైనవి- "యో వై భూమా తదమృతమథ యదల్పం తన్మర్త్యమ్" = 'భూమ నిత్యము. అల్పము అనిత్యము'. జాగ్రత్స్వప్న రూపములైన ద్వైతావస్థల యందు తఱచుగా దుఃఖమే అనుభవించఁబడుచున్నది. ఒకప్పుడు సుఖము ఉన్నట్లు తోచినను, ఆ సుఖమును సంపాదించుటలో ప్రయాసము, అది తుదకు నశించుట మొదలగు దోషములతో కూడియుండుటచే ఆ సుఖము కూడ దుఃఖమే యగును. ఈ అభిప్రాయము చేత అల్పమునందు సుఖము లేదని చెప్పఁబడినది. అద్వైతావస్థలైన సుషుప్తి సమాధులందు సుఖమే స్వప్రకాశముగ ఉంటున్నది.

విషయ లాభమువలె సుషుప్తి సమాధులు ప్రతివిషయము లగుటచే అద్వైతము సుఖస్వరూపము. సర్వ జనులు కర్తవ్యాంతరము లేనప్పుడు సుషుప్తి సంబంధియైన సుఖమును కోరుచున్నవారై నిద్రించుచుండురు. తత్త్వజ్ఞానులు కూడ సుఖాభిలాష చేతనే నిర్వికల్ప సమాధిని చేయుచున్నారు. సాధారణ జనులు, తత్త్వజ్ఞానులు కూడ సుషుప్తి సమాధుల యనంతరము 'నేను సుఖముగ నిద్రించినాను'. 'నేను సుఖముగ సమాధిని పొందితిని' అని ఆ సుఖమును స్మరించుచుందురు. ఈ సుషుప్తి సమాధి దృష్టాంతములచే ద్వైతసృష్టికంటె ప్రాచీనమైనను అద్వైతము సుఖమని తెలిసికొనవలసినది. ఆ కారణమువలన అద్వైత రూపమైన ఆనందము (బ్రహ్మ) వలననే ఆకాశాదులు, హిరణ్యగర్భాదులునైన ఈ ద్వైతరూప భూతములు పుట్టుచున్నవి.

అనేకములైన ఫేన తరంగ బుద్బుదాదుల ఉత్పత్తి స్థితి లయములకు ఒక సముద్రము హేతువైన విధముగ స్వాభావికాద్వైత రూపానందము ద్వైతరూప జగత్తునకు హేతు వగుచున్నది. అట్టి యీ జగత్కారణ్య లక్షణముచే లక్షితమైన అద్వైతరూపానందము బ్రహ్మైకాగ్ర్య లక్షణమైన తపస్సుచే భృగువు సాక్షాత్కరింపఁ జేసికొనెను. కనుక ఆ తపస్సే ముఖ్య సాధనము. ఆ ఏకాగ్ర్యరూప పరమ తపస్సును సంపాదించుటకై బహువిధములైన ఉపాయములు పాతంజలాది యోగశాస్త్రమునందు ప్రపంచితములై యున్నవి.

2. అర్థము: సా = శ్రుత్యంతర ప్రసిద్ధమైనదియు, ఏషా = ఏకాగ్రచిత్త జన్యానుభవ ప్రసిద్ధమును, భార్గవీ = భృగువుచే పొందఁబడినదియు, వారుణీ = వరుణునిచే ప్రోక్తమైనదియు నగు, విద్యా = విద్య, పరమే వ్యోమన్ = బ్రహ్మతత్త్వమునందు, ప్రతిష్ఠితా = పరిసమాప్తమైనది.

తాత్పర్యము: పూర్వోక్తమైన ఆఖ్యాయికయందు జగత్కారణముగ విచారితమైన ఆనంద రూప బ్రహ్మవస్తువును సాక్షాత్కరింపఁ జేసికొనుటలో చిత్తైకాగ్ర్యరూప తపస్సు అంతరంగ సాధనమని చెప్పఁబడినది. అన్న ప్రాణమనో విజ్ఞానముల కంటె అతిరిక్తమైన ఆనందరూపము ఏ విధముగ తత్త్వమో, ఆ విధముగనే ఆనందము కంటెను

అధికమైన తత్త్వాంతరము కలదా? అను శంకను వారించుటకై "సైషా భార్గవీ" ఇత్యాదికముచే పూర్వోక్త విద్యోపసంహారము చేయఁబడుచున్నది.

తచ్ఛబ్దముచే శ్రుత్యంతర ప్రసిద్ధి చెప్పఁబడుచున్నది. "బ్రహ్మా దేవానాం ప్రథమః సంబభూవ విశ్వస్య కర్తా భువనస్య గోప్తా స బ్రహ్మవిద్యాం సర్వవిద్యాప్రతిష్ఠా మథర్వాయ జ్యేష్ఠపుత్రాయ ప్రాహ" = 'దేవతలలో బ్రహ్మ ప్రథముఁడుగా పుట్టెను. అతఁడు విశ్వకర్త. భువన రక్షకుఁడు. అతఁడు సర్వ విద్యలకు ప్రతిష్ఠయైన బ్రహ్మ విద్యను జ్యేష్ఠ పుత్రుఁడైన అథర్వునకు ప్రకర్షగ చెప్పెను'. ఇది యొక శ్రుతి. "అథాకఽశ్వలాయనో భగవన్తం పరమేష్ఠివం పరిసమేత్యోవాచ । అధీహి భగవన్బ్రహ్మవిద్యాం వరిష్ఠామ్" = 'ఆశ్వలాయనుఁడు భగవంతుఁడైన పరమేష్ఠిని సమీపించి హే భగవన్! వరిష్ఠమైన బ్రహ్మవిద్యను అధికముగ స్మరించి ఉపదేశించుమని పలికెను? ఇది మఱియొక శ్రుతి. సా అను తచ్ఛబ్దము ఈ శ్రుతులలో పేర్కొనఁబడిన బ్రహ్మవిద్యను తెలియఁజేయు చున్నది. ఈ బ్రహ్మవిద్య ఏకాగ్రచిత్త జన్యమైన అనుభవ ప్రసిద్ధిని ఏషా అను ఏతచ్ఛబ్దము చెప్పుచున్నది. ఈ బ్రహ్మవిద్య భృగువుచే పొందఁబడినది. వరుణునిచే ప్రోక్తమైనదియు, అటువంటి ప్రసిద్ధమైన విద్య బ్రహ్మతత్త్వము నందు పరిసమాప్తమైనది. పరమ వ్యోమము = బ్రహ్మతత్త్వము.

"తస్మాద్వా ఏతస్మా దాత్మన ఆకాశః సంభూతః" అను శ్రుతిచే చెప్పఁబడినది అపర వ్యోమము. "ఏతస్మిన్ ఖల్వక్షరే గార్గి ఓతశ్చ ప్రోతశ్చ" అను శ్రుతియందు శ్రుతమైన అవ్యాకృతము మధ్యమ వ్యోమము. "ఋచో అక్షరే పరమే వ్యోమన్" అను శ్రుతియందు శ్రుతమైన అవినశ్వరము, ఋగాది కల్పనాధిష్ఠానము, ఋగ్వేదాది ప్రతిపాద్యమునైన బ్రహ్మతత్త్వము ఉత్తమ వ్యోమము. ఇంత కంటె అధికమైనది తెలిసికొనఁదగినది మఱియొకటి లేదు. ఈ విషయమే శ్వేతాశ్వతరోపనిషత్తునందు "ఏతజ్జ్ఞేయం నిత్యమేవాఽఽత్మ సంస్థం నాతః పరం వేదితవ్యం హి కించిత్" = 'నిత్యమైన ఈ ఆత్మతత్త్వమే తెలియఁదగినది. ఇంతకంటె వేదితవ్యమైన పరతత్త్వము మఱియొకటి లేదు" అని యీ విధముగ వివరించఁబడినది. కావున ఈ పరబ్రహ్మము నందు విద్య సమాప్తమైనది.

3. అర్థము: యః = ఏ పురుషుఁడు, ఏవమ్ = 'అన్నం బ్రహ్మ' ఇత్యాది విధముగ, వేద = ఉపాసించుచున్నాఁడో, సః = ఆ పురుషుఁడు ప్రతితిష్ఠతి = మనశ్చాంచల్య రహితముగ ప్రతిష్ఠితుఁ డగుచున్నాఁడు. సః = అతఁడు, అన్నవాన్ = అన్నసమృద్ధి కలవాఁడును, అన్నాదః = అన్నభక్షణము నందు సమర్థుఁడు రోగాది రహితుఁడును, భవతి = అగుచున్నాఁడు. ప్రజయా = పుత్ర పౌత్రాది ప్రజచేతను, పశుభిః = గవాశ్వాది పశువులచేతను, బ్రహ్మవర్చసేన = వేద శాస్త్రాభ్యాస రూప బ్రహ్మవర్చసముచేతను, మహాన్ = సమృద్ధుఁడు, భవతి = అగుచున్నాఁడు. కీర్త్యా = తద్విషయ జనిత కీర్తిచేతను, మహాన్ = సమృద్ధుఁడు, భవతి = అగుచున్నాఁడు.

తాత్పర్యము: ఏకాగ్రచిత్తుఁడైన ఉత్తమాధికారికి ఈ బ్రహ్మవిద్య సులభమైనది. సాంసారిక ఫలకామనచే చంచల చిత్తుఁడైన వాని కైనచో తత్ఫలసాధనమును చెప్పుట అను వ్యాజముతో శ్రుతి చిత్తైకాగ్ర్య హేతువైన

ఉపాసనమును విధించుచున్నది. "అన్నం బ్రహ్మ" ఇత్యాది విధముగ ఉపాసించినవాఁడు మనశ్చాంచల్య రాహిత్యముచే ప్రతిష్ఠితుఁ డగును. అతఁడు అన్నసమృద్ధుఁడు, అన్నభక్షణ సమర్థుఁడును (రోగాది రహితుఁడును) అగును. మఱియు నతఁడు పుత్ర పౌత్రాది సంతానముచేతను, గవాశ్వాది పశుపులచేతను, వేదశాస్త్రాభ్యాస రూప బ్రహ్మవర్చసముచేతను, తద్విషయ జనిత కీర్తిచేతను సమృద్ధుఁడగును.

కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకమందలి నవమ ప్రపాఠకము నందు షష్ఠానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే నవమ ప్రపాఠకే సప్తమోఽనువాకః ।

మూలము. [1] అన్నం న నింద్యాత్ । తద్వ్రతమ్ । [2] ప్రాణో వా అన్నమ్ । శరీర మన్నాదమ్ । ప్రాణే శరీరం ప్రతిష్ఠితమ్ । శరీరే ప్రాణః ప్రతిష్ఠితః । తదేతదన్నమన్నే ప్రతిష్ఠితమ్ । [3] న య ఏతదన్నమన్నే ప్రతిష్ఠితం వేద ప్రతితిష్ఠతి । అన్నవా నన్నాదో భవతి । మహాన్భవతి ప్రజయా పశుభి ర్బ్రహ్మవర్చసేన । మహాన్కీర్త్యా ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే నవమ ప్రపాఠకే సప్తమోఽనువాకః ॥ ౭ ॥

వేదార్థదీపిక

1. అర్థము: సః = 'అన్నం బ్రహ్మ' అని అన్నమును బ్రహ్మనుగా ఉపాసించిన యతఁడు, అన్నమ్ = అన్నమును, న నింద్యాత్ = విందించరాదు. తత్ = ఆ నిందించకుండుట, వ్రతమ్ = నియమముచే సంపాదించఁదగినది.

తాత్పర్యము: బ్రహ్మజ్ఞాన ప్రాప్తికి అన్నమును బ్రహ్మనుగా ఉపాసించుట ద్వారభూతము. ఉపాసకుఁడు ఆ ఉపాసనముచేత బ్రహ్మజ్ఞానమును పొందుచున్నాఁడు కనుక గురువును వలె అన్నమును కూడ నిందించరాదు. అట్లు నిందించకుండుట నియమముచే సంపాదించఁదగినది. ఆ నియమము నతిక్రమించినచో ఉపాసనము అంగవికల మగును.

2. అర్థము: ప్రాణః వా = ప్రాణమే, అన్నమ్ = అన్నము. శరీరమ్ = శరీరము (దేహము), అన్నాదమ్ = ప్రాణరూపమైన అన్నమును ధరించుటవలన భోక్తృరూపము. ప్రాణే = ప్రాణమునందు, శరీరమ్ = దేహము, ప్రతిష్ఠితమ్ = ప్రతిష్ఠించఁబడినది, భవతి = అగుచున్నది. శరీరే = దేహమునందు, ప్రాణః = ప్రాణము. ప్రతిష్ఠితః = ప్రతిష్ఠించఁబడినది, భవతి = అగుచున్నది. తత్ = ఆ ఏతత్ = ఈ, అన్నమ్ = అన్నము, అన్నే = అన్నము నందు, ప్రతిష్ఠితమ్ = ప్రతిష్ఠించఁబడినది, చిన్తనీయమ్ = ధ్యానించఁదగినది.

తాత్పర్యము: శరీర మధ్యమందు భుక్తమైనది అన్నమైన విధముగ శరీర మధ్యమందు ఉండుటవలన ప్రాణమే అన్నము. మధ్యవర్తియైన ఆ ప్రాణరూపాన్నమును ధరించుటవలన శరీరము భోక్తృరూప మగును. గృహ మధ్యమున గల స్తంభమువలె దేహ మధ్యవర్తియైన ప్రాణము దేహమును ధరించుట వలన ప్రాణము నందు శరీరము ప్రతిష్ఠితమైనది. శరీరము ప్రాణమును ధరించుట ప్రత్యక్ష విషయమే కావున శరీరమునందు ప్రాణము

ప్రతిష్ఠితమైనది. ఈ విధముగ ప్రాణ శరీరములు పరస్పరము ఆధారము లగుట ధ్యానము చేయఁదగినది. మఱియు ప్రాణము దేహములోపల ఉండుటచే అన్నమని పైని చెప్పఁబడినది. దేహము అన్నకార్య మగుటవలన దేహమునకు అన్నత్వము సిద్ధించుచున్నది. ఆ విధముగ ఉభయములు అన్నమగుట వలన పూర్వోక్త విధముగ పరస్పరము ఆధారము లగుటచే అన్నమునందు అన్నము ప్రతిష్ఠిత మైనది కూడ ధ్యానించదగినది. ఉపాసనాంతరమును విధించుటకై శ్రుతి యిచట ఉపాస్యమును (ఉపాసింఁదగిన దానిని) ప్రదర్శించినది.

3. అర్థము: యః = ఏ పురుషుఁడు ఏతత్ = ఈ, అన్నమ్ అన్నే ప్రతిష్ఠితమ్ = అన్నము అన్నమునందు ప్రతిష్ఠిత మనుదానిని, వేద = ఉపాసించుచున్నాఁడో, సః = ఆ పురుషుఁడు, ప్రతితిష్ఠతి = ప్రతిష్ఠితుఁ డగుచున్నాఁడు. సః = ఆ అతఁడు, అన్నవాన్, అన్నాదః, భవతి. ప్రజయా, పశుభిః, బ్రహ్మవర్చసేన, మహాన్, భవతి. కీర్త్యా మహాన్, భవతి. ఈ వాక్యముల కర్థము పూర్వమంత్ర వ్యాఖ్యానమున నాయఁబడినది.

తాత్పర్యము: పూర్వ మంత్రమున ఉపాస్య మభిహితమైనది. ఇచట ఉపాసనము విధించఁబడుచున్నది. అన్నము అన్నమునందు ప్రతిష్ఠిత మగుటను ఉపాసించిన పురుషుఁడు ప్రతిష్ఠితుఁ డగును. అతఁడు అన్న సమృద్ధి కలవాఁడు, అన్నాదుఁడు నగును. మఱియు పుత్ర పౌత్రాది సంతానము చేతను, గవాశ్వాది పశువులచేతను, వేదశాస్త్రాభ్యాస రూప బ్రహ్మవర్చసముచేతను, తద్విషయ జనిత కీర్తిచేతను సమృద్ధుఁడగును.

కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యక మందలి నవమ ప్రపాఠకము నందు పప్రమానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే నవమ ప్రపాఠకేఽష్టమోఽనువాకః ।

మూలము. [1] అన్నం న పరిచక్షీత । తద్వ్రతమ్ ।

[2] ఆపో వా అన్నమ్ । జ్యోతిరన్నాదమ్ । అప్సు జ్యోతిః ప్రతిష్ఠితమ్ ।

జ్యోతిష్యాపః ప్రతిష్ఠితాః । తదేతదన్నమన్నే ప్రతిష్ఠితమ్ । [3] స య

ఏతదన్నమన్నే ప్రతిష్ఠితం వేద ప్రతితిష్ఠతి । అన్నవా నన్నాదో భవతి ।

మహాన్భవతి ప్రజయా పశుభి ర్బ్రహ్మవర్చసేన । మహాన్కీర్త్యా ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే నవమ ప్రపాఠకేష్టమోఽనువాకః ॥ ౮ ॥

వేదార్థదీపిక

1. అర్థము: సః = 'అన్నం బ్రహ్మ' అని అన్నమును బ్రహ్మనుగా ఉపాసించిన యతఁడు, అన్నమ్ = అన్నమును, న పరిచక్షీత = పరిహరించరాదు. తత్ = ఆ అన్నమును పరిహరించకుండుట, వ్రతమ్ = నియమముచే సంపాదించఁదగినది.

తాత్పర్యము: బ్రహ్మజ్ఞాన ప్రాప్తికి అన్నమును బ్రహ్మనుగా ఉపాసించుట ద్వారభూతము. ఉపాసకుఁడు ఆ ఉపాసనముచేత బ్రహ్మజ్ఞానమును పొందుచున్నాఁడు. కనుక భోజనకాలమునందు ప్రాప్తమైన అన్నమును పరిహరించరాదు.

2. అర్థము: ఆపః వా = ఉదకములే, అన్నమ్ = అన్నము. జ్యోతిః = జ్యోతిస్సు, అన్నాదమ్ = భోక్తృరూపము. అప్సు = ఉదకములందు, జ్యోతిః = జ్యోతిస్సు, ప్రతిష్ఠితమ్ = ప్రతిష్ఠించఁబడినదై ఉన్నది. జ్యోతిషి = జ్యోతిస్సునందు, ఆపః = ఉదకములు, ప్రతిష్ఠితాః = ప్రతిష్ఠింపఁబడినవై యున్నవి. తత్ ఏతత్ = ఆ ఈ, అన్నమ్ అన్నే ప్రతిష్ఠితమ్ = అన్నము అన్నమునందు ప్రతిష్ఠించఁబడినది, చిన్తనీయమ్ = ధ్యానించఁదగినది.

తాత్పర్యము: అనంతరము శ్రుతి యిచట ఉపాస్యాంతరమును ప్రదర్శించుచున్నది. త్రాగఁబడిన ఉదకములు ఉదరాగ్నిచే జీర్ణము లగుటవలన ఉదకములకు అన్నత్వము సిద్ధించుచున్నది. జ్యోతిస్సు అన్నాద (భోక్తృరూప) మగుచున్నది. వర్షోదకమునందు విద్యుత్తాగ్ని కనఁబడు చుండుట వలన దేహసంతాపముచే ఉదకములందు జ్యోతిస్సు ప్రతిష్ఠితమై యున్నది. దేహమునందు స్వేదము కలుగుచుండుటచే జ్యోతిస్సునందు ఉదకములు ప్రతిష్ఠితములై యున్నవి. ఈ విధముగ జల జ్యోతిస్సులకు అన్యోన్య ప్రతిష్ఠితత్వము సంపన్నమైనది. కనుకనే పరస్పరాన్నత్వము సిద్ధించినది. జలజ్యోతిస్సుల యొక్క పరస్పరాన్నత్వము ధ్యానించఁదగినది.

3. అర్థము: యః = ఏ పురుషుఁడు, ఏతత్ = ఈ, అన్నమ్ అన్నే ప్రతిష్ఠితమ్ = అన్నము అన్నమునందు ప్రతిష్ఠిత మను దానిని, వేద = ఉపాసించుచున్నాఁడో, సః = ఆ పురుషుఁడు, ప్రతితిష్ఠతి = ప్రతిష్ఠితుఁ డగుచున్నాఁడు. సః = అతఁడు, అన్నవాన్, అన్నాదః, భవతి. ప్రజయా, పశుభిః, బ్రహ్మవర్చసేన, మహాన్, భవతి. కీర్త్యా మహాన్, భవతి. ఈ వాక్యముల కర్థము పూర్వము చెప్పఁబడినది.

తాత్పర్యము: పూర్వ మంత్రమున ఉపాస్య మభిహితమైనది. ఇచట ఉపాసనము విధించఁబడుచున్నది. అన్నము అన్నమునందు ప్రతిష్ఠిత మగుటను ఉపాసించిన పురుషుఁడు ప్రతిష్ఠితుఁ డగును. మఱియు నతఁడు అన్న సమృద్ధి కలవాఁడు, అన్న భక్షణ సమర్థుఁడును, రోగ రహితుఁడును అగును. ఇంకను అతఁడు పుత్ర పౌత్రాది సంతానము చేతను, గవాశ్వాది పశువులచేతను, శాస్త్రాభ్యాస రూప బ్రహ్మవర్చసముచేతను, తద్విషయ జనిత కీర్తిచేతను సమృద్ధుఁడగును.

కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకము నందలి నవము ప్రపాఠకము నందు అష్టమానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే నవమ ప్రపాఠకే నవమోఽనువాకః ।

మూలము. [1] అన్నం బహు కుర్వీత । తద్వ్రతమ్ । [2] పృథివీ వా అన్నమ్ । అకా
శోఽన్నాదః । పృథివ్యా మాకాశః ప్రతిష్ఠితః । ఆకాశే పృథివీ ప్రతిష్ఠితా ।
తదేతదన్నమన్నే ప్రతిష్ఠితమ్ । [3] స య ఏతదన్నమన్నే ప్రతి
ష్ఠితం వేద ప్రతితిష్ఠతి । అన్నవా నన్నాదో భవతి । మహాన్భవతి
ప్రజయా పశుభి ర్బ్రహ్మవర్చసేన । మహాన్కీర్త్యా ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే నవమ ప్రపాఠకే నవమోఽనువాకః ॥ ౯ ॥

వేదార్థదీపిక

1. అర్థము: అన్నమ్ = అన్నమును, బహు = అధికముగ, కుర్వీత = చేయవలెను. తత్ = అన్నము యొక్క ఆ బహుసంపాదనము, వ్రతమ్ = నియమ సాధ్యము.

తాత్పర్యము: భోజనకాలమందు ప్రాప్తమైన అన్నమును మంచిది కాదనుభావముతో పరిత్యజించరాదని పూర్వ మభిహితమైనది. ఇచట అతిథులకు దానము చేయుటకై బహుసంపాదనము చెప్పఁబడుచున్నది. అతిథులకు దానము చేయుటకొఱకు అన్నము నధికముగ సంపాదించవలెను. ఆ బహుసంపాదనము నియమ సాధ్యము.

2. అర్థము: పృథివీ వా = పృథివియే, అన్నమ్ = అన్నము. ఆకాశం = ఆకాశము, అన్నాదః = అన్నాదము (భోక్తృరూపము). పృథివ్యామ్ = పృథివియందు, ఆకాశః = ఆకాశము, ప్రతిష్ఠితః = ప్రతిష్ఠితమైనది. ఆకాశే = ఆకాశమునందు, పృథివీ = పృథివీ, ప్రతిష్ఠితా = ప్రతిష్ఠితమైనది. తత్ ఏతత్ అన్నమ్ = ఆ యీ అన్నము, అన్నే = అన్నమునందు, ప్రతిష్ఠితమ్ = ప్రతిష్ఠితమైనది.

తాత్పర్యము: మఱల ఇచట మఱియొక ఉపాస్యము ప్రదర్శించఁబడుచున్నది. క్రింది ఆకాశమునకు ఊర్ధ్వాకాశమునకు మధ్యమందుటచే పృథివియే అన్నము. ఆకాశము భోక్త (అన్నాదము). బాల్య (ముగ్ధ) దృష్టికి ఆకాశము భూమికి పైని ఉన్నట్లు కనఁబడుచుండుటచే ఆకాశమునకు పృథివి ఆధారముగా తోచుచున్నది. వాస్తవ దృష్టిచే చూచినవానికి ఆకాశము ఆధారముగను, వృథివి ఆధేయముగను గోచరించును. ఈ పృథివ్యాకాశములకు రెండింటికి పరస్పరము ఆధారాధేయ భావము సిద్ధించుటచే (ఉభయమును అన్నరూప

మగుటచే) అన్నము అన్నమునందు ప్రతిష్ఠితమైయున్నదని ధ్యానించవలెను.

3. అర్థము: యః = ఏ పురుషుఁడు, ఏతత్ అన్నమ్ అన్నే ప్రతిష్ఠితమ్ = ఈ అన్నము అన్నమునందు ప్రతిష్ఠి
మగుటను, వేద = ఉపాసించు చున్నాఁడో, సః = అతఁడు, ప్రతితిష్ఠతి = ప్రతిష్ఠితుఁ డగుచున్నాఁడు. సః
= ఆ ఉపాసకుఁడు, అన్నవాన్, అన్నాదః, భవతి. ప్రజయా, పశుభిః, బ్రహ్మవర్చసేన, మహాన్, భవతి. కీర్త్యా, మహాన్, భవతి. (అర్థము పూర్వము వ్రాయఁబడినది).

తాత్పర్యము: పృథివ్యాకాశములు రెండును అన్న స్వరూపములుగా చెప్పుటచేతను, రెండును పరస్పర
ఆధారాధేయములుఁగా చెప్పుటచేతను, అన్నము అన్నమునందు ప్రతిష్ఠిత మగుచున్నది. ఆ అన్నము
అన్నమునందు ప్రతిష్ఠిత మగుటను ఉపాసించిన పురుషుఁడు ప్రతిష్ఠితుఁ డగును. ఆ ఉపాసకుఁడు
ఉపాసనముచే అన్నసమృద్ధుఁడు, అన్నాదుఁడు, రోగాది రహితుఁడు నగును. మఱియు నతఁడు పు
పౌత్రాది సంతానముచేతను, గవాశ్వాది పశువులచేతను, శాస్త్రాభ్యాస రూప బ్రహ్మవర్చసముచేతను, తద్విషయ
జనిత కీర్తిచేతను సమృద్ధుఁడగును.

కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యక మందలి నవమ ప్రపాఠకమునందు నవమానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే నవమ ప్రపాఠకే దశమోఽనువాకః।

మూలము. [1] న కంచన వసతౌ ప్రత్యాచక్షీత। తద్వ్రతమ్। [2] తస్మాద్యయా
కయా చ విధయా బహ్వన్నం ప్రాప్నుయాత్। [2] అరాధ్యస్మా అన్న
మిత్యాచక్షతే। [3] ఏతద్వై ముఖతోఽన్నగ్ం రాద్ధమ్। ముఖతోస్మా
అన్నగ్ం రాధ్యతే। ఏతద్వై మధ్యతోఽన్నగ్ం రాద్ధమ్। మధ్యతోస్మా అన్నగం రాధ్యతే। ఏతద్వా అన్తతోఽన్నగ్ం రాద్ధమ్।
అన్తతోస్మా అన్నగ్ం రాధ్యతే (౧)। య ఏవం వేద। [4] క్షేమ ఇతి
వాచి। యోగక్షేమ ఇతి ప్రాణాపానయోః। కర్మేతి హస్తయోః।
గతిరితి పాదయోః। విముక్తిరితి పాయౌ। ఇతి మానుషీః సమాజ్ఞాః।
[5] అథ దైవీః। తృప్తిరితి వృష్టౌ। బలమితి విద్యుతి (౨)।
యశ ఇతి పశుషు। జ్యోతిరితి నక్షత్రేషు। ప్రజాతి రమృత మానన్ద
ఇత్యుపస్థే। సర్వమిత్యాకాశే। [6] తత్ప్రతిష్ఠేత్యుపాసీత। ప్రతిష్ఠావాన్ భవతి।
తన్మహ ఇత్యు పాసీత। మహాన్భవతి। తన్మన ఇత్యుపాసీత। మానవాన్భవతి (౩)।
తన్నమ ఇత్యుపాసీత। నమ్యన్తేస్మై కామాః। తద్బ్రహ్మేత్యుపాసీత।
బ్రహ్మ వాన్భవతి। తద్బ్రహ్మణః పరిమర ఇత్యుపాసీత। పర్యేణం మ్రియన్తే
ద్విషన్తః సపత్నాః। పరి యోఽప్రియా భ్రాతృవ్యాః। [7] స యశ్చాయం
పురుషే। యశ్చాసావాదిత్యే। స ఏకః (౪)। స య ఏవంవిత్।

అస్మాల్లోకాత్ప్రేత్య । ఏత మన్నమయ మాత్మాన ముపసంక్రమ్య । ఏతం
ప్రాణమయ మాత్మాన ముపసంక్రమ్య । ఏతం మనోమయ మాత్మాన
ముపసంక్రమ్య । ఏతం విజ్ఞానమయ మాత్మాన ముపసంక్రమ్య ।
ఏతమానన్దమయ మాత్మాన ముపసంక్రమ్య । ఇమాల్లోకాన్కామా
న్నీకామరూప్యనుసంచరన్ । ఏతత్సామ గాయన్నాస్తే । [9] హా౩వు
హా౩వు । హా౩వు (౫) । అహమన్న మహమన్న మహమన్నమ్ । అహమన్నా
దోఽహమన్నాదోఽహమన్నాదః । అహగ్ంశ్లోకకృదహగ్ంశ్లోక
కృదహగ్ంశ్లోకకృత్ । అహమస్మి ప్రథమజా ఋతా౩స్య ।
పూర్వం దేవేభ్యో అమృతస్య నా౩భాయి । యో మా దదాతి స ఇదేవ
మా౩వాఃఽహ । అహమన్నమన్నమదన్తమా౩ద్మి । అహం విశ్వం భువన
మభ్యభవా౩మ్ । సువర్న జ్యోతీః । [9] య ఏవం వేద । [10] ఇత్యుపనిషత్ (౬)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే నవమ ప్రపాఠకే దశమోఽనువాకః ॥ ౧౦ ॥

(భృగుస్తస్మై యతో వైశన్తి తద్విజిజ్ఞాసస్వ ప్రతియోదశాన్నం
ప్రాణో మనో విజ్ఞానం ద్వాదశ ద్వాదశాఽన్నోద్దో దశాన్నం న
నిన్ద్యాదన్నం న పరిచక్షీతాన్నం బహు కుర్వీతైకాదశైకాదశ) న కంచ
నైకష్టిర్దశ ॥

(భృగుస్తస్మై యతో వై విశన్తి తద్విజిజ్ఞాసస్వ । తత్ప్రతియో

దశాన్నం ప్రాణో మనో విజ్ఞానం తద్విజ్ఞాయ తం తపసా ద్వాదశ
ద్వాదశాఽన్నద్ద ఇతి సైషా దశాన్నం న నిన్ద్యాత్ప్రాణః శరీరమన్నం
న పరిచక్షీతాఽప్తో జ్యోతిరన్నం బహు కుర్వీత పృథివ్యామాకాశ ఏకా
దశైకాదశ) న కంచనైకష్టిర్దశ ॥

సహ నావవతు । సహ నౌ భునక్తు । సహ వీర్యం కరవావహై । తేజస్వి నావధీతమస్తు
మా విద్విషావహై ॥ ఓం శాన్తిః శాన్తిః శాన్తిః ।

హరిః ఓమ్ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే నవమ ప్రపాఠకః ॥ ౯ ॥

సమాప్తేయం వారుణ్యపరనామధేయవతీ సాంహిత్యుపనిషత్ ।

వేదార్థదీపిక

1. అర్థము: వసతౌ = గృహమునందు, (ఆగతమ్ = వచ్చిన), కంచన = ఒకనిని కూడ, న ప్రత్యాచక్షీత = నివారించఁ గూడదు. తత్ = ఆ నివారించకుండుట, వ్రతమ్ = నియమముచే సంపాదించఁదగినది.

తాత్పర్యము: ఉపాసకుఁడు నివాసమునకై తనయింటికి వచ్చినవానిని ఒకనిని కూడ నివారించరాదు. ఆ విధముగ నివారించకుండుట నియమ సాధ్యము. నివారించినచో ఉపాసనము అంగవికల మగును.

2. అర్థము: తస్మాత్ = అభ్యాగతునకు నివాసము ఇచ్చుటవలన, యయా కయా విధయా చ = యాజనము, అధ్యాపనము, ప్రతిగ్రహము అను వానిలో ఏ విధముచేతనైనను, బహు అన్నమ్ = అధికాన్నమును, ప్రాప్నుయాత్ = పొందవలెము (సంపాదించవలెను).

తాత్పర్యము: ఉపాసకుఁడు తనయింటికి వచ్చిన అభ్యాగతునకు నివాసమునకై వసతి నిచ్చుటవలన అతనికి అన్నము కూడ నొసఁగవలెను. అతనికి అన్నదానము చేయనిచో ప్రత్యవాయము సంభవించునని "ఏతద్ధ్యజ్ఞో పురుషస్యాల్పమేధసో యస్యానశ్నన్వసతి బ్రాహ్మణో గృహే" = 'ఏవని గృహమునందు బ్రాహ్మణుఁడు భోజనము చేయనివాఁడై ఉండునో అల్పమేధసుఁడైన ఆ పురుషుని యొక్క ఐహికాముష్మిక ఫలము సమస్తము నశించును' అని కఠోపనిషత్తునందు కలదు. కావున అన్నము నొసఁగుటకై యాజనాధ్యాపన ప్రతిగ్రహములలో ఏ విధముచేతనైనను అన్న సమృద్ధిని సంపాదించవలెను. ఇచట ప్రసంగవశమున వ్రతనిర్వాకమైన ఉపాయము విధించఁబడినది.

3. అర్థము: అస్మై = ఈ అభ్యాగతునికొఱకు, అన్నమ్ = అన్నము, అరాధి ఇతి = సంపన్నమని, ఆచక్షతే = అన్నవంతులైన విద్వాంసులు చెప్పుచున్నారు.

తాత్పర్యము: లోకమునందు అన్నవంతులైన విద్వాంసులు తమ గృహమునకు అతిథిగా వచ్చిన పురుషుని కొఱకు అన్నము సమృద్ధమని చెప్పుచుందురు. కాని వానిని పరిహరించుట లేదు. ఇచట శిష్టాచారము చూపఁబడినది.

4. అర్థము: అస్మై = ఈ అభ్యాగతుని కొఱకు, యత్ అన్నమ్ = ఏ అన్నము, ముఖతః = ముఖ్యముగా, రాధ్యతే = ఈయఁబడుచున్నదో, ఏతత్ అన్నం వై = ఈ యన్నమే, ముఖతః = ముఖ్యముగా, రాద్ధం భవతి = ఈయఁబడిన దగుచున్నది. యత్ అన్నమ్ = ఏ యన్నము, అస్మై = ఈ అభ్యాగతుని కొఱకు, మధ్యతః = మధ్యపక్షముగ, రాధ్యతే = ఈయఁబడుచున్నదో, ఏతత్ అన్నం వై = ఈ యన్నమే, మధ్యతః = మధ్యపక్షముగ, రాద్ధం భవతి = ఈయఁబడిన దగుచున్నది. యత్ అన్నమ్ = ఏ యన్నము, అస్మై = ఈ అభ్యాగతుని కొఱకు, అన్తతః = అంత్యపక్షముగ, రాధ్యతే = ఈయఁబడుచున్నదో, ఏతత్ అన్నం = ఈ యన్నమే, అన్తతః = అంత్యపక్షముగ, రాద్ధం భవతి = ఈయఁబడిన దగుచున్నది. యః = పురుషుఁడు, ఏవమ్ = ఈ దానప్రకారముగ, వేద = తెలిసికొనుచున్నాఁడో, అస్మై = ఇతనికొఱకు, ముఖ్య మధ్యమాన్తతః = (వరుసగ) ముఖ్య మధ్యమాంత్య క్రమమున, అన్నమ్ = అన్నము, సంపద్యతే = సంపన్నమగుచున్నది.

తాత్పర్యము: దానము సాత్త్విక రాజస తామస భేదములచే మూఁడు విధములుగ నున్నది. ఈ విషయము భగవద్గీతయందు ఈ విధముగ వివరించఁబడినది.

1. దాతవ్యమితి యద్దానం దీయతేఽనుపకారిణే ।
దేశే కాలే చ పాత్రే చ తద్దానం సాత్త్వికం స్మృతమ్ ॥ = దానము చేయుట విధి యను భావనతో దేశ కాల పాత్రముల ననుసరించి అనుపకారికి కూడ చేయుదానము సాత్త్విక దాన మనఁబడుచున్నది. ఇది ముఖ్యమైనది.

2. యత్తు ప్రత్యుపకారార్థం ఫలముద్దిశ్య వా పునః ।
దీయతే చ పరిక్లిష్టం తద్రాజసముదాహృతమ్ ॥ = ఉపకారము చేసినవానికి ప్రత్యుపకారాపేక్షతో కాని, ఫలకాంక్షతో కాని చేయు దానము రాజస దాన మనఁబడును. ఇది మధ్యమము.

3. అదేశకాలే యద్దాన మపాత్రేభ్యశ్చ దీయతే ।
అసత్కృత మవజ్ఞాతం తత్తామస ముదాహృతమ్ ॥ =దేశ కాలములకు భిన్నముగ అనర్హులకు అసభ్యముగను, అవజ్ఞా పూర్వకముగను చేయు దానము తామస మనఁబడును. ఇది అంత్యము (అధమము)

ఉపాసకుఁడు స్వగృహమునకు వచ్చిన అభ్యాగతునకు చేసిన అన్నదానము తీర్థక్షేత్ర విశేష రూప ముఖ్యదేశమునందు, సంక్రాంత్యమావాస్యాది రూప ముఖ్య కాలమునందు వేదశాస్త్ర తదధ్యయన

నుష్ఠానపరుఁడైన ముఖ్యుఁడైన అభ్యాగతుని కొఱకు, శ్రద్ధా ప్రణిపాత సత్కారాది రూప ముఖ్య వృత్తిచే ముఖ్యుఁడైన సాత్త్వికునిచే దత్త మగును.

రాజసభావముతో చేయఁబడు దానము రాజస దానమగును. ఇది మధ్యమము. తామస భావముతో చేయుదానము తామస దాన మగును. ఇది అధమము. ఈ విధముగ దానప్రకారమును తెలిసికొని అనుష్ఠించిన వానికి జన్మాంతరమునందు ముఖ్యక్రమముగనే అన్నము సంపన్నమగును. బహ్వన్న సంపాదనమునందు ఫలాతిశయము కొఱకు దానవిశేషమునందు ఫలవిశేష మిచట చూపఁబడినది. ఉపాసనాంగభూత వ్రతప్రసంగమున దానానుసారియగు ఫలవిశేషము అభిహితమైనది.

5. అర్థము: వాచి = వాక్కునందు, క్షేమః ఇతి = క్షేమరూపమున అవస్థితమైన బ్రహ్మవస్తువును, ఉపాసీత = ఉపాసించవలెను. ప్రాణాపానయోః = ఉచ్ఛ్వాస నిశ్వాస రూపములైన ప్రాణాపానములందు, యోగక్షేమ ఇతి = క్రమముగ యోగరూపమునను, క్షేమరూపమునను అవస్థితమైన బ్రహ్మను, ఉపాసీత = ఉపాసించవలెను. హస్తయోః = హస్తములందు, కర్మ ఇతి = హోమయుద్ధాది వ్యాపారాత్మక కర్మరూపమున అవస్థితమైన బ్రహ్మను, ఉపాసీత. పాదయోః = పాదములందు, గతిః ఇతి = గమన రూపమున అవస్థిత బ్రహ్మను, ఉపాసీత. పాయౌ = పాయుద్వారము నందు, విముక్తిః ఇతి = మలవిమోచన రూపమున అవస్థితమైన బ్రహ్మను, ఉపాసీత. ఇతి = 'క్షేమ ఇతి వాచి' త్యాదికములు, 'విముక్తిరితి పాయౌ' ఇత్యంతములుగా ఈ చెప్పఁబడినవి, మానుషీః = మనుష్య దేహావయవములందు సంపాదించఁబడిన, సమాసనాః = ఉపాసనలు.

తాత్పర్యము: ఇక ఇచట కొన్ని ఉపాసనలు విధించఁబడుచున్నవి. ఒక పురుషుఁడు సగుణోపాసన చేయునప్పుడు ఏదేని ఒక ఱాతిని గాని, పటమునుగాని, బొమ్మను గాని ఎదుట ఉంచుకొని దానిని తాను ఉపాసించు దేవతనుగా భావన చేసి ఉపాసించవలెను లేదా- పూజించవలెను. ఆ ఉపాస్య దేవతకు ఆ వస్తువులు ప్రతీకము లగును. ఇచట అద్వైత బ్రహ్మ నుపాసించు పురుషుఁడు మనుష్య దేహావయవములైన వాగాదులను బ్రహ్మకు ప్రతీకములుగా చేసికొని అచట ఆ యా రూపమున అవస్థితమైయుండు బ్రహ్మను ఉపాసించవలెను.

వాగింద్రియరూపమైన ప్రతీకమందు క్షేమరూపమున అవస్థితమైన బ్రహ్మను ఉపాసించవలెను. ఈ క్షేమము రక్షణ రూపము. ఉచ్ఛ్వాస నిశ్వాస రూపములైన ప్రాణాపానములనెడి ప్రతీకము లందు క్రమముగ యోగరూపమునను, క్షేమరూపమునను అవస్థితమైన బ్రహ్మను ఉపాసించవలెను. అప్రాప్తమైన ధనాదికము యొక్క ప్రాప్తి యోగము. ఆ ప్రాప్తమైన దానిని రక్షించుట క్షేమము. పాదరూపములైన ప్రతీకములందు హోమ యుద్ధాది వ్యాపారాత్మక కర్మరూపమున అవస్థితమైన బ్రహ్మను ఉపాసించవలెను. ఇచట కర్మ శబ్దముచే హోమ యుద్ధాది వ్యాపారము వివక్షించఁబడినది. బ్రాహ్మణ హస్తములందు హోమాది వ్యాపార రూప కర్మయుండును. క్షత్రియ హస్తములందు యుద్ధాది వ్యాపార రూప కర్మ యుండును. వైశ్యాదుల హస్తములందు యథాయోగము కర్మను వివక్ష చేయవలెను. ఈదృశ కర్మరూపమున హస్తములైన ప్రతీకములందు బ్రహ్మవస్తువు ఉన్నది. పాదరూపములైన ప్రతీకములందు గమన రూపమున అవస్థితమైన

బ్రహ్మను ఉపాసించవలెను. పాయుద్వార రూపమైన ప్రతీకమునందు మలవిమోచన రూపమున అవస్థితమైన బ్రహ్మను ఉపాసించవలెను. ఈ చెప్పఁబడినవి మనుష్య దేహావయవములందు సంపాదించఁబడిన ఉపాసనలు. సమ్యక్ ఆసమన్తాత్ నిష్పద్యమానాः క్రియాः సమాజ్ఞాः అని వ్యుత్పత్తి. బహువచన నిర్దేశము వలన ఒక్కొక్కటి వేర్వేరు ఉపాసనయని తెలియుచున్నది.

6. అర్థము: అథ = మనుష్యావయవ గత పంచోపాస్తి కథనానంతరము, దైవీः = దేవ శరీర గతములైన ఉపాసనలు, కథ్యన్తే = చెప్పఁబడుచున్నవి. వృష్ట్యా = వృష్ట్యభిమాని దేవతయందు, తృప్తిः ఇతి = తృప్తి రూపమున అవస్థితమైన బ్రహ్మమును, ఉపాసీత = ఉపాసించవలెను. విద్యుతి = విద్యుదభిమాని దేవతయందు, బలమ్ ఇతి = బల రూపమున అవస్థితమైన బ్రహ్మమును, ఉపాసీత = ఉపాసించవలెను. పశుషు = పశుదేవతలందు, యశः ఇతి = యశోరూపమున అవస్థితమైన బ్రహ్మమును, ఉపాసీత = ఉపాసించవలెను. నక్షత్రేషు = నక్షత్ర దేవతలందు, జ్యోతిः ఇతి = జ్యోతీరూపమున అవస్థితమైన బ్రహ్మమును, ఉపాసీత. ఉపస్థే = ఉపస్థ (గుహ్యేంద్రియా) భిమాని దేవతయందు, ప్రజాతిः, అమృతమ్, ఆనన్దः = ప్రజాత్యాది రూపత్రయ రూపమున అవస్థితమైన బ్రహ్మమును, ఉపాసీత. ప్రజాతిः = పుత్రోత్పాదనము. అమృతమ్ = యోషిత్తు (స్త్రీ)తో కూడ క్రీడ. ఆనన్దः = గుహ్యేంద్రియ జన్యము, పరకీయావయవ సంయోగ రూపమునైన వ్యాపారము (రతి). ఆకాశే = ఆకాశాభిమాని దేవతయందు, సర్వమ్ ఇతి = భూత భౌతిక రూప సర్వజగద్రూపమున అవస్థితమైన బ్రహ్మమును, ఉపాసీత.

తాత్పర్యము: పూర్వమంత్రమున మనుష్యావయవ గత పంచోపాసనలు చెప్పఁబడినవి. ఇచట దేవశరీర గతములైన ఉపాసనలు చెప్పఁబడుచున్నవి. బ్రహ్మోపాసకుఁడు వృష్ట్యభిమాని దేవతయందు తృప్తి రూపమున అవస్థితమైన బ్రహ్మమును ఉపాసించవలెను. విద్యుదభిమాని దేవతయందు బల రూపమున అవస్థితమైన బ్రహ్మమును ఉపాసించవలెను. పశు దేవతలందు యశో రూపమున అవస్థితమైన బ్రహ్మమును ఉపాసించవలెను. నక్షత్ర దేవతలందు జ్యోతీరూపమున అవస్థితమైన బ్రహ్మమును ఉపాసించవలెను. ఉపస్థయనఁగా గుహ్యేంద్రియము. ప్రజాతి యనఁగా పుత్రోత్పాదనము. స్త్రీతోడి క్రీడ (రతి) అమృత మనఁబడును. గుహ్యేంద్రియమునకు పరకీయావయవముతో సంయోగ రూప వ్యాపారము కలిగినప్పుడు ఆనంద మేర్పడును. పుత్రోత్పాదనము, రతిక్రీడ, ఆ రతిక్రీడ వలన కలుగునట్టి ఆనందము అను ఈ త్రయము గుహ్యేంద్రియ విషయము. "ప్రజ్ఞయోపస్థం సమారుహ్యోపస్థే నాఽనన్దం రతిం ప్రజాతిం చాఽప్నోతి" = 'ప్రజ్ఞచే ఉపస్థ నారోహించి ఆ ఉపస్థచే రతిని, ఆనందమును, ప్రజాతిని (పుత్రోత్పాదనమును) పొందుచున్నాఁడు' అని కౌషీతకోపనిషత్తు నందు వివరించఁబడినది. కనుక ఉపస్థాభిమాని దేవతయందు ప్రజాత్యాది త్రయ రూపమున అవస్థితమైన బ్రహ్మము నుపాసించవలెను. ఆకాశాభిమాని దేవతయందు భూత భౌతిక రూప సర్వజగద్రూపమున అవస్థితమైన బ్రహ్మను ఉపాసించవలెను. "తం యథా యథోపాసతే తదేవ భవతి" అను శ్రుతి ననుసరించి ఈ సైని చెప్పఁబడిన క్షేమ ఇతి వాచీ'త్యాది ఉపాసనము లందు ఆ యా ఉపాసనమునకు తగిన ఫలమును ఉపాసకుఁడు పొందునని గ్రహించవలెను. ఇచట ఉపాసనాంతరములు విధించఁబడినవి.

7. అర్థము: ఉపాసకः = ఉపాసకుఁడు, తత్ = ఆ బ్రహ్మమును, ప్రతిష్ఠా ఇతి = స్థితిహేతువుగా, ఉపాసీత = ఉపాసించవలెను. (సः = ఆ ఉపాసకుఁడు, తేన = ఆ ఉపాసనముచేత), ప్రతిష్ఠావాన్ = ప్రతిష్ఠ కలవాడు (ప్రతిష్ఠితుఁడు), భవతి = అగును. తత్ = ఆ బ్రహ్మమును, మహాः ఇతి = మహత్త్వ గుణోపేతమునుగా, ఉపాసీత. సः, తేన, మహాన్ = ధనాదులచే సమృద్ధుఁడు, భవతి. తత్ = ఆ బ్రహ్మమును, మనఃఇతి = మనన శక్త్యుపేతమునుగా, ఉపాసీత. సः, తేన, మానవాన్ = మననశక్తిమంతుఁడు, భవతి. తత్ = ఆ బ్రహ్మమును, నమఃఇతి = వశీకరణోపేతమునుగా, ఉపాసీత. అస్మై = ఈ ఉపాసకుని కొఱకు, కామాः = కోరికలు, నమన్తే = స్వాధీనము లగును. తత్ = ఆ బ్రహ్మమును, బ్రహ్మ ఇతి = వేదమునుగా, ఉపాసీత. సः, తేన, బ్రహ్మవాన్ = స్వాధీన వేదుఁడు, భవతి. తత్ = ఆ బ్రహ్మమును, బ్రహ్మణः = బ్రాహ్మణునకు, పరిమరః = అంతట నుంటున్న ద్వేష్యునకు మృత్యురూపమునుగా, ఉపాసీత. ఏనం పరి = ఈ ఉపాసకునకు అంతటను ఉంటున్న ద్విషన్తः సపత్నాः = ద్వేషము చేయుచున్న (ద్వేషించుచున్న) శత్రువులు, మ్రియన్తే = మరణింతురు. అప్రియాः భ్రాతృవ్యాः యే = ద్వేషమును చేయనట్టి ఏ శత్రువులు కలరో, తే అపి = వారు కూడ, పరి = అంతటను, మ్రియన్తే = మరణింతురు.

తాత్పర్యము: "తం యథా యథోపాసతే తదేవ భవతి" అని పూర్వము చెప్పఁబడిన శ్రుత్యర్థము ననుసరించి కొన్ని ఫలసహితములైన ఉపాసనము లిచట ఉదాహరించఁబడు చున్నవి. ఉపాసకుఁడు ఆ అద్వైత బ్రహ్మమును స్థితిహేతువునుగా (ప్రతిష్ఠగా) ఉపాసించవలెను. అతఁడు ఆ ఉపాసనము చేయఁగా ప్రతిష్ఠావంతుఁడగును. ఆ అద్వైత బ్రహ్మమును మహత్త్వ గుణోపేతమునుగా ఉపాసించవలెను. అతఁడా ఉపాసనముచే ధనాదులచే సమృద్ధుఁడగును. ఆ అద్వైత బ్రహ్మమును మనన శక్త్యుపేతమునుగా ఉపాసించవలెను. ఆ ఉపాసనముచే అతఁడు మనన శక్తిమంతుఁ డగును. ఆ అద్వైత బ్రహ్మమును వశీకరణోపేతమునుగా ఉపాసించవలెను. ఈ ఉపాసకునకు కోరికలు స్వాధీనము లగును. ఆ అద్వైత బ్రహ్మమును వేదమునుగా ఉపాసించవలెను. ఆ ఉపాసనముచే అతనికి వేదము స్వాధీన మగును. ఆ అద్వైత బ్రహ్మమును బ్రాహ్మణునకు అంతటను ఉంటున్న ద్వేష్యునకు మృత్యురూపమునుగా ఉపాసించవలెను. ఆ ఉపాసనముచే ఈ ఉపాసకున కంతటను ద్వేషించుచున్న శత్రువులు మరణింతురు. ఈ ఉపాసకుని ద్వేషించనట్టి శత్రువులు కూడ మరణింతురు.

8. అర్థము: సः = ఆ యుక్తి సిద్ధమైనదియు, అయం చ = ఈ అనుభవ సిద్ధమైనదియునగు, యః = ఏ ఆనందము, పురుషే = బుభుత్సువైన పురుషునియందు, అస్తి = కలదో, అసౌ = పరోక్షమైన, యః = ఏ ఆనందము, ఆదిత్యే చ = ఆదిత్య దేహమువందును, అస్తి = కలదో సः = ఆ సర్వవిధమైన ఆనందము, ఏకः = స్వరూపముచే ఒకటియే.

తాత్పర్యము: ఇచట 'సः, అయమ్' అనుపదములచే క్రమముగ యౌక్తిక ప్రసిద్ధి, అనుభవ ప్రసిద్ధియు నిర్దేశించఁబడుచున్నవి. యౌక్తిక ప్రసిద్ధి శ్రుత్యంతరము నందు "ఆత్మనస్తు కామాయ సర్వం ప్రియం భవతి" = 'తన ఆనందము కొఱకే సర్వము ప్రియము (ప్రీతి విషయము) అగుచున్నది' అని ప్రతిజ్ఞ చేసి పుత్ర విత్తాది రూపమైన సర్వ

భోగ్య జాతమునకు ఆత్మశేష మగుటచే ప్రియత్వము కలుగఁగా ఆత్మకు పరప్రీతి విషయ మగుట
ఆనందరూపత్వము ఉపపాదితమైనది. ఆ విధముగ "సర్వదాహం భూయాసం కదాచిదపి మమాసత్త్వం న
భూత్" = 'నేను ఎల్లప్పుడు ఉందును గాక. ఒకప్పుడును నేను లేకుండుట కలుగకుండు గాక" అని యీ
విధముగ ఆనంద రూపత్వము సర్వప్రాణులచే అనుభూయ మగుచున్నది. ఇచట ప్రథమ చకారము
బుభుత్సు సజాతీయ ప్రాణ్యంతర్గతానంద సముచ్చయార్థకము. ద్వితీయ చకారము ఆదిత్య సజాతీయ
దేవతాంతర గతానంద సముచ్చయార్థకము.

సముచ్చయార్థకమైన ప్రథమ చకారముచే ఆధ్యాత్మికము, ఆధి భౌతికమునైన సమస్తమైన ఆనందమ
గ్రహించఁబడిన దగుచున్నది. ద్వితీయ చకారముచే ఆధిదైవికమైన సర్వానందము గ్రహించఁబడిన దగుచున్నది
ఇట్లు కాఁగా సర్వోపాధులందు ఏ యీ ఆనందము కలదో, ఆ ఆనందము సర్వము స్వరూపముచే ఒకటియే
భిన్నము కాదను నర్థము ఫలించుచున్నది. ఘటాకాశము, మఠాకాశము అని యీ విధముగ ఉపాధి
పరామర్శము వలననే తారతమ్య లక్షణమైన భేదము వ్యక్తమగుచున్న విధముగ సమస్తమైన అఖండైకరసాత్మక
బ్రహ్మానందము హిరణ్యగర్భాది స్థావరాంతోపాధికృత భేదముచే భిన్నముగ స్ఫురించుచున్నది
అఖండైకరసాత్మకమును, సముద్ర స్థానీయమునైన యీ ఆనందమునకు హిరణ్యగర్భాద్యానందము
బిందుస్థానీయములో ఆ యీ ఒక్కటే ఆనందము బుభుత్సువులచే తెలిసికొనఁదగినదని యీ విధముగ
మీమాంసచే నిర్ణయము సంపన్నమైనది.

అర్థము: యః = ఏ పురుషుఁడు, ఏవంవిత్ = ఈ చెప్పఁబడిన ప్రకారముగ నిజానందమును తెలిసికొనువాఁడో స
= ఆ పురుషుఁడు, అస్మాత్ లోకాత్ = ఇదంప్రత్యయముచే అవలోకించఁబడుచున్న పుత్రాదికము నుండి
ప్రేత్య = మఱలి, ఏతమ్ అన్నమయమ్ ఆత్మానమ్ = ఈ అన్నమయ కోశాత్మకమైన ఆత్మను, ఉపసంక్రమ్య
= పొంది, (తతః = అనంతరము, ఏనమ్ = ఈ క్రమముగ), ఏతం ప్రాణమయమ్ ఆత్మానమ్ = ఈ
ప్రాణమయ కోశాత్మకమైన అత్మను, ఉపసంక్రమ్య = పొంది, తతః = పిమ్మట, మనోమయమ్ ఆత్మానమ్
= మనోమయ కోశాత్మకమైన అత్మను, ఉపసంక్రమ్య = పొంది, తతః = అనంతరము, విజ్ఞానమయమ్
ఆత్మానమ్ = విజ్ఞానమయ కోశాత్మకమైన ఆనందమును, ఉపసంక్రమ్య = పొంది, అన్తతః = చివఱకు
ఆనన్దమయమ్ ఆత్మానమ్ = ఆనందమయ కోశాత్మకమైన ఆత్మను, ఉపసంక్రమ్య = పొంది, కామాన్
= స్వేచ్ఛగా భుజించువాఁడును, కామరూపీ = స్వేచ్ఛావేషధారియునై, ఇమాన్ లోకాన్ = కాశీ ద్వారవత్యాదులైన
యీ భూ ప్రదేశ విశేషములను, అనుసంచరన్ = క్రమముగ సంచరించుచు, ఈ వక్ష్యమాణ గీత్యాత్మక
మంత్రమును, లేదా, సమత్వ ప్రతిపాదకమైన మంత్రమును, గాయన్ = గానము చేయుచు, ఆస్తే
ఉంటున్నాఁడు.

తాత్పర్యము: సత్యజ్ఞానాది లక్షణమైన బ్రహ్మము స్వకీయ మాయాశక్తి వశమున ఆకాశాదికము అస్మద్దేహాంతము నైన
జగత్తును సృష్టించి దేహాది పంచకోశాత్మకమైన గుహయందు ప్రవేశించివదివలె అభ్యంతరమున నిరుపాధిక
రూపమున పొక్షాత్కార యోగ్య మగుచు ఉంటున్నది. ఆ బ్రహ్మమే అఖండైకరసమైన పరమానంద స్వరూపమని

పూర్వము చెప్పఁబడినది. ఆ చెప్పఁబడిన ప్రకారముగ తెలిసికొనిన వానికి ఆనందప్రాప్తి యందు క్రమము,
అనంతరమతఁడు జీవన్ముక్తుఁడై నంచరించుచు ఉంటున్న విధమును ఇచట చెప్పఁబడుచున్నవి.

బ్రహ్మసృష్టమైన జగత్తు భోక్త, భోగ్యము అని రెండు విధములుగ ఉన్నది. అందులో ప్రత్యక్చైతన్య
రూపమైన ఆత్మ మొదలు దేహపర్యంతమైన అహంప్రత్యయ గమ్యమైన జగద్భాగము భోక్తయగును. దేహము
కంటె బహిర్భాగమున ఇదంప్రత్యయముచే అవలోకించఁబడుచున్న పుత్ర భార్యాది రూప జగద్భాగము
భోగ్యమైన జగత్తు. ఆ పుత్ర భార్యాదుల సుఖదుఃఖములందు నేను సుఖిని, నేను దుఃఖిని అని యీ
విధముగ సర్వులచే అభిగమ్యమాన మగుటవలన ఆ పుత్రాదులందు ఆత్మత్వ వ్యవహారము ఏర్పడుచున్నది.
అయినను ఆ పుత్రాదులందు తనకంటె భిన్నత్వము (భేదము) విస్పష్టముగ భాసించు చుండుట వలన
అచటఁగల ఆత్మత్వము గౌణమే కాని, ముఖ్యముకాదు. ఈ అభిప్రాయముతోనే శ్రుతి అచట ఆత్మత్వ
బుద్ధిని నివారించుటకై అన్నమయ కోశాత్మకమైన ఆత్మను ఉపదేశించినది.

ఈ పూర్వోక్త ప్రకారముగ తెలిసికొనిన పురుషుఁడు (బుభుత్సువు కూడ) ఇదంప్రత్యయముచే
అవలోకించఁబడుచున్న పుత్రాదికము నుండి మఱలి అచట నిరపేక్షుఁడై శ్రుతిబోధితమైన అన్నమయ
కోశాత్మకమైన ఆత్మను పొందును. పుత్రాది సుఖదుఃఖములందు స్వకీయత్వాభిమానమును పరిత్యజించి
అన్నమయ మాత్రము నందు పర్యవసన్నుఁడగును. ఈ విధముగ క్రమముగ ప్రాణమయకోశ మనోమయకోశ
విజ్ఞానమయకోశ రూపమైన ఆత్మను పొంది అనంతరము ఆనందమయకోశ రూపమైన ఆత్మను పొంది
అచటఁగూడ ప్రియ మోద ప్రమోదానంద చతుష్టయమును క్రమముగ పరిత్యజించి "బ్రహ్మ పుచ్ఛం
ప్రతిష్ఠా" అని చెప్పఁబడిన అఖండైక రసానందమునందు పర్యవసన్నుఁ డగును. ఇచట శ్రుతియందలి
'ఉపసంక్రమ్య' అను పదమునకు అర్థమైన ఉపసంక్రమణ మనఁగా దృఢసంయోగ రూప ప్రాప్తి కాదు.
విద్యాఫలమైన భ్రాంతినాశ రూపమైనది. "ఏతస్మిన్నవిద్యా విభ్రమ నాశే సంక్రమశబ్ద ఉపచర్యతే" = 'ఈ
అవిద్యా (భ్రాంతి) విభ్రమ నాశమందు సంక్రమ శబ్దము ఉపచరించుచున్నది' అని భాష్యకారులు ఈ
యర్థమందే సంక్రమణ శబ్దమును విర్వచించినారు.

"అస్మాల్లోకాత్ప్రేత్య" అను వాక్యముచేతనే ప్రథమ పర్యాయమునందు బాహ్య పుత్రాది విషయ
భ్రాంతినాశ మభిహితమైనది కదా! అన్నచో, అన్నమయ సంక్రమణోక్తిచే పుత్రాది భ్రమ మఱల ఉత్పన్నము
కాదను నర్థమును వివక్ష చేయవలెను. ఈ విధముగనే ప్రాణమయాత్మ వేదనము కలుగుచుండఁగా
అన్నమయాత్మత్వ భ్రమ నశించును. వినష్టమైన అన్నమయాత్మత్వ భ్రమ మఱల పుట్టకుండుట ప్రాణమయ
సంక్రమణమని యర్థము. ఈ విధముగ ప్రాణమయాత్మత్వ భ్రమ వినాశము మనోమయ సంక్రమణ
మనియు, మనోమయాత్మత్వ భ్రమ వినాశము విజ్ఞానమయ సంక్రమణ మనియు, విజ్ఞాన మయాత్మత్వ
భ్రమ వినాశము ఆనందమయ సంక్రమణ మనియు గ్రహించవలెను. అనఁగా నశించిన భ్రమ మఱల
పుట్టకుండుట యని భావము. అన్నమయాదులందు ముఖ్యాత్మత్వము లేకున్నను, అహంప్రత్యయ గమ్యత్వ

లక్షణమును, భ్రాంతిప్రతీతమునైన ఆత్మత్వము నాశ్రయించి "అన్నమయ మాత్మానమ్" అని ఆత్మ శబ్దము ప్రయుక్తమైనది.

యథోక్తములైన ఉపాసనములచే ఈ జన్మమందు కాని, జన్మాంతరమందు కాని చిత్తైకాగ్ర్యమును పొందినవానికి ఏది వేదనీయమో, ఏది వేదన ఫలమో, ఆ ఉభయమును శ్రుతి "స యశ్చాయం పురుషే" ఇత్యాదికముచే ప్రదర్శించుచున్నది. "స యశ్చాయం పురుషే" అని ఆరంభించి "ఏతమానన్దమయ మాత్మాన ముపసంక్రమ్య" అను వంతవఱకుగల అర్థము అష్టమ ప్రపాఠకమునందలి అష్టమానువాకమున అభిహితమైనది. అయినను ఇచట నానావిధములైన ఉపాసనములచే సాధ్యమైన చిత్తైకాగ్ర్య రూపతపస్సు పరపురుషార్థ పర్యవసాయి అని చూపుటకు మఱల అభిహితమైనది. ఆనందమయ కోశమునందు "బ్రహ్మ పుచ్ఛమ్" అని అభిహితమైన అఖండైకరసానందమును ఆత్మగా సాక్షాత్కృత మగుటవలన ప్రియ మోదాదులైన నాలుగు కోశావయవములందు, తత్పూర్వములైన బంధహేతువులైన సర్వకోశము లందును స్వాత్మత్వ భ్రమ నిశ్శేషముగ విడువఁబడుట వలన ఇతఁడు ముక్తుఁడే. అయినను ఇతని దేహేంద్రియాదులు లోకులచే చూడఁబడు చుండుటవలన 'ఇతఁడు జీవించుచున్నాఁడు' అని లోకులచే వ్యవహరించఁ బడుచున్నాఁడు. ఆ కారణమువలన లోకదృష్టిచే జీవించుట వలన, స్వదృష్టిచే ముక్తుఁడగుట వలనను ఇతఁడు జీవన్ముక్తుఁడగుచున్నాఁడు.

అతఁడు యథోక్త ప్రకారమున బ్రహ్మ సాక్షాత్కారమును పొంది దేహపాతము వఱకు ఇతర పురుషునివలె ఉండును. కామతః = ఇచ్ఛాతః, అన్నమ్ అత్తీతి, కామాన్నీ, కామతః = ఇచ్ఛాతః, రూపం = వేషధారణమ్ అస్య అస్తీతి, కామరూపీ. జీవన్ముక్తునకు భోజ్యా భోజ్య విభాగ ప్రతిపాదక విధి నిషేధ శాస్త్రము వర్తించదు కనుక అతఁడు స్వేచ్ఛగా ఏ ఒకని యింటియందో భుజించుచుండును. "సార్వవర్ణికం భైక్ష మాచర న్నుదరపాత్రేణ" = 'జీవన్ముక్తుఁడు ఉదర మనెడి పాత్రముచే సర్వవర్ణముల వారినుండియు భిక్షను స్వీకరించును' అను శ్రుతియు, "నిస్త్రైగుణ్యే పథి విచరతాం కో విధిః కో నిషేధః" = 'సత్వ రజస్తమో గుణ రహితమైన మార్గమునందు విహరించువారికి ఏ విధి కలదు? ఏ నిషేధము కలదు?' అను శ్రుతియు పైన చెప్పిన విషయమునకు ప్రమాణములు. అతఁడు స్వేచ్ఛావేషధారియై కాశీ అవంతీత్యాది భూప్రదేశము లందు క్రమముగ సంచరించు చుండును. "అనికేతవాస్య ప్రయత్నః" అను శ్రుతి చెప్పినట్లు అతఁడు ఏదియేని ఒక గృహమునందు నియమముగ నివసించి ఉండఁడు. మఱియు నతఁడు తిరుగుచున్న సమయమున "సర్వేణ నమస్తేన సామ" అను శ్రుతి ననుసరించి గీత్యాత్మకమైన సామమును ('హావు' ఇత్యాదికమైన సమత్వ ప్రతిపాదకము మంత్రమును) సామవేదోక్తప్రకారముగ గానము చేయుచుండును.

9. అర్థము: హావు, హావు, హావు = అత్యాశ్చర్యము. అహమ్ అన్నమ్, అహమ్ అన్నమ్, అహమ్ అన్నమ్ = పరబ్రహ్మమైన నేను అన్న రూపుఁడను. అహమ్ అన్నాదః, అహమ్ అన్నాదః, అహమ్ అన్నాదః = అన్నమును తినువాఁడను నేనే. అహం శ్లోకకృత్, అహం శ్లోకకృత్, అహం శ్లోకకృత్ = పరమాత్మనైన నేను సైన్యాది రూప సంఘమును సంపాదించునట్టి రాజాది రూపుఁడను. లేదా, కావ్యాది గ్రంథములందు పద్యమును చేయునట్టి

విద్వాంసుఁడను. ఋతస్య (ఋతాఽస్య) = సత్యస్వరూపమైన బ్రహ్మకు, అహమ్ = నేను, ప్రథమజాః = ప్రథమ కార్యభూతుఁడైన హిరణ్యగర్భుఁడను. దేవేభ్యః = ఇంద్రాది దేవతలకంటె, పూర్వమ్ = పూర్వమే, అహమ్ = నేను, అస్మి = ఉన్నాను. అమృతస్య = మోక్షమునకు, నాభాయి = నాభివలె ఆశ్రయ భూతుఁడను. యః = ఏ ఆచార్యుఁడు, మా = ఇటువంటి పరమాత్మనైన నన్ను, దదాతి = శిష్యులకు ఉపదేశించుచున్నాఁడో, సః ఇత్ ఏవ = ఆ ఆచార్యుఁడే, మా = పరమాత్మత్వమును, బోధయిత్వా = బోధించి, ఆవాః = శిష్యులను రక్షించినవాఁ డగుచున్నాఁడు. అహమ్ = నేను, అన్నమ్ = అన్న దేవతా రూపుఁడనగుచు, అన్నమ్ అదన్తమ్ = అన్నమును దానము చేయనివానిని, అద్మి = భక్షించుచున్నాను. అహమ్ = నేను, విశ్వం భువనమ్ = సమస్త లోకమును, అభ్యభవమ్ = (ప్రళయకాలమందు ఈశ్వర రూపుఁడ నగుచు), అభ్యభవమ్ = సంహరించినవాఁడ నగుచున్నాను. సువః న = అదిత్యునివలె, జ్యోతీః = చైతన్య జ్యోతిస్సును, అస్మి = అగుచున్నాను.

తాత్పర్యము: "ఏతత్సామ గాయన్నాస్తే" జీవన్ముక్తుఁడు పర(బ్రహ్మ స్వరూపుఁడు అట్టి జీవన్ముక్తుఁడు సమత్వ ప్రతిపాదకమైన సామమును (గీత్యాత్మక త్రమును) సామవేదోక్త ప్రకారముగ గానము చేయుచు నుండునని పూర్వమంత్రమున అభిహితమైనది. ఆ జీవన్ముక్తుఁడు గానము చేయునట్టి సామస్వరూపమును శ్రుతి యిచట చూపఁబడు చున్నది. ఆశ్చర్యార్థకమైన 'అహో' శబ్దము గానార్థమున వర్ణవికారముచే 'హావు' శబ్దముగ నిష్పన్నమైనది. ఆ హావు శబ్దము అతిశయ ద్యోతనార్థము ఇచట త్రిరావృత్త మైనది. పూర్వము దేహమాత్రవర్తినైన నాకు గురు శాస్త్ర ప్రసాద లబ్ధమైన జ్ఞాన మాత్రముచే సర్వాత్మక బ్రహ్మస్వరూపత్వము ప్రాప్త మగుట అత్యంతాశ్చర్యము. 'అహమన్న' మిత్యాదికముచే సర్వాత్మకత్వానుభవము ప్రకటించఁ బడుచున్నది.

వ్రీహి యవ గోధూమాదుల నుండి నిష్పన్నమైన అన్నమునందలి నామ రూప భాగము మిథ్య యగుటవలనను, అధిష్ఠాన భాగమైన సచ్చిదానంద రూప వస్తువు నా స్వరూప మగుటవలనను ఆ అన్నము నేనే. అన్నాద మనఁగా బ్రాహ్మణ క్షత్రియ గవాశ్వాది చేతన పదార్థము. అన్నమ్ అత్తీతి అన్నాదః. అన్నమును తినువాఁడు, లేదా, అన్నమును తినునది. అట్టి అన్నాదుఁడను నేను. శ్లోకమ్ = సైన్యాది రూపమ్, కరోతి = సంపాదయతీతి, శ్లోకకృత్ = రాజాది. సైన్య రూప సంఘమును సమకూర్చువాఁడు రాజు లేక రాజ్యపాలకుఁడు. లేదా, శ్లోకమ్ = పద్యం కరోతీతి శ్లోకకృత్. కావ్యాది గ్రంథములందు పద్యమును చేయువాఁడు విద్వాంసుఁడు. అట్టి రాజాదికము నేనే. విద్వాంసుఁడను నేనే. ఇచట వాక్యములందలి పీప్స (పునరుక్తి) కృత్స్నాన్న, కృత్స్న భోక్తృ కృత్స్న విద్వత్సంగ్రహార్థము చేయఁబడినది. అచట కూడ సర్వాత్మకత్వ మావశ్యకము. విశ్వాసోత్పాదనమునకై త్రిరుక్తి.

పరబ్రహ్మము హిరణ్య కల్పనకు అధిష్ఠానము కనుక ఆ హిరణ్యగర్భుడను నేనే. ఇంద్రాది దేవతలు పరమాత్మచే సృజింపఁబడుట వలన ఆ యింద్రాదులకంటె పూర్వమే నేను ఉన్నాను. రథచక్రము నందలి నాభి చక్రము యొక్క ఆకులకు అంచునకు ఆశ్రయమైన విధముగ నేను కూడ మోక్షమునకు

అశ్నుతుఁడను. "తరతి శోక మాత్మవిత్" = 'ఆత్మవిదుఁడు శోకమును తరించును' అను శ్రుతి యొ అర్థమునే చెప్పుచున్నది. పరమాత్మనైన నన్ను శిష్యులకు ఉపదేశించు నతఁడే ఆచార్యుఁడు. ఆ ఆచార్యుఁడే ఈ పూర్వోక్త ప్రకారముగ పరమాత్మత్వమును బోధించి శిష్యులను రక్షించినవాఁడగును లేదా, అన్నరూపమైన నన్ను భుజించుటకై బ్రాహ్మణాదులకు అన్నమును దానము చేసిన ఆ ఉదార పురుషుఁ డే బ్రాహ్మణాది రూపమును రక్షించుచున్నాఁడు. బోధయితవ్యమైన పరమాత్మ రూపము, దాతవ్యమైన అన్న రూపమును నేనే యని యాజ్ఞిక్యోపనిషత్తునందు చెప్పఁబడినది. నేను అన్నదేవతా రూపుఁడ నగుచు దానము చేయక తానే అన్నమును భుజించునట్టి లోభిని భక్షించును. రౌరవాది నరకమునందు పడవేయుట రూపమున నశింపఁజేయుదునని యర్థము. "కేవలాఘో భవతి కేవలాదీ = దానము చేయక కేవలము తానే భుజించువాఁడు కేవలము పాపి యగును" అను శ్రుతి పూర్వోక్తార్థమునే చెప్పుచున్నది. "భుఞ్జతే తే త్వఘం పాపం యే పచన్త్యాత్మకారణాత్" = 'తమనిమిత్తము అన్నమును పచనము చేయువారు పాపమునే భుజింతురు' అను స్మృతియు ఈ యర్థమునే స్పష్టము చేయుచున్నది.

నేనే ఈశ్వర రూపుఁడ నగుచు ప్రళయకాలము నందు సమస్త లోకముల నన్నింటిని సంహరింతును. ఆదిత్యుఁడు మఱియొక ప్రకాశము యొక్క అపేక్ష లేకుండ స్వయముగనే ఏ విధముగ స్వప్రకాశ రూపుఁడో ఆ విధముగనే నేను చక్షురాది నిరపేక్షుఁడ నగుచునే చైతన్యజ్యోతి నగుచున్నాను.

10. అర్థము: యః = ఏ పురుషుఁడు, ఏవం వేద = "బ్రహ్మ పుచ్ఛం ప్రతిష్ఠా" అను వాక్యముచే ఉక్తమైన అఖండైక రసానందాత్మను సాక్షాత్కరించుకొనుచున్నాఁడో, తస్య = అతనికి, ఏతత్ ఫలమ్ = ఈ ఫలము, భవతి = కలుగును.

తాత్పర్యము: "హోవు" ఇత్యాది సామముచే ప్రతిపాదితమైన సర్వాత్మత్వానుభవము ఎవనికి ఫలము? అను ప్రశ్నకు "శ్రుతి య ఏవం వేద" అని సమాధానము చెప్పినది. "బ్రహ్మ పుచ్ఛమ్" అను వాక్యముచే ప్రోక్తమైన అఖండైక రసానందాత్మను అన్నమయ కోశాది ద్వారమున సాక్షాత్కరించుకొనినవానికి పూర్వ సామ ప్రతిపాదిత సర్వాత్మత్వానుభవము ఫల మగును. "స య ఏవం విత్" అను శ్రుతి వాక్యముచేత ఫలమును పొందువాఁడు విద్వాంసుఁడని పూర్వము నిర్దిష్టమైనను ఈ విధముగ సాక్షాత్కారము చేసికొనిన విద్వాంసునకే ఈ ఫలము. కాని ఇతరుఁడైన అవిద్వాంసునకు కాదనియు, విద్వాంసున కవశ్యము ఫలము కలుగుననియు ఈ ద్వివిధ నియమము కొఱకు "య ఏవం వేద" అని పునరామ్నాతమైనది.

11. అర్థము: ఇతి ఉపనిషత్ = ఈ విద్యారూపమైన ఉపనిషత్తు సమాప్తా = సమాప్తమైనది.

తాత్పర్యము: "భృగుర్వై వారుణిః" అని ఆరంభించి "య ఏవం వేద" అని పూర్తి చేయఁబడిన గ్రంథముచే ప్రతిపాదించఁబడిన విద్య ఇతి శబ్దముచే పరామర్శించఁ బడుచున్నది. అది ఉపనిషచ్ఛబ్ద వాచ్యము. ఈ ఉపనిషత్తు సమాప్తము.

సహ నావవతు। సహ నౌ భునక్తు। సహ వీర్యం కరవావహై। తేజస్వి నావధీతమస్తు మా విద్విషావహై॥ ఓం శాన్తిః శాన్తిః శాన్తిః।

హరిః ఓమ్।

ఈ శాంతి పాఠము అష్టమ ప్రపాఠకారంభమున వ్యాఖ్యానించఁబడినది.

వేదార్థస్య ప్రకాశేన తమో హార్దం నివారయన్।
పుమర్థాం శ్చతురో దేయాద్విద్యాతీర్థమహేశ్వరః॥

కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకము నందు నవమ ప్రపాఠకము సమాప్తము.

వారుణ్యపరనామధేయవత్తైన సాంహిత్యుపనిషత్తు సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమః ప్రపాఠకః అథ నారాయణోపనిషత్ తత్ర ప్రథమోఽనువాకః।

హరిః ఓమ్।

సహ నావవతు। సహ నౌ భునక్తు। సహ వీర్యం కరవావహై।

తేజస్వి నావధీతమస్తు మా విద్విషావహై॥

ఓం శాన్తిః శాన్తిః శాన్తిః॥

ఇతి శాన్తిః।

అవతారిక: బృహదారణ్యకమునందు సప్తమాష్టమాధ్యాయములు ఖిలకాండ రూపములుగా శ్రీశంకరాచార్యులచే ఉదాహరించఁబడినవి. ఆ విధముగ నారాయణీయ మనెడి యాజ్ఞిక్యుపనిషత్తు కూడ ఖిలకాండము యొక్క లక్షణములు కలిగియుండుటచే ఖిలకాండ రూపమగుచున్నది. కర్మోపాసన బ్రహ్మ కాండములందు మూఁడింటియందును వక్తవ్యమైన అవశిష్టమును సర్వమును చెప్పునట్టి గ్రంథము ప్రకీర్ణత్వ రూపమైన ఖిలకాండ మనఁబడును.

బృహదారణ్యకమున సప్తమాధ్యాయము నందు -- "పూర్ణమదః పూర్ణమిదమ్" ఇత్యాదికముచే బ్రహ్మతత్త్వ మభిహితమైనది "ఓం ఖం బ్రహ్మ" ఇత్యాదులైన అష్టమాధ్యాయ గతములైన "యో హ వై జ్యేష్ఠం చ శ్రేష్ఠం చ వేద" ఇత్యాది వాక్యములచే నానావిధములైన ఉపాసనము లభిహితములైనవి. "స యః కామయేత మహత్ప్రాప్నుయామ్" ఇత్యాదికముచే మంథాఖ్య కర్మ అభిహితమైనది. ఆ విధముగ పుత్రవిశేషాది కామనలు కలవారికి ఆ కర్మ లభిహితములైనవి. ఆ విధముగనే ఈ నారాయణీయోపనిషత్తు నందు కూడ "అమ్భస్య పారే" ఇత్యాదికముచే బ్రహ్మతత్త్వ మభిహితమైనది. "ఆదిత్యో వా ఏష ఏతన్మణ్డలమ్" ఇత్యాదికముచే ఉపాసన మభిహితమైనది. "భూరన్నమగ్నయే పృథివ్యై స్వాహా" ఇత్యాదికముచే కర్మ లభిహితములైనవి. ఆ కర్మలు బహుళములుగ నుండుటచే ఈ నారాయణోపనిషత్తునకు యాజ్ఞికి అను పేరు కలిగినది. తదీయ పాఠసంప్రదాయమునందు ఉపక్రమమున బ్రహ్మతత్త్వమభిహిత మగుటవలనను, ఉపసంహారము నందు సన్యాదులు సన్యాసాంతములునైన బ్రహ్మజ్ఞాన సాధనములు చెప్పఁబడుట వలనను ఇది ఉపనిషత్తని చెప్పఁబడుచున్నది.

తదీయ పాఠ సంప్రదాయము ఆ యా దేశములందు బహువిధముగ లభ్య మగుచున్నది. ఆ బహువిధత్వమునకు శాఖాభేదము కారణము కావచ్చును. అయినను తైత్తిరీయ శాఖాధ్యాపకులును, తత్తద్దేశ నివాసులు నైన శిష్టులచే ఆదరించఁబడుట వలన అన్నిదేశములందలి పాఠము కూడ గ్రహింపఁదగినదియే. అందు ద్రవిడులకు చతుష్షష్ట్యనువాక పాఠము (64 అనువాకముల పాఠము) ప్రచారములో ఉన్నది.

ఆంధ్రులకు అశీత్యనువాక పాఠము (80 అనువాకముల పాఠము), కర్ణాటకులలో కొందఱకు చతుస్సప్తతి పాఠము (74 అనువాకముల పాఠము), ఇతరులకు నవాశీతి పాఠమును (89 అనువాకముల పాఠమును) ప్రచారములో నున్నవి. వానిలో పాఠాంతరములను యథాసంభవము సూచించుచు ఇచట చతుష్షష్టి పాఠము ప్రధానముగ వ్యాఖ్యానించఁబడుచున్నది. అందు ప్రథమానువాకారంభమున కొన్ని ఋక్కులు బ్రహ్మతత్త్వమును ప్రతిపాదించుచున్నవి. ఆ ఋక్కులలో ప్రథను ఋక్కు:-

(ఇది భాష్యకారుల ఉపోద్ఘాతము).

1. ప్రథమ ఋక్కు. అమ్భస్య పారే భువనస్య మధ్యే నాకస్య పృష్ఠే మహతో మహీయాన్।

శుక్రేణ జ్యోతీగంషి సమనుప్రవిష్టః ప్రజాపతి శ్చరతి గర్భే అన్తః॥

అర్థము: అమ్భస్య = బహువిధ సముద్ర మధ్యవర్తి జలము యొక్క, పారే = పరతీరమందు విద్యమానస్య = ఉంటున్న, మహతః = గొప్పదియైన లోకాలోక పర్వతాదికము కంటెను, భువనస్య = పృథివ్యాది లోకము యొక్క, మధ్యే = మధ్యమందు, విద్యమానస్య = ఉంటున్న, మహతః = గొప్పదియైన మేర్వాది పర్వతము కంటెను, నాకస్య = స్వర్గముయొక్క, పృష్ఠే = ఉపరిభాగమునందు, విద్యమానస్య = ఉంటున్న, మహతః = గొప్పదియైన బ్రహ్మలోకాదికము కంటెను, మహీయాన్ = మహత్తరుఁడైన, సః = ఆ పరమేశ్వరుఁడు, శుక్రేణ = భాసకమైన జీవచైత్యస్య రూపముచే, జ్యోతీంషి = నిర్మలముగ భాసకములైన అంతఃకరణములను, సమనుప్రవిష్టః = బాగుగ వెంటనే ప్రవేశించినవాఁడై, గర్భే = బ్రహ్మాండరూపమైన, అన్తః = మధ్యమందు, ప్రజాపతిః = విరాడ్రూపుఁడుగా, భూత్వా = అయి, చరతి = ఉంటున్నాఁడు.

తాత్పర్యము: బహువిధ సముద్ర మధ్యమున ఉన్న జలమునకు అవ్వలి ఒడ్డున ప్రౌఢమైన లోకాలోక పర్వతాదికము కలదు. పృథివ్యాది లోకముల మధ్యమున గొప్పదియైన మేరు పర్వతాదికము కలదు. స్వర్గమునకు ఉపరిభాగమున మహాంతమైన బ్రహ్మలోకాదికము ఉన్నది. ఆ మహాంతములైన అన్నింటి కంటెను మహత్తరుఁడైన పరమేశ్వరుఁడు నిర్మలముగ భాసించునట్టి అంతరణములందు జీవచైతన్య రూపమునను, బ్రహ్మాండ మధ్యమున విరాడ్రూపమునను ఉంటున్నాఁడు. గొప్పవియైన లోకాలోకాదులకంటె పరమేశ్వరుఁడు మహత్తరుఁడని "జ్యాయాన్పృథివ్యా జ్యాయానంతరిక్షా జ్జ్యాయాన్దివో జ్యాయానేభ్యో లోకేభ్యః"। "స ఏవాధస్తాత్స ఉపరిష్టాత్స పశ్చాత్స పురస్తాత్స దక్షిణతః స ఉత్తరతః స ఏవేదగ్ం సర్వమ్"। అను శ్రుతులు తెలియఁజేయుచున్నవి. ఆ పరమేశ్వరుఁడు జీవచైతన్యరూపమున అంతఃకరణమున ప్రవేశించెనను విషయమును "తత్సృష్ట్వా తదేవానుప్రావిశత్" అను శ్రుతి స్పష్టపఱుచుచున్నది. "అగ్నిర్మూర్ధా చక్షుషీ చన్ద్రసూర్యౌ దిశః శ్రోత్రే వాగ్వివృతీశ్చ వేదాః। వాయుః ప్రాణో హృదయం విశ్వమస్య పద్భ్యాం పృథివీ" ఈ విధముగ విరాడ్రూపమును ఆథర్వణికులు పేర్కొనుచున్నారు. అగ్నియనగా ప్రకాశయుక్త ద్యులోకము. యథార్థముగ పరమేశ్వరుఁడు సర్వవ్యాపి. అట్టివాఁడే యగుచు మాయావశమున దేహములందు

జీవరూపమునను, బ్రహ్మాండమునందు విరాడ్రూపమునను ఉంటున్నాఁడని అర్థము.

2. ద్వితీయ ఋక్కు. యస్మిన్నిదగ్ం సం చ వి చైతి సర్వం యస్మిన్దేవా అధి విశ్వే నిషేదుఃl
తదేవ భూతం తదు భవ్యమా ఇదం తదక్షరే పరమే వ్యోమన్ ॥ ఇతి ॥

అర్థము: ఇదమ్ = ఈ సర్వజగత్తు, యస్మిన్ = అవ్యాకృతమైన మూలకారణము నందు, సమేతి = సంగత మగుచున్నదో, చ = మఱియు, వ్యేతి = విగతము నగుచున్నదో, అధి విశ్వే దేవాః = అధికులైన హిరణ్యగర్భ విరాడాదులు, అగ్నీంద్రాదులును, యస్మిన్ = ఏ అవ్యక్తమైన మూలకారణమునందు, నిషేదుః = మిక్కిలి ఆశ్రయించి ఉండిరో, తదేవ = పుష్టి సంహారములకు దేవతలకును ఆధారమైన ఆ అవ్యాకృత మూలకారణమే భూతమ్ = అతీతమైన జగత్తు, భవ్యమ్ = భవిష్యజ్జగత్తు, ఇదమ్ = ఈ వర్తమాన జగత్తు కూడ, తదు = ఆ అవ్యాకృతమే, ఆ ఆసీత్ = ఆయెనఁట! ఆశ్చర్యము. తత్ = అటువంటి అవ్యాకృత జగత్తు, అక్షరే = వినాశ రహితమును, పరమే = ఉత్కృష్టమునైన, వ్యోమన్ = ఆకాశమువలె అమూర్తమైన పరమాత్మయందు వర్తతే = ఉంటున్నది.

తాత్పర్యము: ఈ జగత్తు సృష్టికాలమునందు సముత్పన్న మగుచు అవ్యాకృతమైన మూలకారణము నందు సంగతము కూడ నగుచున్నది. ('శమ్' అను పాఠభేదమునందు సుఖమును పొందుచున్నదని యర్థము.) సంహారకాలము నందు విలీన మగుచు విగతము నగుచున్నది. అధికులైన హిరణ్యగర్భ విరాడాదులును, అగ్నీంద్రాదులునైన సర్వదేవతలును అవ్యక్తమైన మూలకారణము నందు ఆశ్రయించి ఉండిరి. సృష్టి సంహారములకు, దేవతలకును ఆధారమైన ఆ అవ్యాకృతమే అతీత జగత్తు. భవిష్యజ్జగత్తు, ఈ వర్తమాన జగత్తు కూడ ఆ అవ్యాకృతమే అయినదఁట! ఆశ్చర్యము. అటువంటి అవ్యాకృతము వినాశ రహితమును, ఉత్కృష్టమును, ఆకాశమువలె అమూర్తమునైన పరమాత్మయందు ఉంటున్నది.

3. తృతీయ ఋక్కు. యేనాఽఽవృతం ఖం చ దివం మహీం చ యేనాదిత్యస్తపతి తేజసా భ్రాజసా చ
యమన్తఃసముద్రే కవయో వయన్తి తదక్షరే పరమే ప్రజాఃll ఇతిl

అర్థము: యేన = ఏ సచ్చిద్రూపమైన కారణముచే, ఖమ్ = అంతరిక్ష లోకము, దివమ్ = ద్యులోకము, చ = ఆ లోకమందలి దేహములు, మహీమ్ = మహీ (భూ) లోకమును, చ = ఆ లోకమునందలి దేహములును, ఆవృతమ్ = వ్యాప్త మాయెనో, యేన = ఏ పరమేశ్వరునిచేత, (అనుగృహీతః = అనుగ్రహించఁబడిన వాడై), ఆదిత్యః = సూర్యుఁడు, తేజసా = స్వకీయ మండలాంతర్గత భాస్వర రూప తేజస్సుచేత, భ్రాజసా చ = ప్రసరింపఁజేయఁబడిన రశ్మిరూప దీప్తిచేతను, తపతి = ఈ సర్వజగత్తును ప్రకాశితముగా చేయుచున్నాఁడో, కవయః = తత్త్వవేత్తలు, యమ్ = ఏ పరమాత్మను, సముద్రే = సముద్రముచే ఉపలక్షితమైన సర్వజగత్తు యొక్క, అన్తః = మధ్యమందు, వయన్తి = బ్రహ్మతత్త్వమును అనుగతమైన దానినిగా

చూచుచున్నారో, తత్ = ఆ బ్రహ్మతత్త్వము, అక్షరే = వినాశ రహితమును, పరమే = ఉత్కృష్టమైన నిజస్వరూపమునందు, (అవస్థాయ = ఉండి,) ప్రజాః = ప్రజలను, ఉత్పాదయతి = పుట్టించుచున్నది.

తాత్పర్యము: పరమాత్మయందు ఆశ్రితమైన అవ్యాకృతము పూర్వ ఋక్కునందు అభిహితమైనది. ఆ అవ్యాకృతము గార్గిబ్రాహ్మణము నందును ఆమ్నాతమైనది. ఆ అవ్యాకృతముతో కూడిన జగత్కారణమైన చైతన్యము ఈ ఋక్కునందు చెప్పఁబడుచున్నది. అంతరిక్ష లోకము, ద్యులోకము, ఈ పృథివీ లోకము, ఆ లోకములందలి నచ్చిద్రూప కారణముచే వ్యాప్తములై యున్నవి. మఱియు ఆదిత్యుఁడు ఆ పరమేశ్వరానుగృహీతుఁడై తన మండలములోని భాస్వర రూపమైన తేజస్సుచేతను, ప్రసరింపఁజేయఁబడిన రశ్మిరూప దీప్తిచేతను ఈ సర్వ జగత్తును ప్రకాశితముగా చేయుచున్నాఁడు. తత్త్వవేత్తలు వస్తుమునందు దారములు అనుగతములై యున్నవిధముగ ఈ సర్వజగత్తు యొక్క మధ్యమందు బ్రహ్మతత్త్వము అనుగతమై యున్నదని తెలిసికొనుచున్నారు. జగత్తు యొక్క మధ్యమందు బ్రహ్మతత్త్వమును అనుగతమైనదిగా చూచుచున్నారని అర్థము. ఆ బ్రహ్మతత్త్వము వినాశ రహితమును, ఉత్కృష్టమునైన నిజస్వరూపమందు ఉండి ప్రజలను పుట్టించుచున్నది.

4. చతుర్థ ఋక్కు. యతఃప్రసూతా జగతఃప్రసూతీ తోయేన జీవాన్వ్యచసర్జ భూమ్యామ్l
యదోషధీభిఃపురుషాన్పశూగ్ంశ్చ వివేశ భూతానీ చరాచరాణి ॥ ఇతి ॥

అర్థము: జగతఃజగత్తుయొక్క, ప్రసూతీ = సృష్టి (ఉత్పత్తి), యతఃయతః = అవ్యాకృతోపహితమైన ఏ చైతన్యము నుండి, ప్రసూతా = ప్రవృత్త మైనదో, తత్ = ఆ కారణభూత చైతన్యము, తోయేన = జలోపలక్షితమైన భూతపంచకముచే, జీవాన్ = మనుష్య గవాది జీవదేహములను, భూమ్యామ్ = జగత్తునందు, వ్యచసర్జ (వ్యససర్జ) = విశేషముగ విడచెను. యత్ = మాయావిశిష్టమైన ఏ చైతన్య రూప కారణము, ఓషధీభిఃఓషధీభిఃఅన్నం భూత్వా = వ్రీహియవాదులచే ఉపలక్షితమైన అన్నముగ అయి, పురుషాన్ = మనుష్యులను, పశూన్ చ = పశువులను, చరాచరాణి భూతాని = స్థావర జంగమాత్మక సర్వ శరీరములను, వివేశ = ప్రవేశించెనో.

తాత్పర్యము: అవ్యాకృతోపహితమును, జగత్కారణమునైన చైతన్యము పూర్వ మంత్రమునం దభిహితమైనది. ఆ చైతన్యము జగదుపాదాన కారణమని ఈ మంత్రమున వివరించఁబడుచున్నది. "ఆత్మన ఆకాశః సంభూతఃఆత్మన ఆకాశఃసంభూతఃఅని ఆరంభించి, "అన్నాత్పురుషఃఅన్నాత్పురుషఃఅను భాగముతో అంతమైన గ్రంథముచే పూర్వ మభిహితమైన జగదుత్పత్తి అవ్యాకృతోపహితమైన చైతన్యమునుండి ప్రవృత్తమైనది. ఆ కారణ భూత చైతన్యము పృథివ్యాది భూత పంచకముచే మనుష్య గవాది జీవ దేహములను జగత్తునందు విశేషముగ విడచెను. ఆ విధముగ మాయా విశిష్టమైన ఆ చైతన్యము వ్రీహి యవాదులచే ఉపలక్షితమైన అన్నముగా అయి మనుష్యులను, పశువులను, తదుపలక్షితములైన స్థావర జంగమ శరీరముల నన్నింటిని ప్రవేశించెను. వృక్షాదులందును, స్థావరములందును వృష్టిజల రూపమున ప్రవేశమని గ్రహించవలెను. ఆ చైతన్యముచే సర్వజగత్తు ఆక్రమించఁబడినది.

5. పంచమ ఋక్కు. అతः పరం నాన్యదణీయసగ్ం హి పరాత్పరం యన్మహతో మహాన్తమ్ ।
యదేక మవ్యక్త మనన్తరూపం విశ్వం పురాణం తమసः పరస్తాత్ ॥ ఇతి ॥

అర్థము: యత్ = ఏ వస్తువు, పరాత్ = ఉత్కృష్టమైన హిరణ్యగర్భాదికము కంటె, పరమ్ = ఉత్కృష్ట మైనదో, మహతः = ఆకాశాదికము కంటె, మహాన్తమ్ = మహత్తైనదో, యత్ = ఏ వస్తువు, ఏకమ్ = సజాతీయ విజాతీయ స్వగత భేద రహితమో, అవ్యక్తమ్ = ఇంద్రియములకు అగమ్యమో, అనన్తరూపమ్ = దేశ కాల వస్తు పరిచ్ఛేద శూన్యమో, విశ్వమ్ = జగదాత్మకమో, పురాణమ్ = అనాది సిద్ధమో, తమసः = అజ్ఞానముకంటె, పరస్తాత్ = వేఱుగా, (వర్తతే = ఉంటున్నదో), అతः = ఈ వస్తువుకంటె, అన్యత్ = ఇతరమును, అణీయాంసమ్ = అత్యంత దుర్లక్ష్యమును, పరమ్ = ఉత్కృష్టమైన వస్తువు, న హి = లేదు కదా!

తాత్పర్యము: పూర్వోక్తమైన జగత్కారణత్వాకారమున ఉపలక్షితమైన శుద్ధ వస్తువు ఇచట నిరూపించఁ బడుచున్నది. శుద్ధ చైతన్యమైన పర(బ్రహ్మము ఆకాశము కంటె మహోన్నతమైనది. ఉత్కృష్ట హిరణ్యగర్భాదుల కంటె ఉత్కృష్టము. సజాతీయ విజాతీయ స్వగత భేద రహితము. ఇంద్రియములకు గోచరించనిది. దేశకాలవస్తు పరిచ్ఛేద శూన్యము. జగదాత్మకము. అనాది సిద్ధము. అజ్ఞానముకంటె వేఱుగా ఉంటున్నది. ఈ శుద్ధచైతన్య రూప పర(బ్రహ్మము కంటె దుర్లక్ష్యమును, ఉత్కృష్టమునైన వస్తువు మఱియొకటి లేదు కదా!.

షష్ఠ, సప్తమ ఋక్కులు. తదేవర్తం తదు సత్యమాహుస్తదేవ బ్రహ్మ పరమం కవీనామ్ ।
ఇష్టాపూర్తం బహుధా జాతం జాయమానం విశ్వం బిభర్తి భువనస్య నాభిः ॥
తదేవాగ్ని స్తద్వాయు స్తత్సూర్యస్తదు చన్ద్రమాः ।
తదేవ శుక్రమమృతం తద్బ్రహ్మ తదాపः స ప్రజాపతిः ॥ ఇతి ॥

అర్థము: ఋతమ్ = మనస్సుచే యథావస్తు చింతనము, తదేవ = ఆ అధిష్ఠాన రూప (బ్రహ్మమే, సత్యమ్ = వాక్కుచే యథావస్తూచ్చారణము, తత్ ఉ = ఆ అధిష్ఠాన రూప (బ్రహ్మమే. కవీనామ్ = వేద శాస్త్ర పారంగతులకు, పరమ్ = ఉత్కృష్టమైన, బ్రహ్మ = వేదరూప వస్తువు, తదేవ = స్వాధిష్ఠాన భూత పర(బ్రహ్మాత్మకమే, ఇతి = అని, ఆహుः = (బ్రహ్మకోవిదులు చెప్పుచున్నారు. ఇష్టాపూర్తమ్ = దర్శపూర్ణమాసాది శ్రౌతకర్మయు, వాపీ కూపాది స్మార్తకర్మయు, తదేవ. బహుధా జాతమ్ = పూర్వకల్ప, తత్పూర్వకల్పాది రూపమున బహు(ప్రకారముగ ఉత్పన్న మైనదియు, జాయమానమ్ = ఇప్పుడు కూడ ఉత్పన్నమగుచున్నదియు నగు, విశ్వమ్ = సర్వ జగత్తును, భువనస్య నాభిः = చక్రనాభివలె సర్వజగత్తునకు ఆధారభూతుఁడగు పరమాత్మ, బిభర్తి = భరించుచున్నాఁడు. ఇందువలన ఆధేయము సర్వము అధిష్ఠాన స్వరూపమే యని స్పష్టమైనది.

అగ్నిः = అగ్ని, తదేవ = ఆ అధిష్ఠాన రూప (బ్రహ్మమే. వాయుः = వాయువు, తత్ = ఆ అధిష్ఠాన రూప (బ్రహ్మము. సూర్యः = సూర్యుఁడు, తత్ చన్ద్రమాः = చం(ద్రుఁడు, తదు = ఆ అధిష్ఠాన రూప (బ్రహ్మమే. శుక్రమ్ = దీపించుచున్న నక్షత్రాదికము, అమృతమ్ = దేవతలు సేవించుచున్న అమృతము, తదేవ. బ్రహ్మ = హిరణ్యగర్భ రూప (బ్రహ్మ, తత్ = ఆ అధిష్ఠానాత్మకమే. ఆపః = జలోపలక్షితములైన పంచభూతములు, సः ప్రజాపతిः = ఆ విరా(డ్రూపుఁడైన ప్రజాపతియు, తదేవ = ఆ అధిష్ఠానాత్మకమే.

తాత్పర్యము: ఋతము, సత్యము, వేదము, దర్శపూర్ణమాసాది శ్రౌతకర్మ, వాపీ కూపాది స్మార్తకర్మ ఇది యంతయు ఆ అధిష్ఠానాత్మక (బ్రహ్మమే. పూర్వకల్ప, తత్పూర్వ కల్పాది రూపమున పుట్టినదియు, ఇప్పుడు పుట్టుచున్నది యునగు సర్వజగత్తును చక్రనాభివలె సర్వలోకమునకు ఆధారభూతుఁడైన పరమాత్మ భరించుచున్నాఁడు. అగ్ని, వాయు, సూర్య చం(ద్రులు, దీప్యమానమైన నక్షత్రాదికము, దేవతలచే సేవించఁబడుచున్న పీయూషము (అమృతము), హిరణ్యగర్భుఁడు, పంచభూతములు, విరాట్పురుషుఁడు, ఈ సర్వము ఆ అధిష్ఠానాత్మకమే. ఏ యే జగత్తు అవిద్యా (అజ్ఞాన) దృష్టిచే నానావిధముగ (ప్రతీయమాన మగుచున్నదో, అది యంతయు విద్యాదృష్టిచే అఖండైకరసాత్మకమైన (బ్రహ్మమే. కనుకనే దృష్టిద్వయము ననుసరించి వాజసనేయులు ఈ విధముగ మననము చేయుచున్నారు- "తత్ర హి ద్వైతమివ భవతి తదితర ఇతరం పశ్యతి" = 'అవిద్యాదృష్టియందు సర్వము ద్వైతమువలె అగుచున్నది.' "యత్ర త్వస్య సర్వమాత్మైవాభూత్తత్కేన కం పశ్యేత్" = 'ఇచట విద్యాదృష్టియం దైనచో ఇతనికి సర్వము ఆత్మయే అయినది. అప్పుడు దేనిచే ఎవనిని చూచును?' సర్వము ఒకటిగా ఉన్నప్పుడు అనఁగా రెండు పదార్థములు లేనప్పుడు దీనిచే దీనిని చూచుచున్నాఁడనుటయే లేదు కదా! అని భావము. విశ్వము సర్వము అధిష్ఠాన రూప (బ్రహ్మమే అను విషయము ఇచట వివరించఁబడినది.

అష్టమ, నవమ ఋక్కులు. సర్వే నిమేషా జజ్ఞిరే విద్యుతः పురుషాదధి ।
కలా ముహూర్తాः కాష్ఠాశ్చాహోరాత్రాశ్చ సర్వశः ॥
అర్ధమాసా మాసా ఋతవः సంవత్సరశ్చ కల్పతామ్ ।
న అహः ప్రదుహే ఉభే ఇమే అన్తరిక్ష ముథో సువः ॥ ఇతి ॥

అర్థము: సర్వే నిమేషాः = సమస్తములైన ఱెప్పపాటుకు పరిమితములైన నిమేషము లనెడి సూక్ష్మ కాల విశేషములు విద్యుతः = స్వయం (ప్రకాశమానుఁడైన, పురుషాత్ = పరిపూర్ణుఁడైన పరమేశ్వరుని నుండి, అధిజజ్ఞిరే = ఆధిక్యముతో పుట్టినవి. కాష్ఠాः = ఆ నిమేషము లనెడి సూక్ష్మకాల విశేషముల కంటె అధికములైన కాష్ఠలనెడి కాల విశేషములు, కలాः = కాష్ఠలకంటె అధికములైన కలా నామక కాల విశేషములు, ముహూర్తాः = కలా నామక కాల విశేషములకంటె అధికములైన ముహూర్తము లనెడి కాల విశేషములు, అహోరాత్రాः = వానికంటె అధికములైన అహోరాత్రము లనెడి కాల విశేషములు, సర్వశः చ = అనుక్తములైన లవ తృట్యాది కాల విశేషములు, విద్యుతः, పురుషాత్, అధిజజ్ఞిరే = ఆధిక్యముతో పుట్టినవి.

అర్ధమాసాః = శుక్ల కృష్ణపక్ష రూపములైన అర్ధమాసములు, మాసాః = చైత్ర వైశాఖాది మాసము
ఋతవః = వసంత గ్రీష్మాది ఋతువులు, విధ్యతః, పురుషాత్, అధిజజ్ఞిరే. సంవత్సరః చ = ప్రభ
విభవాది రూప సంవత్సరము కూడ, (పరమేశ్వరాత్ = పరమేశ్వరుని నుండి ఉత్పన్నాః = ఉత్పన్నమై
కల్పతామ్ = స్వప్రయోజన సమర్థమగుచున్నది. సః = ఆ పరమేశ్వరుఁడు, ఆపః = ఉదకములన
(జలోపలక్షితమైన పృథివిని), ప్రదుఘే = ప్రకర్షగా పితికెను (సంపాదించెను). తథైవ = ఆ విధముగనే
అన్తరిక్షమ్ = అంతరిక్ష స్థానమును, అథో = మఱియు, సువః = స్వర్గ స్థానమును, ఇమే ఉభే = ఈ రెండ
స్థానములను, ప్రదుఘే = పంపాదించెను.

తాత్పర్యము: జనక మహారాజునకు పూర్వజుఁడైన నిమియను మొదటి మిథిలేశ్వరుఁ డొకఁడు ఉపనిషత్ప్రసిద్ధుఁడై యుండె
అతఁడు దేవుని వరప్రసాదము వలన కనుఱెప్పల కదలికల యందు ఉండెను. కనుక ఆ కనుఱెప్
పాతములకు (పడుటలు లేక కదలికలకు) నిమిషములని పేరు వచ్చినది. ఆ నిమిషములే నిమేషము
లయ్యెను. కనుఱెప్పల పాటులని అర్థము. అనఁగా పక్ష్మపాత పరిమితములైన సూక్ష్మ కాల విశేషములు
(పక్ష్మపాతము = ఱెప్పపాటు). కనుఱెప్పపడుటకు (కిందికి వాలుటకు) సరిపడు సూక్ష్మమైన కాలము
సూక్ష్మ కాలవిశేషములు స్వయం ప్రకాశమానుఁడైన పరిపూర్ణ పురుషుని (పరమాత్మ) నుండి ఆధిక్యము
పుట్టినవి. ఆ నిమేషములకంటె అధికములైన కాలవిశేషములు కాష్ఠలనియు, ఆకాష్ఠలకంటె అధికములై
కాలవిశేషములు కళ లనియు, ఆ కళలకంటె అధికములైన కాల విశేషములు ముహూర్తము లనియు
వానికంటె అధికములైన కాల విశేషములు అహోరాత్రము లనియు అర్థము. ఇవి యన్నియు స్వయం
ప్రకాశమానుఁడైన పరమాత్మ నుండి పుట్టినవి. ఈ కాల విశేషముల తారతమ్యమును పూర్వ గ్రంథకర్తలు
ఈ విధముగ వివరించిరి.

"అష్టాదశ నిమేషాస్తు కాష్ఠా వింశత్తు తాః కలా।
తాస్తు త్రింశద్గుణస్తే తు ముహూర్తో ద్వాదశాస్త్రియామ్ ॥
తే తు త్రింశదహోరాత్రః పక్షస్తే దశ పఞ్చ చ।"

పదునెనిమిది నిమేషములు ఒక కాష్ఠ యగును. ఇరువది కాష్ఠలు ఒక కళ. ముప్పది కళలు ఒక
క్షణము. పండ్రెండు క్షణములు ఒక ముహూర్తము. ముప్పది ముహూర్తములు ఒక అహోరాత్రము. పదునై
అహోరాత్రములు ఒక పక్షము అని నిమేషాది కాలముల లక్షణము. "అహోరాత్రాశ్చ సర్వశః" ఇచట
చకారము అనుక్త సముచ్చయార్థకము. సర్వశః అను అవ్యయము ఆ అర్థమునే స్పష్టము చేయుచున్న
అనఁగా 'లవ' 'త్రుటి' ఇత్యాది కాల విశేషములు కూడ ఆ పరమాత్మ నుండి సముత్పన్నములని యర్థ
లవ త్రుటి కాల విశేషముల స్వరూపము పూర్వాచార్యులచే ఈ విధముగ వివరించఁబడినది.

"నలినీపత్ర సంఘాత్యాం సూక్ష్మ సూచ్యాభిభేదనే।
దలే దలే తు యః కాలః స కాలో లవ వాచకః ॥
లవైస్త్రుటిః స్యాత్త్రింశద్భిః" ఇతి ॥

ఒక్కొక్క తామరాకును సన్నని సూదితో భేదించుట యందు ఎంత కాలము సరిపోవునో అంతకాలము లవము అనఁబడును. ముప్పది లవముల కాలము త్రుటి యనఁబడును. అర్ధమాసాదులు ప్రసిద్ధములే. ఋక్కునందు 'కల్పన్తామ్' ఆను పాఠభేదము కలదు. ఆ పక్షమున నిమేషాది కాలము లన్నియు స్వ స్వ ప్రయోజన సమర్థము లగుచున్నవని అర్థము. ఆ పరమేశ్వరుఁడు తాను నిర్మించిన కాలవిశేషముతో కూడినవాఁ డగుచు ఆ యా కాలమునకు ఉచితమగు విధముగ ప్రాణుల కపేక్షితమైన భోగ్య సముదాయమును పృథివియందు సమకూర్చెను. ఆ విధముగనే అంతరిక్షము స్వర్గము అను మఱి రెండు స్థానములను కూడ సంపాదించెను.

దశమైకాదశ మంత్రములు. నైనమూర్ధ్వం న తిర్యఞ్చం న మధ్యే పరిజగ్రభత్।
న తస్యేశే కశ్చన తస్య నామ మహద్యశః ॥
న సందృశే తిష్ఠతి రూపమస్య న చక్షుషా పశ్యతి కశ్చనైనమ్।
హృదా మనీషా మనసాభిక్లృప్తో య ఏనం విదురమృతాస్తే భవన్తి। ఇతి।

అర్థము: ఏనమ్ = ఈ పరమాత్మను, ఊర్ధ్వమ్ = ఊర్ధ్వాకారునిగా, న పరిజగ్రభత్ = గ్రహించుట లేదు. తిర్యఞ్చమ్ = తిర్యగాకారునిగా, న పరిజగ్రభత్. మధ్యే = గృహమధ్యమందు, న పరిజగ్రభత్. తస్య = ఆ పరమాత్మకు, కశ్చన = ఒక్కఁడును, న ఈశే = నియామకుఁడు కానేరఁడు. తస్య = ఆ పరమాత్మకు, మహత్ యశః = మహాయశుఁడు అను, నామ = సంపన్నమ్ నామము సంపన్నమైనది. అస్య = ఈ పరమాత్మ యొక్క, రూపమ్ = నీల పీతాదిక రూపము, సందృశే = ప్రాణులయొక్క, దృష్టి విషయమున, న తిష్ఠతి = ఉండుటలేదు. కశ్చన = ఒక్కఁడును, ఏనమ్ = ఈ పరమాత్మను, చక్షుషా = చక్షుస్సుచే, న పశ్యతి = చూచుటలేదు. (అయమ్ = ఈ పరమాత్మ), హృదా = హృదయ పుండరీక మధ్యవర్తియైనదియు, మనీషా = భౌతిక వస్తు గోచరములైన మనస్సులను నియమించునదియునగు, మనసా = అంతఃకరణముచే, అభిక్లృప్తః = అంతటను నిశ్చితుఁ డగుచున్నాఁడు. యే = ఏ పురుషులు, ఏనమ్ = ఈ పరమాత్మను, విదుః = ఏకాగ్రమనస్సుచే, తెలిసికొనుచున్నారో, తే = వారు, అమృతాః = మరణ రహితులు, భవన్తి = అగుచున్నారు.

తాత్పర్యము: ఏ ఒక పురుషుఁడు కూడ ఈ పరమాత్మను స్తంబమును వలె ఊర్ధ్వాకారునిగాఁ గాని, గృహాంతర్వర్తి దేవదత్తాదులను వలె తిర్యగాకారునిగాఁ గాని, ఒకచోట గృహమధ్యమందు ఉన్నవానినిగాఁ గాని గ్రహించుటలేదు. ఆ పరమాత్మకు ఊర్ధ్వాద్యాకారములు లేవు కదా! మఱియు 'నేను సుకరముగ గ్రహించుటకై ఇటువంటి రూపము కలవాఁడవు కమ్ము' అని పరమాత్మను నియమించుటకు ఒక్కఁడు కూడ సమర్థుఁడు కాఁడు. పరమాత్మ అత్యంత స్వతంత్రుఁడు కనుకనే 'మహాయశుఁడు' అను పేరు ఆ పరమాత్మకు సంపన్నమైనది.

మఱియు "అశబ్ద మస్పర్శ మరూపమ్" అమ శ్రుతి ననుసరించి ఆ పరమాత్మ యొక్క నీల పీతాది రూపము ప్రాణుల దృష్టి విషయమగుటలేదు. ఎంతటి నేర్పరియైన పురుషుఁడు కూడ అత్యంత పటుమైన చక్షుస్సుచే చూచుటలేదు. అటులైనచో గురు శాస్త్రోపదేశ యుక్తుఁడైన పురుషుఁడు ఈ పరమాత్మను ఎట్లు చూచును? అనినచో, పరమాత్మ హృదయ పుండరీక మధ్యవర్తియు, భౌతిక వస్తు గోచరములైన మనస్సులను నియమించునదియునగు అంతఃకరణముచే అంతటను నిశ్చితుఁడై యున్నాఁడు. యోగయుక్తమైన మనస్సే లౌకిక మనోవృత్తులను నియమించును. కనుక అట్టి అంతర్ముఖమైన ఏకాగ్ర మనస్సుచే పరమాత్మను అనుభూయమానుఁ డగుచున్నాఁడు. ఈ విషయమువే "దృశ్యతే త్వగ్ర్యయా బుద్ధ్యా సూక్ష్మయా సూక్ష్మదర్శిభిః" = సూక్ష్మ దర్శులు సూక్ష్మము, ఏకాగ్రమునైన బుద్ధిచే పరమాత్మను చూచుచున్నారు" అమశ్రుతి చెప్పుచున్నది. ఇట్టి ఏకాగ్రమనస్సుచే పరమాత్మను సాక్షాత్కరించుకొను పురుషులు మరణ రహితులగుదురు. దేహముప్రాణములు వెడలుట మరణ మనఁబడును. "న తస్య ప్రాణా ఉత్క్రామన్త్యత్రైవ సమవలీయన్తే' = 'తత్త్వవిదుని యొక్క ప్రాణములు శరీరముమండి వెలువడుట లేదు. అచటనే లీనము లగుచున్నవి.' అమశ్రుతి ననుసరించి అట్టి మరణము తత్త్వవేత్తకు లేదు.

ఈ పూర్వోక్తార్థమును దృఢీకరించుటకై ప్రదేశాంతర పఠితములైన మంత్రములు ఇచట నుండ ఉదాహరించఁబడుచున్నవి.

1. మంత్రము. అద్భ్యః సంభూతో హిరణ్యగర్భ ఇత్యగ్రే । ఇతి ।

అర్థము: "అద్భ్యః సంభూతః పృథివ్యై రసాచ్చ" ఈ యనువాకము చాతుర్హోత్రీయ చయన మంత్ర ప్రకరణము నందు సమామ్నాతమైనది. ఆ అనువాకమునందు "తమేవం విద్వానమృత ఇహ భవతి" అని పరమాత్మవిదునకు మరణ రాహిత్యము చెప్పఁబడినది. ఆ అనువాక విషయమును ప్రదర్శించుటకై "అద్భ్యః సంభూతః" అమ ప్రతీకము ఇచట పఠితమైనది. "హిరణ్యగర్భః ఇత్యగ్రే" "హిరణ్యగర్భః సమవర్తతాగ్రే" ఇత్యాదులైన యెనిమిది ఋక్కులు తైత్తిరీయ సంహితయొక్క చతుర్థ కాండ గత ప్రథమ ప్రపాఠకమునందు సమామ్నాతములైనవి. ఆ ఋక్కులు కూడ వేదితవ్యుఁడైన పరమాత్మకు ఉపలక్షకములుగ హిరణ్యగర్భాదులను చెప్పుటవలన ఇచట ఉపయుక్తములు. హిరణ్య గర్భాదులు పరమాత్మకు ఉపలక్షకు లైనవిధముగ పరమాత్మచే సృష్టమైన దిగాది జగత్తు, విరాణ్మూర్తియు పరమాత్మకు ఉపలక్షకులు అను అర్థమును శ్రుతి యిచట మంత్రద్వయముచే చూపుచున్నది.

1,2. మంత్రము. ఏష హి దేవః ప్రదిశోఽను సర్వాః పూర్వో హి జాతః స ఉ గర్భే అన్తః ।
స విజాయమానః స జనిష్యమాణః ప్రత్యఙ్ఙాస్తిష్ఠతి విశ్వతోముఖః ॥
విశ్వతశ్చక్షురుత విశ్వతోముఖో విశ్వతోహస్త ఉత విశ్వతస్పాత్ ।
సం బాహుభ్యాం నమతి సం పతత్రైర్ద్యావాపృథివీ జనయన్దేవ ఏకః ॥ ఇతి ॥

అర్థము: ఏషః = ఈ విద్వాంసులచే అనుభూయమానుఁడగు, దేవః = స్వయం ప్రకాశుఁడైన పరమాత్మ, సర్వాః ప్రదిశః = ప్రాచ్యాది దిక్కులను, ఆగ్నేయ్యాది విదిశలను ఆన్నింటిని, అను ప్రవిశ్య అవస్థితః హి = అంతట ప్రవేశించి ఉన్నవాఁడు కదా! తథా = ఆ విధముగ, పూర్వోజాతః హి = హిరణగర్భత్వ స్వరూపముతో ప్రథమమున ఉత్పన్నుఁడు కదా! సః ఉ = ఆ పరమేశ్వరుఁడే, గర్భే అన్తః = బ్రహ్మాండ రూప గర్భము యొక్క మధ్యమున, వర్తతే = ఉంటున్నాఁడు. సః = ఆ పరమాత్మ, విజాయమానః = దేవ తిర్యగాది రూపమున ఇప్పుడు పుట్టుచున్నవాఁడు. సః = ఆ పరమాత్మ, జనిష్యమాణః ఇక ముందు కూడ పుట్టఁబోవు చున్నవాఁడు. ప్రత్యఙ్ = అన్నమయాది కోశములకంటె ఆంతరుఁడు, ముఖాః = దేహాంద్రియాధ్యక్షుఁడుగా ముఖ్యుఁడు, విశ్వతోముఖః = అంతటను రూపాద్యుపలబ్ధి ద్వారములైన చక్షురాదులు కలవాఁడునైన పరమాత్మ, తిష్ఠతి= జగదధిష్ఠానముగ ఉంటున్నాఁడు.

విశ్వతశ్చక్షుః = సర్వప్రాణి దేహ స్వరూపుఁ డగుటచే తదీయ సర్వచక్షువులతో కూడినవాఁడును, ఉత = మఱియు, విశ్వతోముఖః = తదీయ సర్వముఖములతో కూడినవాఁడు, విశ్వతోహస్తః = తదీయ సర్వహస్తములతో కూడినవాఁడును, ఉత = మఱియు, విశ్వతస్పాత్ = తదీయ సర్వ పాదములతో కూడిన వాఁడునగు, సః = ఆ పరమాత్మ, బాహుభ్యామ్ = బాహు సదృశములైన ధర్మాధర్మములచే, సంనమతి = సర్వ జగత్తును స్వాధీనము చేసికొనుచున్నాఁడు. తథా = ఆ విధముగ, పతత్రైః = పతన (నాశ) శీలములైన పంచీకృత పంచమహాభూతములచే, సంనమతి = సర్వ జగత్తును ఉత్పన్నము చేయుచున్నాఁడు. అయం దేవః = ఈ పరమాత్మ, ద్యావాపృథివీ = ద్యావాపృథివ్యాదికమైన సర్వజగత్తును, జనయన్ = పుట్టించుచు, ఏకః ఏవ = ఒక్కఁడుగానే, అవతిష్ఠతి = ఉంటున్నాఁడు.

తాత్పర్యము: బ్రహ్మజ్ఞానులచే అనుభూయమానుఁడు, స్వయంప్రకాశుఁడునైన ఈ పరమాత్మ ప్రాచ్యాదులైన ప్రధాన దిక్కులను, ఆగ్నేయ్యాదులైన విదిశలను అంతటను ప్రవేశించి ఉంటున్నాడనుట ప్రసిద్ధము. హి శబ్దము ప్రవేశ ప్రసిద్ధిని తెలియఁజేయుచున్నది. ఆ విధముగ హిరణ్యగర్భ రూపుఁడుగ ప్రథమమున పుట్టినవాఁడు ఆ పరమాత్మయే అని "హిరణ్యగర్భః సమవర్తతాగ్రే" అను శ్రుతి చెప్పుచున్నది. ఈ మంత్ర ప్రసిద్ధిని హి శబ్దము సూచించుచున్నది. ఆ పరమాత్మయే బ్రహ్మాండ రూప గర్భము యొక్క మధ్యమున ఉంటున్నాఁడు. ఆ పరమేశ్వరుఁడే దేవ తిర్యగాది రూపమున ఇప్పుడు పుట్టుచున్నాఁడు. ఇఁక ముందుకూడ పుట్టఁబోవుచున్నాఁడు. అతఁడు అన్నమయాది కోశములకంటె ఆంతరుఁడు. దేహాంద్రియాదుల కధ్యక్షుఁడుగా ముఖ్యుఁడగు చున్నాఁడు. అంతటను రూపాదులను పొందుటకు ద్వారములైన చక్షురాదులు కలవాఁడు. అట్టి పరమాత్మ జగదధిష్ఠానముగ ఉంటున్నాఁడు.

ఆ పరమాత్మ బ్రహ్మాండ రూపమైన దేహమును ధరించి సర్వప్రాణి దేహ స్వరూపుఁ డగుటవలన ఆ సర్వప్రాణి చక్షువులతోను హస్తములతోను, పాదములతోను కూడిన వాఁడగుచు బాహు సదృశములైన ధర్మాధర్మములను నిమిత్తకారణములనుగాఁ జేసికొని వానిచే సర్వజగత్తును స్వాధీనము చేసికొను చున్నాఁడు. ఆ విధముగ పతన శీలములైన అవఁగా నశించునట్టి స్వభావము గల పంచీకృత పంచ మహాభూతములచే సర్వ జగత్తును పుట్టించుచున్నాఁడు. ఈ విధముగ ఈ దేవుఁడు ద్యావా పృథివ్యాదికమైన సర్వ జగత్తును

ఉత్పత్తి చేయుచు తాను ఒక్కఁడే ఉంటున్నాఁడు (ఆ యా లోకములందుఁ గల ప్రాణుల చక్షురాదులు ప పరమాత్మవే యని భావము). ఈ చెప్పిన యర్థమునందు అతిశయముగ శ్రద్ధను కలుగఁజేయు మంత్రద్వయముచే శ్రుతి గంధర్వ వృత్తాంతమును చూపుచున్నది.

1,2 మంత్రములు. వేనస్తత్పశ్యన్నిహ్నా భువనాని విద్వాన్యత్ర విశ్వం భవత్యేకనీళమ్ ।
యస్మిన్నిదగ్ం సం చ వి చైకగ్ం స ఓతః ప్రోతశ్చ విభు ప్రజాసు ॥
ప్ర తద్వోచే అమృతం న విద్వాన్గన్ధర్వో నామ నిహితం గుహాసు ।
త్రీణి పదా నిహితా గుహాసు యస్తద్వేద సవితుః పితా సత్ ॥ ఇతి ॥

అర్థము: వేనః = వేనుఁడను గంధర్వుఁడు, యత్ర = ఏ పరమాత్మ వస్తువునందు, విశ్వమ్ = సర్వజగత్తు, ఏకనీ భవతి = ఒకటిగా ఉన్నదగుచు తాదాత్మ్యమును పొందుచున్నదో, తత్ = ఆ పరమాత్మ వస్తువును, వ = గురు శాస్త్రాదుల అనుగ్రహముచే సాక్షాత్కరించు కొనుచు, విశ్వా భువనాని = సర్వ లోకములన విద్వాన్ = తెలిసికొనుచు, వర్తతే = ఉంటున్నాఁడో, కిం చ = మఱియు, యస్మిన్ = ఏ పరమా వస్తువునందు, ఇదమ్ = ఈ జగత్తు, సం చ =సముత్పన్న మగుచున్నదో, వి చ = విలీనము నగుచున్న ఏకమ్ = అద్వితీయత్వ రూపుఁడైన, సః = ఆ పరమాత్మ విభు = సర్వవ్యాపి యగుచు, ప్రజాసు = ప్ర ప్రజలయందు, ఓతః = పొడుగు దారములవలె నేయఁబడినవాఁడు, (వ్యాపించినవాఁడును), చ = మఱియ ప్రోతః = అడ్డదారముల వలె నేయఁబడినవాఁడునై, అవతిష్ఠతే = ఉంటున్నాఁడు.

గుహాసు = ప్రాణుల బుద్ధులయందు, త్రీణి పదా(ని) = జాగ్రత్స్వప్న సుషుప్త రూపములైన మూ స్థానములు, నిహితా(ని) = ఉంచఁబడినవి. యః గన్ధర్వః నామ = ఏ గంధర్వుఁడైతే, తత్ = ఆ జాగ్రత్స్వ సుషుప్త్యధిష్ఠానమును, వేద = తెలిసికొనెనో, సః = ఆ వేనుఁడను గంధర్వుఁడు, సవితుః = ఉత్పాదకుఁడై తన జనకునకుఁ గూడ, పితా సత్ = జనకుఁ డగుచు, గుహాసు = సర్వప్రాణుల బుద్ధులందు నిహితమ్ ఉన్నట్టియు, అమృతమ్ = వినాశ రహితమునైన, తత్ = ఆ పరమాత్మవస్తువును, విద్వాన్ = స్వానుభవమున తెలిసికొనినవాఁడై, ప్రవోచే ను = శిష్యులకొఱకు ప్రకర్షగా చెప్పెను (బోధించెను) కదా!

తాత్పర్యము: విశ్వ మంతయు పరమాత్మయందు ఏకత్వముతో తాదాత్మ్యమును పొంది యున్నదని వేనుఁడు గంధర్వుఁడు గురువు యొక్కయు శాస్త్రము యొక్కయు అనుగ్రహము వలన తెలిసికొని ఆ పరమాత్మ సాక్షాత్కరింపఁ జేసికొనుచు సర్వ లోకములను తెలిసికొనుచు ఉండెను. ఆత్మ సాక్షాత్కారము కలిగినప్పు సర్వజగత్తు పరమాత్మ స్వరూప మనెడి జ్ఞానము కలుగును. తాను దర్శించిన పరమాత్మయందు జగత్తు ఉత్పన్నము, విలీనము నగుచున్నది. అద్వితీయత్వ రూపుఁడైన ఆ పరమాత్మ ప్రజలందు అం వ్యాపించుచు వస్త్రమునందు వడుగు పేకలుగా నేయఁబడిన పొడుగుదారములు అడ్డదారముల వ

ఉంటున్నాఁడు. ప్రాణుల బుద్ధులందు ఉన్న జాగ్రత్స్వప్న సుషుప్త లనెడి మూఁడు స్థానములకు అధిష్ఠానముగా పరమాత్మను తెలిసికొనిన వేనుఁడనెడి ఆ గంధర్వుఁడు ఉత్పాదకుఁడైన తన జనకునకు కూడ జనకుఁడుగా నున్నవాఁ డగుచు సర్వప్రాణుల బుద్ధులందు ఉంటున్న వినాశ రహితుఁడైన పరమాత్మను స్వానుభవముచే తెలిసికొనినవాఁడై శిష్యులకు ప్రబోధించెనని వేద ప్రసిద్ధి.

లోకమునందు తండ్రి పుత్రుని దేహమును మాత్రము పుట్టించుచున్నాఁడు. బ్రహ్మతత్త్వాభిజ్ఞుఁ డైనచో పరమాత్మ రూపమున సర్వజగదుత్పాదకుఁ డగుటవలన లోక ప్రసిద్ధుఁడైన తన జనకునకు కూడ జనకుఁడగు చున్నాఁడు. "యస్తా విజానాత్సవితుః పితా సత్" అను శ్రుతి ఈ యర్థమునే చెప్పుచున్నది.

ఆ పరమేశ్వరుఁడు వ్యవహార కాలమున సర్వప్రాణులకు ఉపకారకుఁడని పరమార్థదర్శికి ముక్తిప్రదాత యనియు శ్రుతి మంత్ర ద్వయముచే తెలియఁజేయుచున్నది.

1,2 మంత్రములు. స నో బన్ధుర్జనితా స విధాతా ధామాని వేద భువనాని విశ్వా ।
యత్ర దేవా అమృతమానశానా స్తృతీయే ధామన్యధ్యైరయన్త ॥
పరి ద్యావాపృథివీ యన్తి సద్యః పరి లోకాన్పరి దిశః పరి సువః ।
ఋతస్య తన్తుం వితతం విచృత్య తదపశ్య త్తదభవత్ప్రజాసు ॥ ఇతి ॥

అర్థము: సః = ఆ పరమేశ్వరుఁడు, నః = మనకు, బన్ధుః = బంధువు, జనితా = ఉత్పాదకుఁడు. సః = ఆ పరమేశ్వరుఁడు, విధాతా సన్ = జగన్నిర్మాత యగుచు, విశ్వా భువనాని = సమస్తములైన ఉత్తమాధమ లోకములను, ధామాని = స్థానములను, వేద = తెలిసికొనుచున్నాఁడు. యత్ర తృతీయే = తృతీయ లోకమైన ఏ స్వర్గమువందు, దేవాః = ఇంద్రాది దేవతలు, అమృతమ్ = అమృతమును, ఆనశానాః = త్రాగుచున్నవారై, ధామాని = తమ స్థానములను, అధ్యైరయన్త = అంతటను పొందిరో, (తత్ విదిత్వా = అది యంతయు తెలిసికొని, తత్తదనుష్ఠిత కర్మానుసారేణ = వారు వారు అనుష్ఠించిన కర్మ ననుసరించి ఫలం ప్రయచ్ఛతీత్యర్థః = ఫలము నొసఁగుచున్నాఁడని యర్థము.)

(యే తు = ఎవరైతే, ముముక్షవః = మోక్షేచ్ఛ కలవారో, తే = వారు, విదితతత్త్వాః సన్తః = తత్త్వమును తెలిసికొనినవా రగుచు), ద్యావాపృథివీ = ద్యులోక భూలోకములను, సద్యః = బోధక్షణమందే, పరియన్తి = అంతటను వ్యాపించుచున్నారు. (తథా = ఆ విధముగ,) లోకాన్ = అవశిష్టములైన అంతరిక్షాది లోకములను, పరియన్తి = వ్యాపించుచున్నారు. దిశః = ప్రాచ్యాది దిక్కులను, పరియన్తి. సువః = స్వర్గలోక భోగమును, పరియన్తి. ఋతస్య = సత్యమైన పరబ్రహ్మ యొక్క, తన్తుమ్ = అవస్థానమును, వితతమ్ = విస్తీర్ణమైనదిగా, విచృత్య = నిశ్చయించి, తత్ = ఆ బ్రహ్మతత్త్వమును, యః = ఎవఁడు, అపశ్యత్ = సాక్షాత్కరించుకొనెనో, సః ఏవ = ఆతఁడే, ప్రజాసు = ప్రజలమధ్యమున, తత్ = ఆ బ్రహ్మతత్త్వము, అభవత్ = ఆయెను.

తాత్పర్యము: ఆ పరమేశ్వరుఁడు మనము అనుష్ఠించిన సుకృతము ననుసరించి హితకారి యగుటవలన మనకు బంధువు. సర్వ(సృష్ట యగుటవలన మనకు ఉత్పాదకుఁడు. అతఁడు జగన్నిర్మాత యగుచు సమస్తములైన ఉత్తమాధమ లోకములను, ఆ లోకములందు దేవాదులకు యోగ్యములైన స్థానములను తెలిసికొనుచున్నాఁడు. మూఁడవదైన యే స్వర్గలోకమునందు ఇం(ద్రాది దేవతలు సుధను (తాగుచు తమ స్థానములను పొందిరో, అది యంతయు, తెలిసికొని వారు వారు అనుష్ఠించిన కామ్యకర్మల ననుసరించి ఆ పరమేశ్వరుఁడు ఫలము నొసఁగుచున్నాఁడని యర్థము.

ముముక్షువు లందఱు (బహ్మతత్త్వమును తెలిసికొనిన వారగుచు ద్యులోక భూలోక ద్వయమును, బోధక్షణమందే అంతటను వ్యాపించుచున్నారు. ఆ విధముగ అవశిష్టములైన అంతరిక్షాది లోకములను, (ప్రాచ్యాది దిక్కులను, స్వర్గలోక భోగమును వ్యాపించుచున్నారు. ఇచట సర్వాత్మకత్వముగ సర్వవ్యా[illegible] చెప్పఁబడినది. సత్యమైన పర(బహ్మ యొక్క అవస్థానమును విస్తీర్ణమైనదానినిగా గురు శాస్త్రముఖమున నిశ్చయించి ఆ (బహ్మ తత్త్వమును సాక్షాత్కరించు కొనినవాఁడే (ప్రజల మధ్యమున ఆ (బహ్మతత్త్వమగును ఈ విషయమునే "(బహ్మ వేద (బహ్మైవ భవతి" = "(బహ్మను తెలిసికొనినవాఁడు (సాక్షాత్కరించు కొనినవాఁడు) (బహ్మే యగును" అను (శుతి చెప్పుచున్నది.

మంత్రము. ప(రీత్య లోకాన్ప(రీత్య భూతాని ప(రీత్య సర్వాః (ప్రదిశో దిశశ్చ।

(ప్రజాప(తిః (ప్రథమజా బు(తస్యాఽఽత్మన్వాఽఽత్మాన మ(భిసం(బభూవ ॥ ఇతి ॥

అర్థము: బుతస్య = సత్య స్వరూపమైన పర(బహ్మము యొక్క, (ప్రథమజాః = (ప్రథమ కార్యభూతుఁడైన, (ప్రజా[illegible] = హిరణ్యగర్భుఁడు, లోకాన్ = భూరాది లోకములను, భూతాని = దేవ మనుష్యాది (ప్రాణి దేహము[illegible] సర్వాః = సమస్తములైన, (ప్రదిశః = ఆగ్నేయ్యాది దిక్కులను, దిశశ్చ = (ప్రాచ్యాది దిక్కులను, పరీత్య = వ్యాపించి, పరీత్య = సృష్టికాలమునందు సృష్టించి, పునరపి = మఱల, పరీత్య = స్థితి కాలమున ర[illegible] ఆత్మనా = స్వ స్వ రూపముచే (తద్విషయక తత్త్వజ్ఞానముచే), ఆత్మానమ్ = సత్య జ్ఞానాది లక్షణ[illegible] పరమాత్మను, అభిసంబభూవ = అంతటను బాగుగ పొందెను.

తాత్పర్యము: సత్యస్వరూపమైన పర(బహ్మము యొక్క (ప్రథమ కార్యభూతుఁడైన హిరణ్యగర్భుఁడు భూరాది లోకము[illegible] దేవ మనుష్యాది (ప్రాణుల దేహములను, సమస్తములైన ఆగ్నేయ్యాది దిక్కులను, (ప్రాచ్యాది దిక్కు[illegible] వ్యాపించి సృష్టికాలమున సృష్టించి, స్థితికాలమున రక్షించి స్వ స్వరూపముచే అనఁగా- తత్తద్విష[illegible] తత్త్వజ్ఞానముచే "సత్యం జ్ఞాన మనన్తం (బహ్మ' అను సత్య జ్ఞానాది లక్షణమైన పరమాత్మను అ[illegible] బాగుగ పొందెను. "అమృస్య పారే" ఇత్యాదికమును, "తదభవ(త్బాసు" ఇత్యంతమునైన (గం[illegible] (ప్రతిపాదించఁబడిన (బహ్మవిద్యను (శుతి యిచట ముగించినది.

ఈ విధముగ (బహ్మవిద్య (ప్రతిపాదించఁబడినది. అనంతరము తత్(ప్రాప్తి సాధన భూతములైన [illegible] (బహ్మధ్యాన, జప స్నానాది కర్మలకు అంగములును, కర్మకాండమునందు పూర్వము అనుక్ర[illegible]

మంత్రములు ఈ ఖిలకాండమునం దభిహితము లగుచున్నవి. ఆ మంత్రములలో ఈ ఒక మంత్రముచే (బహ్మ(ప్రాప్తికై అంతర్యామియైన పరమాత్మను (ప్రార్థించవలెను.

మంత్రము. సద(సస్పతి మద్భుతం (ప్రియమిన్ద్రస్య కామ్యమ్।

సని మేధా మయాసిషమ్ ॥ ఇతి ॥

అర్థము: అహమ్ = నేను. అద్భుతమ్ = ఆశ్చర్యరూపుఁడును, ఇన్ద్రస్య = ఇం(ద్రునకు, (ప్రియమ్ = (ప్రీతిపా(త్రమును, కామ్యమ్ = అపేక్షణీయుఁడును, సనిమ్ = కర్మఫలము నొసఁగువాఁడును, మేధామ్ = ధారణశక్తిని, (ప్రయచ్ఛన్తమ్ = ఇచ్చుచున్నవాఁడునగు, సదసస్పతిమ్ = అంతర్యామిని, అయాసిషమ్ = పొందితిని.

తాత్పర్యము: నేను అంతర్యామిని పొందితిని. మనస్సుచే గూడ అచింత్య రచనారూపమైన జగత్తును అనాయాసముగ నిర్మించువాఁ డగుటచే ఆ అంతర్యామి ఆశ్చర్యరూపుఁడు. దేవరాజైన ఇం(ద్రుఁడు కూడ 'అంతర్యామిని ఎప్పుడు పొందఁగలను? అని కోరుచున్నవాఁ డగుటచే అతఁడు ఇం(ద్రునకు (ప్రీతి పా(త్రుఁడు. సర్వులచే అపేక్షణీయుఁడు. కర్మఫలము నొసఁగువాఁడు. (శుతాధీత (గ్రంథ ధారణ శక్తి నిచ్చుచున్నవాఁడు. సీదత్యస్మిన్ అవ్యాకృతే కారణే సర్వం జగదితి, సీదఃసదసఃపతిఃసదసస్పతిఃపాలకఃఅన్తర్యామీత్యర్థఃశీ(ఘముగ పొందితినను అర్థమును వివక్ష చేయుటకై అయాసిషమ్ అని భూతార్థ నిర్దేశము చేయఁబడినది. ఇచట అంతర్యామియైన పరమాత్మ (ప్రార్థన అభిహితమైనది.

మంత్రము. ఉద్దీప్యస్వ జాతవేదోఽపఘ్నన్నిర్(ఋతిం మమ।

ప(శూగ్ంశ్చ మహ్యమావ(హ జీవనం చ దిశో దిశ ॥ ఇతి ॥

అర్థము: హే జాతవేదః! = ఓ అగ్నిదేవా!, మమ = నాయొక్క, నిర్(ఋతిమ్ = పాపదేవతను, అపఘ్నన్ = నశింపఁ జేయుచు, ఉద్దీప్యస్వ = బాగుగ దీపించుము. మహ్యమ్ = నాకొఱకు, ప(శూన్ = పశువులను, జీవనమ్ = దీర్ఘాయుష్యమును, ఆవహ = సంపాదించుము. దిశః = నివాసమునకై (ప్రాచ్యాది దిక్కులందలి స్థానములను, దిశ = ఒసఁగుము. చకార ద్వయముచే ఇతరమైన సర్వ భోగ్య జాతము సూచింపఁ బడుచున్నది.

తాత్పర్యము: ఇచట అగ్న్యుపాధికుఁడైన పరమేశ్వరుని గూర్చి ఇష్ట(ప్రాప్తి (ప్రార్థించఁబడుచున్నది. ఓ యగ్నిదేవా! నాకు అనిష్టమును చేయునట్టి పాపదేవతను నశింపఁజేయుచు, నన్ను అనుగ్రహించుటకై (ప్రకర్షతో దీపించుము. ఆ పాపదేవతను నశింపఁజేసి నా కొఱకు గవాది పశువులను, దీర్ఘాయుష్యమును, ఇతరమైన సర్వ భోగ్య జాతమును సంపాదించుము. అనంతరము సుఖనివాసమునకై నివాస యోగ్యములైన ఆ యా (ప్రాచ్యాది దిక్కులందలి స్థానముల నొసఁగుము. జాతే (ప్రాణిశరీరే జాతరాగ్నౌ స్వరూపేణ విద్యతే = అవతిష్ఠతే ఇతి, జాతవేదాఃతస్య సంబుద్ధిఃజాతవేదఃపుట్టిన (ప్రాణిశరీరమునందు జాతరాగ్ని స్వరూపమున ఉంటున్నవాఁడు.

అగ్ని యని వ్యుత్పత్త్యర్థము. లేదా- జాతాన్ = ఉత్పన్నాన్ యజమానాన్, తత్తత్ఫలదానాయ, వేత్తి = స్వచిత్తే నిశ్చినోతీతి జాతవేదాः. పుట్టిన యజమానులను వారివారికి ఆ యా ఫలముల నొసఁగుటకై తన మనస్సునందు నిశ్చయించు చున్నవాఁడు అగ్ని. అని వ్యుత్పత్త్యర్థము.

మంత్రము. మా నో హిగ్ంసీ జ్జాతవేదో గామశ్వం పురుషం జగత్ ।

అబీభ్రదగ్న ఆగహి శ్రియా మా పరిపాతయ ॥ ఇతి ॥

అర్థము: హే జాతవేదः! = ఓ యగ్నీ!, (త్వత్ప్రసాదాత్ = నీ యనుగ్రహము వలన, నిర్ఋతిः = పాపదేవత), నः = మా యొక్క, గామ్ అశ్వమ్ = గవాశ్వాది పశు జాతిని, పురుషమ్ = మనుష్య జాతిని, జగత్ = గవాది వ్యతిరిక్తమైన గృహక్షేత్రాదికమును, మా హింసీత్ = నశింపఁజేయకుండుఁగాక. హే అగ్నే! = ఓ అగ్నీ!, త్వమ్ = నీవు అబిభ్రత్ = మా అపరాధమును మనస్సున ధరించవివాఁడ వగుచు, ఆగహి = రమ్ము. మా = నన్ను, శ్రియా = ధనధాన్యాది సంపదతో పరిపాతయ = అంతటను పొందించుము.

తాత్పర్యము: ఓ అగ్నీ! నీ యనుగ్రహము వలన పాప (నిర్ఋతి) దేవత మా గవాదికమును, గవాది వ్యతిరిక్తమైన గృహక్షేత్రాదికమును నశింపఁజేయకుండుఁగాక. ఓ యగ్నీ! నీవు మా యపరాధమును మనస్సునందు ఉంచుకొనవివాఁడ వగుచు రమ్ము. అనంతరము నన్ను పరిపూర్ణముగ ధనధాన్యాది సంపన్నుని చేయుము. సంపాదితములైన గవాశ్వాదులకు నాశము లేకుండుట ఇచట ప్రార్థించఁబడినది.

ఇఁక ముందు ఆ యా దేశములందు వేదపాఠములు అత్యంత విలక్షణములుగా కనఁబడుచున్నవి. వానిలో విజ్ఞానాత్మ ప్రభృతులైన పూర్వపు విబంధకారులచే ద్రావిడపాఠము ఆదరించఁబడుటవలన (శ్రీ సాయణాచార్యులు) భాష్యకారులు కూడ ఆ ద్రావిడపాఠమునే ఆదరించి వ్యాఖ్యానించినారు. ఆ భాష్యకారు లాదరించిన పాఠమే ఇచట తెలుగున వ్యాఖ్యానించఁబడు చున్నది. అందు ఆఱు గాయత్రీ ఋక్కులచే ఆత్మప్రాప్తి ద్వారభూతములైన వేఱు వేఱు దేవతలు ప్రార్థించఁబడుచున్నారు. ఆ దేవతలలో ప్రథమమున విశ్వరూపధరుఁడైన రుద్రుఁడు ఇచట ప్రార్థించఁబడుచున్నాఁడు.

మంత్రము. పురుషస్య విద్మ సహస్రాక్షస్య మహాదేవస్య ।

ధీమహి । తన్నో రుద్రः ప్రచోదయాత్ ॥ ఇతి ॥

అర్థము: సహస్రాక్షస్య పురుషస్య = "విశ్వతశ్చక్షుः'. ఇత్యాది మంత్రముచే చెప్పఁబడిన విరాట్పురుషుని యొక్క, స్వరూపమ్ = స్వరూపమును, విద్మ = తెలిసికొందుము. లేదా- పొందుదుము. తస్య మహాదేవస్య = ఆ విరాడ్రూపుఁడైన మహాదేవుని (రుద్రదేవుని) యొక్క, (స్వరూపమ్ = స్వరూపమును), ధీమహి = ధ్యానింతుము. తత్ = ఆ ధ్యానమునందు, నः = మమ్ము, రుద్రः = విరాడ్రూపుఁడైన మహాదేవుఁడు, ప్రచోదయాత్ = ప్రేరణ చేయుఁగాక.

తాత్పర్యము: "విశ్వతశ్చక్షురుత విశ్వతోముఖో విశ్వతోహస్త ఉత విశ్వతస్పాత్" = 'ఆ పరమాత్మ బ్రహ్మాండ రూపమైన దేహమును ధరించి సర్వప్రాణి దేహ స్వరూపుఁడ గుటవలన ఆ సర్వప్రాణి చక్షువులతోను, హస్తములతోను, పాదములతో కూడినవాఁ డగుచు బాహు సదృశములైన ధర్మాధర్మములచే సర్వ జగత్తును స్వాధీనము చేసికొను చున్నాఁడని ఆ ఈ మంత్రమున చెప్పఁబడిన విరాట్పురుషుఁడగు సహస్రాక్షుని స్వరూపమును తెలిసికొందుము (లేదా- పొందుదుము). తత్ప్రాప్తికై విరాడ్రూపుఁడైన మహాదేవుని యొక్క స్వరూపమును ధ్యానింతుము. ఆ ధ్యానమునందు మమ్ము రుద్ర(మహా) దేవుఁడు ప్రేరణ చేయుఁగాక. ఇచట విశ్వరూపధరుఁడైన రుద్రుని ప్రార్థించుట చెప్పఁబడినది.

అనంతరము "బిభ్రద్ధోర్భిः కుఠారం మృగమభయవరౌ సుప్రసన్నో మహేశः" అను ఆగమ ప్రసిద్ధమైన మూర్తిని ధరించిన రుద్రుఁడు ఈ మంత్రమున ప్రార్థించఁ బడుచున్నాఁడు.

మంత్రము. తత్పురుషాయ విద్మహే మహాదేవాయ ధీమహి ।

తన్నో రుద్రः ప్రచోదయాత్ ॥ ఇతి ॥

అర్థము: తత్పురుషాయ = ఆగమ ప్రసిద్ధ పురుషాకారుఁడగు, మహాదేవాయ = మహా (రుద్ర) దేవునికొఱకు, విద్మహే = తెలిసికొందుము. ధీమహి = ధ్యానింతుము కూడ. తత్ = ఆ ధ్యానమునందు, నः = మమ్ము, రుద్రः = రుద్రరూపుఁడైన మహాదేవుఁడు, ప్రచోదయాత్ = ప్రేరణ చేయుఁగాక.

తాత్పర్యము: "బిభ్రద్ధోర్భిः కుఠార" మిత్యాద్యాగమ ప్రసిద్ధుఁడైన మహాదేవుని తెలిసికొందుము (లేదా- పొందుదుము). తత్ప్రాప్తికై ఆ మహాదేవుని ధ్యానింతుము. ఆ ధ్యానమునందు మమ్ము రుద్రదేవుఁడు ప్రేరణ చేయుఁగాక. ఇచట ఆగమ ప్రసిద్ధుఁడైన మహాదేవుని ప్రార్థించుట చెప్పఁబడినది.

అనంతరము "బీజాపూర గదేక్షుకార్ముకః" అను ఆగమమునందు ప్రసిద్ధమైన మూర్తిని ధరించిన వినాయకుఁడు ఈ మంత్రమున ప్రార్థించఁబడుచున్నాఁడు.

మంత్రము. తత్పురుషాయ విద్మహే వక్రతుణ్డాయ ధీమహి ।

తన్నో దన్తిः ప్రచోదయాత్ ॥ ఇతి ॥

అర్థము: తత్పురుషాయ = "బీజాపూరగదేక్షుకార్ముకః" అను ఆగమమునందు ప్రసిద్ధుఁడైన పురుషుఁడగు, వక్రతుణ్డాయ = వక్రమైన తుండము కల వినాయకుని కొఱకు, విద్మహే = తెలిసికొందుము. ధీమహి = ధ్యానింతుము కూడ. తత్ = ఆ ధ్యానమునందు, నः = మమ్ము, దన్తిः = మహాదంతుఁడైన వినాయకుఁడు, ప్రచోదయాత్ = ప్రేరణ చేయుఁగాక.

తాత్పర్యము: "బీజాపూరగదేక్షుకార్ముకః" అను ఆగమమునందు ప్రసిద్ధమైన మూర్తిని ధరించిన వినాయకుని తెలిసికొందుము (పొందుదుము). తత్ప్రాప్తికై ఆ వక్రతుండుని ధ్యానింతుము. ఆ ధ్యానమునందు మమ్ము

మహోదంతుఁడైన వినాయకుఁడు ప్రేరణ చేయుఁగాక, వినాయకుఁడు గజసమాన వక్త్రము కలవాఁడగుట రత్నకలశాది ధారణమునకై దీర్ఘతుండము వక్రముగా వర్ణించఁబడినది.

అనంతరము పురాణాదులందు ప్రసిద్ధమైన పక్షిరాజమూర్తిని ధరించిన దేవుఁడు ఈ మంత్రమున ప్రార్థించఁ బడుచున్నాఁడు.

మంత్రము. తత్పురుషాయ విద్మహే సువర్ణపక్షాయ ధీమహి।

తన్నో గరుడః ప్రచోదయాత్॥ ఇతి॥

అర్థము: తత్పురుషాయ = పురాణ ప్రసిద్ధ పురుషాకారుఁడైన, సువర్ణపక్షాయ = శోభన పతన సాధన పక్షోపేతుఁడైన గరుడుని కొఱకు, విద్మహే = తెలిసికొందుము (పొందుదుము). ధీమహి = తత్ప్రాప్తికై ధ్యానింతుము. తత్ = ఆ ధ్యానమునందు, నః = మమ్ము, గరుడః = గరుత్మంతుఁడు, ప్రచోదయాత్ = ప్రేరణ చేయుఁగాక.

తాత్పర్యము: పురాణ ప్రసిద్ధ మూర్తిని ధరించిన శోభన పతన సాధన పక్షములతో (రెక్కలతో) కూడిన గరుత్మంతుని తెలిసికొందుము (లేదా- పొందుదుము). తత్ప్రాప్తికై ఆ గరుత్మంతుని ధ్యానింతుము. ఆ ధ్యానమునందు మమ్ము గరుత్మంతుఁడు ప్రేరణ చేయుఁగాక. ఇచట పురాణ ప్రసిద్ధమైన పక్షిరాజ మూర్తిని ధరించిన దేవుని ప్రార్థించుట చెప్పఁబడినది.

అనంతరము "హేమప్రఖ్యా మిందుఖణ్డాబ్జమౌలి(ళి)మ్" ఇత్యాగమ ప్రసిద్ధ మూర్తిని ధరించిన దుర్గాదేవిని ఈ మంత్రమున ప్రార్థించఁబడుచున్నది.

మంత్రము. కాత్యాయనాయ విద్మహే కన్యకుమారీ ధీమహి।

తన్నో దుర్గిః ప్రచోదయాత్॥ ఇతి॥

అర్థము: కాత్యాయనాయ (కాత్యాయన్యై) = రుద్రుఁడు అధిష్ఠానముగాఁ గల, కన్యకుమారి (కన్యాకుమార్యై) దుర్గాదేవి కొఱకు, విద్మహే = తెలిసికొందుము (పొందుదుము). ధీమహి = ధ్యానింతుము. తత్ = ధ్యానమునందు, నః = మమ్ము, దుర్గిః (దుర్గా) = దుర్గాదేవి, ప్రచోదయాత్ = ప్రేరణ చేయుఁగాక. కృత్తిం వస్తే ఇతి, కాత్యః = చర్మమును వస్త్రముగా ధరించువాఁడు రుద్రుఁడు. కాత్యః అయనమ్ = అధిష్ఠానము ఉత్పాదకః యస్యాః దుర్గాయాః సా, కాత్యాయనీ రుద్రుఁడు అధిష్ఠానముగాఁ గలది లేదా- ఉత్పాదకుఁగా గలది దుర్గాదేవి అని వ్యుత్పత్త్యర్థము. తస్యై కాత్యాయన్యై. లింగవ్యత్యయము ఛాందసము. కుత్సితమ్ అనిష్టం మారయతి = నివారయతీతి కుమారీ = అనిష్టమును నివారించునది. కన్యా చ సా కుమారీ చ = కన్యాకుమారీ = కన్యయైన కుమారి యని వ్యుత్పత్త్యర్థము. తస్యై, కన్యాకుమార్యై. అని ఉండవలసినది

వర్ణవ్యత్యయము. విభక్తివ్యత్యయమును ఛాందసములు. దుర్గా అని ఉండుటకు బదులుగా దుర్గిః అని ఉన్నది. ఛాందస ప్రయోగము.

తాత్పర్యము: కృత్తివాసుఁడైన రుద్రుఁడు అధిష్ఠానముగా, లేదా ఉత్పాదకుఁడుగాఁ గలదియు, అనిష్టమును నివారించునదియు నగు కన్యయైన దుర్గాదేవి స్వరూపమును తెలిసికొందుము. లేదా, పొందుదుము. తత్ప్రాప్తికై దుర్గాదేవిని ధ్యానింతుము. ఆ ధ్యానమునందు మమ్ము దుర్గాదేవి ప్రేరణచేయుఁగాక. ఇచట ఆగమ ప్రసిద్ధ మూర్తిని ధరించిన దుర్గాదేవిని ప్రార్థించుట చెప్పఁబడినది.

అనంతరము "అర్కౌఘాభం కిరీటాన్విత మకర లసత్కుణ్డలమ్" ఇత్యాగమ ప్రసిద్ధ మూర్తిని ధరించిన దేవుఁడు ఈ మంత్రమున ప్రార్థించఁబడుచున్నాఁడు.

మంత్రము. నారాయణాయ విద్మహే వాసుదేవాయ ధీమహి।

తన్నో విష్ణుః ప్రచోదయాత్॥ ఇతి॥

అర్థము: నారాయణాయ = ఉదకములు ఆధారములుగాఁ గల వాఁడును, వాసుదేవాయ = వసుదేవుని కుమారుఁడగు కృష్ణస్వరూప విష్ణువు కొఱకు, విద్మహే = తెలిసికొందుము. ధీమహి = ఆ విష్ణువును ధ్యానింతుము. తత్ = ఆ ధ్యానమునందు, నః = మమ్ము, విష్ణుః = విష్ణువు, ప్రచోదయాత్ = ప్రేరణ చేయుఁగాక.

తాత్పర్యము: నరశరీరములకు ఉపాదాన రూపములైన పంచభూతములు నారశబ్దముచే చెప్పఁబడుచున్నవి. ఆ భూతములందు ముఖ్యములైన ఉదకములు ఆధారములుగాఁ గలవాఁడు నారాః = ఆపః, అయనమ్ = ఆధారః యస్య సః నారాయణః = సముద్రజల శాయియైన విష్ణువని సమాసార్థము. కృష్ణావతారము నందు వసుదేవుని పుత్రుఁడగుట వలన విష్ణువు వాసుదేవుఁడుగాఁ జెప్పఁబడుచున్నాఁడు. అట్టి విష్ణువుని తెలిసికొందుము (పొందుదుము). తత్ప్రాప్తికై ఆ విష్ణువును ధ్యానింతుము. ఆ ధ్యానమునందు మమ్ము విష్ణువు ప్రేరణ చేయుఁగాక. నారాయణ శబ్దమును గూర్చి స్మృతి యీ విధముగ చెప్పుచున్నది.

"ఆపో నారా ఇతి ప్రోక్తా ఆపో వై నరసూనవః।

అయనం తస్య తాః ప్రోక్తాస్తేన నారాయణః స్మృతః॥" అతఁడు స్వకీయమైన వాస్తవ పరబ్రహ్మ రూపమున వ్యాపించుట వలన విష్ణువుగా పేర్కొనఁబడు చున్నాఁడు. "పురుషస్య విద్మ సహస్రాక్షస్య" ఇత్యాదులైన ఈ ఆఱు గాయత్రీ ఋక్కులను చిత్తశుద్ధికై ధ్యానపూర్వకముగ జపించవలెను.

అనంతరము స్నానాంగభూత మంత్రములు చెప్పఁబడుచున్నవి. ఆ మంత్రములలో మృత్తికతో కూడ గతికను (దూర్వను) శిరస్సునందు ధరించుటకై దూర్వాభిమంత్రణ మంత్రము చెప్పఁబడుచున్నది-

మంత్రము. సహస్రపరమా దేవీ శతమూలా శతాఙ్కురా।

సర్వగం హరతు మే పాపం దూర్వా దుఃస్వప్ననాశినీ॥ ఇతి॥

అర్థము: సహ(స్రపరమా = సహ(స్ర సంఖ్యాకములును, పావనహేతువులునగు (దవ్యముల కంటె ఉత్కృష్టురాలన
దేవీ = ద్యోతనాత్మకయు, శతమూలా = శతసంఖ్యాకములైన మూలములు కలదియు, శతాఙ్కురా
బహుసంఖ్యాకములైన మొలకలు కలదియు, దుఃస్వప్ననాశినీ = దుఃస్వప్న కృతమైన అనిష్టఫలమును న
జేయునదియునగు దూర్వా = దూర్వాభిమాని దేవత, మే = నాయొక్క, సర్వం పాపం = సమస్త
పాపమును, హరతు = పోగొట్టుగాక.

తాత్పర్యము: దూర్వ యనఁగా గణిక. ఆ దూర్వాభిమానియగు దేవత నా సర్వపాపమును పోగొట్టుగాక. పావన హేతువులై
(దవ్యములు సహ(స్ర సంఖ్యాకములు కలవు. దూర్వ ఆ అన్ని (దవ్యములకంటెను ఉత్కృష్టమైనది. దూర్వ
మూలములు, మొలకలు శతసంఖ్యాకములుగను, బహు సంఖ్యాకములుగను ఉండును. దుస్స్వప్న
వలన కలుగునట్టి అనిష్ట ఫలములను నశింపఁజేయువది. ఈ మంత్రముచే గణికను అభిమంత్రించవలె
అనంతరము మృత్తికాభిమంత్రణ మంత్రములు చెప్పఁబడుచున్నవి.

ప్రథమ మంత్రము. అశ్వక్రాన్తే రథక్రాన్తే విష్ణుక్రాన్తే వసున్ధరా ।

శిరసా ధారితా దేవీ రక్షస్వ మాం పదే పదే ॥ ఇతి ॥

అర్థము: అశ్వక్రాన్తే! = అశ్వములచే ఆక్రమించఁబడిన దానవును, రథక్రాన్తే! = రథములచే ఆక్రమించఁ బడి
దానవును, విష్ణుక్రాన్తే! = విష్ణువుచే ఆక్రమించఁబడిన దానవునగు ఓ భూమీ!, వసుంధరా = సర్వవసువులఁ
ధరించినదాన వగుచు, శిరసా = నా శిరస్సుచే, ధారితా = ధరించఁబడిన దానవుమ, దేవీ = ద్యోతనాత్మికవున
నీవు, మామ్ = నన్ను, పదే పదే = (ప్రతిపదము నందును, రక్షస్వ = రక్షించుము.

తాత్పర్యము: అగ్నిచయన కర్మయందు ఉఖానిర్మాణమునకై భూ ఖనన (ప్రదేశము అశ్వముచే ఆక్రమించఁ (తొక్కిరఁ
బడుటచే భూమి అశ్వక్రాంత మైనది. అశ్వక్రాంత మగుటవలన శుద్ధమైనదని యర్థము. దీనివలన మృత్తి
శుద్ధిహేతుత్వము గమ్యమాన మగుచున్నది. రథ సంచారముచే భూమి శుద్ధ మగుచున్నది. ఆ విధము
(తివిక్రమావతారమందు విష్ణువు తన పాదముచే భూమిని ఆక్రమించెను కనుక భూమి ఇంకను శు
మైనది. అశ్వ రథ విష్ణువులచే ఆక్రమించఁబడిన ఓ భూమీ! సర్వ ధనములను ధరించుచున్నదాన వగు
స్నానకర్మయందు నా శిరస్సుచే ధరించఁబడిన దానవును, (ప్రకాశించు చున్నదానవునగు నీవు జలమధ్యమం
వెళ్లుచున్న నన్ను (ప్రతి పదమునందు (అడుగునందు) రక్షించుము. స్నానము చేయఁబోవుచు శిరస్సు
నుంచుకొనిన మృత్తికను ఈ అయిదు మంత్రములచే అభిమంత్రించవలెను. ఇది (ప్రథమ మంత్రము.

ద్వితీయ మంత్రము. ఉద్ధృతాసి వరాహేణ కృష్ణేన శతబాహునా ।

భూమి ర్ధేను ర్ధరణీ లోకధారిణీ ॥ ఇతి ॥

అర్థము: హే మృత్తికే! = ఓ మృత్తికా!, త్వమ్ = నీవు, ధేనుః కామధేనువువలె (ప్రీతిని కలుగఁజేయునదియు, ధరణీ
= సత్య(స్య)ములను ధరింపఁజేయునదియు, లోకధారిణీ = (ప్రాణులను కూడ ధరింపఁజేయునదియునగు,
భూమిః = భూమిరూప వగుచు, కృష్ణేన = కృష్ణవర్ణము కలదియు, శతబాహునా = శత సంఖ్యాక బాహువులతో
కూడినదియునగు, వరాహేణ = వరాహావతారుఁడైన విష్ణువుచే, ఉద్ధృతా = ఉద్ధరించఁబడిన దానవు, అసి
= అగుచున్నావు. ఇచట మృత్తికే అను పదము ఉత్తర మంత్రము నుండి అపకర్షించఁబడినది.

తాత్పర్యము: పూర్వము విష్ణువు వరాహావతారమున తన శతసంఖ్యాక బాహువులతో భూమిని ఉద్ధరించెను. ఆ భూమి
కామధేనువువలె (ప్రీతిని కలుగఁజేయునది. సత్యములను, సస్యములను ధరింపఁజేయునది. సత్యముల,
స్థితికి సస్యముల స్థితికి, (ప్రాణుల స్థితికి ఆధారమైనది. ఓ మృత్తికా! నీవు ఆటువంటి భూమిరూపవు. ఇది
రెండవ అభిమంత్రణ మంత్రము.

తృతీయ మంత్రము. మృత్తికే హన మే పాపం యన్మయా దుష్కృతం కృతమ్ ।

త్వయా హతేన పాపేన జీవామి శరదః శతమ్ ॥ ఇతి ॥

అర్థము: హే మృత్తికే! = ఓ మృత్తికా!, మయా = నాచేత, యత్ దుష్కృతమ్ = ఏ పాపము, కృతమ్ = చేయఁ
బడినదియో, మే = నా యొక్క, తత్ ఁ పాపమ్ = ఆ పాపమును, హన = నశింపఁజేయుము. త్వయా =
నీచేత, హతేన పాపేన = నశింపఁజేయఁబడిన పాపముచే, శరదః శతమ్ = శత సంవత్సరములు, జీవామి
= జీవించుచున్నాను (జీవింతును). (ఇందలి రెండవ పాదమునకు స్వరము ఓ మూలగ్రంథమున లేదు).

తాత్పర్యము: ఓ మృత్తికా! నేను చేసిన సమస్త పాపమును నశింపఁజేయుము. నీవు నా పాపమును నశింపఁజేయుటచే పాప
రహితుఁడనై శతసంవత్సరములు జీవింతును. ఇది మూడవ అభిమంత్రణ మంత్రము.

చతుర్థ మంత్రము. మృత్తికే దేహి మే పుష్టిం త్వయి సర్వం (ప్రతిష్ఠితమ్ ॥ ఇతి ॥

అర్థము: హే మృత్తికే! = ఓ మృత్తికా!, త్వయి = నీయందు, సర్వమ్ = పుష్టి సాధనమైన సర్వ (దవ్యము, (ప్రతిష్ఠితమ్
= (ప్రతిష్ఠితమైనది. తస్మాత్ = ఆ కారణమువలన, మే = నా కొఱకు, పుష్టిమ్ = పుష్టిని (బలుపును), దేహి
= ఒసఁగుము.

తాత్పర్యము: ఓ మృత్తికా! పుష్టిసాధనమైన యవ గోధూమాది (దవ్యము సమస్తము నీ యందు (ప్రతిష్ఠితమై యున్నది.
కావున నాకు పుష్టి నొసఁగుము. ఇది నాల్గవ అభిమంత్రణ మంత్రము.

పంచమ మంత్రము. గన్ధద్వారాం దురాధర్షాం నిత్యపుష్టాం కరీషిణీమ్ ।

ఈశ్వరీగ్ం సర్వభూతానాం తామిహోపహ్వయే శ్రియమ్ ॥ ఇతి ॥

అర్థము: గన్ధద్వారామ్ = గంధము ఉపలబ్ధి ద్వారముగాఁ గలదియు, దురాధర్షామ్ = ప్రతికూలురైన పురుషులచే (అసురాదులచే) తిరస్కరించుటకు శక్యము కానిదియు, నిత్యపుష్టామ్ = సర్వదా వ్రీహ్యాది ధాన్యములచే పరిపూర్ణ మైనదియు, కరీషిణీమ్ = బహుళమైన గోమయముతో కూడినదియు, సర్వభూతానామ్ = దేవ తిర్య జ్మనుష్య రూప ప్రాణి దేహములకు, ఈశ్వరీమ్ = నియంత్రియు, శ్రియమ్ = అందఱిచే సేవింపఁ దగినదియునగు, తామ్ = ఆ మృత్తికాభిమాని దేవతను, ఇహ = ఈ స్నానకర్మయందు, ఉపహ్వయే = సమీపమున ఆహ్వానించుచున్నాను.

తాత్పర్యము: 'గన్ధవతీ పృథివీ' అని పృథివీ లక్షణమును తార్కికులు ప్రవచించినారు. గంధము కలది పృథివి యు యర్థము. పృథివిని తెలిసికొనుటకు గంధము ద్వారభూతము. గంధముచే పృథివిని తెలిసికొన వచ్చునన అర్థము. ఆ భూమి ప్రతికూలురైన పురుషులచే తిరస్కరింప సాధ్యము కానిది. సర్వదా వ్రీహ్యాది ధాన్యములచే పరిపూర్ణమై యుండునది. బహులమైన గోమయముతో కూడియుండునది. గో మహిష్యాది పశు యుక్తమైనది అర్థము. దేవ తిర్య జ్మనుష్య రూప ప్రాణి దేహములకు ఉత్పాదక మగుటచే నియంత్రియైనది. సర్వులు సేవించఁదగినది. అట్టి మృత్తికాభిమాని దేవతను ఈ స్నానకర్మయందు దగ్గఱకు ఆహ్వానించుచున్నాను ఇది పంచమమైన అభిమంత్రణ మంత్రము.

అనంతరము బొడ్డులోతు గల జలమునందు ప్రవేశించి జలమును అభిమంత్రించుటకై మంత్రము చెప్పఁబడుచున్నది.-

మంత్రము. సుమిత్రా న అప ఓషధయః సన్తు దుర్మిత్రాస్తస్మై ।

భూయాసుర్యోఽస్మా న్ద్వేష్టి యం చ వయం ద్విష్మః ॥ ఇతి ॥

అర్థము: ఆపః = ఉదకములు, ఓషధయః = ఆ ఉదక జన్యములైన వ్రీహి యవాదులైన ఓషధులును, నః = మమ్ము గూర్చి, సుమిత్రాః = అనుకూలములు, సన్తు = అగుఁగాక. యః = ఏ శత్రువు, అస్మాన్ = మమ్ము, ద్వేష్టి = ద్వేషించుచున్నాఁడో, చ = మఱియు, వయమ్ = మేము, యమ్ = ఎవనిని, ద్విష్మః = ద్వేషించుచున్నామో తస్మై = ఆ శత్రువుకొఱకు, దుర్మిత్రాః = ప్రతికూలములు, భూయాసుః = అగుఁగాక.

తాత్పర్యము: ఈ ఉదకములు, ఉదక జన్యములైన వ్రీహి యవాద్యోషధులును మాకు స్నాన పాన భోజనాదులం అనుకూలము లగుఁగాక. మమ్ము ద్వేషించు శత్రువునకు, మేము ద్వేషించు శత్రువునకును ఈ ఉదకములు ఉదక జన్యములైన వ్రీహి యవాద్యోషధులును ప్రతికూలము లగుఁగాక. శత్రువునకు స్నాన పాన భోజనాదికమునందు జ్వరపీడాదికమును కలుగఁ జేయుఁగాక యని యర్థము. ఇది జలాభిమంత్రణ మంత్రము.

అనంతరము ఈ పూర్వోక్త మంత్రములచే అభిమంత్రితమైన మృత్తికను శిరస్సునై పూసికొని నద్యాది జల ప్రదేశమునందు జలాధిపతిని ప్రార్థించుటకై యిచట మంత్రద్వయము చెప్పఁబడుచున్నది.

1,2 మంత్రము. హిరణ్యశృఙ్గం వరుణం ప్రపద్యే తీర్థం మే దేహి యాచితః ।

యన్మయా భుక్త మసాధూనాం పాపేభ్యశ్చ ప్రతిగ్రహః ॥

యన్మే మనసా వాచా కర్మణా వా దుష్కృతం కృతమ్ ।

తన్న ఇన్ద్రో వరుణో బృహస్పతిః సవితా చ పునన్తు పునఃపునః ॥ ఇతి ॥

అర్థము: హిరణ్యశృఙ్గమ్ = హిరణ్మయ శృంగమువలె ఉచ్చస్థితమైన కిరీటము కల, వరుణమ్ = వరుణదేవుని, ప్రపద్యే = పొందుచున్నాను. (తాదృశః వరుణః త్వమ్ = అటువంటి వరుణుఁడవైన నీవు), యాచితః = ప్రార్థించఁబడినవాఁడ వగుచు, తీర్థమ్ = అవతరణ స్థానమును, మే = నాకొఱకు, దేహి = ఇమ్ము. (కించ = మఱియు), అసాధూనామ్ = పాపుల యొక్క, (గృహే = గృహమునందు), మయా = నాచే, యత్ భుక్తమ్ = ఏది భుజింపఁబడినదో, చ = మఱియు, పాపేభ్యః = పాపులనుండి, ప్రతిగ్రహః = ప్రతిగ్రహము (దానమును గ్రహించుట, యః కృతః = ఏది చేయఁబడినదో), మనసా = మనస్సుచేతను, వాచా = వాక్కుచేతను, కర్మణా = కర్మచేతను, కృతమ్ = చేయఁబడిన, దుష్కృతమ్ = పాపము, యత్ = ఏది, అస్తి = కలదో, మే = నాయొక్క, తత్ = ఆ సమస్త పాపమును, ఇన్ద్రః = ఇంద్రుఁడు, వరుణః = వరుణుఁడు, బృహస్పతిః = బృహస్పతి, చ = మఱియు, సవితా = సూర్యుఁడును, పునఃపునః = మాటిమాటికి (అప్పుడప్పుడు), పునన్తు = శోధింతురు గాక.

తాత్పర్యము: వరుణ దేవుఁడు జలాధిపతి కనుక నద్యాది జలమునందు స్నానము చేయుటకై ఆ వరుణ దేవుడు అమ్గ్రహించుట కొఱకు ఆతనిని పొందుచున్నాను. ఓ వరుణ దేవా! నిన్ను ప్రార్థించుచున్నాను. ఈ జలమునందు అవతరణ స్థానమున నాకొసఁగుము. మఱియు, పాపాత్ముల గృహము నందు నేను భుజించుట వలన కలిగిన పాపము, పాపాత్ముల నుండి దానమును స్వీకరించుట వలన కలిగిన పాపము, ఇంకను నేను మనో వాక్కాయములచే చేసిన పాపము ఏది కలదో, ఆ నా సర్వ పాపమును ఇంద్రుఁడు, వరుణుఁడు, దేవగురువైన బృహస్పతి, సూర్యుఁడును ఆ యా సమయమునందు శోధింతురు గాక. అవతరణము = దిగుట. నద్యాది జలమునందు స్నానము చేయునపుడు ఈ మంత్రమును జపించవలెను.

అనంతరము జలమునందు ఉన్నటువంటి దేవతలను నమస్కరించుటకై మంత్రము ప్రదర్శించఁబడుచున్నది.

మంత్రము. నమోఽగ్నయేఽప్సుమతే నమ ఇన్ద్రాయ నమో వరుణాయ నమో వారుణ్యై

నమోఽద్భ్యః ॥ ఇతి ॥

అర్థము: అప్సుమతే = ఉదకములు కలిగియుండిన (జలమధ్యమున నిగూఢముగ ఉన్నట్టి), అగ్నయే = అగ్నికొఱకు, నమః = నమస్కారము, అస్తు. అప్సుమతే, ఇన్ద్రాయ = ఇంద్రునికొఱకు, నమః. అప్సుమతే, వరుణాయ, నమః. వారుణ్యై = వరుణపత్నికొఱకు, నమః, అస్తు = అగుఁగాక.

తాత్పర్యము: ఆపః యస్యాగ్నేః సన్తి సోఽయమ్ అప్సుమాన్. జలమధ్యమున నిగూఢముగ ఉన్నటువంటి అగ్న్యాది దేవతలకు, జలాభిమాని దేవతలకును నమస్కారము. నద్యాదులలో స్నానము చేయునపుడు ఈ మంత్రమును జపించవలెను.

అనంతరము స్నానము చేయుటకు అనువైన జల (ప్రదేశ)ము నందు దుష్టజలమును తొలఁగించుచు పఠించవలసిన మంత్రము ప్రదర్శించఁబడుచున్నది.

మంత్రము. యదాపాం క్రూరం యదమేధ్యం యదశాన్తం తదపగచ్ఛతాత్ ॥ ఇతి ॥

అర్థము: అపామ్ = జల సంబంధియైన, యత్ క్రూరమ్ అస్తి = క్రూరమైన రూపము (మరణ కారణమైన ఆవర్తాదికము) ఏది కలదో, యత్ అమేధ్యమ్ అస్తి = దుష్టమైన నిష్ఠీవనాదికము ఏది కలదో, యత్ అశాన్తమ్ = వాత శ్లేష్మాది. జనకమైన అశాంత రూపము ఏది కలదో, తత్ = అది యంతయు, అపగచ్ఛతాత్ = తొలఁగిపోవుఁగాక. ఆవర్తము = నీటి సుడి. నిష్ఠీవనము = ఉమియుట.

తాత్పర్యము: నదీ ప్రవాహ జలమునందు సుడులుండును. అందు మునిగినచో మరణము సంభవించును. కనుక నీటిసుడి మరణ కారణమగును. నిమజ్జన ప్రదేశమునందుఁ గల క్రూర రూపమును మరణ కారణమునైన ఆవర్తాదికము, దుష్టమైన నిష్ఠీవనాదికము, వాత శ్లేష్మాది జనకమైన అశాంత రూపము తొలఁగిపోవుఁగాక. ఈ మంత్రమును పఠించుచు నిమజ్జన ప్రదేశమునందలి దుష్టజలమును చేతులతో తొలఁగించవలెను. అనంతరము నిమజ్జన మంత్రములు ప్రదర్శించఁబడుచున్నవి.

1,2. మంత్రము. అత్యాశనాదతీపానాద్యచ్చ ఉగ్రాత్ప్రతిగ్రహాత్ ।
యఁత్నే వరుణో రాజా పాణినా హ్యవమర్శతు ॥
సోఽహం మాపాపో విరజో నిర్ముక్తో ముక్తకిల్బిషః ।
నాకస్య పృష్ఠమారుహ్య గచ్ఛే బ్రహ్మసలోకతామ్ ॥ ఇతి ॥

అర్థము: అత్యాశనాత్ = అత్యాశనము వలన, అతీపానాత్ = అతీపానము వలన, ఉగ్రత్ = తీవ్రమైన, ప్రతిగ్రహాత్ = ప్రతిగ్రహము వలన, మే = నాకు, యత్ = ఏ పాపము, అస్తి = కలదో, తత్ = ఆ పాపమును, వరుణో రాజా = జలస్వామియైన వరుణుఁడు, పాణినా = తన హస్తముచే, అవమర్శతు = తొలఁగించుఁగాక. అపాపః = పాప రహితుఁడనైన, సః అహమ్ = ఆ నేను, విరజః = రజోగుణ రహితుఁడను, నిర్ముక్తః = సంసార కారణ రాగద్వేషాది దోషమునుండి విడువఁబడినవాఁడను, ముక్తకిల్బిషః = అనుష్ఠించఁబడఁ బోవు పాపమునుండి ముక్తుఁడనునై, నాకస్య = స్వర్గము యొక్క, పృష్ఠమ్ = ఉపరిభాగమును, ఆరుహ్య = అధిష్ఠించి, బ్రహ్మ సలోకతామ్ = హిరణ్యగర్భునితో సమాన భోక్తృత్వమును, గచ్ఛేత్ (గచ్ఛేయమ్) = పొందెదము.

తాత్పర్యము: దేవ పితృ మనుష్యాది యజ్ఞము నతిక్రమించి భుజించినది అత్యాశనము. దేవర్షి పితృ తర్పణము నతిక్రమించి త్రాగినది అతీపానము. శాస్త్రీయ మార్గము నవలంబించని పురుషుని నుండి ధనమును స్వీకరించుట ఉగ్రప్రతిగ్రహము. నాకు ఈ అత్యాశనాతీపాన దుష్ప్రతిగ్రహములచే సంపాదితమైన పాపమేది కలదో, ఆ సమస్త పాపమును జలస్వామియైన వరుణుఁడు తన హస్తముచే తొలఁగించుఁగాక. ఆ విధముగ పాపరహితుఁడనైన నేను రజోగుణ రహితుఁడను, సంసార కారణమైన రాగద్వేషాది దోషమునుండి విడువఁబడినవాఁడను, కనుకనే అనుష్ఠించఁబోవు పాపమునుండి కూడ ముక్తుఁడను అయి స్వర్గము యొక్క ఉపరిభాగము నధిరోహించి హిరణ్యగర్భునితో సమాన భోక్తృత్వమును పొందెదను. స్నానము చేయుచు ఈ మంత్రములను పఠించవలెను.

అనంతరము తీర్థ భూతములైన గంగాది నదుల యొక్క ఆహ్వాన మంత్రము ఇచట చెప్పఁబడుచున్నది.

మంత్రము. ఇమం మే గఙ్గే యమునే సరస్వతి శుతుద్రి స్తోమగ్ం సచతా పరుష్ణియా ।
అసిక్న్యా మరుద్వృధే వితస్తయార్జీకీయే శ్రుణుహ్యా సుషోమయా ॥ ఇతి ॥

అర్థము: హే గఙ్గే!, హే యమునే!, హే సరస్వతి!, హే శుతుద్రి!, హే మరుద్వృధే!, హే ఆర్జీకీయే! = ఓ గంగా యమునాది నదీ దేవతలారా!, యూయమ్ = మీరు, పరుష్ణియా, అసిక్న్యా, వితస్తయా, సుషోమయా సహ = పరుష్ణి అసిక్నీ, వితస్తా, సుషోమా నదులతో కూడ, మే = నాయొక్క, ఇమమ్ = ఈ, స్తోమమ్ = స్తోత్రమును, శ్రుణుహి (శ్రుణుత) = వినుఁడు. ఆ సచతా = అక్కడకు వచ్చి జలమునందు, జలము ద్వారా నాయందును కలిసికొనుఁడు. ఇచట శుతుద్రీ, ఆర్జీకీయా, మరుద్వృధా అను శబ్దములు ఆ యా నదుల పేర్లను తెలుపునట్టివి. పరుష్ణీ, అసిక్నీ, వితస్తా, సుషోమా అను శబ్దములు కూడ ఆ యా నదుల పేర్లను తెలుపునట్టివే. ఈ నాలుగు పదములు తృతీయాంతములు. గంగాది పదములు సంబుద్ధ్యంతములు.

తాత్పర్యము: ఓ గంగా యమునాది నదీ దేవతలారా! మీరు పరుష్ణ్యాది నదీదేవతా చతుష్టయముతో కూడ నా యీ స్తోత్రమును వినుఁడు. విని అక్కడకు వచ్చి జలమునందు, జలముద్వారా నాయందును కలియుఁడు (ఆవహించుఁడు). ఈ మంత్రమును పఠించుచు గంగాది దేవతలను జలము నందు, తనయందును ఆవాహనము చేయవలెను. ఇది గంగాది దేవతల ఆవాహన మంత్రము.

అనంతరము జలమునందు నిమగ్నుఁడైన (మునిగిన) యతనికి ప్రాణాయామము నిమిత్తము అఘమర్షణ సూక్తము చెప్పఁబడుచున్నది.

అఘమర్షణ సూక్తము. ఋతం చ సత్యం చాభీద్ధా త్తపసోఽధ్యజాయత । తతో రాత్రి రజాయత తతః సముద్రో అర్ణవః । సముద్రా దర్ణవాదధి సంవత్సరో అజాయత । అహోరాత్రాణి విదధ ద్విశ్వస్య మిషతో వశీ । సూర్యాచన్ద్రమసౌ ధాతా యథాపూర్వ మకల్పయత్ । దివం చ పృథివీ చాన్తరిక్ష మథో సువః ॥ ఇతి ॥

అర్థము: ఋతమ్ = మానసిక యథార్థ సంకల్పనము, చ = మఱియు, సత్యమ్ = వాచికమైన యథార్థ భాషణము, చ = ఇతరమైన శాస్త్రీయ ధర్మజాతము కూడ, అభీద్ధాత్ = అంతటను ప్రకాశించువట్టి పరమాత్మనుండి, తపసః అధి = స్రష్టవ్య పర్యాలోచన లక్షణమైన తపస్సున కనంతరము, అజాయత = పుట్టెను. తతః = స్వయం ప్రకాశుఁడైన పరమేశ్వరుని నుండి, రాత్రిః = రాత్రి, రాత్రి శబ్దోపలక్షితమైన అహస్సు అజాయత = పుట్టెను. తతః = అనంతరము, సముద్రః = సముద్ర సామాన్యము, అర్ణవః = లవణోదధి క్షీరోదధీత్యాది విశేష విశిష్టమైన సముద్రము, అజాయత. సముద్రాత్ అర్ణవాత్ అధి = లవణోదధి క్షీరోదధీత్యాది సముద్రోత్పత్త్యనంతరము, సంవత్సరః = సంవత్సరోపలక్షితమైన సమస్తమైన కాలము, అజాయత. అహోరాత్రాణి = అహోరాత్రోప లక్షితములైన సమస్త కాలవిశేషములను, విదధత్ = సృజించుచు, మిషతః = నిమేషాది యుక్తమైన, విశ్వస్య = సర్వ ప్రాణి జాతమునకు, వశీ = స్వామియై ఉంటున్న, ధాతా = ఆ పరమేశ్వరుఁడు, సూర్యా చన్ద్రమసౌ = సూర్యచంద్రులను, దివమ్ = ద్యులోకమును, చ = మఱియు, పృథివీమ్ = భూలోకమును, అన్తరిక్షం చ = అంతరిక్ష లోకమును, అథో = మఱియు, సువః = భోగవిశేషమును, అన్తరిక్షం చ = అంతరిక్ష లోకమును, అథో = మఱియు, సువః = భోగవిశేషమును, యథాపూర్వమ్ = అతీత సృష్టియందు వలెనే, అకల్పయత్ = సంకల్ప మాత్రముచేత సంపాదించెను.

తాత్పర్యము: స్వయం ప్రకాశమానుఁడైన పరమాత్మ తాను సృష్టింప వలయునని ఆలోచించిన యనంతరము ఆ పరమాత్మనుండి ఋతము, సత్యము, రాత్రి, అహస్సు, లవణ క్షీర దధీత్యాది విశేషయుక్తమైన సముద్రము, తదనంతరము సంవత్సరోపలక్షితమైన సమస్తకాలము పుట్టెను. ఆ పరమేశ్వరుడు సర్వకాల విశేషములను సృజించుచు నిమేషాది యుక్తమైన సర్వప్రాణి జాతమునకు స్వామి యగుచు, సూర్యాది దేవతలను, పృథివ్యాది లోకములను, భోగవిశేషమును, పూర్వసృష్టియందు దేనికి ఏ రూపము కలదో, అట్టిదానిని అతిక్రమించక సంకల్పమాత్రముచే సంపాదించెను. స్రష్టవ్య పర్యాలోచన లక్షణమైన తపస్సునకు పిమ్మట పరమాత్మ నుండి పుట్టెనని పైని చెప్పఁబడినది. "స తపస్తప్త్వా । ఇదగ్ం సర్వమసృజత ।" "యస్య జ్ఞానమయం తపః" అను శ్రుతులు ఈ యర్థమునే చెప్పినవి. ఈ అఘమర్షణ సూక్తమును పఠించుచు ప్రాణయామమును చేయవలెను.

అఘమర్షణ సూక్తపఠన పూర్వక ప్రాణాయామానంతరము అవగాహనము చేయునప్పుడు పఠించవలసిన మూఁడు ఋక్కులను శ్రుతి యిచట చూపుచున్నది.

మూఁడు ఋక్కులు. యత్పృథివ్యాగ్ం రజః స్వమాన్తరిక్షే విరోదసీ । ఇమాగ్ం ।
స్తదాపో వరుణః పునాత్వఘమర్షణః । ఏష భూతస్య మధ్యే భువ
నస్య గోప్తా । ఏష పుణ్యకృతాం లోకానేష మృత్యోర్హిరణ్మయమ్ ।
ద్యావాపృథివ్యో ర్హిరణ్మయగ్ం సగ్ంశ్రితగ్ం సువః । స నః సువ
సగ్ంశాధి ॥ ఇతి ॥

అర్థము: పృథివ్యామ్ = భూమికి అధోభాగమైన పాతాళలోకము నందు, ఆన్తరిక్షే = అంతరిక్ష లోకమునం దంతటను, విరోదసీ = ద్యావాపృథువుల యందును, స్వం రజః = స్వకీయమైన పాపము, యత్ అస్తి = ఏది కలదో, తత్ = ఆ పాపమును, ఇమాన్ =ఆ పాపము నాచరించుచున్న ఈ మమ్ము, ఆపః = (ఉదకస్వామి యగుటచే) ఉదక స్వరూపుఁడును, అఘమర్షణః = పాపములను నశింపఁ జేయువాఁడునగు వరుణః = వరుణుఁడు, పునాతు = శోధించుఁగాక. ఏషః = ఈ వరుణుఁడు, భూతస్య = అతీతమును, మధ్యే వర్తమానమును, ఆగామియునగు, భువనస్య = భువనమునకు, గోప్తా = రక్షకుఁడు. ఏషః = ఈ వరుణుఁడు, పుణ్యకృతామ్ = జ్యోతిష్టోమాది పుణ్యకర్మలు చేసినవారికి, లోకాన్ = పుణ్యలోకములను (పాపినామ్ = పాపాత్ములకు), మృత్యోః = సర్వప్రాణి మారకుఁడైన యముని సంబంధియగు, హిరణ్మయమ్ = హిరణ్మయమనెడి లోకమును, (ప్రయచ్ఛతి = ఇచ్చుచున్నాఁడు). సువః = స్వర్గలోకము, ద్యావాపృథివ్యోః = ద్యావాభూములయందు, సంశ్రితమ్ = బాగుగ ఆశ్రితమైనది. హే వరుణ! = ఓ వరుణదేవా!, సః త్వమ్ = అటువంటి నీవు నః = మమ్ముఁగూర్చి, సువః = స్వర్గమును, సంశిశాధి = అనుగ్రహించుము.

తాత్పర్యము: విరోదసీ అను పదముచే ద్యావాపృథువులు ప్రత్యేకముగ చెప్పఁబడుటచే 'పృథివ్యామ్' అను పదముచే భూమికి అధోభాగమున ఉన్నట్టి పాతాళ లోకము అను నర్థము విన్నక చేయఁబడినది. పాతాళలోకమునందు, ద్యావాభూములందు, అంతరిక్షము నందును అంతట ఉన్నట్టి మాయొక్క పాపమును, ఆ పాపమును చేయునట్టి మమ్మును వరుణ దేవుఁడు శోధించుఁగాక. ఆ వరుణుఁడు జలాధిపతి కనుక ఉదక స్వరూపుఁడు. పాపములను నశింపఁజేయువాఁడు. ఇతఁడు అతీతము, వర్తమానము, ఆగామియునైన లోకమునకు రక్షకుఁడు. జ్యోతిష్టోమాది పుణ్యకర్మలు చేసినవారికి పుణ్యలోకములను, పాపులకు సర్వప్రాణి మారకుఁడైన యముని సంబంధియగు హిరణ్మయ మనెడి లోకమును ఇచ్చుచున్నాఁడు. స్వర్గలోకము ద్యావాభూము లందు ఆశ్రితమై యున్నది. ఓ వరుణదేవా! అటువంటి నీవు మాకు ఆ స్వర్గము ననుగ్రహించుము. ఈ మూఁడు ఋక్కులు అవగాహన సమయమున పఠించవలసినవి. అవగాహనము = నీటిలో మునుగుట.

ఈ పై మూఁడు ఋక్కులను పఠించుచు స్నానము చేసిన పురుషునకు ఆచమనమునకై ఇచట మంత్రము చెప్పఁబడుచున్నది.

మంత్రము. ఆర్ద్రం జ్వలతి జ్యోతిరహమస్మి । జ్యోతిర్జ్వలతి బ్రహ్మాహమస్మి ।

యోఽహమస్మి బ్రహ్మాహమస్మి । అహమస్మి బ్రహ్మాహమస్మి । అహమే ।

వాహం మాం జుహోమి స్వాహా ॥ ఇతి ॥

అర్థము: ఆర్ద్రమ్ = ఉదక రూపమైన ఆర్ద్రము, జ్వలతి = స్వాధిష్ఠాన చైతన్యముచే ప్రకాశించుచున్నది. జ్యోతిః = ఆ అధిష్ఠాన చైతన్య రూపమైన జ్యోతిస్సు, అహమ్ = నేను, అస్మి = అగుచున్నాను. దేహేంద్రియముల నుండి వేఱుచేయఁబడిన నాకు ఆ జలాధిష్ఠాన చైతన్యమే స్వరూపమని అర్థము. జ్యోతిర్జ్వలతి = 'జ్యోతిర్జ్వలతి' అను వాక్యముచే చెప్పఁబడిన జ్యోతిస్సు బ్రహ్మ = బ్రహ్మయే. అతః = ఈ కారణమువలన, బ్రహ్మ అహమ్ అస్మి = 'జ్యోతిరహమస్మి' అను వాక్యముచే 'బ్రహ్మాహమస్మి = 'నేను బ్రహ్మ (నగుచున్నాను) నైతిని' అని చెప్పఁబడిన దైనది. పురా = పూర్వము, యః అహమ్ అస్మి = ఏ జీవుఁడనై ఉంటినో, ఇదానీమ్ = ఇప్పుడు, సః ఏవ అహమ్ = ఆ జీవుఁడనే అయిన నేను బ్రహ్మనైతిని. అహమస్మి బ్రహ్మాహమస్మి = పూర్వసిద్ధమే అయిన బ్రహ్మస్వరూపత్వమును ఇప్పుడు అనుభవించువాఁడ నైతిని. అహమేవ అహమ్ = అటువాఁడనే అయిన నేను, మామ్ = జలరూపమైన నన్ను, జుహోమి = ఉదరాగ్నియందు ఉంచుచున్నాను.

తాత్పర్యము: ఉదక రూపమైన ఆర్ద్రము స్వాధిష్ఠాన చైతన్యముచే ప్రకాశించుచున్నది. నేను ఆ అధిష్ఠాన చైతన్యరూప జ్యోతిస్సు నైతిని. దేహేంద్రియాదుల కంటె వేఱుచేయఁబడిన నాయొక్క రూపము ఆ జలాధిష్ఠాన చైతన్యమే. ఈ యర్థమే జ్యోతిర్జ్వలతీత్యాది వాక్యముచే ప్రతిపాదించఁబడుచున్నది. ఏ జ్యోతిస్సు ప్రకాశించుచున్నదని చెప్పఁబడినదో ఆ జ్యోతిస్సు బ్రహ్మయే. ఇందువలన "జ్యోతిరహమస్మి" అను వాక్యముచే "బ్రహ్మాహమస్మి = 'నేను బ్రహ్మ నైతి'నని చెప్పఁబడినదైనది. పూర్వసిద్ధమైన జీవాత్మ స్వరూపమును నశింపఁజేసి బ్రహ్మత్వ లక్షణమైన రూపాంతరము యొక్క ప్రాప్తి అగుటలేదు. మఱేమనఁగా- పూర్వము ఏ నేను జీవుఁడనుగా ఉంటినో, ఆ జీవుఁడనే ఇప్పుడు బ్రహ్మనైతిని. యథార్థముగ బ్రహ్మయే అయిన నాయందు అజ్ఞానము వలన జీవత్వ మారోపించఁబడినది. ఆ అజ్ఞానము వివేకముచే తొలఁగించఁబడఁగా యథార్థముగ పూర్వసిద్ధమే అయిన బ్రహ్మస్వరూపము నిప్పుడు అనుభవించువాఁడ నైతిని. కాని నూతనమైన బ్రహ్మత్వము మాత్రము రాలేదు. ఆ కారణమువలన బ్రహ్మభావానుభవ సమయమందు కూడ పూర్వపు నేనే ఉంటిని. అటువంటి నేను జలరూపమైన నన్ను ఉదరాగ్నియందు ఉంచుచున్నాను. స్వాహా శబ్దము హవిష్ప్రదాన వాచకము. దేహమునందుఁ గల దేవతలకై జలరూపమైన హవిస్సు ఈయఁబడినదని అర్థము. ఈ మంత్రమును పఠించుచు ఆచమనము చేయవలెను.

ఆచమనానంతరము మఱల స్నానము చేయునపుడు పఠించవలసిన మంత్రము ఇచట చెప్పఁబడుచున్నది.

మంత్రము. అకార్యకార్యవకీర్ణీ స్తేనో భ్రూణహా గురుతల్పగః ।

వరుణోఽపా మఘమర్షణ స్తస్మాత్పాపా త్ప్రముచ్యతే ॥ ఇతి ॥

అర్థము: అహమ్ = నేను, అకార్యకారీ = శాస్త్ర ప్రతిషిద్ధమైన కలంజ భక్షణాదికమును చేయుటకై శీలము కలవాఁడనైనను, అవకీర్ణీ = ప్రతిషిద్ధ స్త్రీగమనము కలవాఁడనైనను, స్తేనః = బ్రాహ్మణునియొక్క సువర్ణము నపహరించినవాఁడనైనను, భ్రూణహా = వేద వేదాంగ వేత్తయైన బ్రాహ్మణుని కాని, గర్భమును కాని నశింపఁజేసిన వాఁడనైనను, గురుతల్పగః = గురుభార్యను పొందినవాఁడనైనను, మామ్ = నన్ను, అఘమర్షణః = పాపవినాశకుఁడును, అపాం స్వామీ = ఉదకములకు స్వామియైన, వరుణః = వరుణ దేవుఁడు, తస్మాత్ పాపాత్ = ఆ సర్వపాపము నుండి, ప్రముచ్యతే = ప్రకర్షగా విడిపించుచున్నాఁడు (విడిపించుఁగాక).

తాత్పర్యము: నేను అకార్యకారీత్యాది విశేషణ విశిష్టుఁడనైనను నన్ను పాప వినాశకుఁడు, ఉదకస్వామియునగు వరుణ దేవుఁడు ఆ సమస్త పాపము నుండియు విడిపించుఁగాక. ఒక మారు నీటిలో అవగాహనము చేసి ఆచమించిన యనంతరము రెండవ పర్యాయము జలమున అవగాహనము చేయునపుడు ఈ మంత్రమును పఠించవలెను.

రహస్య పాపక్షయమునకై ఇచట స్నానమంత్రము చెప్పఁబడు చున్నది.

మంత్రము. రజో భూమిస్త్వ మాగ్ం రోదయస్వ ప్రవదన్తి ధీరాః ।

పునన్తు ఋషయః పునన్తు వసవః పునాతు వరుణః పునాత్వఘమర్షణః ॥ ఇతి ॥

అర్థము: అహమ్ = నేను, రజోభూమిః = పాపమునకు స్థానభూతుఁడను. హే దేవ! = ఓ దేవా!, త్వ (త్వమ్) = నీవు, (తత్పాప ఫలభూతయా = ఆ పాపమునకు ఫలమైన, యాతనయా = బాధచే) మామ్ = నన్ను, రోదయస్వ = రోదింపఁజేయుము (ఏడ్పించుము). "ఋషయః = వసిష్ఠాది మహర్షులు, ఏనమ్ = ఈ స్నానము చేసినవానిని, పునన్తు = శోధింతురు గాక. వసవః = అష్టవసువులు, పునన్తు. వరుణః = వరుణ దేవుఁడు, పునాతు = శోధించుఁగాక. అఘమర్షణః = పాపనాశకుఁడైన ఇతర దేవుఁడు కూడ, పునాతు = శోధించుఁగాక. ఇతి = అని, ధీరాః = బుద్ధిమంతులైన శాస్త్రపారంగతులు, ప్రవదన్తి = ప్రకర్షతో చెప్పుచున్నారు.

తాత్పర్యము: ఓ యమదేవా! నేను పాపమునకు స్థానభూతుఁడను (పాపాత్ముఁడను). కావున తత్పాపఫలమైన యాతనచే నన్ను రోదింపఁజేయుము. ఈ విధముగ చేయుట నీకు ఉచితమే కాని, శాస్త్రపారంగతులైన బుద్ధిమంతులు ఈ విధముగ ప్రకర్షగ చెప్పుచున్నారు. ముఖ్యులైన వసిష్ఠాది మహర్షులు, అష్టవసువులు, వరుణుఁడు, పాపవినాశకుఁడైన ఇతర దేవుఁడును ఈ స్నానము చేసిన పురుషుని శోధింతురు (పవిత్రుని చేయుదురు). ఓ యమదేవా! ఈ విధముగ ధీరులైన మహాపురుషులచే అనుగ్రహించఁ బడినవాఁడ నగుట వలన ఋష్యాదులచే పవిత్రీకృతుఁడనైన నన్ను నీవు కూడ బాధించక అనుగ్రహించుము.

స్నానానంతరము జపించవలసిన మంత్రము చెప్పఁబడుచున్నది-

మంత్రము. అక్రాన్త్సముద్రః ప్రథమే విధర్మఞ్జనయన్ప్రజా భువనస్య రాజా ।

వృషా పవిత్రే అధి సానో అవ్యే బృహత్సోమో వావృధే సువాన ఇన్దుః ॥ ఇతి ॥

అర్థము: భువనస్య = లోకమునకు, రాజా = స్వామియు, వృషా = కోరికలను వర్షించువాఁడునగు, సముద్రఃపరమాత్మ, విధర్మన్ = ప్రాణులు అనుష్ఠించిన వివిధ ధర్మములు కల, ప్రథమే = సృష్టికి ఆదికాలమునందు, ప్రజాః = ప్రజలను, జనయన్ = సృజించుచు, ఆక్రాన్ = సర్వజగత్తు నాక్రమించెను (వ్యాపించెను). సువానః = జీవుల ధర్మా ధర్మములకు ప్రేరకుఁడును, ఇన్దుః = ఫలము నొసఁగుటచే ఆహ్లాదకరుఁడునగు సోమః = పరమాత్మ, పవిత్రే = శుద్ధమైనదియు., అధి = అధికమైనదియు, అవ్యే = ధ్యానము చేయువారిని పాలించుటయందు హేతు వైనదియునగు, సానో (సానౌ) = హృదయ పుండరీకమునందు, బృహత్ = బ్రహ్మ యగునట్లుగా వావృధే = వృద్ధి నొందెను.

తాత్పర్యము: పరమాత్మ సృష్టియొక్క ఆదికాలమునందు ప్రజలను సృష్టించుచు సర్వజగత్తును వ్యాపించెను. ఆ పరమాత్మ సముద్రమువలె ప్రౌఢుఁడు, లేదా, సంమోదాఖ్య పరమానంద స్వభావుఁడు, కనుక ఇచట సముద్ర శబ్దము చెప్పఁబడినాఁడు. పూర్వకల్పే ప్రాణిభిః అనుష్ఠితాః వివిధాః ధర్మాః యస్మిన్ కాలే స్వఫలదానార్థమ్ ఉద్బోధ్యన్తే సోకయం విధర్మా = పూర్వకల్పమునందు ప్రాణులు అనుష్ఠించిన వివిధ ధర్మములు సృష్ట్యాదికాలమునందు స్వఫలము నొసఁగుటకై ఉద్బోధించఁబడునని వ్యుత్పత్త్యర్థము. పరమాత్మ లోకమునకు పాలకుఁడగుటచే రాజా. భక్తుల కామములను వర్షించువాఁడు.

హిమవంతుని పుత్రియైన గౌరి బ్రహ్మవిద్యాభిమాని రూప యగుటచే గౌరీవాచకమైన ఉమాశబ్దము బ్రహ్మ విద్యకు ఉపలక్షక మగుచున్నది. తవలకారోపనిషత్తునందు బ్రహ్మ విద్యామూర్తి ప్రస్తావమున బ్రహ్మ విద్యామూర్తి "బహుశోభమానా ముమాం హైమవతీం తాం హోవాచ" = 'బహుశోభమానయు హైమవతియునగు ఉమను ఆ బ్రహ్మవిద్యనుగా చెప్పెను గదా' అని పఠించఁబడెను. ఆ బ్రహ్మవిద్యా విషయుఁడైన పరమాత్మ ఉమాసహితుఁడగుట వలన సోముఁడయ్యెను. ఆ సోముఁడు జీవుల యొక్క ధర్మాధర్మములను ప్రేరణ చేయువాఁడు. ఫలము నొసఁగుటచే చంద్రునివలె ఆహ్లాద హేతువు అట్టి సోముఁడు హృదయ పుండరీకమునందు బృహత్తుగా (బ్రహ్మ యగునట్లుగా) వృద్ధినొందెను.

పర్వత పార్శ్వభాగ వాచకమైన సానుశబ్దమునకు హృదయ పుండరీకమని అర్థము. ఎట్లనఁగా "బ్రహ్మగిరి రిత్యాచక్షతే" అను శ్రుతి బ్రహ్మావబోధ యోగ్యమైన దేహము గిరి యని చెప్పుచున్నది. తదవయవమైన సానువనఁగా హృదయ పుండరీకమని యర్థము. ఆ హృదయ పుండరీకము బాహ్యదేహావయవములవలె ఉచ్ఛిష్టస్పర్శాది దోషములు లేనిదగుటచే శుద్ధ (పవిత్ర)మైనది. పురుషార్థ హేతువైన ధ్యానమునకు స్థాన మగుటవలన ఇతరావయవములకంటె అధికమైనది. కనుకనే ధ్యానించువారిని రక్షించుటయందు హేతు వగుటవలన అవ్యము. స్నానానంతరము ఈ మంత్రమును జపించవలెను.

అనంతరము అనిష్ట పరిహారమునకై జపించవలసిన మంత్రములు (ఋక్కులు) చెప్పఁబడుచున్నవి.

ప్రథమ ఋక్కు. జాతవేదసే సునవామ సోమమరాతీయతో నిదహాతి వేదః ।

స నఃపర్షదతి దుర్గాణి విశ్వా నావేవ సిన్ధుం దురితాత్యగ్నిః ॥ ఇతి ॥

అర్థము: జాతవేదసే = ఉత్పన్నములైన జ్ఞానములు కల అగ్ని కొఱకు, సోమమ్ = లతాత్మకమైన సోమమును, సునవామ = యాగకాలమందు అభిషుతముగా చేయుదుము. వేదః = అగ్ని, అరాతీయతః = మా యందు శత్రుత్వమును అభిలషించుచున్న శత్రువులను, నిదహాతి = మిక్కిలి భస్మముగా చేయుచున్నాఁడు (చేయుఁగాక). కిం చ = మఱియు, నః = ఆ అగ్ని, నః = మాయొక్క, విశ్వా(ని) దుర్గాణి = సమస్తములైన ఆపదలను, అతిపర్షత్ = అతిశయముగ నశింపఁజేసెను. కిం చ = మఱియు, నావికః = నావికుఁడు, నావా = నావచేత, సిన్ధుమ్ ఇవ = సముద్రమునువలె, అగ్నిః = అగ్ని, దురితా(ని) = పాపములను, అతి తారయతి = అతిశయముగ తరింపఁజేయు చున్నాఁడు.

తాత్పర్యము: వేదాంసి = వేదనాని = జ్ఞానాని. జాతాని = ఉత్పన్నాని, వేదాంసి = జ్ఞానాని యస్మాదగ్నేః, జాతవేదాః = అగ్నిః. వేదస్సు లనఁగా జ్ఞానములు. అగ్ని నుండి జ్ఞానములు ఉత్పన్నము లగును కనుక జాతవేదసుఁ డనఁగా అగ్నియని అర్థము. ఆధానముచే అగ్ని సంస్కరించఁ బడినప్పుడు అనంతరము అప్పుడప్పుడు కర్తవ్య విషయములైన జ్ఞానములు కలుగును. యాగకాలమునందు అట్టి అగ్ని కొఱకు సోమలతను అభిషవము చేయుదుము. స్వయం సర్వం వేత్తీతి వేదః = అగ్ని. అట్టి అగ్ని మమ్ము శత్రువులనుగ తలఁచునట్టి విరోధులమ మిక్కిలిగ దహింపఁజేయు చున్నాఁడు. ఆ యగ్ని మా యాపదల నన్నిటిని అతిశయముగ నశింపఁజేసెను. మఱియు నావికుఁడు నావచే సముద్రమును తరింపఁజేయు విధముగ అగ్ని పాపముల నతిశయముగ తరింపఁజేయుచున్నాఁడు. అనిష్ట వరిహారమునకై జపించవలసిన ఋక్కులలో (మంత్రములలో) ఇది ప్రథమ ఋక్కు.

ద్వితీయ ఋక్కు. తామగ్నివర్ణాం తపసా జ్వలన్తీం వైరోచనీం కర్మఫలేషు జుష్టామ్ ।

దుర్గాం దేవీగ్ం శరణమహం ప్రపద్యే సుతరసి తరసే నమఃస్వాహా ॥ ఇతి ॥

అర్థము: అగ్నివర్ణామ్ = అగ్ని సమాన వర్ణము కలదియు, తపసా = స్వకీయ సంతాపముచే, జ్వలన్తీమ్ = మా శత్రువులను దహింపఁజేయు చున్నదియు, వైరోచనీమ్ = విశేషముగ స్వయముగనే ప్రకాశించునట్టి పరమాత్మ సంబంధినియు, కర్మఫలేషు = కర్మఫలములైన స్వర్గ పశు పుత్రాదులు నిమిత్తము లగుచుండఁగా, జుష్టామ్ = ఉపాసకులచే సేవించఁబడినదియు, తామ్ = నవదుర్గ కల్పాదులైన మంత్రశాస్త్రములందు ప్రసిద్ధి చెందినదియునగు, దుర్గాం దేవీమ్ = దుర్గాదేవిని, అహమ్ = నేను, శరణం ప్రపద్యే = శరణు చొచ్చుచున్నాను.

హే సుతరసి! = సంసార తరణమునందు హేతువైన ఓ దేవీ!, తరసే = తరింపఁ జేయునట్టి నీకొఱకు, నమః = నమస్కారము, అస్తు = అగుఁగాక.

తాత్పర్యము: దుర్గాదేవి నవదుర్గా కల్పాదులైన మంత్రశాస్త్రములందు ప్రసిద్ధి చెందినది. ఆమె అగ్నితో సమానమైన వర్ణము కలది. తన అధికమైన తాపముచే మా శత్రువులను దహింపఁజేయునది. పరమాత్మ విశేష స్వయంప్రకాశము కలవాఁడు. దుర్గాదేవి ఆ పరమాత్మచే చూడఁబడుటచే అట్టి పరమాత్మ సంబంధినియైనది. కర్మలకు ఫలములు స్వర్గ పశుపుత్రాదులు. ఆ కర్మఫలముల నిమిత్తము దుర్గ ఉపాసకులచే సేవింపఁబడు నట్టిది. అట్టి దుర్గాదేవిని నేను శరణుచొచ్చుచున్నాను. బాగుగ సంసారమును తరింపఁజేయుటయందు హేతువైన ఓ దుర్గాదేవీ! తరింపఁజేయునట్టి నీకు నమస్కారము. ఇది ద్వితీయ ఋక్కు.

తృతీయ ఋక్కు. అగ్నే త్వం పారయా నవ్యో అస్మాన్స్వస్తిభిరతి దుర్గాణి విశ్వా।
పూశ్చ పృథ్వీ బహులా న ఉర్వీ భవా తోకాయ తనయాయ శంయోః ॥ ఇతి ॥

అర్థము: హే అగ్నే! = ఓ అగ్నీ!, నవ్యః = స్తుతింపఁదగిన, త్వమ్ = నీవు, అస్మాన్ = మమ్ము, స్వస్తిభిః = క్షేమకారులైన ఉపాయములచే, విశ్వా దుర్గాణి = సమస్తములైన ఆపదలను, అతి = అతిశయముగ లంఘింపఁజేసి, పారయా(య) = సంసారము యొక్క పరతీరమును పొందించుము. చ = మఱియు నః = మాయొక్క, పూః = నివాసయోగ్యమైన పురము, పృథ్వీ = విస్తీర్ణము, భవతు = అగుఁగాక. ఉర్వీ = సర్వ నిష్పాదన యోగ్యమైన భూమి, బహులా = అధికము, భవతు. త్వం చ = నీవును, తోకాయ = మా సంతానముకొఱకు, తనయాయ = అతని పుత్రుని కొఱకును, శంయోః = సుఖమిశ్రయితవు (సుఖమును కలుగఁజేయువాఁడవు), భవ = కమ్ము. భవ = భవ.

తాత్పర్యము: ఓ యగ్నీ! స్తోతార్హుఁడవైన నీవు మమ్ము క్షేమంకరములైన ఉపాయములచే సమస్తములైన ఆపదలను అతిశయముగ అతిక్రమింపఁజేసి సంసారము యొక్క ఆవలిదరిని పొందించుము. నీ యనుగ్రహమువలన మాకు నివాస యోగ్యమైన పురము విస్తీర్ణ మగుఁగాక. సర్వ నిష్పాదన యోగ్యమైన భూమి కూడ అధికమగుఁగాక. మా సంతానమునకు, ఆ సంతానము యొక్క సంతానమునకును సుఖమును కలుగఁజేయువాఁడవగుము. ఇది తృతీయ ఋక్కు.

చతుర్థ ఋక్కు. విశ్వాని నో దుర్గహా జాతవేదః సిన్ధుం న నావా దురితాతిపర్షి।
అగ్నే అత్రివన్మనసా గృణానోస్మాకం బోధ్యవితా తనూనామ్ ॥ ఇతి ॥

అర్థము: హే జాతవేదః! = ఓ అగ్నీ!, దుర్గహా = సమస్తములైన ఆపదలకు హంతకుఁడవైన నీవు, విశ్వాని దురితా = సర్వ పాపములను, నావా సిన్ధుం న = నావచేత సముద్రమునువలె, నః = మమ్ము అతిపర్షి = అతిశయముగ

తరింపఁజేయుచున్నావు. హే అగ్నే! = ఓ అగ్నీ!, అత్రివత్ = అత్రి శబ్దవాచ్యుఁడైన జీవన్ముక్తుఁడగు మహర్షివలె, మనసా = మనస్సుచే, గృణానః = సర్వప్రాణులకు సుఖమును భావన చేయుచు, అస్మాకం తనూనామ్ = మా శరీరములకు, అవితా = రక్షకుఁడవై, బోధి = సావధానుఁడ వగుము.

తాత్పర్యము: జాతవేదసుఁడవైన ఓ యగ్నీ! సమస్తములైన ఆపదలను పోఁగొట్టునట్టి నీవు సర్వపాపములను నావచే సముద్రమువలె అతిశయముగ తరింపఁజేయుము. ఓ యగ్నీ! ఆధ్యాత్మికము, ఆధిదైవికము, ఆధిభౌతికము అను మూఁడు విధములైన తాపములు లేనివాఁడగుటచే జీవన్ముక్తుఁడైన అత్రియను మహర్షి "ఆత్మౌపమ్యేన భూతానాం దయాం కుర్వీత మానవః" = 'తనతో సమానముగ మానవుఁడు సర్వప్రాణులను దయతో చూడవలెను' అను శాస్త్రము ననుసరించి "సర్వే చ సుఖినః సన్తు సర్వే సన్తు నిరామయాః" = 'అందఱు సుఖవంతులుగా నుండవలెను. అందఱును రోగరహితులైన యుండవలె'నని మనస్సుచే భావించెడివాఁడు. ఆ మహర్షివలె నీవు కూడ మనస్సుచే సర్వప్రాణులు సుఖవంతులుగాను, నిరామయులుగాను ఉండవలెనని భావన చేయుచు మా శరీరములకు రక్షకుఁడవై సావధానుఁడవు కమ్ము. ఇది చతుర్థ ఋక్కు.

పంచమ ఋక్కు. పృతనాజితగ్ం సహమాన -మ్ముగ్రమగ్నిగ్ం హువేమ పరమాత్సధస్థాత్।
స నః పర్షదతి దుర్గాణి విశ్వా క్షామద్దేవో అతి దురితాత్యగ్నిః ॥ ఇతి ॥

అర్థము: పృతనాజితమ్ = పరకీయ సేనలను జయించువాఁడును, సహమానమ్ = శత్రువులను తిరస్కరించువాఁడును, ఉగ్రమ్ = భీతిహేతువునగు, అగ్నిమ్ = అగ్నిని, పరమాత్ = ఉత్కృష్టమైన, సధస్థాత్ = తన భృత్యులతోఁ గూడ ఉన్నప్రదేశమునుండి, హువేమ = ఆహ్వానింతుము. నః = ఆ అగ్ని, నః = మాయొక్క, విశ్వా(ని) దుర్గాణి = సమస్తములైన ఆపదలను, అతి పర్షత్ = అతిశయముగ నశింపఁజేసెను. కించ = మఱియు, అగ్నిః దేవః = అగ్నిదేవుఁడు, క్షామత్ = మా యపరాధములను క్షమించుచున్నవాఁడై, అతిదురితా(ని) = అధికములైన పాపములను, అతిలజ్జయతి = అత్యంతము లంఘింపఁజేయు చున్నాఁడు.

తాత్పర్యము: మేము అగ్నిని ఉత్కృష్టమైనదియు భృత్యులతో కూడియుండినదియు నగు ఆవస్థాన ప్రదేశమునుండి ఆహ్వానింతుము. అగ్ని పరకీయ సేనలను జయించువాఁడు. కనుకనే శత్రువులను పరిభవించువాఁడు. భీతిహేతువు. అట్టి ఆ యగ్ని మా యాపదల నన్నింటిని నశింపఁజేసెను. ఆ యగ్ని దేవుఁడు క్షమించుచున్నవాఁడై అధికములైన (బ్రహ్మహత్యాది) పాతకములను అతిక్రమింపఁ జేయుచున్నాఁడు. ఇది పంచమ ఋక్కు.

షష్ఠ ఋక్కు. ప్రతోషి కమీధ్యో అధ్వరేషు సనాచ్చ హోతా నవ్యశ్చ నత్సి।
స్వాం చాగ్నే తనువం పిప్రయస్వాస్మభ్యం చ సౌభగ మాయజస్వ ॥ ఇతి ॥

అర్థము: హే అగ్నే! = ఓ అగ్నీ!, త్వమ్ = నీవు, అధ్వరేషు = యాగములందు, ఈడ్యః = స్తుతింపఁబడినవాఁడ వగుచు, కమ్ = సుఖమును, ప్రతోషి = విస్తరింపఁ జేయుచున్నావు. సనాత్ చ = కర్మఫలమునకు దాత

వగుచు కూడ హోతా = హోమనిష్పాదకుఁడవు. వన్యః చ = స్తుతింపఁబడిన వాఁడవగుచు కూడ, పత్నీ = యాగప్రదేశమునందు ఉంటున్నావు. అతః = ఈ కారణమువలన, హే అగ్నే! = ఓ అగ్నీ!, స్వాం చ తనువమ్ = స్వకీయ తనువును కూడ, ప్రీయస్వ = మా హవిస్సుచే తృప్తిపఱచుము. తతః = పిమ్మట అస్మభ్యం చ = మాకొఱకు కూడ, సౌభగమ్ = శోభన భాగ్యమును, ఆయజస్వ = అంతటను ఒసఁగుము.

తాత్పర్యము: ఓ అగ్నీ! నీవు యాగములందు స్తుతింపఁబడినవాఁడ వగుచు సుఖమును విస్తరింపఁజేయు చున్నావు. కర్మఫలము నొసఁగువాఁడ వగుచును హోమ నిష్పాదకుఁడ వగుచున్నావు. స్తుతింపఁబడినవాఁడ వగుచును యాగప్రదేశము నందు ఉంటున్నావు. ఓ యగ్నీ! ఈ కారణము వలన నీ శరీరమును తృప్తిపఱచుము. అనంతరము మాకును శోభన భాగ్యమును అంతటను ఒసఁగుము. ఇది షష్ఠ ఋక్కు.

కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యక దీపికావ్యాఖ్యయందు దశమ ప్రపాఠకమున నారాయణీయా పరనామధేయ యుక్తమైన యాజ్ఞిక్యుపనిషత్తునందు ప్రథమానువాకము సమాప్తము.

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే ద్వితీయోఽనువాకః

అనంతరము మహావ్యాహృతి సంజ్ఞకములైన హోమార్థ మంత్రములు చెప్పఁబడుచున్నవి.

1. మంత్రము. భూరగ్నయే పృథివ్యై స్వాహా భువో వాయవే కన్తరిక్షాయ స్వాహా ।
సువరాదిత్యాయ దివే స్వాహా భూర్భువః సువశ్చన్ద్రమసే దిగ్భ్యః
స్వాహా నమో దేవేభ్యః స్వధా పితృభ్యో భూర్భువః సువరోమ్ ॥ ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమప్రపాఠకే నారాయణోపనిషది ద్వితీయోఽనువాకః ।

వేదార్థదీపిక

అర్థము: భూరగ్నయే = భూః అను మంత్రముచే ప్రతిపాదంచఁబడిన అగ్ని కొఱకు, పృథివ్యై = తన్మంత్ర ప్రతిపాద్యమైన పృథివి కొఱకు, స్వాహా అస్తు = ఈ ద్రవ్యము బాగుగ హుత మగుఁగాక. భువః వాయవే = భువః అను మంత్రముచే ప్రతిపాదించఁబడిన వాయువు కొఱకు, అన్తరిక్షాయ = తన్మంత్ర ప్రతిపాద్యమైన అంతరిక్షము కొరకు స్వాహా అస్తు. సువః ఆదిత్యాయ = సువః అను మంత్రముచే ప్రతిపాదించఁబడిన ఆదిత్యుని కొఱకు, దివే = తన్మంత్ర ప్రతిపాద్యమైన దివికొఱకు, స్వాహా అస్తు. భూర్భువః సువః చన్ద్రమసే = భూర్భువః సువః అను మంత్రముచే ప్రతిపాదించఁబడిన చంద్రుని కొఱకు, దిగ్భ్యః = తన్మంత్ర ప్రతిపాద్యములైన దిక్కుల కొఱకు, స్వాహా అస్తు. దేవేభ్యః = దేవతలకొఱకు, నమః = నమస్కారము. పితృభ్యః = పితృదేవతల కొఱకు, స్వధా = నమస్కారము. భూర్భువః సువః = భూలోక భువోలోక సువర్లోకములందు, ఓమ్ (పాపరహితః భవామి) = పాపరహితుఁడ వగుచున్నాను.

తాత్పర్యము: భూరాది మంత్రములచే ప్రతిపాదించఁబడిన అగ్న్యాది దేవతలకు, ఆ మంత్రములచే ప్రతిపాదించఁబడిన పృథివ్యాదులకును ఈ ద్రవ్యము సుహుత మగుఁగాక. దేవతలకు నమస్కారము. పితృదేవతలకు స్వధా శబ్దార్థమైన నమస్కారము. స్వధా శబ్దము నుచ్చరించి నమస్కరించుట పితృదేవతలకు ప్రియమైనది. నేను భూరాది లోకత్రయమందు పాప రహితుఁడ నగుచున్నాను. అంగీకార వాచకమైన 'ఓమ్' అను శబ్దము అచ్చటచ్చట ఉచితార్థాంగీకారమును తెలియఁజేయుచున్నది. భూర్భువః సువరోమ్ అను నాలుగు పదములు అవ్యయములు. అవి వ్యస్త రూపమునను, సమస్త రూపమునను మంత్ర చతుష్టయ రూపత్వమును ప్రతిపాదించి అగ్న్యాది దేవతలను ప్రతిపాదించుచున్నవి. ఇచట ద్రవ్యవిశేషము ప్రత్యేకముగ చెప్పఁబడలేదు, కనుక హోమ సాధారణమైన ఆజ్యమే ద్రవ్యమని గ్రహించవలెను. ఫలవిశేషము చెప్పఁబడలేదు కనుక పాపక్షయము ఇచట సాధారణ ఫలమని తెలిసికొనవలెను. ఈ నాలుగు మంత్రములచే యథాశక్తి హోమము చేసి హోమాంతమున ప్రాఙ్ముఖుఁడై 'నమో దేవేభ్యః' అని దేవతలకు నమస్కారము చేయవలెను. పిమ్మట దక్షిణాభిముఖుఁడై 'స్వధా పితృభ్యః' అని పితృదేవతలకు నమస్కరించవలెను. స్వధా శబ్దము పితృప్రియమైన నమస్కారాద్యుపచార వాచకము. నారాయణుఁ డనెడి ఈశ్వరునిచేఁగాని, మునిచేఁగాని దృష్టమగుటచే ఈ ప్రపాఠకము నారాయణీయమైనది.

తైత్తిరీయారణ్యక వేదార్థ దీపికావ్యాఖ్య యందు దశమ ప్రపాఠకమున నారాయణీయాపర నామధేయ యుక్తమైన

యాజ్ఞిక్యుపనిషత్తు నందు ద్వితీయానువాకము సమాప్తము.

* * *

అనంతరము అన్ననమృద్ధికామునకు ఆ మంత్రములలోనే పాఠాంతరము చెప్పబడుచున్నది--

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమప్రపాఠకే నారాయణీయోపనిషది తృతీయోఽనువాకః।

మంత్రము. భూరన్నం మగ్నయే పృథివ్యై స్వాహా భువోన్నం వాయవే న్తరిక్షాయ।
స్వాహా నువరన్న మాదిత్యాయ దివే స్వాహా భూర్భువః నువరన్నం
చన్ద్రమసే దిగ్భ్యః స్వాహా నమో దేవేభ్యః స్వధా పితృభ్యో భూర్భువః
నువరన్నమోమ్ ॥ ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణీయోపనిషది తృతీయోఽనువాకః ॥ ౩ ॥

వేదార్థదీపిక

అర్థము: భూః = భూః అను మంత్రముచే ప్రతిపాదించబడిన, అగ్నయే = అగ్ని కొఱకు, పృథివ్యై = తన్మంత్ర ప్రతిపాద్యమైన పృథివికొఱకు, అన్నమ్ = అన్నద్రవ్యము, స్వాహా అస్తు = సుహుత మగుఁగాక. భువః వాయవే, అన్తరిక్షాయ, అన్నమ్, స్వాహా అస్తు. సువః, ఆదిత్యాయ, దివే, అన్నమ్, స్వాహా అస్తు. భూర్భువః సువః, చన్ద్రమసే, దిగ్భ్యః, అన్నమ్, స్వాహా అస్తు. దేవేభ్యః, నమః, అస్తు. పితృభ్యః, స్వధా, అస్తు. భూర్భువః సువః = భూలోక భువోలోక సువర్లోకములందు, అన్నమ్ = అన్న సమృద్ధివి, ఓమ్ (ప్రాప్నోమి) = పొందుచున్నాను. ఇందు భువః ఇత్యాది పదములకు అర్థము నుగమము. ఇందుఁగూడ పూర్వమువలెనే నాలుగు మంత్రము లున్నవి. భూరిత్యాది మంత్రమునకు అర్థము వ్రాయఁబడినది. మిగిలిన మంత్రములందుఁ గూడ ఆ విధముగనే సమన్వయము చేసికొనవలెను. అన్న సమృద్ధిని కోరునతఁడు ఈ మంత్రములచే అన్న (ద్రవ్య) మును హోమము చేయవలెను. శేషము ద్వితీయానువాకము నందువలెనే గ్రహించవలెను.

తాత్పర్యము: సులభము.

నారాయణోపనిషత్తు వందు తృతీయానువాకము సమాప్తము.

* * *

అనంతరము పూజాకామునకు మఱల మఱియొక పాఠము చెప్పబడుచున్నది.

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణీయోపనిషది చతుర్థోఽనువాకః।

మంత్రము. భూరగ్నయే చ వృథివ్యై చ మహతే చ స్వాహా భువో వాయవే చాన్త
రిక్షాయ చ మహతే చ స్వాహా నువరాదిత్యాయ చ దివే చ మహతే చ
స్వాహా భూర్భువః నువశ్చన్ద్రమసే చ నక్షత్రేభ్యశ్చ దిగ్భ్యశ్చ మహతే
చ స్వాహా నమో దేవేభ్యః స్వధా పితృభ్యో భూర్భువః నువరోమ్ ॥ ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణీయోపనిషది చతుర్థోఽనువాకః ॥ ౪ ॥

వేదార్థదీపిక

అర్థము: భూరగ్నయే = 'భూః' అను మంత్రముచే ప్రతిపాదించబడిన అగ్నికొఱకు, చ = ఆ అగ్నియొక్క సేవకునికొఱకు, వృథివ్యై = పృథివి కొఱకు, చ, మహతే = పూజ్యఁడైన హిరణ్యగర్భుని కొఱకు, చ = తత్సేవకుని కొఱకు, స్వాహా అస్తు = ఈ ద్రవ్యము సుహుత మగుఁగాక. భువః, వాయవే, చ, అన్తరిక్షాయ, చ, మహతే, చ, స్వాహా అస్తు. సువః, ఆదిత్యాయ, చ, దివే, చ, మహతే, చ, స్వాహా అస్తు. భూర్భువః సువః, చన్ద్రమసే, చ, నక్షత్రేభ్యః, చ, దిగ్భ్యః, చ, మహతే, చ, స్వాహా అస్తు. దేవేభ్యః, నమః, అస్తు. పితృభ్యః, స్వధా, అస్తు. భూః భువః సువః = భూలోక భువోలోక సువర్లోకములందు, మహః ఓమ్ = పూజను పొందెదను. మొదటి మంత్రమునందువలెనే అర్థమును సమన్వయము చేసికొనవలెను. చకారములచే తత్తద్దేవతల సేవకులైన దేవతలు చెప్పబడుచున్నారు.

తాత్పర్యము: తాత్పర్యమును ద్వితీయానువాకమునందువలె గ్రహించవలెను. స్పష్టము.

తైత్తిరీయారణ్యకమున దశమానువాకమున నారాయణోపనిషత్తు వందు చతుర్థానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణీయోపనిషది పఞ్చమోఽనువాకః ॥ ౫ ॥

మంత్రము. పాహి నో అగ్న ఏనసే స్వాహా। పాహి నో విశ్వవేదసే స్వాహా।

యజ్ఞం పాహి విభావసో స్వాహా। సర్వం పాహి శతక్రతో స్వాహా ॥ ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణీయోపనిషది పఞ్చమోఽనువాకః ॥ ౫ ॥

వేదార్థదీపిక

అవతారిక: పూర్వము "భూరగ్నయే" అను అనువాకమునందు సర్వసాధారణములును, పాపక్షయార్థములునై హోమమంత్రములు ఆమ్నాతము లైనవి. అనంతరము ప్రతిబంధ నివారణముచే ముముక్షువునకు జ్ఞానప్రాప్తి కొఱకు హోమ మంత్రములు చెప్పఁబడుచున్నవి.

అర్థము: హే అగ్నే! = ఓ యగ్నీ!, నః = మమ్ము, ఏనసే (ఏనసః) = జ్ఞాన ప్రతిబంధకమైన పాపమునుండి, పాహి = రక్షించుము. తుభ్యమ్ = నీకొఱకు, ఇదమ్ = ఈ ద్రవ్యము, స్వాహా అస్తు = బాగుగ హుతమగుఁగాక. = మాకు, విశ్వవేదసే = సర్వ తత్త్వజ్ఞాన సిద్ధికొఱకు, పాహి = తత్సాధన సంపాదనముచే పాలించుము. తదర్థమ్ = అందుకై, తుభ్యమ్ = నీకొఱకు, ఇదమ్, స్వాహా అస్తు. హే విభావసో! = విశేషముగ దీప్తియే ధనముగాఁగల ఓ యగ్నీ!, యజ్ఞమ్ = వివిదిషా హేతువుగ మాచే అనుష్ఠించఁబడుచున్న ఈ యజ్ఞమును పాహి = నిర్విఘ్నముగ సమాప్తిని పొందించి పాలించుము. తుభ్యమ్, ఇదమ్, స్వాహా అస్తు. హే శతక్రతో = శతసంఖ్యాకములైన యజ్ఞములను నిష్పన్నములుగాఁ జేసిన ఓ యగ్నీ!, సర్వమ్ = జ్ఞాన సాధనమైన గురుశాస్త్రాదికమును, పాహి = రక్షించుము. తుభ్యమ్, ఇదమ్, స్వాహా అస్తు.

తాత్పర్యము: ఓ యగ్నీ! జ్ఞాన ప్రతిబంధకమైన పాపమునుండి మమ్ము రక్షించుము. సమస్త తత్త్వజ్ఞాన సిద్ధికై తత్సాధన సంపాదనముచే మమ్ము పాలించుము. విశేషముగ దీప్తియే ధనముగాఁ గల ఓ యగ్నీ! వివిదిషా హేతువుగ మేము అనుష్ఠించుచున్న ఈ యజ్ఞమును నిర్విఘ్నముగ సమాప్తి చేసి పాలించుము. శతసంఖ్యాకములైన యజ్ఞములను నిష్పన్నములుగాఁ జేసిన ఓ యగ్నీ! జ్ఞాన సాధనమైన గురు శాస్త్రాదికమును రక్షించుము. ద్రవ్యము నీకు సుహుత మగుఁగాక. వివిదిష = బ్రహ్మతత్త్వమును తెలిసికొనవలె ననెడి ఇచ్ఛ. స్వాహా అను పదము అంతమునఁగల ఒక్కొక్క వాక్యము ఒక్కొక్క మంత్రము. అట్టి మంత్రములు ఇదీ నాలుగు కలవు. ముముక్షువు ప్రతిబంధ నివారణము ద్వారా జ్ఞానప్రాప్తికై ఈ నాలుగు మంత్రములను పఠించుచు ఆజ్యమును అగ్నియందు హోమము చేయవలెను.

పంచమానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణీయోపనిషది షష్ఠోఽనువాకః ।

మంత్రము. యశ్ఛన్దసామృషభో విశ్వరూప ఛన్దోభ్య ఛన్దాగ్ంస్యావివేశ ।

సతాగ్ం శిక్యః ప్రోవాచోపనిషదిన్ద్రో జ్యేష్ఠ ఇన్ద్రియాయ ఋషిభ్యో

సమో దేవేభ్యః స్వధా పితృభ్యో భూర్భువః సువరోమ్ ॥ ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణీయోపనిషది షష్ఠోఽనువాకః ॥ ౬ ॥

వేదార్థదీపిక

అవతారిక: అనంతర మిచట జ్ఞాన ప్రతిపాదక సర్వవేదాంత ప్రాప్తికామునిచే జపించవలసిన మంత్రము చెప్పఁబడుచున్నది.

అర్థము: యః = ఏ ప్రణవము, ఛన్దసామ్ = వేదములలో, ఋషభః = శ్రేష్ఠమో, విశ్వరూపః = సర్వజగదాత్మకమునో, తాదృశః = అటువంటి ప్రణవము, ఛన్దోభ్యః = వేదములనుండి, ప్రాదుర్భూతః = ప్రాదుర్భవించినదై, ఛన్దాంసి = గాయత్ర్యాది ఛందస్సులను, ఆవివేశ = ప్రవేశించెను. సతాం శిక్యః = సత్పురుషులు (జ్ఞానులు) పొందుటకు శక్యుఁడును, జ్యేష్ఠః = కారణ మగుటచే సర్వము కంటె ప్రథముఁడునగు, ఇన్ద్రః = పరమైశ్వర్య యుక్తుఁడైన పరమాత్మ, ఋషిభ్యః = ఋషులకై, ఇన్ద్రియాయ = జ్ఞానసామర్థ్యము కొఱకు, ఉపనిషత్ (ఉపనిషదమ్) = సర్వవేదాంత సిద్ధమైన బ్రహ్మవిద్యను, ప్రోవాచ = ప్రకర్షగ చెప్పెను. (అతః = ఈ కారణము వలన, తత్ప్రతిబన్ధ నివారణాయ = ఆ జ్ఞాన ప్రతిబంధముల నివారణమునకై), దేవేభ్యః = దేవతల కొఱకు, నమః = నమస్కారము, అస్తు = అగుఁగాక. పితృభ్యః = పితృదేవతలకొఱకు, స్వధా = పిత్ప్రియమైన నమస్కారము, అస్తు. భూర్భువః సువః = భూరాది లోకత్రయము నందుఁగల దేవతలను (వేదములను గాని), ఓమ్ పొందెదను.

తాత్పర్యము: 'ఓమ్' అను ప్రణవము వేదములలో శ్రేష్ఠమైనది. సర్వ జగత్స్వరూపము కూడ. అటువంటి ప్రణవము వేదముల నుండి ఆవిర్భవించినది. అనఁగా వేదసారముగా ప్రజాపతికి ప్రత్యక్షమైనదని యర్థము. ప్రణవము యొక్క వేదసారత్వము, జగదాత్మకత్వమును శిక్షావల్లియందు (సాంహిత్యుపనిషత్తునందు) వివరించఁ బడినవి. ఆ ప్రణవము మఱల గాయత్ర్యాది ఛందస్సులను ప్రవేశించినది. కనుక ప్రణవము ఛందశ్శబ్దోప లక్షితములైన మంత్రములందు ప్రయోక్తవ్యము. కనుకనే ప్రపంచసారము నందు "అస్య తు వేదాదిత్వా త్పూర్వమనూనాం ప్రయుజ్యతే హ్యోదౌ" = 'ఈ ప్రణవము వేదాది యగుటచే సర్వమనువులకు ఆదియందు ప్రయోగించఁ బడుచున్నది" అని చెప్పఁబడినది.

ప్రణవముచే ప్రతిపాదించఁబడుచున్న పరమాత్మ పరమైశ్వర్య యుక్తుఁడు. కర్మానుష్ఠాయుల చేతను, ఉపాసకులచేతను, జ్ఞానుల చేతఁగూడ పొందశక్యుఁడు. జగత్కారణ మగుటచే సమస్తముకంటె ప్రథముఁడు. అట్టి పరమాత్మ అంతర్ముఖులు, జిజ్ఞాసువులునైన ఋషులకు జ్ఞానసామర్థ్యమునకై సర్వవేదాంత సిద్ధమైన బ్రహ్మవిద్యను చెప్పెను. కావున నేను జ్ఞానప్రతిబంధ నివారణమునకై దేవతలను, పితృదేవతలను నమస్కరించుచున్నాను. లోకత్రయావస్థితులైన దేవతలను, లేదా- లోకత్రయావస్థితములైన వేదములను పొందుచున్నాను. ఈ రెండవ అర్థము ననుపరించియే కొందఱు "భూర్భువః సువశ్చన్ద ఓమ్" అని పఠించుచున్నారు.

నారాయణీయోపనిషత్తు నందు షష్ఠానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణీయోపనిషది సప్తమోఽనువాకః।

మంత్రము. నమో బ్రహ్మణే ధారణం మే అస్తునిరాకరణం ధారయితా భూయాస్తం

కర్ణయోః శ్రుతం మా చ్యోఢ్వం మమాముష్య ఓమ్ ॥ ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణీయోపనిషది సప్తమోనువాకః ॥ ౭ ॥

వేదార్థదీపిక

అవతారిక: గ్రహించఁబడిన వేదములను విస్మరించకుండుటకై జపించఁదగిన మంత్రము ఆమ్నాతమైనది.

అర్థము: బ్రహ్మణే = జగత్కారణమైన బ్రహ్మకొఱకు, నమః = నమస్కారము, అస్తు = అగుఁగాక. మే = నాయొక్క, చిత్తే = చిత్తమునందు, ధారణమ్ = గ్రంథ తదర్థ ధారణ సామర్థ్యము, అస్తు = ఉండుఁగాక. అనిరాకరణమ్ = విస్మరణము లేనివిధముగ, ధారయితా = గ్రంథ తదర్థముల ధారణము చేయువాఁడను, భూయాసమ్ = అగుదును గాక. అముష్య = ఈ విధముగ ప్రార్థించుచున్న, మమ =నా యొక్క, కర్ణయోః = కర్ణములందు, శ్రుతమ్ = శ్రుతమైన వేదశాస్త్రాదికమును, హే దేవాః! = ఓ దేవతలారా!, మా చ్యోఢ్వమ్ = నశింపఁ జేయకుఁడు. (తతః = అందువలన, అహమ్ = నేను, స్థిరం ధారణమ్ = స్థిరమైన ధారణమును), ఓమ్ = పొందెదను.

తాత్పర్యము: జగత్కారణమైన బ్రహ్మకు నమస్కారము. నా చిత్తమునందు ధారణ సామర్థ్యము ఉండుఁగాక. మఱపు లేనివిధముగ గ్రంథ తదర్థముల ధారణము చేయువాఁడ నగుదును గాక. ఓ దేవతలారా! ఈ విధముగ ప్రార్థించుచున్న నా యొక్క కర్ణములందు వినియున్న వేదశాస్త్రాదికమును నశింపఁజేయకుఁడు. అందువలన నేను స్థిరమైన ధారణమును పొందెదను.

నారాయణీయోపనిషత్తు నందు సప్తమానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణీయోపనిషది అష్టమోఽనువాకః

మంత్రము. ఋతం తపః సత్యం తపః శ్రుతం తపః శాన్తం తపో దానం తపో ।
యజ్ఞం తపో భూర్భువః సువర్ద్రహ్మైత దుపా స్స్యైతత్తపః ॥ ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణీయోపనిషది అష్టమోఽనువాకః ॥ ౮ ॥

వేదార్థదీపిక

అవతారిక: అనంతరము ఇచట శ్రుతి జ్ఞానసాధనమైన చిత్తైకాగ్ర్యరూప తపస్సును శ్రౌత స్మార్త సర్వకర్మ స్వరూపముగ ప్రశంసించుచున్నది. "మనసశ్చేన్ద్రియాణాం చ హ్యైకాగ్ర్యం పరమం తపః" = 'మనస్సు యొక్కయు, ఇంద్రియముల యొక్కయు ఏకాగ్రతయే శ్రేష్ఠమైన తపస్సని శ్రుతి చెప్పుచున్నది. లేదా- అట్టి తపస్సు సిద్ధించుటకై జపించవలసిన మంత్రము ఇచట చెప్పఁబడుచున్నది.

అర్థము: ఋతమ్ = మనస్సుచే యథార్థ వస్తు చింతనము, తపః = తపస్సు, భవతి = అగుచున్నది. సత్యమ్ = వాగింద్రియముచే యథార్థ భాషణము, తపః, భవతి. శ్రుతమ్ = వేదముయొక్క పూర్వోత్తర భాగములకు అవబోధలైన ఉభయ మీమాంసల శ్రవణము, తపః, భవతి. శాన్తమ్ = శాంతి (బాహ్యేంద్రియముల యొక్కయు, ఆభ్యంతరేంద్రియము యొక్కయు ఉపరతి), తపః, భవతి. దానమ్ = ధనములందు పరస్వత్వాపాదన పర్యంతమైన స్వత్వనివృత్తి, తపః, భవతి. యజ్ఞమ్ (యజ్ఞః) = అగ్నిహోత్రాదికమైన యజ్ఞము, తపః, భవతి. (ఏతత్ సర్వమ్ = ఇది యంతయు, అర్వాచీనం తపః = అర్వాచీన తపస్సు). భూః భువః సువః = భూ ర్భువ స్సువర్లోకాత్మకమైన, బ్రహ్మ = విరాడ్దేహరూపమైన బ్రహ్మను, హే ముముక్షో! = ఓ ముముక్షూ! ఉపాస్య = ఉపాసించుము. ఏతత్ = ఈ ఉపాసనము, తపః = ఉత్తమ తపస్సు, భవతి = అగుచున్నది.

తాత్పర్యము: ఋతము, సత్యము, శ్రుతము, శాంతము, దానము, యజ్ఞము అను నివి తపస్సు లనఁబడును. ఇవి అర్థమునందు స్పష్టముగ వివరించఁబడినవి. ఇది యంతయు ఆధునికమైన తపస్సు. ఓ ముముక్షూ! భూరాది లోకత్రయాత్మకము, విరాడ్దేహ రూపమునైన బ్రహ్మను ఉపాసించుము. ఈ ఉపాసనము ఉత్తమ తపస్సు. దానము = ధనమునందు తనకుఁగల స్వత్వమును పరిత్యజించి ఆ స్వత్వమును ఇతరుని యందు ఆపాదింపఁజేయుట. ముముక్షువు = మోక్షేచ్ఛ కలవాఁడు. ఉపాసనము = విజాతీయ ప్రత్యయ రహితము, సజాతీయ ప్రత్యయ ప్రవాహమునైనది. అనఁగా ఉపాసించునపుడు మనస్సు నందు ధ్యేయమైన బ్రహ్మ విషయమైన ఆలోచనల పరంపరయే ఉండవలెను. కాని, ఇతరములైన ఆలోచనలు ఉండకుండుటయని అర్థము.

నారాయణీయోపనిషత్తు నందు అష్టమానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణీయోపనిషది నవమోఽనువాకః ।

మంత్రము. యథా వృక్షస్య సంపుష్పితస్య దూరాద్గంధో వాత్యేవం పుణ్యస్య కర్మణో
దూరాద్గంధో వాతి యథాఽసిధారాం కర్తేఽవహితా మవక్రామేద్యద్యువే
హువే హ వా విహ్వదిష్యామి కర్తం పతిష్యామీత్యేవ మనృతా
దాత్మానం జుగుప్సేత్ ॥ ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణీయోపనిషది నవమోఽనువాకః ॥ ౯ ॥

వేదార్థదీపిక

అర్థము: (లోకే = లోకమునందు), యథా = ఏ విధముగ, సంపుష్పితస్య = బాగుగ వికసించిన పుష్పములతో కూడిన, వృక్షస్య = ఉద్యానమునందలి చంపక పాటల కేతకీ పుంన్నాగాది వృక్షము యొక్క, గంధః = సురభి(వాసన), దూరాత్ = దూరదేశమునుండి, వాతి = వాయువుతో కూడ వచ్చుచున్నదో, ఏవమ్ = ఈ విధముగ, పుణ్యస్య కర్మణః = జ్యోతిష్టోమాది పుణ్యకర్మ యొక్క, గన్ధః = సుగంధ సమానమైన సత్కీర్తి, దూరాత్ = దూరదేశమైన మనుష్య లోకమునుండి, వాతి = స్వర్గలోకము నందు పోవుచున్నది. కావున పుణ్యకర్మ అనుష్ఠించఁదగినది. ఇంతవఱకు పుణ్యకర్మకు దృష్టాంతము చెప్పఁబడినది. ఇఁక పాపకర్మకు దృష్టాంతము చెప్పఁబడుచున్నది.

యథా = ఏ విధముగ, కశ్చిత్ = ఒకానొక పురుషుఁడు, కర్తే = కూపాదికమైన అగాధమునందు, అవహితామ్ = పఱచఁబడిన, అసిధారామ్ = ఖడ్గధారను, అవక్రామేత్ = (ఖడ్గధార యొక్క పైని) పాదముచే నడచుటకు ప్రవర్తించునో, "యత్ యువే హు (యు) వే = మాటిమాటికి పాదమును ఖడ్గధారతో తాఁ కింతు నెడల, తదా = అప్పుడు, హ (అహమ్) = నేను, విహ్వదిష్యామి = విచలితుఁడను కాఁగలను. వా = లేదా కర్తం పతిష్యామి = కూపమునందు (అగాధము నందు) పడఁగలను. ఇతి = అని, ఏవమ్ = ఈ విధముగ, పాపే వర్తమానః పురుషః = పాపకర్మయందు ప్రవర్తించుచున్న పురుషుఁడు, విచారమేత్ = విచారించవలెను. ఈ దృశః = ఈ విధముగ విచారించిన పురుషుఁడు, అనృతాత్ = పాపమునుండి, ఆత్మానమ్ = ఆత్మను (తనను), జుగుప్సేత్ = నిందించుకొనవలెను.

తాత్పర్యము: లోకమునందు ఉద్యానమునందు బాగుగ వికసించిన పుష్పములతో కూడియున్న చంపక పాటల కేతకీ పుంనాగాది వృక్షముయొక్క సుగంధము దూరదేశము నుండి వాయువుతో కూడ ఏ విధముగ వచ్చుచున్నదో, ఆ విధముగనే జ్యోతిష్టోమాది పుణ్యకర్మ యొక్క సత్కీర్తి సుగంధ సమానమై దూరదేశమైన మనుష్యలోకము

నుండి స్వర్గలోకమునకు పోవుచున్నది. కావున పుణ్యకర్మ అమష్టేయము. ఇచట పుణ్యకర్మకు దృష్టాంతమ
చూపఁబడినది. ఇక పాపకర్మకు దృష్టాంతము చూపఁబడుచున్నది-

లోకమునందు రాజామాత్యాదుల వినోదమునకై ప్రవర్తించిన పురుషుఁడు వెదురుచెట్టు యొక్క అగ్ర
నిలిచి యుండుటకు తగిన ధీరుడైనను కూపాదికమైన అగాధమందు పఱచఁబడిన ఖడ్గధారపైని నడచుటక
ప్రవర్తించినచో, నేను పాదములను ఖడ్గధారకు తాఁకించి నడచినచో, పాదములు తెగి విచలితుఁడ నగుదున
లేదా- అగాధమునందు పడిపోవుదు'నవి యిట్లు విచారించునో, ఆ విధముగనే పాపకర్మయంద
ప్రవృత్తుఁడైన పురుషుఁడు "నేను అందఱకు తెలియునట్లు పాపమును చేసినచో లోకమునందు నిందితు
డ నగుదును. ఆ నింద రాకుండుటకై రహస్యముగ పాపమును చేసినచో నరకమునందు పడుదును" అ
విచారించి పాపకర్మ నుండి తనను (లోకధ్వయ భ్రంశ హేతువైన నా జన్మము నింద్యము అని) నిందించుక
నివారించుకొనవలెను. హువే అను పదమున హకారము వ్యత్యయముగ యకార స్థానమున పతితమైన
కొందఱు 'యువే యువే' అని పఠించుచున్నారు. యౌమి యౌమి అని అర్థము. 'హ' అను శబ్దము అవ
అను నర్థమును చెప్పుచున్నది. విహ్వాదిష్యామి = విహ్వాలిష్యామి. లకారస్థానమున వ్యత్యయముగ దకారము
పతితమైనది.

నారాయణోపనిషత్తు నందు నవమానువాకము సమాప్తము.

ప్రథమ ఖండము పరిసమాప్తము.

(ఇది కొన్ని పుస్తకములలో లేదు).

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణీయోపనిషది దశమోఽనువాకః ।

ప్రథమ ఋక్కు. అణోరణీయా న్మహతో మహీయానాత్మా గుహాయాం

నిహితోఽస్య జన్తోః । తమక్రతుం పశ్యతి వీతశోకో ధాతుః

ప్రసాదా న్మహిమానమీశమ్ ॥ ఇతి ॥

అవతారిక: నిషిద్ధ కర్మను వరిత్యజించి పూర్వోక్త ప్రశంసతో కూడిన పుణ్యకర్మ నమష్ఠించుటచే శుద్ధమైన అంతఃకరణము కలిగిన పురుషునకు తత్త్వము నుపదేశించుటకై ఈ యనువాక మారంభించఁ బడుచున్నది. అందు ఇది ప్రథమ ఋక్కు.

అర్థము: అణోః = పరమాణువుకంటె, అణీయాన్ = మిక్కిలి సూక్ష్ముఁడును, మహతః = మిక్కిలి పెద్దదియైన (విశాలమైన) ఆకాశ దిగాదికము కంటెను, మహీయాన్ = మిక్కిలి పెద్దవాఁడునగు, ఆత్మా = సచ్చిదానందరస స్వరూపుఁడైన పరమేశ్వరుఁడు, అస్య జన్తోః = దేవ మనుష్యాది రూప ప్రాణియొక్క, గుహాయామ్ = హృదయ పుండరీక మధ్యవర్తినియైన బుద్ధియందు, నిహితః = నిహితుఁడై (జ్ఞానోపలభ్యుఁడై) యుండెను. అక్రతుమ్ = సంకల్ప రహితుఁడును, మహిమానమ్ = అతిశయముగ మహనీయుఁడునగు, తమ్ ఈశమ్ = ఆ విధముగ ఉన్నటువంటి పరమేశ్వరుని, శమాది గుణయుక్తః పురుషః = శమ దమాది గుణ యుక్తుఁడగు పురుషుఁడు, ధాతుః = పరమేశ్వరుని యొక్క, ప్రసాదాత్ = అనుగ్రహము వలన, పశ్యతి = సాక్షాత్కారము చేసికొనుచున్నాఁడు. సః = అతఁడు, వీతశోకః భవతి = జన్మ మరణాది శోకరహితుఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: సచ్చిదానంద రసస్వరూపుఁడైన పరమేశ్వరుఁడు సర్వజగత్స్వరూపుఁ డగుటవలన ఆత్మ శబ్దముచే చెప్పఁ బడుచున్నాఁడు. ఆత్మ శబ్దము స్వరూపవాచిగ ప్రసిద్ధమైనది. మాయాకార్యమైన లౌకిక వ్యవహారమునందు సూక్ష్మముగా ప్రసిద్ధమైన ద్వ్యణుకాది పరమాణువు అణుశబ్దముచే చెప్పఁబడుచున్నది. ఆ కారణము వలన కూడ ఈ యాత్మ అతిశయముగ సూక్ష్ముఁడగుటచే అణీయాన్ అని చెప్పఁబడుచున్నాఁడు. ఆకాశ దిగాదులు పరిమాణాధిక్యము వలన లోకము నందు మహచ్ఛబ్దవాచ్యము లైనవి. ఈ పరమాత్మ ఆ ఆకాశాదులకంటెను అతిశయముగ అధికుఁ డగుటవలన మహీయాన్ అని చెప్పఁబడుచున్నాఁడు. పరమాణు ద్వ్యణుకాదులు అస్మదాదులకు ప్రత్యక్షములు కాకున్నను, యోగిజనుల చక్షువులకు గమ్యము లగును. ఆత్మ మాత్రము యోగిజన చక్షువులకు కూడ గమ్యమానుఁడగుట లేదు కనుక పరమాత్మకు అణీయస్త్వము చెప్పఁబడినది. ఆకాశ దిగాదులు ఒక బ్రహ్మాండమునందు ఉండుటవలనను, అటువంటి లక్ష కోటి బ్రహ్మాండములకుఁ గూడ పరబ్రహ్మ అధిష్ఠాన మగుటచే పరమాత్మకు మహీయస్త్వము చెప్పఁబడినది.

అటువంటి పరమాత్మ ఈ దేవ మనుష్యాది రూపమైన ప్రాణి (జంతువు) యొక్క బుద్ధియందు జ్ఞా
గోచరుఁడగును. గుహ యనఁగా హృదయ పుండరీక మధ్యవర్తినియైన బుద్ధియని అర్థము. "గుహా
సంవరణే" అను ధాతువునుండి గుహా శబ్దము ఉత్పన్నమైనది. బుద్ధి హృదయ పుండరీకముచే సంవృతమై
యుండుటచే హృదయ పుండరీక మధ్యవర్తిని యని చెప్పఁబడినది. బుద్ధియందు నిహితుఁడని చెప్పుట
వలన పరమాత్మ బుద్ధియందు ఆధేయుఁడని చెప్పరాదు. పరమాత్మ సర్వజగదాధారుఁడు కనుక బుద్ధియం
విద్యచే ఉపలభ్యమానుఁడని యర్థము. ఆ విధముగ అవస్థితుఁడైన పరమాత్మను శమాది గుణ యుక్తుఁడై
అధికారి జగద్విధాతయగు పరమేశ్వరుని అనుగ్రహము వలన సాక్షాత్కారము చేసికొనుచున్నాఁడు.

ఆ పరమేశ్వరుఁడు సంకల్ప రహితుఁడు. స్వన్నపానాది భోగజాతము సమీచీనమని సంకల్పము చేయు
జీవునకే కాని, ఈశునకు లేదు. సంకల్ప హేతుభూతాంతఃకరణోపాధియు ఈశునకు లేదు. కనుక
నిరుపాధికుఁ డగుటవలన అతిశయముగ మహనీయుఁడు. ఇటువంటి పరమేశ్వరుని సాక్షాత్కరించుకొన్న
యతఁడు జన్మ మరణాది శోక రహితుఁడగును.

2. ఋక్కు. సప్త ప్రాణాః ప్రభవన్తి తస్మాత్సప్తార్చిషః సమిధః సప్త జిహ్వాః ।
సప్త ఇమే లోకా యేషు చరన్తి ప్రాణా గుహాశయా నిహితాః సప్త సప్త ॥ ఇతి ॥

అవతారిక: శుద్ధాంతఃకరణములచే పరమాత్మ తెలియఁదగిన వాఁడని పూర్వము చెప్పఁబడినది. ఆ పరమాత్మకు శాఖాచం
న్యాయమున ఉపలక్షణమునకై జగత్కారణత్వము ఈ ఋక్కునందు చెప్పఁబడుచున్నది.

అర్థము: తస్మాత్ = మాయా విశిష్టుఁడైన ఆ పరమాత్మ నుండి, సప్త ప్రాణాః = సప్త సంఖ్యాకములైన చక్షురా
ప్రాణములు, ప్రభవన్తి = పుట్టుచున్నవి. సప్త అర్చిషః = సప్త సంఖ్యాకములైన స్వ స్వ విషయ ప్రకా
శక్తులు, సప్త సమిధః = ఆ అర్చిస్సులచే గ్రహింపఁబడుటచే సప్త సంఖ్యాకములైన విషయములు, జిహ్వాః =
అగ్ని యొక్క జిహ్వాలు సప్త సంఖ్యాకములును, తస్మాత్, ప్రభవన్తి, యేషు = ఏ లోకములందు, ప్రాణా
చరన్తి = దేవ మనుష్యాది శరీరములందలి ప్రాణములు చరించుచున్నవో, ఇమే సప్త లోకాః = ఈ స
సంఖ్యాకములైన భూరాది లోకములు, తస్మాత్, ప్రభవన్తి, గుహాశయాత్ = పరమేశ్వరుని నుండి, ఉత్పన్నా
= పుట్టిన మహర్షులు, సప్త = సప్త సముద్రములు మొదలగునట్టి, సప్త = సప్త సంఖ్యాకములైన పదా
విశేషములు, నిహితాః = అచ్చటచ్చట అవస్థాపితములై ఉన్నవి.

తాత్పర్యము: "సప్త వై శీర్షణ్యాః ప్రాణాః" అని శ్రుతి చెప్పుటవలన శిరస్సునందలి సప్తచ్ఛిద్రము లందుఁగల సప్త సంఖ్యాకములై
చక్షురాది ప్రాణములు మాయాశక్తి విశిష్టుఁడైన పరమేశ్వరుని నుండి పుట్టుచున్నవి. రెండు నేత్రములు
రెండు శ్రోత్రములు, రెండు నాసికలు, ఒక వాక్కు- మొత్తము సప్త సంఖ్యాకములైనవి. ఆ చక్షురాదు
యొక్క స్వ స్వ విషయ ప్రకాశన శక్తులు సప్త సంఖ్యాకములు. అనఁగా- నేత్రము ఒక వస్తువును చూచునప్పు
ఆ చక్షురింద్రియమునకు ఆ రూపము విషయ మగుచున్నది. ఆ విషయమును ప్రకాశింపఁజేయు

చక్షువునకు ఉండును. చక్షువులు రెండు కనుక శక్తులు కూడ రెండు ఉండును. ఈ విధముగనే శ్రోత్రము
శబ్దమును వినును. ఆ శబ్దము ఆ శ్రోత్రమునకు విషయము. ఆ విషయమును ప్రకాశింపఁ జేయు శక్తి ఆ
శ్రోత్రమునకు ఉండును. శ్రోత్రములు రెండు కనుక శక్తులు కూడ రెండు ఉండును. నాసిక గంధమును
గ్రహించుచున్నది. కనుక నాసికకు గంధము విషయము. గంధమును గ్రహించు శక్తి నాసికకు ఉండును.
నాసికలు రెండు కనుక వాని శక్తులు కూడ రెండు. ఈ విధముగ చక్షురాదులకు స్వ స్వ విషయ ప్రకాశన
శక్తులు సప్తసంఖ్యాకము లగుచున్నవి. ఈ సప్త సంఖ్యాకములైన అర్చిస్సులు (శక్తులు) ఆ పరమేశ్వరుని
నుండి పుట్టుచున్నవి.

చక్షురాదులచే గ్రహింపఁబడు విషయములు కూడ సప్త సంఖ్యాకములే. విషయములచే ఇంద్రియములు
ప్రకాశ యుక్తములుగా చేయఁబడుచున్నవి. ఒక చక్షురింద్రియమునకు గోలక భేదముచే ద్విత్వము
వీర్పడినవిధముగ రూపమునకు కూడ వామ దక్షిణ రూప గ్రాహక చక్షుర్వృత్తి భేదము వలన ద్విత్వము
లభించుచున్నది. ఈ విధముగ సప్త సంఖ్యాకములైన చక్షురాదులకు సప్త సంఖ్యాకములైన విషయములు
వీర్పడుచున్నవి. అవి మాయా విశిష్టుఁడైన ఆ పరమేశ్వరుని నుండి పుట్టుచున్నవి. లేదా సప్తసంఖ్యను జిహ్వా
శబ్దముతో సమన్వయము చేసినచో జిహ్వాలు సప్త సంఖ్యాకము లగును. అగ్నికి సప్త జిహ్వాలు కలవు. అగ్ని
జిహ్వాలకు సప్తత్వము ఆథర్వణికులచే ఈ విధముగ ఆమ్నాతమైనది--

"కాలీ కరాలీ చ మనోజవా చ సులోహితా చాపి సుధూమ్రవర్ణా ।
స్ఫులిఙ్గినీ విశ్వరుచీ చ దేవీ లేలాయమానా ఇతి సప్త జిహ్వాః" ॥

ఇవి యన్నియు పరమేశ్వరుని నుండి పుట్టుచున్నవి.

దేవ మనుష్యాది శరీరములందలి ప్రాణములు సంచరించు ప్రదేశములైన భూరాది సప్త సంఖ్యాక
లోకములు ఆ మాయావిశిష్ట పరమేశ్వరుని నుండి పుట్టుచున్నవి. గుహ యనఁగా బుద్ధి. గుహాయాం శేతే =
ఉపలభ్యతే ఇతి గుహాశయః. బుద్ధియందు ఉపలభ్యమానుఁడు పరమేశ్వరుఁడు. ఆ పరమేశ్వరుని నుండి
పుట్టిన మహర్షులు, సప్త సముద్రములు ఇత్యాదులైన సప్త పదార్థములు అచ్చటచ్చట అవస్థాపితములై
యున్నవి.

3. ఋక్కు. అతః సముద్రా గిరయశ్చ సర్వేస్మాత్స్యన్దన్తే సిన్ధవః సర్వరూపాః ।
అతశ్చ విశ్వా ఓషధయో రసాశ్చ యేనైష భూతస్తిష్ఠన్నన్తరాత్మా ॥ ఇతి ॥

అర్థము: సముద్రాః = క్షీరసముద్రము మొదలగు సముద్ర విశేషములు, గిరయః చ = మేరు ప్రభృతులైన గిరి
విశేషములును, సర్వే = అన్నియు, అతః = మాయా విశిష్టుఁడైన ఈ పరమేశ్వరుని నుండి, ప్రభవన్తి =
పుట్టుచున్నవి. సర్వరూపాః = బహువిధములైన, సిన్ధవః = గంగా గోదావర్యాది నదులు, అస్మాత్ = ఈ
మాయా విశిష్ట పరమేశ్వరుని నుండి, స్యన్దన్తే = ప్రవహించుచున్నవి. విశ్వాః ఓషధయః చ = సమస్తములైన

వ్రీహి యవాద్యోషధులును, అతః = ఈ మాయా విశిష్ట పరమేశ్వరుని నుండి, ప్రభవన్తి. ఏషః అన్తరా = అహంప్రత్యయముచే (నేను అను బుద్ధిచే) గమ్యమానుఁడగు అంతరాత్మ. యేన = ఏ ఓషధి రసము భూతః = సంబద్ధుఁడగుచు, తిష్ఠతి = శరీరమునందు ఉంటున్నాఁడో, తాదృశాः రసాः చ = అటువం మధురామ్లాది రసములును, అతః = ఈ మాయావిశిష్ట పరమేశ్వరుని నుండి, ప్రభవన్తి = పుట్టుచున్న

తాత్పర్యము: క్షీర దధి లవణాది సముద్రములు, మేరు ప్రభృతులైన పర్వత విశేషములు, ఈ మాయా విశిష్ట పరమేశ్వరు నుండి పుట్టుచున్నవి. బహువిధములైన గంగా గోదావర్యాది నదులు ఈ మాయా విశిష్ట పరమేశ్వరు నుండి ప్రవహించుచున్నవి. సమస్తములైన వ్రీహి యవాద్యోషధులు, మధురామ్లాది రసములును మాయా విశిష్ట పరమేశ్వరుని నుండి ప్రభవించుచున్నవి. అహంప్రత్యయ గమ్యమానుఁడైన అంతరా (స్థూలదేహ చిదాత్మల మధ్యమున ఉంటున్న లింగదేహము) ఆ ఓషధిరసముచే సంబద్ధుఁ డగు శరీరమునందు ఉంటున్నాఁడు.

4. ఋక్కు. బ్రహ్మా దేవానాం పదవీः కవీనామృషి ర్విప్రాణాం మహిషో మృగాణామ్।
శ్యేనో గృధ్రాణాగ్ం స్వధితి ర్వనానాగ్ం సోమः పవిత్ర మత్యేతి రేభన్ ॥ ఇతి ॥

అవతారిక: అంతర్బహి ర్వర్తులైన అచేతనములగు ప్రాణ సముద్రాదుల సృష్టిని చెప్పి శ్రుతి యిచట చేతనములలో పరమేశ్వరునకుఁ గల ఉత్కృష్ట స్థానమును చెప్పుచున్నది.

అర్థము: పరమేశ్వరः = పరమేశ్వరుఁడు, దేవానామ్ = అగ్నీంద్రాది దేవతలలో, బ్రహ్మా = చతుర్ముఖ బ్రహ్మయై అవతిష్ఠతే = నియామకుఁడుగా ఉంటున్నాఁడు. కవీనామ్ = కావ్య నాటకాది గ్రంథకర్తలలో, పదవీः శబ్దసామర్థ్యాభిజ్ఞుఁడైన వ్యాస వాల్మీక్యాది రూపుఁడుగా, అవతిష్ఠతే. విప్రాణామ్ = వైదిక కర్మమార్గ వర్తులై బ్రాహ్మణులలో, ఋషిः = తత్తద్గోత్రప్రవర్తకుఁడైన వసిష్ఠాది రూపుఁడుగా, అవతిష్ఠతే. మృగాణామ్ చతుష్పాత్తులైన మృగములలో, మహిషः = శక్త్యాధిక్యముతో కూడిన మహిషము (ఎనుఁబోతు)గా, అవతిష్ గృధ్రాణామ్ = గృధ్రోపలక్షితములైన సర్వపక్షులలో, శ్యేనः = ప్రబలమైన డేగగా, అవతిష్ఠతే. వనానామ్ వృక్షసమూహ రూపములైన వనములలో, స్వధితిः = ఛేదనార్థము పరశువుగా, బభూవ = ఉండెను. సోమ = యాగహేతుభూత లతాత్మకమైన సోమమై, రేభన్ = మంత్రశబ్దయుక్తుఁ డగుచు, పవిత్రమ్ శుద్ధికారణమైన గంగాజల కుశ దర్భాది ద్రవ్యజాతమును సర్వమును, అత్యేతి = అతిక్రమించుచున్నాఁడు

తాత్పర్యము: పరమేశ్వరుఁడు అగ్నీంద్రాది దేవతలలో చతుర్ముఖ బ్రహ్మయై నియామకుఁడుగా నుండెను. వ్యాకరణమునందు నిష్పన్నమైన సుశబ్ద విశేషము పదము. పదం వేతి = గచ్ఛతీతి = జానాతీతి, పదవీः అట్టి సుశబ్ద విశేషమును తెలిసికొనినవాఁడని వ్యుత్పత్త్యర్థము. పరమేశ్వరుఁడు కావ్య నాటకాది కర్తలలో శబ్ది సామర్థ్యాభిజ్ఞుఁడైన వ్యాస వాల్మీక్యాది రూపుఁడుగా నుండెను. ఋషి యనఁగా గోత్రప్రవర్తకుఁడైన వసిష్ఠాది రూపుఁడు. వైదిక మార్గవర్తులైన బ్రాహ్మణులలో వసిష్ఠాది రూపుఁడుగా నుండెను. చతుష్పాత్తులైన

మృగములలో అధికశక్తి కలిగిన మహిషముగాను, పక్షులలో ప్రబలమైన డేగగాను, వృక్షసమూహ రూపములైన వనములకు ఛేదనమునకై పరశువుగాను ఉండెను. మఱియు పరమేశ్వరుఁడు యాగ హేతువైన లతాత్మక సోమముగా ఉండి, మంత్రశబ్ద యుక్తుఁ డగుచు శుద్ధికారణమైన గంగాజల కుశ దర్భాది ద్రవ్యజాతము నతిక్రమించి యుండెను. ఈ విధముగ పరమేశ్వరునకు చేతనములలో ఉత్కృష్టుఁడుగా అవస్థానము చెప్పఁబడినది.

5. ఋక్కు. అజామేకాం లోహితశుక్లకృష్ణాం బహ్వీం ప్రజాం జనయన్తీగ్ం సరూపామ్।
అజో హ్యేకో జుషమాణోఽనుశేతే జహాత్యేనాం భుక్తభోగామజోఽన్యः ॥ ఇతి ॥

అవతారిక: వ్యవహార దశయందు పరమేశ్వరునకు చతుర్ముఖ బ్రహ్మాది శరీరము లందు విశేషముగ అవస్థానమును చెప్పి పూర్వోక్త జగత్సృష్టి మూలకారణమైన మాయాశక్తి నుపజీవముగాఁ జేసికొని బద్ధ ముక్త పురుష వ్యవస్థ యిచట ప్రదర్శించఁబడుచున్నది.

ఏకామ్ = ఏకత్వ సంఖ్యతో కూడినదియు (ఒక్కటియు), లోహిత శుక్ల కృష్ణ వర్ణామ్ = లోహిత శుక్ల కృష్ణ వర్ణములతో కూడినదియు, సరూపామ్ = దేవ తిర్యఙ్మనుష్యరూపమైనదియు, గుణత్రయాత్మక మగుటచే సరూప మైనదియు, బహ్వీమ్ = బహువిధమైన, ప్రజామ్ = ప్రజను, జనయన్తీమ్ = పుట్టించుచున్నదియునగు, అజామ్ = పుట్టుక లేనట్టి మాయను, ఏకः అజः = ఒక జీవుఁడు, జుషమాణः = ప్రీతి పూర్వకముగ సేవించుచున్నవాఁడై, అనుశేతే = ఆ మాయ ననుసరించి ఉంటున్నాఁడు. అన్యः అజः = మఱియొక అజుఁడు, భుక్తములైన భోగములతో కూడినదైన, ఏనామ్ = ఈ మాయను, జహాతి = పరిత్యజించు చున్నాఁడు.

అర్థము: న జాయతే ఇతి, అజా = పుట్టుట లేదు కనుక మూల ప్రకృతి రూప మాయ యని వ్యుత్పత్త్యర్థము. అనాదియైన మాయకు జన్మ లేదు. ఇతరమైన సర్వజగత్తు మాయాకార్య మగుటచే మాయ ఒక్కటియే అని యర్థము. ఈ మాయ తేజస్సు, ఉదకములు, అన్నము అను మూఁడు భూతములను పుట్టించి తద్రూపయై ఉన్నసమయమున లోహిత శుక్ల కృష్ణ వర్ణములతో కూడిన దగుచున్నది. ఈ విషయమే "యదగ్నే రోహితగ్ం రూపం తేజస స్తద్రూపం యచ్ఛుక్లం తదపాం యత్కృష్ణం తదన్నస్య" = 'అగ్నిరూప మేది కలదో, ఆది తేజస్సు యొక్క రూపము. శుక్లరూపము ఉదకరూపము. కృష్ణరూపము అన్నము యొక్క (పృథివియొక్క) రూపము' అను ఛాందోగ్యమునందు ఆమ్నాతమైనది. లేదా, రజస్సత్త్వతమో గుణములు వరుసగా లోహిత శుక్ల కృష్ణశబ్దములచే ఉపలక్షించఁబడుచున్నవి. మాయ గుణత్రయాత్మక యనియర్థము. ఆ మాయ గుణత్రయాత్మక యగుటచే దేవ తిర్యఙ్మనుష్య రూపమైనదియు సరూపమైనదియునగు బహువిధ ప్రజను సృష్టించుచున్నది.

న జాయతే ఇతి, అజः = జీవుఁడు. ఆ జీవుఁడు మాయవలె అనాది కనుక పుట్టుక లేనివాఁడు. అట్టి జీవుఁడు ఆసక్తుఁడు, విరక్తుఁడు అను భేదముచే రెండు విధములుగ నున్నాఁడు. ఆ యుభయులలో ఆసక్తుఁడను

జీవుఁడు పూర్వోక్తమైన మాయను ప్రీతి పూర్వకముగ సేవించుచు ఆ మాయ ననుసరించియే ఉంటున్నాఁడు. విషయములనే అనుభవించుచు వివేక రహితుఁడై జన్మమరణ ప్రవాహ రూపమున సంచరించుచున్నాఁడు. యర్థము. అన్యుఁడైన విరక్తుఁడను జీవుఁడు విరక్తికి పూర్వమే భోగములను అనుభవించిన మాయను తత్త్వవివేకముచే పరిత్యజించుచున్నాఁడు.

6. ఋక్కు. హꣳసꣳ శుచిష ద్వసురన్తరిక్షసద్ధోతా వేదిష దతిథి ర్దురోణసత్ ।

నృష ద్వరస ధృతస ద్వ్యోమస దబ్జా గోజా ఋతజా అద్రిజా ఋతం బృహత్ ॥ ఇతి ॥

అవతారిక: తత్త్వవివేకముచే మాయను పరిత్యజించిన పురుషునకు (విరక్త జీవునకు) జగత్తు అంతయు బ్రహ్మరూపము భాసించుచుండు ననెడి అర్థము ఇచట ప్రదర్శించఁబడుచున్నది. అందుకొఱకు ప్రథమమున జగత్తు అనువదించఁబడుచున్నది.

అర్థము: హంసః = ఆదిత్య రూపమై, శుచిషత్ = శుద్ధమైన జ్యోతిర్మయ మండలమునందు ఉంటున్నదియు, వసుః = వాయు రూపమై, అన్తరిక్షసత్ = అంతరిక్షము నందు ఉంటున్నదియు, హోతా = హోమ నిష్పాదకమైన అహవనీ యాదగ్నిరూపమై, వేదిషత్ = సోమయాగాంగమైన వేదియందు ఉంటున్నదియు, అతిథిః = అమావాస్యాది తిథివిశేషము నపేక్షించక భోజనమును యాచించుటకై అచ్చటచ్చటకు వెళ్లుచున్న పరదేవత రూపమై (అతిథియై), దురోణసత్ = పరకీయ గృహములందు ఉంటున్నదియు, నృషత్ = మనుష్యులందు కర్మాధికారి జీవరూపమున ఉంటున్నదియు, వరసత్ = కాశీ ద్వారావత్యాది శ్రేష్ఠ క్షేత్రమునందు పూజనీయ దేవరూపమున ఉంటున్నదియు, ఋతసత్ = సత్యమైన వైదిక కర్మయందు ఫలరూపమున ఉంటున్నదియు, వ్యోమసత్ = ఆకాశమున నక్షత్రాది రూపమున ఉంటున్నదియు, అబ్జాః = నదీ సముద్రాదులందలి ఉదకము నుండి శంఖ మకరాది రూపమున పుట్టుచున్నదియు, గోజాః = గోవులనుండి క్షీరాది రూపమున పుట్టుచున్నదియు, ఋతజాః = సత్యవచనము నుండి కీర్తిరూపమున పుట్టుచున్నదియు, అద్రిజాః = పర్వతముల నుండి వృక్షాది రూపమున పుట్టుచున్నదియు నగు జగత్తు, ఋతమ్ = సత్యమైన, బృహత్ = బ్రహ్మమే.

తాత్పర్యము: హన్తి = సర్వదా గచ్ఛతీతి, హంసః = సర్వదా పోవువాఁడు సూర్యుఁడని వ్యుత్పత్త్యర్థము. జగత్తు అంతయు శుద్ధమైన జ్యోతిర్మయ మండలమున ఆదిత్య రూపమునను, అంతరిక్షాదులందు వాయ్వాది రూపమునను ఉంటున్నది. అట్టి జగత్తు సత్యమైన బ్రహ్మమే. అజ్ఞాని దృష్టిచే జగద్రూపమున భాసమైన జగత్తు అంతరాత్మ జ్ఞానిదృష్టిచే బ్రహ్మగానే భాసమాన మగును. హోతా వేదిషత్ ఇత్యాది పదములు యర్థము నందు వివరించ బడినవి. అన్తరిక్షే సీదతీతి అన్తరిక్షసత్. వేద్యాం సీదతీతి వేదిషత్. దురోణేషు = గృహేషు సీదతీతి దురోణసత్. నృషు సీదతీతి నృషత్. వరే = శ్రేష్ఠే క్షేత్రే సీదతీతి వరసత్. వ్యోమ్ని సీదతీతి వ్యోమసత్. అద్భ్యః జాయన్తే ఇతి అబ్జాః. గోభ్యః జాయతే ఇతి గోజాః. ఋతాత్ = సత్యవచనాత్ జాయతే ఇతి ఋతసత్. అద్రిభ్యో జాయతే ఇతి అద్రిజాః. ఇని అన్తరిక్షసత్ ఇత్యాది పదములకు వ్యుత్పత్తులు.

7. ఋక్కు. ఈ ఋక్కులోని అర్ధభాగము అనిశ్చిత స్వరకము.

యస్మాజ్జాతా న పరా నైవ కించనాస య ఆవివేశ భువనాని విశ్వా ।

ప్రజాపతిః ప్రజయా సంవిదాన స్త్రీణి జ్యోతీꣳషి సచతే స షోడశీ ॥ ఇతి ॥

అవతారిక: పూర్వ ఋక్కునందు హంసాదియైన జగత్తు అంతయు బ్రహ్మరూపమని చెప్పఁబడినది. సర్వజగత్తునకుఁ గల ఆ బ్రహ్మ రూపత్వము ఈ ఋక్కునందు వివరించఁబడుచున్నది.

అర్థము: జాతా = సృష్టి కనంతరము ఉత్పన్నమైన ప్రజ, యస్మాత్ = ఏ పరమేశ్వరుని కంటె, న పరా = వ్యతిరిక్త ము కాదో, కించన = బ్రహ్మవ్యతిరిక్తమైన వస్తువు ఒక్కటి కూడ, నైవ ఆస = సృష్టికి పూర్వము ఉండలేదో, యః = ఏ పరమేశ్వరుఁడు, విశ్వా భువనాని = సర్వలోకములందలి శరీరములను, ఆవివేశ = జీవ రూపమున ప్రవేశించెనో, సః ప్రజాపతిః = ప్రజాపాలకుఁడైన పరమేశ్వరుఁడు, ప్రజయా = తననుండి పుట్టిన దేవ తిర్యగాది ప్రజతో, సంవిదానః = తాదాత్మ్య రూపమైన సంసర్గమును పొందుచున్నవాఁడై వర్తతే = ఉంటున్నాఁడు. షోడశీ = షోడశ కళోపేతుఁడైన, సః = ఆ పరమేశ్వరుఁడు, త్రీణి జ్యోతీంషి = మూఁడైన అగ్న్యాదిత్య చంద్ర రూపములను, సచతే = తాదాత్మ్య సంబంధముచే పొందుచున్నాఁడు.

తాత్పర్యము: బ్రహ్మవ్యతిరిక్తమైన వస్తువు ఒకటి ఉన్నదని చెప్పునట్టి వానిని కొన్ని ప్రశ్నల నడుగవలసి యున్నది. (1) అచేతనమైన జగత్తు బ్రహ్మకంటె వ్యతిరిక్తమా? (2) లేక, చేతనుఁడైన జీవుఁడు బ్రహ్మకంటె వ్యతిరిక్తుఁడా? (3) ఆ అచేతనత్వ పక్షమునఁగూడ - సృష్టికి ఊర్ధ్వభావియైన వస్తువు బ్రహ్మవ్యతిరిక్తమా? (4) లేక - సృష్టికి పూర్వభావియైన వస్తువు బ్రహ్మవ్యతిరిక్తమా?

సృష్టికి అనంతరము ఉత్పన్నమైన ప్రజ బ్రహ్మకంటె వ్యతిరిక్తము కాదు. "ఏకమేవాద్వితీయం బ్రహ్మ" అను శ్రుతి అద్వితీయమైన బ్రహ్మము ఒక్కటేసృష్టికి పూర్వమున్నదని చెప్పుటచే సృష్టికి పూర్వము బ్రహ్మవ్యతిరిక్తమైన వస్తువు ఒక్కటియు లేదు. "అనేన జీవేనాఽఽత్మనాఽనుప్రవిశ్య" అను శ్రుత్యంతరము కూడ పరమేశ్వరుఁడు జీవాత్మ రూపమున సర్వదేహములందు ప్రవేశించెనని చెప్పుటచే పరమేశ్వరుఁడు సర్వభువనము లందును ఉన్నటువంటి శరీరములను జీవరూపమున ప్రవేశించెను. ప్రజాపాలకుఁడైన ఆ పరమేశ్వరుఁడు తన నుండి పుట్టిన దేవ తిర్యగాది ప్రజతో తాదాత్మ్య సంసర్గమును పొందుచున్నాఁడు. కనుక చేతనుఁడైన జీవుఁడు బ్రహ్మవ్యతిరిక్తుఁడు కాఁడు. ఆ పరమేశ్వరుఁడు అగ్న్యాదిత్య చంద్రరూపములను మూఁడింటిని పొందుచున్నాఁడు. అతఁడు షోడశావయవ రూపమైన ప్రాణ శ్రద్ధాదికమైన సర్వజగత్తును సృష్టించెనని శ్రుతి చెప్పుచున్నది. కనుక మృద్ఘట న్యాయముచే కార్యకారణములు పరస్పరము వ్యతిరిక్తములు కానందున షోడశకలా రూపమైన జగత్తులో కూడ తాదాత్మ్య సంబంధము వలన పరమేశ్వరుఁడు షోడశి అని చెప్పఁబడుచున్నాఁడు. కనుక అచేతన జగత్తు అంతయు బ్రహ్మవ్యతిరిక్తము కాదు.

8. ఋక్కు. విధర్తారꣳ హవామహే వసోः కువిద్వనాతి నः । సవితారం నృచక్షసమ్ ॥ ఇతి ॥

(ఇందు ఆఱు పదద్వయము అంత్యపదద్వయము అనిశ్చిత స్వరకములు).

అవతారిక: యథోక్త బ్రహ్మతత్త్వ జ్ఞాన లాభమునకై పరమేశ్వర ప్రార్థనా రూపములైన మంత్రములు కొన్ని ఇక్కడ నుండి చెప్పఁబడుచున్నవి.

అర్థము: సవితారమ్ = మా బుద్దికి ప్రేరకుఁడును, నృచక్షసమ్ = తత్త్వవిద్యను పొందుట కధికారులైన మనుష్యులకు ఆచార్య రూపమున తత్త్వవిద్యా ప్రవక్తయునైన, వసోః విధర్తారమ్ = బ్రహ్మజ్ఞాన రూపమైన ధనమును విశేషముగ సంపాదించు పరమేశ్వరుని, హవామహే = ఆహ్వానించు చున్నాము. నః = అటువంటి మాకు, స్వ = ఆ పరమేశ్వరుఁడు, కువిత్ = ప్రభూతమైన తత్త్వజ్ఞానరూప ధనమును, వనాతి = ఇచ్చుచున్నాఁడు

తాత్పర్యము: మేము తత్త్వజ్ఞానరూప ధనమును విశేషముగ సంపాదించునట్టి పరమేశ్వరుని మమ్ము అనుగ్రహించుటకు ఆహ్వానించుచున్నాము. ఆ పరమేశ్వరుఁడు మా బుద్దిని ప్రేరణ చేయువాఁడు. తత్త్వవిద్యను పొందుటకు అర్హులైన మనుష్యులకు ఆచార్య రూపమున తత్త్వవిద్యను ప్రవచించువాఁడు. అట్టి పరమేశ్వరుఁడు మాకు తత్త్వజ్ఞానరూప ధనమును ఇచ్చుచున్నాఁడు.

9. ఋక్కు. అద్యా నో దేవ సవితః ప్రజావత్సావీః సౌభగమ్ ।

పరా దుష్వప్న్యగ్ం సువ ॥ ఇతి ॥

అర్థము: హే సవితః దేవ! = ప్రేరకుఁడైన ఓ దేవా!, అద్య = ఈ దినమునందు, నః = విద్యార్థులమైన మాకు, ప్రజావత్ = శిష్య ప్రశిష్యాది ప్రజోపేతమైన, సౌభగమ్ = ఆచార్యరూప భాగ్యమును, సావీః = ఒసఁగుము, (ప్రేరణ చేయుము). దుష్వప్న్యమ్ = దుస్వప్న సదృశమైన ద్వైత ప్రతిభాసను, పరాసువ = నిరాకరించుము

తాత్పర్యము: ప్రేరకుఁడైన ఓ పరమేశ్వరా! విద్యార్థులమైన మాకు శిష్య ప్రశిష్యాది ప్రజా సహితమైన ఆచార్యరూప భాగ్యము నొసఁగుము. దుస్స్వప్న సదృశమైన ద్వైత ప్రతిభానను నిరాకరించుము (తొలఁగించుము).

10. ఋక్కు. విశ్వాని దేవ సవిత ర్దురితాని పరాసువ । యద్భద్రం తన్న ఆసువ ॥ ఇతి ॥

అర్థము: హే సవితః దేవ! = ప్రేరకుఁడైన ఓ దేవా!, దురితాని = జ్ఞాన ప్రతిబంధకములైన పాపములను, విశ్వా = అన్నింటిని, పరాసువ = పోఁగొట్టుము. భద్రమ్ = మంగళకరమైనది, యత్ అస్తి = ఏది కలదో, తత్ = దానిని, మే = ఉపాసకుఁడనైన నాకొఱకు, ఆసువ = సంపూర్ణముగ నొసఁగుము.

తాత్పర్యము: ప్రేరకుఁడైన పరమేశ్వరా! జ్ఞాన ప్రతిబంధకములైన పాపముల నన్నింటిని పోఁగొట్టుము. ఉపాసకుఁడనైన నాకు అసంభవనా రహితము, విపరీత భావనా రహితమునైన (కల్యాణమైన) తత్త్వజ్ఞానము సాకల్యము నొసఁగుము.

11. ఋక్కు. మధు వాతా ఋతాయతే మధు క్షరన్తి సిన్ధవః ।

మాధ్వీర్నః సన్త్వోషధీః ॥ ఇతి ॥

అర్థము: ఋతాయతే = పర బ్రహ్మను ఇచ్ఛయించుచున్న నాకొఱకు, వాతాః = వాయువులు, మధు = మాధుర్యోపలక్షితమైన సుఖము కలుగునట్లుగా, వాన్తు = వీచుఁగాక. సిన్ధవః = నదులు, మధు = మధురమైన (ఆరోగ్యకరమైన) ఉదకమును, క్షరన్తి = సంపాదించుఁగాక (ప్రవించుఁగాక). ఓషధీః (ధయుః) = వ్రీహి యవాదులైన ఓషధులు, నః = మాకు, మాధ్వీః = మధురములు (పథ్య రూపములు), సన్తు = అగుఁగాక.

తాత్పర్యము: ఋతమ్ = పరం బ్రహ్మ ఇచ్ఛతే ఇతి ఋతాయతే పర బ్రహ్మను ఇచ్ఛయించుచున్న నాకొఱకు వాయువులు సుఖము కలుగునట్లుగా వీచుఁగాక. ఇచట మధు శబ్దముచే సుఖము ఉపలక్షితమైనది. వాయువు ప్రబలముగ వీచినచో రోగము కలిగి తత్త్వజ్ఞాన విఘ్నము సంభవించును. అందువలన అట్టి విఘ్నము కలుగరాదని వాయువు యొక్క ఆనుకూల్యము ప్రార్థించఁబడినది. ఈ విధముగనే నదుల యొక్కయు, ఓషధుల యొక్కయు ఆనుకూల్యము ప్రార్థించఁబడుచున్నది. నదులు మధురమైన (ఆరోగ్యకరమైన) ఉదకమును సంపాదించుఁగాక. వ్రీహి యవాదులైన ఓషధులు మాకు మధురములు (పథ్యరూపములు) అగుఁగాక.

12. ఋక్కు. మధు నక్తముతోషసి మధుమత్పార్థివగ్ం రజః ।

మధు ద్యౌరస్తు నః పితా ॥ ఇతి ॥

అర్థము: నక్తమ్ = రాత్రియందు, ఉత = మఱియు, ఉషసి = ప్రభాతకాలము నందు (పగలు) మధు = మధురమైన (అనుకూలమైన) సుఖము, అస్తు = అగుఁగాక. పార్థివమ్ = పృథివీ సంబంధమైన, రజః = ధూళి, మధుమత్ = మాధుర్యోపేతము, అస్తు. నః = మాకు, పితా = పితృసదృశమైన, ద్యౌః = దివి, మధు = అతివృష్ట్యాది ప్రాతికూల్య రహితము, అస్తు.

తాత్పర్యము: తత్త్వవిద్యను అర్థించుచున్న నాకు రాత్రియందు, పగటియందు అనుకూలమైన సుఖము కలుగుఁగాక. కాలకృత విఘ్నము కూడ కలుగ కుండుఁగాక యని యర్థము. భూమియందు శయనాది స్థానమునఁ గల ధూళి కంటక పాషాణాది రాహిత్యముచే అనుకూల మగుఁగాక. మాకు పితృ సదృశమైన దివి అతివృష్ట్యాది ప్రాతికూల్య రహిత మగుఁగాక. "ద్యౌః పితా పృథివీ మాతా" అను శ్రుతి దివిని తండ్రిగాను, పృథివిని తల్లిగాను వర్ణించినది కనుక ఇచట దివికి పితృత్వము చెప్పఁబడినది.

13. ఋక్కు. మధుమాన్నో వనస్పతి ర్మధుమాగ్ం అస్తు సూర్యః ।

మాధ్వీర్గావో భవన్తు నః ॥ ఇతి ॥

అర్థము: వనస్పతిః = చూత వనపాదికమైన వృక్షము, నః = మమ్మఁగూర్చి, మధుమాన్ = జీవనహేతు మధుర ఫలోపేతము, అస్తు = అగుగాక. సూర్యః = సూర్యుఁడు కూడ, మధుమాన్ = మధురమైన సంతాపమును కలుగఁజేయక అనుకూల ప్రకాశనముతో కూడినవాఁడు, అస్తు = అగుఁగాక. గావః = గోవులు కూడ, నః = మమ్మఁ గూర్చి, మాధ్వీః = జీవనహేతు మధుర క్షీరోపేతములు, భవన్తు = అగుఁగాక.

తాత్పర్యము: తాత్పర్యము అర్థమునందే వివరించఁబడినది.

14. ఋక్కు. ఘృతం మిమిక్షిరే ఘృతమస్య యోనిర్ఘృతే శ్రితో ఘృతమువస్య ధామ।
అనుష్వధ మావహ మాదయస్వ స్వాహాకృతం వృషభ వక్షి హవ్యమ్ ॥ ఇతి ॥

అవతారిక: భోగ్యజాతమును జ్ఞాన యోగ్య దేహానుకూల మగునట్లు ప్రార్థించి, జ్ఞాన సాధన యాగాది కర్మహేతువై అగ్నియొక్క అనుకూల్యము ఇచట ప్రార్థించఁబడుచున్నది.

అర్థము: ఘృతమ్ = ఆజ్యమును, మిమిక్షిరే = (పూర్వ యజమానులు ఆహవనీయాది రూపమైన అగ్నియందు తడిపిరి (ఉంచిరి). ఘృతమ్ = ఆ నేయి, అస్య = ఈ అగ్నికి, యోనిః = ఉత్పత్తి కారణము. (అతః = ఆ కారణము వలన, అయమ్ = ఈ అగ్ని), ఘృతే = నేతియందు, శ్రితః = ఆశ్రయించి ఉన్నవాఁడు. ఘృతమ్ = నేయి, అస్య = ఈ యగ్నికి, ధామ = స్థానము. లేదా, తేజోహేతువు. హే అగ్నే! = ఓ యగ్ని! అనుష్వధమ్ = మా హవిస్స్వరూపమును (స్వధను) అనుసరించి, ఆవహ = దేవతలను తీసికొని రమ్ము (ఆనీయ = తెచ్చి), మాదయస్వ = సంతుష్టులను చేయుము. హే వృషభ! = ఓ శ్రేష్ఠుఁడవైన అగ్ని! స్వాహాకృతమ్ = స్వాహాకారముతో మాచే నొసఁగఁబడిన, హవ్యమ్ = హవిస్సును, వక్షి = దేవతలకు పొందించుము. "మిహ = సేచనే" అను ధాతువునుండి 'మిమిక్షిరే' అను రూపము ఏర్పడినది.

తాత్పర్యము: పూర్వ యజమానులు ఆహవనీయాది రూపమైన అగ్నియందు ఘృతము నుంచిరి. ఘృతముచే అగ్నిజ్వాలయొక్క అభివృద్ధి కనఁబడుచున్నందు వలన ఘృతము అగ్ని యొక్క ఉత్పత్తికి కారణ మగుచున్నది. ఇందువలన ఈ యగ్ని ఘృతము నాశ్రయించి యున్నవాఁడు. ఘృతమే అగ్నికి స్థానము. లేదా, తేజోహేతువు. ఓ యగ్నీ! మా హవిస్స్వరూపము (స్వధ)ను అనుసరించి దేవతలను తీసికొనిరమ్ము. తెచ్చియు వారిని సంతోషపఱుచుము. శ్రేష్ఠుఁడవైన ఓ యగ్నీ! స్వాహా అని ఉచ్చరించుచు మే మొసఁగిన హవిస్సును దేవతలకు చేర్చుము.

15. ఋక్కు. సముద్రాదూర్మి ర్మధుమాగ్ం ఉదారదుపాగ్ంశునా సమమృతత్వ మానట్।
ఘృతస్య నామ గుహ్యం యదస్తి జిహ్వా దేవానా మమృతస్య నాభిః ॥ ఇతి ॥

అర్థము: సముద్రాత్ = సముద్రమువలె ప్రభూతమైన పరమాత్మ నుండి, ఊర్మిః = ఊర్మి (తరంగ) సదృశమైన జడప్రపంచము, మధుమాన్ = భోగ్యముగ మాధుర్య యుక్తమై, ఉదారత్ = బయలువెడలెను (ఉత్పన్నమైనది) ఘృతస్య = స్వప్రకాశ రూపమైన బ్రహ్మకు, గుహ్యమ్ = సర్వవేదములందు గోప్యమైన, యత్ నామ = ప్రణవ రూపమైన యే నామధేయము కలదో, ఉపాంశునా = ధ్యానకాలమున మెల్లగా ఉచ్చరించున్న ఆ ప్రణవముచే, అమృతత్వమ్ = ఉత్పత్తి వినాశ రహితమైన బ్రహ్మతత్త్వమును, సమానట్ = (సమ్యగానశే)

బాగుగ పొందుచున్నాఁడు. తత్ = ఆ ప్రణవాఖ్యమైన నామము, దేవానామ్ = దేవతలకు, జిహ్వా = ధ్యానపరులైన దేవతలచే నిరంతరము ఉచ్చరించఁబడు చుండుటచే జిహ్వావలె సర్వదా ముఖమధ్యమందు ఉంటున్నది. కించ = మఱియు, ఇదమ్ = ఈ ప్రణవనామము, అమృతస్య = వినాశ రహితమైన మోక్షమునకు, నాభిః = రథచక్రమునకు నాభివలె ఆశ్రయమైనది.

తాత్పర్యము: లోకమునందు ప్రభూతమైన సముద్రము నుండి తరంగములు (అలలు) పుట్టుచున్న విధముగ చిదేకరస స్వరూపుఁడైన పరమాత్మ నుండి జడమైన భోగ్యజాతము సర్వము ఉత్పన్నమైనది. స్వప్రకాశ రూపమైన బ్రహ్మకుఁగల ప్రణవ మనెడి నామధేయము వేదములందు గోప్యముగ నున్నది. ఈ విషయమే "సర్వే వేదా యత్పదమామనన్తి" = "వేదైక దేశములైన సర్వోపనిషత్తులు పదనీయమైన (గమనీయమైన) బ్రహ్మమును స్ఫురింపఁజేయు పదమును ప్రతిపాదించుచున్నవో", అని ప్రస్తుతించి, "తత్తే పదం సంగ్రహేణ బ్రవీమ్యోమిత్యేతత్" = 'ఆ యీ 'ఓమ్' అను పదమును నీకు సంక్షేపముగ చెప్పుచున్నాను' అని కఠోపనిషత్తునందు చెప్పఁబడినది. పరబ్రహ్మము ఓం శబ్దవాచ్యము, ఓం శబ్ద ప్రతీకము నగుచున్నది. అదియే ప్రణవము.

ధ్యానకాలమునందు ఉపాంశువుగా (ఇతరులకు వినఁబడని విధముగ) ఉచ్చరించఁబడు నట్టి ప్రణవముచే ధ్యానతత్పరుఁడు ఉత్పత్తి వినాశ రహితమైన బ్రహ్మతత్త్వమును పొందుచున్నాఁడు. ఆ ప్రణవ నామము ధ్యానపరులైన దేవతలచే నిరంతరము ఉచ్చరించఁబడు చుండుటచే జిహ్వావలె సర్వదా ముఖమధ్యమున ఉంటున్నది. మఱియు ప్రణవ రూపమైన నామము వినాశ రహితమైన మోక్షమునకు రథచక్రమునకు నాభివలె ఆశ్రయమై ఉన్నది. దీనిచేత ముక్తిరూప ఫలము పొందఁబడుచున్నది కదా! ప్రణవము బ్రహ్మవాచకము, బ్రహ్మప్రతీకమును కనుకనే "ఏతద్ధ్యేవాక్షరం జ్ఞాత్వా యో యదిచ్ఛతి తస్య తత్" = ఈ అక్షరమైన బ్రహ్మను ఉపాసించి యెవఁడు పరాపరములలో దేనిని ఇచ్ఛయించు చున్నాఁడో అతనికి అది కలుగు'నని కఠోపనిషత్తునందు చెప్పఁబడినది. పరమైనచో జ్ఞాతవ్యము, అపరమైనచో ప్రాప్తవ్యమునని భావము. "ఘృ = క్షరణ దీప్త్యోః" అను ధాతువు నుండి పుట్టిన ఘృత శబ్దమునకు దీప్త్యర్థము కూడ ఉన్నది కనుక ఘృతం దీప్తం = స్వప్రకాశం బ్రహ్మ అని అర్థము. ఈ ఋక్కునందు ప్రణవమునకు మోక్షసాధనత్వము చెప్పఁబడినది.

16. ఋక్కు. వయం నామ ప్రబ్రవామా ఘృతేనాస్మిన్యజ్ఞే ధారయామా నమోభిః।
ఉప బ్రహ్మా శృణవచ్ఛస్యమానం చతుఃశృఙ్గోకవమీద్గార ఏతత్ ॥ ఇతి ॥

అర్థము: వయమ్ = జ్ఞానార్థులమైన మేము, అస్మిన్ యజ్ఞే = ఈ జ్ఞానయజ్ఞము నందు, ఘృతేన = దీప్తమైన స్వప్రకాశ బ్రహ్మ నిమిత్తముగ నామ = ప్రణవ నామమును, ప్రబ్రవామా (మ) = సర్వదా ధ్యానించు చున్నవారమై ఉచ్చరింతుము. నమోభిః = నమస్కారములతో కూడిన మేము, ధారయామా(మ) = చిత్తమునందు బ్రహ్మతత్త్వమును సర్వదా ధరింతుము. శస్యమానమ్ = మాచే ప్రణవశబ్దముచే స్తుతించఁ

బడు చున్నదియు, ఉపశృణవత్ = పార్శ్వవర్తులగు తత్త్వవేత్తలచే స్తుతించఁబడుచున్నదియు, వీతత్ = బ్రహ్మతత్త్వము. చతుశృఙ్గః = అకారోకార మకార నాద రూప శృంగచతుష్టయోపేతమును, శౌర శ్వేతమునైన ప్రణవాఖ్య ఋషభము, అవమీత్ = వెడలఁజేసెను (ప్రతిపాదించెను).

తాత్పర్యము: జ్ఞానార్థులమైన మేము ఈ జ్ఞాన యజ్ఞమునందు దీప్తమైన స్వప్రకాశ బ్రహ్మనిమిత్తముగ ప్రణవ నామమ ఎల్లప్పుడు ధ్యానించుచు ఉచ్చరించుదుము. అనంతరము నమస్కార యుక్తులమై మేము చిత్తమున బ్రహ్మతత్త్వమును సర్వదా ధరింతుము. "స్వాధ్యాయ జ్ఞాన యజ్ఞాశ్చ యతయః సంశితవ్రతాః" భగవానుఁడు జ్ఞానమునకు యజ్ఞత్వమును వక్కాణించెను. అకార ఉకార మకార నాదములనెడి నా శృంగములతో కూడియున్న శ్వేతమైన ఈ ప్రణవ మనెడి ఋషభము ఈ బ్రహ్మతత్త్వ ప్రతిపాదించినది. ఈ బ్రహ్మతత్త్వము ప్రణవోచ్చారణ పూర్వకముగ మాచే స్తుతించఁబడుచున్నది. సవి తత్త్వవేత్తలచే కూడ స్తుతింపఁబడు చున్నది. ప్రణవము నిష్కాములచే అనుష్ఠించఁబడుటచే నిష్ మగుటవలన శ్వేతముగా వర్ణించఁబడినది. "యశ్చన్దసా మృషభో విశ్వరూపః" అను శిక్షావల్లియు (సంహితోపనిషత్తునందు) ప్రణవమునకు వృషభరూపత్వము అమ్నాతమైనది.

17. ఋక్కు. చత్వారి శృఙ్గా త్రయో అస్య పాదా ద్వే శీర్షే సప్తహస్తాసో అస్య।
త్రిధా బద్ధో వృషభో రోరవీతి మహో దేవో మర్త్యాగ్ం ఆవివేశ ॥ ఇతి ॥

అర్థము: (ప్రణవస్య = ప్రణవమునకు), శృఙ్గా(ణి) = శృంగములు, చత్వారి = నాలుగు. అస్య = ఈ రూపుఁడైన బ్రహ్మకు, త్రయః పాదాః = అధ్యాత్మముగ విశ్వ తైజస ప్రాజ్ఞములనునట్టియు, ఆధిదైవ విరాట్ హిరణ్యగర్భావ్యాకృతు లనునట్టియు, పాదములు మూఁడు. ద్వే శీర్షే = ఉత్తమాంగ స్థానీయమై చిదచిద్రూప శక్తులు రెండు. అస్య = ఈ బ్రహ్మకు, సప్త = భూరాది సప్తలోకములు, హస్తాసః = స్థానీయములు. త్రిధా బద్ధః = అకారోకార మకారములందు విశ్వతైజస ప్రాజ్ఞములచేతను, హిరణ్యగర్భావ్యాకృతములచేతను మూఁడు ప్రకారములుగ సుబద్ధమైన, వృషభః = ప్రణవము, తేజోరూప బ్రహ్మతత్త్వమును, రోరవీతి = అతిశయముగ ప్రతిపాదించుచున్నది. దేవః = పరమేశ్వరుఁడు, మర్త్యాన్ = మనుష్య దేహములను, ఆవివేశ = ప్రవేశించెను.

తాత్పర్యము: ఓమ్ అను ప్రణవమునకు అకార ఉకార మకార నాద రూపములైన శృంగములు నాలుగు కలవు. పాద = గమ్యతే బ్రహ్మతత్త్వమితి పాదాః. బ్రహ్మతత్త్వముఁ వీనిచే పొందఁబడును అని పాదశబ్దమ వ్యుత్పత్త్యర్థము. బ్రహ్మ ప్రణవ ప్రతిపాద్యుఁ డగుటచే ప్రణవ రూపుఁడు. అట్టి ప్రణవ రూపుఁడైన బ్ర ఆధ్యాత్మికములైన విశ్వతైజస ప్రాజ్ఞము లనెడి పాదములు, ఆ విధముగ ఆధిదైవికములైన విరాట్ హిరణ్య అవ్యాకృతము లనెడి ప్రాథమ్యములును మూడు కలవు. ఈ పాదములచే బ్రహ్మతత్త్వము తెలియఁబడ ఈ ప్రణవ రూపుఁడైన బ్రహ్మకు ఉత్తమాంగ (శిరః) స్థానీయములైన చిద్రూపములైన శక్తులు రెం

కలవు. భూరాది సప్త లోకములు ఇతనికి హస్త సదృశములు. అకారోకార మకారములందు విశ్వ తైజస ప్రాజ్ఞములు, విరాట్ హిరణ్యగర్భ అవ్యాకృతములునైన పాదములచే త్రివిధముగ సంబద్ధమైన ప్రణవము తేజోరూపమైన బ్రహ్మతత్త్వమును అతిశయముగ ప్రతిపాదించుచున్నది. ఆ పరమేశ్వరుఁడు మనుష్య దేహములను ప్రవేశించె ననుటచే ప్రణవ ప్రతిపాద్యత్వము స్పష్టీకరించఁబడినది. "స ఏష ఇహ ప్రవిష్ట ఆ నఖాగ్రేభ్యః' అను శ్రుత్యంతరము ఈ విషయమునే చెప్పుచున్నది.

18. ఋక్కు. త్రిధా హితం పణిభిర్గుహ్యమానం గవి దేవాసో ఘృత మన్వవిన్దన్।
ఇన్ద్ర ఏకగ్ం సూర్య ఏకం జజాన వేనాదేకగ్ం స్వధయా నిష్టతక్షుః ॥ ఇతి ॥

అర్థము: త్రిధా హితమ్ = శరీరమునందు విశ్వ తైజస ప్రాజ్ఞాఖ్యమైన త్రిప్రకారము చేతను, బ్రహ్మాండమునందు విరాట్ హిరణ్యగర్భ అవ్యాకృతాఖ్యమైన త్రిప్రకారముచేతను ఉన్నటువంటియు, పణిభిః = ఉపదేష్టలైన ఆచార్యులచే, గుహ్యమానమ్ = పరమ రహస్యముగ గోప్యమైనదియునగు, ఘృతమ్ = దీప్తమైన స్వప్రకాశ బ్రహ్మతత్త్వమును, దేవాసః = దేవతలవలె సాత్త్వికులు, అంతర్ముఖులునైన పురుషులు, గవి = "తత్త్వమసి" ఇత్యాది వేద రూప వాక్కునందు, అన్వవిన్దన్ = అనుక్రమముగ పొందిరి. ఇన్ద్రః = పరమైశ్వర్య యుక్తుఁడైన విరాట్ పురుషుఁడు, ఏకమ్ = ఒకటియైన జాగరణ రూపమును, జజాన = పుట్టించెను. సూర్యః = తేజస్వియగు హిరణ్యగర్భుఁడు, ఏకమ్ = ఒకటియైన స్వప్నరూపమును, జజాన. వేనాత్ = అవ్యాకృతము నుండి, ఏకమ్ = ఒకటియైన సుషుప్తి రూపము, నిష్పన్నమ్ = ఏర్పడినది. స్వధయా = బ్రహ్మరూప చిత్తుచేత, నిష్టతక్షుః = పూర్వోక్తులైన ఇంద్ర సూర్య వేనులు (విరాట్పురుష హిరణ్యగర్భ అవ్యాకృతములు), జాగరణ స్వప్న సుషుప్తి రూపములను నిష్పన్నము చేసిరి.

తాత్పర్యము: శరీరమునందు విశ్వ తైజస ప్రాజ్ఞ నామకమైన త్రైవిధ్యముచేతను, బ్రహ్మాండమునందు విరాట్ హిరణ్యగర్భ అవ్యాకృత నామకమైన త్రైవిధ్యము చేతను ఉన్నటువంటి స్వప్రకాశ బ్రహ్మతత్త్వమును దేవతలవలె సాత్వికులైన అంతర్ముఖులగు పురుషులు "తత్త్వమసి" ఇత్యాది వేదరూప వాక్కునందు పొందిరి. దీప్తమైన ఆ స్వప్రకాశ బ్రహ్మతత్త్వము స్తోతలు, ఉపదేష్టలునైన ఆచార్యులచే పరమరహస్యముగ గోప్యము చేయఁబడినది. పరమైశ్వర్య యుక్తుఁడైన విరాట్పురుషుఁడు ఒక జాగరణ రూపమును పుట్టించెను. తేజస్వియైన హిరణ్యగర్భుఁడు ఒక స్వప్నరూపమును పుట్టించెను. కమనీయమైన అవ్యాకృతము నుండి సుషుప్తి రూపము నిష్పన్న మైనది. బ్రహ్మరూప చిత్తుచేత పూర్వోక్త విరాడ్హిరణ్యకృతములు జాగరణ స్వప్న సుషుప్తులను పుట్టించిరి.

విశేషాంశములు: ఘృత శబ్దమునకు దీప్తమైన స్వప్రకాశ బ్రహ్మతత్త్వ మర్థము. "ఘృ = క్షరణదీప్త్యోః" అను ధాతువునుండి ఘృత శబ్దము ఉత్పన్నమైనది. "పణ = వ్యవహారే స్తుతౌ చ" అను ధాతువునుండి పణిన్ శబ్దమునకు స్తోతయని యర్థము. ఆ స్తోతలు ఉపదేష్టలైన ఆచార్యులుగా ఇచట వివక్ష చేయఁబడినది. "ఇది = పరమైశ్వర్యే"

అను ధాతువునుండి పుట్టిన ఇన్ద్ర శబ్దమునకు పరమైశ్వర్య యుక్తుఁడైన విరాట్పురుషుఁడని యర్థము. సూర్య శబ్దము తేజస్వి యగుటచే హిరణ్యగర్భుఁడను నర్థమును ఉపలక్షించుచున్నది. వేన శబ్దముచే సర్వదుఃఖ రాహిత్యముచే కమనీయమైన అవ్యాకృతము వివక్ష చేయఁబడినది. స్వస్మిన్నేవ ధీయతే = అవస్థాప్యతే ఇతి స్వధా. అను వ్యుత్పత్తిచే ఆశ్రయాంతర రహితమును, బ్రహ్మరూపమునైన చిత్తు స్వధా శబ్దముచే చెప్పఁ బడుచున్నది. ఈ 17, 18 ఋక్కులచే ప్రణవ తత్ప్రతిపాద్యార్థములు వివరించఁబడినవి.

19. ఋక్కు. యో దేవానాం ప్రథమం పురస్తా ద్విశ్వాధికో రుద్రో మహర్షిః।

హిరణ్యగర్భం పశ్యత జాయమానగ్ం స నో దేవః శుభయా స్పృత్యా సంయునక్తు ॥ ఇతి ॥

అర్థము: విశ్వాధికః = విశ్వమునకు కారణ మగుటచే అధికుఁడును, రుద్రః = వేద ప్రతిపాద్యుఁడును, మహర్షిః = అతీంద్రియద్రష్టలలో గొప్పవాడునగు, యః దేవః = ఏ దేవుఁడు, దేవానామ్ = దేవతలలో, ప్రథమమ్ = ఆద్యుఁడును, పురస్తాత్ = అగ్నీంద్రాదుల ఉత్పత్తి కంటె పూర్వమే జాయమానమ్ = పుట్టుచున్న వాఁడునగు, హిరణ్యగర్భమ్ = హిరణ్యగర్భుని, పశ్యత(తి) = సాక్షాత్కరించు చున్నాఁడో, నః = అటువంటి పరమేశ్వరుఁడు, నః = మమ్ము, శుభయా = శోభనమైన, స్పృత్యా = బ్రహ్మతత్త్వానుస్మృతితో సంయునక్తు = కలయువారినిగాఁ జేయుఁగాక.

తాత్పర్యము: పరమేశ్వరుఁడు విశ్వమునకు కారణమగుటచే గొప్పవాఁడు. వేదప్రతిపాద్యుఁడు. అతీంద్రియ ద్రష్టలలో గొప్పవాఁడు. అతఁడు అగ్నీంద్రాది దేవతలలో ప్రథముఁడును, ఆ అగ్నీంద్రాది దేవతల ఉత్పత్తికంటె పూర్వమే పుట్టుచున్నవాఁడునగు హిరణ్యగర్భుని సాక్షాత్కరించు చున్నాఁడు. హిరణ్యగర్భుఁడు ఆ పరమేశ్వరుని సాక్షాత్కరించుకొనుచున్నాఁడని అర్థము. అట్టి పరమేశ్వరుఁడు మమ్ము బ్రహ్మతత్త్వానుస్మృతితో కలయు వారినిగాఁ జేయుఁగాక. ఆ బ్రహ్మతత్త్వానుస్మృతి సర్వసంసార నివర్తకమగుటచే శోభనమైనది. రుదమ్ = వైదికం శబ్దమ్, ద్రవతి = ప్రాప్నోతీతి, రుద్రః. వైదిక శబ్దమును పొందువాఁడు పరమేశ్వరుఁడని వ్యుత్పత్త్యర్థము. వేదప్రతిపాద్యుఁడని అర్థము. ఈ మంత్రము బ్రహ్మవిద్యాలబ్ధికై జపించఁదగినదని మంత్రలింగము వలన తెలియుచున్నది.

20. ఋక్కు. యస్మాత్పరం నాపరమస్తి కించిద్యస్మా న్నాణీయో న జ్యాయోస్తి కశ్చిత్।

వృక్ష ఇవ స్తబ్ధో దివి తిష్ఠత్యేకస్తేనేదం పూర్ణం పురుషేణ సర్వమ్ ॥ ఇతి ॥

అవతారిక: శోభన బ్రహ్మతత్త్వానుస్మృతితో మమ్ము సంయుక్తులనుగాఁ జేయుఁగాక అని పూర్వ మంత్రమున చెప్పఁ బడినది. ఆ స్మరణీయమైన తత్త్వము ఇచట నిర్దేశించఁబడుచున్నది.

అర్థము: యస్మాత్ = ఏ బ్రహ్మతత్త్వము కంటె, పరమ్ = ఉత్కృష్టమైనది, అపరమ్ = నికృష్టమైనదియు, కించిత్ = ఒక్కవస్తువు కూడ, నాస్తి = లేదో, యస్మాత్ = ఏ బ్రహ్మతత్త్వము కంటె, జ్యాయః అధికమైనది, అణీయః = అల్పమైనదియునగు, కశ్చిత్ = ఒక్కటియు, నాస్తి = లేదో, స్తబ్ధః = గమనాగమన రహితమైన, వృక్షః ఇవ = వృక్షమువలె, ఏకః = ఒక్క పరమేశ్వరుఁడు, స్తబ్ధః = నిర్వికారుఁడై, దివి = ద్యోతనాత్మకమైన స్వప్రకాశ స్వరూపమునందు, తిష్ఠతి = ఉంటున్నాఁడో. తేన పురుషేణ = పరిపూర్ణుఁడైన ఆ చిదేకరస్వాతక పరమాత్మచే, ఇదం సర్వమ్ = ఈ సర్వ జగత్తు, పూర్ణమ్ = నిండినది.

తాత్పర్యము: బ్రహ్మతత్త్వము కంటె ఉత్కృష్టమైనది కాని, నికృష్టమైనది కాని ఒక్కవస్తువు కూడ లేదు. ఆ విధముగనే బ్రహ్మతత్త్వము కంటె అత్యధికమైనది కాని, అత్యల్పమైనది కాని ఒక్కటియు లేదు. ఇచట పరాపర శబ్దములచే ఉత్కర్షాపకర్షలు, జ్యాయోణీయశ్శబ్దములచే పరిమాణోత్కర్షాపకర్షలును వివక్ష చేయఁబడినవి. సర్వప్రకారోత్కర్షాపకర్ష నిషేధముచే అద్వితీయత్వము సిద్ధించుచున్నది. లోకమునందు ఏ విధముగ వృక్షము గమనాగమన రహితమై ఒక్కచోటనే స్తబ్ధముగ నుంటున్నదో, ఆ విధముగ ఈ అద్వితీయుఁడైన ఒక్క పరమేశ్వరుఁడు నిర్వికారుఁడై ద్యోతనాత్మకమైన స్వప్రకాశ స్వరూపమునందు ఉంటున్నాఁడు. పూర్ణుఁడైన ఆ చిదేకరసాత్మక పరమాత్మచే సర్వ జగత్తు పూర్ణమై యున్నది. అనఁగా జగదాకారము లేదనియు, బ్రహ్మతత్త్వమే అవస్థిత మైనదనియు అర్థము.

21. ఋక్కు. న కర్మణా న ప్రజయా ధనేన త్యాగేనైకే అమృతత్వ మానశుః।

పరేణ నాకం నిహితం గుహాయాం విభ్రాజతే యద్యతయో విశన్తి ॥ ఇతి ॥

అవతారిక: యథోక్త బ్రహ్మతత్త్వానుస్మరణమునకు అంతరంగమైన సర్వత్యాగరూప సాధనము ఇచట చెప్పఁబడుచున్నది.

అర్థము: కర్మణా = అగ్నిహోత్రాదికము, సహస్ర సంవత్సర సత్రాంతమునైన కర్మచే, అమృతత్వమ్ = అమృతత్వము, న లభ్యతే = పొందఁబడుట లేదు. ప్రజయా = సంతానముచే, అమృతత్వమ్, న లభ్యతే. ధనేన = ధనముచే, అమృతత్వమ్, న లభ్యతే. త్యాగేన = కర్మ ప్రజాదులైన సర్వ లౌకిక వైదిక వ్యాపారముల త్యాగముచే, ఏకే = కొందఱు అంతర్ముఖులు, అమృతత్వమ్ = అమృతత్వమును, ఆనశుః = పొందిరి (పొందుచున్నారు). యత్ = ఏ అమృతత్వమును, యతయః = ఇంద్రియ నియమన శీలురు, విశన్తి = పొందుచున్నారో, తత్ = ఆ అమృతత్వము, నాకం పరేణ = స్వర్గముకంటెను ఉత్కృష్ట మగుచు, గుహాయామ్ = ఏకాగ్రమైన స్వకీయ బుద్ధియందు, నిహితమ్ = అవస్థితమగుచు, విభ్రాజతే = విశేషముగ దీపించుచున్నది.

తాత్పర్యము: అగ్నిహోత్ర యాగముమండి సహస్ర సంవత్సర క్రతువు వఱకుఁగల సర్వ విధమైన కర్మచేతను అమృతము లభ్యము కాదు. "ప్రజయా పితృభ్యః" అను శ్రుతివలన పుత్రాది రూప ప్రజ పితృవిషయ ఋణ విమోచన హేతువని తెలియుచున్నది. అట్టి ప్రజచేత కూడ అమృతత్వము లభ్యము కాదు. "దానే సర్వం ప్రతిష్ఠితం తస్మాద్దానం పరమం వదన్తి" = 'దానమునందు అంతయు నాధారపడియున్నది. కావున దానమును

ఉత్కృష్టమునుగా చెప్పుచున్నారు' అను శ్రుతి ధన దానమును బహువిధ ఫల సాధనమునుగా చెప్పినది. అట్టి దానమును నిష్పన్నము చేయునట్టి ధనముచేతఁగూడ అమృతత్వము లభ్యము కాదు. మఱేమనఁగా కర్మ, ప్రజ, ధనము మొదలగు సర్వ లౌకిక వైదిక వ్యాపారముల త్యాగముచే కొందఱు అంతర్ముఖులు అమృతత్వమును పొందుచున్నారు. ఇంద్రియ నియమన శీలురు (యతులు) పొందిన అమృతత్వము స్వర్గము కంటెను ఉత్కృష్ట మగుచు ఏకాగ్రమైన స్వకీయ బుద్ధియందు అవస్థితమై దీపించుచున్నది. అమృతత్వము = (మోక్షము) బ్రహ్మతత్త్వము.

22. ఋక్కు. వేదాన్త విజ్ఞాన సునిశ్చితార్థాః సంన్యాసయోగాద్యతయః శుద్ధసత్త్వాః ।
తే బ్రహ్మలోకే తు పరాన్తకాలే పరామృతా త్పరిముచ్యన్తి సర్వే ॥ ఇతి ॥

అవతారిక: పూర్వ ఋక్కునందు త్యాగమునకు మోక్షసాధనత్వ మభిహితమైనది. "తరతి శోకమాత్మవిత్" "జ్ఞానాదేవ తు కైవల్యం ప్రాప్యతే యేన ముచ్యతే" ఇత్యాది శ్రుతి స్మృతులందు జ్ఞానమే మోక్షసాధన మని చెప్పఁబడుచున్నది. ఇందువలన విరోధ పరిహారమునకై జ్ఞాన సంన్యాసములకు మోక్షమునందు పృథగుపయోగము ఈ ఋక్కునందు చెప్పఁబడుచున్నది.

అర్థము: వేదాన్త = ఉపనిష ద్వాక్యములచే ఉత్పన్నమైన, విజ్ఞాన = విశిష్ట జ్ఞానముచే, సునిశ్చితార్థాః = బాగుగ నిశ్చయించబడిన జీవ బ్రహ్మైక్య లక్షణమైన అర్థము కలవారును, సంన్యాపయోగాత్ = ప్రజాది త్యాగ పూర్వక యోగమువలన, శుద్ధసత్త్వాః = విషయ భోగమునుండి వ్యావృత్తమైన చిత్తము కలవారును, యతయః = నియమన శీలురును, బ్రహ్మలోకే = బ్రహ్మసాక్షాత్కారము కలుగుచుండఁగా, తు = సంసారి విలక్షణులైన తే సర్వే = వారు అందఱు, పరాన్తకాలే = అజ్ఞానము నశించఁగా దేహము పడిపోవు కాలమునందు పరామృతాత్ = అవ్యాకృతము నుండి, పరిముచ్యన్తి (స్మ) = విడువఁబడుచున్నారు.

తాత్పర్యము: ఉపనిషద్వాక్యములచే కలిగిన సర్వసంసార నివర్తకత్వ రూప విశిష్ట జ్ఞానముచే నిశ్చయించిన జీవబ్రహ్మైక్య లక్షణమైన అర్థము కలవారును, ప్రజాది త్యాగ పూర్వక చిత్తవృత్తి నిరోధ రూపమైన యోగమువలన విషయ భోగమునుండి వ్యావృత్తమైన చిత్తము కలవారును, నియమన శీలురును, బ్రహ్మసాక్షాత్కారము కలుగఁగా సంసారి విలక్షణులైన పురుష లందఱు అజ్ఞానము నశించఁగా దేహము పడిపోవు కాలమునందు సంసార బంధమునుండి విడువఁబడుచున్నారు. అజ్ఞానులు కూడ ప్రలయ కాలమునందు స్థూల సూక్ష్మ శరీరద్వయ లక్షణమైన బంధమునుండి విడువఁబడుచున్నారు కదా! అనినచో, అజ్ఞానులు ప్రలయ కాలమునందు కూడ ఉత్కృష్టమైన అమృతము నుండి (అవ్యాకృతమునుండి) విడువఁబడుట లేదు. జ్ఞానులైనచో దేహ పాతావసరమునందే అట్టి అవ్యాకృతము నుండి కూడ విడువఁబడుచున్నారనునది విశేషము. జ్ఞానము తత్త్వప్రకాశనముచే అవిద్యా నివర్తకమనియు, త్యాగము విషయ భోగ నివృత్తి ద్వారా చిత్తశుద్ధి

హేతువనియు ఈ విధముగ జ్ఞాన సంన్యాసములకు పృథగుపయోగము ఈ ఋక్కు నందు స్పష్టముగ అభిహితమైనది.

23. ఋక్కు. దహ్రం విపాపం వరవేశ్మభూతం యత్పుణ్డరీకం పురమధ్యసగ్ంస్థమ్ ।
తత్రాపి దహ్రే గగనం విశోకం తస్మిన్యదన్త స్తదుపాసితవ్యమ్ ॥ ఇతి ॥

అవతారిక: తత్త్వమును తెలిసికొనుటకు అసమర్థుడైనవానికి ఉపాసనము ఇచట చెప్పఁబడుచున్నది.

అర్థము: దహ్రమ్ = అల్ప మైనదియు, విపాపమ్ = పాప రహితమును, వరవేశ్మ భూతమ్ = శ్రేష్ఠుడైన పరమాత్మకు గృహరూపమైనదియు, పురమధ్య సంస్థమ్ = హస్త పాదాదులైన సర్వావయవములచే పూరించఁబడుచున్న పురము యొక్క మధ్యమందు ఉన్నటువంటిదియునగు, యత్ పుణ్డరీకమ్ = ఏ హృదయ కమలము, అస్తి = కలదో, తత్రాపి = ఆ హృదయకమలము నందు కూడ, దహ్రే = అల్పప్రదేశమునందు, విశోకమ్ = శోకరహితమైన, గగనమ్ = ఆకాశమువలె అమూర్తమైన బ్రహ్మతత్త్వము, అస్తి = కలదు. తస్మిన్ = ఆ హృదయ పుండరీకమునందు, అన్తః = మధ్యమునందు, యత్ = ఏ బ్రహ్మతత్త్వము, అస్తి = కలదో, తత్ = ఆ బ్రహ్మతత్త్వము, ఉపాసితవ్యమ్ = ఉపాసించఁదగినది.

తాత్పర్యము: హస్త పాదాద్యవయవములచే పూరించఁబడిన శరీరము యొక్క మధ్యమందు కుసుమ రసమువలె ఉన్నటువంటి హృదయ కమలము నందు బ్రహ్మతత్త్వము కలదు. ఆ హృదయ పుండరీకము నందు కూడ అల్పప్రదేశము నందు ఆకాశమువలె అమూర్తమైన బ్రహ్మరూపము ఉన్నది. బ్రహ్మము సర్వగతమైనను, ఘటాకాశమువలె పుండరీక స్థానాపేక్షచే అల్పత్వము ఉపచరించఁబడుచున్నది. కనుకనే మఱియొక శ్రుతివాక్యమున "అథ యదిద మస్మిన్ బ్రహ్మపురే దహరం పుణ్డరీకం వేశ్మ దహరోస్మిన్నన్తరాకాశ" అని చెప్పఁబడినది. అట్టి బ్రహ్మతత్త్వము విజాతీయ ప్రత్యయ రహితమైన సజాతీయ ప్రత్యయ ప్రవాహముచే ఉపాసించఁదగినది. శరీర మధ్యమందలి హృదయ పుండరీకము అంగుష్ఠమాత్ర పరిమిత మగుటచే అల్పమైనది. చిత్తైకాగ్రస్థాన మగుటచే పాపరహితమైనది. శ్రేష్ఠుడైన పరమాత్మకు ఉపలబ్ధి స్థాన మగుటచేతను, ఉపాస్తి స్థాన మగుటచేతను గృహరూపమైనది.

24. ఋక్కు. యో వేదాదౌ స్వరః ప్రోక్తో వేదాన్తే చ ప్రతిష్ఠితః ।
తస్య ప్రకృతిలీనస్య యః పరః స మహేశ్వరః ॥ ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది దశమోనువాకః ॥ ౧౦ ॥

అర్థము: వేదాదౌ = వేదముల ఉపక్రమమందు, యః స్వరః = ఏ ప్రణవ రూపమైన వర్ణము, ప్రోక్తః = చెప్పఁబడినదో, సః = ఆ ప్రణవ రూప వర్ణము, వేదాన్తే చ = ఉపనిషత్తునందు కూడ, ప్రతిష్ఠితః = ప్రతిపాదించఁబడినది.

ప్రకృతి లీనస్య = అవ్యాకృతమైన జగత్కారణమునందు లీనమైన, తస్య = ఆ ప్రణవమునకు, యః పర = చతుర్థమాత్రా రూపమున ధ్యానించఁదగిన నాదమునందు ఉత్కృష్టము ఏది కలదో, సః మహేశ్వరః = ఆ మహేశ్వరుఁడు, విజ్ఞేయః = తెలియఁదగినవాఁడు.

తాత్పర్యము: "అగ్నిమీళే పురోహితమ్", "ఇషే త్వోర్జే త్వా" ఇత్యాది ఋగ్యజురాది వేదముల యొక్క ఉపక్రమమునందు ఏ ప్రణవ రూప స్వరము (ఓమ్) కలదో, ఆ ప్రణవ స్వరము "ఓమిత్యేత దక్షరమిదం సర్వమ్" ఇత్యాదికమైన ఉపనిషత్తునందు కూడ ప్రతిపాదితమైనది. ఆ ప్రణవము ఓమ్ అనునది. అది అకార, ఉకార, మకారాత్మకము. ఆ అకారోకారమకారములందు విరాడ్ధిరణ్య గర్భావ్యాకృతులను ధ్యానించి విరాడ్రూపమైన అకారమును ఉకారము నందు ప్రవిలాపము చేసి, హిరణ్యగర్భ రూపమైన ఆ ఉకారమును మూలప్రకృతి రూపమైన మకారమునందు ప్రవిలాపము చేయవలెను. ప్రకృతి యందు లీనమైన ఆ ప్రణవమునకు చతుర్థ మాత్రా రూపమున ధ్యానించఁదగిన నాదమువందు ఉత్కృష్టము ఏది కలదో, ఆ ఉత్కృష్ట స్వరూపుఁడే మహేశ్వరుఁడని తెలిసికొనవలెను. ఈ మంత్రముచే పూర్వోక్తమైన గగన శబ్ద వాచ్యమైన వస్తువు వివరించఁబడినది.

కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యక వ్యాఖ్యయైన వేదార్థదీపికయందు దశమప్రపాఠకమున నారాయణీయాపరనామధేయ యుక్త యాజ్ఞిక్యుపనిషత్తునందు దశమానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది ఏకాదశోఽనువాకః ।

1. మంత్రము. సహస్రశీర్షం దేవం విశ్వాక్షం విశ్వశంభువమ్ ।

విశ్వం నారాయణం దేవమక్షరం పరమం ప్రభుమ్ ॥ ఇతి ॥ (ప్రథమ ఋక్కు)

అవతారిక: దశమానువాకాంతము నందు హృదయ పుండరీకమున ఉపాస్యమైన మహేశ్వర స్వరూపము నిర్దిష్టమైనది. ఆ మహేశ్వర స్వరూపమునందు ఉపాస్యములైన గుణవిశేషములు ఈ ఏకాదశానువాకము నందు విశేషముగ ప్రదర్శించఁబడుచున్నవి. అందు ఇది ప్రథమ ఋక్కు.

అర్థము: సహస్ర శీర్షమ్ = అనంత శిరస్సులు కలవాఁడును, విశ్వాక్షమ్ = అనేకములైన ఇంద్రియములు కలవాఁడును, విశ్వశంభువమ్ = విశ్వ జగత్తు యొక్క సుఖమునకు కారణభూతుఁడును, విశ్వమ్ = జగదాత్మకుఁడును, నారాయణమ్ = జగత్కారణములైన పంచభూతములందు ఉన్నవాఁడును, దేవమ్ = అగ్నీంద్రాది దేవరూపమున ఉన్నవాఁడును, అక్షరమ్ = నశించనివాఁడును, పరమమ్ = ఉత్కృష్టుఁడును, ప్రభుమ్ = నియమన సమర్థుఁడునగు, దేవమ్ = పూర్వోక్త మహేశ్వరుని, ధ్యాయేత్ = ధ్యానించవలెను.

తాత్పర్యము: పూర్వానువాకోక్త మహేశ్వరుని ధ్యానించవలెను. సర్వజగదాత్మకమైన విరాడ్రూపము మహేశ్వరుని యొక్క దేహము, కనుక, అస్మదాదుల శిరస్సు లన్నియు ఆ మహేశ్వరునివే యగుటచే మహేశ్వరుఁడు అనంత శిరస్కుఁడు. ఈ విధముగనే అస్మదాదుల ఇంద్రియములు మహేశ్వరునివే కనుక అనంతములైన ఇంద్రియములు కలవాఁడు. సర్వజగత్తునకు మహేశ్వరుని నుండి సుఖము కలుగుచుండుట వలన మహేశ్వరుఁడు సర్వజగత్తుయొక్క సుఖమునకు కారణమగుచున్నాఁడు. ఇంతవఱకు విరాడ్రూపమైన మహేశ్వరుని దేహము వర్ణించఁబడినది. ఆ దేహమునందు ఉన్నటువంటి మహేశ్వరుని యొక్క నిజస్వరూపము మంత్రము నందలి ఉత్తరార్థముచే చెప్పఁబడుచున్నది.

ఆ మహేశ్వరుఁడు జగదాత్మకుఁడు. జగత్కారణములైన పంచ భూతములందు ఉన్నవాఁడు. ఆ మహేశ్వరుఁడే అగ్నీంద్రాది దేవ రూపమున ఉన్నవాఁడు. నశించనివాఁడు. జగత్కారణ మగుటచే ఉత్కృష్టుఁడు. నియమన సమర్థుఁ డగుటచే ప్రభువు. ఈ మంత్రమునందలి సహస్ర శబ్దముచే అపరిమితత్వము ఉపలక్షితమైనది.

2. మంత్రము. విశ్వతః పరమం నిత్యం విశ్వం నారాయణగ్ం హరిమ్ ।

విశ్వమేవేదం పురుష స్తద్విశ్వ ముపజీవతి ॥ ఇతి ॥ (ద్వితీయ ఋక్కు)

అర్థము: విశ్వతః = జడవర్గమైన జగత్తుకంటె, పరమమ్ = ఉత్కృష్టుఁడును, నిత్యమ్ = నిత్యుఁడును, విశ్వమ్ = సర్వాత్మకుఁడును, నారాయణమ్ = జగత్కారణములైన పంచభూతములందు ఉన్నవాఁడును, హరిమ్ =

పాపహారియువగు మహేశ్వరుని, ధ్యాయేత్ = ధ్యానించవలెను. ఇదం విశ్వమ్ = ఈ కనఁబడుచున్న విశ్వము, పురుషః ఏవ = ఆ పరమాత్మయే. సః = ఆ పరమాత్మ, తత్ విశ్వమ్ = ఆ విశ్వమును, ఉపజీవ్య = ఆశ్రయించుచున్నాఁడు.

తాత్పర్యము: మహేశ్వరుఁడు జడవర్గమైన జగత్తుకంటె ఉత్కృష్టుఁడు. వినాశ రహితుఁడగుట వలన నిత్యుఁడు. సర్వాత్మకుఁడు. జగత్కారణములైన పంచభూతము లందు ఉన్నవాఁడు. పాపములను పోఁగొట్టువాఁడు. అట్టి మహేశ్వరుని ధ్యానించవలెను. అజ్ఞాన దృష్టిచే చూడఁబడుచున్న ఈ విశ్వము యథార్థస్థితి యందు ఆ పరమాత్మయే, ఆ పరమాత్మ తన వ్యవహారమునకై ఆ విశ్వము నాశ్రయించుచున్నాఁడు. పరమమ్, నారాయణమ్ ఇత్యాది పదములు పూర్వఋక్కునందు ఉపాత్తములైనమ ఇచట మఱల ఆమ్నాతము లగుటచే పునరుక్తి దోషము లేదా? అని శంకించరాదు. ఋగ్వేద మగుటచే పునరుక్తిదోషము లేదు. లేదా, స్తుతిరూప మగుటచేత ధ్యానించవలసి యుండుటవలనను పునరుక్తిదోషము లేదు.

3. మంత్రము. పతిం విశ్వస్యాత్మేశ్వరగ్ం శాశ్వతగ్ం శివమచ్యుతమ్ ।

నారాయణం మహాజ్ఞేయం విశ్వాత్మానం పరాయణమ్ ॥ ఇతి ॥ (తృతీయ ఋక్కు)

అర్థము: విశ్వస్య = జగత్తునకు, పతిమ్ = స్వామియు, ఆత్మేశ్వరమ్ = జీవులకు ఈశ్వరుఁడును, శాశ్వతమ్ = నిత్యుఁడును, శివమ్ = పరమ మంగళ స్వరూపుఁడును, అచ్యుతమ్ = నశించనివాఁడును, నారాయణమ్ = జగత్కారణములైన పంచభూతములందు ఉన్నవాఁడును, మహాజ్ఞేయమ్ = జ్ఞేయములైన తత్త్వములలో ప్రౌఢుఁడును, విశ్వాత్మానమ్ = జగదుపాదాన కారణ మగుటచే విశ్వాత్ముఁడును, పరాయణమ్ = ఉత్కృష్టాధారుఁడునగు మహేశ్వరుని, ధ్యాయేత్ = ధ్యానించవలెను.

తాత్పర్యము: మహేశ్వరుఁడు జగత్పాలకుఁ డగుటచే జగత్తునకు పతి. జీవులకు నియామకుఁ డగుటచే జీవాత్మలకు ఈశ్వరుఁడు. నిరంతరము ఉంటున్నవాఁడు కనుక శాశ్వతుఁడు. పరమ మంగళ స్వరూపుఁడగుటచే శివుఁడు. నశించనివాఁ డగుటచే అచ్యుతుఁడు. నారాయణుఁడు. జ్ఞేయములైన తత్త్వములలో ప్రౌఢుఁడు (ప్రౌఢము తెలిసికొనఁదగినవాఁడు). జగదుపాదాన మగుటచే తదభేదము వలన విశ్వాత్ముఁడు. ఉత్కృష్టాధారు డగుటవలన పరాయణుఁడు (జగత్తునకు ఉత్కృష్టముగ ఆధారుఁడు). అట్టి మహేశ్వరుని ధ్యానించవలెను.

4. మంత్రము. నారాయణః పరం బ్రహ్మతత్త్వం నారాయణః పరః ।

నారాయణః పరో జ్యోతిరాత్మా నారాయణః పరః ॥ ఇతి ॥ (చతుర్థ ఋక్కు)

అర్థము: నారాయణః = పురాణములందు నారాయణ శబ్దముచే వ్యవహరింపఁబడుచున్న పరమేశ్వరుఁడే, పరమ్ = ఉత్కృష్టమైన, బ్రహ్మతత్త్వమ్ = "సత్యం జ్ఞానమ్" ఇత్యాది వాక్యములచే ప్రతిపాద్యమైన బ్రహ్మయొక్క తత్త్వము. అతః = ఈ కారణము వలన, నారాయణః = నారాయణ శబ్దవాచ్యుఁడు, పరః ఏవ =

పరమాత్మయే. తథా = ఆ విధముగ, పరః జ్యోతిః = ఉత్కృష్టమైన జ్యోతిస్సు కూడ, నారాయణః ఏవ = నారాయణ శబ్దార్థమే. తస్మాత్ = ఆ కారణమువలన, నారాయణః = నారాయణ శబ్దార్థము, పరః ఆత్మా = పరమాత్మ.

తాత్పర్యము: పురాణములందు నారాయణ శబ్దముచే వ్యవహరించఁబడుచున్న పరమేశ్వరుఁడు సత్య జ్ఞానానందాది వాక్యములచే ప్రతిపాదింపఁబడిన ఉత్కృష్టమైన బ్రహ్మతత్త్వము. కావున నారాయణ శబ్దార్థము పరమాత్మయే కాని, మఱియొక మూర్తివిశేషము కాదు. ఆ విధముగ "పరం జ్యోతి రుపసంపద్య" అని ఛాందోగ్యోపనిషత్తు నందు అమ్నాతమైన ఉత్కృష్ట జ్యోతిస్సు కూడ నారాయణ శబ్దార్థమే. కావున నారాయణ శబ్దార్థము పరమాత్మ.

5. మంత్రము. యచ్చ కించిజ్జగత్సర్వం దృశ్యతే శ్రూయతేఽపి వా ।

అన్తర్బహిశ్చ తత్సర్వం వ్యాప్య నారాయణః స్థితః ॥ (పంచమ ఋక్కు)

అర్థము: యత్ కించిత్ జగత్ దృశ్యతే = ఏ కొంచెమో సమీపవర్తియైన వస్తుజాతము కనఁబడుచున్నదో, అపి వా = మఱియు, శ్రూయతే చ = దూరస్థము వినఁబడుచున్నదో, తత్ సర్వమ్ = ఆ వస్తుజాత మంతటిని, అయం నారాయణః = ఈ పైని చెప్పఁబడిన పరమేశ్వరుఁడు, అన్తః బహిః చ = లోపలను, వెలుపలను, వ్యాప్య = వ్యాపించి, స్థితః = ఉన్నవాఁడు.

తాత్పర్యము: కంటికి కనఁబడుచున్న సమీపవర్తి వస్తు సముదాయమును, చెవులకు వినఁబడుచున్న దూరస్థ వస్తు సముదాయమున అంతటిని ఈ పరమేశ్వరుఁడు లోపలను వెలుపలను వ్యాపించి సువర్ణాభరణములకు ఉపాదాన కారణమైన సువర్ణము ఆ ఆభరణములను లోపల వెలుపల వ్యాపించియున్న విధముగ ఉంటున్నాఁడు.

6. మంత్రము. అనన్తం మవ్యయం కవిగ్ం సముద్రేన్తం విశ్వశంభువమ్ ।

పద్మకోశప్రతీకాశగ్ం హృదయం చాప్యధోముఖమ్ ॥ (ఛష్ఠ ఋక్కు)

అవతారిక: ఈ మంత్రమునందు పూర్వార్ధముచేత నారాయణుని వాస్తవ స్వరూపము సంగ్రహముగ ఉపన్యసించఁబడుచున్నది. ఉత్తరార్ధముచే ఉపాసన స్థానము చెప్పఁబడుచున్నది.

అర్థము: అనన్తమ్ = దేశ పరిచ్ఛేద (పరిమితి) రహితుఁడును, అవ్యయమ్ = వినాశ రహితుఁడును, కవిమ్ = చిద్రూపముచే సర్వజ్ఞుఁడును, సముద్రే అన్తమ్ = అతిబహుల మగుటచే సముద్ర సదృశమైన సంసారమునందు అవసాన రూపుఁడును, విశ్వశంభువమ్ = సర్వ సంసార సుఖమునకు ఉత్పత్తి కారణ రూపుఁడునగు మహేశ్వరుని, ఉపాసీత = ఉపాసించవలెను.

పద్మకోశ ప్రతీకాశమ్ = అష్టదళ కమలము యొక్క మధ్యచ్ఛిద్రముతో సమానమును, అపి చ = మఱియు, అధోముఖమ్ = అధోముఖమునైన, హృదయమ్ = హృదయము, ఉపాసన స్థానమ్ = ఉపాసన స్థానము, భవతి = అగుచున్నది.

తాత్పర్యము: నారాయణుఁడు దేశపరిచ్ఛేద రహితుఁడు. వినాశ రహితుఁడు. చిద్రూపముచే సర్వమును తెలిసినవాఁడు. అతి బహుల మగుటచే సముద్ర సదృశమైన సంసారమునందు అవసాన రూపుఁడు. నారాయణుని ఎప్పుడు తెలిసికొనుచున్నాఁడో, అప్పుడు సంసారము క్షీణించునని యర్థము. "ఏకస్యైవాఽఽనన్దస్యాన్యాని భూతాని మాత్రాముపజీవన్తి" = 'ఒక్క ఆనందరూప బ్రహ్మయొక్క కళమ ఆశ్రయించి ఇతరములైన భూతములు (ప్రాణులు) జీవించుచున్నవి' అను శ్రుతివలన నారాయణుఁడు సర్వసంసార సుఖమునకు ఉత్పత్తి కారణ రూపుఁడని తెలియుచున్నది. అట్టి నారాయణుని (మహేశ్వరుని) ఉపాసించవలెను. ఇది నారాయణుని యొక్క సంక్షిప్తమైన వాస్తవ స్వరూపము.

లోకమునందు అష్టదళ కమలము యొక్క మధ్యచ్ఛిద్రము ఏ విధముగ నుండునో, హృదయ పద్మము ఆ విధముగ నుండును. అయితే లౌకికమైన పద్మము ఊర్ధ్వాభిముఖముగ నుండును. ఈ హృదయ పద్మము అధోముఖమై యుండును. అట్టి హృదయ పద్మము ఉపాసన స్థానమైనది.

7. మంత్రము. అధో నిష్ట్యా వితస్త్యాస్తే నాభ్యాముపరి తిష్ఠతి।

హృదయం తద్విజానీయా ద్విశ్వస్యాయతనం మహత్ ॥ ఇతి ॥ (సప్తము ఋక్కు)

అర్థము: నిష్ట్యాః = మెడ (గ్రీవాబంధము) యొక్క, అధః = క్రిందిభాగమున, నాభ్యామ్ ఉపరి = నాభిదేశమునకు ఉపరిభాగమున, వితస్త్యాస్తే = జానెడు పై భాగమున, యత్ = ఏది, తిష్ఠతి = ఉంటున్నదో, తత్ = దానిని హృదయమ్ = హృదయమునుగా, విజానీయాత్ = తెలిసికొనవలెను. తత్ = ఆ హృదయము, విశ్వస్య = సర్వజగత్తునకు, ఆయతనమ్ = స్థానము. ఈ మంత్రమున హృదయమిత్యాది పదత్రయము అనిశ్చితస్వరకము.

తాత్పర్యము: గ్రీవాబంధమునకు క్రింది భాగమునను, నాభికి ఊర్ధ్వభాగమున జానెడు ప్రదేశమునకు పైని హృదయము ఉన్నది. ఆ హృదయము సర్వజగత్తు స్థానము. "చన్ద్రమా మనో భూత్వా హృదయం ప్రావిశత్" = 'చంద్రుఁడు మనస్సుగా అయి, హృదయమును ప్రవేశించెను' అను శ్రుతి చెప్పిన విధముగ మనస్సు హృదయ పుండరీకమునందు ఉంటున్నది. ఆ మనస్సుచే స్వప్నమువలె ఈ సర్వజగత్తు కల్పితమైనది. కనుకనే "మనోమూలమిదం ద్వైతం యత్కించిత్సచరాచరమ్" = 'ఈ చరాచర జగత్తు మనోమూల' మని సంప్రదాయవిదులు చెప్పుచున్నారు.

8. మంత్రము. సంతతగ్ం శిలాభిస్తు లమ్బత్యాకోశసంనిభమ్।

తస్యాన్తే సుషిరగ్ం సూక్ష్మం తస్మిన్సర్వం ప్రతిష్ఠితమ్ ॥ ఇతి ॥ (అష్టకు ఋక్కు)

అర్థము: ఆకోశ సంనిభం తు = మొగ్గతో సమానమైన హృదయ పుండరీకమైతే, శిలాభిః = నాడులచే, సంతతమ్ = అంతటను బాగుగ వ్యాప్తమై, లమ్బతి = శరీర మధ్యమున అధోముఖముగ వ్రేలాడుచున్నది. తస్య = ఆ

హృదయమునకు, అన్తే = సమీపమున, సూక్ష్మమ్ = సూక్ష్మమైన, సుషిరమ్ = ఛిద్రము (సుషుమ్నా నాడీ నాళము), తిష్ఠతి = ఉంటున్నది. తస్మిన్ = ఆ సుషిరమునందు, సర్వమ్ = సర్వజగత్తు, ప్రతిష్ఠితమ్ = ఆశ్రితమైనది.

తాత్పర్యము: ఆ హృదయ కమలము మొగ్గతో సమానమై నాడులచే అంతటను బాగుగ వ్యాపించియున్నది. "శతం చైకా చ హృదయస్య నాడ్యః" అను శ్రుతి హృదయనాడులు ఏకోత్తర శత సంఖ్యాకములని చెప్పుచున్నది. ఆ హృదయమునకు సమీపమున సూక్ష్మమైన ఛిద్రము కలదు. అది సుషుమ్నా నాడీనాళము. ఆ హృదయ ఛిద్రమునందు ఈ సర్వజగత్తు ఆశ్రితమైనది. ఆ హృదయచ్ఛిద్రము నందు మనస్సు ప్రవేశించఁగనే బ్రహ్మస్వరూప మభివ్యక్తమగును. నాడి = నరము. నాళము = నరము.

9. మంత్రము. తస్య మధ్యే మహానగ్ని ర్విశ్వార్చి ర్విశ్వతోముఖః।

సోఽగ్రభు గ్విభజ న్తిష్ఠన్నాహార మజరః కవిః ॥ ఇతి ॥ (నవము ఋక్కు)

అర్థము: తస్య = ఆ సుషుమ్నా నాళముయొక్క, మధ్యే = మధ్యమందు, విశ్వార్చిః = బహుజ్వాలలతో కూడినదియు, విశ్వతోముఖః = జ్వాలావిశేషములచే సర్వనాడులందు వ్యాపించుట వలన బహువిధములైన ఈశ్వర రూపములు కలదియు, మహాన్ = ప్రౌఢమైనదియునగు, అగ్నిః = అగ్ని, వర్తతే = ఉంటున్నది. సః = ఆ అగ్ని, అగ్రభుక్ = ఎదుట ఉన్న అన్నమును భుజించునదియు, ఆహారం విభజన్ = భుక్తాన్నమును సర్వావయవములందు ప్రసారము చేయుచున్నదియు, అజరః = భుక్తాన్నమును జీర్ణింపఁజేయుచున్నదియు, కవిః = నిపుణమునై, తిష్ఠన్ = ఉంటున్నది. (అవస్థితః ఇత్యర్థః).

తాత్పర్యము: ఆ సుషుమ్నా నాడియొక్క మధ్యమున ప్రౌఢమైన అగ్ని కలదు. ఆ అగ్ని బహుజ్వాలలతో కూడినది. జ్వాలావిశేషములచే సర్వనాడులందు ప్రసరించుట వలన అంతటను ముఖములు కలది. అనఁగా బహు విధములైన ఈశ్వర రూపములు కలది. మఱియు ఆ యగ్ని తన యెదుటనున్న అన్నమును భుజించునది. భుక్తమైన ఆహారమును శరీరమునందలి సర్వావయవము లందు ప్రసరింపఁజేయునది. కనుకనే శ్రీకృష్ణ భగవానుఁడు--

"అహం వైశ్వానరో భూత్వా ప్రాణినాం దేహ మాశ్రితః।

ప్రాణాపాన సమాయుక్తః పచామ్యన్నం చతుర్విధమ్ ॥" = 'నేను వైశ్వానరాగ్నియై ప్రాణుల దేహమునందు ఉండి ప్రాణాపాన సమాయుక్తుఁడనై అన్నమును చతుర్విధములుగా పచనము చేయుచున్నాను' అని చెప్పియున్నాఁడు. కావున ఆ యగ్ని భుక్తమైన ఆహారమును జీర్ణింపఁజేయునదియే కాని, తాను జీర్ణము కాదు. కనుకనే నిపుణమైనది.

10. మంత్రము. సంతాపయతి స్వం దేహ మాపాదతలమస్తకమ్ ।

తస్య మధ్యే వహ్నిశిఖా అణీయోర్ధ్వా వ్యవస్థితా ॥ ఇతి ॥ (ఏఁశము ఋక్కు)

అర్థము: సః = ఆ అగ్ని, ఆపాదతల మస్తకమ్ = పాదతలము (పాదము క్రింది భాగము) నారంభించి శి[illegible] వఱకుఁ గల, స్వం దేహమ్ = స్వకీయ దేహమును, సంతాపయతి = అధికముగ తపింపఁజేయు చు[illegible] తస్య = సర్వదేహమును జ్వాలా విశేషములచే వ్యాపించియున్న ఆ అగ్నియొక్క, మధ్యే = మధ్యమున, [illegible] శిఖా = ఒకానొక జ్వాల, అణీయా = అత్యంత సూక్ష్మమై, ఊర్ధ్వా = సుషుమ్నా నాడీ నాళముచే ఊర్ధ్వ[illegible] బ్రహ్మరంధ్ర పర్యంతము, (ప్రసృత్య = ప్రసరించి), వ్యవస్థితా = విశేషముగ ఉన్నది.

తాత్పర్యము: పూర్వోక్తమైన అగ్ని తాను ఆశ్రయించి యున్న దేహమును అఱికాలు నుండి శిరస్సు వఱకు అం[illegible] తపింపఁజేయుచున్నది. ఈ శరీరగత సంతాపము శరీరమునందు అగ్ని యుండుటలో లింగము (గు[illegible] జ్వాలా విశేషములచే సర్వ దేహమును వ్యాపించియున్న ఆ అగ్ని యొక్క మధ్యమున ఒకానొక [illegible] అత్యంత సూక్ష్మమై సుషుమ్నా నాడీ నాళముచే ఊర్ధ్వమున బ్రహ్మరంధ్ర పర్యంతము ప్రసరించి విశే[illegible] ఉన్నది.

11. మంత్రము. నీలతోయద మధ్యస్థా విద్యుల్లేఖేవ భాస్వరా ।

నీవారశూకవత్తన్వీ పీతా భాస్వత్యణూపమా ॥ ఇతి ॥ (ఏకాదశ ఋక్కు)

అర్థము: (సా = పూర్వోక్తమైన ఆ వహ్నిశిఖ), నీల తోయద మధ్యస్థా = నీలమేఘము యొక్క మధ్యమందు ఉన్నటు[illegible] విద్యుల్లేఖేవ = మెఱుపుదీఁగవలె, భాస్వరా = ప్రభ కలదియు, నీవార శూకవత్ = వరిముల్లువలె, తీ[illegible] సన్నమైనదియు, పీతా = బాహ్య వహ్ని శిఖవలె పీత వర్ణము కలదియు, భాస్వతీ = దీప్తియుక్తమునై, (ఉ[illegible] = ఉండును. సా = ఆ వహ్నిశిఖ), అణూపమా = లౌకికములైన సూక్ష్మవస్తువులకు ఉపమ (సదృశ[illegible] అగుటకు యోగ్యమైనది.

తాత్పర్యము: పూర్వోక్తమైన ఆ వహ్నిశిఖ వర్ణించుటకై, సిద్ధముగా నున్న నీల మేఘము యొక్క మధ్యమునందలి మె[illegible] దీఁగవలె దీప్తి కలిగియుండునది. వరిముల్లువలె మిక్కిలి సన్నమైనది. బాహ్యవహ్నిశిఖవలె పీతవర్ణము[illegible] దీప్తమై యుండును. అది లౌకికములైన సూక్ష్మ వస్తువులకు ఉపమ (సదృశము) అగుటకు యోగ్య[illegible]

12. మంత్రము. తస్యాః శిఖాయా మధ్యే పరమాత్మా వ్యవస్థితః ।

స బ్రహ్మా స శివః సేన్ద్రః సోక్షరః పరమః స్వరాట్ ॥ ఇతి ॥ (ద్వాదశ ఋక్కు)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషద్యేకాదశోఽనువాకః ॥ ౧౧ ॥

అర్థము: తస్యాః శిఖాయాః = ఆ వహ్నిశిఖయొక్క, మధ్యే = మధ్యమందు, పరమాత్మా = జగత్కారణ భూత పరమాత్మ, వ్యవస్థితః = విశేషముగ ఉన్నవాఁడు. సః = ఆ పరమాత్మ, బ్రహ్మా = చతుర్ముఖ బ్రహ్మ, సః = ఆ పరమాత్మ, శివః = గౌరీపతి. సః = ఆ పరమాత్మ, ఇన్ద్రః = స్వర్గాధిపతి. సః = ఆ పరమాత్మ, అక్షరః = జగద్ధేతువు, మాయావిశిష్టుఁడు, అంతర్యామియునైన ఈశ్వరుఁడు. పరమః = మాయా రహితుఁడు, శుద్ధుఁడునైన చిద్రూపుఁడు. స్వరాట్ = పారతంత్ర్యము లేనివాఁడగుట వలన తానే రాజు.

తాత్పర్యము: పూర్వోక్తమైన ఆ వహ్ని శిఖమధ్యమున జగత్కారణ భూతుఁడు పరమాత్మ విశేషముగ ఉన్నవాఁడు. అతని ఉపాసనమునకై ఆ స్థానము అల్పమైనను అతఁడు స్వయముగ అల్పుఁడు కాఁడు. మఱియు నతఁడు సర్వదేవాత్మకుఁడు. చతుర్ముఖ బ్రహ్మయు, గౌరీపతియగు శివుఁడు, స్వర్గాధిపతియగు ఇంద్రుఁడును ఆ పరమాత్మయే. ఇంకను జగద్ధేతువు, మాయావిశిష్టుఁడు, అంతర్యామియునగు ఈశ్వరుఁడు ఆ పరమాత్మయే. పరతంత్రుఁడు కాఁడు కావున స్వయముగనే రాజు. "సహస్రశీర్షం దేవమ్" ఇత్యాది వాక్య ప్రతిపాద్యమైన తత్త్వము "పంచకోశ ప్రతీకాశమ్" ఇత్యాది వాక్యోక్త ప్రకారముగ ధ్యానము చేయవలెనని తాత్పర్యార్థము.

కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యక వ్యాఖ్యయైన వేదార్థ దీపికయందు

దశమప్రపాఠకము నందు నారాయణీయావర నామధేయమైన యాజ్ఞిక్యుపనిషత్తు నందు

ఏకాదశానువాకము సమాప్తము

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది ద్వాదశోఽనువాకః

1. మంత్రము. ఋతగ్ం సత్యం పరం బ్రహ్మ పురుషం కృష్ణపిఙ్గలమ్ ।

ఊర్ధ్వరేతం విరూపాక్షం విశ్వరూపాయ వై నమః ॥ ఇతి ॥

అవతారిక: పూర్వోక్త ప్రకారమున ఉపాసించు పురుషునకు ఉపాస్య దేవతా నమస్కారము నిమిత్తము ఇచట ఒక ఋక్కు చెప్పఁబడినది.

అర్థము: ఋతమ్ = అత్యంత సత్యమైనదియు, సత్యమ్ = అబాధ్యమునైన, పరం బ్రహ్మ = పర(బ్రహ్మమున, కృష్ణపిఙ్గలమ్ = కృష్ణవర్ణము, పింగళవర్ణము కలదియు, ఊర్ధ్వరేతమ్ = ఊర్ధ్వరేతమును, విరూపాక్షమ్ = త్రినేత్రుఁడగుటచే విరూపాక్షుఁడునైన, పురుషమ్ = ఉమామహేశ్వరాత్మక పురుష రూపము, భవతి అగుచున్నది. విశ్వరూపాయ వై = జగత్కారణ మగుటచే సర్వజగదాత్మకుఁడైన ఆ విరూపాక్ష రూప పురుషునకే, నమః = నమస్కారము.

తాత్పర్యము: సత్యము వ్యావహారిక పారమార్థిక భేదముచే రెండు విధములుగా ఉన్నది. హిరణ్యాదిక రూపము వ్యావహారిక సత్యమైనది. నిర్గుణ పర(బ్రహ్మము పారమార్థిక సత్యమైనది. వ్యావహారిక సత్యత్వ నివారణమునకై 'ఋతగ్ం సత్యమ్' విశేషించఁబడినది. అనఁగా అత్యంత సత్యము, అబాధ్యము నైనది. అట్టి పర(బ్రహ్మము స్వభక్తానుగ్రహమునకై ఉమామహేశ్వరాత్మక పురుష రూప మగుచున్నది. ఆ ఉమామహేశ్వరాత్మక పురుషరూపము దక్షిణమైన మహేశ్వర భాగమునందు కృష్ణ వర్ణమును, వామమైన ఉమాభాగమునందు పింగళ వర్ణమును కలిగియున్నది. ఆ ఉమామహేశ్వరుఁడు యోగముచే స్వకీయ రేతస్సును బ్రహ్మరంధ్రమునందు ధరించి ఊర్ధ్వరేతుఁడగుచున్నాఁడు. త్రినేత్రుఁడగుటవలన విరూపాక్షుఁడు. జగత్కారణ మగుటచే సర్వజగదాత్మకుఁడైన అట్టి విరూపాక్ష పురుషునకే నమస్కారము.

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకము నందలి దశమప్రపాఠకమునందు

ద్వాదశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది త్రయోదశోఽనువాకః ।

1. మంత్రము. అదిత్యో వా ఏష ఏతన్మణ్డలం తపతి తత్ర తా ఋచస్తద్భచా

మణ్డలగ్ం స ఋచాం లోకోఽథ య ఏష ఏతస్మిన్మణ్డలే కర్చిర్దీప్యతే

తాని సామాని స సామ్నాం లోకోఽథ య ఏష ఏతస్మిన్మణ్డలే కర్చిషి

పురుషస్తాని యజూగ్ంషి స యజుషా మణ్డలగ్ం స యజుషాం లోకః

సైషా త్రయ్యేవ విద్యా తపతి య ఏషోఽన్తరాదిత్యే హిరణ్మయః

పురుషః ॥ ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది త్రయోదశోఽనువాకః ॥ ౧౩ ।

అవతారిక: పూర్వానువాకమునందు ఉపాసకునకు ఉపాస్య దేవతా నమస్కారమునకై ఒక ఋక్కు అభిహితమైనది. ఈ త్రయోదశానువాకమున ఆదిత్యమండలమునందు పర(బ్రహ్మోపాసనము చెప్పఁబడుచున్నది.

అర్థము: (సః = పూర్వము నారాయణ శబ్దముచే అభిహితుఁడైన ఆ పరమేశ్వరుఁడు) ఏషః ఆదిత్యః వై = ఈ కనఁబడుచున్న ఆదిత్యుఁడే. ఏతత్ = ఈ మనచే చూడఁబడుచున్న, మణ్డలమ్ = వర్తులాకారమైన ఉష్ణ తేజస్సు, తపతి = సంతాపమును కలుగఁజేయుచున్నది. తత్ర = ఆ మండలమందు, తాః ఋచః = అధ్యాపక ప్రసిద్ధములైన "అగ్నిమీళే పురోహితమ్" ఇత్యాది ఋక్కులు, (వర్తన్తే = ఉంటున్నవి). తత్ = ఆకారణము వలన, ఋచా = ఋక్కుచే, (నిష్పాదితమ్ = నిష్పన్నము చేయఁబడినది.) సః = ఋక్కులచే నిష్పాదితమైన ఆ మండల భాగము, ఋచామ్ = ఋగభిమాని దేవతలకు, లోకః = నివాస స్థానము.

(ఏవం ధ్యాత్వా = ఈ విధముగ, మండలము యొక్క ఋక్స్వరూపత్వమును ధ్యానించి), అథ = అనంతరము, తత్ర = అచట, సామాత్మకత్వమ్ = సామాత్మకతము, ధ్యాతవ్యమ్ = ధ్యానించఁదగినది. కథమితి చేత్ = ఎట్లనఁగా, ఏతస్మిన్ మణ్డలే = ఈ ఆదిత్యమండలమందు, యః ఏషః అర్చిః = ఏ యీ భాస్వర తేజస్సు, దీప్యతే = ప్రకాశించుచున్నదో, తాని = ఆ అర్చిస్స్వరూపములను, సామాని = బృహద్రథంతరాది సామములనుగా, (ధ్యాయేత్ = ధ్యానించవలెను). సః = ఆ అర్చిర్భాగము, సామ్నామ్ = సామాభిమాని దేవతలకు, లోకః = నివాస స్థానము.

అథ = సామధ్యానానంతరము, మండలం యజురాత్మకమ్ = మండలము యజురాత్మకముగ, ధ్యాతవ్యమ్ = ధ్యానించఁదగినది. కథమితి చేత్ = ఎట్లనఁగా- ఏతస్మిన్ మణ్డలే = ఈ కనఁబడుచున్న

ఆదిత్యమండలము నందు, అర్చిషి = తదీయ భాస్వర తేజస్సునందును, యః ఏషః పురుషః = ఏ యు
శాస్త్ర ప్రసిద్ధ దేవతా స్వరూపుఁడు, వర్తతే = ఉంటున్నాఁడో, తాని = ఆ పురుష రూపములను, యజూంష్య
= "ఇషే త్వా" ఇత్యాది యజుస్సులనుగా, ధ్యాయేత్ = ధ్యానించవలెను. సః = ఆ యజురాత్మక పురుషుఁడు
యజుషా = యజుస్సుచే, నిష్పాదితం మణ్డలమ్ = నిష్పాదితమైన మండలమని, ధ్యాయేత్ = ధ్యానించవలెను.
సః = ఆ యజుర్భాగము, యజుషామ్ = యజురభిమాని దేవతలకు, లోకః = నివాస స్థానము. సా ఏష
త్రయీ ఏవ విద్యా = మండల తదర్చి స్థితత్య పురుషరూపమైన ఋగ్యజుసామాత్మిక విద్యయే, తపతి =
ప్రకాశించుచున్నది. యః పురుషః = ఏ పురుషుఁడు, అత్ర అభిహితః = ఇచట చెప్పఁబడెనో, ఏషః = ఆ
పురుషుఁడు, అన్తరాదిత్యే = ఆదిత్య మండల మధ్యమందు, హిరణ్మయః = సువర్ణమయుఁడుగా, వర్తతే
= ఉంటున్నాఁడు.

తాత్పర్యము: పూర్వము నారాయణ శబ్ద వాచ్యుఁడైన పరమేశ్వరుఁడు ఉపాధి సహితుఁడై ఆదిత్యరూపములోనే ఉంటున్నాఁడు మనము చూచుచున్న ఈ వర్తులాకారమైన ఉష్ణతేజస్సు సంతాపమును కలుగఁజేయుచున్నది. ఆ ఆదిత్య మండలమునందు అధ్యాపక ప్రసిద్ధములై "అగ్నిమీళే పురోహితమ్" ఇత్యాది ఋక్కులు ఉంటున్నవి. అందువలన మండలము ఋక్కులచే నిష్పాదితమైనది. ఋక్కులచే నిష్పాదితమైన ఆ మండలభాగము ఋగభిమాని దేవతలకు స్థానము. ఆ మండలమును ఋగాత్మకముగా ధ్యానించవలెను.

ఈ విధముగ ఆదిత్య మండలమును ఋగాత్మకముగ ధ్యానించి అనంతరము సామాత్మకముగ ధ్యానించవలెను. ఎట్లనఁగా- ఈ ఆదిత్య మండలము నందు ఏ భాస్వర తేజస్సు (అర్చిస్సు) ప్రకాశించుచున్నదో, ఆ అర్చిస్స్వరూపములను బృహద్రథంతరాది సామములనుగా ధ్యానించవలెను. ఆ అర్చిర్భాగము సామాభిమాని దేవతలకు నివాస స్థానము.

సామధ్యానానంతరము ఆదిత్య మండలమును యజురాత్మకముగ ధ్యానించవలెను. ఎట్లనఁగా- ఈ కనఁబడుచున్న ఆదిత్య మండలమునందు, తదీయ భాస్వర తేజస్సునందును శాస్త్ర ప్రసిద్ధుఁడైన దేవతాత్మక పురుషుఁడు ఉంటున్నాఁడు. ఆ దేవతా స్వరూపములను "ఇషే త్వోర్జే త్వా" ఇత్యాది యజుస్సులనుగా ధ్యానించవలెను. ఆ యజురాత్మక పురుషుని యజుస్సుచే నిష్పాదితమైన మండలమునుగా ధ్యానించవలెను. ఆ యజుర్భాగము యజురభిమాని దేవతలకు నివాస స్థానము. మండల తదర్చిస్థితత్య పురుష రూపమైన ఋగ్యజుస్సామాత్మికయైన ఆ త్రయి విద్య ప్రకాశించుచున్నది. ఆ ఆదిత్య మండలము నందు శాస్త్ర ప్రసిద్ధుఁడైన పురుషుఁడు సువర్ణమయుఁడుగా ఉంటున్నాఁడు. ఈ విషయము శాఖాంతరమందు "అథ య ఏషోన్తరాదిత్యే హిరణ్మయః పురుషో దృశ్యతే హిరణ్యశ్మశ్రుర్హిరణ్యకేశ ఆ ప్రణఖాత్సర్వ ఏవ సువర్ణ" = 'ఆదిత్య మండల మందు కనఁబడుచున్న పురుషుఁడు హిరణ్య శ్మశ్రువులు, హిరణ్య కేశములు కలిగి నఖముల వఱకు సంపూర్ణముగ స్వర్ణమయుఁడే' అని వివరించఁబడినది.

నారాయణోపనిషత్తు నందు త్రయోదశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది చతుర్దశోఽనువాకః ।

1. **మంత్రము.** **ఆదిత్యో వై తేజ ఓజో బలం యశశ్చక్షుః శ్రోత్రమాత్మా మనో**
మన్యుర్మనుర్మృత్యుः సత్యో మిత్రో వాయురాకాశः ప్రాణో లోకపాలः
కः కిం కం తత్సత్య మన్న మాయు రమృతో జీవో విశ్వः కతమः
స్వయంభూः ప్రజాపతిరితి సంవత్సరోఽసావాదిత్యో య ఏష పురుష
ఏష భూతానా మధిపతిः ॥ ఇతి ॥

(ప్రజావతి రిత్యాది పదషట్కము అనిశ్చిత స్వరకము)

అవతారిక: పూర్వోక్తుఁడైన ఆదిత్యపురుషుని యొక్క సర్వాత్మకత్వ లక్షణమును, అవశిష్టమునైన ఉపాస్య గుణము ఇచట చూపఁబడుచున్నది.

అర్థము: ఆదిత్యः వై = పూర్వము ఉపాస్యుఁడుగా చెప్పఁబడిన ఆదిత్యుఁడే, తేజः = దీప్తి స్వరూపుఁడు. ఓజः = బలకారణ రూపుఁడు. బలమ్ = శరీర శక్తి స్వరూపుఁడు. యశः = కీర్తిరూపుఁడు. చక్షుः శ్రోత్రమ్ = బాహ్యేంద్రియములైన చక్షుశ్శ్రోత్రముల స్వరూపుఁడు. ఆత్మా = దేహ రూపుఁడు. మనः = అంతఃకరణ రూపుఁడు. మన్యుः = అంతఃకరణ ధర్మమైన కోపస్వరూపుఁడు. మనుः = స్వాయంభువాది మనువుల స్వరూపుఁడు. మృత్యుः = యమ స్వరూపుఁడు. సత్యः = సత్యవచనాభిమాని దేవతా రూపుఁడు. మిత్రः = మిత్రాభిమాని దేవతా రూపుఁడు. వాయుः = వాయుదేవతా రూపుఁడు. ఆకాశः = ఆకాశాభిమాని దేవతా రూపుఁడు. ప్రాణः = ప్రాణాభిమాని దేవతా రూపుఁడు. లోకపాలः = లోకపాల రూపుఁడు. కः = ప్రజాపతి రూపుఁడు. కిమ్ = వాక్కుచే విశేషముగ నిర్దేశించుటకు అర్హము కాని వస్తు సముదాయ రూపుఁడు. కమ్ = సుఖ రూపుఁడు. ఆయుः = శతసంవత్సరాదికమైన ఆయూ రూపుఁడు. అమృతः = మరణ రహితుఁడు. జీవः = చిదాత్మ స్వరూపుఁడు. విశ్వः = దేహభేదముచే అనేక జీవ రూపుఁడు. కతమः = అతిశయ సుఖ స్వరూపుఁడు. స్వయంభూः = కారణాంతరము నుండి ఉత్పన్నుఁడుకాని ప్రజాపతి రూపుఁడు. ప్రజాపతిः = ప్రజాపాలక రాజాది స్వరూపుఁడు.

సంవత్సరः = సంవత్సర రూపమైన కాలము, అసౌ ఆదిత్యः = ఆదిత్యునిచే నిష్పాదిత మగుటవలన ఈ ఆదిత్య స్వరూపము. యः ఏషः = ఏ యీ సర్వాత్మక పురుషుఁడు, అస్తి = కలఁడో, ఏషः పురుషः = ఈ పురుషుఁడు, భూతానామ్ = ప్రాణులకు, అధిపతిः = స్వామి. ఇతి శబ్దము ప్రదర్శనార్థకము.

తాత్పర్యము: ఉపాస్యుఁడుగా పూర్వము చెప్పఁబడిన ఆదిత్యుఁడు తేజ ఆద్యధిపత్యంత సర్వజగదాత్మకుఁడు. ఈ మంత్రము నందలి తచ్ఛబ్దముచే పరోక్ష వస్తువు వివక్షతమైనది. ఈ సర్వజగదాత్మక పురుషుఁడు ప్రాణులకు ప్రాప్య తేజ ఆదిపదములు అర్థమునందే వివరించఁబడినవి. సంవత్సర రూప కాలము ఆదిత్యునిచే నిష్పాదిం మగుట వలన ఆదిత్య స్వరూపముగ చెప్పఁబడినది. ఉపాస్యుఁడైన ఆదిత్యుని గుణములు ఇచ్ వివరించఁబడినవి.

2. మంత్రము. బ్రహ్మణ: సాయుజ్యగ్ం సలోకతా మాప్నోత్యేతాసామేవ దేవతానాగ్ం

సాయుజ్యగ్ం సార్ష్టితాగ్ం సమాన లోకతా మాప్నోతి య ఏవం వేద ॥ ఇతి ॥

అవతారిక: పూర్వమంత్రమున ఉపాస్య గుణములు చెప్పఁబడినవి. ఈ మంత్రమున ఉపాసన ఫలము చూపఁబడుచున్నది.

అర్థము: యః = ఏ పురుషుఁడు, ఏవమ్ = పూర్వోక్త ప్రకారముగ, వేద = ఉపాసించుచున్నాఁడో, సః = ఆ పురుషుఁడు, హిరణ్య గర్భోపాస్తౌ = హిరణ్యగర్భోపాసనమునందు, భావనాధిక్యే సతి = భావనాధిక్యము ఉండఁగా, బ్రహ్మణ = హిరణ్యగర్భుని యొక్క, సాయుజ్యమ్ = సహభావమును (తాదాత్మ్యమును), ప్రాప్నోతి = పొందుచున్నాఁడు. భావనామాన్ద్యే = భావన మందముగ ఉన్నప్పుడు, సలోకతామ్ = హిరణ్యగర్భునితో కూడ ఏకలోక నివాసమును, ప్రాప్నోతి = పొందుచున్నాఁడు. ఏతాసాం దేవతానామేవ = హిరణ్యగర్భావ యవభూత దేవతల యొక్కయు, ఉపాస్తౌ = ఉపాసనమునందు, భావనాధిక్యే = భావన అధికముగ ఉన్నప్పుడు, సాయుజ్యమ్ = ఆ దేవతల యొక్క సహభావమును (తాదాత్మ్యమును), ప్రాప్నోతి = పొందుచున్నాఁడు. భావనాయాఃమధ్యత్వే = భావన మధ్యమముగ ఉన్నప్పుడు, సార్ష్టితామ్ = సమానైశ్వర్యత్వమును, ప్రాప్నోతి. మాన్ద్యే తు = భావన మందముగ ఉన్నప్పుడైనచో, సమానలోకతామ్ = ఆ దేవతలతో కూడ ఏకలోక నివాసమును, ప్రాప్నోతి.

తాత్పర్యము: ఉపాసనము రెండు విధములుగ నున్నది. హిరణ్యగర్భోపాసనము మొదటిది. తదవయవభూత దేవతోపాసనము రెండవది. హిరణ్యగర్భుని ఉపాసించు పురుషుఁడు ఆ ఉపాసనమునందు భావన అధికముగ ఉన్నచో హిరణ్యగర్భునితో కూడ సహభావమును (తాదాత్మ్యమును) పొందును. ఉపాసనమందు భావన మందముగ ఉన్నచో హిరణ్యగర్భునితో కూడ ఏకలోక నివాసమును పొందును. హిరణ్యగర్భావయవభూత దేవతోపాసనము చేసిన పురుషుఁడు ఉపాసనమునందు భావన అధికముగ ఉన్నచో ఆ దేవతలతో సహభావమును (తాదాత్మ్యమును) పొందును. భావన మధ్యమముగ ఉన్నచో ఆ దేవతలతోడి సమానైశ్వర్యత్వమును పొందును. ఆ భావన మందముగ ఉన్నచో ఆ దేవతలతో కూడ ఏకలోక నివాసమును పొందును.

3. మంత్రము. ఇత్యుపనిషత్ ॥ ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమప్రపాఠకే నారాయణోపనిషది చతుర్దశోఽనువాకః ॥ ౧౪ ॥

అర్థము: ఇతి = ఈ విధముగ పూర్వోక్తములైన అనువాకములచే, ఉపనిషత్ = ఉపనిషద్రహస్యమైన విద్య, (సమాప్తా = సమాప్తమైనది.)

తాత్పర్యము: ఈ విధముగ పూర్వోక్తములైన అనువాకములచే ఉపనిషద్రహస్యమైన విద్య సమాప్తమైనది.

నారాయణోపనిషత్తునందు చతుర్దశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమప్రపాఠకే నారాయణోపనిషది పఞ్చదశోఽనువాకః ।

1. మంత్రము. ఋణిః సూర్య ఆదిత్యో (తస్థ?) మర్చయన్తి తపః సత్యం

మధు క్షరన్తి తద్బ్రహ్మ తదాప ఆపో జ్యోతీ రసోమృతం

బ్రహ్మ భూర్భువః సువరోమ్ ॥ ఇతి ॥

(తప ఆది తదాప ఇత్యంతమనిశ్చిత స్వరకమ్).

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది పఞ్చదశోఽనువాకః ॥ ౧౫ ॥

అవతారిక: ఉపాసనము చేయుటకు అసమర్థుడైన వానికి ఈ ఆదిత్యదేవతా విషయమైన మంత్రము జపించవలసినదిగా ఆమ్నాతమైనది.

అర్థము: ఋణి = దీప్తిమంతుఁడగు, సూర్యః = సూర్యుఁడు, ఆదిత్యః = అదితి దేవతా కుమారుఁడు. అహమ్ = నేను, ఏతాదృశః = ఇట్టి ఆదిత్యుఁడును, అస్మి = అగుచున్నాను. తమ్ = ఆ ఆదిత్యుని, సర్వే ఆపి = ఫలార్థులు అందఱు, అర్చయన్తి = పూజించుచున్నారు. తమ్ ఉద్దిశ్య = ఆ ఆదిత్యు నుద్దేశించి, తపః = తపస్సును, చరన్తి = ఆచరించుచున్నారు. సత్యమ్ = అనృత వర్జన రూపమైన సత్యమును, అమతిష్ఠన్తి = అనుష్ఠించుచున్నారు. మధు = మధురమైన క్షీరాదికమును, క్షరన్తి = నైవేద్య రూపమున సమర్పించుచున్నారు, తత్ = ఆ ఆదిత్య రూపము, బ్రహ్మ = వేదాత్మకము. లేదా, పరబ్రహ్మము. తత్ = ఆ ఆదిత్య రూపము, ఆపః = ఆదిత్యుఁడు వృష్టిని కలిగించుటచే జలరూపము. ఆపః = సముద్రాది గత జలములు, జ్యోతిః = అగ్న్యాది జ్యోతిస్సు, రసః = మధురాది రసము, అమృతమ్ = దేవతలచే పానము చేయఁదగునట్టి అమృతము, బ్రహ్మ = మంత్ర జాతము, భూః భువః సువః = భూలోక, భువర్లోక, సువర్లోకములును, ఓమ్ = ఆదిత్య రూపములు.

తాత్పర్యము: ఆదిత్యోపాసకుఁడు తనను అదితి పుత్రుఁడును, దీప్తిమంతుఁడునైన సూర్యునిగా భావన చేసికొనవలెను. ఫలము నర్థించువారు ఈ ఆదిత్యుని గూర్చి తపస్సు నాచరించుచున్నారు. సత్యవ్రతము ననుష్ఠించుచున్నారు. క్షీరాదికమును నైవేద్యముగ సమర్పించుచున్నారు. ఆ అదిత్య రూపము వేదాత్మకము. లేదా పరబ్రహ్మము. ఆదిత్యుఁడు వృష్టిని కలిగించుటచే జలరూపము. ఇంక సముద్రాదులలోని జలములు, అగ్న్యాది జ్యోతిస్సు, మధురాది రసము, దేవతలు త్రాగునట్టి అమృతము, మంత్రజాతము, భూరాది లోకములు ఆ ఆదిత్య రూపములే.

నారాయణోపనిషత్తు నందు పంచదశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది షోడశోఽనువాకః ।

రుద్రదేవతాక మంత్రం. సర్వో వై రుద్రస్తస్మై రుద్రాయ నమో అస్తు । పురుషో వై రుద్రః పన్మహో ।

నమో నమః । విశ్వం భూతం భువనం చిత్రం బహుధా జాతం జాయమానం

చ యత్ । సర్వో హ్యేష రుద్రస్తస్మై రుద్రాయ నమో అస్తు ॥ ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది షోడశోఽనువాకః ॥ ౧౬ ॥

అర్థము: రుద్రః వై = పురాణ ప్రసిద్ధుఁడైన పార్వతీపతియగు రుద్రుఁడే, సర్వః = సర్వ జీవాత్మకుఁడు. తస్మై రుద్రాయ = ఆ రుద్రుని కొఱకు, నమః = నమస్కారము, అస్తు = అగుఁగాక. పురుషః వై = ప్రకృతి పురుషులలోని పురుషుఁడే, రుద్రః = రుద్రరూపుఁడుగా, అవభాసతే = అవభాసించుచున్నాఁడు. సః = ఆ రుద్రుఁడు, సత్ మహః = సద్రూపమైన తేజస్సు. నమః నమః అస్తు = అట్టి రుద్రునికొఱకు మాటి మాటికి నమస్కారము అగుఁగాక. విశ్వమ్ = జడమైన జగత్తు, భూతమ్ = చేతనమైన ప్రాణిజాతము, బహుధా చిత్రం భువనమ్ = చేతనాచేతన రూపముచే, విచిత్రమైన జగత్తు, జాతమ్ = పూర్వము ఉత్పన్నమైనదియు, జాయమానం చ యత్ = ఇప్పుడు పుట్టుచున్నదియునగు ఏది కలదో, సః సర్వః హి = ఆ సర్వ ప్రపంచము, ఏషః రుద్రః హి = ఈ రుద్రుఁడే కదా! తస్మై రుద్రాయ = అటువంటి రుద్రునికొఱకు, నమః = నమస్కారము, అస్తు = అగుఁగాక.

తాత్పర్యము: పురాణములందు ప్రసిద్ధుఁడై యున్న పార్వతీపతియగు రుద్రునకు నమస్కారము. ప్రకృతి పురుషులలో జడాత్మికయైన ప్రకృతిని విడచి చిదాత్మకుఁడైన ఏ పురుషుఁడు కలఁడో, ఆ పురుషుఁడే భక్తుల ననుగ్రహించుటకై రుద్రమూర్తి రూపమున అవభాసించుచున్నాఁడు. యథార్థ స్థితిలో ఆ రుద్రుఁడు "సదేవ సోమ్యేదమగ్ర ఆసీత్" ఇత్యాది శ్రుతి ప్రతిపాద్యమైన ఆబాధితమైన సద్రూప తేజస్సు. అటువంటి రుద్రునకు మఱల మఱల నమస్కారము. జడమైన జగత్తు, చేతనమైన ప్రాణిజాతము, చేతనాచేతన రూపమున (బహుధా) విచిత్రమైన జగత్తు, ఆ జగత్తునందు కూడ, పూర్వము పుట్టినదియు, ఇప్పుడు పుట్టు చున్నదియునగు జగత్తు ఏది కలదో, ఆ రుద్రునికంటె వేఱుగ వాస్తవమైన జగత్తును నిరూపించుటకు సాధ్యము కాదు కావున, ఆ సర్వ ప్రపంచము ఈ రుద్రుఁడే కదా! అటువంటి సర్వాత్మకుఁడైన రుద్రునకు నమస్కారము.

నారాయణోపనిషత్తునందు షోడశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది సప్తదశోఽనువాకః ।

రుద్రదేవతాక ద్వితీయ మంత్రము :

కద్రుద్రాయ ప్రచేతసే । మీఢుష్టమాయ తవ్యసే ।
వోచేమ శంతమగ్ం హృదే । సర్వో హ్యేష రుద్రస్తస్మై
రుద్రాయ నమో అస్తు ॥ ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది సప్తదశోఽనువాకః ॥ ౧౭ ॥

అర్థము: ప్రచేతసే = ప్రకృష్ట జ్ఞానయుక్తుఁడును, మీఢుష్టమాయ = కామప్రదుఁడును, తవ్యసే = స్తుతియోగ్యుఁడును, హృదే = హృదయ స్వరూపుఁడునగు, కద్రుద్రాయ = ప్రశస్త రుద్రుని కొఱకు, శంతమమ్ = అతిశయముగ సుఖకరమైన స్తుతిరూప వాక్యమును, వోచేమ = చెప్పుదుము. సర్వః, ఏషః రుద్రః హి, తస్మై రుద్రాయ, నమః, అస్తు. ఈ వాక్యముల కర్థము పూర్వమంత్ర వ్యాఖ్యానమున చెప్పఁబడినది.

తాత్పర్యము: 'కత్' అను శబ్దము "కత్థ = శ్లాఘాయామ్" అను ధాతువునుండి పుట్టినది. కత్ చ అసౌ రుద్రః కద్రుద్రః = ప్రశస్త రుద్రుఁడు. అట్టి ప్రశస్త రుద్రునికై అత్యంత సుఖకరమైన స్తుతిరూప వాక్యమును చెప్పుదుము. ఆ ప్రశస్త రుద్రుఁడు ప్రకృష్టమైన జ్ఞానముతో కూడినవాఁడు. అభీష్టములైన కోరికల నొసఁగువాఁడు. స్తుతియోగ్యుఁడు. హృదయవర్తి కనుక హృదయ స్వరూపుఁడు. సర్వప్రపంచము ఈ రుద్రుఁడే కదా! అట్టి రుద్రునకు నమస్కారము. స్తవ్యసే అను పదమునకు ఆదియందు సకార లోపము ఛాందసము. కనుక తవ్యసే అని ప్రయుక్తమైనది. వోచేమ = కథయామ.

నారాయణోపనిషత్తునందు సప్తదశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది అష్టాదశోఽనువాకః ।

రుద్రదేవతాక తృతీయ మంత్రము :

నమో హిరణ్యబాహవే హిరణ్యపతయేఽమ్బికాపతయ ఉమా
పతయే నమో నమః ॥ ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది అష్టాదశోఽనువాకః ॥ ౧౮ ॥

అర్థము: హిరణ్య బాహవే = సువర్ణమయ సర్వ శరీర యుక్తుఁడు, హిరణ్యపతయే = అస్మదీయ హిరణ్య పాలకుఁడును, అమ్బికా పతయే = జగన్మాతయగు పార్వతికి భర్తయు, ఉమాపతయే = బ్రహ్మవిద్యాత్మక దేహమునకు స్వామియునైన రుద్రునికొఱకు, నమః నమః నమః = మఱల మఱల నమస్కారము, అస్తు = అగుఁగాక.

తాత్పర్యము: మఱల ఇచట రుద్రదేవతాకమైన మంత్రాంతరము చెప్పఁబడుచున్నది. ఆ రుద్రునకు మాటి మాటికి నమస్కారము. ఇచట బాహు శబ్దము సర్వావయవములకు ఉపలక్షకము. ఆ రుద్రుఁడు భక్తానుగ్రహమునకై సువర్ణమయ కృత్స్న శరీరముతో కూడినవాఁడు. అస్మదీయ హిరణ్య పాలకుఁడు. జగన్మాతయైన పార్వతికి భర్త. బ్రహ్మవిద్యాత్మక దేహమునకు స్వామి. ఇచట ఉమా శబ్దముచే బ్రహ్మవిద్యాత్మక దేహము చెప్పఁబడుచున్నది.

నారాయణోపనిషత్తునందు అష్టాదశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమప్రపాఠకే నారాయణోపనిషది ఏకోనవింశోఽనువాకః ।

మంత్రము. యస్య వైకఙ్కత్యగ్నిహోత్రహవణీ భవతి ప్రతిష్ఠితాః

ప్రత్యేవాస్యాఽహుతయ స్తిష్ఠన్త్యథో ప్రతిష్ఠిత్యై ॥ ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమప్రపాఠకే నారాయణోపనిషది ఏకోనవింశోఽనువాకః ॥ ౧౯ ॥

అవతారిక: అనంతరము అగ్నిహోత్ర కర్మయందు హోమసాధన ద్రవ్యమునకు కారణమైన వృక్షవిశేషము చెప్పబడుచున్నది.

అర్థము: యస్య = ఏ అగ్నిహోత్రికి, అగ్నిహోత్ర హవణీ = అగ్ని హోత్రమునందు హవిస్సును హోమము చేయుటలో సాధనమైన దర్వి అను హోమసాధనము, వైకఙ్కతీ = పుల్లవెలఁగచెట్టునకు సంబంధించినది, భవతి = అగుచున్నదో, అస్య = ఈ అగ్నిహోత్రియొక్క, ఆహుతయః = ఆహుతులు, ప్రతిష్ఠితాః = ఆ అగ్నిహోత్ర హవణిచే ప్రక్షిప్తము లగుచు, ప్రతిష్ఠన్త్యేవ = తప్పక ఫలప్రదము లగుచున్నవి. అథో = మఱియు, ప్రతిష్ఠిత్యై = తత్త్వజ్ఞాన ప్రతిష్ఠకై, సంపద్యన్తే = సంపన్నము లగుచున్నవి.

తాత్పర్యము: అగ్నిహోత్ర మనెడి కర్మయందు ఆజ్యాది హవిస్సును హోమము చేయుటలో సాధనమైన దర్వి యనెడి హోమసాధనము పుల్లవెలఁగ చెట్టుకఱ్ఱతో చేయఁబడినదై యుండవలెను. అగ్నిహోత్రే హవిః హూయతే యయా దర్వ్యా సా అగ్నిహోత్రహవణీ అని సమాసార్థము. అగ్నిహోత్ర కర్మను చేయు వతఁడు అగ్నిహోత్రియనఁబడును. అగ్నిహోత్రి పుల్లవెలఁగ చెట్టుకఱ్ఱతో చేసిన అగ్నిహోత్ర హవణిచే హోమము చేసిన ఆహుతులు తప్పక ఫలప్రదము లగును. మఱియు అనుష్ఠానముచేయు అగ్నిహోత్రికి చిత్తశుద్ధిద్వారా తత్త్వజ్ఞాన ప్రతిష్ఠ కొఱకు కూడ సంపన్నము లగును. ముముక్షువునకు చిత్తశుద్ధిద్వారా వేదోక్తములైన కర్మలకు మోక్షసాధనత్వము కలదని తెలియఁజేయుటకై ఉపలక్షణముగ కర్మాంగభూతమైన వికంకత వృక్షము (పుల్లవెలఁగ చెట్టు) ఇచట విహితమైనది.

నారాయణోపనిషత్తునందు ఏకోనవింశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది వింశోఽనువాకః ।

మంత్రము. కృణుష్వ పాజ ఇతి పఞ్చ ॥ ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది వింశోఽనువాకః ॥

అవతారిక: అనంతరము చిత్తశుద్ధి హేతువులైన కర్మలయొక్క ఉపయోగమును సంగ్రహముగ ఈ మోక్షప్రకరణము నందు సూచించి ప్రతిబంధ నివారకములైన రక్షోఘ్న మంత్రములను జపించవలయునని శ్రుతి యిచట విధించుచున్నది.

అర్థము: తైత్తిరీయ సంహితయొక్క ప్రథమకాండమునందలి ద్వితీయ ప్రపాఠకముయొక్క అంతిమానువాకము నందు ఆమ్నాతములైన "కృణుష్వ పాజః" = 'కృణుష్వ పాజః' ఇత్యాదులైన, పఞ్చ = అయిదు ఋక్కులు, జపితవ్యాః = జపించవలసినవి. ఆ అయిదు ఋక్కులు అచటనే వ్యాఖ్యాతములు.

తాత్పర్యము: స్పష్టము.

నారాయణోపనిషత్తునందు వింశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది ఏకవింశోఽనువాకః ।

మంత్రము. అదితిర్దేవా గన్ధర్వా మనుష్యాః పితరోఽసురాస్తేషాగ్ం సర్వభూతా

నాం మాతా మేదినీ మహతీ మహీ సావిత్రీ గాయత్రీ జగత్యుర్వీ పృథ్వీ

బహులా విశ్వా భూతా కతమా కాయా సా సత్యేత్యమృతేతి వసిష్ఠః ॥ ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది ఏకవింశోఽనువాకః ।

అవతారిక: జీవన హేతు క్షేత్ర లాభము ద్వారా ముక్తిహేతువైన పృథివీ దేవతాక మంత్రము ఇచట చెప్పఁబడుచున్నది.

అర్థము: దేవాః = దేవ జాతీయులు, గంధర్వాః = గంధర్వ జాతీయులు, మనుష్యాః = మనుష్య జాతీయులు, పితరః = పిత్రుదేవతా జాతీయులు, అసురాః = అసుర జాతీయులుమ, అదితిః = అదితి (భూమి) రూపులు, ఇయమ్ = ఈ అదితి, తేషాం సర్వభూతానామ్ = ఆ సర్వప్రాణులకు, మాతా = జనని, మేదినీ = మధు కైటభుల మేదస్సుచే పుట్టినది, లేదా, మేదస్విని, కఠిన యని యర్థము. మహతీ = గుణములచే అధికమైనది, మహీ = పూజింపఁదగినది, సావిత్రీ = ప్రేరకుఁడైన అంతర్యామికి సంబంధించినది, గాయత్రీ = తనను ఉపాసించువారిని రక్షించునది, జగతీ = జగత్తునకు ఆశ్రయమైనది, ఉర్వీ = అనేక సస్యములతో ఒప్పుచున్నది, పృథివీ = అనేక విస్తారవతి, బహులా = నిబిడములైన (దట్టములైన) అవయవములు కలది, విశ్వా = సర్వాత్మిక. భూతా = ప్రాణి దేహోత్పత్తికి పూర్వమే ఉన్నటువంటిది, కతమా = అతిశయముగ సుఖరూపమైనది, కాయా = సర్వప్రాణి దేహ రూపమున పరిణమించినది, సా = ప్రసిద్ధమైనది, సత్యా = వ్యవహార దశయందు బాధా రహితమైనది, ఇతి = అని, అమృతా = మరణ రహితమైనది, ఇతి = అని, వసిష్ఠః = వసిష్ఠ మహర్షి ఆహ = చెప్పెను.

తాత్పర్యము: అదితిః = అఖణ్డితా, అను వ్యుత్పత్తిచే అదితి శబ్దమునకు భూమి యని అర్థము. దేవ గంధర్వాదులు తత్తజ్జాతీయులు. ఆ దేవాదులందఱు అదితి (భూమి) రూపులు. ఈ దేవాది శబ్దములు సర్వ ప్రాణి దేహములకు ఉపలక్షకములు. అనఁగా సర్వ ప్రాణి దేహములు అదితి రూపములవి యర్థము. ఆ అదితి ఆ సర్వప్రాణుల దేహములకు ఉపాదాన కారణమగుటచే సర్వ ప్రాణులకు జనని యనియు, మహతీత్యాది విశేషణ విశిష్ట యనియు వసిష్ఠ మహాముని చెప్పెను. కనుక ఈ మంత్రమునకు వసిష్ఠుఁడు ఋషియని యర్థము. భూమి సర్వప్రాణులు చేయునట్టి ఉపద్రవములను సహించునది కావున మహతి (గుణాధిక)మైనది. గాయకాన్ = స్తోపాసకాన్, త్రాయతే = రక్షతీతి, గాయత్రీ. తనను ఉపాసించువారిని రక్షించునది యని వ్యుత్పత్తి. చతుర్యుగ పర్యావర్తనమునందు కూడ ఉండునది కావున అమృత (మరణ రహిత)మైనది. శేషము అర్థమునందే వివరించఁబడినది.

నారాయణోపనిషత్తునందు ఏకవింశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది ద్వావింశోఽనువాకః ।

మంత్రము. ఆపో వా ఇదగ్ం సర్వం విశ్వా భూతాన్యాపః ప్రాణా వా ఆపః

పశవ ఆపోఽన్నమాపోఽమృతమాపః సమ్రాడాపో విరాడాపః స్వరాడా

పశ్ఛన్దాగ్ంస్యాపో జ్యోతీగ్ంష్యాపో యజూగ్ంష్యాపః సత్యమాపః

సర్వా దేవతా ఆపో భూర్భువః సువరాప ఓమ్ ॥ ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది ద్వావింశోఽనువాకః ।

అవతారిక: వృష్ట్యభావముచే ఏర్పడిన ఉపద్రవమును పరిహరించుటచే ఉపకారకమైన అబ్దేవతాక మంత్రము చెప్పఁబడుచున్నది.

అర్థము: ఇదం సర్వమ్ = ఈ సర్వ జగత్తు, ఆపః వా = జలమే. కథమితిచేత్? = ఎట్లనఁగా? -- విశ్వా(ని) భూతాని = సర్వ ప్రాణి శరీరములు, ఆపః = రేతో రూపమున జగదుత్పాదకము లగుటచే జలము. ప్రాణాః వై = శరీరము నందలి ప్రాణాది వాయువులు కూడ, ఆపః = ఉదక పానముచే ప్రాణములకు తృప్తి కలుగును కావున ఉదకములు. పశవః = గవాది పశువులు, ఆపః = క్షీర రూపమున అచట పరిణతము లగుటచే ఉదకములు. అన్నమ్ = వ్రీహి యవాదికము, ఆపః = జలము అన్న హేతువగుటచే జలము. అమృతమ్ = దేవతలచే ఉపజీవ్యమైన వస్తువు (సుధ), ఆపః = తద్రూపమున కూడ పరిణత మగుటచే జలము.

సమ్రాట్ = హిరణ్యగర్భుఁడు, (సూత్రాత్మ), ఆపః = జలము. విరాట్ = బ్రహ్మాండదేహ రూప పురుషుఁడు, ఆపః = జలము. స్వరాట్ = అవ్యాకృతాభిమానియైన ఈశ్వరుఁడు, ఆపః = జలము. ఛన్దాంసి = గాయత్ర్యాది ఛందస్సులు, ఆపః = జలము. జ్యోతీంషి = ఆదిత్యాది జ్యోతిస్సులు, ఆపః = జలము. యజూంషి = అనియతాక్షరములైన మంత్రములు, ఆపః = జలము. సత్యమ్ = యథార్థ కథనము, ఆపః = జలము. సర్వాః దేవతాః = ఇంద్రాది సర్వదేవతలు, ఆపః = జలము. భూః భువః సువః = భూర్భువస్సువర్లోకముల త్రయము, ఆపః = జలము. ఓమ్ = 'ఈ ఉదకములు మూలకారణము, పరమాత్మ రూపమున ప్రణవ ప్రతిపాద్యములు' అని ఓమ్ అను ప్రణవము తెలియఁజేయుచున్నది.

తాత్పర్యము: సర్వ జగత్తు జలమే. ఎట్లనఁగా- జలము రేతో రూపమున జగదుత్పాదకమగుటచే సర్వప్రాణుల శరీరములు జలము. ఉదక పానముచే ప్రాణములకు ఆప్యాయత కలుగును కావున శరీరమునందలి ప్రాణాది వాయువులు కూడ జలము. కనుకనే "ఆపోమయః ప్రాణః న విచ్ఛేత్స్యతే" = 'ప్రాణము జలమయము. ఉదకమును

త్రాగనిచో ప్రాణము విచ్ఛిన్నము కాగలదు' అని ఛాందోగ్యోపనిషత్తు చెప్పుచున్నది. ఉదకములు స్థూలరూపమున పరిణామము చెందుటవలన గవాది పశువులు జలము. జలము వ్రీహియవాది రూపమైన అన్నము పుట్టుటకు కారణ మగుటవలన వ్రీహి యవాదికమైన అన్నము జలము. జలము అమృత రూపమున కూడ పరిణత మగుటవలన దేవతలకు ఉపజీవ్యమైన సుధ కూడ జలము. ఈ విధముగ సర్వజగత్తు జలమే యని నిరూపించఁబడినది.

సమ్యక్ రాజతే ఇతి = సూత్రాత్మా హిరణ్యగర్భః సమ్రాట్. బాగుగ ప్రకాశించును కావున సమ్రాట్ శబ్దము సూత్రాత్మయైన హిరణ్యగర్భ వాచకము. విస్పష్టం రాజతే ఇతి విరాట్ = బ్రహ్మాండదేహః పురుషః. విస్పష్టముగ ప్రకాశించును కావున విరాట్ అనఁగా బ్రహ్మాండదేహమైన పురుషుఁడని యర్థము. స్వయమేవ = ఇన్ద్రియాది నైరపేక్ష్యేణ రాజతే ఇతి స్వరాట్ = అవ్యాకృతాభిమానీ ఈశ్వరః. ఇంద్రియాదుల అపేక్ష లేకుండ స్వయముగనే ప్రకాశించునట్టి అవ్యాకృతాభిమానియగు ఈశ్వరుఁడని సమ్రాట్ శబ్దార్థము. ఇచట ఉదకములు సమ్రాడాది లోకత్రయాంత పదార్థ రూపమున స్తుతించఁబడినవి. ఈ ఉదకములు మూలకారణము. ఇవి పరమాత్మరూపమున ప్రణవ ప్రతిపాద్యములని చెప్పుటకు ఓంకారము మంత్రమున పఠిత మైనది.

నారాయణోపనిషత్తునందు ద్వావింశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది త్రయోవింశోఽనువాకః ।

మంత్రము. ఆపః పునన్తు పృథివీం పృథివీ పూతా పునాతు మామ్ ।

పునన్తు బ్రహ్మణస్పతిర్బ్రహ్మా పూతా పునాతు మామ్ ।

యదుచ్ఛిష్ట మభోజ్యం యద్వా దుశ్చరితం మమ ।

సర్వం పునన్తు మామాపోఽసతాం చ ప్రతిగ్రహగ్ం స్వాహా ॥ ఇతి ॥

అవతారిక: మాధ్యాహ్నిక సంధ్యానుష్ఠానమునందు అభిమంత్రిత జలపానమునకై మంత్రము చెప్పఁబడుచున్నది.

అర్థము: ఆపః = ఉదకములు, పృథివీమ్ = భూమిని, పునన్తు = ప్రక్షాళనముచే శోధించుఁగాక. పృథివీ = ఆ పృథివి, పూతా = శుద్ధమైన దగుచు, మామ్ = నన్ను, పునాతు = శోధించుఁగాక. తథా = ఆ విధముగ, బ్రహ్మణః పతిః (తిమ్) = వేదమునకు ప్రతిపాలకుఁడైన ఆచార్యుని, ఏతాః = ఈ ఉదకములు, పునన్తు = శోధించుఁగాక. బ్రహ్మా = ఆ ఆచార్యునిచే ఉపదిష్టమైన వేదస్వరూపము, పూతా (తమ్) = స్వయముగ శుద్ధమగుచు, మామ్ = నన్ను, పునాతు = శోధించుఁగాక. మమ = నాకు, ఉచ్ఛిష్టం యత్ అస్తి = అన్యభుక్తావశిష్ట రూపము ఏది కలదో, వా = లేదా, దుశ్చరితం యత్ అస్తి = ప్రతిషిద్ధాచరణ రూపము ఏది కలదో, సర్వమ్ = ఆ సమస్తమును, పరిహృత్య = పరిహరించి, మామాపః పునన్తు = ఉదకములు నన్ను శోధించుఁగాక. తథా = ఆ విధముగ, అసతామ్ = శూద్రాదులయొక్క, ప్రతిగ్రహం చ = ప్రతిగ్రహమును కూడ, పునన్తు = శోధించుఁగాక. తదర్థమ్ = అందుకై, ఇదమ్ అభిమన్త్రితమ్ ఉదకమ్ = ఈ అభిమంత్రించఁబడిన ఉదకము, స్వాహా = నా వక్త్రాగ్నియందు బాగుగ హుతమగుఁగాక. (తథా, ఇదమ్, అభిమన్త్రితమ్, ఉదకమ్, అస్తీత్యాది పదములు అధ్యాహృతములు).

తాత్పర్యము: ఉదకములు ప్రక్షాళనముచేత పృథివిని శోధించుఁగాక. పృథివి శుద్ధమగుచు అనుష్ఠానము చేయుచున్న నన్ను శోధించుఁగాక. ఆ విధముగ వేదమునకు ప్రతిపాలకుఁడైన ఆచార్యుని ఈ ఉదకములు శోధించుఁగాక. ఆ ఆచార్యునిచే ఉపదిష్టమైన వేదస్వరూపము స్వయముగ శుద్ధ మగుచు నన్ను శోధించుఁగాక. ఇతరులు భుజించఁగా మిగిలియున్నదియు, ప్రతిషిద్ధాచరణ రూపమును నాదగ్గఱ ఏది కలదో, ఆ సమస్తమును పరిహరించి దానినుండి నన్ను ఉదకములు శోధించుఁగాక. ఆ విధముగనే నేను శూద్రాదులనుండి దానముగ గ్రహించిన దానిని కూడ ఉదకములు శోధించుఁగాక. అందుకొఱకు అభిమంత్రించఁబడిన ఈ ఉదకము నా వక్త్రమనెడి అగ్నియందు బాగుగ హుత మగుఁగాక.

నారాయణోపనిషత్తునందు త్రయోవింశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది చతుర్వింశోఽనువాకః ।

మంత్రము. అగ్నిశ్చ మా మన్యుశ్చ మన్యుపతయశ్చ మన్యుకృతేభ్యః । పాపేభ్యో
రక్షన్తామ్ । యదహ్నా పాపమకార్షమ్ । మనసా వాచా హస్తాభ్యామ్ । పద్భ్యా
ముదరేణ శిశ్నా । అహస్తదవలుమ్పతు । యత్కించ దురితం మయి ।
ఇదమహం మామమృతయోనౌ । సత్యే జ్యోతిషి జుహోమి స్వాహా ॥ ఇతి ॥

అవతారిక: సాయం సంధ్యా కాలమునందు జలపానమునకై ఈ మంత్రము ఆమ్నాత మైనది.

అర్థము: అగ్నేః చ = అగ్ని దేవుఁడును, మన్యుః చ = క్రోధాభిమాని దేవుఁడును, మన్యుపతయః చ = క్రోధస్వాములకు నియామకులైన దేవతలును, మన్యుకృతేభ్యః = నా కోపముచే చేయఁబడిన, పాపేభ్యః = పాపములనుండి మా = పాపినైన నన్ను, రక్షన్తామ్ = తత్పాప వినాశనముచే పాలింతురు గాక. అహ్నా (హ్ని) = గడచిన అహస్సునందు, మనసా = మనస్సుచేత, వాచా = వాక్కుచేత, హస్తాభ్యామ్ = హస్తములచేత, పద్భ్యామ్ = పాదములచేత, ఉదరేణ = ఉదరముచేత, శిశ్నా = మగగుఱిచేతను, యత్ పాపమ్ = ఏ-పాపమును, అకార్షమ్ = చేసితినో, తత్ = ఆ పాపమును, అహః = అహరభిమానియైన దేవుఁడు, అవలుమ్పతు = విశేషముగ నశింపఁజేయుఁగాక. కిం బహునా? = వేయేల?, మయి = నాయందు, యత్కించ దురితమ్ ఇదమ్ = నిష్పన్నమై యున్నట్టి ఈ సర్వపాపమును, మాం చ = తత్కర్తనగు లింగశరీర రూపుఁడనైన నన్నును, అహమ్ = నేను, అమృతయోనౌ = మరణ రహితమును, జగత్కారణమును సత్యే = బాధరహితమునైన, జ్యోతిషి = స్వయం ప్రకాశ రూప వస్తువునందు, జుహోమి = ఉంచుచున్నాను. స్వాహా = అందుకై ఈ అభిమంత్రిత జలము నా వక్త్రాగ్నియందు బాగుగ హుతమగుఁగాక.

తాత్పర్యము: అగ్ని, క్రోధాభిమాని దేవత, క్రోధస్వాములను నియమించునట్టి దేవతలును నేను క్రోధముచే చేసిన పాపముల నుండి పాపినైన నన్ను ఆ పాపమును నశింపఁజేయుటచే నన్ను పాలింతురుగాక. మఱియు గడచిన అహస్సునందు మనో వాగాదులచే నేను చేసిన పాపమును సర్వమును అహరభిమాని దేవుఁడు నశింపఁజేయుఁగాక. ఈ పరిమిత పాపమును పేర్కొనుట యెందుకు? నేను నాయందుఁగల సమస్త పాపమును, తత్కర్తనైన లింగశరీర రూపుఁడనైన నన్ను మరణ రహితమును, జగత్కారణమును, బాధరహితమునైన స్వయంప్రకాశ వస్తువును హోమము చేయుచున్నాను (ఉంచుచున్నాను). అనఁగా నేను ఈ హోమముచేత ఆ సమస్త పాపమును భస్మము చేయుచున్నానని యర్థము. అందుకొఱకు ఈ అభిమంత్రిత జలము నా ముఖమనెడి అగ్నియందు స్వాహుత మగుఁగాక. పరహింసాది చింతనము మానస పాపము. అప్రియానృతాది భాషణము వాచికపాపము. అభిచార మోహాదికము హస్త కృత పాపము. పాదముచే గో బ్రాహ్మణులను స్పృశించుట పాద కృత పాపము. అభోజ్య భోజనము ఉదర కృత పాపము. అగమ్యాగమనము శిశ్న కృతపాపము.

వారాయణోపనిషత్తునందు చతుర్వింశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది పఞ్చవింశోఽనువాకః

మంత్రము. సూర్యశ్చ మా మన్యుశ్చ మన్యుపతయశ్చ మన్యుకృతేభ్యః । పాపే
భ్యో రక్షన్తామ్ । యద్రాత్రియా పాపమకార్షమ్ । మనసా వాచా హస్తా
భ్యామ్ । పద్భ్యాముదరేణ శిశ్నా । రాత్రిస్తదవలుమ్పతు । యత్కించ
దురితం మయి । ఇదమహం మామమృతయోనౌ । సూర్యే జ్యోతిషి
జుహోమి స్వాహా ॥ ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది పఞ్చవింశోఽనువాకః ।

అవతారిక: ప్రాతస్సంధ్యాకాలము నందు జలపానమునకై ఈ మంత్ర మామ్నాత మైనది.

అర్థము: సూర్యః = సూర్యుఁడు. రాత్రియా (రాత్రౌ) = రాత్రియందు. రాత్రిః = రాత్యభిమాని దేవత. సూర్యే = ఆహర్నిష్పాదకము, సూర్యోపాధికమునైన, జ్యోతిషి = స్వయంప్రకాశ వస్తువునందు. మిగిలిన పదముల కర్థమును, సమన్వయమును, పూర్వమంత్రమునందు వలె గ్రహించవలెను.

తాత్పర్యము: సూర్యుఁడు, క్రోధాభిమాని దేవుఁడు, క్రోధస్వాములకు నియామకులైన దేవతలును క్రోధముచే నేను చేసిన పాపములనుండి పాపినైన నన్ను తత్పాప వినాశనముచే పాలింతురు గాక. మఱియు గత రాత్రియందు నేను మనో వాగాదులచే చేసిన పాపమును సర్వమును రాత్యభిమాని దేవత విశేషముగ నశింపఁజేయుఁగాక. ఈ పరిమిత పాప గణనము ఎందుకు? నాయందుఁగల ఈ సర్వ పాపమును, లింగశరీర రూపమైన నన్ను మరణ రహితమును, జగత్కారణమును, అహర్నిష్పాదక సూర్యోపాధికమునైన స్వయంప్రకాశ వస్తువు నందు (పరబ్రహ్మమునందు) హోమము చేయుచున్నాను (ఉంచుచున్నాను). అందుకొఱకు అభిమంత్రితమైన యీ జలము నాయొక్క వక్త్రాగ్నియందు బాగుగ హుతమగుఁగాక.

వారాయణోపనిషత్తునందు పంచవింశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే వారాయణోపనిషది షడ్వింశోఽనువాకః ।

మంత్రము. ఆయాతు వరదా దేవీ అక్షరం బ్రహ్మ సంమితమ్ । గాయత్రీ ఛన్దసాం మాతా ఇదం బ్రహ్మ జుషస్వ నః । ఓజోఽసి సహోఽసి బలమసి భ్రాజోఽసి దేవానాం ధామనామాఽసి విశ్వమసి విశ్వాయుః సర్వమసి సర్వాయురభిభూరోం గాయత్రీ మావాహయామి ॥ ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే వారాయణోపనిషది షడ్వింశోఽనువాకః ।

అవతారిక: మూఁడు సంధ్యాకాలములందు మార్జనానంతరము గాయత్రియొక్క ఆవాహన మంత్రము ఇచట అమ్నాతమైనది.

అర్థము: వరదా = మా కభీష్టములైన వరముల నొసఁగునట్టి దేవీ = గాయత్రీ ఛ్ఛందోభిమానినియగు దేవత, అక్షరమ్ = వినాశ రహితమును, సంమితమ్ = బాగుగ వేదాంతముచే నిశ్చయించఁబడినదియు నగు, బ్రహ్మ = జగత్కారణమైన పరతత్త్వమును ఉద్దేశించి, ఆయాతు = వచ్చుఁగాక. ఛన్దసామ్ = గాయత్రీ త్రిష్టుబాది ఛందస్సులకు, లేదా, వేదములకు, మాతా = జననియగు, గాయత్రీ = గాయత్రీ శబ్దాభిధేయయగు దేవత, నః = మమ్ముఁగూర్చి, ఇదం బ్రహ్మ = ఈ వేదాంత ప్రతిపాద్యమైన తత్త్వమును, జుషస్వ = (జోషయతు) = ఉపదేశించుఁగాక. హే గాయత్రి! = ఓ గాయత్రీ దేవీ!, త్వమ్ = నీవు, ఓజః = బలహేతువైన అష్టమ ధాతురూపవు అసి = అగుచున్నావు. సహః = శత్రువులను పరిభవించు శక్తివి, అసి. బలమ్ = శరీరగత వ్యవహార సామర్థ్య రూపవు, అసి. భ్రాజః = దీప్తిరూపవు, అసి. దేవానామ్ = అగ్నీంద్రాది దేవతల యొక్క తేజస్సు నామము కలదానవు, అసి. విశ్వమ్ = సర్వ జగద్రూపము, అసి. విశ్వాయుః = పంపూర్ణమైన ఆయుస్స్వరూపవు, అసి. సర్వమ్ = సర్వజగద్రూపము, అసి. సర్వాయుః = సంపూర్ణాయుస్స్వరూపవు, అసి. అభిభూః = సర్వపాపమునకు తిరస్కార హేతువైన, ఓమ్ = ప్రణవ ప్రతిపాద్య పరమాత్మవు, అసి. గాయత్రీమ్ = అటువంటి గాయత్రీ దేవిని ఆవాహయామి = నా మనస్సునందు ఆవాహనము చేయుచున్నాము.

తాత్పర్యము: మా కభీష్టములైన వరముల నొసఁగు గాయత్రీ ఛ్ఛందోభిమానినియగు దేవత వినాశ రహితమును, బాగుగ వేదాంత ప్రమాణముచే నిశ్చితమునగు జగత్కారణమైన పరతత్త్వము నుద్దేశించి అవఁగా- మాకు బ్రహ్మతత్త్వమును బోధించుట కొఱకు వచ్చుఁగాక. ఈ యర్థమే ఉత్తరార్ధముచే స్పష్టీకరించఁ బడుచున్నది. గాయత్రి త్రిష్టుబాది ఛందస్సులకు లేదా, వేదములకు జననియైన గాయత్రీ శబ్దాభిధేయయగు దేవత

మమ్ముఁగూర్చి వేదాంత ప్రతిపాద్యమైన తత్త్వమును బోధించుఁగాక. ఓ గాయత్రీ దేవీ! నీవు ఓజ ఆది రూపమ వగుచున్నావు. అటువంటి గాయత్రీ దేవిని నా మనస్సునందు ఆవాహనము చేయుచున్నాను. ఓజ ఆది శబ్దములు అర్థమునందే విశేషముగ వ్యాఖ్యానించఁ బడినవి. "విశ్వమసి, విశ్వాయుః" అను పదములక "సర్వమసి. సర్వాయుః" అను పదములు వ్యాఖ్యానము.

వారాయణోపనిషత్తునందు షడ్వింశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమప్రపాఠకే నారాయణోపనిషది సప్తవింశోఽనువాకః ।

మంత్రము. ఓం భూః । ఓం భువః । ఓగ్ం సువః । ఓం మహః । ఓం జనః । ఓం తపః ।

ఓగ్ం సత్యమ్ । ఓం తత్సవితు ర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి । ధియో

యో నః ప్రచోదయాత్ । ఓమాపో జ్యోతీ రసోఽమృతం బ్రహ్మ భూర్భువః ॥

సువరోమ్ ॥ ఇతి ॥

అవతారిక: గాయత్రీ దేవిని ఆవాహనము చేసిన యనంతరము ప్రాణాయామముకొఱకు మంత్రము చెప్పఁబడుచున్నది.

అర్థము: భూః = భూలోకము, ఓమ్ = ప్రణవ ప్రతిపాద్య బ్రహ్మ స్వరూపము. భువః = భువర్లోకము, ఓమ్ = ప్రణవ ప్రతిపాద్య బ్రహ్మ స్వరూపము. సువః = సువర్లోకము, ఓమ్ = ప్రణవ ప్రతిపాద్య బ్రహ్మ స్వరూపము. మహః = మహర్లోకము, ఓమ్ = ప్రణవ ప్రతిపాద్య బ్రహ్మ స్వరూపము, జనః = జనో లోకము, ఓమ్ = ప్రణవ ప్రతిపాద్య బ్రహ్మ స్వరూపము. తపః = తపోలోకము, ఓమ్ = ప్రణవ ప్రతిపాద్య బ్రహ్మ స్వరూపము. సత్యమ్ = సత్యలోకము, ఓమ్ = ప్రణవ ప్రతిపాద్య బ్రహ్మ స్వరూపము.

యః = ఏ పరమేశ్వరుఁడు, నః = మాయొక్క, ధియః = బుద్ధివృత్తులను, ప్రచోదయాత్ = ప్రకర్షముగ తత్త్వబోధయందు ప్రేరణ చేయునో, తత్సవితుః = (స చాసౌ సవితా చ తత్సవితా. తస్య తత్సవితుః.) ఆ ప్రేరకుఁడైన పరమేశ్వరునియొక్క, వరేణ్యమ్ = వరణీయమైన (శ్రేష్ఠమైన), భర్గః = తేజస్సును, ధీమహి = ధ్యానింతుము. ఆపః = నదీ సముద్రాదులందలి ఉదకములు, జ్యోతిః = ఆదిత్యాది జ్యోతిస్సు, రసః = మధురామ్లాదికమైన షడ్విధ రసము, అమృతమ్ = దేవతలు త్రాగఁదగిన అమృతము, ఓమ్ = ప్రణవ ప్రతిపాద్య బ్రహ్మ స్వరూపములు. కించ = మఱియు, భూః భువః సువః = భూలోక భువర్లోక సువర్లోకములు. ఓమ్ = ప్రణవ ప్రతిపాద్య బ్రహ్మస్వరూపములు.

తాత్పర్యము: భూరాది పదములు తత్తల్లోక వాచకములు. ఆ లోకములు ప్రణవ ప్రతిపాద్య బ్రహ్మ స్వరూపములని వివక్ష చేయుటకై ప్రత్యేకముగ ప్రణవము పఠితమైనది. అనఁగా భూరాదికములైన సప్త లోకములు ప్రణవ ప్రతిపాద్య బ్రహ్మ స్వరూపములని యర్థము. తత్సవితురిత్యాదికము గాయత్రీ మంత్రము. మా బుద్ధివృత్తులను తత్త్వబోధయందు ప్రకర్షగ ప్రేరణ చేయునట్టి పరమేశ్వరునియొక్క శ్రేష్ఠమైన తేజస్సును ధ్యానింతుము. 'ఆపో జ్యోతి' రిత్యాదికము గాయత్రియొక్క శిరో మంత్రము. ఆ శిరోమంత్రము యొక్క ఆద్యంతములందు పూర్వమువలెనే ప్రణవ ద్వయము ఉచ్చరించఁబడుచున్నది. నదీ సముద్రాది గత జలములు, ఆదిత్యాది తేజస్సు, మధురామ్లాది షడ్విధ రసము, దేవతలు త్రాగఁదగిన అమృతము

ఈ సమస్తము ప్రణవ ప్రతిపాద్య బ్రహ్మ స్వరూపము. భూర్భువస్సువర్లోకముల త్రయము ప్రణవ ప్రతిపాద్య బ్రహ్మ స్వరూపము. ఈ మంత్రము ప్రాణాయామాంగమని అమృతనాదోపనిషత్తునందు ఈ విధముగ ప్రతిపాదించఁబడినది-

" సవ్యాహృతిం సప్రణవాం గాయత్రీం శిరసా సహ ।

త్రిః పఠేదాయతప్రాణః ప్రాణాయామః స ఉచ్యతే ॥ "

వ్యాహృతులు = భూః, భువః, సువః. ప్రణవము = ఓమ్. వ్యాహృతులతోడను, ప్రణవముతో, "ఓమాపః జ్యోతీ రసః" ఇత్యాదికమైన శిరోమంత్రముతోడను గాయత్రీ మంత్రమును ఆయతప్రాణుఁడై పఠించినచో అది ప్రాణాయామ మగునని ఈ ఉపనిషత్తు చెప్పుచున్నది. కనుక ఈ మంత్రము ప్రాణాయామమునకు అంగమని స్పష్టమగుచున్నది.

నారాయణోపనిషత్తునందు సప్తవింశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది అష్టావింశోఽనువాకః ।

మంత్రము. ఓం భూర్భువః సువర్మహర్జనస్తపః సత్యం తద్బ్రహ్మ తదాప ఆపో

జ్యోతీ రసోఽమృతం బ్రహ్మ భూర్భువః సువరోమ్ ॥ ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది అష్టావింశోఽనువాకః ।

అవతారిక: ఆ ప్రాణాయామమునందే వికల్పముగ మంత్రాంతరము చెప్పబడుచున్నది.

అర్థము: భువః, ఓమ్. సువః, ఓమ్. మహః, ఓమ్. జనః, ఓమ్. తపః, ఓమ్. జనః, ఓమ్. సత్యమ్ = సత్యలోకము, తత్ = బ్రహ్మ = ఆ ప్రణవ ప్రతిపాద్య బ్రహ్మ స్వరూపము. అపః, జ్యోతిః, రసః, అమృతమ్, బ్రహ్మ = బ్రహ్మ స్వరూపము. భూః, భువః, సువః, ఓమ్. ఈ మంత్రమున కర్తతాత్పర్యములను పూర్వమువలెనే గ్రహించవలెను.

నారాయణోపనిషత్తునందు అష్టావింశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది ఏకోనత్రింశోఽనువాకః ।

మంత్రము. ఓం తద్బ్రహ్మ । ఓం తద్వాయుః । ఓం తదాత్మా । ఓం తత్సత్యమ్ ।

ఓం తత్పురోర్నమః ॥ ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది ఏకోనత్రింశోఽనువాకః ।

అవతారిక: ఆ ప్రాణాయామమునందే వికల్పముగ మంత్రాంతరము చెప్పబడుచున్నది.

అర్థము: ఓమ్ = ప్రణవ ప్రతిపాద్యము, తత్ = సర్వవేదాంత ప్రసిద్ధమైన, బ్రహ్మ = బ్రహ్మతత్త్వము. వాయుః = సూత్రాత్మయగు హిరణ్యగర్భుఁడు. ఓమ్ = ప్రణవ ప్రతిపాద్యమైన, తత్ = ఆ వేదాంత ప్రసిద్ధ బ్రహ్మమే. ఆత్మా = జీవుఁడు, ఓమ్ = ప్రణవ ప్రతిపాద్యమైన, తత్ = ఆ వేదాంత ప్రసిద్ధ బ్రహ్మమే. సర్వమ్ = సర్వజగత్తు, ఓమ్ = ప్రణవ ప్రతిపాద్యమైన, తత్ = ఆ వేదాంత ప్రసిద్ధ బ్రహ్మమే. పురః = పురములు (స్థూల సూక్ష్మ కారణ శరీరములు), ఓమ్ = ప్రణవ ప్రతిపాద్యమైన, తత్ = ఆ వేదాంత ప్రసిద్ధ బ్రహ్మమే. నమః = అట్టి బ్రహ్మకొఅకు నమస్కారము.

తాత్పర్యము: బ్రహ్మతత్వము ప్రణవ ప్రతిపాద్యమును, సర్వవేదాంత ప్రసిద్ధము నైనది. సూత్రాత్మ రూపుఁడైన హిరణ్యగర్భుఁడు కూడ ప్రణవ ప్రతిపాద్యము, వేదాంత ప్రసిద్ధమునైన ఆ బ్రహ్మమే. జీవుఁడు కూడ ప్రణవ ప్రతిపాద్యము, వేదాంత ప్రసిద్ధమునైన ఆ బ్రహ్మమే. సర్వ జగత్తును ఓంకార ప్రతిపాద్యము, వేదాంత ప్రసిద్ధమునైన ఆ బ్రహ్మమే. స్థూల సూక్ష్మ కారణ శరీరములు కూడ ప్రణవ ప్రతిపాద్యము, వేదాంత ప్రసిద్ధమునైన ఆ బ్రహ్మమే. అట్టి బ్రహ్మకు నమస్కారము.

నారాయణోపనిషత్తునందు ఏకోనత్రింశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది త్రింశోఽనువాకః ।

మంత్రము. ఉత్తమే శిఖరే దేవీ భూమ్యాం పర్వతమూర్ధని ।

బ్రాహ్మణేభ్యోఽభ్యనుజ్ఞాతా గచ్ఛ దేవి యథాసుఖమ్ ॥ ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది త్రింశోఽనువాకః ।

అవతారిక: గాయత్రి జపానంతరము గాయత్రీదేవతయొక్క విసర్జన మంత్రము చెప్పఁబడుచున్నది.

అర్థము: దేవీ = గాయత్రీ దేవి, భూమ్యామ్ = భూమియందలి, పర్వతమూర్ధని = మేరు పర్వతముయొక్క ఉపరిభాగము నందు, ఉత్తమే = ఉత్తమమైన, శిఖరే = శిఖరమునందు, (తిష్ఠతి = ఉంటున్నది). హే దేవి! = ఓ గాయత్రి దేవీ!, బ్రాహ్మణేభ్యః = నిన్ను ఉపాసించునట్టి బ్రాహ్మణుల కొఱకు, అభి అనుజ్ఞాతా = అనుజ్ఞానమును వ్యాపింపఁజేసినదానవై, యథాసుఖమ్ = నీ సుఖమునకు తగునట్లుగ, గచ్ఛ = స్వస్థానమునకు పొమ్ము.

తాత్పర్యము: ఉపాస్య దేవతయైన గాయత్రి భూలోకమున మేరుపర్వతాగ్రమైన శ్రేష్ఠ శిఖరమునందు ఉంటున్నది. ఓ గాయత్రి దేవీ! నిన్ను ఉపాసించువారును, నీ యనుగ్రహముచే పరితుష్టులునైన బ్రాహ్మణులకు అనుజ్ఞ నొసఁగి నీ సుఖమునకు అనుకూల మగువిధముగ స్వస్థానమైన ఆ ఉత్తమ శిఖరమునకు వెళ్ళి అచట ఉండుము.

నారాయణోపనిషత్తునందు త్రింశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్య దశమ ప్రపాఠకే వారాయణోపనిషది ఏకత్రింశోఽనువాకః ।

మంత్రము. ఓమన్తశ్చరతి భూతేషు గుహాయాం విశ్వమూర్తిషు । త్వం యజ్ఞ

స్త్వం విష్ణుస్త్వం వషట్కారస్త్వం రుద్రస్త్వం బ్రహ్మా త్వం ప్రజాపతిః ॥ ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది ఏకత్రింశోఽనువాకః ।

అవతారిక: గాయత్రీ దేవియొక్క విసర్జనానంతరము తత్ స్మానుస్మరణమైన బ్రహ్మయొక్క ఉపస్థాన మంత్రము ఇచట చెప్పఁబడుచున్నది.

అర్థము: విశ్వమూర్తిషు = దేవ మనుష్య గంధర్వాది నానాశరీరములతో కూడి యున్నట్టి, భూతేషు = ప్రాణులయందలి, గుహాయామ్ = బుద్ధియందు, అన్తః = మధ్యమున, ఓమ్ = ప్రణవ ప్రతిపాద్య పరమాత్మ, చరతి = ఉంటున్నాఁడు. హే పరమాత్మన్! = ఓ పరమాత్మా!, యజ్ఞః = జ్యోతిష్టోమాది యజ్ఞము, త్వమేవ = నీవే. విష్ణుః = జగత్పాలకుఁడైన విష్ణువు, త్వమేవ = నీవే. వషట్కారః = వషట్ అను హవిఃప్రదాన మంత్రము, త్వమేవ. రుద్రః = సంహర్తయైన రుద్రుఁడు త్వమేవ. బ్రహ్మా = సృష్టికర్తయైన బ్రహ్మత్వమేవ. ప్రజాపతిః = ప్రజాపాలకుఁడగు దక్షాది ప్రజాపతి, త్వమేవ.

తాత్పర్యము: దేవ మనుష్య గంధర్వాది శరీరములతో కూడియున్న ప్రాణులందలి బుద్ధియందు మధ్యభాగమున ప్రణవ ప్రతిపాద్యుఁడైన పరమాత్మ ఉంటున్నాఁడు. ఓ పరమాత్మా! జ్యోతిష్టోమాది యజ్ఞము నీవే. జగత్పాలకుఁడైన విష్ణువు నీవే. 'వషట్' అను హవిఃప్రదాన మంత్రము నీవే. సంహర్తయగు రుద్రుఁడు నీవే. సజగత్సృష్టయగు బ్రహ్మ నీవే. ప్రజాపాలకుఁడైన దక్షాది ప్రజాపతి నీవే. ఆ సర్వము నీవే.

వారాయణోపనిషత్తునందు ఏకత్రింశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే వారాయణోపనిషది ద్వాత్రింశోఽనువాకః

మంత్రము. అమృతోపస్తరణమసి ॥ ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది ద్వాత్రింశోఽనువాకః ।

అవతారిక: భోజనాదియందు ఉదక ప్రాశనమునందు పఠించవలసిన మంత్రము ఇచట చెప్పఁబడుచున్నది.

అర్థము: (పీయమాన హే జల! = త్రాగఁబడుచున్న ఓ జలమా!, త్వమ్ = నీవు), అమృతోపస్తరణమ్ = వినాశ రహితమైన ఉపస్తరణము (శయ్య), అసి = అగుచున్నావు.

తాత్పర్యము: త్రాగఁబడుచున్న ఓ జలమా! నీవు ప్రాణదేవతకు శయ్య వగుచున్నావు. శయనించు పురుషునకు మంచము వస్త్రాదికము పఱచఁబడును. ఆ విధముగ భోజనాదియందు ప్రాణదేవతకు ఈ త్రాగఁబోవు నుదకమ ఉపస్తరణ మగును. ఉపస్తీర్యతే అనేనేతి ఉపస్తరణమ్ అని వ్యుత్పత్తి. అ ఉపస్తరణ వినాశము లేనిది.

వారాయణోపనిషత్తునందు ద్వాత్రింశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమప్రపాఠకే నారాయణోపనిషది త్రయస్త్రింశోఽనువాకః ।

మంత్రము. ప్రాణే నివిష్టోఽమృతం జుహోమి । ప్రాణాయ స్వాహా ।

అపానే నివిష్టోఽమృతం జుహోమి । అపానాయ స్వాహా ।

వ్యానే నివిష్టోఽమృతం జుహోమి । వ్యానాయ స్వాహా ।

ఉదానే నివిష్టోఽమృతం జుహోమి । ఉదానాయ స్వాహా ।

సమానే నివిష్టోఽమృతం జుహోమి । సమానాయ స్వాహా ।

బ్రహ్మణి మ ఆత్మాఽమృతత్వాయ ॥ ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది త్రయస్త్రింశోఽనువాకః ।

అవతారిక: జలప్రాశనానంతరము ప్రాణాహుతి మంత్రములు ఇచట చెప్పఁబడుచున్నవి.

అర్థము: ప్రాణే = ప్రాణ వాయువునందు, నివిష్టః = ఆదర యుక్తుఁడనైన, (అహమ్ = నేను), అమృతమ్ = స్వాదువైన ఈ హవిస్సును, జుహోమి = హోమము చేయుచున్నాను (ఉంచుచున్నాను). తత్ = అది ప్రాణాయ = ప్రాణదేవత కొఱకు, స్వాహా = బాగుగ అంతటను హుత (స్వాహుత) మగుఁగాక. అపానే = అపానవాయువునందు, నివిష్టః = ఆదర యుక్తుఁడనైన, అహమ్ = నేను, అమృతమ్ = స్వాదువైన ఈ హవిస్సును, జుహోమి = హోమము చేయుచున్నాను (ఉంచుచున్నాను). తత్ = అది అపానాయ = అపాన దేవతకొఱకు, స్వాహా = స్వాహుత మగుఁగాక. వ్యానే = వ్యాన వాయువునందు, నివిష్టః, అహమ్, అమృతమ్, జుహోమి. తత్, వ్యానాయ = వ్యాన దేవతకొఱకు, స్వాహా. ఉదానే = ఉదాన వాయువు నందు, నివిష్టః, అహమ్, అమృతమ్, జుహోమి. తత్, ఉదానాయ = ఉదాన దేవత కొఱకు, స్వాహా. సమానే = సమాన వాయువు నందు, నివిష్టః, అహమ్, అమృతమ్, జుహోమి. తత్, సమానాయ = సమాన దేవతకొఱకు, స్వాహా. (ఏతాభిః పఞ్చభిః ఆహుతిభిః = ఈ అయిదు ఆహుతులచే), అమృతత్వాయ = మోక్షము కొఱకు, మే = నాయొక్క, ఆత్మా = జీవుఁడు, బ్రహ్మణి = పరమాత్మయందు, (ఏకీభవతు = ఏకీభవించుఁగాక).

తాత్పర్యము: శరీర గతములైన ప్రాణాది వాయువులలో ప్రథమమున ప్రాణనామకమైన వాయువునందు ఆదరముతో కూడియుండిన నేను స్వాదువైన ఈ హవిస్సును హోమము చేయుచున్నాను (ఉంచుచున్నాను). ఆ హవిస్సు

ప్రాణ దేవతకొఱకు బాగుగ అంతటను హుత మగుఁగాక. ఈ విధముగ వరుసగా అపాన వ్యాన ఉదా సమాన వాయువులందు ఆదర యుక్తుఁడనైన నేను ఈ హవిస్సును హోమము చేయుచున్నాను (ఉంచుచున్నాను). ఆ హవిస్సు వరుసఁగా వ్యానాది దేవతల కొఱకు బాగుగ అంతటను హుత (స్వాహుత) మగుఁగాక. ఈ అయిదు ఆహుతుల చేతను మోక్షము కొఱకు మదీయ జీవాత్మ పరమాత్మయందు ఏకీభవించుఁ గాక.

నారాయణోపనిషత్తునందు త్రయస్త్రింశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమప్రపాఠకే నారాయణోపనిషది చతుస్త్రింశోఽనువాకః ।

మంత్రము. ప్రాణే నివిష్టోఽమృతం జుహోమి । శివో మా విశాప్రదాహాయ । ప్రాణాయ స్వాహా ।

అపానే నివిష్టోఽమృతం జుహోమి । శివో మా విశాప్రదాహాయ । అపానాయ స్వాహా ।

వ్యానే నివిష్టోఽమృతం జుహోమి । శివో మా విశాప్రదాహాయ । వ్యానాయ స్వాహా ।

ఉదానే నివిష్టోఽమృతం జుహోమి । శివో మా విశాప్రదాహాయ । ఉదానాయ స్వాహా ।

సమానే నివిష్టోఽమృతం జుహోమి । శివో మా విశాప్రదాహాయ । సమానాయ స్వాహా ।

బ్రహ్మణి మ ఆత్మాఽమృతత్వాయ ॥ ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది చతుస్త్రింశోఽనువాకః ।

అవతారిక: ప్రాణాహుతులయందే వికల్పితములైన మంత్రాంతరములు ఇచట చెప్పఁబడుచున్నవి.

అర్థము: ప్రాణే = ప్రాణవాయువునందు, నివిష్టః అహమ్ = ఆదర యుక్తుఁడనైన నేను, అమృతమ్ = స్వాదువైన ఈ హవిస్సును, జుహోమి = హోమము చేయుచున్నాను (ఉంచుచున్నాను). హూయమాన హే ద్రవ్యవిశేష ! = హోమము చేయఁబడుచున్న ఓ ద్రవ్యవిశేషమా!, త్వమ్ = నీవు, శివః = శాంతమై, అప్రదాహాయ = ఆఁ కలి వలన ఏర్పడిన దాహము శాంతించుటకై, మా = నన్ను, విశ = ప్రవేశించుము. తత్ = ఆ హవిస్సు, ప్రాణాయ = ప్రాణ దేవత కొఱకు, స్వాహా = స్వాహుత మగుఁగాక. "అపానే నివిష్టోఽమృతం జుహోమి" ఇత్యాదికమునకు కూడ ఈ విధముగనే అర్థము గ్రహించఁదగినది. "బ్రహ్మణి" ఇత్యాదికము పూర్వము వ్యాఖ్యాతము.

తాత్పర్యము: శరీర గతములైన ప్రాణాది వాయువులలో ప్రథమమున ప్రాణనామకమైన వాయువునందు ఆదరముతో కూడియున్న నేను స్వాదువైన ఈ హవిస్సును హోమము చేయుచున్నాను (ఉంచుచున్నాను). హోమము చేయఁబడుచున్న ఓ ద్రవ్య విశేషమా! నీవు శాంతమై ఆఁకలివలన ఏర్పడిన దాహము శాంతించుటకై నాయందు ప్రవేశించుము. ఆ హవిస్సు ప్రాణదేవత కొఱకు స్వాహుత మగుఁగాక. మిగిలిన భాగమునకు కూడ తాత్పర్యమును ఈ విధముగనే గ్రహించవలెను. ఈ అయిదు ఆహుతులచేతను మోక్షము కొఱకు మదీయ

జీవాత్మ పరమాత్మయందు ఏకీభవించుగాక. అన్నమును భుజింపబోవు సమయమున ఈ మంత్రములలోని ఒక్కొక్క మంత్రమును పఠించుచు అంగుష్ఠ మధ్యమానామికలతో అన్నమును తీసికొని నోటితో వేసికొనవలెను. ఈ యన్నమే ఇచట ప్రాణా వాయ్వాది దేవతలకు హోమము చేయఁబడునట్టి హవిస్సు. ఈ హవిః ప్రక్షేపమువలన ప్రాణాదులకు ఆకలివలన కలిగిన దాహము శాంతించునని యర్థము. బ్రహ్మణీత్యాదికము పూర్వమువలెనే గ్రహించఁదగినది.

నారాయణోపనిషత్తునందు చతుస్త్రింశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది పఞ్చత్రింశోఽనువాకః ।

మంత్రము. అమృతాపిధానమసి ॥ ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది పఞ్చత్రింశోఽనువాకః ।

అవతారిక: భోజనానంతరము జలప్రాశనమందు పఠించవలసిన మంత్రము ఇచట చెప్పఁబడుచున్నది.

అర్థము: (పీయమాన హే జల! = త్రాగఁబడుచున్న ఓ జలమా!, త్వమ్ = నీవు), అమృత = వినాశ రహితమైన, అపిధానమ్ = ఆచ్ఛాదకము, అసి = అగుచున్నావు

తాత్పర్యము: త్రాగఁబడుచున్న ఓ జలమా! నీవు అవినశ్వరమైన ఆచ్ఛాదక మగుచున్నావు. భుజింపఁబడిన అన్నమునకు ఈ జలము ఆచ్ఛాదకమని యర్థము. భోజనాదియందు త్రాగునట్టి జలము ఆ అన్నమునకు ఉపస్తరణము శయ్యనై పఱచఁబడు వస్త్రము వంటిదనియు, భోజనానంతరము త్రాగు జలము ఆ భుక్తమైన అన్నమునకు ఆచ్ఛాదకమనియు భావము.

నారాయణోపనిషత్తునందు పఞ్చత్రింశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది షట్త్రింశోఽనువాకః।

మంత్రము. శ్రద్ధాయాం ప్రాణే నివిశ్యామృతగ్ం హుతమ్। ప్రాణ మన్నేనాఽప్యాయస్వ।

అపానే నివిశ్యామృతగ్ం హుతమ్। అపాన మన్నేనాఽప్యాయస్వ।

వ్యానే నివిశ్యామృతగ్ం హుతమ్। వ్యాన మన్నేనాఽప్యాయస్వ।

ఉదానే నివిశ్యామృతగ్ం హుతమ్। ఉదాన మన్నేనాఽప్యాయస్వ।

సమానే నివిశ్యామృతగ్ం హుతమ్। సమాన మన్నేనాఽప్యాయస్వ।

బ్రహ్మణి మ ఆత్మామృతత్వాయ ॥ ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది షట్త్రింశోఽనువాకః।

అవతారిక: భుక్తమైన అన్నము యొక్క అనుమంత్రణము నందు పఠించవలసిన మంత్రము ఇచట చెప్పఁబడుచున్నది.

అర్థము: 1. శ్రద్ధాయాం సత్యామ్ = వైదిక కర్మయందు విశ్వాసాతిశయము ఉంటుండఁగా, ప్రాణే = ప్రాణ వాయువునందు, నివిశ్య = ఆదరాతిశయమును చేసి, అమృతమ్ = వినాశ రహితము, స్వాదువునగు ఈ హవిస్సు, హుతమ్ = నాచే హోమము చేయఁబడినది. హే ప్రాణాభిమాని దేవ! = ఓ ప్రాణ దేవతా!, అన్నేన = హుతమైన అన్నముచే, ప్రాణమ్ = ప్రాణవాయువును, ఆప్యాయస్వ = వృద్ధి నొందించుము. 2. శ్రద్ధాయాం సత్యామ్, అపానే = అపాన వాయువునందు, అమృతమ్, హుతమ్. హే అపానాభిమాని దేవ!, అన్నేన, అపానమ్, ఆప్యాయస్వ. 3. శ్రద్ధాయాం సత్యామ్, వ్యానే = వ్యాన వాయువునందు, నివిశ్య, అమృతమ్, హుతమ్. హే వ్యానాభిమాని దేవ!, అన్నేన, వ్యానమ్, ఆప్యాయస్వ. 4. శ్రద్ధాయాం సత్యామ్, ఉదానే = ఉదాన వాయువునందు, నివిశ్య, అమృతమ్, హుతమ్. హే ఉదానాభిమాని దేవ!, అన్నేన, ఉదానమ్, ఆప్యాయస్వ. 5. శ్రద్ధాయాం సత్యామ్, సమానే = సమాన వాయువునందు, నివిశ్య, అమృతమ్, హుతమ్. హే సమానాభిమాని దేవ!, అన్నేన సమానమ్ ఆప్యాయస్వ. (2,3,4,5 వాక్యముల కర్థము 1 వ వాక్యార్థమువలె గ్రహించఁదగినది. బ్రహ్మణీత్యాదికము పూర్వము వ్యాఖ్యాతము.

తాత్పర్యము: వైదిక కర్మయందుఁ గల విశ్వాసాతిశయము శ్రద్ధ యనఁబడును. అట్టి శ్రద్ధతో ప్రాణాపాన వ్యానోదాన సమాన వాయువులందు ఆదరాతిశయమును ఉంచి స్వాదువును, అవినశ్వరమునైన ఈ హవిస్సు నాచే హోమము చేయఁబడినది. (అన్నము నాచే ఉంచఁబడినది). ఓ ప్రాణాపాన వ్యానోదాన సమానాభిమాని దేవతలారా! ఈ హుతమైన (భుక్తమైన) అన్నముచే ప్రాణాపాన వ్యానోదాన సమాన వాయువులను వృద్ధి నొందించుఁడు. ఈ హుతములైన ఆహుతులచే మదీయ జీవాత్మ మోక్షము కొఱకు పరమాత్మయందు ఏకీభవించుఁగాక.

నారాయణోపనిషత్తు నందు షట్త్రింశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది సప్తత్రింశోఽనువాకః।

మంత్రము. ప్రాణానాం గ్రన్థిరసి రుద్రో మా విశాన్తకః। తేనాన్నేనాఽప్యాయస్వ ॥ ఇతి ॥

అవతారిక: అనుమంత్రణానంతరము హృదయాభిమర్శనమునందు పఠించవలసిన మంత్రము ఇచట చెప్పఁబడుచున్నది. హృదయాభిమర్శనము = హృదయమును అంతటను స్పృశించుట.

అర్థము: (హే హృదయవర్తిన్ అహంకార! = హృదయము నందలి ఓ అహంకారమా!, త్వమ్ = నీవు), ప్రాణానామ్ = వాయు రూపములు, ఇంద్రియ రూపములునైన ప్రాణములకు, గ్రన్థిః = పరస్పరము అవిశ్లేషమునకై గ్రథన హేతువు, అసి = ఆగుచున్నావు. తాదృశః త్వమ్ = అటువంటి నీవు, రుద్రః = త్వదభిమాని దేవతా రూపుఁడైన, అన్తకః = దుఃఖమునకు అంతకుఁడవై, మామ్ = నన్ను (నాశరీరము నందు), విశ = ప్రవేశించుము. తేన అన్నేన = నేను భుజించిన ఆ అన్నముచే, ఆప్యాయస్వ = నన్ను వృద్ధి నొందించుము.

తాత్పర్యము: నా హృదయమందు ఉండునట్టి ఓ అహంకారమా! నీవు వాయు రూపములును, ఇంద్రియ రూపములునైన ప్రాణములకు పరస్పరము విశ్లేషము కలుగకుండుటకై గ్రంథివి అగుచున్నావు. అటువంటి నీవు త్వదభిమాని దేవతా రూపుఁడైన రుద్రుఁడవును, దుఃఖమునకు అంతకుఁడవును అయి నా శరీరమునందు ప్రవేశించుము. నేను భుజించిన అన్నముచే నన్ను వృద్ధి నొందించుము. (విశ్లేషము = ఎడఁబాటు. గ్రంథి = ముడి.)

నారాయణోపనిషత్తు నందు సప్తత్రింశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది అష్టాత్రింశోఽనువాకః ।

మంత్రము. అఙ్గుష్ఠమాత్రః పురుషోఽఙ్గుష్ఠం చ సమాశ్రితః ।

ఈశః సర్వస్య జగతః ప్రభుః ప్రీణాతు విశ్వభుక్ ॥ ఇతి ॥

అవతారిక: ఆఁకలి మొదలగు వానివలనఁ గలిగిన చిత్త విక్షేపము శాంతించిన యనంతరము భోక్తయైన జీవునకు పరమేశ్వరానుసంధానమునందు హేతువైన మంత్రమిచట చెప్పఁబడుచున్నది.

అర్థము: పురుషః = జీవరూపుఁడైన పురుషుఁడు, అఙ్గుష్ఠమాత్రః = అంగుష్ఠమాత్ర పరిమితుఁడై, అఙ్గుష్ఠం చ = అంగుష్ఠమును కూడ, సమాశ్రితః = బాగుగ ఆశ్రయించినవాఁడు. సర్వస్య జగతః = సర్వ జగత్తునకు, ఈశః = నియంత. విశ్వభుక్ = సర్వ జగత్తును అనుభవించుచున్నాఁడు. తాదృశః ప్రభుః = అటువంటి ఈశ్వరుఁడు, ప్రీణాతు = ఈ భోజనముచే సంతుష్టుఁడగుఁగాక.

తాత్పర్యము: హృదయ మధ్యమునఁగల ఆకాశము స్వాంగుష్ఠ పరిమితము. అందుఁగల బుద్ధి కూడ అంగుష్ఠ పరిమితమే. ఆ బుద్ధితో కూడియున్న జీవరూప పురుషుఁడు కూడ అంగుష్ఠమాత్రుఁడు. అతఁడు స్వకీయ జ్ఞానక్రియా శక్తిచే అంగుష్ఠమును బాగుగ ఆశ్రయించినాఁడు. చకారమువలన శిరస్సును కూడ ఆశ్రయించెనని యర్థ మగుచున్నది. అనఁగా ఆపాద మస్తక వ్యాపియని యర్థము. ఆ పురుషుఁడు ఉపాధి సంబంధము లేకుండ తనదియైన వాస్తవ రూపముచే సర్వజగత్తునకు నియంత యగుచున్నాఁడు. కనుకనే సర్వ జగత్తును అనుభవించుచున్నాఁడు. అటువంటి ఈశ్వరుఁడు ఈ భోజనముచే సంతుష్టుఁడగుఁగాక.

నారాయణోపనిషత్తునందు అష్టాత్రింశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది ఏకోనచత్వారింశోఽనువాకః ।

1. ఋక్కు. మేధా దేవీ జుషమాణా న ఆగాద్విశ్వాచీ భద్రా సుమనస్యమానా ।

త్వయా జుష్టా జుషమాణా దురుక్తా బృహద్వదేమ విదథే సువీరాঃ ॥ ఇతి ॥

అవతారిక: జీవాత్మకు ఈశ్వరునితోఁ గల అభేద జ్ఞానమునకు నిరంతర సాధనము మేధాధీన మైనది. కావున మేధాభిమాని దేవతను ప్రార్థించుటకై ఈ యనువాకమున రెండు ఋక్కులు చెప్పఁబడుచున్నవి.

అర్థము: విశ్వాచీ = సర్వము నవగాహనము చేసికొనఁగల శక్తి కలదియు, భద్రా = కల్యాణియు, సుమనస్యమానా = మమ్ము అనుగ్రహించునట్టి మంచి మనస్సు కలదియునగు, మేధా దేవీ = మేధాభిమాని దేవి, జుషమాణా = సంతోషించుచున్నదగుచు, నః = మమ్ముఁగూర్చి, ఆగాత్ = వచ్చుఁగాక. హే దేవి! = ఓ మేధాదేవీ! త్వయా = నీచే, జుష్టాঃ = అనుగ్రహించఁబడిన మేము, దురుక్తాన్ = వేదబాహ్యములైన శబ్దములను, జుషమాణాঃ = సేవించుచున్న వారమును, సువీరాঃ = శోభన పుత్ర శిష్యరూపులైన వీరులు కలవారము నగుచు, విదథే సతి = యజ్ఞము అనుష్ఠిత మగుచుండఁగా, శుద్ధాన్తఃకరణాঃ భూత్వా = పరిశుద్ధమైన అంతఃకరణము కలవారము అయి, బృహత్ = బ్రహ్మతత్వమును, వదేమ = చెప్పుదుము.

తాత్పర్యము: గ్రంథమును, తదర్థమును ధారణ చేయఁగల శక్తి మేధ యనఁబడును. ఆ మేధను అభిమానించి ఉండునట్టి దేవి సంతుష్టురాలగుచు మా యొద్దకు వచ్చుఁగాక. ఆ మేధాదేవి సర్వము నవగాహన చేసికొన సమర్థురాలు. కల్యాణి. మమ్ము అనుగ్రహించునట్టి మంచి మనస్సు కలది. ఓ దేవీ! నీచే అనుగ్రహించఁబడిన మేము పురుషార్థములకు ఉపయోగించని వేదబాహ్య శబ్దములను సేవించుచున్నవారమును, వేదైకనిష్ఠులమును, శోభన పుత్ర శిష్యులు కలవారమును, యజ్ఞము అనుష్ఠించఁబడిన దగుచుండఁగా శుద్ధాంతఃకరణము కలవారమును అయి, బ్రహ్మతత్వమును చెప్పుదుము. ఇది ప్రథమ ఋక్కు.

2. ఋక్కు. త్వయా జుష్టం ఋషిర్భవతి దేవి త్వయా బ్రహ్మాగత శ్రీరుత త్వయా ।

త్వయా జుష్టశ్చిత్రం విన్దతే వసు సో జుషస్వ ద్రవిణేన మేధే ॥ ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది ఏకోనచత్వారింశోఽనువాకః ।

అర్థము: హే దేవి! = ఓ మేధాదేవీ!, త్వయా = నీచే, జుష్టః = అనుగ్రహించఁబడిన పురుషుఁడు, ఋషిః = అతీంద్రియ దర్శి, భవతి = అగుచున్నాఁడు. త్వయా, జుష్టః, బ్రహ్మా = హిరణ్యగర్భుఁడు, భవతి. ఉత = మఱియు,

త్వయా జుష్టః, ఆగతశ్రీః = ప్రాప్తించిన సంపద కలవాఁడు, భవతి. (అత ఏవ = కనుకనే), త్వయా, జుష్ట చిత్రమ్ = గవాశ్వ భూ హిరణ్య ధాన్యాదికమైన, వసు = వివిధ ధనమును, విన్దతే = పొందుచున్నాఁడు. మేధే! = ఓ మేధాదేవీ!, సా త్వమ్ = అటువంటి నీవు, నః = మమ్ము, ద్రవిణేన = ధనముచే, జుషస్వ = సేవించుము (అనుగ్రహించుము)

తాత్పర్యము: ఓ మేధాదేవీ! నీచే సేవించఁబడిన (అనుగ్రహించఁబడిన) పురుషుఁడు అతీంద్రియ ద్రష్టయగును. ఇట్లే నీచే అనుగ్రహించఁబడిన పురుషుఁడు హిరణ్యగర్భుఁడు, మఱియు ప్రాప్త సంపద కలవాఁడును అగును. కనుకనే గవాశ్వ భూ హిరణ్య ధాన్యాదిక రూపమైన వివిధ ధనమును పొందును. ఓ మేధాదేవీ! అటువంటి నీవు మమ్ము ధనముచే అనుగ్రహించుము. ఇది ద్వితీయ ఋక్కు.

నారాయణోపనిషత్తునందు ఏకోనచత్వారింశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది చత్వారింశోఽనువాకః ।

మంత్రము. మేధాం మ ఇన్ద్రో దదాతు మేధాం దేవీ సరస్వతీ । మేధాం మే అశ్వినా వుభా దేవావాధత్తాం పుష్కరస్రజౌ ॥ ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది చత్వారింశోఽనువాకః ।

అవతారిక: మేధ నొసఁగునట్టి ఇంద్రాది దేవతల ప్రార్థనా మంత్రము ఇచ్చట చెప్పఁబడుచున్నది.

అర్థము: ఇన్ద్రః = ఇంద్రుఁడు, మే = నాకొఱకు, మేధామ్ = మేధను, దదాతు = ఒసఁగుఁగాక. సరస్వతీ దేవీ = సరస్వతీ దేవి, మే, మేధామ్, దదాతు. పుష్కరస్రజౌ = పద్మమాలా యుక్తులైన, అశ్వినౌ ఉభౌ దేవౌ = అశ్వినీ దేవత లుభయులు, మే, మేధామ్, ఆధత్తామ్ = ఇత్తురు గాక.

తాత్పర్యము: ఇంద్రుఁడు, సరస్వతీ దేవి, పద్మమాలాలంకృతులైన అశ్వినీ దేవత లుభయులును నాకు మేధ నొసఁగుదురు గాక.

నారాయణోపనిషత్తునందు చత్వారింశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే వారాయణోపనిషది ఏకచత్వారింశోఽనువాకః ।

మంత్రము. అప్సరాసు చ యా మేధా గన్ధర్వేషు చ యన్మనః ।

దైవీ మేధా మనుష్యజా సా మాం మేధా సురభిర్జుషతామ్ ॥ ఇతి ॥

అవతారిక: మేధా నొసఁగునట్టి మంత్రాంతరము ఇచట ఆమ్నాతమైనది.

అర్థము: అప్సరాసు = దేవస్త్రీలయందు, యా మేధా = ఏ ప్రసిద్ధమైన మేధ, వర్తతే = ఉంటున్నదో, గన్ధర్వేషు చ = దేవగాయకులందును, యత్ మనః = మేధాత్మక మనస్సు ఏది, వర్తతే = ఉంటున్నదో, దైవీ మేధా యా = హిరణ్యగర్భాది దేవతలందు ఉన్నటువంటి యే మేధ, వర్తతే = ఉంటున్నదో, మనుష్యజా = వేద శాస్త్ర విదులైన మనుష్యులం దున్నట్టి యే మేధ కలదో, సా = ఆ సమస్తమైన, మేధా = మేధస్సు, సురభిః = సర్వకామముల నొసఁగునట్టిదియై, మామ్ = నన్ను, జుషతామ్ = సేవించుఁగాక (అనుగ్రహించుఁగాక).

తాత్పర్యము: దేవకాంతలందు, దేవగాయకులందును, హిరణ్యగర్భాది దేవతలందును, వేద శాస్త్ర విదులైన మనుష్యులందును ఉన్నటువంటి సమస్తమైన మేధ సర్వకామ దుఘయై నన్ను సేవించుఁగాక (అనుగ్రహించుఁగాక).

నారాయణోపనిషత్తునందు ఏకచత్వారింశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే వారాయణోపనిషది ద్విచత్వారింశోఽనువాకః ।

మంత్రము. ఆ మాం మేధా సురభి ర్విశ్వరూపా హిరణ్యవర్ణా జగతీ జగమ్యా ।

ఊర్జస్వతీ పయసా పిన్వమానా సా మాం మేధా సుప్రతీకా జుషతామ్ ॥ ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే వారాయణోపనిషది ద్విచత్వారింశోఽనువాకః ।

అవతారిక: మఱల మేధకొఱకు మంత్రాంతరము ఇచట ఆమ్నాత మైనది.

అర్థము: సురభిః = కోరికల నొసఁగునదియు, విశ్వరూపా = బహురూపములు కలదియు, హిరణ్యవర్ణా = దేవతల శరీరము లందు హిరణ్య సమాన వర్ణము కలదియు, జగతీ = జగదాత్మికయు, జగమ్యా = పురుషార్థములను కోరువారిచే అత్యంతము పొందుటకు శక్య అయినదియు, ఊర్జస్వతీ = బలవతియు, పయసా = గోక్షీరాది రసముచేత, పిన్వమానా = మమ్ము సంతోషపఱచుచున్నదియునగు, మేధా = మేధాశక్తి, మామ్ = నన్నుఁ గూర్చి, ఆగచ్ఛతు = వచ్చుఁగాక. సా = అటువంటి మేధాశక్తి, సుప్రతీకా = సుముఖియై, మామ్ = నన్ను, జుషతామ్ = సేవించుఁగాక (అనుగ్రహించుఁగాక).

తాత్పర్యము: సురభి రిత్యాది విశేషణ విశిష్టమైన మేధాశక్తి నన్నుఁజేరుగాక. అట్టి మేధాశక్తి సుముఖియై నన్ను అనుగ్రహించుఁ గాక. ఆ మేధాశక్తి సకల వేద శాస్త్ర ధారణ క్షము యగుటచే విశ్వరూపగా వర్ణించఁబడినది. అంతట నుండుటచే జగత్స్వరూప యగును. మిగిలిన విశేషణములు అర్థమునందే వివరించఁబడినవి--

నారాయణోపనిషత్తునందు ద్విచత్వారింశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది త్రిచత్వారింశోఽనువాకః ।

మంత్రము. సద్యోజాతం ప్రపద్యామి సద్యోజాతాయ వై నమః ।

భవే భవే నాతిభవే భజస్వ మామ్ । భవోద్భవాయ నమః ॥ ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది త్రిచత్వారింశోఽనువాకః ।

అవతారిక: మేధావియైన పురుషునకు జ్ఞానోత్పాదనమునకై మహాదేవ సంబంధములైన పంచముఖములలో పశ్చిమ ముఖ ప్రతిపాదకమైన మంత్రము ఇచట ఆమ్నాత మైనది--

అర్థము: సద్యోజాతమ్ = సద్యోజాత నామక పశ్చిమ వక్త్ర రూపుఁడైన పరమేశ్వరుని, ప్రపద్యామి = పొందుచున్నాను. సద్యోజాతాయ వై = అట్టి సద్యోజాత రూప పరమేశ్వరునికొఱకే, నమః = నమస్కారము, అస్తు = అగుఁగాక. హే సద్యోజాత! = ఓ సద్యోజాత రూప పరమేశ్వరా!, భవే = ఆ యా జన్మముల నిమిత్తము, మామ్ = నన్ను, న భజస్వ = ప్రేరణ చేయకుము. అతిభవే = జన్మాతిలంఘనము నిమిత్తము, భజస్వ = ప్రేరణ చేయుము. భవోద్భవాయ = సంసారమునుండి ఉద్ధరించునట్టి సద్యోజాతుని కొఱకు, నమః = నమస్కారము, అస్తు = అగుఁగాక.

తాత్పర్యము: మహాదేవునకుఁ గల అయిదు వక్త్రములలో పశ్చిమ వక్త్రము సద్యోజాత నామకము. అట్టి సద్యోజాత రూపుఁడైన పరమేశ్వరుని నేను పొందుచున్నాను. అటువంటి సద్యోజాత పరమేశ్వరునకే నమస్కారము. ఓ సద్యోజాతరూప పరమేశ్వరా! ఆ యా జన్మముల నిమిత్తము నన్ను ప్రేరణ చేయకుము. మఱేమనఁగా జన్మాతిలంఘనము నిమిత్తము తత్త్వజ్ఞానమునకై నన్ను ప్రేరించుము. సంసారమునుండి ఉద్ధరించునట్టి సద్యోజాత రూప పరమేశ్వరునికొఱకు నమస్కారము.

నారాయణోపనిషత్తునందు త్రిచత్వారింశామువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది చతుశ్చత్వారింశోఽనువాకః ।

మంత్రము. వామదేవాయ నమో జ్యేష్ఠాయ నమః శ్రేష్ఠాయ నమో రుద్రాయ నమః

కాలాయ నమః కలవికరణాయ నమో బలవికరణాయ నమో బలప్రమథ

నాయ నమః సర్వభూతదమనాయ నమో మనోన్మనాయ నమః ॥ ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది చతుశ్చత్వారింశోఽనువాకః ।

అవతారిక: ఇచట ఉత్తరవక్త్ర ప్రతిపాదక మంత్ర మామ్నాత మైనది.

అర్థము: వామదేవాయ = వామదేవ నామక ఉత్తర వక్త్ర రూప పరమేశ్వరునికొఱకు, నమః = నమస్కారము, అస్తు = అగుఁగాక. జ్యేష్ఠాయ = జ్యేష్ఠపర నామధేయుఁడైన వామదేవ రూప పరమేశ్వరునికొఱకు, నమః, అస్తు. శ్రేష్ఠాయ = శ్రేష్ఠపర నామధేయుఁడైన వామదేవ రూప పరమేశ్వరుని కొఱకు, నమః, అస్తు. రుద్రాయ = రుద్రాపర నామధేయుఁడైన వామదేవ రూప పరమేశ్వరునికొఱకు, నమః, అస్తు. కాలాయ = కాలాపర నామధేయుఁడైన వామదేవ రూప పరమేశ్వరునికొఱకు, నమః, అస్తు. కలవికరణాయ = కలవికరణాపర నామధేయుఁడైన వామదేవ రూప పరమేశ్వరునికొఱకు, నమః, అస్తు. బలవికరణాయ = బలవికరణాపర నామధేయుఁడైన వామదేవ రూప పరమేశ్వరునికొఱకు, నమః, అస్తు. బలప్రమథనాయ = బలప్రమథనాపర నామధేయుఁడైన వామదేవ రూప పరమేశ్వరునికొఱకు, నమః, అస్తు. సర్వభూతదమనాయ = సర్వభూత దమనాపర నామధేయుఁడైన వామదేవ రూప పరమేశ్వరునికొఱకు, నమః, అస్తు. మనోన్మనాయ = మనోన్మనాపర నామధేయుఁడైన పరమేశ్వరునికొఱకు, నమః, అస్తు.

తాత్పర్యము: మహాదేవునియొక్క ఉత్తర వక్త్రము వామదేవ నామకము. కనుక ఆ వామదేవ రూపుఁడు పరమేశ్వరుఁడు. ఆ వామదేవ రూప పరమేశ్వరునియొక్క విగ్రహ విశేషములు జ్యేష్ఠ శ్రేష్ఠాది నామకములు. ఈ తొమ్మిదిమంది మహాదేవ పీఠ శక్తులైన వామాదులకు పతులు (పురుషులు). ఆ తొమ్మిదిమందికి నమస్కారము అగుఁగాక.

విశేషములు: వామః = శ్రేష్ఠః. స చాసౌ దేవశ్చ వామదేవః = శ్రేష్ఠుఁడైన దేవుఁడు. వామపార్శ్వే ధృతా దేవీ యస్య సః వామదేవః = ఎడమ ప్రక్కన ధరించఁబడిన భార్య కలవాఁడు. వామయా దీవ్యతీతి వామదేవః = స్త్రీచే ప్రకాశించువాఁడు "దివ్ = క్రీడా విజిగీషా వ్యవహార ద్యుతి స్తుతి మోద మద స్వప్న కాంతి గతిషు" అను దివ్ ధాతువు నుండి దేవ శబ్దము ఉత్పన్నమైనది. వక్త్రాత్ వామః. వామశ్చాసౌ దేవశ్చ వామదేవః =

వక్రత్వము గల దేవుఁడు. జ్యేష్ఠః = అది దేవుఁడు. శ్రేష్ఠః = శ్రేష్ఠుఁడు. రోదయతి శత్రూనితి రుద్రః = శత్రువులను దుఃఖపెట్టువాఁడు. స్వయం రురోదేతి రుద్రః. ఏకదా బ్రహ్మానురోధేన ప్రాప్త జన్మపరిగ్రహోప్రా రురోదేతి పురాణప్రసిద్ధిః. "రుదిర్ = అశ్రు విమోచనే" అను శబ్దమునుండి రుద్ర శబ్దము ఉత్పన్న మైనది. ఒకానొకప్పుడు బ్రహ్మవలన జన్మమును పొందినవాఁడై దుఃఖించెను గనుక రుద్రుఁడు అను పేరు వీర్పడినది. రుదమ్ = రోదనం ద్రావయతీతి రుద్రః = దుఃఖమును పోఁగొట్టువాఁడు. "ద్రు = గతౌ" ఇతి ధాతుః మిగిలిన శబ్దములకు కూడ వ్యుత్పత్త్యర్థములను ఈ విధముగనే గ్రహించఁదగినది.

నారాయణోపనిషత్తునందు చతుశ్చత్వారింశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది పఞ్చచత్వారింశోఽనువాకః ।

మంత్రము. అఘోరేభ్యోథ ఘోరేభ్యో ఘోరఘోరతరేభ్యః ।

సర్వతః శర్వ సర్వేభ్యో నమస్తే అస్తు రుద్రరూపేభ్యః ॥ ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది పఞ్చచత్వారింశోమనాకః ।

అవతారిక: దక్షిణ వక్త్ర ప్రతిపాదక మంత్రము ఇచట ఆమ్నాతమైనది.

అర్థము: హే శర్వ! = ఓ పరమేశ్వరా!, అఘోరేభ్యః = సాత్వికములైన అఘోర రూపములును, ఘోరేభ్యః = రాజసములైన ఘోర రూపములును, ఘోరఘోరతరేభ్యః = తామసములైన ఘోరాతిఘోర రూపములునగు, తే = నీయొక్క, సర్వేభ్యః రుద్రరూపేభ్యః = సమస్తములైన రుద్రరూపముల కొఱకు, సర్వతః = సర్వదేశములందును, సర్వకాలము లందును, నమః అస్తు = నమస్కారము అగుఁగాక.

తాత్పర్యము: అఘోర నామక దక్షిణవక్త్రరూపుఁడైన మహాదేవునియొక్క విగ్రహములు అఘోరాదులు. వానిలో అఘోర విగ్రహములు సాత్వికము లగుటచే శాంతములు, ఇతరములైన ఘోర విగ్రహములు రాజసము లగుటచే ఉగ్రములు. అపరములైన ఘోరఘోరతర విగ్రహములు తామసము లగుటచే ఘోరముకంటెను మిక్కిలి ఘోరతరములు (ఉగ్రతరములు). ఓ పరమేశ్వరా! ఈ పూర్వోక్తములైన త్రివిధ రుద్రరూపములకు సర్వదేశములందును, సర్వకాలములందును నమస్కారము. ప్రళయే భూతాని శృణాతి = హినస్తీతి శర్వః. "శృ = హింసాయామ్" అను ధాతువునుండి పుట్టిన శర్వ శబ్దమునకు ప్రళయమందు ప్రాణులను హింసించువాఁడు ఈశ్వరుఁడు అని వ్యుత్పత్త్యర్థము.

నారాయణోపనిషత్తునుండు పఞ్చచత్వారింశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది షట్చత్వారింశోఽనువాకః ।

మంత్రము. తత్పురుషాయ విద్మహే మహాదేవాయ ధీమహి ।

తన్నో రుద్రః ప్రచోదయాత్ ॥ ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది షట్చత్వారింశోఽనువాకః ।

అవతారిక: ఇచట మహాదేవునియొక్క ప్రాగ్వక్త్ర ప్రతిపాదకమైన మంత్ర మామ్నాత మైనది.

అర్థము: తత్పురుషాయ = ప్రాగ్వక్త్ర రూపుఁడైన తత్పురుష నామక దేవుని, (ద్వితీయార్థే చతుర్థీ). విద్మహే = గురుశాస్త్ర ముఖమున తెలిసికొనుచున్నాము. మహాదేవాయ = ఆ మహాదేవుని, (ద్వితీయార్థే చతుర్థీ) ధీమహి = ధ్యానింతుము. తత్ = ఆ కారణమువలన, రుద్రః = ఈశ్వరుఁడు, నః = మమ్ము, ప్రచోదయాత్ = జ్ఞాన ధ్యానములకొఱకు ప్రేరణ చేయుఁగాక.

తాత్పర్యము: మహాదేవునియొక్క ప్రాగ్వక్త్రము తత్పురుష నామకము అట్టి తత్పురుష నామక మహాదేవుని గురు శాస్త్ర ముఖమున తెలిసికొనుచున్నాము. తెలిసికొని ఆ తత్పురుష దేవుని ధ్యానింతుము. ఆ కారణమువలని రుద్ర దేవుఁడు మమ్ము జ్ఞాన ధ్యానముల కొఱకు ప్రేరణ చేయుఁగాక. మహాంశ్చాసౌ దేవశ్చ మహాదేవః శ్రేష్ఠుఁడైన దేవుఁడు అని సమాసార్థము.

నారాయణోపనిషత్తువందు షట్చత్వారింశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది సప్తచత్వారింశోఽనువాకః ।

మంత్రము. ఈశానః సర్వవిద్యానామీశ్వరః సర్వభూతానాం బ్రహ్మాధిపతి

ర్బ్రహ్మణోఽధిపతి ర్బ్రహ్మా శివో మే అస్తు సదాశివోమ్ ॥ ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది సప్తచత్వారింశోఽనువాకః ।

అవతారిక: మహాదేవునియొక్క ఊర్ధ్వవక్త్ర ప్రతిపాదకమైన మంత్రము ఇచట ఆమ్నాత మైనది.

అర్థము: (ఊర్ధ్వవక్త్రః దేవః = ఊర్ధ్వవక్త్ర రూప మహాదేవుఁడు), సర్వవిద్యానామ్ = వేదశాస్త్రాదులైన చతుష్షష్టి కళా విద్యలకు, ఈశానః = నియామకుఁడు. సర్వభూతానామ్ = అఖిల ప్రాణులకు, ఈశ్వరః = నియామకుఁడు. బ్రహ్మాధిపతిః = వేదమునకు అధికముగ పాలకుఁడు. బ్రహ్మణః = హిరణ్యగర్భునకు, అధిపతిః = అధికముగ స్వామి. తాదృశః = అటువంటి, బ్రహ్మా = పరమాత్మ, మే = నాయొక్క, అనుగ్రహముకొఱకు, శివః = శాంతుఁడు, అస్తు = అగుఁగాక. సదాశివః ఓమ్ = నేను ఆ సదాశివుఁడనే, అగుచున్నాను.

తాత్పర్యము: ఊర్ధ్వ వక్త్ర రూపుఁడైన మహాదేవుఁడు వేద శాస్త్రాది చతుష్షష్టి కళా విద్యలకు నియామకుఁడు. అఖిల ప్రాణులకు నియామకుఁడు. వేదమున కధికముగ పాలకుఁడు. ఆ విధముగ హిరణ్యగర్భునకు అధిపతి. ప్రవృద్ధుఁడైన ఆ పరమాత్మ నన్ను అనుగ్రహించుటకై శాంతుఁ డగుఁగాక. నేను ఆ సదాశివుఁడనే అగుచున్నాను. ఈష్టే ఇతి ఈశ్వరః. "ఈశ = ఐశ్వర్యే" ఇతి ధాతుః. ఐశ్వర్య యుక్తుఁడు (ప్రభుత్వము గలవాఁడు) అని వ్యుత్పత్త్యర్థము.

నారాయణోపనిషత్తువందు సప్తచత్వారింశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది అష్టాచత్వారింశోఽనువాకః ।

ప్రథమ త్రిసుపర్ణ మంత్రము. బ్రహ్మమేతు మామ్ । మధుమేతు మామ్ । బ్రహ్మమేవ మధుమేతు మామ్ । యాస్తే సోమ ప్రజా వత్యోభి నో అహమ్ । దుష్వప్నహాస్దురుష్ । హ । యాస్తే సోమ ప్రాణాగ్ంస్తాన్జుహోమి ॥ ఇతి ॥

అవతారిక: ఈ విధముగ తత్త్వజ్ఞానమునకు ఉత్పాదకములును, పంచవక్త్రప్రతి పాదకములునైన పంచ బ్రహ్మమంత్రములు చెప్పఁబడినవి. అనంతరము జ్ఞాన ప్రతిబంధక బ్రహ్మహత్యాది పాప నివృత్తి హేతువులైన త్రిసుపర్ణ నామక మంత్రములు చెప్పవలసి యున్నవి. వానిలో ఇది ప్రథమ మంత్రము.

అర్థము: బ్రహ్మమ్ = పరబ్రహ్మ తత్త్వము, మామ్ = నన్ను, ఏతు = పొందుఁగాక. మధుమ్ = పరమానంద లక్షణమైన మాధుర్యోపేత వస్తువు, మామ్ = నన్ను, ఏతు = పొందుఁగాక. బ్రహ్మమేవ మధుమ్ = శబ్దద్వయ (బ్రహ్మ మధు ఇతి శబ్దద్వయమ్) ప్రతిపాద్యమైన అఖండైక రసాత్మక వస్తువు, మామ్ = నన్ను, ఏతు = పొందుఁగాక. హే సోమ! = బ్రహ్మవిద్యతో కూడ ఉంటున్న, ఓ పరమాత్మా!, తే = నీ యొక్క, ప్రజాః అభి = దేవ మనుష్యాదుల నభిలక్షించి, సో అహమ్ = అట్టి నీ సేవకుఁడైన నేను, వత్సః = బాలుఁడను. నీ ప్రజలలో బాలునివలె నేను నీ కరుణకు యోగ్యుఁడనని యర్థము. (అతః = ఈ కారణము వలన), హే దుష్వప్నహాన్! = సంసార రూపమైన దుస్స్వప్నమునకు ఘాతకుఁడవైన ఓ పరమేశ్వరా!, దురుష్షహ = దుఃఖమును ఉత్కర్షతో అభిభవించుము. హే సోమ! = ఓ పరమాత్మా!, తే = నీకు, యాః = ఏ ప్రాణవృత్తులు, సన్తి = కలవో, తాన్ ప్రాణాన్ = ఆ వృత్తిప్రాణములను, జుహోమి = నీయందు ఉంచుచున్నాను.

తాత్పర్యము: బ్రహ్మతత్త్వము నన్ను పొందుఁగాక. పరమానంద లక్షణమైన మాధుర్యోపేత వస్తువు నన్ను పొందుఁగాక. ఇచట బ్రహ్మ మధు శబ్దములకు అత్యంతము అర్థభేదము లేదు. మఱేమనఁగా- బ్రహ్మ మధు అను రెండు శబ్దములచే ప్రతిపాద్యమైన అఖండైకరసాత్మక వస్తువు నన్ను పొందుఁగాక. బ్రహ్మవిద్యతో కూడ ఉంటున్న ఓ పరమాత్మా! నీయొక్క ప్రజలైన దేవ మనుష్యాదులలో అటువంటి నీ సేవకుఁడనైన నేను బాలుఁడను. అనఁగా- నీ ప్రజలలో బాలునివలె నేను నీ కరుణకు యోగ్యుఁడను. కావున సంసార రూపమైన దుస్స్వప్నమును నశింపఁజేయునట్టి ఓ పరమేశ్వరా! ఉత్కర్షతో దుఃఖమును అభిభవించుము. (తిరస్కరించుము. దురుస్సహ అనుటకు బదులుగ దురుష్షహ అని ప్రయుక్తమైనది. వర్ణవికారము ఛాందసము.) ఓ పరమాత్మా! నీ ప్రాణవృత్తులు ఏవి కలవో, ఆ వృత్తి ప్రాణములను నీయందు హోమము చేయుచున్నాను (ఉంచుచున్నాను). నా యందుఁగల మనో వాగాదులు ప్రాణములు నీచే నిర్మితము లగుటచే అవి నీవియే కనుక, ఆ నీ ప్రాణములను నీయందే ఉపసంహరించుచున్నాను. వియముల నుండి

ఇంద్రియములను నిరోధించి త్వదేకచిత్తుఁడ నగుచున్నానని యర్థము. త్రిసుపర్ణ నామక మంత్రములలో ఇది ప్రథమ మంత్రము.

బ్రాహ్మణము. త్రిసుపర్ణమయాచితం బ్రాహ్మణాయ దద్యాత్ । బ్రహ్మహత్యాం వా ఏతే ఘ్నన్తి । యే బ్రాహ్మణా త్రిసుపర్ణం పఠన్తి । తే సోమం ప్రాప్నువన్తి । ఆసహస్రాత్పఙ్క్తిం పునన్తి । ఓమ్ ॥ ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది అష్టాచత్వారింశోఽనువాకః ।

అవతారిక: పూర్వోక్తమైన త్రిసుపర్ణ మంత్రముయొక్క మాహాత్మ్యమును బ్రాహ్మణ వాక్యముచే శ్రుతి చూపించుచున్నది.

అర్థము: త్రిసుపర్ణమ్ = త్రిసుపర్ణ నామక మంత్రమును, అయాచితమ్ = యాచింపఁబడకుండనే, బ్రాహ్మణాయ = బ్రాహ్మణుని కొఱకు, దద్యాత్ = ఒసఁగవలెను (ఉపదేశించవలెను). తేన = ఆ ఉపదేశముచేత, యే బ్రాహ్మణాః = ఏ బ్రాహ్మణులు, త్రిసుపర్ణమ్ = త్రిసుపర్ణ మంత్రమును, పఠన్తి = సర్వదా జపించుచున్నారో, ఏతే = వీరు, బ్రహ్మహత్యామ్ = బ్రహ్మహత్యా పాపమును, ఘ్నన్తి వై = నిశ్చయముగ నశింపఁజేయుచున్నారు. తే = పాప రహితులైన వారు, సోమమ్ = సోమయాగమును, ప్రాప్నువన్తి = పొందుచున్నారు. ఆ సహస్రాత్ = సహస్ర బ్రాహ్మణ పర్యంతమైన, పఙ్క్తిమ్ = భోజనము చేయుట కుపవిష్టులైన బ్రాహ్మణ పంక్తిని, పునన్తి = శుద్ధముగ చేయుచున్నారు. ఓమ్ = ప్రణవ ప్రతిపాద్య పరమాత్మయే త్రిసుపర్ణ మంత్రమునకు దేవత.

తాత్పర్యము: ఇతర విద్యల నన్నిటిని "నాపృష్టః కస్యచి దబ్రూయాత్" అను శాస్త్రము ననుసరించి ఉపదేశింపుఁడని అడుగని వానికి ఉపదేశించరాదు. విద్యను యాచించిన వానికే చెప్పవలెను. కాని త్రిసుపర్ణ మంత్రమును మాత్రము అయాచితముగనే బ్రాహ్మణునకు ఉపదేశించవలెను. ఆ విధముగ ఉపదేశమును పొంది సర్వదా త్రిసుపర్ణ మంత్రమును జపించుచున్నవారు బ్రహ్మహత్యా పాపమును తప్పక నశింపఁజేయుదురు. అప్పుడు వారు నిష్పాపులై సోమయాగమును పొందుదురు. ఇంకను వారు సహస్ర సంఖ్యాకముగ భోజనమునకై కూర్చున్న బ్రాహ్మణుల పంక్తిని పరిశుద్ధము చేయఁగలరు. కావున ప్రణవ ప్రతిపాద్యుఁడైన పరమాత్మయే త్రిసుపర్ణ మంత్రమునకు దేవత యని యర్థము.

నారాయణోపనిషత్తునందు అష్టాచత్వారింశానువాకము సమాప్తము.

* * *

అథ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది ఏకోనపఞ్చాశత్తమోఽనువాకః ।

ద్వితీయ త్రిసుపర్ణ మంత్రము. బ్రహ్మ మేధయా । మధు మేధయా । బ్రహ్మమేవ
మధు మేధయా । అద్యా నో దేవ సవితః ప్రజావత్సావీః సౌభగమ్ ।
పరా దుష్వప్న్యగ్ం సువ । విశ్వాని దేవ సవిత ర్దురితాని పరా
సువ । యద్భద్రం తన్న ఆసువ । మధు వాతా ఋతాయతే మధు ।
క్షరన్తి సిన్ధవః । మాధ్వీర్నః సన్త్వోషధీః । మధు నక్తముతోషసి మధు
మత్పార్థివగ్ం రజః । మధు ద్యౌరస్తు నః పితా । మధుమాన్నో వన
స్పతిర్మధుమాగ్ం అస్తు సూర్యః । మాధ్వీర్గావో భవన్తు నః ॥ ఇతి ॥

అవతారిక: ఇచట ద్వితీయ త్రిసుపర్ణ మంత్రము ఆమ్నాత మైనది.

అర్థము: బ్రహ్మ = జగత్కారణమును, సర్వవేదాంత వేద్యమునైన బ్రహ్మ, మేధయా = గురూపదిష్ట మహావాక్య తదర్థ ధారణ శక్తిచే, లభ్యతామ్ = పొందఁబడుఁగాక. మధు = పరమానంద లక్షణమును, మాధుర్యోపేతమునైన వస్తువు, మేధయా, లభ్యతామ్. బ్రహ్మమేవ మధు = బ్రహ్మ మధు శబ్దములచే ప్రతిపాద్యమైన అఖండైకరసాత్మక వస్తువు, లభ్యతామ్. "అద్యా నో దేవ" ఇత్యాదికమైన ఋక్పంచకము "అణోరణీయాన్" అను అనువాకమునందు (దశమానువాకమునందు) వ్యాఖ్యానించఁబడినది.

తాత్పర్యము: జగత్కారణమును, సర్వవేదాంత ప్రతిపాద్యమునైన బ్రహ్మ గురూపదిష్ట మహావాక్య తదర్థ ధారణ శక్తిచే పొందఁబడుఁగాక. పరమానంద లక్షణమును, మాధుర్యోపేతమును, బ్రహ్మమధు శబ్దద్వయ ప్రతిపాద్యమునైన అఖండైకరసాత్మక వస్తువు మేధచే పొందఁబడుఁగాక. శేషతాత్పర్యము దశమానువాకమున చూడఁదగినది.

త్రిసుపర్ణ బ్రాహ్మణము: య ఇమం త్రిసుపర్ణమయాచితం బ్రాహ్మణాయ దద్యాత్ ।
భ్రూణహత్యాం వా ఏతే ఘ్నన్తి । యే బ్రాహ్మణా స్త్రిసుపర్ణం
పఠన్తి । తే సోమం ప్రాప్నువన్తి । అసహస్రాత్పఙ్క్తిం పునన్తి । ఓమ్ ॥ ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది ఏకోనపంచాశత్తమోఽనువాకః ।

అవతారిక: ఈ బ్రాహ్మణము ద్వితీయ త్రిసుపర్ణ మంత్రముయొక్క మాహాత్మ్యమును తెలుపునట్టిది.

అర్థము: యః = ఏ పురుషుఁడు, ఇమమ్ = ఈ త్రిసుపర్ణ మంత్రమును, అయాచితమ్ = యాచింపఁబడకుండనే, బ్రాహ్మణాయ = బ్రాహ్మణుని కొఱకు, దద్యాత్ = ఒసఁగునో (ఉపదేశించునో), యే బ్రాహ్మణాః = ఏ బ్రాహ్మణులు, త్రిసుపర్ణమ్ = త్రిసుపర్ణ మంత్రమును, పఠన్తి = సర్వదా జపించుచున్నారో, ఏతే = వీరు, భ్రూణహత్యామ్ = భ్రూణహత్యా పాపమును, ఘ్నన్తి వై = నిశ్చయముగ నశింపఁజేయుచున్నారు. తే = వారు, సోమమ్ = సోమయాగమును, ప్రాప్నువన్తి = పొందుచున్నారు. ఆసహస్రాత్ = సహస్ర బ్రాహ్మణ వర్యంతమైన, పఙ్క్తిమ్ = భోజనమునకై ఉపవిష్టులైన బ్రాహ్మణుల పంక్తిని, పునన్తి = పవిత్రము చేయుచున్నారు. ఓమ్ = ప్రణవ ప్రతిపాద్యుఁడైన పరమాత్మయే త్రిసుపర్ణ మంత్రమునకు దేవత. బ్రాహ్మణ గర్భముయొక్క లేదా, రాజగర్భము యొక్క వధ భ్రూణహత్య యగును.

తాత్పర్యము: అడుగఁబడకయే ఈ త్రిసుపర్ణ మంత్రమును బ్రాహ్మణునకు ఉపదేశించినవారును, ఈ త్రిసుపర్ణ మంత్రమును ఉపదేశము నొంది సర్వదా జపించుచున్నవారును భ్రూణహత్యా పాపమును నశింపఁజేయుదురు. వారు నిష్పాపులై సోమయాగమును పొందుదురు. మఱియు వారు భోజనమునకై ఉపవిష్టులైన సహస్ర సంఖ్యాక బ్రాహ్మణుల పంక్తిని పరిశుద్ధముగా చేయుదురు. అందువలన ప్రణవ ప్రతిపాద్య పరమాత్మయే ఈ త్రిసుపర్ణమంత్రమునకు దేవత.

నారాయణోపనిషత్తునందు ఏకోనపంచాశత్తమానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది పఞ్చాశత్తమోఽనువాకః ।

తృతీయ త్రిసుపర్ణ మంత్రము. బ్రహ్మా మేధవా । మధు మేధవా । బ్రహ్మైవ మధు మేధవా ।

బ్రహ్మా దేవానాం పదవీః కవీనా మృషిర్విప్రాణాం మహిషో మృగాణామ్ ।

శ్యేనో గృధ్రాణాగ్ం స్వధితిర్వనానాగ్ం సోమః పవిత్ర మత్యేతి రేభన్ ।

హగ్ంసః శుచిష ద్వసురన్తరిక్షసద్ధోతా వేదిషదతిథి ర్దురోణసత్ । నృష

ద్వరస ధృతస ద్వ్యోమసదబ్జా గోజా ఋతజా అద్రిజా ఋతం బృహత్ ॥ ఇతి ॥

అవతారిక: తృతీయ త్రిసుపర్ణ మంత్రము ఇచట ఆమ్నాతమైనది.

అర్థము: బ్రహ్మ = జగత్కారణమును, సర్వవేదాంత వేద్యమునైన బ్రహ్మ, మేధవా = యజ్ఞము కలది. మధు = పరమానంద లక్షణమును, మాధుర్యోపేతమునైన వస్తువు, మేధవా. బ్రహ్మైవ మధు = బ్రహ్మ మధు = బ్రహ్మ మధు శబ్దద్వయ ప్రతిపాద్యమైన అఖండైక రసాత్మక వస్తువు, మేధవా. "బ్రహ్మా దేవానామ్", "హగ్ంసః శుచిషత్" అను ఈ రెండు ఋక్కులు "అణోరణీయాన్" అను అనువాకమునందు (దశమానువాకము నందు) వ్యాఖ్యానించఁబడినవి.

తాత్పర్యము: మేధః = యజ్ఞః అస్య అస్తీతి, మేధవత్ (మేధవా). యజ్ఞ దానాదుల వలన వివిదిష యేర్పడును. వివిదిషవలన బ్రహ్మజ్ఞానము కలుగును. వివిదిష అనఁగా బ్రహ్మమును తెలిసికొనవలెననెడి ఇచ్ఛ. అనఁగా బ్రహ్మజ్ఞాన లాభము యజ్ఞదానాది సాధ్య వివిదిషా పూర్వక మగుటవలన బ్రహ్మ మేధవత్తని (యజ్ఞవత్తని) చెప్పఁబడెను. మతుబంతమైన మేధవచ్ఛబ్దము యొక్క వైదిక రూపమే మేధవా అనునది. కను జగత్కారణమును, సర్వవేదాంత వేద్యమునైన బ్రహ్మ మేధవత్తు. పరమానంద లక్షణమును, మాధుర్యోపేతమునైన బ్రహ్మ మేధవత్తు. బ్రహ్మ మధు శబ్దములచే ప్రతిపాద్యమైన అఖండైక రసాత్మ వస్తువు (బ్రహ్మ) మేధవత్తు. "బ్రహ్మా దేవానామ్", "హగ్ంసః శుచిషత్" అను రెండు ఋక్కుల తాత్పర్యము దశమానువాకమున చూడఁదగినది.

త్రిసుపర్ణ మంత్ర బ్రాహ్మణము. య ఇదం త్రిసుపర్ణ మయాచితం బ్రాహ్మణాయ

దద్యాత్ । వీరహత్యాం వా ఏతే ఘ్నన్తి । యే బ్రాహ్మణా స్త్రిసుపర్ణం వఠన్తి ।

తే సోమం ప్రాప్నువన్తి । అసహస్రాత్పుక్త్రిం పునన్తి । ఓమ్ ॥ ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది పఞ్చాశత్తమోఽనువాకః ।

అవతారిక: ఈ బ్రాహ్మణము తృతీయ త్రిసుపర్ణ మంత్రముయొక్క మహిమను తెలియఁజేయుచున్నది. వేదశాస్త్ర తదనుష్ఠాన పరుఁడైన బ్రాహ్మణుఁడు కాని, పట్టాభిషిక్తుఁడైన రాజు గాని వీర శబ్దమున కర్థము. అట్టి వీరుని వధ వీరహత్య. అర్థతాత్పర్యములను ద్వితీయ త్రిసుపర్ణ మంత్ర బ్రాహ్మణ వ్యాఖ్యానమునఁ జూడుడు.

నారాయణోపనిషత్తునందు పంచాశత్తమానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది ఏకపఞ్చాశత్తమోఽనువాకః ।

మంత్రము. ప్రాణాపాన వ్యానోదాన సమానా మే శుద్ధ్యన్తాం జ్యోతిరహం విరజా
విపాప్మా భూయాసగ్ం స్వాహా ॥ ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే వారాయణోపనిషది ఏకపఞ్చాశత్తమోఽనువాకః ।

అవతారిక: బ్రహ్మజ్ఞాన ప్రతిబంధకములైన మహాపాతకములయొక్క నివృత్తి కొఱకు జపించఁదగిన త్రిసువర్ణ మంత్రములు మూఁడు అష్టాచత్వారింశాదులైన అనువాకములందు అభిహితములైనవి. వంచ మహాపాతకములలో బ్రాహ్మణ జాతిమాత్ర వధ రూపమైన బ్రహ్మహత్య ప్రబలమైన మహాపాతకము. భ్రూణహాననము (భ్రూణహత్య) దానికంటెను అధికమైనది. దానికంటెఁ గూడ అధికమైనది వీరహాననము (వీరహత్య). యావజ్జీవము త్రిసువర్ణ జపము ఇటువంటి మహాపాతకములకు నివర్తకమని చెప్పినప్పుడు ఆ పాతకములలో అర్వాచీనములైన సురాపానాది పాతకములకు త్రిసువర్ణ జపము నివర్తకమని వేఱుగా చెప్పవలెనా? ఈ విధముగ ప్రతిబంధ నివృత్త్యుపాయమును చెప్పి జ్ఞానయోగ్యతకై స్వావయవ శుద్ధి కొఱకు హోమార్థములైన వదునొకండు మంత్రములను వరునఁగా వదునొకండు అనువాకములందు చెప్పఁదలఁచుచు శ్రుతిపథమున ఇచట ప్రథమ మంత్రమును చెప్పుచున్నది.

అర్థము: మే = నాయొక్క, ప్రాణాపాన వ్యానోదాన సమానాః = ప్రాణాపాన వ్యానోదాన సమాన వాయువులు, శుద్ధ్యన్తామ్ = ఈ ఆజ్యహోమముచే శుద్ధము లగుఁగాక. (తతః = దానివలన,) అహమ్ = నేను, విపాప్మా = ప్రతిబంధకమైన ఉపపాతకము లేనివాఁడను, విరజాః = పాపకారణమైన రజోగుణము కూడ లేనివాఁడను నగుచు, జ్యోతిః = జగత్కారణమైన పరబ్రహ్మమును, భూయాసమ్ = అగుదును గాక. స్వాహా = అందుకొఱకు ఈ ఆజ్యము స్వాహుత మగుఁగాక.

తాత్పర్యము: నా ప్రాణాదులు ఈ ఆజ్యహోమముచే శుద్ధము లగుఁగాక. ఆ ప్రాణాదుల శుద్ధివలన నేను ప్రతిబంధకమైన ఉపపాతకము లేనివాఁడను పాప కారణభూత రజోగుణము కూడ లేనివాఁడను నగుచు జగత్కారణమైన పరబ్రహ్మము అగుదును గాక. అందుకై ఈ ఆజ్యము స్వాహుత మగుఁగాక. ఇది ప్రథమ మంత్రము.

వారాయణోపనిషత్తునందు ఏకపంచాశత్తమానువాకము సమాప్తము.

* * *

అథ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది ద్విపంచాశత్తమోఽనువాకః ।

ద్వితీయ మంత్రము. వాఙ్మన శ్చక్షుః శ్రోత్ర జిహ్వా ఘ్రాణ రేతో బుద్ధ్యాకూతిః సంకల్పా మే
శుద్ధ్యన్తాం జ్యోతిరహం విరజా విపాప్మా భూయాసగ్ం స్వాహా ॥ ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది ద్విపంచాశత్తమోఽనువాకః ।

అర్థము: మే = నాయొక్క, వాఙ్మనశ్చక్షుః శ్రోత్ర జిహ్వాఘ్రాణరేతః = వాక్కు, మనస్సు, చక్షుస్సు, శ్రోత్రము, జిహ్వా, ఘ్రాణము, రేతస్సు అను నింద్రియములు, బుద్ధ్యాకూతిః = బుద్ధి, ఆకూతి, సంకల్పాః = సంకల్పములు, శుద్ధ్యన్తామ్ = ఈ ఆజ్యహోమముచే శుద్ధము లగుఁగాక. తతః = ఆ శుద్ధివలన, అహమ్ = నేను, విరజాః, విపాప్మా, భూయాసమ్. స్వాహా. (విరజా ఇత్యాదులు ప్రథమ వ్యాఖ్యానమున వ్యాఖ్యాతములు).

తాత్పర్యము: వాగాదులు ఇంద్రియములు. రేతస్సు అనఁగా గుహ్యేంద్రియము. మనశ్శబ్ద వాచ్యమైన అంతఃకరణము యొక్క నిశ్చయాత్మిక వృత్తి బుద్ధి యనఁబడును. అనిశ్చయరూప వృత్తి ఆకూతి యనఁబడును. 'ఇదం సమీచీనమ్' = ఇది సమీచీన మనెడి కల్పనారూప వృత్తి సంకల్ప మనఁబడును. నా వాగాదులైన ఇంద్రియములు, బుద్ధ్యాకూతి సంకల్పములు ఈ ఆజ్యహోమముచే శుద్ధము లగుఁగాక. (శేషము ప్రథమ మంత్ర వ్యాఖ్యానమున వ్యాఖ్యాతము).

వారాయణోపనిషత్తునందు ద్విపంచాశత్తమానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది త్రిపఞ్చాశత్తమోఽనువాకః ।

తృతీయ మంత్రము. శిరః పాణి పాద పార్శ్వ పృష్ఠోరూదర జఙ్ఘ శిశ్నోపస్థ పాయవో
మే శుధ్యన్తాం జ్యోతిరహం విరజా విపాప్మా భూయాసగ్ం స్వాహా ॥ ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది త్రిపఞ్చాశత్తమోఽనువాకః ।

అర్థము: మే = నాయొక్క, శిరః, పాణి, పాద, పార్శ్వ, పృష్ఠ, ఊరు, ఉదర, జఙ్ఘ, శిశ్న, ఉపస్థ, పాయవః = శిరః పాణి పాదాదులు, శుధ్యన్తామ్ = ఈ ఆజ్య హోమముచే శుద్ధము లగుఁగాక. జ్యోతిరహ మిత్యాదికము పూర్వవత్తు

తాత్పర్యము: తాత్పర్యము స్పష్టము. పూర్వానువాకములచే సూక్ష్మశరీర శుద్ధి చెప్పఁబడినది. ఇచట స్థూల శరీరావయవములైన శిరఃపాణ్యాదుల శుద్ధి చెప్పఁబడినది. శిశ్నోపస్థ శబ్దములు రెండు లింగాండ భేద వివక్షచే చూడఁదగినవి. జంఘ = పిక్క. శిశ్నము = మగగుఱి. ఉపస్థ = ఆఁడుగుఱి. ఊరువు = తొడ. పార్శ్వము = ప్రక్క. ఉదరము = కడుపు.

నారాయణోపనిషత్తునందు త్రిపంచాశత్తమానువాకము సమాప్తము.

* * *

అథ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది చతుష్పఞ్చాశత్తమోఽనువాకః ।

చతుర్థ మంత్రము. త్వక్చర్మ మాగ్ంస రుధిర మేదో మజ్జాస్నాయవోస్థీని మే శుధ్య
న్తాం జ్యోతిరహం విరజా విపాప్మా భూయాసగ్ం స్వాహా ॥ ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది చతుష్పఞ్చాశత్తమోఽనువాకః ।

అర్థము: మే = నాయొక్క, త్వక్ చర్మ మాగ్ంస రుధిర మేదో మజ్జా స్నాయవః = త్వక్ చర్మాదులు, అస్థీని = ఎముకలు, శుధ్యన్తామ్ = ఈ ఆజ్యహోమముచే శుద్ధము లగుఁగాక. జ్యోతిరహ మిత్యాదికము పూర్వవత్తు.

తాత్పర్యము: నా త్వక్చర్మాదులు ఈ ఆజ్యహోమముచే శుద్ధము లగుఁగాక. జ్యోతిరహ మిత్యాదికము పూర్వవత్తు. ఇచట స్థూల శరీర గతములైన అవయవములయొక్క శుద్ధి చెప్పఁబడినది. ఒకే ధాతువుయొక్క బాహ్యాంతర్భాగ వివక్షచే త్వక్ చర్మ శబ్దములు ప్రయుక్తము లైనవి. మేదః = మెదడు, క్రొవ్వు. మజ్జా = ఎముకలయందలి నేయి. స్నాయుః = సన్నపు నరము.

నారాయణోపనిషత్తునందు చతుష్పంచాశత్తమానువాకము సమాప్తము.

* * *

అథ తైత్తిరీయారణ్యకే దశమప్రపాఠకే నారాయణోపనిషది పఞ్చపఞ్చాశత్తమోఽనువాకః ।

పంచమ మంత్రము. శబ్దస్పర్శరూపరసగన్ధా మే శుధ్యన్తాం జ్యోతీరహం విరజా

విపాప్మా భూయాసగ్ం స్వాహా ॥ ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది పఞ్చపఞ్చాశత్తమోఽనువాకః ।

అర్థము: మే = నాయొక్క, శబ్ద స్పర్శ రూప రస గన్ధాః = శబ్దము, స్పర్శము, రూపము, రసము, గంధము అను పంచ మహాభూత గుణములు, శుధ్యన్తామ్ = శుద్ధము లగుఁగాక. 'జ్యోతిరహ' మిత్యాదికము పూర్వవత్తు.

తాత్పర్యము: నాయొక్క శబ్ద స్పర్శాదులు శుద్ధము లగుఁగాక. శేషము పూర్వమువలె గ్రాహ్యము. పృథివి, అప్పు (ఉదకము) తేజస్సు, వాయువు ఆకాశము అను పంచ మహాభూతములు శరీరమునకు ఉపాదాన కారణములు. శబ్ద స్పర్శాదులు ఆ మహాభూతములందు ఉండునట్టి గుణములు.

నారాయణోపనిషత్తునందు పంచపంచాశత్తమానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది షట్పఞ్చాశోఽనువాకః ।

మంత్రము. పృథివ్యప్తేజోవాయురాకాశా మే శుధ్యన్తాం జ్యోతీరహం విరజా

విపాప్మా భూయాసగ్ం స్వాహా ॥ ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది షట్పఞ్చాశోమనువాకః ।

అర్థము: మే = నాయొక్క, పృథివీ అప్ తేజః వాయుః ఆకాశాః = భూమి, జలము, తేజస్సు, వాయువు, ఆకాశము అను పంచ మహాభూతములు, శుధ్యన్తామ్ = శుద్ధములగుఁగాక. శేషము పూర్వవత్తు.

తాత్పర్యము: నా శరీరమునకు ఉపాదాన కారణములైన పృథివ్యాది పంచ మహాభూతములు శుద్ధము లగుఁగాక. శేషము పూర్వవత్తు.

నారాయణోపనిషత్తునందు షట్పంచాశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది సప్తపఞ్చాశోఽనువాకః ।

సప్తమ మంత్రము. అన్నమయ ప్రాణమయ మనోమయ విజ్ఞానమయానన్దమయా మే
శుధ్యన్తాం జ్యోతిరహం విరజా విపాప్మా భూయాసగ్ం స్వాహా ॥ ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది సప్తపఞ్చాశోఽనువాకః ।

అర్థము: మే = నాయొక్క, అన్నమయ ప్రాణమయ మనోమయ విజ్ఞానమయానన్దమయాః = అన్నమయాది పంచ కోశములు, శుధ్యన్తామ్ = శుద్ధము లగుఁగాక. శేషము పూర్వవత్తు.

తాత్పర్యము: అన్నమయాదులైన పంచ కోశములు వారుణ్యుపనిషత్తునందు (భృగువల్లియందు) వివరించఁబడినవి. నా యొక్క అన్నమయాది కోశములు శుద్ధము లగుఁగాక. శేషము పూర్వవత్తు.

నారాయణోపనిషత్తునందు సప్తపంచాశానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది అష్టపఞ్చాశోఽనువాకః ।

అష్టమ మంత్రము: విపాప్మా స్వాహా ॥ ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమప్రపాఠకే నారాయణోపనిషది అష్టపఞ్చాశోఽనువాకః ।

అర్థము: విపాప్మా = బ్రహ్మకొఱకు, స్వాహా = ఈ ఆజ్యము స్వాహుత మగుఁగాక.

తాత్పర్యము: "విష్ల్ = వ్యాప్తౌ" అను ధాతువునుండి విపాప్మ శబ్దము ఉత్పన్నమైనది. విశేషేణ విష్టిః = వ్యాప్తిః యస్య సః, విపాప్మా. షకారమునకు టకారాదేశము ఛాందసము. కాఁగా విపాట్టిః అని రూప మేర్పడినది. విశేషముగ వ్యాప్తి కలవాఁడు బ్రహ్మ అని వ్యుత్పత్త్యర్థము. అట్టి బ్రహ్మకొఱకు ఈ ఆజ్యము బాగుగ అంతటను హుతమగుఁగాక.

నారాయణోపనిషత్తునందు అష్టపంచాశానువాకము సమాప్తము.

* * *

అథ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది ఏకోనషష్టితమోఽనువాకః ।

నవమ మంత్రము. కషోత్కాయ స్వాహా ॥ ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది ఏకోనషష్టితమోఽనువాకః ।

అర్థము: కషోత్కాయ = సృష్ట్యభిముఖుఁడైన పరమేశ్వరునికొఱకు, స్వాహా = స్వాహుత మగుఁగాక.

తాత్పర్యము: "కష, శిష = కరణే" అను ధాతువునుండి కష శబ్దము ఉత్పన్నమైనది. కష్యతే = క్రియతే ఇతి. కషః = నామరూపకర్మాత్మక ప్రపంచము. కషే ఉత్కః = ఉత్సుకః, కషోత్కః = ఆ నామరూపకర్మాత్మక ప్రపంచము నందు ఉత్సుకుఁడు (ఇష్టమైన పనియందు ప్రయత్నించువాఁడు) పరమేశ్వరుఁడు. అనఁగా సృష్ట్యభిముఖుఁడైన పరమేశ్వరుఁడని యర్థము. అటువంటి పరమేశ్వరునికొఱకు, ఈ ఆజ్యము స్వాహుత మగుఁగాక.

నారాయణోపనిషత్తునందు ఏకోనషష్టితమోఽనువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది షష్టితమోఽనువాకః ।

దశమ మంత్రము. ఉత్తిష్ఠ పురుష హరిత లోహిత పిఙ్గలాక్షి దేహి దేహి దదాపయితా
మే శుధ్యన్తాం జ్యోతిరహం విరజా విపాప్మా భూయాసగ్ం స్వాహా ॥ ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది షష్టితమోఽనువాకః ।

అర్థము: హే పురుష! = ఓ పరమాత్మా!, ఉత్తిష్ఠ = ఉద్యుక్తుఁడ వగుము. హే హరిత! = ప్రతిబంధకములను హరింపఁజేయుటయందు కుశలుఁడవైన ఓ పరమాత్మా!, హే లోహిత! = ఓ రక్తవర్ణము కల పరమాత్మా!, హే పిఙ్గలాక్షి! = ఓ పింగళ నయనుఁడా!, దేహి దేహి = మాటి మాటికి నాకు శుద్ధి నొసఁగుము. దదాపయితా = ఆచార్యముఖమున అతిశయముగ తత్త్వజ్ఞానము నిప్పించుము. (తదుత్పత్తయే = ఇప్పించవలసిన జ్ఞానము కలుగుటకై) మే = నాయొక్క, (చిత్తవృత్తయః = చిత్తవృత్తులు,) శుధ్యన్తామ్ = శుద్ధము లగుఁగాక. జ్యోతిరహ మిత్యాదికము పూర్వవత్తు.

తాత్పర్యము: వివిష్టి శబ్దాభిధేయమైన బ్రహ్మయే కషోత్క శబ్దాభిధేయమైన కారణోపాధిక బ్రహ్మ. పూర్వపు రెండు మంత్రములచే కారణోపాధికమైన నిరుపాధిక బ్రహ్మను ప్రార్థించిన పిమ్మట శుద్ధిహేతువుగా ఇచట సర్వకర్మ నిష్పాదక వహ్నిశరీరోపాధిక బ్రహ్మ ప్రార్థించఁబడుచున్నాఁడు. పురి = వహ్నిశరీరే శయాన! వహ్ని సర్వకర్మ నిష్పాదకుఁడు. అట్టి వహ్నిశరీరమునందు శయనించునట్టి ఓ పరమాత్మా! ఔదాసీన్యమును పరిత్యజించి నన్ను అనుగ్రహించుటకై ఉద్యుక్తుఁడవు కమ్ము. ఓ పరమాత్మా! నీవు ప్రతిబంధక హరణ కుశలుఁడవు. రక్తవర్ణుఁడవు. పింగళ నయనుఁడవు. అటువంటి నీవు నాకు మఱల మఱల శుద్ధి నొసఁగుము. ఆచార్య ముఖమున అతిశయముగ తత్త్వజ్ఞానము నొసఁగుము. ఆ జ్ఞానము కలుగుటకై నా చిత్తవృత్తులు శుద్ధము లగుఁగాక. జ్యోతిరహ మిత్యాదికము పూర్వవత్తు.

నారాయణోపనిషత్తునందు షష్టితమానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది ఏకషష్టితమోఽనువాకః ।

ఏకాదశ మంత్రము. ఓమ్ స్వాహేతి ॥ ఇతి ॥ (ఇది అనిశ్చిత స్వరకము)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది ఏకషష్టితమోఽనువాకః ।

అర్థము: ఓమ్ = ప్రణవ ప్రతిపాద్య బ్రహ్మను, జుహోమి = అగుచున్నాను. తదర్థమ్ = అందుకొఱకు, స్వాహా = ఈ ఆజ్యము స్వాహుత మగుఁగాక.

తాత్పర్యము: నేను ప్రణవ ప్రతిపాద్య బ్రహ్మ నగుచున్నాను. అందుకై ఈ ఆజ్యము బాగుగ అంతటను హుత మగుఁగాక. ఇతి = ఈ ఆజ్యాహుతి మంత్రములు సమాప్తములు.

నారాయణోపనిషత్తునందు ఏకషష్టితమానువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది ద్విషష్టితమోఽనువాకః ।

ప్రథమ మంత్రము. సత్యం పరం పరగ్ం సత్యగ్ం హ్యేష స సూర్యాల్లోకా చ్చ్యవన్తే

కదాచన సతాగ్ం హి సత్యం తస్మాత్సత్యే రమన్తే -- ఇతి ॥

అవతారిక: జ్ఞాన ప్రతిబంధకములైన మహాపాతకములను, ఉపపాతకములను తరింపఁజేయ జ్ఞానయోగ్యతా లక్షణమైన శుద్ధిని చెప్పి యాగ్యుడైన పురుషుని కపేక్షితములైన జ్ఞానసాధనములలో సంన్యాసము సర్వోత్కృష్టమైనదని చెప్పుటకు సత్యాదులైన పరుగొకండు ఉపనిషత్ప్రతిపాదకములు ఈ ద్విషష్టితమోఽనువాకమున చెప్పఁబడుచున్నవి. వానిలో ఇది ప్రథమ మంత్రము.

అర్థము: సత్యమ్ = సత్యము, పరమ్ = పురుషార్థ సాధనములలో శ్రేష్ఠమైనది, పరమ్. (అదియును పరం సత్యమని పునరుక్తము). లోక, పరమ్ = పరబ్రహ్మ, యథా [illegible], తథా = ఆ విధముగ, సత్యమ్ = సత్యము, ఎవమ్ = బాధా రహితమైనది, సత్యేన = యావజ్జీవము, యథార్థ కథనముచేత, కదాచన ఒకప్పుడును, స్వర్గాత్ = స్వర్గమునుండి, న చ్యవన్తే = చ్యుతులగుటలేదు. హి = ఏ కారణమువలన సత్యమ్ = యథార్థ వాదిత్వము, సతాం = సత్యవర్తులైన ఋష్యాదుల సంబంధియో, తస్మాత్ = ఆ కారణమువలన, (కేచిత్ = కొందఱు మహాపురుషులు). సత్యే = సత్యమునందు, రమన్తే = క్రీడించుచున్నారు.

తాత్పర్యము: ఏ వస్తువు ప్రమాణముచే ఏ విధముగ చూడఁబడునో, ఆ వస్తువును గూర్చి ఆ విధముగనే చెప్పుట సత్యమనఁబడును. అట్టి సత్యము పురుషార్థ సాధనములలో ఉత్కృష్టమగుట, 'పరమ సత్యమ్' అని ఆదరార్థము పునరుక్తమైనది లేదా, పరబ్రహ్మ అబాధ్యమైన విధముగనే యథార్థవచనము కూడ బాధా రహిత మైనదని వ్యావహారిక బాధా రాహిత్యముచే ఉత్కర్షను నివృత్తి చేసి దృష్టాంతముగ పరమ సత్యమని చెప్పఁబడినది. యావజ్జీవము సత్యమును చెప్పువారు ఒకప్పుడును స్వర్గము నుండి తొలగిపోరు. అసత్యమును పలుకువారు ఏదియేని ఒక పుణ్యకర్మచే స్వర్గమును పొందినను అసత్య వచన దోషముచే ఆ పుణ్యకర్మ ఫలమును సంపూర్ణముగ అనుభవించకయే స్వర్గమునుండి [illegible] సత్యవాదులగు ఋష్యాదులకు సంబంధించినది కావున, సత్యవాదిత్వమే సరమమైన మోక్షసాధనమని కొందఱు మహాపురుషులు చెప్పుచున్నవారె సత్యమునందే క్రీడించుచుందురు. ఇట్లు సత్యము మోక్ష సాధనమని చెప్పుచున్నవారి సంతసము.

2. మంత్రము. తప ఇతి తపో హ్యేవైశ్వర్యం యద్ధి పరం తప స్తద్ధ్యగ్రస్తం

తస్మాద్ధ సర్వం తస్మిన్హ్యేవ రమన్తే [illegible]

అర్థము: తపః = తపస్సు, (పరం మోక్ష సాధనమ్) ఇతి = ఉత్కృష్టమైన మోక్ష సాధనమని, (కేషాంచిత్ మతమ్ = కొందఱి మతము). అనశనాత్ = ఉపవాస రూప తపస్సుకంటె, పరమ్ = ఉత్కృష్ట తపస్సు, న = లేదు. యత్ పరం తపః అస్తి హి = అనశనరూప కృచ్ఛ్రచాంద్రాయణాదికమైన తపస్సు కలదో, తత్ = ఆ తపస్సు, దుర్ధర్షమ్ = సహింప శక్యము కానిది. (అతః ఏవ = కనుకనే,) తత్ = ఆ కృచ్ఛ్రచాంద్రాయణాదికమైన అనశన రూప తపస్సు, దురాధర్షమ్ = అంతటను అందఱకు సహింపశక్యము కానిదిగా, (అనుభూయతే = అనుభూయమాన మగుచున్నది.) తస్మాత్ = ఆ కారణమువలన, తపసి = కృచ్ఛ్రచాంద్రాయణాదిక తపస్సునందు, రమన్తే = కొందఱు మహాపురుషులు క్రీడించుచున్నారు.

తాత్పర్యము: తపస్సు ఉత్కృష్టమైన మోక్ష సాధనమని కొందఱి మతము. తీర్థ యాత్ర, జపము, హోమము మ[illegible] తపస్సులు కలవు. కాని, ఆ యన్నిటిలో ఉపవాసము, ఏకభుక్తము ఇత్యాదికమైన అనశన రూప తపస్సు[illegible] ఉత్కృష్ట తపస్సు లేదు. అనశనరూపమైన కృచ్ఛ్రచాంద్రాయణాదిక తపస్సు సహింప శక్యము [illegible] కనుకనే ఆ తపస్సు అంతటను సర్వప్రాణులకు సహింప నశక్యమని అనుభవమువలన తెలియుచు[illegible] ఆ కారణమువలన శ్రద్ధాళువులు కొందఱు కృచ్ఛ్రచాంద్రాయణాదిక తపస్సునందు క్రీడించుచు[illegible] ఇది ద్వితీయ మతము.

3. మంత్రము. ద॒మ ఇతి॒ నియ॑తం బ్రహ్మచా॒రిణ॒ స్తస్మా॒ద్దమే॑ రమన్తే॒-- ఇతి ॥

అర్థము: దమః = బాహ్యేంద్రియములను నిషిద్ధ విషయముల నుండి నివర్తింపఁజేయుట (బాహ్యేంద్రియ నిగ్రహము), ఇతి = మోక్షహేతువని, బ్రహ్మచారిణః = నైష్ఠిక బ్రహ్మచారులు, నియతమ్ = సర్వదా, వదన్తి = చెప్పుచున్నారు. తస్మాత్ = ఆ కారణమువలన, దమే = [illegible]మునందు, రమన్తే = క్రీడించుచున్నారు.

తాత్పర్యము: వాక్చక్షురాదులైన బాహ్యేంద్రియములను నిషిద్ధ విషయములనుండి మఱలించుట ఉత్తమమైన మోక్షహేతు వని నైష్ఠిక బ్రహ్మచారులు ఎల్లవేళల చెప్పుచుందురు. ఆ కారణమువలన నైష్ఠిక బ్రహ్మచారులు దమమునందే క్రీడించుచున్నారు. ఇది తృతీయ మతము.

4. మంత్రము. శమ॒ ఇత్యర॑ణ్యే ము॒నయ॒ స్తస్మా॒చ్ఛమే॑ రమన్తే॒-- ఇతి ॥

అర్థము. శమః = అంతరింద్రియ నిగ్రహము, ఇతి = ఉత్తమమైన మోక్షహేతు వని, అరణ్యే వర్తమానాః = అరణ్యము నందు ఉంటున్న మునులు, (మన్యన్తే = తలఁచుచున్నారు). తస్మాత్ = ఆ కారణమువలన, శమే = శమమునందు, రమన్తే = క్రీడించుచున్నా[illegible]

తాత్పర్యము: మనస్సునకు క్రోధాదులు లేకుండుట శ[illegible]మనఁబడును. ఇదియే అంతరింద్రియ నిగ్రహ మనఁబడును. అనఁగా మనస్సును నిషిద్ధ విషయములనుండి మఱలించ[illegible]యనియు అర్థము చెప్పవచ్చును. అట్టి శమమే ఉత్తమమైన మోక్షహేతు వని అరణ[illegible]నందు ఉంటున్న [illegible]నప్రస్తు లనెడి మునులు తలఁచుచున్నారు. ఆ కారణమువలన నాన[illegible] శమమునందు క్రీడించుచున్నారు. ఇది చతుర్థ మతము.

5. మంత్రము. దా॒నమితి॒ సర్వా॑ణి భూ॒తాని॑ ప్ర॒శగ్ంస॑న్తి

దా॒నాన్నాతిదు॒ష్కర॒ం తస్మా॑ద్దా॒నే ర॑మన్తే॒-- ఇతి ॥

అర్థము: దానమ్ = దానము, ఇతి = ఉత్తమమైన మోక్ష సాధన మని, సర్వాణి భూతాని = సర్వప్రాణులు, ప్రశంసన్తి = మిక్కిలి కొనియాడుచున్నారు. దానాత్ = దానముకంటె, అతిదుష్కరమ్ = అతిశయితమైన దుష్కర మైనది (కష్టమైనది), న = లేదు, తస్మాత్ = ఆ కారణమువలన, దానే = దానమునందు, రమన్తే = క్రీడించుచున్నారు.

తాత్పర్యము: స్వకీయములైన గో హిరణ్యాదులందు తమకుఁగల స్వత్వమును శాస్త్రోక్త మార్గమున వదలుకొని పరులకు ఆ స్వత్వమును కలిగింపఁజేయుట దాన మనఁబడును. (గో హిరణ్యాదీనాం స్వకీయానాం శాస్త్రోక్త వర్త్మనా స్వ స్వత్వ పరిత్యాగ పురుస్సరం పరస్వత్వాపాదానం దాని మిత్యభిధీయతే). అట్టి దానము మోక్ష సాధనములలో ఉత్తమ మైనదని సర్వప్రాణులు ప్రశంసించుచున్నారు. దానంకంటె క్లిష్టతర మైనది లేదు. కావున అధిక సంఖ్యాకులు దానమునందు క్రీడించుచున్నారు. ఇది పంచమ మతము.

6. మంత్రము. ధ॒ర్మ ఇతి॒ ధర్మే॑ణ॒ సర్వమి॒దం పరిగృ॑హీతం ధ॒ర్మా

న్నాతి॑దు॒శ్చర॒ం తస్మా॑ద్ధ॒ర్మే ర॑మన్తే॒-- ఇతి ॥

అర్థము: ధర్మః = ధర్మము, ఇతి = ఉత్తమమైన మోక్ష సాధనమ మని, (రాజామాత్యాదయః = రాజామాత్యాదులు, మన్యన్తే = తలఁచుచున్నారు). ధర్మేణ = ధర్మముచేత, ఇదం సర్వమ్ = ఈ జగత్తు అంతయు, పరిగృహీతమ్ = అంతటను గ్రహించఁబడినది. ధర్మాత్ = ధర్మముకంటె, అతిదుశ్చరమ్ = అతిశయముగ దుశ్చరమైన కర్మ మఱియొకటి, న = లేదు. తస్మాత్ = ఆ కారణమువలన, (ప్రభవః = ప్రభువులు), ధర్మే = ధర్మమునందు, రమన్తే = క్రీడించుచున్నారు.

తాత్పర్యము: స్మృతి పురాణాదులందు ప్రతిపాదించఁబడిన వాపీ కూప తటాకాది నిర్మాణ రూపమైన ధర్మము ఇచట వివక్షించఁబడినది. అట్టి ధర్మమే మోక్ష సాధనములలో ఉత్తమ మైనదని రాజామాత్యాదులు తలఁచుచున్నారు. అట్టి ధర్మముచే ఈ సర్వ జగత్తు పరిగ్రహించఁ బడినది. మనుష్య పశ్వాదులు తటాకాది రూప ధర్మముచేత స్నాన పానాదులను నిర్వర్తించుకొని తుష్టిని పొందుచున్నారు. అట్టి ధర్మముకంటె దుశ్చరమైన ఇతరము లేదు. కావున ప్రభువులు ఆ ధర్మమునందు క్రీడించుచున్నారు. ఇది షష్ఠ మతము.

7. మంత్రము. ప్ర॒జన॒ ఇతి॒ భూయ॑గ్ంస॒ స్తస్మా॒ద్భూయి॑ష్ఠాః ప్రజా॑యన్తే॒

తస్మా॒ద్భూయి॑ష్ఠాః ప్ర॒జన॑నే రమన్తే॒-- ఇతి ॥

అర్థము: ప్రజనః = పుత్రాద్యుత్పాదనము, ఇతి = ఉత్తమమైన మోక్ష సాధనమని, భూయాంసః = అత్యధిక ప్రాణులు, (మన్యన్తే = తలఁచుచున్నారు). తస్మాత్ = ఆ కారణమువలన, (ఏకైకస్య = ఒక్కొక్క పురుషునకు,) భూయిష్ఠాః = అధిక సంతానములు, ప్రజాయన్తే = పుట్టుచున్నవి. తస్మాత్ = ఆ కారణమువలన, భూయిష్ఠాః = అత్యధిక ప్రాణులు, ప్రజననే = పుత్రాద్యుత్పాదనము నందు, రమన్తే = క్రీడించుచున్నారు.

తాత్పర్యము: పుత్రాద్యుత్పాదనమే ఉత్తమమైన మోక్ష సాధనమని బహు సంఖ్యాక ప్రాణులు తలఁచుచున్నారు. కనుకనే ధనికులు, దరిద్రులు, శిష్టులు, నష్టులు, పండితులు, పామరులు, అందఱు పుత్రోత్పాదనమునకై అధికముగ ప్రయత్నించుచున్నారు. అందువలన ఒక్కొక్క పురుషునకు ఇద్దఱు, ముగ్గురు చొప్పున బహు సంఖ్యాకముగ పుత్రాదులు పుట్టుచున్నారు. ఆ కారణమువలన బహుసంఖ్యాకులైన ప్రాణులు ప్రజోత్పాదనము నందు క్రీడించుచున్నారు. ఇది సప్తమ మతము.

8. మంత్రము. అగ్నయ ఇత్యాహ తస్మాదగ్నయ ఆధాతవ్యాః-- ఇతి ॥

అర్థము: అగ్నయః = గార్హపత్యాదులైన అగ్నులు, ఇతి = ఉత్తమములైన ముక్తి హేతువులని, ఆహ = ఒకానొక వేదార్థపరుఁడు చెప్పెను. తస్మాత్ = ఆ కారణమువలన, అగ్నయః = గార్హపత్యాద్యగ్నులు, ఆధాతవ్యాః = ఆధానము చేయఁదగినవి.

తాత్పర్యము: గార్హపత్యాగ్ని, ఆహవనీయాగ్ని, దాక్షిణాగ్ని అను అగ్నులు మోక్ష హేతువులలో ఉత్తమములని ఒకానొక వేదార్థపరుఁడు చెప్పెను. కనుక గృహస్థులు తప్పక గార్హపత్యాద్యగ్న్యాధానము చేయవలెను. ఇది అష్టమ మతము.

9. మంత్రము. అగ్నిహోత్రమిత్యాహ తస్మాదగ్నిహోత్రే రమన్తే-- ఇతి ॥

అర్థము: అగ్నిహోత్రమ్ = అగ్నిహోత్రము, ఇతి = ఉత్తమమైన మోక్ష సాధనమని, ఆహ = ఒకానొక వేదార్థపరుఁడు చెప్పెను. తస్మాత్ = ఆ కారణమువలన, అగ్నిహోత్రే = అగ్నిహోత్రమునందు, రమన్తే = క్రీడించుచున్నారు.

తాత్పర్యము: ఆహితములైన అగ్నులందు సాయం ప్రాతఃకాలములందు చేయఁబడు హోమము అగ్నిహోత్రమని యర్థము. అట్టి అగ్నిహోత్రము ఉత్తమైన మోక్ష సాధన మని మఱియొక వేదార్థపరుఁడు చెప్పెను. ఆ కారణమువలన కొందఱు అగ్నిహోత్రమునందు రమించుచున్నారు. ఇది అష్టమ మంత్రము.

10. మంత్రము. యజ్ఞ ఇతి యజ్ఞేన హి దేవా దివం
గతా స్తస్మాద్యజ్ఞే రమన్తే-- ఇతి ॥

అర్థము: యజ్ఞః = దర్శపూర్ణమాస, జ్యోతిష్టోమాదికమైన యజ్ఞము, ఇతి = ఉత్తమమైన మోక్ష సాధనమని, (మన్యన్తే = మఱికొందఱు వేదార్థపరులు తలఁచుచున్నారు). హి = ఏ కారణమువలన, దేవాః = ఇప్పుడు స్వర్గమునందుఁ గల దేవతలు, యజ్ఞేన = పూర్వ మనుష్ఠితమైన యజ్ఞముచేత, దివమ్ = స్వర్గమును, గతాః = పొందిరో, తస్మాత్ = ఆ కారణమువలన, యజ్ఞే రమన్తే = కొందఱు వైదిక విద్వాంసులు యజ్ఞమునందు క్రీడించుచున్నారు.

తాత్పర్యము: దర్శపూర్ణమాస, జ్యోతిష్టోమాదికమైన యజ్ఞము ఉత్తమమైన మోక్షసాధనమని మఱికొందఱు వేదార్థపరులు తలఁచుచున్నారు. ఇప్పుడు స్వర్గమునందు ఉన్నటువంటి దేవతలు పూర్వము తాము అనుష్ఠించిన యజ్ఞము చేతనే స్వర్గమును పొందినారు. కనుక, కొందఱు వైదిక విద్వాంసులు యజ్ఞమునందు రమించుచున్నారు. ఇది నవమ మతము.

11. మంత్రము. మానసమితి విద్వాగ్ంస స్తస్మాద్విద్వాగ్ంస ఏవ మానసే
రమన్తే-- ఇతి ॥

అర్థము: మాననమ్ = మనస్సుచే ఉపాసించుట, ఇతి = ఉత్తమమైన మోక్ష సాధన మని, విద్వాంసః = సగుణబ్రహ్మవిదులు, మన్యన్తే = తలఁచుచున్నారు. తస్మాత్ = ఆ కారణమువలన, విద్వాంసః = సగుణబ్రహ్మవిదులు, మానసే ఏవ = మానసమైన ఉపాసనమునందే, రమన్తే = రమించుచున్నారు.

తాత్పర్యము: మనస్సుచే చేయు నుపాననము మానస మనఁబడును. ఆ మాననమే ఉత్తమమైన మోక్ష సాధన మని సగుణ బ్రహ్మవిదులు తలఁచుచున్నారు. ఆ కారణమువలన వేదములోని ఉపాసనా భాగముయొక్క తాత్పర్యమును తెలిసిన కొందఱు విద్వాంసులు మానసోపాసనమునందే క్రీడించుచున్నారు. ఇది పదునొకండవ మతము.

12. మంత్రము. న్యాస ఇతి బ్రహ్మా బ్రహ్మా హి పరః పరో
హి బ్రహ్మా తాని వా ఏతాన్యవరాణి
తపాగ్ంసి న్యాస ఏవాత్యరేచయత్-- ఇతి ॥

అర్థము: న్యాసః = ఉపనిషదుక్త ప్రకారముగ పూర్వోక్తములైన అగ్నిహోత్రాది కర్మలను పరిత్యజించుట, ఇతి = ఉత్తమమైన మోక్ష హేతు వని, బ్రహ్మా = హిరణ్యగర్భుఁడు, (మన్యతే = తలఁచుచున్నాఁడు). బ్రహ్మా = హిరణ్యగర్భుఁడు, పరః హి = పరమాత్మ రూపుఁడు కదా! పరః హి = పరమాత్మయే, బ్రహ్మా = హిరణ్యగర్భుఁడు. తాని ఏతాని = పూర్వోక్తములైన ఆ యీ సత్యాది మానసాంతములైన తపస్సులు, అవరాణ్యేవ తపాంసి = సంన్యాసముకంటె నికృష్టములైన తపస్సులే. న్యాసః ఏవ = సంన్యాసమే, అత్యరేచయత్ = ఆ సర్వ తపస్సుల నతిక్రమించెను.

తాత్పర్యము: పూర్వకాండోక్తములైన అగ్నిహోత్రాది కర్మలను ఆరుణి జాబాలాద్యుపనిషత్తులందు చెప్పఁబడిన విధముగ పరిత్యజించుట న్యాస మనఁబడును. ఆ న్యాసమే ఉత్తమమైన మోక్ష హేతువని హిరణ్యగర్భుఁడు తలఁచు చున్నాఁడు. ఆ హిరణ్యగర్భుఁడు పరమాత్మ రూపుఁడు కదా! ఆ హిరణ్యగర్భుఁడు పూర్వోక్తమతానుసారులవలె జీవుఁడు కాదు. ఈ హిరణ్యగర్భుఁడు దేహధారియైనను, పరమాత్మ శిష్యుఁడగుటచే తత్పూమాన జ్ఞానము కలవాఁడగుట వలన పరమాత్మయే హిరణ్యగర్భుఁడని చెప్పుటకు సాధ్యమగుచున్నది. కనుకనే "యో బ్రహ్మాణం విదధాతి పూర్వం యో వై వేదాంశ్చ ప్రహిణోతి తస్మై" = 'పూర్వము పరమాత్మ బ్రహ్మను సృష్టించి, అతనికి వేదముల నొసఁగెను' అని శ్వేతాశ్వతరోపనిషత్తు చెప్పుచున్నది. ఈ పూర్వోక్తములైన సత్యాది మానసాంతములు తపస్సులే అగుచున్నవి కాని, అవి సంన్యాసముకంటె నికృష్టములే. కనుక సంన్యాసమే ఆ సత్యాది తపస్సుల నన్నింటిని అతిక్రమించినది. ఉత్తమత్వ తారతమ్యము ఆ సంన్యాసమునందు విశ్రాంతమైనదని అర్థము.

ఉపసంహార మంత్రము. య ఏవం వేదేత్యుపనిషత్, ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది ద్విషష్టితమోऽనువాకః ।

అర్థము: యః = ఏ పురుషుఁడు, ఏవమ్ = ఈ పూర్వోక్త విధముగ, వేద = తెలిసికొనెనో, (తస్య = ఆ విద్వాంసునకు), ఇతి = చెప్పఁబడిన విద్య, ఉపనిషత్ = రహస్యభూత మగుచున్నది.

తాత్పర్యము: ఈ చెప్పఁబడిన విధముగ సంన్యాసము ఇతరములైన సాధనముల కంటె ఉత్తమమైనదని తెలిసికొనువానికి ఈ చెప్పఁబడిన విద్య రహస్య భూత మగుచున్నది.

కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యక వ్యాఖ్యానమైన వేదార్థదీపికయందు దశమ ప్రపాఠకమున **నారాయణీయోపనిషత్తునందు ద్విషష్టితమానువాకము సమాప్తము.**

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది త్రిషష్టితమోऽనువాకః ।

1. మంత్రము. ప్రాజాపత్యో హారుణిః సుపర్ణేయః ప్రజాపతిం పితర ముపససార

కిం భగవన్తః పరమం వదన్తీతి తస్మై ప్రోవాచ ॥ ఇతి ॥

అర్థము: ప్రాజాపత్యః = ప్రజాపతికి కుమారుఁడును, సుపర్ణేయః = సుపర్ణ యను స్త్రీకి పుత్రుఁడునగు, ఆరుణిః = ఆరుణి నామకుఁడైన పురుషుఁడు, పితరమ్ = తండ్రియైన, ప్రజాపతిమ్ = ప్రజాపతిని, ఉపససార = సమీపించెను. హే ప్రజాపతే! = ఓ ప్రజాపతీ!, భగవన్తః = పూజ్యులైన మహర్షులు, కిమ్ = మోక్షసాధనములలో ఏ సాధనమును, పరమమ్ = ఉత్కృష్టమైనదానినిగా, వదన్తి = చెప్పుచున్నారు? ఇతి = అని, పప్రచ్ఛ = అడిగెను. తస్మై = ఆ ఆరుణికొఱకు, ప్రోవాచ = ప్రజాపతి చెప్పెను.

తాత్పర్యము: ఆరుణి యను నతఁడు సుపర్ణ ప్రజాపతుల కుమారుఁడు. ఆ యారుణి ఉత్తమ సాధన జిజ్ఞాసతో తండ్రియొద్దకు చేరి 'ఓ ప్రజాపతీ! పూజ్యులైన మహర్షులు మోక్ష సాధనములలో దేనిని ఉత్కృష్ట సాధనమునుగా చెప్పుచున్నారు?' అని ప్రశ్నించెను. ప్రశ్నించఁబడిన ప్రజాపతి ఆరుణికి వక్ష్యమాణ విధముగ సమాధానము చెప్పెను. పూర్వోక్త మోక్ష సాధన సమూహమును ఉపపాదించుటకై ఇచట ఒక ఆఖ్యాయిక చెప్పఁబడినది.

2. మంత్రము. సత్యేన వాయురావాతి సత్యేనాదిత్యో రోచతే దివి సత్యం

వాచః ప్రతిష్ఠా సత్యే సర్వం ప్రతిష్ఠితం తస్మాత్సత్యం పరమం వదన్తి ॥ ఇతి ॥

అర్థము: వాయుః = వాయువు, సత్యేన = సత్యముచేత, ఆవాతి = అంతటను వీచుచున్నది. ఆదిత్యః = సూర్యుఁడు, సత్యేన = సత్యముచేత, దివి = ద్యులోకమునందు, రోచతే = ప్రకాశించుచున్నాఁడు. సత్యమ్ = సత్యము, వాచః = వాగింద్రియమునకు, ప్రతిష్ఠా = స్థిరావస్థానము. సత్యే = సత్యమునందు, సర్వమ్ = ప్రామాణిక వ్యవహారము సర్వము, ప్రతిష్ఠితమ్ = అవస్థితమై యున్నది. తస్మాత్ = ఆ కారణము వలన, (కేచిత్ = కొందఱు అనుష్ఠాతలు), సత్యమ్ = సత్యమును, పరమమ్ = ఉత్కృష్టమైన మోక్ష సాధనమునుగా, వదన్తి = చెప్పుచున్నారు.

తాత్పర్యము: పూర్వోక్తములైన మోక్ష సాధనములలో ఇచట ప్రథమ సాధనము చూపఁబడుచున్నది. మనుజుఁడు పూర్వజన్మమున సత్యవాదిత్వమును నియమముగ పరిపాలించి ఆ సత్యముచేత వాయుదేవతాత్వమును పొంది ఇప్పుడు లోకానుగ్రహమునకై అంతరిక్షము నందు వీచుచున్నాఁడు. ఆ విధముగనే ఆదిత్యుఁడు కూడ పూర్వ జన్మమునందు అనుష్ఠించఁబడిన సత్యముచే ఇప్పుడు ద్యులోకమునందు ప్రకాశించుచున్నాఁడు. సత్య మనునది వాగింద్రియమునకు స్థిరావస్థానము. అనృతమైనచో వాగింద్రియముచే చెప్పఁబడినను,

పరులచే నిరాకరించఁబడుచుండును కనుక, అసృతము వాగింద్రియమునకు ప్రతిష్ఠ కాదు. ఆ విధముగ జరుగుచుండఁగా లోకమునందు సత్యమును పలుకుచుండఁగా సమస్తమైన ప్రామాణిక వ్యవహార జాతము ప్రతిష్ఠిత మగుచున్నది. ఆ కారణమువలన సత్యమే పరమమైన మోక్ష సాధన మని కొందఱు అనుష్ఠాన పరులు చెప్పుచున్నారు. ఈ విధముగ ఆరుణికి ప్రజాపతి చెప్పెను. ద్విషష్టితమానువాకమున అభిహితమైన ప్రథమ మోక్ష సాధనము ఇచట సోదాహరణముగ వివరించఁబడినది.

ఈ పూర్వోక్త సమాధానమును వినిన ఆరుణియొక్క ముఖవికాస రాహిత్య లక్షణమైన అసంతృప్తిని చూచి ప్రజాపతి ఈ క్రింది విధముగ ద్వితీయ సాధనమును చెప్పుచున్నాఁడు.

3. మంత్రము. తపసా దేవా దేవతామగ్ర ఆయన్తపసర్షయుః సువరన్వ

విన్ద న్తపసా సపత్నా ప్రణుదామారాతీ స్తపసి సర్వం ప్రతిష్ఠితం

తస్మాత్తపః పరమం వదన్తి ॥ ఇతి ॥

అర్థము: దేవాః = దేవతలు, అగ్రే = పూర్వ జన్మమందు, (అనుష్ఠితేన = అనుష్ఠించఁబడిన), తపసా = అశన పరిత్యాగ రూపమైన కృచ్ఛ్రచాంద్రాయణాది తపస్సుచే, దేవతామ్ = దేవతాత్వమును, ఆయన్ = పొందిరి. ఋషయః = వసిష్ఠాది మహర్షులు, తపసా = పూర్వ మనుష్ఠించఁబడిన తపస్సుచే, సువః = స్వర్గలోకమును, అన్వవిన్దన్ = అనుక్రమముగ పొందిరి. (వయమపి = మనము కూడ), తపసా = అభిచార రూప తపస్సుచేత, సపత్నాన్ = శత్రువులను, అరాతీః = మన ద్రవ్య లాభమును విరోధించునట్టి పురుషులను, ప్రణుదామ = నిరాకరింతుము. సర్వమ్ = ఇతరమైన ఫలజాత మంతయు, తపసి = తపస్సునందు, ప్రతిష్ఠితమ్ = ప్రతిష్ఠితమైనది. తస్మాత్ = ఆ కారణమువలన, తపః = తపస్సును, పరమమ్ = ఉత్కృష్టమైన మోక్ష సాధనమునుగా, వదన్తి = కొందఱు చెప్పుచున్నారు.

తాత్పర్యము: ఇప్పుడు స్వర్గమునందు ఉన్నట్టి అగ్నీంద్రాది దేవతలు పూర్వ జన్మమునందు అనుష్ఠించఁబడిన అశన పరిత్యాగ రూప కృచ్ఛ్రచాంద్రాయణాది తపస్సుచే ఇప్పటి దేవతాత్వమును పొందిరి. ఆ విధముగ వసిష్ఠాది మహర్షులు పూర్వానుష్ఠితమైన తపస్సుచే అనుక్రమముగ స్వర్గమును పొందిరి. ఆ విధముగ మనము కూడ ఇప్పుడు అభిచార రూపమైన తపస్సుచే సపత్నులను (శత్రువులను), అస్మదీయ ద్రవ్య లాభమును విరోధించునట్టి పురుషులను కూడ నిరాకరింతుము. ఇతరమైన సర్వఫల జాతము తపస్సునందు ప్రతిష్ఠితమై యున్నది. ఆ కారణము వలన అనశన రూపమైన తపస్సును పరమమైన మోక్ష సాధనమునుగా కొందఱు చెప్పుచున్నారు. ద్విషష్టితమాను వాకమునం దభిహితమైన ద్వితీయ మోక్షసాధనము ఇచట సోదాహరణముగ వివరించఁబడినది.

ఇచటఁగూడ పూర్వమువలె ఆరుణి సంతుష్టి నొందకుండుటను గమనించి ప్రజాపతి తృతీయ మోక్ష సాధనమును ఈ విధముగ సోదాహరణముగ వివరించుచున్నాఁడు.

4. మంత్రము. దమేన దాన్తాः కిల్బిషమవ ధూన్వన్తి దమేన బ్రహ్మచారిణः

సువరగచ్ఛన్దమో భూతానాం దురాధర్షం దమే సర్వం ప్రతిష్ఠి

తం తస్మాద్దమः పరమం వదన్తి ॥ ఇతి ॥

అర్థము: దాన్తాः = బాహ్యేంద్రియ నియమ యుక్తులైన పురుషులు, దమేన = బాహ్యేంద్రియ నిగ్రహముచే, కిల్బిషమ్ = స్వకీయ పాపమును, అవధూన్వన్తి = నశింపఁజేయు చున్నారు. బ్రహ్మచారిణः = వైష్ఠిక బ్రహ్మచారులు, దమేన = బాహ్యేంద్రియ నియమముచే, సువः = స్వర్గమును, అన్వగచ్ఛన్ = పొందిరి. దమः = దాంతి, భూతానామ్ = ప్రాణులకు, దురాధర్షమ్ = అంతటను దుస్సహమైనది. దమే = దాంతియందు, సర్వమ్ = అపేక్షితమైన సర్వఫలము, ప్రతిష్ఠితమ్ = ప్రతిష్ఠితమైనది. తస్మాత్ = ఆ కారణము వలన, దమః = దాంతి, పరమమ్ = ఉత్కృష్టమైన మోక్ష సాధన మని, వదన్తి = కొందఱు చెప్పుచున్నారు. (ఈ అన్ని స్థలములందు పూర్వ సాధనమునందు ఆరుణికి పరితోషము కలుగకుండుటచే ఉత్తర సాధనము చెప్పఁబడుచున్నదని గ్రహించవలెను.)

తాత్పర్యము: దమ మనఁగా బాహ్యేంద్రియ నియమము. అట్టి బాహ్యేంద్రియ నియమ యుక్తులైన పురుషులు తమ పాపమును దమముచే నశింపఁజేయుచున్నారు. ఆ విధముగ వైష్ఠిక బ్రహ్మచారులు దమముచే స్వర్గమును పొందిరి. ఆ దమము ప్రాణులకు సహింప శక్యముకానిది. ఆ దమమునందు అపేక్షిత ఫలము సర్వము ప్రతిష్ఠితమై యున్నది. ఆ కారణమువలన దమము పరమమైన ముక్తి సాధనమని కొందఱు చెప్పుచున్నారు. ఇది తృతీయ సాధనము.

ఆరుణి ఈ సమాధానమును విని తృప్తిచెందకుండుటచే ప్రజాపతి చతుర్థ సాధనమును ఈ విధముగ వివరించుచున్నాఁడు--

5. మంత్రము. శమేన శాన్తాः శివమాచరన్తి శమేన నాకం మునయోఽన్వ

విన్దఞ్ఛమో భూతానాం దురాధర్షం శమే సర్వం ప్రతిష్ఠితం

తస్మాచ్ఛమः పరమం వదన్తి ॥ ఇతి ॥

అర్థము: శాన్తాः = అంతఃకరణ క్రోధాది రహితులైన పురుషులు, శమేన = శాంతి (శమము)చే, శివమ్ = మంగళకరమైన పురుషార్థమును, ఆచరన్తి = అనుష్ఠించుచున్నారు. మునయः = నారదాది మునులు, శమేన = శాంతిచే, నాకమ్ = స్వర్గమును, అన్వవిన్దన్ = పొందిరి. శమः = శాంతి, భూతానామ్ = ప్రాణులకు, దురాధర్షమ్ (దురాధర్షः) = అంతటను సహింప శక్యము కానిది. శమే = శాంతియందు, సర్వమ్ = అపేక్షితమైన సర్వ

ఫలము, ప్రతిష్ఠితమ్ = ప్రతిష్ఠించఁబడినదై ఉన్నది. తస్మాత్ = ఆ కారణము వలన, శమః = శమము, పరమమ్ = ఉత్కృష్టమైన మోక్ష సాధన మని, వదన్తి = కొందఱు చెప్పుచున్నారు.

తాత్పర్యము: శమ మనఁగా అంతఃకరణ (అంతరింద్రియ) నిగ్రహము. అనఁగా అంతఃకరణము నందు క్రోధాదులు లేకుండుట యని యర్థము. అట్టి శమము కల పురుషులు మంగళకరమైన పురుషార్థము నాచరించుచున్నారు. నారదాది మునులు శమముచేత స్వర్గము నొందిరి. శమము ప్రాణులకు సహింప శక్యముకానిది అపేక్షితమైన సర్వఫలము శమమునందు ప్రతిష్ఠితమైనది. ఆ కారణము వలన శమము ఉత్కృష్టమైన మోక్ష సాధనమని కొందఱు చెప్పుచున్నారు. ఇది చతుర్థ మోక్ష సాధనము.

ఈ చతుర్థ మోక్ష సాధనమును విని తృప్తి పడని ఆరుణికి ప్రజాపతి పంచమ మోక్ష సాధనము నీ విధముగ వివరించుచున్నాఁడు.

6. మంత్రము. దానం యజ్ఞానాం వరూథం దక్షిణా లోకే దాతారగ్ం సర్వభూ

తాన్యుపజీవన్తి దానేనారాతీ రపానుదన్త దానేన ద్విషన్తో మిత్రా భవన్తి

దానే సర్వం ప్రతిష్ఠితం తస్మాద్దానం పరమం వదన్తి--, ఇతి ॥

అర్థము: దానమ్ = గో హిరణ్యాది దానము, యజ్ఞానామ్ = యజ్ఞముల సంబంధియైన, వరూథం దక్షిణా = శ్రేష్ఠమైన దక్షిణ, భవతి = అగుచున్నది. దాతారమ్ = దానము చేయుపురుషుని, సర్వభూతాని = సర్వప్రాణులు, ఉపజీవన్తి = ఆశ్రయించి జీవించుచున్నారు. దానేన = ధన దానముచేత, (రాజానః = రాజులు), ఆరాతీః = శత్రువులను, అపానుదన్త = నిరాకరించుచున్నారు. ద్విషన్తః = ప్రబల శత్రువులు కూడ, దానేన = దానముచే, మిత్రాః = మిత్రులుగా, భవన్తి = అగుచున్నారు. సర్వమ్ = అపేక్షిత సర్వ ఫలము, దానే = దానమునందు, ప్రతిష్ఠితమ్ = ప్రతిష్ఠితమై యున్నది. తస్మాత్ = ఆ కారణమువలన, దానమ్ = దానమును, పరమమ్ = ఉత్కృష్టమైన మోక్ష సాధనమునుగా, వదన్తి = కొందఱు చెప్పుచున్నారు.

తాత్పర్యము: గో హిరణ్యాది దానము యజ్ఞములకు సంబంధించినది. అందువలన దానము శ్రేష్ఠమైనది. లోకమునందు కూడ వేదశాస్త్రవిదులు, మూఢులు, అందఱు కూడ దానము చేయువాని నాశ్రయించి జీవించుచున్నారు. ఆ విధముగ రాజులు యోద్ధలైన భటులకు ధనమును దానము చేసి శత్రువులను నిరాకరించుచున్నారు. ప్రబలముగ ద్వేషించు శత్రువులు కూడ దానముచే తుష్టి నొంది మిత్రులగుచున్నారు. ఆ కారణమువలన దానమును పరమమైన మోక్ష సాధనమునుగా కొందఱు చెప్పుచున్నారు. ఇది పంచమ మోక్ష సాధనము.

ఈ పంచమ మోక్ష సాధనముచే తృప్తి చెందని ఆరుణికి ప్రజాపతి షష్ఠ మోక్ష సాధనము నీ విధముగ వివరించుచున్నాఁడు.

7. మంత్రము. ధర్మో విశ్వస్య జగతః ప్రతిష్ఠా లోకే ధర్మిష్ఠం ప్రజా ఉపసర్ప

న్తి ధర్మేణ పాప మపనుదతి ధర్మే సర్వం ప్రతిష్ఠితం తస్మాద్ధర్మం పర

మం వదన్తి ॥ ఇతి ॥

అర్థము: ధర్మః = తటాక ప్రపాది నిర్మాణ రూపమైన ధర్మము, విశ్వస్య జగతః = సర్వ ప్రాణి జాతమునకు, ప్రతిష్ఠా = ప్రతిష్ఠ (ఆశ్రయము). లోకే = లోకమునందు, ధర్మిష్ఠమ్ = అతిశయముగ ధర్మమునందు ఉంటున్న పురుషుని, ప్రజాః = ప్రజలు, ఉపసర్పన్తి = ధర్మాధర్మ నిర్ణయమునకై చేరుచున్నారు. ధర్మేణ = ప్రాయశ్చిత్త రూప ధర్మముచేత, పాపమ్ = పాపమును, అపనుదన్తి = నశింపఁజేయుచున్నారు. సర్వమ్ = అపేక్షిత సర్వ ఫలము, ధర్మే = ధర్మమునందు, ప్రతిష్ఠితమ్ = ప్రతిష్ఠితమైనది. తస్మాత్ = ఆ కారణమువలన, ధర్మమ్ = ధర్మమును, పరమమ్ = ఉత్కృష్టమైన మోక్ష సాధనముగా, వదన్తి = కొందఱు చెప్పుచున్నారు. (ప్రప = చలిపందిరి).

తాత్పర్యము: తటాక ప్రపాది నిర్మాణ రూపమైన ధర్మము సర్వ ప్రాణి సమూహమునకు ఆశ్రయమనెడి విషయము ప్రసిద్ధము. ఆ విధముగ లోకమునందు అతిశయముగ ధర్మమునందు ఉంటున్న పురుషుని యొద్దకు సర్వ ప్రజలు ధర్మాధర్మ నిర్ణయమునకై చేరుచున్నారు. మఱియు ప్రాయశ్చిత్త రూపమైన ధర్మముచే పాపమును విశేషముగ నశింపఁజేయుచున్నారు. అపేక్షితమైన సర్వ ఫలము ధర్మమునందు ప్రతిష్ఠితమై యున్నది. ఆ కారణము వలన ధర్మమును ఉత్కృష్టమైన మోక్ష సాధనమునుగా కొందఱు చెప్పుచున్నారు. ఇది షష్ఠ మోక్ష సాధనము.

ఈ సమాధానముచే తృప్తిచెందని ఆరుణికి ప్రజాపతి సప్తమ మోక్ష సాధనము నీ విధముగ వివరించుచున్నాఁడు.

8. మంత్రము. ప్రజనన్ం వై ప్రతిష్ఠా లోకే సాధు ప్రజాయాస్తన్తుం తన్వా

నः పితృణా మనృణో భవతి తదేవ తస్యా అనృణం తస్మాత్ప

జనన్ం పరమం వదన్తి--, ఇతి ॥

అర్థము: ప్రజననం వై = పుత్రోత్పాదనమే, ప్రతిష్ఠా = ప్రతిష్ఠ, లోకే = లోకమునందు, ప్రజాయాః = పుత్ర పౌత్రాది రూప ప్రజ యొక్క, తన్తుమ్ = పరంపరను, సాధు = యోగ్యముగా (శాస్త్రీయముగా), తన్వానः = విస్తరింపఁ జేయుచున్నవాఁడై, పితృణామ్ = పితృ పితామహాదులకు, అనృణः = ఋణ రహితుఁడు, భవతి = అగుచున్నాఁడు. తదేవ = ఆ పుత్రోత్పాదనమే, తస్యాः (తస్య) = ఆ పుత్రవంతునకు, అనృణమ్ = ఋణ రాహిత్యము. తస్మాత్ = ఆ కారణమువలన, ప్రజననమ్ = పుత్రోత్పాదనమును, పరమ్ = ఉత్కృష్టమైన మోక్ష సాధనమునుగా, వదన్తి = కొందఱు చెప్పుచున్నారు.

తాత్పర్యము: పుత్రోత్పాదనమే గృహస్థులకు ప్రతిష్ఠ. పుత్రుఁడు గృహకృత్య నిర్వాహకుఁడు కదా! "సోయం మనుష్యలోకః పుత్రేణైవ జయ్యో నాన్యేన కర్మణా" = ప్రసిద్ధమైన ఈ మనుష్యలోకము పుత్రునిచేతనే జయింపఁదగినది. ఇతర కర్మచేఁగాదు, అను శ్రుతి చెప్పుచున్నది. మఱియు పుత్రపౌత్రాది రూప ప్రజా పరంపరను శాస్త్రీయ మార్గమున విస్తరింపఁజేయు గృహస్థుఁడు పితృ పితామహాదుల ఋణమును తీర్చుకొనినవాఁ డగును. పుత్రోత్పాదనమే పుత్రవంతునకు ఋణాపాకరణ హేతు వగును. ఆ కారణము వలన ప్రజననమును ఉత్కృష్టమైన మోక్ష సాధనమునుగా కొందఱు చెప్పుచున్నారు. ఇది సప్తమ మోక్ష సాధనము.

ఈ సప్తమ మోక్ష సాధనమువలనఁ గూడ తృప్తి చెందని ఆరుణికి ప్రజాపతి అష్టమ మోక్ష సాధనమును ఈ విధముగ వివరించుచున్నాఁడు.

9. మంత్రము. అగ్నయో వై త్రయీ విద్యా దేవయానः పన్థా గార్హపత్య ఋక్పృథివీ
రథంతర మన్వాహార్యపచనం యజురన్తరిక్షం వామదేవ్య మాహవనీయः
సామ సువర్గో లోకో బృహత్తస్మా దగ్నీన్పరమం వదన్తి--, ఇతి ॥

అర్థము: అగ్నయः వై = గార్హపత్య దక్షిణాగ్న్యాహవనీయము లనెడి అగ్నులే, త్రయీ విద్యా = వేదత్రయాత్మక విద్య, దేవయానः పన్థాः = దేవత్వ ప్రాపకమైన మార్గము కూడ. గార్హపత్యः = గార్హపత్యాగ్ని, ఋక్ = ఋగ్వేద స్వరూపము, పృథివీ = పృథివీలోక స్వరూపము, రథంతరమ్ = రథంతర సామ స్వరూపమునని, (ప్రశస్యతే = ప్రశంసించఁ బడుచున్నది.) అన్వాహార్యపచనः = దక్షిణాగ్ని, యజుः = యజుర్వేద స్వరూపము, ఆన్తరిక్షమ్ = అంతరిక్షలోక స్వరూపము, వామదేవ్యమ్ = వామదేవ్య సామ స్వరూపమునని, ప్రశస్యతే. ఆహవనీయः = ఆహవనీయాగ్ని, సామ = సామవేద స్వరూపము, సువర్గः లోకः = స్వర్గలోక స్వరూపము, బృహత్ = బృహత్సామ స్వరూపమునని, ప్రశస్యతే. తస్మాత్ = ఆ కారణమువలన, అగ్నీన్ = గార్హపత్యాద్యగ్నులను, పరమమ్ = ఉత్కృష్టమైన మోక్ష సాధనమునుగా, వదన్తి = కొందఱు చెప్పుచున్నారు.

తాత్పర్యము: యజ్ఞమునందు గార్హపత్యము, దక్షిణాగ్ని, ఆహవనీయము అనెడి మూఁడు అగ్నులు ఆరాధించఁబడు చుండును. ఆ అగ్నిత్రయమే వేదత్రయోక్త కర్మసాధన మగుటవలనను, వేదవిహిత మగుట వలనను వేదత్రయాత్మక విద్యయు, యాగము మూలమున దేవత్వ ప్రాపక మార్గము నగును. మఱియు ఆ యగ్నులలో గార్హపత్యాగ్ని పృథివీ లోక స్వరూపము, ఋగ్వేదాత్మకము, రథంతర సామ స్వరూపము నగును. దక్షిణాగ్ని యజుర్వేద స్వరూపము, అంతరిక్ష లోక స్వరూపము, వామదేవ్య సామస్వరూపము నగును. ఆహవనీయాగ్ని సామవేద స్వరూపము, స్వర్గలోక స్వరూపము, బృహత్సామ స్వరూపము నగును. కనుక గార్హపత్యాద్యగ్ని త్రయమును ఉత్కృష్టమైన మోక్ష సాధనమునుగా కొందఱు చెప్పుచున్నారు. ఇది అష్టమ మోక్ష సాధనము.

ఈ అష్టమ మోక్ష సాధనముచే తృప్తిచెందని ఆరుణికి ప్రజాపతి నవమ మోక్షసాధనమును ఈ విధముగ వివరించుచున్నాఁడు.

10. మంత్రము. అగ్నిహోత్రగ్ం సాయం ప్రాతర్గృహాణాం నిష్కృతిः స్విష్టగ్ం సుహు
తం యజ్ఞక్రతూనాం ప్రాయణగ్ం సువర్గస్య లోకస్య జ్యోతిస్తస్మా
దగ్నిహోత్రం పరమం వదన్తి--, ఇతి ॥

అర్థము: సాయమ్ = సాయంకాలమునను, ప్రాతः = ప్రాతఃకాలమునను, (అనుష్ఠితమ్ = అనుష్ఠించఁబడిన), అగ్నిహోత్రమ్ = అగ్నిహోత్రము, గృహాణామ్ = గృహములకు, నిష్కృతిः = క్రయ సాధనమైన మూల్యము. స్విష్టమ్ = శోభన యాగ రూపము. సుహుతమ్ = శోభన హోమ రూపము. యజ్ఞక్రతూనామ్ = యజ్ఞములకు, క్రతువులకు, ప్రాయణమ్ = ప్రారంభము. సువర్గస్య లోకస్య = స్వర్గ లోకమునకు, జ్యోతిः = ప్రకాశకము. తస్మాత్ = ఆ కారణము వలన, అగ్నిహోత్రమ్ = అగ్నిహోత్రమును, పరమమ్ ఉత్కృష్టమైన మోక్ష సాధనమునుగా, వదన్తి = కొందఱు చెప్పుచున్నారు.

తాత్పర్యము: అగ్నిహోత్రము లేనిచో ఆఁకలిగొన్న అగ్ని గృహములను దహించును. కనుక, సాయం ప్రాతఃకాలములందు అనుష్ఠించఁబడిన అగ్నిహోత్రము గృహములకు క్రయ సాధనమైన మూల్యము. మఱియు అగ్నిహోత్రము శోభన యాగరూపము. శోభన హోమ రూపము కూడ. దేవత నుద్దేశించి ద్రవ్యమును త్యాగము చేయుట యాగము. ఆ యాగమునందు ద్రవ్యమును అగ్నియందు ప్రక్షేపించుట హోమము. మరియు ఈ అగ్నిహోత్రము యజ్ఞములకు, క్రతువులకును ప్రారంభకము. అగ్న్యాధేయము, అగ్నిహోత్రము, దర్శ పూర్ణమాసములు, ఆగ్రయణము, చాతుర్మాస్యములు నిరూఢపశుబంధము, సౌత్రామణి అను నీ యేడును హవిర్యజ్ఞములు. క్రతు శబ్దము యూపములు కలిగియుండునట్టి సోమయాగములందు రూఢము. అగ్నిష్టోమము, అత్యగ్నిష్టోమము, ఉక్థ్యము, షోడశి, వాజపేయము, అతిరాత్రము, అప్తోర్యామము అను నీ యేడును సోమసంస్థలైన క్రతువులు. ఆ యజ్ఞ క్రతువుల కన్నిటికి నీ యగ్నిహోత్రము ప్రారంభకమగును. కనుకనే స్వర్గ లోకమునకు ప్రకాశక మగుచున్నది. ఆ కారణమువలన అగ్నిహోత్రమును ఉత్కృష్టమైన మోక్ష సాధనమునుగా కొందఱు చెప్పుచున్నారు. ఇది నవమ మోక్ష సాధనము.

ఈ నవమ సాధనము వలన తృప్తిచెందని ఆరుణికి ప్రజాపతి దశమ మోక్ష సాధనమును ఈ విధముగ వివరించుచున్నాఁడు.

11. మంత్రము. యజ్ఞ ఇతి యజ్ఞేన హి దేవా దివం గతా యజ్ఞేనాసురా
నపానుదన్త యజ్ఞేన ద్విషన్తో మిత్రా భవన్తి యజ్ఞే సర్వం
ప్రతిష్ఠితం తస్మాద్యజ్ఞం పరమం వదన్తి ॥ ఇతి ॥

అర్థము: యజ్ఞః = యజ్ఞము, ఇతి = ఉత్తమ సాధనమని, (కేచిత్ = కొందఱు, ఆహుః = చెప్పుచున్నారు.) దేవాః = దేవతలు, యజ్ఞేన హి = పూర్వము అనుష్ఠించఁబడిన యజ్ఞముచేతనే, దివమ్ = స్వర్గమును, గతాః = పొందిరి. (తే = ఆ దేవతలు), యజ్ఞేన = యజ్ఞముచేత, అసురాన్ = రాక్షసులను, అపానుదన్త = నశింపఁ జేసిరి. యజ్ఞేన = యజ్ఞముచేత, ద్విషన్తః = ద్వేషించు చున్నవారు, మిత్రాః = మిత్రులు, భవన్తి = అగుచున్నారు. యజ్ఞే = యజ్ఞమునందు, సర్వమ్ = అపేక్షిత సర్వ ఫలము, ప్రతిష్ఠితమ్ = ప్రతిష్ఠితమైనది. తస్మాత్ = ఆ కారణమువలన, యజ్ఞమ్ = యజ్ఞమును, పరమమ్ = ఉత్కృష్టమైన మోక్ష సాధనముగ, వదన్తి = చెప్పుచున్నారు.

తాత్పర్యము: యజ్ఞము ఉత్తమ సాధనమని కొందఱు చెప్పుచున్నారు. యజ్ఞము దేవతలకు ప్రియమైనది కదా! ఇప్పుడు దేవతలుగా నున్నవారు పూర్వము తాము అనుష్ఠించిన యజ్ఞముచేతనే స్వర్గమును పొందినారు. మఱియు వారు అప్పుడప్పుడు యజ్ఞముచేతనే రాక్షసులను నశింపఁజేసినారు. శాంతి కామునకు పూర్వము ద్వేషము చేయుచున్నవారు కూడ సర్వకామ ప్రాప్తి సాధనమైన జ్యోతిష్టోమముచేత మిత్రులగు చున్నారు. అపేక్షితమైన సర్వ ఫలము యజ్ఞమునందు ప్రతిష్ఠితమై యున్నది. ఆ కారణమువలన యజ్ఞమును ఉత్తమమైన మోక్షసాధనమునుగా కొందఱు చెప్పుచున్నారు. ఇది దశమ మోక్ష సాధనము.

ఈ దశమ సాధనముచేత తృప్తిచెందని ఆరుణికి ప్రజాపతి ఏకాదశ మోక్ష సాధనమును ఈ విధముగ వివరించుచున్నాఁడు.

12. మంత్రము. మానసం వై ప్రాజాపత్యం పవిత్రం మానసేన మనసా సాధు

పశ్యతి మానసా ఋషయః ప్రజా అసృజన్త మానసే సర్వం

ప్రతిష్ఠితం తస్మాన్మానసం పరమం వదన్తి--, ఇతి ॥

అర్థము: మానసం వై = మనస్సుచే నిష్పాద్యమైన ఉపాసనమే, ప్రాజాపత్యమ్ = ప్రజాపతి పద ప్రాప్తి సాధనము. పవిత్రమ్ = చిత్తశుద్ధి కారణము. మానసేన = మానసమైన ఉపాసనముతో కూడిన అంతఃకరణముచే, (యోగీ=యోగి), సాధు పశ్యతి = అతీతానాగత వ్యవహితాది వస్తుజాతమును సాక్షాత్కరించు కొనుచున్నాఁడు. మానసాః = ఏకాగ్ర మనోయుక్తులైన, ఋషయః = విశ్వామిత్రాది ఋషులు, ప్రజాః = ప్రజలను, అసృజన్త = సృష్టించిరి. మానసే = మానసమైన ఉపాసనమునందు, సర్వమ్ = అభీప్సిత సర్వ ఫలము, ప్రతిష్ఠితమ్ = ప్రతిష్ఠితమైనది. తస్మాత్ = ఆ కారణమువలన, మానసమ్ = మానసమైన ఉపాసనమును, పరమమ్ = ఉత్తమమైన మోక్ష సాధనమునుగా, వదన్తి = కొందఱు చెప్పుచున్నారు.

తాత్పర్యము: మనస్సుచే నిష్పాద్యమైన ఉపాసనమే ప్రజాపతి పద ప్రాప్తి సాధనము. కనుకనే చిత్తశుద్ధి కారణమైనది. మానసోపాసనముతో కూడిన ఏకాగ్రమైన మనస్సుచే యోగి అతీతానాగత వ్యవహితాది వస్తు సముదాయమును సాక్షాత్కరించు కొనుచున్నాఁడు. ఈ విషయము యోగశాస్త్రము నందు పతంజలిచే విశేషముగ వివరించఁ బడినది. ఏకాగ్రమనో యుక్తులైన విశ్వామిత్రాది ఋషులు స్వసంకల్ప మాత్రముచేత అనేక ప్రజలను

సృష్టించిరి. ఆ కారణమువలన మానసోపాసనమును ఉత్తమమైన మోక్ష సాధనమునుగా కొందఱు చెప్పుచున్నారు. ఇది ఏకాదశ మోక్షసాధనము.

ఈ ఏకాదశ సాధనము వలన తృప్తిచెందని ఆరుణికి ప్రజాపతి ద్వాదశ మోక్షసాధనము నీ విధముగ వివరించుచున్నాఁడు.

13. మంత్రము. న్యాస ఇత్యాహుర్మనీషిణో బ్రహ్మాణమ్--, ఇతి ॥

అర్థము: న్యాసః ఇతి = సంన్యాసము అను మోక్షహేతువును, బ్రహ్మాణమ్ = హిరణ్యగర్భ రూపమునుగా, మనీషిణః = బుద్ధిమంతులైన మహర్షులు, స్మృతికర్తలు, ఆహుః = చెప్పుచున్నారు.

తాత్పర్యము: మోక్షహేతువైన సంన్యాసమును హిరణ్యగర్భ రూపమునుగా బుద్ధిమంతులైన మహర్షులు, స్మృతికర్తలు చెప్పుచున్నారు. ఆ విధముగ "సంన్యాసాద్బ్రహ్మణః స్థానమ్" = సన్యాసమువలన బ్రహ్మస్థానము లభించునని స్మృతి చెప్పుచున్నది. హిరణ్యగర్భ ప్రాప్తి అంతరంగ సాధన మగుటవలన హిరణ్యగర్భరూపత్వము చెప్పఁ బడినది.

ఆ సంన్యాసమునే స్తుతించుటకై సంన్యాస ప్రాప్యమైన హిరణ్యగర్భునియొక్క స్వరూపమును ప్రజాపతి ఈ విధముగ వివరించుచున్నాఁడు.

14. మంత్రము. బ్రహ్మా విశ్వః కతమః స్వయంభూః ప్రజాపతిః సంవత్సర ఇతి--, ఇతి ॥

అర్థము: బ్రహ్మా = హిరణ్యగర్భుఁడు, విశ్వః = సర్వ జగదాత్మకుఁడు, కతమః = అతిశయముగ సుఖస్వరూపుఁడు, స్వయంభూః = స్వయముగనే ఉత్పన్నుఁడు, ప్రజాపతిః = ప్రజలకు పాలకుఁడు, సంవత్సరః = కాలాత్మకుఁడు, ఇతి = అని తత్స్వరూపము ఊహించఁదగినది.

తాత్పర్యము: హిరణ్యగర్భుఁడు జగదాత్మకుఁడు, అతిశయముగ సుఖస్వరూపుఁడు, ఉత్పాదకులైన మాతాపితరులు లేకుండ స్వయముగనే ఉద్భవించినవాఁడు, ప్రజాపాలకుఁడు, కాలాత్మకుఁడు అని యీ విధముగ ఆ హిరణ్యగర్భుని రూపము ఊహించఁదగినది.

ఇంకను సంన్యాస స్తుతికై హిరణ్యగర్భావయవమైన సంవత్సరముయొక్క మాహాత్మ్యము చూపఁ బడుచున్నది.

15. మంత్రము. సంవత్సరోసావాదిత్యో య ఏష ఆదిత్యే

పురుషః స పరమేష్ఠీ బ్రహ్మాణాత్మా--, ఇతి ॥

అర్థము: సంవత్సరః = కాలము, అసౌ ఆదిత్యః = ఈ ఆదిత్య స్వరూపమే. ఆదిత్యే = ఆ ఆదిత్య మండలమునందు, యః ఏషః పురుషః = ఏ యీ పురుషుఁడు, (అస్తి = కలఁడో), సః = ఆ పురుషుఁడు, పరమేష్ఠీ =

హిరణ్యగర్భ రూపుఁడు. స చ = ఆ పరమేష్ఠియు, బ్రహ్మ = సర్వ జగత్కారణమైన వస్తువు. తథైవ = ఆ విధముగనే, ఆత్మా = అందఱకు ప్రత్యగాత్మ భూతుఁడు.

తాత్పర్యము: ఆదిత్య గత్యభ్యాసమువలన కాలము ఏర్పడుచున్నది కనుక, కాలము ఆదిత్య స్వరూపమే. ఆ ఆదిత్య మండలము ద్వారా హిరణ్యగర్భుఁడు పొందఁబడును కనుక, ఆ ఆదిత్య మండలము నందుఁగల పురుషుఁడు హిరణ్య గర్భ రూపుఁడు. ఆ పరమేష్ఠియు సర్వ జగత్కారణమైన వస్తువు. ఆ విధముగనే అందఱకు ప్రత్యగాత్మభూతుఁడు. ఇచట హిరణ్యగర్భావయవమైన సంవత్సరముయొక్క మాహాత్మ్యము తెలియఁ జేయబడినది.

ఈ విధముగ ఆదిత్యాది ద్వారమున సంవత్సరమును ప్రశంసించి ఆ సంవత్సరమును ఆదిత్య మండలము మూలమున సర్వవ్యవహార హేతువుగా శ్రుతి ప్రశంసించుచున్నది.

16. మంత్రము. యాభి రాదిత్య స్తపతి రశ్మిభిస్తాభిః పర్జన్యో వర్షతి పర్జన్యే

నౌషధివనస్పతయః ప్రజాయన్త ఓషధివనస్పతిభిరన్నం భవత్య

న్నేన ప్రాణాః ప్రాణైర్బలం బలేన తపస్తపసా శ్రద్ధా శ్రద్ధయా మేధా

మేధయా మనీషా మనీషయా మనో మనసా శాన్తిః శాన్త్యా చిత్తం

చిత్తేన స్మృతిగ్ం స్మృత్యా స్మారగ్ం స్మారేణ విజ్ఞానం విజ్ఞానేనాఽ

త్మానం వేదయతి తస్మాదన్నం దదన్సర్వాణ్యేతాని దదాత్యన్నా

త్ప్రాణా భవన్తి భూతానాం ప్రాణైర్మనో మనసశ్చ విజ్ఞానం విజ్ఞా

నా దానన్దో బ్రహ్మ యోనిఃఁ, ఇతి ॥

అర్థము: ఆదిత్యః = ఆదిత్యుఁడు, యాభిః రశ్మిభిః = ఉష్ణస్వరూపములైన ఏ రశ్ములచే, తపతి = అధిక సంతాపమును కలుగఁజే యుచున్నాఁడో, తాభిః = ఆ తీవ్ర రశ్ములచే, పర్జన్యః భవతి = భూమిలోని జలమును గ్రహించి పర్జన్యుఁడగుచున్నాఁడు. పర్జన్యేన = వృష్టి జనకుఁడైన ఆ పర్జన్యునిచే, ఓషధి వనస్పతయః = వ్రీహ్యాదులైన ఓషధులు, అశ్వత్థవనసాదులైన వనస్పతులు, ప్రజాయన్తే = ప్రకర్షగా పుట్టుచున్నవి. ఓషధి వనస్పతిభిః = ఓషధి వనస్పతులచే, అన్నమ్ = భోజ్యమైన అన్నము, భవతి = సంపన్న మగుచున్నది. అన్నేన = అన్నముచే, ప్రాణాః = ప్రాణములు, (పోషితాః భవన్తి = పోషింపఁబడిన వగుచున్నవి.) ప్రాణై = పుష్టములైన ఆ

ప్రాణములచే, శరీరే బలమ్ = శరీరమునందు బలము, (సమ్పద్యతే = సంపన్న మగుచున్నది.) బలేన = బలముచే, తపః కృచ్ఛ్రచాంద్రాయణాది రూపమైన తపస్సు, సమ్పద్యతే. తపసా = ఆ తపస్సుచే, శ్రద్ధా = శుద్ధమైన చిత్తమునకు తత్త్వజ్ఞాన విషయమైన శ్రద్ధ, (జాయతే = కలుగుచున్నది). శ్రద్ధయా = ఆ శ్రద్ధచే, (పురుషస్య ఏకాగ్రచిత్తస్య = ఏకాగ్ర చిత్తము కల పురుషునకు,) మేధా = గురూపదిష్ట గ్రంథ తదర్థ ధారణ శక్తి, (ఉపజాయతే = కలుగుచున్నది).

మేధయా = ఆ మేధచే, మనీషా = తత్త్వవిషయక బుద్ధి, (ఉత్పద్యతే = పుట్టుచ్చున్నది). మనీషయా = ఆ తత్త్వవిషయక బుద్ధిచే, మనః = నిరంతరము తత్త్వ విషయకమైన మననము, ఉపజాయతే = కలుగుచున్నది. మనసా = ఆ మననముచే, శాన్తిః ఉపజాయతే = కామ క్రోధాది దోషావసరము లేకుండుటచే శాంతి కలుగుచున్నది. శాన్త్యా = ఆ శాంతిచే, చిత్తమ్ = విక్షేప రహితునకు తత్త్వవిషయకము, ప్రమాణ జనితమునైన జ్ఞానము, ఉపజాయతే. చిత్తేన = ఆ జ్ఞానముచే, స్మృతిం ప్రాప్నోతి = జ్ఞాని నిద్రాది వ్యవహార వ్యవధానము నందు కూడ తత్త్వ విషయ స్మృతిని పొందుచున్నాఁడు. స్మృత్యా = ఆ నిద్రాద్యనంతర భావినియైన స్మృతిచే, స్మారమ్ = నిరంతర స్మరణమును, ప్రాప్నోతి = పొందుచున్నాఁడు. స్మారేణ = ఆ నిరంతర స్మరణముచే, విజ్ఞానమ్ = విజాతీయ ప్రత్యయ వ్యవధానము లేకుండుటచే విశిష్టమైన సంతత జ్ఞానమును, ప్రాప్నోతి. విజ్ఞానేన = ఆ విశిష్ట సంతత జ్ఞానముచే, ఆత్మానమ్ = పరమాత్మను, వేదయతి = సర్వదా అనుభవించుచున్నాఁడు.

తస్మాత్ = అన్నము ఉక్త ప్రాణ బలాది పరంపరచే పరమాత్మానుభవ హేతు వగుటవలన, అన్నమ్ = అన్నమును, దదన్ = దానము చేయుచున్న పురుషుఁడు, ఏతాని సర్వాణి = ప్రాణాదులును, ఆత్మాను భవాంతములు నైన ఈ సర్వ వస్తువులను, దదాతి = దానము చేసినవాఁ డగుచున్నాఁడు. అన్నాత్ = అన్నమువలన, ప్రాణాః = ప్రాణములు, భవన్తి = పోషింపఁబడిన వగుచున్నవి. భూతానామ్ = ప్రాణులయొక్క, ప్రాణైః = ప్రాణ బల తప శ్శ్రద్ధాది పరంపరచే, మనః = నిరంతరము తత్త్వ విషయక మననము, ఉపజాయతే. చ = మరియు, మనసః = మననము వలన, విజ్ఞానమ్ = విశిష్టమైన సంతత జ్ఞానమును, ప్రాప్నోతి. విజ్ఞానాత్ = విశిష్టమైన సంతత జ్ఞానము వలన, ఆనన్దః = ఆనంద రూపుఁడై, బ్రహ్మ = వేదాంత ప్రతిపాద్యమైన, యోనిః = జగత్కారణ రూపుఁడగుచున్నాఁడు. లేదా, బ్రహ్మయోనిః = వేదమునకు కారణ రూపుఁడు స్వయముగ నగుచున్నాఁడు.

తాత్పర్యము: ఆదిత్యుఁడు ఉష్ణ స్వరూపములైన ఏ రశ్ములచే తాపమును కలిగించుచున్నాఁడో, ఆ తీవ్రరశ్ములచే భూమిలోని జలమును గ్రహించి పర్జన్యుఁడుగా అయి వర్షించు చున్నాఁడు. వృష్టి జనకుఁడైన ఆ పర్జన్యునిచే వ్రీహ్యాదులైన ఓషధులు, అశ్వత్థ వనసాదులైన వనస్పతులును ప్రకర్షగా పుట్టుచున్నవి. ఓషధులచేత, వనస్పతులచేతను భోజ్యమైన అన్నము సంపన్న మగుచున్నది. ఆ అన్నముచే ప్రాణములు పోషింపఁబడుచున్నవి. పుష్టములైన ఆ ప్రాణములచే శరీరము నందు బలము కలుగుచున్నది. ఆ బలముచే కృచ్ఛ్ర చాంద్రాయణాది రూప తపస్సు సంపన్న మగుచున్నది. ఆ తపస్సుచే చిత్తము శుద్ధమైన పురుషునకు తత్త్వజ్ఞాన విషయక శ్రద్ధ

కలుగుచున్నది. ఆ శ్రద్ధచే ఏకాగ్రమైన చిత్తము కలిగిన పురుషునకు గురూపదిష్ట గ్రంథ తదర్థ ధారణ శక్తి ఏర్పడుచున్నది.

ఆ మేధచే తత్త్వవిషయక బుద్ధి పుట్టుచున్నది. ఆ బుద్ధిచే నిరంతరము తత్త్వవిషయక మననము కలుగుచున్నది. ఆ స్థితియందు కామ క్రోధాది దోషముల అవసరమే ఉండదు కనుక ఆ మననముచే శాంతి కలుగుచున్నది. ఆ శాంతిచే విక్షేప రహితుఁడైన పురుషునకు తత్త్వవిషయకము, ప్రమాణ జనితమునైన జ్ఞానము కలుగుచున్నది. నిద్రాది వ్యవహార వ్యవధానము నందు కూడ ఆ జ్ఞానముచే పురుషుఁడు తత్త్వవిషయక స్మృతిని పొందుచున్నాఁడు. నిద్రాద్యనంతర భావినియైన ఆ స్మృతిచే పురుషుఁడు నిరంతర స్మరణమును పొందుచున్నాఁడు. ఆ స్థితియందు విజాతీయ ప్రత్యయ వ్యవధానము లేకుండుటవలన ఆ నిరంతర స్మరణముచే విశిష్టమైన సంతత జ్ఞానము కలుగుచున్నది. ఆ సంతత విజ్ఞానముచే జ్ఞాని పరమాత్మను సర్వదా అనుభవించుచున్నాఁడు.

అన్నము ఇచట చెప్పఁబడిన ప్రాణ బలాది పరంపరచే పరమాత్మానుభవ హేతు వగుటవలన ఇటువంటి అన్నమును దానము చేయుచున్న పురుషుఁడు ప్రాణాదులు, పరమాత్మాను భవాంతములునైన ఈ సర్వ వస్తువులను దానము చేసిన వాఁడగుచున్నాఁడు. అన్న దానమునకు సర్వదాన రూపమును విస్పష్టము చేయుటకై ఈ చెప్పఁబడిన విషయమునే మఱల "అన్నాత్ప్రాణా భవన్తి" ఇత్యాది వాక్యముచే శ్రుతి సంగ్రహముగ ఉపన్యసించుచున్నది--

అన్నము వలన ప్రాణములు పోషింపఁబడినవగుచున్నవి. ప్రాణులకు ప్రాణాది పరంపరచే ఉత్పన్నమైన విజ్ఞానమువలన పురుషుఁడు పరమానంద రూపుఁడు అయి వేదాంత ప్రతిపాద్య జగత్కారణ రూపుఁడగు చున్నాఁడు. లేదా-- స్వయముగ వేదమునకు కారణ రూపుఁడగుచున్నాఁడు.

పూర్వోక్తమైన సంన్యాసమునే స్తుతించుటకై ఆ సంన్యాసముచే తత్త్వజ్ఞానమును పొందిన పురుషుని శ్రుతి ప్రశంసించుచున్నది:

17. మంత్రము. స వా ఏ॒ష పు॑రు॒షః ప॑ఞ్చ॒ధా ప॑ఞ్చా॒త్మా యేన॒ సర్వ॒మి॒దం

ప్రో॒తం పృ॑థి॒వీ చా॒న్తరి॑క్షం చ॒ ద్యౌశ్చ॑ దిశ॑శ్చా॒వాన్తర॑దిశాశ్చ॑ స

వై సర్వ॒మి॒దం జగ॒త్స॒ న భూ॑త॒గ్ం స భ॒వ్యం జి॑జ్ఞా॒సక్ష॒త్త

ఋ॒తజా॑ రయి॒ష్టాఃశ్ర॒ద్ధా స॒త్యో మ॑హ॒స్వా న్త॒మస॒స్పరి॑ష్టా॑త్--, ఇతి ॥

అర్థము: సః = ఏషః పురుషః వై = సంన్యాస పురస్సరముగ తత్త్వజ్ఞానమును సంపాదించిన ఆ యీ పురుషుఁడే సర్వాత్మకుఁ డగుచు, పఞ్చధా = అయిదు విధములచే, పఞ్చాత్మా = పంచవిధ వస్తు స్వరూపుఁడు, భవతి

= అగుచున్నాఁడు. యేన = బ్రహ్మ స్వరూపుఁడైన ఏ పురుషునిచే, సర్వమ్ ఇదమ్ = ఈ జగత్తు అంతయు, ప్రోతమ్ = ప్రకర్షగా వ్యాప్త మైనదో పృథివీ చ = భూమియు, అన్తరిక్షం చ = అంతరిక్షమును, ద్యౌః చ = దివియు, దిశః చ = ప్రాచ్యాది దిక్కులును, అవాన్తర దిశాః చ = ఆగ్నేయాద్యవాంతర దిక్కులును, సః వై = ఆ పురుషుఁడే. సర్వమ్ ఇదం జగత్ = ఈ సర్వ జగత్తు, సః = ఆ పురుషుఁడు, సః = ఆ పురుషుఁడు, భూతమ్ = అతీత జగత్స్వరూపుఁడు. సః = అతఁడు భవ్యమ్ = భావి జగత్స్వరూపుఁడు. జిజ్ఞాసక్షత్తః = వేదాంత విచారము చేత నిశ్చితుఁ డగుచున్నాఁడు. ఋతజాఃఁ = సత్యమైన ప్రామాణిక జ్ఞానముచే సర్వాత్మగా అయినవాఁడు. రయిష్టాఃఁ = గురూపదేశ మనెడి ధనమునందు ఉన్నవాఁడు. శ్రద్ధా = శ్రద్ధారూపుఁడు. సత్యః = సత్య స్వరూపుఁడు. మహస్వాన్ = తేజస్వి (స్వయంప్రకాశుఁడు). తమసా = సంసార కారణమైన అజ్ఞానముచే, (వియుక్తత్వాత్ = వియుక్తుఁ డగుటవలన), ఉపరిష్టాత్ = ఉపరిభాగమున ఉంటున్నవాఁడు.

తాత్పర్యము: సంన్యాస పురస్సరముగ తత్త్వజ్ఞానమును సంపాదించిన ఆ పురుషుఁడే సర్వాత్మకుఁ డగుచు అయిదు విధములచే పంచవిధ వస్తు స్వరూపుఁ డగుచున్నాఁడు. అనఁగా-- శబ్ద స్పర్శాదికమైన గుణ పంచకము, పృథివ్యాదికమైన భూత పంచకము, చక్షుః శ్రోత్రాదికమైన జ్ఞానేంద్రియ పంచకము, వాక్పాణ్యాదికమైన కర్మేంద్రియ పంచకము, ప్రాణాపానాదికమైన వాయుపంచకము, అను ఈ వస్తువుల స్వరూపుఁడని యర్థము. లేదా- భూతాత్మ, ఇంద్రియాత్మ, ప్రధానాత్మ, ఆత్మ, పరమాత్మ అను అయిదు ఆత్మలతో కూడినవాఁ డగుచు అయిదు విధములుగ ఉంటున్నాఁడు. ఈ విషయమే పురాణమందు--

"భూతాత్మా చేన్ద్రియాత్మా చ ప్రధానాత్మా తథా భవాన్।

ఆత్మా చ పరమాత్మా చ త్వమేకః పఞ్చధా స్థితః ॥" అని వివరించఁబడినది. ఆ బ్రహ్మ స్వరూపుఁడైన పురుషునిచే ఈ జగత్తు సర్వము దారమునందు మణులవలె వ్యాప్తమైయున్నది. ఆ విషయ మంతయు "పృథివీ చాన్తరిక్షం చ" ఇత్యాదికముచే వివరించఁబడినది.

పృథివ్యాది వస్తు వ్యాపియైన ఆ పురుషుఁడే ఈ వర్తమాన సర్వ జగత్స్వరూపుఁడు. తత్త్వదృష్టిచే పరిశీలించినచో బ్రహ్మవ్యతిరిక్తమైనది ఏదియు లేదు. ఆ విధముగనే అతీత జగత్తు, ఆగామి జగత్తును ఆ బ్రహ్మస్వరూప పురుషుఁడే. తత్త్వవేత్త అయిన పురుషుఁడు మూడునివలె హస్త పాదాది యుక్త దేహ రూపుఁడుగానే కనుపించు చున్నాఁడు కాని, సర్వ జగత్స్వరూపుఁడుగా కనుపించుటలేదు కదా! అని యనరాదు. ఈ బ్రహ్మ స్వరూప పురుషుఁడు వేదాంత విచారముచేత (జిజ్ఞాసచే క్లప్తుఁడు) నిశ్చయింపఁబడిన వాఁడగుచున్నాఁడు. ప్రామాణిక జ్ఞానముచే సర్వాత్మగా అయినవాఁడు. జిజ్ఞాసా సమయమున భ్రాంతిజ్ఞాన రూపములైన పూర్వ పక్షములు నిరాకరించఁబడుటచే ప్రామాణిక సిద్ధాంత జ్ఞానముచే పరమాత్మగా ఆయెనని యర్థము.

ఆ బ్రహ్మ స్వరూప పురుషుఁడు గురూపదేశ మనెడి ధనమునందే ఉంటున్నాఁడు. అనఁగా-- గురూపదేశ రహితులకు గోచరించఁడని యర్థము. ఇటువంటి స్వరూప విజ్ఞానము శ్రద్ధచే లభించుట వలన శ్రద్ధారూపుఁడు.

"శ్రద్ధావాల్లభతే జ్ఞానమ్" అను స్మృతి ఈ విషయమునే చెప్పుచున్నది. సత్యమనఁగా అబాధ్యమైన బ్రహ్మ. బ్రహ్మస్వరూపుఁ డగుటవలన సత్య స్వరూపుఁడు. మరియు నతఁడు తేజస్వంతుఁడు (స్వయం ప్రకాశుఁడు). కనుకనే సంసార కారణమైన అజ్ఞానముచే వియుక్తుఁ డగుటవలన ఉపరిభాగమున ఉంటున్నాఁడు.

ఈ విధముగ సంన్యాస పూర్వక జ్ఞాన యుక్తుఁడైన పురుషుని ప్రశంసించి ప్రజాపతి జ్ఞాన ఫలమును చూపుచున్నాఁడు.

18. మంత్రము. జ్ఞాత్వా తమేవం మనసా హృదా చ భూయో

న మృత్యుముపయాహి విద్వాన్--, ఇతి ॥

అర్థము: (హే ఆరుణే! = ఓ ఆరుణీ!, త్వమ్ = నీవు), తమ్ = ఆ పరమాత్మను, హృదా మనసా = హృదయ రూపమైన మనస్సుచే, ఏవమ్ = ఈ పూర్వోక్త సంన్యాస రూప సాధన ప్రకారముగ, జ్ఞాత్వా = తెలిసికొని, చ = మఱియు, విద్వాన్ = ఆ జ్ఞానముతో కూడినవాఁడ వగుచు, భూయః = మఱల, మృత్యుమ్ = మృత్యువును, నోపయాహి = పొందవలదు.

తాత్పర్యము: ఓ ఆరుణీ! నీవు ఆ పరమాత్మను హృత్పుండరీక నియమిత మగుటవలన హృదయ రూపమైన మనస్సుచే ఈ పూర్వోక్త సంన్యాస రూప సాధన ప్రకారముగ తెలిసికొని, ఆ జ్ఞానముతో కూడినవాఁడ వగుచును మఱల మృత్యువును పొందకుము. జ్ఞానికి వర్తమాన దేహము పతనమైనప్పుడు జన్మ లేదు కనుక, మృత్యువు లేదని యర్థము.

బహువిధముల ప్రశంసించఁబడిన సంన్యాసమును ప్రజాపతి ముగించుచున్నాఁడు--

19. మంత్రము. తస్మాన్న్యాసమేషాం తపసా మతిరిక్త మాహుః--, ఇతి ॥

అర్థము: తస్మాత్ = సంన్యాసము పరమ పురుషార్థమునకు అంతరంగ సాధనమగుట వలన, ఏషామ్ = ఈ పూర్వోక్తములైన, తపసామ్ = సత్యాది తపస్సులలో, న్యాసమ్ = సంన్యాసమును, అతిరిక్తమ్ = ఉత్కృష్ట సాధనమునుగా, ఆహుః = చెప్పుచున్నారు.

తాత్పర్యము: సంన్యాసము పరమ పురుషార్థమైన మోక్షమునకు అంతరంగ సాధనమగుటవలన ఈ పూర్వోక్తములైన సత్యాది తపస్సులలో ఉత్కృష్ట సాధనమునుగా చెప్పుచున్నారు.

సంన్యాసానంతరము ఆత్మయందు ప్రణవముచే సమాధి చేయవలసి యున్నది. ఆ సమాధియందు విఘ్నపరిహారమునకై ప్రథమమున అంతర్యామిని సర్వకారణముగ స్తుతించుట చూపఁబడుచున్నది.

20. మంత్రము. వనుర్వ్యో విభూరసి ప్రాణే త్వమసి సంధాతా బ్రహ్మన్వమసి

విశ్వసృత్తేజోదా స్వమస్యగ్నేరసి వర్చోదా స్వమసి సూర్యస్య

ద్యుమ్నోదా స్వమసి చన్ద్రమస ఉపయామ గృహీతోసి బ్రహ్మణే

త్వా మహసే--, ఇతి ॥

అర్థము: హే బ్రహ్మన్! = ఓ అంతర్యామీ!, త్వమ్ = నీవు, వసురణ్యః = వస్తుతత్త్వమును చెప్పువాఁడవు (ఉపదేశించువాఁడవు), అసి = అగుచున్నావు. (తథా = ఆ విధముగ) విభూః హిరణ్యగర్భ విరాడాది వివిధ రూపమున పుట్టినవాఁడవు, అసి = అగుచున్నావు. త్వమ్ = నీవు, ప్రాణే = వాయు రూప ప్రాణమునందు, సంధాతా = జీవాత్మను సంధానము చేయువాఁడవు, అసి = అగుచున్నావు. విశ్వసృత్ = సర్వ జగత్తును వ్యాపించు వాఁడవు, అసి. త్వమ్ = నీవు, అగ్నేః = భూలోకవర్తియగు అగ్నికి, తేజోదాః = ప్రకాశము నొసఁగువాఁడవు, అసి. త్వమ్, సూర్యస్య = ద్యులోక వర్తియగు సూర్యునకు, వర్చోదాః ప్రకాశ ప్రదుఁడవు, అసి. త్వమ్, చన్ద్రమసః = చంద్రునకు, ద్యుమ్నోదాః = ప్రకాశ రూపధనము నొసఁగువాఁడవు, అసి. (తథా = ఆ విధముగ,) ఉపయామ గృహీతః = యాగములందు సోమ రూపుఁడ వగుచు మృణ్మయ దారుమయ పాత్రముచే గ్రహించఁబడినవాఁడవు, అసి. త్వా = నిన్ను, మహసే బ్రహ్మణే = చైతన్య జ్యోతిః స్వరూప బ్రహ్మతత్త్వాభివ్యక్తికై, (భజామి = సేవించుచున్నాను).

తాత్పర్యము: ఓ అంతర్యామీ! నీవు మమ్ము అనుగ్రహించుటకై వస్తుతత్త్వమును చెప్పువాఁడవు (ఉపదేశించువాఁడవు) అగుచున్నావు. ఆ విధముగ హిరణ్యగర్భ విరాడాది వివిధ రూపమున ఉత్పన్నుఁడ వగుచున్నావు. నీవు వాయురూప ప్రాణమునందు జీవాత్మను సంధానము చేయువాఁడ వగుచున్నావు. నీవు సర్వజగత్తును వ్యాపించినవాఁడ వగుచున్నావు. భూలోకవర్తియగు అగ్నికి, ద్యులోకవర్తియగు సూర్యునకును ప్రకాశము నొసఁగువాఁడవు నీవే. ఆ విధముగ చంద్రునకు ప్రకాశ రూపధనము నొసఁగువాఁడవును నీవే. ఆ విధముగ నీవు యాగములందు సోమ రూపుఁడ వగుచు మృణ్మయ దారుమయ పాత్రముచే గ్రహించఁబడుచున్న వాఁడవు నీవే. "ఉపయామగృహీతోసీత్యాహయం వా ఉపయామః" అని షష్ఠ కాండమునందు మంత్ర వ్యాఖ్యానమున ఉపయామ శబ్దమునకు పృథివీ పరత్వము సమామ్నాతమైనది. ఉక్తప్రకారముగ సర్వకర్తయు, అంతర్యామివియునైన నిన్ను చైతన్య జ్యోతిః స్వరూప బ్రహ్మతత్త్వాభివ్యక్తికై సేవించుచున్నాను.

ఈ విధముగ అంతర్యామిని స్తుతించి పరిహరించఁబడిన విఘ్నములు కలవాఁడైన సంన్యాసికి సమాధి విధించఁబడుచున్నది--

21. మంత్రము. ఓమిత్యాత్మానం యుఞ్జీత--, ఇతి ॥

అర్థము: ఓమ్ ఇతి = ఓమ్ అను త్రిమాత్ర పరిమాణ కాలము గల ప్రణవమును ఉచ్చరించుచు, ఆత్మానమ్ = సర్వ వేదాంతములందు నిర్ణీతమైన పరమాత్మను, యుఞ్జీత = స్వరూపమునుగా (చిద్రూపమునుగా) సంధానము చేయవలెను.

తాత్పర్యము: ఓమ్ అను త్రిమాత్ర పరిమాణ కాలము గల ప్రణవమును ఉచ్చరించుచు సర్వవేదాంతములందు నిర్ణీతమైన పరమాత్మను స్వరూపముగ (చిద్రూపముగ) సంధానము చేయవలెను.

సమాధి సాధనమైన ఓంకారము ప్రశంసించఁబడుచున్నది--

22. మంత్రము. ఏతద్వై మహోపనిషదం దేవానాం గుహ్యమ్--, ఇతి ॥

అర్థము: మహోపనిషదమ్ = అనేకములైన బ్రహ్మతత్త్వ ప్రతిపాదికలైన ఉపనిషత్తులు కల, ఏతత్ వై = ఈ ప్రణవ స్వరూపమే, దేవానామ్ = ఇంద్రాది దేవతలకు, గుహ్యమ్ = గోప్యమైనది.

తాత్పర్యము: ఈ ప్రణవ స్వరూపమే ఇంద్రాది దేవతలకు గోప్యమైనది. "సర్వే వేదా యత్పద మామనన్తి తత్తే పదం సంగ్రహేణ బ్రవీమ్యోమిత్యేతత్" 'అన్ని వేదములు ఏ ప్రణవమును తెలియఁజేయుచున్నవో, ఆ పదమును నీకు చెప్పుచున్నాను. అది ప్రణవము' అని మృత్యుదేవత నచికేతునకు బోధించినట్లుగా కఠోపనిషత్తునందు ఆమ్నాతమైనది. ఆ ప్రణవ రూపము నిర్గుణ తత్త్వ ప్రతిపాదకము. అనేకములైన ఉపనిషత్తులచే ప్రతిపాదించఁబడునది. అది దేవతలకు గోప్య మైనదనఁగా-- ఆ దేవతలు శమదమాద్యధికార సంపత్తి లేనివానికి ప్రణవము నుపదేశించరని యర్థము.

యథోక్త ప్రణవ సమాధి జనితమైన తత్త్వవేదనమునకు ఫలము చూపఁబడుచున్నది.--

23. మంత్రము. య ఏవం వేద బ్రహ్మణో మహిమాన మాప్నోతి

తస్మాద్బ్రహ్మణో మహిమానమ్--, ఇతి ॥

అర్థము: యః = ఏ పురుషుఁడు, ఏవమ్ = ఈ విధముగ సంన్యాసానంతరము ప్రణవముచే బ్రహ్మతత్త్వ సమాధిని చేయుచు వేదాంత మహావాక్యోక్త ప్రకారముగ, వేద = బ్రహ్మతత్త్వమును తెలిసికొనుచున్నాఁడో, అసౌ = ఈ జ్ఞాని, బ్రహ్మణః = దేశ కాలవస్తు పరిచ్ఛేద (పరిమితి) శూన్యమైన పర(బ్రహ్మముయొక్క, మహిమానమ్ = మహత్త్వమును, ఆప్నోతి = పొందుచున్నాఁడు. తస్మాత్ = కృత్స్నావిద్యా నివర్తకమైన వేదనమువలన, బ్రహ్మణః = అవిద్యా తత్కార్య లేశ రహితమైన ముఖ్య(బ్రహ్మముయొక్క, మహిమానమ్ = మహిమను, ఆప్నోతి = పొందుచున్నాఁడు.

తాత్పర్యము: సంన్యాసానంతరము ప్రణవముచేత బ్రహ్మతత్త్వ సమాధిని చేయుచు వేదాంత మహావాక్యోక్త ప్రకారముగ బ్రహ్మతత్త్వమును తెలిసికొనుచున్న పురుషుఁడు తనయందు అవిద్యా కల్పితమును, జీవత్వము నాపాదించునదియునగు పరిచ్ఛేదమును (పరిమితిని) తొలఁగించి దేశ కాల వస్తు పరిచ్ఛేద రహితమైన పర(బ్రహ్మముయొక్క మహిమను పొందుచున్నాఁడు. తత్త్వవేదనముచేత జీవత్వ భ్రమ నివృత్త మగును. బ్రహ్మత్వ స్వభావము ఆవిర్భవించును. ఆ ఆవిర్భావమువలన జీవన్ముక్తుఁ డగునని యర్థము. ఈ

జీవన్ముక్తునకు ప్రారబ్ధ భోగము క్షీణించుటచే దేహపాతము కలుగుచుండఁగా సమస్తమైన అవిద్యను నివర్తింపఁ జేయు నట్టి వేదనమువలన అవిద్యా తత్కార్య వాసనా లేశ రహితమైన ముఖ్య బ్రహ్మముయొక్క మహిమను పొందుచున్నాఁడు. విదేహముక్తి యగునని యర్థము.

సంన్యాస పురస్సరమైన బ్రహ్మవిద్య ముగింపఁబడుచున్నది--

24. మంత్రము. ఇత్యుపనిషత్ ॥ ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది త్రిషష్టితమోఽనువాకః ।

అర్థము: ఇతి = ఈ విధముగ సమాప్తమైన గ్రంథముచే చెప్పఁబడిన విద్య ఉపనిషత్ = రహస్య విద్య.

తాత్పర్యము: ఈ విధముగ చెప్పఁబడిన విద్య రహస్యవిద్య.

త్రిషష్టితమమనువాకము సమాప్తము.

* * *

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది చతుష్షష్టితమోఽనువాకః ।

1. మంత్రము. తస్యైవం విదుషో యజ్ఞస్యాత్మా యజమానః శ్రద్ధా పత్నీ

శరీర మిధ్మ మురో వేదిర్లోమాని బర్హిర్వేదః శిఖా హృదయం యూపః

కామ ఆజ్యం మన్యుः పశుస్తపోఽగ్నిరయుः శమయితా దక్షిణా

వాగ్హోతా ప్రాణ ఉద్గాతా చక్షురధ్వర్యుర్మనో బ్రహ్మా శ్రోత్రమగ్నీత్ ॥ ఇతి ॥

అవతారిక: సంన్యాసమే బ్రహ్మజ్ఞానమును గూర్చి అంతరంగ సాధన మగుటవలన జిజ్ఞాసువునకు సంన్యాసమే యుక్తమైనది. కాని కర్మానుష్ఠానము యుక్తము కాదని ఇంతవఱకు చెప్పఁబడినది. అటులైనచో, తత్త్వ సాక్షాత్కారము నిష్పన్నమైనప్పుడు కర్మల ననుష్ఠించవలయునా? అను శంకను నివారించుటకై యిచట తత్త్వజ్ఞానికి సంబంధించిన సర్వ వ్యవహారములకు యాగరూపత్వము చెప్పఁబడు చున్నది. కావున ఈ అనువాకమునందు పూర్వభాగముచే యోగియొక్క అవయవములు యజ్ఞాంగములుగా ఆమ్నాతము లైనవి.

అర్థము: ఏవం విదుషः = పూర్వోక్త విధముగ బ్రహ్మమహత్త్వమును సాక్షాత్కారము చేసికొనిన జీవన్ముక్తుఁడైన తస్య = పూర్వోక్త సంన్యాసికి సంబంధించిన, యజ్ఞస్య = యజ్ఞమునకు, ఆత్మా = దేహేంద్రియాది సాక్షి అయిన ఆత్మ, యజమానः = యజమానుఁడు (యజమాన సదృశుఁడు). శ్రద్ధా = అంతఃకరణమునందలి శ్రద్ధా రూప చిత్తవృత్తి, పత్నీ = యజమానపత్ని. శరీరమ్ = శరీరము, ఇధ్మమ్ = ఇధ్మము. ఉరः = వక్షస్సు, వేదిः = యజ్ఞవేది. లోమాని = లోమములు, బర్హిः = బర్హిస్సు. వేదः = వేదము, శిఖా = శిఖ. హృదయమ్ = హృదయము, యూపः = పశు బంధనాధారమైన యూపము. కామः = కోరిక, ఆజ్యమ్ = నేయి. మన్యుः = కోపము, పశుः = యజ్ఞపశువు. తపः = తపస్సు, అగ్నిः = అగ్ని. దమः = దమ మనెడి పేరు గల, శమయితా = సర్వేంద్రియోపశమకారియైన చిత్తవృత్తి విశేషము, దక్షిణా = యజ్ఞదక్షిణ వాక్ = వాగింద్రియము, హోతా = హోత యను ఋత్విజుఁడు. ప్రాణः = ప్రాణము, ఉద్గాతా = ఉద్గాత యనెడి ఋత్విజుఁడు. చక్షుः = చక్షురింద్రియము, అధ్వర్యుः = అధ్వర్యుఁడనెడి ఋత్విజుఁడు. మనः = మనస్సు, బ్రహ్మా = బ్రహ్మ యనెడి ఋత్విజుఁడు. శ్రోత్రమ్ = శ్రోత్రేంద్రియము, అగ్నీత్ = ఆగ్నీధ్రుఁడనెడి ఋత్విజుఁడు.

తాత్పర్యము: పూర్వోక్త ప్రకారముగ బ్రహ్మమహత్త్వమును సాక్షాత్కారము చేసికొనిన పూర్వోక్త సంన్యాసియగు జీవన్ముక్తుని యొక్క అవయవములు ఇచట యజ్ఞాంగములుగా వర్ణించఁబడినవి. యజ్ఞమునకు యజమానుఁడు, యజమాన పత్ని, ఇధ్మము, వేది మొదలగునవి అంగములుగా నుండును. ఇచట జీవన్ముక్తుని సంబంధియైన యజ్ఞమునకు దేహేంద్రియాది సాక్షియైన ఆత్మ స్వామి కనుక యజమాన సదృశుఁడు. అంతఃకరణము నందలి శ్రద్ధా రూపమైన చిత్తవృత్తి యజమానపత్ని. అతని శరీరము ఇధ్మము. ఈ విధముగ ఉరము

మొదలగు అవయవములకు వేద్యాది రూపత్వోపచారము చేయఁబడినది. వాగాదులైన ఇంద్రియములు హోత్రాదులైన ఋత్విజులుగా వర్ణించఁబడినవి.

2. మంత్రము. యావద్ధ్రియతే సా దీక్షా యదశ్నాతి తద్ధవి ర్యత్పిబతి తదస్య

సోమపానం యద్రమతే తదుపసదో యత్సంచరత్యుపవిశత్యుత్తిష్ఠతే

చ న ప్రవర్త్యే యన్ముఖం తదాహవనీయో యా వ్యాహృతి రాహుతి

ర్యదస్య విజ్ఞానం తజ్జుహోతి యత్సాయం ప్రాతరత్తి తత్సమిధం

యత్ప్రాత ర్మధ్యందినగ్ం సాయం చ తాని సవనాని ॥ ఇతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకే దశమ ప్రపాఠకే నారాయణోపనిషది చతుష్షష్టితమోఽనువాకः ।

3. మంత్రము. యే అహోరాత్రే తేదర్శ పూర్ణమాసా యేఽర్ధమాసాశ్చ మాసాశ్చ తేచాతుర్మాస్యాని య

ఋతవస్తే పశుబన్ధాయే పంవత్సరాశ్చ పరివత్సరాశ్చ తేఽహర్గణా స్పర్వేదసంవా ఏతత్సత్రం

యన్మరణం తదవభృథ ఏతద్వై జరామర్య మగ్నిహోత్రగ్ం సత్రం యఏవం వి ద్వానుదగయనే

ప్రమీయతే దేవానామేవ మహిమానం గత్వాఽఽదిత్యస్య సాయుజ్యం గచ్ఛత్యథ యో దక్షిణే ప్రమీయతే

పితౄణామేవ మహిమానం గత్వా చన్ద్రమసస్సాయుజ్యగ్ం సలోకతామాప్నోత్యేతా వై సూర్యాచన్ద్ర

మసోర్మహిమానౌ బ్రాహ్మణో విద్వానభిజయతి తస్మాద్బ్రహ్మణో మహిమానమాప్నోతి

తస్మాద్బ్రహ్మణో మహిమానమ్.

4. మంత్రము. అమ్భస్యైక పంచాశచ్ఛతం జాతవేదస్యే చతుర్దశ భూరస్నం భూరగ్నయే భూరగ్నయే చైక మేకం పాహి

పాహి చత్వారి చత్వారి యశ్చన్దసాం ద్వే వయో బ్రహ్మణ ఋతం తపో యథా వృక్షస్యైక మేక

మణోరణీయాగ్ంశ్చతుస్త్రిగ్ం శత్పవస్ర శీర్షగ్ం షడ్విగ్ంశతి రాదిత్యో వా ఏష ఆదిత్యో వై తేజ

ఏకమేకం నిధనవపతయే త్రయోవిగ్ంశతి స్సద్యోజాతం త్రీణి వామదేవాయైక మఘోరేభ్య స్తత్పురుషాయ

అథ

1

అవ

ద్వే ద్వే ఈశావో నమో హిరణ్య బాహవ ఏకమేక మృతగ్ం సత్యం ద్వే పర్వో వై రుద్రశ్చత్వారి కద్రుద్రా
త్రీణి యస్య వైకజ్కతి కృణుష్వ పాజోదితి రాప్తా వా ఇదగ్ం పర్వమేకమేక మాపః పువస్తు చత్వార
గ్నిశ్చ సూర్యశ్చ వవవవోమితి చత్వార్యాయాతు పంచౌజోఽసి దశోత్తమే చత్వారి ఘృణిస్త్రీణి బ్రవ
మేతు మాం యాస్తే బ్రహ్మహత్యాం ద్వాదశ బ్రహ్మమేధయాఽద్యవ ఇమం భ్రూణహత్యాం బ్రవ
మేధవా బ్రహ్మా దేవానా మిదం వీరహత్యామేకాన్న విగ్ంశతి రేకాన్న విగ్ంశతి ర్మేధాదేవీ మేధాం మ
ఇష్టశ్చత్వారి చత్వార్యామాం మేధా ద్వే మయి మేధామేక మైతు వరం వాతం ప్రాణమముత్ర
భూయాద్ధరిగ్ం శల్కైర్గ్నిం మాధిదోమృత్యో మావో మహాన్తం మావస్తోకే ప్రజాపతే స్సప్తిదా
ర్యంబకమ్ యే తే సహస్ర మయుతం ద్వే ద్వే మృత్యవే స్వాహైకం దేవకృత్యైకాదశ యద్వో
దేవాః కామోఽకార్షీర్మమ్యరకార్షీ ద్వేద్వే తిలాంజుహోమి గావశ్చియం ప్రజాః పంచ తిలాః
కృష్ణాశ్చోరస్యశ్రీః ప్రజ్ఞాతు జాతవేద స్సప్తప్రాణ వాక్స్వచ్ఛర ఉత్తిష్ఠ పురుష పంచపృథివీ శబ్దమవో
వాగవ్యక్తాత్మాఽన్తరాత్మా పరమాత్మామే క్షుధేఽన్నమయ పంచదశాగ్నమే స్వాహైక చత్వారిగ్ంశదో
తద్బ్రహ్మ వవశ్రద్ధాయాం ప్రాణేనివిష్టోఽమృతం జుహోమి చతుర్విగ్ంశతి శ్చద్ధాయాం దశాంగుష్ఠ
మాత్రః పురుషో ద్వే వాఙ్మ ఆసన్నష్టౌ వయస్పర్ణాః ప్రాణానాం గ్రన్థిరపి ద్వేద్వే నమో రుద్రాయైకం
త్వమగ్నే ద్యుభిర్వే శివేవ మే వంతిష్ఠస్వ పత్యం ప్రాజాపత్య స్తస్యైవ మేకమేక మశీతిః ॥

5. మంత్రము. అమ్భస్య పారే స్వస్తినః పాహినో అగ్న ఏకయాఽదిత్యోవా ఏష ఋతగ్ం సత్యమోమిత్యామాం మేధా
మావస్తోకే తిలాహోమి శ్రద్ధాయామపావే నిష్టః ప్రాజాపత్యోద్యుత్తరశతమ్ ।
సహనావవతు । సహనౌభునక్తు । సహవీర్యం కరవావహై । తేజస్వినావధీతమస్తు మా విద్విషావహై ।
ఓం శాన్తి శ్శాన్తి శ్శాన్తిః ।
హరిః ఓమ్, శ్రీకృష్ణార్పణమస్తు

శ్రీ యజురారణ్యకం సమాప్తమ్

* * *

T.T.D. Religious Publications Series No. 918
Price : ₹ 240/-

వ్యాఖ్యాత పరిచయం

బ్రహ్మశ్రీ రామవరపు కృష్ణమూర్తిశాస్త్రిగారు **1912** సం॥లో గుంటూరు జిల్లా అమృతలూరులో జన్మించారు. వీరు తర్క వ్యాకరణ పూర్వోత్తర మీమాంసాది శాస్త్రాలలో నిష్ణాతులు. వివిధ కళాశాలల్లో సంస్కృతోపన్యాసకులుగా పనిచేశారు. వీరు మంచి నటులు కూడా. శకుంతల పాత్రధారియై కాళిదాసుని మానసపుత్రిని కళ్ళముందు నిలబెట్టారు.

కావూరి వినయాశ్రమంవారు **1938-40** సంవత్సరాలలో ప్రచురించిన 'ఆంధ్ర వేదములు' గ్రంథాలలో కృష్ణయజుర్వేదానికి వీరు తెలుగులో దండాన్వయం వ్రాశారు. **1984** వ సంవత్సరంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో ఆచార్య దివాకర్ల వేంకటావధానిగారితో కలిసి కృష్ణయజుర్వేదానికి ప్రతిపదార్థ, తాత్పర్య, మంత్ర వినియోగ, విశేషాంశాలతో కొంతవరకు వ్యాఖ్య వ్రాశారు. శ్రీ దివాకర్ల వెంకటావధానిగారు ఆకస్మికంగా దివంగతులుకాగా వీరు తామొక్కరే ఆ పనిని నిర్వహించి పదకొండు సంపుటాలకు వ్యాఖ్యానాన్ని రచించారు.

వీరు కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహిత, బ్రాహ్మణం, ఆరణ్యకం, ఉపనిషత్తుల భాగాలకు వేదార్థదీపికా వ్యాఖ్యను సంతరించిన మహామనీషి. శ్రీ శాస్త్రిగారు వేదవిద్యకు చేసిన వరివస్యను గుర్తించి వీరికి రాజాలక్ష్మీ ఫౌండేషన్‌వారు **1990** వ సంవత్సరంలో అవార్డును బహూకరించారు. ఆయన కృషిఫలం ఇప్పుడు మీ చేతిలో ఉంది. వీరు **1992** వ సంవత్సరం మే నెల ఒకటవ తేదీన కీర్తిశేషులైనారు.

Published by Sri M.G. Gopal, I.A.S., Executive Officer,
Tirumala Tirupati Devasthanams, Tirupati and Printed at T.T.D. Press, Tirupati.